నేటి నుంచి సబ్జెక్టులవారీగా పరీక్షలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు తెలుగు, ఆంగ్లం పరీక్షలు గురువారంతో ముగిశాయి. సబ్జెక్టుల వారీగా శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్షకు 5,519 మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 141 మంది గైర్హాజరయ్యారు. వృత్తి విద్యా కోర్సుకు సంబంధించి 1034 మందికి 976 మంది హాజరయ్యారని జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి (డీఐఈఓ) భీమశంకరరావు చెప్పారు.

మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న, పక్కన మంత్రులు సంధ్యారాణి, అనిత, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తదితరులు

బ్యాటింగ్ చేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

క్రీడోత్సాహం విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో జరుగుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు మూడోరోజూ ఉత్సాహంగా కొనసాగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన శాసనసభ్యులతో కలిసి పోటీలు నిర్వహించాలన్నది తన ఆలోచనగా శాసన సభాపతి అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. మంత్రులు అనిత, సంధ్యారాణి తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. - ఈనాడు, విజయవాడ

ఎకో టూరిజం.. ఎంతో నిర్లక్ష్యం!

నిర్వహణ లోపంతో దయనీయ స్థితిలో..

అరకులోయ, న్యూస్‌టుడే

ఆంధ్రా ఊటీ అరకులోయ నడిబొడ్డున ఉన్న అటవీశాఖ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన ఎకో టూరిజం ప్రాజెక్ట్ నేడు కళావిహీనంగా మారింది. పర్యాటకులకు విడిదితోపాటు అటవీశాఖకు ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో రెండేళ్ల కిందట సుమారు రూ. 30 లక్షలు వెచ్చించి దీనిని ఏర్పాటు చేశారు. పర్యావరణహిత పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో అటవీశాఖ ఈ ప్రాజెక్ట్‌ను అందంగా తీర్చిదిద్దింది. నిర్వహణ లోపం కారణంగా నేడు నిరుపయోగంగా మారింది.

కళావిహీనంగా మారిన చిన్నారుల పార్క్

అరకులోయకు దేశంలోని అన్నిప్రాంతాల నుంచి సందర్శకులు తరలివస్తారు. వీరంతా పచ్చదనం మధ్య ఉదయపు నడక సాగించడానికి వీలుగా ఎకో టూరిజం ప్రాజెక్ట్‌లో వాకింగ్‌ట్రాక్, చెట్ల మధ్య సేదదీరేందుకు వీలుగా బల్లలను ఏర్పాటు చేశారు. సందర్శకులు ఫొటోలు దిగేందుకు ఫొటో స్పాట్‌లు, మరుగుదొడ్లు ఏర్పాటు చేశారు. పర్యాటకులు విడిది చేసేందుకు వీలుగా సుమారు 40 వరకు టెంట్లు, డార్మిటరీలను సైతం ఏర్పాటు చేశారు. వీటన్నింటికీ భారీగా నిధులు వెచ్చించారు. ప్రాజెక్ట్‌ను తీర్చిదిద్దడంపైన దృష్టిపెట్టిన ఉన్నతాధికారులు నిర్వహణపై దృష్టి సారించలేదు. కేవలం మూడు మాసాలపాటు మాత్రమే పర్యాటకులకు విడిది సదుపాయం కల్పించారు.

ఈ మూడు నెలల్లో సందర్శకుల నుంచి మంచి ఆదరణ లభించినా దానిని సద్వినియోగం చేసుకోలేకపోయారు. నిర్వహణ సక్రమంగా లేకపోవటంతో ప్రాజెక్ట్ ప్రాంగణమంతా పొదలు పెరిగిపోయి నిర్లక్ష్యానికి ఆనవాలుగా మారాయి. పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చిన్నారుల పార్క్, ఫొటోలు దిగేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతం రూపురేఖలు కోల్పోయాయి.

▮ లక్షలాది రూపాయలు వెచ్చించి... డార్మిటరీ, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించిన అధికారులు వాటిని నిర్వహించడంలోనూ పూర్తి విఫలమయ్యారు. అరకులోయకి నిత్యం పర్యాటకుల తాకిడి ఉంటుంది. డార్మిటరీని తక్కువ ధరకి అద్దెకిచ్చేలా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకొని ఉంటే పరిస్థితి వేరేలా ఉండేది. అధికారులు కేవలం నిధులను ఖర్చు చేయాలన్న తాపత్రయానికే ఎకో టూరిజం ప్రాజెక్ట్ ఏర్పాటు చేశారు తప్ప... వేరే ఆలోచన లేదన్న విమర్శలు వస్తున్నాయి.

▮ ఈ ప్రాజెక్ట్‌కి కేటాయించిన... వెచ్చించిన నిధులపై అటవీశాఖలో పారదర్శకత కొరవడింది. ఇప్పటికీ వేటివేటికి ఎంత సొమ్ము వ్యయం చేశారన్న దానిని అధికారులు బయటపెట్టడం లేదు. టెంట్ల కొనుగోళ్లు, ఇతర సౌకర్యాల ఏర్పాటుకు ఇష్టానుసారంగా నిధులను ఖర్చు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

▮ ఇప్పటికైనా సక్రమంగా నిర్వహించేలా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే ఎకో టూరిజం ప్రాజెక్ట్ తిరిగి పర్యాటకులకు అందుబాటులోకి వస్తుంది.

నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా పెరిగిన పిచ్చిమొక్కలు, తుప్పలు

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి ఫస్ట్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

కాఫీ రైతుకు తీపికబురు

మన్యానికి అనుకూలమైన కొత్త వంగడాల ఆవిష్కరణ

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యం దశ, దిశతోపాటు గిరిజనుల జీవితాలను కాఫీ పంట మార్చేసింది. జిల్లా వ్యాప్తంగా సుమారు 2.5 లక్షల ఎకరాల్లో కాఫీ తోటలున్నాయి. వీటిపై ఆధారపడి 1.5 లక్షల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఏటా 1800 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుండగా.. సుమారు రూ. 200 కోట్ల వ్యాపారం జరుగుతోంది. అల్లూరి జిల్లా పేరు చెబితే ఠక్కున గుర్తుకొచ్చేది అరకు కాఫీ. అంతలా దేశదేశాల్లో గుర్తింపువచ్చింది. మన్యం రైతులకు రెండు కొత్త వంగడాలు అందుబాటులోకి రానున్నాయి. శతాబ్ది, సురక్ష పేరుతో కేంద్ర కాఫీ బోర్డు ఐదేళ్ల కర్ణాటక రాష్ట్రం చిక్‌మగళూరులో జరిగిన వందేళ్ల ఉత్సవాల్లో నూతన వంగడాలను ఆవిష్కరించింది.

అన్నింటా ప్రత్యేకం

కాఫీ దీర్ఘకాలిక పంట. ఒకసారి నాటితే 50 ఏళ్ల వరకు దిగుబడులు పొందవచ్చు. ప్రస్తుతం జిల్లాలో సాగవుతున్న కాఫీ రకాలన్నీ దశాబ్దాల కిందటివే. కాలక్రమంలో పలు కారణాల వల్ల ఆశించిన దిగుబడులు రావడం లేదు. తెగుళ్ల వ్యాప్తి పెరిగింది. గతంలో కావేరి అనే పొట్టి రకం కాఫీ ఉండేది. ఇది మంచి దిగుబడినిచ్చినప్పటికీ నిర్వహణ చర్యలు చేపట్టకపోతే ఆశించిన ఫలితాలు రాని పరిస్థితి. అరాబికాలో కొన్ని రకాలతోపాటు చంద్రగిరి అనే వంగడాలు ప్రస్తుతం వినియోగంలో ఉన్నాయి. కేంద్ర కాఫీ బోర్డు అధికారికంగా విడుదల చేసిన శతాబ్ది, సురక్ష రకాలు మన్యం వాతావరణానికి, ఇక్కడి నేల స్వభావానికి అనుగుణంగా ఉంటాయని, మేలైన దిగుబడులు సాధించవచ్చని ఆర్‌వీ నగర్ ప్రాంతీయ కాఫీ పరిశోధనా స్థానం అధిపతి సునీల్‌బాబు చెబుతున్నారు.

అడిగేదెవరు.. ఆపేదెవరు?

హుకుంపేట, న్యూస్‌టుడే: హుకుంపేట మండలంలో ఇసుక అక్రమ రవాణా అడ్డూఅదుపూ లేకుండా సాగుతోంది. వంతెనలు, కల్వర్టులు, కాజ్‌వేలు... ఇలా ఎక్కడపడితే అక్కడ తవ్వేసి ఇసుక తరలిస్తున్నారు. వంతెనల వద్ద తవ్వకాలు చేపడితే చర్యలు తీసుకుంటామంటూ అధికారులు మాటలకే పరిమితం అవుతున్నారు. పాడేరు పరిసర ప్రాంతాల్లో నిర్మాణ పనులు జోరుగా సాగుతుండటంతో ఇసుకకు డిమాండ్ ఏర్పడింది. ట్రాక్టరు లోడ్ రూ. వేలల్లో పలుకుతుండటంతో అక్రమార్కులు కాసుల కోసం అధికారుల హెచ్చరికలను ఖాతరు చేయడం లేదు. మరీ ముఖ్యంగా వంతెనల వద్ద రాత్రి, పగలు తేడాలేకుండా ఇష్టారాజ్యంగా ఇసుక తవ్వేస్తుండటంతో అడుగుభాగం పూర్తిగా శిథిలమై కూలిపోయే ప్రమాదం ఏర్పడింది.

కూలేందుకు సిద్ధంగా గొప్పులపాలెం కాజ్‌వే

▮ అడ్డుమండ నుంచి పాడేరు చెక్‌పోస్టు మీదుగా మైదాన ప్రాంతాలకు వెళ్లే మార్గంలో ఉన్న వంతెన, మత్స్యపురం, ఉప్ప మార్గంలో లివిటి వంతెన అడుగుభాగం కదిలిపోయే రీతిలో తవ్వేశారు. బాకూరు నుంచి గొప్పులపాలెం, పెదగరువు, దిగుడుపుట్టు వారధులతోపాటు లివిటి కాజ్‌వేల వద్ద ఇదే పరిస్థితి ఉంది.

▮ ఈ వంతెనల మీదుగా 100 నుంచి 150 గ్రామాల ప్రజలు రోజూ రాకపోకలు సాగిస్తుంటారు. ఏ ఒక్క వంతెన దెబ్బతిన్నా ప్రయాణాలకు తీవ్ర ఇబ్బంది పడాల్సి వస్తుంది.

▮ ఈ వంతెనల వద్ద ఇసుక రవాణా అధికంగా జరుగుతోందని.. అడ్డుకోవాలని స్థానికులు అధికారులను పలుమార్లు కోరినా ఎలాంటి చర్యలూ లేవు. ఒకటో, రెండో వాహనాలను పట్టుకున్నా జరిమానా వేసి వదిలేసున్నారు. దాంతో వారు మరుసటి రోజు నుంచే మళ్లీ తవ్వకాలు కొనసాగిస్తున్నారు. అధికారులు ఇసుక అక్రమ రవాణాపై దృష్టి పెట్టి వాటిని ఆపాలని గిరిజనులు, ప్రయాణికులు కోరుతున్నారు.

వంతెన సమీపంలో ఇసుక తవ్వకాలు

ప్రేమ పెళ్లికి తల్లి నిరాకరణ.. యువకుడి ఆత్మహత్య

చింతపల్లి, న్యూస్‌టుడే: ప్రేమించిన మరదలితో పెళ్లికి తల్లి నిరాకరించిందన్న మనస్తాపంతో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన చింతపల్లిలోని సాయినగర్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్ వీధిలో **మోహ సాయి (20)**, తల్లి పుష్ప నివాసం ఉంటున్నారు. ఐటీఐ చేసిన సాయి కొన్నాళ్లుగా ఖాళీగా ఉంటున్నాడు. మూడేళ్లుగా మేనమామ కుమార్తెతో ప్రేమలో ఉన్నాడు. మేనరికం కావడంతో వీరి పెళ్లికి తల్లి ఒప్పుకోలేదు. ఈ క్రమంలో ఇంటి వెనుకనున్న మామిడి చెట్టుకు సాయి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటరమణ చెప్పారు.

పిల్లల సామర్థ్యాల అంచనాకు సర్వే

మార్చి 11 నుంచి మూడు రోజుల పాటు అమలు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పిల్లలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలను విద్యాశాఖ ముమ్మరం చేసింది. సర్కారు బడుల్లో చదువుతున్న పిల్లలు కార్పొరేట్ సంస్థల్లో చదివే విద్యార్థుల్లా మలిచేందుకు పలు వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తోంది. ప్రధానంగా తరళ్, జీఎఫ్ఎల్ఎన్ కార్యక్రమాలు అమలవుతుండగానే తాజాగా ఎఫ్ఎల్ఎస్ (ఫౌండేషన్ లిటరసీ సర్వే) చేపట్టనున్నారు. ఇందులో మూడు, ఆరు, తొమ్మిది తరగతుల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను అంచనా వేయడమే లక్ష్యం. గత విద్యా సంవత్సరంలో రెండో తరగతి చదివిన విద్యార్థులు ప్రస్తుతం మూడో తరగతిలో ఉన్నారు. వారి సామర్థ్యాలు ఏ మేరకు మెరుగు పడ్డాయో ఈ సర్వే ద్వారా పరిశీలించనున్నారు. ఇదే విధంగా ఆరో తరగతి, తొమ్మిది తరగతుల విద్యార్థుల సామర్థ్యాలనూ అంచనా వేయనున్నారు. ఈ సర్వే మార్చి 11 నుంచి మూడు రోజులపాటు జరగనుంది.

❖ కార్పొరేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థుల మాదిరిగానే విద్యా సంవత్సరం ఆరంభం నుంచి పిల్లల అభ్యసన సామర్థ్యాలు మెరుగుపడేలా చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది జులై నెలాఖరులో కనీస అభ్యసన సామర్థ్యాల మెరుగుకు బేస్‌లైన్ పరీక్ష నిర్వహించి పిల్లల స్థాయిల ఆధారంగా వారిని మూడు గ్రూపులుగా విభజించారు. చదవడం, రాయడం రాని విద్యార్థులకు ప్రాథమిక దశలో శిక్షణ అందించారు. రెండు నెలల కింద జీఎఫ్ఎల్ఎన్ (గ్యారెంటెడ్ ఫౌండేషన్ లెర్నింగ్ అండ్ న్యూమరసీ) పేరుతో 75 రోజుల ప్రణాళిక ప్రవేశ పెట్టారు. ఇందులో మూడు గ్రూపులు స్ట్రీమ్, మౌంటెన్, స్కై గ్రూపులుగా విభజించారు. నిర్ణీత గడువులోగా ప్రతి విద్యార్థి మూడో గ్రూపు 'స్కై'కు చేరుకునేలా ఉపాధ్యాయులకు దిశానిర్దేశం చేశారు. ఇందుకు అనుగుణంగా మధ్యాహ్నం 1 గంట నుంచి ప్రతి పాఠశాలల్లో జీఎఫ్ఎల్ఎన్ పక్కాగా అమలు చేస్తున్నారు. తాజాగా రాష్ట్ర స్థాయిలో పిల్లల పూర్తి స్థాయి సామర్థ్యాలను ప్రత్యేక యాప్ ద్వారా అంచనా వేయనున్నారు.

'మిషన్ శక్తి' అమలుకు కార్యాచరణ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: 'మిషన్ శక్తి' పథకం అమలుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి అల్లూరి, పోలవరం జిల్లా అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకం జిల్లాలో అమలు తీరు, మహిళల రక్షణ తదితర అంశాలపై ఆరా తీశారు. వన్‌స్టాప్ సెంటర్ల పనితీరు మరింత మెరుగుపడాలన్నారు. మహిళలపై వేధింపుల ఘటనలు చోటుచేసుకుంటే పోలీసులు తక్షణమే స్పందించి బాధితులకు భద్రత కల్పించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి, ఆత్మరక్షణకు సంబంధించి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికీ పలు ప్రాంతాల్లో బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల ఘటనలు జరుగుతున్నాయని ఎస్పీ అమిత్‌బర్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామసభల నిర్వహణ ద్వారా రాజ్యాంగ హక్కులు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు.

పారా బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

అనకాపల్లి పట్టణం, రావికమతం, న్యూస్‌టుడే: విజయనగరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 7వ పారా బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులు ప్రతిభ చూపారు. సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్, వీల్‌ఛైర్, డ్వార్ఫిజం పారా బ్యాడ్మింటన్ కేటగిరీల్లో అయిదు బంగారు, ఒక వెండి, రెండు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభచూపిన గూనూరు ఆదిలక్ష్మి (తోటకూరపాలెం), రౌతు తనుష్ (మురపాక) రాజాన మానస (టి.అర్జాపురం), నమ్మి హేమదుర్గ (ఎల్.ఎన్.పురం), వెల్లంకి లోకేష్‌ను (కొత్తకోట) జిల్లా సహిత విద్య సమన్వయకర్త రామకృష్ణ నాయుడు అభినందించారు. పతకాలు సాధించిన వారంతా రావికమతం మండలానికి చెందిన వారే కావడం విశేషం. ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మినాయుడు, జగన్నాథనాయుడు, దేవుడునాయుడు పాల్గొన్నారు.

ఆరోగ్య శాఖలో డిప్యుటేషన్ల రచ్చ!

పాడేరు/పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా వైద్యారోగ్య శాఖలో డిప్యుటేషన్ల రచ్చ తారాస్థాయికి చేరింది. ఇటీవల పలు అక్రమాలు చోటుచేసుకుంటున్నాయని, హెల్త్ అసిస్టెంట్లను డిప్యుటేషన్ పేరుతో మైదాన ప్రాంతాలకు పంపుతున్నారని, శాఖను పూర్తిగా ప్రక్షాళన చేయాలంటూ ఇటీవల కలెక్టర్ దినేష్‌కుమార్‌ను ఆదివాసీ ఐకాస నాయకులు కలిసి ఫిర్యాదు చేశారు. కలెక్టర్‌కు ఫిర్యాదు అందిన రెండు రోజులకు డిప్యుటేషన్ల వ్యవహారం రచ్చకు దారితీసింది.

◗ ఎపిడమిక్ సీజన్‌లో ఒకచోట నుంచి మరో చోటకు వైద్యారోగ్య శాఖ సిబ్బంది డిప్యుటేషన్‌పై పంపాలంటే ముందుగా కలెక్టర్‌కు ప్రతిపాదించాలి. మైదాన ప్రాంతాలకు డిప్యుటేషన్లు, బదిలీలు చేయాలంటే కలెక్టర్ అనుమతి తప్పనిసరి.

◗ కోర్టు ఆదేశాలతో ఏడాదిన్నరగా విధులకు దూరమైన 48 మంది ఆరోగ్య సహాయకులు ఇటీవల సుప్రీం కోర్టు ఆదేశాలతో తిరిగి పోస్టింగ్ పొందారు. వీరంతా గతంలో ఏజెన్సీలో పని చేసినవారే. ఇప్పుడూ ఇక్కడే విధులు నిర్వహించాల్సి ఉంది. కలెక్టర్ ప్రత్యేకంగా అనుమతి ఇస్తే తప్ప ఎటువంటి బదిలీలు, డిప్యుటేషన్లు చేయడానికి వీల్లేదు. 48 మంది ఆరోగ్య సహాయకుల్లో 18 మందిని కలెక్టర్ అనుమతి లేకుండానే మైదాన ప్రాంతాల్లో వారు కోరుతున్న చోటకు మూడో కంటికి తెలియకుండా డిప్యుటేషన్‌పై పంపారు. ఈ విషయం గిరిజన సంఘాల నాయకులకు తెలియడంతో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికలో కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ వ్యవహారంపై జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయ అధికారులపై కలెక్టర్ సీరియస్ అయినట్లు సమాచారం. డిప్యుటేషన్లపై వెళ్లిన 18 మందిని పూర్వ స్థానాలకు రావాలని ఆదేశించడంతో ఈనెల 25న మైదాన ప్రాంతాల నుంచి తిరిగొచ్చేశారు.

మహమ్మారి నుంచి ముందస్తు రక్షణ

నర్సీపట్నం, నక్కపల్లి, న్యూస్‌టుడే

క్యాన్సర్ వ్యాధి ఈనాటికీ మానవాళికి పెనుసవాల్ విసురుతూనే ఉంది. ఇందులో ముఖ్యంగా మహిళలను వేధిస్తున్నది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్. దేశంలో ఏటా 15 లక్షల మంది కొత్తగా దీని బారినపడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది 2024 నాటికి 20 లక్షలకు చేరుతుందని అంచనా. దీన్ని నియంత్రించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా వ్యాక్సినేషన్ చేయించాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఈనెల 28న టీకా కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై చేసిన పరిశోధనల్లో భాగంగా హ్యూమన్ పాపిలోమా వైరస్‌తో (హెచ్‌పీవీ) ఇది సోకుతుందని నిర్ధారించారు. దీన్ని అడ్డుకోవడానికి వీలుగా గార్డాసిల్ టీకాను బాలికలకు వేయించాలంటూ చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సూచనను అమలు చేయాలని భారత్ నిర్ణయించింది. క్యాన్సర్ రాకుండా చేయడానికి గార్డాసిల్ టైప్-4 టీకాను ఇవ్వనున్నారు. ఇది హెచ్‌పీవీతోపాటు మరో మూడు రకాల క్యాన్సర్లకు అడ్డుకట్ట వేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 14 ఏళ్లలోపు బాలికలకు రెండు డోసులు, 15 ఏళ్లు దాటిన వారికి మూడు డోసుల చొప్పున ఇవ్వాల్సి ఉంటుంది. హెచ్‌పీవీని నియంత్రించడానికి వీలుగా ప్రత్యేకంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ టీకా ఒక్క డోసు విలువ బయట రూ. 4 వేలు కాగా, దీన్ని ఉచితంగా ఇవ్వనున్నారు.

14 ఏళ్లు నిండిన బాలికల వివరాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

● ఈ టీకాపై వైద్యాధికారులందరికీ ఇప్పటికే జిల్లాలో శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 14 ఏళ్లు నిండిన అమ్మాయిలు 19,564 మంది ఉన్నట్లు ఇప్పటికే గుర్తించారు. ఇప్పుడు వీరందరి ఇళ్లకు ఆశా, ఏఎన్‌ఎంలు వెళ్లి వారివద్ద ఉన్న ఆధారాలతో వయసు నిర్ధారిస్తున్నారు. తల్లిదండ్రుల ఆమోదం తీసుకొని పిల్లల ఆధార్‌తో సమాచారం అంతా సచివాలయాల్లో ఆన్‌లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ప్రతి అమ్మాయికి ఈ టీకా రక్షణ కవచంగా మారి క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుతుందని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి చంద్రశేఖర్ దేవ్ తెలిపారు.

ఆదేశాలు రాగానే అమలు

హెచ్‌పీవీ టీకా ఎంతమందికి ఇవ్వాలనే దానిపై జిల్లాలో ప్రస్తుతం వివరాలు సేకరిస్తున్నారు. ఇది తుది దశకు చేరుకుంది. టీకా వేయాల్సిన వారి వివరాలు సేకరించడంతోపాటు వారి కుటుంబ ఆమోదం తీసుకుంటాం. ప్రస్తుతానికి ఒక్క టీకా మాత్రమే ఇస్తారు. ఈ టీకా వేయడానికి నిబంధనలు ఉన్నాయి. వీటిని అనుసరించే కార్యక్రమం జరుగుతుంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు వీటిని ప్రారంభించిన తర్వాత మన వద్ద అమలు చేయడానికి ఆదేశాలు రాగానే ప్రక్రియ మొదలు పెడతాం. **- డాక్టర్ హైమావతి, వైద్యారోగ్యశాఖ జిల్లా అధికారి**

రైతుకు దూరం.. పురప్రజలకు భారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

నర్సీపట్నం చుట్టుపక్కల ప్రాంతాల్లో అన్నిరకాల కూరగాయలు పండిస్తారు. కానీ పట్టణ ప్రజలకు తక్కువ ధరకు, తాజా కూరగాయలు లభించే రైతు బజార్ అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. రైతు బజార్ ఏర్పాటు రెండడుగులు ముందుకు.. మూడడుగులు వెనక్కు అన్నచందాన మారుతోంది.

1 పెదబొడ్డేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును ఆనుకుని రెండు ఎకరాల భూమిలో గతంలో కూరగాయల మార్కెట్‌ను దశాబ్దం కిందట రైతుబజార్‌గా అభివృద్ధి చేశారు. అప్పట్లోనే చోడవరం నియోజకవర్గంలోని రోలుగుంట, పాయకరావుపేట నియోజకవర్గంలోని కోటవురట్ల, నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూరగాయలు పండించే రైతులను ఉద్యాన అధికారులు గుర్తించారు. వారికి గుర్తింపు కార్డులు అందజేశారు. దుకాణాలు నిర్మించి వాటిలో విక్రయాలు చేయాలని అధికారులు సూచించారు. రైతులెవరూ పెద్దగా రాకపోవడంతో కొన్నేళ్లుగా బజార్‌లో క్రయవిక్రయాలు అంతంతమాత్రంగా సాగేవి.

2 2020 కొవిడ్ సమయంలో నర్సీపట్నంలోని ఇందిరా మార్కెట్‌లో రద్దీని నియంత్రించేందుకు చాలామంది కూరగాయల వ్యాపారులను బయటకు పంపారు. వీరిలో కొందరు పెదబొడ్డేపల్లి రైతుబజారులో దుకాణాల్లో వ్యాపారాలు పెట్టుకున్నారు. రైతుబజారు వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఎస్టేట్ అధికారిని అప్పట్లో నియమించారు. రోజూ రెవెన్యూ సిబ్బంది వచ్చి కూరగాయల ధరల పట్టిక పెట్టేవారు. కొవిడ్ తీవ్రత కనుమరుగయ్యాక ఎస్టేట్ అధికారి ఇక్కడి నుంచి విశాఖపట్నం వెళ్లిపోయారు. రెవెన్యూ సిబ్బంది ధరల పట్టిక పెట్టడం మానేశారు. వీటిలో వ్యాపారాలు చేసుకుంటున్న వారికి మార్కెట్ కమిటీ అధికారులు 30 దుకాణాలను నామమాత్రపు అద్దెకు ఇచ్చేశారు. అద్దె రూపేణా రూ. 20 వేల వరకు వస్తోంది.


ఎలాంటి వసతుల్లేని పెదబొడ్డేపల్లి మార్కెట్

3 కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక దీన్ని రైతుబజారుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అవసరాలకు అనుగుణంగా కొత్త దుకాణాల నిర్మాణం, మరమ్మతు పనులకు రూ. 95 లక్షలు అవసరమని ప్రతిపాదించారు. మార్కెటింగ్ కమిషనర్ ద్వారా నిధుల కోసం ప్రభుత్వానికి దస్త్రం పంపారు. ఈ దస్త్రాన్ని ప్రభుత్వం వెనక్కు పంపినట్లు సమాచారం.

ఆరు మండలాలకు మేలు: నర్సీపట్నంలో రైతుబజారు అభివృద్ధి చేస్తే మూడు నియోజకవర్గాల్లోని ఆరు మండలాలకు చెందిన వందలాది రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. వినియోగదారులకు చౌకగా తాజా కూరగాయలు లభిస్తాయి. సుమారు 70 వేల జనాభా ఉన్న నర్సీపట్నంలో గతంలో ఇందిరా మార్కెట్ అందుబాటులో ఉండేది. కొవిడ్ సమయంలో ఇందులోని వ్యాపారులంతా పెదబొడ్డేపల్లి, నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైపు వెళ్లిపోయారు. ఇందిరా మార్కెట్‌కు పూర్వవైభవం వచ్చేలా చూడాల్సిన అధికారులు పెద్దగా దృష్టి సారించడం లేదు. రైతులు ఈ మార్కెట్‌కు రావడం లేదన్న సాకుతో ఆశీలు వేలంలో పాల్గొనేందుకు గుత్తేదారులూ ఆసక్తి చూపడం లేదు.

హత్యాచార నిందితుడికి యావజ్జీవ ఖైదు

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధి మండలం చెరుకుంపాకలు గ్రామంలో 11 ఏళ్ల బాలికపై అత్యాచారానికి పాల్పడి హత్య చేసిన కేసులో నిందితుడు పాంగి రమేష్‌కు విశాఖ పోక్సో న్యాయస్థానం యావజ్జీవ శిక్ష విధిస్తూ గురువారం తీర్పు ఇచ్చింది. సీఐ సుధాకర్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇంట్లో ఎవరూ లేని సమయంలో బాలికపై అదే గ్రామానికి చెందిన రమేష్ అత్యాచారానికి పాల్పడ్డాడు. అనంతరం స్నేహితుడు గెమ్మెలి సీతన్న సాయంతో బాలికను ఇంటి దూలానికి ఉరివేసి హతమార్చాడు. ఆత్మహత్య చేసుకున్నట్లు చిత్రీకరించే ప్రయత్నం చేయగా.. పోలీసుల విచారణలో హత్యాచారమని నిర్ధారణ అయ్యింది. అప్పటి చింతపల్లి ఏఎస్పీ ప్రతాప్ శివకిషోర్ ఈ కేసు దర్యాప్తు చేశారు. ఫోరెన్సిక్ నిపుణులు సేకరించిన సాక్ష్యాధారాలతో ఇద్దరు నిందితులపై పోక్సో చట్టం కింద అత్యాచారం, హత్య కేసులు నమోదు చేశారు. బెయిల్‌పై విడుదలైన ఇద్దరు నిందితుల్లో ఏ-2 గెమ్మెలి సీతన్నకు కొద్ది నెలల కిందటే 20 ఏళ్ల కారాగార శిక్ష విధించగా.. ఏ1 నిందితుడు పాంగి రమేష్ కోర్టు వాయిదాలకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. గతేడాది డిసెంబరులో పోలీసులు అతడ్ని అరెస్టు చేసి జైలుకు తరలించారు. విచారణ పూర్తవడంతో పోక్సో న్యాయస్థానం నిందితుడు రమేష్‌కు యావజ్జీవ శిక్షతోపాటు రూ. 50 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. పబ్లిక్ ప్రాసిక్యూటర్ బి.రాజశేఖర్ ఈ కేసును వాదించారని సీఐ చెప్పారు.

సహకార సంఘాల్లో యథావిధిగా కార్యకలాపాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్‌) సిబ్బంది, ఉద్యోగులు చేపట్టిన సమ్మెను ప్రభుత్వ హామీతో విరమించడంతో సంఘాల్లో యథావిధిగా కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లా పరిధిలోని 98 సహకార సంఘాల పరిధిలో 380 మందికి పైగా ఉద్యోగులు ఈనెల 16 నుంచి సమ్మెలో పాల్గొన్నారు. సంఘాల పరిధిలో నిత్యం రోజుకు రూ.50 కోట్ల మేర లావాదేవీలు జరిగేవి. గత 9 రోజుల సమ్మెతో ఈ లావాదేవీలు అన్నీ ఎక్కడికక్కడ స్తంభించాయి. డిమాండ్ల పరిష్కారానికి రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇవ్వడంతో సమ్మె విరమించి ఉద్యోగులు, సిబ్బంది బుధవారం నుంచి విధుల్లో చేరారు. కార్యకలాపాలను యథావిధిగా నిర్వహిస్తూ రైతులకు ఎరువులు, పురుగు మందులు అందిస్తున్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది వేతనాలు పెంచాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగ శేషు డిమాండ్‌ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది గురువారం తమ సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఐటీయూ కార్యాలయం నుంచి ప్రధాన మార్గాల్లో ర్యాలీ నిర్వహించారు. వీజేఎఫ్ సంఘ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష శిబిరంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల, ఉద్యమాల, సమ్మె సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కూడా తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వి.వి.శ్రీనివాసరావు, ప్రాజెక్టు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో అంగన్‌వాడీ సిబ్బంది

శుభ్రమైన భోజనం వండి పెట్టాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి శ్రీదేవి సూచించారు. పట్టణంలోని కళాశాల బీసీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు బుధవారం రాత్రి పెట్టిన కూరలో పురుగు వచ్చిందంటూ 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. వసతి గృహాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం వండి వడ్డించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇక్కడ మెనూ సక్రమంగా అమలవుతుందా అని ఆమె విద్యార్థులను అడిగారు. వారు అవునని చెప్పడంతో ఇక నుంచి భోజనంలో తేడాలు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తేవాలని కోరారు. సహాయ బీసీ సంక్షేమ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి బీసీ వసతి గృహంలో విచారణ చేస్తున్న జిల్లా బీసీ సంక్షేమాధికారిణి శ్రీదేవి

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

మాడుగుల గ్రామీణం: సత్యవరం, ఒమ్మలి, గాదిరాయి గ్రామాలకు వెళ్లే మూడురోడ్ల కూడలి వద్ద గురువారం రాత్రి ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. బాటసారులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు జంపెన గ్రామానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. ఎవరైనా హత్య చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేయలేదు.

ఈ రోడ్డుమీద ఒట్టు.. ఆ నేత భూముల చుట్టూ!!

★ వీఎంఆర్‌డీఏ బృహత్తర ప్రణాళికపై అనుమానాలు
★ పునఃపరిశీలనలోనూ నాటి వైకాపా నేతకు అనుకూలమే!
★ తమ ప్లాట్ల మీదుగా ప్రతిపాదించడంపై జనం గగ్గోలు

ఈనాడు, విశాఖపట్నం: గత వైకాపా ప్రభుత్వంలో రూపొందించిన విశాఖ మహానగరాభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) మాస్టర్‌ప్లాన్‌-2041పై అనేక విమర్శలు వచ్చాయి. అప్పటి నేతలు ప్రజల అభ్యంతరాలను గాలికొదిలేసి వారికి అనుకూలంగా మార్చేశారు. కీలక నేతలు వారి ఆస్తుల విలువ పెంచుకునేలా చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాస్టర్‌ప్లాన్‌ పునఃపరిశీలనకు అవకాశం కల్పించింది. అయినప్పటికీ చాలా అంశాలు పట్టించుకోలేదన్న విమర్శలు వస్తున్నాయి. నాడు కక్షపూరితంగా ప్రతిపాదించిన ఎన్నో విషయాలు నేడూ పరిగణనలోకి తీసుకోలేదంటున్నారు. వేల ప్లాట్లు, ఇళ్ల మీదుగా ప్రతిపాదించిన రోడ్లను అలానే వదిలేశారు. భీమిలి, భోగాపురం, మధురవాడ, విజయనగరం, అనకాపల్లి ప్రాంతాల్లో సవరించాల్సిన చోట కన్సల్టెన్సీ చూడలేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. పునఃపరిశీలనలో 3,722 అభ్యంతరాలు రాగా 2,500 పరిగణనలోకి తీసుకున్నారు. మార్చి 10 వరకు వీటిపై మళ్లీ అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించారు.

★ గత ప్రభుత్వంలో వైకాపాలో కీలకంగా వ్యవహరించిన ఓ నేత... ఆతని కుటుంబ సభ్యుల పేరున భీమిలిలో భారీగా భూములు కొనుగోలు చేశారు. అయితే.. ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ హైవే ఆ భూముల సమీపంగానే ఉంది. వీరి ఆస్తుల విలువ పెంచుకునేందుకు ఇటుగా ప్రతిపాదించారని విమర్శలున్నాయి. 'కూటమి' హయాంలోనూ బృహత్తర ప్రణాళిక పునః పరిశీలనలో దీనిపై అభ్యంతరాలు ఎక్కువే వచ్చాయి. అయితే.. ఏదో మార్గం చూపి అన్నీ ఒక సర్వే నంబరు నుంచి మరో సర్వే నంబరుకు మార్చి సరిపెట్టేశారు. వారి ఆస్తులకు మరో రూపంలోనూ ప్రయోజనం చేకూర్చేందుకే అధికారులు ప్రయత్నించారనే విమర్శలున్నాయి.

★ గతంలో ప్రతిపాదించిన 70 మీటర్ల (వెడల్పు) రోడ్డును భీమిలి ముందు మలుపు వద్ద ఎస్‌వీపీఎస్ స్వర్ణంద సంస్థ వద్ద నుంచి కీలక నేత భూముల సమీపంగా వెళ్లేలా ప్రతిపాదించారు. పునఃపరిశీలనలో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును 60 మీటర్లకు తగ్గించారు. దాన్ని భీమిలి వద్ద గతంలో మలుపు తిప్పిన చోటు నుంచి 400 మీటర్లు ముందుకు తెచ్చి భీమిలి కోఆపరేటివ్ సొసైటీ స్థలానికి సమీపంలో తిప్పారు. అప్పట్లో ఆ నేత భూముల ఉత్తరం వైపుగా రోడ్డు ప్రతిపాదించారు. ఇప్పుడు దక్షిణం వైపునకు మార్చారంతే. అక్కడున్న డీపట్టా మీదుగా ఆ రోడ్డును ప్రతిపాదించే అవకాశం ఉన్నా వైకాపా నేత ఒకరు కొనుగోలు చేసినవి కావడంతో అటు వైపే చూడలేదు.

ఏయూ సెంటినరీ ఖోఖో విజేత ఏఎంఏఎల్

విజేతలతో ప్రతినిధులు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల పండగలో ఏఎంఏఎల్ కళాశాల కూడా భాగం కావడం ఆనందంగా ఉందని కళాశాల కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు (శ్రీను) అన్నారు. ఏయూ సెంటినరీ ఉత్సవాల్లో భాగంగా కళాశాలలో నిర్వహిస్తున్న ఖోఖో పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనకాపల్లి వర్తక సంఘం స్వాతంత్ర్యానికి పూర్వమే కార్పొరేట్ సామాజిక బాధ్యత స్వీకరించి క్రీడ, విద్యా రంగాల్లో విశేష కృషి చేస్తోందన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ గెల్లా జయబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, వ్యాయామ సంచాలకుడు డాక్టర్ కె.వి.ఎస్.నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతగా ఏఎంఏఎల్ కళాశాల జట్టు, ద్వితీయ స్థానంలో కొత్తవలస ప్రగతి కాలేజీ జట్టు నిలిచినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

ఖైదీల ఆహారంలో జాగ్రత్తలు అవసరం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: కారాగారంలో ఖైదీలకు అందించే ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించాలని సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) షియాజ్‌ఖాన్ సూచించారు. స్థానిక ఉప కారాగారాన్ని గురువారం సందర్శించారు. ఖైదీల గదులను పరిశీలించారు. వారితో సమావేశమై సమస్యలపై ఆరా తీశారు. ఆహార పదార్థాల తయారీ, సరుకుల నిల్వ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించారు. జైలు అధికారులు, న్యాయవాదులు వెంట ఉన్నారు.

ఆహారాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తి షియాజ్‌ఖాన్

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పింఛనుదారుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఏపీటీఎఫ్) ఆందోళనలు కొనసాగిస్తుందని సంఘ జిల్లా అధ్యక్షుడు పైలా శ్రీనివాసరావు అన్నారు. జిల్లా శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గురువారం జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వచ్చి 20 నెలలు కావస్తున్నా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కాలేదన్నారు. వేతన సవరణ సంఘాన్ని నియమించి, ఐ.ఆర్. ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘ ప్రతినిధులు సన్యాసినాయుడు, నూకేష్, శాస్త్రి, కిరీటి, రమణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

విద్యుదుత్పత్తి పునఃప్రారంభం

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్లలో సంస్థ అధికారులు విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించారు. సంస్థ ఉద్యోగులు, కార్మికులు శ్రమించి ఈ రెండు యూనిట్లలో మరమ్మతులు చేపట్టి గురువారం ఉత్పత్తిని పునఃప్రారంభించారు. ప్రస్తుతం 1, 2, 3, 4 యూనిట్లలో విద్యుదుత్పత్తి యథావిధిగా జరుగుతోంది.

వెంకన్న ఆలయంలో వేడుకగా అంకురార్పణ

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణ వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన అంకురార్పణ వేడుకగా సాగింది. అర్చకులు పుట్టమన్ను సేకరించి ఆలయంలో స్వామి, అమ్మవార్ల ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సకిలసమేతుడైన స్వామివారిని హంస వాహనంపై తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయం, పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలతో ఉపమాక దేదీప్యమానంగా వెలిగిపోతోంది. స్వామివారి అలంకరణ నిమిత్తం విశాఖకు చెందిన చిగురుపాటి శ్రీనివాసరావు, అజిత.. నక్కపల్లికి చెందిన మేడేటి శంకర్, భాగ్య దంపతులు యాలకులు, వట్టివేళ్లు, నెమలిపింఛాలతో కూడిన దండలను అర్చకులు అందించారు. వార్షిక కల్యాణ వేడుకల్లో భాగంగా ఉదయం కావిడి ఉత్సవం వేడుకగా సాగింది. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో కావిడిని తీసుకుని తిరువీధుల్లో ఊరేగించారు.

విద్యుద్దీప కాంతుల్లో ఉపమాక

ఏర్పాట్లు పరిశీలించిన అనిత

కల్యాణ వేడుకలకు తితిదే అన్ని ఏర్పాట్లు చేసింది. హోం మంత్రి వంగలపూడి అనిత రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో ఉపమాక వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు

ఎడ్లబళ్ల పోటీల విజేత అంకుపాలెం

ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న గ్రామపెద్దలు, సర్పంచి అశ్విని

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: గొర్లధర్మవరంలో గ్రామదేవత పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఎడ్లబళ్ల పోటీల్లో చోడవరం మండలం అంకుపాలెం చెందిన ఎండ్లబండి విజేతగా నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 10 ఎడ్లబళ్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.. రెండో స్థానంలో చోడవరం, మూడు, నాలుగు స్థానాల్లో అదే మండలం సింహాద్రిపురం, నరసయ్యపేటలకు చెందిన ఎడ్లబళ్లు నిలిచాయి. అయిదో స్థానంలో అనకాపల్లి మండలం కూండ్రకు చెందిన మరిడిమాంబ బండి నిలిచింది. ఈ పోటీలను చూడడానికి నియోజక వర్గ నలుమూలల నుంచి వందలాదిమంది ప్రజలు పాల్గొన్నారు. సర్పంచి గొర్లె అశ్విని, మాజీ సర్పంచి రామజోగి, నూకరాజు, నర్సింగరావు తదితరులు బహుమతి ప్రదానం, పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

పేరంటాలపాలెం చెరువు పరిశీలన

స్పందనకు వందనం

కశింకోట, న్యూస్‌టుడే: బయ్యవరం రైల్వే స్టేషన్ గూడ్స్ యార్డు ద్వారా దిగుమతి అయిన బొగ్గు యార్డును, ఆక్రమణకు గురైన పేరంటాలపాలెం చెరువును తహసీల్దార్ సీహెచ్.తిరుమలరావు గురువారం ఆర్.ఐ. రమేష్‌తో కలిసి సందర్శించారు. 'గట్టు కొట్టేశారు.. గుట్టు దాచేశారు!' అనే శీర్షికన 'ఈనాడు'లో ఇటీవల ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ స్పందించారు. ఈమేరకు బొగ్గు కాలుష్యం వల్ల గ్రామస్థులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. ప్రజల ఇబ్బందులు కలెక్టరుకు నివేదిస్తానని వారికి హామీ ఇచ్చారు. చెరువు ఆక్రమణకు గురైనట్లు గుర్తించి దాని నివేదికను అధికారులకు అందజేయనున్నట్లు తహసీల్దార్ వివరించారు.

తక్కువ ఖర్చుతో క్యాన్సర్ నిర్ధారణ!

గీతం ప్రొఫెసర్ పరిశోధనకు గుర్తింపు

డా.శాంతి లత పాండ్రంగి

ఈనాడు, విశాఖపట్నం: క్యాన్సర్‌ను వీలైనంత త్వరగా గుర్తిస్తే చికిత్స చేసేందుకు వీలుంటుంది. ఆలస్యమైతే ప్రాణానికే ప్రమాదం. క్యాన్సర్ చికిత్సతోపాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలకూ భారీగా ఖర్చవుతోంది. ఈ నేపథ్యంలో గీతం విశ్వవిద్యాలయానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా.శాంతి లత పాండ్రంగి పరిశోధన చేసి తక్కువ ఖర్చులో క్యాన్సర్ నిర్ధారణకు వీలుగా ఒక పరికరం రూపొందించారు. దీనికి 'కాన్‌డెక్ట్ డీఎక్స్'గా నామకరణం చేశారు. 2023లో పేటెంట్ వచ్చింది. ఇప్పటివరకు ఈ పరికరంతో 300 నమూనాలు విశ్లేషించారు. దీనిని మరింత అభివృద్ధి చేసి త్వరలో మార్కెట్లోకి తీసుకురానున్నారు. ఇందుకు గీతం యాజమాన్యం సహకారంతో గతేడాది జులైలో ఆమె 'ఇమ్యూసెల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్' పేరిట అంకుర సంస్థ ఏర్పాటు చేశారు. విద్యార్థుల సహకారంతో గీతం ప్రాంగణంలోనే దీన్ని నిర్వహిస్తున్నారు.

9 రకాల క్యాన్సర్లు తెలుస్తాయ్..

★ గ్లూకోమీటరు ద్వారా రక్తంలో షుగర్ స్థాయిలు పరీక్షించుకోవచ్చు. అదే మాదిరిగా క్యాన్సర్ నిర్ధారణకు అలా ఈ పరికరం అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. క్యాన్సర్ బాధితుల రక్తంలో 6 రకాల ప్రొటీన్ మార్కర్లు గుర్తించారు. వాటి ఆధారంగా ఏ క్యాన్సర్‌తో బాధపడుతున్నారో తెలుసుకోవచ్చు. ★ ముందుగా బాధితుల రక్తనమూనాలు సేకరిస్తారు. రక్తంలోని రక్తకణాలు వేరు చేసి, మిగిలిన 'సీరం'ను ఈ పరికరంలో పరీక్షిస్తారు. ఇది సమాజంలో అధికంగా ఉన్న 9 రకాల క్యాన్సర్ల గురించి సమాచారం ఇస్తుంది. రొమ్ము, గర్భాశయ ముఖద్వారం, అండాశయం, ప్రొస్టేట్, నోరు, క్లోమము, ఊపిరితిత్తులు, కాలేయం, మెదడు క్యాన్సర్ల గురించి తెలుసుకోవచ్చు.

★ ఈ పరీక్షలు ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రంలోనే చేయాలి. పరికరాన్ని పూర్తిగా అభివృద్ధి చేశాక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ★ క్యాన్సర్ ఉందో లేదో పరీక్షించుకోవాలనుకునే ఎవరికైనా ఇది ఉపయోగపడుతుంది. అర చేతిలో పట్టే పరిమాణంలో ఉండటంతో దీన్ని ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ రోగ నిర్ధారణ పరీక్షలు చేయొచ్చు.

★ ప్రైవేటు కేంద్రాల్లో ప్రస్తుతం నిర్ధారణ పరీక్షలకే భారీగా ఖర్చవుతోంది. పేదలకు అందుబాటుగా వీలైనంత తక్కువ ధరలో మార్కెట్‌లోకి దీనికి తీసుకురావాలని భావిస్తున్నారు.

పన్నులు చెల్లించకపోతే విద్యుత్తు, తాగునీరు నిలిపివేయండి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఇంటి పన్నులు చెల్లింపులో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే పంచాయతీ నుంచి అందించే తాగునీరు, విద్యుత్తు సరఫరా నిలిపివేయాలని డీడీఓ నాగలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. పెదగుమ్ములూరు, తిమ్మాపురంలో గురువారం సాయంత్రం ఇంటి పన్నుల వసూళ్ల ప్రక్రియను పరిశీలించారు. దుకాణాల నుంచి శతశాతం పన్నులు వసూలు చేయాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు నాగప్రభ, సురేష్ శ్రీను తదితరులు ఉన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డీడీఓ నాగలక్ష్మి

ప్రభుత్వ పథకాలపై పక్కాగా సర్వే

కశింకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించిన సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా అభివృద్ధి అధికారిణి మంజులవాణి ఆదేశించారు. కశింకోట పంచాయతీ కార్యాలయాన్ని గురువారం సందర్శించి అధికారులు, స్వర్ణగ్రామ-స్వర్ణవార్డు ఉద్యోగులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంటి పన్నుల బకాయిలు ఎక్కువగా పేరుకుపోయాయని వాటిని నూరుశాతం వసూలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, పంచాయతీ కార్యదర్శి జగన్మోహన్, ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ఎంపీడీవో గంటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

నేడు, రేపు ఏయూలో జాతీయ సదస్సు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : ఏయూలో నేడు, రేపు శాస్త్రీయ పరిశోధనల పురోగతిపై జాతీయ సదస్సు జరగనుందని వీసీ ఆచార్య రాజశేఖర్ తెలిపారు. ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో గురువారం జరిగిన కార్యక్రమంలో సదస్సు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... '27వ తేదీ ఉదయం 10 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో సదస్సు ప్రారంభమవుతుంది. దేశంలోని వివిధ వర్సిటీల నుంచి నిపుణులు, విద్యార్థులు హాజరవుతారు. రెండో రోజు ఏయూ పరిపాలన భవనం నుంచి సుమారు 3 వేల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తాం. ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టెస్ట్ ఫిజిక్ (మెన్) పోటీలు ఉంటాయి. వీటితో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని వీసీ పేర్కొన్నారు. ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయమోహన్ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పాల్ డగ్లస్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆచార్య సంధ్య, ఆచార్య శైలజ పాల్గొన్నారు.

28న ప్రీ ఫైనల్ ఎఫ్ఎల్ఎన్ఏటీ పరీక్ష

విశాఖపట్నం, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్షరాంధ్ర పథకం కింద వయోజనులకు నిర్వహించే ప్రీ ఫైనల్ 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్ (ఎఫ్ఎల్ఎన్ఏటీ)'ను ఈ నెల 28న జరగనుంది. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష రాయవచ్చు. అభ్యర్థులు వీలైనప్పుడు మూడు గంటలపాటు పరీక్ష రాయాల్సి ఉంటుంది. ఉపాధ్యాయులు అదే రోజు మూల్యాంకనం పూర్తి చేసి, ఫలితాలను అక్షరాంధ్ర యాప్‌లో నమోదు చేస్తారు. 15 ఏళ్లకు పైబడి, అధికారిక విద్యకు దూరమైన వయోజనులకు చదువు, లెక్కలు, జీవన నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

పోలియోరహిత సమాజానికి కృషి

సైకిల్ యాత్రికులకు స్వాగతం పలుకుతున్న రోటరీ సభ్యులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజానికి కృషి చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ కల్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. పోలియో నిర్మూలనకు రోటరీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న ఇచ్ఛాపురం నుంచి సైకిల్ యాత్ర మొదలుపెట్టారు. సైకిల్ యాత్ర గురువారం అనకాపల్లి సుంకరమెట్టకు చేరుకుంది. అనకాపల్లి క్లబ్ సభ్యులంతా ఘన స్వాగతం పలికారు. అనకాపల్లి రోటరీక్లబ్ తరపున పోలియో నిర్మూలనకు రూ. 1.50 లక్షలు విరాళంగా అందజేశారు. క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రకాశరావు, కోశాధికారి సర్వారావు, ప్రోగ్రాం ఛైర్మన్ బుద్ధ సత్యనారాయణ, సానా త్రినాథ్, సభ్యులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ రగ్బీ పోటీలకు ఎలమంచిలి విద్యార్థిని

ఎలమంచిలి, న్యూస్‌టుడే: చెన్నైలో జరిగిన సౌత్ జోన్ రగ్బీ పోటీలకు ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని **బొడ్డు కుసుమ** ఎంపికైందని ప్రిన్సిపల్ చంద్రశేఖర్ చెప్పారు. ఏపీ టీమ్‌కి కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఆమెకు దక్కిందన్నారు. బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుసుమ రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరచి సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైంది. ఏపీ జట్టుకు కెప్టెన్‌గా అవకాశం దక్కిన ఆమెను ప్రిన్సిపల్‌తోపాటు అధ్యాపకులు అభినందించారు.

దేహదారుఢ్య పోటీల్లో అనకాపల్లి యువకుల సత్తా

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన బాడీ బిల్డర్లు ఈనెల 22, 23 తేదీల్లో కాకినాడ, విశాఖపట్నంలలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్రా పోటీల్లో సత్తా చాటి పతకాలు సొంతం చేసుకున్నారు. కాకినాడలో పినపోతుల సంతోష్ ప్రథమ స్థానం, విశాఖపట్నంలో పి.ప్రసాద్ ద్వితీయ స్థానం సాధించారు. స్థానిక జిమ్ ఆవరణలో గురువారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విజేతలను సత్కరించారు.

పతకాలు సాధించిన బాడీ బిల్డర్లతో జిమ్ ఛైర్మన్ గంగాధర్, సభ్యులు

షార్ట్ సర్క్యూట్‌తో స్కూటీ దగ్ధం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం బస్టాండ్ ఆవరణలో నిలిపి ఉంచిన స్కూటీ దగ్ధమైంది. అయ్యన్నకాలనీకి చెందిన గాడి వెంకటరమణ గురువారం సాయంత్రం బస్టాండ్‌కు వచ్చారు. స్కూటీని ఆవరణలోని చెట్ల కింద నిలిపి బయటకు వెళ్లారు. కొద్దిసేపటికే మంటలు రావడంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని అదుపులోకి తెచ్చారు. అప్పటికే స్కూటీ కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం చోటుచేసుకుందని అగ్నిమాపక అధికారి పీపీ స్వామి చెప్పారు.

జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం

ప్రమాదానికి గురైన లారీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన ఓ ప్రమాదంలో ట్రాఫిక్ అవాంతరాలు తలెత్తాయి. తుని నుంచి విశాఖ మార్గంలో వెళుతున్న ఓ లారీ ఉపమాక రోడ్డు కూడలిలో మరో వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో ఎవరికీ ఏమీ కానప్పటికి లారీలో సాంకేతిక సమస్య తలెత్తి ఆగిపోయింది. కూడలి, అందునా కల్యాణ వేడుకలకు వెళ్లే మార్గం కావడంతో వచ్చిపోయే వాహనాల కారణంగా రెండు మార్గాల్లో దాదాపు అరగంట పాటు వాహనాలు బారులు తీరాయి. పోలీసులు, హైవే నిర్వాహకులు కలిసి లారీని అక్కడి నుంచి తీయించారు. తర్వాత యథావిధిగా రాకపోకలు సాగాయి.

నాలుగు లాట్ల కలప విక్రయం

కొయ్యూరు, న్యూస్‌టుడే: చీడిపాలెం పంచాయతీ కాకరపాడు ఐటీడీఏ కాలనీ అటవీ కలప డిపోలోని దుంగలను పెదవలస ఇన్‌ఛార్జి అటవీ రేంజ్ అధికారిణి జె.ప్రశాంతికుమారి గురువారం వేలంలో విక్రయించారు. మద్ది, గనరి రకాలకు చెందిన నాలుగు లాట్లకు రూ.43,600 ధర పలికింది. ప్రతి నెలా 26న వేలంలో మారుజాతి దుంగలను విక్రయిస్తామని ఆమె చెప్పారు.

తూకాల్లో మోసం.. 14 మందిపై కేసులు

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: గుత్తులపుట్టు సంతలో తూనికలు కొలతల శాఖ అసిస్టెంట్ కంట్రోలర్ (గాజువాక) రాజేష్ సిబ్బందితో గురువారం తనిఖీలు చేపట్టారు. క్రయవిక్రయాలను నిశితంగా పరిశీలించారు. తూకాల్లో మోసాలకు పాల్పడుతున్న 14 మంది వ్యాపారులపై కేసులు నమోదు చేశారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరకు తాగునీటి సీసాలను విక్రయిస్తున్న ఏడుగుర్ని గుర్తించి కేసులు నమోదు చేసినట్లు ఇన్‌స్పెక్టర్ దామోదర నాయుడు చెప్పారు. పాడేరు ఇన్‌స్పెక్టర్ అనూరాధ సిబ్బంది పాల్గొన్నారు.

గుత్తులపుట్టు వారపు సంతలో ఎలక్ట్రానిక్ కాటాలను పరిశీలిస్తున్న అధికారులు

కొలిక్కిరాని సోలార్ ప్లాంటు భూసేకరణ

బైలపూడిలో తహసీల్దార్‌తో మాట్లాడుతున్న రైతులు

చీడికాడ, న్యూస్‌టుడే: సోలార్ ప్లాంటు ఏర్పాటుకు భూసేకణ కొలిక్కి రాలేదు. చీడికాడ మండలం జి.కొత్తపల్లి, అడవి అగ్రహారం, చినగోగాడ, బైలపూడి సరిహద్దు గ్రామాల్లోని డీఫాం భూముల్లో సోలార్ ప్లాంటు నిర్మాణానికి 120 ఎకరాలను సేకరిస్తున్నారు. దీనిపై రైతులతో రెవెన్యూ శాఖ సమావేశాలను నిర్వహిస్తోంది. గురువారం మధ్యాహ్నం బైలపూడిలో మరోసారి తహసీల్దార్ కిశోర్‌లింకన్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కాస్త గందరగోళానికి దారితీసింది. పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్నామని రైతులు అధికారులతో చెప్పారు. రైతులు భారీగా తరలిరావడంతో గ్రామ సచివాలయం వద్ద గందరగోళం నెలకొంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సర్ది చెప్పారు. భూసేకరణపై అధికారుల నుంచి రైతులకు స్పష్టమైన హామీ రాలేదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

ఉద్యాన పంటల సాగుకు రాయితీలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారిణి ఎం.సాయిప్రియ కోరారు. జీడిమామిడి, కొబ్బరి తోటల యాజమాన్యంపై రాంబిల్లిలో గురువారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొబ్బరి తోటలను ఆశించే కొమ్ము పురుగు, తెల్లదోమ, బంక తెగులు నుంచి కాపాడుకోవడానికి సస్యరక్షణ చర్యలను సూచించారు. ఉద్యాన అధికారిణి సాయిప్రియ, బీసీటీ-కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ రైతులతో కలిసి కొబ్బరి తోటలను క్షేత్రస్థాయి పరిశీలించారు. జీడి మామిడి తోటలో తేయాకు దోమ ప్రారంభ దశలో ఉన్నందున పూత, పిందె దశలో పిచికారీ చేయాల్సిన మందుల గురించి తెలిపారు. అభ్యుదయ రైతులు, వ్యవసాయ సహాయకులు అనిల్, కిషోర్, రైతులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై కొబ్బరి రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

ఫొటో సరదా ప్రాణం తీసింది

విశాఖపట్నం, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్‌లో అలల మధ్య రాళ్లపై ఫొటో దిగాలనే ఉత్సాహం ఓ నిండు ప్రాణాన్ని బలితీసుకుంది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాజ్‌నంద్‌గావ్ ప్రాంతానికి చెందిన స్వప్నిల్‌చౌహాన్(26) ముగ్గురు స్నేహితులతో కలిసి విహారయాత్ర కోసం నగరానికి వచ్చారు. గురువారం సాయంత్రం రుషికొండ బీచ్ వద్ద తీరంలో స్నానాలు చేస్తూ సరదాగా గడిపారు. సమీపంలోని బేపార్క్ బీచ్ వద్ద సినిమా షూటింగ్ జరుగుతుందని వెళ్లి అక్కడికి సమీపంలో అలల మధ్య రాళ్లను చూసి ఫొటోలు దిగేందుకు వెళ్లారు. రాళ్ల అంచులపై నిలబడి ఒక్కొక్కరు చిత్రాలు దిగుతున్నారు. ఈ సందర్భంలో పెద్ద కెరటం ఎగిసి పడటంతో స్వప్నిల్‌చౌహాన్ కాలు జారి నీటిలో పడిపోయాడు. దీంతో స్నేహితులు కేకలు వేయడంతో దగ్గరలో ఉన్న మెరైన్ సీఐ, లైఫ్‌గార్డులు అక్కడికి చేరుకుని యువకుడిని బయటకు తీశారు. తీరానికి చేర్చే సమయానికి అతను అపస్మారక స్థితిలో ఉండటంతో 108కి ఫోన్ చేసి సమాచారం అందించారు. ఈలోగా అక్కడ పర్యటనకు వచ్చిన యువ మహిళా వైద్యురాలు, మెరైన్ సీఐ ఇద్దరు సీపీఆర్ చేసి కాపాడేందుకు ప్రయత్నించారు. కాసేపటికి 108 వైద్య సిబ్బంది అక్కడికి చేరుకుని యువకుడు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. కళ్లముందే ప్రాణ స్నేహితుడు విగతజీవిగా పడి ఉండటంతో మిత్రులు గుండెలవిసేలా రోదించారు.

కుక్కల దాడిలో అడవి పిల్లి మృతి

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రివాడ సమీపంలో అడవి పిల్లి (సర్వల్ క్యాట్)ని వీధి కుక్కలు పొట్టన పెట్టుకున్నాయి. గురువారం ఉదయం ఈ ఘటన చోటు చేసుకుంది. గ్రామానికి సమీపంలోకి ఈ పిల్లి రాగా కుక్కలు వెంబడించి దాడి చేశాయి. స్థానికులు అందించిన సమాచారంతో పెదవలస ఇన్‌ఛార్జి రేంజ్ అధికారిణి జె.ప్రశాంతికుమారి, స్థానిక ఎఫ్ఎస్‌వో శ్రీరాములు, సిబ్బంది అక్కడకు చేరుకుని వివరాలు సేకరించారు. అనంతరం గొయ్యి తవ్వి ఖననం చేశారు.

పురుగు మందు తాగి బలవన్మరణం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: వేములపూడికి చెందిన కొల్లు బుచ్చయ్య (50) పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామీణ ఎస్సై రాజారావు తెలిపిన వివరాల ప్రకారం అవివాహితుడైన బుచ్చయ్య వదిన ఇంట్లో ఉంటున్నాడు. ఉదయం నోటి వెంట నురగ వస్తుండటం గమనించిన వదిన లక్ష్మి వరసకు కుమారుడయ్యే వెంకట సత్యంకు ఫోన్ చేసి చెప్పారు. ఆయన వచ్చి అంబులెన్స్‌లో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. మెరుగైన వైద్యం కోసం ఇక్కడి నుంచి విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 11 గంటల సమయంలో బుచ్చయ్య మరణించాడు. కడుపునొప్పి తాళలేక పురుగు మందు తాగి ఉండవచ్చని సత్యం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	135	125
లైవ్	162	145
డ్రెస్డ్	235	260
స్కిన్‌లెస్	267	270

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

పాడేరు: 89853 66570 | అరకులోయ: 63034 86346 | చింతపల్లి: 94404 07658

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: డుంబ్రిగుడ గ్రామంలో కళాశాలకు వెళ్లే వీధిలోవ్వ సమీపంలో రక్షిత తాగునీటి గొట్టాల నుంచి నీరు లీకవుతోంది. రోజూ వేలాది లీటర్ల నీరు వృథాగా పోతోంది. - సూర్యప్రకాశ్, స్థానికుడు, ✓: సిబ్బందిని పంపించి రెండు రోజుల్లో మరమ్మతు చేయిస్తాం. - గౌతమి, పంచాయతీ కార్యదర్శి

స్పందనకు వందనం

అరకులోయ, న్యూస్‌టుడే: అరకులోయ ప్రాంతీయ వైద్యశాల వెనుక భాగాన పేరుకుపోయిన చెత్తను తొలగించారు. 'ఈనాడు'లో గురువారం 'మేమున్నాం.. మీకు తోడుగా' శీర్షిక ప్రచురితమైన వార్తకి ఎంపీడీఓ లవరాజు స్పందించారు. పంచాయతీ పారిశుద్ధ్య సిబ్బంది ఆధ్వర్యంలో చెత్తని తొలగించి సమస్యని పరిష్కరించారు.

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: కుమడ గ్రామంలో సచివాలయ భవన నిర్మాణం పూర్తి చేయక పంచాయతీ ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిర్మాణం పూర్తి చేస్తే 18 గ్రామాల ప్రజలకు సేవలు సులభతరమవుతాయి. - తిరుపతి, కుమడ

గ్రామ ✓: గ్రామ సచివాలయ భవనాల నిర్మాణాలు పూర్తి చేసేందుకు నిధుల కేటాయింపులకు ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదలైతే నిర్మాణాలు పూర్తి చేస్తాం. - ధర్మరాజు, ఎంపీడీఓ, ముంచంగిపుట్టు.

కుమ్మరిపుట్టు... చేరేదెట్టా...!

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: సుజనకోట పంచాయతీ కుమ్మరిపుట్టు గ్రామానికి రహదారి సదుపాయం లేక గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. మత్స్యగెడ్డ పరివాహకంలో ఉన్న ఈ గ్రామంలో వంద కుటుంబాలు నివసిస్తున్నాయి. వారిలో 80 శాతం మంది మట్టితో కుండలు, ఇతర పాత్రలు తయారు చేసి వారపు సంతల్లో విక్రయించి జీవనం సాగిస్తున్నారు. వీరంతా మత్స్యగెడ్డపై నాటు పడవలపై ప్రయాణం సాగిస్తున్నారు. తాము తయారు చేసిన కుండలు, ఇతర వ్యవసాయోత్పత్తులను సైతం పడవపై ఒడ్డుకు చేర్చి వారపు సంతలకు తరలించి విక్రయిస్తారు. పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులకు పడవే ఆధారం. తాడు ఆధారంగా నడిపే ఈ పడవ ప్రయాణం ప్రమాదమని తెలిసినా రాకపోకలు తప్పటం లేదని వీరంతా ఆందోళన చెందుతున్నారు.

పడవపై కళాశాలకు వెళ్తున్న విద్యార్థులు

ప్రమాదాలు జరిగినా కానరాని స్పందన

కుమ్మరిపుట్టు గ్రామ సమీపంలో మత్స్యగెడ్డపై ఏటా ప్రమాదాలు జరిగి గిరిజనులు మృత్యువాత పడుతున్నారు. గెడ్డపై వంతెన నిర్మించడంలేదు. గతంలో కుమ్మరిపుట్టు గ్రామానికి చెందిన ఎనిమిది మంది పిల్లలు మత్స్యగెడ్డలో చనిపోయారు. పాఠశాలకు వెళ్తున్న ఉపాధ్యాయుడు పడవ మునిగి మృతి చెందారు. నీటి కోసం గెడ్డకు వెళ్లి ప్రమాదవశాత్తు ఓ మహిళ గెడ్డలో ప్రాణాలు విడిచింది. ఇలా.. ఏటా ప్రమాదాలు జరుగుతున్నా అధికారులు చేపట్టిన చర్యలు కనిపించడంలేదు. విశాఖ జిల్లా పరిధిలో ఉన్నప్పుడు కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీఓ గ్రామాన్ని సందర్శించారు. వంతెన నిర్మాణానికి హామీ ఇచ్చారు కాని కార్యరూపం దాల్చలేదు. ప్రజాప్రతినిధులు ఇచ్చిన హామీలు సైతం అమలు కాలేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దశమారని రహదారులు

సుజనకోట పంచాయతీలో ఉన్న కుమ్మరిపుట్టు గ్రామానికి మూడు మార్గాలు ఉన్నాయి. మొదటిది మత్స్యగెడ్డ ప్రయాణం కాగా, సుజనకోట నుంచి కుమ్మరిపుట్టు వరకు మరో మార్గం ఉంది. మూడు కి.మీ. మేర పొడవున్న ఆ రోడ్డు నిర్మాణం చేపట్టక గుంతలతో నిండిన మట్టి రోడ్డుపై కనీసం వాహనాలు తిరగటం లేదు. తలారిపుట్టు నుంచి కుమ్మరిపుట్టు వరకు మరో రహదారి ఉంది. ఆ మార్గంలో గ్రామం వరకు తారురోడ్డు నిర్మిస్తామని ఐదేళ్ల క్రితం కంకరపోసి రోడ్డు నిర్మించకుండా వదిలేశారు. గ్రామానికి రోడ్డు సదుపాయం సమకూరక నాటుపడవ ప్రయాణం సాగిస్తున్నామని, రహదారులు నిర్మించి రవాణా సేవలు విస్తరించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

వారపు సంతలో దేశీయ పసుపును పరిశీలిస్తున్న పర్యాటకులు

సంతలో ఇటలీ పర్యాటకుల సందడి

ముంచంగిపుట్టు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆంధ్రా-ఒడిశా సరిహద్దులోని ఒనకఢిల్లీ వారపు సంతలో గురువారం ఇటలీకి చెందిన విదేశీ పర్యాటకులు పెద్ద సంఖ్యలో వచ్చారు. ఏటా శీతాకాలం నుంచి వేసవి ప్రారంభం వరకు విదేశీ పర్యాటకుల తాకిడి ఉంటుంది. ఈ నేపథ్యంలో గురువారం ఇటలీ నుంచి దాదాపు 40 వరకు పర్యాటకులు సంతను సందర్శించారు. ఇక్కడి గిరిజనుల కట్టుబాట్లు, సంతకు వచ్చిన సరకులను ఆసక్తిగా చూశారు.

సమస్యల వలయంలో సరస్వతీ నిలయాలు

గిరిజన ప్రాంతంలో మౌలిక వసతుల్లేక చదువులు కొనసాగించేందుకు బాలలకు ఇబ్బందులు తప్పడం లేదు. పాఠశాలలకు భవనాలు లేక పాకలు, షెడ్లు, ప్రార్థన మందిరాల్లో తరగతులు నిర్వహిస్తున్నారు. డుంబ్రిగుడ మండలం సొవ్వా, గసబ పంచాయతీల్లోని ప్రాథమిక పాఠశాలలకు భవనాల్లేవు. మాలింగవలసలో 20 మంది విద్యార్థులు ఉండగా.. గ్రామస్థులు శ్రమదానంతో రేకుల షెడ్డు ఏర్పాటు చేయడంతో అందులో చదువుకుంటున్నారు. సిమిలిగుడలో 25 మంది విద్యార్థులు ఉన్నారు. ఇక్కడ ప్రార్థనా మందిరాన్ని తరగతి గదిగా చేసుకుని వారికి పాఠాలు చెబుతున్నారు. ప్రభుత్వం స్పందించి పాఠశాలలకు భవన నిర్మాణాలు చేపట్టాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, డుంబ్రిగుడ

మాలింగవలసలో షెడ్డే తరగతి గది

తుప్పలు.. తప్పని తిప్పలు

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: లివిటిపుట్టు కూడలి నుంచి అరమ వరకు చేరే రోడ్డులో రోడ్డుకు ఇరువైపులా తుప్పలు పెరిగిపోయాయి. ఈ రోడ్డు మీదుగా 26 గ్రామాల గిరిజనులు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. ప్రధాన రోడ్డు కావడంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇరువైపులా ఏపుగా పెరిగిన తుప్పలతో ప్రయాణానికి ఇబ్బందులు పడుతున్నామని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎదురెదురుగా వస్తున్న వాహనాలు తప్పించుకునే మార్గం లేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని వాహన చోదకులు ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తుప్పలు తొలగించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని గిరిజనులు కోరుతున్నారు.

అరమ రోడ్డులో పెరిగిన తుప్పలు

చేతిలో ఇమిడే ఎక్స్‌రే యంత్రం

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: టీబీ రోగులకు మెరుగైన వైద్య సేవలందించేందుకు హ్యాండ్ ఎక్స్‌రే యంత్రం అందుబాటులోకి వచ్చిందని చింతపల్లి ప్రాంతీయ ఆసుపత్రి సూపరింటెండెంట్, డీసీహెచ్ఎస్ నీలవేణి చెప్పారు. దీని వినియోగంపై వైద్య సిబ్బందికి గురువారం అవగాహన కల్పించారు. మారుమూలనున్న బలపం, అంజలి శనివారం, కోరుకొండ, తమ్మంగుల తదితర గ్రామాలకు తీసుకువెళ్లి అక్కడే గిరిజనులకు ఎక్స్‌రే తీయవచ్చన్నారు. టీబీ సూపర్‌వైజర్ ప్రసాద్, గౌరి, సాయిబాబా, శేషు పాల్గొన్నారు.

వైద్య సిబ్బందికి అవగాహన కల్పిస్తున్న డీసీహెచ్ఎస్ నీలవేణి

ఎండెక్కినా.. తొలగని మంచు

చలి తగ్గి ఎండలు మండుతున్నా మన్యంలో ఉదయం 9 గంటల వరకు మంచు తెరలు తొలగడం లేదు. వాతావరణంలో చోటుచేసుకున్న మార్పుల కారణంగా రెండు రోజులుగా ఈదురుగాలులతో వర్షం కురుస్తోంది. పాడేరు పట్టణ పరిసరాల్లో గురువారం ఉదయం దట్టంగా మంచు కురిసింది. - న్యూస్‌టుడే, పాడేరు పట్టణం

అ వీ ఇ వీ

స్వచ్ఛమైన పాలు విక్రయించండి

సీలేరు, న్యూస్‌టుడే: సీలేరులో పాల విక్రయాలను పంచాయతీ కార్యదర్శి పరుశురామ్, సర్పంచి దుర్గో, సచివాలయ సిబ్బంది గురువారం తనిఖీ చేశారు. రాజమహేంద్రవరంలో కల్తీ పాలు తాగి మరణాలు చోటుచేసుకున్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాలతో యంత్రాంగం కదిలింది. స్థానికంగా పాలు విక్రయించే వారి ఇళ్లకు వెళ్లి మాట్లాడారు. కల్తీకి పాల్పడితే కేసులు నమోదు చేస్తామని, ప్రజలకు స్వచ్ఛమైన పాలు అందించాలని సూచించారు. సచివాలయ ఇంజినీరింగ్ సహాయకుడు రాంబాబు పాల్గొన్నారు.

వంద మందికి క్యాన్సర్ పరీక్షలు

అరకులోయ, న్యూస్‌టుడే: మెడికవర్ - ఈస్ట్ కోస్ట్ రైల్వే ఆధ్వర్యంలో అరకు రైల్వే ఆసుపత్రి ఆవరణలో గురువారం క్యాన్సర్ వైద్య శిబిరం ఏర్పాటైంది. ఈ శిబిరంలో వంద మందికి క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేసినట్లు వైద్య నిపుణులు సాంబశివరావు చెప్పారు. గుట్కా, పొగాకు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. ప్రాథమిక దశలో గుర్తిస్తే క్యాన్సర్‌ను నయం చేయవచ్చన్నారు. తొమ్మిదేళ్ల నుంచి 25 ఏళ్ల లోపు మహిళలకు గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ బారిన పడకుండా ఉండేందుకు టీకా అందుబాటులో ఉందన్నారు.

బూత్ పరిశీలకురాలిగా నాగమణి

సీలేరు, న్యూస్‌టుడే: చింతపల్లి మండలంలో తెదేపా బూత్ పరిశీలకురాలిగా పసుపులేటి నాగమణి నియమితులయ్యారు. ప్రస్తుతం ఆమె గూడెంకొత్తవీధి ఎంపీటీసీ సభ్యురాలిగా ఉన్నారు. అధిష్ఠానం నుంచి నియామక పత్రాన్ని ఆ పార్టీ మండల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు గురువారం అందజేశారు.

తపాలా కార్యాలయంలో ఆధార్ సేవలు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: తపాలా కార్యాలయంలో ఆధార్ సేవలు అందుబాటులోకి వచ్చాయని పోస్ట్‌మాస్టర్ వెంకట నరసింహారావు చెప్పారు. స్థానిక పోస్టాఫీసులో గురువారం ఆధార్ సేవలను ప్రారంభించారు. చిన్నారులకు కొత్తగా ఆధార్ నమోదు, చిరునామాలో మార్పులు చేయించుకోవచ్చన్నారు.

వివాదరహితంగా భూసమస్యల పరిష్కారం

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: భూసంబంధ సమస్యలను వివాదరహితంగా పరిష్కరించుకోవాలని తహసీల్దారు అన్నాజీరావు సూచించారు. రెవెన్యూ కార్యాలయంలో గురువారం కమిటీ సమావేశం జరిగింది. లక్కవరపేట, శాండికోరి గ్రామాల్లో తలెత్తిన భూవివాదాలపై చర్చించి పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ఎంపీడీఓ రమణబాబు, సీఐ సుధాకర్ పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో మెహర్‌బాబా జయంతి

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: అవతార్ మెహర్‌బాబా 132వ జయంతి వేడుకలు చింతపల్లిలో గురువారం ఘనంగా జరిగాయి. ఆలయం వద్ద మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన చేశారు. భేతాళుడు, రమేష్, ముత్యాలరావు, శెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

అక్షరాంధ్రకు అందరి సహకారం

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: అక్షర ఆంధ్ర కార్యక్రమం విజయవంతం చేసేందుకు అందరూ సహకరించాలని ఎంపీడీఓ ధర్మారావు అన్నారు. అక్షర ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 28న వయోజన విద్యపై ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 23 పంచాయతీల్లో పదివేల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. వయోజన విద్య జిల్లా సమన్వయకర్త గంగన్న పడాల్ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలోని పాఠశాలలో పరీక్ష జరుగుతుందని ఉదయం తొమ్మిది నుంచి సాయంత్రం అయిదు గంటల వరకు పరీక్ష నిర్వహిస్తారన్నారు. వీబీజీ రామ్‌జీ పథకంలో వంద మంది వాలంటీర్లు దత్తత తీసుకున్న నిరక్షరాస్యులైన వెయ్యి మందికి వయోజన విద్యపై ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తున్నామని ఏపీఓ వెంకటేశ్వర్లు తెలిపారు.

ముంచంగిపుట్టులో నిరక్షరాస్యుల వివరాలు నమోదు చేస్తున్న వాలంటీర్లు

సుగంధద్రవ్య పంటల సాగుతో గుర్తింపు

చింతపల్లి, న్యూస్‌టుడే: గిరిజన ప్రాంతంలో నెలకొన్న భిన్న వాతావరణ పరిస్థితుల్లో అన్ని రకాల సుగంధద్రవ్య పంటలను సాగు చేయవచ్చని చింతపల్లి ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం ఏడీఆర్ డాక్టర్ అప్పలస్వామి చెప్పారు. సుగంధ ద్రవ్య బోర్డు 39వ వార్షికోత్సవం సందర్భంగా స్థానిక ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానంలో గురువారం సుగంధ బోర్డు అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. దేశీయ విధానంలో గిరి రైతులు పండించే మిరియాలు, పసుపు, అల్లం, పిప్పలి వంటివన్నీ సుగంధ ద్రవ్య పంటలేనన్నారు. వీటికి దేశీయంగానే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మంచి గుర్తింపు, ఆదరణ ఉందన్నారు. లాభసాటి పంటలను ఎగుమతులకు వీలుగా సాగు చేయాలని సూచించారు. సుగంధ ద్రవ్యబోర్డు ప్రాంతీయ అధికారిణి కల్యాణి మాట్లాడుతూ.. సుగంధ ద్రవ్య పంటలను సాగు చేసే రైతులకు 75 శాతం, రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు 90 శాతం రాయితీపై యంత్రాలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. వీటిలో పసుపు, అల్లం, మిరియాలు, చింతపండు వంటివి శుభ్రపరిచే యంత్రాలు ఉన్నాయన్నారు.

రాయితీపై అందించే యంత్రం

మోదాపల్లి.. ఊరంతా తోటలు

ఏజెన్సీలో కాఫీ పంట అంటే ఏంటో గిరిజన రైతులకు అంతంతమాత్రమే తెలిసిన రోజులవి. కేంద్ర కాఫీ బోర్డు ఆధ్వర్యంలో మినుములూరు, ఆర్వీనగర్ గ్రామాల్లో కాఫీ సాగు పరిశీలన కేంద్రాలు ఉండేవి. సాగు విస్తరణ అప్పట్లో పదుల ఎకరాల్లోనే ఉండేది. ప్రస్తుతం రెండు లక్షల ఎకరాల్లో కాఫీ సాగవుతోంది. మూడున్నర దశాబ్దాల కిందట నాటి ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు మోదాపల్లి గ్రామాన్ని సందర్శించారు. అప్పటివరకు వరి మాత్రమే పండించే రైతులకు ఎన్టీఆర్ కాఫీ మొక్కలు పంపిణీ చేశారు. నాడు 20 కుటుంబాలే గ్రామంలో ఉండేవి. కాఫీ సాగు చేసేందుకు ప్రతి కుటుంబానికి ఎకరా చొప్పున ప్రభుత్వం భూమిని కేటాయించింది. ప్రభుత్వం, అధికారుల నుంచి అందుతున్న ప్రోత్సాహాన్ని సద్వినియోగం చేసుకుని మోదాపల్లి రైతులు కాఫీ తోటలను జీవనాధారంగా చేసుకున్నారు. అప్పట్లో ఎంపిక చేసిన రైతులకు సాగులో మెలకువలు నేర్పేందుకు బెంగళూరులో శిక్షణ ఇప్పించారు. ప్రస్తుతం మోదాపల్లిలో 63 కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. జనాభా 200 మంది వరకు ఉంటారు. ఒక్కో రైతు సగటున నాలుగు నుంచి ఐదు ఎకరాల్లో కాఫీ పండిస్తున్నారు. అంతర పంటగా మిరియాలు సాగు చేస్తున్నారు. - న్యూస్‌టుడే, పాడేరు పట్టణం

మత్తు జోలికి పోవద్దు

అరకులోయ పట్టణం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే భవిష్యత్తు బంగారుమయం అవుతుందని సామాజిక, పర్యావరణ వేత్త, న్యాయవాది రామకృష్ణ విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణతో ముందుకు సాగాలన్నారు. కేంద్ర యువజన సర్వీసులు, క్రీడల మంత్రిత్వ శాఖ పరిధిలోని మై భారత్ ఆధ్వర్యంలో అరకులోయ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యువ కనెక్ట్ ముఖాముఖి కార్యక్రమం గురువారం ఏర్పాటైంది. ఎన్‌యూజే జర్నలిజం స్కూల్ ఛైర్మన్ నాగేశ్వరరావు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం అధికారులు విజయలక్ష్మి, నాగబాబు, అనితకుమారి పాల్గొన్నారు.

నాటుసారా, గంజాయి విక్రయాలు నేరం

హుకుంపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో నాటు సారా, గంజాయి విక్రయాలు నేరమని హుకుంపేట సీఐ సన్యాసినాయుడు పేర్కొన్నారు. మండలంలో కార్డన్ సెర్చ్ ఆపరేషన్‌లో భాగంగా దాలిగుమ్మడి గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో నాటుసారా, గంజాయి విక్రయించిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని వివరించారు. ముఖ్యంగా గ్రామానికి గుర్తు తెలియని వ్యక్తులు వస్తే వెంటనే సమాచారం అందించాలని కోరారు. యువకులు గ్రామాభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఎంపీటీసీ సభ్యురాలు రమ, అనిల్, పోలీసులు నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు 35 మంది ఎంపిక

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో 35 మంది విద్యార్థినులు సంతూర్ స్కాలర్‌షిప్ ప్రోగ్రాంకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ డాక్టర్ సుధ చెప్పారు. ఒక్కో విద్యార్థినికి ఏడాదికి రూ.30 వేల చొప్పున ఉపకార వేతనం అందుతుందన్నారు. శ్రీవాసవి వన్ రూపీ ఫౌండేషన్ ఫర్ ఎడ్యుకేషన్ వ్యవస్థాపకులు గ్రంధి రమణబాబు, సహ వ్యవస్థాపకులు సత్తుపల్లి శ్రావణ్‌కుమార్ ప్రోత్సాహంతో విద్యార్థినులు ఉపకార వేతనాలకు దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. అధ్యాపకులతో కలిసి విద్యార్థినులను అభినందించారు.

ఎంపికైన విద్యార్థినులతో ప్రిన్సిపల్ సుధ

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: పెదగుడ పంచాయతీ గత్తుమలడ గ్రామంలో రాధాకృష్ణుల విగ్రహ ప్రతిష్ఠ గురువారం ఘనంగా జరిగింది. సర్పంచి బాబూరావు, విగ్రహదాతలు మత్స్యరాజు, సుందరమ్మ దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసంతర్పణ నిర్వహించారు.

సీతారాముల విగ్రహాలు

సీలేరు, న్యూస్‌టుడే: గుంటవాడలో నూతనంగా నిర్మించిన బాలరామలింగేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠోత్సవాలు వైభవంగా జరిగాయి. వేదపండితులు దామోదర్ స్వామి, రామాచారి పర్యవేక్షణలో గణపతి పూజ, అఖండ దీపారాధన అనంతరం వినాయకుడు, కుమారస్వామి, నందీశ్వరుడు, శివలింగం, పార్వతీదేవి, ఆలయం వెలుపల ఆంజనేయస్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. విగ్రహదాతలు, పలువురు దంపతులు పూజలు చేశారు. ఆలయ ప్రాంగణంలో అన్నదానం జరిగింది.

బాలరామలింగేశ్వరస్వామి ఆలయానికి విగ్రహాలను అందజేసిన దాతలు, పురోహితులు

కొయ్యూరు, న్యూస్‌టుడే: మర్రివాడలో నూతనంగా నిర్మించిన రామాలయంలో సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ గురువారం ఘనంగా జరిగింది. ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. కోలాటం, భజనలు ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం అన్నసంతర్పణ కొనసాగింది.

ముక్కోటి ఏకాదశి జాతరకు ముస్తాబు

పెదబయలు, న్యూస్‌టుడే: పెదబయలులో వెలసిన భీమలింగేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా శుక్రవారం జాతర జరగనుంది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఆలయానికి చేసిన విద్యుద్దీపాల అలంకరణ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెల్లవారుజాము నుంచి ఆలయంలో అభిషేకాలు, రాత్రికి సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయని ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

ఘనంగా గజ్జెల పూజా మహోత్సవం

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: గిరి కైలాస్ క్షేత్రంలో కొలువుదీరిన ఉమానీలకంఠేశ్వరుని సన్నిధిలో గురువారం గజ్జెల పూజా మహోత్సవం ఘనంగా జరిగింది. ఆలయ ధర్మకర్త మండలి సభ్యులు కొట్టగుళ్లి రమాదేవి, చైతన్య ప్రభు ఏర్పాట్లను పర్యవేక్షించారు. కూచిపూడి, భరతనాట్యం నేర్చుకుంటున్న చిన్నారులకు గజ్జెల పూజ నిర్వహించారు. ప్రధాన అర్చకులు సీతారామశాస్త్రి, ఆలయ ప్రధాన కార్యదర్శి వెంకటరత్నం, గిరిజన ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి శేషాద్రి, కొండలరావు, బాబూరావు, నిర్మల పాల్గొన్నారు.

వేడుకలో చిన్నారులు

బాల్యవివాహాల నిర్మూలన అందరి బాధ్యత

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: చిన్న వయసులో పెళ్లిళ్లు చేయడం నేరమని, బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యతని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాజేశ్వరి చెప్పారు. వనుగుమ్మ, అసరాడ గ్రామాల్లో సీడీపీఓ విమలకుమారితో కలిసి గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానికులకు అవగాహన కల్పించారు. అనంతరం వారితో ప్రతిజ్ఞ చేయించారు. సీఐటీయూ కార్యదర్శి శంకరరావు తదితరులు పాల్గొన్నారు.

అసరాడలో ప్రతిజ్ఞ చేస్తున్న అంగన్‌వాడీ కార్యకర్తలు, గ్రామస్థులు

అందుబాటులో ఉంటూ మెరుగ్గా సేవలు

హుకుంపేట, న్యూస్‌టుడే: సచివాలయ సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందించాలని ఆర్టీసీ రీజియన్ ఛైర్మన్ దొన్నుదొర సూచించారు. సంతారి పంచాయతీ కేంద్రంలో సచివాలయాన్ని గురువారం సందర్శించి సేవలపై ఆరాతీశారు. సమయపాలన పాటించడంతోపాటు ప్రభుత్వం అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అర్హులందరికీ సంక్షేమ లబ్ధి అందేలా చూడాలన్నారు.

సంతారి సచివాలయంలో సిబ్బందితో మాట్లాడుతున్న దొన్నుదొర

అనంతగిరి గ్రామీణం: మండలంలో నెలకొన్న అపరిష్కృత సమస్యలపై దృష్టిసారించాలని కోరుతూ తెదేపా అరకులోయ నియోజకవర్గ ఇన్‌ఛార్జి దొన్నుదొరకు తెలుగు యువత మండల అధ్యక్షుడు శ్యామ్‌కుమార్ గురువారం వినతిపత్రం అందజేశారు. తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారావు, నరేంద్ర వెంట ఉన్నారు.

సీసీ రహదారి నిర్మాణం ప్రారంభం

సీలేరు, న్యూస్‌టుడే: పెదవలస పంచాయతీ రంపుల కొత్తవీధిలో సీసీ రహదారి, మురుగు కాలువ నిర్మాణ పనులకు ఎంపీపీ కుమారి గురువారం శంకుస్థాపన చేశారు. జడ్పీటీసీ నిధులు రూ.5 లక్షలతో ఈ పనులు చేస్తున్నట్లు చెప్పారు. సర్పంచి కృష్ణవంశీ, వైస్ ఎంపీపీ దేముడు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

సమాచారం ఇవ్వకుండా ప్రొటోకాల్ ఉల్లంఘన: రింతాడ పంచాయతీ కేంద్రంలో వార్డు సభ్యులకు కనీసం సమాచారం ఇవ్వకుండా సీసీ రహదారి పనులకు శంకుస్థాపన చేయడం ప్రొటోకాల్ ఉల్లంఘన కిందకే వస్తుందని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సత్తిబాబు అన్నారు. పంచాయతీ కార్యదర్శి ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వడం లేదని ఆరోపించారు. ఈ విషయమై ఎంపీడీవో, జడ్పీ సీఈవో, కలెక్టర్, జడ్పీ ఛైర్‌పర్సన్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

కొయ్యూరు, న్యూస్‌టుడే: కార్యకర్తల శ్రేయస్సే ధ్యేయంగా జనసేన పనిచేస్తోందని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జి.లక్ష్మణ్, గౌరవాధ్యక్షుడు బుజ్జిబాబు చెప్పారు. రాజేంద్రపాలెంలో గురువారం సభ్యత్వ నమోదును ప్రారంభించారు. సభ్యత్వం తీసుకున్న వారికి రూ.ఐదు లక్షల ప్రమాద బీమా వర్తిస్తుందన్నారు. ప్రమాదవశాత్తూ గాయపడితే ఆసుపత్రి ఖర్చులకు రూ. 30 వేల నుంచి రూ.75 వేల పరిహారం అందుతుందన్నారు. మండల వ్యాప్తంగా సభ్యత్వ నమోదుకు 13 మందిని నియమించినట్లు చెప్పారు. భావన సాయి జయంతి, రాజేష్, సుధీర్‌బాబు, నాగేంద్రబాబు, రాఘవరాజు, బంగారుబాబు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధి, న్యూస్‌టుడే: గూడెంకొత్తవీధిలో చేపట్టిన సభ్యత్వ నమోదులో గొర్లె వీరవెంకట్, బత్తుల సిద్ధార్థ, ప్రసాద్, కృష్ణవంశీ, ఇమ్మానుయేల్, సిద్ధూ, పరమేశ్వరరావు పాల్గొన్నారు.

గూడెంకొత్తవీధిలో సభ్యత్వ నమోదులో నాయకులు

ఉపాధ్యాయులకు బోధనేతర విధులొద్దు

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: యాప్‌ల భారం తగ్గించి ఉపాధ్యాయులను పాఠ్యాంశాల బోధనకే పరిమితం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గంగరాజు, ఉపాధ్యక్షుడు ప్రసాద్‌దొర, కార్యదర్శి శశికుమార్ డిమాండ్ చేశారు. మండల పరిషత్తు కార్యాలయం వద్ద గిరిజన ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోచలి రామకృష్ణ, గెమ్మెల మోహనరావుతో కలిసి గురువారం ధర్నా చేశారు. బోధనేతర విధులు ఉపాధ్యాయులకు అప్పగించవద్దంటూ నినాదాలు చేశారు. ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని, ఏకోపాధ్యాయ పాఠశాలల్లో రెండో ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. అనంతరం తహసీల్దార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. నాగేశ్వరరావు, రామరాజు, పెద్దబ్బాయి తదితరులు పాల్గొన్నారు.

చింతపల్లిలో ఉపాధ్యాయుల ధర్నా

అరకులోయ పట్టణం: సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు ధనుంజయ్ కోరారు. సమస్యల పరిష్కారం కోరుతూ తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘ నాయకులు గురువారం ఆందోళన చేపట్టారు. అనంతరం కార్యాలయ సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. జగన్మోహన్, కొండమ్మ, ఈశ్వరరావు, గోపాల్, మంజునాథ్, అద్దు, బొబ్బిలి, శ్రీరాములు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు తోడ్పాటునిద్దాం

డుంబ్రిగుడ, న్యూస్‌టుడే: స్వచ్ఛతకు తోడ్పాటునిచ్చి గ్రామాల శుభ్రతే లక్ష్యంగా ముందుకు సాగుదామని ఎంపీడీఓ ప్రేమ్‌సాగర్ పేర్కొన్నారు. పంచాయతీలకు మంజూరైన సైకిల్ రిక్షాలు, చెత్త బుట్టలను గురువారం ఆయన కార్యదర్శులకు అందజేశారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో స్వచ్ఛత కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. పరిపాలన అధికారి విశ్వనాథం, పోతంగి పంచాయతీ కార్యదర్శి గౌతమి తదితరులు పాల్గొన్నారు.

చెత్త తరలింపు రిక్షాలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ, అధికారులు

ముంచంగిపుట్టు, న్యూస్‌టుడే: మండలంలోని 18 గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న 23 పంచాయతీలకు మూడుచక్రాల సైకిళ్లు, మూడు రకాల చెత్త సేకరణ బుట్టలు పంపిణీ చేయనున్నారు. స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వీటిని సమకూర్చింది. ఒక్కో పంచాయతీకి రూ. 39 వేల ఖర్చుతో కొనుగోలు చేసిన ఇవి ఇప్పటికే మండల పరిషత్తుకు చేరాయని ఎంపీడీఓ ధర్మరాజు చెప్పారు. ప్రతి పంచాయతీకి ఒక మూడుచక్రాల సైకిల్, తడి, పొడి, ప్రమాదకర చెత్త సేకరణకు మూడు రంగులతో ఉన్న ఆరు చెత్తడబ్బాలను అందిస్తామని చెప్పారు.

హుకుంపేట, న్యూస్‌టుడే: గ్రామాల్లో స్వచ్ఛతే లక్ష్యంగా పని చేయాలని ఎంపీపీ రాజుబాబు పేర్కొన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయం వద్ద 33 పంచాయతీలకు స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ సహకారంతో చెత్త సేకరణకు మూడుచక్రాల సైకిళ్లు, చెత్త కుండీలు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీల్లో పారిశుద్ధ్య కార్మికులు పక్కాగా శుభ్రత పనులు చేపట్టాలని కోరారు.

ముత్యంలా మెరిసె.. భక్తులు మురిసె..

వైభవంగా 'ముత్యాల పల్లకి సేవ'

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం శ్రీదేవి. . భూదేవీ సమేత లక్ష్మీనృసింహస్వామిని ముత్యాల పల్లకిలో ఘనంగా ఊరేగించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడకు చెందిన యూవీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్ అధినేత డాక్టర్ అంగ ఉపేంద్రవర్మ.. లక్ష్మీనృసింహస్వామికి ముత్యాలతో ప్రత్యేక వాహనం తయారు చేయించారు. మేళతాళాలు, కోలాట భజనలతో కోలాహలంగా జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం నుంచి ప్రధాన వీధి గుండా ఆంజనేయస్వామి మిద్దె కూడలి వరకు గ్రామోత్సవం నిర్వహించి తిరిగి స్వామివారిని దేవాలయానికి తోడ్కొని వచ్చారు. రాత్రి 7 గంటలకు స్వామివారికి యాలి వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ పాలకవర్గ సభ్యులు, అధికారులు, ఉపేంద్రవర్మ దంపతులు వేడుకలను పర్యవేక్షించారు.

ఊరేగుతున్న లక్ష్మీనృసింహస్వామి

జయం మనదే: విజయవాడలో నిర్వహించిన ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్-2026లో క్రికెట్ పోటీల్లో మంత్రి నాదెండ్ల మనోహర్ టీమ్ విజయం సాధించిన సందర్భంగా విజయదరహాసం

రంజాన్ వేళలు
ఇఫ్తార్: (శుక్రవారం) సాయంత్రం: 6.20
సహరి: (శనివారం) ఉదయం: 5.10

రాత పని లేకుండా...
నోటి మాటల రికార్డ్

స్పీచ్ టు టెక్స్ట్ విధానంలో రోగుల వివరాల నమోదు

జీజీహెచ్‌లో ప్రయోగాత్మకంగా పరిశీలన

ఈనాడు – అమరావతి

వైద్యసేవలకు కృత్రిమ మేధను అనుసంధానించే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రోగుల వివరాలు, నిర్ధారణ పరీక్షలు, సిఫార్సు చేసిన ఔషధాలు.. ఇలా అన్నీ రాతపూర్వకంగా కాకుండా. . స్పీచ్ టు టెక్స్ట్ విధానంలో నిక్షిప్తమయ్యేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం గుంటూరు, విజయవాడ జీజీహెచ్‌లలో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు.

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో 35కుపైగా విభాగాలున్నాయి. వైద్యుల కొరత వేధిస్తోంది. ఉన్నవారిపై ఒత్తిడి ఎక్కువవుతుండడం, కొందరు సమయపాలన పాటించకపోవడం, మరికొందరు పీజీ విద్యార్థులపై బాధ్యత వదిలేయడం.. వంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు వైద్యారోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి సౌరభ్‌గౌర్ దృష్టి సారించారు. ఆకస్మిక తనిఖీల ద్వారా కొన్ని లోపాలను గుర్తించి రికార్డుల డిజిటలైజేషన్ ప్రారంభించారు. జీజీహెచ్‌లో ఓపీకి క్యూఆర్ కోడ్, వైద్యుల పనితీరు మదింపునకు హెచ్‌పీఆర్ కోడ్ కేటాయింపు... అమల్లోకి తెచ్చారు. ఆ కోవలేనే స్పీచ్ టు టెక్స్ట్‌కు పరీక్షిస్తున్నారు.

పనిచేసేది ఇలా.. వైద్యుడు చెప్పిన అంశాలు.. ఆయన ముందున్న కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్ ఫోన్‌లో వాయిస్ నుంచి టెక్స్ట్‌గా మారుతూ నిక్షిప్తమవుతాయి. ☛ పరిశీలన పూర్తయ్యాక ఆ వివరాలు సరిగ్గా నమోదయ్యాయో లేదో వైద్యుడు సరిచూసి ఎంటర్ చేస్తే ఆసుపత్రి డిజిటల్ డేటాబేస్‌లోకి వెళ్లిపోతుంది. ☛ మెడికల్ వర్డ్స్ టెర్మినాలజీ ఆధారంగా నమోదు జరుగుతుంది. ☛ ఫైలు ఓపీ నుంచి ఫార్మసీ కౌంటర్ల వరకు అన్నిచోట్లా చూసుకునే వీలుంటుంది.

స్పీచ్ టు టెక్స్ట్ డెమో నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

పరీక్షల దశలో.. రోగి చికిత్స కోసం వచ్చినప్పుడు ఆరోగ్య పరిస్థితిని వైద్యులు తెలుసుకుంటారు. నిర్ధారణ పరీక్షలు, వాటి ఫలితాల ఆధారంగా ఔషధాలను సిఫార్సు చేస్తారు. ఇప్పటివరకు ఈ వివరాలన్నీ రాసుకునేవారు. రికార్డు ఉండేది కాదు. ఏ వైద్యుడి వద్దకు ఎంతమంది రోగులొచ్చారో ఓపీ చీటీల ఆధారంగా అధికారులు తెలుసుకోవాల్సి వస్తోంది. దీనికి పరిష్కారంగా గత వారం రోజులుగా గుంటూరు, విజయవాడ జీజీహెచ్‌లలో స్పీచ్ టు టెక్స్ట్ ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు.

రద్దీ విభాగాల్లో అధ్యయనం.. రద్దీగా ఉండే జనరల్ మెడిసిన్, సైకియాట్రి, రేడియేషన్ అంకాలజీ, రేడియోథెరపీ... తదితర విభాగాల్లో స్పీచ్ టు టెక్స్ట్ పద్ధతిని పరిశీలిస్తున్నారు. సాధ్యాసాధ్యాలపై సమగ్ర విశ్లేషణ చేస్తున్నారు. కొంతమంది వైద్యులు, సిబ్బందికి డెమో నిర్వహించారు. ఇది పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉపయోగకరంగా ఉంటుందని జీజీహెచ్‌వర్గాలు తెలిపాయి.

అక్రమాల లెక్క రూ.11.60 కోట్లు

ఈనాడు – అమరావతి

51విచారణలో నిగ్గు తేల్చిన విచారణాధికారి
గురజాల డీసీసీబీ శాఖలో అంతా మాయే!

నాడు వైకాపా పాలనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకును పీల్చి పిప్పి చేశారు. సొమ్మును పప్పు బెల్లాలుగా పంచేసుకున్నారు. నిబంధనలు పాటించలేదు.. తప్పు చేస్తున్నామన్న భయం లేదు. విచిత్రమేమంటే... నాడు అక్రమాలకు సహకరించిన వారు నేడు కూటమి ప్రభుత్వంలోనూ కీలకంగా వ్యవహరిస్తుండడం.

జీడీసీసీబీ గురజాల శాఖ పరిధిలో నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.11.60 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు 51విచారణలో తేలింది. ఫైల్డ్, షిఫ్ట్ ఆంధ్ర, ఎస్‌హెచ్‌జీ రుణాలను నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేశారు. ఈ అక్రమాలు వైకాపా ప్రభుత్వ హయాంలోనే వెలుగులోకొచ్చినా.. బ్యాంకు అధికారులు విచారణ చేసి నివేదిక ఇచ్చినా.. బాధ్యులపై చర్యల్లేవు. అప్పట్లో ఆప్కాబ్ నుంచి వచ్చిన నోడల్ అధికారిగా పనిచేసి అక్రమాలను పట్టించుకోని వ్యక్తి.. ప్రస్తుతం పాలకవర్గ సభ్యుడిగా కొనసాగుతుండడం గమనార్హం. ప్రభుత్వ ఆదేశాలతో డిసెంబరు నాటికే గురజాల బ్రాంచిపై 51 విచారణ పూర్తయినా.. ఇప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు.

విచారణలో విస్తుగొలిపే అంశాలు

గురజాల శాఖలో 2019 నుంచి 2024 మధ్య చోటుచేసుకున్న అవకతవకలపై కూటమి ప్రభుత్వం చేయించిన 51విచారణలో వెల్లడైన ముఖ్యాంశాలు... ☛ గంగవరంలోని శీతల గోదాములో మిర్చి నిల్వ చేసినట్లు చూపించి రైతుల పేరుతో రుణ మంజూరు రూ.7 కోట్ల సొమ్ము స్వాహా చేసింది. కొంతమంది బ్యాంకు అధికారుల పాత్ర ఉన్నట్లు విచారణలో గుర్తించారు. ☛ షిఫ్ట్ ఆంధ్ర పేరుతో నిబంధనలకు విరుద్ధంగా... అసలు దుకాణాలే లేకుండా అధిక మొత్తాల్లో రుణాలు మంజూరు చేశారు. ☛ ఎస్‌హెచ్‌జీ రుణాలను దారిమళ్లించి సంఘాల సభ్యులకు కాకుండా.. అర్హులు, వీవోల పేరిట నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారు. రికవరీ చేయక బ్యాంకు నష్టపోయింది.

అందరూ కుమ్మక్కై.. బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం.. నోడల్ అధికారుల పర్యవేక్షణ లోపం.. కొంతమంది సిబ్బంది అక్రమాలు వెరసి.. బ్యాంకు సొమ్ము దుర్వినియోగమైంది. 2001 నుంచి ఇక్కడ పని చేసినవారు అప్పట్లో ఏటీటీ, సీసీ రుణాల మంజూరులో అక్రమాలకు పాల్పడినట్లు గతంలోనే 51విచారణలో గుర్తించారు. తనఖా రిజిస్ట్రేషన్ లేకుండానే రుణాలిచ్చినట్లు తేలింది. బాధ్యులైన అధికారులు ఇప్పుడు డీసీసీబీలో కీలక స్థానాల్లో ఉండడం గమనార్హం. ☛ పిడుగురాళ్ల, గురజాల శాఖల పరిధిలో అక్రమాలకు కారకులైన వారు కీలక స్థానాల్లో ఉండడంతో బాధ్యులపై చర్యలకు అడ్డుపడుతున్నారు.

ఏం చేస్తారో? అక్రమాలపై సమగ్ర విచారణ చేయించి.. బాధ్యులను విధుల నుంచి తప్పించి పాలకవర్గం చర్యలు తీసుకోవాల్సి ఉంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మహాజనసభ శుక్రవారం నిర్వహిస్తున్నందున అందులో చర్చించి నిర్మాణాత్మక చర్యలు తీసుకుంటారా? వేచి చూడాల్సిందే.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్ట్‌లు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

సొమ్ము రాదు.. వేదన తీరదు

ఈనాడు – అమరావతి

సైబర్ బాధితులకు దక్కని ఊరట

మోసగాళ్ల ఖాతాల్లో మూలుగుతున్న రూ.5.70 కోట్లు

సైబర్ మోసగాళ్ల చేతుల్లో సొమ్ములు పోగొట్టుకున్న వారు ఆ మొత్తాలను వెనక్కి రాబట్టుకోవడానికి ఇలా అనేక అడ్డంకులు ఎదురవుతున్నాయి. కేటుగాళ్లు కొల్లగొట్టిన సొమ్మును వివిధ రాష్ట్రాల్లోని బ్యాంకుల ఖాతాల్లో జమ చేస్తుండడంతో రికవరీ సమస్యగా మారుతోంది. కోర్టులు ఉత్తర్వులిస్తున్నా సంబంధిత బ్యాంకులు కేటుగాళ్లకు చేరవేస్తున్నాయి. దీంతో వారు అడ్డంకులు సృష్టిస్తున్నారు.

తెనాలికి చెందిన ఓ వ్యక్తి సైబర్ నేరగాళ్ల చేతికి చిక్కి, పెట్టుబడి పేరుతో రూ.80 లక్షలు పోగొట్టుకున్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో బాధితుడు జమ చేసిన బ్యాంకు ఖాతాలో రూ.20 లక్షలను హోల్డ్ చేశారు. ఆ సొమ్మును బాధితుడి ఖాతాకు బదిలీ చేసేలా న్యాయస్థానం ఉత్తర్వులిచ్చింది. ఇవి ఒడిశాలోని సంబంధిత బ్యాంకు అధికారులకు అందినా.. సొమ్ము బదిలీ చేయలేదు. ఇది తెలిసి నిందితుడు ఏపీ హైకోర్టులో బ్యాంకు ఖాతాపై స్టే తెచ్చుకుని సొమ్ము బదిలీ కాకుండా అడ్డుకున్నాడు. దీనిపై మళ్లీ కోర్టుకెళ్లి సొమ్ము బదిలీ ప్రక్రియ చేపట్టాల్సి వచ్చింది.

మూలిగే నక్కపై తాటిపండు పడ్డట్టు.. సైబర్ బాధితులు 1930కు ఫిర్యాదు చేసిన వెంటనే పోలీసులు అప్రమత్తమై వారు సొమ్ము జమ చేసిన బ్యాంకు ఖాతాల్లోని లావాదేవీలను అడ్డుకుంటున్నారు. దర్యాప్తులో భాగంగా బాధితులకు సంబంధించిన సొమ్ము ఏయే ఖాతాల్లో ఎంత ఉందో గుర్తించి న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్తున్నారు. బాధితుడి తరఫు న్యాయవాది.. రికవరీకి వీలుగా కోర్టు ఉత్తర్వులు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే.. చాలామంది బాధితులు అప్పటికే సొమ్ము కోల్పోయి నందున న్యాయవాదులను నియమించుకుని వాదనలు వినిపించే పరిస్థితి ఉండడం లేదు. రికవరీలు సాధ్యం కాకపోవడానికి ఇదొక కారణం. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వమే సాయం చేసేలా నిర్ణయం తీసుకుంటే బాధితులకు కాస్త ఉపశమనం కలుగుతుంది. 2024లో గుంటూరు పోలీసులు రూ.5.70 కోట్లను బ్యాంకు ఖాతాల్లో హోల్డ్ చేయించగలిగారు. ఇప్పటికీ ఆ సొమ్ము ఖాతాల్లోనే ఉండిపోయింది.

ధర లేకపోవడంతో వదిలేశారిలా..

టమాటా రైతు విలవిల

కిలో ధర కేవలం రూ.3

చేబ్రోలు, న్యూస్‌టుడే: ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చేసరికి ధర లేకపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. 10 రోజుల కిందటి వరకు కిలో టమాటా ధర రూ.20 నుంచి రూ.25 వరకు ఉంది. ప్రస్తుతం రూ.5 నుంచి రూ.3కి పడిపోవడంతో కూలీ ఖర్చులు కూడా రావడం లేదని కొంతమంది అన్నదాతలు పంటను కోయకుండానే వదిలేస్తున్నారు. దీంతో ఎకరాకు రూ.లక్ష వరకు నష్టం వస్తోందని వాపోతున్నారు.

పండించి ప్రతిఫలం లేక.. గుంటూరు జిల్లా చేబ్రోలు, పొన్నూరు తదితర ప్రాంతాల నుంచి టమాటా పంటను రైతులే సొంత ఖర్చులు పెట్టుకుని నారాకోడూరు మార్కెట్‌కు తీసుకొస్తున్నారు. 30 కిలోల బాక్సు రూ.80 నుంచి రూ.150కు వారి నుంచి వ్యాపారులు కొనుగోలు చేస్తున్నారు. గత్యంతరం లేక కొంత మంది కర్షకులు కనీసం ఖర్చులకైనా వస్తాయని ఊరూరా తిరిగి కిలో రూ.10కు విక్రయిస్తున్నారు. ఇది ఇలానే కొనసాగితే భవిష్యత్తులో సాగు కష్టమవుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఎకరాకు రూ.లక్ష నష్టం

ఎకరం భూమిలో టమాటా సాగు చేశాను. అల్లిక, మందుల పిచికారీకి సుమారు రూ.1.5 లక్షలు ఖర్చు కాగా ఇప్పటి వరకు రూ.50 వేల మాత్రమే వచ్చాయి. ఇద్దరు కూలీలు రోజుకు సగటున 10 నుంచి 12 బాక్సులు కోసి గ్రేడ్ చేస్తారు. వాటిని విక్రయిస్తే రూ.1500 నుంచి రూ.1800 వరకు వస్తాయి. ఖర్చులు పోను ఏమీ మిగలకపోవడంతో కోయకుండానే వదిలేశాను. ఎకరాకు రూ.లక్ష నష్టం వాటిల్లింది. **- రమణ, వేజండ్ల రైతు**

వ్యాపారానికి అవకాశం... ఆదాయానికి మార్గం

న్యూస్‌టుడే-నగరపాలక సంస్థ (గుంటూరు)

- పొదుపు సంఘాల మహిళలతో యూనిట్ల ఏర్పాటు
- ఒక కుటుంబం-ఒక వ్యాపారవేత్త దిశగా మెప్మా పథకాలు

మహిళా స్వయం సహాయక సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అవకాశాలు కల్పిస్తోంది. ఒక కుటుంబం.. ఒక వ్యాపారవేత్త లక్ష్యంగా సంఘాల్లోని ప్రతి మహిళా సొంతకాళ్లపై ఎదిగేందుకు తోడ్పాటు అందిస్తోంది. ఇందు కోసం పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో పథకాలు అమల్లోకి తెస్తోంది. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకుని.. యూనిట్లు స్థాపించే దిశగా ప్రోత్సాహం అందిస్తోంది. ఇప్పటికే గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలతోపాటు తెనాలిలో పురోగతి కనిపిస్తోంది. మహిళా సంఘాల చేతుల్లో ఇప్పటికే ఉన్న యూనిట్లు సహా కొత్తగా ఏర్పాటయ్యేవాటిని ఎంఎస్ఎంఈలుగా రిజిస్ట్రేషన్ చేయించడంతోపాటు ప్రభుత్వ రాయితీపై రుణాలు పొందేందుకు మహిళల్లో అవగాహన కలిగిస్తున్నారు. నాటి వైకాపా పాలనలో మూతపడ్డ యూనిట్లలో చాలావరకు కూటమి ప్రభుత్వం వచ్చాక పునఃప్రారంభమయ్యాయి.

గుంటూరు, మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థలు.. తెనాలి, పొన్నూరు పురపాలక సంఘాల పరిధిలో...	
స్లమ్ సమాఖ్యలు:	505
స్వయం సహాయక సంఘాలు:	20,100
సభ్యులు:	2 లక్షలకుపైగా

చాయ్‌రాస్తా: కూడళ్లు, రద్దీ ప్రాంతాల్లో ఏర్పాటు చేసుకోవచ్చు. ఇప్పటికే చాలామంది దరఖాస్తులు చేశారు. గుంటూరులోని మెప్మా కార్యాలయం వద్ద పైలెట్ ప్రాజెక్టుగా త్వరలోనే ప్రారంభించనున్నారు. దీనికి బ్యాంకు నుంచి రూ.6 లక్షలకు పైగా రుణం తీసుకోవచ్చు.

అరకు కాఫీ: తెనాలిలో రెండు, గుంటూరులో ఒకటి ఏర్పాటుకు అనుమతులొచ్చాయి. బ్యాంకుల నుంచి రూ.2 లక్షల చొప్పున రుణం ఇస్తారు.

తృప్తి క్యాంటీన్: అల్పాహారశాలల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. తొలుత మంగళగిరిలో ప్రారంభించేందుకు స్థలం గుర్తించారు. మిగిలిన ప్రాంతాల్లో స్థలాలు, లబ్ధిదారుల గుర్తింపు అనంతరం వాటిని ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటారు. బ్యాంకు నుంచి రూ.15 లక్షల వరకు రుణం పొందొచ్చు.

డీజీ-లక్ష్మి: మీ-సేవలో అందిస్తున్న సేవలను వేగంగా చేరువచేసేందుకు అక్షరజ్ఞానం ఉన్న మహిళలను ప్రోత్సహిస్తున్నారు. సాంకేతిక అంశాలపై వారికి శిక్షణ ఇచ్చి బ్యాంకు నుంచి రూ.3 లక్షల రుణం ఇప్పిస్తారు. కంటైనర్‌తోపాటు కంప్యూటర్, ప్రింటర్, ఫర్నిచర్ ఇతర పరికరాలతో ఏర్పాటు చేసుకోవచ్చు.

ఎగ్‌కార్ట్: కోడిగుడ్డు, సంబంధిత ఆహార ఉత్పత్తుల క్రయవిక్రయాలుంటాయి. గుంటూరులో 5, మంగళగిరి-తాడేపల్లిలో 2, తెనాలిలో 2, పొన్నూరులో ఒకటి చొప్పున ఏర్పాటుకు సంఘాల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నారు.

ర్యాపిడో అనుసంధానం: ఎలక్ట్రికల్ వాహనాలు, ద్విచక్రవాహనాలు, ఆటోలను అందించి ర్యాపిడో సంస్థతో ఒప్పందం కుదురుస్తారు. ఇప్పటికే గుంటూరులో 50 మందికి పైగా రుణాలు మంజూరు చేశారు.



భోజన పథకంలో నాణ్యత పాటించాల్సిందే

మిర్చియార్డులో నేటి నుంచి అల్పాహారం కూడా

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డుకు వచ్చే రైతులకు అమలు చేస్తున్న భోజన పథకంలో నాణ్యత, ప్రమాణాలు పాటించాల్సిందేనని ఛైర్మన్ కుర్రా అప్పారావు స్పష్టం చేశారు. మిర్చియార్డులోని డైనింగ్ హాలులో ఉచిత భోజన పథకాన్ని గురువారం ఆయన యర్రగొండపాలేనికి చెందిన రైతు చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ముందుగా మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించామని తెలిపారు. శుక్రవారం నుంచి ఉదయం పూట అల్పాహారాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తక్కువ ధరకు టెండర్ వేసిన గుత్తేదారుకే భోజన పథకం అప్పగించామన్నారు. ఎక్కడా రాజీ పడకుండా రైతులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. నాణ్యమైన బియ్యం, నూనె, కూరగాయలు వినియోగించాలన్నారు. మొదటి రోజు ఆహార పదార్థాలు ఎంత నాణ్యతగా ఉన్నాయో.. మే నెలలో పథకం ముగిసే వరకు అదేవిధంగా కొనసాగించాలన్నారు. రైతుల నుంచి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు నిత్యం అల్పాహారం, భోజన పథకంలోని పదార్థాలు పరిశీలిస్తారన్నారు. నాణ్యత లోపిస్తే మాత్రం కాంట్రాక్టు రద్దు చేస్తామని తెగేసి చెప్పారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్‌పర్సన్ బిట్రగుంట మల్లిక, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, మిర్చియార్డు కార్యదర్శి చంద్రిక, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు ఆహార పదార్థాలు వడ్డిస్తున్న మిర్చియార్డు ఛైర్మన్ కుర్రా అప్పారావు

రాజధానిలో రూ.1200 కోట్లతో హయత్ రీజెన్సీ హోటల్ నిర్మాణం

కార్యరూపం దాలుస్తున్న సీఐఐ సమిట్ ఎంవోయూలు

తుళ్లూరు, న్యూస్‌టుడే: ప్రజా రాజధాని అమరావతిలో ఓంశ్రీ భావనసాయి అసోసియేట్స్ ఎల్ఎల్‌పీ సంస్థ కన్వెన్షన్ సెంటర్, ఫైవ్‌స్టార్ హోటల్(హయత్ రీజెన్సీ హోటల్) ఏర్పాటు అగ్రిమెంట్ గురువారం పూర్తి చేశారు. 200 గదులతో హోటల్, 10,500 మంది సామర్థ్యంతో కన్వెన్షన్ సెంటర్ నిర్మించేందుకు ఆ సంస్థకు, ఏపీ సీఆర్డీఏ మధ్య గురువారం ఒప్పందం కుదిరింది. గతంలో ఏపీ సీఆర్డీఏ తుళ్లూరులో 6.5 ఎకరాల స్థలం కేటాయించింది. సీఆర్డీఏ జాయింట్ డైరెక్టర్(ఎస్టేట్స్) జుబిన్‌రాయ్, తుళ్లూరు సబ్‌రిజిస్ట్రార్‌లు ఒప్పంద పత్రాలను ఓంశ్రీ భావనసాయి అసోసియేట్ ఎల్ఎల్‌పీ సంస్థ ప్రతినిధికి అందజేశారు. అమరావతిలో ఈ సంస్థ సుమారు రూ.1200 కోట్ల పెట్టుబడితో నిర్మించేందుకు విశాఖపట్నంలో గతేడాది జరిగిన సీఐఐ సమిట్‌లో ప్రభుత్వంతో ఎంవోయూ చేసుకుంది.

ఓంశ్రీ భావనసాయి సంస్థ ప్రతినిధికి ఒప్పంద ప్రతాలు అందిస్తున్న జుబిన్ రాయ్, సబ్‌రిజిస్ట్రార్

20 కేంద్రాల్లో నీట్ పరీక్షలు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: మే 3న జరిగే నీట్ పరీక్షకు జిల్లాలో 20 కేంద్రాలు ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా తెలిపారు. న్యూదిల్లీ నుంచి నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ డైరెక్టర్ జనరల్ కలెక్టర్లతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ గుంటూరు నగరంతో పాటుగా తెనాలి, మంగళగిరి, అమరావతిలో 20 కేంద్రాలను గుర్తించినట్లు తెలిపారు. ఈ కేంద్రాల్లో 1,650 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవుతారన్నారు. వీసీలో జేసీ అశుతోష్ శ్రీవాస్తవ, డీఆర్వో ఖాజావలి, నీట్ కన్వీనర్‌లు పాల్గొన్నారు.

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below **on or before 10.03.2026.**

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle,VIJAYAWADA-520008. A.P.
Phone No: 0866-2472332, mobile 9440578007.
Email:mscresume@marisstella.ac.in.

దిగాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., No. H. 948

ప్రధాన కార్యాలయం : మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్స్ : 0866-2433379, 2436365

మహాజనసభ మీటింగు నోటీసు
('ఏ' తరగతి సభ్యులకు మాత్రమే)

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. No. H. 948 మ్యూజియం రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ వారి మహాజనసభ సమావేశము ది.**15-03-2026, ఆదివారము, ఉదయం గం॥ 10-30 ని॥లకు అమ్మ కళ్యాణమండపము, మొగల్‌రాజపురం, విజయవాడ-10** నందు ఈ దిగువ ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు 'ఏ' తరగతి సభ్యత్వం గల సభ్యులందరు మహాజన సభలో పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

చర్చనీయాంశములు :
1) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను, వాపసు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట.
2) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన ఋణములను ఆమోదించుట.
3) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.
4) 2026-27 ఆర్థిక సం॥నకు బ్యాంకు ఆడిట్ చేయుటకు ఆడిటర్స్‌ను నియమించుట మరియు వారి ఫీజులను నిర్ణయించుట.
5) RBI నిబంధనల మేరకు డివిడెండ్ సమీకరణ నిధి (Dividend equalization Fund) నుండి రిజర్వు నిధి (Reserve Fund) కి బదిలీ చేసిన మొత్తాన్ని ఆమోదించుట.
6) ఖాతాదారుల నుండి వసూలు చేసే వార్షిక సేవా రుసుమును ఆమోదించుట.
7) ఛైర్మన్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు.

విజయవాడ, తేది:25-02-2026
ఎమ్.బి. పద్మిని, సి.ఇ.ఓ — **వేమూరి వెంకట్రావు (చిన్ని)**, ఛైర్మన్

గమనిక : 1) ఎజెండాలోని అంశములపై వివరణ మెటీరియల్ ది.08-03-2026 నుండి బ్యాంకు బ్రాంచీల నందు అందుబాటులో ఉంచబడును.
2) సభ్యులు బ్యాంకు జారీచేసిన గుర్తింపు కార్డులతో హాజరు కావలసినదిగా కోరడమైనది.

బినామీల పేరిట రుణాల కేసులో ఇద్దరి అరెస్టు

పొన్నూరు, న్యూస్‌టుడే

గత వైకాపా ప్రభుత్వ హయాంలో పొన్నూరు మెప్మా పరిధిలో బినామీ పేర్లతో రుణాలు స్వాహా చేసిన కేసులో 8వ వార్డు ఆర్పీగా పని చేసిన నిమ్మకాయల నాగసంధ్య, దళారిగా వ్యవహరించిన లుక్కా వెంకటసుబ్బయ్యలను అర్బన్ సీఐ వీరనాయక్ అరెస్టు చేశారు. వీరికి వైద్య పరీక్షలు చేయించి పొన్నూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో హాజరుపరిచారు. కేసు రికార్డులు పరిశీలించిన న్యాయమూర్తి జి.రుక్మిణి నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించారు.

శ్రీఆంజనేయ పొదుపు సంఘం పేరుతో బినామీ సృష్టించి.. ఇతర సంఘాలను ఏర్పాటు చేసి రూ.46 లక్షల రుణాలు స్వాహా చేశారని పొదుపు సంఘ సభ్యులు అర్బన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ వీరనాయక్ క్షేత్రస్థాయిలో విచారణ చేసి ఈ నెల 19న పొన్నూరు పట్టణ వైకాపా మహిళా అధ్యక్షురాలు మూకిరి అనీలకుమారి, పూర్వపు సీఎంఎం మానుకొండ మేరీజ్యోత్స్న, సీవో విప్పడపు ఉషారాణి, 27వ వార్డు ఆర్పీ రిజ్వానా, 8వ వార్డు ఆర్పీగా చేసిన నిమ్మకాయల నాగసంధ్య, దళారి వెంకటసుబ్బయ్యలపై కేసు నమోదు చేశారు.

పరారీలో వైకాపా మహిళా నేత... కేసు విషయం తెలియడంతో వైకాపా పట్టణ అధ్యక్షురాలు అనీలకుమారి పరారయ్యారు. ఆమె కోసం పోలీసులు గాలిస్తున్నారు. విచారణకు రావాలని పోలీసులు కోరడంతో మిలిగినవారు కూడా అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు.

శాఖాపరమైన చర్యలకు సిద్ధం

మేరిజ్యోత్స్న విజయవాడ కార్పొరేషన్ సీఎంఎంగా, ఉషారాణి బాపట్లలో సీవోగా ఉన్నారు. వీరితోపాటు రిజ్వానా మూడు రోజులుగా విధులకు హాజరు కావడం లేదు. కేసు విషయం మెప్మా ఉన్నతాధికారులకు తెలియడంతో నివేదిక ఇవ్వాలని జిల్లా అధికారులను ఆదేశించినట్లు సమాచారం. నిందితులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి దస్త్రాలు సిద్ధం చేసినట్లు తెలిసింది.

(c) eenadu

కీలక దారి.. బాగుపడేదెన్నడో మరి..!

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

గుంటూరు.. బాపట్ల జిల్లాలను అనుసంధానం చేసే కీలక దారి.. తెనాలిలోని రెండు కాలువల నడుమ ఉన్న ప్రధాన రోడ్డు ఆందోళన కలిగిస్తోంది. తెనాలి బస్టాండ్ నుంచి పెదరావూరు వరకు సుమారు మూడు కిలోమీటర్ల మేర నాలుగు వరుసలుగా ఉన్న రోడ్డు అటుపై అటు, ఇటు రెండు వరుసలుగా సాగుతోంది. తెనాలి నుంచి విజయవాడ మార్గంలో బస్టాండ్ నుంచి నందివెలుగు వరకు సుమారు 5 కిలోమీటర్ల మేర దెబ్బతిన్నది. రెండో వైపు బాపట్ల మార్గంలో పెదరావూరు నుంచి చందోలు రోడ్డు సుమారు 15 కిలోమీటర్ల మేర గుంతలమయంగా మారింది.

ఈ మార్గంలో రోజూ సుమారు 100 బస్సుల తోపాటు వేలాది వాహనాలు తిరుగుతున్నాయి. సుమారు లక్ష మంది ప్రజల రాకపోకలు చేస్తారన్న అంచనా ఉంది. వర్తక, వాణిజ్య, విద్య, వైద్య, వ్యవసాయ తదితర కీలక విభాగాలన్నింటి అవసరాలను తీర్చాల్సిన ప్రధాన రోడ్డు ఇది. ఇంతటి

తెనాలి-కవెవరం మధ్య రోడ్డు ఇలా..

ప్రాధాన్యం ఉన్నప్పటికీ గత వైకాపా పాలనలో ఈ రోడ్డు బాగుజేతను పట్టించుకోలేదు. గుంతలతో రాకపోకలకు ఇబ్బంది మాత్రమే కాకుండా పెద్ద సంఖ్యలో ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారు. వందలాది మంది గాయాలపాలయ్యారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెనాలి-నందివెలుగు మార్గంలో ప్రమాదకరంగా ఉన్న గుంతలు పూడ్చారు కాని.. పూర్తి స్థాయి రోడ్డు నిర్మాణం జరగలేదు. చందోలు దారి ఆ మరమ్మతులకూ నోచుకోలేదు. ఈ సమస్యతోపాటు ఈ మార్గం కొనసాగే తూర్పు కాలువ కట్ట వెంట రోడ్డు జారి ప్రమాదకరంగా ఉంది. అదుపు తప్పిన పలు ద్విచక్ర వాహనాలు, కార్లు తుదకు లారీలు సైతం కాలువలోకి జారిపోయిన ఘటనలు ఇప్పటికే చాలా జరిగాయి. రోడ్డు, కాలువ నడుమ ప్రమాదాల నివారణకు క్రాష్ బారియర్స్ (గడ్డర్ల వంటి రక్షణ) ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉంది. తెనాలి, వేమూరు, బాపట్ల ప్రాంతాల ప్రజాప్రతినిధులు, రెండు జిల్లాల రోడ్లు భవనాల శాఖ అధికారులు ఈ కీలక సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని ఇవ్వాల్సిన అవసరం ఉంది.

త్వరలోనే పనులు చేపడతాం

తెనాలి-నందివెలుగు నడుమ రోడ్డు నిర్మాణం కోసం రూ.2 కోట్లు మంజూరయ్యాయి. త్వరలోనే రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేయిస్తాం. కాలువ వెంట క్రాష్ బారియర్స్ కోసం ప్రతిపాదనలు పంపి ఉన్నాం. - శివనరసింహారావు, ఏఈ, రోడ్లు భవనాల శాఖ, తెనాలి

పాల కేంద్రాలపై దాడులు

ఫుడ్ లైసెన్స్ లేకుండానే వ్యాపారం ★ నమూనాలు సేకరించిన అధికారులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలోని పాల విక్రయ కేంద్రాలపై గురువారం ఆహార భద్రత, నియంత్రణశాఖ అధికారులు దాడులు చేశారు. రాజమహేంద్రవరం ఘటన నేపథ్యంలో బస్టాండు సెంటర్, గుంటూరువారితోట, పొత్తూరివారితోట సెంటర్లలోని శ్రీనివాసా మిల్క్ పార్లర్, లక్ష్మీనరసింహ డెయిరీ, నీల వెంకయ్య పాల డెయిరీల్లో పాలు, పెరుగు, నెయ్యి నమూనాలు సేకరించారు. ఇది తెలిసి కొందరు నిర్వాహకులు దుకాణాలు మూసేశారు. దాడుల్లో జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు, పశు సంవర్ధకశాఖ డైరెక్టర్ కేవీవీ సత్యనారాయణ, ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తనిఖీల్లో గుర్తించిన అంశాలివీ...

☛ ఇద్దరు డెయిరీల నిర్వాహకులు ఫుడ్ లైసెన్సు లేకుండానే వ్యాపారం చేస్తున్నారు.

☛ ముగ్గురు నిర్వాహకులు తాము వినియోగిస్తున్న కూలింగ్ ఛాంబర్లలో ఇథలిన్ గ్లైకాల్ లేదని తయారీదారుల నుంచి సర్టిఫికెట్ లేకుండా పాలు, పెరుగు నిల్వ చేశారు. మూడు రోజుల్లో

పాలు తనిఖీ చేస్తున్న జాయింట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు

సర్టిఫికెట్లు దాఖలు చేయకపోతే కేంద్రాలను సీజ్ చేస్తామని నోటీసులిచ్చారు. ☛ సదరు నిర్వాహకులు.. పాలు, పెరుగును లేబుల్స్ లేని కవర్లలో ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు.

ఇవి పాటించాల్సిందే...

☛ నిర్వాహకులు విధిగా ప్యాకింగ్ తేదీ, ముగింపు తేదీ, బ్యాచ్ నంబరు, ఐఎఫ్‌సీసీ కోడ్ ఉన్న లేబుల్స్ ఉన్న కవర్లలో మాత్రమే ప్యాకింగ్ చేయాలి. ☛ ఆహార భద్రత, నియంత్రణశాఖ నుంచి ఫుడ్ లైసెన్సు తప్పనిసరి.

☛ లైసెన్సు లేకపోతే రూ.10 లక్షల వరకు అపరాధ రుసుం చెల్లించాలి.

☛ పాలు, పెరుగులను ఎక్కువ రోజులు ఫ్రీజర్లలో నిల్వ ఉంచకూడదు.

లేబుల్స్ లేకుండా సాధారణ కవర్లలో పాలు, పెరుగు విక్రయిస్తే 94403 79755 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు.

పరిశుభ్రతలో జీజీహెచ్ ప్రథమం

ఈనాడు, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు, అనుబంధ బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు, వసతి సౌకర్యాలు, పరిస్థితులపై గురువారం డీఎంఈ రఘునందన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, వైద్యుల పనితీరు, రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ. . తదితర అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన వివరాలను వెల్లడించారు. పరిశుభ్రత నిర్వహణలో గుంటూరు జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని అధికారవర్గాలు చెబుతున్నాయి. నాలుగు అంశాల ప్రాతిపదికగా చూస్తే 9వ స్థానంలో నిలిచినట్లు తెలిపాయి. మహాప్రస్థానం వాహనాల కేటాయింపు, శవాగారం వద్ద పోస్టుమార్టం నిర్వహణ, మృతదేహాల అప్పగింత, ప్రసూతి సేవల విభాగంలో సిబ్బంది డబ్బుల కోసం పీడిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

గురుకులాల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ తదితరులు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లాలోని గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2026-27 విద్యా ఏడాదికి ఆయా తరగతుల్లో ప్రవేశాలకు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో గురుకులాల్లో ప్రవేశాల గోడప్రతులను కలెక్టర్ గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. 5వ తరగతి, ప్రథమ ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలతో పాటు 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలకు మార్చి 31 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 24న రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపరీక్షలు జరుగుతాయన్నారు. ప్రవేశ పరీక్షల జిల్లా కన్వీనర్, గుంటూరు ఏపీఆర్‌జేసీ కళాశాల ప్రిన్సిపల్ పి.సాంబశివరావు మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ప్రామాణిక విద్య, వసతి సౌకర్యాలు సంస్థల్లో ముస్లిం మైనారిటీ విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ-బీ, బీసీ-సీ విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏపీఆర్‌జేసీ సెట్, డి.సి. సెట్-2026 నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో https://aprs.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గుంటూరులోని ఏపీఆర్‌జేసీ (ఉర్దూ బాలురు) కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 40 సీట్ల చొప్పున, సీఈసీలో 35 సీట్లు ఉన్నాయని వివరించారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులు కూడా ప్రవేశపరీక్ష ద్వారా మాత్రమే కళాశాలలో చేరేందుకు అర్హులన్నారు. గురుకుల విద్యాలయాల్లో నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అధ్యాపకులు పాల్గొన్నారు.

సేవా దృక్పథంతో రాజకీయాలు చేయాలి

దీన్ దయాళ్ ఉపాధ్యాయ, భరతమాత చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న మాధవ్ తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: సేవా దృక్పథంతో రాజకీయాలు సాగించేలా భాజపా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చెప్పారు. గుంటూరు నగరంలోని ఏటుకూరు బైపాస్ రోడ్డులో భాజపా కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ వక్తల కోస్తాంధ్ర జోన్ కార్యశాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిద్ధాంతపరమైన రాజకీయాలను అనుసరించేందుకు ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. సర్వమత సమభావంతో భాజపా ముందుకుసాగుతోందని చెప్పారు. గత 11 సంవత్సరాలుగా వికసిత్ భారత్ లక్ష్యంతో అన్ని రంగాల్లో దేశం ముందుకెళ్తోందన్నారు. కేంద్రం రైతుల కోసం అనేక పథకాలను తీసుకొచ్చిందని చెప్పారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీఎస్ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దకాలంలో కేంద్రం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరడంతో జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కేశవ్‌కాంత్, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, పార్టీ నేతలు దర్శనపు శ్రీనివాస్, రంగరాజు, శివన్నారాయణ, అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

ఖాతాదారుడి కుటుంబానికి బీమా అందజేత



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఏపీజీబీ చైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి, బ్యాంకు ప్రతినిధులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారుడైన పెదపలకలూరుకు చెందిన పి. కామేశ్వరరావు కుటుంబానికి బీమా కింద మంజూరైన రూ.కోటి చెక్కును బ్యాంకు చైర్మన్ కె.ప్రమోద్‌కుమార్ రెడ్డి గురువారం అందించారు. ప్రమోద్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2022లో కామేశ్వరరావు ఇండియా పోస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారని, ఆయన ఆకస్మాత్తుగా మరణించడంతో బీమా మంజూరైందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు జనరల్ మేనేజర్ జనార్దన్‌రావు, రఘునాథ్‌రెడ్డి, ఇండియా పోస్ట్ లైఫ్ ఆర్‌సీ హెచ్ మదన్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి మచ్చు కట్టడికి చర్యలు

ఈనాడు కథనానికి స్పందన

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డులో మచ్చు పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు పాలకవర్గం, అధికార యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. 'ఈనాడు'లో 'మిర్చి పేరుతో మస్తు దోపిడీ' శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పాలకవర్గం, అధికార యంత్రాంగం సూపర్‌వైజర్లను నియమించి బాధ్యతలు అప్పజెప్పారు. ఎవరైనా ఎక్కువగా మిర్చి మచ్చు తీస్తున్నారో కనిపెట్టాలని సూచించారు. మచ్చు కాయలు తీసుకుంటే కిలోల మిరపకాయలు కూడా రైతులకు తిరిగి ఇవ్వాలని సూచించారు. 'ఈనాడు' కథనానికి స్పందించి అధికారులు మచ్చు కాయలను స్వాధీనం చేసుకుని వాటిని అక్కడికక్కడే రైతులకు అప్పగించారు. మరోసారి మచ్చు కాయలు తీస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మచ్చుకాయల్ని స్వాధీనం చేసుకున్న సిబ్బంది

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

విజయవాడ: బ్రాయిలర్ ఫారం లైవ్ రేట్ - 137, లైవ్ రిటైల్ - 169, విత్ స్కిన్ - 238, స్కిన్‌లెస్ - 271. కృష్ణా జిల్లా: బ్రాయిలర్ ఫారం లైవ్ రేట్ -135 లైవ్ రిటైల్ 162 విత్ స్కిన్ - 235 స్కిన్‌లెస్ - 267. ఉభయగోదావరి జిల్లాలు: బ్రాయిలర్ ఫారం లైవ్ రేట్ - 148, 157, 168 విత్ స్కిన్ - 284 స్కిన్‌లెస్ - 294.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	76,561
అమ్మకాలు:	74,409
నిల్వలు:	25,292
నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)	
334	13,500-21,000
నంబర్ 5	13,500-21,000
341	14,000-21,500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	13,000-18,300
బాడిగ	14,000-21,000
దేవనూరు డీలక్స్	15,500-21,500
ఆర్మూర్	13,000-16,500
ఏసీ కామన్ వెరైటీ	
334	13,000-19,500
నంబర్ 5	13,000-20,000
341	14,000-20,500
సూపర్ 10	13,500-22,500
ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	13,000-17,200
బాడిగ	14,000-20,500
తాలు	7,500-12,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

వైకాపా పాలనలో దాష్టీకాలపై విచారణ జరపండి

గుంటూరు నగరం: రాష్ట్రంలో గత వైకాపా ఐదేళ్ల పాలనలో అనేక దాష్టీకాలు జరిగాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి వాటిల్లో ప్రమేయం ఉన్నవారందరినీ శిక్షించాలని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ప్రభుత్వానికి సూచించారు. వీటి వెనుక ఉన్న తాపీదారుని పట్టుకుని కఠినంగా శిక్షించాలని చెప్పారు. దోషులను శిక్షించేందుకు భాజపా కృషి చేస్తుందన్నారు. గుంటూరు జిల్లా భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ వక్తల ప్రశిక్షణ మహాభియాన్‌లో పాల్గొనేందుకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. వైకాపా పాలనలో హిందూ దేవాలయ వ్యవస్థను నిర్వీర్యం చేసేందుకు కుట్రలు జరిగాయని చెప్పారు. హిందువుల నమ్మకాలను, విశ్వాసాలను దెబ్బతీసేందుకు 200 దేవాలయాలను విధ్వంసం చేశారన్నారు. అన్యమతస్థులకు దేవాలయాల్లో చోటు కల్పించడవంటి చర్యలతో హిందువుల మనోభావాలు దెబ్బతీశారని తెలిపారు. తిరుమల లడ్డూ కల్తీ, పరకామణిలో చోరీ, స్వామి సేవల తగ్గింపు, ఆలయ భూముల అన్యాక్రాంతం వంటివి ఎన్నో చోటుచేసుకున్నాయన్నారు. మద్యం కుంభకోణంలో దోచిన నిందితులకు కఠిన శిక్షలు పడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పండిట్ దీన్ దయాళ్ ప్రశిక్షణ కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బిట్ర శివన్నారాయణ, జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

ఇద్దరు దొంగల అరెస్ట్

237.71 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చిప్పాడ కేదారేశ్వరరావు... 40 చోరీ కేసుల్లో నిందితుడు. ఐదు నెలలుగా పోలీసులకు చిక్కకుండా ముప్పుతిప్పలు పెట్టాడు. ఎట్టకేలకు అతనితోపాడు మరో దొంగను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి దాదాపు రూ.38 లక్షల విలువైన 237.71 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ వివరాలు వెల్లడించారు. దుగ్గిరాలలోని బ్రాహ్మణబజార్‌కు చెందిన ఓ కుటుంబం 2025 అక్టోబరులో తిరుపతి వెళ్లి తిరిగొచ్చే సరికి ఇంట్లో ఉన్న సొత్తును దొంగలు అపహరించారు. నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో మంగళగిరి రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం ఆధ్వర్యంలో దుగ్గిరాల ఎస్సై వెంకటరవి కేసు దర్యాప్తు చేశారు. ఘటనాస్థలంలో లభించిన సాంకేతిక ఆధారాలు, నిఘా నేత్రాల్లోని దృశ్యాల ఆధారంగా పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన చిప్పాడ కేదారేశ్వరరావు నిందితుడిగా తేలింది. ఐదు నెలలపాటు గాలించిన పోలీసులు చివరకు గురువారం మంచికలపూడి అడ్డరోడ్డు వద్ద అతడిని అరెస్టు చేశారు. మంగళగిరి

వివరాలు తెలుపుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, పక్కన డీఎస్పీ మురళీకృష్ణ తదితరులు

రూరల్, అత్తిలి, హనుమాన్‌జంక్షన్, కైకలూరు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి అతని నుంచి రూ.16.32 లక్షల విలువైన 101.71 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

కార్పెంటర్ ముసుగులో చోరీలు

చింతలపూడిలోని ఓ ఇంట్లో ఈ నెల 19న బంగారు, వెండి ఆభరణాలు చోరీ అయ్యాయన్న బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ బ్రహ్మం దర్యాప్తు చేపట్టగా.. సాంకేతిక ఆధారాలతో గుంటూరు నెహ్రూనగర్‌కు చెందిన కార్పెంటర్ ఇమడాబత్తిన గోపిని నిందితుడిగా గుర్తించారు. చోరీ చేసిన వస్తువులను అతను గురువారం మంగళగిరిలో విక్రయించడానికి వచ్చినప్పుడు అరెస్టు చేశారు. ఇతని నుంచి రూ.20.40 లక్షల విలువైన 136 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.11 లక్షల విలువైన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆయేషామీరా అవశేషాల ఖననానికి ఏర్పాట్లు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆయేషా మీరా అవశేషాల ఖననానికి తెనాలిలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం విజయవాడలోని సీబీఐ న్యాయస్థానం వద్ద నుంచి వాటిని తీసుకోనున్న తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషా, అక్కడ వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న నివాళి కార్యక్రమాల్లో పాల్గొని మధ్యాహ్నం 2 గంటలకు తెనాలి చేరుకుంటారని అధికారులకు సమాచారం ఇచ్చారు. ఖనన ప్రక్రియ ముగిసిన తర్వాత మసీదు మత పెద్దల ఆధ్వర్యంలో దువా కార్యక్రమం నిర్వహించనున్నారు. దువాలో పాల్గొని నివాళి అర్పించడానికి ప్రజలు తరలిరావాలని తెలుగుదేశం పార్టీ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల్లో గురువారం పిలుపులు వెల్లువెత్తాయి. అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

నలుగురి జీవితాల్లో నూతన వెలుగులు

తాడేపల్లి, న్యూస్‌టుడే: బ్రెయిన్‌డెడ్ అయిన ఓ వ్యక్తి అవయవదానం చేసి నలుగురు జీవితాల్లో నూతన వెలుగులు నింపారు. పలువురికి స్ఫూర్తిప్రదాతగా నిలిచారు. గురువారం మణిపాల్ వైద్యశాల వైద్యులు ఈ వివరాలు వెల్లడించారు. విజయవాడ గ్రామీణం ప్రసాదంపాడుకు చెందిన నీరుకొండ అజయ్‌కుమార్(48) ఈ నెల 23వ తేదీ రాత్రి గుణదల బస్ స్టాప్ వద్ద బస్సు దిగుతుండగా ప్రమాదానికిగురయ్యారు. ఈ ఘటనలో అతడి తలకు గాయం అయ్యింది. దీంతో స్థానికంగా ఉన్న వైద్యశాలలో చికిత్స చేయించారు. ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో 24వ తేదీ రాత్రి మణిపాల్ వైద్యశాలకు తీసుకొచ్చారు. అజయ్‌కుమార్‌కు వైద్యులు పలు వైద్య పరీక్షలు చేసినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించలేదు. అనంతరం 25వ తేదీ సాయంత్రం బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. అతని సోదరుడు సాంబశివరావు, కుటుంబ సభ్యుల అంగీకారంతో ఏపీ జీవన్‌ధాన్ ఛైర్మన్ డాక్టర్ రాంబాబు, మణిపాల్ వైద్యశాల డైరెక్టర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అజయ్‌కుమార్ అవయవాలు దానం చేశారు. కాలేయం, ఒక కిడ్నీ మణిపాల్ వైద్యశాలకు కేటాయించగా.. విజయవాడలో అవసరమైన వారికి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు. మరో కిడ్నీ విజయవాడ కామినేని వైద్యశాలకు, కార్నియాను ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారు. అవయవదానానికి ముందుకొచ్చిన దాత కుటుంబానికి మణిపాల్ వైద్యశాల కృతజ్ఞతలు తెలిపింది.

అజయ్‌కుమార్ (పాత చిత్రం)

సమాజ హిత డిజిటల్ ఆవిష్కరణలపై దృష్టి

డిజిటల్ ఎరా కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్ బుక్ ఆవిష్కరిస్తున్న అతిథులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సమాజానికి ఉపకరించే నూతన డిజిటల్ ఆవిష్కరణలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని ఏపీ వీఐటీ యూనివర్సిటీలో విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ బిజినెస్, ఆస్ట్రేలియా న్యూక్యాజిల్, యూకే హెరియట్ వాట్, బర్మింగ్‌హామ్ సిటీ విశ్వవిద్యాలయాలతో కలిసి 'డిజిటల్ యుగంలో ఆవిష్కరణలు.. స్థిరమైన వ్యాపార పద్ధతులు'(ఐసీఐఎస్‌డీ-2026)పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ ఎరాలో అత్యాధునిక వ్యూహాలు, సాంకేతికతలు, ఆదర్శవంతమైన ఆవిష్కరణల పద్ధతులపై చర్చలు జరిగాయి. సదస్సులో మొత్తం 9 సాంకేతిక సెషన్లతో పాటు 149 పరిశోధక పత్రాలు సమర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఆర్.వెంకటేశ్వరన్ మాట్లాడుతూ స్థిరమైన డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్-2047 లక్ష్య సాధనకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌జీబీఆర్‌సీ మార్గదర్శకాల ప్రకారం డిజిటల్ అభివృద్ధిపై వేగవంతమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గౌరవ అతిథి న్యూక్యాజిల్ బిజినెస్ స్కూల్, ఆస్ట్రేలియా ప్రొ.డా. ఫ్రాన్సిస్కోపాలోసి మాట్లాడుతూ డిజిటల్ ఎరాలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సవాళ్లు వాటిని పరిష్కరించడానికి ఏఐ ఆధారిత ప్రయోగాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. బిజినెస్ స్కూల్, హెరియట్ వాట్ యూనివర్సిటీ, స్కాట్లాండ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డీన్ ప్రొ. ఎడ్వర్డ్ స్పీనీ, బర్మింగ్‌హామ్ సిటీ యూనివర్సిటీ యూకే ప్రొ.డా. అరుణ్ కుమార్, వీఐటీ ఏపీ యూనివర్సిటీ వీసీ డా.పి. అరుళ్మోళి వర్మన్, సదస్సు కన్వీనర్ డా.మధుస్మిత మొహంతి, డీన్ ఇన్‌ఛార్జ్ డా.అరుణ్‌కుమార్, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, నిపుణులు పాల్గొన్నారు.

జ్యుడీషియల్ అకాడమీ శంకుస్థాపనకు భద్రతా ఏర్పాట్లు

తుళ్లూరు: రాజధాని గ్రామం దొండపాడు శివారులోని పిచ్చుకులపాలెం వద్ద ఈ నెల 1న రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఇందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. శంకుస్థాపన జరిగే ప్రదేశాన్ని సందర్శించి ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నియంత్రణ, వీవీఐపీ భద్రత, బారికేడ్లు ఏర్పాట్లు వంటి అంశాలపై పోలీసు అధికారులతో సమగ్రంగా చర్చించారు. తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరావు, తుళ్లూరు సీఐ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానము పునఃనిర్మాణము కొరకు టెండర్లు (CGF Funds) ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చు.
సం॥: కార్యనిర్వహణాధికారి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
గవర్నర్ పేట బ్రాంచి, డి.నెం.29-37-158, శ్రీ కృష్ణ నిలయం, ఏలూరు రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002. ఫోన్. 0866-2439363
స్కాన్ చేయగలరు / నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 8 (6) r/w 9(1)]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (కుర్మా శిరీష గారిచే తనఖా పెట్టబడినది)	తేది.22.02.2026 నాటికి మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
1. శ్రీమతి కుర్మా శిరీష (ఋణగ్రహీత), భర్త : కుర్మా మోసెస్, 21-11-61, ఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011. 2. శ్రీ కుర్మా మోసెస్ (సహ-ఋణగ్రహీత), తండ్రి : కుర్మా బీరయ్య, 21-11-61, ఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011. 3. శ్రీ కుర్మా సోలోమోన్ రాజ్ (సహ-ఋణగ్రహీత), తండ్రి : శ్రీ కుర్మా మోసెస్, 21-11-61, ఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011.	గుంటూరు జిల్లా, గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు సబ్ రిజిస్ట్రర్, కృష్ణ నగర్, డోర్ నెం.3-1-194/25/ఎ, 5/1, ప్రస్తుత అసెస్మెంట్ నెం.13120, పాత అసెస్మెంట్ నెం. 4200/598, డి.నెం.44/ఇ వద్ద 275.00 చ॥గ॥లు లేదా 229.93 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం అందు గల ఆర్‌సిసి రూఫ్డ్ నివాస భవనం యావత్తు ఆస్తి. హద్దులు : తూర్పు : సుజనా దేవి ఆస్తి, కొల్లా రాధాకృష్ణమూర్తి గారి ఆస్తి కొంతమేర మరియు రోడ్డు కొంతమేర- 61.6 చ॥అ॥లు, దక్షిణం: ఈ ఆస్తి యొక్క గోడ మరియు దేవసహాయం గారి ఆస్తి - 50 చ॥అ॥లు, పడమర : ఎస్. సుజనా దేవి మరియు ఎస్‌యువిఎస్ సుబ్బలక్ష్మి గార్ల ఆస్తి - 56.6 చ॥అ॥లు, ఉత్తరం : షౌకతల్లా ఖాన్ ఇతరులకు అమ్మిన ఆస్తి - 35 చ॥అ॥లు., ఈ నాలుగు హద్దుల మధ్య విస్తీర్ణం 275.00 చ॥గ॥లు లేదా 229.93 చ॥మీ॥ల స్థలం అందు నిర్మించిన ప్లింత్ ఒక అంతస్తుతో గల నివాస భవనం అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు.	1. హోమ్‌లోన్ 75530600006344 రూ.1,56,11,749/-+ తేది.23.02.2026 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా. 1. టాప్ అప్ లోన్ 75530600007722 రూ.28,99,755/- + తేది.23.02.2026 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా. సరాసరి మొత్తం: రూ.1,85,11,504/- + తేది.23.02.2026 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.	18-03-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)	రిజర్వు ధర: రూ.2,09,00,000/- ధరావతు : రూ.20,90,000/- బిడ్ పెంపుదల: రూ. 1,00,000/-
			స్వాధీనత స్వభావం: భౌతిక	
			ఆస్తులను తేది.11-03-2026, ఉ॥11.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం.8074874950 ను సంప్రదించగలరు.

తేది : 25-02-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? జరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు- మాధవిగ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 1, 15 తేదీల్లో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

నవభారత్ నగర్‌లో వెయ్యి గజాల నివాస స్థలం ఔట్‌రేట్‌కి అమ్మకానికి కలదు. బిల్డర్స్/ కొనుగోలుదారులు సంప్ర॥ 9704894583.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

LEASE

GENERAL

FOR LEASE
గుంటూరు జిల్లా, యడ్లపాడు హైవే ఆనుకొని కరెంట్, వాటర్ మరియు ఆఫీస్ స్పేస్ సౌకర్యములతో గల 36000 చ॥అ॥ల విస్తీర్ణం గల వేర్‌హౌస్ (గోడౌన్) 6500 చ॥అ॥ల షెడ్డుతో పాటు లీజుకు ఇవ్వబడును.
✆ 80082 45858 98487 06678

JOBS

URGENTLY Required "Computer Operators" (M/F) to work in Advocate Office in Guntur. ✆ 98663 04725, 94942 55324.

కావలెను. స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పనిచేయుటకు వాచ్ మెన్ ఫ్యామిలి (వసతి కలదు), ఆయమ్మలు కావలెను. ✆ 8121400100.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు, వయస్సు: 22 సం॥ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యివుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th / Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. Ph.93944 47117, 92477 45046.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం॥ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యునర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్, 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 7288004466

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

తెనాలి

•తెనాలి •పొన్నూరు

జనపనార సంచుల తయారీపై ఉచిత శిక్షణ

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సంఘ సామాజిక బాధ్యత(సీఎస్‌ఆర్) ఆధ్వర్యంలో మార్చి రెండో వారంలో మహిళలకు ఉచితంగా జనపనార సంచుల తయారీపై శిక్షణ ఇవ్వనున్నట్లు ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ తెలిపారు. దీనికి సంబంధించిన బ్రోచర్‌ను గురువారం ఆవిష్కరించారు. వీసీ మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయం పరిధిలోని గ్రామాల మహిళలు ఆర్థికంగా, స్వయం సమృద్ధి సాధించడానికి ఇలాంటి కార్యక్రమాలు దోహదం చేస్తాయని తెలిపారు. సీఎస్‌ఆర్ సంచాలకులు డాక్టర్ బబిత మాట్లాడుతూ.. ఆసక్తి ఉన్న మహిళలు వృత్తి నైపుణ్య కేంద్రంలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, అధ్యాపకులు బసవేశ్వరరావు, లావణ్య, ప్రభాకర్, ప్రోగ్రాం అధికారి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

28న ఉద్యోగ మేళా

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈనెల 28న రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు వైస్ ప్రిన్సిపల్ రామకృష్ణ గురువారం తెలిపారు. టెక్ భీమ్, ఎస్‌బీఐ కార్డ్స్, ఫ్లిప్‌కార్ట్, బిగ్ బాస్కెట్ వంటి సంస్థలు పాల్గొంటాయని చెప్పారు. నియోజకవర్గంలోని నిరుద్యోగులు ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని కోరారు.

తెనాలి మార్కెట్ యార్డులో..

నిమ్మకాయల ధరలు రూ.. (క్వింటా)



అత్యధికం: 8200
అత్యల్పం: 6500
సగటు: 7000

– న్యూస్‌టుడే, తెనాలి టౌన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? కొల్లిపర మండలం దంతలూరు గ్రామంలో చాలా రోజుల నుంచి వీధి దీపాలు వెలగడం లేదు. కాలువల్లో మురుగు పారుదల లేదు. దోమలు అధికంగా ఉన్నాయి. **- స్థానికులు, దంతలూరు**

✔ వీధి దీపాల మరమ్మతులు చేయిస్తాం. కాలవల్లో పూడికలు తొలగింపజేస్తాం. **- విజయలక్ష్మి, ఎంపీడీవో, కొల్లిపర**

? తెనాలి పట్టణ దేవీచౌక్ నుంచి చినరావూరు పార్కుకు దారి తీసే రోడ్డులో పది రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. **- రామారావు, రామలింగేశ్వరపేట**

? తెనాలి జగ్గడిగుంటపాలెంలోని టిడ్కో గృహాల వద్ద తాగునీటి పైపులు పగిలి నీరు వృథా అవుతోంది. **- మురళి, టిడ్కో గృహాలు**

✔ వెంటనే వీధి దీపాలు, తాగునీటి పైపుల మరమ్మతులు మరమ్మతులు చేయిస్తాం. **- పై ప్రశ్నలకు మున్సిపల్ కమిషనర్ రామఅప్పలనాయుడు సమాధానాలు ఇచ్చారు.**

స్పందన: తెనాలి మారీసుపేట మఠం బజారులో కాలువలు పూడికతో నిండిపోయాయని స్థానికుల ఫిర్యాదు మేరకు మున్సిపల్ సిబ్బంది పూడికలు తొలగించారు.

◆ తెనాలి చినరావూరు డొంకలో వీధి దీపాలు వెలగడం లేదన్న స్థానికుల ఫిర్యాదుతో మున్సిపల్ సిబ్బంది మరమ్మతులు పూర్తి చేయించారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

శంకుస్థాపనతో సరా.. పనులెప్పుడు మరి..!

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే

తమ పదవీకాలం వచ్చే నెల 17వ తేదీతో ముగియనుందని.. ఇప్పటికే వార్డుల్లో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల నిర్మాణాలు ఎందుకు చేపట్టడం లేదని పలువురు కౌన్సిలర్లు అధికారులను ప్రశ్నిస్తున్నారు. సకాలంలో పనులు చేపట్టని గుత్తేదారులు టెండర్లు ఎందుకు వేశారని నిలదీస్తున్నారు. పనులు దక్కించుకున్న గుత్తేదారులకు ఇప్పటికే చేసిన పనుల బిల్లులు చెల్లించాల్సింది వాస్తవమేనని.. దీన్ని సాకుగా చూపి కొత్తగా టెండర్లు దక్కించుకున్న పనులు మొదలు పెట్టనంటే ఉపేక్షించేది లేదని అధికారులు బదులిచ్చారు. నిబంధనల మేరకు పనులు మొదలు పెట్టాలని నోటీసులు ఇచ్చి చేయకపోతే రద్దు చేసి డిపాజిట్లు మున్సిపాలిటీ ఖజానాకు జమ చేస్తామని స్పష్టం చేశారు. పనులు చేయాలని వార్డు వాసులు పట్టుబడుతున్నారని చేయకుంటే వారితో కలిసి వార్డులో ధర్నా చేసేందుకు వెనుకాడమని అధికారులకు కౌన్సిలర్లు హెచ్చరికలు చేయడం గమనార్హం.

తెనాలి మున్సిపాలిటీ పరిధిలో సుమారు రూ.6 కోట్ల అభివృద్ధి పనులకు టెండర్లు పిలిచి గుత్తేదార్లను ఎంపిక చేశారు. వీటికి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రాధిక, మున్సిపల్ కమిషనర్ జె.రామఅప్పలనాయుడు టెంకాయి కొట్టి శంకుస్థాపనలు చేశారు. ఇది జరిగి రెండు నెలులైనా కొందరు గుత్తేదారులు పనులు చేపట్ట లేదని కౌన్సిలర్లు ఆందోళన చెందుతున్నారు. మరో 20 రోజుల్లో మాజీ కౌన్సిలర్లు కానున్నట్లు పేర్కొన్నారు కౌన్సిలర్లు. పనులు చేయాలని గుత్తేదార్లను కోరితే సుమారు రూ.కోట్ల విలువైన పనుల బిల్లులు రాలేదని, వచ్చాక చేద్దామంటూ దాటవేస్తున్నట్లు వాపోతున్నారు. మున్సిపల్ కమిషనర్, ఛైర్‌పర్సన్ అందుబాటులో లేకపోవడంతో పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ ఇంజినీరు పినపాటి శ్రీకాంత్‌ను కలిసి వివరించారు. ఈనెలాఖరుకు జరగనున్న కౌన్సిల్ సమావేశంలో పనులు మొదలు పెట్టని గుత్తేదారులపై చర్చకు పట్టుబడతామని స్పష్టం చేశారు.

ఎంఈ శ్రీకాంత్‌ను ప్రశ్నిస్తున్న 36వ వార్డు తెదేపా కౌన్సిలర్ బ్రహ్మేశ్వరరావు

నిధుల లభ్యతను బట్టి టెండర్లు.. దీనిపై కమిషనర్ రామ అప్పలనాయుడును సంప్రదించగా సాధారణ నిధుల లభ్యతను బట్టి అభివృద్ధి పనుల టెండర్లు పిలివాలని చెప్పారు. కానీ ఎక్కువ పనులకు టెండర్లు పిలిచినట్లు పేర్కొన్నారు. పురపాలక ఆదాయంలో నిర్వహణకుపోను అభివృద్ధి పనులకు చెల్లించడానికి తగినన్ని నిధులు లేవని తెలిపారు. నిధులు రాగానే బిల్లులు చెల్లిస్తామన్నారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే లక్ష్యం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: మహిళల ఆర్థిక స్వావలంబన లక్ష్యంగా ప్రభుత్వం రాష్ట్రంలో అయిదో విడతలో రుచి,శుచికి అత్యధిక ప్రాధాన్యం కలిగిన తృప్తి క్యాంటీన్‌ను తెనాలిలో ఏర్పాటు చేయడం శుభపరిణామమని ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. ఆయన గురువారం బుర్రిపాలెం రోడ్డులోని ఆ క్యాంటీన్ కంటైనర్‌ను రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. జిల్లాలో తొలి విడతగా ఈ క్యాంటీన్‌ను తెనాలిలో ప్రజలకు పరిచయం చేసినట్లు మెప్మా జిల్లా ప్రాజెక్టు డైరెక్టర్ వి.విజయలక్ష్మి తెలిపారు. ప్రతి ఇంటి నుంచి ఒక మహిళను పారిశ్రామికవేత్త చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు ఆమె వివరించారు. సుమారు రూ.13 లక్షల విలువగల ఈ కంటెయినర్‌ను బ్యాంకు రుణ ప్రాతిపదికన లబ్ధిదారు వెలివల నాగలక్ష్మికి అందించినట్లు ఆమె వెల్లడించారు. ఒకేసారి ఎక్కువ మందికి అల్పాహారం, భోజన పదార్థాలను తయారు చేసే వంట సామగ్రి అందించినట్లు తెలిపారు. వండిన పదార్థాల వేడి తగ్గకుండా, ఈగలు వాలకుండా ప్రత్యేక పెట్టె ఉందన్నారు. ఆర్డర్ ఇచ్చిన క్షణాల్లో తేనీరు, కాఫీ అందించే పరికరాలు ఉన్నాయన్నారు. వీటిని పోసి ఇచ్చిన గ్లాసును తాగిన తరువాత తినేలా తయారు చేసినట్లు ఆమె వివరించారు. తొలుత ఈమె రిబ్బన్ కత్తిరించి క్యాంటీన్‌ను ప్రారంభించారు. విజయవాడ దుర్గామల్లేశ్వర స్వామి ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు తోటకూర వెంకటరమణరావు, జనసేన నాయకులు వల్లెం మురళి, ఇస్మాయిల్ బేగ్, సాంబశివరావు, మణికంఠ, కౌన్సిలర్లు త్రిమూర్తి, యుగంధర్, మాజీ కౌన్సిలర్ ఖుద్దూస్, మున్సిపల్ ఎంఈ పినపాటి శ్రీకాంత్, ఎంహెచ్‌వో మొవ్వా ఏసుబాబు, మెప్మా సీఎంఎం జి.విజయకుమారి పాల్గొన్నారు.

రిబ్బన్ కత్తిరించి క్యాంటీన్ ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్

ఆరెమండ్లమ్మ తిరునాళ్ల ప్రారంభం

పొన్నూరు, న్యూస్‌టుడే: మండల పరిధి ఆరెమండ్లలోని ఆరెమండ్లమ్మ అమ్మవారి తిరునాళ్లు గురువారం ఘనంగా ప్రారంభమయ్యాయి. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శుక్రవారం మహాలక్ష్మి నవగ్రహ శాంతి హోమం, శనివారం అమ్మవారి కుంకుమ బండి గ్రామోత్సవం, ఆదివారం గ్రామ ప్రభ ఊరేగింపు, జాతర, సోమవారం అన్నదానం కార్యక్రమంతో తిరునాళ్ల ముగుస్తుందని గ్రామస్థులు తెలిపారు.

ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

భక్తుల చెంతకు దేవదేవుడు

కొల్లిపర, న్యూస్‌టుడే: హనుమత్ వాహనంపై తరలివచ్చిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్దనస్వామి వారిని భక్తులు కనులారా దర్శించుకున్నారు. వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం కొల్లిపర గ్రామంలోని శ్రీదేవి భూదేవి సమేత శ్రీజనార్దన స్వామివారిని పురవీధుల్లో గురువారం ఊరేగించారు. స్వామివార్ల కల్యాణ మహోత్సవంలో భాగంగా నిర్వహించిన ఎదురుకోలోత్సవంలో భక్తులు పాల్గొన్నారు.

హనుమత్ వాహనంపై స్వామివారు

శిక్షణను అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సైన్స్ కళాశాలలో ఏజెంటెక్ ఏఐ, అటానమస్ ఇంటిలిజెంట్ ఏజెంట్‌పై అధ్యాపకులకు వారం రోజులు నిర్వహించే ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం(ఎఫ్‌డీపీ) బ్రోచర్‌ను ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్ గురువారం ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రీయ ఉచ్చతర శిక్షా అభియాన్(రూసా) 2.0 నిధులతో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని అధ్యాపకులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. మార్చి 9 నుంచి 14 వరకు శిక్షణ ఉంటుందని తెలిపారు. కృత్రిమ మేధస్సుల్లో స్వయం నియంత్రిత, కాగ్నిటివ్ ఏఐ, రియల్‌టైమ్ అనువర్తనాలు, పరిశోధనలపై నిపుణులతో అవగాహన కల్పిస్తామని వీసీ పేర్కొన్నారు. ఎఫ్‌డీపీ సంచాలకులు డాక్టర్ లావణ్య మాట్లాడుతూ.. ఆసక్తి ఉన్న అధ్యాపకులు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. రెక్టార్ ఆచార్య శివరామ్‌ప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం, డాక్టర్ నీలిమ, డాక్టర్ వసంత, పుష్పలత, వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్ ఆవిష్కరిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ తదితరులు

మెరుగైన వైద్యంతో బరువు పెరిగిన శిశువు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: నెలలు నిండకుండా పుట్టడంతోపాటు తక్కువ బరువు ఉన్న తన బిడ్డకు క్రమం తప్పకుండా మెరుగైన వైద్య సేవలు అందించడంతో బరువు కిలో నుంచి కిలో ఎనిమిది వందలకు పెరిగినట్లు బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామానికి చెందిన బి.శిరీష తెలిపారు. ఆమె గురువారం తెనాలి జిల్లా ఆసుపత్రిలో ఈ వివరాలు వెల్లడించారు. తాను గుంటూరు సర్వజనాసుపత్రిలో నెలలు నిండని శిశువుకు జన్మనిచ్చినట్లు ఆమె తెలిపారు. అప్పుడు శిశువు బరువు కిలో ఉందన్నారు. వైద్యుల సూచన మేరకు సిబ్బంది తనను డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు. తరువాత బిడ్డ బరువు ఇంకా తగ్గడం ఆందోళన కలిగించిందని చెప్పారు. 26వ రోజు తెనాలి జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు. ఇక్కడి వైద్యులు పాలు పట్టడం నుంచి మందులు అందించాల్సిన పద్ధతులు నేర్పించారని, వారి సూచనలు తాను పాటించినట్లు చెప్పారు. బిడ్డ త్వరగా కోలుకోవడంతో పాటు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి అధికారులు, వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

బిడ్డతో శిరీష

కాలువల్లో పూడికతీత పనులు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ గంగానమ్మపేటలోని మురుగు కాలువల్లో పూడికతీత పనులు చేపట్టినట్లు మున్సిపల్ ఆరోగ్యాధికారి డాక్టర్ మొవ్వా ఏసు బాబు తెలిపారు. ఆయన గురువారం గంగానమ్మపేటలో పర్యటించారు. వ్యర్థాలతో కాలువలు పూడిపోయినట్లు ఆయన వెల్లడించారు. ఇంటింటికీ ఇచ్చిన డబ్బాల్లో వ్యర్థాలు వేసి కార్మికులకు అందజేయాలని ఆయన సూచించారు.

రైతులకు వినోదం..విజ్ఞానం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: రైతులకు వినోదం, విజ్ఞానం అందించేలా ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఆలపాటి శివరామకృష్ణయ్య స్మారక జాతీయ స్థాయి ఎడ్లబల ప్రదర్శన పోటీలు ఉంటాయని వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. తెనాలి మార్కెట్ యార్డు ప్రాంగణంలో గురువారం పూజ చేసి పనులను ప్రారంభించారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం మార్చి 29వ తేదీ నుంచి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ పుట్టినరోజు ఏప్రిల్ 4వ తేదీ వరకు పోటీలు కొనసాగుతాయన్నారు. రానున్నాయని, పశు సంవర్ధక విభాగ నిపుణులు సూచనలు అందజేస్తారని, వ్యవసాయ యంత్ర విజ్ఞాన ప్రదర్శన, ఇతర ఆధునిక అంశాలపై రైతులకు అవగాహన కార్యక్రమాలు కొనసాగుతాయని వివరించారు. తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఎడ్ల పోటీల పనుల ప్రారంభోత్సవ పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు, తెదేపా నాయకులు

12వ పీఆర్సీ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలి

పొన్నూరు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాలకు 2023 జులై నుంచి అమలులోకి రావాల్సిన 12వ పీఆర్సీకి ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం కమిషన్ ఏర్పాటు చేయాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వెంకటేశ్వర్లు కోరారు. గురువారం రాష్ట్ర నాయకత్వం పిలుపు మేరకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. రాష్ట్ర కార్యదర్శి శివరామకృష్ణ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాల విషయంలో ఇదే నిర్లక్ష్య ధోరణి కొనసాగితే పోరాటం చేయడానికి సిద్ధమన్నారు. కార్యక్రమంలో పొన్నూరు, కాకుమాను మండల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందజేస్తున్న చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

స్పందించారు.. సమస్యలు పరిష్కరించారు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై 'ఈనాడు'లో ప్రచురితమైన కథనాలకు అధికారులు స్పందించారు. వాటిని పరిష్కరించారు.

బోర్డులు ఏర్పాటు చేయించిన పోలీసులు

తెనాలి నాలుగు వరుసల రోడ్డులో ఐదు చోట్ల ఉన్న యూ టర్న్‌ల వద్ద రక్షణ ఏర్పాట్లు లేక ప్రమాదాలు జరుగుతున్నాయని ఈనాడులో ఈనెల 18న 'మలుపులు...ప్రమాదాలు' పేరిట పోలీస్ విభాగానికి తెలియచేసింది. స్పందించిన త్రీటౌన్ సీఐ సాంబశివరావు, ట్రాఫిక్ ఎస్సై బ్రహ్మయ్య మలుపుల వద్ద వేగ నియంత్రణ రక్షణ బోర్డులను ఏర్పాటు చేయించారు.

★ తెనాలి నాజరుపేటలో తాగు నీటి పైపు పగిలిన సమస్యను ఈనాడు ఈనెల 25న 'తాగు నీరు వృథా' పేరిట మున్సిపల్ అధికారులకు తెలియచేసింది. స్పందించిన ఇంజినీరింగ్ విభాగ సిబ్బంది పగిలిన పైపును మార్చారు. తాగు నీటి వృథాను అరికట్టారు.

★ తెనాలి ఐతానగర్ కాకుమాను వారి వీధిలో వాడుక నీరు వెలుపలికి పోయే మార్గం లేదన్న సమస్యను ఈనాడు ఈనెల 18న 'మురుగు నీరు పోయే మార్గమేది...' శీర్షికతో అధికారులకు తెలియచేసింది. స్పందించిన సిబ్బంది కచ్చా కాలువను ఏర్పాటు చేసి సమస్యను తాత్కాలికంగా పరిష్కరించారు. పక్కా కాలువల నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.

పగిలిన పైపులైన్‌కు మరమ్మతులు నిర్వహిస్తున్న సిబ్బంది

★ తెనాలి మారీసుపేటలో ప్రధాన రోడ్డు బారున కాలువలు తెట్టు కట్టి స్థానికులు దుర్గంధంతో ఇబ్బంది పడుతున్న వైనాన్ని ఈనాడు ఈనెల 20న 'మురుగు కాలువ నిర్వహణ పట్టదా?' పేరిట మున్సిపల్ అధికారులకు తెలియచేసింది. స్పందించిన అధికారులు ప్రత్యేక బృందంతో అడ్డంకులు, పూడికలు తొలగింపజేసి దోమల నివారణ చర్యలు తీసుకున్నారు.

గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తున్నాం

నాలుగు పంచాయతీ పాలకవర్గాల నిర్ణయం

పెదకాకాని, న్యూస్‌టుడే: గుంటూరు కార్పొరేషన్‌లో పెదకాకాని మండలంలోని నాలుగు గ్రామాల విలీనాన్ని ఆయా పాలకవర్గాలు వ్యతిరేకించాయి. పెదకాకాని, తక్కెళ్లపాడు, వెనిగండ్ల, అగతవరప్పాడు గ్రామ పంచాయతీ సర్పంచుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మెజార్టీ సభ్యులు కార్పొరేషన్‌లో కలిసేందుకు వ్యతిరేకించడంతో దానికి అనుగుణంగా తీర్మానం చేశారు. కొన్ని నెలల క్రితం ఈ గ్రామాలను విలీనం చేయాలని గుంటూరు కార్పొరేషన్ నుంచి ఈ నాలుగు పంచాయతీలకు సమాచారం వచ్చింది. దీంతో వారు ఈ నిర్ణయం తీసుకొని తీర్మానం ప్రతులను కార్పొరేషన్‌కి పంపారు. కొన్నేళ్ల క్రితం గుంటూరు పరిసర ప్రాంతాల్లోని గ్రామ పంచాయతీలు కార్పొరేషన్‌లో కలిసినా ఎటువంటి అభివృద్ధికి నోచకపోవడం, పారిశుద్ధ్య నిర్వహణ అధ్వానంగా ఉండడం, ప్రజా సమస్యలు పరిష్కారానికి అధికారుల చుట్టూ తిరగాల్సి రావడం తదితర విషయాలపై ఇక్కడ పాలకవర్గాల్లో చర్చ జరిగినట్లు సమాచారం. ప్రస్తుతం పెదకాకాని మండలంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు బాగా జరుగుతున్నాయి. ప్రజలకు మేలు జరుగుతున్నప్పుడు విలీన ప్రక్రియ అవసరం లేదని పాలకవర్గాలు నిర్ణయించాయి. ఈ నాలుగు గ్రామాల్లో ఇప్పటికే 90 శాతానికి పైగా సీసీ రోడ్డు పూర్తయ్యాయి. డ్రెయిన్ల నిర్మాణాల పనులు సైతం పుంజుకున్నాయి. గ్రామాల అవసరాలకు తగ్గట్టుగా నిధులు అందుతున్నప్పుడు కార్పొరేషన్‌లో ఎందుకు కలపాలన్న వాదన ప్రజల నుంచి వినిపిస్తోంది. దీనిపై 'న్యూస్‌టుడే' ఈవోపీఆర్డీ శ్రీనివాసరావును సంప్రదించగా గుంటూరు కార్పొరేషన్‌లో నాలుగు గ్రామాల విలీనాన్ని వ్యతిరేకిస్తున్నట్లు ఆయా పంచాయతీలు తీర్మానం చేసి పంపాయని చెప్పారు.

విలీనం అవసరం ఏముంది : ఆత్మకూరి వెంకటేశ్వర్లు, పెదకాకాని గ్రామస్థుడు

స్థానిక ఎమ్మెల్యే ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ సహకారంతో పెదకాకానితో పాటు పలు గ్రామాలు బాగా అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామాల పారిశుద్ధ్య నిర్వహణపై చెప్పిన వెంటనే పంచాయతీ సిబ్బంది స్పందిస్తున్నారు. కార్పొరేషన్‌లో కలిస్తే ఖాళీ స్థలాలకు కూడా పన్నులు కట్టాల్సి వస్తుంది. ప్రజల మనోభావాలకు అనుగుణంగా విలీనానికి వ్యతిరేకంగా పంచాయతీల్లో తీర్మానం చేయడాన్ని స్వాగతిస్తున్నా.

ముఖ్యమంత్రి సహాయనిధి అందజేత

నియోజకవర్గానికి చెందిన మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి అందిన రూ.లక్ష చెక్కును సంబంధిత కుటుంబ సభ్యులకు స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం అందించారు. తెదేపా నాయకులు ఖుద్దూస్, విజయ్, పూర్ణ, దావూద్, హమీద్, షావుల్, రబ్బాని తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన

చేబ్రోలు, న్యూస్‌టుడే: చేబ్రోలులోని పాత పోలీస్‌స్టేషన్ వద్ద రూ.36 లక్షల వ్యయంతో ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్ర నిర్మాణానికి ఎమ్మెల్యే నరేంద్రకుమార్ సూచన మేరకు గురువారం తెదేపా నాయకులు శంకుస్థాపన చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు రామరాజు, ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి ప్రియాంక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

అతిథి అధ్యాపకులకు వేతనాలు పెంచాలి

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న అతిథి అధ్యాపకులు వేతనాలు పెంచాలని కోరుతూ ఇన్‌ఛార్జి వీసీ గంగాధర్‌కు గురువారం వినతి పత్రం అందించారు. 2015లో కమిటీ ద్వారా విశ్వవిద్యాలయంలో అతిథి అధ్యాపకులుగా చేరి వివిధ హోదాల్లో పనిచేస్తున్నామని.. ఒప్పంద అధ్యాపకులుగా పదోన్నతి కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సేవలను గుర్తించి న్యాయం చేయాలన్నారు. దీనిపై పరిశీలించి నిర్ణయం తీసుకుంటామని వీసీ అతిథి అధ్యాపకులకు హామీ ఇచ్చారు.

వీసీ గంగాధర్‌కు వినతిపత్రం ఇస్తున్న సంఘం ప్రతినిధులు

ఆర్వీఐటీ కళాశాలలో ప్రాజెక్టు ఎక్స్‌పో

చేబ్రోలు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు ప్రాజెక్టు ఎక్స్‌పోలు చక్కగా ఉపయోగపడతాయని ఆర్వీఐటీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ కృష్ణయ్య అన్నారు. గురువారం ఇన్నోవేటివ్- 2026 పేరుతో ఈసీఈ విభాగంలో ద్వితీయ, తృతీయ సంవత్సర విద్యార్థులతో ప్రాజెక్టు ఎక్స్‌పో నిర్వహించారు. విద్యార్థులు వారు తయారు చేసిన నమూనా ప్రాజెక్టులు ప్రదర్శించి వాటి ఉపయోగాలను వివరించారు. కళాశాల ఛైర్మన్ వంశీకృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

ప్రాజెక్టును పరిశీలిస్తున్న విద్యార్థులు

విద్యారంగ సమస్యల పరిష్కారానికి వినతి

పాఠశాల విద్యారంగం, ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం తెనాలి తహసీల్దార్ కార్యాలయంలో ఉప తహసీల్దార్ ఎం.వెంకటశివప్రసాద్‌కు వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో పుట్టా జనార్ధనరావు, అంకినీడు ప్రసాద్, వెంకటేశ్వరరావు, ఏసుబాబు, వెంకట్, శ్రీనివాసరావు, వాణిప్రసాద్, యోహాను, పూర్ణచంద్రరావు, నాగేశ్వరరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

ప్రధాన తపాలా కార్యాలయాల్లో పార్సిల్ సేవలు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి, బాపట్ల ప్రధాన తపాలా కార్యాలయాల్లో కనీస రుసుముతో పార్సిల్, ప్యాకింగ్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెనాలి డివిజన్ తపాలా కార్యాలయాల సూపరింటెండెంట్ కె.విద్యావతి తెలిపారు. ఆమె గురువారం తెనాలి కార్యాలయ ఛాంబర్లో వివరాలు వెల్లడించారు. ప్యాకింగ్, బుకింగ్ సదుపాయాలు ఒకే చోటకు తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు. ప్రజల కోసం ఈ సేవలను చాలా సులభతరం చేసినట్లు ఆమె తెలిపారు. వీటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మాట్లాడుతున్న విద్యావతి

కౌన్సిల్ హాల్ ముస్తాబు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: పట్టణ మున్సిపల్ కార్యాలయ శిథిల భవనం నుంచి కౌన్సిల్‌హాల్ సామగ్రిని ఎట్టకేలకు మహాత్మాగాంధీ మున్సిపల్ కాంప్లెక్స్‌లోని తాత్కాలిక కార్యాలయంలోకి గురువారం మార్చారు. ఈనెల 28న ఇక్కడ కౌన్సిల్ సమావేశం నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. మున్సిపల్ కార్యాలయ నూతన భవనం నిర్మించే వరకు ఇక్కడ కౌన్సిల్ సమావేశాలు కొనసాగుతాయని కమిషనర్ జె.రామ అప్పలనాయుడు వెల్లడించారు.

కాశీలో నిమజ్జనానికి అనాథల అస్థికలు

తెనాలి టౌన్: శ్రీశివలింగేశ్వరస్వామి భక్త బృంద సేవా సమితి ఆధ్వర్యంలో గత కొన్ని నెలలుగా నిర్వహించిన అనాథల అంత్యక్రియల అనంతరం సంబంధితుల చితాభస్మాన్ని కాశీలో నిమజ్జనం కోసం ఏర్పాట్లు చేశారు. తెనాలి హిందూ శ్మశాన వాటికలో భద్రపరిచిన అస్థికలను గురువారం సంబంధిత ప్రతినిధులు తరలించారు.

ఉద్యోగం ఇప్పిస్తామని మోసగించిన ఇద్దరిపై కేసు

పి.గన్నవరం: ఉద్యోగం ఇప్పిస్తామని మోసగించిన ఇద్దరిపై పి.గన్నవరం పోలీసులు గురువారం చీటింగ్ కేసు నమోదు చేశారు. ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం లంకలగన్నవరం గ్రామానికి చెందిన అంకాని గాయత్రీలక్ష్మీప్రసన్న బీటెక్ చదివారు. ఈమెకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని తండ్రి సత్యనారాయణను తెనాలికి చెందిన నన్నెపగ స్టెఫీఎవాంజలిన్ నమ్మించింది. ఆయన మేనల్లుడు మణికంఠ సలహా మేరకు ఆమెకు రూ.2.65 లక్షలు ఇచ్చారు. అనంతరం హైదరాబాద్‌లోని ఒక కంపెనీలో ఉద్యోగం ఇప్పించగా యాజమాన్యం అయిదు నెలలైనా జీతం ఇవ్వకపోవడంతో డొల్ల కంపెనీగా గుర్తించారు. సత్యనారాయణ ఫిర్యాదు మేరకు స్టెఫీఎవాంజలిన్‌తో పాటు మణికంఠపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సూర్యకామేశ్వరికి కీర్తి రత్న పురస్కారం

ఏఎన్‌యూ, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని ఇంజినీరింగ్ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ సూర్యకామేశ్వరి మహిళా కీర్తి రత్న పురస్కారానికి ఎంపికయ్యారు. ఉన్నత విద్య, పరిశోధనలు, కృత్రిమ మేధస్సు, డేటా సైన్స్, బిగ్‌డేటా అనలిటిక్స్, డేటా మైనింగ్, మెషీన్ లెర్నింగ్‌లో ఆమె నైపుణ్యాన్ని గుర్తించి ఈ అవార్డు ప్రకటించినట్లు సవ్యసాచి గ్రూప్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. మార్చి 3న విజయవాడలో అవార్డును ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఆమె రెండుసార్లు బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారు. ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్, రెక్టార్ ఆచార్య శివరామప్రసాద్, రిజిస్ట్రార్ ఆచార్య సింహాచలం సూర్యకామేశ్వరిని అభినందించారు.

సూర్యకామేశ్వరికి ధ్రువపత్రం అందిస్తున్న ఇన్‌ఛార్జి వీసీ ఆచార్య గంగాధర్ తదితరులు

పోరాటయోధుడు 'నల్లకన్ను'

పొన్నూరు, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరయోధుడు తమిళనాడు కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి నల్లకన్ను మృతి తీరని లోటని పొన్నూరు సీపీఐ పట్టణ కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం నల్లకన్ను సంతాప సభ నిర్వహించారు. రామారావు మాట్లాడుతూ.. నల్లకన్ను అనేక పోరాటాలు చేసి ఏడు సంవత్సరాలు జైలు శిక్ష అనుభవించారని, కార్మిక వర్గం, సామాజిక న్యాయం కోసం నిరంతరం అనేక పోరాటాలు చేశారని కొనియాడారు. అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఐటీయూసీ నాయకులు నాగేశ్వరరావు, భరత్ కుమార్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

చిత్రపటానికి నివాళులర్పిస్తున్న సీపీఐ నాయకులు

(c) eenadu

గుంటూరు తూర్పు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) 14, వంగ 20, బెండ 26, పచ్చిమిర్చి 46, కాకర 42, క్యారెట్ 24, క్యాబేజీ 18, బీర 40, దొండ 45, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 24, గోరుచిక్కుడు 35, దోస 34, పొట్ల 25, చామ 23, గోంగూర 10, తోటకూర 15, చుక్కకూర 15, మెంతికూర 5, కొత్తిమీర 20, బీట్‌రూట్ 25, కీర 42, క్యాప్సికం 65, అల్లం 75, ఫ్రెంచి బీన్స్ 60, సొర 10, అరటి 8.
- న్యూస్‌టుడే, పట్నంబజారు

మైనార్టీల ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ

పార్థసారథితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్

ఎన్టీఆర్ సర్కిల్, న్యూస్‌టుడే: మైనార్టీల సంక్షేమం, ఆర్థిక ప్రగతికి ప్రత్యేక కార్యాచరణ ద్వారా ముందుకెళ్తున్నామని తూర్పు ఎమ్మెల్యే మహమ్మద్ నసీర్ తెలిపారు. క్యాంపు కార్యాలయంలో ఆయన మైనార్టీ వెల్ఫేర్ జిల్లా సంక్షేమ అధికారి పార్థసారథితో ప్రధానమంత్రి జన వికాస్ కార్యక్రమం ద్వారా చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు. పీఎంజేకేవై కార్యక్రమం ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలన్నారు. చౌత్రా సెంటర్‌లో పాల ఆసుపత్రి వద్ద కమ్యూనిటీ హాలు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళల ఉపాధి శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయాలని, ఆనందపేటలో శ్మశాన వాటిక అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. వివిధ అభివృద్ధి పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందన: ఎల్బీనగర్ ప్రధానరోడ్డులో చెత్త కుప్పలు తొలగించకపోవడంతో వీధి అపరిశుభ్రంగా ఉందని స్థానికుడు అహ్మద్ అలీ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు తెలిపారు. సమస్యను శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్ దృష్టికి తీసుకెళ్లడంతో చెత్తకుప్పలు తీయించి తరలించారు. ☛ చేనేతకాలనీ మూడోలైన్ సైడు కాలువల్లో పూడికలు చేరి మురుగునీటి పారుదలకు ఆటంకంగా ఉందని స్థానికుడు మనోహర్ 'మేమున్నాం.. మీకు తోడుగా'కు ఫిర్యాదు చేశారు. సమస్యను ప్రజారోగ్య విభాగం అధికారులకు తెలియజేయడంతో పూడికలు తీయించారు. **- న్యూస్‌టుడే, నగరపాలక సంస్థ**

ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా ప్రశంసాపత్రం స్వీకరిస్తున్న డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ బ్రహ్మం, ఎస్సై వెంకట రవి

ప్రయోగాత్మక బోధన.. ఉపాధి అవకాశాలకు సాధన

న్యూస్‌టుడే – గుంటూరు విద్య

బయో టెక్నాలజీ ద్వారా తక్కువ సమయంలో ఎక్కువ మొక్కలు ఉత్పత్తి చేసే సాంకేతిక విధానం కణజాలవర్ధనం (టిష్యూకల్చర్) గురించి గుంటూరు ప్రభుత్వ మహిళా కళాశాలలో విద్యార్థినులకు ప్రయోగాత్మకంగా బోధిస్తున్నారు. తరగతి గదుల్లో బోధనతోపాటు ఇలా ప్రత్యేకంగా ఇంక్యుబేషన్ ల్యాబ్‌ను రూపొందించారు. ప్రయోగాత్మకంగా మొక్కల ఆకులు, కాండాలు వినియోగించి వాటి కణజాలంలోని జీవాన్ని ఉత్తేజితం చేసేందుకు తగినంత కాంతి, గాలి, నీరు వంటి సమతుల వాతావరణం కల్పించి.. మొక్కలు ఉత్పత్తి చేసేందుకు వీలు కలుగుతుందని వృక్షశాస్త్ర విభాగాధిపతి శాంతి షికుమారి ఆధ్వర్యంలో విద్యార్థినులు ప్రయోగాత్మకంగా నేర్చుకుంటున్నారు. ఇలాంటి ప్రయోగాలు చేయడం ద్వారా కొత్త విషయాలు నేర్చుకునేందుకు అవకాశం ఉంటుందని అధ్యాపకులు చెబుతున్నారు. ☛ ల్యాబ్‌లో నియంత్రిత సూక్ష్మజీవ రహిత వాతావరణం ఉండేలా జాగ్రత్త వహిస్తున్నారు. మొక్కలు పెరిగేందుకు అవసరమైన కిరణజన్యసంయోగ క్రియ పద్ధతులతో వాటిని పెంచుతున్నారు.

టిష్యూకల్చర్ ల్యాబ్‌లో మొక్కల ఉత్పత్తి తీరు వివరిస్తున్న అధ్యాపకురాలు సంతోషికుమారి

విస్తృత ఉపాధికి అవకాశాలు..

డిగ్రీ ద్వితీయ సంవత్సరం మూడో సెమిస్టర్‌లో వంద మార్కుల థియరీ, ప్రయోగాలకు 50 మార్కులు ఉంటాయి. టిష్యూకల్చర్లను పక్కాగా నేర్చుకోవడం వల్ల ఉద్యోగ, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకోవచ్చు. రైతుల అవసరాలకు అనుగుణంగా తక్కువ సమయంలో ఎక్కువ మొక్కలను ఉత్పత్తి చేసే అంటుకట్టవచ్చు. ఇప్పటికే ఈ విధానం ద్వారా అరటి, టేకు, శ్రీగంధం, ఎర్రచందనం మొక్కలను ఉత్పత్తి చేస్తున్నారు. అంతరించిపోతున్న వృక్షజాలం, ఔషధ మొక్కలను ఈ విధానంలో కాపాడుకోవచ్చని అధ్యాపకులు చెబుతున్నారు. టిష్యూకల్చర్, ఇంక్యుబేషన్ ల్యాబ్‌లు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, లాంఫాంలో మాత్రమే ఉన్నాయి. కళాశాలల్లో ఎక్కడా లేవు. ప్రభుత్వ మహిళా కళాశాలలోని ల్యాబ్‌ను పలు జూనియర్ కళాశాలల అధ్యాపకులు పరిశీలించి విద్యార్థులకు బోధన చేస్తున్నారు.

ప్రతిభకు ప్రశంస

గుంటూరు నేరవార్తలు: చోరీల కేసుల్లో ఇద్దరు దొంగలను అరెస్ట్ చేసి రూ. 38 లక్షల విలువైన బంగారు, వెండి ఆభరణాలు జప్తు చేసిన పోలీసులకు గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ తన కార్యాలయంలో రివార్డు, ప్రశంసాపత్రాలు అందించి అభినందించారు. నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ, మంగళగిరి రూరల్ సీఐ బ్రహ్మం, దుగ్గిరాల ఎస్సై వెంకటరవి, సిబ్బంది వాటిని అందుకున్నారు.

విద్యార్థుల్లో సామర్థ్యాల పరిశీలన

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: తరగతుల వారీగా ప్రతి విద్యార్థిలో తగిన సామర్థ్యాలుండేలా బోధన సాగాలని డీఈవో డాక్టర్ షేక్ సలీంబాషా పేర్కొన్నారు. గురువారం ఏటీ అగ్రహారం ఎస్‌కేబీఎం ఉన్నత పాఠశాల, లాలుపురంలోని ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో తనిఖీ చేశారు. విద్యార్థుల్లో సామర్థ్యాలను పరిశీలించారు.

విద్యార్థులతో డీఈవో సలీంబాషా

సీపీఐ నేత నల్లకన్నుకు నివాళి

నెహ్రూనగర్: రాజ్యసభ మాజీ సభ్యుడు, సీపీఐ కేంద్ర కార్యవర్గ మాజీ సభ్యుడు ఆర్. నల్లకన్ను ఆదర్శనీయులని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు ముప్పాళ్ల నాగేశ్వరరావు అన్నారు. గురువారం కొత్తపేటలోని కార్యాలయంలో నల్లకన్ను సంస్మరణ సభ నిర్వహించారు. రాధాకృష్ణమూర్తి, మాల్యాద్రి, అరుణ్‌కుమార్ పాల్గొన్నారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో ఓ.యస్. నెం. 249/2022

బిట్వీన్ :
నాగసాయి లక్ష్మీ సాహితి అమర. ...వాది
మరియు
అమర వెంకట మాధవి వగైరాలు ...ప్రతివాదులు టు,
8వ ప్రతివాది:తెల్ల అహల్య దేవి, తండ్రి. సత్యనారాయణ,నివాసం:డోర్ నెం.20-8-10, పచ్చి పులుసు వారి వీధి,చౌత్రా దగ్గర, సంగడి గుంట, గుంటూరు.
పై నెంబరు దావాలో 8వ ప్రతివాది అయిన మీకు సమన్లు నిమిత్తం ది.05-03-2026నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.10-30ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:05-03-2026
చింతలపాటి వెంకట రామయ్య, వాది తరపు అడ్వకేట్, 2/10 బ్రాడీపేట, గుంటూరు, సెల్.97014 44860

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. DIST. JUDGE :: GUNTUR
E.P No: 27/2024 in O.S.No. 415/2018
Between:
Guma Bapi Raju ...D.Hr
And
Battula Govinda Rajulu ....J.Dr
ఈ నెంబరు ఇ.పి.లో శ్రీ కోర్టువారు జె.డి.ఆర్. తాలుకు ఈ క్రింది ఉదహరించిన షెడ్యూలు ఆస్తిని బహిరంగ వేలంనిమిత్తం ది.12-03-2026నకు వేసియున్నారు. కనుక సదరు వేలంలో పాటపాడుకొనదలచినవారు ఆ రోజున పై కోర్టువారి ఎదుట ఉ.గం.10-30ని.లకు హాజరు అయి పాట పాడుకొన వచ్చునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.
Schedule: Guntur Dt., Guntur Sub-Dt, within Guntur Municipal Corporation area (Kakani Road) from Guntur to Vijayawada Main Road; Navabharat Colony; Guntur. D.No.454; out of Ac. 4.00; Old Municipal Assessment No. 42429/129/A; New Assessment No. 1021067141; Old Door.No.15-11-140/1; New Door.No.15-11-62, RCC roof house with ground and first floors; in an extent of 190sq.Yards is being bounded by: **East:** Compound wall of this property and property of Mudigonda Sivaiah, Durga Rao and others-60ft.; **South:** Compound wall of this property and property of Guraka Ramathulasamma-28.6ft.; **West:** Property of Ravuri Obul Reddy and Maila Sambaiah,60ft.; **North:** Compound wall of this property and Municipal Road, 28.6ft.; Within these boundaries an extent of 190Sq.Yds; RCC roof house.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.హెచ్.ఆర్.విలువ:20,00,000/-
అమీనా విలువ:1,30,00,000/-
వేలం తేది:12-03-2026.
నోట్:ది.28-10-2021న గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, కొత్తపేట, గుంటూరు వారికి రూ.8,00,000/-లకు తనఖా చేయబడివున్నది.
A.R. SRINIVASA MURTHY
Advocate, 2nd Line, Krishna Nagar, GUNTUR. Cell : 8019326548

వేలం ప్రకటన

IN THE COURT OF THE IV ADDL. DIST. JUDGE :: GUNTUR
E.P No: 28/2024 in O.S.No. 416/2018
Between:
Pallapothu Sambasiva Rao ...D.Hr
And
Battula Govinda Rajulu ....J.Dr
ఈ నెంబరు ఇ.పి.లో శ్రీ కోర్టువారు జె.డి.ఆర్. తాలుకు ఈ క్రింది ఉదహరించిన షెడ్యూలు ఆస్తిని బహిరంగ వేలంనిమిత్తం ది.12-03-2026నకు వేసియున్నారు. కనుక సదరు వేలంలో పాటపాడుకొనదలచినవారు ఆ రోజున పై కోర్టువారి ఎదుట ఉ.గం.10-30ని.లకు హాజరు అయి పాట పాడుకొన వచ్చునని ఇందు మూలంగా తెలియజేయడమైనది.
Schedule: Guntur Dt., Guntur Sub-Dt, within Guntur Municipal Corporation area (Kakani Road) from Guntur to Vijayawada Main Road; Navabharat Colony; Guntur. D.No.454; out of Ac. 4.00; Old Municipal Assessment No. 42429/129/A; New Assessment No. 1021067141; Old Door.No.15-11-140/1; New Door.No.15-11-62, RCC roof house with ground and first floors; in an extent of 190sq.Yards is being bounded by: **East:** Compound wall of this property and property of Mudigonda Sivaiah, Durga Rao and others-60ft.; **South:** Compound wall of this property and property of Guraka Ramathulasamma-28.6ft.; **West:** Property of Ravuri Obul Reddy and Maila Sambaiah,60ft.; **North:** Compound wall of this property and Municipal Road, 28.6ft.; Within these boundaries an extent of 190Sq.Yds; RCC roof house.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
డి.హెచ్.ఆర్.విలువ:20,00,000/-
అమీనా విలువ:1,30,00,000/-
వేలం తేది:12-03-2026.
నోట్:ది.28-10-2021న గుంటూరు కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లిమిటెడ్, కొత్తపేట, గుంటూరు వారికి రూ.8,00,000/-లకు తనఖా చేయబడివున్నది.
A.R. SRINIVASA MURTHY
Advocate, 2nd Line, Krishna Nagar, GUNTUR. Cell : 8019326548

ఎండిపోయిన మొక్కలు

కళ తప్పిన విగ్రహాలు

కళ తప్పి.. ఏడాదిన్నరకే వెలవెల

గుంటూరు నగరం, న్యూస్‌టుడే

రైల్వేస్టేషన్ పశ్చిమవైపు ఏడాదిన్నర క్రితం చేసిన సుందరీకరణ పనులు వెలవెలబోతున్నాయి. నిర్వహణ గాలికి వదిలేయడంతో విగ్రహాలు రంగులు పోయి మసకబారాయి. సుందరీకరణలో భాగంగా నాటిన మొక్కలు, పచ్చిక దెబ్బతిన్నాయి. గుంటూరులో అమృత్ భారత్ పథకంలో భాగంగా 2024లో రూ.కోట్లతో స్టేషన్‌ను ఆధునికీకరించారు. సౌకర్యాలు, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే డిజైన్‌లు, విశాలమైన ప్లాట్‌ఫారంలు తీర్చిదిద్దారు. పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు. నిధులు ఖర్చు చేయడం వరకే మా పని అన్నట్టుగా అధికారుల తీరు ఉంది. గత నాలుగు నెలలుగా స్టేషన్‌లో పశ్చిమవైపు ఓపెన్ ఏరియాలో ఉన్న విగ్రహాలు, ఫౌంటెయిన్, లాన్, మొక్కల నిర్వహణను గాలికొదిలేశారు. ఏడాదిన్నర క్రితం వేసిన మొక్కలు, లాన్ ఎండిపోయాయి. లాన్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. భవనాల ప్రారంభోత్సవ సమయంలో వేసిన పూల మొక్కలూ పాడైపోయాయి. బుద్ధుడు తదితర విగ్రహాలు కళావిహీనంగా కనిపిస్తున్నాయి.

జీఎస్టీ ఉద్యోగుల కార్యవర్గాల ఎన్నిక

నూతన కార్యవర్గాన్ని అభినందిస్తున్న సాగర్, రమణ

పట్నంబజారు, న్యూస్‌టుడే: ఏపీ జీఎస్టీ ఆఫీసర్స్ అండ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ గుంటూరు-1 డివిజన్ అధ్యక్షుడిగా ఎన్‌వీ పవన్‌కుమార్, కార్యదర్శిగా టి.సుధాకర్, డివిజన్-2 అధ్యక్షుడిగా జి.శ్రీనుబాబు, కార్యదర్శిగా ఎ.సుధారాణి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర అధ్యక్షుడు ఎ.రమేష్, కార్యదర్శి చింతల కల్యాణ్‌కుమార్, వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదరి పురుషోత్తమనాయుడు, ఏపీఎన్జీవో రాష్ట్ర అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి రమణ నూతన కార్యవర్గాలను అభినందించారు. ఉద్యోగుల సమస్యలను ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని పవన్‌కుమార్ చెప్పారు. సభ్యుల సహకారంతో అసోసియేషన్ ఉన్నతికి కృషి చేస్తామని శ్రీనుబాబు తెలిపారు.

వీధి శునకాల నుంచి రక్షణ కల్పించండి

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: వీధి శునకాల సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు ఎక్కువగా వస్తున్నందున అధికారులు వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా పాలనాధికారి తమీమ్ అన్సారియా ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో సమావేశ మందిరంలో ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు, బ్లూక్రాస్, ఎన్‌జీవోలు, వెటర్నరీ వైద్యులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పగలు, రాత్రి తేడా లేకుండా శునకాలు ప్రజలపై దాడి చేస్తున్నాయని, వాటి నుంచి రక్షణ కల్పించాలని ఆదేశించారు. వీధికుక్కలను పట్టుకుని ఏబీసీ, ఏఆర్‌వీ నిర్వహించాలన్నారు. మార్కెట్లు, మాంసం దుకాణాల వద్ద వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. శునకాల కోసం ప్రత్యేక ఫీడింగ్ జోన్‌లు కేటాయించాలన్నారు.

జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభం

నెహ్రూనగర్: జన సైనికుల సంక్షేమానికి ఆ పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ కృషి చేస్తున్నారని మిర్చి యార్డు ఉపాధ్యక్షురాలు బిట్రగుంట మల్లిక అన్నారు. గురువారం నెహ్రూనగర్‌లో డివిజన్ అధ్యక్షుడు పులిగడ్డ నాగేశ్వరావు ఆధ్వర్యంలో జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె ప్రారంభించారు. నగర సంయుక్త కార్యదర్శి పులిగడ్డ గోపి, బిట్రగుంట శ్రీనివాసరావు, తోటకూర గోవర్ధన్, అచ్చుత హరి కోటేశ్వరరావు, ఇక్కుర్తి రాము పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభించిన మల్లిక, నాగేశ్వరరావు, గోపి

బలవంతంగా భూములు సేకరిస్తే ఆందోళన చేస్తాం

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: అమరావతి రాజధాని ఔటర్ రింగ్‌రోడ్డుకు బలవంతంగా భూ సేకరణకు ప్రయత్నిస్తే రైతు సంఘాలు ఆందోళనకు దిగుతాయని ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ చెప్పారు. గురువారం బ్రాడీపేటలోని కార్యాలయంలో రైతు సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. అజయ్‌కుమార్ మాట్లాడుతూ భూములు కోల్పోతున్న రైతులకు ఇప్పటి వరకు విధి, విధానాలతోపాటు ఎంత భూమి పోతుందో స్పష్టత లేకుండా ప్రభుత్వం అయోమయానికి గురి చేస్తోందన్నారు. అధికారులను అడిగితే సమాధానం చెప్పట్లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించకుండా ప్రభుత్వం ముందుకెళ్తే ఆందోళన చేస్తామన్నారు. కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బొట్ల రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 28న సీఐటీయూ కార్యాలయంలో రింగ్‌రోడ్డు ప్రభావిత రైతుల సదస్సు నిర్వహిస్తున్నామన్నారు.

మాట్లాడుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్‌కుమార్, అప్పారావు, రామకృష్ణ

వృద్ధుడి మృతిపై కేసు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: జీజీహెచ్ ప్రధాన ద్వారం ఎదుట గుర్తుతెలియని 60 ఏళ్ల వృద్ధుడు మృతి చెందిన ఘటనపై గురువారం కేసు నమోదు చేసినట్లు కొత్తపేట సీఐ వీరయ్యచౌదరి తెలిపారు. మృతుని వివరాలు తెలిసినవారు కొత్తపేట పోలీసులను సంప్రదించాలన్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో ధర్నా నేడు

నగరపాలక సంస్థ: ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారానికి ఏపీటీఎఫ్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం పాత తాలూకా కార్యాలయాల వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి మహమ్మద్ ఖలీద్ ఒక ప్రకటనలో తెలిపారు. 12వ పీఆర్సీ కమిషన్ ఏర్పాటు, 30 శాతం ఐఆర్ వెంటనే ప్రకటించాలని, పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలు విడుదల చేయాలని తదితర డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లనున్నట్లు తెలిపారు.

పన్ను బకాయిలపై ఖాళీ స్థలాల్లో హెచ్చరిక బోర్డులు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరపాలక సంస్థ పరిధిలో ఖాళీ స్థలాల పన్ను చెల్లించని వారి స్థలాల వద్ద బకాయిల వివరాలతో హెచ్చరిక బోర్డులను రెవెన్యూ అధికారులు ఏర్పాటు చేస్తున్నారు. దాదాపు రూ. 80 కోట్లకుపైగా ఖాళీ స్థలాల పన్ను వసూలు కావాల్సి ఉందన్నారు. ఆర్ఐల వారీగా పెద్ద మొత్తంలో బకాయిలున్న 10 మంది స్థలాల్లో బోర్డులను ఏర్పాటు చేశారు. జీఎంసీ పరిధిలో ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్తి పన్ను బకాయి రూ. 132 కోట్లని, ఇప్పటికే ప్రభుత్వ కార్యాలయాల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేశామని, ప్రైవేటు బకాయిదారులకు డిమాండ్ నోటీసులు, స్లిప్‌లు పంపిణీ చేశామని అధికారులు వివరించారు. ఆస్తిపన్ను చెల్లించని వారి ఇళ్ల గోడలపై బకాయిల వివరాలు ప్రకటిస్తామన్నారు. డీఅండ్‌వో ట్రేడ్ లైసెన్స్‌ల ఫీజుల బకాయిలున్న వారు నెలాఖరులోగా చెల్లించాలని, లేకుంటే మార్చి 1 నుంచి 25 శాతం అపరాధ రుసుం జమవుతుందని తెలిపారు.

ఖాళీస్థలంలో బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది

28న ఐటీ కెరీర్ గైడెన్స్.. ఉద్యోగ మేళా

కలెక్టరేట్(గుంటూరు): కోడింగ్ ట్యూటర్ ఆధ్వర్యంలో ఈనెల 28న ఐటీ కెరీర్ గైడెన్స్, ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కోడింగ్ ట్యూటర్ ఫౌండర్, సీఈఓ ఫణిరాజ్ జాతిగామ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ రంగంలో ప్రస్తుతమున్న అవకాశాలు, కంపెనీలు ఆశించే నైపుణ్యాలు, గ్రాడ్యుయేషన్ అనంతరం సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రవేశించే మార్గాలు, ఇంటర్న్‌షిప్‌తో ఉద్యోగావకాశాలు ఎలా పొందవచ్చనేది వివరిస్తారన్నారు. అరండల్‌పేటలోని వి రాయల్ పార్క్ హోటల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ముందస్తుగా పేర్ల నమోదుకు 96979 69788 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

కంటి ఆరోగ్యం కాపాడుకోవడం అవసరం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: ట్రాఫిక్ విధులు నిర్వహించే పోలీసులు దుమ్ము, ధూళి నుంచి కంటి ఆరోగ్యాన్ని కాపాడుకోవడం అవసరమని ఎస్పీ వకుల్ జిందాల్ అన్నారు. అగర్వాల్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు గురువారం పోలీసు కార్యాలయంలో ట్రాఫిక్ పోలీసులకు ఉచితంగా 150 కళ్లజోళ్లు ఎస్పీ వకుల్ జిందాల్ చేతుల మీదుగా అందించారు. ఆసుపత్రి నిర్వాహకులను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో డీఎస్పీ శ్రీనివాసరావు, సీఐలు అశోక్‌కుమార్, సింగయ్య, వైద్యులు శ్రీకాంత్, కల్పనారెడ్డి, సులోచన, జయకుమార్, శివాని, ప్రసన్న పాల్గొన్నారు.

సీఐ అశోక్‌కుమార్‌కు కళ్లజోడు అందిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్

ఆక్రమణలు.. అనధికార బ్యానర్ల తొలగింపు

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరంలో శంకర్‌విలాస్ ఆర్వోబీ పనులు, ఇంటర్మీడియట్ పరీక్షల దృష్ట్యా ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ప్రధాన రహదారులు, డ్రెయిన్‌ల వద్ద ఆక్రమణలను తొలగించేందుకు పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు గురువారం ప్రత్యేక కార్యాచరణ చేపట్టారు. ఆక్రమణదారులు స్వచ్ఛందంగా తొలగిపోవాలని లేదంటే తొలగింపులో జరిగే నష్టానికి వారే బాధ్యత వహించాలని కమిషనర్ మయూర్ అశోక్ హెచ్చరించారు. అమరావతిరోడ్డు, జీటీ రోడ్డులోని పలు ప్రాంతాల్లో 47 ఆక్రమణలను తొలగించారు. ఇది నిరంతర ప్రక్రియగా ఉంటుందన్నారు. ఆక్రమణల తొలగింపుపై రోజువారీ నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. నగరంలో విచ్చలవిడిగా డివైడర్లు, రహదారులు, విద్యుత్తు స్తంభాలపై ఫ్లెక్సీ బ్యానర్లు కడుతున్నారని, అలాంటివారిపై అపరాధరుసుం విధించనున్నట్లు తెలిపారు. అనధికార బ్యానర్లు ప్రింట్ చేసే ప్రెస్‌లపైనా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆక్రమణలు తొలగిస్తున్న సిబ్బంది

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హోమ్ లోన్ సెంటర్ (RACPC), గుంటూరు, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004. ఇ-మెయిల్ : sbi.05256@sbi.co.in
అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ జి. రాజు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 98665 17989
ఆస్తి తనిఖీ కొరకు: 96032 88555

APPENDIX – IV-A {SEE PROVISO TO RULE 8(6) R/W 9(1)}

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు **ఋణగ్రహీత : శ్రీ పొత్తూరి రంజిత్ కుమార్, తండ్రి: హరి నారాయణ,** ఫ్లాట్ నెం. 302, శ్రీ సాయి సిరి సదన్ అపార్ట్‌మెంట్, వైభవ్ అపార్ట్‌మెంట్ & స్విమ్ & ప్లే దగ్గర, 2వ లేన్, భవానీపురం, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034 వారి నుండి **డిమాండ్ నోటీసు తేది.22.12.2025** ప్రకారం తేది **22.12.2025** నాటికి చెల్లించవలసిన బకాయి **రూ. 24,51,568/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల యాభై ఒక్క వేల ఐదు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + ప్లస్ పైన పేర్కొన్న మొత్తం పై కాంట్రాక్టువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతికంగా స్వాధీనత తీసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే", "ఏది ఎలా ఉంటే అలానే", "అక్కడ ఏమి ఉన్నదో అది" మరియు "రికోర్స్ లేకుండా పద్ధతి" పై తేది.30.03.2026 న విక్రయించబడునని సూచించడమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

శ్రీ పొత్తూరి రంజిత్ కుమార్, తండ్రి: హరి నారాయణ గారికి చెందిన ఆస్తి.

షెడ్యూలు: ఏ: గుంటూరు జిల్లా, కొరిటెపాడు సబ్-జిల్లా, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, గోరంట్ల గ్రామం, డి.నెం. 39, ఎ. 29.55 సెంట్లలో ఎ. 0.96 సెంట్లలో ఫ్లాట్ నెంలు. 270, 271 మరియు 272లో 623.3/9 చ॥గ॥ల విస్తీర్ణంలో నిర్మించిన "శ్రీ సాయి సిరి సదన్" అపార్ట్‌మెంట్. **హద్దులు: (11వ బ్లాక్): తూర్పు:** 40 అ॥ల వెడల్పు మున్సిపల్ రోడ్డు - 102'0", **దక్షిణం:** ఫ్లాట్ నెం. 269 - 55'0", **పడమర:** ఫ్లాట్ నెం. 290, 289, 288 - 102'0", **ఉత్తరం:** ఫ్లాట్ నెం. 273 - 55'0". ఈ హద్దుల యందు 623.3/9 చ॥గ॥ లేదా 521.18 చ॥మీ॥ల స్థలం మరియు ఈజీమెంట్లు అన్ని హక్కులతో.

షెడ్యూలు: బి: ఎ షెడ్యూల్ స్థలంలో అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు స్థలం వాటా 28.22 చ॥గ॥ లేదా 23.59 చ॥మీ॥ల స్థలంతో అందులోని "శ్రీ సాయి సిరి సదన్" రెండవ అంతస్తులో 635 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (ఉమ్మడి ఏరియా మరియు ఒక కార్ పార్కింగ్ ఏరియాతో సహా) గల ఫ్లాట్ నెం.302 పైన తెలిపిన స్థలం వాటా సందు మొత్తంలో నిర్మించబడింది. **హద్దులు: తూర్పు:** ఉమ్మడి వరండా, **దక్షిణం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం. 301 మధ్య ఉమ్మడి లిఫ్ట్ మరియు శూన్యాకాశం, **పడమర:** శూన్యాకాశం, **ఉత్తరం:** ఈ ఫ్లాట్ మరియు ఫ్లాట్ నెం. 303 మధ్య శూన్యాకాశం మరియు ఉమ్మడి మెట్లు

ఈ హద్దుల్లో "శ్రీ సాయి సిరి సదన్" రెండవ అంతస్తులో ఫ్లాట్ నెం. 302 మరియు అన్నీ కామన్ మరియు ఈజిమెంట్ హక్కులతో కూడిన ఉమ్మడి హక్కులు మరియు సదుపాయాలు మొ॥ వాటితో, పైన తెలిపిన వాటా స్థలమునకు కేటాయించబడిన స్టిల్ట్ ఫ్లోర్ నందు ఒక కార్ పార్కింగ్‌తో కలదు.
(రిజిస్టర్డ్ సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం. 4507/2023 తేది: 19.07.2023 ప్రకారం)

రిజర్వు ధర : రూ. 19,06,200/- ధరావత్తు : రూ. 1,90,620/- బిడ్ పెంపుదల : రూ. 10,000/-

ఇ-వేలం తేది : 30.03.2026 సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు
(వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 నిమిషాల అపరిమిత పొడిగింపు కలదు)

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం : తేది.26.03.2026 వరకు అన్ని పనిదినములలో ఉ॥ 10.00 గం.ల నుండి సా॥ 4.00 గం.ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు :

(1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్‌సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices లో ఏర్పాటు చేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇ.ఎమ్.డి. వేలం వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ ఇ-వేలం పోర్టల్: https://baanknet.com/eauction-psb/bidder-registration & https://www.baanknet.com మరియు టోల్ ఫ్రీ నెంబర్లు +91 - 8291220220, మెయిల్ ఐడి: support.baanknet@psballiance.com ను సంప్రదించండి.

(2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు / అదనపు స్టాంపు డ్యూటీ / బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మొదలగునవి మరియు చట్టపరమైన / నాన్ స్టేట్యూటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, అసెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలుదారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి. మొత్తం మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ బ్యాంక్ అకౌంట్లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డర్ యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు. కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి.ను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించడమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 26.02.2026, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

ఆ నిధులు ఎవరు జమ చేశారు?

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు పంచాయతీలో నిధుల దుర్వినియోగం ఘటన, జీతాలు చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికుల నిరసన ఘటనలు గత వారం రోజుల నుంచి తీవ్ర చర్చనీయాంశంగా మారాయి. తాజాగా గ్రామ పంచాయతీ ఖాతాకు రూ.9 లక్షలు జమ కావడం.. ఇంతమొత్తం ఎవరు జమ చేశారనే అంశంపై అధికారులు ఆరా తీస్తున్నారు. దీనిపై అంతర్గత విచారణ చేపడుతున్నారు. గతంలో పంచాయతీ నిధులు రూ.6లక్షలను ఎంబుక్ లేకుండా డ్రా చేశారని అందిన ఫిర్యాదుతో డీఎల్‌పీవో శ్రీనివాసరావు రెండు వారాల క్రితం విచారణ చేపట్టారు. సర్పంచి వి.రమాదేవి, డిప్యూటీ ఎంపీడీవో షేక్.ఆదామ్ షఫీ, జూనియర్ అసిస్టెంటు నాగవర్ధిని నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. విచారణ నివేదికను జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో)కి అందించారు. నివేదికను పరిశీలించిన డీపీవో రెండు వారాల్లోపు వివరణ ఇవ్వాలని ఈ ముగ్గురికి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈలోగా రూ.9లక్షల నగదును పంచాయతీ ఖాతాలో జమ చేయడంతో మరోసారి అంతర్గత విచారణ చేపడుతున్నట్లు సమాచారం. షోకాజ్ నోటీసులకు సరైన వివరణ ఇవ్వకపోతే నిధుల దుర్వినియోగంపై చర్యలు తీసుకునేందుకు డీపీవో సిద్ధం అవుతున్నట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో జీతాలను నగదు రూపంలో చెల్లించాలని పారిశుద్ధ్య కార్మికులు నిరసన వ్యక్తం చేస్తుంటే బ్యాంకు ఖాతాలకే చెల్లిస్తామని అధికారులు స్పష్టం చేస్తున్నారు.

ఉద్యోగం పేరుతో మోసం

మంగళగిరి, న్యూస్‌టుడే: రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానంటూ నగదు తీసుకుని మోసం చేసి కనిపించకుండా వెళ్లిన మహిళపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళగిరి ఎస్సై శ్రీహరి తెలిపిన వివరాలు ప్రకారం.. పాత మంగళగిరికి చెందిన కీర్తిప్రియ పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. ఈ క్రమంలో షరాఫ్ బజారులో నివాసం ఉండే రాజ్యలక్ష్మి అనే మహిళతో పరిచయం ఏర్పడింది. రైల్వేలో ఉద్యోగం ఇప్పిస్తానని ఈ నెల 23వ తేదీ కీర్తిప్రియ దగ్గర రూ.20 లక్షల తీసుకుని కనిపించకుండా వెళ్లిపోయిందని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

తనఖా వస్తువులు ఇవ్వడంలేదని ఫిర్యాదు

మంగళగిరి, న్యూస్‌టుడే: బంగారం, వెండి వస్తువులు తనఖా పెట్టమని ఇస్తే మోసం చేశాడని ఓ మహిళ ఇచ్చిన ఫిర్యాదుపై పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్ఐ రవీంద్రనాయక్ తెలిపిన వివరాలు మేరకు.. రత్నాలచెరువు ప్రాంతంలో నివాసం ఉండే పరాహాన్ అనే మహిళ చికెన్ పకోడీ బండి ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తోంది. తన అవసరాల కోసం 8 గ్రాముల బంగారం, 630 గ్రాముల వెండి వస్తువులను 2024లో వెంకటేశ్వరరెడ్డి వద్ద తనఖా పెట్టి రూ.1.60 లక్షలు నగదు తీసుకుంది. తిరిగి నగదు చెల్లించేందుకు వెళితే తన వద్ద తనఖాయే పెట్టలేదని సదరు వ్యక్తి చెప్పడంతో బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

పాల కేంద్రాలపై దాడులు

ఫుడ్ లైసెన్స్ లేకుండానే వ్యాపారం ★ నమూనాలు సేకరించిన అధికారులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలోని పాల విక్రయ కేంద్రాలపై గురువారం ఆహార భద్రత, నియంత్రణశాఖ అధికారులు దాడులు చేశారు. రాజమహేంద్రవరం ఘటన నేపథ్యంలో బస్టాండు సెంటర్, గుంటూరువారితోట, పొత్తూరివారితోట సెంటర్లలోని శ్రీనివాసా మిల్క్ పార్లర్, లక్ష్మీనరసింహ డెయిరీ, నీల వెంకయ్య పాల డెయిరీల్లో పాలు, పెరుగు, నెయ్యి నమూనాలు సేకరించారు. ఇది తెలిసి కొందరు నిర్వాహకులు దుకాణాలు మూసేశారు. దాడుల్లో జాయింట్ ఫుడ్ కంట్రోలర్ నూతలపాటి పూర్ణచంద్రరావు, పశుసంవర్ధకశాఖ డైరెక్టర్ కేవీవీ సత్యనారాయణ, ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తనిఖీల్లో గుర్తించిన అంశాలివీ...

☛ ఇద్దరు డెయిరీల నిర్వాహకులు ఫుడ్ లైసెన్సు లేకుండానే వ్యాపారం చేస్తున్నారు.

☛ ముగ్గురు నిర్వాహకులు తాము వినియోగిస్తున్న కూలింగ్ ఛాంబర్లలో ఇథలిన్ గ్లైకాల్ లేదని తయారీదారుల నుంచి సర్టిఫికెట్ లేకుండా పాలు, పెరుగు నిల్వ చేశారు. మూడు రోజుల్లో సర్టిఫికెట్లు దాఖలు చేయకపోతే కేంద్రాలను సీజ్ చేస్తామని నోటీసులిచ్చారు. ☛ సదరు నిర్వాహకులు.. పాలు, పెరుగును లేబుల్స్ లేని కవర్లలో ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు.

పాలు తనిఖీ చేస్తున్న జాయింట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు

ఇవి పాటించాల్సిందే...

☛ నిర్వాహకులు విధిగా ప్యాకింగ్ తేదీ, ముగింపు తేదీ, బ్యాచ్ నంబరు, ఐఎఫ్‌సీసీ కోడ్ ఉన్న లేబుల్స్ ఉన్న కవర్లలో మాత్రమే ప్యాకింగ్ చేయాలి. ☛ ఆహార భద్రత, నియంత్రణశాఖ నుంచి ఫుడ్ లైసెన్సు తప్పనిసరి.

☛ లైసెన్సు లేకపోతే రూ.10 లక్షల వరకు అపరాధ రుసుం చెల్లించాలి.

☛ పాలు, పెరుగులను ఎక్కువ రోజులు ఫ్రీజర్లలో నిల్వ ఉంచకూడదు.

లేబుల్స్ లేకుండా సాధారణ కవర్లలో పాలు, పెరుగు విక్రయిస్తే 94403 79755 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు.

పరిశుభ్రతలో జీజీహెచ్ ప్రథమం

ఈనాడు, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు, అనుబంధ బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు, వసతి సౌకర్యాలు, పరిస్థితులపై గురువారం డీఎంఈ రఘునందన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, వైద్యుల పనితీరు, రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ. తదితర అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన వివరాలను వెల్లడించారు. పరిశుభ్రత నిర్వహణలో గుంటూరు జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని అధికారవర్గాలు చెబుతున్నాయి. నాలుగు అంశాల ప్రాతిపదికగా చూస్తే 9వ స్థానంలో నిలిచినట్లు తెలిపాయి. మహాప్రస్థానం వాహనాల కేటాయింపు, శవాగారం వద్ద పోస్టుమార్టం నిర్వహణ, మృతదేహాల అప్పగింత, ప్రసూతి సేవల విభాగంలో సిబ్బంది డబ్బుల కోసం పీడిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ తదితరులు

గురుకులాల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యం

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లాలోని గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2026-27 విద్యా ఏడాదికి ఆయా తరగతుల్లో ప్రవేశాలకు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో గురుకులాల్లో ప్రవేశాల గోడపత్రికను కలెక్టర్ గురువారం ఆవిష్కరించారు. మాట్లాడుతూ.. 5వ తరగతి, ప్రథమ ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలతో పాటు 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలకు మార్చి 31 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 24న రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపరీక్షలు జరుగుతాయన్నారు. ప్రవేశ పరీక్ష జిల్లా కన్వీనర్, గుంటూరు ఏపీఆర్‌జేసీ కళాశాల ప్రిన్సిపల్ పి.సాంబశివరావు మాట్లాడుతూ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైందన్నారు. నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు సంస్థల్లో ముస్లిం మైనారిటీ విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ-బీ, బీసీ-సీ విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏపీఆర్‌జేసీ సెట్, డి.సి. సెట్-2026 నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో https:///aprs.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గుంటూరులోని ఏపీఆర్‌జేసీ (ఉర్దూ బాలురు) కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 40 సీట్ల చొప్పున, సీఈసీలో 35 సీట్లు ఉన్నాయని తెలిపారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులు కూడా ప్రవేశపరీక్ష ద్వారా మాత్రమే విద్యాలయాల్లో చేరేందుకు అర్హులన్నారు. గురుకుల విద్యాలయాల్లో నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అధ్యాపకులు పాల్గొన్నారు.

దీన్ దయాళ్ ఉపాధ్యాయ, భరతమాత చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న మాధవ్ తదితరులు

సేవా దృక్పథంతో రాజకీయాలు చేయాలి

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: సేవా దృక్పథంతో రాజకీయాలు సాగించేలా భాజపా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చెప్పారు. గుంటూరు నగరంలోని ఏటుకూరు బైపాస్ రోడ్డులో భాజపా కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ వర్గ కార్యక్రమాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిద్ధాంతపరమైన రాజకీయాలను అనుసరించేందుకు ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. సర్వమత సమభావంతో భాజపా ముందుకుసాగుతోందని చెప్పారు. గత 11 సంవత్సరాలుగా వికసిత్ భారత్ లక్ష్యంతో అన్ని రంగాల్లో దేశం ముందుకెళ్తోందన్నారు. కేంద్రం రైతుల కోసం అనేక పథకాలను తీసుకొచ్చిందని చెప్పారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీఎస్ఆర్టీసీ జోనల్ ఛైర్మన్ సురేష్‌రెడ్డి మాట్లాడుతూ.. దశాబ్దాలుగా కేంద్రం అమలు చేసిన ప్రజా సంక్షేమ పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరడంతో జీవన ప్రమాణాలు మెరుగయ్యాయని చెప్పారు. భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కేశవ్‌కాంత్, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, పార్టీ నేతలు దర్శనపు శ్రీనివాస్, రంగరాజు, శివన్నారాయణ, అడ్డూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఏపీజీబీ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి, బ్యాంకు ప్రతినిధులు

ఖాతాదారుడి కుటుంబానికి బీమా అందజేత

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారుడైన ఎడ్లపల్లికి చెందిన పి.కామేశ్వరరావు కుటుంబానికి బీమా కింద మంజూరైన రూ.కోటి చెక్కును బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్‌కుమార్ రెడ్డి గురువారం అందించారు. ప్రమోద్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2022లో కామేశ్వరరావు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారని, ఆయన ఇటీవల ఆకస్మాత్తుగా మరణించడంతో బీమా మంజూరైందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు రాజశేఖర్, జనార్దన్‌రావు, రఘునాథ్‌రెడ్డి, ఇండియా ఫస్ట్ లైఫ్ ఆర్బీహెచ్ మదన్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి మచ్చు కట్టడికి చర్యలు

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డులో మచ్చు పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు పాలకవర్గం, అధికార యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. 'ఈనాడు'లో 'మిర్చి పేరుతో మస్తు దోపిడీ' శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పాలకవర్గం, అధికార యంత్రాంగం సూపర్‌వైజర్లకు నియామక బాధ్యతలు అప్పజెప్పారు. ఎవరెవరు ఎక్కువగా మిర్చి మచ్చు తీస్తున్నారో కనిపెట్టాలని సూచించారు. మచ్చు కాయల పేరుతో కిలోల కొద్దీ మిరపకాయలు కూడా తీసుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని 'ఈనాడు'లో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు మచ్చు కాయలు తీసుకెళ్తున్న వారిని అడ్డగించారు. మచ్చు కాయల్ని స్వాధీనం చేసుకున్నారు. మరోసారి మచ్చు కాయలు తీస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మచ్చుకాయల్ని స్వాధీనం చేసుకున్న సిబ్బంది

బ్రాయిలర్ ధరలు (కేజీ రూ.ల్లో)

వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, రిటైల్ ధర - 169, చికెన్ విత్‌స్కిన్ - 238, చికెన్ స్కిన్‌లెస్ - 271. స్నేహ చికెన్: ఫారం ధర - 135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235 చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 148, 157, 168 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

మిర్చి యార్డు సమాచారం (నిన్నటి ధరలు)

వచ్చిన బస్తాలు:	76,561
అమ్మకాలు:	74,409
నిల్వలు:	25,292

నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ..ల్లో)

334	13,500-21,000
నంబర్ 5	13,500-21,000
341	14,000-21,500

నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-18,300
బాడిగ	14,000-21,000
దేవనూరు డీలక్స్	15,500-21,500
ఆర్మూర్	13,000-16,500

ఏసీ కామన్ వెరైటీ

334	13,000-19,500
నంబర్ 5	13,000-20,000
341	14,000-20,500
సూపర్ 10	13,500-22,500

ఏసీ స్పెషల్ వెరైటీ

తేజ	13,000-17,200
బాడిగ	14,000-20,500
తాలు	7,500-12,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

భర్త అదృశ్యంపై ఫిర్యాదు

తాడేపల్లి, న్యూస్‌టుడే: తన భర్త కనిపించడం లేదని ఓ మహిళ పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సీతానగరంలో నివాసం ఉంటున్న సరళ అనే మహిళ భర్త మల్లికార్జునరావు(49) ఆటోడ్రైవర్‌గా పని చేస్తున్నారు. ఈ నెల 25వ తేదీన ఆటో నడపడానికి వెళుతున్నానంటూ చెప్పి ఇంటి నుంచి వెళ్లి రాలేదు. దీనితో తన భర్త ఆచూకీ తెలియడం లేదని ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేపట్టారు.

నివేశన స్థలాలు ఇవ్వాలని ఆందోళన

తాడేపల్లి: ఇళ్లు, నివేశన స్థలాలు మంజూరు చేయాలని సీపీఎం ఆధ్వర్యాన స్థానిక సుందరయ్యనగర్‌లోని వార్డు సచివాలయం ఎదుట గురువారం ఆందోళన నిర్వహించారు.

విభేదాల పరిష్కారానికి ప్రయత్నాలు

పేరకలపూడి(దుగ్గిరాల): పేరకలపూడిలో కృష్ణుని విగ్రహం ఏర్పాటుపై రెండు వర్గాల మధ్య ఏర్పడిన విభేదాల్ని పరిష్కరించేందుకు అధికారులు ప్రయత్నాలు ప్రారంభించారు. గ్రామంలో రామాలయం పక్కనే కృష్ణుని విగ్రహం నిర్మించడంతో గ్రామస్థుల్లో మనస్పర్థలు ఏర్పడ్డాయి. దీంతో సమస్యను కొలిక్కి తెచ్చేందుకు పోలీసులు, రెవెన్యూ సిబ్బంది ఇరు వర్గాలతో మాట్లాడుతున్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు

237.71 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం

వివరాలు తెలుపుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, పక్కన డీఎస్పీ మురళీకృష్ణ తదితరులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చిప్పాడ కేదారేశ్వరరావు... 40 చోరీ కేసుల్లో నిందితుడు. ఐదు నెలలుగా పోలీసులకు చిక్కకుండా ముప్పుతిప్పలు పెట్టాడు. ఎట్టకేలకు అతనితోపాటు మరో దొంగను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి దాదాపు రూ.38 లక్షల విలువైన 237.71 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ వివరాలు వెల్లడించారు. దుగ్గిరాలలోని బ్రాహ్మణబజార్‌కు చెందిన ఓ కుటుంబం 2025 అక్టోబరులో తిరుపతి వెళ్లి తిరిగొచ్చేసరికి ఇంట్లో ఉన్న సొత్తును దొంగలు అపహరించారు. నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో మంగళగిరి రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం ఆధ్వర్యంలో దుగ్గిరాల ఎస్సై వెంకటరవి కేసు దర్యాప్తు చేశారు. ఘటనాస్థలంలో లభించిన సాంకేతిక ఆధారాలు, నిఘా నేత్రాల్లోని దృశ్యాల ఆధారంగా పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన చిప్పాడ కేదారేశ్వరరావు నిందితుడిగా తేలింది. ఐదు నెలలపాటు గాలించిన పోలీసులు చివరకు గురువారం మంచికలపూడి అడ్డరోడ్డు వద్ద అతడిని అరెస్టు చేశారు. మంగళగిరి రూరల్, అత్తిలి, హనుమాన్‌జంక్షన్, కైకలూరు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి అతని నుంచి రూ.16.32 లక్షల విలువైన 101.71 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

కార్పెంటర్ ముసుగులో చోరీలు

చింతలపూడిలోని ఓ ఇంట్లో ఈ నెల 19న బంగారు, వెండి ఆభరణాలు చోరీ అయ్యాయన్న బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ బ్రహ్మం దర్యాప్తు చేపట్టగా.. సాంకేతిక ఆధారాలతో గుంటూరు నెహ్రూనగర్‌కు చెందిన కార్పెంటర్ ఇమడాబత్తిన గోపిని నిందితుడిగా గుర్తించారు. చోరీ చేసిన వస్తువులను అతను గురువారం మంగళగిరిలో విక్రయించడానికి వచ్చినప్పుడు అరెస్టు చేశారు. ఇతని నుంచి రూ.20.40 లక్షల విలువైన 136 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.11 లక్షల విలువైన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

ఆయేషామీరా అవశేషాల ఖననానికి ఏర్పాట్లు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆయేషా మీరా అవశేషాల ఖననానికి తెనాలి చెంచుపేటలోని ముస్లిం శ్మశానవాటికలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం విజయవాడలోని సీబీఐ న్యాయస్థానం వద్ద నుంచి వాటిని తీసుకోనున్న తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషా, అక్కడ వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న నివాళి కార్యక్రమాల్లో పాల్గొని మధ్యాహ్నం 2 గంటలకు తెనాలి చేరుకుంటారని అధికారులకు సమాచారం ఇచ్చారు. ఖనన ప్రక్రియ ముగిసిన తర్వాత ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో దువా కార్యక్రమం నిర్వహించనున్నారు. దువాలో పాల్గొని నివాళి అర్పించడానికి ప్రజలు తరలిరావాలని తెలుగుదేశం పార్టీ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల్లో గురువారం పిలుపులు వెల్లువెత్తాయి. అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

91.9 FM Vijayawada

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

నలుగురి జీవితాల్లో నూతన వెలుగులు

అజయ్‌కుమార్ (పాత చిత్రం)

తాడేపల్లి, న్యూస్‌టుడే: బ్రెయిన్‌డెడ్ అయిన ఓ వ్యక్తి అవయవదానం చేసి నలుగురు జీవితాల్లో నూతన వెలుగులు నింపారు. పలువురికి స్ఫూర్తిప్రదాతగా నిలిచారు. గురువారం మణిపాల్ వైద్యశాల వైద్యులు ఈ వివరాలు వెల్లడించారు. విజయవాడ గ్రామీణం ప్రసాదంపాడుకు చెందిన నీరుకొండ అజయ్‌కుమార్(48) ఈ నెల 23వ తేదీ రాత్రి గుణదల బస్ స్టాప్ వద్ద బస్సు దిగుతుండగా ప్రమాదానికిగురయ్యారు. ఈ ఘటనలో అతడి తలకు గాయం అయ్యింది. దీంతో స్థానికంగా ఉన్న వైద్యశాలలో చికిత్స చేయించారు. ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో 24వ తేదీ రాత్రి మణిపాల్ వైద్యశాలకు తీసుకొచ్చారు. అజయ్‌కుమార్‌కు వైద్యులు పలు వైద్య పరీక్షలు చేసినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించలేదు. అనంతరం 25వ తేదీ సాయంత్రం బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. అతని సోదరుడు సాంబశివరావు, కుటుంబ సభ్యుల అంగీకారంతో ఏపీ జీవన్‌దాన్ ఛైర్మన్ డాక్టర్ రాంబాబు, మణిపాల్ వైద్యశాల డైరెక్టర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అజయ్‌కుమార్ అవయవాలు దానం చేశారు. కాలేయం, ఒక కిడ్నీ మణిపాల్ వైద్యశాలకు కేటాయించగా.. విజయవాడలో అవసరమైన వారికి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు. మరో కిడ్నీ విజయవాడ కామినేని వైద్యశాలకు, కార్నియాను ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారు. అవయవదానానికి ముందుకొచ్చిన దాత కుటుంబానికి మణిపాల్ వైద్యశాల కృతజ్ఞతలు తెలిపింది.

దేవదాయ శాఖ

శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం

మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన

మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా శ్రీ. కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానము పునఃనిర్మాణము కొరకు టెండర్లు (CGF Funds) ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చు.

సం/-: కార్యనిర్వహణాధికారి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా

సమాజ హిత డిజిటల్ ఆవిష్కరణలపై దృష్టి

డిజిటల్ ఎరా కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్ బుక్ ఆవిష్కరిస్తున్న అతిథులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సమాజానికి ఉపకరించే నూతన డిజిటల్ ఆవిష్కరణలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని ఏపీ వీఐటీ యూనివర్సిటీలో విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ బిజినెస్, ఆస్ట్రేలియా న్యూక్యాజిల్, యూకే హెరియట్ వాట్, బర్మింగ్‌హామ్ సిటీ విశ్వవిద్యాలయాలతో కలిసి 'డిజిటల్ యుగంలో ఆవిష్కరణలు.. స్థిరమైన వ్యాపార పద్ధతులు'(ఐసీఐఎస్‌డీ-2026)పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ ఎరాలో అత్యాధునిక వ్యూహాలు, సాంకేతికతలు, ఆదర్శవంతమైన ఆవిష్కరణల పద్ధతులపై చర్చలు జరిగాయి. సదస్సులో మొత్తం 9 సాంకేతిక సెషన్లతో పాటు 149 పరిశోధక పత్రాలు సమర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఆర్.వెంకటేశ్వరన్ మాట్లాడుతూ స్థిరమైన డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్-2047 లక్ష్య సాధనకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌జీబీఆర్‌సీ మార్గదర్శకాల ప్రకారం డిజిటల్ అభివృద్ధిపై వేగవంతమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గౌరవ అతిథి న్యూక్యాజిల్ బిజినెస్ స్కూల్, ఆస్ట్రేలియా ప్రొ.డా. ఫ్రాన్సిస్కోపాలోసి మాట్లాడుతూ డిజిటల్ ఎరాలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సవాళ్లు వాటిని పరిష్కరించడానికి ఏఐ ఆధారిత ప్రయోగాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. బిజినెస్ స్కూల్, హెరియట్ వాట్ యూనివర్సిటీ, స్కాట్లాండ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డీన్ ప్రొ. ఎడ్వర్డ్ స్వీనీ, బర్మింగ్‌హామ్ సిటీ యూనివర్సిటీ యూకే ప్రొ.డా. అరుణ్ కుమార్, వీఐటీ ఏపీ యూనివర్సిటీ వీసీ డా.పి. అరుళ్మోళి వర్మన్, సదస్సు కన్వీనర్ డా.మధుస్మిత మొహంతి, డీన్ ఇన్‌ఛార్జ్ డా.అరుణ్‌కుమార్, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, నిపుణులు పాల్గొన్నారు.

జ్యుడీషియల్ అకాడమీ శంకుస్థాపనకు భద్రతా ఏర్పాట్లు

తుళ్లూరు: రాజధాని గ్రామం దొండపాడు శివారులోని పిచ్చుకులపాలెం వద్ద ఈ నెల 1న రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఇందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. శంకుస్థాపన జరిగే ప్రదేశాన్ని సందర్శించి ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నియంత్రణ, వీవీఐపీ భద్రత, బారికేడ్ల ఏర్పాట్లు వంటి అంశాలపై పోలీసు అధికారులతో సమగ్రంగా చర్చించారు. తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరావు, తుళ్లూరు సీఐ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు:- మాధవిగ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 1, 15 తేదీల్లో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

నవభారత్ నగర్‌లో వెయ్యి గజాల నివాస స్థలం ఔట్‌రేట్‌కి అమ్మకానికి కలదు. బిల్డర్స్/ కొనుగోలుదారులు సంప్ర॥ 9704894583.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

LEASE

GENERAL

FOR LEASE

గుంటూరు జిల్లా, యడ్లపాడు హైవే ఆనుకొని కరెంట్, వాటర్ మరియు ఆఫీస్ స్పేస్ సౌకర్యములతో గల 36000 చ॥అ॥ల విస్తీర్ణం గల వేర్‌హౌస్ (గోడౌన్) 6500 చ॥అ॥ల షెడ్డుతో పాటు లీజుకు ఇవ్వబడును.

✆ 80082 45858 98487 06678

JOBS

URGENTLY Required "Computer Operators" (M/F) to work in Advocate Office in Guntur. ✆ 98663 04725, 94942 55324.

కావలెను. స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పనిచేయుటకు వాచ్ మెన్ ఫ్యామిలి (వసతి కలదు). ఆయమ్మలు కావలెను. ✆ 8121400100.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జిస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు. వయస్సు: 22 సం॥ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యివుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th / Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. Ph.93944 47117, 92477 45046.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వవబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం॥ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్, 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 7288004466

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda బ్యాంక్ ఆఫ్ బరోడా

గవర్నర్ పేట బ్రాంచి, డి.నెం.29-37-158, శ్రీ కృష్ణ నిలయం, ఏలూరు రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002. ఫోన్. 0866-2439363

స్కాన్ చేయగలరు / నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 8 (6) r/w 9(1)]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన [illegible]

రుణగ్రహీత/హామీదారు పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు	డిమాండ్ నోటీసు తేదీ / బకాయి మొత్తం	ఇ-వేలం తేదీ మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు, బిడ్ పెంపుదల
1. శ్రీమతి మద్దాల శిరీష (రుణగ్రహీత), ... [illegible] ... 2. శ్రీ కృష్ణకాంత్ ... 3. శ్రీ ... [illegible]	[illegible]	22.02.2026 [illegible]	18-03-2026 మధ్యాహ్నం 02.00 గం॥ల నుండి సా. 06.00 గం॥ల వరకు [illegible]	రిజర్వు ధర: రూ.2,09,00,000/- ధరావతు: రూ.20,90,000/- బిడ్ పెంపుదల: రూ.1,00,000/-

స్వాధీనపు స్వభావం: భౌతిక

అప్‌సెట్ తేదీ.11-03-2026, ఉ॥11.00 గం.ల [illegible]

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు బ్యాంక్ వెబ్ సైట్: https://www.bankofbaroda.in/e-auction [illegible] https://baanknet.com [illegible] మొబైల్ నెం.8074874950 [illegible]

తేది : 25-02-2026, ప్రదేశం : విజయవాడ — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

భగవద్గీత శిక్షణ తరగతులు

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పెదవడ్లపూడి సత్యసాయిబాబా మందిరంలో ఉచిత భగవద్గీత శిక్షణ తరగతులను మాజీ సర్పంచి సుధారాణి ఆధ్వర్యంలో గురువారం ప్రారంభించారు. అన్నే ధనలక్ష్మి నేతృత్వంలో ప్రతి గురు, శనివారం ఈ శిక్షణ తరగతులు ఉంటాయని తెలిపారు.

ఆయుష్ వైద్యశాల నిర్మాణానికి స్థల పరిశీలన

నడింపాలెం(ప్రత్తిపాడు): నడింపాలెంలో ఆయుష్ వైద్యశాల నిర్మాణానికి సర్వే నంబరు 149/4లో కేటాయించిన 12.96 ఎకరాల భూమిని కేంద్ర ఆయుష్ మంత్రిత్వశాఖ అధికారుల బృందం గురువారం పరిశీలించింది. ఇన్‌ఛార్జి డైరెక్టర్ సురేందర్ సింగ్, డిప్యూటీ అడ్వైజర్ ప్రద్యుమ్న సింగ్ షేకావత్, ప్రాజెక్టు మేనేజర్ ప్రమోద్ కుమార్ వర్మ, సునీల్‌కుమార్ ఆనంద్, పరిశోధన అధికారి డాక్టర్ జ్ఞానదీప్, ఏపీ ఆయుష్ డిప్యూటీ డైరెక్టర్ జె.దనుంజయరావు, అదనపు డైరెక్టర్ డాక్టర్ శేఖర్ స్థలాన్ని పరిశీలించారు. మండల సర్వేయర్ శ్రీనివాసరావు, ఆర్‌ఐ దివాకర్, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

KVB Karur Vysya Bank

ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

మంగళగిరి బ్రాంచ్

స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)

[illegible]

వెంకటేశ్వర హార్డ్‌వేర్ అండ్ ఎలక్ట్రికల్స్" పేరుతో ఉన్న ఆర్‌సిసి రూఫ్ కమర్షియల్ షాపు. ఈ ఆస్తి సర్వే నంబర్ 276-సి (సర్వే సర్టిఫికేట్ ప్రకారం), డోర్ నంబర్ 6-201సి (సర్వే రిపోర్ట్ ప్రకారం), డోర్ నంబర్ 6-201 (అమ్మకపు డీడ్ ప్రకారం), అసెస్మెంట్ నంబర్ 9431 మరియు కొత్త అసెస్మెంట్ నంబర్ 1023003879 లతో గల 19.4 చదరపు గజాల విస్తీర్ణం ఆస్తికను హద్దులు : తూర్పు: నేషనల్ హైవే మార్జిన్, దక్షిణం: చింతకాయల వెంకటేశ్వరరావు మరియు ఇతరుల ఆస్తి, పడమర: రామారావు గారి ఆస్తి, ఉత్తరం: రామారావు గారి ఆస్తి.

షెడ్యూల్ - సి : తనఖాలో ఉన్న వాణిజ్య సముదాయంలోని నిల్వలు.

తేది : 25.02.2026 సం/- అధీకృత అధికారి,
స్థలం : మంగళగిరి ది కరూర్ వైశ్యా బ్యాంక్ లిమిటెడ్.,

జాబ్ మేళాకు స్పందన

తుళ్లూరు, న్యూస్‌టుడే: ఏపీ సీఆర్డీఏ ఆధ్వర్యంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి, శిక్షణ సంస్థ శాఖ సౌజన్యంతో గురువారం తుళ్లూరులోని స్కిల్ హబ్ ప్రాంగణంలో జాబ్ మేళా నిర్వహించారు. 318 మందిలో 104 మందికి ఉద్యోగాలు లభించాయి. ఎస్‌బీఐ కార్డ్స్, సాండ్ స్పేస్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్, మాస్‌కాప్ టెక్నాలజీస్, ఎకోమ్యాక్ కన్‌స్ట్రక్షన్, టాటా ఎలక్ట్రానిక్స్, క్వెస్ కార్ప్, ఇన్నోసోర్స్ సర్వీసెస్ తదితర కంపెనీలు పాల్గొన్నాయి. ఏపీ సీఆర్డీఏ సామాజిక అభివృద్ధి విభాగం డీడీవీ బొర్రా శ్రీనివాసరావు, సీనియర్ లైవ్లీహుడ్ ఆఫీసర్ శంకర్, క్రాంతి కుమార్, వెంకటేశ్వర్లు, నరసింహం, సీఆర్పీ పెసిలిటేటర్లు తదితరులు పాల్గొన్నారు.

మేడికొండూరు, న్యూస్‌టుడే: స్థానిక ఎస్‌ఆర్‌ఐటీ కళాశాల విద్యార్థులు ప్రాంగణ ఎంపికల్లో ప్రతిభ చూపారు. కళాశాలలో గురువారం హైదరాబాద్‌కు చెందిన మదర్సన్ కంపెనీ ప్రాంగణ ఎంపికలు నిర్వహించింది. పాలిటెక్నిక్ విభాగానికి చెందిన 38 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ లింగబాబు, ప్రిన్సిపల్ సంజయ్, వైస్ ప్రిన్సిపల్ మనోహర్, పాలిటెక్నిక్ ప్రిన్సిపల్ రవికుమార్ వారిని అభినందించారు.

నియామక పత్రాలు అందుకున్న అభ్యర్థులతో సీఆర్డీఏ, కంపెనీల ప్రతినిధులు

గ్రీన్ అంబాసిడర్లకు సత్కారం

తుళ్లూరు: మేము సైతం అంటూ ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి రాజధాని గ్రీన్ అంబాసిడర్లు(పారిశుద్ధ్య కార్మికులు) విరాళాలు అందజేయడం అభినందనీయమని అమరావతి బ్రాండ్ అంబాసిడర్ పోదిలాపు మనీష్ అన్నారు. గురువారం ఆయన తుళ్లూరులోని సీఆర్డీఏ కార్యాలయంలో రాజధానిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు కాళ్లు కడిగి పాదపూజ చేసి సత్కరించారు. మనీష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని నిర్మాణానికి సహాయ సహకారాలు అందించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సుమారు 40 మంది పారిశుద్ధ్య కార్మికులు అమరావతి నిర్మాణానికి రూ.116 చొప్పున విరాళంగా అందించారు.

పారిశుద్ధ్య కార్మికులకు పాదపూజ

'రాజధాని అభివృద్ధిని అడ్డుకునేందుకే ఆళ్ల అసత్య ప్రచారం'

మంగళగిరి: రాజధాని అమరావతి అభివృద్ధిని ఏదో విధంగా అడ్డుకోవాలనే ఆలోచనతో ఇక్కడ అవినీతి జరుగుతోందని అసత్య ప్రచారం చేసేందుకు మంగళగిరి మాజీ ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తన మనసులో విషం వెళ్లగక్కుతున్నారని వైకాపా జిల్లా మాజీ అధికార ప్రతినిధి పచ్చల శ్యాంబాబు విమర్శించారు. [illegible] అమరావతి రాజధాని అభివృద్ధికి అడ్డుకట్ట కట్టాలని కమల్ అనే ఫ్లెక్సీని గురువారం ప్రదర్శించిన ఆయన విలేకర్లతో మాట్లాడారు. [illegible] అప్పుడే మాయమాటలతో రైతుల్ని భ్రమల్లో ఉంచి ఆరోపణలు చేయడం దారుణమన్నారు. [illegible] అప్పుడే ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఆయన నిలదీశారు.

ఆకట్టుకునేలా.. ఆనందం పొందేలా..

మంత్రి లోకేశ్ చొరవతో అంగన్‌వాడీ కేంద్రాలకు హంగులు

రూ.35 లక్షల సీఎస్ఆర్ నిధులతో సౌకర్యాల కల్పన

తాడేపల్లి, మంగళగిరి, మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే

ఒకప్పుడు అంగన్‌వాడీ కేంద్రాలను చూస్తేనే ఇరుకు అద్దె గదుల్లో తీవ్ర అసౌకర్యంగా ఉండేవి. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లల్ని ఆ కేంద్రాలకు పంపడానికి వెనకడుగు వేసేవారు. చిన్నారులు తిరిగి ఇంటికి వచ్చేంత వరకు భయపడేవారు. కానీ.. మంత్రి నారా లోకేశ్ చొరవతో మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలోని ఆత్మకూరులో నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలకు మహర్దశ పట్టింది. సీఎస్ఆర్ నిధులతో ఈ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించి అందంగా.. ఆకర్షణీయంగా తీర్చిదిద్దారు. చిన్నారులు ఆడిపాడుతూ ఆనందంగా విద్యను అభ్యసించే రీతిలో హంగులు ఏర్పాటు చేశారు. కేంద్రాల లోపల గోడలపై ఏర్పాటు చేసిన వివిధ రకాల బొమ్మలు చిన్నారులను ఇట్టే ఆకట్టుకుంటున్నాయి. అంతేకాకుండా ఆటపాటలతో గడిపేందుకు సౌండ్ సిస్టమ్ అమర్చారు. చిన్నారుల రక్షణ కోసం చుట్టూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వైఫై సౌకర్యం కూడా కల్పించడంతో అంగన్‌వాడీ సిబ్బంది కేంద్రాలకు వచ్చే చిన్నారులకు కథలు చెబుతూ పాఠాలు బోధిస్తున్నారు.

ఆత్మకూరు: తీర్చిదిద్దిన భవనం

ఇంటిని మరిపించే విధంగా తీర్చిదిద్దిన ఈ అంగన్‌వాడీ భవనాలకు కోకాకోలా ఇండియా సంస్థ రూ.35 లక్షలు సమకూర్చింది. ఈ నిధులతో గ్రామంలోని నాలుగు అంగన్‌వాడీ కేంద్రాలను ఆధునికీకరించారు. వీటిలో స్మార్ట్ టీవీ ఏర్పాటు చేసి వాటిలో వచ్చే చిత్రాలతో చిన్నారులను ఆకట్టుకునేలా బోధన చేస్తున్నారు. చిన్నారులు ఆటలాడే ముందు వారికి అవసరమైన స్పోర్ట్స్ దుస్తులు సైతం సమకూర్చారు. మంత్రి లోకేశ్ చొరవతో గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రాలను అన్ని హంగులతో సుందరంగా తీర్చిదిద్దడంతో తల్లిదండ్రులు తమ చిన్నారులను ఆయా కేంద్రాలకు పంపించేందుకు ఆసక్తి చూపుతున్నారు. భవనాలు చక్కగా తీర్చిదిద్దడానికి కృషి చేసిన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

గోడలపై బొమ్మలు చూస్తున్న చిన్నారులు

దళారులను నమ్మి మోసపోవద్దు

తిమ్మాపురం(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: రైతులు శనగ పంటను దళారులకు విక్రయించి మోసపోకూడదనే ఉద్దేశంతో కొనుగోలు కేంద్రం ప్రారంభించినట్లు జిల్లా వ్యవసాయాధికారి ఎం.పద్మావతి పేర్కొన్నారు. మార్క్‌ఫెడ్ తరఫున మల్లాయపాలెం సొసైటీ ఆధ్వర్యంలో తిమ్మాపురం గిడ్డంగిలో ఏర్పాటు చేసిన శనగ కొనుగోలు కేంద్రాన్ని మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ టి.నరసింహారెడ్డి ప్రారంభించారు. జిల్లా వ్యవసాయాధికారి మాట్లాడుతూ ఇది జిల్లాలో ఏర్పాటు చేసిన తొలి కేంద్రమని చెప్పారు. [illegible] మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం పంట కొనుగోలు చేసిన 10 రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని చెప్పారు. మల్లాయపాలెం సొసైటీ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, [illegible] ఏవో సాంబశివరావు, ఏపీ గ్రీన్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ పెంటారెడ్డి, మిర్చి యార్డు డైరెక్టర్ భాగ్యారావు పాల్గొన్నారు.

శనగ కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మార్క్‌ఫెడ్ మేనేజర్ నరసింహారెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి పద్మావతి, శ్రీనివాసరావు తదితరులు

ఫ్లెక్సీల తొలగింపు

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ అడ్డరోడ్డులోని ప్రధాన కూడలి వద్ద భారీ ఫ్లెక్సీలు కట్టడంతో తాడికొండ-గుంటూరు వెళ్లే వాహనదారులకు ఇబ్బందిగా మారింది. ఈ సమస్యపై ఫిబ్రవరి 21న 'అంతా మా ఇష్టం' శీర్షికతో 'ఈనాడు'లో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు మలుపు వద్ద అడ్డుగా ఉన్న ఫ్లెక్సీలను తొలగించారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ

విజయనపాడు(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: విజయనపాడులోని రామమాతాగోశాల పీఠంలో అర్చకులు రామచంద్ర ఆధ్వర్యంలో గురువారం ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ జరిగింది. గుంటూరు విరూపాక్ష పీఠం స్వామీజీ సమక్షంలో ఈ క్రతువు నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ సతీమణి అపర్ణ హాజరై పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, E-Mail : iob1178@iob.in.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:31-01-2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,80,51,410.07 పై (అక్షరాల మూడు కోట్ల ఎనభై లక్షల యాభై ఒక వేల నాలుగు వందల పది రూపాయల ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.16-03-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు & చిరునామా : మెస్సర్స్ ఓమ్ పౌల్ట్రీ ఫారమ్స్, భాగస్వామ్య సంస్థ, జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్స్ : శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్ట్‌నర్ / తనఖాదారు/ హామీదారు), జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి, భర్త : శ్రీ పరుచూరి మాధవరావు (పార్ట్‌నర్/తనఖాదారు/హామీదారు), జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001. శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు (పార్ట్‌నర్/తనఖాదారు/హామీదారు), ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. శ్రీమతి పరుచూరి వెంకట శ్రీలక్ష్మి, భర్త : శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ (పార్ట్‌నర్/హామీదారు), ఫ్లాట్ నెం.402, 4వ అంతస్తు, సాయి వెంకటాద్రి అపార్ట్‌మెంట్స్, విజయపురి కాలనీ, 5వ లేన్, జెకెసి కాలేజ్ రోడ్డు, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522006. హామీదారు/తనఖాదారు పేరు & చిరునామా: శ్రీమతి ఎస్. సుధా వాహిని, తండ్రి : శ్రీ పరుచూరి మాధవరావు (హామీదారు/తనఖాదారు), జిపిఎ హోల్డర్: శ్రీ పరుచూరి మాధవరావు (మేనేజింగ్ పార్ట్‌నర్/తనఖాదారు) జి.టి. రోడ్డు, చినకోండ్రుపాడు, ప్రత్తిపాడు మండలం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522001.

NPA తేది. 23.05.2024 డిమాండ్ నోటీసు తేది : 30.05.2024

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.23-05-2024 నాటికి రూ.4,34,06,207/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 03.08.2024, స్వాధీనత నోటీసు పేపరు ప్రచురణ తేది: 06.08.2024

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.23-05-2024 నాటికి రూ.4,34,06,207/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తుల వివరములు:

1. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు మండలం, నడింపాలెం గ్రామం మరియు పంచాయితీ, చినకోండ్రుపాడు, నడింపాలెం డి.నెం. 129/3, 111/3M. 111-3L3, 139, 111/3L5, 1113M , 129/3, 111/3L4, 111/3M వద్ద గల యావత్తు ఆస్తి.

ఐటమ్-1: డాక్యుమెంట్ నెం.2483/1994 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: (శ్రీ పరుచూరి మాధవరావు గారిచే ఎగ్జిక్యూట్ చేయబడిన గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.746/2007 ప్రకారం): గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.02 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు: ఎన్‌హెచ్-5, దక్షిణం : ఆర్. వెంకటేశ్వరరావు గారి భూమి, పడమర : ఎ. వీర రాఘవులు గారి భూమి, ఉత్తరం : కె.లక్ష్మీ కుమారి గారి భూమి.

ఐటమ్-2: డాక్యుమెంట్ నెం.176/1999 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.2.32 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : పి. వెంకటేశ్వరరావు మరియు పి. మాధవరావు గార్ల భూమి, దక్షిణం : ఇతరుల ఆస్తి, పడమర : విశ్వనగర్ యొక్క భూమి, ఉత్తరం : ఎ. వీర రాఘవులు గారి భూమి.

ఐటమ్-3: డాక్యుమెంట్ నెం.1807/1996 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.72 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు :బాబులాల్ రమేష్ కుమార్ కంకారియా గారి భూమి, దక్షిణం : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, పడమర : నాయుడు ట్యాంక్ ఐంక్, ఉత్తరం : వేములపల్లి రామ్ ప్రసాద్ గారి భూమి.

ఐటమ్-4: డాక్యుమెంట్ నెం.2763/1999 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.52 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : పరుచూరి మాధవరావు మరియు ఇతరుల భూమి, దక్షిణం : సొంత ఆస్తి, పడమర : సర్కార్ పోరంబోకు కాట, ఉత్తరం : ఎ. వీర రాఘవులు గారి భూమి.

ఐటమ్-5: డాక్యుమెంట్ నెం.719/2002 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.0.51 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఆళ్ళ పరమేశ్వరుడు గారి భూమి, దక్షిణం : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, పడమర : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, ఉత్తరం : ఆళ్ళ వీరాస్వామి గారి భూమి.

ఐటమ్-6: డాక్యుమెంట్ నెం.718/2002 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.15 సెంట్లు (డి.నెం.111/ఎల్3 లోని ఎ.0.92 సెంట్లు మరియు డి.నెం.139 లోని ఎ.0.23 సెంట్లు) విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఏలూరి వీరయ్యగారి అమ్మిన భూమి, దక్షిణం : సొంత భూమి, పడమర: నాయుడు చెరువు కట్ట, ఉత్తరం : ఆళ్ళ మల్లయ్య సన్స్ వీరయ్య మరియు వెంకటేశ్వర్లు గార్ల భూమి.

ఐటమ్-7: డాక్యుమెంట్ నెం.1861/2001 ప్రకారం శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున గల ఆస్తి: గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం వద్ద ఎ.1.11 సెంట్లు విస్తీర్ణం గల ఆస్తి శ్రీ పరుచూరి సునీల్ కృష్ణ గారి పేరున కలదు. హద్దులు: తూర్పు : ఎన్‌హెచ్-5, దక్షిణం : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, పడమర : పరుచూరి సునీల్ కృష్ణ గారి భూమి, ఉత్తరం : కె వి సుబ్బారావు గారు ఇతరులకు అమ్మిన భూమి.

ఐటమ్ 1 నుండి 7వరకు మొత్తం విస్తీర్ణం ఎ.7.35 సెంట్లు, దీనిలో ఎ.0.23 సెంట్లు రోడ్డు విస్తరణ కొరకు వదిలిపెట్టారు మరియు మరొక ఎ.1.96 సెంట్లు (ఐటమ్ నెం.2లోని ఎ.0.52 సెంట్లు, ఐటమ్ నెం.4 లోని ఎ.0.52 సెంట్లు మరియు ఐటమ్ నెం.6 లోని ఎ.0.92 సెంట్లు) అసైన్డ్ భూమి కొరకు వదిలిపెట్టారు. వాల్యుయేషన్ రిపోర్ట్ ప్రకారం వాల్యుయేషన్ మొత్తం విస్తీర్ణం ఎ.5.16 సెంట్లు.,

రిజర్వుధర: రూ.4,11,82,000/- ధరావత్తు ధర : రూ.41,18,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

2. గుంటూరు జిల్లా, ప్రత్తిపాడు సబ్ డిస్ట్రిక్ట్, నడింపాలెం పంచాయితీ ఏరియా, నడింపాలెం గ్రామం, డి.నెం.154-3ఎ, Spl.Reg. No. 417/2020-C ద్వారా ప్రత్తిపాడు, తహశీల్దార్ గారు ఇచ్చిన ఎండోర్స్‌మెంట్ ప్రకారం గల రీసర్వే నెం.154-3ఎ1 లోని ఎ.1.57 సెంట్లు విస్తీర్ణం గల భూమి శ్రీమతి పరుచూరి నాగరాజ కుమారి గారి పేరున కలదు (డాక్యుమెంట్ నెం.16/1989). హద్దులు: తూర్పు : ట్రంక్ రోడ్డు, దక్షిణం : లక్ష్మీ జిన్నింగ్ మిల్ యొక్క భూమి, పడమర : దొంక, ఉత్తరం : ట్యాంక్ పోరంబోకు. మొత్తం విస్తీర్ణం ఎ.1.57 సెంట్లు, దీనిలో ఎ.0.01 సెంట్లు రోడ్డు వెడల్పు కొరకు వదిలి పెట్టారు. వాల్యుయేషన్ ప్రకారం వాల్యుయేషన్ మొత్తం విస్తీర్ణం ఎ.1.56 సెంట్లు. ఈ హద్దులలోని విస్తీర్ణం ఎ.1.56 సెంట్లు లేదా 7550.40 చ॥గ॥లు లేదా 6313.09 చ॥మీ॥ల స్థలం.

రిజర్వుధర: రూ.1,69,77,000/- ధరావత్తు ధర : రూ.16,97,700/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.1,00,000/-

* రూ.50.00 లక్షలు మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విజయవంతమైనచో టీడీఎస్ @ 1% వసూలు చేయబడును.

వేలం తేది మరియు సమయం: తేది.16-03-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 5 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 16-03-2026, మధ్యాహ్నం 01.00 గంట లోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

ప్రతీ ఆస్తికను బిడ్ పెంపుదల విడిగా పైన తెలుపబడినది	బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి ఋణభారములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.27-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:27-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.16-03-2026, మ॥ 02.00 గం॥ వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com/eauction-psb/bidder-registration లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in/e-Auctions.aspx మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, మొబైల్ నెం.: 8925951178/9441240538 & E-Mail : iob1178@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్: M/s. Bank Asset Auction Network (BAANKNET) , రిజిస్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.baanknet @psballiance.com (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 26-02-2026, ప్రదేశం : గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

వెలగపూడిలో లేగ దూడల ప్రదర్శన

లేగ దూడలు చూపుతున్న రైతులు

తుళ్లూరు: వెలగపూడిలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో గురువారం లేగ దూడల ప్రదర్శన కార్యక్రమం జరిగింది. రైతులు హాజరై 6 నెలల లోపు ఉన్న లేగ దూడలను ప్రదర్శించారు. జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి వై.సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ లేగ దూడల పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, [illegible] వివరించారు. జిల్లా ఉప సంచాలకులు టి.శ్రీనివాసరావు, ప్రాంతీయ సహాయ సంచాలకులు డా.ఆదినారాయణ, [illegible] మండల పశు వైద్యులు కె.నాగేశ్వరరావు, స్థానికులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి తహసీల్దారు బాధ్యతల స్వీకరణ

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు తహసీల్దారుగా కె.వెంకటేశ్వరరావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పుడున్న తహసీల్దార్ జి. సుజాత పదోన్నతిపై డిప్యూటీ కలెక్టర్‌గా వెళ్లారు. దీంతో గుంటూరు పశ్చిమ తహసీల్దారుగా విధులు నిర్వహిస్తున్న కె.వెంకటేశ్వరరావుకు ప్రత్తిపాడు ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు.

వర్షంతో రైతుల్లో ఆందోళన

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడులో గురువారం వర్షం కురవడంతో 2,610 ఎకరాల్లో మిరప, 7,560 ఎకరాల్లో శనగ పంటను రైతులు సాగు చేశారు. మిర్చి పంటను కాపాడుకునేందుకు టార్పాలిన్ పట్టలతో కప్పేస్తున్నారు. చేతికొచ్చే పంట వర్షానికి తడిస్తే నష్టపోతామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

లోకేశ్ సొంత నిధులతో శ్మశాన వాటికల అభివృద్ధి

శ్మశాన వాటికను ప్రారంభిస్తున్న అబద్దయ్య తదితరులు

మంగళగిరి గ్రామీణం: మంత్రి నారా లోకేశ్ సొంత నిధులతో శ్మశానాల అభివృద్ధి [illegible] అని రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య పేర్కొన్నారు. గురువారం మంగళగిరి మండలం ఆత్మకూరులో మంత్రి లోకేశ్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన కాపు, పద్మశాలి, రెడ్డి, గౌడకుల సంబంధించిన శ్మశాన వాటికలను అబద్దయ్య ప్రారంభించారు. ఈ శ్మశాన వాటికల్లో షెడ్లు, విగ్రహం, షెల్టర్, సీసీ గోడలు, రోడ్లు, నీటి సదుపాయం, సిమెంట్ బల్లలు, లైటింగ్, గోడలకు రంగులు, ప్రహరీ గేట్లు, మరుగుదొడ్లను మంత్రి లోకేశ్ సొంత నిధులతో నిర్మించారు. గ్రామ పార్టీ అధ్యక్షుడు వెంకట్రావు, జనసేన పార్టీ అధ్యక్షుడు కృష్ణ, నాయకులు శ్రీనివాసరావు, సుకుమార్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

టైలర్స్‌డే ప్రచార ప్రతుల ఆవిష్కరణ

మంగళగిరి గ్రామీణం: అమరావతి టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర స్థాయి టైలర్స్‌డే ప్రచార ప్రతులను సంఘ అధ్యక్షుడు షేక్.నాగుల్‌మీరా మంగళగిరి ఈద్గా షాదీ మహల్‌లో ఆవిష్కరించారు.

వేంకటేశ్వరస్వామి ఆలయంలో అన్నదానం

మంగళగిరి గ్రామీణం: పెదవడ్లపూడి శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం భారీ అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి నారా లోకేశ్ 800 కేజీల బియ్యం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యులు పేర్కొన్నారు.

ఆలయానికి పంచలోహ వస్తువు వితరణ

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: రేవేంద్రపాడులోని రేణుకమ్మతల్లి ఆలయానికి అమ్మవారి విగ్రహం, పైన పడగ, గొడుగు ఉన్న పంచలోహ వస్తువును దాత శనగారపు గోపి గురువారం ఆలయ నిర్వాహకులు షేక్ అల్లింబీకి అందజేశారు. మంగళగిరి మండలం కురగల్లుకు చెందిన గోపి దుగ్గిరాలకు చెందిన జాగృత భారత్ ట్రస్టు ఆధ్వర్యంలో ఈ వితరణ చేశారు. ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షుడు పసుపులేటి గణేష్, పూర్ణప్రజ్ఞ ఉన్నారు.

రోడ్డు పనులకు శంకుస్థాపన

శృంగారపురం(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ తోడ్పాటుతో గురువారం శృంగారపురంలో సిమెంట్ రోడ్డుకు గ్రామస్థులు శంకుస్థాపన చేశారు. ఉపాధి హామీ నిధులు రూ.8 లక్షలు మంజూరుకు కృషి చేసిన లోకేశ్‌కు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. రావి రవీంద్రనాథ్‌ఠాగూర్, పంచాయతీ కార్యదర్శి రుక్మిణి, మేకా కోటయ్య, పెందుర్తి సాంబశిరావు, జూపల్లి వెంకటేశ్వరరావు తదితరులున్నారు.

మైనర్లు వాహనం నడపరాదు

రేవేంద్రపాడు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మైనర్లు వాహనాలు నడిపితే తల్లిదండ్రులు శిక్షార్హులని కేఎల్‌యూ సీఎస్ఈ- 3 ఎన్నెస్సెస్ విద్యార్థులు గురువారం రేవేంద్రపాడులో పలువురికి అవగాహన కల్పించారు. కార్యక్రమ అధికారి ఎన్.విజయ్, డాక్టర్ సెంథిల్ తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన లోగడ తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్ డోర్ నెం.8-2-695/R/3, SBI లేను, బంజారాహిల్స్ రోడ్డు నెం-12, మరియు ప్రస్తుతం బెంగళూరు సిటీ, కళ్యాణ్‌నగర్, HRBR లేఔట్, బిసైడ్ గణేష్ టెంపుల్, డోర్ నెం.232, 2వ క్రాస్ రోడ్డు, కాపురస్తులు కయిల్ ఎరిక్ క్లేటన్ గారి భార్య అయిన క్లేటన్ మాధురి ఏవంజిలేన గారి వలన సంజాయిషీ పొంది ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయుడమైనది ఏమనగా!

నా క్లయింటు అయిన క్లేటన్ మాధురి ఏవంజిలేన ది. 15/05/2009వ తేదీన గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్ కాపురాస్తులు నెమలిపురి నాగేంద్రప్రసాద్ గారి భార్య సాంబ్రాజ్యం గారి నుండి క్రయం పొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిస్టర్ వారి ఆఫీసులో ద.నెం.2252/2009రుగా రిజిస్టర్ కాబడిన మంగళగిరి టౌన్, డి.నెం.223/Eలోని చ.గ. 80.65 స్థలము యందుగల ఆర్.సి.సి డాబాయిల్లు (G+1) మరియు ది. 10/12/2007వ తేదీన గుంటూరు జిల్లా, మంగళగిరి టౌన్ కాపురాస్తులు షేక్ మస్తాన్‌షరీఫ్ గారి కుమారుడు షేక్ మక్బూల్ బాషా గారి నుండి క్రయంపొంది శ్రీ మంగళగిరి సబ్ రిజిస్టర్ వారి ఆఫీసులో ద.నెం.10908/2007రుగా రిజిస్టర్ కాబడిన మంగళగిరి మండలం, ఆత్మకూరు గ్రామ డి.నెం.162/1రులో గల చ.గ.145లు అందుగల ఆర్.సి.సి. డాబాయిల్లు (G+2) మా క్లయింటుసకు సంక్రమించియున్నది. అతాది నుండి వారి సంపూర్ణ అనుభవ హక్కుభుక్తములో కలవు. ది.13-02-2026వ తేదీన ఉదయం 11 గంటలకు మా క్లయింట్ ఇ.సి తీయించుటకు శ్రీ మంగళగిరి సబ్‌రిజిస్టర్ వారి ఆఫీసుకు వెళ్ళగా పై తెలుపబడిన దస్తావేజులకు లింకు డాక్యుమెంట్లు అయిన ఒరిజినల్ దస్తావేజులు 1) ద.నెం.5247/2006 (సవరణ), 2) ద.నెం. 4858/2006 మరియు 3) ద.నెం. 2066/2006లు పోయినవి. ఎంత వెతికినా కనిపించలేదు. పై తెలుపబడిన ఒరిజినల్ విక్రయ దస్తావేజులు మరియు లింకు డాక్యుమెంట్లు ఎవరికైనా దొరికిన యెడల మా క్లయింటుకుగాని వారి అడ్వకేట్స్ అయిన మాకు గాని అందజేయవలెను. అలాగాక మా క్లయింట్‌కు మాత్రమే సర్వహక్కులు మరియు భవిష్యత్తులో ఒరిజినల్ దస్తావేజులకు బదులుగా నకలు దస్తావేజులు వాడుకొను హక్కు మా క్లయింట్‌కు మాత్రమే కలదు. పై విక్రయ దస్తావేజులు ఎవరైనా దుర్వినియోగ పరిచినను, ఇతర ఏవిధమైన లావాదేవీలు మరియు వ్యవహారములు జరిపిన యెడల మా క్లయింటును బైండ్ చేయజాలవని మరియు మా క్లయింట్ చట్టరీత్యా తీసుకొను సివిల్ మరియు క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుములముగా తెలియజేయడమైనది.

ఇట్లు

మంగళగిరి BALLA VIJAYA BABU (M.Com, LLB)
S.SUNNY KUMAR (B.A., L.L.B.,) Advocates
26-02-2026 C/o D.No.1-581, Kothapet, Mangalagiri

చికిత్స పొందుతూ కార్మికుడి మృతి

తుళ్లూరు: రాజధాని పనుల కోసం వచ్చిన కార్మికుడు బైక్‌పై నుంచి పడి చికిత్స పొందుతూ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా సిద్ధిక్ నగర్‌కు చెందిన బాబువ గ్రీస్(60) స్థానికంగా దొండపాడు టిడ్కో గృహాల్లో అద్దెకు ఉంటున్నారు. బీమా కంపెనీలో ఫోర్‌మెన్‌గా ఉంటూ రాజధాని పనులు చేస్తూ జీవిస్తున్నారు.. ఈ నెల 22న బైక్‌పై దొండపాడు వెళుతూ కిందపడడంతో గాయాలపాలయ్యారు. స్థానికులు సమీప ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ 25న మృతి చెందారు. తుళ్లూరు పోలీసులు గురువారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థిని ఆత్మహత్య కేసులో నిందితుడి అరెస్టు

తాడేపల్లి: డిగ్రీ విద్యార్థిని మీనాక్షి ఆత్మహత్యకు పాల్పడిన కేసులో నిందితుడిని పోలీసులు మంగళవారం అరెస్టు చేశారు. మంగళగిరిలోని ఓ డిగ్రీ కళాశాలలో బీఏ మొదటి సంవత్సరం చదువుతున్న ఆమెను అదే కళాశాలలో చదువుతున్న రహీం అనే విద్యార్థి వేధింపులకు గురిచేశాడు. దీంతో ఆమె ఆత్మహత్యకు పాల్పడింది. కేసు నమోదుచేసి విచారణ జరిపిన పోలీసులు నిందితుడిని అరెస్టు చేశారు.

అసభ్యంగా మాట్లాడుతున్నాడని కేసు

మేడికొండూరు: మహిళతో అసభ్యంగా మాట్లాడినందుకు గురువారం ఓ వ్యక్తిపై కేసు నమోదయింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. సిరిపురానికి చెందిన మహిళను అదే గ్రామానికి చెందిన రామకృష్ణ అసభ్యంగా మాట్లాడాడు. బాధితురాలు ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు పోలీసులు తెలిపారు.

వైభవంగా ఆలయ వార్షికోత్సవం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: స్థానిక వేంకటేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం రాత్రి అర్చకులు హోమాలు నిర్వహించారు.

సీఎం సహాయనిధి చెక్కుల అందజేత

మంగళగిరి గ్రామీణం: మంత్రి నారా లోకేశ్ చొరవతో మంగళగిరి బాప్టిస్ట్‌పేటకు చెందిన కట్టెపోగు అనిల్‌కుమార్‌కు సీఎం సహాయనిధిలో రూ.7లక్షలు సాయం మంజూరు అయ్యింది. చెక్కును పట్టణ తెదేపా కార్యదర్శి షేక్. రియాజ్ గురువారం అందజేశారు. బాధిత కుటుంబ సభ్యులు లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

చిలువూరు(దుగ్గిరాల), న్యూస్‌టుడే: మంత్రి లోకేశ్ ఆదేశాలతో చిలువూరుకు చెందిన నెమలికంతి మేరిమ్మకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద రూ.58,173, షేక్ రెహమున్‌కు రూ.25,541 చెక్కు అందజేశారు.

కంపోస్ట్ కిట్ల పంపిణీ

మంగళగిరి గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ఆర్పీలకు మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ కమిషనర్ అలీం బాషా గురువారం కంపోస్ట్ కిట్లు అందజేశారు. అసిస్టెంట్ కమిషనర్ పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

బాలికపై అకృత్యం

గుంటూరు రూరల్, న్యూస్‌టుడే: బాలికకు మాయమాటలు చెప్పి ఓ వ్యక్తి అత్యాచారానికి పాల్పడిన సంఘటన గురువారం వెలుగుచూసింది. నల్లపాడు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలో ఓ గ్రామానికి చెందిన బాలిక గుంటూరులోని ఓ ప్రైవేటు స్కూల్‌లో పదో తరగతి చదువుతోంది. ఆమె పాఠశాలకు వెళ్లి వచ్చే సమయంలో అదే గ్రామానికి చెందిన ఎం.నాగరాజు మాయమాటలు చెప్పాడు. వరలక్ష్మి అనే మహిళ సాయంతో ఆ బాలికకు డబ్బులు, బంగారం ఆశచూపించి వారి ఇంట్లో అత్యాచారానికి పాల్పడ్డాడు. ఎవరికైనా చెబితే చంపేస్తానని బెదిరించడంతో బాలిక విషయం చెప్పలేదు. ఈ నెల 24న బాలిక వారి ఇంట్లో ఉన్న సమయంలో నాగరాజు వచ్చి బలవంతం చేయబోయాడు. బాలిక కేకలు వేయడంతో అక్కడ నుంచి పరారయ్యాడు. బాలిక తల్లిదండ్రులకు విషయం చెప్పడంతో వారు నల్లపాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. నాగరాజుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ వంశీధర్ తెలిపారు.

(c) eenadu

గురుకులాల్లో ప్రవేశాలు పెంచడమే లక్ష్యం

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా, జేసీ తదితరులు

జిల్లాపరిషత్తు, న్యూస్‌టుడే: జిల్లాలోని గురుకుల పాఠశాలలు, జూనియర్, డిగ్రీ కళాశాలల్లో 2026-27 విద్యా ఏడాదికి ఆయా తరగతుల్లో ప్రవేశాలకు ఎక్కువ మంది దరఖాస్తు చేసుకునేలా చూడాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. నగరంలోని కలెక్టర్ కార్యాలయంలో గురుకులాల్లో ప్రవేశాల గోడప్రతులను కలెక్టర్ గురువారం ఆవిష్కరించి మాట్లాడారు. 5వ తరగతి, ప్రథమ ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలతో పాటు 6, 7, 8 తరగతుల్లో మిగిలి ఉన్న సీట్లలో ప్రవేశాలకు మార్చి 31 లోపు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఏప్రిల్ 24న రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపరీక్షలు జరుగుతాయన్నారు. ప్రవేశ పరీక్షల జిల్లా కన్వీనర్, గుంటూరు ఏపీఆర్‌జేసీ కళాశాల ప్రిన్సిపల్ పి.సాంబశివరావు మాట్లాడుతూ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ప్రారంభమైందన్నారు. ప్రామాణిక విద్య, వసతి సౌకర్యాలు సంస్థల్లో ముస్లిం మైనారిటీ విద్యార్థులు, ఎస్సీ, ఎస్టీ, బీసీ-బీ, బీసీ-సీ విద్యార్థులు అర్హులన్నారు. ఇంటర్, డిగ్రీ మొదటి సంవత్సరంలో ప్రవేశాలకు ఏపీఆర్‌జేసీ సెట్, డి.సి. సెట్-2026 నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఆన్‌లైన్‌లో https:///aprs.apcfss.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలన్నారు. గుంటూరులోని ఏపీఆర్‌జేసీ (ఉర్దూ బాలురు) కళాశాలలో ఎంపీసీ, బైపీసీ గ్రూపుల్లో 40 సీట్ల చొప్పున, సీఈసీలో 35 సీట్లు ఉన్నాయని వివరించారు. ముస్లిం మైనారిటీ విద్యార్థులు కూడా ప్రవేశపరీక్ష ద్వారా మాత్రమే కళాశాలలో చేరేందుకు అర్హులన్నారు. గురుకుల విద్యాలయాల్లో నీట్, జేఈఈ వంటి జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు శిక్షణ ఇస్తారన్నారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, అధ్యాపకులు పాల్గొన్నారు.

మ్యుటేషన్‌లో తప్పులు రానీయొద్దు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: నిర్దేశిత గడువులోగా తప్పులు లేకుండా మ్యుటేషన్ చేయాలని కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా అన్నారు. కలెక్టరేట్‌లో రెవెన్యూ అధికారులతో గురువారం సమావేశమయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ పట్టాదారు పాస్‌పుస్తకాల్లో తప్పులు లేకుండా చూడాలన్నారు. ప్రజల సానుకూల దృక్పథాన్ని 80 శాతానికి పెంచాలన్నారు. అధికారులు కష్టపడుతున్నారని, అదే సమయంలో సిబ్బంది ప్రవర్తనపై పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. రీసర్వే ప్రక్రియను డాక్యుమెంటేషన్ చేయాలని, ఫిర్యాదులపై విధిగా స్పీకింగ్ ఆర్డర్ ఇవ్వాలని ఆదేశించారు.

రుణాల వసూళ్లను వేగవంతం చేయాలి

కలెక్టరేట్: ఉమ్మడి జిల్లాలోని 44 డీసీసీబీ బ్రాంచ్‌లలో రుణాల వసూళ్లను వేగవంతం చేయాలని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మక్కెన మల్లికార్జునరావు బ్యాంకు మేనేజర్లకు సూచించారు. బ్రాడీపేటలోని బ్యాంకు పరిపాలన కార్యాలయంలో గురువారం బ్యాంకు మేనేజర్లతో సమావేశమయ్యారు. మల్లికార్జునరావు మాట్లాడుతూ మార్చి 31 నాటికి వసూళ్లను పూర్తి చేయాలన్నారు.

పరిశుభ్రతలో జీజీహెచ్ ప్రథమం

ఈనాడు, అమరావతి: రాష్ట్రవ్యాప్తంగా వైద్య కళాశాలలు, అనుబంధ బోధనాసుపత్రుల్లో వైద్య సేవలు, వసతి సౌకర్యాలు, పరిస్థితులపై గురువారం డీఎంఈ రఘునందన్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాల వారీగా ఆసుపత్రుల్లో పారిశుద్ధ్యం, వైద్యుల పనితీరు, రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ. తదితర అంశాలపై ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన వివరాలను వెల్లడించారు. పరిశుభ్రత నిర్వహణలో గుంటూరు జిల్లా ప్రథమస్థానంలో నిలిచిందని అధికారవర్గాలు చెబుతున్నాయి. నాలుగు అంశాల ప్రాతిపదికగా చూస్తే 9వ స్థానంలో నిలిచినట్లు తెలిపాయి. మహాప్రస్థానం వాహనాల కేటాయింపు, శవాగారం వద్ద పోస్టుమార్టం నిర్వహణ, మృతదేహాల అప్పగింత, ప్రసూతి సేవల విభాగంలో సిబ్బంది డబ్బుల కోసం పీడిస్తున్నారన్న ఆరోపణలు ప్రజల నుంచి వస్తున్నట్లు అధికారులు గుర్తించారు.

సేవా దృక్పథంతో రాజకీయాలు చేయాలి

దీన్ దయాళ్ ఉపాధ్యాయ, భారతమాత చిత్రపటాల వద్ద నివాళులర్పిస్తున్న మాధవ్ తదితరులు

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: సేవా దృక్పథంతో రాజకీయాలు సాగించేలా భాజపా కార్యకర్తలకు శిక్షణ ఇస్తున్నామని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ చెప్పారు. గుంటూరు నగరంలోని ఏటుకూరు బైపాస్ రోడ్డులో భాజపా కార్యాలయంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ వక్తల కోస్తాంధ్ర జోన్ కార్యశాలను గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో సిద్ధాంతపరమైన రాజకీయాలను అనుసరించేందుకు ఈ శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామన్నారు. ముఖ్యఅతిథిగా ఏపీ ఎన్నికల జోనల్ ఇన్‌ఛార్జి సురేష్‌రెడ్డి, భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి రమేష్‌నాయుడు, సోషల్ మీడియా రాష్ట్ర కన్వీనర్ కేవీ కాంత్, పార్టీ జిల్లా అధ్యక్షుడు చెరుకూరి తిరుపతిరావు, ధర్మరావు శ్రీనివాస్, రంగారావు, శివన్నారాయణ, అద్దూరి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

దాష్టీకాలపై విచారణ జరపండి: రాష్ట్రంలో గత వైకాపా ఐదేళ్ల పాలనలో అనేక దాష్టీకాలు జరిగాయని, వీటిపై సమగ్ర విచారణ జరిపి వాటిల్లో ప్రమేయం ఉన్నవారందరినీ శిక్షించాలని పీవీఎన్ మాధవ్ ప్రభుత్వానికి సూచించారు. వీటి వెనక ఉన్న తాపీదారుని పట్టుకుని శిక్షించాలని చెప్పారు. జిల్లా భాజపా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. వైకాపా పాలనలో హిందూ దేవాలయ వ్యవస్థలను నిర్వీర్యం చేయడానికి కుట్రలు జరిగాయని చెప్పారు. హిందువుల నమ్మకాలు, విశ్వాసాలను దెబ్బతీసేందుకు 200 దేవాలయాలను విధ్వంసం చేశారన్నారు. అన్యమతస్థులకు దేవాలయాల్లో పోటు కల్పించడంవంటి చర్యలతో హిందువుల మనోభావాలు దెబ్బతీశారని తెలిపారు. తిరుమల లడ్డూ కల్తీ, పరకామణిలో చోరీ, స్వామి సేవల తగ్గింపు వంటివి ఎన్నో చోటుచేసుకున్నాయన్నారు.

మిర్చి యార్డు సమాచారం (క్వింటా ధరలు)

వచ్చిన బస్తాలు:	76,561
అమ్మకాలు:	74,409
నిల్వలు:	25,292
నాన్ ఏసీ కామన్ వెరైటీ (క్వింటా రూ.ల్లో)	
334	13,500-21,000
నంబర్ 5	13,500-21,000
341	14,000-21,500
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	13,000-18,300
బాడిగ	14,000-21,000
దేవనూరు డీలక్స్	15,500-21,500
ఆర్మూర్	13,000-16,500
ఏసీ కామన్ వెరైటీ	
334	13,000-19,500
నంబర్ 5	13,000-20,000
341	14,000-20,500
సూపర్ 10	13,500-22,500
ఏసీ స్పెషల్ వెరైటీ	
తేజ	13,000-17,200
బాడిగ	14,000-20,500
తాలు	7,500-12,000

- న్యూస్‌టుడే, మిర్చియార్డు

ఏఐతో సినీ పరిశ్రమకు నష్టం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: ఏఐతో సినీపరిశ్రమకు తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని ఏపీ ఎఫ్‌డీసీ మాజీ ఛైర్మన్ దిలీప్ రాజా అన్నారు. అరండల్‌పేటలో గురువారం జరిగిన సంగం నవ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సాంకేతికపరంగా అవసరం లేకుండా ఏఐతో సినిమాను రూపొందిస్తుండటంతో ప్రమాదం ఉంటుందన్నారు. సమావేశానికి దర్శకుడు అచ్చన శ్రీనివాస్ యాదవ్ అధ్యక్షత వహించారు. ఇప్పటికే సంగీత దర్శకుడు అవసరం లేకుండానే కృత్రిమ మేధ ద్వారా ట్యూన్లు ఇస్తున్నారని తెలిపారు. నృత్యనటేశం వివరిస్తే సంగీతం రావడం మొదలు సినిమాలకు ఏఐతో పెద్ద ప్రమాదం పొంచి ఉందని వివరించారు.

జనగణనలో ముందంజలో ఉంచాలి

కలెక్టరేట్: జనాభా లెక్కల సేకరణలో జిల్లాను ముందంజలో ఉంచాలని కలెక్టర్ తమీమ్ అన్సారియా పిలుపునిచ్చారు. జనాభా లెక్కల సేకరణ, ఇళ్ల జాబితా తయారీ అంశాలపై మున్సిపల్ కార్పొరేషన్, మండల స్థాయి అధికారులకు మూడు రోజులుగా గుంటూరు కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ హాలులో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది.

ఇద్దరు దొంగల అరెస్ట్

237.71 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం

వివరాలు తెలుపుతున్న ఎస్పీ వకుల్ జిందాల్, పక్కన డీఎస్పీ మురళీకృష్ణ తదితరులు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చిప్పాడ కేదారేశ్వరరావు.. 40 చోరీ కేసుల్లో నిందితుడు. ఐదు నెలలుగా పోలీసులకు చిక్కకుండా ముప్పుతిప్పలు పెట్టాడు. ఎట్టకేలకు అతనితోపాటు మరో దొంగను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి దాదాపు రూ.38 లక్షల విలువైన 237.71 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ వివరాలు వెల్లడించారు. దుగ్గిరాలలోని బ్రాహ్మణబజార్‌కు చెందిన ఓ కుటుంబం 2025 అక్టోబరులో తిరుపతి వెళ్లి తిరిగొచ్చేసరికి ఇంట్లో ఉన్న సొత్తును దొంగలు అపహరించారు. నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో మంగళగిరి రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం ఆధ్వర్యంలో దుగ్గిరాల ఎస్సై వెంకటరవి కేసు దర్యాప్తు చేశారు. ఘటనాస్థలంలో లభించిన సాంకేతిక ఆధారాలు, నిఘా నేత్రాల్లోని దృశ్యాల ఆధారంగా పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన చిప్పాడ కేదారేశ్వరరావు నిందితుడిగా తేలింది. ఐదు నెలలపాటు గాలించిన పోలీసులు చివరకు గురువారం మంచికలపూడి అడ్డరోడ్డు వద్ద అతడిని అరెస్టు చేశారు. మంగళగిరి రూరల్, అత్తిలి, హనుమాన్‌జంక్షన్, కైకలూరు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి అతని నుంచి రూ.16.32 లక్షల విలువైన 101.71 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

కార్పెంటర్ ముసుగులో చోరీలు

చింతలపూడిలోని ఓ ఇంట్లో ఈ నెల 19న బంగారు, వెండి ఆభరణాలు చోరీ అయ్యాయన్న బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ బ్రహ్మం దర్యాప్తు చేపట్టగా.. సాంకేతిక ఆధారాలతో గుంటూరు నెహ్రూనగర్‌కు చెందిన కార్పెంటర్ ఇమడాబత్తిన గోపిని నిందితుడిగా గుర్తించారు. చోరీ చేసిన వస్తువులను అతను గురువారం మంగళగిరిలో విక్రయించడానికి వచ్చినప్పుడు అరెస్టు చేశారు. ఇతని నుంచి రూ.20.40 లక్షల విలువైన 136 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ.1.11 లక్షల విలువైన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

91.9FM Vijayawada 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
80080 03297

ఆకట్టుకున్న అంతర్ కళాశాలల సదస్సు

గెలుపొందిన విద్యార్థులతో మహిపాల్‌రెడ్డి, రవికుమార్, కామేశ్వరశాస్త్రి, అనితాదేవి

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే: టీజేపీఎస్ కళాశాలలో 'ఎసోటెరిక్-2026' అంతర్ కళాశాలల మేనేజ్‌మెంట్, కామర్స్ విద్యార్థుల సదస్సు గురువారం నిర్వహించారు. ఉమ్మడి గుంటూరు జిల్లా నుంచి 20 కళాశాలలకు చెందిన 150 మంది ఎంబీఏ, బీబీఏ, బీకాం విద్యార్థులు ఈ సదస్సులో పాల్గొన్నారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన లీడ్ జిల్లా మేనేజర్ ఆర్.మహిపాల్ రెడ్డి ప్రసంగిస్తూ మేనేజ్‌మెంట్, కామర్స్ విద్యార్థులకు ఉన్న వివిధ ఉపాధి, వ్యవస్థాపక అవకాశాలను వివరించారు. బిజినెస్ క్విజ్, స్టాక్ గేమ్, మార్కెట్ మేకర్స్, రీల్స్ పోటీల్లో విజ్ఞాన్ డీమ్డ్ వర్సిటీ, హిందూ కళాశాల, ఆర్వీఆర్‌జేసీ కళాశాల విద్యార్థులు బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో కార్యదర్శి కె.వి.బ్రహ్మం, పీజీ, డిగ్రీ కళాశాలల ప్రిన్సిపల్స్ అనితాదేవి, కామేశ్వరశాస్త్రి, మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగాధిపతి యు.రవికుమార్, వాణిజ్య విభాగం అధినేత శ్రీనివాసరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

దేవదాయ శాఖ
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానము పునఃనిర్మాణము కొరకు టెండర్లు (CGF Funds) ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చు.
సం|ప్ర: కార్యనిర్వహణాధికారి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
గవర్నర్ పేట బ్రాంచి, డి.నెం.29-37-158, శ్రీ కృష్ణ నిలయం, ఏలూరు రోడ్డు, గవర్నర్ పేట, విజయవాడ, ఆంధ్రప్రదేశ్-520002. ఫోన్. 0866-2439363
స్కాన్ చేయగలరు / నియమ నిబంధనల కొరకు

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన (APPENDIX- IV-A [See proviso to Rule 8 (6) r/w 9(1)]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002తో కలిపి చదవబడే సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w 9(1) లోని నిబంధనలు ప్రకారం స్థిరాస్థుల అమ్మకము కొరకు అమ్మకం ప్రకటన

ఇందుమూలముగా సాధారణ ప్రజానీకమునకు మరియు ముఖ్యంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)లకు తెలియజేయునది ఏమనగా ఈ దిగువ వివరించబడిన స్థిరాస్తి సెక్యూర్డ్ క్రెడిటార్ గారికి తనఖా/ఛార్జ్‌డ్ చేయబడి బ్యాంక్ ఆఫ్ బరోడా యొక్క అధీకృత అధికారిచే (సెక్యూర్డ్ క్రెడిటార్) స్వాధీనము చేసుకొనబడి ఈ దిగువ చెప్పబడిన ఖాతా(లు) యొక్క మొత్తములు తగిన వసూలు చేసికొనుటకు సదరు స్థిరాస్తులను "ఎక్కడ ఏమి ఉన్నదో అదే" "అక్కడ ఏమి ఉన్నదో అదే" మరియు "ఏదైతే ఉన్నదో అదే" "రీకోర్స్ లేకుండా" ప్రాతిపదికన అమ్మకం జరుపబడును. ఋణగ్రహీత(లు)/హామీదారు(లు)/సెక్యూర్డ్ ఆస్తు(లు)/బకాయి మొత్తము/రిజర్వు ధర/ఇ-వేలం బిడ్ పెంపుదల మొత్తము వివరములు ఈ దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత/హామీదారుల పేర్లు మరియు చిరునామా	స్థిరాస్తి వివరములు (కుర్మా శిరీష గారిచే తనఖా పెట్టబడినది)	తేది.22.02.2026 నాటికి మొత్తము బకాయి	ఇ-వేలం తేది మరియు సమయం	రిజర్వు ధర, ధరావతు మరియు బిడ్ పెంపుదల
1. శ్రీమతి కుర్మా శిరీష (ఋణగ్రహీత), భర్త : కుర్మా మోసెస్, 21-11-61, ఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011. 2. శ్రీ కుర్మా మోసెస్ (సహ-ఋణగ్రహీత), తండ్రి : కుర్మా బీరయ్య, 21-11-61, ఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011. 3. శ్రీ కుర్మా సోలోమోన్ రాజ్ (సహ-ఋణగ్రహీత), తండ్రి : శ్రీ కుర్మా మోసెస్, 21-11-61, ఎమ్ఎస్ టవర్స్, జి3, 3వ లేన్, ఎటిఎమ్ ప్రక్కన, మధురా నగర్, విజయవాడ - 520011.	గుంటూరు జిల్లా, గుంటూరు, గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్, నల్లపాడు సబ్ రిజిష్టర్, కృష్ణ నగర్, డోర్ నెం.3-1-194/25/ఎ, 5/1, ప్రస్తుత అసెస్మెంట్ నెం.13120, పాత అసెస్మెంట్ నెం. 4200/598, డి.నెం.44/ఇ వద్ద 275.00 చ॥గ॥లు లేదా 229.93 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఇంటి స్థలం అందు గల ఆర్‌సిసి రూఫ్‌డ్ నివాస భవనం యావత్తు ఆస్తి. **హద్దులు : తూర్పు** : సుజనా దేవి ఆస్తి, కొల్లా రాధాకృష్ణమూర్తి గారి ఆస్తి కొంతమేర మరియు రోడ్డు కొంతమేర- 61.6 చ॥అ॥లు, **దక్షిణం:** ఈ ఆస్తి యొక్క గోడ మరియు దేవసహాయం గారి ఆస్తి - 50 చ॥అ॥లు, **పడమర** : ఎస్. సుజనా దేవి మరియు ఎస్‌యువిఎన్ సుబ్బలక్ష్మి గార్ల ఆస్తి - 56.6 చ॥అ॥లు, **ఉత్తరం** : షౌకతల్లా ఖాన్ ఇతరులకు అమ్మిన ఆస్తి - 35 చ॥అ॥లు., ఈ నాలుగు హద్దుల మధ్య విస్తీర్ణం 275.00 చ॥గ॥లు లేదా 229.93 చ॥మీ॥ల స్థలం అందు నిర్మించిన ప్లింత్ ఒక అంతస్తుతో గల నివాస భవనం అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు.	1. హోమ్‌లోన్ 75530600006344 రూ.1,56,11,749/-+ తేది.23.02.2026 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా. 1. టాప్ అప్ లోన్ 75530600007722 రూ.28,99,755/- + తేది.23.02.2026 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా. సరాసరి మొత్తం: రూ.1,85,11,504/- + తేది.23.02.2026 నుండి ఇంకా విధించని వడ్డీ మరియు ఇతర ఛార్జీలతో సహా.	18-03-2026 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు (వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును) స్వాధీనత స్వభావం: భౌతిక. ఆస్తులను తేది.11-03-2026, ఉ॥11.00 గం.ల నుండి మ॥ 02.00 గం.ల వరకు తనిఖీ చేసుకోగలరు.	రిజర్వు ధర: రూ.2,09,00,000/- ధరావతు : రూ.20,90,000/- బిడ్ పెంపుదల: రూ. 1,00,000/-

అమ్మకం పూర్తి నియమములు మరియు నిబంధనల కొరకు మా వెబ్ సైట్ :https://www.bankofbaroda.in/e-auction నందలి మాచే ఇవ్వబడిన లింకును చూడండి మరియు ఆన్‌లైన్ వేలం పోర్టల్ https://baanknet.com కూడ చూడవచ్చును. అర్హత గల బిడ్డర్లు అధీకృత అధికారి, మొబైల్ నెం.8074874950 ను సంప్రదించగలరు.
తేది : 25-02-2026, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

పాల కేంద్రాలపై దాడులు

ఫుడ్ లైసెన్స్ లేకుండానే వ్యాపారం ★ నమూనాలు సేకరించిన అధికారులు

పట్నంబజారు, న్యూస్‌టుడే: గుంటూరు నగరంలోని పాల విక్రయ కేంద్రాలపై గురువారం ఆహార భద్రత, నియంత్రణశాఖ అధికారులు దాడులు చేశారు. రామమోహనరావు మహిళా సేవాపురం బస్టాండ్ సెంటర్, గుంటూరువారితోట, పొత్తూరివారితోట సెంటర్లలోని శ్రీనివాస మిల్క్ పార్లర్, లక్ష్మీనరసింహ డెయిరీ, నీల వెంకయ్య పాల డెయిరీల్లో పాలు, పెరుగు, నెయ్యి నమూనాలు సేకరించారు. ఇవి తెలిసి కొందరు నిర్వాహకులు దుకాణాలు మూసేశారు. దాడుల్లో జాయింట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు, ఫుడ్ సంపద్రతశాఖ డైరెక్టర్ కేవీపీ సత్యనారాయణ, ఫుడ్ సేఫ్టీ అధికారి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

తనిఖీల్లో గుర్తించిన అంశాలివీ...

☛ ఇద్దరు డెయిరీ నిర్వాహకులు ఫుడ్ లైసెన్సు లేకుండానే వ్యాపారం చేస్తున్నారు.

☛ ముగ్గురు నిర్వాహకులు తమ విక్రయిస్తున్న కూలింగ్ చాంబర్లలో ఇథలీన్ గ్లైకాల్ లేదని తయారీదారుల నుంచి సర్టిఫికెట్ లేకుండా పాలు, పెరుగు నిల్వ చేశారు. మూడు రోజుల్లో సర్టిఫికెట్ దాఖలు చేయకపోతే కేంద్రాలను సీజ్ చేస్తామని నోటీసులిచ్చారు. ☛ సదరు నిర్వాహకులు.. పాలు, పెరుగును లేబుల్ లేని కవర్లలో ప్యాకింగ్ చేసి విక్రయిస్తున్నారు.

పాలు తనిఖీ చేస్తున్న జాయింట్ ఫుడ్ కంట్రోలర్ పూర్ణచంద్రరావు

ఇవి పాటించాల్సిందే...

☛ నిర్వాహకులు విధిగా ప్యాకింగ్ తేదీ, ముగింపు తేదీ, బ్యాచ్ నంబరు, ఎఫ్ఎస్ఎస్ఏఐ కోడ్ ఉన్న లేబుల్స్ ఉన్న కవర్లలో మాత్రమే ప్యాకింగ్ చేయాలి. ☛ ఆహార భద్రత, నియంత్రణశాఖ నుంచి ఫుడ్ లైసెన్సు తప్పనిసరి. ☛ లైసెన్సు లేకపోతే రూ.10 లక్షల వరకు అపరాధ రుసుం చెల్లించాలి. ☛ పాలు, పెరుగును ఎక్కువ రోజులు ఫ్రిజ్‌లో నిల్వ ఉంచకూడదు.

లేబుల్స్ లేకుండా సాధారణ కవర్లలో పాలు, పెరుగు విక్రయిస్తే 94403 79755 నంబరుకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయొచ్చు.

28 నుంచి పౌరాణిక కళాకారుల వార్షికోత్సవాలు

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: పౌరాణిక కళాకారుల సంఘం 29వ వార్షికోత్సవం ఈనెల 28 నుంచి నిర్వహించనున్నట్లు సంఘం అధ్యక్షుడు నల్లక శ్రీనివాసరావు తెలిపారు. గుంటూరులో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ శ్రీవెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో రెండు రోజుల పాటు కార్యక్రమాలు జరుగుతాయన్నారు. మొదటి రోజు సాయంత్రం ఆరు గంటలకు డాక్టర్ పరుచూరి శ్రీ గీతాభవానీ ప్రారంభిస్తారని, పలు నాటకాల్లోని సన్నివేశాల ప్రదర్శనలు ఉంటాయన్నారు. రెండో రోజు సాయంత్రం బాలనాగమ్మ నాటకంలోని పకీర్ సన్నివేశం, సత్యహరిశ్చంద్ర పూర్తి నాటక ప్రదర్శన ఉంటాయని చెప్పారు. కార్యక్రమాల్లో పలువురు రాజకీయనాయకులు, నగర ప్రముఖులు పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాల గోడప్రతులను ఆయన ఆవిష్కరించారు. సమావేశంలో సనిశెట్టి సాంబశివరావు, చెన్నుపాటి కృష్ణారావు, ఏపీఎస్ ప్రసాద్, డాక్టర్ రమణ, ఏలూరి సుబ్బారావు, కందిమళ్ల వెంకటేశ్వరరావు, డాక్టర్ సాంబశివరావు, మీరావలి, దర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పండగలా సభ్యత్వ నమోదు

సభ్యత్వ కార్డు అందజేస్తున్న శ్రీనివాస్

గుంటూరు నగరం: సభ్యత్వ నమోదు కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా పండగ వాతావరణంలో మొదలైందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస యాదవ్ తెలిపారు. శ్రీనివాసరావుతోటలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభ్యత్వ నమోదు కేంద్రాన్ని గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. ఉద్యమ సభ్యత్వ నమోదుకు ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందన్నారు. వచ్చే నెల 10 వరకు జరిగే సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలన్నారు. అనంతరం పలువురికి సభ్యత్వ కార్డులు అందజేశారు. మార్కండేయులు, మహబూబ్ బాషా, అంజి, బాలాజీ, సుబ్బారావు, గోవింద, నరసింహారావు, బాలు, నాజర్, బాలకృష్ణ, వంశీ పాల్గొన్నారు.

ఖాతాదారుడి కుటుంబానికి బీమా అందజేత



బాధిత కుటుంబ సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఏపీజీబీ ఛైర్మన్ ప్రమోద్‌కుమార్‌రెడ్డి, బ్యాంకు ప్రతినిధులు

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు ఖాతాదారుడైన ఎడ్లపల్లికి చెందిన కె.కామేశ్వరరావు కుటుంబానికి బీమా కింద మంజూరైన రూ.కోటి చెక్కును బ్యాంకు ఛైర్మన్ కె.ప్రమోద్‌కుమార్ రెడ్డి గురువారం అందించారు. ప్రమోద్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ 2022లో కామేశ్వరరావు ఇండియా ఫస్ట్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీ తీసుకున్నారని, ఆయన ఇటీవల ఆకస్మాత్తుగా మరణించడంతో బీమా మంజూరైందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్లు రాజశేఖర్, జనార్దన్‌రావు, రఘునాథ్‌రెడ్డి, ఇండియా ఫస్ట్ లైఫ్ ఆర్బీహెచ్ మదన్ తదితరులు పాల్గొన్నారు.

మిర్చి మచ్చు కట్టడికి చర్యలు

ఈనాడు స్పందన

మిర్చియార్డు, న్యూస్‌టుడే: మిర్చియార్డులో మచ్చు పేరిట జరుగుతున్న దోపిడీని అరికట్టేందుకు పాలకవర్గం, అధికార యంత్రాంగం చర్యలకు ఉపక్రమించింది. 'ఈనాడు'లో 'మిర్చి పేరుతో మచ్చు దోపిడీ' శీర్షికన గురువారం కథనం ప్రచురితమైంది. దీనికి స్పందించిన పాలకవర్గం, అధికార యంత్రాంగం సూపర్‌వైజర్లకు నిఘా బాధ్యతలు అప్పజెప్పారు. ఎవరైనా ఎక్కువగా మిర్చి మచ్చు తీస్తున్నారని కొనుగోలుదారులను సూచించారు. మచ్చు కాయ పేరుతో కిలోలు కిలోలు మిరపకాయలు కూడా తీసుకోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని 'ఈనాడు'లో వచ్చిన కథనానికి స్పందించిన అధికారులు మచ్చు కాయలు తీసుకెళ్తున్న వారిని అడ్డగించారు. మచ్చు కాయల్ని స్వాధీనం చేసుకున్నారు. మరోసారి మచ్చు కాయలు తీస్తూ పట్టుబడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మచ్చుకాయల్ని స్వాధీనం చేసుకున్న సిబ్బంది

బ్రాయిలర్ ధరలు (కేజీ రూ.ల్లో)
నెక్‌: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, లిఫ్టింగ్ ధర - 169, చికెన్ విత్‌స్కిన్ - 238, చికెన్ స్కిన్‌లెస్ - 271. కృష్ణా జిల్లాలో: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 లిఫ్ట్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235 చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 148, 157, 168 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

ఆయేషామీరా అవశేషాల ఖననానికి ఏర్పాట్లు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆయేషా మీరా అవశేషాల ఖననానికి తెనాలి చెంచుపేటలోని ముస్లిం శ్మశానవాటికలో ఏర్పాట్లు జరుగుతున్నాయి. శుక్రవారం ఉదయం విజయవాడలోని సీబీఐ న్యాయస్థానం వద్ద నుంచి వాటిని తీసుకోనున్న తల్లిదండ్రులు షంషాద్ బేగం, ఇక్బాల్ బాషా, అక్కడ వివిధ సంఘాల ఆధ్వర్యంలో జరగనున్న నివాళి కార్యక్రమాల్లో పాల్గొని మధ్యాహ్నం 2 గంటలకు తెనాలి చేరుకుంటారని అధికారులకు సమాచారం ఇచ్చారు. ఖనన ప్రక్రియ ముగిసిన తర్వాత ముస్లిం మత పెద్దల ఆధ్వర్యంలో దువా కార్యక్రమం నిర్వహించనున్నారు. దువాలో పాల్గొని నివాళి అర్పించడానికి ప్రజలు తరలిరావాలని తెలుగుదేశం పార్టీ, వివిధ సంఘాల ఆధ్వర్యంలో సామాజిక మాధ్యమాల్లో గురువారం పిలుపులు వెల్లువెత్తాయి. అధికారులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

సమాజ హిత డిజిటల్ ఆవిష్కరణలపై దృష్టి

డిజిటల్ ఎరా కాన్ఫరెన్స్ ప్రొసీడింగ్స్ బుక్ ఆవిష్కరిస్తున్న అతిథులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: సమాజానికి ఉపకరించే నూతన డిజిటల్ ఆవిష్కరణలపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని వక్తలు పేర్కొన్నారు. గురువారం అమరావతిలోని ఏపీ వీఐటీ యూనివర్సిటీలో విశ్వవిద్యాలయానికి చెందిన స్కూల్ ఆఫ్ బిజినెస్, ఆస్ట్రేలియా న్యూక్యాజిల్, యూకే హెరియట్ వాట్, బర్మింగ్‌హామ్ సిటీ విశ్వవిద్యాలయాలతో కలిసి 'డిజిటల్ యుగంలో ఆవిష్కరణలు.. స్థిరమైన వ్యాపార పద్ధతులు'(ఐసీఐఎస్‌డీ-2026)పై రెండు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభమైంది. భావితరాల ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రపంచ వ్యాప్తంగా డిజిటల్ ఎరాలో అత్యాధునిక వ్యూహాలు, సాంకేతికతలు, ఆదర్శవంతమైన ఆవిష్కరణల పద్ధతులపై చర్చలు జరిగాయి. సదస్సులో మొత్తం 9 సాంకేతిక సెషన్లతో పాటు 149 పరిశోధక పత్రాలు సమర్పించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా జనరల్ మేనేజర్ ఆర్.వెంకటేశ్వరన్ మాట్లాడుతూ స్థిరమైన డిజిటల్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు జరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వికసిత్ భారత్ విజన్-2047 లక్ష్య సాధనకు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో ఎన్‌జీబీఆర్‌సీ మార్గదర్శకాల ప్రకారం డిజిటల్ అభివృద్ధిపై వేగవంతమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గౌరవ అతిథి న్యూక్యాజిల్ బిజినెస్ స్కూల్, ఆస్ట్రేలియా ప్రొ.డా. ఫ్రాన్సిస్కోపాలోసి మాట్లాడుతూ డిజిటల్ ఎరాలో ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సవాళ్లు వాటిని పరిష్కరించడానికి ఏఐ ఆధారిత ప్రయోగాలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి వివరించారు. బిజినెస్ స్కూల్, హెరియట్ వాట్ యూనివర్సిటీ, స్కాట్లాండ్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ డీన్ ప్రొ. ఎడ్వర్డ్ స్వీనీ, బర్మింగ్‌హామ్ సిటీ యూనివర్సిటీ యూకే ప్రొ.డా. అరుణ్ కుమార్, వీఐటీ ఏపీ యూనివర్సిటీ వీసీ డా.పి. అరుళ్మోళి వర్మన్, సదస్సు కన్వీనర్ డా.మధుస్మిత మొహంతి, డీన్ ఇన్‌ఛార్జ్ డా.అరుణ్‌కుమార్, అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, నిపుణులు పాల్గొన్నారు.

జ్యుడీషియల్ అకాడమీ శంకుస్థాపనకు భద్రతా ఏర్పాట్లు

తుళ్లూరు: రాజధాని గ్రామం దొండపాడు శివారులోని పిచ్చుకులపాలెం వద్ద ఈ నెల 1న రాష్ట్ర జ్యుడీషియల్ అకాడమీ భవన నిర్మాణాలకు శంకుస్థాపన కార్యక్రమం జరగనుంది. ఇందుకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను గురువారం ఎస్పీ వకుల్ జిందాల్ పరిశీలించారు. శంకుస్థాపన జరిగే ప్రదేశాన్ని సందర్శించి ప్రవేశ మార్గాలు, పార్కింగ్ స్థలాలు, ట్రాఫిక్ నియంత్రణ, వీఐపీ భద్రత, బారికేడ్లు ఏర్పాట్లు వంటి అంశాలపై పోలీసు అధికారులతో సమగ్రంగా చర్చించారు. తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ, ఎస్బీ డీఎస్పీ శ్రీనివాసరావు, తుళ్లూరు సీఐ కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

HEALTH & CARE
మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు- మాధవిగ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 1, 15 తేదీల్లో మందులు.

REAL ESTATE
PLOT FOR SALE
GENERAL
నవభారత్ నగర్‌లో వెయ్యి గజాల నివాస స్థలం ఔట్‌రేట్‌కి అమ్మకానికి కలదు. బిల్డర్స్/ కొనుగోలుదారులు సంప్ర॥ 9704894583.
మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

LEASE
GENERAL
FOR LEASE
గుంటూరు జిల్లా, యడ్లపాడు హైవే ఆనుకొని కరెంట్, వాటర్ మరియు ఆఫీస్ స్పేస్ సౌకర్యములతో గల 36000 చ॥అ॥ల విస్తీర్ణం గల వేర్‌హౌస్ (గోడౌన్) 6500 చ॥అ॥ల షెడ్డుతో పాటు లీజుకు ఇవ్వబడును.
80082 45858
98487 06678

JOBS
URGENTLY Required "Computer Operators" (M/F) to work in Advocate Office in Guntur. ✆ 98663 04725, 94942 55324.
కావలెను. స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పనిచేయుటకు వాచ్ మెన్ ఫ్యామిలి (వసతి కలదు), ఆయమ్మలు కావలెను. ✆ 8121400100.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జీస్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జీస్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు. వయస్సు: 22 సం||ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యివుండాలి. వివరాలకు: 89784 80429.
గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th / Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. Ph.93944 47117, 92477 45046.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.
గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జీస్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.
మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

DRIVERS
బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

SECURITY GUARDS
సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్, 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 7288004466

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి:
8008510541

గుంటూరు పశ్చిమ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల్ని పంపిణీ చేసిన ఎమ్మెల్యే గళ్లా మాధవి

36 మందికి సీఎం సహాయనిధి

పట్టాభిపురం: వివిధ రకాల వ్యాధులతో బాధపడుతూ వైద్యం చేయించుకుని ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే గళ్లా మాధవి పేర్కొన్నారు. 36 మంది బాధితులకు రూ.39,96,998 ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను క్యాంప్ కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాధవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ప్రజలు ఆర్థిక ఇబ్బందులు పడకూడదనే ఉద్దేశంతో సీఎం చంద్రబాబు సంక్షేమ పథకాలు పక్కాగా అమలు చేస్తున్నారన్నారు. ప్రజల ఆరోగ్యం, సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తుందని స్పష్టం చేశారు. ఇప్పటి వరకు పశ్చిమలో 464 మందికి రూ.6.69 కోట్ల విలువైన సీఎం సహాయనిధి చెక్కులు అందజేశామని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

80086 22566, 97042 53525, 80085 74897

? బ్రాడీపేట 1/16వ లైన్‌లో రహదారి పక్కన చెత్తతో కాలువలు పొంగిపొర్లి దుర్వాసన వెదజల్లుతోంది. - స్థానికులు ✔ పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకుంటాం. - ఎన్.ఎస్.వి.ప్రసాద్, శానిటరీ సూపర్‌వైజర్

? ముత్యాలరెడ్డినగర్ సెంటర్‌లోని ఎస్‌బీఐ వద్ద కాలువలో మురుగు ముందుకు కదలకపోవడంతో ఇబ్బంది పడుతున్నాం. - స్థానికులు ✔ సిబ్బందిని పంపి కాలువలో పూడిక తీయిస్తాం. - నాగేశ్వరరావు, జీఎంసీ శానిటరీ ఇన్‌స్పెక్టర్ - న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

బృందావన శ్రీనివాసుడి వార్షికోత్సవాలు ప్రారంభం

మాట్లాడుతున్న గంభీరానంద స్వామి

గుంటూరు సాంస్కృతికం: బృందావన్ గార్డెన్స్ వెంకటేశ్వరస్వామి దేవాలయం 27వ వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు సభ కార్యక్రమాన్ని ఆలయ పాలకమండలి ప్రధాన కార్యదర్శి బొర్రా ఉమామహేశ్వరరావు ప్రారంభించారు. నోరి నారాయణమూర్తి అధ్యక్షతన జరిగిన సభలో గుడిపాటి ఆనందాశ్రమం ప్రసన్నానందగిరిస్వామి, శృంగేరి విరూపాక్ష శ్రీపీఠం పీఠాధిపతి గంభీరానందభారతి మహాస్వామి, కారంచేడు వశిష్టాశ్రమ ఉత్తర పీఠాధిపతి విశ్వంభరానందగిరిస్వామి ప్రసంగించారు. డాక్టర్ నిమ్మల శేషయ్య, భాజపా నాయకురాలు యడ్లపాటి స్వరూపారాణి, విద్యావేత్త నూతలపాటి తిరుపతయ్య, మానం శ్రీనివాసరావు, కోగంటి వేంకట గిరిధరనాయక్ పాల్గొన్నారు. వక్తలు బ్రహ్మోత్సవాల విశేషాలను వివరించారు. భారతీ ధార్మిక విజ్ఞాన పరిషత్ అధ్యక్షుడు బొల్లేపల్లి సత్యనారాయణ, ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు లంకా విజయబాబు, సూర్యదేవర వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వరరావు, కన్నెగంటి బుచ్చయచౌదరి, అడుసుమల్లి సుధాకర్, బండారు సాంబశివరావు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ఎండిపోయిన మొక్కలు

రూపు మారిన విగ్రహాలు

కళ తప్పి.. ఏడాదిన్నరకే వెలవెల

గుంటూరు నగరం, న్యూస్‌టుడే: రైల్వేస్టేషన్ పశ్చిమవైపు ఏడాదిన్నర క్రితం చేసిన సుందరీకరణ పనులు వెలవెలబోతున్నాయి. నిర్వహణ గాలికి వదిలేయడంతో విగ్రహాలు రంగులు పోయి మసకబారాయి. సుందరీకరణలో భాగంగా నాటిన మొక్కలు, పచ్చిక దెబ్బతిన్నాయి. గుంటూరులో అమృత్ భారత్ పథకంలో భాగంగా 2024లో రూ.కోట్లతో స్టేషన్‌ను ఆధునికీకరించారు. సౌకర్యాలు, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే డిజైన్‌లు, విశాలమైన ప్లాట్‌ఫారంలు తీర్చిదిద్దారు. పార్కింగ్ ప్రదేశం ఏర్పాటు చేశారు. నిధులు ఖర్చు చేయడం వరకే మా పని అన్నట్లుగా అధికారుల తీరు ఉంది. గత నాలుగు నెలలుగా స్టేషన్‌లో పశ్చిమవైపు ఓపెన్ ఏరియాలో ఉన్న విగ్రహాలు, ఫౌంటెయిన్, లాన్, మొక్కల నిర్వహణను గాలికి వదిలేశారు. ఏడాదిన్నర క్రితం వేసిన మొక్కలు, లాన్ ఎండిపోయాయి. లాన్ ఏర్పాటు చేసిన ప్రాంతంలో పిచ్చి చెట్లు పెరిగిపోయాయి. భవనాల ప్రారంభోత్సవ సమయంలో వేసిన పూల మొక్కలూ పాడైపోయాయి. బుద్ధుడు తదితర విగ్రహాలు కళావిహీనంగా కనిపిస్తున్నాయి.

వైభవంగా అనఘా దత్తాత్రేయ స్వామి కల్యాణం

గుంటూరు సాంస్కృతికం: మారుతీనగర్‌లోని కంచి కామకోటి పీఠ మారుతీ దేవాలయం 40వ వార్షిక బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా లక్ష మోదక సహిత శ్రీలక్ష్మీ గణపతి స్వామి ప్రతిష్ఠా హోమం జరిగింది. అనఘా దత్తాత్రేయ స్వామి కల్యాణం నిర్వహించారు. ప్రత్యేకంగా లక్ష్మీగణపతికి పుష్ప శయాధివాసం చేశారు. శుక్రవారం ఉదయం 11.58 గంటలకు లక్ష్మీ గణపతి స్వామి విగ్రహ ప్రతిష్ఠ జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఆలయ పాలకమండలి కార్యదర్శి తంగిరాల శ్రీనివాస్, కొర్రపాటి రామారావు తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

ముక్కు మూసుకోవాల్సిందేనా..!

అరండల్‌పేట ఒకటో లైన్‌లో రైల్వే స్టేషన్ దగ్గర డ్రెయినేజీ పైపులైన్ పగిలి మురుగంతా రహదారిపై కాలువలా పారుతోంది. ఈ మార్గంలో వెళ్లాలంటే ముక్కు మూసుకోవాల్సి వస్తోందని పాదచారులు, వాహనదారులు వాపోతున్నారు. అధికారులు తక్షణం స్పందించి మురుగు లీకేజీని అరికట్టాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, ఏటీ అగ్రహారం

అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ కార్డులను కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా పంపిణీ చేశారు. కలెక్టరేట్‌లోని ఛాంబర్‌లో గురువారం కార్డుల పంపిణీ చేపట్టారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో మీడియా ప్రతినిధులు భాగస్వాములు కావాలన్నారు. కార్యక్రమంలో సమాచార పౌర సంబంధాల శాఖ ఉప సంచాలకుడు లోచర్ల రమేష్, డీపీఆర్వో జె.శ్యామ్‌కుమార్, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

28న ఐటీ కెరీర్ గైడెన్స్.. ఉద్యోగ మేళా

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: కోడింగ్ ట్యూటర్ ఆధ్వర్యంలో ఈనెల 28న ఐటీ కెరీర్ గైడెన్స్, ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కోడింగ్ ట్యూటర్ ఫౌండర్, సీఈఓ ఫణిరాజ్ జాతిగామ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఐటీ రంగంలో ప్రస్తుతమున్న అవకాశాలు, కంపెనీలు ఆశించే నైపుణ్యాలు, గ్రాడ్యుయేషన్ అనంతరం సాఫ్ట్‌వేర్ రంగంలో ప్రవేశించే మార్గాలు, ఇంటర్న్‌షిప్‌తో ఉద్యోగావకాశాలు ఎలా పొందవచ్చనేది వివరిస్తారన్నారు. అరండల్‌పేటలోని వి రాయల్ పార్క్ హోటల్‌లో ఈ కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. ముందస్తుగా పేర్ల నమోదుకు 96979 69788 నంబరులో సంప్రదించవచ్చన్నారు.

పోలీసులు.. రాజ్యాంగం మరిచి వ్యవహరించారు

గోరంట్ల, న్యూస్‌టుడే: మాజీ మంత్రి అంబటి రాంబాబు నివాసం, కార్యాలయంపై దాడి ఘటనకు సంబంధించి పోలీసులు రాజ్యాంగం, చట్టాలు మరిచిపోయి వ్యవహరించారని హైకోర్టు న్యాయవాది, వైకాపా న్యాయ విభాగం రాష్ట్ర నాయకుడు పొన్నవోలు సుధాకర్‌రెడ్డి అన్నారు. గుంటూరు సిద్ధార్థనగర్‌లో అంబటి రాంబాబును గురువారం ఆయనతో పాటు వైకాపా న్యాయవిభాగం నాయకులు పరామర్శించారు. తొలుత రాంబాబుతో వైకాపా న్యాయ విభాగం బృందం సమావేశమైంది. అనంతరం మీడియా సమావేశంలో పొన్నవోలు మాట్లాడుతూ దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని మండిపడ్డారు. అంబటిని అక్రమంగా జైలులో పెట్టారన్నారు. రానున్న రోజుల్లో దాడిలో ప్రమేయం ఉన్న ప్రతి ఒక్కరు దోషులుగా నిలుస్తారన్నారు. వైకాపా ఎమ్మెల్సీలు కల్పలతారెడ్డి, తూమాటి మాధవరావు, బొమ్మి ఇజ్రాయెల్, రామచంద్రారెడ్డి, రామసుబ్బారెడ్డి, వంకా రవీంద్ర, మాజీ ఎమ్మెల్యేలు కాసు మహేష్‌రెడ్డి, సింహాద్రి రమేష్‌లు రాంబాబును పరామర్శించారు.

విద్యార్థుల వినూత్న ఆలోచనలు అభినందనీయం

ప్రదర్శనను ప్రారంభిస్తున్న కార్యదర్శి మురళీమోహన్

ఎస్వీఎన్‌కాలనీ, న్యూస్‌టుడే: ప్రయోగాలకు వేదికగా నిలిచే శాస్త్రీయ రంగంలో రాణించాలని జేకేసీ కళాశాల కార్యదర్శి జాగర్లమూడి మురళీమోహన్ అన్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని గణిత, భౌతిక, రసాయన, వృక్ష, జంతు, మైక్రోబయాలజీ, బయోటెక్నాలజీ, కంప్యూటర్ విభాగాల ఆధ్వర్యంలో మూడు రోజుల సైన్స్ ఎక్స్‌పో గురువారం ప్రారంభమైంది. కార్యక్రమాన్ని కార్యదర్శి జాగర్లమూడి మురళీమోహన్ ప్రారంభించి విద్యార్థుల వినూత్న ఆలోచనలను అభినందించారు. కార్యక్రమంలో నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ సభ్యులు వేమన కుప్పుస్వామి, ప్రిన్సిపల్ పి.గోపీచంద్, వైస్ ప్రిన్సిపల్ కె.సాంబశివరావు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైద్య ప్రదర్శన విజ్ఞానదాయకం

కలెక్టరేట్(గుంటూరు), న్యూస్‌టుడే: గుంటూరు వైద్య కళాశాలలో ఏర్పాటు చేసిన వైద్య విజ్ఞాన ప్రదర్శనను (మెడికల్ ఎక్స్‌పో) కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా గురువారం సందర్శించారు. ప్రదర్శన ఏర్పాటు పట్ల వైద్య కళాశాల ప్రిన్సిపల్ సుందరాచారిని అభినందించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రదర్శన ఎంతో విజ్ఞానదాయకంగా ఉందని, ప్రతి ఒక్కరూ తిలకించవచ్చన్నారు. ఇది విద్యార్థులకు అత్యంత ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో వైద్య కళాశాల ఆచార్యులు, వైద్య విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో ముగ్గురు మహిళలు

పట్టాభిపురం: లక్ష్మీపురంలోని రిలయన్స్ మార్ట్‌లో దొంగతనం చేస్తూ ముగ్గురు మహిళలు పట్టుబడ్డారు. రామ్‌నగర్‌కు చెందిన ఉమామహేశ్వరి, బన్ని, దాక్షాయణి లక్ష్మీపురంలోని రిలయన్స్ మార్ట్‌కు సరకులు కొనుగోలు చేసేందుకు వచ్చినట్లు వచ్చి పలు రకాల డ్రైఫ్రూట్స్ అపహరించారు. సీసీ కెమెరాల్లో ఇది గుర్తించిన మేనేజర్ గౌస్‌మొహిద్దీన్ పట్టాభిపురం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ముగ్గురిపై కేసు నమోదు చేసి అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

శ్రీనగర్‌లో రెచ్చిపోతున్న దొంగలు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: శ్రీనగర్‌లో దొంగలు రెచ్చిపోతున్నారు. శ్రీనగర్ ఏడో లైనులో నివాసం ఉంటున్న రవి ఇంట్లో కుటుంబ సభ్యులతో కలిసి ఒక గదిలో నిద్రపోతున్నారు. లోపలకు ప్రవేశించిన దొంగలు ఆయన నిద్రపోతున్న గదికి గడియ పెట్టారు. మరో గదిలో ఉన్న బీరువా లాకర్‌ను ధ్వంసం చేసి అందులో ఉన్న బంగారు ఆభరణాలు, వెండి వస్తువులు, రూ.5000 నగదు అపహరించుకుపోయారు. దీంతో రవి అరండల్‌పేట పోలీసులకు ఫిర్యాదు చేశారు. క్లూస్ టీమ్ సంఘటనా స్థలానికి చేరుకుని ఆధారాలు సేకరించింది.

ధర వరలు

కృష్ణనగర్ రైతుబజార్‌లో నిన్నటి ధరలు(కిలో రూ.ల్లో): టమాట 13, వంగ 14, బెండ 19, పచ్చిమిర్చి 37, కాకర 39, బీర 34, క్యాలిఫ్లవర్ 22, క్యాబేజీ 18, క్యారెట్ 26, దొండ 26, బంగాళదుంప 20, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుళ్లు 24, దోస 24, సొర 12, పొట్లకాయ 20, అరటికాయ 10, పెద్ద చిక్కుళ్లు 45, చామదుంప 23, బీట్‌రూట్ 24, ముల్లంగి 15, కీరదోసకాయ 40, బీన్స్ 55, క్యాప్సికమ్ 55, కొత్తిమీర 20, ఆకుకూరలు 15, నిమ్మకాయలు 55, అల్లం 70, వెల్లుల్లి 145. - న్యూస్‌టుడే, పట్టాభిపురం

ప్రాణాలు హరిస్తున్న పారాక్వాట్ గడ్డిమందును నిషేధించాలి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఆత్మహత్యలకు కారణమవుతున్న ప్రాణాంతక గడ్డిమందు పారాక్వాట్‌ను తక్షణమే నిషేధించాలని ఎమ్మెల్యే గళ్లా మాధవి కోరారు. శాసనసభ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా గురువారం జీరో అవర్‌లో ఆమె మాట్లాడారు. పారాక్వాట్ గడ్డిమందు అయినప్పటికీ సైలెంట్ కిల్లర్‌గా మారిందన్నారు. క్షణికావేశంలో తీసుకునే ఆత్మహత్య నిర్ణయాల్లో ఈ గడ్డిమందు ప్రధాన సాధనంగా మారుతోందని, కేవలం 5 మి.లీ తీసుకున్నా శరీరంలోని కీలక అవయవాలు పూర్తిగా దెబ్బతిని ప్రాణాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతుందన్నారు. దీనికి సరైన విరుగుడు లేకపోవడంతో ఇది అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గడ్డి మందుపై తక్షణమే నిషేధం విధించాలన్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చంద్రమౌళి నగర్ బ్రాంచ్, బిషప్ వారి యొక్క ఇంటి కాంపౌండ్, రింగ్ రోడ్డు, చంద్రమౌళి నగర్, గుంటూరు - 522007. ఫోన్: 08632 350085/255024, E-Mail : iob1178@iob.in.

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:31-01-2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.3,80,51,410.07 పై (అక్షరాల మూడు కోట్ల ఎనభై లక్షల యాభై ఒక వేల నాలుగు వందల పది రూపాయల ఏడు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్లు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చంద్రమౌళి నగర్ బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే లాంఛనాత్మక స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.16-03-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్థుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన [illegible]

NPA తేది: 23.05.2024	డిమాండ్ నోటీసు తేది: 30.05.2024
స్వాధీనత నోటీసు తేది: 03.08.2024	స్వాధీనత నోటీసు పేపరు ప్రచురణ తేది: 06.08.2024
రిజర్వుడ్ ధర: రూ.4,11,82,000/-	ధరావత్తు ధర: రూ.41,18,200/-
రిజర్వుడ్ ధర: రూ.1,69,77,000/-	ధరావత్తు ధర: రూ.16,97,700/-

* రూ.50.00 లక్షల మరియు అంతకంటే ఎక్కువ బిడ్‌తో విలువపరిచినవారి టీడీఎస్ @ 1% చెల్లించవలెను.

తేది: 26-02-2026, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

హోమ్ లోన్ సెంటర్ (RACPC), గుంటూరు, 26-1-52, కన్నవారితోట, గుంటూరు-522004. ఇ-మెయిల్ : sbi.05256@sbi.co.in

అధీకృత అధికారి వివరములు: పేరు: శ్రీ జి. రాజు, చీఫ్ మేనేజర్, మొబైల్ నెం. 98665 17989

ఆస్తి తనిఖీ కొరకు: 96032 88555

APPENDIX – IV-A {SEE PROVISO TO RULE 8(6) R/W 9(1)}

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6) r/w రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారు ఋణగ్రహీత : శ్రీ పొత్తూరి రంజిత్ కుమార్, తండ్రి: హరి నారాయణ, ఫ్లాట్ నెం. 302, శ్రీ సాయి సిరి సదన్ అపార్ట్‌మెంట్, వైభవ్ అపార్ట్‌మెంట్ & స్విమ్ & ప్లే దగ్గర, 2వ లేన్, భవానీపురం, ఇన్నర్ రింగ్ రోడ్, గోరంట్ల, గుంటూరు-522034 వారి నుండి డిమాండ్ నోటీసు తేది.22.12.2025 ప్రకారం తేది 22.12.2025 నాటికి చెల్లించవలసిన బకాయి రూ. 24,51,568/- (అక్షరాల ఇరవై నాలుగు లక్షల యాభై ఒక్క వేల ఐదు వందల అరవై ఎనిమిది రూపాయలు మాత్రమే) + ప్లస్ పైన పేర్కొన్న మొత్తం పై కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ మరియు ఇతర ఖర్చులు, కాస్ట్స్, ఛార్జీలు మొదలగునవి వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క అధీకృత అధికారి వారిచే భౌతికంగా స్వాధీనత తీసుకున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా ఉన్నది అలానే", "ఏది ఎలా ఉంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.30.03.2026 న విక్రయించబడునని సూచించటమైనది. [illegible]

రిజర్వు ధర : రూ. 19,06,200/-	ధరావత్తు : రూ. 1,90,620/-	బిడ్ పెంపుదల : రూ. 10,000/-
ఇ-వేలం తేది: 30.03.2026	సమయం: ఉ॥ 11:00 గం.ల నుండి సా॥ 04.00 గం.ల వరకు	

తేది: 26.02.2026, ప్రదేశం: గుంటూరు సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

ముత్యాల రేడు.. మెరిసెను చూడు..

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీన్ సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం శ్రీదేవి.. భూదేవి సమేత లక్ష్మీన్ సింహస్వామివారిని ముత్యాల పల్లకిలో ఘనంగా ఊరేగించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళతాళాలు, కోలాట భజనలతో కోలాహలంగా జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
- మంగళగిరి, న్యూస్‌టుడే

2 పైవంతెనలు.. 14.5 కిలోమీటర్లు!

★ కనకదుర్గ పైవంతెన నుంచి గంగూరు వరకు..
★ నగర ట్రాఫిక్ తగ్గించేలా అప్రోచ్‌లతో నిర్మాణం

1. **హైదరాబాద్ నుంచి మచిలీపట్నం** వెళ్లే ఎన్‌హెచ్ 65పై.. విజయవాడలోని కనకదుర్గ పైవంతెన వద్ద నుంచి.. పీఎన్‌బీఎస్, కృష్ణలంక మీదుగా బెంజిసర్కిల్ వరకు ఐదు కిలోమీటర్ల పైవంతెన.
2. **బెంజిసర్కిల్ నుంచి** పటమట, కానూరు, పెనమలూరు మీదుగా గంగూరు సెంటర్ వరకు 9.5 కిలోమీటర్ల మరో పైవంతెన.

సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

విజయవాడలో కలెక్టర్ లక్ష్మీశ, ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో గురువారం జరిగిన జాతీయ రహదారుల భాగస్వామ్య (స్టేక్ హోల్డర్స్) సదస్సులో ఈమేరకు తీర్మానించారు. ఎన్‌హెచ్-65పై నగర ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఇదే పరిష్కారమని నిర్ణయించారు. వచ్చే ఆరు దశాబ్దాల ట్రాఫిక్ అవసరాలకు తగ్గట్లుగా.. 14.5 కిలోమీటర్ల పొడవున ఆరు వరుసల్లో రెండు పైవంతెనలు నిర్మించాలని తీర్మానించారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్, వసంత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్, రెవెన్యూ, జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, విజయవాడ నగరపాలక సహా అన్ని విభాగాల అధికారులు పాల్గొని సమీక్షించారు.

అప్రోచ్‌లు, అండర్‌పాస్‌లు...

పైవంతెనను కచ్చితంగా నగరంలో కీలక ప్రాంతాల ట్రాఫిక్‌తో అనుసంధానిస్తూ నిర్మించాలనేది ప్రతిపాదన. పీఎన్‌బీఎస్, కృష్ణలంక, రాణిగారితోట, స్క్యూబ్రిడ్జి, బెంజిసర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, పటమట, ఆటోనగర్, కానూరు, పోరంకి, పెనమలూరు అన్ని చోట్లా.. అప్రోచ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని.. ఎన్‌హెచ్ అధికారులకు ఎంపీ, ఎమ్మెల్యేలు సూచించారు.

నెలన్నరలో విజయవాడ బైపాస్...

★ విజయవాడ బైపాస్ మరో నెలన్నరలో పూర్తవుతుందనీ, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు. ★ ఎన్‌హెచ్-65, విజయవాడ బైపాస్ కలిసేచోట.. హైదరాబాద్ నుంచి అమరావతి వైపు వెళ్లడానికి చుట్టూ తిరగడం ఇబ్బందిగా ఉందనీ.. ఇక్కడ చిన్న ర్యాంప్ వేయాలని ప్రతిపాదించారు. ★ నంది గామ వద్ద జాతీయ రహదారి.. సర్వీసు రోడ్లతో కలిపితే ఎనిమిది వరుసలు ఉందనీ.. అలాగే ఇబ్రహీంపట్నం వరకూ విస్తరిస్తే సరిపోతుందనీ.. 16 వరుసలు అవసరం లేదని తీర్మానించారు.

అనుసంధానంతో సౌలభ్యం

✪ ఎన్‌హెచ్ 65పై.. రాణిగారితోట వద్ద ఆర్‌యూబీ మంజూరవగా.. గురువారం టెండర్లు పిలిచారు. ✪ అమెరికన్, వై.వి.రావు హాస్పిటళ్ల రోడ్లను జాతీయ రహదారితో కలిపేలా ఓ పైవంతెనను ప్రతిపాదించారు. ఇదొస్తే.. బందరు రోడ్డు.. జాతీయ రహదారికి మధ్య అనుసంధానం ఏర్పడి.. ట్రాఫిక్‌కు ఊరట లభిస్తుంది. ✪ చెన్నై-కోల్‌కతా హైవేపై.. సిద్ధార్థ వైద్య కళాశాల నుంచి నిడమానూరు వరకూ ఆరు వరుసల పైవంతెన మంజూరైంది. మెట్రోతో ఆలస్యమైన విషయం ముఖ్యమంత్రికి వివరించామని ఎంపీ తెలిపారు. ✪ గొల్లపూడి-జక్కంపూడి మధ్య నాలుగు కిమీ రహదారి అనుసంధానంగా ఉండడంతో.. దీనిని ఆరు వరుసల రైల్వే స్లిప్ రోడ్డుగా మంజూరు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించామని ఎంపీ వివరించారు.

గత మూడింటితో కలిపి ఐదు వంతెనలు...

ఎన్‌హెచ్ 65పై.. ఇబ్రహీంపట్నం రింగ్ వద్ద ఒకటి, విజయవాడ బైపాస్ నుంచి భవానీపురం వరకు మరొకటి, పామర్రు దాటాక నిడుమోలు వద్ద మరో చిన్న వంతెన.. ఈ మూడింటిని గతంలోనే ప్రతిపాదించారు. తాజాగా ప్రతిపాదించిన రెండు పైవంతెనలతో కలిపితే మొత్తం ఐదు వంతెనలు రాబోతున్నాయి.
– ఈనాడు, అమరావతి

రంజాన్ వేళలు



ఇఫ్తార్: (శుక్రవారం) సాయంత్రం: 6.18
సహరి: (శనివారం) ఉదయం: 5.07

రైల్వే వంతెనలకు ప్రతిపాదనలు పంపాలి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: బందరు ఓడరేవుకు అనుసంధానంగా రైల్వే వంతెనల నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు వెంటనే అందజేయాలని కలెక్టర్ డీకె బాలాజీ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌లో రెవెన్యూ, రైల్వే, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓడరేవుకు అనుసంధానంగా రైల్వేఓవర్‌బ్రిడ్జి, రైల్వే అండర్‌బ్రిడ్జిలు నిర్మించాల్సి ఉందన్నారు. దానికి సంబంధించిన అంచనాలతో కూడిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కోరారు. రెవెన్యూ అధికారులు భూసేకరణకు సంబంధించి అంచనాలు, విద్యుత్తు శాఖ అధికారులు విద్యుత్తు సరఫరాకు సంబంధించిన అంచనాలు రూపొందించాలన్నారు. వివిధ అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. డీఆర్వో కె.చంద్రశేఖరరావు, ఆర్డీవో పోతురాజు, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్‌ఈ సోమశేఖర్, ఆర్‌అండ్‌బి ఈఈ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

సరిలేరు.. మాకెవ్వరు..!

'ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026'.. ప్రజాప్రతినిధుల జోష్‌కు వేదికైంది. గురువారం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వీరంతా మెరుపు వేగంతో ఆద్యంతం హుషారెత్తించారు. క్రీడాస్ఫూర్తిని చాటారు. క్రికెట్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ తదితర ఆటల్లో ఉత్సాహంగా మేటి ప్రతిభతో సరిలేరు మాకెవ్వరు అనేలా దూసుకెళ్లారు. -ఈనాడు, అమరావతి

ఈనాడు డిజిటల్, మచిలీపట్నం

తాగేది..కాలువకూట విషమే!

శ్రీకాకుళం జిల్లాలో తాగునీరు కలుషితమై రెండు మూడు రోజుల్లోనే వంద మందికిపైగా అతిసారం బారిన పడ్డారు. ఈ ఘటనతోనైనా యంత్రాంగం మేల్కొని జిల్లాలో మురుగునీటిలో ఉన్న తాగునీటి పైపులైన్లపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. మచిలీపట్నం, గుడివాడ, పెడన, తాడిగడప, ఉయ్యూరు మున్సిపాలిటీల్లో ఏళ్ల కిందట తాగునీటి సరఫరాకు పైపులైన్లు.. వాటి సమాంతరంగా భూగర్భ మురుగునీటి కాలువలు ఏర్పాటు చేశారు. దాదాపు అన్నిచోట్లా కాలువలు ధ్వంసమయ్యాయి. తాగునీటి పైపులైన్లకు సైతం లీకులు పడ్డాయి. ఇళ్ల నుంచి వచ్చే వాడుకనీరు నీటి పైపులపై పడుతూ లీకులు ఉన్నచోట కలుషితమవుతున్నాయి. అప్పుడప్పుడు రంగుమారిన నీరు కుళాయిల ద్వారా వస్తోంది. ప్రజారోగ్య అధికారుల అలసత్వం జనాలకు కాలువకూట విషాన్ని సరఫరా అయ్యేలా చేస్తోంది.

మచిలీపట్నంలోని కలెక్టరేట్ సమీపంలో మురుగు కాలువలో నుంచి ఇలా..

డయేరియాతో ఆస్పత్రిపాలైనవారు.. 2025 జనవరి నుంచి 2026 నేటి వరకు: 1143మంది

ఇంగ్లీషుపాలెంలో మురుగులోనే మంచినీటి పైపులైన్

అంతా అధ్వానమే.. ✪ మచిలీపట్నం నగరపాలక సంస్థ పరిధిలో సుమారు 33,400 కుళాయి కనెక్షన్ల ద్వారా రోజుకు 22 మిలియన్ లీటర్ల నీరు సరఫరా చేస్తున్నారు. ఇంగ్లీషుపాలెం, రామానాయుడుపేట, కలెక్టరేట్ సమీపం, చిలకలపూడి, జిల్లా పరిషత్ సమీపం, కోనేరుసెంటరు, మున్సిపల్ కార్యాలయం వీధుల్లో ఎక్కడచూసినా మురుగు కాలువల్లోనే పైపులైన్లు కనిపిస్తున్నాయి. ✪ గుడివాడలో దాదాపు 150 కి.మీ మంచినీటి పైపులైన్లు ఉండగా రోజుకు 12 మిలియన్ లీటర్ల నీరు సరఫరా అవుతోంది. ప్రధాన మురుగు కాలువల్లోనే నీటి పైపులు దర్శనమిస్తున్నాయి. అక్కడ కూడా పైపులు తుప్పుపట్టాయి. ✪ తాడిగడపలో 13వేల కుళాయి కనెక్షన్ల ద్వారా రోజుకు 19 మిలియన్ లీటర్ల నీరు అందుతోంది. డ్రైనేజీ వ్యవస్థ అధ్వానంగా దర్శనమిస్తోంది. ✪ వైకాపా ప్రభుత్వంలో కొత్తలైన్ల ఏర్పాటు గాలికొదిలేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పలుచోట్ల జిల్లాలోని మున్సిపాలిటీలు, మేజర్ పంచాయతీల్లోని తాగునీటి పైపులైన్లు మర్చుతున్నారు. చాలాచోట్ల మార్చాల్సి ఉంది.

మురుగులోనే తాగునీటి పైపులు

అప్రమత్తత అవసరం

చాలాచోట్ల తాగునీటి పైపులైన్లు పాతవి కావడంతో లీకులు ఏర్పడే అవకాశం ఉంది. అధికారులు అప్రమత్తమై ఎప్పటికప్పుడు వాటిని సరిచేయాలి. మురుగునీటి కాలువల్లోని పైపులైన్లు పక్కకు మార్చాలి. వీటి నిర్వహణ, కొత్త లైన్లు, మరమ్మతులకు ఆయా మున్సిపాలిటీలకు ప్రభుత్వం సమకూర్చే నిధులను ఉపయోగించుకోవాలి.
– సీహెచ్ నాగనరసింహారావు, మున్సిపల్ ఆర్డీ, రాజమహేంద్రవరం

ఆలకించాలి.. ఆదుకోవాలి

రవాణా, హమాలీ ఛార్జీలు ఏవీ? ✪ రూ.47 కోట్ల బకాయిలు

ఈనాడు, అమరావతి, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

'ధాన్యం కొనుగోళ్ల నేపథ్యంలో చెల్లించాల్సిన రవాణా, హమాలీ ఛార్జీల బకాయిలు పేరుకుపోయాయి. గత రబీ వరకు సవ్యంగా చెల్లింపులు జరిగినా 2025-26 ఖరీఫ్ సీజన్‌లో చెల్లించాల్సిన మొత్తాలు మాత్రం సీజన్ ముగుస్తున్నా చెల్లించలేదు. ఫలితంగా అన్నదాతలపై ఆర్థిక భారం పడుతోంది.'

వాహనాల్లో ధాన్యం తరలింపు

1,15,427 మంది నిరీక్షణ

★ ఉమ్మడి జిల్లాలో 9.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. 1,15,427 మంది రైతులకు రూ.2 వేల కోట్లు చెల్లించేశారు. ధాన్యాన్ని వాహనాల ద్వారా రవాణా చేయడం.. ఇందుకు వాహనంలో లోడింగ్, అన్‌లోడింగ్ మొత్తాన్ని ముందుగా రైతులు చెల్లిస్తారు. ఆపై ధాన్యం సొమ్ము చెల్లింపుతో ఈ మొత్తాన్ని జమచేయాలి. కానీ ఇప్పటి వరకు చెల్లింపుల ఊసేలేదు. ✪ హమాలీ ఛార్జీలు రూ.20.5 కోట్లు, రవాణాకు రూ.26.5 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఒక్కో రైతుకు ధాన్యం రవాణా మేరకు రూ.5-10 వేల బకాయిలు రావాలి. వారు కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. నిధుల విడుదలలో ఆలస్యంతో బకాయిలు పేరుకున్నట్లు తెలుస్తోంది.

12 ఎకరాల సొమ్ము రావాలి

12 ఎకరాలు వరి వేశా. రెండు వేర్వేరు మిల్లులకు 3 ట్రాక్టర్లు పెట్టి నాగాయలంక నుంచి అవనిగడ్డకు రవాణా చేశా. రూ.9 వేలు అయింది. ధాన్యం సొమ్ము జమ చేసినా హమాలీ, రవాణా ఛార్జీలు రాలేదు. బకాయిల భారంతో ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం. - సుబ్రహ్మణ్యం, రైతు నాగాయలంక

★ కృష్ణా జేసీ నవీన్ మాట్లాడుతూ, రైతులకు హమాలీ, రవాణా ఛార్జీలు రావాల్సింది వాస్తవమే. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.

చిట్టూరిలో జాతీయ సైన్స్ దినోత్సవం నేడు

గాంధీనగర్, న్యూస్‌టుడే : గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చిట్టూరి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం, సైన్స్ సమగ్ర మహోత్సవ 2కే 26 నిర్వహిస్తున్నట్లు పాఠశాల కార్యదర్శి డి.సుజాత తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 4500 పాఠశాలల నుంచి 30వేల మంది విద్యార్థులతో ఒకే సమయంలో సైన్స్ పోటీలు నిర్వహించారని తెలిపారు. వీటిలో తుది దశకు ఎంపికైన 30 ప్రాజెక్టులను శుక్రవారం పాఠశాలలో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. మంత్రి బీసీ జనార్దనరెడ్డి, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా తదితరులు పాల్గొంటారని వివరించారు. ప్రిన్సిపల్ పి.హారిక మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు పెంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో మాడుగుల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

సీజేఐ పర్యటనకు ఏర్పాట్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ మార్చి ఒకటో తేదీన విజయవాడ రానున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దక్షిణ భారత్‌లో తొలిసారిగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మధ్యవర్తిత్వం (మీడియేషన్)పై జరగనున్న సింపోజియంకు విజయవాడ వేదిక కానుంది. ఈ కార్యక్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులతో పాటు, అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈక్రమంలో ఏర్పాట్లపై నగరంలోని కలెక్టరేట్ నుంచి న్యాయ శాఖ, ప్రొటోకాల్, పోలీస్, రెవెన్యూ అధికారులతో గురువారం వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమం జరగనున్న ఆంత్రాలక్స్ కన్వెన్షన్ సెంటర్ వద్ద పటిష్ఠ ఏర్పాట్లు చేయడానికి ప్రత్యేకంగా దృష్టిసారిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నేపథ్యంలో.. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు.

కట్టబెడితే మీరు.. కష్టమింక తీరు..!

దరిచేరని నున్న ఆసుపత్రి ✪ 40 వేల మంది ఎదురుచూపులు

విజయవాడ రూరల్ మండలంలోని ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న గ్రామాల్లో సుమారు 40 వేలమంది ప్రజలు అనారోగ్యానికి గురయితే పెద్ద ఆసుపత్రి లేదా..కొత్తూరు తాడేపల్లి సామాజిక ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా నున్న, అంబాపురం, పి.నైనవరం, పాతపాడు ప్రాంతాల ప్రజలు దగ్గర్లో ఆసుపత్రులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వారి కష్టాలు తీర్చేందుకు నున్న గ్రామంలో ఐదెకరాల స్థలంలో పది పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని 2014-19 మధ్య కాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వం అవసరమైన డీపీఆర్ సిద్ధం చేయించి..రూ. రెండున్నర కోట్లతో పనులు కూడా ప్రారంభించింది. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా 2014-19లో తెదేపా ప్రభుత్వం ఇచ్చిన నిధులతో పనులు చేసి మిగిలినవి గాలికొదిలేసింది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, నున్న

అసంపూర్తిగా సామాజిక ఆసుపత్రి భవనం

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below **on or before 10.03.2026.**

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle,VIJAYAWADA-520008. A.P.
Phone No: 0866-2472332, mobile 9440578007.
Email:mscresume@marisstella.ac.in.

తెగిన అంచు.. జారితే ముంచు..

2024లో ఉంగుటూరు మండలం ఆనందపురం నుంచి తేలప్రోలు కలిసే మార్గంలో వరద నీరు పొంగి రోడ్లను ముంచెత్తింది. అప్పటి నుంచి కొంచెం కొంచెంగా మట్టి కొట్టుకుపోయి రోడ్డు పొడవునా సుమారు 150 అడుగుల మేర ఇలా విరిగి పడిపోతోంది. ఏమాత్రం అజాగ్రత్తగా ఉన్నా వాహనం కాలువలోకి పడిపోయే ప్రమాదం పొంచి ఉంది. కనీసం ప్రమాద సూచికలూ ఏర్పాటు చేయలేదు. అధికారులు స్పందించి రోడ్డు సరి చేయాలని చోదకులు, స్థానికులు కోరుతున్నారు. -ఈనాడు, కృష్ణా

ఖాకీ ఉచ్చులో... కంత్రీ రాజేష్

★ ఎండీఎంఏ కేసులో గతంలో పట్టుబడిన నిందితుడు
★ మాచవరం స్టేషన్ నుంచి అప్పట్లో కారులో పరారీ

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: రెండు నెలలుగా తప్పించుకు తిరుగుతూ.. పోలీసులను ముప్పుతిప్పలు పెడుతున్న.. ఎండీఎంఏ కేసులో నిందితుడు రాజేష్ దొరికాడు. దేశమంతా తిరిగిన నిందితుడు ఎట్టకేలకు ఖాకీలవలకు చిక్కాడు. రెండు నెలల కిందట విజయవాడలో ఓ హోటల్‌లో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన రాజేష్.. దొరికినట్లే దొరికి పరారయ్యాడు. ఎట్టకేలకు నిందితుడిని మాచవరం పోలీసులు గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి రిమాండ్ విధించారు.

దొరికినట్లే దొరికి...

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన రాజేష్.. బెంగళూరులో హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతూ మధ్యలో ఆపేశాడు. అక్కడ ఎండీఎంఏ అలవాటైంది. స్నేహితులతో కలిసి తరచూ డ్రగ్స్ పార్టీలకు వెళ్లేవాడు. నిరుడు డిసెంబరు 21న మాచవరంలో ఓ హోటల్‌లో స్నేహితులతో ఎండీఎంఏ తీసుకుంటూ పోలీసులకు దొరికాడు. నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కారు సరిగా పార్క్ చేయమని పోలీసులు అతనికి తాళాలు ఇవ్వగా.. వాహనంతో పరారయ్యాడు. తర్వాత ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో కారును వదిలేసి వెళ్లిపోయాడు. ప్రత్యేక బృందాలతో గాలించినా జాడలేదు.

2 నెలలు.. 9 ప్రాంతాలు

విజయవాడ నుంచి బస్సులో తెనాలి వెళ్లి.. అక్కడ రైలెక్కి నెల్లూరు చేరుకున్నాడు. స్నేహితులను కలిసి.. నగదు తీసుకున్నాడు. క్యాబ్ మాట్లాడుకుని నేరుగా పాండిచ్చేరి వెళ్లాడు. అక్కడే స్నేహితుడి వద్ద మూడు రోజులున్నాడు. తొలుత పోలీసులకు పట్టుబడినప్పుడు నిందితుడి ఫోన్‌ను వారు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాండిచ్చేరిలో కొత్త మొబైల్, సిమ్ కొన్నాడు. కారు ప్రమాదానికి గురైందని చెప్పి.. ఫ్రెండ్ నుంచి డబ్బులు తీసుకుని కేరళలో కొచ్చి చేరుకున్నాడు. అక్కడ వారం రోజులుండి బెంగళూరు వెళ్లాడు. తర్వాత దిల్లీకి.. ఆపై హిమాచల్‌ప్రదేశ్‌కెళ్లి.. నెల రోజులున్నాడు. తర్వాత గోవా వెళ్లి.. 20 రోజులు గడిపాడు. చివరగా బెంగళూరు వెళ్లి.. ఒక రోజు ఉండి విజయవాడ వచ్చాడు.

ఇన్‌స్టాలో చాటింగ్.. స్నేహితులకు ఫోన్లు..

బెంగళూరులో రాజేష్ స్నేహితురాలి ఫోన్లు, సామాజిక మాధ్యమాలపై పోలీసులు నిఘా పెట్టారు. ఫోన్, ఇన్‌స్టాగ్రామ్‌లో స్నేహితులతో సంభాషిస్తున్నాడు. రాజేష్ స్నేహితులకు కొత్త నంబర్ నుంచి కాల్స్ రావడం గమనించి వాటిపై నిఘా ఉంచడంతో రాజేష్ కొత్త జాడ దొరికింది. ఆ నంబరుకు రాజేష్ స్నేహితులతో పోలీసులు మాట్లాడించారు. నిందితురాలైన గ్రీష్మ ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేయగా బెయిల్ వచ్చిందనీ.. నువ్వూ వచ్చి పిటిషన్‌పై సంతకం పెడితే బెయిల్ వస్తుందని చెప్పించారు. నిజమని నమ్మి బెజవాడ వచ్చి పోలీసులకు దొరికిపోయాడు. ఇంజినీరింగ్ విద్యార్థిని గ్రీష్మ ముందస్తు బెయిల్ కోర్టులో తిరస్కరణకు గురవగా.. ఆమె కూడా పరారీలోనే ఉంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక
మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

ఈ ఇల్లే.. బృందావనం

వెయ్యి రకాల అందమైన మొక్కల సమాహారం

కంకిపాడు(ఈడుపుగల్లు), న్యూస్‌టుడే : బృందావనం, నందనవనాలను టీవీల్లో..సినిమాల్లో చూడడం తప్ప నిజజీవితంలో చాలా మంది చూసి ఉండరు. కంకిపాడు మండలం ఈడుపుగల్లు - గోసాల కూడలిలోని కొత్తపల్లి సుధ ఇంటికి వస్తే బృందావనాన్ని తిలకించిన అనుభూతి కలగకమానదు. పదేళ్ల సృజనాత్మక కృషితో రూపుదిద్దుకున్న అందమైన పూలు, అలంకరణ మొక్కలతో ఇంటి లోపలా..బయటా ఓ ప్రశాంత అనుభూతి కలుగుతుంది. వెయ్యి రకాలకు చెందిన మూడు వేల మొక్కలు వివిధ ఆకారాల్లో ఎటు చూసినా మొక్కలే దర్శనమిస్తాయి.

ఇంట్లో అందంగా అమర్చారిలా..

మొక్కలే అలంకరణగా..: దేవతా విగ్రహాలు, పూర్వీకుల చిత్రపటాలపై ప్రత్యేకంగా తయారు చేసిన చిన్న కుండీల్లో తీగ జాతి మొక్కలు ఏర్పాటు చేసి.. పూలదండల్లా వేలాడే విధంగా కూర్పు చేశారు. చుక్క నీరు కింద పడకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. దీనికి రోజులు ఎనిమిది గంటల పాటు సమయం కేటాయిస్తున్నట్లు తెలిపారు.

చిన్నప్పటి నుంచే మక్కువ పెంచుకుని..: చిన్ననాటి నుంచే మొక్కలపై ప్రేమ పెంచుకున్నారు.. సుధ. 20 ఏళ్లుగా పెరటి, మిద్దె తోటలను సంరక్షిస్తున్నారు. 2016లో కొత్తగా ఇల్లు కట్టుకున్న సమయంలో మిద్దె వనానికి అనుకూలంగా ప్రణాళిక తయారు చేయించుకున్నారు. ఎండ, నీడ, వర్షం, వాతావరణానికి అనుకూలంగా స్థానాన్ని నిర్ణయించారు. మట్టి తయారీలోనూ శాస్త్రీయ విధానం అనుసరించారు. ఎర్రమట్టి, కోకోపిట్, వానపాములు, సేంద్రియ ఎరువుల మిశ్రమంతో కుండీలను నింపారు. పురాతన ఇత్తడి సామగ్రినీ కుండీగా మార్చారు.

మొక్కలకు నీరు పెడుతున్న కొత్తపల్లి సుధ

గుమ్మం ఎదుట..

చూపు తిప్పుకోలేరు..: వృక్షశాస్త్ర విద్యార్థులకు ఈ ఇల్లు 'ఎగ్జిబిషన్'లా ఉంటుంది. దేశ, విదేశాల నుంచి తీసుకువచ్చిన అరుదైన మొక్కలు ఇక్కడ చూడవచ్చు. అతిథులు, బంధు మిత్రులకు బహుమతిగా మొక్కలు అందిస్తుంటారు. వేల మొక్కల్లో ఒకటి కూడా అనారోగ్యంతో ఉన్న దాఖలాలు కనిపించవు. ఏ కాలమైనా కళకళలాడుతూ చూపరులను ఆకట్టుకుంటాయి. వీటితోపాటు ఇంటికి సరిపడా కూరగాయల పెంపకానికి మరో తోట ఏర్పాటు చేశారు.

మానసిక వికాసం సాధ్యం..: కొత్తపల్లి సుధ

అందమైన మొక్కల అనుబంధంతో మానసిక వికాసం, సున్నితత్వం సాధ్యమవుతుంది. టీవీ, ఫోన్లు, సామాజిక మాధ్యమాల దుష్ప్రభావం నుంచి దూరంగా ఉండడానికి ఎవరిస్థాయిలో వారు మిద్దె, పెరటితోటల పెంపకంపై మక్కువ చూపాలి. తద్వారా ఆదాయం, ఆరోగ్యం, ఆనందం సమకూరుతాయి.

నలుగురి జీవితాల్లో నూతన వెలుగులు

బ్రెయిన్‌డెడ్ అయిన ప్రసాదంపాడు వాసి ★ మణిపాల్ వైద్యశాలలో అవయవదానం

అజయ్‌కుమార్ (పాత చిత్రం)

తాడేపల్లి, న్యూస్‌టుడే: బ్రెయిన్‌డెడ్ అయిన ఓ వ్యక్తి అవయవదానం చేసి నలుగురి జీవితాల్లో నూతన వెలుగులు నింపారు. పలువురికి స్ఫూర్తిప్రదాతగా నిలిచారు. గురువారం మణిపాల్ వైద్యశాల వైద్యులు ఈ వివరాలు వెల్లడించారు. విజయవాడ గ్రామీణం ప్రసాదంపాడుకు చెందిన నీరుకొండ అజయ్‌కుమార్(48) ఈ నెల 23వ తేదీ రాత్రి గుణదల బస్ స్టాప్ వద్ద బస్సు దిగుతుండగా ప్రమాదానికిగురయ్యారు. ఈ ఘటనలో అతడి తలకు గాయం అయ్యింది. దీంతో స్థానికంగా ఉన్న వైద్యశాలలో చికిత్స చేయించారు. ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో 24వ తేదీ రాత్రి మణిపాల్ వైద్యశాలకు తీసుకొచ్చారు. అజయ్‌కుమార్‌కు వైద్యులు పలు వైద్య పరీక్షలు చేసినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించలేదు. అనంతరం 25వ తేదీ సాయంత్రం బ్రెయిన్‌డెడ్‌గా నిర్ధారించారు. అతని సోదరుడు సాంబశివరావు, కుటుంబ సభ్యుల అంగీకారంతో ఏపీ జీవన్‌దాన్ ఛైర్మన్ డాక్టర్ రాంబాబు, మణిపాల్ వైద్యశాల డైరెక్టర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అజయ్‌కుమార్ అవయవాలు దానం చేశారు. కాలేయం, ఒక కిడ్నీ మణిపాల్ వైద్యశాలకు కేటాయించగా.. విజయవాడలో అవసరమైన వారికి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు. మరో కిడ్నీ విజయవాడ కామినేని వైద్యశాలకు, కార్నియాను ఎల్‌వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారు. అవయవదానానికి ముందుకొచ్చిన దాత కుటుంబానికి మణిపాల్ వైద్యశాల కృతజ్ఞతలు తెలిపింది.

అసెంబ్లీ చర్చలపై అవగాహన అవసరం

ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు తదితరులతో షైనింగ్ స్టార్ చిన్నారులు

గుడివాడ: నేతలు చర్చల ద్వారా చట్టాలను, శాసనాలను ఎలా రూపొందిస్తారో విద్యార్థులకు తెలియాల్సిన అవసరం ఉందని ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు పేర్కొన్నారు. స్థానిక షైనింగ్ స్టార్ పబ్లిక్ స్కూలు చిన్నారులు గురువారం రాష్ట్ర అసెంబ్లీలో జరుగుతున్న సమావేశాలలో పాల్గొని చర్చలను పరిశీలించారు. కార్యక్రమంలో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్, పలువురు ఎమ్మెల్యేలు విద్యార్థులతో కొద్దిసేపు ముచ్చటించారు. పాఠశాల ప్రిన్సిపల్ లింగమనేని స్రవంతి, నిర్వాహకుడు లింగమనేని జగదీష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విజయవాడలోని గోల్డెన్ ఈవెంట్స్ కన్వెన్షన్‌లో జరిగిన ఏపీ రెరా ఛైర్మన్ శివారెడ్డి కుమారుడు వరుణ్‌కుమార్ రెడ్డి, సుస్మితల వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు.

కేసుల దర్యాప్తులో పురోగతి చూపాలి

డీఎస్పీ, సీఐలు, ఎస్సైలతో సమీక్షిస్తున్న ఎస్పీ విద్యాసాగర్ నాయుడు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: పెండింగ్ కేసుల పరిష్కారం, వివిధ వీర్యాదులపై నమోదైన కేసుల దర్యాప్తులో మరింత పురోగతి చూపాలని జిల్లా ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు సూచించారు. గురువారం హనుమాన్‌జంక్షన్ సీఐ కార్యాలయంలో గన్నవరం, హనుమాన్‌జంక్షన్ సర్కిల్ కార్యాలయం పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్లకు సంబంధించిన కేసులను ఆయన సమీక్షించారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సుదీర్ఘంగా రికార్డులను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. డీఎస్పీ చలసాని శ్రీనివాస్, హనుమాన్‌జంక్షన్ సీఐ రమేష్, వివిధ పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు.

కనీస వేతనం అమలు చేయండి

అంగన్‌వాడీ కార్యకర్తల నిరసన

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం అమలు చేయాలని సంఘ నాయకులు డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనలో భాగంగా మచిలీపట్నంలోని ధర్నాచౌక్‌లో నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. గురువారం వివిధ ప్రాంతాలకు చెందిన అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎ. రమాదేవి మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన వెంటనే హామీలు అమలు చేస్తామని చెప్పి ప్రస్తుతం పట్టించుకోవడం లేదన్నారు. వేతనంతో కూడిన మెడికల్ లీవులు ఇవ్వాలని, అందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలని, మే నెల అంతా వేసవి సెలవలు ప్రకటిస్తూ జీవో విడుదల చేయాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని, లేదంటే ఉద్యమాన్ని ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. సీఐటీయూ నాయకులు సీహెచ్ జయరావు, నాయకులు లక్ష్మీ, నాంచారమ్మ తదితరులు ప్రభుత్వ తీరుపై మండిపడ్డారు.

జాతీయ పవర్ లిఫ్టింగ్‌లో కేటీఆర్ విద్యార్థి ప్రతిభ

సుభాషిణిని అభినందిస్తున్న నిర్మల, సుష్మ

గుడివాడ, న్యూస్‌టుడే: ఇటీవల ఉత్తరాఖండ్‌లో నిర్వహించిన జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో డెడ్ లిఫ్ట్ విభాగంలో కేటీఆర్ మహిళా కళాశాల విద్యార్థిని జి.సుభాషిణి బంగారు పతకం సాధించడం గర్వకారణమని కరస్పాండెంట్ పర్వతనేని నిర్మల పేర్కొన్నారు. కళాశాలలో ఆమెను గురువారం అభినందించారు. ఈ పోటీల ఓవరాల్ ఛాంపియన్‌షిప్‌లో సుభాషిణి వెండి పతకం సాధించిందన్నారు. రాజస్థాన్‌లో జరగనున్న జూనియర్ జాతీయ పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపికవ్వడం ఆనందంగా ఉందన్నారు. ప్రిన్సిపల్ ఎం.సుష్మ, అధ్యాపకులు పాల్గొని విజేతను అభినందించారు.

మొండి బకాయిలున్న దుకాణాలకు తాళాలు

దుకాణాలకు తాళాలు వేయిస్తున్న మేనేజర్ మట్టా రాజా

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పురపాలక సంఘ పరిధిలోని పొట్టి శ్రీరాములు ఉన్నత పాఠశాల ఉత్తరాన ఉన్న 1వ బ్లాక్, పశ్చిమాన ఉన్న 2వ బ్లాక్‌ల్లో అద్దె బకాయిలు, లైసెన్సు ఫీజులు అధికంగా పెండింగ్‌లో ఉన్న దుకాణాలను కమిషనర్ సింహాద్రి మనోహర్ ఆదేశాల మేరకు గురువారం తాళాలు వేశారు. 1వ బ్లాకులో రూ.5,79,528..2వ బ్లాకులో రూ.3,24,892 బకాయిలు పెండింగ్‌లో ఉండగా మేనేజర్ మట్టా రాజా సిబ్బందితో కలిసి తాళాలు వేశారు. బకాయిలు చెల్లించని పక్షంలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ మనోహర్ హెచ్చరించారు.

మినుము పంట క్షేత్ర పరిశీలన

పొలాన్ని పరిశీలిస్తున్న డాక్టర్ సంధ్యారాణి, తదితరులు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తల బృందం గురువారం ఘంటసాల పరిశోధన స్థానం నుంచి ఆమోదం పొందిన మినుము చిరు సంచుల రకం జి.బి.జి.164 వంగడం సాగుచేసిన పొలంలో క్షేత్ర పరిశీలన చేశారు. అవనిగడ్డలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పరిశోధన స్థానం సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి మాట్లాడుతూ జి.బి.జి.164 కాల పరిమితి 80-85 రోజులని చెప్పారు. ఈ రకం ఎల్.బి.జి. 752తో పోల్చితే మెరుగ్గా ఉందన్నారు. కృష్ణాజిల్లాకు అనుకూలంగా ఉందని రైతులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఏడీఏ జయప్రద, ఏవో శుభహారిక, డాక్టర్ ఎం. వెంకటలక్ష్మి, డాక్టర్ కె. రేవతి, వీఏ వి. తేజశ్రీ పాల్గొన్నారు.

సర్క్యులేషన్ ప్లాన్‌పై అభ్యంతరాలు తెలపాలి



నోటిఫికేషన్ ప్రదర్శిస్తున్న సిబ్బంది

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పట్టణంలోని పలు ప్రాంతాల్లో జీవో ఎంఎస్ నంబరు 168 ప్రకారం సర్క్యులేషన్ ప్లాన్‌ను పురపాలక కమిషనర్ సింహాద్రి మనోహర్ అప్రూవల్ చేసి నోటిఫికేషన్ జారీ చేశారని దీనిపై అభ్యంతరాలుంటే తెలియజేయాలని పట్టణ ప్రణాళికా విభాగం గురువారం కోరింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. 1, 2, 31, 32, 33, 34వ వార్డుల పరిధిలోని నాగవరప్పాడు కుడి పక్కన ఉన్న మెరుగుమాల వీధి, పాటిమీద, రైలుపేట, మద్ది వారి వీధి, భాస్కర్ టాకీస్ ప్రాంతం, నీలా మహల్ రోడ్డు, వెంకట్రావు హోటల్ రోడ్డు, కైకాల వారి వీధి, టైలరింగ్ వీధి, రత్నమాల వీధి ప్రాంతాలకు సంబంధించి సర్క్యులేషన్ ప్లాన్ అప్రూవ్ అయ్యిందన్నారు. ఆమోదించిన నోటిఫికేషన్‌పై అభ్యంతరాలు ఉంటే వెంటనే తెలియజేయాలని కోరారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడు**తోపాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లుగా వార్తలు అందించేందుకు ఔత్సాహికులైన యువకులు కావలెను.
అర్హత: డిగ్రీ, **వయసు:** 30 సంవత్సరాల లోపు
అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికులై, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలివిడిగా ఉండే తత్వం కలిగి ఉండాలి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

నందివాడ, గన్నవరం, విజయవాడ గ్రామీణం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు ఫిబ్రవరి 27, శుక్రవారం ఉదయం 10.30 గంటలకు జరిగే అర్హత పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరుకాగలరు.
గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o. ఈనాడు కార్యాలయం
గూడవల్లి గ్రామం, విజయవాడ రూరల్ మండలం, ఎన్టీఆర్ జిల్లా–521 104

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: మచిలీపట్నంలోని కె.బాపూజీ

504 బస్తాల చౌకబియ్యం పట్టివేత

ఇంట్లో అక్రమంగా రేషన్ బియ్యం నిల్వ చేశారన్న సమాచారంతో గురువారం డీఎస్‌వో మోహన్‌బాబు, పోలీసులు, పౌరసరఫరాల శాఖాధికారులు దాడులు నిర్వహించారు. తనిఖీల్లో 504 చౌకబియ్యం (ఒక్కోటి 50 కిలోలు) బస్తాలను స్వాధీనం చేసుకున్నామని పీడీఎస్ డీటీ ఆంజనేయులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. ఇతడిపై గతంలోనూ పదుల సంఖ్యలో కేసులు ఉండడం గమనార్హం.

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)
వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235 చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 154, 163, 174 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన NIT NO.19/EE-1/2025-26, Dt: 26-02-2026

శ్రీ అమ్మవారి దేవస్థానము నందు సాంకేతిక విభాగమునకు సంబంధించి కొండ పైన నందు 1) మహా కుంభ అభిషేకం కొరకు Iron Scaffolding వేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తికలవారు https://apeprocurement.gov.in లో Endowments Department వర్క్స్ నందు దర్శించవచ్చును. టెండర్ డౌన్ లోడు ది.27-02-2026 మ॥ 12.00 గం॥ల నుండి ది.02-03-2026 ఉ॥ 11.00 గం॥ల వరకు, టెండరు దాఖలు చేయు చివరి తేది:02-03-2026 మ॥ 12.00 గం॥ల వరకు. పూర్తి వివరములకు కార్యాలయము పనిచేయు వేళలో ఫోన్: 0866-2423800 నందు సంప్రదించగలరు.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.
శ్రీ బొర్రా రాధాకృష్ణ, ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
సం/- వి.కె. శీనా నాయక్, యమ్.ఎ, స్పెషల్ గ్రేడ్ డిప్యూటీ కలెక్టరు & కార్యనిర్వహణాధికారి

నేతల మాటామంతీ

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డలోని కల్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయంలో గురువారం జరిగిన ఒక శుభ కార్యక్రమానికి విచ్చేసిన మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావుతో ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, మండలి వెంకట్రామ్, నాయకులు గుడివాక శివరావు, బచ్చు వెంకటనాథ్, వెంకటేశ్వరరావు తదితరులు మాటామంతీ కలిపారు.

దుర్గమ్మ సేవలో ఏపీ అడ్వకేట్ జనరల్

దమ్మాలపాటి శ్రీనివాస్‌కు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న రంగారావు, వెంకటరెడ్డి

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను ఏపీ అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వచన మండపంలో వేద పండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఏఈవో వెంకటరెడ్డి వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

హోటల్‌లో వ్యభిచారం గుట్టురట్టు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గవర్నర్‌పేట ప్రకాశం రోడ్డులోని హోటల్ అలనా టౌన్ హౌస్‌లో గుట్టుగా జరుగుతున్న వ్యభిచారాన్ని పోలీసులు రట్టు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో గవర్నర్‌పేట సీఐ అడపా నాగమురళి తన సిబ్బందితో దాడి చేశారు. హోటల్ మేనేజర్ భూషణ్‌తో పాటు స్మైల్ రాజ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. వీరిద్దరూ కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి మహిళలను రప్పిస్తున్నట్లు గుర్తించారు. నిర్వాహకులిద్దరినీ అరెస్టు చేశారు. నలుగురు మహిళలను రక్షించి, సంరక్షణ గృహానికి తరలించారు.

SHRIRAM Finance
Website: http://www.shriramfinance.in./auction

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్, గుండి, చెన్నై - 600032.
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 25/300, 301, ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురు, బుట్టాయ్‌పేట, మచిలీపట్నం - 521001, కృష్ణా జిల్లా

పూచల శ్రీనివాసరావు గారికి చెందిన స్థిరాస్తుల అమ్మకం కొరకు ఈ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002 యొక్క రూల్ 9 (1) నందలి నిబంధనలతో చదవకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా **ది. 09-01-2026 తేదీ నాటి ఉద్దేశించిన అమ్మకపు నోటీసు** గడువు ముగిసిన 30 రోజుల తర్వాత జారీ చేయబడిన నియమం 9(1) క్రింద సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలతో పాటు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఈ-వేం అమ్మకం నోటీసు. సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నియమాల చట్టం, 2002 ప్రకారం 54/2002/ఆర్/డబ్ల్యూ రూల్ 8 (6) లోని సెక్షన్ 13 (8) క్రింద మీరందరూ మీ విముక్తి హక్కును వినియోగించుకోవడంలో విఫలమైనారు. కాబట్టి ఈ ఈ-వేలం అమ్మకం నోటీసు జారీ చేయబడింది. ఋణగ్రహీతలు / హామీదారులు / తనఖాదారులు / సహ ఋణగ్రహీతలు / సహ దరఖాస్తుదారులకు తెలియజేయడానికి ఇది ఉద్దేశించబడింది.

సాధారణ ప్రజానీకానికి మరియు ముఖ్యంగా ఋణగ్రహీతలు మరియు హామీదారులకు తెలియజేయునది ఏమనగా **ది. 25-09-2025 తేదీ నాటి డిమాండ్ నోటీసు** ప్రకారం, సర్ఫేసీ చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూరిటీ క్రెడిటార్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌కు ది. 25-09-2025 నాటికి చెల్లించాల్సిన బకాయి **మొత్తం రూ. 29,25,993/-** లను తిరిగి పొందుటకు సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా పెట్టిన / చార్జ్ చేసిన క్రింద వివరించిన స్థిరాస్తుల మొత్తాన్ని **ది. 30-03-2026న ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 01.00 గంటల** మధ్య **"ఎక్కడ ఏది "ఎక్కడ ఏది ఉన్నదో, అది ఎలా ఉన్నదో అలా మరియు అక్కడ ఏది ఉంటే అది"** ప్రాతిపదికన విక్రయించబడుతుందని సాధారణ ప్రజలకు ముఖ్యంగా తనఖాదారునికి మరియు హామీదారునికి నోటీసు ఇవ్వబడుతోంది. క్రింద పేర్కొన్న ఋణగ్రహీత / హామీదారునికి సర్ఫేసి చట్టంలోని సబ్ సెక్షన్ 13 (2) ప్రకారం జారీ చేయబడిన సెక్యూర్డ్ క్రెడిటార్‌లకు ది. 26-09-2025 నుండి వడ్డీ, ఖర్చులు, ఇతర ఛార్జీలు మరియు ఖర్చులతో సహా వడ్డీలో చెల్లించగలరు.

అగ్రిమెంట్ నెం.: GUDVDTF1712280001
ఋణగ్రహీత / హామీదారుల పేర్లు మరియు చిరునామా :
1) **పూచల శ్రీనివాసరావు,** తండ్రి : సుబ్బారావు, హిందూ, డి.నెం.1-48, పసలపూడి, గున్ననపూడి, మండవల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
2. **పూచల సుబ్బారావు,** తండ్రి : అంజయ్య, డి.నెం. 1-48, పసలపూడి, గున్ననపూడి, మండవల్లి మండలం, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్.
3. **వంకినేని కోటేశ్వరి,** భర్త : వెంకటేశ్వరరావు, డి.నెం. 13/211, పాటిమేడ, క్లబ్‌రోడ్, గుడివాడ, ఆంధ్రప్రదేశ్.

స్థిరాస్తి యొక్క వివరములు : (శ్రీ పూచల శ్రీనివాసరావు గారికి చెందినది)

కృష్ణా జిల్లా, గుడివాడ సబ్ డిస్ట్రిక్ట్, బొమ్ములూరు గ్రామ పంచాయతీ ఏరియా, గంగాధరపురం గ్రామం, ఆర్.ఎస్.నెం. 9/3బి మరియు 9/4 వద్ద లింకు డాక్యుమెంట్స్ ప్రకారం 316 చ॥గ॥ల విస్తీర్ణంలోని ఆస్తి, అందలి 216 చ॥గ॥లు లేదా 180.59 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలము. **పరిహద్దు: తూర్పు:** తుమ్మల సుబ్బారావు గారి స్థలం; **దక్షిణం:** పంచాయతీ బజార్; **పడమర :** పంచాయతీ బజార్.; **ఉత్తరం:** పోరంబోకు. పైన పేర్కొన్న సరిహద్దుల మధ్య 216 చ॥గ॥లు లేదా 180.59 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ ఇంటి స్థలం మాత్రమే. (ఈ ఆస్తి ఎస్.ఆర్.ఓ. గుడివాడ యొక్క డాక్యుమెంట్ నెం. 1472/2007 కి అనుగుణంగా ఉంటుంది). **అప్పులు, ఏవైనా ఉంటే : లేదు.**

అగ్రిమెంట్ నెం.	ఆస్తి రిజర్వుధర	EMD మొత్తం	EMD చెల్లింపు ధర	బిడ్ పెంపుదల మొత్తం	వేలం తేది	EMD చెల్లించడానికి చివరితేది	ఆస్తి తనిఖీ తేది
GUDVDTF1712280001	రూ. 16,20,000/- (పదహారు లక్షల ఇరవై వేల రూపాయలు మాత్రమే)	రూ. 1,62,000/- (ఒక లక్ష అరవై రెండు వేల రూపాయలు మాత్రమే)	డిడి రూపంలో 'శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరిట తీయవలెను	రూ. 10,000/-	30-03-2026	28-03-2026 సా॥ గం. 5.00 వరకు	26-03-2026 ఉ॥ గం. 10.00 నుండి సా॥ గం. 5.00 వరకు

ఆసక్తిగల బిడ్డర్‌లకు లాగిన్ ఐడి & పాస్‌వర్డ్‌ను రూపొందించడంలో, డేటాను అప్‌లోడ్ చేయడంలో, బిడ్‌ను సమర్పించడంలో, ఇ-బిడ్డింగ్ ప్రక్రియపై శిక్షణ మొ॥ వాటి కొరకు సంప్రదించండి. మెస్సర్స్ **శ్రీరామ్ ఆటోమాల్ ఇండియా లిమిటెడ్,** సంప్రదించాల్సిన వ్యక్తి శ్రీ గౌరవ్ నంబూద్రి మొబైల్ నెం. **9833922941, Mr.GAURAV NAMBOODIRI <gaurav.n@samil.in>** మరియు ఆస్తికి సంబంధించిన వివరముల కొరకు ఆఫీస్ పని వేళలలో **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, అధీకృత అధికారి డి. శ్రీనివాసరావు, ఫోన్ నెం. 9959516668** నందు సంప్రదించగలరు.

బకాయి శేషం ఏదేని ఉన్నచో ఏ కారణం చూపకనే తిరస్కరించు హక్కు అధీకృత అధికారికి కలదు. ఆన్‌లైన్ వేలం మా వేలం ఏజెన్సీ **"శ్రీరామ్ ఆటో మాల్ ఇండియా లిమిటెడ్"** యొక్క వెబ్‌సైట్ **(https://eauctions.Samil.in/home)** పై నిర్వహించబడును. టెండరు దాఖలు / బిడ్ ఫారం పొందు / టెండరు తెరచు మరియు వేలం జరుగు ప్రదేశం కొరకు వెబ్‌సైట్ **https://eauctions.Samil.in/home** ను చూడండి. అమ్మకం యొక్క నియమ నిబంధనల వివరాలకై "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ వెబ్‌సైట్‌లో ఇవ్వబడిన లింక్ **https://www.shriramfinance.in/auction** ను చూడండి.

గమనిక : శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్, చెన్నైలోని ఎన్‌సిఎల్‌టి యొక్క ఆర్డర్ ప్రకారం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్'తో విలీనం చేయబడిందని సమాచారం. తదనంతరం "శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్' పేరు ది. 30-11-2022 నుండి "శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్" గా అమలులోకి వచ్చేలా మార్చబడినది. ది. 30-11-2022 నాటి ఇన్‌కార్పోరేషన్ సర్టిఫికేటను చూడగలరు)

ప్రదేశం : మచిలీపట్నం, తేది : 26-02-2026 సం/- (అధీకృత అధికారి)

గజదొంగ అరెస్టు

101.71 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చిప్పాడ కేదారేశ్వరరావు... 40 చోరీ కేసుల్లో నిందితుడు. ఐదు నెలలుగా పోలీసులకు చిక్కకుండా ముప్పుతిప్పలు పెట్టాడు. ఎట్టకేలకు గుంటూరు జిల్లా పోలీసులకు చిక్కాడు. ఇతని నుంచి రూ.20.40 లక్షల విలువైన 101.71 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ వివరాలు వెల్లడించారు. దుగ్గిరాలలోని బ్రాహ్మణబజార్‌కు చెందిన ఓ కుటుంబం 2025 అక్టోబరులో తిరుపతి వెళ్లి తిరిగొచ్చేసరికి ఇంట్లో ఉన్న సొత్తు అపహరణకు గురైంది. ఘటనాస్థలంలో లభించిన సాంకేతిక ఆధారాలు, నిఘా నేత్రాల్లోని దృశ్యాల ఆధారంగా పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన చిప్పాడ కేదారేశ్వరరావు నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఐదు నెలలుగా అతని కోసం గాలిస్తున్నారు. చివరకు గురువారం మంచికలపూడి అడ్డరోడ్డు వద్ద అరెస్టు చేశారు. మంగళగిరి రూరల్, అత్తిలి, హనుమాన్ జంక్షన్, కైకలూరు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి అతని నుంచి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

91.9FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

REAL ESTATE

FLAT FOR SALE

3BHK for Sale
At Patamata, Near NSM School and MG Road. West Entrance, 100% Vaastu Compliant
Contact : 73370 50321
Scan Below QR for More details

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

PLOT FOR SALE

TADIGADAPA

తాడిగడప బందరురోడ్డుకి 1Km (లిబ్రా కాలనీ) కిలారు శ్రీరాములు గారి కాలనీలో వెంటనే ఇంటి నిర్మాణమునకు అనువైన 100 చ॥గ॥ల నుండి స్థలములు అమ్మకమునకు కలవు. ✆ 81210 01123

RAMAVARAPPADU

Commercial Lands for sale @ Enikepadu to Tadigadapa, 100 FT Road, 2985 sq.yards for sale. ✆ 8977771234

GENERAL

బందరురోడ్డు, కంకిపాడు ఔటర్ రింగురోడ్డు దగ్గర్లో, చలివేంద్రపాలెం, భవిష్యరాగా CRDAవెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు ✆ 82970 14789

JOBS

Sweet Mantra, Kanuru, M.G.Road, Vijayawada. ★ Wanted Male/Female Accountant: Experience in Talley and able to deal With Income Tax,GST & Internal Audit, etc., ✆ 92957 58489

Wanted B.Com Graduate or a CA Drop out Preferably Male to Work in an Audit Office. Mail your Resume to kowthahr@gmail.com and inform Pavan on ✆ 99596 11004.

విజయవాడ ప్రముఖ కన్‌స్ట్రక్షన్స్ సంస్థలో వర్క్ చేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ కావలెను. లోకల్ వార్కి ప్రాధాన్యత సంప్ర: 93933 34469.

విజయవాడ బందరురోడ్డులో Vyasa విద్యా సంస్థ నందు పని చేయుటకు టెలికాలర్స్-10, కౌన్సెలర్స్-3, అకౌంటెంట్-1, క్లాస్ ఇన్‌చార్జ్‌లు-3, క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌లు-2 కావలెను ✆ 91336 60400.

విజయవాడ అడ్వకేట్ ఆఫీసులో బ్యాంక్‌వర్క్ పనిచేయుటకు "ఫీల్డ్ వర్క్ ఎంప్లాయిస్ (M), & అనుభవం గల టైపిస్ట్ (M/F) కావలెను. అ: డిగ్రీ (EM). ✆ 63004 04861.

కంప్యూటర్ ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మెకానికల్ ఇంజినీర్స్, (ITI) ఫిట్టర్, మెకానికల్, టెక్నీషియన్స్ (10th, ఇంటర్) కావలెను. ఆటోనగర్ VJA ✆ 98482 65777

ఒంగోలులోని ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు మేనేజర్, కెప్టెన్, స్టీవర్డ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cell: 99850 95888, 96427 77756.

VJAలోని EDU సంస్థ కొరకు 45Yrs లోపు డిగ్రీ, PROs M/F, జీ: 20,000+ Ince., 10 to 5pm ✆77025 49105, 70957 91736.

FACULTY/ TEACHERS

పోరంకిలోని ప్రముఖ ప్లే స్కూల్‌లో పనిచేయుటకు Qualified Teachers కావలెను. Contact: ✆ 83741 91117

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines) PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

మచిలీపట్నం

•మచిలీపట్నం •పెడన

నేడు డయల్ యువర్ డీఎం

పెద్దిరాజు

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: ప్రజారవాణా శాఖపరంగా ప్రయాణికుల సమస్యలు తెలుసుకుని పరిష్కరించేందుకు ఈ నెల 27న ఈనాడు ఆధ్వర్యంలో డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరుగుతుంది. మహిళల ఉచిత బస్సు ప్రయాణంలో ఇబ్బందులు, వివిధ స్టేజిల్లో బస్సులు ఆపకపోవడం, ఆర్టీసీ డిపో ప్రాంగణంలో సమస్యలు, అవసరమైన సర్వీసులతో పాటు, సలహాలు, సూచనలు నేరుగా డీఎం దృష్టికి తీసుకెళ్లే అవకాశాన్ని ఈనాడు కల్పిస్తోంది. శుక్రవారం ఉదయం 11 గంటల నుంచి 12 గంటల వరకు ఫోన్‌నం: 99592 25462లో మచిలీపట్నం డిపో మేనేజర్ టి.పెద్దిరాజు అందుబాటులో ఉంటారు. సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరించుకోవచ్చు.

ధర వరలు

టమాట 14, వంగ 17, బెండ 20, పచ్చిమిర్చి 36, కాకర 28, క్యాబేజీ 16, క్యారెట్ 27, దొండ 27, బంగాళదుంప 22, ఉల్లిపాయలు 22, గోరుచిక్కుడు 22, దోస 24, సొర 10.08, అరటికాయ 7.6, చిక్కుడు 24, బీర 24, చామదుంప 22, మునగ 08/10, కంద 40, బీట్‌రూట్ 24, కీరదోస 35, బీన్స్ 52, క్యాప్సికం 58, ఆలుగడ్డ 24, చిలకడదుంప 26, కొత్తిమీర 12/06, పుదీనా 15/05. శుక్రవారం ఉదయం 7గంటల వరకు ఈ ధరలు వర్తిస్తాయి.
-మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే

సినిమాలు

రేవతి: నువ్వెకోస్
మినీరేవతి: ద్రిదిస్కోప్ అశోక
సిరిపల్లి: మనశంకర వరప్రసాద్
సిరిసింకట్: విద్యుల్విన్యాసం

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మచిలీపట్నం : 80089 02911, పెడన : 63099 94687

❖ నగరంలోని సుకర్లాబాదలో అంతర్గత డ్రెయిన్‌లో పూడిక తొలగించకపోవడంతో మురుగు పారుదలకు ఆటంకంగా మారింది. స్థానికులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారులకు వివరించడంతో స్పందించి పూడిక తొలగించడంతో పాటు డ్రెయిన్ పొడవునా అంచులు సైతం శుభ్రం చేయించే చర్యలు తీసుకున్నారు. ❖ నగరంలోని వలందపాలెం వసతి గృహ సమీపంలో రోడ్డు పక్కన చెత్త పేరుకుపోయింది. తరచూ అక్కడ చెత్త వ్యర్థాలతో నిండిపోతుండటంతో విద్యార్థులతో పాటు రాకపోకలు సాగించే ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారు. ఈ సమస్యను ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకురావడంతో సిబ్బందిని పంపి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.
- మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

లేఔట్ల క్రమబద్ధీకరణకు అనుమతులు

పెడన: లేఔట్ల క్రమబద్ధీకరణ పథకం(ఎల్‌ఆర్‌ఎస్)లో పట్టణంలోని రెండు లేఔట్లకు అనుమతులు జారీ చేసినట్లు కమిషనర్ కొండయ్య తెలిపారు. స్థానిక మచిలీపట్నం-గుడివాడ బైపాస్ సర్వే నం.312/1, పెడన-గుడివాడ రోడ్డులోని సర్వే నం.380/4లోని మరో లేఔట్‌కు అనుమతులు జారీ చేసినట్లు చెప్పారు. ఈ రెండింటికి సంబంధించి అభ్యంతరాలుంటే మున్సిపల్ కార్యాలయంలో నేరుగా లేదా mc.pedana@cdma.gov.inలో ఈమెయిల్ ద్వారా పంపించాలని టీపీవో సాంబశివరావు సూచించారు.

తేలని లెక్కలు.. చూపెను చుక్కలు

న్యూస్‌టుడే, మచిలీపట్నం (గొడుగుపేట), గూడూరు, న్యూస్‌టుడే

బందరు మండలం అరిశేపల్లిలో కోలపల్లి భాస్కరరావుపేరిట 1.04 ఎకరాల భూమి ఉంది. ఆ సర్వే సంఖ్యలో మరొకరికి చెందిన 50సెంట్ల భూమి కలిసింది. భాస్కరరావు తన భూమిలో కూతురు లక్ష్మికి కానుకగా 50సెంట్లు ఇచ్చారు. ప్రస్తుతం ఆ భూమి వారి పేరిట రిజిస్ట్రేషన్ చేయాలంటే కలిసిన భూమి తొలగించాలి. ఇందుకోసం 15 నెలలుగా తిరుగుతున్నా వీఆర్వో పట్టించుకోవడం లేదు. ఐదోసారి రెవెన్యూ క్లినిక్‌కు వచ్చిన లక్ష్మి దీనిపై అధికారులకు మొరపెట్టుకున్నారు. - భూ సంబంధిత సమస్యలపై ప్రతివారం ఏర్పాటు చేస్తున్న రెవెన్యూ క్లినిక్‌లకు ఇలాంటి అర్జీలు కోకొల్లలుగా వస్తున్నాయి. వాటి పరిష్కారంలో జరుగుతున్న జాప్యంపై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

20 సెంట్ల వరకు భూమి తగ్గిందని...

❖ వైకాపా హయాంలో చేపట్టిన రీసర్వే కారణంగా వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇప్పటికీ ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. బందరు మండలం పోతేపల్లిలో గ్రామస్థులు అనేక మంది తమ భూముల విస్తీర్ణం తగ్గిపోయిందని కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ❖ పెడన మండలం కమలాపురం గ్రామానికి చెందిన వారు ఒకరు వెంట మరొకరు అన్నట్లుగా అర్జీలు ఇస్తూనే ఉన్నారు. కొందరి భూముల్లో 5 నుంచి 10 సెంట్లు తగ్గితే మరి కొందరు 20 సెంట్లకు పైగా తగ్గిందని అధికారులకు మొరపెట్టుకున్నారు. భూములు ఆన్‌లైన్ కాకపోవడం, పట్టాదారు పుస్తకాల జారీలో జాప్యం, సంయుక్త ఎల్‌పీఎంలు ఇలా రెవెన్యూ పరంగా అనేక సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.

రెవెన్యూ క్లినిక్‌లో అర్జీలు అందిస్తూ...

భూ సమస్యలతో రెవెన్యూ క్లినిక్‌లకు అర్జీల గుట్టలు

❖ బందరు మండలం పెదయాదర ఆయకట్టులోని దాదాపు 20 ఎకరాలకుపైగా భూములు ఆక్రమించి కొంత మంది చెరువులు తవ్వుతున్నారని కోదూరు మండలం సాలెంపాలెం గ్రామానికి చెందిన వారు అర్జీలు అందించారు. ఆ భూములు పెదయాదర పరిధిలో ఉన్నా సాలెంపాలెంకు చెందినవారు ఆక్రమించినట్లు చెప్పారు.

ఆక్రమణలపై ఫిర్యాదులు..

❖ తమ తల్లి పేరిట బంటుమిల్లి మండలం పెదతుమ్మిడిలో ఉన్న రెండెకరాల భూమి ఆక్రమణకు గురైందని, దానిని తమకు అప్పగించాలని అర్తమూరు పంచాయతీ వాసిని పాలపర్తి చెందిన ధర్మరాజు, ఆయన సోదరులు కొన్ని నెలలుగా తిరుగుతూనే ఉన్నారు. ❖ కృత్తివెన్ను మండలం చినపాండ్రాక, బంటుమిల్లి మండలం పెదతుమ్మిడి ఇలా వివిధ గ్రామాల్లో ప్రభుత్వ వ్యక్తిగత భూముల ఆక్రమణలపై ఫిర్యాదులు వస్తున్నాయి. ❖ సమస్యల పరిష్కారంలో జరుగుతున్న జాప్యంతో మళ్లీమళ్లీ రావాల్సి వస్తోందని పలువురు వాపోతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

1న గురుకుల ప్రవేశ పరీక్ష

పెడన, న్యూస్‌టుడే: పెడన మండలం బల్లిపర్రు డా.బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులంలో 5వ తరగతి, ప్రథమ ఇంటర్‌లో ప్రవేశాలకు మార్చి 1న ఉమ్మడి కృష్ణా జిల్లా స్థాయి ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎన్. రూతమ్మ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9.30 నుంచి 11గంటల వరకు 5వ తరగతి, జూనియర్ ఇంటర్ మధ్యాహ్నం 12 నుంచి 1.30 వరకు నిర్వహిస్తామని చెప్పారు. నీట్, ఐఐటీ కోచింగ్‌కు సంబంధించి మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 4.30గంటల వరకు జరుగుతుందని పేర్కొన్నారు. 6 నుంచి 10వ తరగతి వరకు మిగిలిన సీట్ల భర్తీకి ఈ ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని ప్రిన్సిపల్ చెప్పారు. ఇప్పటికే ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన అభ్యర్థులు పరీక్ష సమయానికి గంట ముందు హాల్ టికెట్, ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీ, పాస్‌పోర్ట్ సైజు ఫొటోతో హాజరుకావాలని సూచించారు.

అభివృద్ధి పనుల పరిశీలన

పెడన గ్రామీణం: పెడన మండలం కూడూరు గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న సిమెంట్ రహదారిని ఎంపీడీవో ఏ.అరుణకుమారి గురువారం పరిశీలించారు. నాణ్యత ప్రమాణాల్ని పాటించాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట పంచాయతీ కార్యదర్శి రాఘవ ఉన్నారు.

మట్టి ఖర్చులకు నగదు సాయం

వన్నారుకూరు (మచిలీపట్నంగ్రామీణం), న్యూస్‌టుడే: కానూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సభ్యుడిగా ఉంటూ మరణించిన చిటికినేటి సత్యనారాయణ కుటుంబ సభ్యులకు మట్టిఖర్చుల కింద సొసైటీ ద్వారా రూ.10వేల నగదును తెదేపా జిల్లా ప్రధాన కార్యదర్శి గోపు సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షుడు నరేష్‌కుమార్ గురువారం అందజేశారు.

ఎన్టీఆర్‌కు భారతరత్న తెలుగు ప్రజల ఆకాంక్ష

మచిలీపట్నం(గొడుగుపేట), మచిలీపట్నంగ్రామీణం, న్యూస్‌టుడే: తెదేపా వ్యవస్థాపకుడు, దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావుకు భారతరత్న అవార్డు ఇవ్వాలనేది తెలుగు ప్రజలందరి ఆకాంక్ష అని పలువురు తెదేపా నాయకులు అన్నారు. ఎన్టీఆర్‌కు భారతరత్న ప్రకటించాలని కోరుతూ సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన బీఎల్ నరసింహులు జిల్లాలో పాదయాత్ర చేస్తూ గురువారం మచిలీపట్నం వచ్చారు. ఈ సందర్భంగా నగరంలోని తెదేపా నియోజకవర్గ కార్యాలయంలో నాయకులు ఆయన్ని సత్కరించి అభినందనలు తెలిపారు. తెదేపా నగర అధ్యక్షుడు లోగిశెట్టి వెంకటస్వామి, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్, నాయకులు ఇలియాస్‌పాషా, ఆడపా రత్నాకర్, కొల్లు రంగ, వి.వెంకటేశ్వరరావు, వన్నెంరెడ్డి ప్రసాద్, శ్రీనివాస్, ఇబ్రహీం జీపీ తదితరులు నరసింహులును సత్కరించారు. ❖ బీ.ఎల్.నరసింహులు పాదయాత్ర చేస్తూ గురువారం చిన్నాపురానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా తెదేపా మండల అధ్యక్షుడు కాగిత వెంకటేశ్వరరావు, నాయకులు ఆయనను సత్కరించారు.

నరసింహులును సత్కరిస్తున్న నాయకులు

పట్టాభి భవనాన్ని అడ్డుకోవడం తగదు

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సమరయోధుడు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకుడు భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవన నిర్మాణానికి ఆటంకాలు సృష్టించడం వైకాపా నాయకులకు తగదని పట్టాభిస్మారక భవన సాధన కమిటీ ఉపాధ్యక్షుడు లంకిశెట్టి బాలాజీ అన్నారు. గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భవన నిర్మాణ విషయంలో న్యాయస్థానం ఉత్తర్వులను గౌరవించిన నగరపాలక సంస్థ కౌన్సిల్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్‌ను కోరారు. బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పీవీ ఫణికుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణానికి సంబంధించి కమిటీ పరంగా మేయర్ వెంకటేశ్వరమ్మను పలుమార్లు కలిసి వినతిపత్రాలు అందించామన్నారు. ఇప్పటికైనా తీరు మార్చుకోవాలన్నారు. జనసేన నగర అధ్యక్షుడు గడ్డం రాజు, కమిటీ సభ్యులు పీవీఎస్ఎస్ఆర్ శర్మ, నిమ్మగడ్డ శ్రీధర్, లంకిశెట్టి సంతోష్, కేబీవీ శర్మ తదితరులు వైకాపా నాయకుల తీరుపై మండిపడ్డారు.

సమావేశంలో కమిటీ ప్రతినిధులు, బ్రాహ్మణ సంఘ నాయకులు

ఇంటెదుటే గుంత.. ఎన్నాళ్లీ చింత

నగరంలోని వలందపాలెంలో మోసికా రెసిడెన్సీకి వెళ్లే రహదారి వెంబడి డ్రెయిన్ నిర్మించాలని ఏళ్ల తరబడి మొరపెట్టుకుంటున్నా పట్టించుకోవడం లేదు. ప్రజలు ఇళ్లముందు మురుగు కోసం గుంతలు తవ్వుకుని నిండిన తరవాత ఎత్తిపోయాల్సిన దుస్థితి నెలకొంది. -న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

ప్రమాదం జరిగేవరకు తీయరా?

నగరంలోని పరాసుపేట కేబీఆర్ పార్కు వాకింగ్ ట్రాక్ పక్కన తుప్పుపట్టిన స్తంభాన్ని రోజుల తరబడి అలాగే వదిలేశారు. ఉదయం, సాయంత్రం వేళల్లో చాలా మంది ఇక్కడ నడుస్తుంటారు. అటుగా వెళ్లేటప్పుడు పొరపాటున కాలు స్తంభానికి తగిలితే తెగేలా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
-న్యూస్‌టుడే, మచిలీపట్నం(గొడుగుపేట)

మరమ్మతులు చేశారు..వృథా అరికట్టారు..

నగర శివారులోని మచిలీపట్నం వ్యవసాయ పరిశోధనా కార్యాలయం ఎదుట రహదారి పక్కన తాగునీటి పైపులైన్‌కు లీకు ఏర్పడి మొత్తం తాగునీరు వృథాగా పక్కనే ఉన్న పంట కాలువలోకి పోతోంది. ఈ సమస్యపై ఈనాడులో చిత్రకథనం ప్రచురించడంతో అధికారులు స్పందించి సిబ్బందిని పంపి మరమ్మతులు చేయించారు. -న్యూస్‌టుడే, మచిలీపట్నం కార్పొరేషన్

స్పందించారు.. సమస్య తీర్చారు

నగరంలోని మాచవరం రిజర్వాయర్‌కు వెళ్లే దారిలో ఉన్న ఇనుప చువ్వలు ప్రమాదకరంగా మారాయి. డ్రెయిన్ నిర్మాణ సమయంలో వేసిన ఇనుప చువ్వలను పనులు పూర్తయ్యాక అలాగే వదిలేశారు. దీనిపై ఈనాడులో చిత్రకథనం ప్రచురించడంతో అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు. సమస్య పరిష్కారం కావడంతో స్థానికులు, ప్రయాణికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. -మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే

రహదారిపై పార్కింగ్‌తో అవస్థలు

స్థానిక బంటుమిల్లి రోడ్డు కూడలి నుంచి కొత్తపేట రైల్వే గేటుకు వెళ్లే దారి మొదట్లో బైకల పార్కింగ్ ఇబ్బందికరంగా మారింది. రద్దీగా ఉండే ఈ రహదారి మొదట్లో వాహనాలను రోడ్డుకు రెండు వైపులా నిలుపుతున్నారు. ఫలితంగా రాకపోకలకు అంతరాయం కలుగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డుపై మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ ఉంది. అక్కడికి వచ్చే వాహనాలతో రోడ్డు నిండిపోతోంది. ట్రాఫిక్ అంతరాయం లేకుండా మున్సిపల్, పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - పెడన, న్యూస్‌టుడే

డీలర్ల సమస్యలు పరిష్కరించాలి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం నాయకులు డీఎస్వో మోహన్‌బాబుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కమీషన్ పెంపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంలో జరుగుతున్న జాప్యంతో డీలర్లు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని, ప్రతి క్వింటాకు రూ.300 కమీషన్‌గా నిర్ణయించి అమలు చేయాలని కోరారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో నిత్యావసర సరకులు తీసుకున్న కార్డుదారుల నుంచి ఐవీఆర్ఎస్ సర్వే ద్వారా చేస్తున్న అభిప్రాయ సేకరణ డీలర్లకు ఇబ్బందికరంగా మారిందన్నారు. నలుగురు కుటుంబీకులు ఉంటే ఎవరో ఒకరు వచ్చి సరుకులు తీసుకెళ్తున్నారని, చరవాణి ఉన్న వ్యక్తికి ఆ వివరాలు తెలియక తీసుకెళ్లలేదని చెబుతున్నారన్నారు. దీనికి డీలర్‌ను బాధ్యులను చేయడం వల్ల ఆందోళన చెందుతున్నారన్నారు. సంఘ జిల్లా కార్యదర్శి బత్తిన రవికుమార్, కోటేశ్వరరావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం అందిస్తున్న నాయకులు

స్వర్గపురిలో వసతుల కల్పన అభినందనీయం

మచిలీపట్నం (గొడుగుపేట), న్యూస్‌టుడే: స్వర్గపురిలో ప్రత్యేక వసతులు కల్పించడం అభినందనీయమని యూనియన్ బ్యాంకు రీజనల్ మేనేజర్ కె.వెంకట్రావు అన్నారు. నగరంలోని బలరామునిపేట అన్నపూర్ణా సహిత కాశీవిశ్వేశ్వరాలయ ప్రాంత స్వర్గపురిలో నూతనంగా నిర్మించిన పార్థీవదేహ విశ్రమాలయాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పిల్లలు విదేశాల్లో ఉంటూ పెద్దలు చనిపోతే వారు వచ్చే వరకు పార్థీవదేహాన్ని ఉంచేందుకు అద్దె ఇళ్లల్లో ఇబ్బందులు పడుతుంటారని, కుల, మత రహితంగా అంతిమ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఇది ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. యూనియన్ బ్యాంకు డిప్యూటీ రీజనల్ అధికారి ఉమారామలింగారెడ్డి, కరూర్ వైశ్యా బ్యాంకు మేనేజర్ రామ్ చరణ్‌తేజ, దాతలు గుడివాడ సోమేశ్వరరావు, శిర్విశెట్టి భాస్కర్, ఆలయ కమిటీ అధ్యక్షులు దోరడ్ల హేమప్రకాష్ పాల్గొన్నారు.

శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న వెంకట్రావు తదితరులు

ఓడిన వైకల్యం.. అమీనాదే జయం

న్యూస్‌టుడే, గూడూరు

అందరి పిల్లల్లా సరిగా మాట్లాడలేరు. విధి చూసిన చిన్నచూపుతో అలాంటి చిన్నారులకు జన్మనిచ్చిన తల్లిదండ్రులు ఎంత వేదనకు గురవుతారో అర్థం చేసుకోవచ్చు. కానీ వెన్నుతట్టి ప్రోత్సహిస్తే అలాంటి చిన్నారులు కూడా సాధారణ విద్యార్థులకు దీటుగా రాణించగలరని నిరూపిస్తోంది గూడూరుకు చెందిన అమీనా తబస్సుమ్. గత రెండేళ్లుగా పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీల్లో బహుమతులు సాధిస్తూ శెభాష్ అనిపించుకుంది.

❖ తోడులేకుండా రాలేని స్థితి నుంచి.. గూడూరుకు చెందిన అబ్దుల్ సమద్, అస్మతున్నీసా దంపతులకు తబస్సుమ్, అబ్దుల్ బారీ కవల పిల్లలు. ఆ ఇద్దరు ఎదిగేకొద్దీ సంతోష పడాల్సిన తల్లిదండ్రులు పిల్లలకు బుద్ధిమాంద్యం సమస్య ఉందని తెలిసి ఆవేదన చెందారు. సమగ్రశిక్షా ద్వారా నిర్వహించే భవితకేంద్రాల్లో తర్ఫీదు ఇస్తే మెరుగు అవుతుందని తెలుసుకుని అక్కడికి తీసుకెళ్లడం ప్రారంభించారు. తల్లి అస్మతున్నీసా పిల్లలను 3వ తరగతి నుంచి భవిత కేంద్రానికి తీసుకెళ్లేవారు. 8వ తరగతికి వచ్చేసరికి తోడు ఉంటే తప్ప బయటకు రాలేని స్థితి నుంచి వారే పాఠశాలకు వెళ్లేలా మార్పు చెందారు. ప్రస్తుతం ఇద్దరూ గూడూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్నారు.

అమీనా తబస్సుమ్

క్రీడాల్లో ఆసక్తితో.. వారిద్దరిలో అమీనా తబస్సుమ్ క్రీడల్లోనూ ఆసక్తిగా పాల్గొనడంతో సమగ్ర శిక్షా ఐఈఆర్పీలు, ఉపాధ్యాయులు ప్రోత్సహించారు. వారి ప్రోత్సాహంతో 2023-24 సంవత్సరానికి ప్రత్యేక అవసరాల చిన్నారులకు నిర్వహించిన క్రీడల్లో తబస్సుమ్ పరుగు, లాంగ్‌జంప్ క్రీడల్లో జిల్లా స్థాయిలో రాణించి ప్రథమ స్థానంలో నిలిచింది. 2025-26 సంవత్సరానికి సంబంధించి జిల్లా స్థాయిలో రాణించడంతో పాటు పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ పోటీలో 400 మీటర్ల పరుగు విభాగంలో రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి సత్తాచాటింది. ఆత్మవిశ్వాసం ఉంటే వైకల్యం అడ్డుకాదని నిరూపించింది. కలెక్టర్ డీకే బాలాజీ సైతం ఆ చిన్నారిని ప్రత్యేకంగా అభినందించారు.

చేనేతకు ఉచిత విద్యుత్తు వరం

పెడన, న్యూస్‌టుడే: ఉచిత విద్యుత్తు పథకం చేనేత పరిశ్రమకు వరం లాంటిదని బీసీ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ బొడ్డు వేణుగోపాలరావు అన్నారు. పెడనలో గురువారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో లక్ష కుటుంబాలు ఉచిత విద్యుత్తు పథకం ద్వారా లబ్ధి పొందనున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వం బడ్జెట్‌లో రూ.150 కోట్లు ఈ పథకానికి కేటాయించిందని, ఎన్టీఆర్ భరోసా కింద కార్మికులకు అందించే ఆర్థిక సహాయానికి రూ.250 కోట్లు విడుదల చేసినట్లు చెప్పారు. చేనేత సహకార సంఘాలకు దశలవారీగా ప్రభుత్వ సహాయం అందుతుందని, ఇప్పటికే త్రిఫ్ట్ ఫండ్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేసిందన్నారు. రాష్ట్రంలోని వివిధ చేనేత సంఘాలకు రూ.200 కోట్ల వరకు గత ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయని, త్వరలో ఈ నిధులు విడుదలై సహకార రంగానికి పూర్వ వైభవం వస్తుందన్నారు. సమావేశంలో పట్టణ తెదేపా అధ్యక్షుడు యక్కల శ్యామలయ్య, మాజీ కౌన్సిలర్ యర్రా రాజా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న డీఈవో

ఇష్టపడి చదివితే మెరుగైన ఫలితం

గూడూరు, న్యూస్‌టుడే: పది విద్యార్థులు సమయపాలన పాటిస్తూ చదవడంతో పాటు సందేహాలు ఉంటే ఉపాధ్యాయులను అడిగి వెంటనే నివృత్తి చేసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారి యూవీ సుబ్బారావు అన్నారు. గురువారం ఆయన మండల పరిధిలోని మల్లవోలు, రాయవరం జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించారు. ఆయా పాఠశాలల్లో ఉపాధ్యాయులతో సమీక్షించి పది విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వంద రోజుల ప్రణాళిక, ప్రత్యేక తరగతులను విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితే కచ్చితంగా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులతో పాఠాలు చదివించి వారి పఠనాసక్తిని పరిశీలించారు. రాయవరం పాఠశాలలో విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఘనంగా వేంకటేశ్వరస్వామి కల్యాణం

చినగొల్లపాలెం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: మండలంలోని చినగొల్లపాలెందీవి మైనవానిలంకలోని వేంకటేశ్వరస్వామి కల్యాణం గురువారం రాత్రి కన్నుల పండువలా సాగింది. రాత్రి 9.30 నుంచి 11.30 వరకు భక్తులంతా వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని తిలకించారు. కల్యాణ గట్టానికి ముందు కథల రూపంలో స్వామివారి మహిమలను వేదపండితులు తెలిపారు. ఉదయం గ్రామ పురోహితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సాయంత్రం 4గంటల నుంచి స్వామి వారిని శేషవాహనంపై గ్రామంలో ఊరేగించారు. శుక్రవారం స్వామివారి సన్నిధిలో నిర్వహించనున్న అఖండ అన్నసమారాధనకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.

పోలీసుల అదుపులో పోక్సో కేసు నిందితుడు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడిని గురువారం అదుపులోకి తీసుకున్నామని ఎస్సై జి.వాసు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. నియోజకవర్గంలోని ఒక కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న బాలికను కృష్ణాజిల్లా బంటుమిల్లికి చెందిన నెచ్చెల్లి సురేష్ ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేశాడు. దీనిపై బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

నాటుసారా విక్రయిస్తున్న ఒకరి అరెస్టు

చినగొల్లపాలెం (కృత్తివెన్ను): మండలంలోని చినగొల్లపాలెంలో పెద్ది శివరాంబాబు నాటుసారా తయారు చేస్తూ పట్టుబడ్డాడు. అతడి వద్ద నుంచి 5 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. 300 లీటర్ల బెల్లం ఊటను ధ్వంసం చేశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎ.పైడిబాబు గురువారం తెలిపారు.

ఆరోగ్యంపై బాలికలకు అవగాహన

మాట్లం (కృత్తివెన్ను), న్యూస్‌టుడే: మండలంలోని మాట్లం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం బాలికల హెల్త్‌పీర్ ఎడ్యుకేటర్స్ శిక్షణ కార్యక్రమం కృత్తివెన్ను ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు మిథున ఆధ్వర్యంలో జరిగింది. బాలికలకు మానసిక ఆరోగ్యం, రుతుక్రమ ఇబ్బందులు, చేతుల శుభ్రం, రక్తహీనత, పౌష్టికాహారం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఉపాధ్యాయులు, సూపర్‌వైజర్ కె.గంగాధరరావు, ఏఎన్ఎం కృష్ణవేణి, ఎంఎల్‌హెచ్‌వో పి.నవ్య, ఆశాలు పాల్గొన్నారు.

స్వచ్ఛత కార్యక్రమాల్లో భాగస్వాములు కండి

మచిలీపట్నం కార్పొరేషన్, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను ఇంటి వద్దే విభజన చేసి కార్మికులకు అందించాలని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్ వీవీఎస్ బాపిరాజు ప్రజలకు సూచించారు. గురువారం ఆయన నగరంలోని వివిధ ప్రాంతాల్లో పర్యటించి చెత్త సేకరణ తీరును పరిశీలించి విభజన ఆవశ్యకతను వివరించారు. వివిధ రకాల వ్యర్థాలను వేర్వేరుగా వేయడానికి చెత్త బుట్టలు అందించామని తెలిపారు. ఇప్పటికీ పన్ను చెల్లించిన వారికి అందించేలా చర్యలు తీసుకున్నామన్నారు. నగరవాసులందరూ స్వచ్ఛత కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం ఆయన పంప్‌హౌస్‌ను సందర్శించి నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలించి పలు సూచనలు చేశారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న కమిషనర్ బాపిరాజు

దారి లేదు.. దాహం తీరదు!

జగనన్న కాలనీలో జనం అవస్థలు

న్యూస్‌టుడే, అరిశేపల్లి (మచిలీపట్నం రూరల్)

పాలకులు అవగాహన లేకుండా పథకాలు ప్రారంభిస్తే ప్రజలు ఎంతటి నరకం అనుభవిస్తారో తెలుసుకోవాలంటే అరిశేపల్లిలో ఏర్పాటైన జగనన్నకాలనీకి వెళ్తే అర్థం అవుతుంది. ప్రచార ఆర్భాటమే పరమావధిగా, ఓట్ల వేటే లక్ష్యంగా సాగిన జగనన్న కాలనీల నిర్మాణం ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది.

అరిశేపల్లి పంచాయతీలో శివారు గ్రామాలుగా చిట్టిపాలెం, గంటలమ్మపాలెం, హుస్సేన్‌పాలెం, భైరాగిపాలెం ఉన్నాయి. అరిశేపల్లి పంచాయతీలోని ప్రజలకు జగనన్నకాలనీల పేరిట 2020లో రెండు లేఔట్లతో కాలనీలు ఏర్పాటు చేశారు. అరిశేపల్లి లేఔట్‌లో 70 ఇళ్లు, గంటలమ్మపాలెం లేఔట్‌లో 110 ఇళ్లు మంజూరు చేశారు. అరిశేపల్లికి 2 కి.మీ దూరంలో, చిట్టిపాలెంకు కి.మీ దూరంలో పొలాల మధ్య పల్లపు ప్రదేశంలో లేఔట్లు వేయడంతో లబ్ధిదారుల కష్టాలు మొదలయ్యాయి. గత వైకాపా ప్రభుత్వం ఇస్తానన్న రూ.1.8లక్షలకు మరో రూ.7లక్షల వరకు అప్పులు చేసి కొంతమంది ఇళ్లు నిర్మించుకున్నారు. 2025లో 20 కుటుంబాలు గృహప్రవేశాలు చేయగా మౌలిక వసతుల లేమి వారిని వెంటాడుతోంది. వర్షాకాలంలో మోకాలి లోతులో నీళ్లు నిలుస్తున్నాయి. మట్టిరోడ్లు, మంచినీటి కొరత, వీధి దీపాల సమస్య వీరిని వేధిస్తున్నాయి. గంటలమ్మపాలెం లేఔట్‌లో 20 కుటుంబాలు నివాసం అంటుండగా అరిశేపల్లి లేఔట్‌లో ఒక్కరూ ఉండడం లేదు. కూటమి ప్రభుత్వమైనా స్పందించి రోడ్లు వేయాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

నిర్మాణ సామగ్రి తేవాలన్నా కష్టమే..

తాగునీటికి కటకట: కాలనీలో కుళాయిలున్నా మంచి నీరు సరఫరా చేయడం లేదు. వర్షం వస్తే మోకాలి లోతులో నడుచుకుంటూ రాకపోకలు సాగించాల్సి వస్తోంది. అధికారులు దయచూపాలి.
- చోడగాని నాగపరమేశ్వరరావు

వీధిదీపాలు, రోడ్లు లేవు: కాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. కాలనీ అంతా మట్టిరోడ్లే. రోడ్లను మెరక చేసి నిర్మించాలి. - పెనుబోతు ఝాన్సీలక్ష్మి

ఫార్మా రంగానికి దిక్సూచి భారత్

రుద్రవరం (మచిలీపట్నంరూరల్), న్యూస్‌టుడే: ఫార్మా రంగానికి దిక్సూచిలా భారతదేశం అవతరించిందని కృష్ణా విశ్వవిద్యాలయ ఉపకులపతి కూన రాంజీ పేర్కొన్నారు. గురువారం హెటిరో డ్రగ్స్ కంపెనీ సౌజన్యంతో కృష్ణా విశ్వవిద్యాలయంలో ప్లేస్‌మెంట్, ట్రైనింగ్ విభాగం చేపట్టిన ప్రాంగణ ఎంపికలను ఉపకులపతి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నైపుణ్యాలు పెంపొందించుకుంటే ఉద్యోగం తప్పనిసరిగా వస్తుందని తెలిపారు. ప్రాంగణ ఎంపికల కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ విభాగం సమన్వయకర్త ఆచార్య వై.కె.సుందరకృష్ణ అధ్యక్షత వహించారు. రెక్టర్ ఆచార్య ఎం.వి.బసవేశ్వరరావు, రిజిస్ట్రార్ ఆచార్య ఎన్.ఉష, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ విభాగం డైరెక్టర్ డాక్టర్ కిశోర్, హెటిరో డ్రగ్స్ ప్రతినిధులు పాల్గొన్నారు. 46 మంది విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పారు.

మాట్లాడుతున్న ఉపకులపతి రాంజీ

(c) eenadu

పెనమలూరు
• పెనమలూరు • గన్నవరం

నిత్యాన్నదాన పథకానికి విరాళాలు

దాత కుటుంబ సభ్యులకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న దేవస్థానం ఛైర్మన్

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి ఆలయంలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ సమీపంలోని ప్రసాదంపాడుకు చెందిన శ్రీవెంకటదుర్గ స్టీల్స్ అధినేత గంధం రాజేష్‌కుమార్, దుర్గాదేవి దంపతులు గురువారం రూ.5,00,001 విరాళం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అభినందించారు.

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఉయ్యూరుకు చెందిన పోపూరి పద్మజ రూ.1,08,116 విరాళాన్ని గురువారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్ వారికి విరాళం రసీదు తోపాటు అమ్మవారి చిత్రపటం శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

తిరునాళ్ల ఏర్పాట్లు పూర్తి

తెన్నేరు (కంకిపాడు), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన తెన్నేరు లక్ష్మీతిరుపతమ్మ 105వ వార్షిక తిరునాళ్ల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈ మేరకు గోడపత్రికలు, కరపత్రాలను గురువారం ఆలయ ప్రతినిధులు మాగులూరి బ్రహ్మాజీరావు, అనిల్‌కుమార్, మనోజ్‌కుమార్, ఉప్పలపాటి రామకృష్ణప్రసాద్, కేతినీడి కృష్ణకిషోర్ విడుదల చేశారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా వసతులు ఏర్పాటు చేశామన్నారు.

ఏజీఎస్‌జీఎస్‌లో జాబ్‌మేళా నేడు

ఉయ్యూరు: స్థానిక ఏజీఎస్‌జీఎస్ కళాశాల ప్లేస్మెంట్ సెల్ ఆధ్వర్యంలో శుక్రవారం జాబ్ మేళా నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ డాక్టర్ శివనాగ్ తెలిపారు. పది నుంచి పీజీ వరకు చదివిన యువత, బీఎస్సీ కెమిస్ట్రీ, ఫార్మసీ విద్యార్థులు, డిగ్రీ చివరి సంవత్సరం చదివే వారు అర్హులన్నారు. మరింత సమాచారం కోసం 97014 69015, 97050 18967 నంబర్లను సంప్రదించవచ్చని పేర్కొన్నారు.

అపరాలు.. అవసరాలు.. అడియాసలు

- దిగుబడిపై పొగ మంచు ప్రభావం
- నష్టం తప్పందంటున్న రైతన్నలు

హనుమాన్‌జంక్షన్, గన్నవరం, న్యూస్‌టుడే

అపరాల దిగుబడిపై రైతులు నిరాశ వ్యక్తం చేస్తున్నారు. డెల్టా ఆయకట్టులో ఎప్పటిలానే రెండో పంటగా మినుము, పెసర సాగు చేశారు. గత రెండు వారాల నుంచి అపరాల నూర్పిళ్లు ముమ్మరమయ్యాయి. దిగుబడుల పరంగా చూస్తే ఈ ఏడాది పొగ మంచు ప్రభావం బాగా పడిందని ఎకరాకు ఒకటి నుంచి మూడు క్వింటాళ్ల వరకు తగ్గుదల కన్పిస్తుందని సాగుదార్లు వాపోతున్నారు. దీని వల్ల ఎకరాకు రూ.15 వేలకు పైగా నష్టం తప్పదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

కానుమోలులో మినుము తీత

మిగిలే పరిస్థితి లేదు..: అపరాల సాగుకు ఈ ఏడాది అతి చల్లని వాతావరణం ప్రతికూలంగా మారిందని, నెల రోజుల పాటు పొగ మంచు విపరీతంగా కురవడంతో పైరు సక్రమంగా ఎదగలేదని, దిగుబడి తగ్గడానికి ఇదే ప్రధాన కారణమంటున్నారు. ఓ పక్క పెట్టుబడి వ్యయం, మరోపక్క నూర్పిడికి కూలీల కొరత కూడా భారంగా మారిందని, ఈసారి దిగుబడులు చూస్తే ఖర్చులు పోనూ ఏమీ మిగిలే పరిస్థితి కన్పించడం లేదంటున్నారు.

గన్నవరం నియోజకవర్గంలో సాగు విస్తీర్ణం (హెక్టార్లలో)

మండలం	మినుము	పెసలు
గన్నవరం	1,910	200
బాపులపాడు	2,360	3,024
ఉంగుటూరు	8,254	565

దళారులు చెప్పిందే ధర..: మినుములకు ప్రభుత్వ మద్దతు ధర నిర్ణయించినా, ప్రస్తుతం కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో దళారులు రూ.8 వేలకు మించి కొనుగోలు చేయడంలేదని రైతులు వాపోతున్నారు. ప్రత్యామ్నాయం లేకపోవడం, చాలా మంది ధాన్యం నూర్పిడి చేయకపోవడంతో సాగు ఖర్చులు సర్దుబాటు చేసుకోవడానికి దళారులు చెప్పిన ధరకే విక్రయించేస్తున్నారు.

ఆశాజనకంగా లేదు..: ఆర్నేపల్లి వెంకటేశ్వరరావు, రైతు, ఉమామహేశ్వరపురం

గతంతో పోల్చుకుంటే ఈ ఏడాది ఎకరాకు బస్తా నుంచి మూడు బస్తాల వరకు దిగుబడి తగ్గడం అనివార్యంగా కన్పిస్తోంది. పైరు ఆశాజనకంగా పెరుగుతుందనే తరుణంలో పొగ మంచు దారుణంగా దెబ్బతీసింది. మొక్కలు సరిగా ఎదగకపోగా, గింజలు కూడా పూర్తి స్థాయిలో రాలేదు.

ప్రభుత్వం కొనాలి: ఉమా, రైతు, కానుమోలు

మినుము కొనుగోలుకు ప్రభుత్వం తరఫున కేంద్రాలు ఏర్పాటు చేయాలి. మద్దతు ధర కంటే దళారులు తక్కువకు అడుగుతున్నారు. ప్రత్యామ్నాయం లేకపోవడం, పెట్టుబడి వ్యయం, ఖర్చులు సర్దుబాటు చేయాల్సి రావడంతో వారు చెప్పిన ధరకే విక్రయించాల్సి వస్తుంది. ఒడిశా నుంచి కూలీలు వచ్చారు కాబట్టి నూర్పిడి వ్యయం కొంత తగ్గింది. లేకుంటే పంట మొత్తం ఖర్చులకే సరిపోయేది.

సమస్యలున్నాయా.. కమిషనర్‌కు తెలపండి

ఈనాడు మీతోడు

డయల్ యువర్ మున్సిపల్ కమిషనర్ నేడు

కానూరు, యనమలకుదురు, పోరంకి, తాడిగడప సర్కిళ్లలోని ప్రజలు పారిశుద్ధ్య, ఇంటి పన్నులు, వీధిదీపాలు, మౌలిక వసతులు, ఇతర సమస్యలు ఎదుర్కొంటున్నారా..అయితే పురపాలిక కమిషనర్ షేక్‌నజీర్ దృష్టికి తీసుకెళ్లొచ్చు. ఇందుకు ఈ నెల 27(శుక్రవారం)న ఈనాడు ఆధ్వర్యంలో డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం జరగనుంది. మీకున్న సమస్యలను చరవాణి ద్వారా నేరుగా ఆయనకు వివరిస్తే వాటిని పరిష్కరించేలా అవసరమైన చర్యలు తీసుకుంటారు.

0866-2580468
62813 78080
తేదీ: శుక్రవారం (27.2.2026)
సమయం: ఉదయం 10.30 నుంచి 11.30 వరకు

డిప్యూటీ ఎంపీడీవోపై వేటు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: బాపులపాడు మండల డిప్యూటీ ఎంపీడీవో కె.లక్ష్మయ్యపై సస్పెన్షన్ వేటు పడింది. ఈ మేరకు కలెక్టర్ డీకే బాలాజీ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇంటి పన్నుల వసూళ్లల్లో పురోగతి లేకపోవడం, రక్షిత నీటి పథకాలను శుభ్రం చేయడంలో నిర్లక్ష్యం వహించడంతో పాటు, ఇటీవల ఉన్నతాధికారులకు సమాచారం ఇవ్వకుండా అనారోగ్య కారణాలతో సెలవు పెట్టడమే సస్పెన్షన్‌కు ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఇంటి పన్నుల వసూళ్ల పురోగతి 21.8 శాతానికే పరిమితమవ్వడం, 65 రక్షిత ట్యాంకులకు గాను కేవలం 28 ట్యాంకులనే శుభ్రం చేయించడం, 20 ట్యాంకుల్లో మాత్రమే క్లోరినేషన్ ప్రక్రియ చేయడంలో డిప్యూటీ ఎంపీడీవో నిర్లక్ష్యం స్పష్టంగా కన్పిస్తోందని, తదుపరి ఆదేశాలు జారీ అయ్యేంతవరకు సస్పెన్షన్ అమల్లో ఉంటుందని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

కానూరు, న్యూస్‌టుడే : కానూరు సర్కిల్ పరిధిలోని తులసీనగర్, వరలక్ష్మీపురంకాలనీ పరిసర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 10 గంటల నుంచి 2 గంటల వరకు సరఫరా నిలిపేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ హరిబాబు ఒక ప్రకటనలో తెలిపారు.

పన్నుల వసూళ్లలో పురోగతి సాధించాలి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల వసూళ్లలో పురోగతి సాధించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ మార్చి 15 నాటికి 100 శాతం వసూళ్లు జరగాలని జడ్పీ సీఈవో కన్నమనాయుడు ఆదేశించారు. గురువారం బాపులపాడు గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించిన ఆయన, వసూళ్ల శాతం తక్కువగా ఉండడంపై ఈవో బి.ఎస్.పూర్ణేశ్వరిని ప్రశ్నించారు. పదేళ్లుగా బకాయిలు పేరుకుపోవడం, తగ్గించేందుకు వీలుగా ప్రయత్నాలు జరుగుతున్నట్లు హామీలు ఇవ్వడంతో ఎక్కువ మంది పన్నులు చెల్లించడంలేదని ఈవో వివరించారు. తగ్గింపు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నందున, ఒకవేళ తగ్గిస్తూ నిర్ణయం వెలువడితే తదుపరి వాటిని సర్దుబాటు చేస్తామని ప్రజలకు చెప్పాలని సీఈవో సూచించినట్లు సమాచారం. డీఎల్పీవో సంపత్‌కుమారి, ఎంపీడీవో జోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మురుగు పారక అవస్థలు

రామవరప్పాడులోని సిండికేట్ బ్యాంకు కాలనీలో ఉన్న డ్రెయిన్‌లో పూడిక పేరుకుపోవడంతో మురుగు పారడంలేదు. దీంతో దుర్గంధంతో పాటు దోమల వ్యాప్తి పెరిగి ఇబ్బందిపడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి డ్రెయిన్‌లోని వ్యర్థాలు తొలగించేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, రామవరప్పాడు

పడితేనే సరిచేస్తారా..

కడవకొల్లు-కుందేరు ప్రధాన రహదారిలో పొట్టిపాడు సమీపంలో ఉన్న విద్యుత్తు స్తంభం పక్కకు వాలింది. కొన్ని రోజుల నుంచి ఇలానే ఉన్నా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. గాలి వీచినపుడు పడిపోయే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సరిచేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, కడవకొల్లు (ఉయ్యూరుగ్రామీణం)

మురుగులో మంచినీటి పైపులు

కానూరు ఎస్బీఐ కాలనీ వివి.పండిత్‌రోడ్డులోని మురుగుకాల్వలో మంచినీటి పైపులు వాటర్‌పైపు లైన్లు ఏర్పాటు చేయడంతో నీరు కలుషితంగా వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. అసలే జ్వరాలు, డయేరియా కేసులు పెరుగుతున్న తరుణంలో, ఇలాంటి సమయంలో కలుషితనీటి వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని ఫిర్యాదు చేస్తున్నారు. పురపాలిక అధికారులు స్పందించి తమ సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కానూరు

వంతెన సరే.. రెయిలింగ్ ఎక్కడ

స్థానిక కూనపరెడ్డి నగర్‌లో అంతర్గత రహదారి పక్క నుంచి వెళ్లే కేపీ కెనాల్‌పై వంతెన నిర్మించారు. కానీ దానికి ఇరువైపులా రెయిలింగ్ కట్టకుండా వదిలేశారు. దీంతో రాత్రి సమయంలో పడిపోతామని ప్రజలు భయపడుతున్నారు. చిన్నపిల్లలు, వృద్ధులు నడవాలంటే ఆందోళనగా ఉందని ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇప్పటికైనా దానికి పక్క గోడలు నిర్మించి ప్రమాదాల్ని అరికట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఉయ్యూరు

దెబ్బతింటున్న దారి.. సరిచేయాలి ఓసారి

ఉయ్యూరు-తేలప్రోలు ప్రధాన రహదారి పక్కన గండిగుంట పరిధిలో పలు చోట్ల కుండీలు ఏర్పాటు చేశారు. ఇందులో స్థానికులు వ్యర్థాలు వేస్తారు. వాటి దగ్గరకు ఎలుకలు చేరి నేలను తవ్వడం వల్ల కుంగిపోతోంది. దీనితోడు రహదారి కోతకు గురవుతోంది. ఇలా కుండీలు ఉన్న చోటల్లా ఇదే పరిస్థితి నెలకొంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గండిగుంట(ఉయ్యూరుగ్రామీణం)

రూ.లక్షలు పెట్టి కట్టారు..పక్కన పెట్టారు

బాపులపాడులో శాశ్వత రైతు బజారు కోసం 2014లో మండల పరిషత్తు కార్యాలయం ఎదురుగా ఉన్న ప్రభుత్వ స్థలంలో రూ.25 లక్షల వ్యయంతో షెడ్లు నిర్మించారు. రైతులు, స్టాల్ నిర్వాహకులు ఇక్కడ విక్రయాలు జరిపేందుకు మొగ్గుచూపకపోవడంతో రోజుల వ్యవధిలోనే ఇది మూతపడింది. దీంతో పొదలు, పిచ్చిమొక్కలు దట్టంగా పెరిగిపోగా, మందుబాబులు అడ్డాగా మార్చుకుంటున్నారు.
- న్యూస్‌టుడే, హనుమాన్‌జంక్షన్

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

కానూరు : 80085 74647 హనుమాన్‌జంక్షన్, 98486 27585

స్పందన: ❖ గంగూరు ఈఎస్ఐ కట్ట డ్రెయిన్‌లో మురుగునీరు పారకపోవడంతో 30 కుటుంబాల వారికి అసౌకర్యంగా ఉందని ఆ ప్రాంతవాసులు మేమున్నాం మీకు తోడుగా ద్వారా గ్రామకార్యదర్శి ప్రకాష్‌నాథ్‌కు మంగళవారం ఫిర్యాదు చేశారు. స్పందించిన కార్యదర్శి మురుగునీరు బయటకు పోయేందుకు గానూ గురువారం రహదారి కింద నుంచి పైపులు ఏర్పాటు చేయించారు. ❖ గంగూరు ధనేకుల ఇంజినీరింగ్ కళాశాల రహదారి, ఏఆర్‌నగర్‌లలో వీధి దీపాలు కొన్నిచోట్ల వెలగడం లేదని స్థానికులు బుధవారం మేమున్నాం మీకు తోడుగా ద్వారా గ్రామ కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. స్పందించిన ఆయన గురువారం ఆయా ప్రాంతాల్లో ఆరు నూతన దీపాలు ఏర్పాటు చేయించారు.

❖ వణుకూరు జగనన్నకాలనీలోని 2, 3 రహదారుల్లో వీధిదీపాలు లేకపోవడంతో ఇబ్బందిగా ఉందంటూ కాలనీవాసులు రెండ్రోజులుగా చేస్తున్న ఫిర్యాదుపై గ్రామ కార్యదర్శి దుర్గాప్రసాద్ స్పందించారు. ఈ ప్రాంతంలో 20 నూతన దీపాలు ఏర్పాటు చేయించారు.

❖ పెదపులిపాక గణపతినగర్‌లో కొన్నిచోట్ల వీధి దీపాలు పాడయ్యాయంటూ స్థానికులు బుధవారం మేమున్నాం మీకు తోడుగా ద్వారా గ్రామకార్యదర్శి వెంకటరత్నం దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన గురువారం ఈ ప్రాంతంలో ఆరు కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, పెనమలూరు

❖ కానూరు పంటకాలువ రోడ్డులో కొన్ని రోజులుగా చెత్తతీయడంలేదని స్థానికులు మేమున్నాం మీకు తోడుగా దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయంపై స్పందించిన కమిషనర్ షేక్ నజీర్ సిబ్బందిని పంపి చెత్తతీయించి సమస్య పరిష్కరించారు.
- న్యూస్‌టుడే, కానూరు

కూటమి హయాంలో సమస్యలకు పరిష్కారం

పెనమలూరు, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు అభివృద్ధి చేయకుండా వదిలేసిన పనులు, సమస్యలను కూటమి ప్రభుత్వం పరిష్కరిస్తూ వస్తోందని పెనమలూరు ఎమ్మెల్యే బోడే ప్రసాద్ పేర్కొన్నారు. రూ.2.50 కోట్లతో అభివృద్ధి చేయనున్న గంగూరు- వేల్పూరు, వణుకూరు పేదల కాలనీ, గోసాల సాయిబాబాకట్ట రహదారి పనులకు ఆయన గురువారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఇప్పటికే గోసాలలో రూ.4 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు చెప్పారు. త్వరలో గోసాల నుంచి మద్దూరు రహదారి అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తామన్నారు. కార్యక్రమంలో సర్పంచులు చెక్కా విజయ, చెన్నుబోయిన శివనాగేంద్రమ్మ, నాయకులు ఆనంద్, మురళి, ప్రభాకరరావు, అక్బర్ బాషా, లతీష్ తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్, నాయకులు

పాఠశాలకు బోరు.. మోటారు వితరణ

ఉంగుటూరు మండలం వెల్దిపాడు జడ్పీ ఉన్నత పాఠశాలకు సుమన్ ఫౌండేషన్ ఛైర్మన్ గుత్తా సుమన్ విద్యార్థుల తాగునీటి సౌకర్యార్థం నూతనంగా బోర్, మోటారును వితరణగా గురువారం ఏర్పాటు చేశారు. అనంతరం దాతల సహకారంతో పలు అభివృద్ధి పనులను హెచ్‌ఎం సీతారాంతో కలిసి ప్రారంభించారు. విద్యార్థులకు పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమంలో దాతలు, గ్రామపెద్దలు, పాల్గొన్నారు.
- గన్నవరం గ్రామీణం, న్యూస్‌టుడే

పాఠాలు చెప్పిన చిన్నారులు

విద్యార్థులకు ధ్రువపత్రాలు అందిస్తున్న పాఠశాల ప్రతినిధులు

కానూరు, న్యూస్‌టుడే: స్థానిక నారాయణ ఈ టెక్నో పాఠశాలలో స్టూడెంట్ లెడ్ కాన్ఫరెన్స్ కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ఉదయం విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ పాఠ్యాంశాలను తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి పాఠశాల ప్రతినిధులు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఈ ఛాంప్స్ హెడ్ వాణి, క్లస్టర్ ప్రిన్సిపల్ ముత్తారెడ్డి, కోఆర్డినేటర్ ఫాతిమా, ప్రిన్సిపల్ హేమంత్, వైస్ ప్రిన్సిపల్ మాధురి తదితరులు పాల్గొన్నారు.

కంటి ఇబ్బందులపై అప్రమత్తత తప్పనిసరి

తాడిగడప, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలు సమీపిస్తున్న నేపథ్యంలో కంటి సమస్యలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని ఎల్వీ ప్రసాద్ నేత్రవైద్య విజ్ఞాన సంస్థ వైద్యురాలు డాక్టర్ ఆడెలైన్ షోనల స్లాడో సూచించారు. గురువారం ఆస్పత్రి ప్రాంగణంలో విద్యార్థులకు ఉచిత అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..పాఠశాలలో స్మార్టుబోర్డులు చూడడం, అర్ధరాత్రి వరకు చదవడం, మాక్‌టెస్టులు రాయడం, స్క్రీన్‌పై వీడియోలు చూడడం వల్ల కంప్యూటర్ విజన్ సిండ్రోమ్ వంటి నేత్ర సమస్యలు తలెత్తుతాయన్నారు. పరీక్షలు దగ్గర పడుతున్నప్పుడు కంటినొప్పి, తలనొప్పి, సూటిగా చూడడంలో ఇబ్బంది, వంటి లక్షణాలు సీవీసీకి సంకేతాలు కావచ్చన్నారు. ప్రతి 20 నిమిషాలకు, 20 అడుగుల దూరాన్ని 20 సెకన్లు పాటు చూడడం వల్ల కంటికి కాస్త విరామం దొరుకుతుందన్నారు. ఐడ్రాప్స్ వాడడం, సరైన రీతిలో కూర్చోవడం, కాంతి ప్రసరణ సరిగా ఉండేలా చూసుకోవాలని సూచించారు.

కల్తీపాలు విక్రయిస్తే చర్యలు తప్పవు

నమూనాలు తనిఖీ చేస్తున్న అధికారులు

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: కల్తీ పాల వ్యవహారం రాష్ట్ర వ్యాప్తంగా దుమారం రేపుతున్న నేపథ్యంలో ఆహార భద్రత అధికార్లు గురువారం హనుమాన్‌జంక్షన్‌లో తనిఖీలు నిర్వహించారు. వివిధ చోట్ల విడి పాలు విక్రయిస్తున్న సంచార కేంద్రాలను మచిలీపట్నం ఫుడ్ సేఫ్టీ అధికారి గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సందర్శించి పాల నమూనాలను సేకరించారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడేలా కల్తీ పాలు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వినియోగదారులు కూడా కొనుగోలు చేసే పాల నాణ్యతను సరిచూసుకోవాలని సూచించారు.

మల్లవల్లి నిర్వాసితులకు న్యాయం చేయండి

హనుమాన్‌జంక్షన్, న్యూస్‌టుడే: మల్లవల్లి పారిశ్రామికవాడ ఏర్పాటు కోసం భూములిచ్చిన నిర్వాసితులకు న్యాయం చేయాలని జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి చలమలశెట్టి రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు నిర్వాసితులతో కలిసి గురువారం కలెక్టర్ డీకే బాలాజీని కలిసి వినతిపత్రం అందజేశారు. దాదాపు పదేళ్ల నుంచి పరిహారం కోసం నిర్వాసితులు పోరాటం చేస్తున్నారని, ఇప్పటికే పలుమార్లు అధికార్లు అర్జీలు స్వీకరించి, క్షేత్రస్థాయిలో విచారణ చేశారని వివరించారు. గత ప్రభుత్వం నిర్వాసితుల బాధను పూర్తిగా విస్మరించిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంపై వారంతా నమ్మకం పెట్టుకున్నారని, ఈ మేరకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న రమేష్, నిర్వాసితులు

ఎన్‌సీసీ క్యాడెట్లకు సన్మానం

ఎన్‌సీసీ క్యాడెట్లను అభినందిస్తున్న కల్నల్ విజయంత్ శ్రీవాస్తవ్ తదితరులు

కానూరు, న్యూస్‌టుడే : సిద్ధార్థ డీమ్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన ఇంజినీరింగ్ విద్యార్థులు శ్రీవల్లినాయుడు, రూపక్‌దీప్‌లు ప్రతిష్ఠాత్మక జాతీయ స్థాయి రిపబ్లిక్‌డే క్యాంప్, ఎస్ఎన్ఐసీ-పీఎం ర్యాలీ క్యాంప్‌లో పాల్గొని ప్రతిభ చూపారని ఉపకులపతి పి.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం జరిగిన కార్యక్రమంలో 1 ఏఈఎంఈ కాయ్ ఎన్‌సీసీ కమాండర్ ఆఫీసర్ కల్నల్ విజయంత్ శ్రీవాస్తవ హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల నుంచి విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు పాల్గొని సత్తా చాటడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థులను, ప్రోవైస్ ఛాన్సలర్ ఏవీ రత్నప్రసాద్, రిజిస్ట్రార్ రవిచంద్, డీన్ డి.వెంకట్రావు, ఎన్‌సీసీ ఆఫీసర్ శివశంకర్ తదితరులు ఘనంగా సన్మానించారు.

ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి అదృశ్యం

పెనమలూరు, న్యూస్‌టుడే: ప్రైవేటు బ్యాంకు ఉద్యోగి అదృశ్యమైన ఘటన పెనమలూరు పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. తాడిగడపకు చెందిన ఓ యువకుడు ప్రైవేటు బ్యాంకులో ఉద్యోగం చేస్తున్నాడు. బుధవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. ఎంత వెతికినా కనపించకపోవడంతో అతడి తండ్రి గురువారం పెనమలూరు పోలీసులను ఆశ్రయించగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా ఆలయ బ్రహ్మోత్సవాలు

కానూరు, న్యూస్‌టుడే: కానూరులో వేంచేసి ఉన్న శ్రీవేణుగోపాలస్వామి 8వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం హోమాలు, ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ అభివృద్ధి దాత అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, అన్నే శ్రావణ్ దంపతులు ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు.

హోమంలో పాల్గొన్న భక్తులు

విగ్రహాల ప్రతిష్ఠా వేడుకలు నేడు

గన్నవరం గ్రామీణం: స్థానిక శ్రీగాయత్రి అమ్మవారి దేవస్థానంలో దేవతామూర్తుల విగ్రహాల ప్రతిష్ఠా మహోత్సవం శుక్రవారం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు కేవీఆర్ కిశోర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ఆహ్వాన పత్రికలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఆలయంలో ఉదయం 10.09 గంటలకు అభయగణపతిస్వామి, ఏకాంబరేశ్వరస్వామి, లక్ష్మీదేవి, సరస్వతీదేవి, కనకదుర్గ, సుబ్రహ్మణ్యేశ్వరస్వామి, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠ జరుగుతుందన్నారు. మధ్యాహ్నం భక్తులకు అన్నప్రసాద వితరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో రవికుమార్, వెంకటగోపాలకృష్ణ, కృష్ణదీక్షితులు, బాలరాజేశ్వరరావు, సంపత్ కుమార్, మురళీధర్ శర్మ, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

ఆహ్వాన పత్రిక ఆవిష్కరిస్తున్న ఆలయ కమిటీ సభ్యులు

P.V.KRISHNA RAO MEMORIAL
KUMAR
SENIOR SECONDARY SCHOOL
Affiliated to CBSE - 130617
KOTHURU(V), Nuzvid - Vijayawada road, NUZVID.
Cell / Watsapp : 9848336228, 9059917333, 8522031368
We are Building an Exceptional Teaching team...

Position	Classes	Subjects
PRT	1st to Vth	English, Maths, Hindi, EVS, Social Studies
TGT	VI th to Xth	English, Maths, Science, Social, Hindi & Computer Science
PGT	XI th	Physics, Chemistry & Maths & Computer Science
Others : PET's, Co-Teachers, Music, Art, Dance, Front Desk and Pre Primmary Staff		

Why Join in Kumar ?
» Reputed Institute for the past 25 years with good academic record.
» Academic freedom with collaborative culture.
» Continuous professional development.
» Well-structured curriculum and modern infrastructure.
» No Admission Targets & Marketing.
» Competitive Remuneration as per experience and skills.
Attend DEMO Classes, Interview on March 1st, 8th, 15th, 22nd, 29th at School Campus between 9.00 a.m to 5.oo p.m with certificates.
Send your Resume through WATSAPP or MAIL : pvkrmkumarcbse@gmail.com

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
హోమ్ లోన్ సెంటర్-2 (ఆర్ఎసిపిసి-2), డి.నెం.54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520 008.
స్వాధీనత ప్రకటన
APPENDIX IV
[illegible]
తేది : 24-02-2026
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

గుడివాడ

•గుడివాడ •పామర్రు •అవనిగడ్డ

తనిఖీ చేస్తున్న పశు వైద్యాధికారి సాయి మౌనిక

పాల కేంద్రాల తనిఖీ

నాగాయలంక, న్యూస్‌టుడే: రాజమండ్రిలో ఇటీవల కల్తీ పాల మరణ నేపథ్యంలో మండల పశు వైద్యాధికారి సిహెచ్ సాయి మౌనిక గురువారం నాగాయలంకలో విజయ డెయిరీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పాల కేంద్రాలను తనిఖీ చేశారు. పాల సేకరణ అనంతరం తీసుకోవలసిన జాగ్రత్తల గురించి నిర్వాహకులకు సూచనలు చేశారు.

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

అవనిగడ్డ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ క్రియాశీల సభ్యత్వ నమోదు వేగవంతంగా చేయాలని స్థానిక ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ పిలుపు ఇచ్చారు. గురువారం స్థానిక చిన్న కార్ల స్టాండ్, చింతచెట్టు కూడలిలో నమోదు శిబిరాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సభ్యత్వ నమోదు పత్రాన్ని బుద్ధ కృష్ణమూర్తి నమోదు చేసి అందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఇచ్చిన మార్గదర్శకాల్ని అనుసరించి సభ్యత్వ నమోదు నిర్వహించాలని సూచించారు. మండలి వెంకట్రామ్, మత్తి వెంకటేశ్వరరావు, యుగంధర్, వెంకటనాగ ప్రసాద్, బొప్పన భాను, బాలాజీ, వీరబాబు, శ్రీహరి, సింహాద్రి పవన్ తదితరులు పాల్గొన్నారు.

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరు ప్రధాన కూడలిలో జనసేన పార్టీ సభ్యత్వ నమోదు జరిగింది. పార్టీ నేతలు మర్రె గంగయ్య, కోట రాంబాబు, అశోక్‌నాయుడు, కిరణ్‌కుమార్, రత్నకుమార్, సీతారత్నసాయిబాబు, పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా..

గుడివాడ, న్యూస్‌టుడే: జనసేన అధినేత పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తల కుటుంబాల శ్రేయస్సే లక్ష్యంగా పార్టీ సభ్యత్వం తీసుకున్న వారికి ప్రమాద బీమా చేయిస్తున్నారని గుడివాడ జనసేన బాధ్యుడు బూరగడ్డ శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో ఉద్యమి సభ్యత్వం గోడపత్రికను పార్టీ జిల్లా కార్యదర్శి కొదమల గంగాధర్‌తో కలిసి గురువారం ఆవిష్కరించారు. మజ్జి శ్రీనివాస్, ఇంటూరి గజేంద్ర, తారకరామారావు, అడపా బాబి, పంచకర్ల బ్రహ్మయ్య, వేమూరి త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.



అవనిగడ్డలో ఎమ్మెల్యే బుద్ధప్రసాద్, నాయకులు

గుడివాడలో పోస్టర్ ఆవిష్కరణ

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

గుడివాడ: 89775 35999 పామర్రు: 80085 74684 అవనిగడ్డ: 80085 74679

స్పందన: అవనిగడ్డ, న్యూస్‌టుడే: ● అవనిగడ్డ 7వ వార్డు క్లబ్ ఎదురుగా, 3వ వార్డు వాసవీ అమ్మవారి గుడి ఎదురుగా చెత్త పేరుకుపోయి దుర్వాసన కొడుతోందని మేమున్నాం...మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాసరావుకు తెలియజేయగా స్పందించి గురువారం చెత్తను డంపింగ్‌యార్డుకు తరలించారు. ● అవనిగడ్డ మూడో వార్డు గుర్రపు చెరువు ఉత్తరం వైపు వీధి దీపాలు వెలగడం లేదని మేమున్నాం...మీకు తోడుగా ద్వారా పంచాయతీ కార్యదర్శి టి.శ్రీనివాసరావుకు తెలియజేయగా స్పందించి కొత్తవి వేయించారు.

పాడైన స్తంభాలు.. పట్టించుకోని అధికారులు

గుడివాడ, న్యూస్‌టుడే: పట్టణంలోని పలు చోట్ల ఇనుప విద్యుత్తు స్తంభాలు అడుగు భాగం పూర్తిగా పాడై గాలిలో ఊగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పలు మార్లు ఈ సమస్యను అధికారులకు తెలిపినా ఫలితం లేదని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విజయవాడ రోడ్డు ఆనుకుని ఉన్న విద్యుత్తు స్తంభాలపై చాలా దూరాలు, ఇళ్ల సర్వీసులు ఉన్నాయి. పైగా ఈ తీగలు హైటెన్షన్ లైన్లు. నిత్యం ఈ రహదారిలో విజయవాడ ఆర్టీసీ బస్సులు అర గంటకు ఓ సారి వచ్చి పోతూ ఉంటాయి. ఒక వేళ బస్సులపై పడితే ఎంతటి ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. తక్షణమే అధికారులు ఈ విషయంపై స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అడుగు భాగం తుప్పు పట్టి గాలిలో దీపాలు..

భయ్యా వారి వీధిలో..

దుమ్ముతో జనం ఇక్కట్లు

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక నేరెళ్లపాలెం ప్రధాన రహదారిని రెండు దశాబ్దాల క్రితం తారు రోడ్డుగా అభివృద్ధి చేశారు. ఆ తర్వాత మళ్లీ దాని అభివృద్ధి గురించి పాలకులు పట్టించుకోలేదు. గుంతలు పడి అధ్వానంగా మారడంతో ఇటీవల డస్టు, సన్న కంకర వేసి వదిలేశారు. ఎండలకు దుమ్ము లేస్తోందని ప్రజలు వాపోతున్నారు. సీసీ రోడ్డుగా అభివృద్ధి చేయాలని కోరుతున్నారు.

తాతినేని కుటుంబ సభ్యులకు పరామర్శ

మొవ్వ (కూచిపూడి), న్యూస్‌టుడే: మొవ్వలో గురువారం జరిగిన తెదేపా నాయకుడు తాతినేని శివప్రసాదరావు పెద్దకర్మ కార్యక్రమంలో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పాల్గొని కుటుంబ సభ్యులను పరామర్శించారు. రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ లింగమనేని రామలింగేశ్వరరావు, పూర్ణచంద్రరావు, బాబూరావు, బుజ్జి కోటేశ్వరరావు, తులసీదాస్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వ్యక్తిగత పరిశుభ్రతతో ఆరోగ్యం

పామర్రు గ్రామీణం, న్యూస్‌టుడే: వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తే ఆరోగ్యం మన సొంతమవుతుందని తెదేపా జిల్లా అధ్యక్షుడు వీరంకి వెంకట గురుమూర్తి అన్నారు. గురువారం కొమరవోలులో ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా పర్యవేక్షణలో ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆసుపత్రి వారికే ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్ శ్రావణికుమారి, జ్యోతి, మనీష, కృష్ణప్రసాద్ రవిశంకర్, శరత్, లక్ష్మణ్ రోగులను పరీక్షించారు. ఎమ్మెల్యే సోదరుడు వర్ల చైతన్య, జిల్లా ప్రాజెక్టు కమిటీ వైస్ ఛైర్మన్ గణేష్, మండల పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్‌చంద్ర, ఎఎంసీ ఛైర్మన్ శౌరిబాబు, మాజీ సర్పంచి హరిబాబు, పీఏసీఎస్ అధ్యక్షుడు రాజు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

శిబిరంలో తెదేపా జిల్లా అధ్యక్షుడు గురుమూర్తి తదితరులు

అగ్ని ప్రమాద బాధితులకు నిత్యావసరాల అందజేత

గుడివాడ, న్యూస్‌టుడే: గుడివాడ పుల్లలపాడు వంతెన వద్ద వినాయకుని గుడి సమీపంలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో బాధిత ఈడేపల్లి శ్రీదేవి కుటుంబానికి రాధా, రంగా మిత్ర మండలి గురువారం నిత్యావసర సరుకులను అందించారు. మిత్ర మండలి అధ్యక్షుడు వల్లే గిరి, నాయకులు కూరపాటి బాబి, కాటికి దుర్గా ప్రసాద్, పుప్పాల వీరయ్య, బేగ్, వి.అంజనేయులు, జి.బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

చిత్రలేఖనంలో ప్రతిభ

గుడివాడ, న్యూస్‌టుడే: ఈనెల 22న విజయవాడలో స్ఫూర్తి సంస్థ నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో గుడివాడ డా. కేకేఆర్స్ గౌతమ్ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబర్చి విజేతలుగా నిలిచారని పాఠశాల ప్రిన్సిపల్ జ్యోతి తెలిపారు. స్థానిక పాఠశాలలో గురువారం విజేతలను అభినందించారు.

నూరుశాతం పన్నుల వసూలుకు చర్యలు

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: తడి, పొడి చెత్తను ఎప్పటికప్పుడు సంపద సృష్టి కేంద్రాలకు తరలించాలని పులిగడ్డ డివిజన్ పంచాయతీ అధికారి షేక్ రజాఖాన్ పారిశుద్ధ్య కార్మికులకు సూచించారు. గురువారం పులిగడ్డ పంచాయతీ కార్యాలయాన్ని సందర్శించారు. ఇంటి, నీటి పన్ను వసూలు దస్త్రాల్ని పరిశీలించారు. నూరుశాతం పన్నుల వసూలుకు చర్యలు తీసుకోవాలని ఈవో అనితకు చెప్పారు. సంపద సృష్టికేంద్రంలో ఎరువు తయారీ విధానాన్ని పర్యవేక్షించారు. డిప్యూటీ ఎంపీడీవో చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టి కేంద్రాన్ని పరిశీలిస్తున్న అధికారులు

అనుగ్రహ భాషణ చేస్తున్న రామానుజ జీయరుస్వామి

వైభవంగా విమాన శిఖర ప్రతిష్ఠ

అవనిగడ్డ, న్యూస్‌టుడే: స్థానిక నేరెళ్లపాలెంలో సువర్చలా సమేత అభయాంజనేయ స్వామి దేవస్థానంపై నూతన విమాన శిఖర ప్రతిష్ఠ, ఆలయంలో ఉత్సవమూర్తుల దివ్య ప్రతిష్ఠా మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. త్రిదండి చిన్నజీయర్ సంప్రదాయానికి చెందిన రామానుజ జీయరుస్వామి ఈ వేడుక జరిపించారు. పూజలు, హోమాలు శోభాయమానంగా జరిగాయి. పర్వారి దుర్గాప్రసాద్, జాహ్నవి శాంతి కల్యాణం చేశారు. ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు, జనసేన నాయకుడు మండలి వెంకట్రామ్, విశ్వ హిందూ పరిషత్ ప్రముఖులు పాల్గొన్నారు.

తాడంకి (పమిడిముక్కల), న్యూస్‌టుడే: తాడంకిలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో గురువారం శ్రీ పీఠం వ్యవస్థాపకులు పరిపూర్ణానందస్వామి దివ్య యంత్ర స్థాపన, నూతన దేవత విగ్రహాలు, శిఖర ప్రతిష్ఠలు చేశారు. దాతల సహకారంతో నిర్మించిన ఈ ఆలయంలో శ్రీసీతారామచంద్రులు, గణపతి, సుబ్రహ్మణ్యేశ్వరుల విగ్రహాలను శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. అన్నసమారాధన జరిగింది. ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, ఎస్సై శ్రీను, వైసీపీ రాజేంద్రప్రసాద్, సర్పంచి ధనలక్ష్మి, నాయకులు నారాయణరావు, గురుమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

యంత్రాలను ప్రతిష్ఠిస్తున్న పరిపూర్ణానందస్వామి

కోడూరు, న్యూస్‌టుడే: కోడూరులో శ్రీగంగాభవాని ఆలయ వార్షిక పునఃప్రతిష్ఠ మహోత్సవాల్లో గురువారం ధర్మకర్త కోట యుగంధర్ రావు దంపతులు పూజలు చేశారు. సామూహిక కుంకుమ పూజలు నిర్వహించారు.

'పది' విద్యార్థుల సామర్థ్యాల పరిశీలన

వడ్లమన్నాడు (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని వడ్లమన్నాడు జడ్పీ పాఠశాల పదో తరగతి విద్యార్థుల పరీక్షల సన్నద్ధతను గుడివాడ మండల విద్యా కమిటీ గురువారం పరిశీలించింది. 100 రోజుల ప్రణాళికలో భాగంగా గుడివాడ ఎంఈవో బాలాజీ ఆధ్వర్యంలో వివిధ సబ్జెక్ట్ నిపుణులు విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించారు. సుమారు 64 మంది విద్యార్థుల రోజువారీ స్లిప్‌టెస్ట్ పేపర్లను తనిఖీలు చేశారు. వారికి కావాల్సిన మెలకువలను వివరించారు.

ప్రసంగిస్తున్న ట్రస్టు అధికారి గాంధీ

ఆన్‌లైన్ చెల్లింపులపై అప్రమత్తత అవసరం

పామర్రు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయ సమావేశంలో డ్వాక్రా మహిళలకు ఆన్‌లైన్ చెల్లింపులపై గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో ప్రగతి ట్రస్టు సీనియర్ ప్రాజెక్టు ఆఫీసర్ గాంధీ మాట్లాడారు. ఆన్‌లైన్ చెల్లింపులు చేసేటప్పుడు ఓటీపీ, పిన్ నంబరు గోప్యంగా ఉంచుకోవాలన్నారు. ఎంపీడీవో జ్యోతి, ప్రోగ్రాం ఆర్గనైజర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన

నాగాయలంక, న్యూస్‌టుడే: పాఠశాలలో చదువుతో పాటు క్రమశిక్షణను అలవర్చు కోవాలని అవనిగడ్డ సీఐ జి.యువకుమార్ విద్యార్థులకు బోధించారు. గురువారం నాగాయలంక స్కాలర్స్ స్కూల్‌లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ నియమాలు, మాదకద్రవ్య దుర్వినియోగం, సైబర్ నేరాలు, పోక్సో చట్టాలను వివరించారు. ఎస్సై కె.రాజేష్, పాఠశాల అధినేత సునీల్ పట్నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నూతన వస్త్రాలను అందిస్తున్న రాధేశ్యామ్ దంపతులు

స్వామివారి కల్యాణోత్సవాలు ప్రారంభం

కూచిపూడి, న్యూస్‌టుడే: కూచిపూడిలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో గురువారం నుంచి స్వామివారి కల్యాణోత్సవాలు ప్రారంభమయ్యాయి. వారం పాటు జరిగే 263వ వార్షికోత్సవంలో భాగంగా తొలి రోజున ఆలయ శాశ్వత ఉభయదాతలు ప్రవాసాంధ్రులు డా.శర్మ, రోహిణి దంపతుల తరఫున ఆలయ పాలక మండలి సభ్యులు డా. వేదాంతం రాధేశ్యామ్, వెంకటలక్ష్మి దంపతులు అమ్మవారికి, స్వామివారికి నూతన వస్త్రాలను అందజేశారు.

భవన నిర్మాణానికి శంకుస్థాపన

మర్రివాడ (పమిడిముక్కల): మర్రివాడలో ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి సర్పంచి ఫ్రాన్సిస్, తెదేపా గ్రామ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ గురువారం శంకుస్థాపన చేశారు. భవన నిర్మాణం కోసం భూమిని ఇచ్చినందుకు జొన్నవిత్తుల సత్యనారాయణ శర్మ కుటుంబ సభ్యులకు స్థానికులు అభినందనలు తెలిపారు. వైద్యాధికారులు బాలాజీ, ఇందు తదితరులు పాల్గొన్నారు.

శంకుస్థాపనలో ఫ్రాన్సిస్, రాజేంద్రప్రసాద్

క్రీడల్లో రాణిస్తున్న ఎమ్మెల్యే

పామర్రు, న్యూస్‌టుడే: విజయవాడ ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో నిర్వహిస్తున్న ప్రజా ప్రతినిధుల క్రీడా పోటీల్లో పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా ప్రతిభ చాటారు. ఆయన ప్రతి ఆటను చూసి చూపరులు ఆనందించారు.

స్టేడియంలో క్రికెట్‌లో పాల్గొన్న ఎమ్మెల్యే కుమార్‌రాజా

అభయాంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం

రెడ్డిపాలెం (గుడ్లవల్లేరు), న్యూస్‌టుడే: మండలంలోని రెడ్డిపాలెం అభయాంజనేయస్వామి ఆలయం 38వ వార్షికోత్సవాన్ని గురువారం నిర్వహించారు. ప్రసిద్ధ వేమవరం కొండలమ్మతల్లి దేవస్థాన దత్తత ఆలయంలో ఉదయం స్వామివారికి పంచామృతాభిషేకాలు, నాగవల్లి దళాలతో అలంకరణ చేశారు. సాయంత్రం స్వామివారి కల్యాణం, ఊరేగింపు నిర్వహించారు. ఈవో కొండలరావు, ఆలయ ఛైర్మన్ ఈడే మోహన్ పర్యవేక్షించారు.

పబ్లిక్ నోటీసు

నా క్లయింట్లు కృష్ణా జిల్లా మచిలీపట్నం టౌన్ రాజుపేట, డోర్ నెం. 4/239రు కాపురస్తులు తమ్మన వెంకటసూర్యప్రకాశరావు గారి కుమారుడు అయిన 1) తమ్మన కుమార్‌సురేష్, మచిలీపట్నం టౌన్ గొడుగుపేట, డోర్ నెం. 8/211రు కాపురస్తులు కందుకూరి సత్యనారాయణ నగేష్‌బాబు గారి కుమారుడు అయిన 2) కందుకూరి పవన్‌కుమార్, మచిలీపట్నం టౌన్ సుకర్లాబాద్, డోర్ నెం. 18/190-Dరు కాపురస్తులు గాజుల (లేటు) వీరబాలాజీరావు గారి కుమారుడు అయిన గాజుల రమేష్‌బాబు, తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మండలం వాడపల్లి, ద్వారావారివీధి, డోర్ నెం. 5-49రు కాపురస్తులు ద్వారా సత్యనారాయణ గారి కుమారుడు అయిన 4) ద్వారా వెంకటరత్నం, మచిలీపట్నం టౌన్, గొడుగుపేట డోర్ నెం. 8/127రు కాపురస్తులు దింటకుర్తి వెంకటసుబ్రహ్మణ్యగుప్తా గారి కుమారుడు అయిన 5) దింటకుర్తి సురేష్, తెలంగాణ రాష్ట్రం తెల్లాపూర్, ఆకృతి ఎస్టా, బ్లాక్-C, ఫ్లాట్ నెం. 306రు కాపురస్తులు పుట్టి రమేష్ గారి కుమారుడు అయిన 6) పుట్టి యుగేంద్రనాధ్ గార్ల సంజాయిషీ మేర ఇచ్చు ప్రకటన ఏమనగా...

నా క్లయింట్లు ఈ దిగువ షెడ్యూలు దాఖలా దఖలు ఆస్తిని తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ నందు గల శ్రీనగర్ కాలనీ, డోర్ నెం. 8-3-1100/6/101రు కాపురస్తులు కొత్తపల్లి వెంకటేశ్వరరావు గారి కుమార్తె అయిన వెంకటసాయిలాస్య కొత్తపల్లి గారి వద్ద నుండి కొనుగోలు చేయు నిమిత్తమై అగ్రిమెంటు పొందియున్నారు. సదరు ఆస్తి వెంకటసాయిలాస్య కొత్తపల్లి గార్కి వీరి తల్లి గారైన కొత్తపల్లి హిమబిందు గారు ది. 25-01-2018వ తేదీన దఖలు పర్చి దఖలు దస్తావేజు వ్రాయించి మొవ్వ స॥రి॥వారి ఆఫీసులో 1వ పుస్తకం, 2018 సం॥పు 161వ నెంబరుగా రిజిస్టరు అయిన దఖలు దస్తావేజు రీత్యా సంక్రమింపజేసిన య. 0.51 సెంట్లు శేరి మాగాణి భూమిని రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్ బందరు D.Dis.B1.792/2018రుగా Dt. 09-08-2018 ల్యాండ్ కన్వర్షన్ పొందిన ముసాయిదా దాఖలా య. 0.47 సెంట్లు లేదా చ॥గ॥ 2200లు ఖాళీ నివేశన స్థలముపై ఎవరికైనా ఏవిధమైన వారసత్వపు హక్కులు గానీ, క్రయవిక్రయాలు గానీ, కోర్టు తగాయిదాలు గానీ, తనఖాలు గానీ ఇతరత్రా ఏవిధమైన అభ్యంతరములు గానీ వున్నయెడల ఈ ప్రకటన తేదీ నుండి 7 రోజులలోపు వ్రాతపూర్వక ఆధారములతో తెలుపగలరు. అట్లు రానియెడల సదరు ఈ దిగువ షెడ్యూలు దాఖలా దఖలు ఆస్తిని ఏవిధమైన వివాదం లేని ఆస్తిగా పరిగణించి నా క్లయింట్లు రిజిస్ట్రేషన్ పొందగలరు. దర్మిలా వచ్చు అభ్యంతరములు చెల్లనేరవు మరియు నా క్లయింట్లను బైండు చేయజాలవు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

దఖలు ఆస్తి షెడ్యూలు: కృష్ణా జిల్లా, మొవ్వ సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా మొవ్వ మండలం, నిడుమోలు గ్రామ రెవెన్యూ ఏరియాలో చేరియున్నటువంటిన్నీ నిడుమోలు గ్రామ పంచాయితీ ఏరియాలో ఉన్నట్టిన్నీ ఆస్తి వివరం

గ్రామము	దస్తావేజు దాఖలా రీ సర్వే నెం.	సబ్ డివిజన్ దాఖలా రీ సర్వే నెం.	పూరా విస్తీర్ణం
నిడుమోలు	758-3	758-3-బి-1	య. 0-33ట్లు
నిడుమోలు	758-4	758-4-ఎ-2	య. 0-07ట్లు
నిడుమోలు	758-4	758-4-బి	య. 0-07ట్లు
		వెరశి	య. 0-47సెంట్లు

లేక చ.గ. 2200లు ఖాళీ నివేశన స్థలమునకు **హద్దులు. తూర్పు:** కోడె అరుణకుమారి గారి భూమి, **దక్షిణం:** సుంకర నాగేంద్ర కిషోర్ గారి భూమి, **పడమర:** దేవభక్తుని సుధాకర్ గారి భూమి, **ఉత్తరం:** విజయవాడ టు మచిలీపట్నం రోడ్డు మార్జిన్.

K.V.సత్యలోకేష్, న్యాయవాది, సెల్: 95732 73473

మచిలీపట్నం, ది. 26-02-2026

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: పులిగడ్డలోని ఆరోగ్య ఉపకేంద్రం వద్ద జరిగిన వైద్య శిబిరంలో డాక్టర్ రియాజ్, పీహెచ్ఎన్ ప్రమీలారాణి, ఏఎన్ఎం సునీత, 104 డీఈవో పి.స్వాతి, భ్రమరాంబ, నిర్మల, సుబ్బమ్మ సేవలు అందించారు.

పామర్రు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని ఏపీ క్రైస్తవ

అ వీ ఇ వీ

సంక్షేమ సంఘం అధ్యక్షుడు సాల్మన్ అన్నారు. గురువారం విజన్ లైఫ్ సెంటరులో ఆరోగ్య సూత్రాలపై అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. షాలేము రాజు, శామ్యూల్, చంటిబాబు, ఆదాం, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: లంకపల్లిలోని సచివాలయ సమీపంలో మండల పరిషత్తు నిధులు రూ.1.20 లక్షలతో ఐఎం2 పంపు ఏర్పాటు పనులను సర్పంచి రత్నకుమారి గురువారం ప్రారంభించారు. ఉపసర్పంచి నాగేశ్వరరావు, రమేష్, మాజీ సర్పంచి వెంకటేశ్వరరావు, స్వరూపరావు తదితరులు పాల్గొన్నారు.

అవనిగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: మోదుమూడిలో రెండేళ్లుగా ఖాళీగా ఉన్న 21వ చౌకధరల దుకాణాన్ని గురువారం ఏఎంసీ ఛైర్మన్ కొల్లూరి వెంకటేశ్వరరావు ప్రారంభించారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

పెదపారుపూడి బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 3640), మెయిన్ రోడ్డు, పెదపారుపూడి, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521263. Email id: iob3640@iob.in, Mob : 8925953640 / 9848811322

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు మరియు చిరునామా: శ్రీ కోఫూరి ఠాగూర్ కుమార్ (ఋణగ్రహీత & తనఖాదారు), తండ్రి : శ్రీ కె. మధుసూదనరావు, డి.నెం. 4/4, పాత ఆర్.ఎస్.నెం.203/1, కొత్త ఆర్.ఎస్.నెం.203/8, పెదపారుపూడి, కృష్ణాజిల్లా, పిన్ - 521263.

NPA తేది. 02.12.2022, డిమాండ్ నోటీసు తేది : 21.12.2022, ఎక్నాలెడ్జ్‌మెంట్ డిమాండ్ నోటీసు తేది : 21.12.2022

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.21.12.2022 నాటికి రూ.12,06,337/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 02-03-2023, స్వాధీనత నోటీసు పేపరు ప్రచురణ తేది: 07.03.2023

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: రూ.12,24,527/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఆంధ్రప్రదేశ్ - 521263, కృష్ణాజిల్లా, పెదపారుపూడి గ్రామం & మండలం, ఆర్.ఎస్.నెం.203/1, కొత్త ఎస్.నెం.203/8, డి.నెం.4/4లోని 123 చ॥గ॥ల విస్తీర్ణంతో గల నివాస ఇల్లు యావత్తు ఆస్తి. హద్దులు: తూర్పు : శ్రీరంగం శ్రీనివాస చక్రవర్తి గారి ఆస్తి - 46", దక్షిణం: పంచాయితీ బజారు - 24", పడమర : పాలడుగు చంద్రశేఖరరావు గారి స్థలం - 46", ఉత్తరం: గోగినేని మధుసూదనరావు గారి స్థలం మరియు ఉమ్మడి బజారు - 24". అన్నీ ఈజిమెంట్ హక్కులతో కలదు.

రిజర్వుధర: రూ.8,82,000/- ధరావత్తు ధర : రూ.88,200/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

వేలం తేది మరియు సమయం: తేది.16-03-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 16-03-2026, మధ్యాహ్నం 2.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.27-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:27-02-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.16-03-2026, మ॥ 2.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : URL: https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, పెదపారుపూడి బ్రాంచ్, మెయిన్ రోడ్డు, పెదపారుపూడి గ్రామం & మండలం, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521263. ఫోన్ నెం.: 9848811322 / 8925953640 & Email id: iob3640@iob.in లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 25-02-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

గుడివాడ బ్రాంచి, డి.నెం.9/292, గౌరిశంకరపురం, ఎల్‌కెహెచ్ బాబా గుడి దగ్గర, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. ఫోన్: 8925951282, E-mail: iob1282@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుడివాడ బ్రాంచ్ (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేది:05-02-2026 నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము రూ.6,41,961.54/- (అక్షరాల ఆరు లక్షల నలభై ఒక్క వేల తొమ్మిది వందల అరవై ఒక్క రూపాయల యాభై నాలుగు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుడివాడ బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది" పద్ధతి పై తేది.16-03-2026న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచింపటమైనది.

సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 (2002 యొక్క నెం.54) క్రింద బ్యాంకుకు తనఖా పెట్టిన స్థిరాస్తుల అమ్మకము. ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను "ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది" అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ https://baanknet.com నందు గల ఇ-వేలం ప్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత/తనఖాదారు పేరు మరియు చిరునామా: 1. శ్రీమతి సూరపనేని కనక దుర్గా రాణి, భర్త: శ్రీ ఎస్. అజయ్ కుమార్ (లేటు), డి.నెం.10/154-బి5-2, బాలాజీ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.5/ఇ, రాజేంద్ర నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా - 521301 (ఋణగ్రహీత మరియు తనఖాదారు). కరెస్పాండెంట్ చిరునామా: శ్రీమతి సూరపనేని కనక దుర్గా రాణి, భర్త : శ్రీ ఎస్. అజయ్ కుమార్ (లేటు), దోసపాడు గ్రామం, పెద్దపారపూడి మండలం, కృష్ణాజిల్లా - 521321 (ఋణగ్రహీత మరియు తనఖాదారు). 2. లేటు శ్రీ సూరపనేని అజయ్ కుమార్, తండ్రి : భాస్కరరావు గారి లీగల్ వారసులు, డి.నెం.10/154-బి5-2, బాలాజీ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.5/ఇ, రాజేంద్ర నగర్, గుడివాడ, కృష్ణాజిల్లా - 521301 (ఋణగ్రహీత యొక్క లీగల్ వారసులు).

NPA తేది. 30.11.2020 డిమాండ్ నోటీసు తేది : 19.04.2021

డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.18-04-2021 నాటికి రూ.5,37,519/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్వాధీనత నోటీసు తేది: 14.06.2022.

స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.14-06-2022 నాటికి రూ.6,16,529/- + తదుపరి వడ్డీ, కాస్ట్స్, ఇతర ఖర్చులు.

స్థిరాస్తి వివరములు: ఐటమ్ నెం.1: గుడివాడ, వలివర్తిపాడు గ్రామం, 10వ వార్డు, డి.నెం.10/154-బి5-1, 10/154-బి5-2, ఆర్.ఎస్.నెం.220/2ఎ వద్ద 1104 చ॥గ॥ల మొత్తంలో 25 చ॥గ॥ల అవిభాజ్యపు వాటా విస్తీర్ణంతో గల యావత్తు ఆస్తి గుడివాడ ఎస్ఆర్ఓ యొక్క డీడ్ నెం.2030/2010 ప్రకారం శ్రీమతి సూరపనేని కనక దుర్గా రాణి, భర్త : అజయ్ కుమార్ (లేటు) గారి పేరున కలదు. ఆస్తికి హద్దులు: తూర్పు: బయ్యా మోహనరావు గారికి చెందిన ఇల్లు మరియు ఇంటి స్థలం, దక్షిణం : గుడివాడ మున్సిపాలిటీకి చెందిన రిజర్వుడు స్థలం, పడమర : తుమ్మల గోపిచంద్ గారికి చెందిన స్థలం, ఉత్తరం : గుడివాడ మున్సిపాలిటీకి చెందిన స్థలం. ఐటమ్ నెం.2: గుడివాడ, వలివర్తిపాడు గ్రామం, 10వ వార్డు, ఆర్.ఎస్.నెం.220/2ఎ, డి.నెం.10/154-బి5-1, 10/154-బి5-2 లోని బాలాజీ రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ యొక్క 5వ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.5ఇ యావత్తు ఆస్తి గుడివాడ ఎస్ఆర్ఓ, గుడివాడ యొక్క డీడ్ నెం.2030/2010 ప్రకారం శ్రీమతి సూరపనేని కనక దుర్గా రాణి, భర్త : అజయ్ కుమార్ (లేటు) గారి పేరున కలదు. ఆస్తికి హద్దులు: తూర్పు: బాల్కనీ, దక్షిణం : ఓపెన్ టు స్కై కొంతమేర, బాల్కనీ, పడమర : ఓపెన్ టు స్కై, ఉత్తరం : ఓపెన్ టు స్కై.

రిజర్వుధర: రూ.19,80,000/-, ధరావత్తు ధర : రూ.1,98,000/-, బిడ్ పెంపుదల మొత్తం: రూ.25,000/-

ఇ-వేలం తేది మరియు సమయం: తేది.16-03-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు మరియు https://baanknet.com ప్లాట్‌ఫాం నందు వేలం పూర్తి అయ్యే వరకు ప్రతి 10 ని॥లకు ఒక సారి ఆటోటైమ్ ఎక్స్‌టెన్షన్ ఉండును.

ధరావత్తు చెల్లించువిధానం : ఆసక్తి గల బిడ్డర్లు / కొనుగోలుదారులు వారి మొబైల్ నెంబర్ మరియు ఇ-మెయిల్ ఐడి ఉపయోగించి https://baanknet.com పోర్టల్ నందు నమోదు చేసుకొనవలెను. తదుపరి అవసరమైన కెవైసి పత్రాలను అప్‌లోడ్ చేయవలసిందిగా కోరడమైనది. కెవైసి పత్రాలను ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ ధృవీకరించిన తర్వాత (2 పని రోజులు పట్టవచ్చు), ఆసక్తి గల బిడ్డర్లు/ కొనుగోలుదారులు సదరు గ్లోబల్ ధరావత్తు వాలెట్ ఖాతా నందు ఆన్‌లైన్ విధానం ద్వారా ధరావత్తు మొత్తాన్ని 16-03-2026, మధ్యాహ్నం 02.00 గంటలలోపు బదిలీ చేయవలెను. ఆసక్తి గల బిడ్డర్లు చెల్లుబాటు అయ్యే ఇ-మెయిల్ చిరునామాను కలిగి ఉండవలెను మరియు పైన పేర్కొన్న సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ నందు లాగిన్ అవ్వడం ద్వారా వారి పేరు / ఖాతాను నమోదు చేసుకొనవలెను.

బ్యాంకుకు తెలిసిఉన్నంత వరకు ఎలాంటి జంఝాటములు (ఎన్‌కంబరెన్స్) : లేదు

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : ముందుగా బ్యాంకు వారి అనుమతి తీసుకొని బ్యాంకు పనివేళలలో తేది.02-03-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ సమర్పించుట: తేది:02-03-2026 నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో కలిపి బిడ్స్ దాఖలు చేయు చివరి తేది.16-03-2026, మ॥ 02.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ టాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్స్ మొదలగునవి) పాల్గొనదలిచిన బిడ్డర్ల ద్వారా నిర్ధారించబడాలి. సఫలీకృతులైన బిడ్డరుదారులే భరించాలి.

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం, సర్వీస్ ప్రొవైడర్ యొక్క వెబ్‌సైట్ : https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ : www.iob.in మరిన్ని వివరముల కొరకు : బ్రాంచి మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, గుడివాడ బ్రాంచి, డి.నెం.9/292, గౌరిశంకరపురం, ఎల్‌కెహెచ్ బాబా గుడి దగ్గర, గుడివాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521301. ఫోన్ : 8925951282. బ్రాంచి మేనేజర్ : 7708698222. లేదా సర్వీస్ ప్రొవైడర్ : M/s. Bank Asset Auction Network, రిజిష్టర్డు ఆఫీస్ : యూనిట్ -1, 3వ ఫ్లోర్, VIOS కమర్షియల్ టవర్, వడాలా ట్రక్ టెర్మినల్ దగ్గర, వడాలా ఈస్ట్, ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com (Website: https://baanknet.com) (సంప్రదించవలసిన నెం.: 8291220220, హెల్ప్ డెస్క్ పనిచేయు సమయం : ఉ॥ 8.00 గం॥ల నుండి రా॥ 8.00 గం॥ల వరకు) వారిని సంప్రదించగలరు.

తేది : 26-02-2026, ప్రదేశం : గుడివాడ సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

పెట్టుబడుల్లో నిలకడ ఉండాలి

'ఫండ్లలో పెట్టుబడులు పెట్టినప్పుడు గతంలో ఇచ్చిన రాబడులను చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు మన జీవితంలో చేసే అతి ఖరీదైన ఫండ్‌గా మిగిలిపోతుంది. రాబడి వెంట పరుగులు తీయడం బాగానే ఉన్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. నిలకడగా పెట్టుబడులు పెట్టడం విసుగు తెప్పించేలా ఉన్నా, అది ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.' అని సూచిస్తున్నారు ఎడిల్‌వైజ్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈఓ రాధికా గుప్తా. ఫండ్ల పెట్టుబడుల తీరుపై పలు సూచనలు చేశారు. అవేమిటంటే..

మార్కెట్లలో వచ్చే దిద్దుబాట్లు బోర్డు ఎగ్జామ్స్ లాంటివి. అవి కొంత కష్టంగానే అనిపిస్తాయి. కానీ, అద్భుతమైన గురువుల్లా పనిచేస్తాయి. మనకు పెట్టుబడుల విధానాన్ని నేర్పుతుంటాయి. రిటెయిల్ మదుపరులు ఈ విషయంలో పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

వ్యక్తిగత పెట్టుబడి ప్రణాళిక: ముందుగా మీ ఆర్థిక పరిస్థితి అవసరాలను అంచనా వేసుకొని, ఒక ప్రణాళికను రాసుకోండి. ఇందులో ప్రధానంగా నాలుగు అంశాలు ఉండాలి. 1) ఆదాయం-ఖర్చులు
2) ప్రస్తుత పెట్టుబడులు-అప్పులు
3) భవిష్యత్తు లక్ష్యాలు, వాటికి పట్టే సమయం
4) నష్టభయం భరించే సామర్థ్యం.

తొందరపాటు తగదు: షేర్లలో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు పోర్ట్‌ఫోలియోను నిర్మించాలా? వెండి కొనాలా? పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) వైపు వెళ్లాలా? అని తొందరపడి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవద్దు. మార్కెట్లలో మీరు పూర్తిగా నిలదొక్కుకునే వరకూ ఈ నిర్ణయాలన్నింటినీ వాయిదా వేసుకోండి.

అవగాహన పెంచుకోండి: చాలా మంది కనీస ఆర్థిక అవగాహన లేకుండా ఫండ్లు కొనుగోలు చేయాలనుకుంటారు. ఈత రాకుండా నీటిలో దూకడం ఎలాంటిదో ఇదీ అలాంటిదే. ముందుగా పెట్టుబడుల విషయంలో ప్రాథమిక విషయాలు నేర్చుకోండి.

నిపుణుల సలహాలు తీసుకోండి: మీ వ్యక్తిగత పెట్టుబడి ప్రణాళికతో మంచి వ్యక్తిగత ఆర్థిక నిపుణుడిని సంప్రదించండి. అవసరమైతే పలువురితో మాట్లాడి, మీకు తగిన, సౌకర్యంగా అనిపించే వ్యక్తిని ఎంచుకోండి.

ఇప్పుడే ప్రారంభించండి: ఇంకా పెట్టుబడులు ప్రారంభించని వారికి ఇదే సరైన సమయం. ఇప్పటికే మొదలుపెట్టి, తప్పులు చేసి ఉంటే, ఆందోళన చెందకండి. 2008 ఆర్థిక సంక్షోభం కూడా కొందరు మేధావులు చేసిన తప్పుల వల్లే వచ్చింది. మీరూ కొన్ని తప్పులు చేయొచ్చు. వాటి నుంచి పాఠాలు నేర్చుకొని, ముందుకు సాగండి.

భయాందోళనలు వద్దు: మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పుడు భయంతో నిర్ణయాలు తీసుకోవద్దు. గత నెలరోజులుగా ఈక్విటీలు, డెట్, కమొడిటీ మార్కెట్ల కదలికలు మదుపరుల సహనానికి పెద్ద పరీక్షగా నిలిచాయి. ఇలాంటి తుపాను సమయంలో అనవసర వార్తలకు దూరంగా ఉండండి. ముందుగా ఆస్తుల కేటాయింపు విషయాన్ని చూడండి. ఆందోళనతో తీసుకునే చర్యలు నష్టాన్ని మిగులుస్తాయి.

సిరి

siri@eenadu.net

బ్యాంకు ఖాతా ఫ్రీజ్ అయ్యిందా?

రాత్రికి రాత్రే బ్యాంకు ఖాతా బ్లాక్ (ఫ్రీజ్) అయ్యిందనుకోండి. మీ ఆర్థిక లావాదేవీలు పూర్తిగా స్తంభించిపోతాయి. అప్పుడు ఆందోళన సహజం. అసలు ఖాతా ఎందుకు ఆగిపోయిందో తెలుసుకుంటే, దాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవడం చాలా సులభం.

ప్రధానంగా మూడు కారణాల వల్ల ఖాతాలను బ్యాంకులు నిలిపివేస్తుంటాయి. మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి (కేవైసీ) పెండింగ్‌లో ఉండటం, అనుమానాస్పద లావాదేవీలు, చట్టపరమైన ఆదేశాలు, తదితరాలు ఇందుకు కారణం కావచ్చు. సమస్యను బట్టి పరిష్కారం ఉంటుంది.

ముందుగా మీ బ్యాంకు మొబైల్ యాప్ లేదా నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌ను పరిశీలించండి. అందులో మీ ఖాతాను నిలిపివేయడానికి కారణాలను పేర్కొంటుంది. ఒకవేళ విషయం స్పష్టంగా తెలియకపోతే, బ్యాంకు వినియోగదారుల సేవా కేంద్రానికి ఫోన్ చేయండి. దగ్గర్లో ఉన్న బ్యాంకు శాఖను సంప్రదించండి. ఖాతా ఎందుకు నిలిపివేయబడిందో విషయాన్ని బ్యాంకులు విభాగాల వారీగా నమోదు చేస్తాయి. కాబట్టి, కేవలం సాంకేతిక సమస్యలాంటి సాధారణ సమాధానంతో సరిపెట్టుకోవద్దు. సరైన కారణం తెలుసుకుంటే అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు వీలవుతుంది.

కేవైసీ సమస్య: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిబంధనల ప్రకారం మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి (కేవైసీ) పత్రాలు సరిగా లేకపోతే, ఖాతాలను బ్యాంకులు నిలిపివేస్తాయి. పాన్-ఆధార్ అనుసంధానం చేయకపోవడం, ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉండటం, మారిన చిరునామా, ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేయకపోవడం వీడియో లేదా సెల్ఫీ వెరిఫికేషన్ అసంపూర్తిగా ఉండటం దీనికి ప్రధాన కారణాలు. నిబంధనల ప్రకారం, ఎంత పాత ఖాతాలనైనా బ్యాంకులు నిలిపివేసే అవకాశం ఉంది.

పరిష్కారం: కేవైసీ సమస్య ఉంటే, ఏ పత్రాలు అవసరమో బ్యాంకు ద్వారా తెలుసుకోండి. వారు అడిగిన పత్రాలను సమర్పించి, రసీదు తీసుకోండి. పత్రాలు ఆమోదించిన తర్వాత 2 నుంచి 5 పనిదినాల్లో ఖాతా పునరుద్ధరణ జరుగుతుంది.

లావాదేవీల్లో అనుమానం: గత లావాదేవీల సరళికి విరుద్ధంగా.. అకస్మాత్తుగా భారీ మొత్తంలో నగదు ఖాతాలో జమ కావడం, పదేపదే అధిక విలువగల బదిలీలు జరగడం వంటివి అనుమానాస్పద లావాదేవీలుగా పరిగణించి ఖాతాను బ్లాక్ చేస్తారు. ఫ్రీలాన్సర్లు, ట్రేడర్లు, చిన్న వ్యాపార యజమానులు తరచూ ఈ సమస్యను ఎదుర్కొంటారు.

పరిష్కారం: ఇలాంటి సందర్భాల్లో వెంటనే స్పందించి, నిధుల మూలాన్ని, ఉద్దేశాన్ని స్పష్టంగా బ్యాంకుకు తెలియజేయాలి. ఇన్వాయిస్‌లు, సేల్ డీడ్‌లు, శాలరీ స్లిప్పుల వంటి ఆధారాలను సమర్పించాలి. బ్యాంకులు మీ లావాదేవీల పట్ల స్పష్టతను కోరుకుంటాయి. కాబట్టి, అస్పష్టమైన సమాధానాలు ఇవ్వడం లేదా జాప్యం చేయడం వల్ల ఖాతా నిలిపివేత మరింత కాలం కొనసాగొచ్చు.

చట్టపరమైన ఆదేశాలు: ఆదాయపు పన్ను నోటీసు, కోర్టు ఆదేశాలు లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆర్డర్ కారణంగా ఖాతా బ్లాకయితే, బ్యాంకు దానంతట అదే ఆంక్షలను తొలగించలేదు. ఖాతాలోని మొత్తం బ్యాలెన్స్‌ను లేదా కొంత మొత్తాన్ని మాత్రమే (ఉదాహరణకు, రికవరీ చేయాల్సిన మొత్తం) బ్లాక్ చేశారా అనేది చూసుకోండి. చాలాసార్లు వివాదాస్పద భాగాన్ని మాత్రమే ఫ్రీజ్ చేస్తారు. సంబంధిత అధికారుల నుంచి అనుమతి వచ్చాకే బ్యాంకు మీ ఖాతాను పునరుద్ధరిస్తుంది. ఇది కొంత సమయం తీసుకుంటుంది.

ఏం చేయాలి?

మీ ప్రాథమిక ఖాతా బ్లాక్ అయినప్పుడు, ప్రత్యామ్నాయంగా మీకున్న రెండో ఖాతాను ఉపయోగించండి.

- తాత్కాలికంగా మీ వేతనాన్ని వేరే ఖాతాకు బదిలీ చేయమని మీ సంస్థను కోరండి
- మీరు మరో ఖాతాను తెరవడానికి లేదా నిర్వహించేందుకు అనుమతి ఉందో లేదో బ్యాంకును అడిగి తెలుసుకోండి.
- అన్ని నిబంధనలనూ పూర్తి చేసినప్పటికీ, బ్యాంకు ఖాతాను నిర్ణీత గడువు లోపు పునరుద్ధరించకపోతే, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి. అవసరాన్ని బట్టి, బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించాలి.

చాలా సందర్భాల్లో ఖాతా ఫ్రీజ్ కావడం అనేది నిబంధనలలో భాగమే కానీ, శిక్ష కాదు. సరైన కారణాన్ని గుర్తించి, కచ్చితమైన సమాచారాన్ని అందిస్తే.. ఖాతా వేగంగానే అందుబాటులోకి వస్తుంది.

కొత్త పథకం

చిన్న కంపెనీల్లో

దేశంలోని చిన్న కంపెనీలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా, దీర్ఘకాలంలో సంపదను సృష్టించే లక్ష్యంతో అబాకస్ స్మాల్ క్యాప్ ఫండ్ అందుబాటులోకి వచ్చింది. బలమైన వ్యాపార నమూనా ఉండి, భవిష్యత్తులో మల్టీ-బ్యాగర్లుగా మారే సామర్థ్యం ఉన్నప్పటికీ మార్కెట్లో ఇంకా గుర్తింపు పొందని చిన్న కంపెనీలను ఎంచుకొని, ఇది మదుపు చేస్తుంది. సమర్థమైన యాజమాన్యం, లాభాలను ఆర్జించే సామర్థ్యం, మంచి ధరలలో లభించే షేర్లను మాత్రమే ఇది ఎంచుకుంటుంది. కేవలం వేగంగా పెరగడమే కాకుండా, మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకోగల కంపెనీలపై దృష్టి పెడుతుంది. ప్రధానంగా ఎలక్ట్రానిక్స్ తయారీ, డిఫెన్స్, సెమీకండక్టర్, ట్రావెల్ వంటి రంగాలకు ప్రాధాన్యం ఇస్తుంది. మార్చి 12 వరకూ ఎన్ఎఫ్ఓ కొనసాగుతుంది. కనీస పెట్టుబడి రూ.500. స్మాల్ క్యాప్ షేర్లలో సహజంగానే నష్టభయం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ పెరిగేటప్పుడు ఎంత వేగంగా లాభాల్లోకి వస్తాయో.. పడిపోయేప్పుడు అంతే వేగంగా నష్టాల్లోకి వెళ్లిపోతాయి. కాబట్టి, దీన్ని తట్టుకునే వారికే ఇవి నప్పుతాయి. అదే సమయంలో అధిక రాబడికీ వీలుంటుంది. కనీసం 7 ఏళ్లకు మించి మదుపు చేయాలని అనుకున్నప్పుడే ఇలాంటి ఫండ్లను పరిశీలించాలి.

ప్రమాదంలో ఆర్థిక రక్ష

దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్... 'యాక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్' పేరుతో వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీని ప్రమాదవశాత్తూ మరణం, శాశ్వత పూర్తి వైకల్యం సంభవించినప్పుడు పాలసీదారులకు ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. ప్రమాదం వల్ల ఆసుపత్రిలో చేరినప్పుడు అయ్యే వైద్య ఖర్చులను చెల్లిస్తుంది. అనుకోని ప్రమాదాల సమయంలో వ్యక్తుల రుణ భారాన్ని తగ్గించేందుకు ఈఎంఐ ప్రొటెక్షన్, లోన్ షీల్డ్ వంటి ఆప్షనల్ కవర్‌లూ ఇందులో ఉన్నాయి. పిల్లల భవిష్యత్తు (చదువులు, పెళ్లి) ఖర్చులకూ ఇది ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. ఈ పాలసీని వ్యక్తిగతంగానూ, జీవిత భాగస్వామి, పిల్లలతో కలిసి తీసుకోవచ్చు. 1-5 ఏళ్ల కాలపరిమితో అందుబాటులో ఉంది. ఉద్యోగులకు ప్రీమియంలో ప్రత్యేక రాయితీ ఉంటుంది.

వైవిధ్యంగా ఉండేలా

ఈక్విటీలు, డెట్, బంగారం/వెండి, రీట్స్ ఇలా వివిధ తరహా పెట్టుబడుల్లో వైవిధ్యంగా మదుపు చేసే వినూత్నమైన పథకం.. క్యాపిటల్ మల్టీ అసెట్ అలకేషన్ ఫండ్ అందుబాటులోకి వచ్చింది. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు నష్టభయం తగ్గుతుంది. స్థిరమైన రాబడి వచ్చే అవకాశమూ ఉంటుంది. క్వాంటిటేటివ్ మోడల్స్‌పై ఆధారపడి ఈ ఫండ్ పెట్టుబడి వ్యూహం ఆధారపడి ఉంటుంది. మార్కెట్ పరిస్థితులను బట్టి, ఏ అసెట్ క్లాస్‌లలో ఎంత పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకుంటుంది. కనీసం రూ.5,000 (సిప్ రూ.1,000)తో మదుపు ప్రారంభించవచ్చు. ఎన్ఎఫ్ఓ మార్చి 9 వరకూ అందుబాటులో ఉంటుంది. కనీసం 3-5 ఏళ్లపాటు పెట్టుబడి కొనసాగించే వారికి ఇది అనుకూలం.

సుబ్రమణి దొరికితేనే.. కేసు కొలిక్కి!

నేడు లొంగిపోనున్నట్లు సంకేతాలు ★ ఇంకా దొరకని ఆకాశ్ జాడ

ఈనాడు - అమరావతి: కీలక సూత్రధారిగా భావిస్తున్న సుబ్రమణి రాజా వెంకట్ (ఏ5) దొరికితేనే అద్దె ఖాతాల కేసు ముందుకు కదులుతుంది. ఇప్పటికే విజయవాడ సైబర్ పోలీసుల ప్రత్యేక బృందం. చెన్నైలోని తిరువొత్తియూర్‌లో నిందితుడి ఇంటికెళ్లింది. అతని కుటుంబ సభ్యులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. యనమలకుదురులో ప్రధాన నిందితులను పోలీసులు అరెస్టు చేయగానే.. చెన్నైలో అజ్ఞాతంలోకి వెళ్లాడు. నిందితుడిని తీసుకుని తాము శుక్రవారం విజయవాడ వస్తామని అతని న్యాయవాది.. పోలీసులకు చెప్పాడు. ఈమేరకు నిందితుడు వస్తే.. అరెస్టు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

అన్ని వేళ్లూ అతడివైపే..: ఇప్పటి వరకు అరెస్టయిన నిందితులను పోలీసులు మూడు రోజులు కస్టడీకి తీసుకుని విచారించినా వీరు కీలక అంశాలను వెల్లడించలేదు. తాము కేవలం పాత్రధారులమనీ.. చెన్నై నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నడుచుకున్నామని రవికుమార్, స్టీవెన్‌లు చెప్పారు. ఈనేపథ్యంలో ఏ5 కీలకంగా మారాడు. సుబ్రమణి, మరో సూత్రధారుడు ఆకాశ్ కూడా దొరికితే కీలక అంశాలు తేలే వీలుంది. ఇప్పటి వరకు సాగిన దర్యాప్తులో అసలు సూత్రధారులు, వారి పాత్ర వెలుగుచూడలేదు.

ఆ ఖాతాల నుంచి ఎక్కడికి?: చెన్నై వెళ్లిన విజయవాడ పోలీసులకు ఆకాశ్ జాడ తెలియలేదు. వీరి వెనుక ఇంకా ఎందరున్నారు? వారు ఈ ఖాతాలను ఏయే నేరాల లావాదేవీలకు వాడారనేది పరారీలోని నిందితులు దొరికితేనే తెలుస్తుంది. విజయవాడ నుంచి ఏ1, ఏ2 నిర్వహించిన నగదు బదిలీ అంతిమంగా ఎవరి ఖాతాలకు వెళ్లాయన్నది తమిళనాడుకు చెందిన 113 ఖాతాల వివరాలు వస్తేనే బయటపడుతుంది. వీరు ఈ ఖాతాలను దేశంలోనే ఉన్న పైఅంచెలో ఉన్న వారికి ఇచ్చారా? దేశం దాటించారా? అనేది తేలాల్సి ఉంది. తమిళనాడులో ఉన్న ఈ బ్యాంకుల జోనల్ కార్యాలయాలకు పోలీసులు లేఖలు రాశారు. వివరాలు వస్తే.. గొలుసుకట్టు నగదు బదిలీల గుట్టు వీడుతుంది.

సెంథిల్‌కు రెండు రోజుల కస్టడీ

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితుడు సెంథిల్ (ఏ22)ను కోర్టు కస్టడీకి ఇచ్చింది. తన కంపెనీ నుంచి నిందితుడు సీసాలను సరఫరా చేశాడనీ, నిందితుడి నుంచి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉందనీ.. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని ఇటీవల ఎక్సైజ్ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విజయవాడలోని ఎక్సైజ్ కోర్టు ఉత్తర్వులిచ్చింది. నిందితుడిని మార్చి 1, 2 తేదీల్లో కస్టడీకి ఇస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే కేసులో ఎక్సైజ్ అధికారులు జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్ ఏడో ఏడీజే కోర్టులో విచారణకు వచ్చింది. నిందితులకు నోటీసుల నిమిత్తం శుక్రవారానికి వాయిదా వేశారు.

పతకాల విల్లు.. ప్రశంసల జల్లు

న్యూస్‌టుడే- విజయవాడ క్రీడలు

అంతర్జాతీయ వేదికపై సత్తా చాటడమే లక్ష్యంగా సాధన చేస్తున్నారు నగరంలోని ఇరువురు ఆర్చరీ క్రీడాకారిణులు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నగరంలో జరిగిన అస్మిత ఖేలో ఇండియా జాతీయ మహిళా ర్యాంకింగ్ పోటీల్లో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి పతకాలు కైవసం చేసుకున్నారు. ఓల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందుతూ జాతీయ స్థాయిలో రాణిస్తున్న వీరిపై 'న్యూస్‌టుడే' కథనం.

ప్రియమైన విజయాలు

కానూరుకు చెందిన బాణావత్ సాయి శ్రీనివాస్ నాయక్, వరలక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె **ప్రియ వైష్ణవి** 2022లో నగరంలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో చేరింది. కోచ్ చెరుకూరి సత్యనారాయణ పర్యవేక్షణలో రోజూ 6 గంటల పాటు సాధన చేస్తూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా సాధన సాగిస్తోంది. ఈ నెల 19 నుంచి 21 వరకు దిల్లీలో జరిగిన జాతీయ ట్రైబల్ గేమ్స్ సెలక్షన్ ట్రయిల్స్ ఫేజ్-2లో పసిడి పతకం, ఈ నెల 21 నుంచి 24 వరకు నగరంలో జరిగిన అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో జూనియర్ కాంపౌండ్ మహిళా వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకుంది. భోల్‌పూర్‌లో జరిగిన అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో తలపడి కాంపౌండ్‌లో 4వ స్థానం, గత ఏడాది ఏప్రిల్‌లో దిల్లీలో జరిగిన ఖేలో ఇండియా మహిళా ఛాంపియన్‌షిప్‌లో పోటీపడి 7వ ర్యాంకు సాధించింది. 2023లో రాజస్థాన్‌లో జరిగిన జాతీయ జూనియర్ పోటీల్లో కాంపౌండ్ రాష్ట్ర జట్టుకు 4వ స్థానం, 2024 జనవరిలో రాయపూర్‌లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు 3వ స్థానం సాధించిపెట్టింది.

ర్యాంకుల రిషి

ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న రామవరప్పాడుకు చెందిన **రిషి కీర్తన** ఓల్గా ఆర్చరీ అకాడమీలో అకాడమీ చీఫ్ కోచ్ సత్యనారాయణ, కోచ్ నవీన్‌కుమార్ పర్యవేక్షణలో రోజూ 6 గంటలు సాధన చేస్తోంది. తండ్రి కామినేని వంశీధర్ శాప్‌లో అథ్లెటిక్స్ కోచ్ కాగా.. తల్లి రాధిక గృహిణి. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నగరంలో జరిగిన అస్మిత ఖేలో ఇండియా జాతీయ ర్యాంకింగ్ పోటీలో కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. 2025 పోటీలు ముగిసేసరికి రాష్ట్ర స్థాయిలో సీనియర్స్‌లో మొదటి, జూనియర్స్, సబ్ జూనియర్స్‌లో 3వ ర్యాంకులో నిలిచింది. 2024లో గుజరాత్‌లో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-17 కాంపౌండ్ పోటీల్లో పసిడి పతకం కైవసం చేసుకుంది. రాజస్థాన్‌లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ పోటీల్లో కాంస్య పతకాన్ని తన ఖాతాలో జమ చేసుకుంది. పలు రాష్ట్ర స్థాయి పోటీల్లో సుమారు 15 పతకాలు సొంతం చేసుకుంది.

బాలిక పట్ల అసభ్య ప్రవర్తన

అరెస్టయిన రెండు రోజులకే బయటికి వచ్చిన నిందితుడు

భవానీపురం, న్యూస్‌టుడే: బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి.. భవానీపురంలోని ఓ ప్రాంతానికి చెందిన బాలిక(6) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. ఈ నెల 22న బాలిక వీధిలో వెళ్తుండగా అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇస్లాం అసభ్యంగా ప్రవర్తించాడు. బాలికను అసభ్యంగా తాకుతూ వ్యాన్‌లో తీసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ విషయాన్ని స్థానికులు గుర్తించి ప్రశ్నించడంతో అక్కడ నుంచి పారిపోయాడు. స్థానికులు అతడి కోసం వెతకగా వీధి చివరన ఒక చోట కనిపించాడు. వెంటనే అతడిని పట్టుకుని కరెంటు స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. వెంటనే భవానీపురం పోలీసులకు సమాచారం ఇచ్చి అప్పగించారు. భవానీపురం పోలీసులు మహిళా పోలీసుస్టేషన్‌కు వారికి సమాచారం ఇవ్వడంతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బయటకు ఎలా పంపారో..?

నిందితుడు మహ్మద్ ఇస్లాం మరుసటి రోజే వీధిలో కనిపించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. తాము ఎంతో ధైర్యం చేసి నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగిస్తే వారు కేసును నీరుగార్చేలా చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని ఏవిధంగా బయటకు పంపుతారని ప్రశ్నిస్తున్నారు. భవానీపురం, మహిళా పోలీసుస్టేషన్ చుట్టూ అనేక సార్లు తిరిగామని అయినప్పటికీ నిందితుడి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన సేవలతో ప్రభుత్వ సంకల్పం నెరవేర్చండి

విద్యుత్తు ఉద్యోగులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సూచన

కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, నమ్మకమైన, నిరంతర విద్యుత్తు సేవలందిస్తూ ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యుత్తు శాఖ ఉద్యోగులకు సూచించారు. నగరంలోని గుణదలలో ఏపీఎస్ఈబీ ఇంజినీర్ల సంఘం అతిథి గృహానికి గురువారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. విజయానంద్ మాట్లాడుతూ సమగ్ర ప్రణాళికతో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ అతిథి గృహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్తు శాఖలో సంస్థాగత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉన్నత ఇంజినీరింగ్ ప్రమాణాలతో అభివృద్ధి చేసిన విద్యుత్తు సౌధ శాఖ ఆధునికీకరణ, సంస్థ అభివృద్ధికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఏపీ జెన్కో ఇన్‌ఛార్జి ఎండీ, సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ భవన రూపకల్పనలో సీనియర్ అధికారులు, సాంకేతిక నిపుణులు ఇంజినీర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్లు ఏకేవీ.భాస్కర్, జె.వి.రావు, ఎన్.వి.రమణమూర్తి, ఏపీ జెన్కో డైరెక్టర్లు సుజయకుమార్, పి.అశోక్ కుమార్ రెడ్డి, వి.ఉష, ఇతర డైరెక్టర్లు కె.శ్రీనివాస రావు, ఎ.మురళీకృష్ణ యాదవ్, ఎస్.వెంకటేశ్వర్లు, టీవీఎస్ఎన్ మూర్తి, ఏపీఎస్ఈబీ అధ్యక్షులు ఎన్.శామ్యూల్, ప్రధాన కార్యదర్శి నాగప్రసాద్, సంఘం అధ్యక్షులు కె.వెంకట రామారావు, అదనపు కార్యదర్శి డి.నాగరాజులు పాల్గొన్నారు.

అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో విజయానంద్ తదితరులు

'కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో పింఛనుదారులకు నష్టం'

మాట్లాడుతున్న వరప్రసాద్. వేదికపై శాస్త్రి, రామారావు తదితరులు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆర్థిక బిల్లు-2025లో భాగంగా సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ వ్యాలిడేషన్ క్లాజ్‌ను చేర్చి ఆమోదించిందని.. ఇది పింఛనర్ల హక్కులను కాలరాసే చర్య అని ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్లాజ్‌ను రద్దు చేయాలని కోరుతూ గురువారం గవర్నర్‌పేటలోని రామ్మోహన్ గ్రంథాలయంలో వివిధ పెన్షనర్ సంఘాల ఐక్య సమావేశం నిర్వహించారు. ఫోరం అధ్యక్షుడు వి.వరప్రసాద్ మాట్లాడుతూ. . కేంద్రం తెచ్చిన నూతన క్లాజ్‌తో పాత, కొత్త పింఛనర్లుగా విడగొడతారన్నారు. భవిష్యత్తులో వేతన సవరణ జరిగితే.. పాత పెన్షనర్లకు పెన్షన్ సవరణ ఉండదని, కొత్త పింఛనర్లు మాత్రమే వేతన సవరణ పొందుతారని చెప్పారు. కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో 14 సివిల్ పెన్షనర్ల సంఘాలు ఐక్య సంఘంగా ఏర్పడ్డాయని తెలిపారు. 1982లో నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు పెన్షనర్లంతా సమానమే అని ప్రకటించిందన్నారు. ఉద్యోగ విరమణ తేదీ ఆధారంగా వర్గీకరిస్తే.. అది వివక్ష, రాజ్యాంగ విరుద్ధం అవుతుందని తెలిపారు. ఇది పౌర పింఛనర్ల మెడపై కత్తిలా వేలాడుతుందన్నారు. దీన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పెన్షనర్ సంఘాల నాయకులు జి.వి.ఎన్.శాస్త్రి, ఎన్.రామారావు, ఎన్.నాగేశ్వరరావు, పి.అశోక్‌బాబు, ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్టీ వర్గీకరణ కోరుతూ వినూత్న ప్రదర్శన

అర్ధనగ్న ప్రదర్శనలో సంఘం నాయకులు తదితరులు

గాంధీనగర్, న్యూస్‌టుడే : ప్రత్యేక యానాది కార్పొరేషన్‌తో పాటు ఎస్టీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ యానాది సంఘం నాయకులు గురువారం విజయవాడ ధర్నా చౌక్‌లో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి, తమ నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.సి.పెంచలయ్య మాట్లాడుతూ.. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించినా ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. వాటిని పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం, కేవీపీఎస్ అధ్యక్షుడు ఆంధ్ర మాల్యాద్రి, గిరిజన సంఘం నాయకులు ఈగ శ్రీనివాసరావు, పొట్లూరి లక్ష్మయ్య తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి.శ్రీనివాస రావు, చేవూరి సుబ్బారావు, నీలం సరేంద్ర, కావలి రామలక్ష్మయ్య, వి.సుధాకర్, అంకమ్మ, కె.రుక్మినమ్మ, ఉష, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

పంట కాల్వలకు నీటి విడుదల పెంపు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు నీటి విడుదల పెంచారు. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి గురువారం 4,165 క్యూసెక్కులు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 1,502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 2,519, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి రైవస్‌కు 1,000, కేఈబీ 302, బందరు కాల్వలకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. తాగునీరు, తదితర అవసరాల దృష్ట్యా రైవస్ కాల్వకు నీటి విడుదలను గురువారం పునరుద్ధరించారు.

'సోము వీర్రాజుపై ప్రణాళిక ప్రకారమే దూసుకెళ్లారు'

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ శాసనమండలి సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుపైకి వైకాపా ఎమ్మెల్సీలు దూసుకెళ్లడం ప్రణాళిక ప్రకారం జరిగిందని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి జయప్రకాష్ నారాయణ విజయవాడలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకే సోము వీర్రాజును వైకాపా ఎమ్మెల్సీలు లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు. వైకాపా నాయకులకు ప్రతి దాడులు ఏవిధంగా ఉంటాయో చూపించడం భాజపా వారికి తెలుసని.. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము వెళ్లడం వల్ల ఆ విధంగా చేయడం లేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రస్తావించడం వైకాపా వారికి నచ్చకపోవడం కారణంగానే ఆ విధంగా ప్రవర్తించారని తెలిపారు.

ఏప్రిల్ 4 నుంచి శాప్ లీగ్ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: శాప్ లీగ్ క్రీడా పోటీల్లో భాగంగా ఈ నెల 28 నుంచి ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జరగాల్సిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలను ఏప్రిల్ 4, 5 తేదీల్లో నిర్వహిస్తామని శాప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పలువురి అభ్యర్థన మేరకు సైక్లింగ్ పోటీల తేదీలను మార్చాల్సి వచ్చిందన్నారు. మాస్టర్స్ టెన్నిస్ పురుషుల(40+), బ్యాడ్మింటన్ స్త్రీ, పురుషుల (35+, 40+), అథ్లెటిక్స్ పురుషుల (35+, 45+)కు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల అథ్లెట్లు శాప్ వెబ్‌సైట్ sports.ap.gov.inలో నేరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. వీటిపై మరిన్ని వివరాలకు సంబంధిత జిల్లాల డీఎస్ఏ కార్యాలయంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారిని సంప్రదించాలన్నారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థిరత్వం సాధించేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

ముత్యాల రేడు.. మెరిసేను చూడు..

మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం శ్రీదేవి.. భూదేవి సమేత లక్ష్మీనృసింహస్వామిని ముత్యాల పల్లకిలో ఘనంగా ఊరేగించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేళతాళాలు, కోలాట భజనలతో కోలాహలంగా జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. - మంగళగిరి, న్యూస్‌టుడే

ఈనాడు అమరావతి
ఎన్టీఆర్
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026

2 పైవంతెనలు.. 14.5 కిలోమీటర్లు!

★ కనకదుర్గ పైవంతెన నుంచి గంగూరు వరకు..
★ నగర ట్రాఫిక్ తగ్గించేలా అప్రోచ్‌లతో నిర్మాణం

1. హైదరాబాద్ నుంచి మచిలీపట్నం వెళ్లే ఎన్‌హెచ్ 65పై.. విజయవాడలోని కనకదుర్గ పైవంతెన వద్ద నుంచి.. బీఆర్‌టీఎస్, కృష్ణలంక మీదుగా బెంజిసర్కిల్ వరకు ఐదు కిలోమీటర్ల పైవంతెన.
2. బెంజిసర్కిల్ నుంచి పటమట, కానూరు, పెనమలూరు మీదుగా గంగూరు సెంటర్ వరకు 9.5 కిలోమీటర్ల మరో పైవంతెన.

సమావేశంలో ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బోడే ప్రసాద్, కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా

విజయవాడలో కలెక్టర్ లక్ష్మీశ, ఎంపీ కేశినేని శివనాథ్ నేతృత్వంలో గురువారం జరిగిన జాతీయ రహదారుల భాగస్వామ్య (స్టేక్ హోల్డర్స్) సదస్సులో ఈమేరకు తీర్మానించారు. ఎన్‌హెచ్-65పై నగర ట్రాఫిక్ రద్దీ నియంత్రణకు ఇదే పరిష్కారమని నిర్ణయించారు. వచ్చే ఐదు దశాబ్దాల ట్రాఫిక్ అవసరాలకు తగ్గట్టుగా.. 14.5 కిలోమీటర్ల పొడవున ఆరు వరుసల్లో రెండు పైవంతెనలు నిర్మించాలని తీర్మానించారు. ఎమ్మెల్యేలు గద్దె రామ్మోహన్, శ్రీరాం రాజగోపాల్, వసంత కృష్ణప్రసాద్, బోడే ప్రసాద్, రెవెన్యూ, జాతీయ రహదారులు, ఆర్‌అండ్‌బీ, విజయవాడ నగరపాలక సహా అన్ని విభాగాల అధికారులు పాల్గొని సమీక్షించారు.

అప్రోచ్‌లు, అండర్‌పాస్‌లు...

పైవంతెనను కట్టేటప్పుడు నగరంలో కీలక ప్రాంతాల ట్రాఫిక్‌ను అనుసంధానిస్తూ నిర్మించాలనేది ప్రతిపాదన. బీఆర్‌టీఎస్, కృష్ణలంక, రాణిగారితోట, స్క్యూబ్రిడ్జి, బెంజిసర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, పటమట, ఆటోనగర్, కానూరు, పోరంకి, పెనమలూరు అన్ని చోట్లా.. అప్రోచ్‌లు, అండర్‌పాస్‌లు నిర్మించాలని.. ఎన్‌హెచ్ అధికారులకు ఎంపీ, ఎమ్మెల్యేలు సూచించారు.

నెలన్నరలో విజయవాడ బైపాస్...

★ విజయవాడ బైపాస్ మరో నెలన్నరలో పూర్తవుతుందని, ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర మంత్రి గడ్కరీ చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు ఎంపీ శివనాథ్ తెలిపారు. ★ ఎన్‌హెచ్-65, విజయవాడ బైపాస్ కలిసేచోట.. హైదరాబాద్ నుంచి అమరావతి వైపు వెళ్లడానికి చుట్టూ తిరగడం ఇబ్బందిగా ఉందనీ.. ఇక్కడ చిన్న ర్యాంప్ వేయాలని ప్రతిపాదించారు. ★ నంది గామ వద్ద జాతీయ రహదారి.. సర్వీసు రోడ్డుతో కలిపి ఎనిమిది వరుసలు ఉండాలి.. అలాగే ఇబ్రహీంపట్నం వరకు విస్తరిస్తే సరిపోతుంది.. 16 వరుసలు అవసరం లేదని తీర్మానించారు.

అనుసంధానంతో సౌలభ్యం

★ ఎన్‌హెచ్ 65పై.. రాణిగారితోట వద్ద ఆర్‌యూబీ మంజూరవగా.. గురువారం టెండర్లు పిలిచారు. ★ ఆటోనగర్, వై.వి.రావు హాస్పిటల్ రోడ్లను జాతీయ రహదారితో కలిపేలా ఓ పైవంతెన ప్రతిపాదించారు. ఇదొస్తే.. బందరు రోడ్డు.. జాతీయ రహదారికి మధ్య అనుసంధానం ఏర్పడి.. ట్రాఫిక్‌కు ఊరట లభిస్తుంది. ★ చెన్నై-కోల్‌కతా హైవేపై.. సిద్ధార్థ వైద్య కళాశాల నుంచి నిడమానూరు వరకూ ఆరు వరుసల పైవంతెన మంజూరైంది. మెట్రో ఆలస్యమైన విషయం ముఖ్యమంత్రికి వివరించాలని ఎంపీ తెలిపారు. ★ గొల్లపూడి-ఇబ్రహీంపట్నం మధ్య నాలుగు కి.మీ రహదారి అనుసంధానంగా ఉండటంతో.. దీనిని ఆరు వరుసల రైల్వే స్లిప్ రోడ్డుగా మంజూరు చేయాలని కేంద్రానికి ప్రతిపాదించాలని ఎంపీ వివరించారు.

గత మూడింటితో కలిపి ఐదు వంతెనలు..

ఎన్‌హెచ్ 65పై.. ఇబ్రహీంపట్నం రింగ్ వద్ద ఒకటి, విజయవాడ బైపాస్ నుంచి భవానీపురం వరకు మరొకటి, పామర్రు దాటాక నిడుమోలు వద్ద మరో చిన్న వంతెన.. ఈ మూడింటిని గతంలోనే ప్రతిపాదించారు. తాజాగా ప్రతిపాదించిన రెండు పైవంతెనలతో కలిపితే మొత్తం ఐదు వంతెనలు రాబోతున్నాయి. – ఈనాడు, అమరావతి

రంజాన్ వేళలు



ఇఫ్తార్: (శుక్రవారం) సాయంత్రం: 6.18
సహరి: (శనివారం) ఉదయం: 5.09

సీజేఐ పర్యటనకు ఏర్పాట్లు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే: సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్ మార్చి ఒకటో తేదీన విజయవాడ రానున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. దక్షిణ భారతంలో తొలిసారిగా అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మధ్యవర్తిత్వం (మీడియేషన్)పై జరుగనున్న సింపోజియం విజయవాడ వేదిక కానుంది. ఈ కార్యక్రమంలో సీజేఐ జస్టిస్ సూర్యకాంత్, సుప్రీంకోర్టు, హైకోర్టు న్యాయమూర్తులతో పాటు, అన్ని జిల్లాల నుంచి ప్రతినిధులు హాజరుకానున్నట్లు పేర్కొన్నారు. ఈక్రమంలో ఏర్పాట్లపై నగరంలోని కలెక్టరేట్ నుంచి న్యాయ శాఖ, ప్రోటోకాల్, పోలీస్, రెవెన్యూ అధికారులతో గురువారం వర్చువల్‌గా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. కార్యక్రమం జరగనున్న ఎ-కన్వెన్షన్ సెంటర్ వద్ద పటిష్ఠ ఏర్పాట్లు చేయడానికి ప్రత్యేకంగా దృష్టి సారిస్తున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న నేపథ్యంలో.. ఎక్కడా ఎలాంటి లోటుపాట్లు లేకుండా అధికారులు భాగస్వాములు కావాలని కలెక్టర్ సూచించారు.

నీట్‌గా నిర్వహించేలా..

ఎన్టీఆర్ కలెక్టరేట్: జిల్లాలో నీట్-2026 పరీక్షకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ జి.లక్ష్మీశ తెలిపారు. పరీక్ష నిర్వహణపై నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టీఏ) డైరెక్టర్ జనరల్ గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి కలెక్టర్ హాజరై.. పరీక్షా కేంద్రాలను సిద్ధం చేస్తున్నామని, భద్రతా చర్యలు, సిబ్బంది నియామకం తదితర అంశాలపై వివరించారు. ఆయన మాట్లాడుతూ.. పరీక్షను సీసీటీవీల ద్వారా పర్యవేక్షించేందుకు సిద్ధంగా ఉన్నట్లు చెప్పారు. పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా నీట్ సమన్వయకర్త గోపీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ముక్కలై నాలుగేళ్లు.. మోక్షానికి ఎన్నేళ్లు?

మైలవరం మండలంలోని చిలుకూరివారిగూడెం వద్ద బుడమేరు వాగుపై ఉన్న వంతెన వైకాపా హయాంలో ముక్కలవ్వగా కనీస మరమ్మతులు చేపట్టలేదు. చిన్న వాహనాలు సైతం ప్రస్తుతం ఆ వంతెనపై వెళ్లాలంటే ప్రమాదకరంగా మారింది. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక సుమారు 110 మీటర్ల పొడవున నూతన వారధి నిర్మాణానికి రూ. 7.50 కోట్లతో ప్రతిపాదనలు పంపారు కానీ ఇంకా ఆమోదం రాలేదు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నిధులు మంజూరు చేసి వంతెన వీలైనంత త్వరగా నిర్మించి తమ కష్టాలు తీర్చాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మైలవరం

జనసేనకు పెరుగుతున్న ప్రజాదరణ

కృష్ణలంకలో పార్టీ సభ్యత్వం నమోదు చేయిస్తున్న మంత్రి మనోహర్

కృష్ణలంక, న్యూస్‌టుడే: పవన్ కల్యాణ్ ఆశయ సాధనకు నిస్వార్థంగా పనిచేస్తున్న జనసేన కార్యకర్తలే తమ బలం అని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో కృష్ణలంక 20వ డివిజన్‌లో గురువారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి మనోహర్ మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభమైన సభ్యత్వ నమోదు కార్యక్రమం మార్చి 10వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి సభ్యత్వాల సంఖ్య అనూహ్యంగా పెరుగుతూ వస్తోందని.. మొదటి ఏడాది 90వేలతో మొదలై గతేడాదికి 13 లక్షలకు పెరిగినట్లు చెప్పారు. విజయవాడ తూర్పు నియోజకవర్గంలో గతం కంటే అధికంగా సభ్యత్వాలు పెరగడం పార్టీపట్ల ప్రజల ఆదరణకు నిదర్శనమన్నారు. నరసాపురం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ తదితరులు పాల్గొన్నారు.

సరిలేరు.. మాకెవ్వరు..!

'ఏపీ స్టేట్ లెజిస్లేటివ్ స్పోర్ట్స్ మీట్ 2026' .. ప్రజాప్రతినిధుల జోష్‌కు వేదికైంది. గురువారం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో వీరంతా మెరుపు వేగంతో ఆద్యంతం హుషారెత్తించారు. క్రీడాస్ఫూర్తిని చాటారు. క్రికెట్, కబడ్డీ, టేబుల్ టెన్నిస్ తదితర ఆటల్లో ఉత్సాహంగా మేటి ప్రతిభతో సరిలేరు మాకెవ్వరు అనేలా దూసుకెళ్లారు. -ఈనాడు, అమరావతి

ఆలకించాలి.. ఆదుకోవాలి

రవాణా, హమాలీ ఛార్జీలు ఏవీ? ✪ రూ.47 కోట్ల బకాయిలు

ఈనాడు, అమరావతి, నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే

"ధాన్యం కొనుగోళ్ల నేపథ్యంలో చెల్లించాల్సిన రవాణా, హమాలీ ఛార్జీల బకాయిలు పేరుకుపోయాయి. గత రబీ వరకు సవ్యంగా చెల్లింపులు జరిగినా 2025-26 ఖరీఫ్ సీజన్‌లో చెల్లించాల్సిన మొత్తాలు మాత్రం సీజన్ ముగుస్తున్నా చెల్లించలేదు. ఫలితంగా అన్నదాతలపై ఆర్థిక భారం పడుతోంది."

వాహనాల్లో ధాన్యం తరలింపు

1,15,427 మంది నిరీక్షణ

★ ఉమ్మడి జిల్లాలో 9.08 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసింది. 1,15,427 మంది రైతులకు రూ.2 వేల కోట్లు చెల్లించేశారు. ధాన్యాన్ని వాహనాల ద్వారా రవాణా చేయడం.. ఇందుకు వాహనంలో లోడింగ్, అన్‌లోడింగ్ మొత్తాన్ని ముందుగా రైతులు చెల్లిస్తారు. ఆపై ధాన్యం సొమ్ము చెల్లింపుతో ఈ మొత్తాన్ని జమచేయాలి. కానీ ఇప్పటి వరకు చెల్లింపుల ఊసేలేదు. ✪ హమాలీ ఛార్జీలు రూ.20.5 కోట్లు, రవాణాకు రూ.26.5 కోట్లు బకాయిలు ఉన్నాయి. ఒక్కో రైతుకు ధాన్యం రవాణా మేరకు రూ.5-10 వేల బకాయిలు రావాలి. వారు కార్యాలయాల చుట్టూ తిరిగినా ఫలితం లేదు. నిధుల విడుదలలో ఆలస్యంతో బకాయిలు పేరుకున్నట్లు తెలుస్తోంది.

రూ.6 వేలు రావాలి

9 ఎకరాల్లో వరి సాగు చేశా. మాగల్లు నుంచి మునగచర్లకు ట్రాక్టర్లలో ధాన్యం తరలించా. రెండు ట్రాక్టర్ల లోడుకు రవాణా, హమాలీ ఛార్జీలు రూ.6 వేలు రావాలి. రెండు నెలలైనా నగదు జమ కాలేదు. అధికారులను అడిగినా ఫలితం లేదు.
- తాళ్లూరు కృష్ణ, మాగల్లు

ఉన్నతాధికారుల దృష్టికి..

✪ రైతులకు హమాలీ, రవాణా ఛార్జీలు రావాల్సింది వాస్తవమే. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లాం. త్వరలో రైతుల ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు.
- ఇలక్కియా, జేసీ

చిట్టూరిలో జాతీయ సైన్స్ దినోత్సవం నేడు

గాంధీనగర్, న్యూస్‌టుడే : గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్, సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చిట్టూరి పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం, సైన్స్ సమగ్ర మహోత్సవ 2కే 26 నిర్వహిస్తున్నట్లు పాఠశాల కార్యదర్శి డి.సుజాత తెలిపారు. గురువారం పాఠశాలలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా 4500 పాఠశాలల నుంచి 30వేల మంది విద్యార్థులతో ఒకే సమయంలో సైన్స్ పోటీలు నిర్వహించారని తెలిపారు. వీటిలో తుది దశకు ఎంపికైన 30 ప్రాజెక్టులను శుక్రవారం పాఠశాలలో ప్రదర్శించనున్నట్లు వెల్లడించారు. మంత్రి బీసీ జనార్దనరెడ్డి, ఎంపీ కేశినేని శివనాథ్, ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు, ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృష్ణబాబు, కలెక్టర్ లక్ష్మీశ, జేసీ ఇలక్కియా తదితరులు పాల్గొంటారని వివరించారు. ప్రిన్సిపల్ పి.హారిక మాట్లాడుతూ.. విద్యార్థుల్లో సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యాలు పెంచాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు వివరించారు. సమావేశంలో మాడుగుల వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below on or before 10.03.2026.

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle,VIJAYAWADA-520008. A.P.
Phone No: 0866-2472332, mobile 9440578007.
Email:mscresume@marisstella.ac.in.

పార్కింగ్ దందాకు.. అడ్డుకట్ట!

దుర్గగుడికి అప్పగించాలని నిర్ణయం

ఈనాడు, అమరావతి

"ఇంద్రకీలాద్రి దిగువన కెనాల్ రోడ్డు నుంచి బొడ్డుబొమ్మ సెంటర్ వరకు రహదారి పక్కన పెయిడ్ పార్కింగ్ దందాకు అడ్డుకట్ట పడబోతోంది. నగరపాలికకు చెందిన ఈ పార్కింగ్‌లో ప్రైవేటు వ్యక్తులు భక్తులను నిలువునా దోచేస్తున్నారు. దుర్గగుడి చెంతనే ఉన్నా.. పార్కింగ్‌పై దేవస్థానానికి అధికారం లేక, నగరపాలిక పర్యవేక్షణ కొరవడి.. ప్రైవేటు వ్యక్తులు పేట్రేగారు."

ప్రైవేటు వసూళ్లకు నెలవైన పార్కింగ్

ఆగ్రహించిన భక్తులు పలుమార్లు గోడు వెలిబుచ్చగా.. స్పందించిన జిల్లా యంత్రాంగం.. పార్కింగ్‌ను దేవస్థానానికి అప్పగించాలని నిర్ణయించింది. ప్రైవేటు గుత్తేదారులకు బదులు.. తమకే కేటాయిస్తే ఆ సొమ్ము చెల్లిస్తామని దేవస్థానం ప్రతిపాదించింది. కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే సుజనా కూడా పార్కింగ్‌ను దేవస్థానానికి ఇవ్వాలని నగరపాలిక అధికారులను ఆదేశించారని తెలిసింది.

విమర్శలున్నా ప్రైవేటుకు సై...

ఈ పార్కింగ్‌ను మళ్లీ ప్రైవేటు గుత్తేదారుకు ఏడాదికి రూ.41లక్షలకు కేటాయిస్తూ.. పాలికలోని వైకాపా పాలకవర్గం ఇటీవల కౌన్సిల్‌లో ఆమోదించింది. తీవ్ర విమర్శలున్నా.. పట్టించుకోకుండా దోపిడీకి పచ్చజెండా ఊపేసింది. దీనిపై నగరపాలికకు వచ్చేది.. గుత్తేదారు చెల్లించే రూ.41 లక్షలే. వాటిని దుర్గగుడి నుంచే ఇస్తామన్నప్పుడు.. ఆనందంగా వారికి ఇవ్వవచ్చు. కానీ.. కొందరు తెర వెనుక ఉండి.. మళ్లీ ప్రైవేటుకు అప్పగించడానికి అధికారులపై తీవ్రఒత్తిడి తెచ్చారు. మార్చి 18తో వైకాపా పాలకపక్షం గడువు పూర్తవుతుంది. ఈలోపే చివరి కౌన్సిల్‌లో 165 అంశాలను పెట్టి.. ఐదు రోజుల కిందట ఆమోదించుకున్నారు. ప్రభుత్వానికి విషయం తెలిపి.. తీర్మానం రద్దు చేసి.. దుర్గగుడికి అప్పగించాలని అధికారులు నిర్ణయించినట్లు తెలిసింది.

విచ్చలవిడిగా దోచుడే...

గుత్తేదారులు పాలికకు చెల్లించే దానికి 2-3 రెట్లు అధికంగా వసూళ్లు చేస్తున్నారు. అందుకే పోటీపడి మరీ దీనిని దక్కించుకుంటున్నారు. వైకాపా హయాంలో పాలికకు చెల్లించే రుసుమూ.. భారీగా తగ్గించేశారు. ఓ ప్రజాప్రతినిధి తన బినామీకి కట్టబెట్టి విచ్చలవిడిగా దోచేశారు. నేటికీ అదే పరిస్థితి. ఏకంగా బైక్, కారు, బస్సులకు రూ.50, రూ.100, రూ.200 బాదేస్తున్నారు. అందుకే ఈ పార్కింగ్ కోసం.. నాయకులు బాహాబాహీకి దిగిన ఉదంతాలు అనేకం ఉన్నాయి.

కట్టబెడితే మీరు.. కష్టమింక తీరు..!

దరిచేరని నున్న ఆసుపత్రి ✪ 40 వేల మంది ఎదురుచూపులు

విజయవాడ రూరల్ మండలంలోని ఎన్టీఆర్ జిల్లాలో ఉన్న గ్రామాల్లో సుమారు 40 వేలమంది ప్రజలు అనారోగ్యానికి గురయితే పెద్ద ఆసుపత్రి లేదా..కొత్తూరు తాడేపల్లి సామాజిక ఆసుపత్రికి వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా నున్న, అంబాపురం, పి.నైనవరం, పాతపాడు ప్రాంతాల ప్రజలు దగ్గర్లో ఆసుపత్రులు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో వారి కష్టాలు తీర్చేందుకు నున్న గ్రామంలో ఐదెకరాల స్థలంలో పది పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయాలని 2014-19 మధ్య కాలంలో అప్పటి తెదేపా ప్రభుత్వం అవసరమైన డీపీఆర్ సిద్ధం చేయించి..రూ. రెండున్నర కోట్లతో పనులు కూడా ప్రారంభించింది. కానీ 2019లో అధికారంలోకి వచ్చిన వైకాపా ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా 2014-19లో తెదేపా ప్రభుత్వం ఇచ్చిన నిధులతో పనులు చేసి మిగిలినవి గాలికొదిలేసింది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, నున్న

అసంపూర్తిగా సామాజిక ఆసుపత్రి భవనం

ఖాకీ ఉచ్చులో... కంత్రీ రాజేష్

★ ఎండీఎంఏ కేసులో గతంలో పట్టుబడిన నిందితుడు
★ మాచవరం స్టేషన్ నుంచి అప్పట్లో కారులో పరారీ

ఈనాడు - అమరావతి, న్యూస్‌టుడే - పటమట: రెండు నెలలుగా తప్పించుకు తిరుగుతూ.. పోలీసులను ముప్పుతిప్పలు పెడుతున్న.. ఎండీఎంఏ కేసులో నిందితుడు రాజేష్ దొరికాడు. దేశమంతా తిరిగిన నిందితుడు ఎట్టకేలకు ఖాకీల వలకు చిక్కాడు. రెండు నెలల కిందట విజయవాడలో ఓ హోటల్‌లో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన రాజేష్.. దొరికినట్లే దొరికి పరారయ్యాడు. ఎట్టకేలకు నిందితుడిని మాచవరం పోలీసులు గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి రిమాండ్ విధించారు.

దొరికినట్లే దొరికి...

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన రాజేష్.. బెంగళూరులో హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతూ మధ్యలో ఆపేశాడు. అక్కడ ఎండీఎంఏ అలవాటైంది. స్నేహితులతో కలిసి తరచూ డ్రగ్స్ పార్టీలకు వెళ్లేవాడు. నిరుడు డిసెంబరు 21న మాచవరంలో ఓ హోటల్‌లో స్నేహితులతో ఎండీఎంఏ తీసుకుంటూ పోలీసులకు దొరికాడు. నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కారు సరిగా పార్క్ చేయమని పోలీసులు అతనికి తాళాలు ఇవ్వగా.. వాహనంతో పరారయ్యాడు. తర్వాత ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో కారును వదిలేసి వెళ్లిపోయాడు. ప్రత్యేక బృందాలతో గాలించినా జాడలేదు.

2 నెలలు.. 9 ప్రాంతాలు

విజయవాడ నుంచి బస్సులో తెనాలి వెళ్లి.. అక్కడ రైలెక్కి నెల్లూరు చేరుకున్నాడు. స్నేహితులను కలిసి.. నగదు తీసుకున్నాడు. క్యాబ్ మాట్లాడుకుని నేరుగా పాండిచ్చేరి వెళ్లాడు. అక్కడే స్నేహితుడి వద్ద మూడు రోజులున్నాడు. తొలుత పోలీసులకు పట్టుబడినప్పుడు నిందితుడి ఫోన్‌ను వారు స్వాధీనం చేసుకున్నారు. దీంతో పాండిచ్చేరిలో కొత్త మొబైల్, సిమ్ కొన్నాడు. కారు ప్రమాదానికి గురైందని చెప్పి.. ఫ్రెండ్ నుంచి డబ్బులు తీసుకుని కేరళలో కొచ్చి చేరుకున్నాడు. అక్కడ వారం రోజులుండి బెంగళూరు వెళ్లాడు. తర్వాత దిల్లీకి.. ఆపై హిమాచల్‌ప్రదేశ్‌కెళ్లి.. నెల రోజులున్నాడు. తర్వాత గోవా వెళ్లి.. 20 రోజులు గడిపాడు. చివరగా బెంగళూరు వెళ్లి.. ఒక రోజు ఉండి విజయవాడ వచ్చాడు.

ఇన్‌స్టాలో చాటింగ్.. స్నేహితులకు ఫోన్లు..

బెంగళూరులో రాజేష్ స్నేహితురాలి ఫోన్లు, సామాజిక మాధ్యమాలపై పోలీసులు నిఘా పెట్టారు. ఫోన్, ఇన్‌స్టాగ్రామ్‌లో స్నేహితులతో సంభాషిస్తున్నాడు. రాజేష్ స్నేహితులకు కొత్త నంబర్ నుంచి కాల్స్ రావడం గమనించి వాటిపై నిఘా ఉంచడంతో రాజేష్ కొత్త జాడ దొరికింది. ఆ నంబరుకు రాజేష్ స్నేహితులతో పోలీసులు మాట్లాడించారు. నిందితురాలైన గ్రీష్మ ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేయగా బెయిల్ వచ్చిందనీ.. నువ్వూ వచ్చి పిటిషన్‌పై సంతకం పెడితే బెయిల్ వస్తుందని చెప్పించారు. నిజమని నమ్మి బెజవాడ వచ్చి పోలీసులకు దొరికిపోయాడు. ఇంజినీరింగ్ విద్యార్థిని గ్రీష్మ ముందస్తు బెయిల్ కోర్టులో తిరస్కరణకు గురవగా.. ఆమె కూడా పరారీలోనే ఉంది.

సందర్భమేదైనా ఈనాడు ను చేసుకోండి వేదిక

మీ బంధుమిత్రులు, కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులకు ఈనాడులో ప్రకటనల ద్వారా తెలియజేయండి

ప్రకటనల కొరకు సంప్రదించండి: 98496 97616

సజావుగా ఇంటర్ పరీక్షలు

మాచవరం, న్యూస్‌టుడే: జిల్లాలోని 98 కేంద్రాల్లో ఇంటర్ పబ్లిక్ పరీక్షలు సజావుగా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఇంటర్ విద్యాశాఖాధికారి బి.ప్రభాకరరావు తెలిపారు. బుధవారం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆంగ్ల పరీక్ష నిర్వహించగా.. 504 మంది గైర్హాజరయ్యారు. 37,083 మందికి గాను 36,579 మంది హాజరయ్యారని ఆయన చెప్పారు. ఎక్కడా మాల్‌ప్రాక్టీసు కేసు నమోదు కాలేదని వివరించారు.

న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

ఆంధ్రప్రదేశ్ సహా పలు రాష్ట్రాల్లో పటిష్ఠమైన వార్తా వ్యవస్థను కలిగి, తాజా వార్తలను సేకరించి, వాటిని **ఈనాడు**తోపాటు ఈనాడు.నెట్, ఈటీవీ, ఈటీవీ భారత్ వంటి సంస్థలకు అందిస్తున్న న్యూస్ ఏజెన్సీ 'న్యూస్‌టుడే'కు న్యూస్ కంట్రిబ్యూటర్లు వార్తలు అందించేందుకు బెల్గొండాలను యువకులు కావలెను.

అర్హత: డిగ్రీ, **వయసు:** 30 సంవత్సరాల లోపు

అభిరుచి: వార్తల రూపంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తేవాలన్న తపన, స్థానికంగా, పరిసర ప్రాంతాలపై అవగాహన, కనీస సామాజిక-రాజకీయ పరిజ్ఞానం, కలిసిరావడం ఉంటే తప్పనిసరి.

న్యూస్ కంట్రిబ్యూటర్లు అవసరమైన ప్రాంతాలు:

జగ్గయ్యపేట టౌన్, పెనుగంచిప్రోలు, వత్సవాయి, విజయవాడ న్యాయవిభాగం, ధర్నాచౌక్, సత్యనారాయణపురం, విజయవాడ సబ్‌కలెక్టరేట్, గుణదల, విజయవాడ గ్రామీణం

సరళమైన తెలుగులో రాయగల నేర్పు, లోకజ్ఞానం, వర్తమాన రాజకీయ-సామాజిక తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలి.

ఆసక్తి గలవారు ఫిబ్రవరి 27, శుక్రవారం
ఉదయం 10.30 గంటలకు జరిగే అర్హత పరీక్షకు ఈ క్రింది చిరునామాలో హాజరుకావలెను.
గతంలో హాజరైన వారు తిరిగి ఈ పరీక్షకు రానవసరం లేదు.

న్యూస్‌టుడే ప్రైవేట్ లిమిటెడ్
C/o. ఈనాడు కార్యాలయం
గూడవల్లి గ్రామం, విజయవాడ రూరల్
మండలం, ఎన్టీఆర్ జిల్లా–521 104

పూర్వవైభవం తీసుకురావడానికి సన్నద్ధం

కొండపల్లి, ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే

రాజాధిరాజా.. రాజమార్తాండ.. శ్రీశ్రీశ్రీ.. అని అనేక మంది రాజులకు స్వాగతం పలికిన కొండపల్లి కోటకు రాజులు నడిచిన మెట్ల మార్గం మళ్లీ తిరిగి తెరచుకోనున్నాయి. నేటి తరం వారికి తెలియని రాళ్ల మార్గం తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చేందుకు పర్యాటక శాఖ తమ వంతు ప్రయత్నం చేస్తోంది. దాంతో పాటే ఐరన్ ఓర్ హాట్ రోడ్డును తిరిగి వినియోగంలోకి తీసుకు వచ్చి వాహనాల రాకపోకలను పునరుద్ధరించేందుకు సమాలోచనలు అధికారులు చేస్తున్నారు.

నుంచి ట్రెక్కింగ్ పేరిట కొత్తవారు లను వెంట బెట్టు కొని కోటను చేరు కున్నారు. టీవీ టవర్ హాట్ రోడ్డు లేని సమయంలో ఆటుగానే స్థానికులు రాకపో కలు సాగించారని తెలుస్తున్నది.

అధ్వానంగా కొండపల్లి మెట్ల మార్గం

యారు. అందులో భాగంగానే కొయ్య బొమ్మల ప్రాచుర్యాన్ని పర్యాటకులకు తెలిపేందుకు ఒక కేంద్రం ఏర్పాటు చేయాలనుకున్నారు. అనుకొన్నదే తడవుగా ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఏర్పాటు చేసి మెరుగులు దిద్దారు. కొయ్య బొమ్మల వీక్షణకు వచ్చే పర్యాటకులు కోటను చేరుకొనేందుకు తిరిగి 15 కి.మీ వెళ్లకుండా అక్కడి నుంచే కోటకు చేరుకునేందుకు మార్గాలు చేయాలని నిర్ణయించుకున్నారు. మెట్ల మార్గం, ఐరన్ ఓర్ హాట్ రోడ్డును వినియోగంలోకి తేవాలని ఆకాంక్షించారు.

పరిశీలించిన కలెక్టర్

పలు కార్యక్రమాల నిర్వహణలో భాగంగా కొండపల్లి కోటకు వెళ్లిన జిల్లా కలెక్టర్ లక్ష్మీశ, పర్యాటక, పురావస్తు శాఖ అధికారులు రాళ్ల మార్గాన్ని గతంలో పరిశీలించారు. దాన్ని వినియోగంలోకి తీసుకు రావాలని భావించారు. అదే సమయంలో కలెక్టర్ లక్ష్మీశ స్వయంగా కొండపల్లి

అనుకున్నదే తడవుగా..

రావరకపు చరిత్రలు, కొయ్య బొమ్మల కళలు.. కొండపల్లి కోటకు ముడిపడి ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఆ రెండింటిని వెలుగులోకి తేవాలంటే కొండపల్లి రాళ్ల మార్గాన్ని పునరుద్ధరించాలని అధికారులు భావించారు. ముందుగా బొమ్మల వైభవాన్ని ప్రచారం చేయాలని కార్యోన్ముఖుల

వినియోగంలోకి తెస్తాం

కొండ ఎదుట భాగంలో ఉన్న ఏసుక్రీస్తు శిలువ పక్కన మెట్ల మార్గాన్ని ముందుగా వినియోగంలోకి తెస్తాం. టెండర్లు ఆహ్వానించి ప్రభుత్వ మేరకు దాన్ని సిద్ధపరుస్తాం. ఐరన్ ఓర్ హాట్ రోడ్డును కూడా వినియోగంలోకి తీసుకు రావాల్సిన అవసరం ఉంది. నిధుల లభ్యత మేరకు వాహన రాకపోకలకు అనువుగా దాన్ని ఏర్పాటు చేస్తాం.

- డా.లక్ష్మీశ, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్

దుర్గమ్మ సేవలో ఏపీ అడ్వకేట్ జనరల్

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై కొలువైన జగన్మాత దుర్గమ్మను ఏపీ అడ్వకేట్ జనరల్ (ఏజీ) దమ్మాలపాటి శ్రీనివాస్ కుటుంబ సభ్యులతో కలిసి గురువారం దర్శించుకున్నారు. దేవస్థానం అధికారులు వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయించారు. ఆశీర్వాద మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం అసిస్టెంట్ కమిషనర్ రంగారావు, ఏఈవో వెంకటరెడ్డి వారికి అమ్మవారి చిత్రపటం, శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దమ్మాలపాటి శ్రీనివాస్‌కు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న రంగారావు, వెంకటరెడ్డి

ఈవీఎం గోదాముకు పటిష్ఠ భద్రత

గొల్లపూడి, న్యూస్‌టుడే: గొల్లపూడిలోని ఈవీఎం, వీవీ ప్యాట్‌ల భద్రపరిచిన గోదామును కలెక్టర్ లక్ష్మీశ గురువారం పరిశీలించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం అధికారులు, రాజకీయ నాయకుల సమక్షంలో ఆయన తనిఖీ చేశారు. గోదాము వద్ద సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక పరికరాలను చూసి, రికార్డులను పరిశీలించి సంతకం చేశారు. గోదాము వద్ద పటిష్ఠమైన భద్రత ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. డిప్యూటీ సీఈవో ఆంజనేయులు, డీఆర్వో ఎం. లక్ష్మీనరసింహం, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

రికార్డు పరిశీలిస్తున్న కలెక్టర్ లక్ష్మీశ

IN THE HON'BLE HIGH COURT OF ANDHRA PRADESH, AT AMARAVATI
C.M.A. No. 891 of 2025

Between:
Yadamreddy Sowmyasree alias Tungala Sowmyasree, W/o Yadamreddy Sudheer, Housewife, aged 26 years, R/o. D. No. 10/248-A24, Teachers Colony, Bipass Road Gudivada, Krishna District-521 301
... Appellant

And

Yadamreddy Sudheer, S/o Yadamreddy Veera Jagan Mohana Rao, Software Engineer, aged about 32 years, R/o Flat No. 709, Police Road, Hanuman Street, Ayyappa Nagar, Autonagar, Vijayawada, NTR District- 520 007
... Respondent

NOTICE

Please take notice that the above said matter is posted to 17-03-2026 at 10.30 am before the Hon'ble High Court of Andhra Pradesh, at Amaravati, for the appearance of the above-named Respondent, either in person or through their counsel, to submit your version to the appeal of the Appellant. If you fail to appear before the Hon'ble Court, the said matter would be decided in your absence as per law.

K. V. Aditya Chowdary
Advocate for Appellant

ధర వరలు

వంకాయలు-17/18, టమాట-13, బెండ-20, పచ్చిమిర్చి-36, కాకర-28, బీర-26/24, క్యాలీ ఫ్లవర్-15/20, క్యాబేజీ-14, క్యారెట్-26, దొండ-26, బంగాళదుంప-21, ఉల్లిపాయలు-22, గోరుచిక్కుడు-22, దోస-24, సొర-8/7, పొట్ల-25, అరటికాయ-5/6, చామదుంప-22, అల్లం-72, మునగ-10/8, ఆకు కూరలు (కట్ట)-2.50, కంద-40, బీట్ రూట్-24, కీరదోస-35, బీన్స్-52, క్యాప్సికమ్-58, చింతకాయలు-65, నిమ్మ (డజను)- 36/48, కొత్తిమీర-5/10, పుదీనా -5/15, పచ్చిమామిడి-20/25/30. (సన్నటివి). నగరంలోని రైతుబజార్లలో ఈ ధరలు (రూ.ల్లో) వర్తిస్తాయి.

- న్యూస్‌టుడే, విజయవాడ రైతుబజారు

నలుగురి జీవితాల్లో నూతన వెలుగులు

బ్రెయిన్‌డెడ్ అయిన ప్రసాదంపాడువాసి ★ మణిపాల్ వైద్యశాలలో అవయవ దానం

తాడేపల్లి, న్యూస్‌టుడే: బ్రెయిన్‌డెడ్ అయిన ఓ వ్యక్తి అవయవదానం చేసి నలుగురి జీవితాల్లో నూతన వెలుగులు నింపారు. పలువురికి స్ఫూర్తిప్రదాతగా నిలిచారు. గురువారం మణిపాల్ వైద్యశాల వైద్యులు ఈ వివరాలు వెల్లడించారు. విజయవాడ గ్రామీణం ప్రసాదంపాడుకు చెందిన నీరుకొండ అజయ్‌కుమార్(48) ఈ నెల 23వ తేదీ రాత్రి గుణదల బస్ స్టాప్ వద్ద బస్సు దిగుతుండగా ప్రమాదానికిగురయ్యారు. ఈ ఘటనలో అతడి తలకు గాయం అయ్యింది. దీంతో స్థానికంగా ఉన్న వైద్యశాలలో చికిత్స చేయించారు. ఆరోగ్య పరిస్థితిలో ఎలాంటి మార్పు కనిపించకపోవడంతో 24వ తేదీ రాత్రి మణిపాల్ వైద్యశాలకు తీసుకొచ్చారు. అజయ్‌కుమార్‌కు వైద్యులు పలు వైద్య

అజయ్‌కుమార్ (పాత చిత్రం)

పరీక్షలు చేసినప్పటికీ ఎలాంటి మార్పు కనిపించలేదు. అనంతరం 25వ తేదీ సాయంత్రం బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. అతని సోదరుడు సాంబశివరావు, కుటుంబ సభ్యుల అంగీకారంతో ఏపీ జీవన్‌దాన్ ఛైర్మన్ డాక్టర్ రాంబాబు, మణిపాల్ వైద్యశాల డైరెక్టర్ రామాంజనేయరెడ్డి ఆధ్వర్యంలో అజయ్‌కుమార్ అవయవాలు దానం చేశారు. కాలేయం, ఒక కిడ్నీ మణిపాల్ వైద్యశాలకు కేటాయించగా.. విజయవాడలో అవసరమైన వారికి ట్రాన్స్‌ప్లాంటేషన్ చేశారు. మరో కిడ్నీ విజయవాడ కామినేని వైద్యశాలకు, కార్నియాను ఎల్వీ ప్రసాద్ కంటి ఆసుపత్రికి తరలించారు. అవయవదానానికి ముందుకొచ్చిన దాత కుటుంబానికి మణిపాల్ వైద్యశాల కృతజ్ఞతలు తెలిపింది.

శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానము, ఇంద్రకీలాద్రి, విజయవాడ-1
"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన NIT No.19/EE-1/2025-26, Dt: 26-02-2026

శ్రీ అమ్మవారి దేవస్థానము నందు సాంకేతిక విభాగమునకు సంబంధించి కొండ పైన నందు 1) మహా మండపం అభిషేకం కొరకు Iron Scaffolding పనులకు గాను టెండర్లు కోరబడుచున్నవి. ఆసక్తికలవారు https://apeprocurement.gov.in లో Endowments Department వర్క్స్ నందు దర్శించవచ్చును. టెండర్ డౌన్ లోడు ది.27-02-2026 మ॥ 12.00 గం॥ల నుండి ది.02-03-2026 ఉ॥ 11.00 గం॥ల వరకు, టెండరు దాఖలు చేయు చివరి తేది:02-03-2026 మ॥ 12.00 గం॥ల వరకు. పూర్తి వివరములకు కార్యాలయము పనిచేయు వేళలో ఫోన్: 0866-2423800 నందు సంప్రదించగలరు.

ఆర్జిత సేవ, పరోక్ష సేవా మరియు విరాళముల కొరకు https:// kanakadurgamma.org నందు చూడగలరు.

శ్రీ బొర్రా రాధాకృష్ణ
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు

సం/- వి.కె. శీనా నాయక్, యమ్.ఎ
స్పెషల్ గ్రేడ్ డిప్యూటి కలెక్టరు & కార్యనిర్వహణాధికారి

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

SBI స్ట్రెస్సడ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫెసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. ముక్తేశ్వరరావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 88866 40777
ఆస్తి తనిఖీ కొరకు : 98856 03986

Appendix – IV –A
[See Proviso to Rule 8(6) R/w Rule 9(1)]

స్థిరాస్తుల అమ్మకం కొరకు అమ్మకం ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)కు రూల్ 9(1) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

1 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: **శ్రీమతి చంద్ర పద్మజ**, భర్త : చంద్ర వెంకట మనోజ్ కుమార్, ఫ్లాట్ నెం.504, కెవిఆర్ అపార్ట్‌మెంట్స్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ దగ్గర, ఏపూరు గ్రామం, పెదపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521105. వేరొక చిరునామా: **శ్రీమతి చంద్ర పద్మజ**, భర్త : చంద్ర వెంకట మనోజ్ కుమార్, డి.నెం.54-18-67/బి, క్రింది అంతస్తు, 1వ లైన్, జయప్రకాష్ నగర్ రోడ్డు, ఎల్‌ఐసి కాలనీ, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520008. వేరొక చిరునామా: **శ్రీమతి చంద్ర పద్మజ**, భర్త : చంద్ర వెంకట మనోజ్ కుమార్, ఫ్లాట్ నెం.503, నాల్గవ అంతస్తు, విఘ్నేష్ హైట్స్ (జిజెఎమ్ఆర్), చెనుమోలు వెంకట రామయ్య ఫ్లై ఓవర్ (మిల్క్ ప్రాజెక్ట్ ఫ్లై ఓవర్) దగ్గర, గొల్లపూడి గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్, ఎన్టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. **చంద్ర శ్రీ మణికంఠ పుష్పక్ కుమార్**, తండ్రి : చంద్ర వెంకట మనోజ్ కుమార్, ఫ్లాట్ నెం.504, కెవిఆర్ అపార్ట్‌మెంట్స్, శ్రీ చైతన్య టెక్నో స్కూల్ దగ్గర, ఏపూరు గ్రామం, పెదపాడు మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 521105. వేరొక చిరునామా: **చంద్ర శ్రీ మణికంఠ పుష్పక్ కుమార్**, తండ్రి : చంద్ర వెంకట మనోజ్ కుమార్, డి.నెం.54-18-67/బి, క్రింది అంతస్తు, 1వ లైన్, జయప్రకాష్ నగర్ రోడ్డు, ఎల్‌ఐసి కాలనీ, విజయవాడ, కృష్ణాజిల్లా, ఆంధ్రప్రదేశ్ - 520008. వేరొక చిరునామా: **చంద్ర శ్రీ మణికంఠ పుష్పక్ కుమార్**, తండ్రి : చంద్ర వెంకట మనోజ్ కుమార్, ఫ్లాట్ నెం.503, నాల్గవ అంతస్తు, విఘ్నేష్ హైట్స్ (జిజెఎమ్ఆర్), చెనుమోలు వెంకట రామయ్య ఫ్లై ఓవర్ (మిల్క్ ప్రాజెక్ట్ ఫ్లై ఓవర్) దగ్గర, గొల్లపూడి గ్రామ పంచాయితీ, విజయవాడ రూరల్, ఎన్టిఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్. వారు **డిమాండ్ నోటీసు తేది.17-06-2025** ప్రకారం **తేది.16-06-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.84,32,524/-** (అక్షరాల ఎనభై నాలుగు లక్షల ముప్పై రెండు వేల ఐదు వందల ఇరవై నాలుగు రూపాయలు మాత్రమే) + **తేది.17.06.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది.25-03-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తి వివరములు

ఎ-షెడ్యూలు: కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ ఏరియా, విజయవాడ రూరల్ మండలం వద్ద గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియా, గొల్లపూడి గ్రామ ఆర్.ఎస్.నెం.373/3, ప్లాట్ నెం.46,47, 48, 49, 50, 51, 52, 53, 54, 55, 55ఎ లోని గల ఆస్తి, అపార్ట్‌మెంట్‌కు హద్దులు: **తూర్పు** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **పడమర** : 40 అ॥ల వెడల్పు రోడ్డు, **ఉత్తరం** : చల్లా శంకరరావు గారి ఆస్తి. **ఈ నాలుగు హద్దుల మధ్య విస్తీర్ణం 2384.00 చ॥గ॥లు లేదా 1993.33 చ॥మీ॥ల విస్తీర్ణం, దీనిలో 71.58 చ॥గ॥ల అవిభాజ్యపు మరియు అనిర్దేశ్యపు వాటా స్థలం మరియు**

బి-షెడ్యూలు: పైన తెలిపిన ఎ-షెడ్యూలు ఆస్తి నందు నిర్మించిన "విఘ్నేష్ హైట్స్ (జిజెఎమ్ఆర్)", అను పేరుగల అపార్ట్‌మెంట్ నాల్గవ అంతస్తు నందు గల ఫ్లాట్ నెం.503 (మూడు బెడ్ రూమ్ ఫ్లాట్) రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.5103/2021, తేది.16.09.2021, ఇబ్రహీంపట్నం జెఎస్ఆర్ఓ ప్రకారం 1. శ్రీమతి చంద్ర పద్మజ, భర్త : చంద్ర వెంకట మనోజ్ కుమార్, 2. చంద్ర శ్రీ మణికంఠ పుష్పక్ కుమార్, తండ్రి : చంద్ర వెంకట మనోజ్ కుమార్ గార్లకు చెందినది. హద్దులు: **తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై మరియు ఫ్లాట్ నెం.502, **పడమర** : ఓపెన్ టు స్కై, **ఉత్తరం** : ఓపెన్ టు స్కై. **ఈ నాలుగు హద్దుల మధ్య విస్తీర్ణం 1610 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 402.50 చ॥అ॥ల కామన్ ఏరియా, 250 చ॥అ॥ల కార్ పార్కింగ్ ఏరియా, అన్నీ ఈజిమెంట్ హక్కులు మొ॥ వాటితో కలదు.**

రిజర్వు ధర : రూ.46,00,000/-	ధరావత్తు : రూ.4,60,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

2 సెక్యూర్డ్ క్రెడిటార్ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా (సెక్యూర్డ్ క్రెడిటార్) వారికి ఋణగ్రహీత: **1. శ్రీమతి సుజాత రాయ్**, భర్త : రంజన్ కుమార్ రాయ్, **2. శ్రీ రంజన్ కుమార్ రాయ్**, తండ్రి : రబీంద్ర కుమార్ రాయ్, **3. శ్రీ రాహుల్ కుమార్ రాయ్**, తండ్రి : రంజన్ కుమార్ రాయ్, ఋణగ్రహీతల చిరునామా: డోర్ నెం.21-9/1-16, రాగం మస్తాన్‌రావు వీధి, గౌతమ్ పబ్లిక్ స్కూల్ ఎదురుగా, మధుర నగర్, విజయవాడ, ఆంధ్రప్రదేశ్ - 520011 వారు **డిమాండ్ నోటీసు తేది 11-04-2025** ప్రకారం **తేది.11-04-2025** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.1,99,57,438/-** (అక్షరాల ఒక కోటి తొంభై తొమ్మిది లక్షల యాభై ఏడు వేల నాలుగు వందల ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) + **తేది.12.04.2025** నుండి తదుపరి వడ్డీ, కాస్ట్స్ మరియు ఇతర ఖర్చులు, ఛార్జీలు మొదలగునవి (తదుపరి జమలు ఉన్నచో తీసివేయబడును) వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క అధీకృత అధికారి వారిచే **భౌతిక స్వాధీనత** పరుచుకోబడిన బ్యాంక్ తనఖాలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలానే" ఏది ఎలా వుంటే అలానే" "అక్కడ ఏది ఉన్నదో అది" మరియు "రీకోర్స్ లేకుండా" పద్ధతిపై" తేది: 25-03-2026**న విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీతలు & హామీదారులకు ఇందుమూలముగా సూచించటమైనది.

షెడ్యూలు ఆస్తుల వివరములు

ఆస్తి-1: ఎ-షెడ్యూల్: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని గొల్లపూడి గ్రామ ఆర్.యస్.నెం.373/3రులోని ప్లాటు నెం.46,47,48,49,50,51,52,53,54,55, 55ఎ దాఖలా చ.గ.2384.0లు స్థిరాస్తి అపార్ట్‌మెంట్‌కు **హద్దులు: తూర్పు** : 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, **పడమర:** 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** చల్లా శంకర్ రావు గారి ఆస్తి.
ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.2384.0లు లేక చ.మీ.1993-33ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలములో అనిర్దిష్టపు జాయింటు హక్కులు గల చ.గ. 95లు స్థిరాస్తి మరియు
బి-షెడ్యూల్: ఎ-షెడ్యూల్‌లో నిర్మించబడిన "విఘ్నేష్ హైట్స్ (జిజెఎమ్ఆర్) నాలుగవ అంతస్తులో, ఫ్లాట్ నెం.501 (నాలుగు బెడ్‌రూమ్ ఫ్లాట్) అసంపూర్తి నిర్మాణదశలో యున్న ఫ్లాట్, **సేల్ డీడ్ నెం.7140/2020, తేది: 25.11.2020** గుణదల జెఎస్ఆర్ఓ ప్రకారం **1) శ్రీ రంజన్ కుమార్ రాయ్, తండ్రి: రవీంద్రకుమార్ రాయ్ మరియు 2) శ్రీ రాహుల్ కుమార్ రాయ్ తండ్రి: రంజన్ కుమార్ రాయ్ గార్లకు చెందిన ఆస్తి. హద్దులు: తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** మెట్లు మరియు ఫ్లాట్‌నెం.502.
ఈ నాలుగు సరిహద్దుల మధ్య 2188 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 547 చ॥అ॥ల కామన్ ఏరియా, 250 చ॥అ॥ల కార్‌పార్కింగ్ ఏరియా, అన్ని సౌలభ్య హక్కులతో మొదలైనవి వున్నాయి.

రిజర్వు ధర : రూ.56,00,000/-	ధరావత్తు : రూ.5,60,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి-2: ఎ-షెడ్యూల్: కృష్ణా జిల్లా, ఇబ్రహీంపట్నం సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విజయవాడ రూరల్ మండలం, గొల్లపూడి గ్రామ పంచాయితీ ఏరియాలోని గొల్లపూడి గ్రామ ఆర్.యస్.నెం.373/3రులోని ప్లాటు నెం.46,47,48,49,50,51,52,53,54,55, 55ఎ దాఖలా చ.గ.2384.0లు స్థిరాస్తి అపార్ట్‌మెంట్‌కు **హద్దులు: తూర్పు** : 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, **దక్షిణం** : 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, **పడమర:** 40 అ॥ల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం:** చల్లా శంకర్ రావు గారి ఆస్తి.
ఈ నాలుగు హద్దుల మధ్య చ.గ.2384.0 లు లేక చ.మీ.1993-33ర్లు స్థిరాస్తి ఖాళీ నివేశన స్థలములో అనిర్దిష్టపు జాయింటు హక్కులు గల చ.గ. 95లు స్థిరాస్తి మరియు
బి-షెడ్యూల్: ఎ-షెడ్యూల్‌లో నిర్మించబడిన "విఘ్నేష్ హైట్స్ (జిజెఎమ్ఆర్) మూడవ అంతస్తులో, ఫ్లాట్ నెం.401 (నాలుగు బెడ్‌రూమ్ ఫ్లాట్) అసంపూర్తి నిర్మాణదశలో యున్న ఫ్లాట్, **సేల్ డీడ్ నెం.7141/2020, తేది: 25.11.2020** గుణదల జెఎస్ఆర్ఓ ప్రకారం **1) శ్రీమతి సుజాతా రాయ్, భర్త: రంజన్ కుమార్ రాయ్ మరియు 2) శ్రీ రాహుల్ కుమార్ రాయ్ తండ్రి: రంజన్ కుమార్ రాయ్ గార్లకు చెందిన ఆస్తి.**
హద్దులు: **తూర్పు** : కామన్ కారిడార్, **దక్షిణం** : ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై, **ఉత్తరం:** మెట్లు మరియు ఫ్లాట్‌నెం.402.
ఈ నాలుగు సరిహద్దుల మధ్య 2188 చ॥అ॥ల ప్లింత్ ఏరియా, 547 చ॥అ॥ల కామన్ ఏరియా, 250 చ॥అ॥ల కార్‌పార్కింగ్ ఏరియా, అన్ని సౌలభ్య హక్కులతో మొదలైనవి వున్నాయి.

రిజర్వు ధర : రూ.56,00,000/-	ధరావత్తు : రూ.5,60,000/-	బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 25-03-2026, సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
వేలం పూర్తయ్యే వరకు ప్రతి బిడ్‌కు 5 ని॥ల అపరిమిత పొడిగింపు కలదు

పై ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం : తేది:27-02-2026 నుండి 24-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన **స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా** యొక్క వెబ్ సైట్ : **www.sbi.co.in/web/sbi-in-the-news/auction-notices**లో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ **M/s. PSB Alliance & M/s. Baanknet** యొక్క ఇ-వేలం పోర్టల్ : **https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.com**ను సంప్రదించండి.
2) **ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే GST, స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.**
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.
ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 194-1A యొక్క ప్రొవిజన్స్ ప్రకారం అమ్మకం జరుగును.

తేది: 26-02-2026, ప్రదేశం: విజయవాడ **సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా**

విజయవాడలోని గోల్డెన్ ఈవెంట్స్ కన్వెన్షన్స్‌లో జరిగిన ఏపీ రెరా ఛైర్మన్ శివారెడ్డి కుమారుడు వరుణ్‌కుమార్ రెడ్డి, సుస్మితల వివాహానికి హాజరైన సీఎం చంద్రబాబు

నా కుమార్తె మృతిపై సమగ్ర విచారణ చేపట్టండి

మంత్రికి వినతిపత్రం ఇచ్చిన వైద్య విద్యార్థిని దీపిక తండ్రి

భవానీపురం, న్యూస్‌టుడే: ఇటీవల చనిపోయిన సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థిని బి.దీపిక మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను బాధితురాలి తండ్రి బత్తుల కోదండరామిరెడ్డి కోరారు. సచివాలయంలో మంత్రిని ఆయన గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ. 'ఈ నెల 4న వెళ్లిన కుమార్తె కొద్దిసేపటికే అచేతనంగా పడి ఉండటం అర్ధరాత్రి నా కుమార్తె దీపిక చనిపోయినట్లు సమాచారం వచ్చింది. కుమార్తె మృతితో మా కుటుంబం కోలుకోలేని పరిస్థితికి చేరింది. చనిపోయిన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని, న్యాయం చేస్తామని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విచారణ వేగవంతం చేసి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. 4వ తేదీ అర్ధరాత్రి విధుల్లోకి అనుమానాలకు తావిస్తోంది' అని పేర్కొన్నారు.

మంత్రి సత్యకుమార్‌తో మాట్లాడుతున్న దీపిక తండ్రి కోదండరామిరెడ్డి

ఆర్‌జేడీ బాధ్యతల స్వీకరణ

గొల్లపూడి, న్యూస్‌టుడే : వ్యవసాయ మార్కెటింగ్ శాఖ రీజనల్ జాయింట్ డైరెక్టర్‌గా ఎం.దివాకర్ గొల్లపూడిలోని ఆ శాఖ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు పలువురు అధికారులు, ఉద్యోగులు ఆయన్ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

నార్త్ ఏసీపీగా సత్యానందం..

విజయవాడ నేరవార్తలు : ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ నార్త్ ఏసీపీగా సత్యానందం గురువారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్ర వ్యాప్త బదిలీల్లో భాగంగా ఇన్‌ఛార్జి నార్త్ ఏసీపీగా పని చేస్తున్న భానుప్రకాశ్‌రెడ్డి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ సత్యానందంను నియమించగా.. గురువారం బాధ్యతలు స్వీకరించారు.

మహాసభల విజయవంతానికి పిలుపు

గాంధీనగర్, న్యూస్‌టుడే : మార్చి 3, 4 తేదీల్లో అజిత్‌సింగ్‌నగర్‌లోని గుజ్జల సరళాదేవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్న పీడీఎస్‌యూ జాతీయ మహాసభలను జయప్రదం చేయాలని ఆ సంఘం జాతీయ కన్వీనర్ ఎం.రామకృష్ణ పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ క్లబ్‌లో కార్యక్రమ గోడపత్రిక ఆవిష్కరించారు. ఆయన మాట్లాడారు. మహాసభలను సీపీఐ(ఎంఎల్) కేంద్ర కమిటీ సభ్యుడు పి. టాన్యా ప్రారంభిస్తారని, సామాజిక విశ్లేషకులు జి. లక్ష్మీనరసయ్య, ఏపీ విద్యా పరిరక్షణ కమిటీ కన్వీనర్ రమేష్ పట్నాయక్ పాల్గొంటారని తెలిపారు. బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు కేటాయించకపోవడం విచారకరమని, జీవో 77ని రద్దు చేయాలని కోరుతున్నా ప్రభుత్వంలో స్పందన లేదని విమర్శించారు. విద్యారంగ సమస్యలపై చర్చించి, భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని చెప్పారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ నాయకులు రూపాశంకర్, శ్రీను, హేమ తదితరులు పాల్గొన్నారు.

డే కేర్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం

చిన్నారికి గాయాలు

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యాధరపురంలోని ఓ డే కేర్ సెంటర్ నిర్వాహకుల నిర్లక్ష్యం కారణంగా చిన్నారికి గాయాలయ్యాయి. వివరాలిలా ఉన్నాయి.. విద్యాధరపురంలోని పిల్లి జక్కయ్య వీధిలో బాలిక(4) తల్లిదండ్రులు అమల, మణికంఠలతో కలిసి ఉంటుంది. బాలికను స్థానికంగా ఉన్న నేషనల్ ప్లే డే కేర్ సెంటర్‌లో ఇటీవల చేర్పించారు. ఈ నెల 23వ తేదీన బాలిక అక్కను ఇంటికి వెళ్లి దుస్తులు తీసుకు రావాలని డే కేర్ సెంటర్ నిర్వాహకులు కోరారు. ఆ ప్రకారం బాలిక అక్క ఇంటికి వెళ్లి దుస్తులు ఇవ్వాలని తల్లిని కోరింది. దీంతో తల్లికి అనుమానం వచ్చి డే కేర్ సెంటర్‌కు రాగా బాలిక శరీరంపై గాయాలు ఉన్నాయి. నిర్వాహకులను ప్రశ్నించగా.. పొంతన లేని సమాధానాలు చెప్పారు. వెంటనే భవానీపురం పోలీసులకు సమాచారం ఇవ్వగా వచ్చి విచారణ చేపట్టారు. పోలీసుల విచారణలో.. బాలిక మరుగుదొడ్లు శుభ్రం చేసే ద్రావకాన్ని పడేసి అందులో కూర్చున్నట్లు తెలిసింది. వెంటనే శరీరాన్ని శుభ్రం చేసినట్లుగా తెలిపారు. అయితే బాలిక వంటికి ఉన్న డైపర్ తీయకపోవడంతో గాయాలైనట్లు వెల్లడించారు. ఈ క్రమంలో బాలికను నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతోంది. తల్లి అమల ఫిర్యాదు మేరకు భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్రాయిలర్ ధరలు
(కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235 చికెన్ స్కిన్‌లెస్ - 267.
అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 154, 163, 174 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

హోటల్‌లో వ్యభిచారం గుట్టురట్టు

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : గవర్నర్‌పేట ప్రకాశం రోడ్డులోని హోటల్ అలనా టౌన్ హౌస్‌లో గుట్టుగా జరుగుతున్న వ్యభిచారాన్ని పోలీసులు రట్టు చేశారు. ఇతర రాష్ట్రాల నుంచి మహిళలను తీసుకువచ్చి వ్యభిచారం చేయిస్తున్నట్లు పక్కా సమాచారం రావడంతో గవర్నర్‌పేట సీఐ అడపా నాగమురళి తన సిబ్బందితో దాడి చేశారు. హోటల్ మేనేజర్ భూషణ్‌తో పాటు స్మైల్ రాజ్ అనే వ్యక్తిని పట్టుకున్నారు. వీరిద్దరూ కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల నుంచి మహిళలను రప్పిస్తున్నట్లు గుర్తించారు. నిర్వాహకులిద్దరినీ అరెస్టు చేశారు. నలుగురు మహిళలను రక్షించి, సంరక్షణ గృహానికి తరలించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 8008003297

విజయవాడ నగరపాలక సంస్థ
సర్కిల్-2 కార్యాలయము, పట్టణ ప్రణాళికా విభాగము

తేదీ:18-02-2026

పత్రికా ప్రకటన

విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని **1వ వార్డు, గుణదల ప్రాంతం**లో గల ఆర్.ఎస్.నెం. **19/1, 180/3, 31/1A & 31/1B** మరియు **98/2D & 98/2E** భూములకు సంబంధించి ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం గుణదల ప్రాంతంలో గుర్తించబడిన అనధికార లేఅవుట్లకు **ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ ప్యాటర్న్ (IPLP)**ను సిద్ధంచేయడం జరిగినది.

ఈ **ఇన్-ప్రిన్సిపల్ లేఅవుట్ ప్యాటర్న్ (IPLP)** ప్లాన్లను ప్రజల పరిశీలనార్థం **మా కార్యాలయ నోటీసు బోర్డు** మరియు సచివాలయ నోటీసు బోర్డునందు ప్రదర్శించటం జరిగినది. కావున, సంబంధిత ప్రజలు ఈ లేఅవుట్ ప్లాన్లను పరిశీలించి, తమకు ఏవైనా అభ్యంతరాలు మరియు సూచనలు, సలహాలు ఈ నోటీసు ప్రకటించిన తేదీ నుండి 15 రోజులు గడువులోగా, కార్యాలయ పని వేళలు యందు అనగా ఉదయం 10:00 గంటల నుండి సాయంత్రం 5:00 గంటల వరకు సంబంధిత కార్యాలయం నందు అధికారులను ప్రత్యక్షంగా కలిసి తమ వినతిపత్రములను సమర్పించవచ్చునని తెలియజేయడమైనది.

SL.No.	IPLP. No.	RS. No.	AREA OF THE LOCALITY
1	IPLP2020/VJA/000183	80/3	GUNADALA
2	IPLP2020/VJA/000184	136/2P & 137/1P	GUNADALA
3	IPLP2020/VJA/000185	9/2P, 9/3P & 9/4P	GUNADALA
4	IPLP2020/VJA/000186	167/1C, 2P & 3P	GUNADALA
5	IPLP2020/VJA/000187	98/2D & 98/2E	GUNADALA
6	IPLP2020/VJA/000188	31/1A & 31/1B	GUNADALA
7	IPLP2020/VJA/000189	180/3	GUNADALA
8	IPLP2020/VJA/000190	19/1	GUNADALA

Sd/- Asst. City Planner-II, Circle-II, VMC

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం కొనబడును బ్యాంకులలో ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీబంగారం విడిపించి ఈరోజు మార్కెట్ ధరకు కొనబడును స్పాట్‌క్యాష్. ✆ 81422 92071

REAL ESTATE

FLAT FOR SALE

3BHK for Sale
At Patamata, Near NSM School and MG Road. West Entrance, 100% Vaastu Compliant
Contact : 73370 50321
Scan Below QR for More details

PLOT FOR SALE

TADIGADAPA

తాడిగడప బందరురోడ్డుకి 1Km (లిప్రా కాలనీ) కిలారు శ్రీరాములు గారి కాలనీలో వెంటనే ఇంటి నిర్మాణమునకు అనువైన 100 చ॥గ॥ల నుండి స్థలములు అమ్మకమునకు కలవు. ✆ 81210 01123

RAMAVARAPPADU

Commercial Lands for sale @ Enikepadu to Tadigadapa, 100 FT Road, 2985 sq.yards for sale. ✆ 8977771234

GENERAL

బందరురోడ్డు, కంకిపాడు ఔటర్ రింగురోడ్డు దగ్గర్లో, చలివేంద్రపాలెం, భవిష్యరాగా CRDAవెంచర్‌లో ఓపెన్ ప్లాట్స్ బ్యాంక్ లోన్ సౌకర్యంతో కలవు ✆ 82970 14789

JOBS

Sweet Mantra, Kanuru, M.G.Road, Vijayawada. ★ Wanted Male/Female Accountant: Experience in Talley and able to deal With Income Tax,GST & Internal Audit, etc., ✆ 92957 58489

Wanted B.Com Graduate or a CA Drop out Preferably Male to Work in an Audit Office. Mail your Resume to kowthahr@gmail.com and inform Pavan on ✆ 99596 11004.

విజయవాడ ప్రముఖ కన్‌స్ట్రక్షన్స్ సంస్థలో వర్క్ చేయుటకు అనుభవం గల సూపర్‌వైజర్స్ కావలెను. లోకల్ వార్కి ప్రాధాన్యత సంప్ర॥ 93933 34469.

విజయవాడ బందరురోడ్డులో Vyasa విద్యా సంస్థ నందు పని చేయుటకు టెలీకాలర్స్-10, కౌన్సెలర్స్-3, అకౌంటెంట్-1, క్లాస్ ఇన్‌ఛార్జులు-3, క్యాంపస్ ఇన్‌ఛార్జులు-2 కావలెను ✆ 91336 60400.

విజయవాడ అడ్వకేట్ ఆఫీసులో బ్యాంక్‌వర్క్ పనిచేయుటకు "ఫీల్డ్ వర్క్ ఎంప్లాయిస్ (M), & అనుభవం గల టైపిస్ట్ (M/F) కావలెను. అ: డిగ్రీ (EM). ✆ 63004 04861.

కంప్యూటర్ ఆపరేటర్స్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్స్, మెకానికల్ ఇంజినీర్స్, (ITI) ఫిట్టర్, మెకానికల్, టెక్నీషియన్స్ (10th, ఇంటర్) కావలెను. ఆటోనగర్ VJA ✆ 98482 65777

ఒంగోలులోని ప్రముఖ రెస్టారెంట్ నందు పనిచేయుటకు మేనేజర్, కెప్టెన్, స్టీవర్డ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cell: 99850 95888, 96427 77756.

VJAలోని EDU సంస్థ కొరకు 45Yrs లోపు డిగ్రీ, PROs M/F, జీ: 20,000+ Ince., 10 to 5pm ✆77025 49105, 70957 91736.

FACULTY/ TEACHERS

పోరంకిలోని ప్రముఖ ప్లే స్కూల్‌లో పనిచేయుటకు Qualified Teachers కావలెను. Contact: ✆ 83741 91117

BOOK YOUR COLOUR CLASSIFIED ₹1200/- (5 Lines)
PH: 98496 97616
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తిరువూరు
• తిరువూరు • మైలవరం

'బకాయిలు చెల్లించకపోతే విధులు బహిష్కరిస్తాం'

ఎన్టీటీపీఎస్ పరిపాలన కార్యాలయం ఎదుట ఒప్పంద కార్మికుల ఆందోళన

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : గతంలో పెంచిన వేతన బకాయిల విడుదలలో ఒప్పంద కార్మికులకు అన్యాయం జరుగుతూనే ఉందని కార్మిక సంఘ సభ్యులు వాపోయారు. సర్వీస్ ఇన్‌సెంటివ్‌లు, 2 శాతం పెరిగిన వేతన బకాయిలు విడుదల చేయాలని సంస్థ పరిపాలన భవనం వద్ద గురువారం ఆందోళన చేశారు. వేతనాలు పెంచి చెల్లించేందుకు గతంలో యాజమాన్యాలకు కార్మిక సంఘాలతో చర్చలు జరిగాయని గుర్తు చేశారు. బకాయిలను చెల్లించడంతో పాటు 20 సంవత్సరాలు విధుల్లో కొనసాగిన వారికి సర్వీస్ ఇన్‌సెంటివ్ ఇవ్వడానికి ప్రభుత్వం, విద్యుత్తు సంస్థల యాజమాన్యాలు అంగీకారం తెలిపాయి. అయితే అవి నామమాత్రంగానే జరిగాయన్నారు. రెండ్రోజుల్లో కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించకపోతే విధులు బహిష్కరించి ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తిరువూరు: 98853 28820 మైలవరం: 80085 74705

స్పందన: ★ తిరువూరు 9వ వార్డులోని డ్రెయిన్లలో వ్యర్థాలు పేరుకున్నాయని స్థానికుడు శివప్రసాద్ సమస్యను 'ఈనాడు' మేమున్నాం..మీకు తోడుగా ద్వారా అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన మున్సిపల్ శానిటరీ అధికారి విజయ్ పారిశుద్ధ్య కార్మికులను పంపి పూడిక తీయించారు.

★ తిరువూరు 5వ వార్డులోని రోడ్లపై చెత్త, నరికేసిన చెట్టు కొమ్మలను తొలగించడం లేదని స్థానికుడు బాజీ 'మేమున్నాం..మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. స్పందించిన శానిటరీ అధికారి పారిశుద్ధ్య కార్మికులను పంపి వాటిని తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, తిరువూరు**

★ రెడ్డిగూడెం పంచాయతీ గౌడ్ బజార్‌లోని డ్రెయిన్లలో పూడిక పేరుకుందని స్థానికులు 'మేమున్నాం... మీకు తోడుగా' ద్వారా సమస్యను అధికారులకు తెలిపారు. పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి ఎస్.నాగబాబు స్పందించి పారిశుద్ధ్య కార్మికులను పంపి పూడిక తీయించి సమస్య పరిష్కరించారు. **- న్యూస్‌టుడే, రెడ్డిగూడెం**

లయన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

రిబ్బను కత్తిరిస్తున్న వెంకటేశ్వరరావు, అరుణ కుమారి

విస్సన్నపేట, న్యూస్‌టుడే : సమాజానికి లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అమోఘమని లయన్ డాక్టర్ ఎన్వీ వెంకటేశ్వరరావు అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ విస్సన్నపేట ఆధ్వర్యంలో గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని క్లబ్ అధ్యక్షురాలు లయన్ రాయల అరుణ కుమారితో కలిసి ఆయన ప్రారంభించారు. పలువురు క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

డొంక రోడ్ల అభివృద్ధికి ఏఎంసీ నిధులివ్వండి

ప్రసంగిస్తున్న ఎమ్మెల్యే కృష్ణప్రసాద్

మైలవరం, న్యూస్‌టుడే : దీర్ఘ కాలంగా అభివృద్ధికి దూరంగా ఉన్న గ్రామాల్లోని డొంక రోడ్లను బాగు చేయడానికి వ్యవసాయ మార్కెట్ కమిటీల నిధులను వినియోగించుకునే అవకాశం ఇవ్వాలని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ కోరారు. అసెంబ్లీలో ఆయన గురువారం మాట్లాడారు. గతంలో యార్డుల ద్వారా వచ్చిన ఆదాయంతో ఆయా పాలకవర్గాలతోనే పనులు చేయించేవారని గుర్తు చేశారు. కానీ చేతి నిండా నిధులున్నా వినియోగించే అధికారం లేక డొంక రోడ్ల అభివృద్ధి సాధ్యంకావడం లేదన్నారు. గడచిన ఏడేళ్లలో ప్రకృతి వైపరీత్యాలతో పలు రోడ్లు ధ్వంసమయ్యాయని వివరించారు.

ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలి

కలెక్టర్ లక్ష్మీశతో చర్చిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాసరావు

తిరువూరు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి అధ్యక్షతన త్వరలో జరగబోయే ప్రజాప్రతినిధులు, అధికారుల సమావేశానికి ముందుగా తిరువూరు నియోజకవర్గ సమస్యలను స్థానిక ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు గురువారం కలెక్టర్ లక్ష్మీశ దృష్టికి తీసుకొచ్చారు. కలెక్టర్ కార్యాలయంలో ప్రత్యేకంగా సమావేశమై నియోజకవర్గానికి సంబంధించిన పలు అంశాలను చర్చించారు. పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులు పూర్తి చేయాలని, ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. దీనిపై కలెక్టర్ స్పందిస్తూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రం అందజేత.. నెమలి (గంపలగూడెం): నెమలి వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని దేవాలయ సహాయ కమిషనర్ ఎన్.సంధ్య గురువారం కలెక్టర్ జి.లక్ష్మీశకు ఆహ్వాన పత్రం అందజేశారు. ఈ నెల 28 నుంచి మార్చి 5 వరకు ఆలయ బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నట్లు, 2న రాత్రి స్వామి వారి కల్యాణం జరుగుతుందని ఆమె కలెక్టర్‌కు వివరించారు.

దాటాలంటే దడే.. అన్నీ చిక్కులే

ప్రతిపాదనలకే పరిమితమైన వారధుల నిర్మాణం

మైలవరం, తిరువూరు, న్యూస్‌టుడే

వాగులపై ప్రయాణం ప్రజలకు చిక్కులు తెచ్చి పెడుతోంది. ప్రజా రవాణాతో పాటు వ్యవసాయ ఉత్పత్తుల తరలింపునకు ఆటంకాలు ఏర్పడుతున్నాయి. కూలిన వంతెనలకు దీర్ఘకాలంగా మరమ్మతులు లేక, అవసరం ఉన్న చోట నిర్మాణాలకు నిధులు మంజూరు కాక ఇబ్బందులు కొనసాగుతున్నాయి. పదే పదే ప్రతిపాదనల అంచనా పెరుగుతున్నాయి. మైలవరం నియోజకవర్గ పరిధిలో బుడమేరు తదితర వాగులు ప్రవహిస్తున్నాయి. ఈ క్రమంలో రవాణాకు ఆటంకాలు ఏర్పడకుండా దశాబ్దాల కిందటే అవసరమైన చోట వంతెనలు నిర్మించారు. కానీ మైలవరం, జి.కొండూరు, రెడ్డిగూడెం మండలాల పరిధిలో ప్రవహించే బుడమేరే ప్రధాన నీటి వనరు కాగా ప్రస్తుతం కొన్ని చోట్ల వర్షాకాలంలో ఆ ప్రవాహాలను దాటడం ప్రజలకు గగనంగా మారుతోంది.

★ మైలవరంలోని నారాయణనగర్ వద్ద బుడమేరు వాగు దాటాలంటే రైతులకు ఎదురుచూపులు తప్పడం లేదు. వాగులో వేసిన మట్టి రోడ్డే ఎండాకాలంలో వారికి ఆదరువు.

★ రెడ్డిగూడెం మండలం రుద్రవరం వద్ద రూ.1.10 కోట్లతో నరుకుళ్లపాడు వద్ద నాగసాని వాగుపై రెండు వంతెనలు కలిపి సుమారు రూ.6.5 కోట్లతో అంచనాలు పంపి ఆమోదానికి ఎదురు చూస్తున్నారు. ★ మైలవరం, జి.కొండూరు మండలాల్లోని గ్రామాల నుంచి అనుసంధానంగా ఉన్న హెచ్.ముత్యాలంపాడు వద్ద బుడమేరు వాగుపై వంతెన కూలి నాలుగేళ్లవుతోంది. అప్పటి నుంచి శాశ్వత వంతెనకు పంపుతున్న ప్రతిపాదనలు అంచనాలు పెరుగుతున్నాయి తప్ప మంజూరు కావడం లేదు. రవాణా ఇబ్బందులతో తాజాగా రూ.1.50 కోట్లతో సమీప రోడ్డు, వంతెనకు తాత్కాలిక పనులు చేయిస్తున్నారు. ★ తిరువూరు మండలంలోని రాజుగూడెం, ఎర్రమాడు, చౌటపల్లి, కొత్తూరు తదితర గ్రామాలకు వెళ్లే మార్గాల్లోని వంతెనలు ప్రమాదకరంగా మారాయని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాటికి పగుళ్లు ఏర్పడి ఎప్పుడు కూలుతాయే అన్నట్లు ఉన్నాయని వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

మైలవరం నారాయణనగర్ వద్ద వాగులో మట్టి దారి

ట్రాఫిక్ అవస్థలు తగ్గించేలా..

సబ్ డివిజన్ పరిధిలో ప్రధానమైన వంతెనల కోసం గతంలోనే ప్రతిపాదనలు పంపాము. స్థానిక ఎమ్మెల్యే వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లారు. అందులో భాగంగానే హెచ్.ముత్యాలంపాడు వంతెన వద్ద ట్రాఫిక్ అవస్థలు తగ్గించేలా తాత్కాలిక పనులు చేయిస్తున్నాం.

- అప్పారావు, ర.భ. డీఈ, మైలవరం

జనసేన సభ్యత్వాల నమోదు ప్రారంభం

కరపత్రాలు ప్రదర్శిస్తున్న నాయకులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : మండలంలోని తోటమూల జనసేన కార్యాలయంలో గురువారం క్రియాశీలక సభ్యత్వం నమోదు ప్రక్రియను పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఎం.శ్రీనివాసరావు, మండల అధ్యక్షుడు సీహెచ్.వెంకట కృష్ణారావు ప్రారంభించారు. గాదెవారిగూడెం సర్పంచి సీహెచ్.శ్రీనివాసరావు, ఏఎంసీ డైరెక్టర్ పి.మాధవరావు, ప్రధాన కార్యదర్శి వి.కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

క్షేత్ర స్థాయి సహాయకుడిపై ఫిర్యాదు

తిరువూరు, న్యూస్‌టుడే : తిరువూరు మండలం కోకిలంపాడు గ్రామంలో ఉపాధి పనులకు సంబంధించి రూ.5 లక్షల నిధులు స్వాహా చేసిన క్షేత్ర స్థాయి సహాయకుడిపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసినట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామంలో చేపట్టిన ఉపాధి పనుల్లో ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా నిధులు దుర్వినియోగం జరిగిందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు చేసుకునే వారు, వేరే ప్రాంతాల్లో స్థిరపడ్డ వారు, వ్యాపారాలు చేసుకునే వారి పేర్ల మీద మస్టర్లు వేసి పనులకు హాజరైనట్లు వారి ఖాతాల్లో నగదు జమ చేయించి నిధులు స్వాహా చేసినట్లు ఆరోపించారు. అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

శిక్షణను పరిశీలించిన అధికారులు

మైలవరం, న్యూస్‌టుడే : మండలంలోని వెల్వడంలో చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని వెల్వడం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌లో సిబ్బందికి నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాన్ని రాష్ట్రీయ కిశోర స్వాస్థ్య అధికారి డాక్టర్ కిరణ్, జిల్లా అధికారిణి మాధవి గురువారం పరిశీలించారు. పాఠశాలల పిల్లల్లో పోషకాహార విలువలు, ఎనీమియా, రుతు పరిశుభ్రత పలు ఇతర అంశాలపై నిర్వహిస్తున్న అవగాహన చర్యలపై అడిగి తెలుసుకున్నారు.

యువత భాగస్వామ్యంతో డ్రగ్స్ నియంత్రణ

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే : డ్రగ్స్ వినియోగంతో విద్యార్థులు, యువత ఆర్థికంగా, శారీరకంగా, సామాజికంగా కుంగుబాటుకు గురవుతారని గ్రామీణ డీసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. కీసర బీజేటీ కళాశాలలో గురువారం నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. మత్తు పదార్థాలు వినియోగించడం నేరమని, అటువంటి వారిని సమాజంలో చులకనగా చూస్తారన్నారు.

ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం తప్పనిసరి

చోదకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై సతీష్ కుమార్

జి.కొండూరు, న్యూస్‌టుడే : ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని జి.కొండూరు ఎస్సై సతీష్ కుమార్ సూచించారు. గురువారం స్థానిక వై- జంక్షన్ సమీపంలో వాహనదారులతో ఆయన మాట్లాడారు. భారీ వాహనాలు నడిపే డ్రైవర్లు మద్యం తాగి నడపవద్దని, మైనర్లకు ద్విచక్ర వాహనాలు ఇవ్వకూడదని హెచ్చరించారు. అనంతరం జాతీయ రహదారిపై శిరస్త్రాణం ధరించాలని తెలిపే అవగాహన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు.

పరీక్ష కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు

విస్సన్నపేట, న్యూస్‌టుడే : మండల కేంద్రంలో గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సర ఆంగ్ల పరీక్ష ప్రశాంతంగా జరిగింది. మొత్తం నాలుగు కేంద్రాల్లో 1503 మందికి గాను 1468 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 35 మంది గైర్హాజరయ్యారని కస్టోడియన్ అధికారి రెబ్బ మురళీకృష్ణ తెలిపారు. స్థానిక ఎస్సై అర్జున్‌రాజు ఆధ్వర్యంలో పటిష్ఠ పోలీసు బందోబస్తు నిర్వహించారు.

ఎ.కొండూరు, న్యూస్‌టుడే : కంభంపాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన పరీక్షకు మొత్తం 130 మంది గాను 128 మంది హాజరు అయ్యారని ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ ప్రసాద్ తెలిపారు.

నాణ్యమైన నిరంతర విద్యుత్తు సరఫరానే లక్ష్యం

జూపూడి: భూమిపూజ చేస్తున్న మైలవరం ఎమ్మెల్యే

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాలకు నాణ్యమైన నిరంతర విద్యుత్తు సరఫరా చేయాలనే లక్ష్యంతో విద్యుత్తు ఉప కేంద్రాల ఏర్పాటుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ తెలిపారు. ఇబ్రహీంపట్నం గ్రామీణ మండలం జూపూడిలో 33- 11 కేవీ విద్యుత్తు ఉప కేంద్రం నిర్మాణ పనులకు ఆయన గురువారం భూమి పూజ చేశారు. వేసవి దృష్ట్యా తాగు, సాగు నీటికి విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. వ్యవసాయ విద్యుత్తు సరఫరాకు ప్రత్యేక ఫీడర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న, సర్పంచి దేవమాత, కూటమి నాయకుడు అక్కల గాంధీ, విద్యుత్తు శాఖ అధికారులు టి.రవిచంద్ర, గురుకిశోర్, వెంకన్న పాల్గొన్నారు.

విస్సన్నపేటలో సీసీ రోడ్డు నిర్మాణానికి..

విస్సన్నపేట, న్యూస్‌టుడే : స్థానిక కమ్మటూరు కాలనీలో ఎంపీ కేశినేని శివనాథ్(చిన్ని) ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులకు కూటమి నాయకులు శంకుస్థాపన చేశారు. బద్దే వెంకటేశ్వరరావు, చలసాని వెంకటేశ్వరరావు, రాయల సుబ్బారావు, షేక్ యాసిన్, వైభవ్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

✦ఎల్‌ఓసీ పత్రాలు పంపిణీ.. గొల్లపూడి: అనారోగ్యంతో బాధపడుతున్న పలువురు ఆసుపత్రిలో చికిత్స చేయించుకునేందుకు వీలుగా ప్రభుత్వం మంజూరు చేసిన ఎల్‌ఓసీ పత్రాలను ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ గొల్లపూడిలోని కార్యాలయంలో గురువారం అందించారు.

సర్పంచులకు ఘన సన్మానం

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండలంలోని గ్రామాల సర్పంచులను ఘనంగా సన్మానించారు. పాలకవర్గాల పదవీ కాలం మరో నెలలో పూర్తి కావొస్తున్నందున చివరి సమావేశానికి హాజరైన వారిని సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసన్నరాణి, ఎంపీడీవో అనురాధ తదితరులు పాల్గొన్నారు. **- న్యూస్‌టుడే, మైలవరం**

అడ్డదిడ్డ ప్రయాణం.. ప్రమాదాలకు కారణం

విజయవాడ బైపాస్ రహదారి ప్రమాదకరంగా మారింది. ఆ రోడ్డుపై వాహన చోదకులు ఇష్టం వచ్చినట్లు ప్రయాణం చేస్తున్నారు. కొందరు వ్యతిరేక మార్గంలో వెళ్తు ఉండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వ్యతిరేక మార్గంలో వెళ్లే వాహన చోదకులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. **- న్యూస్‌టుడే, గొల్లపూడి**

కుక్కల బెడద.. జనాలకు వెత

గొల్లపూడి, రాయనపాడు గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. రహదారులపై గుంపులుగా ఇవి స్వైరవిహారం చేస్తున్నాయి. దీంతో పాదచారులు, వాహన చోదకులు హడలిపోతున్నారు. ముఖ్యంగా రాత్రి సమయంలో నివాసాలకు వెళ్లే వారి వెంట పడుతున్నాయి. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి శునకాల బారి నుంచి కాపాడాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, గొల్లపూడి**

పాఠశాలల్లో ముందస్తు తనిఖీలు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పది తుది పరీక్షలు నిర్వహించనున్న మండలంలోని పలు పాఠశాలలను ఎంఈవో పి.రమేష్ బాబు గురువారం సందర్శించారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లను ప్రధానోపాధ్యాయులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షల సమయం సమీపిస్తున్నందున కేంద్రాలకు కావాల్సిన సౌకర్యాలను సమకూర్చుకోవాలని వారికి సూచించారు.

యోగా సాధనతో జ్ఞాపక శక్తి మెరుగు

విద్యార్థులతో ఆసనాలు వేయిస్తున్న జనార్దన్

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే జ్ఞాపక శక్తి పెరుగుతోందని శాంతి వన్ యోగా ఫౌండేషన్ అధ్యక్షుడు, యోగా గురువు అంకె జనార్దన్ తెలిపారు. మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన యోగా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్యం నుంచి యోగా నేర్చుకుని సాధన చేస్తే అన్ని రంగాల్లో ఉన్నత స్థితికి చేరుకోవచ్చని సూచించారు. హెచ్‌ఎం డేవిడ్ రాక్‌ఫెల్లర్, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

అవీ ఇవీ

శివాలయంలో దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠ

గొల్లపూడి: గొల్లపూడిలోని శివాలయంలో దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠ గురువారం జరిగింది. గ్రామానికి చెందిన ఆలపాటి సుబ్బారావు, లక్ష్మి దంపతుల సహకారంతో దక్షిణామూర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమం, పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ జరిగింది.

ఆలయాల అభివృద్ధి పనులకు విరాళం

జి.కొండూరు, న్యూస్‌టుడే : కవులూరులోని శ్రీకాళి కామాత దుర్గాదేవి ఆలయం, కొండపల్లి శివారు శాంతినగర్‌లోని రామాలయంలో పలు అభివృద్ధి పనుల నిమిత్తం రూ.2 లక్షలను ప్రముఖ పారిశ్రామికవేత్త కోగంటి సత్యనారాయణ విరాళంగా అందిస్తానని ప్రకటించారు. ఆయన గురువారం ఆయా గ్రామాల్లోని ఆలయాలను దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆయన్ను సన్మానించారు. పినపాక మాజీ సర్పంచి గరికపాటి జైపాల్, సీహెచ్ ప్రసాద్, నాగభూషణాచారి, శివకోటేశ్వరరావు, ఆంజనేయచారి తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలపై అవగాహన

గొల్లపూడి, న్యూస్‌టుడే : యువతకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం గొల్లపూడిలోని షాదీఖానాలో గురువారం నిర్వహించారు. పరిశ్రమల స్థాపన, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలను ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి ఆర్.రవికుమార్, డీఆర్‌డీఏ అధికారులు వివరించారు.

శ్మశానాల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

ఇబ్రహీంపట్నం: కొండపల్లి పురపాలికలోని అన్ని శ్మశాన వాటికలను అభివృద్ధి చేయనున్నామని ఛైర్మన్ చిట్టిబాబు తెలిపారు. ఇబ్రహీంపట్నం సహాయమాత పాఠశాల పరిసరాల్లోని ఎస్సీ శ్మశాన వాటికను పుర అధికారులతో కలిసి ఆయన గురువారం పరిశీలించారు. కంపెనీల సామాజిక నిధులతో శ్మశానాల్లో మౌలిక వసతులు కల్పించడంతో పాటు రక్షణ గోడలు నిర్మించనున్నామని చెప్పారు. స్థానిక కౌన్సిలర్లు, సహాయక ఇంజినీర్ మోస్మీ తదితరులు పాల్గొన్నారు.

స్పందించారు.. బారికేడ్లు తొలగించారు

ఇబ్రహీంపట్నం: ఇబ్రహీంపట్నం- ఛత్తీస్‌గఢ్(30), విజయవాడ- హైదరాబాద్(65) జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు కొన్ని నెలల కిందట ట్రాఫిక్ సిబ్బంది పలు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని రోజుల నుంచి వీటిని గుర్తించక అనేక మంది వాటిని ఢీకొని ప్రమాదాలకు గురయ్యారు. దీంతో 'బారికేడ్లను గుర్తించక.. మృత్యువుకు చేరిక..' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన కథనానికి ఎస్సైలు కృష్ణ, లక్ష్మణరావు స్పందించారు. జాతీయ రహదారులపై ఉన్న బారికేడ్లను తీయించారు.

నాగులూరులో ఇరువర్గాల ఘర్షణ

ఎనిమిది మందికి తీవ్ర గాయాలు

మైలవరం ఆసుపత్రిలో వివరాలు సేకరిస్తున్న పోలీసులు

రెడ్డిగూడెం, న్యూస్‌టుడే : పాత కక్షల నేపథ్యంలో మండలంలోని నాగులూరులో ఇరువర్గాల మధ్య కొట్లాట తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. ఎస్సై శ్రీను తెలిపిన వివరాల ప్రకారం.. నాగులూరులో సమీప బంధువులైన మట్టకొయ్య రుషారావు, కట్టా జమలయ్య, అబ్రహాం మధ్య కొంతకాలంగా ఆస్తి వివాదం నడుస్తోంది. బుధవారం రాత్రి ఆ విషయమై మొదలైన వాదన కాస్తా ఇరువర్గాలు కత్తులు, కర్రలు తీసుకొని కొట్టుకునే వరకు వెళ్లింది. ఈ క్రమంలో పరస్పరం దాడులు చేసుకున్నారు. దీంతో పలువురి తలలకు తీవ్రగాయాలు కాగా 108లో తొలుత వారిని స్థానిక ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రుషారావు, జమలయ్యల వేర్వేరు ఫిర్యాదులతో ఇరువర్గాలపై రెండు కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు. రుషారావుకు సంబంధించి అయిదుగురు, జమలయ్యకు సంబంధించి ముగ్గురిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించినట్లు వివరించారు.

గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం

చిలుకూరులో డ్రెయినేజీ నిర్మాణ పనులు పరిశీలిస్తున్న జ్యోత్స్న, శకుంతల

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : గ్రామాల్లో అభివృద్ధి పనులకు ప్రాధాన్యం మేరకు నిధులు కేటాయిస్తూ వాటిని పూర్తి చేస్తున్నట్లు ఎంపీపీ పాలడుగు జ్యోత్స్న తెలిపారు. కేతనకొండలోని మైనార్టీ బజార్లో సీసీ డ్రెయిన్ల నిర్మాణానికి ఆమె గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీని గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో శకుంతల, సర్పంచి నళిని ఆశాలత, ఎంపీటీసీ సభ్యుడు సువర్ణరాజు, తెదేపా నాయకుడు వెంకట్రావు పాల్గొన్నారు. ◆ చిలుకూరులో మండల పరిషత్తు నిధులతో చేపట్టిన డ్రెయిన్ల నిర్మాణాన్ని ఎంపీపీ పరిశీలించారు. ఎంపీడీవో శకుంతల, సర్పంచి గొంది సురేష్, ఇంజినీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

పదిలో ప్రతిభ చాటితే నగదు బహుమతులు

దాత సత్యనారాయణరెడ్డిని సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

గంపలగూడెం, న్యూస్‌టుడే : సత్యాలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో పది చదువుతున్న విద్యార్థులు తుది పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన వారికి ప్రోత్సాహకంగా రూ.50 వేలు, రూ.30 వేలు చొప్పున అందజేస్తానని గ్రామానికి చెందిన ప్రవాసాంధ్రుడు కామసాని సత్యనారాయణ రెడ్డి ప్రకటించారు. గురువారం పాఠశాలను సందర్శించిన ఆయన పది పరీక్షలకు సిద్ధమవుతున్న వారితో మాట్లాడారు. గతేడాది కూడా దాత విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహకం అందజేశారు. ఈ మేరకు హెచ్‌ఎం సతీష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు సత్యనారాయణరెడ్డిని సత్కరించారు.

పారిశుద్ధ్య లోపం.. స్పందన శూన్యం

తిరువూరు, న్యూస్‌టుడే

తిరువూరు పట్టణంలోని ఆర్టీసీ బస్‌స్టాండ్‌లో తీవ్ర పారిశుద్ధ్య లోపం కారణంగా ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. బస్‌స్టాండ్ ప్రాంగణంలో అపరిశుభ్ర వాతావరణం నెలకొనడంతో వేచి ఉండలేని పరిస్థితులు ఏర్పడ్డాయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రధానంగా బస్‌స్టాండ్‌లోని మరుగుదొడ్లపై మూతలు లేకపోవడంతో భరించలేని దుర్గంధం వ్యాపించి ఉండలేక పోతున్నామని వాపోతున్నారు. ఈ క్రమంలో అక్కడ పందుల సంచారం కూడా ఎక్కువగా ఉండడంతో అనారోగ్య సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉందని ఆవేదన చెందుతున్నారు. బస్‌స్టాండ్‌లో పారిశుద్ధ్య పనులు నిర్వహించే గుత్తేదారు నిర్లక్ష్యంతోనే ఇటువంటి పరిస్థితులు తలెత్తుతున్నాయని ఆరోపిస్తున్నారు.

అధ్వానంగా బస్టాండ్‌లోని మరుగుదొడ్ల పరిసరాలు

ఇష్టం వచ్చినట్లు నిలుపుదల..

ప్రయాణికులు వేచి ఉండడానికి సరైన కుర్చీలు ఉండవు. ఇక ఫ్యాన్లు అయితే ఉంటాయి కానీ ఎప్పుడు తిరగడం చూడలేదని పలువురు చెబుతున్నారు. కొందరు ఇష్టం వచ్చినట్లు ద్విచక్ర వాహనాలు, కార్లు పార్కింగ్ ఏరియాలో కాకుండా బస్సులు నిలిపే ప్రాంతంలో పెడుతున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఆయా సమస్యలపై సంబంధిత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి తగు చర్యలు తీసుకోవాలని, సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

దర్శించండి దేవాదాయ ధర్మదాయ శాఖ తరించండి
స్వయంభూ
శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానము
నెమలి గ్రామం, గంపలగూడెం మం॥, ఎన్.టి.ఆర్ జిల్లా
✆ 08673 - 294633, 294655
నెమలి బ్రహ్మోత్సవాలు

➤ ది. 28-02-2026 శనివారం అంకురార్పణము
➤ ది. 01-03-2026 ఆదివారం శేష వాహన ఉత్సవము, ఎదుర్కోల ఉత్సవం
ది. 02-03-2026 సోమవారం రాత్రి 9.00 గం.లకు శ్రీ స్వామి వారి తిరుఃకళ్యాణం
➤ ది. 03-03-2026 మంగళవారం చంద్రగ్రహణం కారణమున ఉ॥ 9.00 గం.లకు ఆలయం మూసివేయబడును.
➤ ది. 04-03-2026 బుధవారం రథోత్సవము, చక్రస్నానం, పల్లకి ఉత్సవం, తెప్పోత్సవం
➤ ది. 05-03-2026 గురువారం శ్రీ పుష్ప యాగము, పవళింపు సేవ
గమనిక: ది. 03-03-2026 మంగళవారం రోజున చంద్రగ్రహణం కారణంగా శ్రీ స్వామి వారి కళ్యాణం ది. 02-03-2026 సోమవారం రోజునకు మార్చబడినది. కావున భక్తులు గమనించి సహకరించగలరు.
శ్రీ స్వామి వారి సేవలో
ఛైర్మన్ మరియు ధర్మకర్తల మండలి సభ్యులు
సహాయ కమీషనరు & కార్యనిర్వాహణాధికారిణి

P.V.KRISHNA RAO MEMORIAL
KUMAR SENIOR SECONDARY SCHOOL
Affiliated to CBSE - 130617
KOTHURU(V), Nuzvid - Vijayawada road, NUZVID.
Cell / Watsapp : 9848336228, 9059917333, 8522031368
We are Building an Exceptional Teaching team...

Position	Classes	Subjects
PRT	1st to Vth	English, Maths, Hindi, EVS, Social Studies
TGT	VI th to Xth	English, Maths, Science, Social, Hindi & Computer Science
PGT	XI th	Physics, Chemistry & Maths & Computer Science
Others : PET's, Co-Teachers, Music, Art, Dance, Front Desk and Pre Primmary Staff		

Why Join in Kumar ?
» Reputed Institute for the past 25 years with good academic record.
» Academic freedom with collaborative culture.
» Continuous professional development.
» Well-structured curriculum and modern infrastructure.
» No Admission Targets & Marketing.
» Competitive Remuneration as per experience and skills.
Attend DEMO Classes, Interview on March 1st, 8th, 15th, 22nd, 29th at School Campus between 9.00 a.m to 5.oo p.m with certificates.
Send your Resume through WATSAPP or MAIL : pvkrmkumarcbse@gmail.com

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ తూర్పు

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఉయ్యూరుకు చెందిన పోపూరి పద్మజ రూ.1,08,116 విరాళాన్ని గురువారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్ వారికి విరాళం రసీదు తోపాటు అమ్మవారి చిత్రపటం శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
80085 74652

స్పందన: నాలుగో డివిజన్ గురునానక్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ పొంగుతోందని స్థానిక నివాసి సాంబశివ రావు మేమున్నాం..మీకు తోడుగా ద్వారా ఏఈ దీక్షిత్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో పూడిక తీయించారు.

✦ 3వ డివిజన్ శ్రీ గణేష్ నగర్ ప్రాంతంలో దోమల బెడద ఎక్కువగా ఉందని స్థానిక నివాసి వై.రావు మేమున్నాం.. మీకు తోడుగా ద్వారా మలేరియా అధికారి శ్రీనివాసరావు దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సిబ్బందితో దోమల మందులు చల్లించారు.

✦ 3వ డివిజన్ కరెన్సీనగర్ హైవే సర్వీస్ రోడ్డులో 3-14/213 విద్యుత్తు స్తంభానికి ఉన్న దీపం వెలగడం లేదని స్థానిక నివాసి పి.వి.వి.రావు మేమున్నాం..మీకు తోడుగా ద్వారా ఏఈ ప్రభాకర్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన కొత్త దీపాన్ని ఏర్పాటు చేయించారు.

– న్యూస్‌టుడే, కరెన్సీనగర్

ఒకే పార్కుకు మూడు పేర్లా!

న్యూస్‌టుడే, కరెన్సీనగర్

నగరపాలక సంస్థ కౌన్సిల్‌లో అధికార పక్ష వైకాపా సభ్యుల తీరుపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. నాలుగో డివిజన్ భారతీ నగర్‌లోని పార్కుకు ఇష్టానుసారంగా పేర్లు మార్చడం, ఇతరులకు అనుమతులు లేకుండా చేస్తూ తీర్మానం చేయడంపై కాలనీ కమిటీ పెద్దలు కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. కాలనీ 5వ రోడ్డులో కడియాల శివరామకృష్ణయ్య పార్కు గతంలో ఆకతాయిలకు అడ్డాగా ఉంది. దీన్ని కాలనీ పెద్దలు దగ్గరుండి

కడియాల గోపాలకృష్ణయ్య పార్కు

మొక్కలు నాటించి, చుట్టూ ప్రహరీ, వాకింగ్ ట్రాక్, వృద్ధులు కూర్చోవడానికి బల్లలు, విశ్రాంతి గది ఏర్పాటు చేసి, రంగులు వేయించి సుందరంగా తీర్చిదిద్దారు. ఓపెన్ జిమ్ ఉండటంతో కాలనీలో పురుషులు, వృద్ధులు వచ్చి వ్యాయామాలు, యోగా చేసుకుంటున్నారు. ఈ పార్కును కడియాల గోపాలకృష్ణయ్య మహిళా, పిల్లల పార్కుగా మార్చాలని, సమావేశ గదికి కడియాల బసవ పూర్ణ కృపావతి హాలుగా మార్చాలని ఇటీవల జరిగిన కౌన్సిల్ సమావేశంలో వైకాపా కార్పొరేటర్లు తీర్మానం పెట్టి ఆమోదించుకున్నారు. ఉన్న ఒకే పార్కుకు మూడు రకాల పేర్లు ఎందుకని, సుందరంగా తీర్చిదిద్దిన తర్వాత అధికారపక్ష కార్పొరేటర్లు ఇలా చేయడం ఎంత వరకు సబబంటూ కమిషనర్‌కు ఫిర్యాదుచేశారు.

కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం

గతంలో నిరుపయోగంగా, ఆకతాయిల అడ్డాగా ఉన్న పార్కును కాలనీ కమిటీ పెద్దలు ఎంతో వ్యయప్రయాసలకోర్చి కార్పొరేషన్ ఉద్యాన శాఖ సహకారంతో సుందరంగా తీర్చిదిద్దారు. అలాంటి పార్కుకు మహిళా, పిల్లల పార్కుగా మార్చడం తగదు. కాలనీలో పురుషులను లోపలకు రానీయకుండా చేయడమేమిటని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లాం. పరిశీలిస్తామని హామీ ఇచ్చారు. **- జాస్తి సాంబశివరావు, కార్పొరేటర్**

సొసైటీకి అప్పగిస్తే మేలు

సీనియర్ సిటిజన్స్, యోగా చేసుకునే వారు ఎక్కువ మంది ఉన్నారు. వీరిని రావద్దని విడదీస్తే పార్కుకు వెళ్లకుండా ఏమి చేయాలి. మనుషుల మధ్య దూరాలు పెరిగే అవకాశం ఉంది. పేరు మార్చే ప్రయత్నాన్ని విరమించుకోవాలి. పార్కు నిర్వహణ బాధ్యతలను భారతీనగర్ వెల్ఫేర్ సొసైటీకి అప్పగించాలని ఇప్పటికే వినతులు పంపాం. వాచ్‌మెన్ వేతనాన్ని కార్పొరేషన్ చెల్లించేలా ఆదేశాలివ్వాలని కోరుతున్నాం. **- మైనేని సాయి బాబు(కాలనీ కమిటీ అధ్యక్షులు)**

తెదేపా హయాంలోనే కృష్ణలంక అభివృద్ధి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్

కృష్ణలంక, న్యూస్‌టుడే: తెదేపా హయాంలోనే కృష్ణలంక ప్రాంతంలో పలు అభివృద్ధి పనులు చేపట్టినట్లు ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ తెలిపారు. కృష్ణలంక 21వ డివిజన్ తెదేపా కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కృష్ణలంకలో రక్షణగోడ, సబ్‌వే నిర్మాణం జరిగిందని, త్వరలో మరో సబ్‌వే నిర్మాణ పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం రాణిగారి తోటలో సబ్‌వే ఏర్పాటుకు కలెక్టర్ తదితర అధికారులతో పలుమార్లు సమావేశమైనట్లు చెప్పారు. సబ్‌వే నిర్మాణం కష్టసాధ్యమని అధికారులు నివేదికలు ఇచ్చినప్పటికీ సమస్య తీవ్రతను ఉన్నతాధికారులకు వివరించి ఒప్పించినట్లు తెలిపారు. టెండర్లను తెరిచి గుత్తేదారును ఖరారు చేసే పని ప్రస్తుతం జరుగుతోందని, త్వరలో పనులు ప్రారంభం కానున్నట్లు చెప్పారు. కృష్ణా నది రక్షణ గోడ నిర్మాణం, సబ్‌వేల నిర్మాణాన్ని చేపట్టింది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని గుర్తు చేశారు. ప్రజలు రాకపోకలు సాగించేందుకు వీలుగా రహదారుల విస్తరణకు ఎంపీ కేశినేని శివనాథ్ ప్రత్యేకంగా డీపీఆర్ రూపొందిస్తున్నట్లు చెప్పారు. 17, 18 డివిజన్ల తెదేపా అధ్యక్షులు రాయి రంగమ్మ, కొక్కెర తిరుపతయ్య, తెదేపా నాయకుడు గొరిపర్తి నామేశ్వరరావు మాట్లాడుతూ రాణిగారితోటలో సబ్‌వే నిర్మాణానికి టెండర్లు ఖరారయ్యే సమయంలో సీపీఎం నాయకులు ధర్నాకు దిగడం హాస్యాస్పదంగా ఉందన్నారు. తెదేపా నాయకులు రంగారావు, భావనారాయణ, పి.లక్ష్మి, వేల్పుల శౌరి, గోగుల గోపి, భాషా, వెంకటేశ్వరరావు, ముని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

వీఎం రంగా విగ్రహం ఏర్పాటుకు వినతి

కృష్ణలంక, న్యూస్‌టుడే: విజయవాడ కంట్రోల్ రూమ్ వద్ద మాజీ ఎమ్మెల్యే వంగవీటి మోహన రంగా విగ్రహం ఏర్పాటుకు అనుమతిని ఇప్పించాలంటూ జనసేన తూర్పు నియోజకవర్గ బాధ్యుడు అమ్మిశెట్టి వాసు ఆధ్వర్యంలో రాధా రంగా మిత్ర మండలి సభ్యులు పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. కృష్ణలంకలో గురువారం మంత్రిని కలిసిన అనంతరం వారు మాట్లాడుతూ కంట్రోల్ రూమ్‌కు సమీపంలోని పైవంతెన పక్కనే ఉన్న పార్కు ఖాళీ స్థలంలో విగ్రహం ఏర్పాటుకు అనుమతి ఇప్పించాల్సిందిగా కోరారు. ఇదే విషయంపై మున్సిపల్ కౌన్సిల్‌ను కోరుతున్నప్పటికీ వచ్చే కౌన్సిల్‌లో నిర్ణయం తీసుకుంటామంటూ ఎప్పటికప్పుడు చెబుతూ వస్తున్నారని, సభ్యుల్లో కొందరు రాజకీయ కారణాలతో ఉద్దేశపూర్వకంగా తీర్మానాన్ని అడ్డుకుంటున్న విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సానుకూలంగా స్పందించిన మంత్రి విషయాన్ని రాష్ట్రప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి త్వరలో నిర్ణయం తీసుకుంటామని తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో ముళ్లపూడి నాగేశ్వరరావు, అల్లు రామ్మోహన్‌రావు, ఆర్టీవో శ్రీనివాస్, వడ్లమూడి రమేష్, టైలర్ శ్రీను, మత్తి సాంబశివరావు తదితరులున్నారు.

బస్ స్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం

దగ్ధమవుతున్న కేబుళ్లు

కృష్ణలంక, న్యూస్‌టుడే: బస్‌స్టేషన్ పరిసరాల్లో గురువారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో కేబుల్ వైర్లు దగ్ధమయ్యాయి. సేకరించిన సమాచారం ప్రకారం ఏడు గంటల సమయంలో బస్‌స్టేషన్ ఇన్‌గేటు సమీపంలో రహదారికి పక్కగా ఉన్న విద్యుత్తు స్తంభం అగ్నికీలల్లో చిక్కుకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగిసిపడటం గమనించి సమీపంలోని వారు భీతిల్లారు. సమాచారం అందుకున్న కృష్ణలంక సీఐ నాగరాజు సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని అటువైపుగా వెళ్లే వాహనాలను నిలువరించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక శకటం వచ్చి మంటలను ఆర్పివేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై విద్యుత్తు అధికారులు మాట్లాడుతూ స్తంభానికి పెద్ద మొత్తంలో నెట్ కేబుళ్లు కట్టి ఉన్నాయని, వాటిలో లోపాలు తలెత్తడంతో మంటలు రేగి ఉంటాయని భావిస్తున్నామన్నారు. కేబుళ్లను తొలగించిన అనంతరం విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించినట్లు చెప్పారు.

నగరమంతటా తాగునీటి పరీక్షలకు ఆదేశం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరమంతటా తాగునీటి పరీక్షలు నిర్వహించాలని నగరపాలక సంస్థ చీఫ్ ఇంజినీరు పి.సత్యకుమారి ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం సిబ్బందితో ఆమె గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సత్యకుమారి మాట్లాడుతూ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుతుందా లేదా అని నిత్యం పరీక్షలు నిర్వహించి నిర్ధారించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా నిర్ణీత సమయాల్లో నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని సూచించారు. కాలువల్లో పూడికలు తీయించాలని, నీరు నిలిచి ఉండకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తాగునీటికి అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. అన్ని విషయాలపై తనకు నివేదిక అందించాలన్నారు.

ట్రాఫిక్ పోలీసుల ఏర్పాటు తప్పనిసరి

బస్‌స్టేషన్ ప్రవేశ ద్వార ప్రాంతంలో వాహనాలు

కృష్ణలంక జాతీయ రహదారి పీఎన్‌బీఎస్ ఇన్‌గేటు సెంటర్ వద్ద ప్రమాదాలు అధికంగా జరుగుతుంటాయి. బస్‌స్టేషన్ లోపలకు వెళ్లే బస్సులు, కనకదుర్గమ్మ పైవంతెన మీదుగా వేగంగా వచ్చే వాహనాలు ఇన్‌గేటు వద్దకు చేరుకుంటాయి. ట్రాఫిక్ పోలీసుల జాడ లేకపోవడంతో వాహనాలు ఇష్టారీతిన వెళుతూ రాకపోకలకు ఇబ్బంది ఏర్పడుతోంది. **న్యూస్‌టుడే, కృష్ణలంక**

యువతకు ఉపాధి అవకాశాలు

గోడ ప్రతులను ఆవిష్కరిస్తున్న సైబల్ చటర్జీ తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర మంత్రి లోకేశ్ చొరవ, ఆసక్తి వల్ల రాష్ట్రంలో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని గ్రేటర్ నోయిడా విశ్వవిద్యాలయం అవుట్ రీచ్ డైరెక్టర్ సైబల్ చటర్జీ, వెంకట్ కేతినేని అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని విద్యార్థులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని, ఎంతో మంది ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యతోపాటు, ఐటీ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఉపాధి అవకాశాల గోడప్రతులను వారు ఆవిష్కరించారు.

కొలువులకు ఎంపిక

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : నలంద డిగ్రీ కళాశాలలో గురువారం బెంగళూరుకు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. 95 మంది విద్యార్థులు హాజరు కాగా, వివిధ పరీక్షలు, ఇంటర్వ్యూల అనంతరం 58 మంది కొలువులకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎం. అనూరాధ తెలిపారు.

సగం రహదారి పార్కింగ్‌కే..!

న్యూస్‌టుడే, విజయవాడ సిటీ

తూర్పు నియోజకవర్గంలో అపార్ట్‌మెంట్లు, కాలనీల్లో ఆరు లక్షల మందికి పైగా ప్రజలు నివాసం ఉంటున్నారు. బెంజిసర్కిల్, ఎంజీరోడ్డు, పటమట, మొగల్రాజపురం, లబ్బీపేట ప్రాంతాల్లో వ్యాపార, విద్యాసంస్థలు, ఆసుపత్రులు అత్యధికంగా ఉన్నాయి. దీంతో వివిధ అవసరాల నిమిత్తం ఈ ప్రాంతాలకు నిత్యం యాభై వేల మందికిపైగా వస్తారని అంచనా. దీంతో ఈ రహదారి చూసినా ప్రజలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఇక్కడి రహదారులపైనే వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. కొంత మంది సెల్లార్లు ఉన్నా అనుమతించకపోవడంతో రాకపోకలకు ఆటంకం కలుగుతోంది. తరచూ ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఈ సమస్యను పరిష్కరించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పౌరులు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

✤ లబ్బీపేట వైవీరావు ఆసుపత్రి రోడ్డు నుంచి షాదీఖానా మీదుగా పైవంతెన వీధిలో వెళ్లే రహదారిపై కొంత మేర వాహనాలు పార్కింగ్ చేస్తున్నారు. రోజూ తరచూ వీటిని ఉంచడం వల్ల అటుగా రాకపోకలు కొనసాగించే వాహనదారులు, ద్విచక్రవాహనదారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. రహదారిపై ట్రాఫిక్ కోన్స్ ఏర్పాటు చేయడంతో రాకపోకలకు తీవ్ర అసౌకర్యంగా ఉంటోందని స్థానికులు చెబుతున్నారు.

బెంజిసర్కిల్ సమీపంలో ఓ అంతర్గత రహదారిపై వాహనాలు ఇలా

✤ బెంజిసర్కిల్ పెట్రోలు బంకు పక్కన రహదారిపై వాహనాలు నిలుపుతున్నారు. చెన్నై-కోల్‌కతా జాతీయ రహదారి నుంచి ఈ సర్వీస్ రోడ్డులోకి వచ్చి ఎంజీ రోడ్డులోకి వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నామని వాహనదారులు చెబుతున్నారు. చంద్రమౌళిపురం ప్రధాన రహదారిపై కూడా ఇదే పరిస్థితి నెలకొనడంతో రహదారి ఇరుకుగా మారుతోంది.

✤ వివిధ ప్రాంతాల్లో ఉన్న హోటళ్లు, షాపింగ్ మాల్స్ నిర్వాహకులు రహదారి పైనే సెక్యూరిటీ సిబ్బందిని నియమించి వాహనాలు పార్కింగ్ చేయిస్తున్నారు. సెల్లార్లు ఉన్నా ఇక్కడ పెట్టకూడదేనని సెక్యూరిటీ సిబ్బంది ద్విచక్ర వాహనదారులను అడ్డుకుంటున్నారు. ఇలాంటి సమస్యలు నగరంలో పలు చోట్ల ఉన్నా ఆయా విభాగాల అధికారులు పట్టించుకోవడం లేదంటున్నారు.

◆ స్తంభాన్ని మార్చరూ..

మసీదు వీధిలో..

రాణిగారితోట 17వ డివిజన్ మసీదు వీధి మొదట్లో ఉన్న విద్యుత్తు స్తంభం తుప్పు పట్టి కింది భాగం తినేసింది. కూలేందుకు సిద్ధంగా ఉన్న దీన్ని తక్షణం మార్చాలని విద్యుత్తు అధికారులను స్థానిక ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, కృష్ణలంక**

◆ పక్కా కాల్వ లేక.. మురుగు పోక

మూడో డివిజన్ కరెన్సీనగర్ కడియాల రామకృష్ణారావు వీధిలో మురుగు కాలువలు నిర్మించకపోవడంతో మురుగు పారక దోమలు ఉద్ధృతి ఎక్కువగా ఉంటోందని స్థానికులు వాపోతున్నారు. పక్కా డ్రెయిన్ నిర్మించాలని కార్పొరేషన్ అధికారులను కోరుతున్నారు. **న్యూస్‌టుడే, కరెన్సీనగర్**

◆ ప్రమాదకరంగా మ్యాన్ హోల్

19వ డివిజన్‌లోని కొత్త మాధవరావు వీధిలో మ్యాన్‌హోల్ మూత పైకి లేచింది. రాత్రి సమయంలో కనిపించక ద్విచక్ర వాహనదారులు, సైక్లిస్టులు ఢీకొని పడిపోతున్నారు. పాదచారులు గాయాలపాలవుతున్నారు. మూత సరిచేయించాలని కార్పొరేషన్ సిబ్బందిని స్థానికులు కోరుతున్నారు. **లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే**

◆ ఊపిరాడనివ్వని పొగ

లబ్బీపేట షాదీఖానా సమీపంలో బందరు కాలువ కట్టపై ఉన్న ఖాళీస్థలంలో పోస్తున్న వ్యర్థాలను తరలించకుండా సిబ్బంది తగలబెడుతున్నారు. పొగ వ్యాపించి శ్వాస సమస్యలు ఎదుర్కొంటున్నామని స్థానికులు వాపోతున్నారు. వ్యర్థాలను తరలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. **న్యూస్‌టుడే, లబ్బీపేట(విజయవాడ సిటీ)**

◆ పాఠశాల ముందు వ్యర్థాలా!

వీధుల్లో సేకరించిన పాత సామగ్రి, వ్యర్థాలను లబ్బీపేట అమరజీవి మదర్ థెరిస్సా నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాల వద్ద ఉంచుతున్నారు. బడి ప్రాంతం అపరిశుభ్రంగా మారి ఈగలు వస్తున్నాయని విద్యార్థులు చెబుతున్నారు. సిబ్బంది వ్యర్థాలు వేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, లబ్బీపేట(విజయవాడ సిటీ)

పొంగుతూ.. చిందుతూ..

నాలుగో డివిజన్ సీటీవో కాలనీలో భూగర్భ డ్రైనేజీ నిత్యం పొంగుతూనే ఉంది. ఉదయం, సాయంత్రం మురుగు బయటకు రావడంతో వాహనాలు వెళ్లే సమయంలో చిందుతోంది. పూడిక తీయించాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, కరెన్సీనగర్

వాహనాలు చోరులపాలు.. పేదలు అప్పులపాలు

న్యూస్‌టుడే, పటమట

సెంట్రల్ డివిజన్ పరిధిలో ఇటీవల పెరిగిన ద్విచక్ర వాహనాల చోరీలు పేద, మధ్య తరగతి కుటుంబాలను అప్పుల ఊబిలోకి నెడుతున్నాయి. సంవత్సరాల తరబడి డబ్బు కూడపెట్టి కొందరు.. ఉపాధి కోసం మరికొందరు.. అప్పులు చేసి కొనుగోలు చేసిన ఇవి చోరీకి గురవడంతో బాధితులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. కొంతమంది వాహనం పోయినా బ్యాంకు ఈఎంఐలు మాత్రం చెల్లించాల్సి రావడంతో వారి బాధ వర్ణనాతీతంగా మారింది. చోరీ చేసిన వాటిని నిందితులు ఏజెన్సీ ప్రాంతాలకు తరలిస్తుండటంతో స్వాధీనం చేసుకోవడం పోలీసులకు కత్తి మీద సాములా మారింది.

సెంట్రల్ డివిజన్ పరిధిలో చోరీలిలా

2025	2026 (ఇప్పటి వరకు)
85	18

చోరీకి గురవుతున్న ప్రభుత్వ ఆసుపత్రిలోని పార్కింగ్ ప్రాంతం

ఉపాధిపై ప్రభావం

మార్కెటింగ్ ఉద్యోగులు, డెలివరీ బాయ్స్, చిన్న వ్యాపారులు, రోజువారీ కూలీలు ద్విచక్ర వాహనాలపై ఆధారపడుతుంటారు. ఇలాంటి వారికి బండి లేకపోతే వారి ఉపాధిపై ప్రభావం పడుతోంది. మళ్లీ కొనుగోలు చేస్తూ అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. కుటుంబం మొత్తం ఆర్థిక సంక్షోభంలోకి పడిపోతోంది.

ఈఎంఐల బాధ తప్పట్లేదు..

వాహనాలు చోరీకి గురైన తర్వాత బాధితులు పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతున్నారు. కొన్నిసార్లు కేసు నమోదు ఆలస్యంగానే చేస్తున్నారు. చోరీకి గురైన వాహనం దొరకడం కూడా అరుదే. వాహనం లేకపోయినా ప్రతి నెలా చెల్లించాల్సిన ఈఎంఐలకు ఎలాంటి మినహాయింపు ఉండటం లేదు. ఈఎంఐలు చెల్లించడం ఆలస్యమైతే బ్యాంకుల నుంచి నోటీసులు వస్తున్నాయి. దీంతో వాహనం లేకపోయినా అప్పులు చేసి ఈఎంఐలు చెల్లించాల్సి వస్తోంది.

డబ్బులు కూడబెట్టి కొనుకున్నా..
- బలరామ్, చెక్‌పోస్టు సెంటర్

ప్రైవేట్ ఉద్యోగం చేస్తుంటా. రెండు సంవత్సరాలు నగదు దాచుకుని పల్సర్ బైక్ కొన్నాను. రెండు నెలల క్రితం పటమటలోని నా స్నేహితుడి ఇంటికి వచ్చా. హ్యాండ్ లాక్ వేయడం మర్చిపోయా. అరగంట తర్వాత వచ్చి చూస్తే బైక్ కనిపించలేదు. సీసీ కెమెరాల్లో ఇద్దరు వ్యక్తులు వచ్చి తీసుకెళ్లినట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశా. ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నట్లు గుర్తించినా, అక్కడ నుంచి తీసుకురావడం లేదు. ఉద్యోగం కోసం బైక్ కావాల్సి వస్తే.. అప్పుచేసి మరొకటి కొన్నాను.

కార్యాలయం ఎదుట పెడితే చోరీ చేశారు: నాగరాజు, పటమట.

నేను ప్రైవేట్ ఉద్యోగం చేస్తున్నా. ఆరు నెలల క్రితం మొగల్రాజపురంలో పనిచేసే కార్యాలయం ఎదుట పార్కింగ్ చేస్తే రాత్రి సమయంలో చోరీ చేశారు. పోలీసులకు ఫిర్యాదు చేశా. ఇప్పటివరకు ఎలాంటి ఉపయోగం లేదు. మళ్లీ కొనుగోలు చేసే ఆర్థిక స్థోమత లేక సిటీ బస్సుపై ఆఫీసుకు వెళ్తున్నా.

నూతలపాటి మరణం తెదేపాకు తీరని లోటు

మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ శివనాథ్..

పటమట, న్యూస్‌టుడే: తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం గుండెపోటుతో గురువారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. గతంలో టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి కృష్ణా జిల్లా అధ్యక్షుడిగా కూడా పని చేశారు. గురువారం పటమటలంకలో నాగభూషణం మృతదేహానికి ఎంపీ శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనురాధ తదితర నాయకులు నివాళులర్పించారు. వారి కుటుంట సభ్యులకు సానుభూతి తెలిపారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ నూతలపాటి మరణం పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నాయకులు గొట్టుముక్కల రఘురామరాజు, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, సజ్జా అజయ్, సొంగా సంజయ్, పరుచూరి ప్రసాద్, చరణ్ సాయి తదితరులు పాల్గొని నూతలపాటి మృతదేహం వద్ద నివాళులర్పించారు.

లయోలాలో గ్రాన్ కినోస్ 4.0 పోటీలు

వేదికపై మాట్లాడుతున్న ఫాదర్ రాయప్ప

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోల కళాశాల విజువల్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో 'గ్రాన్ కినోస్- 4.0' పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు స్పాట్ ఫొటోగ్రఫీ, సినీ క్విజ్, బృందనృత్యం, రీల్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. తొలుత దూరదర్శన్ వార్తల అధిపతి షఫీ మొహ్మద్ హాజరై విద్యార్థులకు సినీ, మీడియా రంగాల్లో ఉపాధి అవకాశాలను వివరించారు. ప్రిన్సిపల్ మిల్కీయోర్, కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ పాల్గొని పోటీదారులకు అభినందనలు తెలిపారు. పోటీల తీరుతెన్నులను విభాగాధిపతి రాయప్ప వివరించారు.

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువజామున ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దేవి ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

ఉదయం: భక్తులకు సర్వదర్శనం వేకువజామున 5 గంటల నుంచి క్యూలైన్లో అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర హోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, 8 గంటలకు మృత్యుంజయ హోమం, 8.30 గంటలకు చండీహోమం నిర్వహిస్తారు. పూజా మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలు చేస్తారు.

మధ్యాహ్నం: అమ్మవారికి ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచభోగ నివేదన చేస్తారు. అప్పుడు అన్ని దర్శన క్యూలైన్లు నిలిపివేస్తారు. వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఈ సమయంలో ఉండవు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 వరకు భక్తులను దర్శనానికి అనుమతిస్తారు.

సాయంత్రం: దుర్గమ్మకు సాయంత్రం 4 గంటలకు స్వర్ణపుష్పార్చన సేవ(గురువారం మాత్రమే), 6 గంటల నుంచి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచహారతులు నిర్వహిస్తారు. ఈ సమయంలో అన్ని దర్శనాలు నిలిపివేస్తారు. సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 వరకు అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు.

☛ రోజూ రాహుకాలంలో నటరాజ స్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు జరుగుతాయి. ఆర్జిత సేవలకు టిక్కెట్టు రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com,https:///www.aptemples.ap.gov.in వెబ్‌సైట్ల ద్వారా ఆర్జిత సేవా టిక్కెట్లు, ఇతర సమాచారం అందుబాటులో ఉంది. వాట్సాప్ నంబర్ 95523 00009 ద్వారా ఆర్జిత సేవలు, దర్శనం టిక్కెట్లు, విరాళాలు ఇచ్చేందుకు అవకాశం ఉంది.

☛ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహామండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

☛ దుర్గగుడి ఘాట్ రోడ్డు, కనకదుర్గనగర్ మెట్లమార్గం, అర్జున వీధిలో ఆన్‌లైన్ కౌంటర్లలో దర్శనం, ఆర్జిత సేవల టిక్కెట్లు తీసుకునేందుకు వీలుగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. దాతలు విరాళాలను కూడా ఆన్‌లైన్లో పంపేందుకు కౌంటర్లను వినియోగించుకునేందుకు అవకాశం ఉంది.

జాతీయ సైన్స్ దినోత్సవం

చంద్రశేఖర్ రావును సత్కరిస్తున్న శ్రీకుమార్, సహాయ భాస్కరన్

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోలా కళాశాల భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని గురువారం జరుపుకొన్నారు. దీనికి విశాఖపట్నంలోని సమగ్ర శిక్ష ప్రాజెక్టు సహాయ సమన్వయకర్త జోగా చంద్రశేఖర రావు రిసోర్సు పర్సన్‌గా విచ్చేశారు. భౌతికశాస్త్ర భావనలను సరళమైన, ఇంటరాక్టివ్ పద్ధతిలో ఆచరణాత్మక ప్రయోగాలతో ప్రదర్శించారు. తరంగ ఉత్పత్తి, తరంగాల రకాలు, ప్రతిబింబం వంటి కీలకమైన ఆప్టికల్ సూత్రాలను ప్రదర్శించారు. క్వాంటం కంప్యూటింగ్, గ్రీన్ హైడ్రోజన్, ఎనర్జీ, క్రయోజెనిక్స్, స్పేస్ సైన్స్, ఆస్ట్రో ఫిజిక్స్, స్పేస్ కమ్యూనికేషన్ రంగాల్లో జరుగుతున్న అభివృద్ధి, ఉపాధి అవకాశాలను వివరించారు. భౌతిక శాస్త్ర విభాగాధిపతి తుమ్మల శ్రీకుమార్, జి. సహాయ భాస్కరన్, రవీంద్ర, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల
(అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

మహా కుంభాభిషేకానికి కంచి పీఠాధిపతికి ఆహ్వానం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై మార్చి 6 నుంచి 8 వరకు నిర్వహిస్తున్న మహా కుంభాభిషేక మహోత్సవాలకు హాజరు కావాలని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాదశర్మ కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతికి ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో మహా క్రతువుకు విచ్చేసి భక్తులను అనుగ్రహించాలని కోరారు. ఈ సందర్భంగా కంచిలో పరమాచార్యులకు జరిగిన పల్లకి సేవలో వారు పాల్గొన్నారు

నేడు జీఎస్టీపై అవగాహన సదస్సు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: పాతబస్తీ 'ది బెజవాడ జ్యూవెలరీ, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్' కార్యాలయ ప్రాంగణంలో శుక్రవారం వ్యాపార వర్గాలకు జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కోన శ్రీహరి సత్యనారాయణ(హరి), కె.ఎస్.ఆర్.నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పాతబస్తీ శివాలయం వీధిలోని అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలోని ఓ కాన్ఫరెన్సు హాల్లో ఉదయం 11 గంటలకు సదస్సు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. కొత్త ప్రొఫెషనల్ ట్యాక్స్, రిజిస్ట్రేషన్లు, ప్రాసెస్ విధానం, రిటర్న్స్ దాఖలు, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను క్లియర్ చేయడం, క్రమబద్ధీకరించిన బకాయిలను పరిష్కరించడానికి భవిష్యత్తులో జరిమానాలు నివారించడానికి సంబంధించిన అంశాలపై వాణిజ్య పన్నుల విభాగం, పార్కు రోడ్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ వి.వెంకటేశ్వరరావు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

(c) eenadu

నందిగామ

• నందిగామ • జగ్గయ్యపేట

1న ఉచిత మెగా వైద్య శిబిరం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలులో మార్చి 1న ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు డాక్టర్ విజయ్ శ్రీనివాస్ తెలిపారు. విజయవాడలోని ప్రవంతి వైద్యశాల ఆధ్వర్యంలో స్థానిక ప్రాథమికోన్నత పాఠశాలలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం జరుగుతుందని చెప్పారు. అన్ని రకాల వ్యాధులకు ఉచితంగా పరీక్షలు చేసి మందులు పంపిణీ చేస్తారన్నారు.

మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నేడు

నందిగామ, న్యూస్‌టుడే: స్థానిక మున్సిపల్ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం జరుగుతుందని కమిషనర్ లోవరాజు తెలిపారు. స్థానిక బాబుజగ్జీవన్‌రాం సమావేశ మందిరంలో ఉదయం 11 గంటలకు ఛైర్‌పర్సన్ మండవ కృష్ణకుమారి అధ్యక్షతన సమావేశం జరుగుతుందని చెప్పారు. కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, అధికారులు పాల్గొనాలని కోరారు.

245 మందికి కళ్లజోళ్ల పంపిణీ



మాట్లాడుతున్న జనార్దన్

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: గత వారం అనుమంచిపల్లి గ్రామంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరంలో గుర్తించిన 245 మంది కంటి రోగులకు గురువారం జయప్రద ఫౌండేషన్ ఛైర్మన్ టి.డి.జనార్దన్ ఉచితంగా కళ్లజోళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జయప్రద ఫౌండేషన్ ఆధ్వర్యంలో పేదలకు ఉచితంగా కంటి ఆపరేషన్లు చేసి కళ్లజోళ్లను అందించటమే ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో యానాల గోపీచంద్, కట్టా వెంకట నరసింహారావు, కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

జగ్గయ్యపేట: 8008 574714, నందిగామ: 8008 574713

✤ కంచికచర్ల పెద్ద బజారులో చెత్త రోజుల తరబడి నిల్వ ఉండడంతో దుర్వాసన వస్తూ ఇబ్బందిగా ఉందని స్థానికుడు వెంకటరమణ 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా పంచాయతీ కార్యదర్శి ప్రియాంకకు సమస్య తెలియజేశారు. ఆమె స్పందించి సిబ్బందితో చెత్తను తొలగింపజేశారు. ✤ కంచికచర్ల హెచ్‌ఎంటీ కాలనీలో కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు పారడం లేదని కాలనీకి చెందిన రామకోటేశ్వరరావు చేసిన ఫిర్యాదుకు పంచాయతీ కార్యదర్శి ప్రియాంక స్పందించారు. సిబ్బందితో కాలువల్లో వ్యర్థాలు తొలగించి మురుగు పారేలా చర్యలు తీసుకున్నారు. ✤ కంచికచర్ల అంబేడ్కర్ కాలనీలో వీధి దీపాలు లోవోల్టేజీ కారణంగా సక్రమంగా వెలగడం లేదని కాలనీకి చెందిన సుబ్బారావు ఫిర్యాదు చేశారు. స్పందించిన విద్యుత్ శాఖ ఏఈ దిబ్బయ్య లోవోల్టేజీ సమస్యను పరిష్కరించి, దీపాలు వెలిగేలా చేశారు. - న్యూస్‌టుడే, కంచికచర్ల

అసంపూర్తి పనులు.. తాగునీటికి అవస్థలు

నందిగామ, న్యూస్‌టుడే

నందిగామ శివారు అనాసాగరంలో రక్షిత మంచినీటి ట్యాంక్ నిర్మాణం తుది దశలో నిలిచిపోయింది. గత రెండేళ్లుగా పనులు నిలిచిపోవడంతో తాగునీటి సమస్య తీరలేదు. నాలుగైదు రోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నారు. కొత్త ట్యాంకు అందుబాటులోకి వస్తే ప్రస్తుతం ఇస్తున్న దాని కంటే నాలుగు రెట్లు అధికంగా తాగునీరు సరఫరా చేయగలరు.

అనాసాగరం వద్ద నుంచి నందిగామ వై జంక్షన్ వరకు ఐదేళ్ల క్రితం విజయవాడ-హైదరాబాద్ హైవే బైపాస్ రోడ్డు ఆరువరుసల రోడ్డుగా విస్తరించారు. ఈక్రమంలో అనాసాగరంలో రోడ్డు విస్తరణ, సర్వీస్ రోడ్డు నిర్మాణానికి పాత రక్షిత మంచినీటి ట్యాంకు అడ్డుగా ఉంది. 65 వేల లీటర్ల సామర్థ్యం ఉన్న ఈ ట్యాంకును తొలగించాలని నిర్ణయించారు. దీని స్థానంలో 2.50 లక్షల సామర్థ్యం ఉన్న కొత్త ట్యాంకు నిర్మించి ఇవ్వాలని మున్సిపల్ అధికారులు జాతీయ రహదారుల సంస్థ అధికారులను కోరడంతో వారు అంగీకరించారు. కొత్త ట్యాంకు పూర్తయ్యే వరకు పాత దాని నుంచి నీటిని యథావిధిగా సరఫరా చేయాలని నిర్ణయించారు. అనంతరం ఈ ప్రాంతంలో ఇళ్లను ఖాళీ చేయించి అధికారులు స్థలాలు సేకరించారు. కొత్త ట్యాంకు నిర్మాణం ప్రారంభించారు. రెండేళ్ల క్రితమే పనులు తుది దశకు చేరాయి. ట్యాంకుకు రంగులు వేసి, పైపులైన్ కనెక్షన్ ఇస్తే అందుబాటులోకి వస్తుంది. ఈ దశలో ఇక్కడ స్థలానికి నష్ట పరిహారం చెల్లించలేదని కొందరు అభ్యంతరం తెలపడంతో పనులు ఆపేశారు. అప్పటి నుంచి తిరిగి ప్రారంభం కాలేదు. వెంటనే నష్టపరిహారం చెల్లింపు విషయాన్ని పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. మిగిలిన పనులు పూర్తి చేసి ట్యాంక్ మున్సిపాలిటీకి అప్పగించాలి. ఈమేరకు రెవెన్యూ, హైవే అధికారులు చర్యలు తీసుకోవాలి.

✤ అనాసాగరంలో హైవే బైపాస్ రోడ్డుకు అనుసంధానంగా విజయవాడ వైపు సర్వీసు రోడ్డు నిర్మించలేదు. వెంటనే సర్వీసు రోడ్డు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

పూర్తికాని వాటర్ ట్యాంకు

యువత భాగస్వామ్యంతో డ్రగ్స్ నియంత్రణ

కీసర(కంచికచర్ల), న్యూస్‌టుడే : డ్రగ్స్ వినియోగంతో విద్యార్థులు, యువత ఆర్థికంగా, శారీరకంగా, సామాజికంగా కుంగుబాటుకు గురవుతారని గ్రామీణ డీసీపీ లక్ష్మీనారాయణ అన్నారు. కీసర బీజేటీ కళాశాలలో గురువారం నిర్వహించిన డ్రగ్స్‌పై దండయాత్ర అవగాహన సదస్సులో ఆయన పాల్గొన్నారు. మత్తు పదార్థాలు వినియోగించడం నేరమని, అటువంటి వారిని సమాజంలో చులకనగా చూస్తారన్నారు. యువత భాగస్వామ్యంతో డ్రగ్స్‌ను నియంత్రించవచ్చన్నారు. అంతకుముందు డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా మహిళా పోలీసులు జిల్లా వ్యాప్తంగా 'డ్రగ్స్ వద్దు బ్రో' నినాదంతో చేపట్టిన సైకిల్ ర్యాలీకి కీసర వద్ద ఘన స్వాగతం పలికారు. డ్రగ్స్ వినియోగానికి వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ గ్రామంలో భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు కొగంటి బాబు, నందిగామ ఏసీపీ బాలగంగాధర్ తిలక్, గ్రామీణ సీఐ డి.చవాన్, ఎస్సైలు విశ్వనాథ్, అభిమన్యు, నాని నరేందర్, బీజేటీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

చందర్లపాడు, న్యూస్‌టుడే: డ్రగ్స్‌పై దండయాత్రలో భాగంగా ముప్పాళ్లలో గురువారం ర్యాలీ నిర్వహించారు. గ్రామానికి సమీపంలోని ప్రైవేటు పాఠశాల నుంచి సైకిళ్లపై ర్యాలీగా వస్తున్న మహిళా కానిస్టేబుళ్లకు ప్రజాప్రతినిధులు, పోలీసులు, రెవెన్యూ, పంచాయతీరాజ్ అధికారులు, గ్రామస్థులు, విద్యార్థులు స్వాగతం పలికి గ్రామానికి తీసుకొచ్చారు. మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా ప్లకార్డులు ప్రదర్శిస్తూ ప్రధాన వీధుల్లో ర్యాలీ చేపట్టారు. స్థానిక గ్రామదేవత ఆలయం వద్ద అవగాహన సదస్సు ఏర్పాటు చేసి మత్తు పదార్థాలు తీసుకోవడంతో కలిగే అనర్థాలను పలువురు వివరించారు. ఆర్డీవో బాలకృష్ణ, నందిగామ గ్రామీణ సీఐ చవాన్, ప్రాజెక్ట్ కమిటీ ఛైర్మన్ కోట వీరబాబు, తహసీల్దారు వాసిరెడ్డి రామకోటేశ్వరరావు, సర్పంచి కుసుమరాజు వీరయ్య, సహకార సంఘాల అధ్యక్షులు నల్లని రవికుమార్, వాసిరెడ్డి ప్రసాద్, ఎస్సై ధర్మరాజు, నాయకులు పాల్గొన్నారు.

చందర్లపాడు: ప్రదర్శనలో పాల్గొన్న అధికారులు, మహిళా పోలీసులు

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

నందిగామ, న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి రూ.ఐదు లక్షలు ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు ఆపార్టీ నందిగామ నియోజకవర్గ ఇన్‌ఛార్జి తంబళ్లపల్లి రమాదేవి తెలిపారు. స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ సభ్యత్వ నమోదును వాలంటీర్లతో కలిసి ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ పార్టీ అధినేత, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు కొల్లి హరికృష్ణ, నాయకులు పురంశెట్టి నాగేంద్ర, పురుషోత్తం, వెంకట్రావు, సురేష్, రమేష్, వెంకటేశ్వరరావు, కాంతారావు, సౌందర్య, వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో రమాదేవి తదితరులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బస్టాండ్ సమీపంలో జనసేన పార్టీ నూతన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జిల్లా జనసేన అధ్యక్షుడు సామినేని ఉదయభాను కుమారుడు వెంకట కృష్ణప్రసాద్ గురువారం ప్రారంభించారు. ఆయన తొలి సభ్యత్వం తీసుకున్నారు. సభ్యత్వం తీసుకున్న ప్రతి సభ్యునికి రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు పార్టీ పేర్కొంటున్నారు.

పది విద్యార్థులకు వీడ్కోలు వేడుక

రుద్రవరం(నందిగామ గ్రామీణం): మండలంలోని రుద్రవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుక నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు బత్తిన అరుణకిషోర్ అధ్యక్షతన నిర్వహించిన వేడుకలో 28 మంది విద్యార్థులకు కొండ్రకుంట ఫౌండేషన్ వ్యవస్థాపకుడు విశ్వేశ్వరరావు తోడ్పాటుతో గాలి వెంకటనారాయణ సహకారంతో జామెట్రీబాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు, స్కేళ్లు ఇచ్చారు. వీటిని సర్పంచి ముప్పాళ్ల జాన్‌కోటయ్య, ఎస్‌ఎంసీ ఛైర్మన్ జిల్లేపల్లి నాగేశ్వరరావు పంపిణీ చేశారు.

వైభవంగా పార్వతీపరమేశ్వరుల కల్యాణం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: నందిగామ సీతారామాంజనేయస్వామి దేవాలయంలో రామలింగేశ్వర స్వామి ఉత్సవాలు వైభవంగా నిర్వహిస్తున్నారు. వేడుకల్లో గురువారం సముద్రాల యజ్ఞనారాయణ, పద్మావతి దంపతులు పార్వతీ పరమేశ్వరుల కల్యాణం చేయించారు. కన్యాదానంగా వ్యవహరించి స్వామివారికి తలంబ్రాలు, నూతనవస్త్రాలు సమర్పించారు. భక్తులు కల్యాణాన్ని కనులారా తిలకించారు. స్థానిక శిర్డీసాయిబాబా మహిళా భజన సమాజం మహిళలు మహాసంకీర్తనలు ఆలపించారు. వడ్డేపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఉపవాస భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. రాధికా సుబ్రహ్మణ్యం, రమ్యకృష్ణబృందం భక్తి సంగీత విభావరి ఆకట్టుకుంది. కార్యక్రమంలో సీతారామాంజనేయ సంక్షేమ సంఘం ప్రతినిధులు నాగేశ్వరరావు, వెంకటసత్యనారాయణగుప్తా, కొత్త నాగప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని శ్రీరుక్మిణీ సత్యభామ సమేత శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. గురువారం స్వామివారి తిరుకల్యాణ మహోత్సవాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

జగ్గయ్యపేటలో...

పంటలకు మద్దతు ధర ప్రభుత్వ లక్ష్యం

చౌటపల్లి(వీరులపాడు), న్యూస్‌టుడే: పంటలకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని మార్క్‌ఫెడ్ డీఎం నాగమల్లిక అన్నారు. మండలంలోని చౌటపల్లి, పెద్దాపురం, అల్లూరు గ్రామాల్లో ఏర్పాటు చేసిన శనగల కొనుగోలు కేంద్రాలను ఆయా సహకార సంఘాల అధ్యక్షులతో కలిసి గురువారం ఆమె ప్రారంభించారు. శనగలకు ప్రభుత్వం మద్దతు ధరగా రూ.5875 ప్రకటించిందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే తమ పంటను విక్రయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చౌటపల్లి, పెద్దాపురం సహకార సంఘాల అధ్యక్షులు దొడ్డవనేని రంగారావు, నిమ్మల రాజేంద్ర, రైతులు పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న మార్క్‌ఫెడ్ డీఎం నాగమల్లిక తదితరులు

లేగ దూడల అందాల పోటీలు

లేగ దూడలు పరిశీలిస్తున్న నాగభూషణం, వెస్లీ

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: దూడల పెంపకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్యనిర్వహణాధికారి నాగభూషణం తెలిపారు. ముళ్లపాడులో గురువారం జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ, పశు సంవర్ధక శాఖల ఆధ్వర్యంలో లేగ దూడల అందాల పోటీలు నిర్వహించారు. దీనిలో 46 మంది పశుపోషకులు 53 లేగ దూడలను తీసుకొచ్చారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అబ్దుల్ ఖాదర్, నరసింహారావు, వెంకటేశ్వరరావులు దూడలకు లభించాయి. నందిగామ పశుసంవర్ధక శాఖ డివిజన్ ఉపసంచాలకులు డా. మోసెస్ వెస్లీ, ఏడీ వెంకట్రావు, సర్పంచి లావణ్య, వైస్ ఎంపీపీ గుంటుపల్లి వాసు, విజయ డెయిరీ అధ్యక్షురాలు రామనాథం, సొసైటీ అధ్యక్షుడు పుల్లారావు, పశువైద్యాధికారి శంకర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

1న ప్రవేశ పరీక్షలు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: బలుసుపాడు రోడ్డులో గల డా.బీఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మార్చి 1న మూడు ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపల్ లక్ష్మీసుజాత తెలియజేశారు. 5వ తరగతి ప్రవేశానికి ఉదయం 9 - 11 గంటల వరకు, ఇంటర్ ప్రవేశానికి మధ్యాహ్నం 12 -1.30 గంటల వరకు, మధ్యాహ్నం 3 - 4:30 నిమిషాల వరకు నీట్ నిర్వహిస్తునట్లు తెలిపారు.

రహదారిపై గుంత..వాహనదారులకు తంటా

జుజ్జూరు(వీరులపాడు), న్యూస్‌టుడే : జుజ్జూరు నుంచి గోకరాజుపల్లి వెళ్లే రహదారిలో ఏర్పడిన భారీ గుంత వాహనదారులకు ఇబ్బందిగా మారింది. కాలువకు ఏర్పాటు చేసిన తూముకు ఏర్పడిన గుంతను అధికారులు నిర్లక్ష్యంగా వదిలేయడంతో ప్రమాదాలకు నెలవుగా మారింది. రహదారి ఇరువైపులా పిచ్చి మొక్కలు దట్టంగా పెరిగి రహదారిని కమ్మేయడంతో దగ్గరగా వచ్చే వరకు గుంత కనిపించడం లేదని వాహనదారులు వాపోతున్నారు. రాత్రి సమయాల్లో తీవ్ర ఇబ్బందిగా ఉందని, అధికారులు స్పందించి గుంతను పూడ్చేలా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

జుజ్జూరు - గోకరాజుపల్లి రహదారిపై ఏర్పడిన గుంత

నదిలో తగ్గిన నీరు..ఎత్తిపోతలకు అందక ఇక్కట్లు

చందర్లపాడు, న్యూస్‌టుడే: కృష్ణానదిలో నీటి ప్రవాహం పూర్తిగా తగ్గిపోవడంతో కొడవటికల్లు ఎత్తిపోతల పథకానికి నీరందక ఆయకట్టు రైతులు ఇక్కట్లు పడుతున్నారు. స్కీమ్ నీటిని నమ్ముకొని మిర్చి, మొక్కజొన్న సాగు చేసిన రైతులు వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టారు. మొదటి కోతలు కోసి రెండో కోతకు సిద్ధమవుతున్నారు. పంటకు తడులు పెట్టుకోవడానికి పథకం నుంచి నీరు సక్రమంగా విడుదల కాకపోవడంతో రైతులకు కంటిమీద కునుకు లేకుండా పోయింది. నదిలో నీరు తగ్గిపోవడంతో గతంలో తీసిన సప్లయి ఛానల్ ద్వారా నీరు ప్రవహించడం లేదు. రైతుల ఇబ్బందులను గమనించిన పథకం నిర్వాహకులు పొక్లెయిన్‌తో సప్లయి ఛానల్‌ను మరింత లోతుగా తీయిస్తున్నారు. పంటకు ఇంకా రెండు నెలలు నీటి తడులు అందించాలని, ప్రస్తుతం పరిస్థితి ఇలా ఉంటే భవిష్యత్తులో నీరు మరింత అడుగంటి పైరుకు నీటి తడులు అందవేమోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. పులిచింతల నుంచి దిగువకు నీటిని విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని కోరుతున్నారు.

కొడవటికల్లు సమీపంలో నదిలో సప్లయి ఛానల్ లోతుగా చేస్తూ...

అన్నదాతా మేలుకో..

✤ రేపటితో ముగియనున్న విశిష్ట సంఖ్య నమోదు గడువు

మండలం	మొత్తం రైతులు	నమోదైన వారు	నమోదు కానివారు
నందిగామ	11346	10942	404
చందర్లపాడు	15467	13966	1501
కంచికచర్ల	10029	8916	1113
వీరులపాడు	9903	8894	1009

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు ఈనెలాఖరుతో గడువు ముగుస్తోంది. సొంత భూమి ఉన్న ప్రతి రైతుకు ప్రభుత్వం 11 అంకెల విశిష్ట సంఖ్యను కేటాయిస్తోంది. ప్రభుత్వం రైతులకు వివిధ పథకాల ద్వారా లబ్ధి మంజూరుకు ఈ నంబరును తప్పనిసరి చేసింది. ఏపీఎఫ్ఆర్ వెబ్‌సైట్‌లో రైతులు సొంతంగా తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు. రైతుసేవా కేంద్రాలు, మీ సేవా కేంద్రాలకు ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకాల జిరాక్స్‌తో వెళితే రిజిస్ట్రేషన్ చేస్తారు. దీనికి ఈనెల 28వ తేదీని ఆఖరు గడువుగా అధికారులు స్పష్టం చేస్తున్నారు. నందిగామ నియోజకవర్గంలో 46745 మంది రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్లు చేయించుకోవాలి. ఇప్పటి వరకు 42718 మంది రైతుల పేర్లు నమోదు పూర్తిచేశారు. ఇంకా 4027 మంది నమోదు చేయించాలి. గ్రామ వ్యవసాయ సహాయకులు రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు. గ్రామాల వారీగా రిజిస్ట్రేషన్ చేయించుకోని రైతుల పేర్లను వాట్సప్ గ్రూపుల్లో పంపి అవగాహన కల్పిస్తున్నారు. అయినా ఇంకా పలువురు రైతులు దీనిపై అవగాహన లేక రిజిస్ట్రేషన్ చేయించుకోలేదు. ఇక రెండురోజులే గడువు ఉన్నందున.. రైతులు వివరాలను నమోదు చేయించుకోవాలని నందిగామ మండల వ్యవసాయాధికారి గింజుపల్లి నాగేశ్వరరావు సూచించారు.

3న వేదాద్రి దేవాలయం మూసివేత

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: వేదాద్రి శ్రీయోగానంద లక్ష్మీనరసింహస్వామి దేవస్థానాన్ని మార్చి 3వ తేదీన చంద్రగ్రహణం కారణంగా ఉదయం 9 నుంచి రాత్రి 7 గంటల వరకు మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో సురేష్‌బాబు తెలిపారు. ఆ తరువాత భక్తులకు స్వామివారి దర్శనం కల్పిస్తామని వెల్లడించారు.

నిత్యాన్నదానానికి విరాళం

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: తిరుమలగిరిలోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానంలో నిత్యాన్నదానానికి గురువారం హైదరాబాద్‌కు చెందిన వంగీపురం విజయసారథి, స్వప్న దంపతులు కుమార్తె స్మృతి పేరు మీద రూ.10 వేలు విరాళంగా అందించారు. అర్చకులు దాతలతో ప్రత్యేక పూజలు చేయించి స్వామివారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందించారు.

రూ.50 వేల ఆర్థిక సాయం

చెక్కు అందజేస్తున్న రవిశంకర్, నరేష్

మాగల్లు(నందిగామ గ్రామీణం), న్యూస్‌టుడే: మాగల్లు గ్రామానికి చెందిన పాడిరైతు శంకరశెట్టి కృష్ణారావు కుటుంబానికి కృష్ణామిల్క్ యూనియన్ క్షీరబంధు పథకం ద్వారా రూ. 50 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు. ఇటీవల ఆయన మృతిచెందగా భార్య సత్యవతికి ఆ మొత్తాన్ని చెక్కు ద్వారా కేడీసీసీబీ మాజీ డైరెక్టరు కొమ్మినేని రవి శంకర్, చిల్లకల్లు క్లస్టర్ మేనేజరు బి.నరేష్ గురువారం అందజేశారు. కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షుడు తాళ్లూరి శ్రీనివాసరావు, సూపర్‌వైజర్ పి.శ్రీనివాసరావు, వేతనకార్యదర్శి టి.వాసు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నిర్మించరూ..

రెడ్డి నాయక్ తండా- బూదవాడ దారి ఇలా..

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: రెడ్డి నాయక్ తండా నుంచి బూదవాడ వెళ్లే రహదారి గుంతలమయమైంది. ఈ దారిలో ప్రయాణించాలంటే వాహనదారులు బెంబేలెత్తిపోతున్నారు. 2024 ఆగస్టు చివరిలో వచ్చిన వరదలకు రోడ్డంతా కోతకు గురై పూర్తిగా కొట్టుకుపోయింది. ఆ సమయంలో ప్రజాప్రతినిధులు తాత్కాలికంగా మట్టి తోలించి వాహనాలు వెళ్లేలా ఏర్పాటు చేశారు. ఏడాది దాటినా రహదారిని బాగు చేయలేదని వాహనచోదకులు వాపోతున్నారు. రహదారి కోతకు గురై కొట్టుకుపోవడం వల్ల వర్షాకాలంలో పాలేరు ఉద్ధృతికి రహదారిపై నీళ్లు ప్రవహిస్తున్నాయి. ప్రతిరోజు ఈ మార్గంలో వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతుంటాయని, అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు, వాహనదారులు కోరుతున్నారు.

తిరునాళ్లలో భక్తుల భద్రతే ముఖ్యం

పెనుగంచిప్రోలు, న్యూస్‌టుడే: పెనుగంచిప్రోలు శ్రీ తిరుపతమ్మ తిరునాళ్లలో భక్తుల భద్రత, రక్షణకు తగ్గట్టు ఏర్పాట్లు చేయాలని నందిగామ ఆర్డీవో బాలకృష్ణ ఆదేశించారు. మార్చి 4 నుంచి జరగనున్న తిరునాళ్లపై ఆలయ ఈవో మహేశ్వరరెడ్డి, డీసీపీ లక్ష్మీనారాయణతో కలిసి పోలీస్, రెవెన్యూ, ఆర్‌అండ్‌బి, విద్యుత్, పంచాయతీరాజ్, ఎక్సైజ్, దేవాలయ అధికారులతో గురువారం ఇక్కడ సమన్వయ సమావేశం నిర్వహించారు. రంగుల ఉత్సవం విజయవంతానికి కృషిచేసిన డీసీపీని ఆర్డీవో అభినందించారు. ఆర్డీవో మాట్లాడుతూ.. ఎగ్జిబిషన్ ఏర్పాటుకు ఆయా శాఖల అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలన్నారు. గతేడాది తిరునాళ్లల్లో జెయింట్ వీల్ తొట్టె ఊడిపడటంతో యువకుడు మృతి చెందగా, మరొకరికి తీవ్రగాయాలైన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆలయ ఈఈ రమాదేవి మాట్లాడుతూ.. అన్ని పరికరాలు అమర్చాక విజయవాడ సిద్ధార్థ యూనివర్సిటీ బృందం వచ్చి పరిశీలిస్తుందన్నారు. మార్చి 7వ తేదీ రాత్రి అమ్మవారికి పుట్టింటి పసుపు- కుంకుమలు సమర్పించే కీలక ఘట్టం కాబట్టి ఎటువంటి తోపులాటలు జరగకుండా జాగ్రత్త వహించాలని ఆర్డీవో అన్నారు. 11 అడుగులు ఎత్తుకు మించి ప్రభలను కట్టకూడదని, గ్రామాల నుంచి ఎన్ని ఎడ్లబండ్లు వస్తున్నాయో వివరాలను ముందుగానే సేకరించి వాటికి తగ్గట్టు బందోబస్తు చేయాలని పోలీసు, రెవెన్యూ అధికారులకు చెప్పారు. అన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాల నిఘా తప్పనిసరి అని, తిరునాళ్ల ఊరు బయట బస్సులు, వాహనాల పార్కింగ్ ఏర్పాటు చేయాలన్నారు. మద్యం దుకాణాల వద్ద సిట్టింగ్‌లు ఉండకూడదని, బెల్టు దుకాణాలు లేకుండా చూడాలని ఎక్సైజ్ సీఐ రమాదేవిని, ప్రధాన రోడ్డు వెంబడి ఆక్రమణలను తొలగించాలని పంచాయతీ కార్యదర్శి శ్యాంను ఆదేశించారు. డీసీపీ మాట్లాడుతూ.. తిరునాళ్లకు పటిష్ఠమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏసీపీ బాలగంగాధర్ తిలక్, తహసీల్దారు శాంతలక్ష్మి, ఎంపీడీవో శ్రీను, సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

బ్రోచర్ ప్రదర్శిస్తున్న డీసీపీ తిలక్, ఆర్డీవో బాలకృష్ణ, అధికారులు

8న యాదవ క్షత్రియ శంఖారావం

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

జగ్గయ్యపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చి 8న విజయవాడ తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అఖిల భారతీయ యాదవ మహాసభ ఆధ్వర్యంలో జరుగుతున్న యాదవ క్షత్రియ శంఖారావం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగ్గయ్యపేట యాదవ సంఘ నాయకులు విజ్ఞప్తి చేశారు. పట్టణంలో గురువారం జరిగిన సమావేశంలో ఇందుకు సంబంధించి కరపత్రాలను ఆవిష్కరించారు. నాగేశ్వరరావు, రవీంద్రబాబు, రంగారావు, అమర్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యదేవరకు నివాళి

నందిగామ, న్యూస్‌టుడే: ప్రముఖ స్వాతంత్య్ర సమరయోధుడు, శాసనసభ తొలి స్పీకర్ అయ్యదేవర కాళేశ్వరరావు వర్ధంతిని స్థానిక గ్రంథాలయంలో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి గ్రంథాలయ అధికారి అల్లూరు రామచంద్రుడు పూలమాల వేసి నివాళులర్పించారు.

జడ్పీ ఉన్నత పాఠశాల తనిఖీ

విద్యార్థిని నుంచి సమాధానాలు రాబడుతున్న డీవైఈవో గురునాథం

నందిగామ గ్రామీణం, న్యూస్‌టుడే: చందాపురం జడ్పీ ఉన్నత పాఠశాలను గురువారం నందిగామ ఇన్‌ఛార్జి డీవైఈవో ఉప్పలూరి గురునాథం తనిఖీ చేశారు. విద్యార్థుల అభ్యసనాభివృద్ధిని పరిశీలించారు. మధ్యాహ్న భోజనం అమలు గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల రాతపుస్తకాలను పరిశీలించారు. పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు వల్లంకొండ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు ప్రభుత్వం అండ

మాట్లాడుతున్న రవికుమార్

కంచికచర్ల, న్యూస్‌టుడే : చిరువ్యాపారులు, చిన్నతరహా పరిశ్రమలు తమ కార్యకలాపాలు విస్తరించుకునేందుకు ప్రభుత్వం అండగా ఉంటుందని ఇండస్ట్రియల్ ప్రమోషన్ ఆఫీసర్ ఆర్.రవి కుమార్ అన్నారు. కంచికచర్ల వెలుగు కార్యాలయంలో ఉద్యమ్ నమోదు - ఎంఎస్‌ఎంఈ అవగాహన వర్క్‌షాప్ గురువారం నిర్వహించారు. ఈ వర్క్‌షాప్‌లో ఉద్యమ్ రిజిస్ట్రేషన్, ఎంఎస్ఎంఈ విధానాలు, ప్రభుత్వం అందించే ప్రోత్సాహకాలు, రాయితీ రుణాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపీఎం విజయకుమారి, స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

'వేతన బకాయిలు విడుదల చేయాలి'

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: గతంలో పెంచిన వేతన బకాయిల విడుదలలో ఒప్పంద కార్మికులకు అన్యాయం జరుగుతూనే ఉందని కార్మిక సంఘ సభ్యులు వాపోయారు. సర్వీస్ ఇన్‌సెంటివ్‌లు, 2 శాతం పెరిగిన వేతన బకాయిలు విడుదల చేయాలని సంస్థ పరిపాలన భవనం వద్ద గురువారం ఆందోళన చేశారు. వేతనాలు పెంచి చెల్లించేందుకు గతంలో యాజమాన్యాలకు కార్మిక సంఘాలతో చర్చలు జరిగాయని గుర్తు చేశారు.

బంగారం, వెండి చోరీ

తెరిచి ఉన్న బీరువా

వీరులపాడు, న్యూస్‌టుడే : పెద్దాపురంలో బంగారం, వెండి చోరీ జరిగింది. ఎస్సై అభిమన్యు తెలిపిన వివరాల మేరకు.. పెద్దాపురం బీసీ కాలనీకి చెందిన బొజ్జా రామ్మోహనరావు కంచికచర్లలోని ఓ హోటల్‌లో పనిచేస్తూ అక్కడే నివాసం ఉంటున్నారు. పది రోజులకు ఒకసారి స్వగ్రామం పెద్దాపురం వచ్చి వెళ్తుంటారు. ఈక్రమంలో గురువారం రామ్మోహనరావు తన ఇంటికి వెళ్లగా, తాళాలు పగలగొట్టి ఉన్నాయి. 20 గ్రాముల బంగారం, 200 గ్రాముల వెండి చోరీకి గురైనట్లు గమనించి వీరులపాడు పోలీసులకు సమాచారం ఇచ్చారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

(c) eenadu

విజయవాడ పశ్చిమ

నగరమంతా తాగునీటి పరీక్షలకు ఆదేశం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరమంతటా తాగునీటి పరీక్షలు నిర్వహించాలని నగరపాలక సంస్థ చీఫ్ ఇంజినీరు పి.సత్యకుమారి ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం సిబ్బందితో ఆమె గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సత్యకుమారి మాట్లాడుతూ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుతుందా లేదా అని నిత్యం పరీక్షలు నిర్వహించి నిర్ధారించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా నిర్ణీత సమయాల్లో నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని సూచించారు. కాలువల్లో పూడికలు తీయించాలని, నీరు నిలిచి ఉండకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తాగునీటికి అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. అన్ని విషయాలపై తనకు నివేదిక అందించాలన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

విజయవాడ వన్‌టౌన్ : 90320 99986

? బ్రాహ్మణ వీధిలో కుక్కల బెడద అధికంగా ఉంది. - **భాస్కరరావు, స్థానికుడు.** ✔ పరిశీలించి వాటిని పట్టేందుకు చర్యలు తీసుకుంటాం. - **సోమశేఖర్, వెటర్నరీ విభాగం అధికారి**

? జనప్రియ అపార్ట్‌మెంట్ రోడ్డు మార్గంలో చెత్త పేరుకుపోయింది. వెంటనే శుభ్రం చేయండి. - **సూరి బాబు, స్థానికుడు**

✔ కార్మికులతో చెత్తను తరలింపజేస్తాం. - **రంగారావు, స్థానిక శానిటరీ అధికారి**

స్పందన: ★ కేఎల్‌రావు నగర్ 5వ లైన్లో పూడిక తీయడం లేదని స్థానికుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు పారిశుద్ధ్య విభాగ అధికారులు స్పందించారు. కార్మికులతో పూడిక తీయించారు.

★ కబేళా రోటరీ నగర్‌లోని కాలువలో పూడిక పేరుకుందని స్థానికుల ఫిర్యాదు మేరకు పారిశుద్ధ్య విభాగ అధికారులు స్పందించారు. వెంటనే కార్మికులతో పూడిక తీయించారు.

- న్యూస్‌టుడే, విజయవాడ వన్‌టౌన్

రూ.3 కోట్లు వెచ్చించి.. మూలన పడేసి..!

వైకాపా పాలనలో అటకెక్కిన 'సౌండ్ అండ్ లైట్ షో'

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే

ఇంద్రకీలాద్రిపై దుర్గమ్మ చరిత్ర భక్తులకు వివరించేందుకు రూ.3 కోట్ల వ్యయంతో నాటి తెదేపా ప్రభుత్వం ఏర్పాటు చేసిన దుర్గమ్మ సౌండ్ అండ్ లైట్ షో మూలకు చేరింది. చిన్నారులు మొదలు, వృద్ధుల వరకు శ్రవణ, దృశ్య రూపంలో వివరించేందుకు ఏడేళ్ల కిందట అప్పటి తెదేపా ప్రభుత్వం దీనిని రూపొందించింది. రాష్ట్ర రాజధానిలో కీలకమైన దుర్గమ్మ కోవెలను తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా సౌండ్ అండ్ లైట్ షో ప్రదర్శన నిర్వహించే పనులను కోల్‌కతాకు చెందిన ప్రీమియర్ వరల్డ్ సంస్థకు అప్పగించారు. అమ్మ సొమ్మును దుబారా చేశారని విమర్శలు వచ్చినప్పటికీ భావితరాలకు దుర్గమ్మ చరిత్ర తెలుస్తుందని భక్తులు సరిపెట్టుకున్నారు. ◆ వైకాపా పాలనలో సౌండ్ అండ్ లైట్ షోను అటకెక్కించారు. భక్తుల సొమ్ముతో ఏర్పాటైన దీనిని పూర్తిగా విస్మరించారు. ఆహ్లాదకర వాతావరణంలో భక్తులు కూర్చుని షోను వీక్షించే అవకాశం ఉన్న ప్రాంతం చుట్టూ ఇనుప కంచె వేసి మూసివేశారు. భక్తులు సాయంత్రం వేళ సేద తీరేందుకు సైతం వీలు లేకుండా చేశారు.

స్థలపురాణం తెలియకుండా..

మహిషాసురుడు అనే రాక్షసుడు సామాన్య ప్రజలను ఇబ్బందులు పెట్టడం, రుషులు, దేవతలు మహిషాసురుడి ఆకృత్యాలు భరించలేక పడే అవస్థలు, త్రిశక్తి స్వరూపిణి జగన్మాత దుర్గమ్మ అవతరించి అతన్ని సంహరించి ఇంద్రకీలాద్రిపై కొలువు దీరే వైనాన్ని యానిమేషన్ చిత్రాల ద్వారా బ్యాక్ డ్రాప్ వాయిస్‌తో రూపొందించారు.

◆ అమ్మ సొమ్మును వృథా చేయకుండా భక్తుల్లో ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందించేందుకు సౌండ్ అండ్ లైట్ షోను పునరుద్ధరించాలని భక్తులు కోరుతున్నారు.

గతంలో అమ్మవారి చరిత్రను ప్రదర్శించారిలా...

వెంటనే పునరుద్ధరించాలి - నాగలక్ష్మి, భక్తురాలు

గతంలో దుర్గమ్మ దర్శనానికి వచ్చినప్పుడు సౌండ్ అండ్ లైట్ షో ద్వారా అమ్మవారి చరిత్ర తెలుసుకున్నాం. కుటుంబ సభ్యులతో కలిసి ఆసక్తిగా ప్రదర్శన తిలకించాం. ప్రస్తుతం అమ్మవారి చరిత్ర తెలుసుకునే అవకాశం లేకుండా పోయింది. అక్కడ భక్తులు కూర్చునేందుకు కూడా వీలు లేకుండా చేశారు. వెంటనే వాటిని పునరుద్ధరించాలి.

మహా కుంభాభిషేకానికి కంచి పీఠాధిపతికి ఆహ్వానం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై మార్చి 6 నుంచి 8 వరకు నిర్వహిస్తున్న మహా కుంభాభిషేక మహోత్సవాలకు హాజరు కావాలని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్, స్థానాచార్య శివప్రసాదశర్మ కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతికి ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో మహా క్రతువును విజయవంతం చేసేలా భక్తులను అనుగ్రహించాలని కోరారు. ఈ సందర్భంగా కంచిలో పరమాచార్యులకు జరిగిన పల్లకి సేవలో వారు పాల్గొన్నారు.

కంచి పీఠంలో రాధాకృష్ణ, శీనానాయక్, శివప్రసాదశర్మ

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఉయ్యూరుకు చెందిన పోపూరి పద్మజ రూ.1,08,116 విరాళాన్ని గురువారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం చేయించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ చందు శ్రీనివాస్ వారికి విరాళం రసీదుతోపాటు అమ్మవారి చిత్రపటం శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

దాత పద్మజకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న సూపరింటెండెంట్ శ్రీనివాస్

27న జీఎస్టీపై అవగాహన సదస్సు

విద్యాధరపురం, న్యూస్‌టుడే: ఈ నెల 27న పాతబస్తీ ది బెజవాడ జ్యూవెలరీ, బులియన్ మర్చంట్స్ అసోసియేషన్ కార్యాలయ ప్రాంగణంలో వ్యాపార వర్గాలకు జీఎస్టీపై అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కొన శ్రీహరి సత్యనారాయణ(హరి), కె.ఎస్.ఆర్. నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. పాతబస్తీ శివాలయం వీధిలోని అసోసియేషన్ ప్రాంగణంలోని ఓ కన్యకాపరమేశ్వరి హాల్లో ఉదయం 11 గంటలకు సదస్సు ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. కొత్త ప్రొఫెషనల్ ట్యాక్స్ రిజిస్ట్రేషన్లు, ప్రాసెస్ విధానం, రిటర్న్ దాఖలు, పెండింగ్‌లో ఉన్న చెల్లింపులను క్లియర్ చేయడం, క్రమబద్ధీకరించిన జరిమానాల పరిష్కారం, దానికి సంబంధించిన అంశాలపై వాణిజ్య పన్నుల విభాగం, పార్కు రోడ్ సర్కిల్ అసిస్టెంట్ కమిషనర్ వి.వెంకటేశ్వరరావు అవగాహన కల్పిస్తారని తెలిపారు.

CHANGE OF NAME

I, SYAD SHABANA (Old Name), D/o. KHALISHA VALI Resident of D.No. 1-3/12-16, Gupta Centre, Vijayawada, NTR District, A.P.-520 012. I have changed my name as **SHAIK SHABANA (New Name)** D/o. Khalisha Vali. Hereafter my name is known as **SHAIK SHABANA (New Name)**

విద్యార్థులు పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలి

చిట్టినగర్, న్యూస్‌టుడే: యావత్ ప్రపంచం రోబోటిక్స్‌పై నడుస్తున్న తరుణంలో విద్యార్థులు ఆ దిశగా అడుగులు వేసి పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని ఏపీ సైన్స్ సిటీ సీఈవో కేశినేని వెంకటేశ్వర్లు అన్నారు. కొత్తపేట, కేబీఎన్ కళాశాల ఫిజిక్స్ అండ్ ఎలక్ట్రానిక్స్ విభాగం ఆధ్వర్యంలో 'సెంటర్ ఫర్ రోబోటిక్స్ రీసెర్చ్ అండ్ ఇన్నోవేషన్ ల్యాబ్'ను గురువారం ప్రారంభించారు. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. రోబోను ఎలా తయారు చేయాలి, దానిని ఉపయోగించే విధానం వంటి విషయాలు వివరించారు. బోధనా అంశాల్లో రోబో ఏ విధంగా సహకారం అందిస్తుంది, ఆసుపత్రుల్లో రోగులకు అందించే సేవలు, తదితర అంశాలపై అవగాహన అవసరమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఈ ల్యాబ్ సౌకర్యాలు అందేలా కేబీఎన్ కళాశాల ఏంఓయూ కుదుర్చుకోవాలని చెప్పారు. ప్రిన్సిపల్ కృష్ణవేణి మాట్లాడుతూ.. సాంకేతిక పరిజ్ఞానం పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులకు శిక్షణ ఇచ్చేందుకు ఈ ల్యాబ్‌ను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు. అనంతరం కళాశాల విద్యార్థులు రూపొందించిన ఐటీ-పేవ్ ప్రాజెక్ట్‌ను వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కళాశాల కార్యదర్శి టి.శ్రీనివాస్, ఏవో వి.నారాయణరావు, వైస్ ప్రిన్సిపల్ ఎం.వెంకటేశ్వరరావు, పీవీఆర్ లక్ష్మీ, అధ్యాపకులు ఉదయ్‌కుమార్, ఐక్యూఏసీ సమన్వయకర్త షమీమ్, తదితరులు పాల్గొన్నారు.

రోబోటిక్స్ రీసెర్చ్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, నారాయణరావు, కృష్ణవేణి

కొలువులకు ఎంపిక

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే: నలంద డిగ్రీ కళాశాలలో గురువారం బెంగళూరుకు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. 95 మంది విద్యార్థులు హాజరు కాగా, వివిధ పరీక్షలు, ఇంటర్వ్యూల అనంతరం 58 మంది కొలువులకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎం.అనూరాధ తెలిపారు.

ఆర్టీసీ నూతన ఎండీకి శుభాకాంక్షలు

విజయవాడ బస్‌స్టేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన ఎన్.బాలసుబ్రహ్మణ్యంను ఆర్టీసీ బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శేషగిరిరావు, నాయకులు ఆయన కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, సభ్యులు టి.సూరిబాబు, సాగర్, వెంకటేశ్వరరావు, భరణి, టీవీ రావు తదితరులు ఆయనతో పాటు ఉన్నారు.

బాలసుబ్రహ్మణ్యంకు మొక్క అందిస్తున్న శేషగిరిరావు, నాయకులు

ప్రభుత్వ పథకాలు అందించాలి

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ వైద్యారోగ్య శాఖలో పనిచేసే ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను అందించాలని.. ఏపీ వైద్య మిత్ర దళిత గిరిజన ఒప్పంద, పొరుగు సేవల ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఎం.బుజ్జి ఒక ప్రకటనలో కోరారు. అరకొర వేతనంతో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న వేలాది మంది ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. రేషన్ కార్డులు, తల్లికి వందనం, పింఛన్లు రావడం లేదని ప్రభుత్వం న్యాయం చేయాలని కోరారు.

దుర్గగుడి సమాచారం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై దుర్గగుడి అంతరాలయంలో వేకువ జామున ఉదయం 3 గంటలకు సుప్రభాత సేవ, 3.30 గంటలకు వస్త్రాలంకరణ సేవ, 4 గంటలకు దివ్య ఖడ్గమాలార్చన నిర్వహిస్తారు.

ఉదయం: భక్తులకు సర్వదర్శనం వేకువ జామున 5 గంటల నుంచి క్యూలైన్లలో అనుమతిస్తారు. యాగశాలలో ఉదయం 6.30 గంటలకు గణపతి హోమం, 7 గంటలకు రుద్ర హోమం, 7.30 గంటలకు నవగ్రహ శాంతి హోమం, 8 గంటలకు మృత్యుంజయ హోమం, 8.30 గంటలకు చండీహోమం నిర్వహిస్తారు. పూజా మండపంలో ఉదయం 7.30 గంటలకు లక్ష కుంకుమార్చన, 8 గంటలకు శ్రీచక్ర నవావరణార్చన, మల్లేశ్వరాలయ ప్రాంగణంలో 9 గంటలకు శాంతి కల్యాణం ఆర్జిత సేవలు చేస్తారు.

మధ్యాహ్నం: అమ్మవారికి ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పంచభోగ నివేదన చేస్తారు. ఆ వ్యవధిలో దర్శన క్యూలైన్లు నిలిపివేస్తారు. వీఐపీ, ప్రోటోకాల్ దర్శనాలు ఈ సమయంలో ఉండవు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5.30 వరకు భక్తులకు దర్శనానికి అనుమతిస్తారు.

సాయంత్రం: దుర్గమ్మకు సాయంత్రం 4 గంటలకు స్వర్ణపుష్పార్చన సేవ(గురువారం మాత్రమే), 6 గంటల నుంచి 7 గంటల వరకు నివేదన, వేద స్వస్తి, పంచహారతులు నిర్వహిస్తారు. ఈ సమయంలో అన్ని దర్శనాలు నిలిపివేస్తారు. సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 10 వరకు అమ్మవారి దర్శనానికి అనుమతిస్తారు.

☛ రోజూ రాహుకాలంలో నటరాజ స్వామి ఆలయ ప్రాంగణంలో రాహుకేతు పూజలు జరుగుతాయి. ఆర్జిత సేవలకు టికెట్ రుసుము చెల్లించిన భక్తులను మాత్రమే అనుమతిస్తారు. www.kanakadurgamma.com, https:///www.aptemples.ap.gov.in వెబ్ సైట్ల ద్వారా ఆర్జిత సేవా టిక్కెట్లు, ఇతర సమాచారం అందుబాటులో ఉంది. వాట్సాప్ నంబర్ 95523 00009 ద్వారా ఆర్జిత సేవలు, దర్శన టిక్కెట్లు, విరాళాలు ఇచ్చేందుకు అవకాశం ఉంది.

☛ ఉదయం 11 నుంచి 3 గంటల వరకు మల్లికార్జున మహామండపం రెండో అంతస్తులో భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేస్తారు.

☛ దుర్గగుడి ఘాట్ రోడ్డు, కనకదుర్గ నగర్ మెట్లమార్గం, అర్జున వీధిలో ఆన్‌లైన్ కౌంటర్లలో దర్శనం, ఆర్జిత సేవల టిక్కెట్లు తీసుకునేందుకు వీలుగా దేవస్థానం అధికారులు ఏర్పాట్లు చేశారు. దాతలు విరాళాలను కూడా ఆన్‌లైన్లో పంపేందుకు కౌంటర్లను వినియోగించుకునేందుకు అవకాశం ఉంది.

స్పందించి.. బారికేడ్లు తొలగించి

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే: ఇబ్రహీంపట్నం- ఛత్తీస్‌గఢ్(30), విజయవాడ-హైదరాబాద్(65) జాతీయ రహదారుల్లో ప్రమాదాల నివారణకు కొన్ని నెలల కిందట ట్రాఫిక్ సిబ్బంది పలు చోట్ల బారికేడ్లను ఏర్పాటు చేశారు. కొన్ని రోజుల నుంచి వీటిని గుర్తించక అనేక మంది వాటిని ఢీకొని ప్రమాదాలకు గురయ్యారు. దీంతో 'బారికేడ్లను గుర్తించక.. మృత్యువుకు చేరిక..' శీర్షికన 'ఈనాడు'లో బుధవారం ప్రచురితమైన కథనానికి ఎస్సైలు కృష్ణ, లక్ష్మణరావు స్పందించారు. జాతీయ రహదారులపై ఉన్న బారికేడ్లను తీయించారు.

ఉపాధి అవకాశాలపై అవగాహన

గొల్లపూడి, న్యూస్‌టుడే : యువతకు స్వయం ఉపాధి అవకాశాలపై అవగాహన కార్యక్రమం గొల్లపూడిలోని షాదీఖానాలో గురువారం నిర్వహించారు. పరిశ్రమల స్థాపన, బ్యాంకు రుణాలు, ప్రభుత్వ పథకాలను ఇండస్ట్రియల్ ప్రమోషన్ అధికారి ఆర్.రవికుమార్, డీఆర్‌డీఏ అధికారులు వివరించారు.

బ్యాంక్ ఆఫ్ బరోడా / Bank of Baroda

కుంచనపల్లి బ్రాంచి
అరవింద స్కూల్ ప్రక్కన, కెయల్‌యు రోడ్, తాడేపల్లి మండలం, గుంటూరు జిల్లా-522501, ఫోన్: 8977513968
Mail: vjkunc@bankofbaroda.co.in

బంగారు నగల వేలం ప్రకటన

దిగువ పేర్కొన్న వ్యక్తులు తమ ఋణ ఖాతాలలోని బకాయిలు తిరిగి చెల్లించుటలో విఫలమయ్యారని దీని ద్వారా తెలియజేయడమైనది. రిజిష్టరు పోస్టు ద్వారా వారికి పంపిన నోటీసులు వారికి అందలేదు/రసీదు అందలేదు/డెలివరీ అవ్వకుండా బ్యాంక్‌కు తిరిగి వచ్చినవి. సదరు ఋణమునకు సంబంధించిన బకాయిలను **ది.19-03-2026 (గురువారం)** లోపు చెల్లించి తనఖావుంచిన వస్తువులను విడిపించుకొనవలసినదిగా అభ్యర్థించడమైనది, లేని యెడల బహిరంగ వేలం ద్వారా విక్రయించడం జరుగుతుంది.

క్ర. నెం	ఋణ ఖాతా నెం.	ఋణగ్రహీత పేరు & చిరునామా	ఋణమంజూరు తేది	ఋణమంజూరు పరిమితి (రూ.)	తేది.16-02-2026 నాటికి బకాయిసొమ్ము
1	82180600005175	కుమారి కర్నాటి రమాదేవి, తండ్రి : శివయ్య, 5-6/4-12, ఈ సేవ వీధి, కలరా హాస్పిటల్, చిట్టినగర్, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్ -520001	20-03-2023	9,97,000/-	11,87,856/-
2	82180600005549		07-06-2023	6,80,000/-	8,62,834/-
3	82180600005552		07-06-2023	10,45,000/-	13,44,362/-
4	82180600007820		20-08-2024	6,10,000/-	7,00,052/-
			మొత్తం	33,32,000/-	40,95,104/-
					తేది.28-01-2026 నాటికి బకాయిసొమ్ము
5	82180600004983	శ్రీమతి కర్నాటి వెంకట రమణ, భర్త : శివయ్య, 5-6/4-12, ఈ సేవ వీధి, కలరా హాస్పిటల్, చిట్టినగర్, విజయవాడ, కృష్ణ, ఆంధ్రప్రదేశ్-520001	15-02-2023	9,95,000/-	12,94,952/-
6	82180600007697		29-07-2024	2,10,000/-	2,41,100/-
7	82180600007698		29-07-2024	7,45,000/-	8,55,330/-
8	82180600007700		30-07-2024	8,15,000/-	9,33,622/-
			మొత్తం	27,65,000/-	33,25,004/-

స్థలం : కుంచనపల్లి, తేది : 26-02-2026 సం/-అధీకృత అధికారి,బ్యాంక్ ఆఫ్ బరోడా

నగరపాలక సంస్థ టీపీవోపై చర్యలు

భవానీపురం, న్యూస్‌టుడే: పశ్చిమ నియోజకవర్గంలోని పంజా సెంటర్ ప్రాంతంలో నగరపాలక సంస్థ టీపీవోగా పనిచేస్తున్న రిజ్వానా బేగంపై అధికారులు చర్యలు చేపట్టారు. ఆమెను ఆ ప్రాంతం విధుల్లో నుంచి తప్పించారు. పంజాసెంటర్ ప్రాంతంలో హలీమ్ స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించి రిజ్వానా బేగం డబ్బులు అడిగారని కొందరు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌ను విచారించిన న్యాయస్థానం విచారణ చేసి నివేదిక సమర్పించాలని ఆదేశాలు జారీ చేసింది. దీంతో నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ ఆమెను ఆ ప్రాంతం నుంచి తప్పిస్తూ నిర్ణయం తీసుకున్నారు. మురళీగౌడ్‌కు ఆ ప్రాంత బాధ్యతలు అప్పగించారు. అలాగే సర్కిల్-1 ఏసీపీ చంద్రబోస్‌కు షోకాజ్ నోటీసును జారీ చేశారు.

ఇంట్లో చోరీ జరిగిందని ఫిర్యాదు

భవానీపురం, న్యూస్‌టుడే: తన ఇంట్లో దొంగతనం జరిగిందని మహిళ భవానీపురం పోలీసులకు గురువారం రాత్రి ఫిర్యాదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. కుమ్మరిపాలెం సెంటర్ సమీపంలో టి.కౌశల్య కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నారు. ఈ నెల 25న తన ఇంట్లోకి ఇద్దరు వ్యక్తులు ప్రవేశించి బంగారం, వెండి నగలతో కూడిన బ్యాగులను తీసుకెళ్తుండగా తాను అక్కడికి వచ్చినట్లుగా పోలీసులకు తెలిపారు. దీంతో బంగారు వస్తువులు ఉన్న బ్యాగును వదిలేసి, వెండి వస్తువులు ఉన్న బ్యాగును వారు తీసుకెళ్లినట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బండి అద్దాలు పగలగొట్టిన వ్యక్తిపై కేసు

భవానీపురం, న్యూస్‌టుడే: విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో సమోసాల బండి అద్దాలు పగలగొట్టిన వ్యక్తిపై భవానీపురం పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వివరాలిలా ఉన్నాయి.. విద్యాధరపురం నాలుగు స్తంభాల సెంటర్‌లో జ్యోతిశ్యాంబాబు సమోసాలు విక్రయిస్తూ జీవనం సాగిస్తున్నారు. పాత గొడవల నేపథ్యంలో ఈ నెల 25న పి.మహేష్ అనే వ్యక్తి సమోసాల బండి వద్దకు వచ్చి అద్దాలు పగలగొట్టి భయపెట్టాడని ఫిర్యాదు మేరకు.. భవానీపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వాహనం ఢీకొని తండ్రీ కొడుకులకు గాయాలు

చిట్టినగర్, న్యూస్‌టుడే: గుర్తు తెలియని వాహనం ఢీకొని తండ్రీ కొడుకులు గాయాలపాలయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. విద్యాధరపురం, నాలుగు స్తంభాల సెంటర్, నాగేంద్రనగర్ ప్రాంతానికి చెందిన పతంగి శివనాగప్రసాద్ గ్రానైట్ పని చేస్తారు. ఈ నెల 25న తన కుమారుడు విశ్వనాథ్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై రాజమహేంద్రవరం వెళ్లి తిరిగి ఇంటికి బయలుదేరారు. నగర శివారు గ్రామీణ ప్రాంతమైన పాముల కాలువ వద్ద గుర్తు తెలియని వాహనం వేగంగా వెనుక నుంచి వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరికీ శరీరంపై పలు చోట్ల గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానికులు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. తండ్రి శివనాగప్రసాద్ ఫిర్యాదు మేరకు కొత్తపేట పోలీసులు కేసు నమోదు చేశారు.

నూతలపాటి మరణం తీరనిలోటు

పటమట, న్యూస్‌టుడే: తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నూతలపాటి నాగభూషణం గుండెపోటుతో గురువారం ఉదయం ఆకస్మికంగా మరణించారు. గతంలో టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ అధ్యక్షుడిగా కూడా పని చేశారు. గురువారం పటమటలంకలో నాగభూషణం మృతదేహానికి ఎంపీ శివనాథ్, ఎన్టీఆర్ జిల్లా తెదేపా అధ్యక్షురాలు గద్దె అనూరాధ తదితర నాయకులు నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఎంపీ శివనాథ్ మాట్లాడుతూ నూతలపాటి మరణం పార్టీకి తీరని లోటని, ఆయన కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. నాయకులు గొట్టుముక్కల రఘురామరాజు, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, సజ్జా అజయ్, సొంగా సంజయ్, పరుచూరి ప్రసాద్, చరణ్ సాయి తదితరులు పాల్గొని నూతలపాటి మృతదేహం వద్ద నివాళులర్పించారు.

మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎంపీ శివనాథ్

బస్ స్టేషన్ సమీపంలో అగ్నిప్రమాదం

కృష్ణలంక, న్యూస్‌టుడే: బస్‌స్టేషన్ పరిసరాల్లో గురువారం రాత్రి సంభవించిన అగ్ని ప్రమాదంలో కేబుల్ వైర్లు దగ్ధమయ్యాయి. సేకరించిన సమాచారం ప్రకారం ఏడు గంటల సమయంలో బస్‌స్టేషన్ ఇన్‌గేటు సమీపంలో రహదారికి పక్కగా ఉన్న విద్యుత్తు స్తంభం అగ్నికీలల్లో చిక్కుకుంది. పెద్ద ఎత్తున మంటలు ఎగసిపడటం గమనించి సమీపంలోని వారు భీతిల్లారు. సమాచారం అందుకున్న కృష్ణలంక సీఐ నాగరాజు సిబ్బందితో ఘటనాస్థలానికి చేరుకుని అటువైపుగా వెళ్లే వాహనాలను నిలువరించి అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. అగ్నిమాపక శకటం వచ్చి మంటలను ఆర్పివేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. ఘటనపై విద్యుత్తు అధికారులు మాట్లాడుతూ స్తంభానికి పెద్ద మొత్తంలో నెట్ కేబుళ్లు కట్టి ఉన్నాయని, వాటిలో లోపాలు తలెత్తడంతో మంటలు రేగి ఉంటాయని భావిస్తున్నామన్నారు. కేబుళ్లను తొలిగించిన అనంతరం విద్యుత్తు సరఫరాను పునరుద్ధరించినట్లు చెప్పారు.



దగ్ధమవుతున్న కేబుళ్లు

యువతకు ఉపాధి అవకాశాలు

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న సైబల్ ఛటర్జీ తదితరులు

లబ్బీపేట(విజయవాడ సిటీ), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ చొరవ, ఆసక్తి వల్ల రాష్ట్రంలో ఎంతో మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయని గ్రేటర్ నోయిడా విశ్వవిద్యాలయం అవుట్ రీచ్ డైరెక్టర్ సైబల్ ఛటర్జీ, వెంకట్ కేతిబోయిన అన్నారు. ఎంజీ రోడ్డులోని ఓ హోటల్లో గురువారం వారు మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలోని విద్యార్థులకు అపార మేధస్సు ఉన్నందున భారీ వేతనాలతో కూడిన ఉద్యోగాలు లభిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో సాంకేతిక విద్యతోపాటు, ఐటీ రంగం శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు. విద్యార్థులు కూడా కష్టపడి చదివి లక్ష్యాలను పూర్తి చేయాలని కోరారు. అనంతరం ఉపాధి అవకాశాల గోడప్రతులను వారు ఆవిష్కరించారు.

రైలు నుంచి జారిపడిన బాలిక

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ప్రమాదవశాత్తు రైలు నుంచి జారి పడి ప్రాణాపాయస్థితిలో ఉన్న బాలికను రైల్వే సిబ్బంది సకాలంలో స్పందించి కాపాడిన సంఘటన విజయవాడ డివిజన్ పరిధి ఒంగోలు రైల్వేస్టేషన్ సమీపంలో చోటు చేసుకుంది. ఈ నెల 25వ తేదీ రాత్రి ధర్మవరం, నర్సాపూర్ ఎక్స్‌ప్రెస్ సూరారెడ్డిపాలెం, ఒంగోలు సెక్షన్‌కు చేరుకోగానే మార్గ మధ్యలో ఓ బాలిక రైలు పట్టాల పక్కన గాయాలతో ఉండడాన్ని చూసిన రైల్వే ట్రైన్ మేనేజరు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. వారు తిరుపతి, కరీంనగర్ ఎక్స్‌ప్రెస్ రైలు లోకోపైలట్‌ను అప్రమత్తం చేశారు. లోకోపైలట్ రైలును నిలిపివేసి పట్టాల పక్కన పడి ఉన్న బాలికను ప్రయాణికుల సాయంతో సురక్షితంగా రైల్లోకి ఎక్కించారు. అనంతరం ఒంగోలు రైల్వేస్టేషన్‌లో బాలికను తల్లిదండ్రులకు అప్పగించారు. బాలిక చేతికి, కాళ్లకు స్వల్ప గాయాలవడంతో రైల్వేస్టేషన్ సమీపంలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం చెన్నై, షాలిమార్ ఎక్స్‌ప్రెస్‌లో విజయవాడకు పంపించారు. సకాలంలో స్పందించి బాలిక ప్రాణాలను కాపాడిన రైల్వే సిబ్బందికి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

కాపాడిన రైల్వే సిబ్బంది

బాలికతో రైల్వే పోలీసులు

అపసవ్య మార్గం.. ప్రమాదాలకు కారణం

విజయవాడ బైపాస్ రహదారి ప్రమాదకరంగా మారింది. ఆ రోడ్డుపై వాహన చోదకులు ఇష్టం వచ్చినట్లు ప్రయాణం చేస్తున్నారు. కొందరు వ్యతిరేక మార్గంలో వెళ్తు ఉండటంతో అనేక ప్రమాదాలు జరుగుతున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి వ్యతిరేక మార్గంలో వెళ్లే వాహన చోదకులపై తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. **- న్యూస్‌టుడే, భవానీపురం**

దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠ

గొల్లపూడి: గొల్లపూడిలోని శివాలయంలో దక్షిణామూర్తి విగ్రహ ప్రతిష్ఠ గురువారం జరిగింది. గ్రామానికి చెందిన ఆలపాటి సుబ్బారావు, లక్ష్మి దంపతుల సహకారంతో దక్షిణామూర్తి విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో హోమం, పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్నసంతర్పణ జరిగింది.

యోగా సాధనతో జ్ఞాపకశక్తి మెరుగు

విద్యార్థులతో ఆసనాలు వేయిస్తున్న జనార్దన్

ఇబ్రహీంపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే : విద్యార్థులు క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తే జ్ఞాపక శక్తి పెరుగుతోందని శాంతివన్ యోగా ఫౌండేషన్ అధ్యక్షుడు, యోగా గురువు అంకె జనార్దన్ తెలిపారు. మూలపాడు జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన యోగా అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్యం నుంచి యోగా నేర్చుకుని సాధన చేస్తే అన్ని రంగాల్లో ఉన్నత స్థితికి చేరుకోవచ్చని సూచించారు. హెచ్ఎం డేవిడ్ రాక్ ఫెల్లర్, వ్యాయామ ఉపాధ్యాయుడు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

'బకాయిలు చెల్లించకపోతే విధులు బహిష్కరిస్తాం'

ఇబ్రహీంపట్నం, న్యూస్‌టుడే : గతంలో పెంచిన వేతన బకాయిల విడుదలలో ఒప్పంద కార్మికులకు అన్యాయం జరుగుతూనే ఉందని కార్మిక సంఘ సభ్యులు వాపోయారు. సర్వీస్ ఇన్‌సెంటివ్‌లు, 2 శాతం పెరిగిన వేతన బకాయిలు విడుదల చేయాలని సంస్థ పరిపాలన భవనం వద్ద గురువారం ఆందోళన చేశారు. వేతనాలు పెంచి చెల్లించేందుకు గతంలో యాజమాన్యాలకు కార్మిక సంఘాలతో చర్చలు జరిగాయని గుర్తు చేశారు. బకాయిలను చెల్లించడంతో పాటు 20 సంవత్సరాలు విధుల్లో కొనసాగిన వారికి సర్వీస్ ఇన్‌సెంటివ్ ఇవ్వడానికి ప్రభుత్వం, విద్యుత్తు సంస్థల యాజమాన్యాలు అంగీకారం తెలిపాయి. అయితే అవి నామమాత్రంగానే జరిగాయన్నారు. రెండ్రోజుల్లో కార్మికులకు రావాల్సిన బకాయిలు చెల్లించకపోతే విధులు బహిష్కరించి ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతామన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

విజయవాడ మధ్య

అజిత్‌సింగ్‌నగర్‌కు రెండో పైవంతెన అవసరం

శాసన సభలో కోరిన ఎమ్మెల్యే బొండా

మధురానగర్, అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : విజయవాడ మధ్య నియోజకవర్గంలోని అజిత్ సింగ్‌నగర్ వద్ద రెండో పైవంతెన అత్యవసరమని ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. గురువారం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన మాట్లాడారు. 1996లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో అజిత్‌సింగ్‌నగర్ వద్ద పై వంతెన నిర్మించారని.. అప్పట్లో జనాభా 50వేలు మాత్రమేనని గుర్తు చేశారు. ప్రస్తుతం అదే ప్రాంతంలో 2 లక్షల మందికి పైగా ప్రజలు నివసిస్తున్నారని తెలిపారు. ప్రతి రోజూ ఇటుగా పాతపాడు, నున్న, గన్నవరం ప్రాంతాలకు సుమారు లక్ష మందికి పైగా వాహనదారులు రాకపోకలు సాగిస్తున్నారని చెప్పారు. నగర విస్తరణతో ఈ రహదారి కీలకంగా మారిందని వివరించారు. వాహనాల సంఖ్య గణనీయంగా పెరగడంతో తరచూ ట్రాఫిక్ నిలిచిపోయి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇక్కడ రెండో పైవంతెన నిర్మాణం అవసరమన్నారు. సగం ఖర్చు భరిస్తే రైల్వేశాఖ పైవంతెన నిర్మించేందుకు సిద్ధంగా ఉందని వివరించారు. ట్రాఫిక్ సమస్యల శాశ్వత పరిష్కారం కోసం.. పైవంతెన నిర్మించాలని ఆయన కోరారు.

ప్రార్థనా మందిరం ప్రారంభం

మాట్లాడుతున్న సిద్ధార్థ

అజిత్‌సింగ్‌నగర్, న్యూస్‌టుడే : వాంబే కాలనీ ఈ- బ్లాక్‌లో గురువారం ఎల్‌డీఏ చర్చి.. నూతన ప్రార్థనా మందిరాన్ని తెదేపా యువ నాయకుడు బొండా సిద్ధార్థ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గతంలో చర్చిలు, ఫెలోషిప్ సెంటర్ల నిర్మాణానికి అనుమతుల విషయంలో ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవని గుర్తు చేశారు. 2014 తర్వాత ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు కుల మతాలకు అతీతంగా క్రైస్తవులకు అండగా నిలిచారని చెప్పారు. చర్చిల నిర్మాణాలకు పూర్తి సహకారం అందించారని పేర్కొన్నారు. వాంబే కాలనీలో క్రిస్మస్ వేడుకల సమయంలో ఎదురైన సమస్యలను వెంటనే పరిష్కరించారని... ప్రశాంత వాతావరణం కల్పించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్టర్లు గోపిశెట్టి రత్నబాబు, ప్రసాద్, తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జి ధనశేఖర్, డివిజన్ అధ్యక్షుడు బెవర సూర్య, ప్రధాన కార్యదర్శి కంచేటి నాగరాజు, విద్యాసాగర్, దివి ఉమామహేశ్వరరావు, ఎం.మల్లేశ్వరరావు, బుగత శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

దుర్గగుడి నిత్యాన్నదాన పథకానికి విరాళం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం నిత్యాన్నదాన పథకానికి ఉయ్యూరుకు చెందిన పోపూరి పద్మజ రూ.1,08,116 విరాళాన్ని గురువారం అందజేశారు. దాత కుటుంబ సభ్యులకు దేవస్థానం సిబ్బంది ఆలయ మర్యాదలతో అమ్మవారి దర్శనం కల్పించారు. ఆశీర్వచన మండపంలో వేదపండితులు ఆశీర్వచనం చేశారు. దేవస్థానం సూపరింటెండెంట్ వంశీ శ్రీనివాస్ వారికి విరాళం రసీదు తోపాటు అమ్మవారి చిత్రపటం శేషవస్త్రాలు, ప్రసాదాలు అందజేశారు.

ప్రేమతో.. ప్రజాసేవలు..!

❖ ఆదర్శంగా నిలుస్తున్న భారత మహిళా మండలి

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే

సామాజిక చైతన్యం, సేవా కార్యక్రమాలతో అందరి మన్ననలు పొందుతున్నారు.. భారత మహిళా మండలి సభ్యులు. పురుషులకు తామేమీ తీసిపోమంటూ.. చక్కని సేవలు అందిస్తూ.. ఆదర్శంగా నిలుస్తున్నారు. మహిళా కార్యక్రమాలతో పాటు సంప్రదాయాలకు పెద్దపీట వేస్తున్నారు. 96 ఏళ్లుగా ఆరోగ్య పరిరక్షణకు వైద్య శిబిరాలు, అవగాహనా కార్యక్రమాలు నిర్వహిస్తూ.. వందేళ్ల పండగకు సిద్ధమవుతున్నారు.

❖ వేసవిలో మజ్జిగ అందిస్తూ..

ఏటా వేసవిలో వందల మంది పేదలకు చెప్పులు, గొడుగులు పంపిణీ చేస్తున్నారు. వేసవి కాలమంతా ప్రజలకు మజ్జిగ అందిస్తున్నారు. వీటి నిర్వహణకు ప్రత్యేక ప్రాజెక్టు కమిటీ ఉంది. దీని ద్వారా విద్య, వైద్య సాయం అందిస్తారు. క్యాన్సర్ రోగులకు ఆర్థిక సాయం చేయడం, విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇస్తున్నారు. ఒక యువతి కళాశాలకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతుండగా.. సైకిల్ బహూకరించారు. మరో దివ్యాంగ యువతికి మూడు చక్రాల సైకిల్ అందించారు.

❖ సంప్రదాయాలకు పెద్దపీట

భారతీయ సంప్రదాయాలకు పెద్ద పీట వేస్తుంటారు. సంక్రాంతి బొమ్మల కొలువులు, భోగిమంటలు, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నారు. కార్తిక మాసంలో.. తమ తమ కుటుంబ సభ్యులతో కలిసి వన భోజనాలు చేస్తుంటారు. గత ఏడాది పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన అమాయకులకు సంఘీభావంగా ర్యాలీలు, ఇతర సమాజ చైతన్య కార్యక్రమాలు నిర్వహిస్తూ.. దేశం, సమాజం పట్ల తమకున్న ప్రేమ చాటుతున్నారు.

మహిళలకు సంక్రాంతి ముగ్గుల పోటీలు

❖ ఫ్యామిలీ కౌన్సెలింగ్

భార్యాభర్తల మధ్య తగాదాలను పరిష్కరించేందుకు ప్రత్యేకంగా ఫ్యామిలీ కౌన్సెలింగ్ సెంటరు ఉంది. అలాంటి దంపతులకు కౌన్సెలింగ్ ఇస్తూ.. దాదాపు 90 శాతం వివాదాలను పరిష్కరిస్తారు. పరిష్కారం కాని వాటిని ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించే కేంద్రాలకు పంపిస్తారు. తాజాగా భారత మహిళా మండలి ఆధ్వర్యంలో ఉద్యోగాలు చేసే మహిళలు, చదువుకునే విద్యార్థినుల కోసం ప్రత్యేకంగా వసతి గృహం ఏర్పాటుకు రంగం సిద్ధం చేస్తున్నారు. మే నెల నుంచి పూర్తి స్థాయిలో అందుబాటులోకి తెస్తామని అధ్యక్షురాలు శ్రీలక్ష్మీదేవి తెలిపారు.

మండలి ఏర్పాటు	: 1930 సంవత్సరం
సభ్యులు	: 550 మంది
ఏటా నిర్వహించే కార్యక్రమాలు	: సుమారు 30

కొలువులకు ఎంపిక

లబ్బీపేట(విజయవాడ సిటీ): నలంద డిగ్రీ కళాశాలలో గురువారం బెంగళూరుకు చెందిన ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లాంగ్వేజ్ మేనేజ్‌మెంట్ సంస్థ ఆధ్వర్యంలో ప్రాంగణ ఎంపికలు నిర్వహించారు. 95 మంది విద్యార్థులు హాజరు కాగా, వివిధ పరీక్షలు, ఇంటర్వ్యూల అనంతరం 58 మంది కొలువులకు ఎంపికయ్యారని ప్రిన్సిపల్ ఎం.అనూరాధ తెలిపారు.

ప్రకటన

నా క్లయింటు ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, నూకల దేవి నిలయం, డోర్ నెంబర్: 77-36-3, కాపురస్తులైన కందికట్ల గణేష్ గారు తండ్రి ఆదినారాయణ గారు సంజాయిషీతో యావన్మందికీ తెలియచేయునది ఏమనగా..

నా క్లయింటు ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ఎన్.టి.ఆర్ జిల్లా, విజయవాడ, అజిత్‌సింగ్‌నగర్, మక్కామసీదు వీధి, డోర్ నెంబర్: 43-148-14, కాపురస్తులైన షేక్ మీరాబీ గారు, తండ్రి (లేటు) షేక్ సుభానీ గారు వద్ద నుండి ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని, మా క్లయింటు క్రయం పొందుటకు కొంత బయానా ఇచ్చి, ది.04-07-2025 తేదీన విక్రయ ఖరారు అగ్రిమెంటు చేసుకునియున్నారు. సదరు షెడ్యూలు ఆస్తిపై ఎవరైనా వారసులు, ఏమైనా జప్తులు, అటాచ్‌మెంట్లు, ఇంజక్షన్ వగైరా హక్కులు ఉన్న యెడల ఈ ప్రకటన జారీ చేసిన వారం రోజులలోపు నాకు లిఖితపూర్వకముగా తెలియచేయగలరు. లేనిచో ఈ ఆస్తిని నిర్వివాద ఆస్తిగా భావించి నా క్లయింటు రిజిస్ట్రేషను చేయించుకోగలరు. గడువు తీరిన తర్వాత వచ్చు క్లెయిములు ఈ ఆస్తిని బైండు చేయజాలవని ఇందు మూలముగా తెలియచేయటమైనది.

షెడ్యూలు: కృష్ణా జిల్లా, విజయవాడ జిల్లా రిజిస్టరు వారి యిలాకా విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ ఏరియాలో చేరిన ముత్యాలంపాడు గ్రామ రీ.సర్వే నెంబర్ :17 (భాగము)రు. ప్రస్తుత మారిన సబ్-డివిజన్ లెక్కల ప్రకారము ముత్యాలంపాడు గ్రామ రీ.సర్వే నెంబర్ :17/1రు, అజిత్‌సింగ్‌నగర్, కాలనీ నందు బ్లాక్ నెంబర్ : 148రు, ప్లాటు నెంబర్: 3729 దాఖలా చ.గ. 133.1/3లు అసెస్‌మెంట్ నెంబర్ 1073059078 డోర్ నెంబర్: 43-148-16రు దాఖలా ఆస్తిని ఈ రోజున మీకు విక్రయించిన దక్షిణం వైపున గల చ.గ. 66.66లు స్థిరాస్తి నివేశన స్థలమున్నూ సదరు స్థలములో నిర్మించియున్న గ్రౌండ్ ఫ్లోరులో ఆర్.సి.సి. డాబా మరియు ఫస్ట్ ఫ్లోర్ ఏ.సి.సి. యింటి కట్టడములకు **హద్దులు: తూర్పు:** ప్లాటు నెంబర్ : 3736రు దాఖలా ఆస్తి **దక్షిణం:** ప్లాటు నెంబర్ : 3728రు దాఖలా ఆస్తి **పడమర:** మున్సిపల్ కార్పొరేషన్ రోడ్డు **ఉత్తరం:** ప్లాటు నెంబర్ : 3730రు దాఖలా ఆస్తి.

ఇట్లు: **బి.వి.ఎస్.ఆర్.ప్రసాద్,** అడ్వకేట్,
#76-70-17/5, Flat No.5, MIG-II Colony.
Bhavanipuram, Vijayawada. **Cell : 94401 74693**
విజయవాడ, 26-02-2026

నిధులు మింగేసి.. పనులు వదిలేసి..!

నాడు-నేడులో అక్రమాలు

గాంధీనగర్, న్యూస్‌టుడే

నాడు నేడు పనుల పేరుతో గత వైకాపా ప్రభుత్వంలో భారీగా అవినీతికి పాల్పడ్డారు. సత్యనారాయణపురంలోని ఏకేటీపీఎం పాఠశాలలో పనులు చేయకుండానే డబ్బులు డ్రా చేశారు. అభివృద్ధిలో భాగంగా పాఠశాలకు సుమారు రూ.1.50 కోట్లు కేటాయించారు. వీటితో కొత్త భవనంతో పాటు అదనపు తరగతి గదులు, మరుగుదొడ్లు నిర్మించాల్సి ఉంది. సంబంధిత గుత్తేదారు.. నాటి ప్రభుత్వ పెద్దల సహకారంతో పనులు మొదలు పెట్టకుండా.. ముందుగానే డబ్బులు డ్రా చేసేశారు. దీంతో పాఠశాల అభివృద్ధి పనులు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. అనంతరం కొద్ది నెలలకే ప్రభుత్వం మారడంతో.. గుత్తేదారు పూర్తిగా చేతులెత్తేశారు. ఎన్నికల హడావుడిలో ఉన్న అధికారులు.. వీటి గురించి పట్టించుకోలేదు. దోచుకున్న నగదుపై ఇప్పటికీ లెక్కలు తేలలేదు. ఎలాంటి విజిలెన్స్ విచారణ చేపట్టలేదు. గత ప్రభుత్వం చేసిన నిర్వాకం కారణంగా ప్రస్తుతం పాఠశాలలోని విద్యార్థులు నేలపైనే కూర్చొని చదువుతున్నారు. విద్యార్థులు ఏటా మంచి మార్కులు సాధిస్తూ.. జిల్లాలోనే మంచి గుర్తింపు సాధించారు. మరుగుదొడ్డి నిర్మాణ పనులు నిలిచిపోవడంతో ఉపాధ్యాయులకు మరుగుదొడ్లు లేక ప్రస్తుతం తీవ్ర అవస్థలు పడుతున్నారు. కూటమి ప్రభుతం అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే బొండా ఉమా పాఠశాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించి, నిధులు మంజూరు చేయించారు.

గదులు లేక ఆరు బయటే చదువులు

విద్యార్థులకు పౌష్టికాహారం

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలన్న లక్ష్యంతో పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం ఆరంభించామని తెదేపా ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి పేర్కొన్నారు. సెంట్రల్ నియోజకవర్గంలోని నగరపాలక సంస్థ పాఠశాలల అభివృద్ధిపై ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు ప్రత్యేక దృష్టిపెట్టారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా మెనూ ఏర్పాటు చేసిందని.. దీని ప్రకారం వారంలో రోజుకో రకమైన భోజనం అందించాలని సూచించారు. గురువారం విద్యార్థులకు భోజనం వడ్డించి, వారితో కలిసి ఆరగించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు సుబ్రహ్మణ్యం, ఉపాధ్యాయులు నెహ్రూ, ఇంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

బాలలతో కలిసి భోజనం చేస్తున్న బాలస్వామి

లయోలాలో గ్రాన్ కినోస్ 4.0 పోటీలు

మాట్లాడుతున్న ఫాదర్ రాయప్ప. వేదికపై వక్తలు

కరెన్సీనగర్, న్యూస్‌టుడే: ఆంధ్రా లయోల కళాశాల విజువల్ కమ్యూనికేషన్ విభాగం ఆధ్వర్యంలో 'గ్రాన్ కినోస్- 4.0' పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. విద్యార్థులకు స్పాట్ ఫొటోగ్రఫీ, సినీ క్విజ్, బృందనృత్యం, రీల్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. తొలుత దూరదర్శన్ వార్తల అధిపతి షఫీ మొహ్మద్ హాజరై విద్యార్థులకు సినీ, మీడియా రంగాల్లో ఉపాధి అవకాశాలను వివరించారు. ప్రిన్సిపల్ మిల్కియోర్, కరస్పాండెంట్ ఫాదర్ రెక్స్ ఏంజిలో, వైస్ ప్రిన్సిపల్ కిరణ్ కుమార్ పాల్గొని పోటీదారులకు అభినందనలు తెలిపారు. పోటీల తీరుతెన్నులను విభాగాధిపతి రాయప్ప వివరించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్

హౌసింగ్ లోన్ సెంటర్-2, డోర్ నెం: 54-15-1/బి, యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ-520008

Appendix – IV-A
[See Proviso to rule 8(6) R/W 9(1)]

స్థిరాస్తి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది 30-03-2026

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు భారతీయ స్టేట్ బ్యాంక్ యొక్క అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తిని దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి **"ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే"** ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ పోర్టల్ **https://baanknet.com** ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ షేక్ అల్లా భక్షు తండ్రి: యస్‌కె. ఖాదర్
డోర్ నెం: 8-17-42, రెండవ అంతస్థు, ఇస్మాయిల్ వీధి, వించిపేట, విజయవాడ, యన్‌టీఆర్ జిల్లా-520001
డోర్ నెం: 43-106/1-59సి, తోటవారివీధి, 12వ లైను, అజిత్‌సింగ్ నగర్, విజయవాడ-520015
స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ షేక్ అల్లా భక్షు తండ్రి: యస్‌కె. ఖాదర్
బకాయి మొత్తం: ది.28-07-2025 నాటికి రూ.35,62,827/-
స్థిరాస్తి వివరము: యన్‌టిఆర్ జిల్లా, విజయవాడ విలేజ్ పోర్షన్, విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ పరిధి, డోర్ నెం.43-106/1-59సి, కొత్త (వియల్‌టి) అసెస్‌మెంట్ నెం.1073233079, ప్రస్తుత అసెస్‌మెంట్ నెం.465863, పాత అసెస్‌మెంట్ నెం.18698/57/40/1, ప్రస్తుత వార్డు నెం.16, పట్టా నెం.257, ఆర్‌యస్ నెం.18/1 లోని 102.6 చ॥గ॥ల ఖాళీ స్థలం శ్రీ షేక్ అల్లా భక్షు, తండ్రి: షేక్ ఖాదర్ గారికి చెందిన రిజిష్టర్డ్ సేల్‌డీడ్ నెం.66978/2024, తేది:26-06-2024, విజయవాడ జెయస్‌ఆర్‌ఒ, యన్‌టిఆర్ జిల్లా.
స్థలం హద్దులు: తూర్పు: కెయస్ రావు యొక్క ఆస్థి, దక్షిణం: దేసు వెంకట లక్ష్మీ యొక్క ఆస్థి, పడమర: 20 అడుగుల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: ఇతరుల ఆస్థి.

రిజర్వు ధర: రూ.36,00,000/- ధరావత్తు: రూ. 3,60,000/- బిడ్ పెంపుదల: రూ.10,000/-
ఇ-వేలం తేదీ & సమయం: 30-03-2026 ఉ॥ 11.00 గం॥ నుండి సా॥ 4.00 గం॥ ల వరకు

NEFT/RTGS సొమ్మును సమర్పించుటకు **https://baanknet.com** వెబ్‌పోర్టల్ ద్వారా (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా **https://baanknet.com** లో రిజిస్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను. తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలములో పాల్గొనుటకు ముందుగా మెస్సర్స్ పియస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్, **టోల్ ఫ్రీ నెం: +91 8291220220** వారి వెబ్ పోర్టల్ **https://baanknet.com** మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు **(చీఫ్ మేనేజర్-SAM), మొబైల్ నెం.9441127661,** SBI, HLC-2 (RACPC-2), యలమంచిలి కాంప్లెక్స్, వెంకటేశ్వర నగర్, విజయవాడ, **ఇ-మెయిల్ ఐడి: agmracpc2.aovij@sbi.co.in** మరియు **రికవరీ ఏజెన్సీ: M/s.DRS Associates, మొబైల్ నెం:9014758586** వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ప్రదేశం: విజయవాడ
తేది : 25-02-2026
సం/- అధికృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్

ఫుట్ పాత్‌పై నడిచేదెలా?

కృష్ణలంక పైవంతెన సర్వీసు రోడ్డులో వేగ నిరోధకాలను తప్పించుకునేందుకు. . ఆటోలు, ద్విచక్ర వాహనాలు ఫుట్‌పాత్‌లపై వెళుతున్నాయి. దీంతో పాదచారులు ఇబ్బందులు పడుతున్నారు. తారు రోడ్డు వరకే వేగ నిరోధకాలు వేశారు. దాని పక్కనే సాఫీగా కాలి బాట ఉంది. అక్కడి వేగ నిరోధకాలను తప్పించి, ఫుట్‌పాత్‌పై నుంచి వాహనాలు వెళుతున్నాయి.

- న్యూస్‌టుడే, ఎన్టీఆర్ కలెక్టరేట్

ప్రమాదాల కూడలి

స్థానిక 36వ డివిజన్‌లోని మీసాల రాజేశ్వరరావు బ్రిడ్జి కూడలి నిత్యం ప్రమాదాల నిలయంగా మారింది. రైల్వేస్టేషన్ నుంచి సత్యనారాయణపురం, గాంధీనగర్, కేదారేశ్వరపేట తదితర ప్రాంతాలకు ఇటుగానే వెళ్లాల్సి ఉంది. ఇటీవల ట్రాఫిక్ పెరగడంతో ఈ కూడలిలో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఉదయం, సాయంత్రం వేళల్లో పరిస్థితి మరింత ఎక్కువగా ఉంటోంది. ట్రాఫిక్ ఇబ్బందుల దృష్ట్యా.. బ్రిడ్జి కూడల్లో సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గాంధీనగర్**

మహా కుంభాభిషేకానికి కంచి పీఠాధిపతికి ఆహ్వానం

ఇంద్రకీలాద్రి, న్యూస్‌టుడే: ఇంద్రకీలాద్రిపై మార్చి 6 నుంచి 8 వరకు నిర్వహిస్తున్న మహా కుంభాభిషేక మహోత్సవాలకు హాజరు కావాలని దుర్గగుడి పాలకమండలి ఛైర్మన్ రాధాకృష్ణ, ఈవో శీనానాయక్, స్థానాచార్య శివప్రసాదశర్మ కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతికి ఆహ్వాన పత్రికను గురువారం అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో మహా క్రతువుకు విచ్చేసి భక్తులను అనుగ్రహించాలని కోరారు. కంచిలో పరమాచార్యులకు జరిగిన పల్లకి సేవలో వారు పాల్గొన్నారు.

ఆర్టీసీ నూతన ఎండీకి శుభాకాంక్షలు

విజయవాడ బస్టేషన్, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఎండీగా బాధ్యతలు చేపట్టిన ఎన్.బాలసుబ్రహ్మణ్యంను ఆర్టీసీ బీసీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు శేషగిరిరావు, నాయకులు ఆయన కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణారావు, సభ్యులు టి.సూరిబాబు, సాగర్, వెంకటేశ్వరరావు, భరణి, టీవీ రావు తదితరులు ఆయనతో పాటు ఉన్నారు.

యువతి అదృశ్యంపై కేసు

మధురానగర్, న్యూస్‌టుడే : న్యూ రాజరాజేశ్వరీపేటకు చెందిన ఓ యువతి బుధవారం ఉదయం నుంచి కనిపించడం లేదంటూ వచ్చిన ఫిర్యాదు మేరకు అజిత్‌సింగ్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేశారు. న్యూఆర్ఆర్‌పేటకు చెందిన యువతి.. 9వ తరగతి వరకు చదువుకుని ఇంటి వద్దే ఉంటోంది. తల్లి చేపలు విక్రయిస్తుంటారు. బుధవారం ఉదయం 5 గంటలకు చేపల మార్కెట్‌కు వెళ్లారు. 9 గంటల సమయంలో పక్కింటి వారు ఫోన్ చేసి.. ఆమె కుమార్తె బయటకు వెళ్లి తిరిగి రాలేదని తెలిపారు. ఆమె వెంటనే ఇంటికి వచ్చి.. చుట్టుపక్కల, బస్టేషన్, రైల్వేస్టేషన్‌లో వెతికారు. ఎక్కడా కనిపించకపోవడంతో అజిత్‌సింగ్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేయగా.. వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మధురానగర్‌లో యువకుడు...

మధురానగర్, న్యూస్‌టుడే : మధురానగర్ కొబ్బరితోటకు చెందిన గొంటి రమణ అనే యువకుడు నెల రోజుల నుంచి కనిపించడం లేదంటూ భార్య లక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు. భార్యభర్తలు రోజు వారీ కూలి పనులు చేస్తుంటారు. గత నెల 26న ఉదయం లక్ష్మి పనికి వెళ్లి, మధ్యాహ్నం వచ్చారు. భర్త ఇంటి వద్ద కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికారు. బంధువులు, స్నేహితుల ఇళ్లలో ఆరా తీశారు. ఆచూకీ తెలియకపోవడంతో బుధవారం ఫిర్యాదు చేయగా.. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహిళకు గాయాలు

మధురానగర్ : భానునగర్‌కు చెందిన చిన్ని అనే యువతి ఇన్నర్‌రింగ్‌రోడ్డు వద్ద ద్విచక్ర వాహనంపై నుంచి కిందపడి గాయపడినట్లు గుణదల పోలీసులు కేసు నమోదు చేశారు. ఇంటి పనులు చేసుకునే ఆమె.. బుధవారం సాయంత్రం ఇంటికి వస్తూ ద్విచక్రవాహన చోదకుడిని లిఫ్ట్ అడిగారు. బండిపై వస్తుండగా.. ఇన్నర్ రింగ్ వద్ద బండి మీద నుంచి జారి కింద పడిపోయారు. తలకు బలమైన గాయాలవగా.. ఆమెను చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. గుణదల పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 98496 97616

డప్పు కళాకారుల సమస్యలు పరిష్కరించండి

గాంధీనగర్, న్యూస్‌టుడే : డప్పు కళాకారుల న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.క్రాంతికుమార్ డిమాండ్ చేశారు. గురువారం ధర్నా చౌక్‌లో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎన్నో పోరాటాల ద్వారా సాధించుకున్న పింఛను.. సర్వేల పేరుతో తొలగించే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. ఇటీవల బడ్జెట్‌లో నిధులు కేటాయించకపోవడం విచారకరమని పేర్కొన్నారు. శాస్త్రీయ కళలకు ఇచ్చే గౌరవాన్ని సంప్రదాయ కళలకు ప్రభుత్వం ఇవ్వడం లేదని మండిపడ్డారు. కళాకారులకు రూ.7వేల పింఛను ఇవ్వడంతో పాటు పింఛను వయసు 45 సంవత్సరాలకు తగ్గించాలని, కళాకారుల పట్ల వివక్ష విడనాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు లోకనాథం, ఆంధ్ర మాల్యాద్రి, కరుణాకర్, కుటుంబరావు, నటరాజ్, శ్రీనివాస్, హనుమయ్య తదితరులు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న కళాకారులు

నగరంలో తాగునీటి పరీక్షలకు ఆదేశం

నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: నగరమంతటా తాగునీటి పరీక్షలు నిర్వహించాలని నగరపాలక సంస్థ చీఫ్ ఇంజినీరు పి.సత్యకుమారి ఆదేశించారు. నగరపాలక సంస్థ ఇంజినీరింగ్ విభాగం సిబ్బందితో ఆమె గురువారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. సత్యకుమారి మాట్లాడుతూ ప్రజలకు శుద్ధి చేసిన తాగునీరు అందుతుందా లేదా అని నిత్యం పరీక్షలు నిర్వహించి నిర్ధారించుకోవాలని సూచించారు. క్రమం తప్పకుండా నిర్ణీత సమయాల్లో నీటి ట్యాంకులను శుభ్రం చేయించాలని సూచించారు. కాలువల్లో పూడికలు తీయించాలని, నీరు నిలిచి ఉండకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. తాగునీటికి అంతరాయం లేకుండా చూడాలని పేర్కొన్నారు. అన్ని విషయాలపై తనకు నివేదిక అందించాలన్నారు.

కాలనీల్లో దుర్గంధం!

పట్టించుకోని పారిశుద్ధ్య అధికారులు

పాయకాపురం, న్యూస్‌టుడే

కండ్రిక జేఎన్ఎన్‌యూఆర్ఎం గృహాల వద్ద చెత్త పేరుకుపోతోంది. స్థానికులు పారిశుద్ధ్య అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించలేదు. దీంతో వారు ఇటీవల పీజీఆర్ఎస్‌లో ఫిర్యాదు చేశారు. మరుసటి రోజు సిబ్బంది వచ్చి.. చెత్త తరలించారు. ఫిర్యాదు చేసిన వారితో దురుసుగా మాట్లాడారు. సరిపడా సిబ్బంది లేరని, మీరే కండ్రిక ప్రధాన రహదారికి వచ్చి చెత్త ఇవ్వాలంటూ మండిపడ్డారు. ఇక్కడే కాదు.. రాజీవ్‌నగర్, వాంబేకాలనీ, ఎల్బీఎస్ నగర్, ప్రకాష్‌నగర్, ప్రశాంతినగర్, రాధానగర్, కండ్రికలోనూ పారిశుద్ధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. సిబ్బంది పని తీరుతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పట్టించుకునే వారు లేరని వాపోతున్నారు.

కండ్రికలోని కాలువలో పూడిక పేరుకుందిలా...!

సరిపడా సిబ్బంది ఏరీ?

ఏ వార్డులో చూసినా దుర్గంధమే దర్శనమిస్తోంది. కార్పొరేషన్‌లో ప్రతి డివిజన్‌కు 60 మందికిపైగా సిబ్బందిని కేటాయించారు. ఒక్కో డివిజన్‌లో సుమారు 15వేల మంది ఓటర్లు ఉన్నారు. జనాభా సుమారు 30వేల మంది నివసిస్తున్నారు. అంటే సుమారు 250 నుంచి 350 ఇళ్లకు ఒక సిబ్బంది అన్నమాట. సమస్య పరిష్కారం ఎలా అవుతుందని? ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నగర విస్తరణ శరవేగంగా జరుగుతోంది. పారిశుద్ధ్య సిబ్బంది సంఖ్య పెంచాలని వినతులు వస్తున్నాయి. ప్రతి వారం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర నిర్వహిస్తున్నా.. పరిస్థితిలో మార్పు రావడం లేదని, అధికారులు దృష్టిసారించాలని కోరుతున్నారు.

పని తీరుపై అసంతృప్తి

పారిశుద్ధ్య నిర్వహణ, డ్రెయిన్‌లలో పూడికతీత వంటి అంశాలపైనే ఫిర్యాదులు వస్తున్నాయి. అధికారులు, సిబ్బంది పట్టనట్టు ఉంటున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంత చెత్త ఎందుకు పోస్తున్నారు.. మీ కింద చేయడానికా...? అని ప్రశ్నిస్తున్నారని వాపోతున్నారు. ఉడాకాలనీ, ఎల్ఐజీ, ఎమ్ఐజీ, జర్నలిస్టు కాలనీ, తదితర ప్రాంతాల్లో ఐదు రోజులకొకసారి చెత్త సేకరణకు వస్తున్నారనే విమర్శలున్నాయి. అధికారులు, ఇన్‌ఛార్జుల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సమస్యలను తీర్చడంపై దృష్టిపెట్టడడం లేదని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా స్పందించి సక్రమంగా చెత్త సేకరించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

రామవరప్పాడు బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 2942), డి.నెం.5-152/1, శుభమ్ కళ్యాణ మండపం, రామవరప్పాడు, విజయవాడ, ఆంధ్రప్రదేశ్, పిన్ కోడ్ - 521108. E-Mail : iob2942@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

[illegible]

రిజర్వు ధర: రూ.32,00,000/- ధరావత్తు: రూ.3,20,000/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.50,000/-

వేలం తేదీ మరియు సమయము: తేదీ.16-03-2026, ఉ॥ 11.00 గంటల నుండి మ॥ 1.00 గంల వరకు

[illegible]

తేది : 24-02-2026, ప్రదేశం : విజయవాడ
సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

పెట్టుబడుల్లో నిలకడ ఉండాలి

'ఫండ్లలో పెట్టుబడులు పెట్టినప్పుడు గతంలో ఇచ్చిన రాబడులను చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు మన జీవితంలో చేసే అతి ఖరీదైన ఫండ్‌గా మిగిలిపోతుంది. రాబడి వెంట పరుగులు తీయడం బాగానే ఉన్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. నిలకడగా పెట్టుబడులు పెట్టడం విసుగు తెప్పించేలా ఉన్నా, అది ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.' అని సూచిస్తున్నారు ఎడిల్‌వైజ్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈఓ రాధికా గుప్తా. ఫండ్ల పెట్టుబడుల తీరుపై పలు సూచనలు చేశారు. అవేమిటంటే..

మార్కెట్లలో వచ్చే దిద్దుబాట్లు బోర్డు ఎగ్జామ్స్ లాంటివి. అవి కొంత కష్టంగానే అనిపిస్తాయి. కానీ, అద్భుతమైన గురువుల్లా పనిచేస్తాయి. మనకు పెట్టుబడుల విధానాన్ని నేర్పుతుంటాయి. రిటెయిల్ మదుపరులు ఈ విషయంలో పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

వ్యక్తిగత పెట్టుబడి ప్రణాళిక: ముందుగా మీ ఆర్థిక పరిస్థితి అవసరాలను అంచనా వేసుకొని, ఒక ప్రణాళికను రాసుకోండి. ఇందులో ప్రధానంగా నాలుగు అంశాలు ఉండాలి. 1) ఆదాయం-ఖర్చులు 2) ప్రస్తుత పెట్టుబడులు-అప్పులు 3) భవిష్యత్తు లక్ష్యాలు, వాటికి పట్టే సమయం 4) నష్టభయం భరించే సామర్థ్యం.

తొందరపాటు తగదు: షేర్లలో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు పోర్ట్‌ఫోలియోను నిర్మించాలా? వెండి కొనాలా? పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) వైపు వెళ్లాలా? అని తొందరపడి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవద్దు. మార్కెట్లలో మీరు పూర్తిగా నిలదొక్కుకునే వరకూ ఈ నిర్ణయాలన్నింటినీ వాయిదా వేసుకోండి.

అవగాహన పెంచుకోండి: చాలా మంది కనీస ఆర్థిక అవగాహన లేకుండా ఫండ్లు కొనుగోలు చేయాలనుకుంటారు. ఈత రాకుండా నీటిలో దూకడం ఎలాంటిదో ఇదీ అలాంటిదే. ముందుగా పెట్టుబడుల విషయంలో ప్రాథమిక విషయాలు నేర్చుకోండి.

నిపుణుల సలహాలు తీసుకోండి: మీ వ్యక్తిగత పెట్టుబడి ప్రణాళికతో మంచి వ్యక్తిగత ఆర్థిక నిపుణుడిని సంప్రదించండి. అవసరమైతే పలువురితో మాట్లాడి, మీకు తగిన, సౌకర్యంగా అనిపించే వ్యక్తిని ఎంచుకోండి.

ఇప్పుడే ప్రారంభించండి: ఇంకా పెట్టుబడులు ప్రారంభించని వారికి ఇదే సరైన సమయం. ఇప్పటికే మొదలుపెట్టి, తప్పులు చేసి ఉంటే, ఆందోళన చెందకండి. 2008 ఆర్థిక సంక్షోభం కూడా కొందరు మేధావులు చేసిన తప్పుల వల్లే వచ్చింది. మీరూ కొన్ని తప్పులు చేయొచ్చు. వాటి నుంచి పాఠాలు నేర్చుకొని, ముందుకు సాగండి.

భయాందోళనలు వద్దు: మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పుడు భయంతో నిర్ణయాలు తీసుకోవద్దు. గత నెలరోజులుగా ఈక్విటీలు, డెట్, కమొడిటీ మార్కెట్ల కదలికలు మదుపరుల సహనానికి పెద్ద పరీక్షగా నిలిచాయి. ఇలాంటి తుపాను సమయంలో అనవసర వార్తలకు దూరంగా ఉండండి. ముందుగా ఆస్తుల కేటాయింపు విషయాన్ని చూడండి. ఆందోళనతో తీసుకునే చర్యలు నష్టాన్ని మిగులుస్తాయి.

సిరి

siri@eenadu.net

చిన్న కంపెనీల్లో

దేశంలోని చిన్న కంపెనీలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా, దీర్ఘకాలంలో సంపదను సృష్టించే లక్ష్యంతో అబాకస్ స్మాల్ క్యాప్ ఫండ్ అందుబాటులోకి వచ్చింది. బలమైన వ్యాపార నమూనా ఉండి, భవిష్యత్తులో మల్టీ-బ్యాగర్లుగా మారే సామర్థ్యం ఉన్నప్పటికీ మార్కెట్లో ఇంకా గుర్తింపు పొందని చిన్న కంపెనీలను ఎంచుకొని, ఇది మదుపు చేస్తుంది. సమర్థమైన యాజమాన్యం, లాభాలను ఆర్జించే సామర్థ్యం, మంచి ధరలలో లభించే షేర్లను మాత్రమే ఇది ఎంచుకుంటుంది. కేవలం వేగంగా పెరగడమే కాకుండా, మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకోగల కంపెనీలపై దృష్టి పెడుతుంది. ప్రధానంగా ఎలక్ట్రానిక్స్ తయారీ, డిఫెన్స్, సెమీకండక్టర్, ట్రావెల్ వంటి రంగాలకు ప్రాధాన్యం ఇస్తుంది. మార్చి 12 వరకూ ఎన్‌ఎఫ్‌ఓ కొనసాగుతుంది. కనీస పెట్టుబడి రూ.500. స్మాల్ క్యాప్ షేర్లలో సహజంగానే నష్టభయం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ పెరిగేటప్పుడు ఎంత వేగంగా లాభాల్లోకి వస్తాయో.. పడిపోయేప్పుడు అంతే వేగంగా నష్టాల్లోకి వెళ్లిపోతాయి. కాబట్టి, దీన్ని తట్టుకునే వారికే ఇవి నప్పుతాయి. అదే సమయంలో అధిక రాబడికీ వీలుంటుంది. కనీసం 7 ఏళ్లకు మించి మదుపు చేయాలని అనుకున్నప్పుడే ఇలాంటి ఫండ్లను పరిశీలించాలి.

ప్రమాదంలో ఆర్థిక రక్ష

దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్... 'యాక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్' పేరుతో వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీని ప్రమాదవశాత్తూ మరణం, శాశ్వత పూర్తి వైకల్యం సంభవించినప్పుడు పాలసీదారులకు ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. ప్రమాదం వల్ల ఆసుపత్రిలో చేరినప్పుడు అయ్యే వైద్య ఖర్చులను చెల్లిస్తుంది. అనుకోని ప్రమాదాల సమయంలో వ్యక్తుల రుణ భారాన్ని తగ్గించేందుకు ఈఎంఐ ప్రొటెక్షన్, లోన్ షీల్డ్ వంటి ఆప్షనల్ కవర్‌లూ ఇందులో ఉన్నాయి. పిల్లల భవిష్యత్తు (చదువులు, పెళ్లి) ఖర్చులకూ ఇది ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. ఈ పాలసీని వ్యక్తిగతంగానూ, జీవిత భాగస్వామి, పిల్లలతో కలిసి తీసుకోవచ్చు. 1-5 ఏళ్ల కాలపరిమితో అందుబాటులో ఉంది. ఉద్యోగులకు ప్రీమియంలో ప్రత్యేక రాయితీ ఉంటుంది.

వైవిధ్యంగా ఉండేలా

కొత్త పథకం

ఈక్విటీలు, డెట్, బంగారం/వెండి, రీట్స్ ఇలా వివిధ తరహా పెట్టుబడుల్లో వైవిధ్యంగా మదుపు చేసే వినూత్నమైన పథకం.. క్యాపిటల్ మల్టీ అసెట్ అలకేషన్ ఫండ్ అందుబాటులోకి వచ్చింది. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు నష్టభయం తగ్గుతుంది. స్థిరమైన రాబడి వచ్చే అవకాశమూ ఉంటుంది. క్వాంటిటేటివ్ మోడల్స్‌పై ఆధారపడి ఈ ఫండ్ పెట్టుబడి వ్యూహం ఆధారపడి ఉంటుంది. మార్కెట్ పరిస్థితులను బట్టి, ఏ అసెట్ క్లాస్‌లలో ఎంత పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకుంటుంది. కనీసం రూ.5,000 (సిప్ రూ.1,000)తో మదుపు ప్రారంభించవచ్చు. ఎన్‌ఎఫ్‌ఓ మార్చి 9 వరకూ అందుబాటులో ఉంటుంది. కనీసం 3-5 ఏళ్లపాటు పెట్టుబడి కొనసాగించే వారికి ఇది అనుకూలం.

బ్యాంకు ఖాతా ఫ్రీజ్ అయ్యిందా?

రాత్రికి రాత్రే బ్యాంకు ఖాతా బ్లాక్ (ఫ్రీజ్) అయ్యిందనుకోండి. మీ ఆర్థిక లావాదేవీలు పూర్తిగా స్తంభించిపోతాయి. అప్పుడు ఆందోళన సహజం. అసలు ఖాతా ఎందుకు ఆగిపోయిందో తెలుసుకుంటే, దాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవడం చాలా సులభం.

ప్రధానంగా మూడు కారణాల వల్ల ఖాతాలను బ్యాంకులు నిలిపివేస్తుంటాయి. మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి (కేవైసీ) పెండింగ్‌లో ఉండటం, అనుమానాస్పద లావాదేవీలు, చట్టపరమైన ఆదేశాలు.. తదితరాలు ఇందుకు కారణం కావచ్చు. సమస్యను బట్టి, పరిష్కారం ఉంటుంది.

ముందుగా మీ బ్యాంకు మొబైల్ యాప్ లేదా నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌ను పరిశీలించండి. అందులో మీ ఖాతాను నిలిపివేయడానికి కారణాలను పేర్కొంటుంది. ఒకవేళ విషయం స్పష్టంగా తెలియకపోతే, బ్యాంకు వినియోగదారుల సేవా కేంద్రానికి ఫోన్ చేయండి. దగ్గరలో ఉన్న బ్యాంకు శాఖను సందర్శించండి. ఖాతా ఎందుకు నిలిచిపోయిందన్న విషయాన్ని బ్యాంకులు విభాగాల వారీగా నమోదు చేస్తాయి. కాబట్టి, కేవలం సాంకేతిక సమస్యలాంటి సాధారణ సమాధానాలతో సరిపెట్టుకోవద్దు. సరైన కారణం తెలుసుకుంటేనే అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు వీలవుతుంది.

కేవైసీ సమస్య: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిబంధనల ప్రకారం మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి (కేవైసీ) పత్రాలు సరిగా లేకపోతే, ఖాతాలను బ్యాంకులు నిలిపివేస్తాయి. పాన్-ఆధార్ అనుసంధానం చేయకపోవడం, ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉండటం, మారిన చిరునామా, ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేయకపోవడం వీడియో లేదా సెల్ఫీ వెరిఫికేషన్ అసంపూర్తిగా ఉండటం దీనికి ప్రధాన కారణాలు. నిబంధనలు మారితే, ఎంత పాత ఖాతాలనైనా బ్యాంకులు నిలిపివేసే అవకాశం ఉంది.

పరిష్కారం: కేవైసీ సమస్య ఉంటే, ఏ పత్రాలు అవసరమో బ్యాంకును అడిగి తెలుసుకోండి. వారు అడిగిన పత్రాలను సమర్పించి, రసీదు తీసుకోండి. పత్రాలను ఆమోదించిన తర్వాత 2 నుంచి 5 పనిదినాల్లో ఖాతా పునరుద్ధరణ జరుగుతుంది.

లావాదేవీల్లో అనుమానం: గత లావాదేవీల సరళికి విరుద్ధంగా.. అకస్మాతుగా భారీ మొత్తంలో నగదు ఖాతాలో జమ కావడం, పదేపదే అధిక విలువగల బదిలీలు జరగడం వంటివి అనుమానాస్పద లావాదేవీలుగా పరిగణించి ఖాతాలను బ్లాక్ చేస్తారు. ఫ్రీలాన్సర్లు, ట్రేడర్లు, చిన్న వ్యాపార యజమానులు తరచుగా ఈ సమస్యను ఎదుర్కొంటారు.

పరిష్కారం: ఇలాంటి సందర్భాల్లో వెంటనే స్పందించి, నిధుల మూలాన్ని, ఉద్దేశాన్ని స్పష్టంగా బ్యాంకుకు తెలియజేయాలి. ఇన్వాయిస్‌లు, సేల్ డీడ్‌లు, శాలరీ స్లిప్పుల వంటి ఆధారాలను సమర్పించాలి. బ్యాంకులు మీ లావాదేవీల పట్ల స్పష్టతను కోరుకుంటాయి. కాబట్టి, అస్పష్టమైన సమాధానాలు ఇవ్వడం లేదా జాప్యం చేయడం వల్ల ఖాతా నిలిపివేత మరింత కాలం కొనసాగొచ్చు.

చట్టపరమైన ఆదేశాలు: ఆదాయపు పన్ను నోటీసు, కోర్టు ఆదేశాలు లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆర్డర్ కారణంగా ఖాతా బ్లాకయితే, బ్యాంకు దానంతట అదే ఆంక్షలను తొలగించలేదు. ఖాతాలోని మొత్తం బ్యాలెన్స్‌ను లేదా కొంత మొత్తాన్ని మాత్రమే (ఉదాహరణకు, రికవరీ చేయాల్సిన మొత్తం) బ్లాక్ చేశారా అనేది చూసుకోండి. చాలాసార్లు వివాదాస్పద భాగాన్ని మాత్రమే ఫ్రీజ్ చేస్తారు. సంబంధిత అధికారుల నుంచి అనుమతి వచ్చాకే బ్యాంకు మీ ఖాతాను పునరుద్ధరిస్తుంది. ఇది కొంత సమయం తీసుకుంటుంది.

ఏం చేయాలి?

మీ ప్రాథమిక ఖాతా బ్లాక్ అయినప్పుడు, ప్రత్యామ్నాయంగా మీకున్న రెండో ఖాతాను ఉపయోగించండి

- ✦ తాత్కాలికంగా మీ వేతనాన్ని వేరే ఖాతాకు బదిలీ చేయమని మీ సంస్థను కోరండి
- ✦ మీరు మరో ఖాతాను తెరవడానికి లేదా నిర్వహించేందుకు అనుమతి ఉందో లేదో బ్యాంకును అడిగి తెలుసుకోండి.
- ✦ అన్ని నిబంధనలనూ పూర్తి చేసినప్పటికీ, బ్యాంకు ఖాతాను నిర్ణీత గడువు లోపు పునరుద్ధరించకపోతే, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి. అవసరాన్ని బట్టి, బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించాలి.

చాలా సందర్భాల్లో ఖాతా ఫ్రీజ్ కావడం అనేది నిబంధనలలో భాగమే కానీ, శిక్ష కాదు. సరైన కారణాన్ని గుర్తించి, కచ్చితమైన సమాచారాన్ని అందిస్తే.. ఖాతా వేగంగానే అందుబాటులోకి వస్తుంది.

సుబ్రమణి దొరికితేనే.. కేసు కొలిక్కి!

నేడు లొంగిపోనున్నట్లు సంకేతాలు ★ ఇంకా దొరకని ఆకాశ్ జాడ

ఈనాడు - అమరావతి: కీలక సూత్రధారిగా భావిస్తున్న సుబ్రమణి రాజా వెంకట్ (ఏ5) దొరికితేనే అద్దె ఖాతాల కేసు ముందుకు కదులుతుంది. ఇప్పటికే విజయవాడ సైబర్ పోలీసుల ప్రత్యేక బృందం. . చెన్నైలోని తిరువొత్తియూర్‌లో నిందితుడి ఇంటికెళ్లింది. అతని కుటుంబ సభ్యులకు పోలీసులు నోటీసులు ఇచ్చారు. యనమలకుదురులో ప్రధాన నిందితులను పోలీసులు అరెస్టు చేయగానే.. చెన్నైలో అజ్ఞాతంలోకి వెళ్లాడు. నిందితుడిని తీసుకుని తాము శుక్రవారం విజయవాడ వస్తామని అతని న్యాయవాది.. పోలీసులకు చెప్పాడు. ఈమేరకు నిందితుడు వస్తే.. అరెస్టు చేసేందుకు కసరత్తు చేస్తున్నారు.

అన్ని వేళ్లూ అతడివైపే..: ఇప్పటి వరకు అరెస్టయిన నిందితులను పోలీసులు మూడు రోజులు కస్టడీకి తీసుకుని విచారించినా వీరు కీలక అంశాలను వెల్లడించలేదు. తాము కేవలం పాత్రధారులమనీ.. చెన్నై నుంచి వచ్చిన ఆదేశాల మేరకు నడుచుకున్నామని రవికుమార్, స్టీవెన్‌లు చెప్పారు. ఈనేపథ్యంలో ఏ5 కీలకంగా మారాడు. సుబ్రమణి, మరో సూత్రధారుడు ఆకాశ్ కూడా దొరికితే కీలక అంశాలు తేలే వీలుంది. ఇప్పటి వరకు సాగిన దర్యాప్తులో అసలు సూత్రధారులు, వారి పాత్ర వెలుగుచూడలేదు.

ఆ ఖాతాల నుంచి ఎక్కడికి?: చెన్నై వెళ్లిన విజయవాడ పోలీసులకు ఆకాశ్ జాడ తెలియలేదు. వీరి వెనుక ఇంకా ఎందరున్నారు? వారు ఈ ఖాతాలను ఏయే నేరాల లావాదేవీలకు వాడారనేది పరారీలోని నిందితులు దొరికితేనే తెలుస్తుంది. విజయవాడ నుంచి ఏ1, ఏ2 నిర్వహించిన నగదు బదిలీ అంతిమంగా ఎవరి ఖాతాలకు వెళ్లాయన్నది తమిళనాడుకు చెందిన 113 ఖాతాల వివరాలు వస్తేనే బయటపడుతుంది. వీరు ఈ ఖాతాలను దేశంలోనే ఉన్న పైఅంచెలో ఉన్న వారికి ఇచ్చారా? దేశం దాటించారా? అనేది తేలాల్సి ఉంది. తమిళనాడులో ఉన్న ఈ బ్యాంకుల జోనల్ కార్యాలయాలకు పోలీసులు లేఖలు రాశారు. వివరాలు వస్తే.. గొలుసుకట్టు నగదు బదిలీల గుట్టు వీడుతుంది.

సెంథిల్‌కు రెండు రోజుల కస్టడీ

ఈనాడు - అమరావతి: నకిలీ మద్యం కేసులో నిందితుడు సెంథిల్ (ఏ22)ను కోర్టు కస్టడీకి ఇచ్చింది. తన కంపెనీ నుంచి నిందితుడు సీసాలను సరఫరా చేశాడనీ, నిందితుడి నుంచి మరిన్ని వివరాలు రాబట్టాల్సి ఉందనీ.. ఐదు రోజుల కస్టడీకి ఇవ్వాలని ఇటీవల ఎక్సైజ్ అధికారులు పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై విజయవాడలోని ఎక్సైజ్ కోర్టు ఉత్తర్వులిచ్చింది. నిందితుడిని మార్చి 1, 2 తేదీల్లో కస్టడీకి ఇస్తూ న్యాయాధికారి ఉత్తర్వులు జారీ చేశారు. ఇదే కేసులో ఎక్సైజ్ అధికారులు జోగి సోదరుల బెయిల్ రద్దు పిటిషన్ ఏడో ఏడీజే కోర్టులో విచారణకు వచ్చింది. నిందితులకు నోటీసుల నిమిత్తం శుక్రవారానికి వాయిదా వేశారు.

పతకాల విల్లు.. ప్రశంసల జల్లు

న్యూస్‌టుడే- విజయవాడ క్రీడలు

అంతర్జాతీయ వేదికపై సత్తా చాటడమే లక్ష్యంగా సాధన చేస్తున్నారు నగరంలోని ఇరువురు ఆర్చరీ క్రీడాకారిణులు. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నగరంలో జరిగిన అస్మిత ఖేలో ఇండియా జాతీయ మహిళా ర్యాంకింగ్ పోటీలో మెరుగైన ప్రతిభను ప్రదర్శించి పతకాలు కైవసం చేసుకున్నారు. ఓల్గా ఆర్చరీ అకాడమీలో శిక్షణ పొందుతూ జాతీయ స్థాయిలో రాణిస్తున్న వీరిపై 'న్యూస్‌టుడే' కథనం.

ప్రియమైన విజయాలు

కానూరుకు చెందిన బాణావత్ సాయి శ్రీనివాస్ నాయక్, వరలక్ష్మి దంపతుల పెద్ద కుమార్తె **ప్రియ వైష్ణవి** 2022లో నగరంలోని ఓల్గా ఆర్చరీ అకాడమీలో చేరింది. కోచ్ చెరుకూరి సత్యనారాయణ పర్యవేక్షణలో రోజూ 6 గంటల పాటు సాధన చేస్తూ భారత జట్టుకు ప్రాతినిధ్యం వహించడమే లక్ష్యంగా సాధన సాగిస్తోంది. ఈ నెల 19 నుంచి 21 వరకు దిల్లీలో జరిగిన జాతీయ ట్రైబల్ గేమ్స్ సెలక్షన్ ట్రయిల్స్ ఫేజ్-2లో పసిడి పతకం, ఈ నెల 21 నుంచి 24 వరకు నగరంలో జరిగిన అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో జూనియర్ కాంపౌండ్ మహిళా వ్యక్తిగత విభాగంలో కాంస్య పతకం కైవసం చేసుకుంది. భోల్‌పూర్‌లో జరిగిన అస్మిత ఖేలో ఇండియా పోటీల్లో తలపడి కాంపౌండ్‌లో 4వ స్థానం, గత ఏడాది ఏప్రిల్‌లో దిల్లీలో జరిగిన ఖేలో ఇండియా మహిళా ఛాంపియన్‌షిప్‌లో పోటీపడి 7వ ర్యాంకు సాధించింది. 2023లో రాజస్థాన్‌లో జరిగిన జాతీయ జూనియర్ పోటీల్లో కాంపౌండ్ రాష్ట్ర జట్టుకు 4వ స్థానం, 2024 జనవరిలో రాయపూర్‌లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ పోటీల్లో రాష్ట్ర జట్టుకు 3వ స్థానం సాధించిపెట్టింది.

ర్యాంకుల రిషి

ఎస్‌డీఎం సిద్ధార్థ మహిళా జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న రామవరప్పాడుకు చెందిన **రిషి కీర్తన** ఓల్గా ఆర్చరీ అకాడమీలో అకాడమీ చీఫ్ కోచ్ సత్యనారాయణ, కోచ్ నవీన్‌కుమార్ పర్యవేక్షణలో రోజూ 6 గంటలు సాధన చేస్తోంది. తండ్రి కామినేని వంశీధర్ శాప్‌లో అథ్లెటిక్స్ కోచ్ కాగా.. తల్లి రాధిక గృహిణి. ఈ నెల 21 నుంచి 24వ తేదీ వరకు నగరంలో జరిగిన అస్మిత ఖేలో ఇండియా జాతీయ ర్యాంకింగ్ పోటీలో కాంపౌండ్ వ్యక్తిగత విభాగంలో రజత పతకాన్ని కైవసం చేసుకుంది. 2025 పోటీలు ముగిసేసరికి రాష్ట్ర స్థాయిలో సీనియర్స్‌లో మొదటి, జూనియర్స్, సబ్ జూనియర్స్‌లో 3వ ర్యాంకులో నిలిచింది. 2024లో గుజరాత్‌లో జరిగిన జాతీయ స్కూల్ గేమ్స్ అండర్-17 కాంపౌండ్ పోటీల్లో పసిడి పతకం కైవసం చేసుకుంది. రాజస్థాన్‌లో జరిగిన జాతీయ సబ్ జూనియర్ పోటీల్లో కాంస్య పతకాన్ని తన ఖాతాలో జమ చేసుకుంది. పలు రాష్ట్ర స్థాయి పోటీల్లో సుమారు 15 పతకాలు సొంతం చేసుకుంది.

బాలిక పట్ల అసభ్య ప్రవర్తన

అరెస్టయిన రెండు రోజులకే బయటికి వచ్చిన నిందితుడు

భవానీపురం, న్యూస్‌టుడే: బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తికి స్థానికులు దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించారు. వివరాలిలా ఉన్నాయి.. భవానీపురంలోని ఓ ప్రాంతానికి చెందిన బాలిక(6) కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటుంది. ఈ నెల 22న బాలిక వీధిలో వెళ్తుండగా అదే ప్రాంతానికి చెందిన మహ్మద్ ఇస్లాం అసభ్యంగా ప్రవర్తించాడు. బాలికను అసభ్యంగా తాకుతూ వ్యాన్‌లో తీసుకువెళ్లేందుకు ప్రయత్నించాడు. ఆ విషయాన్ని స్థానికులు గుర్తించి ప్రశ్నించడంతో అక్కడ నుంచి పారిపోయాడు. స్థానికులు అతడి కోసం వెతకగా వీధి చివరన ఒక చోట కనిపించాడు. వెంటనే అతడిని పట్టుకుని కరెంటు స్తంభానికి కట్టేసి దేహశుద్ధి చేశారు. వెంటనే భవానీపురం పోలీసులకు సమాచారం ఇచ్చి అప్పగించారు. భవానీపురం పోలీసులు మహిళా పోలీసుస్టేషన్‌కు వారికి సమాచారం ఇవ్వడంతో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బయటకు ఎలా పంపారో..?

నిందితుడు మహ్మద్ ఇస్లాం మరుసటి రోజే వీధిలో కనిపించడంతో స్థానికులు ఆశ్చర్యానికి గురయ్యారు. తాము ఎంతో ధైర్యం చేసి నిందితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగిస్తే వారు కేసును నీరుగార్చేలా చేస్తున్నారంటూ ఆరోపిస్తున్నారు. బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వ్యక్తిని ఏవిధంగా బయటకు పంపుతారని ప్రశ్నిస్తున్నారు. భవానీపురం, మహిళా పోలీసుస్టేషన్ చుట్టూ అనేక సార్లు తిరిగామని అయినప్పటికీ నిందితుడి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యమైన సేవలతో ప్రభుత్వ సంకల్పం నెరవేర్చండి

విద్యుత్తు ఉద్యోగులకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ సూచన

కరెన్సీనగర్ (విజయవాడ), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రజలకు నాణ్యమైన, నమ్మకమైన, నిరంతర విద్యుత్తు సేవలందిస్తూ ప్రభుత్వ సంకల్పాన్ని నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్ విద్యుత్తు శాఖ ఉద్యోగులకు సూచించారు. నగరంలోని గుణదలలో ఏపీఎస్‌ఈబీ ఇంజినీర్ల సంఘం అతిథి గృహానికి గురువారం ఉదయం ఆయన శంకుస్థాపన చేశారు. విజయానంద్ మాట్లాడుతూ సమగ్ర ప్రణాళికతో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ అతిథి గృహ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలన్నారు. రాష్ట్ర విభజన తర్వాత విద్యుత్తు శాఖలో సంస్థాగత మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం దృఢమైన చర్యలు తీసుకుందన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ఉన్నత ఇంజినీరింగ్ ప్రమాణాలతో అభివృద్ధి చేసిన విద్యుత్తు సౌధ శాఖ ఆధునికీకరణ, సంస్థ అభివృద్ధికి ప్రతీకలుగా నిలుస్తాయన్నారు. ఏపీ జెన్కో ఇన్‌ఛార్జి ఎండీ, సీపీడీసీఎల్ సీఎండీ పి.పుల్లారెడ్డి మాట్లాడుతూ భవన రూపకల్పనలో సీనియర్ అధికారులు, సాంకేతిక నిపుణులు ఇంజినీర్ల అవసరాలను దృష్టిలో ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీ ట్రాన్స్‌కో డైరెక్టర్లు ఏకేవీ.భాస్కర్, జె.వి.రావు, ఎన్.వి.రమణమూర్తి, ఏపీ జెన్కో డైరెక్టర్లు సుజయకుమార్, పి.అశోక్ కుమార్ రెడ్డి, వి.ఉష, ఇతర డైరెక్టర్లు కె.శ్రీనివాసరావు, ఎ.మురళీకృష్ణ యాదవ్, ఎస్.వెంకటేశ్వర్లు, టీవీఎస్ఎన్ మూర్తి, ఏపీఎస్‌ఈబీ అధ్యక్షులు ఎన్.శామ్యూల్, ప్రధాన కార్యదర్శి నాగప్రసాద్, సంఘం అధ్యక్షులు కె.వెంకట రామారావు, అదనపు కార్యదర్శి డి.నాగరాజులు పాల్గొన్నారు.

అతిథిగృహ శంకుస్థాపన కార్యక్రమంలో విజయానంద్ తదితరులు

ఎస్టీ వర్గీకరణ కోరుతూ వినూత్న ప్రదర్శన

గాంధీనగర్, న్యూస్‌టుడే : ప్రత్యేక యానాది కార్పొరేషన్‌తో పాటు ఎస్టీ వర్గీకరణ చేయాలని డిమాండ్ చేస్తూ యానాది సంఘం నాయకులు గురువారం విజయవాడ ధర్నా చౌక్‌లో అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించి, తమ నిరసనలు తెలియజేశారు. ఈ సందర్భంగా యానాది సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.సి.పెంచలయ్య మాట్లాడుతూ.. దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వానికి వినతి పత్రాలు సమర్పించినా ఇప్పటి వరకు స్పందన లేదన్నారు. వాటిని పరిష్కరించని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు లోకనాథం, కేవీపీఎస్ అధ్యక్షుడు ఆండ్ర మాల్యాద్రి, గిరిజన సంఘం నాయకులు ఈగ శ్రీనివాసరావు, పొట్లూరి లక్ష్మయ్య తదితరులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు పి.శ్రీనివాసరావు, చేవూరి సుబ్బారావు, నీలం సరేంద్ర, కావలి రామలక్ష్మయ్య, వి.సుధాకర్, అంకమ్మ, కె.రుక్మినమ్మ, ఉష, కల్యాణి తదితరులు పాల్గొన్నారు.

అర్ధనగ్న ప్రదర్శనలో సంఘం నాయకులు తదితరులు

'కేంద్ర ప్రభుత్వ నిర్ణయంతో పింఛనుదారులకు నష్టం'

గవర్నర్‌పేట, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ఆర్థిక బిల్లు-2025లో భాగంగా సెంట్రల్ సివిల్ సర్వీసెస్ పెన్షన్ వ్యాలిడేషన్ క్లాజ్‌ను చేర్చి ఆమోదించిందని.. ఇది పింఛనర్ల హక్కులను కాలరాసే చర్య అని ఫోరం ఆఫ్ సివిల్ పెన్షనర్స్ అసోసియేషన్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ క్లాజ్‌ను రద్దు చేయాలని కోరుతూ గురువారం గవర్నర్‌పేటలోని రామ్మోహన్ గ్రంథాలయంలో వివిధ పెన్షనర్ సంఘాల ఐక్య సమావేశం నిర్వహించారు. ఫోరం అధ్యక్షుడు వి.వరప్రసాద్ మాట్లాడుతూ. . కేంద్రం తెచ్చిన నూతన క్లాజ్‌తో పాత, కొత్త పింఛనర్లుగా విడగొడతారన్నారు. భవిష్యత్తులో వేతన సవరణ జరిగితే.. పాత పెన్షనర్లకు పెన్షన్ సవరణ ఉండదని, కొత్త పింఛనర్లు మాత్రమే వేతన సవరణ పొందుతారని చెప్పారు. కేంద్రం నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ.. నేషనల్ కోఆర్డినేషన్ కమిటీ ఆఫ్ పెన్షనర్స్ ఆధ్వర్యంలో 14 సివిల్ పెన్షనర్ల సంఘాలు ఐక్య సంఘంగా ఏర్పడ్డాయని తెలిపారు. 1982లో నకార వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసులో సుప్రీంకోర్టు పెన్షనర్లంతా సమానమే అని ప్రకటించిందన్నారు. ఉద్యోగ విరమణ తేదీ ఆధారంగా వర్గీకరిస్తే.. అది వివక్ష, రాజ్యాంగ విరుద్ధం అవుతుందని తెలిపారు. ఇది పౌర పింఛనర్ల మెడపై కత్తిలా వేలాడుతుందన్నారు. దీన్ని తక్షణం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పెన్షనర్ సంఘాల నాయకులు జి.వి.ఎన్.శాస్త్రి, ఎన్.రామారావు, ఎన్.నాగేశ్వరరావు, పి.అశోక్‌బాబు, ఎం.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వరప్రసాద్. వేదికపై శాస్త్రి, రామారావు తదితరులు

పంట కాల్వలకు నీటి విడుదల పెంపు

ఎన్టీఆర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే : కృష్ణా డెల్టాలోని పంట కాల్వలకు నీటి విడుదల పెంచారు. నగరంలోని ప్రకాశం బ్యారేజీ నుంచి గురువారం 4,165 క్యూసెక్కులు విడుదల చేశారు. వీటిలో కృష్ణా తూర్పు ప్రధాన కాల్వకు 1,502, కృష్ణా పశ్చిమ ప్రధాన కాల్వకు 2,519, గుంటూరు ఛానల్‌కు 144 క్యూసెక్కుల మేర ఇస్తున్నారు. కృష్ణా తూర్పు ప్రధాన కాల్వ నుంచి రైవస్‌కు 1,000, కేఈబీ 302, బందరు కాల్వలకు 200 క్యూసెక్కుల చొప్పున వదిలారు. తాగునీరు, తదితర అవసరాల దృష్ట్యా రైవస్ కాల్వకు నీటి విడుదలను గురువారం పునరుద్ధరించారు.

'సోము వీర్రాజుపై ప్రణాళిక ప్రకారమే దూసుకెళ్లారు'

భవానీపురం, న్యూస్‌టుడే: ఏపీ శాసనమండలి సమావేశంలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుపైకి వైకాపా ఎమ్మెల్సీలు దూసుకెళ్లడం ప్రణాళిక ప్రకారం జరిగిందని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దయాకర్‌రెడ్డి, అధికార ప్రతినిధి జయప్రకాష్ నారాయణ విజయవాడలో ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వైకాపా అధ్యక్షుడు జగన్ ఆదేశాల మేరకే సోము వీర్రాజును వైకాపా ఎమ్మెల్సీలు లక్ష్యంగా చేసుకున్నారని తెలిపారు. వైకాపా నాయకులకు ప్రతి దాడులు ఏవిధంగా ఉంటాయో చూపించడం భాజపా వారికి తెలుసని.. ప్రజాస్వామ్య పద్ధతిలో తాము వెళ్లడం వల్ల ఆ విధంగా చేయడం లేదన్నారు. ప్రజా సమస్యలపై ప్రస్తావించడం వైకాపా వారికి నచ్చకపోవడం కారణంగానే ఆ విధంగా ప్రవర్తించారని తెలిపారు.

ఏప్రిల్ 4 నుంచి శాప్ లీగ్ రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలు

విజయవాడ క్రీడలు, న్యూస్‌టుడే: శాప్ లీగ్ క్రీడా పోటీల్లో భాగంగా ఈ నెల 28 నుంచి ఎన్టీఆర్ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో జరగాల్సిన రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలను ఏప్రిల్ 4, 5 తేదీల్లో నిర్వహిస్తామని శాప్ కార్యాలయం ఒక ప్రకటనలో పేర్కొంది. విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న దృష్ట్యా పలువురి అభ్యర్థన మేరకు సైక్లింగ్ పోటీల తేదీలను మార్చాల్సి వచ్చిందన్నారు. మాస్టర్స్ టెన్నిస్ పురుషుల(40+), బ్యాడ్మింటన్ స్త్రీ, పురుషుల (35+, 40+), అథ్లెటిక్స్ పురుషుల (35+, 45+)కు నేరుగా రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహిస్తామన్నారు. ఆసక్తిగల అథ్లెట్లు శాప్ వెబ్‌సైట్ sports.ap.gov.inలో నేరుగా నమోదు చేసుకోవచ్చన్నారు. వీటిపై మరిన్ని వివరాలకు సంబంధిత జిల్లాల డీఎస్‌ఏ కార్యాలయంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారిని సంప్రదించాలన్నారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువులో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తల్లిదండ్రుల అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్ష భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

మాట్లాడుతున్న స్పీకర్ అయ్యన్న, పక్కన మంత్రులు సంధ్యారాణి, అనిత, ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు తదితరులు

క్రీడోత్సాహం విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో జరుగుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు మూడోరోజూ ఉత్సాహంగా కొనసాగాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన శాసనసభ్యులతో కలిసి పోటీలు నిర్వహించాలన్నది తన ఆలోచనగా శాసనసభాపతి అయ్యన్నపాత్రుడు ప్రకటించారు. మంత్రులు అనిత, సంధ్యారాణి తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. – ఈనాడు, విజయవాడ

బ్యాటింగ్ చేస్తున్న స్పీకర్ అయ్యన్నపాత్రుడు

ఈనాడు అనకాపల్లి

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

రోగాల ముప్పు.. ఎప్పుడో కనువిప్పు?

అనకాపల్లి పట్టణం, నర్సీపట్నం గ్రామీణం, ఎలమంచిలి, పాయకరావుపేట, న్యూస్‌టుడే

రక్షిత నీటి పథకాల నుంచి పట్టణాల్లో ఇంటింటికీ కుళాయిల ద్వారా అందుతున్న నీటిలో రక్షణ కనిపించడం లేదు. ముఖ్యంగా పైపులైన్లు ప్రజారోగ్యం పట్ల యంత్రాంగం నిర్లక్ష్యానికి ఆనవాళ్లుగా మురుగు కాలువల్లో మునిగి కనిపిస్తున్నాయి. శ్రీకాకుళం జిల్లాలో కలుషిత నీటి కారణంగా అతిసారం బారినపడిన ప్రజల సంఖ్య వంద దాటేసింది. తాగునీటి సరఫరా వ్యవస్థలో లోపాలు దీనికి కారణమని ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు. జిల్లాలోని పట్టణాల్లోనూ తాగునీటి సరఫరా వ్యవస్థ తీరు దారుణంగా ఉంది. క్షేత్రస్థాయిలో పరిశీలిస్తే చాలాచోట్ల పైపులైన్ల నీరు కలుషితమయ్యే ప్రమాదం పొంచి ఉన్న విషయం ఇట్టే తెలిసిపోతోంది.

అనకాపల్లి విజయరామరాజుపేటలో తరచూ లీకవుతున్న పైపులైన్

అనకాపల్లి పట్టణంలోని విజయరామరాజుపేట, గవరపాలెం, ఎన్టీఆర్ కాలనీ, లక్ష్మీదేవిపేట, మళ్లవీధి ప్రాంతాల్లో పైప్‌లైన్లు మురుగు కాలువల్లో దర్శనమిస్తున్నాయి. రెండునెలల క్రితం జీవీఎంసీ కమిషనర్ ఈ ప్రాంతాలను పరిశీలించి సమస్యను పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీచేశారు. అనకాపల్లి పట్టణంలో 25 ప్రాంతాల్లో పైప్‌లైన్లు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నట్లు గుర్తించారు. పైప్‌లైన్లకు ఏ మాత్రం చిల్లులు ఏర్పడినా ప్రజలు రోగాల బారినపడే ప్రమాదం ఉంది. పైప్‌లైన్లు తొలగించి ప్రత్యామ్నాయ పనులు చేపట్టడానికి రూ. 16 లక్షలు కేటాయించారు. ప్రస్తుతం వీటితో పనులు జరుగుతున్నాయి.

అనకాపల్లిలో గృహాలు	24,500
ఇంటింటి కుళాయిలు	7237
పబ్లిక్ కుళాయిలు	1250
రోజుకు నీటిసరఫరా	7.23 ఎంఎల్‌డీ

	నర్సీపట్నం	ఎలమంచిలి
జనాభా	70 వేలు	50 వేలు
నివాస గృహాలు	20 వేలు	14 వేలు
కుళాయి కనెక్షన్లు	566	600పైగా

ఎలమంచిలి తులసీనగర్‌లో మురుగు కాలువలో తాగునీటి పైపులైన్

జిల్లాలోని నర్సీపట్నం, ఎలమంచిలి మున్సిపాలిటీలు ఏర్పడి 13 ఏళ్లు కావస్తోంది. రెండు మున్సిపాలిటీలు ఏర్పాటై 13 ఏళ్లు అవుతోంది. ఇవి పంచాయతీలుగా ఉన్నప్పుడు నిర్మించిన తాగునీటి పథకాలతోనే ఇప్పటికీ నెట్టుకొస్తున్నారు. రెండు పట్టణాల్లోనూ కలిపి 70 కిలోమీటర్ల పొడవైన పైపులైన్లు ఉన్నాయి. ఇవన్నీ కాలం చెల్లినవే. తరచూ లీకేజీల సమస్య వెంటాడుతూనే ఉంది. తాత్కాలిక మరమ్మతులతో కాలం గడిపేస్తున్నారు. చాలాచోట్ల మురుగు కాలువల్లో నుంచే ఉన్నాయి. ఇవన్నీ ప్రజారోగ్యాన్ని ప్రమాదంలో నెట్టేలా ఉన్నాయి.

పాయకరావుపేటలోనూ అవేపాట్లు

జనాభా : 40 వేలు
సరఫరా : రోజుకు 2 లక్షల లీటర్లు

గొల్లపేట, పెదిరెడ్డి వారి వీధి, కొప్పుల వీధి, కంటోన్మెంట్, దుర్గాకాలనీ తదితర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా తాగునీటి పైపులైన్లు, కుళాయిలు డ్రైనేజీల్లోనే ఏర్పాటు చేశారు. కొన్నిచోట్ల ట్యాపులు ఏర్పాటు చేయలేదు. దీంతో ప్లాస్టిక్ ట్యూబులు తగిలించి నీటిని పట్టుకుంటున్నారు. కుళాయిల పైపులు తుప్పు పట్టడంతో వీటి నుంచి నీరు లీకవుతోంది. ఒక్కోసారి మురుగు నీరు సైతం పైపుల్లోకి సరఫరా అవుతోంది.

పెదిరెడ్డి వారి వీధిలో

సెజ్‌కి బ్యాటరీ వెలుగులు

కంపెనీ ఏర్పాటుకు ముందుకొచ్చిన వారీ ఎనర్జీ

అచ్యుతాపురం, రాంబిల్లి, న్యూస్‌టుడే: అచ్యుతాపురం, రాంబిల్లి మండలాల్లోని ప్రత్యేక ఆర్థిక మండలి (సెజ్) లిథియం అయాన్ సెల్ (బ్యాటరీ) తయారీ పరిశ్రమ రానుంది. రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో దీనికి సంబంధించిన వివరాలను ప్రభుత్వం ప్రకటించింది. రాంబిల్లి మండలం జడ్.చింతువ పరిధిలో గంటకు 16 గిగా వాట్ల స్టోరేజ్ సిస్టం ఏర్పాటుకు వారీ ఎనర్జీ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ ముందుకొచ్చింది. ప్యాకేజీ అవసరమైన 900 ఎకరాల స్థలాన్ని రాంబిల్లి మండలంలో కేటాయిస్తున్నట్లు మంత్రి వర్గంలో తీర్మానం చేశారు.

✦ వారీ సంస్థ ఇక్కడ ఏకంగా రూ. 8,175 కోట్ల పెట్టుబడి పెట్టనుంది. దీని వల్ల మూడు వేల మందికి ప్రత్యక్షంగా, మరో మూడు వేల మందికి పరోక్షంగా ఉపాధి లభించనుంది.

✦ సెజ్, నాన్‌సెజ్‌లో ఉన్న 210 పరిశ్రమల్లో 72 వేల మంది కార్మికులు ఉద్యోగ, ఉపాధి పొందుతున్నారు. ఈ ప్రాంతంలో రెన్యూ సోలార్ కంపెనీ సౌర పలకలను తయారు చేయడానికి కంపెనీ ఏర్పాటు చేస్తోంది. దీనికితోడు ఇప్పుడు ఎలక్ట్రిక్ వాహనాలకు ఉపయోగపడే లిథియం బ్యాటరీ తయారీ పరిశ్రమ ఏర్పాటు కానుండటం ఈ ప్రాంత అభివృద్ధికి మరింత దోహదపడనుంది.

✦ రాంబిల్లిలో మెగా ఔషధ తయారీ పరిశ్రమకు భూమిపూజ నిర్వహణకు ఏర్పాట్లు జోరుగా సాగుతున్నాయి. బ్లూజెట్ హెల్త్‌కేర్ లిమిటెడ్ నాన్ సెజ్‌లో రెండో విడతగా సేకరించిన భూముల్లో 102.48 ఎకరాలను ప్రభుత్వం కేటాయించింది. ఈ కంపెనీకి ఎకరా రూ. 40 లక్షలకు కేటాయిస్తూ నూతన పారిశ్రామిక అభివృద్ధి విధానంలో పలు రాయితీలు కల్పించేందుకు నిర్ణయించారు.

బ్లూజెట్ పరిశ్రమ భూమిపూజ ఏర్పాట్లపై నిర్వాహకులతో మాట్లాడుతున్న పోలీసులు

బ్లూజెట్ పరిశ్రమ భూమిపూజకు ఏర్పాట్లు

ఈనెల 28న ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా బ్లూజెట్ పరిశ్రమ నిర్మాణానికి భూమిపూజ చేసేందుకు ఆ పరిశ్రమ యాజమాన్యం ఏర్పాట్లు చేస్తోంది. మంత్రి పర్యటన ఖరారు కావడంతో సీపీ నరసింగరావు, ఎస్పీ బి.నాగేంద్ర పరిశ్రమ నిర్మించే ఆవరణలో చేస్తున్న ఏర్పాట్లను గురువారం పరిశీలించారు. భూమిపూజ నిర్వహించే ప్రాంతం, సభాప్రాంగణాన్ని పరిశీలించి పరిశ్రమ ప్రతినిధులతో చర్చించారు. ప్రముఖులు, అధికారులు, స్థానికుల వాహనాలు నిలిపేందుకు వేర్వేరు చోట స్థలాలను గుర్తించామన్నారు. ఏపీఐఐసీ అధికారులు భూమిపూజ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

తిరుమల లడ్డూ వచ్చేసింది!

వాహనం నుంచి దించుతున్న లడ్డూలు

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న కల్యాణ వేడుకల్లో భాగంగా భక్తులు ఎంతో ఇష్టపడే తిరుమల లడ్డూ మహాప్రసాదం గురువారం సాయంత్రం ఆలయానికి చేరింది. తిరుమల నుంచి ప్రత్యేక వాహనంలో 15 వేల లడ్డూలను పంపించారు. వీటిని సిబ్బంది దగ్గరుండి జాగ్రత్తగా దింపారు. ఈ మేరకు ఇక్కడ ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన విక్రయ కౌంటర్లలో వీటిని భద్రపరిచారు. వీటిని శుక్రవారం నుంచి విక్రయించనున్నారు. మరోవైపు ఉత్సవాలకు సంబంధించిన భద్రతా బలగాలు ఆలయం వద్దకు భారీగా చేరుకున్నాయి. నర్సీపట్నం డీఎస్పీ పి.శ్రీనివాసరావు వీరందరికీ విధులను కేటాయించారు. చోరీలు, పోకిరీలపై ప్రత్యేక దృష్టి సారించడంతోపాటు భక్తులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని ఆదేశించారు. సతీసమేతుడైన స్వామివారిని అర్చకులు వజ్రాభరణాలతో అందంగా అలంకరించి దర్శన భాగ్యం కల్పించేందుకు సిద్ధం చేశారు. హోం మంత్రి వంగలపూడి అనిత స్వామివారికి శుక్రవారం పట్టువస్త్రాలు సమర్పించనున్నారు. డీఎస్పీ పి.శ్రీనివాసరావు, సీఐలు మురళీ, అప్పన్న, రామకృష్ణ తదితరులున్నారు.

ప్రేమ పెళ్లికి తల్లి నిరాకరణ.. యువకుడి ఆత్మహత్య

చింతపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రేమించిన మరదలితో పెళ్లికి తల్లి నిరాకరించిందన్న మనస్తాపంతో ఓ యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన చింతపల్లిలోని సాయినగర్‌లో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సాయినగర్ వీధిలో మోన సాయి (20), తల్లి పుష్ప నివాసం ఉంటున్నారు. బీటెక్ చేసిన సాయి కొన్నాళ్లుగా ఖాళీగా ఉంటున్నాడు. మూడేళ్లుగా మేనమామ కుమార్తెతో ప్రేమలో ఉన్నాడు. మేనకోడలిని కావడంతో వీరి పెళ్లికి తల్లి ఒప్పుకోలేదు. ఈ క్రమంలో ఇంటి వెనుకవైపు మామిడి చెట్టుకు సాయి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటరమణ చెప్పారు.

కాలుష్య తాండవం..

రెండు నియోజకవర్గాలకు తాగు, సాగునీరు అందించడంలో కీలకంగా ఉన్న తాండవ నది కలుషితమవుతోంది. తుని, పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లోని సుమారు 30 వేల ఎకరాలకు తాండవ జలాలు అందుతున్నాయి. దీంతోపాటు తాగునీటి పథకాలకు ఇదే ఆదరువు. జంట పట్టణాలైన తుని, పాయకరావుపేటలో వచ్చే వ్యర్థ జలాలన్నీ నదిలోకి చేరుతున్నాయి. మురుగు నేరుగా డ్రైనేజీల ద్వారా నదిలోకి చేరుతోంది. దీంతో నదిలోని నీరంతా నల్లగా రంగు మారుతోంది. కోళ్ల వ్యర్థాలు, వాడిపారేసిన కొబ్బరి బొండాలు, హోటళ్లలో మిగిలిపోయిన పదార్థాలను సైతం తాండవ వంతెన పైనుంచి నదిలోకి పారబోస్తున్నారు. చెత్తంతా వేస్తున్నారు. దీంతో నదిలో నీరు రంగు మారిపోయింది. నీరు కలుషితం కావడంతో దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి తాండవ మనుగడకు ముప్పు వాటిల్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. – పాయకరావుపేట, న్యూస్‌టుడే

మహమ్మారి నుంచి ముందస్తు రక్షణ

నర్సీపట్నం, నక్కపల్లి, న్యూస్‌టుడే

క్యాన్సర్ వ్యాధి ఈనాటికీ మానవాళికి పెనుసవాల్ విసురుతూనే ఉంది. ఇందులో ముఖ్యంగా మహిళలను వేధిస్తున్నది గర్భాశయ ముఖద్వార క్యాన్సర్. దేశంలో ఏటా 15 లక్షల మంది కొత్తగా దీని బారినపడుతున్నట్లు గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. ఇది 2024 నాటికి 20 లక్షలకు చేరుతుందని అంచనా. దీన్ని నియంత్రించడానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం 14 ఏళ్ల బాలికలకు ఉచితంగా వ్యాక్సినేషన్ చేయాలని నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఈనెల 28న టీకా కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు.

గర్భాశయ ముఖద్వార క్యాన్సర్‌పై చేసిన పరిశోధనల్లో హ్యూమన్ పాపిలోమా వైరస్‌తో (హెచ్‌పీవీ) ఇది సోకుతుందని నిర్ధారించారు. దీన్ని అడ్డుకోవడానికి వీలుగా గార్డాసిల్ టీకాను బాలికలకు వేయించాలంటూ చేసిన ప్రపంచ ఆరోగ్య సంస్థ చేసిన సూచనను అమలు చేయాలని భారత్ నిర్ణయించింది. క్యాన్సర్ రాకుండా చేయడానికి గార్డాసిల్ టైప్-4 టీకాను ఇవ్వనున్నారు. ఇది హెచ్‌పీవీతో పాటు మరో మూడు రకాల క్యాన్సర్లకు అడ్డుకట్ట వేస్తుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. 14 ఏళ్ల లోపు బాలికలకు రెండు డోసులు, 15 ఏళ్లు దాటిన వారికి మూడు డోసుల చొప్పున ఇవ్వాల్సి ఉంటుంది. హెచ్‌పీవీని నియంత్రించడానికి వీలుగా ప్రత్యేకంగా వ్యాక్సినేషన్ కార్యక్రమం చేపడుతున్నారు. ఈ టీకా ఒక్క డోసు విలువ బయట రూ. 4 వేలు కాగా, దీన్ని ఉచితంగా ఇవ్వనున్నారు.

14 ఏళ్లు నిండిన బాలికల వివరాలు సేకరిస్తున్న వైద్య సిబ్బంది

● ఈ టీకాపై వైద్యాధికారులందరికీ ఇప్పటికే జిల్లాలో శిక్షణ ఇచ్చారు. జిల్లాలో 14 ఏళ్లు నిండిన అమ్మాయిలు 19,564 మంది ఉన్నట్లు ఇప్పటికే గుర్తించారు. ఇప్పుడు వీరందరి ఇళ్లకు ఆశా, ఏఎన్‌ఎంలు వెళ్లి వారివద్ద ఉన్న ఆధారాలతో వయసు నిర్ధారిస్తున్నారు. తల్లిదండ్రుల ఆమోదం తీసుకొని పిల్లల ఆధార్‌తో సమాచారం అంతా సచివాలయాల్లో ఆన్‌లైన్ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. సంబంధిత ప్రతీ అమ్మాయికి ఈ టీకా రక్షణ కవచంగా మారి క్యాన్సర్ బారిన పడకుండా కాపాడుతుందని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి చంద్రశేఖర్ దేవ్ తెలిపారు.

ఆదేశాలు రాగానే అమలు

హెచ్‌పీవీ టీకా ఎంతమందికి ఇవ్వాలనే దానిపై జిల్లాలో ప్రస్తుతం వివరాలు సేకరిస్తున్నారు. ఇది తుది దశకు చేరుకుంది. టీకా వేయాల్సిన వారి వివరాలు సేకరించడంతో పాటు, వారి కుటుంబ ఆమోదం తీసుకుంటాం. ప్రస్తుతానికి ఒక్క టీకా మాత్రమే ఇస్తారు. ఈ టీకా వేయడానికి నిబంధనలు ఉన్నాయి. వీటిని అనుసరించే కార్యక్రమం జరుగుతుంది. ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు వీటిని ప్రారంభించిన తర్వాత మన వద్ద అమలు చేయడానికి ఆదేశాలు రాగానే ప్రక్రియ మొదలు పెడతాం. – డాక్టర్ హైమావతి, వైద్యారోగ్యశాఖ జిల్లా అధికారి

సాగులోలేని భూములు లక్ష ఎకరాలు

అనకాపల్లి, న్యూస్‌టుడే

జిల్లాలో వివిధ పంటలు సాగు చేస్తున్న భూములు 3.63 లక్షల ఎకరాలు ఉంటే ఎటువంటి పంటలూ సాగు చేయకుండా ఖాళీగా ఉన్న భూములు దాదాపు లక్ష ఎకరాలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇంతవరకు సాగులో ఉన్న భూముల వివరాలనే ఈ-పంట కింద నమోదు చేసేవి. ఇప్పుడు ఈ విధానంలో మార్పు తీసుకువచ్చారు. సాగులో లేనివి, ఇతరత్రా వినియోగంలో ఉన్న వాటి వివరాలను నమోదు చేశారు. ఇందుకు గాను జాతీయ సమాచార కేంద్రం (ఎన్ఐసీ) ద్వారా ఈ-పంట డిజిటల్ క్రాప్ సర్వే పేరుతో కొత్త యాప్ తీసుకువచ్చారు. ఇప్పటికే క్షేత్ర స్థాయిలో అధికారులు, సిబ్బంది పర్యటించి సమాచారాన్ని పొందుపరుస్తున్నారు. ప్రాథమిక అంచనా ప్రకారం దాదాపు లక్ష ఎకరాల భూమి ఖాళీగా ఉన్నట్లు గుర్తించారు.

పంట వేయకపోయినా...: జిల్లాలో చాలా మంది ఎటువంటి పంటలు వేయకుండా భూములు ఖాళీగా ఉంచుతున్నారు. కొందరు భవనాలు నిర్మిస్తున్నారు. ఇంకొందరు ప్లాట్లుగా అమ్మకాలు చేస్తున్నారు. ఇటువంటి వారు వ్యవసాయేతర భూములుగా మార్పు చేసుకోవాల్సి ఉంటుంది. ఇందుకు ప్రభుత్వానికి ఫీజులు చెల్లించాలి. చాలామంది ఎటువంటి అనుమతులు తీసుకోకుండా వ్యవసాయ భూములను, వ్యవసాయేతర అవసరాలకు ఉపయోగిస్తున్నారు. ప్రభుత్వ రికార్డుల్లో మాత్రం వ్యవసాయ భూమిగా చూపుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు సాగుదారులకు అందించే రాయితీలు, ప్రయోజనాలు పొందుతున్నారు. ఇకపై పక్కా సమాచార సేకరణతో సాగులో రైతులకే రాయితీలు, పెట్టుబడి సాయంతోపాటు ఇతర పథకాలు అమలు చేయాలని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు భావిస్తున్నాయి.

మూడు రకాలుగా...: ఖాళీ భూములను మూడు రకాలుగా విభజించారు. అయిదేళ్లకు పైగా ఎటువంటి సాగుచేయని భూములు, ఏడాది నుంచి అయిదేళ్ల లోపు సాగు చేయనివి, ఏడాది నుంచి సాగు చేయనవిగా విభజించి వివరాలు నమోదు చేశారు.

'సెమీ కండక్టర్ల' ప్రాజెక్టుకు 22 ఎకరాలు

విశాఖపట్నం, న్యూస్‌టుడే : 'సెమీ కండక్టర్ల ప్రాజెక్టు'కు తర్లువాడ వద్ద 22 ఎకరాల భూముల్ని కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో మాట్లాడారు. గూగుల్ డేటా సెంటర్‌కు సమీపంలోనే భూముల్ని ఇచ్చామన్నారు. మరో రెండు ప్రముఖ ఐటీ సంస్థలు విశాఖకు రాబోతున్నాయని చెప్పారు.

పారా బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

నిర్వాహకుల నుంచి అందుకున్న మెడల్స్‌తో విజేతలు

అనకాపల్లి పట్టణం, రావికమతం, న్యూస్‌టుడే: విజయనగరంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి 7వ పారా బ్యాడ్మింటన్ పోటీల్లో జిల్లాలోని దివ్యాంగ విద్యార్థులు ప్రతిభ చూపారు. సింగిల్స్, డబుల్స్, మిక్స్‌డ్ డబుల్స్, వీల్‌ఛైర్, డ్వార్ఫిజం పారా బ్యాడ్మింటన్ కేటగిరీల్లో అయిదు బంగారు, ఒక వెండి, రెండు కాంస్య పతకాలు సాధించారు. ప్రతిభచూపిన గూనూరు ఆదిలక్ష్మి (తోటకూరపాలెం), రౌతు తనుష్ (మురపాక) రాజాన మాసన (టి.అర్జాపురం), నమ్మి హేమదుర్గ(ఎల్.ఎన్.పురం), వెల్లంకి లోకేష్‌ను (కొత్తకోట) జిల్లా సహిత విద్య సమన్వయకర్త రామకృష్ణ నాయుడు అభినందించారు. పతకాలు సాధించిన వారంతా రావికమతం మండలానికి చెందిన వారే కావడం విశేషం. ప్రత్యేక ఉపాధ్యాయుడు మహాలక్ష్మినాయుడు, జగన్నాథనాయుడు, దేవుడునాయుడు పాల్గొన్నారు.

రంజాన్ వేళలు
ఇఫ్తార్: శుక్రవారం
సాయంత్రం 6:06 గం॥లకు
సహరి: శనివారం
తెల్లవారుజాము 5:01 గం॥లకు

1న గురుకులాల ప్రవేశ పరీక్ష

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాదిలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు సంబంధించి మార్చి 1న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.సత్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్ టికెట్లను https://apbragcet.apcfss.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, నలుపు లేదా నీలం రంగు బాల్ పాయింట్ పెన్ తీసుకుని గంట ముందు కేంద్రంలో ఉండాలన్నారు.

★ బ్యాక్‌లాగ్ పరీక్షలు మార్చి 8కి వాయిదా: 6వ తరగతి నుంచి పదో తరగతి వరకు ఉన్న బ్యాక్‌లాగ్ ఖాళీల భర్తీకి వచ్చే నెల 2న జరగాల్సిన పరీక్షను అదే నెల 8వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రిన్సిపల్ తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ మార్పును గమనించాలన్నారు.

రైతుకు దూరం.. పురప్రజలకు భారం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే

నర్సీపట్నం చుట్టుపక్కల ప్రాంతాల్లో అన్నిరకాల కూరగాయలు పండిస్తారు. కానీ పట్టణ ప్రజలకు తక్కువ ధరకు, తాజా కూరగాయలు లభించే రైతు బజార్ అందని ద్రాక్షగానే మిగిలిపోతోంది. రైతు బజార్ ఏర్పాటు రెండడుగులు ముందుకు.. మూడడుగులు వెనక్కు అన్నచందాన మారుతోంది.

1 పెదబొడ్డేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డును ఆనుకుని రెండు ఎకరాల భూమిలో గతంలో కూరగాయల మార్కెట్‌ను దశాబ్దం కిందట రైతుబజార్‌గా అభివృద్ధి చేశారు. అప్పట్లోనే చోడవరం నియోజకవర్గంలోని రోలుగుంట, పాయకరావుపేట నియోజకవర్గంలోని కోటవురట్ల, నర్సీపట్నం నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో కూరగాయలు పండించే రైతులను ఉద్యాన అధికారులు గుర్తించారు. వారికి గుర్తింపు కార్డులు అందజేశారు. దుకాణాలు నిర్మించి వాటిలో విక్రయాలు చేయాలని అధికారులు సూచించారు. రైతులెవరూ పెద్దగా రాకపోవడంతో కొన్నేళ్లుగా బజార్‌లో క్రయ విక్రయాలు అంతంతమాత్రంగా సాగేవి.

2 2020 కొవిడ్ సమయంలో నర్సీపట్నంలోని ఇందిరా మార్కెట్‌లో రద్దీని నియంత్రించేందుకు చాలా మంది కూరగాయల వ్యాపారులను బయటకు పంపారు. వీరిలో కొందరు పెదబొడ్డేపల్లి రైతుబజారులో దుకాణాల్లో వ్యాపారాలు పెట్టుకున్నారు. రైతుబజారు వ్యవహారాలను పర్యవేక్షించేందుకు ఎస్టేట్ అధికారిని అప్పట్లో నియమించారు. రోజూ రెవెన్యూ సిబ్బంది వచ్చి కూరగాయల ధరల పట్టిక పెట్టేవారు. కొవిడ్ తీవ్రత కనుమరుగయ్యాక ఎస్టేట్ అధికారి ఇక్కడి నుంచి విశాఖపట్నం వెళ్లిపోయారు. రెవెన్యూ సిబ్బంది ధరల పట్టిక పెట్టడం మానేశారు. వీటిలో వ్యాపారాలు చేసుకుంటున్న వారికి మార్కెట్ కమిటీ అధికారులు 30 దుకాణాలను నామమాత్రపు అద్దెకు ఇచ్చేశారు.

ఎలాంటి వసతుల్లేని పెదబొడ్డేపల్లి మార్కెట్

3 కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చాక దీన్ని రైతుబజారుగా అభివృద్ధి చేయాలని నిర్ణయించారు. అవసరాలకు అనుగుణంగా కొత్త దుకాణాల నిర్మాణం, మరమ్మతు పనులకు రూ.95 లక్షలు అవసరమని ప్రతిపాదించారు. మార్కెటింగ్ కమిషనర్ ద్వారా నిధుల కోసం ప్రభుత్వానికి దస్త్రం పంపారు. ఈ దస్త్రాన్ని ప్రభుత్వం వెనక్కు పంపినట్లు సమాచారం.

ఆరు మండలాలకు మేలు: నర్సీపట్నంలో రైతుబజారు అభివృద్ధి చేస్తే మూడు నియోజకవర్గాల్లోని ఆరు మండలాలకు చెందిన వందలాది రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుంది. వినియోగదారులకు చౌకగా తాజా కూరగాయలు లభిస్తాయి. సుమారు 70 వేల జనాభా ఉన్న నర్సీపట్నంలో గతంలో ఇందిరా మార్కెట్ అందుబాటులో ఉండేది. కొవిడ్ సమయంలో ఇందులోని వ్యాపారులంతా పెదబొడ్డేపల్లి, నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల వైపు వెళ్లిపోయారు. ఇందిరా మార్కెట్‌కు పూర్వవైభవం వచ్చేలా చూడాల్సిన అధికారులు పెద్దగా దృష్టి సారించడం లేదు. రైతులు ఈ మార్కెట్‌కు రావడం లేదన్న సాకుతో ఆశీలు వేలంలో పాల్గొనేందుకు గుత్తేదారులూ ఆసక్తి చూపడం లేదు. పట్టణవాసులు డిగ్రీ కళాశాల వరకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు.

★ రైతుబజారు ఏర్పాటు అంశాన్ని మార్కెట్ కమిటీ కార్యదర్శి భువనేశ్వరి దృష్టికి తీసుకువెళ్లగా.. ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు ఆమోదం పొందాల్సి ఉందన్నారు. కొత్త ఆర్థిక సంవత్సరం మొదలు కాగానే మరోసారి ప్రతిపాదనలు పంపుతామని పేర్కొన్నారు.

(c) eenadu

సహకార సంఘాల్లో యథావిధిగా కార్యకలాపాలు

అనకాపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాల (పీఏసీఎస్‌) సిబ్బంది, ఉద్యోగులు చేపట్టిన సమ్మెను ప్రభుత్వ హామీతో విరమించడంతో సంఘాల్లో యథావిధిగా కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఉమ్మడి జిల్లా పరిధిలోని 98 సహకార సంఘాల పరిధిలో 380 మందికి పైగా ఉద్యోగులు ఈనెల 16 నుంచి సమ్మెలో పాల్గొన్నారు. సంఘాల పరిధిలో నిత్యం రోజుకు రూ.50 కోట్ల మేర లావాదేవీలు జరిగేవి. గత 9 రోజులు సమ్మెతో ఈ లావాదేవీలు అన్నీ ఎక్కడికక్కడ స్తంభించాయి. డిమాండ్లు పరిష్కరిస్తామని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు హామీ ఇవ్వడంతో సమ్మె విరమించి ఉద్యోగులు, సిబ్బంది బుధవారం నుంచి విధుల్లో చేరారు. కార్యకలాపాలను యథావిధిగా నిర్వహిస్తూ రైతులకు ఎరువులు, పురుగు మందులు అందిస్తున్నారు.

అంగన్‌వాడీ సిబ్బంది వేతనాలు పెంచాలి

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనాన్ని రూ. 26 వేలకు పెంచాలని అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మజ్జి నాగ శేషు డిమాండ్‌ చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది గురువారం తమ సమస్యలపై నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఐటీయూ కార్యాలయం నుంచి ప్రధాన మార్గాల్లో ర్యాలీ నిర్వహించారు. వీజేఎఫ్ సంఘ భవన ప్రాంగణంలో ఏర్పాటు చేసిన నిరసన దీక్ష, ధర్నా శిబిరంలో ఆమె మాట్లాడారు. ఎన్నికలు, ఉద్యమాలు, సమ్మె సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలకు కూడా తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలన్నారు. జిల్లా అధ్యక్షురాలు దుర్గారాణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు వి.వి. శ్రీనివాసరావు, ప్రాజెక్టు ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ఆందోళనలో అంగన్‌వాడీ సిబ్బంది

శుభ్రమైన భోజనం వండి పెట్టాలి

ఎలమంచిలి, న్యూస్‌టుడే: వసతి గృహాల్లో విద్యార్థులకు రుచికరమైన భోజనం పెట్టాలని జిల్లా బీసీ సంక్షేమాధికారి కె.శ్రీదేవి సూచించారు. పట్టణంలోని కళాశాల బీసీ బాలుర వసతిగృహంలో విద్యార్థులకు బుధవారం రాత్రి వడ్డించిన కూరలో పురుగు వచ్చిందంటూ 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు ఆమె స్పందించారు. వసతి గృహాన్ని గురువారం ఆమె తనిఖీ చేశారు. విద్యార్థులతో మాట్లాడారు. పరిశుభ్రమైన వాతావరణంలో భోజనం వండి వడ్డించాలని సిబ్బందిని ఆదేశించారు. ఇప్పుడు సిబ్బందిని మార్చుతామని ఆమె విద్యార్థులను అడిగారు. వారు వద్దని చెప్పడంతో ఇక నుంచి భోజనంలో తేడాలు రాకుండా చూసుకోవాలని ఆదేశించారు. మళ్లీ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకూడదన్నారు. ఏ సమస్య ఉన్నా తనదృష్టికి తేవాలని కోరారు. సహాయ బీసీ సంక్షేమ అధికారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలి బీసీ వసతి గృహంలో విచారణ చేస్తున్న జిల్లా బీసీ సంక్షేమాధికారిణి శ్రీదేవి

అనుమానాస్పద స్థితిలో ఒకరి మృతి

మాడుగుల గ్రామీణం: సత్యవరం, ఒమ్మలి, గాదిరాయి గ్రామాలకు వెళ్లే మూడురోడ్ల కూడలి వద్ద గురువారం రాత్రి ఓ గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం కనిపించింది. బాటసారులు పోలీసులకు సమాచారం అందించారు. మృతుడు జంపెన గ్రామానికి చెందిన వ్యక్తిగా భావిస్తున్నారు. ఎవరైనా హత్య చేసి ఉంటారనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసులు కేసు నమోదు చేయలేదు.

ఈ రోడ్డుమీద ఒట్టు.. ఆ నేత భూముల చుట్టూ!!

★ వీఎంఆర్‌డీఏ బృహత్తర ప్రణాళికపై అనుమానాలు
★ పునఃపరిశీలనలోనూ నాటి వైకాపా నేతకు అనుకూలమే!
★ తమ ప్లాట్ల మీదుగా ప్రతిపాదించడంపై జనం గగ్గోలు

ఈనాడు, విశాఖపట్నం: గత వైకాపా ప్రభుత్వంలో రూపొందించిన విశాఖ మహానగర అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) మాస్టర్‌ప్లాన్‌-2041పై అనేక విమర్శలు వచ్చాయి. అప్పటి నేతలు ప్రజల అభ్యంతరాలను గాలికొదిలేసి వారికి అనుకూలంగా మార్చేశారు. కీలక నేతలు వారి ఆస్తుల విలువ పెంచుకునేలా చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాస్టర్‌ప్లాన్‌ పునఃపరిశీలనకు అవకాశం కల్పించింది. అయినప్పటికీ చాలా అంశాలు పట్టించుకోలేదనే విమర్శలు వస్తున్నాయి. నాడు కక్షపూరితంగా ప్రతిపాదించిన ఎన్నో విషయాలు నేడూ పరిగణనలోకి తీసుకోకపోవడం గమనార్హం. వేల ప్లాట్లు, ఇళ్ల మీదుగా ప్రతిపాదించిన రోడ్లను అలానే వదిలేశారు. భీమిలి, భోగాపురం, మధురవాడ, విజయనగరం, అనకాపల్లి ప్రాంతాల్లో సవరించాల్సిన చోట కొత్తగానైనా చూడలేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. పునఃపరిశీలనలో 3,722 అభ్యంతరాలు రాగా 2,500 పరిగణనలోకి తీసుకున్నారు. మార్చి 10 వరకు వీటిపై మళ్లీ అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించారు.

★ గత ప్రభుత్వంలో వైకాపాలో కీలకంగా వ్యవహరించిన ఓ నేత... అతని కుటుంబ సభ్యుల పేరున భీమిలిలో భారీగా భూములు కొనుగోలు చేశారు. అయితే.. ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్‌ రహదారి ఈ భూముల సమీపంగా ఉంది. వీరి ఆస్తుల విలువ పెంచుకునేందుకే ఇలా ప్రతిపాదించారనే విమర్శలున్నాయి. 'కూటమి' హయాంలోనూ బృహత్తర ప్రణాళిక పునః పరిశీలనలో దీనిపై అభ్యంతరాలు ఎక్కువే వచ్చాయి. అయితే..ఏదో మాయ చేశారు అన్నట్లు ఒకే సర్వే నంబరు నుంచి మరో సర్వే నంబరుకు మార్చి సరిపెట్టేశారు. వారి ఆస్తులకు మరో రూపంలోనూ ప్రయోజనం చేకూర్చేందుకే అధికారులు ప్రయత్నించారనే విమర్శలొస్తున్నాయి.

★ గతంలో ప్రతిపాదించిన 70 మీటర్ల(వెడల్పు) రోడ్డుని భీమిలికి ముందు మలుపు తిప్పి ఎన్‌హెచ్‌ఏఐ స్వచ్ఛంద సంస్థ పక్క నుంచి కీలక నేత భూముల సమీపంగా వెళ్లేలా ప్రతిపాదించారు. పునఃపరిశీలనలో గ్రీన్‌ఫీల్డ్‌ రోడ్డును 60 మీటర్లకు తగ్గించారు. దాన్ని భీమిలి వద్ద గతంలో మలుపు తిప్పిన చోట నుంచి 400 మీటర్లు ముందుకు తెచ్చి భీమిలి కోఆపరేటివ్ సొసైటీ స్థలానికి సమీపంలో చూపారు. అప్పుడే ఆ నేత భూముల ఉత్తరం వైపుగా రోడ్డు ప్రతిపాదించారు. ఇప్పుడు దక్షిణం వైపునకు మార్చారంతే. అక్కడున్న ప్లాట్లపై నుంచి ఆ రోడ్డును ప్రతిపాదించే అవకాశం ఉన్నా వైకాపా నేత ఇటు కొనుగోలు చేసిన కారణంగా అటు వైపు చూడలేదు.

ఏయూ సెంటినరీ ఖోఖో విజేత ఏఎంఏఎల్‌

విజేతలతో ప్రతినిధులు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఆంధ్ర విశ్వవిద్యాలయం వందేళ్ల పండగలో ఏఎంఏఎల్‌ కళాశాల కూడా భాగం కావడం ఆనందంగా ఉందని కళాశాల కరస్పాండెంట్‌ పెంటకోట వెంకట రామారావు (శ్రీను) అన్నారు. ఏయూ సెంటినరీ ఉత్సవాల్లో భాగంగా కళాశాలలో నిర్వహిస్తున్న ఖోఖో పోటీలను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. అనకాపల్లి వర్తక సంఘం స్వాతంత్ర్యానికి పూర్వమే కార్పొరేట్‌ సామాజిక బాధ్యత స్వీకరించి వైద్య, విద్యా రంగాల్లో విశేష కృషి చేస్తోందన్నారు. ప్రిన్సిపల్‌ డాక్టర్‌ గెల్లా జయబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కళాశాల అధ్యక్షుడు శ్రీధరాల కృష్ణ పేర్రాజు, పర్యవేక్షకురాలు పెంటకోట అనూరాధ, వ్యాయామ సంచాలకుడు డాక్టర్‌ కె.వి.ఎస్‌.నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో విజేతగా ఏఎంఏఎల్‌ కళాశాల జట్టు, ద్వితీయ స్థానంలో కొత్తవలస ప్రగతి కాలేజీ జట్లు నిలిచినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

ఖైదీల ఆహారంలో జాగ్రత్తలు అవసరం

నర్సీపట్నం, న్యూస్‌టుడే: కారాగారంలో ఖైదీలకు అందించే ఆహార విషయంలో శుచి, శుభ్రత పాటించాలని స్థానిక సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) షియాజ్‌ఖాన్ సూచించారు. స్థానిక ఉప కారాగారాన్ని గురువారం సందర్శించారు. ఖైదీల గదులను పరిశీలించారు. వారితో సమావేశమై సమస్యలపై ఆరా తీశారు. ఆహార పదార్థాల తయారీ, సరుకుల నిల్వ విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. జైలు అధికారులు, న్యాయవాదులు వెంట ఉన్నారు.

ఆహారాన్ని పరిశీలిస్తున్న న్యాయమూర్తి షియాజ్‌ఖాన్

సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ప్రభుత్వ ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పింఛనుదారుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఏపీటీఎఫ్) అలుపెరుగని పోరాటం చేస్తుందని సంఘం జిల్లా అధ్యక్షుడు పి.వి. శ్రీనివాసరావు అన్నారు. జిల్లా శాఖ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం సమీపంలో గురువారం జరిగిన ధర్నాలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వచ్చి 20 నెలలు కావస్తున్నా ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావట్లేదన్నారు. వేతన సవరణ సంఘాన్ని నియమించి, ఐ.ఆర్. ప్రకటించాలని ఆయన డిమాండ్ చేశారు. సంఘ ప్రతినిధులు సన్యాసినాయుడు, సూరిబాబు, శాస్త్రి, కిరీటి, రమణ, మూర్తి తదితరులు పాల్గొన్నారు. అనంతరం తహసీల్దారుకు వినతిపత్రం అందజేశారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ప్రతినిధులు

విద్యుదుత్పత్తి పునఃప్రారంభం

పరవాడ: సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్లలో సంస్థ అధికారులు విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించారు. సంస్థ ఉద్యోగులు, కార్మికులు శ్రమించి ఈ రెండు యూనిట్లలో మరమ్మతులు చేపట్టి గురువారం ఉత్పత్తిని పునఃప్రారంభించారు. ప్రస్తుతం 1, 2, 3, 4 యూనిట్లలో విద్యుదుత్పత్తి యథావిధిగా జరుగుతోంది.

వెంకన్న ఆలయంలో వేడుకగా అంకురార్పణ

విద్యుద్దీప కాంతుల్లో ఉపమాక

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపమాక వెంకన్న వార్షిక కల్యాణ వేడుకల్లో భాగంగా గురువారం రాత్రి నిర్వహించిన అంకురార్పణ వేడుకగా సాగింది. అర్చకులు పుట్టమన్ను సేకరించి ఆలయంలో స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సతీసమేతుడైన స్వామివారిని హంస వాహనంపై ఉంచి తిరువీధుల్లో ఊరేగించారు. ఆలయం, పరిసరాల్లో ఏర్పాటు చేసిన విద్యుద్దీపాలతో ఉపమాక దేదీప్యమానంగా వెలిగిపోతోంది. స్వామివారి అలంకరణ నిమిత్తం విశాఖకు చెందిన చిగురుపాటి శ్రీనివాసరావు, అజిత..నక్కపల్లికి చెందిన మేడేటి శంకర్, భాగ్య దంపతులు యాలకులు, వట్టివేళ్ళు, నెమలిపింఛాలతో కూడిన దండలను అర్చకులు అందించారు. వార్షిక కల్యాణ వేడుకల్లో భాగంగా ఉదయం కావిడి ఉత్సవం వేడుకగా సాగింది. ప్రధానార్చకులు ప్రసాదాచార్యులు ఆధ్వర్యంలో కావిడిని తీసుకుని తిరువీధుల్లో ఊరేగించారు.

ఏర్పాట్లు పరిశీలించిన అనిత

కల్యాణ వేడుకలకు తితిదే అన్ని ఏర్పాట్లు చేసింది. హోం మంత్రి వంగలపూడి అనిత రాత్రి పదిన్నర గంటల ప్రాంతంలో ఉపమాక వచ్చి ఏర్పాట్లను పరిశీలించారు. పలు సూచనలు చేశారు

ఎడ్లబళ్ల పోటీల విజేత అంకుపాలెం

ఎద్దుల పోటీలను ప్రారంభిస్తున్న గ్రామపెద్దలు, సర్పంచి అశ్విని

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: గొర్లెధర్మవరంలో గ్రామదేవత పండగ సందర్భంగా ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి ఎడ్లబళ్ల పోటీల్లో చోడవరం మండలం అంకుపాలెం చెందిన ఎడ్లజత విజేతగా నిలిచింది. జిల్లా వ్యాప్తంగా 10 ఎడ్లబళ్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.. రెండో స్థానంలో చోడవరం, మూడు, నాలుగు స్థానాల్లో అదే మండలం సింహాద్రిపురం, నరసయ్యపేటలకు చెందిన ఎడ్లబళ్లు నిలిచాయి. అయిదో స్థానంలో అనకాపల్లి మండలం కొండకొప్పాక చెందిన మరిడమాంబ బండి నిలిచింది. ఈ పోటీలను చూడడానికి నియోజకవర్గ నలుమూలల నుంచి వందలాదిమంది ప్రజలు వచ్చారు. సర్పంచి గొర్లె అశ్విని, మాజీ సర్పంచి రామజోగి, నూకరాజు, నర్సింగరావు తదితరులు బహుమతి ప్రదానం, పోటీల ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు.

పేరంటాలపాలెం చెరువు పరిశీలన

స్పందనకు వందనం

కశింకోట, న్యూస్‌టుడే: బయ్యవరం రైల్వే స్టేషన్‌కు గూడ్స్ రైలు ద్వారా దిగుమతి అయిన బొగ్గు యార్డును, ఆక్రమణకు గురైన పేరంటాలపాలెం చెరువును తహసీల్దార్ సీహెచ్. తిరుమలరావు గురువారం ఆర్. ఐ. రమేష్‌తో కలిసి సందర్శించారు. 'గట్టు కొట్టేశారు.. గుట్టు దాచేశారు!' అనే శీర్షికన 'ఈనాడు'లో ఇటీవల ప్రచురితమైన కథనానికి తహసీల్దార్ స్పందించారు. ఈమేరకు బొగ్గు కాలుష్యం వల్ల గ్రామస్థులు దయనీయ పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లు గుర్తించారు. ప్రజల ఇబ్బందులు కలెక్టరుకు నివేదిస్తానని వారికి హామీ ఇచ్చారు. చెరువు ఆక్రమణకు గురైనట్లు గుర్తించారు. నివేదికను అధికారులకు అందజేయనున్నట్లు తహసీల్దార్ వివరించారు.

తక్కువ ఖర్చుతో క్యాన్సర్ నిర్ధారణ!

గీతం ప్రొఫెసర్ పరిశోధనకు గుర్తింపు

డా.శాంతి లత పాండ్రంగి

ఈనాడు, విశాఖపట్నం: క్యాన్సర్‌ను వీలైనంత త్వరగా గుర్తిస్తే చికిత్స చేసేందుకు వీలుంటుంది. ఆలస్యమైతే ప్రాణానికే ప్రమాదం. క్యాన్సర్ చికిత్సతోపాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలకూ భారీగా ఖర్చవుతోంది. ఈ నేపథ్యంలో గీతం విశ్వవిద్యాలయానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. శాంతి లత పాండ్రంగి పరిశోధన చేసి తక్కువ ఖర్చులో క్యాన్సర్ నిర్ధారణకు వీలుగా ఒక పరికరం రూపొందించారు. దీనికి 'కాన్‌డెక్ట్ డీఎక్స్'గా నామకరణం చేశారు. 2023లో పేటెంట్ వచ్చింది. ఇప్పటివరకు ఈ పరికరంతో 300 నమూనాలు విశ్లేషించారు. దీనిని మరింత అభివృద్ధి చేసి త్వరలో మార్కెట్లోకి తీసుకురానున్నారు. ఇందుకు గీతం యాజమాన్యం సహకారంతో గతేడాది జులైలో ఆమె 'ఇమ్యూసెల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్' పేరిట అంకుర సంస్థ ఏర్పాటు చేశారు. విద్యార్థుల సహకారంతో గీతం ప్రాంగణంలోనే దీన్ని నిర్వహిస్తున్నారు.

★ గ్లూకోమీటరు ద్వారా రక్తంలో షుగర్ స్థాయిలు పరీక్షించుకోవచ్చు. అదే మాదిరిగా క్యాన్సర్ నిర్ధారణకు అలా ఈ పరికరం అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. క్యాన్సర్ బాధితుల రక్తంలో 6 రకాల ప్రొటీన్ మార్కర్లు గుర్తించారు. వాటి ఆధారంగా ఏ క్యాన్సర్‌తో బాధపడుతున్నారో తెలుసుకోవచ్చు. ★ ముందుగా బాధితుల రక్తనమూనాలు సేకరిస్తారు. రక్తంలోని రక్తకణాలు వేరు చేసి, మిగిలిన 'సీరం'ను ఈ పరికరంలో పరీక్షిస్తారు. ఇది సమాజంలో అధికంగా ఉన్న 9 రకాల క్యాన్సర్ల గురించి సమాచారం ఇస్తుంది. రొమ్ము, గర్భాశయ ముఖద్వారం, అండాశయం, ప్రొస్టేట్, నోరు, క్లోమము, ఊపిరితిత్తులు, కాలేయం, మెదడు క్యాన్సర్ల గురించి తెలుసుకోవచ్చు.

9 రకాల క్యాన్సర్లు తెలుస్తాయ్..

★ ప్రైవేటు కేంద్రాల్లో ప్రస్తుతం నిర్ధారణ పరీక్షలకే భారీగా ఖర్చవుతోంది. పేదలకు అందుబాటుగా వీలైనంత తక్కువ ధరలో మార్కెట్‌లోకి దీనికి తీసుకురావాలని భావిస్తున్నారు.

★ ఈ పరీక్షలు ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రంలోనే చేయాలి. పరికరాన్ని పూర్తిగా అభివృద్ధి చేశాక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ★ క్యాన్సర్ ఉందో లేదో పరీక్షించుకోవాలనుకునే ఎవరికైనా ఇది ఉపయోగపడుతుంది. అర చేతిలో పట్టే పరిమాణంలో ఉండటంతో దీన్ని ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ రోగ నిర్ధారణ పరీక్షలు చేయొచ్చు.

పన్నులు చెల్లించకపోతే విద్యుత్తు, తాగునీరు నిలిపివేయండి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: ఇంటి పన్నులు చెల్లింపులో ఎవరైనా ఇబ్బందులకు గురిచేస్తే పంచాయతీ నుంచి అందించే తాగునీరు, విద్యుత్తు సరఫరా నిలిపివేయాలని డీడీఓ నాగలక్ష్మి సిబ్బందిని ఆదేశించారు. పెదగుమ్ములూరు, తిమ్మాపురంలో గురువారం సాయంత్రం ఇంటి పన్నుల వసూళ్ల ప్రక్రియను పరిశీలించారు. దుకాణాల నుంచి శతశాతం పన్నులు వసూలు చేయాలన్నారు. ఆమె వెంట డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు నాగప్రభు, సురేష్ శ్రీను తదితరులు ఉన్నారు.

సిబ్బందికి సూచనలిస్తున్న డీడీఓ నాగలక్ష్మి

ప్రభుత్వ పథకాలపై పక్కాగా సర్వే

కశింకోట, న్యూస్‌టుడే: ప్రభుత్వ పథకాల లబ్ధికి సంబంధించిన సర్వేను పక్కాగా నిర్వహించాలని జిల్లా అభివృద్ధి అధికారిణి మంజులవాణి ఆదేశించారు. కశింకోట పంచాయతీ కార్యాలయాన్ని గురువారం సందర్శించి అధికారులు, స్వర్ణగ్రామ-స్వర్ణవార్డు ఉద్యోగులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. ఇంటి పన్నుల బకాయిలు ఎక్కువగా పేరుకుపోయాయని వాటిని నూరుశాతం వసూలు చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీడీవో చంద్రశేఖర్‌రావు, పంచాయతీ కార్యదర్శి జగన్‌మోహన్, ఇన్‌ఛార్జ్ డిప్యూటీ ఎంపీడీవో గంటి అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

EENADU e Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

BHOGAPURAM

VMRDA Approved Plot for Sale Nr. Bhogapuram Airport. Prime Residential Plot. 167 Sqyds, East Facing. 30x40 ft Black Top Roads. Underground Drainage & Water Facility. Electricity Available. Bank Loan Facility Available. ✆7675964466.

KOTHAVALASA

కొత్తవలస-రాయపూర్ హైవేకి 1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

TO LET

WANTED

ANAKAPALLI

వృద్ధాశ్రమం (Old Age Home) ప్రారంభించుటకు G+2 లేదా G+3 భవనం అద్దెకు కావలెను. విస్తారమైన గదులు, మంచి గాలి & వెలుతురు, నీటి సౌకర్యం ఉండాలి. ఆసక్తి గల యజమానులు సంప్ర: 9908432317

GENERAL

RK బీచ్ రోడ్డుకు దగ్గరగా 2BHK (or) 3BHK Full Furnished House required 3Months ఇల్లు అద్దెకుకావలెను. ✆9848299619.

JOBS

Required a Female Tele caller and Office Boy in Vechile Finace Company 2-3Years Experience. Ph: 9182018251

Wanted Accounts Manager (Male) having knowledge in Tally to Work at Vizag. Email Resume to: info@premcoals.in

Job Req. A well Reputed Organisation is looking for Managers (M/F) Preferably Rtd./ VRS/ Working Employees, House Wives. Income 45K-90K. ✆ 8008922769.

A leading Real Estate Organisation invites applications for the following positions: ★ OFFICE ASSISTANT (F): Candidate must be a Graduate, Age above 30 Yrs, with strong Administrative Skills. ★ MARKETING MANAGERS (M/F): Degree, Age above 30 Yrs. We highly encourage VRS recipients, Retired professionals and Homemakers to apply. ✆ 9030030411.

JOB OPPORTUNITY
Our established ORG. No:1 in AP & Telangana. Urgently wanted the following candidates occasion of the financial year 4th quarter at Visakhapatnam branches.
❖ADMINISTRATION OFFICERS: M/F
☛Qlf: Retired gazetted officers State & Central.
☛Yearly Package: 10 to 15 Lakhs (Nego.)
❖DEVELOPMENT OFFICERS: M/F
☛Qlf: Any Degree Minimum 1 year experience in any sector.
☛Yearly Package: 7 to 10 Lakhs (Nego.)
Note: 1. Attend full bio-data 2. Interviews at Office Board Room. 3. Appointment Immediately.
Interviews On: 27th & 28th Feb.26
Con: P.N.V. SUBRAMANYAM B.S. Layout, Vizag
✆ 9948441497

ఫ్రీగా ల్యాబ్ టెక్నీషియన్ కోచింగ్‌తో జాబ్, ఏజ్ 18-35, ఇంటర్‌సైన్స్‌తో, 900 గం| మెడికల్ కోచింగ్ వైజాగ్‌లో స్టైఫండ్, Govt. ఫ్రీ సర్టిఫికెట్ 7036571263.

WANTED
మీరు ఉద్యోగులా! నిరుద్యోగులా!
ఏమైనప్పటికీ, మంచి వాక్చాతుర్యం, పరిచయాలు, కష్టపడి పనిచేసే స్వభావం, రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేయాలని మరియు డబ్బు సంపాదించాలని ఆసక్తి కలిగిన యువతీ యువకులు, రిటైర్డ్ పర్సన్స్, ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్, ఏదేని మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగినవారు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు. ఆకర్షణీయమైన జీతము + కమీషన్ ఇవ్వబడును.
Walk in interview on today 10 AM to 5 PM
RAMANA MURTHY, B.S.LAYOUT, VIZAG. 9440584194

ఉద్యోగ అవకాశం. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ యొక్క వైజాగ్ బ్రాంచ్ నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగినవారు & ఫ్రెషర్స్ కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత. సంప్ర: 8883375999

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలికాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం|| నుండి 30 సం||లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు /నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

అనుభవంగల వెయిటర్స్-M/F, క్యాషియర్స్-M, పార్సిల్‌బాయ్స్, హెల్పర్స్-M/F కావలెను. రియల్‌దీపక్ పంజాబీదాబా, Opp.NSTL, NAD కొత్తరోడ్‌జం॥, వైజాగ్. 8688215700.

ప్రముఖ కంపెనీ ETOR గ్రూప్‌లో పనిచేయటానికి సెక్యూరిటీ హౌస్‌కీపింగ్ Manpower Consaltancy కావలెను. భోజనం మరియు వసతి సౌకర్యం కలదు. జీతం: 15K to 18K సంప్ర: 9896939399.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్నేషనల్ రిప్యూటెడ్ మెట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

FACULTY/ TEACHERS

Tutors for Engineering Tuitions Electrical (EEE) Electronics (ECE) Civil Subjects & Office Boy(1) Receptionist(1) 9397955328.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు కావలెను. మధురవాడ, కొమ్మాది, ఎండాడ, వైజాగ్ సిటీలలో పనిచేయుటకు. జీతం : 14,000 నుండి. ✆ 73967 46222, 78421 81184

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూవలరీ షాపులో పనిచేయుటకు గన్‌మెన్ కావలెను. (గన్ + గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం. 30/31 రో. జీతం: 40000+PF: 2000. రూమ్ ఫ్రీ. 9989617278, 7893197794.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పోలియోరహిత సమాజానికి కృషి

సైకిల్ యాత్రికులకు స్వాగతం పలుకుతున్న రోటరీ సభ్యులు

నెహ్రూచౌక్ (అనకాపల్లి), న్యూస్‌టుడే: పోలియో రహిత సమాజానికి కృషి చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ కల్యాణ చక్రవర్తి పేర్కొన్నారు. పోలియో నిర్మూలనకు రోటరీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 18న ఇచ్ఛాపురం నుంచి సైకిల్ యాత్ర మొదలుపెట్టారు. సైకిల్ యాత్ర గురువారం అనకాపల్లి సుంకరమెట్టకు చేరుకుంది. అనకాపల్లి క్లబ్ సభ్యులంతా ఘన స్వాగతం పలికారు. అనకాపల్లి రోటరీక్లబ్ తరఫున పోలియో నిర్మూలనకు రూ. 1.50 లక్షలు విరాళంగా అందజేశారు. క్లబ్ అధ్యక్షులు బుద్ధ శ్రీనివాసరావు, కార్యదర్శి ప్రకాశరావు, కోశాధికారి సర్వారావు, ప్రోగ్రాం ఛైర్మన్ బుద్ధ సత్యనారాయణ, సానా త్రినాథ్, సభ్యులు పాల్గొన్నారు.

సౌత్ జోన్ రగ్బీ పోటీలకు ఎలమంచిలి విద్యార్థిని

ఎలమంచిలి, న్యూస్‌టుడే: చెన్నైలో జరిగిన సౌత్ జోన్ రగ్బీ పోటీలకు ఎలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని **బొడ్డు కుసుమ** ఎంపికైందని ప్రిన్సిపల్ చంద్రశేఖర్ చెప్పారు. ఏపీ టీమ్‌కి కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఆమెకు దక్కిందన్నారు. బీఎస్సీ ద్వితీయ సంవత్సరం చదువుతున్న కుసుమ రాష్ట్రస్థాయి పోటీల్లో అత్యధిక ప్రతిభ కనబరచి సౌత్‌జోన్ పోటీలకు ఎంపికైంది. ఏపీ జట్టుకు కెప్టెన్‌గా అవకాశం దక్కిన ఆమెను ప్రిన్సిపల్‌తోపాటు అధ్యాపకులు అభినందించారు.

దేహదారుఢ్య పోటీల్లో అనకాపల్లి యువకుల సత్తా

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: పట్టణానికి చెందిన బాడీ బిల్డర్లు ఈనెల 22, 23 తేదీల్లో కాకినాడ, విశాఖపట్నంలలో నిర్వహించిన మిస్టర్ ఆంధ్రా పోటీల్లో సత్తా చాటి పతకాలు సొంతం చేసుకున్నారు. కాకినాడలో పినపోతుల సంతోష్ ప్రథమ స్థానం, విశాఖపట్నంలో పి.ప్రసాద్ ద్వితీయ స్థానం సాధించారు. స్థానిక జిమ్ ఆవరణలో గురువారం నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విజేతలను సత్కరించారు.

పతకాలు సాధించిన బాడీ బిల్డర్లతో జిమ్ ఛైర్మన్ గంగాధర్, సభ్యులు

షార్ట్ సర్క్యూట్‌తో స్కూటీ దగ్ధం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: నర్సీపట్నం బస్టాండ్ ఆవరణలో నిలిపి ఉంచిన స్కూటీ దగ్ధమైంది. అయ్యన్నకాలనీకి చెందిన గాడి వెంకటరమణ గురువారం సాయంత్రం బస్టాండ్‌కు వచ్చారు. స్కూటీని ఆవరణలోని చెట్ల కింద నిలిపి బయటకు వెళ్లారు. కొద్దిసేపటికే మంటలు రావడంతో సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని అదుపులోకి తెచ్చారు. అప్పటికే స్కూటీ కాలిపోయింది. షార్ట్ సర్క్యూట్ కారణంగానే ప్రమాదం చోటుచేసుకుందని అగ్నిమాపక అధికారి పీపీ స్వామి చెప్పారు.

కొలిక్కిరాని సోలార్ ప్లాంటు భూసేకరణ

బైలపూడిలో తహసీల్దార్‌తో మాట్లాడుతున్న రైతులు

చీడికాడ, న్యూస్‌టుడే: సోలార్ ప్లాంటు ఏర్పాటుకు భూసేకణ కొలిక్కి రాలేదు. చీడికాడ మండలం జి.కొత్తపల్లి, అడవి అగ్రహారం, చినగోగాడ, బైలపూడి సరిహద్దు గ్రామాల్లోని డీఫాం భూముల్లో సోలార్ ప్లాంటు నిర్మాణానికి 120 ఎకరాలను సేకరిస్తున్నారు. దీనిపై రైతులతో రెవెన్యూ శాఖ సమావేశాలను నిర్వహిస్తోంది. గురువారం మధ్యాహ్నం బైలపూడిలో మరోసారి తహసీల్దార్ కిశోర్‌లింకన్ రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం కాస్త గందరగోళానికి దారితీసింది. పూర్వీకుల నుంచి సాగు చేసుకుంటున్నామని రైతులు అధికారులతో చెప్పారు. రైతులు భారీగా తరలిరావడంతో గ్రామ సచివాలయం వద్ద గందరగోళం నెలకొంది. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని సర్ది చెప్పారు. భూసేకరణపై అధికారుల నుంచి రైతులకు స్పష్టమైన హామీ రాలేదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు.

ఉద్యాన పంటల సాగుకు రాయితీలు

రాంబిల్లి, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల సాగుకు ప్రభుత్వం అందించే రాయితీని సద్వినియోగం చేసుకోవాలని ఉద్యాన అధికారిణి ఎం.సాయిప్రియ కోరారు. జీడిమామిడి, కొబ్బరి తోటల యాజమాన్యంపై రాంబిల్లిలో గురువారం రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కొబ్బరి తోటలను ఆశించే కొమ్ము పురుగు, తెల్లదోమ, బంక తెగులు నుంచి కాపాడుకోవడానికి సస్యరక్షణ చర్యలను సూచించారు. ఉద్యాన అధికారిణి సాయిప్రియ, బీసీటీ-కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త బండి నాగేంద్రప్రసాద్ రైతులతో కలిసి కొబ్బరి తోటలను క్షేత్రస్థాయి పరిశీలించారు. జీడి మామిడి తోటలో తేయాకు దోమ ప్రారంభ దశలో ఉన్నందున పూత, పిందె దశలో పిచికారీ చేయాల్సిన మందుల గురించి తెలిపారు. అభ్యుదయ రైతులు, వ్యవసాయ సహాయకులు అనిల్, కిషోర్, రైతులు పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై కొబ్బరి రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

జాతీయ రహదారిపై ట్రాఫిక్‌కు అంతరాయం



ప్రమాదానికి గురైన లారీ

నక్కపల్లి, న్యూస్‌టుడే: నక్కపల్లిలో జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం జరిగిన ఓ ప్రమాదంలో ట్రాఫిక్ అవాంతరాలు తలెత్తాయి. తుని నుంచి విశాఖ మార్గంలో వెళుతున్న ఓ లారీ ఉపమాక రోడ్డు కూడలిలో మరో వాహనాన్ని వెనుక నుంచి ఢీకొట్టింది. ప్రమాదంలో ఎవరికీ ఏమీ కానప్పటికి లారీలో సాంకేతిక సమస్య తలెత్తి ఆగిపోయింది. కూడలి, అందునా కల్యాణ వేడుకలకు వెళ్లే మార్గం కావడంతో వచ్చిపోయే వాహనాల కారణంగా రెండు మార్గాల్లో దాదాపు అరగంట పాటు వాహనాలు బారులు తీరాయి. పోలీసులు, హైవే నిర్వాహకులు కలిసి లారీని అక్కడి నుంచి తీయించారు. తర్వాత యథావిధిగా రాకపోకలు సాగాయి.

పురుగు మందు తాగి బలవన్మరణం

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: వేములపూడికి చెందిన కొల్లు బుచ్చయ్య (50) పురుగు మందు తాగి బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామీణ ఎస్సై రాజారావు తెలిపిన వివరాల ప్రకారం అవివాహితుడైన బుచ్చయ్య వదిన ఇంట్లో ఉంటున్నాడు. ఉదయం నోటి వెంట నురగ వస్తుండటం గమనించిన వదిన లక్ష్మి వరసకు కుమారుడయ్యే వెంకట సత్యంకు ఫోన్ చేసి చెప్పారు. ఆయన వచ్చి అంబులెన్స్‌లో నర్సీపట్నం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువచ్చారు. మెరుగైన వైద్యం కోసం ఇక్కడి నుంచి విశాఖపట్నం కేజీహెచ్‌కు తరలించారు. చికిత్స పొందుతూ ఉదయం 11 గంటల సమయంలో బుచ్చయ్య మరణించాడు. కడుపునొప్పి తాళలేక పురుగు మందు తాగి ఉండవచ్చని సత్యం పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	135	125
లైవ్	162	145
డ్రెస్డ్	235	260
స్కిన్‌లెస్	267	270

(c) eenadu

అనకాపల్లి

• అనకాపల్లి • ఎలమంచిలి • పాయకరావుపేట

తెరపై ఈనాడు

అనకాపల్లి పట్టణం: రాజా: హాయ్ బ్యాంత్, రామచంద్ర: సన్‌ఆఫ్, వెంకటేశ్వర: 100 డేస్ ఆవ్‌స్టోరి, సత్యనారాయణ స్క్రీన్1: అనగనగా ఒక రాజు, స్క్రీన్2: అల్ఫా, పరిసోయ: మన శంకర వరప్రసాద్‌గారు, షిర్డిసాయి: విష్ణువిన్యాసం
అచ్యుతాపురం: శ్రీబాలాజీ విజిల్ సినిమా స్క్రీన్-1: కపుల్ ఫ్రెండ్లీ, స్క్రీన్-2: ఫంకీ.

పన్నుల వసూలు వేగవంతం

పాయకరావుపేట: పన్నుల వసూళ్లు వేగవంతం చేశామని నర్సీపట్నం డీఎల్‌డీఓ నాగలక్ష్మి తెలిపారు. పట్టణంలో ఇంటి పన్నుల వసూలు తీరును గురువారం ఆమె పరిశీలించారు. 12 మండలాల్లో రూ.17 కోట్ల బకాయి ఉండగా, దీనిలో 57.5 శాతం వసూలు చేసినట్లు చెప్పారు. నెలాఖరు నాటికి నూరుశాతం వసూలు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. పన్నులు చెల్లించి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఈఓ వై.సత్యనారాయణ, వరహాలు పాల్గొన్నారు.

విపత్తులను ఎదుర్కోండి ఇలా...

మునగపాక, న్యూస్‌టుడే: ప్రకృతి, మానవ కారక విపత్తులను ఎదుర్కోవడంపై ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని బెటాలియన్ ఆర్‌బీఎ వైకుంఠరావు కోరారు. మునగపాక మండలం గణపర్తి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విపత్తుల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. వరదలు, కొండ చరియలు విరిగి పడటం, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మాక్‌డ్రిల్ ద్వారా విద్యార్థుల్లో చైతన్య పరిచారు. ప్రధానోపాధ్యాయిని రోజారాణి పాల్గొన్నారు.

విద్యార్థులకు శిక్షణ ఇస్తున్న విపత్తుల స్పందన దళం

అ వీ ఇ వీ

జాతీయ మత్స్యకార సంఘం మహిళా అధ్యక్షురాలిగా కోటమ్మ

పాయకరావుపేట, న్యూస్‌టుడే: జాతీయ మత్స్యకార సంఘం విశాఖ జిల్లా అధ్యక్షురాలిగా పేట కోటమ్మను నియమించారు. పాయకరావుపేటలో గురువారం జాతీయ మత్స్యకార సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మోసా అప్పలరాజు నియామక పత్రాన్ని ఆమెకు అందించారు.

ఉద్యాన పంటల సాగుతో అధిక ఆదాయం

మునగపాక, న్యూస్‌టుడే: ఉద్యాన పంటల సాగుతో రైతులు అధిక ఆదాయం పొందవచ్చని ఉద్యాన శాఖాధికారి లావణ్య అన్నారు. మునగపాక మండలం నరేంద్రపురంలో తోటల పెంపకంపై గురువారం రైతులకు అవగాహన కల్పించారు. జీడిమామిడి, కొబ్బరి, బొప్పాయి, కూరగాయల సాగులో నస్యరక్షణచర్యలపై అవగాహన కల్పించారు. మాజీ ఉప ఎంపీపీ లక్ష్మి, ఉప సర్పంచి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

వైకాపా పాలనలో ఉపాధి నిధుల దోపిడీ

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వైకాపా పాలనలో ఉపాధి నిధులు దోచుకున్నారని తెదేపా సీనియర్ నాయకుడు కర్రి వెంకట రమణ ఆరోపించారు. మోసయ్యపేటలో రూ.10 లక్షలతో నిర్మించే సీసీరోడ్డు నిర్మాణానికి గురువారం భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే విజయ్‌కుమార్, ఏపీ రహదార్ల అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు నాయకత్వంలో నియోజకవర్గంలో భారీగా అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో నాయకులు ధర్మిరెడ్డి రమణ, బొప్పా రమణ, యల్లపు వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

సీసీ రహదారుల పనులు ప్రారంభం

నక్కపల్లి: నక్కపల్లిలోని పలు కాలనీల్లో సీసీ రహదారుల నిర్మాణ పనులను కూటమి నాయకులు గురువారం ప్రారంభించారు. గాంధీనగర్, రాజీవ్‌నగర్, సాయినగర్ కాలనీల్లో దాదాపు రూ.62 లక్షలు వెచ్చించి వీటిని నిర్మిస్తున్నారు. నిధులను మంత్రి అనిత మంజూరు చేయించారని, దీని ద్వారా స్థానికంగా ఉన్న దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కొసూరు శ్రీను, అడ్డూరి లోవరాజు, మీగడ సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోటవురట్ల, న్యూస్‌టుడే: గొట్టివాడ పంచాయతీలో రూ.15 లక్షలతో సీసీ రోడ్డ నిర్మాణ పనులను ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం డైరెక్టర్ సుంకర బాబ్జీ గురువారం ప్రారంభించారు. తెదేపా గ్రామ అధ్యక్షుడు బండి రమణ, మాజీ సర్పంచి చందనాద మాణిక్యం, రామారావు, అర్జున్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరా నిలుపుదల రేపు

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: హరిపాలెం, తిమ్మరాజుపేట, పెదపాడు, ఖాజీపాలెం, జగ్గన్నపేట, యర్రవరం, ఉప్పవరం, మళ్లవరం, నరేంద్రపురం, ఎం.జగన్నాథపురం గ్రామాల్లో ఆదివారం ఉదయం 9 నుంచి సాయంత్రం 4గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఈఈ ఈపీడీసీఎల్ ఈఈ.రాజశేఖర్, ఏఈ భానుప్రకాశ్ ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రతిరోజూ డయల్ యువర్ టీచర్

విద్యార్థుల సందేహాల నివృత్తికి మరింత వెసులుబాటు

నక్కపల్లి, న్యూస్‌టుడే

పది పరీక్షల్లో శతశాతం ఉత్తీర్ణతే ధ్యేయంగా విద్యాశాఖ కృత నిశ్చయంతో పనిచేస్తోంది. తాజాగా వారానికోసారి అమలు చేస్తున్న డయల్ యువర్ టీచర్ కార్యక్రమాన్ని పరీక్షలు ప్రారంభానికి ముందువరకు ప్రతిరోజూ నిర్వహించడానికి నిర్ణయించింది.

ఫోన్‌లో సందేహాల నివృత్తి చేస్తున్న ఉపాధ్యాయుడు లక్ష్మునాయుడు

జిల్లాలో ఈ ఏడాది 20 వేలమందికి పైగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్నారు. ఇందులో మూడొంతులకు పైగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులే ఉన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా మంచి ఫలితాలు సాధించడానికి, శతశాతం ఉత్తీర్ణతకు ప్రభుత్వం ఆదిగంచే ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్న విషయం తెలిసిందే. జిల్లాకు చెందిన డీఈఓ కొద్దిరోజుల క్రితం డయల్ యువర్ టీచర్ కార్యక్రమాన్ని అమలులోకి తెచ్చారు. ప్రతి ఆదివారం మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య నిపుణులైన సబ్జెక్టు టీచర్లకు పిల్లలు ఫోన్ చేసి మాట్లాడితే సందేహాలను నివృత్తి చేసేవారు. పిల్లల నుంచి స్పందన పెరుగుతుండటంతో మెరుగైన ఫలితాల కోసం దీన్ని రోజువారీగా మార్పు చేశారు.

సబ్జెక్టు	ఫోన్ నంబర్లు
తెలుగు	8332934529, 9550204204
హిందీ	9866699879, 6301413438
ఆంగ్లం	9866901218, 9848610364
గణితం	9908681998, 7093289192
భౌతికశాస్త్రం	9985297091, 9398988027
జీవశాస్త్రం	9290846341, 9440730437
సాంఘికశాస్త్రం	8309738453, 8919116620, 9550711007

★ పాఠశాల విడిచి పెట్టిన తర్వాత సాయంత్రం 6 నుంచి రాత్రి 9 గంటల మధ్య విద్యాశాఖ ప్రకటించిన నంబర్లకు ఫోన్ చేస్తే ఉపాధ్యాయులు సందేహాలు తీర్చనున్నారు.

☛ జిల్లాలో పది పరీక్షలు రాసే విద్యార్థులు: 20,577

☛ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు: 14,309

తల్లిదండ్రుల తోడ్పాటు ఉంటే అద్భుత ఫలితాలు

పదో తరగతి పరీక్షల్లో శతశాతం లక్ష్యంగా కలెక్టర్ పర్యవేక్షణలో అధికారులు, ఉపాధ్యాయులు నిరంతరం శ్రమిస్తున్నారు. ఈ క్రమంలో ఎప్పుడు వీలైతే అప్పుడు డయల్ యువర్ టీచర్‌కు స్పందన బాగుండటంతో రోజూ అమలు చేసేలా మార్పు చేశాం. పాఠ్యాంశాల వారీగా ఎలాంటి సందేహం ఉన్నా పైన పేర్కొన్న నంబర్లకు నిర్దేశించిన సమయంలో కాల్ చేస్తే ఆయా ఉపాధ్యాయులు మాట్లాడతారు. ఫోన్ చేయలేనివారు వాట్సాప్ ద్వారా కూడా నివృత్తి చేసుకోవచ్చు. ఈ విషయంలో ఉపాధ్యాయులు బాగా సహకరిస్తున్నారు. తల్లిదండ్రులూ తగిన ప్రోత్సాహం అందిస్తే అనుకున్నదానికంటే అద్భుత ఫలితాలు వస్తాయనడంలో సందేహంలేదు.

– గిడ్డి అప్పారావునాయుడు, డీఈఓ

సెల్లార్లలో ఆక్రమణల తొలగింపు

అనకాపల్లి, న్యూస్‌టుడే: పట్టణంలోని వాణిజ్య సముదాయాలు, వ్యాపార సంస్థల సెల్లార్లలో వ్యాపారాలు నిర్వహిస్తున్న వాటిపై జీవీఎంసీ ప్రణాళిక విభాగం అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. పట్టణంలోని రెండు సెల్లార్లలో ఆక్రమణలను గురువారం ప్రణాళిక విభాగం అధికారి ఒ.వరప్రసాదరావు ఆధ్వర్యంలో తొలగించారు. ఆపరేషన్ లంగ్స్ 3.0 కార్యక్రమంలో భాగంగా ఆక్రమణలన్నీ తొలగిస్తామని పేర్కొన్నారు. సెల్లార్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నవారంతా స్వచ్ఛందంగా తొలగించుకోవాలని తెలిపారు. బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ పి.అప్పలసూరి పాల్గొన్నారు.

గోడను తొలగిస్తున్న సిబ్బంది

★ పట్టణంలో 247 విద్యుత్తు స్తంభాలను మారుస్తున్నామని జోనల్ కమిషనర్ కె.చక్రవర్తి తెలిపారు. జాతీయ రహదారి కూడలి నుంచి శారదా బ్రిడ్జి వరకు, పూడిమడక జంక్షన్ నుంచి విజయరామరాజుపేట బ్రిడ్జి, చింతావారి వీధి నుంచి గాంధీబొమ్మ కూడలి వరకు ఉన్న విద్యుత్తు స్తంభాలు, దీపాలను మారుస్తామని ఆయన తెలిపారు. ఇందుకు సంబంధించిన పనులు గురువారం ప్రారంభమయ్యాయన్నారు. రహదారుల మధ్యలో ఉన్న పెట్టెలు తొలగిస్తామని చెప్పారు.

పరివర్తనతో వ్యసనాల నుంచి విముక్తి

అవగాహన కల్పిస్తున్న రమాదేవి

ఎస్.రాయవరం, న్యూస్‌టుడే: మద్యం, గంజాయి, గుట్కా, మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారికి పరివర్తనతో వ్యసనాల నుంచి విముక్తి కలిగించవచ్చని అనకాపల్లి వ్యసన విముక్తి కేంద్రం సూపర్‌వైజర్ రమాదేవి తెలిపారు. మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో గురువారం గ్రామ సంఘాల అధ్యక్షులకు పరివర్తనపై అవగాహన కల్పించారు. పరివర్తన కేంద్రంలో వ్యసనాల నుంచి విముక్తికి అందించే సేవలను వివరించారు. గ్రామాల్లో పరివర్తనపైనా అవగాహన కల్పించాలని సూచించారు. ఏపీఎం శివప్రసాద్, సీసీ తాతీలు తదితరులు పాల్గొన్నారు.

పీఎల్ పురం లేఅవుట్ లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తున్న గృహ నిర్మాణ సంస్థ ఈఈ శ్రీనివాసరావు

ఉగాదికి కొత్త ఇళ్లలో గృహప్రవేశాలు

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ స్థలాల్లో ఇళ్ల నిర్మాణాలు పూర్తిచేసిన లబ్ధిదారులు ఉగాది నాటికి ప్రవేశాలు చేయాలని గృహ నిర్మాణ సంస్థ ఈఈ సత్యనారాయణ పేర్కొన్నారు. పీఎల్‌పురం మెగా లేఅవుట్‌లో లబ్ధిదారులతో గురువారం ఈఈ సమావేశం ఏర్పాటు చేశారు. లబ్ధిదారుల ఇబ్బందులు ఆయన తెలుసుకున్నారు. ప్రధానంగా లేఅవుట్‌లో రహదారులు, కాలువలు, విద్యుత్తు వంటి సౌకర్యాలు లేవని పలువురు వివరించారు. నీటి కోసం భూగర్భ మోటార్లు ఏర్పాటు చేసేందుకు అవకాశం లేదని వాపోయారు. ఈ సమస్యలపై అధికారులతో చర్చించి చొరవ తీసుకోవాలని కోరారు. ఈఈ మాట్లాడుతూ అసంపూర్తి నిర్మాణాలు ఉంటే తక్షణమే పూర్తి చేయాలని సూచించారు. ఇళ్లు పూర్తి చేసినవారికి బిల్లులు సకాలంలో అందేలా కృషి చేస్తామన్నారు. డీఈ విజయనీదు, సిబ్బంది నాగేశ్వరరావు పాల్గొన్నారు.

అత్యధిక సభ్యత్వాల నమోదుకు కృషి: ఎమ్మెల్యే

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి), న్యూస్‌టుడే: జనసేన పార్టీ అత్యధిక సభ్యత్వాల నమోదుకు కృషి చేయాలని ఎమ్మెల్యే కొణతాల రామకృష్ణ పేర్కొన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో గురువారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలి సభ్యత్వం తీసుకున్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పని చేసి ఎవరైతే సభ్యత్వం తీసుకుంటారో వారికి అండగా ఉంటామన్నారు. 2024 కంటే ఈసారి సభ్యత్వ నమోదు సంఖ్యను రెట్టింపు చేయాలన్నారు. తగరంపూడికి చెందిన మహిళలు, జనసేన నాయకులు సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం వివిధ సమస్యలపై ప్రజల నుంచి వినతులు తీసుకున్నారు. మాజీ సైనికులు ఎమ్మెల్యేను కలిసి జిల్లాలో 8వేల మంది మాజీ సైనికులు ఉన్నారని, సైనిక భవనం నిర్మాణంకు 15 సెంట్ల స్థలం కేటాయించాలని కోరారు. మార్కెట్ల నూకాలమ్మ ఆలయం ప్రాంతాభివృద్ధికి సంబంధించిన ఆహ్వాన గోడపత్రికను ఆలయ ఛైర్మన్ పీలా నాగశ్రీనుతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

సభ్యత్వం తీసుకున్న ఎమ్మెల్యే కొణతాల

మునగపాక, న్యూస్‌టుడే: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వాలను అధిక సంఖ్యలో చేయించాలని ఆ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త సుందరపు సతీష్‌కుమార్ కోరారు. మునగపాక జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం సతీష్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన సభ్యత్వ నమోదు పూర్తిచేసి మండలంలో జనసేన బలం చాటాలన్నారు. కంచకోట అని నిరూపించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు టెక్కలి పరశురామ్, ఆడారి శ్రీరామ్, బొద్దేడ అప్పలనాయుడు, వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

మునగపాకలో జనసేన సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న సతీష్‌కుమార్

జనసేనలో చేరిక: అచ్యుతాపురం, న్యూస్‌టుడే: వైకాపా అవినీతి తీరు ఆ పార్టీ కార్యకర్తలకు సైతం అర్థమైందని ఎమ్మెల్యే సుందరపు విజయ్‌కుమార్ అన్నారు. మార్టూరుకు చెందిన వైకాపా సీనియర్ నాయకులు దాట్ల జానకీరామరాజు (మిల్లరీరాజు), దాట్ల గౌతమ్ విజయవాడలోని ఎమ్మెల్యేను గురువారం కలిసి జనసేనలో చేరారు. ఎంపీటీసీ సభ్యురాలు కొరుపోలు చిన్నారావు, పిన్నరాజు వాసు, కర్రెడ్ల ప్రకాష్, మోటూరు శ్రీవేణి, ద్వారపురెడ్డి బాబ్జీ పాల్గొన్నారు.

త్రైత సిద్ధాంతంపై ఇంటింటా ప్రచారం

ఎస్.రాయవరం: సైతారుపేట, జేవీ పాలెం గ్రామాల్లో త్రైత సిద్ధాంత భగవద్గీతపై ఇంటింటా ప్రచారం చేపట్టినట్లు ప్రబోధ సేవా సమితి-ఇందూ జ్ఞానవేదిక సభ్యులు నాగేశ్వరరావు తెలిపారు. అన్ని మతాల్లోనూ ఒకే సిద్ధాంతం ఇమిడి ఉందని, అన్ని గ్రంథాల్లో దేవుని ధర్మం ఒకటేనని తెలిపారు. శ్రీనివాస్, శైలజ పాల్గొన్నారు.

ఘనంగా నూకాంబిక శోభాయాత్ర

మునగపాక: మునగపాకలో అయ్యప్ప స్వామి ఆలయ ఆరో వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఆలయంలో తెల్లవారుజాము నుంచి ఆలయ అర్చకుడు సోమశేఖర శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం ఆలయంలో ఉంజల్‌సేవ నిర్వహించారు. మహిళలు కోలాటం ఆడారు.

అనకాపల్లి గ్రామీణం: గొలగాం గ్రామ శివారు వాసవీ కాలనీలో వరసిద్ధి వినాయక ఆలయం వార్షికోత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచి నాగ సరోజనీరావు తదితరులు దర్శించుకుని పూజలు నిర్వహించారు. అన్నసమారాధన నిర్వహించారు.

నక్కపల్లి: వేంపాడు రామాలయంలో ధ్వజస్తంభం ప్రతిష్ఠ భక్తిశ్రద్ధలతో సాగింది. అన్నసమారాధన జరిగింది.

పెదపల్లి ఆలయంలో ధ్వజస్తంభం ఏర్పాటు

ఎలమంచిలి: పెదపల్లిలో కొత్తగా నిర్మించిన విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో గురువారం విగ్రహప్రతిష్ఠ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. రేజేటి శ్రీరామాచార్యులు ఆధ్వర్యంలో వేద పండితులు విగ్రహాలు, ధ్వజ స్తంభం ప్రతిష్ఠించారు. టీటీడీ మాజీ ఛైర్మన్ పప్పల చలపతిరావు, కార్పొరేషన్ ఛైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు, జనసేన ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త సుందరపు సతీష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కన్నబాబురాజు, విశాఖ డెయిరీ ఛైర్మన్ ఆడారి ఆనంద్‌కుమార్, కరణం ధర్మశ్రీ, మలసాల భరత్, పిల్లా రమాకుమారి పాల్గొన్నారు.

అచ్యుతాపురం: గొర్రెదర్యవరంలో నల్లమారమ్మ పండగ గురువారం అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం 6గంటల నుంచే ఆలయానికి భక్తులు వరుస కట్టారు. డ్యాన్స్ బేబీ డ్యాన్స్, బుర్రకథ ఏర్పాటు చేశారు. సర్పంచి గొర్లె ఆశ్విని, నూకరాజు, గ్రామపెద్దలు అమ్మవారిని దర్శించుకుని పండగ పూజలు చేశారు.

రాంబిల్లి: నేవీ పునరావాస కాలనీలో ఎల్లారమ్మ పండగ వైభవంగా జరిగింది. ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో భారీస్థాయిలో అన్న సమారాధన ఏర్పాటు చేశారు. సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి. ఉత్సవ కమిటీ ప్రతినిధులు, యువకులు ఉత్సవాలను పర్యవేక్షించారు.

అయ్యప్ప స్వామి

ఎలమంచిలి గ్రామీణం: అనకాపల్లి గవరపాలెంలో నూకాంబిక అమ్మవారి శోభాయాత్ర, గురువారం కొక్కిరాపల్లి గ్రామంలోకి రావడంతో గ్రామస్థులు ఘనంగా స్వాగతం పలికారు.

గౌరీపరమేశ్వరుల ఉత్సవం రేపు

కశింకోట: వెలమపేట గౌరీపరమేశ్వరుల ఉత్సవాన్ని ఈ నెల 1న నిర్వహించేందుకు ఉత్సవకమిటీ ఏర్పాట్లు పూర్తిచేసింది. ప్రధాన రహదారిలో విద్యుద్దీపాలంకరణ చేశారు.

విద్యార్థులను చేర్చుకోవడం సరికాదు

కొత్తూరు (అనకాపల్లి), న్యూస్‌టుడే: ఎటువంటి అనుమతులు లేకుండా నిబంధనలను వ్యతిరేకించి విద్యార్థులను చేర్చుకుంటున్న కార్పొరేట్ విద్యా సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని ఏబీవీపీ జిల్లా కార్యదర్శి జి.ఫణీంద్రకుమార్ డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా విద్యాశాఖాధికారికి వినతిపత్రం అందజేసినట్లు గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో తెలిపారు.

నేడు సామాజిక తనిఖీ ప్రజావేదిక

లక్ష్మీదేవిపేట (అనకాపల్లి): మండల పరిషత్ ఆవరణలో శుక్రవారం ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీ ప్రజావేదిక సభ నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో ఆశాజ్యోతి పేర్కొన్నారు.

కూడలి.. అత్యంత ప్రమాదకరం

జాతీయ రహదారిపై నామవరంలోని గాంధీనగర్ కూడలి అత్యంత ప్రమాదకరంగా మారింది. ఇక్కడ రహదారి దాటే సందర్భంలో చాలా మంది కులు, పాదచారులు ఆదమరిస్తే ప్రాణాలు గాలిలో కలిసిపోతున్నాయి. ధాబాలు, పెట్రోల్ బంకులు, దుకాణాలు ఉండటంతో వాహన చోదకులు ఈ కూడలిలో మలుపు తిప్పుతుంటారు. గతంలో ఇక్కడ జరిగిన ప్రమాదాల్లో పలువురు క్షతగాత్రులయ్యారు. జాతీయ రహదారి భద్రత అధికారులు, పోలీసులు దృష్టిసారించి రక్షణ చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పాయకరావుపేట గ్రామీణం

గాంధీనగర్ కూడలి

తెరుచుకోని కార్యాలయం..

తాళం వేసి ఉన్న నామవరం పంచాయతీ కార్యాలయం

నామవరం గ్రామపంచాయతీ కార్యాలయం సిబ్బంది అందుబాటులో లేకపోవడంతో పనులపై వచ్చేవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గురువారం పూర్తిగా కార్యాలయానికి తెరవలేదు. సిబ్బంది ఎక్కడకు వెళ్లారు ఆరా తీసేందుకు కనీసం ఆవరణలో ఎవరూ లేరని స్థానికులు తెలిపారు. ఎవరికైనా అత్యవసరం అయితే కాల్ చేయాలంటూ ఓ సంబంధ పేపరుపై రాసి గోడకు అతికించి ఉంచారు. డిప్యూటీ ఎంపీడీఓ సత్యనారాయణను వివరణ కోరగా సిబ్బంది అందుబాటులో ఉండాలని, క్షేత్రస్థాయిలో పనులు ఉంటే ఆశా కార్యకర్త, అంగన్‌వాడీ సిబ్బందిని అందుబాటులో ఉంచాలన్నారు.

– న్యూస్‌టుడే, పాయకరావుపేట గ్రామీణం

ఆరోగ్య పరికరాలను వదిలేశారు

అనకాపల్లిలోని గాంధీనగరం వద్ద ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ పరికరాలు నిరుపయోగంగా మారాయి. వాటర్ ట్యాంక్ వద్ద జీవీఎంసీ స్థలంలో జీవీఎంసీ సినీగేయ రచయిత సిరివెన్నెల సీతారామశాస్త్రి విగ్రహాన్ని ఆవిష్కరించారు. దీనికి పక్కనే ఓపెన్ జిమ్ పరికరాలు ఉన్నాయి. ఇవి మరమ్మతులకు గురయ్యాయి. వీటిని బాగుచేసి అందుబాటులోకి తెస్తే పట్టణ వాసులు వ్యాయామం చేసుకునే అవకాశం ఉంటుంది.

– న్యూస్‌టుడే, అనకాపల్లి పట్టణం

నిరుపయోగంగా జిమ్ పరికరాలు

పంచాయతీకి సొంతగూడు కరువు

నియోజకవర్గ కేంద్రం.. 30 వేల జనాభా ఉన్న మేజర్ పంచాయతీ పాయకరావుపేటకు సొంతగూడు కరవైంది. ప్రధాన రహదారి పక్కన, పట్టణం నడిబొడ్డున ఉన్న పాత పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరడంతో దీన్ని 2020లో తొలగించారు. కొత్త భవనానికి అప్పట్లో రూ.25 లక్షలు కేటాయించారు. ఇక్కడే గ్రామ సచివాలయం నిర్మించాలని అప్పట్లో నిర్ణయించారు. రెండు స్లాబులు వేసిన తర్వాత పనులు అర్ధాంతరంగా నిలిపివేశారు. అప్పటి నుంచి పనులు పట్టాలెక్కలేదు. దీంతో రాజుగారిబీడులో అద్దె భవనంలో కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. పంచాయతీ పాలకవర్గ సమావేశం నిర్వహించేందుకు సైతం ఇక్కడ వీలుండటం లేదు. సమావేశాల సమయంలో టెంటు వేస్తున్నారు. నియోజకవర్గ కేంద్రంలో భవనం లేకపోవడంతో ఇబ్బంది పడుతున్నారు. అధికారులు స్పందించి భవనం పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, పాయకరావుపేట


పూర్తికాని భవన నిర్మాణం

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నక్కపల్లి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలను ప్రభుత్వం తక్షణం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సమాఖ్య (ఏపీటీఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.వెంకటరాజు, జిల్లా పూర్వ అధ్యక్షుడు కె.ఇ.ఎల్.ఎన్.ధర్మారావు డిమాండ్ చేశారు. నక్కపల్లి రెవెన్యూ కార్యాలయం ఎదుట సంఘం మండలశాఖ అధ్యక్షుడు ఎడిద కృష్ణ ఆధ్వర్యంలో నక్కపల్లి, పాయకరావుపేట, ఎస్.రాయవరం, ఎలమంచిలి, రాంబిల్లి మండలాల సంఘ ప్రతినిధులు గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ పీఆర్‌సీ తక్షణం ఏర్పాటు చేయాలని, 30 శాతం ఐఆర్ ఇవ్వాలని, సీపీఎస్ రద్దు చేయాలని, బకాయిలు విడుదల చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ శ్రీనుకు వినతిపత్రం అందజేశారు. ఆయా మండలాల బాధ్యులు విజయశ్రీ, కొండలరావు, గణేష్, అప్పలరాజు, సునీల్, శ్రీనివాసరావు, సత్యనారాయణ, భూషణం తదితరులు పాల్గొన్నారు.

నక్కపల్లిలో ధర్నా శిబిరంలో ఉపాధ్యాయులు

మేమున్నాం.. మీకు తోడుగా

అనకాపల్లి- 80085 74722	పాయకరావుపేట- 80085 74750
ఎలమంచిలి- 80085 74726	

అనకాపల్లి, న్యూస్‌టుడే: ?: స్థానిక గవరపాలెం శంకర్ థియేటర్ ప్రాంతంలో కల్వర్టు దెబ్బతింది. – పీలా రాంబాబు, అనకాపల్లి. ✔: కల్వర్టు బాగు చేయిస్తాం. – కె.చక్రవర్తి, జోనల్ కమిషనర్, అనకాపల్లి.

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: ?: విద్యుత్తు నగర్‌లో రహదారి పనులు చేపట్టలేదు. దీంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. – సునీల్, విద్యుత్తు నగర్ ✔: పరిశుభ్రత పనులు చేపట్టి సమస్యను పరిష్కరిస్తాం. – ఈశ్వరరావు, తుమ్మపాల పంచాయతీ కార్యదర్శి.

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ?: పట్టణంలోని పీహెచ్.ఎ సమీపంలో సిమెంట్ రోడ్డు మధ్యలో లోతైన గుంత ఏర్పడింది. దీనిలో వాహనదారులు ప్రమాదవశాత్తు పడిపోతున్నారు. – రఘురామ్, స్థానికుడు. ✔: గుంతపై పలక ఏర్పాటు చేయిస్తాం. – వై.సత్యనారాయణ, పంచాయతీ ఈఓ

పాయకరావుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: ?: పీఎల్‌పురం గ్రామానికి వెళ్లే ప్రధాన రహదారి గుంతలతో నిండి ఉంది. దీంతో వాహనాలు అవస్థలు పడుతున్నాం. – గ్రామస్థులు ✔: రహదారి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే పనులు చేపడతాం. – పి.శివరాం, కార్యదర్శి

ఎలమంచిలి గ్రామీణం, న్యూస్‌టుడే: ?: జంపపాలెం గ్రామంలో మరిడిమాంబ ఆలయం సమీపంలో పంట కాలువలో చెత్త పోస్తున్నారు. దీంతో కాలువ పూడికతో నిండిపోతుంది. – మణి, జంపపాలెం. ✔: చెత్తను తొలగించడానికి చర్యలు తీసుకుంటాం. – స్వామినాయుడు, కార్యదర్శి.

ఎలమంచిలి, న్యూస్‌టుడే: ?: మున్సిపాలిటీ పరిధి రామారాయుడుపాలెంలో మురుగు కాలువలు శుభ్రం చేయలేదు. కాలువల్లో పూడిక పేరుకుపోయి దోమలు బాగా వృద్ధి చెంది ఇబ్బంది పడుతున్నాం. – ఎం.రమ్య, రామారాయుడుపాలెం. ✔: కాలువల్లో పూడిక తీయించి శుభ్రం చేయిస్తాం. దోమల నివారణకు మందులు చల్లిస్తాం. ప్రజలు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటాం. – పల్లా శ్రీనివాసరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఎలమంచిలి

పాడి రైతులు సంఘటితంగా నడవాలి

అచ్యుతాపురం, న్యూస్‌టుడే: పాడి రైతులు సమంఘటితంగా ముందుకు నడిచి ప్రభుత్వాలు అందిస్తున్న ప్రయోజనాలు, రాయితీలు పొందాలని అనకాపల్లి సంపూర్ణమిత్ర ఫౌండర్ అండ్ ప్రొడ్యూసర్స్ కోఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ ప్రెసిడెంట్ ఛైర్మన్ బి.వెంకటలక్ష్మి అన్నారు. చీమలపల్లిలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో పాడిరైతులకు సొసైటీలో చేరడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమం జరిగింది. సంఘాల్లో చేరి రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ముందుగా పశువుల శాలలు సాధించుకోవాలన్నారు. దీని వల్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రాయితీలు పొందే వీలుందన్నారు. పశువుల్లో పాల ఉత్పత్తి పెంపొందించుకోవాలన్నారు. పశు వైద్యులు ఆనందరావు, జగదీష్, సర్పంచి సియాద్రి బుజ్జి, ఎంపీటీసీ సభ్యుడు నాగేశ్వరరావు, మామిడి శివఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల వాహనాల భద్రతపై ప్రత్యేక దృష్టి

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పాఠశాలలు, కళాశాలలు వాహనాల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ట్రాఫిక్ సీఐ వెంకట నారాయణ తెలిపారు. అనకాపల్లిలో గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. విద్యార్థులను తరలిస్తున్న బస్సు, వ్యాన్, ఆటోల డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు చేశారు. నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ప్రత్యేక తనిఖీలు చేపడతామన్నారు. ట్రాఫిక్ ఎస్సై శేఖరం పాల్గొన్నారు.


డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేస్తున్న ట్రాఫిక్ పోలీసులు

కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

కశింకోట, న్యూస్‌టుడే: విద్యార్థులకు కంటి ఆరోగ్యం చాలా ముఖ్యమని, విద్యార్థి దశ నుంచి కంటి ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యాధికారి సుమ సూచించారు. కశింకోటలోని గురుకుల బాలికలు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులకు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. 598 మంది విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి 61 మందికి, ఉన్నత పాఠశాలలో 270 మందికి 17 మందికి దోషం ఉన్నట్లు గుర్తించి వారికి కళ్లజోళ్లు అందజేశారు. ప్రిన్సిపల్ రత్నవల్లి, కంటివైద్య నిపుణులు పి.మురళీకృష్ణ, ఎంపీహెచ్ఇఓ సీపీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ఎంబీఏ విద్యార్థులకు అవగాహన సదస్సు

అనకాపల్లి పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని డైట్ కళాశాలలో ఎంబీఏ విద్యార్థులకు గురువారం కార్పొరేట్ అకౌంటింగ్ అండ్ టాక్సేషన్‌పై అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంట్ అండ్ టాక్సెస్ ప్రాక్టీషనర్ మామిడి బాలాజీ మాట్లాడుతూ వ్యాపార నిర్వహణలో అకౌంటింగ్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సరైన ఆర్థిక నిర్వహణ, వ్యాపార అభివృద్ధికి పన్నుల పరిజ్ఞానం అవసరమన్నారు. కళాశాల ప్రిన్సిపల్ వైకుంఠరావు పాల్గొన్నారు.

రిలే నిరాహార దీక్షలు విజయవంతం చేయండి

పాయకరావుపేట, న్యూస్‌టుడే: ఎస్సీ, బీసీలకు మహిళా వసతిగృహాలు ఏర్పాటు చేయాలని డిమాండ్‌తో ఈనెల 9 నుంచి 14వ తేదీ వరకు చేపట్టనున్న రిలే నిరాహార దీక్షలను విజయవంతం చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి జగదీష్ కోరారు. పట్టణంలో రాజుగారిబీడు మహిళలతో ఐటీఏ వద్ద నిరాహార దీక్షల గోడపత్రిని గురువారం విడుదల చేశారు. అనకాపల్లిలో జరిగే కార్యక్రమానికి అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు. సింహాద్రి, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

పోలీస్‌స్టేషన్ సందర్శన

నెహ్రూచౌక్ (అనకాపల్లి): పట్టణంలోని పిరిడి సాయి న్యాయ కళాశాలలో న్యాయవిద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు గురువారం పట్టణ పోలీస్‌స్టేషన్‌ను సందర్శించారు. పట్టణ సీఐ ప్రేమ్‌కుమార్ విద్యార్థులకు సివిల్, క్రిమినల్, కుటుంబ తగాదాలు, మానవ అక్రమ రవాణా తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి.శంకర్, పాల్గొన్నారు.

WALK IN INTERVIEW on 27th & 28th Feb-2026
Amul
THE TASTE OF INDIA
•డిస్పాచ్ ట్రైనీ Qlf: Degree with Computer knowledge
•ప్యాకింగ్ ఆపరేటర్ Qlf: Electrical ITI
•CIP ఆపరేటర్ Qlf: Elec. ITI/Fitter
•రిఫ్రిజరేషన్ ఆపరేటర్ Qlf: Refregeration ITI/Elec. ITI
**Experience in similar field is an added advantage
Freshers also entertained
SUPRAJA DAIRY PVT. LTD.
APIIC Road, Atchutapuram (V), Atchutapuram (M), Anakapalli Dt.
7619257024
kumaraswamy@suprajadairy.in

(c) eenadu

నర్సీపట్నం

• నర్సీపట్నం • చోడవరం • మాడుగుల

అసెంబ్లీ సమావేశం వీక్షించిన నర్సీపట్నం విద్యార్థులు

సభాపతి అయ్యన్నతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

నర్సీపట్నం అర్బన్, న్యూస్‌టుడే: రిషివ్యాలీ స్కూల్ విద్యార్థులు 120 మంది అసెంబ్లీ సమావేశాన్ని వీక్షించారు. మూడు బృందాలుగా విభజించి ఒక్కో బృందానికి అరగంట సమయాన్ని కేటాయించారు. అనంతరం సభాపతి అయ్యన్న వీరందరితో ఫొటోలు దిగారు. పెద్దయ్యాక రాజకీయాల్లోకి రావాలన్నారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్, డైరెక్టర్లు కార్తికేయ, కౌశిక్ పాల్గొన్నారు.

తెరపై ఈనాడు

నర్సీపట్నం: శ్రీకన్య **ఆడి1:** 100 డేస్ లవ్ స్టోరీ, ఒన్ ఫ్లస్ ఒన్ ఆఫర్, సైక్, అమరావతికి ఆహ్వానం, **ఆడి2:** యుఫోరియా, **ఆడి3:** ఫన్‌కీ, **ఆడి4:** ఓ రోమియో, క్రైం 101. **చోడవరం:** సాయిలక్ష్మి: హే భగవాన్, శ్రీసాయిలక్ష్మి: ఫిబ్-14, **పూర్ణా:** మన శంకర వరప్రసాద్ గారు

రూ.50 కోట్లతో అభివృద్ధి పనులు

మాకవరపాలెం, న్యూస్‌టుడే: డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులకు రూ.50 కోట్లు మంజూరయ్యాయని పంచాయతీరాజ్ ఈఈ శారదాదేవి చెప్పారు. తామరం, జంగాలపల్లి, పైడిపాల గ్రామాల్లో జరుగుతున్న పనులను గురువారం పరిశీలించారు. డీఈ ఈశ్వరరావు, జేఈ సోమశేఖర్ పాల్గొన్నారు.

నాడు కళ.. నేడు వెలవెల

ఎమ్మెల్యే హామీతో మహిళల్లో ఆనందం

మాడుగుల, న్యూస్‌టుడే : మాడుగులో జీసీసీ గోదాములకు త్వరలోనే మహర్దశ పట్టనుంది. నిత్యం సందడిగా ఉండే జీసీసీ కార్యాలయం కొంతకాలంగా పనులు లేక బోసిపోయిన సంగతి తెలిసిందే. స్థానిక మార్కెట్ కమిటీ ఛైర్మన్ పుప్పాల అప్పలరాజు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన పరిశీలించి అభివృద్ధి పనులు చేపడతామని తెలిపారు.

★ గతంలో నిత్యం 250మంది మహిళా కార్మికులతో, వివిధ సరకులు ఇక్కడి నుంచి ఎగుమతయ్యేవి. మాడుగులతో పాటు ఇతర గ్రామాల మహిళలు నిత్యం చింతపండు పిక్క తీసే పనిచేయడం ద్వారా చేతి నిండా పని ఉండేది.

ఈ పరిస్థితి ఇప్పుడు పూర్తిగా మారిపోయింది. గోదాముల నిర్వహణ సరిగా లేకపోవడంతో శిథిలావస్థకు చేరుకున్నాయి. జీసీసీలో పనులు లేకపోవడంతో మహిళలకు ఉపాధి లేకుండాపోయింది.

★ ప్రస్తుతం సంస్థకు సిబ్బంది కరువు, నిధుల కొరత కారణంగా పనులు పూర్తిగా మందగించాయి. గతంలో అన్ని దేవాలయాలకు కుంకుమ, పసుపు, ప్రసాదాల తయారీకి చింతపండు సరఫరా చేసేవారు. ఇప్పుడు పనులన్నీ లేకుండాపోయాయి. ప్రస్తుతం పసుపు ప్యాకింగ్, చోడిపిండి తయారీ, ఎరుపు రాజ్‌మాచిక్కుళ్లు శుభ్రం చేయడం ఇంకేం పనులు జరగట్లేదు. పనులు సరిగా లేకపోవడంతో కార్మికులు కూడా తగ్గిపోయారు.

★ హుద్‌హుద్ తుపానుకు పెద్ద గోదాము, షెడ్లు పడిపోయాయి. తెచ్చిన సరకు నిల్వకు అవకాశం లేకుండా పోయింది. దీంతో వాటిని పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. చింతపండు, ఇతర సరకులు నిల్వకు శీతల గిడ్డంగి నిర్మించాలి. చింతపండు పిక్కతీత, అటవీ ఫలసాయాలతో పనులు చేయడం ప్రారంభం చేస్తే ఎప్పటిలా మహిళలకు పనులు దొరుకుతాయి. డ్వాక్రా సంఘాల ద్వారా పనులు చేయిస్తే వారికి ఉపాధి మెరుగు పడి జీసీసీకి కొత్త కళ వస్తుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

ఉద్యానంలా.. మార్కెట్‌యార్డు

మాడుగుల, న్యూస్‌టుడే : అచ్చం ఉద్యానంలా కనిపిస్తున్న ఈ ప్రదేశం పెదబొడ్డేపల్లిలోని మార్కెట్‌యార్డులోనిది. కమిటీ ఛైర్మన్ గవిరెడ్డి వెంకటరమణ ప్రత్యేకంగా శ్రద్ధచూపి దాతల సాయంతో కడియం నుంచి వివిధ రకాల పూలమొక్కలు, నీడనిచ్చే మొక్కలు రప్పించి నాటిస్తున్నారు. ప్రస్తుతం పచ్చదనంతో మార్కెట్‌కమిటీ కార్యాలయం ఉద్యానాన్ని తలపిస్తోంది.

మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట చూడముచ్చటగా పూల మొక్కలు

★ దుకాణాల సముదాయం ఎదుట చప్టాలు కట్టించి, గోతులు తవ్వించి మొక్కలు నాటిస్తున్నారు. ఆవరణలోని రోడ్ల వెంబడి కొన్ని మొక్కలు వేయించారు. ఉపాధిహామీ పథకం కింద మూడేళ్లక్రితం దాదాపు ఎకరా విస్తీర్ణంలో బాదం మొక్కలు వేశారు. ప్రస్తుతం ఇవన్నీ ఏపుగా ఎదిగాయి. దాతల సాయంతో ఐదు భారీవృక్షాల చుట్టూ చప్టాలు నిర్మించారు. కూటమి ప్రభుత్వం నాలుగు నెలల క్రితం రూ.53 లక్షలు మంజూరు చేయడంతో గోదాములు, దుకాణాలు, కార్యాలయం మరమ్మతులు చేయించి రంగులు వేయించారు. ఇవన్నీ కొత్తకళతో కనువిందు చేస్తున్నాయి. రైతుల వసతి కోసం గదిని సిద్ధం చేయించారు. సమావేశ మందిరాన్ని అభివృద్ధి చేస్తున్నారు. ఉగాది నాటికి యార్డు రూపురేఖలు సమూలంగా మార్చాలనే లక్ష్యంతో చురుగ్గా పనిచేస్తున్నారు.

ఇసుక అక్రమ తవ్వకాల అడ్డగింత

మాకవరపాలెం, న్యూస్‌టుడే : కొత్త తూటిపాల శివారు సర్పానదిలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుగుతున్నట్లు అందిన సమాచారంతో తహసీల్దారు వెంకటరమణ తవ్వకాలను అడ్డుకున్నారు. గురువారం సిబ్బందితో వెళ్లి ఇసుక తవ్వకాలు చేస్తున్న పొక్లెయిన్‌ను సీజ్ చేయడంతో పాటు తవ్వకం దారులపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆర్.ఐ.చక్రపాణి, వీఆర్వోలు పాల్గొన్నారు.

అధికారులు సీజ్ చేసిన పొక్లెయిన్

అ వీ ఇ వీ

విద్యుత్తు సరఫరా నిలిపివేత

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: రాజాం సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాలకు ఈనెల 28న విద్యుత్తు సరఫరా ఉండదని ఏఈ వెంకటరమణ తెలిపారు. ఉపకేంద్రంలో మరమ్మతులు, ఏబీ స్విచ్ ఏర్పాటు, చెట్టు కొమ్మలు తొలగింపు పనులతో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు సరఫరా నిలిపివేస్తామన్నారు.

దేవరాపల్లి, న్యూస్‌టుడే : బోయిలకింతాడ విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని గ్రామాలకు శనివారం సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఏఈఈ శంకర్రావు తెలిపారు. బి.కింతాడ, వేచలం, కొత్తపెంట, గవరవరం, ములకలాపల్లి, జగన్నాథపురం, ఎం.అలమండ తదితర గ్రామాలకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

పరీక్ష సామగ్రి అందజేత

దేవరాపల్లి, న్యూస్‌టుడే : ముషిడిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు దేవరాపల్లి శివారు ముత్యాలమ్మపాలెంకి చెందిన చామంతుల జగన్నాథరావు పరీక్ష సామగ్రి సమకూర్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణ ఐక్యవేదిక జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షుడు రమణ, శ్రీను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు వై.రమణ తదితరులు పాల్గొన్నారు.

కాలనీ వాసుల కష్టాలు తీరాయి

మాకవరపాలెం, న్యూస్‌టుడే : దశాబ్దాలుగా స్థానిక శ్రీకృష్ణ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న రహదారి సమస్య సభాపతి అయ్యన్నపాత్రుడు చొరవతో పరిష్కారమైంది. చినరాంబాబు మిల్లు నుంచి శ్రీకృష్ణకాలనీ వరకు మట్టి కాలిబాట ఉండగా సభాపతి రూ.10లక్షలు నిధులు మంజూరు చేయడంతో గురువారం సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభించారు.

తాచేరులో దిగడానికి మెట్లు

మాడుగుల, న్యూస్‌టుడే : మాడుగుల నుంచి సాగరం వెళ్లేతోవలో వైకాపా పాలనలో రైతుల వినతి మేరకు మాజీ ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాలనాయుడు వంతెన నిర్మించారు. తాచేరుకు దగ్గరలో పార్వతి పరమేశ్వరుల విగ్రహాలను రైతులు ఏర్పాటుచేసి పూజలు చేస్తున్నారు. పర్వదినాల్లో తాచేరులో దిగి స్నానాలు చేయడానికి అవకాశం లేదని గుర్తించిన బూడి ముత్యాలనాయుడు భక్తుల సౌకర్యార్థం మెట్లు కట్టడానికి ప్రతిపాదించారు. ఆయన ఆదేశాలపై గురువారం సర్పంచి కళావతి, మండల పరిషత్ ఉపాధ్యక్షురాలు, పొలిమేర విజయక్ష్మి, జిల్లాఆర్య వైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనాథు శ్రీనివాసరావు, ఉపసర్పంచి జవ్వాది వరహాలు, పట్టణ వైకాపా అధ్యక్షుడు బొమ్మిసెట్టి శ్రీను, కోప్షన్ సభ్యురాలు ఉన్నీషా శంకుస్థాపన చేశారు.

సేవలకు సత్కారం

మాకవరపాలెం, న్యూస్‌టుడే: మాకవరపాలెం పీహెచ్‌సీలో వైద్యాధికారిణిగా సీతామహలక్ష్మి అయిదేళ్లు సేవలందించారు. ఉన్నత విద్యను అభ్యసించేందుకు వెళుతుండటంతో గురువారం స్థానికి ఆరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారులు చరిష్మ, శ్రీనివాస్, చరణ్ ఆరోగ్య పర్యవేక్షకులు, ఏఎన్ఎంలు, ఆశాకార్యకర్తలు ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు.

రొంగలినాయుడుపాలెం సర్పంచి మృతి

కె.కోటపాడు : రొంగలినాయుడుపాలెం సర్పంచి పైల పైడితల్లమ్మ(62) బుధవారం రాత్రి ఆకస్మికంగా మృతి చెందారు. ఈమె భర్త కోటేశ్వరరావు చౌడువాడ సీపీసీఎస్‌లో సుదీర్ఘ కాలం పనిచేసి సీఈఓగా పదవీవిరమణ పొందారు. ఎంపీపీ రెడ్డి జగన్మోహన్, జడ్పీటీసీ సభ్యురాలు ఈర్లె అనురాధ, వెలమకార్పొరేషన్ డైరెక్టర్ రొంగలి మహేశ్, జిల్లా తెదేపా ఉపాధ్యక్షుడు జూరెడ్డి రాము నివాళులర్పించారు.

చూడాలి తనివితీరా.. వడ్డాది వెంకన్న జాతర

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: జిల్లాలో వడ్డాది ఏకాశికి (ఏకాదశి ఉత్సవాలు) ఎంతో ప్రత్యేకత ఉంది. గిరిజాంబగిరిపై కొలువైన శ్రీనివాసుడి ఉత్సవాన్ని తనివితీరా చూసేందుకు జిల్లా నలుమూలల నుంచి భక్తులు తరలివస్తారు. నేటి నుంచి మార్చి 5 వరకు వైభవంగా ఉత్సవాలు నిర్వహించడానికి ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారు. వర్తక సంఘం ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి వద్ద ఉత్సవాలను ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశారు. మెయిన్ రోడ్డు పొడవునా భారీగా విద్యుద్దీపాలంకరణ చేశారు. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు జరగనున్నాయి. ఉత్సవాల సందర్భంగా అవాంఛనీయ ఘటనలు జరగకుండా సీఐ కోటేశ్వరరావు, ఎస్సై శ్రీనివాసరావు పర్యవేక్షణలో సుమారు 100 మంది పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. చుట్టాలు, బంధువులందరినీ పిలుచుకుంటారు. కొండ వద్ద అయిదురోజుల పాటు తీర్థం సాగుతుంది.

వేంకటేశ్వరస్వామి మూలవిరాట్

సర్పంచులకు సత్కారం

నర్సీపట్నం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాభివృద్ధిలో సర్పంచులు ఎంతగానో కృషి చేశారని మండలాధ్యక్షురాలు రాజేశ్వరి, జడ్పీటీసీ రాజేశ్వరి, రమణమ్మ పేర్కొన్నారు. సర్పంచుల పదవీకాలం త్వరలో ముగుస్తున్న నేపథ్యంలో గురువారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో సత్కరించారు. గురందరపాలెం సర్పంచి సేనాపతి చినబాబు మాట్లాడుతూ తాము అధికారంలో లేకపోయినా అభివృద్ధి విషయంలో అధికారులంతా సహకరించాలని కోరారు. అంతకు ముందు జరిగిన చర్చల్లో ఆయన మాట్లాడుతూ విద్యుత్తుస్తంభాలు తొలగించకుండానే రోడ్లేయడం వల్ల గడ్డి ట్రాక్టర్లు వెళ్లేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున తీగల ఎత్తు పెంచాలని కోరారు. ధర్మసాగరం సర్పంచి కన్నయ్యనాయుడు మాట్లాడుతూ వితంతు పింఛన్లు త్వరితంగా ఇవ్వాలని కోరారు. దీనిపై ఎంపీడీవో ఉషశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు రాగానే అర్హులకు కొత్త పింఛన్లు ఇస్తామని తెలిపారు. వైస్‌ఛైర్మన్లు తాతబాబు, రత్నం పాల్గొన్నారు.

సర్పంచి నారాయణమ్మను సత్కరిస్తున్న జడ్పీటీసీ సభ్యురాలు రమణమ్మ తదితరులు

నగరవనం పనులు వేగవంతం చేయండి

నర్సీపట్నం గ్రామీణం: ఆరిలోవ అడవిలో నగరవనం పనులు త్వరితంగా పూర్తిచేయాలని అటవీశాఖ విశాఖ సర్కిల్ సీసీఎఫ్ దివాన్ మదీనా ఆదేశించారు. గురువారం ఆయన నర్సీపట్నం రేంజ్ పరిధిలోని ఆరిలోవ నగరవనం పనుల పురోగతిని పరిశీలించారు. విద్యుత్‌శాఖ నుంచి అనుమతులన్నీ తీసుకుని విద్యుత్తు దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. కర్రవంతెనల నిర్మాణాలపై దృష్టి పెట్టాలని ఆదేశించారు. డీఎఫ్‌వో శామ్యూల్, ట్రయినీ డీఎఫ్‌వో సదానంద్, రేంజ్ అధికారి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

పనులు పరిశీలిస్తున్న సీసీఎఫ్ దివాన్ మదీనా

పాఠశాల అభివృద్ధి కోసం కదిలిన గ్రామం

రోలుగుంట, న్యూస్‌టుడే: ఎవరో వస్తారు...ఏదో చేస్తారని ఎదురుచూడకుండా తమ విద్యాలయాన్ని తామే బాగు చేసుకోవడానికి కంకణం కట్టుకున్నారు రోలుగుంట మండలంలోని బి.బి.పట్నం గ్రామస్థులు. సుమారు రూ.5 లక్షల అంచనా వ్యయంతో పాఠశాల ప్రాంగణాన్ని మట్టితో చదును చేయాలని సంకల్పించారు. విద్యాలయానికి భవన సముదాయం, ప్రహరీ ఇప్పటికే పూర్తయ్యాయి. పాఠశాల ఆవరణ గోతులతో ఉండటంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇందులో భాగంగా ఉపాధ్యాయ సిబ్బంది తొలిసారిగా రూ.40 వేలను పోగు చేశారు. పొక్లెయిన్, ట్రాక్టర్స్ యూనియన్ సభ్యులు దువ్వనబోయిన నాగేంద్ర, సర్పంచి గరగా విశ్వేరరావు, అధికారి తాతారావు, అధికారి కూర్మారావు, దువ్వబోయిన లోవరాజులు మరో రూ.40వేలు సమకూర్చారు. వీరితోపాటు మరికొంతమంది సహకరించడానికి ముందుకొచ్చారు. చదును పనులకు సంబంధించి హెచ్‌ఎం.చంద్రశేఖర్ ఆధ్వర్యంలో భూమిపూజ పనులకు శ్రీకారం చుట్టారు.

భూమిపూజలో పాల్గొన్న ఉపాధ్యాయులు, గ్రామస్థులు

పన్నుల వసూలుకు ప్రత్యేక డ్రైవ్

రోలుగుంట, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల వసూలుకుగానూ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నారు. ఇందుకోసం సిబ్బంది బృందాలుగా ఏర్పడి వసూలు చేస్తున్నారు. రోలుగుంటకు సంబంధించి రూ. 16.41లక్షలు వసూళ్లు కావాల్సిఉండగా గురువారం నాటికి రూ.7.15 లక్షలు వచ్చినట్లు ఈవోపీఆర్డీ దుర్గాప్రసాద్, కార్యదర్శి వెంకటరమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఎస్.రమ్యతోపాటు శరభవరం, జానకిరాంపురం పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మాకవరపాలెం, న్యూస్‌టుడే : ప్రజలు ఇంటి, తాగునీటి పన్నులు చెల్లించి గ్రామాభివృద్ధికి సహకరించాలని ఎంపీడీఓ ఛాయసుధ అన్నారు. 31 పంచాయతీలకు సంబంధించిన రూ.94లక్షల పన్నులు వసూలు చేయాల్సి ఉండగా మరో రూ.29.23లక్షలు బకాయిలు ఉన్నాయన్నారు.

పశువైద్యశాలలో సమీక్ష సమావేశం

మాడుగుల గ్రామీణం, న్యూస్‌టుడే: మాడుగుల ఏరియా పశువైద్యశాలలో పశువైద్యశాల సహాయ సంచాలకులు చిట్టినాయుడు ఆధ్వర్యంలో సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగనిర్ధారిత వీర్యం గురించి రైతుసేవా కేంద్రాల పరిధిలోని పాడి రైతులకు అవగాహన కల్పించారు. ఈ నెల 27 నుంచి గొర్రెలు, మేకలకు పీపీఆర్ వ్యాధి నివారణ టీకాలు వేయాలని సూచించారు. కార్యక్రమంలో కింతలి వల్లాపురం, పెదగోగాడ, చీడికాడ మండలాల పశువైద్యాధికారులు రైతుసేవా కేంద్రం పశువైద్య సిబ్బంది పశుసంవర్ధక శాఖ సహాయకులు, గోపాలమిత్రలు పాల్గొన్నారు.

చక్కని నడవడిక కలిగి ఉండాలి

చోడవరం, న్యూస్‌టుడే: చక్కని పరివర్తన కలిగి ఉండి జీవనం సాగిస్తే చట్టపరమైన శిక్షలేవి దరికి చేరవని స్థానిక సీనియర్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) గౌరీశంకరరావు అన్నారు. చోడవరం ఉపకారాగారాన్ని సందర్శించిన క్రమంలో ఈ మేరకు మాట్లాడారు. ముందుగా వంటశాలలో ఆహార పదార్థాలను పరిశీలించారు. నిందితులకు న్యాయ విజ్ఞానంపై అవగాహన కల్పించేలా పలు అంశాలను సీనియర్ డివిజన్ జడ్జి గౌరీశంకరరావు వివరించారు.

ఆహార పదార్థాలను పరిశీలిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి గౌరీశంకరరావు

వైభవంగా తలుపులమ్మ విగ్రహ ప్రతిష్ఠ

గొలుగొండ, న్యూస్‌టుడే: పప్పుశెట్టిపాలెం శివారు జానకిరాంపురంలో గ్రామస్థులు విరాళాలతో నిర్మించిన ఆలయంలో తలుపులమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠ గురువారం వైభవంగా జరిగింది. ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, హోమం జరిగాయి. మున్సిపల్ కౌన్సిలర్ చింతకాయల పద్మావతి, తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు అప్పలనాయుడు అమ్మవారిని దర్శించుకున్నారు.

హోమగుండానికి మొక్కుతున్న పద్మావతి

కొండెంపూడిలో రామాలయ ప్రారంభోత్సవం

బుచ్చెయ్యపేట, న్యూస్‌టుడే: మండలంలోని కొత్త కొండెంపూడి గ్రామంలో రామాలయం ప్రారంభోత్సవం, సీతారాముల విగ్రహ ప్రతిష్ఠ గురువారం వైభవంగా జరిగింది. వేదపండితుల ఆధ్వర్యంలో మూడురోజుల పాటు హోమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి విగ్రహాలను ప్రతిష్ఠించారు. మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, జడ్పీటీసీ సభ్యుడు దొండా రాంబాబు, నన్నయ్య వర్సిటీ మాజీ వీసీ ముర్రు ముత్యాలనాయుడు తదితరులు స్వామిని దర్శించుకుని పూజలు చేశారు.

బూరెలను పట్టుకుంటున్న భక్తులు

చోడవరంలో ఊరేగింపుగా వెళ్తున్న రజకులు

సందడిగా బల్లల పండగ

చోడవరం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలో రజక సంఘం ఆధ్వర్యంలో బల్లల పండగ గురువారం నిర్వహించారు. బుక్కావీధి నుంచి అంకుపాలెం రోడ్డు లోగల మరిడిమాంబ ఆలయానికి చేరుకొని నైవేద్యం సమర్పించారు. సంఘం జిల్లా అధ్యక్షుడు రామకోటేశ్వరరావు, లక్ష్మణరావు, అప్పారావు, మహేష్ పాల్గొన్నారు.

ఉత్సాహంగా జనసేన సభ్యత్వ నమోదు

గొలుగొండ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వం నమోదు కార్యక్రమం గురువారం మండల కేంద్రంలో ఉత్సాహంగా జరిగింది. పార్టీ నర్సీపట్నం ఇన్‌ఛార్జి సూర్యచంద్ర ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో సభ్యత్వాలు నమోదయ్యాయి. పార్టీలో క్రియాశీలకంగా ఉండేవారు ప్రమాదవశాత్తూ మరణిస్తే రూ.5లక్షలు, గాయపడితే వైద్య ఖర్చులకు రూ.50వేలు ఆర్థిక సాయం అందుతుందని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లాల కార్యదర్శి చక్రవర్తి, మండల అధ్యక్షుడు దొరబాబు, శివ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జనసేన నేతలు

అడవి అగ్రహారానికి మహర్దశ

చీడికాడ, న్యూస్‌టుడే: గ్రామాల్లో అంతర్గత రహదారులు, సిమెంటు కాలువల నిర్మాణం కూటమి పాలనలో జోరుగా జరుగుతున్నాయని తెదేపా మండలాధ్యక్షుడు పోతల చిన్నంనాయుడు అన్నారు. చీడికాడ మండలం అడవి అగ్రహారం గ్రామానికి ఉపాధి హామీ నిధులు రూ.30 లక్షల నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో చేపట్టే సిమెంటు రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు చిన్నంనాయుడు కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు.

స్పందనకు వందనం

గోతులు పూడ్చారు

గొలుగొండ, న్యూస్‌టుడే: ఆరిలోవ అడవికి సమీపంలో రాజులబాబు గుడి సమీపంలోని ప్రధాన రహదారి మధ్య కల్వర్టుకు ఓ వైపు అప్రోచ్ రోడ్డు కుంగిపోయింది. దీంతో రాత్రివేళలో ద్విచక్రవాహనాలతో ఆటోలు ప్రమాదాలకు గురవుతున్నాయి. దీనిపై ఈ నెల 21న 'మేమున్నాం..మీకు తోడుగా' శీర్షికన 'ఈనాడు'లో చిత్రవార్త ప్రచురితమైంది. దీనిపై అధికారులు స్పందించి అప్రోచ్ గోతులు పూడ్పించడంతో చోదకులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

నర్సీపట్నం - 80085 74743	చోడవరం - 80085 74732
మాడుగుల - 80085 74740	చీడికాడ - 80085 74742

కృష్ణదేవిపేట, న్యూస్‌టుడే: కొత్తమల్లంపేట, అమ్మపేట గ్రామాల్లో కొబ్బరి చెట్లపై విద్యుత్తు తీగలు వేలాడుతున్నాయి. కొద్దిపాటి గాలి వీస్తే చాలు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడుతుంది. **- రాజేశ్వరరావు, సామాజిక కార్యకర్త అమ్మపేట**

✓: ఇటీవల ఈ ప్రాంతంలో కొమ్మలు తొలగించాం. సరఫరాకు అంతరాయం లేకుండా చర్యలు తీసుకుంటాం. **- సాగర్, సివాలయం లైన్‌మెన్, కొత్తమల్లంపేట**

గొలుగొండ, న్యూస్‌టుడే: లింగంపేట శివారు గవిరంపేట పాల కేంద్రం వద్ద తాగునీటి పైపులైను మరమ్మతుకు రహదారి పక్కన గొయ్యి తవ్వి వదిలేశారు. పనులు పూర్తయ్యాక గొయ్యి పూడ్చకుండా వదిలేశారు. **- దొరబాబు, స్థానికుడు,**

✓: ఈ విషయం మా దృష్టికి వచ్చింది. రాకపోకలకు ఇబ్బంది లేకుండా గొయ్యిని పూడ్పిస్తాం. **- శివ, పంచాయతీ కార్యదర్శి**

చోడవరం, న్యూస్‌టుడే: వెంకన్నపాలెం కూడలి నుంచి నర్సీపట్నం వరకు వయా చోడవరం, వడ్డాది మీదుగా వెళ్లే రహదారి గతుకులమయంగా మారింది. ప్రయాణం ఇబ్బందిగా తయారైంది. **- ముత్యాలనాయుడు, తారువ**

✓: ఇటీవల నిధులు మంజూరయ్యాయి. త్వరలోనే పన్లు ప్రారంభిస్తాం. **- ర.భ.శా అధికారులు, చోడవరం.**

డిమాండ్లు పరిష్కరించాలని ఉపాధ్యాయుల ధర్నా

నర్సీపట్నం, న్యూస్‌టుడే: ఏపీటీఎఫ్ నర్సీపట్నం జోన్ ఉపాధ్యాయులంతా సబ్ కలెక్టరేట్ ఎదుట డిమాండ్ల పరిష్కారం కోరుతూ గురువారం ధర్నా చేపట్టారు. ఆరు మండలాలకు చెందిన ఉపాధ్యాయులు ధర్నాలో పాల్గొన్నారు. సంఘ ప్రతినిధులు అప్పారావు, వెంకటపతి, దుర్గాప్రసాద్, త్రినాథ్, నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

సహకార ఉద్యోగుల సమ్మె విరమణ

మాడుగుల: సహకార ఉద్యోగుల దీర్ఘకాల సమస్యలు నేటితో ప్రభుత్వం పరిష్కరించినందున నిర్వహిస్తున్న సమ్మె విరమించినట్లు జిల్లా సహకార సంఘాల అధ్యక్ష కార్యదర్శులు బొడ్డేటి లక్ష్మణరావు, జి.రమణ తెలిపారు. సమస్యలను ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి, మంత్రి అచ్చెంనాయుడు దృష్టికి ఉద్యోగ నాయకులను తీసుకు వెళ్లి పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం
ఖాతాదారులకు సత్వర సేవలందిస్తూ.. ఖాతాదారుల అభివృద్ధికి చేయూతనందిస్తూ... బ్యాంకుని అభివృద్ధి పథంలో నడుపుతున్న మేనేజర్ శ్రీ Ch. ప్రవీణ్ గార్కి, బ్యాంకు సిబ్బందికి 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ Ch. ప్రవీణ్ గారు మేనేజరు
వుప్పల వెంకటేశ్వరరావు & సన్స్
రైస్, ఆయిల్ & జనరల్ మర్చంట్స్
చీడికాడ రోడ్, చోడవరం.
ఫోన్: 8555034571, 9440334098

BOI 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం శాఖ
ఖాతాదారుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ... బ్యాంక్‌ను అభివృద్ధి పథంలో నడుపుచున్న మేనేజర్ శ్రీ Ch. ప్రవీణ్ గార్కి, సిబ్బందికి 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ Ch. ప్రవీణ్ గారు మేనేజర్, BOI, చోడవరం
జ్యోతుల రమేష్ చోడవరం

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం
ఖాతాదారుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ.. బ్యాంక్‌ని అభివృద్ధి పథంలో నడిపి, అందరి మన్ననలు పొందిన మేనేజర్ శ్రీ Ch. ప్రవీణ్ గార్కి, సిబ్బందికి 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
ప్రొప్రయిటర్:
శ్రీ Ch. ప్రవీణ్ గారు మేనేజరు బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం శాఖ
SHAMALA JEWELLERS
డోర్ నెం: 10/40, బజారు వీధి, చోడవరం.
ఫోన్: 9247259454
S. నితిన్

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం
ఖాతాదారులకు సత్వర సేవలందిస్తూ, బ్యాంకుని లాభాల బాటలో నడిపిస్తూ నేడు 16వ వార్షికోత్సవం జరుపుకుంటున్న మేనేజరు శ్రీ Ch. ప్రవీణ్ గార్కి సిబ్బందికి 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
Ch. ప్రవీణ్ గారు మేనేజరు బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం
శ్రీ గౌరీశ్వర ట్రేడింగ్ కంపెని
వేణుమాధవ ట్రేడర్స్
పసుమర్తి గవరాజు గారి షాపు
బజారు వీధి, చోడవరం
పసుమర్తి భగవాన్

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం శాఖ
ఖాతాదారులకు సత్వర సేవలందిస్తూ.. బ్యాంకుని లాభాల బాటలో నడిపిస్తూ.. నేడు 16వ వార్షికోత్సవం జరుపుకుంటున్న మేనేజరు శ్రీ CH. ప్రవీణ్ గార్కి, సిబ్బందికి 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ CH. ప్రవీణ్ గారు మేనేజరు బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం
వుప్పల శంకరరావు
వెంకట కృష్ణాజీ
కిరాణా, రైస్, ఆయిల్, దాణా & జనరల్ మర్చెంట్స్
నాడువీధి, చోడవరం. Ph: 9000728224

బ్యాంక్ ఆఫ్ ఇండియా చోడవరం శాఖ 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
ఖాతాదారుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ... బ్యాంకును అభివృద్ధిపథంలో నడిపిస్తూ... అందరి మన్ననలు పొందుతున్న మేనేజర్ శ్రీ Ch. ప్రవీణ్ గార్కి, సిబ్బందికి 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీరామ తల్లి పిల్లల ఆసుపత్రి
మెయిన్ రోడ్, RTC కాంప్లెక్స్ దగ్గర, షిర్డీసాయిబాబా మందిరం ప్రక్కన, చోడవరం-531036
08934-247123, 6309898123
డా॥ పూసర్ల శకుంతలరావు MBBS, DCH Regd. No. 38194 పిల్లల వైద్యనిపుణులు
డా॥ పూసర్ల రమ MBBS, DGO Regd. No. 42152 స్త్రీల & ప్రసూతి వైద్యనిపుణులు
శ్రీ Ch. ప్రవీణ్ గారు మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం శాఖ

BOI 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా చోడవరం శాఖ
ఖాతాదారుల శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తూ... బ్యాంక్‌ను అభివృద్ధి పథంలో నడిపిస్తూ... నేడు 16వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంలో మేనేజర్ శ్రీ Ch. ప్రవీణ్ గార్కి, సిబ్బందికి మా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ...
శ్రీ Ch. ప్రవీణ్ గారు మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం
పోతల నరసింహనాయుడు
నాయుడు కనస్ట్రక్షన్స్
చోడవరం. సెల్: 9000950506

16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం
ఖాతాదారులకు నూతన ఒరవడిలో పరపతి సౌకర్యం కల్పిస్తూ.. బ్యాంక్‌ని అభివృద్ధిపథంలో నడుపుచున్న మేనేజరు శ్రీ CH. ప్రవీణ్ గార్కి సిబ్బందికి 16వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.
శ్రీ CH. ప్రవీణ్ గారు మేనేజర్, బ్యాంక్ ఆఫ్ ఇండియా, చోడవరం
వుప్పల సతీష్
శ్రీలక్ష్మీ ఫ్యాన్సీ & జనరల్ స్టోర్స్
పూర్ణా థియేటర్ దరి, చోడవరం

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ స్క్రీన్-1 - **కపుల్ ఫ్రెండ్లీ** (మార్నింగ్, ఫస్ట్ షో), **హే బల్వంత్** (మ్యాట్నీ, సెకెండ్ షో), స్క్రీన్-2 - **విష్ణు విన్యాసం**

గోవిందుడికి గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో ఆర్జిత సేవల్లో భాగంగా గురువారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం కనులపండువగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులు చేశారు. తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామికి ప్రదక్షిణలు చేశారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

కేంద్ర మత్స్య సంస్థల సందర్శన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర మత్స్య, పాడి, పశుసంవర్ధక శాఖల సహాయమంత్రి ఎస్.పి.సింగ్ బఘేల్ గురువారం విశాఖలోని సీఎంఎఫ్ఆర్ఐ, సీఐఎఫ్‌టీ మత్స్య సంస్థలను సందర్శించారు. అక్కడ అమలవుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు లక్ష్మణరావు, జోకికుదన్, మధుసూదనరావు, శ్రీధర్, మీనా, రుషికేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రితో మత్స్యశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: మల్లునాయుడుపాలెం బీసీ హాస్టల్ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -కె.అప్పలనాయుడు, స్థానికుడు ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -బోని దేముడమ్మ, సర్పంచి, మల్లునాయుడుపాలెం

?: సబ్బవరం గణపతిపురంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెంటాడుతోంది. -పి.దేముడుబాబు, పెదనాయుడుపాలెం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: వేపగుంట-పాతగోశాల మార్గంలో రహదారి పక్కన కోడి మాంసం వ్యర్థాలు పడేస్తుండడంతో దుర్గంధం వెంటాడుతోంది. -నాగరాజు, వెంకటరావు, స్థానికులు ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపడతాం. -ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ సబ్‌స్టేషన్ కూడలిలో బస్‌షెల్టర్ లేనందున తరచూ ఇబ్బందులు పడుతున్నాం. -నాగేశ్వరరావు ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్ షెల్టర్ నిర్మాణానికి కృషి చేస్తాం. -రమేశ్ నాయుడు, ఎంపీడీవో, పరవాడ

స్పందనకు వందనం

ఎట్టకేలకు ఆసుపత్రి రోడ్డుకు మోక్షం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ ఆసుపత్రికి దశాబ్దాల కిందట వేసిన బీటీ రోడ్డు పూర్తిగా శిథిలమైంది. రోగులు, వారి సహాయకులు సంబంధిత రహదారిపై వెళ్లడానికి నిత్యం ఎంతో ఇబ్బంది పడేవారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో వెలువడిన కథనానికి యంత్రాంగం స్పందించింది. ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు కోసం రూ.15లక్షలు మంజూరు చేయగా.. ఆ మేరకు పనులు జరుగుతున్నాయి. ఎట్టకేలకు 'మార్గం' సుగమం కావడంతో ఇకమీదట రోగుల కష్టాలు గట్టెక్కినట్లేనని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సర్కారు బడులకు మార్గదర్శి 'విద్యాంజలి'

పరవాడ, న్యూస్‌టుడే

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు భారత విద్యామంత్రిత్వశాఖ విద్యాంజలి 2.0 పేరిట వినూత్న కార్యక్రమం చేపట్టింది. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి సేవాభావంతో ముందుకు వచ్చే దాతల సహకారంతో పాఠశాలల్లో వసతులు కల్పించడం ఈ పథకం ఉద్దేశం. పాఠశాలల వారీగా ఆయా బడుల్లో ఏయే అవసరాలు ఉన్నాయో గుర్తించి వాటిని సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తారు. వసతులు కల్పించడానికి వ్యక్తులు, పూర్వవిద్యార్థులు, ప్రవాసాంధ్రులు, విశ్రాంత ఉద్యోగులు, పలుసంస్థలకు చెందిన దాతల సహకారం తీసుకుంటారు. దీనివల్ల విద్యార్థులకు అవసరమైన సామగ్రి సమకూరి విద్యాభివృద్ధికి దోహదపడుతుంది.

ఏం చేయాలంటే..: ఈ పథకం కింద నర్సరీ నుంచి పదోతరగతి వరకు బోధించడం, కథలు చెప్పడంతో పాటు పిల్లల్లో సృజనాత్మకత, చదవడం, రాయడంలో నైపుణ్యాలు రూపొందించడం ★ కళలు, యోగా, క్రాఫ్ట్, ఆత్మరక్షణ విద్య, వృత్తి నైపుణ్యాలు నేర్పడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడం, దివ్యాంగులకు సేవలు, వయోజన విద్య, పాఠశాలల్లో పరిశుభ్రతకు సహకారం, సాంకేతిక విద్యకు అవసరమైన స్మార్ట్‌టీవీలు, ల్యాప్‌ట్యాప్‌లు, కంప్యూటర్లు, డిజిటల్ పరికరాలతో పాటు క్రీడా సామగ్రి ఇవ్వవచ్చు.

లంకెలపాలెం హైస్కూల్లో దాతలు అందించిన ఆర్వోప్లాంటు

■ **ఎవరైనా ముందుకు రావచ్చు:** పిల్లలకు పుస్తకాల నుంచి వసతుల కల్పన వరకు ఎలాంటి సహకారమైనా సేవలు, విరాళాలు, వస్తురూపంలో అందించవచ్చు. విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యావంతులు విజ్ఞానాన్ని పంచుకోవచ్చు. వైద్య శిబిరాలు నిర్వహించవచ్చు. వస్తురూపంలో తాగునీటి పరికరాలు, బల్లలు, కంప్యూటర్లు, టీవీలు, ప్రయోగ పరికరాలు, క్రీడా సామగ్రి, స్వయం ఉపాధికి ఉపయోగపడే పరికరాలు సమకూర్చవచ్చు. దీనిపై స్పందించే వారంతా 'విద్యాంజలి'లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు మార్గం

నియోజకవర్గంలో మండలాల వారీగా సర్కారు బడుల వివరాలు ఇలా

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెందుర్తి	76	6827
పరవాడ	65	4579
సబ్బవరం	53	3758
పెదగంట్యాడ	13	850
మొత్తం	207	16,014

పోర్టల్‌లో నమోదు ఇలా: విద్యాంజలి 2.0 పోర్టల్‌లో యూడీఐఎస్ఈ కోడ్, పాఠశాల పేరు, చిరునామా, ప్రధానోపాధ్యాయుడి పేరు, ఫోన్ నెంబరు, ఈ-మెయిల్ ఐడీ తదితర వివరాలతో రిజిస్ట్రేషన్ చేయాలి. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలలో సదుపాయాలు, అదనంగా కావాల్సినవి, వాటికయ్యే వ్యయం తదితర వివరాలు పొందుపర్చాలి. ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చే దాతలు, వెబ్‌సైట్‌లోని వాలంటీర్ రిజిస్ట్రేషన్ విభాగంలో నమోదు చేసుకోవాలి. ఏదైనా సబ్జెక్టుపై విద్యార్థులకు బోధించాలని ఆసక్తి ఉన్నవారు సైతం తమ వివరాలు నమోదు చేసుకోవచ్చు. దీనిపై స్కూల్ రిజిస్ట్రేషన్ ట్రైనింగ్ నోట్స్ పేరిట ఇటీవల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ విధానంలో చేయూత అందించడానికి ముందుకొచ్చిన వారితో పాటు పాఠశాలలకు అవసరమైన వివరాలన్నీ పక్కాగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టారు. https://vidyanjali.education.gov.in ద్వారా లేదా యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

డిగ్రీ కళాశాల కల సాకారమయ్యేనా..?

పెందుర్తిలో నెరవేరని విద్యార్థుల ఆకాంక్ష

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కోస్తాగానే కలగానే మిగిలిపోయింది. వేలాది మంది విద్యార్థుల ఆశలు ఎదురుచూపులకే పరిమితం అవుతోంది. దశాబ్దాలుగా ఈ ప్రతిపాదన ఉన్నప్పటికీ నెరవేరకపోవడంతో బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

నానాటికీ పెరుగుతున్న జనాభా..: పెందుర్తి పరిసర ప్రాంతాలు నగరంలోనే అత్యంత నివాసయోగ్యంగా మారుతున్నాయి. మధురవాడ తర్వాత పెందుర్తి వైపే ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. నానాటికీ ఈ ప్రాంతంలో జనాభా బాగా పెరుగుతోంది. భౌగోళికంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలున్న పెందుర్తిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండే కుటుంబాల సంఖ్య కూడా అధికంగానే ఉంటున్నాయి. పెందుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 800మంది విద్యార్థులుండగా, పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1500 మంది వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు.

★ స్థానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం, నగరంలో ఉన్న సర్కారు కళాశాలలు దూరంగా ఉండడంతో ప్రైవేటు కళాశాలలకు డిమాండ్ పెరుగుతోంది. సబ్బవరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నప్పటికీ పెందుర్తి పరిసర ప్రాంతాల నుంచి వెళ్లేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. పెందుర్తిలో సుమారు పది వరకు ప్రైవేటు జూనియర్ కళాశాలలు, మూడు ప్రైవేటు డిగ్రీ కళాశాలలున్నాయి. సంబంధిత కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతోంది.

★ పెందుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే సమీప ప్రాంత విద్యార్థులకు ఎంతో సదుపాయంగా ఉంటుందని విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు. పెందుర్తి జూనియర్ కళాశాలకు ప్రస్తుతం కుంచరపాలెం, దేవరాపల్లి, కొత్తవలస, ఆడివరం, గోపాలపట్నం నుంచి కూడా విద్యార్థులు వస్తున్నారు. వీరంతా సర్కారు కళాశాలలో డిగ్రీ కోసం నగరానికి వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పారదర్శకంగా పోలీసు సేవలు అందించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేర్వేరు సమస్యలపై పోలీసుస్టేషన్‌కు వచ్చే వారికి పారదర్శకంగా సేవలు అందించాలని నగర సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశించారు. పెందుర్తి పోలీస్‌స్టేషన్‌ను గురువారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్‌కు వచ్చిన అర్జీదారులతో మాట్లాడి స్టేషన్‌లో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఫిర్యాదులు ఇవ్వడానికి వచ్చే వారిని సాదరంగా కూర్చోబెట్టి సమస్యలు వినాలని సీఐ కె.వి.సతీశ్‌కుమార్, ఎస్‌ఐలకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. గంజాయి రవాణా చేసే వారిని అరెస్టు చేయాలని, స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి రవాణాదారు కూడా ఉండకూడదని పేర్కొన్నారు. విధుల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను సీపీ పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. స్టేషన్‌లో అన్నివేళలా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పెండింగు కేసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అర్జీదారుల సమస్యలపై స్టేషన్ అధికారితో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ప్రమాద బాధితులకు సత్వర సాంత్వన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కింద రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే చికిత్స, వివరాల ధ్రువీకరణ, ఇతర సహాయ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్టు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అందుబాటులోకి తీసుకొచ్చిన టీఎంఎస్(ట్రాన్‌జెక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టం), ఈడీఏఆర్ (ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్టు) వ్యవస్థలను గురువారం ఆయన ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేసి, రోడ్డు ప్రమాద బాధితులకు సత్వరమే సాంత్వన చేకూర్చాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు ఆన్‌లైన్‌లో పీఎంజేఏవై కింద నమోదైన ప్రమాద బాధితుల వివరాలు తరచూ పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్ఐసీ జిల్లా అధికారి హమీద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో ఎన్ఐసీ జిల్లా అధికారి హమీద్ పాషా, తదితరులు

ఉత్సాహంగా వైజ్ఞానిక ప్రదర్శన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని జీవీఎంసీ 97వ వార్డు పరిధి చినముషిడివాడలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో గురువారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వివిధ నమూనాలు ప్రదర్శించి ప్రతిభ చాటారు. ప్రధానోపాధ్యాయిని చైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన చూపరులను ఎంతో ఆకట్టుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రదర్శన తిలకించారు.

రూపొందించిన నమూనాతో విద్యార్థినులు

భారీ వాహనాల రాకపోకలతో ఇక్కట్లు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ కాలనీ ప్రధాన రహదారిలో నిషేధిత సమయంలో కూడా భారీ వాహనాలు రాకపోకలు సాగించడంపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుజాతనగర్ కూడలి నుంచి కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారి ఇప్పటికే చిరు వ్యాపారుల కారణంగా ఆక్రమణకు గురైంది. దాంతో పాటు స్వాగత ద్వారం వద్ద రోడ్డు ఇరుకుగా ఉండడం, ఉదయం 10గంటల తర్వాత నిర్మాణ సామగ్రితో భారీ లారీలు రాకపోకలు సాగించడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. అనుకోని ప్రమాదాలు జరిగితే భారీ మూల్యం తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిషేధిత సమయాల్లో భారీ వాహనాలు రాకుండా అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

400 మందితో వైద్యసేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : హౌస్‌సర్జన్లు అందుబాటులో లేని కారణంగా కేజీహెచ్‌లో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు. కేజీహెచ్ నర్సింగ్ స్కూల్, బీఎస్సీ నర్సింగ్ కళాశాల, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో చదువుతున్న మొత్తం 400 మంది విద్యార్థినులను తీసుకున్నామన్నారు. వారితో మూడు షిఫ్టుల ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులను అత్యవసర వైద్య విభాగాల్లో నియమించామన్నారు. ఎక్కడా వైద్య సేవల్లో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ★ రాజమహేంద్రవరం కల్తీపాలు ఘటనకు సంబంధించి కేజీహెచ్‌లో మృతి చెందిన మనోహర్(6)కు గురువారం శవపరీక్ష చేసి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని డాక్టర్ వాణి తెలిపారు.

అభయాంజనేయ పరస

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 76వ వార్డు రిక్షా కాలనీలో అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని గురువారం సాయంత్రం పరస నిర్వహించారు. ఉదయం నుంచి భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. సాయంత్రం పలు సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అందజేశారు.

28న ఎఫ్ఎల్ఎన్ఏటీ ప్రీ ఫైనల్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్షరాంధ్ర పథకం కింద వయోజనులకు 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్(ఎఫ్ఎల్ఎన్ఏటీ)'ప్రీ ఫైనల్‌ను ఈనెల 28న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష రాసే వీలుంటుందన్నారు. అభ్యర్థులు వీలైనప్పుడు మూడు గంటల పాటు పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు అదే రోజు మూల్యాంకనం పూర్తి చేసి, ఫలితాలను అక్షరాంధ్ర యాప్‌లో నమోదు చేస్తారన్నారు. అర్హులైన ప్రతీ వయోజన విద్యార్థి పరీక్షకు హాజరుకావాలన్నారు. 15 ఏళ్లకు పైబడి, అధికారిక విద్యకు దూరమైన వయోజనులకు చదువు, లెక్కలు, జీవన నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2029 నాటికి జిల్లాలో సంపూర్ణ వయోజన అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

ఇక్కడ ఆదమరిస్తే అంతే..

గవరజగ్గయ్యపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: గవరజగ్గయ్యపాలెం-సత్తివానిపాలెం మార్గంలో రైల్వే అండర్‌పాత్‌వే వద్ద ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాలకు గురికాక తప్పదు. ఈ బ్రిడ్జి వద్ద రహదారి వెడల్పు తక్కువగా ఉండి, రాకపోకలకు ఒకటే మార్గం కావడంతో వాహనదారులు ఇక్కడ ఆగి ప్రయాణించాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రెండు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినా ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు ఇక్కడి సమస్యను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా సేనాపతి పుట్టినరోజు వేడుకలు

సోమశేఖర్‌నాయుడుకు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు జనసేన అధ్యక్షుడు సేనాపతి సోమశేఖర్ నాయుడు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. విశాఖ విమానాశ్రయంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సోమశేఖర్ నాయుడుతో కేకు కోయించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు స్థానిక అనాథాశ్రమంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పెందుర్తి ఎంపీపీగా దేముడు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండల పరిషత్ అధ్యక్షుడుగా ఉప ఎంపీపీ-1 చిరికి దేముడును నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో గుండు అప్పలరాజు తెలిపారు. పూర్వపు ఎంపీపీ మధుపాడ నాగమణిపై మెజారిటీ ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టడం, ఆ మేరకు ఈనెల 9న జరిగిన బలపరీక్షలో ఆమె ఓడిపోవడంతో పదవి కోల్పోయారు. దాంతో ప్రభుత్వం ఆమెను ఎంపీపీగా తొలగిస్తూ ఈ నెల 18వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఎంపీపీ పదవికి ఏర్పడిన ఖాళీని భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా ఏపీ పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి ఉప ఎంపీపీ-1కి మండల పరిషత్ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ జెడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని ఎంపీడీవో పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో కొత్త ఎంపీపీ ఎన్నిక జరగాల్సి ఉంది. ఈ అంశం ఎన్నికల సంఘం వద్ద పెండింగులో ఉన్నందున తాత్కాలికంగా ఆ బాధ్యతలను ఉప ఎంపీపీకి అప్పగించారు. కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరిగే వరకు చిరికి దేముడు ఎంపీపీగా కొనసాగుతారని ఎంపీడీవో వెల్లడించారు.

ఉద్యోగుల సహకారంతో సంస్థ పురోగతి

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఏదైనా సంస్థ పురోగతి సాధించాలంటే, ఉద్యోగుల సహకారం తప్పనిసరి అని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఆర్ఎం పాల్గొని, పదవీ విరమణ చేసిన రైల్వే ఉద్యోగుల్ని సత్కరించారు. అంకితభావంతో పని చేసిన ఉద్యోగుల కృషి మరువలేనిదన్నారు. ఈనెలలో 50 మంది రైల్వే ఉద్యోగులు పదవీ విరమణ చేశారని డివిజనల్ పర్సనల్ అధికారి యూసుఫ్ కబీర్ తెలిపారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎంలు శాంతారామ్, రామారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల్ని సత్కరించిన డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

నేడు, రేపు ఏయూలో జాతీయ సదస్సు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఏయూలో నేడు, రేపు శాస్త్రీయ పరిశోధనల పురోగతిపై జాతీయ సదస్సు నిర్వహిస్తామని వీసీ ఆచార్య రాజశేఖర్ తెలిపారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో సదస్సు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... '27వ తేదీ ఉదయం 10 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో సదస్సు ప్రారంభమవుతుంది. దేశంలోని వివిధ వర్సిటీల నుంచి నిపుణులు, విద్యార్థులు హాజరవుతారు. రెండో రోజు ఏయూ పరిపాలన భవనం నుంచి సుమారు 3 వేల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తాం. అలాగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టెస్ట్ ఫిజిక్ (మెన్) పోటీలు ఉంటాయి. వీటితో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని వీసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయమోహన్, అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పాల్ డగ్లస్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్. రాజు, రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆచార్య సంధ్య, ఆచార్య శైలజ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ప్రదర్శిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్, తదితరులు

సిరులస్వామికి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తుల కొంగు బంగారమై పూజలందుకుంటున్న సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆశీనులు చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు

యాగశాలలో పూజలు చేస్తున్న పండితులు

నేడు త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్ర పాలకుడు బాలాత్రిపుర సుందరి సమేత త్రిపురాంతక స్వామివారి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం సంప్రదాయబద్ధంగా జరగనుంది. ఈనెల 23 నుంచి జరుగుతున్న వైదిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం సోమకుంభాది ఆవాహన, బలిహరణలు, క్షీరాభిషేకం, హోమాలు, పంచగవ్యాధివాసం, సమస్త దేవతారాధనల పూజలు చేశారు. శుక్రవారం ఉదయం 11.25 గంటలకు యంత్రస్థాపన, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన, మహా పూర్ణాహుతి కళాన్యాసం, శాంతి కల్యాణోత్సవంతో పునఃప్రతిష్ఠాపన ప్రక్రియ పరిసమాప్తమవుతుందని అర్చకులు తెలిపారు.

ఘనంగా ఆలయాల వార్షికోత్సవాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పరిధి పెందుర్తి సూర్యానగర్‌లో కొలువైన గౌరీ పశుపతినాథ ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు గౌరీపరమేశ్వరులకు విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితులు అయ్యగారి సోమయాజులుకు గురుపూజ నిర్వహించి ఘనంగా సత్కరించారు. వేంపరాల వెంకటేశ్వర్లు, ఎస్వీఆర్‌మూర్తి, నేమాని చంద్రశేఖర్, హెచ్ఎస్ రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, హారిక, కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధి పురుషోత్తపురంలోని కంఫర్ట్ హోమ్స్ బహుళ అంతస్తు భవన సముదాయంలోని శ్రీవిజయ గణపతి ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు ఉదయం వినాయకుడికి పంచామృతాభిషేకం, అర్చనలు చేశారు. అనంతరం లక్ష్మీ గణపతి హోమం, పూర్ణాహుతి శాస్త్రోక్తంగా జరిపించారు. నివాసితులు పెద్ద సంఖ్యలో వైదిక కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీనివాసరావు శర్మ, రమణమూర్తి, వెంకటరావు, నివాసిత సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శేషుకుమార్, కాళికేశ్వరరావు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల కేంద్రంలోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. తర్వాత జరిగిన భారీ అన్న సమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం పెదనాయుడుపాలెం శివారు గణపతిపురంలోని మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం ఈనెల 28వ తేదీన జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6గంటల నుంచి కోలాటం పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంబంధిత పోటీల్లో విజేత జట్లతో పాటు, హాజరైన జట్లకు నగదు బహుమతులు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

శ్రీమహాలక్ష్మికి శ్రీసూక్త పూజలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న మహాలక్ష్మి అమ్మవారి తిరునక్షత్రం పూజల్లో భాగంగా ఫాల్గుణ పక్షోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో గురువారం సాగర తనయకు శ్రీసూక్త సహిత కుంకుమార్చన సంప్రదాయబద్ధంగా జరిగింది. జగన్మాతకు ధూపదీప సేవలు చేపట్టి విశేష నివేదనలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక పారాయణం చేశారు.

వైభవంగా శ్రీదుర్గమాంబ పండగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి గ్రామంలో గురువారం శ్రీదుర్గమాంబ అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచి బండారు కల్పన, మాజీ సర్పంచి రాయవరపు దేముడు, నాయకులు బండారు రాజశేఖర్, కె.ఆర్.కె.రాజు, గొంతిన రాము, డెక్కా శ్రీను తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ప్రసాదాల వితరణ, మజ్జిగ పంపిణీ చేశారు. సాయంత్రం ఘటాలను మేళతాళాలు, బాణసంచా కాల్పుల నడుమ పురవీధుల్లో ఊరేగించాక అనుపోత్సవం నిర్వహించారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామపెద్దలు, ఉత్సవకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

కృష్ణానగర్(వేపగుంట): కృష్ణానగర్‌లో నూతనంగా నిర్మించిన నూకాంబిక అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం శుక్రవారం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక హోమాలు, అర్చనలు జరుగుతాయని కమిటీ తెలిపింది. ఉదయం 10.30 గంటలకు విగ్రహ ప్రతిష్ఠాపన జరిగాక మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటుందని, ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

త్వరితగతిన 'ఐక్య కుటుంబ సర్వే'

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న 'ఐక్య కుటుంబ సర్వే (యూఎఫ్ఎస్)'ను 28వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన తూర్పు జోన్‌లోని రామాలయం, గాంధీనగర్, సంజయ్‌గాంధీకాలనీ సచివాలయాల పరిధిలో జరిగిన సర్వే తీరును పరిశీలించారు. సర్వేకు పూర్తిస్థాయిలో సహకరించాలని, లేనిపక్షంలో సంక్షేమ పథకాల అమలుతో ఇబ్బందులు ఎదురవుతాయని నివాసితులకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు సర్వే ప్రారంభించని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 48వ వార్డులో ఓటరు జాబితాల మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట సచివాలయాల కో-ఆర్డినేటర్ ఉషారాణి, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

నివాసితులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

(c) eenadu

పురపాలికల్లోనూ గోధుమపిండి పంపిణీ

అనంతపురం (రాంనగర్), న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం గత రెండు నెలలుగా నగరాలకు మాత్రమే చౌకదుకాణాల ద్వారా తక్కువ ధరకు గోధుమపిండిని సరఫరా చేసింది. దీంతో అనంత నగరంలోని రేషన్‌కార్డుదారులకే అందజేస్తున్నారు. తాజాగా మార్చి నెల కోటాకు సంబంధించి అనంత జిల్లాలోని అన్ని పురపాలికలకు గోధుమపిండి కేటాయింపులు చేశారు. ఈమేరకు జిల్లాలోని ఆరు ఎంఎల్ఎస్ పాయింట్లకు 150 మెట్రిక్ టన్నులు కేటాయిస్తూ రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ ఉత్తర్వులు జారీ చేసింది. ఒక్కో కార్డుకు కిలో రూ.20 చొప్పున పంపిణీ చేయనున్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి ఆయా చౌకదుకాణాలకు సరకును రవాణా చేయడానికి అన్ని చర్యలు తీసుకుంటున్నామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ రమేశ్‌రెడ్డి తెలిపారు. తరువాత లబ్ధిదారులు చౌకదుకాణాల్లో తీసుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. అన్ని మున్సిపాలిటీలతో పాటు అనంతపురం గ్రామీణం పరిధిలోని రేషన్ కార్డుదారులకు గోధుమపిండి పంపిణీ చేస్తామని జిల్లా సంయుక్త కలెక్టర్ విష్ణుచరణ్ పేర్కొన్నారు.

గోధుమపిండి కేటాయింపులు ఇలా..

నగర-పురపాలికలు	మెట్రిక్ టన్నులు
అనంతపురం	44.00
గుంతకల్లు	35.00
తాడిపత్రి	28.50
రాయదుర్గం	18.50
గుత్తి	12.00
కళ్యాణదుర్గం	12.00

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా॥)	సహర్ (ఉ॥)
అనంతపురం	6.29	5.21
గుంతకల్లు	6.32	5.17
తాడిపత్రి	6.30	5.14

షాట్‌పుట్ విసురుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు గురువారం కూడా కొనసాగాయి. రాప్తాడు, పుట్టపర్తి, శింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరారెడ్డి, శ్రావణిశ్రీ పలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, అనంతపురం

ఐరోపాకు అనంత మిర్చి

● రైతులకు స్థిర ఆదాయం

ఉరవకొండ మండలం ఇంద్రావతిలో ఆరబోసిన మిర్చి

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, ఉరవకొండ: అనంత ఎర్రబంగారానికి విదేశాల్లో డిమాండ్ పెరుగుతోంది. నాణ్యమైన దిగుబడులు విదేశీ సంస్థలను ఆకర్షిస్తున్నాయి. ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాల్లోని పండించే మిర్చి ఐరోపాతోపాటు అమెరికా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ విస్తరిస్తుండటంతో మిర్చి కీలకంగా మారింది.

అనుకూలం: నేల స్వభావం, అనుకూల పరిస్థితులు, ఒప్పందాలకు వీలు

నాణ్యత: మిరప రకాల్లో ఘాటు ఎక్కువ, రంగు, నిల్వ సామర్థ్యం అధికంగా ఉండటం ఎగుమతులకు కలిసి వస్తోంది..

సాగు ఎకరాలు : 7500
పండించే గ్రామాలు: విడపనకల్లు మండలం పాల్తూరు, గాజుల మల్లాపురం, ఉరవకొండ మండలం నెరమెట్ల, బొమ్మనహళ్ మండలం తారకాపురం, గోవిందవాడ గ్రామాల పరిధి పొలాల్లో..
స్థానిక ఏజెన్సీలతో ఒప్పందం : ఐరోపా, అమెరికా స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా కంపెనీలు
ఏటా ఎగుమతి: 15 వేల టన్నులు
ఎక్కువగా డిమాండ్ ఉన్న రకం: తేజ, 273, 5531, నంబరు 5
క్వింటా ధర: రూ.18 వేల నుంచి 23 వేల వరకు..

విత్తనానికి ముందే ధర ఖరారు

దళారులు, మార్కెట్ ఒడుదొడుకులను బట్టి మిరప రైతులు కొన్నిసార్లు నష్టపోతున్నారు. ఇప్పుడు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటూ స్థిర ఆదాయం పొందుతున్నారు. పంట వేయడానికి ముందే ధర నిర్ణయిస్తున్నారు. మార్కెట్‌లో ధరలు పడిపోయినా ఒప్పందం కుదుర్చుకున్న ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఒకవేళ పెరిగితే ఆ ధరకే కొంటారు. రైతులకు నష్టభయం లేనట్టే. చాలామంది రైతులు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు.

నిత్యం పర్యవేక్షణ

మిరప సాగులో అధికంగా పురుగుల మందులు, రసాయన ఎరువులు వినియోగిస్తారనే అభిప్రాయం ఉంది. పరిమితికి మించి రసాయనాలు వాడినట్లు పరీక్షల్లో తేలితే ఎగుమతికి విదేశీ కంపెనీలు నిరాకరిస్తాయి. సస్యరక్షణ విధానాల్లో పండించిన మిరపకు మంచి ధరలు లభిస్తున్నాయి. ఇందుకు కంపెనీలే మొక్క దశ నుంచి స్థానిక సిబ్బంది ద్వారా పర్యవేక్షణ సాగిస్తారు. ఎలాంటి మందులు వాడాలి అన్న విషయాల్లో సూచనలు చేస్తున్నారు. పురుగుల మందు వినియోగం తగ్గడంతో పెట్టుబడి తగ్గుతోందని రైతులు పేర్కొంటున్నారు.

హరహర మహాదేవ..

❖ వైభవంగా చంద్రమౌళీశ్వరుడి రథోత్సవం

భక్తజనం మధ్య సాగుతున్న రథోత్సవం, అంతర్ చిత్రంలో కొలువుదీరిన ఉత్సవమూర్తి

ఉరవకొండ, న్యూస్‌టుడే: సాయం సంధ్య వేళ భారీ భక్త జనం... గజలక్ష్మి ప్రత్యేక ఆకర్షణ మధ్య శంభో శంకర.. హరహర మహాదేవ అంటూ భక్తుల శివనామస్మరణతో మహారథం ముందుకు కదలింది. ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠంలో చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మహా రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నుంచే మఠంలో స్వామి మూలమూర్తికి అభిషేకాలు, అర్చనలు చేశారు. ఉత్సవమూర్తులను ఆభరణాలు, వస్త్రాలతో విశేషంగా అలంకరించగా.. పూజల్లో మఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి పాల్గొన్నారు. ఆయన ఆదేశాలతో సాయంత్రం నిర్దేశిత సమయంలో రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. రథసారథులైన వడ్డెర్లు తెడ్డులతో సిద్ధం కాగానే, మఠం ఏనుగు సందడి చేసింది. డప్పులు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవమూర్తిని రథంలో కొలువుదీర్చారు. అనంతరం ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అర్చకులు భూతశాంతిని నిర్వహించారు.

సజావుగా సాగి..

ఆంధ్రతోపాటు కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శివనామస్మరణతో రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. బసవన్న గుడి వరకు లాగి... తిరిగి మఠానికి చేర్చారు. ఒకచోట రథం కదలక పోవడంతో ఏనుగు సాయంతో ముందుకు తోశారు. రథోత్సవం ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ అశ్విన్ మణిదీప్, మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకిమఠం కళ్యాణస్వామి, ఆలయ సహాయ కమిషనరు మల్లికార్జునప్రసాద్, అర్చకులు విరుపాక్షి, మల్లికార్జున, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

రథం వద్దకు పీఠాధిపతిని తీసుకువస్తున్న భక్తులు

కన్నేశారు.. బేరానికి పెట్టారు!

తపోవనం(అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. గుట్టుగా విక్రయించి రూ.లక్షలు వెనకేసుకుంటున్నారు. తాజాగా [illegible] అనంతపురం గ్రామీణంలో వెలుగు చూసింది. అనంతపురం గ్రామీణ మండలం కక్కలపల్లి కాలనీ సర్వే నంబరు 21లో 8.91 ఎకరాల భూమికి లేఅవుట్ వేశారు. ఇందుకు అన్ని రకాలుగా అనుమతులు కూడా వచ్చాయి. ప్రభుత్వ నిబంధనలు, అధికారుల ఆదేశం మేరకు 10 శాతం భూమి ప్రజావసరాల పనుల కోసం గ్రామ పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి. ఈ స్థలంలో పార్కు నిర్మించాలని పంచాయతీ అధికారులు కూడా నిర్ణయించారు. ప్రస్తుతం ఇక్కడ భూమి విలువలు బాగా పెరిగాయి. సెంటు స్థలం రూ.5 లక్షల నుంచి 7 లక్షల వరకు ధర పలుకుతోంది. దాదాపు రూ.3 కోట్ల విలువైన ఈ భూమిని కొందరు మరొకరికి విక్రయించడానికి ఒప్పంద పత్రం రాసుకున్నట్లు తెలుస్తోంది. కబ్జాదారులు సబ్ రిజిస్ట్రార్‌తో కూడా మంతనాలు చేసినట్లు సమాచారం. స్థానికులు ఈ విషయం తెలియడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

అక్రమార్కులు అమ్మకానికి పెట్టిన స్థలం ఇదే...

భూమికి కంచె వేసి రక్షిస్తాం: - వెంకటనాయుడు, ఉప ఎంపీడీవో

కక్కలపల్లి కాలనీ పంచాయతీలో 44 సెంట్ల పంచాయతీ స్థలం విక్రయానికి కొందరు ప్రయత్నం జరుపుతున్నట్లు ఫిర్యాదు వచ్చింది. ఈ భూమిపై సర్వహక్కులు గ్రామ పంచాయతీకే ఉన్నాయి. ఈ స్థలానికి రిజిస్ట్రేషన్ చేయకూడదని జిల్లా రిజిస్ట్రార్‌కు లేఖ రాశాం. ఈ భూమికి సంబంధించి కంచె వేసి రక్షించడానికి అన్ని చర్యలు తీసుకుంటాం.

నేటి నుంచి రైల్వేగేటు మూత

యాడికి, న్యూస్‌టుడే: యాడికి మండలం రాయలచెరువులో చందన రహదారిలోని రైల్వేగేటును మూసివేస్తున్నట్లు రైల్వే అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. గేటు, ట్రాక్ మరమ్మతులతో పాటు రహదారి పనులు చేపట్టనుండటంతో శుక్రవారం నుంచి మార్చి 3వ తేదీ వరకు గేటును పూర్తిగా మూసివేస్తామని పేర్కొన్నారు. వాహనదారులతోపాటు స్థానికులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకొని రాకపోకలు సాగించాలని అధికారులు సూచించారు.

కల్తీ కట్టడి సాధ్యమేనా?

● ఆహార భద్రత విభాగాన్ని వేధిస్తున్న సిబ్బంది కొరత

ఈనాడు, అనంతపురం: కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుగా పట్టణాలు, పల్లెల్లో ఆహారాన్ని కల్తీ చేస్తున్నారు. తాగే పాలు, తినే కూరలు, ఇతర ఆహారాల్లో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయి. ఎందులో ఏది కలిపారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఆహార పదార్థాల్లో హానికర రంగులు, నాసిరకం నూనె వాడుతున్నారు. ఫలితంగా ప్రజారోగ్యం దెబ్బతింటోంది. ఈ వ్యవహారాలను పర్యవేక్షించే ఆహారభద్రత విభాగాలను సిబ్బంది కొరత వేధిస్తోంది. నలుగురు పనిచేయాల్సిన చోట ఒక్కరే విధులు నిర్వహిస్తుండటంతో అక్రమార్కులను పట్టుకోవడం కష్టంగా మారింది. [illegible]

ఇదీ పరిస్థితి..

ఉమ్మడి జిల్లాలో 63 మండలాల పరిధిలో అనుమతులు పొందిన రెస్టారెంట్లు 1100 వరకు ఉన్నాయి. ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు కొదవే లేదు. ఒక్క అనంత నగరంలోనే వెయ్యికి పైగా ఉన్నట్లు అంచనా. చిన్నస్థాయి రెస్టారెంట్లు 1500 వరకు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని జాతీయ రహదారుల వెంబడి సుమారు 700 దాబాలు ఉన్నాయి. ఇవి కాకుండా సాయంత్రం వేళల్లో పలు రకాల ఆహార పదార్థాలు విక్రయిస్తున్న తోపుడు బండ్లు, నాలుగు చక్రాల వాహనాలు వెయ్యికి పైగానే ఉన్నాయి. మాంసాహార రెస్టారెంట్లలో కనీస ఆహార భద్రత నియమాలు పాటించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. సిబ్బంది కొరత కారణంగా ఇన్ని హోటళ్లలో తనిఖీలు చేయడం ఇబ్బందికరంగా మారింది.

ఉన్నది ఒక్కరే..

అవగాహన అవసరం

[illegible] ...అంగీకరించినట్లు తెలిపారు. త్వరలోనే నియామక ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతానికి ఉన్న సిబ్బందితోనే తనిఖీలు చేస్తూ కల్తీని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

విద్యుత్తు కాంతుల్లో కదిరి ఆలయ గోపురం

ప్రధానాలయంలో పుష్పాలంకరణ

నేటి నుంచే ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు

కదిరి, న్యూస్‌టుడే: ప్రసిద్ధ కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో సుందరంగా ముస్తాబు చేశారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఖాద్రీశుని కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. ఈసారి స్వామి కల్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేయనున్నారు. సుమారు 20 వేల మందికి ఉచిత ప్రసాదం ఇవ్వనున్నారు. ఇందుకు అవసరమైన లడ్డూలను ఆలయంలో ఇప్పటికే సిద్ధం చేశారు.

అప్పుడు సరిపెట్టారు.. ఇప్పుడు వదిలేశారు!

పామిడి-గుంతకల్లు ప్రధాన రహదారి మలుపు వద్ద ప్రమాదం పొంచి ఉంది. దేవరపల్లి గ్రామ సరిహద్దులోని కోయిలదిన్నె ఆంజనేయస్వామి ఆలయ ముఖద్వారం సమీపాన గత వర్షాకాలంలో ప్రవాహానికి ప్రధాన రహదారి కోతకు గురైంది. అధికారులు అప్పటికప్పుడు రహదారిపై రాళ్లు, మట్టి కప్పి సరిజేశారు. తరువాత పట్టించుకోకపోవడంతో రాకపోకలకు తిప్పలు తప్పడం లేదు. అధికారులు స్పందించి సమస్యను శాశ్వత ప్రాతిపదికన పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, పామిడి

సీఎం ఆలోచనలకు అనుగుణంగా ఈ-బస్సులు

అనంతపురం ఆర్టీసీ, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి ఆలోచనలకు అనుగుణంగా వేగంగా ఈ-బస్సులు ఏర్పాటుకు కృషి చేయాలని ఆర్టీసీ రీజినల్ ఛైర్మన్ పూలనాగరాజు కోరారు. విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో ఆర్టీసీ ఎండీగా బాలసుబ్రహ్మణ్యం గురువారం బాధ్యతలు స్వీకరించడంతో ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. రాయలసీమ రీజియన్ పరిధిలో చేపడుతున్న, చేపట్టబోయే పలు అంశాలను చర్చించారు. రాష్ట్రానికి వస్తున్న 750 బస్సుల్లో రీజియన్‌కు ఎక్కువగా వచ్చే విధంగా చొరవ చూపాలని కోరారు.

నైపుణ్యాలతో ఉద్యోగాల సాధన సులువు

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు నైపుణ్యాలను మెరుగుపరచుకుంటే ఉద్యోగాల సాధన సులువు అవుతుందని ఏపీ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ ప్రతాప్‌రెడ్డి వెల్లడించారు. గురువారం పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉద్యోగమేళాను నిర్వహించారు. ఈ మేళాకు పది కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. 120 మంది అభ్యర్థులు ముఖాముఖికి హాజరవగా 68 మంది వివిధ కొలువులకు ఎంపికయ్యారు. కార్యక్రమంలో మెకానికల్ సెక్షన్ హెచ్ఓడీ లక్ష్మీనారాయణ, ప్లేస్‌మెంట్ అధికారి మహేశ్, జేఆర్పీ సావిత్రమ్మ, కోఆర్డినేటర్ రాము తదితరులు పాల్గొన్నారు.

Distance Education
ఆచార్య నాగార్జున యూనివర్శిటీ & ఆంధ్రా యూనివర్శిటీ
STUDY CENTRE & EXAM CENTRE - ANANTAPUR
2026 - అడ్మిషన్స్ జరుగుచున్నవి
COURESES : BA (All), B.Com, B.Sc. (All), M.A. (All), M.Sc. (All), M.B.A., M.C.A., M.S.W., MHRM, M.Com.,
అడ్మిషన్స్ చివరి తేది: 20-03-2026
Address: Raghuveera Towers, Anantapur.
Cell: 9441630321, 8977778445, 9100003541

Union Bank of India
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జోనల్ కార్యాలయం, తిరుపతి
2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

టెండరు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని
1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటి అస్సెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.
వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తుంది.
ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండరుకు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేది: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.
ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ సకు కలదు
సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505
సం/- జోనల్ హెడ్, తిరుపతి

పురపాలికలు.. దప్పిక పాట్లు!

● వేసవి ప్రణాళిక అమలులో ఏటా నిర్లక్ష్యం

గుత్తి కోటలో నిరుపయోగంగా ట్యాంక్

గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి, న్యూస్‌టుడే: పురపాలిక అధికారులు ఏటా వేసవిలో ప్రజలకు నీటి ఎద్దడి రాకుండా ఉండేందుకు రూపొందిస్తున్న వేసవి ప్రణాళికలు అమలు కావడం లేదు. ప్రభుత్వం నుంచి మూడేళ్లుగా నిధులు రాకపోవడంతో గుత్తి, గుంతకల్లు, తాడిపత్రి పురపాలికల్లో ప్రజలు వేసవిలో తాగునీటి సమస్యతో సతమతమవుతున్నారు. ప్రస్తుతం ఎండలు మొదలయ్యాయి. నీటి వినియోగం కూడా పెరుగుతోంది. వేసవిలో ట్యాంకర్ల నిర్వహణ, అదనపు బోర్ల తవ్వకాలను అధికారులు చేపట్టడంలేదు.

ప్రతిపాదనలతో సరిపెడుతూ..

మూడు పురపాలికల్లో వేసవిలో తాగునీటి ఎద్దడిని ఎదుర్కొనేందుకు అధికారులు ఏటా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ప్రణాళికలు ప్రతిపాదనలకే పరిమితమవుతున్నాయి. ఏటా గుత్తిలో రూ.కోటితో యాంటీ సీజనల్ కండీషన్స్(ఏసీఏ)కు ప్రతిపాదిస్తుంటారు. 2023లో మాత్రమే కొన్ని నిధులు వచ్చాయి. తరవాత ఇప్పటి వరకు విడుదల కాలేదు.

పురపాలిక	కుళాయిలు	తాగునీటి లభ్యత
గుత్తి	6,300	25 లక్షల లీటర్లు
గుంతకలు	24,000	2.40 కోట్ల లీటర్లు
తాడిపత్రి	17,300	1.60 కోట్ల లీటర్లు

● ఇక్కడ 15 రోజులకోసారి తాగునీరు సరఫరా అవుతోంది. ప్రభుత్వం రూ.2కోట్ల నిధులను(డీఎంఎఫ్) రెండు నెలల కిందట మంజూరు చేసింది. టెండర్లను నిర్వహించారు. పనులను గుత్తేదారులకు అప్పగించాల్సి ఉంది.

● తాడిపత్రి పురపాలికలో రూ.30 లక్షలతో వేసవి ప్రణాళికను రూపొందించారు. ప్రస్తుతం జేసీ నాగిరెడ్డి పథకంతోపాటు పెన్నాలో వేసిన బోర్ల నుంచి పట్టణానికి తాగునీరు సరఫరా చేస్తున్నారు. రోజు మార్చి రోజు తాగునీరు సరఫరా చేస్తున్నారు. ఇక్కడ కూడా వేసవి ప్రణాళికలను అధికారులు సక్రమంగా అమలు చేయలేకపోతున్నారు.

● గుంతకల్లు పురపాలికలో 5 రోజులకోసారి నీరు అందిస్తున్నారు. ఇక్కడ నీటి లభ్యత ఉన్నా నిర్వహణ సక్రమంగాలేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. రెండు ఎస్ఎస్ ట్యాంకులతో పాటు 17 భూఉపరితల ట్యాంకులు ఉన్నాయి. ఎక్కువగా ట్యాంకర్లు లేకపోవడంతో నీటి సరఫరా అస్తవ్యస్తంగా తయారైంది.

ప్రణాళికలు సిద్ధం చేశాం

వేసవి ప్రణాళికలను రూపొందించాం. వేసవిలో తాగునీటి సమస్యను తీర్చేందుకు రూ.2కోట్ల డీఎంఎఫ్ నిధులతో టెండర్లు నిర్వహించాం. త్వరలోనే గుత్తేదారులకు పనులు అప్పగిస్తాం. పురపాలిక సాధారణ నిధులతో పాటు డీఎంఎఫ్ నిధులతో ఈసారి వేసవిలో తాగునీటి సమస్యను ఎదుర్కొంటాం.
- జబ్బార్‌మియా, కమిషనర్, గుత్తి

రూ.40 లక్షల వ్యయం.. నిరుపయోగం

ఉరవకొండ మండలం నింబగల్లులో దాదాపు రూ.40 లక్షల నాబార్డు నిధులతో చేపట్టిన భారీ గోదాము నిర్మాణం అసంపూర్తిగా మిగిలిపోయింది. గత రెండున్నర సంవత్సరాలుగా దాని నిర్మాణం ముందుకు సాగలేదు. ఫలితంగా చుట్టూ కంప పెరిగిపోయింది. ప్రారంభం కాకనే గోడల నాణ్యత కూడా దెబ్బతింటోంది. లక్షలు వ్యయం చేసి..నిరుపయోగంగా మార్చారు. వెంటనే పనులు పూర్తి చేసి.. గోదామును అందుబాటులోకి వస్తే రైతులకు ఎంతగానో ఉపకరించనుంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు గుర్తించి, నిర్మాణం పూర్తి చేయాలని స్థానిక రైతులు కోరుతున్నారు. ఈ సమస్యపై పీఏసీఎస్ సీఈవో గౌస్‌ను వివరణ కోరగా.. నిర్మాణాన్ని పరిశీలించి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, ఉరవకొండ

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు
ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు
తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
పూర్తి వివరములకు: 8008709784

ఆర్‌సెట్‌లో విద్యార్థినికి ప్రథమ ర్యాంకు

సాయిసుష్మ

ఎస్కేయూ, న్యూస్‌టుడే: రీసెర్చ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో నగరానికి చెందిన సాకే సాయిసుష్మా ఆంగ్ల విభాగంలో ప్రథమ ర్యాంకు సాధించింది. పీజీ పూర్తి చేసిన విద్యార్థులు పీహెచ్‌డీ ప్రవేశాలకు ఆర్‌సెట్ నిర్వహిస్తారు. ఆంగ్ల భాష సాహిత్యంలో పీహెచ్‌డీ చేయడానికి విద్యార్థినికి అవకాశం దక్కింది. సాయిసుష్మా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదివారు. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేశారు. ఆమె తండ్రి నారాయణస్వామి న్యాయవాది కాగా, తల్లి ఉషా కుమారి ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు.

దుర్గం యువకుడికి రెండో స్థానం

భాస్కర్

కళ్యాణదుర్గం: ఏపీ పరిశోధన సాధారణ ప్రవేశ పరీక్ష(ఏపీఆర్‌సీఈటీ)లో పట్టణానికి చెందిన భాస్కర్ పిజికల్ ఎడ్యుకేషన్‌లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్ సాధించి సులువుగా పీహెచ్‌డీ ప్రవేశానికి అర్హత సాధించాడు. పట్టణానికి చెందిన చెన్నయ్య కుమారుడు భాస్కర్ ప్రస్తుతం ధర్మవరంలోని ప్రభుత్వ పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఏపీఆర్‌సీ సెట్ ఫలితాలు గురువారం వెలువడ్డాయి. మంచి ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

టమాటా రైతు దిగాలు
మద్దతు ధర లేక విలవిల

బుక్కరాయసముద్రం, శింగనమల, న్యూస్‌టుడే : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన టమాటాలకు మార్కెట్‌లో మద్దతు ధరలు లేకపోవడంతో శింగనమల నియోజకవర్గంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరు మండలాల్లో రైతులు బోర్లకింద దాదాపుగా 8 వేల ఎకరాల్లో టమాటా పంట సాగు చేశారు. ఎకరా విస్తీర్ణంలో పంట సాగు చేయడానికి రైతులు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టారు.

నీలంపల్లిలో పొలంలోనే వదిలేసిన టమాటాలు

రూ.40 కోట్లకు పైగా నష్టం

రెండు నెలలుగా మార్కెట్‌లో టమాటాలకు మద్దతు ధర లేదు. 15 కిలోల టమాటా బాక్స్ ధర మార్కెట్‌లో రూ.50 కూడా దక్కడం లేదు. వ్యాపారులు కొనడానికి ముందుకు రాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పొలాల్లోనే పంటను వదిలేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు దాదాపుగా రూ.40 కోట్ల విలువైన టమాటా పంటను నష్టపోయారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

కాలువల్ని అనుసంధానం చేయండి: ఎమ్మెల్యే పరిటాల సునీత

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: పీఏబీఆర్-హంద్రీ నీవా కాలువలను అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే సునీత అసెంబ్లీలో విన్నవించారు. ఆమె మాట్లాడుతూ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు ఏటా 30 శాతం కూడా నీరివ్వలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాలువలు అనుసంధానం చేస్తే ఆయా నియోజకవర్గాల్లో 50 చెరువులకు నీరందుతుందని తెలిపారు. ఆత్మకూరు మండలం వేపచెర్ల సమీపంలోని గోపాలపు కుంటకు నీరిస్తే 500 ఎకరాల్లోని భూగర్భజలాలు పెరుగుతాయని(?) వివరించారు. కొత్త కాలువ తవ్వితే పాలచవి, చెర్లోపల్లి, చాపట్ల, మరూరు, ముత్యాలు చెరువులకు నీరు అందుతోందన్నారు. ఈ కాలువ నిర్మాణానికి రూ.6.30 కోట్లు అంచనాతో నివేదించామని, నిధులు మంజూరు చేయాలని కోరారు.

అంబిగో స్టార్టప్ ప్రారంభం

స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వీసీ సుదర్శనరావు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లో అంబిగో స్టార్టప్‌ను ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు గురువారం ప్రారంభించారు. ఇన్నోవేషన్ హబ్‌లో ఇది తొలి స్టార్టప్ కావడం విశేషం. బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ చదువుతున్న సాయికుమార్‌నాయక్ ఈ స్టార్టప్‌ను రూపొందించారు. అంబిగో యాప్ ద్వారా అంబులెన్స్, వైద్యసేవలు, ఆటోలు, కార్ల ద్వారా ప్రయాణసేవలు పొందవచ్చు. ఒకే యాప్ ద్వారా వివిధ సేవలు పొందడమే అంబిగో. ఇన్నోవేషన్ హబ్ సీఈవో హఫీజ్‌బాషా, సివిల్ విభాగాధిపతి అజిత, ఈఈఈ విభాగాధిపతి రామశేఖర్‌రెడ్డి, ఆచార్య శోభాబిందు తదితరులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై చెన్నకేశవుడు

యాడికి, న్యూస్‌టుడే: చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి లక్ష్మీచెన్నకేశవులు సింహ వాహనంలో విహరించారు. స్వామిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మేళతాళాలు, నృత్యాల మధ్య పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!
పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

పది విద్యార్థులకు 2 నుంచి గ్రాండ్‌టెస్టులు

అనంతపురం విద్య: పదో తరగతి విద్యార్థులకు మార్చి 2 నుంచి 12 వరకు గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు సాధారణ పరీక్షల మండలి కార్యదర్శి గంధమనేని శ్రీనివాసులు తెలిపారు. పబ్లిక్ పరీక్షల తరహాలో గ్రాండ్‌టెస్టులు జరుగుతాయన్నారు. ఆయా రోజుల్లోనే 9వ తరగతి విద్యార్థులకు ఎస్‌ఏ-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 1.30 గంటల నుంచి పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

లోక్‌అదాలత్ విజయవంతం చేయాలి

అనంతపురం (మూడోరోడ్డు): ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని కోర్టులలో మార్చి 14న నిర్వహించే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని డీఎల్ఎస్‌ఏ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. క్రిమినల్, సివిల్ కేసులను పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ఆసక్తి చూపాలన్నారు. ఆర్థిక సంస్థలు దాఖలు చేసిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. రోడ్డు ప్రమాద బీమా, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీలకు సంబంధించిన పన్నుల కేసులను సులువుగా పరిష్కరించుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు
పోలీస్ 30 చట్టం అమలు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు ఎస్పీ అంకితా సురానా, హిందూపురం డీఎస్పీ మహేశ్‌లు హెచ్చరించారు. మా మత మనోభావాలు దెబ్బతినేలా ఏఐతో సృష్టించిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తున్నారని, తమను అదేపనిగా రెచ్చగొడుతున్నారని ఓ వర్గానికి చెందిన యువకులు గురువారం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళనకు దిగారు. వెంటనే వీడియోలను తొలగించాలని, వాటిని పెట్టిన వారిని అరెస్ట్ చేయాలని పట్టుబట్టారు. అన్ని చర్యలు తీసుకొంటామని ఆందోళనలకు దిగవద్దని పోలీసులు వారికి సూచించారు. పట్టణంలో శాంతిభద్రతలను కాపాడటానికి వెంటనే పోలీస్ చట్టం 30ని అమలులోకి తీసుకురావడంతో పాటు ముందు జాగ్రత్త చర్యగా 200 మంది పోలీసులను రంగంలోకి దింపారు. రెండు మతాల పెద్దలతో చర్చలు జరిపారు. పట్టణంలో శాంతి, సామరస్య సాధనకు సహకరించాలని కోరారు. ఏ వర్గానికి చెందిన యువత అయినా సరే చట్టం ఉల్లంఘించరాదని, శాంతిని కాపాడటానికి కఠినంగా వ్యవహరిస్తామని, ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరూ రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదని కోరారు. పట్టణంలో సున్నితమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించి యువత తమ భవిష్యత్తును పాడు చేసుకోరాదని సూచించారు. కార్యక్రమంలో సీఐలు జనార్దన్, రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల పెద్దలతో పోలీసు ఉన్నతాధికారులు

ఐసీడీఎస్ పీడీగా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): జిల్లా స్త్రీ,శిశు సంక్షేమ శాఖ(ఐసీడీఎస్) పీడీగా ఎం.శ్రీదేవి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. గురువారం ఆమె పీడీ కార్యాలయంలో దస్త్రంపై సంతకం చేశారు. కడప జిల్లా బద్వేలు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓగా పనిచేస్తూ ఎఫ్ఏసీ పీడీగా అనంత జిల్లాకు నియమించిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెకు పలువురు సీడీపీఓ, అనుబంధ సంస్థల సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్ ఆనంద్‌ను ఆమె కలిశారు.

పీ4తో పేద కుటుంబాలకు చేయూత

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, సీపీఓ అశోక్‌కుమార్ తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీ4 పథకంతో పేద కుటుంబాలకు చేయూత కల్పిస్తామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో పీ4, ప్రగతి పాచికలు, సున్నా పేదరికం, స్వర్ణాంధ్ర.. వంటి అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. దాతల జాబితాను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రతినెలా పురోగతిపై సమీక్ష ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛన్ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 2,77,073 మంది లబ్ధిదారులకు రూ.123.99కోట్లు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని వివరించారు. 28న తీసుకోని వారికి మార్చి 2న పంపిణీ చేస్తారని చెప్పారు. సీపీఓ అశోక్‌కుమార్, ప్రత్యేక ఉపకలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, పద్మావతి, ఆర్డీఓ వసంతబాబు, నగర కమిషనర్ జశ్వంత్‌రావు, ఈఈ షాకీర్ పాల్గొన్నారు.

డెయిరీలు, మిఠాయి దుకాణాలపై దాడులు

అనంత: ముత్యాలరెడ్డి డెయిరీలోని కలాకండ్‌ను పారబోస్తున్న అధికారులు

అరవిందనగర్ (అనంతపురము), న్యూస్‌టుడే: జిల్లాలో డెయిరీ నిర్వాహకులు కొందరు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రిజ్‌లో నిల్వ చేసిన పాలను అమ్ముతున్నారు. రోజుల తరబడి నిల్వ చేసిన, బూజుపట్టిన కలాకండ్ (స్వీట్) విక్రయిస్తున్నారు. ఆహార భద్రత శాఖ అనుమతి తీసుకోకుండా వ్యాపారాలు సాగిస్తున్న డెయిరీలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో పలు లోపాలు వెలుగు చూశాయి.

పలువురికి తాఖీదులు

నగరంలోని మయూరి మిల్క్ డెయిరీ, ముత్యాలరెడ్డి మిల్క్ డెయిరీ, సిఫ్ ఫారం (పామిడి)లో ఆకస్మిక తనిఖీ చేసి, నిబంధనలు పాటించని వారికి తాఖీదులు జారీ చేసినట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ దేవరాజ్ తెలిపారు. ముత్యాలరెడ్డి మిల్క్ డెయిరీ (కమలానగర్)లో బూజుపట్టిన 5 కిలోల కలాకండ్ (కోవా స్వీట్) పారబోయించారు. డెయిరీలో నిల్వ చేసిన 5 రకాల స్వీట్స్ నమూనాలను పరీక్షకు పంపించారు.

రేపు బాలాలయ ప్రతిష్ఠాపన

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : దక్షిణ భారత దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా ఈనెల 28న ఉదయం బాలాలయ ప్రతిష్ఠాపన ఉంటుందని ఈవో విజయరాజు గురువారం తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయిందన్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో ఉదయం 9:15 గంటలకు ప్రతిష్ఠాపన ఉంటుందని, ఆయా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఈవో పేర్కొన్నారు. గర్భాలయం, విమాన గోపురం, అర్ధమండపం, మహామండపం నిర్మాణానికి దాతల ముందుకొచ్చారన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పనిచేస్తున్న 607 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. తొలి విడతగా గురువారం తన కార్యాలయంలో డిజిటల్ కార్డుల రూపంలో ముద్రించిన అక్రిడిటేషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగిలిపోయిన అర్హులకు రెండో విడతలో అందజేస్తామన్నారు. డీఐపీఆర్ఓ బాలకొండయ్య, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులైన రేపటి రామాంజినేయులు, షఫీవుల్లా, ప్రసాద్, ఏపీఆర్ఓ ఫక్రుద్దీన్, పీఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, టెక్నీషియన్ కమల్, ఫొటోగ్రాఫర్ కోటప్ప, తదితరులకు కలెక్టర్ కార్డులను అందించారు.

పేద మహిళలకు పాడిపశువుల పంపిణీ

నమ్రత్‌రెడ్డిని సన్మానిస్తూ..

అగళి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆదాయం పెంచుకొనే కార్యక్రమాల ద్వారా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని మధూడి గ్రామానికి చెందిన సూర్యనారాయణరెడ్డి, విజయలక్ష్మి కుమారుడు అమెరికాలో స్థిరపడిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నమ్రత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మధుడి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నన్ను మా కుటుంబం పాడి పెంపకంతోనే చదివించారని మా తల్లిదండ్రుల కష్టంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. మా గ్రామం కోసం పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కెంకెర, మధూడి గ్రామానికి చెందిన పేదలకు 33మంది పేద మహిళల జీవనోపాధి కోసం పాడిపశువులను అందించినట్లు తెలిపారు. ఆర్డీటీ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను చేపట్టి సాధ్యమైనంత ఎక్కువమందికి సహాయం చేయడానికి కృషి చేస్తానని, లబ్ధిదారులు అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం దాతలు నమ్రత్‌రెడ్డి, ఆయన తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచి శివకుమార్, ఆర్‌వైడీటీ ఛైర్మన్ సాగర్‌మూర్తి, డబ్ల్యూడీటీ డైరెక్టర్లు ఉషా, శాంతమ్మ, రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె మృతిపై సమగ్ర విచారణకు వినతి

భవానీపురం, న్యూస్‌టుడే: సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థిని బి.దీపిక మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను బాధితురాలి తండ్రి బత్తుల కోదండరామిరెడ్డి కోరారు. గురువారం సచివాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 4న అర్ధరాత్రి దీపిక చనిపోయినట్లు సమాచారం వచ్చింది. మా కుటుంబం కోలుకోలేని పరిస్థితికి చేరింది. ప్రభుత్వం అండగా ఉంటుందని, న్యాయం చేస్తామని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విచారణ వేగవంతం చేసి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అర్ధరాత్రి విధుల్లోకి వెళ్లిన కుమార్తె కొద్దిసేపటికే అచేతనంగా పడి ఉండటం అనుమానాలకు తావిస్తుంది అని పేర్కొన్నారు.

కానిస్టేబుల్ హఠాన్మరణం

నజీరుద్దీన్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నజీరుద్దీన్ (43) గురువారం హఠాన్మరణం చెందారు. సదరు కానిస్టేబుల్ కొన్ని రోజులుగా రంజాన్ ఉపవాసాలు పాటిస్తున్నారు. రోజులాగే గురువారం మసీదులో ప్రార్థన చేసి ఇంటికి వెళ్లారు. అక్కడ ఉన్నట్టుండి కిందపడిపోయారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు 2009లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఇటీవల త్రీటౌన్‌కు బదిలీపై వచ్చారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

చెరకు బండిని ఢీకొట్టిన కారు.. మహిళ మృతి

రామలక్ష్మమ్మ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బుళ్లసముద్రం గ్రామ సమీపంలో హిందూపురం ప్రధాన రహదారిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద చెరకు బండి నడుపుకొంటున్న మహిళ రామలక్ష్మమ్మ(48)ను గురువారం కారు ఢీకొనడంతో మృతి చెందింది. హిందూపురం వైపు నుంచి వేగంగా వస్తున్న కారు కుడి వైపునకు వెళ్లి రోడ్డు పక్కన ఉన్న ఒక ద్విచక్రవాహనాన్ని, చెరకు బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామలక్ష్మమ్మ తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను హిందూపురం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

గల్లంతైన వృద్ధుడి మృత్యువాత

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: హెచ్చెల్సీ కాలువలో పడి ఈ నెల 21న గల్లంతైన వృద్ధుడు రామాంజనేయులు (63) మృతి చెందాడు. మృతదేహం బుక్కరాయసముద్రం మండలం కొట్టాలపల్లి వద్ద కాలువలో లభ్యమైంది. మృతుడు స్థానిక చేపల మార్కెట్ వద్ద సప్లయర్స్ నిర్వహిస్తున్నాడు. 21న గంగానగర్‌కు సమీపంలోని సుబ్రహ్మణ్యేశ్వర ఆలయానికి వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్లకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా హెచ్చెల్సీ కాలువ గట్టు మీద పర్సు, చెప్పులు పడి ఉండటం గమనించారు. దీంతో మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గురువారం కొట్టాలపల్లి వద్ద మృతదేహం లభ్యమైంది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

యువతి అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉద్యోగ అన్వేషణ కోసం అనంతపురం నగరానికి వచ్చిన ఓ యువతి అదృశ్యమైంది. వివరాల మేరకు రాప్తాడు నియోజకవర్గానికి చెందిన ఓ యువతి డిగ్రీ పూర్తి చేసింది. ఇటీవల టెలీకాలర్ ఉద్యోగానికి ఓ సంస్థ నోటిఫికేషన్ ఇవ్వడంతో దరఖాస్తు చేసింది. నాలుగు రోజుల క్రితం ఇంటర్వ్యూ కోసం నగరానికి వచ్చింది. తిరిగి ఇంటికి వెళ్లకపోవడంతో కుటుంబసభ్యులు ఆమె ఆచూకీ కోసం పలుచోట్ల ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో గురువారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వివాహిత ఆత్మహత్య

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: పెద్దరెడ్డిపల్లికి చెందిన ప్రతిభ(25) గురువారం సాయంత్రం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లికి చెందిన ప్రతిభకు పరిగి మండలం పెద్దరెడ్డిపల్లికి చెందిన జ్యోతిష్‌కుమార్‌తో రెండేళ్ల క్రితం వివాహమైంది. భార్యా భర్తలు ఇద్దరు చేనేత కార్మికులు. ఇద్దరి మధ్య వచ్చిన మనస్పర్ధలతో క్షణికావేశానికి గురైన ప్రతిభ గురువారం సాయంత్రం ఇంటిలోని బాత్‌రూంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఎస్సై రంగడుయాదవ్ తెలిపారు. ప్రతిభ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు. ఆమెకు ఓ కుమార్తె ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

రేపటిలోగా జీవన ధ్రువీకరణ చేయించుకోండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు లేదా కుటుంబ పెన్షన్ తీసుకుంటున్న వారు విధిగా జీవన ధ్రువీకరణ తప్పనిసరి చేయించుకోవాలని జిల్లా ఖజానా శాఖ డీడీ రమణయ్య తెలిపారు. ఈనెల 28వ తేదీతో గడువు ముగుస్తుందన్నారు. ఇప్పటి దాకా 15,167 మంది జీవన ధ్రువీకరణ సమర్పించినట్లు పేర్కొన్నారు. మిగిలిన వారు చేయించుకుంటనే మార్చి నుంచి పెన్షన్ మొత్తం జమ అయ్యే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సమీప ఖజానా కేంద్రాలు, కార్యాలయాలను సంప్రదిస్తే జీవన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేస్తారని చెప్పారు. జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లోనూ అందుబాటులో ఉందన్నారు.

ఇంటర్ ద్వితీయ ఆంగ్ల పరీక్షకు 11314 మంది హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి జిల్లాలోని 42 పరీక్షా కేంద్రాల్లో గురువారం జరిగిన ఇంటర్ ద్వితీయ ఆంగ్ల పరీక్షకు 11314 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. జనరల్‌లో 10317 మందిలో 10051 మంది హాజరుకాగా 266 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌లో 1326 మందికి గాను 1263 మంది హాజరుకాగా 63 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 329 మంది పరీక్షకు గైర్హాజరయ్యారన్నారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ బృందాలతో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించారని డీఐఈవో తెలిపారు.

ఇద్దరు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఇద్దరు న్యాయశాస్త్ర విద్యార్థులు మాస్‌కాపీయింగ్‌కు పాల్పడటంతో డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు జీవీ రమణ తెలిపారు.

'ఆదర్శ' ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తచెరువు: శ్రీసత్యసాయి జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో క్రిష్ణప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 నుంచి మార్చి 31 లోగా నెట్ బ్యాంకింగ్ పేమెంట్ గేట్‌వే ద్వారా ప్రవేశ పరీక్ష రుసుం చెల్లించిన వారికి జనరల్ నంబరు కేటాయిస్తారన్నారు. ఆ నంబరు ఆధారంగా ఇంటర్నెట్ కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో సూచించారు. ఏప్రిల్ 12న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు. ఆదర్శ పాఠశాలల్లో విద్యాభ్యాసానికి ఎలాంటి ఫీజులు చెల్లించనవసరం లేదన్నారు.

ప్రైవేట్ పాఠశాల బస్సు బోల్తా

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : కల్లూరు గ్రామంలో విశ్వవాణి ప్రైవేట్ పాఠశాల బస్సు కమలాపురం నుంచి కొప్పలకొండ గ్రామానికి మధ్యలో గురువారం అదుపు తప్పి బోల్తా పడింది. బస్సులో ఒక విద్యార్థి, డ్రైవరు, క్లీనర్ ఉన్నారు. వీరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు, ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బస్సు బ్రేక్ సరిగా పని చేయకపోవడంతోనే అదుపు తప్పి బోల్తా కొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

కర్ణాటక యువకుడి దారుణహత్య

కిరణ్‌కుమార్

విడపనకల్లు, న్యూస్‌టుడే: పరీక్ష ఫీజు కట్టివస్తానని చెప్పి వచ్చిన యువకుడు విగతజీవిగా మారాడు. కర్ణాటక సరిహద్దు విడపనకల్లు మండలంలో హత్యోదంతం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూర్‌లోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన పంపనగౌడ్, శైలజ దంపతుల కుమారుడు కిరణ్‌కుమార్ (23) బళ్లారిలో తొగరివీరమల్లప్ప కళాశాలలో బీఫార్మసీ చదువుతున్నాడు. మొదటి సంవత్సరం కొన్ని సబ్జెక్టులు తప్పాడు. ఈక్రమంలో పరీక్ష ఫీజు కట్టి వస్తానని ఇంట్లో చెప్పి.. బుధవారం స్కూటీపై బళ్లారికి వెళ్లాడు. సాయంత్రం అయినా రాకపోవడంతో కుటుంబసభ్యులు ఫోన్ చేశారు. వస్తున్నానని సమాధానం ఇచ్చాడు. రాత్రి అయినా రాలేదు. ఈనేపథ్యంలో ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు విడపనకల్లు మండలం డోనేకల్లు చెక్‌పోస్ట్ సమీపాన.. జాతీయ రహదారి పక్కన మృతదేహం ఉన్నట్లు గురువారం పోలీసులకు సమాచారం అందింది. దీంతో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ మహానంది, ఎస్ఐ ఖాజాహుసేన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆ ప్రాంతంలో స్కూటీతోపాటు కిరణ్‌కుమార్ విగతజీవిగా మారిన తీరును గుర్తించారు. దుండగులు రాళ్లతో ముఖం మీద కొట్టి దారుణంగా హతమార్చినట్లు ప్రాథమికంగా తేల్చారు. ఈమేరకు మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రేమ వ్యవహారం, ఇతరత్రా గొడవలు ఏవైనా ఉన్నాయా అని పోలీసులు వివిధ కోణాల్లో విచారిస్తున్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER
బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 7382114647

REAL ESTATE
హిందూపురం రైల్వే స్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్టులో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

PLOT FOR SALE
EMI ద్వారా విలువైన అప్రూవల్ ప్లాట్లు బెంగుళూరు హైవే అనంతపూర్ 3 నెలలు, 6 నెలలు, 9 నెలలు EMI ద్వారా వీకెండ్ గార్డన్ మెడోస్‌లో వెంటనే ప్లాటు బుకింగ్ చేయండి. Cont: 9703727786, 7989576111.

JOBS
తెలుగు టైప్ రైటింగ్ మరియు కంప్యూటర్ స్కానింగ్‌లో అనుభవం కలిగిన స్త్రీ/పు వ్యక్తి కావలెను. జీతం నెలకు 30,000/- సంప్ర: జయరాములు డాక్యుమెంట్ రైటర్, హిందూపురం. 9440248010.

FACULTY/ TEACHERS
Wanted: Jr & Sr Lecturers in Maths, Physics, Chemistry, Botany, Zoology, English, Sanskrit ATP 6302037812.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు
8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

రాయదుర్గం
•రాయదుర్గం •కళ్యాణదుర్గం •ఉరవకొండ

రోడ్డు నిర్మాణ పనుల పరిశీలన

డి.హీరేహాళ్, న్యూస్‌టుడే: డి.హీరేహాళ్ మండల పరిధిలోని నూతన ప్రతిపాదిత బీటీ రోడ్డు నిర్మాణ పనులను అనంతపురం డ్వామా పీడీ సలీం బాషా, రాయదుర్గం మార్కెట్‌యార్డు ఛైర్మన్ హనుమంతరెడ్డిలు మండల స్థాయి అధికారులతో కలిసి పరిశీలించారు. గురువారం మండలంలోని పాతపాడిగిలి నుంచి కూడ్లూరు వెళ్లే రహదారితో పాటు గొడలకపల్లి- జక్కలవడికి గ్రామాల మధ్య నూతనంగా నిర్మిస్తున్న బీటీ రోడ్ల నిర్మాణాలను పరిశీలించారు. పనుల పురోగతి, నాణ్యతలు, ప్రణాళికలపై అధికారులతో చర్చించారు. వారివెంట ఎంపీడీవో దాసనాయక్, పీఆర్ మండల ఇంజినీరు సురేష్‌రెడ్డి, పంచాయతీరాజ్ సిబ్బంది, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి సైన్స్ పోటీలకు విద్యార్థులు

రాయదుర్గం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం అనంతపురంలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ సమగ్ర మహోత్సవం పోటీలలో రాయదుర్గం పట్టణంలోని కొత్తపేట పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. పాఠశాలకు చెందిన ఎన్.రామాంజనేయులు, డి.బాలాజీ అనే విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తాజున్నీ, సైన్స్ టీచర్ రాములు తెలిపారు. బీటీ రెమ్యూ బోరిస్ మిషన్ ప్రాజెక్టుకు సంబంధించి జిల్లా స్థాయిలో విజయం సాధించి 27న విజయవాడలో జరగనున్న రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లుగా తెలిపారు. విద్యార్థులను మండల విద్యాశాఖాధికారి-2 వెంకటేష్, ఉపాధ్యాయులు అభినందించారు.

ఎంపికైన విద్యార్థులతో ఎంఈవో, హెచ్ఎం, ఉపాధ్యాయులు

టిడ్కో గృహాలను పూర్తి చేయండి: ఎమ్మెల్యే కాలవ

రాయదుర్గం, న్యూస్‌టుడే: పట్టణంలో అసంపూర్తిగా ఉన్న టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు అందజేయాలని ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. రాయదుర్గం పట్టణంలో గత తెదేపా ప్రభుత్వ హయాంలో రూ.64.81 కోట్ల వ్యయంతో టిడ్కో బహుళ అంతస్తుల గృహసముదాయ నిర్మాణాలను చేపట్టిందన్నారు. ఇప్పటికే దాదాపు రూ.40కోట్ల వ్యయంతో 70శాతం నిర్మాణాలు పూర్తయినట్లు ఎమ్మెల్యే తెలిపారు. మిగిలిన నిధులతో నిర్మాణాలు పూర్తి చేస్తే 1008 పేద కుటుంబాలకు నివాసాలు కల్పించవచ్చన్నారు. ఏళ్ల తరబడి పేదలు ఎంతో ఆశతో టిడ్కో ఇళ్ల కోసం ఎదురు చూస్తున్నారన్నారు. ప్రభుత్వం వెంటనే పనులు చేపట్టి రాబోయే దసరా పండగ నాటికి అందుబాటులోకి తీసుకురావాలని కోరారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

మార్కెట్ యార్డుకు నిధుల మంజూరు

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డు అభివృద్ధి కోసం గుంటూరు అగ్రికల్చర్, మార్కెటింగ్ శాఖ కమిషనర్ రూ.69 లక్షల నిధులు మంజూరు చేసినట్లు రాయదుర్గం ఏఎంసీ ఛైర్మన్ యు.హనుమంతరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు తెలిపారు. రాయదుర్గం ఏఎంసీ యార్డు ముందు భాగంలో 7 షాపింగ్ కాంప్లెక్స్ గదుల నిర్మాణానికి రూ.49 లక్షలు, కణేకల్లు మండల కేంద్రంలోని ఉప మార్కెట్ యార్డులో ఆహోబిలం గోదాం పైకప్పు నిర్మాణానికి రూ.20 లక్షల నిధులు మంజూరు కాగా, ప్రభుత్వం ఆన్‌లైన్ ద్వారా టెండర్లు ఆహ్వానించిందన్నారు. రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు కృషితో నిధులు మంజూరు అయ్యాయని, ఆయనకు కృతజ్ఞతలు తెలియజేశారు. టెండర్ల ప్రక్రియ పూర్తి అయిన వెంటనే నిర్మాణానికి ఎమ్మెల్యే భూమి పూజ చేస్తారని వారు తెలిపారు.

సమావేశంలో పాల్గొన్న ఏఎంసీ ఛైర్మన్ హనుమంతరెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులు తదితరులు

అక్షర-ఆంధ్ర సద్వినియోగం చేసుకుందాం

బొమ్మనహాళ్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నిరక్షరాస్యతను తొలగించడానికి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన అక్షర-ఆంధ్ర కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి హామీ ఏపీవో లక్ష్మీ కాంతబాయి, పంచాయతీ కార్యదర్శి అనిల్ అన్నారు. గురువారం దర్గాహొన్నూరు గ్రామ సచివాలయంలో గోడపత్రాలు విడుదల చేశారు. నిరక్షరాస్యులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సచివాలయం సంక్షేమ సహాయకులు వెంకటేశ్, అక్షర-ఆంధ్ర వాలంటీర్లు, సంతోష్, రాజప్ప, రాకేష్, వన్నూరప్ప పాల్గొన్నారు.

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న ఉపాధి హామీ ఏపీవో

ఆదర్శ పాఠశాల.. విద్యార్థుల భవిష్యత్తు వేదిక

● ఏటా ప్రవేశాలకు పెరుగుతున్న పోటీ

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: రాయదుర్గం పట్టణంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు కార్పొరేట్ తరహా నాణ్యమైన విద్యను అందిస్తుండంతో ప్రతి ఏటా ఆరో తరగతి ప్రవేశాలకు విపరీతమైన పోటీ ఉంటోంది. పేదలు భారం లేకుండా ఆంగ్ల మాధ్యమంలో మెరుగైన విద్యా బోధన అందిస్తుండటంతో ఎక్కువ మంది తల్లిదండ్రులు పిల్లలను ఇక్కడ చేర్పించేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు. ఆరో తరగతిలో చేరితే ఇంటర్ వరకు ఏకీకృత ఉచిత విద్యతో పాటు మధ్యాహ్న భోజనం, బాలికలకు వసతి గృహ సదుపాయం, సువిశాల తరగతి గదులు, క్రీడా ప్రాంగణం, అధునాతన వసతులు, అనుభవజ్ఞులైన అధ్యాపక బృందం, నిరంతరం విద్యార్థులపై నిఘా ఉండటంతో పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తున్నారు.

రాయదుర్గం ఆదర్శ పాఠశాల

ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం..

2026-27 విద్యా సంవత్సరంలో ఆరో తరగతిలో ప్రవేశాలు పొందేందుకు మార్చి 31 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. వంద సీట్లకు ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహించి మెరిట్, రోస్టర్ ఆధారంగా సీట్లు కేటాయిస్తారు. అయితే తరగతి మార్కుల ఆధారంగా ఆరో తరగతిలో ప్రవేశాలు కల్పిస్తారు.

విద్యా సంవత్సరం	2023-24	2024-25
ఆరులో వచ్చిన దరఖాస్తులు	203	414
పది పరీక్షలు రాసినవారు	85	97
పదిలో పాసైన వారు	85	97
ఉత్తీర్ణత శాతం	100	100

బాలికలకు వసతిగృహ సౌకర్యం..

దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థినులకు పాఠశాల ఆవరణలోనే వసతిగృహ సదుపాయం ఉంది. వసతితో పాటు కంప్యూటర్ ల్యాబ్, సైన్సు ల్యాబ్ ఉన్నాయి. విద్యార్థుల్లో ఆలోచన విధానంలో మార్పులు తీసుకురావడానికి, సృజనాత్మకతతో నూతన ఆవిష్కరణల శ్రీకారానికి అవసరమైన ల్యాబ్‌లు అందుబాటులో ఉన్నాయి. ల్యాప్‌ట్యాప్‌లు, టెలిస్కోప్, ఇతర పరికరాలతో పాటు క్రీడా మైదానం ఉండటంతో విద్యార్థుల మానసిక ఉల్లాసానికి క్రీడలపై శిక్షణ ఇస్తున్నారు.

సిఫార్సులకు తావులేదు

- రంజిత్‌కుమార్, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపల్

ఈ ఏడాది ఆరో తరగతిలో వంద సీట్లు అందుబాటులో ఉన్నాయి. సీట్ల విద్యార్థులు సాధించే మార్కులు ఆధారంగా ఉన్నతాధికారులు జాబితా మేరకే ప్రవేశాలు కల్పిస్తాం. ఎవరైనా సిఫార్సులతో సీట్లు ఇప్పిస్తామని చెబితే నమ్మకండి. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలపై శిక్షణ ఇస్తూ నిరంతరం సీసీ కెమెరాల నిఘాలో బోధిస్తున్నాం.

మేమున్నాం.. మీకు తోడుగా

రాయదుర్గం పట్టణం: 9666888046
కళ్యాణదుర్గం గ్రామీణ: 9985668661
ఉరవకొండ: 8008573071

సమస్య: మలయనూరు గ్రామంలో పలు కాలనీల్లో వీధిదీపాలు వెలగడంలేదు.
- దుర్గేశ్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి, వీధిదీపాలు అమర్చేందుకు చర్యలు తీసుకుంటాం.
- రామాంజనేయులు, పంచాయతీ కార్యదర్శి

సమస్య: తమ్మయ్యదొడ్డి గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. **- గ్రామస్థులు**

సమాధానం: గ్రామంలో తాగునీటి సమస్య లేకుండా వెంటనే చర్యలు తీసుకుంటాం.
- శ్రీనివాసులు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ

సమస్య: కొంతిపొలం గ్రామంలో ఉన్నత పాఠశాలకు ప్రహరీ గోడ నిర్మించేలా చర్యలు తీసుకోండి. **- విద్యార్థుల తల్లిదండ్రులు**

సమాధానం: ప్రతిపాదనలు పంపాం. త్వరలో నిర్మాణం చేపడతాం.
- తిప్పేస్వామి, ఎంఈవో

- న్యూస్‌టుడే, కుందుర్పి

మాట్లాడుతున్న జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌతమ్‌కుమార్

కార్యకర్తల సంక్షేమానికే ప్రాధాన్యం

ఉరవకొండ : జనసేనపార్టీలో క్రియాశీలక సభ్యత్వం కలిగిన ప్రతి కార్యకర్త సంక్షేమానికి పార్టీ అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గౌతమ్ కుమార్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం అయ్యిందని తెలిపారు. ఇప్పటికే అందరూ సద్వినియోగం చేసుకునేలా చైతన్యం చేస్తున్నామన్నారు. సభ్యత్వం కలిగిన వారికి రూ.5లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని పార్టీ అందుబాటులోకి తెచ్చిందన్నారు. జనసేన పార్టీ ఆయా మండలాల అధ్యక్షులు చంద్రశేఖర్, చెన్నకేశవ, నగేశ్, రాజేశ్, హరిశంకర్, మల్లికార్జున పాల్గొన్నారు.

భక్తులతో కిక్కిరిసిన గవిమఠం

మఠం పీఠాధిపతిని గజమాలతో సత్కరిస్తున్న తెదేపా నాయకులు

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ గవి మఠం చంద్రమౌళీశ్వరస్వామి మహా రథోత్సవానికి గురువారం సాయంత్రం భక్తులు ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భారీగా తరలి వచ్చారు. మఠం పరిసరాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. ఉదయం నుంచి స్వామి మూల విగ్రహాన్ని దర్శించుకున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు సంప్రదాయంగా ఊరేగింపుతో వచ్చి రథానికి గజమాలను, ప్రసాదాన్ని అందించారు. అమ్మతోటి దైవం స్వర్నంద సంస్థ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించింది. బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విద్యాలయం శాఖ శివలింగ ప్రదర్శన ఆకట్టుకుంది. ఉత్సవం వేళ ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు మహేశ్వర్, రాజు, ఎస్సై జనార్దన్ నాయుడు ఆధ్వర్యంలో పోలీసులు పటిష్ఠ బందోబస్తును చేపట్టారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహసీల్దార్ భోగనగౌడ్, దేవదాయశాఖ ఈవోలు విజయ్‌కుమార్, సాకే రమేశ్‌బాబు, కృష్ణయ్య, ఇన్‌స్పెక్టర్ వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.

● మఠంలో చంద్రమౌళీశ్వరుని మూల విగ్రహం వద్ద తెదేపా శ్రేణులు ఏఎంసీ ఛైర్మన్ విజయభాస్కర్, మాజీ ఛైర్మన్ రేగటి నాగరాజు, మండల కార్యదర్శి మోహిద్ గోవింద తదితరులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేయించారు. అంతకు ముందు వారు మఠం పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్రస్వామిని గజమాలతో సత్కరించి, ఆశీస్సులు అందుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు యర్రగుంట్ల వెంకటేశ్, కుళ్లాయప్ప, ఎర్రిస్వామి, సుధాకర్, నాగేశ్వరరావు, నరేశ్, నర్రా కేశన్న, భాజపా నాయకులు సురేంద్ర, ఆచారి తదితరులు పాల్గొన్నారు.


ప్రత్యేక అలంకరణలో చంద్రమౌళేశ్వరస్వామి మూల విరాట్

ఇళ్ల ముందే మురుగు.. పారిశుద్ధ్యం కనుమరుగు

కణేకల్లు మేజరు పంచాయతీ పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో పారిశుద్ధ్యం కనుమరుగైంది. కొత్తవూరులోని డ్రైనేజీలలో మురుగు పేరుకుపోయింది. పాతవూరు, ఎస్సీ కాలనీలలో డ్రైనేజీ వ్యవస్థ లేక ఇళ్లలోని వాడుకనీరు రోడ్లపైకి చేరుతోంది. కల్వర్టుకు పూడిక అడ్డుపడి మురుగు ముందుకు కదలక ఇళ్ల ముందే నిలిచిపోతోందని స్థానికులు వాపోతున్నారు. దీంతో దుర్గంధం, దోమలు వ్యాప్తిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే,కణేకల్లు**

దారి ధ్వంసం అవుతున్నా పట్టదా!

ఉరవకొండ పట్టణంలో ఈశ్వరమ్మ ఆలయం ముందు నుంచి ఆయా కాలనీలకు వెళ్లే ప్రధాన సిమెంటు దారి ధ్వంసం అవుతోంది. దాని అంచున ఉన్న మురుగు ప్రవాహానికి సిమెంటు దారి కింద మట్టి కొట్టుకుపోతోంది. దీంతో పెద్ద వాహనాలు వెళ్లినపుడు ఎక్కడికక్కడ దెబ్బతింటోంది. ఇప్పటికే ఆలయ పరిసరాల్లో దారిపై నెర్రలు ఏర్పడ్డాయి. అధికారులు దృష్టి సారించకపోతే రూ. లక్షలు వెచ్చించి నిర్మించిన దారి పూర్తిగా శిథిలం అయ్యే అవకాశం ఉంది. ఇప్పటికైనా మరమ్మతులు చేయించాలని ఆయా కాలనీల ప్రజలు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే,ఉరవకొండ**

పేరుకుపోయిన వ్యర్థాలు తొలగించండి

రాయదుర్గం పట్టణంలోని గుగ్గరట్టిలో బాలికోన్నత పాఠశాల సమీపంలోని వీధిలో మురుగు కాలువలో చెత్త పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. మురుగు కారణంగా దోమలు విపరీతంగా వస్తున్నాయని స్థానికులు వాపోతున్నారు. దాదాపు 15 రోజులు గడుస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని, సంబంధిత అధికారులు కాలువలో చెత్తను తొలగించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై శానిటరీ ఇన్‌స్పెక్టర్ రవీంద్రను వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని చెప్పారు. **- న్యూస్‌టుడే, రాయదుర్గం పట్టణం**

చదంలో శివానందస్వామి ఆధ్యాత్మిక బోధనలు

రాయదుర్గం గ్రామీణం: కర్ణాటకలోని బెళగావి జిల్లా ఇంచలలోని శ్రీ శివయోగీశ్వర ఆశ్రమ పీఠాధిపతి డాక్టర్ శివానంద భారతిస్వామి గురువారం చదం గ్రామంలోని సిద్ధరూడస్వామి ఆశ్రమంలో భక్తులకు ఆధ్యాత్మిక బోధనలు చేశారు. అనంతరం స్వామిజీకి భక్తులు ధనం తులాభారం నిర్వహించారు. శుక్ర, శనివారాల్లో జుంజురాంపల్లి, రేకులకుంట గ్రామాల్లోని సిద్ధరూఢ ఆశ్రమాల్లో నిర్వహించే కార్యక్రమాల్లో ముఖ్య అతిథులుగా పాల్గొననున్నట్లు భక్తులు తెలిపారు.

స్వచ్ఛ సాధనకు కృషి

కళ్యాణదుర్గం, న్యూస్‌టుడే: స్వచ్ఛ భారతదేశం, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ సాధన కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పనిచేస్తున్నాయని మున్సిపల్ ఛైర్‌పర్సన్ తలారి గౌతమిసోమశేఖర్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో స్వచ్ఛ భారత్ మిషన్- 2.0 కార్యక్రమంపై పారిశుద్ధ్య కార్మికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కమిషనర్ వంశీకృష్ణభార్గవ మాట్లాడుతూ స్వచ్ఛంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధిలో 18 విభాగాల్లో నైపుణ్య మెరుగుదలకు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తునట్లు తెలిపారు.

మాట్లాడుతున్న పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమ్‌చంద్

పాడి అభివృద్ధికి తోడ్పడాలి

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లో సిబ్బంది అందుబాటులో ఉండి మూగజీవాలకు వైద్యసేవలు అందించాలని, పాడి అభివృద్ధికి తోడ్పడాలని పశుసంవర్ధకశాఖ సంయుక్త సంచాలకులు డాక్టర్ ప్రేమ్‌చంద్ అన్నారు. గురువారం స్థానిక ఏరియా వైద్యశాలలో డిప్యూటీ డైరెక్టర్ ఉమామహేశ్వరరెడ్డి, ఏరియా పశువైద్య సహాయ సంచాలకులు కిరణ్‌కుమార్‌రెడ్డితో కలిసి సమావేశం నిర్వహించారు. పెయ్య దూడల ఉత్పత్తిని పెంచేందుకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం అందించే పథకాలు పశుపోషకులకు తెలియజేస్తూ వారికి లబ్ధి చేకూర్చాలన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని హెచ్చరించారు. కార్యక్రమంలో నియోజకవర్గంతో పాటు బెళుగుప్ప మండలంలోని పశువైద్య సిబ్బంది, ఆరోగ్య సహాయకులు పాల్గొన్నారు.

బాధితులకు న్యాయం చేయాలి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: అగ్రిగోల్డ్ బాధితులకు ప్రభుత్వం న్యాయం చేయాలని సీపీఐ తాలూకా కార్యదర్శి నాగార్జున, అగ్రిగోల్డ్ బాధితుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కుళ్లాయిస్వామి డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 3 నుంచి 6వ తేదీ వరకు విజయవాడలో ధర్నా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో నాయకులు ఎర్రిస్వామి, తిప్పేస్వామి, మారెన్న, ధనుంజయ, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ఎలుగుబంట్ల సంచారంతో ఆందోళన

శెట్టూరు, న్యూస్‌టుడే: మండలంలోని బసంపల్లి తోటల్లో ఎలుగుబంట్లు సంచరిస్తుండటంతో గ్రామస్థులు, రైతులు ఆందోళన చెందుతున్నారు. బుధవారం రాత్రి తోటల్లో విచ్చలవిడిగా తిరుగుతూ బొప్పాయి, చీనీ, దోస, టమోటా పంటలను నష్టపరుస్తున్నాయని వాపోయారు. రాత్రిపూట పంటలకు నీరు పెట్టడానికి వెళ్లేందుకు భయపడుతున్నారు. ఈ సమస్యలపై పలుసార్లు అటవీశాఖ అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

జూదరుల అరెస్ట్

శెట్టూరు, న్యూస్‌టుడే: శెట్టూరు మండలం అనుంపల్లి, అయ్యగార్లపల్లి గ్రామాల వెలుపల జూదం ఆడుతున్న ఐదుమందిపై గురువారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై సుమన్ తెలిపారు. అనుంపల్లిలో జూదరుల నుంచి రూ. 23,950 నగదు ఒక ద్విచక్రవాహనం, అయ్యగార్లపల్లిలో రూ. 12,250 నగదును స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

బ్రహ్మసముద్రం, న్యూస్‌టుడే: మండలంలోని వేపులపర్తి గ్రామ శివారులో జూద స్థావరాలపై గురువారం పోలీసులు దాడులు నిర్వహించారు. ఎస్సైలు సాయికుమార్, సుమన్, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి 12 మందిని అరెస్టు చేశారు. రూ. 41,150, 6 ద్విచక్ర వాహనాలు, 13 చరవాణులను స్వాధీనం చేసుకొని వారిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

రాయదుర్గం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించేందుకు ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శి టి. రామాంజనేయులు డిమాండ్ చేశారు. గురువారం రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేసి వినతి పత్రాన్ని డీటీ శ్యామ్‌కు అందించారు. 12వ పీఆర్‌సీను అమలు చేసేందుకు కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు అనిల్, నాయకులు గోపాల్‌రెడ్డి, నాగరాజు, జయరామిరెడ్డి, ఖాసీంపీరా, రామ్మోహన్, రంగప్ప, తిమ్మరాజు, ప్రతిమ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

రాయదుర్గం: డీటీ శ్యామ్‌కు వినతి పత్రం ఇస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు, ఉద్యోగులు

కళ్యాణదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకులు మారినా ఉద్యోగుల సమస్యలు మాత్రం అలాగే ఉన్నాయని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గౌని పాతిరెడ్డి, రాష్ట్ర జీవోల కమిటీ సభ్యులు గురురాజ్ అన్నారు. గురువారం స్థానిక తహసీల్దారు కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. వినతి పత్రాన్ని ఉప తహసీల్దారు బసవకుమార్‌కు అందజేశారు. కార్యక్రమంలో మండలాల ఏపీటీఎఫ్ నాయకులు, ఉద్యోగ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వైభవంగా మద్దానేశ్వరుడి ముత్యాల పల్లకీ ఉత్సవం

రాయదుర్గం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని 74ఉడేగోళం గ్రామ సమీపంలో వెలిసిన మద్దానేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా చివరి రోజు గురువారం స్వామి వారి ముత్యాల పల్లకీ ఉత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో స్వామి వారికి విశేష పూజలు చేశారు. రాత్రి స్వామివారి ఉత్సవ విగ్రహాన్ని ముత్యాల పల్లకీలో బసవన్న కట్ట వరకు భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. ఆలయం ప్రాంగణం అంతా శివనామ స్మరణతో మారుమోగింది. రాయదుర్గం ప్రభుత్వ వ్యవసాయ మార్కెట్ యార్డు ఛైర్మన్ యు. హనుమంతరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేశారు. స్థానికులతో పాటు రాయదుర్గం, చెళ్లకెర, మొలకాల్మూరు, చిత్రదుర్గ తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కార్యక్రమంలో రాయదుర్గం దేవాదాయ శాఖ ఈఓ కె.నరసింహారెడ్డి, ఆలయ కమిటీ అధ్యక్షుడు జి.బసవరాజు, సభ్యులు జయన్న, మంజునాథ్, అప్పాజి, ధరణేశ్, మల్లికార్జున, గోవిందప్ప తదితరులు పాల్గొన్నారు.

74ఉడేగోళంలో ముత్యాల పల్లకీలో ఊరేగుతున్న మద్దానేశ్వరస్వామి

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠాపన

ఉరవకొండ, న్యూస్‌టుడే: ఉరవకొండ పట్టణంలోని డ్రైవర్స్ కాలనీ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం వద్ద గురువారం లక్ష్మీ వెంకటేశ్వరుని విగ్రహ ప్రతిష్ఠాపనను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ పరిసరాల్లో వెంకన్న కల్యాణోత్సవం కనులపండువగా జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో వేంకటేశ్వరుని విగ్రహం

ఫ్యాషన్ డిజైన్ శిక్షణ అతివలకు బాసట

ఉరవకొండ, న్యూస్‌టుడే: మహిళలకు ఉపాధి కల్పన దిశగా చేపట్టిన ఫ్యాషన్ డిజైన్ శిక్షణ ఎంతో ప్రయోజనకరంగా మారింది. ఇప్పటికే కుట్టుపై ఆధారపడి జీవిస్తున్న మహిళలకు మంత్రి పయ్యావుల చొరవతో పది రోజులుగా ఇచ్చిన ప్రత్యేక శిక్షణ ఉపకరించింది.

కొత్త వాటిపై..

ఉరవకొండ నియోజకవర్గంలో మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉన్న 4వేల మందికి పైగా మహిళలు కుట్టుపై ఆధారపడ్డారు. వారికి మరింత మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలన్న ఉద్దేశంతో మంత్రి పయ్యావుల కేశవ్ నూతన డిజైన్లపై శిక్షణ ఇప్పించారు. నేటి ఆధునికతకు అనుగుణంగా కుట్టేలా ఉరవకొండలో ఈనెలలో పది రోజులు ప్రముఖ సినీ, ఫ్యాషన్ డిజైనర్ రవి అవ్వారు ఆధ్వర్యంలో ఐదు మంది బృందంగా 20 రకాల కొత్త డిజైన్లపై శిక్షణ ఇచ్చారు. ఐదు మండలాల నుంచి 300 మంది మహిళా సభ్యులను ఎంపిక చేయగా, మొదటి బ్యాచ్‌లో 70 మంది శిక్షణ తీసుకున్నారు. ప్రయోగాత్మకంగా వాటిని కుట్టి, తమలోని ప్రావీణ్యాన్ని రుజువు చేసుకున్నారు. మిగతా సభ్యులకు దశల వారీగా శిక్షణ ఇచ్చేలా అధికార యంత్రాంగానికి దిశానిర్దేశం చేశారు. ఇక్కడ శిక్షణ పూర్తి చేసుకున్న వారికి నగరాల్లోని కంపెనీలతో ఒప్పందం కుదుర్చి, నిరంతరం ఉపాధిని కల్పించే దిశగా మంత్రి చర్యలు చేపట్టినట్లు ఎంపీడీవో రవిప్రసాద్ పేర్కొన్నారు.

డిజైన్లపై శిక్షణ ఇస్తున్న శిక్షకులు, పరిశీలిస్తున్న ఎంపీడీవో రవిప్రసాద్

ఉపాధికి మార్గం - సువర్ణ, ఉరవకొండ

నేను ఇక్కడ శిక్షణ ద్వారా నూతన డిజైన్లలో ఎలా కుట్టాలో నేర్చుకున్నాను. శిక్షకులు దగ్గరుండి మరీ నేర్పించారు. తమతో ఇక్కడే కుట్టించి, మరిన్ని విషయాలను తెలియజేశారు. అవకాశాలను ఉపయోగించుకుని ఉపాధిని పొందుతాం.

ఎంతో ఉపయోగం - అశ్వర్థమ్మ, ఉరవకొండ

మాకు మంత్రి పయ్యావుల కేశవ్ చొరవతో ప్రభుత్వం ఇచ్చిన శిక్షణ చాలా ఉపకరించింది. ప్యాంట్లు, మరిన్ని దుస్తుల్లో తాజా డిజైన్లను నేర్చుకున్నాను. దీని వల్ల గతంలో కంటే ఎక్కువ ఆదాయం పొందడానికి అవకాశం లభించింది. ఇలాంటి శిక్షణ బయట పొందాలంటే ఎక్కువ ఖర్చు అయ్యేది. మంత్రికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాం.

కొనుగోళ్లకు పేర్లు నమోదు చేసుకోండి

కణేకల్లు, న్యూస్‌టుడే: ప్రభుత్వం మార్క్‌ఫెడ్ ద్వారా పప్పుసెనగ కొనుగోలు చేయనున్న నేపథ్యంలో విక్రయించాలనుకున్న రైతులు ఆర్ఎస్‌కేల్లో పేర్లు నమోదు చేసుకోవాలని ఏఓ జగదీశ్ తెలిపారు. ఈ-పంట నమోదు చేసుకుని, విక్రయానికి పేర్లు నమోదు చేసుకున్న రైతుల ద్వారా ఎకరాకు 8క్వింటాళ్లు చొప్పున, కనీస మద్దతు ధర క్వింటాలు రూ. 5875లకు కొనుగోలు చేయనున్నట్లు తెలిపారు. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

28న లక్ష్మీనరసింహస్వామి..

ఉప్పరహాళ్(బొమ్మనహాళ్),న్యూస్‌టుడే: బొమ్మనహాళ్ మండలంలోని ఉప్పరహాళ్ గ్రామంలో వెలిసిన నరసింహస్వామి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. రెండు రోజుల పాటు జరిగే ఉత్సవాలు ఎంతో ప్రసిద్ధి. 28న శనివారం ఉదయం 11 గంటలకు స్వామి ఆలయం నుంచి నరసింహస్వామి, ఓబుళస్వాములను ఉద్దేహాళ్ సమీపంలోని వేదావతి హగరికి ఊరేగింపుగా తీసుకువచ్చి స్వామివారికి పవిత్ర జలంతో ప్రత్యేక పూజలు చేస్తారు. సాయంత్రం గ్రామంలో ఊరేగింపు నిర్వహిస్తారు. ఆంధ్ర, కర్ణాటక ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యే అవకాశం ఉంది. ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయకమిటీ సభ్యులు తెలిపారు.

ఉప్పరహాళ్‌లో పూల అలంకరణలో నరసింహస్వామి

పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

విడపనకల్లు, న్యూస్‌టుడే: విడపనకల్లు మండలం ఆర్.కొట్టాల గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయంలో మూడో వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పూజలు చేశారు. మధ్యాహ్నం అన్నప్రసాదాలు అందజేశారు. సాయంత్రం అమ్మవారి చిత్రపటాన్ని గ్రామంలో ఊరేగించారు.

ఆర్.కొట్టాల గ్రామంలో పెద్దమ్మతల్లి మూల విరాట్

(c) eenadu

గుంతకల్లు

•గుంతకల్లు •శింగనమల •తాడిపత్రి

అంజన్న సన్నిధిలో ఎంపీ

అర్చకులతో సత్కారం అందుకున్న ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గురువారం కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. ఎంపీ ఆలయానికి రాగానే ఆలయాధికారులు, వేదపండితులు, అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం ఎంపీ ప్రత్యేక పూజలు చేయించారు. ఆలయాధికారులు, అర్చకులు ఎంపీని సత్కరించి స్వామికి శేషవస్త్రం, ప్రసాదాలు అందజేశారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : కనంపల్లి గ్రామ సమీపంలో నూతనంగా నిర్మించనున్న గురుత్మతుడి ఆలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. తిరిణే, గ్రామ ఆలయ కమిటీ సభ్యుడు అనంత రామశర్మ ఆధ్వర్యంలో భూమి పూజ జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కె.నల్లప్ప, ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి, కార్యదర్శి టి.నల్లప్ప, సహాయ కార్యదర్శి ఓబిరెడ్డి, మహేష్, సభ్యులు నాగేంద్ర పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న అర్చకులు

150 కిలోల గుండును అవలీలగా ఎత్తేశారు!

యాడికి, న్యూస్‌టుడే : యాడికిలో చెన్నకేశవుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాతిగుండు ఎత్తే పోటీలు ప్రత్యేకంగా నిలిచాయి. నంద్యాల జిల్లా గోసానిపల్లె గ్రామానికి చెందిన అర్జున్ 150 కిలోల రాతిగుండును అవలీలగా ఎత్తి మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. ఆయనకి తెదేపా నాయకుడు బొబ్బుశేఖర్, మధు రాజు రూ.10 వేలు అందజేశారు. కర్ణాటక రాష్ట్రం బళ్లారి జిల్లా కప్పగల్లు వాసి కర్ల రెండో స్థానంలో నిలవగా రూ.6వేలను విజన్ స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్, మూడో స్థానంలో నిలిచిన నంద్యాల జిల్లా చిన్నమల్కాపురం రఘుకు దాత ఎస్.రంగస్వామి రూ.4 వేలను అందించారు. పోటీలను తిలకించడానికి స్థానికులు పెద్దఎత్తున తరలివచ్చారు.

రాతిగుండును ఎత్తుతున్న అర్జున్

పదేళ్లుగా స్వచ్ఛంద సేవ

తాడిపత్రి, న్యూస్‌టుడే : ఇద్దరు స్నేహితులు సమాజ సేవలో ముందుకెళ్తున్నారు. తాడిపత్రి మండలంలోని చుక్కలూరు గ్రామంలో ఉన్న పీహెచ్‌సీకి నెలలో ఒక సారి పరీక్షలు చేయించుకునేందుకు వచ్చే గర్భిణుల సేవలో ఇద్దరు స్నేహితులు తరిస్తున్నారు. ప్రతి నెలా సుమారు 200 మంది గర్భిణులు వస్తుంటారు. ఆసుపత్రికి సమీపంలో ఎలాంటి హోటళ్లు లేవు. ఇది గమనించిన తాడిపత్రి హెచ్‌పీ గ్యాస్ డీలర్ ఓబులేసు, అతని స్నేహితుడు శ్రీధర్ గర్భిణులకు వేళకు భోజనం అందిస్తున్నారు. ఇద్దరూ కలిసి గత పదేళ్లుగా ప్రతి నెలా సుమారు రూ.20వేల వరకు ఖర్చు చేస్తున్నారు. సుమారు 60 గ్రామాల నుంచి గర్భిణులు ఆసుపత్రికి వస్తుంటారు. మనుషులుగా పుట్టిన మనం తోటి వారికి చేతనైనంత సాయం చేయాలని, అప్పుడే జీవితానికి సార్థకత లభిస్తుందని స్నేహితులు చెబుతున్నారు.

గర్భిణులకు భోజనం అందిస్తున్న దాతలు

నాగలింగేశ్వరుడి ఉత్సవాలకు వేళాయె

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : మార్చి 2, 3వ తేదీల్లో నీలంపల్లి నాగలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తామని ఆలయ కమిటీ నిర్వాహకులు, దేవాదాయ శాఖ అధికారులు తెలిపారు. 2న సోమవారం స్వామి మూలవిరాట్‌ను గ్రామంలో పూల పల్లకిలో ఊరేగించిన తర్వాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. ఆరోజు అర్ధరాత్రి 12 గంటల నుంచి ఆలయం ముందు దివ్య రథోత్సవాన్ని నిర్వహిస్తారు. 3న మంగళవారం ఉత్సవాల్లో ప్రధాన ఘట్టమైన రథోత్సవ కార్యక్రమం అర్ధరాత్రి 12 గంటలకు వైభవంగా నిర్వహిస్తారు. ఉత్సవాలు జరిగే రెండు రోజులు భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. భక్తులు పెద్దఎత్తున బ్రహ్మోత్సవాల్లో పాల్గొని పూజా కార్యక్రమాలు జయప్రదం చేయాలని గ్రామస్థులు పిలుపునిచ్చారు.

నాగలింగేశ్వరస్వామి మూలవిరాట్

మేమున్నాం.. మీకు తోడుగా

గుంతకల్లు పట్టణం: 80085 73072
తాడిపత్రి: 79950 67001
శింగనమల: 8008612342

సమస్య: గుంతకల్లులోని బాలాజీనగర్‌లో కొన్ని రోజులు చెత్తకుండీలు లేకపోవడంతో కాలనీవాసులు రోడ్డు పక్కన చెత్త వేస్తున్నారు. కుక్కలు, పశువులు వచ్చి చిందరవందర చేస్తున్నాయి. **- రఘు**

సమాధానం: చెత్తను వేయడానికి కొత్త కుండీలు వచ్చే ఏర్పాటు చేస్తాం. **- రవికుమార్, శానిటరీ ఇన్ స్పెక్టర్, గుంతకల్లు పురపాలక సంఘం**

సమస్య: గుంతకల్లులోని కసాపురం రోడ్డు కూడలిలో సీసీ రహదారి దెబ్బతింది. కొత్త సీసీరోడ్డు నిర్మాణం చేపట్టాలి. **- బాషా, పాతగుత్తి రోడ్డు**

సమాధానం: క్షేత్ర స్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **- హరికృష్ణ, ఏఈ, గుంతకల్లు పురపాలకం**

- న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం

సమస్య: అనంతపురం నుంచి బుక్కరాయసముద్రానికి వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా గుర్తు తెలియని వ్యక్తులు వివిధ రకాల వ్యర్థాలను వదులుతున్నారు. **-నరసింహులు**

సమాధానం: అనంతపురం రహదారికి ఇరువైపులా వ్యర్థాలు వదలకుండా తగిన చర్యలు తీసుకుంటాం. **- సదాశివ, డిప్యూటీ ఎంపీడీవో**

- న్యూస్‌టుడే, బుక్కరాయసముద్రం

అభివృద్ధికి నిధులివ్వాలని వినతి

బుక్కరాయసముద్రం, న్యూస్‌టుడే : శింగనమల నియోజకవర్గంలోని అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ, ఏడీసీసీ బ్యాంకు ఛైర్మన్ ముంటిమడుగు కేశవ రెడ్డి గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబుకు వినతిపత్రమిచ్చారు. మిడ్ పెన్నార్ దక్షిణ కాలువలో పూడిక పేరుకుపోయి ఆయకట్టుకు సక్రమంగా నీరందడం లేదని, పూడిక తీయడానికి, వంతెనల నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరారు. అలంకరాయునిపేట, సలకంచెరువు, శింగనమల గ్రామాలకు రాకపోకలు సాగించడానికి కాలువలపై నూతన వంతెన నిర్మించాలన్నారు. బుక్కరాయసముద్రంలో అంబేడ్కర్ భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని సీఎంకు విన్నవించారు. ఆయన సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే శ్రావణిశ్రీ తెలిపారు.

సీఎంకు సమస్యలు వివరిస్తున్న ఎమ్మెల్యే శ్రావణి, కేశవరెడ్డి

సీఎం దృష్టికి నియోజకవర్గ సమస్యలు

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: గుంతకల్లు నియోజకవర్గంలోని సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ కార్మిక సంక్షేమ బోర్డు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటశివుడుయాదవ్ కోరారు. గురువారం అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబును మర్యాద పూర్వకంగా కలిసి పలు సమస్యలపై వినతిపత్రం అందజేశారు.

ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి ప్రభుత్వ ఆసుపత్రికి మహర్దశ పట్టనుంది. 50 పడకల ఆసుపత్రులను వంద పడకల స్థాయికి పెంచాలని శాసనసభలో మంత్రి అనగాని సత్యప్రసాద్ యాదవ్ ప్రకటించారు. ఈక్రమంలో గుత్తి ఆసుపత్రి ఉన్నతీకరణ కానుంది. 1814లో ఇక్కడ సివిల్ లోకల్‌ఫండ్ డిస్పెన్సరీని ఏర్పాటు చేశారు. అప్పట్లో కేవలం పది పడకలు ఉండేవి. తరువాత 20 పడకలను ఏర్పాటు చేసి ఇద్దరు వైద్యులను నియమించారు. ఆ తరువాత 1964లో ప్రభుత్వ ఆసుపత్రిగా మారింది. ఇప్పుడు 50 పడకలున్నాయి. 9మంది వైద్యులు ఉన్నారు. వందపడకల ఆసుపత్రిగా ఉన్నతీకరణ చేయాలని సుమారు 15 ఏళ్ల నుంచి వైద్యాధికారులు ప్రభుత్వానికి ప్రతిపాదిస్తూ వస్తున్నారు. ఇప్పటికీ అతీగతీ లేదు.

కూటమి ప్రభుత్వం రాకతో

కూటమి ప్రభుత్వం వంద పడకల స్థాయి పెంపునకు శ్రీకారం చుడుతోంది. పడకలస్థాయి పెరిగితే మరో పది మంది వైద్యులు నియమితులవుతారు. ఇప్పటికే ఈఎన్‌టీ, జనరల్ సర్జన్, దంతవైద్యులు, ఆర్థోపెడిక్, గైనకాలజిస్టులు, కంటివైద్యులు ఉన్నారు. కూటమి ప్రభుత్వ నిర్ణయంతో మెరుగైన సేవలు అందేందుకు వీలుంది.

పెరుగుతున్న రోజువారి ఓపీ

గుత్తి ఆసుపత్రికి ప్రతిరోజు సుమారు వందల్లో రోగులు ఓపీ కింద వస్తున్నారు. గుత్తితోపాటు పెద్దవడుగూరు, యాడికి, పామిడి, గుంతకల్లు గ్రామీణం, నంద్యాల జిల్లాలోని ప్యాపిలి, పోతుదొడ్డి, కర్నూలు జిల్లాలోని ఎర్రగుడి, జొన్నగిరి, తుగ్గలి తదితర ప్రాంతాల నుంచి రోగులు వస్తుంటారు. గుత్తి పరిసర మండలాలకు చెందిన ప్రజలకు ఈఆసుపత్రే పెద్దది. వైద్యులు ఉదయం, సాయంత్రం ఓపీ చూస్తారు. ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలందుతుండటంతో రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి ఎక్కువగా వస్తున్నారు. పదేళ్ల కిందటే సీమాంక్ కేంద్రాన్ని ప్రభుత్వం మంజూరు చేసి తరువాత రద్దు చేసింది. సీమాంక్ కేంద్రం ఏర్పాటు అయితే మాతా,శిశు మరణాలను తగ్గించవచ్చని వైద్యులు అంటున్నారు.

ప్రభుత్వానికి లేఖరాస్తున్నాం

గుత్తి ప్రభుత్వ ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా చేసేందుకు తాము లేఖరాయనున్నాం. 50పడకల ఆసుపత్రులను వందకు పెంచాలన్న నిర్ణయంలో ప్రభుత్వం ఉంది. ఇటీవల మంత్రి కూడా అసెంబ్లీలో ప్రకటించారు. అందుకే రెండురోజుల్లో ప్రభుత్వానికి లేఖరాస్తున్నాం.

-డాక్టర్ ఎల్లప్ప, వైద్యాధికారి,గుత్తి

నేటి నుంచి మర్తాడులో ఉత్సవాలు

గార్లదిన్నె, న్యూస్‌టుడే : గార్లదిన్నె మండలం మర్తాడులో వెలసిన తాతారూడస్వామి రథోత్సవాన్ని శుక్రవారం నుంచి రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించనున్నారు. ఉత్సవానికి ఏటా అనంతపురం నుంచే కాకుండా కర్ణాటక, కర్నూలు జిల్లాల నుంచి సైతం భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారు. శుక్రవారం 9గంటలకు ధ్వజారోహణం, రుద్రాభిషేకం, కలశస్థాపన తదితర పూజా కార్యక్రమాలు ఉంటాయి. శనివారం తెల్లవారుజామున 4గంటలకు గంగపూజతో ప్రారంభమై ఉదయం 8గంటలకు మంగళహారతి, తీర్థప్రసాదాల వితరణ, అన్నదాన కార్యక్రమం ఉంటుందని నిర్వాహకులు తెలిపారు. సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాల తర్వాత స్వామి రథోత్సవం గ్రామ పురవీధుల గుండా ఊరేగింపు సాగుతుంది. ఉత్సవాలు ఆదివారంతో ముగుస్తాయి. వేదపండితులతోపాటు ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలు ఐకమత్యంతో ఉత్సవాలు నిర్వహించడం ఏళ్లుగా కొనసాగుతోంది.

అలంకరణలో తాతారూడస్వామి

జనసేన బలోపేతానికి కృషి

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులో గురువారం సాయంత్రం ఆర్టీసీ బస్టాండు దగ్గర జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. నియోజకవర్గ సమన్వయకర్త మణికంఠ, కార్యకర్తలు చిరు వ్యాపారులను కలిసి పార్టీ సిద్ధాంతాలు వివరించారు. వంద మంది దాకా పార్టీలోకి చేరారని, పవన్ కల్యాణ్ స్ఫూర్తితో పార్టీని బలోపేతం చేస్తామని సమన్వయకర్త పేర్కొన్నారు.

పడకేసిన పారిశుద్ధ్యం

గుత్తి మండలంలోని చాలా గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు. ప్రధానంగా రాత్రిళ్లు దోమల బెడద, దుర్వాసన ఇబ్బందులు పడుతున్నామని శ్రీపురం గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలోని చెత్తను సంపద కేంద్రానికి తరలించకుండా గ్రామ సమీపంలోని రోడ్డుపైనే చెత్త వేస్తున్నామని ౦ చెబుతున్నారు. గ్రామ కార్యదర్శులు పట్టించుకోవడం లేదని, ఉన్నతాధికారులు అధికారులు స్పందించాల్సిన అవసరం ఉందని కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం**

పురాతన ఆలయం శిథిలం

పురాతన ఆలయాన్ని పట్టించుకునే నాథుడు కరవయ్యారు. గుత్తి మండలంలోని రజాపురం సమీపంలో దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో పొలాల మధ్యలో వినాయకుడి పురాతన ఆలయం శిథిలావస్థకు చేరింది. ఇక్కడ పూజలు చేసేందుకు ఎవరూ రావడం లేదు. ఆలయానికి దాదాపు 20 ఎకరాలకు పైగా మాన్యం ఉంది. కొందరు ఆక్రమించుకొని సొంతం చేసుకున్నారు. దేవాదాయశాఖ అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం**

కనీస వసతులు మృగ్యం

గుత్తిలోని నూతన కాలనీలకు తాగునీరు, రోడ్డు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కొత్తపేట, లాచ్చానిపల్లి, నెమతాబాద్ వద్ద నిర్మిస్తున్న కాలనీల్లో సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. గుత్తికి దాదాపు రెండు మూడు కిలోమీటర్ల దూరం ఉండటంతో తాగునీటి కష్టాలు అన్నీ ఇనీ కావు. కాలనీలు ఏర్పాటై దాదాపు రెండేళ్లవుతున్నా కనీసం రోడ్లు లేవు. అధికారులు స్పందించాలని ప్రజలు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, గుత్తి గ్రామీణం

ఖాళీ స్థలాల్లో మురుగు

తాడిపత్రిలోని టీచర్స్ కాలనీలోని ఖాళీ స్థలాల్లో భారీగా మురుగు నిల్వ ఉంటోంది. మ్యాన్‌హోల్ నుంచి వచ్చే మురుగు, వర్షాకాలంలో నిల్వ ఉన్న నీరు నెలల తరబడి ఇళ్ల మధ్యలోనే ఉంటోంది. స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులు స్పందించి వెంటనే మురుగునీరు తొలగించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, తాడిపత్రి**

ఇప్పటికీ మట్టి దారులే దిక్కు

గుంతకల్లులో ఆలూరు రోడ్డు పక్కన 32వ వార్డులోని ప్రశాంతి నగర్‌లో కొన్ని వీధుల్లో ఇప్పటికీ మట్టి రహదారులే దర్శనమిస్తున్నాయి. కాలనీ ఏర్పడి 30 ఏళ్లవుతున్నా కాలనీలో మౌలిక వసతులు పూర్తి స్థాయిలో లేవు. అరకొరగా సీసీరోడ్లు ఉన్నాయి. ఇంకా అక్కడక్కడ సాఫీగా లేని మట్టిరోడ్లు ఉన్నాయి. కొత్త సీసీరోడ్లు నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు మున్సిపల్ ఇంజినీర్లను కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, గుంతకల్లు పట్టణం**

అ వీ.. ఇ వీ.. అ న్నీ..

నీటి సమస్య రాకుండా చూడండి

గుత్తి, న్యూస్‌టుడే : గుత్తి పురపాలికలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఇంజినీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలని కమిషనర్ జబ్బార్‌మియా కోరారు. డీఈఈ, ఏఈఈలతోపాటు సచివాలయ ఇంజినీరింగ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలన్నారు. గురువారం ఆయన తన ఛాంబర్‌లో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతిరోజు వార్డుల్లో పర్యటించాలన్నారు. వార్డుల్లో తాగునీటి పైపులైన్ల లీకేజీలను గుర్తించాలని చెప్పారు. స్పాట్‌డెలివరీ ట్యాంకుల పని తీరును మెరుగుపర్చాలన్నారు.

నేడు రైల్వే గేటు మూసివేత

గార్లదిన్నె, న్యూస్‌టుడే : గార్లదిన్నెలో పెనకచెర్ల డ్యామ్‌కు వెళ్లే రైల్వేగేట్ వద్ద ట్రాక్ మరమ్మతుల కారణంగా శుక్రవారం గేటు మూసివేయనున్నట్లు రైల్వే అధికారులు గురువారం తెలిపారు. ఈవిషయాన్ని పరిసర గ్రామాల ప్రజలు గుర్తించాలన్నారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు గేటు మూసివేయనున్నట్లు తెలిపారు.

త్రైత సిద్ధాంత గ్రంథాలపై ప్రచారం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లులో గురువారం త్రైతసిద్ధాంతం- ప్రబోధ సేవా సమితి ఆధ్వర్యంలో నాగసముద్రం, అయ్యవారిపల్లి గ్రామాల కమిటీ సభ్యులు త్రైత సిద్ధాంత గ్రంథాల ప్రచారం నిర్వహించారు. సభ్యులు బ్రహ్మయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

సుంకం టెండర్ రద్దుకు డిమాండ్

గుంతకల్లు: గుంతకల్లు మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న సుంకం టెండర్ విధానాన్ని గురువారం సీఐటీయూ నాయకులు, చిరు వ్యాపారులు అడ్డుకుని నిరసన తెలిపారు. సీఐటీయూ పట్టణ కార్యదర్శి నాగరాజు, చిరు వ్యాపారుల సంఘం కార్యదర్శి తిమ్మప్ప మాట్లాడుతూ గంపలు, తోపుడు బండ్ల వ్యాపారాలతో జీవనం సాగిస్తున్న వారి నుంచి రోజూ రూ.50 నుంచి రూ. 60 దాకా వసూలు చేస్తున్నారని ఆరోపించారు. సమస్యను కమిషనర్ లక్ష్మీదేవికి దృష్టికి తీసుకెళ్లగా టెండర్‌ను నిలిపివేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : పాత కొత్తచెరువులోని జడ్పీ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులు, పత్తికొండ సీఐ పులిశేఖర్, లేపాక్షి ఎస్సై నరేంద్ర గురువారం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష అట్టలు, జామెంట్రీ బాక్సులు పంపిణీ చేశారు. పాఠశాలలో హెచ్‌ఎం శ్రీదేవి, ఎంఈఓలు1,2 మస్తాన్‌రావు, సుబ్బరాయుడు సమక్షంలో 72 మంది విద్యార్థులకు పరీక్ష అట్టలు అందజేసి మంచి మార్కులు సాధించాలని ప్రోత్సహించారు.

జూదరుల అరెస్టు

తాడిపత్రి, న్యూస్‌టుడే: తాడిపత్రి పట్టణ పరిసరాల్లోని పెన్నానది ఒడ్డున ఉన్న శివాలయం వెనకాల జూదం ఆడుతున్న నలుగురిని అరెస్టు చేసినట్లు గ్రామీణ సీఐ శివగంగాధర్‌రెడ్డి గురువారం తెలిపారు. స్థానికుల సమాచారం మేరకు సిబ్బందితో వెళ్లి దాడి చేశామన్నారు. పట్టుబడిన వారి వద్ద నుంచి రూ.82,500 నగదు, ద్విచక్రవాహనం, 3 చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

న బాలు శత గళార్చన

అనంత సాంస్కృతికం: ఎస్పీ బాలు అనంత కళాసమితి ఆధ్వర్యంలో అనంత్‌నాగ్ సంగీత్ స్వర్గ కల్చరల్ అసోసియేషన్ సహకారంతో లలిత కళా పరిషత్‌లో మార్చి 1న వందమంది గాయకులతో 12గంటల సేపు 'బాలు శత గళార్చన' జరుగుతుందని అనంత కళా సమితి ఆహ్వాన కమిటీ తెలిపింది. సమితి కార్యదర్శి గుంతకల్లు రాము, ఉపాధ్యక్షులు మాయకుంట్ల ఓబుళదాసు, కన్వీనర్ బాలమురళి ఆ మేరకు తెలిపారు. ఎస్పీ బాలు కాంస్య విగ్రహ స్థాపన, కళాక్షేత్ర నిర్మాణ నిర్వహణలో భాగంగా తొలి ప్రయత్నంగా నిర్వహిస్తున్న శత గళార్చనలో సినీ దర్శకుడు మాధవపెద్ది సురేశ్, దూరదర్శన్ వ్యాఖ్యాత విజయదుర్గ విశిష్ట అతిథులుగా హాజరవుతున్నారని చెప్పారు. వంద మంది గాయకులతో వంద పాటల స్వర నీరాజనం ఉదయం 9గంటలకు ప్రారంభమై రాత్రి 9 వరకు స్వరార్చన జరుగుతుందన్నారు.

సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

సమావేశంలో పాల్గొన్న అధికారులు

శింగనమల, న్యూస్‌టుడే : శింగనమలలోని ఎంపీడీఓ కార్యాలయంలో గురువారం సాధారణ సర్వసభ్య సమావేశం ఎంపీపీ యోగేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పలు అభివృద్ధి పనులు, సమస్యలపై చర్చించారు. మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు తమ గ్రామాల్లోని తాగునీరు, పారిశుద్ధ్యం, సీసీ రహదారుల నిర్మాణం, వీధిదీపాల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఆయా శాఖల అధికారులు స్పందిస్తూ త్వరలోనే సమస్యలకు దశలవారీగా పరిష్కారం చూపుతామన్నారు. ఎంపీడీఓ భాస్కర్, ఎంఈఓ నరసింహరాజు, ఏవో అన్వేష్ కుమార్ పాల్గొన్నారు.

పొలం తగాదాలో ఒకరికి గాయాలు

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని కొండపల్లి సమీపంలో ఉన్న భూగర్భ గనులకు సంబంధించి సర్వే కొనసాగుతున్న సందర్భంగా ఘర్షణ జరిగింది. ఈఘటనలో శ్రీనాథ్, యోగేంద్రనాథ్ కలిసి రమణను కొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతన్ని చికిత్స కోసం అనంతపురం ఆసుపత్రికి తరలించారు. ఈఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఆంజనేయులు తెలిపారు.

వాహనచోదకులకు లైసెన్స్ తప్పనిసరి

గార్లదిన్నె, న్యూస్‌టుడే : ప్రైవేట్ పాఠశాలల బస్సు డ్రైవర్లు వాహనచోదక పత్రం ఉంటేనే బస్సులు నడపాలని ఆర్టీవో సునీత, ఎస్సై గౌస్ బాషా తెలిపారు. కమలాపురం గ్రామ సమీపంలో ప్రైవేట్ పాఠశాల బస్సు గురువారం బోల్తా కొట్టడంతో వెంటనే పలు పాఠశాలల బస్సులను స్టేషన్‌కు రప్పించి యజమానులకు, డ్రైవర్లకు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.

స్తంభించిన ప్రజాసేవలు

నార్పల, న్యూస్‌టుడే : నార్పల మండలంలో రెగ్యులర్ తహసీల్దార్ లేకపోవడంతో ప్రజాసేవలు స్తంభించాయి. ప్రధానంగా ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల తహసీల్దార్ అరుణకుమారి బదిలీపై వెళ్లగా, బుక్కరాయసముద్రం తహసీల్దార్ శ్రీధర్ మూర్తిని ఇన్‌ఛార్జిగా నియమించారు. ఆయన పది రోజులుగా అనారోగ్య సమస్యతో సెలవులపై వెళ్లినట్లు సమాచారం. డిప్యూటీ తహసీల్దార్ సైతం సెలవులో ఉండటంతో కార్యాలయ పనులు పూర్తిగా నిలిచిపోయాయి.

రోజుల తరబడి తిరుగుతున్నా

బొందలవాడకు చెందిన ఓ మహిళ భర్త 15 రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. ప్రమాద బీమా పొందేందుకు 10 రోజుల్లో కుటుంబ సభ్యుల ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉంది. ఐదు రోజులుగా తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదని బాధితురాలు వాపోతున్నారు.

- ఇంటర్మీడియట్ ద్వితీయ ఏడాది చదువుతున్న విద్యార్థులు ఎంసెట్ ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకునేందుకు ఈడబ్ల్యూఎస్ ధ్రువపత్రం కోసం వారం రోజులుగా తిరుగుతున్నారు.
- కుల, ఆదాయ, నివాస ధ్రువీకరణ పత్రాలు తదితర వాటి కోసం వచ్చే వారి సంఖ్యతో కార్యాలయం కిటకిటలాడుతోంది. ఉన్నతాధికారులు స్పందించి నార్పల మండలానికి రెగ్యులర్ తహసీల్దార్‌ను నియమించి, పెండింగ్‌లోని పనులు వెంటనే పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు, విద్యార్థులు కోరుతున్నారు

ద్విచక్రవాహనంపై వెళ్తూ హఠాన్మరణం

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : గుంతకల్లు సమీపంలోని గుత్తిరోడ్డులో మారెమ్మ గుడి వద్ద సురేశ్(35) అనే వ్యక్తి గురువారం మధ్యాహ్నం గుండెపోటుతో మృతి చెందాడు. అనంతపురం చెందిన సురేశ్ గుంతకల్లులో బంధువుల ఇంటికి వచ్చాడు. ఇంట్లో పిల్లాడికి తట్టు పోసిందని కల్లు కోసం సమీప బంధువుతో కలిసి ద్విచక్రవాహనంలో తిమ్మాపురం గ్రామం వద్దకు వెళ్లారు. వెనక కూర్చున్న సురేశ్‌కు గుండెపోటు రావడంతో కుప్పకూలిపోయాడని స్థానికులు పేర్కొన్నారు. ఐవోసీలో లైజనర్‌గా పని చేస్తున్న నజీర్ 108 వాహనానికి ఫోన్ చేయగా అరగంట సమయం పడుతుందని చెప్పారు. అంతలో బాధితుడిని సీపీఆర్ చేసి బళ్లారి వైపు వెళ్తున్న కారులో గుంతకల్లు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు.

వంతెన నిర్మించాలని వేడుకోలు

గుత్తి గ్రామీణం: పి.ఎర్రగుడి గ్రామం నుంచి అబ్బేదొడ్డి గ్రామానికి వెళ్లాలంటే ఇబ్బందులు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈమేరకు పి.ఎర్రగుడి గ్రామస్థులు, రైతులు రాష్ట్ర ఎస్టీ కమిషన్ సభ్యుడు వెంకటప్పకు వినతి పత్రం అందజేశారు. మాజీ సర్పంచి కృష్ణయ్య, పెద్ద ఈశ్వరయ్య, ఆంజనేయులు, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆవిష్కరణలతో సృజనాత్మకతకు పదును

తాడిపత్రి, న్యూస్‌టుడే: ఆవిష్కరణలతో సృజనాత్మకతకు పదును పెట్టిన వారవుతారని ప్రిన్సిపల్ ఈవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్థానిక తాడిపత్రి ఇంజినీరింగ్ కళాశాలలో ప్రాజెక్టు-ఎక్స్‌పో 2కె26 కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంజినీరింగ్ చదువుతున్న విద్యార్థుల్లో సృజనాత్మకతను పెంపొందించేందుకు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా కొత్త ఆవిష్కరణలవైపు దృష్టి సారించవచ్చన్నారు. ఆదిశగా అందరూ కార్యాచరణంతో ముందుకు సాగాలన్నారు. ఈకార్యక్రమంలో కళాశాల యాజమాన్యం నిహారిక, షాలిని, నటరాజేశ్వరరెడ్డి, భానుప్రసాద్ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థికి సన్మానం

పామిడి, న్యూస్‌టుడే : పామిడిలోని టీసీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి రాఘవ దిల్లీ రిపబ్లిక్ డే వేడుకల్లో కర్నూలు ఎన్‌సీసీ గ్రూపు తరపున పాల్గొని విజయవంతంగా పూర్తి చేసినందుకు గురువారం ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం రాఘవ అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో చదువుతున్నాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.రామ్‌కుమార్, పాఠశాల ఎన్‌సీసీ అధికారి రామాంజనేయులు, ఎన్‌సీసీ విద్యార్థులు పాల్గొన్నారు.

రాఘవను సన్మానిస్తున్న ఎన్‌సీసీ అధికారులు, ఉపాధ్యాయులు

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

పెద్దవడుగూరు, న్యూస్‌టుడే: మండలంలోని లక్ష్మంపల్లి గ్రామ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు వివిధ రకాల పోటీలు నిర్వహించారు. ప్రతిభను చాటిన వారికి బహుమతులు అందజేశారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అందర్నీ అలరించాయి. మాజీ ఎంపీపీ పెద్ద ఓబుల్‌రెడ్డితో పాటు ఎస్సై ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయులు శేషాచలం పాల్గొన్నారు.

విద్యార్థినులకు బహుమతులు అందజేస్తున్న ఎస్సై ఆంజనేయులు

పేరు మార్పు

అనంతపురం జిల్లా, పెద్దవడుగూరు మండలము, కాశేపల్లి గ్రామములో యుండు పోతిరెడ్డి పరందామ రెడ్డి కుమారుడు హరినాథరెడ్డి పేరు బశిరెడ్డి హరినాథ్ రెడ్డిగా వివిధ దృవీకరణ పత్రములలో తప్పుగా నమోదయినది. ఈ దినము నుండి నా పేరు **పోతిరెడ్డి హరినాథ్ రెడ్డి** అని గుర్తించవలెను. అందులకు అనుగుణముగా దృవీకరణ పత్రములలో మార్చబడును.

బహిరంగ ప్రకటన

నా క్లయింట్లు అయిన (1) వి.శైలజ W/o వి.రవికుమార్ రెడ్డి, H.No:7-72-53, డోన్, కర్నూలు జిల్లా (2) సింగనేని రాఘవేంద్ర S/o యస్.పెద్ద బాలకృష్ణ, బి.సి. కాలనీ, ఊటకల్లు గ్రామము, గుత్తి, ఆర్.యస్. అనంతపురము జిల్లా అనువారల నుండి సరిఅయిన సూచనలు పొంది జారీ చేయు బహిరంగ హెచ్చరిక ప్రకటన ఏమనగా వీరిలో నా మొదట క్లయింటు అయిన వి.శైలజ కు ఊటకల్లు గ్రామము నందు సర్వే నెంబరు 28-2/1/1 నందు Ac 2.50 సెంట్లు భూమి కలదు. అలాగే రెండవ క్లయింటు అయిన సింగనేని రాఘవేంద్రకు సర్వే నెంబరు 11 నందు Ac 3.60 సెంట్ల భూమి కలదు. వీరిరువురు సదరు భూమి నందు బోర్లు వేసుకొని, మామిడితోట పెంచుచున్నారు. కాగా A.B. Infrasolutions Pvt. Ltd. D.No:1/119 - అయ్యప్ప స్వామి గుడి, ఇండస్ట్రియల్ ఏరియా, రెవిన్యూ వార్డు-1, గుత్తి, అనంతపురం అనువారలు పెద్దపూదిళ్ళ నుండి బేతాపల్లె వరకు 400K D/C కండక్టరు ట్రాన్స్‌మిషన్ వేయుటకు మొదట ఇసం భూమి నుండి Ac 1.50 సెంట్లు దాదాపు 90 మామిడి చెట్లు, రెండవ ఇసం భూమి నుండి దాదాపు Ac 1.00సెంట్లు 56 చెట్లు సదరు పని చేయుటకు స్వాధీనము చేసుకొంటామని తెలిపినారు అలాగే నష్టపరిహారము చెల్లిస్తామని చెప్పినారు. నా క్లయింట్లు, మరియు గ్రామములోని సుమారు 20 మంది రైతులు వారిని ఎవరిదగ్గరి నుండి పర్మిషన్ తీసుకొని వేయుచున్నారు. స్వాధీనము చేసుకున్న భూమికి ఎంత నష్టపరిహారము చెల్లిస్తున్నారని ప్రశ్నించగా వారు ప్రభుత్వము నుండి తీసుకున్న G.O కాపీలను గాని, ఎకరాకి ఎంత నష్టపరిహారము చెల్లిస్తున్నారన్న G.O ను గాని నా క్లయింట్లకు గాని ఇతర రైతులకు గాని, స్పష్టమైన వివరణలు ఇవ్వకుండా, వారికి G.O కాపీలను అందజేయకుండా ఏకపక్షంగా వ్యవహరించుచున్నారు.

కావున ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమేమనగా A.B. Infra Solution Pvt. Ltd వారు సదరు ట్రాన్స్‌మిషన్ వేయు సందర్భములో వారు ప్రభుత్వము నుండి అనుమతులు వివరములు రైతుల యొక్క నష్టపరిహారమునకు సంబంధించిన G.O లను రైతులకు, నా క్లయింట్లకు అందజేసి చట్టబద్ధంగా వ్యవహరించవలయునని తెలియజేయడమైనది. ఇందుకు విరుద్ధంగా వ్యవహరించినచో సదరు సంస్థవారు నా క్లయింట్లు తీసుకొను సివిల్, క్రిమినల్ చర్యయలకు బాధ్యులగుదురని తెలియజేయడమైనది.

V.SANJEEVA REDDY, B.Sc, LLB (Spl), Advocate,
Flat No. 504;, Datta Sai Residency,
Opp: St.Joseph College, Sunkesula Road,
S.B.I Colony, Kurnool. Cell : 94400 47457.

(c) eenadu

అనంతపురం

●అనంతపురం ●రాప్తాడు

కాయగూరల ధరలు

అరవిందనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: (అనంతపురం పాతూరు మార్కెట్లో ధరలు కిలో రూ.లలో) టమాటాలు 20, రెండోరకం 10, ఉల్లిగడ్డలు 35, రెండోరకం 25, బంగాళాదుంపలు 25, మిరపకాయలు 50, రెండోరకం 40, బెండకాయలు 25, వంకాయలు 25, ముల్లంగి 20, బీట్‌రూట్ 40, బీరకాయలు 40, కాకరకాయలు 40, చౌళేకాయలు 25, క్యాప్సికమ్ 35, చిక్కుడుకాయలు 25, అనపకాయలు 40, క్యారెట్ 30, బీన్స్ 40, క్యాబేజీ 40, మునగకాయలు 120, నిమ్మకాయలు (వంద)350, అల్లం 80.

తెరపై ఈనాడు

అనంతపురం(కమలానగర్), న్యూస్‌టుడే: గౌతమి : **సన్ ఆఫ్**, నీలిమ: **ఉత్తుత్త హీరోలు**, శాంతి : **విష్ణు వినయం**, సుధా : **మన శంకర వరప్రసాద్.**

ఆలయ పునర్నిర్మాణానికి విరాళం

అనంత సాంస్కృతికం: మొదటి రోడ్డు కాశీ విశ్వేశ్వర, కోదండరామాలయ పునర్నిర్మాణానికి గురువారం పలువురు దాతలు రూ.2,61,812 విలువజేసే చెక్కులను విరాళమందించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ అమిలినేని నరేంద్రచౌదరి, ఈవో నాగేంద్రుడు తెలిపిన మేరకు నవయుగ లాడ్జి నారాయణరెడ్డి (రూ.1,01,116), ఎంగలశెట్టి లక్ష్మీనారాయణ (రూ.50,116), నగర మేయర్ వశీం (రూ. 25,116), సుగుణాకర్ (రూ.15,116), రెండో విడతగా మేధారెడ్డి మోక్షరెడ్డి (రూ.35,116), రెండో విడతగా అర్చనబాబు (రూ.25వేలు), నాగరేవంత్ (రూ.5,116), మట్టం రామసుబ్బయ్య (రూ.5,116) విరాళం అందించారని తెలిపారు. ఛైర్మన్, ఈవోలతో పాటు కమిటీ సభ్యులు, దేవాదాయశాఖ పరమేశ్వర, నవీన్‌లు పాల్గొన్నారు.

నగరవాసి.. ప్రమాదంతో దోస్తీ

డ్రైనేజీల నిర్వహణపై కొరవడిన పర్యవేక్షణ

అనంతపురం(అశోక్‌నగర్), న్యూస్‌టుడే: కొద్దిపాటి శ్రద్ధ చూపితే చాలు సమస్య తీరుతుంది. నగరపాలక ఇంజినీరింగ్ విభాగం అధికారులు ఆమాత్రం చొరవ చూపడం లేదు. దీంతో డ్రైనేజీలు నోర్లు తెరుస్తున్నాయి. నగరంలోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు ప్రమాదకరంగా మారాయి. రోడ్డుకు అడ్డంగా కాలువలు ఉండటంతో వాహనదారులు ఏమాత్రం అజాగ్రత్తగా వెళ్లినా డ్రైనేజీలోకి పడిపోవాల్సిన పరిస్థితి. నగరంలోని ఒక్కో ప్రాంతంలో ఒక్కో తరహా సమస్య ఉండటంతో ఇబ్బందులు తప్పడం లేదు.

విభాగినులతో మమ

నిత్యం రద్దీగా ఉండే ప్రదేశం. ఎదురెదురుగా వాహనాలు వస్తే వెళ్లడానికి ఇబ్బందిగా ఉంటుంది. కాస్త చొరవ చూపితే సమస్య తీరిపోయే అవకాశం ఉన్నా వదిలేశారు. విభాగినులను అడ్డంగా ఉంచి ప్రజలను ముప్పతిప్పలు పెడుతున్నారు. నగరంలోని తెలుగుతల్లి విగ్రహం నుంచి ప్రభుత్వ వైద్య కళాశాల మీదుగా సాయినగర్ ప్రధాన రోడ్డులోకి వెళ్లే మార్గంలో మురుగు కాలువ ఛాంబర్ వద్ద విభాగినులు అడ్డంగా ఉంచారు.

ఎగుడుదిగుడుగా సిమెంటు పలకలు

నగరంలోని ఖాజానగర్‌లో మురుగు కాలువ ఏళ్ల తరబడి రోడ్డుకు సమాంతరంగా ఉంది. కనీసం సిమెంటు పలకలు అడ్డంగా లేకపోవడంతో కాలువ ఉందన్న విషయం గుర్తించలేని పరిస్థితి. రోడ్డులో ఉన్న సిమెంటు పలకలు ఎగుడుదిగుడుగా ఉన్నాయి. ఆర్టీసీ బస్టాండ్ నుంచి ఖాజానగర్ మొదటి క్రాస్ గౌరీ సినిమా థియేటర్‌కు వెళ్లే మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. సినిమాహాళ్లు, ఆసుపత్రులు, కళాశాలలు ఉండటంతో రాకపోకలు ఎక్కువగా ఉంటాయి. కాలువలో ఏదైనా అడ్డం పడితే దుర్వాసన భరించలేని పరిస్థితి.

మార్చి 21లోగా డంపింగ్ యార్డులో బయోమైనింగ్ పూర్తి

అనంత నగరపాలక, న్యూస్‌టుడే: నగర శివారులోని డంపింగ్ యార్డులో మార్చి 21లోగా చెత్తను బయోమైనింగ్ విధానంలో పూర్తి చేయాలని కమిషనర్ జశ్వంత్‌రావు యంత్రాంగాన్ని ఆదేశించారు. గురువారం ఆయన డంపింగ్ యార్డును పరిశీలించారు. అక్కడ జరుగుతున్న పనులను పర్యవేక్షించారు. నగరం నుంచి తీసుకొచ్చే చెత్తను ప్రత్యేకంగా వేరు చేయాలన్నారు. ఈఈ షాకీర్ హుస్సేన్, డీఈ నరసింహులు, ప్రజారోగ్య విభాగం డీఈ జ్యోతి, ఏఈ హరీష్ పాల్గొన్నారు. నగరంలోని సుభాష్ రోడ్డు, గడియార స్తంభం, రైల్వేస్టేషన్ రోడ్డు, గుత్తి రోడ్డు, జేఎన్‌టీయూ రోడ్డు, ఆర్టీఓ కార్యాలయం రోడ్డు, హౌసింగ్ బోర్డు, రామ్‌నగర్ తదితర ప్రాంతాల్లో పారిశుద్ధ్యం పనులను కమిషనర్ పరిశీలించారు.

డంపింగ్ యార్డును పరిశీలిస్తున్న కమిషనర్ తదితరులు

మద్యం మత్తులో పోలీస్ వాహనంపై దాడి

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: పాతూరులోని రాణీనగర్ సమీపంలో బ్రహ్మంగారి ఆలయం వద్ద మద్యం మత్తులో ఓ యువకుడు బుధవారం రాత్రి హల్‌చల్ చేశాడు. ఏకంగా పోలీస్ వాహనంపై రాయి విసిరి అద్దం పగులగొట్టాడు. వివరాల మేరకు రాణీనగర్‌కు చెందిన మౌలా బాబా పూటుగా మద్యం తాగి ఇంట్లో గొడవపడ్డాడు. అదే సమయంలో రోడ్డుపైకొచ్చి పార్క్ చేసిన ద్విచక్ర వాహనాలను కిందపడేశాడు. బ్రహ్మం గారి గుడివద్దకు చేరుకొని అక్కడి తోపుడు బండ్ల వ్యాపారులతో దురుసుగా ప్రవర్తించి వాగ్వాదానికి దిగాడు. ద్విచక్ర వాహనంపై వెళ్తున్న ఓ యువతిని అడ్డుకుని పిడిగుద్దులు కురిపించాడు. అటుగా వెళ్తున్న వన్‌టౌన్ పోలీసులు గమనించి అడ్డుకోవడానికి ప్రయత్నించగా వారిపై కూడా దాడికి యత్నించాడు. ఈ క్రమంలో మందుబాబు పోలీసులను ఏ మాత్రం లెక్కచేయక వారి రక్షణ వాహనంపై రాయితో దాడి చేసి అద్దాలను పగులగొట్టాడు. అనంతరం అతడిని పోలీసులు అదుపులోకి తీసుకొని స్టేషన్‌కు తరలించారు.

జేఎన్‌టీయూ పూర్వవిద్యార్థికి అభినందనలు

సురేష్‌కుమార్‌తో ప్రిన్సిపల్ చెన్నారెడ్డి

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకు చెందిన పూర్వవిద్యార్థి సురేష్‌కుమార్ ఇటీవల విడుదలైన గ్రూప్-1 ఫలితాల్లో డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం సాధించారు. ప్రిన్సిపల్ చెన్నారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్ ఆయనను గురువారం అభినందించారు. మదనపల్లెకు చెందిన విద్యార్థి నిరుపేద కుటుంబం నుంచి జేఎన్‌టీయూలో అభ్యసించి, ఉన్నత ఉద్యోగం సాధించడం అభినందనీయమన్నారు.

దేవాలయాల అభివృద్ధికి నిధులివ్వండి

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: రాప్తాడు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాల అనంతరం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరు మండలం పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ.14.20 కోట్లు, పండమేటి వెంకటరమణస్వామి దేవాలయం గాలిగోపురం, ఇతర అభివృద్ధి పనులకు రూ.5.86 కోట్లు, నసనకోట శివాలయం, వెంకటాపురంలో పెద్దమ్మగుడి, గంగంపల్లి తండాలో మారెమ్మగుడి, సీకేపల్లి మండలం నాగసముద్రం శివాలయం, ఆత్మకూరు మండలం తలుపూరు పెద్దమ్మవారి దేవాలయాల నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమలదొడ్డిలో అశ్వర్థనారాయణస్వామి ఆలయం మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు.

సభ్యత్వ నమోదును ప్రారంభిస్తున్న టీసీ వరుణ్, భవానీ రవికుమార్

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

తపోవనం (అనంత గ్రామీణం): జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ఆర్ట్స్ కళాశాల ఎదురుగా ప్రారంభమైంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సభ్యత్వ నమోదును ఆయా నియోజకవర్గాల్లో ప్రారంభించారు. నగరంలో జనసేన మహిళలు ప్రత్యేక శిబిరం ఏర్పాటు చేసి సభ్యత్వాలను నమోదు చేశారు. అహుడా ఛైర్మన్ వరుణ్, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ భవానీ రవికుమార్‌లు తొలి సభ్యత్వాలను అందజేశారు. తొలిరోజు యువత, కార్మిక వర్గాలు, పార్టీ కార్యకర్తలు స్వచ్ఛందంగా సభ్యత్వాలను స్వీకరించారు. వరుణ్, భవానీ రవికుమార్‌లు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో జనసేన సభ్యత్వాలను భారీగా అందించాలని పిలుపునిచ్చారు. ఈశ్వరయ్య, విజయ్‌కుమార్, సంజీవరెడ్డి, బాబురావు, వెంకటేష్, మురళీ సంపత్‌లు పాల్గొన్నారు.

మేయర్ వ్యాఖ్యలపై తెదేపా నేతల ఆగ్రహం

రాంనగర్(అనంతపురం), న్యూస్‌టుడే: నగర మేయర్ వసీం చేసిన వ్యాఖ్యలపై తెదేపా నాయకులు స్పందించారు. గురువారం అనంతపురం అర్బన్ తెదేపా కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ కార్పొరేటర్ సరిపూటి రమణ మాట్లాడారు. వైకాపా జిల్లా అధ్యక్షుడు అనంత వెంకట్రామిరెడ్డి దర్శకత్వంలో మేయర్ వసీం కూటమి నాయకులపై లేనిపోనివి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. గడిచిన 20 నెలల్లో మేయర్ ప్రజాసమస్యలు పట్టించుకోకుండా గాలికొదిలేశారని ఆరోపించారు. టౌన్‌ప్లానింగ్‌లో అవినీతి జరిగిందని ఆరోపణలు చేయడం మాని ఆధారాలతో నిరూపించాలని సవాల్ విసిరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలీ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులతో ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి

జేఎన్‌టీయూ: ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు తమ వర్క్‌షాప్ వద్ద ప్రవేశద్వారం ఏర్పాటు చేశారు. మెకానికల్ విభాగం విద్యార్థులు యుగంధర్, శేఖర్, శ్రీనివాసులు, దిలీప్‌కుమార్, రామకృష్ణ తమ ప్రాజెక్టులో భాగంగా ఆకర్షణీయమైన ఆర్చ్‌ను తయారు చేశారు. ఐలవ్ జీపీటీ అనే సెల్ఫీ పాయింట్‌ను రూపొందించారు. విద్యార్థులను పిన్సిపల్ జయచంద్రారెడ్డి అభినందించారు.

భౌ అంటాం.. భయం పుట్టిస్తాం

నగరంలోని కొన్ని ప్రాంతాల్లో సాయంత్రం 7 దాటిన తర్వాత కాలనీల్లోకి రావాలంటేనే వాహనదారులు భయాందోళన చెందుతున్నారు. రెండో రోడ్డులో ఇలా శునకాలు గుంపులుగా తిరుగుతూ చోదకులకు దడ పుట్టిస్తున్నాయి. దాడులు చేస్తూ గాయపరుస్తున్నాయి. వాహనదారులు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా మీద పడి కరిచేస్తున్నాయి. కుక్కల తరలింపునకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కమలానగర్**

విద్యుత్తు నియంత్రిక మార్చరూ?

నగరంలోని మారుతీనగర్ ఎక్స్‌టెన్షన్ ప్రధాన రహదారిలో ఏర్పాటు చేసిన విద్యుత్తు నియంత్రిక రాకపోకలకు ఇబ్బందిగా మారింది. స్థానికంగా రెండు ప్రైవేట్ పాఠశాలలు ఉండటంతో విద్యార్థులు సైకిళ్లపై పాఠశాలలకు వెళ్లే సమయంలో ప్రమాదం జరిగే అవకాశం ఉందని వారి తల్లిదండ్రులు వాపోతున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి విద్యుత్తు నియంత్రిక మార్చేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, రుద్రంపేట**

1న బాలు శత గళార్చన

అనంత సాంస్కృతికం: ఎస్పీ బాలు అనంత కళాసమితి ఆధ్వర్యంలో అనంత్‌నాగ్ సంగీత్ స్వర్గ్ కల్చరల్ అసోసియేషన్ సహకారంతో లలిత కళా పరిషత్‌లో మార్చి 1న వందమంది గాయకులతో 12గంటలసేపు 'బాలు శత గళార్చన' జరుగుతుందని అనంత కళాసమితి ఆహ్వాన కమిటీ తెలిపింది. సమితి కార్యదర్శి గుంతకల్లు రాము, ఉపాధ్యక్షులు మాయకుంట్ల ఓబుళదాసు, కన్వీనర్ బాలమురళి ఆ మేరకు తెలిపారు. ఎస్పీ బాలు కాంస్య విగ్రహ స్థాపన, కళాక్షేత్ర నిర్మాణ నిర్వహణలో భాగంగా తొలి ప్రయత్నంగా నిర్వహిస్తున్న శత గళార్చనలో సినీ దర్శకుడు మాధవపెద్ది సురేశ్, దూరదర్శన్ వ్యాఖ్యాత విజయదుర్గ విశిష్ట అతిథులుగా హాజరవుతున్నారని చెప్పారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

రాప్తాడు, న్యూస్‌టుడే: మండలంలోని పుల్లలరేవు గ్రామంలో రూ.50 లక్షలతో సీసీ రోడ్లకు మండల తెదేపా ఇన్‌ఛార్జి ధర్మవరపు మురళి గురువారం భూమిపూజ చేశారు. ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో తీవ్ర నిర్లక్ష్యానికి గురైన రోడ్ల నిర్మాణ పనులు ఇప్పుడు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఎమ్మెల్యే పరిటాల సునీత ప్రత్యేక చొరవతో రోడ్డు నిర్మాణ పనులను పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. సాయినాథ్, కన్వీనర్, కార్యదర్శి, మండల అధికారులు పాల్గొన్నారు.

భూమిపూజ చేస్తున్న తెదేపా నాయకులు

మార్కెట్ సుంకం వసూళ్లకు వేలం వాయిదా

అనంత నగరపాలక: పాతూరు మార్కెట్‌తో పాటు నగరంలోని పలు ప్రాంతాల్లో సుంకం వసూళ్లకు నిర్వహించిన వేలం మరోసారి వాయిదా పడింది. గురువారం నగరపాలక రెవెన్యూ విభాగంలో వేలం నిర్వహించగా గుత్తేదారులు ఎవరూ పాల్గొనలేదు. మరోసారి మార్చి 5న వేలం నిర్వహించాలని నిర్ణయించినట్లు కమిషనర్ జశ్వంత్‌రావు తెలిపారు. వేలంలో పాల్గొనాలనుకునే వారు నగరపాలకలోని రెవెన్యూ విభాగంలో సంప్రదించి వివరాలు పొందవచ్చని చెప్పారు.

'పది పరీక్షల విధులు సవరించాలి'

అనంతపురం విద్య: పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు ఇన్విజిలేషన్ ఆటోమేషన్ విధానం వల్ల నెలకొన్న గందరగోళ పరిస్థితులు సవరించాలని ఏపీటీఎఫ్-1938 నాయకులు డిమాండ్ చేశారు. విద్యాశాఖ సహాయసంచాలకులు మునీర్‌ఖాన్‌కు గురువారం ఏపీటీఎఫ్ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఆటోమేషన్ విధానం కాకుండా పరిపాలన వికేంద్రీకరణ జరుగుతుందన్నారు. సీఎస్, డీఓలను 50 కి.మీ దూరంలో నియమించారని చెప్పారు. శ్రీనివాసరెడ్డి, శ్రీనివాసనాయక్, మహమ్మద్ రఫి, రవీంద్ర, పోతులయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యాశాఖ ఏడీకి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

తండ్రి స్ఫూర్తి.. తనయుడి ఖ్యాతి

బాల్ బ్యాడ్మింటన్ పోటీల్లో రాణింపు

రాప్తాడు, న్యూస్‌టుడే: తండ్రి స్ఫూర్తితో తనయుడు క్రీడల్లో రాణిస్తున్నాడు. గ్రామీణస్థాయి నుంచి అంతర్జాతీయ స్థాయికి ఎదిగి పలువురికి ఆదర్శంగా నిలిచాడు. మండలంలోని బండమీదపల్లికి చెందిన వెంకటేషులు అంతర్జాతీయ ఇండోనేసియా బాల్‌బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్ పోటీల్లో ఫిబ్రవరి నెలలో భారత జట్టు తరపున పాల్గొని బంగారు పతకం సాధించాడు.

నేపథ్యం: రాప్తాడు మండలం బండమీదపల్లి గ్రామానికి చెందిన వెంకటరాముడు వ్యవసాయ కుటుంబానికి చెందిన వాడు. ఆయనకు క్రీడలపై మక్కువ ఉండేది. అప్పట్లో బాల్‌బ్యాడ్మింటన్ తరపున నిర్వహించే పోటీల్లో పాల్గొని ఆడేవాడు. తన కుమారుడు వెంకటేషులు క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రోత్సహించాడు. తండ్రి ఆటను చూస్తూ పెరిగిన అతను 6వ తరగతి నుంచే క్రీడలపై మక్కువ పెంచుకున్నాడు. నిత్యం సాధన చేస్తూ పలు పోటీల్లో పాల్గొని జాతీయ, అంతర్జాతీయస్థాయిలో ముఖ్యపాత్ర పోషిస్తూ రాణిస్తున్నాడు.

సాధించినవి ఇవే:
- 2022 బాల్ బ్యాడ్మింటన్‌లో జాతీయస్థాయిలో పాల్గొని మూడవ స్థానంలో నిలిచి కాంస్యం అందుకున్నాడు.
- 2026 ఫిబ్రవరిలో అంతర్జాతీయ ఇండోనేసియా బాల్‌బ్యాడ్మింటన్ టెస్ట్ సిరీస్ 3-0తో ఇండోనేసియాను ఓడించి స్వర్ణం సాధించాడు.

దేశానికి మంచి పేరు తీసుకొస్తా

అంతర్జాతీయస్థాయిలో భారత్ తరపున పాల్గొని మరిన్ని విజయాలు సాధించి మంచి పేరు తీసుకొస్తా. అదే లక్ష్యంతో సాధన చేస్తూ ముందుకు వెళ్తున్నా. **- వెంకటేషులు**

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

మురుగా.. గంగ.. గరళంగా!

నాటి రాచవీడు పుట్టిందే ఈ పవిత్ర నదీ తీరంలో... రాయచోటి పట్టణంగా ఎదిగినా నేటికీ ఆ నీరే తాగేందుకు ఆధారం.. మాండవ్య మహాముని అడుగులతో పునీతమైన నదీ తీరం నేడు కాలుష్య కాసారంగా మారింది. ఊళ్లో మురుగంతా నదిలోకి మళ్లించడంతో తాగునీటి ఫిల్టర్లలో చేరి మంచి నీటి పథకాల్లో రంగు, రుచి మారిన నీరొస్తున్నాయి. శుద్ధి చేయకుండా వదలడం ఒక ఎత్తైతే, తాగునీటి పథకాలన్నీ మురుగు కాసారం చుట్టూ ఉండటంతో దేవుడా.. ఈ నీటిని తాగేదెలాగని వాపోతున్నారు. మురుగుతో నిండిన నదిని చిత్రంలో చూడవచ్చు.

- న్యూస్‌టుడే, రాయచోటి

వడ్డీ మీద వడ్డీ.. విరుగుతోంది నడ్డి

ఇటీవల జరిగిన ఉదంతాలివి

- మదనపల్లెకు చెందిన ఓ హిజ్రా పట్టణంలోని ఓ వడ్డీ వ్యాపారికి డబ్బులిచ్చింది. అతను ఆమెకు తిరిగి ఇవ్వకుండా వేధింపులకు గురి చేయడంతో పాటు దాడులు చేయించాడు. దీంతో తనకు ప్రాణహాని ఉందని ఆమె అతని ఇంటి ముందు ఆందోళన చేపట్టింది. ఇప్పటికీ ఆ వివాదం తెగలేదు.
- మదనపల్లెలోని బసినికొండకు చెందిన శ్రీధర్‌బాబు కుటుంబ అవసరాల నిమిత్తం రూ.10 లక్షల వరకు అప్పులు చేశాడు. సకాలంలో చెల్లించకపోవడంతో అప్పుల వారి వేధింపులు ఎక్కువయ్యాయి. దీంతో ఆత్మహత్యకు యత్నించాడు. వేలూరులో చికిత్స పొందుతూ ఇటీవల మృతి చెందాడు.
- నీరుగట్టువారిపల్లెలో చేనేత కార్మికులు వేల సంఖ్యలో ఉపాధి పొందుతున్నారు. వీరు తమ కుటుంబ అవసరాల కోసం అధిక వడ్డీలకు డబ్బు తీసుకుని వడ్డీ వ్యాపారుల వేధింపులు తాళలేక ఊరు వదిలేసి వెళ్లి పోయిన ఘటనలు అనేకం ఉన్నాయి. వారిని వెంటాడుతూ దాడులకు పాల్పడుతున్నారు.
- మదనపల్లెకు చెందిన గంగాధర్ వడ్డీలకు డబ్బు ఇస్తాడు. తిరిగి డబ్బు ఇవ్వని వారి ఇంటికి వెళ్లి వారిపై దౌర్జన్యం చేసేవాడు. దీంతో పాటు మహిళలకు డబ్బులిస్తే వారిని శారీరకంగా, మానసికంగా వేధించేవాడు. మహిళల అసభ్య చిత్రాలను తన చరవాణిలో ఉంచుకుని రాక్షసానందం పొందేవాడు. వీటిని చూసిన అతని భార్య వనిత స్నేహితులతో కలిసి భర్తనే చంపించింది. ప్రస్తుతం ఆమె జైలు శిక్ష అనుభవిస్తోంది. జిల్లా కేంద్రంలో ఇలాంటి ఉదంతాలెన్నో...

వడ్డీ వ్యాపారి ఇంటి ముందు ఆందోళన చేస్తున్న బాధితులు

మదనపల్లెలో వడ్డీ వ్యాపారుల ఆగడాలు మితిమీరిపోతున్నాయి... అధిక వడ్డీలకు డబ్బులిచ్చి ఆ డబ్బు చెల్లించకుంటే వారిపై దాడులు చేయడం, వేధింపులకు గురి చేసి ఆత్మహత్యలకు ప్రేరేపించడం చేస్తున్నారు. వడ్డీ వ్యాపారుల కబంధ హస్తాల నుంచి బయట పడలేక, వేధింపులు తాళలేక కొందరు ఊళ్లు వదలేసి వెళ్లాల్సిన పరిస్థితి. మరి కొందరు పోలీసులను ఆశ్రయిస్తున్నారు. కొందరైతే అవమానాలు తట్టుకోలేక బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. జిల్లాలో ఎక్కువగా మదనపల్లెలోనే ఇలాంటి ఘటనలు చోటు చేసుకుంటున్నాయి.

- న్యూస్‌టుడే, మదనపల్లె నేరవార్తలు

ఆత్మహత్య చేసుకున్న రాజేంద్ర ప్రసాద్ (పాతచిత్రం)

- మదనపల్లెకు చెందిన రాజేంద్రప్రసాద్ రియల్ ఎస్టేట్ వ్యాపారి. ఇతను పలువురి వద్ద వడ్డీకి డబ్బు తీసుకున్నాడు. వ్యాపారం కుంటుపడటంతో ఆ వడ్డీలకు చక్ర వడ్డీలు, బారువడ్డీలు తడిసిమోపడయ్యాయి. సకాలంలో డబ్బు చెల్లించలేక పోయాడు. వడ్డీ వ్యాపారుల వేధింపులకు గురి చేయడంతో తన కార్యాలయంలో ఉరికి వేలాడారు.

వడ్డీ వ్యాపారులకు పేదలే ఆదాయ వనరు.. అలాంటి వారినే ఎంచుకుని మరీ అప్పులు ఇస్తారు. డబ్బు సకాలంలో చెల్లించని మగవారిపై దాడులు చేయడం, బెదిరించడం దీనికోసం ప్రత్యేకంగా రౌడీ గ్యాంగులను నడపడం చేస్తున్నారు. అదే ఆడవారైతే మానసికంగా, శారీరకంగా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ఇలాంటి సంఘటనలు జిల్లా కేంద్రమైన మదనపల్లెలో సర్వసాధారణమయ్యాయి. అధికారులు స్పందించి వడ్డీ వ్యాపారులను నియంత్రించకుంటే నేరాలు పెరిగే అవకాశం ఉందని అధికారులు అంటున్నారు.

ఫిర్యాదులపై స్పందిస్తున్నాం

ప్రజలు అధిక వడ్డీలకు డబ్బు తీసుకుని ఇబ్బందులు పడవద్దు. వడ్డీ వ్యాపారులు ఎవరినైనా వేధింపులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. ఇలాంటి వారిపై ఫిర్యాదులు వస్తున్నాయి. వాటిపై స్పందించి హెచ్చరిస్తున్నాం. త్వరలోనే అధిక వడ్డీలతో వేధించే వారిని గుర్తించి కౌన్సెలింగ్ ఇస్తాం. ఇది వరకు మదనపల్లెలో పలు కేసులు నమోదు చేశాం. వడ్డీ వ్యాపారులు వేధింపులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తే కేసులు నమోదు చేస్తాం.

- వెంకటాద్రి, అదనపు ఎస్పీ, మదనపల్లె

ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ రేపు

జిల్లాకు రూ.82.03 కోట్ల విడుదల

చిన్నమండెం, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ ఈ నెల 28న శనివారం పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ నాగేశ్వరరావు, డీపీఎం ధర్మరాజు తెలిపారు. ఆదివారం సెలవు కావడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకొన్నట్లు వివరించారు. జిల్లాలోని 25 మండలాలు, మూడు పురపాలక పరిధిలోని 1,89,020 పింఛన్లకు గాను రూ.82.03 కోట్ల నిధులు విడుదలైనట్లు వివరించారు. ఉదయం ఏడు గంటల నుంచే స్వర్ణ వార్డు, స్వర్ణ గ్రామ సిబ్బంది ఇంటి దగ్గరకే వెళ్లి లబ్ధిదారులకు పింఛను సొమ్ము అందజేస్తారన్నారు. శనివారం తీసుకోలేని వారికి మార్చి నెల 2న సోమవారం పంపిణీ చేస్తారన్నారు.

సింహ వాహనంపై దేవదేవుడు



పుంగనూరు, న్యూస్‌టుడే: బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్థానిక కల్యాణ వెంకటరమణస్వామివారు మూడో రోజైన గురువారం ఉదయం సింహవాహనంపై, రాత్రి ముత్యపు పందిరి వాహనంపై ఊరేగారు. ఈ సందర్భంగా పురవీధుల్లో కోలాటం, చెక్కభజనలు, కీర్తనలు, వాయిద్యాలతో ఊరేగింపు సాగింది. యోగానరసింహస్వామి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ఇన్‌స్పెక్టరు కృష్ణమూర్తి, అర్చకులు, తితిదే సిబ్బంది పాల్గొన్నారు.

పాల కేంద్రాల్లో ఆకస్మిక తనిఖీ

డెయిరీలో తనిఖీలు చేస్తున్న అధికారుల బృందం

మదనపల్లె అర్బన్, రాయచోటి, న్యూస్‌టుడే: జిల్లాలోని 163 పాల కేంద్రాలను పశుసంవర్ధకశాఖకు చెందిన 131 మంది యంత్రాంగం బుధ, గురువారాల్లో తనిఖీ చేసినట్లు పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డాక్టర్ గుణశేఖర్‌పిళ్లై తెలిపారు. పాల కల్తీపై రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పాల సేకరణతో పాటు విక్రయ కేంద్రాల్లో తనిఖీ చేశామన్నారు. పాల విక్రయ కేంద్రాల్లో ఎక్కడా కల్తీ జరగలేదని తేలిందన్నారు. లాక్టోమీటర్ ద్వారా పాల నాణ్యతను జిల్లాలోని అన్ని కేంద్రాల్లో పరిశీలించామని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో జిల్లాలోని వైద్యులతో పాటు సహాయ సంచాలకులు కల్యాణ్, రోహిణి, వెంకటమునినాయుడు, సుమిత్ర, విశ్వేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కర్బూజ తోటను తొలగిస్తున్న కూలీలు

దోస.. తెగుళ్లతో గోస

జిల్లాలోని దోస, కర్బూజ రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈసారి కూడా వాతావరణ పరిస్థితుల కారణంగా పంట దిగుబడులు రాకపోగా వైరస్ తెగుళ్లతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. దీంతో పాటు ధరలు కూడా పతనం కావడంతో లబోదిబోమంటున్నారు. ఉన్నతాధికారులు స్పందించి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలని కోరుతున్నారు. గూడుపల్లికి చెందిన విశ్వనాథ్‌రెడ్డి రెండెకరాల్లో వేసిన దోస, ములకలచెరువుకు చెందిన రైతు గోవిందు మూడెకరాల్లో కర్బూజ పంటను గురువారం తొలగించారు. ఆ చిత్రమే ఇది.

- న్యూస్‌టుడే, ములకలచెరువు

ఆసనం.. ఆరోగ్య శాసనం

▶ చిన్నారులు యోగాలో దిట్టలు
▶ బాల్యంలోనే శిక్షణతో ప్రావీణ్యం

పాఠశాల స్థాయిలోనే విద్యార్థులు ఆసక్తి ఉన్న రంగాల్లో రాణిస్తే వారి భవిష్యత్తు బాగుంటుంది. తమ ప్రత్యేకతను చాటుకోవడానికి అవకాశం ఉంటుంది. శరీరానికి, మనసుకు ఆహ్లాదాన్ని అందించడంతో పాటు ఆరోగ్యం, ఆనందంగా ఉంచే యోగా సాధనపై బాల్యం నుంచే దృష్టి సారించారు. ఆసనాలు వేయడంలో చేసిన సాధన వారిని మిగతా వారికంటే ప్రత్యేకంగా నిలిపింది. ఆసనం ఆరోగ్య శాసనంగా నిలవడంతో పాటు వివిధ ప్రదర్శనలతో బహుమతులు, ప్రశంసలను కూడా తెచ్చిపెట్టింది.

న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

యోగా శిక్షణకు హాజరైన విద్యార్థినులు

పీలేరు ఏపీఆర్ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థినులు ప్రిన్సిపల్ లోకేశ్వరి ప్రోత్సాహం, పీఈటీ సమీనా మార్గదర్శకంలో రోజూ యోగా తరగతులకు హాజరయ్యారు. విభిన్న రీతిలో యోగాసనాలు సాధన చేస్తూ జిల్లాస్థాయి పోటీల్లో విజేతలుగా నిలిచారు. రాష్ట్ర స్థాయి యోగా పోటీలకు ప్రాతినిధ్యం వహించాలనే లక్ష్యంతో ముందడుగు వేస్తున్నారు.

అలవోకగా ఆసనాలు

యోగాలో 10 రకాల ఆసనాలు అలవోకగా వేస్తాను. సాధన వల్లనే ఇదంతా సాధ్యమైంది. యోగాసనాలతో రోజంతా ఉత్సాహంగా ఉల్లాసంగా ఉంటుంది. ఆరోగ్యమే కాదు విద్యార్థులకు జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది. చలాకీగా ఉంటారు. - సంజన

ఏకాగ్రతకు మార్గం

క్రమం తప్పకుండా యోగా, ధ్యానం చేయడం, ఆసనాలు వేయడం ద్వారా శరీరం తేలికగా అనిపిస్తోంది. తరగతి గదిలో ఉపాధ్యాయులు చెప్పిన పాఠ్యాంశాలపై ఏకాగ్రత పెరుగుతోంది. సులువుగా అర్థం అవుతోంది. మిగతా వారికంటే అన్ని విషయాల్లో మిమ్మల్ని ప్రత్యేకంగా నిలుపుతుంది. - దేవిశ్రీ

జీర్ణక్రియ మెరుగు



రోజూ ఆసనాలు వేయడం ద్వారా జీర్ణక్రియ సక్రమంగా జరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. కండరాలు దృఢంగా మారడానికి ఉపయోగపడుతుంది. శరీరానికి శక్తి ఇచ్చినట్లు ఉంటుంది. ఆందోళన తగ్గి మెదడు ప్రశాంతంగా ఉంటుంది. - శ్రావణి

రోగ నిరోధక శక్తి

క్రమం తప్పకుండా యోగా సాధన చేస్తున్నాం. సూర్య నమస్కారాలు, త్రికోణాసనం, సేతు బంధాసనం, శవాసనం తదితర ఆసనాల్లో మెలకువలు తెలుసుకున్నా. గురుకులంలో ప్రత్యేకంగా వీటిపై శిక్షణ ఇవ్వడం ద్వారానే మేము నేర్చుకునే అవకాశం లభించింది. - మధువిత

నాటి చదువులవారిపల్లే నేటి సదుం

మీకు తెలుసా

పెద్దతిప్పసముద్రం మండలంలోని టి.సదుం గ్రామానికో ప్రత్యేకత ఉంది. పాపఘ్ని నదీ తీర ప్రాంతం కావడంతో అక్కడే కుషావతి, పెద్దేరుల కలయికతో త్రివేణి సంగమ ప్రాంతంగా పేరొందింది. పూర్వం ఇక్కడ మునులు ఓ విద్యాపీఠాన్ని నెలకొల్పడంతో విద్యాభ్యాసానికి అనేక మంది ఇక్కడికి వచ్చే వారు. విద్యార్థులకు ఉచితంగా పాలు, పెరుగు, నెయ్యి సరఫరా చేస్తూ గ్రామాన్ని చదువులవారిపల్లి అని పిలిచే వారట. ఆ పేరు కాలక్రమంలో చదుముగానూ.. తుమ్మరకుంట సమీపంలో ఉండటంతో టీ.సదుంగానూ నామాంతరం చెందినట్లు గ్రామ పెద్దలు చెబుతారు. జమదగ్ని మహర్షి సంగమేశ్వర ఆలయంతో పాటు మరో నాలుగు శివాలయాలను ఇక్కడ నిర్మించారట. వాటిలో కొన్ని శిథిలం కాగా సంగమేశ్వరాలయం నేటికీ సత్య ప్రమాణాలకు వేదికగా నిత్య పూజలతో అలరారుతోంది.

- న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు

పండుకు తొడుగు.. లాభాల గొడుగు

☛ తెగుళ్లు రాకుండా రక్షణ కవచం
☛ నాణ్యత దెబ్బ తినకుండా 'కవర్'

పీలేరు గ్రామీణ, చిన్నమండెం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవడానికి అన్ని చర్యలు చేపడుతోంది. ఈ ఏడాదిలో మామిడిలో ముందుగానే అధికంగా పూత పూసింది. పూత, పిందె దశలో అవి రాలిపోకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సదస్సులు నిర్వహించి రైతులను చైతన్యపరచడానికి ఉపక్రమించింది. జిల్లాలో 37 వేల హెక్టార్లలో మామిడి తోటలు సాగులో ఉన్నాయి. దీంతో వీరందరికీ రాయితీపై అందజేయడానికి 5.50 కోట్ల కవర్లు సిద్ధం చేశారు. ఒక్కో కవరు ధర రూ.2 కాగా రైతులకు 50 శాతం రాయితీపై అందజేస్తున్నారు. సాధారణంగా మామిడి టన్ను ధర రూ.30 వేలు నుంచి రూ.35 వేలు పలుకుతోంది. ఇదే కవర్లు కట్టిన బేనిషా, హిమాంపసంద్, మల్లిక, ఖాదర్ తదితర కాయలకు రూ.60 వేలు నుంచి రూ.70 వేలు ధర పలికే అవకాశం ఉంటోంది.

పీలేరులో మామిడి కాయలకు కవర్లు కడుతున్న కూలీలు

రైతులకు ప్రయోజనాలివి

- కవర్లు తొడిగిన కాయలకు కార్పొరేట్ సంస్థలైన రిలయన్స్ ఫ్రెష్, మోర్, స్పెన్సర్ తదితర సంస్థలు తోటల వద్దకు వచ్చి కొనుగోలు చేస్తున్నాయి. దీంతో రైతులకు రవాణా ఖర్చు కూడా తగ్గిపోతుంది.
- కాయకు కవర్లు తొడగడానికి రూ.2.50 నుంచి రూ.3 ఖర్చు అవుతుంది. ఫిబ్రవరి చివరి వారం, మార్చి మొదటి వారంలో కాయలకు కవర్లు తొడిగి, మే రెండవ వారంలో కవర్లు తొలగించాల్సి ఉంటుంది.
- కవర్లు కట్టడంతో సాధారణంగా కాయ కంటే 150 గ్రాములు బరువు అధికంగా వస్తుంది. కాయను ఎండ, గాలి, వడగండ్ల వాన నుంచి రక్షించి నాణ్యమైన దిగుబడికి దోహదపడుతుంది. వడగండ్ల వాన కురిస్తే దెబ్బ తగిలిన కాయలకు 65 నుంచి 70 రోజుల్లో కవర్ తొలగించాలి.

సద్వినియోగం చేసుకోవాలి

మామిడి కాయలకు కవర్లు కడితే రక్షణతో పాటు అధిక దిగుబడికి వచ్చి రైతులకు లాభం చేకూరే అవకాశం ఉంటుంది. కవర్లు కట్టిన కాయలకు మంచి గిరాకీ ఉంటుంది. మామిడి రైతులు సద్వినియోగం చేసుకోవాలి. సమీపంలోని ఉద్యాన వన కార్యాలయం, లేదా రైతు సేవా కేంద్రాల ద్వారా వీటిని రాయితీపై అందజేస్తున్నాం. - సుభాషిణి, జిల్లా ఉద్యానవన శాఖ అధికారిణి

జగనన్న ఖాళీని

ఈ చిత్రంలో ఉన్నది పీలేరు మండల పరిధిలోని కంకర ఫ్యాక్టరీ లేఅవుట్ జగనన్న కాలనీ. ఇక్కడ అధికారికంగా 680 మంది పేదలకు ఇళ్ల పట్టాలు అందజేశారు. ఈ కాలనీ వాగు, వంక, గుట్ట సమూహంతో కూడింది. వర్షాకాలం వస్తే లోతట్టు ప్రాంతాల్లో ఊట పారుతూ ఉంటుంది. గుట్ట ప్రాంతాల్లో రాళ్లు ఉండటంతో ఇళ్లు కట్టుకునే పరిస్థితి లేదు. వైకాపా పాలనలో వారి పాపాలకు సాక్ష్యంగా జగనన్న 'ఖాళీ'నిగా పేరొందింది. - న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జోనల్ కార్యాలయం, తిరుపతి
2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

టెండరు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని
1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటి అసెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.
వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తుంది.
ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండర్‌కు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేది: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.
ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ సకు కలదు
సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

సం/- జోనల్ హెడ్, తిరుపతి

చిట్టి.. పొట్టి అయ్యేదెలా గట్టి!

☛ పోషణ లోపాలతో తప్పని ఇబ్బందులు
☛ బాల బడులున్నా ఎదగని పిల్లలు

న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ

- ఆరేళ్ల వయసు పిల్లలు 20 నుంచి 22 కిలోల బరువు ఉంటే ఆరోగ్యంగా ఉన్నట్లు. ఇంతకంటే తక్కువగా ఉంటే ఆహార, ఆరోగ్య సమస్యలు, పోషకాహార లోపాలున్నట్లు గుర్తించాలి. జిల్లాలోని ప్రతి ప్రాజెక్టు పరిధిలో ఇలాంటి పిల్లలు వయసుకు తగ్గట్లు బరువు, ఎత్తులేని వారున్నారు. ప్రతి నెలా వీరి సంఖ్య పెరుగుతోంది. బాల్యం బలహీనమైతే వారి భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం చూపనుంది. పిల్లల ఆరోగ్యం ఇబ్బందిగా మారే పరిస్థితులున్నాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.
- జిల్లాలోని ఎన్నిమిది ప్రాజెక్టుల పరిధిలోని ఏడు నెలల నుంచి ఆరేళ్ల పిల్లలు 36,517 మంది, 3 నుంచి 6 సంవత్సరాల పిల్లలు 21,879 మంది ఉన్నారు. ప్రతి నెలా బాలామృతంతో పాటు, నెలకు రెండున్నర లీటర్ల పాల ప్యాకెట్లు పంపిణీ చేస్తున్నారు.

కురబలకోట అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి బరువు చూస్తున్న స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారులు

- జిల్లాలో స్త్రీ శిశు సంక్షేమశాఖ పరిధిలో 1,792 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. 58,396 మంది అయిదేళ్లలోపు పిల్లలు బాలబడికి వచ్చేవారున్నారు. వీరిలో 56,729 మంది పిల్లల ఎత్తు, బరువులను పరిశీలించారు. వీరిలో 1,670 మంది బరువు తక్కువగానూ, 3,047 మంది వయసుకు తగ్గిన ఎత్తు లేరని గుర్తించారు.
- పురిటి బిడ్డ దగ్గర నుంచి ఆరేళ్లలోపు పిల్లలందరికీ ఎత్తు, బరువు తీసి పోషణ్ ట్రాకర్ యాప్‌లో పూర్తిస్థాయిలో వివరాలు నమోదు చేయాలి. పక్కా వివరాలను సేకరించి పోషకాహార లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి పోషకాహారం అందించడానికి అధికారులు ప్రణాళికలను రూపొందించాలి. ప్రతి వారం పిల్లల పెరుగుదల గుర్తించి, వారి ఆరోగ్యపరమైన సలహాలు, సూచనలు ఇవ్వాల్సి ఉంది. ఇవి క్షేత్రస్థాయిలో అమలు కావడం లేదనే ఆరోపణలు వస్తున్నాయి.
- పోషకాహార లోపం ఉన్న పిల్లల పోషణ స్థాయిని మెరుగుపరిచేందుకు ప్రత్యేక ఆహార పంపిణీ, నిరంతర పర్యవేక్షణ అవసరం. బలహీనంగా ఉన్న పిల్లలను గుర్తించి వారి తల్లులకు ఆరోగ్యంపై అవగాహన కల్పించాలి. బలహీనంగా ఉండే పిల్లలకు అదనంగా గుడ్లు, పాలతో పాటు న్యూట్రీమిక్స్ వంటి అధిక పోషకాలున్న ఆహారాన్ని అందించాలి.
- ఏడు నెలల నుంచి 5 ఏళ్లలోపు బలహీన పిల్లలకు న్యూట్రీస్నాక్స్, బాలామృతం వంటి వాటిని పక్కాగా తినిపించేలా చూడాలి. పోషకాహారాన్ని అందించేలా చర్యలు తీసుకుంటున్నామని స్త్రీ, శిశు సంక్షేమ శాఖ పీడీ హైమావతి పేర్కొన్నారు.



'రాష్ట్రంలో బౌద్ధంపై పెరుగుతున్న ద్వేషం'

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ఆలిండియా భిక్షు సంఘం ప్రధాన కార్యదర్శి భంతే సద్ధ రక్షిత, బౌద్ధ సంఘం ప్రతినిధులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: బౌద్ధులు, బౌద్ధ మతంపై ఆంధ్రప్రదేశ్‌లో ద్వేషం పెరుగుతోందని ఆల్ ఇండియా బౌద్ధ సంఘం తెలంగాణ, ఏపీ ఉమ్మడి కమిటీ ప్రధాన కార్యదర్శి భంతే సద్ధ రక్షిత అన్నారు. దీన్ని నిరసిస్తూ మార్చి 10న చలో దిల్లీ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం ఆయన మదనపల్లెలో బౌద్ధ సంఘ ప్రతినిధులతో సమావేశమయ్యారు. భారతీయ అంబేడ్కర్ సేన(బాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు శివప్రసాద్ ఆధ్వర్యంలో చలో దిల్లీ కరపత్రాలు ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మదనపల్లె మండలం అంకిశెట్టిపల్లె సమీపంలోని బుద్ధునికొండపై కొందరు దుండగులు బుద్ధుని విగ్రహం తల నరికినా ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఈ అమానుషంపై దిల్లీ వేదికగా నిరసన తెలిపేందుకు బౌద్ధులు పెద్ద సంఖ్యలో హాజరుకావాలని కోరారు. శివప్రసాద్ మాట్లాడుతూ మార్చి 10న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద బౌద్ధులు ఆత్మగౌరవ దీక్ష చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విడుదలై చిరుతైగల్ కట్చి(వీసీకే) పార్టీ, బాస్ నాయకులు గంగాధర్, బి. రెడ్డిప్రసాద్, ఎస్. రెడ్డెప్ప, జి.వి.రమణ, జి.గంగులప్ప, జనార్దన్, రవిశంకర్, నారాయణ, శ్రీనివాసులు, మోహన పాల్గొన్నారు.

సాంకేతిక సంబరానికి వేళాయె

నేటి నుంచి తిరుపతి ఐఐటీలో తిరుఉత్సవ్

తిరుపతి ఐఐటీ

ఏర్పేడు, న్యూస్‌టుడే: నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ తీరిక లేకుండా గడిపే ఐఐటీ విద్యార్థులు ఏడాదికోసారి ఉత్సాహంగా జరుపుకునే తిరుఉత్సవ్-2026 సంబరానికి సిద్ధమయ్యారు. సాంకేతిక కార్యక్రమాలతో పాటు జోష్ నింపే డీజేలు, హుషారైన డ్యాన్స్‌లతో విద్యార్థులు అలరించనున్నారు. తిరుపతి- శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల మధ్య ఏర్పేడు సమీపంలోని సాంకేతిక పరిశోధన విద్యాలయంలో జరిగే ఈ పండగకు బయట ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరు కానున్నారు.

పదివేల మంది విద్యార్థులతో



ఐఐటీ, ఐసర్‌తోపాటు వివిధ ప్రాంతాలకు చెందిన పదివేల మంది విద్యార్థులు తిరుఉత్సవ్‌లో పాల్గొంటారని అంచనా వేశాం. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశాం. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాం.

\- ప్రణతి, తిరుఉత్సవ్ సమన్వయకర్త

ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు

వివిధ రకాల ఫుడ్‌స్టాల్స్‌ను ఏర్పాటు చేయడంతో పాటు బయట ప్రాంతాల నుంచి వచ్చే వారిని స్వాగతం పలికేలా ప్రత్యేక ఆర్చీలతో అలంకరించాం. విద్యార్థుల మధ్య స్నేహభావం పెరిగేలా వివిధ ఈవెంట్లను ఏర్పాటు చేశాం.

\- వేదవ్యాస్‌రెడ్డి, తిరుఉత్సవ కమిటీ సభ్యుడు

రోజూ ఒక ప్రత్యేకత

మూడురోజుల పాటు జరిగే తిరుఉత్సవ్ కార్యక్రమంలో రోజూ ఓ ప్రత్యేకత ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. 27న సాయంత్రం డకాయిట్ సినిమా హీరో, హీరోయిన్‌లు అడవి శేష్, మృణాల్ ఠాకూర్‌లు హాజరుకానున్నారు. ఆ సినిమా మొదటి పాట ఐఐటీ వేదికగా రిలీజ్ చేసేందుకు చర్యలు చేపట్టారు. 28న కషిష్ రాథోర్ డీజే సాంగ్స్‌తో విద్యార్థులు సందడి చేయనున్నారు. మార్చి 1న ప్రముఖ సినీ గాయకుడు హేమచంద్ర, అనుజ్ రెహాన ఆధ్వర్యంలో గేయాలాపన ఏర్పాటు చేశారు.

పోటీలతో సందడి

తిరుఉత్సవ్‌లో విద్యార్థులు సాంకేతిక పోటీలతో సందడి చేయనున్నారు. మొదటి రోజున ఫైరెడ్స్ ఆఫ్ ఐఐటీటీ - అకినేటర్, స్టాండప్(హిందీ), ఛాంబర్ ఆఫ్ సీక్రెట్, మెగావేలం, స్టాండప్(తెలుగు) వంటివి జరగనున్నాయి. 28న రోల్ యాక్షన్ కెమెరా, ఫ్యాషన్ షో నిర్వహించనున్నారు. మార్చి 1న మర్డర్ మిస్టరీ, స్క్విడ్ గేమ్స్, బ్లయిండ్ ఫొటోగ్రఫీ వంటి పోటీలు జరగనున్నాయి.

ధర్మరథం.. భక్తుల పథం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల సౌకర్యార్థం తితిదే నిర్వహిస్తున్న శ్రీవారి ధర్మరథాలు ప్రజాదరణ పొందుతున్నాయి. బస్సులు వచ్చే సమయాన్ని తెలిపేలా డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో వేచిచూసే సమయం తగ్గి ఉచిత సేవలు విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో 12 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ఇవి రోజుకు సగటున 300 ట్రిప్పులు, ఒక్కో ట్రిప్పునకు సుమారు 6.5 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నాయి. ఈ విధానం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యేక బస్సు సమాచారం అందించే తొలి సాంకేతిక ప్రయోగంగా నిలుస్తోంది. ✷ ధర్మరథం బస్సులు, ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరగడంతో ప్రైవేటు బస్సులు, జీపుల వినియోగించేవారు తగ్గారు. తిరుమలలోని 20 బస్టాప్‌లో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయగా హైదరాబాద్‌కు చెందిన బి.ఎస్.ఇ.టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వాటిని విరాళంగా ఇచ్చింది. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తోంది. ఈ విధానంలో పది నిమిషాల్లోనే బస్సులు వస్తున్నాయి. ఇంధన వినియోగం తగ్గించడంతోపాటు కాలుష్య నియంత్రణకు, తిరుమలలో ప్రజారవాణా వ్యవస్థను బలోపేతానికి తితిదే కృషిచేస్తోంది. ✷ భక్తుల కోసం ప్రస్తుతం రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు ఎలక్ట్రిక్ బస్సులు 60 ట్రిప్పుల వరకు తిప్పుతున్నారు. ఆదరణ నేపథ్యంలో ఆర్టీసీ తో కలిపి అదనంగా ట్రిప్పులు పెంచనున్నారు. ప్రతిరోజూ వేలమంది ఉచిత బస్సు సేవలను వినియోగించుకుంటున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బస్సులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

అసంపూర్తి పనులు పూర్తి చేయాలి

కంభంవారిపల్లి, న్యూస్‌టుడే: అసంపూర్తిగా ఉన్న ఉపాధి పనులు త్వరగా పూర్తి చేసి, వారికి పూర్తిస్థాయిలో బిల్లులు చెల్లించాలని డ్వామా పీడీ వెంకటరత్నం అన్నారు. గురువారం మండలంలోని గ్యారంపల్లెలో పండ్ల తోటల పెంపకాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోకులాలు, బిల్లులు, నీటి తొట్టెలు, సిమెంటు రోడ్ల బిల్లులు వెంటనే చెల్లించడానికి తగిన చర్యలు తీసుకోవాలని, ఎలాంటి పరిస్థితిలో రైతులకు బిల్లుల చెల్లింపు విషయంలో నష్టం జరగకూడదని అన్నారు. వచ్చే ఏడాది నుంచి ఈ పథకం వీబీజీ రామ్‌జీగా మారనుందని, దీనిపై గ్రామాల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని పేర్కొన్నారు. పార్లమెంట్ ఆమోదించిన కొత్త చట్టంతో శ్రామికులకు మరింత లబ్ధి చేకూరుతుందని సంబేపల్లె మండలం నారాయణరెడ్డిపల్లెలో డ్వామా పీడీ తెలిపారు. కాలువ పూడిక తీత ఉపాధి పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.

ఆక్రమణల పరిశీలన

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక శ్రీవారి పుష్కరిణి పరిసరాలు, కాలువ ఆక్రమణలపై దేవాదాయశాఖ సహాయ కమిషనర్ విశ్వనాథ్ క్షేత్రస్థాయిలో గురువారం పరిశీలించారు. పుష్కరిణి, కాలువ దస్త్రాలు, క్షేత్రస్థాయిలోని నిర్మాణాలు గుర్తించారు. స్థానికులను విచారించారు. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు.

కల్యాణ మండపాన్ని ప్రారంభించిన ఎస్పీ

గుర్రంకొండ: పట్టణంలో ఎదురుమిట్టపై నూతనంగా నిర్మించిన ఎన్‌వీఎస్ కల్యాణ మండపాన్ని ఎస్పీ ధీరజ్ కునుబిల్లి గురువారం ప్రారంభించారు. సింగపూర్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లుగా పనిచేస్తున్న హరీష్, మహేష్ ఈ కల్యాణ మండపాన్ని నిర్మించారు. కార్యక్రమంలో తెదేపా నేతలు జగదీష్, నౌషాద్‌అలీ, చంద్రబాబు, హరిప్రసాద్, శంకర, మురళి, గుణశేఖర్, సతీష్, రెడ్డెప్పరెడ్డి, శేఖర్, ఎజాజ్, వైకాపా నేతలు యోగేంద్ర, జమీర్, శివ, జయచంద్రారెడ్డి, జనసేన నేతలు నక్కా గోపి తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ మండపాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ ధీరజ్ కునుబిల్లి

దేవాదాయ, వక్ఫ్ ఆస్తుల పరిరక్షణకు ప్రత్యేక చట్టం తీసుకురావాలి

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: దేవాదాయ, వక్ఫ్ ఆస్తులు ఆక్రమణకు గురికాకుండా పరిరక్షించడానికి ప్రత్యేక చట్టం తేవాలని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా సభాపతిని కోరారు. గురువారం ఆయన అసెంబ్లీలో దేవాదాయశాఖపై మాట్లాడారు. దేవాదాయ, వక్ఫ్ భూములను 1958లో సర్వేచేసి టైటిల్ డీడ్ ఇచ్చి గెజిట్ నోటిపై చేశారని తెలిపారు. దీన్ని ధ్రువీకరించడానికి ఒక సంవత్సరం సమయం పట్టిందన్నారు. ఎవరికైనా అభ్యంతరాలుంటే లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. ఆ సమయంలో అభ్యంతరాలు తెలపని కొందరు అకారణంగా దేవాదాయ, వక్ఫ్ ఆస్తులను కోర్టుల్లో వేసి తప్పుదారి పట్టిస్తున్నారన్నారు. ఇలా చేయడం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, దీన్ని నివారించడానికి దేవాయశాఖ, రెవెన్యూ, మైనార్టీ సంక్షేమశాఖ కలిసి ప్రత్యేకమైన చట్టం తేవాలన్నారు. దేవాదాయ, వక్ఫ్‌భూములపై ఏదైనా క్లైమ్ చేయాలనుకుంటే ముందుగా రూ.50 లక్షలు స్టాంపు డ్యూటీ కింద చెల్లించేలా చట్టం తేవాలని అభిప్రాయం వ్యక్తం చేశారు. నిషేధిత జాబితాలో ఉన్న వక్ఫ్ భూములు, దేవాదాయ భూములు సబ్‌డివిజన్లు, 1బిలు ఎలా అవుతున్నాయో తెలియడం లేదన్నారు. మదనపల్లెలో టిప్పు సుల్తాన్ ఒక మసీదుకు మాన్యం ఇచ్చారని, అదే సమయంలో శివాలయాన్ని నిర్మించి మాన్యం ఇచ్చారని తెలిపారు. ఈ ఆలయానికి సంబంధించిన మాన్యాన్ని లేఅవుట్ వేసి విక్రయించి సొమ్ము చేసుకున్నారని, టిప్పు సుల్తాన్ మసీదుకు ఇచ్చిన భూమి నిషేధిత జాబితాలో ఉన్నా సబ్‌డివిజన్ ఎలా అవుతుందని స్పీకర్‌కు వివరించారు. సేల్‌డీడ్‌ను సంపాదించి ఒక భూకబ్జాదారుడు కోర్టును ఆశ్రయిస్తున్నారని విన్నవించారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

గంగజాతర ఏర్పాట్లపై పరిశీలన

జాతర ఏర్పాట్లు పరిశీలిస్తున్న పురపాలక ఛైర్మన్ అలీంబాషా, కమిషనర్, సీఐ

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరులో మార్చి 10, 11 తేదీల్లో నిర్వహించే సుగుటూరు గంగమ్మ జాతర ఏర్పాట్లపై పురపాలక ఛైర్మన్ అలీంబాషా గురువారం పరిశీలించారు. ఏటా జమీందారు వంశస్థుల ఆధ్వర్యంలో సుగుటూరు గంగమ్మ జాతర వైభవంగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా భక్తులకు నిలువ నీడ, తాత్కాలిక మరుగుదొడ్లు, వైద్యశిబిరాలు, చలివేంద్రాల ఏర్పాటు, ట్రాఫిక్ మళ్లింపునకు ప్రత్యేక భద్రతా ఏర్పాట్లపై పురపాలిక కమిషనరు మధుసూదనరెడ్డి, సీఐ సుబ్బరాయుడుతో కలసి జాతర ప్రాంగణాన్ని, వాహనాలు నిలిపే స్థలాలను ఛైర్మన్ పరిశీలించారు. పట్టణంలో పారిశుద్ధ్యం, తాగునీరు, వీధిదీపాల వంటి సమస్యలు రాకుండా ముందస్తు చర్యలు తీసుకుంటామని కమిషనరు తెలిపారు.

సమన్వయంతో స్వచ్ఛాంధ్ర సాధన

రామసముద్రం, న్యూస్‌టుడే: స్వచ్ఛాంధ్ర సాధనకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయం కృషి చేయాలని జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మ ఆదేశించారు. రామసముద్రం మండలం మూగవాడి, కేసీపల్లె, రామసముద్రం, చొక్కాండ్లపల్లె పంచాయతీల్లో గురువారం ఆమె పర్యటించారు. గ్రామాల్లో చెత్త సేకరణపై ఆరా తీశారు. గ్రామాల్లోని మురుగు కాలువలు, తాగునీటి సరఫరాపై గ్రామస్థులను అడిగి తెలుసుకున్నారు. వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపీడీవో గఫూర్, గ్రామకార్యదర్శులకు సూచించారు. రామసముద్రం గ్రామసచివాలయంలో రికార్డులు పరిశీలించి, సిబ్బంది పనితీరుపై వాకబు చేశారు.

చెత్తసేకరణ వివరాలు తెలుసుకుంటున్న జిల్లా పంచాయతీ అధికారిణి రాధమ్మ

ప్రతిష్ఠాత్మకంగా జనసేన సభ్యత్వ నమోదు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ప్రతి నియోజకవర్గంలో జనసేన పార్టీ సభ్యత్వాన్ని ప్రతిష్ఠాత్మకంగా చేపట్టి పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ ఆశయాన్ని బలపర్చాలని ఆ పార్టీ రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు కల్యాణం శివశ్రీనివాసరావు తెలిపారు. గురువారం మదనపల్లెలో జనసేన పార్టీ రాయలసీమ కోకన్వీర్ గంగారపు రాందాస్‌చౌదరి అధ్యక్షతన పార్టీ నాయకులు, సాధిక్‌లు, కార్యకర్తలు, వీరమహిళలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యత్వ నమోదులో రాష్ట్రంలోనే మదనపల్లెను ప్రథమ స్థానంలో నిలిపాలని కోరారు. పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మైఫోర్స్ మహేశ్, మార్కెట్‌యార్డు ఛైర్మన్, ఉమ్మడి చిత్తూరు జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్, దారం అనిత, శ్రీరామరామాంజినేయులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న శివశ్రీనివాసరావు

పశువైద్యసేవల్లో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో పశువైద్యసేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవని వెటర్నరీ శాఖ రాష్ట్ర కౌన్సిల్ ఛైర్మన్ డాక్టర్ పి.వి.కృష్ణయ్య హెచ్చరించారు. అంగళ్లు, సీటీఎంలోని పశువుల ఆసుపత్రులను డీడీ డాక్టర్ రసూల్‌సాహెబ్‌తో కలసి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పశువులకు సేవలు అందించడంలో విశేష కృషి చేస్తోందని, ఇందుకు పశువైద్యులు సైతం సహకరించాలని సూచించారు. సీటీఎం పశువైద్యశాలలోని రికార్డుల్లో సకాలంలో వివరాలు నమోదు చేయలేదని తెలిపారు. ఇక్కడి వైద్యుడు మదనపల్లెలోని ఓ ప్రైవేటు పాఠశాలకు కరస్పాండెంట్‌గా పనిచేస్తున్నట్లు తెలిసిందని, దీనిపై విచారించేందుకు వచ్చినట్లు వెల్లడించారు. క్షేత్రస్థాయిలో పరిశీలించాక శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఉప సంచాలకులకు సిఫార్సు చేశామని తెలిపారు. సమావేశంలో సహాయ సంచాలకురాలు రోహిణి పాల్గొన్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

WANTED

Need Finance/loan for apartment project in tirupati work in progress Rs. 20 to 50 Lakhs. ✆ 9963029295

JOBS

WANTED CHEMIST: (Male/ Female) B.Sc., Chemistry/ B.Pharmacy M/s Coastal Laboratories, Akkampeta Post, Tada M. Ph: 70133 32427 E Mail: info@coastal-labs.com

WANTED MARKETING Managers and PRO's. Samsidh Camford School, Attractive Salary+ Incentives, CTR. ✆ 90715 55186/ 9902365703.

Wanted Female Telecallers Q: Degree/ B.Tech/Any PG.Location Tirupati Salary 15000 to 20000. Exp/ Fresher. ✆: 99940 91579,99409 19959

MYPATTA COMPANY

HEALTH & CARE

PAEDIATRIC

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

TEAM LEADERS

PLOT FOR SALE

GENERAL

గమనిక

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే

80085 13290

B/W: రూ. 600
Colour: రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

ఉద్యోగ భద్రత కల్పించండి

రిలే దీక్ష చేస్తున్న వాల్మీకిపురం, బి.కొత్తకోట సెక్టార్ కార్యకర్తలు

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు ఉద్యోగభద్రత కల్పించాలని ఏపీ అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సంఘం ప్రాజెక్టు అధ్యక్షురాలు మధువాణి డిమాండ్ చేశారు. సీఐటీయూ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే దీక్షలు గురువారానికి నాలుగో రోజుకు చేరాయి. స్త్రీ, శిశు సంక్షేమశాఖ పీడీ కార్యాలయం ఎదుట వాల్మీకిపురం, బి.కొత్తకోట సెక్టార్ పరిధిలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆ సంఘం నాయకులు రిలే దీక్షలు చేశారు. మధురవాణి మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న మినీ వర్కర్లకు అర్హతను బట్టి ప్రధాన కేంద్రాలుగా మార్పు చేయాలన్నారు.

ఆన్‌లైన్ మోసాల నియంత్రణలో విద్యార్థులే కీలకం

మదనపల్లె విద్య (కురబలకోట), న్యూస్‌టుడే: విద్యార్థులు ఆన్‌లైన్ మోసాలు అరికట్టడంలో కీలక పాత్ర పోషించాలని బెంగళూరుకు చెందిన ఏటీ అండ్ టీ సంస్థ సీనియర్ మేనేజర్ అంబేడ్కర్ యాశ్వాల్ అన్నారు. గురువారం మిట్స్ డీమ్డ్ టుబీ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ స్థాయి టెక్నికల్ సింపోసియం ఎపిక్స్ 2కే26 కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఎథికల్ హ్యాకింగ్, నెట్‌వర్క్ సెక్యూరిటీ, క్లౌడ్ సెక్యూరిటీ వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన పెంచుకుంటే ఉద్యోగ అవకాశాలు పొందవచ్చన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ పి.రామనాథన్, డీన్ డాక్టర్ చంద్రప్రకాష్‌గుప్త, విభాగాధిపతి డాక్టర్ బి.పెరిసిన్ అర్చన, ఫ్యాకల్టీ సమన్వయకర్తలు డాక్టర్ సచికంతదాస్, ప్రొఫెసర్ రోనిదాస్, శ్రీలక్ష్మీప్రీతి, విద్యార్థులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న అంబేడ్కర్ యాశ్వాల్, మిట్స్ అధ్యాపకులు

మత్తు పదార్థాల రవాణాపై ఉక్కుపాదం: ఎస్పీ

రూ.24 లక్షల సరకు పట్టివేత

డాగ్ స్క్వాడ్‌తో గంజాయి కోసం గాలిస్తున్న పోలీసులు

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే : మత్తును కలిగించే కూల్‌లిప్ విక్రయాలపై ఉక్కుపాదం మోపుతామని జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి తెలిపారు. గురువారం స్థానిక డీఎస్పీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మదనపల్లెలో గంజాయి నిర్మూలనలో భాగంగా నీరుగట్టువారిపల్లెలో 150 మంది సిబ్బంది, డాగ్‌స్క్వాడ్‌తో ముమ్మర తనిఖీలు చేశామన్నారు. తెల్లవారుజాము నుంచి ఉదయం 10 గంటల వరకు బాబుకాలనీ, వెంకటేశ్వరపురం, రామిరెడ్డి లేఅవుట్, కాట్లాటపల్లె రోడ్డు, మారుతీనగర్ ప్రాంతాల్లో నాకాబందీ చేశామన్నారు. ఈ తనిఖీల్లో గంజాయి ఎక్కడా దొరకలేదన్నారు. పలు రికార్డులులేని వాహనాలను సీజ్ చేశారన్నారు. దీంతో పాటు మత్తును కలిగించే కూల్‌లిప్ ప్యాకెట్లు పలు దుకాణాల్లో దొరికాయన్నారు. ఇవి హరియాణ నుంచీ హైదరాబాదుకు అక్కడి నుంచి జిల్లాలోకి వస్తున్నట్లు గుర్తించామన్నారు. ఈగల్ టీమ్ ద్వారా హరియాణ ప్రభుత్వానికి లేఖ రాసి సంబంధిత కూల్‌లిప్ సంస్థపై చర్యలు తీసుకునేలా చూస్తామన్నారు. జిల్లాలో మదనపల్లె, రాయచోటి, చౌడేపల్లె ప్రాంతాల్లో తనిఖీలు చేసి రూ.24 లక్షలు విలువైన కూల్‌లిప్ ప్యాకెట్లు జప్తు చేశామన్నారు. పాఠశాలలు, కళాశాలల వద్ద విక్రయాలు చేయడం వల్ల వాటిని విద్యార్థులు తీసుకుని వినియోగిస్తే మత్తుగా ఉంటుందన్నారు. దీని ద్వారా గంజాయికి అలవాటు పడే అవకాశం ఉండటంతో దాన్ని నిషేధించినట్లు తెలిపారు. ఇటీవల మదనపల్లె పరిసర ప్రాంతాల్లో పెద్ద మొత్తంలో దొరికిన గంజాయి కేసులో ప్రధాన నిందితుడు మహేష్ పరారీలో ఉన్నాడని అతని కోసం ప్రత్యేక బృందం గాలిస్తోందన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటాద్రి, ఒకటో పట్టణ సీఐ రాజారెడ్డి, రెండో పట్టణ సీఐ మహమ్మద్ రఫీ, రూరల్ సీఐ కళావెంకటరమణ, ఎస్ఐ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

సింహ వాహనంపై నారసింహుడు

గుర్రంకొండ, న్యూస్‌టుడే: ఉభయ దేవేరులతో కొలువైన నారసింహుడు సింహ వాహనంపై తిరువీధుల్లో భక్తులకు దర్శనమిచ్చారు. గురువారం తరిగొండ శ్రీలక్ష్మీ నరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామి ఉదయం కల్పవృక్ష వాహనంపై, రాత్రి సింహవాహనంపై స్వామి ఊరేగారు.

కంచి పీఠాధిపతికి ఘన స్వాగతం

విజయేంద్ర సరస్వతి స్వామీజీకి స్వాగతం పలుకుతున్న నిర్వాహకులు

పీలేరు, న్యూస్‌టుడే: కంచి పీఠాధిపతి విజయేంద్ర సరస్వతి స్వామీజీ గురువారం సాయంత్రం పీలేరు -కడప మార్గంలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి విచ్చేశారు. ఆలయంలో స్వామిని దర్శించుకుని అక్కడికి వచ్చిన భక్తులతో మాట్లాడారు. గండి క్షేత్రం నుంచి కంచి వెళ్తూ పీలేరు వెంకటేశ్వరస్వామి ఆలయ ఛైర్మన్, విశ్రాంత ఏఎస్పీ సూర్యనారాయణరెడ్డి ఆహ్వానం మేరకు పీలేరు వేంకటేశ్వరస్వామి ఆలయానికి విచ్చేశారు. రౌద్రాల అంకాళమ్మ ఆలయ ఛైర్మన్ రామకృష్ణారెడ్డి, రాచపల్లె శ్రీనివాసులు పాల్గొన్నారు.

28 నుంచి శిక్షణ తరగతులు

మదనపల్లె పట్టణం, న్యూస్‌టుడే: ఆర్టీసీ ఎన్ఎంయూ ఆధ్వర్యంలో ఈ నెల 28 నుంచి మార్చి ఒకటో తేదీ వరకు కార్మికులకు స్థానిక ఎన్జీవోహోంలో శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆ యూనియన్ కడప జోనల్ అధ్యక్షుడు వినోద్‌బాబు ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వై.శ్రీనివాసరావు, ప్రధాన కార్యదర్శి పి.వి.రమణారెడ్డి, జోనల్ ఈడీ ఎస్.ఎస్.రాఘవరావు హాజరవుతారని పేర్కొన్నారు.

హత్యకు దారితీసిన భూ తగాదా

సాంకేతిక పద్ధతులతో కేసు దర్యాప్తు

హత్య ఉదంతంపై వివరాలు వెల్లడిస్తున్న డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్

రాయచోటి, గాలివీడు, న్యూస్‌టుడే: గాలివీడు మండలం వడిశలవంకపల్లిలో ఈ నెల 17న జరిగిన హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు పోలీసులు ఛేదించారు. సీసీ కెమెరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి 10 రోజుల్లోనే నిందితులను పట్టుకోగలిగామని రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన హత్యోదంతంపై వివరాలు వెల్లడించారు. వడిశలవంకపల్లికు చెందిన రామకృష్ణారెడ్డి (62) ఈ నెల 17న మామిడి తోట వద్దకు వెళ్లగా అప్పటికే కాపు కాసిన నిందితులు ముఖంపై పెప్పర్ స్ప్రే వేసి కింద పడిపోగానే గొంతు కోసి హత్య చేశారన్నారు. రామకృష్ణారెడ్డికి అదే గ్రామంలోని వరుసకు దాయాది అయిన మహేశ్వర్‌రెడ్డికి మధ్య భూ వివాదాలు ఉండేవన్నారు. రామకృష్ణారెడ్డి తరచూ అర్జీలు పెడుతూ మహేశ్వర్‌రెడ్డిని ఇబ్బంది పెట్టేవారన్నారు. ఈ పరిస్థితుల్లో రామకృష్ణారెడ్డిని హతమార్చాలని భావించి మహేశ్వర్‌రెడ్డి వ్యూహం పన్నారన్నారు. అతనికి వరుసకు బావమరిదైన లోకనాథ్‌రెడ్డి ఇంటికి వైఎస్సార్ కడప జిల్లా లింగాల మండలం కర్నపాపయ్యపల్లెకు చెందిన పెద్దారెడ్డి వచ్చారన్నారు. ఆ సమయంలోనే రామకృష్ణారెడ్డిని హత్య చేయాలని అందుకు అవసరమైన డబ్బులు ఇస్తానని మహేశ్వర్‌రెడ్డి చెప్పడంతో పెద్దారెడ్డి తన స్నేహితుడైన వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలానికి చెందిన కుళాయప్ప, మార్కాపురం జిల్లా కనిగిరి మండలం చాకిరాళ్ల గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డిలతో మాట్లాడుకొని రామకృష్ణారెడ్డిని హత్య చేసేందుకు రూ.10 లక్షలకు సుపారీ కుదుర్చుకున్నారన్నారు. ఈ నెల 16వ తేదీ ముగ్గురు వడిశలవంకపల్లెకు చేరుకొని ఉదయం 7.30 గంటల ప్రాంతంలో ఒంటరిగా తోటలో ఉన్న రామకృష్ణారెడ్డిని హత్య చేశారన్నారు. ఒప్పందం మేరకు మహేశ్వర్‌రెడ్డి నుంచి రూ.4.50 లక్షలు నగదు తీసుకొని వెళ్లిపోయినట్లు విచారణలో తేలిందన్నారు. హత్య జరిగిన రోజు మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజునాయక్, గాలివీడు ఎస్సై నరసింహారెడ్డి, సాంకేతిక సిబ్బంది దర్యాప్తును వేగవంతం చేశారన్నారు. నిందితుల్లో పెద్దారెడ్డి, కుళాయప్ప, తిరుపతిరెడ్డితో పాటు సుపారీ ఇచ్చిన మహేశ్వర్‌రెడ్డి, మృతుడి కదలికలను నిందితులకు తెలియజేస్తూ వచ్చిన విశ్వనాథరెడ్డిలను గురువారం గాలివీడు మండలంలోని గండిమడుగు వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. రూ.4.50 లక్షల నగదు, హత్యకు ఉపయోగించిన కత్తులు, కారు, ద్విచక్ర వాహనం, అయిదు చరవాణులను స్వాధీనం చేసుకొని నిందితులను కోర్టుకు హాజరు పరిచామని ఆయన తెలిపారు. కేసును సత్వరం ఛేదించిన పోలీసు అధికారులు, సిబ్బందికి ఎస్పీ ధీరజ్ రివార్డులు ప్రకటించారని ఆయన తెలిపారు.

నిందితుల్లో బీటెక్ విద్యార్థులు

రామకృష్ణారెడ్డిని హత్య చేసిన వారిలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ఉండటం అందరినీ విస్మయానికి గురిచేసింది. కనిగిరిలోని ఏబీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వారు చదువుతున్నారని డీఎస్పీ తెలిపారు. చేసిన అప్పులు తీర్చాలన్న ఆశతో హత్య చేసేందుకు పూనుకున్నారన్నారు.

రాయచోటిలో విజిలెన్స్ దాడులు

హోల్‌సేల్ దుకాణంలో తనిఖీలు నిర్వహిస్తున్న విజిలెన్స్ అధికారులు

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటి బిరాన్‌సాబ్ వీధిలోని ఓ కూల్‌డ్రింక్స్ హోల్‌సేల్ దుకాణంపై గురువారం విజిలెన్స్ అధికారులు దాడి చేశారు. కాలం చెల్లిన పలు రకాల కూల్స్ డ్రింక్ బాటిళ్లు, తాగునీటి సీసాలు గుర్తించారు. ముందుగా అందిన సమాచారంతో వాణిజ్య పన్నులు, పోలీసు, ఆహార భద్రత విభాగాలతో కూడిన కడప విజిలెన్స్ బృందం తనిఖీలు చేపట్టింది. రూ.1.50 లక్షల విలువైన కాలం చెల్లిన సీసాలు స్వాధీనం చేసుకున్నామని డీసీటీవో గీతావాణి తెలిపారు. జప్తు చేసిన పానీయాలను ఆహార భద్రత అధికారులకు అప్పగించామని తెలిపారు. ఆహార భద్రత అధికారుల పరిశీలన అనంతరం అపరాధ రుసుము విధింపు తదితర చర్యలుంటాయన్నారు. తనిఖీల్లో సీఐలు శివన్న, శ్రీనివాసులురెడ్డి, మోసెస్‌బాబు, ఫుడ్ ఇన్‌స్పెక్టర్ షంషీర్ పాల్గొన్నారు.

రాయచోటి
• రాయచోటి • పీలేరు

ఏకాగ్రతతో ఒత్తిడి దూరం

మాట్లాడుతున్న డాక్టర్ అజ్మతుల్లా ఖాన్

వాల్మీకిపురం: విద్యార్థులు ఏకాగ్రతను పెంపొందించుకోవడం ద్వారా ఒత్తిడిని దూరం చేయవచ్చునని హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ కన్హా శాంతివనం ప్రతినిధి డాక్టర్ అజ్మతుల్లాఖాన్ అన్నారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఎన్టీఆర్ డిగ్రీ కళాశాల ఆవరణలో ఏపీసీసీఈ, హార్ట్‌ఫుల్‌నెస్ ఇన్‌స్టిట్యూట్ కన్హా శాంతివనం సహకారంతో మూడురోజుల పాటు ధ్యానం, ఒత్తిడి నియంత్రణ మార్గాలపై కళాశాల సిబ్బంది, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ పెద్దపుల్లారావు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వం దృష్టికి టమాట రైతుల సమస్య

గుర్రంకొండ: టమాట రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని మార్కెట్ కమిటీ ఛైర్మన్ నౌషాద్ అలీ పేర్కొన్నారు. గురువారం తెదేపా నేతలతో కలిసి ఆయన రైతులతో మాట్లాడారు. ధరలు పూర్తిగా పతనం కావడంతో రైతులు నష్టపోతున్నారని, ఈ సమస్యను ప్రభుత్వం ద్వారా పరిష్కారం చూపడానికి ఎమ్మెల్యే నల్లారి కిషోర్‌కుమార్‌రెడ్డి శాసనసభలో మాట్లాడుతున్నారు. నేతలు చంద్రబాబు, నరసింహులు, చిన్నోడు తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి కార్యదర్శిగా మస్తాన్

పీలేరు: పీలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఇన్‌ఛార్జి కార్యదర్శిగా మస్తాన్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. మార్కెట్ కమిటీ ఛైర్మన్ పురం రామ్మూర్తిని కలిసి సత్కరించారు. మస్తాన్ మదనపల్లె కమిటీ సూపర్‌వైజరుగా పనిచేస్తున్నారు. జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి త్యాగరాజు పదోన్నతి పొందడంతో మస్తాన్‌ను ఇక్కడ నియమించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
రాయచోటి: 9703622242
పీలేరు: 8008574358
చిన్నమండెం: 9440170752

- న్యూస్‌టుడే, కంభంవారిపల్లె: **సమస్య:** గర్నిమిట్ట పంచాయతీ చింతమాకులపల్లెలో తాగునీటి చేతి బోరు మరమ్మతుకు గురైంది. నీటి కోసం మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. - **రమణ, స్థానికుడు**

సమాధానం: వెంటనే చేతి బోరు మరమ్మతు చేసి, నీటి వసతి కల్పిస్తాం. - **మధుసూదన్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్**

- న్యూస్‌టుడే, పీలేరు గ్రామీణ: **సమస్య:** రెడ్డి కాలనీ ప్రధాన వీధుల్లో కాలువల్లో వ్యర్థాలు నిండుకున్నాయి. మురుగు పారుదలకు అడ్డంకిగా మారి దుర్గంధం వెదజల్లుతోంది. - **ప్రసాద్‌రెడ్డి, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి ఈ ప్రాంతంలో మురుగు కాలువల్లో పూడికలు తీయించి సమస్యను పరిష్కరిస్తాం. - **(బ్రహ్మారెడ్డి, ఈవో, పీలేరు)**

- న్యూస్‌టుడే, రాయచోటి గ్రామీణ: **సమస్య:** పట్టణంలోని గాలివీడు రోడ్డు మార్గంలో చెత్త కుండీల వద్ద చెత్త నిల్వలు పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. అధికారులు స్పందించి చెత్తను తొలగించాలి. - **రాజు, స్థానికుడు**

సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి చెత్త నిల్వలను తొలగింపజేస్తాం. - **రవి, పురపాలక కమిషనర్**

సమస్య: కె.రామాపురంలో కాలువల నుంచి తీసిన పూడిక రోడ్లపై అలాగే ఉంది. అధికారులు స్పందించి పూడిక నిల్వలను తొలగించాలి. - **అశోక్, స్థానికుడు**

సమాధానం: వెంటనే సిబ్బందిని పంపి పూడిక నిల్వలు తొలగింపజేస్తాం. స్థానికులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతాం. - **రవి, కమిషనర్**

అమ్మ.. భౌబోయ్

✦ బెంబేలెత్తిస్తున్న శునకాలు
✦ రాయచోటిలో స్వైర విహారం

రోడ్డు పక్కన శునకాల గుంపు

నమస్కారమండీ...

మాది రాయచోటి పట్టణం.. ఇక్కడ నివాసం ఉండే వారికి మూడు రకాల భయాలు వెంటాడుతుంటాయి.. పగలు, రాత్రి తేడా లేకుండా కుక్కలు దాడులు చేస్తుంటాయి.. చిన్నారులు సాయంత్రం అయితే బయటకు రాలేని పరిస్థితి.. ఇక ప్రధాన రహదారులపై పశువులు నిద్రిస్తూ వసతికే బాటగా మార్చుకున్నాయి.. ట్రాఫిక్ సమస్యకు ఇవే ప్రధాన కారణమే.. ఇక వీధుల్లో పందులు వాహనాలకు అడ్డు వస్తూ బెంబేలెత్తిస్తుంటాయి.. శునకాలను కట్టడి చేయవచ్చు.. పశువులను గోశాలలకు తరలించవచ్చు.. ఇక పందుల యజమానులకు హెచ్చరించి ఊరికి దూరంగా తరిమి వేయవచ్చు.. ఇవన్నీ ఎవరు చేయాలి.. మా పురపాలక అధికారులు.. కానీ వారేం చేస్తున్నారంటే.. కుంభకర్ణుడిలా నిద్రపోతున్నారు.. వారిని నిద్ర లేపాల్సిన వారూ ముద్దు నిద్ర నటిస్తున్నారు. ఇక జనానికి దిక్కెవరు?

✦ రాయచోటి పట్టణంలో కుక్కల దాడులతో జనం చస్తున్నా అధికారులు స్పందించడం లేదు. ఇటీవల ఓ వ్యాపారిని కుక్కలు వెంటపడటంతో భయంతో వేగంగా వెళ్లి ఓ స్తంభాన్ని ఢీకొని మృత్యువాత పడ్డారు. శునకాల దాడిలో ఓ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. వాహనాలకు అడ్డంగా దూరడంతో అదుపు తప్పి ప్రమాదాలకు గురైన వారు లేకపోలేదు.

✦ రోడ్లపై ఆవులు, దూడలు మందలుగా అడ్డంగా పడుకుంటూ లారీలు, బస్సులు, ద్విచక్ర వాహనాలకు ఇబ్బందులు కల్పిస్తున్నాయి. ప్రధాన కూడళ్లలో అయితే చెప్పనవసరం లేదు. రోడ్డుకు అడ్డంగా నిలబడటం, విభాగినులపై పడుకోవడంతో వాహనాలు ఢీకొని గాయాలైన సందర్భాలున్నాయి.

✦ విభాగినుల మధ్య ఇనుప చువ్వల మధ్య దూడలు తలలు ఇరికించడం, వాహనాలు ఢీకొని కొన్ని మృత్యువాత పడుతున్నాయి. రద్దీ ప్రాంతాల్లో పశువులు పోట్లాడుకుంటూ జనం పైకి రావడంతో భయాందోళనలకు గురవుతున్నారు.

✦ వాహనాల్లో దాచుకున్న వస్తువులు, దుకాణాల్లోని ఆకు కూరలు, కాయగూరలు ఆరగిస్తున్నాయి. కుక్కలు సైతం గుంపులుగా తిరుగుతూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. వాహనాలను వెంబడించడం, నడిచి వెళ్లే వారిపై దాడి చేస్తున్నాయి.

నడిరోడ్డుపై పశువుల పోట్లాట

✦ పాత రాయచోటిలో ఏడో తరగతి విద్యార్థి సంతోష్ పిచ్చి కుక్క దాడిలో తీవ్రంగా గాయపడ్డాడు. ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న కుక్కలు, పశువుల నివారణకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నోటీసులిచ్చి చర్యలు తీసుకుంటాం

పశువుల యజమానులకు ఇప్పటికే నోటీసులు ఇచ్చాం. మరోసారి నోటీసులు ఇచ్చి స్పందించకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం. కుక్కలను పట్టేందుకు ఏజెన్సీ వారితో మాట్లాడాం. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

- జి.రవి, పురపాలక కమిషనర్

- న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం

వారపుసంత ప్రాంగణంలో సిమెంటు దిమ్మెలు

దిమ్మె తిరగాల్సిందే

పీలేరు, న్యూస్‌టుడే: జిల్లాలో 50 వేల జనాభాతో పెద్ద పంచాయతీగా ఉన్న పీలేరులో బస్టాండు పక్కన మంగళవారం జరుగుతున్న వారపు సంతతో పంచాయతీకి ఏటా రూ.25 లక్షల ఆదాయం వస్తోంది. సంత ప్రాంతంలో ఏడేళ్ల కిందట నిర్మించిన సిమెంట్ దిమ్మెలు తప్ప వ్యాపారులకు కనీసం నీడ కూడ లేదు. వ్యాపారులు దిమ్మెలపై సరకులు పెట్టుకుని ఎండ తగలకుండా ప్లాస్టిక్ పరదాలు కట్టుకుని సాగిస్తున్నారు. సంతకు పీలేరు, పులిచెర్ల, సదం, కంభంవారిపల్లె, యర్రావారిపాళెం మండలాల నుంచి గ్రామీణ ప్రజలు బస్సుల్లో వచ్చి సరకులు తీసుకుని పోతారు. సిమెంటు దిమ్మెలు కట్టని ఖాళీ ప్రాంతంలో వ్యాపారులు మట్టిపైనే బుట్టల్లో కూరగాయలు పెట్టుకుని విక్రయాలు చేస్తుంటారు. సంత గుత్తేదారుడు పన్ను వసూలు తప్ప సౌకర్యాలు కల్పించడం తన బాధ్యత కాదన్న తీరున వ్యవహరిస్తున్నాడు. వ్యాపారులు, కొనుగోలుదారులకు సౌకర్యంగా సంతలో రేకుల షెడ్లు ఏర్పాటు చేస్తే సౌకర్యంగా ఉంటుందని ప్రజలు కోరుతున్నారు.

మార్చిలో గురుకుల ప్రవేశ పరీక్ష

వాల్మీకిపురం, న్యూస్‌టుడే : డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ప్రవేశాల కోసం నిర్వహించే బీఆర్ఏజీసీఈటీ-2026 ప్రవేశ పరీక్షలు మార్చి 1, 8వ తేదీల్లో జరుగుతాయని, ఇందుకు సంబంధించి పరీక్షల షెడ్యూలును ప్రభుత్వం విడుదల చేసిందని ప్రిన్సిపాల్ చంద్రకళ బుధవారం తెలిపారు. వాల్మీకిపురంలో గురుకులంలో మార్చి 1వ తేదీన 5వ తరగతి ప్రవేశానికి ఉదయం 9.30 గంటల నుంచి 11 గంటల వరకు, అదే రోజు జూనియర్ ఇంటర్‌లో ప్రవేశానికి మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 గంటల వరకు, సాయంత్రం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు జూనియర్ ఇంటర్ (ఐటీ-నీట్) ప్రవేశానికి పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. మార్చి 8వతేదీ ఆరు, ఏడు తరగతుల విద్యార్థులకు ఉదయం 10 గంటల నుంచి 11.30 గంటల వరకు, ఎనిమిది, తొమ్మిది, పదో తరగతి విద్యార్థులకు మధ్యాహ్నం 2 గంటల నుంచి 3.30 గంటల వరకు పరీక్ష ఉంటుందన్నారు. విద్యార్థులు గంట ముందే పరీక్ష కేంద్రం వద్దకు చేరుకోవాలన్నారు. హాల్‌టికెట్లు అధికారిక వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

గాలివీడు, న్యూస్‌టుడే: చీమలచెరువు పంచాయతీ కమలామర్రిలో రూ.86 లక్షలతో తలపెట్టిన భైరవ స్వామి ఆలయ నిర్మాణానికి గురువారం భూమి పూజ నిర్వహించారు. మంత్రి సోదరుడు, తెదేపా నేత మండిపల్లి లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ఆర్వో ప్లాంటును ప్రారంభించి సిమెంటు రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. గుండ్లచెరువు పంచాయతీ కస్పాలో రూ.31 లక్షలతో రామాలయం నిర్మాణానకి భూమి పూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు హేమకుమార్‌రెడ్డి, నాయకులు దివాకర్‌రెడ్డి పాల్గొన్నారు. **చిన్నమండెం:** ఆలయాలు భక్తి పారవశ్యానికి సోపానాలని తెదేపా నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీప్రసాద్‌రెడ్డి అన్నారు. మండల పరిధిలోని దిగువగొట్టివీడు గ్రామంలో నూతన రామాలయ నిర్మాణానికి గురువారం ఆయన భూమి పూజ చేశారు. శ్రీవాణి ట్రస్టు ద్వారా ఈ ఆలయాన్ని నిర్మిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో తెదేపా మండల అధ్యక్షుడు రెడ్డెప్ప, శివప్రసాద్‌రాజు, నాగేశ్వర గ్రామస్థులు పాల్గొన్నారు.

కమలామర్రిలో జరిగిన భూమి పూజలో పాల్గొన్న తెదేపా నేత లక్ష్మీ ప్రసాద్‌రెడ్డి

భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ

పీలేరు, న్యూస్‌టుడే: పీలేరు షిర్డి సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయుడి విగ్రహ ప్రతిష్ఠ గురువారం ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామికి ప్రత్యేక పూజలు వేదపండితులు శ్రీనివాస దీక్షితులు, శివప్రసాద్‌స్వామి ఆధ్వర్యంలో జరిపారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. దత్తాత్రేయ స్వామిని పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ డాక్టర్ మల్లికార్జున, కార్యదర్శి వెంకట్రమణ, రామకృష్ణారెడ్డి, ప్రకాష్, శ్రీధర్, బుగ్గారెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

సుబ్బారావును సన్మానిస్తున్న కలికిరి పాలిటెక్నిక్ అధ్యాపక బృందం

సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

కలికిరి, న్యూస్‌టుడే: విద్యార్థులు పరిశ్రమ అవసరాలకు అనుగుణంగా తమ సాంకేతిక సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవాలని మదనపల్లె మిట్స్ డీమ్డ్ టుబి విశ్వవిద్యాలయం ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ జి.సుబ్బారావు సూచించారు. గురువారం కలికిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థుల సాంకేతిక అవగాహనపై ప్రత్యేక ఉపన్యాస కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మదనపల్లె డాక్టర్ సుబ్బారావు, డాక్టర్ ఏవీ పవన్‌కుమార్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సుబ్బారావు సెమీకండక్టర్ చిప్‌ల రంగంలో ఉపాధి అవకాశాలు అన్న అంశంపై మాట్లాడారు. ఇంజనీరింగ్ విభాగాలు అన్నింటిలోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగం, మెషిన్ లెర్నింగ్, డేటా అనలిటిక్స్, స్మార్ట్‌గ్రిడ్స్, ఆటోమేషన్, రోబోటిక్స్ వంటి రంగాల్లో ఏఐ ప్రాముఖ్యతను వివరించారు. కార్యక్రమంలో కలికిరి ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ శ్రీనివాసులు, విభాగాధిపతులు పాల్గొన్నారు.

బస్సులు నిలపాలని వినతి

వాల్మీకిపురం, న్యూస్‌టుడే: వాల్మీకిపురంలోని తిరుపతి రోడ్డులోని కొత్త ఇందిరమ్మ కాలనీ ప్రాంతంలో ఆర్టీసీ బస్సులను ఆపాలని కోరుతూ వాల్మీకిపురం సీపీఎం మండల నాయకులు గురువారం రాయచోటిలోని ఆర్ఎం కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ జీవీ రమణకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్త ఇందిరమ్మ కాలనీతో పాటు పునుగుపల్లె ప్రాంతాల్లో దాదాపు దాదాపు 2 వేల ఇళ్లు ఉన్నాయని వివరించారు. ఇక్కడ ఆర్టీసీ బస్సులను ఆపితే ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఇందుకు ఆర్ఎం కార్యాలయ సిబ్బంది సానుకూలంగా స్పందించినట్లు ఆయన తెలిపారు.

సచివాలయం.. సౌకర్యాలు అధ్వానం

కలికిరి మండలం పల్లవోలు సచివాలయం పంచాయతీ కార్యాలయంలో అసౌకర్యంగా నడుస్తోంది. రూ.30 లక్షలతో నూతన భవనం నిర్మించినా కోర్టు సమస్యతో అసంపూర్తిగా ఆగింది. దీంతో సచివాలయ సేవలను సిబ్బంది చాలీచాలని పంచాయతీ కార్యాలయంలోనే సాగిస్తున్నారు. నూతనంగా రైతు సేవా కేంద్రం కూడా నిర్మించినా సేవలు గుండ్లూరు కేంద్రంగా సాగుతుండడంతో ఈ కేంద్రం నిరుపయోగంగా మారింది. సచివాలయ నిర్వహణను తాత్కాలికంగా రైతు సేవా ఇకనైనా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, కలికిరి**

గోడలు ఇలా.. రక్షణ ఎలా?

కదిరి ప్రధాన రోడ్డులో కుషావతి నదిపై నిర్మించిన వంతెన రక్షణ దిమ్మెలు శిథిలావస్థకు చేరాయి. వాటిని అక్కడక్కడ ధ్వంసం చేశారు. నది నీటి ప్రవహం తిలకించేందు తొంగి చూస్తుంటారు. ఈ దారిలో అధిక సంఖ్యలో బస్సులు, వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి. వెలిగల్లు జలాశయం సందర్శించడానికి వచ్చే పర్యాటలు ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా ప్రమాదం జరిగే అవకాశం ఉంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రమాదాలు జరగకముందే చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, గాలివీడు**

మలుపు.. ప్రమాదాలకు పిలుపు

కలికిరి-సోమల మార్గం పొట్టేకులవారిపల్లె వద్ద ప్రమాదకర మలుపు ఉంది. మలుపును గుర్తించేలా సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదు. దీంతో మలుపును గుర్తించని వాహన దారులు ప్రమాదాలకు గురవుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మలుపును సూచించే సూచిక బోర్డుతో పాటు వేగ నిరోధకాలు ఏర్పాటు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, కలికిరి**

వ్యర్థం.. అనర్థం

చిత్తూరు-కడప జాతీయ రహదారిపై కలకడ - బాటవారిపల్లెకు మధ్య రోడ్డు పక్కనే ప్లాస్టిక్ వ్యర్థాలుతో అధ్వాన్నంగా మారింది. పారిశుద్ధ్యం లోపించండంతో దోమలు వృద్ధి చెంది, అంటువ్యాధులు ప్రబలుతున్నాయని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

- **న్యూస్‌టుడే, కలకడ**

నైతిక విలువల్లేని విద్య విషం

సమావేశంలో మాట్లాడుతున్న మార్కారెడ్డి

లక్కిరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: నైతిక విలువలు లేని విద్య విషంతో సమానమని ప్రతి విద్యార్థి విలువలతో కూడిన విద్యను అభ్యసించాలని విశ్రాంత డిప్యూటీ డీఎంహెచ్‌వో దేశాయి మార్కారెడ్డి తెలిపారు. లక్కిరెడ్డిపల్లె మానవత సంస్థ ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలోని నలందా పాఠశాలలో అధ్యక్షుడు, మాజీ ఎంపీపీ ఉమాపతిరెడ్డి అధ్యక్షతన విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన సదస్సు నిర్వహించారు. నెల రోజుల విద్యా దీక్ష 20 సూత్రాల పత్రాన్ని విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఛైర్మన్ బాలసుబ్రహ్మణ్యం, కన్వీనర్ ఆరె శివయ్య, ఉపాధ్యక్షుడు పక్కీరయ్య, మానవత సభ్యులు పాల్గొన్నారు.

పీలేరులో చెక్ ధాం

వర్షాకాలంలో ప్రవహించే పీలేరు సమీపంలోని పింఛా నదిపై ముడుపులవేముల పంచాయతీ పాలేటమ్మ దేవత ఆలయం సమీపంలో నిర్మించిన చెక్‌డ్యాం 2020లో తెగిపోయింది. గత వైకాపా ప్రభుత్వం మరమ్మతుల విషయం గాలికి వదిలేయడంతో వర్షాకాలంలో నీరు నిలువలేని పరిస్థితి నెలకొని నీరు వృథాగా పోతోంది. చెక్ డ్యాంలో నీరు ఉంటే చుట్టుపక్కల వ్యవసాయ బోర్లలో నాటి మట్టం పెరుగుతుంది. ప్రస్తుతం చెక్ డ్యాంలో నీరు తగ్గుతున్న కారణంగా భూగర్భజలాలు అడుగంటుతున్నాయి. ఈ విషయమై నీటి పాదరుల శాఖ ఏఈ ఝాన్సీని వివరణ కోరగా దెబ్బతిన్న చెక్ డ్యాంల మరమ్మతుల విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని.. నిధులు రాగానే మరమ్మతులు చేయిస్తామన్నారు.

- **న్యూస్‌టుడే, పీలేరు**


పింఛా నదిపై తెగిన చెక్ డ్యాం ఇదే..

శాస్త్రీయతే అన్ని ప్రశ్నలకు సమాధానం

రాయచోటి, న్యూస్‌టుడే: ప్రతి పౌరుడు శాస్త్రీయంగా అన్ని ప్రశ్నలకు సమాధానం పొందవచ్చని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి విశ్వనాథ్ తెలిపారు. పట్టణంలో జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన జిల్లాస్థాయి ఉపన్యాస పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా కార్యదర్శి జి.వి.రమణ, జిల్లా సైన్సు అధికారి ఓబుల్‌రెడ్డి, డాక్టరు కె.భయారెడ్డి, రోటరీ క్లబ్ ప్రతినిధి ప్రకాష్‌రెడ్డి, అధ్యాపకుడు శివభాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులతో జన విజ్ఞాన వేదిక నాయకులు

పాల ఉత్పత్తి కేంద్రాలపై విజిలెన్స్

రాయచోటి, న్యూస్‌టుడే: రాయచోటిలోని పాల ఉత్పత్తి కేంద్రాల్లో గురువారం ఎన్‌ఫోర్సుమెంట్ అండ్ విజిలెన్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. పట్టణంలోని విజయ మిల్క్ చిల్లింగ్ సెంటర్, శ్రీలక్ష్మీ వెంకటేశ్వర మిల్క్ కలెక్షన్ సెంటర్లలో విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. పాల నమూనాలను సేకరించి నాణ్యత పరీక్షల నిమిత్తం చెన్నైలోని ప్రయోగశాలకు పంపడం జరిగిందని ఎన్‌ఫోర్సుమెంట్ అధికారులు శివన్న, శ్రీనివాసులురెడ్డి, డీసీటీవో గీతావాణిలు తెలిపారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

నియామకాలు అసంబద్ధం.. పీలేరు గ్రామీణ, న్యూస్‌టుడే: పది వార్షిక పరీక్షల్లో సిబ్బంది నియామకం అసంబద్ధంగా జరిగిందని ఆపస్ జిల్లా అధ్యక్షుడు నరసింహులు గురువారం పీలేరులో తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ సర్వీసు సీనియార్టీని పక్కన పెట్టి తక్కువ సర్వీసు ఉన్న వారిని చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్‌మెంట్ అధికారులుగా నియమించారని విమర్శించారు. ఈ విధానంపై పునరాలోచించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

జిల్లా పోలీస్ కార్యాలయం వద్ద నేలకొరిగిన భారీ సూచిక

గున్నికుంట్ల క్రాస్ రోడ్డు వద్ద విభాగినిపై దారిచూపని బోర్డు

దారి కాదు.. సూచికల నేలచూపు

వరిగ క్రాస్ రోడ్డు సమీపంలో పడిపోయినా పట్టించుకోలేదిలా..

జాతీయ రహదారుల అధికారుల నిర్లక్ష్యంతో సూచిక బోర్డులు నేల చూపు చూస్తున్నాయి. రింగు రోడ్డు, పట్టణంలోని ప్రధాన రహదారుల్లో ఉన్న సూచికలు కింద పడి నెలలు గడుస్తున్నా పట్టించుకోవడం లేదు. వాహన దారులు పదే పదే విజ్ఞప్తి చేస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. రింగు రోడ్డు విస్తరణలో భాగంగా ఎస్పీ కార్యాలయం వద్ద భారీ సూచిక బోర్డును పక్కన పెట్టేశారు. గున్నికుంట్ల క్రాస్ రోడ్డు వద్ద విభాగినిపై సూచిక బోర్డు ఒక వైపునకు ఒరిగింది. వరిగ క్రాస్ వద్ద వాహనం ఢీకొని సూచిక పడిపోయింది. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా పట్టణంలో సుమారు పది ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. కింద పడిపోయిన సూచిక బోర్డుల ఇనుప కడ్డీలను గుర్తు తెలియని వ్యక్తులు ఎత్తుకెళుతున్నారు. అధికారులు స్పందించి సూచికలను ఏర్పాటు చేయాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

- **న్యూస్‌టుడే, రాయచోటి పట్టణం**

రోడ్లపై గుంతలు.. చెత్త కుప్పలు

రాయచోటి పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం తరలిపోవడంతో పాత కలెక్టరేట్ పరిసర ప్రాంతాలు చెత్తతో నిండిపోతున్నాయి. ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల వద్ద రోడ్డుకు చెత్త పేరుకు పోయింది. బస్టాప్‌లో సిమెంటు బల్లల కింద ప్లాస్టిక్ కవర్లు, చెత్త పేరుకుపోతోంది. కళాశాల పొడవునా ఉన్న కంచె చెత్తా చెదారంతో దర్శనమిస్తోంది. విభాగినికి ఇరువైపులా రోజుల తరబడి చెత్త పేరుకు పోతున్నా పట్టించుకునే వారు లేరు. ఫుట్‌పాత్‌పై పలుచోట్ల రోడ్డు కుంగడం, మరికొన్ని చోట్ల గుంతలు ఏర్పడటంతో వాహన చోదకులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రి వేళల్లో వాహనదారులు ప్రమాదాల బారిన పడే ప్రమాదం లేకపోలేదు. అధికారులు స్పందించి చెత్తను తొలగించి, గుంతలను పూడ్చాలని స్థానికులు కోరుతున్నారు.

నడక దారిపై గుంతలు

పాలిటెక్నిక్ కళాశాల బస్టాప్‌లో బల్లల కింద పేరుకున్న చెత్త

బహిరంగ ప్రకటన

అన్నమయ్య జిల్లా, పీలేరు మండలం, యర్రగుంట్లపల్లి గ్రామం మజరా, ముడుపులవేములవారిపల్లిలో కాపురముండు నా కక్షిదారైన శ్రీ కంభం రమణారెడ్డి కుమారుడైన కంభం మధుసూధనరెడ్డి మరియు వగైరాలు తరపున యావన్మందికి తెలియజేయడం ఏమనగా !

క్రింది షెడ్యూల్ దాఖలా ఆస్తిలో మా కక్షికర్త మరియు వగైరాలు అన్నమయ్య జిల్లా పీలేరు మండలం & గ్రామం, తిరుపతి రోడ్డు నందు కాపురముండు 1. గుండ్లూరు శాంతమ్మ, భర్త లేట్ జి.రెడ్డెప్ప, 2. గుండ్లూరు విజయ్‌కుమార్, తండ్రి లేట్ జి.రెడ్డెప్ప, 3. జి.శ్రీదేవి, భర్త అరుణాచలం గోపి, తండ్రి లేట్ జి.రెడ్డెప్పల జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ అయిన ఊటుకూరి సుధాకర్‌రెడ్డి, తండ్రి క్రిష్టారెడ్డి, నివాసం కోటపల్లి, పీలేరు గ్రామం & మండలం వద్ద పలు రిజిస్టరు విక్రయ పత్రాల ద్వారా ఖచ్చితమైన చెక్కుబందులతో కొంత ఆస్తిని కొనుగోలు చేసివున్నారు. ఇలా ఉండగా నా కక్షికర్త మరియు వగైరాలు, వారు కొనుగోలు చేసిన ఆస్తిని భాగపరిష్కారం కోరుతూ లీగల్ నోటీసులు ఇచ్చిననూ, పై వారి నుండి ఎలాంటి ప్రతిస్పందన లేకపోవడంతో, నా కక్షికర్త మరియు వగైరాలు పై కనిన 1. గుండ్లూరు శాంతమ్మ, 2.గుండ్లూరు విజయ్ కుమార్, 3. జి.శ్రీదేవి మరియు వీరి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డర్ అయిన ఊటుకూరి సుధాకర్ రెడ్డి మరియు షెడ్యూలు దాఖలా ఆస్తి సర్వేనెంబర్లలో మరికొందరు హక్కుదారులయిన 1.బి.సి.శైలజ, భర్త బి.సి. పురుషోత్తంరెడ్డి, 2. మేకల రవీంద్రనాధరెడ్డి, తండ్రి లేట్ వెంకటరెడ్డి, 3. షేక్ జునైబ్ బీ, భర్త యాకూబ్ సాహెబ్, 4. ఎస్. సయ్యద్ సాహెబ్, తండ్రి హుసేన్ సాహెబ్, 5.మేకల ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తండ్రి దొరస్వామిరెడ్డిలపై నా కక్షికర్త మరియు వగైరాలకు రాబడిన ఆస్తి భాగపరిష్కారం కోరుతూ సర్వశ్రీ పీలేరు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టు నందు OS No.16/2024 దావా దాఖలు చేసినారు. సదరు దావాలో పైకనిన ప్రతివాదులు షెడ్యూల్ దాఖలా ఆస్తిని ఇతరులెవ్వరికీ అమ్మనివ్వకుండా మధ్యంతర ఉత్తరువులు కోరుతూ IA No. 74/2024ను కూడా దాఖలు చేసినారు. పై వారిలో 6వ ప్రతివాది అయిన మేకల రవీంద్రనాథరెడ్డి మాత్రమే తన written statementను తప్పుడు సంగతులతో దాఖలు చేసినాడు. ఇలా ఉండగా పై కనిన ప్రతివాదులు షెడ్యూలు దాఖలా ఆస్తిని తప్పుడు సంగతులతో మభ్యపెట్టి ప్లాట్స్ వేసి ఇతరులకు విక్రయించుటకు ప్రయత్నిస్తున్నారని తెలిసినది. కావున ఎవరైనా పై కనిన వారి వద్ద నుండి క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిపై ఎటువంటి క్రయ, విక్రయములు జరిపినా అవి ఎంతమాత్రమూ చెల్లనేరవనియూ మరియు నా కక్షికర్త మరియు వగైరాల హక్కుకు ఎలాంటి భంగం కలగదని అట్లు ఎవరైనా కొనుగోలు చేసినా క్రయ, విక్రయాలు జరిపినా అట్టివారిపై నా కక్షికర్త మరియు వగైరాలు తీసుకొనబోవు సివిల్ మరియు క్రిమినల్ కేసులకు బాధ్యులగుదురని యావన్మందికి తెలియజేయడమైనది.

SCHEDULE : Annamayya District- Piler Sub-District & Mandal, Bodumalluvaripalle Revenue Village & Grama Panchayat: 1.S.No. 155 Dry Extent Ac 1.77 cents paiki Ac.0.28.3cents, bounded on East : Land of Saikumar, Bhanu & S.Modeen Basha : West : Cart Track, North : Land of Rajak Khan, South : Piler Boundary & others, 2. S.No. 157/4 dry Extent Ac 2.86 cents paiki Ac 0.47.66cents Bounded on East : Kalva, West : Cart Track & land in S.No:158, North : Lands of Gopal Reddy, Yakub saheb, RafiSaheb, South : Lands of S.Bavaji, S.Ahamad Basha & others, 3.S.No. 157/16 Extent Ac 0.14 cents Pura Bounded on East : Land of Santhamma, West : Cart Track, North : Land of Santhamma, South : Land of Kesava Reddy & others, 4. S.No. 157/17 dry Extent Ac 0.18 cents paiki Ac.0.03cents, Bounded on East : Kalva, West Land of Santhamma in S.No 157/14, North : Land of Purushotham Reddy & Radhakrishnamma, South : Land of P.Rajaksaheb in S.No: 157/18, and 5. S.No. 157/18 dry Extent Ac1.20 cents paiki Ac.0.20 cents, Bounded on East : Land of Saikumar, Rafi & S. Mahaboob Basha, West : Cart Track, North : Land of Rajak Khan, M. Krishnaiah & others, South : Land of G. Santhamma in S.No:157/16 & S.No : 157/17 & others.

ఇట్లు : శ్రీ తెనాలి రామసుబ్రమణ్యం, న్యాయవాది, పీలేరు, సెల్ : 9440249169,

(c) eenadu

మదనపల్లె

• మదనపల్లె • తంబళ్లపల్లె • పుంగనూరు

ఆరుతడి పంటల సాగు మేలు

నిమ్మనపల్లె, సదుం, న్యూస్‌టుడే: జిల్లాలో భూగర్భజలాలు క్రమంగా తగ్గిపోతున్న నేపథ్యంలో రైతులు ఆరుతడి పంటలు సాగుచేయాలని జిల్లా వ్యవసాయాధికారి శివనారాయణ పేర్కొన్నారు. గురువారం నిమ్మనపల్లె మండలం కొమ్మిరెడ్డిగారిపల్లెలో పొలంబడి కార్యక్రమాన్ని పరిశీలించారు. ఎకరా వరిసాగుకు 20-30 లక్షల లీటర్ల నీరు అవసరమవుతుందని, చిరుధాన్యాల సాగుచేస్తే నీరు ఆదా అయి.. సాగువిస్తీర్ణం పెరుగుతుందన్నారు.

● సదుం మండలం చింతమాకులపల్లె పంచాయతీలో రైతులు సాగు చేసిన వరిసాగు, వ్యవసాయ బోరుబావులను పరిశీలించారు.

ఏజీపీగా సురేష్‌బాబు

పుంగనూరు, న్యూస్‌టుడే: స్థానిక సీనియర్ న్యాయవాది బి.సురేష్‌బాబును ఏజీపీగా నియమిస్తూ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ప్రతిభాదేవి ఉత్తర్వులు ఇచ్చారు. మూడేళ్ల పాటు ఏజీపీగా కొనసాగడంతో పాటు గౌరవ వేతనం కల్పిస్తారని పేర్కొన్నారు.

కంకర రహదారిపై నరకయాతన

మదనపల్లె మండలం పోతబోలు పంచాయతీ కొత్తగాండ్లపల్లె గ్రామస్థులు కంకర పరచిన రహదారిపై రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. వైకాపా హయాంలో ఆర్భాటంగా కొత్తగాండ్లపల్లె 3.5 కిలోమీటర్ల వరకు తారు రోడ్డు పనులు మంజూరుచేశారు. ఆరోగ్యవరంలోని తిరుపతి క్రాస్‌రోడ్డు కొత్తగాండ్లపల్లె, భూమకవారిపల్లె, చెన్నకేశవస్వామి దేవాలయం మీదుగా పోతబోలు క్రాస్ రోడ్డు వరకు కంకరపరచి వదిలేశారు. ప్రభుత్వం మారడంతో పనులు నిలిపేశారు. ద్విచక్ర వాహనాలు అదుపు తప్పుతున్నాయి. నడచి వెళ్లాలన్నా నరకయాతన అనుభవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ**

మార్లపల్లెలో పగలే వెలుగులు

మార్లపల్లెలో మూడు వీధి దీపాలు రాత్రీపగలు వెలుగుతూనే ఉన్నాయి. స్థానిక పాఠశాల నుంచి అమ్మవారి ఆలయం మధ్యలో ఉన్న ఈ దీపాలకు ఆన్‌ఆఫ్ వ్యవస్థ సక్రమంగా లేకపోవడంతో వెలుగుతూనే ఉన్నాయి. విద్యుత్తు వృథాతో పాటు దీపం దెబ్బతినే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రాత్రి వేళల్లో మాత్రమే వెలిగేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పుంగనూరు

అసంపూర్తిగా భవనం.. రైతుల అవస్థ

మదనపల్లె మండలం బసినికొండ-2 పంచాయతీలో రైతు సేవాకేంద్రం పనులు అసంపూర్తిగా నిలిచిపోవడంతో రైతులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. గత ప్రభుత్వం హయాంలో రూ.23.95 లక్షల అంచనా వ్యయంతో నిర్మాణం ప్రారంభించారు. 80 శాతం పూర్తికాగా.. గుత్తేదారులకు బిల్లులు మంజూరు కాలేదని మిగిలిన అరకొర పనులు అప్పట్లోనే నిలిపేశారు. దీంతో రైతులు మదనపల్లె వ్యవసాయ గోదాములో ఏర్పాటు చేసిన ఏవో కార్యాలయానికి రావాల్సి వస్తోంది. **- న్యూస్‌టుడే, మదనపల్లె గ్రామీణ**

మలుపు.. ఆదమరిస్తే ప్రమాదం

సోమల- నంజంపేట మార్గంలో దిగువకుంట కొద్దిపాటి వర్షం పడినా నిండిపోతుంది. మలుపులో ప్రహరీలేకపోవడంతో వాహనదారులు ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా నీటి కుంటలో పడే అవకాశం ఉంది. గతంలో ఈ మలుపులో పలువురు ప్రమాదాలకు గురయ్యారు. అధికారులు మలుపులో రక్షణ గోడ నిర్మించేందుకు చొరవ తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, సోమల

మేమున్నాం.. మీకు తోడుగా..

మదనపల్లె పట్టణం: 80085 74611
తంబళ్లపల్లె: 94416 29636
పుంగనూరు: 80085 74622
(10 AM TO 1 PM)

మదనపల్లెగ్రామీణ, న్యూస్‌టుడే: ? కోళ్లబైలు పంచాయతీ ఇందిరమ్మ కాలనీలో ఇళ్ల ఎదుట మురుగు కాలువ తవ్వేసి వదిలేశారు. మురుగు ఇళ్ల మధ్యలో చేరి నిలిచి దుర్వాసన వస్తోంది. **- కృష్ణమూర్తి** ★ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **– భారతి, డిప్యూటీ ఎంపీడీవో**

? కొత్తిండ్లు పంచాయతీ రంగారెడ్డికాలనీలో వీధుల్లో చెత్తాచెదారం గుట్టలుగా పేరుకుపోయి దుర్వాసన వస్తోంది. దోమల నిలయంగా మారింది. సిబ్బంది పట్టించుకోవడం లేదు. **- రమణమ్మ, రంగారెడ్డికాలనీ** ★ పారిశుద్ధ్య పనులుచేయిస్తాం. – షర్ఫుద్దీన్, కార్యదర్శి

? కోళ్లబైలు-1 పంచాయతీ వైఎస్ఆర్ కాలనీలో మురుగు రోడ్లపై పారుతోంది. **- భవానీ, వైఎస్ఆర్ కాలనీ** ★ రోడ్లపై మురుగు పారకుండా పారిశుద్ధ్య చర్యలు తీసుకుంటాం. – పవన్‌కుమార్, కార్యదర్శి

? పట్టణంలోని ఎన్టీఆర్ విస్తరణ ప్రాంతంలో రెడ్డెమ్మ పిండి మిషన్ మలుపులో వీధిదీపాలు వెలగడం లేదు. రాత్రివేళ కుక్కల బెడదతో విద్యార్థులు, మహిళలు భయాందోళన చెందుతున్నారు. **- నీలవేణి, ఎన్టీఆర్ విస్తరణ** ★ వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. – శ్రావణి, పురపాలిక డీఈ

పుంగనూరు, న్యూస్‌టుడే: ? నగరివీధిలో మురుగు కాలువలు శుభ్రం చేయాలి. పలు చోట్ల కట్టడాలు దెబ్బతినడంతో మురుగు సక్రమంగా పారడం లేదు. **- బాలాజి, తేరువీధి** ★ మురుగు తొలగిస్తాం. – మునివెంకటప్ప, శానిటరీ ఇన్‌స్పెక్టరు

సోమల, న్యూస్‌టుడే: ? ఇరికిపెంట పంచాయతీ పాయలగుట్ట ఇర్లపల్లెలో తాగునీటి బోరు మరమ్మతుకు గురికావడంతో నీటి సమస్య తలెత్తి గిరిజనులు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారు. **– ఈశ్వరమ్మ, పాయలగుట్ట ఇర్లపల్లె** ★ బోరు మరమ్మతు చేయిస్తాం. **- రెడ్డెప్ప, సర్పంచి**

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ? రాగానిపల్లెలో మురుగు కాలువలను శుభ్రం చేయాలి. **-స్థానికులు** ★ పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. – బసవరాజా, పంచాయతీ కార్యదర్శి

వీధి దీపాలకు మరమ్మతులు

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు రూరల్ పరిధిలోని పలు ప్రాంతాలలో 60 వీధిదీపాలు మరమ్మతు చేశామని పురపాలక డీఈఈ మహేష్ తెలిపారు. 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా' శీర్షిక ప్రచురించిన కథనానికి అధికారులు స్పందించడంతో స్థానికులు హర్షిస్తున్నారు. ఈ నెల 14న నక్కబండలో, 18న మినీ బైపాస్ రోడ్‌లో, 19న భగత్‌సింగ్ కాలనీ, 23న ఎన్‌ఎస్‌పేట విస్తరణ వీధుల్లో, 26న మేలుపట్ల, భగత్‌సింగ్ కాలనీలో వీధిదీపాలు వెలగలేదని వార్తలు ప్రచురితమయ్యాయి. దీంతో అధికారులు స్పందించి మరమ్మతు చేయించారు.

కందూరులో కొత్త పైపులైన్ ఏర్పాటు

సోమల, న్యూస్‌టుడే: కందూరు పంచాయతీ పఠాన్‌వీధిలో పైపులైన్ మరమ్మతుకు గురికావడంపై 'మేమున్నాం మీకు తోడుగా'లో బుధవారం ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి జయశంకర్ కొత్తపైపులైన్ ఏర్పాటుకు చొరవ తీసుకొన్నారు.

పుంగనూరు.. పట్టించుకోండి సారూ!

పుంగనూరు, న్యూస్‌టుడే: పుంగనూరు పురపాలిక పరిధిలో ప్రజలను పలు సమస్యలు వెంటాడుతున్నాయి. తాగునీరు, వీధిదీపాలు, పారిశుద్ధ్యం, పైపులైన్ల నిర్వహణ, రోడ్ల మరమ్మతు, కుక్కలు, ఆవుల రోడ్లపై సంచారం వంటి ఇబ్బందులను ప్రజలు ఎదుర్కొంటున్నారు. 31 వార్డులు.. 63,532 మంది జనాభా 16.53 చ.కి.మీ. విస్తరించిన పట్టణంలో తాగునీరు, వీధిదీపాలు, రోడ్లు, కాలువల నిర్మాణం, మరమ్మతులు, పారిశుద్ధ్యం మరింత మెరుగుపడాల్సి ఉంది.

ప్రకాశం కాలనీలో పైపులైన్ల కోసం తవ్విన సీసీ రోడ్డు

పట్టణ ప్రజలను వెంటాడుతున్న సమస్యలు

● **తాగునీరు:** బోరుబావులపై ఆధారపడి నీటి సరఫరా చేస్తున్నారు. విస్తరణ ప్రాంతాలైన భగత్‌సింగ్ కాలనీ, మేలుపట్ల మలుపు, ఆర్‌ఆర్ కాలనీ, ఎన్‌జీఆర్ కళాశాల వెనుక కాలనీలో పైపులైన్ల విస్తరణ జరపాలి. భగత్‌సింగ్ కాలనీలో వేసిన బోరుకు మోటారు అమర్చాలి. రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని ఈ పనులు వేగవంతం చేయాలి. ముఖ్యంగా పట్టణంలో గల పైపు లైన్లలో రామసముద్రం రోడ్డులో, మేలుపట్ల వంతెన వద్ద నీటి సరఫరా పైపులైన్లు మురుగులో ఉన్నాయి. వేసవిలో ఏమాత్రం నీటి కలుషితం జరిగితే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉంది. ● ప్రకాశం కాలనీలో పైపులైన్ల కోసం తవ్వి గాడిని పూడ్చారు. కానీ మరమ్మతులు చేయలేదు.

● పట్టణ నడిబొడ్డున సాగే కౌండిన్య, రాయలచెరువు కాలువలు మురుగుకు నిలయంగా మారాయి. వీటి కాలువల మురుగు చేరుతుండటంతో దోమలకు స్థావరమవుతున్నాయి. ఈ కాలువలకు లైనింగ్ పనులు చేపట్టి పట్టణ శివారు వరకు మురుగునీటిని తీసుకెళ్లి వదిలేస్తే పట్టణంలో పారిశుద్ధ్యం మరింత మెరుగుపడుతుంది.

● **ప్రత్యేక చర్యలు:** రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని నీటి సరఫరా, పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాం. సీసీ రోడ్లు, కాలువల అవసరం, మరమ్మతులు అవసరమైన ప్రాంతాలను గుర్తించాం. ప్రాధాన్యతాంశాల దృష్టిలో తీసుకొని పనులు చేపడతాం.

- మధుసూదనరెడ్డి, పురపాలిక కమిషనరు

పాఠశాల స్థల ఆక్రమణపై ఫిర్యాదు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: నిమ్మనపల్లె జడ్పీ ఉన్నతపాఠశాల స్థలంలో ఓ వ్యక్తి ఇంటి నిర్మాణం చేపట్టడంపై గ్రామస్థులు తహసీల్దార్ తహసీన్‌కి గురువారం ఫిర్యాదు చేశారు. రెవెన్యూ అధికారులు స్థలాన్ని పరిశీలించి నిర్మాణాన్ని నిలుపుదల చేశారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ

సదుం, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులను శుక్రవారం నుంచి తనిఖీ బృందం పరిశీలించనున్నట్లు ఎంపీడీవో రాధారాణి తెలిపారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సమన్వయ సమావేశం జరిగింది. ఏపీడీ శ్రీనివాసులు మాట్లాడుతూ 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి 31 వరకు మొత్తం రూ.3.50 కోట్లతో జరిగిన 1,136 పనులను సామాజిక తనిఖీ బృందం పరిశీలించి నివేదిక అందజేస్తుందన్నారు.

సర్వేలు నిర్లక్ష్యం చేస్తే చర్యలు

నిమ్మనపల్లె, న్యూస్‌టుడే: ప్రభుత్వం అప్పగించే సర్వేలను నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తిచేయాలని, లేదంటే చర్యలు తప్పవని జిల్లా సచివాలయ అధికారి లక్ష్మీపతి సిబ్బందిని హెచ్చరించారు. గురువారం నిమ్మనపల్లె మండలం రెడ్డివారిపల్లె సచివాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐవీఆర్‌ఎస్ కాల్స్‌పై రాష్ట్ర సచివాలయశాఖ నిర్వహించే సర్వేల్లో ప్రజల నుంచి మంచిపేరు రావాలని సూచించారు. ప్రజలకు సకాలంలో సేవలు అందిస్తేనే అది సాధ్యమవుతుందన్నారు. ఎంపీడీవో పర్వీన్‌తాజ్, ఈవో రమేశ్‌బాబు, డిప్యూటీ ఎంపీడీవో లక్ష్మీపతి యాదవ్, గ్రామ కార్యదర్శి గాయత్రి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్ని పరీక్షకు సిద్ధం చేయండి

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులు పబ్లిక్ పరీక్ష రాయడానికి మానసికంగా సిద్ధం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి సుబ్రహ్మణ్యం ఉపాధ్యాయులను ఆదేశించారు. మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలను గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పబ్లిక్ పరీక్షను ఎలాంటి ఆందోళన లేకుండా రాయడానికి విద్యార్థులకు అవసరమైన కౌన్సెలింగ్ ఇవ్వాలని సూచించారు. ఆయన వెంట హెచ్‌ఎం వేమనారి, ఉపాధ్యాయులు లక్ష్మీనారాయణ, అహమ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

పురస్కారానికి ఎంపిక

మదనపల్లె విద్య: మదనపల్లెలోని పోర్డు సంస్థ డైరెక్టర్ లలితమ్మను సవ్యసాచి గ్రూప్స్ ఆఫ్ ఇండియా, శ్రీశ్రీ కళావేదిక వారు జాతీయ స్థాయి మహిళా కీర్తిరత్న ఉమెన్ ఎక్స్‌లెన్స్ పురస్కారానికి ఎంపిక చేసినట్లు సంస్థ సభ్యులు తెలిపారు.

ఐక్యతకు ప్రతీక రంజాన్ మాసం

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఐక్యతకు ప్రతీక రంజాన్ మాసం నిలుస్తుందని రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్, తెదేపా రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్ పేర్కొన్నారు. గురువారం కురబలకోట మండలం ముదివేడులో తెదేపా యువసభ్యుడు అఫ్జల్‌బాషా ఆధ్వర్యంలో ఇచ్చిన ఇఫ్తార్ విందులో ఆయనతోపాటు తెదేపా నాయకులు పాల్గొన్నారు. రాష్ట్రాభివృద్ధి జరగాలని, దేశంలోని ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ముస్లిం సోదరులు ప్రార్థించారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు ఆయూబ్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో పాల్గొన్న హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్, తెదేపా రాజంపేట పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పఠాన్‌ఖాదర్‌ఖాన్

నేటి నుంచి గట్టువేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

రామసముద్రం, న్యూస్‌టుడే: రామసముద్రం మండలం చెంబకూరులో వెలసిన గట్టువేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు శుక్రవారం సాయంత్రం అంకురార్పణతో ప్రారంభిస్తున్నట్లు ఉత్సవ కమిటీ నిర్వాహకులు తెలిపారు. 27న అంకురార్పణ, 28న ధ్వజారోహణ, సూర్యప్రభ వాహనం, మార్చి 1న సింహవాహనం, 2న శేషవాహనం, 3న హనుమంత వాహనం, 4న గజవాహనం, 5న కల్యాణోత్సవం, గరుడవాహనం, 6న బ్రహ్మ రథోత్సవం, 7న దోపోత్సవం, 8న వసంతోత్సవం, ధ్వజావరోహణం, 9న పూలంగిసేవ, 10న శయనోత్సవాలతో ఉత్సవాలు ముగుస్తాయని వివరించారు.

మల్లయ్యకొండలో నూతన విగ్రహాల ప్రతిష్ఠ నేడు

తంబళ్లపల్లె, ములకలచెరువు, న్యూస్‌టుడే: తంబళ్లపల్లె మల్లయ్యకొండలో పునర్నిర్మించిన ఆలయాల్లో శుక్రవారం విగ్రహాల ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో మునిరాజా తెలిపారు. మల్లయ్యకొండ కింద నిర్మించిన వినాయక ఆలయం, ఆంజనేయస్వామి ఆలయం, కొండ మార్గం మధ్యలో నిర్మించిన ఏనుగుమల్లమ్మ ఆలయంలో శాస్త్రోక్తంగా విగ్రహాల ప్రతిష్ఠ ఉంటుందన్నారు.

ఏనుగుమల్లమ్మ ఆలయం

వైభవంగా కల్యాణోత్సవం

పెద్దతిప్పసముద్రం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని విరూపాక్షస్వామి ఆలయంలో శివపార్వతులకు కల్యాణోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. ఆలయ ఆవరణలో అన్నదానం చేపట్టారు. ఆలయ సేవకులు సనగరం పట్టాభిరామయ్య పాల్గొన్నారు.

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా పాండురంగారావు

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్యవైశ్య సంఘం మదనపల్లె శాఖకు నూతన అధ్యక్షుడిగా బింగి పాండురంగారావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆయన ఎంపికపై పలువురు ఆర్యవైశ్యులు హర్షం ప్రకటించారు. ఈయన గతంలో ప్రసన్న వెంకన్న ఆలయానికి ఛైర్మన్‌గా వ్యవహరించారు.

సీఎం సహాయనిధి పంపిణీ

రొంపిచెర్ల, న్యూస్‌టుడే: పలు అనారోగ్య సమస్యలతో చికిత్స పొందిన పుంగనూరు నియోజకవర్గంలో పది మందికి రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన రూ.12.70 లక్షల విలువైన చెక్కులను రొంపిచెర్లలో నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి గురువారం పంపిణీ చేశారు. పేదలు చికిత్స పొందడానికి ఈ పథకం వరం లాంటిదని అన్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు రమణ, రఘునాథ్, గోవర్దన్, హరిబాబు, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.



రొంపిచెర్ల: చెక్కు పంపిణీ చేస్తున్న పుంగనూరు తెదేపా ఇన్‌ఛార్జి చల్లా రామచంద్రారెడ్డి

త్వరితగతిన ఏకీకృత కుటుంబ సర్వే

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వేతో పాటు పన్ను వసూళ్లు త్వరితగతిన పూర్తిచేయాలని డీడీవో అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా స్వర్ణ పంచాయతీల అధికారి లక్ష్మీపతిలు సిబ్బందిని ఆదేశించారు. గురువారం తట్టివారిపల్లె పంచాయతీలో క్షేత్రస్థాయిలో తనిఖీచేశారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడుతూ కేటాయించిన లక్ష్యాలు మార్చి నెలాఖరిలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్‌నాయక్, పీడీవోలు పవన్‌కుమార్, నవాజ్‌బాషా, రవికుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

తట్టివారిపల్లెలో తనిఖీ చేస్తున్న డీడీవో అమర్‌నాథ్‌రెడ్డి

విద్యార్థుల శ్రమదానం

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కొత్తయిండ్లు మున్సిపల్ ఉన్నత పాఠశాల ఎదుట ప్రమాదకరంగా ఉన్న గుంతలను గురువారం స్కౌట్ విద్యార్థులు, ఉపాధ్యాయులు మట్టిపోసి చదును చేశారు. హెచ్‌ఎం ఉషానీల మాట్లాడుతూ.. విద్యార్థులు పలుమార్లు ప్రమాదాలకు గురయ్యారని, దాతల సహకారంతో మట్టి తోలించి గుంతలు పూడ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో స్కౌట్ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నట్లు చెప్పారు.

గుంతలు పూడ్చుతున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

వంద శాతం పన్నులు వసూలు చేయాలి

ములకలచెరువు, న్యూస్‌టుడే: మండలంలోని ప్రతి పంచాయతీలో వంద శాతం పన్నులు వసూలు చేయాలని ఎంపీడీవో హరినారాయణ సూచించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తత

మదనపల్లె విద్య, న్యూస్‌టుడే: వేసవిలో అగ్నిప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని అగ్నిమాపక అధికారి శివప్ప అన్నారు. గురువారం సాయంత్రం పీపుల్‌ట్రీ పాఠశాలలో అగ్నిప్రమాదాల నియంత్రణపై అవగాహన కల్పించారు. పలు రకాల అగ్నిప్రమాదాలను ఎలా నియంత్రించాలనే అంశంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ మమత, ఉపాధ్యాయులు, అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

మంటల నియంత్రణపై వివరిస్తున్న మదనపల్లె అగ్నిమాపక సిబ్బంది

ఉర్దూ అకాడమి కాలమానిని ఆవిష్కరణ

పుంగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఏపీ రాష్ట్ర ఉర్దూ అకాడమి ప్రచురించిన కాలమానపట్టికను ఎంఈవోలు నటరాజరెడ్డి, రెడ్డెన్నశెట్టి గురువారం స్థానిక ఎమ్మార్సీ ఆవరణలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో కార్యదర్శి రబ్బాని, సీఆర్పీలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ కార్యాలయం ఎన్నటికో?

మదనపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఆర్టీసీకి చెందిన జిల్లా ప్రజా రవాణాధికారి కార్యాలయం రెండు నెలలు గడుస్తున్నా ఏర్పాటు కాలేదు. జిల్లా ప్రజా రవాణాధికారి కార్యాలయం (డీపీటీఓ) మదనపల్లె పరిధిలో మదనపల్లెలోని 1, 2 డిపోలు, పీలేరు, రాయచోటి, పుంగనూరు డిపోలు ఉండగా, ప్రస్తుతం డీపీటీఓ కార్యాలయం ఇంకా రాయచోటిలో కొనసాగుతోంది. ఒక్క డిపో మాత్రం ఇక్కడ ఉండగా, మిగిలినవి కొత్త జిల్లాకు చేరువలో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జనవరి 1న మదనపల్లెను జిల్లా కేంద్రంగా ప్రకటించగా, జిల్లాలోని పలు కార్యాలయాలన్నీ దశల వారీగా ఇక్కడ ఏర్పాటయ్యాయి. ఈ నేపథ్యంలో పట్టణ శివార్లలోని దేవతానగర్‌లో ఒక భవనాన్ని జిల్లా కార్యాలయం కోసం అద్దెకు ఎంపిక చేసి ప్రతిపాదన పంపగా, ఇంతవరకు అనుమతి రాలేదు. ఇకనైనా జిల్లా కార్యాలయం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సిబ్బంది కోరుతున్నారు.

ప్రతిపాదిత అద్దె భవనం

చదువుతోపాటు సంస్కారం ముఖ్యం

పుంగనూరు గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యార్థులు చదువుతో పాటు సంస్కారం అలవర్చుకోవాలని ఎంఈవో నటరాజరెడ్డి తెలిపారు. గురువారం గూడూరుపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో హెచ్‌ఎం మహేష్ నారాయణ అధ్యక్షతన నిర్వహించిన విద్యార్థుల వీడ్కోలు సమావేశంలో మాట్లాడారు. పది విద్యార్థులు చక్కగా పరీక్షలు రాసి వంద శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. విద్యార్థులు నృత్యాలతో అలరించారు.

ఓంకారంలో కొవ్వొత్తులు వెలిగిస్తున్న విద్యార్థులు

వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యం

రామసముద్రం: వందశాతం ఉత్తీర్ణతే లక్ష్యమని ప్రధానోపాధ్యాయుడు వెంకటరమణనాయుడు అన్నారు. మట్లవారిపల్లె ఉన్నతపాఠశాలలో గురువారం పది విద్యార్థులకు వీడ్కోలు సమావేశం జరిగింది. ప్రతి విద్యార్థి పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మంచిపేరు తేవాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ చిట్టిబాబు, రామసముద్రం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు చిట్టిబాబు పాల్గొన్నారు.

యువత భవితను చిదిమేస్తున్న కూల్‌లిప్

పుంగనూరు గ్రామీణం: కూల్‌లిప్ అనే ప్రమాదకర మాదకద్రవ్యాలను చాక్లెట్లులా చిల్లర దుకాణాల్లో విక్రయిస్తున్నారని సీఐ సుబ్బరాయుడు తెలిపారు. గురువారం స్థానిక ఠాణాలో సీఐ మాట్లాడుతూ.. పాఠశాల, కళాశాల విద్యార్థులను లక్ష్యంగా చేసుకుని కూల్‌లిప్ వంటి నికోటిన్ మాదక ద్రవ్యాలను విక్రయిస్తూ యువత భవిష్యత్తును చిదిమేస్తున్నారన్నారు.

సీపీఐ నాయకుల నివాళి

మదనపల్లె గ్రామీణ, న్యూస్‌టుడే: కమ్యూనిస్టు యోధుడు నల్లకన్ను నేటి యువతకు ఆదర్శమని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణప్ప పేర్కొన్నారు. గురువారం సీపీఐ ఆధ్వర్యంలో ఎస్‌టీయూ కార్యాలయంలో వద్ద కామ్రేడ్ నల్లకన్ను చిత్రపటానికి నివాళి అర్పించారు. సీపీఐ నాయకులు మురళి, రెడ్డిశేఖర్, తిరుమలప్ప, దేవా, లోకేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీసీ విశ్రాంత ఉద్యోగుల హర్షం

మదనపల్లె అర్బన్: ఆర్టీసీలో విశ్రాంత ఉద్యోగుల సమస్యలను శాసనసభలో ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ప్రస్తావించడంపై విశ్రాంత ఉద్యోగులు హర్షం ప్రకటించారు. స్థానిక బస్టాండు ఆవరణలో గురువారం విశ్రాంత ఉద్యోగులు సమావేశమై సమస్యలపై చర్చించారు. విశ్రాంత ఉద్యోగులు మాట్లాడుతు ఇటీవల ఎమ్మెల్యేను కలసి సమస్యలపై వినతిపత్రం అందించామన్నారు. స్పందించిన ఎమ్మెల్యే శాసనసభలో విశ్రాంత ఉద్యోగుల సమస్యలను ప్రస్తావించి, రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తెచ్చారన్నారు. కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం నాయకులు భీమయ్య, కె.ఆర్.మూర్తి, పి.వి.రమణ తదితరులు పాల్గొన్నారు.

రేపు బూర్లపల్లెలో ఉచిత వైద్య శిబిరం

పెద్దతిప్పసముద్రం: బూర్లపల్లె పంచాయతీ కేంద్రంలో శనివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని యంగ్ ఇండియా ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. బెంగళూరుకు చెందిన వైదేహి ఆసుపత్రి వారు నిర్వహించే శిబిరంలో వైద్య నిపుణులు లోకేష్, భారతి తదితరులు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారన్నారు.

చెట్టు పైనుంచి పడి వ్యక్తి మృతి

చంద్ర (పాతచిత్రం)

మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: చెట్టుపై నుంచి పడి వ్యక్తి మృతి చెందిన ఘటన కురబలకోట మండలంలో గురువారం జరిగింది. ఎర్రబల్లి పంచాయతీ సింగన్నగారిపల్లెకు చెందిన చంద్ర (35) భవన నిర్మాణ కార్మికుడు. చెట్టు ఎక్కి చింతకాయలు కోస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడి తీవ్రంగా గాయపడ్డారు. ఆయన్ను మదనపల్లె ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గంమధ్యలో మృతి చెందారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కుటుంబ పెద్ద మృతి చెందడంతో వారు కన్నీటి పర్యంతమయ్యారు. ముదివేడు పోలీసులు కేసు విచారణ చేస్తున్నారు.

క్రైం కార్నర్

హత్య కేసుగా మార్పు.. బి.కొత్తకోట: రఘునాథపురంలో ఈ నెల 21న ప్రత్యర్థులు కొట్టడంతో తీవ్రంగా గాయపడిన గొర్రెలకాపరి కృష్ణప్ప(60) ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. గొర్రెలు తోలుకెళ్తుండగా వెళ్లే దారి విషయంలో కృష్ణప్పకు అదే గ్రామానికి చెందిన తిమ్మారెడ్డి కుటుంబ సభ్యులతో గొడవ జరిగింది. ఈ నేపథ్యంలో కృష్ణప్పను తిమ్మారెడ్డి కుటుంబ సభ్యులు కొట్టారు. ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచారు. హత్యాయత్నం చేసిన ఆరుగురిపై పోలీసులు ఇప్పటికే కేసు నమోదుచేయగా.. అతను మృతి చెందడంతో హత్యాయత్నం కేసును హత్య కేసుగా మార్చామన్నారు. ఈ కేసులో తిమ్మారెడ్డితో పాటు అనసూయమ్మ, సరస్వతిలను అరెస్టు చేశామని, మరో ముగ్గురి కోసం గాలిస్తున్నట్లు సీఐ తెలిపారు.

హత్యాయత్నంపై కేసు.. మదనపల్లె నేరవార్తలు, న్యూస్‌టుడే: మదనపల్లె మండలం దేవతానగర్ సమీపంలో బుధవారం రాత్రి ముగ్గురు యువకులపై కొందరు కర్రలతో దాడి చేసి గాయపర్చిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై హత్యాయత్నం కేసు నమోదు చేసినట్లు గ్రామీణ సీఐ కళా వెంకటరమణ తెలిపారు. దేవతానగర్‌లోని దాము వైన్స్ వద్ద మద్యం తాగే సమయంలో చిన్న వివాదం తలెత్తగా.. చంద్రాకాలనీకి చెందిన ప్రదీప్, బాలాజీనగర్‌కు చెందిన బాలకృష్ణ, నరేష్‌లను చంపాలన్న ఉద్దేశంతో నీరుగట్టువారిపల్లెకు చెందిన నాగభూషణం, కురబలకోట మండలం కొత్తపల్లెకు చెందిన కావడి సుమన్, కావడి భూపతి, గౌతమ్‌కుమార్ అలియాస్ లడ్డూలు దాడి చేసి కొట్టారు. ఈ దాడిలో ప్రదీప్ పరిస్థితి విషమంగా ఉండటంతో బెంగళూరు తరలించారు. బాలకృష్ణ ఫిర్యాదు మేరకు గురువారం హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నామన్నారు.

విద్యుదాఘాతంలో తీవ్రగాయాలు.. మదనపల్లె నేరవార్తలు: బురకాయలకోటకు చెందిన షేక్ షావల్లి (25) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తారు. బి.కొత్తకోట మండలం మద్దూరివారిపల్లెలో విద్యుత్తు పని చేస్తుండగా విద్యుదాఘాతానికి గురయ్యాడు. తీవ్రంగా గాయపడిన అతన్ని తిరుపతికి తరలించారు.

తల్లిపై కుమారుడి దాడి.. బి.కొత్తకోట, న్యూస్‌టుడే: బి.కొత్తకోట మండలం గోళ్లపల్లె పంచాయతీ కొత్తపల్లెకు చెందిన మద్దమ్మ(80)పై ఆమె పెద్దకుమారుడు దామోదర్‌రెడ్డి దాడి చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు స్థానిక సీఐ గోపాల్‌రెడ్డి తెలిపారు. ఇంటికి నీటిని పట్టుకునే విషయంలో ఈనెల 23న మద్దమ్మతో ఆమె కోడలు గొడవ పడుతుండగా కుమారుడు తల్లి ఎడమ చేతిపై కట్టెతో బలంగా కొట్టాడు. ఈ మేరకు ఫిర్యాదు అందడంతో కుమారుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ వివరించారు.

(c) eenadu

ఈనాడు
బాపట్ల
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

ముత్యంలా మెరిసె.. భక్తులు మురిసె..

వైభవంగా పల్లకీ సేవ

తాడేపల్లి, మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి శ్రీపానకాల లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు గురువారం శ్రీదేవి.. భూదేవీ సమేత లక్ష్మీనృసింహస్వామిని ముత్యాల పల్లకీలో ఘనంగా ఊరేగించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. విజయవాడకు చెందిన యూవీ కన్‌స్ట్రక్షన్స్ ప్రైవేటు లిమిటెడ్ అధినేత డాక్టర్ అంగ ఉపేంద్రవర్మ.. లక్ష్మీనృసింహస్వామికి ముత్యాలతో ప్రత్యేక వాహనం తయారు చేయించారు. మేళతాళాలు, కోలాట భజనలతో కోలాహలంగా జరిగిన ఈ వేడుకలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయం నుంచి ప్రధాన వీధి గుండా ఆంజనేయస్వామి మిద్దె కూడలి వరకు గ్రామోత్సవం నిర్వహించి తిరిగి స్వామివారిని దేవాలయానికి తోడ్కొని వచ్చారు. రాత్రి 7 గంటలకు స్వామివారికి యాలి వాహనంపై గ్రామోత్సవం నిర్వహించారు. ఆలయ పాలకవర్గ సభ్యులు, అధికారులు, ఉపేంద్రవర్మ దంపతులు వేడుకలను పర్యవేక్షించారు.

ఊరేగుతున్న లక్ష్మీనృసింహస్వామి

కలలు కల్లలై.. కన్నీటి అలలై!

❖ రోడ్డు ప్రమాదాల్లో అయినవాళ్లను కోల్పోయి కొందరు
❖ అవయవాలు కోల్పోయి జీవచ్ఛవాలుగా మరికొందరు

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, బాపట్ల పట్టణం, చిలకలూరిపేట గ్రామీణం

కలలు కల్లలయ్యాయి.. కన్నీళ్లే తోడయ్యాయి.. రహదారి ప్రమాదాల్లో అయినవాళ్లను కోల్పోయి ఆ కుటుంబాలు పడుతున్న వేదన వర్ణనాతీతం. ఏళ్లు గడుస్తున్నా ఆ మనోవేదనతో బతకాల్సి రావడం కష్టమవుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక కుటుంబాల్లో ఈ పరిస్థితి నెలకొంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల్లో పెద్ద దిక్కు కోల్పోయిన పలు కుటుంబాలవారు ఆదుకునే వారు లేక అల్లాడిపోతున్నారు. అప్పటివరకు కుటుంబ పెద్ద బాధ్యతగా చూసుకునేవారు. కనీసం బయట ప్రపంచం తెలియని చాలామంది మహిళలు ప్రమాదాల్లో తమ భర్తలను కోల్పోయి తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చి కూలి పనులకు వెళ్లి కుటుంబాల్ని పోషించుకుంటున్నారు. బాపట్ల జిల్లా లోనూ ఇదే పరిస్థితి. ప్రమాదానికి గురై మంచానికి పరిమితమైన బాధితులు తమ స్థితిని తలచుకుని బావురుమంటున్నారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం, రహదారి భద్రత నిబంధనలు పాటించకపోవడం ఇలా పలు కారణాలతో ఎంతోమంది బాధితులవుతున్నారు. ప్రమాదాలతో చితికిపోయిన కుటుంబాలను పలకరిస్తే కన్నీటి రోదన వినిపిస్తోంది.

చిదిమేసిన చీకటి

బాపట్ల మండలం ముత్తాయపాలేనికి చెందిన విశ్రాంత సైనికుడు లుక్కా శ్రీనివర ప్రసాద్ (45) కొంతకాలం కిందట రహదారి ప్రమాదంలో మరణించారు. చింతావారిపాలెం సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని చీకట్లో ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయమై ప్రాణాలు కోల్పోయారు. వరప్రసాద్ గుడివాడలో ఎఫ్‌సీఐ గిడ్డంగిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య ఉషశ్రీ, ఇద్దరు కుమారులు గౌతమ్, కార్తీక్ ఉన్నారు. గౌతమ్ గుజరాత్‌లో బీటెక్, కార్తీక్ విజయవాడలో సీనియర్ ఇంటర్ చదువుతున్నారు. భర్త అకాల మరణంతో తన పిల్లల్ని ఎలా చదివించాలని ఉషశ్రీ విలపిస్తోంది. పిల్లల చదువు కోసమే పదేళ్ల కిందట వీరి కుటుంబం ముత్తాయపాలెం వచ్చి స్థిరపడింది.

కొడుకు మృతితో విషాదం

చిలకలూరిపేట పట్టణం ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లో చిన్న హోటల్ పెట్టుకుని జీవనం సాగించేది బత్తిన సునీత కుటుంబం. రోడ్డు ప్రమాదం వారి బతుకుల్లో తీరని విషాదాన్ని నింపింది. ఏఎంజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె కుమారుడు బత్తిన కుమార స్వామి(19) మృతి చెందాడు. చెల్లెలు మౌనికను ఇంటర్ పరీక్ష రాయించేందుకు ద్విచక్రవాహనంపై తీసుకెళ్తుండగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న కుమారుడు స్వామి మరణంతో తల్లిదండ్రులు సాంబశివరావు, సునీత ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. వారిని కదిలిస్తే కన్నీటి పర్యంతం అవుతున్నారు.

కాలు కోల్పోయి.. కష్టాల పయనం

చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన **బండారు కృష్ణవేణిది** మరో దీన గాథ. కూలి పనికి వెళ్లి వస్తూ చిలకలూరిపేట-నరసరావుపేట మార్గంలో లింగంగుంట్ల సమీపంలోని కుప్పగంజి వాగు వంతెన వద్ద జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె కుడికాలు తీసివేశారు. కృష్ణవేణి కూలి పనికి వెళ్తేనే కుటుంబం గడిచేది. పిల్లల చదువులకు ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. రోజు గడిస్తే చాలు అన్నట్లుగా వారి కుటుంబం కష్టపడుతోంది. కృష్ణవేణిని కదిలిస్తే చాలు.. కళ్లలో కన్నీటి సుడులు తిరుగుతున్నాయి. కన్నబిడ్డలను కష్టపడి చదివించుకోవాలనుకుంటే విధి చిన్నచూపు చూసిందని బావురుమంటోంది.

రెండు రోజుల్లో ఉపాధి కార్డు

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులకు కొత్తగా వెళ్లాలనుకునే వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో కార్డు పొందడానికి అవకాశం కల్పించింది. కార్డు పొందడానికి గతంలో 20 20 రోజులపైగా పట్టేది. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న వెంటనే అందజేయడానికి అధికారులు శ్రీకారం చుట్టారు. పథకం క్షేత్ర సహాయకుడికి దరఖాస్తు అందజేస్తే దాన్ని ఏపీవో పరిశీలించి ఆమోదించిన వెంటనే కార్డు చేతికి అందుతుంది. మరోవైపు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీ అమల్లోకి తీసుకొచ్చింది. పథకం పేరును కేంద్ర ప్రభుత్వం వీబీజీ రామ్‌జీ (వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ మిషన్)గా మార్పు చేసింది. పని దినాలను 125 రోజులకు పెంచింది.

ఉప్పునీటి శుద్ధితోనే అభివృద్ధి

పర్యాటక రంగాన్ని వేధిస్తున్న జల సమస్య ● తీరంలో డిశాలినేషన్ ప్లాంటు ఏర్పాటుపై దృష్టి

బాపట్ల, న్యూస్‌టుడే: పర్యాటకాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోంది. బీచ్ రిసార్టులు, తీరంలో ఐదు, నాలుగు నక్షత్రాల హోటళ్ల నిర్మాణాన్ని ప్రోత్సహిస్తూ కొత్త విధానానికి రూపకల్పన చేసింది. మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. పర్యాటక రంగాన్ని వేధిస్తున్న నీటి సమస్యను అధిగమించడానికి సముద్రపు నీటిని మంచినీరుగా మార్చేందుకు ఉన్న అవకాశాలపై జిల్లా అధికారులు దృష్టి సారించారు. తీరంలో డిశాలినేషన్ ప్లాంటు ఏర్పాటుతో సమస్యకు పరిష్కారం చూపొచ్చని ప్రభుత్వానికి నివేదించనున్నారు.

ట్యాంకర్లతో రూ.లక్షల్లో ఖర్చు.. జిల్లాలో 74 కి.మీ. తీర ప్రాంతం ఉంది. సూర్యలంక నుంచి పాండురంగాపురం, రామచంద్రాపురం, కొత్త ఓడరేవు, అడవిపల్లెపాలెం, వాడరేవు, రామాపురం, కఠారిపాలెం వరకు వందల సంఖ్యలో బీచ్ రిసార్టులు ఉన్నాయి. సూర్యలంకలో పర్యాటక శాఖ రిసార్టు ఉంది. ఉప్పునీరు కావడంతో ఈత కొలనులతో పాటు వంటల తయారీ, పర్యాటకులు స్నానాలు చేయడానికి రిసార్ట్స్, హోటళ్ల నిర్వాహకులు నీటిని బయట నుంచి ట్యాంకర్లలో తెప్పించి వినియోగిస్తున్నారు. ఇందుకు నెలకు రూ.లక్షల్లో ఖర్చు చేస్తున్నారు. బాపట్ల, చీరాల, వేటపాలెం మండలాల్లోని రిసార్టులు, హోటళ్లతోపాటు కొత్తగా నిర్మిస్తున్న పర్యాటక ప్రాజెక్టులకు నీరు అవసరం. కొమ్మమూరు కాలువ నుంచి ప్రత్యేక పైపులైన్లు వేసి రిసార్టులకు నీరు సరఫరా చేయాలని నిర్వాహకులు కోరుతున్నారు. ఇది సాధ్యం కాదని, కాలువలో అంత నీటి లభ్యత లేదని జలవనరుల శాఖ అధికారులు చెబుతున్నారు.

27 తీర గ్రామాలకు మేలు

తీరంలో సముద్రపు నీటిని మంచినీరుగా మార్చే డిశాలినేషన్ ప్లాంటు ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదన ఉంది. ప్లాంటు వస్తే తీరంలో నీటి సమస్య పరిష్కారమవుతుందని, పర్యాటక రంగం మరింత అభివృద్ధి చెందుతుందని నిపుణులు, పర్యాటకులు అంటున్నారు. గతంలోనూ ఉన్నతాధికారులు ప్లాంటు ఏర్పాటుపై చర్చలు జరిపారు. తమిళనాడులోని నెమ్మలి తరహాలో డిశాలినేషన్ ప్లాంటు ఏర్పాటుచేయాలని, పీపీపీ విధానంలో ఉప్పునీటిని మంచి నీరుగా మార్చే విషయమై దృష్టి సారించాలని రిసార్టుల యజమానులు, ప్రజలు కోరుతున్నారు. ప్లాంటు నిర్మిస్తే 27 తీర గ్రామాల ప్రజలకు నీటి సమస్య తీరుతుంది.

జిల్లా రిజిస్ట్రార్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు
6లో

రంజాన్ వేళలు

ఇఫ్తార్: (శుక్రవారం) సాయంత్రం: 6.20
సహరి: (శనివారం) ఉదయం: 5.10

ఒకరోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: కొత్త ఏడాది వరుసగా రెండోసారి ఒకరోజు ముందుగానే ప్రభుత్వం పింఛన్లు అందజేయనుంది. ఫిబ్రవరి ఒకటో తేదీ ఆదివారం రావడంతో జనవరి 31న సొమ్ము పంపిణీ చేశారు. ఇప్పుడు మార్చి ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఫిబ్రవరి 28న శనివారం పింఛన్లు అందజేయడానికి ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది. పింఛన్ల పంపిణీపై జిల్లాలో ఐవీఆర్ సర్వే నిర్వహిస్తే ఎక్కువమంది సంతృప్తికరంగా ఉందన్న అభిప్రాయం వ్యక్తంచేశారని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో వివిధ రకాల పింఛన్లు పొందుతున్న వారు 1,82,897 మంది ఉన్నారు. వీరి కోసం ప్రభుత్వం రూ. 78,31,96,500 విడుదల చేసింది. ఈ మొత్తాన్ని ఆయా మండలాల్లోని సచివాలయ సిబ్బంది బ్యాంకుల నుంచి ఒకరోజు ముందుగా అంటే శుక్రవారమే డ్రా చేసి మరుసటి రోజు ఉదయం నుంచి లబ్ధిదారులకు పంపిణీ చేస్తారు. ఆ రోజు తీసుకోని వారికి మార్చి 2న అందజేయాలని ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు.

రాత పని లేకుండా... నోటి మాటల రికార్డ్

స్పీచ్ టు టెక్స్ట్ విధానంలో రోగుల వివరాల నమోదు
జీజీహెచ్‌లో ప్రయోగాత్మకంగా పరిశీలన

వైద్యసేవలకు కృత్రిమ మేధ (ఏఐ)ను అనుసంధానించే దిశగా ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. రోజువారీ కార్యకలాపాల్లో వినియోగించడం ద్వారా రోగుల వివరాలు, నిర్ధారణ పరీక్షలు, సిఫార్సు చేసిన ఔషధాలు.. ఇలా అన్నీ పక్కాగా రాతపూర్వకంగా కాకుండా.. స్పీచ్ టు టెక్స్ట్ విధానంలో నిక్షిప్తమయ్యేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. ప్రస్తుతం గుంటూరు, విజయవాడ జీజీహెచ్‌లలో ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు.

ఈనాడు - అమరావతి

గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో 35కుపైగా విభాగాలున్నాయి. ఎన్నాళ్ల నుంచో వైద్యుల కొరత వేధిస్తోంది. ఉన్నవారిపై ఒత్తిడి ఎక్కువవుతుండడం, కొందరు సమయపాలన పాటించకపోవడం, మరికొందరు పీజీ విద్యార్థులపై బాధ్యత వదిలేయడం.. వంటి సమస్యలకు చెక్ పెట్టేందుకు వైద్యారోగ్యశాఖ ప్రధాన కార్యదర్శి సౌరభ్‌గౌర్ దృష్టి సారించారు. ఆకస్మిక తనిఖీల ద్వారా కొన్ని లోపాలను గుర్తించి రికార్డుల డిజిటలైజేషన్‌కు చర్యలు ప్రారంభించారు. జీజీహెచ్‌లో ఓపీకి క్యూఆర్ కోడ్, వైద్యుల పనితీరు మదింపునకు హెచ్‌పీఆర్ కోడ్ కేటాయింపు... ఇలా సంస్కరణలు అమల్లోకి తెచ్చారు. ఆ కోవలేనే స్పీచ్ టు టెక్స్ట్‌కు పరీక్షిస్తున్నారు.

పరీక్షల దశలో... రోగి చికిత్స కోసం వచ్చినప్పుడు అతని ఆరోగ్య పరిస్థితిని వైద్యులు తెలుసుకుంటారు. నిర్ధారణ పరీక్షలు, వాటి ఫలితాల ఆధారంగా ఔషధాలను సిఫార్సు చేస్తారు. ఇప్పటివరకు ఈ వివరాలన్నీ వైద్యులు రాసుకునేవారు. రికార్డు ఉండేది కాదు. ఏ వైద్యుడి వద్దకు ఎంతమంది రోగులు వచ్చారో ఓపీ చీటీల ఆధారంగా అధికారులు తెలుసుకోవాల్సి వస్తోంది. దీనికి పరిష్కారంగా గత వారం రోజులుగా గుంటూరు, విజయవాడ జీజీహెచ్‌లలో స్పీచ్ టు టెక్స్ట్ ప్రయోగాత్మకంగా పరీక్షిస్తున్నారు.

డెమో నిర్వహిస్తున్న వైద్యులు, సిబ్బంది

పనిచేసేది ఇలా.. ● వైద్యుడు చెప్పిన అంశాలు.. ఆయన ముందున్న కంప్యూటర్, ల్యాప్‌టాప్ లేదా మొబైల్ ఫోన్‌లో వాయిస్ నుంచి టెక్స్ట్‌గా మారుతూ నిక్షిప్తమవుతాయి. ● పరిశీలన పూర్తయ్యాక ఆ వివరాలు సరిగ్గా నమోదయ్యాయో లేదో వైద్యుడు సరిచూసి ఎంటర్ చేస్తే ఆసుపత్రి డిజిటల్ డేటాబేస్‌లోకి వెళ్లిపోతుంది. ● మెడికల్ వర్డ్స్ టెర్మినాలజీ ఆధారంగా ఈ నమోదు జరుగుతుంది. ● ఇలా రూపొందిన ఫైలు ఓపీ నుంచి ఫార్మసీ కౌంటర్ల వరకు అన్ని చోట్లా చూసుకునే వీలుంటుంది.

రద్దీ విభాగాల్లో అధ్యయనం.. జీజీహెచ్‌లో రద్దీగా ఉండే జనరల్ మెడిసిన్, సైకియాట్రి, రేడియేషన్ అంకాలజీ, రేడియోథెరపీ... తదితర విభాగాల్లో స్పీచ్ టు టెక్స్ట్ పద్ధతిని ప్రయోగాత్మకంగా పరిశీలిస్తున్నారు. సాధ్యాసాధ్యాలపై సమగ్ర విశ్లేషణ చేస్తున్నారు. కొంత మంది వైద్యులు, సిబ్బందికి డెమో నిర్వహించారు. ఇది పూర్తిస్థాయిలో అమల్లోకి వస్తే ఉపయోగకరంగా ఉంటుందని జీజీహెచ్‌వర్గాలు తెలిపాయి.

వైకాపా పాపం.. లబ్ధిదారులకు శాపం

● కాలనీల్లో వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి
● రూ.15 కోట్లతో కాలువలు, రోడ్ల నిర్మాణం

బాపట్ల, న్యూస్‌టుడే: గత ప్రభుత్వ హయాంలో పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేసిన లేఔట్లలో కనీస వసతులు కల్పించకుండా నిర్లక్ష్యంగా వదిలేశారు. రహదారులు, మురుగు కాలువలు నిర్మించలేదు. తాగునీటి పైపులైన్లు వేయలేదు. అప్పులు చేసి గృహాలు నిర్మించుకున్న లబ్ధిదారులు కాలనీల్లో వసతులు లేక నివాసానికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో పేదల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పనపై కూటమి ప్రభుత్వం దృష్టి సారించింది. జిల్లాకు రూ.15 కోట్లు కేటాయించనుంది. తద్వారా లేఔట్లలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం కానున్నాయి.

ఇంటి ముందు నిలిచిన మురుగునీటిని తోడి పోస్తున్న మహిళ

పైపులైన్లు లేవు.. పైప్‌లైన్లు వేయకపోవడంతో నీరందడం లేదు. ట్యాంకర్ల ద్వారా అరకొరగా సరఫరా చేస్తున్నా సరిపోవడంలేదు. బాపట్లలోని ప్యాడిసన్‌పేట, బేతనీకాలనీ, మూలపాలెం లేఔట్లలో లబ్ధిదారులు రోడ్లు, మురుగునీటి సమస్యతో అవస్థలు పడుతున్నారు. సమస్యలపై దృష్టిపెట్టిన ప్రభుత్వం ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైపులైన్ల నిర్మాణానికి రూ.20.34 కోట్లు మంజూరు చేసింది. ఇప్పటికే టెండర్ పిలిచారు. ప్రస్తుతం సర్వే జరుగుతోంది. త్వరలో పనులు చేపట్టనున్నారు. మురుగు కాలువలు, సిమెంటు రోడ్ల నిర్మాణానికి జిల్లాకు రూ.15 కోట్లు కేటాయిస్తున్నట్లు అధికారులు తెలిపారు.

జిల్లాలో 287 లేఔట్లు.. వైకాపా ప్రభుత్వంలో జిల్లాలో 287 లేఔట్లలో 42 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. నివాస యోగ్యం కాని ప్రాంతాల్లో పట్టాలు ఇచ్చి చేతులు దులిపేసుకున్నారు. బాపట్ల, చీరాల, రేపల్లె ప్రాంతాల్లో పట్టణ శివారుల్లోని కాలనీల్లో చదును కూడా చేయలేదు. గృహాలు కట్టుకోకుంటే పట్టాలు రద్దు చేస్తామని, లబ్ధిదారులకు నోటీసులు ఇచ్చి భయపెట్టారు. పక్కా రోడ్లు, మురుగు కాలువలు నిర్మించలేదు. ఎన్నో ఇబ్బందులు పడి ఇళ్లు కట్టుకున్న వారు మౌలిక వసతులు లేక అవస్థలు పడుతున్నారు. వర్షాకాలంలో లోతట్టు ప్రాంతాల్లో నీరు చేరి ముంపు సమస్యతో అల్లాడారు.

మాస్‌కాపీయింగ్‌కు పాల్పడితే చర్యలు: కలెక్టర్

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో మాస్ కాపీయింగ్ జరిగితే చర్యలు తప్పవని కలెక్టర్ వినోద్‌కుమార్ హెచ్చరించారు. ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. చీరాల వీఆర్ఎస్, వైఆర్ఎన్ కళాశాలలోని పరీక్ష కేంద్రాన్ని గురువారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రతి గదిని క్షుణ్ణంగా పరిశీలించారు. మొత్తం 322 మంది విద్యార్థులకు ముగ్గురు గైర్హాజరైనట్లు ప్రధానాచార్యుడు కలెక్టర్‌కు వివరించారు. పోలీసు బందోబస్తు, వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు.

పరీక్ష కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న వినోద్ కుమార్

నూరు శాతం అక్షరాస్యత సాధనే లక్ష్యం.. బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో 65,158 మంది వయోజనులను నూరుశాతం అక్షరాస్యులుగా మార్చడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ సూచించారు. కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. చదవడం, రాయడం నేర్చుకుని అక్షరాస్యులుగా మారిన వారికి మార్చి 15న పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డీఆర్‌డీఏ పీడీ సింగయ్య, వయోజన విద్యాధికారి ఆంజనేయులు, పురపాలక కమిషనర్ రఘునాథరెడ్డి పాల్గొన్నారు.

ఒక్క క్లిక్‌తో ఎగిరొస్తాయ్

అన్నదాత చెంతకే డ్రోన్లు

నరసరావుపేట వ్యవసాయం, రొంపిచర్ల, న్యూస్‌టుడే: కూటమి సర్కారు కర్షకుల చెంతకే అన్ని సేవలు అందుబాటులోకి తెస్తోంది. ఇప్పటికే పలు వ్యవసాయాభివృద్ధి కార్యక్రమాలు అన్నదాతకు చేరువయ్యేలా చర్యలు తీసుకుంది. ఇప్పుడు ఆధునిక సాంకేతికతను ఇంటి ముంగిటకు తీసుకొస్తోంది. రైతులు ఎప్పుడు కావాలంటే అప్పుడే ఎగిరొచ్చేలా డ్రోన్లు సిద్ధమవుతున్నాయి. వాహనాలు అద్దెకు తీసుకున్నట్లే వీటినీ యాప్‌లో బుక్ చేసుకునేలా ఏర్పాటు చేశారు. దీనిపై వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.

ప్రత్యేక యాప్.. రైతులు పొలాల్లో ఎరువులు, పురుగు మందులు చల్లేందుకు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఆయా పనుల నుంచి ఉపశమనంగా డ్రోన్ల సేవలు ఇప్పటికే వినియోగంలోకి వచ్చాయి. సమయంతోపాటు సొమ్ము ఆదా అవుతుండటంతో ఎక్కువమంది వీటి వినియోగానికి మొగ్గు చూపుతున్నారు. అయితే డ్రోన్ల సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గమనించిన ప్రభుత్వం ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ పేరిట ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌లో బుక్ చేయగానే రైతుల కమతాల వద్దకే డ్రోన్లు వస్తున్నాయి. వ్యవసాయ సంబంధిత సమాచారమంతా యాప్‌లో అందుబాటులో ఉంటుంది.

పొలంలో మందు పిచికారీ చేస్తున్న డ్రోన్

సమాన పని కల్పించడమే లక్ష్యం

సాగు పనుల్లో కూలీల కొరత పెరుగుతున్న నేపథ్యంలో ఎరువులు, పురుగు మందుల పిచికారికీ ప్రభుత్వం డ్రోన్లను అన్నదాతలకు అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో 80 శాతం రాయితీపై 61 డ్రోన్లను కర్షకులకు అందించింది. వీరందరికీ సమానంగా పని కల్పించడంతో పాటు అవసరమైన వారికి సమయానికి డ్రోన్లు దొరికేలా ప్రత్యేక యాప్ అందుబాటులోకి తెచ్చింది. వ్యక్తిగతంగా డ్రోన్లు ఉన్నవారితో పాటు ప్రభుత్వ రాయితీపై డ్రోన్లు కొనుగోలు చేసిన రైతు సంఘాలు కూడా ఈ యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలి. యాప్‌లో అన్నదాతలు తమ వివరాలు నమోదు చేసుకోవాలి. డ్రోన్ల అవసరం, సమయం బుక్ చేసుకుంటే వారు సూచించిన వేళకు రైతుల పొలం వద్దకే డ్రోన్ వచ్చేలా కార్యాచరణ రూపొందించారు. ● గూగుల్ ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకొని వివరాలు నమోదు చేయించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు తెలిపారు.

భోజన పథకంలో నాణ్యత పాటించాల్సిందే

గుంటూరు, న్యూస్‌టుడే: మిర్చియార్డుకు వచ్చే రైతులకు అమలు చేస్తున్న భోజన పథకంలో నాణ్యత, ప్రమాణాలు పాటించాల్సిందేనని ఛైర్మన్ కుర్రా అప్పారావు స్పష్టం చేశారు. మిర్చియార్డులోని డైనింగ్ హాలులో ఉచిత భోజన పథకాన్ని గురువారం ఆయన యర్రగొండపాలెంకు చెందిన రైతు చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ ముందుగా మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించామని తెలిపారు. శుక్రవారం నుంచి ఉదయం పూట అల్పాహారాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. తక్కువ ధరకు టెండర్ వేసిన గుత్తేదారుకే భోజన పథకం అప్పగించామన్నారు. ఎక్కడా రాజీ పడకుండా రైతులకు ఆహార పదార్థాలు వడ్డించాలని సూచించారు. నాణ్యమైన బియ్యం, నూనె, కూరగాయలు వినియోగించాలన్నారు. మొదటి రోజు ఆహార పదార్థాలు ఎంత నాణ్యతగా ఉన్నాయో.. మే నెలలో పథకం ముగిసే వరకు అదేవిధంగా కొనసాగించాలన్నారు. రైతులు నుంచి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. పాలకవర్గ సభ్యులు, అధికారులు నిత్యం అల్పాహారం, భోజన పథకంలోని పదార్థాలు పరిశీలిస్తారన్నారు. నాణ్యత లోపిస్తే మాత్రం కాంట్రాక్టు రద్దు చేస్తామని తెగేసి చెప్పారు. కార్యక్రమంలో వైస్‌ఛైర్‌పర్సన్ బిట్రగుంట మల్లిక, డీసీఎంఎస్ ఛైర్మన్ వడ్రాణం హరిబాబు, మిర్చియార్డు కార్యదర్శి చంద్రిక, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు ఆహార పదార్థాలు వడ్డిస్తున్న అప్పారావు

సమన్వయంతో పనిచేస్తే ఉత్తమ ఫలితాలు

బాపట్ల, న్యూస్‌టుడే: మండల స్థాయిలో అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయటం ద్వారా ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. నిజాంపట్నం మండల అధికారులతో కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలో బంగారు కుటుంబాల ఎంపిక పూర్తి చేయాలన్నారు. పాఠశాలల్లో మరుగుదొడ్ల నిర్మాణానికి స్వచ్ఛ భారత్ కింద నిధులు కేటాయించినా ఎందుకు నిర్మించలేదని పంచాయతీ రాజ్ ఏఈని ప్రశ్నించారు. అభివృద్ధి పనులు నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. మండల ప్రత్యేకాధికారి, తహసీల్దారు శ్రీనివాసరావు, ఎంపీడీవో నాగలక్ష్మి పాల్గొన్నారు.

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below **on or before 10.03.2026.**

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle, VIJAYAWADA-520008. A.P.
Phone No: 0866-2472332, mobile 9440578007.
Email:mscresume@marisstella.ac.in.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 1-05-1960 | మరణం: 14-02-2026
కీ॥శే॥ B. గంగాధరరావు గారు రిటైర్డ్ తహశీల్దార్
శ్రీనగర్ 1st లైన్, ఒంగోలు

మంచితనం మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి..
మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మా నాన్న "శ్రీ బి. గంగాధరరావు" గారు తేది: 14-02-2026 శనివారం స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
శోకతప్త హృదయాలతో...
కుటుంబసభ్యులు, ఒంగోలు
సెల్: 99489 99183

పెద్దకర్మ: తేది: 28-02-2026 శనివారం ఒంగోలులోని శ్రీనగర్ కాలనీ 1వలైన్ సెయింట్ జేవియర్స్ స్కూల్ వెనుక గల మా స్వగృహం నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది

(c) eenadu

మాతాశిశు మరణాలు అరికట్టాలి: కలెక్టర్

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లాలో మాతా శిశు మరణాలు పూర్తిగా అరికట్టటానికి వైద్యాధికారులు కృషి చేయాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. వైద్యాధికారులతో గురువారం నిర్వహించిన వీక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. రక్తహీనత, హైరిస్క్ ఉన్న గర్భిణులను గుర్తించి వారిపై వైద్యులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. సాధారణ కాన్పులు జరిగేలా చూడాలన్నారు. పోషకాహారం తీసుకోవటంపై కౌమారదశ నుంచే అవగాహన కల్పించాలన్నారు. బాలికలకు ముందస్తుగా రక్త పరీక్షలు చేయాలన్నారు. డీఎంహెచ్‌వో విజయమ్మ, డీసీహెచ్ఎస్ పద్మావతి పాల్గొన్నారు.

సౌర విద్యుత్తు వినియోగం పెంచాలి

బాపట్ల, న్యూస్‌టుడే: నూరు శాతం సౌర విద్యుత్తు ఉత్పత్తి, వినియోగం పెంచేలా అధికారులు చర్యలు తీసుకుని ప్రధామంత్రి సూర్యఘర్ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని కలెక్టర్ వినోద్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్లో గురువారం నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి సూర్యఘర్ పథకానికి జిల్లాలో ఆరు గ్రామాలను ఎంపిక చేసినట్లు తెలిపారు. పిట్టలవానిపాలెం, వేటపాలెం, కనగాల, యడ్లపల్లి, కారంచేడు, రావినూతల గ్రామాలకు కేంద్రం రూ.కోటి చొప్పున నిధులు విడుదల చేస్తుందన్నారు. సంపూర్ణ ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దటమే లక్ష్యంగా పని చేయాలన్నారు. ఎస్ఈ ఆంజనేయులు, డిప్యూటీ సీఈవోలు బాలమ్మ, కృష్ణ, ఎల్‌డీఎం శివకృష్ణ పాల్గొన్నారు.

జిల్లా రిజిస్ట్రార్‌గా శ్రీనివాసరావు బాధ్యతలు

బాపట్ల, న్యూస్‌టుడే: జిల్లా నూతన రిజిస్ట్రార్‌గా పంగులూరి శ్రీనివాసరావు నియమితులయ్యారు. జిల్లా రిజిస్ట్రార్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించిన ఆయన అనంతరం కలెక్టర్ వినోద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రిజిస్ట్రార్ పంగులూరి శ్రీనివాసరావు

జిల్లా ఇన్‌ఛార్జి సహకార శాఖాధికారిగా సహకార ఆడిట్ అధికారి కె.యలమందరావు నియమితులయ్యారు. ప్రస్తుత డీసీవో శ్యామ్‌సన్ నెల రోజులు సెలవుపై వెళ్లారు. యలమందరావు గురువారం బాధ్యతలు చేపట్టి కలెక్టర్ వినోద్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

పన్ను బకాయి వసూలుకు చర్యలు

అధికారులతో మాట్లాడుతున్న డీపీవో ప్రభాకరరావు

బాపట్ల, న్యూస్‌టుడే: పడమర బాపట్ల గ్రామ పంచాయతీకి బాపట్ల ఇంజినీరింగ్ కళాశాల నుంచి రావాల్సిన రూ.3.25 కోట్ల ఆస్తి పన్ను బకాయిలు వసూలుకు న్యాయపరమైన అవరోధాలున్నాయని, వాటిని పరిష్కరించటానికి చర్యలు తీసుకుంటున్నామని డీపీవో ప్రభాకరరావు అన్నారు. పడమర బాపట్ల పంచాయతీలో ఎంపీడీవో బాబూరావు, డిప్యూటీ ఎంపీడీవో రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శి రవికృష్ణతో ఆయన గురువారం సమావేశమయ్యారు. డీపీవో ప్రభాకర్ మాట్లాడుతూ ఆస్తి పన్ను చెల్లించాల్సిన బీఈసీ హైకోర్టును ఆశ్రయించిందన్నారు. రూ.కోట్లలో పన్ను బకాయిలు ఉన్న విషయం రాష్ట్ర పంచాయతీరాజ్ కమిషనర్ దృష్టికి వెళ్లిందన్నారు. ఏపీ పంచాయతీరాజ్ చట్టంలోని నిబంధనల ప్రకారం హైకోర్టులో సమర్పించాల్సిన కౌంటర్ అఫిడవిట్‌పై అధికారులు మార్గదర్శకాలు ఇచ్చినట్లు తెలిపారు. దస్త్రాలు, అసెస్‌మెంట్ వివరాలు, డిమాండ్ నోటీసులు సిద్ధం చేసి ప్రభుత్వ న్యాయవాదికి సమర్పించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాభివృద్ధికి కీలకమైన పన్ను ఆదాయాన్ని వసూలు చేయడానికి చట్టపరమైన అన్ని చర్యలు చేపడతామన్నారు. హైకోర్టులో కేసు విచారణ మార్చి 10న జరుగుతుందని తెలిపారు.

శనగల కొనుగోలులో ప్రమాణాలు పాటించాలి

పర్చూరు, న్యూస్‌టుడే: శనగల కొనుగోలు కేంద్రాల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఏఎంసీ చైర్మన్ గుంజి వెంకట్రావు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ తెలిపారు. గురువారం స్థానిక రోటరీ భవనంలో నియోజకవర్గంలోని 19 శనగల కొనుగోలు కేంద్రాల పీఏసీఎస్ అధ్యక్షులు, సిబ్బందికి అవగాహన కల్పించారు. కేంద్రాల వద్దకు వచ్చే రైతులతో మర్యాదపూర్వకంగా మెలగాలని సూచించారు. తేమ 14 శాతం వరకు ఉండేలా చూడాలన్నారు. ఈ-పంట నమోదుతో పాటు సీఎం రిజిస్ట్రేషన్లు పొందిన రైతుల వివరాలను పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు. ఎక్కడ అవకతవకలకు తావులేకుండా చూడాలని సూచించారు.

సమావేశంలో ఏఎంసీ చైర్మన్ వెంకట్రావు, మార్క్‌ఫెడ్ డీఎం కరుణశ్రీ

దేవాదాయ శాఖ
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానము పునఃనిర్మాణము కొరకు టెండర్లు (CGF Funds) ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చు.
సం॥: కార్యనిర్వహణాధికారి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా

దర్జీ.. దర్జానేనా..!

✤ దశాబ్దాలుగా కుట్టు పనితో జీవనం ✤ రేపు ప్రపంచ టైలర్ల దినోత్సవం

చెరుకుపల్లి గ్రామీణ, న్యూస్‌టుడే

ఫ్యాషన్ ఇప్పుడు సాధారణం. ఈ మాట తెలియని రోజుల్లో దర్జీలే పల్లెల్లో హీరోలు. అప్పట్లో సినిమా హీరోల దుస్తుల మాదిరిగా దుస్తులు అందంగా కుట్టించుకునేందుకు ప్రజలు దర్జీల వద్దకు వచ్చేవారు. పండుగలు.. వివాహాది శుభ కార్యక్రమాలకు అయితే ముందస్తుగా దుస్తులు ఇచ్చి మరి కుట్టించుకునేవారు. మారుతున్న పరిస్థితులకు అనుగునంగా రెడీమేడ్ దుస్తులు రావడం, వివిధ డిజైన్లలో లభిస్తుండటంతో దర్జీ వృతి కాస్త మసకబారింది. కానీ ఇప్పటికీ చాలా మంది ఈ వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. ఈనెల 28న అంతర్జాతీయ టైలర్స్ డే సందర్భంగా ప్రత్యేక కథనం.

గాంధీ చిత్ర పటం వద్ద నివాళి అర్పిస్తున్న దర్జీలు

కాలంతోపాటే మారాలి

నలభై ఏళ్లుగా దర్జీ వృత్తిలో ఉన్నా. జీవనోపాధితోపాటు పిల్లల పెళ్లిళ్లు చేశా. మారుతున్న కాలంతోపాటు మారుతూ కుట్టు వృత్తిలో కొనసాగుతున్నా. ప్రజల అవసరాలకు అనుగుణంగా దర్జీలు తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలి. ఇందుకు యూనియన్‌లు, ప్రభుత్వం తోడ్పాటు అందించాలి. సీనియర్ దర్జీలకు పింఛన్ సదుపాయం కల్పించాలి. నూతన సాంకేతికతపై అవగాహన కల్పించేలా వర్క్‌షాపులు నిర్వహించాలి. **- చంద్రం, టైలర్, చెరుకుపల్లి**

నాలుగు దశాబ్దాలుగా

తీరంలోని చెరుకుపల్లిలో దాదాపు 40 ఏళ్ల క్రితం దర్జీలు అంతా కలిసి ఒ సంఘాన్ని ఏర్పాటు చేసుకున్నారు. వంద మందికిపైగా టైలర్లు ఇందులో సభ్యులుగా ఉన్నారు. వీరికి ప్రభుత్వం గుర్తింపు కూడా ఉంది. వీరంతా ఏటా టైలర్స్ డే రోజు ప్రపంచంలో తొలి కుట్టు మిషన్ తయారు చేసిన ఎలియాస్ హోవేకు నివాళి అర్పిస్తారు. ఆయన స్మారకార్థం వీధుల్లో ప్రదర్శన నిర్వహిస్తారు. పేదలకు, రోగులకు తమకు తోచిన విధంగా పండ్లు, ఔషధాలు పంపిణీ చేస్తున్నారు. ఇలా నాలుగు దశాబ్దాలుగా ఈ దర్జీ వృత్తిలో ఉన్న అన్ని కులాలు, మాతాల వారు ఒక్కతాటిపై నడుస్తున్నారు. తమ తరువాత ఈ వృత్తిని చేసే వారు లేకపోవడం, యువత ఈ వృత్తి పట్ల ఆసక్తి చూపకపోవడం వారిలో ఆందోళన కలిగిస్తోంది.

ఎస్పీ కుటుంబ సభ్యుల భూ ఆక్రమణపై హైకోర్టు విచారణ

ఈనాడు, అమరావతి: తిరుపతి జిల్లా చిన్నగొట్టిగల్లు మండలం, దేవరకొండ గ్రామ పరిధిలో ప్రభుత్వ భూమిని బాపట్ల ఎస్పీ బి.ఉమామహేశ్వర్ కుటుంబ సభ్యులు ఆక్రమించారంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, తిరుపతి జిల్లా కలెక్టర్, ఆర్డీవో, చిన్నగొట్టిగల్లు తహసీల్దార్, ఎస్పీ తల్లి నాగమ్మలకు నోటీసులు జారీచేసింది. విచారణను మార్చి 30కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి.కృష్ణమోహన్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. ఎస్పీ బి.ఉమామహేశ్వర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఆయన కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, ఆయన తల్లి నాగమ్మ పేదరాలు కాకపోయినా సర్వేనంబరు 689-5, 689-8 పరిధిలో 1.60 ఎకరాల డీ-ఫారం పట్టా పొందారనే ఆరోపణలతో.. బాపట్ల జిల్లా చుండూరు గ్రామానికి చెందిన జి.బాలకోటిరెడ్డి పిటిషన్ వేశారు. డీఫారం పట్టా పొందిన సర్వే నంబరు సమీపంలోని 688-2, తదితర సర్వే నంబర్లలోని మొత్తం 15.96 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించారన్నారు. ఆక్రమణకు గురైన భూమి రోడ్డు, అటవీ బఫర్ ప్రాంతం, కుంటగా ఉందన్నారు. సర్వే నిర్వహించి ఆక్రమణలను తొలగించాలని కోరుతూ జనవరి 30న అధికారులకు వినతి ఇచ్చినా చర్యలు లేవని తెలిపారు.

రౌడీషీట్ తెరిచారని: బుధవారం జరిగిన విచారణలో నాగమ్మ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. పిటిషనర్‌పై పలు కేసులున్నాయని, ఎస్పీ ఆయనపై రౌడీషీట్ తెరిచారనే కారణంతో భూమి ఆక్రమణ ఆరోపణ చేస్తున్నారన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని కోరారు.

జిల్లా స్థాయి పోటీల్లో రాణింపు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే: ప్రపంచ మాతృభాష దినోత్సవం పురస్కరించుకుని జిల్లాస్థాయిలో బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన వివిధ పోటీల్లో భట్టిప్రోలు మండల విద్యార్థులు ప్రతిభ చూపారు. తెలుగు పద్య పఠనంలో పి.నిహారిక(సూరేపల్లి) జిల్లాలో ప్రథమ స్థానం, వ్యాసరచన, తెలుగు కథా కథనంలో ద్వితీయ స్థానం సాధించారు. తెలుగు వ్యాసరచనలో మౌనిక(సూరేపల్లి), బి.నాగజ్యోతి(భట్టిప్రోలు) జిల్లాలో ప్రథమస్థానం, తెలుగు కథలో ప్రథమ స్థానంలో నిలిచారు. షేక్ సమీర్(భట్టిప్రోలు) ఇంగ్లిష్ కథనంలో జిల్లాలో ద్వితీయ స్థానం, నస్పాగా జేజశ(సూరేపల్లి) తెలుగు పద్య ధారలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను ఎంఈవో పులి లాజర్, ప్రధానోపాధ్యాయులు కూచిపూడి శ్రీనివాసశర్మ, పడవల కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చూపిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

పీహెచ్‌సీలో కాన్పులు చేయాలి

బాపట్ల, న్యూస్‌టుడే: ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, నర్సులు అందుబాటులో ఉండి గర్భిణుల కాన్పులు చేయాలని డీఎంహెచ్‌వో విజయమ్మ ఆదేశించారు. వైద్యాధికారులు, నర్సులకు ఎన్జీవో హోంలో గురువారం నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. పీహెచ్‌సీ పరిసరాలు శుభ్రంగా ఉంచాలన్నారు. సిబ్బంది సమయపాలన పాటించాలని చెప్పారు. అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్నారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. వైద్యాధికారులు లలిత రాజేశ్వరి, మనోజ్, మౌనిక, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో విజయమ్మ

కూరగాయల సాగులో రైతులకు శిక్షణ

భట్టిప్రోలు, కొల్లూరు: మండల పరిధిలోని లంకగ్రామాల రైతులకు బాపట్ల వ్యవసాయ శాఖ కళాశాల శాస్త్రవేత్తలు, ఉద్యానశాఖ ఆధ్వర్యంలో కూరగాయల సాగుపై ఒక రోజు శిక్షణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. కొల్లూరు మండలం చింతర్లంక, భట్టిప్రోలు మండల పరిధిలోని పెదపులివర్రు గ్రామాల రైతులు పాల్గొన్నారు. శాస్త్రీయ పద్ధతులను పాటించి అధిక దిగుబడులు పొందవచ్చని లక్ష్మణ తెలిపారు. శాస్త్రవేత్తలు మునగ సాగులో అధిక దిగుబడులను పొందవచ్చునని వివరించారు. అధికారుల సూచనల మేరకు పంటలు సాగుచేస్తే లాభాలు పొందవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, ఉద్యాన శాఖ అధికారులు, రైతులు పాల్గొన్నారు.

నో హెల్మెట్- నో ఫ్యూయల్ అమలు చేయాలి: ఎమ్మెల్యే

బాపట్ల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదాల్లో మరణాలను నివారించటానికి రాష్ట్రంలో నో హెల్మెట్- నో ఫ్యూయల్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ కోరారు. అసెంబ్లీలో ఆయన గురువారం మాట్లాడారు. రహదారి ప్రమాదాల్లో ద్విచక్ర వాహనదారుల మరణాలు 80 శాతం వరకు ఉంటున్నాయని, మృతుల్లో ఎక్కువగా యువత ఉండటం బాధాకరమని అన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించేలా చేయాలన్నారు. శిరస్త్రాణం ధరించని వారికి పెట్రోలు బంకుల్లో పెట్రోలు పోయరాదన్నారు. ఇప్పటికే నో హెల్మెట్- నో ఫ్యూయల్ నిబంధనను యూపీలో విజయవంతంగా అమలు చేస్తున్నారని తెలిపారు. ఏపీలోనూ ఈ విధానాన్ని సీఎం చంద్రబాబు అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాదాలు, మరణాలు నివారించి వేలాది కుటుంబాల్లో వెలుగులు నింపాలన్నారు.

మాట్లాడుతున్న వేగేశన

హ్యాకథాన్ పోటీల్లో ప్రతిభ

విజేతలుగా నిలిచిన బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థినులు

బాపట్ల, న్యూస్‌టుడే: అమరావతి అమృత విశ్వవిద్యాలయంలో నిర్వహించిన హ్యాకథాన్ పోటీల్లో బాపట్ల మహిళా ఇంజినీరింగ్ కళాశాల సీఎస్ఈ విద్యార్థినులు ప్రతిభ చూపి బెస్ట్ పోస్టర్, ఓపెన్ ట్రాక్ విభాగంలో విజేతలుగా నిలిచారు. పోటీల్లో ప్రథమ స్థానం సాధించిన విద్యార్థినులు కోమల్ నాగలక్ష్మి, గడా సత్య, తనుశ్రీ, ప్రియాంక బహుమతి అందుకున్నారు.

మునగ ఉత్పత్తులతో వ్యాపార అవకాశాలు

బాపట్ల, న్యూస్‌టుడే: మునగ ఆధారిత విలువ ఉత్పత్తుల ద్వారా రైతులకు అనేక వ్యాపార అవకాశాలు ఉన్నాయని ఏజీ కళాశాల ఉద్యాన విభాగాధిపతి, ఆచార్యులు శ్రీలత అన్నారు. పెదపులివర్రులో ఎస్సీ రైతులకు ఏజీ కళాశాల ఉద్యాన విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణా తరగతుల్లో గురువారం మునగ మొక్కలు పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతూ మునగ సాగు ద్వారా రైతులు అదనపు ఆదాయం సాధించాలన్నారు. సహాయ ఆచార్యురాలు రత్నకుమారి మాట్లాడుతూ మునగ సాగుకు అనువైన రకాలు, సాగు మెలుకువలు వివరించారు. రైతులకు ఉచితంగా శిక్షణ ఇస్తామన్నారు. ఉద్యాన శాఖ జిల్లా అధికారి కరీం, హెచ్‌వో కల్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

రైతులకు మునగ మొక్కలు అందజేస్తున్న శ్రీలత, రత్నకుమారి

రథోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు

అద్దేపల్లిలో పరిశీలిస్తున్న తహసీల్దారు, అధికారులు

భట్టిప్రోలు, న్యూస్‌టుడే : భ్రమరాంబ మల్లేశ్వరస్వామి కల్యాణ మహోత్సవంలో భాగంగా మార్చి 2వ తేదీన జరిగే రథోత్సవానికి సంబంధించి రహదారిని గురువారం తహసీల్దారు శ్రీనివాసరావు అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. రథం సెంటరు నుంచి అద్దేపల్లి అమ్మవారి చెట్టువరకు రథోత్సవం జరగనున్నది. ఈమేరకు రహదారి వెంబడి ఉన్న ఆక్రమణలను, రహదారి పరిస్థితిని పరిశీలించారు. రథానికి అడ్డు వచ్చే చెట్లు, బోర్డులు, విద్యుత్తు వైర్లను తొలగించాలని నిర్ణయించారు. అద్దేపల్లిలో మసీదువద్ద మురుగు కాలువకు అడ్డుగా పెద్ద రాళ్లను వేయాలని తెలిపారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు తిరువీధుల ఉదయభాస్కరి, దేవస్థానం ఈవో శ్రీనివాసరావు, పద్మశాలీయ సంఘ నాయకులు రామనాథం రామకృష్ణ, తిరువీధుల బాలాజీ, ఆలయ ట్రస్టీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్యంతో బరువు పెరిగిన శిశువు

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: నెలలు నిండకుండా పుట్టడంతోపాటు తక్కువ బరువున్న తన బిడ్డకు క్రమం తప్పకుండా మెరుగైన వైద్య సేవలు అందించడంతో బరువు కిలో నుంచి కిలో ఎనిమిది వందలకు పెరిగినట్లు బాపట్ల జిల్లా కొల్లూరు గ్రామానికి చెందిన బి.శిరీష తెలిపారు. ఆమె గురువారం తెనాలి జిల్లా ఆసుపత్రిలో ఈ వివరాలు వెల్లడించారు. తాను గుంటూరు సర్వజనాసుపత్రిలో నెలలు నిండని శిశువుకు జన్మనిచ్చినట్లు ఆమె తెలిపారు. అప్పుడు శిశువు బరువు కిలో ఉందన్నారు. వైద్యుల సూచన మేరకు సిబ్బంది తనను డిశ్చార్జి చేసినట్లు వెల్లడించారు. తరువాత బిడ్డ బరువు ఇంకా తగ్గడం ఆందోళన కలిగించిందని చెప్పారు. 26వ రోజు తెనాలి జిల్లా ఆసుపత్రికి తీసుకొచ్చినట్లు ఆమె వివరించారు. ఇక్కడి వైద్యులు పాలు పట్టడం నుంచి మందులు మోతాదు ప్రకారం అందించాల్సిన పద్ధతులు నేర్పించారని, వారి సూచనలు తాను పాటించినట్లు చెప్పారు. బిడ్డ త్వరగా కోలుకోవడంతోపాటు ఆరోగ్యంగా ఉన్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఆసుపత్రి అధికారులు, వైద్యులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు.

బిడ్డతో శిరీష

దశాబ్దాల రోడ్లు.. మరమ్మతులు మరిచారు..!

✿ బాపట్లలో దెబ్బతిన్న అంతర్గత దారులు
✿ గుంతలతో వాహనదారుల అవస్థలు

బాపట్ల, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో సిమెంటు రహదారులు దెబ్బతిన్నాయి. 15 నుంచి 20 ఏళ్ల క్రితం నిర్మించిన రోడ్లపై గోతులు పడ్డాయి. పలుచోట్ల రహదారులు కుంగిపోయాయి. అధ్వాన రోడ్లపై ప్రయాణం తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తోంది. వాహనదారులు అవస్థలు పడుతున్నారు. అత్యవసరంగా మరమ్మతులు చేసి రోడ్లను బాగు చేయాల్సి ఉంది.

పగులగొట్టి వదిలేశారు

బాపట్ల పురపాలక సంఘంలో 34 వార్డులు ఉన్నాయి. 86 కి.మీ. పొడవున సిమెంటు రోడ్లు ఉన్నాయి. 30 శాతానికి పైగా పాత రోడ్లు ఉన్నాయి. గతేడాది అక్టోబరులో కురిసిన భారీ వర్షాలకు 36 గంటల్లో 24 సెం.మీ. వర్షపాతం నమోదైంది పట్టణంలోని లోతట్టు ప్రాంతమైన వెన్నల కంటి నగర్, శారదాపురికాలనీలు నీటిలో చిక్కుకోకుండా సిమెంటు రహదారులను జేసీబీతో పగలగొట్టి నీటిని అధికారులు బయటకు పంపించారు. పగలగొట్టిన రోడ్లకు మరమ్మతులు చేయలేదు. భారీ వాహనాల రాకపోకలు ఎక్కువగా ఉండే మార్గాల్లో సిమెంటు రహదారులు దెబ్బతిన్నాయి. విజయలక్ష్మీపురంలో రెండు దశాబ్దాల క్రితం నిర్మించిన రోడ్లు కుంగిపోయాయి. గోతులు ఏర్పడ్డాయి. మూడో వార్డు రాజీవ్‌గాంధీ కాలనీ ఎస్టీ కాలనీ చుట్టూ చేరిన నీటిని బయటకు పంపించటానికి సిమెంటు రోడ్డును పగలగొట్టారు. బేతనీకాలనీ, గంగపుత్రకాలనీ సిమెంటు రోడ్డు మొత్తం గోతుల మయంగా మారింది. గులాంహుస్సేన్‌తోట మార్గంలో రోడ్డు పలుచోట్ల పగిలి ముక్కలైంది.

విజయలక్ష్మీపురంలో దెబ్బతిన్న సిమెంటు రోడ్డు

త్వరలో టెండర్లు

పట్టణంలోని తవ్వకాలువ నుంచి నీలం సత్యం బజారు, శృంగారపురం, ఉమ్మారెడ్డి సరోజనీదేవి కాలనీ, ప్యాడిసన్‌పేట, మున్నంవారిపాలెం మార్గంలో రోడ్డు పగిలిపోయింది. కారుమూరి హనుమంతరావు నగర్ కాలనీ రోడ్డు గోతుల మయంగా మారింది. ఉప్పరపాలెం రైల్వేగేటు నుంచి ఇందిర గాంధీ బొమ్మ కూడలి, జమేదారుపేట, రెడ్డిపాలెం వరకు రోడ్డు దెబ్బతింది. పలు చోట్ల కొత్తగా రోడ్లు నిర్మించాల్సి ఉంది. గుంతలు పూడ్చి మరమ్మతులు చేయాలి. అంతర్గత రహదారులు అధ్వానంగా ఉండటం వల్ల వాహనదారులు, పాదాచారులు రాకపోకలు సాగించటానికి నానా అవస్థలు పడుతున్నారు. వాహనాలు దెబ్బతిని తరుచుగా మరమ్మతులకు గురవుతున్నాయి. పురపాలక డీఈ కృష్ణారెడ్డిని వివరణ కోరగా రోడ్ల మరమ్మతులకు త్వరలో టెండర్లు పిలిచి గుత్తేదారుకు పనులు అప్పగిస్తామని తెలిపారు. దశల వారీగా పనులు చేసి గోతులు పూడ్చించి సమస్య పరిష్కరిస్తామన్నారు.

ఇద్దరు దొంగల అరెస్టు

237.71 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చిప్పాడ కేదారేశ్వరరావు... 40 చోరీ కేసుల్లో నిందితుడు. ఐదు నెలలుగా పోలీసులకు చిక్కకుండా ముప్పుతిప్పలు పెట్టాడు. ఎట్టకేలకు అతనితోపాటు మరో దొంగను పోలీసులు అరెస్టు చేశారు. వీరి నుంచి దాదాపు రూ.38 లక్షల విలువైన 237.71 గ్రాముల బంగారు ఆభరణాలు, వెండి వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. గురువారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ వివరాలు వెల్లడించారు. దుగ్గిరాలలోని బ్రాహ్మణబజార్‌కు చెందిన ఓ కుటుంబం 2025 అక్టోబరులో తిరుపతి వెళ్లి తిరిగొచ్చేసరికి ఇంట్లో ఉన్న సొత్తును దొంగలు అపహరించారు. నార్త్ డీఎస్పీ మురళీకృష్ణ పర్యవేక్షణలో మంగళగిరి రూరల్ సీఐ ఏవీ బ్రహ్మం ఆధ్వర్యంలో దుగ్గిరాల ఎస్సై వెంకటరవి కేసు దర్యాప్తు చేశారు. ఘటనాస్థలంలో లభించిన సాంకేతిక ఆధారాలు, నిఘా నేత్రాల్లోని దృశ్యాల ఆధారంగా పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన చిప్పాడ కేదారేశ్వరరావు నిందితుడిగా తేలింది. ఐదు నెలలపాటు గాలించిన పోలీసులు చివరకు గురువారం మంచికలపూడి అడ్డరోడ్డు వద్ద అతడిని అరెస్టు చేశారు. మంగళగిరి రూరల్, అత్తిలి, హనుమాన్‌జంక్షన్, కైకలూరు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి అతని నుంచి రూ.16.32 లక్షల విలువైన 101.71 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

చింతలపూడిలోని ఓ ఇంట్లో ఈ నెల 19న బంగారు, వెండి ఆభరణాలు చోరీ అయ్యాయన్న బాధితుల ఫిర్యాదు మేరకు సీఐ బ్రహ్మం దర్యాప్తు చేపట్టగా.. సాంకేతిక ఆధారాలతో గుంటూరు నెహ్రూనగర్‌కు చెందిన కార్పెంటర్ ఇమడాబత్తిన గోపిని నిందితుడిగా గుర్తించారు. మంగళగిరిలో విక్రయించడానికి వచ్చినప్పుడు అరెస్టు చేశారు. ఇతని నుంచి రూ.20.40 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, రూ.1.11 లక్షల విలువైన వెండి ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు.

నిందితుల వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ వకుల్ జిందాల్, డీఎస్పీ మురళీకృష్ణ, సీఐ బ్రహ్మం, ఎస్సై వెంకటరవి

బ్రాయిలర్ ధరలు
(కిలో / కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, రిటైల్ ధర - 169, చికెన్ విత్‌స్కిన్ - 238, చికెన్ స్కిన్‌లెస్ - 271.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235 చికెన్ స్కిన్‌లెస్ - 267.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 148, 157, 168 చికెన్ విత్ స్కిన్ - 284 చికెన్ స్కిన్‌లెస్ - 294.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో విద్యార్థిని దుర్మరణం పాలైన ఘటన గురువారం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల మేరకు.. హైదరాబాద్‌కు చెందిన సహస్ర (21) గుంటూరులో ఉంటూ ఓ ప్రైవేట్ ఇంజినీరింగ్ కళాశాలలో చదువుతోంది. ఉదయం సయ్యద్ మహ్మద్ అఖిల్‌తో పాటు కలిసి స్కూటీపై 167ఏ రహదారి మీదుగా వాడరేవుకు వెళ్తున్నారు. ఆ సమయంలో స్కూటీని నడుపుతున్న విద్యార్థిని విజయనగర్ కాలనీ సమీపంలో ఆగి ఉన్న లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. దీంతో యువతి అక్కడికక్కడే మృతిచెందింది. గాయాలైన అఖిల్‌ను చికిత్స నిమిత్తం గుంటూరు తరలించారు. కుటుంబ సభ్యులకు సమాచారాన్ని అందించి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రెండో పట్టణ ఎస్సై వెంకటేశ్వర్లు చెప్పారు.

సహస్ర (పాతచిత్రం)

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ దర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు:- మాధవిగ్రాండ్ లాడ్జి, ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 1, 15 తేదీల్లో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

నవభారత్ నగర్‌లో వెయ్యి గజాల నివాస స్థలం ఔట్‌రేట్‌కి అమ్మకానికి కలదు. బిల్డర్స్/ కొనుగోలుదారులు సంప్ర॥ 9704894583.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

LEASE

GENERAL

FOR LEASE
గుంటూరు జిల్లా, యడ్లపాడు హైవే ఆనుకొని కరెంట్, వాటర్ మరియు ఆఫీస్ స్పేస్ సౌకర్యములతో గల 36000 చ॥అ॥ల విస్తీర్ణం గల వేర్‌హౌస్ (గోడౌన్) 6500 చ॥అ॥ల షెడ్డుతో పాటు లీజుకు ఇవ్వబడును.
✆ 80082 45858, 98487 06678

JOBS

URGENTLY Required "Computer Operators" (M/F) to work in Advocate Office in Guntur. ✆ 98663 04725, 94942 55324.

కావలెను. స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పనిచేయుటకు వాచ్ మెన్ ఫ్యామిలి (వసతి కలదు), ఆయమ్మలు కావలెను. ✆ 8121400100.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌ఛార్జ్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు, వయస్సు: 22 సం॥ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యివుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th / Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. Ph.93944 47117, 92477 45046.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సం॥ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్, 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 7288004466

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

91.9 FM Vijayawada ఈ FM 91.9 Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 80085 10541
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80085 14589

బాపట్ల

• బాపట్ల • రేపల్లె • వేమూరు

జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ

విజేతలతో హెచ్‌ఎం ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు

అల్లూరు(పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే: మాతృభాషా దినోత్సవం ఉత్సవాల్లో భాగంగా బాపట్లలో జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో అల్లూరు రెడ్డపాలెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు భాగ్యశ్రీ, దివ్యశ్రీ, విష్ణుప్రియ, తనీష్‌లీలాకృష్ణ వివిధ అంశాలలో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించారు. వీరిని హెచ్‌ఎం ప్రసన్నలక్ష్మి, ఉపాధ్యాయులు అనంతరామ్, నరసింహారెడ్డి, శ్రీనివాసరావు, మక్బూల్ అభినందించారు.

కోర్టు భవనానికి స్థలం పరిశీలన

భూములు పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

బాపట్ల: జిల్లా కోర్టు భవనం నిర్మాణానికి అనువైన భూముల అన్వేషణలో అధికారులు ఉన్నారు. కోర్టు నిర్మాణానికి 2.80 ఎకరాలు కేటాయించటానికి అధికారులు సిద్ధంగా ఉండగా, కనీసం ఐదెకరాలు కేటాయించాలని న్యాయశాఖ వర్గాలు కోరుతున్నాయి. కలెక్టర్ వినోద్ కుమార్ రెవెన్యూ అధికారులతో కలిసి గురువారం పారిశ్రామిక ఎస్టేట్, చెరువు జమ్ములపాలెంలో ప్రభుత్వ భూములను పరిశీలించారు. కలెక్టర్ వెంట ఆర్డీవో గ్లోరియా, తహసీల్దారు సలీమా ఉన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

బాపట్ల : 80085 73141, రేపల్లె : 80085 73136, వేమూరు: 91107 83738

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ? రేపల్లె మూడోవార్డు గాయత్రీ అమ్మవారి గుడి పరిసరాల్లో చేతిపంపులు ఏర్పాటు చేస్తే భక్తులకు ఉపయోగంగా ఉంటుంది. **- లక్ష్మణస్వామి, స్థానికుడు.** ✔ అక్కడ పరిశీలించి చేతిపంపులు ఏర్పాటుకు కృషి చేస్తాం. **- శామ్యూల్, మున్సిపల్ ఏఈ రేపల్లె.**

నిజాంపట్నం, న్యూస్‌టుడే: ? చెరుకుపల్లి లక్ష్మీ వీవర్స్ కాలనీలో వీధి దీపాలు సరిగా వెలగటంలేదు. రాత్రిసమయాల్లో ఇబ్బందులు పడుతున్నాం. దీపాలు వెలిగేలా చర్యలు తీసుకోవాలి. **- కాలనీవాసులు** ✔ వెంటనే వెలగని దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేసి సమస్య పరిష్కరిస్తాం. **- కేజేఏ శ్రీనివాసన్, డిప్యూటీ ఎంపీడీవో చెరుకుపల్లి.**

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే: ? మండలంలోని చందోలు ఎస్టీ కాలనీలో సీసీ రహదారి నిర్మించి సైడు బెర్ములు వేయకపోవడంతో ఇబ్బందులు ప్రజలు పడుతున్నారు. **- నాగేంద్రయ్య, చందోలు** ✔ పరిశీలించి బెర్ములు వేసేందుకు చర్యలు తీసుకుంటాం. **- శేఖర్‌బాబు, ఎంపీడీవో పీవీపాలెం.**

వీధిదీపాల ఏర్పాటు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె 6, 7, 26 వార్డుల్లో పలుచోట్ల వీధిదీపాలు వెలగడంలేదని ఈనాడులో ప్రచురితమైన వార్తకు అధికారులు స్పందించారు. మున్సిపల్ ఏఈ శామ్యూల్ గురువారం కార్మికులను పంపి ఒక్కో వార్డులో మూడు చొప్పున దీపాలు ఏర్పాటు చేయించారు.

రూ.30 కోట్లతో 28 ట్యాంకుల నిర్మాణం

చరవాణి ద్వారా సమస్యలు తెలుసుకుంటున్న డీఈ రామ్‌కుమార్

❖ నీటి సమస్య తలెత్తకుండా చర్యలు
❖ 'ఈనాడు' ఫోన్‌ఇన్‌లో ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ పంతాని రామ్‌కుమార్ తెలిపారు. గురువారం 'ఈనాడు' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తాము ఎదుర్కొంటున్న తాగునీటి సమస్యలను డీఈ దృష్టికి తీసుకొచ్చారు. సానుకూలంగా స్పందించిన ఆయన కొన్ని తక్షణం, మరికొన్ని ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామన్నారు. నియోజకవర్గంలో తాగునీటి సమస్య తలెత్తకుండా రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ ప్రత్యేక చర్యలు చేపట్టారని, జల్‌జీవన్ మిషన్ నిధులు రూ.30 కోట్లతో రేపల్లె, చెరుకుపల్లి, నగరం, నిజాంపట్నం మండలాల్లో 28 ఓవర్‌హెడ్ ట్యాంకులు నిర్మాణం, పైపులైన్ల ఏర్పాటు పనులు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లా మినరల్ ఫండ్స్ నిధులు రూ.3.65 కోట్లతో అభివృద్ధి పనులు చేయిస్తున్నామన్నారు. క్రాష్ ప్రోగ్రాంలో భాగంగా నియోజకవర్గం పరిధిలో పాడైన మోటార్లు, పైపులైన్‌లు గుర్తించి మరమ్మతులు చేయిస్తున్నామన్నారు. వేసవిలో ఎక్కడా తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా దృష్టి పెట్టామని డీఈ వివరించారు.

? నగరం మండలం ఏలేటిపాలెంలో పైపులైన్లు మరమ్మతులకు గురై సక్రమంగా తాగునీరు సరఫరా కాక అవస్థలు పడుతున్నారు. -వెంకటేశ్వరరావు.

✔ రూ.19 లక్షలతో పైపులైన్ల ఏర్పాటు చేయిస్తున్నాం. పూర్తయిన వెంటనే అందరికీ సమృద్ధిగా తాగునీరు సరఫరా అవుతుంది.

? చెరుకుపల్లి చెన్నకేశవనగర్‌కు ప్రధాన తాగునీటి పైపులైన్ ఉన్నా ఐదు వీధులకు అంతర్గత పైపులైన్లు లేక తాగునీటికి ఇబ్బంది పడుతున్నారు. -ఉప్పలపాటి వెంకటసుబ్బయ్య.

✔ అంతర్గత పైపులైన్ల ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేసి ఉన్నతాధికారులకు పంపుతాం. నిధులు మంజూరవగానే పైపులైన్లు ఏర్పాటు చేయించి సమస్యను పరిష్కరిస్తాం.

? నగరం మండలం సిరిపూడి దళితవాడలో పైపులైను ఏర్పాటు చేసినా ఇంటింటికీ కుళాయి సదుపాయం కల్పించలేదు. -రమేష్ ✔ డీఎంఎఫ్ నిధులు రూ.6 లక్షలతో ఇంటింటికీ నీటి కనెక్షన్ ఇచ్చేలా సన్నాహాలు చేస్తున్నాం.

? రేపల్లె మండలం విశ్వేశ్వరం ఎస్సీకాలనీలో తాగునీటి సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. -వెంకటేశ్వరరావు ✔ రూ.12 లక్షలతో డీ బోరు వేయించి ట్యాంకు నుంచి పైపులైను వేసేలా చర్యలు తీసుకున్నాం.

? రేపల్లె మండలం ఇస్లాంపూర్‌లో అందరికీ సమృద్ధిగా తాగునీరు అందక అవస్థలు ఎదుర్కొంటున్నాం. -కరీముల్లా.

✔ డీఎంఎఫ్ నిధులు రూ.35 లక్షలతో ట్యాంకు నిర్మించేందుకు టెండర్లు పిలిచాం. ప్రక్రియ పూర్తవగానే పనులు చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నాం.

? నిజాంపట్నం మండలం గుర్రపునాగరికిడకు తాగునీరు సరఫరా అయ్యే పైపులైను మరమ్మతులకు గురై అందరికీ నీరు అందడంలేదు. -సాంబశివరావు

✔ జిల్లా మినరల్ గ్రాంట్ రూ.28 లక్షలతో పైపులైను ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాం. ఏప్రిల్ నెలలో పనులు పూర్తయ్యేలా ప్రణాళిక రూపొందించాం.

? చెరుకుపల్లి మండలం రాంభొట్లపాలెం విద్యాసాగర్‌నగర్‌లో ఏరియాకు ట్యాంకు నుంచి పైపులైన్ కనెక్షన్ లేదు. ప్రస్తుతం గ్రామానికి సరఫరా చేస్తున్న నీటికి పరీక్షలు చేయించాలి. -శివాలి గ్యాబ్రేల్.

✔ సమస్యకు కారణం తెలుసుకుని ట్యాంకు నుంచి పైపులైను కనెక్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. సాధ్యం కాకుంటే బోరు వేయించి తాగునీరు సరఫరా చేస్తాం. వెంటనే నీటి పరీక్షలు చేయిస్తాం.

? నిజాంపట్నంలో రెండురోజులకోసారి తాగునీరు సరఫరా చేస్తున్నా అందరికీ పూర్తిగా అందక అవస్థలు పడుతున్నారు. -శ్రీనివాసరావు.

✔ సమస్యకు కారణం తెలుసుకుని ప్రతి రోజూ సరఫరా చేసేలా కృషి చేస్తాం.

క్రీడల్లో విజేతలకు అభినందన

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: రేపల్లె అనగాని భగవంతరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు మోర్ల ఆదిత్య, జొల్లి మురళీకృష్ణ ఈ నెల 24, 25 తేదీల్లో జరిగిన అంతర విశ్వవిద్యాలయ హ్యాండ్‌బాల్ పోటీల్లో ప్రతిభకనబర్చి నాగార్జున విశ్వవిద్యాలయం జట్టుకు ఎంపికయ్యారని ఫిజికల్ డైరెక్టర్ బుజ్జిబాబు తెలిపారు. మార్చి 17 నుంచి 21 వరకు తమిళనాడు రాష్ట్రంలో జరిగే సౌత్‌జోన్ టోర్నమెంట్‌లో పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఇన్‌ఛార్జి ప్రిన్సిపల్ సుబాషిణి, అధ్యాపకులు నరసయ్య తదితరులు గురువారం అభినందించారు.

నీటి తడులతో మంచి దిగుబడులు

చెరుకుపల్లి, న్యూస్‌టుడే: మండలంలో సాగులో ఉన్న మొక్కజొన్న పైరు గింజ పాలుపోసుకునే దశలో ఉంది. ఈ సమయంలో నీటి యాజమాన్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారూక్ తెలిపారు. ఈ దశలో నీటి తడులు అందించకపోతే గింజలు సరిగా నిండక దిగుబడి గణనీయంగా తగ్గుతుందన్నారు. పైరు 80 రోజుల దశలో 10 రోజులకు ఒకసారి తేలికపాటి నీటి తడులు అందించాలన్నారు. నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని లేకుంటే వేరు కుళ్లు వచ్చే ప్రమాదం ఉంటుందన్నారు. పైరు కోతకు 10రోజుల ముందు నీటితడులు ఆపేయాలన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

మాట్లాడుతున్న ఎంఈవో కోటేశ్వరరావు

నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విలువలతో కూడిన నాణ్యమైన విద్యను అర్హత కలిగిన ఉపాధ్యాయులు అందిస్తున్నారని ఎంఈవో కోటేశ్వరరావు అన్నారు. పూడివాడ శివారు కాసానివారిపాలెం ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవ వేడుకల్లో గురువారం ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు చాలా వరకు మెరుగయ్యాయన్నారు. ఉచిత మధ్యాహ్న భోజనంతో పాటు అమ్మకు వందనం, ఉచిత పుస్తకాలు, దుస్తులను ప్రభుత్వం అందిస్తుందన్నారు. కార్పొరేట్ పాఠశాలల్లో విద్యార్థులు నాలుగు గోడలమధ్య నలిగిపోతున్నారన్నారు. ఆరోగ్యకరమైన వాతావరణంలో ఆటపాటలతో కూడిన విద్య ప్రభుత్వ పాఠశాలల్లోనే దక్కుతుందన్నారు. వివిధ పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో పాఠశాల ఛైర్మన్ మాధవి, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జ్యోత్స్న, తార, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

నిరసన ప్రదర్శనలో నాయకులు, ఉపాధ్యాయులు

రేపల్లె అర్బన్, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తోందని ఏపీటీఎఫ్ నాయకులు విమర్శించారు. రేపల్లె పాత తాలూకా కేంద్రంలో ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. 11వ పీఆర్సీ బకాయిలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 50 డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని తహసీల్దారు కార్యాలయ సిబ్బందికి అందజేశారు. నాయకులు సోషలిజం, చెన్నకేశవులు, నేతాంజనేయప్రసాద్, శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సుబ్బారావు, వెంకటరత్నం, నరేష్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

సంపద సృష్టి అభినందనీయం

ఎరువును పరిశీలిస్తున్న ఎంపీడీవో శ్రీనివాస్

నగరం, న్యూస్‌టుడే: చెత్త నుంచి సంపదను సృష్టించడం అభినందనీయమని ఎంపీడీవో బొర్రా శ్రీనివాస్ అన్నారు. యేలేటిపాలెం గ్రామంలోని కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. గ్రామంలో సేకరించిన చెత్త నుంచి తయారైన వర్మి ఎరువును పరిశీలించారు. రహదారుల పక్కన పనికి రాని చెత్త నుంచి ఆదాయం పొందవచ్చని సచివాలయ ఉద్యోగులు నిరూపించారని సిబ్బందిని అభినందించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉండటంతోపాటు సచివాలయాలకు ఆదాయం వస్తుందన్నారు.

290 మందికి ఉద్యోగాలు

నగరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన నిరుద్యోగ అభ్యర్థుల నుంచి మంచి స్పందన వచ్చిందని కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి అన్నారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాకు తీరంలోని పలు గ్రామాల నుంచి 2,500 మంది యువతీయువకులు నమోదు చేసుకున్నారని, వారిలో 765 మంది మేళాకు హాజరయ్యారని తెలిపారు. 290 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు దక్కాయన్నారు. మరో 283 మందిని ఆయా కంపెనీలు షార్ట్ లిస్ట్ చేశాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డీఎస్‌డీవో మాధవి, కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ, 22 కంపెనీలకు చెందిన అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

వేతనాలు పెంచాలని వినతి

మాట్లాడుతున్న రేఖ ఎలిజబెత్

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలకు పని ఎక్కువ వేతనాలు తక్కువని అంగన్‌వాడీ హెల్పర్స్, వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి రేఖ ఎలిజబెత్ అన్నారు. పట్టణంలోని సీడీపీవో కార్యాలయం సమీపంలో మూడోరోజు గురువారం రిలే నిరాహారదీక్ష చేపట్టారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ 2019 నుంచి కార్యకర్తలకు ఇప్పటి వరకు జీతాలు పెంచకపోవడం దారుణమన్నారు. వేతనాల గురించి ప్రభుత్వ పెద్దలు ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకుడు శరత్, అంగన్‌వాడీ నాయకులు శైలశ్రీ, హేమశ్రీ, సీతామహాలక్ష్మి, గీత, పద్మ, శ్రీలత, ఎస్తేరు తదితరులు పాల్గొన్నారు.

మహిళల రక్షణకు శక్తి యాప్

శక్తియాప్ బ్రోచర్లతో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

వేటపాలెం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతోందని పలువురు పేర్కొన్నారు. చీరాల డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, బాల్యవివాహాలు, మత్తు పదార్థాలు, గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు డి.సరోజిని, శక్తి బృంద కానిస్టేబుల్ సుబ్బారావు, చినగంజాం డీఅడిక్షన్ కేంద్రం నిర్వాహకులు నాగూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

వైద్యశాల నిర్మాణం పూర్తిచేయరూ..!

అడవుల దీవి, నిజాంపట్నం, న్యూస్‌టుడే: అడవులదీవిలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో వైద్యశాల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. పిల్లర్ల నిర్మాణం చేపట్టారు. తర్వాత పనులు ఆపేశారు. ఇనుప చువ్వలు తుప్పు పట్టి పనికిరాకుండా పోయాయి. కూటమి ప్రభుత్వం చొరవచూపి వైద్యశాల నిర్మాణం పనులు పూర్తిచేసి పరిసర ప్రాంతాలవారికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీరాజ్ ఏఈ చక్రవర్తి మాట్లాడుతూ చేసిన పనులకు గత ప్రభుత్వం బిల్లులు చెల్లించని కారణంగా గుత్తేదారు పనులు ఆపేశారని, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతానని చెప్పారు.

నిరుపయోగంగా బస్‌షెల్టర్

పిట్టువారిపాలెం (పిట్టలవానిపాలెం), న్యూస్‌టుడే : పిట్టువారిపాలెంలో దాతల సహకారంతో నిర్మించిన బస్‌షెల్టరు నిరుపయోగంగా మారింది. మురుగు కాలువపై వేసిన పలకలు ధ్వంసం కావటంతో ప్రమాదకారంగా తయారైంది. దీంతో ప్రయాణికులు ఎండలోనే ఉంటున్నారు. బస్‌షెల్టరులోకి వెళ్లేందుకు సరైన దారి సరిగా లేదని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దాతల సహకారం వృథాగా పోకుండా, అధికారులు పరిశీలించి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూడాలని కోరుతున్నారు.

శిథిల భవనాల గతి ఇంతేనా?

పిట్టలవానిపాలెం, న్యూస్‌టుడే : పిట్టలవానిపాలెం సామాజిక ఆరోగ్య కేంద్రం పాత భవన సముదాయంలో భవనాలు మూడున్నర ఏళ్లగా నిరుపయోగంగా ఉంచడంతో విషపురుగులకు నిలయంగా మారింది. జాతీయ రహదారి నుంచి పిట్టలవానిపాలెం వెళ్లే రోడ్డుకు సమీపంలో శిథిలావస్థకు చేరిన భవనాలకు మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకురావాలని గ్రామస్థులు కోరుతున్నారు.

కోళ్ల వ్యర్థాలతో దుర్వాసన

బాపట్లటౌన్, న్యూస్‌టుడు: గుడిపూడి గ్రామం శివారులో రోడ్డు పక్కన కోళ్ల వ్యర్థాలు డంప్ చేస్తున్నారు. రోడ్డు వెంబడి దుర్వాసన వెదజల్లుతోంది. కొన్ని నెలలుగా రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, అక్కడ కుక్కలు చేరి వాహనదారులపై దాడికి దిగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. పంచాయతీ సిబ్బంది పట్టించుకుని వ్యర్థాలను రోడ్డు పక్కనుంచి తొలగించి, అక్కడ వేయకుండా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు, వాహనదారులు కోరుతున్నారు. పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి మాట్లాడుతూ రోడ్డు పక్కన వ్యర్థాలను తొలగించి, అక్కడ వేయకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఒరిగిన స్తంభం.. కూలితే ప్రమాదం

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పూండ్ల గ్రామంలో రోడ్డు పక్కన పొలాల్లో విద్యుత్తు స్తంభం పూర్తిగా ఒరిగిపోయి ఉంది. ఎప్పుడు కూలుతుందోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్తు సిబ్బందికి పలుమార్లు విన్నవించినప్పటికీ మరమ్మతులు చేయటంలేదని రైతులు వాపోతున్నారు. బాపట్ల రూరల్ విద్యుత్తు ఏఈ కోటేశ్వరరావు మాట్లాడుతూ వెంటనే సిబ్బందిని పంపి మరమ్మతులు చేస్తామన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

సభ్యత్వ నమోదులో జనసేన జిల్లా కార్యదర్శి తులసికుమారి, నేతలు సురేష్, శ్రీకృష్ణ, అంజనీష్

బాపట్ల, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి అంకిత భావంతో పని చేస్తామని పార్టీ జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. పార్టీ నేత విన్నకోట సురేష్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్తామన్నారు. కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఎంసీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, నేతలు అంజనీష్, ఏసోబు, దయాసింగ్, రాజేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చావలి(వేమూరు), న్యూస్‌టుడే: ప్రతి గ్రామంలోనూ జనసేనా పార్టీ ఎదగాలని ఉంగుటూరు ఎమ్మెల్యే, ఆ పార్టీ బాపట్ల పార్లమెంట్ సమన్వయకర్త ధర్మరాజు అన్నారు. వేమూరు మండలం చావలిలో నిర్వహించిన జనసేన సభ్యత్వ నమోదులో ఆయన పాల్గొన్నారు.

బాపట్లటౌన్, న్యూస్‌టుడే: జనసేన సభ్యత్వం నమోదుకు సైనికులు కృషి చేయాలని ఆపార్టీ బాపట్ల నియోజకవర్గం సమన్వయకర్త ఎన్.వెంకటశివన్నారాయణ అన్నారు. పట్టణంలోని జనసేన కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పార్టీ సభ్యత్వం ఉన్న వారికి గుర్తింపు, గౌరవం ఉంటుందన్నారు.

వైభవంగా విగ్రహ ప్రతిష్ఠ

పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు

వేమూరు, కొల్లూరు, న్యూస్‌టుడే: కొల్లూరు మండలం క్రాపలో శ్రీసీతారామలక్ష్మణ ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ గురువారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా పండితులు రొంపిచర్ల శ్రీరామ భట్టాచార్యులు భక్తిశ్రద్ధలతో క్రతువు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానికులతోపాటు చుట్టు పక్కల గ్రామాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ఆనందబాబు దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు చేసి, వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు మైనేని మురళీకృష్ణ, కోగంటి హరికృష్ణ, కోగంటి ఈశ్వర్ చంద్, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

కుచ్చెళ్లపాడులో..

వేమూరు, న్యూస్‌టుడే: వేమూరు మండలం కుచ్చెళ్లపాడులో గాజులవారి దేవర గుడిలో విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. పండితులు సుబ్బరాయశర్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. ఎమ్మెల్యే హాజరై విశేషపూజలు చేశారు. స్థానిక సర్పంచి, మండల తెదేపా అధ్యక్షుడు గాజుల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శిలాఫలకం ఆవిష్కరణలో అనగాని శివప్రసాద్ తదితరులు

రేపల్లె అర్బన్: రేపల్లె ఉప్పూడిరోడ్డులోని వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తెదేపా నేత అనగాని శివప్రసాద్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఇసుకపల్లి భ్రమరాంబచెన్నమల్లేశ్వరస్వామి దేవస్థానంలో రూ.40 లక్షలతో చేపట్టే అభివృద్ధి పనులకు శివప్రసాద్ శంకుస్థాపన చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నాయకులు గుర్రం మురహరిరావు, తాతా ఏడుకొండలు, కొలసాని రాము, పంతాని సాయికుమార్, కేసన రామకృష్ణ, తేజ్‌కుమార్, అజయ్‌కుమార్, ఈవో అప్పలాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

అపరాల కోతలో జాగ్రత్తలు పాటించాలి

మాట్లాడుతున్న అచ్యుతరాజు, చిత్రంలో ఏడీఏ లక్ష్మి, ఏవో ఫరూక్

గూడవల్లి (చెరుకుపల్లి (గ్రామీణ)), న్యూస్‌టుడే: ప్రస్తుతం తీరంలో అపరాల సాగు చివరి దశలో ఉందని బాపట్ల ప్రయోగ కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ టి.అచ్యుతరాజు అన్నారు. వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో గురువారం మండలంలోని గూడవల్లిలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. మినుము, పెసర పంటలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. మినుము, పెసర పంటల్లో 80 నుంచి 85శాతం కాయలు నలుపు రంగులోకి వచ్చినప్పుడే కోతకు అనుకూలమన్నారు. గింజల్లో తేమ 18 నుంచి 20 శాతం ఉన్నప్పుడు కోత ప్రారంభించాలని, తరువాత ఆరబెట్టి తేమను 10 నుంచి 12శాతానికి తీసుకురావాలన్నారు. కోత సమయంలో తగు జాగ్రత్తలు పాటించాలన్నారు. కోతలు ఉదయం వేళ నిర్వహించాలన్నారు. తద్వారా కాయ పగలకుండా ఉంటుందన్నారు. యంత్రాలతో కోత, నూర్పిడి చేసేప్పుడు డ్రమ్ స్పీడ్ తగ్గించి గింజలు పగలకుండా చూడాలన్నారు. కోత అనంతరం మార్కెటింగ్, నిల్వల్లో జాగ్రత్తలను అధికారులు రైతులకు వివరించారు. కార్యక్రమంలో రేపల్లె ఏడీఏ ఎ.లక్ష్మి, ఏవో ఫరూక్, ఏఈవోలు, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

నాగశ్రీనుకు ఎమ్మెల్యేల పరామర్శ

నాగశ్రీనును పరామర్శిస్తున్న ఎమ్మెల్యేలు జీవీ ఆంజనేయులు, నక్కా ఆనందబాబు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న వినుకొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొణిజేటి నాగశ్రీనును గుంటూరులోని ఆయన నివాసంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు గురువారం పరామర్శించారు. శస్త్రచికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన వద్దకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. సకాలంలో అవసరమైన వైద్యసేవలు పొంది త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

పింఛన్ నగదు పంపిణీకి ఏర్పాట్లు

నిజాంపట్నం, న్యూస్‌టుడే: మార్చి 1 ఆదివారం కావడంతో పింఛన్ నగదు శనివారం పంపిణీ చేయనున్నట్లు అధికారులు చర్యలు చేపట్టారు. సచివాలయ సిబ్బంది శుక్రవారం బ్యాంకుల నుంచి నిధులు డ్రా చేసి పంపిణీ సిబ్బందికి అందించాలని ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభాని సూచించారు. పంపిణీకి నియమితులైన సిబ్బంది శనివారం ఉదయం 6 గంటలకల్లా పంపిణీ ప్రారంభించి సాయంత్రానికి వీలైనంతవరకు నూరుశాతం పూర్తి అయ్యేలా చూడాలని ఆయన కోరారు.

హామీలు వెంటనే అమలు చేయాలి

నిజాంపట్నం, న్యూస్‌టుడే: భవన నిర్మాణ కార్మికులకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘ నాయకులు బూరాల శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. గురువారం ఆయన చెరుకుపల్లిలో మాట్లాడుతూ సంక్షేమ బోర్డులో కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. గత వైకాపా ప్రభుత్వం సంక్షేమ బోర్డులో ఉన్న నిధులను ఇతర కార్యక్రమాలకు వినియోగించి కార్మికులకు తీరని ద్రోహం చేసిందన్నారు. పని ప్రదేశంలో కార్మికుడు చనిపోతే అతని కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలన్నారు.

40 ద్విచక్ర వాహనాలు స్వాధీనం

సీజ్ చేసిన వాహనాలతో పోలీసులు

బాపట్ల, న్యూస్‌టుడే: బాపట్ల పోలీసు సబ్ డివిజన్ పరిధిలో పోలీసులు గురువారం తెల్లవారుజామున తనిఖీలు నిర్వహించారు. పత్రాలు లేని 40 ద్విచక్ర వాహనాలు, అక్రమంగా నిల్వ ఉంచిన నాలుగు లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నారు. బాపట్ల పట్టణం, మండల పరిధిలోని మహాత్మాజీపురం, స్టూవర్టుపురం, కర్లపాలెం, యద్దనపూడి, చందోలు, పర్చూరు ఇందిరాకాలనీల్లో తనిఖీలు చేశారు. వెదుళ్లపల్లిలో ఓ మహిళ వద్ద నాటు సారా పట్టుకున్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించినట్లు పోలీసులు తెలిపారు. సీఐలు రాంబాబు, శ్రీనివాసరావు, ఎస్సైలు విజయ్‌కుమార్, నస్రీన్, భాగ్యరాజు, వెంకట శివకుమార్, రవీంద్ర, గోపీ, రత్నకుమారి పాల్గొన్నారు.

మూడు కిలోమీటర్లు దూరం.. తగ్గనున్న భారం

నిజాంపట్నం, న్యూస్‌టుడే: ఏళ్లుగా అభివృద్ధికి నోచని రేపల్లె- నిజాంపట్నం రోడ్డు నుంచి చింతరేవు మార్గానికి మహర్దశ పట్టింది. రేపల్లె నుంచి 3 కిలోమీటర్ల దూరం ఉన్న చింతరేవుకు ప్రయాణించాలంటే వాహనదారులకు తల ప్రాణం తోకకు వచ్చేది. వాహనాలు మరమ్మతులకు గురై అదనపు ఖర్చులతో ఇబ్బందులు పడేవారు. కూటమి ప్రభుత్వం వచ్చాక గుంతల రహదారి దుస్థితిని జడ్పీటీసీ సభ్యుడు నర్రా సుబ్బయ్య రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్ దృష్టికి తీసుకెళ్లారు. సత్వరమే స్పందించిన ఆయన రహదారి నిర్మాణానికి రూ.2 కోట్లు మంజూరు చేయించారు. ఆయన సోదరుడు అనగాని శివప్రసాద్ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేయటంతో పనులు వేగంగా జరుగుతున్నాయి. ఈ రోడ్డు నిర్మాణం పూర్తి అయితే ఆముదాలపల్లి, బెల్లంకొండవారిపాలెం, మునిరేడు గ్రామాల ప్రజలకు రేపల్లె ప్రయాణం సులభతరమవుతుంది. ప్రస్తుతం కంకరతోలి చదును చేస్తున్నారు. త్వరలో తారు వేసి రోడ్డు నిర్మాణం పూర్తిచేయనున్నట్లు డీఈ సాంబశివరావు తెలిపారు.

శతాధిక వృద్ధురాలి మృతి

అమృతలూరు, న్యూస్‌టుడే: అమృతలూరుకు చెందిన శతాధిక వృద్ధురాలు అంబటి వెంకటసుబ్బమ్మ(108) అనారోగ్యంతో గురువారం మృతి చెందారు. సాధారణ వ్యవసాయ కుటుంబంలో జన్మించిన ఆమె కష్టపడి కుటుంబ పోషణలో ప్రధాన పాత్ర పోషించారు.

(c) eenadu

చీరాల

• చీరాల • పర్చూరు

దస్త్రాలు పరిశీలిస్తున్న డీపీవో ప్రభాకర్

జిల్లా పంచాయతీ అధికారి ఆకస్మిక పరిశీలన

పర్చూరు: నియోజకవర్గ కేంద్రం పర్చూరు పంచాయతీని గురువారం జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ ఆకస్మిక తనిఖీ చేశారు. కార్యాలయాన్ని సందర్శించిన ఆయన 2025-26 ఆర్థిక సంవత్సరానికి చెందిన ఇంటి పన్ను వసూలు శాతాన్ని పరిశీలించారు. కార్యదర్శి మస్తానరావుకు త్వరితగతిన లక్ష్యాలను చేరుకోవాలని, సిబ్బందికి కేటాయించిన విధులు బాధ్యతగా నిర్వహించాలని కోరారు. ఈ ఆర్థిక సంవత్సరం వసూలును వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

చీరాల: 9154846713 వేటపాలెం: 8008574099
చీరాల గ్రామీణ: 6309994673 పర్చూరు: 9063144743
మార్టూరు: 8008574106 ఇంకొల్లు: 8008574102
చినగంజాం: 8008574103

? కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని సత్తాయిపాలెం రాజా థియేటర్ వెనుక వీధి దీపాలు వెలగడం లేదు. - **ప్రసాదరావు, స్థానికుడు, చినగంజాం** ✔ వీధి దీపాలు వెలగని ప్రాంతాన్ని పరిశీలించి, రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం. - **ఆర్.వర్ధని, గ్రామ కార్యదర్శి, కొత్తపాలెం -న్యూస్‌టుడే, చినగంజాం**

? వేటపాలెం నుంచి బైపాస్ రోడ్డుకి వెళ్లే దారిలో కుందేరు బ్రిడ్జి దాటిన తర్వాత కొన్ని వీధి దీపాలు వెలగడం లేదు. **-శ్రీనివాసరావు, స్థానికుడు** ✔ వెంటనే సిబ్బందిని పంపి అక్కడ లైట్లు ఏర్పాటు చేయిస్తాం **-సంపత్ కుమార్, కార్యదర్శి, చల్లారెడ్డిపాలెం -న్యూస్‌టుడే, వేటపాలెం**

మహిళల రక్షణకు శక్తి యాప్

బ్రోచర్లతో పోలీసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు

వేటపాలెం, న్యూస్‌టుడే: ఆపదలో ఉన్న మహిళల రక్షణకు శక్తి యాప్ ఎంతగానో ఉపయోగపడుతోందని పలువురు పేర్కొన్నారు. చీరాల డివిజన్ శక్తి బృందం ఆధ్వర్యంలో గురువారం స్థానిక బాలికోన్నత పాఠశాలలో విద్యార్థులకు ఈవ్‌టీజింగ్, బాల్యవివాహాలు, మత్తు పదార్థాలు, గుడ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాలు, సామాజిక మాధ్యమాల్లో అపరిచిత వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దని సూచించారు. ప్రధానోపాధ్యాయురాలు డి.సరోజిని, శక్తి బృంద కానిస్టేబుల్ సుబ్బారావు, చినగంజాం డీఅడిక్షన్ కేంద్రం నిర్వాహకులు నాగూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.

నేడు ఏపీటీఎఫ్ ధర్నా

మార్టూరు, న్యూస్‌టుడే: రాష్ట్రస్థాయి విద్యారంగ, ఆర్థిక సమస్యల పరిష్కారం కోరుతూ ఏపీటీఎఫ్ చేపట్టిన ధర్నాను విజయవంతం చేయాలని ఆశాఖ జిల్లా ఉపాధ్యక్షుడు మాడుగుల కిశోర్ గురువారం కోరారు. ఈనెల 27న మార్టూరు తహసీల్దార్ కార్యాలయం వద్ద తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి ధర్నా నిర్వహిస్తున్నామని తెలిపారు.

పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారీ

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: పారదర్శకంగా ఓటర్ల జాబితా తయారు చేస్తామని ఆర్డీవో చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. చీరాల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం రాజకీయపార్టీల నేతలు, పలు శాఖాధికారులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ.. లోటుపాట్లు ఉంటే వెంటనే తమ దృష్టికి తేవాలన్నారు. మార్చి రెండో వారం లోపు బూత్ స్థాయి ఏజెంట్ల వివరాలు అందజేయాలని సూచించారు. మరణించిన ఓటర్లను ఎప్పటికప్పుడు జాబితా నుంచి తొలిగించాలని కొందరు నేతలు కోరారు. సమావేశంలో తహసీల్దార్లు గోపీకృష్ణ, గీతారాణి, పురపాలక కమిషనర్ డానియేల్ జోసెఫ్, ఎంపీడీవోలు విజయ, రాజేష్, వివిధ పార్టీల నేతలు పాల్గొన్నారు.

వేసవిలో విద్యుత్తు అంతరాయం సమస్యలు రానివ్వం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే

ఈఈ జాన్ థామస్

ఈ వేసవిలో విద్యుత్తు అంతరాయానికి తావివ్వకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నట్లు ఈఈ జాన్ థామస్ పేర్కొన్నారు. ఇప్పటికే వినియోగం పెరిగిందని, భవిష్యత్తులో మరింత పెరిగే అవకాశం ఉందన్నారు. దీనికి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. చీరాల విద్యుత్తు డివిజన్ పరిధిలో చీరాల, వేటపాలెం, చినగంజాం, ఇంకొల్లు, కారంచేడు, పర్చూరు మండలాలు ఉన్నాయి. వీటి పరిధిలో 1,75,700 సర్వీసులు ఉండగా వాణిజ్యం 15 వేలు, హెచ్‌టీ 123 వరకు ఉన్నాయి. పలు విషయాలను ఈఈ తన కార్యాలయంలో 'న్యూస్‌టుడే' గురువారం నిర్వహించిన ముఖాముఖిలో పేర్కొన్నారు.

కొత్త ఉప కేంద్రాలు

డివిజన్‌లోని చీరాల జయంతి పేట, ఇంకొల్లు మండలంలోని కొణికిలో రెండు విద్యుత్తు ఉప కేంద్రాలు నిర్మిస్తున్నట్లు చెప్పారు. వీటి విలువ ఒక్కొక్కటి రూ. 4.5 కోట్లు. ఇవి కాకుండా ప్రస్తుతం ఇంకొల్లులో 5ఎంఏ స్థాయిని 8ఎంఏకు పెంచుతున్నట్లు చెప్పారు. చీరాలలో కూడా ప్రస్తుతం ఉన్న 5ఎంఏ ఉండగా మరో 5ఎంఏ పెంచుతామన్నారు. లో-ఓల్టేజి సమస్య ఉన్న ప్రాంతాల్లో 100, 63 కేవీ పరివర్తకాలు దాదాపు 30 వరకు ఏర్పాటు చేయడం జరుగుతోందన్నారు. ఇవి కాకుండా ఏళ్ల నాటి పాత కండక్టర్లను దాదాపు 10 కిలోమీటర్ల మేరకు మారుస్తున్నామని, సింగిల్ ఫేస్ లైన్లను కూడా కన్వర్షన్ చేయనున్నామని చెప్పారు. ప్రస్తుతం రోజు వారి విద్యుత్తు 1.2 మిలియన్ల మెగా వాట్స్ వినియోగం అవుతోందన్నారు. వేసవిలో ఏసీలు, ఫ్యాన్లు, కూలర్లు ఎక్కువగా వాడటం వల్ల 1.4 మిలియన్ల మెగావాట్స్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు.

అంతరాయం ఏర్పడితే

సరఫరాలో అంతరాయం ఏర్పడితే సిబ్బంది వెంటనే దాన్ని పరిష్కరించేలా ఆదేశాలిచ్చాం. అప్పటికి స్పందించకపోతే తన చరవాణి 94408 17553, పర్చూరు 94408 12204, చీరాల 83310 57088, వేటపాలెం 83310 57092 డీఈఈలను సంప్రదించాలని చెప్పారు.

రెండో పంటగా పిల్లిపెసర సాగు

చినగంజాం, న్యూస్‌టుడే: విద్యుత్తు మోటార్ల కింద తొలి పంట వరి సాగు తర్వాత రైతులు రెండో పంటగా పశువుల మేత పిల్లిపెసర సాగు చేపట్టారు. చినగంజాంలోని చెద్దోడు చేను, పైచేను, వాక తదితర ప్రాంతాల్లో వరి కుప్పల నూర్పిడి అయిన వెంటనే రైతులు విద్యుత్తు మోటార్ల కింద పశువుల మేతను చల్లి నీరు పెట్టారు. సుమారు వంద ఎకరాల్లో సాగు చేపట్టారు. వేసవి పశువుల మేతకు మంచి డిమాండ్ ఉంది. కొందరు రైతుల వారి సొంత గేదెల మేత కోసం కూడా పిల్లిపెసర సాగు చేపట్టారు. ఈ నేపథ్యంలో పిల్లిపెసర విత్తనాలు రేటు బాగా పెరిగింది. కిలో విత్తనాలు ధర రూ. 270 ఉంది. ఉప్పుగుండూరులో అమ్మే అంగడిల నుంచి పిల్లిపెసర విత్తనాలు తెచ్చి ఎకరానికి 10 నుంచి 12 కిలోలు చల్లారు. మరి కొందరు పిల్లిపెసరతో పాటు సజ్జలు, జొన్న విత్తనాలను కూడా పశువుల మేత కోసం చల్లారు.

ఆదమరిస్తే డ్రైనేజీలోకే

మార్టూరు పట్టణలోని తూర్పు బజారులోని సోమేశ్వరస్వామి ఆలయం వద్ద ఉన్న మలుపులో కాలువ ప్రమాదకరంగా ఉంది. పంచాయతీ కార్యాలయం, బొడ్రాయి వైపు నుంచి పాండురంగ స్వామి ఆలయం, నాగరాజుపల్లి కూడలి వైపు నిత్యం పదుల సంఖ్యలో వాహనాల రాకపోకలు సాగిస్తాయి. సోమేశ్వర ఆలయం వద్ద ఉన్న మలుపులో కాలువపై బండలు లేకపోవడంతో ప్రమాదం పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదమరిస్తే ప్రమాదాలు తప్పవని అంటున్నారు. అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, తూర్పుబజారు (మార్టూరు)

తీరప్రాంత సమస్యల పరిష్కారానికి నిధులు కేటాయించండి

మాట్లాడుతున్న కొండయ్య

చీరాల, న్యూస్‌టుడే: తీరప్రాంత సమస్యల శాశ్వత పరిష్కారానికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే కొండయ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మొంథా తుపాను తీర ప్రాంతంలో తీవ్ర ప్రభావం చూపించిందన్నారు. చీరాలలో 6 గండ్లు పడ్డాయని సభ దృష్టికి తీసుకొచ్చారు. 20 రోజుల పాటు రాకపోకలకు అంతరాయం ఏర్పడి పర్యాటకంపై ప్రభావం చూపడంతో పాటు మత్స్యకారులు ఇబ్బందులకు గురయ్యారన్నారు. ఒంగోలు జడ్పీ నిధుల నుంచి తాత్కాలిక ప్రాతిపదికన మరమ్మతులు చేశామన్నారు. కేంద్ర బృందం కూడా పరిశీలించిందన్నారు. గండ్లు పడిన చోట శాశ్వత ప్రాతిపదికన బ్రిడ్జిలు, రహదారి నిర్మించేందుకు రూ. 8.45 కోట్లకు ప్రతిపాదనలు పంపామని ఆ నిధులు త్వరగా విడుదల చేసి తీరప్రాంత రహదారి సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు నిర్వహిస్తున్న ఆటవిడుపు క్రీడా పోటీల్లో ఎమ్మెల్యే కొండయ్య ఉత్సాహంగా పాల్గొంటున్నారు. గురువారం జావెలిన్ త్రో, షాట్‌పుట్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చూపారు. పని ఒత్తిడిలో ఉండే తమకు ఈ ఆటవిడుపు క్రీడలు ఉత్సాహాన్నిస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు.

పాఠశాల నిర్వహణ అభినందనీయం

మధ్యాహ్న భోజన అమలు పరిశీలిస్తున్న ఎంఈవో శ్రీనివాసరావు

ఇంకొల్లు, న్యూస్‌టుడే: పాఠశాలను అన్నిరకాలుగా అభివృద్ధి పథంలో నడుపుతున్న ఉపాధ్యాయులను ఎంఈవో శ్రీనివాసరావు అభినందించారు. గురువారం ఇంకొల్లు డీఎన్‌టీ ప్రాథమిక పాఠశాలను వార్షిక తనిఖీ చేశారు. పాఠశాల దస్త్రాలు, పరిసరాలను పరిశీలించారు. విద్యార్థుల గ్రాహక శక్తిని ప్రశ్నల ద్వారా రాబట్టారు. గతం కంటే హాజరు శాతం పెరగటం గుర్తించారు. మధ్యాహ్న భోజనం చేస్తున్న విద్యార్థులను మెనూ గురించి అడిగారు. పాఠశాలలు క్రమశిక్షణతో నిర్వహించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాధ్యాయులు మస్తాన్‌వలి, పరిశీలకులు కేశవరెడ్డి, సీఆర్పీలు హరీష్, మాణిక్యం, విజయ, వినయ్, మహిళా పోలీసు లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగ ఉపాధ్యాయులకు ప్రభుత్వం ఆర్థిక ప్రయోజనాలు అందించలేదని, వృత్తి పర సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. ఆ సంఘం ఆధ్వర్యంలో గురువారం చీరాల తహసీల్దార్ కార్యాలయం ముందు మండల అధ్యక్షుడు చుక్కా శ్రీనివాసరావు అధ్యక్షతన నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి కె. వెంకటేశ్వరరెడ్డి, జిల్లా నాయకుడు దండా నారాయణ మాట్లాడారు. పీఆర్సీ వెంటనే ప్రకటించి, బకాయిలు విడుదల చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ గోపీకృష్ణను కలిసి వినతి పత్రం అందించారు.

తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న నాయకులు

వేగంగా రహదారుల నిర్మాణం

విజనంపాడు (యద్దనపూడి), న్యూస్‌టుడే: మండలంలో శివారు గ్రామం విజనంపాడులో అంతర్గత రహదారుల నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామంలోని అన్ని వర్గాల ప్రజలకు మౌలిక వసతులు కల్పించేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఎన్నార్జీఎస్ నిధులతో శివారు ప్రాంతంలో మట్టి రోడ్లను సిమెంటు మార్గాలుగా అభివృద్ధి చేస్తున్నారు. బీసీ, ఎస్సీ కాలనీల్లో రూ. 35 లక్షల నిధులు మంజూరు చేయడంతో పనులు వేగంగా జరుగుతున్నాయి.

పర్చూరు శివారులో పోలీసుల కార్డెన్ సెర్చ్

పర్చూరులో స్వాధీనం చేసుకున్న వాహనాల వద్ద పోలీసులు

పర్చూరు, యద్దనపూడి, న్యూస్‌టుడే: ఎస్పీ ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు పర్చూరు, యద్దనపూడి పోలీసులు గురువారం తెల్లవారుజామున ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అనుమానిత ప్రాంతాలు, శివారు కాలనీల్లో కార్డెన్ సెర్చ్ నిర్వహించి ఇళ్లలో సోదాలు చేశారు. ఇందిరా కాలనీ, అనంతవరం గ్రామాల్లో ధ్రువ పత్రాలు లేని వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కాలనీ వాసులకు సత్ప్రవర్తనతో మెలగాలని ఎస్సైలు పులి గోపి, డి.రత్నకుమారి అవగాహన కల్పించారు.

అక్రమంగా నింపేస్తూ.. అనారోగ్యానికి గురి చేస్తూ

చీరాలలో ఐఎస్ఐ అనుమతి లేకుండా నీటి సీసాల విక్రయం

రంగుల లేబుల్స్ వేసి దుకాణాలకు తరలిస్తున్న నీటి సీసాలు

చీరాల అర్బన్, వేటపాలెం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని చీరాల, వేటపాలెం, కొత్తపేట చుట్టుపక్కల అనుమతుల్లేకుండా వాటర్ ప్లాంట్‌లను నీటి వ్యాపారులు విచ్చలవిడిగా నిర్వహిస్తున్నారు. గతంలో 20 లీటర్ల క్యాన్ల ద్వారా మాత్రమే నీటిని విక్రయించే వారు. ప్రస్తుతం లీటరు సీసాల్లో ఆ నీటినే నింపి దానికి సీల్‌తో పాటు వివిధ రకాల పేర్లతో రంగు రంగుల లేబుల్స్ వేసి మార్కెట్‌లోకి పంపుతున్నారు. ఇలా రూ.లక్షల వ్యాపారం చేస్తున్నారు. ఇవి దాదాపు రెండు వారాల పైనే ఇలా దుకాణాల్లో నిల్వ ఉంటున్నాయి. నీటిని సీసాల్లో నింపి విక్రయించాలంటే తప్పనిసరిగా ఐఎస్ఐ అనుమతి ఉండాలి. దీనితో పాటు ప్యాకింగ్, నిల్వ ఉండే తేదీలను బాటిళ్ల మీద ముద్రించాలి. ఇలాంటి చర్యలు లేకుండా దర్జాగా వీటిని తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. అన్ని అర్హతలున్నా కంపెనీలు తయారు చేసిన లీటరు సీసా ఖరీదు మార్కెట్‌లో రూ. 20 ఉండగా అనుమతుల్లేకుండా తయారు చేసిన వాటిని రూ. 10 విక్రయిస్తున్నారు. కొనుగోలుదారులు తక్కువ ధరకు వస్తుందని చూస్తున్నారే తప్ప దీని వల్ల కలిగే హానిని గుర్తించకలేకపోతున్నారు. సీసాల్లో నీరు నిల్వ ఉండడం వల్ల వ్యాధుల బారిన పడే అవకాశం ఉందని వైద్యులు పేర్కొంటున్నారు. సమస్యపై చీరాల ఫుడ్ సేఫ్టీ అధికారి ప్రణీత్ కుమార్ మాట్లాడుతూ అనుమతుల్లేకుండా లీటరు సీసాల్లో శుద్ధిచేసిన నీరు నింపి వ్యాపారం చేయడం నేరం. ఇటీవల రెండు ప్లాంట్లపై కేసులు నమోదు చేశాం. అందర్నీ అనుమతులు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించామని పేర్కొన్నారు.

రిసార్టుల్లో అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దు

మాట్లాడుతున్న డీఎస్పీ మొయిన్

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: తీర ప్రాంతాల్లోని రిసార్టుల యజమానులు అసాంఘిక కార్యకలాపాలకు అవకాశం ఇవ్వొద్దని పోలీసులు హెచ్చరించారు. ఈపూరుపాలెం పోలీస్ స్టేషన్ పరిధి రామాపురంలో రిసార్టుల యజమానులతో డీఎస్పీ మొయిన్ ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. రిసార్టులకు వచ్చే పర్యాటకుల పూర్తి వివరాలు నమోదు చేసుకుని గదులు ఇవ్వాలన్నారు. మైనర్ల విషయంలో మరింత జాగ్రత్తలు వహించాలన్నారు. అనుమానించదగ్గ విషయాలు ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. రూరల్ సీఐ శేషగిరిరావు, రూరల్, వేటపాలెం ఎస్సైలు చంద్రశేఖర్, జనార్దన్ పాల్గొన్నారు.

ట్రాఫిక్‌పై దృష్టి

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో ట్రాఫిక్ సమస్యను నివారించే దిశగా పోలీసులు దృష్టిపెట్టారు. డీఎస్పీ మహ్మద్ మొయిన్ గురువారం రైల్వేస్టేషన్, గడియార స్తంభం, ముక్కోణపు పార్కు, మార్కెట్ సెంటర్, స్వర్ణ రోడ్డు కూడలి తదితర ప్రాంతాల్లో పర్యటించారు. ప్రైవేట్ ట్రావెల్ బస్సులు ఎక్కడ నిలపాలి... వన్‌వే ఏ ప్రాంతాల్లో అమల్లోకి తీసుకురావాలనే దానిపై చర్చించారు. అయన వెంట ఒకటో పట్టణ సీఐ సుబ్బారావు, ట్రాఫిక్ ఎస్సై పవన్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

అనుకూల పద్ధతులతో సాగు చేపట్టాలి

సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ రమేష్

ఇంకొల్లు, న్యూస్‌టుడే: అనుకూల పద్ధతులతో వ్యవసాయం చేస్తే నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రాజెక్టు కో- ఆర్డినేటర్ డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. స్పైస్ బోర్డు సహకారంతో నాబార్డు ఆధ్వర్యంలో ఇంకొల్లు రోటరీ గంగ కార్యాలయంలో రైతులకు గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. రమేష్ మాట్లాడుతూ భూమి స్వరూపం పూర్తిగా మారిపోయిందని ఇదే విధానం కొనసాగితే భవిష్యత్తులో మొక్క మొలవడం కూడా కష్టమన్నారు. రసాయన ఎరువులు ఇబ్బడిముబ్బడిగా వాడటం కారణమన్నారు. రైతులు మేలుకోవాల్సిన సమయం ఆసన్నమైందని, రసాయన ఎరువుల స్థానంలో జీవన ఎరువుల వినియోగం చేపట్టాలన్నారు. మిరపలో సస్యరక్షణ, శనగలో ఎండు తెగులు నివారణ గురించి రైతులకు వివరించారు. వాతావరణంలో మార్పులు గమనిస్తూ అనుకూలమైన పైర్లు వేసుకోవాలని సూచించారు. నాబార్డు డీడీ రవికుమార్ రైతు ఉత్పత్తిదారుల సంఘం ద్వారా పండించిన పంటలు దళారుల పాలు కాకుండా నాబార్డు కొనుగోలు చేస్తుందన్నారు. జిల్లా వ్యవసాయాధికారిణి విజయనిర్మల రైతులకు అందజేస్తున్న రాయితీలు, మద్దతు ధరల గురించి వివరించారు. సీఎం యాప్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి తెలిపారు. పశుగణాభివృద్ధి ఉప సంచాలకులు భార్గవ, బాపట్లకు చెందిన ప్రకృతి వ్యవసాయదారుడు వెంకటనారాయణ, ఇంకొల్లు వ్యవసాయాధికారిణి మేరమ్మ, ఇంకొల్లు ఎఫ్‌పీపీ అధ్యక్షుడు ఎమ్. శ్రీనివాసబాబు వివిధ గ్రామాలకు చెందిన 100 మంది రైతులు పాల్గొన్నారు.

నేడు రామాలయం ప్రారంభోత్సవం

చీరాల గ్రామీణం, న్యూస్‌టుడే: చీరాల మండలం తోటవారిపాలెంలో శుక్రవారం నూతన రామాలయం ప్రతిష్ఠకు ఏర్పాట్లు చేశారు. గ్రామానికి చెందిన రావిపాటి రాంబాబు తన సొంత నిధులతో దేవాలయం నిర్మించారు. గ్రామస్థులు కూడా సహకరించారు. కార్యక్రమానికి పలువురు ప్రముఖులను ఆహ్వానించడంతో పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ట్రాఫిక్ రద్దీ ఏర్పడకుండా చర్యలు తీసుకున్నారు. కొన్ని రోజులుగా గోపూజ, చతుర్వేద పారాయణం, రామ నామ లేఖన యజ్ఞం తదితర కార్యక్రమాలు నిర్వహించారు.

నూతన దేవాలయం

శ్రీశైలం గాయత్రీ పీఠాధిపతిగా రామారావు

వేటపాలెం, న్యూస్‌టుడే: శ్రీశైలం గాయత్రీ ద్వితీయ పీఠానికి పీఠాధిపతిగా వేటపాలేనికి చెందిన చల్లా రామారావుకు గురువారం పడవీడు గాయత్రీ పీఠం పీఠాధిపతులు చెన్న కోటి లింగ మూర్తి స్వామి ఆశీసులతో పట్టాభిషేకం చేసి శ్రీదేవల పరబ్రహ్మ స్వామిగా నామకరణం చేశారు. ఈ సందర్భంగా శ్రీశైలంలోని ఉమా రామలింగేశ్వరస్వామి దేవాంగ నిత్య అన్నదాన సత్రంలో జరిగిన కార్యక్రమానికి దేవాంగ ప్రతినిధులు హాజరయ్యారు.

ఇళ్ల మధ్య మురుగు.. ఎలా వేయాలి అడుగు

చీరాల, న్యూస్‌టుడే : పట్టణంలోని పలు ప్రాంతాల్లో మురుగు కాలువలు నిర్మించకపోవడంతో స్థానికులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. కారంచేడు రోడ్డులోని జయంతిపేట ఇరుకు ప్రాంతం కావడంతో కాలువల నిర్మాణాలు జరగలేదు. దీంతో మురుగు రహదారుల పైనే ప్రవహిస్తోంది. దోమలతో పాటు అపరిశుభ్రమైన వాతావరణంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. కారంచేడు వెళ్లే ప్రధాన రహదారి పక్కన రోడ్డుపైనే మురుగు ప్రవహిస్తోంది. అధికారులు తాత్కాలిక చర్యలు తీసుకుంటున్నారని, శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు కోరుతున్నారు. -**న్యూస్‌టుడే, చీరాల**

వలపర్లలో అభివృద్ధి పరుగులు

రూ.7 కోట్లతో మౌలిక వసతులు

న్యూస్‌టుడే, వలపర్ల (మార్టూరు)

నియోజకవర్గంలో వాణిజ్య కేంద్రంగా బాసిల్లే వలపర్లలో ఎమ్మెల్యే ఏలూరి చొరవతో సుమారు రూ. 7 కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. గత వైకాపా అయిదేళ్ల పాలనలో గ్రామంలో అభివృద్ధి కుంటుపడింది. దీన్ని కూటమి ప్రభుత్వం సరిచేస్తోంది.

రహదారులకు కొత్తరూపు

ఏళ్లతరబడి కనీస మరమ్మతులకు నోచుకోని కోనంకి- వలపర్ల రహదారికి మహర్దశ పట్టింది. 4కిమీ మేర దుస్థితికి చేరిన రహదారి అభివృద్ధికి ఎన్నార్జీఎస్ నిధులు రూ. 4.5 కోట్లు మంజూరవడంతో పాత రోడ్డును పొక్లెయిన్‌తో పికింగ్ చేసి నిర్మాణాన్ని వేగంగా చేపట్టారు. గ్రామంలోని ఆర్య వైశ్య కల్యాణ మండపం వీధిని రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు నిర్మిస్తున్నారు. రూ. 1 కోటితో వలపర్ల- ద్వారకపాడు రహదారిని సుమారు 1.5 కిమీ మేర సీసీ రోడ్డుగా మలుస్తున్నారు. రెండు ఎస్టీ కాలనీల్లో అంతర్గత రోడ్లను రూ. 15 లక్షలతో సిమెంటు మార్గాలుగా అభివృద్ధి పరుస్తున్నారు.

ముస్లిం కాలనీలో నిర్మిస్తున్న డ్రైనేజీ

ముస్లిం కాలనీలో మెరుగైన పారిశుద్ధ్యం కల్పిస్తూ రూ. 10 లక్షలతో కాలువల నిర్మాణం వేగవంతమైంది. రూ. 5 లక్షలతో సీసీ రోడ్డు పనులు జరుగుతున్నాయి.

కొత్త విద్యుత్తు లైన్లు

గ్రామంలో విద్యుత్తు శాఖ ప్రత్యేక శ్రద్ధ చూపిస్తోంది. కొత్త కరెంటు లైన్లను ఏర్పాటు చేశారు. 90 శాతం పనులు పూర్తయ్యాయి. సుమారు 2 వేల స్తంభాలతో గ్రామంలోని అన్ని వీధుల వెంట నూతన కరెంటు లైన్లు, దీపాలు కొంగొత్త వెలుగులీనుతున్నాయి.

ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో పనులు- టి.అనిల్, గ్రామస్థుడు

కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వలపర్లలో అభివృద్ధి పరుగులు పెడుతోంది. గత వైకాపా పాలనలో కోనంకి నుంచి గ్రామంలోకి చేరాలంటే స్థానికులు తీవ్ర అవస్థలు పడాల్సి వచ్చేది. మౌలిక వసతులను కూడా అప్పటి పాలకులు విస్మరించారు. ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు సహకారంతో నెలల్లోనే రూ. 7 కోట్ల భారీ వ్యయంతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్తు లైన్లతో నాణ్యమైన విద్యుత్తు అందుతోంది.

అపరిశుభ్రంగా శ్మశానం

స్థానిక బాలికోన్నత పాఠశాల సమీపంలోని హిందూ శ్మశానవాటిక అధ్వానంగా మారింది. అందులో చెత్త చెదారం వేస్తున్నారు. లోపలికి వెళ్తుంటే దుర్గంధం వెదజల్లుతోంది. శ్మశానానికి ప్రహరీ నిర్మించాలని ఏళ్ల నుంచి ప్రజాప్రతినిధులకు విన్నవిస్తున్నా పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ లేకపోవడంతో మూగజీవాలు, పందులు, కుక్కలు నిత్యం సంచరించడంతో ఆ ప్రాంతమంతా అపరిశుభ్ర వాతావరణం నెలకొంది. దీనికితోడు అంత్యక్రియలు నిర్వహించేందుకు వెళ్లే వారు కూర్చోవడానికి కనీసం షెడ్డు, బెంచీలు, చేతిపంపు లేవు. ఇకనైనా ప్రజాప్రతినిధులు స్పందించి దీని చుట్టూ ప్రహరీ నిర్మించి కనీస వసతులు ఏర్పాటు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, ఈపూరుపాలెం**

జనసేన బలోపేతానికి కృషి

సభ్యత్వ నమోదులో జిల్లా కార్యదర్శి తులసికుమారి, నేతలు

బాపట్ల, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి అంకిత భావంతో పని చేస్తామని పార్టీ జిల్లా కార్యదర్శి గుంటుపల్లి తులసికుమారి అన్నారు. పట్టణంలో గురువారం నిర్వహించిన కార్యక్రమంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆమె గురువారం ప్రారంభించారు. పార్టీ నేత విన్నకోట సురేష్ మాట్లాడుతూ పవన్ కల్యాణ్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఇంటికి తీసుకెళ్తామన్నారు. కార్యకర్తల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఏఎంసీ డైరెక్టర్ గొట్టిపాటి శ్రీకృష్ణ, నేతలు అంజనీష్, ఏసోబు, దయా సింగ్, రాజేంద్ర, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృతి

చినగంజాం: పాము కాటుకు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మత్స్యకారుడు మృతి చెందాడు. ఎస్సై ఎస్.రమేష్ అందించిన వివరాల ప్రకారం.. పల్లెపాలెంకు చెందిన వాటుపల్లి ఏడుకొండలు (42) 22న సాయంత్రం బహిర్భూమికి వెళ్లాడు. అక్కడ కాలుకి ఏదో కుట్టినట్లు అన్పించి ఇంటికి వచ్చి చూడగా రెండు గాట్లు పడినట్లుగా ఉండి రక్తం వచ్చింది. దీంతో చినగంజాం వెళ్లి వైద్యం చేయించుకున్నాడు. ఇంటికి వచ్చి అన్నం తినగా వెంటనే వాంతులయ్యాయి. దీంతో చీరాల ప్రభుత్వ వైద్యశాలకు అక్కడ నుంచి ఒంగోలు వైద్యశాలకు తరలించి చికిత్స చేయించారు. ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలలో పరిస్థితి విషమించడంతో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ 25 మృతి చెందాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు గురువారం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అగ్ని ప్రమాదంలో రూ.5 లక్షల ఆస్తి నష్టం

చీరాల అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలోని పేరాల వద్ద ఉన్న గ్రిల్ ల్యాండ్ రెస్టారెంట్‌లో ప్రమాదవశాత్తు గురువారం జరిగిన అగ్ని ప్రమాదంలో లోపల ఉన్న ఫర్నీచర్ మొత్తం కాలిపోయింది. షార్ట్‌సర్క్యూట్ వల్ల భవనంలోకి మంటలు వ్యాపించడంతో రూ. 5 లక్షల ఆస్తినష్టం జరిగిందని యజమాని వాపోయాడు. ఘటనాస్థలానికి అగ్నిమాపక సిబ్బంది చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

290 మందికి ఉద్యోగాలు

నగరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ డిగ్రీ కళాశాలలో గురువారం నిర్వహించిన నిరుద్యోగ అభ్యర్థుల నుంచి మంచి స్పందన వచ్చిందని కళాశాల కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చియ్య చౌదరి అన్నారు. రాష్ట్ర స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన మెగా ఉద్యోగ మేళాకు తీరంలోని పలు గ్రామాల నుంచి 2,500 మంది యువతీయువకులు నమోదు చేసుకున్నారని, వారిలో 765 మంది మేళాకు హాజరయ్యారని తెలిపారు. 290 మందికి వివిధ కంపెనీల్లో ఉద్యోగాలు దక్కాయన్నారు. మరో 283 మందిని ఆయా కంపెనీలు షార్ట్ లిస్ట్ చేశాయన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ డీఎస్‌డీవో మాధవి, కళాశాల ప్రిన్సిపల్ అనగాని హరికృష్ణ, 22 కంపెనీలకు చెందిన అధికారులు, కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షా భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

చరవాణిలోనే ఆధార్ మార్పులు, చేర్పులు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: సాంకేతికత పెరిగే కొద్దీ ఆధార్ సేవలు సులభతరమవుతున్నాయి. ఆధార్ కార్డులో వివరాల మార్పులు, చేర్పుల కోసం ఆధార్ కేంద్రాలు, నెట్ కేంద్రాల చుట్టూ తిరిగి వ్యయప్రయాసలను గురికావాల్సిన అవసరం ఉండదు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం కొత్తగా విడుదల చేసిన ఆధార్ యాప్.. మీ చరవాణిలో ఉంటే చాలు చిటికెలో పనులన్నీ జరిగిపోతాయి. మీరే సొంతంగా ఆధార్ సేవలు పొందొచ్చు. యాప్ తెరవగానే మీ ఆధార్ కార్డు స్పష్టంగా కనిపిస్తుంది. డౌన్‌లోడ్ చేసుకున్న కార్డును మీకు కావాల్సిన వారికి క్షణాల్లో పంపించొచ్చు.

సర్వీసులు: సర్వీస్ పేజీ తెరవగానే చరవాణి నంబరు అప్‌డేట్, అడ్రస్ అప్‌డేట్ ఆప్షన్లు కనిపిస్తాయి. వీటిని ఎంపిక చేసుకుని చరవాణి, అడ్రస్ మార్పులు, చేర్పులను ముఖ ఆధారిత నిర్ధారణ ద్వారా క్షణాల్లో పూర్తిచేసుకోవచ్చు. ఇదే యాప్‌లో కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలను నవీకరించుకోవచ్చు.

ఇలా చేయండి: గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఆధార్ అని టైప్ చేయగానే యాప్ కనిపిస్తుంది. డౌన్‌లోడ్ పూర్తి కాగానే యాప్ ఓపెన్ అవుతుంది. మీ ఆధార్ సంఖ్యను నమోదు చేసి, ఓటీపీ, ముఖ నిర్ధారణ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలి. ఇది పూర్తికాగానే యాప్ భద్రత దృష్ట్యా ఆరు సంఖ్యలతో కూడిన పిన్ నంబర్ సెట్ చేసుకోవాలి. అనంతరం ఫొటోతో కూడిన ఆధార్‌కార్డు కనిపిస్తుంది. కార్డు కింద డౌన్‌లోడ్, షేర్, బయోమెట్రిక్ లాక్ వంటి ఆప్షన్లు కనిపిస్తాయి. వీటి ద్వారా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇతరులకు పంపించొచ్చు.

స్థలాల్లేవ్.. శుద్ధి చేయలేం

- నిధులున్నా అడుగు ముందుకుపడని వైనం
- ఎస్టీపీలను వెంటాడుతోన్న భూసమస్య

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: పట్టణ జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. అదే సమయంలో నీటి వినియోగం అధికమై మురుగు ప్రవాహం అంతకంతకూ ఎక్కువవుతోంది. భవిష్యత్తులో పట్టణాలు జలకాలుష్య బారినపడే అవకాశాలు ఉండటంతో జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ).. మురుగునీటి శుద్ధి ప్లాంట్లు (ఎస్టీపీ) నిర్మించాలని ప్రభుత్వాలను ఆదేశించింది. వీటిపై జగన్ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వంలో కొన్నిచోట్ల కదలిక వచ్చినా మరికొన్ని పురపాలికల్లో ఎలాంటి పురోగతి లేదు. స్వచ్ఛభారత్ మిషన్, అమృత్ పథకం కింద నిధులున్నా.. స్థలాలు లేకపోవడంతో ఎస్టీపీల నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. చివరకు ఉపసంహరించుకునే ఆలోచనలో యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది.

పుత్తూరులో ఎస్టీపీ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తున్న అధికారులు

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2015లో అమృత్ 1.0లో ఒక్క శ్రీకాళహస్తికి మాత్రమే ఎస్టీపీ మంజూరైంది. దాదాపు పదేళ్లవుతున్నా ఇది కొలిక్కి రాలేదు. ప్రస్తుతం చివరి దశలో పనులున్నాయి. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నాయుడుపేట, వెంకటగిరి పురపాలికల్లో ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం లభించగా సుమారు 90 శాతం పనులు పూర్తయ్యాయి. పుంగనూరు పట్టణంలో ఒకటి పూర్తయింది.

శ్రీకాళహస్తిలో ఒక్కటే

చిత్తూరు జిల్లా కేంద్రంలో అమృత్‌లో భాగంగా ఒకటి మంజూరుకాగా నాలుగేళ్లవుతున్నా స్థల సేకరణ కొలిక్కి రాలేదు. తొలుత కట్టమంచిలో భూమిని పరిశీలించి ఉపసంహరించుకున్నారు. అనంతరం దొడ్డిపల్లి, కైలాసపురంలో ప్రతిపాదించినా పట్టాలెక్కలేదు. ప్రస్తుతం మార్కెట్ యార్డు స్థలంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించి ప్రభుత్వానికి లేఖ రాసినా అక్కడి నుంచి ఎలాంటి సమాధానం లేదు.

పుత్తూరు, పలమనేరులోనూ ఇదే పరిస్థితి

- పుత్తూరు పురపాలికలోని మురుగునీరు ప్రస్తుతం పుత్తూరు చెరువు, గోవిందమ్మగుంట, నేసనూరు చెరువులోకి చేరుతోంది. ఈ నేపథ్యంలోనే రూ.6 కోట్లతో మూడు ఎస్టీపీల నిర్మాణానికి అనుమతులు లభించాయి. భూసేకరణ జటిలంగా మారడంతో రూ.13 కోట్లు ఖర్చవుతుండటంతో ప్రభుత్వ భూమి కోసం అన్వేషిస్తున్నారు. ఈక్రమంలోనే ముందుకు తీసుకువెళ్లాలా లేదా అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.
- పలమనేరు మున్సిపాలిటీలోనూ ఇదే పరిస్థితి. పట్టణ మురుగు పెద్ద చెరువులోకి వదిలేస్తున్నారు. ఇక్కడ అమృత్‌లో ఓ ఎస్టీపీని ప్రతిపాదించినా భూసేకరణే అడ్డంకిగా మారింది.
- నూతనంగా ఏర్పాటైన పురపాలికలోనూ ఇదేవిధమైన ఇబ్బందులు నెలకొన్నాయి. దీంతో ప్రతిపాదనలు ఉపసంహరించుకుంటారా? అనే చర్చ జరుగుతోంది.

స్థలాలు కేటాయించాల్సి ఉంది

జిల్లాలో మంజూరైన ఎస్టీపీల నిర్మాణం వేగంగా జరుగుతోంది. నిర్ణీత సమయంలోపు పనులు పూర్తి చేస్తాం. స్థలాల ఇబ్బంది ఉన్నచోట త్వరగా కేటాయించాలని సంబంధిత అధికారులను అడుగుతున్నాం.

- మోహన్, ప్రజారోగ్యశాఖ ఎస్ఈ

రేపే పింఛన్ల పంపిణీ

చిత్తూరు(జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: మార్చి నెల 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక్క రోజు ముందుగా ఈ నెల 28వ తేదీ శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను పంపిణీ చేయనున్నట్లు డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి తెలిపారు. మార్చి నెలకు గాను జిల్లాకు 2,38,419 పింఛన్లు, రూ.101.30 కోట్లు విడుదలైనట్లు స్పష్టం చేశారు. లబ్ధిదారులందరికీ సచివాలయ ఉద్యోగులు ఇంటి వద్దనే పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. 28న ఎవరైనా పింఛను తీసుకోకుంటే వారి మొబైల్‌కు సందేశాన్ని పంపుతున్నట్లు తెలిపారు. అలాంటి వారు మార్చి 2వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటల లోపు సర్వర్ గ్రామ, సచివాలయ కార్యాలయాల సిబ్బంది వద్ద పింఛను తీసుకోవాలని సూచించారు.

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే), న్యూస్‌టుడే: శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 73,035 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.4.48 కోట్ల హుండీ కానుకలు లభించాయి. తిరుపతిలోని శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద గురువారం 10 వేల టోకెన్లు జారీ చేశారు. వీరికి శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 10 గంటల వరకు దర్శనం కానుంది. శ్రీవారి మెట్టు నడకదారి భక్తులకు మరో 2 వేల టోకెన్లు జారీ చేశారు.

నాటి చదువులవారిపల్లే నేటి సదుం

టి.సదుం గ్రామం

పెద్దతిప్పసముద్రం మండలంలోని టి.సదుం గ్రామానికో ప్రత్యేకత ఉంది. పాపఘ్ని నదీ దీర ప్రాంతం కావడంతో అక్కడే కుషావతి, పెద్దేరుల కలయికతో త్రివేణి సంగమ ప్రాంతంగా పేరొందింది. పూర్వం ఇక్కడ మునులు ఓ విద్యా పీఠాన్ని నెలకొల్పడంతో విద్యాభ్యాసానికి అనేక మంది ఇక్కడికి వచ్చే వారు. విద్యార్థులకు ఉచితంగా పాలు, పెరుగు, నెయ్యి సరఫరా చేస్తూ గ్రామాన్ని చదువులవారిపల్లి అని పిలిచే వారట. ఆ పేరు కాలక్రమంలో చదుముగానూ.. తుమ్మరకుంట సమీపంలో ఉండడంతో టీ.సదుంగానూ నామాంతరం చెందినట్లు గ్రామ పెద్దలు చెబుతారు. జమదగ్ని మహర్షి సంగమేశ్వర ఆలయంతో పాటు మరో నాలుగు శివాలయాలను ఇక్కడ నిర్మించారట. వాటిలో కొన్ని శిథిలం కాగా సంగమేశ్వరాలయం నేటికీ సత్య ప్రమాణాలకు వేదికగా నిత్య పూజలతో అలరారుతోంది. - న్యూస్‌టుడే, పెద్దతిప్పసముద్రం, ములకలచెరువు

నియంత్రికలు మండుతున్నాయ్

- ఈ నెలలో ఇప్పటికే 605 దగ్ధం

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: వేసవి ప్రారంభం కాకమునుపే ఎండలు తీవ్రమయ్యాయి. ఫిబ్రవరిలోనే రోజురోజుకూ ఎండ అధికమవుతోంది. విద్యుత్తు వినియోగం పెరిగి.. ఉపకేంద్రాలు, నియంత్రికలపై లోడు అధికమై మండుతున్నాయి. రెండురోజుల్లో ఈనెల ముగియనుండగా ఇప్పటికే జిల్లాలో సుమారు 605 నియంత్రికలు దగ్ధమైనట్లు విద్యుత్తుశాఖ అధికారులు చెబుతున్నారు.

ఎక్కువ ఎక్కడంటే

బైరెడ్డిపల్లె, గంగవరం, పెద్దపంజాణి మండలాలతోపాటు పూతలపట్టు, పెనుమూరు, కార్వేటినగరం, వెదురుకుప్పం తదితర మండలాల్లో పెద్ద సంఖ్యలో నియంత్రికలు దగ్ధమవుతున్నాయి. వాటిని చిత్తూరు, పలమనేరు, పుంగనూరు, కార్వేటినగరంలోని మరమ్మతు కేంద్రాలకు తరలించి.. అక్కడ సత్వరమే మరమ్మతులు చేపట్టి రైతులకు అందజేస్తున్నారు. హంద్రీనీవాతో భూగర్భజలాలు పెరిగి ఉద్యాన పంటలు విస్తరించడంతో వ్యవసాయ విద్యుత్తు వినియోగం మరింతగా పెరగడమే నియంత్రికలు దగ్ధానికి కారణమవుతోందని అధికారులు పేర్కొంటున్నారు.

అడ్డుకట్టకు అధికారుల చర్యలు

జిల్లాలో నియంత్రికల ఫెయిల్యూర్లకు అడ్డుకట్ట వేసేందుకు విద్యుత్తుశాఖ అధికారులు చర్యలు చేపట్టారు. ఉపకేంద్రాల్లో పవర్ ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు చేస్తున్నారు. అధిక లోడు, అంతరాయాలున్న ప్రాంతాల్లో కొత్తగా విద్యుత్తు లైన్ల నిర్మాణం, అదనపు నియంత్రికల ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేశారు.

తక్షణమే రైతులకు అందజేత

కేంద్రానికి తరలించిన నియంత్రిక స్థానంలో సత్వరమే రైతులకు అందజేస్తున్నాం. మరమ్మతు కేంద్రాల్లో అవసరానికి అనుగుణంగా నియంత్రికలను సిద్ధంగా ఉంచాం. నియంత్రికల ఫెయిల్యూర్లను బాగా తగ్గించేందుకు దృష్టి సారించాం.

- ఇస్మాయిల్ అహ్మద్, ఎస్ఈ

సమర్థంగా సంజీవని ప్రాజెక్ట్ అమలు

చిత్తూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: సంజీవని ప్రాజెక్ట్, డిజిటల్ నర్వ్ పథకాలను సమర్థంగా అమలు చేయాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ అన్నారు. కలెక్టరేట్‌లో గురువారం పలమనేరు నియోజకవర్గ వైద్యులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సంజీవని సెంటర్ ద్వారా ఓపీ సేవలు, ఇంటి వద్ద అపాయింట్‌మెంట్ సర్వీసులు, రెఫరల్ సేవలు అందించాలన్నారు. డీఎంహెచ్‌వో సుధారాణి, వైద్యాధికారులు వెంకటప్రసాద్, ప్రవీణ, ప్రసాద్ పాల్గొన్నారు. ● పదో తరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని విద్యాశాఖ అధికారులతో నిర్వహించిన టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అన్నారు. ఏప్రిల్ 1 వరకు జిల్లాలోని 129 కేంద్రాల్లో జరగనున్న పరీక్షలకు 24,931 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు.

ధర్మరథం.. భక్తుల పథం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల సౌకర్యార్థం తితిదే నిర్వహిస్తున్న శ్రీవారి ధర్మరథాలు ప్రజాదరణ పొందుతున్నాయి. బస్సులు వచ్చే సమయాన్ని తెలిపేలా డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో వేచిచూసే సమయం తగ్గి ఉచిత సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో 12 అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ఇవి రోజుకు సగటున 300 ట్రిప్పులు, ఒక్కో ట్రిప్పునకు సుమారు 6.5 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నాయి. ఈ విధానం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యక్ష బస్సు సమాచారం అందించే తొలి సాంకేతిక ప్రయోగంగా నిలుస్తోంది.

● ధర్మరథం బస్సులు, ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరగడంతో స్థానికంగా ప్రైవేటు బస్సులు, జీపులు వినియోగించేవారు తగ్గారు.

తిరుమలలోని 20 బస్టాపుల్లో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయగా హైదరాబాద్‌కు చెందిన బి.ఎస్.టెక్నోట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వాటిని విరాళంగా ఇచ్చింది. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తోంది. ఈ విధానంలో పది నిమిషాల్లోనే బస్సులు వస్తున్నాయి. ఇంధన వినియోగం తగ్గించడంతోపాటు కాలుష్య నియంత్రణకు, తిరుమలలో ప్రజారవాణా వ్యవస్థను బలోపేతానికి తితిదే కృషిచేస్తోంది.

● భక్తుల కోసం ప్రస్తుతం రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు ఎలక్ట్రిక్ బస్సులు 60 ట్రిప్పుల వరకు తిప్పుతున్నారు. ఆదరణ నేపథ్యంలో ఆర్టీసీతో కలిపి అదనంగా ట్రిప్పులు పెంచనున్నారు. ప్రతిరోజూ వేలమంది ఉచిత బస్సు సేవలను వినియోగించుకుంటున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బస్సులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

స్వయం ఉపాధికి కొత్త ఆశలు

బడ్జెట్ కేటాయింపులతో రుణ మంజూరుకు అవకాశం ■ చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో ఏడు వేలమంది నిరీక్షణ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో ఉపాధి అవకాశాల్లేక అల్లాడిన నిరుద్యోగులు కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. 50 శాతం రాయితీ రుణాల మంజూరు ప్రక్రియను గత ఏడాది ప్రారంభించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు సమర్పించారు. కేటాయించిన యూనిట్లకు ఆరు రెట్లు అధికంగా స్పందన రావడంతో మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఎంపీడీవోలు, కమిషనర్ల ఆధ్వర్యంలో ముఖాముఖి నిర్వహించారు.

అభ్యర్థుల ధ్రువపత్రాలు పరిశీలిస్తున్న సిబ్బంది

లబ్ధిదారుల జాబితాలు బ్యాంకులకు చేరగా అంతటితో రుణ ప్రక్రియ ఆగిపోయింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి పెద్దమొత్తంలో నిధులు కేటాయించడంతో ఉమ్మడి జిల్లాకు రూ.170 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉందని, త్వరలో రాయితీ రుణాల ప్రక్రియలో కదలిక వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

చిత్తూరు జిల్లా వివరాలు (రూ.కోట్లలో)

విభాగం	యూనిట్లు	మొత్తం	దరఖాస్తులు
ఎస్సీ	954	39.82	5,376
బీసీ	2939	65.41	21385

ఇదీ పరిస్థితి

బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ, బ్రాహ్మణ, ఈబీసీ, కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, కాపులు కలిపి ఉమ్మడి జిల్లాలో 38,872 మంది దరఖాస్తు చేశారు. వారిలో 6,360 మందిని ఎంపిక చేసి బ్యాంకులకు జాబితాను పంపారు. ఎంపికైన వారిలో అనేకమంది బ్యాంకులకు గ్యారంటీలను సమర్పించారు. ఇక రుణం, రాయితీ విడుదలవుతుందన్న తరుణంలో ప్రక్రియకు బ్రేక్ పడింది. ఎస్సీ కార్పొరేషన్‌కు 11,660 మంది దరఖాస్తు చేసుకున్నారు.

జాతీయ రహదారులకు భూసేకరణ బ్రేక్‌లు

- 91.825 ఎకరాలపై కనిపించని పురోగతి

ఈనాడు- చిత్తూరు: జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ అడ్డంకులు తొలగడం లేదు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల అనుసంధానం నేపథ్యంలో జాతీయ రహదారులు అధికంగా మంజూరవుతున్నాయి. అంతే వేగంతో టెండర్లు పిలుస్తున్నా భూమిని సంబంధిత గుత్తేదారులకు అప్పగించడంలో జాప్యం జరుగుతోంది. ఇప్పటికే చిత్తూరు- తచ్చూరు, బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే (ఎన్ఈ- 7) రహదారులు అందుబాటులోకి రావాల్సి ఉండగా ఇంకా కొంతమేర అసంపూర్తిగా ఉన్నాయి. అటవీశాఖ అనుమతులు లభించడం ఆలస్యం కావడంతో ఎన్ఈ- 7 నిర్మాణం కర్ణాటకతో పోలిస్తే జిల్లాలో ఎక్కువగా పెండింగ్‌లో ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. జిల్లా వ్యాప్తంగా మూడు జాతీయ రహదారులు రూ.3,619 కోట్లతో నిర్మిస్తున్నారని, ఇందులో 66 కి.మీ. పనులు జిల్లాలోనే సాగుతున్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుతం 9.15 కి.మీ. మేర పనులు అసంపూర్తిగా ఉన్నాయని, 91.825 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. ఇందులో చిత్తూరు- తిరుపతి మధ్య ఉన్న జాతీయ రహదారి ఉంది. పనపాకం సమీపంలో గృహాలు కోల్పోతున్న యజమానులకు పరిహారం చెల్లించే విషయంలో అభ్యంతరాలు ఉన్నాయి.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జోనల్ కార్యాలయం, తిరుపతి

2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

టెండరు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని

1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటి అస్సెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.

వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తుంది.

ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండర్‌కు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేదీ: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.

ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ నకు కలదు

సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

సం/- జోనల్ హెడ్, తిరుపతి

త్వరలో భూసార పరీక్ష ప్రయోగశాల సేవలు

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: చిత్తూరు మార్కెట్‌యార్డులోని భూసార పరీక్ష ప్రయోగశాల సేవలు అందుబాటులోకి రానున్నాయని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళి తెలిపారు. మరమ్మతులకు గురైన ప్రయోగశాలకు సుమారు రూ.16 లక్షల వ్యయ అంచనాలతో పునరుద్ధరణ పనులు చేపట్టి పూర్తి చేశామన్నారు. వారం రోజుల్లో ప్రయోగశాలను పునఃప్రారంభించనున్నామని చెప్పారు. అలాగే ప్రకృతి సేద్యం పొలాల్లో మట్టి నమూనాలను సేకరిస్తున్నామని.. 16,401 నమూనాల సేకరణ లక్ష్యం కాగా ఇప్పటి వరకు 15,296 నమూనాలను సేకరించామని పేర్కొన్నారు. నిర్దేశిత సమయానికి భూసార పరీక్ష ఫలితాలను అందజేస్తామని తెలిపారు.

అధికారులు అడగరు.. అక్రమార్కులు ఆపరు

చిత్తూరు-పుత్తూరు ప్రధాన రహదారి పక్కనే యథేచ్ఛగా మట్టి దోపిడీ జరుగుతోంది. వేల్కూరు కొండను అక్రమార్కులు కొన్ని నెలలుగా తవ్వి మట్టి తరలిస్తున్నారు. ఈ మార్గంలో జిల్లా, మండల అధికారులు తరచూ రాకపోకలు సాగిస్తున్నా పట్టించుకోవడం లేదు. కొండ కింది భాగంలో తవ్వడం వల్ల భారీ వర్షం కురిస్తే.. కొండ రోడ్డుపైకి కూలిపోయి పెనుప్రమాదం సంభవించే అవకాశం ఉంది. - న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు

18 పోటు సూపర్‌వైజర్ల భర్తీకి ఉత్తర్వు

తిరుమల, న్యూస్‌టుడే : తిరుమలలో సీనియర్ పోటు కార్మికులకు సూపర్‌వైజర్లుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్‌అఫిషియో కార్యదర్శి డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. శ్రీవారి లడ్డూ తయారీతోపాటు భక్తులకు తగినంత లడ్డూలను అందించేందుకు పోటు సూపర్‌వైజర్ల సంఖ్య తగినంత అందుబాటులో లేదు. ప్రస్తుతం 857 మంది పోటు కార్మికులు ఉండగా 34 మంది సూపర్‌వైజర్ల అవసరం ఉంది. గతంలోనే 16 పోస్టులను ప్రభుత్వం జారీ చేయగా మిగిలిన 18 పోస్టుల భర్తీకి ప్రస్తుతం ఉత్తర్వులు జారీచేసింది. వీరికి రూ.40,970-1,24,380 జీతభత్యాలను సర్వీసు ఆధారంగా చెల్లించనున్నారు.

స్విమ్స్‌లో అత్యున్నత వైద్యసేవలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: వైద్య విజ్ఞానానికి ఆధ్యాత్మికతను జోడిస్తే రోగులకు సంపూర్ణ వైద్యసేవలు అందుతాయని తితిదే జేఈవో డాక్టర్ శరత్ పేర్కొన్నారు. స్విమ్స్ 33వ వార్షికోత్సవం గురువారం మహతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. అమెరికాకు చెందిన మెడిసిన్ ప్రొఫెసర్ డా.సుభాషిణి యాటూరి స్విమ్స్ పాలియేటివ్ కేర్ అభివృద్ధికి రూ.2 కోట్ల విరాళం ప్రకటిస్తూ.. వెంటనే రూ.కోటి చెక్కు అందజేశారు. తితిదే పాలకమండలి సభ్యులు సదాశివరావు, దివాకర్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, స్విమ్స్ సంచాలకులు డా.ఆర్వీ కుమార్, రిజిస్ట్రార్ డా.అపర్ణ బిట్లా పాల్గొన్నారు.

డా.సుభాషిణిని సత్కరిస్తున్న జేఈవో శరత్, బోర్డు సభ్యులు సదాశివరావు, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు

104FM Tirupati

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact

8008555167, 9154991499

సీజేఐ సూర్యకాంత్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

తిరుపతి(కలెక్టరేట్) న్యూస్‌టుడే: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తిరుపతి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు ఆదేశించారు. సీజేఐ పర్యటన ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ నుంచి అధికారులతో సమీక్షించారు. అనంతరం దామినేడు వద్ద ఏర్పాట్లు పరిశీలించి మాట్లాడారు. దామినేడు వద్ద నిర్మించనున్న జిల్లా కోర్టు భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేస్తారని వివరించారు. ఫిబ్రవరి 28న తిరుపతి చేరుకుంటారని, తాజ్ హోటల్‌లో బసచేసి మార్చి 1వ తేదీన భూమిపూజలో ఇతర న్యాయమూర్తులతో కలిసి పాల్గొంటారన్నారు. అదనపు జిల్లా జడ్జి గురునాథం, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, విమానాశ్రయ డైరెక్టర్ భూమినాథన్, ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ గోవిందరావు, డీఆర్వో నరసింహులు, తుడా కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

జిల్లా కోర్టు కాంప్లెక్స్‌కు భూమిపూజ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు, ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...

పూర్తి వివరాలకు: 80085 13290

(c) eenadu

తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లు

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: భక్తుల కోసం తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ అందుబాటులోకి తెచ్చిందని ఐఆర్‌సీటీసీ ఏరియా మేనేజర్ ఎన్. అశోక్ కుమార్ తెలిపారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లోని కార్యాలయంలో గురువారం ఆయన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. దివ్య దక్షిణ యాత్ర (జ్యోతిర్లింగ దర్శనం) మార్చి, మే నెలల్లో, సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర ఏప్రిల్‌లో, అయోధ్య- కాశీ- వైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర ఏప్రిల్, జూన్ నెలల్లో, హరిద్వార్- మాత వైష్ణోదేవి- రిషికేష్ యాత్ర మేలో ఉంటుందని వివరించారు. యాత్రికులకు రైలు, బస్సు రవాణా, వసతి తదితర సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 92814 95853, 82879 32313 లేదా www.irctctourism.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: స్త్రీశిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో కుప్పం ప్రాంతీయ ఆసుపత్రి ఆవరణలో నిర్వహిస్తున్న వన్‌స్టాప్ సెంటర్(ఓఎస్‌సీ)లో తాత్కాలిక విధానంతో ఖాళీల నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కలెక్టర్ సుమిత్‌కుమార్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సెంట్రల్ అడ్మినిస్ట్రేటర్, పారాలీగల్ పర్సనల్, పారా మెడికల్ పర్సనల్, సైకో సోషల్ కౌన్సెలర్, ఆఫీస్ అసిస్టెంట్, కేస్ వర్కర్స్, మల్టీపర్పస్ స్టాఫ్, సెక్యూరిటీ గార్డ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, వీటన్నింటికీ మహిళలు మాత్రమే అర్హులని స్పష్టం చేశారు. అర్హతలు, ఎంపిక ప్రమాణాలు, దరఖాస్తు ఫారాలను https://chittoor.ap.gov.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. పూర్తి చేసిన దరఖాస్తులను మార్చి 9 లోపు జిల్లా సచివాలయ ఆవరణలోని ఐసీడీఎస్ కార్యాలయంలో అందజేయాలని తెలిపారు.

పకడ్బందీగా సార్వత్రిక పరీక్షలు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: సార్వత్రిక పాఠశాలలోని ఇంటర్ పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలని డీఈవో రాజేంద్రప్రసాద్ అధికారులను ఆదేశించారు. చిత్తూరులో సార్వత్రిక ఇంటర్ పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్‌తో ఆయన సమావేశం నిర్వహించారు. అభ్యర్థులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పరీక్షలు నిర్వహించాలని డీఈవో సూచించారు. పరీక్షల సహాయ కమిషనర్ జయప్రకాష్‌నాయుడు, ఎంఈవోలు, చీఫ్ సూపరింటెండెంట్స్, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

శ్రీసిటీలో జాతీయభద్రతా వారోత్సవాల ప్రారంభం

శ్రీసిటీ(వరదయ్యపాళెం), న్యూస్‌టుడే: శ్రీసిటీలో 55వ జాతీయ భద్రతా వారోత్సవాలను గురువారం ప్రెసిడెంట్(ఆపరేషన్స్) సతీష్‌కామత్ ప్రారంభించారు. శ్రీసిటీ ఎండీ డా. రవీంద్రసన్నారెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని చెప్పారు. అనంతరం భద్రతా ప్రమాణాలను, నిబంధనలను పాటిస్తామని సెక్యూరిటీ సిబ్బంది, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. వారంరోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీసిటీ మేనేజర్ నరేంద్రబాబు తెలిపారు.

ప్రతిపాదనల్లోనే టార్పాలిన్ పట్టల పంపిణీ

చిత్తూరు (వ్యవసాయం), న్యూస్‌టుడే: వర్షాల సమయంలో చేతికొచ్చిన పంట దిగుబడులు తడిసిపోయి తీవ్ర నష్టం వాటిల్లుతోంది. ఇటీవల జిల్లా వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిశాయి. ప్రస్తుత రబీలో సుమారు 20-24 హెక్టార్లలో వివిధ వ్యవసాయ పంటలు సాగయ్యాయి. అలాగే ఉద్యాన పంటలు విస్తారంగా సాగు చేపట్టారు. వరి, వేరుసెనగ, మొక్కజొన్న, మినుము వంటి పంట ఉత్పత్తులు నూర్పిడి చేసి పొలాలు, కల్లాల్లో ఆరబోసుకోవాల్సి ఉంటుంది. వర్షాల సమయంలో పంట ఉత్పత్తుల సంరక్షణకు టార్పాలిన్ పట్టలు ఉపయోగపడతాయి.

వైకాపా ప్రభుత్వంలో ఊసేలేక

2014-19 మధ్య గత తెదేపా ప్రభుత్వ పాలనలో ఏటా 50 శాతం రాయితీతో పట్టలను పంపిణీ చేశారు. వైకాపా ప్రభుత్వం 2019-2024 మధ్య వీటి పంపిణీ గురించి పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వం గత ఏడాది రాయితీపై వ్యక్తిగతంగా యాంత్రీకరణ పరికరాలు అందజేసింది. జిల్లాకు 74వేల రాయితీ టార్పాలిన్ పట్టల సరఫరాకు నాలుగు నెలల క్రితమే జిల్లా వ్యవసాయ శాఖ ప్రభుత్వానికి పంపిన ప్రతిపాదనలు నేటికీ కార్యరూపం దాల్చలేదు.

కుప్పానికే పరిమితం

సీఎం చంద్రబాబునాయుడు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గానికి 5,200 రాయితీ టార్పాలిన్ పట్టలు కేటాయించారు. పట్టలను అర్హులైన రైతులకు అందజేశారు. అదే తరహాలో జిల్లా వ్యాప్తంగా పట్టలు అందజేయాలని కర్షకులు కోరుతున్నారు.

- ఈ అంశంపై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మురళిని వివరణ కోరగా.. రాయితీ పట్టలకు ప్రతిపాదనలు పంపామని, ప్రభుత్వం సరఫరా చేయగానే అందజేస్తామని తెలిపారు.

గణనాథుడి సేవలో నీటిపారుదల అభివృద్ధి సంస్థ ఛైర్మన్

లీలాకృష్ణకు జ్ఞాపిక అందిస్తున్న ఛైర్మన్ మణినాయుడు

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామిని రాష్ట్ర నీటిపారుదల శాఖ అభివృద్ధి సంస్థ ఛైర్మన్ లీలాకృష్ణ గురువారం దర్శించుకున్నారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ ఎం.మణినాయుడు, అర్చకులు రాజగోపురం వద్ద ఆయనకు స్వాగతం పలికారు. మూలవిరాట్టు దర్శన అనంతరం ఆయనకు స్వామి వారి శేషవస్త్రాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. డిప్యూటీ ఈవో సాగర్‌బాబు, పాలకమండలి సభ్యుడు శివప్రసాద్, సూపరింటెండెంట్ వాసు పాల్గొన్నారు.

వృత్తివిద్యా కోర్సులు సద్వినియోగం చేసుకోవాలి

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ సుమిత్‌కుమార్

విజయపురం, న్యూస్‌టుడే: ఐటీఐ వృత్తివిద్యా కోర్సులను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సుమిత్‌కుమార్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని మాదావరం పన్నూరు సబ్‌స్టేషన్‌లోని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ కేంద్రాన్ని ఆయన సందర్శించి కళాశాలలోని ఎలక్ట్రికల్, మోటార్ మెకానిక్, ఫిట్టర్, ఆటోమొబైల్, కార్పెంటర్, సివిల్ ట్రేడ్‌లను పరిశీలించారు. కళాశాలకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు త్వరలో పూర్తి చేస్తామని అందుకు సంబంధించిన నిధుల వివరాలను నివేదిక అందజేయాలని కలెక్టర్ ప్రిన్సిపల్ భైరవుడును ఆదేశించారు.

డ్రగ్స్ లేని సమాజమే ధైర్యస్పర్శ లక్ష్యం

పాలసముద్రం, న్యూస్‌టుడే: డ్రగ్స్ లేని సమాజమే ధైర్యస్పర్శ లక్ష్యమని ఎస్పీ తుషార్‌డూడీ పేర్కొన్నారు. గురువారం మండలంలోని కృష్ణమ్మాపురం పంచాయతీ ఎస్‌ఆర్‌కండ్రిగ జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సుమారు 700 మంది మండల విద్యార్థులతో ధైర్యస్పర్శ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పొగాకు, గుట్కా, మత్తు పదార్థాల వాడకంతో ఆరోగ్యం మాత్రమే కాదు, భవిష్యత్తు కూడా నాశనమవుతుందన్నారు. సే నో టూ డ్రగ్స్ అంటూ పిల్లలతో కలిసి నినాదాలు చేయించారు. సైబర్ క్రైమ్, రోడ్డు ప్రమాదాలు, డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులకు బహుమతులు, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని హరిత, సీఐలు హనుమంతప్ప, మురళీమోహన్, ఉమామహేశ్వరప్రసాద్, ఎస్సైలు రాజశేఖర్, సుమన్, ఎంఈవోలు రాజేంద్రప్రసాద్, గిరిజ పాల్గొన్నారు.

విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న ఎస్పీ తుషార్ డూడీ

రీ-సర్వే పారదర్శకంగా చేపట్టాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో జరుగుతున్న రీ-సర్వే పారదర్శకంగా చేపట్టి పట్టాదారు పాస్ పుస్తకాలు త్వరగా పంపిణీ చేయాలని గురువారం అసెంబ్లీ వేదికగా ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్ పేర్కొన్నారు. శాసనసభ సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో చేపట్టిన రీ-సర్వేలో తప్పిదాలు జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక పారదర్శకంగా, జవాబుదారీతనంతో రైతులు సంతృప్తి చెందే విధంగా రీ-సర్వే చేయడంతో పాటు రాజముద్రతో కూడిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు. రీ-సర్వేలో ప్రజల అభ్యంతరాలను దృష్టిలో ఉంచుకుని సర్వే ఆలస్యం చేయకుండా త్వరగా పూర్తి చేయాలని కోరారు. దీనిపై రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ రీ సర్వే పారదర్శకంగా చేపట్టి త్వరితగతిన పట్టాదారు పాసు పుస్తకాలు పంపిణీ చేస్తామని వెల్లడించారు.

ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్

'నెలరోజులైనా న్యాయం చేయలేదు'

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక ఆరోపణలు చేసిన ఉద్యోగిని గురువారం మరో వీడియో విడుదల చేశారు. నెల రోజులుగా తనకు ఎలాంటి న్యాయం జరగలేదని చెబుతూ వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. అన్యాయం చేసిన ఎమ్మెల్యే తన ఊళ్లో క్రికెట్ ఆడుతూ కాలక్షేపం చేస్తున్నారని, తాను మాత్రం ఎవరూ లేని అనాథగా మారానని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కూడా తనకు న్యాయం చేయకపోవడం దురదృష్టకరమని ఆమె వీడియోలో అన్నారు.

గిరిజన పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా సున్నిపెంటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాల (బాలుర)లో 2026-27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సురేష్‌కుమార్, ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజన బాలురు ఆన్‌లైన్‌లో మార్చి 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని, మార్చి 8వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందని వివరించారు. వివరాలకు 98856 70106, 80991 72737, 91778 19676 నంబర్లను సంప్రదించాలని కోరారు.

AMARA RAJA | ENERGY & MOBILITY

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్

(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)

CIN: L31402AP1985PLC005305

రిజిస్టర్డు ఆఫీసు: రేణిగుంట - కడప రోడ్, కరకంబాడి, తిరుపతి, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 517520.

ఫోన్: 91 (877) 2265000, ఫ్యాక్స్: 91 (877) 2285600, CIN: L31402AP1985PLC005305

ఇ-మెయిల్ id: investorservices@amararaja.com / వెబ్‌సైట్: www.amararajaeandm.com

పోస్టల్ బ్యాలెట్, రిమోట్ ఇ-ఓటింగ్ గురించిన సమాచారం మరియు ఇతర సమాచారం గురించి నోటీసు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా మరియు ఇతర వర్తించు చట్టాలు, రూల్స్ మరియు రెగ్యులేషన్స్ (ఏవేని చట్టబద్ధ మార్పులు లేదా అమలులో ఉన్న ఎప్పటికప్పుడు తిరిగి చేయబడిన చట్టాలు సహా)చే జారీచేయబడిన సెక్రెటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్ ("ఎస్‌ఎస్-2"), రెగ్యులేషన్ 44 ఆఫ్ ది సెక్యూరిటీస్ అండ్ ఎక్స్‌చేంజి బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్"), ఈ విషయంలో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు సెబి సర్క్యులర్స్‌చే జారీ చేయబడిన సర్క్యులర్స్ అనగా (జనరల్ సర్క్యులర్ నెం.3/2025 తేది 22 సెప్టెంబరు 2025 మరియు జనరల్ సర్క్యులర్ నెం.17/2020 తేది 13 ఏప్రిల్ 2020, జనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది 8 ఏప్రిల్ 2020)తో చదువుకోబడే కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ('రూల్స్') యొక్క రూల్ 20 మరియు రూల్ 22తో చదువుకోవల్సిన కంపెనీల చట్టం, 2013 ('చట్టం')లోని సెక్షన్ 108, 110 మరియు ఏవేని ఇతర వర్తించు నిబంధనల ననుసరించి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 11 ఫిబ్రవరి, 2026 తేదీనాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసు ('నోటీసు')లో తెల్పిన రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ రూపేణ అమరరాజ ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల ఆమోదం కొరకు 12 జూన్ 2026 నుండి 11 జూన్ 2031 వరకు వర్తింపుతో ఐదేళ్ళపాటు వరుసగా రెండవసారి కంపెనీకి ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ అన్నుష్ రామస్వామి (డిఐఎన్: 01810872) యొక్క పునర్నియామకం కొరకు ప్రత్యేక వ్యవహారం ప్రతిపాదించబడినది.

శుక్రవారం, 20 ఫిబ్రవరి 2026 అనగా కట్ ఆఫ్ తేదీనాటికి డిపాజిటరీలకు అందుబాటులో ఉన్న లేదా ఆర్‌టిఏ లేదా కంపెనీతో రిజిస్టర్డైన ఇ-మెయిల్ చిరునామాలుగల వాటాదార్లకు ఎలక్ట్రానిక్ పద్ధతిలోనే గురువారం, 26 ఫిబ్రవరి 2026న సభ్యులకు ఇతర అంశాలతోపాటు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు విధానం తెల్పుతూ నోటీసు పంపబడినది. కట్ ఆఫ్ తేదీనాటికి వాటాదారు కాని వ్యక్తి సమాచారం కొరకు దీనిని ఈ నోటీసుగా భావించవలెను. అంతేగాక, కచ్చితమైన మార్గంసహా నోటీసును పొందుటకు వెబ్‌లింకు మరియు క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసే ఒక లేఖ కంపెనీవద్ద తమ ఇమెయిల్ చిరునామాలు నమోదుచేయబడని సభ్యులకు పంపబడుచున్నది.

వివరణాత్మక నివేదికతోపాటు దీని నోటీసు వరుసగా కంపెనీ వెబ్‌సైట్ https://amararajaeandm.com/Investors/annual-general-meetings పై మరియు స్టాక్ ఎక్స్‌చేంజీల వెబ్‌సైట్లు అనగా బిఎస్‌ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజి ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.bseindia.com మరియు www.nseindia.com పై కూడా లభిస్తాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారానే సదరు నోటీసులో తెల్పిన విషయాలపై ప్రత్యేక తీర్మానం ద్వారా సభ్యుల సమ్మతిని కంపెనీ కోరుతుంది. కంపెనీ తన సభ్యులందరికీ రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం కల్పించు అవసరార్థం నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీస్ లిమిటెడ్(ఎన్‌ఎస్‌డిఎల్) సేవలను నియోగించినది. రిమోట్ ఇ-ఓటింగ్ గురించిన వివరమైన సూచనలు నోటీసులో భాగంగా ఇవ్వబడినవి. వీటిని తమ ఓటు వేసే ముందుగా శ్రద్ధగా చదువుకోవల్సిందిగా సభ్యులకు విజ్ఞప్తి.

వివరాలు	ఈవెంట్ తేదీలు/ వివరాలు
ఓటు అర్హతకు చివరి తేదీ	**శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026** కటాఫ్ తేదీ నాటికి భౌతిక రూపంలోగాని లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలోగాని వాటాలు కలిగిన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేయవచ్చును. కటాఫ్ తేదీ నాటికి కంపెనీకి చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంకు తగిన దామాషాలో సభ్యులు ఓటింగ్ హక్కులు కలిగి ఉంటారు.
రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేది	**శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026 (ఉ.9.00 గం.లు IST)**
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది	**శనివారం, మార్చి 28, 2026** (సా.5.00 గం.లు IST) ఆ తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ NSDLచే నిర్వీర్యం చేయబడును. మెంబర్ ద్వారా తీర్మానం మీద ఒక సారి ఓటు వేయబడితే, అతను/ ఆమె/ వారు దానిని తదుపరి మార్పు చేసుకొనుటకు అనుమతించబడరు.

సభ్యులందరికి ఇంకనూ తెలియజేయునది ఏమనగా:

ఎ. నోటీసులోని నోట్స్‌లో ఇవ్వబడిన విధంగా, కంపెనీ/డిపాజిటరీతో ఇమెయిల్ అడ్రసులను నమోదు చేసుకొనని సభ్యులు తమ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను పొందు విధానం మరియు తమ రిమోట్ ఇ-వోటింగ్ చేయుటకు మరియు తమ ఇ-మెయిల్ అడ్రసు నమోదు చేసుకొనుటకు సూచనలు ఇవ్వబడినవి.

బి. కంపెనీ శ్రీ ఆర్.శ్రీధరన్ (మెంబర్‌షిప్ నం.ఎఫ్‌సిఎస్ 4775 మరియు సిపి నం.3239)ను మెసర్స్ ఆర్.శ్రీధరన్ అండ్ అసోసియేట్స్, కంపెనీ సెక్రటరీస్‌ను స్క్రూటినైజర్‌గా నియమించింది, లేదా వారు కాకుంటే కుమారి శ్రీనిధి శ్రీధరన్ (మెంబర్ షిప్‌నం.ఎఫ్‌సిఎస్ 12510 మరియు సిపి నం.17990) ను మెసర్స్ శ్రీనిధి శ్రీధరన్ అండ్ అసోసియేట్స్, కంపెనీ సెక్రటరీను స్క్రూటినైజర్‌గా ఇ-ఓటింగ్ విధానంకొరకు, అది సముచితంగా పారదర్శకంగా ఉండేలా నియమించింది మరియు వారు స్క్రూటిని పూర్తి అయిన తరువాత కంపెనీకి ఒక నివేదిక ఇస్తారు.

సి. పోస్టలు బ్యాలట్ ఫలితాలు బుధవారం, ఏప్రిల్ 1, 2026లోగా ప్రకటించబడుతాయి మరియు కంపెనీ దీనిని కంపెనీ షేర్లు లిస్ట్ అయ్యే స్టాక్ ఎక్స్‌చేంజీలకు తెలుపుతుంది. పై ఫలితం మరియు స్క్రూటినైజర్ నివేదిక కూడా కంపెనీ వెబ్‌సైట్ www.amararajaeandm.com మరియు NSDL website www.evoting.nsdl.com లలో ఫలితాలు ప్రకటించబడిన వెంటనే ప్రదర్శించబడును.

డి. తమ ఇమెయిల్ అడ్రసులను రిజిస్టర్ / అప్‌డేట్ చేయని సభ్యులు మరియు పై నోటీసు అందుకోని వారు, రిజిస్ట్రార్‌కు ఒక విజ్ఞప్తిని పంపుట ద్వారా మెయిల్ అడ్రసు రిజిస్టర్/అప్‌డేట్ చేసుకోవచ్చును మరియు కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజంట్ అనగా కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ లేదా కంపెనీకి https://wisdom.cameoindia.com/ investor@cameoindia.com or investorservices@amararaja.com లకు దిగువ వివరాలు పంపి యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌ను రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు పొందవచ్చు.

హోల్డింగ్ రకం	ఇవ్వవలసిన వివరాలు.
ఫిజికల్:	ఫోలియో నం. షేర్ హోల్డరు పేరు, షేర్ సర్టిఫికెట్ స్కాన్ చేసిన కాపి (ముందు మరియు వెనుక), పాన్ (స్వీయ సంతకం చేసి స్కాన్ చేసిన పాన్‌కార్డ్ కాపీ), ఆధార్ (స్వీయ సంతకం చేసిన స్కాన్ చేసిన ఆధార్‌కార్డ్ కాపీ)
డిమాట్	డిపి ఐడి మరియు క్లయింటు ఐడి (16 డిజిట్ డిపిఐడి + సిఎల్‌ఐడి లేదా 16 డిజిట్ బెనిఫిషరి ఐడి) షేర్ హోల్డరు పేరు, క్లయింట్ యొక్క మాస్టర్ లేదా కాపీ కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్, పాన్ (స్వీయ సంతకం చేసి స్కాన్ చేసిన పాన్‌కార్డ్ కాపీ), ఆధార్ (స్వీయ సంతకం చేసిన స్కాన్ చేసిన ఆధార్ కార్డ్ కాపీ)

ఇ-ఓటింగ్ కొరకు ఏవేని విచారణలు/అసౌకర్యాలకు అనుబంధంగా ఉన్నవి.

కంపెనీ	ఎన్‌ఎస్‌డిఎల్	రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజంటు
investorservices@amararaja.com కు మెయిల్ రాయండి.	https://www.evoting.nsdl.com యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు షేర్ హోల్డరుల కొరకు FAQs మరియు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ ఫర్ షేర్ హోల్డర్స్‌ను చూడండి. సంప్రదించండి, ఎన్‌ఎస్‌డిఎల్, 4వ అంతస్తు, 'ఎ' వింగ్ ట్రేడ్ వరల్డ్, కమల మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి 400 013.ఇమెయిల్: evoting@nsdl.co.in లేదా టోల్ ఫ్రీ నం.1800 1020 990.	కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ యూనిట్ : అమరరాజ ఎనర్జీ అండ్ మొబిలిటి లిమిటెడ్ సుబ్రమణియన్ బిల్డింగ్, నం.1, క్లబ్ హౌస్ రోడ్, చెన్నై-600002, తమిళనాడు, ఇండియా, ఫోన్: 91 44 28460 390. పోర్టల్: wisdom.cameoindia.com, email Id: investor@cameoindia.com Website: www.cameoindia.com

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్ కొరకు
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)
సం/- వికాస్ సభర్వాల్
కంపెనీ సెక్రెటరీ & వైస్ ప్రెసిడెంట్ - లీగల్

ప్రదేశం: హైదరాబాద్
తేది: ఫిబ్రవరి 26, 2026

క్యాన్సర్ నిరోధానికి ఉచితంగా టీకా

- సాగుతున్న సర్వే

హెచ్‌పీవీ వ్యాక్సిన్

పుత్తూరు, న్యూస్‌టుడే: క్యాన్సర్ బారిన పడుతున్న ప్రజల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం.. మారిన జీవనశైలికి తోడు ఆహారపు అలవాట్లు అని వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు. నిత్యం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టాటా క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో విస్తుగొలిపే విషయాలు వెలుగుచూస్తున్నాయి. ఇది ఒక్క ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కాదు దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి. అది కూడా మహిళల్లో గర్భాశయ, రొమ్ము, సర్వేకల్ క్యాన్సర్ అధికంగా ఉన్నాయి.

కొత్త కార్యక్రమానికి శ్రీకారం

దీన్ని అరికట్టడానికి కేంద్రం ప్రత్యేక టీకా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని ఈ నెల 28న లాంఛనంగా ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నారు. అయితే మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం ప్రారంభం గురించి తేదీ నిర్ధారణ కాలేదు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున రాష్ట్రంలో ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సర్వే జరుగుతోంది. తుది నివేదిక శుక్రవారం వస్తుందని అధికారులు పేర్కొన్నారు. ఈ టీకాను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ఉచితంగా ఇవ్వనున్నారు.

సకాలంలో గుర్తించకపోవడం వల్లే..

క్యాన్సర్‌ను సకాలంలో గుర్తించకపోవడంతో మరణాలు అధికంగా సంభవిస్తున్నాయి. దీనికి తోడు పేదలు స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలంటే వ్యయప్రయాసలే. ఇటీవల ప్రభుత్వం తరచూ గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులను చేయిస్తోంది. తద్వారా మహిళల్లో అధికంగా రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్ కేసులు గుర్తిస్తున్నారు. క్యాన్సర్ పరీక్షలు విస్తృతంగా చేపట్టాలని ప్రభుత్వం సైతం చర్యలు చేపడుతోంది.

ప్రైవేటుగా అయితే రూ.15వేలు..

ఆర్థికంగా స్థిరపడిన వారు కొందరు ముందస్తుగా క్యాన్సర్ నిరోధానికి మార్కెట్‌లో అందుబాటులో ఉన్న గార్డాసిల్-4 అనే టీకాను బాలికలకు తల్లిదండ్రులు రూ. 15వేలు వరకు నగదు చెల్లించి ప్రైవేటు ఆసుపత్రుల్లో వేయిస్తున్నారు. మిగిలిన వారికి అవగాహన లేకపోవడంతో పాటు పేదరికం కారణంగా వ్యాక్సిన్ల జోలికి వెళ్లడం లేదు. ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 14 సంవత్సరాల వయసు బాలికలకు టీకా వేయాలని నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు వైద్య, ఆరోగ్య సిబ్బందికి నిపుణుల ద్వారా ఇప్పటికే ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చారు. శిక్షణ పూర్తి చేసుకున్న నర్సులు, ఏఎన్‌ఎంలు సర్వే చేస్తున్నారు. సర్వే శుక్రవారం పూర్తి కానుంది.

ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ

కమాండ్ కంట్రోల్ రూంలో పరీక్ష తీరును పరిశీలిస్తున్న ఆర్జేడీ సురేష్‌బాబు

చిత్తూరు విద్య, న్యూస్‌టుడే: ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షల్లో భాగంగా గురువారం ఇంగ్లిషు పరీక్ష జరగ్గా.. ఆర్జేడీ సురేష్‌బాబు జిల్లాలో తనిఖీ చేశారని డీఐఈవో రఘుపతి తెలిపారు. ఆర్జేడీ స్థానిక డీఐఈవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూంను, పీసీఆర్ ప్రభుత్వ జూనియర్, కళాశాల, పలమనేరు పరిధిలోని పలు పరీక్ష కేంద్రాలను, బంగారుపాళ్యం పోలీస్ స్టేషన్‌లో ప్రశ్నపత్రాల భద్రతను తనిఖీ చేశారు. అధికారులకు సూచనలిచ్చారు. జనరల్ విభాగంలో 12,305 మందికి గాను 11,950 మంది హాజరు కాగా.. వృత్తి విద్య విభాగంలో 1,648 మందికి గాను 1,589 మంది హాజరయ్యారని చెప్పారు. వి.కోట ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చూచిరాతకు పాల్పడుతున్న విద్యార్థిని డిబార్ చేసినట్లు పేర్కొన్నారు.

పాల సేకరణ కేంద్రాల్లో తనిఖీ

చిత్తూరు(వ్యవసాయం), న్యూస్‌టుడే: రాష్ట్ర పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదరనాయుడు ఆదేశాల మేరకు జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు జిల్లాలో పాల సేకరణ కేంద్రాల తనిఖీ చేపట్టారు. గురువారం జిల్లాలోని చిత్తూరు, పుత్తూరు డివిజన్ పరిధిలో పలు పాల డెయిరీ కంపెనీలు, ప్రైవేటు వ్యక్తులకు సంబంధించిన పాల సేకరణ కేంద్రాలను పశుసంవర్ధక శాఖ అధికారులు, సిబ్బంది తనిఖీ చేశారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సేకరిస్తున్నారా..? పాలు నాణ్యత ఎలా ఉంది..? సేకరిస్తున్న పాలు ఎక్కడికి తరలిస్తున్నారు? రికార్డుల నిర్వహణ తదితర అంశాలను పరిశీలించారు. వివరాలను సమగ్రంగా నమోదు చేసి ప్రభుత్వానికి నివేదించనున్నామని జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు తెలిపారు.

రామకుప్పంలో పాల సేకరణ కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న అధికారులు

లోయలోకి దూసుకెళ్లిన ద్విచక్రవాహనం

- ఒకరి మృతి.. మరొకరికి తీవ్రగాయాలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల మొదటిఘాట్ రోడ్డులో ఓ ద్విచక్రవాహనం అతివేగంతో అదుపుతప్పి లోయలో పడింది. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు గాయపడ్డారు. తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా అరక్కోణం తాలుకా, మిట్టపేట్టియై గ్రామానికి చెందిన నటరాజన్ (65), మురళి మునిరత్నం బుల్లెట్ వాహనంపై శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మొదటి ఘాట్‌రోడ్డులో వేగంగా దిగుతున్న క్రమంలో వాహనం అదుపుతప్పి 30వ మలుపు వద్ద గోడను ఢీకొని లోయలో పడిపోయారు. వాహనం నడుపుతున్న నటరాజన్ తలకు రాళ్లు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మురళి మునిరత్నం తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని తోటి ప్రయాణికులు గుర్తించి తితిదే భద్రతా సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అంబులెన్స్‌లో మృతుడిని, గాయపడిన వ్యక్తిని తిరుపతిలోని తితిదే స్విమ్స్‌కి తరలించారు.

లోయలో పడిన బుల్లెట్

యువకుడి ఆత్మహత్య

పెనుమూరు, న్యూస్‌టుడే: మనస్తాపంతో ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండలంలోని గుట్టకిందపల్లెలో గురువారం చోటుచేసుకుంది. ఎస్సై శ్రీనివాసులు కథనం మేరకు... గ్రామానికి చెందిన దిలీప్(26) రెండేళ్ల క్రితం ప్రమాదానికి గురయ్యాడు. ఆ సమయంలో అతని దవడకు గాయమై సక్రమంగా పని చేయడం లేదు. చిన్ని చిన్న కాంట్రాక్టు పనులు చేసేవాడు. వాటిల్లో నష్టం రావడంతో కొద్ది రోజులుగా మానసికంగా బాధపడుతున్నాడు. ఈ క్రమంలో అట్లవారిపల్లెలోని అమ్మమ్మ ఇంట్లో ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డాడు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఉరేసుకుని మరొకరు..

మోహన్ (పాతచిత్రం)

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: మండలంలోని మిట్టకురపల్లెకు చెందిన మోహన్(36) బుధవారం రాత్రి ఇంట్లో ఉరేసుకుని మృతి చెందారు. స్థానిక ఎస్సై చందనప్రియ వివరాల మేరకు.. గ్రామానికి చెందిన మోహన్ మద్యానికి బానిసై అప్పుల పాలయ్యారు. అప్పులు తీర్చే మార్గం లేక మనోవేదనకు గురై బుధవారం రాత్రి ఉరేసుకున్నారు. గురువారం ఉదయం నిద్రలేచిన కుటుంబీకులు గుర్తించి మోహన్ మృతదేహాన్ని చూసి కన్నీరుమున్నీరయ్యారు. భార్య అనిత ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని శవపంచనామా నిమిత్తం పలమనేరు ప్రభుత్వాసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కళాశాల బస్సు ఢీకొని వ్యక్తి మృతి

వినాయక (పాతచిత్రం)

వి.కోట, న్యూస్‌టుడే: కళాశాల బస్సు ఢీకొని ద్విచక్ర వాహన చోదకుడు మృతి చెందిన ఘటన మండలంలో గురువారం చోటుచేసుకుంది. గుడిపల్లె మండలం నలగంపల్లెకు చెందిన వినాయక(50) ద్విచక్ర వాహనంపై వి.కోట నుంచి కుప్పం వెళ్తుండగా... పలమనేరుకు చెందిన ఓ ప్రైవేటు కళాశాల బస్సు జంగంగురివేపల్లె క్రాస్ వద్ద ద్విచక్ర వాహనాన్ని ఢీకొంది. వినాయక ఘటనా స్థలంలోనే మృతి చెందినట్లు పోలీసులు గుర్తించారు. ఈ విషయమై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES

WANTED

Need Finance/loan for apartment project in tirupati work in progress Rs. 20 to 50 Lakhs. ✆ 9963029295

HEALTH & CARE

PAEDIATRIC

శ్రీవిష్ణు చిన్నపిల్లల హాస్పిటల్: డా॥ కె.కీర్తన (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పురిటి బిడ్డలు & చిన్నపిల్లల వైద్యనిపుణులు, 24X7 ఎమర్జెన్సీ కేసులు చూడబడును. మనోహరి హాస్పిటల్ ప్రక్కన, రెడ్డి & రెడ్డి కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE

FLAT FOR SALE

GENERAL

తిరుపతి గ్రీన్‌లైన్ హోటల్‌కి ఆనుకొని మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డుకు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్స్‌కు కలవు. RERA Project. 9505502346.

PLOT FOR SALE

GENERAL

నెల్లూరు సిటీలో ప్రతిష్ఠాత్మకమైన మదర్ల్యాండ్ డెవలపర్స్ వారి లేఅవుట్స్‌లో నుడా అప్రూవ్, బ్యాంకు లోన్ సదుపాయంతో అతి తక్కువ ధరలలో ప్లాట్స్. ✆ 90590 54095

JOBS

WANTED CHEMIST: (Male/ Female) B.Sc., Chemistry/ B.Pharmacy M/s Coastal Laboratories, Akkampeta Post, Tada M. Ph: 70133 32427 E Mail: info@coastal-labs.com

WANTED MARKETING Managers and PRO's. Samsidh Camford School, Attractive Salary+ Incentives, CTR. ✆ 90715 55186/ 9902365703.

Wanted Female Telecallers Q: Degree/ B.Tech/Any PG.Location Tirupati Salary 15000 to 20000. Exp/ Fresher. ✆: 99940 91579,99409 19959

MYPATTA COMPANY రేణిగుంటలో పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA, శాలరీ + ఇన్సెంటివ్స్. Con: 90000 88636.

తిరుపతిలో సొసైటీ నందు పనిచేయుటకు రికవరీ ఆఫీసర్స్ (M) కావలెను. జీతం 20K అయోధ్య సొసైటీ. Con: 78427 30185.

TEAM LEADERSగా చిత్తూరు, తిరుపతి ఏరియాలలో On Role/ Off Roleలో M/F కావలెను. PF+జీతం. Q: డిగ్రీ/ MBA, MCA ✆ 9440351657.

బిఫార్మసీ సర్టిఫికెట్ ఉండి మెడికల్ షాపునందు ఇవ్వడానికి & పనిచేయడానికి ఇంట్రస్టు ఉన్నవారు వెంటనే సంప్రదించండి. ✆ 91004 16121, 76708 86602.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

THE EENADU WAY CLASSIFIEDS

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాల్లో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290

మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600
Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తించును

చిత్తూరు

•చిత్తూరు •పూతలపట్టు •గంగాధరనెల్లూరు •నగరి

అభ్యసన సామర్థ్యం పెంపొందించాలి

పుత్తూరు, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని ఎంఈవో తిరుమలరాజు పేర్కొన్నారు. పుత్తూరు మండల విద్యా వనరుల కేంద్రంలో 'గ్యారంటీడ్ ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ'పై మండల స్థాయి సమావేశం నిర్వహించారు. 75 రోజులు ఈ కార్యక్రమం ఉంటుందని చెప్పారు. ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రాజు, మంగపతి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు ఉన్నారు.

కమిషనర్‌కు ఉద్యోగోన్నతి

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: నగర పాలక కమిషనర్ నరసింహ ప్రసాద్‌కు ఉద్యోగోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. గ్రేడ్-1 కమిషనర్‌గా ఉన్న ఆయనకు స్పెషల్ గ్రేడ్ హోదా కల్పించింది. చిత్తూరులోనే కొనసాగిస్తూ ఆదేశాలు వెలువడ్డాయి.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన కస్తూరమ్మ రూ.1,00,216 మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ వాసుకు గురువారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలు అందించారు. ఆలయ పాలకమండలి మాజీ ఛైర్మన్ మోహన్‌నాయుడు పాల్గొన్నారు.



విరాళం అందిస్తున్న దాత కస్తూరమ్మ కుటుంబ సభ్యులు

పరిశ్రమల ఏర్పాటుకు భూముల పరిశీలన

శ్రీరంగరాజపురం, న్యూస్‌టుడే: పరిశ్రమల ఏర్పాటుకు మండలంలోని పాతపాళ్యం, కన్నికాపురం, జీవీఆర్‌పురం గ్రామాల పరిధిలో గురువారం జేసీ ఆదర్శ్ ఆర్డీవో శ్రీనివాసులు, ఏపీఐఐసీ జిల్లా అధికారి సుబ్బారావు భూములను పరిశీలించారు. రాష్ట్రంలో నిరుద్యోగ సమస్యను పారదోలడానికి ప్రతి నియోజకవర్గంలోనూ పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం సంకల్పించిందని, అందులో భాగంగా గంగాధరనెల్లూరు నియోజకవర్గంలో ఖాళీ భూములు పరిశీలించినట్లు తెలిపారు. తహసీల్దారు లోకనాథరెడ్డి, మండల సర్వేయర్ సురేష్ ఉన్నారు.

భూములు పరిశీలిస్తున్న జేసీ ఆదర్శ్, ఆర్డీవో శ్రీనివాసులు తదితరులు

శ్మశాన రక్షణకు చర్యలు

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: స్థానిక నీవానదిలో వెల్కూరు శ్మశానవాటిక రక్షణ చర్యలను గురువారం సర్పంచి మోహన్ ఆధ్వర్యంలో గ్రామస్థులు చేపట్టారు. ఆక్రమార్కులు ఇష్టానుసారం శ్మశాన స్థలంలో కూడా ఇసుక తవ్వకాలను రాత్రివేళల్లో చేపట్టడంతో సమాధులు గుంతలుగా మారిపోతున్నాయి. దీని నివారణకు రాజకీయాలకు అతీతంగా గ్రామస్థులు శ్రమదానం, జేసీబీ యంత్రంతో శ్మశానం చుట్టూ రక్షణ చర్యలు చేపట్టారు. ఇకపై శ్మశాన పరిసరాల్లో ఇసుక తవ్వకాలు చేసేవారిపై అధికారులు కఠినచర్యలు తీసుకొని గ్రామస్థుల శ్రమకు న్యాయం చేయాలని గ్రామస్థులు విజ్ఞప్తి చేశారు.

అనర్హులకు పట్టాభిషేకం

❖ గత ప్రభుత్వ హయాంలో ఇష్టానుసారంగా పంపిణీ

❖ లెక్క తేల్చినా చర్యలకు తాత్సారమెందుకో?

చిత్తూరులోని బండపల్లె జగనన్న లేఅవుట్

చిత్తూరు(మిట్టూరు), న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో ఇంటి పట్టాల పేరుతో అక్రమార్కులకు కట్టబెట్టారు. పేదలకు రిక్తహస్తం చూపారు. ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం దీనిపై దృష్టి సారించింది. చేపట్టిన విచారణలో అనర్హుల వివరాలు బహిర్గతమవుతున్నాయి. 'నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు' పేరుతో వేలాది మంది వైకాపా కార్యకర్తలకు పట్టాలు ఇచ్చినట్లు తేలింది. చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు నియోజకవర్గాల్లో పరిశీలిస్తే అక్రమంగా పట్టాలు పొందినట్లు సమాచారం. అధికంగా చిత్తూరు నగరంలో పట్టాల పంపిణీలో భారీగా అవకతవకలు జరిగినట్లు ఆరోపణలున్నాయి. అయితే కూటమి ప్రభుత్వం రెవెన్యూ అధికారులతో అక్రమాలు నిగ్గు తేల్చారు. అనర్హులు, ఖాళీ ప్లాట్లను గుర్తించి.. నివేదికలను ఉన్నతాధికారులకు సమర్పించారు.

మండలం	పట్టాలు	అనర్హత	ఖాళీ ప్లాట్లు
చిత్తూరు నగరం	2471	63	1100
చిత్తూరు రూరల్	186	11	86
గుడిపాల	394	12	125
జీడీనెల్లూరు	1255	12	435
ఐరాల	624	11	234
పెనుమూరు	264	2	55
పూతలపట్టు	429	30	178
ఎస్ఆర్‌పురం	115	1	45
తవణంపల్లె	560	0	220
వెదురుకుప్పం	472	2	220
యాదమరి	498	32	240

రెండు దఫాలుగా ప్రభుత్వం సర్వే

మూడు నియోజకవర్గాల్లో ఇచ్చిన పట్టాల్లో దాదాపు 25 శాతం మంది అనర్హుల పరమైనట్లు వైకాపా పాలనలోనే ఆరోపణలు వచ్చాయి. కార్యకర్తలు కొందరు రెండు-మూడు పట్టాలు కూడా తీసుకున్నారు. మరికొందరు పేదల నుంచి కారుచౌకగా కొని భవంతులు కట్టుకున్నారు. ఇలాంటి అక్రమాలను వెలికితీయాలనే ఉద్దేశంతో రెండు దఫాలుగా ప్రభుత్వం సర్వే చేపట్టింది. ● పలు కాలనీల్లో ఖాళీ స్థలాలే అధికంగా ఉన్నట్లు అధికారులు గుర్తించారు. పట్టాలు తీసుకున్న అత్యధికులకు తమ స్థలాలు ఎక్కడున్నాయో తెలియదు. దూర ప్రాంతాల్లో ఇవ్వడంతో చాలా మంది అటు వైపే వెళ్లడం లేదు. స్థలం ఇచ్చి ఇంకా ఇళ్ల నిర్మాణాలు చేపట్టని స్థలాల రద్దుకు ఉపక్రమించనున్నారు. రద్దు చేసే అధికారాన్ని కలెక్టర్లకు అప్పగించారు. మొత్తం లేఅవుట్‌ను వారు రద్దు చేయొచ్చు. అర్హులకు మరోచోట స్థలాలు (పట్టణాల్లో 2, గ్రామాల్లో 3 సెంట్ల చొప్పున) కేటాయించే వెసులుబాటు కల్పించింది. రెవెన్యూ అధికారులు లేఅవుట్లలో ఖాళీ స్థలాల లబ్ధిదారులకు తొలుతగా నోటీసులు జారీ.. స్పందించకపోతే రద్దుకు ఉపక్రమించాల్సి ఉంది. ఈ దిశగా అధికారులు దృష్టి సారించగా.. జాప్యం వహిస్తుండటం విమర్శలకు తావిస్తోంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM) చిత్తూరు నగరం: 80085 74598 నగరి: 9866112017 గంగాధరనెల్లూరు: 80085 74605 పూతలపట్టు: 9505557466

తవణంపల్లె, న్యూస్‌టుడే: సమస్య: టి.పుత్తూరు హరిజనవాడలో కొన్ని రహదారులు అధ్వానంగా ఉన్నాయి. అధ్వానంగా ఉన్న రహదారుల్లో సీసీ రహదారులు వేయాలి. **- స్థానికులు**

సమాధానం: పంచాయతీ పరిధిలోని అధికారులతో మాట్లాడి సీసీ రహదారులు వేసేలా చర్యలు తీసుకుంటాం. **- హరిప్రసాద్‌రెడ్డి, ఎంపీడీవో**

చిత్తూరు నగరం, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక వివేకానంద కాలనీలోని డ్రైనేజీ కాలువలో చెత్త, వ్యర్థాలు పేరుకుపోయాయి. **- స్థానికులు**

సమాధానం: కాలువల్లో పూడికతీత పనులు చేపడతాం. **-లోకేష్, నగరపాలక ఆరోగ్యాధికారి**

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: సమస్య: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సమీపంలో వ్యర్థాలు పేరుకుపోవడంతో పాదచారులు ఇబ్బంది పడుతున్నారు. **- సురేష్, స్థానికుడు**

సమాధానం: పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులతో వ్యర్థాలను తొలగింపజేస్తాం. **-శివయ్య, పంచాయతీ కార్యదర్శి**

రహదారి పక్కన వ్యర్థాల చదును

పెనుమూరు, న్యూస్‌టుడే: పెనుమూరు- పాకాల మార్గంలో రహదారి పక్కన తరలించిన వ్యర్థాలను చదును చేశారు. ఈనెల 21న 'ఇలా పడేస్తే ప్రమాదాలు జరగవా' అన్న శీర్షికన ఈనాడులో వార్త ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ అధికారులు వ్యర్థాలను చదును చేయించారు.

గుంతల రోడ్డు.. నరక ప్రయాణం

ఐరాల-పాటూరు ప్రధాన రహదారి నుంచి నాగంవాండ్లపల్లె వెళ్లే ప్రధాన రహదారిపై పూర్తిగా గుంతలు పడ్డాయి. కొన్ని సంవత్సరాలుగా ఈ రోడ్డుపై ప్రజల ప్రయాణం నరకంగా మారింది. ఇటీవల రోడ్డు నిర్మాణానికి కలెక్టర్ నిధులు మంజూరు చేసినట్లు సమాచారం. కానీ ఇప్పటి వరకు ఎలాంటి పనులు ప్రారంభం కాలేదు. ముఖ్యంగా రాత్రుల్లో ద్విచక్ర వాహనదారులకు ప్రమాదాలు జరిగి గాయాలపాలవుతున్నారు. **- న్యూస్‌టుడే, ఐరాల**

బాబోయ్ శునకాలు.. పీకేస్తున్నాయ్ కాలు

గంగాధరనెల్లూరు బస్టాపులో కుక్కలు మందలుగా సంచరిస్తున్నాయి. మాంసపు దుకాణాల్లోని వ్యర్థాలను తిని అలవాటు అయిన కుక్కలు పదుల సంఖ్యలో వచ్చి ఇక్కడే తిరుగుతున్నాయి. సాయంత్రం, రాత్రి వేళల్లో ఒంటరిగా వెళ్లే పిల్లలు, వృద్ధులను, మహిళలను కరిచి గాయపరుస్తున్నాయి. ద్విచక్ర వాహనదారులను ప్రమాదాలకు గురిచేస్తున్నాయి. సంబంధిత అధికారులు స్పందించి.. కుక్కల బెడద తగ్గించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, గంగాధరనెల్లూరు**

ఆదమరిచారో.. ఆసుపత్రి పాలే

చిత్రంలో గ్రామీణ దారిలా కనిపిస్తున్నదని పచ్చికాపల్లాన్ని మండల కేంద్రమైన వెదురుకుప్పాన్ని కలిపే ప్రధాన రహదారి. ఈ దారిపైనే నిత్యం తిరుపతి నుంచి చిత్తూరుకు పదుల సంఖ్యలో ఆర్టీసీ బస్సు సర్వీసులు నడుస్తుంటాయి. వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. అసలే ఇరుకు దారి కావడం, సర్వీసు దారి వాగులా మారి కంకర తేలి వాహనదారులను బెంబేలెత్తిస్తోంది. కొత్త వాహనదారులు ఏమరుపాటుగా సర్వీసు దారిపైకి వెళ్లి కింద పడుతున్నారు. **- న్యూస్‌టుడే, వెదురుకుప్పం**

అంతటా చెత్తకుప్పలే.. తొలగించే వారేరీ?

వీకేఆర్‌పురం పంచాయతీలోని మీరాసాహెబ్ పాళెంలో పారిశుద్ధ్య చర్యలు పూర్తిగా కరవయ్యాయి. గ్రామంలో ఎటు చూసినా చెత్త కుప్పలు, చెత్తతో నిండిన కుండీలు కనిపిస్తున్నాయి. సుమారు రెండు నెలలుగా ఈ గ్రామం వైపు పారిశుద్ధ్య చర్యలు చేపట్టే వారు రాలేదని గ్రామస్థులు వాపోతున్నారు. కాలువల్లో పూడిక తీత పనులు అస్సలు చేపట్టడంలేదని, దోమల బెడద తీవ్రంగా మారిందని, సీజనల్ వ్యాధులు వ్యాపించే పరిస్థితి నెలకొందని ఫిర్యాదు చేస్తున్నారు. **-న్యూస్‌టుడే, నగరి**

నియంత్రికల చోరీల నియంత్రణకు చర్యలు

పుత్తూరు, న్యూస్‌టుడే: పుత్తూరు విద్యుత్తు సబ్ డివిజన్‌లో విద్యుత్తు నియంత్రికలు చోరీల నియంత్రణకు చర్యలు చేపడుతున్నట్లు విద్యుత్తుశాఖ ఈఈ దేవ ఆశీర్వాదం పేర్కొన్నారు. పుత్తూరు విద్యుత్తు ఈఈ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల పుత్తూరు పరిధిలో విద్యుత్తు నియంత్రికల చోరీ జరుగుతున్న నేపథ్యంలో పోలీసులతో కలిసి తమ సిబ్బంది గస్తీ చేపడుతున్నట్లు వివరించారు. ప్రతిరోజూ రాత్రి సమయాల్లో పోలీసు శాఖ సిబ్బందితో సమన్వయం చేసుకుని గస్తీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. గ్రామాల్లో కొత్త వ్యక్తులు సంచరిస్తే రైతులు తమకు సమాచారం ఇచ్చి సహకరించాలని కోరారు.

గస్తీ నిర్వహిస్తున్న పోలీసు, విద్యుత్తు సిబ్బంది

రేపు జీడీనెల్లూరు మండల సమావేశం

గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే: మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అనిత అధ్యక్షతన శనివారం స్థానిక మండల పరిషత్ సమావేశ మందిరంలో ఉదయం పది గంటలకు ప్రారంభం కానున్నట్లు ఎంపీడీవో మనోహర్‌గౌడ్ తెలిపారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

పాలసముద్రం, న్యూస్‌టుడే: ఆముదాల పంచాయతీ గ్రామ సమీపంలో చెన్నై నుంచి బెంగళూరుకు వెళ్లే మార్గంలో గురువారం ఐవోసీఎల్ మాక్‌డ్రిల్ నిర్వహించింది. ఆయిల్ కార్పొరేషన్‌కు చెందిన పైపులైను లీకై బ్లాస్ట్ అయితే ఆ ప్రమాదాన్ని గుర్తించడం, నివారణ చర్యలు చేపట్టడం తదితర అంశాలను ప్రయోగాత్మకంగా వివరించారు. కార్యక్రమంలో నగరి ఆర్డీవో అనుపమ, తహసీల్దారు గుర్రప్ప, ఎస్ఆర్‌పురం ఎస్సై సుమన్ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ఠ

చిత్తూరు(సంతపేట): చిత్తూరు నగరం సంతపేటలో పురాతనమైన ఆర్యవైశ్య భజన మందిరాన్ని జీర్ణోద్ధరణ తర్వాత పునఃప్రారంభించారు. గురువారం శ్రీగణపతి, శ్రీసీతారామ కల్యాణ ఆంజనేయ స్వామి, శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి, నవగ్రహ దేవతల విగ్రహాల్ని ప్రతిష్ఠించి విశేషంగా పూజలు, పూర్ణాహుతులు, అభిషేకాలు నిర్వహించారు. ఉత్సవర్లను పురవీధుల్లో ఊరేగించారు. కమిటీ నాయకులు ద్వారకనాథ్, గోపీ, శరవణ, మునికుమార్, సాయిచరణ్, రెడ్డికుమార్, అరుణ్‌కుమార్, అమర్‌నాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయ మహాకుంభాభిషేకం

పెనుమూరు, న్యూస్‌టుడే: కె.ఎల్లంపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ మహా కుంభాభిషేకం గురువారం వేడుకగా జరిగింది. కలశాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఆలయ శిఖర గోపురంపై అభిషేకించారు. స్వామివారి మూలవిరాట్టు, వినాయకుడు, గరుత్మంతుడి విగ్రహాలకు అభిషేకం నిర్వహించారు. పవిత్ర జలాలను ఉత్సవాలకు వచ్చిన భక్తులపై చల్లి సంప్రోక్షణ చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి అలంకరించిన తరువాత భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. చుడా ఛైర్‌పర్సన్ కఠారి హేమలత, ఉత్సవాల నిర్వాహకులు పాల్గొన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి

ఐరావతంపై స్కందుడి విహారం

పుత్తూరు, న్యూస్‌టుడే: శ్రీవల్లీదేవసేన సమేత శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి గురువారం రాత్రి ఐరావతంపై పురవీధుల్లో ఊరేగుతూ భక్తులను కనువిందు చేశారు. పట్టణంలోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఉదయం స్వామికి అభిషేకం, అర్చన నిర్వహించి స్వామి, అమ్మవార్లను ఆలయ ప్రదక్షిణ చేశారు. రాత్రి స్వామి వారు ఐరావతం వాహనంపై ఊరేగుతూ పురవీధుల్లో కర్పూర నీరాజనాలు అందుకున్నారు. వంశపారంపర్య ధర్మకర్త సుందరం, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ఉపాధి పనులు వేగవంతం

పూతలపట్టు, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకం పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. మండలంలో 162 పనులను 562 మంది కూలీలు చేపడుతున్నారు. వారంలో పూర్తైన పనులకు మస్టర్ సిద్ధం చేసి అప్‌లోడ్ చేస్తున్నారు. ఓ వైపు ఎండలు తీవ్రంగా ఉన్నా కూలీలు ఉదయం పనులకు వెళ్తున్నారు. కొన్ని చోట్ల మధ్యాహ్నం, మరికొన్ని చోట్ల ఉదయం 11గంటల వరకు చేస్తున్నారు. చెరువుల సప్లయ్ ఛానల్, ఫిష్ పాండ్స్, గృహ నిర్మాణాల తదితర పనులను కూలీలు ద్వారా జరుగుతున్నాయి.

● గతంలో పనులు మందకొడిగా జరిగి జిల్లాలోనే మండలం చివరి స్థానంలో ఉండేది. ఇటీవల ఉన్నతాధికారులు మండలంలో పలు పనులను పరిశీలించి కూలీల సంఖ్య పెంచాలని సిబ్బందిని ఆదేశించడంతో కూలీల సంఖ్య పెరిగింది. దీంతో పనుల్లో వేగం పెరిగింది. వేసవిలో చెరువులకు నీరు వెళ్లే కాలువలను లోతు చేయడం, ముళ్లకంపలను తొలగించే పనులు జరుగుతున్నాయి.

బిల్లుల అప్‌లోడ్ సమస్య : ఒక పంచాయతీలో చేపడుతున్న వాటిల్లో 20 పనుల్లో వేగవంతంగా ఉంటేనే బిల్లుల అప్‌లోడ్‌కు అవకాశం ఉంటుంది. పురోగతి నెమ్మదిగా ఉంటే బిల్లుల అప్‌లోడ్ సమస్య ఉత్పన్నమవుతోందని కూలీలు వాపోతున్నారు. దీంతో కొత్త పనులు అక్కడ చేపట్టడానికి కూలీలు విముఖత చూపుతున్నారు. సమస్యను జిల్లా అధికారులు, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని ఉపాధి కూలీలు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఎండే చెరువులు.. నేడు నిండే

కృష్ణాజలాలతో నిండుకుండలా బైరెడ్డిపల్లె పెద్దచెరువు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలోని పడమటి మండలాల్లో వేసవి వస్తే తాగడానికే చుక్కనీరు కరవయ్యేది. పంటల సాగుకు రైతులు బోరుబావుల తవ్వకంతో పాతాళగంగ కోసం భగీరథ యత్నం సాగించేవారు. నేడు అలాంటి దుర్భర పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి.. పట్టుదలతో హంద్రీ-నీవా కాలువ లైనింగ్ పనులు శరవేగంగా పూర్తి చేసి కృష్ణా జలాలను తీసుకురావడంతో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. జనవరి.. ఫిబ్రవరి కల్లా చుక్కనీరు లేకుండా ఎండిపోయే చెరువులు నేడు నిండుకుండల్లా మారాయి. భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో బావులు, బోర్లలో పుష్కలంగా నీళ్లు లభిస్తున్నాయి. సాగునీటి కొరత లేకపోవడంతో రబీ సీజనులో రెట్టింపు విస్తీర్ణంలో వరి సాగైంది. పలమనేరు నియోజకవర్గంలో రబీలో వరి పంట నామమాత్రంగానే సాగయ్యేది. సాధారణ సాగుకు కూడా నోచుకునేది కాదు. ఈ ఏడాది రబీ సీజనులో వరి సాగు రెట్టింపు కావడం విశేషం. రెండేళ్లుగా వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరతతో వరి సాగు విస్తీర్ణం తగ్గింది. ప్రస్తుతం చెరువుల్లో నీరు ఉండటంతో రైతులు వేలాది ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాలకు పైగా సాగైందని అధికారులు చెబుతున్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలి

నిరసన తెలుపుతున్న సీపీఐ నాయకులు, అంగన్‌వాడీ కార్యకర్తలు

చిత్తూరు గ్రామీణ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం మొండి వైఖరి విడిచి, న్యాయం చేయాలని సీపీఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్ అన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో ఎదుట సీపీఐ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులు గురువారం మోకాళ్లపై నిల్చొని నిరసన చేపట్టారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల సంఘం జిల్లా నాయకులు సుజని, ప్రభావతి, బుజ్జి, సీపీఎం జిల్లా కార్యదర్శి వాడ గంగరాజు, ఏఐటీయూసీ నాయకుల మణి, బాలాజీ రావు పాల్గొన్నారు.

● **నగరి, న్యూస్‌టుడే:** ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ, సీఐటీయూ నాయకుల ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు ఒంటికాలిపై నిలబడి నమస్కారం చేస్తూ నిరసన చేపట్టారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టి.కోదండయ్య, సీఐటీయూ నాయకులు ధనకోటి, కస్తూరి, ఉమామహేశ్వరి, విజయ, బుజ్జి పాల్గొన్నారు.

● **గంగాధరనెల్లూరు, న్యూస్‌టుడే:** స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు అంగన్‌వాడీ నేత గోవిందమ్మ నేతృత్వంలో గౌరవాధ్యక్షుడు గంగరాజు సమక్షంలో జిల్లా అంగన్‌వాడీ సంఘ నేత విజయ సీఐటీయూలో చేరారు.

RAMANI SCREEN
62, Patnam village & Post
Thavanamepalli Mondal,
Chittoor-517131
REQUIRES
ELECTRICAL-3 NOS.
(B or C License Holder's)
FITTER - 3 NOS
Working Location
M/S. BALMER LAWRIE & CO. LTD..
62, Patnam village & Post
Thavanmpalli Mandal
Chittoor- 517131
MOB NO: 9966556878
8639778624

విద్యావంతులు.. చిరు వ్యాపారవేత్తలు

✻ నైపుణ్యంతో జీవనోపాధి పొందుతున్న యువత

వెదురుకుప్పం, న్యూస్‌టుడే: పుట్టింది రైతు కుటుంబాల్లోనే అయినా ఉన్నతవిద్య అభ్యసించారు. కానీ ఉద్యోగాల వేటలో నిరాశ మిగిలింది. తల్లిదండ్రులకు భారం కాకూడదని సొంతంగా చిరు వ్యాపారాలలో రాణిస్తున్నారు. కుటుంబ పోషణలో తమవంతు బాధ్యతను నెరవేర్చుతూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారీ యువకులు.

నిత్యావసరాల దుకాణంతో..

సీఆర్‌కండ్రిగ(పెద్ద చవటగుంట)కు చెందిన నడిపిరెడ్డి కుమారుడు రవిబాబు డిగ్రీ చేశాడు. ఉద్యోగాలు లభించే పరిస్థితి లేదని తండ్రి సహకారంతో వ్యాపారం ప్రారంభించాడు. వ్యవసాయ ఉత్పత్తులను సేకరించి టోకుగా విక్రయించేవాడు. వ్యాపారంలో ఒడుదొడుకులను అధిగమిస్తూ పలువురికి పని కల్పిస్తున్నాడు. వెదురుకుప్పం కూడలిలో కిరాణా కొట్టును నిర్వహించడంతోపాటే భార్యకు బ్యూటీపార్లర్ ఏర్పాటు చేయించాడు. కొందరు కూలీలకు పని కల్పిస్తూ ఆసరాగా నిలుస్తున్నాడు.

జిరాక్సు సెంటరు నిర్వహిస్తూ..

దేవళంపేటకు చెందిన ఆంజనేయులు రెడ్డి కుమారుడు రాజాజీ ఎంబీఏ చదివాడు. ఉద్యోగాన్వేషణలో ఫలితం లేకపోవడం, తల్లి మరణించడంతో తండ్రికి చేదోడువాదోడుగా ఉండాలని దేవళంపేటలోనే జిరాక్సు సెంటరు ప్రారంభించాడు. దుకాణం సజావుగానే సాగుతున్నప్పటికీ ఏదో తీరని లోటు వేధిస్తుండడంతో ఆలోచనలో పడ్డాడు. పలువుర్ని సంప్రదించి గ్రామీణ ప్రాంత ప్రజలకు కొద్దిపాటి రుసుంతోనైనా సేవ చేయవచ్చనే తలంపుతో దేవళంపేటలో ఆన్‌లైన్ సేవా కేంద్రాన్ని ప్రారంభించాడు.

ఫొటో స్టూడియో నడుపుతూ..

చవటగుంటలోని పంచాయతీలో ఫొటో స్టూడియో నిర్వహిస్తున్న యువకుడు రాజా నగరి నియోజకవర్గంలోని నింద్ర కాలనీకి చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు. తండ్రి కూలీపనులు చేస్తే వచ్చే ఆదాయంతో ఇంటర్ పూర్తి చేశాడు. రాజా కూలీ పనులకు వెళుతూ, ఖాళీ సమయాల్లో ఫొటోలు తీయడం నేర్చుకున్నాడు. ఈ క్రమంలో ఫొటోగ్రఫీని జీవనోపాధిగా మార్చుకోవాలని అత్తగారింటి వద్ద చవటగుంట కూడలిలో స్టూడియో ఏర్పాటు చేసుకున్నాడు.

దర్జీగా.. దర్జాగా..

బ్రాహ్మణపల్లె పంచాయతీ కమ్మకండ్రిగకు చెందిన సుబ్రహ్మణ్యం కుమారుడు సుధాకర్ డిగ్రీ పూర్తి చేశాడు. ఉద్యోగాన్వేషణలో ఫలితం లేకపోవడంతో కుట్టు పని నేర్చుకున్నాడు. అనుభవం గడించి మహిళల వస్త్రాలు కుట్టే దర్జీగా పేరు పొందాడు. సుధాకర్ తన భార్యకు సైతం కుట్టు పని నేర్పించాడు. ప్రస్తుతం చవటగుంటలో భార్యాభర్తలు ఇద్దరూ దుకాణం ఏర్పాటు చేసి ఆధునిక మోడళ్లతో దుస్తులు కుడుతూ పేరుతో పాటు ఆదాయం గడిస్తున్నారు.

గాయపడిన వృద్ధుడి మృతి

పూతలపట్టు, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో గాయపడిన వృద్ధుడు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మండలంలోని బిడారమిట్టకు చెందిన **చెంగయ్య**(75) బుధవారం రాత్రి పూతలపట్టు సమీపంలో ఓ కల్యాణ మండపం వద్ద రోడ్డు దాటుతుండగా బొలెరో వాహనం ఢీకొని తీవ్రంగా గాయపడ్డాడు. తిరుపతి రుయా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిని ఏమార్చి చరవాణి చోరీ

పుత్తూరు, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనంపై వచ్చిన ఇద్దరు యువకులు సెల్‌ఫోన్ లాక్కెళ్లిన సంఘటన పుత్తూరు పట్టణ పరిధిలో బుధవారం జరిగింది. రాచపాళెం గ్రామానికి చెందిన వేణు పట్టణంలో పని పూర్తి చేసుకుని ద్విచక్రవాహనంపై ఇంటికి వెళ్తుండగా ఇద్దరు యువకులు వెనుక ద్విచక్ర వాహనంపై వచ్చి మీ వాహనం బోల్ట్ పడిపోయిందని చెప్పారు. దీంతో అతను వాహనం నిలిపి చూస్తుండగా అతని జేబులోని సెల్‌ఫోన్ చోరీ చేసి పరారయ్యారు. ఈ మేరకు బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పంటలపై ఏనుగుల దాడులు

యాదమరి, న్యూస్‌టుడే: మండలంలో కరి దాడులు కొనసాగుతున్నాయి. నుంజర్ల ప్రాజెక్టు పరిసర ప్రాంతాల్లోని అటవీ ప్రాంతంలో తిష్ఠ వేసిన ఏనుగులు బుధవారం రాత్రి గాంధీపురం, మార్లబండ గ్రామాల వద్ద వరి పంట, అరటి తోటల్లోకి ప్రవేశించి ధ్వంసం చేశాయి. ఓంకార్, భరత్‌లకు చెందిన వరి మడులను తొక్కేశాయి. గురువారం కొటాలం అటవీ ప్రాంతంలో మూడు ఏనుగులున్నట్లు అటవీశాఖ సిబ్బంది గుర్తించారు. వాటిని అడవిలోకే మళ్లించేందుకు ట్రాకర్ల సాయంతో బాణసంచా పేల్చారు. పరిసర ప్రాంతాల్లోని రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాత్రి సమయంలో పొలాల వద్దకు వెళ్లరాదని హెచ్చరించారు.

Bank of India Relationship beyond banking
బ్యాంక్ ఆఫ్ ఇండియా, విజయవాడ జోన్, కార్పొరేట్ సర్వీసెస్ డిపార్ట్‌మెంట్, #31-23-1a, పి.వి.ఆర్. కాంప్లెక్స్, 1వ అంతస్తు, BSNL భవన్ ప్రక్కన, చుట్టుగుంట, విజయవాడ, ఎ.పి.-520004, ఫోన్: 0866-2467762. e-mail: Vijayawada.csd@bankofindia.bank.in
చిత్తూరు బ్రాంచి కొరకు ప్రత్యామ్నాయ ఆవరణ కావలెను
బ్యాంక్ ఆఫ్ ఇండియా లీజు ప్రాతిపదికన ప్రత్యామ్నాయ ప్రాంగణం కోసం ఆఫర్లను ఆహ్వానిస్తున్నది. వివరణాత్మక నోటిఫికేషన్ మా వెబ్‌సైట్ www.bankofindia.bank.in లో అందుబాటులో ఉన్నది. అప్లికేషన్స్ సమర్పించడానికి చివరితేదీ 06.03.2026. ఏదైనా సవరణ / అనుబంధం / నోటిఫికేషన్ ఉంటే, అవి వెబ్‌సైట్‌లో మాత్రమే ప్రచురించబడతాయి.
సం/- జోనల్ మేనేజర్, విజయవాడ జోన్

పలమనేరు
•పలమనేరు • కుప్పం

హనుమంత వాహనంపై ఊరేగింపు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: కడపనత్తంలో వెలసిన శ్రీనలగుండ్రాయస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం హనుమంత వాహనంపై స్వామి వారి ఊరేగింపు వేడుకగా జరిగింది. అర్చకుడు రామకృష్ణమాచార్యులు స్వామివారికి సుప్రభాత సేవ, పంచామృతాభిషేకం, పుష్పాలంకరణతో అర్చనలు, పూజలు జరిపారు. మంగళవాయిద్యాలతో స్వామివారిని గ్రామవీధుల్లో ఊరేగించారు. ఉభయదారులుగా శేషగిరిరావు కుటుంబీకులు వ్యవహరించారు.

సూర్యప్రభ వాహనంపై వేంకటేశ్వరస్వామి

కల్లూరు (మంగళంపేట), న్యూస్‌టుడే: మంగళంపేటలో వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీప్రసన్న వెంకటేశ్వరస్వామి ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం స్వామివారు సూర్యప్రభ వాహనం, సాయంత్రం చంద్రప్రభ వాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. మంగళంపేటకు చెందిన కరణం కుటుంబ సభ్యులు, పగడాలవారిపల్లె గ్రామస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు.

ప్రణాళికాబద్ధంగా చదివితే విజయమే

గురువుల ఆశీర్వాదం తీసుకుంటున్న విద్యార్థినులు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదివితే విజయం తప్పక వరిస్తుందని ఎంఈవో సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. బైరెడ్డిపల్లె బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉమ్మడిగా ఓం చిత్రం ఏర్పాటు చేసి సరస్వతీపూజ నిర్వహించారు. పదో తరగతి విద్యార్థినులు గురువుల నుంచి ఆశీర్వాదం అందుకున్నారు. విద్యార్థులు పట్టుదల, ఏకాగ్రతతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చన్నారు. తీర్థం, లక్కనపల్లె జడ్పీ ఉన్నత పాఠశాలల్లోనూ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. తీర్థం జడ్పీ ఉన్నత పాఠశాలలో విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు రాజప్ప, యువ భారత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రిని వితరణ చేశారు. ప్రధానోపాధ్యాయులు దేశమ్మ, లక్ష్మీపతి, ఉపాధ్యాయులు, సీఆర్పీలు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వినియోగిస్తే.. ప్రయోజనమేగా..?

● డంపింగ్ యార్డులా మారుతున్న భవనాలు
● పట్టించుకోని అధికారులు

శిథిలావస్థకు చేరిన పోలీసు క్వార్టర్స్

పలమనేరు, న్యూస్‌టుడే: పట్టణంలోని పోలీసు క్వార్టర్స్ శిథిలావస్థకు చేరుకుంది. ప్రభుత్వం ఇందులో అన్ని వసతులు కల్పించి 22 మంది పోలీసుల సౌకర్యార్థం 2000 సంవత్సరంలో పోలీసులకు గృహ సముదాయాన్ని నిర్మించింది. అయితే అప్పట్లో నాణ్యతా ప్రమాణాలను పాటించకపోవడంతో గృహాలు వర్షాలకు ఉరుస్తూ వేగంగా శిథిలావస్థకు చేరుకున్నాయి. తర్వాత భవనాలకు మరమ్మతు చేయకపోవడంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. ప్రస్తుతం అందులోని కిటికీలు, తలుపులు చెదలు పట్టి పూర్తిగా పాడయ్యాయి.

ఆవరణలో పేరుకుపోతున్న వ్యర్థాలు

పోలీసు క్వార్టర్స్‌లోని ఖాళీ స్థలంలో పట్టణంలోని చెత్తను పారిశుద్ధ్య కార్మికులు డంప్ చేస్తున్నారు. దీంతో భవన సముదాయం కంపోస్టు యార్డుగా దర్శనమిస్తోంది. అద్దెకు ఇళ్లు లభించడం కష్టంగా ఉన్న ఈ రోజుల్లో ఈ సముదాయాన్ని మరమ్మతులు చేసి పోలీసులకు అందుబాటులోకి తెస్తే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

విద్యుత్తు శాఖలో కూడా..

పట్టణంలోని విద్యుత్తు సబ్ డివిజన్ కార్యాలయం వద్ద సిబ్బంది కోసం నిర్మించిన గృహ సముదాయం కూడా నిరుపయోగంగా మారింది. అప్పట్లో ఈ భవనాలను రాతి కట్టడంతో నిర్మించారు. పైకప్పులు కొంత దెబ్బతిన్నా గోడలు మాత్రం చెక్కు చెదరలేదు. అధికారులు పట్టించుకోకపోవడంతో ముళ్లకంపలు, చెత్తాచెదారం పేరుకుపోయి పాములకు ఆవాసంగా మారింది. వీటిని మరమ్మతు చేస్తే సిబ్బందికే కాకుండా విద్యుత్తు కార్యాలయానికి కూడా ఉపయోగపడే అవకాశం ఉంది.

ప్రభుత్వ ఆసుపత్రి సముదాయం..

పలమనేరులోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో కూడా గృహ సముదాయం నిరుపయోగంగా ఉంది. ఇక్కడ కూడా భవనాలు పాతవి కావడంతో ఎవరూ ఇందులో ఉండటానికి ఇష్టపడటం లేదు. అధికారులు దీన్ని మరమ్మతులు చేయడమో.. లేక ఆ స్థానంలో కొత్తవాటిని నిర్మించడమో చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
పలమనేరు: 80085 74580
కుప్పం పట్టణం: 80085 73490
పుంగనూరు: 80085 74622

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సమస్య: పట్టణంలోని ప్యాలెస్ రోడ్డు ఎక్స్‌టెన్షన్ వీధిలో మురుగు కాలువల్లో వ్యర్థాలు పేరుకుపోయాయి. - సురేష్, కుప్పం

సమాధానం: వ్యర్థాలను తొలగించేలా సిబ్బందిని ఆదేశిస్తాం. - శ్రీనివాసరావు, కమిషనర్

డీలర్లు సమయపాలన పాటించాలి

పెద్దపంజాణి, న్యూస్‌టుడే: రేషన్ దుకాణ డీలర్లు సమయపాలన పాటించి విధిగా సరకులు అందించాలని పెద్దపంజాణి తహసీల్దార్ రామ్మూర్తి అన్నారు. గురువారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డీలర్ల సమావేశం నిర్వహించారు. నడవలేని వృద్ధులు, దివ్యాంగులకు ఇళ్ల వద్దనే నిత్యావసర వస్తువులు అందజేయాలని ఆదేశించారు. స్టాక్ పాయింట్ నుంచి సరైన తూకంతో సరకులు తీసుకోవాల్సిన బాధ్యత డీలర్లపై ఉందని, ఎక్కడా ఆరోపణలు లేకుండా సరకులు పంపిణీ చేయాలన్నారు. సమావేశంలో ఉప తహసీల్దార్ రమేష్‌బాబు, ఆర్ఐ రాకేష్, డీలర్లు పాల్గొన్నారు.

అధ్వానంగా దర్శనమిస్తున్న పాగురుపల్లె-కర్ణాటక దారి

అధ్వాన దారులు.. తప్పని తిప్పలు

కుప్పం పట్టణం, గుడుపల్లె, న్యూస్‌టుడే: గుడుపల్లె మండలం పాగురుపల్లె ప్రాంతంలో ఏపీఐఐసీ ఆధ్వర్యంలో పరిశ్రమల స్థాపనకు అభివృద్ధి పనులు చకచకా జరుగుతున్నాయి. విశాలమైన రోడ్లు.. వీధిదీపాలు.. పరిశ్రమల నిర్మాణ పనులకు అవసరమైన పనులతో బిజీబిజీగా మారింది. అయితే కర్ణాటక సరిహద్దు నుంచి ప్రారంభమయ్యే రోడ్డు ఇరుకుగా కంకర తేలి, గోతులతో ఉండటంతో ఆ ప్రాంతం నుంచి ఇటు వచ్చేందుకు ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. అడుగుదూరంలో ఎన్ని మార్పులొచ్చినా ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అలాగే కుప్పం ద్రవిడ వర్సిటీ పాగురుపల్లె నుంచి కేజీఎఫ్ రహదారికి అనుసంధానం ఉన్న ఐదు కి.మీ. మేర రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. పరిశ్రమలు ఏర్పాటైతే ఇక్కడి ప్రాంతంతో పాటు కర్ణాటక ప్రజలు సైతం ఉపాధి కోసం ఆంధ్రాకు రావాల్సిందే. అప్పుడు ఈ అధ్వానంగా ఉన్న రోడ్లతో ఇబ్బందులు పడక తప్పదంటూ ప్రజలు వాపోతున్నారు.

బైరెడ్డిపల్లె ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేస్తున్న అంగన్‌వాడీలు

కల్లూరు: చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన వ్యక్తం చేస్తూ..

కుప్పంలో...

డిమాండ్లు పరిష్కరించకుంటే ఆందోళన ఉద్ధృతం

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తల న్యాయపరమైన డిమాండ్ల సాధన పట్ల ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామని అంగన్‌వాడీ యూనియన్ నాయకురాలు వెంకటరత్న పేర్కొన్నారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం వద్ద అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న నిరసన దీక్ష గురువారం నాలుగో రోజుకు చేరింది. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు సరోజమ్మ, శకుంతల, అనిత, శ్యామల పాల్గొన్నారు. కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: సీఐటీయూ ఆధ్వర్యంలో అంగన్‌వాడీ కార్యకర్తలు స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం ఎదుట బైఠాయించి నిరసన తెలిపారు.

సస్యరక్షణ చర్యలపై శిక్షణ

రైతులకు శిక్షణ ఇస్తున్న శాస్త్రవేత్త శ్రీనివాస్‌రెడ్డి

శాంతిపురం, న్యూస్‌టుడే: అరటి, బొప్పాయి పంటల్లో సస్యరక్షణ చర్యలపై శాస్త్రవేత్త డా. శ్రీనివాస్‌రెడ్డి ఉద్యానశాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కుప్పం ప్రాంతంలో అరటిలో ఎక్కువగా పనామా తెగులు, సిగటోక ఆకుమచ్చ తెగులు ఆశిస్తోందన్నారు. పనామా తెగులులో ముందుగా ఆకులు పసుపు రంగులోకి మారి, కాండం నిలువుగా చీలడం, కాండం లోపల కుళ్లడం కనిపిస్తుందన్నారు. నివారణకు టిష్యూ కల్చర్ మొక్కలను నాటాలని, జీవన ఎరువులైన ట్రైకోడెర్మా, సుడోమోన్స్ జెల్‌ను 100 మి.లీలు 200 లీటర్ల నీటిలో కలిపి ఎకరానికి డ్రిప్ చేయాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, జిల్లా ఉద్యానశాఖ అధికారి రామాంజనేయులు, సహాయ సంచాలకులు పల్లవి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన బస్సు.. కుప్పం పట్టణం: గుడుపల్లె మండలం మల్దేపల్లె వద్ద గురువారం ఉదయం ఆర్టీసీ బస్సు మరమ్మతు కారణంగా నిలిచిపోయింది. దీంతో విద్యార్థులు నానా అవస్థలు పడ్డారు. ఈ క్రమంలో ఇంటర్మీడియట్ విద్యార్థులు పరీక్ష కోసం ఇతర వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది. ఈ విషయమై ఆర్టీసీ డిపో మేనేజర్ టీకే స్వామిని వివరణ కోరగా.. సమస్యను వెంటనే పరిష్కరించినట్లు తెలిపారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు.. కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ ఫలాలు అందించడమే తెదేపా ధ్యేయమని తెదేపా మండల అధ్యక్షుడు రాజగోపాల్ అన్నారు. మండల పరిధి ఉర్లఓబనపల్లె, గోనుగూరు గ్రామాల్లో కుటుంబ సాధికార సారథుల సమావేశాన్ని నిర్వహించారు. సింగిల్ విండో ఛైర్మన్ కృష్ణమూర్తి, నాయకులు శ్రీనివాసులు, శరవణ, మునెప్ప పాల్గొన్నారు.

మత్తు వద్దు.. ఆరోగ్యమే ముద్దు

కుప్పం గ్రామీణ, న్యూస్‌టుడే: చదువుకోవాల్సిన వయసులో యువత డ్రగ్స్‌కు బానిస కావడం వల్ల ఆరోగ్యంతో పాటు జీవితాలు నాశనమవుతున్నాయని కుప్పం ఎస్సై రామకృష్ణ పేర్కొన్నారు. మండల పరిధి పొన్నాంగూరు జడ్పీ ఉన్నత పాఠశాలలో డ్రగ్స్ నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సై విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయిని భారతి, నాయకులు ప్రకాష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి దశ నుంచే కృషి, పట్టుదల అవసరం

రామకుప్పం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే కృషి పట్టుదల కలిగి ఉండాలని తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ తెలిపారు. గురువారం మండల పరిధిలోని కెంపసముద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి ఇప్పటి నుంచే ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకొని అందుకోసం కృషి చేయాలన్నారు. చదువుతో పాటు ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు అన్సర్, ఉపాధ్యాయులు నరేంద్ర, రాజేంద్రప్రసాద్, దిలీప్‌కుమార్, మహబూబ్‌జాన్, లత తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తెదేపా మండల అధ్యక్షుడు వెంకటరమణ

కూలితేగానీ పట్టించుకోరా...?

మండల పరిధి దాసేగౌనూరు కూడలి వద్ద ప్రయాణికులు, విద్యార్థుల సౌకర్యార్థం నిర్మించిన బస్‌షెల్టరు కూలేందుకు సిద్ధంగా ఉంది. బస్‌షెల్టరు దుస్థితికి చేరి ఏళ్లు గడుస్తున్నా.. ప్రత్యామ్నాయంగా మరో బస్‌షెల్టరు నిర్మించడంలో సంబంధిత అధికారులు విఫలమవుతున్నారు. దీంతో ప్రయాణికులు, విద్యార్థులు భయం నీడన తలదాచుకోవాల్సిన దుస్థితి కొనసాగుతోంది. అధికారులు స్పందించి ప్రమాదం జరగకముందే ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ

కంకర తేలి.. కష్టాల దారి

పేరుకు పురపాలిక అయినా సమస్యలు మాత్రం ప్రజలను వేధిస్తూనే ఉన్నాయి. పురపాలిక పరిధిలోని తంబిగానిపల్లె గ్రామంలో పలు వీధులు కంకర తేలి, గుంతలమయమై అధ్వానంగా ఉంటున్నాయి. కంకర దారిలో అవస్థలు పడుతూ రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి ఏర్పడిందని ప్రజలు వాపోతున్నారు. అధికారులు స్పందించి రోడ్డును బాగు చేయాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

ఎటు పోతే.. ఏమవుతుందో..!

పట్టణంలో రోజురోజుకు ట్రాఫిక్ సమస్య జటిలమవుతోంది. కుప్పం ప్రధాన రహదారిలోని ఎంఆర్ రెడ్డి కూడలి వద్ద నాలుగు రోడ్లు కలుస్తాయి. నాలుగు వైపులా ఒకేసారి వాహనాలు వచ్చిన సమయంలో ఎటు వెళ్లాలో అర్థం కాక వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోతున్నాయి. దీంతో ట్రాఫిక్ సమస్య తీవ్రమవుతోంది. ఉదయం, సాయంత్రం పాఠశాల, కళాశాల సమయాల్లో రద్దీ మరింత ఎక్కువగా ఉంటోంది. ఈ విషయమై అర్బన్ సీఐ శంకరయ్యను వివరణ కోరగా.. సమస్యను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, కుప్పం పట్టణం

నీటి లీకేజీని అరికట్టరా..?

కుప్పం మండల పరిధి గట్టప్పనాయనపల్లి గ్రామంలో మంచినీటి పైపులైన్లు దెబ్బతిని తాగునీరు వృథా అవుతోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ కార్యదర్శికి తెలియజేసినా పట్టించుకోవడంలేదని వారు వాపోతున్నారు. వేసవి సమీపిస్తుండటంతో నీటి వృథాను అడ్డుకోవాల్సిన అవసరం ఉంది. అధికారులు స్పందించి లీకేజీని అరికట్టాలని కోరుతున్నారు.
- న్యూస్‌టుడే, కుప్పం గ్రామీణ



విరాళం అందిస్తున్న దాత కస్తూరమ్మ కుటుంబ సభ్యులు

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన కస్తూరమ్మ రూ.1,00,216 మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ వాసుకు గురువారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థప్రసాదాలను అందించారు. ఆలయ పాలకమండలి మాజీ ఛైర్మన్ మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

కృష్ణాజలాలతో నిండుకుండలా బైరెడ్డిపల్లె పెద్దచెరువు

ఎండే చెరువులు.. నేడు నిండే

రబీలో సాగు విస్తీర్ణం రెట్టింపు

బైరెడ్డిపల్లె, న్యూస్‌టుడే: జిల్లాలోని పడమటి మండలాల్లో వేసవి వస్తే తాగడానికే చుక్కనీరు కరవయ్యేది. పంటల సాగుకు రైతులు బోరుబావుల తవ్వకంతో పాతాళగంగ కోసం భగీరథ యత్నం సాగించేవారు. నేడు అలాంటి దుర్భర పరిస్థితి లేదు. ముఖ్యమంత్రి చంద్రబాబు దూరదృష్టి.. పట్టుదలతో హంద్రీ-నీవా కాలువ లైనింగ్ పనులు శరవేగంగా పూర్తి చేసి కృష్ణా జలాలను తీసుకురావడంతో చెరువులు జలకళను సంతరించుకున్నాయి. జనవరి.. ఫిబ్రవరి కల్లా చుక్కనీరు లేకుండా ఎండిపోయే చెరువులు నేడు నిండుకుండల్లా మారాయి. భూగర్భ జలాలు వృద్ధి చెందడంతో బావులు, బోర్లలో పుష్కలంగా నీళ్లు లభిస్తున్నాయి. సాగునీటి కొరత లేకపోవడంతో రబీ సీజనులో రెట్టింపు విస్తీర్ణంలో వరి సాగైంది. పలమనేరు నియోజకవర్గంలో రబీలో వరి పంట నామమాత్రంగానే సాగయ్యేది. సాధారణ సాగుకు కూడా నోచుకునేది కాదు. ఈ ఏడాది రబీ సీజనులో వరి సాగు రెట్టింపు కావడం విశేషం. రెండేళ్లుగా వర్షాభావ పరిస్థితులు, సాగునీటి కొరతతో వరి సాగు విస్తీర్ణం తగ్గింది. ప్రస్తుతం చెరువుల్లో నీరు ఉండటంతో రైతులు వేలాది ఎకరాల్లో వరి సాగు చేపట్టారు. నియోజకవర్గ వ్యాప్తంగా సుమారు 20 వేల ఎకరాలకు పైగా సాగైందని అధికారులు చెబుతున్నారు.

సాగులోకి ఆయకట్టు భూములు

వర్షాలు కురిసి చెరువులు నిండితేనే ఆయకట్టు భూములు సాగయ్యేవి. గత కొన్నేళ్లుగా చెరువులకు అరకొర నీరు చేరడంతో ఆయకట్టు భూములు సాగుకు నోచుకోక బీడుగా వదిలేశారు. బైరెడ్డిపల్లె పెద్దచెరువు, కామినాయనిపల్లె చెరువులు నిండుకుండల్లా మారడంతో ఆయకట్టు భూములు పచ్చదనంతో దర్శనమిస్తున్నాయి.

అన్ని విషయాలపై అవగాహన అవసరం

రామకుప్పం, న్యూస్‌టుడే: విద్యార్థులు చిన్నప్పటి నుంచే అన్ని విషయాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీపీ సులోచన గుర్రప్ప, రెస్కో మాజీ డైరెక్టర్ రామమూర్తి పేర్కొన్నారు. బుధవారం గుడుపల్లెలోని అగస్త్య ఫౌండేషన్‌లో సైన్స్ ల్యాబ్‌లో నియోజకవర్గంలోని నాలుగు మండలాల(సుమారు 45 మంది) విద్యార్థులకు ప్రాచీన సాహిత్యం, విజ్ఞానశాస్త్రంపై పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రామకుప్పం మండలం ఆనిగానూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కార్తిక్, సోమేశ్వర్, పూజశ్రీ ప్రథమ స్థానంలో నిలిచారు. గురువారం అగస్త్య సైన్స్ కేంద్రం అధికారులు రూ.10వేలు నగదు బహుమతిని అందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆదిశేషయ్య, పాఠశాల కమిటీ ఛైర్మన్ బీరప్ప తదితరులు పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందుకున్న విద్యార్థులతో అధికారులు

ప్రచార బ్యానర్లు.. ప్రమాదాలకు కారకాలు

కుప్పం పట్టణం, గుడుపల్లె, న్యూస్‌టుడే: తమిళనాడు ప్రాంతంలో ఏ చిన్న కార్యక్రమం జరిగినా బ్యానర్లు ఏర్పాటు చేస్తుంటారు. అదే సంస్కృతి సరిహద్దులోని కుప్పంలో ఆ తరహా ప్రచారం పాకింది. గత ఐదారేళ్లుగా బ్యానర్ల సంస్కృతి అధికం కావడం.. రాష్ట్ర రాజకీయాల్లో కుప్పానికి ప్రత్యేక స్థానం ఉండటం.. అటు జిల్లాస్థాయి నాయకుడి నుంచి రాష్ట్రస్థాయి నాయకులు వచ్చినా.. ఇటు ఇతర పార్టీ నాయకులు.. పుట్టినరోజులు.. ఇలా అన్ని కార్యక్రమాలకు బ్యానర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉన్నా.. బ్యానర్లను రహదారులు, ప్రధాన కూడళ్లలో ఏర్పాటు చేయడంతో ప్రమాదాలకు కారణమవుతున్నాయి.

అడుగడుగునా ఏర్పాటు

కుప్పం ప్రధాన రహదారితో పాటు ప్యాలెస్ రోడ్డు, ఛత్రపతి శివాజీ రోడ్డు తదితర కూడళ్లలోని విద్యుత్తు స్తంభాలకు బ్యానర్లను ఏర్పాటు చేస్తుంటారు. డివైడర్‌కు ఇరువైపులా ఉన్న రోడ్డును కొంత భాగం బ్యానర్లు ఆక్రమిస్తున్నాయి. చిన్నపాటి తప్పిదం జరిగినా బ్యానర్లు తగిలి వాహనదారులు ప్రమాదాల బారిన పడాల్సిందే. రోడ్డు మధ్యలో సైతం బ్యానర్లను కడుతున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారని పట్టణవాసులు వాపోతున్నారు.

ద్రవిడ వర్సిటీ రోడ్డులో కి.మీ. బోర్డుకు ఏర్పాటు చేసిన బ్యానరు

గాలి వీచినప్పుడు రోడ్లపై పడుతూ..

స్తంభాలకు ఏర్పాటు చేసిన బ్యానర్లు గాలి వీచినప్పుడు రోడ్లపై పడుతూ వాహనదారులకు ఇబ్బందిగా మారుతున్నాయి. ఈ కారణంగా వాహన రాకపోకలకు సైతం ఆటంకం ఏర్పడుతోంది. రోడ్డును సగానికి ఆక్రమించేలా బ్యానర్లు ప్రమాదకరంగా ఏర్పాటు చేసినా.. ఎవరికి చెప్పుకోవాలో.. ఎవరు పరిష్కరిస్తారో తెలియక ఇబ్బందుల నడుమ ప్రజలు రాకపోకలు సాగించాల్సిన పరిస్థితి. బ్యానర్ల నుంచి బయటకు వచ్చిన కొయ్యలు మరింత ప్రమాదకరంగా ఉంటున్నాయని ప్రజలు ఆవేదన చెందుతున్నారు.

కూడళ్లనూ వదలడం లేదు..

నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లోని కూడళ్లలో బ్యానర్లను ఏర్పాటు చేయడం వల్ల పక్క రోడ్డులో ఏ వాహనం వస్తుందో తెలియక వాహనదారులు తికమక పడుతున్నారు. వీటి వల్ల ప్రమాదాలు జరిగిన ఘటనలూ లేకపోలేదు. ఇలా వరుస ప్రమాదాలు జరుగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంతో బ్యానర్ల ఏర్పాటు ఇష్టారాజ్యంగా మారింది. ఈ విషయమై డీఎస్పీ పార్థసారథిని వివరణ కోరగా... కూడళ్లలో బ్యానర్లను ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. బ్యానర్లు ఏర్పాటు చేసేందుకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలన్నారు.

బాల్యవివాహాలు లేని సమాజానికి కృషి

కల్లూరు, న్యూస్‌టుడే: బాల్య వివాహాలు అరికట్టడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని.. బాల్య వివాహాలు లేని సమాజ అభివృద్ధికి రూపొందేందుకు కృషి చేద్దామని కావేటిగారిపల్లె జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లోకనాథంరెడ్డి, మండల ఐసీడీఎస్ పర్యవేక్షకురాలు విజయలక్ష్మి తెలిపారు. గురువారం స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు లేని సమాజం అంశంపై అవగాహన సదస్సు జరిగింది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

పంటలపై ఒంటరి ఏనుగు దాడి

కల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని దేవళంపేట పంచాయతీ దిగువమూర్తివారిపల్లెలో బుధవారం రాత్రి ఒంటరి ఏనుగు పంటను ధ్వంసం చేసింది. దిగువమూర్తివారిపల్లెకు చెందిన సీతారామయ్య, నాగరాజు, నరసింహులు, శివయ్య పొలాల్లోని మామిడి చెట్ల కొమ్మలను ఒంటరి ఏనుగు విరిచేసింది.

ప్రతి ఇంటికీ జనసేన

కుప్పం పట్టణం, న్యూస్‌టుడే: జనసేన బలోపేతమే లక్ష్యంగా ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి నరేష్ తెలిపారు. స్థానిక శ్రీప్రసన్న తిరుపతి గంగమ్మ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గంలో సాధకులు సమన్వయంతో పని చేసి, ప్రతి ఇంటికీ జనసేన సిద్ధాంతాలు, ఆశయాలను తీసుకెళ్లాలన్నారు. కార్యక్రమంలో నాయకులు హరీష్, కిషోర్, అమీర్, బాలు, పవన్ కుమార్, పవన్ మహేష్, అంజప్ప, నవనీత, హేమావతి, దివ్యభారతి, కుసుమ, నరసమ్మ పాల్గొన్నారు.

సభ్యత్వ కార్డుల కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు

(c) eenadu

ఈనాడు
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ

'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

విజేతలతో ఏఎస్పీ చెంచురెడ్డి, శ్రీగౌతమి పాఠశాల డైరెక్టర్ రవికుమార్, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, న్యాయ నిర్ణేతలు

మెరిసిన ఆలోచనలు.. విరిసిన ఆవిష్కరణలు

- సమస్యలకు ఆధునిక సాంకేతికతతో పరిష్కారం చూపిన విద్యార్థులు
- 'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన

ఈనాడు, రాజమహేంద్రవరం, కాకినాడ, న్యూస్‌టుడే, టి.నగర్, ఏవీఏ రోడ్డు, బొమ్మూరు: సేద్యం నుంచి అంతరిక్షం దాకా.. కల్తీ కట్టడి నుంచి నాణ్యమైన ఉత్పత్తుల వరకు.. సంప్రదాయ విధానాల నుంచి ఏఐ ఆలోచనల వరకు తీర్చిదిద్దిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. 'ఈనాడు, శ్రీగౌతమి విద్యాసంస్థలు' సంయుక్తంగా రాజమహేంద్రవరంలోని పోలీసు కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. 105 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఎవరు ఏం చెప్పినా పిల్లలు నమ్మేయకుండా నిజాలను శోధించాలన్నారు.

కోడిగుడ్ల పెంకులతో ఔషధం ప్రదర్శనకు ద్వితీయ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు కె.అభినవ్, కె.అఖిలేశ్ (చెందుర్తి జడ్పీహెచ్ఎస్ పాఠశాల, గొల్లప్రోలు)

ఫైర్ సేఫ్టీ బస్ ప్రదర్శనతో తృతీయ స్థానంలో నిలిచిన వి.మేఘన, ఎస్.ప్రశాంతి (శ్రీరామ పబ్లిక్ స్కూల్, సమనస, అమలాపురం)

★ డీఈవో వాసుదేవరావు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ పరిశీలించారు. అదనపు ఎస్పీ చెంచురెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు అద్భుతాలు చేశారన్నారు. తొలి మూడు స్థానాలతో పాటు నాలుగు ప్రాజెక్టులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా సుసత్యరేఖ, ఆనంద్, బాలకృష్ణ, కృష్ణసాయి వ్యవహరించారు. కార్యక్రమంలో 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

K-10 SCHOOL
SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

ప్రోత్సాహక బహుమతులు

చేలల్లో రైతులకు ఫ్రెండ్లీ షూష్

● జి.లిఖిత, జి.ప్రశాంతి (9వ తరగతి)
■ జడ్పీ హెచ్ఎస్, గోపాలపురం

▲ రైతులు పొలాల్లోకి వెళ్లే క్రమంలో పలు ప్రమాదాలు ఎదుర్కొంటారు. ముఖ్యంగా తెగిపడిన విద్యుత్తు తీగలు కాళ్లకు తగిలి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం. ఈ క్రమంలో సెన్సార్‌తో కూడిన బూట్లు ఆవిష్కరించారు. వీటిని ధరిస్తే తెగిపడిన తీగలు కొద్ది దూరంలో ఉండగానే సెన్సార్ ద్వారా బూట్లకు ఉన్న లైట్లు వెలుగుతాయి. పైగా రాత్రిపూట పాము కాట్ల నుంచి తప్పించుకోవచ్చు. లిథియం బ్యాటరీతో ఈ సెన్సార్ పనిచేస్తుంది. తక్కువ ఖర్చుతో రైతుల ప్రాణాలు కాపాడుకోవచ్చు.

ఆటోమెటిక్ రిట్రాక్టబుల్ క్లాత్ డ్రయ్యర్

● వి.శ్రీహరి సంజయ్, ఆర్.రంజిత్ (9వ తరగతి)
■ శ్రీప్రకాష్ విద్యానికేతన్, దివాన్‌చెరువు, రాజమహేంద్రవరం
▲ ఉతికిన దుస్తులు ఎండలో ఆరవేసిన క్రమంలో వర్షం వస్తే ఆటోమేటిక్‌గా దుస్తులు తడవకుండా లోపలకు వెళ్లిపోయే విధానాన్ని ఆవిష్కరించారు. వర్షం చుక్కలు మేడపైన పడితే చాలు సెన్సార్ ద్వారా యంత్రం సహాయంతో లోపలకు దుస్తులు వెళ్లిపోతాయి. ఈ విధానం భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుంది.

★ ఎస్పీ డి.నరసింహకిశోర్ ప్రాజెక్టులను పరిశీలిస్తూ వాటి పనితీరుపై విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు.
★ శ్రీగౌతమీ విద్యాసంస్థల డైరెక్టర్ సుంకర రవికుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పత్రిక, పుస్తక పఠనం పెరగాలన్నారు. సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టిన తర్వాత ఏఐ(కృత్రిమ మేధ) వైపు వెళ్లాలే తప్ప పూర్తిగా దానిపై ఆధారపడితే ఆలోచన శక్తి తగ్గుతుందన్నారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసే అవకాశం ఉందన్నారు.

ప్రాజెక్టులు ఆసక్తిగా తిలకిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

పొలాల్లో కీటక నాశిని

- విద్యార్థులు: ఎం.రణవీర్, పి.హర్ష (తొమ్మిదో తరగతి)
■ పాఠశాల: జడ్పీహెచ్ఎస్, తొండవరం, అంబాజీపేట
▲ ప్రయోజనం: పొలాల్లో కీటకాలను నాశనం చేసేందుకు పురుగు మందుల వినియోగంతో పంటలు సహజత్వం కోల్పోతాయి. ఆ ఉత్పత్తులు తింటే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో సోలార్ ఇంసెక్ట్ ట్రాప్ విధానాన్ని ఆవిష్కరించారు. పొలాల్లో సోలార్ ద్వారా యూవీ లైటింగ్ ఏర్పాటు చేస్తారు. ఆ వెలుగుకు పురుగులు, కీటకాలు ఆకర్షితమై చనిపోతాయి. తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకోవచ్చు.

రోడ్డు పక్కన కొబ్బరి చెట్ల నుంచి రక్షణ

● యు.జస్మిత (9వ తరగతి), కె.దీపిక (8వ తరగతి)
■ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్, మలికిపురం

▲ పొలాలు, రోడ్డు పక్కన కొబ్బరి చెట్లు ఉంటాయి. ఆ బొండాలు పడి ప్రాణాలు కోల్పోవడం, గాయపడిన ఘటనలూ ఉన్నాయి. దీనికి పరిష్కారంగా నూతన విధానాన్ని కనుగొన్నారు. ఇందులో కొబ్బరి చెట్లకు ప్రత్యేక నెట్ అమరుస్తారు. దింపు కోసం చెట్టు ఎక్కే అవసరం లేకుండా, నేరుగా దించుకునే అవకాశం ఉంది. దీంతో ప్రమాదాలకు అడ్డకట్ట పడటంతో పాటు దింపు కూడా సులభమే.

ప్రదర్శనలను తిలకిస్తున్న వివిధ పాఠశాలల విద్యార్థులు

శోభాయాత్రగా శ్రీవారిని చక్రస్నాన మహోత్సవానికి తీసుకెళుతున్న భక్తులు

వేడుకగా చక్రస్నాన మహోత్సవం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరుని ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. అయిదో రోజు గురువారం పూర్ణాహుతి, చక్రస్నాన కార్యక్రమాలు పండితులు ఖండవిల్లి సూర్యనారాయణాచార్యులు, సుదర్శనం సూర్యపురుషోత్తమ సత్యసాయి నేతృత్వంలో వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణల మధ్య రమణీయంగా సాగాయి. సాయంత్రం పల్లకీ ఉత్సవం, రాత్రి ద్వాదశ ప్రదక్షిణలు, శ్రీపుష్పయాగం, ఏకాంత సేవా దర్శనం, హారతి తదితర కార్యక్రమాలు జరిగాయి.

పౌరసరఫరాల విజిలెన్స్ కమిటీ ఏర్పాటు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లా ఏర్పడిన తర్వాత తొలిసారి పౌర సరఫరాల విజిలెన్స్ కమిటీని ఏర్పాటు చేసినట్లు జేసీ నిశాంతి తెలిపారు. గురువారం ఈ కమిటీ సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఆహార భద్రతా చట్టం- 2013 అమలులో భాగంగా పారదర్శకత, జవాబుదారీతనాన్ని పెంచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కమిటీ పరిధిలోకి చౌక ధరల దుకాణాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, మధ్యాహ్న భోజన పథకం వస్తాయన్నారు. వీటిని పరిశీలించి లోపాలు ఉంటే చర్యలకు సిఫార్సు చేయాలన్నారు. కేంద్ర పాలిత ప్రాంతం యానాం నుంచి అక్రమంగా డీజిల్, పెట్రోలు తరలింపును అడ్డుకోవాలన్నారు. సమావేశంలో డీఎస్‌వో ఉదయ్ భాస్కర్, పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీనివాస్, ఎమ్మెల్సీ కూడిపూడి సూర్యనారాయణ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శుచి.. శుభ్రం.. సమయం

- అన్న క్యాంటీన్లలో ఈ 3 అంశాలపై సర్వే
- 70 శాతానికిపైగా సానుకూల అభిప్రాయం

న్యూస్‌టుడే, అల్లవరం

అన్న క్యాంటీన్ల పనితీరుపై నిర్వహించిన సర్వేలో ప్రజల నుంచి సానుకూల అభిప్రాయం వ్యక్తమైంది. ఇక్కడ అల్పాహారమైనా, భోజనమైనా కేవలం రూ. 5కు అందిస్తున్నారు. అన్నివర్గాల ప్రజల ఆకలి తీరుస్తుండటంతో వీటికి ఆదరణ పెరుగుతోంది. 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసింది. తర్వాత రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన వైకాపా నిలిపివేసింది. కూటమి అధికారంలోకి రావడంతో తిరిగి ప్రారంభించింది. పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ అందుబాటులోకి తెస్తున్నారు. తాజాగా ప్రభుత్వం అన్న క్యాంటీన్ల నిర్వహణపై ఇంటరాక్టివ్ వాయిస్ రెస్పాన్స్ సిస్టం(ఐవీఆర్ఎస్) ద్వారా ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టింది. పరిసరాల శుభ్రత, ఆహార నాణ్యత, సమయ పాలనపై వివరాలు సేకరించారు. ఇందులో 70 శాతానికి పైగా ప్రజలు నిర్వహణ మెరుగ్గా ఉందని అభిప్రాయం వ్యక్త చేశారు.

అమలాపురంలోని అన్న క్యాంటీన్‌లో ప్రజల నుంచి ఆహార నాణ్యతను అడిగి తెలుసుకుంటున్న అధికారులు

సర్వే వివరాలు: (శాతాల్లో)

ప్రాంతం	సమయానికి తీస్తున్నారా		పరిశుభ్రంగా ఉంచుతున్నారా		ఆహార నాణ్యత	
	అవును	లేదు	అవును	లేదు	బాగుంది	లేదు
అమలాపురం	100	0	74.07	25.93	46.67	53.33
రామచంద్రపురం	83.87	16.13	70.24	29.76	71.60	28.40
ముమ్మిడివరం	81.25	18.75	82.86	17.14	68.18	31.82
మండపేట	90.32	9.68	76.32	23.68	69.62	30.38

దిద్దిన వెంటనే.. మార్కుల నమోదు

పదో తరగతి మూల్యాంకనంలో కొత్త విధానం

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఈ ఏడాది పదో తరగతి మూల్యాంకనంలో మార్పులు తీసుకొచ్చారు. పరీక్ష పేపర్లు మూల్యాంకనం చేసిన రోజే ఆన్‌లైన్‌లో నమోదు చేసేలా ఏర్పాట్లు చేస్తున్నారు. దీనివల్ల తొందరగా ఫలితాలు రావడంతో పాటు తప్పులు దొర్లే అవకాశం తగ్గుతుందని అధికారులు చెబుతున్నారు. జిల్లాలో 19,645 మంది పదో తరగతి పరీక్షలు రాయనున్నారు. వీరి జవాబు పత్రాలను మూల్యాంకనం చేయడానికి సుమారు 400 మందికి పైగా సిబ్బంది అవసరం.

ఇప్పటి వరకు ఇలా..

పదో తరగతి మూల్యాంకనానికి సంబంధించి ఒక్కొక్కరు రోజుకు 40-50 పేపర్లు దిద్దాలి. మార్కులను లెక్కించి మొదటి పేజీలోని ఓఎంఆర్ షీట్(డాకెట్)ను పూరించాలి. దీంట్లో ఏ ప్రశ్నకు ఎన్ని వచ్చాయో నమోదు చేసి.. మొత్తం మార్కులను మరో కాలమ్‌లో అక్షరాల్లో రాయాలి. అంకెలను పెన్సిల్‌తో బబుల్ చేయాలి. చీఫ్ ఎగ్జామినర్(సీఈ), ప్రత్యేక సహాయకులు (ఎస్‌ఏ) పరిశీలించి అన్నీసరిగా ఉన్నాయని నిర్ధారించిన తర్వాత స్ట్రాంగ్ రూంకు తరలించేవారు.

ఇప్పుడు కొత్తగా.. ఈ ఏడాది నుంచి తీసుకురానున్న కొత్త విధానం ద్వారా జవాబు పత్రాలు మూల్యాంకనం చేసిన రోజే ఆన్‌లైన్‌లో నిక్షిప్తం చేస్తారు. మూల్యాంకన కేంద్రంలోని సీఈ, ఎస్‌ఏలకు ట్యాబ్‌లు అందజేస్తారు. మార్కులు వేసిన డాకెట్‌లను ప్రత్యేక యాప్ ద్వారా స్కాన్ చేసి ఆన్‌లైన్‌లో మార్కులు నిక్షిప్తం చేస్తారు. 2022-23లో ప్రభుత్వం ఎస్‌ఏ ఉపాధ్యాయులకు అందించిన ట్యాబ్‌లను వినియోగించనున్నారు. జిల్లాలో ఇప్పటికే ఉపాధ్యాయుల నుంచి ట్యాబ్‌లను తీసుకున్నారు.

ట్యాబ్‌లను సేకరించాం.. ఉపాధ్యాయుల నుంచి ట్యాబ్‌లను సేకరించాం. జిల్లాలో 400-450 వరకు అవసరం. వ్యక్తిగత యాప్‌లు, ఇతర సమాచారం తొలగించి లీప్ యాప్‌ను మాత్రమే నిక్షిప్తం చేస్తాం.
-పి.నాగేశ్వరరావు, డీఈవో,
బి.హనుమంతరావు, అసిస్టెంట్ కమిషనర్, జిల్లా పరీక్షల విభాగం

ఎన్టీఆర్ భరోసా పింఛన్లకు రూ.84.09 కోట్లు

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో పేదలకు అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లకు రూ. 84.09 కోట్లు విడుదలయ్యాయి. ఈ విషయాన్ని జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారులు తెలిపారు. మార్చి నెలకు సంబంధించి 1,96,395 మందికి పింఛన్లు అందించనున్నారు. దీని కోసం క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లు చేశారు.

ఒకరోజు ముందుగానే పంపిణీ: మార్చి ఒకటో తేదీ ఆదివారం రావడంతో ఈ నెల 28నే మార్చి నెలకు సంబంధించిన పింఛన్లు అందించనున్నారు. ఇప్పటికే సచివాలయాల వారీగా పింఛను నగదును ఆయా బ్యాంకు ఖాతాల్లో జమచేసినట్లు అధికారులు తెలిపారు. ఈ నెల 27న సిబ్బంది బ్యాంకుల నుంచి నగదు విత్‌డ్రా చేస్తారు. 28వ తేదీ ఉదయం 6 గంటల నుంచి పంపిణీ ప్రారంభించనున్నారు. దీని కోసం 3,544 మంది సచివాలయ సిబ్బందిని నియమించారు. పంపిణీని 439 మంది కార్యదర్శులు పర్యవేక్షించనున్నారు.

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015
Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET
Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.
Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.
Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below on or before 10.03.2026.
Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle, VIJAYAWADA-520008. A.P.
Phone No: 0866-2472332, mobile 9440578007.
Email:mscresume@marisstella.ac.in.

మహిళలకు ఆర్థిక భరోసా..!

ఎన్టీఆర్ విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాల అమలు

న్యూస్‌టుడే, ముమ్మిడివరం, అయినవిల్లి

జిల్లాలో సంఘాలు:	39 వేలు
సభ్యులు:	4 లక్షల మంది
ఎన్టీఆర్ విద్యాలక్ష్మి రుణం:	రూ.10వేలు- రూ.లక్ష
కల్యాణ లక్ష్మి రుణం:	గరిష్ఠంగా రూ.లక్ష
మంజూరు సమయం:	2 రోజుల్లో..

స్వయం సహాయక సంఘాల మహిళా కుటుంబాలకు చెందిన పిల్లల విద్య, వివాహాలకు చేయూత ఇచ్చేందుకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ రూపొందించింది. పావలా వడ్డీకే రుణ సదుపాయం కల్పించడం ద్వారా వారి పిల్లల భవిష్యత్తుకు అండగా నిలవాలని ఎన్టీఆర్ విద్యాలక్ష్మి పథకాన్ని తీసుకొచ్చారు. ఆడపిల్లల వివాహం సందర్భంగా కుటుంబాలు అప్పుల ఊబిలో కూరుకుపోకుండా కల్యాణలక్ష్మి పథకంతో ఆదుకోవాలని సంకల్పించింది. ఈ పథకాలను మార్చి 8న అమల్లోకి తీసుకురానున్నారు.

పావలా వడ్డీకే..

విద్యాలక్ష్మి, కల్యాణలక్ష్మి పథకాల ద్వారా రూ. లక్ష వరకు రుణం అందించనున్నారు. నాలుగేళ్ల పాటు దీన్ని తీర్చేందుకు గడువు ఉంటుంది. తమ వాటా సొమ్ముతో పాటు ప్రభుత్వం ఇచ్చిన రివాల్వింగ్ ఫండ్‌తో స్త్రీనిధి బ్యాంకును ఏర్పాటు చేసుకున్నారు. దీని ద్వారా ఇప్పటికే వ్యక్తిగత అవసరాలకు రుణాలను పొంది.. తిరిగి చెల్లిస్తున్నారు. దీనికి రూపాయి వడ్డీ చెల్లిస్తున్నారు. నూతనంగా అమలు చేయనున్న పథకాలకు స్త్రీ నిధి బ్యాంకు నుంచే పావలా వడ్డీకే రుణాలిచ్చేందుకు విధి విధానాలు ఖరారు చేశారు.

మంజూరు చేసేది ఇలా..

స్వయం సహాయక సంఘంలో సభ్యురాలి కుటుంబంలో ఇద్దరు పిల్లలకు పాఠశాల/కళాశాలల్లో ఫీజు అవసరాల నిమిత్తం రూ. లక్ష వరకు రుణం అందించనున్నారు. విద్యా సంస్థల్లో చేర్పించిన ప్రవేశపత్రం, ఫీజు వివరాల రశీదు చూపించాలి. వివాహం చేయాల్సిన కుమార్తె ఉంటే.. పెళ్లి ఖర్చుల నిమిత్తం.. గరిష్ఠంగా రూ. లక్ష రుణాన్ని అందిస్తారు. పెళ్లి శుభలేఖ, వివాహ ఖర్చు అంచనా వివరాలు సమర్పించాలి. పరిశీలించి రెండు రోజుల్లోనే మంజూరు చేస్తారు. సంఘంలో చేరి కనీసం ఆరు నెలలు పూర్తికావాలి. ఇప్పటికే రుణం తీసుకున్నా.. దానిని సక్రమంగా చెల్లిస్తూ ఉంటేనే ఈ పథకాలకు అర్హులు.

త్వరితగతిన సర్వే పూర్తిచేయాలి: కలెక్టర్

అమలాపురం కలెక్టరేట్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఏకీకృత కుటుంబ సర్వేను ఈ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ మహేష్‌కుమార్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్ నుంచి డివిజన్, మండల స్థాయి అధికారులతో సమీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇంకా 96,150 కుటుంబాల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉందన్నారు. వీఆర్వోలు, సచివాలయ సిబ్బందిని వినియోగించుకుని సర్వే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో వయోజన విద్యకు ఎంపికైన 53,092 మందికి విద్య నేర్పేందుకు 5,340 మంది వాలంటీర్లను నియమించినట్లు చెప్పారు. కార్యక్రమంలో జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జిల్లాలో గోదావరి పుష్కరాలకు 175 ఘాట్లు

అమలాపురం కలెక్టరేట్: గోదావరి పుష్కరాలు-2027కు సంబంధించి జిల్లాలో 175 స్నానాల ఘాట్లను ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ కుమార్ తెలిపారు. గురువారం అమరావతి నుంచి పుష్కరాల ఏర్పాట్లపై క్యాబినెట్ సబ్ కమిటీ సభ్యులు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ కలెక్టర్‌తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రస్తుతం 105 ఘాట్లు అందుబాటులో ఉన్నాయని, భక్తుల రద్దీ దృష్ట్యా అదనంగా మరో 70 నిర్మించాల్సి ఉందన్నారు. వీటికి సంబంధించి అంచనాలు రూపొందించి ప్రభుత్వానికి నివేదించామన్నారు. నదీతీర ప్రాంతాలైన కోటిపల్లి, వాడపల్లి, అప్పనపల్లి, అంతర్వేది, మురముళ్ల, కుండళేశ్వరం దేవాలయాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మాతృత్వపు ప్రయాణం.. ప్రాణాలు పణం

గుడ్లు పెట్టేందుకు వచ్చే ఆలివ్‌రిడ్లే తాబేళ్ల మృత్యుఘోష

న్యూస్‌టుడే, కాట్రేనికోన

జిల్లా పరిధిలోని సముద్రతీరంలో గుడ్లు పెట్టేందుకు వస్తున్న ఆలివ్‌రిడ్లే తాబేళ్లు ఎక్కువ సంఖ్యలో మృత్యువాత పడుతున్నాయి. కాట్రేనికోన మండలంలోని నీలరేవు, చిర్రయానం, గచ్చకాయలపోర సహా పలుచోట్ల తీరంలో వీటి మృతదేహాలు పదుల సంఖ్యలో దర్శనమిస్తున్నాయి. వాటి పక్కనే పాడైన గుడ్లు కనిపిస్తున్నాయి. సంతానోత్పత్తి కోసం ఇవి డిసెంబరు నుంచి మే వరకు ఇక్కడి తీరానికి వస్తుంటాయి. ఈ ఏడాది అయిదు చోట్ల అటవీశాఖ అధికారులు సంరక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

హితకారిణులు

తాబేళ్లు సముద్రంలోని వివిధ రకాల వ్యర్థాలను ఆహారంగా తీసుకొని జలాలను శుభ్రం చేస్తుంటాయి. సముద్రంలో ఆక్సిజన్ పెంచేందుకు ఉపయోగపడతాయి.

ఇప్పటి వరకు వచ్చిన తాబేళ్లు:	217
పెట్టిన గుడ్లు:	22,215
గుర్తించిన కళేబరాలు:	80

శిక్షార్హం

తాబేళ్లు, వాటి గుడ్లకు హాని తలపెట్టడం వన్యప్రాణి సంరక్షణ చట్టం-1972 కింద నేరం. గత రెండు నెలల కాలంలో చనిపోయిన ఆలివ్‌రిడ్లేల సంఖ్య వందల్లో ఉంటుందని అంచనా.

చిర్రయానాం తీరంలో చనిపోయిన సముద్ర తాబేళ్లు

ఇవీ కారణాలు

ప్రకృతి వైపరీత్యాలు, సముద్రంలో పాడైన వలలు వదిలేయడం, రసాయన కంపెనీల వ్యర్థాలు, మరపడవల పంకాలు తగలడం, మత్స్యకారుల వలలకు చిక్కడం వంటి కారణాలతో తాబేళ్లు చనిపోతున్నాయి. నిషేధిత సముద్ర జలాల్లో చేపలబోట్లు తిరగడమూ ఒక కారణం. వలలకు టెడ్‌లు ఏర్పాటుచేస్తే వాటిలో చిక్కుకున్నప్పటికీ బయటకు రాగలుగుతాయి.

అవగాహన కల్పిస్తాం

చేపలవేటకు వెళ్లిన మత్స్యకారులు పాడైన వలలను వదలకుండా, ప్లాస్టిక్ వ్యర్థాలు వేయకుండా అవగాహన కల్పిస్తాం. వలలకు టెడ్‌లు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటాం.
-వర్దన్, డీడీ, జిల్లా మత్స్యశాఖ

రక్షణకు చర్యలు

ఇతర జీవులకు, పర్యావరణానికి ఇబ్బంది లేకుండా కళేబరాలను ఎప్పటికప్పుడు పూడ్చివేయిస్తున్నాం. మానవ తప్పిదాలతో ఇవి మృత్యువాత పడకుండా చూస్తాం. 5 సంరక్షణ కేంద్రాల్లో గుడ్లకు ముప్పు ఏర్పడకుండా సిబ్బంది సంరక్షిస్తున్నారు.
-ఎంవీ ప్రసాదరావు, డీఎఫ్‌వో

మధురమే... మధురమే... మధురమే...
ఈ క్షణములు ఇంకా మధురమే..!
పదవీ విరమణ శుభాకాంక్షలు
ఈనాడు
పదవీ విరమణ శుభాకాంక్షలు.
మరిన్ని వివరాలకు :
80085 97607

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)

సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత కుటుంబ సభ్యులకు స్వామి చిత్రపటం అందజేస్తున్న ఛైర్మన్

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ సమీపంలోని ప్రసాదంపాడుకు చెందిన శ్రీవెంకటదుర్గ స్టీల్స్ అధినేత గంధం రాజేష్‌కుమార్, దుర్గాదేవి దంపతులు గురువారం రూ. 5,00,001 విరాళం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అభినందించారు.

కల్పవృక్ష వాహనంపై ఊరేగిన స్వామి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్కు సమీపంలో వేంచేసిన అలివేలుమంగా పద్మావతి ఆండాళ్ సహిత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారిని కల్పవృక్ష వాహనంపై ఊరేగించారు. ఆలయ అర్చకులు కమల్‌నాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి పర్యవేక్షణలో గోవిందమాలధారులు స్వామిని శ్రీకృష్ణుడు అలంకరణలో సర్వభూపాల వాహనంపై ఊరేగించారు.

పెదపళ్ల వేణుగోపాలస్వామికి ఆభరణాల సమర్పణ

ఆలమూరు, న్యూస్‌టుడే: పెదపళ్లలోని రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామికి గ్రామానికి చెందిన బలుసు కృష్ణకిశోర్, శశిలక్ష్మి దంపతులు గురువారం 1.7 కిలోల వెండితో తయారు చేసిన రూ. 5.20 లక్షల విలువైన రజత ఆభరణాలను కానుకగా సమర్పించారు. స్వామివారి పాదాలు, జంధ్యం, నామాలు తదితరాలు ఇందులో ఉన్నాయి. ఆలయ ప్రధానార్చకుడు పెదపూడి సత్యనారాయణాచార్యులు బృందం సంప్రోక్షణ అనంతరం స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

యువిక.. హద్దు లేదిక..!

- భావి శాస్త్రవేత్తలకు ఇస్రో ఆహ్వానం
- నేటి నుంచి దరఖాస్తులు ప్రారంభం

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

అంతరిక్షంలో అద్భుతాలెన్నో.. నక్షత్ర మండలాల కదలికలు.. ఉల్కలు, తోకచుక్కలు ఇలా ఎన్నో చిక్కుముడి ప్రశ్నలపై పరిశోధనలు సాగుతూనే ఉన్నాయి. ఇటువంటి అంతరిక్షంపై ఆసక్తి ఉండి, భావి శాస్త్రవేత్తగా దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని ఆకాంక్షిస్తున్న బాలమేధావుల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అవకాశం కల్పిస్తోంది. 'యువ విజ్ఞాని కార్యక్రమం' (యువిక-2026) పేరుతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనుంది. స్పేస్ టెక్నాలజీ, స్పేస్ సైన్స్, స్పేస్ అప్లికేషన్లలో ప్రాథమిక జ్ఞానాన్ని, ఆత్మవిశ్వాసాన్ని అంశాలను విద్యార్థులకు పరిచయం చేయడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం.

రిజిస్ట్రేషన్ ఇలా

✦ ముందుగా జిగ్యాస వెబ్‌సైట్‌లోకి వెళ్లి విద్యార్థి పేరు, ఈ-మెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోవాలి. మీ ఈ-మెయిల్‌కు వచ్చే లింక్‌పై క్లిక్ చేసి సరి చేసుకోవాలి. ✦ లాగిన్ అయిన తర్వాత, విద్యార్థులు ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి. ఇది ఒక్కసారి మాత్రమే రాసే అవకాశం ఉంటుంది. ఇందులో వచ్చిన మార్కులకు ఎంపికలో 10 శాతం వెయిటేజీ ఉంటుంది. ✦ క్విజ్ పూర్తయ్యాక, వ్యక్తిగత వివరాలు, చదువుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ఫామ్‌లో నింపాలి.

వీరే అర్హులు..

✦ దేశంలోని పాఠశాలల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ✦ అర్హత: 2026 జనవరి 1 నాటికి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ✦ వెబ్‌సైట్ లింక్: ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తు సమర్పించడానికి ఇస్రో ప్రత్యేకంగా జిగ్యాస jigyasa. iirs.gov.in/yuvika పోర్టల్ నిర్వహిస్తోంది. లేదా www.isro.gov.in నుంచి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

క్రీడలు, ఎన్‌సీసీకు అయిదు శాతం మార్కులు

✦ అర్హతను నిర్ధారించే ధ్రువపత్రాలను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ✦ మీరు పంచాయతీ పరిధిలోని పాఠశాల (గ్రామీణ ప్రాంతం)లో చదువుతున్నట్లయితే దానికి సంబంధించిన పత్రాన్ని (ప్రధానోపాధ్యాయుడు లేదా సంబంధిత అధికారి సంతకంతో) అప్‌లోడ్ చేయాలి. దీని వల్ల 15 శాతం అదనపు వెయిటేజీ లభిస్తుంది. ✦ అన్ని వివరాలు సరిచూసుకున్న తర్వాత దరఖాస్తును సబ్‌మిట్ చేయాలి. ఆ కాపీని డౌన్‌లోడ్ చేసుకొని భద్రపరుచుకోవాలి. ✦ 8వ తరగతిలో పొందిన మార్కులకు 50 శాతం వెయిటేజీ ఉంటుంది. గత మూడేళ్లలో పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన, సైన్స్ ప్రతిభా పరీక్షలు, ఒలింపియాడ్‌లో పాల్గొని మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన వారికి 10 శాతం వరకు వెయిటేజీ ఇస్తారు. క్రీడలు, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన వారు, స్కౌట్, ఎన్‌సీసీ, ఎన్‌ఎస్‌ఎస్‌లో ఉన్న వారికి అదనంగా 5 శాతం వరకు వెయిటేజీ కేటాయిస్తారు.

ఖర్చులన్నీ ఇస్రోనే..

ఎంపికైన విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఉన్న ఏడు ఇస్రో కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, శ్రీ హరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ ఉన్నాయి. మిగిలిన కేంద్రాలు డెహ్రాడూన్, తిరువనంతపురం, బెంగళూరు, అహ్మదాబాద్, షిల్లాంగ్‌లో ఉన్నాయి. ఎంపికైన విద్యార్థులకు అయ్యే ఖర్చుమొత్తం ఇస్రోనే భరిస్తుంది.

ముఖ్యమైన తేదీలు

రిజిస్ట్రేషన్ల ప్రారంభం: ఫిబ్రవరి 27

చివరితేదీ: మార్చి 31

మొదటి ఎంపిక జాబితా విడుదల: ఏప్రిల్ 13

రెండో జాబితా (ఖాళీల ఆధారంగా): ఏప్రిల్ 20

శిక్షణ (యువిక): మే 11 నుంచి 22వరకు

వెంకన్న ఆదాయం రూ.2.17 కోట్లు

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి హుండీల ఆదాయం లెక్కింపు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో గురువారం వసంత మండపంలో నిర్వహించారు. 35 రోజులకు గాను మొత్తం రూ.2,17,83,358 వచ్చింది. వీటితో పాటు బంగారం 42 గ్రాములు, వెండి 1280 గ్రాములు, 73 విదేశీ కరెన్సీ నోట్లు సమకూరాయని ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, సహాయ కమిషనర్ డి. సురేశ్‌బాబు, ఈవో వీవీఎస్ కామేశ్వరరావు, బి. నరేంద్రకుమార్, సభ్యులు పర్యవేక్షించారు.

జిల్లా స్థాయి ఉగాది కథల పోటీలకు ఆహ్వానం

అలమూరు, న్యూస్‌టుడే: అంగర లక్ష్మీకాంత ఎడ్యుకేషనల్ సొసైటీ(బాల మందిరం) ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉగాది కథల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు కృష్ణమూర్తి గురువారం తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మార్చి 19న అలమూరు జూనియర్ కళాశాల ఆవరణలో జరిగే ఉగాది ఉత్సవాల్లో నగదు బహుమతులు అందజేస్తామన్నారు. తెలుగు సంస్కృతి సంప్రదాయాలు, విలువలకు అద్దం పట్టే విధంగా, కుటుంబ వ్యవస్థను బలపరిచే విధంగా రచనలు ఉండాలన్నారు. మార్చి 12లోగా పంపాలన్నారు. గతంలో ప్రచురితమైనవి, అనువాదాలు, అనుకరణలు పోటీకి పనికిరావన్నారు. వివరాలకు 9963163136 నంబరులో సంప్రదించాలన్నారు.

పునర్వికి చికిత్సకు విరాళం

పామర్రు, న్యూస్‌టుడే: అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్న కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన చిన్నారి పునర్వికి వైద్యానికి కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామానికి చెందిన యువత విరాళాలు సేకరించి సుమారు రూ. 4,03,742 నగదును గురువారం చిన్నారి తండ్రికి అందజేశారు. పునర్విక సంపూర్ణ ఆరోగ్యంతో బయట పడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రూ.2.26 లక్షలు అందజేత

యానాం: అరుదైన వ్యాధితో బాధపడుతున్న పునర్విక వైద్యం కోసం యానాం సోషల్ మీడియా యువత ప్రజల నుంచి సేకరించిన రూ. 2,26,307 నగదును చిన్నారి తండ్రికి గురువారం అందజేసినట్లు మల్లాడి వెంకట్, కాళ్ల రాజేష్ తెలిపారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి వెళ్లి పునర్విక తండ్రి జంపాల మంగలి సురేష్‌కు మార్‌కు నగదు అందజేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వెంకట్, రాజేష్ అన్నారు. ఎంతో దూరం నుంచి వచ్చి తమ కుమార్తె కోసం సహాయం అందించిన తమకు సురేష్‌కుమార్ ధన్యవాదాలు తెలియజేశారన్నారు.

చిన్నారి తండ్రికి నగదు అందిస్తున్న కోటిపల్లి గ్రామస్థులు

అభిప్రాయ వ్యక్తీకరణలో మాతృభాషదే పైచేయి

- అమలాపురంలో ఘనంగా జిల్లా భాషాపండగ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: మన అభిప్రాయాలను వ్యక్తీకరించడంలో మాతృభాషదే పైచేయిగా ఉంటుందని డీఈవో పి. నాగేశ్వరరావు అన్నారు. అమలాపురం బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లాస్థాయి భాషా పండగ బహుమతి ప్రదానోత్సవ సభలో ఆయన మాట్లాడారు. భాషపై పట్టు సాధించేందుకు, అభిమానాన్ని పెంచేందుకు, ప్రాధాన్యం తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో సమగ్రశిక్షా ఏపీసీ జి.మమ్మీ, ఏఎంవో పి.రాంబాబు, అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, ఎంవీవీ సత్యనారాయణ, డీవైఈవో జి.సూర్యప్రకాశరావు, బి.హనుమంతరావు, జీవీఎస్ సుబ్రహ్మణ్యం, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్' నేడు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్' శుక్రవారం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వాలుతిమ్మాపురం రోడ్డులోని పట్టాభి అగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (తూర్పుగోదావరి జిల్లా) వద్ద ఉదయం 9 గంటల నుంచి నిధి ఆప్‌కే నికట్ జరుగుతుందన్నారు. పెద్దాపురం ఏడీబీ రోడ్డు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాలోని సిగ్మా సీఫుడ్స్ (డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా), బీచ్‌రోడ్డు న్యూ పోర్టు ఏరియాలోని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ (కాకినాడ జిల్లా), కోమరాడలోని యూఎన్‌వో వీఫ్స్ (పశ్చిమగోదావరి), ఉంగుటూరు మండలం నారాయణపురంలోని ప్రిజంజాన్స లిమిటెడ్ (ఏలూరు), రంపచోడవరంలోని సెంట్రల్ స్కిల్‌బోర్డ్ (అల్లూరి సీతారామరాజు) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు జరుగుతాయని తెలిపారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల అందజేత

ల్యాప్‌టాప్ అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గురువారం కలెక్టరేట్‌లో ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్యే ఏకైక సాధనమన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో కోచింగ్ తీసుకునే విధంగా వీటిని అందించామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

లోవ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

రూ.2.10 కోట్లతో రహదారుల నిర్మాణం

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రత్యేక పర్వదినాల సమయంలో దేవస్థానానికి వేలాదిగా వాహనాల్లో భక్తులు తరలివస్తుంటారు. దీంతో ట్రాఫిక్‌లో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఇప్పటివరకు దేవస్థానం ప్రధానాలయం పునర్నిర్మాణ పనులు, రాజగోపురం, మహామండపం సుమారు రూ.11 కోట్ల వ్యయంతో నిర్మించిన అధికారులు ప్రస్తుతం రహదారుల విస్తరణ పనులపై దృష్టిపెట్టారు.

రహదారుల విస్తరణ, కాలువల నిర్మాణం

ఏకకాలంలో రోడ్డు, కాలువ పనులు

లోవ దేవస్థానం ఆర్చిగేటు నుంచి మొదటి మెట్ల వరకు ఉన్న సుమారు 1.5 కి.మీ. రహదారిని రూ.1.60 కోట్లతో మరో మూడు మీటర్లు వెడల్పు చేస్తున్నారు. 400 మీటర్ల పొడవునా రహదారికి ఇరువైపులా మెగా సీసీ డ్రైన్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీంతోపాటు డెక్కన్ కంపెనీ సీఎస్‌ఆర్ నిధులు సుమారు రూ.50 లక్షల వ్యయంతో రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయి. రెండో ఘాట్‌రోడ్డులోకి మరో వారం రోజుల వ్యవధిలో వాహనాల రాకపోకలను అనుమతిస్తామని దేవస్థానం డిప్యూటీ కమిషనర్ విశ్వనాధరాజు తెలిపారు. రూ.మూడు కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్కలేటర్ పనులు మూడు నెలల వ్యవధిలో పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తెస్తామని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

పది విద్యార్థులూ..

తప్పులు సరిచేసుకోండిలా..

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్:

విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకం. ఉన్నత విద్యనభ్యసించిన తర్వాత ఏ ఉద్యోగానికి వెళ్లినా పదో తరగతి మార్కుల జాబితా కీలకం. ఈ మార్కుల జాబితాలో ఎటువంటి తప్పులు, పొరపాట్లు దొర్లినా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో ఆ తర్వాత అనేక సమస్యలు ఎదురవుతాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పదో తరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్ వివరాలు,..పాఠశాల రికార్డుల్లోని తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యుడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది.

ఇవి మార్చుకోవచ్చు..

- విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, శరీరంలో గుర్తులు (మోల్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది.
- పుట్టిన తేదీ మార్చుకోవడానికి మాత్రం అవకాశం లేదు. ● యూడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్ది డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత హెచ్‌ఎంలపై ఉంది. ఆయన నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

మిగిలింది కొన్ని రోజులే..

పదో తరగతి విద్యార్థులు తమ వివరాల సవరణకు ఈ నెల 7నుంచి 28 వరకు మాత్రమే అవకాశం కల్పించారు.

యానాం పునర్వైభవానికి చేయూత ఇవ్వండి

- సీఎం చంద్రబాబుతో జీఎన్ నాయుడు



సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న నాయుడు, ఎమ్మెల్యే దాట్ల

యానాం, న్యూస్‌టుడే: రీజెన్సీకి కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేసేలా కృషి చేసి పరిశ్రమ పునఃప్రారంభానికి సహకరించాలని సీఎం చంద్రబాబును డాక్టర్ జీఎన్ నాయుడు కోరారు. గురువారం అమరావతిలో జీఎన్ నాయుడు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు, గౌరీశంకర్ ముఖ్యమంత్రిని కలిశారు. యానాంలో రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు రావాలని సీఎంను నాయుడు కోరారు. యానాంలో పరిశ్రమలు తిరిగి ప్రారంభమైతే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, దీనికి సహకరించాలని ముఖ్యమంత్రిని నాయుడు కోరారు. అన్ని విధాలా సహకరించడానికి సీఎం చంద్రబాబు అంగీకరించారని విష్ణువర్ధనరావు తెలిపారు.

28న కలెక్టరేట్‌లో ఉద్యోగ మేళా

అమలాపురం కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, వికాస సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 28న కలెక్టరేట్‌లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేళాలలో సుమారు 12 కంపెనీలు 650 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నాయని తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. అర్హులు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన నకళ్లతో మేళాకు హాజరు కావాలని సూచించారు.

ఈ కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తులు

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల స్కిల్ హబ్‌లో ఈ కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు అర్హత కలిగిన యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపాలకృష్ణ తెలిపారు. ఈ కోర్సులో భాగంగా ఎంఎస్ ఆఫీస్, టాలీ జీఎస్టీ ఈఆర్‌పీ, కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్పిస్తారన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ చదువుకున్నవారు, 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయసు గలవారు అర్హులని చెప్పారు. ఇతర వివరాలకు 86399 51441 నంబరులో సంప్రదించాలని సూచించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

Montra 3-వీలర్ ఎలక్ట్రిక్ ఆటో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్ కావలెను. సీతంపేట, రాజమండ్రి. Contact: 94947 81111.

రాజమండ్రి, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు రికార్డ్ అసిస్టెంట్స్ (10th ఆపై), టెలికాలర్స్ (ఇంటర్ ఆపై) కంప్యూటర్ ఆపరేటర్ (డిగ్రీ ఆపై) కావలెను. 9989876799

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cell: 96667 29925, 98481 48777.

రాజమండ్రి ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్స్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్ వారు మాత్రమే. 9440177529, 9494117529

SECURITY GUARDS

తునిప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం॥ 30/31 రో॥ జీతం: 40000+ PF: 2000. రూ మ్ఫ్రీ. Ph: 7893197794, 8978480164.

EENADU for Advertisement Contact: 8008597607

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. **4-80** పై॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ నిజాయతీ

రూ. 7 లక్షల విలువైన ఆభరణాల అప్పగింత

పర్సును ప్రయాణికురాలికి అందజేస్తున్న ఆర్టీసీ డీఎం సుచరిత మార్గరేట్

గోకవరం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సుమారు రూ. 7లక్షల విలువైన బంగారు వస్తువులతో కూడిన పర్సును తిరిగి ఆ ప్రయాణికురాలికి అందించి ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ తన నిజాయతీని చాటుకున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన మడకం అమ్మాజీ రంపచోడవరంలో జరిగే బంధువుల వివాహ కార్యక్రమానికి బుధవారం ఆర్టీసీ బస్సులో వెళ్లారు. ఆ క్రమంలో ఆమె వద్ద ఉన్న పర్సు బస్సులో పడిపోయింది. గురువారం ఉదయం రంపచోడవరంలో బస్సు ఎక్కిన మరో మహిళ ఆ పర్సును గుర్తించి కండక్టర్‌కు అందజేశారు. తెరచి చూడగా అందులో 44 గ్రాముల హారం, 3 గ్రాముల చెంపసవరాలతో పాటు రూ. 420 నగదు, ఆధార్‌కార్డు ఉన్నాయి. కండక్టర్ ఏపీ శర్మ, డ్రైవర్ కె.శేషగిరిలు వీటిని గోకవరం ఆర్టీసీ డిపోలో అందజేశారు. అప్పటికే విషయం తెలుసుకున్న ప్రయాణికురాలు డిపోవద్దకు చేరుకొని వివరాలు తెలుపగా ఆ నగలు ఆమెవేనని సిబ్బంది గుర్తించారు. ఆర్టీసీ డీఎం సుచరిత మార్గరేట్ వాటిని తిరిగి ఆ మహిళకు అందజేశారు. సుమారు రూ. 7 లక్షల విలువైన బంగారు వస్తువులను తిరిగి ప్రయాణికురాలికి అందించడంలో నిజాయతీగా వ్యవహరించిన డ్రైవర్, కండక్టర్లను డీఎం అభినందించారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన ఇద్దరిపై కేసు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన ఇద్దరిపై పి.గన్నవరం పోలీసులు గురువారం చీటింగ్ కేసు నమోదు చేశారు. ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం. . డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం లంకలగన్నవరం గ్రామానికి చెందిన అంకాని గాయత్రీలక్ష్మీప్రసన్న బీటెక్ చదివారు. ఈమెకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె తండ్రి సత్యనారాయణను తెనాలికి చెందిన నన్నెపగ స్టెఫీఎవాంజలిన్ నమ్మించింది. ఆయన మేనల్లుడు మణికంఠ సలహా మేరకు ఆమెకు రూ. 2.65 లక్షలు ఇచ్చారు. అనంతరం హైదరాబాద్‌లోని ఒక కంపెనీలో ఉద్యోగం ఇప్పించగా యాజమాన్యం అయిదు నెలలైనా జీతం ఇవ్వకపోవడంతో డొల్ల కంపెనీగా గుర్తించారు. ఈ నేపథ్యంలో సత్యనారాయణ ఫిర్యాదు మేరకు స్టెఫీఎవాంజలిన్‌తో పాటు మణికంఠపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టపగలు.. నడిరోడ్డుపై బరితెగింపు

- దంపతుల నుంచి బంగారు గొలుసు లాక్కొని పరారీ
- వెంబడించి ఇద్దరిని పట్టుకున్న గ్రామస్థులు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: పట్టపగలు.. నడిరోడ్డుపై ఇద్దరు దుండగులు బరితెగించారు. బాధితులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. . పశువుల్లంకకు చెందిన రాజ్యలక్ష్మి గురువారం ఉదయం భర్తతో కలిసి మురమళ్ల నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళ్తున్నారు. వీరిని గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెంబడించారు. ఒక్కసారిగా వారిని సమీపించి ఆమె మెడలో రెండు కాసుల బంగారం గొలుసు లాక్కొని సలాదివారిపాలెం వైపు పరారయ్యారు. గ్రామస్థులు వెంటనే అప్రమత్తమై వారిని వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. వారిద్దరూ విజయవాడకు చెందిన భీమిరెడ్డి రాంతేజ, ఇంటూరి ప్రేమ్‌లుగా గుర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు.

వైద్యుడిపై గృహహింస కేసు నమోదు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వైద్యుడితో సహా అతని తల్లిపై పి.గన్నవరం పోలీసులు గురువారం గృహహింస కేసు నమోదు చేశారు. ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్టణానికి చెందిన వైద్యుడు నందిగామ అవినాష్‌రెడ్డికి పి.గన్నవరం మండలానికి చెందిన యువతితో 2024 అక్టోబరులో వివాహమైంది. అప్పట్లో కట్నకానుకల కింద రూ.25 లక్షల నగదు, 210 గ్రాముల బంగారు వస్తువులు ఇచ్చారు. అదనపు కట్నం రూ.కోటి తీసుకురావాలని అవినాష్‌రెడ్డి, అత్త శ్యామల ఆమెను నిత్యం మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారు. దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై గృహహింస కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: రాజోలు: 80085 74174, మలికిపురం: 80085 74229 కొత్తపేట: 90323 93884

దోమల నివారణకు చర్యలు

రావులపాలెం గ్రామీణం, న్యూస్‌టుడే: వేదరపల్లిలో దోమలు విపరీతంగా పెరిగిపోయాయి. పంచాయతీ కార్యదర్శి శర్మ దృష్టికి తీసుకొని వెళ్లగా దోమల నివారణకు మందు చల్లించారు.

విద్యుత్తు లైన్లకు మరమ్మతులు

స్పందనకు స్పందన

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: నార్కెడిమిల్లిలో వీధి దీపాలు సక్రమంగా వెలగడం లేదు. ఈ విషయాన్ని గ్రామ సర్పంచి పాల నాగేశ్వరరావు వద్ద ప్రస్తావించగా లైన్లకు మరమ్మతులు చేయించారు.

ఒక రోజు ముందుగానే పింఛన్ల పంపిణీ

కొత్తపేట: వచ్చే నెల 1న ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పింఛన్లు పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో పీఎస్ నరేష్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఫిబ్రవరి 28న (శనివారం) పంపిణీ చేస్తున్నారని, పింఛనుదారులంతా ఇళ్లవద్ద అందుబాటులో ఉండాలన్నారు. బయట ప్రాంతాల నుంచి వచ్చి పింఛను తీసుకునే వారు తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని కోరారు.

డ్రెయినేజీ వ్యవస్థపై అసెంబ్లీలో ప్రస్తావన

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పి.గన్నవరం నియోజకవర్గంలో డ్రెయినేజీ వ్యవస్థ అధ్వానంగా ఉందని ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ గురువారం అసెంబ్లీలో ప్రస్తావించారు. నాలుగు మండలాల్లోనూ ఈ వ్యవస్థ పూర్తిగా పాడైందని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామాల్లో పర్యటనకు వెళ్లినప్పుడు ప్రజలు ఈ సమస్యను తన దృష్టికి తీసుకొస్తున్నారని, బాగు చేసేందుకు ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

డ్రోన్‌తో కషాయాల పిచికారీతో లాభం

ఆలమూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంలో డ్రోన్‌తో ఆగ్నేయాస్త్రం పిచికారీ వల్ల వరిలో కాండం తొలుచు పురుగు నివారణ సాధ్యమవుతుందని ఆలమూరు ప్రకృతి వ్యవసాయాధికారులు కర్రా సూర్యప్రకాష్, మేడిశెట్టి శ్రీనివాస్ తెలిపారు. పెదపళ్లలో గురువారం డ్రోన్ ద్వారా కషాయాల పిచికారీపై రైతులకు అవగాహన కల్పించారు. వరిలో కోడిగుడ్డు, నిమ్మకాయ ద్రావణం గ్రోత్ ప్రమోటర్‌గా పని చేస్తుందన్నారు. రైతు బలుసు రామతారకం, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది పాల్గొన్నారు.

కారుణ్య నియామకపత్రం అందజేత

ఉప్పలగుప్తం: అమలాపురం డీటీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా కారుణ్య నియామకం పొందిన నవనీత్‌కు జిల్లా ఎస్పీ రాహుల్ మీనా, జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు గురువారం నియామకం పత్రం అందజేశారు.

విద్యుత్తు సరఫరాలో అంతరాయం నేడు

అయినవిల్లి, న్యూస్‌టుడే: అయినవిల్లి ఉప కేంద్రం పరిధిలో లైన్ల మరమ్మతుల కారణంగా మడుపల్లి, చింతనలంక, వెలువలపల్లి, అద్దంకివారి లంక గ్రామాలకు శుక్రవారం ఉదయం నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.రాంబాబు తెలిపారు. విద్యుత్తు వినియోగదారులు సహకరించాలని కోరారు.

రాజోలు

• రాజోలు • కొత్తపేట • పి.గన్నవరం

విద్యార్థులకు పరీక్ష కిట్లు పంపిణీ

ఆత్రేయపురం: హైదరాబాద్‌కు చెందిన క్షత్రియ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో స్థానిక మహాత్మాగాంధీ కళాశాలలోని పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లను గురువారం పంపిణీ చేశారు. ముఖ్య అతిథులుగా తెదేపా నేత సంజీవ్, జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు చిలుకూరి సతీష్‌రాజు, మండల పార్టీ అధ్యక్షుడు కూసంపూడి రామకృష్ణంరాజు హాజరై విద్యార్థులకు కిట్లు అందించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు వీరభద్రరావు, కళాశాల కరస్పాండెంట్ పి.ఎస్.రాజు పాల్గొన్నారు.

మలికిపురంలో ఉద్యోగ మేళా రేపు

మలికిపురం: మలికిపురంలోని ఎంవీఎన్‌జేఎస్ అండ్ ఆర్‌వీఆర్ డిగ్రీ కళాశాలలో ఈ నెల 28న మెగా ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి డి.హరిశ్చంద్రప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. పది సంస్థల ద్వారా 410 మందికి ఉద్యోగాలు లభించనున్నట్లు చెప్పారు. వివరాలకు 8247645389, 7396926443 చరవాణి నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

దాతల సాయం.. సమకూరిన క్రీడా వసతి

మామిడికుదురు, న్యూస్‌టుడే: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో పీఎంశ్రీ, దాతల సహకారంతో రన్నింగ్ ట్రాక్ సిద్ధమైంది. గతంలో రూ.5 లక్షలు మంజూరైనా నిధులు చాలకపోవడంతో దాతల సహకారం కోరారు. పూర్వ విద్యార్థులు రూ.2 లక్షలు సమకూర్చడంతో మొత్తం రూ.7 లక్షల వ్యయంతో 200 మీటర్ల మేర ట్రాక్ నిర్మాణం సాకారమైంది. పరుగు పోటీలకు ఉపయోగకరంగా దీనిని పూర్తిస్థాయిలో తీర్చిదిద్దినట్లు ప్రధానోపాధ్యాయులు బి.చిరంజీవిరావు తెలిపారు.

తోటమెరకలో కబడ్డీ పోటీలు

మామిడికుదురు, న్యూస్‌టుడే: గోగన్నమఠం పరిధి తోటమెరకలో వేంచేసిన పెద్దింట్లమ్మవారి ఉత్సవాలను పురస్కరించుకుని నిర్వహించిన కబడ్డీ పోటీలు గురువారం రాత్రి ఉత్కంఠభరితంగా జరిగాయి. ఉమ్మడి గోదావరి జిల్లాల నుంచి 12 టీమ్‌లకు సంబంధించి క్రీడాకారులు పాల్గొన్నారు. విజేతలైన వారికి ప్రథమ రూ.10 వేలు, ద్వితీయ రూ.7 వేలు, తృతీయ రూ.5 వేలు నగదు బహుమతులు అందజేయనున్నట్లు శ్రీరామ యూత్ నిర్వాహకులు తెలిపారు. ఉత్తమ క్రీడాకారులకు కూడా నగదు బహుమతులు అందజేస్తామన్నారు.

పూర్తయిన మంచినీటి సంప్

మామిడికుదురు, న్యూస్‌టుడే: లూటుకుర్రులో దాదాపు రెండేళ్లుగా నిరుపయోగంగా ఉన్న మంచినీటి సంప్ పనులు ఎట్టకేలకు పూర్తయ్యాయి. రూ.47.35 లక్షలతో చేపట్టిన పనులు 2023లో చివరి దశలో నిలిచిపోయాయి. విద్యుదీకరణ లేకపోవడం, పైపులైన్ల అనుసంధానం జరగకపోవడంతో నిరుపయోగంగా మారింది. దీనిని ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికుల విన్నపాల మేరకు గ్రామీణ మంచినీటి విభాగం అధికారులు స్పందించి ఇటీవల పనులు పూర్తిచేసి ప్రయోగాత్మకంగా ఆచరణలోకి తీసుకొచ్చారు. త్వరలో ఎమ్మెల్యే ప్రారంభోత్సవం చేయనున్నట్లు సర్పంచి అడబాల తాతకాపు తెలిపారు.

వంతెనలు శిథిలం.. ప్రయాణం భయం

– న్యూస్‌టుడే, మలికిపురం

ప్రయాణం సాఫీగా సాగాలంటే రహదారులు, వాటిని అనుసంధానించే వంతెనలు కీలకం. రాజోలు నియోజకవర్గంలోని పలు వంతెనలు శిథిల స్థితికి చేరాయి. ఏ క్షణంలోనైనా కుప్పకూలే పరిస్థితుల్లో ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. నిత్యం వీటిపై భయం గుప్పిట్లో జనం ప్రయాణాలు సాగిస్తున్నారు.

అడుగున స్లాబులు దెబ్బతిని..

● మలికిపురం మండల కేంద్రంలోని వేపచెట్టు మీడియం డ్రెయిన్‌పై బాప్టిస్ట్ పాఠశాల సమీపంలో సుమారు 60 సంవత్సరాల క్రితం నిర్మితమైన వంతెన అడుగు భాగాన స్లాబు పెచ్చులూడి ఇనుప ఊచలు కనిపిస్తున్నాయి. రక్షణ గోడల సిమెంటు పెచ్చులూడాయి. సత్యజ్యోతి సినిమా హాలు వద్ద, విశ్వేశ్వరాయపురం ఐస్ ఫ్యాక్టరీ సమీపంలో వంతెనలు ఇదే స్థితిలో ఉన్నాయి. ● భూపతివారిపేటలో గన్నవరం ప్రధాన పంటకాలువపై ఎత్తువంతెన శిథిలమైంది. ఇటీవల దీనికి కొంత మరమ్మతులు చేశారు. ● గూడపల్లి గంటాలమ్మ గుడి నుంచి కూనవరం వెళ్లే రోడ్డులో ములికిపల్లి డ్రెయిన్‌పై, శంకరగుప్తం మేజరు డ్రెయిన్‌పై బట్టేలంక-శంకరగుప్తం

మలికిపురం సత్యజ్యోతి సినిమాహాలు సమీపంలోని వేపచెట్టు మీడియం డ్రెయిన్‌పై శిథిల వంతెన

వంతెనలు ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నాయి. ● రాజోలు మండలం చింతలపల్లి కళింగులు కూడలిలో పంట కాలువపై, సోంపల్లిలో గన్నవరం ప్రధాన పంటకాలువపై, వేగివారిపాలెంలో వంతెనల రక్షణ గోడలు కూలి ప్రమాదాలు సంభవిస్తున్నా పట్టించుకోని పరిస్థితి ఉంది.

అత్యవసరంగా నిర్మించాల్సినవి..

సఖినేటిపల్లి మండలం గుడిమూల వద్ద ఏటిగట్టు సమీపంలోని శిథిల వంతెన ప్రమాదాలకు నిలయంగా మారింది. నిత్యం అంతర్వేది పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులు, పర్యాటకులు దీని మీదుగానే రాకపోకలు సాగిస్తున్నారు. రక్షణగోడ ఎన్నిసార్లు నిర్మించినా పడిపోతూ ఆందోళన కలిగిస్తోంది. కేశవదాసుపాలెం కాలువ మొగ వద్ద, మెండుపాలెంలోని శంకరగుప్తం డ్రెయిన్‌పై స్లూయిస్ కం వంతెన పూర్తిగా శిథిలమైంది. టేకిశెట్టిపాలెంలోని మాజీ ఎంపీపీ నల్లి సుధీర్ నివాసం సమీపంలోని, అంతర్వేదిపాలెం చింతావారి తూము వద్ద వంతెనల రక్షణ గోడలు సరిగా లేక ప్రమాదాలు సంభవిస్తున్నాయి. వీటన్నింటిని అత్యవసరంగా నిర్మించాల్సి ఉంది.

అధికారి ఏమన్నారంటే..

డ్రెయిన్లపై వంతెనల పరిస్థితి పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటామని జలవనరులశాఖ ఏఈఈ బి.రేష్మా చెప్పారు. కొన్నింటికి ప్రతిపాదనలు పంపామన్నారు. శంకరగుప్తం మేజర్ డ్రెయిన్‌పై కొత్తగా నిర్మాణానికి ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపించినట్లు ర.భ.శాఖ ఏఈ కె.రవీంద్ర చెప్పారు.

అమ్మవారి ప్రభను ఊరేగిస్తున్న భక్తులు

వైభవంగా పెద్దింట్లమ్మ జాతర

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: మెండుపాలెం పెద్దింట్లమ్మవారి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం ప్రభను బాజాభజంత్రీలు, బాణసంచా కాల్పులు, గరగ నృత్యాలతో ఊరేగించారు. రాత్రి జలదుర్గ-గోకర్ణేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు. వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. దేవాదాయశాఖ జిల్లా ఏసీ సత్యనారాయణ, సీఐ నరేష్ కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సహాయ కమిషనర్ నాగవరప్రసాద్, ఎస్సై దుర్గాశ్రీనివాస్, దేవాదాయశాఖ తనిఖీ అధికారి రామలింగేశ్వరరావు పాల్గొన్నారు.

పాల విక్రయ కేంద్రాల తనిఖీ

పి.గన్నవరం, న్యూస్‌టుడే: పాలవిక్రయ కేంద్రాల వద్ద పరిశుభ్రత పాటించాలని పశుసంవర్ధకశాఖ పి.గన్నవరం ప్రాంతీయ ఆసుపత్రి సహాయ సంచాలకులు డాక్టర్ బి.యోగానంద్ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు. రాజమహేంద్రవరంలో కల్తీపాల ఘటన నేపథ్యంలో గురువారం పి.గన్నవరం మండలంలో వివిధ పాలవిక్రయ కేంద్రాలను ఆయన తనిఖీ చేశారు. శీతలీకరణ యంత్రాల వద్ద ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. రైతుల నుంచి వచ్చే పాలను తీసుకునే విషయంలోనూ కొనుగోలుదారులు జాగ్రత్తలు పాటించాలన్నారు.

పి.గన్నవరంలో తనిఖీ చేస్తున్న డాక్టర్ యోగానంద్

మండలిలో వైకాపా తీరు హేయం: వేమా

రాజోలు, న్యూస్‌టుడే: శాసనమండలిలో గురువారం వైకాపా సభ్యులు వ్యవహరించిన తీరు హేయమైందని భాజపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీవేమా అన్నారు. రాజోలులో గురువారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భాజపా ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజు మాట్లాడుతుండగా వైకాపా సభ్యులు మైక్ లాక్కుని దాడి చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. సభా మర్యాదను నిర్వీర్యం చేసి దాడి చేసిన సభ్యులను సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చెల్లింగి త్రినాథరావు, వడ్లమూడి ప్రకాశరావు, దేవళ్ల మాణిక్యాలరావు, జొన్నలగడ్డ గోపాలకృష్ణ, ఎన్.బాలకృష్ణ, పాటబళ్ల అప్పాజీ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అయ్యాజీవేమా

వెంకన్నను దర్శించుకున్న సినీనటులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామిని గురువారం సినీనటులు అన్నపూర్ణ, రజిత దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి చరిత్రను ఆలయ అర్చకులు వారికి వివరించారు.

బెర్ములు లేక ఇక్కట్లు

విలస గ్రామంలో ఇటీవల పంచాయతీ కార్యాలయం నుంచి ప్రధాన రహదారిని అభివృద్ధి చేశారు. ఇరువైపులా బెర్ములు లేకపోవడంతో రాకపోకలకు గ్రామస్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎదురుగా వాహనాలు వచ్చిన సమయంలో తప్పుకునేందుకు వీలులేక ప్రమాదాలు జరుగుతున్నాయి. బెర్ములు వేసేవిధంగా చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ జేఈ ఆనందబాబు తెలిపారు. – న్యూస్‌టుడే, అయినవిల్లి

పునాది దశలోనే నిలిచి..

ముక్కామల పీహెచ్‌సీ పరిధిలోని పుల్లేటికుర్రు-1 ఆరోగ్య కేంద్ర నిర్మాణం అసంపూర్తిగా నిలిచిపోయింది. గత వైకాపా పాలనలో పనులు ప్రారంభించారు. పునాదుల్లో వేసిన ఇనుప ఊచలు తుప్పు పట్టిపోతున్నాయి. ప్రస్తుతం భవనం లేకపోవడంతో సిబ్బంది పరాయిపంచన కాలక్షేపం చేస్తున్నారు. దీనిపై సర్పంచి జల్లి బాలరాజును వివరణ కోరగా తిరిగి పనులు ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, అంబాజీపేట

భవనం కూలితే ప్రాణాపాయమే..

పుల్లేటికుర్రు ఉన్నత పాఠశాల వీధిలోని పశువైద్యశాల భవనం శిథిలమైంది. చుట్టూ తుప్పలు, పిచ్చిమొక్కలు పెరిగిపోయాయి. విధులు నిర్వహించేందుకు వైద్యులు, ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. దీన్ని నిర్మించి మూడు దశాబ్దాల పైబడింది. స్లాబు లీకైపోతోంది. వర్షం వస్తే ఇబ్బందులు తప్పడం లేదు. దీనిపై గతంలోనే అనేక సార్లు ప్రతిపాదనలు తయారు చేసి పంపినప్పటికీ ఫలితం లేదని సర్పంచి జల్లి బాలరాజు తెలిపారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

సిమెంట్ రోడ్డు.. నిలువునా చీలి..



పేరవరం ఎత్తిపోతల పథకం మీదుగా రాజవరం, బొబ్బర్లంక వెళ్లే సిమెంటు రోడ్డు నిలువునా చీలిపోయి ప్రమాదకరంగా మారింది. ఒక్కోసారి గాడిలో వాహనాలు పడి అదుపు తప్పుతున్నాయి. పలువురు గాయాలపాలైన సందర్భాలు ఉన్నాయి. అధికారులు కలుగజేసుకుని మరమ్మతులు చేయించాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయాన్ని పంచాయతీరాజ్ ఏఈఈ వీరభద్రరావు వద్ద ప్రస్తావించగా ఇబ్బందులు లేకుండా మరమ్మతులు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, ఆత్రేయపురం

ప్రమాదం అంచున ప్రయాణం

అంబాజీపేట-అమలాపురం రూరల్ మండలం బండారులంకను కలిపే ప్రధాన వంతెన ఇది. నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఓ వైపున ప్రమాదకరంగా ఉంది. అప్రమత్తంగా లేకపోతే సరాసరి కాలువలో పడిపోయే ప్రమాదం ఉంది. ర.భ.శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, అంబాజీపేట

సీఎం సహాయ నిధితో పేదలకు భరోసా

మంజూరు పత్రాలు అందుకున్న వారితో నాయకులు

ఆలమూరు, న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ సాయం అందుతుందని తెదేపా నాయకుడు బండారు సంజీవ్ అన్నారు. ఆలమూరు శ్రీకృష్ణదేవరాయ కల్యాణ మండపంలో గురువారం ఆయన చేతుల మీదుగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆలమూరు మండలానికి చెందిన 33 మందికి రూ.15,15,748 విలువైన మంజూరు పత్రాలు అందజేశారు. కూటమి నాయకులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల ఇంటింటి ప్రచారం

రాజోలు: కార్పొరేట్‌కు దీటుగా ప్రభుత్వ కళాశాలల్లో విద్యాబోధన చేస్తున్నామని కడలి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కడలి వెంకటేశ్వర్లు తెలిపారు. ఇంటర్‌లో విద్యార్థులను చేర్పించేందుకు గ్రామంలో గురువారం విద్యాకమిటీ ఛైర్మన్ వడ్లమూడి ప్రకాశరావు, ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ తిరిగారు.

ఆంక్షలు పట్టలేదు..

– న్యూస్‌టుడే, పి.గన్నవరం

పి.గన్నవరం వద్ద వైనతేయ గోదావరి నదిపై డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డు వంతెనకు మరమ్మతులు చేస్తున్న నేపథ్యంలో ఈ నెల 10 నుంచి దీనిపై పాదచారులను సైతం అనుమతించకుండా రాకపోకలు పూర్తిగా నిలుపుదల చేశారు. కాటన్ అక్విడక్టుపై టిప్పర్లు, ఆర్టీసీ బస్సులు, లారీలు, పొక్లెయిన్లు వంటి భారీ వాహనాలు మినహా మిగిలిన వాటిని అనుమతిస్తూ ట్రాఫిక్‌ను మళ్లించారు. భారీ వాహనాలు వెళ్లకుండా జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు లస్కర్లకు డ్యూటీలు వేసి 24 గంటలూ కాపలా కాయిస్తున్నారు. అయినప్పటికీ కొన్ని భారీ వాహనాలు వెళుతున్న పరిస్థితులు విమర్శలకు తావిస్తోంది.

పలువురి ఆందోళన

ప్రధానంగా కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెన వెడల్పు తక్కువగా ఉంటుంది. దీనిపై భారీ వాహనాలను అనుమతిస్తే పాదచారులు, ద్విచక్ర, చిన్నకార్ల చోదకులు ఇబ్బందులు పడతారని, అన్నింటికీ మించి కాలంచెల్లిన అక్విడక్టు ప్రాంతం నుంచి భారీ వాహనాలు అనుమతిస్తే ఆనక ఇబ్బందులు వస్తాయని దూరదృష్టితో ఆలోచించి జలవనరులశాఖ ఇంజినీరింగ్ అధికారులు ఆంక్షలు విధించారు. మరోవైపు డొక్కా సీతమ్మ అక్విడక్టు రోడ్డువంతెన మరమ్మతు పనులు శరవేగంగా నిర్వహిస్తున్నారు. 42 రోజుల గడువుకు సంబంధించి ఇంత వరకు 16 రోజులు గడిచిపోయాయి. మరో 26 రోజుల్లో పనులు పూర్తవుతాయి. అంతవరకు కాటన్ అక్విడక్టు రోడ్డువంతెనపై భారీ వాహనాలు వెళ్లకుండా ఆంక్షలను కచ్చితంగా పాటించాల్సిన అవసరం ఉంది. గురువారం ఒక పొక్లెయిన్ వేగంగా వెళ్లిన పరిస్థితులతో అంతా ఆందోళన చెందారు. పది రోజుల క్రితం ఒక భారీ వాహన చోదకుడు తెల్లవారు జామున ఇక్కడ పహారా కాస్తున్న లస్కర్ల మాటను లక్ష్య పెట్టకుండా దూసుకుపోయాడు. ట్రాఫిక్‌ను పునరుద్ధరించేవరకు ఆంక్షలను ప్రతిఒక్కరూ పాటించాల్సిందేనని అధికారులు చెబుతున్నారు.

కాటన్ అక్విడక్టు రోడ్డు వంతెనపై వెళుతున్న పొక్లెయిన్

ఒలింపియాడ్‌లో విద్యార్థిని ప్రతిభ

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలు మండలం శివకోటిలోని ప్రభుత్వ గురుకుల పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న టి.షాలిని గత నవంబరులో నిర్వహించిన 52వ మేథమేటిక్స్ ఒలింపియాడ్‌లో సబ్‌జూనియర్ విభాగంలో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంక్ సాధించినట్లు ప్రిన్సిపల్ లలితకుమారి గురువారం తెలిపారు. రెండు రోజుల క్రితం గుంటూరులో జరిగిన ఓ కార్యక్రమంలో నిర్వాహకులు విద్యార్థినిని సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారన్నారు. షాలినిని, ఆమెకు గైడ్‌గా వ్యవహరించిన కుసుమను ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభినందించారు.

నిర్వాహకుల నుంచి ప్రశంసాపత్రం అందుకున్న షాలిని

ఎమ్మెల్సీ వీర్రాజుపై దాడి సిగ్గుచేటు

కొత్తపేట, న్యూస్‌టుడే: శాసనమండలిలో ఎమ్మెల్సీ సోము వీర్రాజుపై వైకాపా సభ్యుల దాడి సిగ్గుచేటని భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాలూరి సత్యానందం ఖండించారు. ఇది ప్రశ్నించే గొంతును అడ్డుకోవడమేనన్నారు. ప్రజాక్షేత్రంలో వైకాపాకు ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

20 మంది జూదరుల అరెస్టు

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడిబాడవలో జూద స్థావరంపై గురువారం దాడి చేసి 20 మందిని అరెస్టు చేసినట్లు నగరం ఎస్సై చైతన్యకుమార్ తెలిపారు. వారి నుంచి రూ.32 వేలు నగదు సహా 8 ద్విచక్ర వాహనాలు, 19 చరవాణులు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ సర్పంచి మృతికి సంతాపం

మలికిపురం, న్యూస్‌టుడే: పశ్చిమగోదావరి జిల్లా ఉండి గ్రామంలో జరిగిన గ్యాస్ సిలిండర్ ప్రమాదంలో చికిత్స పొందుతూ మృతిచెందిన తూర్పుపాలెం గ్రామ మాజీ సర్పంచి ఒగ్గు సుబ్బాయమ్మ అంత్యక్రియలు స్థానిక శ్మశానవాటికలో నిర్వహించారు. పోస్టుమార్టం అనంతరం బుధవారం అర్ధరాత్రి తూర్పుపాలెంలోని స్వగృహానికి చేరుకున్న మృతదేహానికి గురువారం ఉదయం అంత్యక్రియలు పూర్తిచేశారు. పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, ప్రముఖులు పాల్గొని సంతాపం తెలిపారు.

అవీ ఇవీ అన్నీ

పాఠశాలకు వితరణ

మామిడికుదురు, న్యూస్‌టుడే: పాశర్లపూడి జడ్పీ ఉన్నత పాఠశాలకు స్థానిక రామగంగ ట్రస్టు ఆధ్వర్యంలో రూ.20 వేలు విలువైన సౌండ్ సిస్టంను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్టు అధ్యక్షుడు బి.సూర్యప్రకాశరావును ప్రధానోపాధ్యాయిని రమాదేవి, ఉపాధ్యాయులు అభినందించారు.

డిగ్రీ కళాశాలకు చెక్కు అందజేత

రాజోలు, న్యూస్‌టుడే: రాజోలుకు చెందిన బలభద్ర రాయుడు స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కుర్చీల ఏర్పాటుకు వితరణ చేశారు. ప్రిన్సిపల్ పి.సాయిబాబుకు గురువారం రూ.25 వేలు చెక్కు అందజేశారు. ఉప ప్రిన్సిపల్ కృష్ణమూర్తి పాల్గొన్నారు.

'ధ్యాన-జ్ఞాన ఉగాది' వేడుకలపై ప్రచారం

అంబాజీపేట, న్యూస్‌టుడే: ఆత్రేయపురం మండలం రాజవరం(పేరవరం)లో ఉన్న వశిష్ఠ గౌతమి పిరమిడ్ ధ్యాన మహాశక్తి క్షేత్రంలో మార్చి 13 నుంచి 19 వరకు జరిగే ధ్యాన-జ్ఞాన ఆరో ఉగాది వేడుకలకు తరలిరావాలని పిరమిడ్ మాస్టర్లు కోరారు. ఉగాదిని పురస్కరించుకుని ధ్యాన కోనసీమ టీమ్ ఆధ్వర్యంలో అంబాజీపేటలో గురువారం ప్రచారం నిర్వహించారు.

ప్రతిష్ఠాత్మకంగా జనసేన సభ్యత్వ నమోదు ఎమ్మెల్యే వరప్రసాద్

మలికిపురం, రాజోలు, పి.గన్నవరం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వ నమోదును ప్రతిష్ఠాత్మకంగా చేపట్టాలని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పిలుపునిచ్చారు. రాష్ట్ర మార్క్‌ఫెడ్ డైరెక్టర్ గుండుబోగుల పెద్దకాపు ఆధ్వర్యంలో మలికిపురం వినాయకుడి ఆలయం వద్ద ఈ కార్యక్రమాన్ని ఆయన గురువారం ప్రారంభించారు. మండల, గ్రామశాఖ అధ్యక్షులు మల్లిపూడి సత్తిబాబు, బొల్లం ప్రసాద్‌ల ద్వారా మొదటి సభ్యత్వాన్ని పల్లపోతు హనుమంతరావు(బంగారం) నమోదు చేసుకున్నారు. ఎంపీపీ సత్యవాణి, రాష్ట్ర కార్యదర్శి మహాలక్ష్మీప్రసాద్, సంయుక్త కార్యదర్శులు మోహన్, బాలాజీ, జిల్లా నాయకుడు రవికిరణ్, ఫణికుమార్, ఏఎంసీ డైరెక్టర్ లలితామోహన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ● రాజోలులో మండల ప్రధాన కార్యదర్శి పిప్పళ్ల లక్ష్మణరావు సభ్యత్వ నమోదుపై రచించిన గీతాన్ని ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సూరిశెట్టి శ్రీనివాసరావు, దిరిశాల బాలాజీ, పినిశెట్టి బుజ్జి, చింతా ప్రసాద్, కోళ్ల బాబి, బొమ్మిడి మహేష్, కాట్నరాజు తదితరులు పాల్గొన్నారు. ● పి.గన్నవరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గోడప్రతులు ఆవిష్కరించారు. ఉమ్మడి జిల్లా పార్టీ కార్యదర్శి వాసంశెట్టి కుమార్, నగరం ఎ.ఎం.సి. ఛైర్మన్ పెనుమాల లక్ష్మి, జాలెం శ్రీనివాసరాజా, పెన్నమరెడ్డి నాయుడు, మహిపాల తాతాజీ, తాటికాయల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

మలికిపురంలో తొలి సభ్యత్వం తీసుకున్న హనుమంతరావు

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

ఊబలంక బ్రాంచ్ (3076) తూర్పు గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 533237

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింది ఉదహరించిన ఖాతాదారులు తమ బంగారు వస్తువుల హామీపై తీసుకొను అప్పులు తిరిగి చెల్లించమని అనేక డిమాండు నోటీసులు ఇచ్చినను అప్పులు తిరిగి చెల్లించని కారణంగా బ్యాంకు నిబంధనల ప్రకారం ది.30.03.2026, సోమవారం, మధ్యాహ్నం గం.12.00లకు మా బ్యాంకు ఆవరణలో వేలం వేయబడును.

ఋణగ్రహీత పేరు	ఖాతా నెంబరు	లోన్ తేది	స్థూల బరువు	నికర బరువు
పడాల సత్యనారాయణ రెడ్డి (మరణించినారు)	307603214000823	26.03.2020	212 గ్రా॥	189 గ్రా॥
పగడాల ఏడుకొండల రెడ్డి (మరణించినారు)	307603214003247	18.02.2021	69 గ్రా॥	59 గ్రా॥

షరతులు, నిబంధనలు: 1) వేలంలో పాల్గొనదలచినవారు రూ.1,000/-లు ధరావత్తు సొమ్ము చెల్లించి వేలంలో పాల్గొనవలెను. బాకీ మొత్తంతో పాటు ఇతర ఖర్చులు ప్లస్ వడ్డీ చేర్చబడతాయి. 2) ఖాతాదారులలో ఎవరికైనా బ్యాంకు పంపిన నోటీసులు ఏ కారణం చేతనైనా అందని యెడల వారికి కూడా ఈ ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. 3) ఏ విధమైన కారణం చూపకుండా వేలం షరతులు మార్చుటకు, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. 4) ఆభరణముల నాణ్యత బరువు, తదితర విషయాలలో వేలం తదుపరి వచ్చు ఏ విధమైన ఫిర్యాదు/క్లెయిమ్‌లకు బ్యాంకు వారికి ఎటువంటి బాధ్యత ఉండదు.

సంప్రదించవలసిన ఫోన్ నెం.89259 53076

తేది: 27-02-2026 సం/-బ్రాంచి మేనేజర్

అమలాపురం

• అమలాపురం • ముమ్మిడివరం • రామచంద్రపురం

ఓటర్ల జాబితాల పరిశీలన

కాట్రేనికోన, న్యూస్‌టుడే: పంచాయతీ పాలకవర్గ సభ్యుల పదవీకాలం త్వరలో ముగియనుండటంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ప్రస్తుతమున్న ఓటర్ల జాబితాలను అధికారులు సిద్ధం చేస్తున్నారు. కాట్రేనికోన మండలంలో 16 పంచాయతీలకు సంబంధించి 2026 జనవరి వరకు ఉన్న ఓటర్ల జాబితాలలో వివిధ అంశాలను ఆయా కార్యదర్శులు సిబ్బంది పరిశీలించి కంప్యూటర్లలో నిక్షిప్తం చేస్తున్నారు.

డ్రోన్‌తో మందుల పిచికారీ లాభదాయకం

ఆలమూరు: ప్రకృతి వ్యవసాయంలో డ్రోన్‌తో ఆగ్నేయాస్త్రం పిచికారీ వల్ల వరిలో కాండం తొలుచు పురుగు నివారణ సాధ్యమవుతుందని ఆలమూరు ప్రకృతి వ్యవసాయాధికారులు కర్రా సూర్యప్రకాష్, మేరేటి శ్రీనివాస్ తెలిపారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మండలంలో ఈ నెల 27న విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు ఏఈ కె.రాంబాబు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు సరఫరా నిలుపు చేస్తామన్నారు. నూతనంగా నిర్మించనున్న 11 కేవీ లైన్ పనుల కారణంగా ఈ అంతరాయం ఏర్పడుతుందన్నారు.

నిత్యాన్నదాన పథకానికి వితరణ

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల వీరేశ్వరస్వామి ఆలయంలో నిత్యాన్నదాన పథకానికి ఇంజరం గ్రామానికి చెందిన తుమ్మూరి పేర్రాజు గురువారం రూ.10 వేలు అందజేశారు. దాతను ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామివారి చిత్రపటం బహూకరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: ధవళేశ్వరం: 91212 29057, కడియం: 91212 29062, అనపర్తి: 91000 20947

ఉ. 10 - మ. 1

పూడిక తీశారు

సమస్య: ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని మార్కెట్ ప్రాంతంలో డ్రెయిన్ పూడిపోవడంతో నీరు దిగక ఇబ్బందులు పడుతున్నాం. -వి.సత్యనారాయణ, స్థానికుడు

సమస్య: నగర పంచాయతీ పరిధిలోని బళ్లగేటు ప్రాంతంలో డ్రెయిన్ చెత్త పేరుకుపోయి మురుగు ముందుకు సాగడం లేదు. -ఎం.గోపాలరావు, స్థానికుడు

పరిష్కారం: బళ్లగేటు, మార్కెట్ ప్రాంతాల్లో పారిశుద్ధ్య సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లడంతో పారిశుద్ధ్య సిబ్బందిని పంపి సమస్యను పరిష్కరించారు. -న్యూస్‌టుడే, ముమ్మిడివరం

విద్యార్థుల జయభేరి

రాష్ట్ర స్థాయి సైక్లింగ్ పోటీలకు ఎంపిక

న్యూస్‌టుడే, ముమ్మిడివరం

ఆ విద్యార్థులు సైక్లింగ్ పోటీల్లో సత్తాచాటారు. ఇటీవల అమలాపురంలో నిర్వహించిన శాప్ లీగ్-2026లో ముమ్మిడివరం జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన ముగ్గురు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. వీరు మార్చి 4, 5 తేదీల్లో విజయవాడలో నిర్వహించే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. జిల్లా స్థాయిలో సాధారణ సైకిల్‌తో తలపడ్డా.. విజేతలుగా నిలిచారు. రాష్ట్ర స్థాయిలో పోటీ ఎక్కువగా ఉండే నేపథ్యంలో స్పోర్ట్స్ సైకిల్ అవసరం అవుతుంది. వీటిని అందించడానికి దాతలు ముందుకు వస్తే అక్కడ ప్రతిభ చూపుతామని విద్యార్థులు చెబుతున్నారు. జిల్లా నుంచి బాలురు, బాలికల విభాగంలో 8 మంది, వ్యక్తిగత విభాగంలో 8 మంది రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు.

విజయమే లక్ష్యంగా..

ఆరో తరగతి నుంచీ పాఠశాలకు సైకిల్‌పైనే వెళ్తున్నా. దీంతో సైక్లింగ్‌పై పట్టు సాధించా. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో జిల్లా స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజయం సాధించడం ఆనందంగా ఉంది. వ్యక్తిగత విభాగంలో ఉత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యా. విజయవాడలో నిర్వహించే పోటీల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగుతా.

-ఎం.రూప ప్రత్యూష, 9వ తరగతి

మెలకువలు తెలుసుకుని..



ఈ పోటీల్లో పాల్గొని విజయం సాధించడానికి తగిన కసరత్తు, మెలకువలు అవసరం. రోజూ సైకిల్ తొక్కడం అలవాటు ఉండటం. ప్రతిభను గుర్తించి పాఠశాలలో వ్యాయామోపాధ్యాయులు మెలకువలు నేర్పుతూ పోటీలకు సన్నద్ధం చేశారు. రాష్ట్రస్థాయి పోటీలకు బృంద విభాగంలో పాల్గొనడానికి ఎంపికయ్యా. అక్కడ మరింత ప్రతిభ కనబర్చడానికి రోజూ సాధన చేస్తున్నా.

-ఎస్.ధనుష్, 9వ తరగతి

రాష్ట్ర స్థాయిలోనూ రాణిస్తా..

ప్రస్తుత జీవన శైలి మారడంతో ఆరోగ్యానికి సైక్లింగ్ ఎంతో అవసరం. వ్యాయామోపాధ్యాయులు ఇచ్చిన శిక్షణ పోటీలకు ఎంపిక కావడానికి దోహదపడింది. జిల్లా స్థాయిలో సహచర విద్యార్థులతో పోటీపడి విజయం సాధించడం ఆనందంగా ఉంది. రాష్ట్ర స్థాయిలో విజయం సాధించడానికి కృషి చేస్తా.

-జె.ధనుష్‌బాబు, 9వ తరగతి

తెలుగు మహాసభల్లో పాల్గొనే అవకాశం

మహాసభల్లో పాల్గొనడానికి విద్యార్థులకు ప్రవేశపత్రాలు అందజేత

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: అమలాపురంలోని కిమ్స్ ప్రాంగణంలో ఈనెల 28, మార్చి ఒకటో తేదీన నిర్వహించే తెలుగు మహాసభల్లో ముమ్మిడివరం మండలం కొమానపల్లి జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు పాల్గొంటున్నారని ప్రధానోపాధ్యాయుడు వి.శ్రీనివాసరావు తెలిపారు. చిత్రలేఖనం పోటీల్లో పాఠశాలకు చెందిన ఒ.రామకృష్ణ, వక్తృత్వ పోటీల్లో ఎం.తేజో రజని, పద్యధారణలో ఆర్.దివ్యబాల ఉత్తమ ప్రతిభ కనబరిచారన్నారు. తెలుగు మహాసభల్లో చిత్రలేఖనం, వక్తృత్వం, పద్యపఠనం పోటీల్లో పాల్గొనే అవకాశం దక్కించుకున్నారన్నారు.

ఫుట్‌బాల్ క్రీడతో ఆరోగ్యం

సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

యానాం, న్యూస్‌టుడే: ప్రపంచంలో ఫుట్‌బాల్‌కు ఎంతో ఆదరణ ఉందని, ఈ క్రీడ సాధన చేసేవారు ఎంతో ఆరోగ్యంగా ఉంటారని నవోదయ విద్యాలయ ప్రిన్సిపల్ శరత్‌చంద్ర కీర్తి అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో చేపట్టిన 'ఫుట్‌బాల్ ఫర్ స్కూల్' కార్యక్రమాన్ని గురువారం నవోదయ విద్యాలయంలో నిర్వహించారు. యానాం శాప్ సెంటర్ ఇన్‌ఛార్జి ఉదయకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని పది పాఠశాలలకు ఫుట్‌బాల్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

'ఆందోళన చేస్తే రౌడీలనడం సరికాదు'

యానాం, న్యూస్‌టుడే: ఓఎన్జీసీ గ్యాస్ పైప్‌లైన్ ప్రమాద పరిహారం కోసం 135 రోజులుగా ఆందోళన చేస్తున్న ప్రజల్ని రౌడీలుగా పుదుచ్చేరి మాజీ సీఎం నారాయణసామి వ్యాఖ్యానించడం సరికాదని, ఆయన మాటల్ని ఖండిస్తున్నామని మున్సిపల్ మాజీ ఛైర్మన్ గిడ్డి చంద్రరావు అన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ భయం గుప్పిట్లో బతుకుతున్న నాలుగు గ్రామాల ప్రజలు రాజకీయాలకు అతీతంగా ఆందోళన చేస్తుంటే పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు శిబిరం వద్దకు వచ్చే నిరసన తెలియజేశామన్నారు.

జిల్లా పరిషత్తు పాఠశాలలో ఆర్వో ప్లాంట్ ఏర్పాటు

పామర్రు, న్యూస్‌టుడే: కె.గంగవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు దాతలు నేమాని హరికృష్ణ, రామకృష్ణ సోదరులు రూ.లక్ష వ్యయంతో ఆర్వో ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. దాతల తండ్రి వెంకటనారాయణ గురువారం ప్రారంభించారు. విద్యార్థుల అవసరాలు తీర్చేందుకు సహకరిస్తున్న దాతలను ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు పితాని శ్రీనివాసు అభినందించారు. వట్టికూటి రామప్రసాద్, ఉపాధ్యాయులు సుమతి, రేణుక తదితరులు పాల్గొన్నారు.

మండలాల్లో విధుల నిర్వహణకు అనుమతులివ్వాలి

డీఈవో నాగేశ్వరరావుకు వినతి అందజేస్తున్న యూటీఎఫ్ నాయకులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: మార్చి నెలలో జరగబోయే పదో తరగతి పరీక్షలకు చీఫ్ సూపరింటెండెంట్, డీఓల నియామకంలో ... దూరంలో ఉన్న కేంద్రాలకు కేటాయించడం సరైన విధానం కాదన్నారు. అయినవిల్లి, కె.గంగవరం వంటి ప్రాంతాల్లో విధులు నిర్వహించడానికి గోదావరి రేవులు దాటడానికి పడవలపై ప్రయాణం చేయాలని యూటీఎఫ్ కోనసీమ జిల్లా శాఖ ప్రతినిధులు గురువారం డీఈఓ పి.నాగేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. పదో తరగతి పరీక్షల్లో చీఫ్ సూపరింటెండెంట్, డీఓల నియామకంలో ప్రభుత్వ విధానం అసంబద్ధంగా ఉందన్నారు. పనిచేస్తున్న ప్రాంతం నుంచి 20-30 కిలోమీటర్ల దూరంలో ఇబ్బందులు ఎదురౌతాయన్నారు. అనారోగ్యంతో ఉన్నవారు, 58 ఏళ్ల వయసు దాటిన వారిని చీఫ్, డీఓ విధుల నుంచి మినహాయించాలని కోరారు. యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు జీవీ రమణ, ప్రధాన కార్యదర్శి ఎంటీవీఎస్ సుబ్బారావు, గౌరవాధ్యక్షులు పెంకే వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు

స్వచ్ఛతపై అవగాహన

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణం రత్నంపేట పురపాలక సంఘ పాఠశాలలో మున్సిపల్ కమిషనర్ కె.వి.ఆర్.ఆర్.రాజు స్వచ్ఛత, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థి స్థాయి నుంచే శుభ్రతను అలవర్చుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పద్మ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సామాజిక చైతన్యం అవసరం

ప్రత్యేక శిబిరాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ రాఘవన్

యానాం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న పరిణామాలపై అవగాహన కలిగి ఉండాలని వక్తలు సూచించారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ సేవాపథకం ప్రత్యేక శిబిరాన్ని యానాం మున్సిపల్ కమిషనర్ ఎ.రాఘవన్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐటీఐ ప్రాంగణంలో మొక్కలు నాటారు. స్వచ్ఛభారత్ నిర్వహించారు. ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్, ప్రోగ్రాం ఆఫీసర్ వాసంశెట్టి ఆనంద్, నారాయణరావు, దివ్యశ్రీ పాల్గొన్నారు.

'మండలిలో దాడి అమానుషం'

పామర్రు, న్యూస్‌టుడే: భాజపా ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజుపై వైకాపా మండలి సభ్యులు గురువారం శాసనమండలిలో చేసిన దాడిని ఖండిస్తూ.. ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు కొప్పిశెట్టి చంద్రరావు ఆధ్వర్యంలో అముజూరులో సమావేశం ఏర్పాటు చేశారు. గౌరవాధ్యక్షుడు వెంకటరమణమూర్తి మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఇటువంటి చర్య గొడ్డలి పెట్టు వంటిదన్నారు. వైకాపాకు ప్రతిపక్ష హోదాను కూడా ప్రజలు ఇవ్వకపోయినా.. ఆ పార్టీ నాయకుల్లో మాత్రంలో మార్పు రాలేదన్నారు. సభా గౌరవాన్ని తుంగలో తొక్కి తోటి సభ్యునిపై దాడి చేసిన వారిని వెంటనే సస్పెండ్ చేయాలని తీర్మానించారు. నాయకులు గుర్రాల సత్యనారాయణ, నున్న సత్యనారాయణ, సలాది శేఖర్, ఎ.నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.

మార్చి 8న ఏఎంసీ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం

పామర్రు, న్యూస్‌టుడే: రామచంద్రపురం మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గం ఈ నెల 8న ప్రమాణస్వీకారం చేయనున్న నేపథ్యంలో గురువారం కె.గంగవరంలో రైతుల సమస్యలు అధ్యయనం చేసేందుకు, అందరినీ ఆహ్వానించేందుకు సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రైతులకు కూటమి ప్రభుత్వం మేలు చేస్తోందన్నారు. ప్రమాణ స్వీకార మహోత్సవానికి కూటమి నాయకులు, ప్రజలు, రైతులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఛైర్మన్‌గా ప్రమాణస్వీకారం చేసే అక్కల రిష్వంత్‌రాయ్, పాలకవర్గ సభ్యులు మాట్లాడారు. కార్యక్రమంలో కూటమి నాయకులు కర్రి చిట్టిబాబు, కె.చందు, ఎ.వి.రమణమూర్తి, చిర్రా రాజకుమార్, తెదేపా అధ్యక్షుడు మేడిశెట్టి రవికుమార్, డైరెక్టర్ మరివాడ చిన్నికృష్ణ, సొసైటీ అధ్యక్షుడు నేమాని సత్యనారాయణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అక్కల

వ్యర్థాలతో నీరు కలుషితం

అమలాపురం మండలం చిందాడగరువు ప్రధాన పంటకాలువలో తరచూ వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వీటి కారణంగా కాలువలో నీరు కలుషితం అవుతోందని గ్రామస్థులు ఇబ్బందులు వాపోతున్నారు. దీని కారణంగా ఈ నీరు నిత్యావసరాలకు వినియోగించ లేకపోతున్నామని చెబుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి వ్యర్థాలను తొలగించాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ఉప్పలగుప్తం

పట్టు తప్పిందా.. ప్రమాదమే..!

ముమ్మిడివరం మండలం ఓల్డ్ అయినాపురం వద్ద అవుట్‌పాల్ స్లూయిజ్ వద్ద రహదారి 'యు' ఆకారంలో ఉండటంతో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. ఏటిగట్టు రహదారిలో ఇరువైపులా ఒక్కసారిగా యూ టర్న్ తీసుకోవడంతో వాహనదారులు వేగం నియంత్రించుకోలేకపోతే గోదావరి పాయలో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. స్లూయిజ్‌కు గోదావరి వైపు రక్షణ చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ముమ్మిడివరం

పక్షులకూ గొంతుతడవని దైన్యం

కాట్రేనికోన మండలం గచ్చకాయలపోరలోని సముద్రపు పర్రలో నీరంతా ఎండిపోవడంతో మత్స్యకారులు జీవనాధారం కోల్పోయారు. పర్రలో చేపలు, కీటకాలు, నాచు వంటివి తింటూ జీవనం సాగించే ఎన్నో రకాల పక్షులకు జీవనాధారం లేని పరిస్థితి నెలకొంది. తీరమండలం కాట్రేనికోనలో గచ్చకాయలపోర నుంచి పల్లం వరకు సుమారు మూడు వేల ఎకరాల్లో సముద్రపు పర్ర విస్తరించి ఉంది. వీటి వెంబడే వేల ఎకరాల్లో మడ అడవులు విస్తరించి ఉన్నాయి. సముద్రపు మొగ నుంచి పర్రలోకి నీరు వచ్చినప్పుడు మత్స్యసంపద చేరడంతో ఎందరో మత్స్యకారులు చేపలవేట సాగించి జీవనాధారం పొందేవారు. వివిధ ప్రాంతాల నుంచి వలస వచ్చిన పక్షులు చిన్నచేపలను వేటాడి జీవనం సాగిస్తాయి. సముద్రతీరానికి వచ్చే పర్యాటకులు సైతం ఇక్కడి అందాలతో పాటు పర్రలో తిరిగే పక్షులను వీక్షించేవారు. మొగ మూసుకుపోవడంతో నేడు ఆ పరిస్థితి కనుమరుగయ్యే పరిస్థితి ఏర్పడింది. గచ్చకాయలపోర, నాగాపట్టపం, రాజానగరం తదితర ప్రాంతాల్లో వందల ఎకరాల్లో నీరంతా ఎండిపోతోంది. ఈ ప్రాంతమంతా ఎండిన నాచుతోపాటు ఎడారిలా దర్శనమిస్తోంది. ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి పర్యావరణ సమతుల్యంలో ముఖ్యపాత్ర పోషించే పక్షుల సంరక్షణకు మొగను తవ్వించి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. -న్యూస్‌టుడే, కాట్రేనికోన

గచ్చకాయలపోరలో నీరు ఎండిపోయిన మొగ

మొగ వద్ద వివిధ రకాల పక్షులు

విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: మురమళ్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు పితాని వీరవెంకట సత్యనారాయణ బహుమతులు అందజేశారు. మూడో తరగతి నుంచి పదో తరగతి వరకు మొదటి మూడు ర్యాంకులు సాధించిన విద్యార్థులకు పెద్దబాలశిక్ష, తెలుగు డిక్షనరీ, జనరల్‌నాలెడ్జి పుస్తకాలను గురువారం అందజేశారు. విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందించిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణను గ్రామస్థులు అభినందించారు.

రహదారి పనులకు శంకుస్థాపన

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: కామనగరువు పంచాయతీ పరిధిలోని గణేష్‌నగర్ వద్ద రూ.20 లక్షల ఉపాధి నిధులతో రహదారి, మురుగుకాలువ నిర్మాణ పనులకు సర్పంచి నక్కా అరుణకుమారి గురువారం భూమిపూజ చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, గుత్తుల నాగేంద్ర, పంచాయతీ సిబ్బంది ఆదినారాయణ, గ్రామస్థులు పాల్గొన్నారు.

బార్ ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: అమలాపురం పురపాలక సంఘం పరిధిలో బార్ ఏర్పాటుకు ఎక్సైజ్ శాఖ దరఖాస్తులు ఆహ్వానిస్తోందని ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వీటీవీవీ సత్యనారాయణ తెలిపారు. ఆసక్తి ఉన్నవారు మార్చి 3వ తేదీలోగా ముమ్మిడిరం ఎయిమ్స్ కాలేజీలోని శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మార్చి 4న కలెక్టరేట్‌లో డ్రా చేస్తారని పేర్కొన్నారు.

పెరుగుతున్న ఎండ తీవ్రత

అల్లవరం, న్యూస్‌టుడే: జిల్లాలో ఈ నెల తొలి వారంలో చలితో వణికిన జనం ప్రస్తుతం ఎండల తీవ్రతకు ఇబ్బందులు పడుతున్నారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతోంది. వేసవి పూర్తిగా ప్రారంభం కాకుండానే ఎండలు మండిపోతున్నాయి. పగటి పూట ఉష్ణోగ్రత అధిక స్థాయిలో ఉంటోంది. అమలాపురం, రావులపాలెం, రాజోలు, రామచంద్రపురం తదిర ప్రాంతాల్లో పగటిపూట 30 నుంచి 32 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఈ నెల మొదటి వారంతో పోలిస్తే రాత్రి సమయాల్లో 5 నుంచి 6 డిగ్రీల వరకు ఉష్ణోగ్రత పెరిగింది. మార్చి ప్రారంభానికి 35 నుంచి 37 డిగ్రీల సెల్సియస్‌కు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

గరిష్ఠ ఉష్ణోగ్రతల వివరాలు (డిగ్రీల సెల్సియస్‌లలో)	
అమలాపురం	32
ముమ్మిడివరం	31
రామచంద్రపురం	31.5

పళ్లవారిపాలెంలో గజ్జెల పూజ

పళ్లవారిపాలెంలో గజ్జెల పూజలో పాల్గొన్న కోలాటం సభ్యులు

ముమ్మిడివరం, న్యూస్‌టుడే: పళ్లవారిపాలెం వద్ద కోలాట బృంద సభ్యులతో గజ్జెల పూజను గురువారం ఘనంగా నిర్వహించారు. కోలాటం బృంద సభ్యులు గజ్జెలు, కర్రలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోలాటంలో కొత్తగా చేరే చిన్నారులు, సభ్యులతో పూజలు చేశారు.

సోమేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం

ప్రత్యేకాలంకరణలో స్వామివారు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: సమనసలో సోమేశ్వరస్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం స్వామివారి కల్యాణం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

రామాలయ ప్రతిష్ఠామహోత్సవం

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: అమలాపురం భూపయ్య అగ్రహారంలో సీతారామచంద్రమూర్తిస్వామి నూతన ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాన్ని గురువారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సుదర్శనం వెంకట జనార్దనాచార్యులు ఆధ్వర్యంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

సాయిబాబా ఆలయంలో అభిషేకాలు

హోమద్రవ్యాలు సమర్పిస్తున్న భక్తులు

పామర్రు: కె.గంగవరం మండలం అముజూరులోని షిర్డీ సాయిబాబా ఆలయ వార్షికోత్సవం గురువారంతో ముగిసింది. తొమ్మిది రోజుల పాటు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక ద్రవ్యాలతో అభిషేకాలు, విబూది పూజలు చేశారు. మూడు పూటలా హారతులు ఇచ్చారు. ఏటా శివరాత్రి మరుసటి రోజు నుంచి ఈ ఉత్సవాలు జరిపిస్తారు. అన్నదానం ఏర్పాటు చేశారు.

సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ద్రాక్షారామ, న్యూస్‌టుడే: రామచంద్రపురం మండలంలో రూ.1.6 కోట్ల వ్యయంతో నిర్మించే సీసీ రహదారులకు గురువారం తెదేపా సీనియర్ నాయకుడు వాసంశెట్టి సత్యం శంకుస్థాపన చేశారు. మట్ల చెరువు నుంచి బాపనయ్య చెరువు వరకు 97.5లక్షలతో, నెలపర్తిపాడులో రూ.9లక్షలతో సీసీ రహదారుల నిర్మాణానికి భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. కార్యక్రమంలో వీవీవీఎస్ చౌదరి, పంచాయతీరాజ్ డీఈ శ్రీనివాస్ కూటమి నాయకులు పాల్గొన్నారు.

అమ్మవారి ప్రభను ఊరేగిస్తున్న భక్తులు

వైభవంగా పెద్దింట్లమ్మ జాతర

సఖినేటిపల్లి, న్యూస్‌టుడే: మెండుపాలెం పెద్దింట్లమ్మవారి జాతర మహోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. గురువారం ఉదయం అమ్మవారికి ప్రత్యేక పూజల అనంతరం ప్రభను బాజాభజంత్రీలు, బాణసంచా కాల్పులు, గరగ నృత్యాలతో ఊరేగించారు. రాత్రి జలదుర్గ-గోకర్ణేశ్వరస్వామి కల్యాణం నిర్వహించారు. వేలాది మంది భక్తులు దర్శించుకున్నారు. దేవాదాయశాఖ జిల్లా ఏసీ సత్యనారాయణ, సీఐ నరేష్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. అంతర్వేది లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం సహాయ కమిషనర్ నాగవరప్రసాద్, ఎస్సై దుర్గాశ్రీనివాస్, పాల్గొన్నారు.

వెంకన్నను దర్శించుకున్న సినీనటులు

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామిని గురువారం సినీనటులు అన్నపూర్ణ, రజిత దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామివారి చరిత్రను ఆలయ అర్చకులు వారికి వివరించారు.

విష్ణుమూర్తి దంపతులను సత్కరించిన సిబ్బంది

వీఆర్వోకు సన్మానం

ద్రాక్షారామ: రామచంద్రపురం మండలంలో వీఆర్వోగా పనిచేసి గంగవరం మండలం తహసీల్దార్ కార్యాలయానికి సీనియర్ అసిస్టెంటుగా ఉద్యోగోన్నతి పొందిన విష్ణుమూర్తి దంపతులను స్థానిక తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది గురువారం సన్మానించారు. తహసీల్దార్ బండి మృత్యుంజయరావు, ఆర్ఐ సత్యప్రసాద్, వీఆర్వోల అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కారుణ్య నియామకపత్రం అందజేత

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: అమలాపురం డీటీవో కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా కారుణ్య నియామకం పొందిన నవనీత్‌కు జిల్లా ఎస్పీ రాహూల్ మీనా, జిల్లా రవాణాధికారి దేవిశెట్టి శ్రీనివాసరావు గురువారం నియామకం పత్రం అందజేశారు. నవనీత్ తండ్రి ముద్దాల అశోక్ గతంలో ఆలమూరు ఎస్సైగా విధులు నిర్వర్తిస్తూ రహదారి ప్రమాదంలో మృతి చెందారు.

చౌడు నేలల్లో పచ్చదనం కళ

పోలీసు స్టేషన్ సిబ్బంది చొరవ

న్యూస్‌టుడే, యానాం

సావిత్రినగర్‌లోని కోస్టల్ పోలీస్ స్టేషన్

తీరప్రాంతంలో గస్తీ విధులు నిర్వహించే పోలీసులు తమ సాధారణ విధులతో పాటు పనిచేసే పోలీసు స్టేషన్‌ను పచ్చదనంతో సుందరంగా తీర్చిదిద్ది ఆహ్లాదకరంగా మార్చారు. ఉప్పునీటి గాలి, చౌడుమట్టి, నిస్సారంగా ఉండే ఇసుక నేలలో మొక్కలు పెంచడం, వాటిని సంరక్షించడం ఎంతో కష్టం. నీటి కొరత ఎక్కువగా ఉండే తీరగ్రామం సావిత్రినగర్‌లోని కోస్టల్ పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని ప్రణాళికతో పనిచేసి పచ్చగా మార్చారు. సంవత్సరాల పాటు శ్రమించి చిన్న ఉద్యానవనంలా రూపొందించారు.

ఇదీ పరిస్థితి..

రిలయన్స్, ఓఎన్జీసీ వంటి చమురు సంస్థలు సావిత్రినగర్‌కు చేరువలోని తాళ్లరేవు మండలం గాడిమొగ, పి.మల్లవరం గ్రాంటు ప్రాంతంలో చమురు, సహజవాయు శుద్ధి కేంద్రాలను నిర్వహిస్తున్నాయి. భైరవపాలెం మొగ ద్వారా బయట వ్యక్తుల చొరబాట్లు జరగకుండా రక్షణ కల్పించడం కోసం 2013లో కోస్టల్ పోలీస్ స్టేషన్ ఇక్కడ ప్రారంభించారు. దాదాపు రూ.80 లక్షల వ్యయంతో నిర్మించిన ఈ పోలీస్ స్టేషన్ నిర్వహణకు ఒక సీఐ, ఐదుగురు ఎస్సైలు, ఏడుగురు హెడ్ కానిస్టేబుళ్లు, 15 మంది కానిస్టేబుళ్లను పోలీసుశాఖ కేటాయించింది. ప్రస్తుతం ఇద్దరు ఎస్సైలు పరిమిత సిబ్బంది ఉన్నారు. ఈ స్టేషన్‌లో ఉద్యోగులంతా విధి నిర్వహణతో పాటు మొక్కలను పెంచి సంరక్షిస్తున్నారు. ఏటా నిర్వహించే యానాం ఫల, పుష్ప ప్రదర్శన పోటీల్లో ప్రభుత్వ కార్యాలయాల విభాగంలో 2020లో కోస్టల్ పోలీస్ స్టేషన్‌కు ప్రథమ బహుమతి లభించింది. ప్రస్తుతం కొబ్బరి, మామిడి, జామ, నేరేడు తదితర పండ్ల మొక్కలతో పాటు వివిధ కూరగాయల మొక్కల్ని పెంచుతున్నామని ఎస్సై కవల రమణమూర్తి తెలిపారు.

మహారాజా అర్బన్ బ్యాంక్ ప్రారంభం

రామచంద్రపురం, న్యూస్‌టుడే: రామచంద్రపురం పట్టణంలో మహారాజా అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ 13వ శాఖను గురువారం సహకార పట్టణ బ్యాంకుల క్రెడిట్ సొసైటీ ఫెడరేషన్ ఛైర్మన్ చిట్టూరి రవీంద్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా బ్యాంక్ నిర్మాత, ఛైర్మన్ రామకృష్ణంరాజు మంతెన మాట్లాడారు. మహారాజా బ్యాంకు వివిధ బ్రాంచిల ద్వారా రూ.356 కోట్ల డిపాజిట్లు సేకరించామని.. రూ.230కోట్ల రుణాలు అందించామని తెలిపారు. డీసీసీబీ మాజీ ఛైర్మన్ ఏజీ సత్యనారాయణ, ఆర్థోస్ శీతలపానీయ పరిశ్రమ అధినేత అడ్డూరి జగన్నాధవర్మ, పట్టణ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఛైర్మన్ కొవ్వూరు తాతారెడ్డి, మున్సిపల్ ఛైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, ఆదర్శ ఆసుపత్రి అధినేత డాక్టర్ గజ్జరపు జానకిరామయ్య పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు తూర్పుగోదావరి

శుక్రవారం ఫిబ్రవరి 27, 2026 5

'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

విజేతలతో ఏఎస్పీ చెంచురెడ్డి, శ్రీగౌతమి పాఠశాల డైరెక్టర్ రవికుమార్, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, న్యాయ నిర్ణేతలు సుసత్యరేఖ, ఆనంద్, బాలకృష్ణ, కృష్ణసాయి

మెరిసిన ఆలోచనలు.. విరిసిన ఆవిష్కరణలు

- సమస్యలకు ఆధునిక సాంకేతికతతో పరిష్కారం చూపిన విద్యార్థులు
- 'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన

ఈనాడు, రాజమహేంద్రవరం, కాకినాడ, న్యూస్‌టుడే, టి.నగర్, ఏవీఏ రోడ్డు, బొమ్మూరు: సేద్యం నుంచి అంతరిక్షం దాకా.. కల్తీ కట్టడి నుంచి నాణ్యమైన ఉత్పత్తుల వరకు.. సంప్రదాయ విధానాల నుంచి ఏఐ ఆలోచనల వరకు తీర్చిదిద్దిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. 'ఈనాడు, శ్రీగౌతమి విద్యాసంస్థలు' సంయుక్తంగా రాజమహేంద్రవరంలోని పోలీసు కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. 105 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఎవరు ఏం చెప్పినా పిల్లలు నమ్మేయకుండా నిజాలను శోధించాలన్నారు.

★ జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ పరిశీలించారు. అదనపు ఎస్పీ చెంచురెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు అద్భుతాలు చేశారన్నారు. తొలి మూడు స్థానాలతోపాటు నాలుగు ప్రాజెక్టులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా సుసత్యరేఖ, ఆనంద్, బాలకృష్ణ, కృష్ణసాయి వ్యవహరించారు. కార్యక్రమంలో 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

K-10 SCHOOL
SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

కోడిగుడ్ల పెంకులతో ఔషధం ప్రదర్శనకు ద్వితీయ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు కె.అభినవ్, కె.అఖిలేశ్ (చెందుర్తి జడ్పీ హెచ్ఎస్ పాఠశాల, గొల్లప్రోలు)

ఫైర్ సేఫ్టీ బస్ ప్రదర్శనతో తృతీయ స్థానంలో నిలిచిన వి.మేఘన, ఎస్.ప్రశాంతి (శ్రీరామ పబ్లిక్ స్కూల్, సమనస, అమలాపురం)

ప్రోత్సాహక బహుమతులు

చేలల్లో రైతులకు ఫ్రెండ్లీ షూష్

- **జి.లిఖిత, జి.ప్రశాంతి (9వ తరగతి)**

■ జడ్పీ హెచ్ఎస్, గోపాలపురం

▲ రైతులు పొలాల్లోకి వెళ్లే క్రమంలో పలు ప్రమాదాలు ఎదుర్కొంటారు. ముఖ్యంగా తెగిపడిన విద్యుత్తు తీగలు కాళ్లకు తగిలి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం. ఈ క్రమంలో సెన్సార్‌తో కూడిన బూట్లు ఆవిష్కరించారు. వీటిని ధరిస్తే తెగిపడిన తీగలు కొద్ది దూరంలో ఉండగానే సెన్సార్ ద్వారా బూట్లకు ఉన్న లైట్లు వెలుగుతాయి. పైగా రాత్రిపూట పాము కాట్ల నుంచి తప్పించుకోవచ్చు. లిథియం బ్యాటరీతో ఈ సెన్సార్ పనిచేస్తుంది. తక్కువ ఖర్చుతో ప్రాణాలు కాపాడుకోవచ్చు.

ఆటోమెటిక్ రిట్రాక్టబుల్ క్లాత్ డ్రయ్యర్

- **వి.శ్రీహరి సంజయ్, ఆర్.రంజిత్ (9వ తరగతి)**

■ శ్రీప్రకాష్ విద్యానికేతన్, దివాన్‌చెరువు, రాజమహేంద్రవరం

▲ ఉతికిన దుస్తులు ఎండలో ఆరవేసిన క్రమంలో వర్షం వస్తే ఆటోమేటిక్‌గా దుస్తులు తడవకుండా లోపలకు వెళ్లిపోయే విధానాన్ని ఆవిష్కరించారు. వర్షం చుక్కలు మేడపైన పడితే చాలు సెన్సార్ ద్వారా యంత్రం సహాయంతో లోపలకు దుస్తులు వెళ్లిపోతాయి. ఈ విధానం భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుంది.

★ ఎస్పీ డి.నరసింహకిశోర్ ప్రాజెక్టులను పరిశీలిస్తూ వాటి పనితీరుపై విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు.

★ శ్రీగౌతమీ విద్యాసంస్థల డైరెక్టర్ సుంకర రవి కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పత్రిక, పుస్తక పఠనం పెరగాలన్నారు. సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టిన తర్వాత ఏఐ(కృత్రిమ మేధ) వైపు వెళ్లాలే తప్ప పూర్తిగా దానిపై ఆధారపడితే ఆలోచన శక్తి తగ్గుతుందన్నారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసే అవకాశం ఉంటుందన్నారు.

ప్రాజెక్టులు ఆసక్తిగా తిలకిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

పొలాల్లో కీటక నాశిని

- **విద్యార్థులు:** ఎం.రణవీర్, పి.హర్ష (తొమ్మిదో తరగతి)

■ **పాఠశాల:** జడ్పీహెచ్ఎస్, తొండవరం, అంబాజీపేట

▲ **ప్రయోజనం:** పొలాల్లో కీటకాలను నాశనం చేసేందుకు పురుగు మందుల వినియోగంతో పంటలు సహజత్వం కోల్పోతాయి. ఆ ఉత్పత్తులు తింటే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో సోలార్ ఇంసెక్ట్ ట్రాప్ విధానాన్ని ఆవిష్కరించారు. పొలాల్లో సోలార్ ద్వారా యూవీ లైటింగ్ ఏర్పాటు చేస్తారు. ఆ వెలుగుకు పురుగులు, కీటకాలు ఆకర్షితమై చనిపోతాయి. తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకోవచ్చు.

రోడ్డు పక్కన కొబ్బరి చెట్ల నుంచి రక్షణ

- **యు.జష్మిత (9వ తరగతి), కె.దీపిక (8వ తరగతి)**

■ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్, మలికిపురం

▲ పొలాలు, రోడ్డు పక్కన కొబ్బరి చెట్లు ఉంటాయి. ఆ బొండాలు పడి ప్రాణాలు కోల్పోవడం, గాయపడిన ఘటనలు ఉన్నాయి. దీనికి పరిష్కారంగా నూతన విధానాన్ని కనుగొన్నారు. ఇందులో కొబ్బరి చెట్లకు ప్రత్యేక నెట్ అమరుస్తారు. దింపు కోసం చెట్టు ఎక్కే అవసరం లేకుండా, నేరుగా దించుకునే అవకాశం ఉంది. దీంతో ప్రమాదాలకు అడ్డకట్ట పడటంతో పాటు దింపు కూడా సులభమే.

ప్రదర్శనలను తిలకించడానికి తరలివచ్చిన పాఠశాలల విద్యార్థులు

రూపుదిద్దుకున్న కల్యాణ మండపం

నరసన్న కల్యాణం.. చూతము రారండీ

నేడు కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ, రథోత్సవాలు

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దివ్య కల్యాణ మహోత్సవాలకు గురువారం శ్రీకారం చుట్టారు. స్వామివారి కోనేరు నుంచి పుట్టమన్ను తెచ్చి అంకురార్పణ, ధ్వజారోహణంతో కార్యక్రమానికి నాంది పలికారు. ఆగమ పండితులు పాణింగిపల్లి వేంకటరామాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరంగ స్థానాచార్యులు లక్ష్మీనరసింహభట్టర్ స్వామి, ధర్మకర్త రంగరాజభట్టర్ స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం నుంచి ఐదు రోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ఆలయానికి దత్తత తీసుకున్న అన్నవరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు భారీగా ఏర్పాట్లు చేశారు.

ఉత్సవాలకు సర్వం సిద్ధం

ఉత్సవాల్లో భాగంగా కొండపైన, కింద ఆలయాల్లో భక్తుల దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భారీ బందోబస్తు మధ్య మధ్యాహ్నం రథోత్సవం జరుగుతుంది. రథంపై ఉన్న స్వామిని సేవించుకుంటూ వేలాదిమంది భక్తులు అరటిపళ్లు విసిరి తమ భక్తిని చాటుకుంటారు. రాత్రి జరిగే స్వామివారి కల్యాణోత్సవం తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

పెళ్లి కొడుకాయెనే

స్వామివారు శుక్రవారం విశేష అలంకరణలో పెళ్లికొడుకు రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. కల్యాణోత్సవానికి ముందు స్వామివారు గ్రామోత్సవంగా తిరిగి ఆలయానికి చేరుకోవడం సంప్రదాయంగా వస్తోందని పండితులు చెబుతున్నారు.

బోధనాసుపత్రికి భవనాల బెంగ

న్యూస్‌టుడే, రాజమహేంద్రవరం వైద్యం

రాజమహేంద్రవరం ప్రభుత్వ బోధనాసుపత్రిలో భవన నిర్మాణాలు పూర్తికాక రోగులు, వైద్యవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గడువులోగా నిర్మాణాలు పూర్తి చేసి అందుబాటులోకి తేవాల్సి ఉన్నా గుత్తేదారు సంస్థల నిర్లక్ష్యం, ఏపీఎంఎస్ఐడీసీ అధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఆరు నెలల కిందటే నిర్మాణాలు పూర్తయి అందుబాటులోకి రావాల్సిన భవనాలు నేటికీ అతీగతీ లేవు. కలెక్టర్, ఎమ్మెల్యే నిత్యం పరిశీలనలు చేసి త్వరితగతిన పనులు పూర్తి చేయాలని ఆదేశిస్తున్నా పనులు ముందుకు కదలకపోవడం గమనార్హం.

వైద్యవిద్యార్థులకు తప్పని వెతలు

✪ భవనం : జీప్లస్-5 వైద్య కళాశాల ప్రధాన భవనం

➡ విలువ: రూ.475 కోట్లు

❖ ఎప్పటికి పూర్తవ్వాలి: డిసెంబరు 2025

● ప్రస్తుత దశ: కాంక్రీటు పనులు చేపడుతున్నారు. ఇదే మాదిరి పనులు చేపడితే మరో ఏడాదైనా భవనం అందుబాటులోకి వచ్చే అవకాశం లేదు.

➙ పూర్తయితే ఉపయుక్తం : రాజమహేంద్రవరం ప్రభుత్వ వైద్యకళాశాల 2022లో ఏర్పాటు చేశారు. ఏటా 150 ఎంబీబీఎస్ సీట్లు కేటాయించారు. రెండేళ్లకు సరిపడా తాత్కాలిక భవనం నిర్మించినా ప్రస్తుతం మూడు బ్యాచ్‌ల విద్యార్థులు వచ్చారు. లెక్చర్‌హాళ్లు ఇతర వసతులు సరిపోక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సువిశాల భవనం అందుబాటులోకి వస్తే వైద్య విద్యార్థులకు ఇబ్బందులు తొలుగుతాయి.

అత్యవసర రోగులకు ఆయువు

✪ జీప్లస్-3 క్రిటికల్ కేర్ బ్లాక్ (సీసీబీ)

➡ రూ.23 కోట్లు

❖ అక్టోబర్-2025

● నిర్మాణ పనులు పూర్తయినా పరికరాలు, మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయాల్సి ఉంది. ఏపీఎంఎస్ఐడీసీ ప్రధాన కార్యాలయం నుంచి పరికరాలు రావాల్సి ఉంది.

➙ అధునాతన మాడ్యుల్ ఆపరేషన్ థియేటర్లు, 20 పడకల ఐసీయూ, డయాలసిస్ యూనిట్ తదితర 80 పడకల సామర్థ్యంతో అత్యవసర విభాగం అందుబాటులోకి వస్తే క్రిటికల్‌కేర్ వైద్యం కోసం వచ్చే రోగులకు అవస్థలు తప్పుతాయి.

పుష్కరాల్లోపు పూర్తి చేస్తే మేలు

✪ జీప్లస్-7 ఆసుపత్రి ప్రధాన భవనం (600 పడకలు)

➡ రూ.130 కోట్లు

❖ 2027 పుష్కరాల నాటికి అందుబాటులోకి తెచ్చి రోగుల రద్దీని నియంత్రించడమే లక్ష్యం.

● నిధుల కేటాయించారు. జీజీహెచ్ ఆవరణలో స్థల పరిశీలన పూర్తి చేసినా ఒక్క అడుగూ ముందుకు పడలేదు.

➙ పుష్కరాల నేపథ్యంలో రూ.130 కోట్లు నిధులు కేటాయించి భవనం అందుబాటులోకి తేవాలని సంకల్పించారు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో నిర్మాణ పనులు మొదలు కాలేదు. ఈ నిధులు వెనక్కి వెళ్తే మళ్లీ ఆ స్థాయిలో మంజూరవడం కష్టం. ఈ భవనం అందుబాటులోకి వస్తే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందుతాయి.

అలరించిన సాంస్కృతిక ప్రదర్శన

రాజమహేంద్రవరం సాంస్కృతికం: విజయ శంకర ప్రభుత్వ సంగీత, నృత్య పాఠశాల వ్యవస్థాపకులు నార్ని కేదారేశ్వరుడు వర్ధంతి కార్యక్రమం గురువారం నిర్వహించారు. పూర్వవిద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి.

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below **on or before 10.03.2026.**

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle,VIJAYAWADA-520008. A.P.
Phone No: 0866-2472332, mobile 9440578007.
Email:mscresume@marisstella.ac.in.

315 రక్త నమూనాల సేకరణ : కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: కల్తీ పాల ఘటన తర్వాత చర్యలు వేగవంతం చేసి క్షేత్రస్థాయిలో తొమ్మిది వైద్యబృందాలతో 110 గృహాలను సందర్శించి 315 మంది రక్త నమూనాలను సేకరించినట్లు జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. మరింత విస్తృత స్థాయిలో జిల్లాలో వనరుబుల్ ప్రాంతాలపై ప్రత్యేక విజిలెన్స్ కమిషనర్ ఆధ్వర్యంలో 14 సర్వైవల్ బృందాల ద్వారా 957 కుటుంబాలకు ప్రతిరోజూ స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటం, వెంటనే వైద్య చర్యలు చేపట్టడం, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నట్లు వివరించారు.

నిపుణుల పర్యవేక్షణలో కిడ్నీ బాధితులకు చికిత్స

ఆరోగ్య పరిస్థితి పరిశీలించిన నెఫ్రాలజిస్ట్ రవిరాజ్ బృందం

ఈనాడు, రాజమహేంద్రవరం: రాజమహేంద్రవరంలో కల్తీ పాల వల్ల కిడ్నీ సమస్యలకు గురై వివిధ ఆసుపత్రుల్లో ఉన్న 15 మంది బాధితులకు మెరుగైన చికిత్స అందించేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది. విశాఖపట్నానికి చెందిన ప్రముఖ నెఫ్రాలజిస్ట్ రవిరాజ్ సూచనల మేరకు ఇప్పటికే ముంబయి నుంచి 50 ఇంజక్షన్లు తీసుకొచ్చారు. గురువారం రవిరాజ్ బృందం బాధితులను పరిశీలించి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీసింది. ఆయా ఇంజక్షన్లను ఎప్పుడు ఎవరికి వినియోగించాలో వైద్యులకు సూచించినట్లు తెలిసింది. కల్తీ పాల ఘటనకు సంబంధించి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గురువారం సాయంత్రం జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రాజమహేంద్రవరం నగర శాసనసభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాస్, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కలెక్టర్ కీర్తి చేకూరి, ఎస్పీ నరసింహకిశోర్, కమిషనర్ రాహుల్ మీనా హాజరై ఇప్పటి వరకు చేపట్టిన చర్యలు వివరించారు.

వైద్య నివేదికలు పరిశీలిస్తున్న రవిరాజ్

ఆ ఫ్రీజర్ ఫోరెన్సిక్ ల్యాబ్‌కు..

కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన పాల వ్యాపారి గణేశ్వరరావు పాలశీతలీకరణకు వినియోగించిన ఫ్రీజర్‌ను మంగళగిరిలోని ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పోలీసులు పంపించారు. ఫ్రీజర్‌లోనే కూలెంట్ లీకేజీ కారణంగా పాలు విషపూరితంగా మారినట్లు గుర్తించిన నేపథ్యంలో మరింత సమగ్ర విశ్లేషణకు దీనిని పంపారు. సమగ్ర సమాచారాన్ని డీజీపీకి పంపినట్లు తెలిసింది.

బాధితులకు మంత్రి పరామర్శ

రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: కల్తీ పాల బాధితులను గురువారం పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పరామర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

శ్రీవారిని చక్రస్నాన మహోత్సవానికి తీసుకెళుతున్న భక్తులు

చక్రస్నాన మహోత్సవం

ఆత్రేయపురం, న్యూస్‌టుడే: ఆత్రేయపురం లక్ష్మీవేంకటేశ్వరుని ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. అయిదో రోజు గురువారం పూర్ణాహుతి, చక్రస్నాన కార్యక్రమాలు పండితులు ఖండవిల్లి సూర్యనారాయణాచార్యులు, సుదర్శనం సూర్యపురుషోత్తమ సత్యసాయి నేతృత్వంలో వేలాది మంది భక్తుల గోవింద నామస్మరణల మధ్య రమణీయంగా సాగాయి.

నెల రోజుల్లో పుట్టిన రోజు.. అంతలోనే మృత్యుకాటు

చిన్నారిని బలిగొన్న తాచుపాము

నల్లజర్ల, న్యూస్‌టుడే: మరో నెల రోజుల్లో పుట్టిన రోజు వేడుకలు చేసుకోవాల్సిన చిన్నారిని పాము రూపంలో మృత్యువు కాటేసింది. మండలంలోని అనంతపల్లిలో బుధవారం రాత్రి ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే. . అనంతపల్లికి చెందిన తీగల సూర్యప్రకాశ్, ధనలక్ష్మి దంపతులకు కుమారుడు పునీత్‌వర్మ, రెండేళ్ల పదకొండు నెలల కుమార్తె వన్షిక ఉన్నారు. సూర్యప్రకాశ్ ఉపాధి నిమిత్తం రెండేళ్ల కిందట గల్ఫ్ వెళ్లారు. ధనలక్ష్మి ఇంటి వద్దే ఉంటూ పిల్లలను చూసుకుంటున్నారు. వన్షిక బుధవారం రాత్రి 8 గంటల సమయంలో మూత్ర విసర్జన చేయడానికి తల్లిని వెంటపెట్టుకుని ఆరుబయటకు వచ్చింది. అప్పటికే అక్కడ మెట్ల కింద ఉన్న తాచుపాము ఆమె కాలుపై కాటు వేసింది. అప్రమత్తమైన ధనలక్ష్మి స్థానికుల సహాయంతో కుమార్తెను తొలుత నల్లజర్లలోని ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లారు. పరిస్థితి విషమంగా ఉండడంతో తాడేపల్లిగూడెం ప్రభుత్వాసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో చిన్నారి మృతి చెందింది. వచ్చేనెల 27వ తేదీకి వన్షికకు మూడేళ్లు వస్తాయి. ఘనంగా పుట్టిన రోజు వేడుకలు జరపాల్సిన తరుణంలో ఇలా జరగడంతో కుటుంబ సభ్యులు, బంధువులు కన్నీరుమున్నీరవుతున్నారు. గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. గల్ఫ్‌లో ఉంటున్న వన్షిక తండ్రి సూర్యప్రకాశ్‌కు సమాచారం అందించడంతో కుమార్తె కడసారి చూపు కోసం ఆయన అక్కడ నుంచి బయలుదేరారు.

వన్షిక (పాత చిత్రం)

ఒక రోజు ముందే ఎన్టీఆర్ భరోసా

వి.ఎల్.పురం: జిల్లా వ్యాప్తంగా మార్చి నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లు ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పంపిణీ చేయనున్నారు. మార్చి 1 ఆదివారం కావడంతో ఈ నెల 28న(శనివారం) పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్(డీఆర్‌డీఏ పీడీ) వి.నగేష్ తెలిపారు. వివిధ కేటగిరిల కింద సామాజిక భద్రత పింఛన్లు జిల్లాలో 2,70,496 మంది లబ్ధిదారులకు రూ.118.61 కోట్లు ప్రభుత్వం విడుదల చేసింది. శుక్రవారం బ్యాంకుల నుంచి నగదు ఉపసంహరించి శనివారం ఉదయం నుంచే సిబ్బంది లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పంపిణీ చేయనున్నారు.

కొనసాగుతున్న ఇంటర్ పరీక్షలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. 52 కేంద్రాల్లో ఉదయం జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ఇంగ్లిష్ పేపరు-2, పరీక్ష జరిగింది. జనరల్ విభాగంలో 188858కు 18589 మంది, ఒకేషనల్ విభాగంలో 1877కు 1787మంది చొప్పున హాజరయ్యారని ఆర్ఐవో ఐ.శారద ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రామాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థుల అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత కుటుంబ సభ్యులకు స్వామి చిత్రపటం అందజేస్తున్న ఛైర్మన్

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ సమీపంలోని ప్రసాదంపాడుకు చెందిన శ్రీవెంకటేష్ స్టీల్స్ అధినేత గండం రాజేష్‌కుమార్, దుర్గాదేవి దంపతులు గురువారం రూ.5,00,001 విరాళం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అభినందించారు.

కల్పవృక్ష వాహనంపై ఊరేగిన స్వామి



రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్కు సమీపంలో వేంచేసిన అలివేలుమంగా పద్మావతి ఆండాళ్ సహిత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారిని కల్పవృక్ష వాహనంపై ఊరేగించారు. ఆలయ అర్చకులు కమలాపాటి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి పర్యవేక్షణలో గోవిందమాలధారులు స్వామిని శ్రీపుష్ప అలంకరణలో సర్వభూపాల వాహనంపై ఊరేగించారు.

పెదపళ్ల వేణుగోపాలస్వామికి ఆభరణాల సమర్పణ

ఆలమూరు, న్యూస్‌టుడే: పెదపళ్లలోని రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాలస్వామికి గ్రామానికి చెందిన బలుసు కృష్ణకిశోర్, శశికళ్ళ దంపతులు గురువారం 1.7 కిలోల వెండితో తయారు చేసిన రూ.5.20 లక్షల విలువైన రజత ఆభరణాలను కానుకగా సమర్పించారు. స్వామివారి పాదాలు, జంధ్యం, నామాలు తదితరాలు ఇందులో ఉన్నాయి. ఆలయ ప్రధానార్చకుడు పెదపూడి సత్యనారాయణాచార్యులు బృందం సంప్రోక్షణ అనంతరం స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

యువిక.. హద్దు లేదిక..!

- భావి శాస్త్రవేత్తలకు ఇస్రో ఆహ్వానం
- నేటినుంచి దరఖాస్తులు ప్రారంభం

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్

అంతరిక్షంలో అద్భుత లెన్నో.. నక్షత్ర మండలం కదలికలు.. ఉల్కలు, తోకచుక్కలు ఇలా ఎన్నో చిక్కుముడి ప్రశ్నలపై పరిశోధనలు సాగుతూనే ఉన్నాయి. ఇటువంటి అంతరిక్షంపై ఆసక్తి ఉండి, భావి శాస్త్రవేత్తగా దేశ ప్రగతిని ఇనుమడింపచేయాలని ఆకాంక్షిస్తున్న బాలమేధావుల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అవకాశం కల్పిస్తోంది. 'యువ విజ్ఞాని కార్యక్రమం' (యువిక-2026) పేరుతో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనుంది. స్పేస్ టెక్నాలజీ, స్పేస్ సైన్స్, స్పేస్ అప్లికేషన్లలో ప్రాథమిక జ్ఞానాన్ని అత్యాధునిక అంశాలను విద్యార్థులకు పరిచయం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

క్రీడలు, ఎన్‌సీసీకు ఐదు శాతం మార్కులు

రిజిస్ట్రేషన్ ఇలా

✦ ముందుగా జిజ్ఞాస వెబ్‌సైట్‌లోకి వెళ్లి విద్యార్థి పేరు, ఈ-మెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోవాలి. మీ ఈ-మెయిల్‌కు వచ్చే లింక్‌పై క్లిక్ చేసి సరి చేసుకోవాలి. ✦ లాగిన్ అయిన తర్వాత, విద్యార్థులు ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి. ఇది ఒక్కసారి మాత్రమే రాసే అవకాశం ఉంటుంది. ఇందులో వచ్చిన మార్కులకు ఎంపికలో 10 శాతం వెయిటేజీ ఉంటుంది. ✦ క్విజ్ పూర్తయ్యాక, వ్యక్తిగత వివరాలు, చదువుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ఫామ్‌లో నింపాలి.

✦ అర్హతను నిర్ధారించే ధ్రువపత్రాలను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ✦ మీరు పంచాయతీ పరిధిలోని పాఠశాల (గ్రామీణ ప్రాంతం)లో చదువుతున్నట్లయితే దానికి సంబంధించిన పత్రాన్ని (ప్రధానోపాధ్యాయుడు లేదా సంబంధిత అధికారి సంతకంతో) అప్‌లోడ్ చేయాలి. దీని వల్ల 15 శాతం అదనపు వెయిటేజీ లభిస్తుంది. ✦ అన్ని వివరాలు సరిచూసుకున్న తర్వాత దరఖాస్తును సబ్మిట్ చేయాలి. ఆ కాపీని డౌన్‌లోడ్ చేసుకుని భద్రపరుచుకోవాలి. ✦ 8వ తరగతిలో పొందిన మార్కులకు 50 శాతం వెయిటేజీ ఉంటుంది. గత మూడేళ్లలో పాఠశాల, జిల్లా,

వీరే అర్హులు..

✦ దేశంలోని పాఠశాలల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ✦ అర్హత: 2026 జనవరి 1 నాటికి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ✦ వెబ్‌సైట్ లింక్: ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు సమర్పించడానికి ఇస్రో ప్రత్యేకంగా జిజ్ఞాస jigyasa.iirs.gov.in/yuvika పోర్టల్ నిర్వహిస్తోంది. లేదా www.isro.gov.in నుంచి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన, సైన్స్ ప్రతిభా పరీక్షలు, ఒలింపియాడ్‌లో పాల్గొని మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన వారికి 10శాతం వరకు వెయిటేజీ లభిస్తుంది. క్రీడలు, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన వారు, స్కౌట్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లో సభ్యులుగా ఉన్నవారికి 5శాతం వరకు వెయిటేజీ కేటాయిస్తారు.

ఖర్చులన్నీ ఇస్రోనే..

ఎంపికైన విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఉన్న ఏడు ఇస్రో కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, శ్రీ హరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఉన్నాయి. మిగిలిన కేంద్రాలు డెహ్రాడూన్, తిరువనంతపురం, బెంగళూరు, అహ్మదాబాద్, షిల్లాంగ్‌లో ఉన్నాయి. ఎంపికైన విద్యార్థులకు అయ్యే ఖర్చుమొత్తం ఇస్రోనే భరిస్తుంది.

ముఖ్యమైన తేదీలు

రిజిస్ట్రేషన్లు ప్రారంభం	ఫిబ్రవరి 27
చివరితేదీ	మార్చి 31
మొదటి ఎంపిక జాబితా విడుదల	ఏప్రిల్ 13
రెండో జాబితా (ఖాళీల ఆధారంగా)	ఏప్రిల్ 20
శిక్షణ (యువిక)	మే 11 నుంచి 22వరకు

పది విద్యార్థులూ.. తప్పులు సరిచేసుకోండిలా..

న్యూస్‌టుడే, శ్యామలా సెంటర్:

మీ కోసం

విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకం. ఉన్నత విద్యనభ్యసించిన తర్వాత ఏ ఉద్యోగానికైనా పదో తరగతి మార్కుల జాబితా కీలకం. ఈ మార్కుల జాబితాలో ఏమాత్రం తప్పులు, పొరపాట్లు దొర్లినా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో ఆ తప్పుల వల్ల అనేక సమస్యలు ఎదురవుతాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పదోతరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్ వివరాలు, పాఠశాల రికార్డుల్లోని తప్పుల సవరణకు ప్రభుత్వ పరీక్షల విభాగం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యుడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది.

ఇవి మార్చుకోవచ్చు..

- విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, శరీరంలో గుర్తులు (మార్క్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది.
- పుట్టిన తేదీ మార్చుకోవడానికి మాత్రం అవకాశం లేదు.
- యూడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్దే డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత హెచ్ఎంలపై ఉంది. ఆయన నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

మిగిలింది కొన్ని రోజులే..

పదో తరగతి విద్యార్థులు తమ వివరాల సవరణకు ఈ నెల 7నుంచి 28 వరకు మాత్రమే అవకాశం కల్పించారు.

వెంకన్న ఆదాయం రూ.2.17 కోట్లు

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామి హుండీల ఆదాయం లెక్కింపు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో గురువారం వసంత మండపంలో నిర్వహించారు. 35 రోజులకు గాను మొత్తం రూ.2,17,83,358 వచ్చింది. వీటితో పాటు బంగారం 42 గ్రాములు, వెండి 1280 గ్రాములు, 73 విదేశీ కరెన్సీ నోట్లు సమకూరాయని ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, సహాయ కమిషనర్ డి.సురేష్‌బాబు, ఈవోలు వీవీఎస్ కామేశ్వరరావు, బి.నరేంద్రకుమార్, సభ్యులు పర్యవేక్షించారు.

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదాతో..
రూ.20,088 కోట్ల పెట్టుబడుల ఆకర్షణ

నిడదవోలు, న్యూస్‌టుడే: పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పనతో 18 నెలల కాలంలో రూ.20,088 కోట్ల పెట్టుబడులు ఆకర్షించినట్లు రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. నిడదవోలులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర పర్యాటకాభివృద్ధికి కేంద్ర సహకారం మెండుగా ఉందన్నారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నేతృత్వంలో పీపీపీ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం పర్యాటకాభివృద్ధికి కృషి చేస్తోందన్నారు. కొత్త పర్యాటక ప్రాజెక్టులు, నూతన పర్యాటక పాలసీ 2024-29తో తాజ్, మేఫేర్, అట్మోస్ఫియర్ కోర్ తదితర ఫైవ్, సెవెన్ స్టార్ హోటళ్లు, రిసార్ట్‌లు భారీగా వచ్చాయన్నారు. అఖండ గోదావరి, గండికోట, సూర్యలంక బీచ్, అహోబిలం, అన్నవరం, బొర్రా గుహలు తదితర ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఎస్ఐపీబీ ద్వారా పలు ప్రాజెక్టులకు ఆమోదం లభించిందని, కొన్ని గోదావరి పుష్కరాల నాటికి, మరికొన్ని వచ్చే ఏడాది డిసెంబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. హేవలాక్ వంతెన, పుష్కర ఘాట్, కడియం నర్సరీలకే పరిమితమైన అఖండ గోదావరి ప్రాజెక్టులో నిడదవోలును అంతర్భాగం చేశామన్నారు. గోదావరి హారతి జరిగే ప్రాంతంలో పరిశుభ్రం చేయడం, నిడదవోలు మండలం శెట్టిపేటలో బోటింగ్ కార్యకలాపాలు, కోటసత్తెమ్మ ఆలయంలో వసతి గృహం నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. నిడదవోలు పురపాలక ఛైర్మన్ భూపతి ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మంత్రి దుర్గేష్, చిత్రంలో పురపాలక ఛైర్మన్ ఆదినారాయణ, జనసేన నాయకులు

ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ నిజాయతీ

రూ. 7 లక్షల విలువైన ఆభరణాల అప్పగింత

పర్సును ప్రయాణికురాలికి అందజేస్తున్న ఆర్టీసీ డీఎం సుచరిత మార్గరేట్

గోకవరం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సుమారు రూ.7లక్షల విలువైన బంగారు వస్తువులతో కూడిన పర్సును తిరిగి ఆ ప్రయాణికురాలికి అందించి ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ తన నిజాయతీని చాటుకున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన మడకం అమ్మాజీ రంపచోడవరంలో జరిగే బంధువుల వివాహ కార్యక్రమానికి బుధవారం ఆర్టీసీ బస్సులో వెళ్లారు. ఆ క్రమంలో ఆమె వద్ద ఉన్న పర్సు బస్సులో పడిపోయింది. గురువారం ఉదయం రంపచోడవరంలో బస్సు ఎక్కిన మరో మహిళ ఆ పర్సును గుర్తించి కండక్టర్‌కు అందజేశారు. తెరచి చూడగా అందులో 44 గ్రాముల హారం, 3 గ్రాముల చెంపసవరాలతో పాటు రూ.420 నగదు, ఆధార్‌కార్డు ఉన్నాయి. కండక్టర్ ఏపీ శర్మ, డ్రైవర్ కె.శేషగిరిలు వీటిని గోకవరం ఆర్టీసీ డిపోలో అందజేశారు. అప్పటికే విషయం తెలుసుకున్న ప్రయాణికురాలు డిపోవద్దకు చేరుకొని వివరాలు తెలుపగా ఆ నగలు ఆమెవేనని సిబ్బంది గుర్తించారు. ఆర్టీసీ డీఎం సుచరిత మార్గరేట్ వాటిని తిరిగి ఆ మహిళకు అందజేశారు. సుమారు రూ.7 లక్షల విలువైన బంగారు వస్తువులను తిరిగి ప్రయాణికురాలికి అందించడంలో నిజాయతీగా వ్యవహరించిన డ్రైవర్, కండక్టర్లను డీఎం అభినందించారు.

ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్' నేడు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్' శుక్రవారం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వాలుతిమ్మాపురం రోడ్డులోని పట్టాభి అగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (తూర్పుగోదావరి జిల్లా) వద్ద ఉదయం 9 గంటల నుంచి నిధి ఆప్‌కే నికట్ జరుగుతుందన్నారు. పెద్దాపురం ఏడీబీ రోడ్డు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాలోని సిగ్మా సీఫుడ్స్ (డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా), బీచ్‌రోడ్డు న్యూ పోర్టు ఏరియాలోని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ (కాకినాడ జిల్లా), కోమరాడలోని యూఎన్‌వో ఫీడ్స్ (పశ్చిమగోదావరి), ఉంగుటూరు మండలం నారాయణపురంలోని ప్రిజంజాన్స్ లిమిటెడ్ (ఏలూరు), రంపచోడవరంలోని సెంట్రల్ స్కిల్‌బోర్డ్ (అల్లూరి సీతారామరాజు) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు జరుగుతాయని తెలిపారు.

పునర్విక చికిత్సకు విరాళం

పామర్రు, న్యూస్‌టుడే: అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్న కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన చిన్నారి పునర్విక వైద్యానికి కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామానికి చెందిన యువత విరాళాలు సేకరించి సుమారు రూ.4,03,742 నగదును గురువారం చిన్నారి తండ్రికి అందజేశారు. పునర్విక సంపూర్ణ ఆరోగ్యంతో బయట పడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రూ.2.26 లక్షలు అందజేత

యానాం: అరుదైన వ్యాధితో బాధపడుతున్న పునర్విక వైద్యం కోసం యానాం సోషల్ మీడియా యువత ప్రజల నుంచి సేకరించిన రూ.2,26,307 నగదును చిన్నారి తండ్రికి గురువారం అందజేసినట్లు మల్లాడి వెంకట్, కాళ్ల రాజేష్ తెలిపారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి వెళ్లి పునర్విక తండ్రి జంపాల మంగలి సురేష్‌కుమార్‌కు నగదు అందజేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వెంకట్, రాజేష్ అన్నారు. ఎంతో దూరం నుంచి వచ్చి తమ కుమార్తె కోసం సహాయం అందించిన తమకు సురేష్‌కుమార్ ధన్యవాదాలు తెలియజేశారన్నారు.

చిన్నారి తండ్రికి నగదు అందిస్తున్న కోటిపల్లి గ్రామస్థులు

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

Montra 3-వీలర్ ఎలక్ట్రిక్ ఆటో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్ కావలెను. సీతంపేట, రాజమండ్రి. Contact: 94947 81111.

రాజమండ్రి, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు రికార్డ్ అసిస్టెంట్స్ (10th ఆపై), టెలికాలర్స్ (ఇంటర్ ఆపై) కంప్యూటర్ ఆపరేటర్ (డిగ్రీ ఆపై) కావలెను. 9989876799

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cell: 96667 29925, 98481 48777.

రాజమండ్రి ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్స్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్ వారు మాత్రమే. 9440177529, 9494117529

SECURITY GUARDS

తునిప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం॥ 30/31 రో॥ జీతం: 40000+ PF: 2000. రూ మ్రిప్రీ. Ph: 7893197794, 8978480164.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)		ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):		18,000
పాతకాయ:	గండేరా	30,500
	గటగట	29,000
కొత్తకాయ:	గండేరా	30,000
	గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):		
పాత (ముక్కుడు) కాయ		18,000-21,000
కొత్త (పచ్చి) కాయ		16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:		
15 కిలోలు		5,000
కిలో		350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

సామాజిక పరిస్థితులపై 'యాగం'

గొల్లప్రోలు: నేటి సామాజిక, రాజకీయ పరిస్థితులపై యాగం నాటకం ప్రేక్షకులను ఆలోపింపజేసింది. తాటిపర్తిలోని అపర్ణాసమేత నాగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక పోటీల్లో రెండో రోజు బుధవారం రాత్రి హైదరాబాద్ కళాంజలి సభ్యులు 'యాగం' నాటకం ప్రదర్శించారు. నిస్వార్థంగా జీవించడమే అసలైన యాగం అని, అదే రాజకీయ నాయకులకు ఉండాల్సిన ప్రధాన లక్షణమని వివరించారు. ధన సంపాదనలోపడి ప్రజలను మర్చిపోయి యాగాలు, సర్వేలను నమ్ముకుంటే పరాజితులుకాక తప్పదనే సందేశం ఇచ్చారు. నాటకాన్ని శ్రీశైలమూర్తి రచించగా, కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించారు.

నాణ్యమైన పొగాకు పండించాలి

దేవరపల్లిలో తోటను పరిశీలిస్తున్న బోర్డు ప్రాంతీయ అధికారి ప్రసాద్, వేలం నిర్వహణ అధికారి హేమస్మిత

దేవరపల్లి: పురుగు మందుల అవశేషాలు లేని నాణ్యమైన పొగాకు పండించాలని బోర్డు ప్రాంతీయ అధికారి జీఎల్‌కే ప్రసాద్ రైతులకు సూచించారు. మండలంలోని దేవరపల్లి, పల్లంట్ల, బంధపురంలో పొగాకు తోటలను వేలం నిర్వహణ అధికారి హేమస్మితతో ఆయన గురువారం పరిశీలించారు. పిలకలు తుంచడం, జిడ్డు మందు వాడకం, గ్రేడింగ్ సమయాల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రైతులకు అవగాహన కల్పించారు. ఎన్.ఐ.ఆర్.సి.ఎ డైరెక్టర్ శేషమాధవ్, ప్రధాన శాస్త్రవేత్త సుబ్బయ్య దేవరపల్లిలో పర్యటించి ఎఫ్.సి.జె 11 విత్తన రకంతో పండించిన తోటలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఐటీసీ ప్రతినిధి శ్రీధర్ రెడ్డి, జీపీఐ ప్రతినిధి రవి, పీఎస్ఎస్ ప్రతినిధి సీతారామరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తులు

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల స్కిల్ హబ్‌లో ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు అర్హత కలిగిన యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపాలకృష్ణ తెలిపారు. ఈ కోర్సులో భాగంగా ఎంఎస్ ఆఫీస్, టాలీ జీఎస్టీ ఈఆర్‌పీ, కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్పిస్తారన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ చదువుకున్నవారు, 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయసు గలవారు అర్హులని చెప్పారు. ఇతర వివరాలకు 86399 51441 నంబరులో సంప్రదించాలని సూచించారు.

ఏడేళ్ల బాలికపై లైంగికదాడికి యత్నం

✦ పట్టుకుని దేహశుద్ధి చేసిన కుటుంబ సభ్యులు, స్థానికులు

రాజానగరం, న్యూస్‌టుడే: ఓ బాలికపై తండ్రి వయసు గల వ్యక్తి లైంగికదాడికి యత్నించాడు. బాలిక అరవడంతో తల్లి, స్థానికులు వచ్చి అతనికి దేహశుద్ధి చేశారు. ఈ అమానవీయ ఘటన రాజానగరం మండలంలోని ఓ గ్రామంలో చోటుచేసుకుంది. సీఐ ఎస్.ప్రసన్నవీరయ్య గౌడ్, ఎస్సై వై.మురళీకృష్ణ గురువారం తెలిపిన వివరాల ప్రకారం. . ఓ గ్రామానికి చెందిన బాలిక స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 7వ తరగతి చదువుతోంది. బుధవారం ఆరోగ్యం బాగోలేదని ఇంటి వద్దే ఉండిపోయింది. తల్లిదండ్రులు కూలిపనులకు వెళ్లిపోయారు. వారింటికి సమీపంలోనే కాళీవిష్ణు (42) అనే వ్యక్తి భార్య, పిల్లలతో నివాసం ఉంటున్నాడు. బాలిక ఒకరే ఇంట్లో ఉండటాన్ని గమనించిన అతను వారింటికి వెళ్లి తలుపుకొట్టాడు. సదరు చిన్నారి తలుపు తీయగానే లోపలకు వెళ్లి, తలుపు గడియపెట్టి ఆమెపై లైంగికదాడికి యత్నించాడు. బాలిక వెంటనే అప్రమత్తమై పెద్దగా కేకలు పెట్టింది. అప్పుడే పని నిమిత్తం బాలిక తల్లి ఇంటికి రావడం, చుట్టుపక్కల వారు రావడంతో నిందితుడు మంచం కింద దాక్కున్నాడు. అతడిని బయటకు లాగి దేహశుద్ధి చేశారు. కాళీవిష్ణుపై పోక్సో కేసు నమోదు చేశారు. కోర్టులో హాజరుపర్చగా 14రోజులు రిమాండ్ విధించినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు ఏ పనులు చేయకుండా ఇంటి వద్దే ఉంటున్నాడు. బాధితురాలు చదువుతున్న తరగతిలోనే నిందితుడి కుమార్తె కూడా చదువుతుండటం గమనార్హం.

92.7 FM Rajamahendravaram | ఈ FM 92.7 Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

రైళ్లలో దొంగతనాలకు పాల్పడే కిలాడీల అరెస్టు

✦ రూ.18 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఖతర్నాక్ సోదరులను నెల్లూరు రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.18లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాలను గురువారం రైల్వే డీఎస్పీ జి.మురళీధర్ వెల్లడించారు. రాజమహేంద్రవరానికి చెందిన కె.హర్ష, కోమల్ అన్నదమ్ములు. జల్సాలకు అలవాటుపడి నగదు కోసం రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రయాణికులు ఆదమరిచి ఉన్న సమయంలో వారి బ్యాగుల్లోని బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లను దొంగిలించి రాజమహేంద్రవరం వెళ్లి తెలిసిన వారి ద్వారా ఆభరణాలను కరిగించి ముడి బంగారాన్ని మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల్లో జూదం ఆడుతున్నారు. ఈ నెల 10న పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో 12 గ్రాముల బంగారు ఆభరణం, 12న కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లో 36 గ్రాముల నల్లపూసల దండ అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కావలి, గూడూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

కావలిలో అనుమానాస్పదంగా ఉండగా..

నెల్లూరు రైల్వే సీఐ ఎ.సుధాకర్ నేతృత్వంలో రైల్వే, ఆర్పీఎఫ్ పోలీసులు ప్రత్యేక బృందం నిఘా పెట్టింది. కావలి రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా నిందితులిద్దరిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పద్మావతి, కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లతో పాటు మరో రైలులో రెండు సెల్‌ఫోన్లను దొంగిలించినట్లు అంగీకరించారు. వారిని అరెస్టు చేసి 37 గ్రాముల ముడి బంగారం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారి బ్యాంకు ఖాతాల్లోని రూ.8.90 లక్షల నగదును సీజ్ చేశారు. గతేడాది తుని, నెల్లూరు, గూడూరు పరిధిలోని పలు దొంగతనాలతో సంబంధం ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. ఆభరణాలు కరిగించేందుకు సహకరిస్తున్న వ్యక్తులను గుర్తిస్తున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి చోరీ సొత్తు రాబట్టేందుకు కృషి చేసిన సీఐ ఎ.సుధాకర్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు, కావలి, గూడూరు, నెల్లూరు రైల్వే ఎస్సైలు వెంకట్రావ్, చెన్నకేశవ, హరిచందన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

తాటిచెట్టు ఎక్కుతుండగా కాటేసిన పాము

✦ గీత కార్మికుడు మృతి

వెంకటేశ్వరరావు (పాత చిత్రం)

చాగల్లు, న్యూస్‌టుడే: కల్లు తీసేందుకు తాటి చెట్టు ఎక్కుతుండగా పాము కాటు వేయడంతో గీత కార్మికుడు మృతి చెందిన సంఘటన చాగల్లు మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. చాగల్లుకు చెందిన డి.వెంకటేశ్వరరావు(51) తాటి కల్లు తీసేందుకు నెలటూరు వెళ్లారు. చెట్టు ఎక్కుతుండగా పాము కాటేసింది. స్థానికులు గమనించి ఆయనను ద్విచక్ర వాహనంపై నిడదవోలు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి అప్పటికే ఆయన మృతి చెందినట్లు తెలిపారు. ఈ ఘటనపై వెంకటేశ్వరరావు భార్య పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై కె.నరేంద్ర గురువారం తెలిపారు.

రాజమహేంద్రవరం

28న చదరంగం పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే : జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న పురుషులు, మహిళల చదరంగం పోటీలు నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర ది టౌన్‌హాలులో నిర్వహించనున్నట్లు సంఘ కార్యదర్శి జీవీ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన మొదటి నలుగురు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడాకారులు తమ పేర్లను ఏపీచెస్ ఆర్గనైజింగ్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 98483 74133ను సంప్రదించాలన్నారు.

బార్‌కు అనుమతులు ఉపసంహరించాలి

టి.నగర్, న్యూస్‌టుడే: నిత్యం రద్దీగా ఉండే, ఐఎల్‌టిడి జంక్షన్ ప్రాంతంలో బార్ అనుమతులు సరికాదని, తక్షణం వాటిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ బీఎస్పీ ఆధ్వర్యంలో స్థానిక మహిళలు, యువకులు ఆందోళన చేపట్టారు. జిల్లా అధ్యక్షుడు పట్నాల విజయకుమార్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలో రైతు బజార్‌తోపాటు, పాఠశాలలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు.

ఆలోచించారు.. పరిష్కారాలు చూపారు..!

ఆకట్టుకున్న 'ఈనాడు వైజ్ఞానిక ప్రదర్శన

ప్రదర్శనలు తిలకిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు..

రాకెట్ లాంచింగ్ ప్రదర్శనతో ఇన్నీస్‌పేటలోని సూర్యదీప్ పాఠశాల విద్యార్థులు వరుణ్, ఝాన్సీ

చిన్నారుల ఆలోచనలకు ఆవిష్కరణలు అద్దం పట్టాయి. నిత్య జీవితంలో ఎదుర్కొనే పలు సమస్యలకు చిట్టి బుర్రలు పరిష్కారం చూపాయి. గ్యాస్ ప్రమాదాలు ఎలా నియంత్రించాలి..? ముందస్తు విపత్తులను ఎలా పసిగట్టాలి..? ఇలా అనేక సమస్యలకు తాము రూపొందించిన ప్రదర్శనల ద్వారా సమాధానం ఇచ్చారు. 'ఈనాడు', శ్రీగౌతమి స్కూల్ సంయుక్తంగా గురువారం రాజమహేంద్రవరంలోని పోలీసు కన్వెన్షన్ హాలులో నిర్వహించిన మెగా వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి పలు ప్రైవేటు, సర్కారు పాఠశాలల విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

- న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు, టి.నగర్, శ్యామలాసెంటర్

అడుగడుగునా.. చక్రబంధం..!

విస్తరణకు నోచుకోని రైల్వే స్టేషన్ మార్గం

న్యూస్‌టుడే, వి.ఎల్.పురం

నగరంలోని ప్రధాన రైల్వేస్టేషన్‌కు వెళ్లే ప్రధాన రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. వేలాది సంఖ్యలో వాహనాలు, ప్రయాణికులు రాకపోకలతో కిటకిటలాడుతున్న ఈ మార్గం విస్తరణకు నోచుకోకపోవడంతో తరచూ ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఇటుగా రాకపోకలు సాగించే ప్రజలు, వాహన చోదకులు, ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. గత వైకాపా ప్రభుత్వంలో రైల్వేస్టేషన్ రోడ్డు విస్తరించి అభివృద్ధి చేస్తామంటూ అప్పటి ప్రజాప్రతినిధులు ప్రచార హడావుడి చేశారే తప్ప ఎటువంటి చర్యలు తీసుకోలేదు. అదిగో ఇదిగో అంటూ కాలయాపన చేశారే కానీ పనులు మాత్రం చేపట్టలేదు.

రైల్వేస్టేషన్ రోడ్డుపై నిలిచిన వాహనాలు

రోజూ 30 వేల మందికి పైగా రాకపోకలు

ప్రధాన రైల్వేస్టేషన్ నుంచి ప్రతి రోజూ సుమారు 30 వేల మందికిపైగా ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. నిత్యం వేలాది సంఖ్యలో ఆటోలు, కార్లు, ద్విచక్ర వాహనాలతో పాటు ఆయా డిపోల నుంచి భీమవరం, నరసాపురం, కాకినాడ, రామచంద్రపురం, రాజోలు, అమలాపురం, రావులపాలెం తదితర ప్రాంతాలకు వంద వరకు ఆర్టీసీ బస్సులు రాకపోకలు సాగిస్తుంటాయి. గత పదిహేన్నేళ్ల కిందటితో పోలిస్తే రద్దీ విపరీతంగా పెరిగినా దానికనుగుణంగా రోడ్డు విస్తరణ జరగకపోవడం పెద్ద సమస్యగా మారింది.

ఇదీ పరిస్థితి

● రైల్వేస్టేషన్ పశ్చిమ టెర్మినల్ ఎదుటి ఆర్ అండ్‌బీ రోడ్డులో ట్రాఫిక్ సమస్య తీవ్రంగా ఉంది. ● కొందరు ఆటోవాలాలు, ఆర్టీసీ బస్సు డ్రైవర్ల తీరు కారణంగా రోడ్డుకు ఇరువైపులా ట్రాఫిక్ నిలుస్తోంది. ● రోడ్డు మధ్యలోనే ఆటోలు, బస్సులను నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవడం, దించడం చేస్తుండటం వల్ల ఇబ్బంది ఏర్పడుతోంది. ● రైల్వేస్టేషన్ బయట రోడ్డు పక్కన బస్ షెల్టర్లకు నిర్వహణ కొరవడింది. దీంతో ప్రయాణికులు వీటిని వినియోగించుకోవడం లేదు. ● సగం రోడ్డు ప్రయాణికులతో నిండిపోతుండటం.. కొంత మంది ఆటోవాలాలు పోటాపోటీగా రోడ్డుపైనే ఆటోలను ఆపేస్తుండటం వంటి చర్యలతో ఇబ్బందులు తప్పడం లేదు.

ఇలా చేస్తే..

✦ ఇరువైపులా రోడ్ల మధ్యలో కాకుండా ఆటోలు, బస్సులను ఒక వైపు ఆపితే వెనుక వచ్చే ద్విచక్ర, ఇతర వాహనాలు వెళ్లేందుకు అవకాశం ఉంటుంది. ✦ రానున్న గోదావరి పుష్కరాలకు ఈ రోడ్డులో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉంది. దీనిని దృష్టిలో పెట్టుకుని రైల్వేస్టేషన్ పశ్చిమవైపు ప్రధాన రహదారి విస్తరణకు త్వరితగతిన చర్యలు చేపట్టాలి.

క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

విజేతలకు అభినందనలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: తిరుపతిలో ఈ నెల 21, 22తేదీలో జరిగిన శాప్ చెస్ రాష్ట్రస్థాయి పోటీల్లో నగరానికి చెందిన క్రీడాకారులు పతకాలు సాధించారు. సీహెచ్ అనన్య, కె.రష్మీ, కె.సీతాసాగర్ పలు పతకాలు పొందారు. వీరిని కలెక్టర్ కీర్తి చేకూరి, జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్, కమిషనర్ రాహుల్‌మీనా అభినందించారు. కార్యక్రమంలో డీఎస్‌డీఓ శేషగిరి, కోచ్ నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

మసీదుల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే ఆదిరెడ్డి

ఏవీఏ రోడ్డు: ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని, అల్లా ఆశీస్సులు అందరిపై ఉండాలని అర్బన్ శాసన సభ్యుడు ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. గురువారం రహమత్ నగర్ మసీదులో జరిగిన ఇఫ్తార్ విందుకు హాజరయ్యారు. జనసేన నగర ఇన్‌ఛార్జి సత్యనారాయణ, అల్ సమి గ్రూప్ ఆఫ్ కంపెనీ అధినేత మహమ్మద్ అబ్దుల్లాతో కలసి ఇఫ్తార్ చేశారు. ముస్లింల సంక్షేమం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమన్నారు. అన్ని మతాలను ఏకం చేసేది పవిత్రమైన ఇఫ్తార్ విందు అని పేర్కొన్నారు. ఈ మాసంలో ఉపవాసం, ప్రార్థనలు ఆత్మవిశ్వాసం, కరుణ సోదరత్వం వైపే నడుపుతాయన్నారు. నగరంలోని మసీదులు, షాదీఖానాల అభివృద్ధికి భవాని ఛారిటబుల్ ట్రస్టు నుంచి నిధులు కేటాయిస్తామన్నారు. వక్ఫ్ ఆస్తులను పరిరక్షిస్తామన్నారు.

రహమత్‌నగర్ మసీదులో ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

వైభవంగా పాతసోమాలమ్మ జాతర

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : రాజమహేంద్రవరం నగర దేవతగా పూజలందుకుంటున్న పాత సోమాలమ్మ జాతర వైభవంగా ప్రారంభమైంది. శ్యామలానగర్‌లోని ఆలయంలో గురువారం తెల్లవారుజామున అమ్మవారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించారు. అమ్మవారిని పట్టువస్త్రాలు, వివిధ రకాల పూలతో విశేషంగా అలంకరించారు. కుంకుమార్చన నిర్వహించి నైవేద్యం సమర్పించారు. ఆలయ ఆవరణలో అమ్మవారి కలశస్థాపన, లక్ష్మీగణపతి హోమం జరిపించారు. ప్రత్యేక వేదికపై అమ్మవారి ఉత్సవమూర్తిని లలితాదేవిగా అలంకరించి భక్తులతో సామూహిక కుంకుమ పూజలు చేయించారు.

విశేష అలంకరణలో పాతసోమాలమ్మ మూలవిరాట్

లక్ష్మీగణపతి హోమం

స్వామివార్ల కల్యాణం.. రాజమహేంద్రవరం పుష్కర ఘాట్‌లో కొలువైన వీరభద్రస్వామి ఆలయంలో శ్రీఉమా మహేశ్వరస్వామి, పార్వతీదేవి, వీరబ్రహ్మేంద్ర స్వామి, గోవిందమ్మ కల్యాణ మహోత్సవం వైభవంగా జరిగింది. గురువారం ఉదయం ఆలయ అర్చకుడు మేడా బ్రహ్మాజీ నిర్వహణలో దేవతామూర్తులకు విశేషంగా అలంకరించి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు.

ధ్యానంతో ఒత్తిడి దూరం

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : కందుకూరి రాజ్యలక్ష్మి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు మూడురోజులు నిర్వహించే ధ్యాన శిక్షణ తరగతులు గురువారం ప్రారంభించారు. హార్ట్‌ఫుల్‌నెస్ మెడిటేషన్ సెంటర్ నిర్వహణలో శిక్షకులు రాంబాబు, శ్రీలక్ష్మి విద్యార్థులకు శిక్షణ అందించారు. ధ్యానం ద్వారా ఒత్తిడికి దూరంగా ఉండవచ్చని వివరించారు. కళాశాల ఎఫ్ఏసీ ప్రిన్సిపల్ ప్రభల శ్రీవల్లి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో అధ్యాపకులు కె.నీరజ, ఎం.స్వాతి, ఇ.కీర్తి తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రాలను తనిఖీ చేయండి

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: 'పాల కల్తీ' ఘటన నేపథ్యంలో జిల్లాలోని అన్ని పాల కేంద్రాల్లో(డెయిరీలు)సమగ్ర తనిఖీలు నిర్వహించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ డిమాండ్ చేశారు. గురువారం నగరంలోని రెయిన్‌బో పిల్లల ఆసుపత్రిలో బాధిత కుటుంబ సభ్యులను సీపీఎం నాయకుల బృందం పరామర్శించింది. ఇక్కడ చికిత్స పొందుతున్న ముగ్గురు బాధిత చిన్నారుల తల్లిదండ్రులతో నాయకులు మాట్లాడారు. అరుణ్ మాట్లాడుతూ జిల్లాలో పాల కేంద్రాలు ఎన్ని ఉన్నాయి? ఎన్నింటికి అనుమతులు ఉన్నాయి? నిబంధనలకు అనుగుణంగా నిర్వహణ జరుగుతుందా? అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న పాలకేంద్రాలపై అధికార యంత్రాంగం ఏం చర్యలు తీసుకుంటుందనే విషయాలు ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.

జనగణనకు 4,752 మంది సిబ్బంది

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: డిజిటల్ విధానంలో రెండు దశల్లో నిర్వహించనున్న జనగణన-2027కు 4,752 మంది సిబ్బంది అవసరమవుతారని ఉన్నతాధికారులు అంచనా వేశారు. 4,050 మంది ఎన్యుమరేటర్లు, 702 మంది సూపర్ వైజర్లను నియమించనున్నారు. దీనికి సంబంధించి మూడు రోజుల పాటు ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఈ నెల 27, 28, వచ్చే నెల 1 తేదీల్లో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ సమావేశమందిరంలో శిక్షణ ఉంటుందని సంయుక్త కలెక్టర్ వై.మేఘాస్వరూప్ తెలిపారు.

వివిధ శాఖల అధికారులతో సమీక్షిస్తున్న జేసీ మేఘాస్వరూప్

లెక్కింపు ఇలా..

● మొదటి దశలో ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు గృహ వివరాలు(హౌస్ లిస్టింగ్), గృహలెక్కలు నిర్వహిస్తారు. రెండో దశలో వచ్చే ఏడాది ఫిబ్రవరి నుంచి చేపడతారు. ● గ్రామీణ ప్రాంతాల్లో రెవెన్యూ గ్రామాన్ని, పట్టణాల్లో వార్డును యూనిట్‌లుగా పరిగణిస్తారు. ● జిల్లా సెన్సస్ అధికారిగా డీఆర్వోగా ఉన్నారు. ● రాజమహేంద్రవరంలోని లాలాచెరువులోని గ్రెయిన్ కార్యాలయం, ఓఎన్జీసీ బేస్‌కాంప్లెక్స్, సీఆర్పీఎఫ్ బెటాలియన్ ప్రాంతాలను ప్రత్యేక ఛార్జీలుగా గుర్తించారు. ఇక్కడ అధికారులను ఛార్జ్ అధికారులుగా నియమితులవుతారు. ● వెబ్ఆధారిత వేదిక(సీఎంఎంఎస్)ను వినియోగిస్తారు.

WANTED ACCOUNTANT
Accounting experience: 10 to 15 years
Through knowledge in GST Filing
PRECITECH
Opposite APHB Colony
Lalacheruvu, Rajahmundry
Cell: 98499 91849

'నకిలీ ఔషధాలను నియంత్రించాలి'

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: మార్కెట్‌లోకి సరఫరా అవుతున్న నకిలీ ఔషధాలను నియంత్రించాలని, మెడికల్ మాఫియాను, ఔషధ నియంత్రణ (డ్రగ్ కంట్రోల్) విభాగంలో అవినీతి అరికట్టాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యుడు తాటిపాక మధు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక సీపీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నకిలీ ఔషధాల సరఫరా, మెడికల్ మాఫియాకు వ్యతిరేకంగా ఈ నెల 28న సీపీఐ ఆధ్వర్యంలో బల్క్ డ్రగ్ కార్యాలయాల వద్ద ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

1 నుంచి 'గడపగడపకు సీపీఐ'

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి పోరాటం చేసేందుకు మార్చి 1 నుంచి 15వరకు 'గడపగడపకు సీపీఐ' కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మధు తెలిపారు. పేదలకు ఇళ్లస్థలాలు కేటాయిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు పూర్తికావస్తున్నా దీనిపై ఇప్పటివరకు కూటమి ప్రభుత్వం కార్యాచరణ చేపట్టలేదని విమర్శించారు.

రహదారిపై ఇసుకతో వెతలు

నగరంలో నిత్యం రద్దీగా ఉండే మార్గాల్లో ఒకటైన దవళేశ్వరం గట్టు మార్గంలో సుమారు కిలోమీటరు మేర రహదారిపై ఇసుక ఉండడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దవళేశ్వరం నుంచి నగరానికి వచ్చే ప్రయాణికులు ఈ మార్గంపై ప్రయాణం సాగిస్తుంటారు. ద్విచక్ర వాహనాలు, ఇసుక లారీలు, ఆటోలు, కార్లు పెద్ద ఎత్తున వెళ్తుంటాయి. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

అలముకున్న అంధకారం

నగరంలోని ప్రధాన నివాస ప్రాంతాల్లో ఒకటైన గోపాల నగర్ పుంత ప్రాంతంలో వీధిదీపాలు వెలగడం లేదు. ఈ ప్రాంతం ఆనాల వెంకట అప్పారావు రోడ్డుకు అనుసంధానమై ఉండటంతో నిత్యం రద్దీగా ఉంటుంది. ఏవీఏ రోడ్డు నుంచి నారాయణపురం వెళ్లే మార్గంలో వీధి దీపాలు పనిచేయకపోవడంతో ఒంటరిగా ప్రయాణించాలంటే స్థానికులు ఆందోళన చెందుతున్నారు. ప్రధాన రహదారిలో విద్యుద్దీపాలు సరిగా పనిచేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

వెలుగుతున్న నిర్లక్ష్యం

నగరంలోని బైపాస్ రోడ్డు ప్రాంతంలో విద్యుద్దీపాల నిర్వహణపై అధికారులు దృష్టి పెట్టాల్సి ఉంది. పలు ముఖ్య కూడళ్లలోనూ ఇదే పరిస్థితి నెలకొంది. ఇదిలా ఉండగా.. కొన్ని చోట్ల పగలు సైతం నిర్విరామంగా వీధి దీపాలు వెలుగుతున్నాయి. ముఖ్యంగా చిన్న వీధుల్లో పట్టపగలు దీపాలు వెలుగుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, ఏవీఏ రోడ్డు

ముంచెత్తిన మురుగు

రాజమహేంద్రవరం కోరుకొండరోడ్డులోని మార్కెట్ యార్డు ఎదురుగా ప్రధాన రహదారిని గురువారం మురుగునీరు ముంచెత్తింది. డ్రైనేజీలో వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగునీరు రోడ్డుపైకి వచ్చి చేరింది. ఇరువైపులా ఉన్న రోడ్డుపైకి మురుగునీరు చేరడంతో ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దుకాణాల ముందు మురుగునీటితో పాటు వ్యర్థాలు కూడా వేయడంతో దుర్వాసనతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - న్యూస్‌టుడే, దేవీచౌక్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మాదాయశాఖ
రాజమండ్రి నూనె వర్తకుల శ్రీ లక్ష్మి నారాయణ అన్నదాన సమాజం, గంటాలమ్మ గుడి స్ట్రీట్, రాజమహేంద్రవరం
"ఇ" ప్రొక్యూర్‌మెంట్/ సీల్డ్ టెండరు కం బహిరంగ వేలం ప్రకటన
R.C No: A1/548075 DATED: 03.02.2026 DATE: 27-02-2026
రాజమండ్రి శ్రీ నూనె వర్తకుల శ్రీ లక్ష్మి నారాయణ అన్నదాన సమాజం D.No: 31-10-2, గంటాలమ్మ గుడి స్ట్రీట్, రాజమహేంద్రవరం, తూర్పుగోదావరి జిల్లా వారు పాత గొడౌన్ బిల్డింగ్‌ని వారి నిబంధనల ప్రకారం ఉన్నది ఉన్నట్లుగా తొలగించి, అందు వచ్చు మెటీరియల్ తరలించుకొనుటకు మరియు భవనము తొలగించిన స్థలమును భూమి ఎత్తునకు సమానముగా చదును చేసి అప్పగించుటకు సీల్డ్ టెండరు కం బహిరంగ వేలము మరియు "ఇ" ప్రొక్యూర్‌మెంట్ ద్వారా టెండర్లు ఆహ్వానించడమైనది. https://tender.apeprocurement.gov.in నందు దాఖలు చేయవలెను. సీల్డ్ టెండరు కం బహిరంగ వేలం తేదీ: 12-03-2026 సాయంత్రం గం.4.00లకు సమాజం కార్యాలయమునందు జరుపబడును. ఎవరు అధిక మొత్తములో సొమ్ము సమాజానికి చెల్లించుదురో వారికి పని కేటాయించబడును. ఇతర వివరాలకై సమాజం కార్యాలయము నందు సంప్రదించగలరు ఫోన్: 9912755447.
నిర్వహణ అధికారి, రాజమండ్రి నూనె వర్తకుల శ్రీ లక్ష్మి నారాయణ అన్నదాన సమాజం, రాజమహేంద్రవరం, ఫోన్:9912755447.

కోర్కెలు తీర్చే స్వామికి కొండంత భక్తితో..

సిద్ధమైన రథం

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాలకు అంతా ముస్తాబవుతోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవాలకు తరలివస్తారు.

● యాత్రికులకు భోజన వసతి

ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు స్థానిక వీవీ రెడ్డి పంతుల సత్రంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. దాత విరియాల వెంకట రెడ్డిపంతులు ఆశయం మేరకు ఏటా జరిగే ఉత్సవాలకు దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వసతి కల్పిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది.

● విశిష్టాద్వైత ప్రచారక సభలు

స్థానిక రంగనాథస్వామివారి ఆలయంలో 94వ విశిష్టాద్వైత ప్రచారక సభలు శ్రీరంగం స్థానాచార్యులు ఎస్వీ లక్ష్మీనృసింహభట్టర్‌స్వామి నేతృత్వంలో జరగనున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి మహా పండితులు విచ్చేసి శృతి, స్మృతి, ఇతిహాస, పురాణ, భగవద్గీత, ఆళ్వార్ల దివ్య ప్రబంధాల గురించి ఉపన్యాసాలు ఇస్తారు.

● బందోబస్తు ఏర్పాట్లు

పక్కాగా బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు. రథోత్సవం, ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాల పర్యవేక్షణ ఏర్పాటు చేశారు. అదనపు ఎస్పీ చెంచురెడ్డి, నార్త్‌జోన్ ఇన్‌ఛార్జి డీఎస్పీ రామకృష్ణ, సీఐ ఎస్వీవీఎస్ మూర్తి గురువారం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

ఆటకు వైకల్యం అడ్డుకాదు

బొమ్మూరు, న్యూస్‌టుడే: ఒడిశా లోని ఈనెల 21న జరిగిన వీల్‌చైర్ నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ టీం రన్నరప్‌గా నిలిచింది. గురువారం క్రీడాకారులు సాధించిన ట్రోఫీతో తహసీల్దార్ శ్రీనివాసరావు, ధవళేశ్వరం సీఐ గణేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆటకు అంగవైకల్యం అడ్డుకాదని నిరూపించారని, ఆత్మవిశ్వాసంతో ఉన్నవారికి విజయాలు వెంట వస్తాయన్నారు. సీఐ మాట్లాడుతూ భవిష్యత్తులో మరిన్ని పోటీల్లో గెలుపొందాలని అధికారులు సూచించారు.

ట్రోఫీతో క్రీడాకారులు, తహసీల్దార్ శ్రీనివాసరావు, సీఐ గణేష్

ఆర్ట్స్ కళాశాలలో విజ్ఞాన దినోత్సవం

దేవీచౌక్, న్యూస్‌టుడే: జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో గురువారం సైన్స్ ఓపెన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని ప్రయోగశాలలను ప్రజలు, విద్యార్థులు సందర్శనార్థం తెరిచి ఉంచారు. కళాశాల విద్యార్థులు పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శన తిలకించేందుకు హాజరైన విద్యార్థులకు అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు ప్రయోగశాలలు, ప్రాజెక్టుల గురించి వివరించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సైన్స్ డే సమన్వయకర్త డాక్టర్ సీహెచ్ కోమల మాట్లాడుతూ సైన్స్ ఓపెన్ డే కార్యక్రమం చిన్నారుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి కలిగిస్తుందన్నారు.

శాస్త్రీయ నమూనాలు తిలకిస్తున్న ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులు

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు ఈ నెల 27, 28 తేదీల్లో పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొంతమూరులోని కళ్యాణ్‌నగర్, ఆదర్శనగర్, జంగాలకాలనీ, ఉద్యోగుల కాలనీ, నాలుగోవంతెన ప్రాంతం, శేషాద్రిలేఔట్, నూకాలమ్మగుడి ప్రాంతం, ముస్లింపేట, అంబేడ్కర్‌పేట, అఫీషియల్‌కాలనీ, పంచాయతీ ప్రాంతం, కాతేరు రోడ్డు, బ్రాహ్మణ అగ్రహారం, బూసమ్మకాలనీ, శ్రీరామ్‌నగర్, బీసీ కాలనీ, వీవీ కొండయ్యనగర్, సాయిరాంకాలనీ, బొమ్మనకాలనీ, పరిమినగర్, కోలమూరు, రాయుడుపాకలు, తిరుమల కళాశాల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

కార్యక్రమంలో అనుశ్రీ సత్యనారాయణ తదితరులు

జనసేన సభ్యత్వ నమోదు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే : జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వం పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం జనసేన ఇన్‌ఛార్జి అనుశ్రీ సత్యనారాయణ, అనురాధాదేవి ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా అనుశ్రీ సత్యనారాయణ మాట్లాడుతూ దేశంలోనే ఏ పార్టీకి లేని విధంగా క్రియాశీలక సభ్యత్వానికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించడమే కాకుండా జనసైనికులకు, ప్రజలకు పార్టీ సభ్యత్వం ఉపయోగపడేలా పవన్ కల్యాణ్ ఏర్పాటు చేయడం గర్వకారణమన్నారు.

కోటిలింగేశ్వర ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కోటిలింగాలపేట వద్ద శ్రీఉమా కోటిలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించామని ఈవో లక్ష్మీబాయి తెలిపారు. ఆలయ ఛైర్మన్ కొయ్యల రమణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, సేవా సమాజం సమక్షంలో ఆదాయం లెక్కించినట్లు చెప్పారు. రూ. 2,83,348 ఆదాయం లభించిందన్నారు. ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారన్నారు.

ఆదాయం లెక్కిస్తున్న సభ్యులు

ప్రకటన

నా క్లయింట్లు తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం పట్టణం, A.V. అప్పారావు రోడ్ కాపురస్థులు శ్రీ రేలంగి రత్నేశ్వర సద్విలాసరావు గారి కుమారులు 1. శ్రీ రేలంగి శివమోహనరావు మరియు 2. శ్రీ రేలంగి వెంకటరెడ్డి మరియు సదరు జిల్లా & పట్టణం, జయనగర్ కాపురస్థులు శ్రీ బొజ్జా సత్యనారాయణ గారి కుమారుడు 3. శ్రీ బొజ్జా దుర్గాప్రసాద్ గార్ల సంజాయిషీపై, యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా.

దిగువన ఉదహరించిన షెడ్యూల్ ఆస్తి ఒరిజినల్‌గా తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం పట్టణ కాపురస్థులు అయిన శ్రీ ముద్రగడ సత్యనారాయణ గారి కుమారుడైన ముద్రగడ సత్యనారాయణమూర్తి @ బాబూరావు గారికి చెందియున్నది. సదరు ఆస్తిని తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం గ్రామ కాపురస్థులైన శ్రీ తోట గోవిందరాజు గారి కుమారుడైన శ్రీ తోట నరసింహారావు గారు ది. 23-11-1998న, రాజమహేంద్రవరం సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసు నందు డాక్యుమెంట్ నెం. 4868/1998గా రిజిస్టర్ కాబడిన స్థిరాస్తి విక్రయ దస్తావేజు రీత్యా క్రయం పొంది సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో ఉంటూ, తదుపరి నోటీస్ షెడ్యూల్ ఆస్తిలోని ప్లాట్ నెం.40, 41, 42 మరియు 43 లను నా 1 మరియు 2వ క్లయింట్ గార్లకు ది.06-01-2020న రాజమహేంద్రవరం సబ్ రిజిస్ట్రారు వారి ఆఫీసు నందు డాక్యుమెంట్ నెం.170/2020గా రిజిస్టర్ కాబడిన స్థిరాస్తి విక్రయ దస్తావేజు రీత్యా అమ్మియుండగా, తదాదిగా నా క్లయింట్‌లు సంపూర్ణ స్వాధీన హక్కుభుక్తములతో యున్నారు.

షెడ్యూల్ ఆస్తిలోని ప్లాట్ నెం. 37ను ఇతర ప్లాట్‌లు అయిన ప్లాట్ నెం.36, 38 మరియు 39లతో కలిపి సదరు శ్రీ తోట నరసింహారావు గారు, ది. 06-06-2001న రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్ వారి ఆఫీసు నందు డాక్యుమెంట్ నెం.3165/2001గా రిజిస్టర్ చేయబడిన స్థిరాస్తి దానపట్టా దస్తావేజు రీత్యా ప॥గో॥ జిల్లా, వరిఘేడు గ్రామ కాపురస్థులైన శ్రీ అడ్డాల కళ్యాణ్ గారి భార్య అయిన అడ్డాల భూలక్ష్మి గారికి చెందచేయగా, తదుపరి సదరు ప్లాట్ నెం.37ను సదరు అడ్డాల భూలక్ష్మి గారి నుండి వారి GPA హోల్డర్ గారి ద్వారా ది. 20-09-2021న రాజమహేంద్రవరం, జాయింట్ సబ్-రిజిస్ట్రార్ వారి ఆఫీసు నందు డాక్యుమెంట్ నెం. 8891/2021గా రిజిస్టర్ కాబడిన స్థిరాస్తి విక్రయ దస్తావేజు ద్వారా నా 3వ క్లయింట్ కొనుగోలు చేసి సంపూర్ణ స్వాధీన మరియు అనుభవంతో యుండగా.

సదరు ముద్రగడ సత్యనారాయణమూర్తి @ బాబూరావు గారి వారసులైన 1. ముద్రగడ ఆదిలక్ష్మి, 2. ముద్రగడ వెంకట సత్యనారాయణ, 3. ముద్రగడ శ్రీనివాస్, 4. పట్నా హేమసుధ మరియు 5. యర్రగర్ల లక్ష్మీప్రవీణ అనువారలు నోటీస్ షెడ్యూల్ ఆస్తిపై వారికి ఎటువంటి హక్కులూ లేకున్ననూ, వారు తమలో తాము కుమ్మక్కై ది. 18-12-2018న పిడింగొయ్యి జాయింట్ సబ్ రిజిస్ట్రార్ నందు డాక్యుమెంట్ నెం.7595/2018గా 'పార్టీషన్ డీడ్'ను సృష్టించి పైన పేర్కొన్న వాస్తవాలను మరుగునపరిచి, మా క్లయింట్‌లపై రాజమహేంద్రవరం 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టునందు పర్మినెంట్ ఇంజంక్షన్ కోరుతూ O.S. No. 63/2026 అను దావా గ్రంథంను దాఖలు చేసి, సదరు దావాలో I.A.No.31/2026 ద్వారా Interim Injunction పొంది, నోటీస్ షెడ్యూల్ ఆస్తికి సంపూర్ణ హక్కుదారులమని చెప్పుకొనుచూ, సదరు ఆస్తిని 3rd Partiesకు అమ్మజూపుతున్నట్లుగా మా క్లయింట్లకు రూఢీగా తెలియవచ్చినది.

పై వారలకు నోటీస్ షెడ్యూల్ ఆస్తినందు ఎటువంటి హక్కులు లేవని, పైన ఉదహరించిన దావా గ్రంథం ఇంకా పెండింగ్‌లోనే ఉన్నదని మరియు నా క్లయింట్లు వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకొనుచున్నారనియు తెలియజేస్తూ, నోటీస్ షెడ్యూల్ ఆస్తిని పై వారల నుండి గాని, వారి తరపు వ్యక్తుల నుండి ఎవరైనా కొనుగోలు చేసినచో నష్టపోవుదురనియు మరియు వారు పొందిన విక్రయ దస్తావేజులు నా క్లయింట్లను బైండ్ చేయజాలవనియు తెలియజేయుచున్నాము.

షెడ్యూల్: తూర్పుగోదావరి జిల్లా, రాజమండ్రి జిల్లా రిజిస్ట్రార్‌లో చేరిన, రాజమండ్రి రూరల్, రామదాసు పేట పంచాయతీకి చెంది, ప్రస్తుతం రాజమహేంద్రవరం మున్సిపల్ కార్పొరేషన్‌లో విలీనం కాబడిన రామదాసు పేట ఏరియాలోని జిరాయితీ మెరక R.S. No.59/1ఎ రులో య.4-60 ట్లులో మధ్యన య.0-34 ట్ల భూమిని లేఅవుట్ చేయించిన ప్లాట్లలో ప్లాట్ నెం.37రు దాఖలా చ॥గ॥ 200 ఖాళీ నివేశన స్థలం మరియు ప్లాట్ నెం.40రు దాఖలా చ॥గ॥ 200 స్థలమున్నూ, ప్లాట్ నెం.41రు దాఖలా చ॥గ॥ 200 స్థలమున్నూ, ప్లాట్ నెం.42రు దాఖలా చ॥గ॥ 200 లున్నూ మరియు ప్లాట్ నెం.43రు దాఖలా చ॥గ॥ 221 స్థలము. వెరశి ప్లాట్ నెం.40 నుండి 43 ఏకప్రతిగా నాలుగు ప్లాట్లు తాలూకు మొత్తం చ॥గ॥ 821లు ఖాళీస్థలం.

ప్లాట్ నెం.37 కొలతలు, హద్దులు వివరం:
తూర్పు: అ. 36-0 లు ప్లాను దాఖలా ప్లాట్ నెం.42రు స్థలం, దక్షిణం: అ.50-0 లు ప్లాను దాఖలా ప్లాట్ నెం.38రు స్థలం, పడమర: అ.36-0 లు అ.20-0లు వెడల్పు గల రోడ్డు, ఉత్తరం: అ.50-0 లు ప్లాను దాఖలా ప్లాట్ నెం.36రు స్థలం;

ప్లాట్ నెం.40 నుండి 43 వెరశి ఏకప్రతిగా హద్దులు, కొలతలు వివరం:
తూర్పు: అ.147-6 లు అ.20-0లు వెడల్పు గల రోడ్డు; దక్షిణం: అ.50-0 లు లేఅవుట్ ప్లాన్ దాఖలా రోడ్డు; పడమర: అ.148-0 లు ప్లాన్ దాఖలా ప్లాట్ నెం.36, 37, 38, 39 ర్ల స్థలం; ఉత్తరం: అ.50-0 లు ఎగ్జిస్టింగ్ పుంత రోడ్డు.
మామూలు యీజిమెంట్ హక్కులతో...

రాజమండ్రి,
Dt.25-2-2026.
P.SASIDHAR, Advocate
Rajahmundry, Cell: 94900 06578

రాజమహేంద్రవరం గ్రామీణం

• రాజమహేంద్రవరం గ్రామీణం • రాజానగరం

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

గోకవరం, న్యూస్‌టుడే: గోకవరం ఊరకాలువ గట్టుపై నూతనంగా నిర్మించిన మహాగణపతి, శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామివారి ఆలయాల వద్ద విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన దాసరి గోవిందు, వెంకటరమణ దంపతులు ఈ ఆలయాలను నిర్మించగా.. వేదపండితులు ద్విభాష్యం సూర్య వెంకట సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో హోమాలు, ఇతర ప్రత్యేక పూజలు జరిపి విగ్రహ ప్రతిష్ఠలు చేయించారు.

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు

కడియం, న్యూస్‌టుడే: బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ధనలక్ష్మిప్రసన్న సూచించారు. మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా కడియం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఐసీడీఎస్ ఏసీడీపీవో కనకలక్ష్మి నేతృత్వంలో కమిటీ సభ్యులకు మండల స్థాయి శిక్షణా సమావేశం జరిగింది. ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, కమిటీ కార్యదర్శి సభ్యులు మాట్లాడుతూ బాల్యవివాహాలతో కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలు, విద్యాభ్యాసంలో వచ్చే అవరోధాలు తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో ఉపసర్పంచి రఘురామ్ పాల్గొన్నారు.

WANTED ACCOUNTANT
Accounting experience: 10 to 15 years
Through knowledge in GST Filing
PRECITECH
Opposite APHB Colony Lalacheruvu, Rajahmundry
Cell: 98499 91849

కోర్కెలు తీర్చే స్వామికి కొండంత భక్తితో..

కోరుకొండ, న్యూస్‌టుడే: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాలకు అంతా ముస్తాబవుతోంది. ఏటా ఉభయ తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు, యాత్రికులు పెద్ద సంఖ్యలో ఈ ఉత్సవాలకు వస్తుంటారు. గురువారం రాత్రి అంకురార్పణ జరగగా, శుక్రవారం నుంచి మంగళవారం వరకు అయిదు రోజుల పాటు ప్రధాన ఘట్టాలు జరుగనున్నాయి.

పర్యవేక్షిస్తున్న అదనపు ఎస్పీ చెంచురెడ్డి, పోలీసులు

యాత్రికులకు భోజన వసతి

ఉత్సవాలకు వివిధ ప్రాంతాల నుంచి వచ్చే యాత్రికులకు స్థానిక వీవీ రెడ్డి పంతుల సత్రంలో ఉచిత భోజన వసతి ఏర్పాటు చేశారు. దాత విరియాల వెంకట రెడ్డిపంతులు ఆశయం మేరకు ఏటా దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో వసతి కల్పిస్తుండటం ఆనవాయితీగా వస్తోంది.

విశిష్టాద్వైత ప్రచారక సభలు

స్థానిక రంగనాథస్వామివారి ఆలయంలో 94వ విశిష్టాద్వైత ప్రచారక సభలు శ్రీరంగం స్థానాచార్యులు లక్ష్మీన్ సింహభట్టర్‌స్వామి నేతృత్వంలో జరగనున్నాయి. వివిధ ప్రాంతాల నుంచి మహాపండితులు విచ్చేసి శృతి, స్మృతి, ఇతిహాస, పురాణ, భగవద్గీత, ఆళ్వార్ల దివ్య ప్రబంధాల గురించి ఉపన్యాసాలు ఇస్తారు.

బందోబస్తు ఏర్పాట్లు

పక్కాగా బందోబస్తు ఏర్పాట్లు చేశామని ఎస్సై ఎస్.శ్రీనివాసు తెలిపారు. అదనపు ఎస్పీ చెంచురెడ్డి, నార్త్‌జోన్ ఇన్‌ఛార్జి డీఎస్పీ రామకృష్ణ, సీఐ ఎస్వీవీఎస్ మూర్తి గురువారం పర్యవేక్షించారు.

సిద్ధమైన రథం

భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ

బాబూరావు, డిప్యూటీ కమిషనర్

కోరుకొండ, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానం పర్యవేక్షణలో కోరుకొండ లక్ష్మీ నరసింహస్వామివారి కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని డిప్యూటీ కమిషనర్, ఉత్సవ అధికారి పి.బాబూరావు వెల్లడించారు. ఉత్సవాల ఏర్పాట్లపై ఆయన 'న్యూస్‌టుడే'తో పలు విషయాలు పంచుకున్నారిలా.. ● భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలిగినా సిబ్బంది వెంటనే స్పందించేలా అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకున్నాం. ● కొండపైన లడ్డూ ప్రసాదం విక్రయించడంలో ఇబ్బందులు గుర్తించి, కింద ఆలయ ఆవరణలోనే అందుబాటులో ఉండేలా స్టాల్స్ ఏర్పాటు చేశాం. ● ఉచిత, ప్రత్యేక దర్శనాలకు తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేశాం. ● కల్యాణం, రథోత్సవానికి అన్ని శాఖల అధికారుల సమన్వయంతో సిద్ధం చేశాం. ● అయిదు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ● గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో సుమారు 20 సీసీ కెమెరాలను ప్రధాన ప్రాంతాల్లో అమర్చాం. పోలీసులు వాటిని నిరంతరం పరిశీలిస్తారు. ● వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన ఏర్పాట్లు చేశాం.

కోరుకొండ తీర్థం శుభాకాంక్షలతో...
అత్యంత వైభవంగా జరుగుచున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణం సందర్భంగా స్వామి వారి ఆశీస్సులు పొందాలని కోరుకుంటూ...
శ్రీ మల్లేశ్వర ట్రేడర్స్
కొల్లిపాటి త్రిమూర్తులు & బ్రదర్స్
కోరుకొండ. Cell: 93463 61235

కోరుకొండ తీర్థం శుభాకాంక్షలతో...
భవాని ఆటో ఏజెన్సీస్ - కోరుకొండ
ఒంటిపల్లి సత్యనారాయణమూర్తి (సత్తికొండ)
ఒంటిపల్లి రామరాజు (రాంబాబు), కోరుకొండ

కోరుకొండ తీర్థం శుభాకాంక్షలతో...
అత్యంత వైభవంగా జరుగుచున్న శ్రీలక్ష్మీ నరసింహస్వామి రథోత్సవం, కల్యాణానికి విచ్చేయు భక్తులందరికీ మా స్వాగతం
కటకం రాజా
శ్రీలక్ష్మీ వెంకటేశ్వర కిరాణా & జనరల్స్
దోసకాయలపల్లి

కోరుకొండ తీర్థం శుభాకాంక్షలతో...
ఆశీస్సులు పొందాలని కోరుతూ... శుభాకాంక్షలతో...
కటకం అన్నపూర్ణచలం
Ex. సర్పంచ్, కోరుకొండ
కటకం స్వరూప్
కోరుకొండ

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ. 10 - మ. 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

ధవళేశ్వరం:	91212 29057	కడియం:	91212 29062
బొమ్మూరు:	91549 78039	మోరంపూడి:	94935 92696
రాజానగరం:	98492 36167	కోరుకొండ:	80085 74213

సమస్య: కోరుకొండలోని బాలాజీ థియేటర్ సమీపంలోని గణపతి ఆలయం రహదారి, శ్రీరామనగర్ ప్రాంతాల్లో శునకాల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం.
– ఎర్రి ప్రసాద్, కోరుకొండ

సమాధానం: కుక్కలను పట్టుకునేందుకు చర్యలు తీసుకుంటాం.
– నాగరత్నం, పంచాయతీ కార్యదర్శి, కోరుకొండ
– కోరుకొండ, న్యూస్‌టుడే

గుంతలు పూడ్చరూ?

సమస్య: రాజానగరం వద్ద సాయిబాబా ఆలయ సమీపంలోని పాత జాతీయ రహదారి గుంతలు పడి ప్రయాణికులు అవస్థలు పడుతున్నారు.
– ఎస్.రామచంద్రరావు

సమాధానం: గుంతలు పూడ్చేందుకు నిధుల మంజూరు కోసం ఆర్‌అండ్‌బీ అధికారులను సంప్రదించాం. త్వరలోనే చర్యలు చేపడతాం.
– జె.ఎ.ఝాన్సీ, ఎంపీడీవో, రాజానగరం
– న్యూస్‌టుడే, రాజానగరం

మురుగు తొలగించరూ..

సమస్య: దివాన్‌చెరువులో సంతోష్‌నగర్ వీధిలో మురుగు నీరు ముందుకు పారే మార్గం లేక నిల్వ ఉండటంతో దోమల బెడద పెరిగింది.
– కె.వి.సుబ్బారావు, దివాన్‌చెరువు

సమాధానం: పైపులైన నిర్మాణ పనుల నేపథ్యంలో ప్రధాన డ్రెయిన్ నిలిచిపోయింది. ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా మురుగు నీటిని మళ్లించేందుకు చర్యలు తీసుకుంటున్నాం.
– హనుమంత రావు, పంచాయతీ కార్యదర్శి, దివాన్‌చెరువు
– న్యూస్‌టుడే, రాజానగరం

దివాన్‌చెరువు కూడలి.. ట్రాఫిక్‌తో హడలి

గంటల తరబడి నిలిచిపోతున్న వాహనాలు

రాజానగరం, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై దివాన్‌చెరువు ప్రధాన కూడలి వద్ద పైవంతెన పనులలో భాగంగా తరచూ వాహనాల రద్దీ ఏర్పడుతోంది. ఒక పర్యాయం రెండేసి గంటల పాటు దివాన్‌చెరువు నుంచి అటు రాజానగరం, ఇటు ఆటోనగర్ వైపునకు సుమారు రెండు కిలోమీటర్లు వాహనాలు నిలిచిపోతున్నాయి.

జాతీయరహదారిపై నిలిచిన వాహనాలు

విద్యార్థులకు తప్పని అవస్థలు..

ముఖ్యంగా ఉదయం వేళల్లో పాఠశాల, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, ఉద్యోగులు కూడలి వద్ద వాహనాల రద్దీ వల్ల సకాలంలో చేరుకోలేకపోతున్నారు. అలాగే వారు తిరిగి వచ్చే సమయంలో కూడా ఇదే పరిస్థితి నెలకొంటోంది. గురువారం జాతీయ రహదారిపై ఒక భారీవాహనం టైరు పంక్చరవడంతో దాదాపు రెండున్నర గంటల పాటు వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దీంతో వాహనాలు ఇరువైపులా బారులు తీరి కనిపించాయి.

ప్రమాదాలకు నిలయంగా..

జాతీయ రహదారిపై దివాన్‌చెరువు వద్ద నాలుగు రహదారుల కూడలి ఉంది. ఇటు శ్రీరాంపురం, అటు పాలచర్ల వైపు నుంచి వచ్చే ఆరు గ్రామాల ప్రజలు, జాతీయ రహదారిపై రాజమహేంద్రవరం, రాజానగరం, కాకినాడ వైపు వెళ్లే వాహనాలతో నిత్యం ఈ కూడలి నిత్యం రద్దీగా ఉంటోంది. ఈ సమయంలో వాహనాలు ఏ వైపు నుంచి దూసుకువస్తాయోనని అనుక్షణం భయపడుతూ కూడలి దాటాల్సిన పరిస్థితి నెలకొంటుంది.

సిబ్బంది అవసరం..

రద్దీని నియంత్రణకు కానిస్టేబుల్ సిబ్బంది ఉండరు, ఉన్నా ఒక్కరే ఉంటారు. ఆ ఒక్కరితో నియంత్రించడం సాధ్యం కావడంలేదు. కూడలి దాటాలంటే ఎక్కువ సమయం పాటు వేచి ఉండాల్సి వస్తోంది. జాతీయ రహదారికి ఇరువైపులున్న పాఠశాలలకు వెళ్లడానికి ఉదయం, సాయంత్రం వేళల్లో నానా అవస్థలు పడుతున్నామని, ట్రాఫిక్ సిబ్బందిని ఏర్పాటు చేయాలని విద్యార్థులు, ఉద్యోగులు కోరుతున్నారు.

28న చదరంగం పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న పురుషులు, మహిళల చదరంగం పోటీలు నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర ది టౌన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు సంఘ కార్యదర్శి జీవీ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన మొదటి నలుగురు విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడాకారులు తమ పేర్లను ఏపీచెస్ ఆర్గనైజింగ్ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 98483 74133ను సంప్రదించాలన్నారు.

నేడు, రేపు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

దేవీచౌక్, న్యూస్‌టుడే: అత్యవసర మరమ్మతులకు ఈ నెల 27, 28 తేదీల్లో పలు ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ నక్కపల్లి శామ్యూల్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు కొంతమూరులోని కళ్యాణ్‌నగర్, ఆదర్శనగర్, జంగాలకాలనీ, ఉద్యోగుల కాలనీ, నాలుగోవంతెన ప్రాంతం, శేషాద్రిలేఔట్, నూకాలమ్మగుడి ప్రాంతం, మస్జిదిపేట, అంబేడ్కర్‌పేట, ఆఫీసర్స్‌కాలనీ, పంచాయతీ ప్రాంతం, కాతేరు రోడ్డు, బ్రాహ్మణ అగ్రహారం, బూసమ్మకాలనీ, శ్రీరామ్‌నగర్, బీసీ కాలనీ, వీవీ కొండయ్యనగర్, సాయిరాంకాలనీ, బొమ్మనకాలనీ, పరిమినగర్, కోలమూరు, రాయుడుపాకలు, తిరుమల కళాశాల ప్రాంతాల్లో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందన్నారు. ఆయా ప్రాంతాల వినియోగదారులు సహకరించాలని కోరారు.

మట్టి రహదారితో ఇక్కట్లు..

కొంతమూరు బ్రాహ్మణ అగ్రహారం వైపునకు వెళ్లే రహదారి మొత్తం గుంతలతో నిండి, మట్టి మార్గాన్ని తలపిస్తోంది. పాఠశాలలకు వెళ్లే పిల్లలు, ద్విచక్రవాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షాకాలమైతే జారిపోతున్నామని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కొంతమూరు

రంగులు లేక వెలవెల..

బొమ్మూరులోని జీపీఆర్ ఉన్నత పాఠశాలలో నాడు-నేడులో కట్టిన తరగతి గదులకు ఇప్పటివరకు రంగులు వేయలేదు. విద్యా సంవత్సరం ముగుస్తున్నా ఇప్పటివరకు రంగులు వేయలేదని తల్లిదండ్రులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. సమస్యపై ప్రధానోపాధ్యాయుడు నరసింహారెడ్డిని సంప్రదించగా గత నెలలో ఉన్నతాధికారులకు ప్రణాళికలు పంపించామని తెలిపారు. నిధుల వెసులబాటు బట్టి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, బొమ్మూరు

మురుగుకూపాలు..

పిడింగొయ్యి పంచాయతీ కవలగొయ్యి గ్రామంలో ఉద్యానం వద్ద మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. కేవలం 25 మీటర్ల పరిధిలో అనుసంధానించకుండా వదిలేయడంతో సమస్య నెలకొందని స్థానికులు వాపోతున్నారు. మురుగు నిలిచి పక్కనే ఉన్న గృహాల గోడలు కూలిపోయే పరిస్థితి నెలకొందని, దోమల బెడద విపరీతంగా ఉందని చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. – న్యూస్‌టుడే, మోరంపూడి

మెరిసిన ప్రతిభ

కడియం, మోరంపూడి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ నిర్వహించిన రీసెర్చ్ సెట్‌లో కడియం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు **చిలుకూరి శ్రీనివాసరావు** రాష్ట్ర వ్యాప్తంగా 14వ ర్యాంక్ సాధించాడు. రాష్ట్రంలో 17 విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పీహెచ్‌డీ సీట్లు భర్తీ చేసేందుకు 2025 నవంబర్లో ఏపీ ఆర్ సెట్ పరీక్షలు జరిగాయి. ఫిబ్రవరిలో మౌఖిక పరీక్షలు నిర్వహించారు. బుధవారం ఫలితాలు వచ్చాయి. చిలుకూరి పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

రాజమహేంద్రవరం సాంస్కృతికం: రాజమహేంద్రవరం కోటిలింగాలపేట వద్ద శ్రీఉమా కోటి లింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించామని ఈవో లక్ష్మీబాయి తెలిపారు. ఆలయ ఛైర్మన్ కొయ్యల రమణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, సేవా సమాజం సమక్షంలో ఆదాయం లెక్కించినట్లు చెప్పారు. రూ.2,83,348 ఆదాయం లభించిందన్నారు.

ఆటకు వైకల్యం అడ్డుకాదు

ట్రోఫీతో క్రీడాకారులు, తహసీల్దార్, సీఐ

బొమ్మూరు: ఒడిశాలోని ఈనెల 21న జరిగిన వీల్ ఛైర్ నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ టీం రన్నరప్‌గా నిలిచింది. గురువారం క్రీడాకారులు సాధించిన ట్రోఫీతో తహసీల్దార్ శ్రీనివాసరావు, ధవళేశ్వరం సీఐ గణేష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆటకు అంగవైకల్యం అడ్డుకాదన్నారు. సీఐ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో ఉన్నవారికి విజయాలు వెంట వస్తాయన్నారు.

ఆలోచించారు.. పరిష్కారాలు చూపారు..!

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ప్రాజెక్టులు తిలకిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు

రాకెట్ లాంచింగ్ ప్రదర్శనతో ఇన్నీస్‌పేటలోని సూర్యదీప్ పాఠశాల విద్యార్థులు వరుణ్, ఝాన్సీ

చిన్నారుల ఆలోచనలకు ఆవిష్కరణలు అద్దం పట్టాయి. నిత్య జీవితంలో ఎదుర్కొనే పలు సమస్యలకు చిట్టి బుర్రలు పరిష్కారం చూపాయి. గ్యాస్ ప్రమాదాలు ఎలా నియంత్రించాలి..? సునామీ సమయంలో ఎలా స్పందించాలి..? ముందస్తు విపత్తులను ఎలా పసిగట్టాలి..? ఇలా అనేక సమస్యలకు తాము రూపొందించిన ప్రదర్శనల ద్వారా సమాధానం ఇచ్చారు. 'ఈనాడు', శ్రీగౌతమి స్కూల్ సంయుక్తంగా గురువారం రాజమహేంద్రవరంలోని పోలీసు కన్వెన్షన్ హాలులో నిర్వహించిన మెగా వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రైవేటు, సర్కారు పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

- న్యూస్‌టుడే, బొమ్మూరు, టి.నగర్

చెత్త తొలగదు.. మురుగు పారదు

మోరంపూడి: శాటిలైట్ సిటీలో పలు చోట్ల చెత్త కుప్పలుగా పేరుకుపోయి పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. గ్రామంలోని ఏ, బీ, సీ బ్లాకులలో మురుగు పారక, చెత్తను తొలగించక స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. దీంతో దుర్వాసన, అనారోగ్యం, పశువులు సంచారం వంటి సమస్యలను నిత్యం ఎదుర్కోవాల్సి వస్తోందని చెబుతున్నారు.

పూడిక తీయరు..

కాలువలలో నెలల తరబడి పేరుకుపోయిన పూడిక, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించక మురుగు రోడ్లపైకి చేరుతోంది. బీ బ్లాక్ వాటర్ ట్యాంక్ వీధిలో ఇదే పరిస్థితి. ఇక్కడ ప్రధాన రహదారితో పాటు సీ బ్లాకులో పాఠశాల వద్ద చెత్త, కుళ్లిన వ్యర్థాలు కుప్పలుగా దర్శనమిస్తున్నాయి. పశువులు, శునకాల సంచారం కూడా పెరిగిందని కాలనీవాసులు వాపోతున్నారు.

శాటిలైట్ సిటీ ప్రధాన రహదారి పక్కన వ్యర్థాలు

దోమలు విజృంభిస్తున్నాయి..

నెలల తరబడి చెత్తను తొలగించిక దోమల ఉద్ధృతి విపరీతంగా పెరిగింది. దీంతో చిన్నారులు, వృద్ధులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వీటి కారణంగా అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. పలుమార్లు పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు చెప్పినా పట్టించుకోవడం లేదు. ఇప్పటికైన సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలి.

– కాండ్రేగుల కృష్ణవేణి, స్థానికురాలు

సమస్యలు పరిష్కరిస్తాం..

గ్రామంలోని ప్రతి సమస్యను పరిష్కరిస్తున్నాం. ప్రస్తుతం సిబ్బంది తక్కువగా ఉన్నా ప్రతిరోజు పారిశుద్ధ్య పనులను మాత్రం ఆపటం లేదు. పారిశుద్ధ్యంపై నెలకు ఒకసారి ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తున్నాం. అన్ని వీధులలో మురుగు కాలువలు, రోడ్లను శుభ్రం చేయిస్తాం.

– టీ.కృష్ణ, శాటిలైట్ సిటీ పంచాయతీ కార్యదర్శి

పత్రిక జవాబు ప్రకటన

ది.17.02.2026 నాడు తూర్పుగోదావరిజిల్లా. రాజమహేంద్రవరం అర్బన్ మండలం మరియు పట్టణం నందు డోర్ నెం. 32-8-23/1, మెరకవీధి వాస్తవ్యుడనని తెలుపుతూ శ్రీ మంగిన శ్రీనివాసరావు అనువ్యక్తి శ్రీ పాలెపు అప్పారావు అను తన లాయర్ ద్వారా రాజమహేంద్రవరం అర్బన్ మండలం మరియు పట్టణ పరిధిలో సర్వేనం. 416/2B2A & 416/2B2B లో గల య. 15-53 సెంట్లు భూమి విషయమై ఇచ్చిన హెచ్చరిక ప్రకటనకు నాక్లయింటు అయిన శ్రీ పాతంశెట్టి విష్ణు గారి భార్య శ్రీమతి పాతంశెట్టి విజయలక్ష్మి డోర్ నెం.78-15-21/B 2, దానవాయిపేట, రాజమహేంద్రవరం అర్బన్ మండలం మరియు పట్టణం, తూర్పుగోదావరిజిల్లా, ఆంధ్రప్రదేశ్ ఇస్తున్న జవాబు ప్రకటన. రాజమహేంద్రవరం రెవెన్యూ రికార్డుల ప్రకారం (ఎ- రిజిష్టర్) సర్వేనంబరు. 416 / 2B2 నందుగల భూమి జిరాయితీభూమిగా ఉండి య. 16-61 సెంట్లు విస్తీర్ణంలో కలదు మరియు శ్రీ కంచుమర్తి సీతారామచంద్రరావు గారి పేరున నమోదు కాబడియున్నది. 1379 వఫసలి (1969-1970), 1380 (1970-1971), 1384 ((1973-1974) మరియు 1385 (1976-1977) సంవత్సరములకు చెందిన అడంగల్సునందు సదరు భూమి 416/ 2 B గా ఉండి తండ్రి అయిన శ్రీ కంచుమర్తి వెంకట సీతారామచంద్రరావు మరియు వారి కుమారుడు అయిన శ్రీ కంచుమర్తి పార్థసారథిగార్ల పేరున మాత్రమే కలదు తప్ప వేరేవారి ఎవరి పేరునా లేదు. ఇదియే కాకుండా, గత రెవిన్యూ రికార్డు పరిశీలించగా కంచుమర్తి వారి ఆస్తుల విక్రయాలకు సంబంధించి మొత్తం వ్యవహారములు శ్రీకంచుమర్తి పార్థసారథిగారు మాత్రమే చేసియున్నారు తప్ప ఇతరుల ప్రమేయం ఎక్కడాలేదు. తదుపరి 1985 వ సంవత్సరములో శ్రీ కంచుమర్తి పార్థసారథిగారు ఒక రిజిస్టర్డ్ వీలునామా (6/1985, తేదీ 15.01.1985) ద్వారా ఆయన ఆస్తులపై హక్కులను శ్రీమతి యం.సుబ్బలక్ష్మి గారికి కల్పించినారు. తదుపరి, ఇదే కంచుమర్తి పార్థసారథిగారు 1985వ సంవత్సరము ఆగష్టు 14వ తారీఖున ఒక సవరణ వీలునామా కొడసిల్ (కొడసిల్ అనగా ఒక వీలునామాకు కొనసాగింపు/సవరణ) నం.375 ను సబ్ రిజిస్ట్రార్, విజయవాడ నందు దీనికి ముందు ఎం. సుబ్బలక్ష్మిగారికి వ్రాసిఇచ్చిన వీలునామాని ఉటంకిస్తూ, ఆ వీలునామాకి మార్పులు చేస్తూ ఎగ్జిక్యూట్ చేసినారు. సదరు మార్పులు కేవలం వారి వాటాకి వచ్చిన రాజమహేంద్రవరం అర్బన్ మండలం మరియు పట్టణం నందు గల సర్వేనంబరు. 416/2B2 నందు గలయ 16-61 సెంట్లు భూమికి మాత్రమే చేస్తూ విజయవాడ వాస్తవ్యులు అయిన శ్రీ ఎలుగుబంటి కొండలరావు మరియు శ్రీ ఆళ్ల వెంకటేశ్వరరావు గార్ల పేరున వ్రాసినారు. తదుపరి, (లేట్) ఆళ్ల వేంకటేశ్వరరావు గారి భార్య అయిన శ్రీమతి ఆళ్ల ధనలక్ష్మి. కుమారులైన ఆళ్ల శ్రీనివాసరావు మరియు చిన్నారావు అను వార్లు సదరు సర్వేనం. 416/2B2 నందు తమకు గల 1/3 వంతు భాగమునకు (య. 3-88 సెంట్లు) రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. 1875/2014, తేదీ 25.02.2014 ద్వారా రాజమహేంద్రవరం సబ్ రిజిస్ట్రార్ వారి కార్యాలయం నందు వారి పేరున హక్కు విడుదల వ్రాయించి శ్రీ ఎలుగుబంటి హరిబాబు తండ్రి (లేట్) కొండలరావు గారి పేరున బదలాయించియున్నారు. ఆ విధముగా సర్వేనంబరు. 416/2B2 నందు గల మొత్తం య. 15-53 సెంట్లు భూమికి శ్రీ ఎలుగుబంటి హరిబాబు అనువారు హక్కుదారుడు అవ్వగా, వారి నుండి రిజిష్టర్డ్ విక్రయ దస్తావేజునం. 8507/2017, తేదీ 18.03.2017 ద్వారా య. 0-24 సెంట్లు భూమి నా క్లయింట్ కొనుగోలు చేసినారు. ఆ రోజు నుండి నేటి వరకు సదరు భూమి పూర్తిగా నా క్లయింట్ హక్కు భుక్తములోనే ఉన్నది. 1920వ సంవత్సరం A- రిజిష్టర్ నందు సదరు భూమిపై పట్టాదారునిగా శ్రీ కంచుమర్తి వెంకట సీతారామచంద్రరావు గారు కలరు. వారి తదనంతరం సదరు భూమికి హక్కుదారునిగా మరణించు వరకు వారి కుమారుడైన శ్రీ కంచుమర్తి పార్థసారథిగారు మాత్రమే రెవిన్యూ రికార్డు నందు కలరు. సదరు సర్వేనం.416/2B 2 నకు సంబంధించి ల్యాండ్ సీలింగ్ విషయమై తెలియజేయునది ఏమనగా, కంచుమర్తి కుటుంబం వారి క్రిందగల అదనపు య. 209-635 సెంట్లు భూమిని LCC కేసు నంబర్లు 919,168 మరియు 917 ఆఫ్ RJY లలో కోరుకొండ మండలం నిడిగట్లగ్రామము మరియు కడియం మండలం మాధవరాయుడుపాలెం గ్రామముల నుండి ల్యాండ్ రిఫార్మ్స్ ట్రిబ్యూనల్, రాజమహేంద్రవరం వారు సెక్షన్ 10(4) ఆఫ్ LCC యాక్ట్ 1973 క్రింద 2015 వ సంవత్సరంలో తీసేసుకొనుట జరిగినది, అందులో సర్వేనంబరు 416/2B2 నందు గల భూమి లేదు. సదరు విషయమై ల్యాండ్ రిఫార్మ్స్ అపిలేట్ ట్రిబ్యూనల్, కాకినాడ నందు అపీల్స్ నంబర్లు 3,4,5,6 ను మీరు దాఖలు చేసుకొనినది తప్ప, అందులో 416/2B2 నందుగల నాక్లయింటూమిలేని కారణముగా మేము ఎటువంటి అభ్యంతరము తెలిపి యుండలేదు. సదరు అపీల్స్ కూడా మిగులు భూమి తీసుకొన్న దాని మీద వేసినది తప్ప, సర్వేనం, 416/2B2 యొక్క ప్రస్తావనా, సంబంధం రెండూ లేవు. అదే విషయమును ఉటంకిస్తూ గౌరవ హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ వారి ఎదుట శ్రీ ఎలుగుబంటి హరిబాబు గారు దాఖలు చేసిన రిట్ పిటిషన్ నందు ఉత్తర్వులను అమలు పరచుటలో భాగముగా శ్రీ కలెక్టర్, తూర్పుగోదావరి, రాజమహేంద్రవరంవారి కార్యాలయ ఉత్తర్వులు నం. Ref Lands - 3/445713/2022 తేదీ 13.03.2022 ద్వారా సదరు భూమిని సెక్షన్ 22A నిషేధిత ఆస్తుల (LCC) జాబితా నుండి తొలగించుట కూడా జరిగినది. ఆ విధముగా సర్వేనం. 416/2B2 నందు గల భూమికి ఎటువంటి ల్యాండ్ సీలింగ్ వర్తించదు. 2015 వ సంవత్సరంలో య. 3-88 సెంట్లు భూమిని శ్రీ ఎలుగుబంటి హరిబాబుగారి పేరున మ్యుటేషన్ చేయు సమయములో శ్రీతహసిల్దార్, రాజమహేంద్రవరం అర్బన్ వారి కార్యాలయం నుండి మరియు శ్రీ సబ్ కలెక్టర్, రాజమహేంద్రవరం వారి కార్యాలయం నుండి ఏదైతే కొడసిల్నం. 395/1985 ఉన్నదో, దానియొక్క రిజిస్ట్రేషన్ను నిర్ధారించవలసిందిగా కోరుతూ రిఫ్. B/59/2015, తేదీ 28.05.2016, 08.06.2016 మరియు 2021 వ సంవత్సరంలో మొత్తం య. 15-53 సెంట్లు భూమిని శ్రీ ఎలుగుబంటి హరిబాబుగారి పేరున మ్యుటేషన్ చేయు సమయములో ది. 23.08.2021న మరొకసారి, మొత్తంగా మూడు దఫాలు వ్రాతపూర్వకముగా సదరు ఇండెక్స్ కాపీని సబ్ రిజిస్ట్రార్ వారి సంతకంతో ధ్రువీకరించి ఇవ్వవలసినదిగా రెవిన్యూ అధికారులు కోరగా, శ్రీ జాయింట్ సబ్ రిజిస్ట్రార్, R.O.O.B, విజయవాడవారు వారి కార్యాలయ లేఖ తేదీ 25.06.2016 మరియు 18.09.2021 నాడు వ్రాతపూర్వకముగా సదరు ధ్రువపరచిన ఇండెక్స్ కాపీని జతపరచి ఈవిధముగా తెలియజేసినారు, సదరు రికార్డును పరిశీలించగా వీలునామా కొడసిల్నం.395/1985 అనునది బుక్. 3. వాల్యూం నం. 161, పేజి నంబర్లు 78, 79 నందు నమోదు కాబడియున్నదని తెలియజేయడం జరిగినది. సదరు కొడసిల్ ఎగ్జిక్యూట్ చేసిన వారి పేరు శ్రీ కంచుమర్తి పార్థసారథి తండ్రి వెంకటసీతారామచంద్రరావు అయ్యాన్నదని తెలిపియున్నారు, మరియు ఇదే విషయమును గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్, రాజమహేంద్రవరంవారి ఎదుట ఓ. ఎస్. నం. 705/2012 అను కోర్టు కేసులో సదరు సబ్ రిజిస్ట్రార్, విజయవాడ వారు యధాతధంగా స్టేట్మెంట్ ఇవ్వగా, సదరు దావా నందు శ్రీ ఎలుగుబంటి హరిబాబుగారికి పెర్మనెంట్ ఇంజంక్షన్ ఆర్డర్ మంజూరుచేసినారు. ఆ విధముగా సదరు రిజిష్టర్డ్ కొడసిల్నం 395/1985ను గౌరవ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ వారి కోర్టు, రాజమహేంద్రవరం వారు నిర్ధారించటం జరిగినది. ఇదే కేసునందు పైన తెలిపిన మంగిన శ్రీనివాసరావు మరియు వారి కుటుంబసభ్యులు ఇంప్లీడ్ అవ్వుటకు ప్రయత్నించగా, సివిల్ కోర్టులో దావా వేసుకొనమని తెలియజేస్తూ వారి అభ్యర్థనను కోర్టువారు తిరస్కరించుటం జరిగినది. సదరు భూమికి వేకంట్ ల్యాండ్ ట్యాక్సెస్, కరెంట్ బిల్లులు అన్నియూ శ్రీ ఎలుగుబంటి హరిబాబుగారి పేరున ఉండి. వారే చెల్లించుచున్నారు మరియు మేముకొనుగోలు చేయగా మిగిలిన భూమి మొత్తం ఈరోజుకీ శ్రీ ఎలుగుబంటి హరిబాబు గారి స్వాధీన హక్కుభుక్తములలోనే కలదు. ఇంత స్పష్టంగా ఉన్న భూమిపై లేని హక్కుని కోరుతూ వివాదం సృష్టించుటకు ప్రయత్నిస్తున్న శ్రీ మంగిన శ్రీనివాసరావు మరియు అతని కుటుంబసభ్యుల చర్యలను తీవ్రంగా ఖండిస్తూ, నిబంధనల ప్రకారం మేము డబ్బులు చెల్లించి కొనుగోలు చేసిన పైన వివరించిన య. 0-24 సెంట్లు భూమి విషయంలో అనవసరంగా తలదూరిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకోనబడును అని ఇందు మూలముగా నాక్లయింట్ హెచ్చరిస్తున్నారు.

బి.వి.యస్. చలపతి రావు, అడ్వకేట్, విజయవాడ cell: 9849015458

కొవ్వూరు

• కొవ్వూరు • నిడదవోలు • గోపాలపురం

నగదు అందిస్తూ..

పూర్వ విద్యార్థుల ఔదార్యం

ఉండ్రాజవరం: స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలలో 1998లో పదో తరగతి చదివిన విద్యార్థులు సహచర విద్యార్థి కుమారుడి వైద్య చికిత్స నిమిత్తం రూ 1.10 లక్షలు సమకూర్చారు. ఆ మొత్తంతో పాటు నిత్యావసర సరకులు, దుస్తులు సత్యవాడ శివారు మర్రిపాలెంలో బాలుడికి గురువారం అందజేశారు. కార్యక్రమంలో వర్రే రమేష్, చెన్న శ్రీను, షేక్ షైదిల్, అబ్బిరెడ్డి శివ, మానేపల్లి వాసవి, కడించర్ల దీపిక, పద్మావతి, శ్రీదేవి, నాగజ్యోతి పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిలిచి అవస్థలు

నిడదవోలు: సమిశ్రగూడెం వద్ద పశ్చిమ డెల్టా కాలువపై ఉన్న పురాతన వంతెన వద్ద గురువారం సాయంత్రం గడ్డర్‌కు వేసిన అడ్డుకట్టకు వాహనం పట్టేయడంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. రాజమహేంద్రవరం రోడ్డులో సిలువ సెంటర్ నరసాపురం రహదారిలో పాత పంచాయతీ కార్యాలయం, నిడదవోలు వైపు ఆర్వోబీ మధ్య వరకు వాహనాలు నిలిచి పోవడంతో ప్రయాణికులు, పాఠశాలలు, కళాశాలల నుంచి ఇళ్లకు వెళ్లే విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

సమిశ్రగూడెం వద్ద నిలిచిన వాహనాలు

అభివృద్ధి పనులకు నిధులివ్వాలని వినతి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: రానున్న పుష్కరాల నేపథ్యంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. శాసనసభ సమావేశానంతరం ముఖ్యమంత్రిని ఆయన ఛాంబరులో కలిసి వినతిపత్రం అందించారు. కొవ్వూరు సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని 150 పడకల ఆసుపత్రి స్థాయికి పెంచాలని, ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు స్థలం కేటాయించి, భవన నిర్మాణానికి, నియోజకవర్గ పరిధిలోని అయిదు ఎత్తిపోతల పథకాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు.


ముఖ్యమంత్రికి వినతి అందించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే ముప్పిడి

ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటుచేయాలి

అసెంబ్లీలో మన వాణి

గోపాలపురం: గోపాలపురం నియోజకవర్గం మీదుగా మూడు జాతీయ రహదారులు ఉండడంతో నిత్యం ఎక్కడోచోట ప్రమాదం జరుగుతోందని, క్షతగాత్రులకు సకాలంలో మెరుగైన చికిత్స అందించేందుకు ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కోరారు. దేవరపల్లి, నల్లజర్ల, ద్వారకాతిరుమల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సామాజిక ఆరోగ్య కేంద్రాలుగా మార్పు చేయాలన్నారు. శాసనసభలో గురువారం ఆయన మాట్లాడారు. దేవరపల్లి-తల్లాడ, కొవ్వూరు-గుండుగొలను, ఖమ్మం-దేవరపల్లి జాతీయ రహదారులపై రోజూ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సమీపంలో సరైన ఆసుపత్రి లేక క్షతగాత్రులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.

బహుమతులు అందుకున్న విద్యార్థులతో అధ్యాపకులు

సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నిడదవోలు: సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థాయికి ఎదగాలని జీఎస్టీ రాజమహేంద్రవరం జాయింట్ కమిషనర్ ఎం.సుధాకరరావు సూచించారు. స్థానిక వెలగపూడి రామకృష్ణ ప్రభుత్వ డిగ్రీ కళాశాల వార్షికోత్సవం ప్రధాన ఆచార్యులు డాక్టర్ బి.జ్యోతి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా సుధాకరరావు పాల్గొని మాట్లాడుతూ ప్రతి వ్యక్తి జీవితంలో స్వయంశక్తితో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. గౌరవ అతిథి ఐద్వ వెంకట్రావు మాట్లాడుతూ కృషి, పట్టుదల ఉంటే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చన్నారు.. 2024-25 విద్యా సంవత్సరంలో వివిధ విభాగాల్లో టాపర్స్‌గా నిలిచిన ఎం.చందన, కె.అమీర్‌ఖాన్, కె.జయశ్రీ, పి.నవ్య, ఎం.లిఖితకు నగదు, ప్రశంసాపత్రాలు, వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఇ.నాగేశ్వరరావు, అధ్యాపకులు డాక్టర్ టి.హనుమంతరావు, డాక్టర్ పీఎస్ఎన్ స్రవంతి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మూణ్నాళ్ల ముచ్చటే..!

వినియోగానికి దూరంగా కియోస్క్‌లు

న్యూస్‌టుడే, తాళ్లపూడి, కొవ్వూరు పట్టణం

రైతులకు సులభంగా.. పారదర్శకంగా సేవలు అందించడానికి గత ప్రభుత్వం రైతు భరోసా (ప్రస్తుతం రైతు సేవా) కేంద్రాల్లో కియోస్క్‌లను ఏర్పాటు చేసింది. ఆలోచన మంచిదే అయినా.. ఆచరణలో నిర్లక్ష్యం కారణంగా పలుచోట్ల వినియోగానికి దూరమయ్యాయి. రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన యంత్రాలు దుమ్ముపట్టి ఆర్ఎస్‌కేల్లో ఓ మూలన దర్శనమిస్తున్నాయి.

చరవాణుల్లోనే సేవలు..

కొవ్వూరు, గోపాలపురం, నిడదవోలు నియోజకవర్గాల పరిధిలోని రైతులకు వివిధ సేవలు అందించేందుకు వీలుగా గత ప్రభుత్వ హయాంలో 173 ఆర్‌బీకే(ఆర్ఎస్‌కే)ల్లో కియోస్క్‌లను ఏర్పాటు చేశారు. ఇందుకు ఒక్కొక్క దానికి సుమారు రూ.65 వేలు చొప్పున సుమారు రూ.1.12 కోట్లు వెచ్చించారు. అధికారులతో సంబంధం లేకుండా రైతులే ఆర్బీకేలకు వచ్చి స్వయంగా తమకు అవసరమైన విత్తనాలు, పురుగు మందులు, ఎరువులు వీటి ద్వారా నమోదు చేసుకోవచ్చని అప్పట్లో విస్తృత ప్రచారం చేశారు. అంతేకాకుండా వాటి ద్వారానే వాతావరణ మార్పులు, మార్కెట్లో వివిధ పంట ఉత్పత్తుల ధరలు తదితర వివరాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. అప్పట్లో ప్రచారంపై చూపిన శ్రద్ధ వాటిని ఎలా వినియోగించాలనే అంశంపై రైతులకు అవగాహన కల్పించడంలో చూపలేదు. దీంతో ఆదిలో కొంత కాలం కొన్ని సేవలను అంతంత మాత్రంగా వినియోగించుకున్నారు. కాలక్రమంలో కొన్ని చోట్ల కియోస్క్‌లు మొరాయించాయి. మరి కొన్ని చోట్ల అంతర్జాల లోపాలతో సేవలు సక్రమంగా అందేవి కావు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఆర్‌బీకే పేరు మార్పుతోపాటు కొన్నింటిని సమీప కేంద్రాల్లో విలీనం చేశారు. కియోస్క్ పరికరాలు కూడా మరమ్మతుల బారినపడి మూలకు చేరాయి. సిబ్బంది చరవాణుల్లో పలు యాప్‌లను ఇన్‌స్టాల్ చేసుకుని రైతు సంబంధిత సేవలను అందించే పరిస్థితి నెలకొంది. నిరుపయోగంగా మారిన కియోస్క్‌ల పరిస్థితిని ఉన్నతాధికారులకు నివేదించినట్లు ఏడీఏ శ్రీనివాసు తెలిపారు.

తాళ్లపూడిలో మూలకు చేరి..

ప్రణాళికాయుత పునశ్చరణతో మంచి మార్కులు

చాగల్లు : ప్రణాళికాయుతమైన పునశ్చరణతో పదో తరగతి విద్యార్థులు మంచి మార్కులు సాధించవచ్చని డీవైఈవో బి.దిలీప్‌కుమార్ పేర్కొన్నారు. చాగల్లులోని బ్రాహ్మణగూడెంలోని జడ్పీ ఉన్నత పాఠశాలను ఆయన గురువారం సందర్శించారు. పదో తరగతి విద్యార్థుల ప్రగతిని అడిగి తెలుసుకున్నారు.

'వైకాపా ఎమ్మెల్సీలు క్షమాపణ చెప్పాలి'

నిడదవోలు, న్యూస్‌టుడే: శాసనమండలి సమావేశాల్లో భాజపా ఫ్లోర్ లీడర్ సోము వీర్రాజుపై వైకాపా ఎమ్మెల్సీలు ఇజ్రాయిల్, విక్రాంత్, రమేష్‌యాదవ్ దురుసుగా ప్రవర్తించి, దాడి చేసేందుకు మీదకు రావడం సబబు కాదని, వారు తక్షణమే క్షమాపణ చెప్పాలని భాజపా జిల్లా అధ్యక్షుడు పిక్కి నాగేంద్ర డిమాండ్ చేశారు. గురువారం కంసాలిపాలెంలో ఆయన మాట్లాడారు. అనంతరం గ్రామంలో శ్మశాన వాటికను పరిశీలించి అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. పార్టీ మండల అధ్యక్షుడు చింతల బాలాజీ, సానెపు కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

ఆర్డీవో (ఎఫ్ఏసీ)గా బాధ్యతలు స్వీకరించిన ప్రేమ్‌కుమార్

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం బాధ్యతలను నిర్వర్తించి ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ అవలంబిస్తానని ఆర్డీవో ఎం.రాజారమేష్ (ప్రేమ్‌కుమార్) అన్నారు. కొవ్వూరు ఆర్డీవోగా (పూర్తి అదనపు బాధ్యతలు) గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. గెయిల్ సంస్థ స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా ఉన్న ఆయన ఇక్కడి ఆర్డీవో రాణి సుస్మిత బదిలీ నేపథ్యంలో కొవ్వూరు వచ్చారు. 2005 గ్రూప్-2లో రెవెన్యూ శాఖలో చేరారని, సహకార శాఖలో అసిస్టెంట్ రిజిస్ట్రార్‌గా, తహసీల్దార్‌గా, తెలుగు గంగ, సోమశిల ప్రాజెక్టుల్లో స్పెషల్ డిప్యూటీ కలెక్టరుగా విధులు నిర్వర్తించినట్లు తెలిపారు. గతేడాది ఫిబ్రవరి నుంచి గెయిల్ సంస్థలో రెవెన్యూ విభాగం బాధ్యతలు చూస్తున్నానన్నారు. ప్రాధాన్య క్రమంలో సమస్యలపై దృష్టి సారించి డివిజన్‌ను ఆదర్శంగా తీర్చిదిద్దుతానన్నారు. క్షేత్రస్థాయిలో పర్యటించి స్థానిక అంశాలపై అవగాహన పెంచుకుంటానన్నారు. ఆయనకు ఏవో అచ్యుతకుమారి, డిప్యూటీ తహసీల్దార్ రవి విక్రమ్, అన్ని విభాగాల సిబ్బంది అభినందనలు తెలిపారు.

భాజపా బలోపేతానికి కృషి

ఉండ్రాజవరం: భాజపా బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని నాయకులు కోరారు. పార్టీ మండలస్థాయి సమాశం అధ్యక్షుడు కొప్పినీటి సత్యనారాయణ అధ్యక్షతన ఉండ్రాజవరంలో గురువారం నిర్వహించారు. భాజపా ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడిగా మోర్తకు చెందిన పామర్తి సాయిబాబును ఎన్నుకుని సత్కరించారు. పార్టీ కార్యక్రమాలపై చర్చించారు.

ప్రహరీ వ్యర్థాలను తొలగించారు..

ఈనాడు స్పందన

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ఎట్టకేలకు మురుగు కాలువలోని ప్రహరీ వ్యర్థాలను తొలగించారు. జిల్లా కలెక్టర్ అతిథి గృహం ప్రహరీ గోడ (కుడివైపున) ధ్వంసమై కాలి డ్రెయిన్‌లో పడటంతో మురుగు పారుదలకు ఆటంకం ఏర్పడుతుండటంతోపాటు శుభ్రత పనులు సాగడం లేదు. ఈ కారణంగా ఎదురవుతున్న ఇబ్బందులపై 'వ్యర్థాలు తొలగక.. మురుగు పారక' శీర్షిక 'ఈనాడు'లో ఈనెల 25న ప్రచురితమైన కథనానికి మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వెంకటేశ్వర్లు స్పందించి ఈ పనులు చేయించారు.

సహాయ నిధి చెక్కుల పంపిణీ

దేవరపల్లి : దేవరపల్లి పంచాయతీ పరిధిలో లబ్ధిదారులకు మంజూరైన రూ.4,29,955 విలువైన సీఎం సహాయనిధి చెక్కులను కూటమి నాయకులతో కలిసి తెదేపా మండల శాఖ అధ్యక్షుడు తంగెళ్ల మునేశ్వరరావు గురువారం రాత్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు ఉప్పులూరి రామారావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు నందిగం శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

పురపాలక సమావేశం

నేడు

కొవ్వూరు పట్టణం: కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ సమావేశం శుక్రవారం ఉదయం 11 గంటలకు నిర్వహిస్తున్నట్లు ఛైర్‌పర్సన్ బి.రత్నకుమారి తెలిపారు. కౌన్సిల్ సభ్యులు, అన్ని విభాగాల అధికారులు హాజరుకావాలని కోరారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం..

దేవరపల్లి, పెరవలి, నిడదవోలు: ఆర్డీఎస్ఎస్ పనుల నిమిత్తం యాదవోలు విద్యుత్తు ఉపకేంద్రం పరిధిలోని 11కేవీ పట్టణ ఫీడర్ శుక్రవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు సరఫరా ఆటంకం ఏర్పడుతుందని ఈఈ నారాయణ అప్పారావు తెలిపారు. ★పెరవలి, మల్లేశ్వరం విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ★ నిడదవోలు పట్టణ పరిధిలోని కాటకోటేశ్వరం, ఉనకరమిల్లి, కంసాలిపాలెం, సూరాపురంలో ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

నామినేటెడ్ పదవుల భర్తీలో జనసేనకు న్యాయం

నిడదవోలు, న్యూస్‌టుడే: నిడదవోలు నియోజకవర్గం పరిధిలో నామినేటెడ్ పదవుల భర్తీలో జనసేనకు పూర్తి న్యాయం జరిగిందని రాష్ట్ర పర్యాటకశాఖ మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. పదవులు పొందిన వారంతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో చురుగ్గా పాల్గొని నాయకత్వ లక్షణాలు మరింత పెంచుకోవాలని ఆయన సూచించారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో గురువారం పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి సంబంధిత సందేశాన్ని చదివి వినిపించడంతోపాటు జనసేన పోర్టల్‌ను చరవాణి ద్వారా ప్రజలకు చూపించారు. అనంతరం పట్టణంలోని వీధి వ్యాపారులు, దుకాణదారులను కలిసి జనసేన సభ్యత్వం నమోదు చేయించారు. సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదానికి గురైతే రూ.5 లక్షల పరిహారం పార్టీ తరఫున అందిస్తున్నామన్నారు. బీమా ప్రీమియం రూ.500 నుంచి రూ.400లకు తగ్గించినట్లు వివరించారు. ఈ సభ్యత్వ కార్యక్రమం వచ్చేనెల 10వ తేదీ వరకు కొనసాగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పురపాలక ఛైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్‌ఛైర్మన్ షేక్ వజీరుద్దీన్, పార్టీ పట్టణ, మండల అధ్యక్షులు రంగా రమేష్, పి.వెంకటరత్నం, నాయకులు డాక్టర్ తోపరాల కల్యాణ్‌చక్రవర్తి, గ్రంధి బాలాజీ, బాలు, కౌన్సిలర్లు పువ్వల రతీదేవి, గోపిరెడ్డి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చరవాణిలో జనసేన పోర్టల్‌ను చూపిస్తున్న మంత్రి దుర్గేష్

అధ్వాన రహదారిపై అవస్థలు

తెలికిచెర్ల నుంచి చోడవరం వెళ్లే బీటీ రహదారి 2 కి.మీ మేర గుంతలుపడి, రాళ్లుతేలి అధ్వానంగా తయారైంది. వాహనాల రాకపోకలతో నిత్యం రోడ్డు రద్దీగా ఉంటుంది. మరమ్మతుల ఊసెత్తకపోవడంతో వాహన చోదకులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించాలని ఆయా గ్రామాల ప్రజలు, వాహనచోదకులు కోరుతున్నారు. రహదారి దుస్థితిని ర.భ.శాఖ డీఈ వెంకటరమణ దృష్టికి తీసుకు వెళ్లగా గుంతలు పూడ్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, నల్లజర్ల

పట్టించుకోరు.. పనులు పూర్తిచేయరు

దేవరపల్లి మండలం యాదవోలులోని రైతు సేవా కేంద్రం-1 భవనమిది. సుమారు రెండేళ్ల కిందటే 90 శాతం పనులు పూర్తి చేశారు. కిటికీలు, తలుపులు ఏర్పాటు చేయకుండా నిరుపయోగంగా వదిలేశారు. సొంత భవనం లేకపోవడంతో పథకాలపై రైతులకు సభలు, సమావేశాలు నిర్వహించడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని సంబంధిత సిబ్బంది అంటున్నారు. దీనిపై పంచాయతీరాజ్ ఏఈ షాజహాన్‌ను వివరణ కోరగా గుత్తేదారుడితో మాట్లాడి పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

స్తంభాలు సరే.. దీపాలేవీ

పెరవలి మండలం కొత్తపల్లి అగ్రహారంలోని సహకార సంఘం వీధిలో దీపాలు లేక స్థానికులు అవస్థలు పడుతున్నారు. ఈ వీధిలో ఏడాది కిందట స్తంభాలు ఏర్పాటు చేశారు. దీపాలు బిగించేందుకు ఇప్పటికీ చర్యలు తీసుకోలేదు. రాత్రి వేళలో చీకట్లు కమ్ముకుంటుండడంతో సంచారానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకు వెళ్లగా వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పెరవలి

తాగునీరు వృథా.. ఎవరికీ పట్టక వ్యధ

దేవరపల్లి పంచాయతీ పరిధిలోని యాదవోలు వెళ్లే రహదారిలోని తాగునీటి ట్యాంకు సమీపంలో ఇటీవల లేఅవుట్ వేశారు. ఈ పనుల కారణంగా పైపులైన్ దెబ్బతినడంతో కొన్ని రోజులుగా తాగునీరు వృథాగా పోతోంది. ఈ కారణంగా రోడ్డుపై గుంతలు పడ్డాయి. వాటిలో నీరు నిలిచిపోతుండడంతో రాత్రి వేళల్లో గమనించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని స్థానికులు వాపోతున్నారు. ఈ సమస్యను ఎంపీడీవో సీహెచ్ నాగార్జునరావు దృష్టికి తీసుకు వెళ్లగా పరిశీలించి పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, దేవరపల్లి

ఆహార భద్రత ప్రమాణాలు పాటించాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఛైర్‌పర్సన్ రత్నకుమారి

కొవ్వూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రజారోగ్య సంరక్షణకు ఆహార భద్రత ప్రమాణాలు విధిగా పాటించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ బి.రత్నకుమారి వ్యాపారులకు సూచించారు. స్థానిక పురపాలక కార్యాలయంలో పట్టణంలోని అల్పాహారశాలలు, ఫాస్ట్‌ఫుడ్స్, ఆహార పదార్థాలు అమ్మే దుకాణదారులకు గురువారం అవగాహన సమావేశం నిర్వహించారు. వ్యాపార కార్యకలాపాలు, పాటిస్తున్న భద్రత చర్యలపై సమీక్షించారు. కల్తీ నూనె, పాడైన పదార్థాలను వినియోగిస్తే ప్రభుత్వపరంగా చర్యలు తప్పవని తెలిపారు. నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలను విక్రయించి అందరి మన్ననలు పొందాలన్నారు. గతంలో చోటు చేసుకున్న పలు సంఘటనలను ఉదహరించి ఆ పరిస్థితి పునరావృతం కాకుండా శ్రద్ధ వహించాలన్నారు. వ్యాపారం చేసే వారంతా ట్రేడ్ లైసెన్స్‌లు పొందాలని, నిబంధనల మేరకు విక్రయాలు జరగాలని, పురపాలక సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక నిఘా కొనసాగుతోందన్నారు. రాజమహేంద్రవరంలో పాలు కల్తీ జరిగి ఎదురవుతున్న దుష్పరిణామాలను వివరించి ముందస్తు భద్రతగా వ్యాపారులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు.

స్వామివార్ల కల్యాణం.. చూసొద్దాం..!

తాళ్లపూడి: స్థానిక రుక్మిణీ సత్యభామా సమేత మదనగోపాల స్వామి 140వ కల్యాణ మహోత్సవాలు శుక్రవారం నుంచి వచ్చేనెల ఒకటో తేదీ వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. 27న సుప్రభాత సేవ, అభిషేకాలు, హోమాలు, తులాభారం, రాధామనోహర్‌దాస్ ప్రవచన కార్యక్రమాలు, రాత్రి స్వామివారి కల్యాణం జరుతాయి. 28న కృష్ణమాధవదాస్‌ప్రభు ఆధ్వర్యంలో ప్రవచనం, సాయంత్రం రథోత్సవం, ఒకటిన అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు. ఉత్సవ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

నిడదవోలు: స్థానిక చిన్నకాశీరేవులో వేంచేసి ఉన్న కల్యాణ వెంకటేశ్వరస్వామి దివ్య కల్యాణ మహోత్సవాలు ఈనెల 27 నుంచి మార్చి 4 వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు పచ్చిపులుసు ఆదినారాయణ, నడుపల్లె ఆంజనేయులు గురువారం తెలిపారు. 27న స్వామివారి కల్యాణం, 28న గ్రామోత్సవం, మార్చి 1న లక్ష తులసీపూజ, 2న సహస్రనామ పూజలు, 3న ధ్వజారోహణం, చక్ర తీర్థం, 4న అన్నసమారాధన నిర్వహించనున్నట్లు తెలిపారు.

ప్రత్యేకాలంకరణలో స్వామి

నందిగూడెంలో దుర్గాదేవి ఉత్సవాలు

గోపాలపురం: మండల పరిధిలోని నందిగూడెంలో దుర్గాదేవి ఉత్సవాలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఐదు రోజులపాటు జరిగే ఈ ఉత్సవాలకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. మొక్కు తీర్చుకోవడానికి వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చలువ పందిళ్లు వేశారు. తాగు నీరు తదితర సౌకర్యాలు కల్పించారు. ఆలయ పరిసరాలను ఎస్సై శివ గణేష్ సిబ్బందితో గురువారం పరిశీలించారు. ఉత్సవాల్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అశ్లీల నృత్యాలు, జూదాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మురుగు కాలువలు శుభ్రం..

తాళ్లపూడి: మలకపల్లి ఒకటో వార్డు పల్లపు వీధిలోని డ్రెయిన్లో వ్యర్థాలు చేరడంతో మురుగు పారడం లేదు. దుర్వాసన వెల్లువెత్తుతుండడంతో ఇబ్బందిపడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను సర్పంచి రాపాక రాజేశ్వరి, ఇన్‌ఛార్జి కార్యదర్శి కామేశ్వరి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి మురుగు కాలువ శుభ్రం చేయించారు.

స్పందనకు వందనం

దేవరపల్లి: మండలంలోని గౌరీపట్నం ప్రధాన రహదారిపై నిర్మలగిరి మేరీమాత పుణ్యక్షేత్రం సమీపంలో మురుగు కాలువ పూడుకుపోవడంతో స్థానికులు, అటుగా రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను పంచాయతీ కార్యదర్శి నజీర్ అహ్మద్ దృష్టికి తీసుకెళ్లగా స్పందించి జేసీబీతో పూడిక తీయించారు.

పుల్లల తొలగింపు..

గోపాలపురం: కోమటికుంట నుంచి వాదాల కుంట వెళ్లే ప్రధాన రహదారిపై పొగాకు బ్యారన్లకు వినియోగించే పుల్లలు వేయడంతో రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్న వైనంపై ప్రచురితమైన సమస్యపై పంచాయతీ కార్యదర్శి అప్పారావు స్పందించారు. రైతులతో మాట్లాడి రహదారిపైకి వచ్చిన పుల్లల తొలగింపునకు చర్యలు తీసుకున్నారు.

గుంతల్లో నీరు నిలిచి ఇక్కట్లు..

సమస్య: కలెక్టరు అతిథి గృహం ఎదురుగా పైపులైన్ మరమ్మతుల నిమిత్తం వారం క్రితం రెండు చోట్ల గుంతలు తవ్వారు. ఈ పనులు పూర్తి కాలేదు. ఆ గుంతల్లో లీకైన, వర్షపు నీరు నిలిచిపోయి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఎదురవుతోంది. – ఎ.ప్రకాష్, కొవ్వూరు

సమాధానం: త్వరలో మరమ్మతులు పూర్తి చేయిస్తాం. – సీహెచ్ వెంకటేశ్వర్లు, పురపాలక కమిషనర్

- న్యూస్‌టుడే, కొవ్వూరు పట్టణం

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కొవ్వూరు: 80085 74497 నిడదవోలు: 80085 74501, గోపాలపురం: 91212 29084

హామీ నెరవేర్చేందుకు చర్యలు

తాళ్లపూడి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని మలకపల్లిలో నిర్మాణంలో ఉన్న సనమండ్ర పోశియ్య గృహాన్ని గురువారం గృహనిర్మాణశాఖ అధికారులు పరిశీలించారు. గత ఏడాది జులై నెలలో నిర్వహించిన ప్రజావేదికలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీ నెరవేర్చే దిశగా కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు ప్రత్యేక దృష్టిసారించినట్లు పీడీ ఎన్.బుజ్జి తెలిపారు. తలుపుల ఏర్పాటుతోపాటు మరుగుదొడ్డి పనులు, స్థలాన్ని మెరక చేసి, లోపల టైల్స్, వైట్‌వాష్ వేయాల్సి ఉందని పోశియ్య అధికారులకు వివరించారు. జీవనోపాధి నిమిత్తం దుకాణం ఏర్పాటుకు స్థలం చూపించాలని ఆయన కోరారు. ఈ పెండింగ్ పనులపై జిల్లా కలెక్టర్‌కు నివేదిక అందజేస్తామని పీడీ బుజ్జి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ వేణుగోపాలస్వామి, ఏఈ శ్రీనివాసు, సిబ్బంది పాల్గొన్నారు.

మలకపల్లిలో పోశియ్యతో మాట్లాడుతున్న పీడీ బుజ్జి

సేవా సైన్యం

న్యూస్‌టుడే, ఉండ్రాజవరం

వారంతా సామాన్య, మధ్య తరగతి కుటుంబాలకు చెందిన వారు. పేదలకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఎనిమిదేళ్ల కిందట ఉండ్రాజవరంలో బన్నీ ఫౌండేషన్ పేరిట సేవా సంస్థ ఏర్పాటు చేశారు. ఉండ్రాజవరం, తణుకు ప్రాంతాల్లో సంచార వాహనం ద్వారా నిరాశ్రయులకు, మారుమూల ప్రాంతాల్లో ఆహారం, దుస్తులు, చలికాలంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్నారు. వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు అందిస్తున్నారు. కాలక్రమంలో ఉద్యోగ, వ్యాపార రీత్యా వివిధ ప్రాంతాల్లో స్థిరపడినా ఇక్కడ ఉన్న సభ్యుల సహకారంతో సేవలు కొనసాగిస్తున్నారు. చేపట్టదలచిన సేవా కార్యక్రమాలను ముందుగానే చర్చించుకుని అవసరమైన సొమ్ము తమ ఆదాయం, వేతనాల నుంచి సమకూర్చుకుంటున్నారు. ఇప్పటి వరకు సుమారు 800 సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు వారు తెలిపారు.

పేదలకు దుస్తులు పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

ఆత్మ సంతృప్తి..

వారం, పది రోజులకు ఒక పర్యాయం పరిసర ప్రాంతాల్లో తిరుగుతూ నిరాశ్రయులను గుర్తిస్తున్నాం. భోజనం సమకూర్చడంతోపాటు దుస్తులు, దుప్పట్లు వంటివి అందిస్తున్నాం. తద్వారా ఆత్మసంతృప్తి పొందుతున్నాం.

– మల్లిపూడి సువర్ణదీప్తి, ఉండ్రాజవరం

మరింత విస్తృతంగా..

పరిసర ప్రాంతాల్లో నిరాశ్రయులను గుర్తించి ఆహారం, వైద్యం, సామాజిక సేవా కార్యక్రమాలు చేపడుతున్నాం. మానవసేవే ధ్యేయంగా ముందుకు సాగుతున్నాం. ఇందుకు మాకు వచ్చే జీతం, ఆదాయంలో కొంత మొత్తం వెచ్చిస్తున్నాం. తద్వారా ఎంతో సంతోషాన్ని పొందుతున్నాం. భవిష్యత్తులో సేవలను మరింత విస్తృతం చేయాలని భావిస్తున్నాం.

– బొల్లిపో సునీల్‌రాజ్, ఉండ్రాజవరం

స్వయంభూః శ్రీ కనకదుర్గ అమ్మవారి తీర్థ మహోత్సవములు

గోపాలపురం మండలం, నందిగూడెం గ్రామములో పాపచెరువు తీరమున స్వయంభూఃగా వెలిసిన శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి తీర్థ మహోత్సవములు (తిరునాళ్ళు) ది. 27.02.2026 శుక్రవారం నుండి ది. 03.03.2026 మంగళవారం వరకు (5 రోజులు) అత్యంత వైభవంగా జరుగును. కావున యావన్మంది భక్తులు విచ్చేసి అమ్మవారిని దర్శించి తీర్థ ప్రసాదములు స్వీకరించ ప్రార్థన.

ది. 03.03.2026 మంగళవారం ఉ॥ 11 గం॥ నుండి గొప్ప అన్నసమారాధన జరుగును.

ఇట్లు ఆలయ ధర్మకర్తలు మరియు ఆలయ ఉత్సవ కమిటీ, నందిగూడెం

(c) eenadu

మండపేట

• మండపేట • అనపర్తి

మార్చి 1న గురుకుల ప్రవేశ పరీక్ష

అనపర్తి గ్రామీణం, న్యూస్‌టుడే: అనపర్తి మండలం లక్ష్మీనరసాపురంలోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకుల సంక్షేమ పాఠశాల 5వ తరగతి, కళాశాలలో ఇంటర్ ప్రథమ ఏడాదిలో చేరేందుకు మార్చి 1న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ కె.రామకృష్ణ గురువారం తెలిపారు. ఆ రోజు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు 5వ తరగతిలో, మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 వరకు, 3 గంటల నుంచి 4.30 వరకు ఇంటర్ ప్రథమ ఏడాదిలో చేరే విద్యార్థులకు పరీక్ష ఉంటుందని తెలిపారు. 6, 7, 8, 9, 10 తరగతుల్లోని బ్యాక్‌లాక్ ఖాళీలకు మార్చి 2న నిర్వహించాల్సిన పరీక్షను మార్చి 8కి వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్‌టికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, పాస్ పోర్టు సైజు ఫొటో తీసుకురావాలని సూచించారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు

మండపేట: 80085 74183 ద్వారపూడి: 98490 93850
అనపర్తి: 95333 66637 అంగర: 97044 16418
రాయవరం: 80085 74185

వీధి దీపాలకు మరమ్మతులు

సమస్య: మండలం పరిధి అర్తమూరు గ్రామంలోని గణపతినగర్‌లో వీధి దీపాలు వెలగడం లేదు. - సూరారెడ్డి

సమాధానం: సమస్యను ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి ఎం.శ్రీనివాస్ దృష్టికి తీసుకువెళ్లగా ఆయన స్పందించి సిబ్బందితో మరమ్మతులు చేయించారు. - న్యూస్‌టుడే, ద్వారపూడి

కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలపై నిరసన

రంగంపేట: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు ఆధ్వర్యంలో ఆ సంఘ ప్రతినిధులు గురువారం రంగంపేట మండలం సింగంపల్లిలో నిరసన తెలిపారు. వీరాంజనేయులు మాట్లాడుతూ భారత్ - అమెరికా ఒప్పందాలతో దేశానికి తీవ్ర నష్టం జరుగుతోందన్నారు. జిల్లా అధ్యక్షుడు రాజబాబు, కుంచె అంజిబాబు, దుర్గాదేవి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థులకు గాయాలు

ఘటనా స్థలి వద్ద క్షతగాత్రులు

రంగంపేట, న్యూస్‌టుడే: వడిశలేరుకు చెందిన దుర్గాప్రసాద్‌కు ఇంటర్ ద్వితీయ ఏడాది ఆంగ్ల పరీక్ష గురువారం ఉండడంతో డిస్టెన్స్‌లో ఇంటర్ చదువుతున్న అదే గ్రామానికి చెందిన హేమకిరణ్ ద్విచక్రవాహనంపై పరీక్షా కేంద్రానికి తీసుకువెళ్తుండగా.. రంగంపేట - వడిశలేరు మధ్య గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 వాహనంలో రాజానగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

అర్తమూరు మాజీ సర్పంచి మృతి

మండపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని అర్తమూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచి పడాల భూలక్ష్మీ (62) గురువారం అనారోగ్యంతో మృతి చెందారు. 2001 - 2006 మధ్య సర్పంచిగా బాధ్యతలు నిర్వర్తించారు. భర్త పడాల సుబ్బారెడ్డి రాష్ట్ర పౌల్ట్రీ ఫెడరేషన్ కార్యదర్శిగా ఉన్నారు. రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, మండపేట ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

ర్యాలీ విజయవంతం కోరుతూ పిలుపు

బిక్కవోలు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రగతి శీల మహిళా సంఘం ఆధ్వర్యంలో మార్చి 2 నుంచి 8వ తేదీ వరకు నిర్వహించనున్న ర్యాలీలు, సభలను విజయవంతం చేయాలని ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ఏఐఎఫ్‌టీయూ అధ్యక్షుడు మడికి సత్యం గురువారం తెలిపారు. మార్చి 2న సింగంపల్లి, 3న రంపచోడవరం, 4న పెద్దాపురం, 6న జగ్గంపేట, 7న కాకినాడ, 8న రాజమహేంద్రవరంలో ర్యాలీ నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మహిళలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఆటలు.. భవితకు బాటలు

పలు క్రీడల్లో జాతీయ స్థాయిలో రాణిస్తున్న విద్యార్థులు

మండపేటలో క్రీడాసాధనలో విద్యార్థులు

మండపేట, రాయవరం, రంగంపేట, న్యూస్‌టుడే: మండపేట, అనపర్తి నియోజకవర్గాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో సత్తా చాటుతున్నారు. పతకాలు సాధిస్తూ భవితకు బంగారు బాటలు వేసుకుంటున్నారు. వ్యాయామ ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో జాతీయ స్థాయిలో రాణిస్తూ ప్రశంసలు పొందుతున్నారు.

వాలీబాల్‌లో ప్రతిభ..

రాయవరం మండలంలోని శ్రీరామయ్య జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను. వాలీబాల్ క్రీడల్లో ఉత్తమ ప్రదర్శన చేస్తూ జాతీయ స్థాయిలో రాష్ట్రం తరఫున ఎంపికయ్యాను. అనకాపల్లిలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబరిచి కోల్‌కతాలో జరగనున్న జాతీయ స్థాయి వాలీబాల్ పోటీలకు అర్హత సాధించాను. వాలీబాల్‌లో దేశ జట్టుకు ఎంపిక కావాలన్నదే లక్ష్యం. - పోలిశెట్టి భార్గవ్, రాయవరం

క్రీడలపై మక్కువతో..

చిన్నప్పటి నుంచే క్రీడలపై ఉన్న మక్కువతో టెన్నికాయిట్‌లో రాణిస్తున్నాను. మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నాను. 2024 డిసెంబర్‌లో జరిగిన జాతీయ స్థాయి టెన్నికాయిట్ పోటీలో అండర్ 14 విభాగంలో పాల్గొని మూడవ స్థానం సాధించాను. 2025లో జమ్మూతావిలో నిర్వహించిన పోటీల్లో పాల్గొని మూడో స్థానంలో నిలిచాను. తపాలా శాఖలో ఉద్యోగం సాధిస్తాను. - కొల్లి శివశంకర్ ప్రసాద్, మండపేట

పరుగు పందెంలో..

రంగంపేట మండలంలోని రంగంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతూ.. అథ్లెటిక్స్ విభాగంలో లాంగ్ జంప్, షాట్‌పుట్, పరుగు పందాల్లో జాతీయ స్థాయిలో గుజరాత్ రాష్ట్రంలోని అహ్మదాబాద్ స్కూల్ గేమ్స్‌లో పాల్గొన్నాను. సౌత్‌జోన్ సీనియర్స్ మీట్‌లో రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించాను. జాతీయ స్థాయిలో గుర్తింపు పొంది క్రీడా కోటాలో ఉద్యోగం సాధించాలన్నదే లక్ష్యం. - కోడూరి యవ్వన లక్ష్మి, రంగంపేట

రైల్వే ఉద్యోగమే లక్ష్యం..

మండపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదువుతున్నాను. 2024లో జమ్మూతావిలో జరిగిన జాతీయ స్థాయి సబ్ జూనియర్ డబుల్స్ విభాగం టెన్నికాయిట్ పోటీలో పాల్గొని ప్రథమ స్థానంలో నిలిచాను. 2026 జనవరిలో కేరళలోని కేసరగడ్‌లో నిర్వహించిన జాతీయ స్థాయిలో పాల్గొని టీం ఛాంపియన్ షిప్‌లో 3వ స్థానం పొందాను. రైల్వేలో ఉద్యోగం సాధించాలన్నదే లక్ష్యం. - నీలి గౌతం సంజయ్, మండపేట

బిక్కవోలులోని ప్రసిద్ధ ఆలయాల సందర్శన

లక్ష్మీగణపతి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి పూజలు చేస్తున్న ఆర్‌టీఐ కమిషనర్ వీఎస్‌కే చక్రవర్తి

బిక్కవోలు, న్యూస్‌టుడే: రాష్ట్ర సమాచార హక్కు చట్టం కమిషనర్ వీఎస్‌కే చక్రవర్తి కుటుంబ సభ్యులతో కలసి గురువారం బిక్కవోలులో ప్రసిద్ధి చెందిన ఆలయాలను సందర్శించారు. లక్ష్మీగణపతి, గోలింగేశ్వర, కుమారసుబ్రహ్మణ్య స్వామి వార్ల ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితులు ఆశీర్వచనం అందజేశారు. ఆయన వెంట ఇన్‌ఛార్జి తహసీల్దార్ సత్యకృష్ణ, ఎస్సై రవిచంద్ర ఉన్నారు. కూటమి నాయకులు రావాడ నాగు, పాలచర్ల శివప్రసాద్‌చౌదరి, త్రిమూర్తులు సాయిబాబా కమిషనర్‌ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు.

ఆటకు అంగవైకల్యం అడ్డుకాదు

బొమ్మూరు, న్యూస్‌టుడే: ఒడిశాలో ఈ నెల 21న జరిగిన వీల్‌ఛైర్ నేషనల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ టీం రన్నరప్‌గా నిలిచింది. గురువారం క్రీడాకారులు సాధించిన ట్రోఫీతో తహసీల్దార్ శ్రీనివాసరావు, ధవళేశ్వరం సీఐ గణేష్‌లను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఆటకు అంగవైకల్యం అడ్డుకాదన్నారు. సీఐ మాట్లాడుతూ ఆత్మవిశ్వాసంతో ఉన్నవారికి విజయాలు వెంట వస్తాయన్నారు.

పాల విక్రయ కేంద్రాల్లో తనిఖీ

తనిఖీ చేస్తున్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ సత్తిరాజు

మండపేట, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరంలో ఇటీవల పాల కల్తీ జరిగి ఆరుగురు మృతి చెందడాన్ని ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు మండపేట పట్టణ పరిధిలోని పాల విక్రయ కేంద్రాలు మున్సిపల్ కమిషనర్ టీవీ రంగారావు ఆధ్వర్యంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ ఎం.సత్తిరాజు నేతృత్వంలో శానిటరీ సెక్రటరీలు, సచివాలయ ఉద్యోగులు గురువారం ఉదయం 16 కేంద్రాల్లో తనిఖీలు చేశారు. శీతలీకరణ యంత్రాల్లో నిల్వ ఉంచిన పాల ఉత్పత్తులను పరిశీలించారు. కల్తీ జరగడం లేదని నిర్ధారించారు. ముగ్గురు పాల విక్రయదారులు నిషేధిత ప్లాస్టిక్ సంచులు వినియోగించి పాలను విక్రయిస్తున్నట్లు గుర్తించి రూ.2వేల అపరాధ రుసుం విధించినట్లు తెలిపారు.

రేపు బిక్కవోలులో ఉద్యోగ మేళా

బిక్కవోలు, న్యూస్‌టుడే: బిక్కవోలులోని శ్రీ ప్రజ్ఞ డిగ్రీ కళాశాలలో శనివారం జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ, జిల్లా ఉపాధి కార్యాలయం ఆధ్వర్యంలో ఉద్యోగమేళా నిర్వహిస్తున్నట్లు ఉపాధి అధికారి హరీష్, జిల్లా నైపుణ్యాధికారి మురళి గురువారం తెలిపారు. పది, ఐటీఐ, డిప్లొమా, డిగ్రీ పూర్తి చేసి 19 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉన్న అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు సంబంధిత ధ్రువీకరణ పత్రాలతో హాజరు కావాలని సూచించారు.

ఓటర్ల నమోదుకు సహకరించండి

నాయకులతో మాట్లాడుతున్న తహసీల్దార్

మండపేట, న్యూస్‌టుడే: నూతన ఓటర్ల నమోదుకు నాయకులు సహకరించాలని తహసీల్దార్ పి.తేజేశ్వరరావు కోరారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఫారం 6, 7, 8 వివరాలు తెలియజేశారు. ప్రత్యేక సమగ్ర ఓటరు జాబితా సవరణ (సర్)కు సంబంధించి మ్యాపింగ్ కాని ఓటర్ల వివరాలు తెలియజేశారు. కార్యక్రమంలో ఆయా పార్టీల నాయకులు, డిప్యూటీ తహసీల్దార్ పున్నమరాజు అవతార్ మెహర్‌బాబా తదితరులు పాల్గొన్నారు.

భక్తుల సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ

కోరుకొండ, న్యూస్‌టుడే: అన్నవరం దేవస్థానం పర్యవేక్షణలో కోరుకొండ లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణోత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామని డిప్యూటీ కమిషనర్, ఫెస్టివల్ ఆఫీసర్ పి.బాబూరావు వెల్లడించారు. ఉత్సవాల ఏర్పాట్లపై ఆయన 'న్యూస్‌టుడే'తో పలు విషయాలు పంచుకున్నారు. ● భక్తులు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకున్నాం. ● కొండపైన ఉన్న ప్రసాద విక్రయంతో ఇబ్బందులు గుర్తించి, కింద ఆలయ ఆవరణలోనే అందుబాటులో ఉండేలా స్టాళ్లు ఏర్పాటు చేశాం. ● ఉచిత, ప్రత్యేక దర్శనాలకు తగిన విధంగా ఏర్పాట్లు పూర్తి చేశాం. ● కల్యాణం, రథోత్సవానికి అన్ని శాఖల అధికారులు సమన్వయంతో సిద్ధం చేశాం. ● ఐదు రోజుల పాటు నిర్వహించే ప్రత్యేక కార్యక్రమాలపై ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నాం. ● గతంలో ఎప్పుడూ లేని విధంగా అన్నవరం దేవస్థానం ఆధ్వర్యంలో సుమారు 20 సీసీ కెమెరాలను ప్రధాన ప్రాంతాల్లో అమర్చాం. పోలీసులు వాటిని నిరంతరం పరిశీలిస్తారు. ● వైద్యం, తాగునీరు, పారిశుద్ధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించి తగిన ఏర్పాట్లు చేశాం.

28న చదరంగం పోటీలు

శ్యామలాసెంటర్, న్యూస్‌టుడే: జిల్లా చదరంగం సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 28న పురుషుల, మహిళల చదరంగం పోటీలు నగరంలోని వన్‌టౌన్ పోలీసు స్టేషన్ దగ్గర ది టౌన్‌హాల్‌లో నిర్వహించనున్నట్లు సంఘ కార్యదర్శి జీవీ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపొందిన మొదటి నలుగురు విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. క్రీడాకారులు తమ పేర్లను ఏపీసీఏ ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు 98483 74133ను సంప్రదించాలన్నారు.

బాలలకు వివాహాలు చేస్తే కఠిన చర్యలు

కడియం: బాల్యవివాహాలను ప్రోత్సహించే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై ధనలక్ష్మిప్రసన్న సూచించారు. మిషన్ వాత్సల్య పథకంలో భాగంగా కడియం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఐసీడీఎస్ ఏసీడీపీవో కనకవల్లి నేతృత్వంలో కమిటీ సభ్యులకు మండల స్థాయి శిక్షణా సమావేశం జరిగింది. ఎంపీపీ వెలుగుబంటి సత్యప్రసాద్, కమిటీ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ బాల్యవివాహాలతో కలిగే నష్టాలు, ఆరోగ్య సమస్యలు, విద్యాభ్యాసంలో వచ్చే అవరోధాలు, మానసిక ఒత్తిడితో కలిగే సమస్యలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచి వెలుగుబంటి రఘురామ్, వీఆర్వోలు, వైద్యఆరోగ్యశాఖ, ఐసీడీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మలుపు

మండలంలోని సోమేశ్వరం - రాజానగరం మార్గంలో, రాయవరం- కొమరిపాలెం రహదారిలోని పెట్రోల్ బంకు, కమ్మవారి రామాలయం, సోమేశ్వరాలయం వద్ద ఉన్న మలుపులతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే చోదకులకు ఇక్కడి రహదారులపై అవగాహన లేక ప్రమాదాల బారిన పడుతున్నారు. ఆయా మలుపుల వద్ద హెచ్చరిక సూచికలు ఏర్పాటు చేయాలని పలువురు కోరుతున్నారు. రామచంద్రపురం ర.భ.శాఖ డీఈఈ సూర్యనారాయణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, రాయవరం

నేటి నుంచి కల్యాణ మహోత్సవం

బాలత్రిపుర సుందరి సమేత అగస్త్యేశ్వర కైలాసేశ్వర స్వామి కల్యాణ మహోత్సవం ఈ నెల 27వ తేదీ నుంచి మార్చి 4వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆలయంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. శుక్రవారం సాయంత్రం అంకురార్పణ, కల్యాణం, శనివారం నిత్యోపాసన, బలిహరణ, ఆదివారం సదస్యము, సోమవారం చోరోత్సవం, మంగళవారం పూర్ణాహుతి, చూర్ణోత్సవం, బుధవారం శ్రీపుష్పయాగం ఉంటాయని ఆలయ ఈవో తెలిపారు. - న్యూస్‌టుడే, మండపేట

వైభవంగా పోలేరమ్మ జాతర

మండలంలోని అంగర గ్రామదేవత పోలేరమ్మ జాతర గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు ఆలయం వద్ద కాగడాలు వేశారు. జాతరలో ఏర్పాటు చేసిన గరగ నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పరిసర గ్రామాల నుంచి భక్తులు తరలివచ్చారు. - న్యూస్‌టుడే, అంగర

వేణుగోపాలస్వామి ఉత్సవం ప్రారంభం

కపిలేశ్వరపురం మండలం అంగరలో కొలువైన వేణుగోపాల స్వామి వార్షిక కల్యాణ మహోత్సవాన్ని గురువారం ప్రారంభించారు. అర్చకులు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో విశ్వక్సేన పూజ, పుణ్యాహవాచనం, అంకురార్పణ, ధ్వజారోహణం, పంచామృత స్నపనం వంటి కార్యక్రమాలు నిర్వహించారు. స్వామి, అమ్మవార్లను పెండ్లి కుమారుడు, కుమార్తెలుగా అలంకరించారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు రథోత్సవం, రాత్రి 8.30 గంటలకు వార్షిక కల్యాణం ఉంటుందని ఈవో శ్రీదేవి తెలిపారు. - న్యూస్‌టుడే, అంగర

వారాహిమాత ఆలయానికి విరాళం

బిక్కవోలు: బిక్కవోలు మండలం బలభద్రపురంలో నూతనంగా నిర్మిస్తున్న వారాహిమాత ఆలయ నిర్మాణానికి అనపర్తి మండలం మహేంద్రవాడ గ్రామానికి చెందిన కర్రి సుబ్బరామిరెడ్డి - వీణాసాహిత్య దంపతులు, సబ్బెళ్ల సాయి మణికంఠరెడ్డి రూ.లక్ష విరాళం ఇచ్చారు. ఆలయ కమిటీ సభ్యులకు గురువారం నగదును అందజేశారు.

బెర్మ్ లేక అవస్థలు..

మండపేట - తాపేశ్వరం మార్గంలో రైస్ మిల్లు మలుపు సమీపంలో సీసీ, బీటీ రహదారి కలిసే చోట బెర్ములు లేక వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. వాహనదారులు అదుపుతప్పి పడిపోతున్నారు. మండపేట నుంచి రాజమహేంద్రవరానికి నిత్యం అధిక సంఖ్యలో ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటారు. పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోవడం లేదని స్థానికులు ఆవేదన చెందుతున్నారు. ర.భ.శాఖ డీఈ టీవీఎస్.సూర్యనారాయణను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా బెర్ముల ఏర్పాటు చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, మండపేట గ్రామీణం

ఏపీ ఆర్ సెట్‌లో చిలుకూరికి 14వ ర్యాంక్

కడియం, మోరంపూడి, న్యూస్‌టుడే: ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ నిర్వహించిన రీసెర్చ్ సెట్‌లో కడియం గ్రామానికి చెందిన ఉపాధ్యాయుడు **చిలుకూరి శ్రీనివాసరావు** రాష్ట్ర వ్యాప్తంగా 14వ ర్యాంక్ సాధించాడు. రాష్ట్రంలో 17 విశ్వవిద్యాలయాల్లో ఖాళీగా ఉన్న పీహెచ్‌డీ సీట్లు భర్తీ చేసేందుకు 2025 నవంబర్లో ఏపీ ఆర్ సెట్ పరీక్షలు జరిగాయి. అర్హత సాధించిన అభ్యర్థులకు ఫిబ్రవరి నెలలో మౌఖిక పరీక్షలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యా మండలి నేతృత్వంలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఈ పరీక్షలు నిర్వహించి బుధవారం ఫలితాలు వెల్లడించింది. అత్యుత్తమ మార్కులు సాధించిన శ్రీనివాసరావు తెలుగు విభాగంలో 14 ర్యాంకు కైవసం చేసుకున్నారు. చిలుకూరి ప్రస్తుతం పందలపాక జడ్పీ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు.

ఆర్ట్స్ కళాశాలలో విజ్ఞాన దినోత్సవం

శాస్త్రీయ నమూనాలు తిలకిస్తున్న ప్రిన్సిపల్, ఇతర అధ్యాపకులు

దేవీచౌక్, న్యూస్‌టుడే: జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల సైన్స్ విభాగాల ఆధ్వర్యంలో గురువారం ఓపెన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలోని అన్ని ప్రయోగశాలలను ప్రజలు, విద్యార్థుల సందర్శనార్థం తెరిచి ఉంచారు. కళాశాల విద్యార్థులు పలు ప్రాజెక్టులను ప్రదర్శించారు. ప్రదర్శన తిలకించేందుకు హాజరైన విద్యార్థులకు అధ్యాపకులు, కళాశాల విద్యార్థులు ప్రయోగశాలలు, ప్రాజెక్టుల గురించి వివరించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర ఆర్‌కే మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయన్నారు. సైన్స్ డే సమన్వయకర్త డాక్టర్ సీహెచ్ కోమల లక్ష్మి మాట్లాడుతూ ఓపెన్ డే కార్యక్రమం చిన్నారుల్లో శాస్త్ర విజ్ఞానంపై ఆసక్తి కలిగిస్తుందన్నారు.

కోటిలింగేశ్వర ఆలయ హుండీ ఆదాయం లెక్కింపు

లెక్కిస్తున్న సభ్యులు

రాజమహేంద్రవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం కోటిలింగాలపేట వద్ద శ్రీఉమా కోటిలింగేశ్వరస్వామి దేవస్థానంలో ఆలయ హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించామని ఈవో లక్ష్మీబాయి తెలిపారు. ఆలయ ఛైర్మన్ కొయ్యాల రమణ, ట్రస్ట్ బోర్డు సభ్యులు, సేవా సమాజం సమక్షంలో ఆదాయం లెక్కించినట్లు చెప్పారు. రూ.2,83,348 ఆదాయం లభించిందన్నారు. ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారన్నారు.

ఆర్థిక స్వావలంబన దిశగా అడుగులు

డ్వాక్రా రుణాలతో స్వయం ఉపాధి పొందుతున్న మహిళలు

మండపేట, న్యూస్‌టుడే: కుటుంబ బాధ్యతలు నిర్వర్తిస్తూ... కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందిస్తున్న తోడ్పాటుతో మండపేటకు చెందిన పలువురు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధిస్తున్నారు. పట్టణ పేదరిక నిర్మూలన కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా గ్రూపులకు ఇచ్చే రుణాలతో పెట్టుబడులు పెట్టి పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నారు. కుటుంబసభ్యులకు, తోటి మహిళలకు ఉపాధి కల్పిస్తూ స్ఫూర్తిగా నిలుస్తున్నారు. మండపేట పట్టణంలో 1208 డ్వాక్రా గ్రూపులు ఉన్నాయి. 12080 మంది సభ్యులు ఉన్నారు. 2025-2026 ఏడాదికి సంబంధించి 66 యూనిట్లు ఏర్పాటు చేశారు. 217 గ్రూపుల సభ్యులు రూ.36.40 కోట్ల రుణం పొంది యూనిట్లు నిర్వహిస్తున్నారు.

నెలకు రూ.15వేల ఆదాయం

భర్త పేపరు మిల్లులో గుమాస్తాగా చేస్తారు. ఇద్దరు అబ్బాయిలు, అమ్మాయికి వివాహం చేశాం. రెండేళ్ల క్రితం రూ.2 లక్షల డ్వాక్రా రుణం తీసుకొని ఇంటి వద్దే ఫ్యాన్సీ, కూరగాయలు, చాక్లెట్లు, బిస్కెట్ల దుకాణం ఏర్పాటు చేశాను. నెలకు రూ.15వేలు ఆదాయం సంపాదిస్తున్నాను.

- మేడిశెట్టి వెంకటరమణ, పల్లవి గ్రూప్, 27వ వార్డు

అందరం కష్టపడతాం..

ఇద్దరు కుమారులు ఉన్నారు. ఒకరు దివ్యాంగుడు. భర్త చేసే బ్యాకరీ వ్యాపారం అభివృద్ధి చేసేందుకు రూ.2 లక్షల రుణం తీసుకున్నాం. రొట్టెలు, కేకులు దుకాణాలకు విక్రయిస్తాం.

- కురుపూడి మంగాయమ్మ, కరుణగ్రూప్, 23వ వర్డు

వస్త్ర దుకాణంలో లాభాలు

భర్త ఇంటికి టైల్స్ వేసే పని చేస్తారు. కుటుంబాన్ని ఆర్థికంగా వృద్ధి చేసేందుకు ఫ్యాషన్ డిజైన్ పనులు చేస్తూ.. గత ఏడాది రూ.2లక్షలు రుణం తీసుకున్నాను. దాంతో వస్త్ర దుకాణం ఏర్పాటు చేశాను. నెలకు రూ.30వేలు ఆదాయం వస్తోంది.

- దుగ్గిరాల తులసి, శ్రీమాధవి గ్రూప్, 18వ వార్డు

ఫ్యాషన్ డిజైన్ చేస్తూ..

భర్త టీవీ మెకానిక్‌గా పనిచేస్తారు. రూ.2లక్షల రుణం తీసుకొని ఫ్యాషన్ డిజైన్ యూనిట్‌ను ఇంటి వద్ద ఏర్పాటు చేశాను. కుటుంబానికి ఆసరాగా నిలుస్తున్నాను.

- డి.మౌనిక, సాయిసూర్యగ్రూపు

అవగాహన కల్పిస్తున్నాం..

మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు యూనిట్ల ఏర్పాటుపై అవగాహన కల్పిస్తున్నాం. డ్వాక్రా, బ్యాంకు లింకేజీ, వ్యక్తిగత, ముద్ర రుణాలు పొంది ఎప్పుడైనా యూనిట్లు ఏర్పాటు చేసుకోవచ్చు.

- సుజాత, మెప్మా టీఎంసీ

ఆలోచించారు.. పరిష్కారాలు చూపారు..!

ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శన

ప్రాజెక్టులు తిలకిస్తున్న జిల్లా విద్యాశాఖాధికారి వాసుదేవరావు

రాకెట్ లాంచింగ్ ప్రదర్శనతో ఇన్నీస్‌పేటలోని సూర్యదీప్ పాఠశాల విద్యార్థులు వరుణ్, ఝాన్సీ

చిన్నారుల ఆలోచనలకు ఆవిష్కరణలు అద్దం పట్టాయి. నిత్య జీవితంలో ఎదుర్కొనే పలు సమస్యలకు చిట్టి బుర్రలు పరిష్కారం చూపాయి. గ్యాస్ ప్రమాదాలు ఎలా నియంత్రించాలి..? సునామీ సమయంలో ఎలా స్పందించాలి..? ముందస్తు విపత్తులను ఎలా పసిగట్టాలి..? ఇలా అనేక సమస్యలకు తాము రూపొందించిన ప్రదర్శనల ద్వారా సమాధానం ఇచ్చారు. 'ఈనాడు', శ్రీగౌతమి స్కూల్ సంయుక్తంగా గురువారం రాజమహేంద్రవరంలోని పోలీసు కన్వెన్షన్ హాలులో నిర్వహించిన మెగా వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన లభించింది. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రైవేటు, సర్కారు పాఠశాలల నుంచి విద్యార్థులు పెద్ద ఎత్తున హాజరయ్యారు. - న్యూస్‌టుడే, బొమ్మూరు, టి.నగర్

(c) eenadu

శ్రీనివాసరావుకు నియామకపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే చంటి, మేయర్ నూర్జహాన్

ఉప మేయర్‌గా కర్రి

ఏలూరు (గ్రామీణ), న్యూస్‌టుడే: ఏలూరు నగర డిప్యూటీ మేయర్‌గా కర్రి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించారు. కర్రి శ్రీనివాసరావు పేరును 30వ డివిజన్ కౌన్సిలర్ పుప్పాల ఉమామహేశ్వరరావు ప్రతిపాదించగా.. 28వ డివిజన్ కార్పొరేటర్ తంగెళ్ల అరుణ బలపరిచారు. మిగతా కార్పొరేటర్లు ఎవరూ నామినేషన్ వేయక పోవడంతో.. డిప్యూటీ మేయర్‌గా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఆయనకు ఎన్నిక ప్రత్యేకాధికారి డీఆర్వో విశ్వేశ్వరరావు, ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ నియామక పత్రం అందజేశారు. నగర కమిషనర్ భానుప్రతాప్, అదనపు, ఉప కమిషనర్లు డి.శ్రీనివాస్, పి.శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఒక రోజు ముందుగానే పింఛన్లు

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద పింఛనుదారులకు ఒక రోజు ముందుగానే నగదు అందజేయనున్నట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. మార్చి 1న ఆదివారం సెలవు కారణంగా శనివారం ఉదయం 7 గంటల నుంచి పింఛన్ల పంపిణీని ప్రారంభించనున్నట్లు చెప్పారు. జిల్లాలో 2,57,658 మంది లబ్ధిదారులకు రూ.113.09 కోట్లు అందజేస్తామన్నారు. అనివార్య కారణాలతో 28న పింఛను పొందలేని వారికి మార్చి 2న పంపిణీ చేయనున్నట్లు ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

అకాల వర్షంతో మొక్కజొన్నకు నష్టం

ఏలూరు (గ్రామీణ, అర్బన్, దెందులూరు- న్యూస్‌టుడే: అకాల వర్షం కర్షకులను కోలుకోలేని దెబ్బతీసింది. బుధవారం రాత్రి కురిసిన ఈదురు గాలుల వర్షంతో వ్యవసాయ, ఉద్యాన పంటలకు తీవ్ర నష్టం కలిగించింది. ముఖ్యంగా మొక్కజొన్న రైతులు కుదేలయ్యారు. పెదవేగి, కామవరపుకోట, లింగపాలెం, టి.నరసాపురం, ముసునూరు, చాట్రాయి మండలాల్లో 486 ఎకరాల్లో పంట నేలవాలింది. కండెలు పాలుపోసుకుని గింజ గట్టిపడే సమయంలో పడిన వర్షానికి అవి దెబ్బతిని ప్రమాదముందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యవసాయాధికారులతో కలిసి జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా, ఏడీఏ అనిల్‌కుమార్ దెబ్బతిన్న మొక్కజొన్న పొలాలను పరిశీలించారు. 25 గ్రామాల్లో 304 మంది రైతులు నష్టపోయారని అధికారులు ప్రాథమికంగా అంచనా వేశారు. పంట నష్టం నివేదికను కలెక్టర్, వ్యవసాయశాఖ కమిషనర్, డైరెక్టర్ కార్యాలయాలకు పంపినట్లు డీఏవో తెలిపారు.

కొప్పులవారిగూడెంలో నేలమట్టమైన పంటను పరిశీలిస్తున్న హబీబ్‌బాషా తదితరులు

9 మండలాల్లో ఓ మోస్తరు.. జిల్లాలోని తొమ్మిది మండలాల్లో ఓ మోస్తరు వర్షం కురిసింది. బుధవారం ఉదయం 8.30 నుంచి గురువారం ఉదయం 8.30 గంటల మధ్య 2.7 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైందని ఇన్‌ఛార్జి సీపీవో శ్రీదేవి తెలిపారు. అత్యధికంగా జీలుగుమిల్లి మండలంలో 30.8, అత్యల్పంగా ముదినేపల్లిలో 0.8 మి.మీ. వాన పడింది.

తమ్మిలేరు గట్టుంది ఏమైనా పట్టనట్టుంది

● ఆక్రమణలు, అపై నిర్మాణాలున్నా అటు వైపు కన్నెత్తి చూడని యంత్రాంగం

తమ్మిలేరు గట్టు- చింతలపూడి ప్రధాన రహదారి మధ్యలో ఆక్రమణలు

ఈనాడు-ఏలూరు: రాజకీయ అండ.. అధికారుల దన్నుతో ఆక్రమణదారులు రెచ్చిపోతున్నారు. యథేచ్ఛగా చెరువులు, కాలువల్లోకి చొచ్చుకెళ్లి పక్కా నిర్మాణాలు, తాత్కాలిక షెడ్లు వేసుకుంటున్నా యంత్రాంగం కళ్లప్పగించి చూడటం మినహా అడ్డుకోవడం లేదు. ఫలితంగా ఏలూరు-చింతలపూడి ప్రధాన రహదారిలో చొదిమెళ్ల వద్ద తమ్మిలేరు పొడవునా వెయ్యి, 2 వేలు, 3 వేల గజాల దాకా స్థలాలను ఆక్రమించుకుని యథేచ్ఛగా వాటిల్లో పలు వ్యాపారాలు నిర్వహిస్తున్నా కన్నెత్తి చూడటం లేదు. ఆక్రమణలతో గట్టు కుచించుకుపోయి ఏటా ఏలూరు నగరం ముంపునకు గురవుతున్న విషయం తెలిసిందే.

గజం రూ.30 వేలకు పైనే: చొదిమెళ్ల ప్రాంతంలో గజం రూ.30 వేల నుంచి రూ.50 వేల దాకా పలుకుతుండటంతో కొందరు ప్రజాప్రతినిధులు, నేతలు తెరవెనక ఉండి తమ్మిలేరు గట్టు ఆక్రమించేలా దన్నుగా నిలుస్తున్నారు. అధికారులకు ఎంతో కొంత ముట్టజెప్పి రాత్రికి రాత్రే తాత్కాలిక కట్టడాలు ఏర్పాటు చేసుకుని వ్యాపారాలు చేసుకుంటున్నారు.

లైసెన్సు ఎవరిచ్చారు: ఆ స్థలాల్లో బ్రిక్స్ తయారీ యూనిట్లున్నాయి. ఇసుక, ఇటుకలు, కంకర నిల్వ చేసి విక్రయిస్తున్నారు. మరికొన్ని కెమికల్ పరిశ్రమలు ఉన్నాయి. కాలువలు, చెరువులు, నదీ ప్రదేశాల్లో ఆక్రమణలు సహించరాదని సుప్రీంకోర్టు నిబంధనలున్నా అవేం పట్టించుకోకుండా లైసెన్సులు జారీ చేసి ఆక్రమణలను అధికారులే ప్రోత్సహిస్తున్నారు. విద్యుత్తు, కుళాయి కనెక్షన్ల సౌకర్యం కల్పించకపోతే వ్యాపారాలు చేసుకోవటం ఎలా సాధ్యమో గుర్తెరగాలి.

అక్కడున్న వెలిసినా ఆరా తీయలేదు: గత శనివారం చొదిమెళ్ల వద్ద జిల్లా యంత్రాంగం స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. పక్కనే ఉన్న తమ్మిలేరు గట్టు ఆక్రమించి కట్టడాలు, వ్యాపారాలు ఎలా చేస్తున్నారని ఏ ఒక్క అధికారి ఆరా తీసిన పాపాన పోలేదు. అక్కడ దూరంగా, కలువ గట్టుకు మధ్య గట్టు బలోపేతానికి ఉన్న స్థలాలను కబ్జా చేసి నిర్మాణాలు చేపట్టి బఫర్ జోన్ నిబంధనలను పాతరేసినా నోరుమెదపడం లేదు.

గట్టు పక్కన ఇసుక, కంకర విక్రయాలు

మేం ఎన్వోసీలు ఇవ్వలేదు: చొదిమెళ్ల వద్ద తమ్మిలేరు గట్టున్న అవన్నీ ఆక్రమణలే. మేం ఎన్వోసీ లేకపోయినా ఆయా శాఖలు కుళాయి, విద్యుత్తు కనెక్షన్లు ఎలా ఇస్తున్నాయో అర్థం కావడం లేదు. మా స్థలానికి ఎలా పట్టాలిచ్చి హక్కులు కల్పించారో తెలుసుకుని రద్దుకు సిఫార్సు చేస్తాం. ఆక్రమణదారులకు నోటీసులిచ్చి ఖాళీ చేయిస్తాం. **-దేవ ప్రకాశ్, ఎస్ఈ, జలవనరులశాఖ**

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

వసతిగృహాలకు కొత్త శోభ

చింతలపూడిలోని ఎస్సీ హాస్టల్‌లో నిర్మించిన షెడ్డు

చింతలపూడి, న్యూస్‌టుడే: జిల్లాలోని సాంఘిక సంక్షేమ వసతిగృహాలకు పూర్వ వైభవం వచ్చింది. ప్రభుత్వం రూ.5.10 కోట్లతో మరమ్మతు పనులు చేయడంతో పాటు నూతన శోభను సమకూర్చారు.

పట్టించుకోని వైకాపా: వైకాపా ప్రభుత్వం ఆయా వసతిగృహాల్లోని చిన్నపాటి పనులకు కూడా పైసా ఖర్చు పెట్టలేదు. ఫలితంగా వాటిలో చేరే విద్యార్థుల సంఖ్య బాగా తగ్గుముఖం పట్టింది. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం వీటిపై దృష్టి పెట్టింది. ఆయా వసతిగృహాల్లో పనులకు ప్రతిపాదనలు తీసుకొని నిధులు మంజూరు చేసింది. జిల్లాలో 44 వసతిగృహాల్లో పనులు చేపట్టారు.

జిల్లాలో మొత్తం వసతిగృహాలు	56
విద్యార్థుల సంఖ్య	4,962
పనులు చేసిన వసతి గృహాలు	44
మొత్తం ఖర్చు	రూ.5.10 కోట్లు

ఈ పనులన్నీ చేసి: ఆయా నిధులతో దెబ్బతిన్న కిటికీలు, తలుపులు బాగు చేశారు. కరెంటు మరమ్మతు పనులు చేయడం, తాగునీటి సమస్య తీర్చడం, రంగులు వేయడం, అదనపు షెడ్లు నిర్మించడం తదితర పనులూ చేశారు. ఇవన్నీ పూర్తి కావడంతో వచ్చే ఏడాది వసతిగృహాల్లో ప్రవేశాలు కూడా పెరుగుతాయని అధికారులు భావిస్తున్నారు. ఇంకా స్వచ్ఛభారత్ మిషన్ నిధులతో 29 వసతిగృహాల్లో రూ.87 లక్షల వ్యయంతో సుమారు 120 మరుగుదొడ్లు నిర్మించారు. 38 వసతిగృహాల్లో కిటికీలు, తలుపులకు ఐరన్ మెస్‌లు కూడా ఏర్పాటు చేస్తున్నారు. విద్యార్థులకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉంచేలా ప్రభుత్వం వసతిగృహాలను బాగు చేసింది' అని సాంఘిక సంక్షేమశాఖ సంయుక్త సంచాలకుడు విశ్వమోహన్‌రెడ్డి తెలిపారు.

కొల్లేటి దేవత జాతరకు సిద్ధం

రేపు జలదుర్గా గోకర్ణేశ్వరుడి కల్యాణం

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేరు లంక గ్రామాల ఇలవేల్పు శ్రీపెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాలు కొనసాగుతున్నాయి. కొల్లేరులో మరో సంక్రాంతిని తలపించే అమ్మవారి ప్రభల తీర్థం వేడుకకు సర్వం సిద్ధమైంది. శనివారం జలదుర్గా - గోకర్ణేశ్వరస్వామి కల్యాణ వేడుక జరగనుంది. కొన్ని రోజులుగా గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో ప్రభలను సిద్ధం చేస్తున్నారు.

పుట్టింటి సారె: పెద్దింట్లమ్మ పుట్టినిల్లైన పందిరిపల్లెగూడెం నుంచి సంప్రదాయ సారెను అందించడం ఆనవాయితీ. సారె సమర్పించే క్రమంలో అమ్మవారి ప్రతిమతో ఉన్న భారీ ప్రభను గ్రామోత్సవంగా నిర్వహిస్తారు. ఈ ప్రాంత మహిళలు కొల్లేరు సరస్సులో సహజసిద్ధంగా లభించే కలువ పువ్వులతో అలంకరించిన కలువ బోనాలను అమ్మవారికి సమర్పించే సంప్రదాయాన్ని కొన్నేళ్లుగా పాటిస్తున్నారు. సంప్రదాయ వస్త్రాలు ధరించి బోనాలను తలపై పెట్టుకుని కాలినడకన అమ్మవారి సన్నిధికి చేరుకుంటారు. 'అమ్మవారి ప్రభల తీర్థం మొదలుకుని కల్యాణ తంతు ముగిసే దాకా లోటుపాట్లకు తావు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేశాం. సుమారు 3 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా' అని ఈవో శ్రీనివాస్ తెలిపారు.

ప్రభ వాహనానికి ఏర్పాట్లు

వినతి పత్రమిస్తే పరిష్కరిస్తాం : ఎంపీ

అర్జీ పరిశీలిస్తున్న మహేశ్ కుమార్

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గంలోని ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు ఎంపీ మహేశ్ కుమార్ తెలిపారు. శాంతినగర్‌లోని విడిది కార్యాలయంలో గురువారం ప్రజా దర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వాటిని ప్రాధాన్య క్రమంలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఎంపీ మాట్లాడుతూ.. పలు గ్రామాల్లో శ్మశానవాటికల్లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిసి, జిల్లా వ్యాప్తంగా 56 మంజూరు చేయించినట్లు చెప్పారు. రహదారులు, ఆర్వోబీల నిర్మాణంతోపాటు విద్యార్థుల సౌకర్యార్థం ఏఐ ప్రయోగశాలలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. అనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న పలువురికి రూ.41 లక్షల విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు.

దీపముంది.. వెలగనంది!

● ఉంగుటూరు మండలం వెల్లమెల్లికి చెందిన ఎం.పాపారావుకు దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందేందుకు అర్హుడు. కానీ, ఆయనకు రాయితీ సొమ్ము జమవడం లేదు. సమస్యను పౌరసరఫరాల అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. పాపారావు పేరిట స్థలం ఉండటంతో రాయితీ సొమ్ము జమవడం లేదని చెప్పారు. తన పేరునున్న స్థలాన్ని మరొకరి పేరిట రిజిస్ట్రేషన్ చేయించినా, సొమ్ము పడలేదని వాపోతున్నారు.

● తాడేపల్లిగూడేనికి చెందిన సత్యవతి దీపం-2 పథకం పొందడానికి అర్హురాలు. ఈమెకు ఒక్కసారి కూడా రాయితీ సొమ్ము జమ కాలేదు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. ఆమె పేరిట బ్యాంకు ఖాతాకు ఇప్పటికే మూడుసార్లు సొమ్ము పడిందని చెబుతున్నారు. తన ఖాతాలో రూపాయి కూడా జమవలేదని సత్యవతి చెబుతున్నారు.

☛ **లబ్ధిదారులకు అందని రాయితీ సొమ్ము**

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల్లో పెద్దఎత్తున లబ్ధిదారులకు దీపం-2 పథకం ద్వారా రాయితీ సొమ్ము జమ వడం లేదు. గ్యాస్ సిలిండరు నమోదు చేసుకున్న ప్రతిసారి.. నగదు జమైందో లేదోనని బ్యాంకుకెళ్లి పరిశీలించుకుంటున్నారు. సొమ్ము పడలేదన్న బ్యాంకు అధికారుల మాటలతో నిరాశగా వెనుతిరుగుతున్నారు. పథకం కింద లబ్ధి పొందాలంటే తొలుత లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాలను ఈ-కేవైసీ చేయించుకోవాలి. ఒక వేళ చేయించుకున్నా.. సాంకేతిక సమస్యలతో ప్రక్రియ అపరిష్కృతంగా ఉంటోంది.

ఉభయ జిల్లాల్లో గ్యాస్ కనెక్షన్ల వివరాలిలా..

	ఏలూరు	పశ్చిమ
దీపం	1,77,002	1,55,024
మొత్తం	6,45,860	6,21,626
రాయితీ పొందుతున్నది	4,41,625	4,39,549

ఆరంచెల విధానంతో.. దీపం-2 పథకం కింద రాయితీ సొమ్ము జమవ్వాలంటే ఆరంచెల విధానాన్ని అధిగమించాలి. 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగం, సొంత కారు, అనుమతించిన దానికంటే ఎక్కువ స్థలం, ఆదాయ పన్ను చెల్లింపు, కుటుంబ సభ్యుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండటం తదితరాలుంటే పథకానికి అనర్హులు. ఈ విధానంతో సంబంధం లేనివారికీ పథక లబ్ధి దక్కడం లేదు. 'లబ్ధిదారులకు ఒకటికంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలుంటే ఏదో ఒకదానిలో రాయితీ సొమ్ము జమవుతుంది. ఆరంచెల పరిశీలనలో అనర్హులని తేలిన వారు అర్హులై ఉంటే తగిన ఆధారాలతో నిరూపించుకోవాలి' అని ఏలూరు జిల్లా డీఎస్వో విలియమ్స్ తెలిపారు.

దండాలమ్మా.. దండు మారెమ్మ

గణపవరం గ్రామ దేవత దండు మారెమ్మ జాతర గురువారం నేత్రపర్వంగా ప్రారంభమైంది. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని చలువ పందిళ్లు, విద్యుద్దీపాలు, పూలమాలలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. అమ్మవారిని 120 కిలోల వెండితో సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు మారెమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు.
- న్యూస్‌టుడే, గణపవరం

ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో ఔత్సాహిక పారిశ్రామివేత్తలను ప్రోత్సహించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్‌లో జిల్లా పారిశ్రామిక, ఎగుమతుల ప్రోత్సాహక కమిటీ సమావేశం గురువారం నిర్వహించారు. వెట్రిసెల్వి మాట్లాడుతూ.. జిల్లాలో 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి పీఎంఎఫ్ఈ పథకం కింద వివిధ రకాల పరిశ్రమల స్థాపనకు 176 దరఖాస్తులందగా.. అందులో 67 స్థాపించారన్నారు. జిల్లాలో రూ.675 కోట్లు విలువైన వివిధ పరిశ్రమలు ఏర్పాటయ్యేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. తద్వారా 1,561 మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆమె పేర్కొన్నారు. జిల్లా పరిశ్రమల కేంద్రం జీఎం ఆర్.వెంకటరావు, ఐటీడీఏ పీవో రాములు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఇరుకు డ్రెయిన్లలో మురుగు తొలగింపునకు మినీ పొక్లెయిన్ 6లో



మురిపిస్తున్న ముప్పై కౌంట్

నిర్ణీత ధరల కంటే హెచ్చుకు కొనుగోలు

కలిదిండి, మండవల్లి, న్యూస్‌టుడే : 'నాలుగు ఎకరాల్లో రొయ్యలు పండిస్తున్నా. ఆరు నెలల కిందట పట్టుబడి చేసినప్పుడు 100 కౌంటు కిలో రూ.235 ఉంది. అయినా రూ.220కే కొనుగోలు చేశారు. చాలా నష్టపోయా. ఇప్పుడు కిలో రూ.270 ఉన్నప్పటికీ రూ.280కి అడిగి మరీ కొన్నారు' అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు మండవల్లికి చెందిన రొయ్యల రైతు.

రొయ్యల ధర అదరహో అంటోంది. ఐదేళ్లలో ఎప్పుడూ లేనంత గిరాకీతో మీసం మెలేస్తోంది. ఓ వైపు అమెరికా సుంకాలు.. ధరల పతనం ఇంకో వైపు వాతావరణంలో ఆకస్మిక మార్పులు.. వ్యాధులతో 10 నెలలుగా గడ్డు స్థితిని ఎదుర్కొన్న రొయ్య రైతులకు ఈ ధరలు సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నాయి.

ఏడాది కిందట అమెరికా సుంకాల పెంపునకు ముందు 100 కౌంటు కిలో రొయ్యల ధర గరిష్ఠంగా రూ.260కి చేరింది. సుంకాల ప్రకటన తరవాత రూ.200కి అమ్మినా కొనేవాళ్లు లేకుండాపోయారు. అప్పటి నుంచి ఆ ధర రూ.230-260 మధ్యలోనే తిరిగింది. సరకు అధికంగా ఉన్నప్పుడు ధర పతనం కావడం.. తక్కువగా ఉన్నప్పుడు ధరలకు రెక్కలు రావడం సహజ మార్కెట్ సూత్రమే. ఇటీవల సుంకాల బెడద తగ్గడంతో పాటు సరకు తక్కువగా ఉండటంతో ధరలు ఆకాశన్నంటుతున్నాయి. 100 కౌంటు కిలో రూ.270 ఉండగా, మరో రూ.10-20 హెచ్చు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. 30 కౌంటు మరీ మురిపిస్తోంది. కిలో రూ.510 పలుకుతుంటే.. దీని కంటే అదనంగా ఇస్తామంటూ వ్యాపారులు పోటీ పడుతుండటం విశేషం. ఈ ధరలు నిలకడగా ఉంటే.. కొన్నేళ్లుగా కూడగట్టుకున్న నష్టాల నుంచి బయట పడతామని రైతులు పేర్కొంటున్నారు.

శ్రీశైలం ఐటీడీఏ పీవోగా ఏపీవో బదిలీ

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: కేఆర్‌పురం ఐటీడీఏ ఏపీవో (సాధారణ) పీవీఎస్ నాయుడు శ్రీశైలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారిగా బదిలీ అయ్యారు. ఆయన గత పది నెలలుగా గిరిజన సంక్షేమ శాఖ డైరెక్టరేట్ (విజయవాడ)లో డిప్యుటేషన్‌పై విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఈ స్థానంలో గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకుడు జగన్నాథరావు అదనపు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. నాయుడును బదిలీ చేస్తూ గిరిజన సంక్షేమ శాఖ నుంచి ఐటీడీఏకు గురువారం ఉత్తర్వులు అందినట్లు అధికారులు తెలిపారు.

భవిష్యత్తు అయోమయం

● నాలుగేళ్లుగా జమకాని పీఎఫ్ ● వీడని జిల్లా పునర్విభజన కష్టాలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: 'ముదినేపల్లికి చెందిన సూర్యప్రకాశ్ 2024లో ఉద్యోగ విరమణ చేయగా, రావాల్సిన పీఎఫ్ సొమ్ము 2022 సెప్టెంబరు వరకు జమైన సొమ్ము మాత్రమే ఇచ్చారు. మిగిలిన రెండేళ్లకు సంబంధించిన మొత్తం సుమారు రూ.3 లక్షలు ఇప్పటి వరకు అందలేదు. మరోపక్క గుడివాడ రూరల్ మండలంలో ఉద్యోగ విరమణ చెందిన నాగేశ్వరరావుకు మాత్రం పూర్తి పీఎఫ్ సొమ్ము జమైంది. సూర్యప్రకాశ్ మాత్రం నేటికీ మిగిలిన సొమ్ము కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు.

జిల్లా పునర్విభజన తరువాత 2022 అక్టోబరు నుంచి.. కైకలూరు, నూజివీడు ఏలూరు జిల్లా డీటీవో పరిధిలోకి రావడంతో ఆయా పీఎఫ్ మొత్తం ఈ ఖాతాలోకి చేరాయి. ఈ రెండు నియోజకవర్గాల పీఎఫ్ ఖాతాలు ఉమ్మడి కృష్ణా జడ్పీ సీఈవో కార్యాలయంలో ఉండటంతో ఈ మొత్తాలను 2022 నుంచి ఖాతాలలో జమ కావడం లేదు.

భారీగా నష్టపోతున్న ఉద్యోగులు.. రెండు నియోజకవర్గాల్లో ఉద్యోగ, ఉపాధ్యాయులకు నెలకు సుమారు రూ.2.5 కోట్లు పీఎఫ్ ఖాతాలలో జమ కావాలని, నాలుగేళ్లుగా దాదాపు రూ.80 కోట్లకు పైగానే తమ ఖాతాల్లోకి జమకావాలని ఉద్యోగులు చెబుతున్నారు. నెలకు రూ.10 వేలు పీఎఫ్ వాయిదా జీతం నుంచి చెల్లిస్తున్న ఉద్యోగికి నాలుగేళ్లకు అసలు రూ.4.80 లక్షలు కాగా, వడ్డీ రూపంలో రూ.58 వేలు వరకు నష్టపోతున్నామని ఉద్యోగ వర్గాలు వాపోతున్నాయి. 1995-96లో కొంతమంది పీఎఫ్ సొమ్ము సస్పెన్స్ ఖాతాలో జమచేసి తదుపరి వారి వ్యక్తిగత ఖాతాలో వడ్డీ లేకుండానే జమ చేసిన సంఘటనలు ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

సస్పెన్స్ ఖాతాలో.. నాలుగేళ్లుగా మేం చెల్లిస్తున్న పీఎఫ్ సొమ్ము ఉమ్మడి కృష్ణా జడ్పీకి పంపకుండా ఏలూరు డీటీవో పరిధిలోని సస్పెన్స్ ఖాతాలోనే ఉంచుతుండటం వల్ల తీవ్రంగా నష్టపోతున్నాం. అందుకే ప్రత్యక్ష పోరుకు కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం.
- బేతాళ రాజేంద్రప్రసాద్, ఏపీటీఎఫ్ నాయకుడు

కమిటీల ద్వారా పోరాటం: పీఎఫ్ సాధన కోసం క్లస్టర్ వారీ సాధన కమిటీలు ఏర్పాటు చేశాం. త్వరలోనే ప్రత్యక్ష ఆందోళనల కార్యాచరణ ప్రకటించి ముందుకు వెళ్తాం.
- రమేశ్, యూటీఎఫ్ నాయకుడు

వెన్నా.. జంతువుల కొవ్వా?

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని పాలు, నెయ్యి విక్రయ దుకాణాల్లో ఆహార భద్రత, పురపాలక అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ నిల్వలు చూసి నిర్ఘాంతపోయారు. ఒకటో పట్టణంలోని ఓ దుకాణంలో ఉన్న వెన్నను చూసి ఇది వెన్నా.. లేకపోతే జంతువుల కొవ్వు నుంచి తీశారా అని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లని రంగులో నెయ్యి ఉండగా, అపరిశుభ్ర వాతావరణంపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటివి తినకూడదని ప్రజలకు సూచించారు. సరకుతో పాటు నమూనాలను సేకరించి ల్యాబ్‌లో పరీక్షలకు పంపించామని జిల్లా ఆహార భద్రత అధికారి సుందరరామిరెడ్డి, భీమవరం కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. మొత్తం 12 దుకాణాల్లో తనిఖీలు చేసి 250 కిలోల సరకు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దుకాణానికి లైసెన్సు కూడా లేదని పేర్కొన్నారు. కల్తీ ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలను సీజ్ చేసి, బాధ్యులను అరెస్టు చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఒకటో పట్టణంలోని పోలీసుబొమ్మ కూడలి దగ్గరలోని సందులో ఉన్న నెయ్యి విక్రయ దుకాణంలో వివిధ రకాల క్రీములతో తయారుచేసిన నెయ్యిని పరిశీలించి కల్తీ జరిగినట్లు అనుమానించి నిల్వలను సీజ్ చేశారని చెప్పారు.

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below **on or before 10.03.2026.**

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle, VIJAYAWADA-520008. A.P.
Phone No: 0866-2472332, mobile 9440578007.
Email:mscresume@marisstella.ac.in.

(c) eenadu

చిన వెంకన్నను దర్శించుకున్న ఏపీ అడ్వకేట్ జనరల్

శ్రీవారికి శ్రీవారి చిత్రపటాన్ని అందజేస్తున్న ఏఈవో దుర్గారావు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయాన్ని ఏపీ అడ్వకేట్ జనరల్ దమ్మాలపాటి శ్రీనివాస్ కుటుంబ సమేతంగా గురువారం సందర్శించారు. అధికారులు ఆయనకు ఆలయ మర్యాదలతో మన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన స్వామి, అమ్మవార్లను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ అర్చకులు, పండితులు ఆయనకు వేద ఆశీర్వచనం, శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఏఈవో మెట్టపల్లి దుర్గారావు శ్రీవారి చిత్రపటాన్ని బహూకరించారు.

శ్రీవారి సేవలో కర్నూలు ఎంపీ

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రం ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయాన్ని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు సతీసమేతంగా గురువారం సందర్శించారు. ఆలయ అధికారులు ఆయనకు మర్యాద పూర్వకంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శనం ఏర్పాటు చేశారు. అనంతరం ఆయనకు ఆలయ అర్చకులు, పండితులు వేద ఆశీర్వచనం, శ్రీవారి ప్రసాదాలను అందజేశారు.

భాష సంస్కృతికి.. సాంకేతికత భవిష్యత్తుకు మార్గం

ట్రిపుల్ ఐటీలో తెలుగుపై కార్యశాలకు స్పందన

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: తెలుగు భాష మన సంస్కృతికి మూలం.. సాంకేతికత మన భవిష్యత్తుకు మార్గం. ఈ రెండు కలిసినప్పుడు జ్ఞాన విప్లవం జరుగుతుంది. భాష.. శాస్త్రపు పునాదులను పరిచయం చేస్తుంది. ధ్వని నుండి వాక్యం వరకు, రూపం నుంచి అర్థం వరకు భాష అంతర్గత నిర్మాణాన్ని అర్థం చేసుకోవడం ద్వారానే సమర్థమైన లాంగ్వేజ్ మోడళ్లను నిర్మించగలమంటున్నారు నేటి యువత, అధ్యాపకులు. నూజివీడు ట్రిపుల్ ఐటీలో రెండు రోజుల పాటు తెలుగు శాఖ ఆధ్వర్యంలో జరిగిన లింగ్విస్టిక్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్(ఎల్ఎల్ఎం) కార్యశాల ఆకట్టుకుంది. పలువురు ప్రముఖుల స్ఫూర్తిదాయక ప్రసంగాలు, జీవ, పద సంపదలతో అభ్యసన, సాంకేతికతతో మాతృ భాషపై ప్రేమను పెంచుకోవడం. సొసైటీకి ఏమైనా చెయ్యాలన్న లక్ష్యంతో ఈ కార్యశాలను నిర్వహించారు.

భాషా వారసత్వాన్ని అందించాలన్నదే లక్ష్యం..

ఎల్ఎల్ఎంలు కేవలం చాట్‌బాట్లు కాదు. అవి భాషా వారసత్వాన్ని భవిష్యత్తుకు తీసుకుని వెళ్లే వంతెనలు. సాంకేతిక విద్యను కేవలం ఉద్యోగ సాధనకు కాకుండా సంస్కృతి పరిరక్షణకు సాధనంగా కూడా చూడాలన్నారు. డిజిటల్ సాధనాలు భావితరాలకు ఎంతో అవసరం. ప్రభుత్వాలు అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉంది. - డా. డి.విజయలక్ష్మి, తెలుగు ఆచార్యులు, సెంట్రల్ యూనివర్సిటీ, హైదరాబాద్

డిజిటల్ కంటెంట్ ఆకట్టుకుంటుంది...

ఈ కార్యశాలలో విద్యార్థులు జీవ వైవిధ్యం. స్థానిక జ్ఞానం. జానపద సంపదలను డిజిటల్ కంటెంట్‌గా మార్చే విధానాలు తెలుసుకుంటారు. విద్యార్థులు ప్రకృతి జీవ సంపదల ఆధారంగా డేటా సేకరించడం, భాషా మోడళ్లకు ఉపయోగపడే విధానం అవగతం అవుతుంది. ఆంగ్లంలో చేసే ప్రతి పని తెలుగులోనూ చేయవచ్చని నిరూపించడమే ఈ కార్యశాల ముఖ్యోద్దేశం. తెలుగు భాష అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి. - రహమునుద్దీన్, డైరెక్టర్, గ్నోరెక్స్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్, హైదరాబాద్

దిశా నిర్దేశంగా ఉంది

భాషను కాపాడుతూ సాంకేతికతను స్వీకరించడం ద్వారానే సమగ్ర అభివృద్ధి సాధ్యమని ఈ కార్యశాల స్పష్టం చేసింది. స్థానిక భాషలలో ఉన్న డిజిటల్ కంటెంట్ తెలుగులోకి అనువదించడం తదితరాలు ప్రయోజనకరం, మిషన్ లెర్నింగ్, డీప్ లెర్నింగ్ ప్రాజెక్టులను తయారు చేస్తున్నాం. మల్టీ మోడల్ గురించి తెలుసుకున్నాం. భవిష్యత్తుకు దిశా నిర్దేశంగా ఉంది. - కళ్యాణి, ఇందూ జాయ్, ట్రిపుల్ ఐటీ విద్యార్థినులు

సాంకేతిక విప్లవానికి ఆహ్వానం..

సాంకేతిక విప్లవాన్ని ఆహ్వానించే దిశగా ఈ లింగ్విస్టిక్ లార్జ్ లాంగ్వేజ్ మోడల్ కార్యశాల పని చేస్తుంది. సొసైటీకి ఏమి చేయాలన్నా ఈ సాంకేతికత ఉపయోగకరం. తెలుగు అన్ని భాషల్లోకి అనువదించడం సాధ్యమేనని నిరూపితమవుతుంది. ఉద్యోగ అవకాశాల్లోనూ ప్రాధాన్యం లభిస్తుంది. తెలుగు భాషలో వివిధ మోడళ్లను సిద్ధం చేస్తున్నాం. - రాజేశ్, భరత్‌కుమార్, ట్రిపుల్ ఐటీ విద్యార్థులు

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు: కలెక్టర్

దెందులూరు, న్యూస్‌టుడే: అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని కలెక్టర్ వెట్రిసెల్వి అన్నారు. స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలోని ఎంపీడీవో ఛాంబర్‌లో ఆదివాసీ, సంక్షేమం, పీజీఆర్ఎస్, బీసీ సమస్యలు తదితరాలపై ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌తో కలిసి సమీక్ష నిర్వహించారు. దెందులూరు నియోజకవర్గంలో అసంపూర్తిగా ఉన్న పనులు పరిష్కరించాలని ఎమ్మెల్యే కోరారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించారు. వేసవిలో తాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా రెండు పూటలా అందజేసేలా కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని సూచించారు. డ్రెయిన్లు, రహదారులు, సంక్షేమ పథకాల అమలుపై మండల అధికారులు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఉప తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు, ఎంపీడీవో శ్రీదేవి, డీఈవో ఆశీర్వాదం, ఏవో భీమరాజు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మునిసిపల్ ఆఫీస్, పాలకొల్లు

ఆర్.సి.నెం. 61/2026/ఇ1 తే.26-02-2026.

ఇ - ప్రొక్యూర్‌మెంటు టెండరు నోటీసు

పాలకొల్లు పురపాలక సంఘము నందు వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు పురపాలక సంఘ సాధారణ నిధులతో-2 పనులను మరియు APUIDFC Soft Loan Grant తో - 1 పనిని మరియు APG&BC వారి చేవే నిధుల నుండి పనికి మరియు BPS 2019 & LRS 2020" నిధుల నుండి - 3 పనులను చేపట్టుటకు గాను అంచనాలు మొత్తము విలువ సుమారు రూ.1,94,75,000/- లతో ఇ-ప్రొక్యూర్ పద్ధతి ద్వారా టెండర్లు కోరబడును. టెండరు షెడ్యూలు ఇ-ప్రొక్యూర్ మెంటు మార్కెట్ నందు ది.27-02-2026వ తేదీ సాయంత్రం గం.04.00 ని.ల నుండి లభించును.

ఇ-ప్రొక్యూర్‌మెంటు అర్జెంటు షార్టు టెండరు నోటీసు

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేదీ	27-02-2026	సాయంత్రం గం. 04.00 ని.లకు
బిడ్ డాక్యుమెంట్ దొఖలు ముగింపు తేదీ	03-03-2026	సాయంత్రం గం. 03.00 ని.లకు
టెక్నికల్ బిడ్ తెరచు తేదీ	03-03-2026	సాయంత్రం గం. 03.30 ని.లకు

ఇ - ప్రొక్యూర్ మెంటు టెండరు నోటీసు

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేదీ	27-02-2026	సాయంత్రం గం. 04.00 ని.లకు
బిడ్ డాక్యుమెంట్ దొఖలు ముగింపు తేదీ	16-03-2026	సాయంత్రం గం. 03.00 ని.లకు
టెక్నికల్ బిడ్ తెరచు తేదీ	16-03-2026	సాయంత్రం గం. 03.30 ని.లకు

మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూర్ మెంటు మార్కెట్ www.tender.apeprocurement.gov.in లేదా కమిషనరు, పాలకొల్లు పురపాలక సంఘము, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా వారిని సంప్రదించగలరు.

సం/- కమిషనర్, పాలకొల్లు పురపాలక సంఘం

పురపాలక సంఘ కార్యాలయము, నరసాపురం

ఆర్.ఓ.సి. నెం.54/2022/A1 తేది. 25.02.2026.

బహిరంగ వేలం నోటీసు

2026-27 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి నరసాపురం పురపాలక సంఘమునకు చెందిన రోజువారీ మార్కెట్టు ఆశీలు, ఆంద వసూలు యందు రుసుములు వసూలు చేసుకొను హక్కులు మరియు కొబ్బరి చెట్ల ఫలసాయం తీసుకొను హక్కులకు సంబంధించి బహిరంగ వేలమును ది.06.03.2026 వ తేదీ శుక్రవారం ఉదయం గం.11.00 ల లగాయతు పాటలు పూర్తి అగు వరకు పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీయుత కమిషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. వేలము నందు పాల్గొను వారు ముందుగా అందుకు సంబంధించిన దరావత్తు మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్ దాఖలుపరచి పాటలందు పాల్గొనవలెను.

వ. నెం.	గుత్త వివరములు	వేలము సమయములో చెల్లించవలసిన ధరావత్తు	సాల్వెన్సీ విలువ
1.	నరసాపురం పురపాలక సంఘమునకు సంబంధించిన రోజు వారి మార్కెట్టు నందు మరియు రోడ్డు మార్జినులందు ఆశీలు వసూలు చేసుకొనే హక్కు చేపల మార్కెట్ తో సహా.	రూ.3,00,000/-	5,00,000/-
2.	గొడ్ల కబేళాల యందు ఆశీలు వసూలు చేసుకొనే హక్కు	రూ.2,000/-	20,000/-
3.	నరసాపురం పట్టణ పరిధి 28 వార్డు, క్రిష్టియన్ పేట నందలి గొట్టుముక్కల శ్రీహరిరాజు వారి లే-అవుట్ నందలి రిజర్వు స్థలం నందలి 16 కొబ్బరి చెట్లు, కుళాయి చెఱువు గట్టు చుట్టూ, బేబి సెంటర్ మరియు మునిసిపల్ ఆఫీసు చుట్టూ ఉన్న కొబ్బరి చెట్లు 60, మొత్తం-76 చెట్లనుండి కొబ్బరి కాయలు తీసుకొను హక్కు నిమిత్తం.	రూ.10,000/-	30,000/-

షరతులు :- గెజిట్ నోటిఫికేషన్ నెం.09, తేది.07.02.2026 గల షరతులకు లోబడి సదరు వేలం పాట యందు పాల్గొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

గమనిక :- ప్రకటించిన గెజిట్ నందలి గల షరతుల ప్రకారము సాల్వెన్సీ మరియు సంబంధిత ఆస్తికి సంబంధించి సబ్-రిజిస్ట్రరు వారు జారిచేసిన ఎన్కుంబరెన్స్ సర్టిఫికెట్ (EC) నకలు జతపర్చి దాఖలు పరిచిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు, పాటలో పాల్గొనుటకు సాల్వెన్సీ విలువ నగదుగా స్వీకరించబడదు. మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్స్ బహిరంగ వేలం ముందు రోజు వరకూ మాత్రమే జారీ చేయబడును. బహిరంగ వేలం జరుగు రోజున సాల్వెన్సీ దరఖాస్తు స్వీకరించబడదు.

సం/- ఆర్. వెంకట రామిరెడ్డి, కమిషనరు, నరసాపురం పురపాలక సంఘం

రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: సైన్స్ సమగ్ర మహోత్సవ్-2కె26 ఇన్‌స్పైర్ సైన్స్ పోటీల్లో జిల్లా విద్యార్థినులు ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. కలిదిండి మండలం గురవాయిపాలెం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థినులు సాయిప్రియ, నిత్యలక్ష్మి రూపొందించిన 'మహిళల భద్రత' ప్రాజెక్టు రాష్ట్ర పోటీలకు అర్హత సాధించింది. విద్యార్థినులు, గైడ్ ఉపాధ్యాయుడు ఎం.రాధాకృష్ణను డీఈవో వెంకట లక్ష్మమ్మ, జిల్లా సైన్స్ అధికారి సోమయాజులు, సమగ్ర శిక్షా ఏపీసీ పంకజ్ కుమార్ అభినందించారు.

ఆలోచన అద్భుతం

ఇరుకు డ్రెయిన్లలో మురుగు తొలగింపునకు మినీ పొక్లెయిన్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: ఐటీఐ చదివిన సాధారణ, మధ్యతరగతి కుటుంబానికి చెందిన ఇరవయ్యేళ్ల కుర్రోడు రిమోట్ సాయంతో పని చేసే మినీ పొక్లెయిన్ రూపొందించాడు. కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చెందిన శ్రీరామ గణేశ్ స్థానిక దుకాణాల నుంచి విడి భాగాలు తెచ్చుకుని.. తండ్రి శ్రీరామ కృష్ణంరాజు నిర్వహిస్తున్న వెల్డింగ్ దుకాణంలో వాటిని సమన్వయం చేస్తూ రెండేళ్లు కష్టపడి తన కలల యంత్రాన్ని ఆవిష్కరించాడు. ఇందుకు సుమారు రూ.70 వేల వరకు వెచ్చించాడు. ఈ యంత్రంతో ఇరుకు డ్రెయిన్లలో మురుగును సులభంగా తొలగించడానికి వీలవుతుందని చెబుతున్నాడు.

ఉద్యోగం వదిలి.. గణేశ్ ఐటీఐ అనంతరం చెన్నైలోని ఓ కంపెనీలో రోబో ఆపరేటరుగా పని చేసేవాడు. యంత్రం పనులు పూర్తి చేయడానికి సమయం చాలకపోవడం, తండ్రికి సాయంగా ఉండటం కోసం రెండేళ్ల క్రితం ఉద్యోగం వదిలి స్వగ్రామానికి తిరిగొచ్చాడు. తన మినీ పొక్లెయిన్ రూపకల్పనకు పూర్తి సమయం వెచ్చించి సఫలీకృతమయ్యాడు. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు ఇసుక, రాళ్లను వేరు చేసే యంత్రం తయారు చేసి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. గణేశ్ రూపొందించిన మినీ పొక్లెయిన్ గురించి అతడి మిత్రులు సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేయడంతో ఇటీవల వైరల్‌గా మారింది.

తాను తయారుచేసిన యంత్రంతో గణేశ్

శ్రీవారి క్షేత్రంలో గదులు, కాటేజీల ఖాళీల వివరాలు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దేవస్థానానికి సంబంధించి శుక్ర, శనివారాల్లో గదులు, కాటేజీల ఖాళీల వివరాలను ఆలయ అధికారులు వెల్లడించారు.

సత్రం పేరు	ఖాళీలు	
26వ రాత్రి 10గంటల సమయానికి	27న	28న
ధర్మప్రారాయ నిలయం	92	110
తితిదే సత్రం	10	16
రాణి చిన్నమ్మారావు సత్రం	28	24
కాటేజీలు	26	24
బాలాజీ	07	07

సంప్రదించాల్సిన నంబర్లు: 90375 69891, 90375 67892

ఆన్‌లైన్ బుకింగ్ కోసం:www.aptemples.ap.gov.in

ఆక్వా సాగులో శాస్త్రీయ పద్ధతులు మేలు

కైకలూరు, న్యూస్‌టుడే: చేపలు, రొయ్యల సాగులో రైతులు శాస్త్రీయ విధానాలు పాటించాలని మత్స్యరంగ శాస్త్రవేత్తలు డాక్టర్ సత్యనారాయణ సాహు, చంద్రశేఖరరావు, రమేశ్ రాథోడ్, రామచారి తదితరులు అన్నారు. సీఐఎఫ్ఏ, మత్స్యశాఖ ఆధ్వర్యంలో సీతారామ కల్యాణ మండపంలో గురువారం మంచి నీటి చేప పెంపకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వ్యాధుల నివారణ, యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు అడిగిన పలు సందేహాలపై చర్చించి విలువైన సలహాలు అందించారు. చేపలు, రొయ్యల సాగులో సమయంలో చెరువుల్లో ఆరోగ్యకర వాతావరణం కల్పించడంతో సాగు ఆశాజనకంగా ఉంటుందన్నారు. ఒక పంటకు వాడిన నీటిని బయటకు పంపకుండా అదే నీటితో మరో పంట సాగు చేయడంతో వ్యాధుల తీవ్రత అధికమవుతోందన్నారు. మేతాయిను మించి రసాయనిక మందులు వాడకంతో ఉత్పత్తులపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. ఐరోపా కొన్ని సంస్థల నిర్వహించిన సర్వేలో వ్యాధుల కారణంగా రైతులకు దేశ వ్యాప్తంగా 351 మిలియన్ యూఎస్ డాలర్ల నష్టం వాటిల్లినట్టు గుర్తించారని తెలిపారు. నాణ్యత కలిగిన చేప, రొయ్య పిల్లలను ఎంపిక చేసుకుని వ్యాధి నిరోధకశక్తిని పెంచే సేంద్రియ ఎరువులు, మేతలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. 700 రకాల క్రిమి సంహారక మందులు మార్కెట్లో ఉండగా కొన్నింటిని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిషేధించిందని పేర్కొన్నారు. ఇందులో రాష్ట్ర చేపల రైతు సంఘం అధ్యక్షుడు నంబూరి వెంకటరామరాజు, పలువురు మత్స్యశాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనసాగిన ఇంటర్ పరీక్షలు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు కొనసాగుతున్నాయి. గురువారం మొత్తం 56 కేంద్రాల్లో ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్ష జరగ్గా.. 16,357కు 15,972 మంది విద్యార్థులు హాజరయ్యారు. 385 మంది పరీక్ష రాయలేదు. ఎక్కడా మాల్‌ప్రాక్టీస్ కేసు నమోదు కాలేదని ఆర్ఐవో కె.యోహాన్ తెలిపారు.

అధికారుల నిర్లక్ష్యం తగదు: అప్పలనాయుడు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విలువలతో కూడిన పరిపాలన అందిస్తుంటే.. కొందరు అధికారులు మాత్రం విధి నిర్వహణలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోనూ, పోలవరం కల్పీ ఇసుకాయేర్పాట్లు కొనసాగుతున్నాయని, తనిఖీ అధికారులు నిర్లక్ష్య కారణంగానే కొందరు రాష్ట్ర వ్యాప్తంగా కల్తీ పాలు తయారు చేస్తున్నారని ఆయన ఆరోపించారు.

ప్రజల ఆరోగ్యం కోసం సహాయం

ఆసుపత్రి యాజమాన్యానికి పరికరాలు అందజేసిన బ్యాంక్ అధికారులు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల విర్డ్ ఆసుపత్రికి అవసరమైన రూ.7.53 లక్షల విలువైన ఆపరేషన్ పరికరాలను సీఎస్ఆర్ లో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్‌బీఐ రీజినల్ మేనేజర్ కాళిదాసు మాట్లాడుతూ ఇక్కడికి వచ్చే పేద, మధ్య తరగతి ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రి యాజమాన్యం బ్యాంకు అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఎస్‌బీఐ ద్వారకాతిరుమల బ్రాంచ్ మేనేజర్ తూతికి మీనారావు, విర్డ్ ఆసుపత్రి ఛైర్మన్ ఎస్.వి.సుధాకరరావు, ట్రస్టీస్ ఐ.వి.ఆర్.సుధాకర్, వి.నారాయణమూర్తి, ఎస్.వి.ఎన్.ఎన్.నివృతరావు, ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.

కటకటాల్లోకి గజదొంగ

101.71 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చిప్పాడ శేషేశ్వరరావు... 40 చోరీ కేసుల్లో నిందితుడు. ఐదు నెలలుగా పోలీసులకు చిక్కకుండా ముప్పుతిప్పలు పెట్టాడు. ఎట్టకేలకు గుంటూరు జిల్లా పోలీసులకు చిక్కాడు. ఇతని నుంచి రూ.20.40 లక్షల విలువైన 101.71 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ గురువారం వివరాలు వెల్లడించారు. దుగ్గిరాలలోని బ్రాహ్మణ బజారుకు చెందిన ఓ కుటుంబం 2025, అక్టోబరులో తిరుపతి వెళ్లి తిరిగొచ్చేసరికి ఇంట్లో ఉన్న సొత్తు అపహరణకు గురైంది. ఘటనాస్థలంలో లభించిన సాంకేతిక ఆధారాలు, సీసీ కెమెరాల్లోని దృశ్యాల ఆధారంగా పశ్చిమగోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన చిప్పాడ శేషేశ్వరరావు నిందితుడిగా గుర్తించారు. ఐదు నెలలుగా అతని కోసం గాలిస్తున్నారు. చివరకు గురువారం మంచికలపూడి అడ్డరోడ్డు వద్ద అరెస్టు చేశారు. మంగళగిరి రూరల్, అత్తోట, హనుమాన్‌జంక్షన్, కైకలూరు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి అతని నుంచి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

బ్రాయిలర్ ధరలు (కృష్ణాజిల్లా) (కిలో 1 కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235 చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 154, 163, 174 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

ఇదో మాయా బజార్!

రూ. లక్షల్లో విడి భాగాల వ్యాపారం

ఈనాడు డిజిటల్, భీమవరం

వందల కొద్దీ మోటారు సైకిళ్లు.. గుట్టలుగా వాటి విడిభాగాలు.. నిత్యం రూ.లక్షల విలువైన లావాదేవీలు. వాసవీ పెనుగొండ మండల పరిధిలో పాత ఇనుము, తుక్కు వ్యాపారం తీరిది. నిత్యం ఇక్కడికి లారీల్లో తీసుకొచ్చే ద్విచక్ర వాహనాలను క్షణాల్లో విడిభాగాల రూపంలో మార్చి అవసరమైన వారికి అమ్మేస్తారు. కొన్నేళ్లుగా ఈ వ్యాపారం నిరాటంకంగా కొనసాగుతున్నా పోలీసు యంత్రాంగం ఈ కేంద్రాల్లో కార్యకలాపాలపై దృష్టి సారించకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గుట్టగా పోసిన వాహన ఇంజిన్లు

మెకానిక్‌లు చెబితేనే..

ఈ వ్యాపారం చేసే భారీ ప్రాంగణాల్లోకి బయటి వారిని అనుమతించారు. ఏ విడి భాగం కావాలో అక్కడి సిబ్బందికి చెబితే చాలు.. వారే క్షణంలో తెచ్చి చేతిలో పెడతారు. ఇంజిన్ విడిభాగాలతో పాటు టైర్లు, రిమ్ములు, సైలెన్సర్లు, ఇతర సామగ్రి ఇక్కడ లభిస్తుండటంతో మెకానిక్‌లు సైతం వీరిపైనే ఆధారపడుతున్నారు. సంబంధిత మెకానిక్ చెబితే గానీ ఇక్కడి సిబ్బంది వాహనదారుడికి విడి భాగాలు ఇవ్వని పరిస్థితులు ఉంటాయి. విడి భాగానికి ఉన్న డిమాండ్ బట్టి ధర నిర్ణయిస్తారు.

గిడ్డంగిలో వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు

అంతా క్షణాల్లోనే..

వివిధ ప్రాంతాల నుంచి వ్యాన్లు, లారీల్లో తీసుకొచ్చే ద్విచక్ర వాహనాలను క్షణాల్లో విడిభాగాలు మార్చేందుకు ఇక్కడ ఉండే షెడ్లలో పదుల సంఖ్యలో కార్మికులు పని చేస్తుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లో మరెక్కడా లేని విధంగా వాసవీ పెనుగొండతో పాటు రామన్నపాలెం, వడలి గ్రామాల్లోని దాదాపు పది దుకాణాల్లో ఈ తరహా వ్యాపారం నడుస్తోంది. వినియోగించేందుకు అనువైన విడిభాగాలను వేరు చేశాక.. మిగిలిన తుక్కు ఇనుమును రెండురోజులకోసారి లారీల్లో గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, డి.నెం. 25/300, 301, ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురు, బుట్టాయిపేట, మచిలీపట్నం - 521001, కృష్ణా జిల్లా

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టీ బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 (hereinafter referred as Company/ Lender) వద్ద తన రిజిస్టరు ఆఫీసు మరియు జోనల్ ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లి., డి.నెం. 29-37-141, 2వ అంతస్తు, రామమందిరం దగ్గర, ఏలూరు రోడ్డు, విజయవాడ - 520002 మరియు అధీకృత అధికారి ఆఫీస్, శ్రీరామ్ ఫైనాన్స్ లి., డి.నెం. 25/300, 301, ఐసిఐసిఐ బ్యాంక్ ఎదురు, బుట్టాయిపేట, మచిలీపట్నం - 521001, కృష్ణా జిల్లా మరియు బ్రాంచి ఆఫీస్ గుడివాడ నందు బ్రాంచి ఆఫీస్‌ను కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 25 ఫిబ్రవరి 2026న లాంఛనాత్మక స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత / హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1. పేపకాయల హరికృష్ణ, తండ్రి : చలపతి రావు, హెచ్.నెం. 15-11-158, వెలంపేట గ్రామం, కైకలూరు మండలం, కృష్ణా జిల్లా-521333. 2. పేపకాయల లక్ష్మీ కుమారి, భర్త : హరికృష్ణ, హెచ్.నెం. 15-11-158, వెలంపేట, గ్రామం, కైకలూరు మండలం, కృష్ణా జిల్లా-521333. 3. పేపకాయల నరసింహా సుగుణ, భర్త : వెంకట చలపతిరావు, హెచ్.నెం. 5-42, కోరుకొల్లు గ్రామం, కలిదిండి మండలం, దేవపూడి, కృష్ణా జిల్లా - 521343. 4. దైవల వరలక్ష్మి, భర్త : వెంకట హనుమాన్, ఆర్/ఓ. డి.నెం. 5-42, వాటర్ ట్యాంక్ దగ్గర, కలిదిండి, కృష్ణా జిల్లా-521343. 5. కాసిన సుజాత, భర్త : వెంకటేశ్వరరావు కాసిన, చెరుకుమిల్లి గ్రామం, కృతివెన్ను మండలం, కృష్ణా జిల్లా - 521324. 6. పేపకాయల ఉమా మహేశ్వరరావు, తండ్రి : పేపకాయల వెంకట చలపతిరావు, ఆర్/ఓ. హెచ్.నెం. 3సి-11-3, పడమరవీధి, 17వ డివిజన్, ఏలూరు-534001.	ఋణ ఖాతా నెం. GUDVDTF1710300001 ద్వారా రూ. 31,77,117/- (అక్షరాలా ముప్పై ఒక్క లక్ష డెబ్భై ఏడు వేల నూట పదిహేడు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : 24-10-2025

షెడ్యూల్ ఆస్తి శ్రీ పి.హరికృష్ణ, పి.నరసింహ సుగుణ, పి.ఉమామహేశ్వరరావు & దైవాల వరలక్ష్మికి గార్లకి చెందినది : పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు జిల్లా రిజిస్ట్రీ, ఏలూరు మండలం, పట్టూరు గ్రామం మరియు గ్రామ పంచాయితీ ఏరియా, ఆర్.ఎస్.నెం. 228/2, ఎల్‌పి నెం. 62/91, ప్లాట్ నెం.లు 43, 44 వద్ద 400 చ॥గ॥లు లేదా 334 చ॥మీ॥ల విస్తీర్ణంలోని ఖాళీ నివాస స్థలం. హద్దులు : తూర్పు: రోడ్డు - 72 అ॥లు, దక్షిణం: ప్లాట్ నెం. 45 - 50 అ॥లు, పడమర: ప్లాట్ నెం. 34 & 35 - 72 అ॥లు, ఉత్తరం: ప్లాట్ నెం. 42 - 50 అ॥లు. గత 13/30 సంవత్సరాల టైటిల్ గొలుసులోని టైటిల్ చరిత్రలోని లింకులు స్థాపించబడిన ఆస్తి. అన్ని లావాదేవీలు రిజిస్ట్రార్, మున్సిపల్ కార్పొరేషన్, నగర సర్వే, టౌన్ & ప్లానింగ్ మరియు రెవెన్యూ శాఖ యొక్క సంబంధిత రికార్డుల నుండి సక్రమంగా ధృవీకరించబడ్డాయి (టైటిల్ చరిత్రలో గొలుసులోని లింక్‌లను వివరించడానికి అవసరమైన విధంగా సంబంధిత రికార్డును పునరుత్పత్తి చేయండి మరియు చూడండి).

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : మచిలీపట్నం
తేది : 25-02-2026

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

లారీని ఢీకొని పురోహితుడి మృతి

శ్రీనివాస్ (పాత చిత్రం)

కైకలూరు, ఆకివీడు, న్యూస్‌టుడే: రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొని పురోహితుడు మృతి చెందిన సంఘటన ఆలపాడులో గురువారం చోటు చేసుకుందని కైకలూరు గ్రామీణ పోలీసులు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడుకి చెందిన గొర్తి శ్రీనివాస్(55) పురోహితుడిగా పనిచేస్తూ కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నారు. కైకలూరు మండలం గోపవరంలో బుధవారం అర్ధ రాత్రి ఓ గృహ ప్రవేశ వేడుకలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని తిరిగి గురువారం తెల్లవారుజామున స్వగ్రామానికి పయనమయ్యాడు. ఈ క్రమంలో మండలంలోని ఆలపాడు పీఏసీఎస్ బ్యాంకు సమీపంలోకి వచ్చే సమయానికి సీజీ 07 బీఎస్ 9945 నంబరు లారీని చోదకుడు మార్జిన్ దింపకుండా రోడ్డుపై నిలిపాడు. లారీని గమనించని శ్రీనివాస్ వెనుక నుంచి ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సహకారంతో భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలున్నారు. శ్రీనివాస్ భార్య దుర్గా విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి...

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదానికి గురైన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం వేంపాడుకు చెందిన అమీరపు సురేశ్(46).. కొంత మంది గ్రామస్థులతో కలిసి మినీ ట్రావెల్స్ బస్సులో ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి బుధవారం రాత్రి వచ్చారు. అనంతరం తిరిగి స్వగ్రామం వెళ్లడానికి శ్రీవారి జంట గోపురాల వద్ద ఉన్న బస్సు ఎక్కేందుకు వెళ్లారు. అయితే డ్రైవర్ గోడి ఏలియ బస్సును ఏటవాలు ప్రదేశంలో పెట్టి, ఇంజిన్ స్టార్ట్ చేసి, కిందకు దిగి వచ్చి బస్సు ముందు ఉన్న సురేశ్‌తో మాట్లాడుతున్నాడు. బస్సు ఒక్కసారిగా ముందుకు దూసుకొచ్చి సురేశ్‌ను ఢీకొట్టింది. అనంతరం ఐరన్ గ్రిల్స్‌ను ఢీకొని ఆగిపోయింది. ఈ ఘటనలో చక్రం కింద పడి తీవ్ర గాయాలైన సురేశ్‌ను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

మూడు చోరీ కేసుల్లో ఆరుగురి అరెస్టు

వారిలో ముగ్గురు మైనర్లే

వివరాలు వెల్లడిస్తున్న ఏఎస్పీ సుస్మిత

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: మూడు కేసులకు సంబంధించి ఆరుగురు నిందితులను జంగారెడ్డిగూడెం పోలీసులు గురువారం అరెస్టు చేశారు. స్థానిక పోలీసు సర్కిల్ కార్యాలయంలో ఏఎస్పీ సుస్మిత గురువారం మీడియా సమావేశాన్ని నిర్వహించి వివరాలు వెల్లడించారు. జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన నక్కల వెంకటేశ్వర్లు ఓ ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈనెల 21న ఆయన జంగారెడ్డిగూడెం నుంచి బుట్టాయగూడెం రోడ్డులో వెళుతుండగా పశ్చిమగోదావరి జిల్లా చెరుకువాడ గ్రామానికి చెందిన ఈడ వెంకట పవన్‌సాయి మరో ఇద్దరు మైనర్లతో కలిసి వెంకటేశ్వర్లుని బెదిరించి రెండు ఉంగరాలు, ఓ బంగారు బ్రాస్లెట్‌ను ఎత్తుకెళ్లారు. దీనిపై బాధితుడు అదేరోజు ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేశారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని హైవే వద్ద వెంకట పవన్‌సాయితో పాటు ఇద్దరు మైనర్లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.3.50 లక్షల విలువైన బంగారు ఆభరణాలు, ఓ ద్విచక్ర వాహనం స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ తెలిపారు.

★ జంగారెడ్డిగూడెం పట్టణంలోని సాలిపేటలో 24వ తేదీ అర్ధరాత్రి ఓ దుకాణం షట్టర్ పగులగొట్టి గల్లాపెట్టెలో రూ.18 వేలు కాజేసి, సీసీ కెమెరాను ధ్వంసం చేసినట్లు, అలాగే పట్టణంలోని సీతానగరం అంగన్‌వాడీ కేంద్రంలో ఎల్ఈడీ టీవీని దొంగలు ఎత్తుకెళ్లినట్లు రెండు ఫిర్యాదులు అందాయని ఏఎస్పీ తెలిపారు. వాటిపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి జంగారెడ్డిగూడేనికి చెందిన తాడేపల్లి చిట్టిబాబు, షేక్ శంకర్, మరో మైనర్‌ని గురువారం అదుపులోకి తీసుకున్నారు. వీరి నుంచి రూ.16,500 నగదు, ఓ టీవీ స్వాధీనం చేసుకున్నట్లు ఏఎస్పీ తెలిపారు. మూడు కేసుల ఛేదనలో విశేష కృషి కనబరిచిన సీఐ ఎంవీ సుభాశ్, ఎస్సై వీరప్రసాద్, ఏఎస్సై ఎన్వీ సంపత్‌కుమార్, పీసీలు ఎన్.రమేశ్, షేక్ షాన్‌బాబులను అభినందించారు. ఈ మూడు కేసులకు సంబంధించి ముగ్గురు నిందితులను న్యాయస్థానంలో హాజరు పర్చామని.. మరో ముగ్గురు మైనర్లు కావడంతో వారిని జువైనల్ కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

నిర్మాణ సామగ్రి తక్కువ ధరకు ఇస్తానంటూ నగదుతో పరారీ

ముదినేపల్లి, న్యూస్‌టుడే: అప్రమత్తంగా లేకుంటే కొత్త రకాల మోసాల బారినపడాల్సి వస్తుందని వడాలిలో గురువారం జరిగిన సంఘటనతో తేటతెల్లమైంది. బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం.. వడాలికి చెందిన గొర్రెల పెంటయ్య నూతనంగా ఇంటిని నిర్మించుకుంటున్నారు. గురువారం ఉదయం గుర్తు తెలియని వ్యక్తి వచ్చి ఇంటికి వాడుతున్న సిమెంటు, ఇసుక, ఐరన్ తక్కువ ధరలకే ఇస్తానంటూ నమ్మబలికాడు. కావాలంటే తనతో వచ్చి ముదినేపల్లి సెంటర్‌లోని లారీలో ఉన్న సరకు చూసుకోమని ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్లాడు. గురజ రహదారి సెంటరులో పెంటయ్యను దించి ఇప్పుడే వస్తానంటూ వెళ్లిపోయాడు. ఆ వ్యక్తి తిరిగి పెంటయ్య ఇంటికి వెళ్లి 'నీ భర్త సరకుతో లారీలో వస్తున్నాడని' చెప్పి భార్య లక్ష్మి నుంచి రూ.90వేలు తీసుకుని వెళ్లిపోయాడు. ఎంతసేపు ఎదురు చూసినా గుర్తు తెలియని వ్యక్తి ఎంతకీ రాకపోవడంతో పెంటయ్య ఇంటికి చేరుకొని. . జరిగినదంతా తెలుసుకుని మోసపోయినట్లు నిర్ధారించుకున్నారు. దీనిపై పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్సై వీరభద్రరావును సంప్రదించగా విషయం తమ దృష్టికి వచ్చిందని, విచారించి కేసు నమోదు చేస్తామని వివరించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE

LAND FOR SALE

ఏలూరు చాటపర్రు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 7 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. సంప్ర|| శ్రీమతి ఆచంట రజని, ✆ +16303867373.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర

★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.80 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

(c) eenadu

ఏలూరు

•ఏలూరు •దెందులూరు •ఉంగుటూరు

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: తంగెళ్లమూడి విద్యుత్తు ఉప కేంద్రంలో మరమ్మతుల నిమిత్తం శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ కె.ఎం.అంబేడ్కర్ తెలిపారు. బీడీ కాలనీ, లక్ష్మీనగర్, లక్ష్మీసూర్యనగర్, రత్నాస్ హోటల్ సమీప బైపాస్, సోమవరప్పాడు, ఎమ్మార్సీ కాలనీ, బాపూజీ నగర్, ఎస్ఎంఆర్ నగర్, రైల్వేస్టేషన్ రోడ్డు, గన్‌బజార్, ఆదివారపుపేట, లక్ష్మివారపుపేట, పెన్షన్ లైన్, స్టేడియం రోడ్డు, మావుళ్లగూడెం, కొత్తపేట, కబడ్డీగూడెం, యాదవ్ నగర్, తంగెళ్లమూడి సెంటర్, రెహమత్‌వీధి, బడేటి నగర్, లంకపేట, బలసానిపేట, నేతాజీ నగర్, బీడీ కాలనీ, క్రాంతి నగర్, బొగ్గులనగర్, వాజ్‌పేయ్ నగర్, రాజానాఅలరిపేట, చొదిమెళ్ల తదితర ప్రాంతాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా ఉండదని గురువారం ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

గోదావరి పుష్కరాలకు కార్యాచరణ

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జూన్‌లో జరగనున్న గోదావరి పుష్కరాలకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసినట్లు కలెక్టర్ వెట్రిసెల్వి తెలిపారు. అమరావతి నుంచి మంత్రులు కందుల దుర్గేశ్, రామనారాయణరెడ్డి, గొట్టిపాటి రవికుమార్ తదితరులు పుష్కరాల ఏర్పాట్లపై గురువారం వీడియో సమావేశం నిర్వహించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి వెట్రిసెల్వి మాట్లాడారు. జిల్లాలో ప్రస్తుతమున్న 20 ఘాట్లతో పాటు కొత్తగా 16 ఘాట్లు నిర్మించనున్నట్లు చెప్పారు. నదీ తీరం పొడవునా 36 ఘాట్ల అభివృద్ధికి ప్రతిపాదనలు రూపొందించామన్నారు. 13,060 పుష్కరాల పనులకు రూ.916 కోట్లతో అంచనాలు సిద్ధం చేస్తున్నామని వివరించారు. భక్తులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆమె పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

ఏలూరు అర్బన్:	80085 74486	ఏలూరు టూటౌన్:	80085 74487
దెందులూరు:	80085 74535	పెదపాడు, పెదవేగి:	80085 74483
భీమడోలు:	80085 74527	నిడమర్రు గ్రామీణం:	97040 21765
ఉంగుటూరు:	94939 90333	గణపవరం:	99480 66777

పెదపాడు, న్యూస్‌టుడే: ? స్థానిక గండిచెరువు గట్టు వద్ద ఇటీవల సీసీ రోడ్డు నిర్మించారు. వినాయక ఆలయ సమీప మలుపులోని విద్యుత్తు స్తంభాన్ని వదిలేశారు. మలుపులో సీసీ రోడ్డును ఆనుకొని స్తంభం ఉండటంతో రాత్రివేళ వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. - రమణమూర్తి, స్థానికుడు

✔ ప్రమాదకర స్తంభాన్ని పరిశీలిస్తాం. దాన్ని తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం. - కె.శివశంకరం, విద్యుత్తు ఏఈ

స్తంభాలు సరిచేశారు

పెదపాడు, న్యూస్‌టుడే: పాతముప్పర్రు సమీప రహదారి అంచున ఓవైపు ప్రమాదకరంగా ఒరిగిపోయిన విద్యుత్తు స్తంభాలను ఎట్టకేలకు సరిచేశారు. 'స్తంభం నిలిచేనా' శీర్షికన గురువారం 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి విద్యుత్తు అధికారులు స్పందించారు. యంత్రం సహాయంతో ఒరిగిపోయిన స్తంభాలను సరిచేశారు.

చేయూతనిస్తూ.. భరోసా కల్పిస్తూ!

చిరు వ్యాపారాల్లో రాణిస్తున్న మహిళలు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: నగరానికి చెందిన పలువురు మహిళలు స్వయం ఉపాధిపై దృష్టి సారించారు. వివిధ బ్యాంకు రుణాలు తీసుకొని.. ఉన్నత దిశగా అడుగులేస్తున్నారు. ఓవైపు కుటుంబ పోషణకు తమవంతు చేయూతనిస్తూ.. మరోవైపు ఆర్థికంగా భరోసా కల్పిస్తున్నారు. తమ చిరు వ్యాపారాలను వృద్ధి చేసుకుంటూ.. మరికొందరికి ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముందడుగు వేస్తున్న మహిళలపై కథనం.

రుణాల సద్వినియోగం

నా పేరు పాత రత్నకుమారి. ఏలూరులో నివసిస్తున్నా. ఏడేళ్లుగా పొదుపు సంఘంలో సభ్యురాలిగా ఉంటున్నా. బ్యాంకు రుణం పొందిన ప్రతిసారి.. సకాలంలో చెల్లిస్తున్నా. నా భర్త లైటింగ్, సౌండ్ సిస్టమ్ నడుపుతున్నారు. కుటుంబ పోషణలో భర్తకు చేదోడు ఉండేందుకు కొత్తగా ఫ్యాన్సీ దుకాణం ఏర్పాటు చేశా. ఇంటి పనులు చేసుకుంటూ వ్యాపారం సాగించడం ఆనందంగా ఉంది. ఆర్థికంగా నిలుదొక్కుకుంటూ.. ఇద్దరు పిల్లలను చక్కగా చదివించుకుంటున్నా.

సొంతంగా ఎదగాలని..

నా పేరు కల్లపల్లి రామ్‌సత్యవతి. ఒకటో పట్టణంలో నివసిస్తున్నా. నా భర్త ఆటో డ్రైవర్. పిల్లలు పెద్దవాళ్లు అవుతున్నారు. కుటుంబ ఖర్చులు పెరిగాయి. భర్త సంపాదనపైనే ఆధారపడకుండా.. సొంతంగా కూడబెట్టుకున్న డబ్బులతో చిన్న కిరాణా కొట్టు పెట్టుకున్నా. వ్యాపారాన్ని అభివృద్ధి చేసుకుంటున్నా.. ఆర్థికంగా పురోగతి సాధించేందుకు కృషి చేస్తున్నా. నా సంపాదన కుటుంబ అవసరాలకు ఎంతో దోహదపడుతోంది. ప్రతి మహిళ సొంతంగా ఎదగాలని ప్రయత్నించాలి.

మరింత విస్తరిస్తా..

నా పేరు కర్రా దివ్య. ఏలూరు సమీప వంగాయగూడెంలో ఉంటున్నా. ఇంట్లో ఖాళీ ఉండకుండా చిన్న వ్యాపారం చేస్తూ.. కుటుంబ పోషణలో పాలుపంచుకోవాలనుకున్నా. తదనుగుణంగా కిరాణా దుకాణం ప్రారంభించా. ఇంటి దగ్గరే ఉంటూ కష్టానికి తగిన ప్రతిఫలం పొందుతున్నా. నేను, నా భర్త కలిసి సంపాదించిన మొత్తంలో కొంత నగదును భవిష్యత్తు అవసరాలకు పొదుపు చేస్తున్నా. వ్యాపారాన్ని మరింత విస్తరించేందుకు ప్రయత్నిస్తున్నా.

సామాజిక బాధ్యతగా పన్నులు చెల్లించండి: కలెక్టర్

ఫోన్‌లో వివరాలు పరిశీలిస్తున్న వెట్రిసెల్వి

దెందులూరు, న్యూస్‌టుడే: ఇంటి పన్నుల చెల్లింపులను యజమానులు సామాజిక బాధ్యతగా గుర్తించాలని కలెక్టర్ వెట్రిసెల్వి సూచించారు. దెందులూరులో ఇంటి పన్నుల వసూళ్లను గురువారం ఆమె పరిశీలించారు. స్థానికులకు పన్ను చెల్లింపు ప్రాముఖ్యాన్ని వివరించారు. సచివాలయ సిబ్బంది ఆన్‌లైన్‌లో ఇంటి పన్ను కట్టించుకొని రసీదులు ప్రింట్ తీసి యజమానులకు అందజేయాలని ఆదేశించారు. కలెక్టర్ మాట్లాడుతూ.. అపరిష్కృత బకాయిలు వెంటనే చెల్లించాలన్నారు. ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక డ్రైవ్ కొనసాగించాలని స్పష్టం చేశారు. అధికారులు, సిబ్బంది ఎవరికి నిర్దేశించిన పన్నులు వసూలు చేయాలని ఆమె దిశానిర్దేశం చేశారు. ఉప తహసీల్దార్ ఎ.శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ఆశీర్వాదం, ఏవో లీలామాధురి, కార్యదర్శి గాయత్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు ఛైర్మన్ల సమావేశం

పెదపాడు, న్యూస్‌టుడే: స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో చిన్నపాటి సాగునీటి చెరువుల వినియోగదారుల సంఘాల ఛైర్మన్లు, సభ్యులతో శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం నిర్వహిస్తున్నట్లు తహసీల్దారు ఎ.కృష్ణజ్యోతి తెలిపారు. ఏపూరు, అప్పనవీడు, కలపర్రు, కొక్కిరపాడు, వేంపాడు, వట్లూరు గ్రామాల్లోని ఎనిమిది చిన్నపాటి సాగునీటి చెరువుల వినియోగదారుల సంఘాల ఛైర్మన్లు, సభ్యులు విధిగా హాజరు కావాలని ఆమె గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట: చింతమనేని

ఎల్‌వోసీ ఇస్తున్న ఎమ్మెల్యే ప్రభాకర్

దుగ్గిరాల(పెదవేగి), న్యూస్‌టుడే: పేదల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే ప్రభాకర్ అన్నారు. కవ్వగుంటకు చెందిన మర్రి నాగభూషణం హృద్రోగ సమస్యతో బాధపడుతున్నారు. ఆయనకు ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి రూ.2,74,000 ఎల్‌వోసీ వచ్చింది. దుగ్గిరాల విడిది కార్యాలయంలో గురువారం ఉదయం బాధిత కుటుంబ సభ్యుడికి ఎమ్మెల్యే ఎల్‌వోసీ అందజేశారు. అంతకుముందు నియోజకవర్గంలోని పలువురు చింతమనేనిని కలిసి.. తమ సమస్యలు పరిష్కరించాలని అర్జీలు అందజేశారు. సాయంత్రం లక్ష్మీపురం మార్కెట్ యార్డు కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఏఎంసీ ఛైర్మన్ గారపాటి రామసీత, సొసైటీ అధ్యక్షులు బొప్పన సుధ, తాతా సత్యనారాయణ, ఎంపీడీవో నాగేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జనసేన బలోపేతానికి కృషి: పత్సమట్ల

సభ్యత్వాన్ని చూపుతున్న ధర్మరాజు

ఉంగుటూరు, న్యూస్‌టుడే: జనసేన పార్టీ బలోపేతానికి నాయకులు, జన సైనికులు, వీర మహిళలు కృషి చేయాలని ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు పిలుపునిచ్చారు. స్థానిక విడిది కార్యాలయంలో పార్టీ సభ్యత్వ నమోదును గురువారం ఆయన ప్రారంభించారు. తొలుత పోర్టల్‌లో లాగిన్ అయి సభ్యత్వం తీసుకొని మాట్లాడారు. గతంలో రూ.500 ఉన్న ప్రీమియాన్ని ఈ ఏడాది రూ.400కు తగ్గించారన్నారు. జన సేనాని, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పార్టీకి రూ.2 కోట్లు విరాళం ఇచ్చారని గుర్తు చేశారు. ఉద్యమి సభ్యత్వ నమోదుకు విడిది కార్యాలయంలో ప్రత్యేక కేంద్రాలు ఏర్పాటు చేశామని ఆయన పేర్కొన్నారు. నాయకులు అయ్యప్ప, రఘు, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిరోధిద్దాం: ఎంపీ

గోడపత్రాలు ఆవిష్కరిస్తున్న మహేశ్ కుమార్ తదితరులు

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: బాల్య వివాహాలను నిరోధించేందుకు ప్రతి ఒక్కరూ తోడ్పాటునివ్వాలని ఎంపీ మహేశ్ కుమార్ సూచించారు. స్థానిక విడిది కార్యాలయంలో చైల్డ్ రైట్స్ అడ్వొకసీ ఫౌండేషన్ ఆధ్వర్యాన ఏర్పాటు చేసిన బాల్య వివాహ విముక్త రథాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఐసీడీఎస్ పీడీ శారదతో కలిసి గోడపత్రాలు ఆవిష్కరించారు. ఎంపీ మాట్లాడుతూ.. ఆడ పిల్లలకు పద్దెనిమిదేళ్లు నిండాక వివాహం చేయాలన్నారు. ఎక్కడైనా బాల్య వివాహాలు చేస్తుంటే వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.

ఆధ్యాత్మిక భావాలు పెంచుదాం: బడేటి

ఆశీర్వచనం పొందుతున్న చంటి

ఏలూరు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆధ్యాత్మిక భావాలు పెంచుకోవడం ద్వారా ప్రశాంతంగా జీవించవచ్చని ఎమ్మెల్యే బడేటి చంటి అన్నారు. చాటపర్రు రోడ్డు బాలాజీ నగర్‌లోని శ్రీదేవి భూదేవి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయ శంకుస్థాపనకు గురువారం ఆయన శంకుస్థాపన చేశారు. అంతకుముందు ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు, భాజపా జిల్లా అధ్యక్షుడు విక్రమ్ కిశోర్, ఏఎంసీ ఛైర్మన్ పార్థసారథి, జనసేన నాయకుడు నారా శేషుతో కలిసి ప్రత్యేక పూజలు చేశారు. చంటికి వేద పండితులు ఆశీర్వచనం చేశారు.

ప్రహరీ నిర్మించక.. భద్రత కల్పించక!

నిడమర్రు మండలం చిననిండ్రకొలను ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మించలేదు. పశువులు లోపలికి వచ్చి.. మొక్కలు తొక్కేస్తున్నాయి. కుక్కలు సైతం వస్తుండటంతో.. రోగులు, వారి సహాయకులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళ మందుబాబులు అడ్డాగా చేసుకొని మద్యం తాగుతున్నారు.

|- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం|

మట్టిపడి.. గాయపడి!

ఉంగుటూరు మండలంలోని ఆక్వా చెరువుల్లో పూడికతీత పేరిట యథేచ్ఛగా మట్టి తవ్వేస్తున్నారు. సామర్థ్యానికి మించి టిప్పర్లలో తరలిస్తున్నారు. మట్టి పెళ్లలు పడిపోతున్నా.. ఎవరూ పట్టించుకోవడం లేదు. ఇటీవల నారాయణపురంలో ద్విచక్ర వాహనదారు అదుపుతప్పి పడి గాయపడ్డారు.

|- న్యూస్‌టుడే, ఉంగుటూరు|

మురుగు.. రోడ్డుపైనే పరుగు

ఏలూరు నగరం ఒకటో పట్టణంలోని జిల్లెలమూడివారి వీధిలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. కాలువల్లో పూడిక పేరుకుపోవడంతో.. మురుగు ముందుకెళ్లడం లేదు. దారిపైనే వాడుక నీరు నిలిచిపోతుండటంతో.. దాన్ని తొక్కుకుంటూనే స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు.

|- న్యూస్‌టుడే, ఏలూరు గ్రామీణ|

వ్యర్థం తొలగక.. చింత తీరక

ఏలూరు కొత్త బస్టాండ్ సమీప నరసింహారావుపేటలో చెత్త కుప్పలు పేరుకుపోయాయి. వాటిని పారిశుద్ధ్య సిబ్బంది తొలగించకపోవడంతో దుర్వాసన వస్తోంది. వ్యర్థాలు డంపింగ్ యార్డును తలపిస్తుండటంతో.. ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు ముక్కులు మూసుకోవాల్సి వస్తోంది.

|- న్యూస్‌టుడే, ఏలూరు|

మలుపుంది.. సూచిక లేకుంది

పెదవేగి నుంచి రాట్నాలకుంట కెళ్లే ర.భ.శా. మార్గం మధ్యలోని సూర్యారావుపేట వద్ద మలుపులు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. రాత్రివేళ ద్విచక్ర వాహనదారులు మలుపు గుర్తించలేక ప్రమాదాల బారిన పడుతున్నారు. మలుపుల్లో సూచికలు ఏర్పాటు చేయిస్తామని ర.భ.శా. డీఈ శ్రీకర్ తెలిపారు.

|- న్యూస్‌టుడే, పెదవేగి (పెదపాడు)|

స్పష్టమైన ప్రణాళికతో పని చేద్దాం

నమోదు ప్రక్రియను వివరిస్తున్న అప్పలనాయుడు

ఏలూరు వన్‌టౌన్, న్యూస్‌టుడే: జనసేన నాయకులు, కార్యకర్తలు స్పష్టమైన ప్రణాళికతో పని చేసి.. సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేద్దామని పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఆర్టీసీ విజయవాడ ప్రాంతీయ ఛైర్మన్ రెడ్డి అప్పలనాయుడు పిలుపునిచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదును గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. పార్టీ బలోపేతం, కార్యకర్తల సంక్షేమానికి సభ్యత్వ నమోదు కీలకమన్నారు. ఇంటింటికీ వెళ్లి ఉద్యమి సభ్యత్వ నమోదుతో కలిగే లాభాలపై అవగాహన కల్పించాలని ఆయన కోరారు. కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ కావూరి వాణిశ్రీ, నగర గౌరవాధ్యక్షుడు నగిరెడ్డి కాశీ నరేశ్, నగరాధ్యక్షుడు పండు తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దు: ఏఎస్పీ

కరపత్రాలు ప్రదర్శిస్తున్న సూర్యచంద్రరావు తదితరులు

ఏలూరు విద్యా విభాగం, న్యూస్‌టుడే: యువత మాదకద్రవ్యాల జోలికెళ్లొద్దని ఏఎస్పీ ఎన్.సూర్యచంద్రరావు సూచించారు. శ్రీరామ్‌నగర్‌లోని శ్రీశ్రీ పాఠశాలలో ఈగల్, శక్తి బృందాల ఆధ్వర్యాన గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఏఎస్పీ మాట్లాడుతూ.. విద్యార్థులకు గంజాయి, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాలను వినియోగించినా, విక్రయించినా శిక్షార్హులని స్పష్టం చేశారు. ఎవరైనా మత్తు పదార్థాలు వినియోగిస్తున్నట్లు తెలిస్తే 1972 లేదా 112 నంబర్లకు ఫోను చేసి చెప్పాలని, వివరాలు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు. అనంతరం మాదకద్రవ్యాల నిరోధంపై ముద్రించిన గోడపత్రాలు విడుదల చేశారు. మూడో పట్టణ సీఐ వి.కోటేశ్వరరావు, శ్రీశ్రీ విద్యా సంస్థల ఛైర్మన్ ఎంబీఎస్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పల్లాలమ్మ ఊరేగింపు

రాచూరు(ఉంగుటూరు), న్యూస్‌టుడే: రాచూరు గ్రామ దేవత పల్లాలమ్మ ఆలయ వార్షికోత్సవం కొనసాగుతోంది. గురువారం 108 కలువ పువ్వులతో అమ్మవారికి అలంకరణ చేశారు. ఆలయావరణలో అష్టలక్ష్మి హోమం, మహా పూర్ణాహుతి శాస్త్రోక్తంగా చేపట్టారు. మహిళలు 108 ఘటాలతో నీళ్లు తీసుకొచ్చి ఆలయ శిఖరానికి అభిషేకం చేశారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు నేత్రపర్వంగా సాగింది. ఏర్పాట్లను ఆలయ నిర్వాహకుడు మంద శ్రీనివాసరెడ్డి పర్యవేక్షించారు.

కమనీయంగా కల్యాణం

ఏలూరు గ్రామీణ: చాటపర్రులోని శ్రీదేవి భూదేవి సమేత జనార్దనస్వామి ఆలయ వార్షికోత్సవం కనులపండువగా సాగుతోంది. గురువారం స్వామిని పెండ్లికుమారుడిగా, అమ్మవార్లను పెండికుమార్తెలుగా అలంకరించారు. ఆపై ఎదుర్కోలు ఉత్సవం నిర్వహించి.. మంగళ వాయిద్యాలు, వేద మంత్రోచ్చారణ, భక్తుల గోవింద నామస్మరణ నడుమ కల్యాణోత్సవం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో పరిణయాన్ని తిలకించి తరించారు.

ఏలూరు సినిమాలు

అంబిక డీలక్స్	కపుల్ ఫ్రెండ్లీ
అంబిక మినీ	హే బల్‌వంత్
సాయి బాలాజీ	విష్ణు విన్యాసం
బాలాజీ	అతడు
సత్యనారాయణ 1	సన్ ఆఫ్
సత్యనారాయణ 2	బూకి
సత్యనారాయణ 3	నవాబ్ కేఫ్
విజయలక్ష్మి వీమ్యాక్స్ 1	మన శంకర వరప్రసాద్ గారు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 2	ఉత్తిత్తి హీరోలు
విజయలక్ష్మి వీమ్యాక్స్ 3	సీతా పయనం
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 1	ఫంకీ
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 2	మన శంకర వరప్రసాద్ గారు
ఎస్‌వీసీ మల్టీప్లెక్స్ స్క్రీన్ 3	విష్ణు విన్యాసం

ఆయుధాగారం ఏర్పాటుకు అనుకూలం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆయుధాగారం ఏర్పాటుకు తాము అనుకూలమని కొయ్యలగూడెం మండలం బోడిగూడేనికి చెందిన పలువురు రైతులు తెలిపారు. శాంతినగర్‌లోని విడిది కార్యాలయంలో ఎంపీ మహేశ్ కుమార్‌ను గురువారం రాత్రి కలిశారు. జిరాయితీ భూములకు ప్రభుత్వం అందజేసే ప్యాకేజీని పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు.

చెత్తనిచ్చి.. సరకులు తీసుకొచ్చి..!

మండలానికొకటి కేటాయింపు

స్వచ్ఛ రథాన్ని ప్రారంభిస్తున్న చింతమనేని

పెదపాడు, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛతకు పెద్దపీట వేస్తోంది. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు అడుగులేస్తోంది. గ్రామీణులు చెత్తాచెదారం ఇష్టానుసారం పడేయకుండా చర్యలు తీసుకుంటోంది. ఇంట్లోని చెత్త, పనికిరాని వస్తువులు అందజేస్తే.. నిత్యావసర సరకులు అందజేసేలా స్వచ్ఛ రథాలను ప్రారంభించింది.

ఉన్నాయంతే.. దెందులూరు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో 2014-19 మధ్య అప్పటి తెదేపా ప్రభుత్వం సంపద కేంద్రాలు నిర్మించారు. వైకాపా అధికారంలోకి వచ్చాక.. వాటి నిర్వహణను విస్మరించింది. తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి సంపద కేంద్రాలకు తరలించడానికి పంపిణీ చేసిన ఈ-ఆటోలు, రిక్షాలు మరమ్మతులకు గురై మూలకు చేరాయి. ఇంటింటా చెత్త సేకరించే హరిత రాయబారులకు గత పాలకులు వేతనాలు ఇవ్వకపోవడంతో.. చాలా మంది మానేశారు. దాంతో ఎక్కడ చెత్త అక్కడే పేరుకుపోతోంది. తాజాగా కూటమి ప్రభుత్వం స్వచ్ఛాంధ్రకు ప్రాధాన్యమిస్తోంది. ప్రతి గ్రామాన్ని పరిశుభ్రంగా మార్చేందుకు స్వచ్ఛ రథాలు కేటాయించింది.

సిబ్బంది నియామకం.. స్వచ్ఛ రథాలొచ్చినప్పుడు చెత్త, ఇతర పనికిరాని వస్తువులు ఇవ్వడంపై ప్రజలకు అవగాహన కల్పించడానికి ప్రత్యేకంగా సిబ్బందిని నియమించారు. ప్రస్తుతం ప్రతి మండలానికొకటి స్వచ్ఛ రథం కేటాయించగా.. వాటిని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ప్రారంభించారు. దెందులూరు మండలానికి ఇది వరకే స్వచ్ఛ రథం ఇవ్వగా.. తాజాగా పెదపాడు, పెదవేగి, ఏలూరు గ్రామీణ మండలాలకు కేటాయించారు.

ఐఎఫ్‌టీయూ నాయకుల ప్రదర్శన

కొనసాగిన అంగన్‌వాడీల దీక్ష

ఏలూరు కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్థానిక కలెక్టరేట్ ఆవరణలో అంగన్‌వాడీల రిలే దీక్షలు గురువారం కొనసాగాయి. వారికి వైకాపా నాయకులు మద్దతు ప్రకటించారు. అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి జయప్రకాశ్ డిమాండ్ చేశారు.

ఏలూరు వన్‌టౌన్: అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకులకు మద్దతుగా ఐఎఫ్‌టీయూ నాయకులు నగరంలో ప్రదర్శన చేపట్టారు. సంఘ నగర కార్యదర్శి బి.సోమయ్య మాట్లాడుతూ.. అంగన్‌వాడీలకే ఆరేళ్లుగా రూపాయి కూడా పెంచకపోవడం దారుణమన్నారు. వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని కోరారు. నాయకులు వీరినాయుడు, వీరభద్రం, అప్పారావు, అన్నవరం, సాయి, బాలాజీ, రామయ్య పాల్గొన్నారు.

కార్యదర్శుల పాత్ర కీలకం

ఉంగుటూరు, భీమడోలు- న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకమని జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం సమన్వయకర్త ప్రసంగిరాజు అన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉద్యోగోన్నతి పొందిన గ్రేడ్-4, 5 పంచాయతీ కార్యదర్శులకు ఉంగుటూరు, భీమడోలు మండలం ఎంఎం పురంలో గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఆక్రమణల తొలగింపు, న్యాయస్థానం కేసుల్లో కౌంటర్ అఫిడవిట్ తయారీపై అవగాహన కల్పించారు. వివిధాంశాలపై శిక్షకులు జీడీ శ్రీనివాస్, సూర్యకుమార్ సూచనలిచ్చారు.

ఎం.ఎం.పురం మంచినీటి పథకం వద్ద సిబ్బంది

మహిళ ప్రాణాలు కాపాడిన కానిస్టేబుల్

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: రైలు కింద పడి ఆత్మహత్యకు యత్నించిన మహిళను ఓ కానిస్టేబుల్ కాపాడిన వైనమిది. ఏలూరులోని కమ్యూనికేషన్ కానిస్టేబుల్ డేవిడ్ గురువారం విధులు ముగించుకుని సొంతూరు వెళ్లడానికి పవరుపేట రైల్వేస్టేషన్‌లో వేచి ఉన్నాడు. అదే సమయంలో విశాఖపట్నం నుంచి హైదరాబాద్ వెళ్తున్న జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ప్లాట్‌ఫాం పైకి వస్తుండగా.. ఓ మహిళ అకస్మాత్తుగా రైలు ట్రాక్‌పైకి దూకింది. దీన్ని గమనించిన డేవిడ్ మహిళను చాకచక్యంగా పక్కకు లాగి కాపాడారు. కానిస్టేబుల్ సమయస్ఫూర్తిని రైల్వే అధికారులు, ప్రయాణికులు అభినందించారు. బాధితురాలికి కౌన్సెలింగ్ ఇచ్చి బంధువులకు అప్పగించారు.

దుకాణ యజమానిపై కేసు.. ఏలూరు గ్రామీణ: పవరుపేటలోని మహావీర్ ఎలక్ట్రికల్స్ దుకాణంపై డీఎస్పీ శ్రావణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి దాడులు చేశారు. హావెల్స్ కంపెనీ పేరిట నకిలీ ఎలక్ట్రికల్ వైరింగ్ కట్టలు గుర్తించి.. దుకాణ యజమాని కుమార్ జైన్‌ను అదుపులోకి తీసుకున్నారు. నకిలీ తీగలు ఎక్కణ్నుంచి తీసుకొచ్చారన్న అంశంపై విచారించారు. రెండో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వివాహిత అదృశ్యంపై.. పెదపాడు: మండలంలోని ఓ గ్రామానికి చెందిన వివాహిత(45) ఈ నెల 23న ఇంట్లో నుంచి బయటకెళ్లారు. తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు చుట్టుపక్కల గాలించారు. ఫలితం లేకపోవడంతో పోలీసులకు గురువారం ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఆర్.శ్రీను తెలిపారు.

మద్యం తాగి వాహనం నడిపిన.. పెదపాడు: పెదపాడు కూడలిలో పోలీసులు వాహన తనిఖీలు చేపట్టగా.. ఏలూరుకు చెందిన యువకుడు కోన తరుణ్ మద్యం తాగి ద్విచక్ర వాహనం నడుపుతూ పట్టుబడ్డాడు. అతడిని శ్వాస నిర్ధారణ పరీక్ష నిర్వహించగా.. మోతాదుకు మించి మద్యం తాగినట్లు గుర్తించారు. అతడిని గురువారం ఏలూరు రెండో తరగతి జ్యుడిషియల్ న్యాయమూర్తి కేవీఆర్ మహేశ్వరి ఎదుట హాజరుపరచగా రూ.10 వేలు జరిమానా విధించారు.

విస్తృతంగా పోలీసుల తనిఖీలు.. ఏలూరు గ్రామీణ: నగరంలోని పలు ప్రాంతాల్లో గురువారం పోలీసులు విస్తృతంగా వాహన తనిఖీలు చేపట్టారు. ఆటోలకు అమర్చిన భారీ సౌండ్ బాక్సులు, యాంప్లిఫైయర్, నిషిద్ధ ఎల్ఈడీ దీపాలు తొలగించారు. రహదారి నిబంధనలు పాటించకుంటే చర్యలు తప్పవని మూడో పట్టణ సీఐ కోటేశ్వరరావు హెచ్చరించారు. ఎస్సైలు రాంబాబు, అప్పారావు, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థికి నియామకపత్రం ఇస్తున్న నిర్మలాకుమారి

ఉద్యోగాలకు 21 మంది ఎంపిక

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీచింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉద్యోగ మేళా నిర్వహించారు. జీల్, డెక్కన్ కెమికల్స్, హెల్త్ కేర్, పేటీఎం తదితర కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనగా.. వివిధ పరీక్షల అనంతరం 21 మంది కొలువులు సాధించారు. వారికి ఆయా ప్రధానాచార్యురాలు పి.నిర్మలాకుమారి, ఆయా సంస్థల ప్రతినిధులు నియామక పత్రాలు అందజేశారు.

గుండుగొలను చేరిన రథయాత్ర

గుండుగొలను(భీమడోలు), న్యూస్‌టుడే: బాల్య వివాహ విముక్తి రథం ప్రచారోద్యమంలో భాగంగా చైల్డ్ రైట్స్ అడ్వొకసి ఫౌండేషన్(క్రాఫ్) చేపట్టిన రథయాత్ర గురువారం గుండుగొలను, పోలసానిపల్లికి చేరుకుంది. ఆయా గ్రామాల్లో బాల్య వివాహాలకు వ్యతిరేకంగా ప్రదర్శన, ప్రతిజ్ఞ చేపట్టారు.

ప్రత్యామ్నాయ ప్రాంతాన్ని పరిశీలిస్తాం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: స్థానిక చిరంజీవి బస్టాండ్ సమీపంలో ఏర్పాటు చేయదలచిన బార్, రెస్టారెంట్‌ను మరో ప్రాంతానికి తరలించేందుకు పరిశీలిస్తామని జిల్లా ఎక్సైజ్ అధికారి ఎ.ఆవులయ్య తెలిపారు. బార్ ఏర్పాటు ప్రాంతాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ప్రత్యామ్నాయ వాణిజ్య ప్రదేశంలో బార్ ఏర్పాటు చేసుకోవాలని లైసెన్స్‌దారుడికి సూచించామని, ఈ విషయమై స్థానికులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు.

నష్టం వివరాలు నివేదిస్తాం: డీఏవో

పెదవేగి(పెదపాడు), న్యూస్‌టుడే: అకాల వర్షంతో వాటిల్లిన పంటల నష్టం వివరాలను ఉన్నతాధికారులకు నివేదిస్తామని జిల్లా వ్యవసాయాధికారి హబీబ్‌బాషా అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, ఈదురుగాలులతో.. పెదవేగి మండలంలో దెబ్బతిన్న మొక్కజొన్న పంటను గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మండలంలోని ఎనిమిది రైతు సేవా కేంద్రాల పరిధిలో 140 ఎకరాల్లో మొక్కజొన్న నేలవాలిందని తెలిపారు. మొత్తం 85 మంది రైతులు నష్టపోయారని ఆయన పేర్కొన్నారు. ఏడీఏ అనిల్ కుమారి, మండల వ్యవసాయాధికారి సీహెచ్ శ్రీనివాసరావు, సిబ్బంది పాల్గొన్నారు.

పబ్లిక్ నోటీసు

మా క్లయింట్ సంజాయిషీ ప్రకారం అనగా శ్రీ వీరమాచనేని రంగారావు తండ్రి వెంకటేశ్వరరావు అను వారు తెలియచేయునది ఏమనగా రంగారావు గారి తండ్రి వీరమాచనేని వెంకటేశ్వరరావు గారు వారి భార్యతో కలిసి 7 గురు కలిసి బాపిరాజుగూడెం గ్రామములో ఆర్.ఎస్.నెం. 332/1లో 175 ఎకరములు 1968 సంవత్సరములో కొనుగోలు చేసియున్నారు. వాటికి రంగారావు గారి తండ్రి గారి సమయములో పాస్‌బుక్‌లు ఇచ్చియున్నారు. రంగారావు గారి తండ్రి గారు 2014 సంవత్సరములో పరమపదించినారు అలాగే వారి తల్లిగారు 2024 సంవత్సరములో పరమపదించినారు. ఆ తరువాత వీరమాచనేని రంగారావుకు ఆ 175 ఎకరములలో వారి వాటాలకు సంబంధించి వారి తండ్రి మరియు వారి తల్లి గారి వాటాలు వారి వీలునామాల ద్వారా నా క్లయింటుకు సంక్రమించినది. వారిరువురు కాని మరియు వారు చనిపోయిన తరువాత నా క్లయింటు కాని ఎవరికి ఎటువంటి జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఆ 175 ఎకరాలలో మా క్లయింటు వాటాలకు సంబంధించి లావాదేవీలు నిమిత్తం ఎవరికి GPA ఇచ్చియుండలేదు. కావున ఎవరైనా వీరమాచనేని రంగారావు గారి పేరు మీద ఏదైనా జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ ఆ 175 ఎకరములు తాలూకా ఇచ్చానని లావాదేవీలు జరుపుటకు వచ్చిన యెడల నమ్మవద్దని ఒక వేళ జరిపిన యెడల మాకు సంబంధము లేదని తెలియజేయటమైనది.

ఏలూరు, 26-02-2026 | సం/- డి.ప్రభాకర్, అడ్వకేట్, ఏలూరు

ది ఏలూరు కో-ఆపరేటివ్ హౌస్ మార్ట్‌గేజ్ సొసైటీ లిమిటెడ్ నెం. E.975, ఏలూరు

రామచంద్రరావు పేట, ఏలూరు, ఫోన్: 08812-231543

మహాజన సభ మీటింగు నోటీసు

ది ఏలూరు కో-ఆపరేటివ్ హౌస్ మార్ట్‌గేజ్ సొసైటీ లిమిటెడ్ నెం. E.975, ఏలూరు మహాజన సభ ది. 25-03-2026 బుధవారం మధ్యాహ్నం గం. 3-30 ని॥లకు సొసైటీ భవనం నందు ఈ దిగువ విషయములను చర్చించి పరిష్కరించుటకు జరుపబడును. గాన సంఘ సభ్యులందరినీ మహాజన సభకు విచ్చేయ కోరడమైనది.

చర్చనీయాంశములు

1. సభ్యత్వ నమోదును ఆమోదించుట.
2. సంఘ జమ ఖర్చుల సమీక్ష.
3. వాయిదా మీరిన అప్పులపై సమీక్ష.
4. సంఘము యొక్క అభివృద్ధిపై సమీక్ష
5. ప్రెసిడెంట్ గారిచే ప్రవేశపెట్టబడు ఇతర ముఖ్యాంశములు.

ఇల్లు తనఖాపై 40 లక్షల వరకు ఋణములు ఇవ్వబడును.

గురజాడ శ్రీకాంత్, FCA, FSC, FCMA, LLB, MBA, M.Com., I.S.A.,DIRM (ICA) ప్రెసిడెంట్ | టి.వి.సుబ్బారావు, M.Sc., P.G.D.C.R.S. కార్యదర్శి

ఏలూరు, ది. 26-02-2026

డిపాజిట్లపై 5 సం॥లకు 9%, 3సం॥లకు 8% వడ్డీ ఇవ్వబడును.

(c) eenadu

చింతలపూడి

• చింతలపూడి • పోలవరం

నేడు కనకదుర్గ ఆలయ వార్షికోత్సవం ప్రారంభం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: గవరవరంలోని విజయకనకదుర్గ అమ్మవారి ఆలయ 20వ వార్షికోత్సవం శుక్రవారం ప్రారంభం కానుంది. వచ్చే నెల 2వ తేదీ వరకు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2వ తేదీ ఉత్సవాల ముగింపు సందర్భంగా భక్తులకు అన్న ప్రసాద వితరణ ఉంటుందని చెప్పారు.

వేడుకగా సీతారామచంద్రస్వామి విగ్రహ ప్రతిష్ఠ

టి.నరసాపురం: న్యూస్‌టుడే: వీరభద్రవరంలో పునఃనిర్మించిన రామాలయంలో సీతారామ లక్ష్మణ ఆంజనేయ స్వామివార్ల విగ్రహాలు, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన గురువారం వేడుకగా నిర్వహించారు. ఆలయంలో స్వామి వార్లకు ప్రత్యేక పూజల అనంతరం తెదేపా రాష్ట్ర కార్యదర్శి శీలం వెంకటేశ్వరరావు సుజాత దంపతులు సీతారామచంద్రస్వామి వారి కల్యాణం వైభవంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించారు.

నేడు మదన గోపాలుడి కల్యాణోత్సవం

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కొయ్యలగూడెంలోని మదన గోపాలస్వామి ఆలయంలో రుక్మిణీ సమేత స్వామివారి కల్యాణోత్సవం శుక్రవారం ప్రారంభం కానుంది. వచ్చే నెల 4వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలగంశెట్టి లక్ష్మి తెలిపారు. నిత్యపూజల అనంతరం 27న సాయంత్రం కల్యాణ వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు.

1, 2 తేదీల్లో అమ్మవారి..

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: బయ్యనగూడెంలోని శ్రీచక్ర సహిత కనకదుర్గ ఆలయంలో వచ్చే నెల ఒకటి, రెండు తేదీల్లో అమ్మవారి కల్యాణోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆలయ 16వ వార్షికోత్సవంలో భాగంగా 1న గణపతి పూజ, 2న కనకదుర్గ మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం నిర్వహిస్తామని వివరించారు.

లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో పూజలు

పోలవరం, న్యూస్‌టుడే: గూటాల లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో తొలివార్షికోత్సవం పురస్కరించుకుని గురువారం నవకలశాభిషేకం నిర్వహించి స్వామికి విశేష అలంకరణ చేశారు. అనంతరం జరిగిన స్వామి కల్యాణంలో పెద్ద సంఖ్యలో భక్తులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు. సాయంత్రం కల్యాణమూర్తులను పల్లకిలో గ్రామంలో ఊరేగించారు.

పరిసరాల శుభ్రత అందరి బాధ్యత

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతగా చేపట్టాలని కొయ్యలగూడెం రోటరీక్లబ్ అధ్యక్షుడు సత్యనారాయణ అన్నారు. క్లబ్ కార్యక్రమాల్లో భాగంగా క్యాంప్ ఛైర్మన్ మంతెన సోమరాజు ఆధ్వర్యంలో ఏర్పాటైన అవగాహన కార్యక్రమంలో గురువారం ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు, పంచాయతీ అధికారులు ప్లకార్డులతో నినాదాలు చేస్తూ ప్రదర్శన నిర్వహించారు. కార్యక్రమంలో పంచాయతీ అభివృద్ధి అధికారిణి రుక్మిణి, రోటరీక్లబ్ సభ్యులు శర్మ, సూరిబాబు, చినబాబు, సత్తిరాజు పాల్గొన్నారు.

సాయిబాబాకు రుద్రాభిషేకం

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరంలోని సాయిబాబా ఆలయ 31వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, కలశస్థాపన, ఏకవారరుద్రాభిషేకం చేశారు. అనంతరం భక్తులతో సామూహిక సహస్ర విభూది అర్చన జరిపారు.

ద్వారకాతిరుమల పీహెచ్‌సీని సీహెచ్‌సీగా వర్గోన్నతి చేయాలి

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల చిన వేంకన్నను దర్శించుకునేందుకు రోజూ వేలాది మంది భక్తులు వస్తున్న నేపథ్యంలో అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంగా వర్గోన్నతి చేసి భక్తులు, స్థానిక ప్రజలకు అత్యవసర వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావాలని గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు గురువారం అసెంబ్లీ సమావేశంలో కోరారు. గోపాలపురం నియోజకవర్గం గుండా వెళ్లే జాతీయ రహదారి-16పై తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ప్రజలకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు సమీపంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను కమ్యూనిటీ హెల్త్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయాలని, హైవే సమీపంలో ట్రామా కేర్ సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు.

నిబంధనలు పాటించండి.. ప్రాణాలు కాపాడుకోండి!

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ రహదారి నిబంధనలు పాటించి తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవాలని ఎస్సై వి.క్రాంతికుమార్ సూచించారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో 'రహదారి భద్రత- తీసుకోవాల్సిన జాగ్రత్తలు'పై గురువారం జీలుగుమిల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలన్నారు. గురువులు, తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు.

'ఈనాడు' ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

మాట్లాడుతున్న ఎస్సై క్రాంతికుమార్

ద్విచక్ర వాహనాలు నడపాల్సి వస్తే విధిగా శిరస్త్రాణం ధరించాలని, వాహన పత్రాలు కలిగి ఉండాలని స్పష్టం చేశారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడంతో పాటు కేసులు నమోదు చేస్తామన్నారు. విద్యార్థులు రహదారి నిబంధనలపై తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. సదస్సులో ఎంఈవో శ్రీనివాసరావు, ఎంఈవో-2 ఎస్.బుచ్చయ్య, ప్రధానోపాధ్యాయిని పి.చంద్రావతి, ఉపాధ్యాయులు బి.వెంకటేశ్వరరావు, బి.వీర్రాజు పాల్గొన్నారు.

లైసెన్సు వచ్చాకే ద్విచక్ర వాహనం నడుపుతా.. రహదారి నిబంధనల గురించి ఇప్పటి వరకు నాకు ఎటువంటి అవగాహన లేదు. 18 ఏళ్లు నిండిన వారు డ్రైవింగ్ లైసెన్సు తీసుకోవాలని, విధిగా శిరస్త్రాణం ధరించాలని తెలియదు. అధికారులు సూచించిన ప్రకారం లైసెన్సు పొందిన తర్వాతే ద్విచక్రవాహనం నడుపుతా. **- సందీప్, పదో తరగతి విద్యార్థి**

అమ్మానాన్నలకు వివరిస్తా.. రహదారి ప్రమాదాలపై అధికారులు తెలిపిన అన్ని విషయాలను అమ్మానాన్నలకు వివరిస్తా. అంతేకాక రహదారి నిబంధనల గురించి చుట్టు పక్కల వారిలో చైతన్యం తెస్తా. ముఖ్యంగా జీబ్రా గుర్తులు ఉన్న చోటే కాలినడకన వెళ్లే వారు రోడ్డు దాటాలని నాతోటి విద్యార్థులకు, చిన్నారులకు తెలియపరుస్తా. **- నిఖిల్, తొమ్మిదో తరగతి విద్యార్థి**

10 AM to 1 PM
మేమున్నాం.. మీకు తోడుగా..
జంగారెడ్డిగూడెం: 80085 74478
కొయ్యలగూడెం: 80085 74947
చింతలపూడి: 76759 19086

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ? జంగారెడ్డిగూడెం జగ్జీవన్‌నగర్ 1, 2 రోడ్లలోని కాలువల్లో మురుగు పారడం లేదు. డ్రెయినేజీల్లో పూడిక తీయక ఇబ్బందులు పడుతున్నాం. **- ప్రసాద్**

✔ పరిశీలించి పూడిక తీయిస్తాం. **-కేవీ రమణ, కమిషనర్**

? జంగారెడ్డిగూడెం పట్టణంలోని చిదంబరం ఆసుపత్రి రోడ్డులో ప్రతిభ పాఠశాలకు వెళ్లే మలుపులో మంచినీటి పైపు లైను కోసం గొయ్యి తవ్వి 2 నెలలు కావస్తోంది. నేటికీ దానిని పూడ్చకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. **-సత్యనారాయణ, జంగారెడ్డిగూడెం**

✔ చర్యలు తీసుకుంటాం. **-కేవీ రమణ, కమిషనర్**

చట్టాలపై అవగాహన అవసరం

మాట్లాడుతున్న రత్నప్రసాద్

చింతలపూడి, న్యూస్‌టుడే: చట్టాలపై అవగాహన కలిగి ఉండటం ఎంతో అవసరమని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి రత్నప్రసాద్ అన్నారు. చింతలపూడి పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం, అల్లిపల్లి ఉన్నత పాఠశాలలో బాల్యవివాహాల నిర్మూలన, మహిళల రక్షణ చట్టాలపై విద్యార్థులకు ఆయన గురువారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్లలోపు అమ్మాయిలకు వివాహం చేయడం చట్టరీత్యా నేరం అన్నారు. ఎస్సై సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఈదురుగాలుల బీభత్సం

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట మండలంలో బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం పడింది. తడికలపూడి, రత్నగిరినగర్, గుంటుపల్లి, కళ్లచెరువు, సాగిపాడు గ్రామాల్లో మొక్కజొన్న పంట నేలవాలడంతో రైతులు నష్టపోయారు. కౌలు రైతులు ఎకరాకి రూ.40 వేలు కౌలు చెల్లించాలి. నాలుగు నెలల పంట కాలానికి రూ.40 నుంచి 50 వేల వరకు పెట్టుబడి పెట్టారు. గింజ గట్టిపడే దశలో నేలవాలటంతో కౌలు రైతులు ఎకరానికి దాదాపు రూ.లక్ష నష్టపోయామని వాపోతున్నారు.

పరిహారం అందించేందుకు చర్యలు

తెదేపా జిల్లా అధ్యక్షుడు బడేటి చంటి గురువారం తడికలపూడిలో నేలకొరిగిన మొక్కజొన్న చేను పరిశీలించారు. ఈ మేరకు పంట నష్టాల నివేదిక సిద్ధం చేయాలని చింతలపూడి వ్యవసాయశాఖ ఏడీని ఎమ్మెల్యే ఆదేశించారు. స్థానిక ఎమ్మెల్యే రోషన్‌కుమార్‌తో చర్చించి పరిహారం అందించేందుకు చర్యలు చేపడతామని రైతులకు భరోసా ఇచ్చారు. ★ వర్షం, ఈదురు గాలుల కారణంగా దెబ్బతిన్న మొక్కజొన్న పంట నష్టం వివరాలను నమోదు చేయిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి షేక్ హబీబ్ బాషా తెలిపారు. వ్యవసాయాధికారులతో కలిసి గురువారం మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించారు.

నేలవాలిన మొక్కజొన్న

చింతలపూడి, న్యూస్‌టుడే: లింగపాలెం మండలంలో బుధవారం రాత్రి ఈదురుగాలులు వీయడంతో మొక్కజొన్న తోటలు నేలవాలాయి. కలరాయగూడెం, అయ్యపరాజుగూడెం, భోగోలు గ్రామాల్లో మొక్కజొన్న తోట అక్కడక్కడా నేలవాలింది.

అయ్యపరాజుగూడెంలో..

ద్వారకాతిరుమల మండలానికి రూ.6.85 కోట్లు మంజూరు

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండల అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు కృషితో మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మరో రూ.6.85 కోట్లు నిధులు మంజూరయ్యాయి. జి.కొత్తపల్లి నుంచి రామసింగవరం వరకు బీటీ రోడ్డు అభివృద్ధికి రూ.4 కోట్లు, వెంకటకృష్ణాపురం నుంచి తిమ్మాపురం వరకు బీటీ రోడ్డు అభివృద్ధికి రూ.1.15 కోట్లు, సీహెచ్.పోతేపల్లి నుంచి సాయన్నపాలెం వరకు బీటీ రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు, మారంపల్లి నుంచి అయ్యవరం వరకు డబ్ల్యూబీఎం రోడ్డు అభివృద్ధికి రూ.50 లక్షలు, ఐఎస్ రాఘవాపురంలో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.50 లక్షలు, వేంపాడులో సీసీ రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షలు నిధులు మంజూరయ్యాయి.

అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపండి

వేలేరుపాడు(జీలుగుమిల్లి), న్యూస్‌టుడే: అసాంఘిక శక్తులపై ఉక్కుపాదం మోపాలని పోలవరం డీఎస్పీ వెంకటేశ్వరరావు సీఐలు, ఎస్సైలను ఆదేశించారు. ఈ మేరకు జీలుగుమిల్లి పోలీస్‌స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోలవరం సబ్ డివిజన్ పరిధిలో గల అన్ని మండలాల్లో జూదం, కోడి పందేలు నిర్వహించకుండా చర్యలు చేపట్టాలన్నారు. సైబర్ నేరాలు, రహదారి ప్రమాదాలపై ఎప్పటికప్పుడు ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో జీలుగుమిల్లి, కుక్కునూరు, పోలవరం సీఐలు బి.వెంకటేశ్వరరావు, ఎం.రమేశ్ బాబు, పి.బాలసురేశ్‌బాబు, ఎస్సైలు క్రాంతికుమార్, కె.రాజిరెడ్డి, జయబాబు, చంద్రశేఖర్, దుర్గామల్లేశ్వరరావు,పవన్‌కుమార్ పాల్గొన్నారు.

సేవాభావం అలవర్చుకోండి

రక్తదానం చేస్తున్న విద్యార్థులు

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: విద్యార్థి దశ నుంచే సేవాభావం అలవరుచుకోవాలని ప్రిన్సిపల్ ఎన్.ప్రసాద్‌బాబు సూచించారు. జంగారెడ్డిగూడెం పట్టణంలోని సీఎస్‌టీఎస్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రెడ్ రిబ్బన్ క్లబ్, రెడ్‌క్రాస్, కళాశాల ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రక్తదానం చేసేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. 24 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

రోజువారీ వేతనం రూ.600కు పెంచాలి

టి.నరసాపురం: న్యూస్‌టుడే: వీబీజీ రాంజీ పథకంలో పని చేసే శ్రామికులకు రోజువారి వేతనం రూ.600కు పెంచాలని సీపీఎం జిల్లా నాయకుడు గుడెల్లి వెంకట్రావు డిమాండు చేశారు. గురువారం బొర్రంపాలెంలో చెరువులో పనిచేస్తున్న శ్రామికుల సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి చట్టం 2005ను అమలు చేయాలని, ఏడాదికి 200 పని దినాలు కల్పించాలని కోరారు.

పల్లె పాలనలో ప్రగతి సారథులు

కొయ్యలగూడెం గ్రామీణ, పోలవరం, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంలో పల్లెపండుగ పేరుతో వీధులన్నీ సిమెంటు రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణంతో ప్రజల్లో కొత్త ఉత్సాహం వెల్లివిరుస్తోంది. అలాగే ఉన్నతమైన విద్యార్హతలు ఉండి సచివాలయ ఉద్యోగాల పేరుతో దిశానిర్దేశం లేని ఉద్యోగ బాధ్యతలతో నైరాశ్యంలో కొట్టుమిట్టాడుతున్న యువతను కూటమి ప్రభుత్వం ఉద్యోగోన్నతులతో ప్రోత్సహించింది. పంచాయతీ అభివృద్ధి అధికారులుగా గౌరవించింది. గ్రామాల నేపథ్యం నుంచి వచ్చిన యువ అధికారులంతా కొత్త బాధ్యతలతో గ్రామాభివృద్ధిలో మమేకం అవుతున్నారు.

ప్రజల స్పందనతో ఉత్సాహం

గ్రామంలో సమస్యలు పరిష్కారమైతే ప్రజల స్పందన తనకు ఉత్సాహాన్ని ఇస్తుందని సీహెచ్.చినరామారావు అన్నారు. గోపాలపురం మండల చిట్యాల స్వగ్రామం. తండ్రి రోజుకూలీ. అన్నదేవరపేటలో పని చేసి ఉద్యోగోన్నతి రావడంతో ప్రస్తుతం సీతంపేట పంచాయతీ అభివృద్ధి అధికారిగా పని చేస్తున్నారు.

గ్రామాభివృద్ధిలో మమేకం

స్థానిక యువకుల సహకారంతో గ్రామంలోని సమస్యలను గుర్తించడం అభివృద్ధికి దోహదమవుతోందని చెబుతున్న నరసన్నపాలెం పంచాయతీ అభివృద్ధి అధికారి నాగార్జున స్వగ్రామం జంగారెడ్డిగూడెం. తండ్రి వ్యవసాయం చేస్తుంటారు. గణపవరం మండలం వెలగపల్లిలో పని చేసి ఉద్యోగోన్నతి బదిలీపై నరసన్నపాలెంలో గ్రేడ్-4 అధికారిగా బాధ్యతలను స్వీకరించారు.

శుభ్రతకే ప్రాధాన్యం

గ్రామం శుభ్రతకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నానని చెబుతున్న వై.సురేష్ స్వగ్రామం నరసాపురం. గ్రేడ్-5 కార్యదర్శిగా అదే మండలం పసలదీవి పంచాయతీలో పని చేసి ఉద్యోగోన్నతిపై కొయ్యలగూడెం మండలం బోడిగూడెం పంచాయతీ అభివృద్ధి అధికారిగా చేస్తున్నారు. పంచాయతీలో సంపద కేంద్రాన్ని మోడల్ కేంద్రంగా తీర్చిదిద్దుతున్నారు.

ప్రతిభ పెట్టుబడిగా..

చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన ఆర్.వినయ్‌కుమార్‌ను తల్లి కష్టపడి పెంచారు. బాగా చదువుతుండటంతో ఒక ప్రైవేటు పాఠశాల యాజమాన్యం ప్రోత్సహించి చదివించింది. స్వగ్రామం నిడదవోలు. కంసాలిపాలెంలో ఉద్యోగబాధ్యతల అనంతరం ఉద్యోగోన్నతితో పోలవరం మండలం చేగొండపల్లి పంచాయతీ అభివృద్ధి అధికారిగా పని చేస్తున్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దుతూ.. జాతీయ స్థాయిలో రాణిస్తూ..

కబడ్డీలో మహిళా పీడీల స్ఫూర్తి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: వారందరిదీ వ్యవసాయ కుటుంబాల నేపథ్యం. చిన్నప్పటి నుంచి ఆటలంటే అమితమైన ఇష్టం. విద్యతో పాటు క్రీడల్లోనూ రాణించారు. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో కబడ్డీలో రాణించి ప్రభుత్వ పాఠశాలల్లో వ్యాయామోపాధ్యాయు(పీడీ)లుగా పనిచేస్తూ విద్యార్థులను కూడా క్రీడాకారులుగా తీర్చిదిద్దుతున్నారు. దీంతో పాటుగా పీడీలుగా వారు కూడా కబడ్డీ టోర్నమెంట్‌ల్లో పాల్గొంటూ విజయాలు సాధిస్తూ బహుమతులను అందుకుంటున్నారు. ఆ మహిళా పీడీల ప్రస్థానం గురించి వారి మాటల్లోనే..

జాతీయ స్థాయి పోటీలో తలపడుతూ..

20 పతకాలు సాధించా.. తొమ్మిదో తరగతి నుంచి కబడ్డీ పోటీల్లో జాతీయ, రాష్ట్ర స్థాయిలో ఇరవై సార్లు పాల్గొని విజయం సాధించి పతకాలు అందుకున్నా. తెల్లంవారిగూడెం గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో పీడీగా పనిచేస్తున్నా. నాలుగు సార్లు అఖిల భారత సివిల్ సర్వీసెస్ మహిళా కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొని విజయాలు సాధించా.

- తెల్లం సత్యవతి, పాత చీమలవారిగూడెం, జీలుగుమిల్లి మండలం

గురువుల ప్రోత్సాహంతో.. ప్రగడవరం జడ్పీ ఉన్నత పాఠశాలలో పీడీగా పనిచేస్తున్నా. 8వ తరగతి నుంచి కబడ్డీ పోటీల్లో పాల్గొని జాతీయ, రాష్ట్ర స్థాయిలో ప్రథమంగా నిలిచా. ఇంటర్ చదువుతూ అండర్-19 విభాగంలో అమృతసర్, దిల్లీలలో జాతీయ స్థాయి, ఆ తరువాత కేరళ, బిహార్, మధురైలో జాతీయ స్థాయి మహిళా కబడ్డీ పోటీల్లో ఉత్తమంగా నిలిచా. పీడీగా పని చేస్తూ అఖిల భారత సివిల్ సర్వీసెస్ మహిళా కబడ్డీ టోర్నమెంట్‌లో ఐదు సార్లు పాల్గొని ఉత్తమంగా నిలిచా.

- పోతర్లంక రాణి, చింతలపూడి

పది సార్లు జాతీయ స్థాయిలో.. 9వ తరగతి నుంచి కబడ్డీ పోటీల్లో దాదాపు ఇరవై సార్లు రాష్ట్ర, పదిసార్లు జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని ఉత్తమంగా నిలిచా. జీలుగుమిల్లి గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో పీడీగా పని చేస్తూ విద్యార్థులను క్రీడల్లో ఉత్తమంగా తీర్చిదిద్దుతున్నా. నేను అఖిల భారత సివిల్ సర్వీసెస్ మహిళా కబడ్డీ జాతీయ టోర్నమెంట్‌లో 2021 నుంచి హరియాణా, డెహ్రాడూన్, దిల్లీ (రెండుసార్లు), చండీగఢ్‌లో పాల్గొని ఉత్తమంగా నిలిచా.

- మడి గంగచెల్లమ్మ, కోయరాజమండ్రి పంచాయతీ మెట్టగూడెం, బుట్టాయగూడెం మండలం

మెరుగైన సేవలందించాలి

మాట్లాడుతున్న డీడీ రమేశ్‌బాబు

చింతలపూడి, న్యూస్‌టుడే: పశుసంవర్ధక శాఖ పరిధిలో ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, రాయితీల గురించి పాడి రైతులకు అవగాహన కల్పించాలని డిప్యూటీ డైరెక్టర్ రమేశ్ బాబు సూచించారు. లింగపాలెం మండలం ధర్మాజీగూడెం పశువైద్యశాలలో డివిజన్ స్థాయి పశువైద్యాధికారుల సమావేశం గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేశ్ బాబు మాట్లాడుతూ పశువులకు బీమా చేయించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పాడి రైతులకు మెరుగైన సేవలందించాలన్నారు. సమావేశంలో ఏడీలు నరసింహారావు, లింగయ్య, వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈకి అదనపు బాధ్యతలు

పోలవరం, న్యూస్‌టుడే: పోలవరం మండలంలో ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈగా పనిచేస్తున్న గంగరాజుకు బుట్టాయగూడెం మండలం అదనపు బాధ్యతలు అప్పగించినట్లు ఇన్‌ఛార్జి ఎంపీడీవో శ్రీనివాసబాబు తెలిపారు. ప్రస్తుతం ఆయన రెండు మండలాల పరిధిలో పనులు పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

రోడ్డు అభివృద్ధి పనులు ప్రారంభం

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లిలో స్థానిక అంబేడ్కర్ విగ్రహం నుంచి రామసింగవర ప్రధాన రహదారి వరకు రూ.40 లక్షలతో రోడ్డు అభివృద్ధి పనులు గురువారం ప్రారంభించారు. సొసైటీ అధ్యక్షుడు రేగంటి రాంబాబు, సర్పంచి కస్సే శ్రీహరిరావు తదితరులు పాల్గొన్నారు.

నగర పంచాయతీలో సచివాలయాల విలీనం

చింతలపూడి పట్టణం, న్యూస్‌టుడే: నగర పంచాయతీ పరిధిలో ఉన్న ఐదు సచివాలయాలను నగర పంచాయతీలో విలీనం చేసినట్లు కమిషనర్ రాంబాబు గురువారం తెలిపారు. ఇప్పటి వరకు సచివాలయాల విలీనం జరగకపోవడంతో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేయలేకపోయామన్నారు.

నిత్యావసరాల సక్రమ పంపిణీకి చర్యలు

మాట్లాడుతున్న విలియమ్స్

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: జిల్లాలో రేషన్ దుకాణాల ద్వారా నిత్యావసరాలను సక్రమంగా పంపిణీ చేసేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి ఈబీ విలియమ్స్ తెలిపారు. బుట్టాయగూడెం తహసీల్దారు కార్యాలయంలో గురువారం ఆయన మండలంలోని రేషన్ దుకాణాల డీలర్లు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నెలా తొమ్మిది వేల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని పంపిణీ చేస్తున్నామన్నారు. ప్రతి కార్డుదారునికి కచ్చితంగా నిత్యావసరాలు అందేలా చూస్తున్నామన్నారు. 65 ఏళ్లు పైబడిన వృద్ధులు 73 వేల మంది ఉండగా. . ప్రతి నెలా ముందుగానే వారందరి ఇళ్లకు డీలర్లు స్వయంగా వెళ్లి నిత్యావసరాలు పంపిణీ చేసేలా చూస్తున్నామన్నారు. ఏఎస్‌వో ప్రతాప్‌రెడ్డి, సీఎస్ ఆర్ఐ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

జడ్పీటీసీ సభ్యులకు జీతాల విడుదలపై హర్షం

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, పంచాయితీరాజ్‌శాఖ మంత్రి పవన్‌కల్యాణ్ పంచాయతీ రాజ్ శాఖలో సమూలమైన మార్పులు తీసుకువచ్చారని జడ్పీటీసీ సభ్యుల జిల్లా ఛాంబర్ అధ్యక్షుడు పోల్నాటి బాబ్జీ అన్నారు. జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం గ్రామంలోని ఆయన స్వగృహంలో గురువారం మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులకు మూడు నెలల జీతాలను విడుదల చేయడంపై ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో తాడేపల్లిగూడెం, అత్తిలి జడ్పీటీసీ సభ్యులు ముత్యాల ఆంజనేయులు, అడ్డాల జానకి తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక సాయం అందజేత

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: ద్వారకాతిరుమల మండలం జి.కొత్తపల్లికి చెందిన రేపూరి మణియ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. స్థానిక సొసైటీ ఛైర్మన్ రేగంటి రాంబాబు గురువారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి 100 కేజీల బియ్యం, నిత్యావసర సరకులు, కొంత ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచి కస్సే శ్రీహరిరావు, తెదేపా నాయకులు పున్నపు దుర్గారావు, చొక్కా మల్లయ్య, తాళ్లూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

స్వయం ఉపాధి యూనిట్ల అభివృద్ధికి ప్రోత్సాహం

మాట్లాడుతున్న ఏపీఎం పద్మావతి

బుట్టాయగూడెం, న్యూస్‌టుడే: గ్రామాల్లో డ్వాక్రా సంఘాల మహిళలు నిర్వహిస్తున్న స్వయం ఉపాధి యూనిట్ల అభివృద్ధికి మరింత ప్రోత్సాహం అందిస్తున్నట్లు వెలుగు ఏపీఎం పద్మావతి తెలిపారు. మండలంలోని డ్వాక్రా సంఘాల్లోని ఈసీ సభ్యులకు మూడు రోజులుగా బుట్టాయగూడెం మండల సమాఖ్య భవనంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమం గురువారం ముగిసింది. పలువురు మండల సమాఖ్య ప్రతినిధులు, సీసీలు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో లాకర్ పెట్టె చోరీ

కామవరపుకోట, న్యూస్‌టుడే: కామవరపుకోట తపాలా శాఖ కార్యాలయంలోని లాకర్ బాక్సును బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు చోరీ చేశారు. గురువారం ఉదయం కార్యాలయం తెరవడానికి వచ్చిన సిబ్బంది తలుపులకు వేసిన తాళాలు లేకపోవడాన్ని గుర్తించి పోలీసు అధికారులకు సమాచారం ఇచ్చారు. జంగారెడ్డిగూడెం సీఐ సుభాశ్, తడికలపూడి ఎస్సై చెన్నారావు, క్లూస్ టీం సంఘటన స్థలానికి చేరుకున్నారు. తపాలా కార్యాలయంలోని లాకర్ బాక్స్‌ను ఆగంతకులు అపహరించినట్లు గుర్తించారు. ఆ ఇనుప పెట్టెలో కొత్తగా ఖాతాలు తెరవడానికి వినియోగించే పుస్తకాలు మాత్రమే ఉన్నాయని.. నగదు లేదని తపాలా ఉద్యోగులు తెలిపారు. పక్కనే ఉన్న ఎత్తిపోతల పథకం కార్యాలయం తలుపులకున్న తాళాలను దొంగలు తొలగించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ కార్యాలయంలో ఎటువంటి వస్తువులు చోరీకి గురవ్వలేదని ఛైర్మన్ కంఠమనేని సత్యనారాయణ పోలీసులకు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

కోడి పందేల శిబిరంపై దాడి

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: దిప్పకాయలపాడు సమీపంలో నిర్వహిస్తున్న కోడిపందేల శిబిరంపై పోలీసులు గురువారం చేసిన దాడుల్లో ఆరుగురిని అరెస్టు చేసి వారి నుంచి మూడు కోడి పుంజులు, ఏడు ద్విచక్ర వాహనాలు, రూ.3750 నగదు స్వాధీనం చేసుకున్నట్లు కొయ్యలగూడెం ఎస్సై వి.చంద్రశేఖర్ తెలిపారు.

నిరుపయోగంగా చేతిపంపు

జంగారెడ్డిగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: జంగారెడ్డిగూడెం మండలం జొన్నవారిగూడెం ఫౌండేషన్ ప్లస్ పాఠశాల సమీపంలో ఉన్న మంచినీటి చేతి పంపు నిరుపయోగంగా మారింది. చాలా కాలం పాటు కాలనీ వాసుల దాహార్తి తీర్చిన చేతిపంపు కొంత కాలం కిందట మరమ్మతులకు గురైంది. 'తల్లాడ-దేవరపల్లి' జాతీయ రహదారి అంచునే ఈ పంపు ఉండటంతో అటుగా రాకపోకలు సాగించేవారి తాగునీటి అవసరాలు తీర్చేదని స్థానికులు చెబుతున్నారు. 'పరిశీలించి వినియోగంలోనికి తీసుకువస్తాం' అని కార్యదర్శి ఎం.సునీల్ తెలిపారు.

పీఆర్‌సీ ఏర్పాటు చేయండి

జంగారెడ్డిగూడెం పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం ముందుకు రావాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బి.రెడ్డిదొర కోరారు. విద్యారంగ, ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం జంగారెడ్డిగూడెం తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2023 జూలై నుంచి 12వ పీఆర్‌సీ అమలు కావాల్సి ఉండగా నేటికి పీఆర్‌సీ ఏర్పాటు చేయకపోవడం శోచనీయమన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యు.వి.నరసింహరాజు, ఐవీ.రత్నం, పి.జగదీశ్, కె.సతీశ్, కె.సుబ్బారావు, వరకుమార్, కె.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఆయుధాగారానికి అనుకూలం

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఆయుధాగారం ఏర్పాటుకు తాము అనుకూలమని కొయ్యలగూడెం మండలం బోడిగూడేనికి చెందిన పలువురు రైతులు తెలిపారు. శాంతినగర్‌లోని విడిది కార్యాలయంలో ఎంపీ మహేశ్ కుమార్‌ను గురువారం రాత్రి కలిశారు. జిరాయితీ భూములకు ప్రభుత్వం అందజేసే ప్యాకేజీని పెంచాలని వారు విజ్ఞప్తి చేశారు.

(c) eenadu

నూజివీడు
• నూజివీడు • కైకలూరు

కల్యాణానికి వేళాయె..
నేటి నుంచి వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక వేడుకలు

ముదినేపల్లి, న్యూస్‌టుడే: గురజలోని ప్రాచీనమైన రుక్మిణీ సత్యభామ సమేత వేణుగోపాల స్వామి ఆలయ వార్షిక కల్యాణ వేడుకలు శుక్రవారం నుంచి మొదలు కానున్నాయి. ఆలయ అర్చకులు శ్రీమాన్ ఆర్ తేజోరాం, పరాశరం శ్రీరంగనాథాచార్యులు యాజ్ఞికత్వంలో ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలకు ఏర్పాట్లు చేస్తున్నారు. 27న పెండ్లి కుమారుడిని చేయడం, 28న సింహ వాహనంపై ఊరేగింపు, 1న జగజ్యోతి, కల్యాణ మహోత్సవం, 3న నిత్యహోమం చక్రత్తాళ్వార్ ఊరేగింపు, 4న పవళింపు సేవ, వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సేంద్రియ ఉత్పత్తులకు విశేష ఆదరణ

చాట్రాయి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన పెంచి సాగు మరింత పెంచేలా చూడాలని డీపీఎం బి.వెంకటేశ్ తెలిపారు. చిత్తపూరులో గురువారం రైతులకు అవగాహన కల్పించారు. ఆయన మాట్లాడుతూ రసాయన ఎరువులు, క్రిమి సంహారక మందుల వినియోగం లేకుండా సాగు చేస్తే రైతులకు పెట్టుబడులు ఆదా చేయవచ్చని, వినియోగదారులకు నాణ్యమైన పంట ఉత్పత్తులను అందించవచ్చని తెలిపారు. పట్టణ ప్రాంతాల్లో ప్రకృతి వ్యవసాయం, సేంద్రియ ఎరువులతో సాగు చేసే ఉత్పత్తులకు ఆదరణ ఉందన్నారు. గృహ పరిసరాల్లో సైతం సహజసిద్ధమైన కూరగాయల సాగు చేయవచ్చని వెంకటేశ్ తెలిపారు. మండల సమన్వయకర్త వి.కాంతమ్మ, రైతులు పాల్గొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

ముసునూరు, న్యూస్‌టుడే: ముసునూరు మండలం అక్కిరెడ్డిగూడెం సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల రద్దీ నెలకొంది. అర్చకుడు దీపక్ పాండ్యే స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించి అభిషేకాలు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. సుప్రభాత సేవ, హారతి, సామూహిక వ్రతాలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబాను దర్శించుకున్నారు. ఆలయ ఛైర్మన్, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.

సీతమ్మకు సారె సమర్పణ

చాట్రాయి, న్యూస్‌టుడే: చనుబండలోని కోదండ రామాలయంలో సీతమ్మకు గురువారం మహిళలు గాజులు, సారె అందించారు. తొలుత వీటిని గ్రామంలో ఊరేగింపుగా తీసుకువచ్చి ఆలయంలో పూజా కార్యక్రమాలను నిర్వహించి అనంతరం అమ్మ వారికి అందించారు.

జగన్మాతకు.. **కలిదిండి, న్యూస్‌టుడే :** మూలలంకలోని పెద్దింట్లమ్మ ఆలయంలో 57వ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు పెద్ద సంఖ్యలో జగన్మాతను దర్శించుకున్నారు. ఆలయం వద్ద నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి.

ప్రకృతి ఒడి.. ఆనంద సవ్వడి

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే

పట్టణాల్లో వేగవంతమైన అభివృద్ధి మధ్య పచ్చదనం తగ్గిపోతున్న తరుణంలో నూజివీడు మండలంలోని బత్తులవారిగూడెంలో అటవీశాఖ ఏర్పాటు చేసిన నగర వనం ప్రజలకు పచ్చని తివాచీలా మారింది. చెట్లు, వాకింగ్ ట్రాక్‌లు, విశ్రాంతి మండపాలు, పక్షుల కిలకిలారావాలతో ఈ వనం అందరినీ ఆకర్షిస్తోంది. ప్రజల మనసుకు ఆహ్లాదాన్ని పంచుతోంది.

జీవ వైవిధ్య పాఠశాల.. జీవ వైవిధ్య ప్రకృతి పాఠశాలగా వినుతికెక్కుతోంది. వివిధ రకాల ఔషధ మొక్కలు, వృక్షాలు, పక్షులు ఇవన్నీ విద్యార్థులకు ప్రత్యక్షంగా అవగాహన కల్పిస్తున్నాయి. పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు విద్యా పర్యటనలకు ఉపయోగపడుతోంది. సాయంత్రం సమయాల్లో ఆహ్లాదంగా గడపాలనుకునే వారు పచ్చని ప్రకృతిని ఆస్వాదించవచ్చు.

నగర వనంలో ఆట పాటల్లో విద్యార్థులు

బత్తులవారిగూడెంలో ఆడుకుంటున్న చిన్నారులు

ఆహ్లాదం.. ఆదరణ... ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం నడక, యోగా, వ్యాయామం చేసే వారికి నగర వనం అనుకూల వాతావరణం అందిస్తోంది. కుటుంబాలు, వృద్ధులు, పిల్లలు సేదతీరే ప్రాంతంగా మారుతోంది.

ఆదాయ వనరుగా .. పర్యాటక ఆకర్షణగా నగర వనం మరింత అభివృద్ధి చెందితే స్థానికులకు ఉపాధి అవకాశాలు, చిన్న వ్యాపారాలకు ప్రోత్సాహం, ప్రవేశ రుసుం ద్వారా ఆదాయం రావడంతో ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుంది. 12 జూన్ 2024న దీనిని ప్రారంభించారు. ఇప్పటికి రూ.15,77,020 ఆదాయం లభించింది.

పరిశుభ్రతకు ప్రాధాన్యం.. అయిదుగురు పని వారు ఉన్నారు. పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలకు ఆహ్లాదకరంగా ఉండేలా చూస్తున్నాం. నగరవనంలో ఎంట్రీ ఫీజు ద్వారా వచ్చే మొత్తంతోనే అభివృద్ధి పనులు చేయాల్సి ఉంది. వారాంతాల్లో ప్రజల సందర్శన అధికంగా ఉంది. పాఠశాలలు, కళాశాలల యజమాన్యాలు విద్యార్థులను ఇక్కడకు తీసుకు వస్తే ప్రకృతి పాఠాలు బోధించవచ్చు. దీనిని వినియోగించుకోవాలని కోరుతున్నాం - **సత్యనారాయణ, రేంజర్, నూజివీడు**

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM

నూజివీడు	:80085 74698	ఆగిరిపల్లి:	9121229090
ముసునూరు	:93983 81268	చాట్రాయి:	8008574700
కైకలూరు	:73060 88555	మండవల్లి:	8106099008
కలిదిండి	:90594 84862	ముదినేపల్లి:	8008574693

కైకలూరు, న్యూస్‌టుడే: మండలంలోని వరహాపట్నం నుంచి రాచపట్నం వెళ్లే మార్గంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద కొన్ని రోజులుగా పంచాయతీ వీధి దీపాలు వెలగడం లేదు. దీనిపై స్థానికుడు పరశురాముడు 'ఈనాడు' 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా సమస్యను పంచాయతీ కార్యదర్శి శ్రీ విద్య దృష్టికి తీసుకొచ్చారు. స్పందించిన ఆమె కొత్త దీపాలు ఏర్పాటు చేయించారు.

దీపాలు వెలిగాయి.. కలిదిండి, న్యూస్‌టుడే: సానారుద్రవరం పంచాయతీ పరిధిలోని మరియ రుద్రవరం ప్రధాన మార్గంలో వీధి దీపాలు వెలగక రాత్రి వేళల్లో ఇబ్బందిగా ఉంటుందని గ్రామస్థుడొకరు 'ఈనాడు' మేమున్నాం.. మీకు తోడు'గా ద్వారా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 23న ప్రచురితమైన ఈ సమస్యపై సర్పంచి నున్న రాజేశ్వరమ్మ స్పందించారు. గ్రామంలో పని చేయని 120 దీపాలు తొలగించి, వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు.

పెద్దింట్లమ్మకు గాజుల అలంకరణ

కైకలూరు, న్యూస్‌టుడే: కొల్లేటికోట పెద్దింట్లమ్మ అమ్మవారి జాతర మహోత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారికి గాజుల అలంకరణ నిర్వహించారు. 8వ రోజు పూజా కార్యక్రమాల నేపథ్యంలో అష్టోత్తర పూజ, కుంకుమార్చన, పాత్రసాధన, పంచ హారతులు, ధూపసేవ తదితర పూజలు వైభవంగా జరిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారికి మొక్కులు చెల్లించి దర్శించుకున్నారు. పశ్చిమగోదావరి జిల్లా కొప్పర్రు గ్రామస్థులు కనుమూరి రంగరాజు, దంపతులు అమ్మవారికి వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, భక్తులకు ఉచిత ప్రసాద వితరణ చేశారు. బంటుమిల్లి, కొరుకొల్లు గ్రామాలకు చెందిన భక్త బృందం ఆధ్వర్యంలో మురళీ కోలాటం, భజన కాలక్షేపం నిర్వహించారు. దేవస్థాన ఛైర్మన్ జల్లూరి వెంకన్నబాబు, ఈవో కె.శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

ఆపదలో అండగా ముఖ్యమంత్రి సహాయనిధి : మంత్రి

బాధిత కుటుంబ సభ్యుడికి ఎల్‌వోసీ అందిస్తున్న పార్థసారథి

ముసునూరు, న్యూస్‌టుడే: నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో ముఖ్యమంత్రి సహాయ నిధి అండగా నిలుస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ముసునూరు మండలం కొర్లగుంట గ్రామానికి చెందిన యాదాల మానస కవల పిల్లలకు జన్మనివ్వగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. వారి వైద్య ఖర్చుల నిమిత్తం మంత్రి గురువారం రూ.8 లక్షల ఎల్‌వోసీని బాధిత కుటుంబ సభ్యుడికి అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పేద, మధ్య తరగతి ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తోందన్నారు. గద్దె రఘు, పొట్లూరి మహేంద్ర వర్మ, యాదాల శివ, పాశం నాగబాబు పాల్గొన్నారు.

నేడు ఆగిరిపల్లి మండలంలో పర్యటన.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** ఆగిరిపల్లి మండలంలో శుక్రవారం మంత్రి కొలుసు పార్థసారథి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. సాయంత్రం నాలుగు గంటలకు మల్లిబోయినపల్లి-కొత్తఈదర వరకు నిర్మించిన బీటీ రహదారి ప్రారంభోత్సవం, కొత్త ఈదరలో సీసీ, బీటీ రహదారులకు శంకుస్థాపన, కొత్త ఈదరలో హెల్త్ అండ్ వెల్‌నెస్ సెంటర్‌కు శంకుస్థాపన, కొత్త ఈదర- రావిచర్ల రహదారికి పనులకు శంకుస్థాపన అనంతరం ఆగిరిపల్లి మండలంలోని 28 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తారని నూజివీడు నియోజకవర్గ తెదేపా కార్యాలయం, మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తెలిపారు.

ఆగిరిపల్లి ఎంపీడీవో బదిలీ

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో (2018 నాటి నోటిఫికేషన్) ఉద్యోగాలకు ఎంపికైన వారిని బదిలీ చేయాలన్న కోర్టు ఉత్తర్వుల మేరకు.. ఆగిరిపల్లి ఎంపీడీవో బి.భార్గవిని కృష్ణా జిల్లా జడ్పీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని సీఈవో కన్నమ నాయుడు ఉత్తర్వులు ఇచ్చారు. ఎంపీడీవో కార్యాలయ పరిపాలనాధికారి అబ్దుల్ సలాం ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు స్వీకరించారు.

ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

ముసునూరు, న్యూస్‌టుడే: ఉపాధ్యాయులు విధులు నిర్వహించే కాలం విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని ఎంఈవో-1 దేవ వరప్రసాద్ అన్నారు. గురువారం ముసునూరు మండలం ఎంఈవో-1గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దేవ వరప్రసాద్‌ను యూటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు కలిసి ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి సన్మానించారు.

నిధుల మంజూరు సరే.. పనులు మొదలుపెట్టేది ఎప్పుడు?
ఇరుకు దారిలో అవస్థల ప్రయాణం

అడవినెక్కలం-వెల్వడం సింగిల్ లైన్ రోడ్డు

అడవినెక్కలం(ఆగిరిపల్లి), న్యూస్‌టుడే: అడవినెక్కలం - వెల్వడం ఒక వరుస రహదారిని రెండు వరుసలుగా అభివృద్ధి చేయాలని ఈదర, కోటపాడు, కొత్త ఈదర, రావిచర్ల గొల్లగూడెం, మైలవరం, తదితర ప్రాంతాల ప్రజలు దశాబ్దకాలంగా కోరుతున్నారు. పలుమార్లు 'ఈనాడు'లో కథనాలు ప్రచురితమయ్యాయి. దాంతో ఈదర-విజయవాడ రహదారిలో అడవి నెక్కలం పెద్ద ఆంజనేయ స్వామి గుడి నుంచి కోటపాడు వద్ద రోడ్డులో చిన్న ఆంజనేయస్వామి ఆలయం మీదుగా వెల్వడం వరకు రహదారి అభివృద్ధికి రూ.3 కోట్లు మంజూరై మూడు నెలలు గడుస్తున్నా పనులు ప్రారంభించక పోవటంతో ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. త్వరలో రహదారి పనులు ప్రారంభించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని ఆర్‌అండ్‌బీ డీఈ సీహెచ్ బాబూరావు తెలిపారు.

ప్రమాదపుటంచున వసతి గృహ విద్యార్థులు



నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: పట్టణంలోని అజరయ్యపేటలో సాంఘిక సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ప్రమాదపుటంచున ఆటలాడుతున్నారు. వసతి గృహం పిట్టగోడ పైన కూర్చుని ఆటలాడుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. సాంఘిక సంక్షేమ శాఖ ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులకు కౌన్సెలింగ్ ఇచ్చి చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

ఉద్యమి సభ్యత్వంతో కార్యకర్తలకు భరోసా: జయమంగళ

కైకలూరు, న్యూస్‌టుడే: జనసేన ఉద్యమి సభ్యత్వం పార్టీలో సముచిత స్థానం కల్పించేందుకు తోడ్పడటంతో పాటు కార్యకర్తలకు భరోసా కల్పిస్తుందని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. ఆయన స్థానిక పార్టీ కార్యాలయంలో గురువారం జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. సభ్యత్వ నమోదుతో కార్యకర్తలకు రూ. 5 లక్షల ప్రమాదబీమా అందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఇందులో జనసేన రాష్ట్ర కార్యదర్శి బట్టు లీలాకనకదుర్గ, మండలాధ్యక్షుడు నాగమల్లేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు. ● కైకలూరు గాంధీబొమ్మ కూడలిలోని జనసేన కార్యాలయంలో

సభ్యత్వం నమోదు చేసుకుంటున్న ఎమ్మెల్సీ వెంకటరమణ

పార్టీ నాయకులు కొల్లి వరప్రసాద్, నల్లగోపుల చలపతి, వీరంకి వెంకయ్య ఆధ్వర్యంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించి గోడ పత్రికలు ఆవిష్కరించారు. నాలుగు మండలాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ముదినేపల్లి, న్యూస్‌టుడే: భవిష్యత్తు తరాల బాగోగుల కోసం జనసేన సభ్యత్వం అందరూ తీసుకోవాలని ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ అన్నారు. సింగరాయపాలెం సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయంలో గురువారం నిర్వహించిన తణుకుల రవితేజ, సుధాబత్తుల చాందిని నిశ్చితార్థ కార్యక్రమంలో ఆయన పాల్గొని వారికి పార్టీ సభ్యత్వాలు అందించి ఆశీర్వదించారు. నాయకులు మోటేపల్లి హనుమ, వేల్పూరి నానాజీ తదితరులు పాల్గొన్నారు.

తెలుగు.. నిత్య జీవితానికి ఎంతో అవసరం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: విద్య, వైద్యం, వ్యాపారం, ప్రభుత్వ సేవలు వంటి అనేక రంగాల్లో డీప్ లెర్నింగ్ న్యూరల్ నెట్‌వర్క్, సాంకేతికతలను వినియోగించి సమాధానాలు నిర్మించడం, విస్తరించడం జరుగుతుందని గ్లోరెక్ట్ లాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రహమతుల్లా తెలిపారు. గురువారం నూజివీడు ట్రిపుల్ ఐటీలో తెలుగు శాఖ ఆధ్వర్యంలో లార్జ్ లాంగ్వేజ్ మోడల్స్ అనే అంశంపై జాతీయ కార్యశాల జరిగింది. ఆయన మాట్లాడుతూ లార్జ్ లాంగ్వేజ్ మోడల్.. భాషలోని నమూనాలను గుర్తించి సహజమైన వాక్యాలను రూపొందించే విధానమన్నారు. ప్రశ్నలకు సమాధానాలు ఇవ్వడం, వ్యాసాలు రాయడం, అనువాదం చేయడం, సారాంశం తయారు చేయడం వంటి పనులకు ఉపయోగపడుతుందన్నారు. ఐఐఐటీ హైదరాబాద్ ప్రొఫెసర్ చిరంజీవి ఆన్‌లైన్‌లో స్పీచ్ టు టెక్స్ట్, మెషిన్ ట్రాన్స్‌లేషన్ అనే అంశాలపై మాట్లాడారు. ట్రిపుల్‌ఐటీ డైరెక్టర్ ఆచార్య సండ్ర అమరేంద్రకుమార్ తెలుగు భాష నిత్య జీవితానికి ఎంతో అవసరమని ప్రస్తుత కాలంలో తెలుగు భాష నిర్లక్ష్యానికి గురవడం బాధాకరమన్నారు. అనంతరం గ్లోరెక్ట్ ల్యాబ్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ రహమతుల్లాను తెలుగు శాఖ ఆధ్వర్యంలో సత్కరించారు. ఏవో లక్ష్మణరావు, కన్వీనర్ గణపతి దేవి, రమ్య, శ్రీహరి, సీతాపతి, విజయబాబు తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు.

జాతీయ స్థాయి ఇండియా స్కిల్స్ పోటీలకు ఎంపిక

పతకం అందుకున్న శ్రీనివాస్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: జాతీయ స్థాయి ఇండియా స్కిల్స్ పోటీలకు ఆగిరిపల్లి ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపల్ డా.సి. నాగభాస్కర్ తెలిపారు. ఇటీవల హైదరాబాద్‌లో నిర్వహించిన ఇండియా స్కిల్స్ సౌత్ రీజియన్స్ పోటీల్లో ఎన్ఆర్ఐ ఇంజినీరింగ్ కళాశాలలో నాలుగో సంవత్సరం డేటా సైన్సు విద్యార్థి జి.శ్రీనివాస్ సాఫ్ట్‌వేర్ టెస్టింగ్ నైపుణ్యంలో ప్రతిభ చాటి రెండో స్థానం కైవసం చేసుకున్నారని, వెండి పతకంతో పాటు రూ.50 వేల నగదు బహుమతి గెలుచుకుని జాతీయ స్థాయిలో ఇండియా స్కిల్స్ పోటీలకు ఎంపికయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఛైర్మన్ డా.రావి వెంకట్రావు, ప్రిన్సిపల్ డా.సి.నాగభాస్కర్, సీఈవో తేజసాయి తదితరులు అభినందించారు.

ప్రభుత్వ ఉద్యోగం.. సాధనతో సాధ్యం
పోటీ పరీక్షలకు యువత సన్నద్ధం

నూజివీడు, న్యూస్‌టుడే

నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్న లక్ష్యంతో కూటమి ప్రభుత్వం వచ్చే ఉగాదికి డీఎస్సీ, జాబ్ క్యాలెండర్ విడుదల చేసేందుకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో నిరుద్యోగులు పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు. కొందరు ఇళ్ల వద్ద, మరికొందరు శిక్షణ కేంద్రాలకు వెళ్తూ సాధన చేస్తున్నారు.

గ్రూప్స్‌నకు సిద్ధమవుతున్నా.. మాది ఆగిరిపల్లి. పీజీ పూర్తి చేశా. గ్రూప్స్‌లో ఉద్యోగ సాధనే లక్ష్యంగా సన్నద్ధమవుతున్నా. ప్రతి రోజూ 8 గంటలు చదువుతున్నా. కచ్చితంగా సాధిస్తాననే నమ్మకం ఉంది. **-కె.తిరుపతి వెంకయ్య**

పోలీస్ అవుతా.. మాది పోతవరప్పాడు. పోలీస్ అవ్వాలన్న లక్ష్యంతో సాధన చేస్తున్నా. గతంలో ఎస్ఎస్‌సీ, ఆర్ఆర్‌బీ, కోర్టు ఉద్యోగాల పరీక్షలు రాసిన అనుభవం ఉంది. ఈ సారి ఎలాగైనా పోలీస్ కొలువు సాధించాలన్న పట్టుదలతో చదువుతున్నా. **- వై.బేబి**

నిరుద్యోగుల్లో చిగురించిన ఆశలు.. ఈ ఏడాది డీఎస్సీ నిర్వహిస్తామని మంత్రి నారా లోకేశ్ ప్రకటన చేయడం నిరుద్యోగుల్లో ఆశలు చిగురించాయి. గతేడాది డీఎస్సీ అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వచ్చే డీఎస్సీలో సత్తా చాటేలా సన్నద్ధమవుతున్నా. **- ఎం.వెంకట నరసయ్య**

ప్రైవేటు ఉపాధ్యాయినిగా పని చేస్తూనే.. బీఎస్సీ, బీఈడీ పూర్తి చేశా. ఐదేళ్ల నుంచి డీఎస్సీ కోసం సన్నద్ధమవుతున్నా. ప్రస్తుతం ప్రైవేటు ఉపాధ్యాయినిగా పని చేస్తూనే పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్నా. **- ఎం.అనురాధ**

డీఎస్సీలో సత్తా చాటుతా.. మాది పిన్నమరెడ్డిపల్లి. బీఈడీ, పీజీ పూర్తి చేశా. డీఎస్సీ కొలువు సాధించాలన్నదే లక్ష్యం. ఆ దిశగా సాధన చేస్తున్నా. గతంలో ప్రైవేటు పాఠశాలలో ఉపాధ్యాయుడిగా పనిచేశా. **- వై.భవానీ శంకర్**

నాగభూషణం మృతి తీరని లోటు
మంత్రి నారా లోకేశ్ ట్వీట్

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీఎన్ఎస్ఎఫ్ ఉమ్మడి కృష్ణా జిల్లా మాజీ అధ్యక్షుడు నూతలపాటి నాగభూషణం మృతి తెదేపాకు తీరని లోటని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ 'ఎక్స్' వేదికగా స్పందించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆగిరిపల్లికి చెందిన నూతలపాటి నాగభూషణం(39) గుండె పోటుతో గురువారం మృతి చెందారు. ఆయన తెదేపాలో చేసిన సేవలను పలువురు నేతలు కొనియాడారు. మండల తెదేపా నాయకులు నక్కనబోయిన వేణు, మడుపల్లి గోపాల్, కొల్లిపర సాంబశివరావు, నలజాల హరిబాబు, విక్టర్‌బాబు, పి.నరసయ్య తదితరులు నివాళులు అర్పించారు.

రహదారుల నిర్మాణంతో అభివృద్ధి వేగవంతం

ముసునూరు: పనులు ప్రారంభిస్తున్న రఘుబాబు

ముసునూరు, న్యూస్‌టుడే: రహదారుల నిర్మాణంతో అభివృద్ధి వేగవంతమవుతోందని తెదేపా మండల అధ్యక్షుడు గద్దె రఘుబాబు అన్నారు. గురువారం ముసునూరు మండలం చింతలవల్లి పంచాయతీ గోగులంపాడులో రూ.40 లక్షలతో చేపట్టిన సీసీ రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘుబాబు మాట్లాడుతూ.. ప్రతి గ్రామంలో రహదారి అభివృద్ధి పనులు చేపట్టి ప్రజలకు సౌకర్యవంతమైన రాకపోకలు కల్పించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. సీసీ రోడ్ల నిర్మాణంతో వర్షాకాలంలో ఎదురయ్యే సమస్యలు తొలగిపోవడంతో పాటు పాదచారులు, వాహనదారులకు ప్రయాణం సౌలభ్యం మరింత మెరుగుపడుతుందన్నారు. కాటేపల్లి నాని, పాలడుగు చిన్ని, మందపాటి సురేశ్ పాల్గొన్నారు.

రూ.30 లక్షలతో .. **చాట్రాయి, న్యూస్‌టుడే:** అంతర్గత రహదారుల అభివృద్ధి పనులను రూ.30 లక్షలతో చేపట్టినట్లు తెదేపా న్యాయ విభాగ జిల్లా కార్యదర్శి అత్తులూరి శ్రీనివాసరావు తెలిపారు. చిన్నంపేటలో ఆరు అంతర్గత రహదారులను సిమెంటు రోడ్లుగా మార్చే పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఏఈ రఘు, ఇంజినీరింగ్ సహాయకురాలు దివ్య పాల్గొన్నారు.

ఆగిరిపల్లి, న్యూస్‌టుడే: గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వ పని చేస్తోందని మండల తెదేపా అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తెలిపారు. ఆగిరిపల్లి మండలం పిన్నమరెడ్డిపల్లిలో రూ.5 లక్షల నిధులతో మురుగు కాలువల నిర్మాణం పనులను గురువారం ప్రారంభించారు. ప్రతి గ్రామంలో పండగ వాతావరణంలో సీసీ రహదారులు, కాలువలు నిర్మిస్తూ ఆదర్శ పల్లెలే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచి జాలా భూషణం, నాయకులు కె.సాంబశివరావు, వై.భవానీ శంకర్, గిరిధర్, జి.చంటి, బాలయ్య, ఆర్.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

బడిలో భాషోత్సవం

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండల స్థాయిలో భాషోత్సవం నూజివీడులోని ఎస్ఆర్ఆర్ పాఠశాలలో గురువారం నిర్వహించారు. తెలుగులో పద్య పఠనం, కథారచన, వక్తృత్వం, లఘు నాటికలు, హిందీలో పఠనం, కథ చెప్పడం, వక్తృత్వం, ఆంగ్లంలో రోల్ ప్లే, వక్తృత్వం, కథా వివరణ, సంస్కృతంలో శ్లోక పఠనం, ఉర్దూలో చదవడంలో పోటీలను నిర్వహించారు. తెలుగులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల విజేతలకు బహుమతులు అందించారు. ఎంఈవో-2 ఎస్.జమలయ్య, పాఠశాల ఉపాధ్యాయులు ఈ కార్యక్రమం పర్యవేక్షించారు.

మండవల్లి, న్యూస్‌టుడే: ఇతర భాషల్లో పట్టు సాధిస్తూనే మాతృభాషను గౌరవించుకోవాలని ప్రధానోపాధ్యాయుడు జి.శ్రీనివాస్ విద్యార్థులకు సూచించారు. మండవల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం విద్యాశాఖ ఆధ్వర్యంలో భాషా ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని తొమ్మిది పాఠశాలల విద్యార్థులకు వక్తృత్వ పోటీలు నిర్వహించారు. మాతృభాష ప్రాముఖ్యం, పరిరక్షణకు పాటించాల్సిన విధానాలను తెలియజేస్తూ విద్యార్థులు చేసిన ప్రసంగాలు ఆకట్టుకున్నాయి. ఇందులో చింతపాడు జడ్పీ పాఠశాల విద్యార్థిని ఘంటసాల జయశ్రీ ప్రథమస్థానంలో నిలిచింది. తరువాత స్థానంలో నిలిచి విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు.

లారీ బోల్తాపడి డ్రైవర్‌కు గాయాలు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: అతివేగంగా వస్తున్న ద్విచక్ర వాహనదారుడు లారీకి అడ్డంగా వచ్చాడు. దీంతో డ్రైవర్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో లోడుతో వెళ్తున్న లారీ బోల్తా పడింది. గురువారం నూజివీడు వైపు నుంచి హనుమాన్ జంక్షన్ వైపు వెళ్తున్న లారీ గొల్లపల్లి గ్రామం వచ్చేసరికి ద్విచక్ర వాహనదారుడు అడ్డుగా వచ్చాడు. అతడిని రక్షించే యత్నంలో డ్రైవర్ బ్రేక్ వేశాడు. అంతే రహదారి పక్కకు ఒరిగి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో డ్రైవర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. ఎటువంటి ఫిర్యాదు లేకపోవడంతో పోలీసులు కేసు నమోదు చేయలేదు.

పరారీలో ఉన్న వ్యక్తి అరెస్టు

నూజివీడు రూరల్, న్యూస్‌టుడే: మండలంలోని మీర్జాపురానికి చెందిన వెంకన్నబాబును బుధవారం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోక్సో కేసులో నిందితుడైన సదరు వ్యక్తి కోర్టు వాయిదాలకు వెళ్లకుండా పరారీలో ఉన్నాడు. మచిలీపట్నం ప్రత్యేక కోర్టు నాన్‌బెయిల్‌బుల్ వారెంట్ జారీ చేసింది. ఈ మేరకు నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్ నిమిత్తం కోర్టులో హాజరు పర్చినట్లు ఎస్.ఐ. లక్ష్మణబాబు తెలిపారు.

విద్యతోనే బంగారు భవిష్యత్తు.. **మండవల్లి, న్యూస్‌టుడే:** విద్యతోనే బంగారు భవిష్యత్తు ఉందని బడి ఈడు పిల్లలు పాఠశాల విద్యకు దూరమైతే చెడు నడత వైపు మళ్లే అవకాశం ఉందని మండవల్లి జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ అన్నారు. పాఠశాలలో చదువుతున్న అయ్యవారి రుద్రవరం గ్రామానికి చెందిన ఓ విద్యార్థి పాఠశాలకు సక్రమంగా రావడం లేదు. ఉపాధ్యాయులతో కలిసి గురువారం విద్యార్థి ఇంటికి వెళ్లి అతని తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఇందులో ఉపాధ్యాయుడు పిచ్చోడు మాస్టారు, సీఆర్పీ సుబ్రమణ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం.. **ఆగిరిపల్లి, న్యూస్‌టుడే:** విజయవాడ శంకర నేత్ర చికిత్సాలయం వారిచే ఆగిరిపల్లి పంచాయతీ కార్యాలయం వద్ద శని, ఆదివారాల్లో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు గ్రామ సర్పంచి చవటపల్లి లక్ష్మి తెలిపారు. ఈ శిబిరంలో వైద్యులు నాదెళ్ల విష్ణువర్ధన్, నాదెళ్ల స్వాతి రోగులను పరీక్షించి ఉచితంగా మందులు ఇస్తారని, అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు నిర్వహిస్తారని తెలిపారు.

అవి ఇవి అన్నీ

కొనసాగుతున్న అక్రమ నిర్మాణం.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** అధికారుల ఉదాసీన వైఖరి. ప్రజాప్రతినిధుల ప్రోత్సాహం కారణంగా ఆక్రమణదారులు చెలరేగిపోతున్నారు. పలుసార్లు కలెక్టరు నుంచి సబ్ కలెక్టరు వరకు, డీపీవో నుంచి ఎంపీడీవో వరకు ఫిర్యాదు చేసినా ఒక్కరూ అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోలేక పోయారు. ఈ పరిస్థితి మండలంలోని గొల్లపల్లిలో కనిపిస్తోంది. గ్రామ మాజీ సర్పంచి భాజపా నాయకుడు గోగినేని అప్పారావు ఈ ఆక్రమణను అడ్డుకోండంటూ అధికారులతో లేఖల యుద్ధం చేస్తున్నారు. అయినప్పటికీ అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. తక్షణమే స్పందించి బాధ్యులపై చర్యలు చేపట్టాలని ఆయన కోరుతున్నారు.



నిర్మాణానికి అనువుగా సిద్ధం చేసిన ప్రదేశం

బాధితుడి కుటుంబానికి బాసట.. **ముదినేపల్లి, న్యూస్‌టుడే:** రైలులో నుంచి జారిపడి మంచంలో చికిత్స పొందుతున్న గురజకు చెందిన గొంతుపులి వంశీ కుటుంబాన్ని గురువారం భాజపా నాయకులు పరామర్శించారు. ఆ పార్టీ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ ఆధ్వర్యంలో నెలకు సరిపడా నిత్యావసర సరకులు, బియ్యం కట్ట అందించారు. ప్రభుత్వం నుంచి పింఛన్ అందేలా అధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మొవ్వా ఫణీంద్ర, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

వృద్ధుడికి పోలీసుల చేయూత.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** పట్టణంలోని రామాయమ్మారావుపేటలో బస్‌స్టాప్‌లో పడి ఉన్న ఒక వృద్ధుడికి పోలీసులు గురువారం చేయూత అందించారు. సీఐ సత్య శ్రీనివాస్, ఎస్ఐ నాగేశ్వరరావు ఇతర సిబ్బంది ఆ వృద్ధుడిని అంబులెన్స్‌లో ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.

పారిశుద్ధ్య కార్మికులు జాగ్రత్తలు పాటించాలి.. **నూజివీడు రూరల్, న్యూస్‌టుడే:** పారిశుద్ధ్య కార్మికులు కనీస జాగ్రత్తలు పాటించాలని జిల్లా కోఆర్డినేటర్ జి.సీతారామంజనేయరాజు తెలిపారు. గురువారం స్త్రీ శక్తి భవన్‌లో పారిశుద్ధ్య కార్మికులకు పరిశుభ్రత, ఆత్మరక్షణపై మూడు రోజుల శిక్షణ కార్యక్రమం జరిగింది.

P.V.KRISHNA RAO MEMORIAL
KUMAR SENIOR SECONDARY SCHOOL
Affiliated to CBSE - 130617
KOTHURU(V), Nuzvid - Vijayawada road, NUZVID.
Cell / Watsapp : 9848336228, 9059917333, 8522031368
We are Building an Exceptional Teaching team...

Position	Classes	Subjects
PRT	1st to Vth	English, Maths, Hindi, EVS, Social Studies
TGT	VI th to Xth	English, Maths, Science, Social, Hindi & Computer Science
PGT	XI th	Physics, Chemistry & Maths & Computer Science
Others : PET's, Co-Teachers, Music, Art, Dance, Front Desk and Pre Primmary Staff		

Why Join in Kumar ?
- Reputed Institute for the past 25 years with good academic record.
- Academic freedom with collaborative culture.
- Continuous professional development.
- Well-structured curriculum and modern infrastructure.
- No Admission Targets & Marketing.
- Competitive Remuneration as per experience and skills.

Attend DEMO Classes, Interview on March 1st, 8th, 15th, 22nd, 29th at School Campus between 9.00 a.m to 5.oo p.m with certificates.
Send your Resume through WATSAPP or MAIL : pvkrmkumarcbse@gmail.com

ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., No. H. 948
ప్రధాన కార్యాలయం : మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్స్ : 0866-2433379, 2436365
మహాజనసభ మీటింగు నోటీసు
('ఎ' తరగతి సభ్యులకు మాత్రమే)
ది గాంధీ కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. No. H. 948 మ్యూజియం రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ వారి మహాజనసభ సమావేశము ది.**15-03-2026, ఆదివారము, ఉదయం గం॥ 10-30 ని॥లకు అమ్మ కళ్యాణమండపము, మొగల్‌రాజపురం, విజయవాడ-10** నందు ఈ దిగువ ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు 'ఎ' తరగతి సభ్యత్వం గల సభ్యులందరు మహాజన సభలో పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.
చర్చనీయాంశములు :
1) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను, వాపసు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట.
2) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన ఋణములను ఆమోదించుట.
3) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.
4) 2026-27 ఆర్థిక సం॥నకు బ్యాంకు ఆడిట్ చేయుటకు ఆడిటర్స్‌ను నియమించుట మరియు వారి ఫీజులను నిర్ణయించుట.
5) RBI నిబంధనల మేరకు డివిడెండ్ సమీకరణ నిధి (Dividend equalization Fund) నుండి రిజర్వు నిధి (Reserve Fund) కి బదిలీ చేసిన మొత్తాన్ని ఆమోదించుట.
6) ఖాతాదారుల నుండి వసూలు చేసే వార్షిక సేవా రుసుమును ఆమోదించుట.
7) ఛైర్మన్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు.
విజయవాడ, తేది: 25-02-2026
ఎమ్.బి. పద్మిని, సి.ఇ.ఓ — వేమూరి వెంకట్రావు (చిన్ని), ఛైర్మన్
గమనిక : 1) ఎజెండాలోని అంశములపై వివరణ మెటీరియల్ ది.08-03-2026 నుండి బ్యాంకు బ్రాంచీల నందు అందుబాటులో ఉంచబడును.
2) సభ్యులు బ్యాంకు జారీచేసిన గుర్తింపు కార్డులతో హాజరు కావలసినదిగా కోరడమైనది.

(c) eenadu

ఈనాడు
కాకినాడ
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026

'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

విజేతలతో ఏఎస్పీ చెంచురెడ్డి, శ్రీగౌతమి పాఠశాల డైరెక్టర్ రవికుమార్, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, న్యాయ నిర్ణేతలు

మెరిసిన ఆలోచనలు.. విరిసిన ఆవిష్కరణలు

- సమస్యలకు ఆధునిక సాంకేతికతతో పరిష్కారం చూపిన విద్యార్థులు
- 'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన

ఈనాడు, రాజమహేంద్రవరం, కాకినాడ, న్యూస్‌టుడే, టి.నగర్, ఏవీఏ రోడ్డు, బొమ్మూరు: సేద్యం నుంచి అంతరిక్షం దాకా.. కల్తీ కట్టడి నుంచి నాణ్యమైన ఉత్పత్తుల వరకు.. సంప్రదాయ విధానాల నుంచి ఏఐ ఆలోచనల వరకు తీర్చిదిద్దన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. 'ఈనాడు, శ్రీగౌతమి విద్యాసంస్థలు' సంయుక్తంగా రాజమహేంద్రవరంలోని పోలీసు కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. 105 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఎవరు ఏం చెప్పినా పిల్లలు నమ్మేయకుండా నిజాలను శోధించాలన్నారు.

కోడిగుడ్ల పెంకులతో ఔషధం ప్రదర్శనకు ద్వితీయ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు కె.అభినవ్, కె.అఖిలేశ్ (చెందుర్తి జడ్పీ హెచ్‌ఎస్ పాఠశాల, గొల్లప్రోలు)

ఫైర్ సేఫ్టీ బస్ ప్రదర్శనతో తృతీయ స్థానంలో నిలిచిన వి.మేఘన, ఎస్.ప్రశాంతి (శ్రీరామ పబ్లిక్ స్కూల్, సమనస, అమలాపురం)

★ డీఈవో వాసుదేవరావు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ పరిశీలించారు. అదనపు ఎస్పీ చెంచురెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు అద్భుతాలు చేశారన్నారు. తొలి మూడు స్థానాలతో పాటు నాలుగు ప్రాజెక్టులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా సుసత్యరేఖ, ఆనంద్, బాలకృష్ణ, కృష్ణసాయి వ్యవహరించారు. కార్యక్రమంలో 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

SRI GOWTHAMI SCHOOL
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

ప్రోత్సాహక బహుమతులు

పొలాల్లో కీటక నాశిని

- విద్యార్థులు: ఎం.రణవీర్, పి.హర్ష (తొమ్మిదో తరగతి)
- ■ పాఠశాల: జడ్పీహెచ్‌ఎస్, తొండవరం, అంబాజీపేట
- ▲ ప్రయోజనం: పొలాల్లో కీటకాలను నాశనం చేసేందుకు పురుగు మందుల వినియోగంతో పంటలు సహజత్వం కోల్పోతాయి. ఆ ఉత్పత్తులు తింటే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో సోలార్ ఇంసెక్ట్ ట్రాప్ విధానాన్ని ఆవిష్కరించారు. పొలాల్లో సోలార్ ద్వారా యూవీ లైటింగ్ ఏర్పాటు చేస్తారు. ఆ వెలుగుకు పురుగులు, కీటకాలు ఆకర్షితమై చనిపోతాయి. తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకోవచ్చు.

రోడ్డు పక్కన కొబ్బరి చెట్ల నుంచి రక్షణ

- యు.జష్మిత (9వ తరగతి), కె.దీపిక (8వ తరగతి)
- ■ వివేకానంద ఇంగ్లీషు మీడియం స్కూల్, మలికిపురం

▲ పొలాలు, రోడ్డు పక్కన కొబ్బరి చెట్లు ఉంటాయి. ఆ బొండాలు పడి ప్రాణాలు కోల్పోవడం, గాయపడిన ఘటనలూ ఉన్నాయి. దీనికి పరిష్కారంగా నూతన విధానాన్ని కనుగొన్నారు. ఇందులో కొబ్బరి చెట్లకు ప్రత్యేక నెట్ అమరుస్తారు. దింపు కోసం చెట్టు ఎక్కే అవసరం లేకుండా, నేరుగా దించుకునే అవకాశం ఉంది. దీంతో ప్రమాదాలకు అడ్డకట్ట పడటంతో పాటు దింపు కూడా సులభమే.

చేలల్లో రైతులకు ఫ్రెండ్లీ షూస్

- జి.లిఖిత, జి.ప్రశాంతి (9వ తరగతి)
- ■ జడ్పీ హెచ్‌ఎస్, గోపాలపురం

▲ రైతులు పొలాల్లోకి వెళ్లే క్రమంలో పలు ప్రమాదాలు ఎదుర్కొంటారు. ముఖ్యంగా తెగిపడిన విద్యుత్తు తీగలు కాళ్లకు తగిలి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం. ఈ క్రమంలో సెన్సార్‌తో కూడిన బూట్లు ఆవిష్కరించారు. వీటిని ధరిస్తే తెగిపడిన తీగలు కొద్ది దూరంలో ఉండగానే సెన్సార్ ద్వారా బూట్లకు ఉన్న లైట్లు వెలుగుతాయి. పైగా రాత్రిపూట పాము కాట్ల నుంచి తప్పించుకోవచ్చు. లిథియం బ్యాటరీతో ఈ సెన్సార్ పనిచేస్తుంది. తక్కువ ఖర్చుతో రైతుల ప్రాణాలు కాపాడుకోవచ్చు.

ఆటోమేటిక్ రిట్రాక్టబుల్ క్లాత్ డ్రయ్యర్

- వి.శ్రీహరి సంజయ్, ఆర్.రంజిత్ (9వ తరగతి)
- ■ శ్రీప్రకాష్ విద్యానికేతన్, దివాన్‌చెరువు, రాజమహేంద్రవరం
- ▲ ఉతికిన దుస్తులు ఎండలో ఆరవేసిన క్రమంలో వర్షం వస్తే ఆటోమేటిక్‌గా దుస్తులు తడవకుండా లోపలకు వెళ్లిపోయే విధానాన్ని ఆవిష్కరించారు. వర్షం చుక్కలు మేడపైన పడితే చాలు సెన్సార్ ద్వారా యంత్రం సహాయంతో లోపలకు దుస్తులు వెళ్లిపోతాయి. ఈ విధానం భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుంది.

★ ఎస్పీ డి.నరసింహకిశోర్ ప్రాజెక్టులను పరిశీలిస్తూ వాటి పనితీరుపై విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు.

ప్రాజెక్టులు ఆసక్తిగా తిలకిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

★ శ్రీగౌతమీ విద్యాసంస్థల డైరెక్టర్ సుంకర రవి కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పత్రిక, పుస్తక పఠనం పెరగాలన్నారు. సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టిన తర్వాత ఏఐ(కృత్రిమ మేధ) వైపు వెళ్లాలే తప్ప పూర్తిగా దానిపై ఆధారపడితే ఆలోచన శక్తి తగ్గుతుందన్నారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసే అవకాశం ఉందన్నారు.

ప్రదర్శనను తిలకించడానికి తరలివచ్చిన వివిధ పాఠశాలల విద్యార్థులు

గుడ్డు.. తినేలా కాదు.. మింగేలా ఉంది..!

కరప పరిధి అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఇచ్చే చిన్న సైజు కోడిగుడ్లు

అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలనే ఉద్దేశంతో ప్రభుత్వం పోషకాహారం అందిస్తోంది. ఇందులో భాగంగా సరఫరా చేస్తున్న కోడిగుడ్లు చిన్నవిగా ఉండడంతో లబ్ధిదారులు అవాక్కవుతున్నారు. ఈ కేంద్రాల ద్వారా ఒకపూట సంపూర్ణ భోజనం అందిస్తుండగా.. ఉడకబెట్టిన గుడ్లను నెలకు 25 చొప్పున ఇస్తున్నారు. సరఫరా ఏజెన్సీలు ఇష్టానుసారం వ్యవహరిస్తూ.. 10 నుంచి 20 గ్రాముల మేర తక్కువ పరిణామం ఉన్నవి సరఫరా చేస్తుండటంతో పిల్లలు, మహిళలకు పౌష్టికాహారం సక్రమంగా అందడం లేదు. తక్కువ ధరకు కొని ఒక అట్టలో పది నుంచి పదిహేను వరకు చిన్నవి పెట్టి పంపుతున్నారనే ఆరోపణలున్నాయి. స్త్రీ, శిశు సంక్షేమశాఖ నిర్ణయించిన ప్రమాణాల మేరకు ఒక్కో గుడ్డు బరువు 60 గ్రాములు ఉండాలి. కానీ 40 నుంచి 45 గ్రాముల వరకే ఉంటున్నాయి. జిల్లాలో మొత్తం అంగన్‌వాడీ కేంద్రాలు 1,986 ఉండగా.. వీటి పరిధిలో చిన్నారులు 81,245, గర్భిణులు 9,945, బాలింతలు 10,816 మంది ఉన్నారు. వీరికి మూడు విడతలుగా మొత్తంగా ప్రతి నెలా సుమారు 25.50 లక్షల గుడ్లను సరఫరా చేస్తున్నారు. ఏజెన్సీలకు ఒక్కో గుడ్డుకు రూ.6 చెల్లిస్తుండగా బయటి మార్కెట్లో గుడ్డు చిల్లరగా రూ.6.45 చొప్పున అమ్ముతున్నారు. ఏజెన్సీలు ఆ మేరకు కక్కుర్తిపడుతున్నారు. దీని గురించి అడగ్గా పరిశీలించి ఆయా ఏజెన్సీలపై చర్యలు తీసుకుంటామని కాకినాడ గ్రామీణ సీడీపీవో లక్ష్మి తెలిపారు. - న్యూస్‌టుడే, కరప

ఇంటర్ పరీక్షలకు 19,692 మంది హాజరు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఆంగ్లం పరీక్ష జిల్లాలో గురువారం ప్రశాంతంగా జరిగింది. మొత్తం 20,089 మంది విద్యార్థులకు 19,692 మంది పరీక్ష రాశారు. కేంద్రాలను ఇంటర్ విద్య జిల్లా అధికారి వి.కేశవరావు, కమిటీ సభ్యులు డా.జె.రాంబాబు, వి.శ్రీనివాసరావు, డీవీకే వర్మ పరిశీలించారు. జిల్లాలో పరీక్షలు సజావుగా సాగాయని, ఎటువంటి మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదు కాలేదని కేశవరావు తెలిపారు.

మొక్కజొన్న వైపు మొగ్గు

రబీలో 6,447 ఎకరాల్లో సాగు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో రబీ సీజన్‌కు సంబంధించి వ్యవసాయ, అనుబంధ పంటలు 2,16,440 ఎకరాల్లో సాగవుతున్నాయి. వరితో పాటు మొక్కజొన్న, పెసలు, మినుములు, శనగలు, నువ్వులు, పొగాకు పంటలు వేశారు. ఈ రబీలో మొక్కజొన్న వైపు రైతులు ఎక్కువగా మొగ్గు చూపారు. 1,952 ఎకరాల్లో సాగు చేస్తారని అంచనా కాగా, ఏకంగా 6,447 ఎకరాల్లో పండిస్తున్నారు. మెట్ట ప్రాంతంలోని తుని, కోటనందూరు, శంఖవరం, ఏలేశ్వరం, రౌతులపూడి, జగ్గంపేట మండలాల్లో ఎక్కువగా సాగవుతోంది. మినుములు అంచనా 12,815 ఎకరాలు కాగా, 15,045 ఎకరాల్లో వేశారు. వరి 1,76,700, పెసలు 9,815, శనగలు 1,262, నువ్వులు 897, పొగాకు 842 ఎకరాల్లో సాగు చేశారు. రైతులు ఈ-పంట నమోదు చేసుకోవాలని, దీని ఆధారంగానే యూరియా, ఎరువుల సరఫరా జరుగుతుందని. జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ తెలిపారు.

స్వచ్ఛ జలం.. పల్లెకు సాకారం!

'అమరజీవి జలధార'కు వడివడిగా అడుగులు

న్యూస్‌టుడే, కాకినాడ కలెక్టరేట్

కాకినాడ జిల్లాలోని 167 గ్రామాల్లోని ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని సరఫరా చేసేందుకు చేపట్టిన అమరజీవి జలధార ప్రాజెక్టు పనులు వడివడిగా సాగుతున్నాయి. గోదావరి వాటర్ గ్రిడ్ పేరుతో కాకినాడ గ్రామీణ మండలంలో 30, కరపలో 35, పెదపూడిలో 29, పెద్దాపురంలో 8, సామర్లకోటలో 28, తాళ్లరేవులో 15, కాజులూరు మండలంలోని 22 గ్రామాలకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తారు.

రూ.800 కోట్ల వ్యయం

ఈ ప్రాజెక్టుకు రూ.800 కోట్లు కేటాయించారు. ధవళేశ్వరం వద్ద గోదావరి నీటిని సేకరించి, 111 మిలియన్ లీటర్ల సామర్థ్యంతో ఏర్పాటు చేసే ట్రీట్‌మెంట్ ప్లాంటులో శుద్ధి చేసి, అక్కడి నుంచి నేరుగా పైపులైను ద్వారా ఆవాసాలకు సరఫరా చేస్తారు. దీనికి మూడు నెలల కిందట ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పశ్చిమగోదావరి జిల్లా పెరవలిలో శంకుస్థాపన చేశారు. 200 కి.మీ. మేర పైపులైను ఏర్పాటు చేసి, వాటిని ఆయా ఓవర్‌హెడ్ ట్యాంకులకు అనుసంధానం చేసి, రోజుకు రెండు పూటలా నీటిని అందించనున్నారు. ప్రస్తుతం 50 కి.మీ. మేర పైపులైన్లు ఏర్పాటు చేశారు. 2027, ఏప్రిల్ నాటికి ప్రాజెక్టును పూర్తి చేసేలా కార్యాచరణ రూపొందించారు.

కరప మండలం నడకుదురు వద్ద జరుగుతున్న పైపులైను పనులు

కలుషిత జలాలకు చెక్

ప్రస్తుతం జిల్లాలోని 167 ఆవాసాలకు గోదావరి కాలువల ద్వారా నీటిని సేకరించి, స్థానికంగా శుద్ధి చేసి ప్రజలకు అందిస్తున్నారు. ఈ కాలువల్లోకి వివిధ వ్యర్థాలు, గ్రామాల్లో వాడకం నీరు, పరిశ్రమలు, వివిధ కంపెనీల నుంచి వచ్చే కాలుష్య జలాలు కలుస్తున్నాయి. ఇక ఈ సమస్య రాకుండా అమరజీవి జలధార ప్రాజెక్టును అమలు చేస్తారు.

ఇవీ ప్రయోజనాలు..

● ప్రతి వ్యక్తికి ప్రమాణాల ప్రకారం రోజుకు 55 లీటర్ల నీటిని అందిస్తారు. ● జిల్లాలో ప్రస్తుతం 317 ఓవర్‌హెడ్ ట్యాంకులు ఉన్నాయి. కొత్తగా మరో 24 నిర్మిస్తారు. ● నీటి నాణ్యత పెరుగుతుంది. ఆరోగ్య సమస్యలు తప్పుతాయి. ● గ్రామ పంచాయతీలకు విద్యుత్తు బిల్లు, మోటార్ల మరమ్మతుల భారం తప్పుతుంది.

గడువుకు ముందే పూర్తి

పనులు గడువుకు ముందే పూర్తయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. గోదావరి కాలువల వెంట పైపులైన్ల నిర్మాణం జరుగుతోంది. ఇన్‌టేక్‌వెల్, ట్రీట్‌మెంట్ ప్లాంటు పనులు త్వరలో ప్రారంభిస్తారు.

- అత్తాడ శివాజీ, డీఈఈ, ప్రాజెక్టు, ఆర్‌డబ్ల్యూఎస్, కాకినాడ

'ఉపాధి' పనులు వేగవంతం చేయండి

కలెక్టర్ షాన్‌మోహన్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో పల్లె పండగ-1, 2 కింద చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేసి, బిల్లులను ఎన్ఐసీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లో ఆయన డ్వామా, పంచాయతీరాజ్‌శాఖ అధికారులతో సమీక్షించారు. జిల్లాలో మంజూరు చేసిన సీసీ,బీటీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణ పనులను ఎప్పటికప్పుడు పూర్తి చేసి, వెంటనే బిల్లులు పెట్టాలని ఆదేశించారు. మార్చి 15 నాటికి పనులన్నీ పూర్తి చేయాలని సూచించారు. పంచాయతీరాజ్, డ్వామా అధికారులు క్షేత్రస్థాయిలో పనులు పర్యవేక్షించి, నిధులన్నీ వినియోగించేలా చర్యలు తీసుకోవాలన్నారు. 2025-26 సంవత్సరానికి నిర్దేశించిన పనిదినాల లక్ష్యాలను నూరుశాతం పూర్తి చేయాలని సూచించారు. డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ఈ ఏవీఎస్ శ్రీనివాస్, డ్వామా అధికారులు విజయ్‌భాస్కర్, భానుప్రకాశ్, వసంత మాధవి తదితరులు పాల్గొన్నారు.

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below **on or before 10.03.2026.**

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle,VIJAYAWADA-520008. A.P.
Phone No: 0866-2472332, mobile 9440578007.
Email:mscresume@marisstella.ac.in.

కన్నబిడ్డను తీసుకుని కాలువలోకి దూసుకెళ్లి..

- మద్యంమత్తులో తండ్రి ఘాతుకం
- చిన్నారి మృత్యువాత

చిన్నారితో తండ్రి మణికంఠ (పాతచిత్రం)

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: అసలే మద్యం తాగి ఉన్నాడు.. ఆపై భార్య, ఆమె కుటుంబ సభ్యులతో గొడవపడ్డాడు. ఆ కోపంలోనే.. ఉయ్యాలలో పడుకున్న 11 నెలల తన బిడ్డను తీసుకుని బండిపై బయటకు వచ్చాడు. ఆ మత్తులో నేరుగా కాలువలోకి దూసుకెళ్లిపోయాడు. ఈ క్రమంలో చిన్నారి చనిపోగా, నీరు తక్కువగా ఉండటంతో మణికంఠ ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ విషాదకర ఘటన కాకినాడ జిల్లా జగ్గంపేటలో గురువారం చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జగ్గంపేటకు చెందిన ఓడిబోయిన మణికంఠ అదే గ్రామానికి చెందిన సీరం సాయి అనే మహిళను ఏడాదిన్నర క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వీరికి ఏడాదిన్నర పాప ఉంది. మణికంఠ నిత్యం మద్యం తాగుతుండటంతో ఇటీవల భార్యాభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. దీంతో సాయి పుట్టింట్లో ఉంటున్నారు. గురువారం వాళ్లింటికి వెళ్లి మణికంఠ గొడవపడ్డాడు. సాయి తరఫున బంధువులు తిట్టడంతో కోపోద్రిక్తుడైన మణికంఠ ఉయ్యాలలో నిద్రిస్తున్న చిన్నారిని తీసుకుని వెళ్లిపోయాడు. అప్పటికే మద్యం మత్తులో ఉన్నాడు. గుర్రంపాలెం రోడ్డువైపు వెళ్లి మోటారు సైకిల్‌తో పాటు నేరుగా పోలవరం కాలువలోకి వెళ్లిపోయాడు. అటుగా వెళ్తున్న స్థానికులు గుర్తించి ఇద్దరినీ బయటకు తీయగా చిన్నారి గాయాలతో అపస్మారక స్థితికి చేరుకుంది. స్థానికంగా ఉన్న సీహెచ్‌సీకి తీసుకెళ్లగా పాప అప్పటికే మృతిచెందినట్లు వైద్యులు నిర్ధారించారు. 11 నెలలకే నిండు నూరేళ్లు నిండిపోయాయా అంటూ కన్న తల్లి ఏడుస్తుంటే ఓదార్చడం ఎవరి తరం కాలేదు. ఆమె కుటుంబ సభ్యులు బోరున విలపించారు. మణికంఠను పోలీసులు అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

2.68 లక్షల మందికి రూ.117 కోట్లు

రేపు పింఛన్ల పంపిణీకి ఏర్పాట్లు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఈ నెల 28న జిల్లా వ్యాప్తంగా ఎన్టీఆర్ భరోసా పింఛను పథకం కింద లబ్ధిదారులకు సొమ్ము పంపిణీకి పటిష్ఠ ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ షాన్‌మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చి ఒకటో తేదీ ఆదివారం వచ్చిన నేపథ్యంలో ఒకరోజు ముందే లబ్ధిదారుల ఇళ్ల వద్దే అందజేయనున్నట్లు చెప్పారు. జిల్లాలో 2,68,958 మందికి రూ.117.02 కోట్లు విడుదలయ్యాయని, తొలిరోజే నూరుశాతం పంపిణీకి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

నరసన్న కల్యాణం.. చూద్దాం రారండీ

ఉత్సవమూర్తిని పెళ్లికొడుకుగా అలంకరిస్తున్న అర్చకులు

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహ స్వామి దివ్య కల్యాణ మహోత్సవాలకు గురువారం శ్రీకారం చుట్టారు. స్వామివారి కోనేరు నుంచి పుట్టమన్ను తెచ్చి అంకురార్పణ, ధ్వజారోహణంతో కార్యక్రమాలకు నాంది పలికారు. ఆగమ పండితులు పాణింగపల్లి పవన్‌కుమారాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరంగం స్థానాచార్యులు ఎస్వీ లక్ష్మీనృసింహభట్టర్ స్వామి, ధర్మకర్త ఎస్వీ రంగరాజభట్టర్‌స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం నుంచి అయిదు రోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయి. గురువారం అర్చకస్వాములు ఉత్సవమూర్తిని పెళ్లికొడుకుగా సుందరంగా అలంకరించారు. శుక్రవారం మధ్యాహ్నం నుంచి రథంపై స్వామివారు విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిస్తారు. రాత్రి నిర్వహించే కల్యాణోత్సవానికి ముందుగా రథంపై స్వామివారు గ్రామోత్సవంగా తిరిగి ఆలయానికి చేరుకుంటారు.

పథకాలు వస్తున్నాయ్.. ప్రగతిని తెస్తున్నాయ్..

- న్యూస్‌టుడే, కొత్తపల్లి

గత వైకాపా ప్రభుత్వ అయిదేళ్ల పాలనలో వివిధ కారణాలు చూపుతూ అర్ధాంతరంగా నిలిపివేసిన భారీ ప్రాజెక్టులు కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ చొరవతో వేగంగా నిర్మితమవుతున్నాయి. ప్రస్తుతం 90 శాతం నిర్మాణం పూర్తిచేసుకుని త్వరలో అందుబాటులోకి రానున్నాయి. దాంతో యు.కొత్తపల్లి ప్రాంతం అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందనుందని ఇక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పొన్నాడలో నిర్మిస్తున్న ఐఐఎఫ్‌టీ క్యాంపస్

రూ.222 కోట్లతో ఐఐఎఫ్‌టీ క్యాంపస్

యు.కొత్తపల్లి మండలం పొన్నాడ పంచాయతీ శీలంవారిపాలెం సెజ్ భూముల్లో 25 ఎకరాల విస్తీర్ణంలో రూ.222 కోట్లతో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫారెన్ ట్రేడ్ క్యాంపస్ మంజూరైంది. గత వైకాపా ప్రభుత్వంలో పనులు ప్రారంభించినా అయిదేళ్లలో కనీసం 10 శాతం కూడా పూర్తి కాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్ చొరవ తీసుకుని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి నిధుల మంజూరుకు కృషి చేశారు. దాంతో ఈ క్యాంపస్ వచ్చే విద్యాసంవత్సరం నుంచి అందుబాటులోకి రానుంది.

హార్బర్‌తో మత్స్యకారులకు మేలు..

అమీనాబాదు శివారున రూ.360 కోట్లతో నిర్మిమవుతున్న హార్బర్ మత్స్యకారుల ఏళ్ల నాటి కల. గత వైకాపా ప్రభుత్వంలో అప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి వర్చువల్ విధానంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. నాటి నుంచి నిధుల మంజూరు లోపం, ఇతర కారణాలతో నాలుగేళ్లలో 30 శాతం కూడా పనులు జరగలేదు. కూటమి ప్రభుత్వం హార్బర్ నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. రూ.కోట్ల బకాయిలు విడుదల చేసి పనుల్లో వేగం పెంచింది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు 80 శాతం పూర్తైంది. ఈ ఏడాది జూన్ నాటికి పూర్తి స్థాయిలో హార్బర్ అందుబాటులోకి రానుంది.

నెల రోజుల్లో హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల..

ఉప్పాడలో రూ.12 కోట్లతో హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల నిర్మాణాలకు గత తెదేపా ప్రభుత్వంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఆ సమయంలో వైకాపా నాయకులు వివిధ కారణాలు చూపి కోర్టును ఆశ్రయించి పనులు జరగకుండా అడ్డుకున్నారు. అనంతరం వైకాపా అధికారంలోకి రాగానే కోర్టు కేసును వెనక్కి తీసుకుని పనులు చేపట్టారు. ఆర్భాటంగా పనులు ప్రారంభించినా నిధుల మంజూరులో జాప్యంతో పనులు నిలిచిపోయాయి. కూటమి ప్రభుత్వంలో పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఈ ప్రాజెక్టును పరిశీలించి, పెండింగ్ బిల్లులు మంజూరు చేయించడంతో పనుల్లో వేగం పెరిగింది. మరో నెల రోజుల్లో సేవలకు సిద్ధం కానుంది.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన వారిలో ఒత్తిడిని పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్ష ఒత్తిడిని ఎలా జయించి విజయం సాధించాలో, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్ష భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టెన్త్‌లో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

వచ్చే ఏడాది జూన్ లోగా అన్నవరం బస్టాండ్ ఆధునికీకరణ

- రోజూ 18 వేల మంది ప్రయాణికుల రాకపోకలు
- 'న్యూస్‌టుడే'తో డీఎం రమణ

అన్నవరం, తుని పట్టణం, న్యూస్‌టుడే: సత్యదేవుని దర్శనానికి వచ్చే భక్తుల రాకపోకలతో రోజూ అన్నవరం బస్టాండ్ రద్దీగా ఉంటుంది. జిల్లాలో అత్యధికంగా ప్రయాణికుల రాకపోకలు సాగించే ఈ బస్టాండ్‌ను పుష్కరాల్లోగా (జూన్ 2027) ఆధునికీకరణ చేసేందుకు అధికారులు ప్రణాళిక చేస్తున్నారు. కార్యాచరణ రూపొందిస్తున్నట్లు తుని డిపో మేనేజర్ రమణ 'న్యూస్‌టుడే'తో వెల్లడించిన వివరాలివీ..

ముఖాముఖి

ప్లాట్‌ఫాంలు పెంచేందుకు..

ఇక్కడ నుంచి రోజూ సగటున 18 వేల మంది రాకపోకలు సాగిస్తుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి సుమారు 468 బస్సులు వస్తాయి. 700 ట్రిప్పులు తిరుగుతాయి. 1.20 ఎకరాల్లో బస్టాండ్, 1.30 ఎకరాలు ఖాళీస్థలం ఉంది. ప్రస్తుతం 6 ప్లాట్‌ఫాంలు ఉండగా 10కి పెంచాలని స్థానిక ఎమ్మెల్యే సత్యప్రభ ఆర్టీసీ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. పుష్కరాల వరకు బస్టాండ్‌ను విస్తరించి ప్రయాణికులకు మరిన్ని వసతులు కల్పించనున్నాం.

? తుని బస్టాండ్‌లో సౌకర్యాలు..

తుని కాంప్లెక్స్‌లో ప్రయాణికుల రద్దీని దృష్టిలో ఉంచుకుని ఆర్వో ప్లాంటు ఏర్పాటుచేస్తున్నాం. మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టాం. కాకినాడ, రాజమహేంద్రవరం నుంచి తుని గొల్లప్రోలు మీదుగా రాకపోకలు సాగించే బస్సులు పాయకరావుపేట వరకు వెళ్తుంటాయి. పాయకరావుపేటలో కూడా సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నాం. ప్రయాణికులు బస్సుల వివరాలు తెలుసుకునేందుకు అన్నవరం 73829 25514, తుని 73829 25530 నంబర్లకు ఫోన్ చేయవచ్చు. 24 గంటలు సేవలు అందించేందుకు సిబ్బంది ఉంటారు.

? అదనపు బస్సుల పెంపు దిశగా..

స్త్రీశక్తి పథకంతో రద్దీ పెరిగింది. తుని డిపో నుంచి 56 బస్సులు ఉచిత బస్సులు ఉన్నాయి. రోజూ సుమారు 105 శాతం సరాసరి ఆక్యుపెన్సీ నమోదవుతుంది. డిపోకు అదనంగా 10 బస్సులు కేటాయించాలని కోరాం.

లోవ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

రూ.2.10 కోట్లతో రహదారుల నిర్మాణం

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ భక్తులు ఎదుర్కొంటున్న సమస్యను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. పర్వదినాల సమయంలో దేవస్థానానికి వేలాది వాహనాలతో భక్తులు తరలివస్తుంటారు. దీంతో ట్రాఫిక్‌లో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఇప్పటివరకు దేవస్థానం ప్రధానాలయం పునర్నిర్మాణ పనులు, రాజగోపురం, మహామండపం సుమారు రూ.11 కోట్ల వ్యయంతో నిర్మించిన అధికారులు ప్రస్తుతం రహదారుల విస్తరణ పనులపై దృష్టిపెట్టారు.

రహదారుల విస్తరణ, కాలువల నిర్మాణం

ఏకకాలంలో రోడ్డు, కాలువ పనులు

లోవ దేవస్థానం ఆర్చిగేటు నుంచి మొదటి మెట్ల వరకు ఉన్న సుమారు 1.5 కి.మీ. రహదారిని రూ.1.60 కోట్లతో మరో మూడు మీటర్లు వెడల్పు చేస్తున్నారు. 400 మీటర్ల పొడవున రహదారికి ఇరువైపులా మెగా సీసీ డ్రైన్ నిర్మాణ పనులు సాగుతున్నాయి. దీంతోపాటు డెక్కన్ కంపెనీ సీఎస్‌ఆర్ నిధులు సుమారు రూ.50 లక్షల వ్యయంతో రెండో ఘాట్ రోడ్డు నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయి. రెండో ఘాట్‌రోడ్డులోకి మరో వారం రోజుల వ్యవధిలో వాహనాల రాకపోకలను అనుమతిస్తామని దేవస్థానం డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజు తెలిపారు. రూ.మూడు కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్కలేటర్ పనులు మూడు నెలల వ్యవధిలో పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తెస్తామని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

జనగణనకు 4,752 మంది సిబ్బంది

కలెక్టరేట్(రాజమహేంద్రవరం): డిజిటల్ విధానంలో రెండు దశల్లో నిర్వహించనున్న జనగణన-2027కు 4,752 మంది సిబ్బంది అవసరమవుతారని ఉన్నతాధికారులు అంచనా వేశారు. 4,050 మంది ఎన్యుమరేటర్లు, 702 మంది సూపర్ వైజర్లను నియమించనున్నారు. దీనికి సంబంధించి 27, 28, వచ్చే నెల 1 తేదీల్లో రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ సమావేశమందిరంలో శిక్షణ ఉంటుందని జేసీ మేఘాస్వరూప్ తెలిపారు.

లెక్కింపు ఇలా.. ● మొదటి దశలో ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు గృహ వివరాలు, గృహలెక్కలు నిర్వహిస్తారు. ● గ్రామీణంలో రెవెన్యూ గ్రామాన్ని, పట్టణాల్లో వార్డును యూనిట్లుగా పరిగణిస్తారు. ● జిల్లా సెన్సస్ అధికారిగా డీఆర్వోగా ఉన్నారు. ● వెబ్‌ఆధారిత వేదిక(సీఎంఎంఎస్)ను వినియోగిస్తారు.

ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్' నేడు

వి.ఎల్.పురం: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్' శుక్రవారం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వాలుతిమ్మాపురం రోడ్డులోని పట్టాభి అగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (తూర్పుగోదావరి జిల్లా) వద్ద ఉదయం 9 గంటల నుంచి నిధి ఆప్‌కే నికట్ జరుగుతుందన్నారు. పెద్దాపురం ఏడీబీ రోడ్డు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాలోని సిగ్మా సీఫుడ్స్ (డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా), బీచ్‌రోడ్డు న్యూ పోర్టు ఏరియాలోని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ (కాకినాడ జిల్లా), కోమరాడలోని యూఎన్‌వో ఫీడ్స్ (పశ్చిమగోదావరి), ఉంగుటూరు మండలం నారాయణపురంలోని ప్రిజంజాన్స్ లిమిటెడ్ (ఏలూరు), రంపచోడవరంలోని సెంట్రల్ స్కిల్‌బోర్డ్ (అల్లూరి సీతారామరాజు) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు జరుగుతాయని తెలిపారు.

పది విద్యార్థులూ.. తప్పులు సరిచేసుకోండిలా..

మీ కోసం

న్యూస్‌టుడే, శ్యామల సెంటర్: విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకం. ఉన్నత విద్యాభ్యాసానికైనా తర్వాత ఏ ఉద్యోగానికి వెళ్లినా పదో తరగతి మార్కుల జాబితా కీలకం. ఈ మార్కుల జాబితాలో ఏమైనా తప్పులు, పొరపాట్లు దొర్లినా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో ఆ తర్వాత అనేక సమస్యలు ఎదురవుతాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పదోతరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్ వివరాలు.. పాఠశాల రికార్డుల్లోని తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యుడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది.

ఇవి మార్చుకోవచ్చు..

- విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, శరీరంలో గుర్తులు (మోల్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది.
- పుట్టిన తేదీ మార్చుకోడానికి మాత్రం అవకాశం లేదు.
- యుడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్ది డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత హెచ్‌ఎంలపై ఉంది. ఆయన నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

మిగిలింది కొన్ని రోజులే..

పదో తరగతి విద్యార్థులు తమ వివరాల సవరణకు ఈ నెల 7నుంచి 28 వరకు మాత్రమే అవకాశం కల్పించారు.

వంతెన పునర్నిర్మాణానికి డీపీఆర్ సిద్ధం

రూ.18 కోట్లతో ప్రతిపాదన

అప్పనపాలెం వంతెనను పరిశీలిస్తున్న సీఈ విజయకుమారి, స్థానిక నాయకులు

ఏలేశ్వరం: ఏలేశ్వరం ప్రధాన కాలువపై ఉన్న అప్పనపాలెం వంతెనను పంచాయతీరాజ్ చీఫ్ ఇంజినీర్ విజయకుమారి గురువారం పరిశీలించారు. గత వైకాపా పాలనలో ధ్వంసమైన ఈ వంతెనను, దెబ్బతిన్న స్తంభాలను పరిశీలించారు. ఈ వంతెన పునః నిర్మాణానికి రూ.18 కోట్లతో డీపీఆర్ రూపొందించినట్లు తెలిపారు. నిధులు ఏ శాఖ ద్వారా కేటాయించాలనేది ప్రభుత్వం నిర్ణయిస్తుందన్నారు. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ చొరవతో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ఈ సమస్య పరిష్కారానికి ప్రాధాన్యమిస్తున్నట్లు పేర్కొన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వచ్చి ఈ వంతెనను పరిశీలిస్తున్నట్లు తెలిపారు. ప్రత్తిపాడు, జగ్గంపేట నియోజకవర్గాలకు చెందిన పది గ్రామాల ప్రజలు రోజూ ఈ వంతెన వల్ల ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఏలేరు నీటి ప్రవాహ వేగాన్ని తట్టుకునే విధంగా నూతన నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటామన్నారు. కౌన్సిలర్లు ఆలమండ చలమయ్య, బి.గోపాలకృష్ణ, నారాయణస్వామి,, నాగబాబు, వాసు, లలిత, శ్రీనివాస్ , మురళీకృష్ణ తదితరులు ఉన్నారు.

రంగు రంగుల క్యాప్సికం..!

రంగుల క్యాప్సికం తుని మార్కెట్‌లో కనువిందు చేసింది. సాధారణంగా ఆకుపచ్చ క్యాప్సికం మనం ఎక్కువగా చూస్తూ ఉంటాం. అయితే ఎరుపు, పసుపు రంగుల్లోను క్యాప్సికం కూడా అందమైన ఆకారాల్లో అందుబాటులోకి వచ్చాయి. దీంతో అనేకమంది ఆశ్చర్యంగా చూసి, తమ వంటకాల్లో వేసేందుకు కొనుగోలు చేశారు. అడపాదడపా తెలుపు రంగు క్యాప్సికం కూడా వస్తుందని వ్యాపారులు తెలిపారు. – న్యూస్‌టుడే, తుని

1న 'ఆమె భద్రత - మన బాధ్యత'పై మారథాన్

వివరాలు వెల్లడిస్తున్న డాక్టర్ సుధ

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: వచ్చే నెల 1న ఆమె భద్రత - మన బాధ్యత నినాదంతో అఫెక్స్ - కాకినాడ సీపోర్ట్సు ఆధ్వర్యంలో మారథాన్-2026 నిర్వహించనున్నట్లు కాకినాడ రన్నర్స్ ట్రస్టు వ్యవస్థాపక ట్రస్టీ డాక్టర్ సుధ కేశవరాజు తెలిపారు. గురువారం స్థానిక జీఆర్‌టీ గ్రాండ్‌లో మెడల్స్, టీ-షర్టుల ఆవిష్కరణ, కార్యక్రమ నిర్వహణపై సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ కాకినాడ గ్రామీణంలోని ఎన్టీఆర్ బీచ్ నుంచి ఉప్పాడ వరకు నాలుగు కేటగిరీల్లో రన్ జరుగుతుందని చెప్పారు. ఆదివారం ఉదయం 5.30 గంటలకు మారథాన్ ప్రారంభమవుతుందని, పాల్గొనడానికి వివిధ రాష్ట్రాలు, జిల్లాల నుంచి 1,500 మంది నమోదు చేసుకున్నారని తెలిపారు. వైద్య సహాయానికి రెడ్‌క్రాస్ సంస్థ ముందుకు వచ్చిందని, అన్ని భద్రతా ఏర్పాట్లకు చర్యలు తీసుకున్నట్లు చెప్పారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచినవారికి బహుమతులు అందజేస్తామని తెలిపారు. కేఎస్‌పీఎల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ మెర్ల మురళీధర్, అఫెక్స్ సంస్థ ప్రతినిధి మాధవి, సంకురాత్రి ఫౌండేషన్ ప్రతినిధి రమణమూర్తి, జీఆర్‌టీ ప్రతినిధి రవికిరణ్, మారథాన్ రేస్ డైరెక్టర్, కాకినాడ రన్నర్స్ ట్రస్టీ కమాండెంట్ ఎన్ఎల్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తులు

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల స్కిల్ హబ్‌లో ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు అర్హత కలిగిన యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపాలకృష్ణ తెలిపారు. ఈ కోర్సులో భాగంగా ఎంఎస్ ఆఫీస్, టాలీ జీఎస్టీ ఈఆర్‌పీ, కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్పిస్తారన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ చదువుకున్నవారు, 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయసు గలవారు అర్హులని చెప్పారు. ఇతర వివరాలకు 86399 51441 నంబరులో సంప్రదించాలని సూచించారు.

అంగన్‌వాడీల రిలే దీక్షలు

కాకినాడ కలెక్టరేట్: కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్ప్ యూనియన్ జిల్లాశాఖ ఆధ్వర్యంలో గురువారం కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు రిలే నిరాహారదీక్షలు చేపట్టారు. మూడు రోజులపాటు జరిగే దీక్షా శిబిరాన్ని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ ప్రారంభించారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుబండి చంద్రావతి మాట్లాడుతూ ఏడేళ్ల నుంచి అంగన్‌వాడీల వేతనాలు పెంచలేదన్నారు. కార్యకర్తకు రూ.11,500, సహాయకురాలికి రూ.7వేలు చెల్లిస్తున్నారని, పెరిగిన ధరలకు ఇవి ఏమాత్రం సరిపోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ, పుదుచ్చేరి మాదిరిగా వేతన సవరణను అమలు చేయాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న 168 సూపర్‌వైజర్ పోస్టులను తక్షణం భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఎంవీ రమణ, టి.రాజా, సత్యం, సంజయ్ మద్దతు తెలిపారు.

ప్రతి కుటుంబం నుంచి ఒక వ్యాపారవేత్త

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: ప్రతి కుటుంబం నుంచి ఒకరైనా వ్యాపారవేత్తగా మారి ఆర్థికాభివృద్ధి జరిగేలా ప్రోత్సహించాలని మెప్మా పీడీ కనకరాజు పిలుపునిచ్చారు. గొల్లప్రోలులోని మెప్మా కార్యాలయంలో సిబ్బంది, ఆర్పీల సమావేశం, బుక్ కీపర్స్ శిక్షణ తరగతుల్లో గురువారం ఆయన పాల్గొన్నారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ.. కాకినాడ జిల్లాలో 11,180 మహిళాశక్తి సంఘాలు ఉన్నాయని, ఇంతవరకు 2,751 సంఘాలకు రూ.422.17 కోట్లు బ్యాంకు రుణాలుగా అందించామన్నారు. మహిళా సంఘాలకు సంబంధించి ప్రత్యేక యాప్ రూపొందిస్తున్నారన్నారు. 10 సంఘాలకు ఒకరు చొప్పున బుక్ కీపర్లను నియమించి వారికి శిక్షణనిచ్చి వివరాలు ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు. మెప్మా కార్యాలయానికి సరైన వసతులతో భవనం నిర్మించాలని పీడీ కనకరాజును కోరుతూ ఆర్పీలు వినతిపత్రం అందజేశారు. టీఎంసీ శ్రీదేవి, సాంకేతిక నిపుణులు రవిశంకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మెప్మా సిబ్బంది, ఆర్పీల సమావేశంలో మాట్లాడుతున్న పీడీ కనకరాజు

రైళ్లలో దొంగతనాలకు పాల్పడే కిలాడీల అరెస్టు

రూ.18 లక్షల చోరీ సొత్తు స్వాధీనం

నెల్లూరు(నేర విభాగం): రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఖతర్నాక్ సోదరులను నెల్లూరు రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ.18లక్షల విలువైన చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాలను గురువారం రైల్వే డీఎస్పీ జి.మురళీధర్ వెల్లడించారు. రాజమహేంద్రవరానికి చెందిన కె.హర్ష, కోమల్ అన్నదమ్ములు. జల్సాలకు అలవాటుపడి నగదు కోసం రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రయాణికులు ఆదమరిచి ఉన్న సమయంలో వారి బ్యాగుల్లోని బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లను దొంగిలించి రాజమహేంద్రవరం వెళ్లి తెలిసిన వారి ద్వారా ఆభరణాలను కరిగించి ముడి బంగారాన్ని మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇతర రాష్ట్రాల్లో జూదం ఆడుతున్నారు. ఈ నెల 10న పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో 12 గ్రాముల బంగారు ఆభరణం, 12న కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లో 36 గ్రాముల నల్లపూసల దండ అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కావలి, గూడూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

కావలిలో అనుమానాస్పదంగా ఉండగా..

నెల్లూరు రైల్వే సీఐ ఎ.సుధాకర్ నేతృత్వంలో రైల్వే, ఆర్పీఎఫ్ పోలీసులు ప్రత్యేక బృందం నిఘా పెట్టింది. కావలి రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతుండగా నిందితులిద్దరిని రైల్వే పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. పద్మావతి, కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లతో పాటు మరో రైలులో రెండు సెల్‌ఫోన్లను దొంగిలించినట్లు అంగీకరించారు. వారిని అరెస్టు చేసి 37 గ్రాముల ముడి బంగారం, రెండు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని, వారి బ్యాంకు ఖాతాల్లోని రూ.8.90 లక్షల నగదును సీజ్ చేశారు. గతేడాది తుని, నెల్లూరు, గూడూరు పరిధిలోని పలు దొంగతనాలతో సంబంధం ఉన్నట్లు డీఎస్పీ తెలిపారు. ఆభరణాలు కరిగించేందుకు సహకరిస్తున్న వ్యక్తులను గుర్తిస్తున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసి చోరీ సొత్తు రాబట్టేందుకు కృషి చేసిన సీఐ ఎ.సుధాకర్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు, కావలి, గూడూరు, నెల్లూరు రైల్వే ఎస్సైలు వెంకట్రావ్, చెన్నకేశవ, హరిచందన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

పర్సును ప్రయాణికురాలికి అందజేస్తున్న ఆర్టీసీ డీఎం సుచరిత మార్గరేట్

ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ నిజాయతీ

రూ. 7 లక్షల విలువైన ఆభరణాల అప్పగింత

గోకవరం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సుమారు రూ.7లక్షల విలువైన బంగారు వస్తువులతో కూడిన పర్సును తిరిగి ఆ ప్రయాణికురాలికి అందించి ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ తన నిజాయతీని చాటుకున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన మడకం అమ్మాజీ రంపచోడవరంలో జరిగే బంధువుల వివాహ కార్యక్రమానికి బుధవారం ఆర్టీసీ బస్సులో వెళ్లారు. ఆ క్రమంలో ఆమె వద్ద ఉన్న పర్సు బస్సులో పడిపోయింది. గురువారం ఉదయం రంపచోడవరంలో బస్సు ఎక్కిన మరో మహిళ ఆ పర్సును గుర్తించి కండక్టర్‌కు అందజేశారు. తెరచి చూడగా అందులో 44 గ్రాముల హారం, 3 గ్రాముల చెంపసవరాలతో పాటు రూ.420 నగదు, ఆధార్‌కార్డు ఉన్నాయి. కండక్టర్ ఏపీ శర్మ, డ్రైవర్ కె.శేషగిరిలు వీటిని గోకవరం ఆర్టీసీ డిపోలో అందజేశారు. అప్పటికే విషయం తెలుసుకున్న ప్రయాణికురాలు డిపోవద్దకు చేరుకొని వివరాలు తెలుపగా ఆ నగలు ఆమెవేనని సిబ్బంది గుర్తించారు. ఆర్టీసీ డీఎం సుచరిత మార్గరేట్ వాటిని తిరిగి ఆ మహిళకు అందజేశారు. సుమారు రూ.7 లక్షల విలువైన బంగారు వస్తువులను తిరిగి ప్రయాణికురాలికి అందించడంలో నిజాయతీగా వ్యవహరించిన డ్రైవర్, కండక్టర్లను డీఎం అభినందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

రాజమండ్రి ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్స్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్ వారు మాత్రమే. 9440177529, 9494117529

SECURITY GUARDS

తునిప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం॥ 30/31 రో॥ జీతం: 40000+ PF: 2000. రూ మ్రీ. Ph: 7893197794, 8978480164.

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

Montra 3-వీలర్ ఎలక్ట్రిక్ ఆటో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్ కావలెను. సీతంపేట, రాజమండ్రి. Contact: 94947 81111.

రాజమండ్రి, దేవిచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు రికార్డ్ అసిస్టెంట్స్ (10th ఆపై), టెలికాలర్స్ (ఇంటర్ ఆపై) కంప్యూటర్ ఆపరేటర్ (డిగ్రీ ఆపై) కావలెను. 9989876799

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అనుభవం కలిగిన సివిల్ ఇంజనీర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cell: 96667 29925, 98481 48777.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పై॥
అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి కురిడీ (వెయ్యింటికి):	18,000
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్: 15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

సామాజిక పరిస్థితులపై 'యాగం'

గొల్లప్రోలు: నేటి సామాజిక, రాజకీయ పరిస్థితులపై యాగం నాటకం ప్రేక్షకులను ఆలోపింపజేసింది. తాటిపర్తిలోని అపర్ణాసమేత నాగేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాల్లో భాగంగా ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక పోటీల్లో రెండో రోజు బుధవారం రాత్రి హైదరాబాద్ కళాంజలి సభ్యులు 'యాగం' నాటకం ప్రదర్శించారు. నిస్వార్థంగా జీవించడమే అసలైన యాగం అని, అదే రాజకీయ నాయకులకు ఉండాల్సిన ప్రధాన లక్షణమని వివరించారు. ధన సంపాదనలోపడి ప్రజలను మర్చిపోయి యాగాలు, సర్వేలను నమ్ముకుంటే పరాజితులుకాక తప్పదనే సందేశం ఇచ్చారు. నాటకాన్ని శ్రీశైలమూర్తి రచించగా, కొల్లా రాధాకృష్ణ దర్శకత్వం వహించారు.

యాగం నాటికలో సన్నివేశం

92.7 FM Rajamahendravaram 92.7 Mee FM
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

అంబేడ్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు తగవు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: భారత రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్‌పై అవమానకర వ్యాఖ్యలు చేసిన వారిపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ గురువారం కలెక్టరేట్ వద్ద అంబేడ్కర్ సంఘాల ప్రతినిధులు నిరసన తెలిపారు. తొలుత కలెక్టర్ షాన్‌మోహన్, జిల్లా ఎస్పీ బిందుమాధవ్‌కు పిల్లి రామారావు, పెయ్యల పవన్‌ప్రసాద్, డాక్టర్ కోరుకొండ భానుమతి తదితరులు వినతిపత్రాలు అందజేశారు. అంబేడ్కర్ స్థాయిని, కీర్తిని తగ్గించేలా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణమాదిగ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేడ్కర్‌పై నిరాధార ఆరోపణలు చేయడం ద్వారా సమాజంలో వర్గ విభేదాలు రేకెత్తించే ప్రయత్నం జరుగుతోందని ఆరోపించారు. కాశి రామారావు, దంగేటి కుమార్ బాబు, ఎం.సుబ్బారావు, నక్కా చిట్టిబాబు, పి.కామరాజు, దాకే సత్యనారాయణ, కె.మౌర్య, బయ్యా కుమార్ పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద నిరసన తెలుపుతున్న అంబేడ్కర్ సంఘాల ప్రతినిధులు

అతని ఆట ఆగిపోయింది..

రోడ్డు ప్రమాదంలో క్రీడాకారుడి మృతితో విషాదం

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: క్రీడల్లో రాణించాలి. భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలనే అతని కల.. కల్లగా మారింది. చదువు, క్రీడలకు సమయాన్ని చక్కగా విభజించుకుని ముందుకు సాగుతున్న సాధన ఆగిపోయింది. మరికాసేపట్లో అక్కను చూద్దామనుకున్న ఆశ ఎప్పటికీ నెరవేరనిదైంది. రహదారి ప్రమాదం యువకుడిని బలి తీసుకున్న ఈ ఘటన విషాదం నింపింది. పోలీసుల వివరాల ప్రకారం.. కాకినాడ జిల్లా గొల్లప్రోలు మండలంలోని తాటిపర్తికి చెందిన జాతీయస్థాయి క్రీడాకారుడు మడికి లక్ష్మీశ్రీనివాస్(22) రాజమహేంద్రవరంలో ఉంటూ డిగ్రీ చదువుతున్నాడు. హైదరాబాద్‌లో ఉంటున్న తన అక్క సంధ్య ఇంటికి వచ్చిందని, ఆమెను చూద్దామని శ్రీనివాస్ బుధవారం రాత్రి మోటారుసైకిల్‌పై తాటిపర్తిలోని ఇంటికి బయలుదేరాడు. గొల్లప్రోలు శివారు వన్నెపూడి కూడలి సమీపంలో అతని మోటారుసైకిల్‌ను ఆటో ఢీకొట్టడంతో తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతిచెందాడు. హెల్మెట్ పెట్టుకుని ఉంటే ప్రాణాలతో బయటపడేవాడని పలువురు పేర్కొన్నారు. శ్రీనివాస్ చదువుకుంటూనే ఫుట్‌బాల్, హ్యాండ్‌బాల్ క్రీడల్లో రాణిస్తున్నాడు. ఫుట్‌బాల్ రాష్ట్ర జట్టులో గోల్ కీపర్‌గా ప్రతిభచూపి జాతీయ క్రీడా పోటీల్లో పాల్గొన్నాడు. హ్యాండ్‌బాల్ సౌత్‌జోన్ పోటీలకు ఎంపికై ప్రస్తుతం శిక్షణ పొందుతున్నాడు. తండ్రి ఏసుబాబు వ్యవసాయ కూలీ. తల్లి అప్పలకొండ గృహిణి. కుమారుడిని ప్రభుత్వ ఉద్యోగిగా చూడాలనుకుని రెక్కల కష్టంతో ప్రోత్సహిస్తున్నారు. తమను వీడి ఇలా కన్నీట ముంచుతాడని ఊహించలేదని వారు బోరున విలపిస్తున్నారు. పంచనామా అనంతరం మృతదేహాన్ని పిఠాపురం ప్రభుత్వాసుపత్రి నుంచి స్వగ్రామం తాటిపర్తికి స్నేహితులు, క్రీడాకారులు, స్థానిక యువకులు మోటారుసైకిల్ ర్యాలీతో తీసుకువచ్చి ఖననం చేశారు.

లక్ష్మీశ్రీనివాస్ మృతదేహంతో యువకుల ద్విచక్ర వాహన ర్యాలీ (అంతరచిత్రం) లక్ష్మీశ్రీనివాస్

ఏలేరు కాలువలో కొట్టుకుపోయి లస్కర్ మృతి

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: గొల్లప్రోలు శివారు ఏలేరు పిడింనొడ్డి కళింగల బల్లలు వేసే పనులు చేస్తున్న తొండంగి మండలం కోదాడకు చెందిన లస్కర్ దడాల తాతారావు(60) నీటి ఉద్ధృతికి కొట్టుకుపోయి మృతి చెందాడు. మల్లవరం, ఎ.వి.నగరం, కోదాడ గ్రామాల పంట పొలాలకు ఏలేరు నీటిని మళ్లించే ప్రయత్నంలో తాతారావు ప్రాణాలు కోల్పోయాడని స్థానిక రైతులు తెలిపారు. వెంటనే విషయాన్ని అతని కుటుంబ సభ్యులకు చెప్పగా వచ్చి మృతదేహాన్ని స్వగ్రామానికి తీసుకువెళ్లారు. లస్కర్ మృతి విషయమై తమకు ఫిర్యాదు అందలేదని గొల్లప్రోలు పోలీసులు తెలిపారు.

(c) eenadu

కాకినాడ

రైతుబజార్‌లో కూరగాయల ధరలు(కిలోకు)

గాంధీనగర్, న్యూస్‌టుడే: టమాట- 8, 10, వంకాయలు- 20, 26, 30, బెండకాయలు- 32, పచ్చిమిర్చి- 55, 64, 70, కాకరకాయ- 46, బీర- 30, 34, క్యాలీఫ్లవర్- 15, 20, క్యాబేజీ- 18, క్యారెట్- 26, దొండకాయలు- 30, 34, బంగాళాదుంపలు- 16, 20, ఉల్లి- 18, 24, దోసకాయలు- 30, చిక్కుళ్లు- 26, చేమదుంపలు- 30, బీట్‌రూట్- 24, కీరదోస- 36, బీన్స్‌కాయలు- 60, అల్లం- 70, క్యాప్సికం- 60, బొబ్బర్లు- 20, చిలకడదుంపలు- 36, ఒక్కటి చొప్పున అనపకాయ- 15, 20, పొట్లకాయ- 20, 25, అరటికాయ- 6, 8, మునగకాడ- 10, 12, మామిడికాయ- 15, 20, నిమ్మకాయలు(డజన్) - 30, 42.

పార్కుల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర పరిధిలోని ఉద్యానాల్లో సమస్యల పరిష్కారానికి చొరవ తీసుకుంటానని నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన సంతచెరువు పార్కును పరిశీలించారు. వాకర్లతో కలిసి నడిచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. డా.వెంకటేశ్వరరావు ఆయనకు పలు సమస్యలను వివరించారు. గాంధీనగర్ పార్కులో మాదిరిగానే ఇక్కడ కూడా హ్యాపీ సండే కార్యక్రమాలను నిర్వహిస్తామని కమిషనర్ తెలిపారు. ఎంహెచ్‌వో పృథ్వీచరణ్, ఈఈ ఆదినారాయణ తదితరులున్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు:
ఉ. 10 - మ. 1
కాకినాడ నగరం: 80085 74157
సాంబమూర్తినగర్: 91548 46719, మసీదుసెంటర్: 91541 18210
గాంధీనగర్: 80085 74159, బాలాజీచెరువు: 80085 74154

స్పందనకు సందనం

కాలువ శుభ్రం చేశారు..
సాంబమూర్తినగర్: కాకినాడ పర్లోవపేట ప్రధాన రహదారిలోని గొడౌన్స్ సమీపంలోని కాలువలో చెత్తాచెదారంతోపాటు పిచ్చిమొక్కలు పెరిగాయి. సమస్యను దృష్టికి తీసుకురాగా స్పందించి శుభ్రం చేయించారు.

స్లాబురాళ్లు వేయరూ..

కాకినాడ సాపులూరు తూము సమీపంలో గల రాజీవ్ గృహకల్ప వెనుక వైపు రహదారిలో కాలువపై కొంత మేర స్లాబురాళ్లు లేక ప్రమాదకరంగా ఉంది. రాత్రి వేళ మాత్రం అజాగ్రత్తగా వెళ్లిన వాహనదారులు ప్రమాదం బారిన పడే అవకాశం ఉందని, అధికారులు స్పందించి స్లాబురాళ్లు వేయించాలని స్థానికులు కోరుతున్నారు.

తవ్వి వదిలేశారు..

కాకినాడ పర్లోపేట శివారు మసీదువెళ్లే దారిలో మూడు రోడ్ల కూడలి వద్ద రహదారిని పనుల నిమిత్తం తవ్వి వదిలేశారు. మరమ్మతులు చేపట్టకపోవడంతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆవేదన వ్యక్తం చేశారు.

గుంతల రహదారితో ఇబ్బందులు..

సమస్య: కాకినాడ నగరంలోని కరణం గారి కూడలి నుంచి నాగమల్లితోట వరకు రోడ్డు పలు చోట్ల గుంతలు ఏర్పడ్డాయి. దీంతో రాకపోకల సమయంలో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారు. -రవి, ప్రైవేటు ఉద్యోగి, అశోక్‌నగర్
సమాధానం: నగరంలో చాలా ప్రాంతాల్లో రోడ్లను పునర్నిర్మించాం. ఆ ప్రాంతాన్ని పరిశీలించి పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. -ఎన్‌వీవీ సత్యనారాయణ, కమిషనర్
- న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

రూ.10 వేలు కొట్టు.. బడ్డీ పెట్టు

ప్రభుత్వ స్థలాల్లో పుట్టగొడుగుల్లా దుకాణాలు

న్యూస్‌టుడే, బాలాజీచెరువు

నగరపాలక సంస్థ పరిధిలోని ప్రధాన మురుగు కాల్వలు, మున్సిపల్, ప్రభుత్వ స్థలాల్లో బడ్డీ కొట్లు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి. ఖాళీ జాగా కనిపిస్తే చాలు.. రాత్రికి రాత్రి వాటిలో దుకాణాలు వెలుస్తున్నాయి. కొందరు చోటా నాయకులు అమాయకుల అవసరాలను ఆసరా చేసుకుని నిబంధనలకు విరుద్ధంగా వీటిని ఏర్పాటు చేయిస్తున్నారు. కొన్ని డివిజన్ల పరిధిలో రూ.10 వేల నుంచి రూ.20 వేల వరకు వసూలు చేస్తున్నారు. దీనికి కొందరు కార్పొరేషన్ సిబ్బందీ సహకరిస్తున్నారనే ఆరోపణలున్నాయి.

జీజీహెచ్ ఔషధ పంపిణీ విభాగం వెనుక ప్రహరీ వద్ద బడ్డీలు

విచిత్రంగా విద్యుత్తుశాఖ వాదన

మేం వ్యాపారం చేస్తున్నాం.. ఎవరికైనా కనెక్షన్ ఇచ్చేస్తాం.. బడ్డీ కొట్ల నుంచి యూనిట్‌కు రూ.10 వసూలు చేస్తాం.. మాకు వాటికి అనుమతులతో పని లేదని విద్యుత్తుశాఖ అధికారులు పేర్కొనడం గమనార్హం. ఒకవేళ ఆక్రమణల తొలగింపులో దుకాణాలు తీసేటప్పుడు వైర్లు కట్ చేసి, మీటరు వెనక్కి తెచ్చేసుకుంటామని చెబుతున్నారు. ఇంటికి కనెక్షన్ ఇవ్వడానికి ముప్పుతిప్పలు పెట్టే ఈ శాఖ సిబ్బంది, బడ్డీల విషయంలో అత్యుత్సాహం చూపిస్తున్నారు.

జీజీహెచ్ వద్ద మరీ దారుణం

జీజీహెచ్‌లో రోగులకు ఔషధాలు పంపిణీ చేసే కేంద్రానికి వెనుక భాగంలో ప్రహరీకి బయట ఇష్టానుసారంగా బడ్డీలు పెట్టారు. గతంలో ఈ ఔషధ కేంద్రంలో విద్యుదాఘాతంతో ప్రమాదం జరిగింది. ఇప్పుడు ఇక్కడ వంట గ్యాస్, ఇతర సామగ్రి వినియోగించే బడ్డీల నిర్వహణతో ఏదైనా ప్రమాదం జరిగితే ఔషధ విభాగానికి ముప్పు అని తెలిసినా, బడ్డీలు కొనసాగిస్తున్నారు. ● స్థానిక డెయిరీఫారం కూడలి నుంచి దుమ్ములపేట వెళ్లే ప్రధాన రహదారికి ఇరువైపులా మేజర్ డ్రెయిన్‌పై ఇబ్బడిముబ్బడిగా బడ్డీలు నిర్వహిస్తున్నారు. గతేడాది డ్రెయిన్లలో పూడికతీత పనులకు ఇక్కడ ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. ● స్థానిక జీపీటీ వద్ద వెండర్ జోన్ పేరుతో మురుగుకాల్వపై దుకాణాలు నిర్వహిస్తున్నారు. గతంలో కొన్నింటిని తొలగించినా, వివిధ కారణాలతో మిగతా వాటి జోలికి వెళ్లలేదు.

పూడికతీతకు ఇక్కట్లు

కొంత మంది నాయకులు బడ్డీలను నిర్మించి, వాటిని అద్దెకు ఇస్తూ లాభపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. వర్షాకాలం ముందు వేసవిలో డ్రెయిన్లలో పూడిక తీయాల్సి ఉంది. లేకపోతే ముంపు తప్పదు. ఆక్రమణలతో పూడిక తొలగింపు ఏటా సవాల్‌గా మారుతోంది. టౌన్ ప్లానింగ్ సిబ్బంది, వార్డు కార్యదర్శులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

తొలగింపునకు చర్యలు

ఆక్రమణల తొలగింపునకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తాం. క్షేత్రస్థాయిలో సిబ్బందికి ఆదేశాలిచ్చాం. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటాం.
- కృష్ణారావు, డీసీపీ, నగరపాలక సంస్థ

పైపులైను లీకులు సరిచేయండి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: నగర పరిధిలో తాగునీటి సరఫరాపై గురువారం నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్‌వీవీ సత్యనారాయణ సమీక్షించారు. స్థానిక భాస్కర్‌నగర్‌లో జరిగిన సమావేశానికి ఎస్ఈ పి.వెంకట్రావు అధ్యక్షత వహించారు. శ్రీకాకుళం జిల్లాలో జలవిష డయేరియా ప్రబలిన నేపథ్యంలో తాగునీటి ట్యాంకులను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలన్నారు. పైపులైన్ లీకేజీలను తక్షణం నియంత్రించాలని సూచించారు. ప్రతి రోజూ నీటి నమూనాలు సేకరించి పరీక్షలు చేయించాలన్నారు. ఈఈ మత్స్యరాజు, డీఈ లక్ష్మీనారాయణ, ఎలక్ట్రికల్ డీఈ వీరేంద్ర పాల్గొన్నారు.

పుష్కరాలపై సమీక్ష

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రానున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై గురువారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అమరావతి నుంచి కలెక్టర్లు, జేసీలు, అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించారు. కలెక్టరేట్ నుంచి జేసీ అపూర్వభరత్, డీఆర్వో తిప్పేనాయక్, అధికారులు హాజరయ్యారు. కాకినాడ జిల్లాలోని గోదావరి స్నానఘట్టాలు, ఏర్పాట్లు, సంబంధిత అంశాలను అధికారులు నివేదించారు.

సదస్సు జర్నల్స్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ సర్రాజు, ప్రిన్సిపల్ ఆంజనేయులు, డాక్టర్ హరిరామప్రసాద్ తదితరులు

భారతీయ విజ్ఞాన వ్యవస్థలు.. సమాజానికి మూల స్తంభాలు

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: భారతీయ విజ్ఞాన వ్యవస్థలు సమాజానికి మూలస్తంభాలని హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ) ప్రొఫెసర్ డా.సర్రాజు అన్నారు. స్థానిక పీఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ విజ్ఞాన సదస్సు గురువారం ప్రారంభమైంది. సర్రాజు మాట్లాడుతూ వేదాలు, పురాణాలు, ఉపనిషత్తులు, కావ్యాలు.. జ్ఞానానికి మూలాధారాలని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డా.కందుల ఆంజనేయులు మాట్లాడుతూ భారతీయ విజ్ఞాన వ్యవస్థలు విజ్ఞానాన్ని నైతికతతో కలిపి చూశాయన్నారు. ఆధునిక కాలంలో మానసిక ఆరోగ్యానికి యోగా, ధ్యానం అవసరమని సూచించారు. సదస్సు కన్వీనర్ డా.హరిరామప్రసాద్ మాట్లాడుతూ జాతీయ నూతన విద్యా విధానంలో స్వదేశీ జ్ఞానంపై దృష్టిపెట్టే అవకాశం దొరికిందన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ ఉప కులపతి డా.పి.రాజశేఖర్ విజ్ఞానాన్ని పెంపొందించుకోవటానికి ఇటువంటి సదస్సులు దోహదపడతాయని చెప్పారు. జర్మనీ, శ్రీలంక, నేపాల్‌కు చెందిన పలువురు ప్రొఫెసర్లు ఆన్‌లైన్‌లో మాట్లాడారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా.సంజీవకుమార్, అధ్యాపకులు డా.జయదేవ్, డా.పాండురంగారావు, డా.ఎం.వెంకటేశ్వరరావు, డా.కె.రాజమాణిక్యం, బి.చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

నిధుల మంజూరు, పెండింగ్ ప్రాజెక్టులపై వినతి

కాకినాడ నగరం, న్యూస్‌టుడే: కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు గురువారం సీఎం చంద్రబాబును అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు. కాకినాడకు మూడో వంతెన నిర్మాణం, నగర ప్రజలకు ఇళ్ల స్థలాల మంజూరు, అదనంగా టిడ్కో ఇళ్ల నిర్మాణం, ఉప్పుటేరు కాలువలో బోటు షికారు వంటి అంశాలను సీఎంకు వివరించారు. జగన్నాథపురానికి గతంలో ప్రతిపాదించిన ప్రత్యేక తాగునీటి ప్రాజెక్టుకు నిధులు మంజూరు చేయాలని, సామాజిక భవనాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఆయా అంశాలపై వినతిపత్రం అందజేశారు.

సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కొండబాబు

పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలి

కాకినాడ నగరం: పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాలని కాకినాడ నగర ఎమ్మెల్యే వనమాడి కొండబాబు కోరారు. ఆ దిశగా పరిశ్రమల యాజమాన్యాలు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం ఆదేశించాలని విన్నవించారు. దీనిపై గురువారం కొండబాబు అసెంబ్లీలో మాట్లాడారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ రాష్ట్రంలో భారీ, ఇతర పరిశ్రమల స్థాపనకు కృషిచేస్తున్నారని వివరించారు. పరిశ్రమల కోసం భూమి ఇచ్చిన రైతు కుటుంబాలు, స్థానికులకు ఉద్యోగావకాశాలు కల్పించాల్సి ఉందన్నారు. ప్రధానంగా మత్స్యకార కుటుంబాలకు అవకాశాలు కల్పించేలా చూడాలని ఎమ్మెల్యే కోరారు. కొన్ని సంస్థలు గతంలో స్థానికులకు ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, పరిశ్రమలు పూర్తిగా ఏర్పాటయ్యాక హామీని నిలబెట్టుకోలేదని ఉదహరించారని కొండబాబు చెప్పారు.

పాల కేంద్రాల్లో అధికారుల తనిఖీలు

పిఠాపురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం శివారులో కల్తీ పాల ఘటనలో పలువురు మృతి చెందిన నేపథ్యంలో కాకినాడ జిల్లాలోనూ పాల కేంద్రాల తనిఖీ జరుగుతోంది. అందులో భాగంగా గురువారం కాకినాడ జిల్లా ఆహార తనిఖీ భద్రత అధికారి కేవీ సుబ్బారావు పిఠాపురంలో పర్యటించారు. అంబేడ్కర్ సెంటర్‌లో మూడు, మార్కెట్ సెంటర్‌లో ఒక కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతిరోజూ సేకరించి కేంద్రాలకు పంపేవిగా గుర్తించారు. నమూనాలు తీసుకున్నారు. కల్తీ పాలు సేకరించడం, అమ్మడం నేరమని హెచ్చరించారు. ● సామర్లకోట: సామర్లకోట పట్టణంలో అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. మఠం సెంటర్, విఘ్నేశ్వర థియేటర్ సెంటర్‌లలో నాలుగు కేంద్రాల్లో తనిఖీ చేసి పాల నమూనాలు సేకరించారు.

యూసీఈకే ప్రిన్సిపల్‌గా పద్మరాజు

గాంధీనగర్, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూకే ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగానికి చెందిన కె.పద్మరాజును యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్(యూసీఈకే) ప్రిన్సిపల్‌గా నియమిస్తూ ఉప కులపతి సీఎస్ఆర్‌కే ప్రసాద్ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ప్రిన్సిపల్‌గా ఉన్న డా.మోహన్‌రావును బాధ్యతల నుంచి రిలీవ్ చేశారు.

విలీన గ్రామాల్లో ఎన్నికలు జరిపించాలి

సర్పవరం(కరప): విలీన గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించకపోవడంతో అభివృద్ధి కుంటుపడిందని విచారం వ్యక్తం చేశారు. కాకినాడ గ్రామీణ మండలం వలసపాకలలో గురువారం వివిధ పార్టీలకు చెందిన నాయకులు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి కాకినాడ నగరపాలికలో విలీనం చేసిన శివారు గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించకపోవడం ఇబ్బందిగా మారిందన్నారు. ఆర్థిక సంఘం నిధులు మంజూరు కావడం లేదని వాపోయారు. జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, శ్రీనుబాబు, రామకృష్ణ, రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

వలసపాకలలో మాట్లాడుతున్న వివిధ పార్టీల నాయకులు

అధ్వానంగా కాలువ..

కాకినాడ, గొడారిగుంటలోని ఓ వీధిలో రహదారి పక్కన ప్రధాన కాలువ అధ్వానంగా దర్శనమిస్తోంది. కాలువ గట్టుపై పిచ్చి మొక్కలు, పొదలు మొలిచాయి. అవి కాలువలోకి చొచ్చుకుని పోవడంతో కాలువ మురుగు పారే వీలులేకుండా ఉంది. వ్యర్థాలు సైతం పేరుకుపోయాయి. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్

కుంగిన ఇనుపచట్రం

సిద్ధార్థనగర్‌లోని క్రాస్‌రోడ్డు నెం 9 కూడలి వద్ద రహదారిపై ఇనుపచట్రం కుంగి ప్రమాదకరంగా ఉంది. దాంతో ఆ మార్గంలో రాకపోకలు సాగించేందుకు వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. పలువురు ప్రమాదాల పాలయ్యారు. సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తిచేస్తున్నారు. – న్యూస్‌టుడే, మసీదు సెంటర్

వ్యాను కొంచెం.. లోడు ఘనం

చిన్నపాటి గూడ్స్ వ్యాన్‌లో పైవరకు నిండుగా ప్లాస్టిక్ డ్రమ్ములు ఉంచుకుని నిత్యం రద్దీగా ఉండే గొడారిగుంట కూడలి ప్రాంతంలో ఇలా వెళుతున్నారు. సడన్ బ్రేక్ వేసినా.. ఏ మాత్రం అదుపు తప్పినా.. వెనుక వచ్చే వాహనదారులకు ముప్పే. ఇలాంటి ప్రయాణాలకు సంబంధిత శాఖ అధికారులు అడ్డుకట్ట వేయాలని నగర వాసులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, సాంబమూర్తినగర్

ఆదమరిచారో.. ఆసుపత్రి పాలే!

కాకినాడ శశికాంత్‌నగర్ బైపాస్ రహదారి నుంచి వలసపాకల కూడలికి వెళ్లే దారిలో నెలరోజుల కిందట భూగర్భ పైపులైను నిమిత్తం రోడ్డు పక్కన తవ్వకాలు చేపట్టారు. పని పూర్తయిన తరువాత రెండు, మూడు చోట్ల గుంతలను పూడ్చకుండా వదిలేశారు. దీంతో రాత్రి సమయంలో గుంతలు కనపడక ద్విచక్ర వాహనదారులు, పాదచారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, భానుగుడి సెంటర్

అక్రమాలపై సమగ్ర విచారణకు డిమాండు

కలెక్టర్‌ను కలిసిన డ్రైవర్ల సంఘం ప్రతినిధులు

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘానికి కాకినాడలో ఉన్న భవనం నిర్వహణలో పెద్ద ఎత్తున అక్రమాలు జరిగాయని, దీనిపై వచ్చే ఆదాయాన్ని గోల్‌మాల్ చేశారని, సమగ్ర విచారణ జరిపించాలని ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం కలెక్టర్ షాన్‌మోహన్‌ను ఉమ్మడి జిల్లా ప్రభుత్వ వాహన డ్రైవర్ల సంఘం అధ్యక్షుడు ఎస్‌వీఎస్‌కే వర్మ, కార్యదర్శి పి.శ్రీనివాస్, ప్రతినిధులు జి.రాంబాబు, కె.రవికుమార్ వినతి పత్రం అందజేశారు. ఈ భవనం ద్వారా వచ్చే ఆదాయంపై ఆడిట్ చేయించారని, సహకార శాఖ అధికారులు నివేదిక ఇచ్చారని, దీన్ని ప్రభుత్వానికి పంపి, అక్రమాలకు బాధ్యులపై చర్యలు చేపట్టాలని కోరారు. లెక్కా పత్రం లేకుండా రూ.లక్షల్లో సంఘం సొమ్మును దుర్వినియోగం చేశారని, సమగ్ర విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. జనవరి 18న సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నామని వివరించారు.

ఏడుగురికి సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతి

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: రెవెన్యూశాఖలో ఉమ్మడి తూర్పుగోదావరి యూనిట్ పరిధిలో పనిచేస్తున్న ఏడుగురు జూనియర్ సహాయకులకు సీనియర్ సహాయకులుగా ఉద్యోగోన్నతులు కల్పిస్తూ గురువారం ఉమ్మడి జిల్లా నోడల్ అధికారి, కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్‌మోహన్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో ముగ్గురు కాకినాడ జిల్లా, ఇద్దరు తూర్పుగోదావరి జిల్లా, ఇద్దరు అంబేడ్కర్ కోనసీమ జిల్లాలకు చెందిన వారు ఉన్నారు. వీరిని మూడు జిల్లాలకు కేటాయించారు. అక్కడి జేసీ, డీఆర్వోలు వీరికి ఆయా జిల్లాల్లో పోస్టింగ్‌లు ఇవ్వనున్నారు.

రోడ్డు నిర్మాణాల్లో ప్రమాణాలు పాటించండి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం నియోజకవర్గానికి అధికంగా పంచాయతీరాజ్ శాఖ నుంచి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామని ఆ శాఖ ఎస్ఈ విజయకుమారి తెలిపారు. గురువారం ఆమె పిఠాపురం మండలంలో పర్యటించారు. చిత్రాడ గ్రీన్ సిటీలో నిర్మించిన రోడ్లు, వెల్దుర్తిలో నిర్మించిన బీటీ రోడ్లు, కాలువలు, ఇతర నిర్మాణాలను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలిస్తుండాలని అధికారులను ఆదేశించారు. గుత్తేదారులకు బిల్లులు సకాలంలో చెల్లింపులు జరుగుతాయన్నారు. డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా మ్యాన్‌హోల్స్..

నెలల గడుస్తున్నా మరమ్మతులు శూన్యం

సాంబమూర్తినగర్(కాకినాడ), న్యూస్‌టుడే: పేరుకే ఆకర్షణీయ నగరం.. రహదారులపై అడుగు పెడితే అన్నీ అడ్డంకులే. రోజులు కాదు.. నెలలు గడుస్తున్నా వాటి మరమ్మతుల ఊసే లేదు. ఇదీ కాకినాడ నగరంలోని మ్యాన్‌హోల్స్ పరిస్థితి. ప్రధాన రహదారులతోపాటు కూడళ్లు, పలు కాలనీ వీధుల్లో కల్వర్టుల వద్ద ఏర్పాటు చేసిన మ్యానహోల్స్‌పై ఏర్పాటు చేసిన ఇనుప గ్రిల్స్ కొన్ని ఊడిపోగా.. మరికొన్ని శిథిలావస్థలో ఉన్నాయి. దీంతో నగర వాసులు రాకపోకల సమయంలో నిత్యం అవస్థలు పడుతున్నారు. పలువురు ప్రమాదాలకు గురవుతున్నారు.

వెంకట్‌నగర్ నాలుగు రోడ్ల కూడలి వద్ద అడ్డుగా ఇలా..

పోస్టల్‌కాలనీలో మలుపు వద్ద రాళ్లు వేసి వదిలేశారిలా..

ఆయా ప్రాంతాల్లో ఇలా..

● నిత్యం రద్దీగా ఉండే వెంకట్‌నగర్ ప్రధాన రహదారిలో వాటర్ ట్యాంకు సమీపంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద మ్యాన్‌హోల్‌పై ఇనుప గ్రిల్ శిథిలమై మూడు నెలలైనా మరమ్మతులు చేపట్టలేదు. దీంతో వాహనదారులు, పాదచారులు నిత్యం ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మలుపు తిరిగే క్రమంలో ప్రమాదాలకు గురవుతున్నారు.

● పోస్టల్‌కాలనీ నుంచి లక్ష్మీనారాయణనగర్‌కు వెళ్లే మూడు రోడ్ల కూడలి వద్ద కూడా ఇదే పరిస్థితి. మ్యాన్‌హోల్‌పై ఇనుప గ్రిల్ లేదు. అందులో రాళ్లు వేసి వదిలేశారు. నెలలు గడుస్తున్నా కొత్త గ్రిల్ ఏర్పాటు చేయలేదు. ఆ దారిలో వెళ్లే కళాశాల విద్యార్థులు, వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు.

● ఇక దుమ్ములపేట బైపాస్ రహదారిలో హోల్‌సేల్ మార్కెట్ వద్ద, అశోక్‌నగర్ నారాయణ పాఠశాల రహదారిలో, సిద్ధార్థనగర్, డెయిరీఫారం రాజీవ్ గృహకల్ప సముదాయాల వెనుక రహదారి.. ఇలా పలు చోట్ల మ్యాన్‌హోల్స్‌పై ఇనుప గ్రిల్స్ లేవు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని నగర వాసులు కోరుతున్నారు.

విద్యార్థి దశలోనే క్రమశిక్షణ అవసరం

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: విద్యార్థి దశలోనే క్రమశిక్షణ కలిగి ఉండాలని, అప్పుడే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమని డాక్టర్ పి.ప్రభావతి అన్నారు. కాకినాడ శశికాంత్‌నగర్ భాష్యం పాఠశాల వార్షికోత్సవం ప్రిన్సిపల్ కె.చంద్రశేఖర్ అధ్యక్షతన గురువారం ఘనంగా జరిగింది. ఛాంప్స్ ప్రిన్సిపల్ ఎం.సూర్యజ్యోతి ఆధ్వర్యంలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ప్రదర్శన

విద్యార్థులతో క్లబ్ ప్రతినిధులు

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి

సాంబమూర్తినగర్, న్యూస్‌టుడే: విద్యార్థులు క్రమశిక్షణతో చదివి, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని అలయన్స్ క్లబ్ ఆఫ్ కాకినాడ శరవణ అధ్యక్షుడు యాళ్ల రత్నారావు అన్నారు. ఏఎంజీ పాఠశాలలో గురువారం పదోతరగతి విద్యార్థులకు రైటింగ్ ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రధానోపాధ్యాయిని చందన సబ్బవరపు మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం జీవితాన్ని ఉదాహరణగా చూపిస్తూ కష్టపడి పనిచేస్తే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చన్నారు. యడవిల్లి మురళీధర్, దిలీప్‌కుమార్ సధనాని, కొవ్వూరి మునిరెడ్డి, ఆర్ రవిశంకర్ పట్నాయక్, సతీష్ నంబూరి, ఈశ్వరి, మనోహర్ మలాది తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠ

పూజలు చేస్తున్న అధికారులు

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: దేవాదాయ శాఖ ఉప కమిషనర్ కార్యాలయం ఆవరణలోని శ్రీ సంపత్ విజయ్ గణపతి వినాయక దేవస్థానంలో ధ్వజస్తంభ ప్రతిష్ఠ గురువారం వైభవంగా నిర్వహించారు. యంత్ర స్థాపన, దేవాలయ బలి, శిఖర కలశాభిషేకం పూజల అనంతరం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో 30 అడుగుల ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. భక్తులు పెద్దసంఖ్యలో హాజరయ్యారు. ఉప కమిషనర్ డీఎల్‌వీ రమేష్, డీఈఓలు కె.నాగేశ్వరరావు, ఎస్.సుబ్బారావు, జిల్లా ఆలయ తనిఖీ అధికారి ఫణేంద్రకుమార్, ఈవో శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు జోగయ్యశాస్త్రి, ప్రసాద్, దాతలు సుబ్రహ్మణ్యం, డీఈ ఉదయ్‌కుమార్, ఈవో వి.శ్రీనివాస రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

పత్రాలు లేని వాహనాలు స్వాధీనం

మసీదు సెంటర్(కాకినాడ), న్యూస్‌టుడే: ప్రజల భద్రతకు, అసాంఘిక కార్యకలాపాల నివారణకు తరచూ తనిఖీలు నిర్వహిస్తున్నామని కాకినాడ ఒకటో పట్టణ సీఐ ఎం.నాగదుర్గారావు తెలిపారు. గురువారం స్థానిక వన్‌టౌన్ పరిధిలోని రెల్లిపేట, ముగ్గుపేట ప్రాంతంలో వన్‌టౌన్ సీఐ, త్రీటౌన్ సీఐ సత్యనారాయణ, పోర్టు సీఐ సునీల్‌కుమార్ ఆధ్వర్యంలో కార్డెన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీట్ ఉన్నవారి ఇళ్లల్లో తనిఖీలు చేశారు. సరైన పత్రాలు లేని 26 ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 50 మందికి పైగా పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

తనిఖీలు చేస్తున్న సీఐ నాగదుర్గారావు తదితరులు

అంధత్వ నివారణ సేవలు అభినందనీయం

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో నివారించదగిన అంధత్వాన్ని నిర్మూలించే లక్ష్యంతో పనిచేస్తున్న ఏఎల్ ఐ ఫౌండేషన్ మేనేజింగ్ ట్రస్టీ, శ్రీసూర్య ఐ కేర్ సీఈవో ఏటీ రామ్‌ప్రసాద్ సేవలు అభినందనీయమని కలెక్టర్ షాన్‌మోహన్ పేర్కొన్నారు. ఈ నెల 22న హైదరాబాద్‌లో నిర్వహించిన యాక్ట్ స్వచ్ఛంద సంస్థ నుంచి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం ఎక్స్‌లెన్స్ అవార్డును స్వీకరించిన రామ్‌ప్రసాద్ గురువారం కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంత మత్స్యకారుల ప్రయోజనార్థం ప్రత్యేక కంటి సంరక్షణ ప్రాజెక్టుకు సంబంధించిన ఫిషర్‌మెన్ కేరేటోపతి గోడపత్రికను కలెక్టర్ ఆవిష్కరించారు.

నేడు చలో కలెక్టరేట్

కాకినాడ కలెక్టరేట్, న్యూస్‌టుడే: గ్రామ పంచాయతీ కార్మికుల జీతాలు పెంచాలని, టెండర్ల విధానం రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం చలో కలెక్టరేట్ నిర్వహించనున్నట్లు సీఐటీయూ నాయకుడు సీహెచ్ అజయ్‌కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు నిర్వహించే కార్యక్రమానికి కార్మికులు తరలిరావాలని కోరారు. కార్మికులకు ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, నెలకు రూ.21 వేలు ఇవ్వాలని, గుర్తింపుకార్డులు, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ, పింఛను సౌకర్యం కల్పించాలని, బకాయి వేతనాలు చెల్లించాలని, 132, 142, 680 జీవోలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

(c) eenadu

కాకినాడ గ్రామీణం

• కాకినాడ గ్రామీణం • పెద్దాపురం • పిఠాపురం

గృహ లబ్ధిదారుల సమస్యలు పరిష్కరించాలి

సర్పవరం(కరప): కాకినాడ గ్రామీణ పరిధిలోని గృహ నిర్మాణ లబ్ధిదారులు ఇక్కట్లు పడుతున్నారని, సమస్యను పరిష్కరించేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పంతం నానాజీ శాసన సభలో గురువారం ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీఎంఏవై అర్బన్ 2.0 ద్వారా లబ్ధిదారులకు రూ.2.50 లక్షలు మంజూరు చేస్తుండగా, రూరల్ లబ్ధిదారులకు రూ.1.59 లక్షలు మాత్రమే ఇవ్వడంతో చాలడం లేదన్నారు. రూ.2.50 లక్షలు మంజూరు చేసేలా ప్రభుత్వం చొరవ చూపాలన్నారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇళ్ల స్థలాలకు సంబంధించి కాగితాల్లో మాత్రమే లేఅవుట్లు ఉన్నాయని, స్థలం చూపించకపోవడంతో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయన్నారు. ఈ సమస్యలపై సమగ్ర దర్యాప్తు జరిపి లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

కాజులూరు: ప్రభుత్వ చెరువులు, భూములను పలు కుటుంబాలు నివాస స్థలాలుగా మార్చుకుంటున్నాయని తహసీల్దార్ రవీంద్రనాథ్ ఠాగూర్ అన్నారు. గురువారం వాచ్ డాగ్ కమిటీ సమీక్ష సమావేశంలో కీలక అంశాలపై చర్చించారు. పేదరికం, భూమి లభ్యతలో కొరత, నివాస హక్కులపై అవగాహన లేకపోవడమే కారణమన్నారు. సామాజిక విశ్లేషణ, అక్కడ నివసించే కుటుంబాల ఆర్థిక సామాజిక పరిస్థితులపై పూర్తి అధ్యయనం చేయాలని తెలిపారు. చట్టపరమైన చర్యలు, పునరావాసం, ఆక్రమణలపై చట్టపరమైన చర్యలు తీసుకోవడంతో పాటు వారికి నోటీసులు అందజేయాలన్నారు. సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో చక్రపాణి రావు, విద్యుత్తు శాఖ ఏఈ రెడ్డి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వేగేశ్వరావు, ఇన్‌ఛార్జి సర్వేయర్, ఇరిగేషన్ ఏఈ ప్రవీణ్, డ్రెయిన్ ఏఈ సుబ్బారావు పాల్గొన్నారు.

రక్షిత పథకం నీటి సరఫరాపై ఆరా

గొల్లప్రోలు: గొల్లప్రోలులో రక్షిత నీటి పథకం ప్రాజెక్టును ప్రజారోగ్య శాఖ ఎస్ఈ రత్నాకర్‌రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. నీటి నాణ్యతను పరిశీలించారు. శుభ్రపరుస్తున్న తీరు, ప్రజలకు సరఫరా చేసే విధానంపై ఆరా తీశారు. డీఈఈ బ్రహ్మతేజ్, ఏఈ అలీషా, సిబ్బందితో సమీక్షించారు.

పదో తరగతి విద్యార్థులకు సాయం

గొల్లప్రోలు: గొల్లప్రోలు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష రాసేందుకు పెన్నులు, హాల్ టిక్కెట్ భద్రపరిచే పౌచ్ వంటి సామగ్రిని స్వచ్ఛ గొల్లప్రోలు ప్రతినిధులు గురువారం పంపిణీ చేశారు. జొండాడ వెంకటరమణ వీటిని సమకూర్చారు. హెచ్ఎం రాఘవలక్ష్మి, స్వామివివేకానంద జ్ఞానమందిరం వ్యవస్థాపకుడు పడాల కన్నారావు, స్వచ్ఛ గొల్లప్రోలు కన్వీనర్ కొరిజెల్ల రాజా, కర్రి కొండలరావు, బొడపసిడి పుల్లపుర్రావు, వెంకట్రావు పాల్గొన్నారు.

నాగేశ్వరస్వామి గ్రామోత్సవం

గొల్లప్రోలు: ఆపద్ధ సమేత నాగేశ్వరస్వామివారి గ్రామోత్సవం గురువారం ఉదయం తాటిపర్తిలో నిర్వహించారు. ఉత్సవ మూర్తులను అలంకరించి పల్లకిలో ఉంచి ఊరేగించారు. కల్యాణ మహోత్సవంలో భాగంగా స్వామి, అమ్మవార్లకు అభిషేకాలు చేశారు. ఆలయ ఛైర్మన్ సత్యనారాయణ, వైస్ ఛైర్మన్ సూరకాబు, కార్యదర్శి శ్రీనుబాబు తదితరులు పాల్గొన్నారు.

పాడి పరిశ్రమతో రైతుల ఆదాయ వృద్ధి

కాజులూరు, న్యూస్‌టుడే: రైతుల ఆర్థిక అభివృద్ధికి పాడి పరిశ్రమ తోడ్పడుతుందని కాకినాడ జిల్లా పశుసంవర్ధక శాఖ జేడీ డాక్టర్ కేలా కృష్ణమూర్తి తెలిపారు. కాజులూరు పశు వైద్యశాల ప్రాంగణంలో గురువారం లేగదూడల ప్రదర్శన నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. మేలు జాతి పశువుల ఎంపిక, వాటి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునేందుకు అధికారుల సూచనలు, శాస్త్రీయ పద్ధతులు అనుసరించాలని సూచించారు. డీడీలు అంబేడ్కర్, కాంతారావు, వైద్యులు శ్రీరాం, కృష్ణారావు, వెంకటరమణ పాల్గొన్నారు.

మృత్యు మలుపులు

– న్యూస్‌టుడే, కొత్తపల్లి, గొల్లప్రోలు

రోడ్డు ప్రమాదాలు అత్యధికంగా ప్రమాదకర మలుపుల వద్దనే జరుగుతున్నాయి. ఆయా చోట్ల వాహనాల వేగాన్ని నియంత్రించలేని విధంగా ఉండడంతో అదుపుతప్పి చోదకులు బోల్తాపడుతున్నారు. మరికొన్ని ప్రాంతాల్లో మలుపుల వద్ద రహదారికి ఇరువైపులా తుప్పలు పెరిగిపోవడంతో ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించలేక ప్రమాదాల పాలవుతున్నారు. ఇంత జరుగుతున్నా.. సంబంధిత శాఖల అధికారులు ఆయా ప్రాంతాల్లో కనీస రక్షణ చర్యలు చేపట్టడం లేదు.

పిఠాపురం, కాకినాడ నియోజకవర్గాల పరిధిలో ఇటీవల అధిక ప్రమాదాలు చోటుచేసుకుని కొందరు ప్రాణాలు కోల్పోయి, మరికొందరు క్షతగాత్రులయ్యారు. ప్రస్తుతం రహదారి విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో మలుపుల వద్ద ప్రమాదాలను నివారించే చర్యలు తీసుకోవడం లేదు.

వాకతిప్ప శివారున ప్రమాదకరంగా ఇలా..

ఘటనలు ఇవిగో..

● కొత్తపల్లి నుంచి కొమరగిరి దారిలో అత్యంత ప్రమాదకరమైన మలుపు వద్ద అనేక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నెల 24న విద్యార్థులతో వెళ్తున్న ఆటో అదుపుతప్పి పంట కాలువలోకి దూసుకుపోయింది. ఈ ప్రమాదంలో ఓ విద్యార్థి తీవ్రంగా గాయపడ్డాడు. ఇదే మలుపు వద్ద గతంలో చోటుచేసుకున్న ప్రమాదంలో ముగ్గురు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవల ఓ పాఠశాల బస్సు ప్రమాదానికి గురైంది.

● పిఠాపురం మార్గంలోని సూరప్ప చెరువు సమీపంలో, కొండెవరం, నవఖండ్రవాడ ప్రాంతాల్లో ఉన్న మలుపుల వద్ద నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నెల 24న జెస్సీ అనే విద్యార్థిని రహదారి ప్రమాదానికి గురై ఇంటర్ ద్వితీయ సంవత్సరం పరీక్ష రాయలేకపోయింది. గతంలో ఇద్దరు విద్యార్థులు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఆటో ఢీకొట్టడంతో ప్రాణాలు కోల్పోయారు.

● గొల్లప్రోలు మండలంలోని దుర్గాడ దారి, తాటిపర్తి, మల్లవరం మార్గాల్లో మలుపులు ప్రయాణికులను భయపెడుతున్నాయి. గొల్లప్రోలు నుంచి రాయవరం వెళ్లే దారిపై అధికంగా మలుపులు ఉన్నాయి. వీటి వద్ద తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి.

● కాకినాడ రూరల్ నియోజకవర్గంలోని పండూరు నుంచి అచ్చంపేట జంక్షన్, వాకలపూడి, కరప, పెదపూడి రహదారుల్లో మలుపుల వద్ద నిత్యం ప్రమాదాలు చోటుచేసుకుని జనం ప్రాణాలు కోల్పోతున్నారు.

నివారణ చర్యలు చేపడతాం

రహదారుల్లో ఏయే ప్రాంతాల్లో ప్రమాదకర మలుపులు ఉన్నాయో గుర్తిస్తాం. ఆయా చోట్ల ప్రమాదాల నివారణ చర్యలు తీసుకుంటాం. ప్రయాణికులు మలుపులను గుర్తించేలా హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. – నరసయ్య, ర.భ.శాఖ డీఈ

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

గొల్లప్రోలు: దుర్గాడ, ఎ.విజయనగరంలో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరైన రూ.4 లక్షల ఆర్థిక సాయం చెక్కులను తెదేపా యువ నాయకుడు గిరీష్ వర్మ గురువారం పలువురికి పంపిణీ చేశారు. నాయకులు తూము బాబు, పెనుగొండ లక్ష్మీపతి, బేతా సత్యనారాయణ, ధనుంజయవర్మ, రామకృష్ణరాజు పాల్గొన్నారు.

సచివాలయ భవనం ప్రారంభం

కొత్తపల్లి: యు.కొత్తపల్లి మండలం కొమరగిరిలో నూతనంగా నిర్మించిన సచివాలయ భవనాన్ని గురువారం సర్పంచి కందెల్లి సత్యశ్రీ ఆధ్వర్యంలో ప్రారంభించారు. పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఎంపీటీసీ మాజీ సభ్యుడు నూకరాజు, బాబీ పాల్గొన్నారు.

విద్యుత్తు సరఫరాకు అంతరాయం రేపు

సర్పవరం(కరప): రమణయ్యపేట సెక్షన్ పరిధిలో 11 కేవీ విద్యుత్తు లైన్ మరమ్మతులు చేపట్టనున్నారు. ఈ నేపథ్యంలో 28వ తేదీన ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఈఈ ఉదయ్‌భాస్కర్ తెలిపారు. దుర్గావిద్యుత్తునగర్, ఫ్రెండ్స్ కాలనీ, నూకాలమ్మగుడి ఏరియా, సీటీవో కాలనీ, వైద్యనగర్ తదితర ప్రాంతాల వారు గమనించి సహకరించాలని కోరారు. ● తాళ్లరేవు: తాళ్లరేవు విద్యుత్తు సబ్‌స్టేషన్ పరిధిలోని కొత్త లైన్ పనుల నిమిత్తం ఈ నెల 28వ తేదీ ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలుపుదల చేస్తున్నట్లు డీఈ ఎస్.ఉదయభాస్కర్ తెలిపారు.

28న కౌన్సిల్ సమావేశం

పెద్దాపురం: పురపాలిక కౌన్సిల్ సమావేశం ఈ నెల 28న ఉదయం 11 గంటలకు కౌన్సిల్ హాల్‌లో నిర్వహిస్తున్నట్లు కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి కౌన్సిల్, కో ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు హాజరుకావాలని కోరారు.

పాల కేంద్రాల్లో తనిఖీలు

పిఠాపురం, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం శివారులో కల్తీ పాల ఘటనలో పలువురు మృతి చెందిన నేపథ్యంలో కాకినాడ జిల్లాలోని పాల కేంద్రాల తనిఖీ జరుగుతోంది. అందులో భాగంగా గురువారం కాకినాడ జిల్లా ఆహార తనిఖీ భద్రత అధికారి కేవీ సుబ్బారావు పిఠాపురంలో పర్యటించారు. అంబేడ్కర్ సెంటర్‌లో మూడు, మార్కెట్ సెంటర్‌లో ఒక కేంద్రాన్ని పరిశీలించారు. ప్రతి రోజూ సేకరించే కేంద్రాలకు పంపేవి గుర్తించారు. నమూనాలను తీసుకున్నారు. కల్తీ పాలు సేకరించడం, అమ్మడం నేరమని హెచ్చరించారు. ● సామర్లకోట: సామర్లకోట పట్టణంలో అధికారుల బృందం తనిఖీలు నిర్వహించింది. మరం సెంటర్, విష్ణ్వాలయ థియేటర్ సెంటర్‌లలో నాలుగు కేంద్రాల్లో తనిఖీ చేసి పాల నమూనాలు సేకరించారు. ● పెద్దాపురం: జిల్లావ్యాప్త కార్యక్రమంలో భాగంగా పెద్దాపురం పట్టణం జగ్గంపేట రహదారిలోని శ్రీ పాల కేంద్రాన్ని గురువారం ఆహార భద్రత, పశుసంవర్ధకశాఖ అధికారులు తనిఖీ చేశారు. అక్కడి పాల నమూనాలను సేకరించారు. వాటిని పరీక్షల నిమిత్తం ల్యాబొరేటరీకి పంపుతామని ఆహార భద్రత విభాగం అధికారి కేవీప్రసాద్ తెలిపారు. ● తాళ్లరేవు, న్యూస్‌టుడే: ప్రజలు తాగే పాలను కల్తీ చేస్తే చర్యలు తప్పవని తాళ్లరేవు పశుసంవర్ధకశాఖ వైద్యురాలు డి.సుధ హెచ్చరించారు. గురువారం తాళ్లరేవు చెరువు గట్టు కూడలిలోని సంగం పాల కేంద్రాన్ని పశుసంవర్ధకశాఖ వైద్యురాలు సుధ తనిఖీ చేశారు.

పిఠాపురంలో పాల నమూనాలు సేకరిస్తున్న సుబ్బారావు

వారాహి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠోత్సవం

కరప: కరప-పెనుగుదురు రహదారిలో నిర్మించిన శ్రీ వారాహి మాత ఆలయ ప్రారంభోత్సవం, విగ్రహ ప్రతిష్ఠను గురువారం వైభవంగా నిర్వహించారు. దాత వీరవెంకట సత్యనారాయణ ఆలయాన్ని సర్వాంగ సుందరంగా నిర్మించడంతోపాటు ఆరడుగుల అమ్మవారి విగ్రహాన్ని అయోధ్య బాలరాముడి విగ్రహాన్ని చెక్కిన అరుణ్ యోగిరాజ్‌తో తయారు చేయించారు. గురువారం విగ్రహ ప్రతిష్ఠను ప్రత్యేక పూజలతో నిర్వహించారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు దంపతులు దర్శించుకున్నారు. భారీ అన్నసమారాధన నిర్వహించారు. ● పెద్దాపురం: పెద్దాపురం పట్టణ పరిధి ఆర్బీపట్నం దారిలో శక్తి పీఠం ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం వారాహి అమ్మవారి ధ్యాన మందిరం, విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు జరిగాయి. వైకాపా నాయకుడు దవులూరి దొరబాబు కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. పురపాలిక ఉపాధ్యక్షుడు నెక్కంటి సాయిప్రసాద్, ట్రస్ట్ నిర్వాహకులు, వేద పండితులు పాల్గొన్నారు.

కరపలో విగ్రహాన్ని ప్రతిష్ఠించి పూజలు చేస్తున్న భక్తులు

బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

పిఠాపురం: పిఠాపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించే వార్షిక బ్రహ్మోత్సవాలకు గురువారం అంకురార్పణ జరిగింది. సాయంత్రం 6.30 గంటలకు అర్చకులు శ్రీవారి అనుజ్ఞ, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచనం, రక్షాబంధనం తదితర పూజలు నిర్వహించారు. శుక్రవారం శ్రీవారి శాంతి కల్యాణం వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఆలయ సూపరింటెండెంట్ మల్లికార్జున, సిబ్బంది సాయిగణేష్ పాల్గొన్నారు.

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించాలి

పిఠాపురం: కూటమి ప్రభుత్వం ఎన్నికలప్పుడు ఇచ్చిన హామీలను అమలు చేయాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి రామకృష్ణ డిమాండ్ చేశారు. గురువారం పిఠాపురంలో పలు ప్రాంతాల్లో స్థలాలు ఇవ్వాలంటూ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి నిరసన తెలిపారు. గత ప్రభుత్వంలో పట్టాలిచ్చి చేతులు దులుపుకొన్నారని, వారికి స్థలాలు చూపించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. నాయకులు తరిణి, రాజేశ్వరి, శ్రీదేవి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

నిర్మాణం.. నిరుపయోగం

కరపలో రూ.లక్షలు వెచ్చించి నిర్మించిన బీసీ కల్యాణ మండపాన్ని నెలలు గడుస్తున్నా వినియోగంలోకి తీసుకురాలేదు. దీంతో వివాహాలు తదితర శుభకార్యాలు నిర్వహించుకునేందుకు బీసీ సామాజికవర్గ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంపీడీవో శ్రీనివాస్‌కు చెప్పగా వాడుకలోకి తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, కరప

ప్రయాణం.. ప్రమాదకరం

మినీ వ్యాన్‌లో మహిళలు కిక్కిరిసి ప్రయాణం చేస్తుండటం చూసిన వారంతా ఇదేం తీరని విస్తుపోయారు. గొల్లప్రోలు ప్రధాన రహదారిపై నిబంధనలకు విరుద్ధంగా, పరిమితికి మించి ప్రయాణికులతో వ్యాన్ మితిమీరిన వేగంతో గురువారం ఇలా వెళ్లింది. ఇలా ప్రమాదకరంగా వాహనాలను నడిపేవారిపై చర్యలు తప్పవని ఎస్సై రామకృష్ణ హెచ్చరించారు. – న్యూస్‌టుడే, గొల్లప్రోలు

శిథిలం.. చర్యలు అవసరం

పెద్దాపురం నుంచి జగ్గంపేట, రాజమహేంద్రవరం వెళ్లే దారిలో గత తెదేపా ప్రభుత్వ హయాంలో గుర్రాల సెంటర్ చుట్టూ ఏర్పాటు చేసిన సిమెంట్ స్తంభాలు శిథిల స్థితికి చేరుతున్నాయి. మరమ్మతులు చేయించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి అధికారులను ఆదేశిస్తానన్నారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

పడవేనోయ్.. వాహనంపై రయ్

నీటిలోని బోటు రోడ్డెక్కింది. గురువారం కాకినాడ నుంచి కోరింగ వైపు ఓ బోటను వ్యానుపై ఇలా తరలించారు. గోదావరిలో చేపల వేట కోసం ఫైబర్ బోటును తయారు చేయించి ఇలా తీసుకువెళ్లారు. దీనిని ఆ మార్గంలో వెళ్లేవారు ఆసక్తిగా తిలకించారు. –న్యూస్‌టుడే, తాళ్లరేవు

మంచినీరు ఇక సురక్షితం

స్పందనకు వందనం

సామర్లకోట, న్యూస్‌టుడే: సామర్లకోట-పెద్దాపురం రోడ్డులోని తాగునీటి పైపులైన్ వాల్వ్ వద్ద సెప్టిక్ ట్యాంకర్లను కడుగుతున్నారు. దాంతో నీరు కలుషితమవుతోందని 'ఈనాడు'లో కలుషితం అవుతున్నా పట్టదా.. శీర్షికతో గురువారం చిత్ర కథనం ప్రచురితమైంది. పెద్దాపురం పురపాలిక కమిషనర్ శ్రీకాంత్‌రెడ్డి స్పందించారు. ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. స్థానిక సీబీఎం సెంటర్ సమీపంలోని వీబీఆర్ఐ వద్ద పైపులైన్ వాల్వ్‌పై జేసీబీతో సిమెంట్ రాళ్లను ఏర్పాటు చేశారు.

ప్రకటన

మా క్లయింట్ పడాల అర్జునరావు, S/o వెంకటాచలం, D.No.2-187, నవర గ్రామం, సామర్లకోట మండలం గారి కోరికపై ఈ ప్రకటన చేయడమైనది.

మా క్లయింటు 16-02-2026వ తేదీన సామర్లకోట రిజిస్ట్రార్ ఆఫీసులో పని నిమిత్తం రాగా, ఆయన భూమికి గల ఒరిజినల్ దస్తావేజు No.1820/88 Dt: 20/07/88 ఎక్కడో జారి పడిపోయినది. సదరు దస్తావేజు ఎవరికైనా దొరికినచో ఈ క్రింది అడ్రస్‌లో గాని లేదా మా క్లయింటుకు అందచెయ్యవలెను. సదరు దస్తావేజు గల ఆస్తిపై ఎవరైనా ఎటువంటి డాక్యుమెంట్స్ సృష్టించినా అవి అన్నియూ మా క్లయింట్‌ను బైండు చేయవని తెలియచేయడమైనది.

పాణంగిపల్లి రాజేషుబాబు,
అడ్వకేట్, కాకినాడ.

ఎస్సీ, ఎస్టీలకు ఉచిత సోలార్ విద్యుత్తు పథకం

సామర్లకోట: రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ,ఎస్టీలకు సోలార్ విద్యుత్తు పథకాన్ని ఉచితంగా అందిస్తోందని, వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని ఆ శాఖ ఈఈ ప్రభాకర్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ప్రధాన మంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్ మోడ్ కింద అందజేస్తుందన్నారు. సొంత ఇల్లు, ఇంటిపై సోలార్ పలకలు ఏర్పాటు చేసుకునే స్థలం ఉండి, 200 యూనిట్ల లోపు విద్యుత్తు వినియోగించేవారు ఈ పథకానికి అర్హులన్నారు.

పుంతదారులు అభివృద్ధి చేయాలని వినతి

తాళ్లరేవు: రైతులు పండించిన పంటను తరలించేందుకు వీలుగా పుంతదారుల్లో గ్రావెల్ రహదారులు నిర్మించాలని పటవల నీటి సంఘం అధ్యక్షుడు, కాజులూరు మండల డీసీ వైస్ ఛైర్మన్ కొత్తూరు కాశీ ఈశ్వరుడు కోరారు. కాకినాడలో గురువారం డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మికి వినతి పత్రం అందజేశారు. పటవల, ఈబీసీ కాలనీ, శాంతమూల, కొత్తూరు, రాఘవేంద్రపురం, రామన్నపాలెం గ్రామాల్లోని పుంతదారుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1 మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: కాకినాడ గ్రామీణం: 80085 74325 పెద్దాపురం: 80085 74198, పిఠాపురం: 80085 65544

సమస్య: వలసపాకల ఎస్సీకాలనీలోని ప్రాథమిక పాఠశాల వీధిలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. - **శ్రీనివాస్**

పరిష్కారం: ఏఈ ఈశ్వర్‌ప్రసాద్‌కు చెప్పగా సిబ్బందితో వీధి దీపాలకు మరమ్మతులు చేయించారు. **- న్యూస్‌టుడే, కరప**

సమస్య: గొల్లప్రోలు కంకరరేవళ్ల ప్రాంతంలో రోడ్డుపక్కన చెత్త పేరుకుపోయి ప్రజలు ఇబ్బందిపడుతున్నారు. **- స్థానికులు**

పరిష్కారం: పారిశుద్ధ్య పర్యవేక్షణాధికారి రఘుప్రసాద్ కార్మికులతో చెత్తను తొలగింపజేశారు. **- న్యూస్‌టుడే, గొల్లప్రోలు**

సమస్య: పట్టణం నుంచి రాజమహేంద్రవరం వెళ్లే దారి కాలువలో వర్షానికి చెత్త కొట్టుకొచ్చి మురుగు పారడంలేదు. **- భద్రరావు**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ఆదినారాయణకు చెప్పగా కార్మికులను పంపి శుభ్రం చేయించారు. – న్యూస్‌టుడే, పెద్దాపురం

సమస్య: అమినాబాదు మార్కెట్ సెంటర్‌లో వ్యర్థాలు పేరుకుపోయి దుర్వాసనతో ఇబ్బందిపడుతున్నాం. **- స్థానికులు**

పరిష్కారం: డిప్యూటీ ఎంపీడీవో గోవిందరాజు సిబ్బందితో వ్యర్థాల తొలగింపు చేపట్టారు. **- న్యూస్‌టుడే, కొత్తపల్లి**

సమస్య: పిఠాపురంలోని బొజ్జవారితోటలో మురుగు కాలువలు మట్టితో మూసుకుపోయి ఉన్నాయి. దోమలు పెరిగిపోతున్నాయి. - **సతీష్**

పరిష్కారం: పారిశుద్ధ్య అధికారి ప్రభాకర్‌కు చెప్పగా కాలువల్లో మట్టి తొలగింపు చేపట్టారు. **- న్యూస్‌టుడే, పిఠాపురం**

విలీన గ్రామాల్లో ఎన్నికలు జరిపించాలి

వలసపాకలలో మాట్లాడుతున్న వివిధ పార్టీల నాయకులు

సర్పవరం(కరప): విలీన గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతోందని వివిధ పార్టీలకు చెందిన నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. కాకినాడ గ్రామీణ మండలం వలసపాకలలో గురువారం వారు సమావేశం నిర్వహించి మాట్లాడుతూ కొన్నేళ్ల నుంచి కాకినాడ నగరపాలికలో విలీనం చేసిన శివారు గ్రామాల్లో ఎన్నికలు నిర్వహించక ఇబ్బందిగా మారిందన్నారు. ఆర్థిక సంఘం నిధులు మంజూరు కావడం లేదని వాపోయారు. జడ్పీటీసీ సభ్యుడు రామకృష్ణ, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, శ్రీనుబాబు, రామకృష్ణ, రమణ, రాజు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు బందోబస్తుతో ట్యాంకు నిర్మాణ పనులు

దుర్గాడలో పనులు పరిశీలిస్తున్న అధికారులు

గొల్లప్రోలు, న్యూస్‌టుడే: దుర్గాడలో పోలీసు బందోబస్తుతో ఓవర్ హెడ్ ట్యాంకు నిర్మాణ పనులను గురువారం ప్రారంభించారు. తాగునీటి ఎద్దడి శాశ్వత పరిష్కారానికి జల్‌జీవన్ మిషన్ పథకంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. స్థానికంగా స్థల వివాదంతో చాలాకాలంగా పనులు ప్రారంభం కాలేదు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అధికారులు స్థల పరిశీలన చేసి పనులు చేపట్టారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ అబ్దుల్ మతీన్, డీఈఈ పెద్దిశెట్టి కృష్ణ, తహసీల్దార్ రామ్‌కుమార్, ఎంపీడీవో సలాట్ రాజు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఐవోబీ శాఖ జనరేటర్‌కు మంటలు

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం కోటగుమ్మం సెంటర్‌లో ఐవోబీ శాఖ భవనం వెనక అమర్చిన 10 కేవీ జనరేటర్ నుంచి గురువారం సాయంత్రం ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్థానికులు బ్యాంకు అధికారులకు చెప్పడంతో వారు అగ్నిమాపక అధికారులకు సమాచారం ఇచ్చారు. ఫైర్ ఆఫీసర్ రామకృష్ణరాజు ఆధ్వర్యంలో సిబ్బంది మంటలను అదుపు చేశారు. విద్యుత్తు షార్ట్‌సర్క్యూట్ కారణంగా ప్రమాదం జరిగినట్లు అధికారులు పేర్కొన్నారు.

రోడ్డు నిర్మాణాల్లో ప్రమాణాలు పాటించండి

పిఠాపురం, న్యూస్‌టుడే: పిఠాపురం నియోజకవర్గానికి అధికంగా పంచాయతీరాజ్ శాఖ నుంచి రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నామని ఆ శాఖ ఎస్ఈ విజయకుమారి తెలిపారు. గురువారం ఆమె పిఠాపురం మండలంలో పర్యటించారు. చిత్రాడ గ్రీన్ సిటీలో నిర్మించిన రోడ్లు, వెల్దుర్తిలో నిర్మించిన బీటీ రోడ్లు, కాలువలు, ఇతర నిర్మాణాలను తనిఖీ చేశారు. ఎప్పటికప్పుడు నాణ్యతను పరిశీలిస్తుండాలని అధికారులను ఆదేశించారు. గుత్తేదారులకు బిల్లులు సకాలంలో చెల్లింపులు జరుగుతాయన్నారు. డీఈ వెంకటేశ్వరరావు, ఏఈ నూకరాజు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు నాణ్యతను చూస్తున్న పీఆర్ ఎస్ఈ

పబ్లిక్ నోటీసు

మా క్లయింట్ యు.కొత్తపల్లి మండలం, కుతుకుడిమిల్లి గ్రామ కాపురస్తులు దున్న వెంకట్రావు గారి కుమారుడు శ్రీనివాసరావు గారు మాకు ఇచ్చిన సంజాయిషీపై యిందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా.

ఈ దిగువ నోటీసు షెడ్యూల్ దాఖలా ఆస్తి మా క్లయింట్ స్వార్జితపు ఆస్తి అయివుండి, సదరాస్తి ది.15-07-2013వ తేదీ రిజిష్టర్డ్ క్రియ దస్తావేజురీత్యా అతని సోదరుడైన దున్న [illegible]

ఇటు మెరక.. అటు కోత

న్యూస్‌టుడే, తాళ్లరేవు

ఆత్రేయ గోదావరి ఇసుక మేటలతో మెరకేసింది. ఇసుక నీటి ప్రవాహాన్ని అడ్డు కోవడంతో ఎదురుగా ఉంటే శ్మశాన వాటిక, జాతీయ రహదారి వైపు ప్రాంతం కోతకు గురవుతోంది. శ్మశాన వాటిక భూమి ఎకరం వరకు నీటిలో కలిసి పోయింది. భవిష్యత్తులో ఇదే పరిస్థితి కొనసాగితే శ్మశాన వాటిక కనుమరుగయ్యే ప్రమాదం ఉందని సీతారామపురం గ్రామస్థులు వాపోతున్నారు.

కోరింగ వద్ద ఆత్రేయ గోదావరిలో ఇసుక మేటతో నీటి ప్రవాహం దిశ మారి కోతకు గురవుతున్న శ్మశానవాటిక భూమి

ఇదీ పరిస్థితి..

తాళ్లరేవు మండలం కోరింగ సమీపంలో సీతారామపురానికి చెందిన శ్మశాన వాటిక పూర్వీకుల నుంచి ఆత్రేయ గోదావరి చెంతనే ఉంటుంది. 20 ఏళ్ల కిందట తాళ్లరేవు నుంచి మట్లపాలెం వరకు గోదావరిలో డ్రెడ్జింగ్ నిర్వహించి ఇసుక మేటలను తొలగించారు. సీతారామపురం శ్మశాన వాటికకు ఎదురుగా ఉన్నచోట మట్టిని తొలగించకుండా డ్రెయిన్ శాఖ అధికారులు వదిలేశారు. ఆ ప్రాంతంలో ఇసుక మేటగా మారడంతో ఇటు శ్మశాన వాటిక, జాతీయ రహదారి వైపు భూమి కోతకు గురవుతోంది. 20 ఏళ్ల నుంచి ఇదే పరిస్థితి ఉంది. శ్మశాన వాటిక వైపు కోతను నివారించేందుకు రివిట్‌మెంట్ నిర్మాణం చేపట్టాలని, ఇసుక మేటను తొలగించి శ్మశాన వాటిక భూమిని కాపాడాలని గ్రామస్థులు కోరుతున్నారు. సమస్యను డ్రెయిన్‌శాఖ ఏఈ వీరబాబు దృష్టికి తీసుకెళ్లగా గోదావరిలో ఇసుక మేటలను తొలగించేందుకు ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి పంపించామన్నారు. అనుమతులు వచ్చిన వెంటనే ఇసుక మేటలను తొలగించే చర్యలు చేపడతామని తెలిపారు.

(c) eenadu

తుని
• తుని • ప్రత్తిపాడు • జగ్గంపేట

రైతులతో మాట్లాడుతున్న భువనేశ్వరి

మల్బరీ తోటలను రక్షించుకుందాం

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టుపురుగుల పెంపకంలో భాగమైన మల్బరీ తోటలను సంరక్షించుకోవడానికి శాస్త్రవేత్త డి.భువనేశ్వరి రైతులకు వివిధ అంశాలు వివరించారు. దొండవాక గ్రామంలో అవగాహన సదస్సు నిర్వహించి వేసవిలో వచ్చే తుక్రా వ్యాధి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు.

అలరించిన వేషధారణలు

గండేపల్లి, న్యూస్‌టుడే: మండల కేంద్రమైన గండేపల్లిలో విద్యారణ్యస్వామి ఆలయం వార్షికోత్సవ వేడుకలు గురువారం ప్రారంభమయ్యాయి. తిరువీధి మహోత్సవం, మేళతాళాలతో నగర సంకీర్తనలు, గాయత్రిమాత ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి, చిత్రంలో ఎంపీడీవో, ఎంఈవో

తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

కోటనందూరు, న్యూస్‌టుడే: కోటనందూరు మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ లగుడు శ్రీనివాస్ అధ్యక్షతన ఎంపీడీవో వెంకట నారాయణ గురువారం నిర్వహించారు. వేసవిలో తాగునీటికి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎంపీపీ ఆదేశించారు. పదో తరగతిలో వంద శాతం ఉత్తీర్ణతకు ప్రణాళికలు రూపొందించి అమలుపరుస్తున్నామని ఎంఈవో శ్రీనివాస్ సభ దృష్టిలో ఉంచారు. మహిళాసంఘాల సభ్యులు తీసుకున్న రుణాల ఆన్‌లైన్ ప్రక్రియ సాగుతుందని ఏపీఎం సూర్యకుమారి అన్నారు. ఉగాది వరకు 174 గృహాలను పూర్తిచేసేందుకు ప్రణాళికలు సిద్ధం అయ్యాయని, కొత్త ఇళ్ల మంజూరు సర్వే ఇప్పటికే పూర్తయ్యిందని వర్క్ ఇన్‌స్పెక్టర్ రవి తెలిపారు. ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన పథకంలో భాగంగా ప్రసవానికి రూ.6వేలు చొప్పున నగదు జమ చేస్తున్నామని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరస్వతి సమీక్షలో తెలియజేశారు. పశువులకు టీకాలు చరవాణికి వచ్చే ఓటీపీల ద్వారా వేస్తున్నామని వైద్యాధికారి రత్నతేజ అన్నారు.

ప్రజా సమస్యలపై చర్చిద్దాం.. రండి..!

నేడు కౌన్సిల్ చివరి సమావేశం

మార్చి 17తో ముగియనున్న పదవీకాలం

న్యూస్‌టుడే – తుని

పురపాలక సంఘం పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు, సమస్యలపై చర్చించేందుకు కౌన్సిల్ సభ్యులు ఈనెల 27న చివరిసారిగా సమావేశం కానున్నారు. దీనికోసం సుమారు 26 అంశాల అజెండాను సిద్ధం చేశారు. అయితే మార్చి 17తో ప్రస్తుత కౌన్సిల్ పదవీకాలం ముగుస్తుండటంతో ఈ సమావేశానికి ప్రాధాన్యం సంతరించుకుంది. శుక్రవారం జరిగే సమావేశంలోనే ప్రజా సమస్యలపై చర్చించి నిర్ణయాలు తీసుకోవడంతోపాటు ఆయా పనులకు నిధులు కేటాయించాలని పట్టణవాసులు కోరుతున్నారు.

కొందరు సభ్యుల్లో నిర్లిప్తత..

ఐదేళ్ల కిందట జరిగిన పురపాలక ఎన్నికల్లో 30 వార్డులకు వైకాపాకు చెందిన అభ్యర్థులే కౌన్సిలర్లుగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏడాది కిందట మెజారిటీ సభ్యులు తెదేపా వైపు మొగ్గుచూపడంతో అధికార పీఠం ఇటు మారింది. ఈ పరిణామాలతో వైకాపా సభ్యుల్లో తీవ్ర నిరాశ, నిస్పృహలు ఆవహించి వార్డుల్లో సమస్యలు పట్టించుకోవడం మానేశారు. మరికొందరు సమావేశాలకే రాకుండా అలకబూనారు. మరోపక్క వైకాపా నుంచి పార్టీలోకి వచ్చిన వారిని తెదేపా శ్రేణులు పెద్దగా కలుపుకోకపోవడం కూడా ఇబ్బందిగా మారింది.

పరిష్కారం కానివి ఇవి..

ఈ ఐదేళ్లల్లో అనేక ప్రతిపాదనలు చేసినా డంపింగ్‌యార్డుకు స్థలసేకరణ ఇప్పటికీ పూర్తి కాలేదు. ● మెయిన్ రోడ్డు, ఫీడర్‌రోడ్డు, గొల్లప్పారావు సెంటర్, జీఎన్‌టీ రోడ్డు, బెల్లపువీధి, పెద్దవీధి వంటి ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, పార్కింగ్ స్థలాల కేటాయింపు విషయంలో ఏవిధమైన చర్యల్లేవు. ● ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని పారిశుద్ధ్యం మెరుగు, ప్లాస్టిక్ అరికట్టడంలోనూ అదే తీరు. ● శివారు ప్రాంతాలకు రక్షిత తాగునీటి కొళాయిలు, వీధి దీపాలు ఏర్పడలేదు. ● వార్డుల్లో రూ.కోట్లు ఖర్చుచేసి సీసీ రోడ్లు, డ్రైన్లు, కల్వర్టుల నిర్మాణం చేపట్టామని చెబుతున్నా, కొన్నిచోట్ల బాగున్న రోడ్లపైనే మళ్లీ వేశారనే విమర్శలూ ఉన్నాయి. వీధుల్లోని చిన్నకాలువలు, కల్వర్టులు శుభ్రం చేయిస్తే సరిపోయేదానికి, యంత్రాలతో పూర్తిగా తొలగించి రూ.లక్షలు ఖర్చుచేసి మళ్లీ వేశారు. ● రద్దీగా ఉండే పెంటకోట రోడ్డులో ప్రమాదాల బారిన పడుతున్న 1-5వ తరగతి చదువుకునే పిల్లల కోసం రామకృష్ణాకాలనీలో ప్రత్యేక పాఠశాల ఏర్పడలేదు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారు చివరి సమావేశంలోనైనా తమ గళం వినిపించి పరిష్కారం కోసం కృషిచేస్తారని పట్టణప్రజలు కోరుతున్నారు.

ట్రాఫిక్ ఇబ్బందులతో మెయిన్‌రోడ్డు ప్రాంతం

కొరమీను పెంపకంపై అవగాహన

రౌతులపూడి, న్యూస్‌టుడే: రౌతులపూడి మండల మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీఎం త్రినాధమ్మ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తిదారుల సంఘాల సభ్యులకు కొరమీను పెంపకంపై అవగాహన కల్పించారు. డీఆర్‌డీఏ పీడీ జి.శ్రీనివాసరావు, ఉదయ్ సర్క్యులేటరీ ఆక్వా సిస్టమ్ ఎండీ ఉదయ్ కిషన్ మహిళలకు కొరమీను పెంపకంపై సందేహాలను నివృత్తి చేశారు. పెంపకం లాభసాటిగా ఉంటుందని, మహిళలు ఆర్థిక శక్తిగా ఎదిగేందుకు తోడ్పడుతుందన్నారు.

నేటి నుంచి మందకొండ మహాలక్ష్మి జాతర

గండేపల్లి,న్యూస్‌టుడే: గండేపల్లి మండలం సింగరంపాలెం గ్రామంలో శుక్రవారం నుంచి మందకొండ మహాలక్ష్మి అమ్మవారి జాతర ప్రారంభం కానుంది. నాలుగు రోజుల పాటు జరగనున్న ఈ జాతర మహోత్సవంలో భారీ బాణాసంచా పేలుళ్లు, కోలాటం వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

28న మెగా వైద్య శిబిరం

రౌతులపూడి, న్యూస్‌టుడే: మల్లంపేటలో ఈనెల 28వ తేదీన ఎన్టీఆర్ ట్రస్టు ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తామని సినీనటుడు రెడ్డి కార్తికేయ ఓ ప్రకటనలో తెలిపారు. మమత ఆసుపత్రి, రాఘవ ఆసుపత్రి, పుష్ప ప్రాథమిక కంటి ఆసుపత్రులకు చెందిన వైద్య బృందం శిబిరంలో సేవలందిస్తుందని తెలిపారు.

1వ తేదీన గురుకుల ప్రవేశ పరీక్ష

తుని గ్రామీణం: వి.కొత్తూరులో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బాలికల గురుకులంలో 5వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు మార్చి 1న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ డి.ప్రసన్న రాణి తెలిపారు. 6-10 తరగతుల బ్యాక్‌లాగ్ ఖాళీలకు మార్చి 2న జరగాల్సిన పరీక్ష 8వ తేదీకి మార్చామన్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు హాల్ టిక్కెట్లు డౌన్లోడ్ చేసుకుని, ఆధార్, ఫొటోతో పరీక్షకు రావాలన్నారు.

మత్తు పదార్థాలకు బానిసలు కావొద్దు

తుని గ్రామీణం, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దని రూరల్ సీఐ చెన్నకేశవరావు సూచించారు. గంజాయి వంటి మాదకద్రవ్యాలు వాడటంతో భవిష్యత్తు అంధకారం అవుతుందన్నారు. మత్తు పదార్థాలకు సంబంధించి ఏ సమాచారం ఉన్నా 1972కు కాల్ చేయాలన్నారు. డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమాల్లో భాగంగా గురువారం ప్రకటన విడుదల చేశారు.

సీసీ రోడ్ల పనులకు శంకుస్థాపన

పనులకు శంకుస్థాపన చేస్తున్న గాడి రాజుబాబు, నాయకులు

కోటనందూరు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వంతోనే గ్రామాల్లో అభివృద్ధి సాధ్యమని కాకినాడ పార్లమెంట్ తెదేపా అధికార ప్రతినిధి గాడి రాజుబాబు తెలిపారు. అల్లిపూడిలో నాయకులు అంకంరెడ్డి బుల్లిబాబు, పోతల సూరిబాబులతో కలిసి సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రూ.60 లక్షల నిధులతో ఏడు చోట్ల ప్రారంభమయ్యే ఈ పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. వెలగా వెంకట కృష్ణారావు, కృష్ణార్జున, అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

మట్టిదారులు లేకుండా చేస్తాం

కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మ కమిటీ ఛైర్మన్ ప్రకాష్

తొండంగి, న్యూస్‌టుడే: గ్రామంలో మట్టిదారులు లేకుండా చేస్తామని తుని డివిజన్ ఆత్మ కమిటీ ఛైర్మన్ నరహరిశెట్టి సూర్యప్రకాష్ అన్నారు. పీఈచిన్నాయిపాలెంలో గురువారం రూ.5 లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే యనమల దివ్య నిధులు మంజూరు చేయిస్తున్నారన్నారు. మాజీ వైస్ ఎంపీపీ వడ్డి రాంబాబు, నరహరశెట్టి సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి పథకాలకు నిధులు సమకూర్చండి

ఎమ్మెల్యే వినతిపత్రం పరిశీలిస్తున్న సీఎం

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: నియోజకవర్గంలోని సాగు నీటి సమస్యల పరిష్కారానికి, ఉపప్రణాళిక మన్యం అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. అమరావతిలో ముఖ్యమంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. సీఎం సానుకూలంగా స్పందించారని ఆమె తెలిపారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

తుని పట్టణం, న్యూస్‌టుడే: జడ్పీ బాలికోన్నత పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినులకు వీడ్కోలు కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. హెచ్‌ఎం జయంతి ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. పరీక్షకు హాజరవుతున్న విద్యార్థినులకు అట్టలు, పెన్నులు ఇతర సామగ్రిని పంపిణీ చేశారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో ఆడి, పాడి సందడి చేశారు. విజేతలకు బహుమతులు అందజేశారు.

పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థినులతో హెచ్‌ఎం, ఉపాధ్యాయులు

రెవెన్యూ ఉద్యోగుల సంఘం ఏర్పాటు

ఏలేశ్వరం, న్యూస్‌టుడే: అమరావతి రెవెన్యూ ఉద్యోగుల ఏలేశ్వరం మండల కమిటీ గురువారం ఏర్పాటైంది. ఛైర్మన్‌గా తహసీల్దార్ కె.కుశరాజు, కోఛైర్మన్, ఆర్‌ఐ పొన్నాలు, కన్వీనర్‌గా వీఆర్వో కిషోర్, కోశాధికారిగా వీఆర్వో శ్రీనివాస్, కార్యదర్శిగా సర్వేయర్ చరణ్ ఎన్నికయ్యారు. మరో ఏడుగురు కార్యవర్గ సభ్యులుగా నియమితులయ్యారు.

ఉద్యోగ సంఘ ప్రతినిధులు

మెరుగైన జీవన విధానం అలవర్చుకోవాలి

కోటనందూరు, న్యూస్‌టుడే: ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే మెరుగైన జీవన విధానం అలవరచుకోవాలని పీహెచ్‌సీ వైద్యురాలు సువర్ణ ప్రియాంక పేర్కొన్నారు. కె.ఎ.మల్లవరంలో గురువారం నిర్వహించిన ఆరోగ్య శిబిరంలో ఆమె మాట్లాడారు. వృద్ధులు, మహిళలకు వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేశారు. వేసవిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఆరోగ్య సహాయకుడు అప్పలనాయుడు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కె.ఎ.మల్లవరంలో పరీక్షలు చేస్తున్న సువర్ణ ప్రియాంక

ఉచిత కంటివైద్య శిబిరం

కిర్లంపూడి, న్యూస్‌టుడే : కిర్లంపూడి సత్యసాయి సేవాసమితి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని గురువారం సత్యసాయి సేవా మందిరంలో నిర్వహించారు. వేమగిరికి చెందిన పరమహంస నేత్రవైద్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కిర్లంపూడి, జగపతినగరం, చిల్లంగి గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్ని పరీక్షలు చేయించుకున్నారు. సత్యసాయి సేవాసమితి కన్వీనర్ ఓబిలిశెట్టి లక్ష్మీనారాయణ(బద్రీ) తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

మీరు సంప్రదించాల్సిన ఫోన్ నంబర్లు: తుని: 9100020946, ప్రత్తిపాడు: 98669 62946 జగ్గంపేట: 80086 22066
ఉ॥ 10 - మ॥ 1

పూడిక తీయించరూ..!

సమస్య: మండలంలోని పెరుమాళ్లపురంలో మురుగు నిల్వ ఉంటోంది. అనారోగ్య బారిన పడుతున్నాం.– రమేష్, గ్రామస్థుడు

సమాధానం: పంచాయతీ సిబ్బందికి తెలియజేసి కాలువల్లో పూడిక తీయిస్తాం. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటాం.
– చరణ్, పంచాయతీ కార్యదర్శి

న్యూస్‌టుడే, తొండంగి

సమస్య: మండలంలోని నెల్లిపూడి గ్రామంలో ఎస్సీ కాలనీ వద్ద కొళాయి నీరు వృథాగా పోతుంది.
– చిన్న, స్థానికుడు

పరిష్కారం: సిబ్బందిని పంపించి వృథాను అరికట్టాం.
– వీరబాబు, కార్యదర్శి, నెల్లిపూడి

– న్యూస్‌టుడే, శంఖవరం

వంతెనకు రక్షణగోడ నిర్మించారు..!

స్పందనకు వందనం

గోనేడ, తామరాడ గ్రామాల మధ్య ఏలేరు ప్రధాన కాలువపై ఉన్న వంతెనకు నాలుగు మూలలా రక్షణగోడలు ధ్వంసం కావడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. తరచూ జరుగుతున్న ప్రమాదాలపై 'వంతెనపై ప్రమాదాల నివారణకు రక్షణ చర్యలు చేపట్టాలి' అనే శీర్షికపై ఈనాడులో ప్రచురితమైన కథనాలపై స్పందించిన ర.భశాఖ అధికారులు ఎట్టకేలకు వంతెనకు నాలుగు వైపులా రైలింగ్ కూలిన ప్రదేశాల్లో రక్షణగోడలు నిర్మించారు. – న్యూస్‌టుడే, కిర్లంపూడి

రోజూ ఇదే తంతు..

జాతీయ రహదారికి అనుకుని జగ్గంపేట సెంటర్‌కు వెళ్లే అప్రోచ్ రోడ్లలో నిత్యం వాహనదారులు రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్లపైనే వాహనాలు నిలుపుదల చేయడం వల్ల ఈ సమస్య వస్తోందని ప్రయాణికులు చెబుతున్నారు. జడ్. రాంగపేట శివారు ఓ బ్యాంకు ఎదురుగా సైతం వాహనాలు నిలిపివేయడంతో బస్సులు, కార్లు వెళ్లేందుకు ఇబ్బందులు తప్పడం లేదని అసహనం వ్యక్తం చేస్తున్నారు. – న్యూస్‌టుడే, గండేపల్లి

నోరు తెరిచిన అపాయం

ప్రత్తిపాడు మండలంలోని ధర్మవరంలో సచివాలయం-3 సమీపంలో మురుగు కాలువలపై పలు చోట్ల సిమెంటు పలకలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. వీటిని దాటే క్రమంలో స్థానికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పెద్ద ప్రమాదం జరగక ముందే అధికారులు చర్యలు తీసుకోవాలని భాజపా జిల్లా నాయకుడు ఊటా వీరబాబు, గ్రామస్థులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, ప్రత్తిపాడు

కాలనీలో వసతులు మెరుగుపడేనా..!

జగ్గంపేట గ్రామీణం మండలంలోని కాట్రావులపల్లిలో నూతనంగా ఏర్పాటైన జగనన్న కాలనీలోని వీధులు అధ్వానంగా ఉన్నాయి. సుమారు 100 ఇళ్లు ఉన్న ఈ కాలనీ అభివృద్ధికి నోచుకోక స్థానికులు అవస్థలు పడుతున్నారు. డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో మురుగునీరు వీధుల మధ్య నుంచి పారుతోందని కాలనీవాసులు వాపోతున్నారు.
– న్యూస్‌టుడే, జగ్గంపేట గ్రామీణం

జనసేన సభ్యత్వాల నమోదు

ఏలేశ్వరం, రౌతులపూడి, న్యూస్‌టుడే: ఏలేశ్వరంలో జనసేన ఉద్యమ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ఆ పార్టీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సూర్యకిరణ్, జిల్లా కార్యదర్శి మోహన్ ప్రారంభించారు. పార్టీని నమ్ముకున్న ప్రతి ఒక్కరికీ అండగా నిలిచేందుకు జనసేన అధినేత పవన్‌కల్యాణ్ ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ✦ రౌతులపూడిలో జనసేన పార్టీ ఉద్యమి సభ్యత్వ నమోదు ప్రారంభమైంది. కార్యకర్తల సంక్షేమం కోసం ఈ సభ్యత్వ నమోదు చేపట్టామన్నారు.

మద్యం మత్తులో భార్యపై కత్తితో దాడి

అన్నవరం, న్యూస్‌టుడే : మద్యం మత్తులో భార్యపై కత్తితో దాడికి పాల్పడిన ఘటన అన్నవరంలో గురువారం చోటు చేసుకుంది. ఎస్సై శ్రీహరిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. కొత్తపేట ప్రాంతానికి చెందిన ఏ. శ్రీను రోజువారి పనులు చేస్తుంటాడు. మద్యం మత్తులో భార్య రత్నంతో గొడవ పడి కత్తితో దాడికి పాల్పడ్డాడు. దీంతో ఆమె చేతికి, తలకు తీవ్ర గాయాలయ్యాయి. కుటుంబసభ్యులు హుటాహుటిన తుని ప్రభుత్వ ప్రాంతీయ ఆసుపత్రికి తరలించారు. ఘటనపై కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

ఏటీఎం కార్డు మార్చి రూ.40 వేల చోరీ

తుని పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బెల్లపువీధిలో ఉన్న ఎస్‌బీఐ ఏటీఎం సెంటర్ వద్ద ఖాతాదారుడి కార్డు మార్చి, ఓ మోసగాడు రూ.40 వేలు చోరీ చేశాడని ఎస్సై జె.విజయబాబు తెలిపారు. గత నెల 17న అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పెద్దూరుకు చెందిన వృద్ధ మత్స్యకారుడు జి.జగన్నాథరావు డబ్బులు విత్‌డ్రా చేసేందుకు తుని వచ్చారన్నారు. సరైన అవగాహన లేక ఏటీఎం సెంటర్లో పక్కనున్న వ్యక్తిని సహాయం అడిగారన్నారు. ఈ సమయంలో కార్డు మార్చి ఇచ్చి మోసగాడు వెళ్లిపోయాడన్నారు. తర్వాత వచ్చి ఆయన కార్డు ఉపయోగించి ఆ మోసగాడు రూ.40 వేలు విత్‌డ్రా చేశాడన్నారు. దీనిపై జగన్నాథరావు ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేశామన్నారు.

హరిత సాంకేతికతపై వెబినార్

జగ్గంపేట గ్రామీణం, న్యూస్‌టుడే: 'సుస్థిర భవిష్యత్తు కోసం హరిత సాంకేతికతలతో పురోగతి' అంశంపై ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయస్థాయి వెబినార్ నిర్వహించారు. ప్రిన్సిపల్ డా.చెన్నారావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి నన్నయ విశ్వవిద్యాలయం రసాయన శాస్త్ర ప్రొఫెసర్ డా.జగన్‌మోహన్ రెడ్డి హాజరై మాట్లాడారు. పర్యావరణ కాలుష్యాన్ని నివారించి భవిష్యత్తు తరాలకు సుస్థిరమైన భద్రత కల్పించడానికి హరిత సాంకేతిక విజ్ఞానం దోహదపడుతుందని.. ఈ దిశగా శాస్త్రవేత్తలు మరిన్ని పరిశోధనలు చేయాలని ఆకాంక్షించారు. గీతం యూనివర్సిటీ ప్రొఫెసర్ డా.నూతలపాటి వేణుగోపాల్ మాట్లాడారు. ఆకుల దుర్గాప్రసాద్, అధ్యాపకులు మల్లికార్జునశర్మ, గోపాలకృష్ణ పాల్గొన్నారు.

వైద్యానికి చేయూత

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: మండలంలోని చినశంకర్లపూడికి చెందిన పోడ్రు ప్రసాద్ మూత్రపిండాల మార్పిడికి భగీరథ సేవా సమితి ట్రస్టు సభ్యుడు కన్వీనరు ఏపూరి శ్రీనివాసరావు రూ.30వేల నగదు సాయం అందజేశారు. ప్రసాద్‌కు అతని తండ్రి కిడ్నీ దానం చేశారని వారి ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ఈ సహాయం అందించినట్లు తెలిపారు.

నేడు కల్యాణ మహోత్సవం

తుని గ్రామీణం: టి.తిమ్మాపురంలో ఉన్న శ్రీమహావిష్ణు దేవస్థానంలో శుక్రవారం ఉదయం 6.30 గంటలకు శ్రీలక్ష్మీ నారాయణుల వార్షిక దివ్య కల్యాణ మహోత్సవం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

ఉద్యోగాలకు ఎంపిక

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: దివీస్ లేబొరేటరీస్ ప్రత్తిపాడు మినర్వా డిగ్రీ కళాశాలలో గురువారం ప్రాంగణ ఎంపిక నిర్వహించింది. డిగ్రీ చివరి సెమిస్టర్ విద్యార్థులు అయిదుగురితోపాటు మరో పది మంది ఉద్యోగాలు సాధించారని ప్రధానాచార్యుడు గరగ హరిబాబు తెలిపారు.

ఇంటర్ పరీక్షకు పలువురి గైర్హాజరు

తుని, కోటనందూరు, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్షకు వివిధ కారణాలతో 64 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని కస్టోడియన్ తారకేశ్వరి తెలిపారు. పట్టణంలోని ఏడు కేంద్రాల్లో 2,462 మంది పరీక్ష రాయాల్సి ఉండగా, 2,398 మంది రాశారన్నారు. ● కోటనందూరులోని మదర్ కళాశాలలో ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు నిర్వహించిన ఆంగ్ల పరీక్షలో 275 మందికి 259 హాజరై, 16 మంది గైర్హాజరయ్యారని పరీక్షా కేంద్ర ముఖ్య పర్యవేక్షకుడు ఎ.రాజుబాబు తెలిపారు.

రౌతులపూడి, న్యూస్‌టుడే: మండలంలోని ఎ.మల్లవరం గురుకుల పాఠశాలలో నిర్వహించిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షకు 177 మందికి గానూ 172 మంది హాజరయ్యారని ముఖ్య పర్యవేక్షకుడు శ్రీనివాసరావు, డీవో వరప్రసాద్ తెలిపారు.

జాతీయ రహదారిపై తప్పిన పెను ప్రమాదం

కారును ఢీకొన్న కంటైనర్

శంఖవరం, న్యూస్‌టుడే: కత్తిపూడి శివారు సీతంపేట జాతీయ రహదారిపై గురువారం సాయంత్రం తుని నుంచి రాజమహేంద్రవరం వైపు వెళుతున్న కారును అదేమార్గంలో వస్తున్న కంటైనర్ ఢీకొట్టింది. ఆ వెనకే వస్తున్న మరో లారీ కంటైనర్‌ను ఢీకొట్టగా ఇలా మూడు వాహనాలు ఒకదానికొకటి ఢీకొన్నాయి. దీంతో భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది. అన్నవరం ఎస్సై శ్రీహరిబాబు ఘటనా స్థలానికి చేరుకుని ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. వాహనాలు తక్కువ వేగంతో వెళుతుండడంతో అందరూ స్వల్పగాయాలతో బయటపడ్డారని.. భారీ ప్రమాదమే తప్పిందని ఎస్సై తెలిపారు. ✦ ప్రత్తిపాడు సి.ఐ సూర్య అప్పారావు సిబ్బందితో కలిసి కత్తిపూడి-శంఖవరం జంక్షన్ వద్ద ట్రాఫిక్ ఏర్పడకుండా చర్యలు చేపట్టారు. అనంతరం ద్విచక్రవాహనాలు నడుపుతున్న మైనర్లను, నిబంధనలకు విరుద్ధంగా తిరుగుతున్న పలువురిపై కేసులు నమోదు చేశారు.

తొండంగి ఎంపీడీవోగా మూర్తి

ఎంపీడీవో మూర్తితో సిబ్బంది

తొండంగి, న్యూస్‌టుడే: తొండంగి ఎంపీడీవోగా ఆర్‌ఎస్‌ఎన్.మూర్తి గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఈయన డిప్యూటీ ఎంపీడీవోగా ఉన్నారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహించిన ఎంపీడీవో సాయినవీన్ రాష్ట్ర కమిషనరేట్‌కు వెళ్లారు. పంచాయతీ కార్యదర్శుల సంఘం విశ్వాస్, శ్రీనివాస్, రాజేష్, రామారావు, శశికుమార్, ఇతర ఉద్యోగులు ఎంపీడీవోకు అభినందనలు తెలిపారు.

మహిళల స్వావలంబన దిశగా అడుగులు

రౌతులపూడి, కోటనందూరు, న్యూస్‌టుడే: చిన్న, మధ్య తరహా, భూమి లేని, బలహీన కుటుంబాలకు చెందిన గ్రామీణ మహిళలకు కూటమి ప్రభుత్వం తీపి కబురు చెప్పింది. ఆర్థిక సామర్థ్యాలను మెరుగు పరిచేందుకు సమీకృత వ్యవసాయ క్లస్టర్(ఐఎఫ్‌సీ)ల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు వ్యవసాయ, వ్యవసాయేతర జీవనోపాధి కార్యకలాపాల్లో బహుళ జీవనోపాధి అవకాశాలను కల్పించే ఉద్దేశంతో ఐఎఫ్‌సీలు రౌతులపూడి, కోటనందూరు మండలాల్లో ఏర్పాటు చేశారు. దీంతో ఏడాది పొడవునా మహిళా రైతులకు ఆదాయ మార్గాలను కల్పించనున్నారు. వ్యవసాయంలో నష్టాలను నివారిస్తూ, మెరుగైన పశువుల నిర్వహణ పద్ధతులు, కలపేతర అటవీ ఉత్పత్తుల సేకరణతో పాటూ సాంకేతిక విలువలను జోడించేందుకు ఈవిధానం ఉపకరిస్తుందని పలువురు చెబుతున్నారు.

61 సంఘాల ఏర్పాటు..

రౌతులపూడి, కోటనందూరు మండల రైతు ఉత్పత్తిదారుల సంస్థల ఆధ్వర్యంలో రౌతులపూడి, బలరామపురం గ్రామాల్లోని 300 కుటుంబాలకు చెందిన మహిళలతో 30 సంఘాలు, టీజేనగరం, ఇందుగపల్లి, బిళ్లనందూరు గ్రామాల్లోని 310 కుటుంబాలకు చెందిన మహిళలతో 31 సంఘాలు ఏర్పాటుచేశారు. ఈ సంఘాల్లోని సభ్యులకు అవగాహన కల్పించడం, శిక్షణ ఇవ్వడం, కార్యక్రమ లక్ష్యాన్ని పూర్తిచేసేందుకు ప్రత్యేకంగా ఓ సిబ్బందిని నియమించారు. మండలాల వారీగా యాంకర్ పర్సన్లు, గ్రామాల వారీగా సీఆర్‌పీలను ఏర్పాటుచేశారు. వీరు బేస్ లైన్ సర్వేలో గుర్తించిన కుటుంబాలలో వ్యవసాయం, ఉద్యానశాఖ, సేవా, తయారీ రంగం, పశు సంపదలపై ఆధారపడ్డ కుటుంబాల్లో జీవనోపాధికి సంబంధించిన అంశాలను విశ్లేషణ చేస్తారు. అలా సంఘాలుగా ఏర్పడ్డ మహిళలకు సమగ్ర సహకారం, స్థిరమైన వ్యవసాయ పద్ధతులను ప్రోత్సహించేందుకు జీవనోపాధి సేవా కేంద్రాలు(ఎల్‌ఎస్‌సీ) ఏర్పాటుచేశారు.

బలరాంపురంలో పొదుపు సంఘాల మహిళల సమావేశం

పెట్టుబడికి రుణాలు అందనున్నాయి

మహిళా రైతులకు మెరుగైన సేవలందించేందుకు ఐఎఫ్‌సీ క్లస్టర్ విధానాన్ని ప్రభుత్వం తీసుకువచ్చింది. కుటుంబాల ఆదాయ మార్గాలను ప్రోత్సహించేందుకు, మహిళా రైతులకు ప్రత్యేక హోదా కల్పించేందుకు ఈకార్యక్రమం ఉపకరిస్తుంది. పెట్టుబడికి ప్రోత్సాహంగా రుణాలు అందనున్నాయి. సంపద సృష్టి, ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పిస్తుండడంతో స్త్రీ ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుంది.
– త్రినాదమ్మ, సూర్యకుమారి, ఏపీఎంలు, రౌతులపూడి,కోటనందూరు

తహసీల్దార్ బాధ్యతల స్వీకరణ

కిర్లంపూడి, న్యూస్‌టుడే : కిర్లంపూడి మండలం నూతన తహసీల్దార్‌గా **కె.సాయికిరణ్** గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇదే కార్యాలయంలో ఇప్పటి వరకు ఉపతహసీల్దార్‌గా పనిచేస్తూ వచ్చారు. తహసీల్దార్ జె.చిరంజీవి పదోన్నతిపై మంగళగిరిలోని రాష్ట్ర సచివాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ మేరకు సాయికిరణ్‌ను జిల్లా కలెక్టరు పూర్తి అదనపు బాధ్యతలతో తహసీల్దార్‌గా నియమించారు.

(c) eenadu

వీడని చిక్కుల్లో రన్యారావు విలవిల

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : విదేశాల నుంచి నటి రన్యారావు ఒక ఏడాదిలో 1.27 క్వింటాళ్ల (127 కిలోల) బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చిందని ఈడీ అధికారులు గుర్తించారు. ఆ సరకు విలువను రూ.102.55 కోట్లుగా పీఎంఎల్ఏ న్యాయస్థానంలో దాఖలు చేసిన అభియోగపత్రంలో పేర్కొన్నారు. గత ఏడాది మార్చి 3న దుబాయ్ నుంచి బెంగళూరుకు చేరుకున్న రన్యారావును కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోదా చేయగా రూ.12.56 కోట్ల బంగారం లభించింది. ఆమె ఇంట్లో నిర్వహించిన సోదాల్లో రూ.2.67 కోట్లు లభించాయి. ఆమెను అదుపులోనికి తీసుకుని విచారించగా మొత్తం 127 కిలోల బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చిందని గుర్తించారు. అప్పటి నుంచి ఆమె పరప్పన అగ్రహార కారాగారంలోనే ఉంది. బెయిలు కోసం వేసుకున్న అన్ని అర్జీలనూ కోర్టులు తోసిపుచ్చాయి.

సీఎం అభయమిస్తే.. అవినీతి చిట్టా విప్పుతాం

కోలారు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమకు అనుమతి ఇచ్చి, రక్షణ కల్పిస్తే, తమ నుంచి లంచాలు డిమాండ్ చేసి, తీసుకున్న ఎమ్మెల్యేల పేర్లు చెబుతానని గుత్తేదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.మంజునాథ్ బాంబు పేల్చారు. ఒక గుత్తేదారు నుంచి రూ.5 లక్షలు లంచం తీసుకుంటూ శిరహట్టి ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాణి లోకాయుక్త వలలో పడ్డారు. ఆయన తరహాలో ప్రతి నియోజకవర్గంలో కొందరు నేతలు తమను కమీషన్ కోసం డిమాండ్ చేస్తూ వస్తున్నారని ఆరోపించారు. తాము కమీషన్ ఇస్తామని ఎవరికీ చెప్పకపోయినా బిల్లుల మంజూరుకు కమీషన్ ఇవ్వాలని డిమాండు చేస్తుంటారని ఆక్రోశించారు.

ప్లేటు ఇడ్లీ రూ.315

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో కెఫేను నిర్వహిస్తున్న ఒక ప్రముఖ సంస్థ ఒక ప్లేట్ ఇడ్లీ (రెండు ఇడ్లీలు, కారం పొడి, నెయ్యి)కి పన్నులతో కలిపి రూ.315 వసూలు చేస్తోంది. నగరంలో అదే పరిమాణంలో ఉండే ఇడ్లీకి రూ.90 ధరను నిర్ణయించారు. విమానాశ్రయంలో మూడున్నర రెట్లు ఎక్కువ వసూలు చేస్తున్నారని ప్రయాణికులు, వారిని విడిచి పెట్టేందుకు, పికప్ చేసుకునేందుకు వస్తున్న వారి కుటుంబ సభ్యులు ఈ ధర చూసి ఆక్రోశించారు. విమానాశ్రయంలో హోటల్ నిర్వహణకు ఎక్కువ బాడుగ ఇవ్వడంతో పాటు 24 గంటల పాటు సేవలు, సిబ్బందికి ఎక్కువ వేతనాలు ఉంటాయని, అందుకే ఈ ధర అని కెఫే యాజమాన్య ప్రతినిధులు వివరణ ఇచ్చారు.

చిరుద్యోగుల ఉద్యమ గర్జన

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : సమస్యల పరిష్కారంలో ఉద్యోగులు రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కార్యకర్తలు ఉద్యమబాట పట్టారు. వివిధ మార్గాల్లో రాజధానికి చేరుకున్న వారంతా దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి సర్కారు కదలాలని నినదిస్తూ గురువారం స్థానిక స్వాతంత్య్ర ఉద్యానవనంలో ధర్నాకు దిగారు. ఏఐయూటీయూసీ నేతృత్వంలో కార్యకర్తలు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి, డిమాండ్లు వినిపించారు. గౌరవ వేతనం రూ.15 వేలు ఇవ్వాలని పట్టుబట్టారు. ప్రభుత్వోద్యోగులుగా గుర్తించాలని, వైద్య బీమా కల్పించాలని, పింఛన్ సౌకర్యం వర్తింప చేయాలంటూ స్వరాలు సవరించుకున్నారు. ఇప్పటికే అనేకసార్లు పోరాటాలు చేసినా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని నిరసన వ్యక్తం చేశారు. ధర్నా శిబిరానికి విచ్చేసిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారులకు ఆందోళనకారులు ఓ వినతిపత్రం అందజేశారు.

బెంగళూరు స్వాతంత్య్ర ఉద్యానవనంలో అంగన్‌వాడీ కార్యకర్తల ధర్నా

చదివే బుర్రలకు తీరిక లేదాయె!

● వేళాపట్టీ పాటించని విద్యాలయాలు ● వెల్లువెత్తిన తల్లిదండ్రుల ఫిర్యాదులు

అదనపు నైపుణ్యం మాటేమిటి

ఈనాడు, బెంగళూరు : మార్చి మొదలైందంటే పరీక్షలు.. ఆపై వేసవి సెలవుల సందడే! ఈ సెలవుల్లో పర్యాటక ప్రాంతాలను సందర్శించేందుకు తల్లిదండ్రులు ఇప్పటికే ప్రణాళిక కూడా సిద్ధం చేసుకునే ఉంటారు. విద్యా సంవత్సర వేళాపట్టీ ప్రకారం వేసవి సెలవులంటే కనీసం నెలన్నర పాటు బడులకు తాళం వేయాల్సిందే. బెంగళూరుతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ వేసవి సెలవులు ఏటేటా కుదించుకుపోతున్నాయి. ఎప్పుడు వార్షిక పరీక్షలు నిర్వహిస్తున్నారో? ఎప్పుడు సెలవులు పెడుతున్నారో.. తల్లిదండ్రులకు తెలియని సందిగ్ధత. ప్రతి ఏటా విద్యాశాఖతో పాటు ప్రాంతీయ సీబీఎస్‌ఈ కార్యాలయానికి సెలవులపై ఫిర్యాదుల సంఖ్య పెరుగుతోంది.

అసలేం జరుగుతోంది?

ఇటీవలే సీబీఎస్‌ఈ 11వ తరగతి పరీక్షలు ముగిశాయి. వాస్తవానికి సీబీఎస్‌ఈలో 12వ తరగతి మాత్రమే బోర్డులు పర్యవేక్షిస్తుండగా, 11వ తరగతి ఆయా కళాశాలల పరిధిలోనే నిర్వహిస్తారు. ఈ పరీక్షల పాఠ్యాంశాలు సీబీఎస్‌ఈ రూపొందించినా మార్కులు, ఫలితాలన్నీ కళాశాలలే ప్రకటిస్తాయి. ఈ కారణంగా విద్యార్థులకు ఓ స్పష్టమైన వేళాపట్టీ లేకుండా ఆయా కళాశాలల మార్గదర్శకాలనే అనుసరిస్తారు. 12వ తరగతి పరీక్షలన్నీ అటు రాష్ట్ర బోర్డు, సీబీఎస్‌ఈ మాత్రమే నిర్వహిస్తుండగా, విద్యా సంవత్సర వేళాపట్టీని నిబంధనల ప్రకారమే అనుసరించాలి. ఇది పదో తరగతి, 12వ తరగతికి కూడా వర్తిస్తుంది. ఈ నియమావళిని ఉల్లంఘించే పాఠశాలల సంఖ్య పెరుగుతున్నట్లు సీబీఎస్‌ఈకి తరచూ ఫిర్యాదులొస్తున్నాయి. ఓ విద్యా సంవత్సరం వార్షిక పరీక్షలు ముగియగానే కనీసం నెలకు తగ్గకుండా వేసవి సెలవులు ఆపైనే కొత్త విద్యా సంవత్సరం ప్రారంభించాలి. దాదాపు అన్ని సీబీఎస్‌ఈ కళాశాలలు 11వ తరగతి పరీక్షలు ముగిసిన మరుసటి రోజే 12వ తరగతి పాఠాలు ప్రారంభిస్తున్నాయన్న ఆరోపణలు ప్రతి ఏటా వినిపిస్తున్నాయి. రాష్ట్ర విద్యాశాఖ పరిధిలో వేసవి సెలవులు ఇస్తున్నా సీబీఎస్‌ఈ విద్యా సంస్థల్లో వేళాపట్టీ గాలికి వదిలేస్తున్నారని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

వెంటనే పాఠాలు..

కర్ణాటక ప్రాంతీయ సీబీఎస్‌ఈ కార్యాలయానికి తాజాగా వచ్చిన ఫిర్యాదుల ప్రకారం బెంగళూరులోని దాదాపు 75 శాతం పాఠశాలలు కొత్త విద్యా సంవత్సరాన్ని నెల ముందుగానే ప్రారంభిస్తున్నాయి. రాత (థియరీ) పరీక్షలు, ప్రయోగ పరీక్ష(ప్రాక్టికల్స్) కూడా ప్రణాళిక లేకుండానే నిర్వహించటంపై అసహనం వ్యక్తమవుతోంది. సాధారణంగా ప్రాక్టికల్స్ అయిన తర్వాతనే థియరీ పరీక్షలు నిర్వహించాల్సి ఉన్నా బెంగళూరులోని దాదాపు 90 శాతం కళాశాలలు సీబీఎస్‌సీ 11వ తరగతి థియరీ పరీక్ష ముగిసిన తర్వాత ప్రాక్టికల్స్. వెనువెంటనే 12వ తరగతి పాఠ్యాంశాల బోధన ప్రారంభించారని అత్యధిక సంఖ్యలో తల్లిదండ్రులు ఫిర్యాదు చేశారు.

బోర్డు ఆదేశాలివీ..

సీబీఎస్‌ఈ ప్రాంతీయ కార్యాలయం ఇటీవల ఓ ఆదేశాన్ని జారీ చేసింది. ఏ కళాశాల కూడా ఏప్రిల్ 1 లోపు 12వ తరగతి, పదో తరగతుల బోధన ప్రారంభించకూడదు. ఇలా నిర్వహిస్తే ఆ కళాశాల, పాఠశాల అనుమతి రద్దు చేస్తామని హెచ్చరించారు. గత పదేళ్లుగా ఈ తరహా ఆదేశాలు జారీ చేస్తున్నా విద్యా సంస్థలు పెడచెవినపెడుతున్నాయని తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. వేసవి సెలవుల కోసం మేము చేసుకున్న ప్రణాళికలు, విద్యార్థుల మానసిక వికాసం కూడా ఈ ఒత్తిడి వల్ల దెబ్బతింటుందన్నది వీరి ఆరోపణ.

పాతపాఠాలు పూర్తయినా దొరకని సెలవు

కళాశాలల వాదన ఇదీ..

సాధారణంగా 12వ తరగతిలో బోధించాల్సిన పాఠాల ప్రమాణం ఎక్కువగా ఉంటోంది. ఓ విద్యా సంవత్సరం కాలపరిమితిలోగా ఈ పాఠాలు పూర్తి చేయటం ఏ కళాశాలకైనా వీలు కాని వ్యవహారమని ఓ సీబీఎస్‌ఈ కళాశాల ప్రిన్సిపల్ వివరించారు. ఉత్తరభారత రాష్ట్రాలతో పోలిస్తే దక్షిణ భారత రాష్ట్రాల వాతావరణం భిన్నంగా ఉంటుంది. మార్చి నుంచి మే వరకు ఎండ తీవ్రత ఉండటంతో ఆ సమయంలో విద్యార్థులు ఇబ్బంది పడతారు. ఈ కారణంగా మేము ఫిబ్రవరి, మార్చిలో కొంత పాఠాలు పూర్తి చేసి విద్యార్థులపై ఒత్తిడి తగ్గిస్తామంటున్నారు. బోర్డు సైతం ఆయా ప్రాంతాలకు అనుగుణంగా వేళాపట్టీని తయారు చేయాలని ఆ ప్రిన్సిపల్ అభిప్రాయపడ్డారు

అదనపు నైపుణ్యం దెబ్బతింటోంది

కొత్త ఏడాది ప్రారంభమంటే అదో ప్రత్యేకమైన క్షణం. ఆ అరుదైన క్షణాలు, ఉత్సాహాన్ని పొందకుండా ముందుగానే తరగతులు ప్రారంభించటం సరికాదు. పిల్లల్లో ఒత్తిడి పెరిగితే వారి అభ్యాస ప్రక్రియపైనా ప్రభావం చూపుతుంది. వేసవి సెలవుల్లో అదనపు నైపుణ్యం, క్రీడలు, సాంస్కృతిక, కళా నైపుణ్యాన్ని పెంచుకునే అవకాశం ఉంటుంది. ఈ విలువైన వేసవి సెలవులను చదువుల కోసం కేటాయించటం సరికాదు.

-బి.ఎన్.యోగానంద, కర్ణాటక విద్యార్థులు, తల్లిదండ్రుల సమాఖ్య

పరీక్షల జాతర!

బోర్డు	పరీక్షలు	సెలవులు	పునఃప్రారంభం
ఎస్ఎస్ఎల్‌సీ	మార్చి 18 నుంచి	ఏప్రిల్ 2- మే 29 వరకు	జూన్ 1
పీయూసీ-2	ఫిబ్రవరి 28 నుంచి	మార్చి 17 నుంచి	(విశ్వవిద్యాలయాల సూచనతో..)
సీబీఎస్‌ఈ(10)	ఫిబ్రవరి 17	మార్చి 11 నుంచి 31	ఏప్రిల్ 1
సీబీఎస్‌ఈ(12)	ఫిబ్రవరి 17 నుంచి	ఏప్రిల్ 8 నుంచి	(విశ్వవిద్యాలయాల సూచనతో..)

దేవ మానవుడంట.. వెకిలి చేష్టలతో మకిలి

యాదగిరి, న్యూస్‌టుడే : యాదగిరి జిల్లాలో స్వయం ఘోషిత దేవమానవుడు మల్లికార్జున ముత్యాపై పోక్సో కేసు నమోదైంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారుల ఫిర్యాదుతో శహపుర తాలూకా గోగి ఠాణాలో ఆయనపై ఫిర్యాదు చేసిన క్రమంలో కేసు కీలకంగా మారింది. ఒక బాలికతో అనుచితంగా ప్రవర్తిస్తూ తీసుకున్న వీడియోలు ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్, ఇతర సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారాయి. ఆ బాలికతో అనుచితంగా ప్రవర్తిస్తున్న సమయంలో కొందరు భక్తులు అక్కడే ఉన్నారు. ఒక్కరు కూడా ముత్యా చేస్తోంది తప్పని అడ్డుకోకపోవడంపై నెటిజన్లు తూర్పారబట్టారు. ఈ ఘటనను తప్పుపడుతూ బాలల రక్షణ కమిషన్ కూడా పోలీసుల నుంచి వివరాలు రాబట్టింది. ఒక బాలికను గొంతు పట్టుకుని మంచం మీదకు తోయడం, ఆమె శరీరాన్ని తాకుతూ డ్యాన్స్ చేయడం, ముక్కు పిండడం, తదితరాలు వైరల్‌గా మారిన వీడియోల్లో ఉన్నాయి. శహపుర తాలూకా రోజామహల్‌కు చెందిన ముత్యా తనను తాను నడిచే దేవునిగా ప్రచారం చేసుకుంటూ వచ్చాడు. అతన్ని భక్తులు 'అప్పాజీ' అని పిలుచుకుంటారు. తాను ఆమెను కుమార్తెగా భావించి, ఆట పట్టిస్తూ మాట్లాడానని ముత్యా వివరణ ఇచ్చాడు. పోలీసులు విచారణకు పిలిస్తే హాజరవుతానని చెప్పాడు. తండ్రి ఒక కుమార్తెను ఎలా చూసుకుంటారో, తాను ఆ బాలికను అలాగే చూశానని వివరించాడు. పోలీసులు తనపై కేసు నమోదు చేసుకున్న వెంటనే ముత్యా మఠం నుంచి అజ్ఞాతంలోకి వెళ్లిపోయాడు. యాదగిరి మఠం నుంచి హైదరాబాద్‌కు అక్కడి నుంచి తెలంగాణలోని మరో ప్రాంతానికి చేరుకున్నాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

తల్లి కళ్లెదుటే రౌడీ దారుణహత్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : అదొక విషాద ఘటన. కన్న తల్లి ఎదుటే ఆ తనయుడిని దుండగులు కడతేర్చారు. వివిధ కేసుల్లో చిక్కి కొన్నాళ్ల కిందట కారాగారం నుంచి విడుదలైన ధణిసంద్ర నివాసి- రౌడీషీటర్ పవన్‌కుమార్ (28)ను బుధవారం రాత్రి కడతేర్చారు. హెల్మెట్ ధరించి వచ్చిన దుండగులు కత్తులతో పొడిచి హత్య చేసి పరారైనట్లు డీజీ హళ్లి పోలీస్ అధికారులు వివరించారు. మూడేళ్ల కిందట రౌడీషీటర్ కపిల్ హత్య కేసులో పవన్ నిందితుడు. ఆ కేసులో అరెస్టై, విడుదలయ్యాక బేకరీ నిర్వహించడం ప్రారంభించాడు. బుధవారం రాత్రి బేకరీ మూసివేసి బయటకు వచ్చిన సమయంలో మూడు ద్విచక్ర వాహనాలపై వచ్చిన ఆరుగురు వ్యక్తులు తల్లి ఎదుటే పవన్‌ను కత్తులతో పొడిచి చంపారని పోలీసులు వివరించారు.

సినీ దర్శకుడి అపహరణ

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : నగదు వ్యవహారానికి సంబంధించి ఓ సినీదర్శకుడిని అపహరించి నగదు, నగలు దోచుకున్నారనే ఆరోపణపై ఓ బుల్లితెర నటుడితో పాటు 11 మందిని ఆడుగోడి పోలీసులు అరెస్టు చేశారు. సినీదర్శకుడు అనీశ్ తన కారును విక్రయిస్తున్నట్లు ఇందిరానగరలో ఉన్న బుల్లితెర నటుడికి సమాచారం ఇచ్చారు. కారు విక్రయించే బాధ్యత నాదంటూ ఆ నటుడు హామీనిచ్చాడు. ఈనెల 9న ముంబయి నుంచి వచ్చిన అనీశ్‌ను ఆ నటుడితో పాటు పలువురు కారులో అపహరించారు. బ్యాడరహళ్లి పోలీసు ఠాణా పరిధిలోని ఓ ఇంట్లో బంధించారు. క్రికెట్ పరికరాలతో ఆయనపై దాడి చేశారు. బంగారు నగలు, డబ్బు లాగేసుకున్నారు. ఆయనను తుమకూరు జిల్లా పండితనహళ్లి సమీప మందారగిరి బెట్టకు తరలించి, అక్కడ మరోసారి దాడి చేసి వదిలేశారు. ఈ విషయాలన్నింటిపై అనీశ్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు రంగంలోకి దిగి 11 మందిని అరెస్టు చేసి బంగారు నగలు, కారు, నగదు స్వాధీనం చేసుకున్నట్లు గురువారం ప్రకటించారు.

అధ్యాపకుడి బలవన్మరణం

కోలారు, న్యూస్‌టుడే : కోలారు తాలూకా ఖాద్రిపుర గ్రామంలోని ఇంజినీరింగ్ కళాశాల లెక్చరర్ మోనిశ్ (36) తన నివాసంలో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డారు. భార్య వేదవతి పనికి వెళ్లిన సమయంలో ఇంట్లో ఒక్కరే ఉన్న మోనిశ్ బలవన్మరణానికి పాల్పడ్డారు. ఆత్మహత్యకు కారణాలు గుర్తించవలసి ఉందని కోలారు గ్రామీణ ఠాణా పోలీసులు తెలిపారు.

కొత్తనూరు మెట్రో డిపోకు వచ్చిచేరిన పైలెట్ రహిత రైళ్లు

శరవేగంగా మెట్రో విస్తరణ

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాజధాని నగరంలో గులాబీ మెట్రో నడవా (కారిడార్) మార్గాన్ని బీఎంఆర్‌సీఎల్ ఎండీ డాక్టర్ రవిశంకర్ ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. కాళేనాఅగ్రహార- తావరకెరె మధ్య 7.5 కిలోమీటర్ల ఉపరితల వంతెనపై రైలు సంచారాన్ని మే నెలలో ప్రారంభిస్తారు. అందులో భాగంగా ఉన్నతాధికారులతో కలిసి ఆయన భద్రత వ్యవస్థ, ప్రయాణ ప్రాంగణ నిర్మాణ పనులు, కదిలే మెట్లు, సిగ్నలింగ్ పనులను పరిశీలించారు. నిర్ణీత సమయంలో వాహన రాకపోకలకు పచ్చజెండా ఊపుతామని ఆయన తెలిపారు. పైలెట్ రహిత మెట్రో రైళ్లను బెమెల్ సరఫరా చేస్తుంది. గురువారం ఆ సంస్థ నుంచి రెండు వాహనాలు కొత్తనూరు డిపోకు వచ్చి చేరాయి. ఇప్పటికిప్పుడే కాళేన అగ్రహార మార్గంలో ప్రయోగాత్మకంగా రెండు 'మెట్రో' వాహనాలు సంచరిస్తున్నాయి. కొత్తగా మరో రెండింటిని సమకూర్చుకున్నారు. అంతర్జాతీయ విమానాశ్రయానికి సంచరించే రైళ్ల నిర్వహణ అవసరాలకు బయ్యప్పనహళ్లి డిపోను విస్తరిస్తున్నారు.

బయ్యప్పనహళ్లి మెట్రో డిపో విస్తరణ పనుల జోరు

టాటా ప్రముఖులతో సిద్దు చర్చలు

సంస్థ ప్రతినిధులతో చర్చిస్తున్న సిద్ధరామయ్య, శాలిని రజనీశ్ తదితరులు

బెంగళూరు (గాంధీనగర), న్యూస్‌టుడే: టాటా అడ్వాన్స్ సిస్టమ్స్ అధ్యక్షుడు బన్‌మాలి అగర్వాల్ నేతృత్వంలోని ప్రతినిధులు ముఖ్యమంత్రి సిద్ధరామయ్యను గురువారం బెంగళూరులో కలిసి వివిధాంశాలపై చర్చించారు. రాష్ట్రంలో తమ సంస్థ పనితీరు, విస్తరణకు సంబంధించి మాట్లాడారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాలిని రజనీశ్, ముఖ్యమంత్రికి న్యాయసలహాదారుడు పొన్నణ్ణ ఇతర అధికారులు చర్చల్లో పాల్గొన్నారు.

నగర దళపతి రమేశ్

గ్రేటర్ బెంగళూరు జనతాదళ్ (ఎస్) అధ్యక్షుడిగా మాజీ ఎమ్మెల్సీ హెచ్ఎం రమేశ్‌గౌడ నియమితులయ్యారు. మాజీ ప్రధాని దేవేగౌడ, కేంద్ర ఉక్కు శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి చేతుల మీదుగా నియామకపత్రాన్ని ఆయన అందుకున్నారు. గ్రేటర్ బెంగళూరు పరిధిలోని ఐదు కార్పొరేషన్ల అధ్యక్షులను సమన్వయం చేసుకుంటూ, రానున్న ఎన్నికల్లో పార్టీ అభ్యర్థులు విజయం సాధించేందుకు చర్యలు తీసుకోవాలని దేవేగౌడ సూచించారు.

- న్యూస్‌టుడే, మల్లేశ్వరం

బనశంకరిలో కల్యాణభేరి

ఒక్కటైన 46 జంటలు

బెంగళూరు (జయనగర), న్యూస్‌టుడే : రాజధాని నగర బనశంకరి అమ్మవారి ఆలయంలో సామూహిక వివాహ వేదిక 27వ వార్షికోత్సవంలో భాగంగా 46 జంటలు గురువారం ఒక్కటయ్యాయి. వీరిలో ఐదు జంటలు దివ్యాంగులు కావడం విశేషం. వేదికె అధ్యక్షుడు ఏహెచ్ బసవరాజ్, రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి నూతన దంపతులకు తాళి, మెట్టెలు, చీర, పంచె, చొక్కా, మైసూరు తలపాగా తదితరాలను ఉచితంగా అందజేశారు. వధూవరులతో పాటు వారితో వచ్చిన బంధువులు, మిత్రులకు ఆలయంలో భోజన సదుపాయాన్ని కల్పించారు. ప్రతి ఒక్కరూ తమ వివాహాన్ని సరళం చేసుకునేందుకు పెద్ద పీట వేయాలని మంత్రి రామలింగా రెడ్డి పిలుపునిచ్చారు. ఆడంబరంగా వివాహం చేసి, అప్పులపాలు కావద్దని సూచించారు. గురుదత్త అవధూత బాలయోగి సాయి మంజునాథ, విపక్ష నేత అశోక్, ఎంపీలు తేజస్వి సూర్య, పీసీ మోహన్, ఎమ్మెల్యేలు ఎం.కృష్ణప్ప, రవి సుబ్రహ్మణ్య, ఏటీఏ శరవణ, వివిధ పార్టీలకు చెందిన తారా అనూరాధ, మాళవిక అవినాశ్, అశ్విని గౌడ బీటీ లలితా నాయక్, బనశంకరి ఆలయం ప్రతినిధులు జీఎన్ఆర్ మోహన్, ఎన్ కృష్ణప్ప తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

నూతన దంపతులతో తారా అనూరాధ, మాళవిక, అశ్విని గౌడ, బసవరాజ్

నూతన వధూవరులతో మంత్రి రామలింగారెడ్డి, బసవరాజ్, ఆలయ నిర్వహణ సమితి ప్రతినిధులు

విశ్రాంత చీఫ్ ఇంజినీరు ఆత్మహత్య

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : బెంగళూరు పాలికె మాజీ చీఫ్ ఇంజినీరు పరమేశ్వరయ్య (63) బుధవారం రాత్రి కోరమంగల పోలీసుఠాణా పరిధిలో ఆత్మహత్య చేసుకున్నారు. మహదేవపుర పాలికె విభాగంలో ఆయన పని చేసి పదవీ విరమణ పొందారు. కోరమంగలలో ఉండే ఆయన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. 'నా ఆత్మహత్యకు ఎవరూ కారణం కాదు. నేనే కారణం' అని ఉత్తరం రాసి ఆయన చనిపోయారు. సీబీఐ అధికారులు 20 రోజుల కిందట ఆయన ఇంటిపై దాడి చేశారు. ఈనెల 25న విచారణకు హాజరు కావాలని తాఖీదులివ్వడం ప్రస్తావనార్హం.

ప్రశ్నపత్రాలపై కంగారు

బెంగళూరు (గ్రామీణం), న్యూస్‌టుడే : ద్వితీయ మాధ్యమిక విద్య పరీక్షలు శనివారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ప్రారంభం కానున్నాయి. మీకు ప్రశ్నపత్రం కావాలంటే మెసేజ్ పంపించండి అంటూ 'డెల్టా కన్నడిగ' పేరిట ఇన్‌స్టాగ్రామ్ నిర్వహిస్తున్న వ్యక్తి చేసిన పోస్టు వైరల్‌గా మారింది. మెసేజ్ పంపిస్తే ప్రశ్న పత్రానికి ఎంత ధరో చెబుతానని ఆ వ్యక్తి పేర్కొన్నాడు. ఈ పోస్టును చూసిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కంగారుకు గురయ్యారు. ప్రశ్న పత్రం లీకైతే, పరీక్షలకు చేసుకున్న సన్నాహాలు అన్నీ బూడిదలో పోసిన పన్నీరవుతుందని ఎక్కువ మంది ఆందోళనకు గురవుతున్నారు.

భారమైనా.. పథకాలు గ్యారంటీ

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : చిక్కమగళూరు జిల్లాలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాన్ని చూపిస్తామని ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ హామీనిచ్చారు. ఎమ్మెల్యే నయనా మోటమ్మ నేతృత్వంలోని చట్టసభ ప్రతినిధులతో ఆయన కుమారకృపలోని ప్రభుత్వ నివాసంలో గురువారం సమాలోచనలు జరిపారు. వన్యప్రాణుల దాడులను అడ్డుకునేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. గ్యారంటీ పథకాలు ప్రభుత్వానికి భారంగా ఉన్నప్పటికీ వాటిని నిలిపే ఆలోచన లేదని స్పష్టం చేశారు. కొన్ని కుటుంబాల్లో మహిళలు మరణించినా, వారి పేరిట కొన్ని పథకాలు ఇప్పటికీ అమలవుతున్నాయని తెలిపారు. వాటిని ఆయా కుటుంబాల సభ్యులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తొలగించుకోవాలని సూచించారు.

ఎమ్మెల్యేలతో డీకే శివకుమార్

చాకిరీ వ్యవస్థ ఇంకెన్నాళ్లు?

హాసన, న్యూస్‌టుడే : మాజీ ప్రధాని దేవేగౌడ నేతృత్వం వహిస్తున్న హాసన జిల్లాలో ఇప్పటికీ చాకిరీ వ్యవస్థ కొనసాగుతోంది. బేలూరు తాలూకా జుట్టేనహళ్లి గ్రామంలో నాగరాజ్, మోహనేశ్ అనే వ్యక్తుల చెరలో ఉన్న 18 మంది కార్మికులను ఏసీపీ తమ్మయ్య నేతృత్వంలోని పోలీసులు, రెవెన్యూ, కార్మిక శాఖ అధికారులు రక్షించారు. ఇతర రాష్ట్రాల కార్మికులతో బలవంతంగా పనులు చేయించుకుంటున్నారని గుర్తించారు.

విద్యాలయాల్లో ఆవిష్కరణలకు పెద్దపీట

సత్కారాలు అందుకున్న విద్యార్థినులతో మంత్రులు

బెంగళూరు (మల్లేశ్వరం), న్యూస్‌టుడే : గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ప్రయోగాలు, అధ్యయనాలపై శ్రద్ధ చూపించేలా చర్యలు తీసుకుంటున్నామని ఉన్నత విద్యాశాఖ మంత్రి డాక్టర్ ఎంసీ సుధాకర్, శాస్త్ర, సాంకేతిక విద్యాశాఖ మంత్రి ఎస్ఎస్ బోసురాజు వెల్లడించారు. తమ ప్రయోగాలు, చక్కని ప్రతిభతో రాణిస్తున్న గ్రామీణ ప్రాంతాలకు చెందిన నలుగురు విద్యార్థినులను బెంగళూరులో సత్కరించి మాట్లాడారు. జేవీ రేష్మ, జి.లక్ష్మి, కిరత్‌కౌర్, ఎస్.యామిని చేసే ప్రయోగాలకు 'ప్రయోగ' సంస్థ సహకారాన్ని అందించింది. తమ అన్వేషణ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ప్రాజెక్టులు కేటాయిస్తూ వచ్చామని సంస్థ ప్రతినిధులు సేనాపతి, వాగ్దేవి రావు, పరీక్షిత్ కుమార్‌లు తెలిపారు. తాము ఎంపిక చేసుకున్న విద్యార్థినులు రైతు, కార్మికుల కుటుంబాలకు చెందినవారని చెప్పారు. పేద విద్యార్థులను ప్రోత్సహిస్తున్న సంస్థ ప్రతినిధులను మంత్రులు, అధికారులు అభినందించారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 9121167525
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 9945050116

(c) eenadu

ఎల్లెల్సీ ఆధునికీకరణ పనులు కొలిక్కి

● రూ.150 కోట్ల అంచనా వ్యయం
● మే చివరిలోపు పూర్తి చేస్తాం

12వ ప్యాకేజీలో జరుగుతున్న కాలువ ఆధునికీకరణ పనులు

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక - ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు సాగు, తాగునీటిని అందజేస్తున్న తుంగభద్ర జలాశయం కుడి దిగువ కాలువ (ఎల్లెల్సీ) పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. కాలువలకు నీటిని విడుదల చేసేలోపు పనులు చేయించడానికి తుంగభద్ర మండలి ఇంజినీర్లు కసరత్తు చేస్తున్నారు. జలాశయం కుడి దిగువ కాలువ కమలాపురం వద్ద గుండ్లకెరె సున్నా కిలోమీటరు నుంచి కర్నూలు జిల్లాలోని ఆలూరు, ఆదోని సరిహద్దులోని 250వ కిలోమీటరు వరకు తుంగభద్ర మండలి పరిధిలోకి వస్తుంది. జలాశయం నిర్మాణ సమయంలో కాలువను నిర్మించారు. ఇరువైపులా మట్టి గట్లు కావడంతో బలహీనపడ్డాయి. అక్కడక్కడా లైనింగ్ పనులు పూర్తి స్థాయిలో చేయలేదు. ఐదేళ్ల క్రితం ఎల్లెల్సీ కాలువ ఆధునికీకరణ పనులు ప్రారంభించారు.

పనులను పరిశీలిస్తున్న ఎస్ఈ నారాయణనాయక్, ఇతర ఇంజినీర్లు

ఓ వైపు పూర్తయిన కాలువ గట్టు పనులు

ఈ ఏడాది పనులు చేస్తే 80 శాతం ఆధునికీకరణ పూర్తవుతుంది. గతేడాది పెండింగ్‌లో ఉన్న పనులను ఈ ఏడాది జనవరి రెండో వారం నుంచి ప్రారంభించారు. ప్రస్తుతం బళ్లారి తాలూకా మోకా సమీపంలోని 12వ ప్యాకేజీ వద్ద 115వ కిలోమీటరు వద్ద 5 కిలోమీటర్లు, 13వ ప్యాకేజీ వద్ద 121 నుంచి 1.6కిలోమీటర్ల పనులు యుద్ధ ప్రాతిపదికన సాగుతున్నాయి. 21వ ప్యాకేజీ వద్ద 205 నుంచి 210వ కిలోమీటరు వరకు ఐదు కిలోమీటర్లు, 14వ ప్యాకేజీ కింద 900 మీటర్లు, 22వ ప్యాకేజీ కింద ఐదు కిలోమీటర్లు, 23వ ప్యాకేజీ కింద 4 కిలోమీటర్లు ఆధునికీకరణ పనులు జరుగుతున్నాయి.

రూ.1000 కోట్లతో ప్రారంభం

ఎల్లెల్సీ కాలువ ఆధునికీకరణ పనులు సుమారు రూ.1000 కోట్ల అంచనా వ్యయంతో ప్రారంభించారు. ఐదేళ్ల నుంచి గుత్తేదారులు పనులు చేస్తున్నా.. ప్రభుత్వం నిధులు విడుదల చేయకపోవడంతో తీవ్ర జాప్యం జరుగుతోంది. ప్రస్తుతం రూ.150 కోట్లతో ఆధునికీకరణ చేపట్టారు. ఎల్లెల్సీ కాలువలో మొత్తం రూ.375 కోట్ల నిధులు విడుదల కావాల్సి ఉంది. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2026-27 బడ్జెట్‌లో రూ.250 కోట్లు కేటాయించింది. ఈ నిధులు ఏప్రిల్ తర్వాత విడుదల చేసినా.. సుమారు రూ.125 కోట్ల వరకు చేసిన పనులకు బకాయిలు పెండింగ్‌లో ఉంటాయని గుత్తేదారులు చెబుతున్నారు.

పూర్తయితే సజావుగా ప్రవాహం

ఎల్లెల్సీ కాలువ ఆధునికీకరణ పనులు పూర్తయితే ఇరు రాష్ట్రాలకు నీటిని విడుదల చేయడానికి వెసులుబాటు కలుగుతుంది. కాలువ సామర్థ్యం 1,700 క్యూసెక్కులలో పనులు చేశారు. అదనంగా మరో 300 క్యూసెక్కులు విడుదల చేసినా ఇబ్బంది లేకుండా నిర్మించారు. ఆంధ్రప్రదేశ్ సరిహద్దులకు 650 నుంచి 700 క్యూసెక్కుల నీటిని విడుదల చేయాల్సి ఉండగా, కాలువ ఆధునికీకరణ పనులు చేసిన తర్వాత ఇరు రాష్ట్రాలకు కేటాయించిన నీటి వాటాలను నిర్దిష్ట సమయంలో ఇస్తున్నారు. ప్రస్తుతం ఎల్లెల్సీ కాలువ 80శాతానికిపైగా చేశారు. మిగిలిన పనులు పూర్తి చేస్తే 2050 వరకు కాలువకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇరు రాష్ట్రాలకు విడుదల చేయడానికి అనుకూలంగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

కొనసాగుతున్న లైనింగ్ పనులు

పనుల నాణ్యతలో రాజీలేదు

ఇరు రాష్ట్రాలకు నీటిని విడుదల చేస్తున్న ఎల్లెల్సీ కాలువ ఆధునికీకరణ పనుల్లో రాజీ లేదు. నాసిరకంగా చేసిన చోట నిర్మాణాలను పూర్తిగా తొలగించి మరోసారి చేయించాం. గతేడాది ప్రారంభమైన పనులు 60 శాతం పూర్తి చేశారు. జూన్‌లో నీటిని విడుదల చేయడంతో పెండింగ్‌లో ఉన్నాయి. మూడేళ్లుగా పెండింగ్‌లో ఉన్న 12, 13 ప్యాకేజీలను ఈసారి నీటిని విడుదల చేసే మే నెల లోపు పూర్తి చేయిస్తాం.

- నారాయణనాయక్, ముఖ్య పర్యవేక్షక ఇంజినీర్, తుంగభద్ర మండలి, బళ్లారి

హరోంహర..శంభో శంకర!

● వైభవంగా చంద్రమౌళేశ్వరుడి రథోత్సవం

ఉరవకొండ, న్యూస్‌టుడే: సాయం సంధ్య వేళ భారీ భక్త జనం.. గులాబ్ల ప్రత్యేక ఆకర్షణ మధ్య శంభో శంకర.. హరహర మహాదేవ అంటూ భక్తుల శివనామస్మరణతో మహారథం ముందుకు కదిలింది. కర్ణాటక సరిహద్దులోని ఉరవకొండ కొబసవస్వామి గవిమఠంలో చంద్రమౌళేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మహా రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజాము నుంచే మఠంలో స్వామి మూలమూర్తికి అభిషేకాలు, అర్చనలు చేశారు. ఉత్సవమూర్తులను ఆభరణాలు, వస్త్రాలతో విశేషంగా అలంకరించగా.. పూజల్లో మఠం పీఠాధిపతి చెన్నబసవ రాజేంద్రస్వామి పాల్గొన్నారు. ఆయన ఆదేశంతో సాయంత్రం నిర్దేశిత సమయంలో రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. రథసారథులైన పెద్దలు తెడ్లులతో సిద్ధం కాగానే, మఠం ఏనుగు సందడి చేసింది. డప్పులు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవమూర్తిని రథంలో కొలువుదీర్చారు. అనంతరం ఎలాంటి ఆటంకాలు కలగకుండా అర్చకులు భూతశాంతిని నిర్వహించారు.

రథం వద్దకు పీఠాధిపతిని తీసుకొస్తున్న భక్తులు

సజావుగా సాగి..

ఆంధ్రతోపాటు కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో తరలివచ్చిన భక్తులు శివనామస్మరణతో రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. బసవన్న గుడి వరకు లాగి.. తిరిగి మఠానికి చేర్చారు. ఒకచోట రథం కదలక పోవడంతో ఏనుగు సాయంతో ముందుకు తోశారు. రథోత్సవం ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ అశ్విన్‌మణిదీప్, మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చెక్ మఠం కళ్యాణస్వామి, ఆలయ సహాయ కమిషనరు మల్లికార్జునప్రసాద్, అర్చకులు విరుపాక్షి, మల్లికార్జున, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

కొలువుదీరిన ఉత్సవమూర్తి

భక్తజనం మధ్య సాగుతున్న రథోత్సవం

లారీని ఢీకొన్న కారు .. ముగ్గురి దుర్మరణం

లారీ వెనుక వైపున చిక్కుకుపోయిన కారు ఇంజిను

చెల్ల కెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: బళ్లారి-బెంగళూరు రహదారిలో వేగంగా ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి రోడ్డు పక్కన నిలబడిన లారీని వెనుక వైపు ఢీకొనడంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు వ్యక్తులు దుర్మరణం చెందిన ఘటన చెళ్లకెర తాలూకా హీరేహళ్లి వద్ద గురువారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. తుమకూరు జిల్లా గుబ్బి తాలూకా హొసకెర గ్రామానికి చెందిన నరసింహమూర్తి (38), గంగాధర్(35), లోహిత్(40)లను మృతులుగా గుర్తించారు. కారులో ఉన్న సదాశివ(40), శివప్ప(48) అనే వ్యక్తులు తీవ్రంగా గాయపడగా వారిని చెళ్లకెర తాలూకా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అయిదుగురు స్నేహితులు కలిసి కారులో మంత్రాలయానికి వెళ్లి వెనుదిరిగి వస్తుండగా మార్గమధ్యలో ఈ దుర్ఘటన చోటు చేసుకొందన్నారు. కారు వేగంగా ఢీకొనడంతో ఇంజిను భాగం లారీ కింద చొచ్చుకుపోయి ఇరుక్కుపోయింది. తళకు పోలీసు ఠాణా అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. విషయం తెలిసిన వెంటనే ఎస్పీ రంజిత్ కుమార్ బండారు, చెళ్లకెర డీవైఎస్పీ సత్యనారాయణరావు, ఇతర పోలీసు అధికారులు ఘటనా స్థలానికి తరలివెళ్లారు. తళకు పోలీసు ఠాణాలో కేసు నమోదు చేసుకొని విచారిస్తున్నారు.

చెళ్లకెర తాలూకాలో ప్రమాదానికి గురైన కారు

సింధనూరు యువకుడి దారుణహత్య

కిరణ్‌కుమార్

విడపనకల్లు, న్యూస్‌టుడే: పరీక్ష ఫీజు కట్టి వస్తానని చెప్పి వచ్చిన యువకుడు విగతజీవిగా మారాడు. కర్ణాటక సరిహద్దు విడపనకల్లు మండలంలో హత్యోదంతం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూరులోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన పంపనగౌడ్, శైలజ దంపతుల కుమారుడు కిరణ్‌కుమార్ (23) బళ్లారిలో తొగరివీరమల్లప్ప కళాశాలలో బీఫార్మసీ చదువుతున్నాడు. మొదటి సంవత్సరం కొన్ని సబ్జెక్టులు తప్పాడు. ఈక్రమంలో పరీక్ష ఫీజు కట్టి వస్తానని ఇంట్లో చెప్పి.. బుధవారం స్కూటీపై బళ్లారికి వెళ్లాడు. సాయంత్రం అయినా రాకపోవడంతో కుటుంబసభ్యులు ఫోన్ చేశారు. వస్తున్నానని సమాధానం ఇచ్చాడు. రాత్రి అయినా రాలేదు. ఈ నేపథ్యంలో ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు విడపనకల్లు మండలం డోనేకల్లు చెక్‌పోస్ట్ సమీపాన.. జాతీయ రహదారి పక్కన మృతదేహం ఉన్నట్లు గురువారం పోలీసులకు సమాచారం అందింది. దీంతో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ మహానంది, ఎస్ఐ ఖాజాహుసేన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆ ప్రాంతంలో స్కూటీతోపాటు కిరణ్‌కుమార్ విగతజీవిగా మారిన తీరును గుర్తించారు. దుండగులు రాళ్లతో ముఖం మీద కొట్టి దారుణంగా హతమార్చినట్లు ప్రాథమికంగా తేల్చారు. ఈమేరకు మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

2027 నాటికి తుమకూరు- దావణగెరె నూతన రైల్వేలైను సిద్ధం

ట్రాలీలో వెళ్తూ పనులను పరిశీలిస్తున్న రైల్వే సహాయ మంత్రి సోమణ్ణ

చెల్ల కెర(చిత్ర దుర్గ),న్యూస్‌టుడే: దావణగెరె నుంచి చిత్రదుర్గం, హిరియూరు, శిరా మీదుగా తుమకూరు వరకు 191 కిలోమీటర్ల దూరం చేపట్టిన నూతన రైల్వే లైను నిర్మాణ పనులను డిసెంబరు 2027 నాటికి పూర్తి చేసి ప్రయాణానికి సిద్ధం చేస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన దావణగెరె నుంచి చిత్రదుర్గం వరకు చేపట్టిన నూతన రైల్వే లైను అభివృద్ధి పనులను పరిశీలించి భరమసాగరలో విలేకరులతో మాట్లాడారు. దావణగెరె నుంచి భరమసాగర వరకు పనులు దాదాపుగా కొనసాగుతున్నాయని 2027 జనవరి నాటికి రైళ్ల సంచారానికి సిద్ధమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2027 జూన్ నాటికి దావణగెరె - చిత్రదుర్గ మధ్యన 60 కి.మీ. దూరం రైల్వే లైను నిర్మాణం పనులు పూర్తి అవుతాయన్నారు. 2027 డిసెంబరు నాటికి దావణగెరె - తుమకూరు, రాయదుర్గం- తుమకూరు రైల్వే లైన్ల పనులు పూర్తి చేసి సంచారానికి సిద్ధం చేస్తామన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి పనులను కొనసాగించాలని కోరారు. ప్రభుత్వ స్వాధీనం చేసుకొన్న భూములను వెంటనే రైతులు అప్పజెప్పాలన్నారు. వేల కోట్లతో చేపట్టిన ఈ లైను నిర్మాణానికి రైతులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. అంతకు మునుపు ఆయన దావణగెరె జిల్లాలో అక్కడి ఎంపీ ప్రభా మల్లికార్జున్, ఎమ్మెల్యే బసవంతప్పతో కలిసి మోటారు ట్రాలీలో జిల్లా సరిహద్దు వరకు పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. చిత్రదుర్గ లోక్‌సభ సభ్యుడు గోవింద కారజోళ, హొళల్కెర ఎమ్మెల్యే ఎం.చంద్రప్ప పాల్గొన్నారు.

భరమసాగర వద్ద పనులపై చిత్రదుర్గ ఎంపీ గోవిందకారజోళ, ఎమ్మెల్యే చంద్రప్ప, అధికారులతో చర్చిస్తున్న సోమణ్ణ

ప్రధానోపాధ్యాయుడి సస్పెన్షన్

కంప్లి, న్యూస్‌టుడే: దేవసముద్ర ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాల ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయుడు హెచ్.డిడ్డ బసప్ప సక్రమంగా విధులు నిర్వర్తించకపోవడంతో సస్పెండ్ చేశామని కురుగోడు క్షేత్ర విద్యా శాఖ అధికారి టి.ఎం.సిద్ధలింగ మూర్తి తెలిపారు. పాఠశాల విధులకు సక్రమంగా హాజరు కాకపోవడం, పాఠశాల అభివృద్ధి సమితి సభను ఏర్పాటు చేయకపోవడం, విద్యార్థుల సురక్షత పట్ల చర్యలు తీసుకోకపోవడం, విద్యార్థినిపై దౌర్జన్యం జరిగినా విషయం ఉన్నతాధికారులకు తెలపకపోవడం తదితర కారణాలతో అతడ్ని సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు.

అధిష్ఠానమే కీలకం: పరమేశ్వర్

పరమేశ్వర్

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి మార్పు, మంత్రివర్గంలో మార్పులు చేర్పులు అనేవి పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమని హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ప్రతిసారీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి నేతలు తలొగ్గవలసి ఉంటుందన్నారు. మంత్రి పదవులు కావాలని మొదటిసారి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా బాధ్యతలు చేపట్టిన వారి డిమాండ్‌ను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పటికే తిరస్కరించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పోస్టు కోసం తాను లాబీయింగ్ చేయడం లేదని, దిల్లీకి వెళ్లి ఎవరినీ కలవలేదని చెప్పారు. దళిత నేత ముఖ్యమంత్రి కావాలని కొందరు అభిమానులు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారని, వారి అభిమానాన్ని తాను అడ్డుకోలేనన్నారు. రాష్ట్రంలో 15 వేల మంది బాలల కనిపించకుండా పోయారని వెలుగులోకి వచ్చిన నివేదికను తీవ్రంగా పరిగణిస్తున్నామని చెప్పారు. జిల్లాల వారీగా పరిశీలనకు పోలీసులు ఇప్పటికే చర్యలు తీసుకున్నారని చెప్పారు. కనిపించకుండా పోయిన బాలల్లో 90 శాతానికి పైగా ఇప్పటికే ఇళ్లకు తిరిగి చేరుకున్నారని తన వద్ద సమాచారం ఉందన్నారు.

మార్చి 1న మారథాన్, వాకథాన్

● టీషర్టులను విడుదల చేసిన ఎస్పీ

మారథాన్ లోగో విడుదల

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా పోలీస్ శాఖ, జేఎస్‌డబ్ల్యూ, బీఎంఎం సంయుక్తంగా మార్చి 1న ఉదయం 7 గంటలకు పోలీస్ బి.ఎ.ఆర్. మైదానం నుంచి పోలీస్ రన్ (మారథాన్, వాకథాన్) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా పోలీస్ అధికారి డా.డి.సుమన్ పెన్నేకర్ వెల్లడించారు. గురువారం తన కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్, ఏఎస్పీలు రవికుమార్, నవీన్‌కుమార్, తదితరులు టీ షర్టులను విడుదల చేశారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ మారథాన్ ప్రధాన ఉద్దేశం మహిళలు, బాలికలపై జరుగుతున్న దౌర్జన్యాలు నియంత్రణ, రోడ్డు భద్రత, సైబర్ నేరాలు నియంత్రణపై అవగాహన, మాదక ద్రవ్యాలరహిత సమాజంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. 2కె మారథాన్(వృద్ధులు), డి.ఎ.ఆర్. మైదానం నుంచి ఇందిరా (సంగమ్) కూడలి, గడిగి చెన్నప్ప కూడలి, పాత కోర్టు నుంచి డి.ఎ.ఆర్. మైదానం వరకు, 5 కె. మారథాన్ డి.ఎ.ఆర్. మైదానం నుంచి గడిగి చెన్నప్ప కూడలి, బెంగళూరు రహదారి, హెచ్.ఆర్.గవియప్ప కూడలి, డి.ఎ.ఆర్. మైదానం వరకు సాగుతుందని పేర్కొన్నారు. 10 కె.మారథాన్ డి.ఎ.ఆర్. మైదానం నుంచి ఇందిరా కూడలి, గడిగి చెన్నప్ప కూడలి, బ్రూస్‌పేట పోలీస్ స్టేషన్, హెచ్.ఆర్.గవియప్ప కూడలి, డా. బి.ఆర్.అంబేడ్కర్ కూడలి, వాల్మీకి కూడలి, కనక దుర్గమ్మ దేవస్థానం, మోకా రహదారి, భారతీయ మిల్క్ డెయిరీ, బసవేశ్వరనగర ముఖ్య రహదారి, ఎస్.ఎన్.పేట పైవంతెన, నుంచి డి.ఎ.ఆర్.మైదానం వరకు సాగుతుందని వివరించారు.

● 5 కె.మారథాన్ ప్రథమ రూ.10,000 ద్వితీయ రూ.7 వేలు, తృతీయ రూ.4 వేలు, 10 కె. మారథాన్‌లో ప్రథమ రూ.15 వేలు, ద్వితీయ రూ.10 వేలు, తృతీయ రూ.7 వేల నగదు బహుమతి అందజేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. మారథాన్ అనంతరం డి.ఎ.ఆర్. మైదానంలో క్విజ్ పోటీలు నిర్వహించి సమాధానం చెప్పిన వారిని ఉచితంగా శిరస్త్రాణం వితరణ చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల, కళాశాలల విద్యార్థులు, ప్రభుత్వ, ప్రైవేట్ ఉద్యోగులు, యువతీ, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

టీ షర్టులను విడుదల చేస్తున్న ఎస్పీ డా.డి.సుమన్ పెన్నేకర్, ఏఎస్పీలు, డీఎస్పీలు, సీఐలు

బల్డోటా బాధ్యత కేంద్రానిదే

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : కొప్పళలోని బల్డోటా స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వమే అనుమతులు మంజూరు చేసిందని భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ స్పష్టం చేశారు. పరిశ్రమ వద్దంటూ అక్కడి రైతులు, స్థానికులు ఆందోళనకు దిగిన విషయాన్ని గుర్తించామని చెప్పారు. పరిశ్రమ ఏర్పాటుతో ఏర్పడే కాలుష్యానికి సంబంధించి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని భారతీయ విజ్ఞాన సంస్థ శాస్త్రవేత్తలను కోరామన్నారు. నివేదిక వచ్చిన అనంతరం, స్థానికుల ఏకాభిప్రాయంతోనే ముందుకు వెళతామన్నారు.

EENADU Classifieds

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవెలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.

బళ్ళారి : 9121167525

బెంగుళూరు : 9121167527

ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

మాదప్ప సన్నిధిలో తిరుపతి తరహా సేవలు

చామరాజనగర న్యూస్‌టుడే : మలెమహదేశ్వర బెట్టపై మాదప్ప దర్శనానికి విచ్చేసే భక్తుల రద్దీని నియంత్రించేందుకు తిరుమల తిరుపతి తరహాలో క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర మంత్రి కె.వెంకటేశ్ తెలిపారు. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రూ.45 కోట్లతో చేపట్టిన పనులు త్వరలో పూర్తవుతాయని ఆయన ప్రకటించారు. క్యూలైన్లు, వేచి ఉండే గదుల పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతను కాపాడకపోతే చర్యలు తీసుకుంటామని గుత్తేదారులను హెచ్చరించారు. బెట్టపై వజ్రమలె భవనంలో పీఠోపకరణాల తయారీకి టేకు బదులుగా తెల్ల కలప వాడుతున్నట్లు గుర్తించి గుత్తేదారుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పీఠోపకరణాల తయారీ పనులను నిలిపివేయించారు. టేకు కలప తెచ్చిన అనంతరమే పనులు చేసేందుకు అనుమతించాలని అధికారులకు ఆయన సూచించారు.

భక్తులు వేచి ఉండేందుకు నిర్మించిన ఒక హాల్

సౌధానికి సౌర వెలుగు!

సౌర విద్యుత్తు ఉత్పత్తి పరికరాలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : విధానసౌధకు విద్యుత్తును అందించేందుకు సౌర విద్యుత్తు ఉత్పత్తి ఫలకాలు సిద్ధమయ్యాయి. విధానసౌధలో నీటిని ఆదా చేసేందుకు గత ఒకటిన్నర దశాబ్దం నుంచి వాననీటి సంరక్షణ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం సౌర విద్యుత్తు ఫలకాల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసి, కార్యాలయాల అవసరాలకు వాడుకుంటామని విద్యుత్తు శాఖ మంత్రి కేజే జార్జ్ తెలిపారు. నీరు, విద్యుత్తును ఉత్తమంగా వినియోగించుకోవడంలో కర్ణాటక విధానసౌధ ఇతర రాష్ట్రాల అసెంబ్లీల కన్నా ముందంజలో ఉందని ఆయన పేర్కొన్నారు.

వంచన కేసులో హోంగార్డు దంపతుల అరెస్టు

సుష్మ అలియాస్ కావ్య

భీమలింగ

హైదరాబాదు, న్యూస్‌టుడే: అతను పోలీసు హోంగార్డు. అతని భార్య ఇమిటేషన్ జువెలరీ వ్యాపారి. ఇంకేముంది..! ఇద్దరూ కలిసి బేగంబజార్‌కు వచ్చారు. రూ. 4 లక్షల విలువ చేసే ఇమిటేషన్ నగలు కొనుగోలు చేసి దుకాణం యజమానికి బురిడీ కొట్టి ఎంచక్కా వెళ్లిపోయారు. తీరా మోసపోయానని గుర్తించిన సదరు వ్యాపారి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో హోంగార్డుతో సహా అతని భార్యను పట్టుకొచ్చి తెలంగాణాలోని చంచల్‌గూడ జైల్లో పెట్టారు. ఈ ఉదంతం గోషామహల్ పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ బి.శ్రవణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. కైలాశ్‌కుమార్ బేగంబజార్ అజీజ్ ప్లాజాలో రాజ్‌కమల్ ఎన్ఎక్స్ పేరుతో ఇమిటేషన్ జువెలరీ హోల్‌సేల్ దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. తెలంగాణ, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి వ్యాపారులు ఇక్కడ పెద్దమొత్తంలో కొని కొరియర్ ద్వారా తరలిస్తుంటారు. ఇదే తరహాలో కర్ణాటక పోలీసు విభాగంలో హోంగార్డుగా పనిచేస్తున్న బళ్లారికి చెందిన కె.భీమలింగ(38), తన భార్య కె.సుష్మ అలియాస్ కావ్య భీమలింగ(26)తో కలిసి రాజ్‌కమల్ ఎన్ఎక్స్ దుకాణానికి వచ్చారు. రూ.4 లక్షల విలువ చేసే ఆభరణాలు కొనుగోలు చేసి డబ్బులు చెల్లించినట్లు నకిలీ రసీదును స్క్రీన్‌షాట్ తీసి యజమానికి బురిడి కొట్టించారు. డబ్బులు తన ఖాతాలో జమైనట్లు భావించిన యజమాని సదరు జువెలరీని కొరియర్ ద్వారా కర్ణాటకకు పంపించాడు. చివరికి ఆ డబ్బులు తన ఖాతాలో జమ కాలేదని, మోసపోయానని గ్రహించి గోషామహల్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన గోషామహల్ పోలీసులు ప్రత్యేక బృందాన్ని పంపించి దంపతులను నగరానికి తీసుకొచ్చారు. గురువారం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి రిమాండ్‌కు తరలిస్తూ ఆదేశాలిచ్చారు.

అమెరికాతో వాణిజ్య ఒప్పందం రద్దుకు పట్టు

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న రైతు సంఘం సభ్యులు, అధ్యాపకులు తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: భారతదేశం - అమెరికా మధ్య కుదిరిన వాణిజ్య ఒప్పందం రైతుల జీవనోపాధిని నాశనం చేస్తుందని రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షుడు కరూరు మాధవ రెడ్డి ఆరోపించారు. కర్ణాటక రైతు సంఘం ఆధ్వర్యంలో బి.డి.ఎ.ఎ. మైదానంలోని సభా భవనంలో భారతదేశం అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై ఏర్పాటు చేసిన కార్యశాలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాలకు కనీస మద్దతు ధర లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇటీవల కాలంలో రైతులతో ఎన్నికైన ప్రజా ప్రతినిధులు వారినే అవమానించే విధంగా మాట్లాడుతున్నారని విచారం వ్యక్తం చేశారు. రైతులు డిమాండ్ల సాధన కోసం బెంగళూరు సమీపంలోని దేవనహళ్లిలో 1,700 ఎకరాల వ్యవసాయ భూమిని కాపాడుకోవడానికి పోరాటం చేయడంతో ప్రభుత్వం దిగి వచ్చిందన్నారు. ఐకమత్యంతో పోరాటం చేయడానికి ఏకతాటిపైకి రావాలని కోరారు. ఇటీవల కాలంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందం చేసుకోవడం వల్ల రైతుల పరిస్థితి మరింత అధ్వానంగా మారిందన్నారు. బళ్లారి తాలూకా చాగనూరు సిరివార భూ పోరాట సమితి అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది చాగనూరు మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ భారతదేశం వ్యవసాయ దేశం, వాణిజ్యం పేరుతో వచ్చిన వారు చాలా సంవత్సరాలు ఇక్కడ పాలించారు. వారిని దేశం నుంచి వెళ్లగొట్టడానికి చాలా కాలంగా పోరాటాలు చేసినట్లు గుర్తుచేశారు. రైతు సంఘం గౌరవ అధ్యక్షుడు ఎస్.రఘునాథ్ మాట్లాడుతూ మూడు నల్ల వ్యవసాయ చట్టాలకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమం లాగే భారత్ - అమెరికా వాణిజ్యం ఒప్పందాన్ని రద్దు చేసే వరకు పోరాటం చేయడానికి ముందుకు రావాలన్నారు. సరళాదేవి కళాశాల అధ్యాపకులు హుచ్చుసాబ్, ఆచార్యుడు చంద్రశేఖర్, కార్మిక నేత తాడిపత్రి గోవింద విఠల్ మాట్లాడారు. సీపీ సిరిగేరి పన్నారాజ్, బైలూరు శ్రీకాంత్‌రెడ్డి, నాగరాజు, శ్రీశైల ఆలదళ్లి, శరణగౌడ పాటీల్, అరవింద స్వామి, శివకుమార్, గోపాలరెడ్డి, బసవరాజ్, ఈరణ్ణ, సోమప్ప, లేనాక్షి, ఓంకారి, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

పురాతన గోపుర నిర్మాణంలో నియమాల ఉల్లంఘన

ఇటుక, ఇసుక వినియోగించి చేపడుతున్న మంటపం మరమ్మతులు

హొసపేటె, న్యూస్‌టుడే: హొసపేటె తాలూకా మలపనగుడి సమీపంలో రెండు రహదారుల నడుమ ఉన్న పురాతన మంటపం మరమ్మతు పనుల్లో రాష్ట్ర పురావస్తుశాఖ అధికారులు నియమాలు ఉల్లంఘిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. హంపీలోని చాలా స్మారకాలు, గుళ్లు, గోపురాలు ఉండగా, కొన్నింటిని కేంద్ర, మరి కొన్నింటిని రాష్ట్ర పురావస్తు శాఖ అధికారులు నిర్వహిస్తున్నారు. విజయనగర రాజుల కాలంలో నిర్మించిన ఈ మంటపాన్ని రాష్ట్ర పురావస్తు శాఖ వారు సంరక్షిస్తున్నారు. కొన్నేళ్ల క్రితం మంటపం చుట్టూ స్థలాన్ని శుభ్రం చేసి రాళ్లు పాతారు. ప్రస్తుతం మంటపం మరమ్మతులు చేపడుతున్నారు. మంటపం నిర్మాణంలో ఇటుకలు, ఇసుక, రాళ్ల పొడి వినియోగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. హంపీని కోర్, బఫర్, పెరిఫరల్ జోన్‌లుగా విభజించారు. మొదటి జోన్‌లో ఎలాంటి కొత్త నిర్మాణాలకు అవకాశం ఉండదు. రెండో జోన్‌లో ఏవైనా నిర్మాణాలు చేయాలంటే ఇసుక, ఇటుక, సిమెంట్ వాడరాదన్న నియమాలు ఉన్నాయి. అయినప్పటికీ మంటపం నిర్మాణంలో ఇసుక, ఇటుక వినియోగిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనిపై రాష్ట్ర పురావస్తు శాఖ హంపీ విభాగం సంచాలకుడు శేజేశ్వర వివరణ ఇస్తూ మంటపం వద్ద ఎలాంటి నిర్మాణాలు చేపడ్డటం లేదు. సంరక్షణ పనులు మాత్రమే చేపట్టాం. మంటపం ఉరుస్తుండటంతో ఇటుక, ఇసుక వాడటం అనివార్యం. సిమెంట్ బదులుగా రాళ్లపొడి వినియోగిస్తున్నాం. ఎక్కడా నియమాలు ఉల్లంఘన చేయలేదని స్పష్టం చేశారు.



మలపనగుడి వద్ద రహదారుల నడుమ ఉన్న పురాతన మంటపం

(c) eenadu

బళ్ళారి
• బళ్ళారి • రాయచూరు • కొప్పళ • విజయనగర • చిత్రదుర్గ

సహాయధనం కోసం దరఖాస్తుల ఆహ్వానం

బళ్లారి, న్యూస్‌టుడే: కర్ణాటక గొర్రెల, ఉన్ని అభివృద్ధి సంస్థ ప్రత్యేక యూనిట్ పథకం, గిరిజన ఉప పథకం కింద జిల్లాలో గొర్రెలు, మేకల యూనిట్‌ను స్థాపించడానికి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. 18 నుంచి 60 ఏళ్ల సంవత్సరాల మధ్య వయస్సు గల దళిత, గిరిజన వేతన కార్మికులు, పశుపోషణలో నిమగ్నమై ఉన్న వారు, రాయితీలు పొందాలనుకునే వారు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మహిళలకు 33 శాతం, దివ్యాంగులకు 3 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు పేర్కొన్నారు. వివరాలతో కూడిన దరఖాస్తులను మార్చి 7వ తేదీ లోపు పంపాలని కోరారు. మరిన్ని వివరాలకు అధికారులను సంప్రదించాలని సూచించారు.

మార్చి 14న రాష్ట్రీయ లోక్ అదాలత్

జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.జి.శాంతి

బళ్లారి, న్యూస్‌టుడే: రాష్ట్రీయ న్యాయసేవా ప్రాధికార, రాష్ట్ర, జిల్లా న్యాయ సేవా ప్రాధికార సంయుక్తంగా మార్చి 14న నగరంలోని తాళూరు రహదారిలోని కొత్త న్యాయస్థానం భవనంలో రాష్ట్రీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి కె.జి. శాంతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలు వ్యాజ్యాలను రాజీమార్గం ద్వారా చెక్‌బౌన్స్, బ్యాంకు కేసులు, మోటారు వాహనాలు, రోడ్డు ప్రమాదాలు, ఇతర సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చన్నారు. బళ్లారి, విజయనగర జిల్లాల్లో మొత్తం 31 న్యాయస్థానాల్లో నిర్వహిస్తున్న లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

క్రిస్టియన్ పాస్టర్ల సంక్షేమ సంఘం ఎన్నిక

పాల్ పంపాపతి, పాస్టర్

కంప్లి, న్యూస్‌టుడే: కంప్లి తాలూకా క్రిస్టియన్ పాస్టర్ల సంక్షేమ సంఘం గురువారం నూతనంగా ఏర్పడింది. స్థానిక న్యూలైఫ్ చర్చి ఆవరణలో పాస్టర్లు సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షుడిగా పాస్టర్ పాల్ పంపాపతి, ఉపాధ్యక్షుడిగా ఇస్రాయిల్, కార్యదర్శిగా డ్యానియల్, సహ కార్యదర్శిగా రవికుమార్, కోశాధికారిగా రాజు మైత్రి, ముగ్గురు సలహా సమితి సభ్యులు, కార్యవర్గసభ్యులను ఎన్నుకున్నారు.

'ఒంటరి మహిళల సంరక్షణ ప్రభుత్వానిదే'

స్త్రీ, శిశు సంక్షేమశాఖ అధికారికి వేదికపై వినతిపత్రం సమర్పిస్తున్న ప్రముఖులు

హొసపేటె, న్యూస్‌టుడే: ఒంటరి మహిళల సంరక్షణ బాధ్యత ప్రభుత్వానిదేనని సీపీఎం నాయకుడు యు.బసవరాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర ఒంటరి మహిళల సంరక్షణ సమితి ఆధ్వర్యంలో గురువారం ఇక్కడ ఏర్పాటు చేసిన రాష్ట్ర స్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ఉన్న మహిళా జనాభాలో ఒంటరి మహిళల సంఖ్య సుమారు 20 శాతమని విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను కోల్పోయి, సామాజిక బహిష్కరణకు గురై, ఉద్యోగం దొరక్క.. ఇలా పలు విధాలుగా ఎంతో మంది మహిళలు ఒంటరిగా మిగిలిపోయారు. నానాటికీ వారి జీవితం దారుణంగా మారుతోందని ఆవేదన వెలిబుచ్చారు. సమాజం వారిని చులకనగా చూస్తూ పలు వేధింపులకు గురి చేస్తోందన్నారు. ఒంటరి మహిళల సమీక్ష పనులు వెంటనే చేపట్టి, వారి ఆర్థిక పరిస్థితులకు అనుగుణంగా నెలవారిగా రూ.6 వేల పింఛను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి తప్పనిసరిగా బీపీఎల్ రేషన్‌కార్డు ఇచ్చి, ప్రభుత్వ సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేశారు. స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారికి వేదికపై వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ప్రముఖులు బి.మాళమ్మ, గురుశాంతమ్మ, అక్కమ్మ తదితరులు పాల్గొన్నారు.

16 మంది జూదరుల అరెస్టు

మాన్వి (రాయచూరు), న్యూస్‌టుడే : మాన్వి తాలూకాలోని ఆల్దాళ గ్రామ పరిధిలో కోడి పందేల్లో పాల్గొన్న 16 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ ప్రాంతంలో కోడి పందేలు ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందడంతో మాన్వి పోలీస్ ఠాణా ఇన్‌స్పెక్టర్ సోమశేఖర కెంచరెడ్డి సిబ్బందితో దాడి చేశారు. ఆటకు తెచ్చిన నాలుగు పుంజులు, రూ.3400 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

క్షేత్ర పర్యటనలతో జ్ఞానార్జన

చెళ్లకెర, న్యూస్‌టుడే: విద్యార్థులు చేపట్టే క్షేత్ర విజ్ఞాన పర్యటనలు జ్ఞానార్జనకు దోహదపడతాయని తాలూకా విద్యాశాఖ అధికారి సురేశ్ పేర్కొన్నారు. గురువారం ఇక్కడ ఉన్నత పాఠశాలలో 8, 9 తరగతి చదువుతున్న 203 మంది ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల విద్యార్థుల నాలుగు రోజుల విజ్ఞాన పర్యటనను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు బేలూరు, హళేబీడు, మైసూరు, శ్రావణబెళగొళ, కొడగు, భాగమండల తదితర ప్రముఖ ప్రాంతాలను పర్యటించి వాటి ప్రాధాన్యతలను అర్థం చేసుకోవాలన్నారు. రాష్ట్ర పర్యాటక శాఖ అధికారి మల్లికార్జున, తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు వీరేశ్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల విజ్ఞాన యాత్రను ప్రారంభించిన తాలూకా విద్యాశాఖ అధికారి సురేశ్

జల్‌జీవన్ మిషన్‌లో పనుల్లో నాణ్యత ఏదీ?

కురుగోడు(బళ్లారి), న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంత ప్రజలకు శుద్ధమైన తాగునీటిని అందజేయడానికి కేంద్ర ప్రభుత్వం అమలు చేసిన జల్‌జీవన్ మిషన్ పథకం తాలూకాలో పూర్తిగా నాణ్యత లేకుండా పనులు చేశారని కురుగోడు మండల అధ్యక్షుడు మదిరె కుమారస్వామి ఆరోపించారు. గురువారం భాజపా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.70 కోట్ల ఖర్చుతో జరిగిన జల్‌జీవన్ మిషన్ పనులు పూర్తిగా నాణ్యత లోపించాయి. నాణ్యతలేని గొట్టాలు వేశారు. గొట్టాల కోసం రహదారులను తవ్వి పూడ్చకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. కురుగోడు పురసభకు నిధులు విడుదల చేసినా పనులు ప్రారంభించలేదన్నారు. నిత్యం కార్యాలయం చుట్టూ ప్రజలు తిరుగుతున్నారని ఆరోపించారు. పురసభ కార్యాలయం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంగా మారిందని ఆయన విమర్శించారు. 100 పడకల ఆసుపత్రి మినీ విధానసభ భవనాల నిర్మాణ పనులు పూర్తి చేసినా ఎమ్మెల్యే ప్రారంభించడానికి ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. పార్టీ నేతలు హనుమంతప్ప, సోమశేఖర్‌గౌడ, వీరభద్రగౌడ, వీరేశ్, వెంకటేశ్, శరత్‌గౌడ, గురు, తిప్పేరుద్రగౌడ పాల్గొన్నారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

26-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1601.71	1608.34
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	404	7.178
నీటి నిల్వ (టి.ఎం.సి)	23.813	34.424

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

విద్యార్థుల దాహార్తి తీర్చేందుకు చర్యలు

కళాశాల అధ్యక్షుడు పల్లేద ప్రభులింగతో పాటు కలిసి తాగునీటి శుద్ధి కేంద్రాన్ని ప్రారంభిస్తున్న లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారామ్, డీసీసీ అధ్యక్షుడు అల్లం ప్రశాంత్

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా వీరశైవ విద్యావర్ధక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హనగల్ శ్రీ కుమారేశ్వర పాలిటెక్నిక్ కళాశాలలో ఏర్పాటు చేసిన తాగునీటి శుద్ధి కేంద్రాన్ని గురువారం కళాశాల ఛైర్మన్ పల్లేద ప్రభులింగతో కలిసి లోక్‌సభ సభ్యుడు ఇ.తుకారాం ప్రారంభించారు. వేసవిలో విద్యార్థుల దాహార్తి తీర్చడం కోసం లోక్‌సభ సభ్యుడి నిధుల నుంచి తాగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని పల్లేద ప్రభులింగ సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పుస్తకాలను విడుదల చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల సభ్యులు, ప్రధాన ఆచార్యులు, అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయొద్దు

కంప్లి: కంప్లి పట్టణంతో పాటు, గ్రామాల్లో వేసవిలో తాగునీటి ఎద్దడి రానీయొద్దని అధికారులు గ్రామాల అధికారులకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం జరిగిన సమావేశంలో తాలూకా పంచాయతీ అధికారి శ్రీకుమార్ మాట్లాడుతూ తాలూకాలోని హళె నెల్లుడి, ఇటిగి, ప్రభు క్యాంపులో తాగునీటి ఎద్దడి నెలకొనే అవకాశం ఉంది. ఆయా గ్రామాల అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పశువులకు మేత సమస్య రాకుండా చూడాలన్నారు. పురసభ ముఖ్యాధికారి మల్లికార్జున మాట్లాడుతూ పట్టణంలో అన్ని బోర్లు పని చేస్తున్నాయన్నారు. తహసీల్దార్ మంజునాయక్ మాట్లాడుతూ గ్రామాల్లో పని చేయని బోర్లను మరమ్మతులు చేయించాలన్నారు. పశువులకు మేత ఇబ్బంది లేదని పశు వైద్యాధికారి కె.యు.బసవరాజ్ తెలిపారు. తాలూకాలోని అన్ని గ్రామ పంచాయతీల అధికారులు, పురసభ అధికారులు పాల్గొన్నారు.

కంప్లి: సమావేశంలో పాల్గొన్న అధికారులు

28న గజ్జెపూజ సాంస్కృతిక కార్యక్రమం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: శ్రీకళాంజలి కళా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈనెల 28న కన్నడ సాంస్కృతిక శాఖ సహకారంతో డా.సుభద్రమ్మ మన్సూర్ రంగమందిరంలో గజ్జెపూజ సాంస్కృతిక కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ట్రస్ట్ కార్యదర్శి నృత్య గురువు శ్రీజా తెలిపారు. లిడ్కర్ అధ్యక్షుడు ముండ్రిగి నాగరాజ్, సరగు నాగరాజ్, తదితరులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. కళాభిమానులు పాల్గొనాలని ఆమె కోరారు.

2న బీగరో.. బీగరు నాటిక ప్రదర్శన

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: సమతాసాహితీ సంస్థ ఆధ్వర్యంలో మార్చి 2న సోమవారం సాయంత్రం జోళదరాశి దొడ్డనగౌడ రంగమందిరంలో కన్నడ సాంస్కృతిక శాఖ సహకారంతో బీగరో బీగరు అనే సాంఘిక నాటిక ప్రదర్శించనున్నట్లు నాటక దర్శకులు, విశ్రాంత చరిత్రోపన్యాసకులు మాడసాల రామాంజనేయులు తెలిపారు. సంస్థ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని సాంస్కృతిక కార్యక్రమం నిర్వహించామన్నారు. నగరప్రజలు, కళాభిమానులు పాల్గొనాలని కోరారు.

మహిళాభ్యుదయానికి అగ్రాసనం

అర్హులైన మహిళలకు కుట్టు యంత్రాలను పంపిణీ చేస్తున్న బాబూగౌడ బాదర్లి

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభ్యుదయానికి పెద్దపీట వేస్తోంది. దీనికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. పంచ గ్యారంటీల పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది తమ ప్రభుత్వమే..నేడు ఈ పథకాన్ని అనేక రాష్ట్రాలు అనుకరిస్తున్నాయి..ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనమని నగర ప్రాధికార అధ్యక్షుడు బాబూగౌడ బాదర్లి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద గురువారం దేవరాజ్ అరసు వెనుకబడిన వర్గాల అభివృద్ధి మండలి నుంచి 2024-25 సంవత్సరానికిగాను సింధనూరు తాలూకాలోని వివిధ గ్రామాల 22 మంది లబ్ధిదారులకు మంజూరైన కుట్టు యంత్రాల పంపిణీ చేశారు. ఈసందర్భంగా బాబూగౌడ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా దృఢంగా నిలబడాలన్నారు. మండలి జిల్లా మేనేజర్ మంజునాథ్, తాలూకా అధికారి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు ఖాజీమాలిక్, అనిల్‌కుమార్, శ్రీదేవి, లింగప్ప, శివనగౌడ పాల్గొన్నారు.

నేడు త్రిచక్రవాహనాల పంపిణీ

బళ్లారి, న్యూస్‌టుడే: జిల్లా యంత్రాంగం, పంచాయతీ, ఆరోగ్య శాఖ, వికలచేతన, వృద్ధుల నాగరికర సబలీకరణ శాఖ సంయుక్తంగా శుక్రవారం ఉదయం 8.30 గంటలకు స్థానిక డా.రాజ్ కుమార్ రహదారిలోని ప్రభుత్వ మున్సిపల్ పదవీ పూర్వ కళాశాల క్రీడామైదానంలో త్రిచక్రవాహనాలను వితరణ చేస్తున్నట్లు సంబంధిత అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్, లోక్‌సభ, రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యేలు నారా భరత్‌రెడ్డి, బి.నాగేంద్ర, ఎమ్మెల్సీలు, మేయర్, బుడా అధ్యక్షుడు, డీసీ, ఎస్పీ, జడ్పీ సీఈవో హాజరవుతారని పేర్కొన్నారు.

రక్తరాత్రి నాటక కళాకారులను అభినందిస్తున్న నిర్వాహకులు

ఆకట్టుకున్న రక్తరాత్రి నాటకం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: కన్నడ సాంస్కృతిక శాఖ సహకారంతో సీనియర్ కళాకారుడు అచ్చొళ్లి అమరేష్ దర్శకత్వంలో ప్రదర్శించిన రక్తరాత్రి పౌరాణిక నాటకం ప్రేక్షకులను ఆకట్టుకుంది. కళాకారులు పరకాయ ప్రవేశం చేసి ప్రదర్శించారు. దేవాదాయ శాఖ అధికారులు కళాకారులకు జ్ఞాపికలు అందజేసి అభినందించారు. కార్యక్రమంలో సమాజసేవకులు శివరుద్రయ్య, వాద్య కళాకారులు ముద్దటనూరు తిప్పేస్వామి, తిమ్మనగౌడ, సిలార్‌బాష, సెల్వమణి, వీణ ఆదోని, విరుపాక్షప్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారూ.. మీకు అర్థమవుతుందా!

జొన్న రైతుల కష్టాల్ని వివరిస్తున్న మాజీ మంత్రి నాడగౌడ

సింధనూరు, న్యూస్‌టుడే: జొన్న నూర్పిళ్లు పూర్తయి రెండు నెలలు కావస్తున్నా కొనుగోలు కేంద్రాల ఊసే లేదు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానం కలుగుతోందని మాజీ మంత్రి నాడగౌడ ఎద్దేవా చేశారు. సింధనూరు జొన్న రైతుల వెతలు కొత్తేమీ కాదు..మూడేళ్లుగా కొనసాగుతున్నాయని వివరించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతుల పరిస్థితి ఇంత కష్టంగా ఉంటే సింధనూరు ఎమ్మెల్యే విదేశాలకు వెళ్లి విలాసాలు చేయడం ఏమైనా బాగుందా.. అసలు అర్థముండే చేస్తున్నారా వీళ్లు అంటూ విమర్శించారు. ఓవైపు అకాల వర్షాలు కురుస్తున్నాయి, రైతులు గుండెలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారు. కేంద్రాలకు తరలించాల్సిన జొన్న ఉత్పత్తులు ఎక్కడ దాచుకోవాలో తెలియక భయపడుతున్నారని నాడగౌడ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాల ఊసులేదు, ఖాళీ సంచుల సంగతి తెలియదు, గోదాముల వివరాలు వెల్లడించలేదు అంటూ అధికారుల తీరును తప్పు పట్టారు. గతంలో కూడా ఎమ్మెల్యే బాదర్లి సరిగ్గా వరి రైతులు ఇక్కట్లలో ఉన్నప్పుడు నన్నుగానట్లు విదేశాలకు వెళ్లారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడే ఆయనకు యాత్రలు జ్ఞాపకమొస్తాయా అంటూ బాదర్లిని విమర్శించారు. అధికారులు తక్షణం జొన్న రైతుల మేలు కోసం కేంద్రాలు తెరవకుంటే... పోరాటం చేస్తామని నాడగౌడ హెచ్చరించారు. ఆయన వెంట జేడీఎస్ నాయకులు జి.సత్యనారాయణ, దాసరి సత్యనారాయణ, దేవేంద్రగౌడ, అల్లంప్రభు తదితరులు ఉన్నారు.

సుగుణ దంపతులను సత్కరిస్తున్న ఉపాధ్యాయ సంఘం నాయకులు

సుగుణ సేవలు అభినందనీయం

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: మూడున్నర దశాబ్దాల పాటు ఉపాధ్యాయినిగా, ప్రధానోపాధ్యాయినిగా, సి.ఆర్.పి.గా సుగుణ విలువైన సేవలందించారని వక్తలు కొనియాడారు. విద్యాబోధనతో పాటు సాహిత్య రంగంలోనూ రాణించారని తెలిపారు. అనేక పుస్తకాలను రచించి సమాజానికి అందించారని ఆమె సేవలను కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరన్నారు. వీరి విశ్రాంత జీవితంలోనూ సాహిత్యంలో సేవలు కొనసాగాలన్నారు. అనంతరం కంటోన్మెంట్ ప్రభుత్వ పాఠశాలలో సుగుణ దంపతులను ఘనంగా సత్కరించారు. ఉపాధ్యాయ సంఘం నాయకులు నింగప్ప, గంగాధర్, విశ్రాంత ఉపన్యాసకులు అనంతాచార్, రామకృష్ణారావు పాల్గొన్నారు.

హులికుంటరాయుడికి.. వార్షిక పూజలు

బొమ్మగట్ట హులికుంటరాయుడికి విశేష పుష్పాలంకరణ

బళ్లారి గ్రామీణ, న్యూస్‌టుడే: బొమ్మగట్ట హులికుంటరాయస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ఆలయంలో వైభవంగా జరిపారు. స్వామివారి మూలవిగ్రహానికి పంచామృతాలతో అభిషేకించారు. పుష్పాలు, ఆభరణాలు, కవచాలతో అలంకరించారు. ఉత్సవ విగ్రహాన్ని పల్లకీలో ఉంచి ఆలయం చుట్టూ ఊరేగించారు. భక్తులు పాల్గొని పూజలను తిలకించారు. సత్యనారాయణ పేట నరసింహ స్వామి ఆలయంలో స్వామివారికి ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

నరసింహస్వామికి ప్రత్యేక అలంకరణ

పట్టుదలతోనే ఉన్నత లక్ష్యాల సాధన

చెళ్లకెర(చిత్రదుర్గ), న్యూస్‌టుడే: విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని పట్టుదలతో చదువుకొంటే ఉన్నత పదవులను అధిరోహించవచ్చని లోక్‌సభ సభ్యుడు గోవింద కారజోళ పేర్కొన్నారు. గురువారం బంజార భవనంలో ఏర్పాటు చేసిన పదో తరగతి, పీయూసీ ప్రతిభావంత విద్యార్థుల సత్కార కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఉన్నత హోదాలో ఉన్నవారు తమ వద్దకు సాయాన్ని ఆశించి వచ్చే వారిని నిరాశ పరచరాదన్నారు. హోదాలు తాత్కాలికమైనవి కాగా అందించిన సేవలు మాత్రమే శాశ్వతంగా గుర్తుండిపోతాయన్నారు. ఆధ్యాత్మిక గురువు సేవాలాల్ మహారాజ్ చదువు ప్రాధాన్యతను వివరించారని, ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు లింగమూర్తి, సతీశ్ నాయ్క, హరీశ్ నాయ్క, గిరీశ్ చందనాయ్క పాల్గొన్నారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న లోక్‌సభ సభ్యుడు గోవిందకారజోళ

విరూపాక్షుని సన్నిధిలో నటుడు జగ్గేశ్

హొసపేటె, న్యూస్‌టుడే: కన్నడ నటుడు జగ్గేశ్ గురువారం హంపీ సందర్శించారు. ఉదయమే తుంగభద్ర నదీ తీరంలో ఉన్న చక్రతీర్థ కోదండ రామాలయానికి వచ్చిన ఆయన శ్రీరాముడికి ప్రత్యేక పూజలు చేయించి, కొంత సేపు ఆ ప్రాంతంలో ధ్యానం చేశారు. తరువాత విరూపాక్షున్ని దర్శించుకున్నారు. విద్యారణ్య మఠానికి వెళ్లిన ఆయన్ను మఠం నిర్వాహకులు పట్టుశాలువాతో ఘనంగా సన్మానించారు. పలువురు అభిమానులు ఆయన్ను కలుసుకుని అభినందించారు. అనంతరం ఆయన పలు స్మారకాలను తిలకించి, వాటి వివరాలు తెలుసుకున్నారు. మొదటిసారి హంపీ పర్యటనకు వచ్చానని ఆయన తెలిపారు.

హంపీ చక్రతీర్థ కోదండ రామాలయం వద్ద కన్నడ సినీ నటుడు జగ్గేశ్

ఆరో గ్యారంటీ అమలుకు డిమాండ్

మాట్లాడుతున్న సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు అంజాద్, చిత్రంలో జయమ్మ, ఆదిమూర్తి, అర్కాణి తదితరులు

బళ్లారి, న్యూస్‌టుడే: విధానసభ ఎన్నికల ముందు సిద్ధరామయ్య ఐదు గ్యారంటీలతో పాటు అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీస వేతనం ఇస్తామని ప్రకటించారు. ఇప్పటికే ఐదు గ్యారంటీలను ప్రకటించారు.. కనీసం ఈ బడ్జెట్‌లోనైనా హామీని ప్రకటించాలని మార్చి 2న బెంగళూరు చలో నిర్వహిస్తున్నట్లు కర్ణాటక అంగన్‌వాడీ కార్యకర్తల, సహాయ కార్యకర్తల సమాఖ్య (ఎ.ఐ.టి.యు.సి.) రాష్ట్ర అధ్యక్షుడు బి.అంజాద్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.జయమ్మ, జిల్లా అధ్యక్షురాలు అర్కాణి కోరారు. గురువారం ఉదయం పత్రికాభవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. సిద్ధరామయ్యతో పాటు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ బెళగావి ఎన్నికల ప్రచారంలో అంగన్‌వాడీ కార్యకర్తలకు రూ.15వేలు, సహాయ కార్యకర్తలకు రూ.10వేలు గౌరవ వేతనం అందజేస్తాం. విశ్రాంత పొందిన తర్వాత గ్రాట్యుటీ అమలు చేస్తామని ప్రకటించారని గుర్తు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సిద్ధరామయ్య నాలుగో సారి బడ్జెట్ ప్రవేశపెడుతున్నారు. ఈసారైనా అంగన్‌వాడీ కార్యకర్తలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. మార్చి 2న బెంగళూరు ఫ్రీడం పార్క్‌లో నిరసన తెలియజేస్తున్నట్లు తెలిపారు. సీఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆదిమూర్తి, సభ్యులు కవిత, ఇందిరా, వీణా పాల్గొన్నారు.

చదువుతో పాటు సంస్కారం అవసరం

కంప్లి: తల్లిదండ్రులు పిల్లలకు చదువుతో పాటు సంస్కారం నేర్పాలని బుక్కసాగర కరిసిద్ధేశ్వర మఠ విశ్వారాధ్య స్వామీజీ సూచించారు. తాలూకాలోని సణాపురలో ఉద్భవ వీరభద్రేశ్వర రథోత్సవం సందర్భంగా జరిగిన పురాణ ప్రవచనం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆయన అధ్యక్షత వహించి మాట్లాడుతూ తరచూ ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల ఒత్తిడి జీవనానికి దూరంగా ఉండొచ్చన్నారు. ఆలయ సమితి అధ్యక్షుడు మూకయ్య స్వామి మాట్లాడారు. ఆలయంలో వివిధ పూజా కార్యక్రమాలు జరిగాయి. హెబ్బాళ శివ ప్రకాశ శరణరు నేతృత్వం వహించారు. సాయంత్రం రథోత్సవం జరిగింది.



వికసిత్ భారత్‌కు వెన్నుదన్ను

యదువీర్‌ను సత్కరిస్తున్న బీసీఐసీ ప్రతినిధులు

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : వికసిత్ భారత్ లక్ష్యాలకు వ్యాపార సంస్థలు, పరిశ్రమలు మద్దతు ఇవ్వాలని మైసూరు ఎంపీ, రాజవంశస్థుడు యదువీర్ కృష్ణదత్త చామరాజ ఒడెయరు పిలుపునిచ్చారు. బెంగళూరు పారిశ్రామిక, వాణిజ్య మండలి (బీసీఐసీ) సువర్ణ మహోత్సవాల్లో భాగంగా లాంఛనాన్ని గురువారం విడుదల చేసి, సత్కారాన్ని అందుకుని మాట్లాడారు. నాల్వడి కృష్ణరాజ ఒడెయరు, యువరాజ కంఠీరవ నరసింహరాజ ఒడెయరు, దివాన్ సర్ ఎం.విశ్వేశ్వరయ్య పరిశ్రమలను ప్రోత్సహించారని గుర్తు చేశారు. కర్ణాటక వాణిజ్య, పరిశ్రమల సమాఖ్య నుంచి పొందిన స్ఫూర్తితో 1976లో ప్రారంభమైన బీసీఐసీ ప్రముఖ పారిశ్రామిక సంస్థల్లో ఒకటిగా ఎదిగిందన్నారు. పారిశ్రామివేత్తలు, ప్రభుత్వానికి వారధిగా పని చేస్తున్న సంస్థ రానున్న రోజుల్లో మరింత ఎక్కువ మంది సభ్యులను చేర్చుకుంటుందని ధీమా వ్యక్తం చేశారు. మండలి అధ్యక్షుడు ప్రశాంత్ గోఖలే, సీనియరు ఉపాధ్యక్షులు కె రవి, డాక్టర్ ప్రశాంత్ రెడ్డి, ఇతర సభ్యులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

అధిష్ఠానమే కీలకం: పరమేశ్వర్

పరమేశ్వర

బెంగళూరు (సదాశివనగర), న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి మార్పు, మంత్రివర్గంలో మార్పులు చేర్పులు అనేవి పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమని హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ప్రతిసారీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి నేతలు తలొగ్గవలసి ఉంటుందన్నారు. మంత్రి పదవులు కావాలని మొదటిసారి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా బాధ్యతలు చేపట్టిన వారి డిమాండ్‌ను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పటికే తిరస్కరించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పోస్టు కోసం తాను లాబీయింగ్ చేయడం లేదని, దిల్లీకి వెళ్లి ఎవరినీ కలవలేదని చెప్పారు. దళిత నేత ముఖ్యమంత్రి కావాలని కొందరు అభిమానులు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారని, వారి అభిమానాన్ని తాను అడ్డుకోలేనన్నారు. రాష్ట్రంలో 15 వేల మంది బాలల కనిపించకుండా పోయారని వెలుగులోకి వచ్చిన నివేదికను తీవ్రంగా పరిగణిస్తున్నామని చెప్పారు. జిల్లాల వారీగా పరిశీలనకు పోలీసులు ఇప్పటికే చర్యలు తీసుకున్నారని చెప్పారు. కనిపించకుండా పోయిన బాలల్లో 90 శాతానికి పైగా ఇప్పటికే ఇళ్లకు తిరిగి చేరుకున్నారని తన వద్ద సమాచారం ఉందన్నారు.

బెంగళూరుకు ప్రత్యామ్నాయమేంటి?

నీటి కష్టాల్లో నిండా మునిగినట్లే

శివారు ప్రాంతంలో నీటి కోసం ప్రజల తిప్పలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్రరాజధాని బెంగళూరు నగరంలో తాగునీటి సమస్య క్రమంగా తెరపైకి వస్తోంది. శివారు ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉందని అధికారులు అంగీకరిస్తున్నారు. నగర పరిధిలో 468 ప్రాంతాల్లో ఇక్కట్లు ఉన్నట్లు హెచ్చరించారు. ఆయా ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నా పరిస్థితి ఇప్పట్లో అదుపులోకి వచ్చే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. ఎంత త్వరగా వరుణ దేవుడు కరుణిస్తే అంత మేలని పెదవి విరుస్తున్నారు. పాడైన బోరుబావులను మరమ్మతు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. నెలకొన్న పరిస్థితులను గ్రహించిన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. శివారు ప్రాంతాలు ప్రస్తుతం ట్యాంకర్లపై ఆధారపడ్డాయి. రోజుకు రెండు పూటలా నీరు సరఫరా చేస్తున్నారు. తాగేందుకు శుద్ధీకరణ కేంద్రాల నుంచి క్యాన్ నీరు తెచ్చుకుంటున్నారు. ఇంకా నీటి రేషన్ విధానాన్ని ప్రస్తుతం అమలు చేయకపోయినా రానున్న రోజుల్లో ఆ పరిస్థితి తప్పదనే అంటున్నారు. మురికివాడలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో బెంగళూరు జలమండలి అధ్యక్షుడు డాక్టర్ రామ్ ప్రశాత్ మనోహర్ ఉన్నతాధికారులతో పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ట్యాంకర్లను ఎక్కువ ట్రిప్పులు మళ్లిస్తున్నారు. ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలనే ప్రచారం చేపట్టారు. కావేరి నీరు సరఫరా ప్రదేశాల్లో సమస్య తలెత్తలేదు. వారానికి మూడుసార్లు అక్కడి నుంచి అందించగలుగుతున్నారు. పొదుపుగా వాడితే ఇక్కట్లేమీ రావనేది అధికారుల అభిప్రాయం.

● ప్రస్తుత పరిస్థితుల్లో స్నానాల గదుల్లో ఉన్న ఓవర్ హెడ్ షవర్ తొలగిస్తే అవసరమైన నీరు సమకూరినట్లే. ఈ వ్యవస్థ ద్వారా నిమిషానికి 13 లీటర్ల నీరు వినియోగిస్తాం. ఐదు నిమిషాలు స్నానం చేసినా 65 లీటర్లు కరిగిపోతాయి. బకెట్లో 20 లీటర్లను పట్టుకుంటే.. చక్కగా స్నానం ముగించవచ్చు. దీని వల్ల ఒకవ్యక్తి 45 లీటర్లను పొదుపు చేయవచ్చని అధికారులు సూచించారు.

● కుళాయికి ఏరేటర్‌ను బిగిస్తే ప్రవాహం మందగిస్తుంది. వృథా తగ్గుతుంది. వంట చేసేందుకు 90 లీటర్ల నీరు చాలు. చాలామంది గరిష్ఠంగా 450 లీటర్లను వినియోగిస్తారని గణాంకాలు చెబుతున్నాయి. నీటి పునః వినియోగ ప్రక్రియద్వారా ఒక్కో ఇంట్లో రోజుకు 30లీటర్లను అదనంగా సమకూర్చుకుని శుభ్రత పనులకు వాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

రాజరాజేశ్వరి నగర్లో ట్యాంకర్ నీటిని పట్టుకుంటున్న యువకుడు

బెంగళూరు నగరంలోని ఒక చెరువు

ట్యాంకర్ నీటి కోసం అగచాట్లు షురూ..

ఆ నీరు తాగితే అంతే..

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ఒకప్పుడు ఆరు వందలకు పైగా చెరువులు ఉన్న బెంగళూరులో కబ్జాల అనంతరం 142 చెరువులు మాత్రమే మిగిలాయి. వాటిలో ఒక్క చెరువు నీరూ తాగడానికి యోగ్యం కాదని కాలుష్య నియంత్రణ మండలి ప్రకటించింది. ఈ చెరువుల్లో 50 చెరువులు డి-గ్రూపులో ఉండగా, మిగిలిన 92 చెరువులు ఈ-గ్రూపులో ఉన్నాయి. ఈ-గ్రూపు అంటే అత్యంత కలుషిత నీరు ఉన్నట్లు అర్థం. శుద్ధి, సంస్కరణ చేసినా, వాటిని ఏ అవసరానికి కూడా వినియోగించుకోవడం సాధ్యం కాదని మండలి అధికారులు ప్రకటించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు చెరువుల్లో నీటిని సేకరించి పరీక్షలు చేస్తూ వచ్చారు. 50 చెరువుల్లో జలచరాలు, పక్షులు ఉన్నాయి. మల్లేశ్వరంలోని స్యాంకి చెరువు కూడా డి-గ్రూపులో ఉంది. మాచోహళ్లి, ఆంధ్రహళ్లి, మాదావర, రాయసంద్ర, మహదేవపుర, చిక్కగుబ్బి, దొడ్డగుబ్బి, కణ్ణూరు, యల్లమల్లప్ప చెట్టి ట్యాంక్, వెంగయ్యన చెరువుల నీరు జలచరాలు, పక్షులు కూడా నివసించేందుకు యోగ్యతను కోల్పోయాయి. ఈ నీటికి కేవలం పారిశ్రామిక అవసరాలకు మాత్రమే వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. పలు చెరువుల్లో ఎక్కువ పాచి కట్టి, నీరు ఆకుపచ్చ రంగుకు తిరిగింది. పాచి ఎక్కువ కావడంతో సూర్య రశ్మి నీటి అడుగుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో దిగువ ఉన్న నీటి మొక్కలు, చేపలు, ఇతర జలచరాల సంతతి నాశనం అవుతూ వస్తోంది.

మంచిమాట

● కాయకవే కైలాస.. పనిచేసేవాడున్న ప్రాంతమే కైలాసంతో సమానం. శ్రమజీవి చెమటలోనే పరమేశ్వరుడుంటాడు.
-బసవేశ్వరుడు

దేవభూమి.. చిత్రారాధన

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : బెంగళూరులోని 'నేషనల్ గ్యాలరీ ఆఫ్ మోడరన్ ఆర్ట్' వేదికగా 'లెన్స్‌స్కేప్ కేరళం' పేరిట ఛాయాచిత్ర ప్రదర్శనను ఆ రాష్ట్ర పర్యాటక శాఖ సిద్ధం చేసింది. శుక్రవారం నుంచి మార్చి ఒకటి రాత్రి 8 గంటల వరకు ప్రదర్శనలో ఉంచిన చిత్రాలను వీక్షించేందుకు అవకాశం ఉంటుంది. కొచ్చి బినాలె ఫౌండేషన్ అధ్యక్షుడు, కేరళ మాజీ ముఖ్య కార్యదర్శి ఈ ప్రదర్శనను ప్రారంభిస్తారని గ్యాలరీ డైరెక్టర్ ప్రియాంకా మేరి ఫ్రాన్సిస్ తెలిపారు. దేశంలోని ప్రముఖ పది మంది ఛాయాచిత్రగ్రాహకులు 'దేవభూమి'గా గుర్తింపు పొందిన రాష్ట్రంలోని 14 జిల్లాల్లో వేర్వేరు ప్రాంతాల్లో తీసిన చిత్రాల నుంచి 100 అత్యుత్తమ ఫొటోలను ఎంపిక చేసి ప్రదర్శనకు ఉంచారు. ప్రదర్శనకు ప్రముఖ కళా విమర్శకురాలు ఉమా నాయర్ క్యూరేటర్‌గా వ్యవహరిస్తున్నారు. సతీశ్, శివాంగ్ మెహతా, అమిత్ పాస్రిచా, సౌరభ్ ఆనంద్ ఛటర్జీ, సైబల్ దాస్, ఉమేశ్ గోగ్నా, మనోజ్ అరోరా, ఐశ్వర్య శ్రీధర్, నటాషా, కౌంతేయలు ప్రదర్శన సమయంలో సందర్శకులు భేటీ అయ్యేందుకు అవకాశం ఉంటుందని నిర్వాహక ప్రతినిధి, ప్రముఖ ఛాయాచిత్ర గ్రాహకుడు బాలన్ మాధవన్ తెలిపారు. ఔత్సాహికుల కోసం శనివారం ఉచిత శిక్షణ కార్యశాల నిర్వహిస్తున్నామని ప్రకటించారు.

పూబాల.. నటాషా హేమరాజాణి చిత్రమిదీ..

హెచ్ సతీశ్ కెమెరా కంట్లో చిక్కిన సుందర చిత్రం

మాదప్ప సన్నిధిలో తిరుపతి తరహా సేవలు

భక్తులు వేచి ఉండేందుకు నిర్మించిన ఒక హాల్

చామరాజనగర న్యూస్‌టుడే : మలెమహదేశ్వర బెట్టపై మాదప్ప దర్శనానికి విచ్చేసే భక్తుల రద్దీని నియంత్రించేందుకు తిరుమల తిరుపతి తరహాలో క్యూలైన్లను ఏర్పాటు చేస్తున్నామని రాష్ట్ర మంత్రి కె.వెంకటేశ్ తెలిపారు. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా రూ.45 కోట్లతో చేపట్టిన పనులు త్వరలో పూర్తవుతాయని ఆయన ప్రకటించారు. క్యూలైన్లు, వేచి ఉండే గదుల పనులను ఆయన మంగళవారం పరిశీలించారు. పనుల్లో నాణ్యతను కాపాడకపోతే చర్యలు తీసుకుంటామని గుత్తేదారులను హెచ్చరించారు. బెట్టపై వజ్రమలె భవనంలో పీఠోపకరణాల తయారీకి టేకు బదులుగా తెల్ల కలప వాడుతున్నట్లు గుర్తించి గుత్తేదారుపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. పీఠోపకరణాల తయారీ పనులను నిలిపివేయించారు. టేకు కలప తెచ్చిన అనంతరమే పనులు చేసేందుకు అనుమతించాలని అధికారులకు ఆయన సూచించారు.

బెంగళూరు విపణిలో కూరగాయల ధరలు

(హాప్‌కామ్స్-కిలో..రూ.లలో)

బీన్స్-	70
క్యారెట్-	65
బీరకాయలు-	55
క్యాబేజి-	35
క్యాలీఫ్లవర్(ఒక్కోటి)-	30
సొరకాయ-	55
దొండకాయలు-	45
పొట్లకాయ-	45
పచ్చి మిరపకాయలు-	115
కాకర కాయలు-	55
టమాటా(నాటు)-	35
టమాటా(సాధారణ)-	25
గుమ్మడి-	30
ఆలుగడ్డ-	35
ఉల్లి(మేలురకం)-	25
ఉల్లి(సాధారణ)-	20
వెల్లుల్లి-	160
సాంబారు ఉల్లి-	165
బీట్‌రూట్-	55
వంకాయలు-	55
బెండకాయలు-	45
ముల్లంగి-	50
నిమ్మకాయ-	280
పండ్లు, ఫలాలు ధరలు	
వాషింగ్టన్ ఆపిల్-	395
సిమ్లా ఆపిల్-	285
గ్రీన్ ఆపిల్-	345
అరటి కాయలు-	35
సపోటా-	45
పైనాపిల్-	65
బొప్పాయి-	40
ఆరంజి-	110
బత్తాయి-	55

(న్యూస్‌టుడే, యశ్వంతపుర)

నవదంపతులకు చుక్కలు చూపారు..

● రెడ్డిట్‌లో ఫిర్యాదు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : ఒక ప్రైవేటు ట్రావెల్స్ బస్సులో ప్రయాణించే యువ దంపతులు తమ సౌకర్యం కోసం మూడు బెర్తులు బుక్ చేసుకున్నారు. రెండింటిలో నిద్రించేందుకు, ఒక బెర్తుపై విలువైన తమ వస్తువులు ఉన్న లగేజ్‌ను ఉంచేందుకు అలా బుక్ చేసుకున్నారు. బస్సు ఎక్కిన తర్వాత ఇద్దరూ పక్కపక్కన బెర్తులపై పడుకోవద్దని కండక్టర్ చెప్పడంతో వారు కంగుతిన్నారు. తామిద్దరం భార్యభర్తలమని, కొత్తగా పెళ్లయిందని చెబుతున్నా కండక్టర్ వినలేదని, రాత్రంతా తాము వేర్వేరు బెర్తులపై పడుకుని ప్రయాణించామని రెడ్డిట్‌లో అతను చేసిన పోస్టు వైరల్‌గా మారింది. ఇటీవల కొన్ని బస్సుల్లో సిబ్బంది నైతిక పోలీసు గిరీకి పాల్పడుతున్నారంటూ పలువురు ఆ పోస్టుకు వ్యాఖ్యలు చేశారు.

చెరకు రైతులకు ఊరట

● రూ.300 కోట్లు విడుదల

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : చెరకు సాగుదారులకు ప్రతి టన్నుకు రూ.50 అదనపు ఆర్థిక సహకారాన్ని అందించేందుకు ప్రభుత్వం రూ.300 కోట్లను విడుదల చేసింది. మద్దతు ధరకు అదనంగా రూ.100 ఇవ్వాలని కోరుతూ బెళగావిలో శీతాకాలం శాసనసభ సమావేశాల సందర్భంలో రైతులు ధర్నాకు దిగారు. అందులో రూ.50 తాము ఇస్తామని, మిగిలిన మొత్తాన్ని చక్కెర మిల్లుల యాజమాన్యాలు ఇవ్వాలని సూచించామని మంత్రి శివానంద పాటిల్ గుర్తు చేశారు.

ఆ ఆచార్యుడు ఎక్కడికెళ్లాడు?

బెంగళూరు (జేపీనగర), న్యూస్‌టుడే : బెంగళూరు నగర మాజీ కొత్వాలు భాస్కరరావు మేనల్లుడు అనిరుద్ధ్ రమేశ్ పది రోజుల నుంచి కనిపించకుండా పోయారు. నగరంలోని ఓ ప్రఖ్యాత కళాశాలలో ఆయన సైకాలజీని బోధించే సహాయక ఆచార్యునిగా ఉన్నారు. హనుమంతనగరకు చెందిన అనిరుద్ధ్‌కు 32 ఏళ్ల వయసు ఉంటుందని, ఆచూకీ తెలిస్తే, స్థానిక ఠాణాలో తెలపాలని కోరుతూ, అతని చిత్రంతో పాటు వివరాలను తన ఎక్స్ కార్ప్ ఖాతాలో ట్వీట్ చేశారు.

ఆగని అడవి ఏనుగుల బెడద

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : చిక్కమగళూరు తాలూకాలోని 12 గ్రామాల్లో అడవి ఏనుగుల బెడద కొనసాగుతోంది. ఇప్పటికే ఒక మదగజాన్ని అటవీశాఖ సిబ్బంది బంధించి, అడవికి తరలించారు. మళ్లీ ఏనుగులు దాడి చేస్తాయన్న అనుమానంతో సాయంత్రం 4 నుంచి ఉదయం 6 గంటల వరకు 12 గ్రామాల్లో నిషేధాజ్ఞలను అమలు చేస్తూ తహసీల్దారు ఆదేశాలు జారీ చేశారు. మూగ్తిహళ్లి, వస్తారె, ముత్తావర, దంబదహళ్లి, నల్లూరు, కారేమనె, ఉక్కుంద, గడబనహళ్లి, జోళదాళు, చిక్కోళలె, తళిహళ్ల, శిరగుంద గ్రామాల్లో ఈ నిషేధాజ్ఞలు జారీలోకి వచ్చాయి.

గుడి గంట వివాదం

చిక్కమగళూరు, న్యూస్‌టుడే : గుడిలో నిత్యం మోగిస్తున్న గంట శబ్దం తనను ఇబ్బంది పెడుతోందని ఫారూఖ్ అనే వ్యక్తి 112కు ఫోన్ చేసి ఫిర్యాదు చేశాడు. చిక్కమగళూరులోని హళె ఉప్పనహళ్లిలోని ఈశ్వర దేవాలయం ఎదురుగా ఫారూఖ్ ఉండేవాడు. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం పూజల సమయంలో గంట మోగించడం తనకు ఇబ్బందిగా ఉందంటూ 112 నంబరుకు ఫోన్ చేయడంతో బసవనహళ్లి ఠాణా పోలీసులు అక్కడికి చేరుకున్నారు. ఈ సమయంలో స్థానిక యువకులు- ఆలయం ప్రతినిధులకు మధ్య గొడవ జరిగింది. ఇబ్బంది కలుగకుండా చూస్తామని ఆలయం అర్చకుడు జగదీశ్ హామీనిచ్చారు.

EENADU Classifieds

REAL ESTATE

హిందూపురం రైల్వే స్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలను ఇచ్చుటకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
బళ్ళారి : 9121167525
బెంగుళూరు : 9121167527
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

బాగలకోటెలో రెచ్చగొట్టే శక్తులు

ప్రశాంత బాగల్‌కోటెకు విద్వేషాల ముప్పు

బాగలకోటె, న్యూస్‌టుడే : బాగలకోటెలో మత సామరస్యాన్ని చెడగొట్టేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారు. కొందరు ముస్లిం యువకులు పంకా మసీదు చిత్రాన్ని, వీడియోను సామాజిక మాధ్యమంలో ఉంచి 'కేవలం 15 నిమిషాలు పోలీసులు మౌనంగా ఉంటే.. ఇస్లాం శక్తి ఏమిటో చూపిస్తాం' అంటూ గతంలో అక్బరుద్దీన్ ఓవైసీ చేసిన ప్రసంగంలోని ఒక భాగాన్ని పోస్టు చేశారు. బాగలకోటెలో శివాజీ జయంతి వేడుకల సందర్భంలో రాళ్ల దాడి జరగడంతో గత వారాంతం నుంచి నిషేధాజ్ఞలను అమలులోకి తీసుకువచ్చారు. మంగళవారంతో నిషేధాజ్ఞల కాలావధి పూర్తయినా, మళ్లీ వేడుకలను నిర్వహిస్తామని హిందూ జాగరణ వేదికె ప్రతినిధులు ప్రకటించడంతో శనివారం వరకు నిషేధాజ్ఞలను విస్తరించారు. సామాజిక మాధ్యమంలో రెచ్చగొట్టే పోస్టులు పెట్టిన నిందితుల కోసం గాలింపు చేపట్టామని పోలీసులు తెలిపారు.

అమిత్‌షాకు లేఖ

బాగలకోటె, న్యూస్‌టుడే : బాగలకోటెలో ఈ నెల 21న నిర్వహించిన శివాజీ జయంతి వేడుకల ఊరేగింపు వేళ రాళ్లదాడి ఘటనపై ప్రత్యేక దర్యాప్తునకు ఆదేశించాలని మాజీ మంత్రి శ్రీరాములు డిమాండ్ చేశారు. రాళ్ల దాడికి పాల్పడిన ఎనిమిది మందిని ఇప్పటికే పోలీసులు అరెస్టు చేశారు. శనివారం వరకు బాగలకోటెలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయి. ఈ ఘటనను ఒక వర్గానికి చెందిన వారు మరింత రెచ్చగొట్టి, తమ రాజకీయ స్వార్థానికి వినియోగించుకుంటున్నారని ఆయన ఆరోపించారు. బెంగళూరులోని డీజే హళ్లి, కేజీహళ్లి తరహాలో మత ఘర్షణలు చెలరేగకుండా దర్యాప్తు బాధ్యతలను జాతీయ దర్యాప్తు సంస్థకు అప్పగించాలని కోరుతూ అమిత్‌షాకు విజ్ఞప్తి చేశానని చెప్పారు.

బల్డోటా బాధ్యత కేంద్రానిదే

బెంగళూరు (మహాలక్ష్మి లేఅవుట్), న్యూస్‌టుడే : కొప్పళలోని బల్డోటా స్టీల్ అండ్ పవర్ లిమిటెడ్ పరిశ్రమకు కేంద్ర ప్రభుత్వమే అనుమతులు మంజూరు చేసిందని భారీ పరిశ్రమల శాఖ మంత్రి ఎంబీ పాటిల్ స్పష్టం చేశారు. పరిశ్రమ వద్దంటూ అక్కడి రైతులు, స్థానికులు ఆందోళనకు దిగిన విషయాన్ని గుర్తించామని చెప్పారు. పరిశ్రమ ఏర్పాటుతో ఏర్పడే కాలుష్యానికి సంబంధించి అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని భారతీయ విజ్ఞాన సంస్థ శాస్త్రవేత్తలను కోరామన్నారు. నివేదిక వచ్చిన అనంతరం, స్థానికుల ఏకాభిప్రాయంతోనే ముందుకు వెళతామన్నారు. కాలుష్యానికి కారణమయ్యే ఏ పరిశ్రమకు కూడా ప్రభుత్వం అనుమతి ఇవ్వదని గురువారం ఇక్కడ నిర్వహించిన సమావేశంలో ఆయన స్పష్టం చేశారు.

విజయేంద్రను విస్మరించిన ధార్వాడ నాయకులు

ధార్వాడ, న్యూస్‌టుడే : ఆయా శాఖల్లో ఖాళీగా ఉన్న 2.6 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేయాలని కోరుతూ ధార్వాడలో మంగళవారం నిర్వహించిన ఆందోళనకు భాజపా నేతలు మద్దతు పలికారు. నగరంలోని 40 చోట్ల భాజపా కార్యకర్తలు, స్థానిక నాయకులు బ్యానర్లు కట్టారు. బ్యానర్లపై ఎగువన ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా, జాతీయ అధ్యక్షుడు నితిన్ నబిన్, మాజీ ముఖ్యమంత్రి బసవరాజ బొమ్మై, విపక్ష నేతలు అశోక్, చలువాది నారాయణ స్వామి ఫొటోలు ఉన్నాయి. దిగువ భాగంలో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి, ఎమ్మెల్యే అరవింద్ బెల్లద్ చిత్రాలు ఉన్నాయి. ఒక్క బ్యానర్‌పైనా పార్టీ అధ్యక్షుడు బీవై విజయేంద్ర ఫొటో లేదు. హుబ్బళ్లి, ధార్వాడ నాయకులు విజయేంద్రను దూరం పెట్టేందుకు ప్రయత్నించడం సరికాదని ఆయన వర్గం నాయకులు ఆక్రోశాన్ని వెళ్లగక్కారు.

విద్యార్థి బలవన్మరణం

బెంగళూరు (గ్రామీణం), తుమకూరు, న్యూస్‌టుడే : తుమకూరు జిల్లా తురువేకెరెకు చెందిన ధనుష్ (19) అనే విద్యార్థి చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. కొండజ్జి సమీపంలోని గొప్పెనహళ్లికి చెందిన బాధితుడు తురువేకెరెలోని ఒక కళాశాలలో రెండో ఏడాది డిప్లమో విద్యార్థి. బుధవారం సాయంత్రం కళాశాల విడిచిన అనంతరం ఇంటికి తిరిగి వెళ్లలేదు. 'నువ్వు సంతోషంగా ఉండు. నేను వెళుతున్నాను. బై. ప్రపంచాన్ని వీడి వెళుతూ ఉన్నాను..' అని వాట్సప్‌లో స్టేటస్ పెట్టి కళాశాల వెనుక ఉన్న చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. అతని మృతదేహాన్ని గురువారం ఉదయం బయటకు తీశారు. తురువేకెరె ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఈత కొలనులో మునిగి మహిళ మృతి

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే : చిక్కబళ్లాపుర సమీపంలోని చింతడపి గ్రామంలోని రిసార్టు కమ్ హోటల్‌లో ఈత కొలనులో పడి రేఖ (37) అనే మహిళ మరణించింది. శిడ్లఘట్ట తాలూకా కుందలగుర్కి గ్రామానికి చెందిన ఆమె ఒక స్వచ్ఛంద సంస్థలో ఉద్యోగిని. కార్యశాలలో భాగంగా ఆమె ఇతర సిబ్బందితో కలిసి రిసార్టుకు వచ్చింది. బుధవారం సాయంత్రం ఈత కొడుతూ నీటిలో మునిగి మరణించింది. శిడ్లఘట్ట గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

తహసీల్దారుకు జరిమానా

కోలారు, న్యూస్‌టుడే : మాలూరు తహసీల్దారు రూపకు కర్ణాటక సమాచార హక్కు కమిషన్ రూ.60 వేల జరిమానా విధించింది. వివరాలు కోరుతూ ముగ్గురు వేసుకున్న అర్జీలకు ఆమె బదులివ్వకపోవడాన్ని కమిషన్ తీవ్రంగా పరిగణించింది. విచారణకు హాజరు కావాలని ఇచ్చిన నోటీసులకు కూడా ఆమె స్పందించలేదు. రెండు అర్జీలకు రూ.25 వేలు, మరో అర్జీకి రూ.10 వేలు జరిమానా విధిస్తూ కమిషనర్ ఎస్ రాజశేఖర్ ఆదేశించారు.

ఐటీ అధికారుల దాడులు

బెంగళూరు (రాజాజీనగర), న్యూస్‌టుడే : బసవేశ్వరనగర పరిధి శంకరమఠం రోడ్డులోని ఒక ప్రముఖ బిల్డర్ నివాసం, కార్యాలయాలు, ఆయన బంధువుల నివాసాలపై ఆదాయ పన్ను శాఖ అధికారులు గురువారం ఉదయం ఆరు గంటలకు ఏకకాలంలో దాడి చేశారు. భూవ్యాపారంలో చురుకుగా ఉన్న ఆయన పలు ప్రాజెక్టులను ఇప్పటికే పూర్తి చేశారు. పన్ను చెల్లింపులో లోపాలు ఉన్నట్లు గుర్తించి, దాడి చేసినట్లు సమాచారం.

సౌధానికి సౌర వెలుగు!

సౌర విద్యుత్తు ఉత్పత్తి పరికరాలు

బెంగళూరు (శివాజీనగర), న్యూస్‌టుడే : విధానసౌధకు విద్యుత్తును అందించేందుకు సౌర విద్యుత్తు ఉత్పత్తి ఫలకాలు సిద్ధమయ్యాయి. విధానసౌధలో నీటిని ఆదా చేసేందుకు గత ఒకటిన్నర దశాబ్దం నుంచి వాన నీటి సంరక్షణ సదుపాయాలు అందుబాటులోకి తెచ్చారు. ప్రస్తుతం సౌర విద్యుత్తు ఫలకాల ద్వారా విద్యుత్తును ఉత్పత్తి చేసి, కార్యాలయాల అవసరాలకు వాడుకుంటామని విద్యుత్తు శాఖ మంత్రి కేజే జార్జ్ తెలిపారు. నీరు, విద్యుత్తును ఉత్తమంగా వినియోగించుకోవడంలో కర్ణాటక విధానసౌధ ఇతర రాష్ట్రాల అసెంబ్లీల కన్నా ముందంజలో ఉందని ఆయన పేర్కొన్నారు.

ఏడాదిలో దావణగెరె రైల్వే మార్గం

దావణగెరె ఎంపీ ప్రభా మల్లికార్జున్‌తో కలిసి మోటారు ట్రాలీలో వెళ్తూ పనులను పరిశీలిస్తున్న రైల్వే సహాయ మంత్రి సోమణ్ణ

చెళ్లకెర(చిత్రదుర్గ),న్యూస్‌టుడే: దావణగెరె నుంచి చిత్రదుర్గ, హిరియూరు, శిరా మీదుగా తుమకూరు వరకు 191 కిలోమీటర్ల దూరం చేపట్టిన నూతన రైల్వేలైను నిర్మాణ పనులను డిసెంబరు 2027 నాటికి పూర్తి చేసి ప్రయాణానికి సిద్ధం చేస్తామని కేంద్ర రైల్వేశాఖ సహాయ మంత్రి వి.సోమణ్ణ పేర్కొన్నారు. గురువారం ఆయన దావణగెరె నుంచి చిత్రదుర్గం వరకు చేపట్టిన నూతన రైల్వే లైను అభివృద్ధి పనులను పరిశీలించి భరమసాగరలో విలేకరులతో మాట్లాడారు. దావణగెరె నుంచి భరమసాగర వరకు పనులు చురుగ్గా కొనసాగుతున్నాయని 2027 జనవరి నాటికి రైళ్ల సంచారానికి సిద్ధమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. 2027 జూన్ నాటికి దావణగెరె - చిత్రదుర్గ మధ్యన 60 కి.మీ. దూరం రైల్వే లైను నిర్మాణం పనులు పూర్తి అవుతాయన్నారు. 2027 డిసెంబరు నాటికి దావణగెరె- తుమకూరు, రాయదుర్గం-తుమకూరు రైల్వే లైను పనులు పూర్తి చేసి సంచారానికి సిద్ధం చేస్తామన్నారు. తొలుత దావణగెరె జిల్లాలో అక్కడి ఎంపీ ప్రభా మల్లికార్జున్, ఎమ్మెల్యే బసవంతప్పతో కలిసి మోటారు ట్రాలీలో జిల్లా సరిహద్దు వరకు పర్యటించి అభివృద్ధి పనులను పరిశీలించారు. చిత్రదుర్గ లోక్‌సభ సభ్యుడు గోవింద కారజోళ, హొళల్కెర ఎమ్మెల్యే ఎం.చంద్రప్ప పాల్గొన్నారు.

(c) eenadu

బెంగళూరు

● బెంగళూరు ● కోలారు ● మైసూరు ● హోసూరు ● చిక్కబళ్లాపుర ● తుమకూరు

అలరించిన అవని సంగీత కచేరి

శ్రీ రాఘవేంద్ర గురుసార్వభౌముల జయంతి సందర్భంగా ప్రకాశనగర్‌లోని శ్రీరామేంద్రస్వామి మఠంలో ఏర్పాటు చేసిన భక్తి సంగీత కార్యక్రమంలో అవని భట్... దాసగా వైభవ అనే అంశమై పలువురు వాగ్గేయకారుల దాస కీర్తనలను తన సుశ్రావ్య కంఠసిరితో ఆలపించి ప్రేక్షకులను భక్తి పారవశ్యులను చేసింది. రెండుగంటల పాటు జరిగిన ఈ గానకచేరీలో రాజేంద్ర బెండె (కీబోర్డు), సర్వోత్తమనాథ్ (తబలా) వాద్య సహకారం అందించారు. - న్యూస్‌టుడే, బెంగళూరు (సాంస్కృతికం)

జనాభా గణన పని నుంచి మినహాయించండి

పావగడ, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం 2026 జనాభా గణనకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో తాలూకాలోని 55 ఏళ్ల పైబడిన ఉపాధ్యాయులు, దివ్యాంగులను మినహాయించాలని తాలూకా ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం సభ్యులు గురువారం క్షేత్ర విద్యాధికారి రేణుకమ్మకు మనవిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఈసీవో వేణుగోపాల రెడ్డి, తాలూకా ప్రాథమిక ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు నారాయణప్ప, ఉపాధ్యక్షుడు రిజ్వాన్‌బాషా, కార్యదర్శి నాగేంద్ర, జిల్లా ఉపాధ్యక్షురాలు సావిత్రమ్మ, చంద్రశేఖర్, రామాంజినేయ పాల్గొన్నారు.

రేణుకమ్మకు మనవిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

హోసూరు కబుర్లు

వేపనహళ్లిలో కాంగ్రెస్ కార్యకర్తల ఆందోళన

హోసూరు, న్యూస్‌టుడే : మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పు దంపై వేపనహళ్లిలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు హరీశ్ సంపెంగి నేతృత్వంలో ఆందోళన చేపట్టారు. బస్టాండ్ ఎదుట గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వందలాది మంది కార్యకర్తలు నిరసన ప్రదర్శన నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బీడీఓ అధికారికి వినతి పత్రం అందజేశారు. ఎస్సీ విభాగం రాష్ట్ర కార్యదర్శి మూర్తి, నాయకులు మునిరాజ్, మురుగన్, పైరోస్, వెంకటాచలపతి, సుందర్‌రాజ్ తదితర ప్రముఖులు పాల్గొన్నారు.

అధికారికి వినతిపత్రం అందజేస్తున్న హరీశ్ తదితరులు

మార్చి 1న వేణుగోపాలస్వామి రథోత్సవం

హోసూరు, న్యూస్‌టుడే : హోసూరు తాలూకా సేవగానపల్లి గ్రామ పంచాయతీ చొక్కరసనపల్లి గ్రామంలోని వేణుగోపాలస్వామి ఆలయ తొమ్మిదో వార్షికోత్సవం సందర్భంగా మార్చి 1న బ్రహ్మ రథోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం గంగపూజ, గ్రామ ప్రదక్షిణ, గరుడపూజ జరుగుతుంది. శనివారం వేద పారాయణం, వృషభవాహన ఉత్సవం, రాత్రికి రుక్మిణి, సత్యభామ సమేత వేణుగోపాలస్వామి కళ్యాణోత్సవం వైభవంగా నిర్వహిస్తారు. విద్వాన్ వి.కె.శ్రీనివాసమూర్తి భాగవతార్‌చే హరికథ ఉంటుంది. ఆలయ ధర్మకర్తల బృందం, చొక్కరసనపల్లి చిన్నయ్య, కావేరప్ప కుటుంబీకులు, వేణుగోపాలస్వామి సేవాసమితి సభ్యులు సమక్షంలో ధార్మిక కార్యక్రమాలు కొనసాగుతాయి.

బాల్యవివాహాల నిర్మూలనపై శిబిరం

మాట్లాడుతున్న న్యాయవాది శ్రేయ, తదితరులు

డెంకణికోట, న్యూస్‌టుడే : డెంకణికోట కళాశాలలో గురువారం బాల్యవివాహాల నిర్మూలనపై అవగాహన శిబిరం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపల్ రాజ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాల్యవివాహ నిర్మూలన చట్టం 2006, ప్రభుత్వ నివారణ, తల్లిదండ్రుల రక్షణ తదితర అంశాలపై వివరించారు. హోసూరు న్యాయవాది శ్రేయ చట్ట సహకారం, చట్టం నిర్మాణ విధానాలపై మాట్లాడారు. కార్యక్రమంలో ప్రతినిధులు ఖేరి, రమ, శరవణకుమార్, తన్వీర్, భూపతి, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

దినేశ్‌కుమార్ హత్య కేసులో ముగ్గురి అరెస్టు

కెలమంగలం (డెంకణికోట) న్యూస్‌టుడే : కుంభకోణం శివారు సాగుట్టై గ్రామానికి చెందిన దినేశ్‌కుమార్ (36)ను గత సోమవారం కెలమంగలంలో గుర్తుతెలియని దుండుగులు కారులో వచ్చి దారుణంగా హత్యచేసి పారిపోయిన విషయం తెలిసిందే. ఈ కేసులో కెలమంగలం పోలీసులు హంతకులను గాలిస్తుండగా.. కుంభకోణం శివారు మేలే కావేరి గ్రామానికి చెందిన ప్రభాకర్ (32), శివ శివానంద(28), విశ్వ (32)అనే వక్తులను అరెస్టు చేశారు. మరి కొందరు నిందుతులను పోలీసులు గాలిస్తున్నారు.

కార్మికులకు ఈఎస్ఐ ఆసుపత్రుల్లో చికిత్సలు

బెంగళూరు (పీణ్యాదాసరహళ్లి), న్యూస్‌టుడే : పరిశ్రమలు, కర్మాగారాల్లో పనిచేసే కార్మికులకు త్వరలో ఈఎస్ఐ ఆసుపత్రుల్లో చికిత్సలు పొందే అవకాశం కల్పిస్తామని కేంద్ర మంత్రి శోభా కరంద్లాజె తెలిపారు. పీణ్యాపారిశ్రామిక సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కేంద్ర ఆహారశాఖ మంత్రి ప్రహ్లాద్‌జోషి, ఎమ్మెల్యే మునిరాజు, సంఘం అధ్యక్షుడు డి.పి.దాసప్పతో కలిసి ప్రారంభించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల యజమానులకు అనుకూలంగా జీఎస్టీ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆసియా ఖండంలోనే అతిపెద్ద రెండో పారిశ్రామిక వాడ ఇక్కడే ఉందన్నారు. ప్రహ్లాద్‌జోషి మాట్లాడుతూ పీణ్యా పారిశ్రామికవేత్తల సమస్యలను ఆర్థిక మంత్రి, రక్షణ మంత్రితో చర్చించి పరిష్కరించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. సమావేశంలో ప్రముఖులు శివకుమార్, పాటిల్, చంద్రశేఖర్, వీరప్ప, తిమ్మయ్య, సెల్వకుమార్, రంగస్వామి, మల్లేశ్‌గౌడ తదితరులు పాల్గొన్నారు.

పారంభవేదికపై కేంద్రమంత్రులు శోభా, ప్రహ్లాద్‌జోషి తదితరులు

రహదారి సురక్షతకు 5కే సేఫ్-ఎ-థాన్

బెంగళూరు (రాజాజినగర), న్యూస్‌టుడే : రహదారి సురక్షత, మోటారు వాహన చట్టాలకు సంబంధించి ప్రజలు, యువతకు అవగాహన కల్పించేందుకు ఐదు కిలోమీటర్ల సేఫ్-ఎ-థాన్‌ను మార్చి 7న నగరంలో నిర్వహిస్తామని రవాణాశాఖ మంత్రి రామలింగారెడ్డి వెల్లడించారు. సేఫ్-ఎ-థాన్‌కు సంబంధించిన గోడ పత్రికలు, టీషర్టులను ఆయన గురువారం విడుదల చేసి మాట్లాడారు. కావేరి ఆసుపత్రి, పోలీసులు, క్రీడలు, యువజన సేవల శాఖ మద్దతుతో ఈ జాగృతి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని వెల్లడించారు. 'మన రహదారులు-మన సురక్షత' అనే నినాదంతో సేఫ్-ఎ-థాన్‌లో నడక, పరుగు లేదా సైకిల్‌తో పాల్గొనవచ్చని అన్నారు. ముందుగా పేరు నమోదు చేసుకోవాలని కోరారు. కంఠీరవ స్టేడియం నుంచి ఆ రోజు ఉదయం 6 నుంచి 9 వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. 'సేఫ్‌రోడ్స్ కర్ణాటక వెబ్‌సైట్‌లో ఉచితంగా పేర్లు నమోదు చేసుకుని, జాగృతిలో పాల్గొనవచ్చని చెప్పారు. సమావేశంలో కావేరి ఆసుపత్రి ప్రతినిధి డాక్టర్ విజయభాస్కరన్, అధికారులు యోగీశ్, ఉమాశంకర్, జ్ఞానేంద్ర కుమార్, మల్లికార్జున, పురుషోత్తమ, ఓంకారేశ్వరి పాల్గొన్నారు.

టీషర్టులు, గోడ పత్రికలు ప్రదర్శిస్తున్న రామలింగారెడ్డి, ఇతర అధికారులు

తనూజానాయక్‌కు దత్త ప్రశస్తి ప్రదానం

బెంగళూరు (సాంస్కృతికం), న్యూస్‌టుడే : గదగ్ జిల్లా పాత్రికేయ సంఘం ఆధ్వర్యంలో అవ్వ ప్రతిష్ఠాన దత్తి ప్రశస్తిని పాత్రికేయురాలు తనూజానాయక్‌కు గురువారం గదగ్‌లోని కౌశల్య విశాల ఆడిటోరియంలో విధాన పరిషత్ సభాపతి బసవరాజ్ హొరట్టి ప్రదానం చేసి అభినందించారు. బసవరాజ హొరట్టి తన మాతృమూర్తి గురవ్వ శివలింగప్ప హొరట్టి జ్ఞాపకార్థం అవ్వ సేవాట్రస్టును స్థాపించారు. ఈ సంస్థ ద్వారా బాలికలు, ప్రతిభావంతులు, విద్యార్థులు, సాధకులను ప్రోత్సహిస్తూ వారి అభ్యున్నతికి ఆసరాగా నిలిచారు. గదగ్ జిల్లా వర్కింగ్ జర్నలిస్టుల సంఘంలో హొరట్టి తల్లి పేరున రెండున్నర లక్షల రూపాయల దత్తినిధిని ఏర్పాటు చేసి ఏటా రాష్ట్ర స్థాయిలో ఉత్తమ మహిళా పాత్రికేయుల్ని గుర్తించి అవ్వ ప్రశస్తులను అందజేస్తున్నారు. ఈ సందర్భంగా గ్రామీణాభివృద్ధిలో పత్రికోద్యమ పాత్ర అనే అంశంపై చర్చాగోష్ఠి నిర్వహించారు. విజయపుర జిల్లా పాత్రికేయురాలైన తనూజానాయక్ పత్రికోద్యమంలో ధారవాడ కర్ణాటక విశ్వవిద్యాలయంలో జర్నలిజమ్‌లో డిగ్రీ పొందారు. బెళగావిలోని కన్నడమ్మ, నాడోజ తదితర పత్రికల్లో విధులు నిర్వహించారు. ప్రస్తుతం సంయుక్త కర్ణాటక దినపత్రికలో సీనియర్ ఉపసంపాదకులుగా వ్యవహరిస్తున్నారు. 28 ఏళ్ల సుదీర్ఘ పాత్రికేయ ప్రయాణాన్ని కొనసాగిస్తూ ఈ రంగంలో అపార అనుభవాన్ని గడించారు. ఈమె మంచి రచయిత్రి.

పురస్కారం అందజేస్తున్న బసవరాజ హొరట్టి, తదితరులు

దుకాణదారుడిపై యువకుడి దాడి

చిత్రదుర్గ, న్యూస్‌టుడే : చిత్రదుర్గం సంతేమైదానం ప్రాంతంలో మొబైల్ షాపు యజమాని విక్రంచేదరిపై యువకుడు కత్తితో దాడిచేసిన గాయపరిచినట్లు ఎస్పీ రంజిత్ కుమార్ బండారు తెలిపారు. మహ్మద్ అమర్ అనే యువకుడు మొబైల్ షాపులో తన పాత చరవాణిని మరమ్మతుకు ఇచ్చాడు. విక్రంచేదరి సర్వీసు చార్జీలు చెల్లించాలని అమర్‌ను కోరగా చార్జీలు ఎక్కువంటూ మధ్య వాగ్వాదం పెరిగింది. అమర్ తన వెంట తెచ్చుకున్న కత్తితో విక్రమ్‌పై దాడి చేసి గాయపరిచాడు. విక్రంను జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గంజాయి మత్తులో దాడిచేసినట్లు గుర్తించారు. విషయం తెలుసుకున్న విశ్వహిందూ పరిషత్, బజరంగదళ్, హిందూపర సంఘటనల కార్యకర్తలు ఆసుపత్రి వద్ద ధర్నా చేశారు. ఆందోళనకారులు పాత బైక్షరు నిప్పంటించి నిరసన తెలిపారు. ఎస్పీ రంజిత్ కుమార్ బండారు ఆందోళనకారులను సముదాయించారు. నగర ఠాణాలో కేసును నమోదు చేసుకొన్న పోలీసులు నిందితుడు మహ్మద్ అమర్‌ను అరెస్టు చేశారు. ఎస్పీ రంజిత్ కుమార్ మాట్లాడుతూ ఇద్దరు వ్యక్తుల మధ్య నెలకొన్న తగాదానే కానీ మతపరమైన అంశం కాదన్నారు. ముందు జాగ్రత్త చర్యగా పట్టణంలో పెద్ద ఎత్తున పోలీసు బలగాలను మోహరించారు.

ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి

వార్షికోత్సవంలో ఆసీనులైన ప్రముఖులు

పావగడ, న్యూస్‌టుడే : ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పాటు పడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తాలూకా ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు హెచ్.వి.రవికుమార్ తెలిపారు. పట్టణంలోని సింధూర ప్రభుత్వ పాఠశాల వార్షికోత్సవంలో ఆయన మాట్లాడారు. ఎంతో మంది ఇక్కడ విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలు చేరుకున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మడుగిరి బీఆర్‌సీ పవన్‌కుమార్‌రెడ్డి, ఈసీవో చంద్రశేఖర్, ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ఉపాధ్యక్షుడు గంగాధర్, కోశాధికారి శేఖర్‌బాబు, నాగేంద్ర, సప్తస్వర పత్రిక ఎడిటర్ రాజేశ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంతర్జాతీయ సాహిత్య సమ్మేళనానికి పృథు అద్వైత్ ఎంపిక

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : ప్రతి ఒక్కరిలో ఒక్కో చక్కని ప్రతిభ దాగి ఉంటుంది. ఆ ప్రతిభను వెలుగులోకి తెస్తే వారి శ్రమకు తగిన ఫలితం దక్కుతుంది. ఇందుకు చక్కని ఉదాహరణ ఇది. మైసూరులోని శ్రీరామంపురకు చెందిన తొమ్మిదేళ్ల బాలుడు పృథు అద్వైత్ అంతర్జాతీయ సాహిత్య సమ్మేళనానికి భారత తరపున ఎంపికయ్యాడు. జి.పునీత్, ఎన్.పూజా దంపతుల కుమారుడైన పృథు 'పనోరమా ఇంటర్నేషనల్ లీటరేచర్ ఫెస్టివల్ (పీఐఎల్ఎఫ్)-2026'కు భారత తరపున ఎంపికైన ఏకైక బాలుడు కావడం విశేషం. వంద దేశాలకు చెందిన రచయితలు పాల్గొన్న వేదికపై..భూమి సమాచారాలను ఆన్‌లైన్‌లో వివరించాడు. కన్నడభాషలో రచించిన ఇతను ఆంగ్లభాషలో అనువాదం చేసి దీ అర్థ్ సీరియస్ పేరిట పంపిన ఈ రచనలు చూసి అంతర్జాతీయ సంపాదకుల మండలి మెచ్చుకొంది. తొమ్మిదేళ్ల వయస్సులో పరిసరాలు, ప్రకృతి గురించి అతనికున్న ఆసక్తిపై తండ్రి హర్షం వ్యక్తం చేశాడు. పృథు రచించిన రచనలను ఐదు భాషల్లో అంతర్జాతీయ స్థాయిలో ప్రకటించేందుకు సిద్ధమైంది. పూర్ణచేతన పబ్లిక్ పాఠశాలలో నాలుగో తరగతి చదువుతున్న పృథు ఈ-పత్రికకు తాను రచించిన కవిత్వాన్ని పంపాడు. దీన్ని చూసిన కన్నడ మాస్టర్ మెచ్చుకొని సాహిత్య రంగంలో ఆసక్తి కొనసాగించమని సలహా ఇచ్చాడు. రచించిన కృతులకు పనోరమా ఇంటర్నేషనల్ బుక్ ఆఫ్ అవార్డ్-2026లో పరిగణించినట్లు పునీత్ తెలిపారు. 2024లో ముప్పై నిమిషాల్లో 150 శ్లోకాలను పఠనం చేసినట్లు చెప్పారు. పుట్టినరోజు మొక్కలు నాటే అలవాటన్నారు. దిల్లీ మ్యాజిక్ అండ్ ఆర్ట్ విశ్వవిద్యాలయం తరపున వరల్డ్ కల్చర్ అండ్ ఎన్విరాన్‌మెంట్ ప్రొటెక్షన్ కమిషన్‌చే డాక్టరేట్ లభించిందన్నారు.



పృథు అద్వైత్

అగ్నిప్రమాదాల నియంత్రణ చర్యలు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : నగర వాణిజ్య ప్రదేశాల్లో అగ్నిప్రమాదాలు నియంత్రణ చర్యలు చేపడతామని గ్రేటర్ బెంగళూరు ప్రాధికార (జీబీఏ) చీఫ్ కమిషనర్ మహేశ్వరరావు తెలిపారు. అగ్నిమాపకదళం, పోలీసులతో కలిసి నియంత్రణ చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. చిక్కపేటలోని కుంబారపేటలోని వాణిజ్య కాంప్లెక్స్ భవనంలో జరిగిన అగ్నిప్రమాదం సంఘటనను గురువారం ఇక్కడ ఆయన ఉన్నతాధికారులతో కలిసి పరిశీలించారు. ఇరుకైన ప్రదేశాల్లో అగ్నిప్రమాదాలు సంభవిస్తే ఆర్పివేయడం కష్టమని, ఆప్రదేశానికి వెళ్లి మంటలను ఆర్పే తెలికపాటి పరికరాలను కొనుగోలు చేస్తామన్నారు. వేసవి ప్రారంభం కావడంతో అగ్నిప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రధానంగా ఇరుకు సందుల్లో వ్యాపారం చేసే వర్తకులు అక్కడికి వచ్చే వినియోగదారులు జాగ్రత్తలు పాటించాలని హితవు పలికారు.

అగ్నిప్రమాదం జరిగిన ప్రదేశాన్ని పరిశీలిస్తున్న మహేశ్వరరావు తదితరులు

మూర్ఛ వ్యాధి పీడితులకు ఉచిత అంబులెన్స్

బెంగళూరు (కెంగేరి), న్యూస్‌టుడే : వైట్‌ఫీల్డ్‌లోని ఆస్టర్ ఆసుపత్రి, రోటరీ బెంగళూరు ఐటీ కారిడార్ సహకారంతో మూర్ఛ వ్యాధిగ్రస్తులకు ఉచిత అంబులెన్స్‌ను ఏర్పాటు చేశారు. కనీస సౌకర్యాలు లేని గ్రామీణ ప్రాంతాల ప్రజల వైద్య సేవలకు ఈ ఉచిత అంబులెన్స్‌ను వినియోగించనున్నారు. ప్రభుత్వ ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ డైరెక్టర్ వసంతకుమార్, సినీనటుడు, డైరెక్టర్ రమేశ్‌అరవింద్ తదితరులు అంబులెన్స్‌ను ప్రారంభించారు. కార్యక్రమంలో ఆస్టర్ ఆసుపత్రుల కర్ణాటక క్లస్టర్ సీఈవో డాక్టర్ ఎన్.ప్రశాంత్, రోటరీ ప్రతినిధులు పాల్గొన్నారు.

అంబులెన్స్‌ను ప్రారంభిస్తున్న రమేశ్‌అరవింద్, ప్రశాంత్ తదితరులు

రామ్‌రాజ్‌కాటన్ 'ఉగాది' మెరుపులు

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : ఉగాది సందర్భంగా రామ్‌రాజ్ కాటన్ సంస్థ ప్రత్యేక కుర్తాసెట్ ధోతిసెట్ విభిన్నమైన దుస్తులను విడుదల చేసింది. ఉగాది సంప్రదాయదుస్తులు ధరించే వారికి నూతన విన్యాసంతో కూడిన దుస్తులను అందుబాటులో ఉంచారు. సంకల్పం ప్రేమ్, పాతకుర్తా, మిస్టిక్ కుర్తా, లిటల్ స్టార్ ఫ్యాషన్ సెట్‌లను వినియోగదారుల కోసం ఉంచినట్లు నిర్వాహకులు తెలిపారు. సంకల్పం ప్రేమ్ ఉత్తమ నాణ్యతమైన డాబి విన్యాసంతో కూడిన టిష్యూ వస్త్రంతో తయారు చేశారు. ఉగాది ప్రారంభమవుతుందని, ఇది ఉత్తమ మనోభావం, సమృద్ధి పండగగా గుర్తింపు పొందినట్లు రామ్‌రాజ్ కాటన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కె.ఆర్.నాగరాజన్ తెలిపారు. ఉగాది సంప్రదాయ దుస్తులు అన్ని రామ్‌రాజ్ కాటన్ షోరూంల్లో వినియోగదారులకు అందుబాటులో ఉంచినట్లు ఆయన వెల్లడించారు.

ఉగాది దుస్తులు ప్రదర్శిస్తున్న ప్రతినిధి

క్రైం కార్నర్

కారు ఢీకొని పాదచారి మృతి

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : రహదారి దాటుతున్న పాదచారిని వేగంగా సంచరిస్తున్న కారు ఢీకొనటంతో అమృతహళ్లి అశ్వత్‌కట్టి రోడ్డు నివాసి నాగరాజు (57) మృతిచెందిన సంఘటన గురువారం తెల్లవారుజామున హెబ్బాళ్ సంచార పోలీసుఠాణా పరిధిలో జరిగింది. బ్యాటరాయనపుర కూడలి వద్ద రహదారిదాటే సమయంలో కారు వచ్చి అతడిని ఢీకొంది. తీవ్రంగా గాయపడిన ఆయనను చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

దెబ్బతిన్న ఎనిమిది వాహనాలు

బెంగళూరు (యలహంక), న్యూస్‌టుడే : సరకు తరలించే లారీ బ్రేక్ ఫెయిల్ కావడంతో నియంత్రణ తప్పి రహదారి పక్కన నిలబడిన కార్లు, ద్విచక్రవాహనాలను ఢీకొట్టి దూసుకుపోయిన సంఘటన గురువారం బాగలూరు గేట్ వద్ద జరిగింది. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. కొందరికి చిన్నపాటి గాయాలు కావడంతో ఆసుపత్రిలో చికిత్స పొందారు. విషయం తెలిసిన వెంటనే చిక్కజాల పోలీసులు సంఘటన ప్రదేశానికి వచ్చి పరిస్థితిని సమీక్షించారు.

వర్తూరు ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

బెంగళూరు (బాణసవాడి), న్యూస్‌టుడే : ఎల్‌ఎల్‌బీ విద్యార్థి రేవంత్ (24) హత్య కేసుకు సంబంధించిన వర్తూరు ఇన్స్‌పెక్టర్ యోగానంద్‌ను నగర పోలీసు కమిషనర్ సీమంత్‌కుమార్‌సింగ్ సస్పెండ్ చేశారు. 2024 సెప్టెంబరు 18న రేవంత్‌ను నిందితులు తమిళనాడులోని బాగలూరుకు తీసుకెళ్లి హత్య చేశారు. హత్య జరిగి ఏడాదిన్నర గడిచినా నేటికి ఛార్జిషీట్ దాఖలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాడనే ఆరోపణపై ఇన్‌స్పెక్టర్‌ను సస్పెండ్ చేశారు.

హత్యకు గురైన యువకుడు

హుబ్బళ్లి, న్యూస్‌టుడే : హుబ్బళ్లి తాలూకా బండివాడ గ్రామానికి చెందిన మంజునాథ గాణిగేర (29) అనే యువకుని మృతదేహం గదగ రహదారిలోని ఒక గోదాము వెలుపల కనిపించింది. నిందితులు అతన్ని హత్య చేసి మృతదేహాన్ని అక్కడ పడేసి వెళ్లి ఉంటారని అనుమానిస్తున్నారు. స్థానికుల ఫిర్యాదుతో హుబ్బళ్లి గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

ఐదుగురు నిందితుల అరెస్టు

దావణగెరె, న్యూస్‌టుడే : చెన్నగిరి తాలూకా కాకనూరు గ్రామంలో మాదప్ప, సావిత్రమ్మ అనే వృద్ధ దంపతులపై దాడి చేసి దోపిడీకి పాల్పడిన ఐదుగురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. తమిళనాడులోని హోసూరు సమీపంలోని బత్తహళ్లి నివాసి శివకుమార్, సేలం నివాసి కేశవన్, దిండిగల్ నివాసి అరుణ్ ప్రశాంత్, తిరువణ్ణామలై నివాసి అరసు, నామక్కల్ నివాసి కళాదేవిలను నిందితులుగా గుర్తించారు. వీరి నుంచి రూ.14 లక్షల విలువైన ఆభరణాలు, వస్తువులను జప్తు చేసుకున్నారు. కాకనూరు గ్రామంలోని తోటలో ఉంటున్న వృద్ధ దంపతుల నివాసంలో 2025 సెప్టెంబరు 6 రాత్రి వీరు దోపిడీకి పాల్పడి పరారయ్యారు.

హంతకునికి కటకటాలు

దావణగెరె, న్యూస్‌టుడే : ఎంకాం పూర్తి చేసి, ఉద్యోగం చేయవలసిన అభిషేక్ (23) తప్పుదారి పట్టాడు. ఆన్‌లైన్‌లో జూదానికి బానిసై రూ.లక్షల కొద్దీ అప్పుల పాలయ్యాడు. అప్పులు తీర్చేందుకు అడ్డదారి పట్టి దొరికిపోయాడు. శివమొగ్గ జిల్లా శికారీపుర తాలూకా కాళేనహళ్లికి చెందిన అభిషేక్ హొన్నాళి తాలూకా న్యామతి ఠాణా పరిధి ఆరుండి గ్రామంలో కమలమ్మ (64) అనే వృద్ధురాలిని ఈ నెల 2న హత్య చేసి, ఆభరణాలను దోచుకుని పరారయ్యాడు. ఆమె గుండెపోటుతో మరణించిందని అందరూ భావించారు. మరణోత్తర పరీక్షల్లో ఆమె హత్యకు గురైందని గుర్తించారు. దర్యాప్తు పూర్తి చేసి నిందితుడ్ని అరెస్టు చేశామని న్యామతి ఠాణా పోలీసులు తెలిపారు. రూ.20 లక్షల మేర అప్పులు చేసిన నిందితుడు కమలమ్మను హత్య చేసి 76 గ్రాముల ఆభరణాన్ని దోచుకుని పరారయ్యాడు. ఈ హత్యతో పాటు వేర్వేరు ప్రాంతాల్లో అతను దొంగతనాలు చేశాడని ప్రాథమిక విచారణలో గుర్తించారు.

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి దుర్మరణం

మైసూరు, న్యూస్‌టుడే : పిరియా పట్టణలో గురువారం సంభవించిన రోడ్డు ప్రమాదంలో జగదీశ్ (66) అనే వృద్ధుడు మరణించాడు. హాసన మెయిన్‌రోడ్డు బెట్టదపుర వద్ద ఆయన బైకు అదుపుతప్పి ఎదురుగా వస్తున్న బస్సును ఢీకొట్టింది. బాధితుడు హారీనహళ్లి నివాసి. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన బాధితుడు అక్కడికక్కడే మరణించాడు. పిరియా పట్టణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

లంచం తీసుకుంటూ దొరికిపోయాడు

హావేరి, న్యూస్‌టుడే : బసాపురకు చెందిన రైతు కరియల్లప్ప కెసరళ్లి నుంచి రూ.8.5 వేలు తీసుకుంటూ నెగళూరు విలేజ్ అకౌంటెంట్ ఫకీరప్ప బార్కి లోకాయుక్త అధికారులకు పట్టుబడ్డాడు. ఖాతా మార్పుకు రూ.60 వేలు డిమాండ్ చేసి రూ.30 వేలు బయానాగా తీసుకున్నాడు. నగదు కోసం మళ్లీ ఒత్తిడి చేయగా, బాధితుడు లోకాయుక్తకు ముందుగా ఫిర్యాదు చేశారు. వారి సూచనలతో ఫకీరప్పకు రూ.8.5 వేలు ఇస్తుండగా లోకాయుక్త సీఐ శ్రీదేవి పాటిల్ నేతృత్వంలోని సిబ్బంది దాడి చేసి పట్టుకున్నారు. నిందితుడ్ని న్యాయమూర్తి ముందు హాజరు పరచగా, న్యాయ నిర్బంధానికి పంపిస్తూ ఆదేశించారు.

25 మంది ఏబీవీపీ విద్యార్థులపై కేసు నమోదు

బెంగళూరు (బాణసవాడి) : నగరంలోని అజీం ప్రేమ్‌జీ విశ్వవిద్యాలయం ఆవరణలోకి ప్రవేశించి భద్రతా సిబ్బందిపై దాడి చేయడంతో పాటు విశ్వవిద్యాలయం బోర్డుకు నల్లరంగు వేశారనే ఆరోపణపై 25మంది ఏబీవీపీ విద్యార్థులపై సర్జాపుర పోలీసులు కేసు నమోదు చేశారు.

IN THE COURT OF THE CIVIL JUDGE (JUNIOR DIVISION):: MARKAPUR
O.S.No.648/2023

1. Balusupati Thirumala Rao and 4 others .. Plaintiffs

Vs

1. Balusupati Jaya Rao and others .. Defendants

To, D.6
Cheedella Venkata Naga Seshachela Hemalatha, W/o Kotha Ramesh, Hindu, House wife, R/o, D.No. 45/3 Marthuhalli, Bangalore, Karnataka State.

Whereas the above plaintiffs has instituted suit for partition against you, you are hereby summoned to appear in person or by the duly instructed advocate in the above court on 12.3.2026 at 10.30 A.M. to answer the claim of the plaintiffs. Take notice that in default of your appearance on the day before mentioned above the suit will be heard and determined in your absence.

Date of Hearing 12.03.2026
By order of the court
Sd/- Sri.R.V.NAGESWARA SASTRY, Advocate, Markapur, Andhra Pradesh

బాస్కెట్‌బాల్ విజేత జైన్ విశ్వవిద్యాలయం జట్టు

బెంగళూరు (క్రీడలు), న్యూస్‌టుడే : అఖిలభారత అంతర విశ్వవిద్యాలయం బాస్కెట్‌బాల్ పోటీలో జైన్ విశ్వవిద్యాలయం జట్టు ఛాంపియన్‌గా నిలిచిందని విశ్వవిద్యాలయం క్రీడావిభాగం డైరెక్టర్ డాక్టర్ యు.వి.శంకర్ తెలిపారు. చెన్నైలో పురుషుల విభాగంలో జరిగిన ఈ పోటీ ఫైనల్స్‌లో జైన్ జట్టు 75-71 పాయింట్ల తేడాతో ముంబయి విశ్వవిద్యాలయం జట్టుపై గెలుపొందింది. ఈ జట్టుకు చెందిన సుమంత్ సత్యనారాయణ ఉత్తమ ఆటగాడిగా వ్యక్తిగత ప్రశస్తి అందుకున్నాడు. జైన్ జట్టు తరపున శివసింగ్, అర్ఘాగంటా, లోకేశ్-కోచ్, జినూదేవసియా, సుగందన్‌బాలకృష్ణన్, ఎస్.మణికందన్, మిలన్‌కుమార్, పార్థకాలే, నాథన్‌అబ్రహం శ్రమించి విజేతలుగా నిలిచారు.

శంకర్, లోకేశ్‌తో ఛాంపియన్స్ జట్టు

కానిస్టేబుల్ మృత్యువాత

ముళబాగిలు, న్యూస్‌టుడే : కోలారు జిల్లా శ్రీనివాసపుర తాలూకా పనసమాకనహళ్లి గ్రామం దగ్గర గురువారం ఉదయం బైకును బొలెరో వాహనం ఢీకొని యల్దూర్ పోలీసు కానిస్టేబుల్ ఆనంద్‌బాబు (40) మృతి చెందారు. ప్రమాదం తరువాత బొలెరో బోల్తా పడింది. డ్రైవర్ పరారయ్యాడు. విధులు ముగించుకుని ఆనంద్ ఇంటికి తిరిగి వస్తుండగా ప్రమాదం జరిగింది. కోలారు ఎస్పీ కన్నికా సుక్రీవల్ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. శ్రీనివాసపుర పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ప్రభుత్వ కళాశాలలో సామాజిక దినోత్సవం

ముళబాగిలు, న్యూస్‌టుడే : నగరంలోని ప్రభుత్వ కళాశాలలో గురువారం ప్రిన్సిపల్ డాక్టర్ జి.మునివెంకటప్ప అధ్యక్షతన ఏర్పాటు చేసిన ప్రపంచ సామాజిక దినోత్సవాన్ని ముళబాగిలు సివిల్ జడ్జి జి.హరీశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికలాంగులు, మహిళలు, వితంతువులు, సినియర్ సిటిజన్లకు సౌకర్యం కల్పించడానికి రాజ్యాంగ అవకాశం కల్పిస్తుందన్నారు. బాల కార్మికుల రక్షణ, బాల్య వివాహ నిషేధ చట్టం అమలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో తాలూకా న్యాయవాదుల సంఘ అధ్యక్షుడు జి.ఎన్.సతీశ్‌కుమార్, మాజీ అధ్యక్షుడు ఎం.ఎస్.శ్రీనివాసరెడ్డి, ఉపాధ్యక్షుడు సి.వి.శ్రీనివాస్, న్యాయవాది ఎం.రమేశ్, కళాశాల సహఉపాధ్యాయని ఎం.ఉమా, కార్మికశాఖ అధికారిణి ఆశారాణి, శిశు సంరక్షణ శాఖ అధికారిణి ఎం.రమ్యా తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న జడ్జి హరీశ్, ప్రిన్సిపల్ మునివెంకటప్ప తదితరులు

(c) eenadu

బళ్ళారి

● బళ్ళారి ● రాయచూరు ● కొప్పళ ● విజయనగర ● చిత్రదుర్గ

విద్వాంసుడికి విభూషణం



పతకాలతో రాజాచార్యులు

రాయచూరు, న్యూస్‌టుడే : ఎంఏ సంస్కృతంలో అత్యధిక మార్కులు సాధించిన కలబురగి నగరంలోని దాసానుగ్రహ ప్రతిష్ఠాన కార్యదర్శి, యువ విద్వాంసుడు ఆకాశ రాజాచార్యులు రెండు బంగారు పతకాలను సాధించారు. తాజాగా కలబురగి విశ్వవిద్యాలయంలో జరిగిన 43వ స్నాతకోత్సవంలో వర్సిటీ కులపతి, గవర్నర్ గహ్లోత్ ప్రదానం చేసి గౌరవించారు. పండిత వాది రాజాచార్యుల అగ్నిహోత్రి, స్వామి శివానంద స్మరణార్థ పతకాలకు ఎంపిక చేశారు. ఇతడిని సమాజం పెద్దలు అభినందించారు.

ప్లటూన్ కమాండర్‌కు సీఎం బంగారు పతకం

సుభాశ్‌చంద్ర

రాయచూరు, న్యూస్‌టుడే : జిల్లా గృహ రక్షక దళం (హోంగార్డు కమాండెంట్) ప్లటూన్ కమాండర్ సుభాశ్‌చంద్ర ముఖ్యమంత్రి బంగారు పతాకాన్ని స్వీకరించారు. రాష్ట్ర గృహ రక్షక దళం, పౌర రక్షణశాఖ 2004 ఏడాదికి ఇతడిని ఎంపిక చేసింది. బెంగళూరులో రెండు రోజుల క్రితం జరిగిన పతకాల ప్రదాన కార్యక్రమంలో హోం మంత్రి డాక్టర్ పరమేశ్వరచేతులమీదుగా అందుకున్నారు. రాయచూరు ఏఎస్పీ, హోంగార్డు కమాండెంట్ జి.హరీశ్, పోలీస్ అధికారులు, సిబ్బంది సుభాశ్‌చంద్రను అభినందించారు. ఇలాంటి ఎన్నో పతకాలను సాధించాలని ఆకాంక్షించారు.

నీటి కష్టాల్లో నిండా మునిగినట్లే

శివారు ప్రాంతంలో నీటి కోసం ప్రజల తిప్పలు

'బెంగ'ళూరుకు ప్రత్యామ్నాయమేంటి?

బెంగళూరు (యశ్వంతపుర), న్యూస్‌టుడే : రాష్ట్ర రాజధాని బెంగళూరు నగరంలో తాగునీటి సమస్య క్రమంగా తెరపైకి వస్తోంది. శివారు ప్రాంతాల్లో సమస్య తీవ్రంగా ఉందని అధికారులు అంగీకరిస్తున్నారు. నగర పరిధిలో 468 ప్రాంతాల్లో ఇక్కట్లు ఉన్నట్లు హెచ్చరించారు. ఆయా ప్రదేశాలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నా పరిస్థితి ఇప్పట్లో అదుపులోకి వచ్చే అవకాశం లేదని అధికారులు చెబుతున్నారు. ఎంత త్వరగా వరుణ దేవుడు కరుణిస్తే అంత మేలని పెదవి విరుస్తున్నారు. పాడైన బోరుబావులను మరమ్మతు చేయడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. నెలకొన్న పరిస్థితులను గ్రహించిన ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ ఉన్నతాధికారులతో సమావేశమై పరిస్థితిని సమీక్షించారు. శివారు ప్రాంతాలు ప్రస్తుతం ట్యాంకర్లపై ఆధారపడ్డాయి. రోజుకు రెండు పూటలా నీరు సరఫరా చేస్తున్నారు. తాగేందుకు శుద్ధీకరణ కేంద్రాల నుంచి క్యాన్ నీరు తెచ్చుకుంటున్నారు. ఇంకా నీటి రేషన్ విధానాన్ని ప్రస్తుతం అమలు చేయకపోయినా రానున్న రోజుల్లో ఆ పరిస్థితి తప్పదనే అంటున్నారు. మురికివాడలకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేస్తున్నారు. నీటి ఎద్దడి తీవ్రంగా ఉండే ప్రాంతాల్లో బెంగళూరు జలమండలి అధ్యక్షుడు డాక్టర్ రామ్ ప్రశాత్ మనోహర్ ఉన్నతాధికారులతో పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ట్యాంకర్లను ఎక్కువ ట్రిప్పులు మళ్లిస్తున్నారు. ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలనే ప్రచారం చేపట్టారు. కావేరి నీరు సరఫరా ప్రదేశాల్లో సమస్య తలెత్తలేదు. వారానికి మూడుసార్లు అక్కడి నుంచి అందించగలుగుతున్నారు. పొదుపుగా వాడితే ఇక్కట్లేమీ రావనేది అధికారుల అభిప్రాయం.

● ప్రస్తుత పరిస్థితుల్లో స్నానాల గదుల్లో ఉన్న ఓవర్ హెడ్ షవర్ తొలగిస్తే అవసరమైన నీరు సమకూరినట్లే. ఈ వ్యవస్థ ద్వారా నిమిషానికి 13 లీటర్ల నీరు వినియోగిస్తాం. ఐదు నిమిషాలు స్నానం చేసినా 65 లీటర్లు కరిగిపోతాయి. బకెట్లో 20 లీటర్లను పట్టుకుంటే.. చక్కగా స్నానం ముగించవచ్చు. దీని వల్ల ఒకవ్యక్తి 45 లీటర్లను పొదుపు చేయవచ్చని అధికారులు సూచించారు.

ట్యాంకర్ నీటి కోసం అగచాట్లు షురూ..

● కుళాయికి ఏరేటర్‌ను బిగిస్తే ప్రవాహం మందగిస్తుంది. వృథా తగ్గుతుంది. వంట చేసేందుకు 90 లీటర్ల నీరు చాలు. చాలామంది గరిష్ఠంగా 450 లీటర్లను వినియోగిస్తారని గణాంకాలు చెబుతున్నాయి. నీటి పునఃవినియోగ ప్రక్రియ ద్వారా ఒక్కో ఇంట్లో రోజుకు 30లీటర్లను అదనంగా సమకూర్చుకుని శుభ్రత పనులకు వాడుకోవచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

క్రీడల్లో బాలలను ప్రోత్సహించాలి

మహిళల సంప్రదాయ నృత్యం

క్రికెట్ కప్ అందుకుంటున్న విజేతలు

రాయచూరు, న్యూస్‌టుడే : ఒత్తిళ్ల మధ్యనే ఉత్సాహంగా సేవలందించాలని జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ కాందూ అధికారులు, ఉద్యోగులకు హితబోధ చేశారు. ఇందుకు నిత్యం ఆటను ఆడటం అలవరచుకోవాలని సూచించారు. జడ్పీ, గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఇక్కడి వ్యవసాయ విజ్ఞాన విశ్వవిద్యాలయం మైదానంలో జరిగిన ఉద్యోగుల వార్షిక క్రీడా పోటీలు, సాంస్కృతిక ప్రదర్శనలు బుధవారం రాత్రి ముగిశాయి. సీఈవో విజేతలకు కప్‌లు, ప్రశంసా పత్రాలను పంపిణీ చేశారు. ప్రతిభను పదును పెట్టుకునేందుకు, గుర్తించేందుకు నిర్వహించే క్రీడాకూటలను సద్వినియోగం చేసుకోవాలని, క్రీడలపై ఆసక్తి ఉన్న బాలలను ప్రోత్సహించాలని సీఈవో సలహా ఇచ్చారు.

విజేతలు వీరే..

మహిళా విభాగం షటిల్ బ్యాడ్మింటన్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో మానస, రంజితా, కల్పనా ప్రథమ, 200, 400 మీటర్ల పరుగు పందెంలో అక్షిత ద్వితీయ స్థానాన్ని పొందారు. పురుషుల విభాగం షటిల్, టేబుల్ టెన్నిస్‌లో సతీష్, రాఘవేంద్ర కులకర్ణి, వేణుగోపాల్, బసవేశ్వర, సలీం మాలిక్ తొలి స్థానాన్ని సంపాదించారు. 200 మీటర్ల పరుగు, షాట్‌పుట్, లాంగ్ జంప్‌లో నరసారెడ్డి ప్రథమ, 100 మీటర్ల రన్నింగ్‌లో నింగప్ప రెండో వరసలో నిలబడ్డారు. మహిళల చదరంగంలో ఉరుకుందమ్మ ద్వితీయ, పురుషుల్లో బసవేశ్వర ప్రథమ, స్త్రీల త్రోబాల్‌లో మానస బృందం ద్వితీయ, తాడులాగే పోటీల్లో పూజా బృందం ప్రథమ స్థానాన్ని దక్కించుకున్నాయ. క్రికెట్‌లో మాన్వి జట్టు విన్నర్, రాయచూరు టీమ్ రన్నర్ స్థానాన్ని సాధించాయి.

అడ్డదారిలో బంగారం!

ఏడాదిలో 127 కిలోలు తరలించిన రన్యారావు

రన్యారావు

బెంగళూరు (కృష్ణరాజపురం), న్యూస్‌టుడే : విదేశాల నుంచి నటి రన్యా రావు ఒక ఏడాదిలో 1.27 క్వింటాళ్ల (127 కిలోల) బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చిందని ఈడీ అధికారులు గుర్తించారు. ఆ సరుకు విలువను రూ.102.55 కోట్లుగా ఈసీఐఆర్ న్యాయస్థానంలో దాఖలు చేసిన అభియోగపత్రంలో పేర్కొన్నారు. గత ఏడాది మార్చి 3న దుబాయ్ నుంచి బెంగళూరుకు చేరుకున్న రన్యారావును కెంపేగౌడ అంతర్జాతీయ విమానాశ్రయంలో సోదా చేయగా రూ.12.56 కోట్ల బంగారం లభించింది. ఆమె ఇంట్లో నిర్వహించిన సోదాల్లో రూ.2.67 కోట్లు లభించాయి. ఆమెను అదుపులోకి తీసుకుని విచారించగా మొత్తం 127 కిలోల బంగారాన్ని అక్రమంగా తీసుకువచ్చిందని గుర్తించారు. అప్పటి నుంచి ఆమె పరప్పన అగ్రహార కారాగారంలోనే ఉంది. బెయిలు కోసం వేసుకున్న అన్ని అర్జీలను కోర్టులు తోసిపుచ్చాయి. ఆమె పెంపుడు తండ్రి, ఐపీఎస్ అధికారి రామచంద్రరావు ఐజీపీగా తన కార్యాలయంలో పలువురు మహిళలతో అసభ్యంగా ప్రవర్తించినట్లు గుర్తించి, సస్పెండైన విషయం విదితమే.

సీఎం అభయమిస్తే.. అవినీతి చిట్టా విప్పుతాం

కోలారు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సిద్ధరామయ్య తమకు అనుమతి ఇచ్చి, రక్షణ కల్పిస్తే, తమ నుంచి లంచాలు డిమాండ్ చేసి, తీసుకున్న ఎమ్మెల్యే పేర్లు వెలుగులోకి తెస్తామని గుత్తేదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.మంజునాథ్ బాబు పేర్కొన్నారు. ఒక గుత్తేదారు నుంచి రూ.5 లక్షలు లంచం తీసుకుంటూ శిరహట్టి ఎమ్మెల్యే డాక్టర్ చంద్రు లమాణి లోకాయుక్త వలలో పడ్డారు. ఆయన తరహాలో ప్రతి నియోజకవర్గంలో కొందరు నేతలు తమను కమిషన్ కోసం డిమాండ్ చేస్తూ వస్తున్నారని ఆరోపించారు. తాము కమిషన్ ఇవ్వనని ఎవరికీ చెప్పలేకపోయినా, వేధింపులు లేకుండా ఉండేందుకు, బిల్లు మంజూరుకు కమిషన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తుంటారని ఆరోపించారు. తమకు ఇవ్వవలసిన రూ.37 వేల కోట్ల బకాయిలను విడుదల చేయాలని కోరుతూ మార్చి 6న పనులన్నీ నిలిపివేసి స్వాతంత్ర్య ఉద్యానవనంలో ధర్నాకు దిగుతున్నామని పునరుద్ఘాటించారు.

ఈత కొలనులో మునిగి మహిళ మృతి

చిక్కబళ్లాపుర, న్యూస్‌టుడే: చిక్కబళ్లాపుర సమీపంలోని చింతడపి గ్రామంలోని రిసార్టు కమ్ హోటల్‌లో ఈత కొలనులో పడి రేఖ (37) అనే మహిళ మరణించింది. శిడ్లఘట్ట తాలూకా కుందలగుర్కి గ్రామానికి చెందిన ఆమె ఒక స్వచ్ఛంద సంస్థలో ఉద్యోగిని. కార్యశాలలో భాగంగా ఆమె ఇతర సిబ్బందితో కలిసి రిసార్టుకు వచ్చింది. బుధవారం సాయంత్రం ఈత కొడుతూ నీటిలో మునిగి మరణించింది. శిడ్లఘట్ట గ్రామీణ ఠాణా పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

మార్చి 6న చలో బెంగళూరు

రాయచూరు, న్యూస్‌టుడే : దళితుల అంతర్గత రిజర్వేషన్లను సంపూర్ణంగా అమలు చేస్తామని బడ్జెట్‌లో ప్రకటించాలని డిమాండ్ చేస్తూ మార్చి 6న చలో బెంగళూరు నిర్వహిస్తున్నట్లు మాదిగ దండోర రాష్ట్రాధ్యక్షుడు నరసప్ప తెలిపారు. గురువారం పత్రికాభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. సిద్దరామయ్య ప్రభుత్వం అంబేడ్కర్ పేరును జపించేందుకు పరిమితమైందని, రాజ్యాంగ నిర్మాత కలలను సాకారం చేయడంలో విఫలమైందని ఆరోపించారు. వర్గీకరణకు సదాశివ కమిషన్ సిఫార్సులను అమలు చేయకుండా అశాస్త్రీయంగా రిజర్వేషన్లను పంపిణీ చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్ని దళిత అంతర్గత రిజర్వేషన్లను అమలు చేయాలని,

మాట్లాడుతున్న నరసప్ప, తదితరులు

పదోన్నతులు కల్పించాలని, దళిత, గిరిజనుల ప్రగతికి కేటాయించిన నిధులను మళ్లించవద్దని డిమాండ్ చేస్తామన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి నాయకులు, కార్యకర్తలు రాజధానికి తరలివస్తారని వెల్లడించారు. సమావేశంలో జిల్లా అధ్యక్షుడు మానప్ప మేస్త్రీ, ముఖ్యులు దూళప్ప, రంజిత్, భీమేశ్, గోవిందు, హనుమంతు పాల్గొన్నారు.

మందగతిన క్రస్ట్‌గేట్ల పనులు

రాయచూరు, న్యూస్‌టుడే : తుంగభద్ర జలాశయానికి సంబంధించిన అన్ని క్రస్ట్‌గేట్లను మే చివరిలోపు అమర్చాలని కర్ణాటక ప్రాంత రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు బసవంతరాయ గౌడ సర్కారుపై ఒత్తిడి తెచ్చారు. గురువారం పత్రికా భవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడారు. డిసెంబరులో ప్రారంభించిన పనులు మందగతిన జరుగుతున్నందునే ఇంతవరకూ కేవలం 10 గేట్లను అమర్చారన్నారు. ఏప్రిల్ చివరికి ముగిస్తామని తుంగభద్ర బోర్డు అధికారులు హామీ ఇచ్చారని, నిదానంగా పనులు జరుగుతున్నందున మిగిలిన 23 గేట్లు గడువు లోపు అమర్చడం అసాధ్యమన్నారు. నిధులను వెంటనే విడుదల చేసి, పనుల్లో వేగాన్ని పెంచితే వేసవి ముగిసే

విలేకర్లతో మాట్లాడుతున్న బసవంతరాయ, ప్రతినిధులు

అవుతాయని అభిప్రాయపడ్డారు. గేట్ల నిర్మాణం కోసం రైతులు రబీ పంటను త్యాగం చేశారని, రైతులకు తక్షణం పరిహారం ఇవ్వడంతో పాటు రబీ పంటను అందించాలని ప్రభుత్వానికి సూచించారు. సమావేశంలో సంఘం ప్రతినిధులు కె.జి.వీరేశ్, వెంకటేశ్, హనుమంతప్ప పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సారూ.. మీకు అర్థమవుతుందా!

సింధనూరు, న్యూస్‌టుడే: జొన్న నూర్పిళ్లు పూర్తయి రెండు నెలలు కావస్తున్నా కొనుగోలు కేంద్రాల ఊసే లేదు. అసలు రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా లేదా అనే అనుమానం కలుగుతోందని మాజీ మంత్రి నాడగౌడ ఎద్దేవా చేశారు. సింధనూరు జొన్న రైతుల వెతలు కొత్తేమీ కాదు..మూడేళ్లుగా కొనసాగుతున్నాయని వివరించారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ రైతుల పరిస్థితి ఇంత కష్టంగా ఉంటే సింధనూరు ఎమ్మెల్యే విదేశాలకు వెళ్లి విలాసాలు చేయడం ఏమైనా బాగుందా..అసలు అర్థమవుతుందా చేస్తున్నారా వీళ్లు అంటూ విమర్శించారు. ఓవైపు అకాల వర్షాలు కురుస్తున్నాయి, రైతులు గుండెలు గుప్పెట్లో పెట్టుకుని బతుకుతున్నారు. కేంద్రాలకు తరలించాల్సిన జొన్న ఉత్పత్తులు ఎక్కడ దాచుకోవాలో తెలియక భయపడుతున్నారని నాడగౌడ ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రాల ఊసులేదు, ఖాళీ సంచుల సంగతి తెలియదు, గోదాముల వివరాలు వెల్ల

జొన్న రైతుల కష్టాల్ని వివరిస్తున్న మాజీ మంత్రి నాడగౌడ

డించలేదు అంటూ అధికారుల తీరును తప్పు పట్టారు. గతంలో కూడా ఎమ్మెల్యే బాదర్లి సరిగ్గా వరి రైతులు ఇక్కట్లలో ఉన్నప్పుడు సన్నిగానెట్లు విదేశాలకు వెళ్లారు. రైతులు కష్టాల్లో ఉన్నప్పుడే ఆయనకు యాత్రలు జ్ఞాపకమొస్తాయా అంటూ బాదర్లిని విమర్శించారు. అధికారులు తక్షణం జొన్న రైతుల మేలు కోసం కేంద్రాలు తెరవకుంటే...పోరాటం చేస్తామని నాడగౌడ అన్నారు. ఆయన వెంట జేడీఎస్ నాయకులు జి.సత్యనారాయణ, దాసరి సత్యనారాయణ, దేవేంద్రగౌడ, అల్లంప్రభు తదితరులు ఉన్నారు.

కోడి పందెం జూదరుల అరెస్టు

మాన్వి (రాయచూరు), న్యూస్‌టుడే : మాన్వి తాలూకాలోని ఆల్దాళ గ్రామ పరిధిలో కోడి పందేల్లో పాల్గొన్న 16 మంది నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ ప్రాంతంలో కోడి పందేలు ఆడుతున్నట్లు పక్కా సమాచారం అందడంతో మాన్వి పోలీస్ ఠాణా ఇన్‌స్పెక్టర్ సోమశేఖర కెంచరెడ్డి సిబ్బందితో దాడి చేశారు. ఆటకు తెచ్చిన నాలుగు పుంజులు, రూ.3400 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

నేడు ఆశా కార్యకర్తల ఆందోళన

రాయచూరు, న్యూస్‌టుడే : ఆశా కార్యకర్తల సమస్యలను పరిష్కరించాలంటూ శుక్రవారం రాయచూరులో ఆందోళన నిర్వహిస్తామని సంయుక్త ఆశా కార్యకర్తల సంఘం జిల్లా ప్రతినిధి మహేశ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. స్థానిక పబ్లిక్ గార్డెన్ వద్ద ఉదయం 10 గంటలకు ర్యాలీ ప్రారంభించి.. ప్రముఖ రహదారుల మీదుగా టిప్పుసుల్తాన్ ఉద్యానవనం చేరుకుని అక్కడ ధర్నా చేస్తామన్నారు. కేంద్ర ప్రోత్సాహ ధనం, రాష్ట్ర గౌరవ వేతనం కలిపి నెలకు రూ.15 వేల జీతాన్ని ఖరారు చేయాలని, పదవీ విరమణ చేసిన వారికి పశ్చిమబంగ్లా మాదిరి గ్రాట్యుటీ చెల్లించాలని, అకారణంగా ఆశాలను తొలగించవద్దని ఒత్తిడి తెస్తామని వివరించారు.

అధిష్ఠానమే కీలకం : పరమేశ్వర్

బెంగళూరు (సదాశివనగర) : ముఖ్యమంత్రి మార్పు, మంత్రివర్గంలో మార్పులు చేర్పులు అనేవి పార్టీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయమని హోం మంత్రి డాక్టర్ జి.పరమేశ్వర్ స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లో ప్రతిసారీ అధిష్ఠానం తీసుకునే నిర్ణయానికి నేతలు తలొగ్గవలసి ఉంటుందన్నారు. మంత్రి పదవులు కావాలని మొదటిసారి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలుగా బాధ్యతలు చేపట్టిన వారి డిమాండ్‌ను ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఇప్పటికే తిరస్కరించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి పోస్టు కోసం తాను లాబీయింగ్ చేయడం లేదని, దిల్లీకి వెళ్లి ఎవరినీ కలవలేదని చెప్పారు. దళిత నేత ముఖ్యమంత్రి కావాలని కొందరు అభిమానులు, దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేస్తున్నారని, వారి అభిమానాన్ని తాను అడ్డుకోలేనన్నారు. రాష్ట్రంలో 15 వేల మంది బాలల కనిపించకుండా పోయారని వెలుగులోకి వచ్చిన నివేదికను తీవ్రంగా పరిగణిస్తున్నామని చెప్పారు.

తుంగభద్ర జలాశయం నీటిమట్టం

పూర్తిస్థాయి నీటిమట్టం 1633 అడుగులు

26-02-2026 (ఉ॥ 8 గంటలకు)	ప్రస్తుతం	గత సంవత్సరం
నీటిమట్టం (అడుగుల్లో)	1601.71	1608.34
ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	000	000
అవుట్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	404	7,178
నీటి నిల్వ (టి.ఎం.సి)	23.813	34.424

గరిష్ఠసామర్థ్యం (133 టీఎంసీలు) వాస్తవసామర్థ్యం 105.788 టీఎంసీలు

ఆ నీరు తాగితే అంతే..

బెంగళూరు నగరంలోని ఒక చెరువు

బెంగళూరు (హలసూరు), న్యూస్‌టుడే : ఒకప్పుడు ఆరు వందలకు పైగా చెరువులు ఉన్న బెంగళూరులో కబ్జాల అనంతరం 142 చెరువులు మాత్రమే మిగిలాయి. వాటిలో ఒక్క చెరువు నీరూ తాగడానికి యోగ్యం కాదని కాలుష్య నియంత్రణ మండలి ప్రకటించింది. ఈ చెరువుల్లో 50 చెరువులు డి-గ్రూపులో ఉండగా, మిగిలిన 92 చెరువులు ఈ-గ్రూపులో ఉన్నాయి. ఈ-గ్రూపు అంటే అత్యంత కలుషిత నీరు ఉన్నట్లు అర్థం. శుద్ధి, సంస్కరణ చేసినా, వాటిని ఏ అవసరానికి కూడా వినియోగించుకోవడం సాధ్యం కాదని మండలి అధికారులు ప్రకటించారు. గత ఏడాది ఏప్రిల్ నుంచి నవంబరు వరకు చెరువుల్లో నీటిని సేకరించి పరీక్షలు చేస్తూ వచ్చారు. 50 చెరువుల్లో జలచరాలు, పక్షులు ఉన్నాయి. మల్లేశ్వరంలోని స్యాంకి చెరువు కూడా డి-గ్రూపులో ఉంది. మాచోహళ్లి, ఆంధ్రహళ్లి, మాదావర, రాయసంద్ర, మహదేవపుర, చిక్కగుబ్బి, దొడ్డగుబ్బి, కణ్ణూరు, యల్లమల్లప్ప చెట్టి ట్యాంక్, వెంగయ్యన చెరువుల నీరు జలచరాలు, పక్షులు కూడా నివసించేందుకు యోగ్యతను కోల్పోయాయి. ఈ నీటికి కేవలం పారిశ్రామిక అవసరాలకు మాత్రమే వినియోగించుకునేందుకు అవకాశం ఉంటుంది. పలు చెరువుల్లో ఎక్కువ పాచి కట్టి, నీరు ఆకుపచ్చ రంగుకు తిరిగింది. పాచి ఎక్కువ కావడంతో సూర్య రశ్మి నీటి అడుగుకు వెళ్లకుండా అడ్డుకోవడంతో దిగువ ఉన్న నీటి మొక్కలు, చేపలు, ఇతర జలచరాల సంతతి నాశనం అవుతూ వస్తోంది.

అర్హులైన మహిళలకు కుట్టు యంత్రాలను పంపిణీ చేస్తున్న బాబూగౌడ బాదర్లి

మహిళాభ్యుదయానికి ప్రథమ ప్రాధాన్యం

సింధనూరు, న్యూస్‌టుడే: రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా అభ్యుదయానికి పెద్దపీట వేస్తోంది. దీనికి ఎన్నో ఉదాహరణలు ఉన్నాయి. పంచ గ్యారంటీల పథకంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించింది తమ ప్రభుత్వమే..నేడు ఈ పథకాన్ని అనేక రాష్ట్రాలు అనుకరిస్తున్నాయి..ఇదీ కాంగ్రెస్ ప్రభుత్వం గొప్పతనమని నగర ప్రాధికార అధ్యక్షుడు బాబూగౌడ బాదర్లి అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కార్యాలయం వద్ద గురువారం దేవరాజ్ అరసు వెనుకబడిన వర్గాల అభివృద్ధి మండలి నుంచి 2024-25 సంవత్సరానికిగాను సింధనూరు తాలూకాలోని వివిధ గ్రామాల 22 మంది లబ్ధిదారులకు మంజూరైన కుట్టు యంత్రాల పంపిణీ చేశారు. ఈసందర్భంగా బాబూగౌడ మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, మానసికంగా దృఢంగా నిలబడాలన్నారు. మండలి జిల్లా మేనేజర్ మంజునాథ్, తాలూకా అధికారి శివకుమార్, కాంగ్రెస్ నాయకులు ఖాజీమాలిక్, అనిల్ కుమార్, శ్రీదేవి, లింగప్ప, శివనగౌడ పాల్గొన్నారు.

తహసీల్దారుకు రూ.60 వేల జరిమానా

కోలారు, న్యూస్‌టుడే : మాలూరు తహసీల్దారు రూపకు కర్ణాటక సమాచార హక్కు కమిషన్ రూ.60 వేల జరిమానా విధించింది. వివరాలు కోరుతూ ముగ్గురు వేసుకున్న అర్జీలకు ఆమె బదులివ్వక పోవడాన్ని కమిషన్ తీవ్రంగా పరిగణించింది. విచారణకు హాజరు కావాలని ఇచ్చిన నోటీసులకు కూడా ఆమె స్పందించలేదు. రెండు అర్జీలకు రూ.25 వేలు, మరో అర్జీకి రూ.10 వేలు జరిమానా విధిస్తూ కమిషనర్ ఎస్ రాజశేఖర్ ఆదేశించారు.

పది విద్యార్థులకు సీఈవో సందేశం

ఈశ్వరకుమార్

జిల్లా విద్యాశాఖ కార్యాలయం

రాయచూరు, న్యూస్‌టుడే : పదో తరగతి ఫలితాల్లో జిల్లాను అగ్రస్థానంలో నిలవాలని ఉన్నతాధికారులు సమావేశాల్లో ఆదేశించారు. ఉత్తీర్ణతా శాతం గతం కంటే మెరుగుపడాలని విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యాయులకు లక్ష్యాన్ని కేటాయించారు. ఏటా ఇది సహజ ప్రక్రియ. లక్ష్య సాధనకు జడ్పీ సీఈవో ఈశ్వరకుమార్ ఈ ఏడాది కొత్త ఒరవడికి తెరతీశారు. ఆశించిన ఫలితాలు రాబట్టేందుకు తల్లిదండ్రులను భాగస్వామం చేశారు. పరీక్షలకు విద్యార్థులకు ఎలా సిద్ధం చేయాలో అమ్మానాన్నకు మాధ్యమాల ద్వారా సందేశాన్ని పంపించారు. విద్యార్థుల భవిష్యత్తుకు పదో తరగతి ముఖ్యమైనందున మార్కులు రావటానికి కేవలం ఉపాధ్యాయులపై భారం మోపవద్దని సూచిస్తూ విజయానికి కుటుంబ సభ్యులు ప్రోత్సాహం, మద్దతు ముఖ్యమని భావించాలన్నారు. అత్యధిక మార్కులు తెచ్చుకోవాలంటూ భయపడేలా ఒత్తిడి తేవద్దని, కష్టపడి చదువు మేము నీ వెంట ఉన్నామనే భరోసా ఇవ్వాలని కోరారు. ఏకాగ్రతకు టీవీలు పెట్టొద్దని, అత్యవసరమైతే చరవాణితో బయటికి వెళ్లి మాట్లాడాలని సలహా ఇచ్చారు. పరీక్షల వేళ ఆరోగ్యం కోసం పోషకాహారాన్ని అందజేయాలని, తరచూ నీటిని తాగేలా, ఆరు నుంచి ఏడు గంటలు నిద్రించేలా, నిరంతరాయంగా చదవొద్దని, మధ్య మధ్యలో విరామం తీసుకోవాలని చెప్పాలన్నారు. పరీక్షలు ముగిసే వరకు సామాజిక మాధ్యమాలను వినియోగించుకుండా, విద్యా విషయాలపై వచ్చే సందేహాలను మీ మొబైల్ నుంచి తెలుసుకునేలా చూసుకోవాలని సూచించారు. టీవీ పెడితే దృష్టి మరల్చే అవకాశమున్నందున చూడటాన్ని పూర్తిగా తగ్గించాలని సలహా ఇచ్చారు. మార్కులు మాత్రమే భవిష్యత్తును నిర్ణయించవని తెలుసుకోవాలన్నారు. బాలల్లో దాగిన ప్రతిభలో రాణించేందుకు పరీక్షలు తర్వాత వెన్నుతట్టాలని కోరారు. ఎస్ఎస్ఎల్‌సీ పరీక్షలు మార్చి 18న ప్రారంభమవుతాయి. 20 రోజులు ముందు సీఈవో ఇచ్చిన సందేశం ప్రాధాన్యతను సంతరించుకుంది.



పది పరీక్షలకు ముమ్మర ఏర్పాట్లు

■ ఉమ్మడి జిల్లాలో 290 కేంద్రాలు ■ హాజరుకానున్న 62,481 మంది

కర్నూలు, నంద్యాల విద్య, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల ఎంపిక చేశారు. కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ల నియామకం పూర్తయింది. మార్చి 16వ తేదీ నుంచి పది వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు కలిపి కర్నూలు జిల్లాలో 555, నంద్యాల జిల్లాలో 474 ఉన్నాయి. కర్నూలు జిల్లా నుంచి 35,920 మంది, నంద్యాల జిల్లా నుంచి 26,521 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

ఒక్కో గదిలో 24 మంది

కర్నూలు జిల్లాలో 160, నంద్యాల జిల్లాలో 130 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో పరీక్ష గదిలో 24 మంది విద్యార్థులు పరీక్ష రాసేలా ప్రణాళిక రూపొందించారు. ఈసారి ప్రతి విద్యార్థి బల్లపై కూర్చునే పరీక్ష రాసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఎక్కడైనా విద్యార్థులు కింద కూర్చుని పరీక్ష రాస్తున్నట్లు తెలిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో హెచ్చరించారు.

పాఠశాల	కర్నూలు (విద్యార్థులు)	నంద్యాల
ఆదర్శ	1,390	1,817
గురుకులాలు	1,152	1,147
కస్తూర్బా	1,041	1,042
జిల్లా పరిషత్తు	16,238	9,694
మున్సిపాల్టీ	1,605	380
ప్రభుత్వ	1,811	2,049
ఆశ్రమ	54	135
ప్రైవేటు	12,629	10,257

రేకుల షెడ్లలో పరీక్ష

ఎమ్మిగనూరులోని ఎస్ఎన్ఎస్ జడ్పీ ఉన్నత పాఠశాలలో రెగ్యులర్ విద్యార్థులు దాదాపు 250కి పైగానే పరీక్షలు రాయనున్నారు. విద్యార్థులకు అవసరమైన తరగతి గదులు లేకపోవడంతో నాలుగు రేకుల షెడ్లలో ఏటా పరీక్షలు నిర్వహిస్తున్నారు. 'నాడు- నేడు' కింద రూ. 2.20 కోట్లతో అదనపు తరగతి గదుల నిర్మాణం చేపడుతున్నారు. దాదాపు 10 గదులు పూర్తయ్యాయి. వీటిలో ప్లాస్టింగ్, బండ పరుపు, కిటికీలు, విద్యుత్తు వంటి సౌకర్యాలు కల్పిస్తే తరగతి గదులు అందుబాటులోకి రానున్నాయి. నిధులు మంజూరు చేయకపోవడంతో అసంపూర్తిగానే ఉన్నాయి.

సమస్యాత్మక కేంద్రాలు

● నంద్యాల జిల్లాలో నొస్సం, రుద్రవరం, చాపిరేవుల, చాబోలు, వెలుగోడు, చాగలమర్రి, అంకిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలు, నందికొట్కూరు జడ్పీ బాలికోన్నత పాఠశాల, కర్నూలు జిల్లాలో గార్గేయపురం, వసంతనగర్, ఉలిందకొండ, సి.బెళగల్, దేవనకొండ, ఆస్పరి జిల్లా పరిషత్ పాఠశాలలు, సి.బెళగల్ ఆదర్శ పాఠశాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు.

● ఆయా కేంద్రాల్లోని ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటి వద్ద 144 సెక్షన్ పటిష్ఠ అమలుకు పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు కర్నూలు జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవిందనాయక్ తెలిపారు.

మైదానమనుకుంటే మురుగులో కాలేసినట్లే

చూసేందుకు పచ్చగా ఆట మైదానంలో కనిపిస్తోందని కాలు పెడితే అంతే సంగతులు. ఇది అమడగుంట్లలోని నాగులకుంట. ఒకప్పుడు పొలాల బోర్లకు నీరు అందించిన దాదాపు రెండెకరాలున్న కుంట ఇప్పుడిలా మారింది. కొన్నేళ్లుగా ఊరిలో ఇళ్లు పెరిగిపోయి కుంటను చుట్టేశాయి. ఇళ్లలోని వ్యర్థపు నీరు, చెత్త ఇందులో చేరడంతో పాచి పేరుకుపోయి ఇలా కనిపిస్తోంది. - న్యూస్‌టుడే, కోడుమూరు గ్రామీణం

కార్మిక వైద్యం.. దైన్యం

■ సూపర్ సేవలకు 340 కి.మీ. వెళ్లాలి
■ ఆదోనిలోనే వ్యాధి నిర్ధారణ

ఈనాడు, కర్నూలు, ఆదోని, న్యూస్‌టుడే: పరిశ్రమల ఖిల్లాగా పేరొందిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో కార్మికులు, ఉద్యోగులు సరైన వైద్య సదుపాయాలు లేవు. ఈఎస్ఐసీ (ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్) పరిధిలో ఉమ్మడి జిల్లాలో 34 వేల మంది కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులు ఉచిత వైద్యం పొందడానికి అవకాశం ఉంది. దాదాపు 1.20 లక్షల మంది ఎలాంటి ఆరోగ్య సమస్యలు తలెత్తినా ఈఎస్ఐసీ డిస్పెన్సరీలకు వెళ్తారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు అక్కడే ఔషధాలిచ్చి పంపిస్తారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం కావాలంటే సిఫార్సు లేఖ కోసం తిరుపతికి వెళ్లాలి. అసలే అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న బాధితులు కర్నూలు నుంచి 340 కి.మీ. వెళ్లి రావడం ఇబ్బందికరంగా మారింది.

ప్రాంతం	డిస్పెన్సరీలు
కర్నూలు	2
ఆదోని	2
ఎమ్మిగనూరు	1
నంద్యాల	1

తిరుపతికి వెళ్లాల్సిందే

● ఈఎస్ఐసీ పరిధిలో ఉన్న కార్మికులు ఆసుపత్రిలో చేరాల్సి వస్తే ఆదోనిలో వ్యాధి నిర్ధారణ కేంద్రానికి వెళ్లాలి. అక్కడ వైద్యులు బాధితులను పరీక్షించి ఆసుపత్రిలో చేర్చాల్సిన అవసరం ఉందని రెఫర్ చేస్తారు. బాధితులకు ఇక్కడి వైద్యులు ఇచ్చిన సిఫార్సు లేఖ తీసుకుని మళ్లీ కర్నూలు వచ్చి ఆసుపత్రిలో చేరుతున్నారు.

● గుండె, మూత్రపిండం, కాలేయం, నరాల బాధితులకు 'సూపర్ స్పెషాలిటీ' వైద్య సేవలు అవసరం అవుతాయి. ఇందుకోసం వీరు తిరుపతిలోని ఈఎస్ఐసీ ఆసుపత్రికి వెళ్తున్నారు. అక్కడుండే వైద్య నిపుణులు పరీక్షించి అక్కడ చికిత్స చేయడమా? రోగికి నచ్చిన చోట చికిత్స చేయించుకోమని సిఫార్సు లేఖ ఇవ్వడమో గానీ చేస్తున్నారు.

విన్నపాలు బుట్టదాఖలు

● కర్నూలు నగరంలోని మూడు ప్రైవేటు ఆసుపత్రుల్లో సూపర్‌స్పెషాలిటీ వైద్య సేవలు పొందొచ్చు. కానీ తిరుపతి ఈఎస్ఐసీ ఆసుపత్రిలోని వైద్యుల నుంచి సిఫార్సు లేఖను పొందాల్సి ఉంటుంది. కర్నూలు నగరంలో రెండు ఈఎస్ఐసీ డిస్పెన్సరీలు ఉన్నాయి. అక్కడ ఉండే వైద్యులకు సిఫార్సు లేఖ ఇచ్చే అధికారం ఇవ్వాలని ఏళ్లనాటి నుంచి విన్నవిస్తున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

● ఈఎస్ఐసీ పరిధిలో వచ్చేవారి సంఖ్య ఒక్క కర్నూలు నగరంలోనే సుమారు 60 వేల మందికి పైగా ఉంటారని అంచనా. ఉమ్మడి కర్నూలు జిల్లా మొత్తానికి వ్యాధి నిర్ధారణ కేంద్రం ఒక్క ఆదోనిలోనే ఉంది. ఆదోనిలో రెండు డిస్పెన్సరీలున్న నేపథ్యంలో వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని కర్నూలుకు మార్చాలని పలువురు డిమాండు చేస్తున్నారు.

ఔషధాలకూ అవస్థలే

● ఈఎస్ఐసీ ఆసుపత్రులకు ఔషధాలను సరఫరా చేసే సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఆదోనిలోని వ్యాధి నిర్ధారణ కేంద్రంలోనే కొనసాగిస్తున్నారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాలోని ఈఎస్ఐసీ ఆసుపత్రులకు ఔషధాలను తరలించడం ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ డ్రగ్ స్టోర్‌ను కర్నూలుకు మారిస్తే రోగులకు ఉపయుక్తంగా ఉంటుంది.

● జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి వైద్యురాలైనందున ఈఎస్ఐసీ వ్యాధి నిర్ధారణ కేంద్రం కర్నూలుకు తీసుకురావడానికి, డిస్పెన్సరీల వైద్యులకే సిఫార్సు లేఖలు ఇచ్చే అధికారం వచ్చేలా రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడితే వేలాది మంది రోగులకు ఉపయుక్తంగా ఉంటుందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

ఒక్కరికీ శస్త్రచికిత్స చేయలేదు

రెండో ముంబయిగా పేరొందిన ఆదోనిలో కార్మికుల సంఖ్య ఎక్కువ. ఇక్కడ 11 ఎకరాల విస్తీర్ణంలో గతంలో వ్యాధి నిర్ధారణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆరు పడకల సామర్థ్యం ఉన్న ఈ కేంద్రంలో బాధితులకు శస్త్రచికిత్స చేయించుకోవడానికి అవకాశం ఉంది. రోగం నయం అయినంత వరకు అక్కడే ఉండొచ్చు. ఇప్పటి వరకు ఒక్కరు కూడా చికిత్స పొందిన దాఖలాలు లేవు.

రంజాన్ వేళలు

పట్టణం :	ఇఫ్తార్ (శుక్ర)	సహేరీ (శని)
కర్నూలు :	6:30	5:15
నంద్యాల :	6:26	5:15
ఆదోని :	6:27	5:14
ఆళ్లగడ్డ :	6:26	5:19
బనగానపల్లి:	6:28	5:11

– న్యూస్‌టుడే (కర్నూలు పాతబస్తీ)

ఎస్సై అభ్యర్థుల విద్యార్హత పత్రాల పరిశీలన

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : గ్రూప్-2 పరీక్ష ద్వారా ఆబ్కారీశాఖ ఎస్సై పోస్టులకు అర్హత సాధించిన అభ్యర్థుల విద్యార్హత ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను నగరంలోని ఆ శాఖ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ శ్రీదేవి పర్యవేక్షణలో సహాయ పర్యవేక్షణాధికారులు, సిబ్బంది అభ్యర్థుల విద్యార్హత పత్రాలు పరిశీలించారు. రాయలసీమ నాలుగో జోన్ పరిధిలోని ఎనిమిది జిల్లాల నుంచి ఎంపికైన 42 మందిలో 41 మంది అభ్యర్థులు హాజరయ్యారు. వీరికి మార్చి మొదటి వారంలో శారీరక కొలతలు, ఆరోగ్య పరీక్షలు నిర్వహించనున్నారు. అందులో అర్హత సాధించిన అభ్యర్థులను ఎస్సైలుగా ఎంపిక చేసి శిక్షణ ఇవ్వనున్నారు.

కాలం చెల్లిన గొట్టాల్లో కాలకూట విషం

■ పురపాలికల్లో నేటికీ మారని పైపులు
■ పథకాలు వస్తున్నా.. పురోగతి సున్నా

పరిశీలన

ఆదోని, నంద్యాల, కర్నూలు పురపాలికలు, ఆత్మకూరు పట్టణం, ఎమ్మిగనూరు న్యూస్‌టుడే: పుర జనం.. గరళ జలం దిగమింగుతున్నారు. పథకాలు ఎన్ని వస్తున్నా పాతకాలపు నీటి గొట్టాలు మాత్రం మార్చడం లేదు. ఓవైపు నీటి కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా.. వాటి ఫలితం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. గొట్టాల నిర్వహణలో లోపాల కారణంగా లీకేజీలు తలెత్తి నీరు కలుషితమవుతోంది.

జలం.. గరళం

ఇటీవల శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా అతిసారం ప్రబలి నలుగురిని బలిగొంది. ఉమ్మడి జిల్లాలో గతంలో ఇలాంటి ఘటనలు జరిగినా.. నేటికీ యంత్రాంగం కళ్లు తెరవడం లేదు. గతంలో ఆదోని పట్టణంలోని ఓ వార్డులో కలుషిత నీటి సరఫరా కారణంగా ఒకరు మృతి చెందడంతో పాటు పలువురు ఆస్పత్రి పాలయ్యారు. ఈ అంశాన్ని నాటి ప్రభుత్వం దేవర ఉత్సవాలపై నెట్టేసి చేతులు దులిపేసుకుంది. ఆత్మకూరు పట్టణంలోనూ కలుషిత నీటితో ఇద్దరు మృత్యుఒడికి చేరారు. 2023లో కర్నూలు జిల్లాలో 146 డయేరియా కేసులు నమోదయ్యాయి. గతేడాది నంద్యాల జిల్లాలో 36, కర్నూలు జిల్లాలో నాలుగు కేసులు వచ్చాయి.



నాసిరకం పనులు

కమీషన్ల కోసం ఆశపడి అనుభవంతో పని లేకుండా.. పైపులైన్ పనులు అప్పగించేస్తున్నారు. నాసిరకం పనులతో పైపులు లీకేజీ అవుతున్నాయి. ఏటా అన్ని పురపాలికల్లో లీకేజీల నివారణ కోసం రూ.కోటిన్నరకు పైగా ఖర్చు చేస్తున్నారంటే.. పనుల తీరుకు అద్దం పడుతోంది. అయినా ఫలితం ఉండటం లేదు. ఇప్పటికైనా పురపాలిక అధికారులు కలుషిత నీటిపై దృష్టి సారిస్తే.. ప్రజారోగ్యాన్ని కాపాడినవారవుతారు.

నీటి పన్ను వసూలు చేస్తున్నా..

● ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతో పాటు మొత్తం పది పురపాలికలున్నాయి. వీటిలో 1.50 లక్షలకు పైగా కుళాయి కనెక్షన్లున్నాయి. వీటి ద్వారా ఏటా రూ.50 కోట్లకు పైగా నీటి పన్ను రూపంలో ఆదాయం లభిస్తోంది. నిర్వహణకు అయ్యే ఖర్చు మాత్రం రెట్టింపు అవుతోంది. విస్తరిస్తున్న కాలనీల్లో కొత్త పైపులైన్లు వేస్తున్నారు తప్ప పట్టణ ప్రాంతాల్లో విస్మరిస్తున్నారు.

● ప్రతి పురపాలికలో రెండు అంకెల కి.మీ. కొద్ది పాతకాలం పైపులే ఉన్నాయి. పురపాలికలు నీటిని శుద్ధి చేస్తున్నా.. ఫలితం ఉండటం లేదు. చాలా వరకు ఇవి మురుగు కాల్వల్లో ఉండటంతో రంధ్రాలు పడిన చోట, పైపుల జాయింట్ వదులుగా ఉన్నచోట మురుగు కలుస్తోంది. ప్రజలకు కలుషిత జలం సరఫరా అవుతోంది. వాటిని తాగి విష జ్వరాలు, అతిసారం బారిన పడుతున్నారు.

పురపాలిక	కుళాయి కనెక్షన్లు	లీకేజీల నివారణకు ఖర్చు(రూ.లక్షలు)	పాత పైపులు (కి.మీలో)	నీటి సరఫరా (మిలియన్ లీటర్లు)
కర్నూలు	70 వేలు	50	150	90
నంద్యాల	32,547	20	40	28
ఆదోని	25,500	15	60	22
ఎమ్మిగనూరు	15 వేలు	8	72	10.5
ఆత్మకూరు	5,460	3	32	6-7

మంత్రి లోకేశ్‌కు సీఎం చంద్రబాబునాయుడు చిత్రపటాన్ని బహూకరిస్తున్న ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ఆయన కుమార్తె డాక్టర్ బీటీ రవళిక

మంత్రి టీజీ భరత్

అబ్బాయిలకు పాతికేళ్లకే పెళ్లిళ్లు చేయండి

■ జిల్లా ప్రజాప్రతినిధులతో మంత్రి లోకేశ్

ఈనాడు, కర్నూలు : జిల్లాకు చెందిన మంత్రి, ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వారి కుటుంబ సభ్యుల యోగక్షేమాలపై మంత్రి నారా లోకేశ్ ఆరా తీశారు. ఉండవల్లిలోని ఆయన నివాసంలో గురువారం రాత్రి ప్రజాప్రతినిధులకు విందు ఇచ్చారు. ఈ సందర్భంగా ప్రతిఒక్కరితో ఆయన మాట్లాడారు. పిల్లలు ఏమి చేస్తున్నారు? ఎక్కడ స్థిరపడ్డారు? తదితర విషయాలు తెలుసుకున్నారు. అబ్బాయిలకు 25 ఏళ్లకు వివాహం చేయాలని సూచించారు. తనకు 24 ఏళ్లకే వివాహం అయిందని గుర్తుచేశారు. విందుకు వచ్చిన వారికి లోకేశ్ స్వయంగా వడ్డించారు. కుటుంబ సభ్యులతో సహా తమను విందుకు ఆహ్వానించినందుకు మంత్రి లోకేశ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనకు శాలువాలు కప్పి జ్ఞాపికలు బహూకరించారు. ప్రజాప్రతినిధులు తమ కుటుంబ సభ్యుల కోసం సమయం కేటాయించాలని సూచించారు. మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు, ఎమ్మెల్యేలు బొగ్గుల దస్తగిరి, బీవీ జయనాగేశ్వరరెడ్డి, కేఈ శ్యాంబాబు, డాక్టర్ పి.వి.పార్థసారథి, ఎమ్మెల్సీ బీటీ నాయుడు హాజరయ్యారు.

ఆదిశేషునిపై అనంతశయనుడు

అహోబిలం క్షేత్రం బ్రహ్మోత్సవ శోభతో అలరారుతోంది. ఎగువ, దిగువ ఆలయాల్లో స్వామి విశేష అలంకృతుడై వాహనాలపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. -న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ గ్రామీణం

ఆటపట్టు.. అభివృద్ధితో జట్టు

■ డీఎస్ఏ మైదానం ఆధునికీకరణ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : జిల్లాలో క్రీడలకు ఆటపట్టు అయిన నగరంలోని డీఎస్ఏ స్టేడియం అభివృద్ధి బాట పట్టనుంది. 1985 అక్టోబరులో ప్రారంభమైన ఈ స్టేడియం దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోలేదు. కొన్ని క్రీడాంశాలకే పరిమితమైంది. అథ్లెటిక్స్, ఖోఖో, వాలీబాల్, కబడ్డీ, క్రికెట్, బాస్కెట్‌బాల్ క్రీడల సాధనకు ఇక్కడ అవకాశం ఉంది. సరైన వసతుల్లేక క్రీడాకారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో కూటమి ప్రభుత్వం డీఎస్ఏ స్టేడియం ఆధునికీకరణకు చర్యలు చేపట్టింది. ప్రమాణాలతో రన్నింగ్ ట్రాక్, వివిధ కోర్టులను అంతర్జాతీయ ప్రమాణాలతో తీర్చిదిద్దాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా అధికారులు సుమారు రూ.43 కోట్ల అంచనా వ్యయంతో అథ్లెటిక్స్ ట్రాక్‌లు, వాలీబాల్, పికిల్‌బాల్ కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు.

వాలీబాల్ క్రీడాకారులకు వరం

స్టేడియంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 70 నుంచి 80 మంది వాలీబాల్‌లో సాధన చేస్తున్నారు. వీరి కోసం అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన రెండు కోర్టులు సిద్ధం చేయనున్నారు. ఎక్కువ కాలం మన్నేలా హెవీడ్యూటీ తారు బేస్ ఏర్పాటు చేస్తున్నారు. ఆటగాళ్ల సౌకర్యం కోసం కోర్టుల్లో మల్టీ-లేయర్ కుషన్ టెక్నాలజీని ఉపయోగిస్తున్నారు. ప్రొఫెషనల్- గ్రేడ్ నెట్ సిస్టమ్, లైటింగ్‌ను ఏర్పాటు చేయడంతో రాత్రివేళ కూడా వాలీబాల్ క్రీడ సాధనకు అవకాశం ఉంటుంది.

పికిల్‌బాల్ ఆడేద్దాం

పికిల్‌బాల్ క్రీడ జిల్లాకు కొత్త. ఇది టెన్నిస్, టేబుల్ టెన్నిస్ క్రీడను పోలి ఉంటుంది. ఇందులో సింగిల్స్, డబుల్స్ పోటీలు జరుగుతాయి. మూడు పికిల్‌బాల్ కోర్టుల ఏర్పాటుకు ప్రతిపాదనలు చేశారు. ఇక్కడ ఆటగాళ్లకు అన్ని వసతులు కల్పిస్తారు. రాత్రిళ్లు కూడా ఆడేందుకు వీలుగా 200 ఎల్ఈడీ దీపాలు ఏర్పాటు చేయనున్నారు. ఈ క్రీడపై ప్రజల్లో అవగాహన పెంచాల్సిన అవసరం ఉందని క్రీడా సంఘాల నాయకులు అభిప్రాయపడుతున్నారు.



స్టేడియంలో వాలీబాల్ ఆడుతున్న క్రీడాకారులు

అథ్లెటిక్స్‌లో పతకాలకు బాటలు

కర్నూలు డీఎస్ఏ స్టేడియంలో ప్రతిరోజు ఉదయం, సాయంత్రం 100- 150 మంది క్రీడాకారులు అథ్లెటిక్స్ సాధన చేస్తున్నారు. వీరిని అంతర్జాతీయ స్థాయి పోటీలకు సన్నద్ధం చేసేందుకు వీలుగా 400 మీటర్ల ఆధునిక రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయాలని ప్రతిపాదనలు పంపారు. 14.5 మి.మీ. మందంతో అత్యాధునిక సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేయనున్నారు. ఇది బలంగా ఉండటంతో పాటు క్రీడాకారులు సాధన చేసేందుకు అనుకూలంగా ఉంటుందని సీనియర్ క్రీడాకారులు తెలిపారు. ట్రాక్‌పై నీరు నిలవకుండా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయనున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : సున్నిపెంటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాల (బాలుర)లో 2026-27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సురేశ్‌కుమార్, ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు.

यूनियन बैंक Union Bank
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జోనల్ కార్యాలయం, తిరుపతి
2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

టెండరు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని
1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటీ అస్సెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.
వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తుంది.
ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండర్‌కు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేది: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.
ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ నకు కలదు
సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505
సం/- జోనల్ హెడ్, తిరుపతి

దివ్యాంగులకూ ఉచిత బస్సు ప్రయాణం

■ వచ్చే నెల నుంచి అమలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూటమి ప్రభుత్వం కల్పించడంతో నిత్యం వేలాది మంది సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దివ్యాంగులకు సైతం ఉచిత బస్సు ప్రయాణం కల్పించేలా చర్యలు చేపట్టింది. వచ్చే నెల నుంచి అమలు చేసేలా నిర్ణయించింది.

● కర్నూలు జిల్లాలో 31,138, నంద్యాల జిల్లాలో 25,780 మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారు. పలువురు శారీరక అవయవ లోపంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచింది. అవసరమైన వారికి ఉచితంగా పరికరాలు అందజేసింది. త్వరలో మూడు చక్రాల మోటారు వాహనాలు అందజేయనుంది.

● దివ్యాంగులు ఇప్పటివరకు 50 శాతం రాయితీతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడంతో వారిపై ఆర్థిక భారం తగ్గుతుంది. ఉచిత ప్రయాణంతో రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే వెలుసుబాటు కల్పించింది.

● పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. 40 శాతానికిపైగా వైకల్యం ఉన్నవారికి వర్తిస్తుంది. సదరం ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. ఇతర సర్వీసుల్లో యథావిధిగా 50 శాతం రాయితీ వర్తిస్తుంది.

పంట అమ్మకం.. పకడ్బందీ విధానం

☛ మార్కెట్‌లో ఈ-నామ్ 2.0 అమలు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్లలో ఈ-నామ్ 1.0 విధానం అమలవుతోంది. ఇందులో భాగంగా ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా పంట ఉత్పత్తుల విక్రయాలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీని మార్చిన నేపథ్యంలో మంగళవారం రాత్రి నుంచి కొత్తగా ఈ-నామ్ 2.0 వెర్షన్‌ను అమలు చేస్తున్నారు. మార్పు చేసిన వెర్షన్‌ను అప్‌డేషన్ చేసుకునేందుకు సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో బుధవారం మూడు మార్కెట్లలో ఈ-నామ్ సర్వర్‌లో సాంకేతిక సమస్యలతో కొనుగోళ్లకు అంతరాయం ఏర్పడింది. రైతులు, వ్యాపారులకు నిరీక్షణ తప్పలేదు.

అన్నదాతలు తమ పంట దిగుబడులను మార్కెట్‌కు తీసుకొస్తే రైతు పేరు ? సంచులెన్ని వంటి వివరాలు నమోదు చేసుకొనేవారు.. ఉత్పత్తులు విక్రయించిన తర్వాత ఆన్‌లైన్ తక్‌పట్టీ ఇవ్వాలి. ఇది అమలు కావడం లేదు. తెల్లకాగితంపై రాసి నిలువునా ముంచుతున్నారు.

వివరాలన్నీ చరవాణికి

ఇక నుంచి మార్కెట్ గేటు వద్దే రైతు తన ఆధార్ ? చరవాణి నంబర్లు ? తీసుకొచ్చిన సంచులు ? ఏ ఊరి నుంచి తీసుకొచ్చారు ? ఏ కమీషన్ ఏజెంటు అంగడిలో విక్రయించేందుకు వెళ్తున్నారు తదితర వివరాలు నిక్షిప్తం చేయాల్సి ఉంటుంది.

ధరల మోసాలకు చెక్

రైతులు తీసుకొచ్చిన దిగుబడులకు మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు టెండర్‌కు పెడతారు. తర్వాత వ్యాపారులు కొనుగోలు చేస్తుంటారు. అయితే ఎంత ధరకు కొన్నది వంటి కనీస సమాచారం ఇవ్వకుండా కొందరు వ్యాపారులు ధర తగ్గించి బొక్కేస్తున్నారు. ఆన్‌లైన్ తక్‌పట్టీకి బదులుగా ధర, క్వింటాలు, హమాలీ కూలీ ఎంత అనేది కాగితంపై రాసి ఇస్తున్నారు. కొత్త విధానంలో వీటికి చెక్ పడనుంది.

సరకు ఎంత ధరకు అమ్ముడుపోయింది? ఎంత సొమ్ము చేతికి అందింది వంటి వివరాలు రైతు మార్కెట్ నుంచి తిరిగి వెళ్లే క్రమంలో చరవాణికి సంక్షిప్త సమాచారం వస్తుంది. క్రయవిక్రయాల వివరాలు పకడ్బందీగా ఉంటాయి.

అవగాహన కల్పిస్తే ఒట్టు

● దేశవ్యాప్తంగా మార్పులో భాగంగా కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం నుంచి ఈ-నామ్ 2.0 అమలుకు శ్రీకారం చుట్టారు.

● కొత్త వెర్షన్ ప్రకారం ఇక నుంచి రైతు సెల్‌ఫోన్ నంబరును కచ్చితంగా నమోదు చేయాలి. రైతు చరవాణ నంబరు చెబితే వారి పేరు రిజిస్టర్ అవుతుంది.

● ఇందుకు రైతులు నిరాకరిస్తున్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో చరవాణి నంబర్లు చెప్పేందుకు ససేమిరా అంటున్నారు.

● ఈ విధానంపై రైతులకు ముందస్తుగా ఎలాంటి అవగాహన కల్పించలేదు. రైతులకు మద్దతుగా కమీషన్ ఏజెంట్లు గురువారం కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ల బంద్‌కు పిలుపునిచ్చారు. గురువారం ఈ మూడు మార్కెట్లలో పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు నిలిచిపోయాయి.



(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ చదివింది భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్ష ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

కమనీయం హుచ్చు వీరప్ప తాత రథోత్సవం

భక్తుల నడుమ ముందుకు కదులుతున్న రథం

పెద్దహోతూరు(ఆలూరు గ్రామీణం), న్యూస్‌టుడే: పెద్దహోతూరులో హుచ్చు వీరప్ప తాత రథోత్సవం గురువారం కన్నుల పండుగగా సాగింది. మరకట్టు గ్రామం నుంచి సలువప్పతాతను ఊరేగింపుగా తీసుకువచ్చి హుచ్చు వీరప్ప తాత ఆలయంలో పూజలు చేశారు. సాయంత్రం హుచ్చు వీరప్ప తాత, సలువప్పతాతల ఉత్సవమూర్తులను రథంపై ఉంచి ఉత్సవం నిర్వహించారు. సీఐ రవిశంకర్‌రెడ్డి, ఎస్సై మన్మథ విజయ్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. ఆలూరు నుంచి పెద్దహోతూరు వెళ్లేవారికి, ఆస్పరి నుంచి పెద్దహోతూరు వెళ్లేవారికి ఉచితంగా రవాణాసదుపాయం కల్పించారు. ఆలూరు పట్టణంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు.

వేసవిలో తాగునీటి సమస్యలపై అప్రమత్తం

ఇంజినీర్లతో సమావేశమైన ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ మనోహర్

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : వేసవిలో తలెత్తే తాగునీటి సమస్యలపై నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పరిష్కార చర్యలు చేపట్టాలని ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ సీహెచ్ మనోహర్ ఆదేశించారు. కర్నూలులోని సర్కిల్ కార్యాలయంలో గురువారం ఇంజినీర్లతో జిల్లాస్థాయి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్ఈ మాట్లాడుతూ.. జిల్లాలో పెండింగ్‌లో ఉన్న 89 జల్ జీవన్ మిషన్ పనులను మార్చి నెలాఖరుకు పూర్తి చేయాలని చెప్పారు. మార్చి 15వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో నీటి సమస్యలు గుర్తించి మండల, పంచాయతీ నిధులతో పనులు చేపట్టాలని సూచించారు. వేసవిలో తాగు నీరు కలుషితం కాకుండా లీకవుతున్న పైపులైన్లకు మరమ్మతులు చేయించాలన్నారు. సమావేశంలో ఆదోని ఈఈ పద్మజ, కర్నూలు ఈఈ ఖాదర్‌బాషా, డీఈఈలు సాంబయ్య, శ్రీనాథరెడ్డి, అమల, విద్యాసాగర్, మల్లికార్జున, ఖాన్, ఎస్ఈ కార్యాలయ ఏఈఈలు పాల్గొన్నారు.

పరీక్షా కేంద్రాల వద్ద సమస్యలు సృష్టించొద్దు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు జరుగుతున్న కేంద్రాల వద్ద తల్లిదండ్రులు సమస్యలు సృష్టించకూడదని ఆర్ఐవో లాలెప్ప గురువారం ఒక ప్రకటనలో కోరారు. కేంద్రాల వద్ద ఏమైనా సమస్యలుంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. అన్ని కేంద్రాల్లో సీసీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతున్నట్లు వెల్లడించారు. కేంద్రాల వద్ద ఇబ్బందులు సృష్టించడంతో పాటు తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

పాఠశాలల్లో మెనూ తప్పక పాటించాలి

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని కేజీబీవీ, ఆదర్శ పాఠశాలలను విద్యా శాఖ ఆర్జేడీ శామ్యూల్ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాలలో ఉన్న సమస్యలను విద్యార్థులనడిగి తెలుసుకున్నారు. మధ్యాహ్న భోజన నాణ్యతపై అసంతృప్తి వ్యక్తం చేశారు. నిర్వాహకులు, సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలన్నారు. పాఠశాలలో తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంపై పలు సూచనలు చేశారు. ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆదేశించారు. ఆదర్శ పాఠశాలలో కుళాయి పైపులు అపహరణకు గురికావడంపై విచారణ చేశారు. వారి వెంట డీఈవో సుధాకర్ తదితరులు ఉన్నారు.

పెరవలి.. ఆధ్యాత్మిక లోగిలి

- రంగనాథస్వామి వైభవం చూతము రారండి
- మార్చి 1 నుంచి 10 వరకు బ్రహ్మోత్సవాలు

మద్దికెర, పత్తికొండ, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రముఖ వైష్ణవాలయంగా పేరుగాంచిన పెరవలి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 1నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ధ్వజారోహణం కార్యక్రమంతో ఈ వేడుకలకు అంకురార్పణ చేయనున్నారు. ఎంతో విశిష్టత ఉన్న ఈ ఆలయంలో ఏటా ఫాల్గుణ శుద్ధ ద్వాదశి నుంచి బహుళ సప్తమి వరకు స్వామి వారి కల్యాణోత్సవం, రథోత్సవం, అలంకరణోత్సవాలతో పాటు వసంతోత్సవం కమనీయంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజూ స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయనున్నారు. బాణసంచా, విద్యుత్తుదీపాల అలంకరణల మధ్య గ్రామోత్సవాలు కనులపండువగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రాలు, కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు చేపట్టారు. ఈ

ఆలయ రాజ గోపురం

పెరవలిలో శ్రీరంగనాథస్వామివారి మూలవిరాట్టుకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి వీరయ్య తెలిపారు.

"బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా ఆ దేవ దేవుడికి 10 రోజుల పాటు ఉత్సవాలు కనులపండువగా నిర్వహించనున్నారు. 1న ధ్వజారోహణం, 2న సింహోత్సవం, 3న శేషోత్సవం, 4న లంకోత్సవం, 5న గరుడోత్సవం, 6న గజోత్సవం, 7న ఉదయం కల్యాణోత్సవం, సాయంత్రం స్వామి వారి రథోత్సవం, 8న అశ్వ వాహన సేవ, 9న హంస వాహనం, 10న పాన్పు సేవ, వసంతోత్సవంతో వేడుకలు ముగియనున్నాయి."

సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే..

స్వతహాగా వైకుంఠ ద్వారం ఉన్న ఈ ఆలయంలో రంగనాథస్వామి వారు భూదేవీ, రాజ్యలక్ష్మీ సమేతుడై ఇక్కడ పూజలందుకుంటున్నారు. ద్వాదశ ఆళ్వారులతో వెలసిన వైష్ణవ దివ్యక్షేత్రం. ఇక్కడ ఎంతో మంది రుషులు తపమాచరిస్తుండగా.. వారి దర్శనార్థం శ్రీమన్నారాయణుడు కపిల మహర్షి అవతారంలో వచ్చి ఇక్కడ రంగనాథస్వామి వారి సాలగ్రామ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాయి. తదనంతరం 1536- 37 మధ్య విజయనగర రాజులు హరిహరరాయలు, బుక్కరాయలు స్వామివారిని దర్శించుకొని ఆలయం నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. స్వామి వారు మూడు వేల సంవత్సరాలకు పూర్వమే ఇక్కడ వెలసినట్లు పురాణాలు చెబుతున్నాయి. ధూప, దీప, నైవేద్యాలు, పరిచారకుల నిమిత్తం ఆలయానికి వెయ్యి ఎకరాల మాన్యం కేటాయించారు. దీని ద్వారా వచ్చే ఆదాయంతో ఆలయాభివృద్ధి పనులు చేస్తున్నారు. భక్తులు విరాళాల రూపంలో వివిధ అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా..

- వీరయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి, పెరవలి

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వారికి వసతి గదులు ఏర్పాటు చేశాం. రాత్రి వేళల్లో కాలక్షేపానికి హరికథలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాం. రోజూ క్రమం తప్పకుండా హరికథా కాలక్షేపంతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనార్థం ఆలయానికి వచ్చే వారికి రోజూ అన్నదానం చేస్తాం. రాత్రి వేళల్లో బస చేసే భక్తులకు ఆలయంలోనే వసతి గదులు అందుబాటులో ఉన్నాయి.

రూ.210 కోట్లకు ఐపీ

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే, ఈనాడు మహబూబ్‌నగర్: గద్వాల కోర్టులో రూ.210.26 కోట్లకు ఐపీ పెట్టడం స్థానికంగా కలకలం రేపింది. ఈ స్థాయిలో దివాలా పిటిషన్ దాఖలు కావడంతో ఇదే తొలిసారని స్థానికులు పేర్కొంటున్నారు. నంద్యాల జిల్లా డోన్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మె తన స్థిరాస్తి వ్యాపారంలో నష్టాలొచ్చాయని బాధితుల నుంచి సేకరించిన పెట్టుబడులు, అప్పులు చెల్లించే పరిస్థితి లేదని పేర్కొంటున్నాడు. స్థిరాస్తి వ్యాపారంలో పేరు తెచ్చుకోవడంతో పాటు పలు రాష్ట్రాల్లో వ్యాపారం విస్తరించుకున్నాడు. ఈ క్రమంలో గద్వాలలో బంధువులు ఉండటంతో ఇక్కడా పెట్టుబడుల కోసం అప్పులు చేసినట్లు తెలిసింది. డోన్, కర్నూలు, అనంతపురం, బెంగళూరు, బళ్లారి, హైదరాబాద్, అహ్మదాబాద్ తదితర ప్రాంతాల్లోనూ పెట్టుబడులు సేకరించారు. 266 మంది బాధితులకు త్వరలోనే నోటీసులు ఇవ్వనున్నారు.

సమీప బంధువులు.. టెకీల నుంచి పెట్టుబడులు

వ్యాపార విస్తరణకు బంధువులు, బెంగళూరు, హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు సేకరించినట్లు ఓ బాధితుడు తెలిపారు. డోన్‌లో ఓ కుటుంబం నుంచి రూ.10 కోట్లు తీసుకున్నాడని పేర్కొన్నారు. పలువురు బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, బంగారం అమ్ముకొని డబ్బులు ఇచ్చారని వెల్లడించారు. ఫైవ్‌స్టార్ హోటళ్లలో సమావేశాలు పెట్టేవాడని చెప్పారు. కొంత సొమ్ము విదేశాల్లో ఉండే కుటుం సభ్యులకు పంపినట్లు తెలిసిందన్నారు. రూ.50 వేల విలువ గల స్థలాన్ని రూ.15 లక్షలకు అమ్మేవాడని, అనుమానం వచ్చి అడిగితే దాటవేసేవాడన్నారు. ఒత్తిడి తేవడంతో ఇటీవల కుటుంబంతో ముంబయికి పారిపోయాడని, బెంగళూరులో క్రిమినల్ కేసు నమోదైందని, ఆయన వద్ద దాదాపు రూ.150 కోట్ల ఆస్తులున్నాయని బాధితుడు వాపోయారు.

మార్చి 30న విచారణ

ఈ విషయమై శ్రీనివాస్‌రెడ్డి తరఫు న్యాయవాది ఎ.జగదీశ్ కుమార్‌ను చరవాణిలో 'ఈనాడు' సంప్రదించగా.. గద్వాల కోర్టులో శ్రీనివాస్‌రెడ్డి పేరిట దివాలా పిటిషన్ దాఖలు చేసింది వాస్తవమేనని చెప్పారు. ఆయన వద్ద స్థిరాస్తి (స్థలాల రూపంలో) దాదాపు రూ.35 కోట్ల నుంచి రూ.40 కోట్ల విలువ ఉన్నట్లు కోర్టుకు నివేదించామని, అప్పులు రూ.210.26 కోట్లు చూపిస్తూ పిటిషన్ వేసినట్లు వివరించారు. ఆయనకు వ్యాపారంలో నష్టాలు రావడంతో చేసిన అప్పులు చెల్లించే పరిస్థితులు లేకపోవడం, బాధితుల నుంచి ఒత్తిడి పెరగడంతో ఐపీ దాఖలు చేశామని, మార్చి 30న మొదటి విచారణ ఉంటుందని వెల్లడించారు.

హత్య కేసులో నిందితుల అరెస్టు

నిందితుల అరెస్టు చూపుతున్న డీఎస్పీ బాబూప్రసాద్, సీఐ పార్థసారథి, ఎస్సై ఖాన్

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులోని ఖండేరివీధికి చెందిన అమరచింతల మనోహర్ హత్య కేసులో నిందితులైన బండిమెట్టకు చెందిన తెలుగు నగేష్ (24), ఇతని చిన్నాన్న తెలుగు రాజు (36), తండ్రి తెలుగు ఈరన్న (47), ఖండేరికి చెందిన ఎరుకలి రాముడు అలియాస్ మూగన్న (46)లను కర్నూలు ఒకటో పట్టణ పోలీసులు అరెస్టు చేశారు. స్థానిక తన కార్యాలయంలో కర్నూలు డీఎస్పీ బాబూప్రసాద్ గురువారం సీఐ పార్థసారథి, ఎస్సై ఖాన్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. ఈనెల 22న రాత్రి మనోహర్ బాబాయి విజయ్‌లతో పాటు నిందితులు పాతబస్టాండు ప్రాంతంలో మద్యం తాగారు. మత్తులో ఉన్న వారి మధ్య గొడవ జరిగింది. తర్వాత మనోహర్ తమ్ముడు మారుతి వెళ్లి గొడవ సద్దుమణిగేలా చేశారు. వారిపై కోపం పెంచుకున్న నిందితులు వెంటనే ఆటోలో ఖండేరివీధిలోని ఐటీఐ కళాశాల వద్దకు వెళ్లి మారుతి, విజయ్‌లపై కత్తులు, కర్రలతో దాడి చేశారు. అక్కడికి వచ్చిన మనోహర్‌ను కత్తితో మెడపై పొడవడంతో మృతిచెందారు. నిందితులను జొహరాపురం సబ్‌స్టేషన్ వద్ద అరెస్టు చేసి, కోర్టులో హాజరుపరిచినట్లు డీఎస్పీ తెలిపారు.

పశ్చిమ బాలికలు.. ఆటల్లో చిచ్చర పిడుగులు

- కోసిగి కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

కోసిగి, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన మండలం. అయితేనేం ప్రతిభకు కొదవలేదు. వారి ఆటకు తిరుగులేదు. మైదనంలో అడుగు పెడితే పతకం వచ్చి వాలాల్సిందే. సాధించాలన్న పట్టుదల, నిత్య సాధన ఉంటే.. గెలుపు పరుగెత్తుకుంటూ వస్తుందని నిరూపిస్తున్నారు కోసిగి కస్తూర్బా విద్యాలయం బాలికలు. విలువిద్య, ఖోఖో, నెట్‌బాల్, త్రో బాల్, షూటింగ్ బాల్, సైకిల్ పోలో, కబడ్డీ, ఆట్యా పాట్యాలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చూపి గుర్తింపు తెస్తున్నారు. వ్యాయమ ఉపాధ్యాయిని సుమ శిక్షణ, పాఠశాల ప్రిన్సిపల్ షబానా ప్రోత్సాహంతో పోటీల్లో పాల్గొంటూ.. పతకాలు సొంతం చేసుకుంటున్నారు.

హేమవతి.. తప్పదు గురి

కోసిగి గ్రామానికి చెందిన డి.హేమవతి కస్తూర్బా పాఠశాలలో ఆరో తరగతి చవుతోంది. తండ్రి నారాయణ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. తల్లి మంగమ్మ ఇంటి పనులు చూస్తుంటారు. తల్లిదండ్రుల కష్టం కళ్లారా చూస్తూ.. వారి ఆశలకు అనుగుణంగా చదువుతోంది. విలువిద్య (ఆర్చరి), ఖోఖో ఆటంటే ఆసక్తి. నిత్యం వ్యాయామ ఉపాధ్యాయిని సుమ నేతృత్వంలో విలువిద్య, ఖోఖో క్రీడలో శిక్షణ తీసుకుంటూ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తున్నా. గత నెలలో కర్నూలులో నిర్వహించిన జిల్లా విలువిద్యలో రెండో స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఖోఖోలో రెండు సార్లు, కబడ్డీలో రెండు సార్లు ప్రతిభ చాటి పతకాలు సొంతం చేసుకుంది. క్రీడా కోటలో పీఈటీ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని చెబుతోంది హేమవతి.

విజయాల లూసమ్మ

లూసమ్మ ఎనిమిదో తరగతి చదువులోంది. సాతనూరు(కొట్టాలు) స్వగ్రామం. తల్లిదండ్రులు అరుణ్, లలితమ్మ వలస కూలీలు. బెంగళూరులో కూలిపనులు చేస్తూ.. కష్టపడి చదివిస్తున్నారు. చిన్నప్పట్నుంచి క్రీడలంటే ఆసక్తి. నెట్‌బాల్, షూటింగ్ బాల్, త్రోబాల్ క్రీడల్లో తన ప్రతిభ చాటుతోంది. మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో మూడు సార్లు ఆడి ప్రతిభ చాటి.. రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. మెలకువలతో తన ప్రత్యేకతను చాటి, ప్రశంసా పత్రాలు అందుకున్నాను. షూటింగ్ బాల్‌లో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి కోసిగి కస్తూర్బా జట్టు మూడో స్థానంలో నిలిచేందుకు కీలకంగా వ్యవహరించింది. త్రోబాల్ జిల్లా స్థాయిలో రెండు సార్లు ప్రతిభ కనబరిచింది. ఆటలపై మరింత పట్టు సాధించి, వ్యాయామ ఉపాధ్యాయిని ఉద్యోగం సాధిస్తానని చెబుతోంది లూసమ్మ.

శ్రుతి.. సైకిల్ పోల్‌లో మేటి

చదువుతో పాటు సైకిల్ పోల్ ఆటలో రాణిస్తోంది శ్రుతి హాసిని. ఎనిమిదో తరగతి చదువుతోంది. పెద్దకడుబూరు మండలం మెకడోన స్వగ్రామం. తల్లిదండ్రులు యోగేంద్ర స్వామి, సుగుణ. తండ్రి ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నారు. బాలికలో క్రీడా ప్రతిభను గుర్తించిన వ్యాయమ ఉపాధ్యాయిని సుమ సైకిల్ పోల్, ఆట్యా పాట్యా ఆటలపై నిత్యం శిక్షణ ఇచ్చారు. సైకిల్ పోల్ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి పతకాలు పొందింది. ఆట్యా పాట్యా ఆటలో కర్నూలులో నిర్వహించిన జిల్లా స్థాయిలో మూడు సార్లు ఆడి జట్టును ముందుకు నడిపింది. ప్రత్యేక గుర్తింపు సాధించడమే తన లక్ష్యమని చెబుతోంది శ్రుతిహాసిని.

నిందితుడికి జీవిత ఖైదు

కర్నూలు గాయత్రీ ఎస్టేట్, న్యూస్‌టుడే : ఎనిమిదేళ్ల బాలికను హత్య చేసిన కేసులో నిందితుడైన కల్లూరు మండలం ఎర్రకత్వకు చెందిన బోయ గిడ్డయ్య అలియాస్ సంటెన్నకు జీవిత ఖైదు, రూ.7 వేల జరిమానా విధిస్తూ కర్నూలు ఒకటో అదనపు జిల్లా సెషన్స్ న్యాయమూర్తి పి.కమలాదేవి గురువారం తీర్పు ఇచ్చారు. ప్రాసిక్యూషన్ కథనం మేరకు.. గూడూరుకు చెందిన చిన్న మద్దమ్మ తమ గ్రామస్థులతో కలిసి గుంటూరుకు మిరపకాయ కోసే పనికి కూలీలుగా వెళ్లేవారు. అక్కడ చిన్న మద్దమ్మకు గూడూరుకు చెందిన తలారి రంగడుతో పరిచయమైంది. తర్వాత వారి మధ్య వివాహేతర సంబంధం ఏర్పడింది. వీరికి కుమార్తె లక్ష్మీదేవి జన్మించింది. ఈ విషయం తెలిసి తలారి రంగడు భార్య ఆత్మహత్య చేసుకోవడంతో ఆయన రెండో వివాహం చేసుకున్నాడు. వీరి వ్యవహారం తెలిసి రెండో భార్య కూడా ఆత్మహత్యకు పాల్పడ్డారు. దీంతో చిన్న మద్దమ్మ, తలారి రంగడు మధ్య మనస్పర్థలు తలెత్తాయి. గ్రామ పెద్దలు పంచాయితీ చేసి చిన్న మద్దమ్మకు రూ.లక్ష ఇచ్చి దూరంగా ఉంచాలని, లక్ష్మీదేవికి వివాహం చేయాలని రంగడును ఆదేశించారు. ఈ పంచాయితీ వ్యవహారంలో బోయ గిడ్డయ్య కూడా ఉన్నాడు. తర్వాత తలారి రంగడు, బోయ గిడ్డయ్య కలిసి చిన్న మద్దమ్మ, కుమార్తె లక్ష్మీదేవిని చంపాలని పథకం వేశారు. ఇందుకు గిడ్డయ్యకు రూ.30 వేలు ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నాడు. 2016 జులై 9న గిడ్డయ్య పూజలు చేస్తే మంచి జరుగుతుందని చిన్న మద్దమ్మను నమ్మించి తల్లీకుమార్తెను వెంట తీసుకెళ్లాడు. వెల్దుర్తిలోని ఓ శీతలపానీయాల దుకాణంలో లక్ష్మీదేవిని కూర్చోబెట్టి చిన్న మద్దమ్మను బ్రహ్మగుండం సమీపంలోని రవ్వలకొండ వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ చీరతో గొంతు బిగించి చంపేశాడు. తర్వాత వెల్దుర్తికి వచ్చి బాలికకు మాయమాటలు చెప్పి ఆమెను తీసుకుని ఎర్రకత్వకు బయలుదేరాడు. మార్గ మధ్యలో తన తల్లి ఎక్కడని బాలిక పదే పదే ప్రశ్నించడంతో హత్య విషయం బయటపడుతుందేమోనని భావించిన నిందితుడు ఆ లక్ష్మీదేవి గొంతుకు చున్నీ బిగించి హత్య చేశాడు. దారిలో పాడబడిన బావి వద్ద గదిలో పడేసి వెళ్లిపోయాడు. దుర్వాసన రావడంతో గ్రామస్థులు గుర్తించి ఉలిందకొండ పోలీసులకు సమాచారం ఇచ్చారు. కర్నూలు గ్రామీణ సీఐ నాగరాజు యాదవ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అప్పటికే బోయ చిన్న మద్దమ్మ హత్య వెలుగు చూడటంతో డోన్ సీఐ శ్రీనివాసులు బోయ గిడ్డయ్య, తలారి రంగడును అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. సీఐ నాగరాజుయాదవ్ పీటీ వారెంటుపై నిందితులను అదుపులోకి తీసుకుని కోర్టులో హాజరుపరిచారు. తర్వాత కస్టడీకి తీసుకుని విచారించి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో మొదటి నిందితుడు బోయ గిడ్డయ్యపై నేరం రుజువు కావడంతో న్యాయమూర్తి జీవితఖైదు, జరిమానా విధించారు. రెండో నిందితుడు తలారి రంగడుపై నేరం రుజువు కాకపోవడంతో కేసు కొట్టివేశారు. ప్రాసిక్యూషన్ తరఫున సీనియర్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ పి.సరళాదేవి వాదించారు.

నకిలీ పత్తి విత్తనాల పట్టివేత

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలు నగర శివారులోని కోడుమూరు రోడ్డులో అనుమానాస్పదంగా వెళ్తున్న బొలేరో వాహనాన్ని కర్నూలు సీసీఎస్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా 13 సంచుల నకిలీ పత్తి విత్తనాలు బయటపడ్డాయి. వాహన డ్రైవర్‌ను గోనెగండ్ల మండలం బైరుప్పలకు చెందిన రామకృష్ణగా గుర్తించారు. విచారణ సమాచారం ఆధారంగా బైరుప్పలకు చెందిన కురువ వీరేష్, కురువ వెంకటేశ్వర్లు, కడితోటకు చెందిన గొల్ల వీరేష్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన బండారి బాలకృష్ణ, జోబు చిన్నయ్య, శివలింగయ్యలను అదుపులోకి తీసుకున్నారు. నాలుగో పట్టణ పోలీసులు వ్యవసాయశాఖ అధికారులకు సమాచారం ఇచ్చి కేసు విచారిస్తున్నారు.

ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందించండి

మాట్లాడుతున్న జడ్పీ సీఈవో నాసరరెడ్డి

కర్నూలు జడ్పీ, న్యూస్‌టుడే : గ్రామ పంచాయతీల సమగ్రాభివృద్ధికి ప్రజల భాగస్వామ్యంతో ప్రణాళికలు రూపొందించాలని జడ్పీ సీఈవో జి.నాసరరెడ్డి ఆదేశించారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళిక 2026- 27 అమలుపై జిల్లాలోని ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, సంబంధిత జిల్లా శాఖ అధికారులకు జడ్పీలోని డీపీఆర్‌సీలో గురువారం శిక్షణ జరిగింది. కర్నూలు డీఎల్‌పీవో లక్ష్మి మాట్లాడారు. డీపీఆర్సీ శిక్షణ మేనేజర్ గిడ్డేష్, శిక్షకులు శేషన్న, అస్రఫ్‌బాషా, జగన్నాథం, కె.జ్యోగి శిక్షణ ఇచ్చారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని మాధవరం గ్రామ శివారులో రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరు మృతి చెందగా ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయి. ఎమ్మిగనూరుకు చెందిన నేసె చంద్రశేఖర్(32) మంత్రాలయం మండలం రచ్చుమర్రి ఆదర్శ పాఠశాలలో ఓ టీచరును వదిలేందుకు వచ్చి తిరిగి వెళ్తున్న క్రమంలో మాధవరం శివారులో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో రంగనాథ్ మృతి చెందగా మాధవరానికి చెందిన పదో తరగతి విద్యార్థి రంగనాథ్, ఉదయ్ అనే యువకుడికి తీవ్ర గాయాలయ్యాయి. వారిని చికిత్స నిమిత్తం కర్నూలుకు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మాధవరం హెడ్‌కానిస్టేబుల్ శ్రీరాములు తెలిపారు.

అప్పుల బాధతో రైతు బలవన్మరణం

మాధవరం (ప్యాపిలి), న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక గురువారం ఓ రైతు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన రైతు దర్శినేని నాగకృష్ణ(36) రెండెకరాల్లో మొక్కజొన్న, కంది, వేరుశనగ పంటలను సాగు చేశారు. పంట సాగు కోసం రూ.10 లక్షల వరకు అప్పు చేశారు. రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలతో సరైన దిగుబడులు రాకపోవడంతో మనస్తాపానికి గురయ్యారు.

ఆలూరులో పట్టపగలు చోరీ

ఆలూరు గ్రామీణం, న్యూస్‌టుడే: ఆలూరులో పట్టపగలు చోరీ జరిగింది. ఇంటికి వేసిన తాళం పగలగొట్టి బీరువాలో ఉంచిన బంగారం, నగదు ఎత్తుకెళ్లిన ఘటన గురువారం జరిగింది. బాధితులు తెలిపిన వివరాల మేరకు.. ఆలూరు పట్టణానికి చెందిన బ్రహ్మయ్య దంపతులు తహసీల్దారు కార్యాలయ సమీపంలో ఓ ఇంట్లో నివాసం ఉంటూ.. కొద్దిదూరంలో ప్రింటింగ్ ప్రెస్ దుకాణం నిర్వహిస్తున్నారు. దంపతులిద్దరూ ప్రెస్‌లోనే పని చేస్తుంటారు. ఎప్పటిలాగే గురువారం ఇంటికి తాళం వేసి దుకాణానికి వెళ్లారు. మధ్యాహ్నం బ్రహ్మయ్య ఇంటికి భోజనానికి వెళ్లగా అక్కడ పడిన రాళ్లను చూశారు. తాళం పగలగొట్టుండటం చూసి, పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఇంట్లోకి వెళ్లి చూడగా బీరువాలో ఉంచిన 14 తులాల బంగారం, రూ.70 వేల నగదు ఎత్తుకెళ్లినట్లు బాధితుడు వెల్లడించారు. సమాచారం తెలుసుకున్న ఎస్సై మన్మథవిజయ్ విచారణ చేపట్టారు.

అత్తింటి వేధింపులకు వివాహిత ఆత్మహత్య

మహాలక్ష్మి (పాత చిత్రం)

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: భర్త, అత్తామామ వేధింపులు భరించలేక పత్తికొండ పట్టణం కొండగేరి వీధికి చెందిన మహాలక్ష్మి(26) గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పత్తికొండ సీఐ జయన్న తెలిపిన వివరాల మేరకు. మహాలక్ష్మి గురువారం ఉదయం వ్యవసాయ కూలీ పనులకు వెళ్తుండగా.. వెళ్లొద్దని భర్త సురేశ్ అభ్యంతరం తెలిపాడు. ఆమెను ఇంట్లో వదిలి తాను నిర్వహిస్తున్న టీ స్టాల్ వద్దకు వెళ్లాడు. టీ స్టాల్ తాళం ఇంట్లో మరచిపోవటంతో తిరిగి వచ్చాడు. అప్పటికే తలుపులు మూసి ఉండటంతో చుట్టు పక్కల వారి సాయంతో తెరిచి చూశాడు. మహాలక్ష్మి ఇంట్లో పైకప్పునకు ఉరేసుకొని వేలాడుతూ కనిపించింది. ఆమెను కిందకు దింపి పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న యువతి తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా వివాహిత తల్లిదండ్రులు మల్లేశ్వరి, రంగస్వామి కుమార్తె మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెళ్లైన నాటి నుంచి భర్త సురేశ్, అత్తామామలు వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించామని, ఇటీవలే తిరిగి కాపురానికి వచ్చిందని ఈ లోపే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భర్త, అత్తామామలతో పాటు మరో ముగ్గురిపైనా వారు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై తహసీల్దారు హుసేన్ సాహెబ్ పర్యవేక్షణలో సీఐ విచారణ చేపట్టారు. తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

నిద్ర మత్తులో కింద పడి వ్యక్తి మృతి

మాల నరసింహులు (పాతచిత్రం)

దేవనకొండ, న్యూస్‌టుడే: ఇంట్లో కట్టమీద పండుకున్న వ్యక్తి అకస్మాత్తుగా కింద పడి, తలకు తీవ్రగాయాలై మృతిచెందిన ఘటన దేవనకొండలో చోటు చేసుకుంది. నరసింహులు(44) బేల్దారు పనులు చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, భార్య మునేశ్వరమ్మ ఉన్నారు. బుధవారం రాత్రి ఇంట్లో కట్టపై పడుకున్న నరసింహులు అకస్మాత్తుగా పక్కకు దొర్లి కిందపడ్డారు. తీవ్రంగా గాయపడి అకడికక్కడే మృతిచెందారు. నిరుపేద కుటుంబాన్ని ఆదుకోవాలని స్థానికులు కోరారు. దేవనకొండకు చెందిన అంజి రూ.10 వేలు ఆర్థికసాయం అందించారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Network Leaders for New Network plan in EV-Bike rentals for details what'sapp: 90001 86267.

KUN United Hyundai Kurnool. Wanted Accountants / Service Advisors/ Sales Executives/ Team Leaders. Attractive Salary, Incentives. Contact: 98858 21222, 70936 85777, 97030 76555, 98855 37222, 91333 14336, 91601 14474. Experienced will be Preferred.

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 73821 14647

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు

B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.

కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.

ప్రకటనలపై 5% GST వర్తించును.

వివరాలకు: 99899 97628

MARRIAGE SERVICES

అన్ని కులముల వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. వనజారావు క్విక్ మ్యారేజెస్, S.V. కాంప్లెక్స్, కర్నూలు. సంప్రదించండి: 93938 23550, 08518 249195.

JOBS

ప్రముఖ కోచింగ్ సెంటర్ కర్నూలులో మహిళా టెలీకాలర్స్ కావలెను. అర్హత, అనుభవాన్ని బట్టి జీతం గలదు. ✆ 88864 44720, 79818 86828.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

ఆదోని

• ఆదోని • ఆలూరు • పత్తికొండ

అవగాహనతో అగ్ని ప్రమాదాల నివారణ

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: అగ్ని ప్రమాదాల నివారణపై పత్తికొండ ఏపీఆర్ఎస్ బాలుర పాఠశాలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పత్తికొండ అగ్నిమాపక కేంద్రం అధికారి దినకర్‌బాబు పలు సూచనలు చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు, షబ్బీర్, రంగస్వామి, హుస్సేన్, లతీఫ్, అంజి, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత స్థానాలు అధిరోహించాలి

పుచ్చకాయలమడ(పత్తికొండ గ్రామీణం), న్యూస్‌టుడే: పుచ్చకాయలమడ ఉన్నత పాఠశాలలో కేపీఆర్ మైత్రి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షుడు రామ్మోహన్ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పత్తికొండ తహసీల్దారు హుసేన్‌సాహెబ్ మాట్లాడారు. విద్యార్థులకు పరీక్షల అట్టలు, పెన్నులు, ఇతర సామగ్రి అందజేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని సరోజమ్మ అధ్యక్షత వహించారు.

స్వర్ణామృత ఔషధం పంపిణీ

ఆదోని పాతపట్టణం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలోని రెండో పట్టణ పోలీసు స్టేషన్ ప్రాంతంలోని అభయ ఆంజనేయస్వామి ఆలయంలో మార్చి 1న ఆవోపా ఆధ్వర్యంలో 6 నెలల నుంచి 16 ఏళ్ల పిల్లల వరకు స్వర్ణామృత ఔషధం పంపిణీ చేయనున్నట్లు సంఘం అధ్యక్షుడు శ్రీనాథ్‌గుప్తా గురువారం తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఆదోని: 77996 66004
ఆలూరు: 80085 62277
పత్తికొండ: 80085 73822

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ?: ఆదోని పట్టణంలో ఖాజీపుర ప్రాంతంలో కుక్కల బెడద అధికంగా ఉంది. వీటికి చర్మ సమస్యలుండటంతో ఆందోళనగా ఉంది. – నాగరాజు, ఆదోని. ✔: కుక్కల సమస్య త్వరలో పరిష్కరిస్తాం. – నయీమ్ అహ్మద్, కమిషనర్, ఆదోని పురపాలక సంఘం.

మద్దికెర, న్యూస్‌టుడే: ?: మద్దికెరలోని మద్దమ్మ కుంట వద్ద ఉన్న చేతి పంపు నిరుపయోగంగా మారింది. – వెంకటరాముడు, మద్దికెర
✔: పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకుంటాం. – కొండయ్య, ఎంపీడీవో, మద్దికెర

చిప్పగిరి, న్యూస్‌టుడే : ?: గుమ్మనూరు కొట్టాల గ్రామంలో సీసీ రహదారులు, మురుగు కాల్వలు లేవు. మురుగు రహదారిపై పారుతోంది. – ప్రతాప్ నాయుడు, గుమ్మనూరు కొట్టాల
✔: త్వరలో ప్రతిపాదనలు పంపి, నిధులు మంజూరు కాగానే పనులు చేపడతాం. – సోమప్ప, ఏఈ చిప్పగిరి

ఆస్పరి, న్యూస్‌టుడే: ?: ఐనకల్లు గ్రామంలో కుళాయిల నుంచి నీరు వృథాగా పోతోంది. వృథా అరికట్టాలి. – సుంకన్న, రామాంజనేయులు, ఐనకల్లు ✔: తాగునీటి పైపులైన్లు పరిశీలిస్తాం. నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటాం. – హనుమంతు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, ఆస్పరి

తాపలకొత్తూరు (కృష్ణగిరి), న్యూస్‌టుడే: ?: తాపలకొత్తూరు గ్రామంలో కోయిలకొండ దారిలో శివాలయం వెనుక రహదారిపై మురుగు నిలుస్తోంది.
– రాముడు, తాపలకొత్తూరు
✔: మురుగు కాల్వలు లేక సమస్య నెలకొంది. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.
– నక్కిలెనిన్‌బాబు, సర్పంచి, తాపలకొత్తూరు

న్యాయ సేవలు వినియోగించుకోవాలి

మాట్లాడుతున్న మొదటి అదనపు జ్యుడీషియల్ న్యాయమూర్తి సుభాష్

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ఆర్థిక స్థోమత లేని రిమాండు ఖైదీలు ఎవరైనా ఉంటే ఉచిత న్యాయ సేవలు అందిస్తామని ఆదోని మొదటి అదనపు జ్యుడీషియల్ న్యాయమూర్తి సుభాష్ అన్నారు. ఆదోని ప్రత్యేక ఉపకారాగారాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. గదులు పరిశీలించి, భోజన వసతులపై ఆరా తీశారు. రిమాండు ఖైదీలతో మాట్లాడి, వారి యోగ క్షేమ వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కారాగారం సూపరింటెండెంట్ నజీర్ అహ్మద్, కారాగారం విజిటింగ్ న్యాయవాది అనంద్, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాలు సాధించాలి

తుగ్గలి, న్యూస్‌టుడే: కొద్ది రోజుల్లో పదో తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థులు పరీక్షలకు పూర్తిస్థాయిలో సన్నద్ధం కావాలని జొన్నగిరి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రాజామోహన్ అన్నారు. పదో పరీక్షల నేపథ్యంలో పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన సరస్వతి పూజను ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ రవి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వచ్ఛతకు నిప్పు.. ఆరోగ్యానికి ముప్పు

■ చెత్త కుప్పలు తొలగించని సిబ్బంది ■ పొగచూరుతున్న వీధులు

పరిశీలన

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పట్టణంలో పలు వార్డుల్లో చెత్త సమస్యలతో జనం ఇబ్బందులు పడుతున్నారు. సమయానికి చెత్త ఎత్తడం లేదు. దీనికి తోడు ఊడ్చిన చెత్తాచెదారం తరలించకుండా.. కుప్పగా పోసి నిప్పు పెడుతున్నారు. ప్రజలు వాయు కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. వృద్ధులు, చిన్నారులు అనారోగ్యం బారిన పడుతున్నారు. చెత్త కుప్పలను కంపోస్టు యార్డుకు తరలించాలని కోరుతున్నారు.

వేధిస్తున్న సిబ్బంది కొరత

ప్రజారోగ్య విభాగంలో చెత్త సమస్యలు దూరం చేసేందుకు ప్రధానంగా సిబ్బంది కొరతతో పాటు పరికరాల లోటు వేధిస్తోంది. ఆదోని పురపాలికలో 400 మందికి పైగా ఉండాల్సిన చోట వంద మంది శాశ్వత, 150 మంది ఒప్పంద, వంద మంది అదనపు కార్మికులున్నారు. శివారులోని పంచాయతీల్లోనూ అదే పరిస్థితి ఉంది. వీరికి చీపుర్లు, పారలు, బుట్టలు వంటివి సరిగా ఇవ్వడం లేదు. ప్రధానంగా తోపుడు బండ్లు లేవు. దీంతో ఊడ్చిన చెత్తను ఎత్తి దూర ప్రాంతంలోని కుండిలో తెచ్చి వేయాలంటే, భారంగా భావిస్తున్నారు. ఫలితంగా ఎక్కడికక్కడ చెత్తకు నిప్పు పెడుతున్నారు. ఇప్పటికైనా యంత్రాంగం స్పందించి చెత్త సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.

కర్నూలు రహదారిలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంతంలో చెత్త కుప్పలకు నిప్పు పెట్టడంతో వెలువడుతున్న పొగ

నిర్వహణపై నిర్లక్ష్యం

పట్టణంలో రోజు 70-80 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. శివారులోని మండగిరిలో పది, సాదాపురం పంచాయతీలో రోజు 5-6 మెట్రిక్ టన్నుల చెత్త పోగవుతోంది. వీధుల్లో ఊడ్చిన చెత్తను ఎప్పటికప్పుడు తోపుడు బండ్లు, బుట్టలతో తరలించాలి. ప్రధాన కూడలిలోని చెత్త డంప్ ప్రాంతంలో వాహనానికి అందించాలి. అసలే రోజుల తరబడి చెత్త అలాగే పడుంటోంది. ప్రజారోగ్య సిబ్బంది సరిగా రావడం లేదని, వచ్చినా పారిశుద్ధ్య పనులు పూర్తిస్థాయిలో చేయడం లేదని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీని వల్ల ప్రజారోగ్యానికి చేటు తప్పడం లేదంటున్నారు. చెత్తకు నిప్పు పెట్టడం వల్ల పొగజూరి ఆ ప్రాంతమంతా పొగ కమ్ముకుంటోంది. ఇళ్లలోకి కూడా పొగ చేరుతుండటంతో దగ్గు, ఆయాసం, దీర్ఘకాలిక జబ్బులున్నవారు ఇక్కట్ల పాలవుతున్నారు. చేసేదిలేక కొందరు తలుపులు, కిటికీలు మూసుకుంటున్నారు.

ఇదీ పరిస్థితి

● ఎస్కేడీ. కాలనీని ఆనుకొని ఉన్న సాయిబాబా నగర్ ప్రాంతంతో పాటు టీజీకే. నగర్‌లో చెత్త ఊడ్చి ఎత్తేయకుండా నిప్పు పెట్టడంతో స్థానికులు అధికారులకు ఫిర్యాదు చేశారు.

● పట్టణ శివారులోని మండగిరి పంచాయతీ పరిధిలో శారద నగర్‌లో చెత్తను ఊడ్చి చెట్టు మొదళ్ల వద్ద కుప్పగా పోసి నిప్పు పెట్టడంతో పచ్చదనం మోడుబారింది.

● తాజాగా ఇంటర్ పరీక్షలు జరుగుతున్న తరుణంలో కర్నూలు రహదారిపై ఉన్న ఆదోని ఆర్ట్స్ కళాశాల ప్రవేశ ద్వారం ప్రాంతంలో చెత్త ఊడ్చి వరుసగా కుప్పలు పోసి నిప్పు పెట్టారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థులు పొగతో ఇబ్బందులు పడుతున్నారు.

వాలుతున్న ప్రమాదం

ఆదోని పట్టణంలోని బార్‌పేటలో ఓ విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా మారింది. విద్యుత్తు స్తంభం ఓ వైపు ఒరిగిపోయి గోడపై వాలింది. ఎప్పుడు పడిపోతుందోనని స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన విద్యుత్తు స్తంభాన్ని మార్చి కొత్తది ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఆదోని నేరవార్తలు

వారధి చెదురుతున్నది

హొళగుంద మండలంలో తుంగభద్ర దిగువకాల్వపై పలు చోట్ల వంతెనలు నిర్మించారు. కోటేహాళ్ క్రాస్ రెగ్యులేటర్ వద్ద దిగువ కాల్వ 195 కి.మీ. పరిధిలో వంతెన ప్రమాదకరంగా ఉంది. ఇరువైపులా గోడలు పగుళ్లు ఏర్పడి, చెట్లు మొలిచి బీటలు వారాయి. ఈ వంతెనపై స్థానికులు, రైతులు పంట పొలాలకు ట్రాక్టర్లు, కూలీలను తీసుకెళ్లే వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ప్రమాదాల బారిన పడకముందే తగు చర్యలు తీసుకోవాలని రైతులు, వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హొళగుంద

అసలే ఎండలు.. దారి వెంట మంటలు

అసలే ఎండలు మండుతున్నాయి.. అగ్ని ప్రమాదాలు జరిగితే మంటలు ఆర్పలేని పరిస్థితి. రహదారి పక్కన ఎండు గడ్డికి, చెత్తాచెదారానికి నిప్పు పెడుతున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. కొన్ని సందర్భాల్లో దట్టమైన పొగ కమ్మేయడంతో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. రహదారి పక్కనే నిప్పు పెట్టే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రయాణికులు, వాహనదారులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, హాలహర్వి

మురుగు వీధుల్లో పరుగు

చిప్పగిరి మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రహదారులు వేసి, మురుగు కాల్వలు నిర్మించలేదు. దీంతో మురుగంతా రహదారిపైకి చేరుతోంది. బెల్డోణలో గ్రామంలోని ఓ కాలనీలో రూ.5 లక్షలతో సీసీ రహదారి వేశారు. అక్కడ మురుగు కాల్వలు నిర్మించలేదు. మురుగు పారే వీల్లేక దారిపైకి చేరుతోంది. దుర్వాసనతో వీధిలో నివాసం ఉండే వారు ఇబ్బంది పడుతున్నారు. ఆ దారిలో వెళ్లాలంటే ముక్కుమూసుకోవాల్సిన పరిస్థితి. మురుగు కాల్వలు నిర్మించి.. రహదారి వేసేలా చూడాలని గ్రామస్థులు అధికారులను కోరుతున్నారు. – న్యూస్‌టుడే, చిప్పగిరి

అసంపూర్తి దారిలో అవస్థలు

వెల్దుర్తి మండలం కృష్ణాపురం గ్రామానికి వెళ్లే రహదారి అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారు. కలుగొట్ల నుంచి కృష్ణాపురానికి వెళ్లే మార్గంలోని ఈద్గా వద్ద సుమారు 400 మీటర్ల మేర, కృష్ణాపురం సమీపంలో 300 మీటర్ల మేర రోడ్డు నిర్మాణం చేపట్టలేదు. రెండు చోట్ల పనులు పూర్తి చేసి, సమస్య పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, వెల్దుర్తి

సంక్షిప్త సమాచారం

దేవనకొండ, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ కేసులను త్వరగా పరిష్కరించాలని బాధితులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ సభ్యుడు సురేంద్ర అన్నారు. దేవనకొండలోని పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసుల వివరాలను గురువారం సీఐ వేణుగోపాల్‌ను అడిగి తెలుసుకున్నారు.

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతుల నుంచి శనగలు కొనుగోలు చేయాలని ఆదోని ఏడీఏ బాలవర్ధిరాజు, వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు. ఆదోని మార్కెట్ యార్డులోని కేడీసీఎంఎస్ కేంద్రంలో మార్క్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రారంభించిన శనగల కొనుగోలు కేంద్రాన్ని గురువారం వ్యవసాయ అధికారులు తనిఖీ చేశారు. కార్యక్రమంలో కేడీసీఎంఎస్ ఇన్‌ఛార్జి శిరీష, తదితరులు పాల్గొన్నారు.

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులకు చెల్లించాల్సిన ఫీజు బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరుతూ పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ఈ నెల 27న చేపట్టే చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు అఖండ, జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున తెలిపారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో గోడపత్రికలను పీడీఎస్‌యూ నాయకులు గురువారం విడుదల చేశారు.

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: సమస్యలు ఏవైనా ఎదురైనప్పుడు తోటి విద్యార్థులతో చర్చించాలని, దీని వల్ల కొన్ని మానసిక ఒత్తిళ్ల నుంచి బయట పడొచ్చని సీహెచ్‌వో పుష్ప సూచించారు. పత్తికొండ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో గురువారం ఏర్పాటు చేసిన పీర్ ఎడ్యుకేషన్ కార్యక్రమంలో భాగంగా తోటి విద్యార్థులతో ఎలా నడుచుకోవాలి, సమస్యలు ఎలా పంచుకోవాలన్న అంశంపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

అక్షరశ్రీ ఉన్నత పాఠశాలలో నృత్యం చేస్తున్న విద్యార్థులు

ఆదోని విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు కష్టపడి చదవి ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆదోని డివిజన్ ఉప విద్యాధికారి రాజేంద్రప్రసాద్, మండల విద్యాధికారి-1 భూపాల్‌రెడ్డి అన్నారు. ఆదోని పట్టణంలోని అక్షరశ్రీ ఉన్నత పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమం గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ మేఘనాథ్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమాన్ని అతిథులు జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అతిథులు బహుమతులు, ధ్రువపత్రాలు ప్రదానం చేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి.

ఎట్టకేలకు పురపాలక సంఘం బడ్జెట్ అమోదం

ఆదోని పురపాలకం, న్యూస్‌టుడే: ఆదోని పురపాలక సంఘం బడ్జెట్‌ను ఎట్టకేలకు వైకాపా సభ్యులు గురువారం ఆమోదించారు. ఛైర్‌పర్సన్ లోకేశ్వరి అధ్యక్షతన బడ్జెట్ సమావేశం నిర్వహించారు. బడ్జెట్ ప్రతులను సిబ్బంది చదువుతుండగానే.. వైకాపా సభ్యుడు సందీప్‌రెడ్డి లేచి బడ్జెట్‌పై ఛైర్‌పర్సన్ లోకేశ్వరి తమకున్న అపోహలు, అనుమానాలన్నీ నివృత్తి చేశారని, దీంతో తమకు ఎలాంటి అభ్యంతరాలు లేవని, ముక్త కంఠంగా ఆమోదం తెలుపుతున్నామన్నారు. దీంతో మూడు సార్ల వాయిదా తర్వాత ఆమోదం పొందింది. మార్చి 17న వైకాపా పురపాలక కౌన్సిల్ కాలం ముగియనుంది. 2025-26 సవరించిన బడ్జెట్ రూ.96.51 కోట్లు, 2026-27 ఏడాదికి అంచనా బడ్జెట్ రూ.87.21 కోట్లుకు అమోదం పడింది. సమావేశంలో పురపాలక కమిషనర్ నయీమ్ అహ్మద్, సహాయ కమిషనర్ నాసీర్‌హుసేన్, ప్రజారోగ్యాధికారి డాక్టర్ సందీప్, వైస్ ఛైర్మన్లు మహమ్మద్‌గౌస్, నరసింహులు, డీఈలు రామ్మూర్తి, గోపినాథ్, రాజశేఖర్‌రెడ్డి పాల్గొన్నారు. ఆదోని పట్టణ సమస్యలపై గురువారం జరిగిన పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశంలో వార్డు సభ్యులు అధికారులను ప్రశ్నించారు.

గాడిన పడిన విద్యుత్తు వ్యవస్థ

ఎమ్మెల్సీ బీటీ నాయుడు

ఆదోని గ్రామీణం, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో విద్యుత్తు వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండేదని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వంలో మెరుగైన విద్యుత్తు సేవలు అందుతున్నాయని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు. శాసన మండలిలో గురువారం ఎమ్మెల్సీ బీటీ నాయుడు మాట్లాడారు. 2019- 24 కాలంలో విద్యుత్తు వ్యవస్థ అధ్వానంగా ఉండేదని, లైన్‌మెన్, ఏఈ, డీఈ నియామకాలు లేకుండా పోస్టులు పెండింగ్‌లో పెట్టారన్నారు. నియంత్రికలు, స్తంభాలు సరిగా లేక రైతులు ఇబ్బందులు పడ్డారన్నారు. విద్యుత్తు సిబ్బంది నియామకాలపై ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలపై వివరించాలన్నారు.

మైనారిటీ విద్యా సంస్థల్లో ప్రవేశాలు కల్పించాలి

ఎమ్మెల్యే పార్థసారథి

ఆదోని మార్కెట్, న్యూస్‌టుడే: ఆదోని నియోజకవర్గంలో ముస్లిం మైనారిటీల విద్యా సంస్థల్లో వచ్చే విద్య సంవత్సరం నాటికి ప్రవేశాలు జరిగేలా చూడాలని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడారు. అరేకల్లు గ్రామంలో రూ.18 కోట్లతో బాలికల వసతిగృహ పాఠశాల నిర్మాణం పూర్తయినా.. సిబ్బంది, పరిపాలనాపరమైన అనుమతులు రాక నిలిచిందన్నారు. రూ.3.69 కోట్లతో బాలుర ఐటీఐ కళాశాల నిర్మించారు. ప్రవేశాలు లేక నిరుపయోగంగా ఉందన్నారు. టీజీకే.నగర్ ఉర్దూ బాలికల జూనియర్ కళాశాల నిర్మించి, ఏడాది దాటినా ఇంతవరకు వినియోగంలోకి రాలేదన్నారు. ముస్లింలకు అండగా నిలబడి, వారి సమస్యలు పరిష్కరించేది కేవలం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వంతో పాటు కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వమేనన్నారు.

ఎమ్మెల్యేకు బెణికిన కాలు: ఆదోని నియోజకవర్గ ఎమ్మెల్యే పార్థసారథి కాలు బెణికింది. ఈ విషయాన్ని ఆయన గురువారం సామాజిక మాధ్యమం వేదికగా తెలిపారు. రెండు రోజుల కిందట శాసనసభ్యులకు నిర్వహించిన క్రీడా పోటీల్లో కబడ్డీ ఆడుతుండగా కాలు బెణికిందన్నారు. ఎముకకు గాయమైనట్లు ఎక్స్-రేలో తేలిందన్నారు. ప్రస్తుతం కర్ర సాయంతో నడుస్తున్నారు.

పల్లెల్లో ఆధ్యాత్మిక తోరణాలు

పి.కోటకొండ(దేవనకొండ), న్యూస్‌టుడే: మండలంలోని పి.కోటకొండ గ్రామంలో మూడు రోజుల పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. గురువారం వేద పండితుల మంత్రోచ్చారణ మధ్యన నూతనంగా నిర్మించిన కౌలుట్ల చెన్నకేశవ ఆలయం, ధ్వజ స్తంభన, స్వామివారి విగ్రహ ప్రతిష్ఠ, బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమాలు నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రారంభోత్సవం పురస్కరించుకొని గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించారు.

కౌలుట్ల చెన్నకేశవస్వామి నూతన ఆలయం

వైభవంగా మంగమ్మవ్వ రథోత్సవం

కమ్మరచేడు(ఆలూరు గ్రామీణ), న్యూస్‌టుడే: కమ్మరచేడు గ్రామంలో కొలువైన మంగమ్మవ్వ రథోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఆదోని, కర్ణాటక, హైదరాబాద్ వంటి ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

ఆలూరు, న్యూస్‌టుడే: కరడిగుడ్డంలో అవధూత మంగమాంబ దేవి రథోత్సవం భక్తజన సందోహం మధ్య గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది.

ఏడుగురికి గాయాలు

ఆస్పరి, న్యూస్‌టుడే: రెండు ద్విచక్రవాహనాలు ఢీ కొనడంతో ముగ్గురికి తీవ్రగాయాలు అయినట్లు ఆస్పరి సీఐ గంగాధర్ తెలిపారు. సీఐ తెలిపిన వివరాల మేరకు.. ఎమ్మిగనూరు మండలంలోని కడివెళ్ల గ్రామానికి చెందిన చిన్నసోమప్ప కర్ణాటకలోని హొసపేట నుంచి కర్నూలుకు ద్విచక్రవాహనంపై వెళ్తున్నారు. ఆస్పరి మండలం బిల్లేకల్లు గ్రామానికి చెందిన విద్యార్థి లింగేశ్ పాఠశాలకు వెళ్లడానికి చిన్నసోమప్పను లిఫ్ట్ అడిగి వాహనంపై వెళ్లాడు. దేవనకొండ నుంచి నరసింహులు ద్విచక్రవాహనంపై బిల్లేకల్లులో బంధువుల వివాహానికి బయల్దేరారు. రెండు వాహనాలు ముత్తుకూరు బస్టాండు సమీపంలో ఢీకొన్నాయి. దీంతో ముగ్గురూ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే వారిని ఆదోనికి తరలించగా అక్కడి నుంచి మెరుగైన చికిత్స కోసం కర్నూలుకు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ గంగాధర్ తెలిపారు.

దేవనకొండ, న్యూస్‌టుడే: కర్నూలు- బళ్లారి రహదారిలోని కప్పట్రాళ్ల సమీపంలో ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు ఢీ కొన్న ఘటనలో ముగ్గురు చిన్నారులకు, ఒక వృద్ధుడికి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే కర్నూలు, కోడుమూరు ఆస్పత్రులకు తరలించారు. రోడ్డుపై వాహనాలు నిలిచి ఉండటంతో భారీగా ట్రాఫిక్ ఏర్పడింది. వెంటనే పోలీసులు చేరుకొని పరిస్థితిని చక్కదిద్దారు.

కుటుంబానికి సమయం కేటాయించాలి

లోకేశ్ నుంచి కానుక అందుకుంటున్న కేఈ శ్యాంబాబు

ఉండవల్లిలోని మంత్రి నారా లోకేశ్ నివాసంలో గురువారం రాత్రి ప్రజాప్రతినిధులకు విందు ఇచ్చారు. పత్తికొండ, ఆదోని ఎమ్మెల్యేలు కేఈ శ్యాంబాబు, డాక్టర్ పి.వి. పార్థసారథి లోకేశ్ చేతుల మీదుగా కానుకలు అందుకున్నారు. ఆయనతో సరదా కబుర్లతో కాలక్షేపం చేశారు. సెల్ఫీలు తీసుకున్నారు. కుటుంబ యోగక్షేమాలపై ఆయన ఆరా తీశారు. పిల్లల భవిష్యత్తుపై దృష్టిసారించాలని, వారి అభిరుచి మేరకే చదివించాలని ఆయన సూచించారు. ఎక్కడున్నా.. మన వారి యోగక్షేమాలు కూడా ముఖ్యమనే సంగతి మరవొద్దన్నారు. - ఈనాడు, కర్నూలు

ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి, తదితరులు

మైనారిటీ బాలికలకు గురుకులం

☛ ప్రవేశాలు ప్రారంభం

ఆదోని విద్య, న్యూస్‌టుడే: బాలికల చదువుపై కూటమి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. కొత్తగా నిర్మించిన మైనారిటీ బాలికల గురుకుల పాఠశాల (ఆంగ్లం మాధ్యమం) ప్రారంభించేందుకు ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. 2026-27 విద్యా సంవత్సరం నుంచి ఈ గురుకుల పాఠశాలలో 5, 6, 7 తరగతి ప్రారంభించేందుకు ప్రవేశ ప్రకటన జారీ చేసింది. ఈ పాఠశాల ప్రారంభమైతే.. వందలాది మంది బాలికలకు చదువులు చేరువ కానున్నాయి.

ఆన్‌లైన్‌లో దరఖాస్తుల ఆహ్వానం

రానున్న విద్యా సంవత్సరం (2026-27) నుంచి కొత్తగా ప్రారంభం కానున్న మైనారిటీ గురుకుల బాలికల పాఠశాలలో 5, 6, 7 తరగతిలో చేరే విద్యార్థినుల నుంచి విద్యాధికారులు దరఖాస్తులు ఆహ్వానించారు. మార్చి 31వ తేదీ వరకు దరఖాస్తు ఆన్‌లైన్ విధానం ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏప్రిల్ 24న ప్రవేశ పరీక్ష ఉంటుంది.

మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలోని పాఠశాల తరగతుల భవనం

బాలికలు సద్వినియోగం చేసుకోవాలి

- పుష్పరాజ్, కన్వీనరు, ఏపీ గురుకుల పాఠశాలు, కర్నూలు జిల్లా

ఆదోని మండలం అరేకలు గ్రామంలో కొత్తగా నిర్మించిన మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలను 2026-27 సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇందుకోసం ఈ నెల 18 నుంచి బాలికల నుంచి దరఖాస్తులు ఆహ్వానించాం. ఆసక్తిగల విద్యార్థినులు ఆన్‌లైన్ విధానంలో దరఖాస్తు చేసుకొని, వారికి ప్రవేశపరీక్ష నిర్వహణతో సీట్లు కేటాయిస్తాం. 75 శాతం మైనారిటీ, 25 శాతం ఎస్సీ, ఎస్టీ బాలికలకు సీట్లు కేటాయిస్తారు.

సకల సౌకర్యాలతో..

ఆదోని డివిజన్ పరిధిలో ముస్లిం మైనారిటీలు అధికంగా ఉన్నారు. మైనారిటీ బాలికలకు వసతితో కూడిన చదువులు అందించాలన్న లక్ష్యంతో ఆదోని మండలం అరేకలు గ్రామ సమీపంలో కేంద్ర ప్రభుత్వం 60 శాతం, రాష్ట్ర ప్రభుత్వం 40 శాతం నిధులతో మొత్తం రూ.18 కోట్లు వెచ్చించి వసతి గృహ భవనం నిర్మించారు. ఇందులో 5 నుంచి పదో తరగతి వరకు చదివే విద్యార్థినుల కోసం పాఠశాల భవనం, డార్మిటరీ హాలు, వంట గదులు, డైనింగ్ హాలు, ప్రిన్సిపల్, సిబ్బంది నివాస సముదాయం, మరుగుదొడ్లు వంటి వసతులతో నిర్మించారు.

● బాలికల ఉజ్వల భవిష్యత్తు కోసం అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో విద్యా బోధన, పర్యవేక్షణ, విద్యార్థినుల మానసిక ఉల్లాసానికి క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, చక్కని విద్యా ప్రణాళిక, సహ పాఠ్యాంశాలు, ఆరోగ్యం, వినోదం, ఆకట్టుకునే పరిసరాలు, ఆహ్లాదకరమైన వాతావరణం, వెనుకబడిన విద్యార్థినులపై ప్రత్యేక కౌన్సిలింగ్, వ్యక్తిగత శ్రద్ధ వహిస్తారు.

మౌలిక వసతుల కల్పనే లక్ష్యం

మద్దికెర, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న నీతి ఆయోగ్ కార్యక్రమంలో భాగంగా మద్దికెర మండలంలో సంపూర్ణతా అభియాన్ 2.0 కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాల్లో వారికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే ధ్యేయంగా నిధులు మంజూరు చేశామని నీతి ఆయోగ్ యంగ్ ప్రొఫెషనల్ ఇషితా చంద్ర అన్నారు. ఎంపీడీవో కొండయ్య, ఆయా శాఖల అధికారులతో కలిసి గురువారం ఆమె పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆసుపత్రులను పరిశీలించారు. ఇక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు సంబంధించి కేంద్రానికి నివేదిస్తామన్నారు.

పశువైద్యశాలను పరిశీలిస్తున్న నీతి ఆయోగ్ అధికారిణి

(c) eenadu

ఎమ్మిగనూరు

• ఎమ్మిగనూరు • మంత్రాలయం • కోడుమూరు

మంత్రి లోకేశ్‌తో ఆత్మీయ సమావేశం

కర్నూలు లోక్‌సభ నియోజకవర్గ ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేల కుటుంబసభ్యులతో మంత్రి నారా లోకేశ్ గురువారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బి.జయనాగేశ్వర రెడ్డి తన కుటుంబ సమేతంగా అక్కడకు వెళ్లారు. అందరూ సరదాగా గడిపారు. – ఈనాడు, కర్నూలు

రేపు పింఛన్ల పంపిణీ

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చి నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఈ నెల 28న తేదీనే పంపిణీ చేయనున్నట్లు ఎంపీడీవో రాముడు తెలిపారు. 1వ తేదీ ఆదివారం కావటంతో శనివారమే పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. సిబ్బంది ఉదయాన్నే పంపిణీ ప్రారంభించాలని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
ఎమ్మిగనూరు 8008573824
కోడుమూరు 9885988357
కౌతాళం 8008574913

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ?: సాయిగణేష్ కాలనీలో విద్యుత్తు స్తంభాలు ఉన్నా వీధి దీపాలు లేక చీకట్లో ఉంటున్నాం. - **ప్రసాద్, కాలనీవాసి**

✔: కొత్త వీధి దీపాలు అమర్చుతాం. - **నీరజ, డీఈ**

?: సోమేశ్వర టాకీస్ వెనుక భాగంలో రోడ్డు అంతా కంకర తేలి అధ్వానంగా మారింది. - **వీరేష్, స్థానికుడు**

✔: కొత్త రహదారి కోసం ప్రతిపాదనలు పెట్టాం. - **గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

?: వీవర్స్‌కాలనీలో మురుగు కాల్వలను శుభ్రం చేయడం లేదు. - **లక్ష్మన్న, కాలనీవాసి** ✔: సిబ్బందిని పంపించి శుభ్రం చేయిస్తాం. -**శ్రీనివాసులు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

?: తారక రామ పార్కులో పిల్లల ఆట పరికరాలు విరిగిపోయాయి. మరమ్మతులు చేపట్టండి. - **చంద్రశేఖర్, స్థానికుడు** ✔: పార్కులో ఆట పరికరాలకు మరమ్మతులు చేయిస్తాం. - **గంగిరెడ్డి, పురపాలక కమిషనర్**

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: ?: మండల కేంద్రంలోని ఐదో వార్డులో రాత్రి పూట వీధి దీపాలు వెలగడం లేదు. చీకట్లో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **స్థానికులు** ✔: పరిశీలించి వీధి దీపాల ఏర్పాటుకు చర్యలు చేపడతాం. - **ప్రభావతిదేవి, ఎంపీడీవో**

నీటి ఎద్దడి తలెత్తనీయొద్దు

గుడేకల్లు చెరువులో నీటి నిల్వలపై ఆరా తీస్తున్న కమిషనర్

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: వేసవిలో పట్టణ ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా గుడేకల్లు చెరువులో నీటి మట్టం పెంచుకోవాలని పురపాలక కమిషనర్ గంగిరెడ్డి సూచించారు. గుడేకల్లు చెరువులో నీటి మట్టాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పులికనుమ ప్రాజెక్టు నుంచి వచ్చే నీటిని చెరువులో నిల్వ చేసే విధంగా ప్రణాళికలు రచించాలని ఆదేశించారు. చెరువులో కనీసం ఏడు అడుగుల నీటి మట్టం ఉండే విధంగా చూడాలన్నారు. ఎస్ఎస్ ట్యాంకు నింపాలని ఆదేశించారు. ఎక్కడైనా అక్రమంగా తరలిస్తే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఆయన వెంట డీఈ నీరజ, ఏఈ కరుణాకర్, సిబ్బంది ఉన్నారు.

స్నేహితుడి కుటుంబానికి చేయూత

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: మండలంలోని నాగులాపురానికి చెందిన కేశవప్ప నిరుపేద కూలీ. బతుకుదెరువు కోసం వలస వెళ్లిన ప్రాంతంలో అనారోగ్యానికి గురై మృతి చెందడంతో స్నేహితులు స్పందించారు. రూ.36 వేలు నగదు జమ చేసి మృతుడి భార్యకు అందజేశారు. ఆర్థిక భారంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబాన్ని ఆదుకుని పూర్వ విద్యార్థులు మానవత్వాన్ని చాటుకున్నారు.

వసతుల కల్పనే పదిమేలు

✦ పరీక్షా కేంద్రాల్లో సమస్యలు ✦ సరిపడా గదులు లేక ఇక్కట్లు

పరిశీలన

విద్యార్థి జీవితానికి తొలిమెట్టు పదో తరగతి. మార్చి 16వ తేదీన ప్రారంభమైన పదో తరగతి పరీక్షలకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో గురువారం పలు కేంద్రాలను 'న్యూస్‌టుడే' పరిశీలించగా పలు సమస్యలు దర్శనమిచ్చాయి. ఎమ్మిగనూరు మండలంలో అత్యధికంగా కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పరీక్షలు రాసే విద్యార్థుల సంఖ్య అధికమైంది. ఈసారి అత్యధికంగా కేంద్రాలను ఏర్పాటు చేయనున్నారు. ప్రస్తుతం 16 కేంద్రాలు ఏర్పాటు చేశారు. 2223 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. - న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

రేకుల షెడ్లే గతి

అసంపూర్తిగా ఉన్న ఎస్ఎన్ఎస్ పాఠశాల తరగతి గదులు

ఈ చిత్రంలో కనిపిస్తున్నది ఎమ్మిగనూరులో ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్మిస్తున్న తరగతి గదులు. వీటి కోసం దాదాపు రూ.70 లక్షలతో ఆరు గదులు నిర్మిస్తున్నారు. ఈ కేంద్రంలో ఏటా దాదాపు 250కి పైగానే విద్యార్థులు ఏటా పది పరీక్షలు రాస్తారు. ప్రస్తుతం తరగతి గదుల కొరత ఉంది. వారికి రేకుల షెడ్డులో పరీక్షలు నిర్వహించనున్నారు. ఇక్కడ మరుగుదొడ్లు, తాగునీటి వసతికి ఇబ్బందులు ఉన్నాయి.

☛ మాచాని సోమప్ప బాలికల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఎ, బి కేంద్రాలు నిర్వహిస్తారు. 250 మంది అభ్యర్థులు పది పరీక్షలు రాయనున్నారు. వారికి సరిపడా బెంచీలు లేవు. పంకాలు, దీపాలు సక్రమంగా లేవు. తాగునీటి కోసం ప్రత్యేకంగా బిందెలను ఏర్పాటు చేయాల్సి ఉంది. 'నాడు నేడు' పనులు అసంపూర్తిగా ఉండటంతో గదుల కొరత వేధిస్తోంది.

వేధిస్తున్న బెంచీల కొరత

కోడుమూరు గ్రామీణం: కోడుమూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో బెంచీల కొరత వేధిస్తోంది. గతంలో బయట నుంచి తెచ్చుకునే వారు. ఈ పాఠశాలలో మొత్తం 240 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. కేవలం 175 బెంచీలు మాత్రమే ఉన్నాయి. మరో పక్క నాబార్డు పనులు పూర్తి కాలేదు. దాంతో గదులు రంగులకు వేయక అపరిశుభ్రంగా కనిపిస్తున్నాయి.

దృష్టి సారించాలి

గూడూరు, న్యూస్‌టుడే: గూడూరు మండలంలో ఐదు కేంద్రాలు, సి.బెళగల్ మండలంలో నాలుగు కేంద్రాల్లో పరీక్షలు నిర్వహించనున్నారు. పలు కేంద్రాల్లో సరిపడా బల్లలు, తాగునీరు, సీసీ కెమెరాలు లేవు. పరీక్ష సమయానికి అన్ని సౌకర్యాలు కల్పిస్తామని అధికారులు చెబుతున్నారు. తాగునీటి కోసం ప్రతి గదిలో క్యాన్లు ఏర్పాటు చేసి, వైద్యం కోసం ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచుతామని తెలిపారు.

ఉరుకుందలో తలనీలాల టెండర్ వాయిదా

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఉరుకుంద నరసింహ ఈరన్న స్వామి దేవస్థానంలో గురువారం తలనీలాల సేకరణకు సంబంధించిన టెండరు ప్రక్రియ ప్రారంభమైంది. టెండరు వేసేందుకు వచ్చిన పలువురి మధ్య చిన్నపాటి గొడవ జరగడంతో వెంటనే కౌతాళం సీఐ సద్దుమణిచారు. శాంతిభద్రతల దృష్ట్యా టెండరును తాత్కాలికంగా వాయిదా వేశారు. మళ్లీ వారం రోజుల వ్యవధిలో టెండరు ప్రక్రియను నిర్వహిస్తామని ఆలయ డిప్యూటీ కమిషనరు వాణి తెలిపారు.

రూ.లక్షలు వెచ్చించి.. నిరుపయోగంగా వదిలేసి

మేజరు పంచాయతీ గోనెగండ్లలో ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించేందుకు అప్పట్లో రూ.లక్షలు వెచ్చించి నీటిశుద్ధి కేంద్రం ఏర్పాటు చేశారు. పంచాయతీ పరిధిలో బిందె రూ.2 చొప్పున విక్రయించారు. నిర్వహణ లోపంతో అది ఐదేళ్లుగా నిరుపయోగంగా మారి మూతబడింది. దీంతో గ్రామంలో ప్రైవేటు నీటిశుద్ధి కేంద్రాలపై ఆధారపడుతున్నారు. ఇప్పటికైనా కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకురావాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, గోనెగండ్ల

పంట కాల్వలకు మరమ్మతులేవీ?

తుంగభద్ర దిగువ ఉప కాలువలు మరమ్మతులకు నోచుకోవడం లేదు. మండలంలో కాలువ అడుగు భాగంలో వేసిన సీసీ లైనింగ్ పూర్తిగా దెబ్బతింది. కాలువ పరిధిలో దాదాపు 5 వేల ఎకరాల ఆయకట్టు ఉంది. 12 కిలోమీటర్ల పొడవునా ఉన్న కాలువకు కనీసం ఐదేళ్లలో పైసా ఖర్చు పెట్టలేదు. దీంతో సాగునీరు రాక రైతులు ఇబ్బంది పడుతున్నారు. వేసవిలోనైనా కాల్వలకు మరమ్మతులు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఎమ్మిగనూరు

అక్కరకు రాని సర్వే రాళ్లు

నియోజకవర్గంలోని కనకవీడుపేట వద్ద కొత్తగా నిర్మిస్తున్న గ్రామ సచివాలయం వద్ద సర్వే రాళ్లు వృథాగా ఉన్నాయి. వైకాపా హయాంలో రీ సర్వే చేసిన భూముల్లో పాతేందుకు కోట్ల రూపాయలతో సర్వేరాళ్లు కొన్నారు. పొలం సరిహద్దుల్లో పాతేందుకు తీసుకురాగా.. వాటిని గ్రామాల్లో ఎక్కడబడితే అక్కడ పడేయడంతో ప్రజాధనం బూడిదలో పోసిన పన్నీరుగా మారింది. –న్యూస్‌టుడే, కనకవీడుపేట(ఎమ్మిగనూరు గ్రామీణం)

దృష్టి సారిస్తే.. సంపద సృష్టి

నందవరం మండల పరిధిలోని మాచాపురం గ్రామంలో చెత్త సంపద కేంద్రం నిరుపయోగంగా మారింది. గతంలో 2016లో నాటి తెదేపా ప్రభుత్వం ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. వైకాపా హయాంలో పట్టించుకోకపోవంతో శిథిలావస్థకు చేరింది. సంబంధిత అధికారులు స్పందించి చెత్త సంపద కేంద్రాన్ని వినియోగంలోకి తేవాలని ప్రజలు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నందవరం

అధికారికి తెలిసొచ్చింది..

గూడూరు నగర పంచాయతీ పరిధిలోని స్థానిక తహసీల్దారు కార్యాలయానికి వెళ్లే రహదారిలో వాల్వు గుంత ప్రమాదకరంగా మారింది. కొన్నేళ్ల క్రితం ఈ ప్రాంతంలో వాల్వు ఏర్పాటు చేశారు. దాని పైభాగంలో ఎలాంటి మూత ఏర్పాటు చేయలేదు. దీంతో నిత్యం వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇందులో భాగంగానే గురువారం ఈ దారిగుండా తహసీల్దారు కార్యాలయానికి వెళ్తుండగా ఆర్వో కారు గుంతలో ఇరుక్కుపోయింది. గుర్తించిన స్థానికులు వెంటనే బయటకు తీశారు. ఇప్పటికైనా సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కోడుమూరు

కొనసాగుతున్న అంగన్‌వాడీల సమ్మె

కోడుమూరు గ్రామీణం: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో భాగంగా తమ సమస్యలు పరిష్కరించాలని అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్ల సంఘం అధ్యక్షురాలు గోవర్ధనమ్మ డిమాండు చేశారు. తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. అంగన్‌వాడీ సిబ్బందికి కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని కోరారు. అలాగే వేసవి సెలవులను 30 రోజుల కేటాయించాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ గోవిందు, రాముడు, రవికుమార్, హైమావతి, నాగలక్ష్మి, రామలింగమ్మ, మల్లేశ్వరి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: కోడుమూరు ఐసీడీఎస్ కార్యాలయం ఆవరణలో అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన దీక్షలు 4వ రోజుకు చేరాయి. వారికి గురువారం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు పీఎస్ రాధాకృష్ణ సంఘీభావం తెలిపారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు మోహన్, గపూర్ మియా, రాజేశ్వరి, గీత తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సుబ్బారూడ స్వామి రథోత్సవం

రథాన్ని లాగుతున్న భక్తులు

కోసిగి, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని రంగప్ప గట్టు సమీపంలో వెలసిన సద్గురు సుబ్బారూడ స్వామి రథోత్సవం గురువారం ఆలయ కమిటీ కార్యదర్శులు మఠం చంద్రయ్య, బొంబాయి దయ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం నుంచే స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల ప్రజలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం 6 గంటలకు ఉత్సవమూర్తిని రథంపై ఉంచి రథోత్సవం ఘనంగా చేపట్టారు.

రాఘవేంద్ర స్వామికి ప్రత్యేక పూజలు

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మంత్రాలయం రాఘవేంద్రస్వామిని దర్శించుకునేందుకు గురువారం భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని ప్రత్యేకంగా అలంకరించి పూజలు నిర్వహించారు. భక్తులకు ఫల మంత్ర అక్షింతలు అందజేశారు.

అలంకరణలో రాఘవేంద్ర స్వామి

తాగునీటి కోసం మహిళల నిరసన

నందవరం, న్యూస్‌టుడే: తాగునీటి సమస్యలు పరిష్కరించాలంటూ మహిళలు నిరసన బాట పట్టారు. గురువారం నందవరం మండల పరిధిలోని ఇబ్రహీంపురంలో దేవేంద్రరెడ్డి కాలనీకి చెందిన మహిళలు ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. మహిళలు మాట్లాడుతూ.. గత కొన్ని నెలలుగా తమ కాలనీకి నీటి సరఫరా సక్రమంగా జరగడం లేదన్నారు. ఎన్నిమార్లు అధికారులకు విన్నవించినా ఫలితం లేదని వాపోయారు. తాగునీరు రాక నిత్యం రెండు కిలోమీటర్ల దూరం నుంచి తెచ్చుకుంటున్నట్లు తెలిపారు. జిల్లా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు.

ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న మహిళలు

పరీక్షా కేంద్రం తనిఖీ

కళాశాల ప్రిన్సిపల్ సౌజన్యలతతో మాట్లాడుతున్న డీఎస్పీ భార్గవి

ఎమ్మిగనూరు గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బనవాసి గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని బుధవారం డీఎస్పీ భార్గవి తనిఖీ చేశారు. కళాశాల వద్ద పోలీసు బందోబస్తుపై సిబ్బందికి సూచనలు చేశారు. ఎలాంటి కాపీయింగ్‌కు తావులేకుండా పక్కాగా పరీక్షలు నిర్వహించాలని స్పష్టం చేశారు. ప్రిన్సిపల్ సౌజన్యలత, అధ్యాపకులు ఉన్నారు.

మట్టి పరీక్షలు చేయించుకోవాలి

కోడుమూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పంట కాలం పూర్తయిన తర్వాత రైతులు మట్టి పరీక్షలు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి రవిప్రకాశ్ సూచించారు. వేసవి కాలం వచ్చినందున పంట పొలాల్లో వ్యర్థాలను తొలగించుకోవాలన్నారు. అలాగే లోతు దుక్కులు చేసుకోవాలన్నారు. శనగకు ప్రభుత్వం మద్దతు ధర కల్పించిందని.. రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించాలి

ఉపాధ్యాయులకు సూచనలు ఇస్తున్న ఎంఈవో మధుసూదన్‌రాజు

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: పదో తరగతి విద్యార్థులను గ్రేడ్‌లుగా విభజించి వెనుకబడిన పిల్లలకు ప్రత్యేక ప్రణాళిక ద్వారా బోధించాలని ఎంఈఓ-2 మధుసూదన్‌రాజు సూచించారు. రాబోయే పరీక్షల్లో వందశాతం ఉత్తీర్ణత సాధించే విధంగా కృషి చేయాలన్నారు. మండల పరిధిలోని కోటేకల్లు జడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులు, ఉపాధ్యాయులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గణితం, ఇంగ్లీషు ఇతర సబ్జెక్టులపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రత్యేక తరగతులతో పాటు పిల్లల ఇళ్ల వద్దకు వెళ్లి వారి చదువులపై ఆరా తీయాలని సూచించారు.

అభివృద్ధి పనులకు శ్రీకారం

పెద్దకడబూరు, న్యూస్‌టుడే: కూటమి రాకతో అంతర్గత రహదారులకు మహర్దశ పట్టిందని తెదేపా నాయకులు నరసింహులు, చంద్ర, పూజారి ఈరన్న పేర్కొన్నారు. చిన్నతుంబళంలో నాయకులు గురువారం నాలుగు అంతర్గత రహదారులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధి హామీ పథకం కింద గ్రామానికి నాలుగు అంతర్గత రహదారులు మంజూరైనట్లు తెలిపారు. రూ.25 లక్షలతో సీసీ రహదారులు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో తెదేపా నాయకులు హనుమంతు, వీరభద్ర, నాగప్ప, నాగరాజు, షుకుర్ తదితరులు పాల్గొన్నారు.

పనులకు శంకుస్థాపన చేస్తున్న తెదేపా నాయకులు

ఆక్రమిత స్థలం పరిశీలన

మంత్రాలయం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని చిలకలడోణ గ్రామం ఎస్సీ కాలనీలో స్థలం ఆక్రమణకు గురైందని ఇటీవల జిల్లా కలెక్టరును కలిసి స్థానికులు ఫిర్యాదు చేశారు. కలెక్టర్ ఆదేశాలతో ఆక్రమిత స్థలాన్ని గురువారం మంత్రాలయం తహసీల్దారు రమాదేవి పరిశీలించారు. ఈ క్రమంలో ఆ కాలనీవాసులు తహసీల్దారును అడ్డుకున్నారు. తహసీల్దారు మాట్లాడుతూ.. ప్రభుత్వ భూమిని సర్వే చేయించి అందరికీ న్యాయం జరిగేలా చూస్తామన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

వీవోఏ కుటుంబానికి ఆర్థిక సాయం

సి.బెళగల్ గ్రామీణం, న్యూస్‌టుడే: ప్రమాదంలో మరణించిన వీవోఏ అరుణమ్మ కుటుంబానికి ఏపీ వెలుగు యానిమేటర్స్ ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్థిక సాయం అందజేశారు. పోలకల్ గ్రామంలో వీవోఏగా పనిచేస్తున్న అరుణమ్మ ఇటీవల మరణించారు. దీంతో ఆమె భర్త వెంకటేశ్వర్ రెడ్డికి రూ.50 వేల చెక్కును బుధవారం సీఐటీయూ నాయకుల చేతుల మీదుగా అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రాధాకృష్ణ, కమిటీ సభ్యులు జె.మోహన్, వీవోఏ సంఘం జిల్లా అధ్యక్షుడు రంగన్న పాల్గొన్నారు.

అరుణమ్మ కుటుంబానికి చెక్కు అందజేస్తున్న సీఐటీయూ నాయకులు

విజేతలకు బహుమతుల పంపిణీ

కోసిగి: మండలంలోని జంపాపురంలో బసవేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా గురువారం గ్రామానికి చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయుల బృందం ఆధ్వర్యంలో 6 కిలోమీటర్ల పరుగు పందెం పోటీలు నిర్వహించారు. సీనియర్ విభాగంలో వీరేష్ ప్రథమ స్థానం, జి.బసవరాజు ద్వితీయ, ఎం.బసవరాజు తృతీయ స్థానంలో నిలిచారు. జూనియర్ విభాగంలో ఆకాష్ ప్రథమ స్థానం, విష్ణు వర్ధన్‌రెడ్డి ద్వితీయ, శ్రీనివాస్ తృతీయ స్థానంలో నిలిచారు. వారికి వరుసగా రూ.5,016, రూ.3,016, రూ.2016 చొప్పున నగదు బహుమతులు అందజేశారు.

బహుమతులు పంపిణీ చేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయుల బృందం

కాలనీలు.. సమస్యలకు నిలయాలు

◆ పట్టణ శివారు ప్రాంతాల అభివృద్ధి

ఎమ్మిగనూరు: పట్టణంలో శివారు ప్రాంతాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. తాగునీరు, వీధి దీపాలు, మురుగు కాల్వలు, రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఇళ్ల ముందే మురుగునీటి కుంటలు దర్శనమిస్తున్నాయి. కాలనీకి వెళ్లే దారిలో వీధిదీపాలు లేక చీకట్లో రాకపోకలు సాగించాల్సిన దుస్థితి. ఏటా ముక్కు పిండి పన్నులు వసూలు చేస్తున్నా.. అభివృద్ధి గురించి మాత్రం పట్టించుకోవడం లేదు.

రూ.కోట్లలో పన్నులు వసూలు

పురపాలక సంఘంలో జనాభా 1.35 లక్షలకు చేరుకుంది. ఇళ్లు 26 వేలు ఉండగా ఏటా రూ.8.50 కోట్లు ఇంటి పన్నులు వసూలు చేస్తున్నారు. ఇందులో శివారు ప్రాంతాల అభివృద్ధి కోసం కనీసం 30 శాతం నిధులు కేటాయింపులు చేపట్టాలి. అభివృద్ధి పనుల్లో భాగంగా వీధి దీపాలు, గ్రంథాలయం సెస్సు, ఇతర పన్నుల వసూలు ప్రక్రియ చేపడతున్నారు. పన్నులపై పెట్టిన దృష్టి సమస్యలు, అభివృద్ధిపై పెట్టడం లేదని ప్రజలు పెదవి విరుస్తున్నారు.

మైనారిటీ కాలనీకి వెళ్లే ప్రధాన రహదారి దుస్థితి

ప్రధాన సమస్యలివీ..

☛ పట్టణంలోని మైనారిటీ కాలనీలో దాదాపు 400 పైగానే ఇళ్లు నిర్మించుకున్నారు. ఇక్కడ దాదాపు 3 వేల మందికిపైగానే జనాభా నివసిస్తున్నారు. ప్రధాన రోడ్డు మాత్రమే సీసీ రోడ్డు వేశారు. మిగిలిన పది వీధుల్లో మట్టి రోడ్డే దిక్కు. కాలనీలో తాగునీటి కోసం పైపులైన్ అమర్చలేదు. కొన్ని చోట్ల మురుగు కాల్వలు లేవు.

☛ శ్రీరామనగర్ కాలనీ పరిధిలో ఒకే సీసీ రోడ్డు వేసి కాల్వల నిర్మాణం అసంపూర్తిగా చేపట్టారు. పక్కనే వంక ఉండడంతో నిత్యం మురుగు, దుర్గంధంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు.

☛ అబ్బాస్ నగర్‌లో ప్రథమ, ద్వితీయ లైన్ల పరిధిలోనూ కాల్వలు లేవు. ఇళ్ల మధ్యనే గుంతలు తవ్వుకున్నారు. కుళాయి నీరు మట్టిగా వస్తోందని స్థానికులు వాపోతున్నారు.

☛ శక్తినగర్ కాలనీలో వంక, పెద్ద వంతన వద్ద కంకరాళ్లు ప్రమాదకరంగా ఉన్నాయి. వీటిని తరలించేందుకు ఏర్పాట్లు చేపట్టలేదు.

ప్రతిపాదనలు పెట్టాం
–గంగిరెడ్డి, పురపాలక కమిషనర్

రహదారులు, కాలువలు, ఇతర పనుల కోసం ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తాం. కాలువల కోసం సర్వేలు పూర్తి చేసి ప్రతి శివారు ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తాం. వీటికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధంగా ఉన్నాయి.

ముందస్తు ప్రణాళిక అవసరం

గోనెగండ్ల: వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తుగా తగు చర్యలు తీసుకోవాలని డీఎల్పీవో తిమ్మక్క తెలిపారు. గోనెగండ్ల గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేశారు. పన్నులకు సంబంధించిన దస్త్రాలను పరిశీలించారు. గ్రామంలో తాగునీటి సమస్యపై పంచాయతీ కార్యదర్శి సతీష్‌తో చర్చించారు. అనంతరం సమావేశంలో మాట్లాడుతూ.. ప్రతి పంచాయతీలో వందశాతం పన్నులు వసూలు చేయాలన్నారు.

ఉత్సాహంగా గిరక బండ్ల పోటీలు

మాచాపురం(నందవరం), న్యూస్‌టుడే: కోటేశ్వరి మాత దేవరను పురస్కరించుకొని మండల పరిధిలోని మాచాపురంలో గురువారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి గిరక బండ్ల పోటీలు ఉత్సాహంగా కొనసాగాయి. ఈ పోటీల్లో 21 జతల ఎద్దులు పాల్గొన్నాయి. పోటీలను తెదేపా మండల కన్వీనర్ కాశీం వలి ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, జడ్పీ మాజీ వైస్ ఛైర్మన్ పుష్పవతి, పూలచింత బండేగురు స్వామి హాజరయ్యారు. ఇందులో ఎమ్మిగనూరు మండలం గుడికల్ గ్రామానికి చెందిన ఆకుల మంగమ్మ వృషభాలు మొదటి స్థానాన్ని కైవసం చేసుకొని రూ.30,000 దక్కించుకొన్నాయి. తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా ఇందువాసి గ్రామానికి చెందిన తోక భీమేష్ వృషభాలు రెండో స్థానంలో నిలిచి రూ.25 వేలు గెలుచుకున్నాయి. పత్తికొండ మండలం దేవనబండకు చెందిన హరినాథ్‌రెడ్డి ఎడ్లు మూడో స్థానంలో రూ.20 వేలు గెలుచుకున్నాయి. విజేతలకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఎస్సై తిమ్మారెడ్డి, నాయకులు పీర్‌సాబ్, బడేసాబ్‌వలి, రామకృష్ణారెడ్డి, వీరేశ్, పరశురాముడు, రెహమాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న తెదేపా జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్

పోరాట యోధులను స్ఫూర్తిగా తీసుకోవాలి

ఎమ్మిగనూరు, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటాలు చేసిన కామ్రేడ్ నల్లకన్నును ఆదర్శంగా తీసుకోవాలని సీపీఐ పట్టణ కార్యదర్శి రంగన్న పిలుపునిచ్చారు. కామ్రేడ్ నల్లకన్ను సంతాప సభను గురువారం సోమప్ప కూడలిలో నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా నల్లకన్ను ఉద్యమాలు చేశారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసి ప్రజా సమస్యలపై పోరాటాలు చేశారని కొనియాడారు. ఉద్యోగుల కోసం పోరాటాలు చేశారన్నారు. ఆయన్ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు పంపన్న గౌడ్, భాస్కర్‌యాదవ్, రాజీవ్, మద్దిలేటి, తిమ్మగురుడు, రాజీవ, మాలిక్, మల్లికార్జునగౌడ్ పాల్గొన్నారు.

(c) eenadu

కర్నూలు

•కర్నూలు •పాణ్యం

పాల కేంద్రాల్లో అధికారుల తనిఖీలు

వివరాలు వెల్లడిస్తున్న ఆహార కల్తీ నిరోధకశాఖ అధికారి రాజగోపాల్

కర్నూలు వైద్యాలయం, న్యూస్‌టుడే : నగర పరిధిలోని పలు పాల విక్రయ కేంద్రాల్లో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్ ఆధ్వర్యంలో గురువారం అధికారులు తనిఖీలు నిర్వహించారు. పాతబస్టాండ్ దగ్గరున్న లక్ష్మీవెంకటేశ్వర మిల్క్, సెంటర్‌తో పాటు నగర శివారులోని ఎలీరెడ్డి, భూపాల్‌నగర్‌లోని జీవీరెడ్డి మిల్క్స్, నందనపల్లెలోని పాల కేంద్రాలు, ఎ.క్యాంపులోని విజయ డెయిరీ ప్రధాన కేంద్రంలో పాల నమూనాలను సేకరించి పరీక్షల కోసం హైదరాబాద్‌కు పంపించామన్నారు. పది రోజుల్లో ల్యాబ్ రిపోర్టులు వస్తాయన్నారు.

నేడు సి.క్యాంపు రైతుబజార్‌కు సెలవు

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగరంలోని సి.క్యాంపు రైతుబజార్‌లో శుక్రవారం పారిశుద్ధ్య పనులు చేపట్టనున్నట్లు ఎస్టేట్ ఆఫీసర్ కళ్యాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనేపథ్యంలో సాధారణ సెలవు ప్రకటించినట్లు వెల్లడించారు. శనివారం కూరగాయల క్రయ విక్రయాలు యథావిధిగా జరుగుతాయన్నారు. వినియోగదారులు, రైతులు ఈ విషయాన్ని గమనించాలని ఆమె కోరారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
కర్నూలు: 80085 52632, కర్నూలు గ్రామీణం: 85010 05408, ఓర్వకల్లు: 63004 66875

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే: ?: బుధవారపేట వీధుల్లో మురుగు కాలువలను సరిగా శుభ్రం చేయడం లేదు. - వివేక్ ?: ధనలక్ష్మీనగర్, సరస్వతీనగర్‌లలో దోమల బెడద ఎక్కువైంది. ఫాగింగ్ చేయాలి. - స్థానికులు ✓: కాలువలు శుభ్రం చేయిస్తాం. ఫాగింగ్ చేస్తాం. - నగరపాలక అధికారులు

సహకార వ్యవస్థ బలోపేతానికి కృషి

ఉద్యోగ నియామక పత్రాలను అందజేస్తున్న ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : సహకార వ్యవస్థ బలోపేతానికి పాలకవర్గాలు, అధికారులు, రైతులు సమిష్టిగా కృషి చేయాలని ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఛైర్మన్ డి.విష్ణువర్ధన్‌రెడ్డి పిలుపునిచ్చారు. నగర శివారులోని జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల సమీపంలోని ఓ హోటల్‌లో గురువారం ఉమ్మడి కర్నూలు జిల్లా సహకార కేంద్ర బ్యాంకు మహాజన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ మాట్లాడుతూ.. మహాజన సభ ఆమోదంతో వార్షిక బడ్జెట్, ఆర్థిక పరిస్థితులను ఉంచుకుని రాజీ పరిష్కార పథకం, వడ్డీ ఉపశమన ప్రోత్సాహక పథకం, సహకార రాజీ పరిష్కార పథకాలు అమలు చేస్తున్నట్లు ప్రకటించారు. పీరుసాహెబ్‌పేట, వెలుగోడు, పత్తికొండ, కృష్ణగిరి సహకార సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులు మృతి చెందగా.. వారి వారసులకు కారుణ్య నియామకం కింద ఉద్యోగ నియామక పత్రాలను ఛైర్మన్ అందజేశారు.

నగరం మధ్యన.. డంపింగ్‌యార్డులా మారినది

■ హంద్రీ, తుంగభద్ర తీరాల్లో గుట్టలుగా వ్యర్థాలు ■ పట్టించుకోని నగరపాలక యంత్రాంగం

కర్నూలు కలెక్టరేట్, న్యూస్‌టుడే : నగర పరిధిలో ప్రవహిస్తున్న హంద్రీ, తుంగభద్ర నదులు డంపింగ్ యార్డుల్లా మారాయి. రోజురోజుకు వ్యర్థాలు గుట్టలుగా పేరుకుపోతున్నాయి. ఓవైపు డ్రైనేజీ నీటిని నేరుగా నదులకే వదిలేయడంతో మురుగు కూపాలుగా మారాయి. మరోవైపు పాత భవనాలు కూల్చగా వచ్చిన మట్టి, రాళ్లు, కాంక్రీటు దిమ్మెలు, ఇతర నిర్మాణ వ్యర్థాలను తీసుకొచ్చి నదుల్లోకి డంప్ చేస్తున్నారు. దీనికితోడు నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది సేకరించిన చెత్తను ట్రాక్టర్లలో తీసుకొచ్చి వీటిలోనే కుప్పలుగా పోస్తున్నారు. ఫలితంగా నదులు మురుగు కూపాలుగా మారిపోయి దోమల వృద్ధికి, రోగాలకు కారణమవుతున్నాయని నగర ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సంకల్‌బాగ్ వద్ద మంత్రి నివాసం సమీపంలో తుంగభద్ర ఒడ్డున పేరుకుపోయిన నిర్మాణ వ్యర్థాలు

ఎటుచూసినా చెత్తకుప్పలే

నగరంలో పాత కట్టడాలను తొలగించగా వచ్చిన వృథా మట్టి, కాంక్రీటు దిమ్మెలు, ఇతర నిర్మాణ వ్యర్థాలను రాత్రిళ్లు గుట్టుగా తీసుకెళ్లి నదీ తీరాల్లో వదిలేస్తున్నారు. ● తుంగభద్ర నదీ తీరంలో రోజావీధి, ప్రకాశ్‌నగర్, సంకల్‌బాగ్, ఖండేరి, రాఘవేంద్ర మఠం, బండిమెట్ట, కుమ్మరివీధి, జోహరాపురం వరకు ఎటుచూసినా చెత్త దిబ్బలే ఉన్నాయి. ● హంద్రీనదికి ఇరువైపులా జోహరాపురం నుంచి బుధవారపేట మీదుగా ఆనంద్ థియేటర్ వరకు, కల్లూరు, దేవనగర్, కల్లూరు ఎస్టేట్, శరీన్‌నగర్, ముజఫర్‌నగర్ వరకు వ్యర్థాల కుప్పలు దర్శనమిస్తున్నాయి.

చూస్తున్నా.. స్పందన సున్నా

నదిలో చెత్త కుప్పలను తొలగించేందుకు గతంలో నగరపాలక సంస్థ రూ.లక్షలు వ్యయం చేసింది. మళ్లీ చెత్త, నిర్మాణ వ్యర్థాలు వదులుతున్నా అధికారులు, సిబ్బంది పట్టించుకోకపోవడం పట్ల విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పైగా నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది సైతం నదీ తీరాల్లో చెత్త కుప్పలు పోస్తుండటం పట్ల ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా నగరపాలక అధికారులు చొరవ తీసుకుని తుంగభద్ర, హంద్రీనదుల తీరాల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను గార్బేజ్‌పాయింట్ల డంపింగ్‌యార్డుకు తరలించాలని స్థానికులు కోరుతున్నారు. నదుల వెంట నిషేధిత భవన నిర్మాణ వ్యర్థాలను వదలకుండా చూడాల్సిన అవసరం ఉందంటున్నారు.

పాత ఈద్గా నుంచి కల్లూరు వెళ్లే దారిలో శ్రీనివాస థియేటర్ ఎదురుగా హంద్రీ నది తీరంలో వ్యర్థాల కుప్పలు

క్రికెట్‌లో కర్నూలు- బి జట్టు విజయం

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఎంపీ ఇస్సాన్ మెమోరియల్ క్రికెట్ టోర్నీలో కర్నూలు- బి జట్టు విజయం సాధించింది. జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం ఆదర్శ విద్యా మందిరం క్రీడా మైదానంలో కర్నూలు- బి, నంద్యాల-సి జట్ల మధ్య మ్యాచ్ జరిగింది. మొదట బ్యాటింగ్ చేసిన కర్నూలు- బి జట్టు 271 పరుగులు చేసింది. నంద్యాల-సి జట్టు 170 పరుగులకు ఆలౌట్ అయ్యింది. నంద్యాల- సి జట్టు తరఫున రెండు ఇన్నింగ్స్‌లో 112 పరుగులు చేసిన ప్రశాంత్ బెస్ట్ బ్యాటర్‌గా ఎంపికయ్యారు. కర్నూలు- బి జట్టు తరఫున 4 వికెట్లు తీసిన హేమంత్‌సాయికి బెస్ట్ బౌలర్ అవార్డు అందజేశారు. ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును మనోజ్‌రెడ్డి అందుకున్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : ఓర్వకల్లు సమీపంలో గురువారం ఉదయం ఓ కారులో హఠాత్తుగా మంటలు చెలరేగాయి. నంద్యాలకు చెందిన ఈశ్వర్‌కుమార్‌తో పాటు మరో విద్యార్థి లా పరీక్ష రాసేందుకు కారులో కర్నూలుకు బయలుదేరారు. ఓర్వకల్లు బస్టాండు సమీపంలోని పైవంతెనపై వెళ్తుండగా కారు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన విద్యార్థులు కారును నిలిపేయగా స్థానికులు మంటలను ఆర్పివేశారు.

ప్రమాదాల కూడలి.. జాగ్రత్తగా వెళ్లాలి

కల్లూరు చెన్నమ్మ కూడలిలో వంతెన కింద దారి ప్రమాదకరంగా మారింది. మూడు వైపుల నుంచి ఒకేసారి వాహనాలు రాకపోకలు సాగుతుండటంతో ఇక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. గురువారం ఓ కారు మరో వాహనాన్ని తగలడంతో ఇక్కడ కాసేపు గందరగోళ పరిస్థితి తలెత్తింది. దారి వెళ్లేవారు పెద్ద సంఖ్యలో గుమికూడటంతో అరగంటసేపు ట్రాఫిక్ సమస్య తలెత్తింది. అధికారులు స్పందించి ఇక్కడ ట్రాఫిక్ సిబ్బందిని నియమించి ప్రమాదాలు నివారించాలని స్థానికులు విన్నవిస్తున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

కాలువ పూడినా.. కన్నెత్తి చూడరు

నగరంలోని గుత్తి పెట్రోల్ బంక్ సమీపంలో మురుగు కాలువ చెత్తాచెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలతో పూడిపోయింది. గుత్తి పెట్రోల్ బంక్ కూడలి నుంచి స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ కార్యాలయం ముందు వరకు ఉన్న మురుగు కాలువ పలుచోట్ల మట్టి, రాళ్లతో పూడిపోయింది. నగరపాలక పారిశుద్ధ్య సిబ్బంది నాలుగైదు నెలలైనా పూడిక తీయలేదని స్థానికులు చెబుతున్నారు. ఇప్పటికైనా కాలువలను శుభ్రం చేయించాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు మార్కెట్

తప్పించుకునేందుకు సొప్పకు నిప్పు

రాయలసీమ విశ్వవిద్యాలయం వద్ద రవాణా శాఖ అధికారులు వాహనాల తనిఖీ చేపట్టారు. అదే సమయంలో జొన్నసొప్పతో వస్తున్న ట్రాక్టరును ఆపి సరైన పత్రాల్లేవని జరిమానా కట్టమన్నారు. దీంతో ఆగ్రహించిన రైతు ఈ సొప్ప అమ్మినా జరిమానాకు సరిపడా డబ్బు రాదంటూ ట్రాక్టర్‌పై ఉన్న గడ్డికి నిప్పు పెట్టారు. మంటలు చెలరేగడంతో గడ్డిని రోడ్డుపై పడేసుకుంటూ వెళ్లారు. మిగతా వాహనదారులు భయంతో పరుగులు పెట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు అగ్నిమాపక యంత్రాన్ని తెప్పించి మంటలు ఆర్పివేయించారు. - న్యూస్‌టుడే, కర్నూలు బి.క్యాంపు

అడ్డంగా తవ్వేసి.. అవస్థలు మిగిల్చి

స్థానిక మాధవీనగర్‌లో పైపులైన్ల పనుల కోసం ప్రధాన సీసీ రహదారిని అడ్డంగా తవ్వేశారు. పనులు చేసిన తర్వాత రోడ్డుకు కాంక్రీటు మిశ్రమంతో మరమ్మతులు చేయించాల్సి ఉన్నా మట్టి వేసి వదిలేశారు. దీంతో ఇక్కడ రోడ్డుకు అడ్డంగా ఉన్న గుంత కారణంగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. త్వరగా మరమ్మతులు చేయించాలని కాలనీ వాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, కర్నూలు నగరం

బాల విలుకాళ్లు.. బరిలో విజేతలు

★ ట్రెడిషనల్ ఆర్చరీలో విద్యార్థుల ప్రతిభ

కర్నూలు క్రీడలు, న్యూస్‌టుడే : ఆసక్తితో విల్లు చేతపట్టి విద్యార్థులు.. పట్టుదలతో సాధన చేసి లక్ష్యంపై గురి పెట్టడంలో నైపుణ్యం సాధించారు. శిక్షణ తీసుకుంటూ పోటీల్లో రాణిస్తున్నారు. కర్నూలు నగరానికి చెందిన రియాంచ్‌రెడ్డి, విమల్ కుమార్ 2025- 26 క్రీడా సంవత్సరంలో జరిగిన పలు జిల్లా, రాష్ట్రస్థాయి ఆర్చరీ పోటీలతో పాటు దక్షిణాసియా సంప్రదాయ ఆర్చరీ పోటీల్లో సైతం సత్తాచాటి పతకాలు సాధించి ప్రశంసలు అందుకుంటున్నారు.

రియాంచ్.. పిట్టకొంచెం గెలుపు ఘనం

నగరంలోని బృందావన్‌నగర్‌కు చెందిన రియాంచ్‌రెడ్డి సంప్రదాయ విలువిద్యలో ప్రతిభ చూపుతున్నాడు. యూకేజీ చదువుతున్న ఈ చిన్నారి అన్న గుణిత్‌రెడ్డితో పాటు ఆర్చరీలో శిక్షణ తీసుకుంటూ పోటీల్లో రాణిస్తున్నాడు. ● 2025లో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ట్రెడిషనల్ ఆర్చరీలో అండర్-5 విభాగంలో బంగారు పతకం సాధించాడు. ● 2025 డిసెంబరు 25 నుంచి 28వ తేదీ వరకు హైదరాబాద్‌లో జరిగిన 5వ జాతీయ సంప్రదాయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో అండర్-10 విభాగంలో స్వర్ణం అందుకున్నాడు. ● ఈనెల 12 నుంచి మూడు రోజుల పాటు గోవాలో జరిగిన దక్షిణాసియా ట్రెడిషనల్ ఆర్చరీ పోటీల్లో ఇండియన్ బో విభాగంలో స్వర్ణం గెలుచుకున్నాడు. ● ఈనెల 20న నగరంలోని ఆదర్శ విద్యా మందిరంలో జరిగిన జిల్లాస్థాయి ఆర్చరీ పోటీల్లో అండర్-10 విభాగంలో బంగారు పతకం అందుకున్నాడు.

విమల్.. గురిపెడితే స్వర్ణమే

శరీన్‌నగర్‌కు చెందిన విమల్‌కుమార్ 3వ తరగతి చదువుతున్నాడు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో ఆర్చరీలో శిక్షణ తీసుకుంటున్నాడు. ● 2023 అక్టోబరులో కర్నూలు డీఎస్‌ఏ స్టేడియంలో జరిగిన జిల్లాస్థాయి ఆర్చరీ పోటీల్లో ఇండియన్ బో విభాగంలో బంగారు పతకం అందుకున్నాడు. ● 2024 జూన్ 23న విజయవాడలో జరిగిన రాష్ట్రస్థాయి ఛాంపియన్ షిప్‌లో అండర్-5 విభాగంలో స్వర్ణం గెలుపొందాడు. ● 2025 డిసెంబరులో హైదరాబాద్‌లో నిర్వహించిన జాతీయస్థాయి సంప్రదాయ ఆర్చరీ ఛాంపియన్‌షిప్‌లో అండర్-5 విభాగంలో బంగారు పతకం సాధించాడు. ● ఈనెల 12 నుంచి 15వ తేదీ వరకు గోవాలో జరిగిన దక్షిణాసియా సంప్రదాయ ఆర్చరీ పోటీల్లో స్వర్ణం గెలుపొందాడు. ● ఈనెల 20న నగరంలో జరిగిన జిల్లాస్థాయి పోటీలో అండర్-5 విభాగంలో బంగారు పతకం అందుకున్నాడు.

ప్రజాప్రతినిధులకు మంత్రి లోకేశ్ విందు

ఉండవల్లిలోని విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ గృహంలో గురువారం రాత్రి ఇచ్చిన విందుకు జిల్లాకు చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులతో కలిసి హాజరయ్యారు. వారంతా కుటుంబ సభ్యులతో కలిసి మంత్రితో ఫొటోలు, సెల్ఫీలు దిగారు. ఈ సందర్భంగా లోకేశ్ ప్రజాప్రతినిధుల పిల్లలతో సరదాగా మాట్లాడారు. వారి భవిష్యత్తు లక్ష్యాలను అడిగి తెలుసుకున్నారు. వారికి అవసరమైన సలహాలు, సూచనలు ఇచ్చారు. - ఈనాడు, కర్నూలు

ఎంపీ బస్తిపాటి నాగరాజు కుటుంబ సభ్యులతో నారా లోకేశ్

మంత్రికి పుష్పగుచ్ఛం అందిస్తున్న ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండండి

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : సైబర్ నేరాలు, డిజిటల్ అరెస్టుల పట్ల విశ్రాంత ఉద్యోగులు అప్రమత్తంగా ఉండాలని డీఆర్వో వెంకటనారాయణమ్మ సూచించారు. స్థానిక కలెక్టరేట్ ప్రాంగణంలో ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం, ఎస్‌బీఐ ఖజానా శాఖ సహకారంతో గురువారం వినియోగదారులు, బ్యాంకింగ్ రంగం, సైబర్ నేరాలు అనే అంశాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి రాజారఘువీర్ మాట్లాడుతూ వినియోగదారులు అన్యాయం జరిగిన వెంటనే జిల్లా వినియోగదారుల కోర్టును ఆశ్రయించాలని సూచించారు. సైబర్ నేరాలు, బ్యాంకింగ్ సేవలపై ఆయా శాఖల అధికారులు అవగాహన కల్పించారు. విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మురారి శంకరప్ప, ఉపాధ్యక్షులు తిరుపతి సాయి, బి.జయన్న, విశ్రాంత డీఎస్పీ పాపారావు, గంగాధరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డీఆర్వో వెంకటనారాయణమ్మ

యువత వ్యాపార రంగంలో రాణించాలి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : యువత చదువుకుంటూనే వ్యాపార రంగంలో రాణించాలని ఇన్‌ఛార్జి వీసీ వెంకటబసవరావు సూచించారు. స్థానిక క్లస్టర్ విశ్వవిద్యాలయంలో గురువారం వ్యాపార రంగంపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణలు, ఆలోచనలను ప్రోత్సహించడంలో అటల్ ఇంక్యుబేషన్ సెంటర్ సంజీవనిలా ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇంటికో పారిశ్రామికవేత్త కార్యక్రమ లక్ష్యాన్ని చేరుకోవడానికి విద్యార్థులు నూతన ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలన్నారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ శ్రీనివాస్, ఆర్‌యూ రిజిస్ట్రార్ విజయ్‌కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

నగర వాసులకు శుద్ధజలం అందించాలి

కర్నూలు నగరపాలక సంస్థ, న్యూస్‌టుడే : నగర ప్రజలకు శుద్ధజలం అందించడంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావివ్వకూడదని నగరపాలక కమిషనర్ పి.విశ్వనాథ్ ఇంజినీరింగ్ విభాగం అధికారులను ఆదేశించారు. స్థానిక తన క్యాంపు కార్యాలయంలో గురువారం ఆయన ఇంజినీరింగ్ విభాగం అధికారులు, అమినిటీస్ కార్యదర్శులతో తాగునీటి సరఫరాపై సమీక్షించారు. 15 రోజులకు ఒకసారి ట్యాంకులు శుభ్రం చేయాలన్నారు. పైప్‌లైన్ లీకేజీలను గుర్తించి వెంటనే మరమ్మతులు చేయాలన్నారు. మురుగు కాలువల్లో ఉన్న పైపులైన్ల తొలగింపులో జాప్యం చేయడం పట్ల అసహనం వ్యక్తం చేశారు. సమావేశంలో ఎస్ఈ రమణమూర్తి, ఎంఈలు, డీఈఈలు, ఏఈలు పాల్గొన్నారు.

సంగీతం, నృత్యాలు సంస్కృతికి చిహ్నాలు

కర్నూలు నగరం, న్యూస్‌టుడే : శాస్త్రీయ సంగీతం, నృత్యాలు భారతీయ సంస్కృతికి చిహ్నాలుగా నిలుస్తున్నాయని టీజీవీ కళాక్షేత్రం అధ్యక్షుడు పత్తి ఓబులయ్య పేర్కొన్నారు. టీజీ వెంకటేష్ ఫైన్‌ఆర్ట్స్, సౌత్ ఏషియా ఫెతార్నిటీ సంస్థ సంయుక్తంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్న నృత్య, వ్యాసరచన, వక్తృత్వ పోటీలు గురువారం ప్రారంభమయ్యాయి. నృత్య గురువు డా.భార్గవ్, పోటీల సమన్వయకర్తలు అనురాధ, హరినాథ్, నాగరాజు పాల్గొన్నారు.

కబడ్డీ విజేత ప్యాపిలి జట్టు

ఓర్వకల్లు, న్యూస్‌టుడే : మండలంలోని ఎన్.కొంతలపాడులో యాగంటీశ్వరస్వామి తిరునాల సందర్భంగా నిర్వహించిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో ప్యాపిలి జట్టు విజేతగా నిలిచింది. అనంతపురం, శకునాల, ఓంకారం, బేతంచెర్ల జట్లు తరువాతి స్థానాల్లో నిలిచాయి. గెలుపొందిన జట్లకు దాతలు వరుసగా రూ.25 వేలు, రూ.20 వేలు, రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.8 వేల నగదును బహుమతులు అందించారు. కార్యక్రమంలో నిర్వాహకులు వెంకటేశ్వర్లు, యాగంటయ్య, మాధవస్వామి, రాజశేఖర్ పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ఐదవ అదనపు జిల్లా జడ్జి కోర్టు నందు, ఖమ్మం
యం.వి.ఓ.పి.నెం:557/2024
బిట్వీన్:
పైడిపల్లి మరియమ్మ ---వాది
మరియు
మార్క లక్ష్మణ్ మరియు ఇతరులు ---ప్రతివాదులు
టూ: మార్క లక్ష్మణ్ S/o కుమారు, వయస్సు: 28 సం॥లు, వృత్తి: డ్రైవర్, నివాసం: పసుపుల గ్రామం, కొడెరు మండలం, కర్నూలు జిల్లా.

నోటీసు

పైన తెలిపిన దావాలో ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తం వాయిదా తేది: 02-03-2026 ఉదయం గం॥ 10-30 ని॥లకు కోర్టు వారి ముందు హాజరు కాగలరని నిర్ణయించనైనది. కావున ఆరోజు ప్రతివాదులైన మీరు ప్రత్యక్షముగా గానీ, మీ న్యాయవాది ద్వారా పరోక్షముగా గానీ హాజరు కాగలరు. లేనియెడల కోర్టు వారు సదరు దావాను పరోక్షముగా విచారించగలరని తెలియజేయునైనది.
//కోర్టు వారి ఉత్తర్వులతో//
సం/- దొబ్బల శిరీష, న్యాయవాది
ఖమ్మం, సెల్: 8886869652
స్థలం: ఖమ్మం, తేది: 23-02-2026

GENERAL NOTICE

Under the instructions from my client Dr. V.Brahma Reddy, S/o. Late V.Rami Reddy, Doctor R/o. H.No.8/32, Praja Vaidyashala, Lakshmipuram Village, Kurnool Town, I Proclaim this General Notice, On Dt: 11-01-2023 my client Dr. V.Brahma Reddy while he was travelling from SBI Main Bank Circle to his house in an auto he Lost/ Missing his Valuable Original Land Registered Documents No. 146/1994, D.No. 1533/1993 and D.No. 1822/1956 in which the land located in Sy.No.253/A, Kothapeta, Dhone.

My Client given Police report on dated 11-01-2023 at II Town Police Station, Kurnool. That he had Lost/ Missing his Original Land Registered Documents No: 146/1994, D.No: 1533/1993, and D.No: 1822/1956. It any one found the above said documents please kindly hand over it to my client or to me.

Sd/- T.Diwakar, M.Sc., LL.B.
Advocate, D.No: 87/1201-2-A-1,
Somisetty Nagar, Kurnool.
Cell: 97034 58871, 83090 70903.

సంక్షిప్త సమాచారం

కర్నూలు గాయత్రీ ఎస్టేట్ : వృద్ధులు తమ రక్షణ కోసం ఉన్న చట్టాలపై అవగాహన కలిగుండాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి లీలా వెంకటశేషాద్రి సూచించారు. మద్దూర్‌నగర్‌లోని అమ్మ వృద్ధుల శరణాలయం, పట్టణ నిరాశ్రయుల వసతిగృహాన్ని గురువారం ఆయన తనిఖీ చేశారు. చట్టాలపై అవగాహన కల్పించారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ : ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సీపీఎం పాతనగరం కార్యదర్శి రాజశేఖర్, కార్యదర్శి వర్గ సభ్యుడు షరీఫ్ సూచించారు. సీపీఎం ఆధ్వర్యంలో గురువారం పాతనగరంలో పీపుల్స్ హెల్త్ సొసైటీ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యులు ప్రజలను పరీక్షించి అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

కర్నూలు నేరవిభాగం : నగరంలోని ఖండేరివీధికి చెందిన మనోహర్ హత్యకు గురైన నేపథ్యంలో ఆయన కుటుంబ సభ్యులను ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురేష్‌గౌడ్ గురువారం పరామర్శించారు. బాధితులకు ప్రభుత్వ నుంచి త్వరగా పరిహారం అందేలా కృషి చేస్తానన్నారు.

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలులో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన 52 మందిని ట్రాఫిక్ పోలీసులు గురువారం స్థానిక జేఎఫ్‌సీఎం కోర్టులో హాజరుపరిచారు. ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పు ఇచ్చారు.

కర్నూలు నగరపాలక సంస్థ : నగరపాలక సంస్థ అకౌంట్స్ అధికారిగా గురువారం ఎం.కె.రఘునందన్ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు అధికారులు, సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

కర్నూలు వెంకటరమణ కాలనీ, న్యూస్‌టుడే : పేదల భూములను పెద్దలకు అప్పజెప్పేందుకు అసెంబ్లీలో చేస్తున్న అసైన్డ్ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీరశేఖర్, నారాయణ డిమాండ్ చేశారు.

నిధుల దుర్వినియోగంపై విచారణకు డిమాండు

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : రాయలసీమ విశ్వవిద్యాలయంలో నిధుల దుర్వినియోగంపై సమగ్ర విచారణ చేపట్టాలని ఏఐఎస్‌ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శరత్‌కుమార్ డిమాండ్ చేశారు. ఆర్‌యూలోని అంబేడ్కర్ విగ్రహం ఎదుట ఏఐఎస్‌ఏ, ఏఐఎస్‌ఎఫ్, పీడీఎస్‌యూ,

నినాదాలు చేస్తున్న విద్యార్థి సంఘాల నాయకులు

ఆర్‌పీఎస్‌ఎఫ్ విద్యార్థి సంఘాల నాయకులు గురువారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా శరత్‌కుమార్ మాట్లాడుతూ.. వర్సిటీ ఖజానాకు కన్నం వేసి నిధులు కాజేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. వర్సిటీ అభివృద్ధి కోసం ప్రభుత్వం ఇస్తున్న నిధులను పక్కదారి పట్టిస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో ఏఐఎస్‌ఏ రాష్ట్ర కార్యదర్శి నాగార్జున, పీడీఎస్‌యూ జిల్లా ఉపాధ్యక్షుడు రమణ, ఆర్‌పీఎస్‌ఎఫ్ నాయకుడు మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోండి

కర్నూలు విద్య, న్యూస్‌టుడే : విద్యార్థి దశ నుంచే సాంకేతిక నైపుణ్యాలు పెంపొందించుకోవాలని ప్రిన్సిపల్ వెంకటరెడ్డి సూచించారు. నగరంలోని కేవీఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో డ్రోన్ టెక్నాలజీపై నిర్వహించిన సదస్సు గురువారం ముగిసింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ట్రిపుల్ ఐటీ డీఎం అధ్యాపకులు తమ కళాశాల విద్యార్థినులకు డ్రోన్ ఆవశ్యకత గురించి వివరించారన్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన పోటీ పరీక్షల్లో విజేతలకు ప్రశంసాపత్రాలు అందజేసినట్లు చెప్పారు.

ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థినులతో అధ్యాపకులు

ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరం

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : అంగన్‌వాడీలు నాలుగు రోజులుగా రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమని అంగన్‌వాడీ సిబ్బంది సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జ.లలితమ్మ ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ధర్నాచౌక్ వద్ద సమస్యల పరిష్కారం కోరుతూ అంగన్‌వాడీలు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం కూడా కొనసాగాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిబాబు, నగర

దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ సిబ్బంది

ఉపాధ్యక్షుడు మహ్మద్ రఫీ మాట్లాడుతూ మార్చి 2న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమంలో అంగన్‌వాడీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు పి.నిర్మల, గోపాల్, నరసింహులు, సాయిబాబు, మనోహర్ మాణిక్యం తదితరులు పాల్గొన్నారు.

ఎవరిపైనా చర్యలు తీసుకోవద్దని వినతి

కర్నూలు నేరవిభాగం, న్యూస్‌టుడే : కర్నూలుకు చెందిన న్యాయవాది పవన్‌కుమార్ దంపతులు గురువారం రాత్రి స్థానిక జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ హుస్సేన్‌పీరాను కలిశారు. సీఐ విక్రమ్‌సింహ తన మధ్య నెలకొన్న వివాదాన్ని సామరస్యంగా పరిష్కరించుకున్నామని, ఈ ఘటనకు సంబంధించిన ఎవరిపైనా చర్యలు తీసుకోవద్దని కోరుతూ పవన్‌కుమార్ వినతిపత్రం సమర్పించారు.

బేడ బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలి

కర్నూలు గ్రామీణ, న్యూస్‌టుడే : కర్నూలు జిల్లాలో ఎక్కువగా ఉండే బేడ బుడగ జంగాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని కోడుమూరు ఎమ్మెల్యే బొగ్గుల దస్తగిరి ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర శాసనసభలో గురువారం ఆయన మాట్లాడారు. సంచార జీవనం సాగించే బేడ బుడగ జంగాలకు ఎస్సీ కుల ధ్రువీకరణపత్రాలు ఇవ్వాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో బోయలను ఎస్టీ జాబితాలో చేర్చారని, మన రాష్ట్రంలో కూడా ఈ దిశగా చర్యలు తీసుకుని వారికి న్యాయం చేయాలని విన్నవించారు.

సభ్యత్వం తీసుకున్న వారికి జనసేన అండ

కర్నూలు బి.క్యాంపు, న్యూస్‌టుడే : జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక ధర్నాచౌక్ వద్ద గురువారం జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ రాష్ట్ర అభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నారన్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు అర్షద్, పవన్, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళకు సభ్యత్వం ఇస్తున్న జనసేన నాయకులు

ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా నా క్లయింట్ అగు కొమెరే బాల పృథ్వీరాజ్ తండ్రి కె.బాలస్వామి, ప్లాట్ నెం.4, ఇంటి నెం.4-234, శ్రీనిలయం కాలనీ, జి.పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల దగ్గర, యస్.ఆర్.జూనియర్ కళాశాల ప్రక్కన, కర్నూలు వారి తరుపున తెలియజేయడం ఏమనగా!

నా క్లయింట్ క్రింది షెడ్యూల్ దాఖల ప్లాటును యల్.శ్రీరంగ నాయకులు గారి నుండి కర్నూలు సబ్ రిజిష్టరు వారి కార్యాలయం నందు తేది.14-03-2018 (రిజిష్టరు తేది: 15-03-2018) నాడు రిజిష్టర్ డాక్యుమెంట్ నెం.2719/2018 ద్వారా కొనుగోలు చేసినారు. సదరు యల్.శ్రీరంగనాయకులు గారు ఎఫ్.యం.షహనాజ్ గారి నుండి తేది: 19-08-2017 నాడు రిజిష్టరు డాక్యుమెంటు నెం.6320/2017 ద్వారా కొనుగోలు చేసినారు. నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖలా ప్లాటును కొనుగోలు చేసిన నాడు సదరు ఎఫ్.యం.షహనాజ్ గారు క్రింది షెడ్యూలు దాఖల ప్లాటుకు సంబంధించి అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్‌ను నా క్లయింట్‌కు ఇవ్వడం జరిగింది. సదరు తేది.10-02-2026 నాడు నా క్లయింట్ క్రింది షెడ్యూలు దాఖల ప్లాటుకు సంబంధించిన అన్ని ఒరిజినల్ డాక్యుమెంట్స్ తీసుకొని జిరాక్స్ చేసుకొనుటకు నంద్యాల చెక్‌పోస్ట్ నందు జిరాక్స్ షాపులో జిరాక్స్ చేసుకొని అక్కడ నుండి తన స్కూటీలో పుల్లారెడ్డి ఇంజినీరింగ్ కళాశాల దగ్గర ఉన్న తన ఇంటికి తిరిగి వచ్చి క్రింది షెడ్యూలు దాఖల ప్లాటుకు సంబంధించిన అన్ని డాక్యుమెంట్స్ చూడగా అప్పుడు క్రింది షెడ్యూలు దాఖల ప్లాటుకు సంబంధించి ఒరిజినల్ లింక్ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం.6320/2017 తేది: 19-08-2017 కనబడలేదు మార్గమధ్యలో పడిపోయింది అని గమనించారు. సదరు ఒరిజినల్ డాక్యుమెంట్ గురించి ఎంత వెతికిన దొరకలేదు. నా క్లయింట్ సదరు ఒరిజినల్ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం.6320/2017 తేది: 19-08-2017 గురించి కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ నందు కంప్లైంట్ ఇవ్వడం జరిగింది. సదరు కర్నూలు తాలుకా పోలీస్ స్టేషన్ వారు తేది: 24-02-2026 నాడు సదరు డాక్యుమెంట్ ట్రేసవుట్ కాలేదు అని మిస్సింగ్ సర్టిఫికెట్ ఇచ్చినారు. ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా సదరు ఒరిజినల్ లింక్ రిజిష్టర్ విక్రయ దస్తావేజు నెం.6320/2017 తేది: 19-08-2017 ఎవరికైనను దొరికినచో నన్నుగాని నా క్లయింట్‌ను గాని సంప్రదించగలరు. అట్టివారికి తగిన పారితోషికం ఇవ్వబడునని తెలియజేయడమైనది. అలాగే క్రింది షెడ్యూలు దాఖల ఆస్తికి సంబంధించి ఎవరికైనను ఎలాంటి హక్కు, అధికారములు ఉన్నచో ఈ ప్రకటన తేదీ నుండి వారం రోజుల లోపల సరియైన ఆధారములతో నన్ను సంప్రదించగలరు. తరువాత ఎలాంటి అభ్యంతరములు వచ్చినను చెల్లనేరవని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

SCHEDULE: All that part and parcel of Residential Plot bearing No.4 an extent of 133.33 Sq.yds site laid in Sy.No.7 pyki an extent of Ac.1.00 Cents out of Ac.5.24 Cents of Dinnedevarapadu Village and Gram Panchayat, Kurnool Mandal, Kurnool District, Kurnool (R.O.) Sub Registration within the following Particulars.
Plot No.4 Sy.No.7 Extent: 133.33 Sq.yds
Measurements: East-West: 40', **North-South:** 30' and bounded as follows.
East: 30' Wide Road, **West**: Others Plot, **North**: Plot No.5, **South**: Plot No.3

ఇట్లు: T.NARAYANA REDDY, Advocate, Kurnool. Cell: 93938 30666.

14 వారాలు...
వెలిగొండ జలాలు!

- ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు విధించిన లక్ష్యం
- ప్రణాళిక ప్రకారం పనులు చేపడుతున్నామంటున్న అధికార యంత్రాంగం

పశ్చిమ ప్రకాశం ప్రాంత వాసులు దశాబ్దాల కల త్వరలోనే సాకారం కానుంది. ఫ్లోరైడ్‌తో విలవిలాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వెలిగొండ ప్రాజెక్టు సాకారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురంలో బహిరంగ సభలో ప్రకటించడం అందరిలోనూ సంతోషాన్ని నింపింది. దీనికి కొనసాగింపుగా అసెంబ్లీలో గురువారం సీఎం మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును 14 వారాల్లో పూర్తిచేస్తామని ప్రకటించడం కొండంత భరోసానిచ్చింది. -ఈనాడు, ఒంగోలు

వెలిగొండ ప్రాజెక్టు పనులపై ప్రతి సోమవారం నివేదిక తీసుకుని సీఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్నారు. ప్రాజెక్టు పనులు రోజుకు ఇంత మేర పూర్తవ్వాలన్న లక్ష్యం పెట్టుకుని చేపడుతున్నారు. మరోవైపు నిధులు కొరత లేకుండా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి పనులు సాగే విధంగా చూస్తోంది. దీంతో సొరంగం పనులతోపాటు కాలువ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గంటావానిపల్లెలో ఫీడరు కాలువ లైనింగ్ పనుల శంకుస్థాపనకు బుధవారం వచ్చిన సీఎం చంద్రబాబు అక్కడ టెంట్‌లలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు నమూనాను పరిశీలించారు. ఏ పనులు ఎంత వరకు వచ్చాయని ఇంజినీర్లతో దాదాపు అరగంట పాటు మాట్లాడి సమీక్షించారు. రెండో సొరంగం పనులకు సంబంధించి వెలిగొండ డీఈ రామస్వామితో సీఎం చంద్రబాబు దృశ్య మాధ్యమం ద్వారా సంభాషించారు. అనుకున్న లక్ష్యం మేరకు తాము జూన్ నాటికి సొరంగం పనులు పూర్తిచేస్తామని చెప్పుకొచ్చారు. షెడ్యూల్ ప్రకారం పనులు సాగాలని సీఎం ఇంజినీర్లకు దిశానిర్దేశం చేశారు.

పెద్దదోర్నాల మండలం గంటావానిపల్లె వద్ద జరుగుతున్న కాలువ లైనింగ్ పనులు

రెగ్యులేటర్లు నిర్మిస్తేనే.. సొరంగాల నుంచి నల్లమల సాగర్‌కు 11,580 క్యూసెక్కుల నీటి ప్రవాహం సాగేవిధంగా ఫీడరు కాలువ నిర్మాణం చేపడుతున్నారు. రోజుకు 200 మీటర్ల మేర లైనింగ్ పనులు చేపడుతున్నారు. 1.80 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ గోడల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇవన్నీ జూన్ నాటికి పూర్తి చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నారు. జలాశయం నుంచి ప్రధాన కాలువలకు సంబంధించి రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టడమే పెద్దపని. ప్రణాళిక ప్రకారం చేపడితేనే గానీ జలాశయం నిండినా కాలువలకు నీరు వదిలే అవకాశం ఉండదు.

10 టీఎంసీలు నింపినా...

శ్రీశైలానికి వరద వచ్చే జులైలో నీటిని సొరంగాల ద్వారా నల్లమల సాగర్ జలాశయానికి తరలించాల్సి ఉంది. ఒకేసారి 53 టీఎంసీల నీటిని నింపకున్నా తొలుత 10 టీఎంసీలు నింపితే పంటలకు కాకుండా తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చు. నల్లమల సాగర్‌లో పరిధిలోని మూడు గ్రామాల వాసులను తక్షణం ఖాళీ చేయిస్తే పది టీఎంసీల మేర నింపి మార్కాపురం ప్రాంత వాసుల దాహార్తి తీర్చవచ్చు. ప్రస్తుతం సొరంగాలు, ఫీడరు కాలువ, కాంక్రీట్ గోడల నిర్మాణ పనులను వేగవంతం చేశారు. జూన్ 15వ తేదీ నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యం విధించడంతో ఇన్నాళ్లకు తమ కల సాకారమవుతుందని పశ్చిమ ప్రకాశం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పరమ శివునికి అన్నాభిషేకం

ఫాల్గుణ మాసం ఆరుద్ర నక్షత్రం సందర్భంగా జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణంలోని జగదాంబ సమేత మార్కండేశ్వరుని దేవస్థానంలో గురువారం స్వామివారికి అన్నాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు పరమశివుని దివ్యమంగళ రూపాన్ని దర్శించుకున్నారు. స్వామివారికి పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. - న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీ చైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

గుండ్లకమ్మ... కన్నీటి చెమ్మ!

- నదీగర్భంలో ఇష్టారాజ్యంగా చేపల పెంపకం
- కలుషిత జలాలతో ప్రమాదంలో ప్రజారోగ్యం

ఎవరైనా నదీ జలాలను అక్రమంగా చేపల చెరువులకు తరలించడం చూస్తుంటాం. ఎలాంటి నీళ్లు ఎత్తిపోయాల్సిన అవసరం లేకుండా కొందరు అక్రమార్కులు నదినే చేపల చెరువులుగా మార్చేశారు. నదీగర్భంలోనే గట్లు వేసి చేపలు సాగుచేస్తూ జేబులు నింపుకొంటున్నారు. లక్షలాది మంది తాగే గుండ్లకమ్మ నదీజలాలను కలుషితం చేస్తూ ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు.
-ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మద్దిపాడు

నదిలో చేపల చెరువులు తవ్వేశారిలా...

గుండ్లకమ్మ జలాశయం కుడి, ఎడమ కాలువల ద్వారా వేల ఎకరాలకు సాగునీరందించడంతో పాటు రిజర్వాయరు నుంచి రక్షిత తాగునీటి పథకాల ద్వారా సుమారు 70 గ్రామాలకు తాగునీరందిస్తున్నారు. ఇంతటి కీలకమైన నదిని బాహాటంగా ఆక్రమించి చేపల చెరువులుగా మార్చేసినా జిల్లా అధికార యంత్రాంగం కిమ్మనడం లేదు. జలాశయంలో నీటి నిల్వలు మద్దిపాడు మండలంలోని గ్రోత్ సెంటరు సమీపం వరకు విస్తరిస్తాయి. ఇలా వెనక్కి (బ్యాక్ వాటర్) వరకు మద్దిపాడు మండలంలో నదీ ప్రాంతాన్ని కొంతమంది ఆక్రమించారు. బూరే పల్లి, అన్నంగి, మేదరమెట్ల మండలం యర్రబాలెం పరిధిలో నది మధ్యలో గట్లు కట్టేసి చేపలు సాగు చేస్తున్నారు. ఇక్కడి నుంచి చేపలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.

వెంటాడుతున్న వ్యాధుల భయం

అడిగేవారు లేరని తమకు అడ్డే లేదన్నట్లు ఇష్టానుసారం నదీ జలాలను కలుషితం చేస్తున్నారు. ప్రధానంగా చేపల చెరువుల నుంచి వచ్చే వ్యర్థాలను నదిలోకి విడిచిపెడుతున్నారు. చేపలకు వినియోగించే మేత, మందులతో ప్రమాదకరమైన రసాయనాలతో నది కలుషితమవుతోంది. ఈ నీటిని తాగితే ఉదర సంబంధిత రోగాలు బారినపడక తప్పదు. నీటి నిల్వలు ఎక్కువగా ఉన్నప్పుడు కాలుష్య తీవ్రత బయటకు కనిపించడం లేదు. ప్రస్తుతం నదిలో నీరు అడుగంటి నీళ్లు తెట్టులా మారడమే కాకుండా దుర్వాసన వస్తోంది. నదీ గర్భంలోనే గట్లు వేయడంతో ప్రవాహ గతిని మార్చేశారు. దీంతో నీటిని నిల్వ చేయలేని పరిస్థితి నెలకొంది.

రాజకీయ అండదండలు

మద్దిపాడు మండలానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకుల అండదండలు చూసుకుని అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. బాహాటంగానే పొక్లెయిన్లతో గట్లు వేసి చెరువులుగా మార్చేశారు. అనంతరం వాటినే మత్స్యకారులకు లీజుకు ఇచ్చి రూ. లక్షలు ఆర్జిస్తున్నారు. సొంతంగా ఎలాంటి భూమి లేకుండా కాసులు ఆర్జిస్తున్నారు. కొంతమంది అధికారులకు భారీ ఎత్తున వాటాలివ్వడంతో అటువైపు చూసేవారే ఉండడం లేదు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ, మత్స్యశాఖ, గుండ్లకమ్మ అధికారులు తక్షణం ఆక్రమణలు తొలగించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని నదీతీర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

మార్చి 2 నుంచి ఇంటర్ మూల్యాంకనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ మూల్యాంకనం మార్చి 2వ తేదీ నుంచి మొదలు కానుంది. ఒంగోలు నగరంలోని ఆంధ్ర కేసరి విద్యాకేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్ఐవో కె.ఆంజనేయులు పేర్కొన్నారు. తొలిరోజు సంస్కృతం మూల్యాంకనం ప్రారంభ మవుతుందన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు నుంచి నేరుగా అధ్యాపకులకు డ్యూటీ ఆర్డర్లు పంపుతారన్నారు. గతంలో మాదిరిగానే మాన్యువల్ పద్ధతిలో మూల్యాంకనం జరిపి మార్కులు ఆప్‌లోడ్ చేస్తారని వివరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు లేవన్నారు. దివ్యాంగుల కేటగిరీలో సహాయకులు అవసరమైన వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో మొత్తం 70 మంది విద్యార్థులు సహాయకులతో పరీక్షలు రాస్తున్నారన్నారు. ఒంగోలు నగరంలోని విద్యాలయాల్లో చదువుతూ సహాయకులతో పరీక్ష రాస్తున్న వారికి ఎన్ఆర్ఐ కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

దిమ్మ తిరిగే ప్రమాదం

జిల్లా కేంద్రం మార్కాపురం పట్టణంలోని ఆర్టీసీ బస్టాండు ఎదురుగా కల్వర్టుకు భారీ గుంత పడడంతో ఇలా ఇనుప దిమ్మను అడ్డుగా పెట్టారు. వాహనచోదకులు ఏమాత్రం ఆదమరిచినా ప్రమాదం బారిన పడాల్సిందే. తక్షణమే అధికారులు స్పందించి గుంతను పూడ్చి పూర్తిస్థాయిలో మరమ్మతులు చేపట్టాలని పట్టణ వాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మార్కాపురం

పదో తరగతి మూల్యాంకనంలో డిజిటల్ విధానం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

పదోతరగతి మూల్యాంకనంలో డిజిటల్ విధానం అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు మాన్యువల్ పద్ధతిలో సమాధాన పత్రాలు దిద్దాక మార్కులు కూడి ఆన్‌లైన్ లోకి ఎక్కించేవారు. ఓఎంఆర్ షీటులో మార్కులు నమోదు చేయడంతోపాటు డిజిటల్‌గా ఏరోజు మార్కులు ఆరోజు ఆయా విద్యార్థుల కోడ్ నంబరులో నిక్షిప్తం చేస్తారు. ఇందుకోసం జిల్లాస్థాయిలోనే 400 ట్యాబ్‌లు సమకూర్చుకోవాలని డీఈవోలకు ఆదేశాలిచ్చారు.

ఏప్రిల్ 4 నుంచి మూల్యాంకనం: మార్చి 16వ తేదీ నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి. మూల్యాంకనం నిర్వహణకు ఏప్రిల్ 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు షెడ్యూలు ఖరారు చేశారు. ఇందుకోసం ఒంగోలు నగరంలోని డీఆర్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మూల్యాంకనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ముఖ్య పర్యవేక్షకుడు (సీఈ) వద్ద ట్యాబ్ ఉంటుంది. ఇందులో ఉండే లీప్ యాప్‌లో మార్కుల వివరాలను స్కాన్ చేసి ఆన్‌లైన్ సర్వర్‌లో నిక్షిప్తం చేస్తారు. దీంతో దోషాల నివారణ జరుగుతుందని, స్ట్రాంగ్‌రూం వద్దనే తప్పులను గుర్తించి సరిదిద్దే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ సమస్యలు తగ్గించడానికి ఈ విధానం ప్రవేశపెట్టినట్లు చెబుతున్నారు.

అధికారులకు అవగాహన: డిజిటల్ విధానంపై డీఈవో సీవీ రేణుక చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులకు అవగాహన కల్పించారు. గురువారం డీఆర్ఆర్ మున్సిపల్ స్కూలులో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీఈబీ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, ఎంఈవోలు, డీఎంఈవోలు పాల్గొన్నారు.

మందులకు కాలదోషం

గర్భిణులు, చిన్నారుల్లో రక్తహీనత నివారణతోపాటు బలాన్ని అందించే టానిక్ సీసాలు కాల పరిమితి అయిపోవడంతో ఇలా బహిరంగ ప్రదేశాల్లో పడేశారు. వీటిని రోగులకు సకాలంలో అందించడంలో ప్రభుత్వ వైద్యులు నిర్లక్ష్యం వహించడమే కారణమంటూ గురువారం సామాజిక మాధ్యమాల్లో హల్‌చల్ అయింది. పెద్దదోర్నాల మండలం పరిధిలో సామాజిక ఆరోగ్యకేంద్రం, రెండు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలుండగా, మావి కావని వైద్యు చెప్పడం గమనార్హం. -న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

రంజాన్ వేళలు
ఇఫ్తార్ : శుక్ర సా.6-23
సహరీ : శని ఉ.5-08

WANTED
BA & KR COLLEGE OF PHARMACY
bitspodili@gmail.com
Cell:81063 91821, 88868 68344
WANTED FACULTY:
B.Pharmacy & M.Pharmacy
ACCOUNTS:
Any Degree
VEDIO EDITOR:
Promotions & Photo vedio editing
PRO's & Tellecallers

నేడు జిల్లా సమీక్ష సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఉండవల్లిలోని కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అధ్యక్షతన జిల్లా సమీక్ష సమావేశం జరగనుంది. సమావేశానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతోపాటు, కలెక్టర్, ఎస్పీ హాజరుకానున్నారు. అందులో భాగంగా ఇప్పటికే నియోజకవర్గాల వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు, కార్యాచరణపై నివేదికలు రూపొందించారు.

అంగన్‌వాడీలకు కనీస వేతనం ఇవ్వాలి

మార్కాపురం, న్యూస్‌టుడే: ప్రభుత్వం అంగన్‌వాడీ కార్యకర్తలకు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే కనీస వేతనం పెంచాలని మార్కాపురం జిల్లా సీఐటీయూ ఉపాధ్యక్షుడు రఫీ డిమాండ్ చేశారు. అంగన్‌వాడీల సమస్యలను పరిష్కరించాలని మార్కాపురంలోని ఆర్అండ్‌బీ శాఖ కార్యాలయం ఎదుట గురువారం రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. కనీస వేతనం రూ.26 వేలకు పెంచాలని, పనిభారం తగ్గించాలన్నారు. మార్చి 2న విజయవాడలో మహా ధర్నా నిర్వహించనున్నట్లు చెప్పారు. ధర్నాకు ప్రజాసంఘాల నాయకులు బాల నాగయ్య, సుబ్బరాయుడు, హరి, చెన్నయ్యలు మద్దతు తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రఫీ

28న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక దక్షిణ బైపాస్‌లోని జిల్లా ప్రజాపరిషత్తు కార్యాలయంలో ఈ నెల 28వ తేదీన ఉదయం 10 గంటలకు జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం నిర్వహించనున్నట్లు సీఈవో చిరంజీవి తెలిపారు. సమావేశానికి ఏడు స్థాయీ సంఘాలకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో పాటు జిల్లా అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

ఒక రోజు ముందే పింఛన్ల పంపిణీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే (శనివారం) పింఛన్లు పంపిణీ చేయనున్నారు. పింఛన్ల కింద ప్రకాశం జిల్లాలోని 2,19,557 మందికి రూ. 95.38 కోట్లు; మార్కాపురం జిల్లాలోని 1,41,880 మంది లబ్ధిదారులకు రూ. 63.47 కోట్లు విడుదలయ్యాయి. ఈ మేరకు నిధులు రెండు జిల్లాల్లోని గ్రామ, వార్డు సచివాలయాల బ్యాంకు ఖాతాలకు జమయ్యాయి. సంబంధిత సచివాలయాల ఉద్యోగులు శుక్రవారం నగదు డ్రా చేసి శనివారం ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డీఆర్‌డీఏ పీడీ నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.

సాయి శషిని మల్టీ స్పెషాలిటి హాస్పిటల్
Let us make life healthy
సుందరయ్య భవన్ రోడ్, ఒంగోలు
ఉపాస్ సూపర్ స్పెషాలిటి హాస్పిటల్
ఇండియాలోనే ప్రతిష్ఠాత్మకమైన JIPMER పాండిచ్చేరి హాస్పిటల్ నందు DM, Endocrinology నందు విద్యను పూర్తి చేసి గత సంవత్సరం కాలంగా ఉపాస్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నందు వైద్య సేవలు అందిస్తూ... ఇప్పుడు సాయి శషిని హాస్పిటల్ నందు వైద్య సేవలు అందించుటకు ప్రతి రోజూ అందుబాటులో కలరు...
ప్రత్యేకతలు: అంతః స్రావ గ్రంథులు, హార్మోన్ల అసమతుల్యత, పిట్యూటరీ, థైరాయిడ్, అడ్రినల్ గ్రంథులు వంటి దీర్ఘకాలిక వ్యాధులకు, బి.పి., షుగర్, ఎండోక్రైనాలజీ వైద్య నిపుణులు

డా॥ వి. జయవర్ధన్
MBBS., MD, DM, Endocrinology
jipmer pondicherry
షుగర్, హార్మోన్స్ వైద్య నిపుణులు
డా॥ యన్.టి.ఆర్ వైద్య సేవా పథకం మరియు ఎంప్లాయిస్ హెల్త్ స్కీమ్, హెల్త్ ఇన్సూరెన్స్, క్యాష్‌లెస్ ద్వారా అందించబడును
అపాయింట్‌మెంట్ కొరకు : 08592 - 222227
సెల్: 9703008966 / 7989590201
సమయం: ఉదయం 10 గం॥ నుండి మ॥ 1గం॥ వరకు

నైపుణ్య శిక్షణ... భవితకు రక్షణ

- నిరుద్యోగుల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయి. ఏపీ నైపుణ్యాభివృద్ధి ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0)లో భాగంగా పలు రంగాల్లో శిక్షణ ఇవ్వనున్నారు. జిల్లాలోని కంభం, యర్రగొండపాలెం ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, కనిగిరి ప్రభుత్వ ఆదర్శ డిగ్రీ కళాశాలలో శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. వివిధ రకాల నైపుణ్య శిక్షణ కోర్సుల్లో 18 నుంచి 40 ఏళ్ల వయసు లోపు యువత ప్రవేశం పొందేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. ఈ నెల 28వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. ఒక్కో కేంద్రంలో 60 మంది చొప్పున మూడు కేంద్రాల్లో 180 మందికి శిక్షణ ఇవ్వనున్నారు. కనిగిరిలో సైబర్ సెక్యూరిటీ, సోషల్ మీడియా ఎనలిస్ట్, యర్రగొండపాలెం, కంభం కేంద్రాల్లో ఫీల్డ్ టెక్నీషియన్, కంప్యూటర్ పెరిఫెరల్స్‌పై శిక్షణనిస్తారు. పదోతరతి, ఆపై తరగతులు చదువుకున్న వారు కోర్సుల్లో చేరేందుకు అర్హులు. వివరాలకు కనిగిరి 8008822821, యర్రగొండపాలెం 9553945387, కంభం 8019311043 నంబర్లలో సంప్రదించాలనిచ నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా అధికారి కంచిబాబు సూచించారు. ఈ విషయమై జిల్లా ఉపాధి కల్పన అధికారి నదన్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం కల్పిస్తున్న శిక్షణతో మంచి భవిష్యత్తు ఉంటుందని, నిరుద్యోగులు శిక్షణ పొందితే ఉద్యోగ అవకాశాలొస్తాయని తెలిపారు. జిల్లాలో 180 మంది నిరుద్యోగులకు శిక్షణ పొందే అవకాశం ఉందని, తక్కువ కాలంలోనే ఉద్యోగాలు పొందే వీలు కలుగుతుందన్నారు. - న్యూస్‌టుడే, కంభం

ఇంటి స్థలాలకు అర్హుల నిరీక్షణ!

దరఖాస్తుల స్వీకరణతోనే కాలయాపన

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలతోపాటు పక్కాగృహాలు మంజూరు చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అందులో భాగంగా గతేడాది గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఇంకా అర్హులైన వారు ఉంటే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం ఉండనుంది. వీటిని క్షేత్రస్థాయిలో వీఆర్వో దగ్గర నుంచి అనుబంధ శాఖల అధికారులు విచారణ చేస్తారు. ఆరంచెల విధానం ద్వారా వారి అర్హతలను నెల రోజుల్లో నిర్ధారిస్తారు. ఇప్పటికే వచ్చిన అర్జీల్లో మండలాల వారీగా అర్హుల జాబితా రెవెన్యూ అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. ఇంతవరకు పట్టాలు పంపిణీ చేయకపోవడంతో పేదల సొంతింటి కలకు ఎదురు చూపులు తప్పడం లేదు.
- న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఒంగోలు సమీపంలోని ఎన్.అగ్రహారం వద్ద ఖాళీగా ఉన్న లేఅవుట్

3 వేల ప్లాట్లు ఖాళీ : గత వైకాపా ప్రభుత్వంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లో రెండు సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇంటి పట్టాలు ఇచ్చారు. లబ్ధిదారులందరికీ పక్కా గృహాలు మంజూరు చేసినా ఆయా కాలనీల్లో ఇంటి నిర్మాణానికి మౌలిక వసతులు లేకపోవడంతో సగానికిపైగా నిర్మాణ పనులు ప్రారంభించలేదు. కొందరు నిర్మించుకున్నా నివాస యోగ్యం కావడంతో గృహ ప్రవేశాలు చేయలేకపోయారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇంటి పట్టాలు, భూ సేకరణలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు ఒంగోలు నగరంలోని 22 వేల మంది లబ్ధిదారులకు ఎన్.అగ్రహారం, వెంగముక్కపాలెం వద్ద లేఅవుట్‌లో ఇంటి పట్టాలు ఇచ్చారు. వీరిలో 11 వేల మందిని అనర్హులుగా గుర్తించారు. తద్వారా ఆయా కాలనీల్లో మిగతా 11 వేల మందికి ఇంటి పట్టాలిచ్చే అవకాశం ఉంది. మిగతా లేఅవుట్లల్లో మరో 3 వేల పట్టాలు ఖాళీగా ఉన్నట్లు రెవెన్యూ శాఖాధికారులు గుర్తించారు.

- గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని లేఅవుట్లు: 800
- మొత్తం ఇంటి పట్టాలు : 79 వేలు
- అందులోని ఖాళీలు : 3 వేలు
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటి పట్టాలకు వచ్చిన దరఖాస్తులు : 5,700
- అందులోని అర్హులు: 1,225 మంది
- తిరస్కరణకు గురైనవి: 2,160

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 1-05-1960
మరణం: 14-02-2026
కీ॥శే॥ B. గంగాధరరావు గారు రిటైర్డ్ తహశీల్దార్
శ్రీనగర్ 1st లైన్, ఒంగోలు
మంచితనం మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి..
మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మా నాన్న "శ్రీ బి. గంగాధరరావు" గారు తేది: 14-02-2026 శనివారం స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...
కుటుంబసభ్యులు, ఒంగోలు
సెల్: 99489 99183
పెద్దకర్మ: తేది: 28-02-2026 శనివారం ఒంగోలులోని శ్రీనగర్ కాలనీ 1వలైన్ సెయింట్ జేవియర్స్ స్కూల్ వెనుక గల మా స్వగృహం నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది

(c) eenadu

నయనానందకరం.. సీతారాముల కల్యాణం

లక్ష్మణ సమేత సీతారాములు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గల శ్రీదేవీ భూదేవి సమేత ఆమలక లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీరామకోటి రాసిన పుస్తకాలను రామకోటి స్తూపంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వికాస తరంగిణి మహిళామణులు, భక్తులు పాల్గొన్నారు.

కల్యాణం వీక్షిస్తున్న భక్తులు

8న బాలబాలికల కబడ్డీ పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా భారతి ఆధ్వర్యంలో కబడ్డీ అసోసియేషన్ సహకారంతో అండర్-14 బాలబాలికల పోటీలు మార్చి 8న నిర్వహించనున్నట్లు క్రీడాభారతి అధ్యక్షుడు పి.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. సెప్టెంబర్ ఒకటి 2012 నుంచి సెప్టెంబర్ ఒకటి 2016 మధ్య జన్మించినవారు అర్హులన్నారు. పోటీలో పాల్గొనేవారు క్రీడా భారతి యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 98494 29839 ఫోన్ నంబరును సంప్రదించాలని సూచించారు.

పీఎంశ్రీ పాఠశాలల పరిశీలన

ఒంగోలు నగరం, కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: పీఎం శ్రీ పథకం కింద నిధులు అందజేస్తున్న విద్యాలయాలను సెంట్రల్ నోడల్ అధికారి గయాస్ ఉద్దీన్ అహ్మద్ గురువారం సందర్శించారు. నూతన విద్యావిధానం అమలులో భాగంగా పీఎం శ్రీ పాఠశాలల పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారులను నియమించారు. జిల్లాకు వచ్చిన సెంట్రల్ నోడల్ అధికారి ముందుగా కొండపిలోని అంబేడ్కర్ గురుకులాన్ని సందర్శించారు. విద్యార్థుల ప్రదర్శన చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఒంగోలు నగరంలోని కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించారు. ఆయనతోపాటు సమగ్ర శిక్షా ఏపీసీ దాసరి అనిల్‌కుమార్ ఉన్నారు. అనంతరం కలెక్టర్ రాజాబాబు, జేసీ కల్పనాకుమారిని కలిసి పాఠశాలల పురోగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సీవీ రేణుక పాల్గొన్నారు.

కొండపిలోని అంబేడ్కర్ గురుకులాన్ని సందర్శిస్తున్న పీఎంశ్రీ సెంట్రల్ నోడల్ అధికారి

ఆపదలో ప్రసన్నం.. అన్నివిధాలా అభయం

❖ రేపటినుంచే శింగరకొండ వార్షిక తిరునాళ్ల ❖ చురుగ్గా ఏర్పాట్లు

శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్

న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ 71వ వార్షిక తిరునాళ్లకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈనెల 28, మార్చి 1, 2 తేదీల్లో ఉత్సవాలు కొనసాగుతాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు విరివిగా హాజరవుతారు. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు తిరునాళ్ల ప్రధాన ఘట్టం జరగాల్సింది. ఈ ఏడాది పౌర్ణమి (మార్చి 3వ తేదీ) చంద్రగ్రహణం కారణంగా 2వ తేదీతో ఉత్సవాలు ముగిసే విధంగా అర్చకులు, అధికారులు నిర్ణయించారు.

కొండపై కొలువైన లక్ష్మీ నరసింహస్వామి

శింగరకొండ ముఖచిత్రం

వడివడిగా వసతుల కల్పన

భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. రహదారుల వెంబడిచెత్త తొలగింపు, క్యూలైన్‌లో భక్తులకు నీడ వసతి కోసం చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. అద్దంకి ఆర్డీవో లక్ష్మీప్రసన్న పర్యవేక్షణలో, దర్శి డీఎస్పీ బీ లక్ష్మీనారాయణ, సీఐ సుబ్బరాజు నేతృత్వంలో తిరునాళ్ల విజయవంతానికి కృషి చేస్తున్నారు. భక్తుల కోసం ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక బస్సులను గ్రామాల నుంచి క్షేత్రం వరకు నడపనుంది. క్యూలైన్లలో నిలబడే భక్తులకు, చిన్నారులకు పాలు, మంచినీరు అందించనున్నారు.

కొండపై లక్ష్మీనరసింహ స్వామి

❖ శింగరకొండ తిరుణాళ్ల ప్రారంభానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యే అవకాశం ఉంది. ఆయన ప్రత్యేకంగా పూజల్లో పాల్గొంటారని ఆలయ సిబ్బంది పేర్కొంటున్నారు. ఈసారి ఉత్సవాలకు కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్దకూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద కూడా గరుడ పతాకావిష్కరణ జరుగుతుంది. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పందిళ్లు వేస్తున్నారు. నీటి వసతి కల్పిస్తున్నారు.

ముగింపు రోజు వైభవంగా కల్యాణం

ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద తొలిరోజు గజవాహనసేవ, రెండోరోజు వాహనసేవ, మూడో రథోత్సవం జరుగుతాయి. లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద తిరుణాళ్ల ముగింపు రోజు ఉదయం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. రెండు దేవాలయాల పాలకమండళ్ల ఛైర్మన్‌లు చుండూరి మురళీసుధాకరరావు, గుంజి శ్రీనివాసరావు తోపాటు సహాయ కమిషనర్ మదమంచి తిమ్మానాయుడు, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

పోటీగా విద్యుత్తు ప్రభలు, సామాజిక సత్రాల ఏర్పాట్లు

తిరునాళ్లకు అద్దంకి పట్టణం, గ్రామాల నుంచి భారీ విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ప్రాంగణంలో తెదేపా-3, జనసేన-1, వైకాపా-2 ప్రభలు ఏర్పాటు చేయనున్నారు.

ఇద్దరు తహసీల్దార్ల బదిలీ

ఒంగోలు గ్రామీణం: పరిపాలన సౌలభ్యం నిమిత్తం ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జరుగుమల్లి తహసీల్దార్ మురళిని కందుకూరుకు, పుల్లలచెరువులో పనిచేస్తూ సెలవులో ఉన్న కె.వెంకటేశ్వర్లును జరుగుమల్లి మండలానికి నియమించారు. ఖాళీగా ఉన్న లింగసముద్రం మండలానికి కూడా ఎవరనేది రెండు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

ఉద్యోగోన్నతులు కల్పించాలని వినతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్వో అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం డీఆర్వో ఓబులేసును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 2012, 2014 ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికైన వీఆర్వోలు ఉమ్మడి జిల్లాలో మొత్తం 120 మంది ఉండగా, అందులో ఒక్కరికి కూడా ఉద్యోగోన్నతి కల్పించలేదన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా సున్నిపెంటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాల (బాలుర)లో 2026-27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సురేష్‌కుమార్, ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, మార్కాపురం, వైఎస్సార్ కడప, నంద్యాల, కర్నూలు, తిరుపతి, చిత్తూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య, అనంతపురం జిల్లాలకు చెందిన గిరిజన బాలురు ఆన్‌లైన్‌లో మార్చి 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మార్చి 8వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందని వివరించారు. మరిన్ని వివరాలకు 98856 70106, 80991 72737, 91778 19676 నంబర్లను సంప్రదించాలని కోరారు.

ఎల్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని గుంటూరు రోడ్డులోగల రవిప్రియ మాల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఎల్స్ షాపింగ్ మాల్‌ను గురువారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.మరిముత్తు మాట్లాడుతూ.. మొట్టమొదటి హోల్‌సేల్, రిటైల్ మాల్‌ను విశాలమైన స్థలంలో అన్ని హంగులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దుస్తులు, డ్రైఫ్రూట్స్, స్కూలు స్టేషనరీ, గిఫ్ట్ ఆర్టికల్స్, హౌస్‌హోల్డ్, ఇంపోర్టెడ్ టాయిస్, కాస్మోటిక్స్, ఫ్యాషన్ జ్యువెలరీ, ఫుట్‌వేర్ తదితర బ్రాండెడ్ వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. మాల్‌లో మరో విభాగాన్ని రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవిప్రియ మాల్ అధినేత కంది రవిశంకర్, ఎల్స్ మాల్ ప్రతినిధి చంద్రశేఖరెడ్డి, పారిశ్రామికవేత్త శిద్దా హనుమంతరావు, అయినాబత్తిన ఘనశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటా..

బాధ్యతలు స్వీకరించిన మార్కాపురం ఆర్డీవో ప్రభాకర్

మార్కాపురం, న్యూస్‌టుడే: మార్కాపురం రెవెన్యూ డివిజన్ పరిధిలోని ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని మార్కాపురం ఆర్డీవో పెంచల ప్రభాకర్ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా పౌరసరఫరాల మేనేజరుగా పని చేస్తున్న ప్రభాకర్‌ను బదిలీపై మార్కాపురం ఆర్డీవోగా ప్రభుత్వం నియమించింది. ఈమేరకు గురువారం ఆయన స్థానిక కార్యాలయంలో విధుల్లో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్‌లోని అన్ని మండలాల తహసీల్దార్లను సమన్వయం చేసుకుని ప్రజా సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహించే అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు నేరుగా కార్యాలయానికి వచ్చి సమస్యలు తెలియజేయాలని సూచించారు. బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కార్యాలయ పరిపాలన అధికారి రవీంద్రరెడ్డి, ఇతర అధికారులు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

నేటి నుంచి లక్ష్మీనరసింహుని తిరునాళ్ల

అద్దంకి: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తిరునాళ్ల మహోత్సవాలు 27 (శుక్రవారం రాత్రి) నుంచి ప్రారంభమై నాలుగు రోజుల పాటు జరుగుతాయని పాలకమండలి ఛైర్మన్ గుంజి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం అంకురార్పణం, అగ్నిప్రతిష్ఠ, గరుడ ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 28న ధ్వజారోహణంతో తిరునాళ్ల ఉత్సవాలు పూర్తిస్థాయిలో ప్రారంభమైనట్లు భావించాలన్నారు. మార్చి 2న ఉదయం స్వామి వారి కల్యాణం జరుగుతుందన్నారు. భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఉచిత ప్రసాదాలు, రవాణా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

పగిలిన పైపులైన్‌కు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

చీమకుర్తి, న్యూస్‌టుడే: రామతీర్థం జలాశయం నుంచి కనిగిరికి తాగునీటి సరఫరా చేసే పైపులకు మరమ్మతులు ప్రారంభించారు. చీమకుర్తి మండలం బక్కిరెడ్డిపాలెం సమీపంలో అమరావతి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే పక్కన వేసిన కనిగిరి నీటి పథకం పైపులైన్ పగిలి నీరు అండ్‌పాసు నుంచి పారింది. ఈ విషయమై 'పగిలిన కనిగిరి తాగు నీటి పైపులైన్' అనే శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 25న ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. పైపులకు మరమ్మతులు ప్రారంభించారు. జేసీబీతో మట్టిని తొలగించి గొట్టాలను మార్పిడి చేసే పనులు చేపట్టారు.

పేదరిక నిర్మూలనే లక్ష్యం

మద్దిపాడు: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే స్వర్ణాంధ్ర విజన్- 2047 ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర సమగ్ర ప్రణాళిక కన్సల్టెంట్ సాత్విక్‌సాయి తెలిపారు. గురువారం మండలంలోని కొలచనకోట గ్రామంలోని ఎస్టీ కాలనీలో పర్యటించి పేదల జీవన విధానం, వారి ఆర్థిక పరిస్థితి గురించి అధ్యయనం చేశారు. 2047 నాటికి రాష్ట్రం నుంచి పేదరికాన్ని తరిమికొట్టే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. ప్రత్యేకంగా గ్రామంలో ఉన్న 15 నిరుపేద కుటుంబాల వాస్తవిక జీవన ప్రమాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ ఏపీడీ నీలకంఠరెడ్డి, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రసాద్, స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు (ఎస్‌జీ ఎస్‌డబ్ల్యూ) మండల అధికారి హరిప్రసాద్, ఏపీఎం సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి మీరా, భాజపా మండల అధ్యక్షుడు వెంకటరమణ, తెదేపా నాయకుడు లాల్‌బహదూర్ పాల్గొన్నారు.

కొలచనకోటలో వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 137, రిటైల్ లైవ్ - 164, చికెన్ విత్ స్కిన్ - 238, చికెన్ స్కిన్‌లెస్- 271

బాలల సంక్షేమ కమిటీ పనితీరుపై జేసీ ఆగ్రహం

కమిటీ సభ్యుల నుంచి వివరాలు సేకరిస్తున్న జేసీ కల్పనాకుమారి

ఒంగోలు గ్రామీణం: విధి నిర్వహణ పట్ల జిల్లా బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) నిర్లక్ష్యంపై సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక రామనగర్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం జిల్లా బాలల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె సీడబ్ల్యూసీ పనితీరుతోపాటు, పిల్లల వివరాలపై ఆరా తీశారు. ఛైర్మన్ రామాంజనేయులు, సభ్యులు శివశంకర్ మూడుసార్లు సమీక్షకు హాజరు కాకపోవడంపై ప్రశ్నించారు. మిగతా సభ్యులు పెండింగ్ కేసులపై పొంతన లేని సమాధానాలు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు సంబంధించి 14 రకాల నివేదికలు ఉండాలని, అందుకు సరైన దస్త్రాలు లేకపోగా.. ప్రస్తుత పిల్లల తల్లిదండ్రులు, బంధువుల సమాచారం సేకరించి వారికి ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు. 2022 నుంచి ఇప్పటివరకు ఎంత మంది ఉన్నారో వారి పూర్తి నివేదికలు ఫారం-16లో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి నాగమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి దినేష్‌కుమార్, డీపీవో షేక్ ఫరూక్ బాషా పాల్గొన్నారు.

ఉద్యోగులు, పింఛనుదారుల బకాయిలు చెల్లించాలి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.25 వేల కోట్లతోపాటు, ఉద్యోగ విరమణ తర్వాత ఇవ్వాల్సిన గ్రాట్యుటీ, పీఎఫ్ చెల్లింపులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2010కు ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మార్చి 10న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శేషారావు మాట్లాడుతూ.. 2023 జులైలో ఇవ్వాల్సిన పీఆర్సీ ఇప్పటికీ ఇవ్వకపోగా, కనీసం కమిషన్‌ను కూడా నియమించలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలతోపాటు, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. యాప్‌ల పనిభారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు షేక్ బషీరున్నిసా, విజయసారథి, రఘుబాబు, కె.సుబ్బారావు, అంకిరెడ్డి, పరిటాల సుబ్బారావు, ఎంవీ.కృష్ణయ్య పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టిన ఉపాధ్యాయులు

అడుగు వేయాలంటే మురుగు తొక్కాల్సిందే!

గిద్దలూరు మండలం సంజీవరాయునిపేట పంచాయతీ దంతెరపల్లె బీసీకాలనీకి వెళ్లే సిమెంట్ రహదారి పరిస్థితి ఇది. కాలువ వ్యవస్థ సరిగా లేక ఇళ్లలోని వాడుక నీరంతా రోడ్డుపైనే నిలిచిపోతోంది. మురుగు తొక్కితేనే తప్ప నివాసితులు బయటకు రాలేని దుస్థితి నెలకొంది. తీవ్ర దుర్గంధం వెదజల్లడంతో పాటు... దారంతా నాచుపట్టడంతో పిల్లలు, వృద్ధులు జారి పడిపోతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి... ఈ ప్రాంతాన్ని శుభ్రం చేయించడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు చర్యలు తీసుకోవాలని విన్నవిస్తున్నారు.

– న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం

లేగదూడల పెంపకంపై శ్రద్ధ చూపండి

రైతుకు ప్రోత్సాహకం అందిస్తున్న ఏడీ రమేష్, వైద్యులు

తర్లుపాడు, న్యూస్‌టుడే: మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలోని మేకలవారిపల్లిలో మార్కాపురం ఏడీ రమేష్ ఆధ్వర్యంలో గురువారం లేగదూడల అందాల పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల వ్యాపారంలో పడి రైతులు దూడలపై సరైన శ్రద్ధ చూపకపోవడంతో లేగదూడలు మధ్యలో మరణిస్తున్నాయని తద్వారా భవిష్యత్తులో వచ్చే లాభాన్ని నష్టపోతున్నారని తెలిపారు. అందుకే రైతుల్లో ప్రోత్సాహం పెంచేందుకు వారి లేగ దూడల అందాల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ ప్రదర్శనలో ఏడాదిన్నర లేగదూడలను అనుమతించినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం గేదెలు, దూడలు ఆరోగ్యంగా ఉండేందుకు బలం, నట్టల నివారణ మందులను ఉచితంగా అందించినట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల పశువైద్యాధికారులు ఆశ, సౌజన్య, విష్ణువర్ధన్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హైవే మలుపు... విస్తరించక ముప్పు

అనంతపురం - అమరావతి జాతీయ రహదారిలో కంభం పెట్రోలు బంకు వద్ద పరిస్థితి ఇది. డివైడర్ వద్ద వాహనాలు యూ టర్న్ తీసుకునేందుకు ఏర్పాటు చేసిన మలుపు మార్గం తగినంత వెడల్పు లేక తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా రాత్రివేళ దారి సరిగా కనిపించక వాహనాలు డివైడర్‌పైకి దూసుకుపోతున్నాయి. ఇప్పటికే పదుల సంఖ్యలో దుర్ఘటనలు చోటుచేసుకుని పలువురు గాయపడ్డారు. ఈ విషయమై జాతీయ రహదారి అధికారులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని... ఇప్పటికైనా స్పందించి మలుపు మార్గం విస్తరణకు చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, కంభం

రెవెన్యూ సమస్యలపై ప్రజలను తిప్పకండి

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రెవెన్యూ శాఖలో నెలకొన్న సమస్యలు పరిష్కరించుకుండా ప్రజలను కార్యాలయాల చుట్టూ పదేపదే తిప్పించుకోవద్దని మార్కాపురం జిల్లా జాయింట్ కలెక్టర్ పులి శ్రీనివాసులు అన్నారు. గురువారం యర్రగొండపాలెం వచ్చిన ఆయన స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులు, సిబ్బందితో రెవెన్యూ సమస్యలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు.

60 వేలకుపైగా ఇతరులకు నమోదు

జిల్లాలో 21 మండలాల్లో 60 వేలకు పైగా సర్వేనంబర్లు వివిధ కారణాలతో ఇతరులకు నమోదైనట్లు పేర్కొన్నారు. 6 నెలల సమయాన్ని తీసుకుని ప్రభుత్వ నిబంధనల మేరకు పరిష్కారం చూపిస్తామన్నారు. 22ఏ కింద నమోదైన భూములను పరిశీలించి పరిష్కరిస్తామన్నారు. రెవెన్యూ రికార్డుల్లో నిజమైన రైతులను గుర్తించి ఆన్‌లైన్ చేయాలని ఆదేశించామన్నారు.

భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు

వాగు పోరంబోకు భూములు, ఇతర ప్రభుత్వ భూములు ఆక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. యర్రగొండపాలెం రాళ్లవాగు భూములకు కొలతలు వేసి హద్దులు చూపి, రాళ్లు పాతాలని తహసీల్దార్ మంజునాథ్‌రెడ్డిని ఆదేశించారు. ఆక్రమణకు గురైన వాగు భూముల్లో ఎక్కడెక్కడ రియల్‌ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. వారిపేర్లు, ఎంత ఆక్రమించారు తదితర వివరాలు నమోదు చేయాలని, ఆ రిపోర్టును తనకు అందించాలని ఆదేశించారు. గతంలో భూముల విషయంలో అవకతవకలకు పాల్పడిన తహసీల్దార్లను తానే సస్పెండ్ చేసినట్లు వివరించారు. ఇందులో వై.పాలెం ఒకరు, దర్శిలో ఒకరు ఉన్నారన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా పారదర్శకంగా సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజునాథ్‌రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

మాట్లాడుతున్న జేసీ శ్రీనివాసులు

హత్యకు దారితీసిన భూ తగాదా

❖ కేసును ఛేదించిన పోలీసులు

రాయచోటి, గాలివీడు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం వడిశలవంకపల్లిలో ఈ నెల 17న జరిగిన హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. సీసీ కెమెరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి 10 రోజుల్లోనే నిందితులను పట్టుకోగలిగామని రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన హత్యోదంతంపై వివరాలు వెల్లడించారు. వడిశలవంకపల్లికు చెందిన రామకృష్ణారెడ్డి (62) ఈ నెల 17న మామిడి తోట వద్దకు వెళ్లగా అప్పటికే కాపు కాసిన నిందితులు ముఖంపై పెప్పర్ స్ప్రే వేసి కింద పడిపోగానే గొంతు కోసి హత్య చేశారన్నారు.

❖ తరచూ అర్జీలు పెడుతూ ఇబ్బంది

రామకృష్ణారెడ్డికి అదే గ్రామంలోని వరుసకు దాయాది అయిన మహేశ్వర్‌రెడ్డికి మధ్య భూ వివాదాలు ఉండేవన్నారు. రామకృష్ణారెడ్డి తరచూ అర్జీలు పెడుతూ మహేశ్వర్‌రెడ్డిని ఇబ్బంది పెట్టేవారన్నారు. ఈ పరిస్థితుల్లో రామకృష్ణారెడ్డిని హతమార్చాలని భావించి మహేశ్వర్‌రెడ్డి వ్యూహం పన్నారన్నారు. అతనికి వరుసకు బావమరిదైన లోకనాథ్‌రెడ్డి ఇంటికి వైఎస్సార్ కడప జిల్లా లింగాల మండలం కర్నపాపయ్యపల్లెకు చెందిన పెద్దారెడ్డి వచ్చారన్నారు. ఆ సమయంలోనే రామకృష్ణారెడ్డిని హత్య చేయాలని అందుకు అవసరమైన డబ్బులు ఇస్తానని మహేశ్వర్‌రెడ్డి చెప్పారు. దీంతో పెద్దారెడ్డి తన స్నేహితుడైన వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలానికి చెందిన కుళాయప్ప, మార్కాపురం జిల్లా కనిగిరి మండలం చాకిరాళ్ల గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డిలతో మాట్లాడుకొని హత్య చేసేందుకు రూ.10 లక్షలకు సుపారీ కుదుర్చుకున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజునాయక్, గాలివీడు ఎస్సై నరసింహారెడ్డి, సాంకేతిక సిబ్బంది దర్యాప్తును వేగవంతం చేశారన్నారు.

❖ నిందితుల్లో బీటెక్ విద్యార్థులు

రామకృష్ణారెడ్డిని హత్య చేసిన వారిలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ఉండడం అందరినీ విస్మయానికి గురిచేసింది. కనిగిరిలోని ఏబీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వారు చదువుతున్నారని డీఎస్పీ తెలిపారు. చేసిన అప్పులు తీర్చాలన్న ఆశతో హత్య చేసేందుకు సిద్ధమయ్యారన్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజి, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

REAL ESTATE

PLOT FOR SALE

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

JOBS

హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఒంగోలు ప్రముఖ జ్యువెలర్ మాల్‌లో పనిచేయుటకు. జీతం: 9500/-. డ్యూటీ 8 గం., 4 వీక్లీ ఆఫ్స్. ✆ 7285963951, 9392272725.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేయుటకు లేడీ స్వీపర్లు, టిఫిన్ మాస్టర్స్, హాస్టల్ వార్డెన్లు (ఆడ/మగ) కావలెను. వల్లూరు, సూరారెడ్డిపాలెం, టంగుటూరు, నాయుడుపాలెం, పెళ్లూరు మరియు ఒంగోలు పట్టణ నివాసితులకి మాత్రమే సంప్రదించండి. సెల్: 88865 66626, 95814 56389.

ఒంగోలులోని ప్రముఖ రెస్టారెంట్‌నందు పనిచేయుటకు మేనేజర్, కెప్టెన్, స్టీవర్ట్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cell: 99850 95888, 96427 77756.

శ్రీరామ్‌చిట్స్ ఒంగోలులో పనిచేయుటకు మార్కెటింగ్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలీకాలర్స్ కావలెను. జీ:16వేలు +ఇన్సెంటివ్స్. అ:ఇంటర్, ఏదైనా డిగ్రీ. టూవీలర్ తప్పనిసరి. వ:32Yలోపు ✆90306 89662

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను: ఒంగోలు అద్దంకి బస్టాండ్ ఏరియాలో పనిచేయుటకు. జీతం: 14000/-, ఇతర సదుపాయాలు కలవు. ✆ 7285963951, 9392272725

EENADU e CLASSIFIEDS అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం. ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు..

B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే

వివరాలకు..

97011 12824

ఒంగోలు 80087 09902

మార్కాపురం 80081 11050

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 500

Colour : రూ. 700

ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

కనిగిరి పాఠశాల విద్యార్థులకు అల్పాహారం అందిస్తున్న డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి, ఎంఈవోలు, ఉపాధ్యాయులు

కనిగిరి

• కనిగిరి • గిద్దలూరు

పది విద్యార్థులకు అల్పాహారం

❑ 'ఈనాడు' చొరవ... డీసీఎంఎస్ ఛైర్మన్ తోడ్పాటు

కనిగిరి, న్యూస్‌టుడే: పదో తరగతిలో మంచి ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ఆయా పాఠశాలల్లో ప్రత్యేకంగా వంద రోజుల కార్యాచరణ అమలు చేస్తోంది. ఇందులో భాగంగా సాయంత్రం అదనపు తరగతులు నిర్వహిస్తోంది. ఆ సమయంలో ఉపాహారం అందక... ఆకలితో విద్యార్థులు చదువుపై దృష్టి సారించలేకపోతున్నారు. ఈ నేపథ్యంలో 'ఈనాడు' చొరవ చూపడంతో... విద్యార్థులకు ఇబ్బంది లేకుండా అల్పాహారం అందించేందుకు డీసీఎంఎస్ ఛైర్మన్ శ్యామల కాశిరెడ్డి ముందుకువచ్చారు. ఆ మేరకు గురువారం.. . కనిగిరి ప్రభుత్వ ఉన్నత పాఠశాల, పాతపాడు, లింగారెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలల్లోని సుమారు 250 మందికి పంపిణీ చేశారు. పరీక్షలు పూర్తయ్యేవరకు ఈ క్రతువు కొనసాగిస్తామని తెలిపారు. సర్కారు బడులను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ప్రైవేటు విద్యాలయాలకు మించి యూనిఫాం, పుస్తకాలు, బ్యాగులు, రుచికరమైన భోజనం వంటి సదుపాయాలు కల్పిస్తోందన్నారు. 'ఈనాడు' ఆధ్వర్యంలో విద్యార్థులకు అల్పాహార సేవ చేయడం ఆనందంగా ఉందన్నారు. ఎంఈవోలు ఉడుముల నారాయణరెడ్డి, సుబ్బారావు; కనిగిరి, లింగారెడ్డిపల్లి, పాతపాడు జడ్పీ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జి.సంజీవ, జి.కోటిరెడ్డి, ఎస్.వి.రమేష్ బాబు, ఉపాధ్యాయులు పి.రత్నం, భోగేశ్వరరావు, ఓబులరెడ్డి, బాలచందర్, కోటిరెడ్డి, జి.వెంకట్రావు, పి.హరికృష్ణారెడ్డి, ఎస్.వెంకటేశ్వర్లు, ఆర్.ఆదినారాయణ, నాగిరెడ్డి, మాలకొండారెడ్డి, విజయలక్ష్మి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి పంపిణీ

రాచర్ల, న్యూస్‌టుడే: జేపీ చెరువు జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చిన్ని ఎడ్యుకేషనల్ రూరల్ డెవలప్‌మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గురువారం పరీక్ష సామగ్రి పంపిణీ చేశారు. ప్రధానోపాధ్యాయుడు వెంకటరంగయ్య, దాత వరుమారి లక్ష్మీనారాయణ, సొసైటీ అధ్యక్షుడు మాగులూరి శ్రీకాంత్... అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెత్త నుంచి సంపద ఉత్తిమాటే!

న్యూస్‌టుడే – సి.ఎస్.పురం, పామూరు

అటు గ్రామాల్లో వ్యర్థాల సమస్యకు పరిష్కారం ఇటు పంచాయతీలకు అదనపు ఆదాయం సమకూర్చే లక్ష్యంతో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు నిరుపయోగంగా మారాయి. వీటిని అందుబాటులోకి తేవాలని అధికారులు చెబుతున్నా క్షేత్రస్థాయిలో పరిస్థితి మాత్రం భిన్నంగా ఉంది.

గత ప్రభుత్వ నిర్లక్ష్యం...

అప్పటి తెదేపా ప్రభుత్వ హయాంలో కనిగిరి నియోజకవర్గంలో 127, గిద్దలూరు నియోజకవర్గంలో సుమారు 90 గ్రామాల్లో చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో నిర్మాణానికి రూ.7 లక్షల నుంచి రూ.10 లక్షలు ఖర్చు చేశారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను ఇక్కడకు చేర్చి... పనికొచ్చే వ్యర్థాలతో కంపోస్టు తయారు చేయాల్సి ఉంది. నామమాత్రపు ధరకు రైతులకు ఆ ఎరువు అందించాలి. కేంద్రాలు ఏర్పాటైన తొలినాళ్లలో ఈ ప్రక్రియ బాగానే సాగింది. తరువాత వచ్చిన వైకాపా ప్రభుత్వం వీటిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడంతో సమస్య నెలకొంది. కనీస నిర్వహణ సైతం లేక... షెడ్లు, కంపోస్టు తొట్టెలు శిథిలావస్థకు చేరాయి. పిచ్చి మొక్కలు పెరిగి పరిసరాలు అధ్వానంగా మారాయి.

దారుల పక్కన పారబోత...

ప్రస్తుతం వ్యర్థాలను రహదారుల పక్కన, ఖాళీ స్థలాల్లో పారబోస్తుండడంతో సమస్య నెలకొంటోంది. కొన్ని చోట్ల వాటికి నిప్పు పెడుతుండడంతో మరిన్ని చిక్కులు తప్పడం లేదు. కేంద్రాలను వినియోగంలోకి తెస్తామని అధికారులు చెబుతున్నా పరిస్థితిలో మార్పు లేదు. ఈ విషయమై కనిగిరి డివిజనల్ అభివృద్ధి అధికారి కల్లి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... సంపద కేంద్రాలను వినియోగంలోకి తీసుకురావాలని ఇప్పటికే స్థానిక అధికారులను ఆదేశించామన్నారు. చెత్త సేకరణ, ఘన వ్యర్థాల నిర్వహణను గాడిన పెట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

పామూరు మండలం పడమటి కట్టకిందపల్లిలోని సంపద కేంద్రం పరిస్థితి ఇది

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కనిగిరి : 8008574114

గిద్దలూరు పట్టణం : 8008574135

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: కంభం: నార్తిరక కంభం చెరువుకు వెళ్లే రహదారి పలు చోట్ల దెబ్బతినడంతో ఇబ్బంది వచ్చే సందర్భంలో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. – రంగనాయకులు

✓: రోడ్డు బాగుకు చర్యలు తీసుకుంటాం. – పోపారావు, ఆర్అండ్‌బీ జేఈ

?: అర్ధవీడు: దొనకొండ ఎస్సీ కాలనీలోని మట్టి దారి చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారి అవస్థలు తప్పడం లేదు. – నరసయ్య

✓: సీసీ రోడ్డు ఏర్పాటుకు ప్రతిపాదించాం. అనుమతులు రాగానే పనులు చేపడతాం. – రాజేష్, పంచాయతీ కార్యదర్శి

?: అర్ధవీడు: యాచవరం ఎస్సీ కాలనీలో కాలువల వల్ల ఇళ్ల ముందే మురుగు నిలిచి దుర్వాసన, దోమల సమస్య పెరిగింది. – నాగయ్య

✓: పరిశీలించి... సమస్య లేకుండా చూస్తాం. – సురేష్, పంచాయతీ కార్యదర్శి

?: హనుమంతునిపాడు: కూటాగుండ పంచాయతీ మల్లవరం గ్రామానికి పైప్‌లైను వేయక సాగర్ నీరు అందటం లేదు. – కె.వెంకటేశ్వర్లు

✓: అప్పట్లో నిధుల కొరతతో పైప్‌లైను వేయలేదు. తాజాగా అంచనాలు రూపొందించాం. త్వరలో సమస్య పరిష్కరిస్తాం. – శ్రీకాంత్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ

?: కనిగిరి: పట్టణంలోని ఏబీఎం కాంపౌండ్, పరిసర ప్రాంతాల్లో వీధి దీపాలు వెలగక రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బంది పడుతున్నాం. – స్థానికులు

✓: సిబ్బందిని పంపి దీపాలకు మరమ్మతులు చేయిస్తాం. – కోటేశ్వరరావు, మున్సిపల్ ఏఈఈ

ప్రతిభ చాటిన చిన్నారులకు అభినందనలు

చిన్నారికి బహుమతి అందజేస్తున్న ఎంఈవో అబ్దుల్‌సత్తార్

కంభం: మండలంలోని పలు బడుల విద్యార్థులను గురువారం ప్రశంసించినట్లు ఎంఈవో అబ్దుల్ సత్తార్ తెలిపారు. పాఠశాల విద్య అడిషనల్ డైరెక్టర్ ఎ.సుబ్బారెడ్డి... గూగుల్ మీట్ ద్వారా వివిధ పాఠశాలల విద్యార్థులతో గురువారం ముచ్చడించారు. పిల్లల భాషా నైపుణ్యాలు, గణిత సామర్థ్యాలను పరీక్షించారు. ఆది ఆంధ్ర పాఠశాల ఒకటో తరగతి విద్యార్థి సంహిత ఇరవై ఎక్కాలు చెప్పడం, యర్రబాలెం పాఠశాల మూడో తరగతి విద్యార్థిని శ్రీలక్ష్మి ఆంగ్ల పాఠాన్ని అనర్గళంగా చదవడంతో వారిని అభినందించారని ఎంఈవో అబ్దుల్ సత్తార్ తెలిపారు. ప్రతిభ చూపిన పిల్లలకు ఎంఈవో పత్యేకంగా బహుమతులు అందజేశారు.

కుటుంబ సర్వే తీరుపై సమీక్ష

పామూరు, న్యూస్‌టుడే: నిర్దేశిత సమయంలోగా ఏకీకృత కుటుంబ సర్వే పూర్తి చేయాలని డిప్యూటీ ఎంపీడీవో హజరత్ అలీ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. పీ4లో భాగంగా బంగారు కుటుంబాలను గుర్తించి వారికి మార్గదర్శులను అనుసంధానం చేయాలని తెలిపారు. సంపూర్ణ అక్షరాస్యత సాధనలో భాగంగా నిర్వహిస్తున్న అక్షరాంధ్ర కార్యక్రమంలో నిరక్షరాస్యులైన పొదుపు మహిళలంతా పాల్గొనేలా చూడాలన్నారు. సిటిజన్ ఈకేవైసీ తదితరాలపై సమీక్షించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

దుప్పి మాంసం విక్రయం... అదుపులో ఇద్దరు వ్యక్తులు

అర్ధవీడు, న్యూస్‌టుడే: దుప్పి మాంసం విక్రయించిన కేసులో ఇద్దరు వ్యక్తులను అటవీ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. అర్ధవీడు మండలం పాపినేనిపల్లిలో చోటుచేసుకున్న ఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. స్థానికుల సమాచారం మేరకు.. రెండు రోజుల క్రితం గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు మొరసకుంట సమీపంలోని మొక్కజొన్న తోటలకు విద్యుత్తు తీగలు అమర్చి దుప్పిని వేటాడారు. అనంతరం దాని మాంసాన్ని స్థానికంగా విక్రయించారు. అటవీ అధికారులకు విషయం తెలియడంతో ఆయా పంట పొలాల వద్ద బుధవారం పరిశీలన చేపట్టారు. దుప్పి తల, చర్మం, ఇతర అవశేషాలను గుర్తించారు. దీంతో ఆయా పొలాలకు చెందిన ఇద్దరి వ్యక్తులను అదుపులోకి తీసుకుని తురిమెళ్ల అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ఈ విషయాన్ని అటవీ అధికారులు గోప్యంగా ఉంచారు.

ఆశాలకు కనీస వేతనాలివ్వాలి

గిద్దలూరు పట్టణం, న్యూస్‌టుడే: ఆశా వర్కర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంఘం నాయకురాలు జి.విశ్రాంతమ్మ డిమాండ్ చేశారు. గిద్దలూరు సీఐటీయూ కార్యాలయంలో గురువారం నిర్వహించిన ఆశా వర్కర్ల యూనియన్ సమావేశంలో ఆమె మాట్లాడారు. కనీస వేతనాలు అమలు చేయాలని, అర్హత ఉన్న వారికి ఉద్యోగోన్నతి కల్పించాలని, పనిభారం తగ్గించాలని కోరారు. ఈ మేరకు మార్చి 5న విజయవాడలో తలపెట్టిన ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. సంఘం ప్రతినిధులు సరోజ, బి.జోష్మి, మైనాజ్, రమాదేవి, అంజలి, చాందిని, ఎస్తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

కనిగిరి: ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు

గిద్దలూరు: తహసీల్దారు ఆంజనేయరెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల ధర్నా

కనిగిరి, న్యూస్‌టుడే: ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని కనిగిరి ఆర్డీవో కార్యాలయం ఎదుట ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో గురువారం నిరసన చేపట్టారు. సంఘం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ మాట్లాడుతూ... జూన్ 2024 నుంచి వర్తించేలా 30 శాతం మధ్యంతర భృతి, పన్నెండో పీఆర్సీ నియమించి జులై 2023 నుంచి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి ఆరు నెలలకు మంజూరు చేయాల్సిన కరవుభత్యం, ఉద్యోగ విరమణ అనంతరం రావాల్సిన సౌలభ్యాలు, సరెండర్ లీవులు ఏవీ సకాలంలో చెల్లించడం లేదని విమర్శించారు. జిల్లా అధ్యక్షుడు షేక్ నాయబ్‌రసూల్, నాయకులు కుడారి రామ్మోహన్, పొట్టేళ్ల మాలకొండయ్య, హజరత్‌రెడ్డి, హుస్సేన్, పున్నమ్మ, సునీతాదేవి, మహేశ్వరి, భవాని, అరుణ, సుభాషిణి పాల్గొన్నారు. ● గిద్దలూరు పట్టణం: తహసీల్దారు కార్యాలయం ఎదుట చేపట్టిన ధర్నాలో ఏపీటీఎఫ్ గిద్దలూరు జోనల్ కన్వీనర్ టి.సుబ్బరాయుడు మాట్లాడారు. అర్హత కలిగిన స్కూల్ అసిస్టెంట్లకు అధ్యాపకులుగా ఉద్యోగోన్నతి కల్పించాలని, ఉన్నత పాఠశాల నుంచి 1 నుంచి 5 తరగతులను వేరు చేయాలని కోరారు. పాత పెన్షన్ విధానం అమలు చేయాలన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దారు ఎం.ఆంజనేయరెడ్డికి అందజేశారు. ఎ.రమేష్‌బాబు, ఎం.వెంకటరామిరెడ్డి, కె.మూర్తయ్య, జిల్లా కౌన్సిలర్ సీహెచ్ శ్రీనివాసులు, ఎల్వీ రమణారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇంటి పన్ను వసూళ్లపై ప్రత్యేక దృష్టి

పామూరు, న్యూస్‌టుడే: వచ్చే పది రోజుల్లో పామూరులో ఇంటి పన్ను వసూళ్ల లక్ష్యాన్ని పూర్తి చేయాలని డీడీవో కె.శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. మొత్తం డిమాండ్ రూ.2.18 కోట్లు కాగా ఇప్పటి వరకు నలభై శాతం మాత్రమే వసూలు కావడంపై సిబ్బందిని ప్రశ్నించారు. బకాయిల వసూలుకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టాలని సూచించారు. గురువారం... రూ.2.65 లక్షలు వసూలైనట్లు సిబ్బంది తెలిపారు. సమావేశంలో ఎంపీడీవో నారాయణ గుప్తా, సుందరరామయ్య, అరవిందరెడ్డి పాల్గొన్నారు.

అడుగుకో గుంత... రాకపోకలకు చింత

గిద్దలూరు మండలం దొడ్డంపల్లె నుంచి ఓబులాపురానికి వెళ్లే రహదారి నిండా గోతులతో అధ్వానంగా తయారైంది. రాళ్లు తేలడంతో ద్విచక్రవాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. తరచూ టైర్లు పంక్చరవుతున్నాయని వాపోతున్నారు. రాత్రి వేళ గోతులు కనిపించక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని... సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం**

బడి మార్గం... చిల్లచెట్లమయం

రాచర్లలోని ఆరవీటికోట రహదారిలో ఈద్గా నుంచి జడ్పీ ఉన్నత పాఠశాల వరకు రోడ్డుకు ఇరువైపులా చిల్లచెట్లు పెరిగాయి. దారిపైకి కొమ్మలు విస్తరించడంతో నిత్యం ఇటుగా రాకపోకలు సాగించే విద్యార్థులు, పొలాలకు వెళ్లే రైతులు ఇబ్బంది పడుతున్నారు. చిల్లచెట్ల తొలగింపునకు పంచాయతీ సిబ్బంది చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. సమస్య పరిష్కరిస్తామని పంచాయతీ కార్యదర్శి శివరామకృష్ణ తెలిపారు. **- న్యూస్‌టుడే, రాచర్ల**

మురుగు పోయే దారి లేక!

బేస్తవారపేట అంకాలమ్మ వీధిలో కాలువలు సరిగా లేక ఇళ్లలోని వాడుక నీరంతా రహదారిపైకి చేరుతోంది. దుర్వాసనతో పాటు దోమల సమస్య పెరిగి స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. పంచాయతీ సిబ్బంది సైతం సరిగా పట్టించుకోక కొన్నిసార్లు తామే మురుగు తొలగించుకోవాల్సి వస్తోందని వారు వాపోతున్నారు. అధికారులు స్పందించి పక్కా కాలువ నిర్మించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. **- న్యూస్‌టుడే, బేస్తవారపేట**

పడిపోయేలా ఉంది... పట్టించుకోండి

కొమరోలు-6 అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీ పరిస్థితి ఇది. నిలువునా బీటలు వారి ఏ క్షణమైనా కూలిపోయేలా ఉంది. ఈ కేంద్రానికి నిత్యం పదిహేను మంది చిన్నారులు వస్తుంటారు. ఆ పరిసరాల్లోనే తిరుగుతుంటారు. స్థానిక పిల్లలు సైతం ఇక్కడే ఆడుతుంటారు. ప్రమాదం పొంచి ఉన్నందున... ఐసీడీఎస్ అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, కొమరోలు గ్రామీణం**

అసంపూర్తిగా వదిలేశారు!

గిద్దలూరు మండలం సంజీవరాయునిపేటలో గత వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతు భరోసా కేంద్రం పరిస్థితి ఇది. బిల్లులు కాకపోవడంతో అసంపూర్తిగా వదిలేశారు. ప్రస్తుతం సహకార సంఘం భవనంలో అరకొర వసతుల మధ్య సిబ్బంది సేవలందించాల్సి వస్తోంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చొరవ చూపి పనులు పూర్తి చేసి నూతన భవనాన్ని అందుబాటులోకి తీసుకురావాలని రైతులు విన్నవిస్తున్నారు. **- న్యూస్‌టుడే, గిద్దలూరు పట్టణం**

రహదారి నిబంధనలతో ప్రమాదాలకు అడ్డుకట్ట

పాఠశాల బస్సు పత్రాలు పరిశీలిస్తున్న ఎంవీఐ రవికుమార్

పామూరు, న్యూస్‌టుడే: నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని దర్శి మోటారు వాహనాల తనిఖీ అధికారి పి.రవి కుమార్ హెచ్చరించారు. పామూరులో గురువారం తనిఖీలు నిర్వహించి... పన్ను చెల్లించని ఓ ప్రైవేట్ పాఠశాల బస్సు, రెండు టిప్పర్లపై రూ.1.55 లక్షల జరిమానా విధించారు. వాహనాలను కండిషన్‌లో ఉంచాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని తెలిపారు. ప్రతి ఒక్కరు భద్రతా నియమాలు పాటించాలని తద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చని పేర్కొన్నారు.

అగ్నిమాపక శకటం మంజూరుకు వినతి

కంభం, న్యూస్‌టుడే: కంభం అగ్నిమాపక కేంద్రానికి రెండు శకటాలు మంజూరు చేయాలని కోరుతూ షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాటమాల చెన్నకేశవరావు... ఆ శాఖ అడిషనల్ డైరెక్టర్ ఉదయ్‌కుమార్‌ను విజయవాడలో గురువారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ నెల 18న ఈనాడులో 'శకటం .. చూస్తేనే నీరసం' శీర్షికన ప్రచురితమైన కథనం కాపీని జత చేశారు. సమస్య తీవ్రతను తెలియజేశారు. కొత్త వాహనం కేటాయింపునకు చర్యలు తీసుకుంటామని ఏడీ చెప్పినట్లు తెలిపారు.

సత్తా చాటిన పామూరిపల్లి కోడెలు

రాచర్ల, న్యూస్‌టుడే: ఆలయ ప్రతిష్ఠా మహోత్సవాల్లో భాగంగా జేపీ చెరువులో గురువారం నిర్వహించిన ఎడ్ల బలప్రదర్శన పోటీలు ఉత్సాహంగా సాగాయి. కొమరోలు మండలం పామూరిపల్లికి చెందిన కామూరి రమణారెడ్డి, గోపు రమణారెడ్డి ఎడ్ల జత 3,274 అడుగుల మేర బండ లాగి ప్రథమ స్థానంలో నిలిచాయి. మేడంవారిపల్లి శ్రీరాములు, గిద్దలూరు వాసి కైప వెంకటరమణారెడ్డి; అర్ధవీడు మండలం బొల్లుపల్లికి చెందిన ఎస్కే పెద్ద మీరావలి; శంకరాపురానికి చెందిన కొంకాల రమణయ్య ఎడ్ల జతలు వరుసగా తరువాతి స్థానాల్లో నిలిచాయి. ఆయా యజమానులకు వరుసగా రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.8 వేలు, రూ.6 వేలు చొప్పున నగదు బహుమతులు అందజేశారు. ముందుగా పోటీలను నెమలిగుండ్ల రంగనాయకస్వామి ఆలయ ఛైర్మన్ సిద్ధం నరసింహులు ప్రారంభించారు.

పోటీలో బండ లాగుతున్న ఎడ్ల జత

నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు చర్యలు

పామూరు, న్యూస్‌టుడే: ఎక్కడా లో ఓల్టేజీ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటున్నట్లు విద్యుత్తు శాఖ ఈఈ ఉమాకాంత్ తెలిపారు. పామూరులో విద్యుత్తు సమస్యల పరిష్కారం దిశగా 3వీఏ ఫీడర్ ఏర్పాటు చేసినట్లు చెప్పారు. పామూరులో మరో ఆరు పరివర్తకాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామన్నారు. డివిజన్ పరిధిలో బిల్లు బకాయిలపై దృష్టి సారించినట్లు చెప్పారు. అనధికార కనెక్షన్లు ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. నాణ్యమైన విద్యుత్తు సరఫరాకు అవసరమైన పనులు చేపడుతున్నట్లు డీఈ వెంకట కృష్ణారెడ్డి, ఏఈ జిలానీ బాషా తెలిపారు. లైన్‌మెన్‌లు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తం

హనుమంతునిపాడు, న్యూస్‌టుడే: సాంక్రమిక వ్యాధుల విషయంలో అందరూ అప్రమత్తంగా ఉండేలా ఆరోగ్య, ఆశా కార్యకర్తలు గ్రామాల్లో అవగాహన కల్పించాలని వైద్యాధికారి సందీప్ పేర్కొన్నారు. ఈ మేరకు పీహెచ్‌సీలో గురువారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ఉప కేంద్రాల్లో ఓఆర్ఎస్ ప్యాకెట్‌లు, మందులు అందుబాటులో ఉంచాలన్నారు. ఎక్కడైనా వ్యాధుల తీవ్రత ఎక్కువగా ఉంటే వెంటనే పీహెచ్‌సీకి సమాచారం ఇవ్వాలని తెలిపారు. పంచాయతీల్లో తాగునీటి క్లోరినేషన్, పారిశుద్ధ్య పనులు పక్కాగా సాగేలా చూడాలన్నారు. వైద్యాధికారిణి లక్ష్మీభార్గవి, సీహెచ్‌వో బాలచెన్నయ్య, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

చెక్కులు అందజేస్తున్న తెదేపా మండల అధ్యక్షుడు రామయ్య

సీఎం సహాయనిధి సాయం పంపిణీ

పి.సి.పల్లి, న్యూస్‌టుడే: పేదలకు మెరుగైన వైద్యం అందించేందుకు ముఖ్యమంత్రి సహాయ నిధి వరం లాంటిదని తెదేపా మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య పేర్కొన్నారు. ఎమ్మెల్యే ముక్కు ఉగ్రనరసింహారెడ్డి చొరవతో మండలంలోని తొమ్మిది మందికి రూ.6,01,603 సాయం మంజూరైనట్లు తెలిపారు. సదరు చెక్కులను గురువారం పంపిణీ చేశారు. తెలుగు యువత అధ్యక్షుడు నాగేంద్రబాబు, నాయకులు వెంగయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎండిపోతున్న మొక్క జొన్న!

❑ ఒట్టిపోతున్న బోర్లతో రైతుల్లో ఆందోళన

న్యూస్‌టుడే – గిద్దలూరు పట్టణం

రబీ సీజన్‌లో సమృద్ధిగా వర్షాలు కురవడం.. డీప్‌బోర్లకు పుష్కలంగా నీరందడంతో రైతులు విస్తారంగా మొక్కజొన్న సాగు చేశారు. తరువాత వరుణుడు ముఖం చాటేయడం... భూగర్భ జలాలు తగ్గి బోర్లు ఒట్టిపోవడంతో ఉన్న పంటను కాపాడుకునేందుకు కర్షకులు నానా కష్టాలు పడుతున్నారు.

వరుణుడు కరుణిస్తేనే...

గిద్దలూరు వ్యవసాయశాఖ సబ్ డివిజన్ పరిధిలో ఈ ఏడాది 13,599 హెక్టార్లలో మొక్కజొన్న సాగు చేపట్టారు. ఎండలు పెరగడంతో ప్రతి నాలుగు రోజులకోసారి పంటకు తడులు అందించాల్సి వస్తోంది. దీంతో భూగర్భ జలాలు దిగజారి 200 అడుగుల లోతు డీప్‌బోర్లన్నీ ఒట్టిపోయాయి. ఈ పరిస్థితితో అంబవరం, ఎల్లుపల్లె, జయరాంపురం, వెంగళరెడ్డిపల్లె గ్రామాల రైతులు పంటకు నీరందించేందుకు నానా అవస్థలు పడుతున్నారు. సమీపంలో నీటి వనరులు సైతం లేక పంట నష్టపోవాల్సి వస్తోందని కొందరు సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నీటి ఎద్దడి తక్కువగా ఉండే ఆదిమూర్తిపల్లె, సంజీవరాయునిపేట, పరమేశ్వరనగర్, ఓబులాపురం తండా, ఓబులాపురం, దొడ్డంపల్లె, బురుజుపల్లె, దిగువమెట్ట, కృష్ణంశెట్టిపల్లె తదితర గ్రామాల్లోనూ బోర్ల నుంచి సన్నటి ధారే వస్తోంది. దీంతో పూర్తిస్థాయిలో పంట తడవడం లేదని కర్షకులు చెబుతున్నారు. వరుణుడు కరుణిస్తేనే తప్ప పంట చేతికందే పరిస్థితి లేదని వాపోతున్నారు.

● ఉప్పలపాడుకు చెందిన రైతు చెన్నకేశవులు... బోరు అడుగంటడంతో రూ.లక్ష వెచ్చించి 800 అడుగుల లోతున మరోటి తవ్వించినా చుక్క నీరు పడలేదు. ఇతర గ్రామాల్లోని సాగుదారులదీ ఇదే పరిస్థితి.

పరమేశ్వరనగర్‌లో డీప్ బోరు అడుగంటి ఎండిపోతున్న పైరు

వైభవంగా రాములోరి విగ్రహ ప్రతిష్ఠ

రాచర్ల, న్యూస్‌టుడే: జేపీ చెరువు గ్రామంలో పట్టాభి రామాలయ జీర్ణోద్ధరణ, విమాన గోపురం, శిఖర, కలశ, నూతన విగ్రహ, ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించి ఈ క్రతువు చేపట్టారు. మహా పూర్ణాహుతి, శాంతి కల్యాణం, మంగళ హారతి సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అన్నప్రసాద వితరణ చేశారు. రామనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

నేడు శ్రీవారి ఆలయ వేడుక: సి.ఎస్.పురం, న్యూస్‌టుడే: శీలంవారిపల్లిలోని శ్రీ, భూ సమేత వేంకటేశ్వరస్వామి ఆలయ ప్రథమ వార్షిక వేడుకను శుక్రవారం నిర్వహిస్తున్నట్లు విశ్రాంత ప్రత్యేక కలెక్టర్, దేవస్థానం ధర్మకర్త పిడుగు బాబూరావు తెలిపారు. హోమాలు, శ్రీవారి కల్యాణం, అన్న ప్రసాద వితరణ, గ్రామోత్సవం వైభవంగా నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, జేసీ పులి శ్రీనివాసులు హాజరవుతారని... భక్తులంతా పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జనసేన బలోపేతానికి మరింత కృషి

కనిగిరి, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు దేవకి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కనిగిరిలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి... పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. నాయకులు వరికూటి నాగరాజు, రహీముల్లా, ఏడుకొండలు, రాజు, వెంకట్రావు, రాజా, ఆంజనేయులు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జనసేన నాయకుడు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు వెంకటేశ్వర్లు

పెద్దదోర్నాల: పరీక్ష కేంద్రం బయట విద్యార్థులు

వై.పాలెం: పరీక్ష హాలులో విద్యార్థులు

మార్కాపురం

•మార్కాపురం •యర్రగొండపాలెం

ఇంటర్ పరీక్షలకు 7,793 మంది హాజరు

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ రెండో సంవత్సరం పరీక్షల్లో భాగంగా గురువారం ఆంగ్ల సబ్జెక్టు పరీక్ష జరిగింది. మార్కాపురం జిల్లా పరిధిలోని 31 సెంటర్లలో 8,130 మందికి 7,793 మంది హాజరైనట్లు ఆర్ఐవో కె.ఆంజనేయులు తెలిపారు. 337 మంది గైర్హాజరైనట్లు తెలిపారు. విద్యార్థులు ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయటానికి అధికారులు చర్యలు చేపడుతున్నారు. మార్కాపురం నియోజకవర్గంలో 2,292 మందికి 2,195, వైపాలెం నియోజకవర్గంలో 1,531 మందికి 1,447 మంది హాజరైనట్లు ఆర్ఐవో పేర్కొన్నారు.

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని నాలుగు కేంద్రాల్లో ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. గురువారం ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఆంగ్ల పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి. స్థానిక గౌతమి కళాశాల కేంద్రంలో 289 మంది విద్యార్థులకు 269 మంది రాశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, వాగ్దేవి కళాశాల, గిరిజన గురుకుల కళాశాల్లో పరీక్షలు ప్రశాంతంగా జరిగాయి.

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: పెద్దదోర్నాల ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిధిలోని ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయి. రెండో సంవత్సరం ఆంగ్ల పరీక్షకు 354 మంది రాయాల్సి ఉండగా 343 మంది హాజరయ్యారని చీఫ్ సూపరింటెండెంట్ వి. మహాలక్ష్మమ్మ తెలిపారు. సిట్టింగ్ స్క్వాడ్ ప్రభాకర్, నాయక్ కస్టోడియన్ పర్యవేక్షించారు. డిపార్ట్‌మెంటల్ అధికారిగా రాజశేఖర్‌రెడ్డి వ్యవహరించారు. ఏఎస్సై పోలు రాజు సిబ్బందితో బందోబస్తు నిర్వహించారు.

మార్కాపురం: గౌతమి జూ.కళాశాలలో పరీక్ష రాసి బయటకు వస్తూ..

అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చొరవ

యర్రగొండపాలెం (పుల్లలచెరువు), న్యూస్‌టుడే: భూ సమస్యలపై వచ్చే రైతులు, అర్జీదారులను రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిప్పవద్దని జేసీ పులి శ్రీనివాసులు అధికారులకు సూచించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేసిన ఆయన అధికారులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అర్జీల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో తహసీల్దార్ అశోక్‌రెడ్డి, గృహ నిర్మాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

'హామీ' లేక.. వలస బాట

● వేసవి వచ్చినా ప్రారంభంకాని ఉపాధి పనులు

న్యూస్‌టుడే, మార్కాపురం

గ్రామీణ ప్రాంతాల్లో వలసలు నివారించి గ్రామీణ ప్రాంతాల్లోనే పేదలకు ఉపాధి కల్పించేందుకు 2005లో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చారు. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ గార్- అజీవికా మిషన్ గ్రామీణ (వీబీ జీ రామ్ జీ)గా మార్చింది. ఈ ఏడాది ఏప్రిల్ నెల నుంచి ఈ పథకం పూర్తిగా అమలులోకి రాబోతోంది. ఈ నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక సంవత్సరం ముగిసే లోపల పనులకు కల్పించాలని ప్రభుత్వం నుంచి ఆదేశాలు ఉన్నాయి. ఫిబ్రవరి నెల పూర్తి కావస్తున్నా వేసవి నేపథ్యంలో ఎండలు పెరుగుతున్నా నేటికీ పథకం పనులను అధికారులు ప్రారంభించలేదు. దీంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు ఇతర ప్రాంతాలకు వలసలు వెళ్తున్నారు.

మొత్తం 2 లక్షలకు పైగా జాబ్ కార్డులు

మార్కాపురం జిల్లాలోని 21 మండలాల్లో ఉపాధిహామీ పథకం కింద 2,08,589 లక్షల జాబ్ కార్డులు ఉన్నాయి. 3,79,711 మంది కూలీలు ఉన్నారు. అన్ని మండలాల్లో పూర్తి స్థాయిలో పనులు కల్పించకపోవడంతో పనులకు వెళ్తున్న కూలీల సంఖ్య 17 వేల నుంచి 18 వేల మంది మాత్రమే ఉన్నారు.

ఉపాధి హామీ పథకం పనులు చేస్తున్న కూలీలు

గ్రామీణ ప్రాంతాల్లో మరింత క్లిష్టం

మార్కాపురం జిల్లా పూర్తిగా వెనుకబడిన ప్రాంతం. జిల్లాలోని 21 మండలాల్లోని 40 శాతం మంది ప్రజలు ఉపాధి పథకం మొదలు కాక ఇతర ప్రాంతాలకు పనుల కోసం వలసలు వెళ్తున్నారు. మార్కాపురం, కనిగిరి, యర్రగొండపాలెం, గిద్దలూరు నియోజకవర్గాల్లో ఉన్న పేదలు ఎక్కువగా గుంటూరుకు పత్తి, మిర్చి కోతలకు వెళ్తున్నారు. ఆ తర్వాత హైదరాబాద్, నిజామాబాద్, నిర్మల్, వికారాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాలకు వెళ్తున్నారు. మార్కాపురం మండలంలోని రాయవరం, వేములకోట పంచాయతీలోని కొట్టాలపల్లె, భూపతిపల్లె, మిట్టమీదపల్లె, పెద్దనాగులవరం గ్రామాల వారు స్థానికంగా పనులు లేక తెలంగాణలోకి వెళ్తున్నారు.

❒ ఈ విషయంపై మార్కాపురం జిల్లా ఇన్‌ఛార్జి పీడీ నిర్మలాదేవిని వివరణ కోరగా తక్షణమే పనులు ప్రారంభించడానికి చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

మార్కాపురం : 8008631313

యర్రగొండపాలెం : 8008552658

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే

?: తిమ్మాపురంలో పంట పొలాలకు వెళ్లే రహదారులు గుంతలతో అధ్వానంగా ఉన్నాయి. రైతుల వాహనాలు రాకపోకలు సాగించేందుకు వీలుగా లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. – వెంకటేశ్వర్లు, తిమ్మాపురం.

✓: పొలాలకు వెళ్లే రహదారుల మరమ్మతుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు వచ్చిన వెంటనే పనులు చేపడతాం. – సుబ్బారెడ్డి, ఏఈ, పంచాయతీరాజ్.

మార్కాపురం, న్యూస్‌టుడే

?: మార్కాపురం పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గోకుల్ అపార్ట్‌మెంట్ దగ్గరలో ఉన్న కాలువలో మురుగు నీరు పేరుకుపోయింది. దుర్వాసనతోపాటు రాత్రి పూట దోమల బెడద ఎక్కువైంది. సమస్యను పరిష్కరించగలరు. – రాజు, జవహర్‌నగర్ కాలనీ, మార్కాపురం

✓: మురుగు కాలువలను శుభ్రం చేస్తున్నారు. జవహర్ నగర్ కాలనీలో కూడా పారిశుద్ధ్య పనులు చేపడతాం. – డి.వి.ఎస్.నారాయణరావు, కమిషనర్, మున్సిపల్, మార్కాపురం

?: మార్కాపురం- కళాశాల రహదారిలోని మురుగు కాలువ పూర్తిగా పూడుకు పోయింది. మురుగు నీరు కదలక చెత్తాచెదారంతో నిండిపోయి దోమలు పెరిగిపోతున్నాయి. సమస్యను పరిష్కరించగలరు. – శ్రీనివాసరెడ్డి, మార్కాపురం

✓: మార్కాపురం- కళాశాల రహదారిలోని మురుగు కాలువలను తక్షణమే శుభ్రం చేయడానికి చర్యలు తీసుకుంటాం. దోమల కట్టడికి మందులు చల్లిస్తాం. – డి.వి.ఎస్.నారాయణరావు, కమిషనర్, మున్సిపల్, మార్కాపురం

తర్లుపాడు, న్యూస్‌టుడే

?: తుమ్మల చెరువు ప్రధాన రహదారిలో మురుగు కాలువ చెత్త, చెదారంతో నిండిపోయి మురుగు నీరు రోడ్డుపైకి వస్తోంది. దీంతో దుర్గంధం వ్యాపిస్తోంది. అటుగా వెళ్లాలంటే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. వెంటనే చర్యలు తీసుకోగలరు. – మీరావలి, తుమ్మలచెరువు.

✓: తుమ్మలచెరువులో త్వరలోనే పారిశుద్ధ్య పనులు చేయిస్తాం. డ్రైనేజ్‌లో చెత్త, చెదారం తొలగిస్తాం. దోమలు వ్యాప్తిచెందకుండా చూసి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూస్తాం. – పద్మ, పంచాయతీ అధికారి, తుమ్మల చెరువు.

యర్రగొండపాలెం, న్యూస్‌టుడే

?: పట్టణంలోని బీసీ కాలనీలో పలుచోట్ల వీధిదీపాలు పనిచేయడంలేదు. దీంతో రాత్రి వేళ పాదచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వెంటనే పరిష్కరించగలరు. – రామారావు, స్థానికుడు

✓: సిబ్బందిని పంపించి మరమ్మతులు చేయిస్తాం అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేయిస్తాం. – రామసుబ్బయ్య, పీఎస్

కొనకనమిట్ల, న్యూస్‌టుడే

?: కొనకనమిట్ల మండలంలోని పెదారికట్ల వీధుల్లో చెత్త పేరుకుపోయింది. కాలువలు సైతం పూడిపోయి సమస్య నెలకొంది. దుర్గంధం భరించ లేక పోతున్నాం. వెంటనే చర్యలు తీసుకోగలరు. – నరసయ్య, స్థానికుడు

✓: సర్పంచి, పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. చెత్త తొలగించే విధంగా చూస్తాం.

చొరవ చూపండి.. భవనం పూర్తిచేయండి

న్యూస్‌టుడే, తర్లుపాడు

తర్లుపాడు, కురిచేడు, దొనకొండ మూడు మండలాలను కలిపి గతంలో తర్లుపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టు ఉండేది. అందుకు అవసరమైన ఏళ్లక్రితం అప్పటి తెదేపా ప్రభుత్వం రూ.40 లక్షలతో నూతన భవనాన్ని మంజూరు చేసి పనులు ప్రారంభించింది. 2019 ఎన్నికలకు ముందు పూర్తి కాకపోవడంతో భవన నిర్మాణాలు మధ్యలోనే నిలిచిపోయాయి. స్వల్పకాలిక పనులు మాత్రమే పూర్తి చేయాల్సి ఉన్న ఐసీడీఎస్ నూతన భవనం వైకాపా ప్రభుత్వం రాకతో నిలిచిపోయింది. అంతలోనే తర్లుపాడు ఐసీడీఎస్ ప్రాజెక్టును రద్దు చేసి తర్లుపాడు మండలాన్ని మార్కాపురం కింద కలిపేశారు. అప్పటి నుంచి ప్రజాధనంతో నిర్మించతలపెట్టిన రూ. 40 లక్షల భవనం పూర్తిగా మరుగున పడిపోయింది. ఎవరూ పట్టించుకోలేదు.

రూ.40 లక్షల ప్రజాధనంతో నిర్మించి సగంలో వదిలేసిన ఐసీడీఎస్ భవనం

30 ఏళ్లుగా అద్దె భవనాల్లో విద్యార్థులు

అధికారులు చొరవ చూపితే 30 ఏళ్లుగా సరైన వసతులు కూడా లేని అద్దె భవనాల్లో మగ్గిపోతున్న బీసీ హాస్టల్ విద్యార్థులకు ఈ భవనం ఎంతగానో ఉపయుక్తం అవుతుంది. కానీ ఏ ఒక్క అధికారి ఆమేరకు చొరవ చూపడంలేదు. అంతేకాదు మార్కాపురం నూతన జిల్లాగా ఏర్పాటు అయింది కాబట్టి ఎన్నో జిల్లా కార్యాలయాలకు భవనాలు లేక ఇబ్బంది పడుతున్నారు.

మార్కాపురానికి కూతవేటు దూరం..

తర్లుపాడు అనేది మార్కాపురానికి కూతవేటు దూరంలోనే 10 కిలో మీటర్లకంటే తక్కువగా ఉంటుంది. అలాంటి జిల్లా కార్యాలయాలకైనా ప్రజాధనంతో నిర్మించిన ఈ భవనాన్ని వినియోగించవచ్చు. లేదా ఐసీడీఎస్ ప్రధాన కార్యాలయానికైనా ఈ భవనాన్ని ఉపయోగించవచ్చు. అధికారులు ఆమేరకు చొరవ చూపితే రూ. 40 లక్షల ప్రజాధనం సద్వినియోగం చేసినట్లు అవుతుంది. అన్ని సౌకర్యాలు కల్పించి ప్రజా సేవకు వినియోగించే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

అసత్య ప్రచార కారకులపై కఠిన చర్యలు తీసుకోండి

మార్కాపురం, న్యూస్‌టుడే: శిర్డీ సాయిబాబాపై సోషల్ మీడియాలో కొందరు కొంత కాలంగా అసత్య ప్రచారాలు చేస్తున్నారని అటువంటి వారిని గుర్తించి ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని మార్కాపురం జిల్లా శిర్డీ సాయి భక్త సమాఖ్య ప్రతినిధులు డిమాండ్ చేశారు. గురువారం మార్కాపురం ఆర్డీవో కార్యాలయం ఎదుట సాయిబాబాపై అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సాయిబాబా అందరి వాడని ఆయన ప్రేమ, శాంతి, ఐకమత్యం, సహనం, జాతీయ సమగ్రత, మతసామరస్యం, విశ్వమానవ సౌభ్రాతృత్వం వంటి అంశాలను బోధించారన్నారు. ధర్నా అనంతరం ఆర్డీవో కార్యాలయంలోని డీఏవోకు రవీంద్రారెడ్డికి వినతిపత్రం అందజేశారు.

ధర్నా చేస్తున్న శిర్డీ సాయి భక్త సమాఖ్య ప్రతినిధులు

అల్పాహారం అందుకున్న విద్యార్థులు

పది విద్యార్థులకు అల్పాహారం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల్లో పదో తరగతి చదివే విద్యార్థులకు పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారి గోళ్ల వెంకట సుబ్బారావు అల్పాహారం అందించేందుకు ముందుకొచ్చారు. గురువారం ఆ పాఠశాల్లో జరిగిన కార్యక్రమంలో ఎంఈవో ఆంజనేయులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం దాత వెంకటసుబ్బారావు మాట్లాడుతూ పదో తరగతి పరీక్షలు పూర్తి అయ్యేవరకు ప్రతి రోజు సాయంత్రం పది విద్యార్థులకు అల్పాహారం అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఎస్కే. ఖాసీం, తెదేపా నాయకులు అచ్యుతరావు, పుల్లారావు, పయిడిమర్రి కిశోర్, పువ్వాడ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గుంతలైనా పూడ్చండి సారూ!

వై.పాలెం-గంజివారిపల్లె రోడ్డు నుంచి కొలుకుల వెళ్లే తారు రోడ్డు అధ్వానంగా ఉంది. 8కి.మీ మేర ఉన్న ఈ రోడ్డు చాలాచోట్ల శిథిలమైంది. గుంతలు పడి మార్జిన్లు దెబ్బతిన్నాయి. పంచాయతీరాజ్ పరిధిలోని ఈ రోడ్డుకు మరమ్మతులు చేయాలని కొలుకుల, గుర్రపుశాల, తమ్మడపల్లె వాసులు కోరుతున్నా.. అధికారులు, నాయకుల్లో చలనం రావడంలేదు. ఆరు గ్రామాలకు కీలకమైన రోడ్డు నిర్వహణ లేక కునారిల్లుతోంది. కనీసం గుంతలైనా పూడ్చాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

– న్యూస్‌టుడే, యర్రగొండపాలెం

జారి పడుతున్నా.. కానరాదా?

జాతీయ రహదారులపై పేరుకుపోతున్న ఇసుక వరుసలు ప్రజా రవాణాపై తీవ్రంగా ప్రభావం చూపిస్తున్నాయి. జాతీయ రహదారి 565పై మార్కాపురం మండలం రాయవరం-దరిమడుగు గ్రామాల మధ్య ఉన్న ఇసుక డిపో పరిసర ప్రాంతాల్లో నిత్యం పదుల సంఖ్యలో ట్రాక్టర్లు, లారీలు భారీ ఇసుకలోడుతో ప్రయాణిస్తుంటాయి. దీంతో రహదారిపై ఇసుక మేటలు పేరుకుపోతున్నాయి. దీంతో వాహనదారులు ఆయా ప్రాంతాల్లో వేగంగా వెళ్తూ జారి పడుతున్నారు. ఆటోలు, బైకులనుంచి జారిపడి దెబ్బలు తగిలి ఆసుపత్రుల పాలవుతున్నారు. అధికారులు స్పందించి నివారణచర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మార్కాపురం గ్రామీణం

నీటి పథకం.. మరమ్మతులు నిరంతరం

కొనకనమిట్ల మండలంలోని నాగరాజుకుంట గ్రామంలో సౌర విద్యుత్తు నీటి పథకం తరచూ మరమ్మతులకు గురవుతుండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పదేళ్ల కిందట సౌర విద్యుత్తు నీటి పథకం ఏర్పాటు చేశారు. ఈ పథకం కొన్నేళ్ల పాటు పని చేసినా నాలుగేళ్ల నుంచి మూడు నెలలకొకసారి మరమ్మతులకు గురవుతోందని స్థానికులు తెలిపారు. మరమ్మతులు చేసిన కొంత కాలానికి మళ్లీ పని చేయడం లేదన్నారు. వెంటనే అధికారులు బాగు చేయించి నీటి సరఫరా పునరుద్ధరించాలని స్థానికులు కోరారు. – న్యూస్‌టుడే, కొనకనమిట్ల

అంగన్‌వాడీ సిబ్బంది లేక ఎదురుచూపులు

కొనకనమిట్ల, న్యూస్‌టుడే: కొనకనమిట్ల మండలంలోని పలు అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది సకాలంలో అందుబాటులో లేక వేచి చూడాల్సి వస్తోందని మహిళలు, గర్భిణులు, బాలింతలు వాపోతున్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో సిబ్బంది సకాలంలో విధులకు వస్తే తమకు కావల్సిన సేవలు లభిస్తాయని కొందరు గర్భిణులు తెలిపారు. కొన్ని కేంద్రాల్లో ఆయా ఉంటే కార్యకర్తలు ఉండటంలేదు. కొన్నిచోట్ల ఇందుకు విరుద్ధంగా ఉంటోంది. చిన్నారులకు, గర్భిణులకు పోషకాహారం సక్రమంగా పంపిణీ చేయడంలో వీరి పాత్ర చాలా కీలకం. కాబట్టి వీరు సకాలంలో హాజరయ్యేలా చూడాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయంపై సూపర్ వైజరు సుభాషిణి మాట్లాడుతూ.. తమ కేంద్రంలో సిబ్బంది అన్ని సమయాల్లో అందుబాటులో ఉండేలా చూస్తామన్నారు.

గార్లదిన్నె అంగన్‌వాడీ కేంద్రం

తీగలేరు వాగుపై వంతెన నిర్మించాలి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: గంటవానిపల్లె గ్రామంలోకి వెళ్లేందుకు అడ్డంకిగా మారిన తీగలేరు వాగుపై వంతెన నిర్మించాలని సర్పంచి యక్కంటి రమాదేవి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును ఓ ప్రకటనలో కోరారు. వంతెన లేకపోవడంతో భారీ వర్షాలు కురిసినప్పుడు మూడు, నాలుగు రోజులపాటు ప్రజలు బాహ్య ప్రపంచంలోకి రాలేకపోతున్నారని ఆమె తెలిపారు. ఈ వేసవి పనులకు అనుకూలమని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు.

28నే ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి నగర పంచాయతీలో ఈనెల 28న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీకి నిధులు మంజూరైనట్లు ఇన్‌ఛార్జి కమిషనరు షేక్షావలి చెప్పారు. నగర పంచాయతీలో సుమారు 3450 మంది పింఛనుదారులు ఉన్నారన్నారు. వీరి కోసం రూ. 1.42 కోట్లు డ్రా చేయాల్సి ఉందన్నారు. ఒకటో తేదీ ఆదివారం, 28న నాలుగో శనివారం బ్యాంకులకు సెలవు అయినందున 27నే ఆయా బ్యాంకుల నుంచి నగదు డ్రాచేసి సిద్ధం చేయనున్నట్లు చెప్పారు.

దెబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు

పొదిలి, న్యూస్‌టుడే: పొదిలి పట్టణంతోపాటు, పొదిలి-దర్శి మార్గంలో దెబ్బతిన్న తారురోడ్లకు అధికారులు మరమ్మతులు చేయిస్తున్నారు. ఎక్కువగా గుంతలు పడ్డ పొదిలి-దర్శి మార్గంలోని తోళ్లమడుగు వద్ద నీరు ఎక్కువగా నిల్వ ఉంటుండటంతో కొంత భాగం సిమెంటురోడ్డు వేయిస్తున్నట్లు ఆర్ అండ్ బీ ఏఈ స్రవంతి తెలిపారు. పట్టణంలోని ప్రధాన రహదారిలోఉన్న గుంతలు, ప్యాచ్‌వర్క్‌లు జరుగుతున్నాయన్నారు. వ్యాపారులు ఆర్‌అండ్‌బి రోడ్లకు ఇరువైపులా ఎత్తుగా మట్టి పంపి నీరు తారురోడ్డుపై పారేలా చేయవద్దని సూచించారు. వర్షపునీరు రోడ్డు అంచుల్లో పారేలా చేశామన్నారు. మళ్లీ ఎత్తు పెంచితే తారురోడ్డుపై నీరు నిలబడి త్వరగా దెబ్బతింటాయన్నారు.



తోళ్లమడుగు వద్ద రోడ్డుపై తారు వేస్తున్న సిబ్బంది

రైతులకు ఈ నమోదు తప్పనిసరి

పెద్దదోర్నాల, న్యూస్‌టుడే: కంది పంట సాగు చేసిన రైతులు ప్రభుత్వ ధరకు విక్రయించేందుకు తప్పనిసరిగా సీఎం యాప్‌లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి జవహర్‌లాల్ నాయక్ కోరారు. ఆయన గురువారం రామచంద్రకోట, కటకానిపల్లె గ్రామాల్లో సాగులో ఉన్న మిరప, మినుము పంటలను పరిశీలించారు. పంటల సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ఆయన వారికి వివరించారు. ప్రభుత్వం రాయితీతో అందించే యంత్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

చెంచుల ఇష్టదైవం పేరుతో గూడెం

న్యూస్‌టుడే, పెద్దదోర్నాల

మీకు తెలుసా?

చెంచు గిరిజనుల ఇష్టదైవమైన మంతనాలమ్మ పేరుతో మంతనాల చెంచు గిరిజన గూడెం ఉంది. పెద్దదోర్నాల-ఆత్మకూరు నల్లమల ఘాట్ రహదారి పక్కనే ఉన్న ఈ గూడెంలో మంతనాలమ్మ దేవాలయం ప్రసిద్ధి చెందింది. చెంచు గిరిజనులతో పాటు దోర్నాల, పెద్దారవీడు, నంద్యాల జిల్లాలోని ఆత్మకూరు, కొత్తపల్లి, వెలుగోడు, పాములపాడు మండలాలకు చెందిన ప్రజలు అమ్మవారిని కొలుస్తారు. ప్రతి ఆదివారం జరిగే పూజల్లో భక్తులు తమ మొక్కులు తీర్చుకుంటారు. వేసవి కాలం ఆదివారాల్లో భక్తుల సందడి ఎక్కువగా ఉంటుంది. పచ్చని చెట్ల మధ్య ఆహ్లాదకర వాతావరణంలో ఆధ్యాత్మికత వెల్లివిరుస్తోంది. దేవాలయానికి కొంత దూరంలో ఉన్న చెరువులో కలువ పువ్వులు ఉండటం విశేషం. అమ్మవారి పేరుతో చెంచులు తమ పిల్లలకు మంతమ్మ, మంతయ్య, మంతన్న పేరు పెట్టుకుంటారు.

మంతనాలమ్మ దేవాలయం

విద్యుత్తు సరఫరాకు అంతరాయం

త్రిపురాంతకం, న్యూస్‌టుడే: త్రిపురాంతకంలోని 33 కేవి విద్యుత్తు కేంద్రం పరిధిలో జరుగుతున్న ఆర్‌డీఎస్ఎస్ పనుల కారణంగా విద్యుత్తు సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈఈ సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంతో పాటు మేడపి, గణపవరం, సోమేపల్లి విద్యుత్తు ఉప కేంద్రాల పరిధిలో ఉన్న గ్రామాల్లో మధ్యాహ్నం 1 గంట నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిచిపోనున్న నేపథ్యంలో ప్రజలు సహకరించాలని ఆయన తెలిపారు.

బాలికకు రూ.20 వేల సాయం

యర్రగొండపాలెం పట్టణం, న్యూస్‌టుడే: వై.పాలేనికి చెందిన గోపికా పూర్ణిమ అనే బాలికకు మెదడులో క్యాన్సర్ గడ్డతో గుంటూరు వైద్యశాల్లో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న పట్టణానికి చెందిన మహర్షి ఫౌండేషన్ ప్రతినిధులు మండ్ల వెంకటసుబ్బయ్య, శ్రీను గురువారం ఆ బాలిక వైద్య ఖర్చుల కోసం రూ. 20వేల చెక్కును పాప తల్లిదండ్రులైన నారాయణ, లక్ష్మీదేవీలకు అందజేశారు.

వేతన గోస.. తీరక వెత

● మూడు నెలలుగా నగర పంచాయతీ కార్మికుల ఇక్కట్లు

న్యూస్‌టుడే, పొదిలి

మార్కాపురం జిల్లాలో ఏకైక నగర పంచాయతీ పొదిలి. ఇక్కడ పనిచేసే కార్మికులకు అన్ని విధాల వసతులు సమకూరాలి. సకాలంలో జీతాలు అందాలి. కానీ క్షేత్ర స్థాయిలో ఆ రకంగా లేదు. పొదిలి నగర పంచాయతీ కార్మికులకు మూడు నెలలుగా వేతనాలు లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. నెలనెలా వేతనాలు అందుతున్నా కుటుంబ పోషణగా భారంగా మారుతున్న ఈ తరుణంలో మూడు నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే ఎలాగని కార్మిక సంఘం నాయకులు ప్రశ్నిస్తున్నారు.

ఏ కార్యక్రమం జరిగినా వీరే కీలకం

ఇప్పటికే ఒకరోజు ధర్నా చేసి నిరసన వ్యక్తం చేశారు. మున్సిపల్ అధికారులు స్పందించకుంటే సమ్మెచేస్తామని నోటీసు సైతం ఇచ్చారు. నగర పంచాయతీలో సుమారు 70 మంది పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తిస్తున్నారు. పట్టణంలో ఏ జాతర, తిరునాళ్ల, పండుగలు, ముఖ్యమంత్రి పర్యటనలు ఇలా ఏ కార్యక్రమం జరిగినా వీరు లేనిదే ఆ ప్రాంతం శుభ్రపడని పరిస్థితి. రెండు రోజులు విధులను బహిష్కరిస్తే పట్టణంలోని చెత్త ఎక్కడికక్కడే నిలిచిపోతుంది. ఇంత ప్రాధాన్యం ఉన్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు మంజూరు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఆ సంఘం గౌరవ అధ్యక్షులు ఎన్. వెంకటేశ్వరెడ్డి సైతం తమ గోడు ఎవరూ వినడంలేదన్నారు.

నగర పంచాయతీ ఎదుట ధర్నా చేస్తున్న కార్మికులు

గత పొరపాట్లే కారణమా..

పన్నులు వసూలు కావడం లేదన్న నెపంతో కార్మికుల వేతనాలు చెల్లించకపోవడం బాధాకరమని కార్మికులు వాపోతున్నారు. కేవలం జీతం పైనే ఆధారపడి కుటుంబాలకు పూట గడవడం కూడా కష్టమవుతోందన్నారు. గతంలో పనిచేసిన అధికారులు కార్మికుల వేతనాలకు సైతం నిధులు ఉంచకుండా ఇష్టానుసారం ఖర్చుచేశారని ఆరోపించారు. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వమైనా తమ గోడు విని వేతనాలు మంజూరుచేయాలని కోరుతున్నారు.

వైభవంగా రాములోరి విగ్రహ ప్రతిష్ఠ

రాచర్ల, న్యూస్‌టుడే: జేపీ చెరువు గ్రామంలో పట్టాభి రామాలయ జీర్ణోద్ధరణ, విమాన గోపురం, శిఖర, కలశ, నూతన విగ్రహ, ధ్వజ ప్రతిష్ఠా మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శాస్త్రోక్తంగా పూజాదికాలు నిర్వహించి ఈ క్రతువు చేపట్టారు. మహాపూర్ణాహుతి, శాంతి కల్యాణం, మంగళ హారతి సమర్పించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. అన్నప్రసాద వితరణ చేశారు. రామనామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది.

జనసేన బలోపేతానికి మరింత కృషి

కనిగిరి, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పార్టీ రాష్ట్ర నాయకుడు, శ్రీశైలం ట్రస్ట్ బోర్డు సభ్యుడు దేవకి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. కనిగిరిలో గురువారం నిర్వహించిన నియోజకవర్గ స్థాయి జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడారు. నాయకులు, కార్యకర్తలు పార్టీని మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లి... పెద్ద సంఖ్యలో సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు. పార్టీ కోసం కష్టపడే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందన్నారు. నాయకులు వరికూటి నాగరాజు, రహీముల్లా, ఏడుకొండలు, రాజు, వెంకట్రావు, రాజా, ఆంజనేయులు, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కార్మిక వైద్యం.. దైన్యం

ఈనాడు, కర్నూలు, ఆదోని, న్యూస్‌టుడే: పరిశ్రమల ఖిల్లాగా పేరొందిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో కార్మికులు, ఉద్యోగులు సరైన వైద్య సదుపాయాలు లేవు. ఈఎస్ఐసీ(ఎంప్లాయీస్ స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్) పరిధిలో ఉమ్మడి జిల్లాలో 34 వేల మంది కార్మికులు, ప్రైవేటు ఉద్యోగులు ఉన్నారు. వారి కుటుంబ సభ్యులూ ఉచిత వైద్యం పొందడానికి అవకాశం ఉంది. చిన్నచిన్న అనారోగ్య సమస్యలకు డిస్పెన్సరీల్లో ఔషధాలిచ్చి పంపిస్తారు. సూపర్ స్పెషాలిటీ వైద్యం కావాలంటే సిఫార్సు లేఖ కోసం తిరుపతికి వెళ్లాలి. అసలే అనారోగ్యంతో ఇబ్బందులు పడుతున్న బాధితులు కర్నూలు నుంచి 340 కి.మీ. వెళ్లి రావడం ఇబ్బందికరంగా మారింది.

తిరుపతికి వెళ్తేనే సూపర్ సేవలు

ప్రాంతం	డిస్పెన్సరీలు
కర్నూలు	2
ఆదోని	2
ఎమ్మిగనూరు	1
నంద్యాల	1

- ఈఎస్ఐసీ పరిధిలో ఉన్న కార్మికులు ఆసుపత్రిలో చేరాల్సి వస్తే ఆదోనిలో వ్యాధి నిర్ధారణ కేంద్రానికి వెళ్లాలి. అక్కడ వైద్యులు బాధితులను పరీక్షించి ఆసుపత్రిలో చేర్చాల్సిన అవసరం ఉందని రెఫర్ చేస్తారు. బాధితులకు అక్కడి వైద్యులు ఇచ్చిన సిఫార్సు లేఖ తీసుకుని మళ్లీ కర్నూలు వచ్చి ఆసుపత్రిలో చేరుతున్నారు.
- గుండె, మూత్రపిండం, కాలేయం, నరాల బాధితులకు 'సూపర్ స్పెషాలిటీ' వైద్య సేవలు అవసరం అవుతాయి. ఇందుకోసం వీరు తిరుపతిలోని ఈఎస్ఐసీ ఆసుపత్రికి వెళ్తున్నారు. అక్కడుండే వైద్య నిపుణులు పరీక్షించి అక్కడ చికిత్స చేయడమా? రోగికి నచ్చిన చోట చికిత్స చేయించుకోమని సిఫార్సు లేఖ ఇవ్వడమో గానీ చేస్తున్నారు.

ఔషధాలకూ అవస్థలే

- ఈఎస్ఐసీ ఆసుపత్రులకు ఔషధాలను సరఫరా చేసే సెంట్రల్ డ్రగ్ స్టోర్ ఆదోనిలోని వ్యాధి నిర్ధారణ కేంద్రంలోనే కొనసాగిస్తున్నారు. కర్నూలు, నంద్యాల, వైఎస్సార్ కడప జిల్లాలోని ఈఎస్ఐసీ ఆసుపత్రులకు ఔషధాలను తరలించడం ఇబ్బందిగా మారింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ డ్రగ్ స్టోర్‌నూ కర్నూలుకు మారిస్తే రోగులకు ఉపయుక్తంగా ఉంటుంది.
- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.సిరి వైద్యురాలైనందున ఈఎస్ఐసీ వ్యాధి నిర్ధారణ కేంద్రం కర్నూలుకు తీసుకురావడానికి, డిస్పెన్సరీల వైద్యులకే సిఫార్సు లేఖలు ఇచ్చే అధికారం వచ్చేలా రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడితే వేలాది మంది రోగులకు ఉపయుక్తంగా ఉంటుందని కార్మికులు అభిప్రాయపడుతున్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : సున్నిపెంటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాల (బాలుర)లో 2026-27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సురేష్‌కుమార్, ప్రిన్సిపల్ రవి కుమార్ తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, మార్కాపురం, వైఎస్సార్ కడప, నంద్యాల, కర్నూలు, తిరుపతి, చిత్తూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య, అనంతపురం జిల్లాలకు చెందిన గిరిజన బాలురు ఆన్‌లైన్‌లో మార్చి 4వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మార్చి 8వ తేదీన ప్రవేశ పరీక్ష జరుగుతుందని వివరించారు. మరిన్ని వివరాలకు 98856 70106, 80991 72737, 91778 19676 నంబర్లను సంప్రదించాలని కోరారు.

రంజాన్ వేళలు

పట్టణం:	ఇఫ్తార్(శుక్ర)	సహెరీ(శని)
నంద్యాల:	6:26	5:15
ఆళ్లగడ్డ:	6:26	5:19
బనగానపల్లి:	6:28	5:11

– న్యూస్‌టుడే (కర్నూలు పాతబస్తీ)

మే 3వ తేదీన నీట్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలో మే 3వ తేదీన జరిగే 'నీట్'ను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించేలా ముందస్తు చర్యలు చేపట్టాలని కలెక్టర్ జి.రాజకుమారి ఆదేశించారు. నాలుగు కేంద్రాల్లో జరిగే పరీక్షకు 1,320 మంది అభ్యర్థులు హాజరుకానున్నారు.

పనులు డొల్ల.. లైనింగ్ గుల్ల

▶▶ తెలుగు గంగలో అవినీతి ప్రవాహం ▶▶ గత వైకాపా సర్కారు హయాంలో పనులు

నంద్యాల పట్టణం, బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: తెలుగు గంగ ప్రధాన కాలువ లైనింగ్ పనుల్లో అడుగడుగునా 'డొల్లతనం' కనిపిస్తోంది. గత వైకాపా ప్రభుత్వ హయాంలో 0 నుంచి 18.200 కి.మీ. వరకు జరిగిన లైనింగ్ పనుల్లో అక్రమాలు జరిగాయి. పనుల ప్రతిపాదనల్లోనే నిబంధనలకు 'తూట్లు' పడ్డాయి. అస్మదీయ గుత్తేదారు సంస్థకు లబ్ధి చేకూర్చేలా నిధులు కేటాయించారు. అడిగేవారు లేకపోవడంతో ఇష్టారాజ్యంగా పనులు జరిగాయి. ఫలితంగా కాలువ ప్రమాదకరంగా మారింది. తరచూ గండ్లు పడుతుండటంతో అన్నదాతలు తీవ్రంగా నష్టపోతున్నారు.

నారాయణపురం శివారులో కాలువకు పడిన గండి

రూ.97.45 కోట్లు చెల్లించారు

■ తెలుగుగంగ ప్రధాన కాలువ లైనింగ్ పనులను రూ.239.03 కోట్లతో చేపట్టేలా రాఘవ కన్‌స్ట్రక్షన్ సంస్థ బాధ్యతలు తీసుకుంది. అంచనా వ్యయానికన్నా 3 శాతం తక్కువకు టెండరు కోట్ చేసి పనులు పొందింది. రివైజ్డ్ పరిపాలన అనుమతులతో రూ.547.18 కోట్లతో పనులు చేపట్టేందుకు అప్పటి వైకాపా ప్రభుత్వం 2020లో ఆమోదించింది.

■ నిర్దేశించిన పనుల్లో 20 శాతం ఇంకనూ పూర్తి కాలేదు. 2022లోనే సదరు గుత్తేదారు సంస్థ పనులు ఆపేసింది. చేసిన పనులకు సంబంధించి రూ.97.45 కోట్లు చెల్లించారు. మరో రూ.249.22 కోట్ల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి.

■ ప్రస్తుతం 2 వేల క్యూసెక్కుల నీటిని తరలిస్తుండగానే గండ్లు పడుతుండటం గమనార్హం. పనుల్లో డొల్లతనం చెప్పకనే చెబుతున్నట్లు ఉంది.

పైపైన చేసేసి..

■ 18 కి.మీ. పొడవునా జరిగిన పనుల్లో ఎక్కడా నాణ్యత కానరావడం లేదు. పనుల్లో వాడిన గ్రావెల్ ఎక్కడినుంచి తీసుకొచ్చారన్న దానిపైనా స్పష్టత లేదు. చూపిన ప్రదేశం నుంచి మట్టి తవ్వి తీసుకురావాల్సి ఉండగా.. వారికి ఇష్టమొచ్చిన చోట తవ్వకాలు జరిపారు. క్యూరింగ్ ప్రక్రియ పైపైన జరిగింది. నేల స్వభావాన్ని పట్టి పనులను నాణ్యత చేయాల్సి ఉండగా గాలికొదిలేశారు. పర్యవేక్షించాల్సిన అధికారులు గుత్తేదారు సంస్థ వెనుక ఉన్న 'వెయిటేజీ'తో మిన్నకుండిపోయారు.

బెదిరించి.. భయపెట్టి

■ నిబంధనలకు విరుద్ధంగా పనులు చేయడాన్ని అప్పట్లో కొందరు ఇంజినీర్లు వ్యతిరేకించినట్లు సమాచారం. ప్రధాన కాలువలో కొంతమేర సిల్టు తీసి.. ఎక్కువ తీసినట్లు బిల్లులు చేయాలని ఒత్తిడి తీసుకొచ్చారు. దీనికి అప్పట్లో పలువురు ఇంజినీర్లు ఒప్పుకోలేదు. గుత్తేదారు సంస్థ ప్రతినిధులు ఇంజినీర్లపై పలు విధాలుగా ఒత్తిడి చేశారు.

■ అప్పటి ప్రభుత్వంలో 'కీలకంగా' వ్యవహరించి పలు ఆరోపణలు ఎదుర్కొన్న ఇరిగేషన్ అధికారి అండతో ఒక డీఈ, ఇద్దరు ఏఈలు, ఈఈని బెదిరించారు. అయినా వారు మాట వినకపోవడంతో ఒక ఏఈని శ్రీశైలం, మరో అధికారిని కోవెలకుంట్లకు బదిలీ చేశారు. మరో అధికారి స్థానిక వైకాపా నేతను ఆశ్రయించడంతో తెలుగుగంగ నుంచి తప్పించి మైనర్ ఇరిగేషన్‌కు బదిలీ చేయించారు.

రాళ్లు తొలగించకనే..

■ తెలుగుగంగ ప్రధాన కాలువ పనుల్లో భాగంగా గతంలో తొలుత రాతితో నిర్మించారు. దీనిపైనే లైనింగ్ చేసేందుకు ప్రతిపాదించారు. గుంతలు తొలగించి కాలువకు ఇరువైపులా నాణ్యమైన మట్టి వేసి దానిపై సిమెంట్ లైనింగ్ చేస్తే మన్నికగా ఉండేది. నిబంధనల ప్రకారం అలానే చేయాలి. కానీ అస్మదీయ గుత్తేదారు సంస్థకు లబ్ధి చేకూర్చేందుకు ప్రధాన కాలువ లైనింగ్ పేరుతో ప్రతిపాదనలు చేశారు. ప్రతిపాదనల్లో ప్రస్తుతమున్న రాళ్ల పైనే సిమెంటు వేసేలా అంచనాలు రూపొందించారు. రాళ్లు తొలగించకపోవడం.. ఉన్న మట్టి క్రమంగా కరిగి జారిపోతూ గండ్లు పడుతున్నాయి.

■ ప్రధాన కాలువ పొడవునా వివిధ ప్రాంతాల్లో వాగులు కలిసే ప్రాంతాల్లో స్ట్రక్చర్ల నిర్మాణాలు చేయాల్సి ఉంది. ఫలితంగా కాలువకు రక్షణ ఉంటుంది. ప్రతిపాదనల్లో వీటి ఊసే లేదు. ఫలితంగా వాటి నిర్మాణాలు లేకుండానే ప్రతిపాదించి పనులు చేయడం గమనార్హం.

గండ్లతో కలవరమే..

గుత్తేదారు సంస్థ నిర్లక్ష్యమే.. ప్రస్తుతం గండ్లకు ప్రధాన కారణమవుతోంది. ఈనెల 6వ తేదీన 9 కి.మీ. వద్ద గండి పడగా.. తాజాగా 8.5 కి.మీ. వద్ద నాలుగో బ్లాక్ సమీపంలో గండి పడడం అందరినీ కలవరపాటుకు గురిచేస్తోంది. పనులు చేసిన సదరు సంస్థ బాధ్యుడు.. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వంలో కీలక వ్యక్తి కాగా.. ఈయనకు గత వైకాపా ప్రభుత్వం అండ పూర్తిస్థాయిలో ఉండటం గమనార్హం.

దిగువలో శేషవాహనంపై స్వామి, అమ్మవార్ల ఊరేగింపు

ఆదిశేషునిపై అనంతశయనుడు

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం క్షేత్రం బ్రహ్మోత్సవ శోభతో అలరారుతోంది. ఎగువ, దిగువ ఆలయాల్లో స్వామి విశేష అలంకృతుల్లో వాహనాలపై విహరిస్తూ భక్తులకు దర్శనమిస్తున్నారు. దూరప్రాంతాల నుంచి తరలివచ్చిన భక్తులు స్వామి ఉత్సవాలను తిలకించి పులకించిపోతున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం దిగువ అహోబిలంలో ఆదిశేషునిపై ప్రహ్లాదవరదస్వామి దర్శనమిచ్చారు. ఆళ్లగడ్డ తహసీల్దారు కార్యాలయ అధికారులు ఉభయదారులుగా వ్యవహరించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవారిని పంచామృతాలతో అభిషేకించారు. సాయంత్రం చంద్రప్రభ వాహనంపై స్వామి కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు. ఎగువ అహోబిలంలో జ్వాలా నృసింహస్వామి, అమ్మవార్లు పల్లకిపై కొలువుదీరి తిరువీధిలో విహరించారు. మధ్యాహ్నం స్వామి, అమ్మవార్లకు వేదమంత్రోచ్ఛరణాల మధ్య పంచామృతాలతో అభిషేకం చేశారు. రాత్రి జ్వాలానృసింహ స్వామి విశేష అలంకారంలో శరభవాహనంపై కొలువుదీరి భక్తులకు దర్శనమిచ్చారు.

పది పరీక్షలకు ముమ్మర ఏర్పాట్లు

☛ ఉమ్మడి జిల్లాలో 290 కేంద్రాలు
☛ హాజరుకానున్న 62,481 మంది

కర్నూలు, నంద్యాల విద్య, న్యూస్‌టుడే : ఉమ్మడి జిల్లాలో పదో తరగతి పబ్లిక్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. ఇప్పటికే పరీక్షా కేంద్రాల ఎంపిక చేశారు. కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ల నియామకం పూర్తయింది. మార్చి 16వ తేదీ నుంచి పది వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలు కలిపి కర్నూలు జిల్లాలో 555, నంద్యాల జిల్లాలో 474 ఉన్నాయి. కర్నూలు జిల్లా నుంచి 35,920 మంది, నంద్యాల జిల్లా నుంచి 26,521 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన ఉత్తీర్ణత సాధించే లక్ష్యంతో వంద రోజుల ప్రణాళికలో భాగంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు.

పాఠశాల	కర్నూలు (విద్యార్థులు)	నంద్యాల
ఆదర్శ	1,390	1,817
గురుకులాలు	1,152	1,147
కస్తూర్బా	1,041	1,042
జిల్లా పరిషత్తు	16,238	9,694
మున్సిపాల్టీ	1,605	380
ప్రభుత్వ	1,811	2,049
ఆశ్రమ	54	135
ప్రైవేటు	12,629	10,257

ఒక్కో గదిలో 24 మంది

కర్నూలు జిల్లాలో 160, నంద్యాల జిల్లాలో 130 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఒక్కో పరీక్ష గదిలో 24 మంది విద్యార్థులు పరీక్ష రాసేలా ప్రణాళిక రూపొందించారు. ఈసారి ప్రతి విద్యార్థి బల్లపై కూర్చునే పరీక్ష రాసే విధంగా ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. ఎక్కడైనా విద్యార్థులు కింద కూర్చుని పరీక్ష రాస్తున్నట్లు తెలిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని ఉన్నతాధికారులు ఉత్తర్వుల్లో హెచ్చరించారు.

సమస్యాత్మక కేంద్రాలు

- నంద్యాల జిల్లాలో నొస్సం, రుద్రవరం, చాపిరేవుల, చాబోలు, వెలుగోడు, చాగలమర్రి, అంకిరెడ్డిపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలు, నందికొట్కూరు జడ్పీ బాలికోన్నత పాఠశాల, కర్నూలు జిల్లాలో గార్గేయపురం, వసంతనగర్, ఉలిందకొండ, సి.బెళగల్, దేవనకొండ, ఆస్పరి జిల్లా పరిషత్ పాఠశాలలు, సి.బెళగల్ ఆదర్శ పాఠశాలను సమస్యాత్మక కేంద్రాలుగా గుర్తించారు.
- ఆయా కేంద్రాల్లోని ప్రతి గదిలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు. వీటి వద్ద 144 సెక్షన్ పటిష్ఠ అమలుకు పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు చేపట్టినట్లు కర్నూలు జిల్లా పరీక్షల విభాగం అసిస్టెంట్ కమిషనర్ గోవిందనాయక్ తెలిపారు.

కాలం చెల్లిన గొట్టాల్లో కాలకూట విషం

☛ పురపాలికల్లో నేటికీ మారని పైపులు ☛ పథకాలు వస్తున్నా.. పురోగతి సున్నా

ఆదోని, నంద్యాల, కర్నూలు పురపాలికలు, ఆత్మకూరు పట్టణం, ఎమ్మిగనూరు న్యూస్‌టుడే: పుర జనం.. గరళ జలం దిగమింగుతున్నారు. పథకాలు ఎన్ని వస్తున్నా పాతకాలపు నీటి గొట్టాలు మాత్రం మార్చడం లేదు. ఓవైపు నీటి కోసం రూ.కోట్లు ఖర్చు చేస్తున్నా.. వాటి ఫలితం క్షేత్రస్థాయిలో కనిపించడం లేదు. గొట్టాల నిర్వహణలో లోపాల కారణంగా లీకేజీలు తలెత్తి నీరు కలుషితమవుతోంది.

పురపాలిక	■	■	■	■
కర్నూలు	70 వేలు	50	150	90
నంద్యాల	32,547	20	40	28
ఆదోని	25,500	15	60	22
ఎమ్మిగనూరు	15 వేలు	8	72	10.5
ఆత్మకూరు	5,460	3	32	6-7

■ కుళాయి కనెక్షన్లు
■ లీకేజీల నివారణకు ఖర్చు (రూ.లక్షలు)
■ పాత పైపులు (కి.మీలో)
■ నీటి సరఫరా (మిలియన్ లీటర్లు)

జలం.. గరళం

ఇటీవల శ్రీకాకుళంలో కలుషిత నీటి కారణంగా అతిసారం ప్రబలి నలుగురిని బలిగొంది. ఉమ్మడి జిల్లాలో గతంలో ఇలాంటి ఘటనలు జరిగినా.. నేటికీ యంత్రాంగం కళ్లు తెరవడం లేదు. గతంలో ఆదోని పట్టణంలోని ఓ వార్డులో కలుషిత నీటి సరఫరా కారణంగా ఒకరు మృతి చెందడంతో పాటు పలువురు ఆస్పత్రి పాలయ్యారు. ఈ అంశాన్ని నాటి ప్రభుత్వం దేవర ఉత్సవాలపై నెట్టేసి చేతులు దులిపేసుకుంది. ఆత్మకూరు పట్టణంలోనూ కలుషిత నీటితో ఇద్దరు మృత్యుఒడికి చేరారు. 2023లో కర్నూలు జిల్లాలో 146 డయేరియా కేసులు నమోదయ్యాయి. గతేడాది నంద్యాల జిల్లాలో 36, కర్నూలు జిల్లాలో నాలుగు కేసులు వచ్చాయి.

నాసిరకం పనులు

- కమీషన్ల కోసం ఆశపడి అనుభవంతో పని లేకుండా.. పైపులైన్ పనులు అప్పగించేస్తున్నారు. నాసిరకం పనులతో పైపులు లీకేజీ అవుతున్నాయి. ఏటా అన్ని పురపాలికల్లో లీకేజీల నివారణ కోసం రూ.కోటిన్నరకు పైగా ఖర్చు చేస్తున్నారంటే.. పనుల తీరుకు అద్దం పడుతోంది. అయినా ఫలితం ఉండటం లేదు. ఇప్పటికైనా పురపాలిక అధికారులు కలుషిత నీటిపై దృష్టి సారిస్తే.. ప్రజారోగ్యాన్ని కాపాడినవారవుతారు.

నంద్యాల పట్టణంలోని సుద్దుల పేటలో కాలువపైనే నీటి పైపులు

పన్నులు వసూలు చేస్తున్నా

- ఉమ్మడి జిల్లాలో కర్నూలు నగరపాలక సంస్థతో పాటు మొత్తం పది పురపాలికలున్నాయి. వీటిలో 1.50 లక్షలకు పైగా కుళాయి కనెక్షన్లున్నాయి. వీటి ద్వారా ఏటా రూ.50 కోట్లకు పైగా నీటి పన్ను రూపంలో ఆదాయం లభిస్తోంది. నిర్వహణకు అయ్యే ఖర్చు మాత్రం రెట్టింపు అవుతోంది. విస్తరిస్తున్న కాలనీల్లో కొత్త పైపులైన్లు వేస్తున్నారు తప్ప పట్టణ ప్రాంతాల్లో విస్మరిస్తున్నారు.
- ప్రతి పురపాలికలో రెండు అంకెల కి.మీ. కొద్ది పాతకాలం పైపులే ఉన్నాయి. పురపాలికలు నీటిని శుద్ధి చేస్తున్నా.. ఫలితం ఉండటం లేదు. చాలా వరకు ఇవి మురుగు కాల్వల్లో ఉండటంతో రంధ్రాలు పడిన చోట, పైపుల జాయింట్ వదులుగా ఉన్నచోట మురుగు కలుస్తోంది. ప్రజలకు కలుషిత జలం సరఫరా అవుతోంది. వాటిని తాగి విష జ్వరాలు, అతిసారం బారిన పడుతున్నారు.

దివ్యాంగులకూ ఉచిత బస్సు ప్రయాణం

☛ వచ్చే నెల నుంచి అమలు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని కూటమి ప్రభుత్వం కల్పించడంతో నిత్యం వేలాది మంది సద్వినియోగం చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో దివ్యాంగులకు సైతం ఉచిత బస్సు ప్రయాణం కల్పించేలా చర్యలు చేపట్టింది. వచ్చే నెల నుంచి అమలు చేసేలా నిర్ణయించింది.

- కర్నూలు జిల్లాలో 31,138, నంద్యాల జిల్లాలో 25,780 మంది విభిన్న ప్రతిభావంతులు ఉన్నారు. పలువురు శారీరక అవయవ లోపంతో ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో వీరిని ఆదుకునేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలు అమలుచేస్తోంది. అధికారంలోకి వచ్చిన వెంటనే పింఛను మొత్తాన్ని రూ.3 వేల నుంచి రూ.6 వేలకు పెంచింది. అవసరమైన వారికి ఉచితంగా పరికరాలు అందజేసింది. త్వరలో మూడు చక్రాల మోటారు వాహనాలు అందజేయనుంది.
- దివ్యాంగులు ఇప్పటివరకు 50 శాతం రాయితీతో ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించేవారు. ప్రస్తుతం ఉచితంగా ప్రయాణించేందుకు అవకాశం కల్పించడంతో వారిపై ఆర్థిక భారం తగ్గుతుంది. ఉచిత ప్రయాణంతో రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే వెలుసుబాటు కల్పించింది.
- పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించొచ్చు. 40 శాతానికిపైగా వైకల్యం ఉన్నవారికి వర్తిస్తుంది. సదరం ధ్రువీకరణ పత్రం తప్పనిసరి. ఇతర సర్వీసుల్లో యథావిధిగా 50 శాతం రాయితీ వర్తిస్తుంది.

వంతెన చెదిరింది.. వాహనం అదురుతోంది

బనగానపల్లి పట్టణ శివారులోని నంద్యాలకు వెళ్లే దారిలో 60 ఏళ్ల క్రితం యనకండ్ల వాగుపై నిర్మించిన కల్వర్టు శిథిలావస్థకు చేరుకుంది. రక్షణ గోడలు పూర్తిగా దెబ్బతిని రెండు చోట్ల కూలిపోయింది. ఈ మార్గం ద్వారా లారీలు, బస్సులు అధిక సంఖ్యలో వెళ్తుంటాయి. సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని మరమ్మతులు చేయాలని వాహనదారులు కోరుతున్నారు.

– న్యూస్‌టుడే, బనగానపల్లి గ్రామీణం

దారిలో తారుణం

నందికొట్కూరు వాసులు గుంతలు దాటి జిల్లా కేంద్రం వెళ్లలేక నరకం అనుభవిస్తున్నారు. నందికొట్కూరు- నంద్యాల మార్గం 'తారు'ణంగా మారింది. జిల్లాల విభజన సమయంలో ఈ రోడ్డు నంద్యాల, కర్నూలు డివిజన్ల పరిధిలోకి వెళ్లింది. నంద్యాల డివిజన్ పరిధిలో ఉన్నంత మేరకు కొంతమేర ప్యాచ్‌వర్క్ చేసి వదిలేశారు. కర్నూలు డివిజన్ పరిధిలో ఉన్న 3 కి.మీ. రహదారిని పట్టించుకోకపోవడంతో గుంతలమయంగా మారింది.

– న్యూస్‌టుడే, నందికొట్కూరు

మిడుతూరు–నందికొట్కూరు మధ్య దెబ్బతిన్న రహదారి

ఆరు నెలలకే అగమ్యగోచరం

నందికొట్కూరు- నంద్యాల మార్గం 60 కి.మీ. మేర ఉంటుంది. నందికొట్కూరు నుంచి ఆరు కి.మీ. మేర రెండు నెలల కిందట రూ.1.20 లక్షలు వెచ్చించి ప్యాచ్‌వర్క్‌లు చేశారు. పనుల్లో నాణ్యత కొరవడటంతో మళ్లీ గుంతలు ఏర్పడుతున్నాయి. మిడుతూరు ఉప విద్యుత్తు కేంద్రం నుంచి నందికొట్కూరు మధ్య 3 కి.మీ. మేర రహదారి పూర్తిగా రూపు కోల్పోయింది. అడుగు మేర గుంతలు ఉండటంతో వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ పలువురు అదుపుతప్పి ఆసుపత్రి పాలయ్యారు.

నిధులున్నా కదలని పనులు

నందికొట్కూరు-నంద్యాల రహదారి మరమ్మతులకు గతంలో రూ.8.20 కోట్లు మంజూరయ్యాయి. గుత్తేదారుడు కొంత వరకు పనులు చేసి ఆపేశారు. అయినా అధికారులు పట్టించుకోవడం లేదు.'' ఈ విషయమై ఆర్అండ్‌బీ ఏఈ మనోహర్ మాట్లాడుతూ.. ఇప్పటివరకు కర్నూలు డివిజన్ పరిధిలో ఉన్న రహదారి ఇటీవల నంద్యాల డివిజన్ పరిధిలోకి వచ్చింది. గుత్తేదారుడితో మాట్లాడి త్వరలో గుంతలు పూడ్చి చదును చేసి ప్యాచ్‌వర్కులు చేస్తామన్నారు.

రోజంతా పడుతోంది

- నందికొట్కూరు నియోజకవర్గ పరిధిలోని నందికొట్కూరు, మిడుతూరు, జూపాడుబంగ్లా, పగిడ్యాల, పాములపాడు మండలాలకు చెందిన ప్రజలు జిల్లా కేంద్రానికి వెళ్లి రావాలంటే రోజంతా సరిపోతోంది.
- నందికొట్కూరు నుంచి మిడుతూరు మండలం తలముడిపి వరకు రెండు వరుసలు ఉన్నప్పటికీ గుంతలు ఉండటంతో రాకపోకలకు సమస్యలు ఏర్పడుతున్నాయి.
- తలముడిపి నుంచి గడివేముల మండలం ప్రారంభమవుతుంది. ఈ మార్గంలో గ్రామగ్రామాన రెండు నుంచి నాలుగు వేగ నిరోధకాలున్నాయి.
- గడివేముల నుంచి పోలూరు వరకు సుమారు 30 కి.మీ. ఉన్న మార్గంలో 30 వరకు స్పీడ్ బ్రేకర్లు ఉండటం గమనార్హం. దీనికితోడు సీసీ రోడ్డు మొత్తం పగుళ్లిచ్చింది.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

జోనల్ కార్యాలయం, తిరుపతి

2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

టెండరు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని

1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటి అస్సెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.

వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తుంది.

ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండర్‌కు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేది: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.

ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ సకు కలదు

సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

సం/- జోనల్ హెడ్, తిరుపతి

పంట అమ్మకం.. పకడ్బందీ విధానం

☛ మార్కెట్‌లో ఈ-నామ్ 2.0 అమలు

కర్నూలు మార్కెట్, న్యూస్‌టుడే : జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్లలో ఈ-నామ్ 1.0 విధానం అమలవుతోంది. ఇందులో భాగంగా ఆన్‌లైన్ బిడ్డింగ్ ద్వారా పంట ఉత్పత్తుల విక్రయాలు జరుగుతున్నాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఏజెన్సీని మార్చిన నేపథ్యంలో మంగళవారం రాత్రి నుంచి కొత్తగా ఈ-నామ్ 2.0 వెర్షన్‌ను అమలు చేస్తున్నారు. మార్పు చేసిన వెర్షన్‌ను అప్‌డేషన్ చేసుకునేందుకు సాంకేతిక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీంతో బుధవారం మూడు మార్కెట్లలో ఈ-నామ్ సర్వర్‌లో సాంకేతిక సమస్యలతో కొనుగోళ్లకు అంతరాయం ఏర్పడింది. రైతులు, వ్యాపారులకు నిరీక్షణ తప్పలేదు.

అన్నదాతలు తమ పంట దిగుబడులను మార్కెట్‌కు తీసుకొస్తే రైతు పేరు ? సంచులెన్ని వంటి వివరాలు నమోదు చేసుకొనేవారు.. ఉత్పత్తులు విక్రయించిన తర్వాత ఆన్‌లైన్ తక్‌పట్టీ ఇవ్వాలి. ఇది అమలు కావడం లేదు. తెల్లకాగితంపై రాసి నిలువునా ముంచుతున్నారు.

వివరాలన్నీ చరవాణికి

ఇక నుంచి మార్కెట్ గేటు వద్దే రైతు తన ఆధార్ ? చరవాణి నంబర్లు ? తీసుకొచ్చిన సంచులు ? ఏ ఊరి నుంచి తీసుకొచ్చారు ? ఏ కమీషన్ ఏజెంటు అంగడిలో విక్రయించేందుకు వెళ్తున్నారు తదితర వివరాలు నిక్షిప్తం చేయాల్సి ఉంటుంది.

ధరల మోసాలకు చెక్

రైతులు తీసుకొచ్చిన దిగుబడులకు మార్కెట్లో కమీషన్ ఏజెంట్లు టెండర్‌కు పెడతారు. తర్వాత వ్యాపారులు కొనుగోలు చేస్తుంటారు. అయితే ఎంత ధరకు కొన్నది వంటి కనీస సమాచారం ఇవ్వకుండా కొందరు వ్యాపారులు ధర తగ్గించి బొక్కేస్తున్నారు. ఆన్‌లైన్ తక్‌పట్టీకి బదులుగా ధర, క్వింటాలు, హమాలీ కూలీ ఎంత అనేది కాగితంపై రాసి ఇస్తున్నారు. కొత్త విధానంలో వీటికి చెక్ పడనుంది.

సరకు ఎంత ధరకు అమ్ముడుపోయింది? ఎంత సొమ్ము చేతికి అందింది వంటి వివరాలు రైతు మార్కెట్ నుంచి తిరిగి వెళ్లే క్రమంలో చరవాణికి సంక్షిప్త సమాచారం వస్తుంది. క్రయవిక్రయాల వివరాలు పకడ్బందీగా ఉంటాయి.

అవగాహన కల్పిస్తే ఒట్టు

- దేశవ్యాప్తంగా మార్పులో భాగంగా కర్నూలు, ఎమ్మిగనూరు, ఆదోని వ్యవసాయ మార్కెట్‌లో బుధవారం నుంచి ఈ-నామ్ 2.0 అమలుకు శ్రీకారం చుట్టారు.
- కొత్త వెర్షన్ ప్రకారం ఇక నుంచి రైతు సెల్‌ఫోన్ నంబరును కచ్చితంగా నమోదు చేయాలి. రైతు చరవాణ నంబరు చెబితే వారి పేరు రిజిస్టర్ అవుతుంది.
- ఇందుకు రైతులు నిరాకరిస్తున్నారు. రోజురోజుకు సైబర్ నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో చరవాణి నంబర్లు చెప్పేందుకు ససేమిరా అంటున్నారు.
- ఈ విధానంపై రైతులకు ముందస్తుగా ఎలాంటి అవగాహన కల్పించలేదు. రైతులకు మద్దతుగా కమీషన్ ఏజెంట్లు గురువారం కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు వ్యవసాయ మార్కెట్ల బంద్‌కు పిలుపునిచ్చారు. గురువారం ఈ మూడు మార్కెట్లలో పంట ఉత్పత్తుల క్రయ విక్రయాలు నిలిచిపోయాయి.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు

శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా?

అయితే వారికి అభినందనలు తెలియజేయండి.

ఆకాంక్షించండి వారి భావిజీవితం సుఖమయం అవాలని.

తెలియజేయండి ఈనాడు ద్వారా ఉద్యోగ విరమణ శుభాకాంక్షలు.

పూర్తి వివరాలకు: కర్నూలు: 99899 97628, 80080 12489

నంద్యాల: 90007 66039, ఆదోని: 80087 09793

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో

ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

బోర్ కొట్టకుండా.. అర్థమయ్యేలా

డోన్ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయురాలు వై.వెంకటసుబ్బమ్మ వినూత్న రీతిలో పాఠ్య బోధన సాగిస్తున్నారు. జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థినులకు రసాయన శాస్త్రం సబ్జెక్టులోని పరమాణు నిర్మాణం పాఠంలో భాగంగా బోర్ పరమాణు నమూనాను కృత్యాధార విధానంలో వివరించారు. ప్రత్యక్షంగా సులభరీతిలో అర్థమయ్యేలా గురువారం ఆమె పాఠశాల మైదానంలో బోధన సాగించారు. ఒక పరమాణువులో ప్రోటాన్లు, న్యూట్రాన్లు, ఎలక్ట్రాన్లు ఏ విధంగా అమరి ఉన్నాయో తొమ్మిదో తరగతి విద్యార్థినులకు భాగస్వాములను చేసి ప్రయోగపూర్వకంగా ప్రత్యక్షంగా చూపించి పాఠ్య బోధన చేశారు. - న్యూస్‌టుడే, డోన్ పట్టణం

కృత్యాధార బోధనలో ఉపాధ్యాయిని వెంకటసుబ్బమ్మ

కూలిన గోడ.. రక్షణ దేవుడికెరుక

ఎగువ అహోబిలం రహదారిలోని నమో నారాయణ మలుపు వద్ద రక్షణ గోడ కూలిపోయింది. ఎగువ అహోబిలానికి వెళ్లే రహదారిలో అత్యంత ప్రమాదకర మలుపు ఇది. ఎగువ అహోబిలం నుంచి కిందకు వచ్చే క్రమంలో వాహనాలు అతి వేగంతో వస్తుంటాయి. ఈ క్రమంలో మలుపు వద్ద వాహనాలు అదుపు కాకపోవడంతో చాలా ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రక్షణ గోడ లేకపోవడంతో వాహనాలు అదుపు తప్పి కొండపై నుంచి కింద పడే ప్రమాదముంది. గతేడాది జీపు బోల్తా పడి పదుల సంఖ్యలో భక్తులు గాయాలపాలయ్యారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా వేలాది మంది భక్తులు తరలివస్తుంటారు. ఇకనైనా అధికారులు దృష్టి సారించి రక్షణ గోడ నిర్మించాలని ప్రయాణికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, అహోబిలం(ఆళ్లగడ్డ గ్రామీణం)

నాణ్యమైన వైద్యం అందించాలి

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: వైద్య శాఖ ద్వారా అందిస్తున్న ఆరోగ్య సేవలపై ప్రజాభిప్రాయం మరింత మెరుగుపడాలని కలెక్టర్ జి.రాజకుమారి వైద్యాధికారులకు సూచించారు. ఆమె గురువారం కలెక్టరేట్ నుంచి మెడికల్ అధికారులు, సీహెచ్‌సీ వైద్యులు, సర్వజన ఆసుపత్రి పర్యవేక్షకులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే ప్రతి రోగికి నాణ్యమైన వైద్యం అందించేలా దృష్టి సారించాలన్నారు. పెద్దయమ్మనూరు, రుద్రవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అందుతున్న సేవలపై ప్రజల్లో ప్రతికూల అభిప్రాయం ఉందన్నారు. ఆళ్లగడ్డ సీహెచ్‌సీ సేవల్లో లోపాలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో వైద్యుల పోస్టులు ఖాళీగా ఉంటే వెంటనే భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ, అదనపు డీఎంహెచ్‌వో డా.శారద, డీసీహెచ్ఎస్ డా.ఒ.లలిత తదితరులు పాల్గొన్నారు.

సమీక్షిస్తున్న కలెక్టర్ రాజకుమారి

పెరవలి.. ఆధ్యాత్మిక లోగిలి

- రంగనాథస్వామి వైభవం చూతము రారండి
- మార్చి 1 నుంచి 10 వరకు బ్రహ్మోత్సవాలు

మద్దికెర, పత్తికొండ, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రముఖ వైష్ణవాలయంగా పేరుగాంచిన పెరవలి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 1నుంచి ఘనంగా ప్రారంభం కానున్నాయి. ధ్వజారోహణం కార్యక్రమంతో ఈ వేడుకలకు అంకురార్పణ చేయనున్నారు. ఎంతో విశిష్టత ఉన్న ఈ ఆలయంలో ఏటా ఫాల్గుణ శుద్ధ ద్వాదశి నుంచి బహుళ సప్తమి వరకు స్వామి వారి కల్యాణోత్సవం, రథోత్సవం, అలంకరణోత్సవాలతో పాటు వసంతోత్సవం కమనీయంగా నిర్వహించనున్నారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా రోజూ స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయనున్నారు. బాణసంచా, విద్యుత్తుదీపాల అలంకరణల మధ్య గ్రామోత్సవాలు కనులపండువగా నిర్వహించనున్నారు. ఉత్సవాలకు సంబంధించిన గోడపత్రాలు, కరపత్రాల పంపిణీ కార్యక్రమాన్ని ఆలయ నిర్వాహకులు చేపట్టారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కార్య నిర్వహణాధికారి వీరయ్య తెలిపారు.

ఆలయ రాజ గోపురం

పెరవలిలో శ్రీరంగనాథస్వామి వారి మూలవిరాట్టుకు పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

"బ్రహ్మోత్సవ వేడుకల్లో భాగంగా ఆ దేవ దేవుడికి 10 రోజుల పాటు ఉత్సవాలు కనులపండువగా నిర్వహించనున్నారు. 1న ధ్వజారోహణం, 2న సింహోత్సవం, 3న శేషోత్సవం, 4న లంకోత్సవం, 5న గరుడోత్సవం, 6న గజోత్సవం, 7న ఉదయం కల్యాణోత్సవం, సాయంత్రం స్వామి వారి రథోత్సవం, 8న అశ్వ వాహన సేవ, 9న హంస వాహనం, 10న పాన్పు సేవ, వసంతోత్సవంతో వేడుకలు ముగియనున్నాయి."

సాక్షాత్తు శ్రీమన్నారాయణుడే..

స్వతహాగా వైకుంఠ ద్వారం ఉన్న ఈ ఆలయంలో రంగనాథస్వామి వారు భూదేవీ, రాజ్యలక్ష్మీ సమేతుడై ఇక్కడ పూజలందుకుంటున్నారు. ద్వాదశ ఆళ్వారులతో వెలసిన వైష్ణవ దివ్యక్షేత్రం. ఇక్కడ ఎంతో మంది రుషులు తపమాచరిస్తుండగా.. వారి దర్శనార్థం శ్రీమన్నారాయణుడు కపిల మహర్షి అవతారంలో వచ్చి ఇక్కడ రంగనాథస్వామి వారి సాలగ్రామ విగ్రహాన్ని ప్రతిష్ఠించినట్లు పురాణాలు చెబుతున్నాయి. తదనంతరం 1536- 37 మధ్య విజయనగర రాజులు హరిహరరాయలు, బుక్కరాయలు స్వామివారిని దర్శించుకొని ఆలయం నిర్మించినట్లు శాసనాల ద్వారా తెలుస్తోంది. స్వామి వారు మూడు వేల సంవత్సరాలకు పూర్వమే ఇక్కడ వెలసినట్లు పురాణాలు చెబుతున్నాయి. ధూప, దీప, నైవేద్యాలు, పరిచారకుల నిమిత్తం ఆలయానికి వెయ్యి ఎకరాల మాన్యం కేటాయించారు. దీని ద్వారా వచ్చే ఆదాయంతో ఆలయాభివృద్ధి పనులు చేస్తున్నారు. భక్తులు విరాళాల రూపంలో వివిధ అభివృద్ధి పనులకు సహకారం అందిస్తున్నారు.

భక్తులకు ఇబ్బంది కలగకుండా..

- వీరయ్య, ఆలయ కార్యనిర్వహణాధికారి, పెరవలి

బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం వారికి వసతి గదులు ఏర్పాటు చేశాం. రాత్రి వేళల్లో కాలక్షేపానికి హరికథలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తాం. రోజూ క్రమం తప్పకుండా హరికథా కాలక్షేపంతో పాటు, వివిధ ప్రాంతాల నుంచి స్వామి వారి దర్శనార్థం ఆలయానికి వచ్చే వారికి రోజూ అన్నదానం చేస్తాం. రాత్రి వేళల్లో బస చేసే భక్తులకు ఆలయంలోనే వసతి గదులు అందుబాటులో ఉన్నాయి.

బోర్డ్ ఆఫ్ విజిటర్స్ బృందం ఏర్పాటు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : బోర్డ్ ఆఫ్ విజిటర్స్ బృందాన్ని నంద్యాల మండలం లీగల్ సెల్ ఛైర్మన్ అమ్మన్నరాజ ఆధ్వర్యంలో నంద్యాల సబ్ జైలులో గురువారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఆళ్లగడ్డ, బనగానపల్లి, డోన్, నందికొట్కూరు నంద్యాల సబ్ జైళ్లలో ఉన్న రిమాండ్ ఖైదీల సమస్యలపై డిపార్టుమెంట్లవారీగా అధికారులను ఏర్పాటుచేసి ప్రతి నెలా పర్యటించేలా కమిటీని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. కలెక్టర్, ఎస్పీ, డీఎంహెచ్‌వో తదితరులతో కమిటీ ఉంటుందని చెప్పారు. వీరు ప్రతినెలా జిల్లాలోని సబ్ జైళ్లను తనిఖీ చేసి ఖైదీల సమస్యలు తెలుసుకుంటారని.. వారి సంక్షేమానికి కృషి చేస్తారని అన్నారు.

సబ్ జైలును పరిశీలిస్తున్న నంద్యాల మండలం లీగల్‌సెల్ ఛైర్మన్ అమ్మన్నరాజ

రాజీ మార్గమే అత్యుత్తమం

డోన్, న్యూస్‌టుడే: కేసులను రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చని జిల్లా లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ లీలావెంకట శేషాద్రి అన్నారు. గురువారం స్థానిక కోర్టులో పోలీసు అధికారులు, న్యాయవాదులతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి 14న జాతీయ మెగా లోక్అదాలత్ నిర్వహిస్తున్నారని, వీలైనన్ని ఎక్కువ కేసులు పరిష్కరించేలా చూడాలన్నారు. చిన్నచిన్న ఘర్షణలో జీవితాలను ఇబ్బందులపాలు చేసుకోకుండా రాజీమార్గం ద్వారా పరిష్కరించుకుంటే ప్రశాంత జీవనం సాగించవచ్చని అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఉన్న కేసుల్లో వీలైనన్ని మెగా లోక్అదాలత్‌లో రాజీ చేసుకునేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్‌జడ్జి వినోద్, అడిషనల్ ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ జ్యోతి, డోన్ డీఎస్పీ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ లీలావెంకటశేషాద్రి

పశ్చిమ బాలికలు.. ఆటల్లో చిచ్చర పిడుగులు

- కోసిగి కస్తూర్బా విద్యార్థినుల ప్రతిభ

కోసిగి, న్యూస్‌టుడే: పశ్చిమ ప్రాంతంలో వెనుకబడిన మండలం. అయితేనేం ప్రతిభకు కొదవలేదు. వారి ఆటకు తిరుగులేదు. మైదానంలో అడుగు పెడితే పతకం వచ్చి వాలాల్సిందే. సాధించాలన్న పట్టుదల, నిత్య సాధన ఉంటే.. గెలుపు పరుగెత్తుకుంటూ వస్తుందని నిరూపిస్తున్నారు కోసిగి కస్తూర్బా విద్యాలయం బాలికలు. విలువిద్య, ఖోఖో, నెట్‌బాల్, త్రో బాల్, షూటింగ్ బాల్, సైకిల్ పోలో, కబడ్డీ, ఆట్యాపాట్యాలో మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో క్రీడల్లో ప్రతిభ చూపి గుర్తింపు తెస్తున్నారు. వ్యాయమ ఉపాధ్యాయిని సుమ శిక్షణ, పాఠశాల ప్రిన్సిపల్ షబానా ప్రోత్సాహంతో పోటీల్లో పాల్గొంటూ.. పతకాలు సొంతం చేసుకుంటున్నారు.

హేమవతి.. తప్పదు గురి

కోసిగి గ్రామానికి చెందిన డి.హేమవతి కస్తూర్బా పాఠశాలలో ఆరో తరగతి చవుతోంది. తండ్రి నారాయణ లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నారు. తల్లి మంగమ్మ ఇంటి పనులు చూస్తుంటారు. తల్లిదండ్రుల కష్టం కళ్లారా చూస్తూ.. వారి ఆశలకు అనుగుణంగా చదువుతోంది. విలువిద్య (ఆర్చరి), ఖోఖో ఆటంటే ఆసక్తి. నిత్యం వ్యాయామ ఉపాధ్యాయిని సుమ నేతృత్వంలో విలువిద్య, ఖోఖో క్రీడలో శిక్షణ తీసుకుంటూ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి క్రీడల్లో రాణిస్తున్నా. గత నెలలో కర్నూలులో నిర్వహించిన జిల్లా విలువిద్యలో రెండో స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. ఖోఖోలో రెండు సార్లు, కబడ్డీలో రెండు సార్లు ప్రతిభ చాటి పతకాలు సొంతం చేసుకుంది. క్రీడా కోటలో పీఈటీ ఉద్యోగం సాధించడమే తన లక్ష్యమని చెబుతోంది హేమవతి.

విజయాల లూసమ్మ

లూసమ్మ ఎనిమిదో తరగతి చదువులోంది. సాతనూరు(కొట్టాలు) స్వగ్రామం. తల్లిదండ్రులు అరుణ్, లలితమ్మ వలస కూలీలు. బెంగళూరులో కూలిపనులు చేస్తూ.. కష్టపడి చదివిస్తున్నారు. చిన్నప్పట్నుంచి క్రీడలంటే ఆసక్తి. నెట్‌బాల్, షూటింగ్ బాల్, త్రోబాల్ క్రీడల్లో తన ప్రతిభ చాటుతోంది. మండల స్థాయిలో ప్రథమ స్థానం, జిల్లా స్థాయిలో మూడు సార్లు ఆడి ప్రతిభ చాటి.. రాష్ట్ర స్థాయికి ఎంపికైంది. మెలకువలతో తన ప్రత్యేకతను చాటి, ప్రశంసా పత్రాలు అందుకున్నాను. షూటింగ్ బాల్‌లో జిల్లా స్థాయిలో ప్రతిభ చాటి కోసిగి కస్తూర్బా జట్టు మూడో స్థానంలో నిలిచేందుకు కీలకంగా వ్యవహరించింది. త్రోబాల్ జిల్లా స్థాయిలో రెండు సార్లు ప్రతిభ కనబరిచింది. ఆటలపై మరింత పట్టు సాధించి, వ్యాయామ ఉపాధ్యాయిని ఉద్యోగం సాధిస్తానని చెబుతోంది లూసమ్మ.

శ్రుతి.. సైకిల్ పోల్‌లో మేటి

చదువుతో పాటు సైకిల్ పోల్ ఆటలో రాణిస్తోంది శ్రుతిహాసిని. ఎనిమిదో తరగతి చదువుతోంది. పెద్దకడుబూరు మండలం మెకడోన స్వగ్రామం. తల్లిదండ్రులు యోగేంద్ర స్వామి, సుగుణ. తండ్రి ప్రైవేట్ బ్యాంకులో పనిచేస్తున్నారు. బాలికలో క్రీడా ప్రతిభను గుర్తించిన వ్యాయమ ఉపాధ్యాయిని సుమ సైకిల్ పోల్, ఆట్యా పాట్యా ఆటలపై నిత్యం శిక్షణ ఇచ్చారు. సైకిల్ పోల్ జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రతిభ చూపి పతకాలు పొందింది. ఆట్యా పాట్యా ఆటలో కర్నూలులో నిర్వహించిన జిల్లా స్థాయిలో మూడు సార్లు ఆడి జట్టును ముందుకు నడిపింది. ప్రత్యేక గుర్తింపు సాధించడమే తన లక్ష్యమని చెబుతోంది శ్రుతిహాసిని.

ప్రాజెక్టులకు మెరుగైన కేటాయింపులు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: రాష్ట్ర బడ్జెట్‌లో సాగునీటి ప్రాజెక్టులకు కేటాయింపులు మెరుగ్గా ఉన్నాయని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అన్నారు. గురువారం ఆమె అసెంబ్లీలో మాట్లాడుతూ ఈ బడ్జెట్‌లో వ్యవసాయానికి రూ.18,224 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నానన్నారు. గత ప్రభుత్వ హయాంలో అన్నమయ్య ప్రాజెక్టు గేట్లు తెగిపోయి నష్టం వాటిల్లిందన్నారు.

వంతెనల నిర్మాణానికి నిధుల మంజూరు

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని కలువటాల, కొలిమిగుండ్ల గ్రామాల మధ్యలో ఉన్న రెండు వంతెనల నిర్మాణాల కోసం రూ.3 కోట్ల నిధులు నిధులు మంజూరైనట్లు ఆర్అండ్‌బీ ఏఈ శ్రీకాంత్‌రెడ్డి గురువారం చెప్పారు. రెండు గ్రామాల మధ్యలో ఉన్న డాకటన్‌కట్ట వంతెన, కలువటాల గ్రామ సమీపంలో ఉన్న ఎర్రవాగు వంతెనలు ప్రస్తుతం శిథిలావస్థకు చేరుకున్నాయి. ఆర్అండ్‌బీ శాఖ మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకొని నిధులను మంజూరు చేయించారు. త్వరలో పనులను ప్రారంభించనున్నట్లు శ్రీకాంత్‌రెడ్డి తెలిపారు.

వేగవంతంగా మార్గదర్శుల మ్యాపింగ్

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే : పేదరిక నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పీ4 కార్యక్రమాన్ని సమర్థంగా అమలు చేయాలని కలెక్టర్ జి.రాజకుమారి పేర్కొన్నారు. ప్రభుత్వ ఆర్థిక, ప్రణాళిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ అమరావతి నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలపై సమీక్షించారు. స్థానిక కలెక్టరేట్ నుంచి కలెక్టర్‌తోపాటు సీపీవో ఓబులేసు, నోడల్ అధికారులు పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ పీ4 కార్యక్రమంలో జిల్లాను ముందంజలో నిలిపేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అనంతరం ఆమె అధికారులతో సమీక్షించారు. జిల్లాలో ఇప్పటి వరకు గుర్తించిన 44,079 బంగారు కుటుంబాలకు మార్గదర్శులను నియమించి త్వరగా మ్యాపింగ్ చేయాలన్నారు. జిల్లాలో 70 వేల ఎకరాల బీడు భూములను సాగులోకి తీసుకురావడంలో వ్యవసాయ శాఖ కృషి అభినందనీయమని చెప్పారు.

ఐటీడీఏ పీవో శివప్రసాద్ బదిలీ

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే : శ్రీశైలం సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్ట్ అధికారి కె.వెంకట శివప్రసాద్‌ను ప్రభుత్వం గురువారం బదిలీ చేసింది. జిల్లా గిరిజన సంక్షేమశాఖ అధికారి విధులతోపాటు అదనంగా శ్రీశైలం ఐటీడీఏ పీవోగా పనిచేస్తున్న శివప్రసాద్‌ను తక్షణం విధుల నుంచి రిలీవ్ చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ డైరెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖలో రిపోర్ట్ చేసుకోవాలని సూచించారు. శ్రీశైలం పీవోగా కె.ఆర్.పురం ఐటీడీఏలో ఏపీవోగా పనిచేస్తున్న పి.వి.ఎస్ నాయుడుకు బాధ్యతలు అప్పగించారు. ఒ.డి. బేసిక్ కింద పి.వి.ఎస్ నాయుడును పీవోగా నియమిస్తున్నట్లు ఉత్తర్వులు ఇచ్చారు. 2018 గ్రూప్-1 నోటిఫికేషన్ ప్రకారం నియామకమైన అధికారుల జాబితాలో కె.వెంకట శివప్రసాద్ ఒకరు. సదరు నోటిఫికేషన్ ప్రకారం నియమితులైనవారిని నాన్ ఫోకల్ పోస్టుల్లోకి బదిలీ చేయాలని హైకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

కె.వెంకట శివప్రసాద్

దేవాంగ సత్రంలో విద్యుదాఘాతం

మంటలు చెలరేగడంతో కాలిపోయిన ప్యానల్‌బోర్డులోని కొంతభాగం

శ్రీశైలం ఆలయం, న్యూస్‌టుడే: శ్రీశైలంలోని దేవాంగ సత్రం ఆవరణలో ఉన్న ప్యానల్ బోర్డులో గురువారం విద్యుదాఘాతం జరిగి మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సత్రం సిబ్బంది స్థానిక అగ్నిమాపక కేంద్రం సిబ్బందికి సమాచారం ఇచ్చారు. వారు హుటాహుటిన అక్కడికి చేరుకొని మంటలను ఆర్పివేశారు. పరిసర ప్రాంతాల్లో భక్తులు, సత్రం సిబ్బంది లేకపోవడంతో ఊపిరి పీల్చుకున్నారు.

రూ.210 కోట్లకు ఐపీ

డోన్ నేరవిభాగం, న్యూస్‌టుడే, ఈనాడు మహబూబ్‌నగర్: గద్వాల కోర్టులో రూ.210.26 కోట్లకు ఐపీ పెట్టడం స్థానికంగా కలకలం రేపింది. ఈ స్థాయిలో దివాలా పిటిషన్ దాఖలు కావడంతో ఇదే తొలిసారని స్థానికులు పేర్కొంటున్నారు. నంద్యాల జిల్లా డోన్ ప్రాంతానికి చెందిన శ్రీనివాస్‌రెడ్డి ఎమ్మెతన స్థిరాస్తి వ్యాపారంలో నష్టాలొచ్చాయని బాధితుల నుంచి సేకరించిన పెట్టుబడులు, అప్పులు చెల్లించే పరిస్థితి లేదని పేర్కొంటున్నాడు. స్థిరాస్తి వ్యాపారంలో పేరు తెచ్చుకోవడంతో పాటు పలు రాష్ట్రాల్లో వ్యాపారం విస్తరించుకున్నాడు. ఈ క్రమంలో గద్వాలలో బంధువులు ఉండటంతో ఇక్కడా పెట్టుబడుల కోసం అప్పులు చేసినట్లు తెలిసింది. డోన్, కర్నూలు, అనంతపురం, బెంగళూరు, బళ్లారి, హైదరాబాద్, అహ్మదాబాద్ తదితర ప్రాంతాల్లోనూ పెట్టుబడులు సేకరించారు. 266 మంది బాధితులకు త్వరలోనే నోటీసులు ఇవ్వనున్నారు.

సమీప బంధువులు.. టెకీల నుంచి పెట్టుబడులు

వ్యాపార విస్తరణకు బంధువులు, బెంగళూరు, హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ల నుంచి పెద్ద ఎత్తున పెట్టుబడులు సేకరించినట్లు ఓ బాధితుడు తెలిపారు. డోన్‌లో ఓ కుటుంబం నుంచి రూ.10 కోట్లు తీసుకున్నాడని పేర్కొన్నారు. పలువురు బ్యాంకుల్లో రుణాలు తీసుకుని, బంగారం అమ్ముకొని డబ్బులు ఇచ్చారని వెల్లడించారు. ఫైవ్‌స్టార్ హోటళ్లలో సమావేశాలు పెట్టేవాడని చెప్పారు. కొంత సొమ్ము విదేశాల్లో ఉండే కుటుంబ సభ్యులకు పంపినట్లు తెలిసిందన్నారు. రూ.50 వేల విలువ గల స్థలాన్ని రూ.15 లక్షలకు అమ్మేవాడని, అనుమానం వచ్చి అడిగితే దాటవేసేవాడన్నారు. ఒత్తిడి తేవడంతో ఇటీవల కుటుంబంతో ముంబయికి పారిపోయాడని, బెంగళూరులో క్రిమినల్ కేసు నమోదైందని, ఆయన వద్ద దాదాపు రూ.150 కోట్ల ఆస్తులున్నాయని బాధితుడు వాపోయారు.

మార్చి 30న విచారణ

ఈ విషయమై శ్రీనివాస్‌రెడ్డి తరఫు న్యాయవాది ఎ.జగదీశ్ కుమార్‌ను చరవాణిలో 'ఈనాడు' సంప్రదించగా.. గద్వాల కోర్టులో శ్రీనివాస్‌రెడ్డి పేరిట దివాలా పిటిషన్ దాఖలు చేసింది వాస్తవమేనని చెప్పారు. ఆయన వద్ద స్థిరాస్తి (స్థలాల రూపంలో) దాదాపు రూ.35 కోట్ల నుంచి రూ.40 కోట్ల విలువ ఉన్నట్లు కోర్టుకు నివేదించామని, అప్పులు రూ.210.26 కోట్లు చూపిస్తూ పిటిషన్ వేసినట్లు వివరించారు. ఆయనకు వ్యాపారంలో నష్టాలు రావడంతో చేసిన అప్పులు చెల్లించే పరిస్థితులు లేకపోవడం, బాధితుల నుంచి ఒత్తిడి పెరగడంతో ఐపీ దాఖలు చేశామని, మార్చి 30న మొదటి విచారణ ఉంటుందని వెల్లడించారు.

అత్తింటి వేధింపులకు వివాహిత ఆత్మహత్య

పత్తికొండ గ్రామీణం, న్యూస్‌టుడే: భర్త, అత్తామామ వేధింపులు భరించలేక పత్తికొండ పట్టణం కొండగేరి వీధికి చెందిన మహాలక్ష్మి(26) గురువారం ఇంట్లో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పత్తికొండ సీఐ జయన్న తెలిపిన వివరాల మేరకు.. మహాలక్ష్మి గురువారం ఉదయం వ్యవసాయ కూలీ పనులకు వెళ్తుండగా.. వెళ్లొద్దని భర్త సురేశ్ అభ్యంతరం తెలిపాడు. ఆమెను ఇంట్లో వదిలి తాను నిర్వహిస్తున్న టీ స్టాల్ వద్దకు వెళ్లాడు. టీ స్టాల్ తాళం ఇంట్లో మరచిపోవటంతో తిరిగి వచ్చాడు. అప్పటికే తలుపులు మూసి ఉండటంతో చుట్టు పక్కల వారి సాయంతో తెరిచి చూశాడు. మహాలక్ష్మి ఇంట్లో పైకప్పునకు ఉరేసుకొని వేలాడుతూ కనిపించింది. ఆమెను కిందకు దింపి పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. సమాచారం అందుకున్న యువతి తల్లిదండ్రులు, బంధువులు ఆసుపత్రి వద్దకు చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనపై విచారణ చేపట్టారు. ఇదిలా ఉండగా వివాహిత తల్లిదండ్రులు మల్లేశ్వరి, రంగస్వామి కుమార్తె మృతిపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు. పెళ్లైన నాటి నుంచి భర్త సురేశ్, అత్తామామలు వేధింపులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. పలుమార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీ నిర్వహించామని, ఇటీవలే తిరిగి కాపురానికి వచ్చిందని ఈ లోపే తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడటం పలు అనుమానాలకు తావిస్తోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. భర్త, అత్తామామలతో పాటు మరో ముగ్గురిపైనా వారు అనుమానం వ్యక్తం చేశారు. ఘటనపై తహసీల్దారు హుసేన్ సాహెబ్ పర్యవేక్షణలో సీఐ విచారణ చేపట్టారు.

మహాలక్ష్మి (పాత చిత్రం)

నిద్ర మత్తులో కింద పడి వ్యక్తి మృతి

దేవనకొండ, న్యూస్‌టుడే: ఇంట్లో కట్టమీద పండుకున్న వ్యక్తి అకస్మాత్తుగా కింద పడి, తలకు తీవ్రగాయాలై మృతిచెందిన ఘటన దేవనకొండలో చోటు చేసుకుంది. నరసింహులు(44) బేల్దారు పనులు చేస్తూ.. కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, భార్య మునేశ్వరమ్మ ఉన్నారు. బుధవారం రాత్రి ఇంట్లో కట్టపై పడుకున్న నరసింహులు అకస్మాత్తుగా పక్కకు దొర్లి కిందపడ్డారు. తీవ్రంగా గాయపడి అకడికక్కడే మృతిచెందారు.

అప్పుల బాధతో రైతు బలవన్మరణం

మాధవరం (ప్యాపిలి), న్యూస్‌టుడే: అప్పుల బాధ తాళలేక గురువారం ఓ రైతు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని మాధవరం గ్రామానికి చెందిన రైతు దర్శినేని నాగకృష్ణ(36) రెండెకరాల్లో మొక్కజొన్న, కంది, వేరుశనగ పంటలను సాగు చేశారు. పంట సాగు కోసం రూ.10 లక్షల వరకు అప్పు చేశారు. రెండేళ్లుగా ప్రకృతి వైపరీత్యాలతో సరైన దిగుబడులు రాకపోవడంతో మనస్తాపానికి గురయ్యారు. చేసిన అప్పు ఎలా తీర్చాలో తెలియక మనస్తాపం చెంది పొలంలో చెట్టుకు ఉరి వేసుకున్నాడు. మృతుడికి భార్య కళావతి, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు జలదుర్గం ఎస్సై అనిల్‌కుమార్ తెలిపారు.

నాగకృష్ణ (పాత చిత్రం)

అబ్దుల్లాపురంలో మహిళ..

కొలిమిగుండ్ల, న్యూస్‌టుడే: మండలంలోని అబ్దుల్లాపురం గ్రామానికి చెందిన జూటూరు పుష్పావతి(40) ఆత్మహత్య చేసుకొన్నట్లు సీఐ రమేష్‌బాబు గురువారం తెలిపారు. గ్రామానికి చెందిన హనుమంతు, పుష్పావతి దంపతులు ఇరువురూ మనస్పర్థలతో ఇంట్లో తరచూ గొడవపడేవారన్నారు. దీంతో జీవితంపై విరక్తి చెందిన పుష్పావతి గురువారం తెల్లవారుజామున పురుగుల మందును తాగారన్నారు. గమనించిన కుటుంబ సభ్యులు అనంతపురంలోని వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ కోలుకోలేక మృతి చెందారన్నారు. మృతురాలి తల్లి శాంతమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రమేష్‌బాబు తెలిపారు.

వృద్ధురాలి ఇంట్లో చోరీ

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని సుగాలిమెట్ట గ్రామంలో ఓ ఇంట్లో చోరీ జరిగింది. దీంతో వృద్ధురాలైన బాధితురాలు బుజ్జీబాయి పోలీసులకు ఫిర్యాదు చేశారు. బుజ్జీబాయి గత 15 ఏళ్లుగా ఇంటి ముందు టీకొట్టు పెట్టుకుని జీవనం సాగిస్తున్నారు. ఇల్లు కూలేలా ఉండటంతో రాత్రివేళలో ఉండొద్దని సచివాలయ పోలీసు సిబ్బంది సూచించడంతో నంద్యాలలో ఉంటున్న తన కుమార్తె వద్దకు ఆమె గత కొన్ని రోజులుగా వెళ్లి వస్తున్నారు. బుధవారం ఇంటికి తాళం వేసి గురువారం ఉదయం వచ్చి చూడగా ఇంట్లో వస్తువులు చెల్లాచెదురుగా పడి ఉన్నాయి. బీరువా తాళం పగులగొట్టి అందులో ఉన్న రూ.2 లక్షలు, 2 తులాల బంగారు గొలుసు అపహరణకు గురైనట్లు బాధితురాలు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

EENADU e Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

Wanted Network Leaders for New Network plan in EV-Bike rentals for details what'sapp: 90001 86267.

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 73821 14647

KUN United Hyundai Kurnool. Wanted Accountants / Service Advisors/ Sales Executives/ Team Leaders. Attractive Salary, Incentives. Contact: 98858 21222, 70936 85777, 97030 76555, 98855 37222, 91333 14336, 91601 14474. Experienced will be Preferred.

MARRIAGE SERVICES

అన్ని కులముల వారికి పెళ్లి సంబంధాలు చూడబడును. వనజారావు క్విక్ మ్యారేజెస్. S.V. కాంప్లెక్స్, కర్నూలు. సంప్రదించండి: 93938 23550, 08518 249195.

JOBS

ప్రముఖ కోచింగ్ సెంటర్ కర్నూలులో మహిళా టెలీకాలర్స్ కావలెను. అర్హత, అనుభవాన్ని బట్టి జీతం గలదు. ✆ 88864 44720, 79818 86828.

అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు
B/W 5 లైన్ల ప్రకటన రూ. 470/- మాత్రమే.
కలర్ 5 లైన్ల ప్రకటన రూ. 555/- మాత్రమే.
ప్రకటనలపై 5% GST వర్తించును.
వివరాలకు: 99899 97628

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

నంద్యాల

• నంద్యాల • నందికొట్కూరు • శ్రీశైలం • పాణ్యం

లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

న్యాయవాదులతో మాట్లాడుతున్న జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య

నందికొట్కూరు, న్యూస్‌టుడే: జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం మార్చి 14వ తేదీ జరుగుతుందని.. దీనిని విజయవంతం చేయాలని నందికొట్కూరు జూనియర్ సివిల్ జడ్జి వి.దివ్య పేర్కొన్నారు. కోర్టు ఆవరణలో బార్ అసోసియేషన్ న్యాయవాదులతో గురువారం సమీక్షించారు. న్యాయమూర్తి మాట్లాడుతూ రాజీ అయ్యే సివిల్, క్రిమినల్ కేసులకు సంబంధించి ఇరు పక్షాలతో మాట్లాడి రాజీ అయ్యేలా అవగాహన కల్పించాలన్నారు. అసోసియేషన్ అధ్యక్షుడు శరబయ్య, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

285 మంది గైర్హాజరు

నంద్యాల విద్య, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా 55 కేంద్రాల్లో గురువారం ఇంటర్మీడియట్ పరీక్ష జరిగింది. మొత్తం 13,649 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో శంకర్‌నాయక్ తెలిపారు. 285 మంది గైర్హాజరైనట్లు చెప్పారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
నందికొట్కూరు : 94403 61729
ఆత్మకూరు : 90149 09024
నంద్యాల : 98853 28120

?: పట్టణంలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. - **అరుణ** ?: శంకర్‌వీధి, బైటిపేటలో వీధి కుక్కల సమస్య తీవ్రంగా ఉంది. - **రహీం, సుధాకర్** ?: పట్టణంలోని సుద్దులపేటలో కాల్వలు శుభ్రం చేయడం లేదు. - **సుదర్శన్** ✔: త్వరలోనే కోతులు, కుక్కలను పట్టించి సమస్యలు పరిష్కరిస్తాం. కాల్వలు శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. - **లక్ష్మీనారాయణశర్మ, శానిటరీ ఇన్‌స్పెక్టర్** – నంద్యాల పురపాలకం

?: పాణ్యం బస్టాండ్ వరకు రోడ్డు నిర్మిస్తున్నారు. అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలు తొలగించాలి. - **రఘు** ✔: విషయాన్ని సంబంధిత అధికారులకు తెలియజేశాం. - **వెంకటేశ్వరరెడ్డి, ఏఈ, ఆర్‌అండ్‌బీ**
– న్యూస్‌టుడే, పాణ్యం గ్రామీణం

పట్టణవాసుల సమస్యలు పరిష్కరిస్తాం

అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ శేషన్న

నంద్యాల పురపాలకం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని వివిధ కాలనీల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరిస్తామని కమిషనర్ బండి శేషన్న తెలిపారు. పట్టణంలోని టెక్కే, సుద్దులపేట తదితర ప్రాంతాల్లో గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు. ప్రధాన రహదారులపై వ్యర్థాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం వార్డుల్లో ప్రజలతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. పురపాలక పాఠశాలలో తాగునీటి సరఫరాను పరిశీలించారు. ఆయన వెంట డీఈ నాగభూషణ్‌రెడ్డి, ఏఈలు అబ్దుల్ రవూఫ్, బాబావలి, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మురళీధర్, లక్ష్మీనారాయణశర్మ, ఆర్‌ఐలు శబరీష్, విక్రమ్, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సూచికల్లేక.. వేగం నిరోధించలేక

★ వాహనదారులకు తప్పని ఇబ్బందులు

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణ పరిధిలో వేగ నియంత్రికలు ప్రమాదకరంగా మారాయి. పట్టణంలోని రద్దీ ప్రాంతాలు, పాఠశాలలు, ప్రమాదకరమైన మలుపులు ఉన్న ప్రాంతాల్లో వేగ నిరోధకాలు ఏర్పాటు చేశారు. వీటిని గుర్తించేందుకు వీలుగా ఆయా ప్రాంతాల్లో రంగులు వేయలేదు. కనీసం సూచికలు ఏర్పాటు చేయలేదు. ఫలితంగా వాహనదారులు వీటిని గమనించకుండా ప్రయాణిస్తూ ప్రమాదాలబారిన పడుతున్నారు. మరికొన్నిచోట్ల వేగ నిరోధకాలు దెబ్బతిన్నాయి.

నూనెపల్లి నుంచి విజయ పాల డెయిరీకి వెళ్లే మార్గంలో రహదారిపై వేగ నిరోధకం ఏర్పాటు చేశారు. ఈ ప్రాంతంలో ఎలాంటి సూచిక బోర్డు ఏర్పాటు చేయలేదు. ఈ మార్గంలో ప్రతిరోజూ వేలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎలాంటి సూచికలు లేకపోవడంతో వాహనదారులు వేగంగా వచ్చి అదుపుతప్పి పడిపోతున్నారు.

పట్టణంలో సీసీ రోడ్లు	290 కి.మీ.
బీటీ రహదారులు	5 కి.మీ.కు పైగా..
మట్టి మార్గాలు	60 కి.మీ.కు పైగా..
నిర్మించిన వేగ నిరోధకాలు	200కుపైగా..

వాహనాలు అదుపు తప్పి..

● నంద్యాల బైపాస్ రోడ్డులో కుందూ నది వంతెనకు ఇరువైపులా స్పీడ్ బ్రేకర్లు నిర్మించారు. వీటిపై తెల్లటి రంగులు వేశారు. కొద్ది రోజులకే రంగులు మాయమయ్యే పరిస్థితి. ఈ నేపథ్యంలో రాత్రివేళలో వాహనదారులు వీటిని గమనించకుండా వెళుతూ ఒక్కసారిగా బ్రేక్ వేయడంతో అదుపుతప్పి పడిపోతున్నారు. కొందరు ప్రాణాలు కోల్పోయిన ఘటనలు సైతం ఉన్నాయి. ● రైల్వే స్టేషన్ నుంచి నౌమాన్ నగర్, సాయిబాబా నగర్‌కు వెళ్లే మార్గంలో వేగ నిరోధకాలు అడుగడుగునా ఉన్నాయి. ఈ రహదారి మీదుగా రోజుకు 15 వేల మంది ద్విచక్ర వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. కొన్ని ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు ధ్వంసమవడంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ● ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట, సాదిక్ నగర్ వెళ్లే మార్గం, బొమ్మల సత్రం రహదారి, భవనాల శాఖ అతిథిగృహం ఎదుట ఏర్పాటు చేసిన రబ్బరు వేగ నిరోధకాలు పూర్తిగా ధ్వంసమై మేకులు బయటకు వచ్చాయి. ఫలితంగా వాహనాల టైర్లు దెబ్బతింటున్నాయి.

ఎత్తుగా ఏర్పాటు చేసి..

● కొన్ని ప్రాంతాల్లో వేగ నిరోధకాలను ఎత్తుగా నిర్మించారు. ఫలితంగా కొందరు అదుపు తప్పి పడిపోతున్నారు. మరోవైపు కొన్ని ప్రాంతాల్లో అడుగడుగునా నిర్మించడంతో పలువురు వెన్నునొప్పి సమస్యతో బాధపడుతూ ఆస్పత్రుల పాలవుతున్నారు.

● పట్టణంలోని కొన్ని ప్రాంతాల్లో స్థానికులు పురపాలక సంఘం అనుమతులు తీసుకోకుండానే ఇష్టానుసారంగా వేగ నిరోధకాలు ఏర్పాటు చేసుకోవడం గమనార్హం. ఈ నేపథ్యంలో పురపాలక సంఘం అధికారులు తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

మాట్లాడుతున్న జనసేన నేత కిలారి రోశయ్య

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే : జిల్లాలో జనసేన పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే, జనసేన నేత కిలారి రోశయ్య అన్నారు. నంద్యాల జనసేన నేత భవనాసి వాసు ఆధ్వర్యంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గం నుంచి పది వేల వేలకుపైగా సభ్యత్వ నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్, సుధాకర్, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

28న ఉద్యోగమేళా

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాలలోని శ్రీరామకృష్ణ డిగ్రీ కళాశాలలో ఈనెల 28న స్వర్ణభారతి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నటు ఆ విద్యా సంస్థల అధినేత డా.జి.రామకృష్ణారెడ్డి గురువారం తెలిపారు. స్థానిక వివేకానంద ఆడిటోరియంలో నిర్వహించే మేళాలో ప్రముఖ సంస్థలు పాల్గొని అర్హులను ఎంపిక చేసుకుంటాయని పేర్కొన్నారు. ఇంటర్మీడియట్, బీఎస్సీ, ఎంఎస్సీ, డి.ఫార్మసీ, బి.ఫార్మసీ, ఇంజినీరింగ్ చదివినవారు అర్హులన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ సుబ్బయ్య, ప్లేస్‌మెంట్ అధికారి యు.వి.ఎస్.కుమార్, కె.ఎన్.కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నిర్లక్ష్యం.. మేట వేసింది

నంద్యాల శివారులోని అయ్యలూరు మెట్ట బైపాస్ రోడ్డు జంక్షన్‌లో రహదారిపై ఇసుక పేరుకుపోయి ప్రమాదకరంగా మారింది. ఈ రోడ్డు మీదుగా టిప్పర్లు, ట్రాక్టర్లలో ఇసుక తరలిస్తుంటారు. వీటి నుంచి ఇసుక పెద్దఎత్తున రోడ్డుపై పడి పేరుకుపోతోంది. దీనిని తొలగించకపోవడంతో ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి కింద పడి ప్రమాదాలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, నంద్యాల రైతునగరం

బోరు గొట్టం.. ప్రమాదకరం

నంద్యాల పట్టణంలోని సాయిబాబా నగర్‌లో కొన్ని నెలల కిందట బోరుపంపు మరమ్మతులకు గురైంది. దీనికి సంబంధించి పైభాగాన్ని తొలగించి అలానే వదిలేశారు. నడిరోడ్డులో ఉండటంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రివేళల్లో పరిస్థితి మరింత ప్రమాదకరంగా మారింది. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించి దీనిని తొలగించేలా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, బొమ్మలసత్రం

ఉప్పొంగిన వాగు.. రాకపోకలకు ఆటంకం

బండిఆత్మకూరు-శింగవరం గ్రామాల మధ్యనున్న మద్దిలేరు వాగులో నీటి ప్రవాహం పెరగడంతో ఆయా గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. నారాయణపురం గ్రామ శివారులో తెలుగుగంగ ప్రధాన కాలువకు గండి పడడంతో నీరంతా కేసీ కాలువలోకి చేరింది. ప్రవాహం అధికమవడంతో మద్దిలేరు వాగుకు నీటిని మళ్లించారు. దీంతో మద్దిలేరు వాగు ఉప్పొంగింది. – న్యూస్‌టుడే, బండిఆత్మకూరు

గరళ జలం.. రోగాలతో సతమతం

రోజాకుంటలో కాలువలో పైపులైన్లు

పట్టణంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి పైపులైన్లు కాలువల్లో ఉన్నాయి. దీనికితోడు దశాబ్దాల కిందట వేసిన పైపులు కావడంతో కొన్ని దెబ్బతిన్నాయి. ఫలితంగా మురుగు నీరంతా పైపుల్లోకి చేరి తాగునీరు కలుషితమవుతోంది. గత కొన్నేళ్లుగా ఇలానే ఉన్నా పురపాలక అధికారులు దృష్టి సారించడం లేదు. దీంతో వ్యాధుల బారిన పడుతున్నట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుద్దులపేట, శ్రీనివాస నగర్, చాంద్‌బాడ తదితర ప్రాంతాల్లో కాలువల్లోనే పైపులైన్లు ఉండటం గమనార్హం. వెంటనే వీటిని తొలగించి నూతన పైపులు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. – న్యూస్‌టుడే, నంద్యాల బొమ్మలసత్రం

శ్రీనివాస నగర్‌లో ఇలా..

భక్తిశ్రద్ధలతో గ్రామోత్సవం

ఉత్సవంలో పాల్గొన్న భక్తులు

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలోని నూనెపల్లెలో సుంకులా పరమేశ్వరీదేవి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాల్లో భాగంగా గురువారం గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉదయాన్నే అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. అనంతరం పురవీధుల్లో గ్రామోత్సవం జరిపారు.

అమ్మవారికి శ్రీచక్రార్చన

నంద్యాల గాంధీచౌక్, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణంలో జగజ్జనని ఆలయ వార్షికోత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో నాలుగో రోజైన గురువారం నవావరణ పూజ, శ్రీచక్రార్చన కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉదయం అమ్మవారికి ప్రభాత పూజ, అభిషేకాలు, శ్రీచక్ర పూజలు, మహా మంగళహారతులు జరిపారు.

విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

పూజల్లో పాల్గొన్న నిర్వాహకులు

గడివేముల, న్యూస్‌టుడే: గడివేముల సమీపంలో అభయాంజనేయ స్వామి విగ్రహ ఏర్పాటుకు గురువారం భూమి పూజ నిర్వహించారు. నంద్యాల- నందికొట్కూరు రహదారిలో చింతమాను సమీపంలో నిర్వహించిన భూమి పూజ కార్యక్రమానికి చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి పూజలు చేశారు.

మహానంది, న్యూస్‌టుడే: మహానంది మండలం బోయల కుంట్ల మెట్ట గ్రామ సమీపంలో కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో గురువారం ఆశ్రమ నిర్వాహకురాలు రత్నమ్మ ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరిగాయి. పురోహితులు గుండం పాడు నరసింహ శర్మతోపాటు రుత్వికులు తెల్లవారుజామున విఘ్నేశ్వరుడు, బాట ఆంజనేయస్వామి, కాశిరెడ్డి నాయన విగ్రహాల ప్రతిష్ఠ మహోత్సవం నిర్వహించారు.

పాల డెయిరీ కేంద్రాలపై దాడులు

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు, పాములపాడు మండలాల్లోని పాల డెయిరీ కేంద్రాలపై విజిలెన్స్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు వెంకటరాముడు, ఖాసీం వలి, విజిలెన్స్ ఇన్‌స్పెక్టర్ పవన్‌కిషోర్ మాట్లాడుతూ

పాల కేంద్రాన్ని తనిఖీ చేస్తున్న విజిలెన్స్ అధికారులు

పాములపాడు మండలం లక్ష్మీబాలాజీ పాల డెయిరీ కేంద్రంలో శుభ్రత పాటించడం లేదని అన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

హుండీ లెక్కింపు

గడివేముల, న్యూస్‌టుడే : గడివేముల మూలపెద్దమ్మ ఆలయంలోని హుండీని గురువారం లెక్కించారు. మొత్తం రూ.3,58,220 ఆదాయం వచ్చినట్లు ఈవో హనుమంతరావు తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

నంద్యాల పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల ఏపీ ఎన్జీవో ఐకాస నూతన కమిటీ గురువారం ఏర్పాటైంది. సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు వి.దస్తగిరిరెడ్డి, బీసీ హుస్సేన్‌రెడ్డి ఆధ్వర్యంలో కమిటీని ఎన్నుకున్నారు. కమిటీ ఛైర్మన్‌గా హుస్సేన్‌రెడ్డి, కార్యదర్శిగా ఎం.అజాం బేగ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వారు మాట్లాడుతూ త్వరలో జిల్లాలోని అన్ని తాలూకా కేంద్రాల్లో కమిటీలు ఏర్పాటు చేస్తామన్నారు. కో ఛైర్మన్లుగా బి.మాధవస్వామి, ఎం.రామచంద్రారెడ్డి, కె.శివరాం, నర్సారెడ్డి, ప్రసాద్, జగదీశ్వరప్ప తదితరులను ఎన్నుకున్నారు.

సంఘీభావం తెలుపుతున్న నాయకులు

వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

బండిఆత్మకూరు, న్యూస్‌టుడే: వంద శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పదో తరగతి విద్యార్థులు కష్టపడి చదవాలని డీఈవో జనార్దన్‌రెడ్డి అన్నారు. బండిఆత్మకూరులోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ప్రిన్సిపల్ దాక్షాయణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

భాజపా యువమోర్చా కమిటీ ఏర్పాటు

నంద్యాల పాత పట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా భాజపా ఆధ్వర్యంలో యువమోర్చా జిల్లా కమిటీని జిల్లా అధ్యక్షుడు డా.అభిరుచి మధు ఆధ్వర్యంలో గురువారం ఎన్నుకున్నారు. ఆయన మాట్లాడుతూ జిల్లాలో పార్టీ బలోపేతానికి యువమోర్చా కీలకపాత్ర

వెంకటేశ్‌ను అభినందిస్తున్న నాయకులు

పోషించాలన్నారు. యువమోర్చా జిల్లా అధ్యక్షుడిగా వెంకటేశ్‌ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

మోటారు తీగల చోరీ

వెలుగోడు, న్యూస్‌టుడే: వెలుగోడు పట్టణానికి చెందిన నారబోయిన మధు అనే వ్యక్తి పొలం వద్ద గుర్తుతెలియని వ్యక్తులు మోటారు తీగలు అపహరించుకుని వెళ్లారు. ఈ మేరకు బాధితుడు గురువారం వెలుగోడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

సేవలు మరిచిపోలేనివి

నంద్యాల పాతపట్టణం, న్యూస్‌టుడే: నంద్యాల బొమ్మలసత్రంలో ఆర్‌ఎస్‌ఎస్ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డా.రామకృష్ణారెడ్డి, వేణుగోపాల్ పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి ఆర్‌ఎస్‌ఎస్ కృషి చేస్తోందన్నారు. సంఘ్ సభ్యులు విజయ ఆదిత్యజీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాల అందజేత

నంద్యాల విద్య, న్యూస్‌టుడే : పట్టణంలోని కేఎన్ఎం పురపాలక పాఠశాలలో పూర్వ విద్యార్థుల సహకారంతో గురువారం బడిలోని విద్యార్థులకు ఉపకార వేతనాలు అందజేశారు. హెచ్‌ఎం అసదుల్లా హుస్సేన్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని వసతులు కల్పిస్తున్నామన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థుల తల్లిదండ్రులకు చెక్కులు అందజేశారు. రాంప్రసాద్, రేవణ్ణ సిద్ధాంతి, నారాయణమ్మ, పద్మజ పాల్గొన్నారు.

చెక్కు అందజేస్తున్న హెచ్‌ఎం అసదుల్లా హుస్సేన్

మహిళను కాపాడిన ట్రాఫిక్ పోలీసులు

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : నంద్యాల పట్టణం నందమూరినగర్‌కు వెళ్లే వంతెనపై ఓ మహిళ ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతుండగా ట్రాఫిక్ పోలీసులు గురువారం రక్షించారు. ట్రాఫిక్ సీఐ చాన్‌బాషా వివరాల మేరకు.. నందమూరినగర్‌కు వెళ్లే వంతెనపై ఓ మహిళ నిలబడగా ఉండగా ట్రాఫిక్ పోలీసులు ఆమెను ప్రశ్నించారు. భర్తతో గొడవ పడినట్లు తెలపడంతో ఆమెకు మంత్రణం చేసి ఇంటికి చేర్చారు.

అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆత్మకూరు, న్యూస్‌టుడే : ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను యువత సద్వినియోగం చేసుకోవాలని డీఎస్పీ రామాంజినాయక్ అన్నారు. రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఆత్మకూరు కేవీకే స్టేడియంలో ఉద్యోగమేళా నిర్వహించారు. మొత్తం 106 మంది ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో సెట్కూరు సీఈవో వేణుగోపాల్, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి వేణుగోపాల్, ఎంప్లాయిమెంటు అధికారి సోమశివారెడ్డి, డీఎస్‌డీవో రాజు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

వెలుగోడు, న్యూస్‌టుడే : మోతుకూరు ఎస్సీ కాలనీలో తాగు నీటి సమస్య ఏర్పడింది. జాతీయ రహదారి పనుల నేపథ్యంలో పైపులైను దెబ్బతినడంతో జనం ఇబ్బందులు పడుతున్నారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే: సీనియర్ కమ్యూనిస్టు నేత నల్లకన్ను మృతి.. అందరికీ తీరని లోటని సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబాఫక్రుద్దీన్, ఏఐటీయూసీ జిల్లా నేత మురళీధర్ అన్నారు. పట్టణంలోనీ సీపీఐ కార్యాలయంలో గురువారం ఆయనకు నివాళులర్పించారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : నూతన ఓటరు జాబితా కోసం కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సరళీకృతం చేయాలని జమాతే ఇస్లాం అధ్యక్షుడు అబ్దుల్ సమ్మద్, నంద్యాల ముస్లిం ఐకాస గౌరవాధ్యక్షుడు అబులైస్ గురువారం కోరారు.

మిడుతూరు, న్యూస్‌టుడే: మండల పరిధిలోని తిమ్మాపురం, ఖాజీపేట గ్రామాల్లో సోదాలు నిర్వహించి 10 లీటర్ల నాటుసారా స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ ఎస్సై శ్రీనివాసులు గురువారం తెలిపారు. ఒక వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

మహానంది, న్యూస్‌టుడే: ఉల్లిగడ్డల బొల్లవరం గ్రామంలో గురువారం దేవుని ఆవు మృతి చెందింది. గ్రామస్థులు ఆవు కళేబరాన్ని ట్రాక్టర్‌పై ఉంచి ఊరేగింపుగా తీసుకెళ్లి అంత్యక్రియలు నిర్వహించారు.

ఆత్మకూరు, న్యూస్‌టుడే: క్రీడలతో మానసిక వికాసం కలుగుతుందని డీఎస్పీ రామాంజినాయక్ అన్నారు. ఆత్మకూరు డివిజన్ వెటర్నరీ ఉద్యోగుల క్రీడా పోటీలను గురువారం ప్రారంభించారు.

వెలుగోడు : వెలుగోడు పట్టణంతోపాటు మండలంలోని పలు గ్రామాల్లో దోమల బెడద అధికంగా ఉంది. వెంటనే ఫాగింగ్ చేసి సమస్య తీర్చాలని జనం విజ్ఞప్తి చేస్తున్నారు.

వెలుగోడు : పట్టణ శివారులోని నంద్యాల-ఆత్మకూరు ప్రధాన రహదారిపై ఎస్సై సురేశ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. సరైన పత్రాలు లేనివారికి జరిమానా విధించారు.

వెలుగోడు : బోయరేవుల గ్రామంలోని శ్మశాన వాటికకు దారి లేక అవస్థలు పడుతున్నామని గ్రామస్థులు తెలిపారు. నాయకులు, అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని విన్నవించారు.

వెలుగోడు: కాలేజ్ బైపాస్ రోడ్డులోని షాదీఖానా సమీపంలో వ్యర్థాలు పేరుకుపోతున్నాయని కాలనీవాసులు తెలిపారు. పంచాయతీ అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పాణ్యం గ్రామీణం, న్యూస్‌టుడే: విద్యార్థులకు ఏకాగ్రత అవసరమని శాంతిరాం ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం అన్నారు. కళాశాలలో వ్యక్తిత్వ వికాస కార్యక్రమం నిర్వహించారు.

మహిళల భద్రతకు ప్రాధాన్యం

బాలికలకు సూచనలిస్తున్న సీఐ అస్రార్‌బాషా

నంద్యాల నేరవిభాగం, న్యూస్‌టుడే : ఏదైనా అత్యవసర సమయంలో టోల్‌ఫ్రీ నంబరు 112ను సంప్రదించాలని రెండో పట్టణ సీఐ అస్రార్‌బాషా తెలిపారు. పట్టణంలోని మహిళల వసతిగృహంలో మహిళల భద్రతపై గురువారం అవగాహన కల్పించారు. ప్రవేశ మార్గాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. పిల్లల రక్షణకు 1098, మహిళా వేధింపులు 1091, సైబర్ నేరాలకు గురైతే 1930, మాదక ద్రవ్యాల నియంత్రణ కోసం 1972 టోల్‌ఫ్రీ నంబర్లను సంప్రదించాలన్నారు.

మాదకద్రవ్యాలతో జీవితం నాశనం

నందికొట్కూరు, న్యూస్‌టుడే : మాదకద్రవ్యాలకు అందరూ దూరంగా ఉండాలని సెట్కూర్ సీఈవో డా.వేణుగోపాల్ అన్నారు. పట్టణంలోని బసిరెడ్డి డిగ్రీ కళాశాలలో జిల్లా యువజన సంక్షేమ శాఖ, సెట్కూర్ ఆధ్వర్యంలో గురువారం సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మాదవద్రవ్యాలతో జీవితాలు నాశనమవుతాయని చెప్పారు. జిల్లా ఉపాధి కల్పనశాఖ ఉప అధికారి సోమశివారెడ్డి, కళాశాల డైరెక్టర్ రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిధులిచ్చి.. కష్టం తొలగించి

★ అందుబాటులోకి రానున్న అగ్నిమాపక కేంద్రం ★ రూ.4 కోట్లకుపైగా కేటాయింపు

నందికొట్కూరు, న్యూస్‌టుడే : నందికొట్కూరు నియోజకవర్గ ప్రజల కష్టాలు త్వరలో తీరనున్నాయి. ఈ ప్రాంతంలో అగ్నిమాపక కేంద్రం లేకపోవడంతో జనం ఇబ్బందులు పడేవారు. అగ్నిప్రమాదాలు జరిగిన సమయంలో మంటలు ఆర్పే పరిస్థితి లేక భారీ నష్టం జరిగేది. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం నిధులు కేటాయించడంతో భవన నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి.

నిర్మాణంలో ఉన్న అగ్నిమాపక కేంద్ర భవనం

యుద్ధప్రాతిపదికన పనులు

నందికొట్కూరు పట్టణంలో ఎన్‌డీఆర్ఎఫ్ నిధుల కింద భవన నిర్మాణానికి కూటమి ప్రభుత్వం సుమారు రూ.2.25 కోట్లు మంజూరు చేసింది. వాహనాలు, పరికరాల కోసం మరో రూ.2.21 కోట్లు కేటాయించింది. ఈ నేపథ్యంలో యుద్ధప్రాతిపదికన పనులు జరుగుతున్నాయి. భవన నిర్మాణం దాదాపు చివరి దశకు చేరుకుంది. త్వరలో అవసరమైన వాహనంతోపాటు పరికరాలు రానున్నాయి. మార్చి నాటికి అందుబాటులో తీసుకొచ్చేలా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

భారీ నష్టం జరిగి..

● నియోజకవర్గ పరిధిలో ఎక్కడైనా అగ్నిప్రమాదం జరిగితే అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉండేది కాదు. కర్నూలు నగరంతో పాటు ఆత్మకూరు, నంద్యాల ప్రాంతాల నుంచి వాహనాలు వచ్చేలోగా వస్తువులన్నీ కాలిపోయేవి. ఆత్మకూరు నుంచిగానీ.. కర్నూలు నుంచి సుమారు 35 కి.మీ. దూరం మేర ప్రయాణించి వాహనాలు రావాల్సి ఉంటుంది.

● మిడుతూరు మండలం వీపనగండ్ల గ్రామంలో గత నెలలో పొగాకు తోరణాల గుడిసెకు నిప్పంటుకుంది. ఆత్మకూరు, కర్నూలు నుంచి అగ్నిమాపక వాహనాలు వచ్చేలోగా మొత్తం కాలిపోయింది. ఫలితంగా రైతు తీవ్రంగా నష్టపోయారు.

● జూపాడుబంగ్లా మండలం మండ్లెమ్ గ్రామ పొలిమేరలో చెత్తకు నిప్పంటుకుని పక్కనే ఉన్న కంది పంట కాలిపోయింది. రైతు సైతం చనిపోయారు. స్థానికంగా అగ్నిమాపక కేంద్రం ఉంటే ఇంత ఘోరం జరిగి ఉండేది కాదు.

● ప్రస్తుతం ఆధునిక సాంకేతికతతో కూడిన అగ్నిమాపక కేంద్రం అందుబాటులోకి రానుండటంతో అందరూ హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సంక్షేమ పథకాలు వర్తింపజేయాలి

సున్నిపెంట: నిరసనలో పాల్గొన్న ఏఐటీయూసీ నేత రమేష్ బాబు తదితరులు

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : అంగన్‌వాడీ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ బాబు డిమాండ్ చేశారు. సున్నిపెంటలోని అంబేడ్కర్ సర్కిల్ సెంటర్‌లో అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న రిలే నిరాహార దీక్షలకు గురువారం మద్దతు తెలిపి మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించకుంటే ఆందోళనలు ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం మండల సీపీఐ కార్యదర్శి పులిరాజు, సహాయ కార్యదర్శి టి.మల్లికార్జున, భవన నిర్మాణ సంఘం నాయకుడు అన్వర్ బాషా, మల్లికార్జున, దేవయ్య, అంగన్‌వాడీ కార్యకర్తల సంఘం మండల అధ్యక్షురాలు కాశమ్మ, వరలక్ష్మి, దేవమ్మ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

నంద్యాల రైతునగరం, న్యూస్‌టుడే : ప్రీ స్కూల్ పిల్లలందరికీ తల్లికి వందనం పథకాన్ని వర్తింపజేయాలని అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు షీబారాణి, కార్యదర్శి నిర్మల డిమాండు చేశారు. కలెక్టర్ కార్యాలయం ఎదుట అంగన్‌వాడీ కార్యకర్తలు గురువారం నిరసన దీక్ష చేపట్టారు.

(c) eenadu

ఆళ్లగడ్డ
• ఆళ్లగడ్డ • బనగానపల్లి • డోన్

అన్నదాతల వివరాల నమోదు తప్పనిసరి

చాగలమర్రి, న్యూస్‌టుడే: పొలం కలిగిన ప్రతి రైతుకు విశిష్ట గుర్తింపు సంఖ్య కోసం తప్పనిసరిగా వివరాలు నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రంగనాతేజ్ తెలియజేశారు. అన్నదాతలు ఆయా గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల వద్ద వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. వివరాలు నమోదు చేసుకుంటే పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ ఇతర ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందే అవకాశం ఉంటుందన్నారు. మండల వ్యాప్తంగా ఇప్పటి వరకు 6,992 మంది రైతులు వివరాలు నమోదు చేయించుకున్నారన్నారు. ఇంకా చేయించుకోని వారు పూర్తి వివరాలతో ఈనెల 28వ తేదీలోపు ఆయా ఆర్‌ఎస్‌కేల్లో సంప్రదించాలని కోరారు.

క్షయపై నిర్లక్ష్యం వద్దు

బేతంచెర్ల, న్యూస్‌టుడే: క్షయ బాధితులు నిర్లక్ష్యం చేయకుండా జాగ్రత్తలు పాటిస్తూ ఔషధాలు వాడితే నయం అవుతుందని ఎంపీడీవో ఫజుల్ రహిమాన్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పట్టణ ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఆత్మీమా ఆధ్వర్యంలో క్షయ వ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్య పరీక్షలు నిర్వహించి మందులను అందజేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM TO 1 PM)
ఆళ్లగడ్డ: 8008 574916
డోన్ పట్టణం: 94408 57790
బనగానపల్లె: 80085 73763

బనగానపల్లె గ్రామీణం, న్యూస్‌టుడే: ?: సాయిబాబా గ్రామ సమీపంలో రహదారి మరమ్మతుల పనుల్లో భాగంగా కంకర వేసి వదిలేశారు. పనులు చేపట్టాలి. - **మధు, ప్రయాణికుడు.** ✓: రహదారి పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం. - **హుస్సేన్, ఆర్‌అండ్‌బీ అధికారి, బనగానపల్లె.**

కోవెలకుంట్ల గ్రామీణం, న్యూస్‌టుడే: ?: బస్టాండ్ ప్రవేశ మార్గంలో చెత్తాచెదారం వేస్తున్నారు. దీంతో దుకాణ యజమానులు ఇబ్బందులు పడుతున్నారు. - **వెంకటయ్య, స్థానికుడు.** ✓: పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ?: మండలంలోని బోదనంపాడు గ్రామంలో మినీ నీటి ట్యాంకులను శుభ్రం చేయాలి. - **శ్రీనివాసులు.** ✓: ట్యాంకులను శుభ్రం చేయించేలా చర్యలు తీసుకుంటాం. - **అశ్విన్‌కుమార్, ఈవో, శిరివెళ్ల.**

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ?: సుంకలమ్మ గుడి ఎదురుగా ఉన్న వీధి చివరలో సీసీ రహదారి, మురుగు కాల్వ నిర్మాణాన్ని పూర్తి చేయాలి. - **సుబ్బరాయుడు, స్థానికుడు.** ✓: సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - **ప్రకాష్‌నాయుడు, ఇన్‌ఛార్జి ఈవో.**

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ?: బీఎస్‌ఎన్‌ఎల్ కార్యాలయం వద్ద కల్వర్టుకు రంధ్రం ఏర్పడింది. మరమ్మతులు చేపట్టాలి. - **వీరయ్య, కొత్తపేట.** ✓: మరమ్మతులు చేపట్టేందుకు కృషి చేస్తాం. - **సురేష్, మున్సిపల్ ఏఈ.**

?: పంచాయతీరాజ్ విశ్రాంతి భవనం వద్ద ప్రధాన కాల్వలో వ్యర్థాలు పేరుకుపోయి మురుగు ప్రవహించడం లేదు. - **రంగస్వామి, కొత్తబస్టాండు ఏరియా.** ✓: వ్యర్థాలను తొలగించి పరిశుభ్రం చేస్తాం. - **రంగన్న, శానిటరీ ఇన్‌ఛార్జ్ అధికారి**

జనసేన పార్టీని బలోపేతం చేయండి

పార్టీ నాయకులు, కార్యకర్తలతో నాగబాబు

బనగానపల్లె, న్యూస్‌టుడే: జనసేన పార్టీని బలోపేతం చేయాలని ఎమ్మెల్సీ, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగబాబు సూచించారు. గురువారం విజయవాడలోని క్యాంప్ కార్యాలయంలో బనగానపల్లికి చెందిన జనసేన పార్టీ నాయకులు భాస్కర్, గుర్రప్ప ఇతర కార్యకర్తలు మర్యాద పూర్వకంగా ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేసే బాధ్యత తీసుకోవాలని సూచించారు. స్థానిక సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చేయాలన్నారు. ప్రజల సమస్యలు పరిష్కరించినప్పుడే నాయకుడిగా ఎదుగుతారని తెలిపారు. కూటమి నేతలతో కలిసికట్టుగా ఉండి పనిచేయాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీని అభివృద్ధి పథంలో నడిపించాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో నాయకులు అజిత్‌రెడ్డి, జగన్నాథ్‌యాదవ్, రాజు, భాను, హాజీవలి, రామచంద్ర పాల్గొన్నారు.

పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం

శిరివెళ్ల, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతను పాటించడం ద్వారానే అనారోగ్య సమస్యలు దూరమవుతాయిని జిల్లా నోడల్ అధికారి డా.కాంతారావు పేర్కొన్నారు. గురువారం శిరివెళ్లలోని పలు కాలనీల్లో క్యాన్సర్, బీపీ, షుగర్ వ్యాధుల జరుగుతున్న సర్వే ప్రక్రియను ఆయన పరిశీలించి వివరాలను తెలుసుకున్నారు. వైద్య, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఆరోగ్య సిబ్బంది ఇంటింటికి వెళ్లి ఆరోగ్య సర్వే చేస్తున్నారన్నారు. వ్యాధులను ముందస్తుగా గుర్తించి పరీక్షల నిర్వహణకు నమూనాలను సేకరిస్తున్నామన్నారు.

పది విద్యార్థులకు వసతులే పరీక్ష

● కేంద్రాల్లో సౌకర్యాల కరవు

పరిశీలన

రాష్ట్రవ్యాపంగా పదో తరగతి పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. చాలా ప్రభుత్వ పాఠశాలల్లో ఏర్పాట్లు నత్తనడకన కొనసాగుతున్నాయి. కొన్నిచోట్ల గదుల కొరత, బెంచీలు, ఫ్యాన్లు లేకుండా పోయాయి. మరి కొన్ని చోట్ల శౌచాలయాలు, తాగునీటి సమస్య వేధిస్తోంది. నాడు-నాడు పథకం కింద చేపట్టిన పనులు నిధులు మంజూరు కాక చాలా బడుల్లో పూర్తి కాలేదు. పరీక్షలు ప్రారంభమయ్యే లోగా పనులు పూర్తి చేసి వసతులు కల్పించాలని విద్యార్థులు, వారి తల్లి దండ్రులు కోరుతున్నారు.

గదుల కొరత తీరేదెన్నడు


పదో తరగతి పరీక్షలు రాసే రేకుల షెడ్లు

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలోని వైపీపీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 250 మంది పదో తరగతి పరీక్షలు రాస్తున్నారు. నాడు-నేడు కింద రూ.78 లక్షలతో పనులు చేపట్టారు. అయినా ఇంకా అసౌకర్యాలే ఉన్నాయి. తరగతి గదుల కొరత వేధిస్తుంది. పదో తరగతి పరీక్షలకు కేవలం 9 మాత్రమే పక్కా గదులు ఉండగా అవి సరిపోకపోవడంతో రేకుల షెడ్లలో విద్యార్థులు పరీక్షలు రాయాల్సి వస్తోంది. అసౌకర్యాలతో కూడిన శౌచాలయాలు వేధిస్తున్నాయి. వేసవిలో రేకుల షెడ్లలో పరీక్షలు రాసే విద్యార్థులకు అసౌకర్యకరంగా ఉండనుంది.

నిధుల్లేక నిలిచిన పనులు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: డోన్ పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలలో 1,721 మంది విద్యార్థినులు అభ్యసిస్తున్నారు. అదనపు తరగతి గదులకు 2022లో రూ.1.20కోట్లు మంజూరు చేశారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో నాలుగు గదులు, దానిపైన నాలుగు, దానిపై రెండు గదుల చొప్పున నిర్మించనున్నారు. ప్రస్తుతం గ్రౌండ్ ఫ్లోర్‌లో స్లాబ్ లెవల్ వరకు నిర్మించి వదిలేశారు. రూ.18 లక్షలు ఖర్చయింది. ఏడాదికి పైగా కావస్తోంది. సిమెంటుతో పాటు నిధులు సైతం లేక నిర్మాణ పనులు చేపట్టలేని పరిస్థితి. ఈ పాఠశాలలో పదో తరగతి ఎ, బి పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు.

నిలిచిన అదనపు తరగతి గదుల నిర్మాణం

ఉక్కపోత తప్పదు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతికి సంబంధించి రెండు పరీక్షా కేంద్రాలు ఉండగా ఒక్కో కేంద్రంలో 180 మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నారు. బాలికల ఉన్నత పాఠశాలలో 250 మంది విద్యార్థులు, కొండపేట బాలుర ఉన్నత పాఠశాలలో 220 మంది విద్యార్థులు పరీక్షలు రాసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో ప్రతి పాఠశాలలో నాడు- నేడు కింద ఆగిపోయిన భవనాలు ఉన్నాయి. విద్యార్థుల సంఖ్యను బట్టి గదులు చాలక పోతే ఆగిపోయిన భవనాల్లో పరీక్షలు రాయాల్సి వస్తే వేసవి కావడంతో ఉక్కపోత తప్పదు.

మహిళా సాధికారతకు కృషి చేయాలి

పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న డీఎస్పీ, విద్యార్థినులు

డోన్, న్యూస్‌టుడే: సమాజంలో మహిళలు, బాలికలపై జరుగుతున్న అన్యాయాలు, అఘాయిత్యాలను ధైర్యంగా ఎదుర్కొనేందుకు అందరం కలిసికట్టుగా కృషిచేయాలని డీఎస్పీ శ్రీనివాసులు అన్నారు. గురువారం డోన్ పట్టణంలో మహిళలు, బాలికల రక్షణ, వారి భద్రతపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. మహిళా సాధికారత కోసం కృషి చేయాలన్నారు. అమ్మాయిలను గౌరవిస్తే అమ్మను గౌరవించినట్లే అన్నారు. బాలికల విద్యాభివృద్ధికి తల్లిదండ్రులు కృషి చేయాలని, సమాజంలో ఉన్న అన్ని అవకాశాలను బాలికలు సద్వినియోగం చేసుకుని ఉన్నతస్థానాలకు వెళ్లాలన్నారు. ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ ఇంతియాజ్‌బాషా, ఎస్సైలు శరత్‌కుమార్‌రెడ్డి, మమత, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు ఎండిపోతున్నా.. పట్టించుకోరా

డోన్ పట్టణం సుందరీకరణలో భాగంగా ఉపరితల వంతెనపై కుండీలను ఏర్పాటు చేసి మొక్కలు పెంచేందుకు మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టారు. నిర్వహణ లోపంతో ప్రస్తుతం చాలా కుండీల్లో మొక్కలు ఎండిపోయాయి. నాలుగైదు కుండీల్లో మొక్కలే కన్పించడం లేదు. కొన్నింటిలో గడ్డి తప్ప.. మొక్కలు కన్పించడం లేదు. సంరక్షణ కరవై మొక్కలు ఎండుముఖం పట్టాయి. కుండీల్లోని మొక్కలను కొందరు గుర్తు తెలియని దుండగులు తీసుకెళ్లారు. దీనిపై అధికారులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. - **న్యూస్‌టుడే, డోన్ పట్టణం**

పనిచేయని పంకాలు.. రోగుల ఇక్కట్లు

ఉయ్యాలవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కనీస వసతులు లేక రోగులు అవస్థలు పడుతున్నారు. ఇక్కడికి నిత్యం 65 మంది రోగులు చికిత్సల కోసం వస్తుంటారు. కేంద్రంలో ఆరు ఫ్యాన్లు మరమ్మతులకు గురయ్యాయి. శుద్ధజల కేంద్రం లేకపోవడంతో రోగులు అవస్థలు పడుతున్నారు. తాగునీటిని బయటి నుంచి తెప్పిస్తున్నారు. ఈ నీరు ఏమాత్రం సరిపోవడం లేదని రోగులు చెబుతున్నారు. ఉన్నతాధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని రోగులు, వారి బంధువులు కోరుతున్నారు. -**న్యూస్‌టుడే, ఉయ్యాలవాడ**

వృథాగా మురుగు శుద్ధీకరణ కేంద్రం

గత వైకాపా ప్రభుత్వం టిడ్కో గృహ సముదాయాల్లో 1,392 గృహాలను నిర్మించింది. గృహ ప్రవేశాలు చేయించడం మినహా మౌలిక సదుపాయాలపై దృష్టి పెట్టలేదు. అప్పటి నిర్లక్ష్యమే ప్రస్తుతం గృహాల్లో ఉంటున్న వారికి శాపంగా మారింది. టిడ్కో ఆవరణలోనే మురుగు నీటి శుద్ధీకరణ కేంద్రం రూ.2.71 కోట్లతో నిర్మించారు. టిడ్కో ఆవరణలో మురుగు కాల్వలే సక్రమంగా లేవు. ఎక్కడి మురుగు అక్కడే నిల్వ ఉంటోంది. ఈ స్థితిలో మురుగు నీటి శుద్ధీకరణ కేంద్రం ఎలా సత్ఫలితాలు ఇస్తోందో అర్థం కాని ప్రశ్నగా మిగిలిపోయింది. - **న్యూస్‌టుడే, ఆళ్లగడ్డ**

మధ్యాహ్నమైనా తెరుచుకోని అగ్రిల్యాబ్

డోన్‌లోని మార్కెట్ యార్డులో రైతులకు విత్తన పరీక్షలతో పాటు, ఎరువులు, పురుగుమందుల నమూనాల పరీక్షల కోసం అగ్రిల్యాబ్ ఏర్పాటు చేశారు. విత్తన పరీక్షలు చేపట్టాల్సిన ఈ ల్యాబ్‌కు సంబంధించి గురువారం మధ్యాహ్నం 12.30 గంటలైనా తాళం వేసి ఉండటం గమనార్హం. ఇక్కడ సిబ్బంది కూడా ఎవరూ లేకపోవటంతో తాళాలు వేసి ఉన్నాయి. గురువారం సంత కావటంతో అగ్రిల్యాబ్ వద్దే రైతులు పశువులు కట్టేయటం విశేషం. ఏడీఏ సునీత మాట్లాడుతూ ప్రస్తుతం విత్తన పరీక్షలు చేసేందుకు నమూనాలు లేకపోవటంతో సిబ్బంది వ్యవసాయ కార్యాలయం వద్దే ఉంటున్నారని పేర్కొన్నారు. - **న్యూస్‌టుడే, డోన్**

గ్రామాలకు ట్రైసైకిళ్ల మంజూరు

శిరివెళ్ల, న్యూస్‌టుడే: గ్రామాల్లో పరిసరాల పరిశుభ్రతకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దపీట వేస్తున్నాయి. అందులో భాగంగా మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలోని 26 గ్రామాలకు గాను 24 గ్రామాలకు స్వర్ణ ఆంధ్ర- స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 24 ట్రైసైకిళ్లను మంజూరు చేసినట్లు ఎంపీడీవో శివమల్లేశ్వరప్ప గురువారం తెలిపారు. ఆయా గ్రామాలకు మంజూరైన సైకిళ్లను త్వరలోనే పంపిణీకి చర్యలు తీసుకుంటామన్నారు. మూడు చక్రాల సైకిళ్ల ద్వారా స్వచ్ఛ కార్మికులు ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరుగుతూ చెత్తను సేకరిస్తూ దాన్ని చెత్త సంపద సృష్టి కేంద్రాలకు తరలించాలని సూచించారు.

ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాల పరిశీలన

వివరాలు వెల్లడిస్తున్న సౌజన్య ఇతర అధికారులు

డోన్ పట్టణం, డోన్‌నేరవిభాగం, న్యూస్‌టుడే: ఇంటర్మీడియట్ పరీక్షలకు సంబంధించి రాష్ట్ర పరిశీలకురాలు సౌజన్య, జిల్లా పరీక్షల కమిటీ సభ్యులు సుంకన్న, మద్దిలేటి స్వామి తదితరులు గురువారం డోన్ పట్టణంలోని పరీక్ష కేంద్రాలను సందర్శించారు. స్థానిక పోలీసుస్టేషన్‌లో పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్‌లు, డిపార్ట్‌మెంటల్ అధికారులు ప్రశ్నపత్రాలు తీసుకువస్తుండటాన్ని ఆమెతో పాటు డీఈసీ సభ్యులు పరిశీలించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఆదర్శ కళాశాల, శ్రీసుధ, వెంకటేశ్వర జూనియర్ కళాశాలల్లో పరీక్ష కేంద్రాల్లో సౌకర్యాలు, పరీక్ష తీరుతెన్నులను వారు పరిశీలించారు. పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నట్లు ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు.

నీటి నాణ్యత లేకుంటే చర్యలు

డోన్ పట్టణం, న్యూస్‌టుడే: ప్రైవేట్ శుద్ధి నీటి కేంద్రాల ద్వారా సరఫరా చేసే నీటి నాణ్యత నిర్వహించి మూడు నెలలకోసారి నివేదికలను మున్సిపాలిటీకి అందించాలని మున్సిపల్ ఇంజినీరింగ్ డీఈ రఘు, ఏఈ సురేష్‌లు వాటర్ ప్లాంట్ల యజమానులకు సూచించారు. గురువారం పలు ప్రాంతాల్లోని ఆర్వో ప్లాంట్ల యజమానులకు వారు నోటీసులను జారీ చేశారు. తాగునీటి నాణ్యతను నిరంతరం పర్యవేక్షించాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. అన్ని పరీక్షా నివేదికల రికార్డులను సక్రమంగా భద్రపరిచి తనిఖీల సమయంలో చూపించాలని సూచించారు. నిబంధనలు పాటించకపోతే మున్సిపల్ చట్టాల ప్రకారం చర్యలు ఉంటాయన్నారు.

ప్లాంట్ యజమానులకు నోటీసు అందిస్తున్న మున్సిపల్ సిబ్బంది

త్వరలో ప్రధాన కూడళ్లలో శౌచాలయాలు

బనగానపల్లి, న్యూస్‌టుడే: బనగానపల్లి పట్టణంలో ఎట్టకేలకు ప్రధాన కూడళ్లలో మరుగుదొడ్ల సౌకర్యం కల్పించనున్నారు. గత నెలలో 'ఈనాడు'లో ప్రధాన కూడళ్లలో మరుగుదొడ్ల సౌకర్యం లేక ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని కథనం ప్రచురితమైంది. ఈ నేపథ్యంలో అధికారులు స్పందించారు. ప్రధాన కూడళ్లు పెట్రోలు బంకు, అవుకుమెట్ట, పాతబస్టాండు సమీపంలో మరుగుదొడ్లు నిర్మించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఇందుకు సంబంధించిన పనులను ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు. సుమారు రూ.10లక్షలకు పైగా ఖర్చు చేయనున్నారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

గొర్లగుట్ట(బేతంచెర్ల), న్యూస్‌టుడే: మండల పరిధిలోని గొర్లగుట్ట గ్రామంలో పెద్దమ్మ ఆలయంలో గురువారం భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పద్మనాభశర్మ ఆధ్వర్యంలో గ్రామస్థుడు ఎం.అమర్నాథ్‌రెడ్డి సహకారంతో వివిధ పూజలు, హోమాలు నిర్వహించారు. కార్యక్రమంలో సుభద్రాదేవి, నాగేష్, నాగార్జున, నాగేంద్రకుమార్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, రామిరెడ్డి పాల్గొన్నారు.

పూజలందుకున్న పెద్దమ్మ

చాగలమర్రి, న్యూస్‌టుడే: చాగలమర్రి పట్టణంలోని ఏకశిలపదునెట్టాంబడి అయ్యప్ప ఆలయ ఆవరణలో వెలసిన సాయినాథ మందిరంలో గురువారం ప్రత్యేక హారతి కార్యక్రమం నిర్వహించారు. సాయిసేవా సమాజం ఆధ్వర్యంలో వివిధ హారతులు ఇచ్చారు. రాత్రి పల్లకి ఉత్సవాన్ని నిర్వహించారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: కోవెలకుంట్లలో అష్టలక్ష్మి కల్యాణ వెంకటేశ్వరస్వామి ఆలయ తృతీయ వార్షికోత్సవాలు గురువారం వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పూజలు, హోమాలు, అభిషేకాలు, మహామంగళహారతులు నిర్వహించారు. లోక కల్యాణం కోసం లక్ష్మీనరసింహస్వామివారి కల్యాణం, హోమాలు జరిపారు. సాయంత్రం ఆది శంకరాచార్య భక్త సమాజ వ్యవస్థాపకులు శ్రీనివాస బంగారయ్యశర్మ ప్రవచన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అష్టలక్ష్మి సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు.

విల్లీపుత్తూర్ అమ్మవారి ఆభరణాల అందజేత

పీఠాధిపతికి అమ్మవారి ఆభరణాలు అందజేస్తున్న అర్చకులు

ఆధ్యాత్మికం

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం ప్రహ్లాదవరదస్వామి మోహినీ అలంకారంలో దర్శనమివ్వనున్నారు. ఇందుకు తమిళనాడులోని విల్లీపుత్తూర్ ఆండాళ్ సన్నిధి నుంచి అమ్మవారి పట్టువస్త్రాలు, ఆభరణాలు, పూలదండలను అర్చకులు సుదర్శన్ అహోబిలానికి తీసుకువచ్చారు. వాటిని పీఠాధిపతి రంగనాథ యతీంద్ర మహాదేశికన్‌కు అందజేశారు. వాటితోనే స్వామి వారికి మోహినీ అలంకారం చేయనున్నారు. విల్లీపుత్తూర్ ఆండాళ్ అమ్మవారి అలంకరణ సామగ్రితోనే అహోబిలంలో స్వామి వారికి అలంకరణ చేయడం ఆనవాయితీగా వస్తోందని ప్రధానార్చకుడు కిడాంబి వేణుగోపాలన్ తెలిపారు.

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా దిగువ అహోబిలంలో ఏర్పాటు చేసిన కళారాధన భక్తులను ఆకట్టుకుంటోంది. తిరుపతి అన్నమయ్య ప్రాజెక్ట్ వారు నిర్వహించిన అన్నమయ్య సంకీర్తనలు భక్తులను అలరించాయి. ఆలయ పరిసరాల్లో భక్తుల సందడి నెలకొంది. ఉత్సవాల సందర్భంగా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఆయా సత్రాల్లో భక్తులకు నిర్వాహకులు అన్నదానం చేశారు.

నేర ప్రవృత్తికి స్వస్తి పలికితే ప్రశాంత జీవనం

డోన్, న్యూస్‌టుడే: నేర ప్రవృత్తికి స్వస్తి పలికి, సమాజంలో అందరి పట్ల స్నేహపూర్వక వాతావరణంలో ఉంటే ప్రశాంతజీవనం సాగించవచ్చని జిల్లా లీగల్‌సెల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్ లీలావెంకటశేషాద్రి అన్నారు. గురువారం డోన్ సబ్‌జైలును ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జైలు పరిసరాలను పరిశీలించి అక్కడున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఖైదీలకు అందిస్తున్న ఆహారం నాణ్యతపై ఆరా తీశారు. అనంతరం ఖైదీలతో సమావేశం నిర్వహించి సూచనలు చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వినోద్, జైలు సిబ్బంది పాల్గొన్నారు.

ముగిసిన సామాజిక తనిఖీ ప్రజా వేదిక

దస్త్రాలు పరిశీలిస్తున్న అధికారులు

రుద్రవరం, న్యూస్‌టుడే: జాతీయ ఉపాధి హామీ పథకంలో జరిగిన పనులపై చేపట్టిన సామాజిక తనిఖీ ప్రజా వేదికలో రూ.58,596 రికవరీకి ఆదేశించినట్లు డ్వామా పీడీ సూర్యనారాయణ తెలిపారు. గురువారం ఉపాధిహామీ కార్యాలయం ఆవరణలో సామాజిక తనఖీ ప్రజావేదికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ 2024 నుంచి మార్చి 31వ తేదీ 2025 సంవత్సరానికి గాను మండలంలో చేసిన వివిధ పనులకు సంబంధించి 19వ విడత ప్రజా వేదిక నిర్వహించామన్నారు. ఇందులో భాగంగా జరిగిన పనులకు సంబంధించి రూ.58,596 రికవరీకి ఆదేశించామన్నారు. కార్యక్రమంలో విజిలెన్స్ అధికారి పరమేశ్వరుడు, విజిలెన్స్ అసిస్టెంట్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీవో భాగ్యలక్ష్మి, సిబ్బంది పాల్గొన్నారు.

అత్యవసర వైద్యం.. గాల్లో దీపం

■ ఆళ్లగడ్డలో ఏర్పాటు కాని ట్రామా కేంద్రం

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: జాతీయ రహదారిపై ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ఆళ్లగడ్డ నియోజకవర్గ పరిధిలో అత్యధికంగా 50 కి.మీ. పొడవునా 40వ జాతీయ రహదారి ఉంది. తరచూ రహదారి ప్రమాదాల్లో క్షతగాత్రులైన వారికి అత్యవసర వైద్యం అందించాలి. ఇంతటి కీలకమైన పొడవైన రహదారిపై అత్యవసర వైద్యం అందించే కీలక ట్రామా సెంటర్ విభాగం లేకపోవడంతో సరైన సమయానికి వైద్యం అందక చాలామంది ప్రాణాలొదులుతున్నారు. జిల్లాలో నంద్యాలలో తప్ప ఎక్కడా ట్రామా కేర్ లేకపోవడంతో క్షతగాత్రులు ప్రాణాలొదులుతున్న పరిస్థితులు తలెత్తుతున్నాయి.

ఆళ్లగడ్డలో హైవే పొడవు: 50 కి.మీ.
రోజుకు హైవేపై ప్రయాణించే వాహనాలు: 7500
ఆటోలు: 250
గత ఏడాది ప్రమాదాలు: 122
క్షతగాత్రులు: 178
ఆళ్లగడ్డ నుంచి రెఫరల్ కేసులు: 1080

స్థానికంగా లేకపోవడంతో..

☛ నంద్యాల జిల్లా పరిధిలో చాగలమర్రి వద్ద జాతీయ రహదారి 40 ప్రారంభమవుతుంది. జాతీయ రహదారిలో ప్రమాదాలేమైనా జరిగితే క్షతగాత్రులను చాగలమర్రి, ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రథమ చికిత్స చేసి మెరుగైన వైద్యానికి నంద్యాల ట్రామా కేంద్రానికి తరలిస్తుంటారు. క్షతగాత్రులకు ఎంత త్వరగా వైద్యం అందితే అంతగా వారి ప్రాణాలను రక్షించుకోవచ్చు. ట్రామా కేంద్రం ఆళ్లగడ్డలో లేకపోవడంతో క్షతగాత్రులకు వైద్యం అందాలంటే కనీసం గంటన్నర నుంచి రెండు గంటలు పడుతుంది.

☛ ట్రామా కేంద్రం వస్తే ఇద్దరేసి చొప్పున జనరల్ సర్జన్లు, ఆర్థోపెడిక్ సర్జన్లు, మత్తు వైద్యులు అందుబాటులో ఉంటారు. సహాయక సేవలు అందించేందుకు మూడు షిఫ్టుల్లో ఆరేసి మంది చొప్పున సిబ్బందిని నియమిస్తారు. అధునాతనమైన ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌-రే, సీటీ స్కాన్ సౌకర్యం అందుబాటులో వస్తుంది.

☛ ఏడాది క్రితం ఆళ్లగడ్డ పట్టణంలో ద్విచక్ర వాహన ప్రమాదంలో చింతకుంటకు చెందిన నరసింహ అనే యువకుడి తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికంగా ట్రామా కేంద్రం లేకపోవడంతో ప్రథమ చికిత్స అనంతరం మూడు గంటల తర్వాత నంద్యాలకు తరలించారు. అప్పటికే మెదడులో రక్తం గడ్డ కట్టడంతో కోలుకోలేక మృతి చెందారు.

ఎమ్మెల్యే హామీపైనే ఆశలు

ఆళ్లగడ్డలో ట్రామా కేంద్రం ఏర్పాటు చేయాలన్నది ప్రతిపాదన మూడేళ్ల నుంచి వస్తోంది. అయితే అది ఇంకా ప్రతిపాదనల దశలోనే ఉంది. ఆళ్లగడ్డ సీహెచ్‌సీ వంద పడకలకు విస్తరించాలని, ట్రామా కేంద్రం ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ అసెంబ్లీలో ఇటీవల ప్రస్తావించారు. సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ అన్నారు

సంక్షిప్త సమాచారం

రుద్రవరం, న్యూస్‌టుడే: మండలంలోని పెద్ద కంబలూరు, శ్రీరంగాపురం గ్రామాల్లో పశు వైద్యశిబిరం నిర్వహించినట్లు పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డా.మనోరంజన్‌ప్రతాప్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన పశువులకు వైద్యపరీక్షలు నిర్వహించి పాడి రైతులకు సూచనలు చేశారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: డా.బీఆర్ అంబేడ్కర్ గురుకులాల్లో 6 నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి మార్చి 2వ తేదీన జరగనున్న పరీక్షను వాయిదా వేసినట్లు డా.బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ సంధ్యారాణి తెలిపారు. ఈ పరీక్ష 8వ తేదీన నిర్వహించనున్నట్లు ఆమె తెలిపారు. పరీక్షలను నిర్వహించే కేంద్రాలు, సమయంలో ఎలాంటి మార్పు లేదన్నారు.

గోవిందపల్లె (శిరివెళ్ల), న్యూస్‌టుడే: ఆళ్లగడ్డ పట్టణానికి చెందిన శివయ్య ద్విచక్ర వాహనంపై నంద్యాలకు వెళ్తుండగా గోవిందపల్లె వద్ద వెనుక నుంచి వస్తున్న గుర్తు తెలియని వాహనం ఢీకొంది. దీంతో తీవ్రంగా గాయపడ్డాడు. చికిత్స నిమిత్తం నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

బనగానపల్లి, న్యూస్‌టుడే: సీపీఐ నాయకుడు ఆర్.నల్లకన్ను మృతి చెందడం పార్టీకి తీరని లోటని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి రంగనాయుడు పేర్కొన్నారు. గురువారం ఆయన మృతికి స్థానిక పార్టీ కార్యాలయంలో నివాళి అర్పించారు. నాయకులు సుంకయ్య, శివయ్య, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆళ్లగడ్డ, న్యూస్‌టుడే: పట్టణంలో రంగస్వామి, రాఘవేంద్ర అనే సోదరులు ఓబులంపల్లె గ్రామానికి చెందిన డి.గౌస్ మొహిద్దీన్‌పై రాయితో దాడి చేసి గాయపరిచారు. పోలీసులు కేసు నమోదు చేశారు. ఆర్.కృష్ణాపురం పరిధిలో జూదం ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్టాండ్‌లో ఎస్సై మల్లికార్జునరెడ్డి తన సిబ్బందితో కలిసి గురువారం సాయంత్రం తనిఖీలు నిర్వహించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల రవాణాను అరికట్టేందుకు ఆపరేషన్‌లో భాగంగా తనిఖీలు నిర్వహించినట్లు ఎస్సై తెలిపారు.

కోవెలకుంట్ల, న్యూస్‌టుడే: వాహనచోదకులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై మల్లికార్జునరెడ్డి అన్నారు. అంకాలమ్మ గుడి దగ్గర గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలపై వివరిస్తూ నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

సంజామల, న్యూస్‌టుడే: తిరుపతి శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వారు నిర్వహించిన ఏపీ ఆర్‌సెట్ పార్ట్‌టైం పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షలో సంజామల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ సంచాలకులు బి.బాషా రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంక్ సాధించినట్లు ఎంఈవో వెంకటరమణారెడ్డి చెప్పారు.

శిరివెళ్ల, న్యూస్‌టుడే: రహదారి నిబంధనలు పాటించకపోతే ఆటో డ్రైవర్లకు జరిమానా విధిస్తామని ఎస్సై మధుసూదన్ హెచ్చరించారు. యర్రగుంట్ల మెట్ట వద్ద వాహనాల తనిఖీ చేపట్టారు.

ఇంట్లోకి దూసుకెళ్లిన లారీ


లారీ ఢీకొట్టడంతో దెబ్బతిన్న ఇల్లు

సంజామల, న్యూస్‌టుడే: అదుపుతప్పి లారీ ఇంట్లోకి దూసుకెళ్లడంతో డ్రైవర్, క్లీనర్‌కు గాయాలైన ఘటన మండలంలోని నొస్సం గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు వైఎస్సార్ కడప జిల్లా పెద్దముడియం మండలంలోని భీమగుండం నుంచి జమ్మలమడుగు వెళ్తున్న లారీ సంజామల మండలంలోని నొస్సం చేరుకోగానే మలుపువద్ద ప్రమాదవశాత్తు అదుపుతప్పి ఇంట్లోకి దూసుకెళ్లింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన లారీ క్లీనర్ సింహవిశ్వనాథ్, డ్రైవర్ లక్ష్మీకాంత్ స్వల్పగాయాలయ్యాయి. ఇంట్లో పాపులమ్మ కుటుంబ సభ్యులు ఎవరూ లేకపోవటంతో పెనుప్రమాదం తప్పింది. క్షతగాత్రులను జమ్మలమడుగు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమణయ్య వెల్లడించారు.

ఉత్సవాల్లో పోలీసుల నిఘా

ఆళ్లగడ్డ గ్రామీణం, న్యూస్‌టుడే: అహోబిలం లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో పోలీసు సిబ్బంది బందోబస్తు పకడ్బందీగా నిర్వహించాలని ఆళ్లగడ్డ గ్రామీణం సీఐ బీవీ రమణ సూచించారు. అహోబిలంలో ఉత్సవాల సందర్భంగా విధులకు హాజరైన పోలీసులకు ఆయన బందోబస్తు నిర్వహణపై సూచనలు చేశారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిత్యం నిఘా ఉంచేలా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్సై వరప్రసాద్ పాల్గొన్నారు.

ఐకమత్యంగా ఉరుసు నిర్వహించుకోవాలి

పెద్దవంగలి(చాగలమర్రి), న్యూస్‌టుడే: మండలంలోని పెద్దవంగలి గ్రామంలో దస్తగిరి స్వామి ఉరుసు ఉత్సవ ఏర్పాట్లను ఆళ్లగడ్డ గ్రామీణ సీఐ బీవీ రమణ గురువారం పరిశీలించారు. గ్రామానికి చేరుకుని దర్గా పరిసరాలను పరిశీలించారు. అనంతరం దర్గా కమిటీ సభ్యులతో ఉత్సవాలపై చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మార్చి 1, 2వ తేదీల్లో గంధం, ఉరుసు ఉత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఉరుసును నిర్వహించుకోవాలని కమిటీ సభ్యులకు సీఐ సూచించారు.

(c) eenadu

సమావేశంలో పాల్గొన్న అనూగార్గ్, అధికారులు

రోడ్డు ప్రమాద మరణాల నియంత్రణకు 'పీఎం రాహత్'

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాద మరణాల నియంత్రణకు 'ప్రధానమంత్రి రోడ్డు ప్రమాద బాధితులకు ఆసుపత్రీకరణ, చికిత్స భరోసా' (పీఎం-రాహత్) పథకాన్ని త్వరలో రాష్ట్రంలో అమలు చేయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అనూగార్గ్ అధ్యక్షతన బుధవారం సాయంత్రం జరిగిన అత్యున్నత సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు. పథకం కింద రోడ్డు ప్రమాదం జరిగిన 24 గంటల్లోగా ఆసుపత్రిలో చేరిన క్షతగాత్రులకు వారం రోజుల పాటు ఉచిత చికిత్స అందించనున్నారు. ఇందుకోసం రూ.1.5లక్షల వరకు చికిత్స ఖర్చును మోటారు వాహన ప్రమాద ఫండ్ నుంచి వెచ్చించనున్నారు. అత్యవసర సేవల్లో 112 నెంబరుకు సంప్రదిస్తే క్షతగాత్రులను వీలైనంత త్వరగా సమీప ఆసుపత్రికి తరలించే వెసులుబాటు కల్పించారు.

మావోయిస్టుల స్మారక స్తూపాలు ధ్వంసం

ఘనబెడ గ్రామంలో స్తూపాలు ధ్వంసం చేస్తున్న గ్రామస్థులు

మల్కాన్‌గిరి, న్యూస్‌టుడే: మల్కాన్‌గిరి జిల్లా చిత్రకొండ సమితి స్వాభిమాన్ ప్రదేశం, కలిమెల, మత్తిలి, ఖైర్పుట్ సమితుల్లోని పలు గ్రామాల్లో ఉన్న మావోయిస్టుల స్మారక స్తూపాలను ఆయా ప్రాంతాల ప్రజలు ధ్వంసం చేశారు. మల్కాన్‌గిరి ఏఎస్పీ వినోద్ పాటిల్ మాట్లాడుతూ.. మల్కాన్‌గిరి జిల్లా ఒకప్పుడు మావోయిస్టులకు అడ్డాగా ఉండేదని, ఆ సమయంలో మావోయిస్టులు మృతి చెందితే ప్రతి గ్రామంలో స్తూపం నిర్మించేవారు. ఆ సమయంలో గ్రామ ప్రజలు కూడా మావోయిస్టుల భయంతో ఎలాంటి చర్యలు తీసుకునేవారు కాదు. ప్రస్తుతం మల్కాన్‌గిరి భద్రతా బలగాల రక్షణలో ఉండటంతో గ్రామస్థులు స్తూపాలను ధ్వంసం చేశారు.

లక్ష తులసీ దళార్చన

పారిశ్రామిక వాడ జేకే పూర్ శ్రీ భూ సమేత వేంకటేశ్వర స్వామీ ఆలయ అర్ధ శతాబ్ది బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ కల్యాణ మండపంలో సామూహికంగా లక్ష తులసీ దళాలతో పూజలు నిర్వహించారు. మొదట స్వామివారి విగ్రహాలను ఊరేగింపుగా మండపానికి తీసుకొని వచ్చారు. తీర్థ గోష్ఠి, ప్రసాద సేవనం వంటి కార్యక్రమాలు జరిగాయి. – న్యూస్‌టుడే, రాయగడ

ఎన్‌హెచ్-16పై స్తంభించిన ట్రాఫిక్



రహదారిపై నిలిచిన లారీలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: భద్రక్‌లో ఎన్‌హెచ్-16పై సుమారు ఎనిమిది గంటల పాటు ట్రాఫిక్ స్తంభించిపోయింది. వందలాది వాహనాలు రహదారిపై నిలిచిపోవడంతో చోదకులు నానా అవస్థలు పడ్డారు. ధామ్రా రైల్వేపై వంతెన రహదారిలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడటంతో బాలేశ్వర్ వైపు వెళ్లే వాహనాలు ముందుకు కదల్లేదు. బుధవారం రాత్రి ఇక్కడున్న సర్వీసు రహదారిపై ఓ లారీ బ్రేక్‌డౌన్ కావడంతో 11 గంటల నుంచి గురువారం ఉదయం వరకు ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. పోలీసులు చేరుకొని రాకపోకలను నియంత్రించారు. దీనిపై భద్రక్ ఎస్డీపీవో సనాతన్ రౌత్ మాట్లాడుతూ... రాత్రి 9 గంటల సమయంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో పోలీసులు పరిష్కరించారని, రాత్రి 11 గంటల తరవాత ఓ లారీ పాడవ్వడంతో మరోసారి ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందన్నారు.

గొంతెండుతోంది... పట్టించుకోండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు ఏటా తాగునీటి ఇక్కట్లు తప్పడం లేదు. వేసవి రాకముందే గుక్కెడు నీటికి గుట్టలు వెంబడి పరుగులు తీయాల్సి వస్తుంది. ఈ క్రమంలో వాళ్ల కష్టాలు వర్ణనాతీతం. ప్రభుత్వం రూ. కోట్లు ఖర్చు పెట్టి పథకాలను మంజూరు చేసినా అవి అమలు కాకపోవడంతో ఇబ్బందులు తప్పడం లేదు. కడవెడు నీటికి కాళ్లరిగేలా తిరిగి, ఇంకుడు గుంతలో నీరు వడపోసుకొని తాగాల్సిన పరిస్థితులు గజపతి జిల్లాలోని మోహన, నువాగడ సమితిల్లో దర్శనమిస్తున్నాయి

గుంత వద్ద నీటిని వడపోస్తున్న నువాగర్ మహిళలు

పంచాయతీ అధికారుల నిర్లక్ష్యం

మోహన సమితి గులుబా పంచాయతీ చందనపూర్‌తోపాటు 10 గ్రామాలు, నువాగడలో 15 పైన పల్లెల్లో నీటి వనరులు సౌకర్యం పూర్తి స్థాయిలో లేదు. ఉన్న బోర్ల నుంచి ఉప్పు నీరు రావడంతో అవి తాగడానికి పనికి రావట్లేదని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దీంతో తాగునీటి కోసం గ్రామానికి కిలోమీటర్ల దూరంలో ఉన్న పురాతన రాతిబావి, ఇంకుడు గంతల్లో నీరు తెచ్చుకుంటున్నారు. ఈ విషయమై పలుమార్లు పంచాయతీ అధికారులు, సర్పంచి వద్ద ప్రస్తావించినప్పటికీ తమ సమస్య పరిష్కారం కావడం లేదని వాపోతున్నారు.

సమస్య పరిష్కరిస్తాం.. బీడీవో రాజీవ్ దాస్

గ్రామంలో ఉన్న తాగునీటి సమస్యపై సమితి అభివృద్ధి అధికారి రాజీవ్ దాస్‌ను అడగగా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం ఇంజినీర్‌కు ఆదేశాలు జారీ చేశామని, త్వరితగతిన బోరు బావులు పరిశీలించి, కొత్తవి అవసరమైతే వేస్తామన్నారు.

నిధులు మంజూరయ్యాయి

గ్రామంలో ఉన్న రహదారి సమస్య కోసం రూ.10 కోట్లు మంజూరు అయ్యాయని, త్వరలోనే రోడ్డు నిర్మాణం జరుగుతుందని గ్రామీణాభివృద్ధి శాఖ అసిస్టెంట్ ఇంజినీర్ శివరామ్ సాహు తెలిపారు. అదేవిధంగా తాగునీటి సరఫరా కూడా జరుగుతుందని సమితి అభివృద్ధి అధికారి లోకనాథ్ సబర్ అన్నారు.

గుండెపోటుతో రైతు మృతి

రోదిస్తున్న బాధిత కుటుంబీకులు

త్రిలోచన్ నాయక్

భువనేశ్వర్, రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: కేంద్రపడ జిల్లా రాజ్‌నగర్ సమితిలోని జునాగడి గ్రామానికి చెందిన రైతు త్రిలోచన్‌నాయక్ (50) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. త్రిలోచన్‌కు ధాన్యం విక్రయించాలని జనవరి 16న చరవాణికి సందేశం వచ్చింది. అప్పటి నుంచి మండీ చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోయింది. ఓ రైస్‌మిల్లరు వద్దకు ధాన్యం తీసుకెళ్లాలని సంబంధిత అధికారులు సూచించారు. అక్కడ క్వింటాల్‌కు 6 కిలోల చొప్పున తగ్గించడంతో పాటు, ధాన్యం బస్తాలను దించేందుకు రూ. 3వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ పరిణామాలతో తీవ్ర మనస్తాపానికి గురై త్రిలోచన్ గుండెపోటుతో మృతి చెందాడు.

★ బిజద ఉపాధ్యక్షుడు దేవీ ప్రసాద్ మిశ్ర గురువారం భువనేశ్వర్‌లో విలేకరులతో మాట్లాడారు. అన్నదాతలు అన్యాయానికి గురవుతున్నారని ధాన్యం కొనుగోలులో అవినీతి జరిగి నష్టపోతున్నారన్నారు.

2న శ్రీక్షేత్ర బడ్జెట్ సమావేశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పూరీ శ్రీక్షేత్ర 2026-27 బడ్జెట్‌పై మార్చి 2న నిర్ణయం జరుగుతుందని, పాలకవర్గం అధ్యక్షుడు, పూరీ రాజ గజపతి దివ్యసింగ్‌దేవ్ అధ్యక్షత వహిస్తారని ఆలయ అధికారిక వర్గాలు గురువారం తెలిపాయి. రత్నభాండాగారం లెక్కింపు తేదీలపైనా నిర్ణయాలు జరుగుతాయని పేర్కొన్నారు.

15 రోజుల పని.. రూ.600 వేతనం ఇవ్వాలి

నిరసన వ్యక్తం చేస్తున్న సీపీఐ ఎంఎల్ లిబరేషన్ సభ్యులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గుసాని సమితి ఉప్పలాడ పంచాయతీ కరడ గ్రామంలో గురువారం సీపీఐ ఎంఎల్ లిబరేషన్ ఆధ్వర్యంలో ఆదివాసీ హక్కుల కోసం సమితి స్థాయి సమావేశం నిర్వహించారు. రాష్ట్ర కమిటీ సభ్యుడు తిరుపతి గమాంగ్ పాల్గొని మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి పథకాన్ని పునరుద్ధరించాలని, నెలకు 15 దినాలు పని కల్పించి రూ.600 కూలి ఇవ్వాలని, 300 యూనిట్ల ఉచిత విద్యుత్తు, ప్రధానమంత్రి ఆవాస్ యోజనలో రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. డిమాండ్లను పరిష్కరించని పక్షంలో మార్చి 15న తహసీల్దార్డు కార్యాలయం వద్ద ఆందోళన చేపడతామన్నారు. సమావేశంలో కైలాష్ సబర్, లాజర్ సబర్ తదితరులు పాల్గొన్నారు.

కొండపై గ్రామం.. సౌకర్యాలకు దూరం

అస్వస్థతకు గురైన వ్యక్తిని డోలీలో మోసుకెళ్తున్న గ్రామస్థులు

కొరాపుట్ జిల్లాలో మౌలిక వసతులు లేని గ్రామాలు జాబితా పెద్దదే ఉంది. అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నా.. పట్టించుకునే నాథుడే కరవయ్యారు. బొయిపరిగూడ సమితి దశమంత్‌పూర్ పంచాయతీలో కొండపైన ఉన్న సారకుండ, టంగిణి గూడ, టాపజోడి గ్రామాల్లో దాదాపు 50కిపైగా కుటుంబాలు నివసిస్తున్నాయి. 5-16 ఏళ్ల వయసు వారు 40 మంది ఉన్నారు. వీరికి చదువు అందడం లేదని వాపోయారు. రోడ్డు, నీరు, విద్యుత్తు, బడి వంటివి ఏర్పాటు చేస్తే తమ బాధలు తీరుతాయని కోరుతున్నారు. సబ్‌కలెక్టర్ సస్యరెడ్డి వివరణ కోరగా సమితి అధికారులతో చర్చించి చర్యలు తీసుకుంటామన్నారు. –న్యూస్‌టుడే, జయపురం

అమ్మో.. ఆ దారిలోనా..!

గుంతలతో నిండిన గుడారి ప్రధాన రహదారి

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుడారి ఎన్ఏసీ పరిధిలో రహదారులు దారుణంగా మారాయి. వంశధార నది వంతెన నుంచి గుడారి గ్రామానికి వెళ్లే వరకు ఎక్కడికక్కడి గోతులతో దర్శనమిస్తోంది. ఆరేళ్లుగా రాకపోకలకు అవస్థలు పడుతున్నామని గ్రామస్థులుచ, వాహదారులు వాపోతున్నారు. రాత్రి ప్రమాదాలు జరుగుతున్నాయని, గోతుల్లో నుంచి వెళ్లడంతో వాహనాలు మరమ్మతులకు గురవుతున్నాయన్నారు. ఇప్పటికైనా కొత్త రోడ్డు నిర్మించి సమస్య పరిష్కరించాలని కోరారు.

మార్చి 6 నుంచి బస్టాండు మూసివేత

డుడుమా కాలనీ వద్ద ఇటీవల ప్రారంభించిన నూతన బస్టాండు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని ఎమ్మెసీజీ రెండో ప్రవేశ ద్వారం సమీపంలోని కొత్త బస్టాండు మార్చి 6 నుంచి పూర్తిగా మూసివేస్తున్నట్లు గంజాం జిల్లా యంత్రాంగం బుధవారం తెలిపింది. బ్రహ్మపుర శివారున డుడుమా కాలనీ వద్ద ఇటీవల ప్రారంభించిన బస్టాండు మీదుగా అదే రోజు నుంచి బస్సుల రాకపోకలు జరుగుతాయని పేర్కొంది. అస్కా, దిగపొహండి వైపు నుంచి వచ్చే అన్ని బస్సులు బస్టాండు మీదుగా రాకపోకలు చేస్తాయని వెల్లడించింది. అలాగే బ్రహ్మపుర శివారున హల్దియాపదర్‌లోని ఆధునిక బస్ టెర్మినల్ మీదుగా ఆంధ్ర, ఛత్రపురం, పురుషోత్తంపూర్‌లు బస్సులు రాకపోకలు సాగిస్తాయని తెలిపింది.

అవినీతి తిమింగలాలు.. ప్రజలను పీడిస్తున్న జలగలు..!

గుట్టలుగా పడి ఉన్న నోట్ల కట్టలు

రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: ఒడిశా విజిలెన్స్ అధికారులు ఇంత పెద్ద మొత్తంలో నగదు స్వాధీనం చేసుకోవడం ఇదే ప్రథమమని విజిలెన్స్ వర్గాలు వెల్లడించాయి. కటక్ సర్కిల్‌కు చెందిన గనుల శాఖ ఉపసంచాలకుడు దేబబ్రత మహంతి నివాసంలో రూ.4.27కోట్ల నగదును ఇటీవల గుర్తించిన విషయం తెలిసిందే. 2022 ఏప్రిల్ 7న గంజాం జిల్లా భంజనగర్ సూక్ష్మ నీటి పారుదల శాఖ సహాయక ఇంజినీర్ కార్తికేశ్వర్ రావులో ఇంట్లో స్వాధీనం చేసుకున్న రూ.3.41 కోట్ల నగదు, ఇంతవరకు అత్యధికం కాగా, దీని రికార్డును ఇది తిరగరాసింది.

★ విజిలెన్స్ కేసుల్లో సోదాల సందర్భంగా గుర్తించిన టాప్-10 భారీ మొత్తాల వివరాలను ఓసారి పరిశీలిస్తే....

ఎప్పుడు	ఎవరు	నగదు (రూ. కోట్లలో)
ఫిబ్రవరి 24, 2026	దేబబ్రత మహంతి, కటక్	4.27
ఏప్రిల్ 7, 2022	కార్తికేశ్వర్ రావు, గంజాం	3.41
జూన్ 23, 2023	ప్రశాంత్‌కుమార్ రౌత్, నవరంగపూర్	3.12
మే 30, 2025	బైకుంఠనాథ్, షడంగి, భువనేశ్వర్	2.56
ఫిబ్రవరి 6, 2025	శాంతను మహాపాత్ర, మల్కాన్‌గిరి	2.08
మార్చి 3, 2023	ఉమేశ్‌చంద్రజెనా, భువనేశ్వర్	1.64
జులై 25, 2025	రామచంద్ర నెపాక్, కొరాపుట్	1.43
మార్చి 25, 2022	ఆశిస్‌కుమార్ దాస్, మల్కాన్‌గిరి	1.40
ఫిబ్రవరి 16, 2022	సుకాంత్ జెనా, పూరీ	1.13
ఫిబ్రవరి 24, 2016	సుదాన్షుశేఖర్ మిశ్ర, కటక్	1.02

నవీన్‌ను కలిసిన ప్రమోద్ భగత్

భువనేశ్వర్, న్యూస్‌టుడే: పారా ఒలింపిక్స్ క్రీడాకారుడు ప్రమోద్ భగత్ బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని నవీన్ నివాస్‌లో బిజద అధినేత నవీన్ పట్నాయక్‌ను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు, బహ్రెయిన్‌లో జరిగిన క్రీడల్లో సాధించిన పసిడి పతకం చూపించారు. ఈ సందర్భంగా నవీన్.. ప్రమోద్ భగత్‌ను అభినందించారు.

బధిరుల ఆసియా కప్ విజేత భారత్

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: కటక్‌లోని బారాబటి స్టేడియంలో జరిగిన ఏడీసీఏ టీ-20 ఆసియా కప్ బధిరుల క్రికెట్ టోర్నీ - 2026 ఛాంపియన్ ట్రోఫీని భారత్ జట్టు గెలుచుకుంది. బుధవారం జరిగిన ఫైనల్ మ్యాచులో భారత్ జట్టు శ్రీలంకపై ఆరు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఇందులో తొలుత బ్యాటింగ్ చేసిన శ్రీలంక మొత్తం 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది. తర్వాత బ్యాటింగ్ బరిలోకి దిగిన భారత్ 19.5 ఓవర్లలో 4 వికెట్లకు 145 పరుగులు చేసి విజయం సాధించింది. మొత్తం పోటీల్లో ఉత్తమ బ్యాట్స్‌మెన్‌గా శ్రీలంకకు చెందిన గిమడు ఎం మల్కమ్ (196 పరుగులు), ఉత్తమ బౌలర్‌గా గిహన్ లసీదు డిసిల్వ (10 వికెట్లు), భారత్‌కు చెందిన సాయి ఆకాశ్ ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచు బహుమతులు అందుకున్నారు. అనంతరం ముగింపు వేడుకల్లో అతిథులుగా హాజరైన కటక్ జిల్లా పాలనాధికారి సింధే దత్తాత్రేయ భావుసాహెబ్, అంతర్జాతీయ మాజీ క్రికెటర్ సంజయ్ రౌళా, ఏడీసీఏ సంచాలకురాలు రోమా బల్వానీ, అధ్యక్షుడు సుమిత్ జైన్‌లు విన్నర్, రన్నర్ జట్లకు ట్రోఫీలు, నగదు పురస్కారాలు ప్రదానం చేశారు.

ఛాంపియన్ ట్రోఫీతో భారత్ జట్టు క్రీడాకారుల సందడి

రాజ్యసభ ఎన్నికల ప్రకటన జారీ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: రాజ్యసభ ఎన్నికలకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) గురువారం ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేసింది. దీంతో నామినేషన్ దాఖలు ప్రక్రియకు ప్రారంభమైంది. రాష్ట్రంలో ఖాళీ కానున్న నాలుగు రాజ్యసభ స్థానాలకు మార్చి 16న ఎన్నికలు జరగనుంది. రాష్ట్ర శాసనసభ సహాయ కార్యదర్శి బిద్యాధర్ మాఝి, ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా నియమితులయ్యారు. మార్చి 5 నామినేషన్ల దాఖలుకు చివరితేదీ కాగా, 6న పరిశీలన, 9న ఉపసంహరణకు తుది గడువు వంటి వివరాలు అసెంబ్లీ ఆవరణలో అతికించారు.

ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి బిద్యాధర్

రైలు పైవంతెన పరిశీలన

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని గుసాని నువాగాం-హల్దియాపదర్ రైలు పైవంతెన ఆకృతి, ఇతర అంశాలను ఉన్నత స్థాయి నిపుణుల బృందం గురువారం పరిశీలించింది. ప్లానింగ్, ప్రొక్యూర్‌మెంట్ ముఖ్య ఇంజినీరు హీరాలాల్ విలేకరులతో మాట్లాడుతూ వంతెన పరిశీలించామని, ప్రభుత్వానికి నివేదిక అందిస్తామన్నారు. పైవంతెనపై ఇటీవల ఓ లారీ మూడు ద్విచక్ర వాహనాలను ఢీకొన్న ఘటనలో అయిదుగురు మృతిచెందిన సంగతి తెలిసిందే. దీంతో పైవంతెన డిజైన్, ఇతర అంశాలు చర్చనీయాంశమయ్యాయి. సుప్రీం కోర్టు సైతం తీవ్రంగా పరిగణించి, నివేదిక సమర్పించాలని ప్రభుత్వాన్ని ఆదేశించింది.

గుసానినువాగాం-హల్దియాపదర్ రైలు పైవంతెనను కొలుస్తున్న బృంద సభ్యులు

రహదారుల పనుల ప్రగతిపై మంత్రుల సమీక్ష

అధికారులతో చర్చిస్తున్న మంత్రులు

రాయగడ పట్టణం, భువనేశ్వర్, న్యూస్‌టుడే: కేంద్ర రహదారుల నిర్మాణ సంస్థ (ఎన్‌హెచ్ఏఐ) ఆధ్వర్యంలో ప్రస్తుతం రాష్ట్రంలో 14 రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్న నేపథ్యంలో బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవాభవన్‌లో సమీక్షా సమావేశం జరిగింది. కార్యక్రమంలో మంత్రులు సురేష్ పూజారి (రెవెన్యూ, విపత్తుల నివారణ), పృథ్వీరాజ్ హరిచందన్ (ప్రజాపనులు), ప్రిన్సిపల్ కార్యదర్శులు అరవింద పాఢి (రెవెన్యూ), విశాల్ కుమార్‌దేవ్ (విద్యుత్తు), సంజయ్‌కుమార్ సింగ్ (ప్రజాపనులు) ఎన్‌హెచ్ఏఐ అధికారులు పాల్గొన్నారు. విస్తరణ పనులకు స్థలసేకరణ అడ్డంకి కాదని, ఈ ఏడాది చివరినాటికి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రులు అధికారులను ఆదేశించారు.

మహిళల అభ్యున్నతికి కృషి

సమావేశంలో పాల్గొన్న మంత్రులు అన్నపూర్ణదేవి, ప్రభాతి పరిడ

భువనేశ్వర్, న్యూస్‌టుడే: మహిళల వికాసానికి ప్రభుత్వం అమలు చేస్తున్న కార్యక్రమాలు ఫలాలు ఇస్తున్నాయని కేంద్ర మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అన్నపూర్ణదేవి చెప్పారు. బుధవారం రాత్రి భువనేశ్వర్‌లోని లోక్‌సేవా భవన్‌లో మిషన్‌శక్తి సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ... సుభద్ర పథకం మహిళలకు ఆలంబనగా నిలించిందన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహారం పంపిణీకి సంబంధించి కూలంకషంగా చర్చ జరిగిందని, సమీప భవిష్యత్‌లో స్వయం సహాయక సంఘాలు మరింత వృద్ధి సాధించి, వికసిత్ ఒడిశా ధ్యేయాన్ని నెరవేరుస్తాయన్నారు. ఉపముఖ్యమంత్రి ప్రభాతి పరిడ మాట్లాడుతూ.. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని కోటి మందికి పైగా మహిళల బ్యాంకు ఖాతాలకు రూ.5వేలు చొప్పున డీబీటీ మాధ్యమంలో పంపిస్తామన్నారు. కార్యక్రమంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి మృణాళిని దర్శవాల్, సంచాలకురాలు మోనిషా బెనర్జీ ఇతర అధికారులు పాల్గొన్నారు.

రూ.కోట్లు విలువైన ద్రవ గంజాయి పట్టివేత

సిమిలిగుడ, మచ్‌ఖండ్, న్యూస్‌టుడే: ఒడిశాలోని కొరాపుట్ పోలీసులు జిల్లాలో అంతర్రాష్ట్ర హ్యాష్ ఆయిల్ (ద్రవ గంజాయి) తయారీ కేంద్రంపై పోలీసులు దాడి చేశారు. పాడువా పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒడిశా-ఆంధ్ర సరిహద్దులోని పాడువా పోలీస్ స్టేషన్ ప్రాంతం.. జోలాపుట్ రిజర్వాయర్ సమీపంలోని అటవీ ప్రాంతంలో అక్రమ గంజాయి ప్రాసెసింగ్ యూనిట్ పనిచేస్తున్నట్లు సమాచారం అందింది. గురువారం ఎస్పీ రోహిత్ వర్మ నేతృత్వంలో ప్రత్యేక పోలీసు బృందం దాడి చేయగా 1,800 లీటర్లకు పైగా ద్రవ గంజాయి స్వాధీనం చేసుకున్నారు. దీని మార్కెట్ విలువ దాదాపు రూ. 200 కోట్లు ఉంటుందని అంచనా వేశారు. దీంతోపాటు 1000 కిలోలకు పైగా గంజాయిని కూడా స్వాధీనం చేసుకోగా సరకు విలువ దాదాపు రూ. 5 కోట్లు ఉంటుందని అంచనా వేశారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి. చిత్రంలో పోలీసులు

దిల్లీలో ఒడిశా భవన్ నిర్మాణానికి శంకుస్థాపన

శిలాఫలకావిష్కరణలో మోహన్ మాఝి, హరిచందన్ తదితరులు

భువనేశ్వర్, రాయగడ పట్టణం, న్యూస్‌టుడే: దేశ రాజధాని దిల్లీలో కొత్త ఒడిశా భవన్ నిర్మాణానికి ముఖ్యమంత్రి మోహన్‌చరణ్ మాఝి గురువారం శంకుస్థాపన చేశారు. పలువురు కేంద్ర, రాష్ట్రమంత్రులు ప్రజాప్రతినిధులతో కలిసి శిలా ఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం సీఎం మాట్లాడుతూ... ఏడంతస్తులతో నిర్మించే ఈ భవన్‌లో మొత్తం 45 సూట్ గదులు ఉంటాయన్నారు. రూ.93.27కోట్ల అంచనా వ్యయంతో నిర్మించనున్న ఒడిశా భవన్ మన రాష్ట్ర వారసత్వ సంపద, సంస్కృతి, సంప్రదాయం, కళలను ప్రతిబింబిస్తుందన్నారు. టెండరు ప్రక్రియలు పూర్తయ్యాయని, త్వరలో పనులు ప్రారంభిస్తామన్నారు. మొదటి అంతస్తులో ప్రదర్శన (ఎగ్జిబిషన్), రెండో అంతస్తులో 70 సీట్ల సామర్థ్యంతో సమావేశపు గదులు ఉంటాయన్నారు. ప్రస్తుతానికి కోల్‌కతా, చెన్నై, ముంబయిలో ఒడిశా భవన్‌లు ఉన్నట్లు గుర్తు చేశారు. బెంగళూరు, అయోధ్య, సూరత్‌లో ఒడిశా భవన్‌ల నిర్మాణానికి ప్రణాళికలు రచిస్తున్నట్లు మోహన్ మాఝి పేర్కొన్నారు. కార్యక్రమంలో కేంద్ర మంత్రి జోయల్ ఓరం, న్యాయశాఖా మంత్రి పృథ్వీరాజ్ హరిచందన్, బరగఢ్ ఎంపీ ప్రదీప్ పురోహిత్ పాల్గొన్నారు.

★ త్రివేణి సంగమ ప్రాంతంలో బుధవారం రాత్రి విశ్వశాంతి ధ్యేయంగా సీఎం సతీసమేతంగా హారతిచ్చారు. ప్రయాగరాజ్‌లో నిర్మాణమైన జగన్నాథుని ఆలయం ప్రారంభించారు. సిద్ధయోగుల ఆశీస్సులందుకున్నారు. తమ ప్రభుత్వం దేశంలోని ప్రముఖ క్షేత్రాలకు చేరువగా పురుషోత్తమ ఆలయాల నిర్మాణానికి సన్నాహాలు చేపట్టినట్లు తెలిపారు. స్థల సేకరణ అనంతరం పనులు ప్రారంభం అవుతాయన్నారు.

న్యాయం చేయండి

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: పరీక్షల్లో కాపీయింగ్ చేస్తూ పట్టుబడిన తన కుమార్తెను బెదిరించడంతో తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకుందని మృతురాలి తండ్రి కాళియా సాహు బ్రహ్మపుర ఎస్పీ శరవణ వివేక్ ఎం.కు తెలిపారు. సమగ్రంగా దర్యాప్తు చేపట్టి న్యాయం చేయాలని కోరారు. స్థానిక గిరిరోడ్డులోని శనివారం కాళియా సాహు కుమార్తె (15) కాపీ కొడుతుండగా పట్టుకున్నారు. మూడేళ్లపాటు పరీక్ష రాయకుండా చేస్తామని సిబ్బంది భయపెట్టడంతో ఉరేసుకుని అఘాయిత్యానికి పాల్పడిందన్నారు. ఇన్‌స్పెక్టరు స్థాయి అధికారితో దర్యాప్తు చేయిస్తామని ఎస్పీ హామీ ఇచ్చినట్లు బాధిత కుటుంబం తెలిపింది.

(c) eenadu

నేడు తిరుక్కల్యాణ మహోత్సవాలు ప్రారంభం



బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: బ్రహ్మపురలోని పురాతన శ్రీ సత్యనారాయణ స్వామి దేవస్థానంలో స్వామి వారి 'తిరుక్కల్యాణ మహోత్సవాలు' శుక్రవారం ప్రారంభం కానున్నాయి. ఉదయం, సాయంత్రం విశేష పూజలు, ప్రత్యేక హోమాలు, తిరువీధి మహోత్సవం, వసంతోత్సవం, చక్రస్నానం, పుష్పయాగం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తామని దేవస్థానం వంశపారంపర్య ధర్మకర్త పాకనాటి వెంకట కృష్ణ సందీప్ తెలిపారు.

కేంద్రమంత్రి దిష్టిబొమ్మ దహనం

జయపురం, న్యూస్‌టుడే: అఖిల భారతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అల్కా లంబా ఆదేశాల మేరకు గురువారం రాష్ట్ర అధ్యక్షురాలు మీనాక్షి బాహినిపతి నేతృత్వంలో నిరసన జరిగింది. కేంద్రమంత్రి హర్దీప్ సింగ్ దిష్టిబొమ్మలను దహనం చేసి ఆందోళన చేశారు. కార్యక్రమంలో పురాధ్యక్షుడు నరేంద్ర మహంతి, తదితర నేతలు పాల్గొన్నారు. రాహుల్‌పై అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని ఆయనను పదవి నుంచి తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు.

ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలు

మహిళా సంఘాలకు రుణాల అందజేత

మహిళా సంఘం సభ్యులకు చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ సమితి కార్యాలయం ప్రాంగణంలో స్వయం సహాయక సంఘాల రుణ మేళా గురువారం జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన జయపురం ఎమ్మెల్యే తారాప్రసాద్ బాహినిపతి సభ్యులకు చెక్కులు అందజేసి, ఆర్థికంగా ప్రయోజనం పొందేందుకు ప్రభుత్వం అందజేస్తున్న రుణాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

డిమాండ్లు పరిష్కరించాలి

కొరాపుట్, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రం కొరాపుట్‌లో జిల్లా భారతీయ మజ్దూర్ సంఘం సభ్యులు, జిల్లా కార్యదర్శి బిరంచీ నారాయణ షడంగి అధ్యక్షతన నిరసనలు తెలుపుతూ పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్ మనోజ్ సత్యవాన్ మహాజన్‌కు అందచేశారు. పింఛను దారులకు ఆయుష్మాన్ భారత్ ఆరోగ్య కార్డులు అందచేయడంతోపాటు పలు వినతులను అందులో పేర్కొన్నారు.

నిరసనలో పాల్గొన్న సంఘం సభ్యులు

జాతీయ వాలీబాల్ పోటీలకు రెండు జట్లు పయనం

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీలో ఈ నెల 24 నుంచి మార్చి ఒకటి వరకు నిర్వహిస్తున్న 48వ జాతీయ సబ్‌జూనియర్ జాతీయ వాలీబాల్ పోటీలకు రాష్ట్ర బాలబాలికల జట్లు సిద్ధమయ్యాయి. ఈ మేరకు ఇరు జట్లు బుధవారం హుగ్లీకి వెళ్లాయి. ఒడిశా వాలీబాల్ సంఘం తరఫున పోటీలకు వెళ్లిన అండర్-16 ఇరు జట్లలో వివిధ జిల్లాలకు చెందిన 20 మంది బాలబాలికలు స్థానం సాధించినట్లు సంఘం కార్యదర్శి గగనేందు దాస్ గురువారం 'న్యూస్‌టుడే'కు చెప్పారు. జట్లతో కోచ్‌లుగా దియ మజుందర్, జ్యోత్స్న రాణి పాత్రలు వెళ్లారు.

వైభవంగా ముగిసిన ప్రతిష్ఠోత్సవాలు

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా దిగపొహండి సమితిలో పద్మనాభపూర్ గ్రామంలోని కోమటి వీధిలో నాలుగు రోజులుగా జరుగుతున్న శ్రీ లక్ష్మీనృసింహ మందిరం ప్రతిష్ఠోత్సవం గురువారం వైభవంగా ముగిసింది. చివరి రోజు విశేష హోమం, పూర్ణాహుతి, దేవతామూర్తులకు ప్రత్యేక పూజలు, పట్టణంలో ఊరేగింపు అనంతరం చివరిగా గర్భగుడిలోకి ప్రవేశం, ఇతర క్రతువులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు హాజరయ్యారు.

ఆదర్శ పాఠశాల నిర్మాణానికి శంకుస్థాపన

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నిత్యానంద గొండ్

నవరంగపూర్, న్యూస్‌టుడే: నవరంగపూర్ జిల్లా రాయ్‌ఘర్ సమితి గాంధీనగర్ ప్రాథమిక పాఠశాల గోదావరీష్ మిశ్ర ఆదర్శ ప్రాథమిక పాఠశాలగా మారనుంది. గురువారం రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నిత్యానంద గొండ్ శంకుస్థాపన చేశారు. అందుబాటులోకి వస్తే విద్యార్థులు అధునాతన విద్యా బోధన, ఆహ్లాదకరమైన వాతావరణం నడుమ బోధన సాగుతుందని పేర్కొన్నారు.

బాల్య వివాహాలను నిర్మూలిద్దాం..!

శిబిరంలో పాల్గొన్న అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా న్యాయసేవా సంస్థ తరఫున బాల్య వివాహ నిర్మూలనపై అవగాహన శిబిరం జరిగింది. సంస్థ కార్యదర్శి విష్ణుప్రసాద్ దెబతా అధ్యక్షతన జరిగిన శిబిరంలో శిశు కల్యాణ కమిటీ అధ్యక్షురాలు డా.గాయత్రిదేవి, జిల్లా శిశు సురక్ష అధికారి సంగీతరాణి, ఏఎస్పీ డా.హృషికేష్ మెహర, జిల్లా కార్మిక శాఖ అధికారి రామేశ్వరి హికాక్క తదితరులు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవడంలో విఫలం

నిరసన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ ఎమ్మెల్యేలు

కొరాపుట్, న్యూస్‌టుడే: భువనేశ్వర్ అసెంబ్లీ ఎదుట కొరాపుట్ జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు నిరసనలు తెలిపారు. పొట్టంగి ఎమ్మెల్యే రామచంద్ర కడం, జయపురం ఎమ్మెల్యే తారాప్రసాద్ వాహినిపతిలు ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఆందోళన వ్యక్తం చేశారు. రైతులను ఆదుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.

ఘనంగా అంబేడ్కర్ విగ్రహ వార్షికోత్సం

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణం పరాబెడ చౌక్ వద్ద ఉన్న బి.ఆర్. అంబేడ్కర్ విగ్రహ వార్షికోత్సవం గురువారం జరిగింది. రాష్ట్ర దళిత సంఘం అధ్యక్షుడు బృందావన్ ఖరా అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అమ్మవారి వద్దకు చేరుకున్న మాల

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడులో ఉన్న 'మా శీతల అమ్మవారి' ఘాట్ పర్వం కోసం గురువారం ఆజ్ఞామాల వచ్చింది. ప్రతి మూడేళ్లకు ఒకసారి జరిపే ఈ జాతర అమ్మవారి సోదరుడు కాలభైరవుడి దగ్గర నుంచి ఆజ్ఞమాలను తీసుకొచ్చి ముహూర్తం తీసి ఉత్సవం జరపటం తమ ఆచారమని కమిటీ సభ్యులు తెలిపారు.

రాష్ట్ర పోలీసు హాకీ విజేత కమిషనరేట్ 'ఏ' జట్టు

బ్రహ్మపుర క్రీడలు, న్యూస్‌టుడే: రవుర్కెలాలోని బిర్సాముండా హాకీ మైదానంలో జరిగిన 75వ రాష్ట్ర పోలీస్ హాకీ పోటీల్లో కమిషనరేట్ 'ఏ' జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. తుదిపోరులో ఆ జట్టు 4 - 3 గోల్స్ తేడాతో కటక్ ఓఎస్ఏపీ జట్టుపై గెలుపొందింది.

అన్నచేతిలో తమ్ముడి హతం

● బరగఢ్ జిల్లాలో జరిగిన ఘటన



హంతకుడు అనిల్ బిషి

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ జిల్లా బరపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కెబార్ గ్రామంలో కుటుంబ వివాదం రక్తపాతంగా మారింది. గురువారం ఉదయం సుమారు 11 గంటల సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న తీరథ్ బిషిపై ఆయన పెద్ద అన్న అనిల్ బిషి ఇనుప రాడ్‌తో తలపై బలంగా దాడి చేశాడు. తీవ్రంగా గాయపడిన తీరథ్ బిషి ఘటనా స్థలంలోనే మృతి చెందాడు. సమాచారం అందుకున్న వెంటనే బరపల్లి పోలీసులు గ్రామానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తీసుకున్నారు. మృతుడి భార్య సీతా బిషి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

అనుమానాస్పద స్థితిలో విద్యార్థిని మృతి

కాశీనగర్, న్యూస్‌టుడే: కాశీనగర్ ఠాణా పరిధిలోని శ్రీ రామ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. ఠాణా అధికారి త్రినాద్ శెఠి తెలిపిన వివరాల ప్రకారం...రాయగడ జిల్లా గుణుపురం ఠాణా పరిధిలోని రౌతుపూర్ గ్రామానికి చెందిన బిడికి రాణి(24) మంగళవారం అద్దె గృహంలో విగతజీవిగా పడి ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే బాలికను ఆసుపత్రిలో చేర్పించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

చికిత్స పొందుతూ వ్యక్తి మృత్యువాత

జయపురం, న్యూస్‌టుడే: విశాఖపట్నంలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందాడు. మృతుడు కుంద్రగాం పరిధిలోని నువాగాం గ్రామానికి చెందిన విశ్వనాథ్ మండల్ (45)గా గుర్తించారు. గురువారం పరీక్షల అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు. ఐఐసీ సచ్చీంద్ర ప్రధాన్ తెలిపిన వివరాల ప్రకారం... ఈ నెల 20న పంట పొలానికి సంబంధించి విభేదాలు కారణంగా బిశ్వనాథ్‌పై కత్తులతో దాడి చేశారు. రక్తపు మడుగుల్లో పడి ఉన్న అయన్ని ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

ఎలుగు దాడిలో మహిళలకు గాయాలు

జయపురం, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా బొరిగుమ్మ సమితి బిసింగ్‌పూర్ ఠాణా పరిధిలో ఎలుగు దాడిలో మహిళ తీవ్రంగా గాయపడింది. ఇటీవల ఒక మహిళ మృతి చెందినా ఇప్పటికీ అటవీ శాఖ ఎలువంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. శాఖ తరఫున చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

కర్రల మిల్లులో అగ్ని ప్రమాదం

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ మిడ్నాపూర్ జిల్లా సబంగ్ పరిధిలోని నీలా ప్రాంతంలో గౌర్ దాస్ అనే వ్యక్తి కర్రల మిల్లులో అర్ధరాత్రి అగ్ని ప్రమాదం సంభవించింది. ప్రమాదం ఎలా జరిగిందని వివరాలు తెలియలేదు.

గంజాయి స్వాధీనం, నలుగురి అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న ఎస్డీపీవో సుమిత్ర జెనా

సిమిలిగుడ, న్యూస్‌టుడే: అక్రమంగా రవాణా చేస్తున్న గంజాయిని కొరాపుట్ జిల్లా నందపూర్ పోలీసులు స్వాధీనం చేసుకుని నలుగురిని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. దీనికి సంబంధించి నందపూర్ ఠాణాలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సునాబెడ ఎస్‌డిపిఓ సుమిత్ర జెనా వివరాలను వెల్లడించారు. గంజాయి నందపూర్ ప్రాంతం నుంచి బయట రాష్ట్రాలకు వాహనాల్లో రవాణా అవుతోందని సమాచారం అందడంతో ఎస్సై జ్యోతిర్మయి సబర్ ఆధ్వర్యంలో కీలువా కూడలి వద్ద దాడులు జరిపారు. వాహనాల్లో తనిఖీ చేయగా 46 గంజాయి బస్తాలు ఉన్నట్లు గుర్తించారు. దీంతో దాన్ని స్వాధీనం చేసుకుని నిందితులను అరెస్ట్ చేశారు.

చెరువులో లభ్యమైన వృద్ధుడి మృతదేహం

బ్రహ్మపుర నగరం, న్యూస్‌టుడే: గంజాం జిల్లా పట్టపూర్ ఠాణా పరిధిలో సాహసపూర్ శివారున హటపదలోని పంటభూములకు సమీపంలోని చెరువులో గురువారం ఉదయం వృద్ధుడి మృతదేహం కనిపించింది. అగ్నిమాపక కేంద్రం సిబ్బంది అక్కడకు చేరుకుని వృద్ధుడి మృతదేహాన్ని బయటకు తీసి, దిగపొహండి ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మృతుడు సన్నొఖెముండి సమితిలోని చుడంగపూర్ గ్రామానికి చెందిన సీహెచ్.రఘునాథ పాత్ర (65)గా గుర్తించారు. అతడు బుధవారం సాహసపూర్‌లోని బంధువుల ఇంట్లో జరిగిన విందు భోజనాలకు వెళ్లాడు. ఆ తర్వాత సాయంత్రం నుంచి పాత్ర ఆచూకీ తెలియలేదు. స్నానానికి దిగి ప్రమాదవశాత్తూ అందులో జారిపడి మృతి చెంది ఉంటాడని అనుమానిస్తున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పరీక్షకు తరలించి దర్యాప్తు చేపట్టారు.

బరగఢ్‌లో భారీ దోపిడీ

● బంగారు దుకాణం యజమానిపై దాడి, రూ. 13 లక్షలు ఎత్తుకెళ్లిన దుండగులు

బరగఢ్, న్యూస్‌టుడే: బరగఢ్ దాస్ మైల్ ప్రాంతంలో బుధవారం రాత్రి భారీ దోపిడీ ఘటన చోటుచేసుకుంది. గాయత్రి నగల దుకాణం మూసి ఇంటికి వెళ్తున్న యజమానిపై రెండు మోటార్ సైకిళ్లపై వచ్చిన నలుగురు దుండగులు అకస్మాత్తుగా దాడి చేశారు. యజమానిని కొట్టి, సుమారు రూ. 13 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలను దోచుకుని పరారయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని విచారణ ప్రారంభించారు.

బస్సు ప్రమాదంలో పలువురికి గాయాలు

బరగఢ్, న్యూస్‌టుడే: సంబల్‌పూర్ నుంచి బరగఢ్ వైపు వెళుతున్న బంటి ప్రైవేట్ బస్ గురువారం అత్తబిర సమీపంలోని ఝెజూర్ వద్ద వంతెన పై నుంచి అదుపుతప్పి వంతెనను ఢీకొంది. బస్సులో సుమారు 25 మంది ప్రయాణికులు ఉన్నట్లు సమాచారం. ప్రమాదంలో కొంతమందికి గాయాలు కావడంతో వారిని వెంటనే అత్తాబిర ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని నియంత్రించారు. ప్రమాదం తీవ్రత తక్కువ స్థాయిలో ఉండటంతో ప్రయాణికులు ఊపిరి పీల్చుకున్నారు.

వార్డుల్లో కమిటీలు ఏర్పాటు

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్‌లో రానున్న సాధారణ ఎన్నికల్లో ఖరగ్‌పూర్ సదర్ అసెంబ్లీ స్థానం ఈసారి కైవసం చేసుకోవాలని తృణమూల్ కాంగ్రెస్ పట్టుదలతో ఉంది. ఇందుకు కసరత్తు మొదలు పెట్టింది. ఖరగ్‌పూర్ సదర్ నియోజకవర్గంలో 35 వార్డులు ఉన్నాయి. వార్డు వారీగా ఎన్నికల కమిటీలు ఏర్పాటు చేయాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుంది.

దమన్‌జోడి అభివృద్ధికి కృషి

కార్యక్రమంలో పాల్గొన్న అమరేంద్ర మిశ్ర తదితరులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్ జోడి అభివృద్ధికి కృషి చేస్తానని నాల్కో కార్యనిర్వాహక సంచాలకుడు అమరేంద్ర మిశ్ర అన్నారు. దమన్‌జోడిలో బీఎస్ఎన్ఎల్ స్వదేశీ 4జీ సేవలను, బేస్ ట్రాన్స్ సీవర్ స్టేషన్లను మిశ్ర గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాల్కో ఉద్యోగులకు 4జీ సేవలతో మొబైల్ కనెక్టివిటీ మెరుగుపడుతుందన్నారు.

ఓట్లు గల్లంతయితే ఆందోళనే

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమబెంగాల్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియ తర్వాత కొత్త ఓటర్ల జాబితా ఈనెల 28వ తేదీన విడుదల కానుంది. ఇందులో ఒక కోటి 20 లక్షల ఓటర్ల పేర్లు గల్లంతవుతాయని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అనుమానాన్ని వ్యక్తం చేశారు. అదే జరిగితే రాష్ట్రంలో భారీ ఆందోళన జరుగుతుందని హెచ్చరించారు.

రహదారి, కాలువలు మరమ్మతులు చేయండి

గుణుపురం, న్యూస్‌టుడే: రాయగడ జిల్లా గుణుపురం సమితి జగన్నాథ్ పూర్ పంచాయతీ పరిధిలో చింతలగూడ గ్రామంలో కాలువలు మరమ్మతులు చేయించాలని, రహదారి పనులు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఈమేరకు గ్రామానికి చెందిన మహిళలు వినతి పత్రాన్ని సమితి బీడీవో స్వస్తిక్ జమాదార్‌కు అందజేశారు.

బీడీవో కార్యాలయం వద్ద చెంతలగూడ గ్రామానికి చెందిన మహిళలు

అగ్ని ప్రమాదాల నివారణకు సహకరించండి

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: అడవుల్లో వేసవి కాలంలో జరిగే అగ్ని ప్రమాదాల నివారణకు ప్రజలు సహకరించాలని మోహన అటవీ రేంజర్ లక్ష్మీప్రసాద్ బిశోయి అన్నారు. బుధవారం జిల్లాలోని మోహన సమితి పణిగండా పంచాయతీ కుటునిగండ గ్రామ ప్రజలకు అగ్ని ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి బిశోయి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు.

త్వరితగతిన శీతల గిడ్డంగి పనులు

జయపురం, న్యూస్‌టుడే: పట్టణంలో రెండో డైలీ మార్కెట్ సమీపంలో ఒడిశా అక్షయ్‌శక్తి వికాస్ సంస్థ తరఫున సోలార్ శీతల గిడ్డంగి నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. రూ. 25లక్షలు వెచ్చించి నిర్మిస్తున్న పనులు మార్చి చివరి నాటికి పూర్తవుతాయని, దాన్ని సామర్థ్యం 10 మెట్రిక్ టన్నులు ఉంటుందని అధికారులు తెలిపారు.

పారిశుద్ధ్య కార్మికులకు ట్రాకింగ్ చరవాణీలు

కార్మికులకు చరవాణీలు అందజేస్తున్న పురాధ్యక్షుడు, అదనపు ఈవో

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పురపాలిక పరిధిలో పారిశుద్ధ్య కార్మికులకు ప్రత్యేక చరవాణులు అందజేశారు. గరియా యోజన కింద అందజేసిన ఈ చరవాణుల ద్వారా కార్మికులను ట్రాక్ చేసి, ఉద్యోగుల పనిని పర్యవేక్షించవచ్చని అదనపు ఈవో పూజరౌత్ తెలిపారు. మొదటి విడతలో గురువారం 11 మందికి అందజేసినట్లు పురాధ్యక్షుడు నరేంద్ర మోహంతి తెలిపారు.

పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ...

మాట్లాడుతున్న అదనపు జడ్పీ కార్యనిర్వహణ అధికారి పృధ్విరాజ్ మండల్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని గ్రామీణ ఉపాధి శిక్షణ భవనంలో పుట్టగొడుగుల పెంపకంపై శిక్షణ శిబిరం గురువారం ప్రారంభమైంది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అదనపు జడ్పీ కార్యనిర్వహణ అధికారి పృధ్విరాజ్ మండల్ పాల్గొని మాట్లాడుతూ పది రోజుల శిక్షణ కార్యక్రమంలో పుట్టగొడుగుల పెంపకంపై మెలకువలను నేర్చుకోవాలన్నారు.

కాంగ్రెస్ నాయకుడి అరెస్టుకు వ్యతిరేకంగా నిరసన

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు ఉదయభాను చిబ్ అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్ శ్రేణులు బగ్గుమన్నాయి. పట్టణ యూత్ కాంగ్రెస్ శ్రేణులు పట్టణ ఇందా ప్రాంతంలో బుధవారం సాయంత్రం భారీ నిరసన ప్రదర్శన జరిపారు. కేంద్రం పనితీరుపై దుమ్మెత్తిపోశారు.

నిరసనలో పాల్గొన్న కాంగ్రెస్ కార్యకర్తలు

సందడిగా మహిళా క్రికెట్ పోటీలు

విజేత మహిళా క్రికెట్ జట్టు.

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ టాటా స్టీల్ మైదానంలో బాని కానుంగో స్మారక మహిళా క్రికెట్ పోటీలు స్వామి వివేకానంద క్రికెట్ కోచింగ్ సెంటర్ ఆధ్వర్యంలో మూడు రోజులు జరిగాయి. ఇందులో బర్డింగ్ విమెన్ క్రికెట్ కోచింగ్ క్యాంప్ మహిళా జట్టు విజేతగా నిలిచింది.

ఐఐటీ ఖరగ్‌పూర్‌లో పునరుజ్జీవం 2.0.

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: ఐఐటీ ఖరగ్‌పూర్ మంగళవారం కోల్‌కతా న్యూటౌన్‌లోని ఐఐటీ, ఖరగ్‌పూర్ రీసెర్చ్ పార్కులో ప్లాటినం జూబ్లీ వేడుకల్లో భాగంగా పునరుజ్జీవం 2.0 అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. పలువురు ప్రముఖులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

'బంగ్లా'గా పశ్చిమ బెంగాల్‌కు పేరు మార్చండి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పశ్చిమ బెంగాల్ పేరును 'బంగ్లా'గా మార్చాలని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ పలుమార్లు కేంద్రానికి వినతులు పంపించారు. కానీ కేంద్ర ప్రభుత్వం ఇంతవరకు స్పందించలేదు. తాజాగా కేరళ రాష్ట్రం పేరు అక్కడి ప్రభుత్వం కోరిక మీద 'కేరళం' గా మార్చారు. ఈ నేపథ్యంలో తమ రాష్ట్రం పేరు కూడా మార్చాలని మమత మరోసారి కేంద్రాన్ని కోరారు..

భక్తిశ్రద్ధలతో సుధాస వ్రతం

ప్రత్యేక అలంకరణలో దేవతామూర్తులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: పట్టణంలోని జగన్నాథ మందిరం ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. మార్గశిర గురువారం సందర్భంగా సుధాస వ్రతం నిర్వహించినట్లు మహిళా భక్తులు వెల్లడించారు. ప్రత్యేక పూజలు చేశారు.

బాధితులకు భీమ్ ఆర్మీ అండ

బరగఢ్, న్యూస్‌టుడే: సంబల్‌పూర్ జిల్లా రెంగాలి తహసీల్ పరిధిలోని ఖిండ్లా గ్రామ పంచాయతీ ప్రజలకు భీమ్ ఆర్మీ అండగా నిలిచింది. బెహెరాముండా గ్రామస్థుల విన్నపం మేరకు భీమ్ ఆర్మీ నాయకులు గురువారం అక్కడికి చేరుకుని ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. నివాసాల తొలగింపు ఎన్ఎల్‌సీ కంపెనీ ఏకపక్షంగా వ్యవహరిస్తూ ప్రజల భూములను తీసుకోవడమే కాకుండా, వారి ఇళ్లను కూల్చివేస్తోందని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సభకు హాజరైన ప్రజలు

సీనియర్ కాంగ్రెస్ నాయకుడి మృతి



సీమా మహంతి (పాత చిత్రం)

సిమిలిగుడ, న్యూస్‌టుడే: సునాబెడ పురపాలక సంస్థకు చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు సీమా మహంతి (62) బుధవారం రాత్రి మృతి చెందారు. సీమా గత కొద్దిరోజులుగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ భువనేశ్వర్‌లో ఎయిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఎమ్మెల్యే రామచంద్ర కడం, ఇతర ప్రముఖులు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.

నారాయణరావుకు అభినందనలు

నారాయణరావుకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఆయుర్వేద వైద్యులు

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: గజపతి జిల్లాలో నూతనంగా ఆయుర్వేద మెడికల్ కళాశాల నిర్మాణానికి ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝి హామీ ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం సాయంత్రం జిల్లాకు చెందిన ఆయుర్వేదిక్ వైద్యులు మాజీ ఎమ్మెల్యే కోడూరు నారాయణరావును కలిసి అభినందనలు తెలిపారు.

శాంతియుతంగా హోలీ జరుపుకోండి

ఖరగ్‌పూర్, న్యూస్‌టుడే: పట్టణ మలంచా ప్రాంతంలోని ప్రేమ్ హరి భవన్‌లో పట్టణ పోలీసులు, జిల్లా పోలీసులు కలిసి హోలీ పండగలో భాగంగా సమావేశం బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీపీవో ధీరజ్ ఠాగూర్, పురాధ్యక్షురాలు కల్యాణి ఘోష్, ప్రదీప్ సర్కార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎస్డీపీవో ధీరజ్ ఠాకూర్.

భాజపాలో చేరిన ఆదివాసీ నాయకులు

పార్టీలో చేరిన వారితో మంత్రి నిత్యానంద. ఇతర అధికారులు

కొరాపుట్, న్యూస్‌టుడే: కొరాపుట్ జిల్లా కొట్పాడ్ సమితిలో పలువురు గిరిజన నాయకులు మంత్రి నిత్యానంద గొండ్, కొట్పాడ్ ఎమ్మెల్యే రూపు బొత్రల సమక్షంలో భాజపా పార్టీలో చేరారు. గిరిజన ప్రాంతాల్లో ఇప్పటివరకు కాంగ్రెస్, బిజదలకు మద్దతుగా ఉన్నా గ్రామాల అభివృద్ధి జరగడం లేదని ఇప్పుడైనా మార్పు జరుగుతోందని ఆశాభావం వ్యక్తం చేశారు.

EENADU Classifieds
JOBS
SECURITY GUARDS
రాయగడ రైల్వేలో సెక్యూరిటీ గార్డ్‌గా పనిచేయుటకు ఎక్స్‌సర్వీస్‌మెన్ కావలెను. ✆ 9010839284, 9032456763.
ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

మజ్జిగౌరి ఆలయం లో పూజల వివరాలు

● 5:00 గంటలకు తొలిపూజ,
● 6:00 గంటల నుంచి మధ్యాహ్నం 12::గంటల వరకూ అమ్మవారి సర్వదర్శనం 12:30 నుంచి 2:00గంటల వారకూ మహా నైవేద్యం,ఆలయం మూత సాయంత్రం 6:00 గంటలకు ప్రత్యేక హారతి.

– న్యూస్‌టుడే, రాయగడ

జనగణనపై అధికారులకు శిక్షణ

శిక్షణ శిబిరంలో మాట్లాడుతున్న కలెక్టర్ అక్షయ్ సునీల్ అగర్వాల్

పర్లాఖెముండి, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జనాభా లెక్కింపుల కోసం కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ భవనంలో రెండు రోజులపాటు శిక్షణ శిబిరం కలెక్టర్ అక్షయ్ సునీల్ అగర్వాల్ అధ్యక్షతన గురువారం ప్రారంభమైంది. శిబిరంలో అక్షయ్ మాట్లాడుతూ రాజ్యాంగ నిబంధనల ప్రకారం దేశంలో ప్రతి 10 సంవత్సరాలకు ఒకసారి జనాభా గణన జరుగుతుందని అన్నారు. చివరి సారిగా ఇది 2011లో జరిగిందని, 2027లో మరల జరగనున్నదని వివరించారు.

తుది దశకు చేరిన నాల్కో పనులు

సిమిలిగుడ, న్యూస్‌టుడే: దమన్‌జోడిలో నాల్కో కర్మగారానికి సంబంధించి 5వ విస్తరణ పనులు ముగింపు దశకు చేరుకున్నట్లు పీ అండ్ టీ డైరెక్టర్ జగదీష్ అరోరా అన్నారు. పనుల పరిశీలన కోసం గురువారం దమన్‌జోడిలో మైన్స్ అండ్ రిఫ్నరీ కాంప్లెక్స్‌ను సందర్శించారు. నాల్కో కార్యనిర్వాహక సంచాలకుడు అమరేంద్ర మిశ్ర తదితరులు పాల్గొన్నారు.

ప్యానెల్‌ను ప్రారంభిస్తున్న డైరెక్టర్ అరోరా

నగదుకు బదులుగా ధాన్యం తీసుకోండి

విద్యుత్తు కార్యాలయం ఎదురుగా ఉంచిన ధాన్యం బస్తాలు

బరగఢ్, న్యూస్‌టుడే: చేతిలో నగదు లేక పోవడంతో, అధికారుల ఒత్తిడిని తట్టుకోలేక బరగఢ్ జిల్లా బెడెన్‌కి చెందిన రైతు రమేష్ ఒక సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నారు. తన వద్ద ఉన్న ధాన్యపు బస్తాలను నేరుగా బెడెన్‌లోని విద్యుత్తు కార్యాలయం ముందుకు తీసుకెళ్లారు. నా దగ్గర డబ్బులు లేవు, కానీ ధాన్యం ఉంది. నా విద్యుత్తు బిల్లుకు బదులుగా ఈ ధాన్యాన్ని తీసుకోండని ఆయన అధికారులను కోరారు.

వైభవంగా ఠాకురాణి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: నువ్వలరేవులో గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువారం ఠాకురాణి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, శాంతి హోమం చేశారు. తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి, మాజీ మంత్రి అప్పలరాజు పాల్గొన్నారు. పరిసర గ్రామాల నుంచి భక్తులు హాజరై అమ్మవారి దర్శించుకున్నారు. తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

దోమల బెడద... నిద్ర కరవు

జయపురం, న్యూస్‌టుడే: జయపురం పట్టణంలో పలు ప్రధాన కాలువలు డ్రైనేజీలు శుభ్రం చేయకపోవటంతో చెత్త పేరుకుపోయి, నీళ్లు నిలిచిపోయి, దుర్గంధంతో పాటు దోమలు పెరిగి రోగాలు బారిన పడుతున్నామని స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కాలువల్లో చెత్త తొలగించాలని పలుమార్లు పురపాలిక అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోవటంలేదని వాపోతున్నారు. బెల్‌రోడ్డు, ఎన్‌కేటి రోడ్డు, పరాబెడ వంటి ప్రధాన ప్రాంతాల్లో కాలువల్లో చెత్త పేరుకుపోవటం శోచనీయంగా మారిందని అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై న్యూస్‌టుడే పురాధ్యక్షుడు నరేంద్ర మాహంతిని అడగ్గా, త్వరలో చెత్తను తొలగిస్తామని తెలిపారు.

(c) eenadu

డబ్బులు వద్దా.. తీసుకోవచ్చని తెలియదా..?

– న్యూస్‌టుడే, పాతశ్రీకాకుళం

జిల్లాలో మనుగడలో లేని బ్యాంకు ఖాతాల్లోని డబ్బులు తీసుకెళ్లేందుకు ఆసక్తి చూపట్లేదు. కేంద్ర ప్రభుత్వం 'మీ డబ్బు మీ హక్కు' కార్యక్రమం పేరిట గడిచిన నవంబరు నుంచి అవకాశం కల్పించినా జిల్లాలో చాలా తక్కువ మందే స్పందించారు. అవగాహన లేమి.. బ్యాంకుల చుట్టూ తిరగాల్సి వస్తుందనే అపోహతో ముందుకు రాని పరిస్థితి నెలకొంది.

ఏళ్ల తరబడి లావాదేవీలు జరగని వాటిని డీఈఏఎఫ్(డిపాజిటర్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్‌నెస్ ఫండ్) ఖాతాలు అని పిలుస్తారు. గతేడాది జిల్లాలో అలాంటి ఖాతాల వివరాలను రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా(ఆర్‌బీఐ) సేకరించి.. ఆ మొత్తాలను తిరిగిచ్చేయాలని సంబంధిత బ్యాంకులను ఆదేశించింది. ఆ మేరకు కార్యాచరణ చేపట్టినా స్పందన అంతంతమాత్రంగానే ఉంది. నవంబరు నుంచి ఇప్పటి వరకు ప్రత్యేక క్లియరెన్స్‌లో కేవలం 660 మంది ఖాతాలకు సంబంధించి రూ.2.92 కోట్లు మాత్రమే తీసుకున్నారు.

మనుగడలో లేని బ్యాంకు ఖాతాల్లో రూ.84.19 కోట్లు

'మీ డబ్బు మీ హక్కు'కు అంతంతమాత్రంగా స్పందన

★ జిల్లాలో అత్యధికంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిధిలో 93,898 డీఈఏఎఫ్ ఖాతాలుండగా.. వాటిల్లో రూ.34.24 కోట్లు బ్యాంకుల్లో మూలుగుతున్నాయి. తర్వాత స్థానంలో యూబీఐ ఉంది. ఆయా శాఖల్లో 1,71,844 ఖాతాలకు సంబంధించి రూ.26.85 కోట్లు ఉన్నాయి.

ఇలా తెలుసుకోవచ్చు..

★ అన్‌క్లెయిమ్‌డ్ ఖాతా వివరాలు తెలుసుకునేందుకు (యూడీజీఏఎం) వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలి.(పదేళ్ల నుంచి స్తబ్దుగా ఉన్న ఖాతాలనే అన్‌క్లెయిమ్‌డ్‌గా పరిగణిస్తారు.)

★ సదరు వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, ఆధార్ సంఖ్య తదితరాలు పొందుపరచాలి.

★ అనంతరం సంబంధిత పత్రాలు అప్‌లోడ్ చేసి.. బ్యాంకులో ఈ-కేవైసీ చేసుకుని సొమ్ము పొందొచ్చు.

వేగవంతం చేస్తాం.. మనుగడలో లేని ఖాతాలు ఉన్నవారు కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని వినియోగించుకోవాలి. తమ కుటుంబసభ్యులు ఎవరైనా చనిపోతే.. వారి పేరిట ఉన్న ఖాతాల్లోని నగదును సైతం మరణ ధ్రువపత్రం సమర్పించి తీసుకోవచ్చు. సంబంధిత బ్యాంకులను సంప్రదిస్తే పూర్తి వివరాలు తెలియజేస్తారు. ప్రక్రియ వేగవంతమయ్యేలా చూస్తాం.
– పేడాడ శ్రీనివాస్, జిల్లా మేనేజర్, లీడ్‌బ్యాంకు, శ్రీకాకుళం

● జిల్లాలో బ్యాంకులు: **29** ● వాటి పరిధిలోని శాఖలు: **320** ● డీఈఏఎఫ్ ఖాతాలు: **4.07** లక్షలు ● వాటిలోని నగదు: రూ.**87.11** కోట్లు

వీధి వ్యాపారులకు అండగా

స్వనిధి 2.0

జిల్లాలో 1.0 వివరాలిలా..

పట్టణం/నగరం	లబ్ధిదారులు	రుణం రూ. కోట్లలో
శ్రీకాకుళం	2,785	5.10
ఆమదాలవలస	781	1.59
పలాస-కాశీబుగ్గ	890	1.92
ఇచ్ఛాపురం	1,020	2.19

– న్యూస్‌టుడే, శ్రీకాకుళం అర్బన్

నగరాలు, పట్టణాల్లోని వీధి వ్యాపారులకు ఆర్థిక భరోసా అందించేందుకు కేంద్ర ప్రభుత్వం పీఎం స్వనిధి పథకాన్ని అమలు చేస్తోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ద్వారా జిల్లాలో లబ్ధిదారుల ఎంపిక, రుణాల మంజూరు ప్రక్రియ చేపడుతున్నారు. డిజిటల్ లావాదేవీలనూ ప్రోత్సహిస్తున్నారు. 2020-24 వరకు స్వనిధి 1.0 కింద మూడు విడతల్లో 5,476 మందికి రుణాలు మంజూరు చేశారు.

రుణాల పరిమితి పెంపు..

గతేడాది అక్టోబరు నుంచి పీఎం స్వనిధి 2.0ను అమలు చేస్తున్నారు. దీని ద్వారా మొదటి విడత రూ.15 వేలు, రెండోసారి రూ.25 వేలు, మూడో విడతగా రూ.50 వేలు రుణం ఇవ్వనున్నారు. క్రమం తప్పకుండా చెల్లింపులు జరిపేవారికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. రెండో విడత రుణం చెల్లించినవారికి క్రెడిట్ కార్డులూ అందజేస్తున్నారు. అది చేతిలో ఉంటే రూ.30 వేల వరకు రుణం సులువుగా పొందొచ్చు. దీంతో పాటు నిర్దిష్టంగా డిజిటల్ లావాదేవీలు జరిపే వారికి ఏడాది రూ.1,200 క్యాష్‌బ్యాక్ లభిస్తుంది. ఆన్‌లైన్, బ్యాంకుల ద్వారా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. అర్హులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ ఎస్.వెంకటరావు సూచించారు.

మాస్టారూ మళ్లీ చెప్పండని అడగక్కర్లే

జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలు	విద్యార్థులు	పదో తరగతివారు	రోజువారీ పరీక్షల్లో వెనుకంజ	ప్రత్యేక తరగతులకు హాజరు
1,447	92 వేల మంది	10,644 మంది	350 మంది	200 మంది

న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

కూటమి ప్రభుత్వం సాంకేతికతకు పెద్దపీట వేస్తోంది. పేద పిల్లలు చదువులో రాణించాలని అనేక సంస్కరణలు అమలు చేస్తోంది. కృత్రిమ మేధ(ఏఐ)ను ప్రభుత్వ పాఠశాలల్లోని పిల్లల దరిచేర్చేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఐఐటీ మద్రాసు రూపొందించిన డిజిటల్ లెర్నింగ్ విధానాన్ని ప్రయోగాత్మకంగా రాష్ట్రంలో అమలు చేయనున్నారు. ఇది పేద పిల్లలకు వరం లాంటిది.

జిల్లాలోని ప్రభుత్వ బడుల్లోని 92 వేల మంది పిల్లల్లో 30 శాతం మంది మాత్రమే చదువుతున్న తరగతికి అనుగుణంగా అన్ని సబ్జెక్టుల్లో పట్టు సాధిస్తున్నారు. 40 శాతం మంది కొన్ని సబ్జెక్టుల్లో వెనుకబాటుకు గురయ్యారు. 20 శాతం మంది పాఠాలు సరిగా వినకపోవడం, అర్థం కాకపోవడం వంటి కారణాలతో వెనుకబడుతున్నారు. మిగతా 10 శాతం మంది పూర్తిగా చివర ఉన్న వారే. ఉపాధ్యాయులు ఒక్కో విద్యార్థిపై దృష్టి పెట్టలేని పరిస్థితి. ఇక నుంచి అటువంటి ఇబ్బంది ఎదురుకాదు. ఆసక్తి ఉంటే కృత్రిమ మేధ సహాయంతో తాము నేర్చుకోవాలనుకున్న అంశాలను ఎప్పుడైనా తెలుసుకొనే వీలు కలుగుతుంది.

సర్కారు బడుల్లో కృత్రిమ మేధ

వెనుకబడిన విద్యార్థులపై దృష్టి

బిడియంతో అడగక...

పాఠ్యాంశాలు అర్థం కానివారు, ఇతర కారణాలతో వెనుకబడిన విద్యార్థులు చాలా మంది తరగతి గదిలో లేచి సార్ మరోసారి చెప్పండి.. అని అడగడం లేదు. వారి సందేహం అలాగే ఉండిపోతోంది. దీంతో చదువులో రాణించకలేకపోతున్నారని నిపుణులు చెబుతున్నారు. ఇక ఆ పరిస్థితి ఉండదు. ఏ విషయం తెలుసుకోవాలన్నా కృత్రిమ మేధ శిక్షకుడు(ఏఐ ట్యూటర్) అందుబాటులో ఉంటాడు. స్వయంగా నేర్చుకునేందుకు వీలుకలుగుతుంది.

ఉపయోగం ఏమిటంటే..

- కృత్రిమ మేధతో విద్యార్థులు ఎవరి సహాయం లేకుండా లాగిన్ అయ్యి.. స్వయంగా నేర్చుకునే సంస్కృతి పెరుగుతుంది.
- పిల్లల్లో ఆసక్తి పెరుగుతుంది.
- ఎప్పుడు అవసరం అనుకుంటే అప్పుడు పునశ్చరణ చేసుకోవచ్చు.
- ఇంటి వద్ద కూడా సెల్‌ఫోన్, ట్యాబుల్లో అంశాలు తెలుసుకోవచ్చు.
- అవసరమైన విజ్ఞానాన్ని మాత్రమే పొందేలా సాంకేతికతను తయారు చేయనున్నారు.

భవిష్యత్తుకు దోహదం.. ప్రభుత్వం విద్యా ప్రమాణాల మెరుగు కోసం అనేక సంస్కరణలు చేపడుతోంది. అందులో భాగంగా ఏఐను తీసుకువచ్చేందుకు చేస్తున్న కృషి అభినందనీయం. పేద విద్యార్థుల ఉన్నత భవిష్యత్తుకు ఈ ఆలోచనలు బాటలు వేస్తాయి. – బ్రహ్మాజీరావు, డీఈవో

నవీన్ నివాస్‌లో పీఏసీ సమావేశం

భువనేశ్వర్, న్యూస్‌టుడే: నవీన్ నివాస్‌లో గురువారం రాత్రి బిజద అధినేత నవీన్ పట్నాయక్ అధ్యక్షతన ఆ పార్టీ రాజకీయ వ్యవహారాల సంఘం (పీఏసీ) సమావేశం జరిగింది. పీఏసీ నేతలంతా పాల్గొన్న కార్యక్రమంలో రాజ్యసభ అభ్యర్థి ఎంపిక రాష్ట్రంలో రాజకీయ పరిణామాలపై చర్చ జరిగినట్లు తెలిసింది. బిజద చీఫ్ విప్ ప్రమీలా మల్లిక్ విలేకరులతో మాట్లాడుతూ... రాజ్యసభ అభ్యర్థి ఎవరనేది నవీన్ త్వరలో ప్రకటిస్తారన్నారు.

అత్యాచార యత్నం.. చోదకుడి అరెస్టు

భువనేశ్వర్, న్యూస్‌టుడే: కటక్ సిటీ పోలీసులు గురువారం ఒక ప్రైవేటు పాఠశాల బస్సు చోదకుడిని అత్యాచార యత్నం కేసులో అరెస్ట్ చేశారు. మంగళవారం బస్సులో పాఠశాలకు వెళ్తున్న సమయంలో ఇద్దరు బాలికలపై అత్యాచార యత్నం చేసినట్లు పోలీసులు తెలిపారు. నిందితుడు జగత్సింగ్‌పూర్ జిల్లా వాసిగా గుర్తించి, అతడిపై పోక్సో కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు.

గర్భినిల్ వసతి గృహం

న్యూస్‌టుడే, సాలూరు

గర్భిణులకు వసతి గృహమా..! అంటూ నాడు నీతి ఆయోగ్ కమిటీ సభ్యులు, గవర్నర్, కలెక్టర్లు, మంత్రులు, ఉన్నతాధికారులు.. ఎంతో మందిని ఆశ్చర్యానికి గురిచేసింది.. అందించిన సేవలకు గాను ప్రధాని ప్రశంసాలు, పురస్కారం పొందింది. దేశంలో మారుమూల ప్రాంతాలు, గిరిజన గ్రామాల్లో ఇటువంటి వసతి గృహాలు ఏర్పాటు చేయాలని గవర్నర్‌తోపాటు నీతి ఆయోగ్ సభ్యులు సూచించారు. దేశానికే ఆదర్శంగా నిలిచిన ఈ హాస్టల్ నేడు మూతపడే స్థితికి వచ్చింది.

● గిరిశిఖర, రోడ్డు సౌకర్యం లేని గ్రామాల్లో గర్భిణులను ఆసుపత్రికి తరలించే సమయంలో మార్గమధ్యలో ప్రసవాలు జరగడం.. వైద్యం అందక తల్లీబిడ్డ మృతిచెందడం వంటి ఘటనలు గతంలో జరిగేవి. వాటిని నివారించేందుకు గత తెదేపా ప్రభుత్వ హయాంలో 2018లో దేశంలోనే మొదటిసారిగా సాలూరులో గర్భిణులకు ప్రత్యేక వసతి గృహం ఏర్పాటు చేశారు. గిరిశిఖర గ్రామాల్లో రక్తహీనత, పోషకాహార లోపంతో బాధపడుతున్న గర్భిణులున్నారు. ప్రసవ వేదనతో డోలీ మోతలు సాగుతున్నాయి. అలాంటి గ్రామాల్లో ఏడు నెలలు నిండిన గర్భిణులను వసతి గృహంలో చేర్చి పోషకాహారంతోపాటు వైద్య సేవలు అందించాలి.

గర్భిణులు లేక ఖాళీగా వసతిగృహం

ఇదీ ప్రస్తుత పరిస్థితి

ప్రశంసలు.. పురస్కారం పొందినచోట ఇదీ దుస్థితి

ఇది మా బాధ్యత కాదన్నట్లు వైద్యారోగ్య, గిరిజన సంక్షేమశాఖ సిబ్బంది వ్యవహరిస్తున్నారు. దీంతో గతంలో 40 నుంచి 50 మంది గర్భిణులు ఉండే హాస్టల్‌లో నేడు ఆ సంఖ్య సున్నాకు చేరింది. రోజురోజుకూ తగ్గుతున్న సేవలతోపాటు అవగాహన కల్పించడంలో అధికారులు, సిబ్బందికి చిత్తశుద్ధి లోపించింది. గతనెల అయిదుగురు ఉండగా.. ఈ నెల మొదటి వారానికి ఆ సంఖ్య నాలుగుకు చేరింది. వీరుకూడా 15వ తేదీకి ఇంటిబాట పట్టారు. దీంతో వసతిగృహం ఖాళీ అయ్యింది.

ఇళ్లకు వెళ్లినవారు రాలేదు..

వసతి గృహంలో ఆరుగురు వరకు గర్భిణులుండేవారు. పదిరోజుల కిందట ఇళ్లకు వెళ్లారు. ఇప్పటి వరకు రాలేదు. అందుకే ఖాళీగా ఉంది. పరిస్థితిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. కొత్తగా వచ్చేవారిని చేర్చుకుని సేవలు కొనసాగిస్తాం.
– విద్యాసాగర్, వైటీసీ ప్రబంధకుడు

నాడు:	● గృహంలో చేరిన గర్భిణులకు పోషకాహారంగా కర్జూరం, గుడ్లు, పాలు, శనగ, నువ్వుల చెక్కీ అందించేవారు.	● వైద్యాధికారి వారంలో ఒకరోజు వచ్చి గర్భిణులకు పరీక్షలు చేసి, మందులిచ్చేవారు.	● పోషకాహారానికి గతంలో బ్యాంకులో డిపాజిట్ చేసిన మొత్తంపై వచ్చే వడ్డీ వినియోగించేవారు.	● వేడి, చల్ల నీళ్లు అందుబాటులో ఉండేవి.
నేడు:	● అంగన్‌వాడీ కేంద్రాల నుంచి గుడ్లు, పాలు మాత్రమే ఇస్తున్నారు. ఒక్కోసారి అవికూడా అందవు.	● ఏఎన్‌ఎంలు పరీక్షలు చేసి, అవసరమైతే ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకెళ్తున్నారు.	● డిపాజిట్ మొత్తాన్ని వేరేవాటికి ఖర్చు చేస్తున్నారు. నిధులు కాక ఆహార బిల్లులు చెల్లించలేని పరిస్థితి.	● ప్రస్తుతం రెండూ అంతంత మాత్రంగానే ఉన్నాయి.

పీఎం శ్రీ పథకంతో అనేక సదుపాయాలు

సీతంపేట, న్యూస్‌టుడే: పీఎం శ్రీ పథకం ద్వారా పాఠశాలలకు అనేక సదుపాయాలు కల్పించడం జరుగుతుందని ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. ఈ పథకం కింద ఎంపికైన సీతంపేట మండలంలోని హడ్డుబంగి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను గురువారం పీవో సందర్శించారు. పరిసరాలు, సైన్సు ల్యాబ్, డిజిటల్ తరగతుల బోధన, మరుగుదొడ్లను పరిశీలించి, ఉపాధ్యాయులతో కలిసి భోజనం చేశారు. మాట్లాడుతూ.. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేస్తామన్నారు. అనంతరం పెదరామ గ్రామం చేరుకున్నారు. గ్రామ ముస్తాబులో భాగంగా మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారులతో ముచ్చటించారు. నిర్మాణంలో ఉన్న వంతెనను పరిశీలించి, నాణ్యతాలోపం లేకుండా పనులు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకన్య, హెచ్‌ఎం బి.ఉమావాణి, డీఈ లోకనాథం, సర్పంచి తిరుపతిరావు తదితరులు ఉన్నారు.

పిల్లలతో ముచ్చటిస్తున్న ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్

ఆగిన గూడ్సు రైలు

పలాస, మందస, న్యూస్‌టుడే: తూర్పు కోస్తా రైల్వే పరిధిలో సుమ్మాదేవి, మందస రైలు నిలయాల నడుమ గూడ్స్ రైలు బోగీల మధ్యలో ఉండే కప్లింగ్ ఊడిపోయి రెండు భాగాలుగా విడిపోయింది. విశాఖ నుంచి ఒడిశాకు క్లింకర్ లోడుతో వెళ్తున్న గూడ్స్ రైలు సుమ్మాదేవి రైలు నిలయం దాటిన తర్వాత మకరజోల గ్రామ సమీపంలో ఇంజిన్ నుంచి 6 బోగీల తర్వాత లింక్ తెగిపోవడంతో బండి నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న లోకో పైలట్లు, గార్డులు పలాసలో అధికారులకు సమాచారం అందించారు. పలాస నుంచి అధికారులు చేరుకుని రైలును మందస రైలు నిలయానికి తరలించి మరమ్మతులు చేశారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత రైలును ఒడిశా వైపు పంపించారు. గూడ్స్ మందస స్టేషన్‌కు చేరేంత వరకు ఫలక్‌నామా ఎక్స్‌ప్రెస్, డీఎంయూ రైళ్లను పలాస రైలు నిలయంలో నిలుపుదల చేశారు.

ఎత్తిపోయండి నిధులు.. తడపండి పంటలు

సాగునీరందక అన్నదాతల అవస్థలు

న్యూస్‌టుడే, సీతంపేట, పాచిపెంట, కురుపాం గ్రామీణం, సీతానగరం, పాలకొండ, భామిని, వీరఘట్టం

నదులు, వాగులు, జలాశయాల నీటిని శివారు పొలాలకు అందించేందుకు గతంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలు నిర్మించారు. తర్వాత వచ్చిన వైకాపా పాలనలో వీటిని కనీసం పట్టించుకోకపోవడంతో ఆశయం అటకెక్కింది. నిర్వహణ లేక పాడై మూలకు చేరుతున్నాయి. కొన్నిచోట్ల పథకాల పనులు ప్రారంభించి మధ్యలో వదిలేశారు. చెంతనే నీరున్నా నేల తడవలేకుంది. రైతులకు అవస్థలే మిగులుతున్నాయి. కొందరు.. వాగులు, చెరువులు, నదుల్లో మోటార్లను ఏర్పాటు చేసుకొని, పొలాలకు నీటిని మళ్లించుకుని సాగు చేస్తున్నారు.

మూలకు చేరుతున్నాయి..

ఆయా చోట్ల ఏర్పాటు చేసిన పథకాలకు చెందిన మోటార్లు, పైపులు, ప్యానెళ్లు పాడయ్యాయి. పాచిపెంట మండలం కేసలి, కొటికిపెంట గ్రామాలకు చెందిన 300 ఎకరాలకు సాగునీరు అందించేందుకు కేసలి వద్ద రూ.1.60 కోట్లతో ఏడేళ్ల కిందట నిర్మించ తలపెట్టిన ఎత్తిపోతల పథకం పనులు పడకేశాయి. నాలుగేళ్లుగా ముందుకు సాగలేదు. పెద్దగెడ్డ జలాశయం వద్ద ఊటబావి, పొలాల్లో భూగర్భ పైపులు, విద్యుత్తు నియంత్రిక ఏర్పాటు చేశారు. పాలకొండలోని చినమంగళాపురంలో నిర్వహణ లేక కొన్నేళ్లకే మూలకు చేరింది. గత తెదేపా హయాంలో రూ.45 లక్షలతో మరమ్మతులు చేయించినా ఫలితం లేకపోయింది. కురుపాం మండలం సప్పగొత్తిలి వద్ద పొదలతో నిండి చుక్కనీరు అందించని పరిస్థితి. ఉన్నతాధికారులకు విన్నవించినా పనుల్లో కదలిక లేదు. భామినిలోని పథకాలు హుద్‌హుద్ తుపానుకు పాడవగా ఇంతవరకు బాగు చేయలేదు. సీతానగరం మండలంలో పైపులైన్ లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

పనిచేయని ఎత్తి పోతల పథకం

జిల్లాలో ప్రాజెక్టుల వివరాలిలా..

పథకం	మండలం	ఆయకట్టు (ఎకరాల్లో)	అంచనా విలువ (రూ.లక్షల్లో)
ముకుందాపురం	సీతంపేట	190	62
పసుకుడి	భామిని	450	24
లివిరి	భామిని	350	24
నేరడి–బి	భామిని	550	45
చిన్నమంగళాపురం	పాలకొండ	205	18
గాదేలవలస	సీతానగరం	450	100
కొత్తవలస	సీతానగరం	385	54
సప్పగొత్తిలి	కురుపాం	150	50

కూటమిపైనే ఆశలు..

రాష్ట్రంలో 611 ఎత్తిపోతల పథకాలను పునరుద్ధరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు, అందుకు అనుగుణంగా రూ.595 కోట్ల ప్రతిపాదనలను పంపినట్లు రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాసనసభలో వెల్లడించారు. వీటి నిర్వహణ భారం రైతులపై పడకుండా అయిదేళ్లకు రూ.756 కోట్లు వెచ్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ఎమ్మెల్యేలు, అధికారులు ఈ పథకాలపై ప్రత్యేక దృష్టిసారిస్తే అన్నదాతలకు మేలు చేకూరుతుంది.

తుప్పు పడుతున్న పైపులు

చెత్త సేకరణ శతశాతం జరగాలి

మాట్లాడుతున్న సబ్‌కలెక్టర్ స్వప్నిల్ పవార్

పాలకొండ, న్యూస్‌టుడే: పాలకొండ నగర పంచాయతీ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ శతశాతం జరగాలని సబ్‌కలెక్టర్ స్వప్నిల్ పవార్ తెలిపారు. గురువారం కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగానికి సంబంధించిన సిబ్బందితో సమావేశమయ్యారు. చెత్తను రహదారులపై, కాలువల్లో వేయకుండా ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. 15 రోజులకొకసారి కాలువలను శుభ్రం చేయాలన్నారు. కమిషనర్ రత్నరాజ్ ఉన్నారు.

ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించండి

తహసీల్దారుకు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యారంగ సమస్యలతోపాటు ఉపాధ్యాయ, ఉద్యోగుల వేతన పరమైన ఇబ్బందులను పరిష్కారించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మద్రాపు మహేష్ అన్నారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు గురువారం తహసీల్దార్ కె.జయకు వినతిపత్రం అందజేశారు. ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించి బోధనా కార్యక్రమాలకే పరిమితం చేయాలన్నారు. పదోన్నతుల ద్వారా పోస్టుల భర్తీ, ఏకోపాధ్యాయ పాఠశాలలకు రెండో పోస్టు మంజూరు చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు జి.సత్యన్నారాయణ, ఆకుల జగదీశ్వరరావు పాల్గొన్నారు.

శిరస్త్రాణం తప్పనిసరి..!

చోదకులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై నీలకంఠరావు

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: వాహన చోదకులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని నీలకంఠాపురం ఎస్సై నీలకంఠరావు తెలిపారు. గురువారం మండలంలోని డి.భారామణి ప్రధాన కూడలి వద్ద తనిఖీలు చేపట్టారు. నిబంధనలకు విరుద్ధంగా మైనర్లు వాహనం నడిపితే యజమానిపై కేసులు నమోదు చేస్తామన్నారు. అనంతరం రోడ్డు ప్రమాదాలు, సైబర్ నేరాలు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

బాల్యవివాహాలు జరిగితే సమాచారం ఇవ్వండి

భామిని, న్యూస్‌టుడే: బాల్య వివాహాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని సీడీపీవో శాంతిభవానీ అన్నారు. బాలేరులోని గురువారం వీటి వల్ల జరిగే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. బాల్య వివాహాలు జరిగినట్లైతే టోల్‌ఫ్రీ నంబరు ద్వారా సమాచారం ఇవ్వాలన్నారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం లీగల్ అధికారి పి.శ్రీధర్, హరికృష్ణ, కవిత, తవిటినాయుడు, అంగన్‌వాడీ సిబ్బంది ఉన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీడీపీవో శాంతిభవానీ

జిల్లాలో ఇటీవల జరిగిన ఘటనలు

❖ ఈనెల 20న సారవకోట మండలం పద్మాపురం గ్రామానికి చెందిన గిరిజన రైతు చౌదరి రత్నాలమ్మకు చెందిన 25 ఎకరాల జీడితోట అగ్నికి ఆహుతైంది. అదే రోజు టెక్కలి పరిధి బన్నువాడలో ఉర్లాన యుగంధర్ అనే రైతుకు చెందిన 1.5 ఎకరాల మినప పంట కాలిపోయింది. పంట వ్యర్థాలకు నిప్పు పెట్టగా మంటలు వ్యాపించి, ఘటన చోటు చేసుకుంది.

❖ ఇటీవల పోలాకి మండలం గుప్పెడుపేటలో జీడితోటలో అగ్ని ప్రమాదం సంభవించడంతో రూ.30 వేలు ఆస్తి నష్టం జరిగింది. రుంకు హనుమంతుపురం, సోమనాథపురంలో వరిచేను, పెద్దబమ్మిడి, పట్టుపురంలో వరిగడ్డి కాలిపోయింది. కొన్నాళ్ల కిందట సారవకోట మండలం సవరడ్డపనస సమీప పొలంలో జరిగిన ప్రమాదంలో 35 వరకు మేక, గొర్రె పిల్లలు మృత్యువాత పడ్డాయి.

అజాగ్రత్తగా ఉంటే అంతా బుగ్గే..!

ఆందోళన కలిగిస్తున్న అగ్ని ప్రమాదాలు

– న్యూస్‌టుడే, సారవకోట

చిన్న అజాగ్రత్తల వల్లే అగ్ని ప్రమాదాలు సంభవించి తీవ్ర ఆస్తి, ప్రాణ నష్టాలు జరుగుతుంటాయి. వేసవిలో ఈ ఘటనలు అధికంగా చోటు చేసుకుంటాయి. ఈ ఏడాది మహాశివరాత్రి తర్వాత నుంచే భానుడు చుర్రుమంటున్నాడు. సగటున జిల్లాలో రోజుకు మూడు ప్రమాదాలు జరుగుతున్నాయి. అప్రమత్తతే నివారణకు మార్గమని అధికారులు సూచిస్తున్నారు.

సారవకోట మండలం పద్మాపురం సమీపంలోని కొండపై దగ్ధమైన జీడితోట

రూ.4 లక్షలకు పైగా ఆస్తినష్టం



గుర్తు తెలియని వ్యక్తులు సిగరెట్, చుట్ట తాగి పడేయడంతో జీడిమామిడి తోటలో అగ్నిప్రమాదం సంభవించింది. 25 ఎకరాలు కాలి బూడిదైంది. పంట పూత దశలో ఉండగా ఘటన చోటు చేసుకుంది. రూ.4 లక్షలకు పైగా ఆస్తినష్టం జరిగింది.
– చౌదరి రత్నాలమ్మ, జీడి రైతు, పద్మాపురం

తీసుకోవాల్సిన జాగ్రత్తలు

❖ చిన్నపిల్లలకు అగ్గిపెట్టెలు, లైటర్లు, బాణసంచా ఇవ్వకూడదు. వంటగదిలో డీజిల్, పెట్రోలు వంటివి ఉంచకూడదు. కాల్చిన సిగరెట్లు, బీడీలు, అగ్గిపుల్లలు ఆర్పకుండా పారవేయకూడదు.

❖ ఐఎస్ఐ గుర్తింపు ఉన్న ఎలక్ట్రికల్ వైరింగ్ పరికరాలను ఉపయోగించాలి. పాడైన వైర్లను తొలగించాలి. కర్మాగారాల్లో భద్రతాచర్యలు పాటించాలి. ఉద్యోగులందరికీ ప్రాథమిక శిక్షణ ఇవ్వాలి.

❖ గడ్డి వాముల నుంచి నివాస గృహాలకు కనీసం 60 అడుగులు, పూరిళ్ల మధ్య 30 అడుగుల దూరం ఉండాలి.

❖ గోదాంలలో వస్తువుల నిల్వలు, పైకప్పునకు కనీసం 2 అడుగుల దూరం ఉండేలా చూడాలి. అగ్నిమాపక సాధనాలు అందుబాటులో ఉంచాలి.

❖ దుస్తులకు నిప్పు అంటుకుంటే నేలపై దొర్లడం గానీ, దుప్పటి చుట్టుకోవడం చేయాలి. పొగతో నిండిన గదుల్లోకి వెళ్లాల్సి వస్తే ముక్కుకు, నోటికి అడ్డంగా గుడ్డ పెట్టుకోవాలి. లేకుంటే కార్బన్ డయాక్సైడ్ పీల్చే ప్రమాదం ఉంది.

❖ పాఠశాలలు, ఆసుపత్రులు, షాపింగ్‌మాళ్లలో ఫైర్ అలారం, ఫైర్ స్మోక్ డిటెక్టర్లను అవసరమైన ప్రదేశాల్లో ఏర్పాటు చేయాలి.

101కు సమాచారం అందించాలి

అగ్ని ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి. ఘటన సంభవిస్తే మంటలు వ్యాపించకుండా చూడాలి. 101 టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం అందించాలి. షార్ట్ సర్క్యూట్ జరిగితే వెంటనే మెయిన్ స్విచ్‌ను ఆపాలి. నివారణకు నీటిని ఉపయోగించకుండా పొడి ఇసుకను వాడాలి. – పి.ఆర్.రెడ్డి, అగ్నిమాపకాధికారి, కోటబొమ్మాళి

రూ.50 వేలతో ప్రహరీ నిర్మాణం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నర్సిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో కుక్కలు లోపలికి రావడంతో విద్యార్థులు ఇబ్బందులు పడేవారు. దీనిపై 'ఈనాడు'లో డిసెంబరులో 'గేటు లేక అవస్థలు' శీర్షికన కథనం ప్రచురితమైంది. దీనిపై సర్వశిక్షా అధికారులు స్పందించి రూ.50 వేలతో ప్రహరీ నిర్మించారు. ఏఈ శ్రీకర్ పర్యవేక్షించారు.

సౌర విద్యుత్తుపై అవగాహన

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం రాయితీపై అందిస్తున్న సౌర విద్యుత్తును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ట్రాన్స్‌కో ఈఈ కె.విష్ణుమూర్తి పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో వినియోగదారులకు అవగాహన కల్పించారు. ప్రతీ ఇంటిపై సౌర ఫలకలను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

వైభవంగా డోలోత్సవాలు

కవిటి గ్రామీణం: కవిటి మండలం బెజ్జిపుట్టుగలో చక్రధర పెరుమాళ్ స్వామి డోలోత్సవం సంబరంగా కొనసాగుతోంది. గురువారం ఆలయ ధర్మకర్త కృష్ణారావు ఆధ్వర్యంలో స్వామివారికి సుప్రభాత సేవ, పూజలు చేశారు. అనంతరం స్వామివారిని గరుడవాహనంలో ఊరేగించారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a



శాసనసభ్యులు, ఎంపీతో మంత్రి లోకేశ్

ఆత్మీయ సమ్మేళనం.. ఆనంద పరవశం

ఈనాడు, నరసరావుపేట: విద్యాశాఖ మంత్రి లోకేశ్ ఉండవల్లిలోని తన నివాసంలో గురువారం సాయంత్రం నరసరావుపేట పార్లమెంట్ ప్రజాప్రతినిధులతో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనం ఆనందంగా సాగింది. ప్రజాప్రతినిధులు, వారి కుటుంబ సభ్యులు హాజరవగా. లోకేశ్ వారిని ఆత్మీయంగా పలకరించారు. యోగక్షేమాలు తెలుసుకున్నారు. మంత్రి లోకేశ్ మహిళలకు మంగళగిరి పట్టుచీరలు అందజేశారు. ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, ఎమ్మెల్యేలు శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, పుల్లారావు, అరవిందబాబు, ప్రవీణ్, బ్రహ్మారెడ్డి, ఎమ్మెల్సీ రాజశేఖర్, వారి కుటుంబ సభ్యులు హాజరయ్యారు.

కలలు కల్లలై.. కన్నీటి అలలై!

- రోడ్డు ప్రమాదాల్లో అయినవాళ్లను కోల్పోయి కొందరు
- అవయవాలు కోల్పోయి జీవచ్ఛవాలుగా మరికొందరు

ఈనాడు, అమరావతి - న్యూస్‌టుడే, బాపట్ల పట్టణం, చిలకలూరిపేట గ్రామీణం

కలలు కల్లలయ్యాయి.. కన్నీళ్లే తోడయ్యాయి.. రహదారి ప్రమాదాల్లో అయినవాళ్లను కోల్పోయి ఆ కుటుంబాలు పడుతున్న వేదన వర్ణనాతీతం. ఏళ్లు గడుస్తున్నా ఆ మనోవేదనతో బతకాల్సి రావడం కష్టమవుతోంది. ఉమ్మడి గుంటూరు జిల్లాలో అనేక కుటుంబాల్లో ఈ పరిస్థితి నెలకొంది. పల్నాడు జిల్లా చిలకలూరిపేట ప్రాంతంలో రోడ్డు ప్రమాదాల్లో పెద్ద దిక్కు కోల్పోయిన పలు కుటుంబాలవారు ఆదుకునే వారు లేక అల్లాడిపోతున్నారు. అప్పటివరకు కుటుంబ పెద్ద బాధ్యతగా చూసుకునేవారు. కనీసం బయట ప్రపంచం తెలియని చాలామంది మహిళలు ప్రమాదాల్లో తమ భర్తలను కోల్పోయి తప్పనిసరి పరిస్థితుల్లో బయటకు వచ్చి కూలి పనులకు వెళ్లి కుటుంబాల్ని పోషించుకుంటున్నారు. బాపట్ల జిల్లాలోనూ ఇదే పరిస్థితి. ప్రమాదానికి గురై మంచానికి పరిమితమైన బాధితులు తమ స్థితిని తలచుకుని బావురుమంటున్నారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడపడం, రహదారి భద్రత నిబంధనలు పాటించకపోవడం ఇలా పలు కారణాలతో ఎంతోమంది బాధితులవుతున్నారు. ప్రమాదాలతో చితికిపోయిన కుటుంబాలను పలకరిస్తే కన్నీటి రోదన వినిపిస్తోంది.

చిదిమేసిన చీకటి

బాపట్ల మండలం ముత్తాయపాలేనికి చెందిన విశ్రాంత సైనికుడు **లుక్కా శ్రీనివర ప్రసాద్ (45)** కొంతకాలం కిందట రహదారి ప్రమాదంలో మరణించారు. చింతావారిపాలెం సమీపంలో రోడ్డుపై ఆగి ఉన్న లారీని చీకట్లో ఆయన ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం ఢీకొనడంతో తలకు బలమైన గాయమై ప్రాణాలు కోల్పోయారు. వరప్రసాద్ గుడివాడలో ఎఫ్‌సీఐ గిడ్డంగిలో సెక్యూరిటీ గార్డుగా విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య ఉషశ్రీ, ఇద్దరు కుమారులు గౌతమ్, కార్తీక్ ఉన్నారు. గౌతమ్ గుజరాత్‌లో బీటెక్, కార్తీక్ విజయవాడలో సీనియర్ ఇంటర్ చదువుతున్నారు. భర్త అకాల మరణంతో తన పిల్లల్ని ఎలా చదివించాలని ఉషశ్రీ విలపిస్తోంది. పిల్లల చదువు కోసమే పదేళ్ల కిందట వీరి కుటుంబం ముత్తాయపాలెం వచ్చి స్థిరపడింది.

కొడుకు మృతితో విషాదం

చిలకలూరిపేట పట్టణం ఎన్‌ఆర్‌టీ సెంటర్‌లో చిన్న హోటల్ పెట్టుకుని జీవనం సాగించేది **బత్తిన సునీత** కుటుంబం. రోడ్డు ప్రమాదం వారి బతుకుల్లో తీరని విషాదాన్ని నింపింది. ఏఎంజీ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆమె కుమారుడు బత్తిన కుమారస్వామి(19) మృతి చెందాడు. చెల్లెలు మౌనికను ఇంటర్ పరీక్ష రాయించేందుకు ద్విచక్రవాహనంపై తీసుకెళ్తుండగా లారీ ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. కుటుంబానికి ఆధారంగా ఉన్న కుమారుడు స్వామి మరణంతో తల్లిదండ్రులు సాంబశివరావు, సునీత ఇప్పటికీ కోలుకోలేకపోతున్నారు. వారిని కదిలిస్తే కన్నీటి పర్యంతం అవుతున్నారు.

కాలు కోల్పోయి.. కష్టాల పయనం

చిలకలూరిపేట మండలం కావూరు గ్రామానికి చెందిన **బండారు కృష్ణవేణిది** మరో దీన గాథ. కూలి పనికి వెళ్లి వస్తూ చిలకలూరిపేట-నరసరావుపేట మార్గంలో లింగంగుంట్ల సమీపంలోని కుప్పగంజి వాగు వంతెన వద్ద జరిగిన ప్రమాదంలో రెండు కాళ్లకు తీవ్ర గాయాలయ్యాయి. ఆమె కుడికాలు తీసివేశారు. కృష్ణవేణి కూలి పనికి వెళ్తేనే కుటుంబం గడిచేది. పిల్లల చదువులకు ఫీజు కట్టలేని పరిస్థితిలో ఉన్నారు. రోజు గడిస్తే చాలు అన్నట్లుగా వారి కుటుంబం కష్టపడుతోంది. కృష్ణవేణిని కదిలిస్తే చాలు.. కళ్లలో కన్నీటి సుడులు తిరుగుతున్నాయి. కన్నబిడ్డలను కష్టపడి చదివించుకోవాలనుకుంటే విధి చిన్నచూపు చూసిందని బావురుమంటోంది.

క్రాష్‌తో వేసవిలో నీటి సమస్యకు చెక్

పాడైన చేతిపంపులు, బోర్లపై ఆర్‌డబ్ల్యూఎస్ దృష్టి

సత్తెనపల్లి, రాజుపాలెం- న్యూస్‌టుడే: వేసవి వచ్చేసింది. సూరీడు ప్రతాపం చూపుతున్నాడు. కాలువల్లో నీటి ప్రవాహం తగ్గగానే భూగర్భ జలాల లభ్యత పడిపోయి తాగునీటి ఎద్దడి తలెత్తే అవకాశం ఉంది. మంచినీటి అవసరాలు తీర్చే చేతి పంపులు, బోర్లు, రక్షిత జలాల పథకాలు పనిచేయక కొన్ని గ్రామాల్లో ఇప్పటికే ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో నీటి సమస్యకు చెక్ పెట్టేందుకు జిల్లా గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య విభాగం(ఆర్‌డబ్ల్యూఎస్) ఆధ్వర్యంలో క్రాష్ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. మంచినీటి అవసరాలు తీర్చే చేతిపంపులను గుర్తించి సత్వరం మరమ్మతులు చేయిస్తున్నారు.

రాజుపాలెం మండలం అనుపాలెంలో చేతిపంపునకు మరమ్మతు చేస్తున్న మెకానిక్‌లు

❖ క్రాష్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని అన్ని గ్రామాలలో చేతిపంపులు, బోర్లు, రక్షిత ట్యాంకులను క్షేత్రస్థాయిలో ఆర్‌డబ్ల్యూఎస్ సాంకేతిక సిబ్బంది పరిశీలిస్తున్నారు. పనిచేయని చేతిపంపులు, మరమ్మతులకు గురైన బోర్లను గుర్తించి వాటిని వినియోగంలోకి తీసుకొచ్చే పనులు చేపడుతున్నారు.

❖ బోర్ల మరమ్మతులకు అవసరమైన సామగ్రి కొనుగోలుకు మండల పరిషత్తు, గ్రామ పంచాయతీ నిధులు కేటాయిస్తున్నారు. ఆర్థిక సంఘం టైడ్ నిధుల్లో 15 శాతం వీటికి ఖర్చు చేసే అవకాశం కల్పించారు. గొట్టాలు, విడిభాగాలు కొనుగోలు చేసి పనులు చేపడుతున్నారు.

❖ మండలానికి 15 నుంచి 20 బోర్ల మరమ్మతులు చేయాల్సిన అవసరం ఉన్నట్లు గుర్తించి గత కొన్ని రోజులుగా మరమ్మతులు చేస్తున్నారు.

- జిల్లాలో మొత్తం చేతిపంపులు : 9,725
- మినీ రక్షిత మంచినీటి పథకాలు : 456
- రక్షిత మంచినీటి పథకాలు : 335
- సమగ్ర రక్షిత నీటి పథకాలు : 49

❖ వేసవిలో తాగునీటి ఎద్దడి తలెత్తే పరిస్థితులు ఉన్న దృష్ట్యా జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలు దాహార్తితో ఇబ్బందిపడకుండా క్రాష్ కార్యక్రమం ద్వారా చేతిపంపులు, బోర్ల మరమ్మతులు చేపడుతున్నట్లు ఆర్‌డబ్ల్యూఎస్ జిల్లా పర్యవేక్షకాధికారి చంద్రశేఖర్ తెలిపారు.

యోగా సాధన చేస్తున్న క్రీడాకారిణులు

మహిళల ఖోఖో పోటీలకు సర్వం సిద్ధం

నరసరావుపేట క్రీడలు, న్యూస్‌టుడే: ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ అంతర కళాశాలల ఖోఖో (మహిళల) పోటీలకు పట్టణంలోని వాగ్దేవి డిగ్రీ కళాశాల ఆతిథ్యమిస్తోంది. శుక్ర, శనివారాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఏఎన్‌యూ పరిధిలోని అఫిలియేటెడ్ కళాశాలల నుంచి మహిళల జట్లు పోటీలకు హాజరవుతాయని కళాశాల ప్రిన్సిపల్ కొలిపాక రాజేంద్రప్రసాద్, సెక్రటరీ, కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు గురువారం తెలిపారు. ప్రతిభ చూపిన క్రీడాకారులతో ఏఎన్‌యూ ఖోఖో జట్టు ఎంపిక నిర్వహించనున్నారు. పోటీలకు పర్యవేక్షకులుగా ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు రామకోటేశ్వరరావు, నాగేశ్వరరావు తెలిపారు. పోటీల్లో పాల్గొనేందుకు వివిధ ప్రాంతాల నుంచి క్రీడాకారిణులు తరలి వచ్చారు. వారు ఖోఖోతో పాటు యోగా సాధన చేశారు.

రెండు రోజుల్లో ఉపాధి కార్డు

అడిగొప్పుల (దుర్గి), న్యూస్‌టుడే: ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పనులకు కొత్తగా వెళ్లాలనుకునే వారికి ప్రభుత్వం శుభవార్త చెప్పింది. దరఖాస్తు చేసుకున్న రెండు రోజుల్లో కార్డు పొందడానికి అవకాశం కల్పించింది. కార్డు పొందడానికి గతంలో 20 20 రోజులపైగా పట్టేది. ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న వెంటనే అందజేయడానికి అధికారులు శ్రీకారం చుట్టారు. పథకం క్షేత్ర సహాయకుడికి దరఖాస్తు అందజేస్తే దాన్ని ఏపీవో పరిశీలించి ఆమోదించిన వెంటనే కార్డు చేతికి అందుతుంది. మరోవైపు అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ఈకేవైసీ అమల్లోకి తీసుకొచ్చింది. పథకం పేరును కేంద్ర ప్రభుత్వం వీబీజీ రామ్‌జీ (వికసిత్ భారత్ గ్రామీణ రోజ్‌గార్ మిషన్)గా మార్పు చేసింది. పని దినాలను 125 రోజులకు పెంచింది.

రంజాన్ వేళలు



ఇఫ్తార్: (శుక్రవారం)
సాయంత్రం: 6.22
సహారి: (శనివారం)
ఉదయం: 5.12

30,124 టన్నుల ధాన్యం సేకరణ

నరసరావుపేట వ్యవసాయం, న్యూస్‌టుడే: జిల్లాలో 30,124 మెట్రిక్ టన్నుల ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేశామని పౌరసరఫరాల సంస్థ జిల్లా మేనేజరు నారాయణ గురువారం తెలిపారు. జిల్లా వ్యాప్తంగా 83 కొనుగోలు కేంద్రాల ద్వారా రూ.71.43 కోట్ల విలువైన ధాన్యాన్ని 4182 మంది రైతుల నుంచి సేకరించామన్నారు. ధాన్యం విక్రయించడంలో ఏమైనా ఇబ్బందులుంటే జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నంబరు 88977 98430ను సంప్రదించాలని సూచించారు.

ఒక్క క్లిక్‌తో ఎగిరొస్తాయ్

అన్నదాత చెంతకే డ్రోన్లు

నరసరావుపేట వ్యవసాయం, రొంపిచర్ల, న్యూస్‌టుడే: కూటమి సర్కారు కర్షకుల చెంతకే అన్ని సేవలు అందుబాటులోకి తెస్తోంది. ఇప్పటికే పలు వ్యవసాయాధారిత కార్యక్రమాలు అన్నదాతకు చేరువయ్యేలా చర్యలు తీసుకుంది. ఇప్పుడు ఆధునిక సాంకేతికతను ఇంటి ముంగిటకు తీసుకొస్తోంది. రైతులు ఎప్పుడు కావాలంటే అప్పుడే ఎగిరొచ్చేలా డ్రోన్లు సిద్ధమవుతున్నాయి. వాహనాల ఆర్డరు తీసుకున్నట్లుగానే వీటిని యాప్‌లో బుక్ చేసుకునేలా ఏర్పాటు చేశారు. దీనిపై వ్యవసాయ సిబ్బంది అవగాహన కల్పిస్తున్నారు.

ప్రత్యేక యాప్

రైతులు పొలాల్లో ఎరువులు, పురుగు మందులు చల్లేందుకు వ్యయప్రయాసలకు గురవుతున్నారు. ఆయా పనుల నుంచి ఉపశమనంగా డ్రోన్ల సేవలు ఇప్పటికే వినియోగంలోకి వచ్చాయి. సమయంతోపాటు సొమ్ము ఆదా అవుతుండటంతో ఎక్కువమంది వీటి వినియోగానికి మొగ్గు చూపుతున్నారు. అయితే డ్రోన్ల సేవలు పొందడంలో ఇబ్బందులు ఎదురవుతున్న విషయాన్ని గమనించిన ప్రభుత్వం ఉబరైజేషన్ ఆఫ్ కిసాన్ డ్రోన్స్ పేరిట ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్‌లో బుక్ చేయగానే రైతుల కమతాల వద్దకే డ్రోన్లు వస్తున్నాయి. వ్యవసాయ సంబంధిత సమాచారమంతా యాప్‌లో అందుబాటులో ఉంటుంది.

సమాన పని కల్పించడమే లక్ష్యం

సాగు పనుల్లో కూలీల కొరత పెరుగుతున్న నేపథ్యంలో ఎరువులు, పురుగు మందుల పిచికారీకి ప్రభుత్వం డ్రోన్లను అన్నదాతలకు అందుబాటులోకి తెచ్చింది. జిల్లాలో 80 శాతం రాయితీపై 61 డ్రోన్లను కర్షకులకు అందించింది. వీరందరికీ సమానంగా పని కల్పించడంతో పాటు అవసరమైన వారికి సమయానికి డ్రోన్లు దొరికేలా ప్రత్యేక యాప్ అందుబాటులోకి తెచ్చింది. వ్యక్తిగతంగా డ్రోన్లు ఉన్నవారితో పాటు ప్రభుత్వ రాయితీపై డ్రోన్లు కొనుగోలు చేసిన రైతు సంఘాలు కూడా ఈ యాప్‌లో తమ వివరాలను నమోదు చేసుకోవాలి. యాప్‌లో అన్నదాతలు తమ వివరాలు నమోదు చేసుకోవాలి. డ్రోన్ అవసరం, సమయం బుక్ చేసుకుంటే వారు సూచించిన వేళకు రైతుల పొలం వద్దకే డ్రోన్ వచ్చేలా కార్యాచరణ రూపొందించారు. ❖ గూగుల్ ప్లేస్టోర్ నుంచి యాప్ డౌన్‌లోడ్ చేసుకుని వివరాలు నమోదు చేయించేలా వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పిస్తున్నారని జిల్లా వ్యవసాయాధికారి ఎం.జగ్గారావు తెలిపారు.

నేటి నుంచి శనగల కొనుగోలు

- జీడీసీఎంఎస్, పీఏసీఎస్ సిబ్బందికి అవగాహన
- 'ఈనాడు' కథనానికి స్పందన

చిలకలూరిపేట గ్రామీణ, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా శుక్రవారం నుంచి 14 కేంద్రాల్లో శనగల కొనుగోళ్లు ప్రారంభిస్తున్నట్లు జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమేష్ తెలిపారు. 'దరలేక.. శనగ రైతు దిగాలు' శీర్షికన ఈ నెల 26న 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. చిలకలూరిపేట మార్కెట్ యార్డులోని మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో జీడీసీఎంఎస్, పీఏసీఎస్ సిబ్బందికి శనగల కొనుగోలుపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల వ్యవసాయాధికారి సీహెచ్ సరిత, మార్క్‌ఫెడ్ మేనేజర్ అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయాధికారి జగ్గారావు, మార్క్‌ఫెడ్ జిల్లా మేనేజర్ రమేష్

❖ ఈ-పంటలో నమోదు చేసుకున్న రైతులు రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి సీఎం యాప్‌లో రిజిస్టర్ చేసుకుని షెడ్యూల్ ప్రకారం విక్రయించి మద్దతు ధర(క్వింటాలు రూ. 5875)కు అమ్ముకోవచ్చు.

❖ శనగల్లో తేమ శాతం 14 మించకూడదు. పంట కొనుగోలు చేసిన 15 రోజుల్లో ప్రభుత్వం రైతుల బ్యాంకు ఖాతాల్లో నగదు జమ చేస్తుంది.

❖ చిలకలూరిపేట, యడ్లపాడు, నాదెండ్ల, పెదకూరపాడు, అమరావతి, సత్తెనపల్లి (రాజుపాలెం, పిడుగురాళ్ల, మాచవరం), గురజాల (దాచేపల్లి, రెంటచింతల, మాచర్ల, వెల్దుర్తి), నరసరావుపేట (రొంపిచర్ల, నకరికల్లు), ముప్పాళ్ల, బొల్లాపల్లి (ఈపూరు), క్రోసూరు, అచ్చంపేట, కారంపూడి (దుర్గి), వినుకొండ (శావల్యాపురం, నూజెండ్ల) కేంద్రాల్లో కొనుగోళ్లు చేపడతారు. 28,785 టన్నుల శనగలు రావచ్చని అంచనా వేస్తున్నారు.

బోరుమంటున్న స్వచ్ఛత

దాచేపల్లి మండలం గామాలపాడు శివాలయం వీధిలోని తాగునీటి బోరు, ట్యాంకు చుట్టూ మురుగు చేరి అపరిశుభ్రంగా మారింది. చెత్తాచెదారం పేరుకుపోయి.. పాచి పట్టి దుర్వాసన వస్తోంది. తాగునీటి కోసం వచ్చే గ్రామీణులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. మరోవైపు తాగునీరు కలుషితమయ్యే ప్రమాదం ఉంది. సమస్యను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి శుభ్రత చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, దాచేపల్లి

భోజన పథకంలో నాణ్యత పాటించాల్సిందే

గుంటూరు: మిర్చియార్డుకు వచ్చే రైతులకు అమలు చేస్తున్న భోజన పథకంలో నాణ్యత, ప్రమాణాలు పాటించాల్సిందేనని ఛైర్మన్ కుర్రా అప్పారావు స్పష్టం చేశారు. మిర్చి యార్డులోని డైనింగ్ హాలులో ఉచిత భోజన పథకాన్ని గురువారం ఆయన యర్రగొండపాలేనికి చెందిన రైతు చేతుల మీదుగా ప్రారంభింపజేశారు. అనంతరం అప్పారావు మాట్లాడుతూ ముందుగా మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించామని, శుక్రవారం నుంచి ఉదయంపూట అల్పాహారాన్ని అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. ఎక్కడా రాజీ పడకుండా రైతులకు ఆహార పదార్థాలు వడ్డించాలని గుత్తేదారుకు సూచించారు. మొదటిరోజు ఆహార పదార్థాలు ఎంత నాణ్యతగా ఉన్నాయో.. మే నెలలో పథకం ముగిసే వరకు అదేవిధంగా కొనసాగించాలన్నారు. రైతులు నుంచి ఫిర్యాదులు వస్తే ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. వైస్‌ఛైర్‌పర్సన్ బిట్రగుంట మల్లిక, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

రైతులకు ఆహార పదార్థాలు వడ్డిస్తున్న అప్పారావు

ఇప్పటికీ 58.46 శాతమే

ఇదీ ఏకీకృత కుటుంబ సర్వే పరిస్థితి

నరసరావుపేట వ్యవసాయం, రొంపిచర్ల, న్యూస్‌టుడే: వైకాపా ప్రభుత్వ హయాంలో నిర్వహించిన హౌస్‌హోల్డ్ మ్యాపింగ్‌లో తప్పిదాలతో పలువురు అర్హులు సంక్షేమ పథకాలకు దూరమయ్యారు. వారు నేటికీ ఇబ్బందులు పడుతున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసే సంక్షేమ పథకాల్ని అర్హులందరికీ అందించాలని కూటమి ప్రభుత్వం గతేడాది ఏకీకృత కుటుంబ సర్వే ప్రారంభించింది. దీన్ని గత నెలాఖరుకే పూర్తి చేయాలని గడువు విధించింది. అయితే పలు సమస్యల కారణంగా ఇప్పటికే రెండుసార్లు గడువు పెంచారు. ప్రస్తుతం ఈ నెలాఖరు వరకు అవకాశం ఇచ్చినా అనుకున్న స్థాయిలో సాగడం లేదు. ఇప్పటికి 58.46 శాతమే సర్వే జరిగింది.

- జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాలు: **538**
- సర్వేలో పాల్గొంటున్న ఉద్యోగుల సంఖ్య: **3,692**
- ఇప్పటి వరకు పూర్తి చేసినవి: **4,01,385**
- సర్వే పూర్తి కాని కుటుంబాలు: **2,85,209**

సర్వర్ నెమ్మదించడంతో సమస్య..

గ్రామ, వార్డు సచివాలయాల ఉద్యోగులు వారికి నిర్దేశించిన లక్ష్యాల మేరకు సర్వే చేయాల్సి ఉంది. వ్యక్తుల పేర్లు, ఆధార్, ఫోన్ నంబరు, విద్యార్హతలు, స్థానికంగా ఎన్నేళ్లుగా నివసిస్తున్నారు, ప్రభుత్వ పథకాలు ఏమైనా అందుకుంటున్నారా వంటి వివరాలను యాప్‌లో నమోదు చేయాల్సి ఉంది. ఒక కుటుంబం వివరాలు నమోదు చేయాలంటే ఓటీపీ, ఐరిస్, బయోమెట్రిక్ విధానంలో చేయాల్సి ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో సర్వర్ సమస్యతో నమోదు చేయడం కొంత ఇబ్బందిగా ఉందని ఉద్యోగులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో అన్ని వార్డు, గ్రామ సచివాలయాల్లో చాలావరకు సిబ్బంది లేకపోవడం.. ఉన్నా పూర్తిస్థాయిలో చేయకపోవడంతో సర్వేలో జాప్యం జరుగుతుంది. నూరుశాతం సర్వే అనుకున్న వ్యవధిలోగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని గ్రామ, వార్డు సచివాలయాల జిల్లా అధికారి వెంకటరెడ్డి తెలిపారు.

అక్రమాల లెక్క రూ.11.60 కోట్లు

- 51విచారణలో నిగ్గు తేల్చిన విచారణాధికారి
- గురజాల డీసీసీబీ శాఖలో అంతా మాయే!

ఈనాడు - అమరావతి

నాడు వైకాపా పాలనలో జిల్లా కేంద్ర సహకార బ్యాంకును పీల్చి పిప్పి చేశారు. సొమ్మును పప్పు బెల్లాలుగా పంచేసుకున్నారు. నిబంధనలు పాటించలేదు.. తప్పు చేస్తున్నామన్న భయం లేదు.. విచిత్రమేమంటే... నాడు అక్రమాలకు సహకరించిన వారు నేడు కూటమి ప్రభుత్వంలోనూ కీలకంగా వ్యవహరిస్తుండడం.

జీడీసీసీబీ గురజాల శాఖ పరిధిలో నాటి వైకాపా ప్రభుత్వ హయాంలో రూ.11.60 కోట్ల మేర అక్రమాలు జరిగినట్లు 51విచారణలో తేలింది. ఫ్లెడ్జ్, ఫిష్ ఆంధ్రా, ఎస్‌హెచ్‌జీ రుణాలను నిబంధనలకు విరుద్ధంగా మంజూరు చేశారు. ఈ అక్రమాలు వైకాపా ప్రభుత్వ హయాంలోనే వెలుగులోకొచ్చినా.. బ్యాంకు అధికారులు విచారణ చేసి నివేదిక ఇచ్చినా.. బాధ్యులపై చర్యల్లేవు. అప్పట్లో ఆప్కాబ్ నుంచి వచ్చి నోడల్ అధికారిగా పనిచేసి అక్రమాలను పట్టించుకోని వ్యక్తి.. ప్రస్తుతం పాలకవర్గ సభ్యుడిగా కొనసాగుతుండడం గమనార్హం. ప్రభుత్వ ఆదేశాలతో డిసెంబరు నాటికే గురజాల బ్రాంచిపై 51 విచారణ పూర్తయినా.. ఇప్పటికీ బాధ్యులపై చర్యలు తీసుకోకపోవడం కొసమెరుపు.

విస్తుగొలిపే అంశాలు..

గురజాల శాఖలో 2019 నుంచి 2024 మధ్య చోటుచేసుకున్న అవకతవకలపై కూటమి ప్రభుత్వం చేయించిన 51విచారణలో వెల్లడైన ముఖ్యాంశాలు... ❖ గంగవరంలోని శీతల గోదాములో మిర్చి నిల్వ చేసినట్టు చూపించి రైతుల పేరుతో యాజమాన్యం సుమారు రూ.7 కోట్ల సొమ్ము స్వాహా చేసింది. కొంతమంది బ్యాంకు అధికారుల పాత్ర ఉన్నట్టు విచారణలో గుర్తించారు.

❖ ఫిష్ ఆంధ్రా పేరుతో నిబంధనలకు విరుద్ధంగా... అసలు దుకాణాలే లేకుండా అధిక మొత్తాల్లో రుణాలు మంజూరు చేశారు.

❖ ఎస్‌హెచ్‌జీ రుణాలను డ్వాక్రా సంఘాల సభ్యులకు కాకుండా.. ఆర్పీలు, వీవోల పేరుతో నిబంధనలకు విరుద్ధంగా ఇచ్చారు. రికవరీ చేయక బ్యాంకు నష్టపోయింది.

అందరూ కుమ్మక్కై....

బ్యాంకు అధికారుల నిర్లక్ష్యం.. నోడల్ అధికారుల పర్యవేక్షణ లోపం.. కొంత మంది సిబ్బంది అక్రమాలు వెరసి.. బ్యాంకు సొమ్ము దుర్వినియోగమైంది. 2001 నుంచి ఇక్కడ పని చేసినవారు అప్పట్లో ఎల్‌టీ, సీసీ రుణాల మంజూరులో అక్రమాలకు పాల్పడినట్టు గతంలోనే 51విచారణలో గుర్తించారు. తనఖా రిజిస్ట్రేషన్ లేకుండానే రుణాలిచ్చినట్టు తేలింది. బాధ్యులైన అధికారులు ఇప్పుడు డీసీసీబీలో కీలక స్థానాల్లో ఉండడం గమనార్హం.

❖ పిడుగురాళ్ల, గురజాల శాఖల పరిధిలో అక్రమాలకు కారకులైన వారు కీలక స్థానాల్లో ఉండడంతో బాధ్యులపై చర్యలకు అడ్డుపడుతున్నారు.

ఏం చేస్తారో?.. అక్రమాలపై సమగ్ర విచారణ చేయించి.. బాధ్యులను విధుల నుంచి తప్పించి పాలకవర్గం చర్యలు తీసుకోవాల్సి ఉంది. జిల్లా కేంద్ర సహకార బ్యాంకు మహాజనసభ శుక్రవారం నిర్వహిస్తున్నందున అందులో చర్చించి నిర్మాణాత్మక చర్యలు తీసుకుంటారా? వేచి చూడాల్సిందే.

డెయిరీల్లో కొనసాగుతున్న తనిఖీలు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం ఘటన నేపథ్యంలో ఉన్నతస్థాయి నుంచి అందిన ఆదేశాల మేరకు ఆహార భద్రత తనిఖీశాఖ అధికారులు డెయిరీలు, పాల విక్రయ కేంద్రాల్లో తనిఖీలు కొనసాగిస్తున్నారు. సత్తెనపల్లి సమీపంలోని దొడ్లా డెయిరీలో గురువారం జిల్లా ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ శ్రీకాంత్ చౌదరి తనిఖీలు నిర్వహించారు. పాల ట్యాంకర్‌తో పాటు డెయిరీలో నాలుగు శాంపిల్స్ సేకరించినట్లు ఆయన తెలిపారు. శాంపిల్స్‌ను హైదరాబాద్ నాచారంలోని స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీకి పంపిస్తామన్నారు.

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below **on or before 10.03.2026.**

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle,VIJAYAWADA-520008. A.P. Phone No: 0866-2472332, mobile 9440578007. Email:mscresume@marisstella.ac.in.

(c) eenadu

సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలి

మాట్లాడుతున్న రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ రామారావు, పక్కన జిల్లా ఛైర్మన్ శేషగిరిరావు తదితరులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలని రెడ్‌క్రాస్ రాష్ట్ర ఛైర్మన్ వై.డి.రామారావు అన్నారు. ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మండలంలోని కోటప్పకొండ కాకతీయ సేవా సత్రంలో గురువారం జరిగిన రాష్ట్ర స్థాయి యూత్ రెడ్‌క్రాస్ శిక్షణ శిబిరంలో ముఖ్య అతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ రెడ్‌క్రాస్ జిల్లాకో, రాష్ట్రానికో పరిమితమైనదని కాదని, ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన అతిపెద్ద సేవా సంస్థ అన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా ఛైర్మన్ మేదరమెట్ల శేషగిరిరావు మాట్లాడుతూ దేశంలోనే కాక ఇతర దేశాల్లో సైతం తన సేవలతో ప్రజల మన్ననలు పొందిన గొప్ప సంస్థ రెడ్‌క్రాస్ అని కొనియాడారు. తుపాన్లు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తులు సంభవించినప్పుడు సామాన్యులకు అండగా నిలబడేది రెడ్ క్రాస్ వాలంటీర్లేనన్నారు. రాష్ట్రంలో 26 జిల్లాల నుంచి వచ్చిన యూత్ రెడ్ క్రాస్ వాలంటీర్లకు శిక్షణ శిబిరంలో నాయకత్వ లక్షణాలు, సేవా దృక్పథం అలవడేలా కార్యక్రమాలు ఉంటాయని చెప్పారు. ప్రైవేటు రక్తనిధి కేంద్రాలతో పోలిస్తే రెడ్‌క్రాస్ ద్వారా నాణ్యమైన, కల్తీ లేని రక్తాన్ని రోగులకు అందిస్తున్నామని చెప్పారు. సమాజం నుంచి మనం ఎంతో పొందుతున్నామని, తిరిగి సమాజానికి ఎంతోకొంత ఇచ్చే క్రమంలో రెడ్‌క్రాస్ అద్భుతమైన వేదిక అన్నారు. కార్యక్రమంలో స్టేట్ ప్రోగ్రామ్స్ కోఆర్డినేటర్ బి.వి.ఎస్.కుమార్, శ్రీనివాసగుప్తా, డాక్టర్ నంద్యాల రాంప్రసాద్‌రెడ్డి, డాక్టర్ చంద్రశేఖర్, బత్తుల మురళి తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి జాతీయ స్థాయి నాటికల పోటీలు


మాట్లాడుతున్న నరసరావుపేట రంగస్థలి నేతలు

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో నరసరావుపేట రంగస్థలి 46వ వార్షికోత్సవం, 25వ జాతీయస్థాయి ఆహ్వాన తెలుగు నాటిక పోటీలు నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షుడు షేక్ మహబూబ్ సుభాని తెలిపారు. స్థానిక రెడ్‌క్రాస్ భవనంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కోట శ్రీనివాసరావు కళాప్రాంగణం వేదికగా భువనచంద్ర టౌన్ హాల్లో మార్చి 1వ తేదీ వరకు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశామన్నారు. ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజాదరణ పొందిన ఏడు నాటికలు ప్రదర్శిస్తారన్నారు. రంగస్థలి ప్రతిభా పురస్కారం ముగ్గురికి ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఒక్కో రోజు ఒక్కొక్కరు చొప్పున వరుసగా మూర్దోజుల పాటు రంగస్థల నటీమణులు ఎస్.అమృతవర్షిణి, ఎం.రత్నకుమారి, దాక్షారామం పరిషత్ నిర్వాహకురాలు సరోజకు పురస్కారం ప్రదానం చేస్తామన్నారు. మొదటి రోజు పోటీల ప్రారంభ కార్యక్రమానికి కలెక్టర్ కృతికాశుక్లా, ఎమ్మెల్యే అరవిందబాబు హాజరవుతారన్నారు. రెండో రోజు మాజీ ఎమ్మెల్యే గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి, చివరి రోజు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు, ఆంధ్రప్రదేశ్ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొంటారని వివరించారు. సమావేశంలో గౌరవ అధ్యక్షుడు కిలారు వెంకట్రావు, కార్యదర్శి నల్లపాటి విజయరామచంద్ర బోసు, ఉపాధ్యక్షుడు ఇక్కుర్తి మస్తానరావు పాల్గొన్నారు.

కాలువ కట్టకూ రక్షణ కరవు

కొండవీడు మేజర్‌పై హద్దురాళ్లు

★ తనిఖీలు నిర్వహించిన ఏఈ ★ మరోసారి సర్వేకు వినతి

కొండవీడు మేజర్ కాలువ కట్టపై పాతిన హద్దురాళ్లు

యడ్లపాడు, న్యూస్‌టుడే: అశాస్త్రీయ, అసమగ్ర రీసర్వేతో ప్రైవేటు ఆస్తులకే కాదు ప్రభుత్వ ఆస్తులకు కూడా రక్షణ లేకుండా పోయిందనడానికి తాజా ఘటన అద్దం పడుతోంది. యడ్లపాడు మండలం వంకాయలపాడు రెవెన్యూ పరిధిలోని సంగంగోపాలపురం రోడ్డులో కొండవీడు మేజర్ కాలువ పక్కన సుమారు 8 ఎకరాల పట్టా భూమిని పదేళ్ల కిందట గుంటూరుకు చెందిన అవోపా నగర్ వెల్ఫేర్ సొసైటీ వారు కొనుగోలు చేశారు. ఆ భూమి పైభాగం నుంచి కొండవీడు మేజర్ కాలువ వెళ్తుంది. యజమానులు పలు కారణాలతో భూమిని కొనుగోలు చేసిన సమయంలో సర్వే చేయించుకోలేదు. ఆ భూమిని స్థిరాస్తి వెంచర్‌గా మార్చే ఉద్దేశంతో ఇటీవల సర్వేకు దరఖాస్తు చేసుకున్నారు సిబ్బంది సర్వే నిర్వహించి భూమికి హద్దులు నిర్ణయిస్తూ రాళ్లు పాతారు. విధి నిర్వహణలో భాగంగా లస్కర్ సుబ్బారావు కొండవీడు మేజర్ కాలువ కట్టపై బుధవారం తనిఖీలు నిర్వహిస్తుండగా కట్ట మధ్యలో హద్దు రాళ్లు కనిపించాయి. దీనిపై ఆయన ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. స్పందించిన కొండవీడు మేజర్ కాలువ ఏఈ నందినిరెడ్డి, రేపూడి డిస్ట్రిబ్యూటరీ కమిటీ-16 అధ్యక్షుడు పున్నారెడ్డి కాలువ కట్టపై హద్దురాళ్లు పాతిన ప్రాంతాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడుతూ ప్రాంతాల వారీగా కాలువ వెడల్పు 60 నుంచి 45 మీటర్ల వరకు ఉంటుందన్నారు. మరోసారి సర్వే నిర్వహించాలని సంబంధిత శాఖ అధికారులను కోరినట్లు తెలిపారు. డిస్ట్రిబ్యూటరీ కమిటీ-16 అధ్యక్షుడు మాట్లాడుతూ దశాబ్దాలుగా అధికారులు, రైతులు రాకపోకలు సాగించే కాలువ కట్ట మధ్యలో సర్వేయర్లు హద్దురాళ్లు పాతటం వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. సుమారు 20 మీటర్ల మేర కాలువ కట్ట పైకి వచ్చి హద్దురాళ్లు పాతారన్నారు. సర్వే సిబ్బంది కచ్చితమైన కొలతలతో సమగ్ర సర్వే నిర్వహించి హద్దురాళ్లు పాతాలన్నారు. కార్యక్రమంలో కొండవీడు మేజర్ కాలువ వర్క్ఇన్‌స్పెక్టర్ కోటేశ్వరరావు పాల్గొన్నారు.

ఏఎన్‌యూ జట్లలో ముప్పాళ్ల విద్యార్థులకు చోటు

నెట్‌బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముప్పాళ్ల జట్టు

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలో ముప్పాళ్ల ధనలక్ష్మి వ్యాయామ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు ఆలిండియా విశ్వవిద్యాలయాల నెట్‌బాల్ పోటీలకు, ఒక విద్యార్థి సౌత్‌జోన్ విశ్వవిద్యాలయాల హ్యాండ్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు ప్రిన్సిపల్ చుండు వెంకటరావు తెలిపారు. ఈనెల 25న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో నిర్వహించిన అంతర కళాశాలల నెట్‌బాల్ పోటీల్లో ముప్పాళ్ల కళాశాల జట్టు తృతీయ స్థానం సాధించిందన్నారు. ఈ జట్టులో ప్రతిభ కనబరిచిన ఎస్.రవితేజ, కె.భానుప్రకాష్, ఎ.వెంకటరమణ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టులో స్థానం సంపాదించినట్లు ఆయన తెలిపారు. వీరు మార్చి 9నుంచి 13వరకు భోపాల్‌లో జరిగే ఆలిండియా విశ్వవిద్యాలయాల పోటీల్లో ఏఎన్‌యూ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు. ఇదే కళాశాలకు చెందిన విద్యార్థి ఎం.శివశంకర వరప్రసాద్ ఏఎన్‌యూ హ్యాండ్‌బాల్ పురుషుల జట్టుకు ఎంపికయ్యాడని, ఇతను మార్చి 17నుంచి 21వరకు తమిళనాడులో జరిగే సౌత్‌జోన్ విశ్వవిద్యాలయాల పోటీల్లో పాల్గొంటాడన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను కళాశాల ఛైర్మన్ మేదరమెట్ల రామశేషగిరిరావు, డైరెక్టరు దరువూరి శ్రావ్య అభినందించారు.

శివశంకర వరప్రసాద్

చదరంగంలో సత్తా చాటి.. ప్రథమంగా నిలిచి..

అంజన సౌమ్య

నరసరావుపేట క్రీడలు : శాప్ లీగ్ పోటీల్లో భాగంగా తిరుపతిలో నిర్వహించిన అండర్-17 రాష్ట్ర స్థాయి బాలికల విభాగంలో నిర్వహించిన చదరంగం పోటీల్లో కోనూరి అంజన సౌమ్య మొదటి స్థానంలో నిలిచిందని జిల్లా క్రీడాభివృద్ధి అధికారి పి.నరసింహారెడ్డి గురువారం తెలిపారు. శాప్ లీగ్ పోటీల్లో జిల్లా జట్టుకు ఎంపికై రాష్ట్ర స్థాయి పోటీల్లో సత్తా చాటిందన్నారు. ఆయా విభాగాల్లో నిర్వహించే పోటీల్లో జిల్లా క్రీడాకారులు సత్తా చాటి ఇలాంటి విజయాలు సొంతం చేసుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

గ్రామీణ గృహిణికి అరుదైన గౌరవం

మహిళా కీర్తిరత్న పురస్కారానికి ఎంపిక

కృష్ణభార్గవి

యడ్లపాడు, న్యూస్‌టుడే: భావ కవితలతో పాటు సామాజిక అంశాలపై కథలు రాస్తూ ప్రముఖ సాహితీ సంస్థల నుంచి పలుమార్లు పురస్కారాలు అందుకున్న ఓ గ్రామీణ గృహిణి అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకుని విజయవాడలోని శ్రీశ్రీ కళావేదిక ప్రకటించిన 'మహిళా కీర్తిరత్న' పురస్కారానికి ఎంపికయ్యారు. యడ్లపాడు మండలం చెంఘీజ్ ఖాన్‌పేటకు చెందిన పరుచూరి కృష్ణభార్గవి సాహిత్య రంగంలో చేస్తున్న కృషికి ఈ పురస్కారాన్ని ప్రకటిస్తున్నట్లు సంబంధిత స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు వెల్లడించారు. స్థానిక శ్రీబాలకృష్ణస్వామి ఆలయ ప్రధాన అర్చకుడు సత్యనారాయణాచార్యులు సతీమణి కృష్ణభార్గవి 2020వ సంవత్సరంలో తన రచనా ప్రస్థానం ప్రారంభించి మహిళల్లో చైతన్యాన్ని నింపే కవితలు, స్ఫూర్తిదాయక కథలు ఇప్పటి వరకు 1500కు పైగా రాశారు. 2025లో వివిధ సాహిత్య వేదికలపై 15కు పైగా పురస్కారాలు అందుకున్నారు. విజయవాడలో మార్చి 9న సర్వోత్తమ గ్రంథాలయంలో మహిళా కీర్తిరత్న అవార్డు అందుకోనున్నట్లు పురస్కార గ్రహీత తెలిపారు.

దరఖాస్తుల ఆహ్వానం

సున్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే : నంద్యాల జిల్లా సున్నిపెంటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాల (బాలుర)లో 2026-27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సురేష్‌కుమార్, ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు, శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు, ప్రకాశం, మార్కాపురం, వైఎస్సార్ కడప, నంద్యాల, కర్నూలు, తిరుపతి, చిత్తూరు, శ్రీసత్యసాయి, అన్నమయ్య, అనంతపురం జిల్లాలకు చెందిన గిరిజన బాలురు ఆన్‌లైన్‌లో మార్చి 4వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారు. మార్చి 8న ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు.

నగర సంకీర్తనపై రాళ్ల దాడి - కేసు నమోదు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణానికి చెందిన కొత్త హరినారాయణ ఆధ్వర్యంలో గడచిన 50 ఏళ్లుగా పట్టణంలో నగర సంకీర్తన చేస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున పట్టణంలోని వరవకట్ట ఎస్‌బీఐ బ్యాంకు వద్దకు రాగానే షేక్ ఇర్ఫాన్ మరి కొందరు రాళ్లతో దాడికి పాల్పడ్డారు. ఈ ఘటనపై బాధితుడు ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

జనసేన నేతకు పరామర్శ

శ్రీనుతో ఎమ్మెల్యేలు జీవీ, ఆనందబాబు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: అనారోగ్యంతో బాధపడుతున్న వినుకొండ నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కొంజేటి నాగశ్రీనును గుంటూరులోని ఆయన నివాసంలో ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు గురువారం పరామర్శించారు. శస్త్రచికిత్స చేయించుకుని ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆయన వద్దకు వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితి, యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వినుకొండలో అన్ని విషయాల్లో తనకు అండగా నిలిచి వ్యక్తి నాగశ్రీను అని జీవీ కితాబిచ్చారు. సకాలంలో అవసరమైన వైద్యసేవలు పొంది త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

అధ్యయన కమిటీ ఏర్పాటుపై ఆర్‌ఎంపీల హర్షం

యడ్లపాడు, న్యూస్‌టుడే: గ్రామీణ వైద్యుల గుర్తింపునకు కూటమి ప్రభుత్వం అధ్యయన కమిటీ ఏర్పాటు చేయడంపై ది రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు గల్లా మురళీకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా 50వేల మంది గ్రామీణ వైద్యుల తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి కమిటీ ఏర్పాటుకు కృషి చేసిన ఏపీ గ్రామీణ వైద్యుల సంయుక్త కార్యాచరణ కమిటీ (ఏపీ ఆర్‌ఎంపీ జేఏసీ) గౌరవ అధ్యక్షుడు కేజే గోవిందరెడ్డి, జేఏసీ ప్రతినిధులు, వెల్ఫేర్ ప్రతినిధులు, గ్రామీణ వైద్య సంఘాల ప్రతినిధులను అభినందించారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు జి.శ్రీనివాసరావు, జి.ఉదయలక్ష్మి, ఎన్.మస్తాన్‌రావు, వి.రాము, పి.హనుమంతరావు, కె.అల్లు, డి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

బ్రాయిలర్ ధరలు (కిలో రూ.ల్లో)

వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 137, లైవ్ ధర - 169, డ్రెస్డ్ చికెన్ - 238, స్కిన్‌లెస్ - 271.

పల్నాడు జిల్లాలో: వెంకాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 లైవ్ ధర 162 డ్రెస్డ్ చికెన్ - 235 స్కిన్‌లెస్ - 267. [illegible] లైవ్ ధర - 148, 157, 168 డ్రెస్డ్ చికెన్ - 284 స్కిన్‌లెస్ - 294

ప్రభుత్వ భూముల ఆక్రమణపై విచారణ నేడు

దాచేపల్లి, న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వంలో జరిగిన భూ ఆక్రమణలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తున్నాయి. వైకాపా నాయకులు అడ్డగోలుగా ప్రభుత్వ భూములను ఆక్రమించుకొని అనుభవిస్తున్నారు. దీనిపై ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టారు. దాచేపల్లి కేసానుపల్లి గ్రామంలో ప్రభుత్వ భూముల ఆక్రమణపై రెవెన్యూ అధికారులు చర్యలు ప్రారంభించారు. గ్రామ పరిధిలో సుమారు 66 ఎకరాల ప్రభుత్వ భూమి (చుక్కల భూములు) ఉన్నట్లు, ఈ భూములు ఆర్ ఎస్ఆర్‌లో నమోదు కాకపోయినా కొందరు పట్టాదారులు, అనుభవదారులుగా నమోదైనట్లు గుర్తించారు. సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేశారు. శుక్రవారం కేసానుపల్లి సచివాలయంలో జరిగే విచారణకు హాజరుకావాలని తహసీల్దార్ శ్రీనివాస్‌యాదవ్ సూచించారు. సరైన పత్రాలు లేకుంటే క్రిమినల్ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

దేవాదాయ శాఖ
శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానం
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవస్థానము పునర్నిర్మాణము కొరకు టెండర్లు (CGF Funds) ప్రకటన చేయడమైనది. మిగిలిన వివరముల కొరకు https://tender.apeprocurement.gov.inలో చూడవచ్చు.
సంప్ర: కార్యనిర్వహణాధికారి, శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం మల్కాపురం గ్రామం, తుళ్లూరు మండలం, గుంటూరు జిల్లా

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వరంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
నరసరావుపేట రూరల్ బ్రాంచి, త్రీ వెల్ సెంటర్, బైపాస్ రోడ్డు, బరంపేట, నరసరావుపేట. Phone No. 6281003914 Email: bm0744@apgb.bank.in
Lr No. 7999/RONRT/SARFAESI/2025-26/88 Date: 25.02.2026
ఇ-వేలం అమ్మకపు ప్రకటన
[illegible]
ఇ-వేలం తేది మరియు సమయం: 24-03-2026, ఉ॥ 11-00 గం॥ల నుండి
రిజర్వుధరలో 10% సొమ్మును ధరావత్తు సొమ్మును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, నరసరావుపేట రూరల్ బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 774411100000414, IFSC CODE: UBIN0CG7744 కు RTGS/ NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది.23-03-2026, సా॥ 5.00 గం॥లలోపు చెల్లించవలెను.
ఆస్తి-1 యొక్క వివరములు
[illegible]
రిజర్వుధర: రూ.6,50,00,000/-, ధరావత్తు: రూ.65,00,000/- బిడ్ పెంపుదల అమౌంట్: రూ.1,00,000/-
[illegible] https://bankauctions.in మరియు https://apgb.bank.in/auctions [illegible] 9281105938, [illegible] bm0744@apgb.bank.in [illegible]
ప్రదేశం: నరసరావుపేట; తేది: 25.02.2026 సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్
(ప్రభుత్వరంగ షెడ్యూల్డ్ బ్యాంక్)
నరసరావుపేట రూరల్ బ్రాంచి, త్రీ వెల్ సెంటర్, బైపాస్ రోడ్డు, బరంపేట, నరసరావుపేట. Phone No. 6281003914 Email: bm0744@apgb.bank.in
Lr No. 7999/RONRT/SARFAESI/2025-26/87 Date: 25.02.2026
ఇ-వేలం అమ్మకపు ప్రకటన
[illegible]
ఇ-వేలం తేది మరియు సమయం: 18.03.2026, ఉ॥ 11-00 గం॥ల నుండి
రిజర్వుధరలో 10% సొమ్మును ధరావత్తు సొమ్మును ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్, నరసరావుపేట రూరల్ బ్రాంచ్ వారి అకౌంట్ నెం. 774411100000414, IFSC CODE: UBIN0CG7744 కు RTGS/ NEFT/ ఫండ్ ట్రాన్స్‌ఫర్ ద్వారా ది.17-03-2026, సా॥ 5.00 గం॥లలోపు చెల్లించవలెను.
ఆస్తి యొక్క వివరములు
[illegible]
రిజర్వుధర: రూ.2,50,00,000/-, ధరావత్తు: రూ.25,00,000/- బిడ్ పెంపుదల అమౌంట్: రూ.1,00,000/-
[illegible] https://bankauctions.in మరియు https://apgb.bank.in/auctions [illegible] 9281105938, [illegible] bm0744@apgb.bank.in [illegible]
ప్రదేశం: నరసరావుపేట; తేది: 25.02.2026 సం/- చీఫ్ మేనేజర్ మరియు అధీకృత అధికారి, ఆంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంక్

సబ్ జూనియర్ రగ్బీ జిల్లా జట్టు ఎంపిక

జట్టుకు ఎంపికైన బాలబాలికలతో ప్రతినిధులు

అచ్చంపేట, న్యూస్‌టుడే: స్థానిక బీఆర్ అంబేడ్కర్ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల క్రీడా మైదానంలో గురువారం జిల్లా రగ్బీ అసోసియేషన్ ఆధ్వర్యంలో అండర్-12 సబ్‌జూనియర్ జిల్లా జట్టు ఎంపిక పోటీలు నిర్వహించారు. రాష్ట్ర జట్టుకు బాలుర విభాగంలో సుధీర్‌కుమార్, శ్రీమన్నారాయణ, సందీప్, ఆనందకుమార్, దినేష్‌కుమార్, మనోహర్, సుమన్, చందు, తరుణ్, ధోనీ మౌర్య, మనోజ్, హర్షవర్ధన్‌రాజు, లోకేశ్ తదితరులు ఎంపికైనట్లు పీడీ తెలిపారు. బాలికల విభాగంలో నందిని, సుకన్య, భాగ్యశ్రీ, శ్రీనాగలక్ష్మి, తనుశ్రీ, అలేఖ్య, స్వప్నలత, స్వీటీ, మనోజ్ఞ, జహ్నవి, ప్రీతి, జోత్స్న, గంగాభాయి జిల్లా జట్టుకు ఎంపికయ్యారని పీడీ ప్రకాశరావు వివరించారు.

విద్యార్థినికి న్యాయం చేయాలి

డీఈవో కార్యాలయం వద్ద విద్యార్థుల ఆందోళన

నరసరావుపేట అర్బన్, న్యూస్‌టుడే: పట్టణంలో ఓ ప్రైవేటు పాఠశాల డైరెక్టర్ పదో తరగతి విద్యార్థినిపై దాడికి పాల్పడిన అంశంలో విద్యాశాఖ అధికారులు తప్పుడు నివేదిక ఇచ్చారని బాధిత బాలిక తల్లిదండ్రులు, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో డీఈవో కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. విద్యార్థిని ప్రవర్తనపై డీఈవో తప్పుడు నివేదికలు ఇచ్చారని ఆరోపిస్తూ దానికి నిరసనగా బైఠాయించారు. పాఠశాల డైరెక్టర్ ఇతరులపై సమగ్ర విచారణ చేయాలని డిమాండ్ చేశారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, బాధిత విద్యార్థినికి న్యాయం చేయాలన్నారు.

మద్యం దుకాణంలో ఉద్యోగి చేతివాటం

రూ.11 లక్షలు మోసం

గణపవరం (చిలకలూరిపేట గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం గణపవరంలోని ఓ మద్యం దుకాణంలో ఉద్యోగి చేతివాటం ఆలస్యంగా గురువారం వెలుగు చూసింది. ఈ విషయమై దుకాణ నిర్వాహకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. గ్రామానికి చెందిన జి.సురేష్ గత 18 నెలలుగా మద్యం దుకాణంలో కౌంటర్ సేల్స్‌మెన్ బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. ఈ నెల 24న విధులకు హాజరుకాకపోవడంతో దుకాణ నిర్వాహకులు ఫోన్ చేశారు. స్పందించకపోవడంతో షాపు కౌంటర్‌ను పరిశీలించగా నగదు, మద్యం నిల్వల్లో తేడా ఉన్నట్లు గుర్తించారు. సుమారు రూ.11 లక్షల మేర మోసం జరిగినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదుపై విచారణ నిర్వహించి అనంతరం కేసు నమోదు చేస్తామని ఎస్సై వెంకటేశ్వరరావు తెలిపారు.

నదిలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

అచ్చంపేట, న్యూస్‌టుడే: మండలంలోని చామర్రు కృష్ణా నదిలో మంగళవారం ఈతకు దిగి గల్లంతైన యువకుడి మృతదేహం గురువారం అంబడిపూడి రేవు సమీపంలో గుర్తించినట్లు సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల మండలం పరిటాలకు చెందిన తమ్మిశెట్టి శ్రీను(24) మంగళవారం అచ్చంపేటలోని బంధువుల ఇంట్లో శుభకార్యానికి హాజరయ్యాడు. తిరిగి స్వగ్రామం వెళుతూ కృష్ణానదిలో ఈతకు దిగాడు. ప్రవాహంలో కొట్టుకుపోయి మృతి చెందాడు.

ఆటలాడుతూ తప్పిపోయిన బాలుడు క్షేమం

గంట వ్యవధిలో తల్లిదండ్రులకు అప్పగించిన పోలీసులు

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: నరసరావుపేట పట్టణం ప్రకాష్‌నగర్‌లోని దీప్తి పాఠశాల సమీపంలో ఓ నాలుగేళ్ల బాలుడు ఇంటి వద్ద ఆటలాడుతూ రోడ్డుపైకి వచ్చి తప్పిపోయాడు. రోజూ తల్లి, తండ్రి ఉపాధి నిమిత్తం బయటకు వెళతారు. దీంతో బంధువుల ఇళ్ల వద్ద ఆటలాడుతుంటాడు. ఇదే క్రమంలో గురువారం ప్రధాన రహదారిపైకి వచ్చేశాడు. స్థానికులు గమనించి బాలుడిని ఒకటో పట్టణ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు. పోలీసులు బాలుడి ఫొటోను సామాజిక మాధ్యమాల్లో ఉంచగా గంట వ్యవధిలోనే తల్లిదండ్రులు స్టేషన్‌కు వెళ్లి ఎస్సై అరుణకు ఆధారాలు చూపించి తమ కుమారుడిని తీసుకెళ్లారు. పిల్లల విషయంలో తల్లిదండ్రులు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై సూచించారు.

91.9 FM Vijayawada
ఈఎఫ్‌ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact 80080 03297

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

HEALTH & CARE

మద్యపానం మానేయడం ఎలా? బరువు పెరుగుటకు, జాయింట్ పెయిన్స్‌కు, గుంటూరు- మాధవిగ్రాండ్ లాడ్జి ఆర్.టి.సి. బస్టాండ్ ఎదురుగా ప్రతీనెల 1, 15 తేదీల్లో మందులు.

REAL ESTATE

PLOT FOR SALE

GENERAL

నవభారత్ నగర్‌లో వెయ్యి గజాల నివాస స్థలం ఔట్‌రేట్‌కి అమ్మకానికి కలదు. బిల్డర్స్/ కొనుగోలుదారులు సంప్ర॥ 9704894583.

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

LEASE

GENERAL

FOR LEASE
గుంటూరు జిల్లా, యడ్లపాడు హైవే ఆనుకొని కరెంట్, వాటర్ మరియు ఆఫీస్ స్పేస్ సౌకర్యములతో గల 36000 చ॥అ॥ల విస్తీర్ణం గల వేర్‌హౌస్ (గోడౌన్) 6500 చ॥అ॥ల షెడ్డుతో పాటు లీజుకు ఇవ్వబడును.
80082 45858
98487 06678

JOBS

URGENTLY Required "Computer Operators" (M/F) to work in Advocate Office in Guntur. ✆ 98663 04725, 94942 55324.

కావలెను. స్థానిక లక్ష్మీపురం 4వ లైన్ మాంటిస్సోరి స్కూల్ నందు పనిచేయుటకు వాచ్ మెన్ ఫ్యామిలి (వసతి కలదు), ఆయమ్మలు కావలెను. ✆ 8121400100.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు క్లాస్ ఇన్‌చార్జ్‌స్ మరియు క్యాంపస్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పని చేయుటకు పురుషులు కావలెను. జీతం: 14000/- నుండి 21000/- వరకు, వయస్సు: 22 సం||ల నుండి 45 సంవత్సరాల వరకు ఉండవలెను. గుంటూరు లోకల్ వ్యక్తి అయ్యివుండాలి. వివరాలకు: 89784 80429.

గుంటూరు పరిధిలోని ప్రముఖ ఇంజనీరింగ్ కాలేజీలో పని చేయుటకు 10th / Inter చదివిన ఫుల్ టైం లేడీ వార్డెన్ కావలెను. Ph.93944 47117, 92477 45046.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు కంప్యూటర్ ఆపరేటర్‌గా పనిచేయుటకు స్త్రీలు, పురుషులు కావలెను. జీతం: 13000/- నుండి 15000/- వరకు ఇవ్వబడును. విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సంవత్సరాల పైన ఉండవలెను. వివరాలకు సంప్రదించగలరు. ఫోన్: 91546 93478.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌స్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వవబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ. వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

మంగళగిరి DGP ఆఫీస్ సమీపంలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గార్డ్ 16,000/- PF&ESI కటింగ్ పోను. 10th, age 45లోపు ✆ 88019 53666

DRIVERS

బెంజ్ మరియు ఫార్చ్యూనర్ కార్లు నడుపుటకు అనుభవం గల డ్రైవరు కావలెను. ✆ 93989 91579.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. గుంటూరు లక్ష్మీపురం మెయిన్ రోడ్, 50 సం. వయసు, 12hr డ్యూటీ. జీతం 14000/-. ✆ 7288004466

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడులో ప్రకటన ఇవ్వటం
పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

నరసరావుపేట
•నరసరావుపేట •వినుకొండ •చిలకలూరిపేట

పన్నుల చెల్లింపునకు 28 తుది గడువు

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: వినుకొండ పట్టణ పరిధిలో ఇళ్లు, ఖాళీ స్థలాలు, నీటి కుళాయి పన్నులు, వ్యాపార సంస్థల యజమానులు షాపులకు సంబంధించి లైసెన్స్ ఫీజు చెల్లించడానికి ఈనెల 28 చివరి రోజని ఆలోగా చెల్లించని వారు అపరాధ రుసుముతో కలిపి చెల్లించాల్సి ఉంటుందని పురపాలక కమిషనర్ శివరాంప్రసాద్ తెలిపారు. పట్టణంలో నివాసం ఉంటున్న వారి స్థానికతను గుర్తించడానికి ప్రభుత్వ పథకాలు పొందడానికి వార్డు సచివాలయ సిబ్బంది నిర్వహిస్తున్న ఏకీకృత కుటుంబ సర్వే, ఇతర సర్వేలకు పట్టణ ప్రజలంతా సహకరించాలని సూచించారు. వినుకొండ పురపాలక సంఘాన్ని పన్నుల వసూళ్లలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో ఉంచడానికి సకాలంలో పన్నులు చెల్లించాలని కోరారు.

సముద్రంలో పురాతన విగ్రహాల నిమజ్జనం

గణపవరం(చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలం గణపవరం శ్రీ కోదండ రామాలయంలోని పాత విగ్రహాలకు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించి బాపట్ల జిల్లా సూర్యలంక వద్ద సముద్రంలో జలాధివాసం నిర్వహించారు. శిథిలావస్థకు చేరిన ఆలయ పునర్నిర్మాణ పనులు 2015 డిసెంబరు 16న ప్రారంభించారు. 2023 జూన్ 5న చిన్నజీయర్‌స్వామి ఆధ్వర్యంలో పునః ప్రతిష్ఠ కార్యక్రమం నిర్వహించారు. తాజాగా పాత ఆలయంలోని గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, రుక్మిణీ సమేత వేణుగోపాలస్వామి విగ్రహాలకు పూజలు నిర్వహించి అభిషేకాలు చేసి ఊరేగింపు నిర్వహించి సూర్యలంక వద్ద బంగాళాఖాతంలో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు కాట వెంకటేశ్వర్లు, జంపని వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM
నరసరావుపేట అర్బన్ : 80085 73156
యడ్లపాడు : 8008145652 వినుకొండ (గ్రామీణ : 9440009293

? చిలకలూరిపేట పట్టణంలో వేలూరు రోడ్డు నుంచి రూత్‌డైక్‌మెన్ కాలనీకి వెళ్లే దారిలో రహదారి గుంతలమయమైంది. రాత్రి వేళ రాకపోకలు సాగించడానికి ఇబ్బందిగా మారింది. - మాణిక్యాలరావు

✔ రూత్‌డైక్‌మెన్ కాలనీకి వెళ్లే రహదారిలో గుంతలను పూడ్చి రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - మణికుమార్, పురపాలక సంఘ ఏఈ - న్యూస్‌టుడే, చిలకలూరిపేట పట్టణం

విలీన కష్టాలు కొలిక్కి వచ్చేదెన్నడో!

పరిష్కారానికి ప్రజల ఎదురుచూపు

గణపవరం, పసుమర్రు (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే

పేరుకు మేజర్ పంచాయతీ గ్రామాలు. పాలన కూడా పంచాయతీ కిందే నడుస్తోంది. కానీ ఇక్కడ వింత పరిస్థితి నెలకొంది. ప్రజాప్రతినిధులు పురపాలక సంఘానికి ఎన్నిక కావడం, పంచాయతీ ఎన్నికలు జరగకపోవడంతో ఆర్థిక సంఘం నిధులు విడుదల కావట్లేదు. నాలుగేళ్లుగా ఉపాధి కోల్పోయామని మూడు గ్రామాల్లో కూలీలు ఆందోళన చెందుతున్నారు. పక్కన గ్రామాల్లో ఉపాధి కూలీలకు నిత్యం పనులు ఉండటంతో తమ గ్రామాల్లో కూడా పనులు కల్పించాలని అధికారులను వేడుకుంటున్నారు.

వైకాపా ప్రభుత్వ నిర్వాకం.. చిలకలూరిపేట మండలంలో మేజర్ పంచాయతీ గ్రామమైన పసుమర్రు, నాదెండ్ల మండలంలో మేజర్ పంచాయతీ గ్రామమైన గణపవరంలో ఈ పరిస్థితి నెలకొంది. గత వైకాపా ప్రభుత్వం ఈ పంచాయతీలను చిలకలూరిపేట పురపాలక సంఘంలో విలీనం చేసింది. దీనిని వ్యతిరేకిస్తూ రెండు గ్రామాల ప్రజలు రాష్ట్ర ఉన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వారి అర్జీని పరిశీలించిన న్యాయస్థానం యథాస్థితి కొనసాగించాలని ఆదేశాలు ఇచ్చింది. ఎన్నికల్లో కౌన్సిలర్లుగా గెలిచిన వారు తుది తీర్పునకు లోబడి ఉండాలని సూచించింది. ఇది జరిగి నాలుగేళ్లు కావస్తున్నా న్యాయస్థానంలో సమస్య పరిష్కారం కాలేదు. వీటితో పాటు జేపీల మానుకొండవారిపాలెం గ్రామస్థులు కూడా తమ గ్రామాన్ని పురపాలక సంఘంలో విలీనం చేయవద్దని పంచాయతీ తీర్మానం చేశారు.

ప్రభుత్వం చొరవ చూపాలి.. ప్రజామోదం లేకుండా చేసిన విలీన ప్రక్రియతో ఈ మూడు గ్రామాల ప్రజలు అభివృద్ధికి దూరమైన వైనాన్ని గత అసెంబ్లీ సమావేశాల్లో ప్రత్తిపాటి పుల్లారావు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లారు. కేవలం గత వైకాపా ప్రభుత్వం కారణంగానే ఈ మూడు గ్రామాల్లో ఈ దుస్థితి ఏర్పడిందని, మూడు గ్రామాలను పంచాయతీలుగానే కొనసాగిస్తూ ఎన్నికలు నిర్వహిస్తే ఆర్థిక సంఘం నిధులతో పాటు ఉపాధి పనులు అందుబాటులో ఉంటాయని ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఇదే విషయమై తాజా సమావేశాల్లో శాసనమండలిలో ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్ గణపవరం, పసుమర్రు, మానుకొండవారిపాలెం గ్రామాల ఎన్నికల విషయాన్ని ప్రస్తావించారు. ప్రభుత్వం వెంటనే సమస్యను పరిష్కారం చూపించి మూడు గ్రామాల అభివృద్ధికి ఆటంకం లేకుండా చర్యలు తీసుకోవాలని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇప్పటికైనా సమస్యకు పరిష్కారం చూపేలా మూడు గ్రామాలను పంచాయతీలుగా కొనసాగిస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేయాలని అక్కడి ప్రజలు కోరుతున్నారు.

పూట గడవడం కష్టంగా..

ఈ రెండు గ్రామాల ప్రజలు తమను పంచాయతీగానే ఉంచాలని తీర్మానాలు చేసి పంపినా ఇంతవరకు సమస్య కొలిక్కి రాలేదు. వీటిని పంచాయతీలుగా పరిగణించాలని, లేక పురపాలికలో భాగంగా చూడాలో తెలియక అధికారులు తలలు పట్టుకుంటున్నారు. ఆర్థిక సంఘం నిధులు విడుదల కాకపోవడంతో పసుమర్రులో 950 కుటుంబాలు, గణపవరంలో 1750 కుటుంబాలు జాబ్‌కార్డులున్నప్పటికీ ఉపాధి పనులు కల్పించలేదు. దీంతో పూట గడవడానికి ఇబ్బందిగా మారిందని కూలీలు ఆవేదన చెందుతున్నారు. ఇదే కాక ఆస్తిపన్ను వసూలు కూడా సమస్యగా మారింది.

వైభవంగా అభయాంజనేయుడికి పూజలు

అలంకృతుడైన స్వామి

రొంపిచర్ల, న్యూస్‌టుడే: గోగులపాడులో కొలువైన శ్రీసువర్చల సమేత అభయాంజనేయ స్వామి తిరునాళ్ల గురువారం వైభవంగా జరిగింది. తెల్లవారుజాము నుంచే స్వామికి ఆలయ పూజారులు నారాయణం హనుమంతాచార్యులు, కృష్ణమాచార్యులు పంచామృత స్నపన, విశేష తమలపాకులు, నాగవల్లి సహస్రనామ పూజలు నిర్వహించారు. స్వామికి విశేష అలంకరణ చేశారు. పరిసర గ్రామాల మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి పొంగళ్లు చేసి మొక్కులు తీర్చుకున్నారు. పశువులను అందంగా ముస్తాబు చేసి దేవాలయం చుట్టూ ప్రదక్షిణ చేయించారు. చిన్నారులు మొక్కుబడి ప్రభలతో తరలివచ్చారు. సాయంత్రం గ్రామస్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. రొంపిచర్ల పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన

ఆరోగ్య సూచనలు చేస్తున్న వైద్యులు రామకృష్ణయ్య, సరళ తదితరులు

నరసరావుపేట అర్బన్, నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే: ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలో తహసీల్దార్ కార్యాలయంలోని పెన్షనర్స్ బిల్డింగ్‌లో గురువారం నిర్వహించిన ఉచిత హోమియో, ఆయుర్వేద వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. శిబిరాన్ని ఆయుష్ శాఖ ప్రాంతీయ సంచాలకుడు శేషిరెడ్డి ప్రారంభించారు. 450 మంది వైద్య శిబిరానికి హాజరయ్యారు వైద్యులు రామకృష్ణయ్య, సరళ, పద్మావతి వారికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది వెంకటేశ్వర్లు, సునీత, లీలావతి, రామలింగమూర్తి, పింఛనర్ల సంఘం అధ్యక్షుడు మాల సుబ్బారావు, కార్యదర్శి నీసే ఆదెయ్య, కోశాధికారి ఎమ్మెస్‌ఆర్కే ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే నానాజీ

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మరో 15 ఏళ్ల పాటు కూటమి ప్రభుత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాకినాడ రూరల్ ఎమ్మెల్యే, పల్నాడు జిల్లా జనసేన సభ్యత్వ నమోదు ఇన్‌ఛార్జి పంతం నానాజీ అన్నారు. కార్యకర్తల సమావేశంలో పాల్గొనేందుకు వినుకొండ వచ్చిన ఆయన విలేకరులతో మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి ఇవ్వని విధంగా చంద్రబాబు సీఎంగా ఇచ్చి పేద ప్రజలను ఆదుకుంటున్నారని ప్రశంసించారు. ఇచ్చిన హామీలతో పాటు మేనిఫెస్టోలో లేని పనులు కూడా చేస్తున్నారన్నారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఏమి చేసినా రికార్డేనన్నారు. పార్టీని బలోపేతం చేయడానికి క్రియాశీలక సభ్యత్వాలు పెంచుకున్నట్లు పేర్కొన్నారు. సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరికి బీమా ఉంటుందని, ఇందు కోసం పవన్ పార్టీ సొంతంగా రూ.2 కోట్లు ఇచ్చారన్నారు. వినుకొండలో గతంలో 7298 సభ్యత్వాలు ఉన్నాయని ఈ ఏడాది 20 వేల సభ్యత్వాలే లక్ష్యంగా 107 మంది సాధకులను నియమించినట్లు వివరించారు. అనంతరం పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని సభ్యత్వ నమోదుపై దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో పసుపులేటి రజిబాబు, కిషోర్, అనిల్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

అసెంబ్లీ సందర్శించిన బొగ్గరం విద్యార్థులు

ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులుతో పాఠశాల విద్యార్థులు

ఈపూరు, న్యూస్‌టుడే: మండలంలో బొగ్గరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు గురువారం రాష్ట్ర అసెంబ్లీని సందర్శించారు. ఇక్కడి నుంచి వెళ్లిన 30మంది విద్యార్థులు సందర్శకుల గ్యాలరీలో కూర్చుని అసెంబ్లీ జరుగుతున్న తీరును పరిశీలించారు. శాసనసభ్యులు ఏయే అంశాలపై మాట్లాడుతున్నారు.. మంత్రులు ఎలా సమాధానం చెబుతున్నారు..స్పీకర్ సభను ఎలా నడుపుతున్నారు..ప్రశ్నోత్తరాలు, శూన్యగంటలో జరిగే చర్చలు, చట్టాలు ఎలా చేస్తారు..అసెంబ్లీ సమావేశాలను ప్రత్యక్ష ప్రసారం ఎలా చేస్తున్నారు.. తదితర అంశాలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులును కలుసుకున్నారు. ప్రజా సమస్యలపైన చర్చలు ఎలా జరుగుతాయో ఆయన విద్యార్థులకు క్లుప్తంగా వివరించారు. పాఠశాల ఉపాధ్యాయులు ఆర్.కృష్ణంరాజు, తుపాకుల రాజ్యలక్ష్మి, మద్దం వెంకటేశ్వర్లు, పి.ఆదినారాయణ విద్యార్థులకు సారథ్యం వహించారు.

ప్రతి ఎకరాకు నీరు ప్రభుత్వ లక్ష్యం


ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : రాష్ట్రంలో ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలన్న సీఎం చంద్రబాబు దృఢ సంకల్పంలో భాగంగా కూటమి ప్రభుత్వం నీటి రంగానికి రూ.52,724 కోట్లు కేటాయించిందని, ఈ 20 నెలల్లోనే రూ.20,948 కోట్లు ఖర్చు చేసిందని ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం - రైతుల ప్రయోజనాలు - భారీ, మధ్య తరహా నీటిపారుదల శాఖ పరిధిలో పథకాలకు నిధుల కేటాయింపు అన్న అంశంపై గురువారం శాసనసభలో జరిగిన లఘు చర్చలో ఆయన మాట్లాడారు. రాష్ట్రానికి జీవనాడైన పోలవరంతో పాటు ఉత్తరాంధ్ర, రాయలసీమలోని పలు ప్రధాన ప్రాజెక్టులు పూర్తి చేసే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగడం రాష్ట్ర రైతులకు వరమన్నారు. సాగునీటి రంగాన్ని గత వైకాపా పాలకులు నిర్లక్ష్యం చేసి రైతులను అష్టకష్టాలకు గురిచేశారన్నారు. గత పాలకుల ఉదాసీనతతో సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిగా పడకేసిందని, దాంతో ప్రజలకు సాగు, తాగునీరు, పారిశ్రామిక రంగానికి నీటి లభ్యత గగనమైపోయిందన్నారు. గోదావరి పుష్కరాల నాటికి పోలవరం పనులు పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో వంకాయలపాడు, కొండవీడు మేజర్లతో పాటు పెదనందిపాడు బ్రాంచి కెనాల్, తుర్లపాడు మేజర్, చిలకలూరిపేట 10-ఆర్ మేజర్ పనులపై ప్రభుత్వం వెంటనే దృష్టిసారించాలని విజ్ఞప్తి చేశారు. సాగర్ కుడి కాలువ పరిధిలో చివరి భూముల్లోనైనా నీటి ఎద్దడి తీవ్రంగా ఉందన్నారు. వైకుంఠపురం నుంచి నకిరేకల్లు వరకు కృష్ణా జలాలు అందించే ప్రాజెక్టుకు గతంలో సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేశారని, దానిపై కూడా దృష్టిపెట్టాలన్నారు. రూ.6వేల కోట్లతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో స్పష్టత ఇవ్వాలని కోరారు. 2018లో రూ.300 కోట్లతో చేపట్టాలనుకున్న గుంటూరు ఛానల్ పనులు నేటికీ ప్రారంభం కాలేదన్నారు. ఆ ఛానల్ పనులు ప్రారంభించి దానిని పొడిగిస్తే చిలకలూరిపేట నియోజకవర్గ చివరి భూములకు సమృద్ధిగా తాగు, సాగునీరు అందుతాయన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చూడాలి

మాట్లాడుతున్న ఛైర్మన్ రఫాని

సమస్యలు వివరిస్తున్న కౌన్సిలర్లు

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : చిలకలూరిపేట పురపాలక సంఘ అత్యవసర సమావేశం మైలవరపు గుండయ్య కౌన్సిల్ భవనంలో పురపాలక ఛైర్మన్ ఎస్కే రఫాని అధ్యక్షతన గురువారం జరిగింది. సమావేశంలో కౌన్సిలర్లు తమ వార్డుల్లో సమస్యలను ఏకరవు పెట్టారు. రంజాన్ మాసం పురస్కరించుకుని చాలా మంది ముస్లింలు ఉపవాసాలు ఉంటారని, వారు నివసించే ప్రాంతాల్లో నీటి సమస్య లేకుండా చూడాలని కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి కోరారు. స్పందించిన డీఈ రహీం పట్టణంలో నీటి సరఫరాలో ఇబ్బంది లేకుండా చూస్తున్నామన్నారు. 22వ వార్డు కౌన్సిలర్ కూనల ప్రమీల మాట్లాడుతూ వార్డులో పారిశుద్ధ్యం సరిగా లేదన్నారు. పలువురు వైకాపా కౌన్సిలర్లు కొన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు జరగడం లేదని ఆరోపించారు. ఛైర్మన్ రఫాని స్పందిస్తూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు చొరవతో పార్టీలకు అతీతంగా అన్ని వార్డులను అభివృద్ధి చేస్తున్నామన్నారు. త్వరలో రూ.2 కోట్ల నిధులు వస్తున్నాయని వాటితో అభివృద్ధి పనులు చేస్తామని వివరించారు. సమావేశంలో పురపాలక సంఘ కమిషనర్ శ్రీహరిబాబు, అధికారులు పాల్గొన్నారు.

ఇంటింటికీ కుళాయి ఏర్పాటుకు వినతి

శావల్యాపురం, న్యూస్‌టుడే : మండలంలోని ఇర్లపాడులో ఏళ్ల తరబడి తాగునీటి సమస్య ఉందని గ్రామస్థులు తెలిపారని భాజపా మండల శాఖ అధ్యక్షుడు గట్టుపల్లి శ్రీనివాసరావు అన్నారు. గురువారం నిర్వహించిన జనతా వారధిలో గ్రామస్థులు సమస్యను వివరించారన్నారు. జల్‌జీవన్ కింద ఇంటింటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేయించాలని కోరారని, వివిధ సమస్యలపై మొత్తం 8 దరఖాస్తులు వచ్చాయన్నారు. వీటిని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలగనీయొద్దు

రికార్డులు పరిశీలిస్తున్న శిక్షణ డీఎస్పీ జయకృష్ణ, పక్కన ఎస్సై వెంకటేశ్వరరావు

నాదెండ్ల (చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : నాదెండ్ల మండలంలోని అన్ని గ్రామాల్లో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని శిక్షణ డీఎస్పీ కె. జయకృష్ణ సూచించారు. నాదెండ్ల పోలీసుస్టేషన్‌ను గురువారం ఆయన సందర్శించి సిబ్బంది పనితీరుపై సమీక్షించారు. రికార్డులు పరిశీలించారు. అనంతరం ఎస్సై వెంకటేశ్వరరావుతో మాట్లాడుతూ వేసవిలో రాత్రిళ్లు గ్రామాల్లో గస్తీ మరింతగా పెంచాలన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవాలన్నారు. ఆయన వెంట యడ్లపాడు ఎస్సై శివరామకృష్ణ, సిబ్బంది ఉన్నారు.

జీవిత బీమాతో ఆర్థిక రక్షణ

నూతన శాఖ ప్రారంభిస్తున్న ప్రాంతీయ సంచాలకుడు విద్యాధర్ సావంత్

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: జీవితబీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ లభిస్తుందని ఎస్‌బీఐ లైఫ్ ప్రాంతీయ సంచాలకుడు విద్యాధర్ సావంత్ అన్నారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులో ఎస్‌బీఐ లైఫ్ నూతన శాఖను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఎస్‌బీఐ లైఫ్‌లో పొదుపు చేసుకోవడం వల్ల జీవితానికి భద్రతతో పాటు, పిల్లల భవిష్యత్తు, ఆరోగ్య సహాయం, రుణ సదుపాయాలు పొందవచ్చన్నారు. బీమా సంస్థలో పనిచేసే లైఫ్ మిత్రలు నరసరావుపేట శాఖ అభ్యున్నతికి కృషిచేయాలన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు మేలు కలిగించే పాలసీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయన వెంట ప్రాంతీయ మేనేజర్ బి. రాజేష్, ఎస్‌బీఐ బ్యాంకు ఆర్.ఎం రవికుమార్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని శంకర్, డీఎస్‌ఎం శ్రీనివాస్, బ్రాంచి మేనేజర్ కరీముల్లా తదితరులు ఉన్నారు.

పంజాబీ నేర్వడం చాలా సులువు

వర్క్‌షాపులో విద్యార్థులు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు

రొంపిచర్ల, న్యూస్‌టుడే: పంజాబీ చాలా తేలికైన, అందమైన భాష అని, నేర్చుకోవడం సులువని పంజాబ్ రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుడు కటారియా కుల్విందర్ అన్నారు. మండలంలోని వి.రెడ్డిపాలెం పీఎంశ్రీ ఏపీ ఆదర్శ పాఠశాలలో గురువారం ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్ కార్యక్రమంలో భాగంగా పంజాబీ భాషపై వర్క్‌షాపు నిర్వహించారు. వెబ్ఎక్స్ ద్వారా పంజాబ్ రాష్ట్రం భటిండ జిల్లా లెహరాబేగ్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార గ్రహీత కటారియా పంజాబీ నేర్చుకునే విధానంపై విద్యార్థులకు మెలకువలు వివరించారు. ప్రిన్సిపల్ డాక్టర్ బి.రవినాయక్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికీ బహుభాషలపై పట్టు అవసరమని, రాష్ట్ర భాష తెలుగును నేర్చుకుంటూ దేశ భాష అయిన హిందీని గౌరవిస్తూ ఇతర రాష్ట్ర భాషలను అధ్యయనం చేయటం ఎంతో ఉపయోగకరం అన్నారు. భాషలపై పట్టు సాధించడంతో అంతరదృష్టి, జ్ఞాపకశక్తి, వివేచన శక్తి పెరుగుతాయని, వాటి మధ్య ఉన్న సారూప్యతను అర్థం చేసుకోగలుగుతారన్నారు. విద్యార్థులు పంజాబీ వస్త్రధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

అనుమతుల్లేని సంస్థలతో అప్రమత్తత అవసరం

వినుకొండ రూరల్: అనుమతులు లేకుండా రాష్ట్రంలో ఎక్కడపడితే అక్కడ పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న పాఠశాలలు, కళాశాలలు విద్యార్థులను మోసం చేస్తున్నాయని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని రాష్ట్ర విద్యార్థి యువసేన అధ్యక్షుడు సంపెంగుల రవికుమార్ అన్నారు. వినుకొండలో నిర్వహించిన రాష్ట్ర విద్యార్థి యువసేన జిల్లా మహాసభలో ఆయన మాట్లాడుతూ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి దశలవారీ కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. విద్యార్థులకు ఫీజుల భారం తగ్గించేలా ప్రయత్నిస్తామన్నారు.

సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలి

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు గత సమ్మెకాలపు ఒప్పందాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి సిలార్ మసూద్ డిమాండ్ చేశారు. ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్, హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో నరసరావుపేట ధర్నా చౌక్‌లో రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని గురువారం ప్రారంభించారు. యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్న మాట్లాడుతూ న్యాయబద్ధమైన హామీలు నెరవేర్చకపోతే చలో విజయవాడ ధర్నాకు పిలుపునిస్తామని హెచ్చరించారు.

రూ.5.57 లక్షలతో అంజన్నకు వెండి కిరీటం

దాతల నుంచి కిరీటం అందుకున్న పాలకమండలి ఛైర్మన్ మురళీసుధాకరరావు

అద్దంకి, న్యూస్‌టుడే : ప్రకాశం జిల్లా అద్దంకి మండలంలోని ప్రసన్నాంజనేయ స్వామికి పల్నాడు జిల్లా యూటీ అగ్రహారం (కట్టుబడివారిపాలెం) గ్రామానికి చెందిన కుంచపు పెద్ద శ్రీనివాసరావు, అనంతకుమారి దంపతులు రూ.5.57 లక్షలు వెచ్చించి 1.680 కిలోల వెండి కిరీటం తయారు చేయించి గురువారం పాలకమండలికి అందించారు. అర్చకుల వేదమంత్రోచ్చరణ మధ్య స్వామికి అలంకరించారు. ఈ సందర్భంగా దాత కుటుంబీకులు గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, ఉప ప్రధానార్చకులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, అన్నవరపు సత్యనారాయణ, కోట గిరిధర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు చెల్లించాలని వినతి

నాదెండ్ల(చిలకలూరిపేట (గ్రామీణ), న్యూస్‌టుడే : గ్రామాల్లో అభివృద్ధి పనులకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని నాదెండ్ల మండల సర్వసభ్య సమావేశంలో ఎంపీటీసీ సభ్యులు విజ్ఞప్తి చేశారు. గురువారం నిర్వహించిన సమావేశానికి అధ్యక్షత వహించిన ఎంపీపీ టి.రాణి మాట్లాడుతూ త్వరలో బకాయిలు చెల్లిస్తామన్నారు. రానున్న వేసవిలో గ్రామాల్లో తాగునీటి కొరత, పారిశుద్ధ్య నిర్వహణపై సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండుగుంపాలెం, ఇర్లపాడు గ్రామాలకు చెందిన ఎంపీటీసీ సభ్యులు అడిగిన సమస్యలపై ఎంపీడీవో చెరుకూరి శ్రీనివాసరావు సమాధానమిచ్చారు. తహసీల్దార్ కుటుంబరావు, అధికారులు పాల్గొన్నారు.

బకాయిలు ఇవ్వకుంటే అభివృద్ధి ఎలా?

శావల్యాపురం, న్యూస్‌టుడే : పోట్లూరు పంచాయతీ పరిధిలో వివిధ అభివృద్ధి పనులు చేపట్టి నెలలు గడుస్తున్నా ఇంతవరకు బిల్లులు చెల్లించకుండా మండల స్థాయి అధికారులు తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని సర్పంచి పోపూరి జ్యోతి ఆరోపించారు. గురువారం గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ తాను ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన ప్రజాప్రతినిధి కావడంతో చిన్నచూపు చూస్తున్నారన్నారు. బిల్లులు ఇవ్వకపోవడంతో గ్రామంలో అభివృద్ధి పనులు కుంటుపడ్డాయని, కాలువల్లో పూడిక కూడా తీయలేకపోతున్నామని పేర్కొన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించాలన్నారు.

అవాస్తవాలు ప్రచారం చేస్తే చర్యలు

మల్లమ్మ సెంటర్(నరసరావుపేట), న్యూస్‌టుడే: తమ సొంత ఎజెండాతో సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఒకటో పట్టణ ఎస్సై అరుణ హెచ్చరించారు. 2024 మే 24న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో నరసరావుపేటలో ఓటు హక్కు వినియోగించుకుని ఎస్.పవన్‌కుమార్ హైదరాబాద్ బయల్దేరారు. పాత ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కొందరు అతనిపై దాడి చేశారు. దీనిపై మే 31న కేసు నమోదు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశామని, ప్రస్తుతం ఆ కేసు కోర్టులో పెండింగ్‌లో ఉందని ఎస్సై తెలిపారు. ఈ కేసులో తనకు న్యాయం జరగలేదంటూ బాధితుడు సామాజిక మాధ్యమాల్లో అవాస్తవాలు ప్రచారం చేస్తున్నట్లు గుర్తించామని ఇది తగదన్నారు. కోర్టులో ఉన్న అంశాలపై అసత్య ప్రచారం సరికాదని సూచించారు.

దాడి కేసులో ఆరుగురికి జరిమానా

నరసరావుపేట లీగల్, న్యూస్‌టుడే: అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి దాడికి పాల్పడిన కేసులో నేరం రుజువు కావటంతో ఆరుగురు నిందితులకు జరిమానా విధిస్తూ ప్రధాన జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ కథనం మేరకు స్వల్ప వివాదం నేపథ్యంలో 2000 సంవత్సరం జూన్ 12న పట్టణ శివారు కేవీస్పీ కాలనీకి చెందిన మస్తాన్‌పై అదే ప్రాంతానికి చెందిన అన్నపురెడ్డి శివయ్య, యోగయ్య, సాయి, సత్యనారాయణ, యోగేష్, ఏసుదాసు దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావటంతో ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయాధికారి ఆశీర్వాదంపాల్ తీర్పు చెప్పారు. ఏపీపీ కల్పన ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

చికిత్స పొందుతూ వృద్ధుడి మృతి

చిలకలూరిపేట పట్టణం, న్యూస్‌టుడే : వాహనం ఢీకొనడంతో గాయపడి చికిత్స పొందుతూ వృద్ధుడు మృతి చెందిన సంఘటన చిలకలూరిపేటలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బొప్పూడికి చెందిన కిన్నెర కోటేశ్వరరావు (83) సరకుల కొనుగోలుకు చిలకలూరిపేట పట్టణంలో కళామందిర్ వైపు వెళ్తున్నాడు. అదే సమయంలో కోత యంత్రం వాహనం అతన్ని ఢీకొనడంతో కాలికి గాయమైంది. తొలుత చిలకలూరిపేట ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్స నిర్వహించి గుంటూరు జీజీహెచ్‌కి తరలించారు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు. గురువారం జీజీహెచ్ నుంచి పోలీసులకు వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి న్యాయస్థానం, జహీరాబాద్
O.S.No.263/2022
మధ్య:
పగినాల శ్రీలత ...వాది
వర్సెస్
దీరమ్మ పాటిల్ అలియాస్ ఈరమ్మ & 6 ఇతరులు ...ప్రతివాదులు
To,
1) అల్లే శోభారాణి, భర్త: సాంబశివరావు అల్లే, నివాసం: ఫ్లాట్ నెం.501, అనంతలక్ష్మి నిలయం, 2వ లైన్, సి.ఆర్.కాలనీ, చిలకలూరిపేట, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం-522616.
మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి గారి న్యాయస్థానం, జహీరాబాద్‌లో నడుస్తున్న O.S.No.263/2022 పార్టిషన్ దావాలో 03-03-2026 తేదీన వాయిదా కలదు. ఆ రోజున మీరు స్వయంగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరు కావలెను. అలా హాజరు కాకపోతే మీ గైర్హాజరీలోనే (Ex-parte) విచారణ కొనసాగించి తగు తీర్పు ఇవ్వబడును. ఈ నోటీసు గౌరవనీయ కోర్టు ఆదేశాల మేరకు ప్రచురించబడుచున్నది.
(కోర్టు వారి అనుమతితో)
తేది: 26-2-2026 స్థలం: జహీరాబాద్
సం/- బూరుగడ్డ శేషాద్రి శిరోమణి
న్యాయవాది, ఖమ్మం. 9490369085.

ఇసుక రాదు... ఇళ్లు కట్టలేం

ఆవేదనలో లబ్ధిదారులు

నరసరావుపేట సెంట్రల్, న్యూస్‌టుడే

ఇసుక, సిమెంటు లేక నిలిచిన ఇళ్ల నిర్మాణాలు

పట్టణ శివారున ఉప్పలపాడు సమీపంలోని ఎన్టీఆర్ నగర్‌లో ఇళ్ల నిర్మాణాలు పూర్తికాక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం 5137 మందికి ఇళ్ల స్థలాలు ఇచ్చింది కానీ ఇళ్లు కట్టుకునేందుకు చాలినంత ఇసుక, సిమెంటు, ఇనుము ఇవ్వలేదు. దీంతో కొందరు లబ్ధిదారులు అరకొరగానే 1500 ఇళ్ల నిర్మాణం పూర్తి చేశారు. మిగిలిన ఇళ్ల నిర్మాణాలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా తయారయ్యాయి.

ఒకింత ఆనందం.. ఎన్టీఆర్ నగర్‌కు వెళ్లేందుకు సరైన రోడ్డు మార్గం, వీధిదీపాలు లేక అక్కడి వాసులు పడిన బాధలు అన్నీ ఇన్నీ కావు. వర్షం వస్తే మోకాలి లోతు నీటిలో నడిచి వెళ్లి ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు రోడ్డు నిర్మాణం పూర్తి చేసింది. దీంతో ఎన్టీఆర్‌నగర్ వాసులు ఒకింత ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అంతర్గత రోడ్ల నిర్మాణం, మురుగు కాలువల నిర్మాణాలు చేయాల్సి ఉంది.

అదనంగా నిధులిచ్చినా.. ఇదిలా ఉంటే ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్ధిదారులు ఇళ్లు నిర్మించుకునేందుకు కూటమి ప్రభుత్వం అదనంగా నిధులు విడుదల చేసింది. అయితే ఇళ్లు నిర్మించుకునేందుకు అవసరమైన ఇసుక లేక లబ్ధిదారులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. ప్రస్తుతం ఇసుకతో పాటు సిమెంటు కూడా సరఫరా చేయడం లేదు. దీంతో సుమారు 3637 ఇళ్ల నిర్మాణాలు వివిధ దశల్లో నిలిచిపోయాయి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన 2.0 కింద ఇళ్లు నిర్మించుకుంటున్న లబ్ధిదారుల వద్ద కొందరు హౌసింగ్ సిబ్బంది అక్రమ వసూళ్లకు పాల్పడుతుండటంతో లబ్ధిదారులు ఎవరికి చెప్పుకోవాలో అర్థం కాక ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం.. ఎన్టీఆర్‌నగర్‌లో ఇసుక, సిమెంటు లేక లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గృహనిర్మాణ శాఖ డీఈ సాంబయ్య దృష్టికి తీసుకెళ్లగా ఇసుక కొరత విషయాన్ని జిల్లా అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, ఇప్పటి వరకు ఇసుక రాలేదన్నారు. సిమెంటు విషయాన్ని ప్రస్తావించగా కొత్తగా ఇళ్లు నిర్మించుకునే వారికి ఇక నుంచి సిమెంటు, ఇనుము కాకుండా నేరుగా నగదు ఇచ్చేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

తిరునాళ్లలో విక్రయాలకు వేలం పాట

వినుకొండ రూరల్, న్యూస్‌టుడే: మండలంలో ఏప్రిల్ 6న జరగనున్న మదమంచిపాడు తిరునాళ్లలో కొబ్బరికాయల విక్రయం, కొబ్బరి చిప్పలు పోగు చేసుకునేందుకు, ప్రసాదాలు విక్రయించడానికి వేలం పాట నిర్వహించగా రూ. 3,39,500 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈవో సుధాకరరెడ్డి తెలిపారు. వినుకొండ గ్రూపు దేవాలయాల కార్యాలయంలో గురువారం వేలం నిర్వహించారు. కొబ్బరికాయల విక్రయానికి రూ.1.85 లక్షలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడానికి రూ.1.02 లక్షలు, ప్రసాదాలు విక్రయించుకోవడానికి రూ.52,500కు వేలంలో దక్కించుకున్నారు. గతేడాది కంటే ఇది రూ.51 వేలు అధికం.

అడవి పేరంటాళ్లమ్మ జాతరలో.. శావల్యాపురం మండలం బొందిలిపాలెంలో ఉగాది నాడు జరిగే అడవి పేరంటాళ్లమ్మ తిరునాళ్లలో కొబ్బరికాయల విక్రయానికి రూ.72 వేలు, కొబ్బరి చిప్పలు పోగు చేసుకోవడానికి రూ.42,500, ప్రసాదాల విక్రయానికి రూ.33 వేలు చొప్పున వేలంలో ఆదాయం సమకూరిందన్నారు. గతేడాది కన్నా రూ.12,500 అదనం అన్నారు.

55 మందికి కంటి పరీక్షలు

నూజండ్ల, న్యూస్‌టుడే: స్థానిక సచివాలయంలో శివశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 55 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 18 మందికి శస్త్ర చికిత్సలు చేయాల్సి ఉందని గుర్తించారు. నీటి సంఘం అధ్యక్షుడు శ్రీరామనేని సుబ్బారావు, గంగినేని బ్రహ్మయ్య, సాంబయ్య, గురవారావు, సూరిబాబు సహకారం అందించారు.

అమృతమూర్తికి అశ్రునివాళి

జననం: 1-05-1960
మరణం: 14-02-2026
కీ॥శే॥ B. గంగాధరరావు గారు రిటైర్డ్ తహశీల్దార్
శ్రీనగర్ 1st లైన్, ఒంగోలు
మంచితనం మానవత్వం మూర్తీభవించిన మహోన్నత వ్యక్తి..
మా కుటుంబ ఉన్నతికి అహర్నిశలు శ్రమించి మా భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన మా నాన్న "శ్రీ బి. గంగాధరరావు" గారు తేది: 14-02-2026 శనివారం స్వర్గస్థులైనారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ... శోకతప్త హృదయాలతో...
కుటుంబసభ్యులు, ఒంగోలు
సెల్: 99489 99183
పెద్దకర్మ: తేది: 28-02-2026 శనివారం ఒంగోలులోని శ్రీనగర్ కాలనీ 1వలైన్ సెయింట్ జేవియర్స్ స్కూల్ వెనుక గల మా స్వగృహం నందు జరుగును. కావున బంధుమిత్రులకు తెలియజేయడమైనది

(c) eenadu

సత్తెనపల్లి

• సత్తెనపల్లి • పెదకూరపాడు • మాచర్ల • గురజాల

పరిశ్రమల ఏర్పాటుకు వినతి

పెదకూరపాడు, న్యూస్‌టుడే: పెదకూరపాడు నియోజకవర్గం పారిశ్రామికంగా వెనుకబడి ఉందని, ప్రస్తుతం రాజధానిలో భాగస్వామ్యం అయిన నేపథ్యంలో పరిశ్రమలను ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని సీఎం చంద్రబాబును ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. గురువారం రాత్రి ఉండవల్లిలోని సీఎం నివాసంలో చంద్రబాబును కలిసి నియోజకవర్గంలో అభివృద్ధి పనులపై రూపొందించిన ప్రతిపాదనలను వివరించారు.

ఆర్డీవో బాధ్యతల స్వీకరణ

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: రెవెన్యూ డివిజనల్ అధికారిగా పులివెంతల స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న కందుల శ్రీరాములు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఆర్డీవోగా పనిచేసిన రమాకాంత్‌రెడ్డిని జీఏడీలో రిపోర్ట్ చేయాలని ప్రభుత్వం ఆదేశించిన సంగతి తెలిసిందే.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

సత్తెనపల్లి: 80085 73171 పెదకూరపాడు: 80088 31888
నరసరావుపేట: 80085 73185 గురజాల: 80085 7 3176

? వైకుంఠపురం వేంకటేశ్వరస్వామి ఆలయానికి వెనుక దిక్కున ఉన్న రోడ్డుపై వెళ్లడానికి వీలులేని విధంగా కొంత మంది గేదెలు అడ్డంగా కట్టేస్తున్నారు. - సురేష్
✓ రహదారిపై గేదెలు కట్టకుండా చూస్తాం. వెంటనే వారికి నోటీసులు ఇస్తాం. - సుధాకర్, పంచాయతీ కార్యదర్శి
– న్యూస్‌టుడే, అమరావతి

జాతీయ కుస్తీ పోటీలకు ఎంపిక

సాహితీ

అచ్చంపేట, న్యూస్‌టుడే: ఇటీవల విజయవాడలో జరిగిన రాష్ట్ర స్థాయి కుస్తీ పోటీల్లో అచ్చంపేట కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థిని నందిగం సాహితీ ప్రతిభ చాటి జాతీయ స్థాయి కుస్తీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి జ్యోతిర్మయి తెలిపారు. ఈ నెల 27, 28, మార్చి 1వ తేదీ తమిళనాడు రాష్ట్రం సేలంలో జరిగే జాతీయ పోటీల్లో పాల్గొంటుందన్నారు.

తాగునీటి ఎద్దడి రానీయొద్దు

మాట్లాడుతున్న ఎంపీపీ పద్మ

బెల్లంకొండ, న్యూస్‌టుడే: రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో నీటి ఎద్దడి లేకుండా మండల అధికారులు చర్యలు తీసుకోవాలని ఎంపీపీ చెన్నపురెడ్డి పద్మ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో తాగునీటి ట్యాంకులను శుభ్రం చేయాలన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు ప్రగతి పనులపై వివరించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించాలని, ప్రజలు సకాలంలో పన్నులు చెల్లించేలా చర్యలు తీసుకోవాలని ఆమె అధికారులను సూచించారు. జడ్పీటీసీ సభ్యుడు వెంకటరెడ్డి, ఎంపీడీవో సునీత తదితరులు పాల్గొన్నారు.

ఎలుకల నివారణపై అవగాహన

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: గుత్తికొండలో ఒకరోజు వరి పంటలో సామూహిక ఎలుకల నివారణ చేపట్టాలని ఏడీఏ శ్రీసత్యదేవరాయలు తెలిపారు. గురువారం మండలంలోని తుమ్మలచెరువులో వరి పంటలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన విషపు ఎరను రైతులకు ఉచితంగా పంపిణీ చేశారు. వ్యవసాయ సంచాలకులు ఎం.నరసయ్య, కె.హనుమంతరావు, పంచాయతీ కార్యదర్శి బి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

ముప్పాళ్ల: మండలంలో సామూహిక ఎలుకల నివారణ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఏవో శ్రీధర్‌రెడ్డి తెలిపారు. రైతులు పొలాల గట్ల పక్కన ఉన్న ఎలుకల బొరియలను గమనించి విషపు ఎరలను ఉంచడం ద్వారా వాటిని నివారించవచ్చన్నారు. మండలంలో రబీలో 1,396 హెక్టార్లలో వరి పంట సాగైందన్నారు.

తెదేపా నాయకుడిపై దాడి సరికాదు

గురజాల: తేలుకుట్లకు చెందిన తెదేపా నాయకుడు బత్తుల ఏడుకొండలుపై దాడిని బీసీ నాయకులు ఖండించారు. గురజాల తెదేపా కార్యాలయంలో నాయకులు విలేకరులతో మాట్లాడారు. ప్రజాస్వామ్యంలో దాడులకు ఆస్కారం లేదని, పల్లెల్లో ప్రశాంత వాతావరణానికి ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ప్రయత్నిస్తున్నారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే కాసు మహేశ్‌రెడ్డి రెచ్చగొడుతూ పల్నాడు గడ్డపైన ఉన్న ప్రశాంతతను దెబ్బతీస్తున్నారని ఆరోపించారు. సమావేశంలో నాయకులు పెదనెమలు, శ్రీను, కొండలు, నీలరాజు, మక్కెన శ్రీను, చౌడయ్య పాల్గొన్నారు.

కేసు నమోదు.. గురజాల గ్రామీణ: తేలుకుట్లకు చెందిన తెదేపా నాయకుడు బత్తుల ఏడుకొండలుపై దాడి చేసిన కేసులో వైకాపా నేతలు చెన్నయ్య, ప్రేమ్, గురువేదితోపాటు మరికొందరిపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. పులిపాడు శివారులో కాపుకాసి కర్రలు, కత్తులతో దాడి చేసి గాయపరచగా, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు. నిందితులు పరారీలో ఉన్నారన్నారు.

హింసాత్మక రాజకీయాలు మానుకోవాలి

మాట్లాడుతున్న కూటమి నాయకులు

దాచేపల్లి, న్యూస్‌టుడే: రాజకీయ కక్షలు, దాడుల సంస్కృతి వైకాపా నాయకులు మానుకోవాలని, ప్రజాస్వామ్యాన్ని బలహీనపరిచే హింసాత్మక రాజకీయాలకు ముగింపు పలకాలని కూటమి నేతలు కోరారు. దాచేపల్లిలోని తెదేపా కార్యాలయంలో గురువారం నాయకులు మాట్లాడుతూ బత్తుల ఏడుకొండలుపై వైకాపా మూకలు చేసిన దాడిని ఖండించారు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థపై దాడి అన్నారు. అధికారాన్ని కోల్పోయిన వైకాపా కార్యకర్తల ప్రవర్తనలో మార్పు రాలేదన్నారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండు చేశారు. తెదేపా మండల అధ్యక్షుడు నారాయణ, అహ్మద్‌షరీఫ్, రాంబాబు, కృష్ణ, పుల్లయ్య, తిరుమల కుమార్, భాస్కర్‌రావు, శ్రీనివాసరావు, నాగేశ్వరరావు, బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

అంతరాయాల్లేని విద్యుత్తు సరఫరా

ఫీడర్ల పునరుద్ధరణ

అచ్చంపేట ఉపకేంద్రంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కొత్త చిగురుపాడు ఫీడర్

అచ్చంపేట, క్రోసూరు, న్యూస్‌టుడే: అచ్చంపేట మండలంలోని విద్యుత్తు ఉపకేంద్రాల పరిధిలోని వినియోగదారులు, రైతుల సమస్యలు తీరనున్నాయి. ఏళ్ల తరబడి ప్రతిపాదనలకే పరిమితమైన విద్యుత్తు ఫీడర్ల విభజన, కొత్తలైన్ల ఏర్పాటు ద్వారా సేవలు మెరుగు పడనున్నాయి. విద్యుత్తు అంతరాయాలు తొలగనున్నాయి. చిగురుపాడు, చామర్రు, ఆరికేజ్ పాఠం ఫీడర్ల పరిధిలో వ్యవసాయ కనెక్షన్లు, డొమెస్టిక్ కనెక్షన్ల విభజనకు, 24 గంటలు సరఫరా అందేలా చర్యలు చేపట్టారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో పునరుద్ధరించిన పంపిణీ రంగ పథకం (ఆర్డీఎస్ఎస్) కింద రూ. 60 లక్షలతో మూడు గ్రామాలకు కలిపి కొత్త విద్యుత్తు లైన్ నిర్మించారు. అచ్చంపేట విద్యుత్తు ఉపకేంద్రంలో చిగురుపాడుకు ప్రత్యేక ఫీడర్ ఏర్పాటు చేశారు. ఈ ఫీడర్ పరిధిలో 800 వ్యవసాయ, 1200 డొమెస్టిక్ సర్వీసులు ఉన్నాయి. వ్యవసాయ కనెక్షన్ల పరిధిలో మరమ్మతులు అవసరమైతే ఆ సమయంలో డొమెస్టిక్ సర్వీసులకు సరఫరా నిలిపివేయకుండా సేవలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లు చేసినట్లు ఏఈ శ్రీనివాసరెడ్డి తెలిపారు.

మరో రెండు ఫీడర్లు విభజనకు అనుమతులు

చింతపల్లి, కొత్తపల్లి, చెరుకుపాలెం గ్రామాలకు కలిపి చింతపల్లి ఫీడరులో వ్యవసాయ, డొమెస్టిక్ సర్వీసులకు అంతరాయం లేకుండా ఏర్పాట్లు చేసేందుకు రూ. 60 లక్షలు మంజూరైంది. కస్తల, అంబడిపూడి, కోనూరుతోపాటు మరో కొత్త ఫీడర్ ఏర్పాటుకు రూ. 75 లక్షలు మంజూరైనట్లు ఏఈ తెలిపారు.

ప్రత్యామ్నాయ లైన్.. మండల పరిధిలో విద్యుత్తు అంతరాయం లేకుండా ఊటుకూరు నుంచి అచ్చంపేట వరకు 10 కిలోమీటర్ల ప్రత్యామ్నాయ విద్యుత్తు లైన్ నిర్మాణం రూ. 1.50 కోట్లతో పూర్తి చేశారు. అచ్చంపేట నుంచి వల్లగిరి వరకు ప్రత్యామ్నాయ విద్యుత్తు లైన్ నిర్మాణం ఆర్అండ్‌బీ, అటవీ శాఖ అడ్డంకులతో నిలిచిపోయింది.

సున్నపు మిల్లుల వ్యాపారుల సమస్యలు తీర్చరూ..

చంద్రబాబుకు సమస్యను వివరిస్తున్న ఎమ్మెల్యే యరపతినేని

పిడుగురాళ్ల, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబును ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు రాష్ట్ర సచివాలయంలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. పిడుగురాళ్లలో సున్నపు మిల్లుల వ్యాపారుల సమస్యలను వివరించారు. గత ఎన్నికల ప్రచారానికి పిడుగురాళ్లకు వచ్చినప్పుడు పల్వరైజర్ మిల్లుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారని చంద్రబాబుకు గుర్తు చేశారు. సమస్యను పరిష్కరిస్తామని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా తీరు మారలేదు

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: గత ఎన్నికల్లో వైకాపాకు ప్రజలు తగిన బుద్ధి చెప్పినా దాడుల సంస్కృతి మాత్రం మానలేదని ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు మండిపడ్డారు. తేలుకుట్లకు చెందిన తెదేపా నాయకుడు బత్తుల ఏడుకొండలుపై వైకాపా మూకలు దాడి చేసి తీవ్రంగా గాయపరిచిన విషయం తెలిసిందే. గుంటూరు ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న ఆయనను ఎమ్మెల్యే యరపతినేని, ఆయన కుమారుడు నిఖిల్ గురువారం పరామర్శించారు. దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని పోలీసులకు సూచించారు. అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి ఆర్థిక సహాయం చేశారు. మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను కోరారు. ఆయన వెంట మండల తెదేపా కన్వీనర్ లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఎత్తిపోతల పథకాలు పునరుద్ధరించండి

మాట్లాడుతున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు: రైతు శ్రేయస్సు కోసం ఏర్పాటు చేసిన ఎత్తిపోతల పథకాలను గత వైకాపా సర్కారు పట్టించుకోలేదని, వాటి నిర్వహణ లేక సాగునీరు అందక రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పేర్కొన్నారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో గురువారం ఆయన మాట్లాడారు. ఎత్తిపోతల పథకాల పునరుద్ధరణ, గోదావరి-పెన్నా అనుసంధాన పనులు పట్టాలెక్కించాలని ప్రభుత్వాన్ని కోరారు. వ్యవసాయం, పాడి పరిశ్రమపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పెదకూరపాడు నియోజకవర్గంలో 25ఏళ్ల కిందట ఏర్పాటు చేసిన పలు ఎత్తిపోతల పథకాలు మరమ్మతులకు గురయ్యాయన్నారు. ఆయా పథకాల కింద 1.50లక్షల ఎకరాలు ఉందన్నారు. ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని కోరారు.

రైతులకు ఉత్తమ సేవలు అందించాలి

అమరావతి: గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేస్తున్న బ్యాంకులు రైతులకు ఉత్తమ సేవలు అందించి, వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడాలని ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ కోరారు. గురువారం లింగాపురంలో నూతనంగా ఏర్పాటు చేసిన కోస్టల్ బ్యాంకు 59వ శాఖ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం రైతులకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించారు. కోస్టల్ బ్యాంకు ఎండీ, సీఈవో వేణుగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ రైతులు తీసుకునే పంట రుణాలు సకాలంలో చెల్లిస్తే బ్యాంకు అభివృద్ధితోపాటు రైతులకు పరపతి పెరుగుతుందన్నారు. బ్యాంకు సీఆర్వో సత్యనారాయణ, కంపెనీ సెక్రటరీ నాగలక్ష్మి, రీజినల్ మేనేజర్ హరి ప్రసాద్, బ్రాంచి మేనేజర్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

సభ్యత్వ నమోదులో నాయకులు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: పార్టీ కార్యకర్తల సంక్షేమమే లక్ష్యంగా జనసేన సభ్యత్వం ప్రారంభించినట్లు ఆ పార్టీ నియోజకవర్గ నాయకుడు రామాంజనేయులు తెలిపారు. గురువారం మాచర్లలోని జనసేన కార్యాలయం వద్ద పార్టీ సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ప్రతి కార్యకర్త సభ్యత్వం పొందాలన్నారు. జిల్లాలో అత్యధిక సభ్యత్వాలు మాచర్ల నియోజకవర్గంలో చేపట్టేలా జన సైనికులు కృషి చేయాలని కోరారు.

ఏపీ జేఏసీ సత్తెనపల్లి తాలుకా ఛైర్మన్‌గా మణిరావు

ఎన్నికైన సభ్యులు

సత్తెనపల్లి, న్యూస్‌టుడే: ఏపీ జేఏసీ సత్తెనపల్లి తాలుకా ఛైర్మన్‌గా స్థానిక ఎన్జీవోస్ అసోసియేషన్ అధ్యక్షుడు పెండెం మణిరావు ఎన్నికయ్యారు. పట్టణంలోని ఎన్జీవోస్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కార్యదర్శిగా పి.రమేష్ బాబు, కోఛైర్మన్లుగా ఎన్.నాగేశ్వరరావు, కె.శివారెడ్డి, వైస్‌ఛైర్మన్లుగా బి.కొండలరావు, జి.సునీల్‌బాబు, సీహెచ్ అగస్టస్‌బాబు, జె.లక్ష్మీనారాయణ, సంయుక్త కార్యదర్శులుగా ఎస్‌కే కరిముల్లా, ఎం.చంద్రశేఖర్, కె.కోటేశ్వరరావు, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా పి.అశోక్‌కుమార్ ఎన్నికయ్యారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు, ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులు, కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని జేఏసీ బాధ్యులు చెప్పారు.

1న గురుకుల ప్రవేశ పరీక్ష

అచ్చంపేట, న్యూస్‌టుడే: స్థానిక బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 5వ తరగతి, జూనియర్ ఇంటర్‌లో ప్రవేశాలకు మార్చి 1న ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు తెలిపారు. విద్యార్థులు, తల్లిదండ్రులు గమనించి సకాలంలో హాజరుకావాలని కోరారు.

నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యం

రెంటచింతల, న్యూస్‌టుడే: పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలని కరస్పాండెంట్ సైదయ్య కోరారు. గురువారం స్థానిక వైఆర్‌యస్ ఉన్నత పాఠశాలలో పది విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. గతేడాది 83 శాతం ఉత్తీర్ణత సాధించగా, ఈ ఏడాది నూరు శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షుడు అప్పిరెడ్డి, హెచ్ఎం చంద్రశేఖర్, వార్డెన్లు బేగ్, సుశీల, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నియంత్రికలోని రాగి తీగ చోరీ

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు నియంత్రికలోని రాగి తీగను చోరీ చేసిన ఘటన పులిపాడులో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన వెంకటనర్సయ్య పొలంలోని నియంత్రికను గుర్తుతెలియని వ్యక్తులు పగలగొట్టి, రాగి తీగను ఎత్తుకెళ్లారు. దీనిపై బాధితుడు విద్యుత్తు అధికారులు, పోలీసులకు ఫిర్యాదు చేశారు.

అంగన్‌వాడీ కేంద్రాలను మార్పు చేస్తాం

గురజాల గ్రామీణ, న్యూస్‌టుడే: అద్దె భవనాల్లో పిల్లలకు సరైన సౌకర్యాలు లేని అంగన్‌వాడీ కేంద్రాలను మార్పు చేస్తామని ఇన్‌ఛార్జి సీడీపీవో రత్నకుమారి తెలిపారు. కేంద్రాల పరిస్థితిపై ఈ నెల 26న 'పరాయి పంచన.. అంగన్‌వాడీలు' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన కథనానికి ఆమె స్పందించారు. అన్ని సౌకర్యాలు ఉన్న గదుల్లో కేంద్రాలను ఏర్పాటు చేస్తామన్నారు.

ఆక్రమణలు తొలగించాలి

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: వ్యాపారులు స్వచ్ఛందంగా ఆక్రమణలు తొలగించాలని కమిషనర్ వేణుబాబు కోరారు. గురువారం రోడ్డు విస్తరణలో భాగంగా మాచర్ల పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నుంచి పార్కు సెంటర్ వరకు ఆక్రమణల తొలగింపు చేపట్టారు.

నేడు పురపాలక సమావేశం

మాచర్ల పట్టణం: పురపాలక సంఘ కార్యాలయంలో శుక్రవారం సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు కమిషనర్ వేణుబాబు తెలిపారు. పురపాలక బడ్జెట్‌పై చర్చిస్తామని. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి పాల్గొంటారన్నారు.

పన్నుల వసూళ్లు వేగవంతం చేయండి

రెంటచింతల, న్యూస్‌టుడే: ఆర్థిక సంవత్సరం ముగుస్తున్నందున ఇంటి పన్ను వసూళ్లు వేగవంతం చేయాలని డీఎల్‌పీవో గబ్రూనాయక్ కోరారు. పంచాయతీ కార్యదర్శులతో జరిగిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని 11 గ్రామాల్లో రూ.1.25 కోట్లు వసూలు కావాల్సి ఉందని, ఇప్పటివరకు రూ.42.45 లక్షలే వసూలైందన్నారు.

వివాహిత ఆత్మహత్య

రెంటచింతల: మంచికల్లులో గురువారం తెల్లవారుజామున ఓ వివాహిత ఆత్మహత్యకు పాల్పడ్డారు. గ్రామానికి చెందిన మల్లేశ్వరి(35)కి కారంపూడికి చెందిన వీరాంజితో వివాహం జరిగింది. ఇరువురి మధ్య విభేదాలతో ఆమె కొంత కాలంగా మంచికల్లులో ఉంటున్నారు. ఆమె తీరుపై కుటుంబీకులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిసింది. మృతురాలి తల్లి వెంకమ్మ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విలువైన చిత్రాలు వృథా

అమరావతి, న్యూస్‌టుడే: పేరొందిన చిత్రకారులతో పదుల సంఖ్యలో గీయించిన విలువైన పెయింటింగ్ చిత్రాలను మూలన పడేశారు. అమరావతిలోని బస్టాండు ఎదురుగా కాలచక్ర మ్యూజియాన్ని 2014 నుంచి 2019 మధ్యలో వారసత్వ కేంద్రంగా మార్చారు. ఆ సమయంలో మ్యూజియంలో ఏర్పాటు చేయడానికి రూ.లక్షలు ఖర్చు చేసి చిత్రాలను గీయించారు. గత వైకాపా ప్రభుత్వంలో మ్యూజియాన్ని మూసేయడంతో చిత్రాలు కూడా మూలకు చేరాయి. వాటిని పర్యాటకుల సందర్శన ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

భారీగా పైపుల డంపింగ్

వాటర్ గ్రిడ్ పథకంలో భాగంగా కొన్ని రోజులుగా తాగునీటి సరఫరా పైపులు భారీగా మండలానికి తరలిస్తున్నారు. పనులు దక్కించుకున్న గుత్తేదారు సంస్థ వీటిని ప్రతిరోజూ లారీల్లో తీసుకొచ్చి డంపింగ్ చేస్తున్నారు. బ్రాహ్మణపల్లి నుంచి గంగిరెడ్డిపాలెం వరకు రోడ్డు వెంట పలుచోట్ల భారీగా నిల్వ చేస్తున్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు పైపులైను ఏర్పాటు చేయడంతో పాటు పక్కనే ఉన్న బెల్లంకొండ మండలానికి తీసుకెళ్లనున్నారు.

– న్యూస్‌టుడే, మాచవరం

కాశీవిశ్వేశ్వర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం

ఆలయంలో పూజలు చేస్తున్న భక్తులు

ఓర్వకలు (అచ్చంపేట), న్యూస్‌టుడే: మండలంలోని ఓర్వకల్లులో రూ.2 కోట్లతో నిర్మించిన కాశీవిశ్వేశ్వర స్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం వైభవంగా జరిగింది. గురువారం ఉదయం గణపతిపూజ, మూలమూర్తుల విగ్రహ స్థాపన, శాంతికల్యాణం, ధ్వజస్తంభ ప్రతిష్ఠ నిర్వహించారు. పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి పూజలు చేశారు.

వైభవంగా ముటుకూరు తిరునాళ్ల

వీరబ్రహ్మేంద్రస్వామి

దుర్గి, న్యూస్‌టుడే: ముటుకూరులో వీరబ్రహ్మేంద్రస్వామి తిరునాళ్ల వైభవంగా నిర్వహించారు. బుధవారం రాత్రి స్వామి కల్యాణం జరిపించారు. గురువారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. వేలాదిగా భక్తులు తరలివచ్చారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. తిరునాళ్ల సందర్భంగా గ్రామస్థులు 11 విద్యుత్తు ప్రభలను ఏర్పాటు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

ఆగని ఎర్రమట్టి తవ్వకాలు

ట్రాక్టరులో తరలిస్తూ..

నకరికల్లు, న్యూస్‌టుడే: ఎర్రమట్టికి డిమాండ్ ఉండటంతో ఇష్టారాజ్యంగా తవ్వేస్తున్నారు. అనుమతులు లేకుండా ప్రభుత్వ భూముల్లో తవ్వి సొమ్ము చేసుకుంటున్నారు. గుండ్లపల్లి ప్రధాన కుడికాలువ పక్కనే ఉన్న భూముల్లో మట్టి దోచేస్తున్నారు. ఇక్కడి నుంచి పలు పట్టణాలకు తరలిస్తున్నారు. కొంతకాలంగా తవ్వకాలు సాగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. టిప్పరు మట్టి రూ.12 వేల నుంచి రూ.15 వేల వరకు పలుకుతోంది. ఓ వ్యక్తి ఏకంగా కార్యాలయాన్ని తెరిచి మట్టిని విక్రయిస్తుండటం విశేషం.

నల్లమల అటవీ ప్రాంతంలోనూ.. నకరికల్లు మండల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలోనూ ఎర్రమట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. పొక్లెయిన్లు పెట్టి కొండలను తొలిచి, ట్రాక్టర్లలో మట్టిని తరలిస్తున్నారు. డీకే పట్టాలు, ప్రభుత్వ భూముల్లోనూ తవ్వకాలు చేపడుతున్నారు. ఇటుకల తయారీకి ఇదే మట్టిని వాడుతున్నారు. అనుమతులు లేకుండా రవాణా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారు.

రండి.. సహరి స్వీకరించండి

రంజాన్ ఉపవాస దీక్షాపరులకు భోజనం

సత్తెనపల్లి, న్యూస్‌టుడే

అబూబకర్ మసీదు వద్ద ఆహారం వడ్డిస్తున్న నిర్వాహకులు

శుభాల మాసం రంజాన్. ఈ మాసంలో చేసే పుణ్యాలకు సాధారణ రోజులతో పోల్చితే 70 రెట్ల అధిక ప్రయోజనం ఒనగూరుతుందని హదీసులు చెబుతున్నాయి. ఉపవాస దీక్షాపరుడితో సహరి లేదా ఇఫ్తార్ చేయించడం పుణ్యమని ముస్లిం సోదరులు భావిస్తారు. తెల్లవారకముందే నిద్రలేచి ఆహారం వండాలంటే మహిళలకు ఇబ్బందులుంటాయి.. ప్రయాణ సమయంలో ఎక్కడా ఆహారం దొరకని పరిస్థితి ఉంటుంది. సహరి వేళకు రండి.. రుచికర ఆహారం తినండంటూ యువజన సంఘాలు, మసీదు కమిటీలు దీక్షాపరులకు స్వాగతం పలుకుతున్నాయి. సహరికి వందల మందికి ఆహారం అందిస్తూ జిల్లాలో పలువురు ఆదర్శంగా నిలుస్తున్నారు.

✦ సత్తెనపల్లి పట్టణంలోని నరసరావుపేట రోడ్డులో అబూబకర్ మసీదు వద్ద నాలుగేళ్లుగా రంజాన్ ఉపవాస దీక్షాపరులకు తెల్లవారుజామునే భోజనం అందిస్తున్నారు. నెలంతా మసీదు వద్ద ఆహారం వడ్డిస్తున్నారు. రోజూ 300 నుంచి 400 మంది వరకు భోజనం చేస్తున్నారు. షబ్బే ఖద్ర్ రోజు 2 వేల మందికి ఆహారం అందిస్తున్నారు. చివరి రోజుల్లో ఉపవాస దీక్షాపరులు తెల్లవారుజామున 3.30 గంటల నుంచి సహరి సమయం ముగిసే వరకు ఆహారం అందుబాటులో ఉంటుంది. యువజన సంఘం, మసీదు అభివృద్ధి కమిటీ బాధ్యులు తమ సొంత నగదుతోపాటు దాతల సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ✦ ముప్పాళ్ల మండలం మాదల మసీదు వద్ద ఈ ఏడాది ఆహార పంపిణీని గ్రామ యువకులు ఏర్పాటు చేశారు. గత రెండేళ్లు స్థానికుడు మాబుసుభాని సహరి భోజన పంపిణీని నిర్వహించారు. ✦ నరసరావుపేట, చిలకలూరిపేట, వినుకొండ, పిడుగురాళ్ల, మాచర్ల, దాచేపల్లి, గురజాలలోనూ ఆహారం అందిస్తున్నారు. సహరి భోజన ఏర్పాటు కష్టమైనప్పటికీ రంజాన్ పుణ్యం కోసం వ్యయప్రయాసలు ఒనగూర్చి కొందరు పంపిణీ చేస్తున్నారు.

సమస్యాత్మక భూముల పరిశీలన

భూ యజమానులతో మాట్లాడుతున్న తహసీల్దార్ కిరణ్‌కుమార్

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: భూముల సమస్యల పరిష్కారానికి రెవెన్యూ క్లినిక్‌లు కృషి చేస్తున్నాయని తహసీల్దార్ కిరణ్‌కుమార్ తెలిపారు. మాచర్లలో సర్వే నంబరు 198లో ఆంజనేయస్వామి ఆలయ భూములు పరిరక్షించాలని రెవెన్యూ క్లినిక్‌లో ఫిర్యాదు చేశారు. దీంతో గురువారం తహసీల్దారు భూమిని పరిశీలించారు. ఆ భూమి తమదని ఓ వైపు రియల్ ఎస్టేట్ వ్యాపారులు, మరోవైపు ఆలయ పూజారులు, ట్రస్టీలు చెబుతున్నారు. సంబంధిత పత్రాలు తీసుకురావాలని వారికి తహసీల్దారు సూచించారు. అలాగే రాయవరం గ్రామ సమీపంలోని మరో వివాదాస్పద భూమిని కూడా పరిశీలించారు.

జీవిత బీమాతో ఆర్థిక రక్షణ

మల్లమ్మ సెంటర్ (నరసరావుపేట), న్యూస్‌టుడే: జీవితబీమాతో ప్రతి కుటుంబానికి ఆర్థిక రక్షణ లభిస్తుందని ఎస్‌బీఐ లైఫ్ ప్రాంతీయ సంచాలకుడు విద్యాధర్ సావంత్ అన్నారు. నరసరావుపేట పట్టణం కోటప్పకొండ రోడ్డులో ఎస్‌బీఐ లైఫ్ నూతన శాఖను గురువారం ఆయన ప్రారంభించి మాట్లాడుతూ ఎస్‌బీఐ లైఫ్‌లో పొదుపు చేసుకోవడం వల్ల జీవితానికి భద్రతతో పాటు, పిల్లల భవిష్యత్తు, ఆరోగ్య సహాయం, రుణ సదుపాయాలు పొందవచ్చన్నారు. బీమా సంస్థలో పని చేసే లైఫ్ మిత్రలు నరసరావుపేట శాఖ అభ్యున్నతికి కృషిచేయాలన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు మేలు కలిగించే పాలసీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆయన వెంట ప్రాంతీయ మేనేజర్ బి.రాజేష్, ఎస్‌బీఐ బ్యాంకు ఆర్.ఎం రవికుమార్, డిప్యూటీ రీజినల్ మేనేజర్ భవాని శంకర్ తదితరులు ఉన్నారు.

వివాహేతర సంబంధంతోనే హత్య?

రాజుపాలెం, న్యూస్‌టుడే: ఉప్పలపాడులో బుధవారం జరిగిన మల్లేశ్వరి(45) హత్య కేసును పోలీసులు ఛేదించినట్లు తెలుస్తోంది. మల్లేశ్వరి హత్య ఘటనలో ఆమె భర్త కూడా ఉన్నట్లు పోలీసుల ప్రాథమిక విచారణలో వెల్లడైంది. వివాహేతర సంబంధం నేపథ్యంలోనే హత్య జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

మాచర్ల పట్టణం, న్యూస్‌టుడే: ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడటంతో ఓ వ్యక్తికి గాయాలైన ఘటన గురువారం జరిగింది. వెల్దుర్తి మండలం లోయపల్లి గ్రామానికి చెందిన కొండలు ద్విచక్ర వాహనంపై దుర్గికి వెళుతుండగా.. మార్గమధ్యలో వాహనం అదుపుతప్పి కింద పడ్డాడు. గాయపడిన అతడిని స్థానికులు 108 వాహనంలో మాచర్ల ప్రభుత్వా సుపత్రికి తరలించారు.

దాడి కేసులో ఆరుగురికి జరిమానా

నరసరావుపేట లీగల్: అక్రమంగా ఇంట్లోకి ప్రవేశించి దాడికి పాల్పడిన కేసులో నేరం రుజువు కావటంతో ఆరుగురు నిందితులకు జరిమానా విధిస్తూ ప్రధాన జూనియర్ సివిల్ న్యాయాధికారి కోర్టు గురువారం తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ కథనం మేరకు స్వల్ప వివాదం నేపథ్యంలో 2000 సంవత్సరం జూన్ 12న పట్టణ శివారు కేవీస్పీ కాలనీకి చెందిన మస్తాన్‌పై అదే ప్రాంతానికి చెందిన అన్నపురెడ్డి శివయ్య, యోగయ్య, సాయి, సత్యనారాయణ, యోగేష్, ఏసుదాసు దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు గ్రామీణ పోలీసులు ఆరుగురిపై కేసు నమోదు చేశారు. ప్రాథమిక దర్యాప్తు అనంతరం నిందితులను అరెస్టు చేసి కోర్టులో అభియోగపత్రం దాఖలు చేశారు. విచారణలో నేరం రుజువు కావటంతో ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున జరిమానా విధిస్తూ న్యాయాధికారి ఆశీర్వాదంపాల్ తీర్పు చెప్పారు. ఏపీపీ కల్పన ప్రాసిక్యూషన్ నిర్వహించారు.

గ్రామీణ నేపథ్యం.. ఆట అద్భుతం

కొమెరపూడి, నందిగామ (సత్తెనపల్లి గ్రామీణ), న్యూస్‌టుడే

మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు చదువులోనే కాదు ఆటల్లోను రాణిస్తున్నారు. సాధారణ రైతు, వ్యవసాయ కూలీ కుటుంబాలకు చెందిన వారంతా బంతులతో మైదానంలో దిగారంటే అబ్బురపరిచే ఆటను ప్రదర్శిస్తున్నారు. జడ్పీ ఉన్నత పాఠశాలలకు చెందిన వీరు డివిజన్, జిల్లా, రాష్ట్రస్థాయి జట్లలో స్థానం సంపాదించి జాతీయస్థాయిలో ప్రతిభ కనబరుస్తున్నారు. కొమెరపూడికి చెందిన మేక కార్తిక్, షేక్ మస్తానీ సాఫ్ట్‌బాల్ జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కాగా, వారికి పీఈటీ సుబ్బారావు తర్ఫీదు ఇస్తున్నారు. న్యూదిల్లీలో ఏప్రిల్‌లో అండర్-14 బాలికల జాతీయస్థాయి పోటీలో మస్తానీ, బాలుర పోటీలో మేక కార్తిక్ రాష్ట్రజట్లలో పాల్గొననున్నారు.

కొమెరపూడి పాఠశాలకు చెందిన **జూలకంటి ధనలక్ష్మి** గత నవంబరులో కడప జిల్లా రైల్వేకోడూరులో జరిగిన బేస్‌బాల్ అండర్-19 బాలికల రాష్ట్ర స్థాయి పోటీలో జిల్లా జట్టులో పాల్గొంది. జట్టు రన్నరప్‌గా నిలిచేందుకు ప్రతిభ కనబరిచింది. రాష్ట్రజట్టులో స్థానం పొంది ఇటీవల న్యూదిల్లీలో జరిగిన పోటీలో తలపడింది. సాఫ్ట్‌బాల్ రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొని జట్టును ప్రథమ స్థానంలో నిలిపింది.

కొమెరపూడి పాఠశాల విద్యార్థి **తలపల సుధీర్** అనకాపల్లిలో జరిగిన సాఫ్ట్‌బాల్ రాష్ట్రస్థాయి పోటీలో జిల్లా జట్టు తరపున ఆడి జట్టు రెండో స్థానం సాధించడంలో చొరవ చూపాడు. బాపట్ల జిల్లాలో జరిగిన పోటీలో గుంటూరు జిల్లా జట్టు తరపున పాల్గొన్నాడు. జాతీయ పోటీలకు ఎంపికై మహారాష్ట్రలోని నాగపూర్‌లో అండర్-19 సాఫ్ట్‌బాల్ పోటీలో రాష్ట్ర జట్టులో రాణించాడు.

నందిగామ పాఠశాలకు చెందిన **మోడి మనోహర్** ఫుట్‌బాల్, హాకీ, సెపక్‌తక్రాలో రాణిస్తున్నాడు. 2023 నుంచి వరుసగా రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటున్నాడు. రాజస్థాన్‌లో జరిగిన హాకీ సబ్‌జూనియర్స్ జాతీయస్థాయి పోటీలో పాల్గొన్నాడు. రెండేళ్లుగా సెపక్‌తక్రా రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రతిభ చూపుతున్నాడు.

(c) eenadu

ఈనాడు, పార్వతీపురం మన్యం

గిరి శిఖర రోడ్లకు అటవీ శాఖ మోకాలడ్డు

మాకెందుకు ఈ నిబంధనాలు!

ఉమ్మడి జిల్లాలో సుమారు వంద గ్రామాలు గిరిశిఖరాలు, అడవుల మధ్య ఉన్నాయి. సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ఏ చిన్న అవసరం వచ్చినా గిరిజనులు కిలోమీటర్ల మేర కొండలు, గుట్టలు దాటి కిందకు దిగుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో డోలీలే దిక్కవుతున్నాయి. నడకకు అనువుగా లేని దారుల్లో అష్టకష్టాలు పడుతున్నారు. సకాలంలో వైద్య సేవలందక పలువురు ఊపిరి వదిలేస్తున్నారు.

మన్యం జిల్లా పరిధిలో డోలీ మోతలతో 81 గిరిజన గ్రామాల ప్రజలు ఏటేటా పొదుపున అవస్థలు పడుతున్నారు. మూడు నెలల క్రితం ఆయా ప్రాంతాలకు రోడ్లు వేసేందుకు రూ.109.40 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. వీటన్నింటికీ అటవీ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. పంచాయతీరాజ్, ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులు, డ్వామా పీడీ, జిల్లా అటవీ శాఖాధికారులతో జిల్లా కలెక్టర్ చర్చించారు. దీంతో కొన్ని పరిమితులతో సమ్మతించారు. జనవరిలో కొన్నింటికి అనుమతులు వచ్చినా ఇప్పటికీ ప్రారంభించని పరిస్థితి.

● కొమరాడ మండలంలోని మూడు రోడ్లకు సంబంధించి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు పంపారు. మసిమండ నుంచి తీగలపాడుకు 3.7 కి.మీ, లాంజ-వనబాడి 2.174 కి.మీ, చినకేఖ నుంచి పెదకేఖ వరకు 2.05 కి.మీ మేర రోడ్ల పనులు ప్రారంభం కావాలి.

పాము కాటుకు గురైన వ్యక్తిని డోలీలో తీసుకొస్తున్న రేగ పుణ్యగిరివాసులు. రహదారి లేక ఈ కష్టాలు తప్పడం లేదు

కదలని పనులు

● విజయనగరం జిల్లా ఎస్.కోట మండలంలోని పల్లపు దుంగాడ సహా పరిసర ప్రాంతాల కష్టాలు చూసి 2018లో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.4.89 కోట్లతో దబ్బగుంట నుంచి 7.50 కి.మీ. మేర రోడ్డు మంజూరైంది. 4.81 హెక్టార్ల అటవీ భూములు అవసరం కాగా.. 2021 జూన్‌లో ఒప్పందం చేసుకుని ఫేజ్-1 కింద 22 కల్వర్టులతో రోడ్డు నిర్మాణానికి చదును చేశారు. సుమారు రూ.2.12 కోట్లు వెచ్చించారు. అటవీశాఖకు పెద ఖండేపల్లి ప్రాంతంలో భూమి ఇచ్చేందుకు అధికారులు అంగీకరించారు. ఈ ప్రక్రియ పూర్తికాక సంబంధిత అధికారులు మోకాలడ్డారు. దీంతో రెండో దశ పనులు ముందుకు కదల్లేదు. ప్రస్తుత అంచనా వ్యయం రూ.6.50 కోట్లకు పెరిగింది.

● బొబ్బిలి మండలం కేశాయివలసకు పీఎంజీఎస్‌వై కింద రూ.7.95 కోట్లు మంజూరయ్యాయి. అభ్యంతరాలతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. సుమారు తొమ్మిది కిలో మీటర్ల రహదారి అభివృద్ధికి నోచుకోక గిరిపుత్రులు అవస్థలు పడుతున్నారు.

పరిశ్రమల ఏర్పాటుకు సహకరించండి

ఎమ్మెల్యే విజయచంద్ర

పార్వతీపురం, న్యూస్‌టుడే: అణగారిన వర్గాల పరిశ్రమల ఏర్పాటు చేసుకుని, ఆర్థిక స్వావలంబన సాధిస్తే.. అది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని ఎమ్మెల్యే విజయచంద్ర పేర్కొన్నారు. శాసనసభలో గురువారం ఆయన మాట్లాడారు. యువతను వ్యాపార రంగంలోకి ఆహ్వానించేలా చర్యలు అవసరమన్నారు. పారిశ్రామిక పార్కుల్లో ఎస్సీ, ఎస్టీలు యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు భూమి కేటాయింపుల్లో ప్రత్యేక కోటా అమలు చేయాలని కోరారు. మౌలిక సదుపాయాల కల్పనకు రాయితీలు అందజేయాలన్నారు. నైపుణ్యాభివృద్ధిలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలని అభ్యర్థించారు. ప్రభుత్వ టెండర్లలో ప్రాధాన్యమివ్వాలని, స్టార్టప్ పాలసీలో ప్రోత్సాహకాలు, ఆహారశుద్ధి, చేతి వృత్తులు, గనులు, వ్యవసాయాధారిత పరిశ్రమల్లో ప్రత్యేక ప్యాకేజీలు అమలు చేయాలన్నారు. మహిళా పారిశ్రామికవేత్తలకు అదనంగా రాయితీలు అందజేయాలని సభలో కోరారు. ఆర్టీసీ అద్దె బస్సులు నడుపుతున్న యజమానులకు రాయితీని త్వరితగతిన విడుదల చేయాలని విన్నవించారు.

రోడ్డన్నారు.. రాళ్లేశారు!

కురుపాం మండలంలోని కోసంగూడ నుంచి గొమ్మిగూడ, తోలుంగూడ వెళ్లే మట్టి రోడ్డు దుస్థితి ఇది. గత ప్రభుత్వం రహదారి వేస్తామని చెప్పి ఇలా దారి పొడవునా రాళ్లు వేసి వదిలేసింది. రాకపోకలు సాగించలేకపోతున్నామని వాహన చోదకులు, గ్రామస్థులు వాపోతున్నారు. సమస్యను పరిశీలించి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు. - న్యూస్‌టుడే, కురుపాం గ్రామీణం



ఇన్‌ఛార్జుల ఇంజినీరింగ్ శాఖ

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ(ఐటీడీఏ) పార్వతీపురం, సీతంపేటలోని ఇంజినీరింగ్ శాఖ.. అధికారుల లేమితో సతమతమవుతోంది. కీలక పోస్టులు ఖాళీగా ఉండటంతో ఇన్‌ఛార్జులతో నెట్టుకొస్తున్నారు. కొంతమంది ఉద్యోగ విరమణ చేస్తుండడం.. మరికొందరు బదిలీపై వెళ్లడంతో వారి స్థానాల్లో కొత్తవారి నియామకం జరగడం లేదు. దీంతో గిరిజన ప్రాంతాల్లో చేపట్టే పనుల నిర్వహణ, నాణ్యత పర్యవేక్షణ ప్రశ్నార్థకంగా మారుతోంది.

జిల్లాలోని ఐటీడీఏ ద్వారా మంజూరు చేసే రహదారులు, ఆదివాసీ గిరిజన సంఘాల భవనాలు, అంగన్‌వాడీ కేంద్రాలు, తరగతి గదులు, క్రీడా మైదానాల ఏర్పాటు వంటి అభివృద్ధి పనులను నిర్వహించేందుకు గిరిజన సంక్షేమ ఇంజినీరింగ్ శాఖను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఐటీడీఏ పరిధిలో ఈ శాఖకు ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్(ఈఈ)తో పాటు ప్రతి సబ్‌డివిజన్‌కు ఒక డిప్యూటీ ఇంజినీర్(డీఈ), అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ)ల పోస్టులను కేటాయించారు. కార్యాలయంలో సూపరింటెండెంట్, సీనియర్, జూనియర్ సహాయకులు, టైపిస్టు పోస్టులను మంజూరు చేసింది.

గతమెంతో ఘనం

జిల్లాలోని గిరిజన ప్రాంతాల అభివృద్ధిలో ఐటీడీఏ ఇంజినీరింగ్ శాఖ గతంలో కీలక పాత్ర పోషించింది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులతో మారుమూల గిరిజన గ్రామాల్లో పలు నిర్మాణాలు చేపట్టింది.

డీఈలు లేక..

★ మంజూరయ్యే పనులు చేపట్టడం, పర్యవేక్షించడంలో కీలక పాత్ర పోషించే డిప్యూటీ ఇంజినీర్ల పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భద్రగిరిలో పనిచేసిన అధికారి ఇటీవల ఉద్యోగ విరమణ చేశారు. ఆ స్థానంలో కొత్తవారిని నియమించలేదు.

★ పార్వతీపురం డీఈ పోస్టు ఖాళీగా ఉండటంతో ఈఈ మణిరాజ్ ఇన్‌ఛార్జి బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సాలూరులో సైతం డీఈ లేక ఏఈకి ఇన్‌ఛార్జి బాధ్యతలు అప్పగించారు. సీతంపేటలోనూ ఏఈ భూషణరావు ఇన్‌ఛార్జి డీఈగా పనిచేస్తున్నారు.

పదిమంది ఏఈలు అవసరం

★ పార్వతీపురం ఐటీడీఏ పరిధిలోని భద్రగిరి సబ్‌డివిజన్‌లో మూడు ఏఈ పోస్టులకు ఇద్దరు, పార్వతీపురంలో ముగ్గురికి ఒకరు, సాలూరులో ముగ్గురికి ఇద్దరు చొప్పున ఉన్నారు.

★ సీతంపేట ఐటీడీఏ పరిధిలో 11 మందికి గాను అయిదుగురు మాత్రమే ఉన్నారు.

బాలల ఆరోగ్యం లెక్కలకే పరిమితం!

వసతిగృహాల్లో అరకొరగా వైద్య పరీక్షలు

న్యూస్‌టుడే, పార్వతీపురం

జిల్లాలోని గిరిజన సంక్షేమ వసతి గృహాల్లో పిల్లల ఆరోగ్యం రోజురోజుకూ ప్రశ్నార్థకంగా మారుతోంది. దసరా సెలవుల సమయంలో కురుపాం పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు పచ్చ కామెర్లతో మృతిచెందడం ఆందోళనకు గురిచేసింది. అనంతరం ఇక్కడ వైద్యశిబిరం నిర్వహించగా పలువురు వ్యాధి బారిన పడినట్లు తెలిసింది.

ఆశ్రమ పాఠశాలల్లో ప్రతి వారం ఏఎన్ఎం, ఎంఎల్‌హెచ్‌పీలు, నెలకోసారి పీహెచ్‌సీ వైద్యులు విద్యార్థులకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించాలి. ఎవరైనా అనారోగ్యంతో ఉంటే వెంటనే ఆసుపత్రికి తరలించి, తక్షణం వైద్యం అందించాలి. క్షేత్ర స్థాయిలో అలా జరగడం లేదు. అస్వస్థతగా ఉన్నవారినే పరిశీలించి వెళ్లిపోతున్నారు. వైద్యులు ఆదితే. రోజుకు గరిష్ఠంగా 25 మందికి మాత్రమే వైద్యపరీక్షలు నిర్వహించాలన్న నిబంధన ఉండటంతో అంతకు మించి చేయలేమని చెబుతున్నారు. దీనివల్ల ఆశ్రమ పాఠశాలల్లో వందలాది మందికి ఒకసారి పరీక్షలు వీలు కావడం లేదు.


విద్యార్థుల ఆరోగ్య నివేదిక పుస్తకంలో అన్నీ ఖాళీలే!

కార్డుల నిర్వహణ ఏదీ?

విద్యార్థుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకుని.. నమోదు చేయడానికి రాష్ట్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా వైద్యారోగ్య శాఖ ప్రత్యేకంగా నివేదిక కార్డులు అందించింది. అవి నామమాత్రంగా మారుతున్నాయి. తనిఖీల సమయాల్లో వివరాలు పొందుపరచడం లేదు. దీంతో ప్రతిసారీ పరీక్షలు చేసి, కొత్తగా వైద్య సేవలందించాల్సిన పరిస్థితి. కార్డుల నిర్వహణ సక్రమంగా ఉంటే ఆరోగ్య పరిస్థితి ఎప్పటికప్పుడు మెరుగు పర్చవచ్చు. ఆర్బీఎస్‌కే ఇచ్చిన కార్డుల్లో విద్యార్థి పేరు, ఫోను నంబరు, తరగతి రాసి, బీరువాల్లో భద్రపరిచారు. గతేడాది బంగారు భవిత పేరుతో మూడేళ్ల కాలపరిమితితో ఇచ్చిన కార్డుల నిర్వహణా ఇంతే. 2026-27వరకు వాటిని ఉపయోగించాల్సి ఉన్నా కానరావడం లేదు. కార్డుల్లో నమోదు సక్రమంగా జరిగితే రేగిడిలో చదువుతున్న విద్యార్థిని హృదయ సంబంధ వ్యాధితో మరణించి ఉండేది కాదు.

అభాకార్డులు ఉంటే మేలు..

ఆయుష్మాన్ భారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య కార్డులను, విశిష్ట ఆరోగ్య సంఖ్యను కేటాయిస్తున్నారు. ఇవి ఉంటే ఏ ఆసుపత్రికి వెళ్లినా వారి ఆరోగ్యచరిత్ర వైద్యులకు ఒక క్లిక్‌తో తెలిసిపోతుంది. ఆశ్రమ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల్లో చాలా మందికి ఈ కార్డులు లేవు. కారణాలను వైద్యఆరోగ్య శాఖ అధికారుల వద్ద ప్రస్తావిస్తే, ఆధార్‌తో అనుసంధానమైన ఫోను నంబర్లు ఎవరి దగ్గర ఉండకపోవడం వల్ల అభాకార్డులు, సంఖ్య నమోదుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని చెబుతున్నారు. ఫలితంగా పిల్లల ఆరోగ్యస్థితిని ట్రాకింగ్ చేయడం కష్టం అవుతుందనేది వైద్యులు చెబుతున్న మాట.

పరీక్షలు చేస్తున్నాం.... విద్యార్థులకు ప్రతి వారం వైద్య పరీక్షలు చేస్తున్నాం. తనిఖీల సమయాల్లో కార్డులు ఇస్తే వివరాలు నమోదు చేస్తాం. అభాకార్డులు తీసుకుంటే ఆసుపత్రిలో చికిత్సకు అవసరమైన సమాచారం వైద్యులకు అందుబాటులో ఉంటుంది. - డాక్టర్ భాస్కరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి

మృత్యుమార్గాలు.. పోతున్నాయ్ ప్రాణాలు

బ్లాక్ స్పాట్ల వద్ద కానరాని చర్యలు

● ఇటీవల తోటపల్లికి చెందిన యువకుడు రాత్రివేళ స్కూటీపై వస్తుండగా అడ్డాపు శిల సమీపంలో ట్రాక్టర్ ఢీకొని మృతిచెందాడు.

● కొన్నాళ్ల క్రితం పట్టణంలోని ఎస్ఎన్‌పీ కాలనీకి చెందిన యువకుడు పై వంతెన మలుపు వద్ద వాహనం అదుపుతప్పి మృతిచెందాడు. అక్కడ తరచూ ప్రమాదాలు జరుగుతున్నా నేటికీ సూచికలు, నియంత్రికలు లేవు.

-న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

పార్వతీపురం పైవంతెన వద్ద ప్రమాదాలు జరిగే ప్రాంతంలో కానరాని సూచికలు

ఈ రెండే కాదు.. జిల్లాలో నిత్యం ఎక్కడో చోట ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ఆయా చోట్ల సూచికలు, నియంత్రణ చర్యలు కానరావడం లేదు. మలుపులు, రద్దీ ప్రాంతాల వద్ద ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయి. జిల్లాలో 17 చోట్ల బ్లాక్ స్పాట్లు పోలీసు శాఖ గుర్తించింది. ఈ ప్రాంతాల్లో సూచికలు ఏర్పాటు చేస్తే చోదకులు కొంతైనా అప్రమత్తమయ్యే అవకాశం ఉంటుంది.

గతేడాది ఇక్కడ ఎక్కువ

◆ పార్వతీపురం-బొబ్బిలి మార్గంలో వెంకంపేట, వైకేఎం, నర్సిపురం శివారున, మరిపివలస మలుపు, లచ్చయ్యపేట సమీపంలో గతేడాది పదికి పైగా ప్రమాదాలు జరిగాయి.

◆ పార్వతీపురం పట్టణ ప్రాంతంలో రాయగడ రోడ్డు, పై వంతెన, అడ్డాపుశిల మార్గంలో 18 వరకు ఘటనలు చోటుచేసుకున్నాయి.

◆ గుమ్మలక్ష్మీపురం, నీలకంఠాపురం, కురుపాం, జియ్యమ్మవలస, కొమరాడ మార్గాల్లో ఈ సంఖ్య 16 నుంచి 18 వరకు ఉంది.

◆ సీతంపేట, భామిని, పాలకొండ తదితర ప్రాంతాల్లో 20 వరకు ప్రమాదాలు జరిగి. పలువురు ప్రాణాలు కోల్పోయారు.

అవగాహన కల్పిస్తే..

ప్రస్తుతం ద్విచక్ర వాహనాలు నడిపే వారిలో ఎక్కువ మంది యువత ఉన్నారు. వీరిలో కొందరికి సూచికలపై అవగాహన ఉండటం లేదు. వాటిని ఏర్పాటు చేయడంతో పాటు వారికి అర్థమయ్యేలా చెబితే కొంతైనా ప్రమాదాలకు అడ్డుకట్ట వేయవచ్చు.

ఉన్నతాధికారుల దృష్టికి...

గతంలో బ్లాక్ స్పాట్ల వద్ద నియంత్రికలు, సూచికల ఏర్పాటు విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాం. మరోమారు చెబుతాం. అనుమతుల మేరకు ముందుకెళ్తాం. - అప్పాజీ, డీఈఈ, ర.భ.శాఖ

ఈ కుర్చీ నాదే!

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో జరుగుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు మూడో రోజు గురువారం సందడిగా సాగాయి. మ్యూజికల్ ఛైర్ పోటీల్లో మహిళా ప్రతినిధులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ పోటీల్లో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి విజేతగా నిలిచారు.

- ఈనాడు, అమరావతి

ఉగాదికి నాటికి పూర్తిచేయాలి

పార్వతీపురం, న్యూస్‌టుడే: ఉగాది నాటికి జిల్లాలో గృహనిర్మాణ లక్ష్యం పూర్తిచేయాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి గురువారం నిర్వహించిన సమీక్ష సమావేశంలో తెలిపారు. జిల్లాలో 7,187 ఇళ్లు నిర్మించాలని లక్ష్యంగా తీసుకున్నామని, వాటిని పూర్తి చేసే దిశగా చర్యలు చేపట్టాలని గృహ నిర్మాణసంస్థ సిబ్బందికి సూచించారు.

ఎప్పుడు కూలుతుందో.. ఎవరి బతుకు కూల్చుతుందో!

బీటలువారిన భవనం, (అంతరచిత్రం) పెచ్చులూడిన పైకప్పు

గరుగుబిల్లి మండలం నాగూరు ప్రభుత్వ పశువైద్యశాల దుస్థితి ఇది. బీటలువారి ప్రమాదభరితంగా తయారైంది. భవనం స్లాబు పెచ్చులూడి ఇనుప గజాలు బయటకు కనిపిస్తున్నాయి. దీంతో సిబ్బంది బితుకుబితుకుమంటూ విధులు నిర్వర్తించాల్సిన దుస్థితి. నాగూరులో నూతన భవనం కోసం ఉన్నతాధికారుల దృష్టికి ప్రతిపాదన తీసుకెళ్లినట్లు వైద్యుడు సురేష్ తెలిపారు.

- న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

నోంద్రుకోన.. నవ్యదారి

స్వచ్ఛతతో మారిన పల్లె రూపు

న్యూస్‌టుడే, గుమ్మలక్ష్మీపురం

మన్యంలోని అదో మారుమూల గిరిజన గ్రామం. ఇప్పుడు అందరి నోటా ఆ పల్లె పేరే వినిపిస్తోంది. గుమ్మలక్ష్మీపురం మండలం నోంద్రుకోన సంకల్ప బలం ఇది. 55 గిరిజన కుటుంబాలు ఇక్కడ నివాసం ఉంటున్నాయి. ఒకప్పుడు అపరిశుభ్రంగా ఉన్న ఈ ప్రాంతం నేడు స్వచ్ఛబాటన సాగుతోంది.

కలెక్టర్ ప్రభాకరరెడ్డి అమల్లోకి తీసుకొచ్చిన గ్రామ ముస్తాబు గురించి కార్యదర్శి మిన్నారావు ఊళ్లో అన్ని వర్గాలతో సమావేశం ఏర్పాటు చేసి అవగాహన కల్పించారు. దీంతో పల్లె పరిశుభ్రతకు తామంతా సిద్ధమని స్వచ్ఛందంగా ముందుకొచ్చారు. ఇంటికి రూ.500 చొప్పున సేకరించారు. దీనికి అదనంగా మరికొంత మొత్తాన్ని పోగుచేసుకున్నారు. ఇలా సుమారు రూ.80 వేలతో వేదిక నిర్మించారు. రూ.30 వేలతో అలంకరణ మొక్కలు కొనుగోలు చేశారు. కార్యదర్శి రూ.15 వేల సొంత సొమ్ము వెచ్చించి పలు విగ్రహాలు తీసుకొచ్చి ఏర్పాటు చేయించారు.

అడుగు పెడితే ఆహ్లాదం..

గ్రామంలోకి అడుగు పెట్టిన వెంటనే ఆహ్లాదం స్వాగతం పలుకుతుంది. రహదారికి ఇరువైపులా వెదురుకర్రలతో ఏర్పాటు చేసిన కంచెలు, బెంచీలు, నాటిన మొక్కలు కనువిందు చేస్తున్నాయి. పెద్దలు, అధికారుల ప్రోత్సాహంతో స్థానిక యువకులు వెదురు కర్రలతో చిన్నపాటి ఉద్యానాన్ని పిల్లల కోసం తయారు చేశారు. అందులో ఊయలలు, బెంచీలు ఏర్పాటు చేశారు. ప్రతి ఇంటి ముంగిటా కుండీల్లో పెంచుతున్న మొక్కలు ఆకట్టుకుంటున్నాయి.

గ్రామంలో అందంగా ముస్తాబు

ఆదర్శంగా తీసుకోవాలి.. నోంద్రుకోన గ్రామస్థులను ఆదర్శంగా తీసుకుని ఇతర పల్లెలు పరిశుభ్రత దిశగా అడుగులు వేయాలి. ముస్తాబులో భాగంగా గ్రామస్థులంతా ఏకమై తక్కువ రోజుల్లోనే సుందరంగా తీర్చిదిద్దడం అభినందనీయం. గ్రామాన్ని పర్యాటక ప్రాంతంగా మార్చేందుకు చర్యలు చేపట్టనున్నాం. - ప్రభాకరరెడ్డి, కలెక్టర్

విరిసింది విజ్ఞానం

సీతంపేట, పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: సీతంపేటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ఎనిమిదో తరగతి విద్యార్థినులు దీక్షశ్రీ, దాక్షాన్విత, శ్రావణి తయారు చేసిన లేజర్ హోమ్ సెక్యూరిటీ సిస్టం ప్రాజెక్టు సైన్స్ సమగ్ర మహోత్సవ్-2కె26లో జిల్లా నుంచి రాష్ట్ర పురస్కారానికి ఎంపికైందని సైన్స్ అధికారి జి.లక్ష్మణరావు తెలిపారు. సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సమగ్ర శిక్షా సౌజన్యంతో సైన్స్ సిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో ఈ నెల 25 వరకు పోటీలు జరిగాయన్నారు. విజయవాడలోని చిట్టూరి ఉన్నత పాఠశాలలో ఈ నెల 27న(శుక్రవారం) జరగనున్న వేడుకల్లో ప్రశంసాపత్రం, జ్ఞాపిక అందజేస్తారన్నారు. విద్యార్థులు, గైడ్ ఉపాధ్యాయురాలు ప్రియదర్శినిని డీఈవో పి.బ్రహ్మాజీరావు, ప్రిన్సిపల్ అరుణజ్యోతి అభినందించారు.

ప్రాజెక్టుతో విద్యార్థినులు

సదుపాయాలకు రోగం!

మహారాజా ఆసుపత్రిలో కానరాని తాగునీరు

పనిచేయని ట్యాప్‌లు.. పంకాలు

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఉమ్మడి జిల్లా ఆరోగ్య ప్రదాయిని విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి. ఇక్కడ వేసవి ప్రారంభంలోనే దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగేందుకు మంచి నీరు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు బయట కొనుగోలు చేసి తెచ్చుకుంటే.. మరికొందరు దగ్గరి బంధువులను ఆశ్రయిస్తున్నారు. వైద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు మరమ్మతులకు గురవడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. మరోవైపు వాడుక నీరు అందడం లేదు. చాలావరకు కొళాయిలు దెబ్బతిన్నాయి.

వార్డులో లేని పంకా, పక్కనే దెబ్బతిన్న సీలింగ్

మరమ్మతుకు గురైన ప్రధాన నీటిశుద్ధి కేంద్రం

కొన్ని నెలలుగా ఇంతే..

ఇన్ పేషెంట్లు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 625 వరకు పడకలు ఉండగా.. 700 వరకు రోగులు నిత్యం కనిపిస్తున్నారు. వాడుక, తాగు నీరు విషయంలో ఇక్కట్లు తప్పడం లేదు. కొన్ని వార్డుల్లో మరుగుదొడ్లలోకి ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి. సెక్యూరిటీకి చెబుతున్నా పట్టించుకోవడం లేదని విశాఖ జిల్లా పద్మనాభం మండల బొచ్చుపేట గ్రామానికి చెందిన ఓ రోగి బంధువు 'న్యూస్‌టుడే' ఎదుట వాపోయారు.

వాటిదీ అదే పరిస్థితి.. మరుగుదొడ్లతోపాటు కమోడ్‌లు, సింక్‌లు, వాష్‌బేసిన్‌లు అధ్వానంగా ఉన్నాయి. బయట వార్డుల్లో పంకాలు పనిచేయడం లేదు. పలుచోట్ల సీలింగ్ దెబ్బతింది. సీసీ కెమెరాలు అక్కడక్కడా ఉండగా.. కొన్నింటికి తీగలు తెగిపోయాయి.

భారీగా ఓపీ..

రోజూ 1,600 వరకు ఓపీ నమోదవుతోంది. కానీ ఆ స్థాయిలో వసతులు కానరావడం లేదు. వీల్‌ఛైర్‌లు కూడా పరిమితంగా ఉండటంతో సహాయకులు తప్పనిసరిగా రావాల్సిన పరిస్థితి. ఓపీ విభాగం, వైద్యులను సంప్రదించడం, మందుల గది వద్ద గంటల తరబడి వీరంతా నిరీక్షించాల్సి వస్తోంది. ఈక్రమంలో తాగునీరు అవసరం. బయట ఓ బ్లడ్ బ్యాంకు వారు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేసినా.. అక్కడ అపరిశుభ్రంగా ఉండటంతో దానివైపు ఎవరూ వెళ్లడం లేదు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

వనరుల పరిరక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న మాజీ ఉపకులపతి రామకృష్ణారెడ్డి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రకృతి వనరుల పరిరక్షణకు ప్రతిజ్ఞ కృరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని శ్రీకృష్ణదేవ రాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. విజయనగరంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ భూగర్భశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం 'ప్రకృతి వనరుల నిర్వహణ, స్థిరమైన అభివృద్ధి' అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో మాట్లాడారు. నీటి వనరులు, భూమి, ఖనిజ సంపద, అటవీ భూములు, ఉత్పత్తులు ఎంతో విలువైనవన్నారు. రాష్ట్ర అంతరిక్ష వినియోగ కేంద్రం పరిపాలన సంచాలకుడు సి. హెచ్.తాతబాబు మాట్లాడుతూ సమగ్ర పరిశోధనతో ప్రకృతి వనరులను సమర్థంగా నిర్వహించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి తంత్రవాహి శ్రీనివాసన్, రిజిస్ట్రార్ జితేంద్రమోహన్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత, ఆలోచనలకు వేదిక



విద్యార్థిని నృత్య ప్రదర్శన

డెంకాడ, న్యూస్‌టుడే: సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, పారిశ్రామిక ఆలోచనలకు ఇన్నోవేషన్ సమ్మిట్ వేదికగా నిలుస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. డెంకాడ మండలం జొన్నాడ వద్దగల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్(ఎల్ఎన్ఐటీ-2026) గురువారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరగనుండగా.. తొలిరోజు సైనాప్సిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ కె.నరేంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంజినీర్లు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది చక్కని వేదిక అన్నారు. సంస్థ సీఈవో వి. నాగవీర్ మాట్లాడుతూ యువత కోర్సులు పూర్తి చేశాక అవకాశాల కోసం చూడకుండా, స్టార్టప్‌లతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ పి. మధుసూదనరావు, వైస్ ఛైర్మన్ శ్రీనివాసరావు, కార్యదర్శి కె. శివరామకృష్ణ, ప్రిన్సిపల్ రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, సమ్మిట్ కన్వీనర్లు అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

నిజరూపంలో వేంకటేశ్వరుడు

అలంకరణలో స్వామివారు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరంలోని తితిదే కల్యాణ మండపంలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామికి శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు జరగనున్నాయి. ఉదయం 7 గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం ఉంటాయని ప్రధాన అర్చకుడు పి.వి.నర్సింహాచార్యులు తెలిపారు. అష్టోత్తర శత కలశాభిషేకంలో భాగంగా నదీ జలాలు, పండ్ల రసాలు, అన్నమాచార్య సంకీర్తనలతో పూరాభిషేకం సాగుతుందన్నారు. దీనిని పురస్కరించుకుని గురువారం స్వామి వారు నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

గోషాడ భూములపై గద్దల కన్ను

అసైన్డ్‌దారుల నుంచి కొనుగోలు

టౌన్‌షిప్ ప్రతిపాదనే కారణమా?

న్యూస్‌టుడే, గరివిడి, గుర్ల

గుర్ల మండలం గోషాడలో అసైన్డ్ భూములపై వలస గెద్దల కన్ను పడింది. దగ్గరలోని కెల్ల గ్రామంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం 1,085 ఎకరాలు కేటాయిస్తూ ఇటీవల జీవో జారీ చేసింది. ఈ పరిశ్రమకు సంబంధించి టౌన్‌షిప్ ఏర్పాటుకు గోషాడ వద్ద 97 ఎకరాలు కేటాయించాలనే ప్రతిపాదన ఉంది. ఇవన్నీ ప్రభుత్వం గతంలో నిరుపేదల జీవనాధారం కోసం ఇచ్చిన అసైన్డ్ భూములని లబ్ధిదారులు చెబుతున్నారు. వీటిపై ఇప్పుడు కొందరు పెద్దలు కన్నేశారు. దళారులను రంగంలోకి దించి కథ నడిపిస్తున్నారు.

గోషాడ పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో సుమారుగా 99 ఎకరాల వరకు ప్రభుత్వ భూములున్నాయి. వీటికి ప్రభుత్వ పట్టాలతో పాటు పాసుపుస్తకాలు ఉన్నట్లు పలువురు చెబుతున్నారు. కొంతమంది వంశపారంపర్యంగా అనుభవిస్తుండగా.. మరికొన్ని అనధికార విక్రయాలతో ఇప్పటికే స్థలాలు చేతులు మారాయి.

గుర్ల మండలం గోషాడ పరిధిలోని అసైన్డ్ భూములు

రెవెన్యూ సిబ్బంది సహకారం: ఈ భూముల్లోనే ఉక్కు పరిశ్రమ టౌన్‌షిప్ వస్తుందన్న సమాచారం తెలుసుకుని విశాఖపట్నం జిల్లాకు చెందిన కొందరు రంగంలోకి దిగారు. తెరపై విశాఖ జిల్లాకు చెందిన కొందరు కథ నడిపిస్తున్నా.. తెరవెనుక అసలు పెద్దలెవరో ఉన్నారనే చర్చ జరుగుతోంది. అసలు పట్టాలు ఎవరి పేరిట ఇచ్చారు.. అవి ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉన్నాయి.. అనే సమగ్ర సమాచారాన్ని సేకరించారు. ఇందుకు కొందరు కిందిస్థాయి రెవెన్యూ సిబ్బంది సహకరించినట్లు సమాచారం.

తెరవెనుక పెద్దలు

టౌన్‌షిప్ కోసం ఎకరా రూ.30 లక్షలు చెల్లించి కొనుగోలు చేసే అవకాశముందన్న సమాచారంతోనే ఈ కొనుగోళ్లు చేపడుతున్నారు. అసైన్డ్ యజమానులతో ఎకరా రూ.16 లక్షల చొప్పున ధర ఖరారు చేసుకున్నారు. అడ్వాన్స్‌గా ఎకరాకు రూ.1.50 లక్షలు ముట్టజెప్పి, ఒప్పంద పత్రాలు రాయించుకుంటున్నారు. వారి నుంచి ఒరిజినల్ అసైన్డ్ తీసుకుంటున్నారు. పాత తేదీలు వేసి 2024 డిసెంబరులో కొనుగోలు చేసినట్లు స్టాంపు పేపర్లు సృష్టించి, స్థిరాస్తి స్వాధీన ఒప్పంద పత్రాలు రాయించుకుంటున్నారు. ఇలా ఇప్పటికే 50 శాతం అనధికారికంగా విక్రయాలు జరిగినట్లు సమాచారం.

అవన్నీ ప్రభుత్వానివే...

రెవెన్యూ దస్త్రాల ప్రకారం గోషాడ పరిధిలో 99 ఎకరాలు ప్రభుత్వ భూములుగానే ఉన్నాయి. రీసర్వేలో కూడా ఇదే తేలింది. కొందరు పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నాయని చెబుతున్నా.. ఆ వివరాలేవీ రికార్డుల్లో లేవు. వాటిని ఎవరు స్వాధీనం చేసుకున్నా చర్యలు తీసుకుంటాం.

– పి.ఆదిలక్ష్మి, తహసీల్దారు, గుర్ల

పైడితల్లి జాతర ఆదాయం రూ.27 లక్షలు

రాజాం గ్రామీణం న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఈవో మాధవరావు తెలిపారు. దర్శనాలు, హుండీ తదితర రూపాల్లో రూ.27,15,381 సమకూరిందని, గతేడాది కంటే రూ.3,21,327 పెరిగిందన్నారు. ఆలయ ధర్మకర్త వాకచర్ల దుర్గాప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూజీవీ ప్రధాన ఆచార్యుడిగా చంద్రభూషణ్‌రావు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడి(ఇన్‌ఛార్జి)గా కె.చంద్రభూషణ్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసీఈ విభాగం సీనియర్ ఆచార్యుడైన ఈయన అకడమిక్ ఆడిట్ అండ్ ప్లానింగ్ విభాగానికి డైరెక్టరుగా పనిచేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆంగ్ల నైపుణ్యం అవసరం

గార్డెన్‌ను పరిశీలిస్తున్న నోడల్ అధికారి నీరజ్‌కుమార్

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల మండలంలోని సతివాడలో పీఎంశ్రీకి ఎంపికైన ఆదర్శ పాఠశాలను గురువారం కేంద్ర నోడల్ అధికారి నీరజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీఎల్ ల్యాబ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభను కొనియాడారు. వసతి గృహాన్ని చూసి.. సౌకర్యాలపై ప్రిన్సిపల్ జె.పద్మలతను ఆరా తీశారు. బాలలంతా ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యం సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆవరణలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. డీఈవో మాణిక్యంనాయుడు, సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు, ఎంఈవో సూర్యనారాయణమూర్తి ఉన్నారు.

2,975 మందికి రెండు చోట్ల ఓటుహక్కు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లాలో 2,975 మంది రెండో చోట్ల ఓటుహక్కు కలిగి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని ఇన్‌ఛార్జి డీఆర్వో ఇ.మురళీ తెలిపారు. గురువారం తన ఛాంబర్లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. కొత్తగా 122 పోలింగ్ కేంద్రాలకు ప్రతిపాదించామన్నారు. పార్టీల వారు బూత్‌స్థాయిలో ఏజెంట్లను నియమించుకోవాలని, దీంతో జాబితాల్లో తప్పులను గుర్తించడానికి వీలుంటుందన్నారు. ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో చేర్పులు, మార్పులు, తొలగింపులను తనిఖీ చేసుకునే అవకాశముందన్నారు.

CHANGE OF NAME

Pathivada Swarnalatha (old name) W/o Pathivada Trinadha Rao D-No.11-351A, main Road, Vijayalakshmi Poultry, Narsipuram(Vi) Parvathipuram (M), Manyam (Dist), AP. Pin 535522, I have changed my name as **pathivada Swapna** (New name). here after my name is known as **Pathivada swapna.**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మాదాయ శాఖ

శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం.

ఈ-ప్రొక్యూర్‌మెంటు/టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం.ఎ2/3/2026 తే 26-02-2026 దీ.

2026-2027 సంవత్సరానికి శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరమునకు ది 1-4-2026 నుండి ది 31-03-2027 వరకు (1) రసవర్గముల సరఫరా కొరకు (2) చీరలు, జాకెట్టుముక్కలు (3) కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొనుట (4) కండువాలు, జాకెట్టుముక్కలు, పరివేష్టములు (5) కూరగాయలను సరఫరా (6) నిత్య అలంకరణకు గులాబీపూల మాలలు మరియు పర్వ దినములు, మంగళవారములలో విశేష అలంకరణ చేయుటకు (7) శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి భక్తులచే సమర్పించి వదలివేయబడిన కొబ్బరిచెక్కలను ప్రోగుచేసుకొను లైసెన్సుహక్కునకు (8) ఇత్తడి సామగ్రి (9) శ్రీ అమ్మవారికి అలంకరించబడిన చీరలను మొత్తముగా తీసుకొనుటకు (10) ఖాళీ డబ్బాలు, గోనెసంచులు తీసుకొను హక్కునకు (11) నిత్య అన్నప్రసాదం వడ్డనకు అవసరమగు పెరుగు మరియు శ్రీ అమ్మవారి తీర్థప్రసాదముల కొరకు పాలు సరఫరా చేయుటకు (12) తలనీలాలు (13) నిత్య అన్నప్రసాదం వడ్డనకు అవసరమగు అరటి ఆకులను సరఫరా చేయుటకు (14) ఇనుము, ప్లాస్టిక్ వగైరా పాత సామగ్రి (స్క్రాపు) తీసుకొనుటకు (15) వనంగుడి వద్ద చెప్పుల స్టాండ్ లైసెన్సు హక్కునకు మరియు (16) శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారికి భక్తులచే సమర్పించి వదలివేయబడిన కొబ్బరి చెక్కలను ప్రోగుచేసుకొను లైసెన్సుహక్కునకు గాను **తే 12-03-2026 దీన** ఉదయం గం॥ 11-00లకు 2, 3, 7, 8, 9, 10, 12, 14, 15, 16 అంశములకు సంబంధించి శ్రీ పైడితల్లి అమ్మవారి కార్యాలయమునందు టెండరు-కమ్-బహిరంగ వేలం పాటలు మరియు వ. నెం. 1, 4, 5, 6, 11, 13 అంశములకు సంబంధించి టెండర్లు నిర్వహించబడును. పైన తెలిపిన మొదటి మూడు అంశములకు సంబంధించి ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా ఈ-టెండరు దాఖలు చేయవచ్చును. ఈ-టెండరు ప్రకటన వివరముల కొరకు www.apeprocurement.gov.in నకు లాగ్‌ఆన్ చేయండి. పాట షరతులు మరియు ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు దినములలో సంప్రదించవలెను. సంప్రదించవలసిన ఫోను నెం. 08922-222789.

ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & ఛైర్మన్ & ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు

సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి.).

విధులకు 'డుమ్మా' కుదరదు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు సీఎస్, డీవోలను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈసారి అవసరమైన యంత్రాంగాన్ని కేంద్రీకృత విధానంలోనే నియమించారు. లీప్ యాప్ ద్వారా వీరికి ఉత్తర్వులు పంపనున్నారు. టీఐఎస్(టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)లో పొందుపర్చిన సమాచారం ఆధారంగా ఉపాధ్యాయుల సర్వీసు, పాఠశాల నుంచి పరీక్ష కేంద్రాల మధ్య దూరాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎంపిక చేశారు.

ఇదీ పరిస్థితి.. జిల్లాలో 119 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. వీటికి ముఖ్య పర్యవేక్షకుడు(సీఎస్), డిపార్టుమెంట్ అధికారి(డీవో) చొప్పున 238 మందిని నియమించారు. వీరు కాకుండా మండలానికి ఇద్దరు చొప్పున అదనంగా 54 మందిని కేటాయించారు. వారందరికీ శిక్షణ ఇచ్చేందుకు యంత్రాంగం సిద్ధమవుతోంది. ● 60 ఏళ్లు దాటినవారు, వైద్య, దీర్ఘకాలిక సెలవులో ఉన్నవారు, దివ్యాంగులకు మినహాయింపు ఇచ్చారు. ఎంపికైన వారిలో ఈ మధ్యకాలంలో ఏవైనా ఇబ్బందులున్నా.. వివాహాలు జరిగినా వెంటనే తెలియజేయాలని డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు. సమాచారం లేకుండా మానొద్దని సూచించారు.

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	147	264	274

మత్తు పదార్థాల రవాణా, విక్రయంపై కఠిన చర్యలు

మాట్లాడుతున్న కలెక్టరు ప్రభాకరరెడ్డి, చిత్రంలో ఎస్పీ తదితరులు

పార్వతీపురం, న్యూస్‌టుడే: మత్తు పదార్థాలు, మాదక ద్రవ్యాలను విక్రయించినా, రవాణాకు పాల్పడినా బెయిల్‌కు అవకాశం లేని కేసులు నమోదు చేసి, కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ప్రభాకరరెడ్డి ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో మాదకద్రవ్యాల నియంత్రణ జిల్లాస్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాధవరెడ్డి, పోలీసు, ఎక్సైజ్, డీఆర్‌డీఏ, వైద్య ఆరోగ్యశాఖ, రవాణా శాఖల అధికారులు పాల్గొన్నారు. అటవీ, రవాణా, పోలీసు శాఖలు సంయుక్తంగా తనిఖీలు చేపట్టాలన్నారు. వివిధ రూపాల్లో మత్తు పదార్థాలు పిల్లలకు అందుబాటులోకి వస్తున్న ఘటనలు పలుచోట్ల వెలుగుచూస్తున్న నేపథ్యంలో విద్యాసంస్థల సమీపంలోని దుకాణాల్లో తరచూ ఆకస్మిక దాడులు నిర్వహించాలని సూచించారు. మహిళా పోలీసులు, అంగన్‌వాడీ కార్యకర్తలు గ్రామాల్లో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. సంక్షేమశాఖల్లో పనిచేస్తున్న పర్యవేక్షణాధికారులు పిల్లలకు అనర్థాలు తెలియజేప్పేలా చర్యలు చేపట్టాలని బీసీ సంక్షేమాధికారి అప్పన్నను ఆదేశించారు.

బాల కార్మికులను బడికి పంపండి ..

బడి ఈడు పిల్లలు పనిలో ఉంటే వారిని గుర్తించి పునరావాసం, రక్షణ చర్యలు చేపట్టాలని, పాఠశాలలకు పంపించాలని సూచించారు. సబ్‌కలెక్టర్ ఆర్.వైశాలి, ఏఎస్పీ మనీషారెడ్డి, డీఆర్‌డీఏ పీడీ సుధారాణి తదితరులు పాల్గొన్నారు. ★ బాల్యవివాహాలు జరగకుండా తల్లిదండ్రులతో పాటు సర్పంచులు బాధ్యత తీసుకోవాలని కలెక్టర్ కోరారు. ఎక్కడైనా బాలికలకు పెళ్లిళ్లు చేస్తే వెంటనే 1098, 181 హెల్ప్ లైన్ నంబర్లకు సమాచారం ఇచ్చేలా చూడాలన్నారు.

మహిళలకు ఊరట

పార్వతీపురంలో స్థలాన్ని పరిశీలిస్తున్న జేసీ యశ్వంత్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: పార్వతీపురం జిల్లా కేంద్రం అయ్యాక వివిధ పనుల నిమిత్తం వచ్చేవారు ఎక్కువయ్యారు. అందులో మహిళలు అధిక సంఖ్యలోనే ఉంటున్నారు. అంగన్‌వాడీలు, మహిళా సంఘాల సభ్యులు, ఆశాల సమావేశాలు, శిక్షణ కార్యక్రమాలు తరచూ జరుగుతున్నాయి. అయితే వారికి తగ్గట్టు శౌచాలయాలు లేవు. ఈ పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం మహిళల కోసం పింక్ టాయిలెట్లను అందుబాటులోకి తీసుకొస్తోంది. పట్టణానికి నిత్యం 15 వేల నుంచి 18 వేల మంది వస్తుండగా.. వారిలో అతివలు సద్వినియోగం చేసుకునే అవకాశం కలుగుతుంది.

భద్రత..ఆరోగ్యం

మహిళల భద్రత, ఆరోగ్యం, పారిశుద్ధ్యం తదితర లక్ష్యాలతో ఈ గులాబీ మరుగుదొడ్లను ప్రారంభిస్తున్నారు. శానిటరీ న్యాప్‌కిన్ వెండింగ్ మిషన్లు, ఉపయోగించిన వాటిని పారేసేందుకు యంత్రాలు, చిన్న పిల్లలకు పాలు పట్టేందుకు ఫీడింగ్ గదులు, డైపర్ మార్చేందుకు సౌకర్యాలు కల్పించనున్నారు. ఇప్పటికే పలుచోట్ల స్థలాలను పరిశీలించారు. జిల్లా ఆసుపత్రి ఎదురుగా ఏర్పాటు చేయనున్నట్లు పురపాలిక అధికారులు చెబుతున్నారు.

ఆర్డీవోగా వెంకటేశ్వరరావు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరం రెవెన్యూ డివిజనల్ అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

28న నగరంలో జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

విజయనగరం అర్బన్: జిల్లా పరిషత్తు స్థాయీ సంఘ సమావేశాలు(1-7) ఈనెల 28న జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో సత్యనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

EENADU eClassifieds

REAL ESTATE

PLOT FOR SALE

PLOT FOR SALE
201 చ. గ. స్థలం విజయనగరం MVGR కాలేజ్ ఆనుకొని 5th Battalion (APSP) పక్కన VMRDA అప్రూవల్ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు.
9908008388
8886723336

JOBS

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM ✆ 9381973800.

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలికాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

VZM ప్రముఖ Honest Reality Company నందు పనిచేయుటకు కస్టమర్ కేర్ Tele (5) F ప్రాజెక్ట్ ప్రమోటర్స్ (10) M/F కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F ప్రాజెక్ట్ మేనేజర్ (3) వంట మనిషి హెల్పర్ అకౌంటెంట్ (M) డ్రైవర్ ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. Contact : 8688796746.

వైజాగ్, అల్లిపురం లాడ్జిలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం (Rs. 12,000), భోజనము, రూమ్. 9441335999.

DRIVERS

Experienced car drivers age 20 to 50 years. Food and accommodation available. Cont: 8897663366

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే సంప్రదించండి: 8008597609

ఆరు కేంద్రాల్లో నీట్

విద్యావిభాగం, న్యూస్‌టుడే: వైద్య విద్యలో ప్రవేశాలకు మే 3న నీట్ నిర్వహణకు జిల్లాలో ఆరు కేంద్రాలను గుర్తించినట్లు కలెక్టర్ రాంసుందర్ రెడ్డి తెలిపారు. కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ పాలిటెక్నిక్, అయ్యప్పనగర్‌లోని ఆదర్శ పాఠశాల, జేఎన్‌టీయూజీవీలోని బ్లాక్- 1, 2, బాబామెట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 1800 మంది రాసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గురువారం ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్‌తో జరిగిన వీసీలో మాట్లాడారు. నీట్ సిటీ కో-ఆర్డినేటర్ దిలీప్‌మోదీ, పరీక్షల విభాగం పర్యవేక్షకుడు ప్రసాద్ పాల్గొన్నారు.

అంతరాయం లేకుండా విద్యుత్తు

విజయనగరం అర్బన్: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి సూచించారు. ప్రార్థనలు చేసే ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయాల నుంచి గంట ముందుగానే వెళ్లేందుకు అనుమతించాలన్నారు. మసీదులు, ప్రార్థనా మందిరాలు, వారి నివాస ప్రాంతాలకు అంతరాయం లేకుండా విద్యుత్తు అందించాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి

Cell: 80085 97609

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80081 11237

శుభకార్యానికి వెళ్లి.. తిరిగిరాని లోకాలకు

రోడ్డు ప్రమాదంలో ఆర్మీ జవాన్ దుర్మరణం

చంద్రమౌళి(పాతచిత్రం)

జియ్యమ్మవలస, గరుగుబిల్లి, న్యూస్‌టుడే: శుభకార్యానికి వెళ్లి వస్తుండగా రోడ్డు ప్రమాదంలో ఓ ఆర్మీ జవాన్ మృతిచెందిన ఘటన గరుగుబిల్లి మండలంలో చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. జియ్యమ్మవలస మండలం శిఖబడి గ్రామానికి చెందిన డి.చంద్రమౌళి(29) 2017లో ఆర్మీలో చేరారు. రెండేళ్ల క్రితం ఎం.సింగుపురం గ్రామానికి చెందిన సునీతతో వివాహం కాగా.. వీరికి ఏడాది పాప అక్షిక ఉంది. పంజాబ్‌లోని ఫరీదాబాద్‌లో జవాన్‌గా పనిచేస్తున్న అతను మూడు రోజుల క్రితమే పది రోజుల సెలవు మీద స్వగ్రామానికి వచ్చారు. బుధవారం ద్విచక్ర వాహనంపై శుభకార్యానికి వల్లరిగుడబకు వెళ్లారు. గురువారం ఉదయం తిరిగి వస్తుండగా గిజబ గ్రామ సమీపంలోని మలుపు వద్ద గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందారు. గరుగుబిల్లి ఎస్సై ఫక్రుద్దీన్ ఘటనా స్థలానికి చేరుకుని వివరాలు సేకరించి కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పార్వతీపురం ఆసుపత్రికి తరలించారు. తమకు అండగా నిలుస్తాడనుకున్న కుమారుడు విగతజీవిగా మారడంతో తల్లిదండ్రులు గంగారావు, సత్తెమ్మ గుండెలవిసేలా విలపిస్తున్నారు. భార్య సునీత కన్నీరుమున్నీరవుతున్నారు.

భార్య మందలించిందని ఆత్మహత్య

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: భార్య మందలించిందన్న కోపంతో ఓ వ్యక్తి ప్రాణాలు తీసుకున్నాడు. గ్రామీణ స్టేషన్ ఎస్సై అశోక్‌కుమార్ వివరాల ప్రకారం.. విజయనగరం మండలం కోరుకొండపాలెంకు చెందిన ఎస్.వెంకటసత్యం(40) మద్యానికి బానిసయ్యాడు. భార్య లక్ష్మిని నిత్యం వేధించేవాడు. ఈక్రమంలో ఆమె సర్దిచెప్పింది. రోజూ తాగితే పాప, తాను ఎలా బతకాలని నిలదీసింది. దీంతో మనస్తాపం చెందిన అతడు గడ్డి మందు తాగేశాడు. అపస్మారకస్థితికి చేరుకోవడంతో స్థానికులు నగరంలోని మహారాజా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

గెడ్డలో పడి యువకుడి మృతి

కిశోర్(పాతచిత్రం)

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గెడ్డలో పడి ఓ యువకుడు మృతి చెందిన ఘటన లక్కవరపుకోట మండలంలోని ఎల్.కోట- ఖాసాపేట మార్గంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. వేపాడ మండలం గుడివాడకు చెందిన జి.కిశోర్(19) కొత్తవలస మండలంలోని ఓ ప్రైవేటు కర్మాగారంలో పనిచేస్తున్నాడు. బుధవారం విధులు ముగించుకుని తాతగారి ఊరు కొట్యాడ వెళ్లాడు. రాత్రి స్నేహితుడు మహేష్(18)తో కలిసి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లి తిరిగొస్తుండగా అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో గెడ్డ పైవంతెన వద్ద బైకు అదుపుతప్పడంతో కిశోర్ అందులో పడిపోయాడు. మహేష్ కిందపడగా.. తలకు గాయం కావడంతో అపస్మారకస్థితికి వెళ్లిపోయాడు. వేకువజామున 4 గంటల సమయంలో మెలకువ రావడంతో చికిత్స కోసం సమీప ఆసుపత్రికి వెళ్లాడు. గురువారం సాయంత్రం విషయం చెప్పడంతో మృతుడి కుటుంబ సభ్యులు, ఏఎస్సై శ్రీనివాస్, హెచ్‌సీ పాపారావు సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లారు. అప్పటికే కిశోర్ చనిపోగా.. మృతదేహాన్ని ఎస్.కోట ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు మంగ, వెంకటరావు వ్యవసాయ కూలీలు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

వీఎంఆర్‌డీఏ నుంచి నగరపాలికకు రూ.10 కోట్లు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు వీఎంఆర్‌డీఏ నుంచి రూ.10 కోట్లు మంజూరు చేసేందుకు పురపాలకశాఖ మంత్రి నారాయణ చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తెలిపారు. గురువారం అమరావతిలో ఆయనను కలిసి సమస్యలను వివరించానన్నారు. వచ్చే సొమ్ముతో రోడ్లు, కాలువలు, వీధి దీపాల వ్యవస్థలను మెరుగుపరుస్తామని చెప్పారు.

665 ఎకరాల్లో నష్టం.. వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షం, ఈదురు గాలులకు మొక్కజొన్న పంటకు తీవ్రనష్టం జరిగింది. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆరు మండలాల్లో 665 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

నమో లక్ష్మీనారసింహా..

సీతానగరం: మండలంలోని వేణుగోపాలస్వామి ఆలయ ప్రాంగణంలోని లక్ష్మీనరసింహస్వామికి గురువారం ముడుపు పూజలు ఘనంగా జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి మొక్కులు చెల్లించారు. ఆలయ అర్చకుడు శ్రీనివాసాచార్యులు ఆధ్వర్యంలో మూల విరాట్‌ను పూలమాలలతో అలంకరించారు.

కుండ్ల పోలమ్మకు పూజలు

సాలూరు: పట్టణంలోని రామాకాలనీలో కుండ్లపోలమ్మ ఆలయ వార్షికోత్సవం సందర్భంగా గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని కలశాలు, పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. భక్తులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకున్నారు.

వైభవంగా చండీయాగం

చండీయాగంలో పాల్గొన్న భక్తులు

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని తుమరాడ గ్రామంలో చెంప దుర్గాదేవి అమ్మవారి ఆలయ ప్రతిష్ఠ ఉత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. దీనిలో భాగంగా చండీయాగాన్ని నిర్వహించారు. వేద పండితులు లక్ష్మీప్రసాద్ శర్మ, పురోహితులు అమ్మవారి కలశాలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఘనంగా పంచవర్ణేశ్వర ఉత్సవాలు

నృత్యం చేస్తున్న బాలికలు

గుమ్మలక్ష్మీపురం, న్యూస్‌టుడే: మండలంలోని దుమ్మంగి కూడలిలో పంచవర్ణేశ్వర స్వామి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు.

బహుళ ప్రయోజనం ఎవరికో..

పార్వతీపురం, న్యూస్‌టుడే: ప్రాథమిక సహకార పరపతి సంఘాలకు అనుబంధంగా నాబార్డు ఆర్థిక సాయంతో జిల్లాలో బహుళ ప్రయోజన గోదాంలు నిర్మించారు. ఒక్కొక్కటీ రూ.40లక్షల అంచనాతో నిర్మించిన వీటి నిర్వహణను మార్కెటింగ్, సహకార శాఖలు పర్యవేక్షిస్తున్నాయి. వీటిలో ఒక్కటీ వినియోగంలోకి రాక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రుణదాతలకు ప్రతినెలా వాయిదాలు చెల్లించాల్సి ఉండడంతో అవస్థలు తప్పడం లేదు.

వీరఘట్టంలో వినియోగానికి దూరంగా బహుళ ప్రయోజన గోదాం

జిల్లాలో 20 పీఏసీఎస్‌ల పరిధిలో బహుళ ప్రయోజన గోదాముల నిర్మాణాలు చేపట్టారు. ఇందులో పద్నాలుగు వరకు పూర్తి చేశారు. మిగిలిన ఆరు వివిధ స్థాయిల్లో ఉన్నాయి. 19 గోదాములు 500 మెట్రిక్ టన్నుల నిల్వ సామర్థ్యం గలవి కాగా, బత్తిలి పీఏసీఎస్ పరిధిలోని బిల్లమడ(నులకజోడు)లో నిర్మించినది వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యం గలది. 500 ఎంటీల సామర్థ్యం ఉన్న గోదాముకు రూ.40లక్షలు, వెయ్యి సామర్థ్యం ఉన్నదానికి రూ.75లక్షలు వెచ్చించారు. జిల్లాలో ఆశించిన స్థాయిలో వ్యవసాయోత్పత్తులు లేక వీటికి ఆదాయం రావడం లేదు. కానీ రుణాలు తీసుకుని నిర్మాణాలు చేపట్టడంతో నెలవారీగా వాయిదాలు చెల్లించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. వీటికి సంబంధించిన తూనిక యంత్రాలు, ఇతర సామగ్రి ఉన్నాయి. ఉపయోగించకపోవడంతో ఇవి పాడయ్యే అవకాశం ఉంది.

వేర్‌హౌస్ కార్పొరేషన్‌తో అనుసంధానం..

గతంలో ఈ గోదాములను ఎవరైనా ప్రైవేటు వ్యక్తులు వినియోగించుకొనేందుకు ముందుకు వస్తే అద్దె ప్రాతిపదికన అప్పగించేందుకు నిర్ణయించారు. ఎవరూ ముందుకు రాకపోవడంతో పనికిరాకుండా పోతున్నాయి. ఇటీవల వీటిని గిడ్డంగుల సంస్థ(వేర్‌హౌస్ కార్పొరేషన్)కు అనుసంధానం చేసేందుకు సహకార యంత్రాంగం యోచన చేస్తోంది. దీనికోసం ప్రత్యేకంగా ఒక ఉద్యోగిని సైతం నియమించారు. గిడ్డంగుల అభివృద్ధి సంస్థ తమ వద్ద ఉన్న గోదాముల వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచుతోంది. ఏయే ప్రాంతాల్లో ఎంత సామర్థ్యంగల గోదాములు అందుబాటులో ఉన్నాయో అన్న వివరాలు పొందుపరుస్తోంది. దీని ఆధారంగా అవసరమైన వారు అద్దె ప్రాతిపదికన తీసుకునేందుకు అవకాశం ఉంది. ఇప్పటికైనా వినియోగంలోకి వస్తాయోలేదో చూడాలి.

పని భారం తగ్గించాలని ర్యాలీ

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: పని ఒత్తిడి తట్టుకోలేక రాష్ట్రంలో అనేక మంది సచివాలయ ఉద్యోగులు ప్రాణాలు కోల్పోతున్నారని సచివాలయ ఉద్యోగులు అన్నారు. మృతి చెందిన వారికి నివాళులర్పిస్తూ ఆ సంఘ నాయకులు గురువారం పట్టణంలో కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. తమపై పని భారం తగ్గించాలని నినాదాలు చేస్తూ పాతబస్టాండ్ నుంచి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ర్యాలీ చేపట్టారు. ఎన్జీవో సంఘ నాయకులు జి.వినయ్, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రమాద రహితంగా బస్సులు నడపాలి

సాలూరు, పాచిపెంట, న్యూస్‌టుడే: ఆర్టీసీ డిపో పరిసరాలు పరిశుభ్రంగా ఉంచి, ప్రయాణికులకు తాగునీరు అందుబాటులో ఉంచాలని ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ విజయకుమారి అన్నారు. గురువారం సాలూరు డిపో, పాచిపెంట కాంప్లెక్స్‌ను ఆమె పరిశీలించారు. మరుగుదొడ్లు సక్రమంగా నిర్వహించాలన్నారు. ప్రయాణికుల పట్ల మర్యాదపూర్వకంగా మెలగాలని, ప్రమాద రహితంగా బస్సులు నడపాలన్నారు. డిప్యూటీ సీటీఎం సత్యనారాయణ, డీపీఓ శ్రీనివాసరావు, డీఎం ఆచారి ఉన్నారు.

సాలూరు డిపో ఆవరణలో నాటిన మొక్క వద్ద ఈడీ

జీతాలు పెంచాలని నిరసన దీక్ష

సమస్యలు తీర్చాలని వేడుకుంటున్న కార్యకర్తలు

పార్వతీపురం, కలెక్టరేట్ ప్రాంగణం, న్యూస్‌టుడే: తమ సమస్యలు పరిష్కరించాలంటూ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల యూనియన్ ఆధ్వర్యంలో కలెక్టరు కార్యాలయం ఎదుట రెండో రోజు గురువారం నిరసన దీక్ష చేపట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి సంధ్యారాణి స్పందించాలని నమస్కారాలు చేస్తూ వేడుకున్నారు. పెరుగుతున్న ధరల నేపథ్యంలో కార్యకర్తల జీతాలు పెంచాలని, మినీ కేంద్రాలను ప్రధాన కేంద్రాలుగా మార్చాలని డిమాండు చేశారు. నాయకులు సావిత్రి, పార్వతి, సత్యవతి, అంజలి పాల్గొన్నారు.

బోధనకే పరిమితం చేయాలి

కురుపాం గ్రామీణం, న్యూస్‌టుడే: పాఠశాలల్లో విద్యారంగ సమస్యలతోపాటు ఉపాధ్యాయ, ఉద్యోగుల వేతన పరమైన ఇబ్బందులను పరిష్కరించాలని ఏపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మర్రాపు మహేష్ అన్నారు. రాష్ట్ర సంఘం పిలుపుమేరకు గురువారం తహసీల్దార్ కె.జయరామ్‌కు వినతిపత్రం అందజేశారు. ఆన్‌లైన్ పనిభారాన్ని తగ్గించి బోధనకే పరిమితం చేయాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలలకు రెండో పోస్టు మంజూరు చేయాలని కోరారు. జిల్లా ఉపాధ్యక్షుడు జి.సత్యనారాయణ, జిల్లా కార్యదర్శి జగదీశ్వరరావు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఉపాధ్యాయులు

గుంతలు.. గుండెల్లో గుబులు

జిల్లా కేంద్రంలోని బెలగాం గూడ్స్‌షెడ్ రోడ్డు నుంచి పైవంతెన వరకు ఉన్న సుమారు 2 కిలోమీటర్ల రహదారి గుంతలమయంగా మారింది. ఈ రోడ్డులో ప్రయాణం నరకప్రాయంగా ఉంటోందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాల్లో ప్రమాదాలు జరుగుతున్నాయని వాపోతున్నారు. సమస్యను ఆర్‌అండ్‌బీ డీఈఈ అప్పాజీ వద్ద ప్రస్తావించగా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, పార్వతీపురం పట్టణం

మీకోసం... మీకు తోడుగా (10 AM TO 1 PM)

పార్వతీపురం	8008566244
పాలకొండ	8008574299
సాలూరు	8008786820
కురుపాం	9849044696

?: పాలకొండ పట్టణం ఆరోగ్యకేంద్రం వీధిలో వీధి దీపాలు నిరంతరం వెలుగుతున్నాయి. - **శ్రావణి** ● పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. - **రత్నరాజు, నగర పంచాయతీ కమిషనర్.** – న్యూస్‌టుడే, పాలకొండ గ్రామీణం

?: బత్తిలి ఎస్సీ వీధిలో బోరు మరమ్మతుకు గురైంది. - **గ్రామస్థులు** ● బాగుకు చర్యలు చేపడతాం. - **సందీప్, గ్రామీణ నీటి సరఫరా విభాగం ఏఈ** – న్యూస్‌టుడే, భామిని

?: గరుగుబిల్లి మండలంలోని నాగూరు పంచాయతీ భవనం శిథిలావస్థకు చేరుకుంది. - **కృష్ణ** ● చర్యలు చేపడతాం. - **గోపాలరావు, ఈవోపీఆర్డీ** – గరుగుబిల్లి గ్రామీణం

?: ధర్మలక్ష్మీపురం గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ప్రహరీ నిర్మాణం మధ్యలో నిలిచిపోయింది. - **రామకృష్ణ** ● ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తాం. - **చంద్రబాబు, ఏటీడబ్ల్యూవో** – కురుపాం గ్రామీణం

?: రంగంపేట గ్రామ రక్షిత పథకం ఓవర్ హెడ్ ట్యాంక్ వద్ద ప్రహరీ లేక పరిసరాలు అధ్వానంగా మారుతున్నాయి. - **శ్రీరాములు, స్థానికుడు** ● రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. - **పవన్‌కుమార్, ఏఈ** – న్యూస్‌టుడే, సీతానగరం

?: పెద్దవలసలో రక్షిత పథకం వద్ద లీకుల వల్ల నీరు వృథా అవుతోంది. నిల్వ ఉంటోంది. దీంతో దోమల బెడద ఎక్కువైంది. - **గ్రామస్థులు** ● లీకులు అరికట్టి, సమస్య పరిష్కరిస్తాం. - **రామానుజనాయుడు, జేఈ** – న్యూస్‌టుడే, పాచిపెంట

?: గొట్టూరు పంచాయతీ కన్నయ్యవలస ప్రధాన రహదారిలో గుంతలతో రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నాం. - **వాహనదారులు** ● మరమ్మతులకు చర్యలు తీసుకుంటాం. - **సంతోష్ కుమార్, ఐటీడీఏ ఏఈ** – న్యూస్‌టుడే, పాచిపెంట

?: చెరుకుపల్లి ప్రధాన రహదారిలో కాలువపై నిర్మించిన కల్వర్టు కూలింది. పెద్ద గొయ్యి ఏర్పడి ప్రమాదకరంగా ఉంది. - **గ్రామస్థులు** ● కల్వర్టు బాగుకు ప్రతిపాదించాం. - **కె.శ్రీనివాసరావు, కార్యదర్శి పి.కోనవలస పంచాయతీ.** – న్యూస్‌టుడే, పాచిపెంట,

?: వెంగాపురం ఎస్సీ కాలనీ నుంచి మొదటి బస్టాండు వరకు రోడ్డుపై చెత్త పేరుకుపోయింది. - **నాగేశ్వరరావు** ● పరిశీలించి తొలగిస్తాం. -**వెంకటినాయుడు, పంచాయతీ కార్యదర్శి** – న్యూస్‌టుడే, బలిజిపేట.

?: నర్సిపురంలోని ఎస్సీ కాలనీ నుంచి పొలాలకు వెళ్లేందుకు ఉన్న రైల్వేలైను పక్కన ఉన్న రోడ్డు పాడైంది .-**స్థానికులు** ● చర్యలు తసుకుంటాం. - **సురేశ్, ఏఈ** – న్యూస్‌టుడే, పార్వతీపురం గ్రామీణం

గ్రామాల్లోనే రెవెన్యూ సమస్యలకు పరిష్కారం

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: గ్రామాల్లోనే రెవెన్యూ సమస్యలను పరిశీలించి పరిష్కారం చూపించేందుకు రెవెన్యూ క్లినిక్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు సబ్‌కలెక్టర్ ఆర్.వైశాలి అన్నారు. గురువారం చినబొండపల్లిలో అర్జీలు స్వీకరించారు. సర్పంచి శంకరరావు పాల్గొన్నారు. ✦ పార్వతీపురం గ్రామీణం: తహసీల్దార్ ఎం.సురేశ్ సంగంవలస సచివాలయంలో సదస్సు నిర్వహించారు. ✦ జియ్యమ్మవలస: మండలంలో తహసీల్దార్ ఎస్.అప్పారావు, ఎంపీడీవో కె.చంద్రరావు అర్జీలు స్వీకరించారు. ✦ పాచిపెంట: రీసర్వేలో భూ విస్తీర్ణం తగ్గిందని పలువురు రైతులు పాచిపెంట రెవెన్యూ క్లినిక్‌లో వినతులు అందజేశారు. 26 అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ రవి తెలిపారు. వారసత్వ బదలాయింపు, ఆధార్ లింకు, అటవీ హక్కు, పట్టాల మంజూరుకు సంబంధించి వచ్చాయన్నారు.

చినబొండపల్లిలో అర్జీలు పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ వైశాలి

జాగ్రత్తలు పాటించాలి

పార్వతీపురం పట్టణం, న్యూస్‌టుడే: వాతావరణంలో మార్పుల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య విషయంలో జాగ్రత్తలు పాటించాలని డీఎంహెచ్‌వో భాస్కరరావు అన్నారు. గురువారం ఎన్జీవో హోమ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మంచు నుంచి రక్షణ పొందేందుకు మాస్కులు ధరించాలన్నారు. రానున్న వేసవిలో ఎండల తీవ్రత దృష్ట్యా నీరు ఎక్కువగా తాగాలన్నారు. ఆరోగ్య సిబ్బంది వివిధ శాఖల సమన్వయంతో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. డీఐవో విజయ్‌మోహన్, ఎన్‌సీడీ పీవో జగన్మోహనరావు, డీపీవో లీలారాణి తదితరులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీఎంహెచ్‌వో భాస్కరరావు

డ్రైవింగ్ శిక్షణతో ప్రయోజనం

పార్వతీపురం, న్యూస్‌టుడే: కళాశాలల్లో విద్యార్థులకు ద్విచక్ర వాహనాలు నడపడంలో శిక్షణ ఇవ్వడం వల్ల ప్రయోజనం పెరుగుతుందని, విద్యానంతరం ఉపాధికి ఉపయోగపడుతుందని, ఈ దిశగా రవాణా శాఖ అధికారులు ఆలోచించాలని కలెక్టరు ప్రభాకరరెడ్డి సూచించారు. గురువారం రవాణా శాఖ జిల్లా కమిటీ సమావేశాన్ని ఎస్పీ మాధవరెడ్డితో కలిసి నిర్వహించారు. దీనివల్ల రోడ్డు భద్రత నియమాలపై యువతకు అవగాహన కల్పించే అవకాశం ఉంటుందన్నారు. పట్టణాల్లో రద్దీగా ఉన్న చోట్ల సిగ్నల్స్, ఆసుపత్రుల ప్రాంతాల్లో వేగ నియంత్రికలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. శిరస్త్రాణం, సీటుబెల్టు పెట్టుకోవడంపై ప్రయాణికులకు చైతన్యం కలిగించాలన్నారు.

విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి

సీతంపేట, న్యూస్‌టుడే: విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేస్తున్నామని, పీఎంశ్రీ పథకం ద్వారా పాఠశాలలకు సదుపాయాలు కల్పిస్తున్నట్లు ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. ఈ పథకం కింద ఎంపికైన హడ్డుబంగి బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను గురువారం పీవో సందర్శించారు. పరిసరాలు, సైన్సు ల్యాబ్, డిజిటల్ తరగతుల బోధన, మరుగుదొడ్లను పరిశీలించారు. గ్రంథాలయంలో అన్ని రకాల పుస్తకాలు అందుబాటులో ఉంచాలన్నారు. అనంతరం పెదరామ గ్రామాన్ని సందర్శించి, మొక్కలు నాటి సుందరంగా తీర్చిదిద్దాలన్నారు. వంతెన నిర్మాణాన్ని పరిశీలించారు. నాణ్యతతో పనులు చేయాలన్నారు. తహసీల్దార్ శ్రీకన్య, హెచ్ఎం బి.ఉమావాణి, డీఈ లోకనాథం, సర్పంచి తిరుపతిరావు ఉన్నారు.

పిల్లలతో ముచ్చటిస్తున్న ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్

గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలపై ఆరా

భామిని, న్యూస్‌టుడే: గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో వైద్య సేవలు మరింత విస్తృతం చేసి, అందరికీ నాణ్యమైన వైద్యం అందించాలని నీతి ఆయోగ్ అధికార ప్రతినిధి ఆయుషి అగర్వాల్ అన్నారు. గురువారం మండలంలోని నల్లరాయిగూడలోని ఆదర్శ, కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. ప్రజల ఆరోగ్యంపై డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయపార్వతిని అడిగి తెలుసుకున్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులతో ముచ్చటించి, పౌష్టికాహారం సక్రమంగా అందించాలని కార్యకర్తలకు సూచించారు. ఎంపీడీవో ఎస్.వసంత కుమారి, నీతి ఆయోగ్ మండల ప్రతినిధి మహేష్ తదితరులు ఉన్నారు.

అధికారులతో మాట్లాడుతున్న నీతి ఆయోగ్ అధికార ప్రతినిధి ఆయుషి అగర్వాల్

అవగాహన అవసరం

చట్టాలపై వివరిస్తున్న సీఐ వెంకటరావు, సిబ్బంది

పార్వతీపురం పురపాలక, న్యూస్‌టుడే: విద్యార్థులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని పట్టణ సీఐ వెంకటరావు అన్నారు. గురువారం మండలంలోని టీఆర్ఎంఎం పురబాలికోన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్, శక్తి యాప్ వినియోగం తదితర అంశాల గురించి వివరించారు. పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

పాలకొండ గ్రామీణం: పాలకొండ విద్యుత్తు ఉపకేంద్రంలో నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం మధ్యాహ్నం 1 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపి వేస్తున్నట్లు ఈఈ కె.విష్ణుమూర్తి తెలిపారు. పాలకొండ, మంగళాపురం, గోపాలపురం, సింగన్నవలస, కొండాపురం, అంపిలి, అన్నవరం, బుక్కూరు, తంపటాపల్లి గ్రామాలకు విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

శతశాతం సేకరణ జరగాలి

పాలకొండ : నగర పంచాయతీ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ శతశాతం జరపాలని సబ్‌కలెక్టర్ స్వప్నిల్ పవార్ తెలిపారు. కార్యాలయంలో పారిశుద్ధ్య విభాగం సిబ్బందితో సమావేశమయ్యారు. రహదారులపై, కాలువల్లో చెత్త వేయకుండా ప్రజలు, వ్యాపారులకు అవగాహన కల్పించాలన్నారు. 15 రోజులకోసారి కాలువలు శుభ్రం చేయాలన్నారు. కమిషనర్ రత్నరాజ్ ఉన్నారు.

140 ఎకరాల్లో నష్టం

సాలూరు గ్రామీణం: మండలంలోని శివరాంపురం, పెదబోరబంద పంచాయతీల పరిధిలో బుధవారం వీచిన గాలి, వానకు మొక్కజొన్న పంట నేలకొరిగింది. 118 మంది రైతులకు సంబంధించి 140 ఎకరాల్లో నష్టం వచ్చినట్లు ప్రాథమిక అంచనా వేశామని వ్యవసాయాధికారిణి శిరీష గురువారం తెలిపారు.

క్షయను నిర్మూలిద్దాం

పాలకొండ గ్రామీణం: క్షయవ్యాధిని నిర్మూలిద్దామని పాలకొండ టీబీ యూనిట్ ఆధ్వర్యంలో చినమంగళాపురం ఉన్నత పాఠశాల విద్యార్థులు గ్రామంలో గురువారం అవగాహనా ర్యాలీ నిర్వహించారు. సూపర్‌వైజర్ సురేశ్‌కుమార్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో ఒకరికి గాయాలు

వీరఘట్టం: విద్యుదాఘాతంతో వ్యక్తికి తీవ్ర గాయాలైన ఘటన గురువారం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. బలిజిపేట మండలం గంగాడ గ్రామానికి చెందిన పి.శివ పాఠశాలలో హోర్డింగ్ పనులు చేస్తుండగా విద్యుత్తు తీగలు తగిలాయి. గాయాలైన ఆయనను స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం 108 వాహనంలో పాలకొండ ప్రాంతీయాసుపత్రికి తరలించారు. దీనిపై ఎటువంటి సమాచారం అందలేదని ఎస్సై ఎస్.షణ్ముఖరావు తెలిపారు.

అయిదుగురి అరెస్టు

పాలకొండ గ్రామీణం, న్యూస్‌టుడే: పాలకొండ పట్టణ పరిధిలోని గారమ్మకాలనీ సమీపంలో జూదం ఆడుతున్న అయిదుగురిని గురువారం అరెస్టు చేసినట్లు ఎస్సై డి.అప్పన్న తెలిపారు. వారి నుంచి రూ.20,600 నగదు, అయిదు సెల్‌ఫోన్లు, ఓ ద్విచక్రవాహనం స్వాధీనం చేసుకున్నామన్నారు.

మర్యాదపూర్వక కలయిక

జియ్యమ్మవలస, న్యూస్‌టుడే: రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ గొనుగుంట్ల కోటేశ్వరరావును ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ డి.రామకృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. రాష్ట్ర గ్రంథాలయ నూతన కార్యాలయం ప్రారంభం సందర్భంగా గురువారం తాడేపల్లిలోని కార్యాలయంలో పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. పలు అంశాలపై చర్చించారు.

కదిలిన అధికారులు.. తీరిన ఇక్కట్లు

స్పందనకు వందనం

ఈనెల 25న 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు స్పందించి చర్యలు చేపట్టారు.

రహదారి నిర్మాణం

బలిజిపేట, న్యూస్‌టుడే: మండలంలోని తుమరాడ కూడలి నుంచి వెంగాపురం ఎస్సీ కాలనీ వరకు సిమెంటు రోడ్డు నిర్మించారు. తుమరాడ-వెంగాపురం కూడలి మధ్య రహదారి నిర్మాణం సగంలో నిలిచిపోవడంతో 'ఈనాడు'లో వార్త ప్రచురితమైంది. స్పందించిన అధికారులు రూ.3.5 లక్షలతో నిర్మాణం పూర్తి చేశారు.

తొలగిన విద్యుత్తు మీటరు

పాచిపెంట: దిగువ గొట్టూరులో చెట్టుకు అమర్చిన విద్యుత్తు మీటర్‌ను తొలగించారు. సమస్యపై ఈనెల 12న వార్త ప్రచురితమవడంతో విద్యుత్తు శాఖ అధికారులు స్పందించి చర్యలు తీసుకున్నారు.

తరలిన చెత్త

మక్కువ: మండల కేంద్రంలోని గంట్యాడవీధిలో పేరుకుపోయిన చెత్తను పంచాయతీ ఈవో బి.శ్రీనివాస్ తొలగింపజేయించారు.

కాలువ శుభ్రం

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణ ప్రధాన రహదారి యామిజాలవారి వీధి సమీపంలో కాలువలో పేరుకుపోయిన పూడిక తొలగించి శుభ్రం చేశారు. ఈనాడులో మురుగు కదలదు.. దుర్వాసన వీడదు శీర్షికతో ప్రచురితమైన వార్తకు స్పందించిన పారిశుద్ధ్య అధికారి బాలకృష్ణ సిబ్బందితో శుభ్రం చేయించారు.

రూ.50 వేలతో ప్రహరీ..

పార్వతీపురం గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని నర్సిపురం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలకు ప్రహరీ లేకపోవడంతో పశువులు, కుక్కలు లోపలికి ప్రవేశించి ఇబ్బందులు ఎదురయ్యాయి. సమస్యపై 'ఈనాడు'లో 'గేటు లేక అవస్థలు' శీర్షికతో వార్త ప్రచురితమైంది. దీనిపై సర్వశిక్షా అధికారులు స్పందించి రూ.50 వేలతో ప్రహరీ నిర్మించారు. ఏఈ శ్రీకర్ పర్యవేక్షించారు.

సిర్లిపోతన్న జాతర

సాలూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని రెల్లివీధిలో సిర్లి పోతన్న, ఎల్లమ్మ జాతర గురువారం ఘనంగా జరిగింది. భక్తులు ఉదయం నుంచి దర్శనానికి వరుస కట్టారు. పుట్టవద్ద పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఎటువంటి ఇబ్బందులు లేకుండా కమిటీ ఏర్పాట్లు చేసింది.

'బోరు'మంటోంది..

గరుగుబిల్లి మండలం సుంకి బస్టాండుకు ఎదురుగా ప్రయాణికులకు ఏళ్లుగా తాగునీటి అవసరాలు తీర్చిన చేతి పంపు పాడైంది. మరమ్మతులు చేయక ఇలా తుప్పల్లో పడి ఉంది. వేసవిలో దాహార్తి తీర్చేందుకు బోరును బాగుచేయాలని స్థానికులు కోరుతున్నారు. పరిశీలించి, చర్యలు చేపడతామని పంచాయతీ కార్యదర్శి రాజేష్ తెలిపారు.
– న్యూస్‌టుడే, గరుగుబిల్లి గ్రామీణం

గుంతల దారిలో గమ్యం చేరేదెలా?

సీతానగరం మండలంలోని చినభోగిల కూడలి నుంచి బక్కుపేట గ్రామానికి వెళ్లే రహదారి గోతులతో అధ్వానంగా తయారయ్యింది. సుమారు 3 కిలోమీటర్ల మేర ఇదే పరిస్థితి. ఈ దారి మీదుగా ప్రయాణం నరకప్రాయంగా మారిందని వాహన చోదకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బాగు చేయాలని కోరుతున్నారు. సమస్యను ఏఈ చంద్రమౌళి వద్ద ప్రస్తావించగా నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభిస్తామన్నారు.

– న్యూస్‌టుడే, సీతానగరం

భవనాలు పూర్తి చేయండి

పాలకొండ నగర పంచాయతీ పరిధిలో పెదకాపువీధి ఉన్నత పాఠశాలలో గతంలో విద్యార్థులు అధికంగా ఉండడంతో గదులు చాలక రూ.2.09 కోట్లతో అదనపు భవనాల నిర్మాణాలు చేపట్టారు. పలు కారణాలతో మధ్యలో నిలిచిపోయాయి. దీంతో గదులు చాలక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఉప విద్యాశాఖాధికారి పి.కృష్ణమూర్తి వద్ద ప్రస్తావించగా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. – న్యూస్‌టుడే, పాలకొండ

మరమ్మతులు చేపట్టరూ

పాచిపెంట మండలంలోని గొట్టూరు సచివాలయం, రైతు భరోసా కేంద్రంలో ఏర్పాటు చేసిన మరుగుదొడ్లు ఇవి. గదులకు అమర్చిన తలుపులు పాడయ్యాయి. దీంతో ఉద్యోగులు, ఇక్కడికి వచ్చే అర్జీదారులు ఇబ్బందులు పడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి ఈశ్వరరావు మాట్లాడుతూ పాలకవర్గం దృష్టికి తీసుకెళ్లి మరమ్మతులు చేపడతామన్నారు. – న్యూస్‌టుడే, పాచిపెంట

అసంపూర్తిగా వదిలేస్తారా?

గ్రామ సచివాలయ భవనాల నిర్మాణానికి గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసినా స్థల సమస్య కారణంగా పనులు పూర్తి కాలేదు. లచ్చయ్యపేటలో 2023లో సచివాలయ, రైతు సేవా కేంద్రం నిర్మాణాలకు గ్రామ శివారున స్థలం కేటాయించారు. పునాదుల వరకు చేశారు. బిల్లుల జాప్యంతో ఆగిపోయాయి. ప్రస్తుతం ఇనుప చువ్వలకు పొదలు, లతలు అల్లుకుని అధ్వానంగా దర్శనమిస్తోంది. భవనం పూర్తికి చర్యలు తీసుకుంటామని ఏఈ చంద్రమౌళి తెలిపారు.
– న్యూస్‌టుడే, సీతానగరం

(c) eenadu

'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనను జ్యోతి వెలిగించి ప్రారంభిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

విజేతలతో ఏఎస్పీ చెంచురెడ్డి, శ్రీగౌతమి పాఠశాల డైరెక్టర్ రవికుమార్, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ, 'ఈనాడు' రాజమహేంద్రవరం యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం, న్యాయ నిర్ణేతలు

మెరిసిన ఆలోచనలు.. విరిసిన ఆవిష్కరణలు

- సమస్యలకు ఆధునిక సాంకేతికతతో పరిష్కారం చూపిన విద్యార్థులు
- 'ఈనాడు' వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన

ఈనాడు, రాజమహేంద్రవరం, కాకినాడ, న్యూస్‌టుడే, టి.నగర్, ఏవీఏ రోడ్డు, బొమ్మూరు: సేద్యం నుంచి అంతరిక్షం దాకా.. కల్తీ కట్టడి నుంచి నాణ్యమైన ఉత్పత్తుల వరకు.. సంప్రదాయ విధానాల నుంచి ఏఐ ఆలోచనల వరకు తీర్చిదిద్దిన ప్రాజెక్టులు ఆలోచింపజేశాయి. 'ఈనాడు, శ్రీగౌతమి విద్యాసంస్థలు' సంయుక్తంగా రాజమహేంద్రవరంలోని పోలీసు కన్వెన్షన్ హాల్‌లో గురువారం నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనకు విశేష స్పందన వచ్చింది. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నుంచి విద్యార్థులు పాల్గొన్నారు. 105 ప్రాజెక్టులు ప్రదర్శించారు. ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ ఎవరు ఏం చెప్పినా పిల్లలు నమ్మేయకుండా నిజాలను శోధించాలన్నారు.

కోడిగుడ్ల పెంకులతో ఔషధం ప్రదర్శనకు ద్వితీయ బహుమతి గెలుచుకున్న విద్యార్థులు కె.అభినవ్, కె.అఖిలేశ్ (చెందుర్తి జడ్పీ హెచ్ఎస్ పాఠశాల, గొల్లప్రోలు)

ఫైర్ సేఫ్టీ బస్ ప్రదర్శనతో తృతీయ స్థానంలో నిలిచిన వి.మేఘన, ఎస్.ప్రశాంతి (శ్రీరామ పబ్లిక్ స్కూల్, సమనస, అమలాపురం)

★ డీఈవో వాసుదేవరావు, జిల్లా సైన్స్ అధికారి జీవీఎన్ఎస్ నెహ్రూ పరిశీలించారు. అదనపు ఎస్పీ చెంచురెడ్డి మాట్లాడుతూ.. పిల్లలు అద్భుతాలు చేశారన్నారు. తొలి మూడు స్థానాలతో పాటు నాలుగు ప్రాజెక్టులకు ప్రోత్సాహక బహుమతులు ఇచ్చారు. పాల్గొన్న అందరికీ ప్రశంసా పత్రాలు అందజేశారు. న్యాయ నిర్ణేతలుగా సుసత్యరేఖ, ఆనంద్, బాలకృష్ణ, కృష్ణసాయి వ్యవహరించారు. కార్యక్రమంలో 'ఈనాడు' యూనిట్ ఇన్‌ఛార్జి శ్రీనివాస సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

K-10 SCHOOL
SRI GOWTHAMI
Learning for Life
GANDHIPURAM | SRIRAMNAGAR
RAJAMAHENDRAVARAM
93486 55501 | 93486 55503

చేలల్లో రైతులకు ఫ్రెండ్లీ షూస్

- ● జి.లిఖిత, జి.ప్రశాంతి (9వ తరగతి)
- ■ జడ్పీ హెచ్ఎస్, గోపాలపురం
- ▲ రైతులు పొలాల్లోకి వెళ్లే క్రమంలో పలు ప్రమాదాలు ఎదుర్కొంటారు. ముఖ్యంగా తెగిపడిన విద్యుత్తు తీగలు కాళ్లకు తగిలి ప్రాణాలు కోల్పోయిన ఘటనలు అనేకం. ఈ క్రమంలో సెన్సార్‌తో కూడిన బూట్లు ఆవిష్కరించారు. వీటిని ధరిస్తే తెగిపడిన తీగలు కొద్ది దూరంలో ఉండగానే సెన్సార్ ద్వారా బూట్లకు ఉన్న లైట్లు వెలుగుతాయి. పైగా రాత్రిపూట పాము కాట్ల నుంచి తప్పించుకోవచ్చు. లిథియం బ్యాటరీతో ఈ సెన్సార్ పనిచేస్తుంది. తక్కువ ఖర్చుతో రైతుల ప్రాణాలు కాపాడుకోవచ్చు.

ప్రోత్సాహక బహుమతులు

రోడ్డు పక్కన కొబ్బరి చెట్ల నుంచి రక్షణ

- ● యు.జస్మిత (9వ తరగతి), కె.దీపిక (8వ తరగతి)
- ■ వివేకానంద ఇంగ్లిష్ మీడియం స్కూల్, మలికిపురం
- ▲ పొలాలు, రోడ్డు పక్కన కొబ్బరి చెట్లు ఉంటాయి. ఆ బొండాలు పడి ప్రాణాలు కోల్పోవడం, గాయపడిన ఘటనలూ ఉన్నాయి. దీనికి పరిష్కారంగా నూతన విధానాన్ని కనుగొన్నారు. ఇందులో కొబ్బరి చెట్లకు ప్రత్యేక నెట్ అమరుస్తారు. దింపు కోసం చెట్టు ఎక్కే అవసరం లేకుండా, నేరుగా దించుకునే అవకాశం ఉంది. దీంతో ప్రమాదాలకు అడ్డకట్ట పడటంతో పాటు దింపు కూడా సులభమే.

పొలాల్లో కీటక నాశిని

- ● విద్యార్థులు: ఎం.రణవీర్, పి.హర్ష (తొమ్మిదో తరగతి)
- ■ పాఠశాల: జడ్పీహెచ్ఎస్, తొండవరం, అంబాజీపేట
- ▲ ప్రయోజనం: పొలాల్లో కీటకాలను నాశనం చేసేందుకు పురుగు మందుల వినియోగంతో పంటలు సహజత్వం కోల్పోతాయి. ఆ ఉత్పత్తులు తింటే ఆరోగ్యంపై ప్రభావం చూపుతుంది. ఈ నేపథ్యంలో సోలార్ ఇంసెక్ట్ ట్రాప్ విధానాన్ని ఆవిష్కరించారు. పొలాల్లో సోలార్ ద్వారా యూవీ లైటింగ్ ఏర్పాటు చేస్తారు. ఆ వెలుగుకు పురుగులు, కీటకాలు ఆకర్షితమై చనిపోతాయి. తక్కువ ఖర్చుతో ఏర్పాటు చేసుకోవచ్చు.

ఆటోమేటిక్ రిట్రాక్టబుల్ క్లాత్ డ్రయ్యర్

- ● వి.శ్రీహరి సంజయ్, ఆర్.రంజిత్ (9వ తరగతి)
- ■ శ్రీప్రకాష్ విద్యానికేతన్, దివాన్‌చెరువు, రాజమహేంద్రవరం
- ▲ ఉతికిన దుస్తులు ఎండలో ఆరవేసిన క్రమంలో వర్షం వస్తే ఆటోమేటిగ్గా దుస్తులు తడవకుండా లోపలకు వెళ్లిపోయే విధానాన్ని ఆవిష్కరించారు. వర్షం చుక్కలు మెడపైన పడితే చాలు సెన్సార్ ద్వారా యంత్రం సహాయంతో లోపలకు దుస్తులు వెళ్లిపోతాయి. ఈ విధానం భవిష్యత్తులో నూతన ఆవిష్కరణలకు నాంది పలుకుతుంది.

★ ఎస్పీ డి.నరసింహకిశోర్ ప్రాజెక్టులను పరిశీలిస్తూ వాటి పనితీరుపై విద్యార్థుల నుంచి సమాధానాలు రాబట్టారు.

★ శ్రీగౌతమి విద్యాసంస్థల డైరెక్టర్ సుంకర రవి కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో పత్రిక, పుస్తక పఠనం పెరగాలన్నారు. సృజనాత్మక ఆలోచనలకు పదును పెట్టిన తర్వాత ఏఐ(కృత్రిమ మేధ) వైపు వెళ్లాలే తప్ప పూర్తిగా దానిపై ఆధారపడితే ఆలోచన శక్తి తగ్గుతుందన్నారు. ఇటువంటి ప్రదర్శనలు విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసే అవకాశం ఉంటున్నారు.

ప్రాజెక్టులను ఆసక్తిగా తిలకిస్తున్న కలెక్టర్ కీర్తి చేకూరి

ప్రదర్శనలను తిలకిస్తున్న వివిధ పాఠశాలల విద్యార్థులు

రూపుదిద్దుకున్న కల్యాణ మండపం

నరసన్న కల్యాణం.. చూతము రారండీ

నేడు కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ, రథోత్సవాలు

కోరుకొండ: కోరుకొండ లక్ష్మీనరసింహస్వామి దివ్య కల్యాణ మహోత్సవాలకు గురువారం శ్రీకారం చుట్టారు. స్వామివారి కోనేరు నుంచి పుట్టమన్ను తెచ్చి అంకురార్పణ, ధ్వజారోహణంతో కార్యక్రమాలకు నాంది పలికారు. ఆగమ పండితులు పాణింపల్లి పవనకుమారాచార్యులు ఆధ్వర్యంలో శ్రీరంగం స్థానాచార్యులు లక్ష్మీనరసింహభట్టర్ స్వామి, ధర్మకర్త రంగరాజభట్టర్‌స్వామి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం నుంచి అయిదు రోజుల పాటు విశేష పూజా కార్యక్రమాలు జరుగుతాయి. ఈ ఆలయానికి దత్తత తీసుకున్న అన్నవరం దేవస్థానం వారి ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణకు భారీ ఏర్పాట్లు చేశారు.

ఉత్సవాలకు సర్వం సిద్ధం

ఉత్సవాల్లో భాగంగా కొండపైన, కింద ఆలయాల్లో భక్తుల దర్శనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భారీ బందోబస్తు మధ్య మధ్యాహ్నం రథోత్సవం జరుగుతుంది. రథంపై ఉన్న స్వామిని సేవించుకుంటూ వేలాదిమంది భక్తులు అరటిపళ్లు విసిరి తమ భక్తిని చాటుకుంటారు. రాత్రి జరిగే స్వామివారి కల్యాణోత్సవం తిలకించేందుకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలివస్తారు.

పెళ్లి కొడుకాయెనే

స్వామివారు శుక్రవారం విశేష అలంకరణలో పెళ్లికొడుకు రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. కల్యాణోత్సవానికి ముందు స్వామివారు గ్రామోత్సవంగా తిరిగి ఆలయానికి చేరుకోవడం సంప్రదాయంగా వస్తోందని పండితులు చెబుతున్నారు.

అమ్మో పెద్దపులి

గిరిజనులు అప్రమత్తంగా ఉండాలని అధికారుల సూచనలు

రంపచోడవరం: రంపచోడవరం మండలం మర్రివాడ పంచాయతీ పెద్దకొండ గ్రామంలో గురువారం పెద్దపులి దాడిలో ఆవు, దూడకు తీవ్రగాయాలపాలయ్యాయి. దీంతో గ్రామస్థులు భయాందోళన చెందుతున్నారు. ఇటీవల పాపికొండల అభయారణ్యంలో అటవీ అధికారులు విడిచిపెట్టిన పెద్దపులి మండలంలోని కాకవాడ, పెదగెద్దాడ, చెరువుపాలెం మీదుగా రంప, మర్రివాడ, పెద్దకొండ గ్రామాల్లో సంచరిస్తుంది. గురువారం తెల్లవారుజామున పెద్దకొండ గ్రామంలో ఆవు, దూడకు గాయాలు చేసి వెళ్లిపోయింది. పెద్దపులి మర్రివాడ పంచాయతీ పెద్దకొండ గ్రామ సమీపంలో అటవీ ప్రాంతంలో ఉందని గిరిజనులంతా అప్రమత్తంగా ఉండాలని బుధవారం మధ్యాహ్నం నుంచి తమ సిబ్బందితో అవగాహన కల్పిస్తున్నామని రంపచోడవరం రేంజ్ అధికారి ఫిరోజ్ చెప్పారు. పులి సంచరిస్తున్న ప్రాంతాల్లో ప్రజలంతా సాయంత్రం 6గంటలు దాటిన తర్వాత బయటకు ఎవరూ రావొద్దని సూచించారు. పులి వల్ల ఎవరికైనా హాని జరిగితే తప్పకుండా ఆదుకుంటామన్నారు. డిప్యూటీ ఎంపీడీవో గిరిబాబు, సర్పంచి కుమారి పెద్దకొండ గ్రామాన్ని సందర్శించారు.

పెద్దపులి దాడిలో గాయపడిన ఆవు, దూడలను పరిశీలిస్తున్న రేంజి అధికారి ఫిరోజ్

మెడ వద్ద కరిచిన గాయాలు..

గ్రామ సమీపంలో ఉన్న చేను మకాంలో ఆవులను ఉంచాం. గురువారం ఉదయం యథావిధిగా ఆవులకు మేత వేసేందుకు వెళ్లగా ఆవు, దూడ తీవ్రగాయాలతో పడి ఉన్నాయి. మెడ వద్ద పులి కరిచిన గాయాలు ఉన్నాయి. దీంతో అటవీ అధికారులకు సమాచారం అందజేశాం. వెంటనే వెటర్నరీ ఏడీ డాక్టర్ గిరిబాబు సిబ్బందితో వచ్చి ఆవు, దూడలకు వైద్యసేవలు అందజేశారు. **- పల్లాల భూదమ్మ, పెద్దకొండ**

రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపాం..

బుధవారం అర్ధరాత్రి సమయంలో పెద్దపులి గాండ్రింపులను విన్నాం. భయంతో తలుపులు వేసుకొని రాత్రంతా బిక్కుబిక్కుమంటూ గడిపాం. గురువారం ఉదయం బయటకు వచ్చి చూడగా పులి దాడిలో గాయపడిన ఆవు దూడలను చూశాం. అటవీ అధికారులు పులిని పట్టుకొని జూ పార్క్‌లో పెట్టాలి. **- పల్లాల బాలమ్మ, ఆశా వర్కర్, పెద్దకొండ**

315 రక్త నమూనాల సేకరణ: కలెక్టర్

కలెక్టరేట్(రాజమహేంద్రవరం), న్యూస్‌టుడే: రాజమహేంద్రవరం 'కల్తీ పాల' ఘటన నేపథ్యంలో క్షేత్రస్థాయిలో తొమ్మిది వైద్య బృందాలతో 110 గృహాలను సందర్శించి 315 మంది రక్త నమూనాలను సేకరించామని కలెక్టర్ కీర్తి చేకూరి తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి గురువారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దూరదృశ్య సమావేశం ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీసీ మందిరం నుంచి కలెక్టర్, ఎస్పీ నరసింహ కిషోర్, నగరపాలక సంస్థ కమిషనర్ రాహుల్‌మీనా, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, వైద్యఆరోగ్య, పశుసంవర్ధక శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఆస్పత్రిలో 15 మంది

కల్తీపాలకు సంబంధించి మొత్తం 20 మంది ఆసుపత్రిలో చేరగా అయిదుగురు మృతి చెందారని, 15 మంది చికిత్స పొందుతున్నారని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక విజిలెన్స్ కమిషనర్ ఆధ్వర్యంలో 14 సర్వైవల్ బృందాల ద్వారా 957 కుటుంబాలకు ప్రతి రోజూ స్క్రీనింగ్ చేస్తున్నామన్నారు. ప్రజల ప్రాణాలు కాపాడటం, వెంటనే వైద్య చర్యలు చేపట్టడం, భవిష్యత్తులో ఇటువంటి ఘటనలను నివారించడమే ప్రధాన లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి అమలు చేస్తున్నట్లు వివరించారు.

● జిల్లా ఎస్పీ నరసింహకిషోర్ మాట్లాడుతూ ఘటనపై సమాచారం అందిన వెంటనే సంబంధిత పాలవిక్రేతను అదుపులోకి తీసుకున్నామన్నారు. విచారించి పాల కల్తీ జరిగినట్లు గుర్తించామన్నారు.

కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న డీడీ రుక్మాంగదయ్య, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు

12 మంది ఉపాధ్యాయులకు పదోన్నతులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: జిల్లాలో గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో స్థానిక సబ్‌కలెక్టర్ కార్యాలయంలో గురువారం ఉపాధ్యాయ పదోన్నతులకు డీడీ రుక్మాంగదయ్య, ఏజెన్సీ డీఈవో మల్లేశ్వరరావు ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఇందులో తెలుగు, హిందీ, భౌతికశాస్త్రం సబ్జెక్టులకు చెందిన ఉపాధ్యాయులు 12మందికి పదోన్నతులు కల్పించారు. ఎస్టీయూ నాయకులు లండా వేణుగోపాల్, కృష్ణ, భూషణం, యూటీఎఫ్ నాయకులు కారం సూరిబాబు, చుక్కా సనాతనబాబు, విశ్వరాజ్, గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం నాయకులు కరుణవిలాస్, ఆదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన నిర్మాణాలు పూర్తిచేయాలి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: ఆర్‌డబ్ల్యూఎస్ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను జూన్ నెలాఖరులోపు పూర్తి చేయాలని ఆ శాఖ డీఈ ఎస్.శివ అన్నారు. స్థానిక గిరిజన సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రాంగణంలో నిర్మిస్తున్న మరుగుదొడ్లు, స్నానపు గదుల భవన సముదాయ నిర్మాణ పనులను గురువారం డీఈ పరిశీలించి గుత్తేదారుడికి పలు సూచనలు చేశారు. పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. తరచూ పరిశీలించాలని జేఈ సీతారామ్‌కు సూచించారు. రాజవొమ్మంగి గురుకుల పాఠశాలలో ఒక్కొక్కటి రూ.3 లక్షల చొప్పున రూ.48 లక్షల నిధులతో 16 యూనిట్ల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. అడ్డతీగల గురుకుల పాఠశాలలో రూ.36 లక్షలతో 12 యూనిట్లు, కళాశాలలో రూ.90 లక్షలతో 30 యూనిట్లు నిర్మిస్తున్నామన్నారు.

రాజవొమ్మంగిలో నిర్మాణ పనులు పరిశీలిస్తున్న డీఈ

ఒక రోజు ముందే పింఛన్ల పండగ

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మార్చి నెలకు సంబంధించి ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ ముందస్తుగా ఈనెల 28న జరగనుంది. మార్చి ఒకటో తేదీ ఆదివారం సెలవు దినం కావడంతో లబ్ధిదారులకు ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. శనివారం ఉదయం నుంచే ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ ఉద్యోగులు నేరుగా లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి బయోమెట్రిక్ ద్వారా పింఛను సొమ్ము అందజేస్తారు. జిల్లాలో 12 మండలాల్లో 47,169 మంది లబ్ధిదారులకు రూ.19,69,66,500 మంజూరు చేశారు. జిల్లాలోని అత్యధికంగా రాజవొమ్మంగి మండలంలో 6278 ఎటపాకలో 6076, అడ్డతీగలలో 5211 మంది లబ్ధిదారులు ఉన్నారు. పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది శుక్రవారం బ్యాంకుల నుంచి నగదు తీసుకువచ్చి అందజేయనున్నారు.

నేడు మారేడుమిల్లిలో నీతిఆయోగ్ అధికారి పర్యటన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని మన్యంలో 'సంపూర్ణ అభియాన్- 2 పథకంలో భాగంగా ఆస్పిరేషనల్ బ్లాక్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాంలో అమలు జరుగుతున్న పథకాలను పరిశీలించడానికి నీతి ఆయోగ్ అధికారి శ్రియానయ్యర్ పర్యటించనున్నారు. దీనిలో భాగంగా ఈనెల (ఫిబ్రవరి) 27న గుర్తేడు మారేడుమిల్లి మండలాల్లో సుడిగాలి పర్యటన చేయనున్నారు. ఈ క్రమంలో పులుసుమామిడిలంకలో అంగన్‌వాడీ కేంద్రం, గుర్తేడులోని పీహెచ్‌సీ, ఆశ్రమ పాఠశాల, బొడ్లంకలోని ఆశ్రమ పాఠశాల, బొదులూరు పీహెచ్‌సీ, కూడూరులోని అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి, గిరిజనులతో మాట్లాడనున్నారు. 28న ఉదయం మారేడుమిల్లి మండల పరిషత్తు కార్యాలయంలో వివిధ శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో రవికిశోర్ పిలుపునిచ్చారు.

మన్యం ప్రాంతంలో కిడ్నీ వ్యాధుల కలకలం

మెరుగైన వైద్యసేవలకు ప్రభుత్వం చర్యలు

రంపచోడవరం, రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: పోలవరం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో మూత్రపిండాల (కిడ్నీ) వ్యాధిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది. కలుషిత ఆహారం తీసుకోవడం, అధికంగా మద్యం సేవించడం, నొప్పులకు యాంటీబయోటిక్ మందులను వాడటం, మంచినీరు తక్కువగా తాగటం తదితర కారణాలతో అధికంగా కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారు. మధుమేహం, బీపీతో పాటు ఆహారపు అలవాట్లలో మార్పుల వల్ల ఈ వ్యాధి తీవ్రత ఎక్కువ మందికి వస్తుంది. జిల్లాలోని 12 మండలాల్లో సుమారుగా 1400 మంది మూత్రపిండాల వ్యాధులతో బాధపడుతున్నారు.

రంపచోడవరం ఏరియా ఆసుపత్రి డయాలసిస్ సెంటర్‌లో బాధితులు

ఉర్లాకులపాడులో వణుకు..

మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడులో కిడ్నీ సంబంధిత వ్యాధులతో గిరిజనులు అల్లాడుతున్నారు. ఏడాది వ్యవధిలోనే సుమారు ఆరుగురు మరణించినట్లు గ్రామస్థులు తెలిపారు. కొద్దిరోజుల క్రితం ఉర్లాకులపాడులో ఒకే కుటుంబానికి చెందిన అత్త, అల్లుడు మృతి చెందడంతో అధికార యంత్రాంగం అప్రమత్తం అయింది. డీఎంహెచ్‌వో డాక్టర్ సరిత ఆధ్వర్యంలో వైద్య శిబిరాలు నిర్వహించి రక్త నమూనాలు సేకరించారు. ఈ నెల 20 నుంచి పంచాయతీలో వైద్య శిబిరాలు ప్రారంభించారు. 244 మందికి పరీక్షలు నిర్వహించి 171 మంది నుంచి రక్తనమూనాలను సేకరించారు.

తాగునీరే సమస్య ?

ఉర్లాకులపాడు గ్రామంలో ప్రజలు చేతి పంపుల నీటిని తాగటానికి ఉపయోగిస్తున్నారు. పంపు నుంచి నీటిని కొట్టిన కొంత వ్యవధిలో పసుపు రంగులోకి మారుతుందని, అడుగున సున్నం తెట్టు వస్తోందని, గ్రామ సమీపాన యూకలిప్టస్ వనాల పెంపకంతో భూగర్భ జలాలు అడుగంటి ఇబ్బంది పడుతున్నామని గ్రామస్థులు ఎస్టీ కమిషన్ ఛైర్మన్ బొజ్జిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు.

◆ రెండు డయాలసిస్ కేంద్రాలు..

జిల్లా ఏజెన్సీప్రాంతంలో అధికంగా కిడ్నీ వ్యాధులకు గురవుతున్నారు. చింతూరు డివిజన్‌లో కిడ్నీ వ్యాధి సోకి గతంలో అధికంగా కాళ్లవాపులకు గురైన సంగతి తెలిసిందే. తాజాగా రాజవొమ్మంగి మండలం ఉర్లాకులపాడులో కిడ్నీ వ్యాధి లక్షణాలతో అధికంగా బాధపడుతున్నారు. రంపచోడవరం, చింతూరు ఏరియా ఆసుపత్రుల్లో రెండు డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. గతంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు (డయాలసిస్) రక్తాన్ని శుద్ధి చేసేందుకు కాకినాడ, రాజమహేంద్రవరం వెళ్లాల్సిన పరిస్థితులు ఉండేవి. ప్రస్తుతం అపోలో సంస్థ సాకారంతో రంపచోడవరం, చింతూరు ఏరియా ఆసుపత్రిల్లోనూ డయాలసిస్ కేంద్రాలు ఏర్పాటు చేశారు.

రోజుకు 20 మందికి సేవలు

ప్రతి రోజు ఒక్కొక్క డయాలసిస్ కేంద్రంలో నెఫ్రాలజిస్టు ఆధ్వర్యంలో 20 మందికి రక్తాన్ని శుద్ధి చేస్తున్నారు. దీనికి సంబంధించి రోగులు మందులు ఏవిధంగా వాడాలో చెబుతారు. దీంతో సలహాలు, సూచనలు చేస్తారు. ఉదయం 5గంటల నుంచి రాత్రి 9.30గంటల వరకు మూత్రపిండాల వ్యాధి గ్రస్తులకు వైద్యసేవలను అందిస్తున్నారు. ఒక్కొక్కరికి నాలుగు గంటల పాటు రక్తాన్ని శుద్ధి చేస్తారు.

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

నిత్యాన్నదాన పథకానికి విరాళం

దాత కుటుంబ సభ్యులకు స్వామి చిత్రపటం అందజేస్తున్న ఛైర్మన్

వాడపల్లి (ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వర స్వామి ఆలయంలోని నిత్యాన్నదాన పథకానికి విజయవాడ సమీపంలోని ప్రసాదంపాడుకు చెందిన శ్రీవెంకటదుర్గ స్టీల్స్ అధినేత గంధం రాజేష్‌కుమార్, దుర్గాదేవి దంపతులు గురువారం రూ.5,00,001 విరాళం సమర్పించారు. వీరికి స్వామివారి చిత్రపటం అందజేసి దేవస్థానం ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు అభినందించారు.

కల్పవృక్ష వాహనంపై ఊరేగిన స్వామి

రావులపాలెం పట్టణం, న్యూస్‌టుడే: రావులపాలెం పోతంశెట్టి రామిరెడ్డి పార్కు సమీపంలో వేంచేసిన అలివేలుమంగా పద్మావతి ఆండాళ్ సహిత వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారిని కల్పవృక్ష వాహనంపై ఊరేగించారు. ఆలయ అర్చకులు కమల్‌నాథ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ కమిటీ ఛైర్మన్ పడాల పెదవెంకటరెడ్డి పర్యవేక్షణలో గోవిందమాలధారులు స్వామిని శ్రీకృష్ణుడు అలంకరణలో సర్వభూపాల వాహనంపై ఊరేగించారు.

పెదపళ్ల వేణుగోపాలస్వామికి ఆభరణాల సమర్పణ

ఆలమూరు, న్యూస్‌టుడే: పెదపళ్లలోని రుక్మిణి, సత్యభామా సమేత వేణుగోపాలస్వామికి గ్రామానికి చెందిన బలుసు కృష్ణకిశోర్, శశిలక్ష్మి దంపతులు గురువారం 1.7 కిలోల వెండితో తయారు చేసిన రూ.5.20 లక్షల విలువైన రజత ఆభరణాలను కానుకగా సమర్పించారు. స్వామివారి పాదాలు, జంధ్యం, నామాలు తదితరాలు ఇందులో ఉన్నాయి. ఆలయ ప్రధానార్చకుడు పెదపూడి సత్యనారాయణాచార్యులు బృందం సంప్రోక్షణ అనంతరం స్వామి, అమ్మవార్లకు అలంకరించారు. అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

యువిక.. హద్దు లేదిక..!

- భావి శాస్త్రవేత్తలకు ఇస్రో ఆహ్వానం
- నేటి నుంచి దరఖాస్తులు ప్రారంభం

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్

అంతరిక్షంలో అద్భుతాలెన్నో.. నక్షత్ర మండలాల కదలికలు.. ఉల్కలు, తోకచుక్కలు ఇలా ఎన్నో చిక్కుముడి ప్రశ్నలపై పరిశోధనలు సాగుతూనే ఉన్నాయి. ఇటువంటి అంతరిక్షంపై ఆసక్తి ఉండి, ఖగోళ శాస్త్రవేత్తగా దేశఖ్యాతిని ఇనుమడింపచేయాలని ఆకాంక్షిస్తున్న బాలమేధావుల కోసం భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) అవకాశం కల్పిస్తోంది. 'యువ విజ్ఞాని కార్యక్రమం' (యువిక-2026) పేరుతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనుంది. స్పేస్ టెక్నాలజీ, స్పేస్ సైన్స్, స్పేస్ అప్లికేషన్లలో ప్రాథమిక జ్ఞానాన్ని అత్యాధునిక అంశాలను విద్యార్థులకు పరిచయం చేయడమే ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం.

రిజిస్ట్రేషన్ ఇలా

✦ ముందుగా జిగ్యాస వెబ్‌సైట్‌లోకి వెళ్లి విద్యార్థి పేరు, ఈ-మెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోవాలి. మీ ఈ-మెయిల్‌కు వచ్చే లింక్‌పై క్లిక్ చేసి సరి చేసుకోవాలి.

✦ లాగిన్ అయిన తర్వాత, విద్యార్థులు ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి. ఇది ఒక్కసారి మాత్రమే రాసే అవకాశం ఉంటుంది. ఇందులో వచ్చిన మార్కులకు ఎంపికలో 10 శాతం వెయిటేజీ ఉంటుంది.

✦ క్విజ్ పూర్తయ్యాక, వ్యక్తిగత వివరాలు, చదువుకు సంబంధించిన వివరాలను ఆన్‌లైన్ ఫామ్‌లో నింపాలి.

వీరే అర్హులు..

✦ దేశంలోని పాఠశాలల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. ✦ అర్హత: 2026 జనవరి 1 నాటికి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులు ✦ వెబ్‌సైట్ లింక్: ఆసక్తి గల విద్యార్థులు దరఖాస్తులు సమర్పించడానికి ఇస్రో ప్రత్యేకంగా జిగ్యాస jigyasa.iirs.gov.in/yuvika పోర్టల్ నిర్వహిస్తోంది. లేదా www.isro.gov.in నుంచి కూడా దరఖాస్తు చేసుకోవచ్చు.

క్రీడలు, ఎన్‌సీసీకు అయిదు శాతం మార్కులు

✦ అర్హతను నిర్ధారించే ధ్రువపత్రాలను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి. ✦ మీరు పంచాయతీ పరిధిలోని పాఠశాల (గ్రామీణ ప్రాంతం)లో చదువుతున్నట్లయితే దానికి సంబంధించిన పత్రాన్ని (ప్రధానోపాధ్యాయుడు లేదా సంబంధిత అధికారి సంతకంతో) అప్‌లోడ్ చేయాలి. దీని వల్ల 15 శాతం అదనపు వెయిటేజీ లభిస్తుంది. ✦ అన్ని వివరాలు సరిచూసుకున్న తర్వాత దరఖాస్తు సబ్‌మిట్ చేయాలి. ఆ కాపీని డౌన్‌లోడ్ చేసుకొని భద్రపరుచుకోవాలి. ✦ 8వ తరగతిలో పొందిన మార్కులకు 50 శాతం వెయిటేజీ ఉంటుంది. గత మూడేళ్లలో పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శన, సైన్స్ ప్రతిభా పరీక్షలు, ఒలింపియాడ్‌లో పాల్గొని మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన వారికి 10శాతం వరకు వెయిటేజీ ఇస్తారు. క్రీడలు, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటిన వారు, స్కౌట్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లలో సభ్యులుగా ఉన్నవారికి 5శాతం వరకు వెయిటేజీ కేటాయిస్తారు..

ఖర్చులన్నీ ఇస్రోనే..

ఎంపికైన విద్యార్థులకు దేశవ్యాప్తంగా ఉన్న ఏడు ఇస్రో కేంద్రాల్లో శిక్షణ ఇస్తారు. తెలుగు రాష్ట్రాలకు సంబంధించి హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్, శ్రీ హరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ ఉన్నాయి. మిగిలిన కేంద్రాలు డెహ్రాడూన్, తిరువనంతపురం, బెంగళూరు, అహ్మదాబాద్, షిల్లాంగ్‌లో ఉన్నాయి. ఎంపికైన విద్యార్థులకు అయ్యే ఖర్చుమొత్తం ఇస్రోనే భరిస్తుంది.

ముఖ్యమైన తేదీలు

రిజిస్ట్రేషన్లు ప్రారంభం:	ఫిబ్రవరి 27
చివరితేది:	మార్చి 31
మొదటి ఎంపిక జాబితా విడుదల:	ఏప్రిల్ 13
రెండో జాబితా (ఖాళీల ఆధారంగా):	ఏప్రిల్ 20
శిక్షణ (యువిక):	మే 11 నుంచి 22వరకు

వెంకన్న ఆదాయం రూ.2.17 కోట్లు

వాడపల్లి(ఆత్రేయపురం), న్యూస్‌టుడే: కోనసీమ తిరుమల వాడపల్లి వేంకటేశ్వరస్వామి హుండీల ఆదాయం లెక్కింపు దేవాదాయ ధర్మాదాయశాఖ అధికారుల పర్యవేక్షణలో గురువారం వసంత మండపంలో నిర్వహించారు. 35 రోజులకు గాను మొత్తం రూ.2,17,83,358 వచ్చింది. వీటితో పాటు బంగారం 42 గ్రాములు, వెండి 1280 గ్రాములు, 73 విదేశీ కరెన్సీ నోట్లు సమకూరాయని ఈవో నల్లం సూర్యచక్రధరరావు తెలిపారు. ఛైర్మన్ ముదునూరి వెంకటరాజు, సహాయ కమిషనర్ డి.సురేష్‌బాబు, ఈవోలు వీవీఎస్ కామేశ్వరరావు, బి.నరేంద్రకుమార్, సభ్యులు పర్యవేక్షించారు.

జిల్లా స్థాయి ఉగాది కథల పోటీలకు ఆహ్వానం

ఆలమూరు, న్యూస్‌టుడే: అంగర లక్ష్మీకాంతం ఎడ్యుకేషనల్ సొసైటీ(బాల మందిరం) ఆధ్వర్యంలో జిల్లాస్థాయి ఉగాది కథల పోటీలు నిర్వహిస్తున్నట్లు ఆ సంస్థ అధ్యక్షుడు కృష్ణశ్రీ గురువారం తెలిపారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన వారికి మార్చి 19న ఆలమూరు జనార్దనస్వామి ఆలయంలో జరిగే ఉగాది ఉత్సవాల్లో నగదు బహుమతులు అందజేస్తామన్నారు. తెలుగు సంస్కృతీ సంప్రదాయాలు, విలువలకు అద్దం పట్టే విధంగా, కుటుంబ వ్యవస్థను బలపరిచే విధంగా రచనలు ఉండాలన్నారు. మార్చి 12లోగా పంపాలన్నారు. గతంలో ప్రచురితమైనవి, అనువాదాలు, అనుకరణలు పోటీకి పనికిరావన్నారు. వివరాలకు 9963163136 నంబరులో సంప్రదించాలన్నారు.

ఈపీఎఫ్‌వో 'నిధి ఆప్‌కే నికట్' నేడు

వి.ఎల్.పురం, న్యూస్‌టుడే: ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ(ఈపీఎఫ్‌వో) రాజమహేంద్రవరం ప్రాంతీయ కార్యాలయం పరిధిలోని ఆయా జిల్లాల్లో 'నిధి ఆప్‌కే నికట్' శుక్రవారం నిర్వహించనున్నట్లు అసిస్టెంట్ పీఎఫ్ కమిషనర్ రాధానాథ్ పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. వాలుతిమ్మాపురం రోడ్డులోని పట్టాభి అగ్రో ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ (తూర్పుగోదావరి జిల్లా) వద్ద ఉదయం 9 గంటల నుంచి నిధి ఆప్‌కే నికట్ జరుగుతుందన్నారు. పెద్దాపురం ఏడీబీ రోడ్డు ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ ఏరియాలోని సిగ్మా సీఫుడ్స్ (డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా), బీచ్‌రోడ్డు న్యూ పోర్టు ఏరియాలోని పతంజలి ఫుడ్స్ లిమిటెడ్ (కాకినాడ జిల్లా), కోమరాడలోని యూఎన్‌వో ఫీడ్స్ (పశ్చిమగోదావరి), ఉంగుటూరు మండలం నారాయణపురంలోని ప్రిజంజాన్స లిమిటెడ్ (ఏలూరు), రంపచోడవరంలోని సెంట్రల్ స్కిల్‌బోర్డ్ (అల్లూరి సీతారామరాజు) వద్ద నిధి ఆప్‌కే నికట్ శిబిరాలు జరుగుతాయని తెలిపారు.

పునర్విక చికిత్సకు విరాళం

పామర్రు, న్యూస్‌టుడే: అరుదైన జన్యు వ్యాధితో బాధపడుతున్న కర్నూలు జిల్లా వెల్దుర్తి గ్రామానికి చెందిన చిన్నారి పునర్విక వైద్యానికి కె.గంగవరం మండలం కోటిపల్లి గ్రామానికి చెందిన యువత విరాళాలు సేకరించి సుమారు రూ.4,03,742 నగదును గురువారం చిన్నారి తండ్రికి అందజేశారు. పునర్విక సంపూర్ణ ఆరోగ్యంతో బయట పడుతుందని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

రూ.2.26 లక్షలు అందజేత

యానాం: అరుదైన వ్యాధితో బాధపడుతున్న పునర్విక వైద్యం కోసం యానాం సోషల్ మీడియా యువత ప్రజల నుంచి సేకరించిన రూ.2,26,307 నగదును చిన్నారి తండ్రికి గురువారం అందజేసినట్లు మల్లాడి వెంకట్, కాళ్ల రాజేష్ తెలిపారు. కర్నూలు జిల్లా వెల్దుర్తి వెళ్లి పునర్విక తండ్రి జంపాల మంగలి సురేష్‌కుమార్‌కు నగదు అందజేశారు. సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని వెంకట్, రాజేష్ అన్నారు. ఎంతో దూరం నుంచి వచ్చి తమ కుమార్తె కోసం సహాయం అందించిన తమకు సురేష్‌కుమార్ ధన్యవాదాలు తెలియజేశారన్నారు.

చిన్నారి తండ్రికి నగదు అందిస్తున్న కోటిపల్లి గ్రామస్థులు

అభిప్రాయ వ్యక్తీకరణలో మాతృభాషదే పైచేయి

- అమలాపురంలో ఘనంగా జిల్లా భాషాపండగ

విజేతలకు బహుమతులు అందజేస్తున్న అధికారులు

ఉప్పలగుప్తం, న్యూస్‌టుడే: మన అభిప్రాయాలను వ్యక్తీకరించడంలో మాతృభాషదే పైచేయిగా ఉంటుందని డీఈవో పి.నాగేశ్వరరావు అన్నారు. అమలాపురం బాలుర ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లాస్థాయి భాషా పండగ బహుమతి ప్రదానోత్సవ సభలో ఆయన మాట్లాడారు. భాషపై పట్టు సాధించేందుకు, అభిమానాన్ని పెంచేందుకు, ప్రాధాన్యం తెలియజేసేందుకు ఈ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలకు విద్యార్థుల నుంచి మంచి స్పందన వచ్చిందన్నారు. కార్యక్రమంలో సమగ్రశిక్షా ఏపీసీ జి.మమ్మీ, ఏఎంవో పి.రాంబాబు, అధికారులు బీవీవీ సుబ్రహ్మణ్యం, ఎంవీవీ సత్యనారాయణ, డీవైఈవో జి.సూర్యప్రకాశరావు, బి.హనుమంతరావు, జీవీఎస్ సుబ్రహ్మణ్యం, బి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల అందజేత

ల్యాప్‌టాప్ అందజేస్తున్న కలెక్టర్ మహేష్‌కుమార్

అమలాపురం కలెక్టరేట్, న్యూస్‌టుడే: యూపీఎస్సీ పరీక్షలకు సిద్ధమవుతున్న ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన విద్యార్థులకు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గురువారం కలెక్టరేట్‌లో ల్యాప్‌టాప్‌లను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి విద్యే ఏకైక సాధనమన్నారు. విద్యార్థులు ఆన్‌లైన్‌లో కోచింగ్ తీసుకునే విధంగా వీటిని అందించామన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ సత్యవతి, విద్యార్థులు పాల్గొన్నారు.

లోవ ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం

రూ.2.10 కోట్లతో రహదారుల నిర్మాణం

న్యూస్‌టుడే, తుని గ్రామీణం

ప్రముఖ పుణ్యక్షేత్రం తలుపులమ్మ భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికారులు చర్యలు చేపట్టారు. ప్రత్యేక పర్వదినాల సమయంలో దేవస్థానానికి వేలాదిగా వాహనాల్లో భక్తులు తరలివస్తుంటారు. దీంతో ట్రాఫిక్‌లో చిక్కుకొని తీవ్ర ఇబ్బందులకు గురయ్యేవారు. ఇప్పటివరకు దేవస్థానం ప్రధానాలయం పునర్నిర్మాణ పనులు, రాజగోపురం, మహామండపం సుమారు రూ.11 కోట్ల వ్యయంతో నిర్మించిన అధికారులు ప్రస్తుతం రహదారుల విస్తరణ పనులపై దృష్టిపెట్టారు.

రహదారుల విస్తరణ, కాలువల నిర్మాణం

ఏకకాలంలో రోడ్డు, కాలువ పనులు

లోవ దేవస్థానం ఆర్చిగేటు నుంచి మొదటి మెట్ట వరకు ఉన్న సుమారు 1.5 కి.మీ. రహదారిని రూ.1.60 కోట్లతో మరో మూడు మీటర్లు వెడల్పు చేస్తున్నారు. 400 మీటర్ల పొడవునా రహదారికి ఇరువైపులా మెగా సీసీ డ్రైన్ నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. దీంతోపాటు డెక్కన్ కంపెనీ సీఎస్ఆర్ నిధులు సుమారు రూ.50 లక్షల వ్యయంతో రెండో ఘాట్‌రోడ్డు నిర్మాణ పనులు 80 శాతం పూర్తయ్యాయి. రెండో ఘాట్‌రోడ్డులోకి మరో వారం రోజుల వ్యవధిలో వాహనాల రాకపోకలను అనుమతిస్తామని దేవస్థానం డిప్యూటీ కమిషనర్ విశ్వనాథరాజు తెలిపారు. రూ.మూడు కోట్ల వ్యయంతో చేపట్టిన ఎస్కలేటర్ పనులు మూడు నెలల వ్యవధిలో పూర్తిచేసి భక్తులకు అందుబాటులోకి తెస్తామని ఇంజినీరింగ్ అధికారులు తెలిపారు.

పది విద్యార్థులూ.. తప్పులు సరిచేసుకోండిలా..

న్యూస్‌టుడే, శ్యామలాసెంటర్:

విద్యార్థి దశలో పదో తరగతి చాలా కీలకం. ఉన్నత విద్యనభ్యసించిన తర్వాత ఏ ఉద్యోగానికి వెళ్లినా పదో తరగతి మార్కుల జాబితా కీలకం. ఈ మార్కుల జాబితాలో ఎటువంటి తప్పులు, పొరపాట్లు దొర్లినా భవిష్యత్తులో ఇబ్బందులు తప్పవు. ముఖ్యంగా ఉద్యోగాలకు ఎంపికైన సమయంలో ఆ తర్వాత అనేక సమస్యలు ఎదురవుతాయి. ప్రస్తుతం ఉమ్మడి జిల్లాలో పదో తరగతి చదువుతున్న పలువురు విద్యార్థుల ఆధార్ వివరాలు,.. పాఠశాల రికార్డుల్లోని తప్పుల సవరణకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు విద్యాశాఖ ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు పాఠశాల యుడైస్ పోర్టల్‌లో ఎడిట్ ఆప్షన్ ఇచ్చింది.

ఇవి మార్చుకోవచ్చు..

- విద్యార్థి పేరు, తల్లిదండ్రుల పేర్లు, శరీరంలో గుర్తులు (మోల్స్), కులం, ఉపకులం, ఫొటో, సంతకాన్ని మార్చుకునే వీలుంది.
- పుట్టిన తేదీ మార్చుకోవడానికి మాత్రం అవకాశం లేదు.
- యూడైస్‌లో మార్చిన వివరాలను పాఠశాల రికార్డుల్లో కూడా సరిదిద్ది డిప్యూటీ డీఈవో దృష్టికి తీసుకెళ్లాల్సిన బాధ్యత హెచ్ఎంలపై ఉంది. ఆయన నుంచి నిర్ధారణ సంతకం తీసుకోవాలి.

మిగిలింది కొన్ని రోజులే..

పదో తరగతి విద్యార్థులు తమ వివరాల సవరణకు ఈ నెల 7నుంచి 28 వరకు మాత్రమే అవకాశం కల్పించారు.

యానాం పునర్‌వైభవానికి చేయూత ఇవ్వండి

❖ సీఎం చంద్రబాబుతో జీఎన్ నాయుడు

సీఎం చంద్రబాబుతో మాట్లాడుతున్న నాయుడు, ఎమ్మెల్యే దాట్ల

యానాం, న్యూస్‌టుడే: రీజెన్సీకి కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సరఫరా చేసేలా కృషి చేసి పరిశ్రమ పునఃప్రారంభానికి సహకరించాలని సీఎం చంద్రబాబును డాక్టర్ జీఎన్ నాయుడు కోరారు. గురువారం అమరావతిలో జీఎన్ నాయుడు, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బరాజు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, ఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి ఈలప్రోలు విష్ణువర్ధనరావు, గౌరీశంకర్ ముఖ్యమంత్రిని కలిశారు. యానాంలో రూ.20 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు రావాలని సీఎంను నాయుడు కోరారు. యానాంలో పరిశ్రమలు తిరిగి ప్రారంభమైతే ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, దీనికి సహకరించాలని ముఖ్యమంత్రిని నాయుడు కోరారు. అన్ని విధాలా సహకరించడానికి సీఎం చంద్రబాబు అంగీకరించారని విష్ణువర్ధనరావు తెలిపారు.

28న కలెక్టరేట్‌లో ఉద్యోగ మేళా

అమలాపురం కలెక్టరేట్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, వికాస సంస్థల ఆధ్వర్యంలో ఈ నెల 28న కలెక్టరేట్‌లో మెగా ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఈ మేళాలో సుమారు 12 కంపెనీలు 650 మందిని ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నాయని తెలిపారు. పదో తరగతి నుంచి డిగ్రీ పూర్తి చేసి 35 ఏళ్లలోపు వారు అర్హులన్నారు. అర్హులు విద్యార్హత ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన నకళ్లతో మేళాకు హాజరు కావాలని సూచించారు.

ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు దరఖాస్తులు

సాంబమూర్తినగర్, గాంధీనగర్, న్యూస్‌టుడే: కాకినాడ ప్రభుత్వ ఐటీఐ కళాశాల స్కిల్ హబ్‌లో ఈ-కామర్స్ డెలివరీ అసోసియేట్ శిక్షణకు అర్హత కలిగిన యువతీయువకులు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.గోపాలకృష్ణ తెలిపారు. ఈ కోర్సులో భాగంగా ఎంఎస్ ఆఫీస్, టాలీ జీఎస్టీ ఈఆర్‌పీ, కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా నేర్పిస్తారన్నారు. పదో తరగతి నుంచి డిగ్రీ చదువుకున్నవారు, 18 నుంచి 35 సంవత్సరాలలోపు వయసు గలవారు అర్హులని చెప్పారు. ఇతర వివరాలకు 86399 51441 నంబరులో సంప్రదించాలని సూచించారు.

EENADU eClassifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

రాజమండ్రి ప్రముఖ టూ-వీలర్ ఫైనాన్స్ కంపెనీ నందు ఆఫీస్ వర్క్స్ & సేల్స్ చేయుటకు డిగ్రీ చదివిన యువకులు కావలెను. లోకల్ వారు మాత్రమే. 9440177529, 9494117529

JOBS

ELECTRICAL Or Instrumentation Engineers: (B.Tech & Diploma) 1+ Yrs Exp. in any Industry. Accountants: 8+ Yrs Exp. Financial Manager: 2+ Yrs Exp. ✆ 9550177629, 8143682132, 08834073924.

Wanted Collection Boys, Lady Receptionist, Driver for a Chit Fund Company, Vidyuth Nagar, Kakinada. Cont. Cell: 79898 79447.

Montra 3-వీలర్ ఎలక్ట్రిక్ ఆటో మార్కెటింగ్ చేయుటకు అనుభవం గల సేల్స్ మేనేజర్ కావలెను. సీతంపేట, రాజమండ్రి. Contact: 94947 81111.

రాజమండ్రి దేవీచౌక్ శ్రీ వేంకటేశ్వర ఫైనాన్స్‌లో పనిచేయుటకు రికార్డ్ అసిస్టెంట్స్ (10th ఆపై), టెలికాలర్స్ (ఇంటర్ ఆపై) కంప్యూటర్ ఆపరేటర్ (డిగ్రీ ఆపై) కావలెను. 9989876799

రాజమండ్రిలో ప్రముఖ కన్‌స్ట్రక్షన్ కంపెనీకి అనుభవం కలిగిన సివిల్ ఇంజినీర్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం. Cell: 96667 29925, 98481 48777.

SECURITY GUARDS

తునిప్రాంతంలో ప్రముఖ జ్యూయలరీ షాపులో పని చేయుటకు గన్‌మెన్ కావలెను (గన్+గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం॥ 30/31 రో॥ జీతం: 40000+ PF: 2000. రూ మ్రీ. Ph: 7893197794, 8978480164.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

★ For the Information of Trade & Industry

★ తూర్పుగోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు ధర రూ. 4-80 పైౖ॥

అనపర్తి ఆఫీసు: 08857-226908

EENADU for Advertisement Contact: 8008597607

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ధరవరలు

అంబాజీపేట కొబ్బరి మార్కెట్

కొబ్బరి (క్వింటాళ్లలో)	ధర (రూ॥లలో)
కొత్తకొబ్బరి	18,000
కురిడీ (వెయ్యింటికి):	
పాతకాయ: గండేరా	30,500
గటగట	29,000
కొత్తకాయ: గండేరా	30,000
గటగట	29,000
నీటి కాయ (వెయ్యింటికి):	
పాత (ముక్కుడు) కాయ	18,000-21,000
కొత్త (పచ్చి) కాయ	16,000-17,000
కొబ్బరినూనె మార్కెట్:	
15 కిలోలు	5,000
కిలో	350

గమనిక: అంబాజీపేట కొబ్బరి మార్కెట్ ధరలు ప్రతి బుధ, శనివారాల్లో మాత్రమే మారుతాయి.

వెన్‌కాబ్ చికెన్ ధర కిలోకు రూ॥లో

ఫారంరేటు	135-00
రిటైల్ లైవ్	162-00
డ్రెస్డ్	235-00
స్కిన్‌లెస్	267-00

92.7 FM Rajamahendravaram

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 9000180626, 9989993175

ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ నిజాయతీ

రూ. 7 లక్షల విలువైన ఆభరణాల అప్పగింత

పర్సును ప్రయాణికురాలికి అందజేస్తున్న ఆర్టీసీ డీఎం సుచరిత మార్గరేట్

గోకవరం, న్యూస్‌టుడే: ఆర్టీసీ బస్సులో పోగొట్టుకున్న సుమారు రూ.7లక్షల విలువైన బంగారు వస్తువులతో కూడిన పర్సును తిరిగి ఆ ప్రయాణికురాలికి అందించి ఆర్టీసీ కండక్టర్, డ్రైవర్ తన నిజాయతీని చాటుకున్నారు. రాజమహేంద్రవరానికి చెందిన మడకం అమ్మాజీ రంపచోడవరంలో జరిగే బంధువుల వివాహ కార్యక్రమానికి బుధవారం ఆర్టీసీ బస్సులో వెళ్లారు. ఆ క్రమంలో ఆమె వద్ద ఉన్న పర్సు బస్సులో పడిపోయింది. గురువారం ఉదయం రంపచోడవరంలో బస్సు ఎక్కిన మరో మహిళ ఆ పర్సును గుర్తించి కండక్టర్‌కు అందజేశారు. తెరచి చూడగా అందులో 44 గ్రాముల హారం, 3 గ్రాముల చెంపసవరాలతో పాటు రూ.420 నగదు, ఆధార్‌కార్డు ఉన్నాయి. కండక్టర్ ఏపీ శర్మ, డ్రైవర్ కె.శేషగిరిలు వీటిని గోకవరం ఆర్టీసీ డిపోలో అందజేశారు. అప్పటికే విషయం తెలుసుకున్న ప్రయాణికురాలు డిపోవద్దకు చేరుకొని వివరాలు తెలుపగా ఆ నగలు ఆమెవేనని సిబ్బంది గుర్తించారు. ఆర్టీసీ డీఎం సుచరిత మార్గరేట్ వాటిని తిరిగి ఆ మహిళకు అందజేశారు. సుమారు రూ.7 లక్షల విలువైన బంగారు వస్తువులను తిరిగి ప్రయాణికురాలికి అందించడంలో నిజాయతీగా వ్యవహరించిన డ్రైవర్, కండక్టర్లను డీఎం అభినందించారు.

ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన ఇద్దరిపై కేసు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: ఉద్యోగం ఇప్పిస్తానని మోసగించిన ఇద్దరిపై పి.గన్నవరం పోలీసులు గురువారం చీటింగ్ కేసు నమోదు చేశారు. ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం. . డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం లంకలగన్నవరం గ్రామానికి చెందిన అంకాని గాయత్రీలక్ష్మీప్రసన్న బీటెక్ చదివారు. ఈమెకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగం ఇప్పిస్తానని ఆమె తండ్రి సత్యనారాయణను తెనాలికి చెందిన నన్నెపగ స్టెఫీఎవాంజలిన్ నమ్మించింది. ఆయన మేనల్లుడు మణికంఠ సలహా మేరకు ఆమెకు రూ.2.65 లక్షలు ఇచ్చారు. అనంతరం హైదరాబాద్‌లోని ఒక కంపెనీలో ఉద్యోగం ఇప్పించగా యాజమాన్యం అయిదు నెలలైనా జీతం ఇవ్వకపోవడంతో డొల్ల కంపెనీగా గుర్తించారు. ఈ నేపథ్యంలో సత్యనారాయణ ఫిర్యాదు మేరకు స్టెఫీఎవాంజలిన్‌తో పాటు మణికంఠపై చీటింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పట్టపగలు.. నడిరోడ్డుపై బరితెగింపు

- దంపతుల నుంచి బంగారు గొలుసు లాక్కొని పరారీ
- వెంబడించి ఇద్దరిని పట్టుకున్న గ్రామస్థులు

ఐ.పోలవరం, న్యూస్‌టుడే: పట్టపగలు.. నడిరోడ్డుపై ఇద్దరు దుండగులు బరితెగించారు. బాధితులు, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం. పశువుల్లంకకు చెందిన రాజ్యలక్ష్మి గురువారం ఉదయం భర్తతో కలిసి మురమళ్ల నుంచి ద్విచక్ర వాహనంపై స్వగ్రామం వెళ్తున్నారు. వీరిని గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు ద్విచక్ర వాహనంపై వెంబడించారు. ఒక్కసారిగా వారిని సమీపించి ఆమె మెడలో రెండు కాసుల బంగారం గొలుసు లాక్కొని సలాదివారిపాలెం వైపు పరారయ్యారు. గ్రామస్థులు వెంటనే అప్రమత్తమై వారిని వెంబడించి పట్టుకుని దేహశుద్ధి చేశారు. అనంతరం పోలీసులకు అప్పగించారు. వారిద్దరూ విజయవాడకు చెందిన భీమిరెడ్డి రాంతేజ, ఇంటూరి ప్రేమ్‌లుగా గుర్తించారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవీంద్రబాబు తెలిపారు.

వైద్యుడిపై గృహహింస కేసు నమోదు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వైద్యుడితో సహా అతని తల్లిపై పి.గన్నవరం పోలీసులు గురువారం గృహహింస కేసు నమోదు చేశారు. ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్టణానికి చెందిన వైద్యుడు నందిగామ అవినాష్‌రెడ్డికి పి.గన్నవరం మండలానికి చెందిన యువతితో 2024 అక్టోబరులో వివాహమైంది. అప్పట్లో కట్నకానుకల కింద రూ.25 లక్షల నగదు, 210 గ్రాముల బంగారు వస్తువులు ఇచ్చారు. అదనపు కట్నం రూ.కోటి తీసుకురావాలని అవినాష్‌రెడ్డి, అత్త శ్యామల ఆమెను నిత్యం మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారు. దీనిపై బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై గృహహింస కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

వరద తగ్గుతున్నా ముంపులోనే ఆలయం

దేవీపట్నం, న్యూస్‌టుడే: గండిపోశమ్మ అమ్మవారి ఆలయం వద్ద వరద తగ్గుతున్నా ఆలయం నేటికీ ముంపులోనే ఉంది. వేసవి ప్రారంభం కావడంతో మైదాన ప్రాంతాల నుంచి అమ్మవారి ఆలయానికి వచ్చే భక్తుల సంఖ్య రోజు రోజుకి పెరుగుతోంది.

ఆలయం చుట్టూ వరద నీరు ఉండటంతో కొండపై నుంచే భక్తులు అమ్మవారికి మొక్కులు చెల్లించుకుంటున్నారు. వంటావార్పు నిర్వహించుకునే భక్తులు ఆలయానికి సంబంధించిన సత్రాలు లేకపోవడంతో కొండలపై చెట్ల కింద కార్యక్రమాలను నిర్వహించి వెళ్తున్నారు.

బోర్డులో జిల్లా పేరు మార్చారు..

ఈనాడు కథనానికి స్పందన

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: రంపచోడవరం కేంద్రంగా 'పోలవరం' జిల్లాను ఏర్పాటు చేసిన తర్వాత అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల బోర్డుల్లో జిల్లా పేరు మార్చాలంటూ ఉత్తర్వులు జారీ చేశారు. అయినప్పటికీ 'ఏకలవ్య' పాఠశాల బోర్డులో మాత్రం పాత జిల్లా పేరు ఉండడంతో ఈనెల 24న 'ఈనాడు'లో 'జిల్లా మారింది.. బోర్డు మార్చండి సారూ' శీర్షికతో కథనం ప్రచురితమైంది. దీనిపై పాఠశాల ప్రిన్సిపల్ శంకర ప్రసాద్ వెంటనే స్పందించి బోర్డులో జిల్లా పేరు మార్చారు.

బాల్య వివాహాల నియంత్రణపై అవగాహన

వరరామచంద్రాపురం,న్యూస్‌టుడే: బాల్య వివాహాలు వద్దు..ఉన్నత చదువులే ముద్దు అనే అంశంపై ఐసీడీఎస్ సీడీపీవో మల్లిక విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వీఆర్‌పురం హైస్కూల్‌లో గురువారం అంగన్‌వాడీ కార్యకర్తలు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వం అందిస్తున్న రాయితీలు, సౌకర్యాలను సద్వినియోగం చేసుకుంటూ విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసించాలన్నారు. 18 ఏళ్లలోపు వయసు గల ఆడపిల్లలకు పెళ్లి చేస్తే, చట్టప్రకారం ఏ శిక్షలు ఉంటాయో ఆమె వివరించారు. వాటిని కుటుంబ సభ్యులకు తెలియజేయాలని కోరారు. అనంతరం విద్యార్థినులతో ప్రతిజ్ఞ చేయించారు. ప్రధానోపాధ్యాయులు అజయ్, సూపర్‌వైజర్లు పద్మావతి, రాణి, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయిస్తున్న సీడీపీవో మల్లిక

పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ చూపాలి

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదివి పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరచాలని మారేడుమిల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఈశ్వరీదేవి తెలిపారు. గురువారం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు పాఠశాల్లోని మిగిలిన విద్యార్థులు, ఉపాధ్యాయులు వీడ్కోలు సభను నిర్వహించారు. ఎటువంటి ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలన్నారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా

ఉ॥ 10 - మ॥ 1	రంపచోడవరం	9490877172	అడ్డతీగల	9491575045
	దేవీపట్నం	7673936638	గంగవరం	9493541083

సమస్య: మారేడుమిల్లి మండలం చావడికోట పంచాయతీ పరిధిలోని తుర్రవాడ ఎంపీపీ పాఠశాలకు పక్కా భవనం లేకపోవడంతో చిన్న పాకలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఉపాధ్యాయుడితో పాటు, విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. **- పల్లాల సోమిరెడ్డి, స్థానికుడు**

సమాధానం: పాఠశాలకు నిర్మించ తలపెట్టిన భవన నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసేలా చర్యలు చేపడతాం. **- ముత్యాలరావు, ఎంఈవో-2, మారేడుమిల్లి**
–న్యూస్‌టుడే, మారేడుమిల్లి

జల్‌జీవన్ మిషన్‌తో తాగునీటి సమస్యకు పరిష్కారం

మారేడుమిల్లి, న్యూస్‌టుడే: గిరిజన గ్రామాల్లో తాగునీటి సమస్యల పరిష్కారానికి జల్‌జీవన్ మిషన్ ద్వారా చేపట్టిన పథకాలు ఎంతగానో దోహదపడతాయని, ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని మారేడుమిల్లి ఎంపీపీ సార్ల లలితకుమారి పిలుపునిచ్చారు. మండలంలో మంజూరైన తాగునీటి పథకాలకు గురువారం ఆమె శంకుస్థాపన చేశారు. వేటుకూరు, కుండాడ, కుట్రవాడ, దేవరపల్లి, దొరచింతలపాలెం, తాడేపల్లి గ్రామాల్లో ఆయా పంచాయతీల సర్పంచులతో కలిసి ఆమె పనులు ప్రారంభించారు. గ్రామీణ నీటి సరఫరా విభాగం (ఆర్‌డబ్ల్యూఎస్) ఆధ్వర్యంలో ఆయా గ్రామాల్లో నీటి ఎద్దడి నివారణకు అవసరమైన ట్యాంకులను నిర్మించి, పైపులైన్ల ద్వారా ఇంటింటికీ కొళాయి సదుపాయాన్ని కల్పిస్తామన్నారు. సర్పంచులు ఈతపల్లి మల్లీశ్వరి, కుండ్ల ప్రభాకర్‌రెడ్డి, సార్ల రమాదేవి, బట్టా చినలచ్చిరెడ్డి, కాసులమ్మ, అందాల సోమిరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

కుట్రవాడలో నీటి పథకానికి శంకుస్థాపన చేస్తున్న ఎంపీపీ లలితకుమారి

మొక్కజొన్న రైతులకు న్యాయం చేసేలా చర్యలు

దేవీపట్నం : అకాల వర్షంతో నష్టపోయిన మొక్కజొన్న రైతుల సమస్యను ఎమ్మెల్యే శిరీషాదేవి దృష్టికి తీసుకెళ్తామని తెదేపా మండల అధ్యక్షుడు గోళ్ల చంటిబాబు అన్నారు. మండలంలో బుధవారం సాయంత్రం భారీ ఈదురు గాలులు, వర్షం కారణంగా ఇందుకూరుపేట, ఇందుకూరు పరిసర ప్రాంతాల్లో మొక్కజొన్న చేలు నేలకూలిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో గురువారం పార్టీ మండల అధ్యక్షుడి ఆధ్వర్యంలో తెదేపా శ్రేణులు లోతుపాలెం తదితర ప్రాంతాల్లోని మొక్కజొన్న పంటలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. నష్టపోయిన రైతుల సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి న్యాయం చేయడానికి చర్యలు తీసుకుంటామన్నారు. వ్యవసాయ శాఖాధికారి వెంకటేశ్వర్లు మొక్కజొన్న చేలను పరిశీలించి రైతులతో మాట్లాడామని అన్నారు. ప్రభుత్వం తమను ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.

ఇందుకూరులో నేలకూలిన మొక్కజొన్న చేలను పరిశీలిస్తున్న తెదేపా శ్రేణులు

12వ పీఆర్‌సీకి కమిషన్ వేయాలి

రంపచోడవరం : ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం 12వ పీఆర్‌సీకి కమిషన్‌ను నియమించి 30శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని బహుజన్ టీచర్స్ అసోసియేషన్(బీటీఏ) జిల్లా గౌరవ అధ్యక్షుడు బోండ్ల వరప్రసాదరావు, అధ్యక్షుడు ఎం.రాజేశ్వరరావు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సమస్యలపై వారు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను వెంటనే చెల్లించాలన్నారు. సీపీఎస్‌ను రద్దు చేసి పాత పింఛను విధానాన్ని అమలు చేయాలని కోరారు. తక్షణ హాజరు పేరుతో పాఠశాలల మూసివేతను నిలుపుదల చేయాలన్నారు. ఉపాధ్యాయులకు బకాయి ఉన్న రూ.34వేల కోట్లను వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ఏపీవో రమణకు వినతిపత్రాన్ని అందజేశారు.

ఐటీడీఏ ఏపీవో రమణకు వినతిపత్రాన్ని అందిస్తున్న బీటీఏ ప్రతినిధులు

సకాలంలో పింఛను అందజేయాలి

అడ్డతీగల : పింఛనుదారులకు ఇబ్బందులు కలగకుండా పింఛను పంపిణీదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని అడ్డతీగల ఎంపీడీవో ఏవీవీ కుమార్ అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ అభివృద్ధి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని గ్రామాల్లో ముందస్తు దండోరా వేయించి, లబ్ధిదారులు ఇళ్ల వద్ద ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. మండలంలో కుటుంబ సర్వే మందకొడిగా సాగుతున్నందున వేగవంతం చేయాలని సిబ్బందికి సూచించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పంచాయతీ వారీగా ఓటర్ల మ్యాపింగ్ సక్రమంగా చేయాలని సూచించారు. పంచాయతీ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పల్లెల్లో స్వచ్ఛ రథాల ఆగమనం

అడ్డతీగల, న్యూస్‌టుడే: గ్రామాలను పరిశుభ్రంగా ఉంచడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ప్లాస్టిక్ వ్యర్థాలతో వీధులు, పరిసరాలు నిండిపోయి పర్యావరణానికి, ప్రజల ఆరోగ్యానికి హాని కలుగుతోంది. దీన్ని అధిగమించేందుకు పల్లెలను శుభ్రంగా మార్చడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. ప్లాస్టిక్ వ్యర్థాల వల్ల కలిగే అనర్థాలపై ఇప్పటికే ఎంపీడీవోలు, వైద్య సిబ్బంది గ్రామాల్లో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. గతేడాది జూలైలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ గుంటూరులో పైలట్ ప్రాజెక్టుగా స్వచ్ఛ రథాన్ని ప్రవేశపెట్టగా, ఇటీవల వినుకొండలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మండలానికి ఒకటి చొప్పున ప్రవేశ పెట్టారు. పోలవరం జిల్లాలో ఇప్పటికే మొదటి దశలో భాగంగా రంపచోడవరం, రేఖపల్లి పంచాయతీల్లో ఆ వాహనాలు తిరుగుతూ పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాల్లో స్వచ్ఛ రథాలు సిద్ధంగా ఉన్నాయి. ప్రతి దశలో జిల్లాకు నాలుగు వాహనాలు వచ్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు అధికారులు తెలిపారు.

స్వచ్ఛ రథం వద్ద స్వీకరించే సామగ్రికు ఎంత ప్రోత్సాహం..(రూ.లలో)

పాత వస్తువు	కి.లో ధర
ఇనుము	20
పేపర్లు	15
పుస్తకాలు	10
అట్టపెట్టెలు	10
ప్లాస్టిక్ సీసాలు	20
గాజు సీసాలు	2
స్టీల్ వస్తువులు	40
అల్యూమినియం	120

అడ్డతీగలలో సిద్ధంగా ఉన్న స్వచ్ఛ రథం

నెలలో గ్రామానికి రెండుసార్లు

నెలలో గ్రామానికి రెండుసార్లు స్వచ్ఛ రథం వచ్చేలా, ఎంపీడీవోలు రూపకల్పన చేయడమే కాకుండా, ముందస్తు ప్రచారం చేసి ప్రజలకు అవగాహన కల్పిస్తారు. ప్రతి ఇంటి నుంచి ప్లాస్టిక్, తడి, పొడి చెత్తను సేకరించనున్నారు. ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, న్యూస్ పేపర్లు, పుస్తకాలు, నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు తీసుకుని, వాటికి సమానమైన నిత్యావసర వస్తువులు, పలు రకాల పప్పుదినుసులు, ఉల్లిపాయలు వంటి కిరాణా సరకులు అందించనున్నారు.

ఆముదాలబంధలో ఎన్టీఆర్ ట్రస్టు ఉచిత వైద్య సేవలు

గంగవరం, న్యూస్‌టుడే: మండలంలోని ఆముదాలబంధలో ఎన్టీఆర్ ట్రస్టు ఉచిత వైద్య శిబిరాన్ని బుధవారం నిర్వహించారు. ట్రస్టు ఛైర్‌పర్సన్ నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు లోతట్టు గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు మాజీ ఎంపీపీ ప్రభ తెలిపారు. పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఆముదాలబంధలో రోగులకు వైద్య సేవలు అందించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు వెంకటేశ్వర్లు, నీలాద్రి ఒట్టి, గ్రామ పెద్దలు మడద రామన్న దొర, కుంజం కృష్ణ, వైద్యాధికారి ప్రసాద్, ట్రస్టు సిబ్బంది సన్యాసి, నాగ, ఏఎన్ఎం తదితరులు పాల్గొన్నారు.

వైద్య సేవలందిస్తున్న వైద్యాధికారి ప్రసాద్

ఉర్లాకులపాడులో జడ్డంగి పీహెచ్‌సీ ఆధ్వర్యంలో..

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: మారేడుబాక పంచాయతీ ఉర్లాకులపాడులో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. జడ్డంగి పీహెచ్‌సీ వైద్యాధికారిణి పావని 25 మందిని పరీక్షించి మందులను అందజేశారు. ముగ్గురికి రక్త పరీక్షలు చేశారు. వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో మారేడుబాక పంచాయతీలో ఏడు రోజులుగా వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నారు.

ఎకో టూరిజం.. ఎంతో నిర్లక్ష్యం!

అరకులోయ, న్యూస్‌టుడే

ఆంధ్రాఊటీ అరకులోయ నడిబొడ్డున ఉన్న అటవీశాఖ కార్యాలయం ఆవరణలో పర్యాటకులకు విడిదితో పాటు అటవీశాఖకి ఆదాయం సమకూర్చాలనే ఉద్దేశంతో రెండేళ్ల కిందట సుమారు రూ. 30 లక్షలు వెచ్చించి ఏర్పాటు చేసిన ఎకో టూరిజం ప్రాజెక్ట్ నేడు కళావిహీనంగా మారింది. పర్యావరణ హితమైన పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో అటవీశాఖ ఈ ప్రాజెక్ట్‌ను ఎంతో అందంగా తీర్చిదిద్దింది. నిర్వహణ లోపం కారణంగా నేడు నిరుపయోగంగా మారింది.

అరకులోయకు దేశంలోని అన్నిప్రాంతాల నుంచి సందర్శకులు తరలివస్తారు. ఇందులో భాగంగా పచ్చదనం మధ్య ఉదయపు నడక సాగించడానికి వీలుగా ఎకో టూరిజం ప్రాజెక్ట్‌లో వాకింగ్‌ట్రాక్, చెట్ల మధ్య సేదదీరేందుకు వీలుగా బల్లలను ఏర్పాటు చేశారు. సందర్శకులు ఫొటోలు దిగేందుకు ఫొటో స్పాట్‌లు, మరుగుదొడ్లను ఏర్పాటు చేశారు.

కళావిహీనంగా చిన్నారుల ఉద్యానం

పర్యాటకులు విడిది చేసేందుకు వీలుగా సుమారు 40 వరకు టెంట్లు, డార్మెటరీలను సైతం ఏర్పాటు చేశారు. వీటన్నింటికీ భారీగా నిధులు వెచ్చించారు. ప్రాజెక్ట్‌ను తీర్చిదిద్దడంపై దృష్టిపెట్టిన ఉన్నతాధికారులు నిర్వహణపై దృష్టి సారించలేదు. కేవలం మూడు మాసాలపాటు మాత్రమే పర్యాటకులకు విడిది సదుపాయం కల్పించారు.

నిర్వహణ లోపంతో దయనీయ స్థితిలో..

ఈ మూడు నెలల్లో సందర్శకుల నుంచి మంచి ఆదరణ లభించినా దానిని సద్వినియోగం చేసుకోలేక పోయారు. నిర్వహణ సక్రమంగా లేకపోవటంతో ప్రాజెక్ట్ ప్రాంగణమంతా పొదలు పెరిగిపోయి నిర్లక్ష్యానికి ఆనవాలుగా మారాయి. పర్యాటకుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన చిన్నారుల పార్క్, ఫొటోలు దిగేందుకు ఏర్పాటు చేసిన ప్రాంతం రూపురేఖలు కోల్పోయాయి.

- లక్షలాది రూపాయలు వెచ్చించి... డార్మిటరీ, మరుగుదొడ్లు, నీటి సౌకర్యం కల్పించిన అధికారులు వాటిని నిర్వహించడంలోనూ పూర్తి విఫలమయ్యారు. అరకులోయకి నిత్యం పర్యాటకుల తాకిడి ఉంటుంది. డార్మెటరీని తక్కువ ధరకి అద్దెకిచ్చేలా అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకొని ఉంటే పరిస్థితి వేరేలా ఉండేది. అధికారులు కేవలం నిధులను ఖర్చు చేయాలన్న తాపత్రయానికే ఎకో టూరిజం ప్రాజెక్ట్‌ని ఏర్పాటు చేశారు తప్ప...వేరే ఆలోచన లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి.

- ఈ ప్రాజెక్ట్‌కి కేటాయించిన... వెచ్చించిన నిధులపై అటవీశాఖలో పారదర్శకత కొరవడింది. ఇప్పటికీ వేటికి ఎంత సొమ్ము వ్యయం చేశారన్న దానిని అధికారులు బయటపెట్టడం లేదు. టెంట్‌ల కొనుగోళ్లు, ఇతర సౌకర్యాల ఏర్పాటుపై ఇష్టానుసారంగా నిధులను ఖర్చు చేశారన్న ఆరోపణలు ఉన్నాయి.

- ఇప్పటికైనా సక్రమంగా నిర్వహించేలా ఉన్నతాధికారులు దృష్టి సారిస్తే ఎకో టూరిజం ప్రాజెక్ట్ తిరిగి పర్యాటకులకు అందుబాటులోకి వస్తుంది.

నిర్లక్ష్యానికి నిలువుటద్దంలా పిచ్చిమొక్కల నడుమ ఎకోటూరిజం ప్రాజెక్ట్

బాబాకు ప్రత్యేక పూజలు

మోతుగూడెం : చింతూరు మండలం మోతుగూడెంలోని శ్రీ సద్గురు ప్రసన్న సాయి మందిరంలో గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయి సేవకులు విశ్వనాథం ఆధ్వర్యంలో భక్తులు బాబాకు ప్రత్యేక హారతి, పంచామృతాభిషేకాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై బాబాను దర్శించుకున్నారు. మధ్యాహ్నం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్న సమారాధన చేశారు. సాయంత్రం పల్లకీ సేవ నిర్వహించారు.

కాఫీ రైతుకు తీపికబురు

చింతపల్లి, న్యూస్‌టుడే: మన్యం దశ, దిశతోపాటు గిరిజనుల జీవితాలను కాఫీ పంట మార్చేసింది. అల్లూరి జిల్లా వ్యాప్తంగా సుమారు 2.5 లక్షల ఎకరాల్లో కాఫీ తోటలున్నాయి. వీటిపై ఆధారపడి 1.5 లక్షల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. ఏటా 1800 మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుండగా.. సుమారు రూ. 200 కోట్ల వ్యాపారం జరుగుతోంది. అల్లూరి జిల్లా పేరు చెబితే ఠక్కున గుర్తుకొచ్చేది అరకు కాఫీనే. అంతలా దేశదేశాల్లో గుర్తింపువచ్చింది. మన్యం రైతులకు రెండు కొత్త వంగడాలు అందుబాటులోకి రానున్నాయి. శతాబ్ది, సురక్ష పేరుతో కేంద్ర కాఫీ బోర్డు ఇటీవల కర్ణాటక రాష్ట్రం చిక్కమగళూరులో జరిగిన వందేళ్ల ఉత్సవాల్లో నూతన వంగడాలను ఆవిష్కరించింది.

అన్నింటా ప్రత్యేకం

కాఫీ దీర్ఘకాలిక పంట. ఒకసారి నాటితే 50 ఏళ్ల వరకు దిగుబడులు పొందవచ్చు. ప్రస్తుతం అల్లూరి జిల్లాలో సాగవుతున్న కాఫీ రకాలన్నీ దశాబ్దాల కిందటివే. పలు కారణాల వల్ల ఆశించిన దిగుబడులు రావడం లేదు. గతంలో కావేరి పొట్టి రకం కాఫీ ఉండేది. ఇది మంచి దిగుబడులే ఇచ్చినప్పటికీ నిర్వహణ చర్యలు చేపట్టకపోతే ఆశించిన ఫలితాలు రాని పరిస్థితి. అరాబికాలో కొన్ని రకాలతోపాటు చంద్రగిరి వంటి వంగడాలు ప్రస్తుతం వినియోగంలో ఉన్నాయి. కేంద్ర కాఫీ బోర్డు అధికారికంగా విడుదల చేసిన శతాబ్ది, సురక్ష రకాలు మన్యం వాతావరణానికి, ఇక్కడ నేల స్వభావానికి అనుగుణంగా ఉంటాయని, మేలైన దిగుబడులు సాధించవచ్చని ఆర్‌వీ నగర్ ప్రాంతీయ కాఫీ పరిశోధనా స్థానం అధిపతి సునీల్‌బాబు చెబుతున్నారు. నీటి ఎద్దడిని తట్టుకోవడంతోపాటు కాఫీ తోటలను ఆశించే ఆకుమచ్చ, కాండం తొలుచు పురుగును సమర్థంగా ఎదుర్కొంటాయన్నారు.

'మిషన్ శక్తి' అమలుకు కార్యాచరణ

పాడేరు పట్టణం, న్యూస్‌టుడే: 'మిషన్ శక్తి' పథకం అమలుకు కార్యాచరణ రూపొందించాలని కలెక్టర్ దినేష్‌కుమార్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ నుంచి అల్లూరి, పోలవరం జిల్లా అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్న ఈ పథకం జిల్లాలో అమలు తీరు, మహిళల రక్షణ తదితర అంశాలపై ఆరా తీశారు. వన్‌స్టాప్ సెంటర్ల పనితీరు మరింత మెరుగుపడాలన్నారు. మహిళలపై వేధింపుల ఘటనలు చోటుచేసుకుంటే పోలీసులు తక్షణమే స్పందించి బాధితులకు భద్రత కల్పించాలన్నారు. నైపుణ్యాభివృద్ధి, ఆత్మరక్షణకు సంబంధించి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జిల్లాలో ఇప్పటికీ పలు ప్రాంతాల్లో బాల్య వివాహాలు, లైంగిక వేధింపుల ఘటనలు జరుగుతున్నాయని ఎస్పీ అమిత్‌బర్దార్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. గ్రామసభల నిర్వహణ ద్వారా రాజ్యాంగ హక్కులు, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించాల్సిన అవసరముందన్నారు.

జడేరులో గ్రామస్థులకు అవగాహన కల్పిస్తున్న ఎస్సై వెంకయ్య

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

జడేరు,(గంగవరం), న్యూస్‌టుడే: మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరమని గంగవరం ఎస్సై ఎస్. వెంకయ్య అన్నారు. గురువారం రాత్రి మండలంలోని జడేరులో ఎస్సై సిబ్బందితో కలిసి గ్రామస్థులకు రోడ్డు భద్రత నియమాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు విధిగా శిరస్త్రాణం ధరించాలని, మైనర్లకు వాహనాలు ఇవ్వడం, మద్యంసేవించి వాహనాలు నడపడం వంటి వాటికి దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెదేపా రాష్ట్ర రైతు కార్యదర్శి కనిగిరి రాంబాబు, గ్రామపెద్దలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

మోతుగూడెం: గుర్తేడు మండలం బొడ్డగండి పంచాయతీలోని పులికొండ గ్రామంలో గురువారం ఎస్సై చరణ్ నాయక్ గ్రామస్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ..ఎవరైనా బ్యాంక్ ఖాతాల్లో డబ్బులు జమ చేస్తామని ఫోన్‌లు చేసినా, ఓటీపీలు అడిగినా స్పందించకుండా, తక్షణమే పోలీసులకు ఫిర్యాదు చేయాలన్నారు. యువత చదువుతోపాటు క్రీడల్లో కూడ రాణించాలన్నారు. శాంతి భద్రతల విషయంలో పోలీసులకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, పోలీసులు పాల్గొన్నారు.

అకాల వర్షం..రైతన్నకు కష్టం

వరరామచంద్రాపురం,న్యూస్‌టుడే: వాతావరణంలో వస్తోన్న మార్పుల వల్ల విలీన మండలాల్లో సాగు కష్టతరంగా మారుతోంది. ముందు వరదలతో, తరవాత వర్షాలతో రైతులకు కష్టాలు తప్పడం లేదు. భూములను ఖాళీగా ఉంచలేక, ఏటా వ్యవసాయం చేయడానికి భూమి పుత్రులు ప్రకృతితో పోరాటం చేస్తున్నారు. వరదల తరువాత మొక్కలను బతికించుకోవడానికి కర్షకులు ఇబ్బందులు పడ్డారు. ఈ రెండు రోజుల్లో కురిసిన అకాల వర్షాల కారణంగా సాగుదారులు పందిర్లపై ఎక్కించిన మిర్చి, లంక పొగాకు పంటలను భద్రపరచడానికి టార్పాలిన్లు కప్పుతున్నారు. మొక్కజొన్న పంట దశలో ఉండడంతో, ఈ వర్షాల వల్ల పురుగు పట్టిందా..? అనే సందేహంతో రైతులు ఆందోళనలో ఉన్నారు. మార్కెట్లో ధరలు ఆశాజనకంగా ఉన్నా, చీడ, పీడలతో దిగుబడులు తగ్గడంతో రైతులు బాధపడుతున్నారు. వానల వల్ల కొన్నిచోట్ల తోటల్లో మిర్చి మొక్కల పూత పడిపోవడం జరిగింది. ఏటా సాగు ఖర్చులు పెరిగిపోతుండడంతో వచ్చే ఆదాయం తగ్గిపోతోందని, కొందరికి అప్పులు మిగులుతున్నట్లు సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


పొగాకు మొక్కల్లో దెబ్బతిన్న ఆకును తొలగిస్తున్న కూలీలు

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠ

గోకవరం, న్యూస్‌టుడే: గోకవరం ఊరకాలువ గట్టుపై నూతనంగా నిర్మించిన మహాగణపతి, శ్రీభద్రకాళీ సమేత వీరభద్రస్వామివారి ఆలయాల వద్ద విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. గ్రామానికి చెందిన దాసరి గోవిందు, వెంకటరమణ దంపతులు ఈ ఆలయాలను నిర్మించగా.. వేదపండితులు ద్విభాష్యం సూర్యవెంకట సుబ్బారావు శర్మ ఆధ్వర్యంలో హోమాలు, ఇతర ప్రత్యేక పూజలు జరిపి విగ్రహ ప్రతిష్ఠలు చేయించారు.

మద్యం గొలుసుకట్టు దుకాణాలపై దాడులు

రంపచోడవరం, న్యూస్‌టుడే: రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో మద్యం గొలుసుకట్టు దుకాణాలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎక్సైజ్ సీఐ శ్రీధర్ హెచ్చరించారు. గురువారం సీఐ శ్రీధర్ ఆధ్వర్యంలో రాజవొమ్మంగి మండలంలో ఆకస్మిక దాడులను నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకుని, ఓ వ్యక్తిని అరెస్టు చేశామన్నారు. ఉర్లాకులపాడు గ్రామంలో దాడిచేసి ఇద్దరు వ్యక్తులను రాజవొమ్మంగి తహసీల్దార్ ఎదుట హాజరుపర్చి బైండోవర్ కేసులను నమోదు చేశామన్నారు. 2024 అక్టోబర్ నుంచి 2026 ఫిబ్రవరి 26 వరకు రంపచోడవరం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో 129 గొలుసుకట్టు దుకాణాలపై కేసులు నమోదుతో పాటు 128 మందిని అరెస్టు చేశామన్నారు. 98 మందిపై బైండోవర్ కేసులు పెట్టామన్నారు.

నడుస్తున్న బస్సు నుంచి దూకిన వ్యక్తి మృతి

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: రాజవొమ్మంగికి చెందిన బాశెట్టి సుబ్రహ్మణ్యం (35) బుధవారం రాత్రి నడుస్తున్న బస్సు నుంచి దూకడంతో తీవ్రంగా గాయపడి మృతి చెందారు. సుబ్రహ్మణ్యం ఏలేశ్వరం నుంచి రాజవొమ్మంగికి ఆర్టీసీ బస్సులో వస్తున్నారు. జడ్డంగి దాటిన తరువాత అకస్మాత్తుగా బస్సు నుంచి దూకేశారని ప్రయాణికులు తెలిపారు. గాయాలతో ఉన్న అతడిని కాకినాడ జీజీహెచ్‌కు తరలిస్తుండగా మృతి చెందినట్లు జడ్డంగి ఎస్సై చినబాబు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

జీడి తోటలోకి దూసుకెళ్లిన కారు

రాజవొమ్మంగి, న్యూస్‌టుడే: జె.అన్నవరం నుంచి రాజవొమ్మంగి వైపు వస్తోన్న కారు అదుపుతప్పి వైకుంఠపురం సమీపంలోని జీడి తోటలోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న మహిళ చేతికి గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. డ్రైవర్ అప్రమత్తంగా ఉండడంతో పెనుప్రమాదం తప్పింది.

ఆగిపోతున్న వాహనాలు.. ఘాట్‌రోడ్డులో అవస్థలు

న్యూస్‌టుడే, మారేడుమిల్లి

రాజమహేంద్రవరం నుంచి భద్రాచలం వరకు ఉన్న అంతర్రాష్ట్ర రహదారిలో వాహనాల రాకపోకలు భారీగా పెరిగాయి. ఇదే రహదారి మీదుగా జిల్లాలోని విలీన మండలాలతోపాటు తెలంగాణ, ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు భారీ వాహనాలు విరివిగా తిరుగుతుంటాయి. మారేడుమిల్లి మండలం వాలమూరు నుంచి తులసిపాక వరకు సుమారు 30 కిలోమీటర్ల మేర ప్రమాదకర ఘాట్‌రోడ్డు ఉంది. ఎత్తైన కొండలు ఎక్కడంతోపాటు ప్రమాదకర మలుపులు, లోయలు ఉండడంతో వాహనాల ప్రయాణం కత్తిమీద సాములా మారింది. అధిక బరువుతో వెళ్లే పలు భారీ వాహనాలు ఎత్తు ఎక్కలేక, మలుపులు తిరగలేక సాంకేతిక లోపంతో నిలిచిపోతున్నాయి. ఏదైనా వాహనం మలుపుల్లో నిలిచిపోతే మిగిలిన వాహనాలు వెళ్లడానికి ఆస్కారం లేక గంటల తరబడి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ట్రాఫిక్ నిలిచిపోయినప్పుడల్లా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయాల్లో మరింత ఆందోళన చెందుతున్నారు.

ఘాట్‌రోడ్డులోని మలుపులో ఆగిపోయిన భారీ లారీ

తరచూ అంతరాయాలు..

ఛత్తీస్‌గఢ్ నుంచి మారేడుమిల్లి వైపు భారీ లోడుతో వెళ్తున్న లారీ ఇజ్జలూరు కూడలి వద్ద మలుపులో మంగళవారం నిలిచిపోయింది. ఇదే ఘాట్‌రోడ్డులో సోమవారం సాయంత్రం రాజమహేంద్రవరం నుంచి భద్రాచలం వెళ్తున్న ఆర్టీసీ ఎక్స్‌ప్రెస్ బస్సు సాంకేతిక లోపంతో ఆగిపోయింది. చిన్నచిన్న వాహనాలు మాత్రమే వెళ్లే ఆస్కారం ఉండడంతో పక్క నుంచి కార్లు, జీపులు, ద్విచక్ర వాహనాలు వంటివి వెళ్లాయి. మరమ్మతుల అనంతరం భారీ వాహనాలు కదలడంతో ట్రాఫిక్ అంతరాయాలు తొలగాయి. సంబంధిత ప్రభుత్వ శాఖలు స్పందించి ఘాట్‌రోడ్డు పరిస్థితిని మెరుగు పరచడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని ప్రయాణికులు కోరుతున్నారు.

(c) eenadu

ఈనాడు ప్రకాశం

శుక్రవారం 27 ఫిబ్రవరి 2026

గుండ్లకమ్మ... కన్నీటి చెమ్మ!

- నదీగర్భంలో ఇష్టారాజ్యంగా చేపల పెంపకం
- కలుషిత జలాలతో ప్రమాదంలో ప్రజారోగ్యం

ఎవరైనా నదీ జలాలను అక్రమంగా చేపల చెరువులకు తరలించడం చూస్తుంటాం. ఎలాంటి నీళ్ల ఎత్తిపోయాల్సిన అవసరం లేకుండా కొందరు అక్రమార్కులు నదినే చేపల చెరువులుగా మార్చేశారు. నదీగర్భంలోనే గట్లు వేసి చేపలు సాగుచేస్తూ జేబులు నింపుకొంటున్నారు. లక్షలాది మంది తాగే గుండ్లకమ్మ నదీజలాలను కలుషితం చేస్తూ ప్రజారోగ్యానికి తూట్లు పొడుస్తున్నారు.

-ఈనాడు, ఒంగోలు, న్యూస్‌టుడే, మద్దిపాడు

నదిలో చేపల చెరువులు తవ్వేశారిలా...

గుండ్లకమ్మ జలాశయం కుడి, ఎడమ కాలువల ద్వారా వేల ఎకరాలకు సాగునీరందించడంతో పాటు రిజర్వాయరు నుంచి రక్షిత తాగునీటి పథకాల ద్వారా సుమారు 70 గ్రామాలకు తాగునీరందిస్తున్నారు. ఇంతటి కీలకమైన నదిని బాహాటంగా ఆక్రమించి చేపల చెరువులుగా మార్చేసినా జిల్లా అధికార యంత్రాంగం కిమ్మనడం లేదు. జలాశయంలో నీటి నిల్వలు మద్దిపాడు మండలంలోని గ్రోత్ సెంటరు సమీపం వరకు విస్తరిస్తాయి. ఇలా వెనక్కి (బ్యాక్ వాటర్) వరకు మద్దిపాడు మండలంలో నదీ ప్రాంతాన్ని కొంతమంది ఆక్రమించారు. బూరే పల్లి, అన్నంగి, మేదరమెట్ల మండలం యర్రబాలెం పరిధిలో నది మధ్యలో గట్లు కట్టేసి చేపలు సాగు చేస్తున్నారు. ఇక్కడి నుంచి చేపలను ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేస్తున్నారు.

వెంటాడుతున్న వ్యాధుల భయం

అడిగేవారు లేరని తమకు అడ్డే లేదన్నట్లు ఇష్టానుసారం నదీ జలాలను కలుషితం చేస్తున్నారు. ప్రధానంగా చేపల చెరువుల నుంచి వచ్చే వ్యర్థాలను నదిలోకి విడిచిపెడుతున్నారు. చేపలకు వినియోగించే మేత, మందులతో ప్రమాదకరమైన రసాయనాలతో నది కలుషితమవుతోంది. ఈ నీటిని తాగితే ఉదర సంబంధిత రోగాలు బారినపడక తప్పదు. నీటి నిల్వలు ఎక్కువగా ఉన్నప్పుడు కాలుష్య తీవ్రత బయటకు కనిపించడం లేదు. ప్రస్తుతం నదిలో నీరు అడుగంటి నీళ్ల తెట్టులా మారడమే కాకుండా దుర్వాసన వస్తోంది. నదీ గర్భంలోనే గట్లు వేయడంతో ప్రవాహ గతిని మార్చేశారు. దీంతో నీటిని నిల్వ చేయలేని పరిస్థితి నెలకొంది.

రాజకీయ అండదండలు

మద్దిపాడు మండలానికి చెందిన కొంతమంది రాజకీయ నాయకుల అండదండలు చూసుకుని అక్రమార్కులు చెలరేగిపోతున్నారు. బాహాటంగానే పొక్లెయిన్లతో గట్లు వేసి చెరువులుగా మార్చేశారు. అనంతరం వాటినే మత్స్యకారులకు లీజుకు ఇచ్చి రూ.లక్షలు ఆర్జిస్తున్నారు. సొంతంగా ఎలాంటి భూమి లేకుండా కాసులు ఆర్జిస్తున్నారు. కొంతమంది అధికారులకు భారీ ఎత్తున వాటాలివ్వడంతో అటువైపు చూసేవారే ఉండడం లేదు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని రెవెన్యూ, మత్స్యశాఖ, గుండ్లకమ్మ అధికారులు తక్షణం ఆక్రమణలు తొలగించి ప్రజారోగ్యాన్ని కాపాడాలని నదీతీర గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

ఒక రోజు ముందే పింఛన్ల పంపిణీ

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: మార్చి 1వ తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే (శనివారం) పింఛన్లు పంపిణీ చేయనున్నారు. పింఛన్ల కింద ప్రకాశం జిల్లాలోని 2,19,557 మందికి రూ.95.38 కోట్లు; మార్కాపురం జిల్లాలోని 1,41,880 మంది లబ్ధిదారులకు రూ.63.47 కోట్లు విడుదలయ్యాయి. ఈ మేరకు నిధులు రెండు జిల్లాలోని గ్రామ, వార్డు సచివాలయాల బ్యాంకు ఖాతాలకు జమ య్యాయి. సంబంధిత సచివాలయాల ఉద్యోగులు శుక్రవారం నగదు డ్రా చేసి శని వారం ఉదయం 6 గంటల నుంచే లబ్ధిదారులకు పంపిణీ చేయాలని డీఆర్‌డీఏ పీడీ నారాయణ ఉత్తర్వులు జారీ చేశారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను

పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

విదేశీ అతిథులొచ్చాయ్!

బల్లికురవ మండలం వెలమవారిపాలెంతోపాటు జరుగుమల్లిలో విదేశీ పక్షులు కనువిందు చేస్తున్నాయి. సంతానోత్పత్తికి నైజీరియా, ఆఫ్రికా నుంచి పెయింటెడ్ స్టాక్స్, గ్రేహెరాన్ పక్షులు వేల కిలోమీటర్ల దూరం ప్రయాణించి ఇక్కడ చెట్లపై సేద తీరుతున్నాయి. ఆయా గ్రామాల పక్కన గుండ్ల కమ్మ నదితోపాటు పాలేరు వాగులు ఉండడంతో తాగునీరు, చేపలు పుష్కలంగా దొరుకుతున్నాయి. గ్రామాల్లోని చెట్లపై గూడు కట్టుకుంటున్నాయి. జనవరి చివరి వారంలో గుడ్లు పెట్టి పిల్లలను పెద్దయ్యాక జులైలో తమ దేశానికి వెళ్లిపోతాయని గ్రామస్థులు చెబుతున్నారు. పొడవైన మెడతో అందంగా ఉన్న పక్షులను చూడటానికి స్థానికులు, పర్యాటకులు ఆసక్తి చూపుతున్నారు. - ఈనాడు, ప్రకాశం

మార్చి 2 నుంచి ఇంటర్ మూల్యాంకనం

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ మూల్యాంకనం మార్చి 2వ తేదీ నుంచి మొదలు కానుంది. ఒంగోలు నగరంలోని ఆంధ్ర కేసరి విద్యాకేంద్రంలో అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆర్ఐవో కె.ఆంజనేయులు పేర్కొన్నారు. తొలిరోజు సంస్కృతం మూల్యాంకనం ప్రారంభ మవుతుందన్నారు. ఇంటర్మీడియట్ బోర్డు నుంచి నేరుగా అధ్యాపకులకు డ్యూటీ ఆర్డర్లు పంపుతారన్నారు. గతంలో మాదిరిగానే మాన్యువల్ పద్ధతిలో మూల్యాంకనం జరిపి మార్కులు అప్‌లోడ్ చేస్తారని వివరించారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని, ఎక్కడా అవాంఛనీయ సంఘటనలు లేవన్నారు. దివ్యాంగుల కేటగిరీలో సహాయకులు అవసరమైన వారికి ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలిపారు. ప్రథమ, ద్వితీయ సంవత్సరాల్లో మొత్తం 70 మంది విద్యార్థులు సహాయకులతో పరీక్షలు రాస్తున్నారన్నారు. ఒంగోలు నగరంలోని విద్యాలయాల్లో చదువుతూ సహాయకులతో పరీక్ష రాస్తున్న వారికి ఎన్ఆర్ఐ కళాశాలలో ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.

14 వారాలు... వెలిగొండ జలాలు!

- ప్రాజెక్టు పూర్తి చేసేందుకు సీఎం చంద్రబాబు విధించిన లక్ష్యం
- ప్రణాళిక ప్రకారం పనులు చేపడుతున్నామంటున్న అధికార యంత్రాంగం

పశ్చిమ ప్రకాశం ప్రాంత వాసులు దశాబ్దాల కల త్వరలోనే సాకారం కానుంది. ఫ్లోరైడ్‌తో విలవిలాడుతున్న ప్రజల దాహార్తిని తీర్చేందుకు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వెలిగొండ ప్రాజెక్టు సాకారానికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మార్కాపురంలో బహిరంగ సభలో ప్రకటించడం అందరిలోనూ సంతోషాన్ని నింపింది. దీనికి కొనసాగింపుగా అసెంబ్లీలో గురువారం సీఎం మాట్లాడుతూ వెలిగొండ ప్రాజెక్టును 14 వారాల్లో పూర్తిచేస్తామని ప్రకటించడం కొండంత భరోసానిచ్చింది. -ఈనాడు, ఒంగోలు

వెలిగొండ ప్రాజెక్టు పనులపై ప్రతి సోమవారం నివేదిక తీసుకుని సీఎం చంద్రబాబు సమీక్ష చేస్తున్నారు. ప్రాజెక్టు పనులు రోజుకు ఇంత మేర పూర్తవ్వాలన్న లక్ష్యం పెట్టుకుని చేపడుతున్నారు. మరోవైపు నిధులు కొరత లేకుండా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యమిచ్చి పనులు సాగే విధంగా చూస్తోంది. దీంతో సొరంగం పనులతోపాటు కాలువ పనులు చురుగ్గా సాగుతున్నాయి. గంటావానిపల్లెలో ఫీడరు కాలువ లైనింగ్ పనుల శంకుస్థాపనకు బుధవారం వచ్చిన సీఎం చంద్రబాబు అక్కడ టెంట్‌లలో ఏర్పాటు చేసిన ప్రాజెక్టు నమూనాను పరిశీలించారు. ఏ పనులు ఎంత వరకు వచ్చాయని ఇంజినీర్లతో దాదాపు అరగంట పాటు మాట్లాడి సమీక్షించారు. రెండో సొరంగం పనులకు సంబంధించి వెలిగొండ డీఈ రామస్వామితో సీఎం చంద్రబాబు దృశ్య మాధ్యమం ద్వారా సంభాషించారు. అనుకున్న లక్ష్యం మేరకు తాము జూన్ నాటికి సొరంగం పనులు పూర్తిచేస్తామని చెప్పుకొచ్చారు. షెడ్యూల్ ప్రకారం పనులు సాగాలని సీఎం ఇంజినీర్లకు దిశానిర్దేశం చేశారు.

పెద్దదోర్నాల మండలం గంటావానిపల్లె వద్ద జరుగుతున్న కాలువ లైనింగ్ పనులు

రెగ్యులేటర్లు నిర్మిస్తేనే.. సొరంగాల నుంచి నల్లమల సాగర్‌కు 11,580 క్యూసెక్కుల నీటి ప్రవాహం సాగేవిధంగా ఫీడరు కాలువ నిర్మాణం చేపడుతున్నారు. రోజుకు 200 మీటర్ల మేర లైనింగ్ పనులు చేపడుతున్నారు. 1.80 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ గోడల నిర్మాణం చేపట్టాల్సి ఉంది. ఇవన్నీ జూన్ నాటికి పూర్తి చేసేందుకు లక్ష్యం పెట్టుకున్నారు. జలాశయం నుంచి ప్రధాన కాలువలకు సంబంధించి రెగ్యులేటర్ల నిర్మాణం చేపట్టడమే పెద్దపని. ప్రణాళిక ప్రకారం చేపడితేనే గానీ జలాశయం నిండినా కాలువలకు నీరు వదిలే అవకాశం ఉండదు.

10 టీఎంసీలు నింపినా...

శ్రీశైలానికి వరద వచ్చే జులైలో నీటిని సొరంగాల ద్వారా నల్లమల సాగర్ జలాశయానికి తరలించాల్సి ఉంది. ఒకేసారి 53 టీఎంసీల నీటిని నింపకున్నా తొలుత 10 టీఎంసీలు నింపితే పంటలకు కాకుండా తాగునీటి అవసరాలకు వినియోగించుకోవచ్చు. నల్లమల సాగర్‌లో పరిధిలోని మూడు గ్రామాల వాసులను తక్షణం ఖాళీ చేయిస్తే పది టీఎంసీల మేర నింపి మార్కాపురం ప్రాంత వాసుల దాహార్తి తీర్చవచ్చు. ప్రస్తుతం సొరంగాలు, ఫీడరు కాలువ, కాంక్రీట్ గోడల నిర్మాణ పనులను వేగవంతం చేశారు. జూన్ 15వ తేదీ నాటికి ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు లక్ష్యం విధించడంతో ఇన్నాళ్లకు తమ కల సాకారమవుతుందని పశ్చిమ ప్రకాశం వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

WANTED
BA & KR COLLEGE OF PHARMACY
bitspodili@gmail.com
Cell:81063 91821, 88868 68344
WANTED FACULTY:
B.Pharmacy & M.Pharmacy
ACCOUNTS:
Any Degree
VEDIO EDITOR:
Promotions & Photo vedio editing
PRO's & Tellecallers

నేడు జిల్లా సమీక్ష సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఒంగోలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో జరుగుతున్న, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఉండవల్లిలోని కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జిల్లా సమీక్ష సమావేశం జరగనుంది. సమావేశానికి జిల్లాలోని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులతోపాటు, కలెక్టర్, ఎస్పీ హాజరుకానున్నారు. అందులో భాగంగా ఇప్పటికే నియోజకవర్గాల వారీగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వాటికి సంబంధించిన ప్రతిపాదనలు, కార్యాచరణపై నివేదికలు రూపొందించారు.

తవ్వేశారు.. ప్రమాదాలకు తెరతీశారు

చిత్రంలో కనిపిస్తోంది ఒంగోలు నగరంలోని గోపాలనగర్ కాలనీ నాలుగో లైన్ ఎక్స్‌టెన్షన్ రహదారి. తాగునీటి పైపులైను మరమ్మతులకు ఇలా భారీ గుంతను తవ్వి వదిలేశారు. ఇప్పటివరకు గుంతను పూడ్చకపోగా, ఎలాంటి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. రహదారి సమీపంలో పాఠశాలలుండడంతో చిన్నారులు రాకపోకల సమయంలో ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. - న్యూస్‌టుడే, అంజయ్యరోడ్డు (ఒంగోలు)

28న జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: స్థానిక దక్షిణ బైపాస్‌లోని జిల్లా ప్రజా పరిషత్తు కార్యాలయంలో ఈ నెల 28వ తేదీన ఉదయం 10 గంటలకు జడ్పీ స్థాయీ సంఘాల సమావేశం నిర్వహించనున్నట్లు సీఈవో చిరంజీవి తెలిపారు. సమావేశానికి ఏడు స్థాయీ సంఘాలకు చెందిన ఎంపీపీలు, జడ్పీటీసీ సభ్యులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతోపాటు జిల్లా అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

కలెక్టరేట్ వద్ద దీక్షలో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

హామీల అమలుకు అంగన్‌వాడీల ధర్నా

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల వేతనాల పెంపుతోపాటు, దీర్ఘకాలిక సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీ అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద రెండో రోజైన గురువారం రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షురాలు వై.సత్యవతి మాట్లాడుతూ.. అంగన్‌వాడీల వేతనాలు పెంచనున్నట్లు సార్వత్రిక ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని అమలు చేయాలని కోరారు. పని భారం తగ్గించడంతోపాటు, ఉద్యోగ విరమణ బెనిఫిట్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మె ఒప్పందాలను కూటమి ప్రభుత్వం అమలు చేయాలన్నారు. అంగన్‌వాడీ సిబ్బంది వేతనాలు పెంచేందుకు బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనివాసులు, నాయకుడు జి.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయుల ఆందోళన

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సమస్యలు పరిష్కారించాలని డిమాండ్ చేస్తూ ఏపీటీఎఫ్ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టరేట్ వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షురాలు చెన్నుపాటి మంజుల మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఉద్యోగులు, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన బకాయిలు రూ.25 వేల కోట్లతోపాటు, ఉద్యోగ విరమణ తర్వాత ఇవ్వాల్సిన గ్రాట్యూటీ, పీఎఫ్ చెల్లింపులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2010కు ముందు ఉద్యోగంలో చేరిన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఈ మేరకు మార్చి 10న దిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్నట్లు తెలిపారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.శేషారావు మాట్లాడుతూ.. 2023 జులైలో ఇవ్వాల్సిన పీఆర్సీ ఇప్పటికీ ఇవ్వకపోగా, కనీసం కమిషన్‌ను కూడా నియమించలేదన్నారు. పెండింగ్‌లో ఉన్న డీఏలతోపాటు, 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. యాప్‌ల పనిభారాన్ని తగ్గించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు షేక్ బషీరున్నిసా, విజయసారథి, రఘుబాబు, కె.సుబ్బారావు, అంకిరెడ్డి, పరిటాల సుబ్బారావు, ఎంవీ.కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ వద్ద ధర్నా చేపట్టిన ఉపాధ్యాయులు

పది మూల్యాంకనంలో డిజిటల్ విధానం

న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

పదోతరగతి మూల్యాంకనంలో డిజిటల్ విధానం అమలు చేయనున్నారు. ఇప్పటివరకు మాన్యువల్ పద్ధతిలో సమాధాన పత్రాలు దిద్దాక మార్కులు కూడి ఆన్‌లైన్‌లోకి ఎక్కించేవారు. ఓఎంఆర్ షీటులో మార్కులు నమోదు చేయడంతోపాటు డిజిటల్‌గా ఏరోజు మార్కులు ఆరోజు ఆయా విద్యార్థుల కోడ్ నంబరులో నిక్షిప్తం చేస్తారు. ఇందుకోసం జిల్లాస్థాయిలోనే 400 ట్యాబ్‌లు సమకూర్చుకోవాలని డీఈవోలకు ఆదేశాలిచ్చారు.

ఏప్రిల్ 4 నుంచి మూల్యాంకనం: మార్చి 16వ తేదీ నుంచి పదోతరగతి పరీక్షలు ప్రారంభమవుతాయి. మూల్యాంకనం నిర్వహణకు ఏప్రిల్ 4వ తేదీ నుంచి 13వ తేదీ వరకు షెడ్యూలు ఖరారు చేశారు. ఇందుకోసం ఒంగోలు నగరంలోని డీఆర్ఆర్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మూల్యాంకనానికి ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి ముఖ్య పర్యవేక్షకుడు (సీఈ) వద్ద ట్యాబ్ ఉంటుంది. ఇందులో ఉండే లీప్‌యాప్‌లో మార్కుల వివరాలను స్కాన్ చేసి ఆన్‌లైన్ సర్వర్‌లో నిక్షిప్తం చేస్తారు. దీంతో దోషాల నివారణ జరుగుతుందని, స్ట్రాంగ్‌రూం వద్దనే తప్పులను గుర్తించి సరిదిద్దే అవకాశం ఉంటుందని అధికారులు చెబుతున్నారు. రీవాల్యుయేషన్, రీకౌంటింగ్ సమస్యలు తగ్గించడానికి ఈ విధానం ప్రవేశపెట్టినట్లు చెబుతున్నారు.

అధికారులకు అవగాహన: డిజిటల్ విధానంపై డీఈవో సీవీ రేణుక చీఫ్‌లు, డిపార్ట్‌మెంట్ అధికారులకు అవగాహన కల్పించారు. గురువారం డీఆర్ఆర్ మున్సిపల్ స్కూలులో ఏర్పాటు చేసిన సమావేశంలో డీసీఈబీ కార్యదర్శి ఎం.శ్రీనివాసులు, ఎంఈవోలు, డీఎంఈవోలు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలకు అర్హుల నిరీక్షణ!

దరఖాస్తుల స్వీకరణతోనే కాలయాపన

2024 సార్వత్రిక ఎన్నికల సమయంలో అర్హులైన పేదలందరికీ ఇంటి పట్టాలతోపాటు పక్కాగృహాలు మంజూరు చేయనున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రకటించింది. గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణ ప్రాంతాల్లో 2 సెంట్ల చొప్పున ఇవ్వాలన్నది ప్రభుత్వ ఉద్దేశం. అందులో భాగంగా గతేడాది గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరించారు. ఇంకా అర్హులైన వారు ఉంటే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిరంతరం ఉండనుంది. వీటిని క్షేత్రస్థాయిలో వీఆర్వో దగ్గర నుంచి అనుబంధ శాఖల అధికారులు విచారణ చేస్తారు. ఆరంచెల విధానం ద్వారా వారి అర్హతలను నెల రోజుల్లో నిర్ధారిస్తారు. ఇప్పటికే వచ్చిన అర్జీల్లో మండలాల వారీగా అర్హుల జాబితా రెవెన్యూ అధికార యంత్రాంగం సిద్ధం చేసింది. ఇంతవరకు పట్టాలు పంపిణీ చేయకపోవడంతో పేదల సొంతింటి కలకు ఎదురు చూపులు తప్పడం లేదు.

- న్యూస్‌టుడే, కలెక్టరేట్

ఒంగోలు సమీపంలోని ఎన్.అగ్రహారం వద్ద ఖాళీగా ఉన్న లేఅవుట్

3 వేల ప్లాట్లు ఖాళీ : గత వైకాపా ప్రభుత్వంలో నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా గ్రామాల్లో రెండు సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇంటి పట్టాలు ఇచ్చారు. లబ్ధిదారులందరికీ పక్కా గృహాలు మంజూరు చేసినా ఆయా కాలనీల్లో ఇంటి నిర్మాణానికి మౌలిక వసతులు లేకపోవడంతో సగానికిపైగా నిర్మాణ పనులు ప్రారంభించలేదు. కొందరు నిర్మించుకున్నా నివాస యోగ్యం కావడంతో గృహ ప్రవేశాలు చేయలేకపోయారు. గత ప్రభుత్వ హయాంలో ఇచ్చిన ఇంటి పట్టాలు, భూసేకరణలో జరిగిన అక్రమాలపై విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు విచారణ జరిపి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పించారు. 2024 సార్వత్రిక ఎన్నికల ముందు ఒంగోలు నగరంలోని 22 వేల మంది లబ్ధిదారులకు ఎన్.అగ్రహారం, వెంగముక్కపాలెం వద్ద లేఅవుట్‌లో ఇంటి పట్టాలు ఇచ్చారు. వీరిలో 11 వేల మందిని అనర్హులుగా గుర్తించారు. తద్వారా ఆయా కాలనీల్లో మిగతా 11 వేల మందికి ఇంటి పట్టాలిచ్చే అవకాశం ఉంది. మిగతా లేఅవుట్లల్లో మరో 3 వేల పట్టాలు ఖాళీగా ఉన్నట్లు రెవెన్యూ శాఖాధికారులు గుర్తించారు.

- గత ప్రభుత్వ హయాంలో ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని లేఅవుట్లు: 800
- మొత్తం ఇంటి పట్టాలు : 79 వేలు
- అందులోని ఖాళీలు : 3 వేలు
- కూటమి ప్రభుత్వం వచ్చాక ఇంటి పట్టాలకు వచ్చిన దరఖాస్తులు : 5,700
- అందులోని అర్హులు: 1,225 మంది
- తిరస్కరణకు గురైనవి: 2,160

(c) eenadu

8న బాలబాలికల కబడ్డీ పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: జిల్లా క్రీడా భారతి ఆధ్వర్యంలో కబడ్డీ అసోసియేషన్ సహకారంతో అండర్-14 బాలబాలికల పోటీలు మార్చి 8న నిర్వహించనున్నట్లు క్రీడాభారతి అధ్యక్షుడు పి.విజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఒంగోలు నగరంలోని పీవీఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో ఉదయం 9 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయన్నారు. సెప్టెంబర్ ఒకటి 2012 నుంచి సెప్టెంబర్ ఒకటి 2016 మధ్య జన్మించినవారు అర్హులన్నారు. పోటీలో పాల్గొనేవారు క్రీడా భారతి యాప్‌లో నమోదు చేసుకోవాలన్నారు. వివరాలకు 98494 29839 ఫోన్ నంబరును సంప్రదించాలని సూచించారు.

పీఎంశ్రీ పాఠశాలల పరిశీలన

ఒంగోలు నగరం, కొండపి గ్రామీణం, న్యూస్‌టుడే: పీఎం శ్రీ పథకం కింద నిధులు అందజేస్తున్న విద్యాలయాలను సెంట్రల్ నోడల్ అధికారి గయాస్ ఉద్దీన్ అహ్మద్ గురువారం సందర్శించారు. నూతన విద్యావిధానం అమలులో భాగంగా పీఎం శ్రీ పాఠశాలల పరిశీలన కోసం కేంద్ర ప్రభుత్వ జాయింట్ సెక్రటరీ స్థాయి అధికారులను నియమించారు. జిల్లాకు వచ్చిన సెంట్రల్ నోడల్ అధికారి ముందుగా కొండపిలోని అంబేడ్కర్ గురుకులాన్ని సందర్శించారు. విద్యార్థుల ప్రదర్శన చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఒంగోలు నగరంలోని కేంద్రీయ విద్యాలయాన్ని సందర్శించారు. ఆయనతోపాటు సమగ్ర శిక్షా ఏపీసీ దాసరి అనిల్‌కుమార్ ఉన్నారు. అనంతరం కలెక్టర్ రాజాబాబు, జేసీ కల్పనాకుమారిని కలిసి పాఠశాలల పురోగతిపై చర్చించారు. ఈ కార్యక్రమంలో డీఈవో సీవీ రేణుక పాల్గొన్నారు.

కొండపిలోని అంబేడ్కర్ గురుకులాన్ని సందర్శిస్తున్న పీఎంశ్రీ సెంట్రల్ నోడల్ అధికారి

ఆపదలో ప్రసన్నం.. అన్నివిధాలా అభయం

❖ రేపటినుంచే శింగరకొండ వార్షిక తిరునాళ్ల ❖ చురుగ్గా ఏర్పాట్లు

శింగరకొండ ప్రసన్నాంజనేయ స్వామి మూలవిరాట్

న్యూస్‌టుడే, శింగరకొండ (అద్దంకి): ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శింగరకొండ 71వ వార్షిక తిరునాళ్లకు ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఈనెల 28, మార్చి 1, 2 తేదీల్లో ఉత్సవాలు కొనసాగుతాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల నుంచి భక్తులు విరివిగా హాజరవుతారు. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి నాడు తిరునాళ్ల ప్రధాన ఘట్టం జరగాల్సింది. ఈ ఏడాది పౌర్ణమి (మార్చి 3వ తేదీ) చంద్ర గ్రహణం కారణంగా 2వ తేదీతో ఉత్సవాలు ముగిసే విధంగా అర్చకులు, అధికారులు నిర్ణయించారు.

కొండపై కొలువైన లక్ష్మీ నరసింహస్వామి

వడివడిగా వసతుల కల్పన

భక్తుల రాకను దృష్టిలో పెట్టుకుని అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. రహదారుల వెంబడిచెత్త తొలగింపు, క్యూలైన్‌లో భక్తులకు నీడ వసతి కోసం చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నారు. అద్దంకి ఆర్డీవో లక్ష్మీప్రసన్న పర్యవేక్షణలో, దర్శి డీఎస్పీ బీ లక్ష్మీనారాయణ, సీఐ సుబ్బరాజు నేతృత్వంలో తిరునాళ్ల విజయవంతానికి కృషి చేస్తున్నారు. భక్తుల కోసం ఆర్టీసీ యాజమాన్యం ప్రత్యేక బస్సులను గ్రామాల నుంచి క్షేత్రం వరకు నడపనుంది. క్యూలైన్‌లలో నిలబడే భక్తులకు, చిన్నారులకు పాలు, మంచినీరు అందించనున్నారు.

శింగరకొండ ముఖచిత్రం

కొండపై లక్ష్మీనరసింహ స్వామి

❖ శింగరకొండ తిరుణాళ్ల ప్రారంభానికి మంత్రి గొట్టిపాటి రవికుమార్ హాజరయ్యే అవకాశం ఉంది. ఆయన ప్రత్యేకంగా పూజల్లో పాల్గొంటారని ఆలయ సిబ్బంది పేర్కొంటున్నారు. ఈసారి ఉత్సవాలకు కొండపై లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్దకూడా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తారు. లక్ష్మీనరసింహ స్వామి ఆలయం వద్ద కూడా గరుడ పతాకావిష్కరణ జరుగుతుంది. స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా పందిళ్లు వేస్తున్నారు. నీటి వసతి కల్పిస్తున్నారు.

ముగింపు రోజు వైభవంగా కల్యాణం

ప్రసన్నాంజనేయస్వామి ఆలయం వద్ద తొలిరోజు గజవాహనసేవ, రెండోరోజు వాహనసేవ, మూడో రథోత్సవం జరుగుతాయి. లక్ష్మీనరసింహస్వామి ఆలయం వద్ద తిరుణాళ్ల ముగింపు రోజు ఉదయం స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా జరుగుతుంది. రెండు దేవాలయాల పాలకమండళ్ల ఛైర్మన్‌లు చుండూరి మురళీసుధాకరరావు, గుంజి శ్రీనివాసరావు తోపాటు సహాయ కమిషనర్ మదమంచి తిమ్మానాయుడు, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాస్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్నారు.

పోటీగా విద్యుత్తు ప్రభలు, సామాజిక సత్రాల ఏర్పాట్లు

తిరునాళ్లకు అద్దంకి పట్టణం, గ్రామాల నుంచి భారీ విద్యుత్తు ప్రభలు ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే ప్రాంగణంలో తెదేపా-3, జనసేన-1, వైకాపా-2 ప్రభలు ఏర్పాటు చేయనున్నారు.

కొలచనకోటలో వివరాలు తెలుసుకుంటున్న అధికారులు

పేదరిక నిర్మూలనే లక్ష్యం

మద్దిపాడు: రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే స్వర్ణాంధ్ర విజన్- 2047 ముఖ్య ఉద్దేశమని రాష్ట్ర సమగ్ర ప్రణాళిక కన్సల్టెంట్ సాత్విక్‌సాయి తెలిపారు. గురువారం మండలంలోని కొలచనకోట గ్రామంలోని ఎస్సీ కాలనీలో పర్యటించి పేదల జీవన విధానం, వారి ఆర్థిక పరిస్థితి గురించి అధ్యయనం చేశారు. 2047 నాటికి రాష్ట్రం నుంచి పేదరికాన్ని తరిమికొట్టే విధంగా ప్రణాళికలు రూపొందించినట్లు వెల్లడించారు. ప్రత్యేకంగా గ్రామంలో ఉన్న 15 నిరుపేద కుటుంబాల వాస్తవిక జీవన ప్రమాణాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ నారాయణ, ఇన్‌ఛార్జి ఎంపీడీవో ప్రసాద్, స్వర్ణ గ్రామ-స్వర్ణ వార్డు (ఎస్‌జీ ఎస్‌డబ్ల్యూ) మండల అధికారి హరిప్రసాద్, ఏపీఎం సుబ్బారావు, పంచాయతీ కార్యదర్శి మీరా, భాజపా మండల అధ్యక్షుడు వెంకటరమణ, తెదేపా నాయకుడు లాల్‌బహదూర్ పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీనరసింహుని తిరునాళ్ల

అద్దంకి: శింగరకొండ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో తిరునాళ్ల మహోత్సవాలు 27 (శుక్రవారం రాత్రి) నుంచి ప్రారంభమై నాలుగు రోజుల పాటు జరుగుతాయని పాలకమండలి ఛైర్మన్ గుంజి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం అంకురార్పణం, అగ్నిప్రతిష్ఠ, గరుడ ప్రతిష్ఠ తదితర కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 28న ధ్వజారోహణతో తిరునాళ్ల ఉత్సవాలు పూర్తిస్థాయిలో ప్రారంభమైనట్లు భావించాలన్నారు. మార్చి 2న ఉదయం స్వామి వారి కల్యాణం జరుగుతుందన్నారు. భక్తులకు అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు. ఉచిత ప్రసాదాలు, రవాణా ఏర్పాట్లు చేసినట్లు వెల్లడించారు.

పగిలిన పైపులైన్‌కు మరమ్మతులు

ఈనాడు కథనానికి స్పందన

చీమకుర్తి, న్యూస్‌టుడే: రామతీర్థం జలాశయం నుంచి కనిగిరికి తాగునీటి సరఫరా చేసే పైపులకు మరమ్మతులు ప్రారంభించారు. చీమకుర్తి మండలం బక్సిరెడ్డిపాలెం సమీపంలో అమరావతి బెంగళూరు ఎక్స్‌ప్రెస్ హైవే పక్కన వేసిన కనిగిరి నీటి పథకం పైప్ లైన్ పగిలి నీరు అంతా వృథాగా పోయింది. ఈ విషయమై 'పగిలిన కనిగిరి తాగునీటి పైప్‌లైన్' అనే శీర్షికన 'ఈనాడు'లో ఈ నెల 25న ప్రచురితమైన చిత్ర కథనానికి అధికారులు స్పందించారు. పైపులకు మరమ్మతు ప్రారంభించారు. జేసీబీతో మట్టిని తొలగించి గొట్టాలను మార్చే పనులు చేపట్టారు.

ఇద్దరు తహసీల్దార్ల బదిలీ

ఒంగోలు గ్రామీణం: పరిపాలన సౌలభ్యం నిమిత్తం ఇద్దరు తహసీల్దార్లను బదిలీ చేస్తూ కలెక్టర్ పి.రాజాబాబు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. జరుగుమల్లి తహసీల్దార్ మురళిని కందుకూరు, పుల్లలచెరువులో పనిచేస్తూ సెలవులో ఉన్న కె.వెంకటేశ్వర్లును జరుగుమల్లి మండలానికి నియమించారు. ఖాళీగా ఉన్న లింగసముద్రం మండలానికి కూడా ఎవరినీ రెండు రోజుల్లో ఉత్తర్వులు ఇవ్వనున్నారు.

ఉద్యోగోన్నతులు కల్పించాలని వినతి

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: ఏపీ డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ వీఆర్వో అసోసియేషన్ జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు స్థానిక ప్రకాశం భవన్‌లో గురువారం డీఆర్వో ఓబులేసును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. 2012, 2014 ఏపీపీఎస్సీ ద్వారా ఎంపికైన వీఆర్వోలు ఉమ్మడి జిల్లాలో మొత్తం 120 మంది ఉండగా, అందులో ఒక్కరికి కూడా ఉద్యోగోన్నతి ఇవ్వలేదన్నారు.

ప్రకాశం జిల్లాలో బ్రాయిలర్ ధరలు (కిలో కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం ధర - 137, రిటైల్ లైవ్ - 164, చికెన్ విత్ స్కిన్ - 238, చికెన్ స్కిన్‌లెస్- 271

పాత చీర.. కొత్త సంచి!

❖ మెప్మా మహిళల వినూత్న ఆలోచన

న్యూస్‌టుడే, చీమకుర్తి

పాలిథిన్, ప్లాస్టిక్ సంచుల స్థానంలో వస్త్రం, కాగితంతో తయారు చేసినవి వినియోగిస్తే పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని అధికారులు, ప్రజా ప్రతినిధులు చెప్పిన మాటలు వారిలో కొత్త ఆలోచనను రేకెత్తించాయి. దీంతో తక్కువ ఖర్చుతో వస్త్ర సంచుల తయారీపై దృష్టి సారించారు. పాత చీరలను ఉపయోగించి సంచులు తయారు చేసి చీమకుర్తి మెప్మా మహిళలు పలువురి ప్రశంసలు పొందారు. వారు చేసిన ప్రయత్నానికి ప్రోత్సాహం తోడైతే పాత చీరలన్నీ కొత్త రీతి సంచులుగా మారనున్నాయి.

❖ **తక్కువ ఖర్చు.. పర్యావరణ హితం..**

పర్యావరణానికి హాని చేస్తున్న ప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకాన్ని నిషేధించాలంటూ అధికారులు ఎన్నిసార్లు చెబుతున్నా ఒంగోలు నగరంతోపాటు, చీమకుర్తి పట్టణం, మండల కేంద్రాలు, గ్రామాల్లో పలు దుకాణాల వారు మాత్రం ఆ దిశగా పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టడం లేదు. అధిక శాతం దుకాణాల్లో పాలిథిన్ కవర్లనే వినియోగిస్తున్నారు. స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్రలో భాగంగా ప్రతి నెలా మూడో శనివారం అధికారులు పెద్ద ఎత్తున స్వచ్ఛతా కార్యక్రమాలు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో గతంలో చీమకుర్తిలో జరిగిన కార్యక్రమంలో మెప్మా మహిళలు పాత చీరలతో వస్త్ర సంచులు కుట్టడానికి శ్రీకారం చుట్టారు. సుమారు 10 గ్రూపులకు చెందిన సభ్యులు సొంతంగానే 200లకు పైగా వస్త్ర సంచులు కుట్టి ప్రదర్శనలో ఉంచారు. అనంతరం వాటిని ఉచితంగా పట్టణవాసులకు పంపిణీ చేశారు. ఒక్కో చీరతో పది వరకు సంచులు తయారు చేశారు. వీటిని కేవలం పది, పదిహేను సార్లు మార్కెట్ నుంచి కూరగాయలు, ఇతర వస్తువులు తెచ్చుకునేందుకు వినియోగించుకోవచ్చని మెప్మా సభ్యులు తెలిపారు. పాత కాటన్ చీరలను వీటి కోసం ఉపయోగించామని, ఖర్చు తక్కువగా ఉండటం, పర్యావరణానికి హాని కలిగించవని వారు చెబుతున్నారు. మెప్మా వారు వీటిని మరింతగా ప్రోత్సహిస్తే స్వయం సహాయక సంఘాల వారికి ఉపాధి కల్పించేందుకు మార్గం సుగమం అవుతుందని వారు అభిప్రాయపడ్డారు.

తాము తయారు చేసిన సంచులను చూపుతున్న మహిళలు

నారీలోకం

మునగపొడి.. లాభాల జడి..!

❖ శాస్త్రవేత్తల సూచనలతో ముందడుగు

న్యూస్‌టుడే, దర్శి, అద్దంకి:

ప్రజల్లో ఆరోగ్య స్పృహ నానాటికీ పెరుగుతోంది. ఇదే ఆమెలో కొత్త ఆలోచన రేకెత్తించింది. శాస్త్రవేత్తల సూచనలతో మునగాకు పొడి పరిశ్రమ స్థాపించారు. తనతో పాటు మరో ఐదుగురికి ఉపాధి కల్పిస్తున్నారు ఉదుమల అరుణ.

యర్రగొండపాలెంకు చెందిన ఉదుమల అరుణ..దర్శి కేవీకే శాస్త్రవేత్తల సూచనలు అందుకుని ఉపాధి బాటలో పయనిస్తోంది. బహుళ ప్రయోజనాలున్న మునగాకు పొడి తయారీ నిమిత్తం స్థానికంగా చిన్నపాటి పరిశ్రమ స్థాపించారు. ప్రతి వారం టన్ను మునగాకు పొడి (మొరింగా పౌడర్)ని తయారుచేసి మార్కెట్‌కు సరఫరా చేస్తున్నారు. వర్షాభావ పరిస్థితులు ఎక్కువగా ఉండే యర్రగొండపాలెం సమీప గ్రామాల రైతులు, మహిళా స్వయం సహాయక సంఘాల నుంచి ఆకులను సేకరిస్తున్నారు. ఆధునిక పద్ధతులు వినియోగించి మరపట్టి నాణ్యమైన పొడి తయారుచేస్తున్నారు. ఓ ఇరవైమందికి ఉపాధి కల్పిస్తున్నారు.

ఉదుమల అరుణ

స్వయంగా అవగాహన కల్పిస్తూ..

మునగాకుతో మంచి ఆదాయం పొందొచ్చని ఆమె స్వయంగా రైతులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ మేరకు కార్యక్రమాలు నిర్వహించి పోషకాల గురించి వివరిస్తున్నారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ ఈ వ్యాపారం వల్ల స్థిరంగా మంచి ఆదాయం పొందుతున్నానన్నారు. ఆకుల సేకరణ, ఎండబెట్టడం, ప్రాసెసింగ్, ప్యాకేజీ తదితర పనుల్లో గ్రామీణ మహిళలు ఉపాధి పొందొచ్చని, తక్కువ నీటితో మునగ సాగు చేయొచ్చని చెబుతూ వారిలో స్ఫూర్తి నింపుతున్నారు.

బాలల సంక్షేమ కమిటీ పనితీరుపై జేసీ ఆగ్రహం

ఒంగోలు గ్రామీణం: విధి నిర్వహణ పట్ల జిల్లా బాలల సంక్షేమ కమిటీ (సీడబ్ల్యూసీ) నిర్లక్ష్యంపై సంయుక్త కలెక్టర్ కల్పనాకుమారి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక రామనగర్‌లోని ఐసీడీఎస్ కార్యాలయంలో గురువారం జిల్లా బాలల సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె సీడబ్ల్యూసీ పనితీరుతోపాటు, పిల్లల వివరాలపై ఆరా తీశారు. ఛైర్మన్ రామాంజనేయులు, సభ్యులు శివశంకర్ మూడుసార్లు సమీక్షకు హాజరు కాకపోవడంపై ప్రశ్నించారు. మిగతా సభ్యులు పెండింగ్ కేసులపై పొంతన లేని సమాధానాలు చెప్పడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పిల్లలకు సంబంధించి 14 రకాల నివేదికలు ఉండాలని, అందుకు సరైన దస్త్రాలు లేకపోగా.. ప్రస్తుత పిల్లల తల్లిదండ్రులు, బంధువుల సమాచారం సేకరించి వారికి ఎందుకు అప్పగించలేదని ప్రశ్నించారు. 2022 నుంచి ఇప్పటివరకు ఎంత మంది ఉన్నారో వారి పూర్తి నివేదికలు ఫారం-16లో సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారిణి నాగమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి దినేష్‌కుమార్, డీపీవో షేక్ ఫరూక్ బాషా పాల్గొన్నారు.

కమిటీ సభ్యుల నుంచి వివరాలు సేకరిస్తున్న జేసీ కల్పనాకుమారి

నయనానందకరం.. సీతారాముల కల్యాణం

మార్కాపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జవహర్‌నగర్ కాలనీలో గల శ్రీదేవీ భూదేవి సమేత ఆమలక లక్ష్మీనారాయణ స్వామి బ్రహ్మోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. గురువారం సీతారాముల కల్యాణ మహోత్సవాన్ని కనుల పండువగా నిర్వహించారు. అధిక సంఖ్యలో మహిళా భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని వీక్షించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం శ్రీరామకోటి రాసిన పుస్తకాలను రామకోటి స్తూపంలో నిమజ్జన కార్యక్రమం నిర్వహించినట్లు దేవస్థాన ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్ష కార్యదర్శులు వరలక్ష్మి, వెంకటరెడ్డి, సత్యనారాయణరెడ్డి, వికాస తరంగిణి మహిళామణులు, భక్తులు పాల్గొన్నారు.

వేడుకను తిలకిస్తున్న భక్తులు

ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్

ఎల్స్ షాపింగ్ మాల్ ప్రారంభం

ఒంగోలు నగరం: నగరంలోని గుంటూరు రోడ్డులోగల రవిప్రియ మాల్‌లో కొత్తగా ఏర్పాటు చేసిన ఎల్స్ షాపింగ్ మాల్‌ను గురువారం ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మేనేజింగ్ డైరెక్టర్ ఆర్.మరిముత్తు మాట్లాడుతూ.. మొట్టమొదటి హోల్‌సేల్, రిటైల్ మాల్‌ను విశాలమైన స్థలంలో అన్ని హంగులతో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దుస్తులు, డ్రైఫ్రూట్స్, స్కూలు స్టేషనరీ, గిఫ్ట్ ఆర్టికల్స్, హౌస్‌హోల్డ్, ఇంపోర్టెడ్ టాయిస్, కాస్మోటిక్స్, ఫ్యాషన్ జ్యువెలరీ, ఫుట్‌వేర్ తదితర బ్రాండెడ్ వస్తువులు అందుబాటులో ఉంటాయన్నారు. మాల్‌లో మరో విభాగాన్ని రాష్ట్ర మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రవిప్రియ మాల్ అధినేత కంది రవి శంకర్, ఎల్స్ మాల్ ప్రతినిధి చంద్రశేఖరెడ్డి, పారిశ్రామికవేత్త శిద్దా హనుమంతరావు, అయినాబత్తిన ఘనశ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై అవగాహన అవసరం

నాగులుప్పలపాడు: మార్చి 14న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్తు కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ సేవలపై అవగాహన కల్పించారు. పౌరులంతా చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. న్యాయ సేవాధికారి సంస్థ ద్వారా అందజేసే సేవల గురించి వివరించారు. అనంతరం పోతవరంలో పొగాకు కూలీలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ ఎంపీడీవో ఆశాజ్యోతి, సూపరింటెండెంట్ మూర్తి పాల్గొన్నారు.

పాత కేసులో ముద్దాయికి రిమాండు

టంగుటూరు: పాత కేసులో ముద్దాయికి కోర్టు 14 రోజులపాటు రిమాండ్ విధించింది. ఎస్సై నాగమల్లేశ్వరరావు తెలిపిన వివరాల మేరకు.. పైల ప్రకాష్ అనే వ్యక్తి 2020లో టంగుటూరు టోల్‌ప్లాజా వద్ద గంజాయి తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. దీనిపై నాటి పోలీసులు టంగుటూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి సదరు నిందితుడిని ఏ3 ముద్దాయిగా చేర్చారు. అనంతరం కోర్టులో హాజరుపర్చగా జైలుకి తరలించారు. బయటకు వచ్చిన అతడు కోర్టు విచారణకు హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నాడు. ఈ నేపథ్యంలో ఒంగోలు ఒకటో అదనపు న్యాయమూర్తి టి.రాజ్యలక్ష్మి నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయగా.. ఎస్సై నాగమల్లేశ్వరరావు తన సిబ్బందితో వెళ్లి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. గురువారం కోర్టులో హాజరుపర్చగా..న్యాయమూర్తి రిమాండ్ విధించారు.

హత్యకు దారితీసిన భూ తగాదా

❖ కేసును ఛేదించిన పోలీసులు

రాయచోటి, గాలివీడు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం వడిశలవంకపల్లిలో ఈ నెల 17న జరిగిన హత్య కేసును పోలీసులు ఎట్టకేలకు ఛేదించారు. సీసీ కెమెరాలు, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించి 10 రోజుల్లోనే నిందితులను పట్టుకోగలిగామని రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్ తెలిపారు. స్థానిక సబ్ డివిజన్ కార్యాలయంలో గురువారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన హత్యోదంతంపై వివరాలు వెల్లడించారు. వడిశలవంకపల్లికు చెందిన రామకృష్ణారెడ్డి (62) ఈ నెల 17న మామిడి తోట వద్దకు వెళ్లగా అప్పటికే కాపు కాసిన నిందితులు ముఖంపై పెప్పర్ స్ప్రే వేసి కింద పడిపోగానే గొంతు కోసి హత్య చేశారన్నారు.

❖ ***తరచూ అర్జీలు పెడుతూ ఇబ్బంది***

రామకృష్ణారెడ్డికి అదే గ్రామంలోని వరుసకు దాయాది అయిన మహేశ్వర్‌రెడ్డికి మధ్య భూ వివాదాలు ఉండేవన్నారు. రామకృష్ణారెడ్డి తరచూ అర్జీలు పెడుతూ మహేశ్వర్‌రెడ్డిని ఇబ్బంది పెట్టేవారన్నారు. ఈ పరిస్థితుల్లో రామకృష్ణారెడ్డిని హతమార్చాలని భావించి మహేశ్వర్ రెడ్డి వ్యూహం పన్నారన్నారు. అతనికి వరుసకు బావమరిదైన లోకనాథ్‌రెడ్డి ఇంటికి వైఎస్సార్ కడప జిల్లా లింగాల మండలం కర్నపాపయ్యపల్లెకు చెందిన పెద్దారెడ్డి వచ్చారన్నారు. ఆ సమయంలోనే రామకృష్ణారెడ్డిని హత్య చేయాలని అందుకు అవసరమైన డబ్బులు ఇస్తానని మహేశ్వర్‌రెడ్డి చెప్పారు. దీంతో పెద్దారెడ్డి తన స్నేహితుడైన వైఎస్సార్ కడప జిల్లా ప్రొద్దుటూరు మండలానికి చెందిన కుళాయప్ప, మార్కాపురం జిల్లా కనిగిరి మండలం చాకిరాళ్ల గ్రామానికి చెందిన తిరుపతిరెడ్డిలతో మాట్లాడుకొని హత్య చేసేందుకు రూ.10 లక్షలకు సుపారీ కుదుర్చుకున్నారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా లక్కిరెడ్డిపల్లె సీఐ కృష్ణంరాజునాయక్, గాలివీడు ఎస్సై నరసింహారెడ్డి, సాంకేతిక సిబ్బంది దర్యాప్తును వేగవంతం చేశారన్నారు.

❖ ***నిందితుల్లో బీటెక్ విద్యార్థులు***

రామకృష్ణారెడ్డిని హత్య చేసిన వారిలో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులు ఉండడం అందరినీ విస్మయానికి గురిచేసింది. కనిగిరిలోని ఏబీఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో వారు చదువుతున్నారని డీఎస్పీ తెలిపారు. చేసిన అప్పులు తీర్చాలన్న ఆశతో హత్య చేసేందుకు సిద్ధమయ్యారన్నారు.

దాడికి పాల్పడిన వ్యక్తిపై కేసు నమోదు

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: దాడికి పాల్పడిన వ్యక్తిపై నాగులుప్పలపాడు పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. . వినోదరాయునిపాలెంలో బుధవారం హెల్త్ సర్వే చేయడానికి సచివాలయ సిబ్బంది గ్రామంలోకి వెళ్లారు. ఈ క్రమంలో సచివాలయ సిబ్బందిపై అదే గ్రామానికి చెందిన కారాని నాగార్జున అనే వ్యక్తి దాడికి యత్నించారు. అందుకు అడ్డుగా వెళ్లిన గ్రామానికి చెందిన భైరపునేని శారద, ఆమె భర్తపై కూడా దాడి చేశాడు. సదరు నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహేంద్ర నాయక్ తెలిపారు.

గుర్రపుడెక్క.. కదలని నీటిచుక్క!

నాగులుప్పలపాడు సమీపంలోని 216వ జాతీయ రహదారిని ఆనుకుని ఉన్న గుండ్లకమ్మ ఎడమ కాలువలో విపరీతంగా పిచ్చి మొక్కలు పెరిగిపోయాయి. దీంతో సాగునీరు ముందుకు వెళ్లడం కష్టతరంగా మారింది. కాలువ మొత్తం దట్టంగా గుర్రపుడెక్క ఆవరించడంతో కనీసం నీటి ప్రవాహం కూడా కనిపించడం లేదు. దీంతో నాగులుప్పలపాడు నుంచి ఎగువకు కాలువ ద్వారా సాగునీటి సరఫరా ప్రశ్నార్థకంగా మారింది. గ్రావిటీ ద్వారా నీరు వెళ్లాలంటే పిచ్చిమొక్కలు అడ్డుగా ఉన్నాయి. గుండ్లకమ్మ ప్రాజెక్టు కాలువల కట్టలపై చిల్ల చెట్లు తొలగింపు, పూడికతీత తదితర పనులు చేపట్టాల్సి ఉంది. కాలువపై పర్యవేక్షించాల్సిన అధికారులు మాత్రం తమకేమీ సంబంధం లేదన్నట్లుగా వ్యవహరించడం పలు విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానిక రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. -న్యూస్‌టుడే, నాగులుప్పలపాడు



విద్యార్థి అదృశ్యంపై కేసు నమోదు

ఒంగోలు నేరవిభాగం: విద్యార్థి అదృశ్యమైన ఉదంతంపై ఒంగోలు ఒకటో పట్టణ పోలీసుస్టేషన్‌లో గురువారం రాత్రి కేసు నమోదైంది. పోలీసుల కథనం ప్రకారం.. స్థానిక సత్యనారాయణపురానికి చెందిన విద్యార్థి నగరంలోని ఓ ప్రైవేటు పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్నాడు. గురువారం ఉదయం తన తండ్రి కుమారుడ్ని స్కూల్‌లో వదిలిపెట్టి వెళ్లారు. సాయంత్రం పాఠశాల నుంచి కుమారుడిని తీసుకురావటానికి వెళ్లిన తల్లి, అతను రాకపోవడంతో పీఈటీకి చెప్పి మైక్‌లో అనౌన్స్ చేయించారు. అప్పటికీ అతను రాకపోవడంతో క్లాస్‌రూమ్‌లో తనిఖీ చేశారు. అక్కడ అతని బ్యాగ్, లంచ్ బాక్స్ కనిపించాయి. తాను హైదరాబాద్ వెళ్తున్నట్లు స్నేహితుడితో చెప్పినట్లు నిర్ధారించుకుని ఒకటో పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సీఐ నాగరాజు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో అంగన్‌వాడీ ఆయా మృతి

ఒంగోలు నేరవిభాగం: రోడ్డు ప్రమాదంలో అంగన్‌వాడీ ఆయా మృతిచెందిన సంఘటన ఒంగోలు నగర పరిధిలోని పేర్నమిట్టలో గురువారం జరిగింది. రెబ్బవరపు అన్నపూర్ణ(60) స్థానిక పోలేరమ్మ గుడి సమీపంలో రోడ్డు దాటుతున్న సమయంలో వేగంగా దూసుకొచ్చిన బైకు ఆమెను ఢీకొట్టింది. తీవ్రంగా గాయపడిన ఆమెను స్థానికులు 108లో జీజీహెచ్‌కు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆమె మృతిచెందారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు తాలూకా సీఐ విజయ్‌కృష్ణ కేసు నమోదు చేశారు.

20 మంది బైండోవర్

చీమకుర్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని దిన్నేపురంలో విగ్రహాల ఏర్పాటు విషయమై చోటు చేసుకున్న వివాదంలో ఇరు వర్గాలకు చెందిన 20 మందిని గురువారం పోలీసులు తహసీల్దార్ బ్రహ్మయ్య సమక్షంలో బైండోవర్ చేశారు. భవిష్యత్తులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ఒక్కో వర్గం నుంచి 10 మంది చొప్పున బైండోవర్ చేశారు. శాంతిభద్రతల సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణానికి సహకరించాలని అధికారులు ఇరువర్గాల వారిని కోరారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

గుంటూరు మాస్టర్ మైండ్స్ కాలేజి నందు వార్డెన్స్, హాస్టల్ ఇన్‌ఛార్జ్‌గా పనిచేయుటకు స్త్రీలు కావలెను. జీతం: 10000/- నుండి 13000/- వరకు ఇవ్వబడును. (ఉచిత భోజన వసతి కల్పించబడును) విద్యార్హతలు: ఇంటర్ మరియు డిగ్రీ, వయస్సు: 22 సం||ల పైన ఉండవలెను. వివరాలకు ✆ 9248733329.

EDUCATION

DISTANCE EDUCATION

ఆచార్యనాగార్జున యూనివర్సిటీ దూరవిద్యాకేంద్రం నిర్వహిస్తున్న M.Sc (అన్నికోర్సులు), M.A (అన్నికోర్సులు) MBA, MCA, M.Com, MLiSc కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. గీతం డిగ్రీకాలేజ్, ఒంగోలు. సెల్: 9849124970, 9030568558.

ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో పనిచేయుటకు లేడీ స్వీపర్స్, టిఫిన్ మాస్టర్స్, హాస్టల్ వార్డెన్లు (ఆడ/మగ) కావలెను. వల్లూరు, సూరారెడ్డిపాలెం, టంగుటూరు, నాయుడుపాలెం, పెళ్లూరు మరియు ఒంగోలు పట్టణ నివాసితులకి మాత్రమే సంప్రదించండి. సెల్: 88865 66626, 95814 56389.

REAL ESTATE

PLOT FOR SALE

మార్కాపురం (కుంట) దగ్గరలో 133 గజాలు కేవలం 2 లక్షలు మాత్రమే. దొనకొండ దగ్గరలో 133 గజాలు 1 లక్ష మాత్రమే. స్పాట్ రిజిస్ట్రేషన్. 9398621767.

ఒంగోలులోని ప్రముఖ రెస్టారెంట్‌నందు పనిచేయుటకు మేనేజర్, కెప్టెన్, స్టీవర్డ్స్, హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. ఆకర్షణీయమైన జీతం కలదు. Cell: 99850 95888, 96427 77756.

శ్రీరామ్‌చిట్స్ ఒంగోలులో పనిచేయుటకు మార్కెటింగ్, రికవరీ ఎగ్జిక్యూటివ్స్, లేడీ టెలీకాలర్స్ కావలెను. జీ:16వేలు +ఇన్సెంటివ్స్. అ:ఇంటర్, ఏదైనా డిగ్రీ. టూవీలర్ తప్పనిసరి. వ:32లోపు ✆90306 89662

JOBS

హౌస్‌కీపింగ్ స్టాఫ్ కావలెను. ఒంగోలు ప్రముఖ జ్యూవెలర్ మాల్‌లో పనిచేయుటకు. జీతం: 9500/-. డ్యూటీ 8 గం., 4 వీక్లీ ఆఫ్స్. ✆ 7285963951, 9392272725.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డ్స్ కావలెను: ఒంగోలు అద్దంకి బస్టాండ్ ఏరియాలో పనిచేయుటకు. జీతం: 14000/-, ఇతర సదుపాయాలు కలవు. ✆ 7285963951, 9392272725

అధిక స్పందనలు పొందండి. వాహనాలు అమ్మకం, ఉద్యోగాల భర్తీ, ఇళ్లు, ప్లాట్లు, స్థలాలు అమ్మకాలు, కొనుగోళ్లు, ఇళ్లు, షాపులు, ప్లాట్లు అద్దెకు మరియు అన్ని రకాల బిజినెస్ ప్రకటనలు...
B/W 5 లైన్ల ప్రకటన రూ.275/- మాత్రమే
వివరాలకు..
97011 12824
ఒంగోలు
80087 09902
మార్కాపురం
80081 11050
మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.
B&W : రూ. 500
Colour : రూ. 700
ప్రకటనలపై 5% GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

(c) eenadu

పనికిరాని వస్తువులు ఇచ్చి నిత్యావసరాలు తీసుకెళ్లండి

కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొడి చెత్తను కొనుగోలు చేసి నిత్యావసరాలు ఇచ్చేలా ప్రభుత్వం ఏర్పాటు చేసిన స్వచ్ఛరథంను కందుకూరు మండలంలోని పలుకూరు గ్రామం నుంచి ప్రారంభించారు. వాహనం గ్రామంలో ప్రతి వీధికి వెళ్లి గ్రామస్థుల నుంచి పనికిరాని వస్తువులను సేకరించి ప్రభుత్వం నిర్ణయించిన ధరల ప్రకారం వారికి నిత్యావసరాలు అందజేస్తారు. నెలలో ప్రతి గ్రామంకు రెండు పర్యాయాలు ఈ వాహనం వస్తుందని అధికారులు తెలిపారు. గ్రామస్థులు పనికిరాని వస్తువులను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వాహనం వచ్చినప్పుడు అమ్ముకోవాలని సూచించారు.

పలుకూరులో స్వచ్ఛరథాన్ని ప్రారంభించిన పంచాయతీ సిబ్బంది, గ్రామనాయకులు

పొగాకు క్యూరింగ్‌లో జాగ్రత్తలు తప్పనిసరి

టంగుటూరు, న్యూస్‌టుడే: పొగాను క్యూరింగ్ చేసే సమయంలో తగిన జాగ్రత్తలు పాటించాలని ఒంగోలు పొగాకు బోర్డు ప్రాంతీయ అధికారి ఎస్. రామారావు పేర్కొన్నారు. టంగుటూరు పొగాకు వేలం కేంద్రం పరిధిలో పొగాకు పంట, క్యూరింగ్, గ్రేడింగ్ తదితర అంశాలపై జమ్ములపాలెం, కె. ఉప్పలపాడు, కమ్మవారిపాలెం గ్రామాలలో గురువారం క్షేత్ర స్థాయి పరిశీలన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పొగాకు క్యూరింగ్ వేళ తగిన సంఖ్యలో మాత్రమే కర్రలను ఎక్కించాలని, అగ్నిప్రమాదాలు జరగకుండా గొట్టాలపై జల్లెడలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టంగుటూరు పొగాకు వేలం కేంద్ర నిర్వహణాధికారి ఎం.సత్య శ్రీనివాస్, ఫీల్డ్ ఆఫీసర్ ఉపేంద్ర, రైతులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

క్యూరింగ్ చేసిన పొగాకును పరిశీలిస్తున్న ఆర్ఎం రామారావు, సిబ్బంది

శేషవాహనంపై పృథులగిరీశుడు

మర్రిపూడి, న్యూస్‌టుడే: పృథులగిరి లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం స్వామివారి శేషవాహనోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు ఉదయాన్నే స్వామివారిని అలంకరించి పూజలు చేశారు. అనంతరం ఉత్సవాల్లో భాగంగా ధ్వజారోహణ కార్యక్రమం నిర్వహించారు. స్వామివారిని దేవస్థాన మాడ వీధులలో ఊరేగింపు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

అత్యధిక సభ్యత్వాలు నమోదు చేయాలి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: నియోజకవర్గంలో జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని ఆ పార్టీ నెల్లూరు పార్లమెంట్ పరిశీలకుడు, తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు సూచించారు. గురువారం పట్టణంలో ఉద్యమి సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. నియోజకవర్గంలో ఎలాంటి గ్రూపులు లేకుండా ముందుకెళ్లాలన్నారు. నియోజకవర్గ పరిశీలకునిగా రాయపాటి అరుణను నియమిస్తున్నట్లు తెలిపారు. అత్యధిక సభ్యత్వాలు నమోదయ్యేలా ప్రతి కార్యకర్త కృషిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ● టంగుటూరు: కార్యకర్తల కుటుంబాలకు రక్షణగా జనసేన పార్టీ బీమా సదుపాయాన్ని కల్పించిందని టంగుటూరు మండల జనసేన పార్టీ అధ్యక్షుడు రాంబాబు అన్నారు. టంగుటూరు జనసేన పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని, సిద్ధాంతాలను అనుసరించి పని చేసేందుకు ముందుకొచ్చిన వారికి ఉద్యమి సభ్యత్వం తీసుకోవాలని తెలిపారు. అలాగే రూ.5 లక్షల వరకు ప్రమాద బీమా కుటుంబాలకు భరోసాగా ఉంటుందని తెలిపారు. ప్రతీ జనసేన కార్యకర్త సభ్యత్వం నమోదు చేసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో రాము, అంకయ్య, టంగుటూరి కృష్ణ, బాలకృష్ణ కుమార్, రాకేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదు ప్రారంభిస్తున్న తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాసరావు

కందుకూరు

● కందుకూరు ● కొండపి

భూములు స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదు

ఒంగోలు కలెక్టరేట్: గుడ్లూరు మండలం చేవూరు వద్ద ప్రభుత్వ భూములను తన సొంత భూములని తప్పుడు అఫిడవిట్ ఇచ్చి రామదూత ఆశ్రమం పేరుతో రిజిస్టర్ చేసుకున్న రామదూతపై క్రిమినల్ కేసు నమోదు చేసి, అరెస్టు చేయాలని కోరుతూ హేతువాద సంఘం జాతీయ అధ్యక్షుడు నార్నె వెంకట సుబ్బయ్య, నాయకుడు కాలేషాబేగ్ గురువారం కలెక్టర్ పి.రాజాబాబుకు వినతిపత్రం అందజేశారు. అనాథ పిల్లల పాఠశాల పేరుతో 2007లో అటవీ భూములను సొంతం చేసుకున్నారని ఫిర్యాదు చేశారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

కందుకూరు: 70939 81624

కొండపి: 96424 56296

మీ ప్రాంతంలో ఏ ప్రజా సమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలను, చిత్రాలను వాట్సాప్ ద్వారా పంపవచ్చు. లేదా ఫోన్లో వివరించవచ్చు. వాటిని బాధ్యుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ గ్రామ పరిధిలోని బుంగబావి కూడలిలో వ్యర్థాలు నెలల తరబడి ఉన్నాయి. సమస్యను పరిష్కరించగలరు. శ్రీనివాసరావు, స్థానికుడు.
✓: వెంటనే పారిశుద్ధ్య సిబ్బందితో వ్యర్థాలు తొలిగిస్తాం. – సతీష్, శానిటరీ మేస్త్రి.

?: మర్రిపూడి: మండలంలోని చిమట పంచాయతీలోని కొత్తూరు బీసీ కాలనీలో వీధిదీపాలు వెలగటం లేదు. – కోటేశ్వరరావు, స్థానికుడు
✓: పంచాయతీ కార్యదర్శితో మాట్లాడి వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం.
- నాగుర్‌వలీ, ఎంపీడీవో

?: పొన్నలూరు: నాగిరెడ్డిపాలెం ఎస్టీ కాలనీలో పారిశుద్ధ్య చర్యలు చేపట్టకపోవటంతో దోమల వ్యాప్తి అధికంగా ఉంది. సమస్యను పరిష్కరించగలరు. వెంకటరావు, స్థానికుడు.
✓:పరిశీలించి దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. రమణమ్మ, పంచాయతీ కార్యదర్శి.

?:కందుకూరు గ్రామీణం: మండలంలోని దొండపాడు గ్రామంలో కొష్టాలకు వెళ్లే వీధిలో దీపాలు సక్రమంగా వెలగటం లేదు. సమస్యను పరిష్కరించగలరు. – శ్రీనివాసులురెడ్డి, దొండపాడు.
✓: పంచాయతీ సిబ్బందికి తెలియచేసి మరమ్మతులు చేపిస్తాం. – రత్నజ్యోతి, ఎంపీడీవో

?: కందుకూరు పట్టణం: పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుంచి ఆర్టీసీ డిపోకు వెళ్లే బైపాస్ రోడ్డులో వీధికుక్కల బెడద తీవ్రంగా ఉంది. రాత్రిళ్లు ద్విచక్రవాహనాలను వెంబడిస్తున్నాయి. – ఎం.శ్రీకాంత్, విప్పగుంటరోడ్డు.
✓: వీధికుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. కె.అనూష, మున్సిపల్ కమిషనర్.

శుద్ధజలమని మాటలు... ప్రజలతో ఆటలు!

లింగసముద్రం, న్యూస్‌టుడే:

కందుకూరు నియోజకవర్గంలోని అయిదు మండలాల్లో 200కిపైగా శుద్ధజల కేంద్రాలు ఉన్నాయి. వీటిలో కొన్నింటిని పంచాయతీలు నిర్వహిస్తుంటే మరికొన్ని ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో నడుస్తున్నాయి. ఎక్కువగా నిబంధనలకు విరుద్ధంగానే నిర్వహిస్తున్నారు. ప్రతి కేంద్రంలో ల్యాబ్ టెక్నీషియన్ ద్వారా పర్యవేక్షణ చేస్తూ, నీరు నాణ్యత ప్రమాణాలను అనుగుణంగా ఉన్నాయా లేదా అని పరీక్షించాల్సి ఉంది. కానీ ఎక్కడా ఆ విధమైన సాంకేతిక నిపుణుల ఆధ్వర్యంలో పరీక్షలు నిర్వహించడం లేదు.

అధిక ధర వసూలు...

గ్రామాల్లో పంచాయతీలు నిర్వహిస్తున్న కేంద్రాల్లో 20 లీటర్లు రూ.5లు వసూలుచేస్తుంటే, ప్రైవేటు వ్యక్తులు మాత్రం రూ.10లు వసూలు చేస్తున్నారు. శీతలీకరణ నీటిని రూ.20లకు విక్రయిస్తున్నారు.

కానరాని తనిఖీలు...

ఆయా శాఖల సమన్వయం లోపం కారణంగా కేంద్రాల నిర్వాహకులకు కలిసి వస్తోంది. భూగర్భ, జలవనరుల శాఖ, ఆహార పరిరక్షణ విభాగం, రెవెన్యూ, ఆర్‌డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్‌శాఖలు అధికారులు తనిఖీలు చేసి నమూనాలు సేకరించాల్సి ఉండగా ఏ ఒక్కరూ పట్టించుకోవటం లేదు. దీంతో ప్రజల ప్రాణాలతో చెలగాటాలు ఆడుతున్నానే విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

శుభ్రత లేని డబ్బాలో ఇంటింటికి తరలిస్తున్న తాగునీరు

పరిశీలన చేస్తాం

మండలంలో ఉన్న ప్రైవేటు తాగునీటి శుద్ధిజల కేంద్రాల నిర్వాహకులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అనే విషయంపై తప్పకుండా తనిఖీలు చేస్తాం. నిబంధనలు పాటించని వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం.
కె.శ్రీనివాసులు, ఎంపీడీవో, లింగసముద్రం

అంతరాయం లేని విద్యుత్తు సరఫరాకు కృషి

సింగరాయకొండ గ్రామీణం: వేసవికాలం వస్తోన్న దృష్ట్యా మండలంలో విద్యుత్తు సమస్యలను పరిష్కరిస్తామని, అవసరమైన చోట విద్యుత్తు పరివర్తకాలు, నూతన తీగల అమర్చి అంతరాయం లేకుండా విద్యుత్తు సరఫరా అందిస్తామని ఏఈ సాంబశివరావు పేర్కొన్నారు. సోమరాజుపల్లిలో గురువారం విద్యుత్తు వినియోగదారులతో ఆయన సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వేసవిలో అధికంగా విద్యుత్తు వాడకంతో కొన్ని ప్రాంతాల్లో సరఫరా హెచ్చుతగ్గుల వలన నివాసాల్లో గృహోపకరణాలు కాలిపోయే ప్రమాదముంటుందని తెలిపారు. సమస్యలు ఉన్న ప్రాంతాల్లో సిబ్బందికి వెంటనే సమాచారమందించాలని ఆయన సూచించారు.

సోమరాజుపల్లిలో ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఏఈ సాంబశివరావు

పోస్టాఫీసులో పార్సిల్ ప్యాకింగ్ యూనిట్

ఒంగోలు కర్నూలు రోడ్డు: ఒంగోలు హెడ్ పోస్టాఫీసులో పార్సిల్ ప్యాకింగ్ యూనిట్‌ని ఏర్పాటు చేసినట్లు పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ మహ్మద్ జాఫర్ సాదిక్ గురువారం తెలిపారు. దీని ద్వారా ప్రజలకు పార్సిల్ బుకింగ్, ప్యాకింగ్ సదుపాయం ఒకేచోట అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్యాకింగ్ చేసినందుకు కనీస రుసుము మాత్రమే తీసుకుంటామని చెప్పారు. ప్రజలంతా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

త్వరితగతిన రక్షిత పథకం పనులు

ఒంగోలు గ్రామీణం: ఫిల్టర్‌బెడ్, పంపు హౌస్ పనులు వెంటనే పూర్తి చేయాలని సీపీఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక కర్నూలు రోడ్డులో అసంపూర్తిగా నిలిచిన ఈ పనులను గురువారం ఆ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర ప్రజల దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో 2016-17లో రూ.123 కోట్ల అంచనాతో మంచినీటి సరఫరా అభివృద్ధి పథకం పనులు చేపట్టినట్లు తెలిపారు. పదేళ్లు అయినా పనులు పూర్తి కాలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు తంబి శ్రీనివాసులు, ఎస్డీ హుస్సేన్, దామా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణానికి అడ్డుకట్ట

ఉలవపాడు, న్యూస్‌టుడే: కరేడు పంచాయతీలోని రామకృష్ణాపురం గ్రామ సమీపంలో బీపీసీఎల్ కంపెనీ ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మించిన భవనం వద్ద పంచాయతీ అధికారులు గురువారం ముళ్ల కంచెవేసి లోపలకు రాకపోకలను నిలిపివేశారు. రామకృష్ణాపురం గ్రామ సమీపంలో రొయ్యల కృష్ణ బీపీసీఎల్ కంపెనీకి చెందిన గ్యాస్‌పైప్‌లైన్‌కు సంబంధించి ఒక భవనం నిర్మాణం జరుగుతోంది. ఈ విషయంపై ఎంపీడీవోను వివరణ కోరగా అనుమతులు లేకుండా భవనం నిర్మించినట్లు తెలిపారు. అందువల్ల కంచె వేసి రాకపోకలను నిలిపివేసినట్లు ఆయన తెలిపారు.

బీపీసీఎల్ అక్రమంగా నిర్మించిన భవనం వద్ద ఎంపీడీవో, పంచాయతీ సిబ్బంది

ప్రమాదాల నివారణకు చర్యలు

కందుకూరు గ్రామీణం: జాతీయ రహదారిపై అపసవ్య దిశలో ప్రమాదకరంగా ప్రయాణాలు సాగిస్తున్నారు 'అపసవ్య ప్రయాణం... ఆందోళనకరం' శీర్షికతో ఈనెల 21న చిత్రకథనం ప్రచురితమైంది. దీనిపై స్పందించిన గుడ్లూరు ఎస్సై వెంకటరావు కావలి నుంచి తెట్టువైపు వచ్చే మార్గంలో కూడలి దగ్గర అపసవ్య దిశలో ప్రయాణం నిషేధం అని బోర్డు ఏర్పాటు చేయించారు. అనంతరం అటువైపుగా వెళ్లే వాహనదారులకు జాతీయ రహదారులపై వాహనాలకు ఎదురు వెళ్తే జరిగే ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఇకపై నిఘా ఏర్పాటు చేసి నిబంధనలకు వ్యతిరేకంగా వెళ్లే వాహనదారులపై చర్యలు తీసుకుంటామని ఆయన తెలిపారు.

పాఠశాల పక్కన వ్యర్థాలు..

మాచవరం ఉన్నత పాఠశాలలోని వ్యర్థాలు పాఠశాల ముందే రహదారి పక్కన వేస్తున్నారు. వారంలో ఒక రోజు మంటవేస్తూ పొగపెడుతున్నారు. విద్యార్థులు ఈ పొగను పీల్చుకోవాల్సి వస్తుంది. పంచాయతీ అధికారులు తగిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
- కందుకూరు గ్రామీణం, న్యూస్‌టుడే

నిరుపయోగంగా నీటి తొట్టె

మూగజీవాలకు వేసవిలో తాగునీరు అందించేందుకు ఉపాధి హామీ పథకం కింద నీటి తొట్టెలను నిర్మించారు. మండలంలోని శాఖవరం గ్రామంలో రెండు చోట్ల ఈ పథకం కింద నీటి తొట్టెలను సుమారు ఆరు నెలల క్రితం నిర్మించారని పశుపోషకులు చెబుతున్నారు. ప్రస్తుతం ఎండల తీవ్రత పెరిగినప్పటికి పంచాయతీ అధికారులు పట్టించుకోక పోవడంతో నిరుపయోగంగా మారయని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి నీటి తొట్టెలలో తాగునీటిని నింపాలని పశుపాలకులు కోరుతున్నారు. - వలేటివారిపాలెం, న్యూస్‌టుడే

ఇంజినీరింగ్ కళాశాలలో సందడి

ఒంగోలు నగరం: వల్లూరు సమీపంలోని రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు జరిగే ఫ్యూజన్ ఫెస్ట్ సంబరాలను గురువారం ప్రారంభించారు. కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు నేతృత్వంలో నిర్వహిస్తున్న రాగా చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, కళాశాల ప్రతినిధులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. తొలిరోజు టెక్నికల్ ఫెస్ట్‌కు పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 30 కళాశాలల నుంచి 850 మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు సంబంధించి అయిదు విభాగాలు, ఎంబీఏ విభాగంలో మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఏవీ భాస్కరరావు, ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, గౌరవ ఛైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యూజన్ ఫెస్ట్ సంబరాలను ప్రారంభిస్తున్న రైజ్ కళాశాల ప్రతినిధులు

అండర్-23 క్రికెట్ జట్టుకు ఎంపిక

లింగసముద్రం, న్యూస్‌టుడే: ఆంధ్ర అండర్-23 మహిళా జట్టుకు పెదపవనికి చెందిన **సజ్జా సాయిలక్ష్మి** ఎంపికైంది. 27వ తేదీ నుంచి మార్చి 7వరకు డెహ్రాడూన్‌లో జరిగే అంతరాష్ట్ర క్రికెట్ పోటీల్లో ఆమె ఆడనుంది. ఈ సందర్భంగా ఆమెను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు, నెల్లూరు జిల్లా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజశేఖర్‌రెడ్డి, కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, పీడీ మురళీ, గ్రామస్థులు అభినందించారు. మాజీ ఎంపీపీ కల్పన ఆమెకు రూ.20వేల ఆర్థిక సహాయం అందజేశారు.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

కందుకూరు పట్టణం, న్యూస్‌టుడే: కార్మికులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కార్మిక శాఖాధికారిణి పి.సుజాత అన్నారు. గురువారం స్కందపురి ఆగ్రో మెకానికల్ ఇండస్ట్రియల్ అనే కార్మిక నూతన సంఘం ఏర్పాటుచేసుకున్నారు. ఈ సందర్భంగా ఈ సంఘంలో 150 మంది కార్మికులు సభ్యత్వం తీసుకున్నారు. ఆమె మాట్లాడుతూ.. ప్రతి కార్మికుడు తప్పనిసరిగా ఈశ్రమ్, పీఎంఎస్‌వైలో పేరు నమోదు చేసుకోవాలన్నారు. వీటి వలన ప్రమాద బీమా లభిస్తుందని వివరించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు పీలాశ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి నూకలవెంకటసుబ్బారావు, కోశాధికారి జి.శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు హాజీబాషా, ఆరీఫ్, సంయుక్తకార్యదర్శి కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

సభ్యత్వం నమోదు చేసుకుంటున్న కార్మికులు

దాడి చేశారని మహిళ ఫిర్యాదు

ఉలవపాడు, న్యూస్‌టుడే: ఉలవపాడులోని అంబేడ్కర్ విగ్రహం సెంటరులోని భీమవరం ఆటోస్టాండు వద్ద కొందరు మహిళలు తనను కొట్టి గాయపరిచారని బాధిత మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు ఎస్సై సుబ్బారావు తెలిపారు. పోలీసులు తెలిపిన మేరకు కరేడు గ్రామానికి చెందిన శిరీష భర్త పృథ్వీ ఓ మహిళతో గత కొంత కాలంగా సన్నిహితంగా ఉంటున్నాడు. ఈ విషయాన్ని గమనించిన శిరీష సన్నిహితంగా ఉన్న మహిళతో పలుమార్లు గొడవపడింది. గురువారం సన్నిహిత మహిళ ఉలవపాడు వద్ద ఉండటం గమనించిన శిరీష మరికొంత మంది మహిళలతో కలిసి దాడిచేసింది. గాయపడిన మహిళ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

అసాంఘిక చర్యలకు పాల్పడితే కేసులు

గుడ్లూరు, న్యూస్‌టుడే: మండలం పరిధిలో జూదం కేసుల్లో నిందితులను పోలీసు స్టేషన్‌కు పిలిపించి ఎస్సై వెంకటరావు కౌన్సెలింగ్ నిర్వహించారు. బైండోవర్ కేసులు నమోదు చేసి, అపరిశుభ్రంగా ఉన్న ప్రాంతాలను శుభ్రం చేయించారు. ఎవరైనా మండల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కేసులు నమోదు చేసి జైలుకి పంపించటం జరుగుతుందన్నారు. పోలీసులకు ప్రజలు తగిన సమాచారం ఇస్తే వారి పేర్లు గోప్యంగా ఉంచుతమన్నారు.

పోలీసుల అదుపులో క్రికెట్ బెట్టింగ్ ముఠా

సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ మండలంలో క్రికెట్ పందేలు కాసే 5 మందిని గురువారం అదుపులోకి తీసుకున్నట్లు ఎస్సై మహేంద్ర తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు .. జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఆదేశాల మేరకు క్రికెట్ బెట్టింగ్, కోడిపందేలు, జూద శిబిరాలు నిర్వహించే వారిపై నిఘా ఏర్పాటు చేశామని అన్నారు. అదుపులోకి తీసుకున్న వారి నుంచి బ్యాంకు ఖాతాలు, చరవాణులు, తదితర సామగ్రిని స్వాధీనపరచుకుని తహసీల్దార్ రాజేష్ ఎదుట హాజరుపరచామని ఎస్సై తెలిపారు.

బహిరంగంగా మద్యం తాగితే కఠిన చర్యలు

సింగరాయకొండ గ్రామీణం: సింగరాయకొండ మండల కేంద్రంలో బహిరంగంగా మద్యం తాగి అల్లర్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఎస్సై మహేంద్ర మందుబాబులకు హెచ్చరించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, పంచాయతీరాజ్ కార్యాలయము పరిసరాల్లో గురువారం పోలీసులు ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొందరు ఆకతాయిలు రాత్రుల సమయంలో మద్యం తాగి సీసాలు, ప్లాస్టిక్ గ్లాసులు, వ్యర్థాలు కార్యాలయ ఆవరణంలో వేస్తూ మత్తులో అల్లర్లు చేస్తున్నారని స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. దీంతో సంఘటనా స్థలానికి చేరుకుని కార్యాలయ ఆవరణమంతా శుభ్రం చేయించి వ్యర్థాలను కాల్చివేశారు. కళాశాల పరిసరాల్లో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఉంచి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పంచాయతీరాజ్ కార్యాలయం వద్ద వ్యర్థాలను కాల్చివేస్తున్న పోలీసులు

సంగమేశ్వరం ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండు

పొన్నలూరు, న్యూస్‌టుడే: పొన్నలూరు మండలం చెన్నిపాడు వద్ద పాలేరు నదిపై ఉన్న సంగమేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులను ప్రభుత్వం వెంటనే చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి సభ్యుడు కంకణాల ఆంజనేయులు డిమాండు చేశారు. గురువారం సీపీఎం బృందం ప్రాజెక్టును సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. గతంలో రూ.50కోట్ల అంచనాతో ప్రారంభించిన ప్రాజెక్టు, ప్రస్తుత వ్యయం రూ.165 కోట్ల అంచనాకు చేరిందని తెలిపారు. స్థానిక మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయ స్వామి చొరవతో ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర బడ్జెట్‌లో రూ.25 కోట్లు కేటాయించడం సంతోషకరమని పేర్కొంటూ, పనులు వెంటనే ప్రారంభించి ప్రాజెక్టును వెంటనే పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తియితే 10 వేల ఎకరాలకు సాగునీరు, సుమారు 60 గ్రామాల ప్రజలకు త్రాగునీటి అవసరాలు తీరుతాయని, భూగర్భ జలాలు కూడా పెరుగుతాయన్నారు. కార్యక్రమంలో మస్తాన్, చిన్నబ్రహ్మయ్య, చిన్నపేతురు, వందనం, సుధాకర్, అంకయ్య, సాల్మన్, ప్రభుదాసు తదితరులు పాల్గొన్నారు.

పాలేరు నదిపై ఉన్న ప్రాజెక్టును సందర్శించిన సీపీఎం నాయకులు

పొగాకు వేలం కేంద్రం నిర్వహణాధికారిగా శ్రీనివాసరావు

కందుకూరు పట్టణం: కందుకూరు-2 పొగాకు వేలం కేంద్ర నిర్వహణాధికారిగా **ఎ.శ్రీనివాసరావు** గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో టంగుటూరు వేలం కేంద్ర నిర్వహణాధికారిగా ఉన్న ఆయన తాజాగా బదిలీ పై కందుకూరుకు వచ్చారు. ఈ సందర్భంగా రైతులు, వ్యాపారులకు పలు సూచనలు చేశారు. బోర్డు వెలుపల అనధికార విక్రయాలు జరపరాదని, రైతులు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని సూచించారు. వేలం కేంద్రం ద్వారానే పారదర్శకమైన లావాదేవీలు జరుపుకోవాలని సూచించారు. బేళ్లను కోల్డ్‌స్టోరేజీలో భద్రపరచాలనుకుంటే వారు తప్పనిసరిగా బోర్డు నుంచి ట్రాన్సిట్ పర్మిట్ పొందాలన్నారు. బోర్డు నిబంధనలు పాటించి రైతులు సహకరించాలని ఆయన కోరారు.



యుఎఫ్ఎస్ సర్వేను సకాలంలో పూర్తి చేయండి

వలేటివారిపాలెం, న్యూస్‌టుడే: పల్లెల్లో అంటువ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య చర్యలు తరచూ చేపట్టాలని ఎంపీడీవో వై శంకరరావు సూచించారు. మండలంలోని చుండి స్వర్ణగ్రామ కార్యాలయాన్ని ఆయన గురువారం సందర్శించారు. పంచాయతీ పరిధిలో ఇంటి పన్నుల వసూలు, ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన యుఎఫ్ఎస్ సర్వేను సకాలంలో పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పలు రకాల దస్త్రాలను పరిశీలించారు. తాగునీటి ట్యాంకులను నిర్ణీత సమయంలో శుభ్రం చేస్తూ క్లోరినేషన్ చేయించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశించారు. ఆయన వెంట డిప్యూటీ ఎంపీడీవో రాంబాబు ఉన్నారు.

సర్వే వివరాలను తెలుసుకుంటున్న ఎంపీడీవో శంకరరావు

పూర్వ విద్యార్థి వితరణ

వలేటివారిపాలెం: విద్యార్థులు క్రమశిక్షణగా చదువుతూ, ఉపాధ్యాయులు సూచనలను పాటిస్తూ, మానసిక ప్రశాంతతో పరీక్షలను రాస్తే ఉత్తమ ఫలితాలను పొందవచ్చునని ఎంఈవో 2 మల్లికార్జునరావు సూచించారు. గురువారం స్థానిక ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థి కొల్లి కిషోర్ పదో తరగతి విద్యార్థులు 60మందికి బోధనేతర సామగ్రి ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు పరీక్షల సమయంలో ఉపయోగపడే పరీక్ష అట్టలు, జామెంట్రీబాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు గత మూడేళ్లగా పూర్వ విద్యార్థి ఇవ్వడం అభినందనీయన్నారు. దాతల చేయూతతో మంచి ఫలితాలను సాధించాలని సూచించారు.

శ్మశానస్థలం ఆక్రమణలపై వినతి

గుడ్లూరు: మండలంలోని చినలాటరపి పంచాయతీలోని ఆర్‌సి అగ్రహారంలో 21, 22 సర్వే నెంబర్‌లో శ్మశానస్థలంను కొందరు ఆక్రమించుకున్నారని గ్రామస్థులు గురువారం రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. శ్మశానం పక్కన స్థలం ఉన్న రైతులు ఆక్రమించి ఆన్‌లైన్‌లో ఎక్కించుకునేందుకు ప్రయత్నిస్తున్నారని విచారించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ఒంగోలు నగరం: నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, ఖోఖో, షాట్‌పుట్, పరుగుపందెం తదితర పోటీలు జరిగాయి. యూత్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి, అధ్యక్షుడు భక్తుల కిరణ్‌చంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విజేతలకు కళాశాల అధినేత నిడమానూరి కల్యాణచక్రవర్తి అభినందనలు తెలిపారు.

గ్రామకమిటీలను త్వరగా పూర్తిచేయాలి

కందుకూరు పట్టణం: కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు రాబోయే రోజుల్లో తప్పనిసరిగా మేలు జరుగుతుందని వైకాపా ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే బుర్రా మధుసూదన్‌యాదవ్ అన్నారు. పట్టణంలోని వైకాపా కార్యాలయంలో గురువారం ఆయన వలేటివారిపాలెం, గుడ్లూరు, ఉలవపాడు మండలాల నాయకులతో సమావేశం నిర్వహించారు. గ్రామ కమిటీలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడుతున్న వారిని గుర్తించి వారికి కమిటీల్లో అవకాశం కల్పించాలని తెలిపారు.

తెల్ల బంగారానికి తెగుళ్ల బెడద

న్యూస్‌టుడే – కందుకూరు గ్రామీణం

ప్రతికూల వాతావరణ పరిస్థితులతో పత్తి పైరులో ఎదుగుదల లోపించడంతో పాటు.. . తెగుళ్లు చుట్టుముడుతుండడంతో రైతులు ఆందోళనకు గురవుతున్నారు. కందుకూరు నియోజకవర్గం పరిధిలో సుమారు 5,850 ఎకరాల్లో పత్తి సాగవుతోంది. గత ఏడాది డిసెంబరు నుంచే విత్తులు వేశారు. ముందు సాగు చేసిన వారి తోటలు 90 రోజులకు వస్తున్నాయి. సాధారణంగా 70 రోజులు దాటిన నాటి నుంచే కాయలు ఏర్పడి చెట్టు పెరుగుతుంది. ప్రస్తుతం తీవ్రమైన మంచు కారణంగా తోటల్లో దోమ, పేనుబంక అధికంగా ఉంది. దీంతో మొక్క ఎదుగుదల నిలిచిపోతోందని... రెండు మూడు సార్లు క్రిమి సంహారక మందులు పిచికారీ చేసినా పరిస్థితి అదుపులోకి రావడం లేదని సాగుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

గిట్టుబాటు కష్టమే...

ఈ ఏడాది పత్తి సాగు విస్తీర్ణం తగ్గింది. ఇతర రాష్ట్రాల్లోనూ దిగుబడులు ఆశాజనకంగా లేవు. ఈ నేపథ్యంలో మార్కెట్‌లో మంచి డిమాండ్ ఉంటుందని అంచనా వేస్తున్నారు. గత ఏడాది ఎకరాకు సుమారు 15 క్వింటాళ్ల మేర దిగుబడి వస్తే... ఈసారి అందులో సగమైనా వచ్చే పరిస్థితి లేదు. మరో వైపు తెగుళ్ల కారణంగా పెట్టుబడులు పెరిగి... ఎకరాకు రూ.50 వేల మేర ఖర్చు చేయాల్సి వస్తోంది. ఈ నేపథ్యంలో క్వింటాకు రూ.10 వేలు వచ్చినా గిట్టుబాటు కాదని రైతులు చెబుతున్నారు.

పత్తి పైరులో మందు పిచికారీ చేస్తున్న రైతు

(c) eenadu

అద్దంకి
•అద్దంకి • దర్శి

శిరస్త్రాణంతో ప్రాణాపాయం దూరం

మేదరమెట్ల, న్యూస్‌టుడే: శిరస్త్రాణంతో ప్రాణాపాయం దూరమవుతుందని అద్దంకి రూరల్ సీఐ మల్లికార్జునరావు అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలో ఆయన ఆధ్వర్యంలో గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. శిరస్త్రాణం ధరించని వారికి భారీగా జరిమానాలు విధిస్తున్నట్లు వెల్లడించారు. ఇటీవల కాలంలో చిన్నపాటి ప్రమాదాలకు కూడా ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. వివిధ పనులపై వెళ్లేవారు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్సై మహమ్మద్ రఫీ, సిబ్బంది పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న సీఐ మల్లికార్జునరావు

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
అద్దంకి: 94409 15704,
దర్శి: 9848 671678
మేదరమెట్ల: 79933 00506

కురిచేడు, న్యూస్‌టుడే:

?: మండలంలోని పడమర కోడిపర్రు నుంచి వ్యవసాయ క్షేత్రాలకు వెళ్లే దారి అధ్వానంగా ఉంది. చిల్లచెట్లు పెరిగిపోయాయి. వెంటనే జంగిల్ క్లియరెన్స్ చేయాలి. – రమణారావు, స్థానికుడు

✓: పొలాలకు వెళ్లే రహదారులు బాగుచేయాలని ప్రతిపాదనలు చేశాం. అనుమతులు రాగానే వాటికి మరమ్మతులు చేస్తాం. – రాజేశ్వరి, సర్పంచి

ఏల్చూరు (సంతమాగులూరు), న్యూస్‌టుడే:

?: స్థానిక బీసీ కాలనీలో రెండుచోట్ల వీధి దీపాలు వెలగటం లేదు. పంచాయతీ అధికారులు స్పందించి వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తేవాలి. – స్థానికులు, ఏల్చూరు

✓: తక్షణం పరిశీలిస్తాం. వెలగని వీధి దీపాలకు మరమ్మతులు చేయించి వినియోగంలోకి తెస్తాం. – పూర్ణచంద్, పంచాయతీ కార్యదర్శి, ఏల్చూరు

అద్దంకి, న్యూస్‌టుడే :

?: అద్దంకి భవానీకూడలి వద్ద ప్రయాణికులు వేచిచూసే ప్రాంతంలో గుంతలు తీశారు. వారం రోజులైనా పూడ్చలేదు. చర్యలు చేపట్టాలి. – రవి, అద్దంకి

✓: కేబుల్ కోసం తవ్విన గుంత అయినందున సంబంధిత వ్యక్తులతో మాట్లాడి తక్షణం పూడ్చించేలా చర్యలు తీసుకుంటా. – జి. లోకేష్, ఏఈ, అద్దంకి పురపాలక సంఘం

మరిన్ని స్వచ్ఛరథాల ఏర్పాటు

❖ కుక్కలకూ జియో ట్యాగింగ్ ❖ డీపీవో వెంకటేశ్వరరావు

న్యూస్‌టుడే, అద్దంకి, జె.పంగులూరు :

గ్రామాల్లో చెత్త సమస్య తీవ్రంగా ఉంది. సంపద కేంద్రాలు కూడా మూలకు చేరడంతో ఆదాయం లేక పంచాయతీలు కునారిల్లుతున్నాయి. మురుగు కాలువల నిర్మాణం లేక శివారు కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావుతో 'న్యూస్‌టుడే' ముఖాముఖి నిర్వహించింది. ఆ వివరాలు..

ముఖాముఖి

సంపద కేంద్రాలు బలోపేతం

జిల్లాలో స్వచ్ఛరథాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నాం. ఇప్పటికే 15 స్వచ్ఛ రథాలుండగా, మరిన్ని అందుబాటులోకి తెస్తాం. ఇప్పటికే ఔత్సాహికులతో మాట్లాడుతున్నాం. ఇక గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలను బలోపేతం చేస్తున్నాం. తడి చెత్తతో వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేయడం ద్వారా కొన్ని పంచాయతీలకు ఆదాయం సమకూరుతోంది. పంగులూరు మండలంలోని భగవాన్ రాజుపాలెం, రేణంగివరం గ్రామాల్లో చెత్త సంపద కేంద్రాలు మూలకుచేరాయి. వాటిని పూర్తిగా నవీకరిస్తాం.

నెలకు టన్ను ఎరువు తయారుచేసేలా..

ప్రతి చెత్త సంపద కేంద్రం నుంచి నెలకు టన్ను వర్మీ కంపోస్టు ఎరువు తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నాం. ఆ ఎరువు అమ్మకంతో పంచాయతీలకు ఆదాయం సమకూరుతోంది. ప్లాస్టిక్ వ్యర్థాలను సైతం అమ్మి ఆదాయంగా మలచాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించాం.

బ్లూక్రాస్ సాయంతో శస్త్ర చికిత్సలు

గ్రామాల్లో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. ప్రధానంగా అద్దంకి, దర్శి నియోజకవర్గ పరిధిలో బాధితులు ఎక్కువగా ఉన్నారు. కొండమూరు, రేణంగివరం, పంగులూరులో ఈ ఇబ్బంది ఉంది. ఇదంతా ఒక శాఖ ద్వారా అయ్యే పని కాదు. బ్లూక్రాస్ వారి సహకారంతో గ్రామాల్లోని కుక్కలకు శస్త్ర చికిత్సలు చేయిస్తున్నాం. అనంతరం వాటికి జియో ట్యాగింగ్ చేసి విడిచిపెడుతున్నాం.

ఎండీఎఫ్ నిధులతో డ్రైనేజీలు

గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణకు పెద్ద పీట వేస్తున్నాం. పంచాయతీల్లో వసూలైన నిధుల్లో 15% పారిశుద్ధ్య నిర్వహణకు వినియోగిస్తున్నాం. ముప్పవరం, పంగులూరు ప్రధాన రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఇవన్నీ మెరుగుపరుస్తున్నాం. నిత్యం ఎంపీడీవో, డిప్యూటీ ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. గ్రామాల్లో మురుగు కాల్వల నిర్మాణానికి ఎండీఎఫ్, ఎస్‌డీఎఫ్, సీఎస్ఆర్ నిధులను వినియోగించుకొని కాల్వల నిర్మాణానికి చర్యలు చేపడుతున్నాం.

ఆర్‌డబ్ల్యూఎస్ సహకారంతో..

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో సమన్వయం చేసుకుంటున్నాం. చెరువులు నింపడం, మంచినీటి పైపుల లీకేజీలను ఆయా శాఖల సిబ్బందితో ముందుగానే గుర్తించి మరమ్మతులు చేపడుతున్నారు. జిల్లాలోని 519 పంచాయతీల్లో ఇంటి పన్ను డిమాండ్ రూ. 45 కోట్లు ఉండగా ఇప్పటికి రూ.28 కోట్లు వసూలు చేశాం. మార్చి 15 నాటికి నూరు శాతం లక్ష్యం చేరుకుంటాం.

చీకట్లు దూరమై..వెలుగులు చేరువై..

☛ రూ.1.06 కోట్లతో స్తంభాల ఏర్పాటు

పి.గుడిపాడు (మేదరమెట్ల), న్యూస్‌టుడే: కొరిశపాడు మండలం పి.గుడిపాడు గ్రామం ఎట్టకేలకు వెలుగులీనింది. అక్కడ ఒకటీ అరా వీధి దీపాలుండటంతో తాము చీకట్లో మగ్గుతున్నామని గ్రామస్థులు గత ఏడాది డిసెంబర్‌లో మంత్రి గొట్టిపాటి రవికుమార్ దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన మంత్రి వెంటనే విద్యుత్తు ఆధునికీకరణకు అవసరమైన పనులను అంచనా వేయించి రూ.1.06 కోట్ల నిధులు మంజూరు చేయించారు. జనవరిలో విద్యుత్తు సిబ్బంది పనులు ప్రారంభించారు. గ్రామంలో మొత్తం 365 నూతన విద్యుత్తు స్తంభాలను, మూడు విద్యుత్తు పరివర్తకాలను అమర్చారు. అనంతరం గ్రామ తెదేపా నాయకులు చొరవతో 415 వీధి దీపాలను ఏర్పాటు చేశారు. మొన్నటి వరకూ రాత్రయితే చిమ్మచీకట్లో ఉండే గ్రామం నేడు విద్యుత్తు కాంతులీనుతోంది. అర్ధరాత్రి వేళ కూడా ఎలాంటి భయంలేకుండా గ్రామంలో తిరుగుతున్నామని, మంత్రి రవికుమార్ తమకు ఎంతో చేయూతనిచ్చారని వారు చెప్పారు.

కాంతులీనుతున్న పి.గుడిపాడు గ్రామం

8న బల్లికురవ సర్వసభ్య సమావేశం

బల్లికురవ, న్యూస్‌టుడే: మార్చి 8న మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కుసుమకుమారి తెలిపారు. వేసవి సమీపిస్తున్న నేపథ్యంలో ఎదురయ్యే సమస్యలు, పరిష్కారమార్గాలపై చర్చించనున్నట్లు చెప్పారు.

వైభవంగా గోపయ్య, తిరుపతమ్మ కల్యాణం

ముండ్లమూరు, న్యూస్‌టుడే: మారెళ్లలో కొలువుదీరిన గోపయ్య స్వామి, లక్ష్మీతిరుపతమ్మ అమ్మవారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయ పదో వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా స్వామి, తిరుపతమ్మ అమ్మవార్లకు అభిషేకాలు, అర్చనలను పండితులు ప్రసాద్, జనార్దనశర్మ, రాములు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి పూలు, పండ్లు, పసుపు, కుంకుమ, సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దేవాలయాన్ని విద్యుత్తు దీపాలతో అలంకరించారు. దేవేరుల ఉత్సవమూర్తులను గ్రామోత్సవం జరిపారు.

పూజలందుకుంటున్న స్వామి, అమ్మవారు

దొండపాడులో పెద్దమ్మ కొలుపులు

దొనకొండ: దొండపాడులో పెద్దమ్మ కొలుపులు గురువారం ఘనంగా జరిగాయి. గ్రామస్థులు అమ్మవారిని పూలు, గాజులు, నిమ్మకాయలు, పసుపు, కుంకమతో అందంగా అలంకరించారు. దర్శి తెదేపా ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి పూజల్లో పాల్గొన్నారు. చుట్టూ పక్కల ప్రాంతాల నుంచి భక్తులు తరలివచ్చారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

అంజన్నకు రూ.5.57 లక్షలతో వెండి కిరీటం

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే : ప్రసన్నాంజనేయ స్వామికి ఓ దాత వెండి కిరీటాన్ని బహూకరించారు. పల్నాడు జిల్లా యాటీ అగ్రహారం (కట్టుబడివారిపాలెం) గ్రామానికి చెందిన దాత కుంచపు పెద్ద శ్రీనివాసరావు, అనంతకుమారి దంపతులు రూ. 5.57 లక్షలు వెచ్చించి 1.680 కిలోల వెండి కిరీటాన్ని తయారు చేయించి గురువారం పాలకమండలికి అందించారు. అర్చకుల వేదమంత్రోచ్చరణల మధ్య స్వామి వారికి అలంకరించారు. ఈ సందర్భంగా దాత కుటుంబీకులు గర్భాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. తాము ప్రసన్నాంజనేయస్వామిని నమ్ముకున్నామని, చేపట్టిన ప్రతి పని విజయవంతం అవుతోందని దాతలు వెల్లడించారు. అర్చకులు దాతలకు స్వామివారి శేషవస్త్రం అందించారు. ప్రధానార్చకులు కోట లక్ష్మీనారాయణ, ఉప ప్రధానార్చకులు ఎస్ఎస్ఆర్ ఆచార్యులు, అన్నవరపు సత్యనారాయణ, కోట గిరిధర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

దాతల నుంచి వెండి కిరీటం అందుకున్న పాలకమండలి ఛైర్మన్

ఇంటిపన్ను వసూలుపై దృష్టి

అద్దంకి, జె.పంగులూరు, న్యూస్‌టుడే: పంచాయతీలు అభివృద్ధిలో ఇంటి పన్ను వసూలు అత్యంత కీలకమని, అధికారులు సమన్వయంతో పనిచేస్తూ మార్చి 15 లోపు నూరు శాతం వసూలు చేయాలని జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు కోరారు. కొండమూరు పంచాయతీలో ఆయన గురువారం పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఇంటి పన్ను వసూలు, తడి, పొడి చెత్త వేరు చేయడం, స్వచ్ఛరథంతో చేకూరే ప్రయోజనాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలు ఏకరువు పెట్టారు. గ్రామంలో మురుగు కాల్వల నిర్మాణానికి రూ.7 లక్షలు నిధులు మంజూరు చేశామన్నారు. చెత్త సంపద కేంద్రం వద్ద మొక్కలు నాటారు. అంతకుముందు ఎంపీడీవో స్వరూపారాణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో అధికారులు, స్వర్ణ గ్రామ సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో సుమంత్, స్వర్ణ గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

శింగరకొండ తిరునాళ్లకు గొట్టిపాటి రాక

అద్దంకి, న్యూస్‌టుడే : శింగరకొండ 71వ వార్షిక తిరునాళ్లను పురస్కరించుకొని ఈ నెల 28న మంత్రి గొట్టిపాటి రవికుమార్ గ్రామంలో పర్యటించనున్నారు. ముందుగా ఏల్చూరులో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీలో పాల్గొంటారు. అనంతరం శింగరకొండ వార్షిక తిరునాళ్ల ప్రారంభోత్సవానికి హాజరవుతారు. కాకతీయ సేవాసమితి ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ, మధ్యాహ్నం లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో పూజాకార్యక్రమాల్లో పాల్గొంటారని మంత్రి కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది.

ప్రమాదకరంగా పరివర్తకం

అద్దంకి కొత్తపేటలోని విద్యుత్తు పరివర్తకం దిమ్మె శిథిలావస్థకు చేరింది. ఫ్యూజు క్యారియర్ అధ్వానంగా తయారైంది. పాఠశాల విద్యార్థులు నిత్యం ఆ మార్గంలోంచే వెళుతుంటారు. ఎప్పుడు ఏ ముప్పు ముంచుకొస్తుందోనని వారి తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. తక్షణం ఎత్తయిన దిమ్మె నిర్మించి దానిపై ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై విద్యుత్తు డీఈఈ దామోదరాన్ని వివరణ కోరగా పరిశీలించి తక్షణం చర్యలు తీసుకుంటామన్నారు. - న్యూస్‌టుడే, అద్దంకి

మురుగు దాటితేనే గమ్యం చేరేది

కొరిశపాడు మండలం తిమ్మనపాలెం సమీపంలోని గ్రోత్ సెంటర్ ప్రారంభంలో రోడ్డుపై నిలిచిన నీటితో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అందులో మురుగునీరు కూడా కలవడంతో దుర్వాసన వస్తోంది. మేదరమెట్ల వైపు వెళ్లే ప్రయాణికులు నిలబడేందుకు ఇబ్బందులు పడుతున్నారు. గ్రోత్ సెంటర్‌లో ఫ్యాక్టరీలకు వెళ్లే ఉద్యోగులు, కార్మికులు ఈ మురుగునీటినే దాటుకుని వెళ్లాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు స్పందించి ఆ ప్రదేశంలో నీటిని తొలగించాలని ప్రజలు కోరుకుంటున్నారు. - న్యూస్‌టుడే, తిమ్మనపాలెం (మేదరమెట్ల)

ముస్లింల సంక్షేమానికి ప్రాధాన్యం

ముస్లింల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని తెదేపా దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి అన్నారు. ఉమామహేశ్వరపురంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో గ్రామంలో మసీదు నిర్మాణానికి తన తండ్రి, అప్పటి ఎమ్మెల్యే గొట్టిపాటి నరసయ్య సహాయ సహకారాలు అందించారని, అదే మసీదు ప్రహరీ నిర్మాణానికి తాను చేయూతనివ్వడం ఎంతో సంతోషదాయకమన్నారు. ప్రహరీ నిర్మాణానికి రూ.10 లక్షలు, సీసీ రోడ్డుకు రూ.5 లక్షలు మంజూరయ్యాయన్నారు. పార్టీ నాయకులు కూరపాటి శ్రీనివాసరావు, సోమేపల్లి శ్రీనివాసరావు, దేవినేని కోటేశ్వరరావు, వేముల శ్రీను, రంగా, చౌదరి శ్రీను, కాటూరి సుబ్బారావు పాల్గొన్నారు. - న్యూస్‌టుడే, ముండ్లమూరు

కార్యక్రమంలో పాల్గొన్న పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసులు

విద్యార్థులకు రక్తపరీక్షలు

దర్శి, న్యూస్‌టుడే: దర్శి మండలంలోని పోతవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చందలూరు పీహెచ్‌సీ వైద్యాధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ల్యాబ్ టెక్నీషియన్ వసంత్‌కుమార్ గురువారం 242 మంది విద్యార్థులకు రక్తపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వైద్యాధికారి శ్రీనివాసులు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆదాయాన్ని లెక్కిస్తున్న ఛైర్మన్, ఈవో, భక్తులు

లక్ష్మీనరసింహుని హుండీ ఆదాయం లెక్కింపు

శింగరకొండ (అద్దంకి), న్యూస్‌టుడే : శింగరకొండ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థాన హుండీ ఆదాయాన్ని గురువారం లెక్కించారు. ఆలయ పాలకమండలి ఛైర్మన్ గుంజి శ్రీనివాసరావు, కార్యనిర్వహణాధికారి మద్దినేని శ్రీనివాసరావు, పాలకమండలి సభ్యుల సమక్షంలో భక్తులు ఉత్సాహంగా హుండీ లెక్కింపులో పాల్గొన్నారు. శింగరకొండ 71వ వార్షిక తిరునాళ్ల ప్రారంభానికి ముందు హుండీ లెక్కించడం సంప్రదాయం. ఈ ఏడాది సెప్టెంబరు 20 నుంచి ఇప్పటి వరకు 159 రోజుల్లో రూ. 4,18,960 సమకూరాయి.

సబ్‌జైలుకు కేటాయించిన స్థలం పరిశీలన

దర్శి, న్యూస్‌టుడే: దర్శి సబ్‌జైలు విస్తరణలో భాగంగా రెవెన్యూశాఖ కేటాయించిన స్థలాన్ని జిల్లా జేసీ కల్పనాకుమారి గురువారం స్థానిక అధికారులతో కలిసి పరిశీలించారు. సబ్‌జైలు విస్తరణకు దర్శిలోని అద్దంకి రహదారిలో సర్వే నెంబర్ 331లో 0.80సెంట్లు కేటాయించగా, నిర్మాణానికి గానూ ప్రభుత్వం రూ.35 కోట్లు కేటాయించింది. దర్శి సబ్‌జైలు విస్తరణ చేపడుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్థానిక అధికారులతో మాట్లాడుతున్న జేసీ కల్పనాకుమారి

ఏడాదిలోగా టౌన్‌హాల్ నిర్మిస్తాం

అద్దంకి, న్యూస్‌టుడే : అద్దంకి రంగస్థల కళాకారుల చిరకాల కోరిక 'టౌన్‌హాల్' నిర్మాణాన్ని సాధ్యమైనంత త్వరలో పూర్తిచేస్తామని పురపాలక కమిషనర్ రవీంద్ర అన్నారు. అదానీ సంస్థ సీఎస్ఆర్ నిధులు రూ.3.30 కోట్ల అంచనాతో చేపట్టిన 'టౌన్‌హాల్' నిర్మాణానికి గురువారం భూమిపూజ నిర్వహించారు. భవానీకూడలి సమీపంలోని 17 సెంట్ల విస్తీర్ణంలో వివిధ రకాల నాటక ప్రదర్శనలు జరిగేవి. దీన్ని నవీకరించేందుకు మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆలోచన చేశారు. అదానీ సంస్థ ప్రతినిధులతో మాట్లాడారు. రూ.3.30 కోట్ల నిధులను 'టౌన్‌హాల్' నిర్మాణం నిమిత్తం అందజేసేందుకు వారు అంగీకరించారు. జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో నిర్మాణ పనులు పూర్తిచేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా గురువారం భూమిపూజ నిర్వహించారు. ఏడాది కాలంలో నిర్మాణం పూర్తి చేస్తామని కమిషనర్ వెల్లడించారు. భూమిపూజ కార్యక్రమానికి పురపాలక ఛైర్‌పర్సన్ ఎస్తేరమ్మ, వైస్ ఛైర్మన్లు దేసు పద్మేష్, అనంతలక్ష్మి, స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ సంచాలకులు చిన్ని శ్రీనివాసరావు, వ్యవసాయ మిషన్ సంచాలకులు నాగినేని రామకృష్ణ, మాజీ ఎంపీపీ మన్నెం ఏడుకొండలు, కౌన్సిలర్లు, కూటమి నేతలు పాల్గొన్నారు.

నవధాన్యాలు చల్లుతున్న పురపాలక కమిషనర్, ఛైర్‌పర్సన్, కూటమి నేతలు

శనగల కేంద్రాలు మంజూరు

జె.పంగులూరు, న్యూస్‌టుడే: మండలంలోని కోటపాడు, జనకవరం పంగులూరు, చందలూరు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల వద్ద శనగల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి లభించిందని మండల వ్యవసాయాధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. వీటిని త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. మండలంలో ఈ ఏడాది సుమారు 5200 ఎకరాలలో శనగ పంట సాగు చేశారన్నారు. క్వింటాకు రూ.5875 మద్దతు ధర ఇస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

మధ్యంతర భృతి ప్రకటించాలి

అద్దంకి, న్యూస్‌టుడే : ఉపాధ్యాయుల ప్రధాన డిమాండ్ అయిన మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ నాయకులు అన్నారు. గురువారం సాయంత్రం ఉపాధ్యాయ సంఘ నాయకులు అద్దంకి తహసీల్దార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘం నాయకులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న నాలుగు డీఏలను, ఆర్థిక బకాయిలు, ఉద్యోగ విరమణ లబ్ధిని విడుదల చేయాలన్నారు. ఉపాధ్యాయులపై యాప్‌ల భారాన్ని తగ్గించాలన్నారు. స్కూలు అసిస్టెంట్‌లకు జూనియర్ అధ్యాపకులుగా ఉద్యోగోన్నతి కల్పించాలన్నారు. ఏకోపాధ్యాయ పాఠశాలకు రెండో ఉపాధ్యాయుడిని నియమించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు అమర్తపూడి శేఖర్‌బాబు, రామయ్య, కంకణాల శ్రీనివాసరావు, నాగరాజు, అనపర్తి రమేష్‌బాబు, ఎలీషా, చెంచు రామారావు, అంకయ్య, మల్లికార్జునరావు, వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రం ప్రారంభం

తిమ్మాయపాలెం(అద్దంకి), న్యూస్‌టుడే : గుండ్లకమ్మ రైతు ఉత్పత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో నాఫెడ్ ద్వారా నిర్వహించే కందుల కొనుగోలు కేంద్రాన్ని తిమ్మాయపాలెంలో ప్రారంభించినట్లు ఏవో కొర్రపాటి వెంకటకృష్ణ తెలిపారు. క్వింటా కందుల మద్దతు ధర రూ.ఎనిమిది వేలుగా నిర్ణయించినట్లు చెప్పారు. 12 కంటే తక్కువ తేమ శాతం ఉండాలన్నారు. కందులు పండించిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ పి. శ్రీనివాసరావు, కాశయ్య, గుర్రం పేరయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏవో వెంకటకృష్ణ

వసతుల్లేక.. వసతిగృహాల్లో అవస్థ

పరిశీలన

న్యూస్‌టుడే, కురిచేడు :

ఎస్సీ, బీసీ సంక్షేమ బాలుర వసతి గృహాలు సమస్యలతో సతమతమవుతున్నాయి. కురిచేడులోని ఎస్సీ సంక్షేమ వసతి గృహం ఇరవై ఏళ్లుగా అద్దె భవనంలోనే నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం అందులో 35మంది విద్యార్థులుండగా అద్దెరూపేణా ప్రతి నెలా రూ.16155ను ప్రభుత్వం చెల్లిస్తోంది. అయితే సౌకర్యాలు మాత్రం అరకొరగానే ఉన్నాయి. మూత్ర విసర్జన, స్నానాల గదులు అధ్వానంగా ఉన్నాయి. వంటశాల గది ఇరుకుగా ఉండటంతో వంట సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. కూటమి ప్రభుత్వం చొరవ తీసుకుని శాశ్వత భవనం ఏర్పాటుచేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

◗ కురిచేడు ఎన్నెస్పీ కాలనీలో ఏర్పాటుచేసిన బీసీ సంక్షేమ బాలుర వసతి గృహంలో 43మంది విద్యార్థులున్నారు. రెగ్యులర్ వార్డెన్, వంట మనిషి లేరు. దీంతో వసతి గృహంలో ఉన్న కాపలాదారే వంట మనిషి అవతారమెత్తారు. వసతి గృహానికి చుట్టూ చిల్లచెట్లే ప్రహరీగా ఉన్నాయి. దీంతో జంతువులు, విష సర్పాలు తరచూ హాస్టల్ ఆవరణలోకి వస్తున్నాయి. వెంటనే సౌకర్యాలు మెరుగుపర్చాలని విద్యార్థులు కోరుతున్నారు.

అధ్వానంగా బీసీ బాలుర వసతి గృహం

వంటమనిషి లేక కాపలదారుతోనే...

ఒంగోలు

•ఒంగోలు •సంతనూతలపాడు

వాలీబాల్‌లో తలపడుతున్న విద్యార్థులు

ఉత్సాహంగా క్రీడా పోటీలు

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: నగరంలోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో క్రీడా మంత్రిత్వ శాఖ మేరా యువ భారత్ ఆధ్వర్యంలో గురువారం క్రీడా పోటీలు నిర్వహించారు. వాలీబాల్, ఖోఖో, షాట్‌పుట్, పరుగుపందెం తదితర పోటీలు జరిగాయి. యూత్ ఆఫీసర్ మహేందర్‌రెడ్డి, అధ్యక్షుడు భద్రం కిరణ్‌చంద్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. విజేతలకు వారి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. విజేతలకు కళాశాల అధినేత నిడమానూరి కల్యాణ్‌చక్రవర్తి అభినందనలు తెలిపారు.

తాగునీటి పథకం పనులు పూర్తిచేయాలి

ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే: ఫిల్టర్‌బెడ్, పంప్ హౌస్ పనులు వెంటనే పూర్తి చేయాలని సీపీఎం నగర కార్యదర్శి టి.శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. స్థానిక కర్నూలు రోడ్డులో అసంపూర్తిగా నిలిచిన ఈ పనులను గురువారం పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర ప్రజల దాహార్తి తీర్చాలనే ఉద్దేశంతో 2016-17లో రూ.123 కోట్ల అంచనాతో మంచి నీటి సరఫరా అభివృద్ధి పథకం పనులు చేపట్టినట్లు తెలిపారు. పదేళ్లు అయినా పనులు పూర్తి కాలేదని విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు తంబి శ్రీనివాసులు, ఎస్డీ హుస్సేన్, దామా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

పోస్టాఫీసులో పార్సిల్ ప్యాకింగ్ యూనిట్

ఒంగోలు కర్నూలు రోడ్డు, న్యూస్‌టుడే: ఒంగోలు హెడ్ పోస్టాఫీసులో పార్సిల్ ప్యాకింగ్ యూనిట్‌ను ఏర్పాటు చేసినట్లు పోస్టల్ డివిజన్ సీనియర్ సూపరింటెండెంట్ మహ్మద్ జాఫర్ సాదిక్ గురువారం తెలిపారు. దీని ద్వారా ప్రజలకు పార్సిల్ బుకింగ్, ప్యాకింగ్ సదుపాయం ఒకేచోట అందుబాటులోకి వచ్చిందన్నారు. ప్యాకింగ్ చేసేందుకు కనీస రుసుము మాత్రమే తీసుకుంటామని చెప్పారు. ప్రజలంతా ఈ సదుపాయాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

ఒంగోలు గ్రామీణం: మరమ్మతుల దృష్ట్యా ఒంగోలు నగర పరిధిలోని శ్రీరామ్ కాలనీ, గణపతి నగర్, విరాట్ నగర్, అంధ్రకేసరి నగర్, ప్రైవేట్ నగర్, కర్నూలు రోడ్డు తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు డీఈ పాండురంగారావు తెలిపారు.

గుర్తింపు సంఖ్య ఉంటే.. పథకాలు వెంటే!

న్యూస్‌టుడే, ఒంగోలు గ్రామీణం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే పథకాల ద్వారా లబ్ధి పొందేందుకు రైతులు 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' తప్పకుండా చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారులు సూచిస్తున్నారు. క్షేత్రస్థాయిలో ఈ దిశగా అన్ని గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్నారు. అగ్రిస్టాక్ పోర్టల్‌లో రైతు తమ భూమి వివరాలతో పాటు ఆధార్ నంబరు నమోదు చేయాల్సి ఉంటుంది. ప్రతి రైతు వివరాలను నమోదు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వం అమలు చేస్తున్న పీఎం కిసాన్, అన్నదాత-సుఖీభవ, ఎరువుల రాయితీ, పంటల బీమా, పంట ఉత్పత్తుల విక్రయాలు, రుణాలు పొందడానికి 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' సంఖ్య తప్పనిసరి చేశారు. వ్యవసాయశాఖ కొత్తగా ప్రారంభించిన రైతు మొబైల్ యాప్‌ను ప్లేస్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకుని స్వయంగా అన్నదాతలే రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.

నమోదు ఎలాగంటే..

ప్రతి రైతుకు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య జారీ చేస్తారు. ఈ క్రమంలో భవిష్యత్తులో వివిధ పథకాల అమలుకు ఇది ప్రామాణికం కానుంది. రైతు సేవా కేంద్రాల్లో 'ఫార్మర్ రిజిస్ట్రేషన్' కార్యక్రమాన్ని గ్రామ వ్యవసాయ సహాయకులు చేస్తున్నారు. ఆధార్ నంబరు, పట్టాదారు పాసుపుస్తకం, ఆధార్‌తో అనుసంధానించిన చరవాణి వివరాలు వ్యవసాయశాఖ సహాయకులకు రైతులు అందజేస్తే వారు నమోదు చేయనున్నారు. ఆ తర్వాత ఆధార్‌తో దీన్ని అనుసంధానించినా రైతు ఫోన్‌కు 11 అంకెల ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య వస్తోంది. ఈ సంఖ్యతో మీ-సేవా కేంద్రాల్లో స్మార్ట్ కార్డును డౌన్‌లోడ్ చేయించుకోవచ్చు.

మండలాల వారీగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకున్న అన్నదాతల వివరాలు

మండలం	రైతులు	నమోదైన వారు
ఒంగోలు	4627	3685
కొత్తపట్నం	3217	2306
చీమకుర్తి	7300	5808
సంతనూతలపాడు	6064	4884
మద్దిపాడు	4927	4286
నాగులుప్పలపాడు	7684	5936 మంది

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

ప్రభుత్వ పథకాలు వర్తించాలంటే రైతులంతా ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలి. భవిష్యత్తులో అన్నింటికీ గుర్తింపు సంఖ్య ప్రామాణికం కానుంది. సకాలంలో నమోదు చేసుకుంటేనే పీఎం కిసాన్, ఈ-పంటతోపాటు, ఇతర పథకాలు పొందగలరు.

-రమేష్‌బాబు, ఏడీఏ, ఒంగోలు

మద్దిపాడులో ఆక్రమణల తొలగింపు

మద్దిపాడు: మండల కేంద్రం మద్దిపాడులో ప్రధాన రహదారి విస్తరణ, డ్రైన్ నిర్మాణం కోసం ఆక్రమణలను గురువారం తొలగించారు. ఈ రోడ్డులోని సైడ్ కాలువలను రెండు దశాబ్దాల క్రితం నిర్మించారు. దీంతో ఆక్రమణలకు గురై నిర్వహణ లేక పూడిపోయాయి. వర్షం పడినప్పుడు రహదారిపైకి నీరు చేరి గ్రామస్థులు ఇబ్బందులకు గురవుతున్నారు. దీంతో ఉపాధి నిధులతో స్థానిక ఎన్టీఆర్ విగ్రహం నుంచి పోలీసుల గుడి వరకు 450 మీటర్ల సీసీ రోడ్డుతో పాటు, కాలువల నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. కాలువలపై, రోడ్డులోని ఆక్రమణలను జేసీబీతో తొలగించారు.

భూములు స్వాధీనం చేసుకోవాలని ఫిర్యాదు

ఒంగోలు కలెక్టరేట్, న్యూస్‌టుడే: గుడ్లూరు మండలం చేవూరు వద్ద ప్రభుత్వ భూములను తప్పుడు అఫిడవిట్‌తో ఆక్రమించిన రామదూత ఆశ్రమం పేరుతో రిజిస్టర్ చేసుకున్న రామదూతపై క్రిమినల్ కేసు నమోదు చేసి, ఆ భూములను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ సంఘం జాతీయ అధ్యక్షుడు నాన్నె వెంకట సుబ్బయ్య, నాయకులు కలెక్టరేట్ గురువారం కలెక్టర్ పి.రాజాబాబుకు వినతిపత్రం అందజేశారు. అనాథ పిల్లల పోషణ పేరుతో 200 ఎకరాల భూమిని సొంతం చేసుకున్నారని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఆక్రమించుకున్న సదరు భూములను స్వాధీనం చేసుకోవడంతోపాటు, ఆయనపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గ్రామాభివృద్ధికి ప్రత్యేక చర్యలు

రుద్రవరం (సంతనూతలపాడు), న్యూస్‌టుడే: మండలంలోని రుద్రవరం అభివృద్ధి దిశగా చర్యలు తీసుకుంటున్నట్లు సంతనూతలపాడు సింగిల్ విండో రైతు సహకార సొసైటీ ఛైర్‌పర్సన్ కూకట్ల విజయమ్మ, గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు శరత్‌బాబులు పేర్కొన్నారు. గురువారం గ్రామంలో ఆరోగ్య కేంద్రానికి శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ కృషితో ఆరోగ్య కేంద్రానికి రూ.36 లక్షలతో భవన నిర్మాణం చేస్తున్నామన్నారు. మూడు నెలల్లో దీన్ని పూర్తి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఏఈ వీరాంజనేయులు, గ్రామ తెదేపా అధ్యక్షుడు బి.మల్లికార్జునరావు, నీటి సంఘం అధ్యక్షుడు కె.చలపతిరావు తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)

ఒంగోలు నగరం: 8008574067
ఒంగోలు గ్రామీణం: 8008564455
ఒంగోలు అంజయ్య రోడ్డు: 8247324766
కొత్తపట్నం: 8464085451
ఎస్.ఎన్.పాడు: 8008552692

న్యూస్‌టుడే, కొత్తపట్నం, నాగులుప్పలపాడు

?: కొత్తపట్నం మండలం ఈతముక్కల గ్రామంలోని పలు వీధుల్లో మంచి నీళ్లు రావడం లేదు. కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికీ పైపు లైన్లు కూడా వేయలేదు.

-సుబ్బమ్మ, గ్రామస్థురాలు

✓: ఎక్కడ అయితే నీటి సమస్య ఉందో పరిశీలించి వెంటనే పరిష్కరిస్తాం. -చెంచిరామ కృష్ణమూర్తి, డిప్యూటీ ఎంపీడీవో

?: నాగులుప్పలపాడు మండలం నిడమానూరు అంకమ్మ తల్లి దేవాలయం సమీపంలో వ్యర్థాలను పారబోస్తున్నారు. పారిశుద్ధ్య సిబ్బంది వాటిని శుభ్రం చేయకపోవడంతో పందులు, కుక్కలు చిందరవందర చేస్తున్నాయి. -వెంకట్రావు, గ్రామస్థుడు

✓: వెంటనే ఆయా వ్యర్థాలను లేకుండా శుభ్రం చేయిస్తాం.

-తేళ్ల రవికుమార్, ఎంపీడీవో

?: నాగులుప్పలపాడు మండలం ఈదుమూడిలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం లేదు. దీంతో మురుగు కాలువలు వ్యర్థాలతో నిండిపోయాయి. దోమలకు ఆవాసాలుగా మారాయి. -డేవిడ్, గ్రామస్థుడు

✓: పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతాం.

- రంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి

ఇంజినీరింగ్ కళాశాలలో సందడి

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: పెల్లూరు సమీపంలోని రైజ్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడు రోజులపాటు జరిగే ఫ్యూజన్ ఫెస్ట్ సంబరాలను గురువారం ప్రారంభించారు. కరస్పాండెంట్ శిద్దా హనుమంతరావు నేతృత్వంలో నిర్వహిస్తున్న రాగా చీఫ్ అడ్వైజర్ శిద్దా ప్రవల్లిక, కళాశాల ప్రతినిధులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ.. తొలి రోజు టెక్నికల్ ఫెస్ట్‌కు పలు కళాశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారన్నారు. 30 కళాశాలల నుంచి 850 మంది పేర్లు నమోదు చేసుకున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు సంబంధించిన అయిదు విభాగాలు, ఎంబీఏ విభాగంలో మూడు విభాగాల్లో పోటీలు నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతిభ చూపిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశామన్నారు. కార్యక్రమంలో డైరెక్టర్ ఏవీ భాస్కరరావు, ప్రిన్సిపల్ సుబ్రహ్మణ్యం, గౌరవ ఛైర్మన్ ఇస్కాల బసవరంగమన్నార్ సిబ్బంది పాల్గొన్నారు.

ఫ్యూజన్ ఫెస్ట్ సంబరాలను ప్రారంభిస్తున్న రైజ్ కళాశాల ప్రతినిధులు

వసతిగృహం నిర్మాణ పనుల పరిశీలన

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తిలోని ఎస్సీ బాలికల వసతి గృహం నూతన భవన నిర్మాణ పనులు వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభంలోగా పూర్తి చేయాలని సీపీఎం నాయకులు కోరారు. ఆ పార్టీ నాయకుల బృందం గురువారం నిర్మాణ పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించింది. ప్రస్తుతం వసతి గృహం నిర్వహిస్తున్న అద్దె భవనం నుంచి విద్యార్థులు పాఠశాలకు వచ్చేందుకు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో నిధులు కేటాయించి పనులను వేగంగా పూర్తి చేయించాలని కోరారు. జడ్పీ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినులకు క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పార్టీ నాయకులు పి.అంజనేయులు, టి.రామారావు, పి.సురేష్, నాగయ్య, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్-2 విజేతకు సత్కారం

నాగులుప్పలపాడు, న్యూస్‌టుడే: అమ్మనబ్రోలు సచివాలయం-2లో గ్రేడ్ 5 పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బెల్లం వినయ్‌కుమార్ గ్రూప్-2 ఫలితాల్లో ప్రతిభ చాటి రాష్ట్ర సచివాలయంలో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఆతడిని ఘనంగా సత్కరించారు. రాష్ట్ర సచివాలయంలో విధుల్లో చేరేందుకు ఇక్కడ నుంచి రిలీవ్ కావడంతో ఆయనకు వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవికుమార్, డిప్యూటీ ఎంపీడీవో ఆశాజ్యోతి, సూపరింటెండెంట్ మూర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు కౌన్సిల్ సమావేశం

చీమకుర్తి, న్యూస్‌టుడే: చీమకుర్తి పురపాలక సంఘం కౌన్సిల్ సమావేశం శుక్రవారం ఛైర్‌పర్సన్ గోపవరపు రాజ్యలక్ష్మి అధ్యక్షతన జరగనుందని కమిషనర్ వై.రామకృష్ణయ్య తెలిపారు. ఉదయం 11 గంటలకు సమావేశం ప్రారంభం కానుందని చెప్పారు. కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు హాజరు కావాలని ఆయన కోరారు.

జూద శిబిరాలపై దాడులు

ఒంగోలు నేరవిభాగం, న్యూస్‌టుడే: ఒంగోలులోని సహారా లాడ్జిపై గురువారం రాత్రి తాలూకా పోలీసులు దాడి చేశారు. అక్కడ జూదం నిర్వహిస్తున్నారనే సమాచారంతో సీఐ విజయ్‌కృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలో అక్కడ పేకాట ఆడుతున్న తొమ్మిది మందిని అదుపులోకి తీసుకుని వారినుంచి రూ.32,710 నగదును స్వాధీనం చేసుకున్నారు. నిందితులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

❖ మద్దిపాడు: మండల పరిధిలోని పారిశ్రామిక వాడలో పొగాకు పొలాల మధ్య నిర్వహిస్తున్న జూద శిబిరంపై ఎస్సై వెంకట సూర్య సిబ్బందితో వెళ్లి గురువారం దాడి చేశారు. ఏడుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.15,600 నగదు, మూడు ద్విచక్ర వాహనాలు, మూడు చరవాణులను స్వాధీనం చేసుకుని మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

బెట్టింగులపై తనిఖీలు..

❖ ఒంగోలు నేరవిభాగం: టీ20 వరల్డ్ కప్ నేపథ్యంలో క్రికెట్ బెట్టింగులు నిర్వహిస్తున్నారనే సమాచారంతో ఒంగోలులో పోలీసులు గురువారం రాత్రి తనిఖీలు నిర్వహించారు. డీఎస్పీ రాయపాటి శ్రీనివాసరావు ఆదేశాలతో పలువురు యువకుల మొబైల్స్ తనిఖీ చేశారు. తాలూకా సీఐ విజయ్‌కృష్ణ, వన్‌టౌన్ సీఐ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

28న పింఛన్ల పంపిణీ

ఒంగోలు నగరం, న్యూస్‌టుడే: ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 28న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరుగుతుందని నగరపాలక సంస్థ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు తెలిపారు. ఏ ఒక్క రోజు ఆలస్యమైనా మార్చి రెండో తేదీన పొందవచ్చన్నారు. సచివాలయ, నగరపాలక సంస్థ సిబ్బంది ఉదయం 6.30 గంటల కల్లా లబ్ధిదారుల ఇళ్లకు వచ్చి నగదు అందజేస్తారన్నారు. ఆ రోజు సచివాలయాల వద్దకు రానవసరం లేదని స్పష్టం చేశారు. ఇతర ప్రాంతాల్లో ఉన్న వారు పెన్షన్ పొందడానికి అందుబాటులో ఉండాలని సూచించారు.

ఆలోచన.. ఆచరణ.. స్వయం సమృద్ధి సాధన!

న్యూస్‌టుడే, మద్దిపాడు, సంతనూతలపాడు

ప్రస్తుతం కుటుంబంలో అందరూ కష్టపడి పనిచేస్తే తప్ప ఇల్లు నడిచే పరిస్థితి లేదు. ఎంతో కొంత చదివి గృహిణులుగా ఉన్న మహిళలు తమ వంతుగా ఏదో ఒకటి చేయాలని ఉన్నా ఆర్థిక తోడ్పాటు తప్పనిసరి. ఇలాంటి పరిస్థితుల్లో పొదుపు సంఘాల్లోని వనితలకు రాష్ట్ర ప్రభుత్వం స్త్రీనిధి, బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తూ వారికి బాసటగా నిలుస్తుంది. మద్దిపాడు మండలంలోని కొందరు గ్రామీణ ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు ప్రారంభించి ఆర్థిక స్వావలంబన దిశగా ముందుకు సాగుతూ పలువురికి మార్గదర్శకులుగా నిలుస్తున్నారు.

మాటలు పట్టించుకోకుండా ముందడుగు వేశా..

నా పేరు మర్రిపూడి వీరమ్మ. మాది మద్దిపాడు మండలం బూరేపల్లి. అజిత్ స్వయం సహాయక సంఘంలో సభ్యురాలిని. తొలుత రూ.50 వేలు రుణం తీసుకున్నా. సొంతంగా ఏదో ఒకటి చేసి కుటుంబ పోషణలో పాలుపంచుకోవాలనుకున్నా. ఈ సమయంలో స్త్రీనిధి ఆసరాగా నిలిచి రూ.లక్ష రుణం మంజూరు చేసింది. మొత్తం రూ.1.5 లక్షలతో చికెన్ దుకాణం ఏర్పాటు చేశా. మహిళ చికెన్ కొట్టు ఎలా నడుపుతుందని కొందరు అన్న మాటలను పట్టించుకోకుండా ముందుకు సాగా. ప్రస్తుతం ఖర్చులన్నీ పోయి ఆదాయం బాగానే వస్తుంది. దీంతోపాటు ఇటీవలే చికెన్ పకోడిషాపు కూడా ప్రారంభించా. నాతోపాటు ఇంట్లో వారు కూడా సాయం చేస్తున్నారు.

రూ.3 లక్షలతో ప్రారంభించి..

నా పేరు వల్లెపు అంజమ్మ. మాది దొడ్డవరం. మానస పొదుపు సంఘంలో చేరి రుణాలు పొందాను. బ్యాంకు లింకేజీతో రూ.2 లక్షలు, స్త్రీ నిధి ద్వారా రూ.లక్ష రుణం తీసుకున్నా. ఈ డబ్బులతో గ్రామంలో కిరాణా దుకాణం ఏర్పాటు చేశా. అనతి కాలంలోనే వ్యాపారం ఊపందుకుంది. ప్రస్తుతం నెలకు సరాసరిన రూ.20 వేల వరకు ఆదాయం వస్తుంది. నా కుమారుడితో పాల వ్యాపారం, జిరాక్స్ మిషన్ పెట్టించా. ఒకరి దగ్గర పనికి వెళ్లకుండా స్వయం ఉపాధి పొందడం ఆనందంగా ఉంది.

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్: డి.నెం.37-1-171, 1వ అంతస్తు, గుప్తాస్ గ్రాండ్, పూర్ణిమ హోటల్ ఎదురు, కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523002. వెబ్‌సైట్: www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

[illegible]

13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేదీ నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) అలికేపల్లి వెంకట రెడ్డి, తండ్రి: కోటిరెడ్డి, ఇంటి నెం.6-197(డి), 2వ లైను, శ్రీనగర్ కాలని, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523001.
2) అలికేపల్లి ధనలక్ష్మి, భర్త : వెంకటరెడ్డి, ఇంటి నెం.6-197(డి), 2వ లైను, శ్రీనగర్ కాలని, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523001.
3) దొడ్ల ఏసుదాసు, ఇంటి నెం. 20-4-3/1, గంటాపాలెం, లంబాడి వీధి, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523001.
లోను అగ్రిమెంట్ నెం. ONGL3TF1211300001

NPA తేది	31-05-2013
డిమాండ్ నోటీసు తేది	30-01-2026
బకాయి మొత్తం	రూ. 83,39,401/- (అక్షరాల యనభై మూడు లక్షల ముప్పై తొమ్మిది వేల నాలుగు వందల ఒక్క రూపాయలు మాత్రమే) మరియు రావలసిన మొత్తం పూర్తిగా అందే వరకు దానిపై అయ్యే తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో కలిపి.
లోను ఋణం మొత్తం	రూ. 15,00,000/-

స్థిరాస్థి వివరములు: ONGL3TF1211300001- ఒంగోలు సబ్ రిజిస్ట్రార్ వద్ద గల దస్తావేజు నెం.10255/2012 ప్రకారం షెడ్యూలు ఆస్తి అలికేపల్లి వెంకటరెడ్డి, తండ్రి : కోటిరెడ్డి పేరుతో కలదు. ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, ఒంగోలు మునిసిపాలిటీ ఏరియా, ఒంగోలు రూరల్ గ్రామ అకౌంట్స్, సర్వే నెం.148/1 నందలి తూర్పు నుండి పడమరకు 60అ॥లు, ఉత్తరం నుండి దక్షిణానికి 30అ॥లు కొలతలు గల మొత్తం విస్తీర్ణం 1800 చ॥అ॥లు లేదా 200 చ॥గ॥లు లేదా 167.2 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలం (ప్రస్తుతం ఈ షెడ్యూలు నందు షీట్ రూఫ్ ఇల్లు నిర్మించబడినది) నకు సంబంధించిన యావదాస్తి. **దీనికి హద్దులు: తూర్పు :** చింతపల్లె రాములు నాయుడు యొక్క ఆస్తి, **పడమర :** 30 అ॥ల వెడల్పు గల రోడ్డు, **ఉత్తరం :** అచ్చుతాన ఉషాదేవి యొక్క ఆస్తి, **దక్షిణం :** కురిచెర్ల దుర్గాంబ యొక్క ఆస్తి.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలకు ... [illegible] ... అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

చీమకుర్తి బ్రాంచ్ (బ్రాంచ్ కోడ్ - 2339), డి.నెం.7-319/1, మెయిన్ రోడ్డు, చీమకుర్తి, ప్రకాశం జిల్లా - 523 226. ఫోన్: 08592 - 273 455, Email: iob2339@iob.in

స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ - వేలం బహిరంగ ప్రకటన

(సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(6)లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్థుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చీమకుర్తి బ్రాంచి వారికి దిగువ తెలిపిన ఋణగ్రహీతలు/తనఖాదారులు వారు తేదీ: **24-02-2026** నాటికి చెల్లించవలసిన బకాయి మొత్తము **రూ.32,42,679/-** (అక్షరాల ముప్పై రెండు లక్షల నలభై రెండు వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, చీమకుర్తి** బ్రాంచి యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి **"ఎక్కడ ఎలా వున్నది అలానే" "ఏది ఎలా వుంటే అలానే" మరియు "అక్కడ ఏది ఉన్నదో అది"** పద్ధతి పై **తేది.16-03-2026న** విక్రయించబడునని యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు ఇందుమూలముగా సూచించటమైనది.

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా **ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్** అధీకృత అధికారి గారు దిగువ ఋణం సొమ్ము వసూలు కొరకు, బ్యాంకుకు రావలసిన బకాయిలు మరియు దిగువ తెలిపిన వడ్డీతో సహా రాబట్టుకొనుటకు దిగువ ఆస్తులను **"ఎక్కడ ఉన్నది అక్కడ అలాగే" & "ఏది ఉంటే అది"** అను పద్ధతిలో అమ్మకం చేసే హక్కుతో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని సెక్షన్ 13(2) ప్రకారం జారీచేసిన నోటీసును అనుసరించి స్వాధీనం చేసుకున్నారు. సదరు బకాయిలు మరియు రావలసిన సొమ్మును చెల్లించనందున, దిగువ సంతకందారు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) ప్రకారం సంక్రమించిన అధికారములతో బ్యాంకుకు రావలసిన బకాయి సొమ్ములు మొత్తం రాబట్టుకొనుటకు సదరు ఆస్తి అమ్మకం చేయుటకు నిర్ణయించినారు. దిగువ సంతకందారు వెబ్‌పోర్టల్ **https://baanknet.com** నందు గల ఇ-వేలం ఫ్లాట్‌ఫారంపై సదరు అమ్మకంను నిర్వహించెదరు.

ఋణగ్రహీత పేరు & చిరునామా : మెస్సర్స్ మాలతీ ఫ్లైయాష్ బ్రిక్స్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ లింగబత్తిన శేషయ్య, తండ్రి : వందనం, నివాసం : డి.నెం.2-179/ఏ, ఎస్‌సి కాలనీ, రాజుపాలెం - లక్ష్మీపురం గ్రామం & పంచాయితీ, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా - 522226. ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: మెస్సర్స్ మాలతీ ఫ్లైయాష్ బ్రిక్స్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : శ్రీ లింగబత్తిన శేషయ్య, తండ్రి : వందనం, నివాసం : డి.నెం.2-179/ఏ, ఎస్‌సి కాలనీ, రాజుపాలెం - లక్ష్మీపురం గ్రామం & పంచాయితీ, చీమకుర్తి మండలం, ప్రకాశం జిల్లా - 522226.

NPA తేది. 01-07-2015	డిమాండ్ నోటీసు తేది : 17-03-2016
డిమాండ్ నోటీసు నందు పేర్కొన్న బకాయి : తేది.17.03.2016 నాటికి రూ.16,97,531/- + తదుపరి వడ్డీ & కాస్ట్స్	
స్వాధీనత నోటీసు తేది: 18-01-2021	స్వాధీనత నోటీసు ప్రచురించబడిన తేది: 20-01-2021
స్వాధీనత నోటీసు నందు పేర్కొన్న బకాయి: తేది.18.01.2021 నాటికి రూ.32,15,589/- + తదుపరి వడ్డీ & కాస్ట్స్	

స్థిరాస్తి వివరములు: ప్రకాశం జిల్లా, చీమకుర్తి మండలం, రాజుపాలెం - లక్ష్మీపురం గ్రామం & పంచాయితీ, సర్వే నెం.195/6ఏ లోని ఎ.0.26 సెంట్ల విస్తీర్ణం గల ఫ్యాక్టరీ భూమి & భవనం ఆస్తి శ్రీ లింగబత్తిన శేషయ్య గారి పేరున కలదు. **ఆస్తి హద్దులు : తూర్పు** : సర్వే నెం.196/2ఏ లోని భూమి, **దక్షిణం** : ఎన్ఎస్‌పి కాలువ, **పడమర** : మెస్సర్స్ ఆనంద్ గ్రానైట్స్ & ఎక్స్‌పోర్ట్స్ భూమి, **ఉత్తరం** : తానికొండ వెంకటేశ్వర్లు గారికి చెందిన సర్వే నెం.195/5 లోని భూమి.

రిజర్వుధర: రూ.6,61,000/- ధరావత్తు ధర : రూ.66,100/- బిడ్ పెంపుదల మొత్తం: రూ.10,000/-

ఇ- వేలం తేది మరియు సమయం: **తేది.16-03-2026, ఉ॥ 11.00 గం॥ల నుండి మ॥ 02.00 గం॥ల వరకు** మరియు https://baanknet.com ... [illegible]

[illegible]

ఋణగ్రహీత బకాయిలు వసూలు ... [illegible]

ఆస్తుల తనిఖీ తేది మరియు సమయం: ... తేది.27-02-2026 ... [illegible]

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో బిడ్ సమర్పించుటకు చివరి తేది: తేది.27-02-2026, ఉ॥11.00 గం.ల తరువాత నుండి

ఆన్‌లైన్ ద్వారా ధరావత్తుతో బిడ్ ... తేది 16-03-2026, మ॥ 2.00 గం॥ల వరకు

* ప్రభుత్వ స్థానిక పన్నులు (ఆస్తులకు సంబంధించిన స్థానిక పన్నులు, ప్రోపర్టీ ట్యాక్స్, వాటర్, డ్రైనేజ్ నిర్వహణ ఛార్జీలు, ఎలక్ట్రికల్ బిల్లు మొదలగునవి) ... [illegible]

* చట్టబద్ధ బకాయిలు కన్నా బ్యాంక్ బకాయిలకు ప్రాధాన్యత ఉంటుంది.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క వెబ్‌సైట్ https://baanknet.com లేదా బ్యాంక్ వెబ్‌సైట్ www.iob.in, ... ఫోన్: 08592-273455 / 255024, మొబైల్ నెం. 7981547007, ఇ-మెయిల్ ఐడి : iob2339@iob.in ... M/s. Bank Asset Auction Network (BAANKNET), ... ముంబయి - 400037, email: support.BAANKNET@psballiance.com ... [illegible]

తేది: 25-02-2026, ప్రదేశం: చీమకుర్తి సం/- అధీకృత అధికారి, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్

SHRIRAM Finance **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**

(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)

రిజిష్టర్డు కార్యాలయం: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032. బ్రాంచ్: డి.నెం.37-1-171, 1వ అంతస్తు, గుప్తాస్ గ్రాండ్, పూర్ణిమ హోటల్ ఎదురు, కర్నూల్ రోడ్డు, ఒంగోలు, ప్రకాశం జిల్లా, పిన్‌కోడ్-523002. వెబ్‌సైట్: www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

[illegible]

13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్చువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) పతకమూరి బాలసుబ్రహ్మణ్యం, తండ్రి : బ్రహ్మయ్య, డి.నెం.7-432(2), గాంధీనగర్, 3వలైను, ఎం.ఎం. రోడ్డు, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523001.
2) పతకమూరి విజయలక్ష్మి, భర్త : బాలసుబ్రహ్మణ్యం, డి.నెం.7-432(2), గాంధీనగర్, 3వలైను, ఎం.ఎం. రోడ్డు, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523001.
3) ఉప్పుటూరి వీర వసంతరావు, తండ్రి: సుబ్బారాయుడు, డి.నెం.37-2-1(26), రిక్షాల బజార్, ఒంగోలు (పోస్ట్ & మండలం), ప్రకాశం జిల్లా-523001.
లోను అగ్రిమెంట్ నెం. ONGL3TF1408300008

NPA తేది	30-06-2015
డిమాండ్ నోటీసు తేది	30-01-2026
బకాయి మొత్తం	రూ. 64,31,679/- (అక్షరాల అరవై నాలుగు లక్షల ముప్పై ఒక్క వేల ఆరు వందల డెబ్బై తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు రావలసిన మొత్తం పూర్తిగా అందే వరకు దానిపై అయ్యే తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో కలిపి.
లోను ఋణం మొత్తం	రూ.10,00,000/-

స్థిరాస్థి వివరములు: ONGL3TF1408300008 - షెడ్యూలు ఆస్తి ఒంగోలు సబ్-రిజిస్ట్రార్‌లోని దస్తావేజు నెం. 7856/2014 ప్రకారం పతకమూరి బాల సుబ్రహ్మణ్యం, తండ్రి : బ్రహ్మయ్య పేరుతో కలదు. ప్రకాశం జిల్లా, ఒంగోలు సబ్ జిల్లా, ఒంగోలు మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలోని, ఒంగోలు గ్రామ అకౌంట్స్ సర్వే నెం. 256/2 మరియు 256/3 నందలి మొత్తం ఎ.5-00 సెంట్ల విస్తీర్ణములో ఎ.1-50 సెంట్ల విస్తీర్ణములో 263.2/9 చ॥గ॥ల విస్తీర్ణమునకు సంబంధించిన యావదాస్తి. దీనికి హద్దులు : **తూర్పు:** 18 అ॥ల వెడల్పుగల రోడ్డు -46 అ॥, **పడమర:** గంటా కొండ స్వామి మరియు ఇతరుల యొక్క భూమి -46 అ॥, **ఉత్తరం:** చెన్నకేశవస్వామి యొక్క భూమి -52 అ॥, **దక్షిణం:** దూటూకూరి కమల యొక్క స్థలము -51 అ॥. **పై హద్దుల మధ్యగల 2369 చ॥అ॥లు లేదా 32 గదులు 65 చ॥అ॥లు లేదా 263.29 చ॥గ॥లు లేదా 221.76 చ॥మీ॥ల విస్తీర్ణముగల ఖాళీ స్థలము ఆస్తి.**

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలకు ... [illegible] ... సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.

సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.

ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

(c) eenadu

రంగనాథుడి ఆలయంలో విష్వక్సేనుడికి పూజలు

కొండ బిట్రగుంట : గిరిప్రదక్షిణలో భక్తులు

బిలకూట క్షేత్రం.. పరవశించిన భక్త హృదయం

ప్రసన్నుడి, రంగనాథుడి బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

బిట్రగుంట, నెల్లూరు(సాంస్కృతికం), న్యూస్‌టుడే: బిలకూట క్షేత్రం కొండబిట్రగుంట ప్రసన్న వేంకటేశ్వరస్వామి, నెల్లూరులోని తల్పగిరి రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలకు గురువారం ఘనంగా అంకురార్పణ చేశారు. అంతకు ముందు కొండబిట్రగుంటలో గిరి ప్రదక్షిణ మహోత్సవం కనుల పండువగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం గోవింద నామస్మరణతో మార్మోగింది.

సేవల్లో కు.ని.కిపాట్లు

కోవూరు, న్యూస్‌టుడే: కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు వైద్యఆరోగ్యశాఖలో ఓ ప్రధానమైన విధి. ఏ పీహెచ్‌సీని సంప్రదించినా.. విధిగా చేయాల్సిందే. ఆ మేరకు లక్ష్యాలు ఉన్నాయి. ఇలాంటి సేవల్లోనూ నిర్లక్ష్యం తొంగి చూస్తుండటంతో ఇబ్బంది పడాల్సి వస్తోంది. వివరాల్లోకి వెళితే.. విడవలూరు మండలం ఊటుకూరుకు చెందిన ఓ మహిళకు ఇందుకూరుపేట మండలానికి చెందిన వ్యక్తితో వివాహమైంది. ఇటీవల ఆమె ఆడబిడ్డకు జన్మనిచ్చారు. కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించుకునేందుకు గురువారం తల్లితో కలిసి ఇందుకూరుపేట పీహెచ్‌సీకి వెళ్లారు. అక్కడ ఆమె ఆధార్ కార్డు పరిశీలించిన సిబ్బంది.. అందులో చిరునామా ఊటుకూరు గ్రామంలో ఉండటంతో.. కోవూరు సీహెచ్‌సీకి వెళ్లాలని సూచించారు. గురువారం కోవూరు సీహెచ్‌సీకి వెళ్లగా.. వైద్యాధికారిణి సెలవులో ఉన్నారు. దాంతో శస్త్రచికిత్స జరగలేదు. దాంతో చేసేది లేక ఇంటికి వెళుతున్నట్లు వారు తెలిపారు. దీనిపై సీహెచ్‌సీ సిబ్బందిని ఆరా తీయగా.. వైద్యురాలు రేపు వస్తుందని.. అప్పుడు రావాలని చెప్పామన్నారు.

మార్పు మంచికి.. క్షేమంగా ఇంటికి!

రోడ్డు ప్రయాణంలో మళ్లీ మళ్లీ అవే తప్పులు

ఈనాడు, నెల్లూరు: చిన్న చిన్న ఉల్లంఘనలే.. ఒక్కోసారి భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తోంది. కొత్త సెల్ భద్రంగా ఉండాలని రూ. 500 పెట్టి దానికి గార్డుకొనే మనం.. ప్రాణాలు నిలిపే శిరస్త్రాణం కొనుగోలుకు వెనకాడుతున్నాం. సీటు బెల్టు పెట్టుకోలేదని ఆపితే డబ్బు కోసం వేధింపులని ఈసడించుకుంటున్నారు. అనుకోని రీతిలో ప్రమాదం జరిగి ప్రాణాలు పోతే.. అయ్యో పెట్టుకుని ఉంటే ప్రాణాలు నిలిచేవని బాధపడతారు. ఒక్క విషయం నిబంధనలు విధించింది వాహనదారుడు క్షేమంగా ఇల్లు చేరడానికే.. ట్రాఫిక్ నియమాలపై చైతన్యం పెంచుకుని, సావధానంగా ఆలోచిస్తే.. అవన్నీ మన మంచికేనని అర్థమవుతుంది. వాటిని తూచ తప్పకుండా పాటిస్తే ప్రతి ఒక్కరూ భద్రంగా ఇంటికి చేరొచ్చు.

తెలిసి.. తెలిసి!

డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ప్రతి ద్విచక్ర వాహన చోదకుడు శిరస్త్రాణం ధరించాలని, వన్‌వేలో ప్రయాణించకూడదని, నో పార్కింగ్‌లో వాహనాలు ఉంచకూడదని తెలిసినా.. అమలుకు నోచుకోవడం లేదు. మళ్లీ మళ్లీ అవే తప్పులు చేస్తూ. పోలీసులకు చిక్కుతున్నారు. జరిమానాలు చెల్లిస్తున్నారు. నమోదవుతున్న కేసుల్లో అత్యధికం హెల్మెట్ ధరించనివే ఉంటున్నాయి. గత ఏడాదిలో ఏయే విభాగాల్లో ఎన్నెన్ని కేసులు నమోదయ్యాయి. దానికి కారణాలు, పరిష్కారాలు ఏమిటో చూద్దామా!

ఉల్లంఘన ☛ ఉల్లంఘించిన వారి సంఖ్య ₹ జరిమానా ? కారణాలు ● పరిష్కారం

నో పార్కింగ్

☛ 3,960 ₹ రూ.200 నుంచి రూ.1000

? నెల్లూరు నగరంలోని పలు వాణిజ్య సముదాయాల వద్ద సరైన పార్కింగ్ సౌకర్యాలు లేవు. రోడ్డు పైనే వాహనాలు నిలుపుతున్నారు.

● అంతర్గత రహదారుల్లో పార్కింగ్‌కు స్థలం కేటాయించాలి. ప్రధాన రహదారుల విస్తరణతో పాటు.. మార్కింగ్ గీసి.. ఆ మేరకు వాహనాలు నిలిపే వెసులుబాటు కల్పించాలి.

డ్రైవింగ్ లైసెన్స్ లేకపోవడం

☛ 1,984 ₹ రూ.200 నుంచి రూ.1000 వరకు

? అవగాహన లేమి, డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే ఉత్పన్నమయ్యే ఇబ్బందులు తెలియకపోవడం.

● ఉపయోగంపై అవగాహన కల్పించాలి. ప్రతి ఒక్కరూ లైసెన్సు తీసుకునేలా ప్రత్యేక మేళాలు పెట్టి అర్హులకు ఇవ్వాలి.

శిరస్త్రాణం ధరించకపోవడం

☛ 5,494 ₹ రూ.1000

? తలపై అదనపు బరువని, జుట్టు రాలిపోతుందనే అపోహ. పోలీసుల మెతక వైఖరి

● ధరించడం తప్పనిసరి చేయాలి. హెల్మెట్ పెట్టుకుంటేనే బంకుల్లో పెట్రోల్ విక్రయించేలా చర్యలు చేపట్టాలి.

సీటు బెల్టు పెట్టుకోక..

☛ 125 ₹ రూ.1000 వరకు

? నిర్లక్ష్యం.. కారు ప్రమాదానికి గురైతే ముందుకు ఢీకొని చనిపోయే వారే ఎక్కువ. సీటు బెల్టు ధరించటమే దీనికి పరిష్కారం.

● కారు డ్రైవరు, ముందు సీట్లోని వారు తప్పనిసరిగా పెట్టుకోవడాన్ని కచ్చితం చేయాలి.

సెల్‌ఫోన్ డ్రైవింగ్

☛ 1,258 ₹ రూ. 1000 చొప్పున

? పని తొందరలో.. వాహనం ఆపి మాట్లాడేంత తీరిక కూడా చాలా మందికి ఉండటం లేదు. ఫోన్ చెవిలో పెట్టుకుని వాహనం నడుపుతూ మాట్లాడేస్తున్నారు. ప్రమాదాలకు కారణమవుతున్నారు.

● భారీ జరిమానాలతో పాటు వాహనం సీజ్ చేసి కౌన్సెలింగ్ చేయాలి. రెండోసారి తప్పు చేస్తే లైసెన్సు రద్దు చేయాలి.

వివిధ విభాగాల్లో కేసులు! డ్రంక్ అండ్ డ్రైవ్ 5,031 | అతివేగం 3,176 | ప్రమాదకర డ్రైవింగ్ 1,258 | ఓవర్‌లోడ్ 289 | ఇతర ఉల్లంఘనలు 8,987

సర్వే చేస్తున్న ఈ-నారీలు

నారీ ప్రగతికి.. నవ్య దారులు!

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రతి కుటుంబంలో ఒక వ్యాపారవేత్త తయారు కావాలనే లక్ష్యంతో అడుగులు వేస్తున్న కూటమి ప్రభుత్వం- కొంత ముందుగానే.. 2026-27 ఆర్థిక సంవత్సరానికి మహిళా సభ్యుల కుటుంబ ఆర్థిక సర్వేను చేపట్టింది. దీని ఆధారంగా వచ్చే ఏడాది మహిళాభివృద్ధికి అవసరమైన జీవనోపాధుల కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయనుంది. ఈ-నారీమణులు చేస్తున్న ఈ సర్వే పర్యవేక్షణకు జిల్లాలో రెండు మండలాలకు ఒక వెలుగు ఏపీఎం, అయిదు మండలాలకు ఒక డీపీఎంను నియమించారు.

సేకరించే వివరాలు..

సభ్యురాలి పేరు, ఆదాయం, ఖర్చు, ప్రస్తుత ఆదాయ మార్గాలు, భవిష్యత్తు ప్రణాళిక, జీవనోపాధికి అవసరమైన రుణం, భర్త ఆదాయం, కుటుంబంలో సంపాదించే ఇతర వ్యక్తుల తదితర వివరాలు సేకరిస్తారు.

మార్చి నెలాఖరులోపు..

మార్చి నెలాఖరులోపు సర్వేను పూర్తి చేసి.. తాలూకా అధికారులకు నివేదిస్తారు. జిల్లా స్థాయిలో చర్చించిన అనంతరం.. నివేదికను ప్రభుత్వానికి పంపుతారు. దీని ఆధారంగానే 2026-27 ఆర్థిక సంవత్సరానికి మహిళా సంఘాల సభ్యులకు అవసరమైన నిధులు కేటాయిస్తారు. ఒక్కో మహిళకు వివిధ పథకాల ద్వారా తక్కువ వడ్డీకి రూ. 4 లక్షల నుంచి రూ. 5 లక్షల వరకు రుణం ఇవ్వనున్నట్లు అధికారులు చెబుతున్నారు.

జిల్లాలో సంఘాలు: 37,935
సభ్యులు: 3,75,697
ఈ-నారీలు: 3400

పకడ్బందీగా..

జిల్లాలో పకడ్బందీగా మహిళా ఆర్థిక సర్వే జరుగుతోంది. మహిళలు వ్యవసాయం, కూలీ పనులు, వ్యాపారం. ఇలా ఏ రంగంలో ఉన్నారో తెలుసుకుంటున్నాం. నివేదికను తయారు చేసి ఉన్నతాధికారులకు పంపిస్తాం. – నాగరాజకుమారి, డీఆర్‌డీఏ పీడీ

ఖాకీ ఉచ్చులో... కంత్రీ రాజేష్

ఈనాడు – అమరావతి, న్యూస్‌టుడే – పటమట : రెండు నెలలుగా తప్పించుకు తిరుగుతూ.. పోలీసులను ముప్పుతిప్పలు పెడుతున్న.. ఎండీఎంఏ కేసులో నిందితుడు రాజేష్ దొరికాడు. దేశమంతా తిరిగిన నిందితుడు ఎట్టకేలకు ఖాకీల వలకు చిక్కాడు. రెండు నెలల కిందట విజయవాడలో ఓ హోటల్‌లో డ్రగ్స్ తీసుకుంటూ పట్టుబడిన రాజేష్.. దొరికినట్లే దొరికి పరారయ్యాడు. ఎట్టకేలకు నిందితుడిని మాచవరం పోలీసులు గురువారం అరెస్టు చేసి కోర్టులో హాజరుపరచగా న్యాయాధికారి రిమాండ్ విధించారు.

దొరికినట్లే దొరికి...

నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డిపాలేనికి చెందిన రాజేష్.. బెంగళూరులో హోటల్ మేనేజ్‌మెంట్ చదువుతూ మధ్యలో ఆపేశాడు. అక్కడ ఎండీఎంఏ అలవాటైంది. స్నేహితులతో కలిసి తరచూ డ్రగ్స్ పార్టీలకు వెళ్లేవాడు. నిరుడు డిసెంబరు 21న మాచవరంలో ఓ హోటల్‌లో స్నేహితులతో ఎండీఎంఏ తీసుకుంటూ పోలీసులకు దొరికాడు. నిందితులను అదుపులోకి తీసుకుని స్టేషన్‌కు తరలించారు. కారు సరిగా పార్క్ చేయమని పోలీసులు అతనికి తాళాలు ఇవ్వగా.. వాహనంతో పరారయ్యాడు. తర్వాత ఎగ్జిక్యూటివ్ క్లబ్‌లో కారును వదిలేసి వెళ్లిపోయాడు.

2 నెలలు.. 9 ప్రాంతాలు

విజయవాడ నుంచి బస్సులో తెనాలి వెళ్లి.. అక్కడ రైలెక్కి నెల్లూరు చేరుకున్నాడు. స్నేహితులను కలిసి.. నగదు తీసుకున్నాడు. క్యాబ్ మాట్లాడుకుని నేరుగా పాండిచ్చేరి వెళ్లాడు. అక్కడే స్నేహితుడి వద్ద మూడు రోజులున్నాడు. వివిధ ప్రాంతాలు తిరిగి చివరగా బెంగళూరు వెళ్లి.. ఒక రోజు ఉండి విజయవాడ వచ్చాడు.

ఇన్‌స్టాలో చాటింగ్.. స్నేహితులకు ఫోన్లు..

బెంగళూరులో రాజేష్ స్నేహితురాలి ఫోన్లు, సామాజిక మాధ్యమాలపై పోలీసులు నిఘా పెట్టారు. ఫోన్, ఇన్‌స్టాగ్రామ్‌లో స్నేహితులతో సంభాషిస్తున్నాడు. రాజేష్ స్నేహితులకు కొత్త నెంబర్ నుంచి కాల్స్ రావడం గమనించి వాటిపై నిఘా ఉంచడంతో రాజేష్ కొత్త నెంబరు దొరికింది. ఆ నెంబరుకు రాజేష్ స్నేహితులతో పోలీసులు మాట్లాడించారు. నిందితురాలైన గ్రీష్మ ముందస్తు బెయిల్‌కు దరఖాస్తు చేయగా బెయిల్ వచ్చిందనీ.. నువ్వూ వచ్చి పిటిషన్‌పై సంతకం పెడితే బెయిల్ వస్తుందని చెప్పించారు. నిజమని నమ్మి బెజవాడ వచ్చి పోలీసులకు దొరికిపోయాడు. ఇంజినీరింగ్ విద్యార్థిని గ్రీష్మ ముందస్తు బెయిల్ కోర్టులో తిరస్కరణకు గురవగా.. ఆమె కూడా పరారీలోనే ఉంది.

మేయర్ పీఠం.. తెదేపా కైవసం

ఏకగ్రీవంగా దేవరకొండ సుజాత ఎన్నిక

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ పీఠాన్ని తెలుగుదేశం పార్టీ కైవసం చేసుకుంది. ఆ పార్టీ కార్పొరేటర్లంతా ఏకతాటిపైకి వచ్చి.. 53వ డివిజన్ కార్పొరేటర్ దేవరకొండ సుజాతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలోని డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం సమావేశ మందిరంలో నూతన మేయర్ ఎన్నికకు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రిసైడింగ్ అధికారిగా జేసీ మొగిలి వెంకటేశ్వర్లు వ్యవహరించారు. దేవరకొండ సుజాత పేరును రూప్‌కుమార్ యాదవ్ ప్రతిపాదించగా- మరో కార్పొరేటర్ నరసింహ గిరి బలపరిచారు. ప్రతిపక్షం నుంచి పోటీ లేకపోవడంతో ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు.

నూతనంగా ఎన్నికైన మేయర్ సుజాతను సత్కరిస్తున్న రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి

మేయర్‌గా ఎన్నికైన సుజాతకు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్‌తో పాటు ఇతర కార్పొరేటర్లు అభినందనలు తెలిపారు.

వైకాపా కార్పొరేటర్ల డుమ్మా

ఎన్నికకు వైకాపా కార్పొరేటర్లు డుమ్మా కొట్టగా- తెదేపాకు చెందిన 39 మందితో పాటు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి హాజరయ్యారు. మాజీ మేయర్ పొట్లూరి స్రవంతి పాల్గొనగా- గత సమావేశంలో ఆమెకు మద్దతుగా పోడియం ఎక్కిన వైకాపా కార్పొరేటర్లు.. ఈ ఎన్నికకు ముఖం చాటేశారు. దాంతో రెండు నిమిషాల్లోనే మేయర్ పదవి తెదేపా వశమైంది. గిరిజన బిడ్డ మేయర్‌గా బాధ్యతలు స్వీకరిస్తుంటే.. వైకాపా కార్పొరేటర్లు ఏమయ్యారని రూప్‌కుమార్ యాదవ్ ప్రశ్నించారు. గిరిజన మహిళ మేయర్‌గా ఉండాలని పోడియం వద్ద ప్లకార్డులు ప్రదర్శించిన వారంతా ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని మండిపడ్డారు. జరిగిన పరిణామాలను ప్రజలు గమనించాలని కోరారు. కార్పొరేషన్ ఎన్నికలు ఎప్పుడొచ్చినా.. కూటమి జెండా ఎగరడం ఖాయమని స్పష్టం చేశారు.

సర్వేయర్ పట్ల అసభ్య ప్రవర్తన

తహసీల్దార్‌పై సస్పెన్షన్ వేటు

అనంతసాగరం, న్యూస్‌టుడే: అనంతసాగరం మండలం తహసీల్దార్ జయవర్ధన్‌ను కలెక్టర్ హిమాన్షుశుక్లా సస్పెండ్ చేస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. కార్యాలయంలో సర్వేయర్‌గా పనిచేస్తున్న మహిళను లైంగికంగా వేధిస్తున్నాడని ఫిబ్రవరి 6వ తేదీన ఉన్నతాధికారులకు ఫిర్యాదు అందింది. దీనిపై డ్వామా పీడీ గంగాభవాని, ఐసీడీఎస్ పీడీ హేమాసుజన్ వారం క్రితం వచ్చి విచారణ చేశారు. ఈ నివేదిక ఆధారంగా తహసీల్దార్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. హెడ్‌క్వార్టర్స్ విడిచి వెళ్లకూడదని అందులో స్పష్టం చేశారు.

మాట కుంచెమై పలుకు

చిత్రాన్ని గీస్తున్న సానియా

ఉదయగిరి, న్యూస్‌టుడే: ఆ బాలికకు మాటలు రావు.. ఎదుటివారు చెప్పిందీ వినిపించదు. పుట్టుకతోనే దివ్యాంగురాలు. అయితేనేం.. కుంచెపట్టి చిత్రాలకు జీవం పోస్తూ.. తన భావాలను వెలువరిస్తూ భళా అనిపించుకుంటోంది. ఉదయగిరి పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏడో తరగతి విద్యార్థిని షేక్ సానియా. స్థానిక దిలావర్ భాయ్ వీధికి చెందిన అబ్దుల్, షమీపా నాల కుమార్తె. బిడ్డ పరిస్థితిని తలచుకుని ఆ తల్లిదండ్రులు కుంగిపోలేదు. చదువును దీపంగా చూపి ప్రోత్సహిస్తున్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చిత్రలేఖనంలో ప్రతిభ కనబరుస్తోంది. పేపర్ క్రాఫ్ట్స్ తయారీలోనూ భళా అనిపించుకుని ఇటీవల ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ప్రశంసలు అందుకుంది.

నేహా.. చదరంగంలో ఔరా

న్యూస్‌టుడే, నెల్లూరు(క్రీడా విభాగం): చిన్న వయసులోనే అంతర్జాతీయ స్థాయి ఫిడే రేటింగ్ పోటీల్లో పాల్గొని క్లాసికల్ ఫార్మాట్‌లో 1529 రేటింగ్‌ను సొంతం చేసుకోవడంతో పాటు తాజాగా కూటమి ప్రభుత్వం నిర్వహించిన శాప్‌లీగ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో కాంస్య పతకం దక్కించుకుని ప్రశంసలు అందుకుంటోంది నెల్లూరు నగరానికి చెందిన రాసపుత్ర నేహ. చదరంగంపై బిడ్డ ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు మోహన్ సింగ్, అశ్వినీలు.. శిక్షకులు వంశీకృష్ణ, సుధాశ్రీ వద్ద చేర్పించారు. నెల్లూరులోనే జరిగిన అఖిల భారత ఓపెన్ టోర్నీలో అండర్-13 విభాగంలో ప్రథమ స్థానం, గత ఏడాది ఆగస్టులో విజయవాడలో జరిగిన అంతర్జాతీయ ఓపెన్ ఫిడే రేటింగ్ టోర్నీలో క్లాసికల్ ఫార్మాట్‌లో 1529, బెంగళూరులో నిర్వహించిన పోటీల్లో ర్యాపిడ్ విభాగంలో 1408 అంతర్జాతీయ రేటింగ్ సాధించి.. ఔరా అనిపించుకుంది. మున్ముందు చదరంగంలో మరింతగా రాణించడమే నా లక్ష్యమని అంటోంది.

పన్ను చెల్లింపు.. క్యూఆర్ కోడ్‌తో సులువు

పొదలకూరు, న్యూస్‌టుడే: ఇంటి పన్నుతో పాటు ఇతర పన్ను వసూళ్లకు కూటమి ప్రభుత్వం వినూత్న ప్రయోగం చేపట్టింది. సచివాలయాల్లో క్యూఆర్ కోడ్‌ను ఏర్పాటు చేసి.. ప్రజలకు చెల్లింపులను సులభతరం చేసింది. పొదలకూరు సచివాలయంలో ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్‌ను డీపీవో వసుమతి గురువారం పరిశీలించారు. మండలంలోని వివిధ పంచాయతీలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఆమె.. రోజూ పంచాయతీరాజ్ కమిషనర్ పన్ను వసూళ్లపై సమీక్షిస్తున్నారని.. మార్చి చివరికల్లా వందశాతం వసూలు చేయకపోతే శాఖాపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో శేషగిరిరావు, పంచాయతీ కార్యదర్శులు యశ్వంత్‌సింగ్, త్రివేద్ తదితరులు పాల్గొన్నారు.

పొదలకూరు సచివాలయంలో క్యూఆర్ కోడ్‌ను పరిశీలిస్తున్న డీపీవో వసుమతి

జలవనరులకు జవసత్వాలు

మంత్రి ప్రకటనతో రైతుల్లో హర్షం

కండలేరు జలాశయాల వద్ద అవసరమైన సిబ్బంది లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. సంగం, నెల్లూరు బ్యారేజీల గేట్ల నిర్వహణ చూసే సాంకేతిక సిబ్బంది లేనేలేరు. 1.75 లక్షల ఎకరాలకు సాగునీటిని అందించే కనిగిరి జలాశయం వద్ద 20 మంది సిబ్బంది అవసరం కాగా.. ఒక్కరూ లేరు.

సంగం, న్యూస్‌టుడే: సాగునీటి రంగంలో లస్కర్ల పాత్ర ప్రధానం. వీరు సక్రమంగా విధులు నిర్వహిస్తే నీటి సరఫరా సజావుగా జరుగుతుంది. నిరంతర పర్యవేక్షణతో కాలువల స్థితిగతులు ఎప్పటికప్పుడు తెలిసిపోతాయి. అయిదేళ్లుగా జిల్లాలో వీరి జాడ లేకపోవడంతో ఏ మూల చూసినా అడ్డంకులు.. రైతులకు కష్టనష్టాలు ఎదురయ్యాయి. ఆక్రమణలు పెరిగిపోయాయి. ఈ తరుణంలో లస్కర్లను పొరుగు సేవల విధానంలో నియమించనున్నట్లు జలవనరులశాఖ మంత్రి నిమ్మల రామానాయుడు శాసనసభలో ప్రకటించారు. వారికి రోజువారీ ఇచ్చే రూ. 350 వేతనాన్ని రూ. 500కు పెంచుతామని చెప్పారు. దీంతో త్వరగా ఈ నిర్ణయం అమలైతే.. సాగునీటి నిర్వహణకు ఇబ్బందులు తొలగుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గత ప్రభుత్వ నిర్వాకంతో...

గతంలో లస్కర్ల స్థానంలో పొరుగు సేవల విధానంలో ఏటా రెండు దఫాలుగా తాత్కాలిక సిబ్బందిని నియమించేవారు. వారితో పనులు చేయిస్తుండేవారు. వైకాపా ప్రభుత్వం వచ్చాక.. నియామకాలు చేపట్టలేదు. దాంతో కాలువలు, రెగ్యులేటర్ల నిర్వహణ కరవై.. సరఫరాలో ఇబ్బందులు ఏర్పడ్డాయి. జిల్లాలో జలవనరులశాఖ పరిధిలో 130, తెలుగుగంగ, సోమశిల విభాగాల్లో మరో 50.. మొత్తం 180 మంది లస్కర్లుగా విధులు నిర్వహించేవారు. కొన్నేళ్లుగా వీరి నియామకాలు చేపట్టలేదు. వారికి ఇవ్వాల్సిన బకాయిలు చెల్లించలేదు. కూటమి ప్రభుత్వం గత ఏడాది రూ. 1.38 కోట్ల మేర చెల్లించింది.

223 మంది అవసరం

పెన్నా డెల్టా, కనుపూరు కాలువ, కండలేరు సిస్టం, చిన్నతరహా నీటి వనరులకు 223 మంది బాహ్యసేవల సిబ్బంది నియామకాలకు ప్రతిపాదించాం. ప్రభుత్వం నుంచి అనుమతి రావాల్సి ఉంది. – దేశినాయక్, ఎస్‌ఈ, జలవనరులశాఖ

ఆక్రమణలు తేల్చినా.. కాలయాపన

కొత్తగుంట వ్యవహారం మరోసారి తెరపైకి

వెంకటాచలం, న్యూస్‌టుడే: వెంకటాచలం మండలం గొలగమూడిలోని కొత్త గుంట స్థలం ఆక్రమణలు నిజమేనని తేల్చిన రెవెన్యూ అధికారులు.. కోర్టు ఆదేశాల మేరకు సర్వే చేసి.. మొత్తం స్థలానికి హద్దులు ఏర్పాటు చేసి.. ఆక్రమణదారులకు రెండుసార్లు నోటీసులు ఇచ్చారు. సరైన ఆధారాలు చూపించకపోవడంతో.. వాటిని తొలగించేందుకు పంచాయతీ అధికారులు చర్యలకు ఉపక్రమించారు. వారం రోజుల్లో తొలగించాలని గురువారం ఉత్వర్వులు జారీ చేశారు. దీంతో కేవలం కోర్టుకు నివేదించి సరిపెడతారా? ఆక్రమణలు తొలగిస్తారా? అన్న ఉత్కంఠ నెలకొంది.

2.20 ఎకరాల్లో..

సర్వే నంబరు 58లో కొత్తగుంట స్థలం 2.20 ఎకరాలు ఉండగా- గతంలో ఇక్కడున్న పెద్ద గుంత కాలక్రమంలో కనుమరుగైంది. కొందరు పైతట్టు పూడ్చి అక్రమ నిర్మాణాలు చేపట్టగా.. మరికొందరు ప్రహరీలు నిర్మించారు. ఇక్కడ అంకణం రూ. లక్ష నుంచి రూ. 1.50 లక్షల వరకు ఉంది. మిగిలిన స్థలాన్ని అయినా పరిరక్షించుకోవాలని భావించిన గ్రామస్థులు.. కలెక్టర్ వరకు పలుమార్లు ఫిర్యాదు చేశారు. ఆ క్రమంలో అక్రమ నిర్మాణాలు నిలిపివేయాలని సూచించినా.. ఆక్రమణదారులు లెక్క చేయలేదు. దాంతో హైకోర్టులో ప్రజాహిత వ్యాజ్యం దాఖలైంది. న్యాయస్థానం ఆక్రమణలు తేల్చాలని గత ఏడాది డిసెంబరులో కలెక్టర్‌ను ఆదేశించింది. దాంతో రెవెన్యూ అధికారులు సర్వే చేసి.. మొత్తం 11 మంది.. 251 అంకణాలు (41.5 సెంట్లు) ఆక్రమించినట్లు గుర్తించారు. హద్దులు ఏర్పాటు చేసి.. పంచాయతీకి అప్పగించారు.

వారంలో తొలగించాలని..

ఆక్రమణదారులు ఈనెల 13న గ్రామ పంచాయతీకి హాజరై వివరణ ఇచ్చారు. వాటిని పరిశీలించిన అధికారులు గురువారం తాకీదులు ఇచ్చారు. 'మీరు వినిపించిన వాదనలు, స్టేట్‌మెంట్లు పరిశీలించగా.. సదరు భూమి పూర్వీకుల నుంచి సంక్రమించిందని చెబుతున్నారే గానీ.. హక్కును ధ్రువీకరిస్తూ.. చట్టపరమైన ఆధారాలు చూపలేదు. దాంతో మీ వివరణ తిరస్కరిస్తున్నాం. ప్రభుత్వ భూమిని ఆక్రమించి.. అక్రమ నిర్మాణాలు చేపట్టారని భావిస్తూ.. వారం రోజుల్లో తొలగించాలి' అని పేర్కొన్నారు.

● దీనిపై ఎంపీడీవో కల్పన స్పందిస్తూ.. కొత్తగుంట ఆక్రమణదారులకు నోటీసులు జారీ చేశామని, వారం రోజుల్లోగా తొలగించాలని, లేకుంటే తదుపరి చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

ఏదండీ బస్సు.. నిరీక్షణతో విసుగు

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: నెల్లూరు నగరంలోని ఆత్మకూరు బస్టాండ్‌లో బస్సులు లేక ప్రయాణికులు ప్లాట్‌ఫారాలపై నిరీక్షించాల్సి వచ్చింది. గురువారం సాయంత్రం వందలాది మంది ప్రయాణికులతో కిటకిటలాడుతున్నా.. ఒక్క బస్సు లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లే వారు ఇబ్బందులు పడ్డారు. దీనిపై నెల్లూరు-2 డిపో మేనేజరు కరీమున్నీసా వివరణ కోరగా.. బస్సులన్నీ షెడ్యూల్ ప్రకారమే నడుస్తున్నాయని, సాయంత్రం సమయంలో ఎక్కడైనా ట్రాఫిక్‌లో చిక్కుకుని ఉంటే రావడం కాస్త ఆలస్యమై ఉంటుందని అన్నారు.

రైళ్లలో దొంగతనం.. ఇతర రాష్ట్రాల్లో జూదం

ఖతర్నాక్ సోదరుల అరెస్టు

నెల్లూరు(నేర విభాగం), న్యూస్‌టుడే: రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్న ఖతర్నాక్ సోదరులను నెల్లూరు రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 18 లక్షల విలువైన సొత్తును స్వాధీనం చేసుకున్నారు. వివరాలను గురువారం రైల్వే డీఎస్పీ జి. మురళీధర్ వెల్లడించారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరానికి చెందిన కె.హర్ష, కోమల్ అన్నదమ్ములు. జల్సాలకు అలవాటుపడి నగదు కోసం రైళ్లలో దొంగతనాలకు పాల్పడుతున్నారు. ప్రయాణికులు ఆదమరిచిన సమయంలో వారి సంచుల్లోని బంగారు ఆభరణాలు, సెల్‌ఫోన్లు దొంగలిస్తారు. అనంతరం రాజమహేంద్రవరం వెళ్లి.. తెలిసిన వారి ద్వారా ఆభరణాలను కరిగించి.. ముడి బంగారాన్ని మార్కెట్‌లో విక్రయించి సొమ్ము చేసుకుంటారు. ఇతర రాష్ట్రాల్లో జూదం ఆడుతున్నారు. ఈ నెల పదో తేదీ పద్మావతి ఎక్స్‌ప్రెస్‌లో 12 గ్రాములు, 12న కాకినాడ ఎక్స్‌ప్రెస్‌లో 36 గ్రాముల దండలు అపహరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కావలి, గూడూరు రైల్వే పోలీసులు కేసు నమోదు చేశారు.

అలా... చిక్కారు

నెల్లూరు రైల్వే సీఐ ఎ.సుధాకర్ నేతృత్వంలో నిఘా పెట్టి.. బుధవారం కావలి రైల్వే స్టేషన్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న నిందితులను అదుపులోకి తీసుకున్నారు. గత ఏడాది తుని, నెల్లూరు, గూడూరు పరిధిలోనూ పలు దొంగతనాలతో నిందితులకు సంబంధం ఉందని డీఎస్పీ తెలిపారు. ఆభరణాలు కరిగించేందుకు సహకరిస్తున్న వ్యక్తులను గుర్తిస్తున్నామన్నారు. నిందితులను అరెస్టు చేసిన సీఐ ఎ. సుధాకర్, ఆర్పీఎఫ్ ఇన్‌స్పెక్టర్ మధుబాబు, కావలి, గూడూరు, నెల్లూరు రైల్వే ఎస్సైలు వెంకట్రావ్, చెన్నకేశవ, హరిచందన సిబ్బందిని డీఎస్పీ అభినందించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
జోనల్ కార్యాలయం, తిరుపతి
2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

టెండరు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని

1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటీ అస్సెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.

వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తుంది.

ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండర్‌కు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేది: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.

ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ నకు కలదు

సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

సం/- జోనల్ హెడ్, తిరుపతి

పెళ్లికొచ్చినా.. అదే తీరు!

అభిమానులకు అభివాదం చేస్తున్న జగన్

ఈనాడు, నెల్లూరు: వైకాపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గురువారం నెల్లూరు రూరల్ కనుపర్తిపాడులో జరిగిన ఓ వివాహానికి హాజరవగా- ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు యథావిధిగా హల్‌చల్ చేశారు. వివాహ వేదిక వీపీఆర్ కన్వెన్షన్ సెంటర్ బయట హడావుడి చేశారు. జగన్ తిరుగు ప్రయాణమవుతున్న సమయంలో హెలికాప్టర్ దగ్గకు వెళ్లేందుకు బారికేడ్లను నెట్టివేశారు. పరిస్థితి చేయిదాటి పోకుండా రోప్ పార్టీ సాయంతో అడ్డుకోవడంతో పాటు అదుపు చేసేందుకు పోలీసులు లాఠీలకు పని చెప్పారు.

వంతెన.. యాతన

మండలంలోని బ్రాహ్మణక్రాక నుంచి కొత్తపాలెం వెళ్లే రహదారిపై కృష్ణాపాడు వద్ద ఉబ్బల వాగుపై చప్టా శిథిలావస్థకు చేరింది. నిత్యం ఈ మార్గంలో వందలాది వాహనాలు వెళుతుంటాయి. వంతెనపై గుంతల్లో తరచూ ఇరుక్కుపోవడంతో రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. ర.భ ఏఈ అహ్మద్‌బాషా మాట్లాడుతూ మరమ్మతులకు చర్యలు తీసుకుంటామన్నారు.

– న్యూస్‌టుడే, జలదంకి

సఖి బృందం విచారణ

కావలి: పట్టణంలోని పురపాలక పాఠశాలలో ఇద్దరు బాలికల పట్ల నూడుల్స్ విక్రేత అసభ్యకరంగా ప్రవర్తించిన ఘటనపై అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. గురువారం సఖి ఒన్‌స్టాప్ సెంటర్ ప్రతినిధి షానవాజ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అలీం, శారద, తదితరులు ఆ పాఠశాలను సందర్శించారు. నిందితుడి వివరాలు సేకరించారు. అనంతరం రెండో పట్టణ పోలీసుస్టేషన్‌కు వెళ్లి కేసు విషయమై ఆరా తీశారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన అంతో ఇంతో ఒత్తిడిని పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, ఆత్మస్థైర్యం, మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

నిధుల లేమి.. ప్రాజెక్టులు కనరేమీ?

ప్రతిపాదనల్లోనే ప్రగతి

కనిగిరి రిజర్వాయర్ ప్రధాన గేట్ల దుస్థితి

జిల్లాలో సాగు, తాగునీరు అందిస్తున్న కనిగిరి, సర్వేపల్లి జలాశయాలు నిధుల లేమితో అభివృద్ధికి దూరంగా ఉన్నాయి. ప్రగతి ప్రతిపాదనల్లోనే ఉండిపోయింది. రిజర్వాయర్ల ఆనకట్టలు బలహీనంగా ఉన్నాయి. పూడిక పేరుకుపోయి నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

– న్యూస్‌టుడే, నెల్లూరు (రవాణా)

ఈనాడు పరిశీలన

కనిగిరి రిజర్వాయర్.. కోవూరు, కావలి నియోజకవర్గాల్లో 1.47 లక్షల ఎకరాలకు సాగునీరు, ఏడు మండలాలకు తాగునీరు అందిస్తోంది. దీన్ని 1960లో బ్రిటిష్ పాలకులు నిర్మించారు. అప్పట్లో రిజర్వాయర్ సామర్థ్యం ఆరు టీఎంసీలు ఉండగా.. పూడిక పేరుకుపోయి.. ప్రస్తుతం రెండు టీఎంసీలకు చేరింది. ఆనకట్ట పరిస్థితి అధ్వానంగా తయారైంది. కొన్నిచోట్ల కట్ట దెబ్బతినింది. ప్రధాన గేట్లు తుప్పు పడుతున్నాయి. వైకాపా ప్రభుత్వం ఐదు సంవత్సరాలు రిజర్వాయర్ గురించి పట్టించుకున్న దాఖలాలు లేవు. కూటమి ప్రభుత్వంపై రైతులు ఆశలు పెట్టుకున్నారు.

అసంపూర్తిగా పనులు

సర్వేపల్లి రిజర్వాయర్ సర్వేపల్లి, నెల్లూరు రూరల్, కోవూరు నియోజకవర్గాల్లో లక్ష ఎకరాలకు సాగునీరు.. 27 గ్రామాలకు తాగునీరు, కృష్ణపట్నం పోర్టుతో పాటు పలు పరిశ్రమలకు తాగునీరు అందిస్తోంది. ఇంతటి ప్రాధాన్యం ఉన్న రిజర్వాయర్ పరిస్థితి అధ్వానంగా ఉంది. 2015లో భారీ వర్షాలకు కట్ట దెబ్బతినింది. అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కట్టను పరిశీలించి, పటిష్ఠం చేయాలని రూ.11 కోట్లు విడుదల చేయించారు. బిల్లులు సకాలంలో రాకపోవడంతో పనులు సగంలో ఆపివేశారు. వైకాపా ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పట్టించుకోలేదు. రిజర్వాయర్ కట్ట ఆరున్నర కిలోమీటరు ఉంటుంది. ఇప్పటి వరకు కిలోమీటరు వరకే పనులు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరు చేయాలని రైతులు కోరుతున్నారు.

రూ.100 కోట్లతో ప్రతిపాదనలు

కనిగిరి, సర్వేపల్లి రిజర్వాయర్లను పటిష్ఠం చేయాలని రూ.100 కోట్లతో అంచనాలు వేసి ప్రభుత్వానికి పంపించాం. అనుమతులు వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తాం.

–దేశినాయక్, జలవనరులశాఖ ఎస్ఈ

బాలికలు.. విజయదుర్గలు

ఖోఖోలో కేజీబీవీ విద్యార్థినుల సత్తా

న్యూస్‌టుడే, దుత్తలూరు

వారంతా నిరుపేద కుటుంబాలకు చెందిన వారు.. చదువుకోవాలని ఆశ.. కానీ తల్లిదండ్రులకు స్థోమత లేకపోవడంతో కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో చేరారు. చక్కగా చదువుకుంటున్నారు. మరోవైపు ఆసక్తి ఉన్న ఆటల్లో సాధన చేస్తున్నారు. పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తున్నారు. ప్రతిభావంతులుగా గుర్తింపు పొందారు నందిపాడులోని కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయం విద్యార్థినులు. విద్యాలయం ప్రత్యేకాధికారిణి అంజనీదేవి, వ్యాయామ ఉపాధ్యాయురాలు సుమతి శిక్షణలో వీరు ఖోఖోలో పతకాలు సాధిస్తున్నారు. రాష్ట్ర స్థాయిలో పేరు తెచ్చుకున్నారు.

క్రీడలంటే ఇష్టం

నా పేరు **వర్షిణి.** 9వ తరగతి చదువుతున్నాను. చిన్నతనం నుంచే క్రీడలంటే ఎంతో ఇష్టం. కస్తూర్బా విద్యాలయంలో చేరిన తరువాత నా ఆసక్తిని గమనించి ఉపాధ్యాయినులు ఖోఖోలో తర్ఫీదు ఇచ్చారు. పోటీల్లో సత్తా చాటాను. 17 సంవత్సరాల లోపు విభాగంలో రాష్ట్ర స్థాయి జట్టుకు ఎంపికవడం సంతోషంగా ఉంది. జాతీయ స్థాయిలో రాణించి మంచి క్రీడాకారిణిగా ఎదగాలని ఉంది.

ఖోఖో అంటే ఆసక్తి

నా పేరు **నవ్య.** సీనియర్ ఇంటర్ చదువుతున్నాను. ఆరో తరగతి నుంచి ఈ విద్యాలయంలో చదువుకుంటున్నాను. ఖోఖోపై ఆసక్తితో నేర్చుకుంటున్నాను. ఉపాధ్యాయినుల ప్రోత్సాహంతో జిల్లా స్థాయిలో రాణించి రాష్ట్ర స్థాయికి ఎంపికవడం ఆనందంగా ఉంది. క్రీడల కోటాలో ప్రభుత్వం ఉద్యోగం సాధించాలన్నదే నా లక్ష్యం.

వ్యాయామ ఉపాధ్యాయురాలు కావాలని..

నా పేరు **పూజ.** మాది నిరుపేద కుటుంబం. కస్తూర్బాగాంధీ విద్యాలయం బాసటగా నిలిచింది. ఖోఖోలో ఇష్టం ఉండడంతో సాధన చేస్తున్నాను. వ్యాయామ ఉపాధ్యాయురాలి సూచనలతో మెలకువలు నేర్చుకున్నా. జిల్లా స్థాయి పోటీల్లో పతకాలు సాధించా. రాష్ట్ర స్థాయిలో ప్రతిభ చాటా. జాతీయ స్థాయిలో రాణించాలని శ్రమిస్తున్నా. వ్యాయామ ఉపాధ్యాయురాలి ఉద్యోగం సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నా.

వామ్మో.. వాగులో మొసలి

కొండాపురం, న్యూస్‌టుడే: వాగులో మొసలి కనిపించడంతో సాయిపేట పంచాయతీ మక్కెనవారిపాలెం వాసులు హడలిపోతున్నారు. బుధవారం గ్రామానికి సమీపంలో ఉన్న వాగులో గేదెలపైకి రావడంతో భయాందోళనతో కాపరులు గ్రామానికి చేరుకున్నారు. ఈ విషయాన్ని గ్రామానికి చెందిన టెలికం సలహా కమిటీ డైరెక్టర్ తాటికొండ అనూష దృష్టికి తీసుకెళ్లగా.. ఆమె ఫారెస్టు అధికారులకు సమాచారం అందించారు. దీంతో గురువారం కావలి సెక్షన్ అధికారి శేషయ్య, ఎఫ్‌బీవోలు మాల్యాద్రి, సంపత్‌కుమార్ వాగు వద్దకు వెళ్లి పరిశీలించారు. రాళ్లపాడు జలాశయం గేట్లు ఎత్తినప్పుడు వచ్చి ఉంటుందని నిర్ధారించారు. పంచాయతీ పరిధిలో దండోరా వేయించాలని సూచించారు. ఈ విషయమై సెక్షన్ అధికారి శేషయ్యను అడగ్గా.. వాగు ప్రవాహం కొనసాగుతుందని అదే కొద్ది రోజులకు వెళ్లిపోతుందన్నారు. అప్పటివరకు ప్రజలు జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు.

మన డబ్బులు- మన లెక్కలపై అవగాహన

యాప్ గురించి వివరిస్తున్న అంకయ్య

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: పట్టణాల పరిధిలోని పొదుపు సంఘాల సభ్యులు మన డబ్బులు- మన లెక్కలపై అవగాహన కలిగి ఉండాలని మెప్మా పీడీ లీలారాణి తెలిపారు. గురువారం కార్యాలయంలో మెప్మా సిబ్బందికి అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మా తయారు చేసిన మహిళా ఆకాశం యాప్‌లో లెక్కలన్నీ సరిచూసుకునే విధంగా ఉండాలన్నారు. సంఘం, సభ్యుల లెక్కలన్నీ త్వరితగతిన సభ్యులకు అర్థమయ్యేలా శిక్షణ ఇవ్వాలని, మహిళా యాప్‌లో ఉన్న లోటుపాట్లను సరిచేయాలని తెలిపారు. ప్రతి ఎస్ఎల్ఎఫ్ ఆర్పీ, లీడర్లకు శిక్షణ ఇచ్చి ప్రతి సభ్యురాలి సమాచారం వచ్చే విధంగా పారదర్శకంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన మన డబ్బులు- మనలెక్కలు కార్యక్రమాన్ని అన్ని పట్టణాల్లో విజయవంతానికి కృషి చేయాలన్నారు. టీఈ ఐబీ అంకయ్య, ఎంఐఎస్ శంకర్ పాల్గొని యాప్‌లో డేటాను ఏ విధంగా పొందుపరచాలో సీవోలు, సీఎంఎంకు వివరించారు. కార్యక్రమంలో సీఎంఎంలు, సీవోలు, డీఈవో, టీఎల్ఎఫ్ ఆర్పీలు పాల్గొన్నారు.

ఆరోతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

కలిగిరి, న్యూస్‌టుడే: *2026-27 విద్యా సంవత్సరానికి స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరోతరగతిలో ప్రవేశాలకు అర్హులైన విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ ఎ.శ్రీను తెలిపారు. ప్రస్తుతం అయిదో తరగతి చదువుతున్న విద్యార్థులు అర్హులని, మార్చి నెలాఖరు వరకు దరఖాస్తుల నమోదుకు గడువు ఉందన్నారు. ఏప్రిల్ 12న ప్రవేశ పరీక్ష నిర్వహించి, రోస్టర్ విధానంలో సీట్లు కేటాయిస్తామన్నారు.*

కమిషనర్, సెక్రటరీలకు స్పెషల్ గ్రేడ్

నెల్లూరు (టౌన్): రాష్ట్ర ప్రభుత్వం గురువారం పది మంది అధికారులకు స్పెషల్ గ్రేడ్ ఇచ్చింది. జిల్లాలో నెల్లూరు నగరపాలకసంస్థ కమిషనర్ నందన్, సెక్రటరీ శ్రీలక్ష్మీలకు గ్రేడ్-1 నుంచి స్పెషల్ గ్రేడ్ ఇచ్చారు. వారిని అధికారులు అభినందించారు.

రైస్‌మిల్లు యజమానులతో మాట్లాడుతున్న జేసీ మొగిలి వెంకటేశ్వర్లు

బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: ధాన్యం సేకరణ మొదలవుతున్న నేపథ్యంలో మిల్లర్లు అందరూ బ్యాంకు గ్యారంటీలు సమర్పించాలని జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు తెలిపారు. గురువారం నగరంలోని పలు రైసు మిల్లులను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అవసమైన గోనె సంచులను రైసు మిల్లుల వద్ద అందుబాటులో ఉంచుకుని ధాన్యం కొనుగోలు కేంద్రం వారు అడిగిన వెంటనే పంపించేలా సిద్ధం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డీసీసీబీ ఛైర్మన్ ధనుంజయరెడ్డి

రైతులకు సేవలు చేరువ చేసేందుకు కృషి

నెల్లూరు(నవాబుపేట), న్యూస్‌టుడే: వాణిజ్య బ్యాంకులకు దీటుగా అన్ని రకాల రుణాలను అందిస్తున్నామని, రైతులు, ఖాతాదారులకు మరింత చేరువయ్యేలా సేవలందించేందుకు కృషి చేస్తున్నట్లు కేంద్ర సహకార బ్యాంక్ ఛైర్మన్ ధనుంజయరెడ్డి పేర్కొన్నారు. ఆయన అధ్యక్షతన నగరంలోని బ్యాంకు ప్రధాన కార్యాలయంలో గురువారం పాలకవర్గ సమావేశం, అనంతరం సహకార బ్యాంక్ మహాజన సభ జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ఉమ్మడి నెల్లూరు జిల్లాలోని 46 మండలాల పరిధిలో జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 23శాఖలు, 81 పీఏసీఎస్‌లు, 297 ఇతర సహకార సంఘాల ద్వారా వ్యవసాయ, వ్యవసాయేతర కార్యక్రమాలకు రుణాలు అందిస్తూ గ్రామీణ ప్రాంత ప్రజలు, రైతులకు మరింత చేరువ అవుతున్నట్లు తెలిపారు. పొగాకు రైతులు, అగ్రిక్లినిక్స్, అగ్రి బిజినెస్ సెంటర్‌లకు రుణాలు ఇస్తామన్నారు. దక్కిలి, ఇందుకూరుపేట, కొత్తూరు, కాకుపల్లిలో త్వరలో బ్యాంక్ నూతన శాఖలు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో బ్యాంక్ సీఈవో శ్రీనివాసరావు, డీసీవో గురప్ప, ఏపీసీఏబీ అధికారి లావణ్య, సహకార సంఘాల అధ్యక్షులు, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

కల్వర్టు ఎంత ఎత్తో ?

ఇది ఐడీఎస్ఎంటీ కాలనీలోని ఓ రహదారి. అక్కడ మధ్యలో ఉన్న కల్వర్టు ఎత్తుగా నిర్మించారు. ముందుగా మట్టి రోడ్డులో ఉన్న ఆ ప్రాంతంలో కల్వర్టుపైకి వాహనాలు చేరుకోవాలంటే కష్టంగా ఉంది. ఇక వర్షాలు కురిస్తే మరిన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

– న్యూస్‌టుడే, కావలి

సమాచార స్రవంతి

బంగారం ధరలు

గ్రాముధర:	రూ. 15,265
(3 శాతం జీఎస్టీ కలిసిన ధర)	
సవర ధర:	రూ. 1,22,120
వెండి గ్రాము :	రూ. 282. 80

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్ ధరలు

బ్రాయిలర్	144
లేయర్	90
బ్రాయిలర్స్	256
బ్రాయిలర్ స్కిన్‌లెస్	284
లేయర్ మాంసం	153

చేప..చేప.. ఎప్పుడంటూ?

న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు

బుచ్చిరెడ్డిపాళెంలోని కనిగిరి రిజర్వాయర్ తెల్లచేపలకు ప్రసిద్ధి కానీ ప్రస్తుతం బొచ్చె, గెండి చేపలకంటే ఎక్కువగా పైలెట్, జిలేబీ, కాకిగెండి తక్కువ రకం చేపలే లభిస్తున్నాయి. జలాశయం,చెరువుల్లో చేప పిల్లలు వదలడాన్ని అధికారులు ఏళ్ల క్రితమే మరిచిపోయారు. మత్స్యకార సంఘాలు నిధులు చెల్లించలేదని, టెండర్లు ఆలస్యమయ్యాయంటూ రకరకాల కారణాలు చెబుతూ మిన్నకుండిపోతున్నారు.

- ఈ విషయమై మత్స్యశాఖ ఏడీ చాన్‌బాషా మాట్లాడుతూ.. కనిగిరి రిజర్వాయర్‌లో లీజు సమస్యలున్నాయి. టెండర్లు ఆలస్యమవడంతో కొన్ని చెరువుల్లో చేపలు విడుదల చేయలేదన్నారు.

మూడునెలలు దాటినా..

- నెల్లూరు జిల్లా వాతావరణ పరిస్థితుల ప్రకారం నవంబరులో చేప పిల్లలను చెరువుల్లో విడిచిపెట్టాలి. ఈ సమయంలో వదిలితే అవి ఎదగడానికి సహజసిద్ధమైన ఆహారం(ప్లవకాలు) సంవృద్ధిగా లభిస్తుంది. ఫిబ్రవరి వచ్చినా ఇంకా అధికారులు ఆయాచోట్ల విడుదల చేయలేదు.
- కోవూరు నియోజకవర్గంలో.. ముఖ్యంగా కనిగిరి రిజర్వాయర్, గంగపట్నం, చౌకిచర్ల, కోవూరు, విడవలూరు, వరిణి- దండిగుంట తదితర చెరువుల్లో నాలుగైదు సంవత్సరాల నుంచి ఒక్కచేప పిల్లను వదల్లేదు. దీంతో నియోజకవర్గంలో ఉన్న సుమారు 460 మంది మత్స్యకారులు తమ వృత్తి చేసుకోలేక ఇతర కూలి పనులకు వెళుతున్నారు.

కావలి పురపాలక సంఘం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన

ఆర్.ఓ.సి.నెం.542/2025/ఇ1 తేది: 26-02-2026

కావలి పురపాలక సంఘము - ఇంజినీరింగ్ విభాగము - జనరల్ నిధులు నుండి రూ.103.00 లక్షలు మరియు SCSP నిధులు నుండి 2.70 లక్షలతో టెండరు నెం. 67, 86 నుండి 88 వరకు 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ ఆన్‌లైన్ టెండర్లు కోరబడుచున్నవి. బిడ్ డాక్యుమెంట్స్ డౌన్‌లోడ్ ప్రారంభ తేది మరియు సమయం 25-02-2026 సా.గం. 07.00ల నుండి. బిడ్ స్వీకరించుటకు చివరి తేది మరియు సమయం 13-03-2026. ఉ.గం.10.30ల వరకు. మిగతా వివరములు www.apeprocurement.gov.in. నందు సంప్రదించవలెను. సంప్రదించవలసిన సెల్ నెం. 94946 98929

సం/- కమీషనరు, కావలి పురపాలక సంఘం

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, 3వ అంతస్తు, కెఫెసి మేడమీద, సూర్యప్రకాష్ స్క్వేర్, గురునానక్ నగర్ రోడ్డు, ఎన్.టి.ఆర్.జిల్లా, విజయవాడ - 520008. ఆంధ్రప్రదేశ్. ఫోన్ :0866-2546922

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ పి. శ్రావణ్ కుమార్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం. : 81217 65159

వాహనముల తనిఖీ కొరకు : 90040 84875

ఇ-వేలం ద్వారా వాహనములు అమ్మకం (హైపోథికేషన్)

ఈ దిగువ ఉదహరించిన ఋణగ్రహీత వాహనముల కొనుగోలు కొరకు ఋణసౌకర్యము వినియోగించుకున్నారు. ఋణగ్రహీత ఋణము యొక్క వాయిదాలు చెల్లించుటలో విఫలమైనారు. కావున బ్యాంకు వారిచే సదరు వాహనములు జప్తు చేయబడి ఆన్‌లైన్ వేలం ద్వారా వేలం వేయుటకు ఈ దిగువ తేదీన నిర్ణయించటమైనది.

ఋణగ్రహీత(ల) పేరు : శ్రీ ఒగ్గు ఓంకార్, తండ్రి : మల్లికార్జున్ ఒగ్గు, పల్లమాల గ్రామం, పల్లిపేడు, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా - 524413.

వ.సం.	రిజిస్ట్రేషన్ నెం.	కంపెనీ / ఫ్యూయల్	మోడల్	రిజర్వు ధర	ధరావత్తు
1	AP 39 UM 0694	TATAMOTORS LTD/ DIESEL/ OMINI BUS	SEP - 2022	Rs. 18,00,000/-	Rs. 1,80,000/-
2	AP 39 UM 0693	TATAMOTORS LTD/ DIESEL/ OMINI BUS	SEP - 2022	Rs. 18,00,000/-	Rs. 1,80,000/-

వాహనములు తనిఖీ చేయు ప్రదేశం: యునిక్ మోటార్స్, పురానాపూర్, నెల్లూరు.

ఇ-వేలం తేది మరియు సమయం : 12-03-2026 ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

బిడ్ పెంపుదల : బిడ్డర్స్ వారి ఆఫర్ ధరలను రూ.10,000/-లతో గుణింపులో హెచ్చించవలెను.

నియమ నిబంధనలు : 1) వాహనములను "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు " అక్కడ ఏమున్నదో అదే" అను పద్ధతిలో వేలం వేయబడును. 2) రిజర్వు ధరకన్నా తక్కువ ధరకు వాహనములు అమ్మబడవు. 3) విజయవంతమైన పాటదారుడు అంగీకరించిన అమ్మకపు ధరలో కనీసం (10+15) 25% తక్షణమే చెల్లించవలెను. మిగిలిన సొమ్మును 15 రోజులలోపు చెల్లించని పక్షంలో ఎటువంటి నోటీసు లేకుండా అప్పటి వరకు చెల్లించిన మొత్తమును కోల్పోవుదురు. 4) విజేత బిడ్డరు పేరుపై వాహనములు బదిలీ చేయుటకు సంబంధించి సంబంధిత అన్ని ఖర్చులు విజేత బిడ్డరు మాత్రమే భరించవలెను. తేది: 02-03-2026 నుండి తేదీ: 11-03-2026 వరకు బ్యాంకు పనివేళల యందు వాహనములు తనిఖీ చేసుకొనవచ్చును. 5) ట్యాక్స్ నిబంధనల ప్రకారం జిఎస్‌టి & టిసిఎస్ వర్తిస్తాయి. 6) ఎటువంటి కారణం చూపకుండానే వేలం వాయిదా వేయుటకు, రద్దు చేయుటకు బ్యాంకు వారికి అధికారం కలదు. 7) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్: www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance యొక్క వెబ్‌పోర్టల్:https://baanknet.com/eauction-psb/bidder-registration, టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 8291220220ను సంప్రదించండి.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలనీ సూచించటమైనది.

తేది : 26-02-2026, ప్రదేశం : విజయవాడ సం/- అధీకృత అధికారి, SBI, SARB, విజయవాడ

మనస్తాపంతో వృద్ధుడి బలవన్మరణం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: మనస్తాపంతో వృద్ధుడు భవనంపై నుంచి దూకి బలవన్మరణానికి పాల్పడ్డాడు. ఈ ఘటన గురువారం నెల్లూరుగ్రామీణ నియోజకవర్గంలో చోటు చేసుకుంది. పోలీసుల కథనం మేరకు.. స్థానిక నారాయణ ఆసుపత్రికి సమీపంలో ఓ మహిళ పీజీ హాస్టల్‌లో సురేంద్ర రెడ్డి(70) పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. వివాహం కాలేదు. ఈ క్రమంలో కుటుంబ సభ్యుల నుంచి బుధవారం ఫోన్ వచ్చింది. ఫోనులో తన సోదరుడితో మాట్లాడుతుండగా ఇరువురి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. మనస్తాపం చెందిన వృద్ధుడు పీజీ హాస్టల్ భవనం నాలుగో అంతస్తు నుంచి దూకారు. తీవ్రగాయాలతో ఉన్న ఆయన్ని స్థానికులు ఆసుపత్రికి తరలించగా.. చికిత్స పొందుతూ మృతి చెందారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కారు డ్రైవర్ నిర్లక్ష్యం.. నిండుప్రాణం బలి

వెంకటాచలం, న్యూస్‌టుడే: కారు డ్రైవర్ నిర్లక్ష్యం కారణంగా ఒక నిండు ప్రాణం బలికాగా.. మరొక యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు.. మనుబోలు మండలం కొమ్మలపూడి గ్రామానికి చెందిన **అఖిల్** (18), నిరంజన్‌లు నెల్లూరులోని ఓ కార్ల షోరూంలో పని చేస్తున్నారు. విధులకు వెళ్లేందుకు ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. వెంకటాచలం మండలం గొలగమూడి రోడ్డు వద్దకు రాగానే.. ముందు వెళ్తున్న కారు సడన్ బ్రేక్ వేసి ఒక్క సారిగా వెనక్కురావటంతో.. ద్విచక్రవాహనం అదుపుతప్పి కారును బలంగా ఢీకొంది. దీంతో అఖిల్ ఎగిరి రోడ్డుపై పడి తీవ్రంగా గాయపడి అక్కడికక్కడే మృతి చెందగా... నిరంజన్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సెనగల కొనుగోలు కేంద్రం ప్రారంభం

కలిగిరి, న్యూస్‌టుడే: మార్క్‌ఫెడ్, డీసీఎమ్మెస్ ఆధ్వర్యాన కలిగిరిలో గురువారం సెనగల కొనుగోలు కేంద్రాన్ని స్థానిక ఏఎంసీలో మార్క్‌ఫెడ్ డీఎం పవన్‌కుమార్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ మద్దతు ధర క్వింటాల్ రూ.5,875కి రైతుల నుంచి సెనగలను కొనుగోలు చేస్తామన్నారు. రైతులు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ-క్రాప్‌లో పంట నమోదు చేసుకున్న వారికి మాత్రమే అమ్ముకునేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందన్నారు. కార్యక్రమంలో ఏడీఏ శేషగిరిరావు, ఏవో జహీర్, తెదేపా నాయకులు బి.కృష్ణారెడ్డి, వై.సతీష్, ఏఈవో చిరంజీవి, వీఏఏలు, రైతులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో నాణ్యత తప్పనిసరి

చిల్లకూరు, న్యూస్‌టుడే: ఉపాధి పథకం కింద చేపట్టే పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించడం తప్పనిసరని తిరుపతి జిల్లా డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్ అన్నారు. మండలంలోని కమ్మవారిపాలెం పంచాయతీ పరిధిలో జరుగుతున్న కమ్యూనిటీ పాండ్ పూడికతీత పనులను గురువారం పరిశీలించారు. దస్త్రాలను తనిఖీ చేశారు. ఏపీవో గిరిబాబు తదితరులున్నారు.

EENADU eClassifieds

JOBS

DRIVERS

SECURITY GUARDS

నెల్లూరు

80080 01790

మీ చిన్నారులకు పుట్టినరోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి.

B&W : రూ. 600

Colour : రూ. 800

ప్రకటనలపై 5% GST వర్తించును

కావలి

•కావలి •ఉదయగిరి •ఆత్మకూరు

ట్రాఫిక్ చిక్కులు.. ప్రజల అవస్థలు

వింజమూరు పాత బస్టాండులో నిలిచిన ట్రాఫిక్

వింజమూరు, న్యూస్‌టుడే: పట్టణంలోని ప్రధాన రహదారులతో ట్రాఫిక్ చిక్కులు నిత్యకృత్యమవుతున్నాయి. పాఠశాలలు, కళాశాలల బస్సులతోపాటు డైలీ పార్సిల్, సిమెంట్, రసాయన ఎరువులు దింపే లారీలు రోడ్డు పక్కన అడ్డంగా పెడుతుండడంతో సమస్యలు ఉత్పన్నమవుతున్నాయి. లారీలు రోడ్డుకు అడ్డంగా నిలిపి దిన్నెల్లో రావడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఎక్కువ సేపు ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఆర్టీసీ రోడ్డు, పంచాయతీ బస్టాండు, పోస్టాఫీసు వీధి, పాత బస్టాండులో వాహనాలు ఎక్కువగా నిలిచిపోతున్నాయి. వింజమూరు- ఆత్మకూరు రోడ్డులో నడిమూరు, యర్రబల్లిపాలెంలో ఇరుకు రోడ్డు కావడంతో నిత్యం సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆక్రమణలతో రోడ్డు ఇరుకుగా మారింది. ఇరువైపులా వాహనాలు నిలుపుతుండడంతో దారి ఉండడం లేదు. దీనికి తోడు పూలు, పండ్లు, అల్పాహారం విక్రయించే పలు రకాల తోపుడు బండ్లు పెట్టడంతో రాకపోకలకు ఇబ్బందులు తప్పడం లేదు. విద్యా సంస్థలు ఉండడంతో ఉదయం, సాయంత్రం విద్యార్థులతో రద్దీగా ఉంటుంది. పాత దేవతామహల్ ప్రాంతం నుంచి శ్రీ చెన్నకేశవస్వామి ఆలయం వరకు రోడ్డు ఇరుకుగా ఉండడంతో నిత్యం ట్రాఫిక్ స్తంభిస్తోంది. ఈ విషయమై ఎస్సై వీర ప్రతాప్ మాట్లాడుతూ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. అవసరమైన చోట్ల హోంగార్డులను కేటాయిస్తామన్నారు. ట్రాఫిక్ రద్దీగా ఉండే సమయాల్లో సిబ్బందిని ఏర్పాటుచేసి క్రమబద్ధీకరిస్తామని వివరించారు.

జనసేన సభ్యత్వ నమోదు ప్రారంభం

వరికుంటపాడు, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆ పార్టీ మండల ఇన్‌ఛార్జి పవన్ నాయుడు గురువారం వరికుంటపాడులో ప్రారంభించారు. ప్రతి గ్రామంలో సభ్యత్వాలు నమోదు చేసేందుకు, క్రియాశీలకంగా పనిచేసేందుకు సాధికార నియామకం జరుగుతుందని తెలిపారు. కొండాపురం: గ్రామంలోని జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ మండల ఉపాధ్యక్షుడు కాకుటూరి రామచెన్నా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు రెబ్బిపాటి రమేష్, బిల్లా మధు, మహేంద్ర, సుధీర్, ప్రభాకర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌ఛార్జి ఆర్డీవోగా రాజశేఖర్

కావలి, న్యూస్‌టుడే: ఏపీ మారిటైం బోర్డు భూసేకరణ విభాగం డిప్యూటీ కలెక్టర్ ఎ.రాజశేఖర్ కావలి ఇన్‌ఛార్జి ఆర్డీవోగా గురువారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం రెవెన్యూ అధికారులతో వివిధ అంశాలపై సమీక్షించారు. ఇప్పటివరకు ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్.సన్నీవంశీకృష్ణ హైకోర్టు తీర్పు నేపథ్యంలో జీఏడీకి అటాచ్ అయ్యారు.

దీపం.. వెలగదేం?

గ్రామాలు అంధకారంలో మగ్గుతున్నాయి. కూడళ్లలో వెలుగులు లేక రాత్రిళ్లు ప్రజలు పడరాని పాట్లు పడుతున్నారు. దీపాలు లేక కొన్నిచోట్ల.. ఉన్నా వెలగక మరికొన్ని చోట్ల చీకట్లు అలుముకుంటున్నాయి. అత్యవసర పనులపై బయటకు వచ్చిన వారు ఇబ్బందులు పడుతున్నారు. గుంతల్లో పడి గాయపడుతున్నారు. ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రధాన మార్గాల్లోని కూడళ్లలోనూ వెలుగులు లేక ప్రమాదాలు జరుగుతున్నాయి. ఉదయగిరి, కావలి, ఆత్మకూరు నియోజకవర్గాల్లో పరిస్థితి ఇదీ కథనం. - న్యూస్‌టుడే కావలి, అల్లూరు, మర్రిపాడు, వరికుంటపాడు, సీతారామపురం

జాతీయరహదారిపై అంధకారం

మర్రిపాడు మండలంలోని ముంబయి జాతీయ రహదారిపై మర్రిపాడు, డీసీపల్లి ప్రధాన కూడళ్లలో రాత్రివేళ అంధకారం నెలకొంటుంది. ఏదైనా పని నిమిత్తం బయటకు రావాలంటే భయపడుతున్నారు. మరమ్మతులకు గురైనా పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు.

ఉంటే ఒట్టు..

అల్లూరు నగర పంచాయతీలో పూర్తి స్థాయిలో లేవు. కొన్ని ప్రాంతాల్లో మాత్రమే వెలుగుతున్నాయి. నూతనంగా ఏర్పాటైన లేఅవుట్స్ కాలనీ, గోగులపల్లి రోడ్డులో వీధి దీపాలు ఏర్పాటే లేదు. వీటిలో 500 కుటుంబాల వారు ఇబ్బందులు పడుతున్నారు.

శివారులో కష్టాలు

కావలిలోని శివారు ప్రాంతాల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. ముసునూరు వినాయక కాలనీలో లైట్లు లేవని ప్రతి సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రాలు అందజేస్తున్నారు. బుడమగుంటలోనూ ఇదే పరిస్థితి. బాపూజీనగర్ కాలనీలోని పలు వీధుల్లో రాత్రిళ్లు అంధకారంలో ప్రజలు మగ్గుతున్నారు. కావలి- సీతారామపురం జాతీయ రహదారి పరిధిలో పురపాలక ప్రధాన మార్గంలోనూ వెలగనం టున్నాయి. వెంగళరావునగర్ బోర్డుకు సమీపంలో వైఎస్ విగ్రహం కూడలి, ఉదయగిరి వంతెనపై వెలగడం లేదు.

గ్రామస్థులు ఏర్పాటుచేసుకోగా..

వరికుంటపాడు మండలంలోని జంగంరెడ్డిపల్లె దారి పొడవునా ఉన్న దీపాలు ఏళ్లుగా వెలగడం లేదు. అటవీ ప్రాంతం కావడంతో చీకటి పడితే రాకపోకలకు గ్రామస్థులు భయపడుతున్నారు. పంచాయతీ పట్టించుకోకపోవడంతో గతంలో గ్రామస్థులే చందాలు వేసుకొని రూ. 50 వేలతో ఏర్పాటుచేసుకున్నారు. కొన్నాళ్లు వెలిగాయి. నాలుగేళ్లుగా వెలగడం లేదు. 108 వాహనం కూడా రాలేని పరిస్థితి.

అలంకారంగా..!

167 బీజీ జాతీయ రహదారిపై మండలంలోని పోలంగారిపల్లి కూడలిలో రాత్రిళ్లు వెలుగులు మాయమయ్యాయి. తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఈ ప్రాంతానికి కొంతదూరంలో ఉన్నాయి. కూడలిలో ఏర్పాటు చేయాలని స్థానికులు ఆందోళనలు చేసినా పాలకులు పట్టించుకోలేదు.

నూరు శాతం పన్ను వసూలు: డీపీవో

అనంతసాగరంలో సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా పంచాయతీ అధికారి వసుమతి

అనంతసాగరం, న్యూస్‌టుడే: పంచాయతీల్లో పన్నుల వసూళ్లపై ప్రత్యేక దృష్టి సారించాలని డీపీవో వసుమతి ఆదేశించారు. గురువారం మండలంలోని రేవూరు, అనంతసాగరంలో పన్నుల వసూళ్లను పంచాయతీ అధికారులతో కలిసి ఇంటింటికీ తిరిగి పరిశీలించారు. అభివృద్ధి పనులు జరుగుతున్న ప్రాంతాల్లో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. వంద శాతం పన్నులు వసూలు చేయాలని సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో రామచంద్రయ్య, పంచాయతీ కార్యదర్శులు ఆంజనేయులు, రమణరావు, సిబ్బంది పాల్గొన్నారు.

డీఎస్సార్ ట్రస్టులో రక్తదాన శిబిరం

జ్యోతి వెలిగిస్తున్న మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి

అల్లూరు, న్యూస్‌టుడే: మండలంలోని నార్త్ మోపూరులో ఉన్న డీఎస్సార్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం దేవిరెడ్డి శారద తొమ్మిదో వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. దీన్ని మాజీ ఎమ్మెల్యే కాటంరెడ్డి విష్ణువర్ధన్‌రెడ్డి ప్రారంభించి పేదలకు ట్రస్టు చేస్తున్న సేవలను కొనియాడారు. 100 మందికి పైగా యువకులు రక్తదానం చేశారు. కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యుడు దేవిరెడ్డి దశరథరామిరెడ్డి, మేనేజర్ అనిల్, ఆరోగ్య కేంద్రం వైద్యులు జెట్టి రమేష్, పాఠశాల ప్రిన్సిపల్ శ్రీలతాచౌదరి తదితరులు పాల్గొన్నారు.

అటవీ అభ్యంతరం.. - ఆగిన పైపులైన్ నిర్మాణం

ఇవి కావలి పట్టణంలోని వైకుంఠపురంలో వృథాగా ఉన్న పైపులు. ఆ ప్రాంతంలో పైపులైన్ నిర్మాణం నిమిత్తం తీసుకొచ్చి అమర్చడం లేదు. సుదీర్ఘకాలంగా ట్యాంకర్లతో నీరు రవాణా చేస్తున్నారు. ఎట్టకేలకు పైపులైన్ ఏర్పాటుకు నిధులు మంజూరయ్యాయి. వీటిని అమర్చేందుకు గుంతలు తవ్వడంతో అటవీ శాఖ నుంచి అభ్యంతరాలు రావడంతో పక్కన పడేశారు. ఈ విషయమై పురపాలక డీఈఈ సాయిరాం స్పందిస్తూ ప్రత్యామ్నాయ చర్యలతో సమస్య పరిష్కరించనున్నట్లు వివరించారు. - కావలి, న్యూస్‌టుడే

అధికారులూ.. పట్టించుకోరూ!

ఈ చిత్రం చూశారా.. సీతారామపురం- కావలి జాతీయరహదారిపై బసినేనిపల్లి సమీపంలో రెండుచోట్ల విద్యుత్తు స్తంభాలు ఇలా ఉంచారు. వీటితో ప్రమాదం చోటుచేసుకునే అవకాశాలున్నాయని వాహనదారులు చెబుతున్నారు. - సీతారామపురం, న్యూస్‌టుడే

బాబోయ్ దుర్గంధం!

పట్టణంలోని బాలాజీనగర్‌లో మురుగునీటి కాలువలు పూడికతో నిండి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. గోమతి ప్రైవేటు పాఠశాల పరిసర ప్రాంతంలో ఒకటిన్నర నెల క్రితం కాలువలను శుభ్రం చేయడంతో పూడిక చేరింది. మురుగునీరు నిలిచిపోవడంతో దుర్గంధం వస్తోంది. - ఉదయగిరి, న్యూస్‌టుడే

ప్రశ్న.. వికాసానికి నాంది

కావలి, న్యూస్‌టుడే: సముచితమైన ప్రశ్నలు సంధిస్తే వికాసానికి బాటలు పడతాయని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ కమిటీ గౌరవాధ్యక్షులు బెజవాడ రవికుమార్, అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం పట్టణంలోని వివిధ పాఠశాలల బాలబాలికలు పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలల ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జేవీవీ పట్టణ ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరినాథ్, కందికట్టునారాయణ పాల్గొన్నారు.

గ్రావెల్ అక్రమ తరలింపుతో ప్రమాదాలు

అక్రమంగా గ్రావెల్ తరలింపుతో జాతీయరహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయి. మండలంలోని తిప్ప కూడలిలో జువ్వలదిన్నె వైపు పోలీసుస్టేషన్ సమీపం నుంచి గ్రావెల్ లారీలు నెల్లూరు వైపు పెద్దసంఖ్యలో వెళుతున్నాయి. ఈసందర్భంగా స్పీడ్ బ్రేకర్ వద్ద లారీల నుంచి గ్రావెల్ కిందపడుతోంది. ఇది పేరుకుపోవడంతో ద్విచక్ర వాహనచోదకులు ప్రమాదాలకు గురవుతున్నారు. - న్యూస్‌టుడే, బిట్రగుంట

కార్పెంటర్లకు శిక్షణ తరగతులు

మాట్లాడుతున్న ఆర్డీవో బి.పావని

ఆత్మకూరు, న్యూస్‌టుడే: ఆత్మకూరు పట్టణం, గ్రామీణ మండల పరిధిలోని కార్పెంటర్లకు మున్సిపల్ కార్యాలయంలో మూడు రోజులు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్డీవో బి.పావని తెలిపారు. ఎస్ఆర్ఈడీ, నవజీవన్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో జరిగే శిక్షణను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అధునాతన వడ్రంగి పద్ధతులు, పనిముట్లు నాణ్యతా ప్రమాణాలు, భద్రతా నిబంధనలు తదితర అంశాలపై మొదటి రోజు శిక్షణ ఉంటుందన్నారు. నైపుణ్య వృత్తి కిట్లు ఉచితంగా ఇవ్వనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ట్రైనర్ స్కిల్ రిసోర్స్ పర్సన్ విక్టోరియా, సంస్థ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ శ్రీహరి, ఎస్సై జిలాని, ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ మున్వర్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి

సీతారామపురం, న్యూస్‌టుడే: మండలంలో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని తెదేపా మండల నాయకులు వెంకటేశ్వర్లు, జాషువా ఇన్‌ఛార్జి ఎంపీడీవో శివప్రసాద్‌రావును కోరారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఆయన్ను కలసి సన్మానించారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు లేకుండా చూడాలన్నారు. కార్యక్రమంలో తెదేపా మండల తెలుగు యువత అధ్యక్షుడు వికాస్‌బాబు, నాయకులు పాల్గొన్నారు.

పేదల ఇళ్లు.. గుత్తేదారులకు కాసులు

కావలి జగనన్న లేఅవుట్‌లో అసంపూర్తి నిర్మాణాలు

న్యూస్‌టుడే, కావలి

రాష్ట్రంలోనే పెద్ద లేఅవుట్లలో కావలిలోది ఒకటి అంటూ నాటి వైకాపా పాలకులు ఊదరగొట్టారు. ఈపేరుతో నిధులు కాజేశారు. అయిదేళ్లు కాలం గడిపారు. అయినా నిర్మాణాలు పూర్తి కాలేదు. చేసినవి కూలిపోతున్నాయి. వీటిలో లబ్ధిదారులు నివాసం ఉండడం లేదు.

పట్టణంలో పేదల నివాసం పేరుతో జగనన్న లేఅవుట్‌లో మొత్తం 12 వేల ఇళ్లకు ప్రతిపాదనలు తయారు చేశారు. అందులో ఎనిమిది వేల ఇళ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేశారు. ఆరు వేల వరకు నిర్మాణం ప్రారంభించారు. వీటిలో చాలావరకు గృహప్రవేశానికి అనువుగా లేవు. ఈ కాలనీ పేరుతో కోట్లాది రూపాయల నిధులు ఖర్చు చేయడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాసిరకంగా పనులు చేసి జేబులు నింపుకున్నారన్న విమర్శలు హోరెత్తుతున్నాయి.

సిమెంటు మాయం

ఇళ్ల నిర్మాణాలకు గుత్తేదారులు తీసుకున్న సిమెంట్, ఇనుము, ఇసుక, నగదు మొత్తాలకు చేసిన నిర్మాణాలకు చాలా వ్యత్యాసం నెలకొంది. ఇప్పుడు వారిని వచ్చి పూర్తి చేయమంటే స్పందించడం లేదు. అప్పట్లో పనిచేసి, ప్రస్తుతం పదవీ విరమణ పొందిన ఇంజినీరింగ్ అధికారులు తిలాపాపం తలా పిడికెడు అనేలా వాటాలు పంచుకున్నారు. సుమారు అయిదు వేల సిమెంట్ బస్తాలు రికార్డుల్లో నమోదు చేయకుండా గోదాముల నుంచి మాయం చేశారు.

బోర్ల పేరుతో నిధులు వృథా

లేఅవుట్‌లో నిర్మించిన బోర్లు, పైపులైన్‌కు సంబంధించి అనేక విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బోర్లలో చాలా వరకు నీరు పడలేదు. ఈపేరుతో నిధులు వృథా అయ్యాయి. కొంత మంది ఇళ్ల నిర్మాణాల్లో క్యూరింగ్‌కి వినియోగిస్తుండగా, అప్పుడే ధ్వంసమవుతున్నాయి.

నెలలోపు కొలిక్కి

నరేంద్ర, ఏఈ, హౌసింగ్, కావలి

వచ్చే నెలాఖరులోగా కొన్ని ఇళ్లను పూర్తి చేస్తాం. సెప్టెంబరు ఆఖరుకు మరికొన్ని చేస్తాం. లబ్ధిదారులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటాం.

అమలైతే... ఆరోగ్య యోగమే...

పాఠశాలల్లో యోగా తప్పనిసరి చేస్తే సత్ఫలితాలు

నందిపాడు కస్తూర్బాగాంధీ విద్యాలయంలో యోగాసనాలు చేస్తున్న విద్యార్థినులు

న్యూస్‌టుడే, దుత్తలూరు

పోటీ ప్రపంచంలో పిల్లలు ఒత్తిడికి గురవుతున్నారు. తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. వారిలో మానసిక ఒత్తిడి తగ్గించేలా విద్యార్థి దశలో యోగా ఆవశ్యకతను గతంలో తెదేపా ప్రభుత్వం ప్రవేశపెట్టింది. ప్రతి ఒక్కరికీ యోగా విద్య అందించాలనే లక్ష్యంతో పాఠశాల స్థాయిలో ఆరోగ్య వ్యాయామ విద్యలో దీన్ని ఒక అంశంగా చేర్చింది. పిల్లల్లో శారీరక, మానసిక వికాసం పెంచడమే లక్ష్యంగా 2015-16లో ప్రభుత్వం ఆరోగ్య వ్యాయామ విద్యను అమల్లోకి తీసుకొచ్చింది. అలాగే యోగాను కూడా పాఠ్యాంశాల్లో ఒక భాగంగా చేర్చారు. తరువాత పలు సంస్కరణలు తీసుకొచ్చినా.. కరోనాతో ఇవన్నీ మరుగునపడ్డాయి. 2020-21లో యోగాను సిలబస్‌లో చేర్చాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించినా నాడు రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైకాపా ప్రభుత్వం అమలు చేయకుండా నిర్లక్ష్యం చేసింది.

ఉదయగిరి నియోజకవర్గంలో 342 ప్రాథమిక పాఠశాలలతో పాటు 49 ప్రాథమికోన్నత, 51 ఉన్నత పాఠశాలున్నాయి. వీటితో పాటు నాలుగు ఆదర్శ పాఠశాలలు, నాలుగు కస్తూర్బాగాంధీ బాలికా విద్యాలయాలు ఉన్నాయి. సుమారు 34 వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. 2019-20 విద్యాసంవత్సరంలో రూపొందించిన విద్యా శాఖ అకడమిక్ క్యాలెండర్‌లో వారంలో రెండు రోజులు ఉండే యోగా తరగతులను ఆరు, ఏడు తరగతులకు ఆరు పీరియడ్లు, ఎనిమిదో తరగతి నుంచి పదో తరగతి వరకు అయిదు పీరియడ్లు కేటాయించారు. మొదటి మూడు రోజులు శారీరక అక్షరాస్యత, మిగిలిన మూడు రోజులు మాస్ డ్రిల్, ఆరోగ్య విద్య, యోగా నిర్వహించాలి. కానీ జగన్ ప్రభుత్వ హయాంలో ఈ కార్యక్రమం నామమాత్రంగానే మారింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం పాఠశాలల్లో అమలు చేస్తే సత్ఫలితాలు ఉంటాయని వారు తెలుపుతున్నారు.

జీవితంలో నిత్య భాగం కావాలి

ప్రస్తుతం ఒత్తిడితో కూడిన విద్య నుంచి విద్యార్థులు మానసికంగా బలంగా ఉండాలంటే యోగా వారి జీవితంలో ఒక ఒక భాగం కావాలి. నిత్యం వివిధ రకాల యోగాసనాలు చేయడం ద్వారా మానసిక ఒత్తిడి నుంచి బయట పడే అవకాశం ఉంది. ఈ కార్యక్రమాన్ని నామమాత్రంగా కాకుండా పకడ్బందీగా అమలు చేస్తే విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది. ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. - నాగేశ్వరరెడ్డి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు, దుత్తలూరు

వ్యసనంతో జీవితం పతనం

జండాదిబ్బ (సంగం): వ్యసనాలకు అలవాటు పడితే జీవితం పతనమవుతుందని ఎస్సై రాజేష్ సూచించారు. జెండాదిబ్బ గ్రామంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ మాదకద్రవ్యాలు, సోషల్ మీడియాకు దూరంగా ఉండాలన్నారు. చదువు ఒక్కటే పేదరికాన్ని దూరం చేస్తుందన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM)

కావలి : 80080 51666, 91548 46698

ఉదయగిరి : 80085 73944 ఆత్మకూరు: 8008573949

సమస్య: గ్రామంలోని గిరిజనకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రిళ్లు అంధకారం నెలకొంటుంది. - **చెంచయ్య, కాలనీ వాసి**

సమాధానం: మరమ్మతులు చేసి వీధి దీపాలు వెలిగేలా చర్యలు తీసుకుంటాం. **-మయూరి, పంచాయతీ కార్యదర్శి -న్యూస్‌టుడే, దగదర్తి**

? అనంతసాగరం మండలంలోని లింగంగుంటలో రోడ్డు పక్కనే పేడ దిబ్బలు వేస్తున్నారు. దుర్వాసనతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. **-కృష్ణ, గ్రామస్థుడు**

✓ పరిశీలించి పేడ దిబ్బలు దూర ప్రాంతాలకు తరలిస్తాం. **-రమణరావు, పంచాయతీ కార్యదర్శి -న్యూస్‌టుడే, అనంతసాగరం**

? మా గ్రామంలో కొండ కింద ఉన్న ప్రత్యామ్నాయ మార్గాన్ని అభివృద్ధి చేస్తే రాకపోకలు జరుగుతాయి. - **శ్రీనివాసులు, చెర్లోవంగల్లు**

✓ వెంటనే ప్రతిపాదించాలని పంచాయతీ కార్యదర్శికి ఆదేశాలు జారీ చేస్తాం. **-షాలెట్, ఎంపీడీవో -సంగం, న్యూస్‌టుడే**

? మండలంలోని బ్రాహ్మణపల్లి నుంచి కంపసముద్రం వెళ్లే రోడ్డు రాళ్లు తేలి రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. - **రమణయ్య, స్థానికుడు**

✓ రోడ్డు మరమ్మతులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతాం. - **మవేక్‌రెడ్డి, పీఆర్ ఏఈ -మర్రిపాడు, న్యూస్‌టుడే**

? ఆదూరుపల్లి- చేజర్ల రహదారి వెంబడి కొందరు చెత్త పోస్తున్నారు. - **సురేష్, చేజర్ల**

✓ చెత్త పోసే వారిని గుర్తించి వేయకుండా చర్యలు తీసుకుంటాం. - **రఫీ, పంచాయతీ కారదర్శి -న్యూస్‌టుడే, చేజర్ల**

? మాగ్రామంలో మసీదు వెనుక ప్రాంతంలో తాగునీరు అందక ఇబ్బంది పడుతున్నాం. - **షేక్ నజీర్ అహ్మద్, ఇబ్రహీంపేట**

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-గండూరి మంజుల, విశ్వనాథరావుపేట సర్పంచి -న్యూస్‌టుడే, బిట్రగుంట**

? అల్లూరుపేటలోని పేటసత్రంలో పేడ దిప్పలు రోడ్డులో వేస్తున్నారు. దుర్గంధంతో ఇబ్బందులు పడుతున్నాం. **-రామయ్య, అల్లూరు**

✓ పరిశీలించి చర్యలు తీసుకుంటాం. **-ఉమామహేశ్వరరావు, కమిషనర్, నగర పంచాయతీ - అల్లూరు, న్యూస్‌టుడే**

బాలికలు.. చైతన్య దీపికలు

సంగం, న్యూస్‌టుడే

బాలికలు చిరుప్రాయంలోనే సమాజ క్షేమాన్ని కాంక్షిస్తున్నారు. చిత్రాలతో చైతన్యం తెస్తున్నారు సంగం జడ్పీ ఉన్నత పాఠశాల బాలికలు డి.దేవిక, జి.అపర్ణ, రాథోడ్ భావనా కౌర్. సృజనాత్మకతతో సామాజిక సమస్యలపై చిత్రాలను వేస్తున్నారు. ఆలోచింపజేస్తున్నారు.

కాలుష్యంపై పోరాటం

సంగం గ్రామానికి చెందిన జి.కుమారి, సునీల్ దంపతుల కుమార్తె **అపర్ణ** పదోతరగతి చదువుతోంది. రంగుల పెన్సిళ్లతో బొమ్మలు వేయడంలో నేర్పరి. ప్లాస్టిక్ సంచుల వాడకంతో పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని చిత్రంలో చూపించింది. దీనికి పరిష్కారంగా జౌళి సంచుల వాడకం, సౌరవిద్యుత్తు, ప్రకృతి సేద్యం, మొక్కల పెంపకం చేపట్టాలని సూచించింది. ఎవరూ లేక బతుకు భారాన్ని మోస్తున్న వృద్ధుడి దీనస్థితిని కళ్లకు కట్టినట్లుగా చిత్రీకరించింది. ఆరో తరగతి నుంచి వేస్తున్నానని ఈమె తెలిపింది.

ఆగడాలను అరికట్టాలని..

మద్యం మత్తులో, సామాజిక మాధ్యమాల ప్రభావంతో మహిళలపై జరుగుతున్న ఆగడాలను, భయాందోళన పరిస్థితులపై పదో తరగతి విద్యార్థిని **దండే దేవిక** చైతన్యం కల్పించేలా చిత్రీకరించింది. సంగంలోని చేనేత కార్మిక కుటుంబానికి చెందిన వెంకట్రావు, లక్ష్మీదేవి దంపతుల కుమార్తె అయిన ఈమె చదువులోనూ ప్రతిభావంతురాలిగా నిలుస్తోంది. కళ్ల ముందు జరిగే ఘోరాలను ఆపాలని నావంతు ప్రయత్నంగా ఇలాంటి బొమ్మలు వేస్తున్నానని ఆమె చెప్పింది.

బతుకుదెరువుకు వచ్చి..

ఆరోతరగతి చదువుతున్న **రాథోడ్ భావనా కౌర్**ది రాజస్థాన్. ఈమె తల్లిదండ్రులు అనేక్‌కౌర్, భవానీ సింగ్ అక్కడి నుంచి గ్రామానికి వలస వచ్చారు. టీ దుకాణం నిర్వహిస్తూ జీవనోపాధి పొందుతున్నారు. భావనాకౌర్ అక్కలిద్దరు చక్కటి చిత్రాలు గీస్తుంటారు. చిన్నప్పటి నుంచి వారిని గమనిస్తూ వేయసాగింది. దేవతల చిత్రాలు గీయడం ప్రారంభించిన ఈమె పాఠశాలకు సర్కస్ వేసే వారు వస్తుండడాన్ని చూసింది. వారు చేసే విన్యాసాలను చిత్రాల్లో చూపించింది.

పొగాకు వేలం కేంద్రం అధికారిగా రాజశేఖర్

కలిగిరి, న్యూస్‌టుడే: కలిగిరి పొగాకు బోర్డు వేలం నిర్వహణాధికారిగా జి.రాజశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన డీసీపల్లి ఏఎస్‌గా ఉంటూ బదిలీపై ఇక్కడకు వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం రైతులతో సమావేశమయ్యారు. నిత్యం అందుబాటులో ఉంటామని, రైతులకు ఏ అవసరం వచ్చినా నేరుగా తనతో మాట్లాడవచ్చన్నారు. రైతులకు లబ్ధి చేకూర్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. వేలం ప్రక్రియ సజావుగా జరిగేలా సహకరించాలని కోరారు.

బరువు కాదు.. ప్రాణాలకు భద్రత

చేజర్ల, న్యూస్‌టుడే: శిరస్త్రాణం శిరోభారం కాదని చేజర్ల ఎస్సై తిరుమలరావు యువకులకు సూచించారు. మండలంలోని ఆదూరుపల్లిలో గురువారం వాహనాలను తనిఖీ చేశారు. హెల్మెట్ ధరించని వాహనదారులకు జరిమానాలు విధించారు. ద్విచక్రవాహన ప్రమాదాల్లో 90 శాతం మంది భద్రతా చర్యలు తీసుకోని కారణంగా ప్రాణాలు కోల్పోతున్నారని వివరించారు. దీన్ని దృష్టిలో ప్రతిఒక్కరూ శిరస్త్రాణాన్ని ధరించాలని సూచించారు. అతివేగం, మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట సిబ్బంది ఉన్నారు.

జలాశయానికి 916 క్యూసెక్కుల వరద

అనంతసాగరం, న్యూస్‌టుడే: సోమశిల జలాశయానికి గురువారానికి ఎగువ ప్రాంతాల నుంచి 916 క్యూసెక్కుల వరద వస్తున్నట్లు ప్రాజెక్టు అధికారులు తెలిపారు. జలాశయంలో 66.024 టీఎంసీలు నిల్వ ఉండగా 324.560 అడుగుల మేరకు నీటిమట్టం నమోదైంది. 17, 18 రివర్స్ స్లూయిస్‌ల ద్వారా 50, క్రస్ట్ గేట్ల లీకేజీల రూపంలో 50, పవర్ టన్నెల్‌కు 2,850 క్యూసెక్కుల చొప్పున విడుదల చేస్తున్నారు. నాన్‌డెల్టా లైన కండలేరు వరద కాలువకు 150, దక్షిణ కాలువకు 200, ఉత్తర కాలువకు 700 క్యూసెక్కుల వంతున వదులుతున్నారు. రోజుకు సగటున 261 క్యూసెక్కుల నీరు ఆవిరవుతున్నట్లు అధికారులు వివరించారు.

పారిశుద్ధ్యం అధ్వానం.. వ్యాధుల భయం

బోగోలు నడిబొడ్డులో చెత్త

న్యూస్‌టుడే, బిట్రగుంట

మండలంలోని గ్రామాల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా తయారైంది. ఎక్కడ చూసినా చెత్తకుప్పలు దర్శనమిస్తున్నాయి. కాలువల్లో పూడిక తీయకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. దీంతో దోమలు ముసురుతున్నాయి. వీటి కాటుతో ప్రాణాంతక డెంగీ, గన్యా, టైఫాయిడ్, మలేరియా వ్యాధులు ప్రబలుతున్నాయి. బోగోలు, విశ్వనాథరావుపేట పెద్ద పంచాయతీలతో పాటు నాగులవరం, కొండబిట్రగుంట, పాతబిట్రగుంట, ముంగమూరు తదితర పంచాయతీల్లో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. కాలువల్లో పూడిక చేరింది. వీధుల్లో చెత్త కుప్పలు పేరుకుపోతున్నాయి.

చర్యలు తీసుకుంటాం

సుబ్రహ్మణ్యం, ఎంపీడీవో, బోగోలు

పంచాయతీల్లో పరిశుభ్రతకు చర్యలు తీసుకుంటాం. వ్యాధులు ప్రబలకుండా, దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం.

ఇలా చేస్తే...

కాలువల్లో ప్రతిరోజూ పూడిక తొలగించాలి. మురుగునీరు సాఫీగా పారేలా చర్యలు చేపట్టాలి. బోగోలు, విశ్వనాథరావుపేట పెద్ద పంచాయతీల్లో కీలకమైన ప్రాంతాల్లో చెత్త తక్షణమే తీయించాలి. బ్లీచింగ్ పౌడి చల్లాలి. రోడ్ల మార్జిన్లు, కాలువల వెంబడి పెరిగిన పిచ్చిమొక్కలు తొలగించాలి. దోమల నివారణకు వారానికి ఒక సారైనా ఫాగింగ్ చేయించాలి.

పుస్తకాలు వినియోగించుకునేలా చూడాలి

ఉదయగిరి, న్యూస్‌టుడే: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో ఉన్న గ్రంథాలయాల్లో పుస్తకాలను విద్యార్థులు ఉపయోగించుకునేలా ఉపాధ్యాయులు చూడాలని ఎంఈవో-1 వెంకటేశ్వర్లు సూచించారు. మండలంలోని సున్నంవారిచింతల ప్రాథమిక పాఠశాలను గురువారం సందర్శించారు. ఈ విద్యార్థుల అభ్యసన, పఠన సామర్థ్యాలను పరిశీలించారు. ప్రతిరోజు అర గంటపాటు విద్యార్థులు పుస్తక పఠనం చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సువార్తమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



(c) eenadu

గూడూరు

• గూడూరు • కోవూరు • సర్వేపల్లి

సమస్యల పరిష్కారానికే విద్యుత్తు అదాలత్

అదాలత్‌లో చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి

చిల్లకూరు, న్యూస్‌టుడే: దీర్ఘకాలికంగా విద్యుత్తు వినియోగదారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రత్యేక విద్యుత్తు అదాలత్ ముఖ్య ఉద్దేశమని చైర్మన్, విశ్రాంత న్యాయమూర్తి వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి పేర్కొన్నారు. చిల్లకూరు పరిధిలోని వరగలి అడ్డరోడ్డు కూడలి ప్రాంతంలో ఉన్న 33/11కేవీ విద్యుత్తు ఉపకేంద్రంలో గురువారం అదాలత్‌ను నిర్వహించారు. వినియోగదారుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించారు. ఆర్థిక, సాంకేతిక, స్వతంత్ర సభ్యులు మదుకుమార్, శ్రీనివాసబాబు, విజయలక్ష్మి, స్థానిక ఏఈ శేషాద్రి తదితరులు పాల్గొన్నారు.

పరీక్షల నిర్వహణ పారదర్శకంగా చేపట్టాలి

వెంకటాచలం, న్యూస్‌టుడే: వీఎస్‌యూ ప్రతిష్ఠను కాపాడే విధంగా పరీక్షల నిర్వహణ ప్రక్రియ అత్యంత పారదర్శకంగా, సజావుగా ఉండాలని వీసీ అల్లం శ్రీనివాసరావు స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయం పరిధిలో జరుగుతున్న డిగ్రీ పరీక్షలను గురువారం ఆయన తనిఖీ చేశారు. పరీక్షా కేంద్రాల్లో నిఘా నేత్రాల పనితీరు, విద్యార్థుల హాజరు నమోదు విధానం, ఇన్విజిలేటర్ల విధుల నిర్వహణపై సమీక్ష చేశారు. కాపీయింగ్ వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) గూడూరు: 85002 02046
కోవూరు: 79950 67034, సర్వేపల్లి: 80085 73980

? **సమస్య:** బుచ్చిరెడ్డిపాళెం పురపాలక సంఘం పరిధిలోని 21వ వార్డులో ఎడో వీధిలో వీధి దీపం వెలగడం లేదు. – రాజ, స్థానికుడు
✓ **సమాధానం:** పరిశీలించి వెంటనే వీధి దీపం వేయిస్తాం. – బాలకృష్ణ, కమిషనర్
? కొడవలూరు యల్లాయపాళెం దళితవాడలో వర్షపు దోమలు స్వైరవిహారం చేస్తున్నాయి. చర్యలుతీసుకోవాలి. –రమణమ్మ, స్థానికురాలు
✓ దోమల నివారణకు చర్యలు తీసుకుంటాం. – వెంకటసుబ్బారావు, ఎంపీడీవో
? తోటపల్లిగూడూరు మండలం ఇస్కపాలెం నుంచి పాపిరెడ్డిపాళెం గ్రామానికి వెళ్లే రోడ్డులో కల్వర్టు వద్ద గుంత ఏర్పడింది. రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. – కరుణాకర్
✓ పరిశీలించి కల్వర్టు నిర్మాణానికి చర్యలు తీసుకుంటాం. – రమేష్, ఏఈ, పంచాయతీరాజ్
? పొదలకూరు మండలం అనకపల్లి వెళ్లే మార్గంలో సూచిక బోర్డులు లేక ఎదురుగా వచ్చే వాహనాలు కనపడడం లేదు. ప్రమాదాలు జరుగుతున్నాయి. – రత్నయ్య, స్థానికుడు
✓ పరిశీలించి అక్కడ సూచిక బోర్డులు ఏర్పాటు చేస్తాం. – సుధాకర్, పీఆర్, ఏఈ
? పొదలకూరు రూరల్ పరిధిలోని వినాయక మాన్యం కాలనీలో విద్యుత్తు స్తంభం ప్రమాదకరంగా వాలింది. – వెంకటేష్, స్థానికుడు
✓ సిబ్బందికి చెప్పి స్తంభాన్ని వెంటనే సరిచేయిస్తాం. – శ్రీనివాసులు, డీఈ, ఏఈ
? గూడూరు పట్టణంలోని తపాల క్వార్టర్స్ ప్రాంతంలో రోడ్డుపై చెత్తాచెదారాలు నిల్వ ఉండడంతో రాకపోకలకు చేసే సమయంలో దుర్వాసన వస్తోంది. – సాగర్, గూడూరు
✓ పారిశుద్ధ్య సిబ్బందితో చెత్త తొలగిస్తాం. – వెంకటేశ్వర్లు, కమిషనర్, గూడూరు
? కోట ఆంజనేయస్వామి ఆలయం సమీపం నుంచి పోస్టాఫీసు వీధి వరకు ర.భ రోడ్డు అధ్వానంగా ఉంది. – ప్రసాద్, స్థానికుడు
✓ నిధులు మంజూరయితే మరమ్మతులు చేపడతాం. –మల్లికార్జునరావు, ఇన్‌ఛార్జి ఏఈ

మైపాడు.. మారేనా తీరు!

న్యూస్‌టుడే, ఇందుకూరుపేట

జిల్లాలో ప్రముఖ పర్యాటక ప్రాంతమైన మైపాడు బీచ్‌లో అరకొర వసతులతో పర్యాటకులు ఇబ్బందులు పడుతున్నారు. పదేళ్ల క్రితం సంవత్సరాల కాలంలో రెస్టారెంట్, స్నానాల గదులు వంటివి ఏర్పాటు చేశారు. అయితే వాటి నిర్వహణ సక్రమంగా లేదు. బీచ్ అందాలు చూసి ఆనందంగా గడిపే లోపే వసతులు లేమి వారిని తీవ్ర ఇబ్బంది లకు గురిచేస్తున్నాయి. ముఖ్యంగా మహిళలు

బీచ్ వద్ద దెబ్బతిన్న కాటేజీలు

అధికంగా వసూలు

సాధారణ రోజుల్లో సుమారు వేయి మంది జనాభా వస్తుంటారు. శని, ఆది, సెలవుది నాల్లో, పండగల సమయాల్లో 3వేల నుంచి 5 వేల వరకు పర్యాటకులు మైపాడు బీచ్‌ను సందర్శిస్తారు. బీచ్‌లో స్నానం చేసి తిరిగి మంచినీటితో స్నానం చేసే వారి వద్ద నుంచి గతంలో రూ.10 తీసుకుంటుండగా ఇప్పుడు రూ.20 తీసుకుంటున్నారు. ఇదే మని అడిగితే కచ్చితంగా చెల్లించాల్సిందేనని నిర్వాహకులు చెబుతున్నారు.

అత్యావసరానికి ఇతర అవసరాలకు సరైన సదుపాయాలు లేక నానా అవస్థలు పడుతున్నారు. ప్రస్తుతం 15 వరకు మాత్రమే కాటేజీలు ఉండగా.. వాటిలో ఎనిమిది మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మిగిలిన ఏడు మరమ్మతులకు గురికావడంతో పర్యాటకులు బస చేసేందుకు సరిపడ గదులు లేక ఇబ్బందులు పడుతున్నారు.

లీజు రద్దు

గత మూడేళ్లనుంచి బీచ్ నిర్వహణను ఓ ప్రైవేటు వ్యక్తికి లీజుకు ప్రభుత్వం అప్పగించింది. ఐజీవీఐ ఆదినెలపాటు విద్యుత్తు బిల్లులు చెల్లించక బకాయిలు పెట్టడంతో అధికారులు సరఫరా నిలిపివేశారు. ఐజీవీఐ ఆ లీజును రద్దుచేశారు. దీంతో పర్యాటకశాఖ కాటేజీల నిర్వహణ ఇతర వసతులు కల్పన చేపట్టింది. కాటేజీల నుంచి నుంచి వచ్చే డ్రైనేజీ కాలువతో తీవ్ర దుర్వాసన వస్తుందని శుభ్రం చేయాలని పర్యాటకులు కోరుతున్నారు. తాగునీటికి ఇబ్బంది లేకుండా చూడడంతోపాటు స్నానపు గదులు ఏర్పాటు చేయడం, పర్యాటకుల సంఖ్యను బట్టి బీచ్ ఒడ్డున బల్లలు, వసతులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

మెరుగైన సేవలందిస్తాం

– జయదేవ్, పర్యాటకశాఖాధికారి

ప్రైవేట్ వ్యక్తి లీజు రద్దుచేసి పర్యాటకశాఖ స్వాధీనం చేసుకుంది. ఏడు కాటేజీలు మరమ్మతులకు గురయ్యాయి. వాటికి మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకువస్తాం.

పుర ఎన్నికలకు.. విలీన అడ్డు తొలగేనా..!

గూడూరు పట్టణం, న్యూస్‌టుడే: ఈ సారైనా గూడూరులో పురపాలక సంఘంలో ఎన్నికలు జరుగుతాయా, లేదా అనే సందిగ్ధత ఇంకా తొలగడం లేదు. గత వైకాపా ప్రభుత్వం శాపంతో గూడూరు పురపాలక సంఘానికి ఎన్నికలకు నోచలేదు. గ్రేడ్-1 మున్సిపాలిటీగా చేయాలనే నిర్ణయంతో గూడూరు మండలంలోని చెన్నూరు, నెల్లటూరు, దివిపాలెం, పోటుపాలెం, చిల్లకూరులోని కొంత భాగాన్ని పురపాలక సంఘంలో విలీనం చేశారు. దీంతో ఆ పంచాయతీలకు చెందిన పలువురు నాయకులు కోర్టు మెట్లు ఎక్కారు. దీంతో రాష్ట్ర వ్యాప్తంగా 2021లో నిర్వహించిన మున్సిపాలిటీ ఎన్నికలను గూడూరులో నిర్వహించలేదు. దీంతో స్థానిక సమస్యలు పట్టించుకునే నాథుడు లేక అధికారులు కూడా మిన్నకుండిపోయారు. దీంతో రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ఓటర్ల జాబితాలు సిద్ధం చేస్తున్నా, గూడూరులో మాత్రం ఆ దిశగా చర్యలు లేకపోవడంతో ఈ సారైనా గూడూరులో ఎన్నికలు జరుగుతాయా? లేదా అని ప్రజలు సందేహిస్తున్నారు.

అయిదు పంచాయతీలు..

గూడూరులో పుర ఎన్నికలు జరగక పాలకవర్గం లేక 7 ఏళ్లుగా ప్రత్యేకాధికారి పాలన కొనసాగుతుంది. సాధారణంగా ప్రత్యేకాధికారి పాలన 6నెలలు మాత్రమే ఉంటుంది. అయితే ఇక్కడ ఏడేళ్లుగా కొనసాగుతుండడంతో పురపాలక సంఘంలోని 34వార్డుల్లో అభివృద్ధి, సంక్షేమం కుంటుపడింది. కౌన్సిల్ లేకపోవడంతో పురపాలక సంఘ కార్యాలయ పర్యవేక్షణ తరుచూ విమర్శలకుదారి తీస్తోంది. విలీన గ్రామాలను పురపాలక సంఘంలో కలపడమా? లేక వాటిని గ్రామ పంచాయతీలు గానే కొనసాగించడమా? అనే నిర్ణయంపై ప్రభుత్వ పరంగా స్పష్టమైన ఆదేశాలు వస్తే తప్ప ఎన్నికలపై పీటముడి వీడదు.

పేదల ఇళ్ల కోసం స్థలాలు గుర్తించండి: ఎమ్మెల్యే

విడవలూరు కోవూరు, న్యూస్‌టుడే: పేద ఇంటి నిర్మాణాల కోసం ప్రభుత్వ భూములను గుర్తించాలని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి రెవెన్యూ అధికారులను ఆదేశించారు. నెల్లూరులోని మాగుంటలేఅవుట్‌లో ఆమె నివాసంలో గురువారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఇళ్లు, ఇంటి స్థలాలు లేని వారందరికీ గత ప్రభుత్వంలో జరిగిన తప్పిదాలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ఇల్లు నిర్మించుకుంటే బిల్లులు త్వరగా చేసుకున్న గుత్తేదారులపై చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు. కోవూరు నియోజకవర్గంలో ప్రధానమంత్రి గ్రామీణ రోజ్‌గార్ యోజన 2.0 పథకం ద్వారా 9,073 మంది లబ్ధిదారులు ఎంపిక అయ్యారని, త్వరలోనే ఇళ్ల నిర్మాణాలు చేపట్టబోతున్నట్లు ఆమె వివరించారు. హౌసింగ్ ఇన్‌ఛార్జి పీడీ మోహన్‌రావు, డీఈ వెంకటరత్నం, ఏఈలు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

మూతపడిన సుజల స్రవంతి

కోట, న్యూస్‌టుడే: కోట పంచాయతీ పరిధి శ్యాంసుందరపురంలో గత ఏడాదిగా ప్రజలకు రూ.2కే శుద్ధిజలాలను అందించేందుకు ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ సుజలస్రవంతి పథకం మూతపడింది. దీంతో స్థానికులు ఎక్కువ ధరలకు శుద్ధిజలాలను కొనుగోలు చేస్తున్నారు. అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదు. గ్రామంలో 550 కుటుంబాలున్నాయి. 2,500 వరకు జనాభా ఉన్నారు. ఫ్లోరైడ్ సమస్య రాకుండా సురక్షితంగా తాగునీటిని అందించేందుకు 2017లో ఎన్టీఆర్ సుజలస్రవంతి పథకం మంజూరు చేశారు. పంచాయతీ భాగస్వామ్యంగా బోరును వేయించింది. ఆ తరువాత స్వచ్ఛంధ సంస్థ ద్వారా శుద్ధిజలాలను అందించే విధంగా రూపొందించారు. 9 సంవత్సరాలు పాటు స్థానిక ప్రజలకు మంచి నీరు అందించారు. గత ఏడాదిగా నిర్వహణ భారం అధికం కావడంతో మూసివేశారు. ఈ విషయమై ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అరవింద్‌ను వివరణ కోరగా పరిశీలించి సమస్యను పరిష్కారం చేస్తామన్నారు.

పోటీల్లో మెరిసిన విద్యార్థులు

ప్రశంస పత్రాలు అందుకుంటున్న విద్యార్థులు

పొదలకూరు, న్యూస్‌టుడే: జిల్లా స్థాయిలో జరిగిన భాషోత్సవ పోటీల్లో పొదలకూరు విద్యార్థులు ప్రతిభ చాటారు. పల్లెపాడులోని జిల్లా విద్యా శిక్షణ సంస్థ (డైట్) లో తెలుగు, ఆంగ్లం,హిందీ భాషాల్లో పాటలు, పద్యాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. హిందీ విభాగంలో పొదలకూరు మండలం అమ్మవారిపాళెం జడ్పీఉన్నత పాఠశాలకు చెందిన బి.శరణ్య పాడిన పాట జిల్లా స్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించగా, ఆంగ్లంలో పొదలకూరు జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలకు చెందిన విక్రమ్‌దేవా ప్రథమ బహుమతి పొందాడు. వీరికి జిల్లా విద్యాశాఖ అధికారి బాలాజీ బహుమతులు అందజేశారు. విద్యార్థులను గురువారం ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు అభినందించారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు ప్రారంభం

గూడూరు పట్టణం : జనసేన పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గూడూరు పట్టణంలోని ఆ పార్టీ కార్యాలయంలో గురువారం నాయకులు ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన లీగల్ సెల్ రాష్ట్ర కార్యదర్శి తీగల చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ ఆశయాల ఆకర్షితులైన ప్రతి ఒక్కనూ సభ్యత్వం నమోదు చేసుకోవాలని కోరారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు మోహన్, విజయ్, నాగార్జున, వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఫ్రీహోల్డ్ అక్రమాలపై విచారణ జరిపించాలి

వెంకటాచలం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో ఆపార్టీ నాయకులు ఫ్రీహోల్డ్ పేరుతో అనేక అక్రమాలకు పాల్పడ్డారని, పేదల వద్ద తక్కువ ధరలకు భూములు కొనుగోలు చేసి, అధిక ధరలకు విక్రయించారని. ఈఅక్రమాలపై విచారణ జరిపించాలని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కోరారు. అసెంబ్లీలో గురువారం ఆయన మాట్లాడారు. అసైన్డ్ భూమి కొనుగోలు, విక్రయాలు చేయకూడదని చట్టం చెబుతోందని, కాని... ముత్తుకూరు మండలంలో 20 ఏళ్ల క్రితం కొందరు ఎకరా... రూ. లక్ష, రూ. 2లక్షలకు భూస్వాములు కొనుగోలు చేసి... పరిశ్రమలు వచ్చిన సందర్భంలో ఎకరా రూ. 60 లక్షలకు అమ్ముకున్నారన్నారు. వీటిపై విచారణ చేయాలన్నారు.

క్షయ నివారణే ధ్యేయం

మనుబోలు, న్యూస్‌టుడే: క్షయ నివారణే లక్ష్యంగా పనిచేస్తున్నామని రాష్ట్ర క్షయ నివారణ బృంద సభ్యులు అన్నారు. గురువారం మండలంలోని కొమ్మలపూడి ఎస్టీకాలనీలో పర్యటించారు. క్షయ వ్యాధిగ్రస్తుడితో మాట్లాడారు. చికిత్స ఏ విధంగా అందుతుందని, ఆర్థిక ప్రయోజనాలు సమకూరాయా లేదా ఆరోగ్య పరిస్థితి ఏ విధంగా ఉందని, క్షేత్రస్థాయిలో వైద్య సేవలు ఎలా అందుతున్నాయోనని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డబ్ల్యూహెచ్‌వో అధికారి నితీశ్‌రామ్, రాష్ట్ర క్షయ నివారణ అధికారి దేవ గణేశ్, అదనపు జిల్లా వైద్యాధికారి ఖాదర్‌వల్లి సిబ్బంది పాల్గొన్నారు.

ఎదురెదురొస్తే.. అవస్థలే

విడవలూరు మండల కేంద్రంలో రహదారిపై దుకాణాలు చొచ్చుకురావడంతో ఇరుకుగా మారింది. ఎదురెదురుగా వాహనాలు వస్తే ఇబ్బందులు తప్పడం లేదు. ఆర్టీసీ బస్సులు, లారీలు, ఇతర వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. ట్రాఫిక్ సమస్యతో పరీక్షలకు హాజరవుతున్న ఇంటర్, పదో తరగతి విద్యార్థులు అవస్థలు తప్పడంలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పరిశీలించి సమస్య పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విడవలూరు

దెబ్బతిన్న కాలువ.. మురుగుపారేదెలా!

కోట ముస్లిం వీధిలోని మురుగు కాలువ పూర్తిగా దెబ్బతింది. దీంతో మురుగు నీరు ముందుకు కదలడం లేదు. దీనికితోడు అక్కడే చెత్త వేస్తుడడంతో తీవ్ర దుర్వాసన వస్తోందని రాకపోకలు చేసేవారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై ఈవో రాజశేఖర్‌ను వివరణ కోరగా నిధులు మంజూరైన వెంటనే నూతనంగా కాలువ నిర్మిస్తామన్నారు. – న్యూస్‌టుడే, కోట

స్తంభాలున్నాయి.. దీపాలేవి?

కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మళ్ల దిబ్బ సమీపంలో ఉన్న గాంధీ గిరిజన కాలనీ, జగనన్న కాలనీలో, రాత్రి వేళల్లో చీకట్లు అలుముకుంటున్నాయి. వీటి పరిధిలో సుమారు 500 గృహాలు ఉన్నాయి. వీధి దీపాలు లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడింది. రాత్రిళ్లు బయటకు రావాలంటే స్థానికులు హడలిపోతున్నారు. పలుమార్లు సంబంధిత అధికారులకు తెలిపినా ఎలాంటి చర్యలు తీసుకోలేదని వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు – న్యూస్‌టుడే,కోవూరు

రోడ్డు గుంతల మయం

మండలంలోని కోడూరు గ్రామం నుంచి పాతపాళెం గ్రామానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారింది. రాకపోకలకు వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, తోటపల్లిగూడూరు

నిర్మించి.. కల్పించాలి వసతి

కోవూరు మండలం పాటూరులోని పాఠశాల ప్రాంగణంలో గ్రామసచివాలయం కోసం సగ భాగం నిర్మించి వదిలేసిన భవనం ఇది. కోర్టు ఉత్తర్వులతో ఆగిపోయింది. స్థానికంగా ఉన్న ఎస్సీ వసతిగృహం భవనం లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు స్పందించి ఈ భవనం పూర్తిచేయిస్తే వసతిగృహాన్ని ఇక్కడ ఏర్పాటు చేస్తే వారికి ఉపయోగకరంగా ఉంటుందని పలువురు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం

వృద్ధుడి ఆత్మహత్యాయత్నం.. చికిత్స పొందుతూ మృతి

పొదలకూరు, న్యూస్‌టుడే: మద్యానికి బానిసైన వృద్ధుడు పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా.. చికిత్స పొందుతూ మృతిచెందారు. ఎస్సై మహ్మద్ హనీఫ్ తెలిపిన వివరాల మేరకు పొదలకూరు మండలం మొగుళ్లూరు గ్రామానికి చెందిన ఎం.రామచంద్రయ్య(62) మద్యానికి బానిసయ్యారు. ఆ క్రమంలో కుటుంబసభ్యులు మందలించడంతో మనస్తాపానికి గురై ఈనెల 23న పురుగు మందు తాగారు. కుటుంబ సభ్యులు గుర్తించి నెల్లూరులోని ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ గురువారం మృతి చెందారు. ఆ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

లారీని ఢీకొన్న కారు.. తప్పిన ప్రమాదం

చిల్లకూరు, న్యూస్‌టుడే: బూదనం టోల్‌ప్లాజా సమీపంలో జాతీయ రహదారిపై కారు అదుపుతప్పి లారీని ఢీకొట్టింది. తిరుపతి నుంచి హైదరాబాద్‌కు అయిదుగురు కారులో వెళుతున్నారు. వెనుక వచ్చే లారీని తప్పించే క్రమంలో ముందు వెళ్తున్న మరో లారీని ఢీకొనడంతో ఘటన చోటుచేసుకుంది. కారు ముందుభాగం దెబ్బతింది. అందులో ప్రయాణిస్తున్న వారికి ఎలాంటి గాయాలు కాకపోవడంతో పెనుప్రమాదం తప్పింది.

క్రైమ్ కార్నర్

పంచాయతీ కార్యాలయంలో చోరీ

కొడవలూరు, న్యూస్‌టుడే: మండలంలోని గండవరం పంచాయతీ కార్యాలయంలో బుధవారం అర్ధరాత్రి చోరీ జరిగింది. ఎస్సై చిన్నపరెడ్డి కోటిరెడ్డి కథనం మేరకు.. గుర్తు తెలియని వ్యక్తులు తాళాలు పగలకొట్టి కార్యాలయంలో ఉన్న దుకాణాల లైసెన్సుల ఫీజు రూ. 10,200 చోరీ చేశారు. దస్త్రాలు చిందరవందరం చేశారు. ఈ మేరకు పంచాయతీ సెక్రటరీ సుజిత పోలీసులకు ఫిర్యాదు చేయడంతో.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

విద్యుదాఘాతం.. కూలీకి గాయాలు

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: విద్యుత్తు లైన్లు ఏర్పాటు చేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుదాఘాతానికి గురై వ్యక్తి గాయపడ్డ సంఘటన గురువారం తోటపల్లి గూడూరు మండలంలో చోటు చేసుకుంది. ఎస్సై వీరేంద్రబాబు వివరాల మేరకు.. నరుకూరు గ్రామంలో 28 రోజులుగా త్రీ ఫేజ్ విద్యుత్తు లైన్లు ఏర్పాటు పనులు జరుగుతున్నాయి. ఝార్ఖండ్‌కు చెందిన గురాకేల్ అనే వ్యక్తి పనులు చేస్తుండగా.. విద్యుదాఘాతానికి గురై స్తంభం నుంచి పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడ్ని చికిత్స నిమిత్తం నెల్లూరు ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. అనంతరం తిరుపతికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

పెట్రోల్ బంక్‌లో నగదు స్వాహాపై కేసు

మనుబోలు, న్యూస్‌టుడే : పెట్రోల్ బంక్‌లో పనిచేస్తున్న ఓ వ్యక్తి నగదు స్వాహా చేసిన ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాకేష్ తెలిపారు. మండలంలోని వెంకన్నపాలెంలో ఉన్న పెట్రోల్ బంక్‌లో కుమార్ అనే వ్యక్తి మేనేజర్, క్యాషియర్‌గా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో సుమారు రూ. 4 లక్షలు స్వాహా చేయడంతో యజమాని రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

అరుగు నిర్మాణంపై వివాదం

తోటపల్లిగూడూరు, న్యూస్‌టుడే: వరిగొండ పంచాయతీలో జ్వాలాముఖి అమ్మవారి ఆలయ సమీపంలో చెట్టు వద్ద అరుగు నిర్మాణంపై గురువారం వివాదం నెలకొంది. అక్కడ స్థానికులు పూజలు చేస్తుంటారు. అరుగు దెబ్బతినడంతో దాతల సాయంతో స్థానిక తెదేపా నాయకుడు అరుగు నిర్మాణానికి యత్నించారు. ఈ నేపథ్యంలో స్థానిక వైకాపా నాయకులు కొందరు తమ స్థలంలో ఉన్న అమ్మవారి చెట్టు వద్ద నిర్మాణం చేపట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. వివాదం పెరగడంతో కృష్ణపట్నం సీఐ రవినాయక్, ఎస్సై వీరేంద్రబాబు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరువర్గాలతో చర్చించారు. చెట్టు ర.భ శాఖకు చెందినదిగా అధికారులు తేల్చడంతో పోలీసుల పర్యవేక్షణలో అమ్మవారి చెట్టు అరుగు నిర్మాణ పనులు చేపట్టారు.

చెత్త సేకరణకు కొత్త రిక్షాలు

పొదలకూరు మేజరు పంచాయతీలో ఇంటింటా తడి, పొడి చెత్త సేకరణతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణకు వాహనాలు సిద్ధం చేశారు. ఇప్పటి వరకు పెద్ద వాహనంలో చెత్త సేకరిస్తుండగా.. సకాలంలో రాక ఎక్కడపడితే అక్కడ పోసేవారు. తాజాగా రోజూ పారిశుధ్య సిబ్బందితో సేకరణకు అనుకూలంగా వాహనాలు సమకూర్చారు. – న్యూస్‌టుడే, పొదలకూరు

గెలుపొందిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

విద్యార్థులకు వక్తృత్వ పోటీలు

కలువాయి, న్యూస్‌టుడే: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కలువాయి ఉపశాఖ ఛైర్మన్ పెంచల పుల్లయ్య ఆధ్వర్యంలో మండలంలోని ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు గురువారం వక్తృత్వ పోటీలు నిర్వహించారు. కలువాయి విద్యార్థులు ప్రథమ, పెన్నబద్దెవోలు పాఠశాల ద్వితీయ, కలువాయి వెస్ట్ పాఠశాల తృతీయ స్థానాల్లో నిలిచారు. విజేతలను ఉపాధ్యాయులు అభినందించారు. ఎంఈవో జనార్దన్‌రెడ్డి, క్లస్టర్ ప్రధానోపాధ్యాయుడు అబ్బాస్ అలీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధ్రువపత్రాల జారీకి చర్యలు

చిల్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని పలు గ్రామాల విద్యార్థులకు సంబంధించి వివిధ ధ్రువపత్రాల జారీకి ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. చిల్లకూరు తహసీల్దార్ కార్యాలయం నుంచి సకాలంలో ధ్రువపత్రాలు మంజూరు కాని వైనంపై 'ఈనాడు'లో 'ధ్రువపత్రాలకు తప్పని నిరీక్షణ' శీర్షికన సోమవారం ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ఇన్‌ఛార్జి తహసీల్దార్ జ్యోతికి డిజిటల్ కీ ఇవ్వడంతో ధ్రువపత్రాల జారీ ప్రక్రియ కొనసాగుతోంది.

పరీక్ష కేంద్రాల తనిఖీ

కోట, న్యూస్‌టుడే: మండలంలోని మూడు ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాలను గురువారం ఆర్ఐవో రాజగోపాల్‌రెడ్డి తనిఖీలు చేశారు. కోటలోని ఎస్సీ గురుకుల కళాశాల, ప్రగతి కళాశాల, విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ సైన్సు అండ్ ఆర్ట్సు కళాశాలలో గురువారం సీనియర్ ఇంటర్ ఆంగ్ల పరీక్ష నిర్వహిస్తున్నారు. పరీక్షలు జరుగుతున్న తీరును ఆరా తీశారు.

శిరస్త్రాణం విధిగా ధరించాలి

అవగాహన కల్పిస్తున్న సీఐ రవినాయక్

తోటపల్లిగూడూరు : ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ వినియోగించాలని కృష్ణపట్నం సీఐ రవినాయక్ సూచించారు. మండలంలోని వరిగొండలో ద్విచక్ర వాహనదారులకు శిరస్త్రాణం వినియోగంపై గురువారం అవగాహన కల్పించారు. హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనాలు నడపడం ద్వారా ప్రమాదాలు జరిగినప్పుడు రక్షణ పొందవచ్చునన్నారు. **రాపూరు :** ప్రాణాంతకంగా మారిన గంజాయి వాడకాన్ని అందరూ విడనాడాలని రాపూరు ఎస్సై వెంకట్‌రాజేశ్ పేర్కొన్నారు. గురువారం రాపూరులోని మూడు రోడ్ల కూడలిలో వజ్రపహార్ కార్యక్రమంలో భాగంగా గంజాయి వాడకంపై యువతకు అవగాహన కల్పించారు.

అడిగేవారేరి.. క్రమబద్ధీకరణకు చోటేదీ?

న్యూస్‌టుడే, బుచ్చిరెడ్డిపాళెం, కొడవలూరు

• బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రేబాలలో ఎనిమిది లేఅవుట్లు ఉన్నాయి. వీటిలో నాలుగు లేఅవుట్లకు మాత్రమే అనుమతులున్నాయి. మిగిలినచోట్ల సామాజిక అవసరాల కోసమంటూ విడిచిపెట్టిన స్థలాల్లో చేపలగుంతలు వేయగా మరికొన్ని చోట్ల ఆ స్థలాలను సైతం విక్రయించారు. కొన్నిచోట్ల లే అవుట్లల్లో 33 అడుగుల రోడ్లు వదలాల్సి ఉండగా 20 అడుగులకే పరిమితం చేశారు.

• కొడవలూరు మండలంలో మొత్తం 22 లేఅవుట్లకుగాను కేవలం ఆరు లేఅవుట్లకు మాత్రమే అనుమతులు ఉన్నాయి. మరో పది చోట్ల పబ్లిక్ పర్పస్ కోసంగా పంచాయతీకి స్థలాలు విడిచిపెట్టలేదు.

స్థిరాస్తి వ్యాపారులు నిబంధనలు తుంగలో తొక్కుతున్నారు. ప్రభుత్వభవన నిర్మాణాలకు, ఉద్యానవనాలు, ఆటస్థలాలు, సామాజిక అవసరాలకోసం స్థలాలు వదిలినట్లే వదిలి తర్వాత ఇతర అవసరాలకు వినియోగిస్తున్నారు. వీటి గురించి తెలిసినా అధికారులు పట్టించుకోవడం లేదు. స్థానిక నాయకుల మద్దతుతో ఇష్టారాజ్యంగా రియల్టర్లు కాసుల సంపాదనే ధ్యేయంగా అనధికార లేఅవుట్లు వేస్తున్నారనే ఆరోపణలు బహిరంగంగానే వినిపిస్తున్నాయి.

చర్యలు శూన్యం

వైకాపా ప్రభుత్వంలో అక్రమ లేఅవుట్లు పుట్టగొడుగుల్లా వెలిశాయి. కూటమి ప్రభుత్వం వచ్చాక ఎల్ఎఆర్ఎస్(లేఅవుట్ రెగ్యులరైజేషన్ స్కీం) తెచ్చింది. దీని ద్వారా అక్రమ లేవుట్లు, ప్లాట్ల క్రమబద్ధీకరణకు అవకాశం ఇచ్చింది. పలుమార్లు గడువు పెంచింది. అయినా సరే క్రమబద్ధీకరించుకునేందుకు స్థిరాస్తి వ్యాపారులు ముందుకు రావడం లేదు. అధికారులు మిన్నకుండిపోతున్నారు. కోవూరు నియోజకవర్గంలో 165 లేఅవుట్లు పైనే ఉండగా.. 70కిపైగా అనధికారికంగా ఉన్నాయి. అయితే ఏటు వచ్చి అక్రమ లేవుట్లు అని తెలియక ప్లాట్లు కొనుగోలు చేసిన వారు క్రమబద్ధీకరించుకునేందుకు నానా తంటాలు పడుతున్నారు.

ఎల్ఆర్ఎస్‌ను సద్వినియోగం చేసుకోవాలి

బాలకృష్ణ, బుచ్చిరెడ్డిపాళెం కమిషనర్

అనధికార లేఅవుట్లను ఎల్ఆర్ఎస్ స్కీం ద్వారా వ్యాపారులు క్రమబద్ధీకరించుకోవాలి. అలాగే వాటిలో సామాజిక అవసరాల కోసం వదిలిన స్థలాలు అన్యాక్రాంతమైతే స్వాధీనం చేసుకుంటాం. బుచ్చిరెడ్డిపాళెం పురపాలకసంఘంలో 194 మంది ప్లాటుదారులు ఎల్ఆర్ఎస్‌కి దరఖాస్తులు చేసుకుంటే 90 మందికి అనుమతులు ఇచ్చాం. వారిలో 50 మంది రుసుం చెల్లించాల్సి ఉంది. మిగిలిన దరఖాస్తులు పరిశీలనలో ఉన్నాయి. క్రమబద్ధీకరణ ద్వారా పురపాలకానికి ఇప్పటికి రూ. 60లక్షలు వచ్చింది. ఇంకా 1000 మందికి పైగా దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంది.

కంకర గుట్ట.. ప్రమాద చింత

వీరంపల్లి అడ్డరోడ్డు సమీపంలోని చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద.. జాతీయ రహదారి పక్కన కంకర గుట్ట ప్రమాదకరంగా మారింది. అంచుల్లోకి వెళ్లాలంటే.. వాహనదారులు హడలిపోతున్నారు. అధికారులు తొలగించేలా చూడాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, మనుబోలు

(c) eenadu

నెల్లూరు

•నెల్లూరు •నెల్లూరు గ్రామీణం

కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయాలి

వీపీఆర్ దంపతులతో మేయర్ సుజాత

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: నెల్లూరు నగరపాలక సంస్థ నూతన మేయర్‌గా ఎన్నికైన దేవరకొండ సుజాత దంపతులు నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిలను మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం నెల్లూరులోని నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించారు. ప్రజల ఆకాంక్ష మేరకు పని చేసి కార్పొరేషన్ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు.

552 మంది విద్యార్థుల గైర్హాజరు

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. పరీక్షకు 25,969 మంది విద్యార్థులకు 552 మంది గైర్హాజరయ్యారు. దగదర్తిపురంలోని బీవీఆర్, శ్రీచైతన్య, నారాయణ కళాశాలల్లో జరుగుతున్న పరీక్షలను ఇంటర్మీడియట్ బోర్డు జిల్లా ప్రాంతీయ పర్యవేక్షణాధికారి టి.వరప్రసాదరావు పరిశీలించారు. ఆటంకాలు లేకుండా పరీక్షలు నిర్వహించేందుకు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు.

కేంద్రాన్ని పరిశీలిస్తున్న ఆర్ఐవో వరప్రసాదరావు

మేమున్నాం.. మీకు తోడుగా!

(10 AM to 1 PM) నెల్లూరు, గ్రామీణం 80085 50332 80085 74001

సమస్య: నెల్లూరు నగరంలోని వెంగళరావు నగర్ ఎన్‌బీటీ కాలనీలో ఆరు నెలల నుంచి దోమల నివారణకు ఫాగింగ్, స్ప్రే చేయడం లేదు. దోమలు ఎక్కువై ప్రజలు అవస్థలు పడుతున్నారు. –షేక్ ఆసిఫ్ బాషా

సమాధానం: సిబ్బందిని పంపి దోమల నివారణకు ఫాగింగ్ చేయిస్తాం. – డాక్టర్ దినేష్, నగరపాలక సంస్థ ఆరోగ్యాధికారి

? పొదలకూరురోడ్డు సారాయి అంగడి సెంటరులో కుక్కల బెడద ఎక్కువగా ఉంది. వీధుల్లో గుంపులుగా చేరి ప్రజలపై దాడులు చేస్తున్నాయి. – రత్నయ్య, స్థానికుడు

✓ కుక్కలను పట్టించేందుకు చర్యలు తీసుకుంటాం. –డాక్టర్ మదన్‌మోహన్, నగరపాలక సంస్థ వెటర్నరీ అధికారి

? నగరంలోని హరనాథపురం 5వ వీధి వద్ద టమోటా వ్యాపారులు మిగిలిపోయిన టమాటాలను కాలువలో పారబోస్తున్నారు. మురుగు నిలిచి ఇబ్బందులు పడుతున్నాం. అధికారులు చర్యలు తీసుకోవాలి. –స్థానికులు

✓ ఆ ప్రాంతాన్ని పరిశీలించి చర్యలు తీసుకుంటాం. – డాక్టర్ దినేష్, ఆరోగ్యాధికారి

? బాలాజీనగర్ 6వ పట్టణ పోలీసు స్టేషన్ సమీపం మూడో వీధిలో కాలువల్లో పూడికలు తీసి నెలరోజులవుతోంది. మురుగు ప్రవాహం నిలిచి ఇబ్బందిగా ఉంది. – ప్రశాంత్, స్థానికుడు

? మాగుంట లేఅవుట్ మూడో వీధిలో కాలువల మీద మూతలు లేవు. పూడిక పేరుకుపోతోంది. – లక్ష్మి, స్థానికురాలు

✓ కార్మికులను పంపి కాలువలు శుభ్రం చేయిస్తాం. – డాక్టర్ దినేష్, ఆరోగ్యాధికారి

? పడారుపల్లి సాయి నివాస్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో ఓ తురాయి చెట్టు విద్యుత్తు తీగల మధ్య నుంచి ఎత్తుగా ఎదిగి ఉంది. గాలికొడితే విద్యుత్తుకు అంతరాయం ఏర్పడుతోంది. – మునికృష్ణయ్య, స్థానికుడు

✓ చర్యలు తీసుకుంటాం. – ఏపీఎస్పీడీసీఎల్ అధికారులు – న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్, స్టోన్‌హౌస్‌పేట)

నిబంధనలు పాటించరు.. పోలీసులు పట్టించుకోరు!

• ఈ చిత్రం వేదాయపాలెం లోనిది. ఇక్కడి రోడ్డుపై వాహనాలు, ఆటోలు ఉంచి వ్యాపారం చేస్తున్నారు. దుకాణాల ఆక్రమణలతో రోడ్డు కుచించుకుపోయి ట్రాఫిక్‌కు ఆటంకం కలుగుతోంది. ఎక్కడ పడితే అక్కడ పార్కింగ్ చేస్తున్నారు.

• నగరంలోని మద్రాసు బస్టాండుకు సమీపంలో ఓ హోటల్ వద్ద రోడ్డుకు అడ్డంగా కార్లు పార్కింగ్ చేస్తున్నారు. అయినా చర్యలు లేవు.

వేదాయపాలెం రోడ్డుపైనే వాహనాలు

న్యూస్‌టుడే, నెల్లూరు (నేర విభాగం)

నగరంలో ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడం లేదు. పెరుగుతున్న వాహనాలతో నిత్యం సమస్య ఏర్పడుతోంది. దీంతో పాటు ట్రాఫిక్ నిబంధనలు పాటించకపోవడం, వాహనదారుల నిర్లక్ష్యం వెరసి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్య కారణం వాహనాలు ఎక్కడ పడితే అక్కడ ఆపడమే. నో పార్కింగ్ బోర్డులు ఉన్నా.. పట్టించుకోకుండా వాహనదారులు అడ్డంగా పార్కింగ్ చేస్తున్నారు.

వాహనాలు పెరిగి..

గతంలో నెల్లూరు నగర విస్తీర్ణం గతంలో ఆత్మకూరు బస్టాండు నుంచి ఆర్టీసీ బస్టాండు వరకు ఉండేది. పెరుగుతున్న జనాభాతో నగరం విస్తరించింది. ప్రస్తుతం వెంకటేశ్వరపురం నుంచి అయ్యప్పగుడి వరకు నగరం కిందకే వస్తోంది. గతంలో వేల్లో ఉండే వాహనాలు ప్రస్తుతం లక్షల్లోకి చేరాయి. దాంతో ట్రాఫిక్ సమస్య పెరిగింది. ఎప్పుడూ ఖాళీగా ఉండే మినీబైపాసు ప్రస్తుతం రద్దీగా మారింది. ఒక్కో వాహనం వెళ్లిన వాకర్స్ రోడ్డులో ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. ఇష్టారాజ్యంగా వాహనదారులు వ్యవహరించడం సమస్య మరింత జటిలమవుతోంది. పార్కింగ్ ప్రాంతం లేకపోయినప్పటికీ వాహనాలు ఆపుతున్నారు. నగర సర్వీసు బస్సులు దారుణంగా ఉన్నాయి. రోడ్ల మధ్యలో చేయి ఎత్తితే చాలు ఆపేస్తున్నారు.

ఇక్కడే సమస్య

నగరంలోని ఆత్మకూరు బస్టాండు, కనకమహల్, గాంధీబొమ్మ, నర్తకి సెంటరు, వీఆర్సీ సెంటరు, మద్రాసు బస్టాండు, కేవీఆర్ పెట్రోల్ బంకు, వేదాయపాలెం, అయ్యప్పగుడి ప్రాంతాల్లో రోడ్ల పక్కనే వాహనాలు ఆపుతున్నారు. ముఖ్యంగా కార్లు నిలిపి ఉంచుతున్నారు. అయినా ట్రాఫిక్ పోలీసులు పట్టించుకోవడం లేదు. ప్రధాన రోడ్లలో నో పార్కింగ్ బోర్డులు ఏర్పాటు చేయాలి. నిబంధనలు పాటించని వారిపై నిరంతరం అపరాధ రుసుము విధిస్తే ప్రజల్లో అవగాహన వస్తుంది. ఆ దిశగా ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది.

సోమశిల బస్సులు పునరుద్ధరించండి

నెల్లూరు(ఆర్టీసీ), న్యూస్‌టుడే: సోమశిల నుంచి నెల్లూరుకు నడిచే బస్సులను పునరుద్ధరించేందుకు చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ వెంకటేశ్వర్లు తెలిపారు. నెల్లూరు-1 డిపోలో గురువారం డయల్ యువర్ డీఎం కార్యక్రమం జరిగింది. పలువురు ప్రయాణికులు ఫోన్ ద్వారా తమ సమస్యలు తెలియజేశారు. సోమశిల నుంచి నెల్లూరుకు మధ్యాహ్నం 12 నుంచి 3గంటల మధ్య, సాయంత్రం 6.15 గంటలకు నడిచే బస్సులను పునరుద్ధరించాలని ప్రయాణికుడు కోరగా పరిశీలిస్తామని డీఎం సమాధానం ఇచ్చారు. నెల్లూరు నుంచి పామూరుకు చాకలికొండ మీదుగా బస్సు నడపాలని, దగదర్తిపురం వైపు వెళ్లే బస్సులు రామలయం, కెనరా బ్యాంకు, కల్యాణ మండపం వద్ద నిలపాలని, వెంకటాచలం రైల్వే గేట్ వద్ద ఉదయం 9.45గంటల తర్వాత బస్సులు ఆపడం లేదని పలువురు ప్రయాణికులు తెలపగా, చర్యలు తీసుకుంటామని డిపో మేనేజర్ చెప్పారు.

ప్రయాణికుల ప్రశ్నలకు సమాధానం ఇస్తున్న డీఎం వెంకటేశ్వర్లు

కామాటివీధి.. సమస్యల్లో మేటి!

న్యూస్‌టుడే, నెల్లూరు(టౌన్)

నెల్లూరు నగరంలో ఒకవైపు అభివృద్ధి పనులు జరుగుతున్నా.. పలుచోట్ల సమస్యలు అపరిష్కృతంగా ఉంటున్నాయి. ముఖ్యంగా రోడ్లు, ఆక్రమణలు, వ్యర్థాలు పేరుకుపోతున్న కాలువలు, దోమలు, కుక్కల బెడద వంటివి నెలకొన్నాయి. 47వ డివిజన్‌లో పలు సమస్యలు తిష్ట వేశాయి. నగర నడిబొడ్డున వాణిజ్య ప్రాంతం కావడంతో నిత్యం ప్రజలతో రద్దీగా ఉంటుంది. స్వర్ణకారులు అధికంగా ఉండటంతో ప్రజలు వివిధ పనులపై వస్తుంటారు. అదే స్థాయిలో సమస్యలు కూడా ఉన్నాయి.

ఇరుకు వీధిలో రోడ్డు దుస్థితి

ఇరుకు వీధులు

డివిజన్‌లోని కామాటివీధితో పాటు పలు వీధులు ఇరుకుగా ఉంటాయి. ఆరు అడుగుల కన్నా వెడల్పు ఉండవు. ఎదురెదురుగా వాహనాలు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దుకాణాల ముందు ఇష్టానుసారంగా ద్విచక్ర వాహనాలు నిలుపుతున్నారు. మరో వైపు అభివృద్ధి పనుల పేరుతో వీధులను ధ్వంసం చేశారు. ఆ తర్వాత మట్టితో పూడ్చారు. పాదచారులు నడిచేందుకు కూడా అవస్థలు పడుతున్నారు. కాలువలు పూడికతీతకు నోచుకోకపోవడంతో మురుగునీరు నిలిచి దుర్వాసన వస్తోంది. దోమలు వ్యాప్తి చెంది పట్టపగలే ఇళ్లు, దుకాణాల్లో ఉండలేకున్నామని స్థానికులు వాపోతున్నారు. కుళాయిల ద్వారా ప్రతి రోజూ తాగునీరు వృథాగా పోతోంది. వేసవి కాలంలో వేల లీటర్ల జలం కాలువ పాలవుతోంది. కుక్కల బెడద అధికంగా ఉండటంతో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి తమ ప్రాంత సమస్యలు పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

సెల్‌ఫోన్ టవర్ నిర్మాణంపై స్థానికుల అభ్యంతరం

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: మూడో డివిజన్ మల్లెతోట ప్రాంతంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న సెల్‌ఫోన్ టవర్ నిర్మాణాన్ని స్థానికులు అభ్యంతరం తెలిపారు. గురువారం అధికారులతో కలిసి నగరపాలకసంస్థ కమిషనర్ వైవో నందన్ టవర్‌ను పరిశీలించారు. టవర్ వల్ల స్థానికంగా తలెత్తే ఇబ్బందులను పరిశీలించి అనుమతులు మంజూరు చేసేందుకు పునఃపరిశీలించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం స్టోన్‌హౌస్‌పేట ప్రాంతంలోని ఓ భవనానికి సంబంధించిన అసెస్‌మెంట్ డిమాండ్, పట్టణ ప్రణాళిక విభాగం నిర్మాణ అనుమతులను కమిషనర్ తనిఖీ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక, పారిశుద్ధ్య విభాగం అధికారులు పాల్గొన్నారు.

టవర్ నిర్మాణాన్ని పరిశీలిస్తున్న కమిషనర్ నందన్

పార్టీ భవిష్యత్తుకు సభ్యత్వ నమోదు కీలకం

సభ్యత్వ నమోదులో సంఘీభావం తెలుపుతున్న తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే శ్రీనివాస్ తదితరులు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: సభ్యత్వ నమోదు పార్టీ భవిష్యత్తుకు ఎంతో కీలకమని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జనసేన నగర అధ్యక్షుడు సుజయ్‌బాబు ఆధ్వర్యంలో గురువారం నగరంలోని గాంధీబొమ్మ సెంటర్ వద్ద జనసేన సభ్యత్వ నమోదును ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి ప్రతిఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కొత్తతరం నాయకులను తీర్చిదిద్దాలనే లక్ష్యంతో సభ్యత్వ నమోదు పార్టీ అధినేత పవన్ కల్యాణ్ శ్రీకారం చుట్టారని చెప్పారు.

లక్ష్యంతో ముందుకు..

జిల్లాలో లక్ష సభ్యత్వాలు నమోదు చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ్‌కుమార్ అన్నారు. నెల్లూరు గోమతీనగర్‌లోని పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం సభ్యత్వ నమోదును ఆయన ప్రారంభించారు. అనంతరం జనసేన నాయకుడు కిషోర్ నివాసానికి వెళ్లి ఆయన సభ్యత్వం పునరుద్ధరించారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నూనె మల్లికార్జునయాదవ్, నారాయణ, చంద్రశేఖర్‌రెడ్డి, శ్రీరామ్, కృష్ణారెడ్డి, జమీర్, శ్రీపతిరాము, హరిరెడ్డి, సురేష్, శాంతి, నందిని, కోలా విజయలక్ష్మి, శ్రీధర్, నాగరత్నంయాదవ్, సుందరరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుంతలు తీసి.. పూడ్చరే..

నెల్లూరు నగరం మాగుంట లేఅవుట్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి గుడి మెయిన్ రోడ్డులో గుంతలు ప్రమాదకరంగా ఉన్నాయి. వివిధ పనుల నిమిత్తం మూడు చోట్ల వీటిని తీశారు. రెండు నెలలు కావస్తున్నా.. పూడ్చకపోవడంతో వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(పద్మావతి సెంటర్)

ఆరేళ్లుగా కాలువలేవీ?

పొదలకూరు రోడ్డు కొత్తూరు వద్ద తెలుగు గంగ క్యాంపు ఆఫీసు సమీపంలోని గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ 1,2 వీధుల్లో 2018లో సిమెంటు రోడ్లు నిర్మించారు. ఆరేళ్లయినా కాలువల ఏర్పాటు విస్మరించారు. ఇవి లేకపోడంతో వర్షపు నీరు ఇళ్ల నుంచి వచ్చే మురికి నీరు బయటకు వెళ్లే పరిస్థితి లేక అక్కడే నిలిచిపోతున్నాయి. నగర పాలక అధికారులు కాలువలు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు (పద్మావతిసెంటర్)

ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక

నెల్లూరు నగరంలోని పొగతోటలో సమస్యలు పాగా వేశాయి. ప్రధానంగా రైల్వేలైన్ వెంబడి ఉన్న రోడ్డు పక్కనే ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ భూమికి అతితక్కువ ఎత్తులో ప్రమాదకరంగా ఉంది. ఇక్కడ జన సంచారం ఎక్కువ. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా.. ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది. అధికారులు స్పందించి రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, నెల్లూరు(జడ్పీ)

రహదారి వెంటే వ్యర్థాలు

నెల్లూరు నగరం కొండాయపాలెం నుంచి జాతీయ రహదారికి వెళ్లే మార్గంలో రోడ్డు పక్కన వ్యర్థాలు పడేస్తున్నారు. చెత్తాచెదారాలు, నిర్మాణ వ్యర్థాలు నిల్వ చేయడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారుతున్నాయి.

రోజుల తరబడి నిల్వ ఉంటున్నందున దుర్వాసన వెదజల్లుతోంది. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు (మార్కెట్ సెంటర్)

ఇక్కడ జరభద్రం!

నగరంలోని శ్రీనివాస అగ్రహారంలో సిమెంట్‌రోడ్ల నిర్మాణంలో లోపాలు బయటపడుతున్నాయి. గత వైకాపా పాలనలో నిర్మించిన రహదారుల్లో కొన్ని బద్ధలుగా పగిలి పోతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు. అధికారుల పర్యవేక్షణ లోపం, క్యూరింగ్ సరిగా లేక లోపాలు దర్శనమిస్తున్నాయని ఆరోపిస్తున్నారు. కనీసం ప్యాచ్ పనులైనా చేయించాలని అధికారులను కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, నెల్లూరు(దర్గామిట్ట)

ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

నెల్లూరు(టౌన్), న్యూస్‌టుడే: ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించాలని బీటీఏ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టేటి రమేష్ కోరారు. గురువారం జిల్లా విద్యాశాఖాధికారి బాలాజీరావుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే పీఆర్సీ, 30 ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి డి.మాల్యాద్రి, నాయకులు డి.వెంకటేశ్వర్లు, ఎ.మనోజ్‌కుమార్, టి.వేమయ్య, మణి సుబ్బు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోకు వినతిపత్రం అందిస్తున్న బీటీఏ నాయకులు

రోడ్లపై మట్టి, రాళ్లు తొలగించండి

నెల్లూరు(నగరపాలక సంస్థ): నెల్లూరు నగరంలోని దర్గామిట్ట పోలీస్ కాలనీ, వేదాయపాలెం గాయత్రీ నగర్‌లో ఇటీవల దెబ్బతిన్న రహదారులకు సిమెంట్ కాంక్రీట్‌తో మరమ్మతు పనులు చేశారు. అయితే ముందు తీసిన మట్టి, రాళ్లు అలాగే ఉన్నాయి. వాటిని తొలగించాలని ఆయా ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి నేత్రదానం

నెల్లూరు(గ్రామీణం: కోవూరు మోడెగుంటకు చెందిన వి.వెంకటచక్రధర్(15) నెల్లూరు రూరల్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. కుటుంబ సభ్యులు వి.గోపాల్‌నాయుడు(తాత), సిహెచ్.మహేష్, రాఘవయ్య అంగీకారంతో చక్రధర్ నేత్రాలను నెల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి దానం చేశారు. నేత్రాలని కార్నియా రికవరీ స్పెషలిస్ట్ సునీల్ సేకరించారు.

నాగసాయి.. నాట్యమయూరి

చదువుతూనే వివిధ కళల్లో రాణిస్తోంది.. నగరానికి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని పి.వెంకట నాగసాయి. భరత నాట్యంతోపాటు వయోలిన్‌లో ప్రతిభ చూపుతోంది. వందలాది వేదికలపై ప్రదర్శనలు ఇచ్చి సన్మానాలు, సత్కారాలు అందుకుంటూ చిన్నవయసులోనే నాట్యమయూరిగా కీర్తి గడించింది.
–న్యూస్‌టుడే, నెల్లూరు (సాంస్కృతికం)

చిన్న వయసులోనే అసాధారణ ప్రతిభ

నెల్లూరుకు చెందిన రామచంద్రశేఖర్, లక్ష్మీశైలజల కుమార్తె నాగసాయి. చిన్నప్పటి నుంచి సంప్రదాయకళలపై మక్కువ పెంచుకుంది. వివిధ భక్తి, నృత్య పాటలు వినిపిస్తే చాలు తన్మయత్వంతో పాదాలు కదుపుతూ అడుగులు వేస్తుంది. సంగీతం వినడంపై శ్రద్ధ వహించేది. నృత్యంలో ఆమె ఆసక్తిని గమనించిన తల్లిదండ్రులు గురువు సురభి గాయత్రి వద్ద శిక్ష ఇప్పించారు. అలాగే వేదవ్యాస అనే గురువు వద్ద వయోలిన్ కూడా నేర్చుకున్నారు. నాట్యంపై ఏడేళ్లుగా.. వయోలిన్‌పై అయిదేళ్లుగా శిక్షణ పొంది రెండు రంగాల్లో ప్రతిభ చూపుతోంది.

నృత్య ప్రదర్శనలో..

అవార్డుల పంట

బాలిక 15 ఏళ్ల ప్రాయంలోనే బిరుదులు, సత్కారాలు అందుకుంటూ ముందుకు సాగుతోంది. నాట్యచంద్రిక, నృత్య రుషి, నృత్య కిశోరం, బాలనర్తకి వంటి బిరుదులు అందుకుంది. నెల్లూరులో జరిగిన బృంద నృత్య ప్రదర్శనతో గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డు సాధించింది. శ్రీశైలం, భద్రాచలం, శ్రీకాళహస్తి, తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి, జొన్నవాడ, రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలతో పాటు పలు వేదికలపై ఆమె ప్రతిభను ప్రదర్శించారు. కళాఉత్సవ్ పేరిట నిర్వహించిన పోటీల్లో జిల్లా, రాష్ట్రస్థాయిల్లో ప్రథమ, తృతీయ బహుమతులు కైవసం చేసుకుంది. బాలోత్సవ్ పోటీలు, ప్రాంతీయ పోటీల్లో బహుమతులు సొంతం చేసుకుంటూ జిల్లా కీర్తిని చాటుతున్నారు. జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చి తల్లిదండ్రులు, గురువులకు పేరు తీసుకొస్తానని నాగసాయి తెలిపారు.

మసీదు కమిటీతో మెరుగైన సేవలు

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: రంజాన్ మాసం భాష, చూపు, ఆలోచనలను అదుపులో పెట్టుకోవడం నేర్పుతుందని రాష్ట్ర వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అబ్దుల్ అజీజ్ అన్నారు. నెల్లూరు ఫత్తేఖాన్‌పేటలోని కలాన్ మసీదులో గురువారం జరిగిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మసీదు కమిటీ మెరుగైన సేవలు అందిస్తోందని అభినందించారు. కుటుంబంతోపాటు సమాజ శ్రేయస్సు గురించి ఆలోచించాలన్నారు. కార్యక్రమంలో కరిముల్లా, సమీహుసేనీ, సాబీర్‌ఖాన్, సలీం, రసూల్, నన్నేసాహెబ్, ఇంతియాజ్, రియాజ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందులో మాట్లాడుతున్న అబ్దుల్ అజీజ్

కల్తీ చేస్తే భారీ జరిమానాలు

నెల్లూరు(కలెక్టరేట్), న్యూస్‌టుడే: ప్రజలకు విక్రయిస్తున్న పాలు, పాల ఉత్పత్తులైన పెరుగు, నెయ్యి, కోవా, పన్నీరులో కల్తీలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ జి.వెంకటేశ్వరరావు హెచ్చరించారు. గురువారం నగరంలోని మాగుంట లేఅవుట్, బాలాజీ నగర్, దర్గామిట్ట, బీవీనగర్ ప్రాంతాల్లో పాల డెయిరీలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నమూనాలను సేకరించి రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన జాతీయ ప్రమాణాల ప్రయోగశాలలకు పరీక్షల కోసం పంపించినట్లు తెలిపారు. పరీక్షల నివేదికల్లో కల్తీ పదార్థాలతో పాటు నాణ్యత ప్రమాణాలు లేవని నిర్ధారణయితే రూ.5లక్షలు వరకు జరిమానా విధిస్తామని తెలిపారు. సంబంధిత వ్యాపారులపై క్రిమినల్ కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

తనిఖీ చేస్తున్న అధికారులు

రూ.30 లక్షలతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు

నెల్లూరు(నగరపాలకసంస్థ), న్యూస్‌టుడే: నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని ఆమంచర్ల గ్రామ పంచాయతీ మన్నవరప్పాడు, గోటురువారికండ్రిగ గ్రామాల్లో 30 ఏళ్లుగా ఎదుర్కొంటున్న సాగునీటి సమస్యను పరిష్కరిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి తెలిపారు. జిగ్మా కంపెనీ సీఎస్ఆర్ నిధులు రూ.30లక్షలతో జరుగుతున్న లిఫ్ట్ ఇరిగేషన్ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన పీ4 కార్యక్రమంలో భాగంగా జిగ్మా కంపెనీ ద్వారా సీఎస్ఆర్ నిధులు రూ.30లక్షలు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీసుకువచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో క్లస్టర్ ఇన్‌ఛార్జి జలదంకి సుధాకర్, నాయకులు పముజుల ప్రదీప్, అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.

ఎత్తిపోతల పథకం పనులు పరిశీలిస్తున్న కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి

ట్రాఫిక్ వలయంలో నగరం

నెల్లూరు(వేదాయపాలెం), న్యూస్‌టుడే: నెల్లూరు నగరం గురువారం ట్రాఫిక్ వలయంలో చిక్కుకుంది. ఏ ప్రాంతంలో చూసినా వాహనాలు బారులు తీరారు. ఉదయం నుంచి ప్రధాన రోడ్లలో ట్రాఫిక్ జామ్ అయింది. ఇంటర్మీడియట్ పరీక్షలు ఉండటంతో ఆయా విద్యాసంస్థల వాహనాలతో నగర రోడ్లు కిక్కిరిశాయి. వెంకటేశ్వరపురం పెన్నా బ్రిడ్జిపై వాహనాలు భారీ సంఖ్యలో నిలిచిపోయాయి.

వేదాయపాలెం నుంచి అయ్యప్పగుడికి వెళ్లే దారిలో నిలిచిన వాహనాలు

ట్రాఫిక్ పోలీసులు చర్యలు తీసుకున్నా.. వాహనదారుల నిర్లక్ష్యంతో ఎక్కడికక్కడ ఆగిపోయాయి. దీంతో నగర ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మినీబైపాసు రోడ్డు, అన్నమయ్య సర్కిల్ మొత్తం రోడ్లన్నీ వాహనాలతో కిటకిటలాడాయి. వేదాయపాలెం, అయ్యప్పగుడి జాతీయ రహదారి వరకు ట్రాఫిక్ సమస్య నెలకొంది. ఎటు పడితే అటు ఆటోవాలాలు దూసుకెళ్లడంతో సమస్య మరింత జటిలమైంది. అధికారులు స్పందించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని నగర ప్రజలు కోరుతున్నారు.

అభిషేక్ మృతికి సంతాపం

నెల్లూరు(మార్కెట్ సెంటర్), న్యూస్‌టుడే: వైద్య ఆరోగ్య శాఖలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్‌గా సేవలందిస్తూ ఐఎన్‌టీయూసీ పబ్లిక్ హెల్త్, మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్న ఆస్కార్‌రావు కుమారుడు అభిషేక్ లండన్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో మృతి చెందడం దిగ్భ్రాంతికి గురి చేసిందని ఏపీ హంస జిల్లా అధ్యక్షుడు సుధాకర్, జిల్లా కార్యదర్శి కమల్‌కిరణ్ సంయుక్త ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘటన జరగడం బాధాకరమని కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియజేశారు.

1న మహిళాశక్తి అవార్డుల ప్రదానం

నెల్లూరు(మార్కెట్ సెంటర్): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు పురమందిరంలో మార్చి 1వ తేదీన మహిళా శక్తి అవార్డులు ప్రదానం చేయనున్నట్లు సృజన సాహిత్య సాంస్కృతిక వేదిక అధ్యక్షుడు రాధాకృష్ణ ఓ ప్రకటనలో తెలిపారు. వివిధ రంగాల్లో ప్రతిభావంత మహిళలకు అవార్డులు ఇవ్వనున్నట్లు చెప్పారు.

పారిశ్రామిక వాడ.. చెత్త జాడ

న్యూస్‌టుడే, నెల్లూరు(రవాణా)

నగరంలో ప్రభుత్వం అభివృద్ధి పనులు చేస్తున్నా.. పర్యవేక్షణ లేక సమస్యలు మళ్లీ దర్శనమిస్తున్నాయి. ఇందుకు నిదర్శనం ఏకే నగర్‌లోని పారిశ్రామిక వాడ కేంద్రమే. నగరంలోని ఏకే నగర్ పారిశ్రామిక వాడను 40 సంవత్సరాల క్రితం ఏర్పాటు చేశారు. 15 ఏళ్లుగా రోడ్ల గురించి అధికారులు పట్టించుకోక పోవడంతో దెబ్బతిని పెద్ద ఎత్తున గుంతలు పడి రాకపోకలకు ఇబ్బంది పడేవారు. దీనికి తోడు చెత్తా చెదారాలు, పిచ్చి మొక్కలు పెరగడంతో రాత్రి సమయంలో అటుగా వెళ్లాలంటే విష సర్పాలతో నగర ప్రజలు భయపడే వారు. వైకాపా ప్రభుత్వం ఐదు సంవత్సరాలు పరిశ్రమల కేంద్రంలో వసతులు విస్మరించింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాంతంపై దృష్టి సారించింది.

పారిశ్రామిక వాడలో రోడ్డుకు ఇరువైపులా చెత్త నిల్వలు

రహదారులు అభివృద్ధి చేసినా..

కూటమి ప్రభుత్వం ఇక్కడి పరిస్థితులను గమనించి ఆరు నెలల కిందట కోటి రూపాయలు వెచ్చించి పారిశ్రామిక వాడలో రోడ్లు సుందరంగా తీర్చిదిద్దింది. ఇంత వరకు బాగానే ఉన్నా.. ప్రస్తుతం ఇక్కడ పరిసరాలు అధ్వానంగా తయారయ్యాయి. సమీపంలో ఉన్న స్థానిక ప్రజలు చెత్తాచెదారాలు తీసుకొచ్చి ఇక్కడ వేస్తున్నారు. గుట్టలుగా పేరుకుపోయింది. కొన్నిచోట్ల చెత్తను దహనం చేస్తున్నారు. నగర పాలక సంస్థ కార్మికులు అటువైపు కన్నెత్తి చూడకపోవడంతో రోడ్లపై ఎక్కడ చూసిన చెత్త గుట్టలు దర్శనమిస్తున్నారు. కోళ్ల వ్యర్థాలను పక్కనే ఉన్న ఖాళీ స్థలాల్లో వేయడంతో దుర్వాసనతో తట్టుకోలేక పోతున్నామని వ్యాపారులు తెలిపారు.

వెలగని వీధి దీపాలు

ఈ ప్రాంతంలో విద్యుత్తు దీపాలు సక్రమంగా వెలగకపోవడంతో రాత్రి వేళ రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నామని ఆ ప్రాంత ప్రజలు తెలిపారు. ఏడు గంటలు దాటితే ఆకతాయిలు, మందుబాబుల ఆగడాలు ఎక్కువగా ఉంటున్నాయని వ్యాపారులు తెలిపారు. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని ఉద్యోగులు, కార్మికులు, వ్యాపారులు కోరుతున్నారు.

తెరపై ఈనాడు



పార్వీ సినిమాస్ (ఎం.1) షెడ్యూల్: స్క్రీన్..2. విష్ణు విన్యాసం (తెలుగు), స్క్రీన్.3..కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు), హే బల్వంత్ (తెలుగు), **పార్వీ సినిమాస్ (స్పైస్):** స్క్రీన్.2..సన్ ఆఫ్ (తెలుగు), ది రైస్ ఆఫ్ అశోక (తెలుగు), స్క్రీన్ 3. స్క్రీమ్ 7 (ఇంగ్లిష్) ఫంకీ (తెలుగు), స్క్రీన్ 4. కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు), హే బల్వంత్ (తెలుగు), స్క్రీన్.5. విష్ణు విన్యాసం (తెలుగు), **రైన్ సినిమా షెడ్యూల్:** స్క్రీన్..1.హే బలవంత్, కపుల్ ఫ్రెండ్లీ (తెలుగు), స్క్రీన్ 2.సన్ ఆఫ్ (తెలుగు), స్క్రీమ్ 07 (ఇంగ్లిష్), స్క్రీన్ 3.విష్ణు విన్యాసం (తెలుగు), స్క్రీన్ 4. ఉత్తుత్త హీరోలు (తెలుగు), 100 డేస్ లవ్ స్టోరీ (తెలుగు)

(c) eenadu

నేటి నుంచే ఖాద్రీశుని బ్రహ్మోత్సవాలు

విద్యుత్తు దీపాల వెలుగుల్లో ఆలయ గోపురం

కదిరి, న్యూస్‌టుడే: కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలు నేటి శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో ముస్తాబు చేశారు. ఉత్సవాల్లో భాగంగా శనివారం ఖాద్రీశుని కల్యాణోత్సవం వైభవంగా జరుగనుంది. ఈసారి కల్యాణోత్సవానికి హాజరయ్యే భక్తులకు లడ్డూ ప్రసాదాన్ని ఉచితంగా అందజేయనున్నారు. సుమారు 20 వేల మందికి ఉచిత ప్రసాదం పంపిణీ చేసేందుకు అవసరమైన లడ్డూలను ఆలయంలో ఇప్పటికే సిద్ధం చేశారు.

ఆలయం లోపల కనుల విందుగా పుష్పాలంకరణ

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (సా.)	సహర్ (ఉ.)
హిందూపురం	6.31	5.22
కదిరి	6.28	5.18
ధర్మవరం	6.33	5.19

రేపే పింఛన్ల పంపిణీ

పుట్టపర్తి, న్యూస్‌టుడే: ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లను ఈ నెల 28వ తేదీ (శనివారం) పంపిణీ చేస్తున్నట్లు డీఆర్డీఏ పీడీ నరసయ్య తెలిపారు. మార్చి ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే పింఛన్లు అందించనున్నట్లు పేర్కొన్నారు. శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 2,61,337 మంది పింఛనుదారులకు రూ.115.08 కోట్లు పంపిణీ చేస్తామని వివరించారు. ఆరోజు ఉదయమే సిబ్బంది ఇంటింటికి వెళ్లి పింఛన్లు అందజేస్తారన్నారు. ఏదైనా కారణాలతో పింఛన్ సొమ్ము తీసుకోని వారికి మార్చి 2న అందజేస్తామని తెలిపారు.

కల్తీ కట్టడి సాధ్యమేనా?

■ ఆహార భద్రత విభాగాన్ని వేధిస్తున్న సిబ్బంది కొరత

ఈనాడు, అనంతపురం: కాదేదీ కల్తీకి అనర్హం అన్నట్లుగా పట్టణాలు, పల్లెల్లో ఆహారాన్ని కల్తీ చేస్తున్నారు. తాగే పాలు, తినే కూరలు, ఇతర ఆహారాల్లో నాణ్యత లోపాలు కనిపిస్తున్నాయి. ఎందులో ఏది కలిపారో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. ఆహార పదార్థాల్లో హానికర రంగులు, నాసిరకం నూనె వాడుతున్నారు. ఫలితంగా ప్రజారోగ్యం దెబ్బతింటోంది. ఈ వ్యవహారాలను పర్యవేక్షించే ఆహార భద్రత విభాగంలో సిబ్బంది కొరత వేధిస్తోంది. నలుగురు పని చేయాల్సిన చోట ఒక్కరే విధులు నిర్వహిస్తుండటంతో అక్రమార్కులను పట్టుకోవడం కష్టంగా మారింది. చేయి దాటిపోతున్న పరిస్థితిని చక్కదిద్దాలంటే అవసరమైన సిబ్బందిని తక్షణమే నియమించాల్సి ఉంది.

ఇదీ పరిస్థితి..

ఉమ్మడి జిల్లాలోని 63 మండలాల పరిధిలో అనుమతులు పొందిన రెస్టారెంట్లు 1,100 వరకు ఉన్నాయి. ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లకు కొదవే లేదు. ఒక్క అనంత నగరంలోనే వెయ్యికి పైగా ఉన్నట్లు అంచనా. చిన్నస్థాయి రెస్టారెంట్లు 1,500 వరకు ఉన్నాయి. ఉమ్మడి జిల్లాలోని జాతీయ రహదారుల వెంబడి సుమారు 700 దాబాలు ఉన్నాయి. ఇవి కాకుండా సాయంత్రం వేళల్లో పలు రకాల ఆహార పదార్థాలు విక్రయిస్తున్న తోపుడు బండ్లు, నాలుగు చక్రాల వాహనాలు వెయ్యికి పైగానే ఉన్నాయి. మాంసాహార రెస్టారెంట్లలో కనీస ఆహార భద్రతా నియమాలు పాటించడం లేదన్న ఆరోపణలు వస్తున్నాయి. సిబ్బంది కొరత కారణంగా ఇన్ని హోటళ్లలో తనిఖీలు చేయడం కష్టంగా మారింది.

ఉన్నది ఒక్కరే..

అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలకు ఇద్దరు చొప్పున ఫుడ్ సేఫ్టీ అధికారులు ఉండాలి. కానీ ఒక్కరే ఉండటం గమనార్హం. గతంలో శ్రీసత్యసాయి జిల్లాలో ఇద్దరు అధికారులు ఉండగా.. గతేడాది బదిలీపై వెళ్లారు. సదరు జిల్లాలో పూర్తిగా ఇన్‌ఛార్జిలతో తనిఖీలు చేస్తున్నారు. వాస్తవానికి ఒక్కో డివిజన్‌కు ఒక్కో అధికారి ఉండాలి. ఈ లెక్కన అనంతపురంలో ముగ్గురు, శ్రీసత్యసాయి జిల్లాలో ముగ్గురు ఆహార భద్రత అధికారులు అవసరం.

అవగాహన అవసరం

తనిఖీల్లో గుర్తించిన మేరకు ఆహారాన్ని కల్తీ చేసిన హోటల్ నిర్వాహకులపై కేసులు పెడుతున్నారు. సిబ్బంది కొరత కారణంగా కఠిన శిక్షలు అమలు చేయడంలో విఫలమవుతున్నారు. నాణ్యత లేని ఆహారం తయారు చేస్తున్న హోటళ్ల లైసెన్సులు రద్దు చేయాలని వినియోగదారులు డిమాండ్ చేస్తున్నారు. చాలామందికి కల్తీ, నాణ్యత లేని ఆహారంపై ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియడం లేదు. ప్రతి హోటల్లో తనిఖీ అధికారుల ఫోన్ నంబర్లు కనిపించేలా బోర్డులు ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

● ఈ అంశంపై అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ దేవరాజు మాట్లాడుతూ ఖాళీల భర్తీకి ప్రభుత్వం అంగీకరించినట్లు తెలిపారు. త్వరలోనే నియామక ప్రక్రియ మొదలయ్యే అవకాశం ఉందన్నారు. ప్రస్తుతానికి ఉన్న సిబ్బందితోనే తనిఖీలు చేస్తూ కల్తీని అరికట్టేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు.

విద్యార్థులే పాత్రధారులు..
ఆటలు.. పాటలే పాఠాలు

సూర్యరశ్మి ప్రయోజనాలపై విద్యార్థులతో అభినయం

కదిరి, గాండ్లపెంట, న్యూస్‌టుడే: బడిలో పిల్లలపై బెత్తం, పెత్తనంతో అక్షరం తలకెక్కదు. మురిపెంగా మాట్లాడాలి. ముద్దు మాటలతో బుజ్జగింపులు, ఆకర్షించే బొమ్మలతో తరగతి.. తల్లి ఒడి లాంటి లాలనతో.. పిల్లల్లో ఉత్సాహం, సమాజంలో చైతన్యం నింపేలా బోధన సాగిస్తున్నారు గాండ్లపెంట ఆదర్శ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయురాలు హలీమ. సమాజంలో ఉత్తమ పౌరులను తీర్చిదిద్దడానికి తరగతి గదిలో సులభంగా అర్థమయ్యే, నాణ్యమైన బోధన సాగాలని ఆమె చెబుతున్నారు. అందుకు తాను పాటించే పద్ధతులను ఇలా వివరించారు.

బోధనకు లోకాస్ట్, నోకాస్ట్ వస్తువులు

ఉపాధ్యాయురాలు హలీమ బోధనకు లోకాస్ట్, నోకాస్ట్ వస్తువులను ఉపకరణాలుగా వినియోగిస్తున్నారు. పిల్లలకు పిడి పద్ధతితో కాకుండా దృశ్య, ఆటపాటల అభినయంతో బోధన సాగిస్తున్నారు. పాఠశాలంటే భయంతో కాకుండా ఆటవిడుపును తలపించేలా పాఠాలు చెబుతున్నారు. భూమిపై జంతు, వృక్షాలు, మనుషులు వంటి ప్రాణులకు సూర్యరశ్మి ఎలా ఉపయోగపడుతుందో విద్యార్థులే పాత్రధారులుగా అభినయంతో అంశాలను నేర్పుతున్నారు. ఇందుకు తక్కువ ఖర్చు, పరిసరాల్లో ఉచితంగా లభించే వస్తువులతో బొమ్మలను చేసి తరగతిలో ప్రదర్శిస్తున్నారు. ద్విత్వ, సంయుక్తాక్షరాలతో స్వీయ రచనలతో కథలను అల్లి చదివించటంతో సులభంగా నేర్చుకునేలా కృషి చేస్తున్నారు.

డ్రాపౌట్స్ లేకుండా తల్లిదండ్రుల్లో చైతన్యం

పాఠశాలలో విద్యార్థులు దీర్ఘకాలిక గైర్హాజరు, మధ్యలో బడి మానేయడంతో పాటు ప్రభుత్వ బడికే వచ్చేలా చేయటంపై ఉపాధ్యాయురాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. తరచూ తల్లిదండ్రులతో మాట్లాడుతున్నారు. విద్యార్థి శారీరక, మానసిక, సాంస్కృతిక, సామాజిక అభివృద్ధిపై అవగాహన కల్పిస్తున్నారు. అంతేకాకుండా తాను చేసిన కథలు, కవితలకు అవార్డులు, పురస్కారాలు అందుకోవటం సంతోషంగా ఉందని హలీమా చెబుతున్నారు.

చిరు వ్యాపారులకు అండ.. స్వనిధి 2.0

పుట్టపర్తి, న్యూస్‌టుడే: పట్టణాల్లోని వీధి వ్యాపారులకు కేంద్ర ప్రభుత్వం పీఎం స్వనిధి పథకం ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తోంది. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ద్వారా జిల్లాలో లబ్ధిదారులను ఎంపిక చేసి రుణాలు అందిస్తున్నారు. డిజిటల్ లావాదేవీలనూ ప్రోత్సహిస్తున్నారు. 2025-26 వరకు స్వనిధి 1.0 కింద మూడు విడతల్లో 2,532 మందికి రూ.5.62 కోట్ల రుణాలు మంజూరు చేశారు. వీధి వ్యాపారులు రుణాలు అందుకుని, ఆర్థిక స్వావలంబన దిశగా పయనిస్తున్నారు. గత ఏడాది అక్టోబరు నుంచి పీఎం స్వనిధి 2.0 అమలు చేస్తున్నారు. మొదటి విడత రూ.15 వేలు, రెండోసారి రూ.25 వేలు, మూడో విడతగా రూ.50 వేలు రుణాన్ని వీధి వ్యాపారులకు అందిస్తున్నారు.

జిల్లాలో 1.0 వివరాలు ఇలా..

పట్టణం	లబ్ధిదారులు (1,2,3 విడతలు)	రుణం (రూ. కోట్లలో)
ధర్మవరం	586	1.05
హిందూపురం	933	2.18
కదిరి	471	1.06
మడకశిర	331	0.87
పెనుకొండ	43	0.06
పుట్టపర్తి	168	0.40

రుణాల పరిమితి రూ.50 వేలకు పెంపు

పీఎం స్వనిధి ద్వారా విరివిగా రుణాలు అందిస్తున్నారు. క్రమం తప్పకుండా చెల్లింపులు జరిపే వారికి మాత్రమే అవకాశం కల్పిస్తున్నారు. మొదట రూ.15 వేలు సక్రమంగా చెల్లిస్తే, రెండోసారి రూ.25 వేలు అందిస్తారు. రెండో విడత సక్రమంగా చెల్లించిన వారికి క్రెడిట్ కార్డులు అందజేస్తున్నారు. ఈ కార్డు ఉంటే రూ.30 వేల వరకు రుణం సులువుగా పొందొచ్చు. దీంతోపాటు నిర్దిష్టంగా డిజిటల్ లావాదేవీలు జరిపే వారికి ఏడాదికి రూ.1,200 క్యాష్ బ్యాగ్ లభిస్తుంది. ఆన్‌లైన్ బ్యాంకుల ద్వారా పథకానికి దరఖాస్తు చేసుకోవచ్చు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని మెప్మా పీడీ నాగరాజు తెలిపారు.

షాట్‌పుట్ విసురుతున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

ఉల్లాసంగా.. ఉత్సాహంగా

విజయవాడలోని ఇందిరాగాంధీ క్రీడా మైదానంలో ఎమ్మెల్యే, ఎమ్మెల్సీల క్రీడా పోటీలు గురువారం కూడా కొనసాగాయి. రాప్తాడు, పుట్టపర్తి, శింగనమల ఎమ్మెల్యేలు పరిటాల సునీత, పల్లె సింధూరరెడ్డి, శ్రావణిశ్రీ పలు పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. - **న్యూస్‌టుడే, పుట్టపర్తి**

భక్తుల నడుమ సాగుతున్న రథోత్సవం, కొలువుదీరిన ఉత్సవమూర్తి

హరహర మహాదేవ..

వైభవంగా చంద్రమౌళీశ్వరుడి రథోత్సవం

ఉరవకొండ, న్యూస్‌టుడే: సాయం సంధ్య వేళ భారీ భక్త జనం... గజలక్ష్మి ప్రత్యేక ఆకర్షణ మధ్య శంభో శంకర.. హరహర మహాదేవ అంటూ భక్తుల శివనామస్మరణతో మహారథం ముందుకు కదలింది. ఉరవకొండ కరిబసవస్వామి గవిమఠంలో చంద్రమౌళీశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం మహా రథోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నుంచే మఠంలో స్వామి మూలమూర్తికి అభిషేకాలు, అర్చనలు చేశారు. ఉత్సమూర్తులను ఆభరణాలు, వస్త్రాలతో విశేషంగా అలంకరించగా.. పూజల్లో మఠం పీఠాధిపతి చెన్న బసవ రాజేంద్రస్వామి పాల్గొన్నారు. ఆయన ఆదేశాలతో సాయంత్రం నిర్దేశిత సమయంలో రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. రథసారథులైన వడ్డెర్లు తెడ్డులతో సిద్ధం కాగానే, మఠం ఏనుగు సందడి చేసింది. డప్పులు, మంగళ వాయిద్యాల నడుమ ఉత్సవమూర్తిని రథంలో కొలువుదీర్చారు. అనంతరం ఎలాంటి ఆటంకాలు కలుగకుండా అర్చకులు భూత శాంతి నిర్వహించారు.

రథం వద్దకు పీఠాధిపతిని తీసుకువస్తున్న భక్తులు

సజావుగా సాగి..: ఆంధ్రతోపాటు కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు శివనామస్మరణతో రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. బసవన్న గుడి వరకు లాగి... తిరిగి మఠానికి చేర్చారు. ఒకచోట రథం కదలక పోవడంతో ఏనుగు సాయంతో ముందుకు తోశారు. రథోత్సవం ప్రశాంత వాతావరణంలో సజావుగా ముగిసింది. పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో శిక్షణ ఐపీఎస్ అశ్విన్‌మణిదీప్, మఠం ఉత్తరాధికారి డాక్టర్ కరిబసవ రాజేంద్రస్వామి, ఆదోని చౌకిమఠం కల్యాణ స్వామి, ఆలయ సహాయ కమిషనరు మల్లికార్జునప్రసాద్, అర్చకులు విరుపాక్షి, మల్లికార్జున, మఠం సిబ్బంది పాల్గొన్నారు.

విరోపాకు అనంత మిర్చి

■ రైతులకు స్థిర ఆదాయం

ఈనాడు, అనంతపురం, న్యూస్‌టుడే, ఉరవకొండ: అనంత ఎర్ర బంగారానికి విదేశాల్లో డిమాండ్ పెరుగుతోంది. నాణ్యమైన దిగుబడులు విదేశీ సంస్థలను ఆకర్షిస్తున్నాయి. ఉరవకొండ, రాయదుర్గం ప్రాంతాల్లోని పండించే మిర్చి ఐరోపాతోపాటు అమెరికా, ఆస్ట్రేలియా, స్విట్జర్లాండ్ దేశాలకు ఎగుమతి అవుతోంది. ప్రపంచవ్యాప్తంగా ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ విస్తరిస్తుండటంతో మిర్చి కీలకంగా మారింది.

అనుకూలం: నేల స్వభావం, అనుకూల పరిస్థితులు, ఒప్పందాలకు వీలు

నాణ్యత: మిరప రకాల్లో ఘాటు ఎక్కువ, రంగు, నిల్వ సామర్థ్యం అధికంగా ఉండటం ఎగుమతులకు కలిసి వస్తోంది.

సాగు ఎకరాలు 7500

పండించే గ్రామాలు: విడపనకల్లు మండలం పాల్తూరు, గాజుల మల్లాపురం, ఉరవకొండ మండలం నెరమెట్ల, బొమ్మనహాళ్ మండలం తారకాపురం, గోవిందవాడ గ్రామాల పరిధి పొలాల్లో..

స్థానిక ఏజెన్సీలతో ఒప్పందం: ఐరోపా, అమెరికా స్విట్జర్లాండ్, ఆస్ట్రేలియా కంపెనీలు

ఏటా ఎగుమతి: 15 వేల టన్నులు

ఎక్కువగా డిమాండ్ ఉన్న రకం: తేజ, 273, 5531, నంబరు 5

క్వింటా ధర: రూ.18 వేల నుంచి 23 వేల వరకు.

విడపనకల్లు మండలం పాల్తూరులో రాసిగా పోసిన మిరప

విత్తనానికి ముందే ధర ఖరారు

దళారులు, మార్కెట్ ఒడుదొడుకులను బట్టి మిరప రైతులు కొన్నిసార్లు నష్టపోతున్నారు. ఇప్పుడు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు చేసుకుంటూ స్థిర ఆదాయం పొందుతున్నారు. పంట వేయడానికి ముందే ధర నిర్ణయిస్తున్నారు. మార్కెట్లో ధరలు పడిపోయినా ఒప్పందం కుదుర్చుకున్న ధరకే కొనుగోలు చేస్తున్నారు. ఒకవేళ పెరిగితే ఆ ధరకే కొంటారు. రైతులకు నష్టభయం లేనట్టే. చాలామంది రైతులు విదేశీ కంపెనీలతో ఒప్పందాలు కుదుర్చుకోవడానికి ఆసక్తి చూపుతున్నారు.

నిత్యం పర్యవేక్షణ

మిరప సాగులో అధికంగా పురుగుల మందులు, రసాయన ఎరువులు వినియోగిస్తారనే అభిప్రాయం ఉంది. పరిమితికి మించి రసాయనాలు వాడినట్లు పరీక్షల్లో తేలితే ఎగుమతికి విదేశీ కంపెనీలు నిరాకరిస్తాయి. సస్యరక్షణ విధానాల్లో పండించిన మిరపకు మంచి ధరలు లభిస్తున్నాయి. ఇందుకు కంపెనీలే మొక్క దశ నుంచి స్థానిక సిబ్బంది ద్వారా పర్యవేక్షణ సాగిస్తారు. ఎలాంటి మందులు వాడాలి అన్న విషయాల్లో సూచనలు చేస్తున్నారు. పురుగుల మందు వినియోగం తగ్గడంతో పెట్టుబడి తగ్గుతోందని రైతులు పేర్కొంటున్నారు.

నేటి దివ్యాంగుల ప్రత్యేక ఫిర్యాదుల కార్యక్రమం రద్దు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: జిల్లా కలెక్టరేట్‌లో ప్రతి నెలా నాల్గో శుక్రవారం దివ్యాంగుల సమస్యల పరిష్కారం కోసం నిర్వహించే ప్రత్యేక ఫిర్యాదుల స్వీకరణ కార్యక్రమాన్ని అనివార్య కారణాల వల్ల తాత్కాలికంగా రద్దు చేసినట్లు కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దివ్యాంగులు ఈ విషయాన్ని గమనించాలని ఆయన కోరారు.

Distance Education
ఆచార్య నాగార్జున యూనివర్శిటీ & ఆంధ్రా యూనివర్శిటీ
STUDY CENTRE & EXAM CENTRE - ANANTAPUR
2026 - అడ్మిషన్స్ జరుగుచున్నవి
COURESES : BA (All), B.Com, B.Sc. (All), M.A. (All), M.Sc. (All), M.B.A., M.C.A., M.S.W., MHRM, M.Com.,
అడ్మిషన్స్ చివరి తేది: 20-03-2026
Address: Raghuveera Towers, Anantapur.
Cell: 9441630321, 8977778445, 9100003541

ఎత్తిపోతల పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి

మ్యాప్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్ఈ రాజాస్వరూప్‌కుమార్

పుట్టపర్తి, బుక్కపట్నం, న్యూస్‌టుడే: హంద్రీనీవా ఎత్తిపోతల పథకం పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం పుట్టపర్తి నుంచి జానకంపల్లి వరకు హంద్రీనీవా కాలువ, పంప్‌హౌస్‌లను కలెక్టర్, హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ రాజాస్వరూప్‌కుమార్, ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. పంప్‌హౌస్ వద్ద పైపుల నాణ్యతను పరిశీలించి, పనుల్లో ఎక్కడా రాజీ పడకూడదని అధికారులకు ఆదేశించారు. అనంతరం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. చెరువులన్నింటికి హంద్రీనీవా ఎత్తిపోతల పథకం ద్వారా నీటిని సరఫరా చేసి సాగునీరు అందించడమే లక్ష్యమన్నారు. రామగిరి మండలం పేరూరు అప్పర్‌పెన్నా, మడకశిర బ్రాంచ్ కెనాల్ పనులను వెంటనే చేపట్టాలని సూచించారు. పెనుకొండ నియోజకవర్గంలోని 14 చెరువులను ఎత్తిపోతల పథకం ద్వారా నింపే కార్యక్రమాన్ని చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ఈఈ గిరిధర్, ఏఈఈలు పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జోనల్ కార్యాలయం, తిరుపతి
2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505
టెండరు ప్రకటన
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని
1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటి అస్సెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.
వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్‌కొటేషన్లు ఆహ్వానిస్తుంది.
ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండర్‌కు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేది: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.
ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ నకు కలదు
సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505
సం/- జోనల్ హెడ్, తిరుపతి

అందరూ కలిశారు.. ఆకలి తీరుస్తున్నారు

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి వైద్యం కోసం వచ్చే రోగులు, వారి సహాయకులకు స్వచ్ఛంద సంస్థల సభ్యులు అన్నదానం చేస్తూ ఆకలి తీరుస్తున్నారు. దాతల సహకారంతో నిత్యం భోజనం, అల్పాహారం, రొట్టెలు, పాలు, పండ్లు పంపిణీ చేస్తున్నారు. మంచి మనసుతో సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న స్వచ్ఛంద సంస్థల గురించి కథనం.

➡ రజనీ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి రోజూ వందమందికి భోజనం, అల్పాహారం అందిస్తున్నారు. కౌన్సిలర్ కేతా లోకేశ్‌తో పాటు పది మంది సభ్యులు సేవా కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఇందుకు తమ సంపాదనలో కొంత భాగం వెచ్చిస్తున్నారు.

➡ గాంధీనగర్ సత్యసాయి సేవా సమితి సభ్యులు పదేళ్లుగా నారాయణ సేవ చేస్తున్నారు. ప్రతి శుక్రవారం ప్రభుత్వాసుపత్రిలో భోజన ప్యాకెట్లు, పౌష్టికాహారం, పాలు, పండ్లు పంపిణీ చేస్తున్నారు. ఇందుకు దాతలు ముందుకు వచ్చి తోడ్పాటునిస్తున్నారు. ఆసుపత్రికి వచ్చే వారు ఆకలితో ఉండకూడదనే ఉద్దేశంతో నారాయణసేవ చేస్తున్నామని సమితి కన్వీనర్ నామా ప్రసాద్ పేర్కొంటున్నారు. ధర్మవరం పీఆర్టీ సత్యసాయి సేవా సమితి-2 ఆధ్వర్యంలో ఐదేళ్లుగా ఆసుపత్రిలో ప్రతి గురువారం అన్నదానం చేస్తున్నారు.

➡ యువర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి గురువారం మధ్యాహ్నం 500 మందికి రుచికర భోజనం వడ్డిస్తున్నారు. ఆరేళ్లుగా సేవను కొనసాగిస్తున్నారు. రోగులు, వారి సహాయకులు భోజనం కోసం డబ్బు ఖర్చు చేయలేని పరిస్థితిని గమనించి దాతల సహకారంతో అన్నదానం చేస్తున్నామని ఫౌండేషన్ అధ్యక్షుడు నాగేంద్ర, ప్రతినిధి శ్రీనివాసులు తెలిపారు.

భోజనం వడ్డిస్తున్న యువర్స్ ఫౌండేషన్ ప్రతినిధులు

కబ్జా చేశారు.. బేరానికి పెట్టారు!

జ ట

తపోవనం(అనంత గ్రామీణం), న్యూస్‌టుడే: ఖాళీ స్థలం కనిపిస్తే చాలు అక్రమార్కులు కబ్జా చేస్తున్నారు. గుట్టుగా విక్రయించి రూ.లక్షలు వెనకేసుకుంటున్నారు. తాజాగా ఇలాంటి కబ్జాపర్వం అనంతపురం గ్రామీణంలో వెలుగు చూసింది. అనంతపురం గ్రామీణ మండలం కక్కలపల్లి కాలనీ సర్వే నంబరు 21లో 8.91 ఎకరాల భూమికి లేఅవుట్ వేశారు. ఇందుకు అన్ని రకాలుగా అనుమతులు కూడా వచ్చాయి. ప్రభుత్వ నిబంధనలు, అహుడా ఆదేశాల మేరకు 10 శాతం భూమి ప్రజాహిత పనుల కోసం గ్రామ పంచాయతీకి రిజిస్ట్రేషన్ చేయాలి. ఈ స్థలంలో పార్కు నిర్మించాలని పంచాయతీ అధికారులు కూడా నిర్ణయించారు. ప్రస్తుతం ఇక్కడ భూమి విలువలు బాగా పెరిగాయి. సెంటు స్థలం రూ.5 లక్షల నుంచి 7 లక్షల వరకు ధర పలుకుతోంది. దాదాపు రూ.3 కోట్ల విలువైన ఈ భూమిని కొందరు మరొకరికి విక్రయించడానికి ఒప్పంద పత్రం రాసుకున్నట్లు తెలుస్తోంది. కబ్జాదారులు సబ్ రిజిస్ట్రార్‌తో కూడా మంతనాలు చేసినట్లు సమాచారం. స్థానికులకు ఈ విషయం తెలియడంతో కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు.

అక్రమార్కులు అమ్మకానికి పెట్టిన స్థలం

భూమికి కంచె వేసి రక్షిస్తాం

- వెంకటనాయుడు, ఉప ఎంపీడీఓ

కక్కలపల్లి కాలనీ పంచాయతీలో 44 సెంట్ల పంచాయతీ స్థలం విక్రయానికి కొందరు పావులు కదుపుతున్నట్లు ఫిర్యాదులు వచ్చాయి. ఈ భూమిపై సర్వహక్కులు గ్రామ పంచాయతీకే ఉన్నాయి. ఈ స్థలానికి రిజిస్ట్రేషన్ చేయకూడదని జిల్లా రిజిస్ట్రార్‌కు లేఖ రాశాం. ఈ భూమికి సంబంధించి కంచె వేసి రక్షించడానికి అన్ని చర్యలు తీసుకుంటాం.



ఆర్‌సెట్‌లో విద్యార్థినికి ప్రథమ ర్యాంకు

సాయిసుష్మ

ఎస్కేయూ, న్యూస్‌టుడే: రీసెర్చ్ కామన్ ఎంట్రెన్స్ టెస్ట్‌లో నగరానికి చెందిన సాకే సాయిసుష్మా ఆంగ్ల విభాగంలో ప్రథమ ర్యాంకు సాధించింది. పీజీ పూర్తి చేసిన విద్యార్థులు పీహెచ్‌డీ ప్రవేశాలకు ఆర్‌సెట్ నిర్వహిస్తారు. ఆంగ్ల భాష సాహిత్యంలో పీహెచ్‌డీ చేయడానికి విద్యార్థినికి అవకాశం దక్కింది. సాయిసుష్మా అనంతపురం ఆర్ట్స్ కళాశాలలో డిగ్రీ చదివారు. తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో పీజీ పూర్తి చేశారు. ఆమె తండ్రి నారాయణస్వామి న్యాయవాది కాగా, తల్లి ఉషా కుమారి ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు.

దుర్గం యువకుడికి రెండో స్థానం

భాస్కర్

కళ్యాణదుర్గం: ఏపీ పరిశోధన సాధారణ ప్రవేశ పరీక్ష(ఏపీఆర్‌సెట్)లో పట్టణానికి చెందిన భాస్కర్ ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో రాష్ట్రస్థాయిలో రెండో ర్యాంక్ సాధించి సులువుగా పీహెచ్‌డీ ప్రవేశానికి అర్హత సాధించాడు. పట్టణానికి చెందిన చెన్నయ్య కుమారుడు భాస్కర్ ప్రస్తుతం ధర్మవరంలోని ప్రభుత్వ పాఠశాలలో పీడీగా విధులు నిర్వహిస్తున్నారు. 2024-25 సంవత్సరానికి సంబంధించిన ఏపీఆర్‌సెట్ ఫలితాలు గురువారం వెలువడ్డాయి. మంచి ర్యాంకు సాధించడం పట్ల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు.

టమాటా రైతు దిగాలు

మద్దతు ధర లేక విలవిల

బుక్కరాయసముద్రం, శింగనమల, న్యూస్‌టుడే : రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన టమాటాలకు మార్కెట్‌లో మద్దతు ధరలు లేకపోవడంతో శింగనమల నియోజకవర్గంలోని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఆరు మండలాల్లో రైతులు బోర్లకింద దాదాపుగా 8 వేల ఎకరాల్లో టమాటా పంట సాగు చేశారు. ఎకరా విస్తీర్ణంలో పంట సాగు చేయడానికి రైతులు రూ.50 వేల వరకు పెట్టుబడి పెట్టారు.

నీలంపల్లిలో పొలంలోనే వదిలేసిన టమాటాలు

రూ.40 కోట్లకు పైగా నష్టం

రెండు నెలలుగా మార్కెట్‌లో టమాటాలకు మద్దతు ధర లేదు. 15 కిలోల టమాటా బాక్స్ ధర మార్కెట్‌లో రూ.50 కూడా దక్కడం లేదు. వ్యాపారులు కొనడానికి ముందుకు రాకపోవడంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. పొలాల్లోనే పంటను వదిలేస్తున్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా రైతులు దాదాపుగా రూ.40 కోట్ల విలువైన టమాటా పంటను నష్టపోయారు. రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువులో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్ణయిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్ట్ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

కాలువపల్లి అనుసంధానం చేయండి: ఎమ్మెల్యే పరిటాల సునీత

రాంనగర్ (అనంతపురం), న్యూస్‌టుడే: పీఏబీఆర్-హంద్రీనీవా కాలువలను అనుసంధానం చేయాలని ఎమ్మెల్యే సునీత అసెంబ్లీలో విన్నవించారు. ఆమె మాట్లాడుతూ రాప్తాడు, ధర్మవరం నియోజకవర్గంలోని చెరువులకు ఏటా 30 శాతం కూడా నీరివ్వడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. కాలువలు అనుసంధానం చేస్తే ఆయా నియోజకవర్గాల్లో 50 చెరువులకు నీరందుతుందని తెలిపారు. ఆత్మకూరు మండలం వేపచెర్ల సమీపంలోని గోపాలప్ప కుంటకు నీరిస్తే 500 ఎకరాల్లోని బోరుబావులకు ఉపయోగపడుతుందని వివరించారు. కొత్త కాలువ తవ్వితే పాలబావి, చెర్లోపల్లి, చాపట్ల, మరూరు, ముక్తాపురం చెరువులకు నీరు అందుతోందన్నారు. ఈ కాలువల నిర్మాణానికి రూ.6.30 కోట్లు అంచనాతో నివేదించామని, నిధులు మంజూరు చేయాలని కోరారు.

అంబిగో స్టార్టప్ ప్రారంభం

స్టార్టప్ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వీసీ సుదర్శనరావు

జేఎన్‌టీయూ, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూలోని రతన్‌టాటా ఇన్నోవేషన్ హబ్‌లో అంబిగో స్టార్టప్‌ను ఉపకులపతి ఆచార్య సుదర్శనరావు గురువారం ప్రారంభించారు. ఇన్నోవేషన్ హబ్‌లో ఇది తొలి స్టార్టప్ కావడం విశేషం. బీటెక్ సివిల్ ఇంజినీరింగ్ చదువుతున్న సాయికుమార్‌నాయక్ ఈ స్టార్టప్‌ను రూపొందించారు. అంబిగో యాప్ ద్వారా అంబులెన్స్, వైద్యసేవలు, ఆటోలు, కార్ల ద్వారా ప్రయాణసేవలు పొందవచ్చు. ఒకే యాప్ ద్వారా వివిధ సేవలు పొందడమే అంబిగో. ఇన్నోవేషన్ హబ్ సీఈవో హాఫీజ్‌బాషా, సివిల్ విభాగాధిపతి అజిత, ఈఈఈ విభాగాధిపతి రామశేఖర్‌రెడ్డి, ఆచార్య శోభాబిందు తదితరులు పాల్గొన్నారు.

సింహ వాహనంపై చెన్నకేశవుడు

యాడికి, న్యూస్‌టుడే: చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం రాత్రి లక్ష్మీచెన్నకేశవులు సింహ వాహనంలో విహరించారు. స్వామిని వివిధ రకాల పూలతో ప్రత్యేకంగా అలంకరించారు. అనంతరం మేళతాళాలు, నృత్యాల మధ్య పుర వీధుల్లో ఊరేగించారు. భక్తులు విశేషంగా తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

పది విద్యార్థులకు 2 నుంచి గ్రాండ్‌టెస్టులు

అనంతపురం విద్య: పదో తరగతి విద్యార్థులకు మార్చి 2 నుంచి 12 వరకు గ్రాండ్ టెస్టులు నిర్వహిస్తున్నట్లు సాధారణ పరీక్ష మండలి కార్యదర్శి గంధమనేని శ్రీనివాసులు తెలిపారు. పబ్లిక్ పరీక్ష తరహాలో గ్రాండ్‌టెస్టులు జరుగుతాయన్నారు. ఆయా రోజుల్లోనే 9వ తరగతి విద్యార్థులకు ఎస్ఏ-2 పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 1.30 నుంచి పరీక్షలు నిర్వహించాలని ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

లోక్‌అదాలత్ విజయవంతం చేయాలి

అనంతపురం (మూడోరోడ్డు): ఉమ్మడి అనంతపురం జిల్లాలోని అన్ని కోర్టుల్లో మార్చి 14న నిర్వహించే లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని డీఎల్ఎస్ఏ కార్యదర్శి ఎన్.రాజశేఖర్ పేర్కొన్నారు. క్రిమినల్, సివిల్ కేసులను పరిష్కరించుకోవడానికి కక్షిదారులు ఆసక్తి చూపాలన్నారు. ఆర్థిక సంస్థలు దాఖలు చేసిన కేసులను లోక్ అదాలత్‌లో పరిష్కరించుకోవచ్చన్నారు. రోడ్డు ప్రమాద బీమా, మున్సిపల్, రెవెన్యూ, పంచాయతీలకు సంబంధించిన పన్నుల కేసులను సులువుగా పరిష్కరించుకునే అవకాశం ఉంటుందన్నారు. అధిక సంఖ్యలో కేసుల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు

పోలీస్ 30 చట్టం అమలు

హిందూపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని జిల్లా అదనపు ఎస్పీ అంకితా సురానా, హిందూపురం డీఎస్పీ మహేశ్‌లు హెచ్చరించారు. మత మనోభావాలు దెబ్బతినేలా ఏఐతో సృష్టించిన వీడియోలను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేస్తున్నారని, తమను అవమానించేలా రెచ్చగొడుతున్నారని ఓ వర్గానికి చెందిన యువకులు గురువారం ఒకటవ పట్టణ పోలీస్ స్టేషన్‌కు పెద్ద ఎత్తున చేరుకొని ఆందోళనకు దిగారు. వెంటనే వీడియోలను తొలగించాలని, వాటిని పెట్టిన వారిని అరెస్ట్ చేయాలని పట్టుబట్టారు. అన్ని చర్యలు తీసుకొంటామని ఆందోళనలకు దిగవద్దని పోలీసులు వారికి సూచించారు. పట్టణంలో శాంతిభద్రతలను కాపాడటానికి వెంటనే పోలీస్ చట్టం 30ని అమలులోకి తీసుకురావడంతో పాటు ముందు జాగ్రత్త చర్యగా 200 మంది పోలీసులను రంగంలోకి దింపారు. రెండు మతాల పెద్దలతో చర్చలు జరిపారు. పట్టణంలో శాంతి, సామరస్య సాధనకు సహకరించాలని కోరారు. ఏ వర్గానికి చెందిన యువత అయినా సరే చట్టం ఉల్లంఘించరాదని, శాంతికి భంగం కలిగిస్తే కఠిన వ్యవహరిస్తామని హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో ఎవరూ రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదని కోరారు. పట్టణంలో సున్నితమైన ప్రాంతాల్లో డ్రోన్ కెమెరాలతో నిఘా ఏర్పాటు చేశారు. చట్ట వ్యతిరేకంగా వ్యవహరించి యువత తమ భవిష్యత్తును పాడు చేసుకోరాదని సూచించారు. కార్యక్రమంలో సీఐలు జనార్దన్, రాజగోపాల్ నాయుడు, అబ్దుల్ కరీం, తదితరులు పాల్గొన్నారు.

ఇరువర్గాల పెద్దలతో పోలీసు ఉన్నతాధికారులు

ఐసీడీఎస్ పీడీగా శ్రీదేవి బాధ్యతల స్వీకరణ

అనంతపురం(శ్రీనివాస్‌నగర్): జిల్లా స్త్రీశిశు సంక్షేమ శాఖ(ఐసీడీఎస్) పీడీగా ఎం.శ్రీదేవి పదవీ బాధ్యతలు తీసుకున్నారు. గురువారం ఆమె పీడీ కార్యాలయంలో దస్త్రంపై సంతకం చేశారు. కడప జిల్లా బద్వేలు ఐసీడీఎస్ ప్రాజెక్టు సీడీపీఓగా పనిచేస్తూ ఎఫ్ఏసీ పీడీగా అనంత జిల్లాకు నియమించిన సంగతి తెలిసిందే. అనంతరం ఆమెకు పలువురు సీడీపీఓ, అనుబంధ సంస్థల సిబ్బంది, కార్యాలయ ఉద్యోగులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు కలెక్టర్ ఆనంద్‌ను ఆమె కలిశారు.

రేపటిలోగా జీవన ధ్రువీకరణ చేయించుకోండి

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలో ప్రభుత్వ పెన్షన్ పొందుతున్న విశ్రాంత ఉద్యోగులు లేదా కుటుంబ పెన్షన్ తీసుకుంటున్న వారు విధిగా జీవన ధ్రువీకరణ తప్పనిసరిగా చేయించుకోవాలని జిల్లా ఖజానా శాఖ డీడీ రమణయ్య తెలిపారు. ఈనెల 28వ తేదీతో గడువు ముగుస్తుందన్నారు. ఇప్పటి దాకా 15,167 మంది జీవన ధ్రువీకరణ సమర్పించినట్లు పేర్కొన్నారు. మిగిలిన వారు చేయించుకుంటనే మార్చి నుంచి పెన్షన్ మొత్తం జమ అయ్యే అవకాశం ఉంటుందని వెల్లడించారు. సమీప ఖజానా కేంద్రాలు, కార్యాలయాలను సంప్రదిస్తే జీవన ధ్రువీకరణ ప్రక్రియను పూర్తి చేస్తారని చెప్పారు. జీవన్ ప్రమాణ్ పోర్టల్‌లోనూ అందుబాటులో ఉందన్నారు.

EENADU Classifieds

BUSINESS SERVICES

BUSINESS OFFER

బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని ✆ 7382114647

REAL ESTATE

హిందూపురం రైల్వేస్టేషన్‌కి 3kmలో అద్భుతంగా డెవలప్ చేసిన ప్రాజెక్ట్‌లో ప్లాట్లు & 38 లక్షలకే డబుల్ బెడ్‌రూమ్ హౌసెస్ కలవు. సం: 6281824204.

PLOT FOR SALE

EMI ద్వారా విలువైన అప్రూవల్ ప్లాట్లు బెంగుళూరు హైవే అనంతపూర్ 3 నెలలు, 6 నెలలు, 9 నెలలు EMI ద్వారా వీకెండ్ గార్డన్ మెడోస్‌లో వెంటనే ప్లాటు బుకింగ్ చేయండి. Cont: 9703727786, 7989576111.

JOBS

తెలుగు టైప్ రైటింగ్ మరియు కంప్యూటర్ స్కానింగ్‌లో అనుభవం కలిగిన స్త్రీ/పు వ్యక్తి కావలెను. జీతం నెలకు 30,000/- సంప్ర: జయరాములు డాక్యుమెంట్ రైటర్, హిందూపురం. 9440248010.

FACULTY/ TEACHERS

Wanted: Jr & Sr Lecturers in Maths, Physics, Chemistry, Botany, Zoology, English, Sanskrit ATP 6302037812.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

EENADU Classifieds
5 లైన్ల ప్రకటన రూ.395/- మాత్రమే
తక్కువ ఖర్చుతో... ప్రతిరోజు క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వండి.... అధిక స్పందనలు పొందండి. వాహనాల అమ్మకం... ఉద్యోగాల భర్తీ... ఇళ్లు, ఫ్లాట్లు, స్థలాల అమ్మకాలు, కొనుగోళ్లు... ఇళ్లు, షాపులు, ఫ్లాట్లు అద్దెకు మరియు అన్నిరకాల బిజినెస్ వ్యవహారాలు...
వివరాలకు : 8008709784
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% వర్తించబడును

పీ4తో పేద కుటుంబాలకు చేయూత

అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఆనంద్, సీపీఓ అశోక్‌కుమార్ తదితరులు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న పీ4 పథకంతో పేద కుటుంబాలకు చేయూత కల్పిస్తామని కలెక్టర్ ఆనంద్ పేర్కొన్నారు. గురువారం తన కార్యాలయంలో పీ4, ప్రగతి పాచికలు, సున్నా పేదరికం, స్వర్ణాంధ్ర.. వంటి అంశాలపై జిల్లా అధికారులతో కలెక్టర్ మాట్లాడారు. దాతల జాబితాను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ప్రతినెలా పురోగతిపై సమీక్ష ఉంటుందన్నారు. ఈనెల 28వ తేదీనే ఎన్టీఆర్ భరోసా పథకం కింద సామాజిక పింఛన్ పంపిణీ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 2,77,073 మంది లబ్ధిదారులకు రూ.123.99కోట్లు ప్రభుత్వం నిధులు విడుదల చేసిందని వివరించారు. 28న తీసుకోని వారికి మార్చి 2న పంపిణీ చేస్తారని చెప్పారు. సీపీఓ అశోక్‌కుమార్, ప్రత్యేక ఉపకలెక్టర్లు మల్లికార్జునుడు, రామ్మోహన్, పద్మావతి, ఆర్డీఓ వసంత బాబు, నగర కమిషనర్ జశ్వంత్‌రావు, ఈఈ షాకీర్ పాల్గొన్నారు.

డెయిరీలు, మిఠాయి దుకాణాలపై దాడులు

అనంత: ముత్యాలరెడ్డి డెయిరీలోని కలాకండ్‌ను పారబోస్తున్న అధికారులు

అరవిందనగర్ (అనంతపురము), న్యూస్‌టుడే: జిల్లాలో డెయిరీ నిర్వాహకులు కొందరు నిబంధనలకు విరుద్ధంగా ఫ్రిజ్‌లో నిల్వ చేసిన పాలను అమ్ముతున్నారు. రోజుల తరబడి నిల్వ చేసిన, బూజుపట్టిన కలాకండ్ (స్వీట్) విక్రయిస్తున్నారు. ఆహార భద్రత శాఖ అనుమతి తీసుకోకుండా వ్యాపారాలు సాగిస్తున్న డెయిరీలలో ఫుడ్ సేఫ్టీ అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ తనిఖీలో పలు లోపాలు వెలుగు చూశాయి.

పలువురికి తాఖీదులు

నగరంలోని మయూరి మిల్క్ డెయిరీ, ముత్యాలరెడ్డి మిల్క్ డెయిరీ, సిడ్స్ ఫారం (పామిడి)లో ఆకస్మిక తనిఖీ చేసి, నిబంధనలు పాటించని వారికి తాఖీదులు జారీ చేసినట్లు ఉమ్మడి అనంతపురం జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ దేవరాజ్ తెలిపారు. ముత్యాలరెడ్డి మిల్క్ డెయిరీ (కమలానగర్)లో బూజుపట్టిన 5 కిలోల కలాకండ్ (కోవా స్వీట్) పారబోయించారు. డెయిరీలో నిల్వ చేసిన 5 రకాల స్వీట్స్ నమూనాలను పరీక్షకు పంపించారు.

ఇంటర్ ద్వితీయ ఆంగ్ల పరీక్షకు 11314 మంది హాజరు

కొత్తచెరువు, న్యూస్‌టుడే: శ్రీ సత్యసాయి జిల్లాలోని 42 పరీక్షా కేంద్రాల్లో గురువారం జరిగిన ఇంటర్ ద్వితీయ ఆంగ్ల పరీక్షకు 11314 మంది విద్యార్థులు హాజరైనట్లు డీఐఈవో చెన్నకేశవ ప్రసాద్ తెలిపారు. జనరల్‌లో 10317 మందిలో 10051 మంది హాజరుకాగా 266 మంది గైర్హాజరయ్యారు. అలాగే ఒకేషనల్‌లో 1326 మందికి గాను 1263 మంది హాజరుకాగా 63 మంది గైర్హాజరయ్యారు. మొత్తం 329 మంది పరీక్షకు గైర్హాజరయ్యారన్నారు. జిల్లాలోని పరీక్షా కేంద్రాలను స్క్వాడ్ బృందాలతో పాటు జిల్లా పరీక్షల నిర్వహణ కమిటీ సభ్యులు తనిఖీలు నిర్వహించారని డీఐఈవో తెలిపారు.

ఇద్దరు విద్యార్థుల డిబార్

ఎస్కేయూ, న్యూస్‌టుడే: శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఇద్దరు న్యాయశాస్త్ర విద్యార్థులు మాస్‌కాపీయింగ్‌కు పాల్పడటంతో డిబార్ చేసినట్లు పరీక్షల విభాగం సంచాలకులు జీవీ రమణ తెలిపారు.

'ఆదర్శ' ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తచెరువు: శ్రీసత్యసాయి జిల్లాలోని ఆదర్శ పాఠశాలల్లో 2026-27 విద్యా సంవత్సరానికి 6వ తరగతి ప్రవేశ పరీక్షకు దరఖాస్తులు చేసుకోవాలని డీఈవో క్రిష్ణప్ప ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 23 నుంచి మార్చి 31 లోగా నెట్ బ్యాంకింగ్ పేమెంట్ గేట్‌వే ద్వారా ప్రవేశ పరీక్ష రుసుం చెల్లించిన వారికి జనరల్ నంబరు కేటాయిస్తారన్నారు. ఆ నంబరు ఆధారంగా ఇంటర్నెట్ కేంద్రంలో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని డీఈవో సూచించారు. ఏప్రిల్ 12న ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జిల్లా వ్యాప్తంగా ప్రవేశ పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ప్రవేశ పరీక్ష ఐదో తరగతి స్థాయిలో తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తారు. ఆదర్శ పాఠశాలల్లో విద్యాభ్యాసానికి ఎలాంటి ఫీజులు చెల్లించనవసరం లేదన్నారు.

రేపు బాలాలయ ప్రతిష్ఠాపన

గుంతకల్లు పట్టణం, న్యూస్‌టుడే : దక్షిణ భారత దేశంలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన కసాపురం నెట్టికంటి ఆంజనేయస్వామి దేవస్థానం పునర్నిర్మాణ పనుల్లో భాగంగా ఈనెల 28న ఉదయం బాలాలయ ప్రతిష్ఠాపన ఉంటుందని ఈవో విజయరాజు గురువారం తెలిపారు. ఆలయ నిర్మాణం పూర్తయిందన్నారు. ఉత్తరాయణ పుణ్యకాలంలో ఉదయం 9:15 గంటలకు ప్రతిష్ఠాపన ఉంటుందని, ఆయా ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామని ఈవో పేర్కొన్నారు. గర్భాలయం, విమాన గోపురం, అర్ధమండపం, మహామండపం నిర్మాణానికి దాతల ముందుకొచ్చారన్నారు.

అక్రిడిటేషన్ కార్డుల పంపిణీ

అనంతపురం(శ్రీనివాస్‌నగర్), న్యూస్‌టుడే: జిల్లాలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో పనిచేస్తున్న 607 మంది పాత్రికేయులకు అక్రిడిటేషన్ కార్డులు మంజూరు చేసినట్లు కలెక్టర్ ఆనంద్ తెలిపారు. తొలి విడతగా గురువారం తన కార్యాలయంలో డిజిటల్ కార్డుల రూపంలో ముద్రించిన అక్రిడిటేషన్ల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మిగిలిపోయిన అర్హులకు రెండో విడతలో అందజేస్తామన్నారు. డీపీఆర్‌ఓ బాలకొండయ్య, అక్రిడిటేషన్ కమిటీ సభ్యులైన రేపటి రామాంజినేయులు, షఫీవుల్లా, ప్రసాద్, ఏపీఆర్‌ఓ ఫక్రుద్దీన్, పీఆర్‌ఓ సూర్యనారాయణరెడ్డి, టెక్నీషియన్ కమల్, ఫొటోగ్రాఫర్ కోటప్ప, తదితరులకు కలెక్టర్ కార్డులను అందించారు.

పేద మహిళలకు పాడిపశువుల పంపిణీ

నమ్రత్‌రెడ్డిని సన్మానిస్తూ..

అగళి, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రాంతాల్లో మహిళలకు ఆదాయం పెంచుకొనే కార్యక్రమాల ద్వారా కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని మధూడి గ్రామానికి చెందిన సూర్యనారాయణరెడ్డి, విజయలక్ష్మి కుమారుడు అమెరికాలో స్థిరపడిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ నమ్రత్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మధుడి గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నన్ను మా కుటుంబం పాడి పెంపకంతోనే చదివించారని మా తల్లిదండ్రుల కష్టంతోనే నేను ఈ స్థాయిలో ఉన్నానని తెలిపారు. మా గ్రామం కోసం పేదలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కెంకెర, మధూడి గ్రామానికి చెందిన పేదలకు 33మంది పేద మహిళల జీవనోపాధి కోసం పాడిపశువులను అందించినట్లు తెలిపారు. ఆర్డీటీ సంస్థ ద్వారా సేవా కార్యక్రమాలను చేపట్టి సాధ్యమైనంత ఎక్కువమందికి సహాయం చేయడానికి కృషి చేస్తానని, లబ్ధిదారులు అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నతంగా ఎదగాలన్నారు. అనంతరం దాతలు నమ్రత్‌రెడ్డి, ఆయన తల్లిదండ్రులను సన్మానించారు. కార్యక్రమంలో సర్పంచి శివకుమార్, ఆర్‌వైడీటీ ఛైర్మన్ సాగర్‌మూర్తి, డబ్ల్యూడీటీ డైరెక్టర్లు ఉషా, శాంతమ్మ, రీజనల్ డైరెక్టర్ మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

కుమార్తె మృతిపై సమగ్ర విచారణకు వినతి

భవానీపురం, న్యూస్‌టుడే: సిద్ధార్థ మెడికల్ కళాశాల వైద్య విద్యార్థిని బి.దీపిక మృతిపై సమగ్ర విచారణ జరిపించాలని వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను బాధితురాలి తండ్రి బత్తుల కోదండరామిరెడ్డి కోరారు. గురువారం సచివాలయంలో మంత్రిని కలిసి వినతిపత్రం అందజేశారు. కోదండరామిరెడ్డి మాట్లాడుతూ.. ఈనెల 4న అర్ధరాత్రి దీపిక చనిపోయినట్లు సమాచారం వచ్చింది. మా కుటుంబం కోలుకోలేని పరిస్థితికి చేరింది. ప్రభుత్వం అండగా ఉంటుందని, న్యాయం చేస్తామని మంత్రి సత్యకుమార్ హామీ ఇచ్చారు. విచారణ వేగవంతం చేసి మృతికి కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. అర్ధరాత్రి విధుల్లోకి వెళ్లిన కుమార్తె కొద్దిసేపటికే అచేతనంగా పడి ఉండటం అనుమానాలకు తావిస్తుంది అని పేర్కొన్నారు.

ప్రైవేట్ పాఠశాల బస్సు బోల్తా

గార్లదిన్నె గ్రామీణం, న్యూస్‌టుడే : కల్లూరు గ్రామంలో విశ్వవాణి ప్రైవేట్ పాఠశాల బస్సు కమలాపురం నుంచి కొప్పలకొండ గ్రామానికి మధ్యలో గురువారం అదుపు తప్పి బోల్తా పడింది. బస్సులో ఒక విద్యార్థి, డ్రైవరు, క్లీనర్ ఉన్నారు. వీరికి ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో స్థానికులు, ప్రజలు ఊపిరిపీల్చుకున్నారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. బస్సు బ్రేక్ సరిగా పని చేయకపోవడంతోనే అదుపు తప్పి బోల్తా కొట్టిందని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు వివరించారు.

కానిస్టేబుల్ హఠాన్మరణం

నజీరుద్దీన్

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: నగరంలోని మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ నజీరుద్దీన్ (43) గురువారం హఠాన్మరణం చెందారు. సదరు కానిస్టేబుల్ కొన్ని రోజులుగా రంజాన్ ఉపవాసాలు పాటిస్తున్నారు. రోజులాగే గురువారం మసీదులో ప్రార్థన చేసి ఇంటికి వెళ్లారు. అక్కడ ఉన్నట్టుండి కిందపడిపోయారు. కుటుంబ సభ్యులు హుటాహుటిన చికిత్స నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడు 2009లో సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. ఇటీవల త్రీటౌన్‌కు బదిలీపై వచ్చారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

చెరకు బండిని ఢీకొట్టిన కారు.. మహిళ మృతి

రామలక్ష్మమ్మ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని బుళ్లసముద్రం గ్రామ సమీపంలో హిందూపురం ప్రధాన రహదారిలో ఉన్న ఆంజనేయస్వామి ఆలయం వద్ద చెరకు బండి నడుపుకొంటున్న మహిళ రామలక్ష్మమ్మ(48)ను గురువారం కారు ఢీకొనడంతో మృతి చెందింది. హిందూపురం వైపు నుంచి వేగంగా వస్తున్న కారు కుడి వైపునకు వెళ్లి రోడ్డు పక్కన ఉన్న ఒక ద్విచక్రవాహనాన్ని, చెరకు బండిని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రామలక్ష్మమ్మ తీవ్రంగా గాయపడింది. వెంటనే ఆమెను హిందూపురం ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందినట్లు బంధువులు తెలిపారు. పోలీసులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

కర్ణాటక యువకుడి దారుణహత్య

కిరణ్‌కుమార్

విడపనకల్లు, న్యూస్‌టుడే: పరీక్ష ఫీజు కట్టివస్తానని చెప్పి వచ్చిన యువకుడు విగతజీవిగా మారాడు. కర్ణాటక సరిహద్దు విడపనకల్లు మండలంలో హత్యోదంతం చోటుచేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా సింధనూర్‌లోని ప్రశాంత్‌నగర్‌కు చెందిన పంపనగౌడ్, శైలజ దంపతుల కుమారుడు కిరణ్‌కుమార్ (23) బళ్లారిలో తొగరివీరమల్లప్ప కళాశాలలో బీఫార్మసీ చదువుతున్నాడు. మొదటి సంవత్సరం కొన్ని సబ్జెక్టులు తప్పాడు. ఈక్రమంలో పరీక్ష ఫీజు కట్టి వస్తానని ఇంట్లో చెప్పి.. బుధవారం స్కూటీపై బళ్లారికి వెళ్లాడు. సాయంత్రం అయినా రాకపోవడంతో కుటుంబసభ్యులు ఫోన్ చేశారు. వస్తున్నానని సమాధానం ఇచ్చాడు. రాత్రి అయినా రాలేదు. ఈనేపథ్యంలో ఆంధ్ర-కర్ణాటక సరిహద్దు విడపనకల్లు మండలం డోనేకల్లు చెక్‌పోస్ట్ సమీపాన.. జాతీయ రహదారి పక్కన మృతదేహం ఉన్నట్లు గురువారం పోలీసులకు సమాచారం అందింది. దీంతో గుంతకల్లు డీఎస్పీ శ్రీనివాసులు, సీఐ మహానంది, ఎస్ఐ ఖాజాహుసేన్ ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఆ ప్రాంతంలో స్కూటీతోపాటు కిరణ్‌కుమార్ విగతజీవిగా మారిన తీరును గుర్తించారు. దుండగులు రాళ్లతో ముఖం మీద కొట్టి దారుణంగా హతమార్చినట్లు ప్రాథమికంగా తేల్చారు. ఈమేరకు మృతుడి కుటుంబసభ్యులకు సమాచారం అందించారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని ఉరవకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రేమ వ్యవహారం, ఇతరత్రా గొడవలు ఏవైనా ఉన్నాయా అని పోలీసులు వివిధ కోణాల్లో విచారిస్తున్నారు.

గల్లంతైన వృద్ధుడి మృత్యువాత

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: హెచ్చెల్సీ కాలువలో పడి ఈ నెల 21న గల్లంతైన వృద్ధుడు రామాంజనేయులు (63) మృతి చెందాడు. మృతదేహం బుక్కరాయసముద్రం మండలం కొట్టాలపల్లి వద్ద కాలువలో లభ్యమైంది. మృతుడు స్థానిక చేపల మార్కెట్ వద్ద సప్లయర్స్ నిర్వహిస్తున్నాడు. 21న గంగానగర్‌కు సమీపంలోని సుబ్రహ్మణ్యేశ్వర ఆలయానికి వచ్చాడు. తిరిగి ఇంటికి వెళ్లకపోవడంతో కుటుంబ సభ్యులు గాలించగా హెచ్చెల్సీ కాలువ గట్టు మీద పర్సు, చెప్పులు పడి ఉండటం గమనించారు. దీంతో మూడో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. గురువారం కొట్టాలపల్లి వద్ద మృతదేహం లభ్యమైంది. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

యువతి అదృశ్యం

అనంత నేరవార్తలు, న్యూస్‌టుడే: ఉద్యోగ అన్వేషణ కోసం అనంతపురం నగరానికి వచ్చిన ఓ యువతి అదృశ్యమైంది. వివరాల మేరకు రాప్తాడు నియోజకవర్గానికి చెందిన ఓ యువతి డిగ్రీ పూర్తి చేసింది. ఇటీవల టెలీకాలర్ ఉద్యోగానికి ఓ సంస్థ నోటిఫికేషన్ ఇవ్వడంతో దరఖాస్తు చేసింది. నాలుగు రోజుల క్రితం ఇంటర్వ్యూ కోసం నగరానికి వచ్చింది. తిరిగి ఇంటికి వెళ్లకపోవడంతో కుటుంబసభ్యులు ఆమె ఆచూకీ కోసం పలుచోట్ల ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో గురువారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

వివాహిత ఆత్మహత్య

కొడిగెనహళ్లి (పరిగి), న్యూస్‌టుడే: పెద్దరెడ్డిపల్లికి చెందిన ప్రతిభ(25) గురువారం సాయంత్రం ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. హిందూపురం పట్టణంలోని ముద్దిరెడ్డిపల్లికి చెందిన ప్రతిభకు పరిగి మండలం పెద్దరెడ్డిపల్లికి చెందిన జ్యోతిష్‌కుమార్‌తో రెండేళ్ల క్రితం వివాహమైంది. భార్యాభర్తలు ఇద్దరు చేనేత కార్మికులు. ఇద్దరి మధ్య వచ్చిన మనస్పర్థలతో క్షణికావేషానికి గురైన ప్రతిభ గురువారం సాయంత్రం ఇంటిలోని బాత్‌రూంలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుందని ఎస్సై రంగడుయాదవ్ తెలిపారు. ప్రతిభ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు. ఆమెకు ఓ కుమార్తె ఉన్నట్లు ఎస్సై తెలిపారు.

హిందూపురం

• హిందూపురం • పెనుకొండ • మడకశిర

సత్యమ్మదేవి విగ్రహ పునఃప్రతిష్ఠ

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న దాత లక్ష్మీనారాయణ, గ్రామస్థులు

లేపాక్షి, న్యూస్‌టుడే: మండలంలోని మామిడిమాకులపల్లికి వెళ్లే రహదారిలో ఉన్న గ్రామదేవత సత్యమ్మ దేవి విగ్రహ పునః ప్రతిష్ఠాపనోత్సవాలు విగ్రహ దాత లక్ష్మీనారాయణ, లక్ష్మీదేవమ్మ దంపతుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి హోమాలు, ప్రాణప్రతిష్ఠ, కుంభాభిషేకాలు చేశారు. హిందూపురం మున్సిపల్ మాజీ వైస్‌ఛైర్మన్ రవిశ్ లక్ష్మి, తెదేపా నాయకులు నాగరాజు, మండల కన్వీనర్ అబిలాష్, జనసేన నాయకులు బాలాజీగౌడ్, చంద్రశేఖర్‌గౌడ్, రవి, భక్తులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

హిందూపురం : 91548 46650
పెనుకొండ : 91000 20922
మడకశిర : 76759 19016

సమస్య : బూచెర్లలోని రెడ్డివారి వీధిలో దీపాలు వెలగడం లేదు. - చంద్రశేఖర్

సమాధానం : పరిశీలించి మరమ్మతులు చేయిస్తాం. - ధనుంజయ్య, లైన్‌మెన్

సమస్య : రోడ్డులో ప్రధాన రహదారి మధ్యలో పైపులైన్ లీకవుతోంది. - రమేశ్

సమాధానం : పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - గోవిందప్ప, కార్యదర్శి, రొద్దం

సమస్య: ఇటికేపల్లిలో మోటార్లు పనిచేయక తాగునీటికి ఇబ్బందిగా మారింది. - నాగరాజు

సమాధానం: రెండు రోజుల్లో మరమ్మతు చేయిస్తాం. - అమరేశ్, కార్యదర్శి, ముదుకూరు

సమస్య: హిరేట్టుర్తి ఎస్సీ కాలనీలో వీధి దీపాలు లేవు. - లోకేశ్

సమాధానం: వీధి దీపాలు ఏర్పాటు చేస్తాం. - గౌరమ్మ, సర్పంచి, కంకెర -న్యూస్‌టుడే, రొద్దం, గుడిబండ

సమస్య: పట్టణంలోని రామాలయం, మహాశక్తి మాత ఆలయం రోడ్డులో కాలువలను శుభ్రం చేసి మట్టిని రోడ్డుపై వేశారు. దుర్వాసన వెదజల్లుతోంది. - నరసింహమూర్తి

సమాధానం: వెంటనే తొలగిస్తాం.

- శంకర్, శానిటరీ ఇన్‌స్పెక్టర్, హిందూపురం. -న్యూస్‌టుడే, హిందూపురం సాంస్కృతికం

సమస్యల పరిష్కారం

గుడిబండ: మండలంలో నెలకొన్న వివిధ సమస్యలను 'ఈనాడు'లో మేమున్నాం...మీకుతోడుగా శీర్షికన ప్రచురించగా బాధ్యులు స్పందించారు. మొకలగట్ట గ్రామంలో సర్పంచి కవిత, పీసీగిరి ఆర్టీటీ కాలనీలో సర్పంచి డీఎల్ ఎంజారీరగౌడ్, గుడిబండ ఆర్టీటీ కాలనీలో సర్పంచి కరుణాకర్‌గౌడ్, వీరణ్ణపల్లి బీసీ కాలనీలో సర్పంచి తిప్పేస్వామి వీధి దీపాలు ఏర్పాటుచేయించారు. కురుబరపల్లి ఇందిరమ్మ కాలనీలో పంచాయతీ కార్యదర్శి అమరేశ్ కుళాయిలకు తాగునీరు సరఫరా చేసి సమస్య పరిష్కరించారు. బీటీపల్లి ఎస్సీ కాలనీలో రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగును సర్పంచి రంగస్వామి, ఎస్ఎస్ గుండ్ల రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగును సర్పంచి కవిత హరితరామన్ రుల ద్వారా తొలగించేశారు. రామయ్యనహట్టిలో వృథాగా ఉన్న నీటి ట్యాంకుకు నీరు నింపి సర్పంచి నరసమ్మ వినియోగంలోకి తెచ్చారు. దీంతో ప్రజలు 'ఈనాడు'కు, స్పందించిన బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.

చెరువుల మరమ్మతులకు ముహూర్తం ఎప్పుడు?

● నిధులొచ్చి 8 నెలలైనా ప్రారంభంకాని పనులు

నిధులున్నా పనులు ప్రారంభంకాని పులేరు చెరువు

గోరంట్ల, పెనుకొండ, న్యూస్‌టుడే: పెనుకొండ నియోజకవర్గంలోని ఆయిదు మండలాల పరిధిలో చెరువులు, కుంటల మరమ్మతుల కోసం గతేడాది జూన్‌లో రూ.50లక్షల నిధులు మంజూరయ్యాయి. ఎనిమిది నెలలు పూర్తవుతున్నా చాలాచోట్ల పనులు ప్రారంభం కాలేదు. మరమ్మతులు సంబంధిత సాగునీటి సంఘం ఆధ్వర్యంలో చేపట్టాల్సి ఉంది. అయితే సంఘాల అధ్యక్షులు పనులు ప్రారంభానికి ఆసక్తి చూపలేదని అధికారులు అంటున్నారు. ముఖ్యంగా పనులు చేయాలంటే ప్రాథమికంగా జీఎస్టీ ఖాతా ప్రారంభించాల్సి ఉంది. ఆఖాతా ప్రారంభిస్తే రేషన్‌కార్డు, సామాజిక పింఛన్ తొలగిపోతాయి. అంతేకాదు ప్రభుత్వం నుంచి వచ్చే సంక్షేమ పథకాలు కోల్పోవాల్సి వస్తుంది. దీంతో చాలాచోట్ల ముందుకు రావడం లేదని తెలుస్తోంది. ఆల రక్ జీఎస్టీ సమస్యతో సాగునీటి సంఘాల అధ్యక్షులు సమస్య ఎదుర్కొన్నారు. మంజూరైన నిధులతో చిన్న చిన్న పనులు మాత్రమే చేయడానికి గుర్తించారు. గండ్ల పూడ్చడం, చెరువు కట్టలపై కంపచెట్లు తొలగింపు, మరవలు, కాలువల రిపేర్, కట్టలు బలోపేతం వంటి పనులు మాత్రమే చేయాల్సి ఉంది.

> **జీఎస్టీ చేసుకుంటేనే ప్రారంభించడానికి అవకాశం**
>
> చాలాచోట్ల పనులు ప్రారంభం కావాల్సి ఉంది. అలాగే జీఎస్టీ ప్రధాన కారణం. సాగునీటి సంఘాల అధ్యక్షులు ముందుకు రావాల్సి ఉంది. అందరితో మాట్లాడి చర్యలు తీసుకుంటాం. అయిదు చెరువుల పనులు జరుగుతున్నాయి.
>
> - రమణారెడ్డి, డీఈఈ, నీటిపారుదల శాఖ

● గోరంట్ల, పరిగి మండలాల్లో పనులు ప్రారంభంకాలేదు. పెనుకొండ మండలంలో 12 చెరువులకు నిధులు మంజూరుకాగా అయిదు పనులు కొనసాగుతున్నాయి. మొత్తం మీద 15 చెరువులు అగ్రిమెంట్ స్థాయిలో ఉండగా మరో అయిదు చెరువుల ఊసేలేదు.

మండలాల వారీగా వివరాలు

మండలం	మరమ్మతులు చేసే చెరువులు	నిధులు (రూ.లక్షల్లో)
పెనుకొండ	12	24.77
సోమందేపల్లి	06	7.70
రొద్దం	03	8.16
గోరంట్ల	03	5.25
పరిగి	01	4.12

వానొస్తే రహదారికి మోక్షం

ప్రస్తుతం రోడ్డు పరిస్థితి ఇలా..

గోరంట్ల, న్యూస్‌టుడే: సుమారు నాలుగైదు సంవత్సరాలుగా ఈ రహదారిపై రాకపోకలు సాగించడానికి నరకయాతన పడుతున్న ఎనిమిది గ్రామాల ప్రజలకు శుభవార్త అందిస్తోంది కూటమి ప్రభుత్వం. ఒక లేయర్ బీటీ (టార్‌రోడ్) వేయడానికి రూ.1.50 కోట్ల నిధులు మంజూరైనట్లు పంచాయతీరాజ్ శాఖ మండల ఏఈ వరప్రసాద్ తెలిపారు. టెండర్ల ప్రక్రియ సాగుతోందని, పూర్తవగానే పనులు ప్రారంభమవుతాయని చెప్పారు. మూడురీచ్‌లుగా నిర్మాణం చేపడతారని పేర్కొన్నారు. రహదారి మొత్తం ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి పూర్తిగా పాడైంది. ప్రస్తుతం ఈగ్రామాల వారు ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న గోరంట్లను చేరుకోవడానికి 12 కిలోమీటర్లు చుట్టుకొని వస్తున్నారు.

- రహదారి: గోరంట్ల - కదిరి ప్రధాన రహదారి నుంచి కొలిమిపల్లి వరకు
- కిలోమీటర్లు: 13
- మంజూరైన నిధులు: రూ.1.5 కోట్లు
- లబ్ధి పొందే గ్రామాలు: 8 (ఎమ్మకలగుట్టపల్లి, పెట్టికుంటపల్లి, ఉగ్రాణపల్లి, బాచన్నపల్లి, వానవోలు, గుండిపల్లి, తండా, కొలిమిపల్లి)

ప్రజావేదికకు ఆదరణ కరవు

● రూ.9.73లక్షల పనుల పునఃపరిశీలనకు ఆదేశాలు

తనిఖీ వివరాలు వెల్లడిస్తున్న డీఆర్పీలు

గోరంట్ల, న్యూస్‌టుడే: ఉపాధిహామీ పనులకు సంబంధించి మండల పరిషత్తు కార్యాలయ ఆవరణలో గురువారం ప్రజావేదిక నిర్వహించారు. ఈ సందర్భంగా రూ.97,972ల రికవరీ, రూ.9,73,502 పనుల పునఃపరిశీలనకు ఆదేశించారు. మండలంలో 2024 ఏప్రిల్ నుంచి 2025 మార్చి వరకు చేపట్టిన 1220 పనులకు రూ.14.04కోట్లు నిధులు వెచ్చించారు. ఈపనులపై నిర్వహించిన తనిఖీలో భాగంగా పంచాయతీ వారీగా గుర్తించిన అంశాలను చదివి వినిపించారు. కార్యక్రమం తూతూమంత్రంగా సాగింది. సిబ్బంది మినహా ఎవరూ హాజరు కాలేదు. డ్వామా పీడీ విజయేంద్రప్రసాద్, ఏపీడీ శివానందనాయక్, అంబుడ్స్‌మెన్ విభాగపు అధికారి శివారెడ్డి, విజిలెన్స్ విభాగపు సహాయ అధికారి నాగేశ్వరరావు, ఎస్సార్పీ మూర్తి, ఏపీవోలు నాగిరెడ్డి, శ్రీకాంత్, వరప్రసాద్, జేఈ వెంకటేష్, సిబ్బంది పాల్గొన్నారు.

కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు

పీఆర్సీని వెంటనే ప్రకటించాలి: ఏపీటీఎఫ్

మడకశిర, న్యూస్‌టుడే : ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొంకటి ఆశోక్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈనెల 26, 27వ తేదీల్లో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని నియోజకవర్గ కేంద్రాల్లో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని గురువారం మడకశిర ఆర్‌డీఓ కార్యాలయం ముందు నిర్వహించారు. గత ప్రభుత్వం వారం రోజుల్లో సీపీఎస్ రద్దు చేస్తామని ప్రకటించి మోసం చేసిందని ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే విధానాలను కొనసాగిస్తోందని అన్నారు. వెంటనే 12వ పీఆర్సీ కమిషన్‌ను నియమించి 30శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు. కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు లతారామకృష్ణ, ఎంజారప్ప, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గోరంట్ల : ఉపాధ్యాయులకు సంబంధించి ఆర్థిక, సాధారణ సమస్యలను వెంటనే పరిష్కరించాలని మండల ఏపీటీఎఫ్ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయ సిబ్బందికి వినతి అందజేశారు.

భక్తిశ్రద్ధలతో శాంతి హోమం

హిందూపురం సాంస్కృతికం : పట్టణంలోని మెయిన్‌బజార్‌లో ఉన్న పేట వెంకటరమణస్వామి ఆలయానికి సంబంధించిన స్వామి రథాన్ని కోటలో నూతనంగా ఏర్పాటు చేసిన స్థలంలో ఉంచేందుకు గురువారం వేదపండితులు శాంతిహోమం, పూర్ణాహుతి నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జేపీకే రాము, ఆలయ ఛైర్మన్ నవీన్ చంద్ర, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'పది'లో మంచి మార్కులు సాధించాలి

సోమందేపల్లి : కష్టపడి చదివి పదో తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధిస్తే, అవి బంగారు భవిష్యత్తుకు పునాది వేస్తాయని ప్రధానోపాధ్యాయుడు జగన్నాథరెడ్డి సూచించారు. గురువారం మండలంలోని మండి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఉపాధిహామీ క్షేత్ర సహాయకుడు కిష్టప్ప పరీక్ష అట్టలు, పెన్నులను పంపిణీ చేశారు.

నేడు సంత్ సదానందగిరి స్వామి రాక

హిందూపురం సాంస్కృతికం : పట్టణంలో బెంగళూరు రోడ్డులో దాతల సహకారంతో నూతనంగా నిర్మిస్తున్న ధ్యాన బృందావనం ప్రారంభోత్సవానికి హిమాలయ యోగులు సంత్ సదానందగిరిమహరాజ్ వస్తున్నట్లు విశ్వవ్యాప్త పిరమిడ్ ధ్యాన కేంద్రం నిర్వాహకుడు రఘురెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. భక్తులు పాల్గొనాలని కోరారు.

సాంకేతిక విజ్ఞానంతో ఆలోచన శక్తి మెరుగు

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: ప్రతి విద్యార్థి చదువుతో పాటు సాంకేతిక విజ్ఞానానికి ప్రాధాన్యం ఇచ్చినప్పుడే వారిలో ఆలోచన శక్తి మెరుగుపడుతుందని సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు నాయక్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలో పాండిచ్చేరి బ్రిలియంట్ పాఠశాలలో విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్య అతిథులుగా వచ్చిన సీనియర్ సివిల్ జడ్జి మాట్లాడుతూ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో విద్యార్థులు దీటుగా పదును పెట్టి రూపొందించిన ప్రతి నమూనా శాస్త్ర విజ్ఞానానికి ప్రతిరూపమన్నారు. రోబో గెలాక్సీ, ఎకోవిల్లా, కమ్యూనికేషన్స్, పల్లె సీమ, కళలు, సంస్కృతి, సంప్రదాయలపై విద్యార్థులు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో పాఠశాల అధ్యక్షుడు పీఎస్ శ్రీనివాసులు, కస్పాండెంట్ నందకుమార్, ఏడీ స్మిత, ప్రధానోపాధ్యాయురాలు గాయిత్రి, ఏఓ బాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

జ్యోతి వెలిగిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్లు

వేర్వేరు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలు

పరిగి, న్యూస్‌టుడే: పరిగిలో గురువారం జరిగిన వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ముగ్గురికి గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు.. మడకశిర మండలం ఎస్.రాయపురం సచివాలయ కార్యదర్శిగా పనిచేస్తున్న హరీశ్ గురువారం ఉదయం విధులకు వెళ్తుండగా పరిగిలోని 40 ఇళ్ల కాలనీ వద్ద కారు ఢీకొంది. అదే కారు మరో ద్విచక్రవాహనంలో వస్తున్న గుడిబండ మండలం కొంకల్లుకు చెందిన ఉస్మాన్‌బాషాను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గాయపడ్డ హరీశ్, ఉస్మాన్‌బాషాలను 108 వాహన సిబ్బంది హిందూపురం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మరో ప్రమాదంలో సీతారామపురం కాలనీలోని మసీదు వద్ద ద్విచక్రవాహనాన్ని వెనుక వైపు నుంచి వచ్చిన ద్విచక్ర వాహనదారుడు ఢీకొట్టడంతో కాలనీకి చెందిన నరసింహప్ప గాయపడ్డాడు. క్షతగాత్రుడిని బంధువులు చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. ఈ విషయమై పరిగి పోలీసుల దృష్టికి తీసుకెళ్లగా తమకు ఫిర్యాదు అందలేదని తెలిపారు.

ఇద్దరి మధ్య ఘర్షణ.. ఒకరికి..

పెనుకొండ, న్యూస్‌టుడే: మునిమడుగు పంచాయతీ పరిధిలోని వన్నూరప్పగారి కొట్టాల గ్రామానికి చెందిన పవన్ రోడ్డు విస్తరణ విషయంలో మారుతి అనే వ్యక్తితో గురువారం గొడవపడ్డాడు. పవన్ రాయితో మారుతి తలపై కొట్టడంతో ఆతడికి గాయాలయ్యాయి. వెంటనే క్షతగాత్రుడిని పెనుకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. విషయంపై పోలీసులు విచారణ చేపడుతున్నారు.

మూలకు చేరి ఆరు నెలలు..

ఆమిదాలగొందిలో ప్రధాన రోడ్డు పక్కన చెత్తసేకరణ సైకిళ్లు మూలన పడేసి ఆరు నెలలు దాటింది. ఉన్న చోటనే తుప్పు పడుతున్నాయి. సత్వరమే మరమ్మతు చేయించి చెత్తను సేకరించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై పంచాయతీ కార్యదర్శి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చెత్తసేకరణ సైకిళ్లకు మరమ్మతు చేయిస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, మడకశిర గ్రామీణం

కంకర తేలిన రోడ్డుతో కష్టాలు

గుడిబండ చెరువు క్రాస్ నుంచి హెచ్‌ఆర్‌హట్టి, దేవరహట్టి రోడ్డు బీటీ దెబ్బతిని కంకర తేలింది. వాహనాలు రాకపోకలు సాగించలేని పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా బీటీ వేసి మరమ్మతు చేయాలని చోదకులు కోరుతున్నారు. ఈ విషయమై మండల ఇంజినీరు సాయికుమార్ మాట్లాడుతూ తారు రోడ్డు వేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు.

- న్యూస్‌టుడే, గుడిబండ

విరిగిన కుళాయి.. ఆగని వృథా

పట్టణంలోని 14వ వార్డు తలారి వీధిలో తాగునీటి కుళాయి విరిగిపోవడంతో నీరు వృథాగా పోతోంది. వారం రోజులైనా ఎవరూ పట్టించుకోవడం లేదని స్థానికులు చెబుతున్నారు. వేసవి సమీపిస్తుండటంతో నీటిని ఆదా చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మున్సిపల్ ఏఈ మురళీధర్‌ను వివరణ కోరగా వెంటనే కుళాయికి బిరడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.

- న్యూస్‌టుడే, మడకశిర

కాలువల్లో వ్యర్థాలు.. కదలని మురుగు

పట్టణంలోని కొత్తపేటలో పలువురు స్థానికులు చెత్తను ప్రధాన రోడ్డుకు ఆనుకుని ఉన్న డ్రైనేజీ పక్కన పడేయడంతో అవి కాలువలోకి చేరి దుర్గంధం వెదజల్లుతోంది. దోమల ఉద్ధృతి అధికమవ్వడంతో రాత్రిపూట ఇబ్బందులకు గురవుతున్నామని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయాన్ని కమిషనర్ సతీశ్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లగా పరిశీలించి చర్యలు చేపడతామన్నారు.

- న్యూస్‌టుడే, పెనుకొండ

పురాతన పుష్కరిణి కంపు కొడుతోంది

హేమావతి సిద్ధేశ్వరాలయం సమీపంలో నొళంబుల కాలం నాటి పెద్ద పుష్కరిణిలో చుట్టుపక్కల ఇళ్లవారు వ్యర్థాలు వేయడంతో కంపు కొడుతోంది. దీంతో పాటు పుష్కరిణిలో కంపచెట్లు పెరిగి పందులకు ఆవాసంగా మారింది. ఈ విషయమై ఆలయ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ కరేగౌడ్‌ను వివరణ కోరగా పుష్కరిణిని శుభ్రం చేయిస్తామన్నారు.

- న్యూస్‌టుడే, అమరాపురం

గుంతల రోడ్డును బాగు చేయాలని ధర్నా

ధర్నా చేస్తున్న కార్మిక నాయకులు, ప్రజలు

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తూముకుంట నుంచి గోళ్లాపురం గ్రామానికి వెళ్లే మార్గంలో గుంతలు ఏర్పడిన రైల్వే వంతెన రోడ్డును బాగు చేయాలని కార్మిక సంఘాల నాయకులు, గ్రామాల ప్రజలు పారిశ్రామికవాడలో గురువారం ధర్నా నిర్వహించారు. కార్మిక నాయకుడు రవికుమార్, గ్రామ ప్రముఖుడు తిప్పేరుద్రయ్య మాట్లాడుతూ గుంతలేర్పడిన ఈ దారిలో వర్షాకాలంలో బురదనీరు చేరడంతో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలకు గురవుతున్నాయన్నారు. వేసవి ముగిసే లోపు మరమ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రతినిధులు చిన్నప్పయ్య, తిప్పేస్వామి, గ్రామపెద్దలు చంద్రశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యాభివృద్ధికి ప్రయోగశాల దోహదం

హిందూపురం గ్రామీణం : విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి ప్రయోగశాలలు దోహదమవుతాయని ముద్దిరెడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధామణి పేర్కొన్నారు. పాఠశాలలో నూతనంగా ఏర్పాటుచేసిన కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ ప్రయోగశాలలను గురువారం ఆమె ప్రారంభించారు. పీఎం శ్రీ పథకం కింద 10 కంప్యూటర్లు, నీటి శుద్ధిచేసే యంత్రం, ఇతరత్రా పరికరాలు ఇందులో ఉంచామని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ

మడకశిర గ్రామీణం, న్యూస్‌టుడే : మొక్కల పెంపకంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమని వ్యవసాయ ఇంజినీరింగ్ కళాశాల డీన్ సరోజినీదేవి పేర్కొన్నారు. ఎన్‌ఎస్‌ఎస్ శిబిరంలో భాగంగా గురువారం మెళవాయి గ్రామంలో విద్యార్థులతో కలిసి ఆమె మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యాన్ని కాపాడేందుకు మొక్కల పెంపకం ఎంతో దోహదపడుతుందన్నారు. ప్రతి ఇంటికి ఒక మొక్క నాటి పచ్చదనాన్ని పెంపొందించుకుందామని గ్రామస్థులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పీఓలు మంజుళ, మురళీకృష్ణ, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

కోఆప్షన్ సభ్యుడిగా ఇర్ఫాన్

లేపాక్షి, న్యూస్‌టుడే: మండల కోఆప్షన్ సభ్యుడిగా వైకాపా తరఫున పోటీచేసిన ఇర్ఫాన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల పీవో జనార్దన్ పేర్కొన్నారు. స్థానిక వెలుగు కార్యాలయంలో గురువారం ఎన్నిక ప్రక్రియ నిర్వహించగా నిర్దేశిత సమయంలోగా ఇర్ఫాన్ ఒక్కరే నామినేషన్ వేశారు. దీంతో అధికారులు అతను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించి ధ్రువపత్రాన్ని అందించారు. తహసీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎంపీడీవో నరసింహులు, డిప్యూటీ ఎంపీడీవో శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

బెంగళూరు రోడ్డుకు నూతన వెలుగులు

సెంట్రల్ లైటింగ్‌కు భూమిపూజ చేస్తున్న మున్సిపల్ ఛైర్మన్ రమేశ్

హిందూపురం సాంస్కృతికం, న్యూస్‌టుడే: పట్టణంలోని బెంగళూరు రోడ్డు వాల్మీకి సర్కిల్ నుంచి హౌసింగ్ బోర్డు కాలనీ వరకు రూ.5 కోట్లతో రహదారి మధ్యలో నూతన సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ నిర్మాణానికి గురువారం మున్సిపల్ ఛైర్మన్ డీఈ రమేశ్ కుమార్ భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 'పురం' అభివృద్ధి కోసం ఇటీవల విడుదలైన రూ.92.50కోట్లలో రూ.5కోట్లతో నూతన నిర్మాణం పనులు చేపడుతున్నామన్నారు. పనులు పూర్తయితే బెంగళూరు రోడ్డు నూతన వెలుగులతో కళకళలాడుతుందన్నారు. కార్యక్రమంలో తెదేపా పట్టణాధ్యక్షుడు వెంకటేశ్, కౌన్సిలర్లు రాఘవేంద్ర, సునీత, సతీశ్‌కుమార్, అయూబ్, మైనార్టీ అధ్యక్షుడు అన్వర్, జిల్లా సమైక్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, పట్టకార్యదర్శి దుర్గానవీన్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

కులవృత్తి కొనసాగించి.. ఫలితం సాధించి

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: తాతల కాలం నుంచి రెండు తరాలుగా వస్తున్న కులవృత్తిలో రాణించాలన్నదే లక్ష్యంగా ముద్దిరెడ్డిపల్లిలోని తొగటవీర క్షత్రియులైన యువ సోదరులు పురుషోత్తం, ప్రసాద్ ప్రయత్నించారు. అంతే నిర్ణయం తీసుకొని ఆధునిక పద్ధతులను అనుసరించి మరమగ్గాలను ఏర్పాటు చేసుకొని పట్టుచీరలను తయారుచేసి బెంగళూరు, చెన్నై, ఇతరత్రా నగరాలకు తీసుకెళ్లి విక్రయిస్తున్నారు. వచ్చే ఆదాయంలో నిర్వహణ ఖర్చులు పోనూ మిగిలిన నికరాదయంతో కుటుంబాన్ని పోషించుకుంటూ, తల్లిదండ్రుల బాగోగులను చూస్తూ పిల్లలను చదివిస్తూ.. యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్నారు.

మరమగ్గాల వద్ద అన్నదమ్ములు పురుషోత్తం, ప్రసాద్

అదేలా సాధ్యమైందో వారి మాటల్లోనే..

70 ఏళ్ల క్రితం మాతాత ప్రారంభంలో నూలు మగ్గాలతో చీర నేసేవారని ఇంట్లో పెద్దలు చెప్పేవారు. అప్పట్లోనే కాలానుగుణంగా జాకాడు మగ్గాలు వేసుకున్నారు. ఈ వృత్తిలోనే రాణించాలని మా తండ్రి నారాయణస్వామి 30 ఏళ్ల క్రితం చేనేత కూలీగా పనిచేసి సంపాదించుకున్న దానిలో చేతి మగ్గాలు ఏర్పాటుచేసుకొని పట్టుచీరలు తయారు చేయటాన్ని జీవనాధారంగా నమ్ముకున్నారు. మేము ఒకరు 5, ఒకరు 6వ తరగతి చదువుతున్నప్పుడే మా నాన్న దగ్గర చీర నేయడం నేర్చుకున్నాం. తాత, తండ్రి బాటలోనే వెళ్లాలని ఆలోచించాం. అంతే ఆచరణతో అమలు చేశాం. క్రమక్రమేణ మొదట్లో 2, కొన్నేళ్ల తర్వాత 2, ప్రస్తుతం 2 మొత్తం 6 మరమగ్గాలను ఏర్పాటు చేసుకోవడానికి రూ.30లక్షలు వెచ్చించాం. 15 సంవత్సరాలుగా ఈ వృత్తిలోనే రాణిస్తూ ప్రధాన జీవనమార్గంగా ఎంచుకున్నాం. నెలకు 360 చీరలను తయారు చేసుకుంటున్నాం. వచ్చే ఆదాయంలో రూ.42వేలు నిర్వహణకు పక్కనపెడితే రూ.లక్షకుపైగా చేతికి దక్కుతోంది. చదువుతున్న మా పిల్లలు కూడా కంప్యూటర్ డిజైనింగ్ అలవర్చుకుంటున్నారు. కులవృత్తి కుటుంబంలో అందొచ్చిన అవకాశాన్ని వినియోగించుకొని యువకులు రాణించి ప్రయోజనం పొందాలన్నదే మా ఆకాంక్ష.

ఆలయ నిర్మాణానికి భూమిపూజ

లేపాక్షి, న్యూస్‌టుడే : మండలంలోని కంచిసముద్రం బీసీ కాలనీలో పురాతన సప్పలమ్మ ఆలయం స్థానంలో నూతన దేవాలయ నిర్మాణానికి గురువారం హిందూపురం మున్సిపల్ మాజీ ఛైర్‌పర్సన్ రావిళ్ల లక్ష్మి, తెదేపా నాయకులు నాగరాజు ఆధ్వర్యంలో గ్రామస్థులు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా అందరి సహకారంతో ఆలయం నిర్మిస్తామని వారు తెలిపారు.

చెరువు కట్టలపై వ్యర్థం.. ప్రజలకు అనారోగ్యం

ఏయే ప్రాంతాల్లో పడేస్తున్నారంటే...

- లేపాక్షికి వెళ్లే రోడ్డులో శ్రీకంఠాపురం చెరువు కట్టపై మున్సిపల్ పరిధిలో పలు ప్రాంతాల్లో తొలగించిన చెత్తను పడేస్తున్నారు. ప్రారంభంలోని పాఠశాల, దేవాలయాలు, హోటళ్లు ఉండటంతో దుర్వాసన భరించలేక పోతున్నారు.
- పెనుకొండకు వెళ్లే రోడ్డులో కొట్నూరు చెరువు కట్టపై ఖాళీగా ఉన్న స్థలాల్లో చెత్తతో పాటు కోళ్ల వ్యర్థ మాంసం, ఈకలు పడేస్తున్నారు.
- పట్టణం నడిబొడ్డున ఉన్న సూరప్పకుంట చెరువు సమీపంలో చెత్త వేయడంతో నివాసితులు తరచూ అనారోగ్యాల బారిన పడుతూనే ఉన్నారు.
- పోచనపల్లికి వెళ్లే రోడ్డులో సూగూరు పెద్ద చెరువు కట్టపై, పరిసరాల్లో మున్సిపల్ సిబ్బంది చెత్తాచెదారం పడేస్తున్నారు.

హిందూపురం గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణ పరిధిలోని చెరువు కట్టలపై, పరిసరాల్లో చెత్తాచెదారం, ఇతరత్రా వ్యర్థాలు పడేయడంతో సమీపంలోని కాలనీవాసులకు ఇబ్బందిగా మారింది. వచ్చే దుర్వాసనకు ప్రజలే కాదు వాహనాల్లో వెళ్లే చోదకులు భరించలేకపోతున్నారు. ఇప్పటికే తరచూ అనారోగ్యాల బారిన పడుతున్నారు. అధికారులు నియంత్రణ చేయకపోతే మరింత జటిలంగా తయారై ప్రజల జీవనానికి ఆటంకం కలిగే ఆస్కారముందని శ్రీకంఠాపురం నివాసి వెంకటేశ్ మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు.

కొట్నూరు చెరువు కాలువలో పడేసిన చెత్త

పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేస్తాం

వ్యర్థ పదార్థాలను పడేస్తున్నారనే సమస్య ఇప్పటికే నా దృష్టికి వచ్చింది. రెండు రోజుల్లో పారిశుద్ధ్య సిబ్బందిని అప్రమత్తం చేసి చెత్తను తొలగించేలా చర్యలు తీసుకుంటాం. ప్రజాజీవనానికి ఆరోగ్య వాతావరణం ఉండేలా చూస్తాం.

- మల్లికార్జున, మున్సిపల్ కమిషనర్

(c) eenadu

పూజల్లో పాల్గొన్న పరిటాల శ్రీరామ్

ఘనంగా వినాయక విగ్రహ ప్రతిష్ఠ

ధర్మవరం న్యూస్‌టుడే: పట్టణంలోని రాజేంద్రనగర్‌లో గురువారం వరసిద్ధి వినాయక విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమంలో నియోజకవర్గ తెదేపా ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పాల్గొన్నారు. వైఎస్సార్ కాలనీలో సీతారామ లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ పూజా కార్యక్రమానికి కూడా ఆయన హాజరయ్యారు. నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జి మహేష్ చౌదరి, తెదేపా పట్టణాధ్యక్షుడు పరిశే సుధాకర్, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

పుట్టపర్తి

•పుట్టపర్తి •ధర్మవరం •కదిరి •రాప్తాడు

'పట్టణాభివృద్ధిలో కౌన్సిలర్లు బాధ్యత వహించాలి'

ధర్మవరం పట్టణం: పట్టణాభివృద్ధి మున్సిపాలిటీ అధికారులతో కాకు కౌన్సిలర్ల బాధ్యతని 58 నెలల్లో చేయలేనిది.. రెండు నెలల్లో ఎలా చేస్తారని కమిషనర్ వెంకటరమణయ్య వైకాపా కౌన్సిలర్లను ప్రశ్నించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశాన్ని ఛైర్‌పర్సన్ లక్ష్మి అధ్యక్షతన నిర్వహించారు. అజెండాలోని అంశాలను అధికారులు చెబుతుండగా వైస్ ఛైర్మన్ జయరామిరెడ్డి కలగజేసుకొని ఫ్లెక్సీ అంశంపై లేవనెత్తారు. జాతీయ నాయకుల విగ్రహాలు కనిపించకుండా కొందరు ఫ్లెక్సీలు కట్టారని, వాటిని తొలగించడం లేదన్నారు. అదే వైకాపా ఫ్లెక్సీలు కడితే కొద్దిసేపటికే తొలగిస్తున్నారన్నారు. అనంతరం విద్యుత్తు బకాయిపై కౌన్సిలర్ నారాయణరెడ్డి అధికారులను ఉద్దేశించి మాటల్లో మాట్లాడటంపై.. కమిషనర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. కొందరు కౌన్సిలర్లు జోక్యం చేసుకుని వివాదాన్ని సద్దుమణిగించారు. అజెండాలోని 28 అంశాల్లో 9ని తిరస్కరించినట్లు ఛైర్‌పర్సన్ తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా

పుట్టపర్తి: 80085 73039
కదిరి: 80085 73033
ధర్మవరం: 99596 98222

సమస్య: ముదిగుబ్బలోని గ్యాస్ గోదామ్ సమీపంలోని రోడ్డు పక్కన పిచ్చిమొక్కలు పెరిగాయి. డ్రైనేజీ కాలువలు అధ్వానంగా మారడంతో మురుగు ముందుకెళ్లడం లేదు. కాలువల్లో మట్టి కూరుకుపోయింది. -రాజేష్, స్థానికుడు
సమాధానం: పిచ్చిమొక్కలు తొలగించి డ్రైనేజీ కాలువ బాగు చేయిస్తాం.
-నారాయణస్వామి, పంచాయతీ కార్యదర్శి
సమస్య: ముదిగుబ్బలోని ప్రధాన రహదారులపై ద్విచక్ర వాహనదారులు కొందరు అతివేగంగా శబ్దాలు చేస్తూ వెళ్తున్నారు. -కార్తిక్, స్థానికుడు
సమాధానం: అతివేగంగా నడిపేవారిపై చర్యలు తీసుకుంటాం. -శివరాముడు, ముదిగుబ్బ సీఐ
– న్యూస్‌టుడే, ముదిగుబ్బ

సమస్య: మేజరు పంచాయతీలోని గ్రామ సచివాలయం-3 , సచివాలయం వెనుక అంగన్వాడీ కేంద్రం వరకు, వార్డు సంతలో ఇలా పలు చోట్ల పైపులు పేరుకుపోయాయి. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.
-2, 3 వార్డుల ప్రజలు
సమాధానం: చెత్త ఎప్పటికప్పుడు తరలిస్తున్నాం. అయినా చెత్త పేరుకుపోతోంది. చెత్తను నిప్పు పెట్టకుండా తగుచర్యలు తీసుకుంటాం
- సాధిక్ వలి, డిప్యూటీ ఎంపీడీవో, కొత్తచెరువు
– న్యూస్‌టుడే, కొత్తచెరువు

తాగునీటి కొరత తీర్చారు

నంబులపూలకుంట, న్యూస్‌టుడే: మండలంలోని కొట్టాలవారిపల్లెలో రక్షిత మంచి నీటిపథకం బోరు మరమ్మతులు గురై తాగునీటి కొరతతో పడుతున్న ఇబ్బందులపై ఫిబ్రవరి 26న 'ఈనాడు' దినపత్రికలో కొట్టాలవారిపల్లెలో తాగునీటి కొరత అనే శీర్షికన ప్రచురితమైంది. దీంతో స్పందించిన పంచాయతీ కార్యదర్శి రెడ్డిబాషా గ్రామంలోని నూతన బోరులో మోటారును ఏర్పాటు చేసి తాగునీటిని అందించారు.

ఈనాడు వందనం

మొక్కజొన్న సాగుపైనే అన్నదాతల మొగ్గు

సాగులో ఉన్న మొక్కజొన్న పంట

పుట్టపర్తి పట్టణం, న్యూస్‌టుడే: ఈ సంవత్సరం జిల్లాలో వర్షపాతం తక్కువ నమోదైంది. దీంతో పరిస్థితులు అనుగుణంగా రైతులు రబీలో తక్కువ నీటి వినియోగ పంటలను సాగుచేసే దిశగా అడుగులు వేశారు. ఐందులో ఈ కాలానికి అనువైన, తక్కువ సాగుకాలం, నీటి తడులు, పెట్టుబడులు, ఎక్కువ ఆదాయం ఉండటంతో రైతులు మొక్కజొన్న సాగుకు ఆసక్తి చూపుతున్నారు.

క్వింటా రూ.2000...

ఎకర మొక్కజొన్న సాగుకు పదివేల పెట్టుబడి పెట్టి 30 క్వింటాళ్ల వరకు దిగుబడి పొందవచ్చు. క్వింటా రూ.2000 వరకూ ధర పలుకుతుండటంతో రూ.60,000 వరకు ఆదాయం వస్తుంది. నాలుగు నెలల పంట కాలంలో కేవలం 12 సార్లు నీటి తడులు ఇస్తే సరిపోతుంది. చాప్ప పశువుల మేతగా ఉపయోగపడుతుండటంతో రైతులు, కౌలు రైతులు మొక్కజొన్న సాగు వైపు అడుగులు వేస్తున్నారు.

ప్రభుత్వం చేయూతనందించాలి

గతంలో తెదేపా ప్రభుత్వం కత్తెర పురుగుల నివారణకు మందులు, వేప నూనె, విత్తనాలు, పరదాలు రాయితీపై అందించారు. గత వైకాపా ప్రభుత్వం వీటిని నిలిపేసింది. మళ్లీ వాటిని పునరుద్ధరించాలి. - జనార్దన, రైతు

నానో యూరియా ఉపయోగించాలి

రబీలో మొక్కజొన్న సాగు లాభదాయకమే. మొక్కజొన్న సాగులో నానో యూరియాను వాడి అధిక దిగుబడి, భూసారాన్ని సాధించవచ్చు.
-క్రిష్ణయ్య, జిల్లా వ్యవసాయాధికారి

'సభ్యత్వ నమోదే పార్టీకి కీలకం'

ధర్మవరం, న్యూస్‌టుడే: జనసేన పార్టీ బలోపేతానికి ఉత్సాహిక సభ్యత్వ నమోదు కీలకమని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి, హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త షేక్ రియాజ్ పేర్కొన్నారు. గురువారం ధర్మవరం జనసేన పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి సమావేశంలో జనసేన సభ్యత్వ నమోదును వారు ప్రారంభించారు. రియాజ్ మాట్లాడుతూ సభ్యత్వాలు ఆత్మకూరులో చేయించిన వారికి రాజకీయ రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యం ఉంటుందని వివరించారు. దేశ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, శ్యామ్‌కుమార్, సుధాకర్‌రెడ్డి, వై.రాజు, రవి, చర్మయ్య తదితరులు పాల్గొన్నారు.
కదిరి పట్టణం: పార్టీని బలోపేతం చేయడానికి కృషి చేసే కార్యకర్తల సంక్షేమానికి జనసేన పార్టీ ప్రాధాన్యమిస్తుందని ఆ పార్టీ హిందూపురం పార్లమెంట్ సమన్వయకర్త రియాజ్ పేర్కొన్నారు. గురువారం కదిరిలో సమావేశం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు టీసీ వరుణ్, నియోజకవర్గ ఇన్‌ఛార్జి భైరవ ప్రసాద్ సభ్యత్వ నమోదు, పార్టీ బలోపేతంపై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.

మాట్లాడుతున్న చిలకం మధుసూదన్‌రెడ్డి

తప్పులు లేకుండా జనగణన నిర్వహించాలి

పుట్టపర్తి: జిల్లాలో జనగణనను తప్పులు లేకుండా నిర్వహించాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం సంస్కృతి విద్యాసంస్థ ప్రాంగణంలో మూడో రోజు శిక్షణ కార్యక్రమానికి కలెక్టర్ హాజరై జనగణనలో డేటా సేకరణకు ఆత్యాధునిక సాంకేతికత వినియోగంపై అవగాహన కల్పించారు. కచ్చితమైన గణాంకాలు సేకరించడమే లక్ష్యమన్నారు. ఈ ప్రక్రియను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నోడల్ అధికారి సూర్యనారాయణరెడ్డి, తహసీల్దార్లు, ఎంపీడీవోలు, కమిషనర్లు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్

జిల్లాను రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలుపుదాం

ప్రభుత్వ పథకాల అమలు, అభివృద్ధిలో వేగం పెంచి జిల్లాను రాష్ట్రంలో అగ్రగామిగా నిలపాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్లో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా పురోగతిపై అధికారులు, ఆర్డీవోలు, ఎంపీడీవోలు, కమిషనర్లు, తహసీల్దార్లతో సమీక్షించారు. ఉపాధి హామీ పనుల వేగవంతం చేయాలని, ఆస్పత్రుల్లో శుభ్రత పాటించాలని, రెవెన్యూ మ్యుటేషన్ సేవల్లో ప్రజలకు స్పష్టమైన సమాచారం ఇవ్వాలన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. ప్రజల నుంచి సానుకూల స్పందన పెరిగేలా కృషి చేయాలని సూచించారు.

బిందుసేద్య ఆటోమేషన్ రైతులకు వరం

ఏపీఎంఐపీ బిందుసేద్య ఆటోమేషన్ పరికరాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్ సూచించారు. గురువారం కలెక్టరేట్లో ఈ పరికరం గోడపత్రాలను విడుదల చేశారు. జిల్లాలోని రైతు సేవ కేంద్రాల్లో 416 మంది రైతులు పేర్లు నమోదు చేసుకున్నారని, చిన్న, సన్నకారు రైతులకు 55 శాతం, పెద్ద రైతులకు 45 శాతం రాయితీ వర్తిస్తుందన్నారు. చరవాణితో ఎక్కడి నుంచైనా నీటి సరఫరాను నియంత్రించవచ్చన్నారు. విద్యుత్తు, సమయం ఆదా అవుతాయని తెలిపారు. గతంలో డ్రిప్ పొందిన రైతులు కూడా ఈ సౌకర్యం పొందవచ్చన్నారు. పీడీ సుదర్శన్, ఉద్యాన అధికారి చంద్రశేఖర్, నెడ్‌క్యాప్ జేడీ శ్రీధర్, జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి శుభదాస్ పాల్గొన్నారు.

'సత్యసాయి తాగునీటి పథకాన్ని జడ్పీలో విలీనం చేయొద్దు'

అసెంబ్లీలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

పుట్టపర్తి, న్యూస్‌టుడే: సత్యసాయి తాగునీటి పథకాన్ని జడ్పీలోకి విలీనం చేయకుండా యథావిధిగా కొనసాగించాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు. గురువారం అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో సత్యసాయి తాగునీటి పథకంలో నెలకొన్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి ఎమ్మెల్యే తీసుకెళ్లారు. కరవు ప్రాంతమైన ఉమ్మడి అనంత జిల్లా ప్రజల దాహార్తిని తీర్చాలని శ్రీసత్యసాయి బాబా 1997లో రూ. 350 కోట్లతో సత్యసాయి తాగునీటి ప్రాజెక్టు ద్వారా ప్రజల దాహార్తిని తీర్చారన్నారు. 1341 గ్రామాల్లో 16.41 లక్షల మందికి సురక్షిత తాగునీరు ప్రాజెక్టు ద్వారా సరఫరా అవుతుందని తెలిపారు. ఆ ప్రాజెక్టు కింద పని చేసే 596 మంది కార్మికులకు న్యాయం చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌ను ఎమ్మెల్యే కోరారు. ● కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌ను ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి కోరారు. రూ.20వేల లోపు వేతనం తీసుకునే ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలను వర్తింపజేయాలని కోరారు.

దేవాలయాల అభివృద్ధికి నిధులివ్వండి

రాంనగర్(అనంత పురం), న్యూస్‌టుడే: రాప్తాడు నియోజకవర్గంలోని దేవాలయాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే పరిటాల సునీత కోరారు. గురువారం అసెంబ్లీ సమావేశాల అనంతరం దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసి వినతిపత్రం అందజేశారు. ఆత్మకూరు మండలం పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 14.20 కోట్లు, పండమేటి వెంకటరమణస్వామి దేవాలయం గాలిగోపురం, ఉత్తర అభివృద్ధి పనులకు రూ. 5.86 కోట్లు, నసనకోట శివాలయం, వెంకటాపురంలో పెద్దమ్మగుడి, గంగంపల్లి తండాలో మారెమ్మగుడి, సీకేపల్లి మండలం నాగసముద్రం శివాలయం, ఆత్మకూరు మండలం తలుపూరు పెద్దమ్మవారి దేవాలయం నిర్మాణాలకు నిధులు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమలదొడ్డిలో ఆళ్వార్లనారాయణస్వామి ఆలయ మరమ్మతులకు నిధులు ఇవ్వాలని కోరారు.

మంత్రి అనితకు వినతిపత్రం అందిస్తున్న ఎమ్మెల్యే పరిటాల సునీత

మరమ్మతు చేశారు.. అమర్చడం మరిచారు

పుట్టపర్తి మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు ఈశ్వరమ్మ నగర్‌లో బోరుబావి మోటారు మరమ్మతుకు గురైంది. దీని కోసం మున్సిపల్ సిబ్బంది తీసుకు వెళ్లారు. మరమ్మతు చేసి, నాలుగు నెలలు గడుస్తున్నా దానిని అమర్చకుండా అలానే వదిలేశారు. దీంతో వార్డులో నీటి కొరత ఏర్పడుతోందని స్థానికులు వాపోతున్నారు. వేసవికాలం సమీపిస్తున్నందున త్వరగా దానిని సరిచేయాలని స్థానిక ప్రజలు అధికారులను కోరుతున్నారు. -న్యూస్‌టుడే, పుట్టపర్తి పట్టణం

మురుగు తొలగించరూ..

ముదిగుబ్బ మేజర్ పంచాయతీలోని రైల్వేస్టేషన్ వెళ్లే మార్గంలో విద్యుత్తు స్తంభం దగ్గర నిత్యం మురుగు పారడంతో దారంతా పాచిపట్టింది. రెండు నెలలుగా మురుగు లీకేజీ అవ్వడం అది కూడా విద్యుత్తు స్తంభం దగ్గర ఉండటంతో ఏమైనా జరుగుతుందేమోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. అలాగే ఆటుగా వెళ్లే ప్రయాణికులు దుర్వాసన వస్తోందని వాపోతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి నారాయణస్వామిని వివరణ కోరగా పరిశీలించి పరిష్కరిస్తామని తెలిపారు.
-న్యూస్‌టుడే, ముదిగుబ్బ

పాఠశాల పక్కనే చెత్తకు నిప్పు

ధర్మవరం పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వెనుక చెత్తకుప్పలకు గురువారం నిప్పు పెట్టారు. దీంతో మంటలు బాగా చెలరేగి పొగలు అలుముకున్నాయి. పాఠశాల తరగతి గదులు, నివాస ప్రాంతాల మధ్య ఇలా చేయడంతో స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. అలాగే ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని, లేకపోతే జరగరాని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని వాపోయారు. పురపాలక సిబ్బంది చెత్త తీసుకెళ్లే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, ధర్మవరం

బండల దారిలో ప్రయాణం నరకం

నల్లమాడ మండల పరిధిలో రాగానిపల్లి తండాకు ఈ మట్టి రోడ్డు గుండానే ఆ ఊరి ప్రజలు వెళుతున్నారు. కొన్నేళ్లుగా ఎద్దుల బండి పోయేంత దారి మాత్రమే ఉండటంతో వెళ్లే వారికి ఇబ్బందికరంగా మారిందని వాపోతున్నారు. అలాగే దారి మధ్యలో వంక ఉండటంతో ప్రయాణించాలంటే భయంగా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించాలని గ్రామస్థులు కోరుతున్నారు. -న్యూస్‌టుడే, నల్లమాడ

ఆకతాయిలకు అడ్డాగా గోవుల షెడ్డు

కదిరి శ్రీలక్ష్మీనరసింహస్వామికి భక్తులు కానుకగా గోవులను ఇస్తారు. వాటికి రక్షణగా కటారుపల్లి సమీపంలో దేవాలయానికి చెందిన భూమిలో బోరుతవ్వించి, గోవులకు అనుకూలంగా నీటితొట్టెలతో కూడిన షెడ్డును దాదాపు రూ. 6లక్షల వ్యయంతో నిర్మించారు. కొన్ని రోజులు వినియోగించి వదిలేశారు. పర్యవేక్షణ లేనికారణంగా ముళ్లకంపలు పెరిగి అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. ఇప్పటికైనా ఆలయ అధికారులు స్పందించి ఆవులకు నిర్మించిన షెడ్డును వినియోగించాలని భక్తులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, కదిరి పట్టణం

రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు

ధర్మవరం: బైక్‌పై వెళ్తున్న యువకుడు అదుపు తప్పి కింద పడి తీవ్రంగా గాయపడిన ఘటన పట్టణంలో సబ్‌జైలు కూడలిలో గురువారం చోటు చేసుకుంది. గాంధీనగర్‌కు చెందిన భరత్‌కుమార్ పని నిమిత్తం బైక్‌పై ఆర్టీసీ బస్టాండ్‌కు వెళ్లి తిరిగి వస్తుండగా కూడలిలోని స్పీడ్‌బ్రేకర్ వద్ద అదుపుతప్పి కిందపడ్డాడు. వెనక వస్తున్న ట్రాక్టర్ అతడి చేతిపై వెళ్లడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లాగా.. మెరుగైన వైద్యం కోసం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించినట్లు ఒకటో పట్టణ పోలీసులు తెలిపారు.

యువతి అదృశ్యంపై ఫిర్యాదు

అనంత నేరవార్తలు: ఉద్యోగ అన్వేషణ కోసం అనంతపురం నగరానికి వచ్చిన ఓ యువతి అదృశ్యమైంది. వివరాల మేరకు రాప్తాడు నియోజకవర్గానికి చెందిన ఓ యువతి డిగ్రీ పూర్తి చేసింది. ఇటీవల టెలీకాలర్ ఉద్యోగానికి ఓ సంస్థ నోటిఫికేషన్ ఇవ్వడంతో దరఖాస్తు చేసింది. నాలుగు రోజుల క్రితం ఇంటర్వ్యూ కోసం నగరానికి వచ్చింది. తిరిగి ఇంటికి వెళ్లకపోవడంతో కుటుంబసభ్యులు ఆమె ఆచూకీ కోసం పలుచోట్ల ఆరా తీశారు. ఫలితం లేకపోవడంతో గురువారం ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

విద్యార్థి ఆచూకీ లభ్యం

రామగిరి, న్యూస్‌టుడే: మండల పరిధిలోని పేరూరు గురుకుల పాఠశాలలో అదృశ్యమైన విద్యార్థి భరత్ ఆచూకీ లభించింది. పోలీసులు తెలిపిన వివరాలు మేరకు... పాఠశాల నుంచి పారిపోయిన భరత్ పేరూరు నుంచి బస్సులో బయల్దేరి అనంతపురం వెళ్లాడు. తల్లిదండ్రులు మందలిస్తారని ఇంటికి వెళ్లకుండా రైల్వేస్టేషన్, బస్టాండులో ఉంటున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం అనంతపురం బస్టాండులో ఉన్న భరత్‌ను తల్లిదండ్రులు, పాఠశాల సిబ్బంది పట్టుకున్నారు.

అవీ.. ఇవీ.. అన్నీ..

విద్యార్థులకు కళ్లద్దాలు పంపిణీ

తాడిమర్రి, న్యూస్‌టుడే : కంటి జబ్బులను నిర్లక్ష్యం చేస్తే అవి దీర్ఘకాలిక వ్యాధులుగా మారతాయని ప్రభుత్వ వైద్యురాలు హరిత తెలిపారు. గురువారం మండల పరిధిలోని నార్శింపల్లి జేవీఎం-ఆర్డీటీ పాఠశాలలో విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కంటి అద్దాలు వైద్య సిబ్బంది పంపిణీ చేశారు. ప్రభుత్వ వైద్య నిపుణులు ఊరుకుందప్ప, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హరి, సిబ్బంది రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

నల్లకన్ను మృతి తీరని లోటు

కదిరి పట్టణం, న్యూస్‌టుడే: తమిళనాడు కమ్యూనిస్టు నేత నల్లకన్ను మృతి ప్రజా పోరాటానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్ పేర్కొన్నారు. గురువారం కదిరి సీపీఐ కార్యాలయంలో నల్లకన్ను మృతికి సంతాపం ప్రకటించారు. ఆయన చిత్రపటానికి పలువురు నివాళి అర్పించారు. కార్యక్రమంలో పవన్, కదిరప్ప, మధునాయక్, హసన్, అంజన్‌బాబు, మనోహర్, వెంకటరమణ, రాము, రాజేష్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థుల సహకారం

బుక్కపట్నం: సిద్ధరాంపురం ఉన్నత పాఠశాలలో దాతలు, పూర్వవిద్యార్థుల సహకారంతో ఇంటిగ్రేటెడ్ సైన్స్‌ల్యాబ్, స్పోర్ట్స్ గదులను ఏర్పాటు చేశారు. గురువారం పాఠశాల పూర్వ విద్యార్థి చెన్నకృష్ణారెడ్డి దానిని ప్రారంభించారు. హెచ్ఎం శ్రీకాంత్, పాఠశాల విద్యాకమిటీ ఛైర్మన్ చెన్నుడు, పూర్వవిద్యార్థులు చెన్నకేశవులు, దామోదర్, వెంకటాచారి, సత్యప్ప పాల్గొన్నారు.

డిజిటల్ యుగంలో ఏఐదే కీలకపాత్ర

కదిరి, న్యూస్‌టుడే: డిజిటల్ యుగంలో కృత్రిమ మేధ మానవ జీవితంలో కీలక పాత్ర పోషిస్తుందని ప్రిన్సిపల్ స్మిత పేర్కొన్నారు. గురువారం కదిరిలోని ఎస్టీఎస్ఎన్ ప్రభుత్వం డిగ్రీ, పీజీ కళాశాలలో పీఎం ఉషా, ఎక్స్ఎల్ఆర్ఎల్ ఆధ్వర్యంలో కృత్రిమ మేధపై విద్యార్థులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ తరగతులు మార్చి 14 వరకు కొనసాగుతాయని తెలిపారు. దక్షిణాంధ్ర రీజనల్ మేనేజర్ సీహెచ్ సుభాష్ చంద్రబోస్, ట్రైనర్ ప్రవీణ్‌కుమార్, అధ్యాపకులు పాల్గొన్నారు.

మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు రూ.2.98 కోట్లు విడుదల

ధర్మవరం, న్యూస్‌టుడే: ధర్మవరం వ్యవసాయ మార్కెట్‌యార్డు ఆవరణలో ఏర్పాటు చేయనున్న మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు కేంద్ర ప్రభుత్వం తొలి విడత రూ.2.98 కోట్లు విడుదల చేసిందని, మార్కెట్‌యార్డుకు చెందిన 9.84 ఎకరాల భూమిని అప్పగించాలని మార్కెటింగ్‌శాఖకు చేనేత జౌళిశాఖ కమిషనర్ రేఖారాణి లేఖ రాశారని మంత్రి కార్యాలయ ఇన్‌ఛార్జి హరీశ్ గురువారం తెలిపారు. వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయనున్న మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్‌కు 9.84 ఎకరాలు 25 ఏళ్లపాటు లీజు పద్ధతిలో కేటాయింపునకు అనుమతి లభించిందని ఆయన పేర్కొన్నారు.

కొబ్బరికాయల విక్రయానికి వేలం

కదిరి పట్టణం, న్యూస్‌టుడే : మండలంలోని యర్రదొడ్డిగంగమ్మ వద్ద కొబ్బరికాయలు, గాజుల విక్రయానికి గురువారం వేలం నిర్వహించారు. గ్రూపు ఆఫ్ టెంపుల్స్ పర్యవేక్షణాధికారి సుభాష్, కార్యనిర్వహణాధికారి నరసింహరాజు పాల్గొన్నారు. కొబ్బరికాయల విక్రయానికి రూ. 9.39లక్షలకు వ్యాపారి కృష్ణప్ప దక్కించుకున్నారు. గాజుల విక్రయానికి రూ. 40 వేలకు దక్కించుకున్నారు. కిందటి ఏడాది కంటే ఈసారి రూ. 25 వేలు తక్కువ పలికింది.

గర్భగుడి నిర్మాణానికి రూ. 5 లక్షల విరాళం

ఓబుళదేవరచెరువు: మండలంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీకోటగడ్డ సీతారామ లక్ష్మణ ఆలయ గర్భ గుడి నిర్మాణానికి విరాళంగా రూ. 10,50,116 దాతలు ప్రకటించారు. అందులో భాగంగా గురువారం రూ.5 లక్షలను పిన్ని నరసింహయ్య, కోనయ్య, ఈశ్వరయ్య కుమారులు అశ్వర్థనారాయణ, రత్నమయ్య, వెంకటశివయ్య, నరసింహబాబు, సతీష్‌బాబు, వెంకటకృష్ణయ్య, సురేష్‌బాబు, నాగరాజు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. మిగిలిన మొత్తాన్ని రెండు విడతలుగా అందజేయనున్నట్లు దాతలు తెలిపారు.

'తప్పులను వైఎస్సార్‌పై నెట్టడం సరికాదు'

ధర్మవరం పట్టణం: వైకాపా ప్రభుత్వం చేసిన తప్పులు, అక్రమాలను దివంగత మాజీ సీఎం రాజశేఖర్‌రెడ్డి పై నెట్టడం కూటమి ప్రభుత్వానికి సరికాదని కాంగ్రెస్ పార్టీ నాయకులు పరమేష్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ తిరుమల పాపం వైకాపా చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దాన్ని వైఎస్సార్‌కు ఆపాదించడం భావ్యం కాదన్నారు.

పథకాల లబ్ధికే విశిష్ట గుర్తింపు సంఖ్య

నంబులపూలకుంట: మండలంలోని రైతు సేవా కేంద్రంలో ఏఓ లోకేశ్వరరెడ్డి సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఏపీ ఫార్మర్ రిజిస్ట్రేషన్ యాప్‌లో నమోదు ప్రక్రియను కొన్ని రోజుల నుంచి చేపట్టినట్లు తెలిపారు. మండలంలో 840 మంది రైతులు ఇప్పటి వరకు నమోదు చేసుకోలేదన్నారు. ఈ నెల 28లోగా నమోదు చేసుకోవాలని సూచించారు.

చీనీ మొక్కల నరికివేత

బత్తలపల్లి, న్యూస్‌టుడే: బత్తలపల్లి మండలం గుమ్మళ్లకుంటలో వైకాపా సానుభూతిపరుడికి చెందిన తోటలో చీనీ చెట్లను గుర్తుతెలియని వ్యక్తులు నరికివేశారు. స్థానికులు, బాధితుడి వివరాల మేరకు.. రైతు మల్లిరెడ్డి 2.10 ఎకరాల పొలంలో రెండేళ్ల కిందట 246 చీనీ మొక్కలు నాటారు. బుధవారం రాత్రి గుర్తుతెలియని దుండగులు 25 చీనీ మొక్కలను నరికివేసినట్లు బాధితుడు వాపోయారు. దీనిపై ఎలాంటి ఫిర్యాదు అందలేదని పోలీసులు తెలిపారు.

నేలకూలిన మొక్కలు

సేంద్రియ వ్యవసాయం.. రైతులకు లాభదాయకం

మేడాపురం (చెన్నేకొత్తపల్లి), న్యూస్‌టుడే: సేంద్రియ వ్యవసాయం లాభదాయకమని ఏపీ సేంద్రియ ఉత్పత్తుల ధ్రువీకరణ సంస్థ అధికారి వెంకటేష్ పేర్కొన్నారు. మండలంలోని మేడాపురం, వెల్దుర్తి గ్రామాల్లో ఆయన మండల వ్యవసాయ అధికారి, రైతు సేవా కేంద్రాల సిబ్బందితో కలిసి పొలాలను పరిశీలించారు. సేంద్రియ సాగుతో పండించిన ఉత్పత్తులకు ధ్రువీకరణ అందిస్తామన్నారు.

రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ అధికారులు

తాగునీటి కష్టాలు ఇంకెన్నాళ్లు

గ్రామంలో ట్యాంకు వద్ద నిరసన తెలుపుతున్న గ్రామస్థులు

గాండ్లపెంట: మండల పరిధిలో తుమ్మలబైలు తండా పంచాయతీలోని గరుగుతండాలో వారం రోజులుగా తాగునీటి సమస్య నెలకొందని స్థానిక ప్రజలు వాపోతున్నారు. గ్రామంలో రెండు బోరు బావుల్లో నీరు సమృద్ధిగా ఉన్న అధికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్తు నియంత్రిక మరమ్మతు చేయకపోవడంతోనే సమస్య ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో 30 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయి. నీటి కోసం కిలోమీటర్ల దూరం పోవాల్సిన దుస్థితి నెలకొంది. గ్రామానికి సుదూర ప్రాంతంలో ఉన్న చేతిపంపు దగ్గర, తాగునీటి ట్యాంకు వద్ద గంటల తరబడి వేచి ఉన్న ఫలితం లేదని ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఇంతటి దుస్థితిలో కొట్టుమిట్టాడుతున్నా అధికారులు తమవైపు చూడలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హోలి పండగకైనా కొత్త నియంత్రిక ఏర్పాటు చేసి తాగునీటి సమస్య తీర్చాలని ప్రజలు వేడుకున్నారు. గ్రామంలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు, చివరికి చిన్నపిల్లలు నీటి తెచ్చుకునేందుకు కిలోమీటర్ల వెళ్లి తెచ్చుకుంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

ట్యాంకర్ల ద్వారా అందించండి

నేను వృద్ధురాలిని. నడవడానికి ఇబ్బంది పడాల్సి వస్తుంది. ఇంటి ఎదుట ఉన్న కుళాయికి నీటిని పట్టుకునేదాన్ని, ఇప్పుడు దూరం వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నాను. నియంత్రిక ఏర్పాటు చేసేంత వరకు నీటి ట్యాంకర్ల ద్వారా అయిన నీరు అందించండి. రెండ్రోజుల్లో పండగ వస్తోంది. అంతలోపు తాగునీటి సమస్యను తీర్చండి. -పీకమ్మ, వృద్ధురాలు, గరుగుతాండ

సమస్య పరిష్కరిస్తాం..

తాగునీటి సమస్య ఉందని గ్రామస్థులు తెలిపారు. విద్యుత్తు నియంత్రిక మరమ్మతుకు గురైంది. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతాం. సమస్యను పరిష్కరించి వారికి తాగునీటిని అందిస్తాం. -పంచాయతీ కార్యదర్శి షాదిక్‌బాషా

మానసిక ఉల్లాసానికి క్రీడలు

పుట్టపర్తి, న్యూస్‌టుడే: మానసిక ప్రశాంతతకు క్రీడలు ఎంతో దోహదపడతాయని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్ పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని ఉజ్వలలో ఇండోర్ బ్యాడ్మింటన్ అకాడమీని ఆయన, కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్ ప్రారంభించారు. నేటి ఒత్తిడి ప్రపంచాన్ని క్రీడలతో జయించడం సాధ్యమవుతుందన్నారు. అభిరుచులకు అనుగుణంగా నేటి యువత క్రీడలను అలవర్చుకోవాలన్నారు.

బ్యాడ్మింటన్ ఆడుతున్న ట్రస్టు మేనేజింగ్ ట్రస్టీ ఆర్‌జే రత్నాకర్

పీఆర్సీ కమిషన్‌ను నియమించాలి: ఏపీటీఎఫ్

ధర్మవరంలో ధర్నా చేస్తున్న ఏపీటీఎఫ్ నాయకులు, ఉపాధ్యాయులు

ధర్మవరం పట్టణం, ధర్మవరం : ఉపాధ్యాయ విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ గురువారం ధర్మవరం తహసీల్దారు కార్యాలయం వద్ద ఏపీటీఎఫ్ ధర్నా నిర్వహించింది. ఏపీటీఎఫ్ రాష్ట్ర ఆడిట్ కన్వీనర్ బీకే ముత్యాలప్ప మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు అవుతున్నా ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించడం లేదన్నారు. సీపీఎస్ రద్దు చేయాలిన, 12వ పీఆర్సీ కమిషన్ నియమించి 30 శాతం మధ్యంతర భృతిని ప్రకటించాలని డిమాండ్ చేశారు. వీఆర్వో రవిశేఖర్‌రెడ్డికి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఏపీ ఎన్జీవో జిల్లా అధ్యక్షుడు శంకరనారాయణ, ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు బలరాముడు, రవీంద్రరెడ్డి పాల్గొన్నారు.
కదిరి పట్టణం: ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంపై కూటమి ప్రభుత్వం చొరవ చూపాలంటూ ఏపీటీఎఫ్ నాయకులు గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్‌కు అందజేశారు. ధర్నాలో నాయకులు రాజశేఖర్, త్రిమూర్తి, ఆదిబయన్న, రామ్మోహన్, ఫక్రుద్దీన్, శ్రీనివాసులు, రమణారెడ్డి పాల్గొన్నారు.

(c) eenadu



జంట పట్టణాల్లో జనజాతర

పలాస పట్టణం ఆధ్యాత్మిక శోభతో వెలిగిపోయింది. జామి జాతర గురువారం కనుల పండువగా సాగింది. భక్తులు పోటెత్తడంతో వీధులు కిటకిటలాడాయి. ముందుగా కాపువీధిలో జామిఎల్లమ్మకు కొల్లకోట కుటుంబీకులు పూజలు చేశారు. అనంతరం భక్తులు దర్శించుకుని.. మొక్కులు చెల్లించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు పటిష్ఠ బందోబస్తు నిర్వహించారు. రాత్రి 11 గంటల వరకు జంట పట్టణాల్లో సందడి వాతావరణం నెలకొంది. - న్యూస్‌టుడే, పలాస

అడ్డంకులు దాటేలోపే దేవుడు కనిపిస్తున్నాడు..!

జిల్లాలోని ప్రముఖ ఆధ్యాత్మిక క్షేత్రాల్లో ఒకటైన గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ దేవస్థానంలోకి వెళ్లేందుకు భక్తులకు ఇక్కట్లు తప్పట్లేదు. గాలిగోపురం ఎదుట రోడ్డు మధ్యన ద్విచక్ర వాహనాలు నిలిపి రెండు వైపులా భక్తులు వెళ్లేందుకు స్థలం కేటాయించారు. దాన్ని ఆటో చోదకులు, స్థానిక వ్యాపారులు ఆక్రమించేస్తుండటంతో రాకపోకలకు భక్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆదివారం, సెలవు రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటోంది. ఈ విషయమై ఈవో వాసుదేవరావు వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా పంచాయతీ అధికారులకు తెలియజేసి సమస్య పరిష్కరిస్తామన్నారు.
- న్యూస్‌టుడే, గార(శ్రీకూర్మం)

నగరమా.. మురికి కూపమా..!

- పారిశుద్ధ్య నిర్వహణను గాలికొదిలేసిన యంత్రాంగం
- ఇప్పటికీ మేల్కోకుంటే మూల్యం చెల్లించుకోక తప్పదు

- ఈనాడు డిజిటల్ శ్రీకాకుళం, న్యూస్‌టుడే శ్రీకాకుళం నగరం

పేరు గొప్ప.. ఊరు దిబ్బ అన్నట్లుగా తయారైంది జిల్లా కేంద్రంలో పరిస్థితి. పారిశుద్ధ్య నిర్వహణను నగరపాలక సంస్థ అధికారులు గాలికొదిలేయడంతో నగరవాసులు నరకం అనుభవిస్తున్నారు. కాలువ నిండా వ్యర్థాలు పేరుకుపోవడంతో మురుగు పారడం లేదు. రహదారులు, ఖాళీ స్థలాల్లోనూ మురుగే దర్శనమిస్తోంది. ఫలితంగా ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం పడుతోంది. ఇప్పటికైనా మేల్కోకుంటే అతిసారం మాదిరిగానే భవిష్యత్తులో మరిన్ని రోగాలు ప్రబలే అవకాశం ఉందనడంలో ఎలాంటి సందేహం లేదు.

విశాఖ ఏ కాలనీలో వినాయక ఆలయం సమీపంలోని కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. రోజుల తరబడి తొలగించకపోవడంతో స్థానికులకు దోమలు, దుర్వాసనతో ఇక్కట్లు తప్పట్లేదు. నగరంలోని చాలా ప్రాంతాల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

గాడితప్పిన పర్యవేక్షణ..

నగరపాలక సంస్థలో పారిశుద్ధ్య పనులు చేపట్టాల్సిన ప్రజారోగ్య విభాగంలో ఓ అధికారితో పాటు 36 మంది వార్డు సచివాలయ శానిటరీ కార్యదర్శులు పని చేస్తున్నారు. పనుల పర్యవేక్షణకు 24 మంది మేస్త్రీలు ఉన్నారు. 459 మంది పారిశుద్ధ్య కార్మికులు నిత్యం విధులు నిర్వర్తిస్తున్నా ఫలితం కనిపించట్లేదు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడమే ఇందుకు కారణం.

చెత్త తీయరు.. మురుగు పారదు...

నగరంలో రోజుకు 80 మెట్రిక్ టన్నుల చెత్త వస్తుంది. 42 వాహనాల ద్వారా సేకరిస్తున్నారు. చాలా వీధుల్లో చెత్త డబ్బాలు లేకపోవడం, రోజుల తరబడి వాహనాలు వెళ్లకపోవడంతో స్థానికులు ఎక్కడిపడితే అక్కడ వ్యర్థాలు పడేస్తున్నారు. కాలువల్లో పూడిక, పనికిరాని మొక్కలు తీయకపోవడంతో మురుగు కదలట్లేదు.

తరచూ సమస్యలే..

◆ సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం, ఉన్న కాలువల నిర్వహణను పట్టించుకోకపోవడంతో తరచూ సమస్యలు తలెత్తుతున్నాయి.
◆ ఎక్కడికక్కడ కాలువలు ఆక్రమణల బారిన పడ్డాయి. తెలిసినా వాటిని తొలగించలేకపోతున్నారు.
◆ ఇప్పటికే నగరంలో దోమల బెడద విపరీతంగా ఉంది. అరికట్టేందుకు చర్యలు తీసుకోకపోతే మలేరియా, డెంగీ వంటి వ్యాధుల విజృంభించే వీలు లేకపోలేదు.
◆ నగరంలో పారిశుద్ధ్య పనులతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే గొండు శంకర్ తెలిపారు.

ఏం చేయాలంటే..

★ కాలువల్లో పూడిక తొలగించాలి. ★ తరచూ వీధుల్లో బ్లీచింగ్, డ్రైనేజీల్లో దోమల నివారణకు మందు పిచికారీ చేయాలి. ★ చెత్త సేకరణ సక్రమంగా జరిగేలా చూడాలి. ★ ఆక్రమణల తొలగింపుతో పాటు ఖాళీ స్థలాలపై దృష్టి పెట్టాలి. ★ వీధుల్లో డంపర్ బిన్లు ఏర్పాటు చేయాలి. ★ ఎక్కడపడితే అక్కడ చెత్త వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.

నగరంలో వివరాలిలా..

సీసీ కాలువల విస్తీర్ణం:	మట్టి కాలువలు	కుటుంబాలు	సేకరించే చెత్త:	సిబ్బంది	పర్యవేక్షణ అధికారులు	పారిశుద్ధ్య నిర్వహణ ఖర్చు:
203.34 కి.మీ.	15.24 కి.మీ.	37,500	80 టన్నులు(రోజుకు)	459 మంది	37 మంది	రూ.10 కోట్లు(ఏడాదికి)

నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా జేసీ

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరపాలక సంస్థ ఇన్‌ఛార్జి కమిషనర్‌గా జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నగరంలో అతిసారం ప్రబలేందుకు బాధ్యులను చేస్తూ కమిషనరు హెచ్.కూర్మారావును బుధవారం సస్పెండ్ చేసింది. ఆయన స్థానంలో పురపాలక శాఖ ఆర్డీ రవీంద్రకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆయన అనారోగ్య కారణాల వల్ల రాకపోవడంతో తాజాగా జేసీని నియమించింది. ఈ మేరకు జేసీ గురువారం బాధ్యతలు చేపట్టారు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థైర్యం పెంపొందించేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

సమయం లేదు.. త్వరగా తేల్చండి..!

- న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం శకం వచ్చే నెలాఖరుతో ముగియనుంది. ఏప్రిల్ నుంచి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ ఆజీవికా మిషన్ గ్రామీణ (వీబీజీ-రామ్‌జీ) పేరుతో మారిన నిబంధనల ప్రకారం కొత్తగా కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. ఈలోగా పనులు, పద్దులను పూర్తి చేయాలని ఉన్నతాధికారులు ఆదేశించారు. సమయం తక్కువగా ఉండడంతో జిల్లా నీటి యాజమాన్య సంస్థ(డ్వామా) అధికారులు, సిబ్బంది ఆ పనుల్లో నిమగ్నమయ్యారు.

ఏప్రిల్ నుంచి వీబీజీ-రామ్‌జీ పేరుతో కార్యకలాపాలు

జిల్లాలో మొక్కలు నాటడం, రోడ్ల నిర్మాణం, పంట కుంటల తవ్వకం.. ఇలా అనేక పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి బిల్లులు సమర్పించాలని ప్రభుత్వం ఆదేశించింది. పనులకు సంబంధించి నాణ్యత ప్రమాణాలు పరిశీలించి.. అన్నీ సక్రమంగా ఉంటే బిల్లులు కూడా యుద్ధ ప్రాతిపదికన చెల్లిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇప్పటికే మంజూరైన గోకులాలు, పంచాయతీ, అంగన్‌వాడీ భవనాలతో పాటు కొన్ని నిర్మాణాలు మార్చి నెలాఖరులోగా పూర్తవుతాయో.. లేదో అనే సందేహం నెలకొంది.

కొత్త విధానంలో కొన్ని మార్పులు..

◆ వీబీజీ-రామ్‌జీలో లేబర్, మెటీరియల్ బడ్జెట్ నుంచి పరిపాలన ఖర్చుల వరకు కేంద్రం 60 శాతం, రాష్ట్రం 40 శాతం నిధులు భరించనున్నాయి. ◆ కూలీలకు వివిధ వృత్తి నైపుణ్యాల్లో శిక్షణ ఇచ్చి.. స్వయం ఉపాధి పొందేలా ప్రోత్సహించనున్నారు. ◆ నిధుల దుర్వినియోగాన్ని అరికట్టేందుకు ఆధునిక సాంకేతికతతో పాటు బయోమెట్రిక్ హాజరు అమలు చేస్తారు. ◆ 'వేతనదారులతో చేయిస్తున్న పనులు మార్చి 31లోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నాం. వాటికి సంబంధించిన బిల్లులు కూడా ఎప్పటికప్పుడు అప్‌లోడ్ చేస్తున్నాం' అని డ్వామా పీడీ బి.లవరాజు తెలిపారు.

◆ నగదు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకే జమ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు.

కోలుకుంటున్నారు

అదుపులోకి అతిసారం

బలగ(శ్రీకాకుళం), కలెక్టరేట్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం నగరంలో అతిసారం తీవ్రత క్రమంగా తగ్గుతోంది. బాధితులు కోలుకుంటున్నారు. కాకివీధి, కంద్రవీధి, మంగువారితోట, గోల్కొండరేవు, దమ్మలవీధి తదితర ప్రాంతాల్లో వైద్య బృందాలు ఇంటింటికీ వెళ్లి అనుమానాస్పద లక్షణాలున్నవారికి వైద్య సేవలందించారు. గురువారం రాత్రి వరకు 107 కేసులున్నట్లు అధికార వర్గాలు ప్రకటించాయి. సర్వజనాసుపత్రిలో 27 మంది, కిమ్స్‌లో 50, జెమ్స్‌లో 24, యూపీహెచ్‌సీలో నలుగురు, ప్రైవేటు ఆసుపత్రుల్లో ఇద్దరు చికిత్స పొందుతున్నారు. 35 మందిని డిశ్చార్జి చేశారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, చిత్రంలో ఎమ్మెల్యే గొండు శంకర్, కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

అన్ని విధాలా ఆదుకుంటాం: కేంద్ర మంత్రి

అతిసార వ్యాధి ప్రభావిత ప్రాంతాల్లో కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు గురువారం పర్యటించారు. బాధిత కుటుంబాలను కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, ఎమ్మెల్యే గొండు శంకర్‌తో కలిసి పరామర్శించారు. ఎవరూ అధైర్యపడొద్దని.. అన్ని విధాలా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. పరిస్థితిని సమర్థంగా ఎదుర్కొని నాలుగు రోజుల్లోనే సాధారణ స్థితికి తీసుకొచ్చిందని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు. అనంతరం రిమ్స్, కిమ్స్, జెమ్స్ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి వైద్య సేవలపై ఆరా తీశారు.

డీపీఆర్ సిద్ధం చేయండి..

నగరపాలక సంస్థ పరిధిలో నీటి సరఫరా విధానంలో మార్పులు డీపీఆర్ సిద్ధం చేయాలని కేంద్ర మంత్రి అధికారులను ఆదేశించారు. సీఎం చంద్రబాబునాయుడు నిర్వహించిన దూరదృశ్య సమావేశానికి కలెక్టర్, ఎమ్మెల్యేలతో పాటు హాజరై సుదీర్ఘంగా చర్చించారు. నగరంలో అతిసారం సాధారణ స్థితికి వచ్చిందని సీఎంకు వివరించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. స్థానికంగానే నీటి పరీక్షలు చేయాలని, నివేదికలు వెబ్‌సైట్‌లో పొందుపరచాలని చెప్పారు. జేసీ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, సహాయ కలెక్టర్ పృథ్వీరాజ్‌కుమార్, ప్రజారోగ్య అధికారి ప్రభాకర్, డీఎంహెచ్‌వో కె.అనిత తదితరులు పాల్గొన్నారు.

మార్చి 14న జాతీయ లోక్‌అదాలత్

జునైద్ అహ్మద్ మౌలానా

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: ఏళ్ల తరబడి సాగుతున్న కేసులకు జాతీయ లోక్ అదాలత్ ఉత్తమ పరిష్కార మార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా తెలిపారు. శ్రీకాకుళం న్యాయసేవా సదన్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా మార్చి 14న వివిధ బెంచీల్లో లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు తెలిపారు. అదాలత్‌లో కేసుల రాజీకి ఇరువర్గాలు స్వచ్ఛందంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. అవకాశముండి కాలయాపన జరుగుతున్న వ్యాజ్యాలను ఈ వేదిక ద్వారా పరిష్కరించేందుకు న్యాయవాదులు కృషి చేయాలన్నారు. వాహన ప్రమాద పరిహారం, సివిల్, బ్యాంకు రంగాల కేసులపై దృష్టిసారించాలన్నారు. డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబు పాల్గొన్నారు.

డెక్క తొలగదు.. చేను తడవదు..!

ఈ చిత్రంలో కనిపిస్తున్నది అపరాల పంట అనుకుంటే పొరబడినట్లే. ఇది సరుబుజ్జిలి మండలం షళంత్రి గ్రామంలోని చాపలవలస చెరువు. పరిసర ప్రాంతాల్లోని సుమారు 112 ఎకరాలకు ఇదే ఆధారం. చెరువులో గుర్రపుడెక్క పెరిగిపోవడంతో నీరు నిల్వ ఉండట్లేదని, ఉన్న కొంచెం శివారు భూములకు అందట్లేదని కర్షకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఒకప్పుడు రెండు పంటలకు సాగునీరందేదని.. ప్రస్తుతం ఒక పంటకు కూడా చాలట్లేదంటున్నారు. పరిశీలించి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని జలవనరులశాఖ ఏఈ దాలయ్య పేర్కొన్నారు. - న్యూస్‌టుడే, సరుబుజ్జిలి

ఇళ్లలోనే షో కొడుతున్నారు..!

- న్యూస్‌టుడే, శ్రీకాకుళం నేరవార్తావిభాగం

జిల్లా కేంద్రం జూద శిబిరాలకు అడ్డాగా మారింది. నిర్వాహకులు పోలీసుల కంట పడకుండా కొత్త దారులు వెతుక్కుంటున్నారు. ఇళ్లనే స్థావరాలుగా మార్చి.. సకల సౌకర్యాలు అందుబాటులో ఉంచుతున్నారు. ఎలాంటి లైసెన్స్ లేకుండానే క్లబ్‌ల మాదిరి నిర్వహిస్తుండటంతో ఎంతో మంది మూడు ముక్కలాటలో మునిగి తేలుతున్నారు. మాజీ రౌడీషీటర్లు, కొందరు రాజకీయ నాయకులు నిర్వహణకు నేతృత్వం వహిస్తుండగా.. నిత్యం రూ.లక్షలు చేతులు మారుతున్నాయి.

నగరంలో యథేచ్ఛగా జూద శిబిరాల నిర్వహణ

శ్రీకాకుళం నగరంలోని ఎల్‌బీఎస్ కాలనీ, హయాతీనగరం, అరసవల్లి, హెచ్‌బీ కాలనీ, దమ్మలవీధి, మంగువారితోట, మహాలక్ష్మినగర్ సమీపంలోని ఇళ్లు, బహుళ అంతస్తుల భవంతుల్లోని కొన్ని ఫ్లాట్లు జూద కేంద్రాలుగా మారుతున్నాయి. అక్కడికి నిర్వాహకులు ఆర్థిక పరిపుష్టి ఉన్నవారిని మాత్రమే అనుమతిస్తున్నారు. పెద్ద వ్యక్తులు వచ్చినప్పుడు కార్లు అక్కడ నిలిపితే ఎవరికైనా సందేహం వస్తుందనే ఆలోచనలో వాటిని వేరే చోట నిలిపి ఇక్కడికి వస్తున్నారు. చిన్నస్థాయి వాళ్లు రమ్మీ, పప్పు గేమ్‌లు ఆడుతున్నారు. సూట్ గేమ్ ఆడేవారు మాత్రం పొరుగు ప్రాంతాలకు వెళ్లిపోతున్నారు.

రేయింబవళ్లూ ఆటే..

నిర్వాహకులు ఖరీదైన నివాస భవనాలను ఎంపిక చేసుకుని అద్దెకు తీసుకుంటున్నారు. యజమానులు అక్కడ లేని గృహాలను మాత్రమే గుర్తిస్తారు. కింది భాగం నివాస యోగ్యంగా ఉండేటట్లు చూసుకుని.. మేడపై ఉండే ఇంట్లో శిబిరాలను నిర్వహిస్తున్నారు. ఆటగాళ్లు సొమ్ముతో వస్తే చాలు అన్నీ వాళ్లే సమకూర్చి.. రేయింబవళ్లు ఆడిస్తున్నారు. సమాచారం బయటకు తెలియకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నారు.

నగరంలో జూదం కేసులు ఇలా..

నెల	నవంబరు	డిసెంబరు	జనవరి	ఫిబ్రవరి
నమోదైన కేసులు	8	9	5	2
టాస్క్‌ఫోర్సు సిబ్బంది పట్టుకున్నవి	6	7	3	2

అందుకే ప్రత్యేక బృందాలు..

■ జిల్లా కేంద్రంలో ఎక్కువ జూద శిబిరాలు శ్రీకాకుళం ఒకటో పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోనే జరుగుతున్నాయి. అయినా అధికారులు కన్నెత్తి చూడట్లేదనే విమర్శలున్నాయి.
■ కొందరు స్టేషన్ సిబ్బంది నిర్వాహకులతో కుమ్మక్కై నెలవారీ మామూళ్లు దండుకుంటున్నట్లు కూడా ఆరోపణలు వినిపిస్తున్నాయి.
■ అందుకే సమాచార సేకరణతో పాటు దాడులు చేయడంలోనూ స్టేషన్ సిబ్బంది ప్రమేయం లేకుండా ఉన్నతాధికారులు జాగ్రత్త పడుతున్నారు. ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్సు బృందాన్ని నియమించి దాడులు చేయిస్తున్నారు.
■ జూద శిబిరాల నిర్వాహకులపై చర్యలు తీసుకుంటున్నామని, దాడుల్లో పట్టుబడిన వారికి న్యాయస్థానంలో శిక్షపడేలా చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ సీహెచ్ వివేకానంద తెలిపారు.

చూస్తే నీళ్లు కాదు.. కన్నీళ్లొస్తున్నాయ్..!

- న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు గ్రామీణం

వజ్రపుకొత్తూరు, నందిగాం మండలాల్లోని పంటలకు నీరందించాల్సిన వంశధార 60ఆర్‌ఎల్9టీఈ కాలువ పరిస్థితి అత్యంత దయనీయంగా ఉంది. దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోకపోవడం, తిత్లీ సమయంలో సిమెంట్ నిర్మాణాలు దెబ్బతినడం, పూడిక పేరుకుపోవడం, కాలువ గట్లపై ఆక్రమణలు పెరిగిపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. సమస్యలపై అధికారులు దృష్టి సారించకపోవడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

◆ కణితివూరు నుంచి సీతంపేట, యూజీపురం, ఉ.మెళియాపుట్టి, పాతటెక్కలి, పొల్లాడ, దేవునల్టాడ మీదుగా సంతబొమ్మాళి మండలం మర్రిపాడు వరకు 60 ఆర్, కణితివూరు నుంచి పీవీపురం, మర్లపాడు, యూకేపురం, కొండవూరు మీదుగా తేరపల్లి వరకు 60 ఆర్ఎల్ కాలువలు సుమారు 20 కిలోమీటర్ల మేర విస్తరించి ఉన్నాయి. సుమారు 6 వేల ఎకరాలు వీటిపై ఆధారపడి ఉన్నాయి.

ఆధునికీకరణకు నోచుకోని వంశధార కాలువ

60ఆర్ పరిధిలో దయనీయంగా పరిస్థితి

లింగాలపాడు వద్ద వంశధార 60 ఆర్ఎల్ కాలువపై కనిపించని షట్టర్లు

అడ్డంగా ఆక్రమించేశారు..

100 ఎకరాలకు నీరందించాల్సిన పాత టెక్కలి దాలిమ్మబంద చెరువు, వంశధార కాలువ ఆక్రమణకు గురయ్యాయి. దీంతో చెరువు నిండే పరిస్థితి కనిపించట్లేదు. ఉద్దానం మెళియాపుట్టి వద్ద ఓ రైతు కాలువ గట్టును పొక్లెయిన్‌తో తవ్వి.. పొలంలో కలిపేసుకుపోవడంతో విస్తీర్ణం తగ్గిపోయింది. లింగాలపాడు వద్ద కూడా కాలువపై సిమెంట్ నిర్మాణాలు ధ్వంసం చేసి ఆక్రమించుకున్నారు.

చర్యలు తీసుకుంటాం..: వంశధార 60 ఆర్ పరిధిలో మొత్తం 25 పనులను గుర్తించాం. వాటికి సంబంధించి రూ.1.13 కోట్లు మంజూరయ్యాయి. గతంలో 12 పనులు పూర్తి చేశాం. మిగిలినవాటిని ఏప్రిల్‌లోగా కొలిక్కి తీసుకొచ్చి.. సాగునీటికి ఇబ్బందుల్లేకుండా చర్యలు తీసుకుంటాం.
- భాస్కర్, జేఈ, వంశధార శాఖ, టెక్కలి

శివారుకు నీరు చేరాలంటే..

◆ మదుములు, చప్టాలు బాగు చేయాలి. ◆ కాలువలో పనికిరాని మొక్కలు, గుర్రపు డెక్క తొలగించాలి. ◆ ప్రధాన కాలువ ద్వారా నీరు ఆయా ప్రాంతాలకు వెళ్లేలా షట్టర్లను పటిష్ఠ పరచాలి. ◆ సిమెంట్ పనులు పూర్తి చేయాలి. ◆ పాత టెక్కలితో పాటు ఇతర ప్రాంతాల్లో కాలువపై ఆక్రమణలు తొలగించాలి.

(c) eenadu

డోలోత్సవాలకు శ్రీకారం

ఉత్సవమూర్తుల శోభాయాత్ర

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథ క్షేత్రంలో వచ్చే నెల 3 నుంచి నిర్వహించనున్న స్వామివారి డోలోత్సవాల క్రతువు గురువారం రావివలస నాయుడు తిరు వీధి ఉత్సవంతో ప్రారంభమైంది. ఆలయ ఈవో వాసుదేవరావు, ప్రధాన అర్చకుడు చామర్ల సీతారామనృసింహాచార్యులు నేతృత్వంలో శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజస్వామి, సీతారామలక్ష్మణ ఉత్సవమూర్తులను వేర్వేరు వాహనాల్లో ఉంచి శోభాయాత్ర నిర్వహించారు. స్వామివారి డోలా మండపానికి వెళ్లేదారిలో సెగిడిపేట వద్ద గల రావివలస నాయుడు మండపం వద్ద ప్రత్యేక పూజలు అనంతరం ఉత్సవమూర్తులను ఆలయానికి చేర్చారు.


షాట్‌పుట్ విసురుతున్న కూన రవికుమార్

క్రికెట్ జట్టుతో మంత్రి అచ్చెన్నాయుడు

క్రీడోత్సాహం..

విజయవాడలోని ఇందిరా గాంధీ క్రీడా మైదానంలో జరుగుతున్న ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ క్రీడా పోటీలు మూడోరోజు గురువారం ఉత్సాహంగా సాగాయి. ఇందులో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పలు పోటీల్లో పాల్గొని సందడి చేశారు. – ఈనాడు, అమరావతి

తోటి సభ్యులతో గౌతు శిరీష

జిల్లా రిజిస్ట్రార్‌గా కుమారస్వామి రెడ్డి

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: జిల్లా రిజిస్ట్రార్‌గా కుమారస్వామి రెడ్డి గురువారం బాధ్యతలు స్వీకరించారు. 2024 సెప్టెంబర్ నుంచి జిల్లా రిజిస్ట్రార్ (ఎఫ్ఏసీ)గా డీజీ ఎ.నాగలక్ష్మి వ్యవహరించారు. ఆమె స్థానంలో అనంతపురం ప్రాంతీయ కార్యాలయంలో చిట్ ఫండ్స్ సబ్-రిజిస్ట్రార్ కుమారస్వామి రెడ్డిని ఉద్యోగోన్నతిపై జిల్లాకు నియమించారు.

ఆధునిక డ్రైనేజీకి రూ.5 కోట్లు విడుదల

పలాస, న్యూస్‌టుడే: పలాస-కాశీబుగ్గ పురపాలికలో ఆధునిక డ్రైనేజీ వ్యవస్థ కోసం సుడా నిధుల నుంచి రూ.5 కోట్లు విడుదల చేసినట్లు పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష తెలిపారు. డ్రైనేజీ ప్రక్షాళనకు నిధులివ్వాలని పురపాలక శాఖ మంత్రి నారాయణను కలిసి వినతిపత్రం అందించానని, ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేశారన్నారు. పురపాలక సంఘం రూపురేఖలు మార్చి పరిశుభ్రమైన వాతావరణం నెలకొల్పుతామన్నారు. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ కమిషనర్‌ను కలిసి వజ్రపుకొత్తూరు ఎంపీడీవో కార్యాలయ నిర్మాణం, బిల్లుల చెల్లింపు, నిధుల విడుదల కోసం విన్నవించినట్లు తెలిపారు.

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా

వెట్టిచాకిరీ చేయిస్తే జైలు శిక్ష తప్పదు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: వెట్టిచాకిరీ చేయించిన వారికి చట్టప్రకారం మూడేళ్ల జైలుశిక్ష తప్పదని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జునైద్ అహ్మద్ మౌలానా స్పష్టం చేశారు. శ్రీకాకుళం న్యాయసేవా సదన్‌లో జిల్లా న్యాయసేవాధికార సంస్థ, నేషనల్ ఎన్జీవో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార వాహనాన్ని జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. ఈ వ్యవస్థ నిర్మూలనకు రూపొందించిన చట్టం 50 ఏళ్లు పూర్తిచేసుకుందని ప్రజలు మరింత చైతన్యవంతులు కావాలన్నారు. తీసుకున్న రుణానికి తక్కువ ప్రతిఫలం, వేతనం లేకుండా బలవంతంగా పనిచేయించే విధానం చట్టప్రకారం నేరమన్నారు. సంచార వాహనం జిల్లాలో రెండు రోజులపాటు తిరగనుందని సామాజిక బాధ్యతగా తమ పరిధిలో ప్రతిఒక్కరూ పాలు పంచుకోవాలన్నారు. అనంతరం ఇందుకు సంబంధించిన గోడప్రతులను డీఎల్ఎస్ఏ కార్యదర్శి కె.హరిబాబుతో కలిసి ఆవిష్కరించారు. సీనియర్ న్యాయవాది గేదెల ఇందిరాప్రసాద్, ఎన్జీవో సిబ్బంది పాల్గొన్నారు.

శ్రమ ఫలించింది...
'మూలపొలం' తడిసింది
ఎత్తిపోతలతోనే సాగునీటి కష్టాలకు మోక్షం

న్యూస్‌టుడే, సోంపేట

మూలపొలం రైతుల శ్రమ వారి పాలిట వరంగా మారింది. సోంపేట మండలం టి.శాసనాం వద్ద రైతులు ఏర్పాటు చేసుకున్న నీటినిల్వ కేంద్రం రెండు పంటలకు ఉపయోగపడుతుంది. వీరు మందస మండలం సునాముది కాలువ నుంచి వచ్చే మిగులు నీరు మహేంద్రతనయ నది పైభాగంలో నిల్వ చేసేందుకు వీలుగా గతంలో గట్లు నిర్మించుకున్నారు. అంచెలంచెలుగా దాన్ని చెరువులా చేయడంతో ఖరీఫ్, రబీ సీజన్లలో సాగునీటిని అందించే వనరుగా మారింది.

నిల్వ ఉంచిన సునాముది ఛానెల్ నుంచి వచ్చిన నీరు

గ్రోయిన్ మూలనపడటంతో...

టి.శాసనాం, గొల్లవూరు, ఉప్పలాం పంచాయతీ పరిధిలో 1500 ఎకరాల పంట పొలాలకు సాగునీరు అందించేందుకు వీలుగా ఐదు దశాబ్దాల కిందట మహేంద్రతనయపై టి.శాసనాం వద్ద మూలపొలం గ్రోయిన్ నిర్మించారు. డిజైన్ లోపంతో ఇది మూణ్నాళ్లకే మూలన పడింది. కాలువ ఎత్తులో ఉండటం, ఇసుక తవ్వకాలు, ఇతర ఇబ్బందులతో నది మరింత లోతట్టు ప్రాంతంగా మారింది. నది నుంచి కాలువలోకి నీరు వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. సమస్య సరిచేసేందుకు రూ.కోటి వరకు నిధులు వ్యయం చేసినప్పటికీ పరిస్థితిలో మార్పు కనిపించలేదు. పైగా కాలువ నుంచి నదిలోకి తిరిగి నీరు చేరేది. ఆయకట్టు రైతులు సాగునీటి ఇబ్బందులు పడేవారు.

మందస మండలం నుంచి సునాముది ఛానెల్ ద్వారా వచ్చే వరదనీరు కూడా నదిలో చేరేది. దీంతో రైతులు ఛానెల్ నీటిని నిల్వ చేసి మూలపొలం కాలువకు అనుసంధానం చేసేందుకు ప్రయత్నాలు చేశారు. ఆనకట్ట నిర్మించి కాలువ వెడల్పు పెంచి చెరువులా మార్చారు. ప్రారంభంలో ఖరీఫ్‌లో మాత్రమే నీటిలభ్యత ఉండేది. రైతులు లోతు, వెడల్పు పెంచడంతో రబీకి కొంతమేర సాగునీటి సదుపాయం అందుతుంది.

వర్షాకాలంలో ఇక్కడికి చేరే నీరు నేరుగా కాలువ నుంచి వెళ్తూ పలు చెరువులను కూడా నింపుతుండటంతో రబీలో ఆరుతడి పంటలకు ఉపయోగపడుతుంది. మూలపొలం కాలువను సద్వినియోగం చేసుకునేందుకు వీలుగా ఇక్కడ ఎత్తిపోతల పథకం నిర్మించి గొల్లవూరు ఎర్రగండితోపాటు మిగిలిన నీటివనరులను నింపితే రెండు పంటలకు సాగునీటి ఇబ్బందులు పూర్తిగా పరిష్కారమవుతాయని రైతులు పేర్కొంటున్నారు.

ప్రతిపాదనలు పంపిస్తాం..

ఎత్తిపోతల పథకం నిర్మించేందుకు సాధ్యాసాధ్యాలపై అధికారులతో చర్చించాం. అవకాశం ఉంటే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకుంటాం. మహేంద్రతనయ నీటిని సద్వినియోగపర్చుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. సాగునీటి వనరులకు అధిక ప్రాధాన్యమిస్తున్నాం. – బెందాళం అశోక్, ప్రభుత్వ విప్

ఏపీ ఐకాస ప్రధాన కార్యదర్శిగా వెంకటేశ్వర్లు

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఏపీ ఐకాస ప్రధాన కార్యదర్శిగా బుక్కూరు వెంకటేశ్వర్లను ఎన్నుకున్నారు. గురువారం ఏపీ ఎన్జీవో సంఘ అధ్యక్షుడు హనుమంతు సాయిరాం సమక్షంలో ఈ ప్రక్రియ జరిగింది. వెంకటేశ్వర్లు ప్రస్తుతం ఏపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఈయన ఎన్నికపై రాష్ట్ర అధ్యక్షుడు జి.హృదయరాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.చిరంజీవి, జిల్లా ఇన్‌ఛార్జి దిలీప్‌కుమార్, గౌరవాధ్యక్షులు టి.చలపతిరావు, అధ్యక్షులు బి.రవి తదితరులు అభినందించారు. ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల, కార్మికుల సమస్యల పరిష్కారానికి పనిచేస్తానని బుక్కూరు పేర్కొన్నారు.

రాష్ట్ర మానవ హక్కుల సంఘ ఉపాధ్యక్షుడి ఎన్నిక

నారాయణరావును సన్మానిస్తున్న జాతీయ అధ్యక్షురాలు ఉన్నమ్ జ్ఞానసుందరి

లావేరు, న్యూస్‌టుడే: రాష్ట్ర మానవ హక్కుల సంఘం ఉపాధ్యక్షుడిగా లావేరు మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన కానూరు నారాయణరావు ఎన్నికయ్యారు. విజయవాడ కేంద్ర కార్యాలయంలో జాతీయ మానవ హక్కుల సంఘం అధ్యక్షురాలు ఉన్నమ్ జ్ఞానసుందరి ఆధ్వర్యంలో గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు. సంఘ నాయకులు కన్నం నాయుడు, దామోదర్ పాల్గొన్నారు.

లింక్ తెగింది... గూడ్స్ ఆగింది

పలాస, మందస, న్యూస్‌టుడే: తూర్పు కోస్తా రైల్వే పరిధిలో సుమ్మాదేవి, మందస రైలు నిలయాల నడుమ గూడ్స్ రైలు బోగీల మధ్యలో ఉండే కప్లింగ్ ఊడి రెండు భాగాలుగా విడిపోయింది. విశాఖ నుంచి ఒడిశాకు క్లింకర్ లోడుతో వెళ్తున్న గూడ్స్ రైలు సుమ్మాదేవి రైలు నిలయం దాటిన తర్వాత మకరజోల గ్రామ సమీపంలో ఇంజిన్ నుంచి 6 బోగీల తర్వాత లింక్ తెగిపోవడంతో బండి నిలిచిపోయింది. విషయం తెలుసుకున్న లోకో పైలట్లు, గార్డులు పలాసలో అధికారులకు సమాచారం అందించారు. పలాస నుంచి అధికారులు చేరుకుని రైలును మందస రైలు నిలయానికి తరలించి మరమ్మతులు చేశారు. మధ్యాహ్నం రెండు గంటల తర్వాత రైలును ఒడిశా వైపు పంపించారు. గూడ్స్ మందస స్టేషన్‌కు చేరేంత వరకు ఫలక్‌నుమా ఎక్స్‌ప్రెస్, డీఎంయూ రైళ్లను పలాస రైలు నిలయంలో నిలుపుదల చేశారు.

చిరువ్యాపారి దారుణ హత్య

పైల మోహన్

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే: ఎచ్చెర్ల మండలం పొన్నాడ పంచాయతీ వెంకన్నగారిపేట గ్రామ సమీపంలో పైల మోహన్(40) అనే చిరువ్యాపారి గురువారం హత్యకు గురయ్యారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. . శ్రీకాకుళం నగరం వాంబేకాలనీ రాజీవ్ గృహకల్ప లోని ఒకటో నంబరు బ్లాక్‌లో నివాసముంటున్న మోహన్ టిఫిన్, కిరాణాషాపు నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నారు. మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన కొంత సేపటికే వెంకన్నగారిపేట వద్ద అతని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి ఎచ్చెర్ల పోలీసులకు సమాచారమిచ్చారు. దీంతో జేఆర్‌పురం సీఐ ఎం.అవతారం, ఎచ్చెర్ల ఎస్సై జి.లక్ష్మణరావు ఘటనాస్థలానికి చేరుకొని పరిశీలించి మృతుడి కుటుంబ సభ్యులకు తెలిపారు. తలపై తీవ్ర గాయాలతో పక్కనే బీరు సీసాలు ఉండటాన్ని గమనించి హత్యగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టానికి మృతదేహాన్ని శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి తరలించారు. మోహన్‌కు భార్య, కుమారుడు ఉన్నారు.

చెట్టు పైనుంచి జారి వ్యక్తి మృతి

గొందర రామారావు, (పాతచిత్రం)

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: చెట్టు పై నుంచి జారిపడి వ్యక్తి మృతి చెందిన ఘటన మెళియాపుట్టి మండలం ఇల్లెపురం పంచాయతీలో చోటుచేసుకుంది. పోలీసులు, బాధితులు తెలిపిన వివరాల మేరకు.. రింపి గ్రామానికి చెందిన గొందర రామారావు(53) బుధవారం కొబ్బరి చెట్టు ఎక్కారు. ప్రమాదవశాత్తు కాలుజారడంతో తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే కుటుంబ సభ్యులు శ్రీకాకుళం తరలించగా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందాడు. రామారావు భార్య దాలమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. ఈయన కుమారుడు ఢిల్లీశ్వరరావు రెండేళ్ల కిందట అనారోగ్యంతో మృతి చెందాడు. రామరావు కుమార్తెకు త్వరలోనే వివాహం చేసేందుకు నిశ్చయించారు. ఇంతలోనే మృతి చెందడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు.

స్కిల్ హబ్‌లో సహాయ ఎలక్ట్రీషియన్ కోర్సు

పాతబస్టాండ్, న్యూస్‌టుడే: శ్రీకాకుళం బలగ ప్రభుత్వ ఐటీఐలోని స్కిల్ హబ్‌లో సహాయ ఎలక్ట్రీషియన్ కోర్సులో శిక్షణ పొందేందుకు దరఖాస్తు చేసుకోవచ్చని ఏడీ వి.రఘురామ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన 4.0 లో భాగంగా అభ్యర్థులకు మూడు నెలల శిక్షణ అందించనున్నట్లు చెప్పారు. పదో తరగతి ఉత్తీర్ణత కలిగి, 18 నుంచి 30 ఏళ్ల మధ్య వయసు ఉన్న యువత అర్హులని స్పష్టం చేశారు. మార్చి 7వ తేదీ లోగా దరఖాస్తుతో పాటు ఆధార్, విద్యార్హత ధ్రువపత్రాల నకలు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫొటోలతో బలగ ఐటీఐలో సంప్రదించాలన్నారు. మరిన్ని వివరాలకు 70957 31303 నంబరుకు కాల్ చేయొచ్చని సూచించారు.

మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలి

జ్యోతిరావు పులే పార్కు వద్ద ఆదివాసీ సంక్షేమ పరిషత్తు ప్రతినిధుల ధర్నా

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: మెళియాపుట్టి కేంద్రంగా ఐటీడీఏ ఏర్పాటు చేయాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్తు రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి డిమాండ్ చేశారు. ఇందుకు అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేయాలన్నారు. కలెక్టర్ కార్యాలయ సమీపంలోని జ్యోతిరావు పులే పార్కు వద్ద గురువారం ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐటీడీఏ లేకపోవడంతో గిరిజనుల సంక్షేమానికి దూరమవుతున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, రాష్ట్ర మంత్రి అచ్చెన్నాయుడు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. సీతంపేటలో ఉన్న డీడీ కార్యాలయాన్ని తక్షణమే శ్రీకాకుళం జిల్లా కేంద్రానికి తరలించాలని డిమాండ్ చేశారు. సంఘ జిల్లా అధ్యక్షుడు జి.అప్పన్న, ఏఐకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వంకల మాధవరావు, డీటీఎఫ్ గౌరవ అధ్యక్షుడు కె.ధర్మారావు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించండి

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనం చెల్లించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరహారదీక్ష గురువారంతో ముగిసింది. రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జ్యోతిరావు పులే పార్కు వద్ద నిరాహారదీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సీహెచ్.అమ్మన్నాయుడు, పి.తేజేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షురాలు కె.నాగమణి, ఏపీ అంగన్‌వాడీ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.సుధ మాట్లాడుతూ కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు.

స.హ.చట్టంపై అవగాహన అవసరం: జడ్పీ సీఈవో

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: మండలాల పరిధిలో పంచాయతీలను పర్యవేక్షించే అధికారులు సమాచార హక్కు చట్టం గురించి క్షుణ్నంగా తెలుసుకోవాలని జడ్పీ సీఈవో సత్యనారాయణ అన్నారు. జడ్పీ సమావేశ మందిరంలో గురువారం అన్ని మండలాల ఎంపీడీవోలు, డిప్యూటీ ఎంపీడీవోలు, పరిపాలనాధికారులకు గ్రామ పంచాయతీ అభివృద్ధి పథకం, స.హ.చట్టం గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఈవో మాట్లాడుతూ ఇటీవల కాలంలో ప్రజలు స.హ.చట్ట దరఖాస్తులు ఎక్కువగా పంపిస్తున్నారని తెలిపారు. చట్టంపై అవగాహన లేకపోవడంతో పలు సమస్యలు ఎదురుకావడంతో పాటు సమాధానం ఇవ్వడంలో జాప్యం జరుగుతుందని వివరించారు. స.హ.చట్టం రిసోర్స్ పర్సన్ కొమ్మా జోశ్యుల వసంతకుమార్ మాట్లాడుతూ చట్టం నిబంధనలు, ఎలాంటి సమాచారం ఇవ్వాలి, మినహాయింపులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. జిల్లా పంచాయతీ అధికారి గోపీబాల, జిల్లా పంచాయతీ వనరుల కేంద్రం అధికారిణి నిశ్చల తదితరులు పాల్గొన్నారు.

పది వేల లడ్డూల తయారీ

శ్రీకాకుళం కోడిరామ్మూర్తి క్రీడామైదానంలో శుక్రవారం సాయంత్రం జరగనున్న అష్టోత్తర శతసహస్ర స్వర్ణ పుష్పాభిషేకం కార్యక్రమానికి హాజరయ్యే దంపతులకు పంపిణీ చేసేందుకు 10 వేల లడ్డూలను సిద్ధం చేస్తున్నారు. పీఎన్ కాలనీలోని నారాయణ తిరుమల మండపంలో వంద మంది స్వచ్ఛంద సేవకులు వీటి తయారీలో పాల్గొన్నారు. విష్ణు సహస్రనామ కార్యక్రమానికి హాజరయ్యే భక్తులకు కంకణం, పారాయణ పుస్తకం, స్వామి ప్రసాదంగా లడ్డూలు, పులిహోర ఉచితంగా అందించనున్నారు. – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

గోడప్రతుల ఆవిష్కరణ

గార (శ్రీకూర్మం), న్యూస్‌టుడే: గార మండలం శ్రీకూర్మంలోని కూర్మనాథుని డోలోత్సవ గోడ ప్రతులను శ్రీకాకుళంలోని కేంద్రమంత్రి కార్యాలయంలో మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, ఎమ్మెల్యే గొండు శంకర్ చేతుల మీదుగా గురువారం ఆవిష్కరించారు. మార్చి 3న కామదహన మహోత్సవంతో ఆరంభమై 5వ తేదీ నాటి డోలోత్సవంతో వేడుకలు ముగుస్తాయని ఈవో వాసుదేవరావు తెలిపారు. కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు పాల్గొన్నారు.

నీళ్లొస్తే నిలిచేదెలా..!

వజ్రపుకొత్తూరు మండలం గుల్లలపాడు దరి చండిమ్మగెడ్డ సిమెంటు పరుపు ఇది. ఈ గెడ్డ మీదుగా వంశధార నీరు శివారు గ్రామాలైన శారదాపురం, తాడివాడ, కిడిసింగి తదితర సాగునీటి వనరులకు చేరుతుంది. దాదాపు 250 ఎకరాల ఆయకట్టు భూములకు సాగునీరు అందుతోంది. అలాంటిది కొన్నేళ్లుగా ఎలాంటి మరమ్మతులకు నోచుకోకపోవడంతో పూర్తిగా ధ్వంసమైంది. ఈ తరుణంలో ఖరీఫ్ సమయంలో నీటి వృథాను అరికట్టేందుకు అన్నదాతలు నానా తంటాలు పడాల్సి వస్తోంది. కూటమి ప్రభుత్వంలోనైనా సీసీ పరుపును అభివృద్ధి పరచాలని రైతులు కోరుతున్నారు. పరుపు పనులకు సంబంధించి రూ.30 లక్షల అంచనాతో ప్రతిపాదనలు పంపించామని, నిధులు మంజూరు కాగానే పనులు చేపడతామని వంశధార జేఈ రాజశేఖర్ తెలిపారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

ఎన్నాళ్లీ భయం..భయం..!

సోంపేట రెవెన్యూ ప్రాంగణంలో పలు భవనాలు శిథిలమై కూలేందుకు సిద్ధంగా ఉన్నాయి. వందేళ్లకు పైబడిన ఈ నిర్మాణాలు తొలగించాలని స్థానికులు పలుమార్లు అధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడం లేదు. పట్టణ నడిబొడ్డున రెవెన్యూ ప్రాంగణం ఉండటంతో వివిధ పనులపై వచ్చే ప్రజలు వేచి ఉంటారు. శిథిలావస్థలో ఉన్న ఉప ఖజానా కార్యాలయం తప్ప మిగిలిన గదులు దశాబ్దకాలంగా వినియోగించకుండా వదిలేయడంతో అందులో పాములు నివాసముంటున్నాయి. కొత్తగా నిర్మించిన తహసీల్దార్ కార్యాలయానికి ఇవి దిష్టిబొమ్మల్లా తయారయ్యాయి. పాత ఉప తహసీల్దార్, ఆర్ఐ, వీఆర్వో కార్యాలయాల పై కప్పులు పెచ్చులూడటం అక్కడ కూర్చునే వారు గాయాలపాలవుతున్నారు. కార్యాలయం చుట్టూ చెత్త నిల్వ చేయడంతో డంపింగ్‌యార్డు మాదిరిగా తయారైంది. ఇప్పటి వరకు ఈ కార్యాలయాల పరిధిలో ఒక్కసారి కూడా స్వచ్ఛాంధ్ర- స్వర్ణాంధ్ర కార్యక్రమం జరగకపోవడం శోచనీయం. – న్యూస్‌టుడే, సోంపేట

ఆహార దుకాణాల్లో అధికారుల తనిఖీలు

ఫాస్ట్‌ఫుడ్ దుకాణంలో పదార్థాలను పరిశీలిస్తున్న ఆహార భద్రత తనిఖీ అధికారిణి కె.లక్ష్మి

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఆహార భద్రతపై ప్రజలు దృష్టిసారించి, అప్రమత్తంగా ఉండాలని శ్రీకాకుళం డివిజన్ ఆహార భద్రత తనిఖీ అధికారిణి కె.లక్ష్మి ఆదేశించారు. సంయుక్త కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఆహార భద్రతాధికారులు చికెన్, మటన్ దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాలపై విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ఆయా కేంద్రాల్లో సింథటిక్ రంగుల వల్ల కలిగే పదార్థాలు, వంట నూనెలను పరిశీలించారు. తనిఖీల్లో పది కిలోల పాడైన, సింథటిక్స్ రంగులు కలిపిన ఆహార పదార్థాలను గుర్తించి అక్కడికక్కడే పారేశారు. మార్కెట్లో మేదర వీధి, మొండేటివీధి, దమ్మలవీధి, కాకివీధిలో 12 కిలోల చికెన్ పారబోశారు. దుకాణాల ప్రాంగణాల్లో తప్పనిసరిగా పరిశుభ్రత పాటించాలని వ్యాపార నిర్వాహకులను ఆదేశించారు.

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	160	275	295

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం.
ఈ-ప్రొక్యూర్‌మెంటు/టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం.ఇ2/3/2026 తే 26-02-2026 దీ.

2026-2027 సంవత్సరానికి శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరమునకు ది 1-4-2026 నుండి ది 31-03-2027 వరకు (1) రసవర్గముల సరఫరా కొరకు (2) చీరలు, జాకెట్టుముక్కలు (3) కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొనుట (4) కండువాలు, జాకెట్టుముక్కలు, పరివేష్టములు (5) కూరగాయలను సరఫరా (6) నిత్య అలంకరణకు గులాబీపూల మాలలు మరియు పర్వ దినములు, మంగళవారములలో విశేష అలంకరణ చేయుటకు (7) శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి భక్తులచే సమర్పించి వదలివేయబడిన కొబ్బరిచెక్కలను ప్రోగుచేసుకొను లైసెన్సుహక్కునకు (8) ఇత్తడి సామగ్రి (9) శ్రీ అమ్మవారికి అలంకరించబడిన చీరలను మొత్తముగా తీసుకొనుటకు (10) ఖాళీ డబ్బాలు, గోనెసంచులు తీసుకొను హక్కునకు (11) నిత్య అన్నప్రసాదం వడ్డనకు అవసరమగు పెరుగు మరియు శ్రీ అమ్మవారి తీర్థప్రసాదముల కొరకు పాలు సరఫరా చేయుటకు (12) తలనీలాలు (13) నిత్య అన్నప్రసాదం వడ్డనకు అవసరమగు అరటి ఆకులను సరఫరా చేయుటకు (14) ఇనుము, ప్లాస్టిక్ వగైరా పాత సామగ్రి (స్క్రాపు) తీసుకొనుటకు (15) వనంగుడి వద్ద చెప్పుల స్టాండ్ లైసెన్సు హక్కునకు మరియు (16) శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారికి భక్తులచే సమర్పించి వదలివేయబడిన కొబ్బరి చెక్కలను ప్రోగుచేసుకొను లైసెన్సుహక్కునకు గాను తే 12-03-2026 దీన ఉదయం గం॥ 11-00లకు 2, 3, 7, 8, 9, 10, 12, 14, 15, 16 అంశములకు సంబంధించి శ్రీ పైడితల్లి అమ్మవారి కార్యాలయము నందు టెండరు-కమ్-బహిరంగ వేలం పాటలు మరియు వ. నెం. 1, 4, 5, 6, 11, 13 అంశములకు సంబంధించి టెండర్లు నిర్వహించబడును. పైన తెలిపిన మొదటి మూడు అంశములకు సంబంధించి ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా ఈ-టెండరు దాఖలు చేయవచ్చును. ఈ-టెండరు ప్రకటన వివరముల కొరకు www.apeprocurement.gov.in నకు లాగ్‌ఆన్ చేయండి. పాట షరతులు మరియు ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు దినములలో సంప్రదించవలెను. సంప్రదించవలసిన ఫోను నెం. 08922-222789.

ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & ఛైర్మన్ & ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు | సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి.).

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించండి
Cell: 80085 97609
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 80081 11237

EENADU eClassifieds

REAL ESTATE

PLOT FOR SALE

శ్రీకాకుళం టౌన్ మండలవీధి, సచివాలయం దరి KVMG అపార్ట్‌మెంట్ ఆనుకుని 30 ఫీట్స్ రోడ్డుప్రక్క 45x13 స్థలం అమ్మకం ✆ 7989280721.

TO LET

COMMERCIAL

శ్రీకాకుళం టౌన్ రాగోలు దరి వాకలపలస అభయాంజనేయ ఫంక్షన్ హాల్‌లో 5000 Sft గల 3వ ఫ్లోర్ అద్దెకు కలదు. సంప్ర : 7893529466.

JOBS

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం|| నుండి 30 సం||లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

వైజాగ్, అల్లిపురం లాడ్జిలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం (Rs. 12,000), భోజనము, రూమ్. 9441335999.

DRIVERS

Experienced car drivers age 20 to 50 years. Food and accommodation available. Cont: 8897663366.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

(c) eenadu

పలాస

• పలాస • ఇచ్ఛాపురం

పలాస: భక్తజనంతో కిక్కిరిసిన కేటీ రోడ్డు

ఇచ్ఛాపురం: అమ్మవారిని దర్శించుకుంటున్న భక్తులు

ఎల్లమ్మా.. కరుణించమ్మా..

సోంపేటలో అమ్మవారు

పలాస, ఇచ్ఛాపురం నియోజకవర్గాల్లో గురువారం జామి ఎల్లమ్మ జాతర అంగరంగ వైభవంగా నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు చేపట్టారు. భక్తిశ్రద్ధలతో మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు, ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. సాయంత్రం ట్రాఫిక్ మళ్లించారు. పలాసలో జరిగిన ఎల్లమ్మ యాత్రలో మాజీ మంత్రి గౌతు శివాజీ, గౌతు విజయలక్ష్మి, తెదేపా నియోజకవర్గ సమన్వయకర్త వై.వెంకన్నచౌదరి, పలాస-కాశీబుగ్గ పురాధ్యక్షుడు గిరిబాబు పాల్గొన్నారు. సత్యసాయి సేవాసమితి, జీడి ఉత్పత్తిదారుల అసోసియేషన్, మాజీ సైనికుల ఉద్యోగులు తదితర సంఘాలు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించాయి. – న్యూస్‌టుడే, బృందం

పలాస: క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు

ఇచ్ఛాపురం: ఆలయం ఆవరణలో వెలిగించిన దీపాలు

తెరపై ఈనాడు

పలాసలో.. ఎస్వీ మ్యాక్స్: మన శంకర వరప్రసాద్‌గారు **హరిశంకర్:** హే బల్‌వంత్, **భాస్కరరామ:** విష్ణు విన్యాసం
ఇచ్ఛాపురంలో.. మణికంఠ ఎల్ మ్యాక్స్: విష్ణు విన్యాసం, **పూర్ణ:** మన శంకర వరప్రసాద్ గారు
సోంపేటలో.. ఎస్ఎస్‌మ్యాక్స్: సన్ ఆఫ్, **శివ:** హే బల్‌వంత్ – న్యూస్‌టుడే, పలాస, ఇచ్ఛాపురం, సోంపేట

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM)
8008574279
9063144707

సమస్య: ఇచ్ఛాపురం పురపాలక సంఘం పరిధి బెల్లుపడ కాలనీ నుంచి చెరువుకు వెళ్లే మార్గం రాకపోకలకు ఇబ్బందికరంగా ఉంది.
– కె.కృష్ణమూర్తి, ఇచ్ఛాపురం

సమాధానం: నిధుల సమీకరణ అనంతరం సమస్యను పరిష్కరిస్తాం. – **ఎన్.రమేశ్, పురపాలక సంఘ కమిషనర్, ఇచ్ఛాపురం**
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

? పలాస మండలం రేగులపాడు గ్రామంలోని ప్రధాన వీధిలో దీపాలు నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. – **స్థానికులు**

★ పరిశీలించి, సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తాం.
– **రవి, పంచాయతీ అభివృద్ధి అధికారి, టెక్కలిపట్నం** – న్యూస్‌టుడే, పలాస గ్రామీణం

★ వర్షాల సమయంలో మట్టి పూర్తిగా జారిపోతుండటంతో ఆ ప్రాంతం ప్రమాదకరంగా మారింది. వంతెన సమీపంలోని అనుసంధాన మార్గం కిందకు దిగడంతో రోడ్డుపై భాగం మరమ్మతులకు గురై ప్రయాణికులు, వాహనదారులకు మృత్యుపాశంలా తయారవుతోంది. రాత్రి పూట చాలా మంది ప్రమాదాల బారిన పడుతున్నారు.

★ గతేడాది అక్టోబరులో కోతకు గురైన రహదారిని గుర్తించలేక ఓ ద్విచక్ర వాహనం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ఘటనలో పాయితారి గ్రామానికి చెందిన మహిళ మృతి చెందారు. అదే ప్రాంతంలో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. గతేడాది అక్టోబర్ 29న కురిసిన భారీ వర్షాలకు సమీప వంతెన వద్ద మట్టి ఒక్కసారిగా కూలి పెద్ద గుంత ఏర్పడి ప్రమాదకరంగా మారింది. దీంతో రెండు రోజులపాటు రాకపోకలు నిలిచిపోయాయి.

వంతెన సరే.. రక్షణేదీ?

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

బెర్మ్‌ల కోతతో తరచూ ప్రమాదాలు

ఇచ్ఛాపురం మండలం అరకభద్ర, కొళిగాం గ్రామాలను కలుపుతూ రూ.7.15 కోట్లతో వంతెన నిర్మించారు. రెండున్నరేళ్ల కిందట పనులు పూర్తి చేశారు. కీర్తిపురం, పాయితారి, బొడ్డబడతోపాటు సుమారు 18 గ్రామాల ప్రజలు రాకపోకలకు కష్టాలు తీరాయని ఆనందపడ్డారు. అనుసంధానం రోడ్డు నిర్మాణం అనంతరం ఇరువైపులా మట్టి జారిపోకుండా ఉండేందుకు రక్షణ గోడ నిర్మించకపోవడంతో ఇబ్బందులు మళ్లీ మొదలయ్యాయి.

కోతకు గురవుతున్న రోడ్డు

★ ఈ విషయమై ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన స్పందించి అధికారులను ఆదేశించారు. వెంటనే గుంతను తాత్కాలికంగా మట్టితో పూడ్చి సమస్య పరిష్కరించారు. ప్రస్తుతం పాత పరిస్థితి ఏర్పడుతోందని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకొని శాశ్వత పనులు చేపట్టాలని కోరుతున్నారు.

త్వరలోనే ప్రారంభిస్తాం

ఈ విషయమై ప్రభుత్వానికి అంచనాలు పంపిస్తాం. ప్రస్తుతం నిధులు మంజూరయ్యాయి. వంతెనకు ఇరువైపులా రక్షణ గోడకు సంబంధించిన పనులు త్వరలోనే ప్రారంభిస్తాం. – ధనంజయ, ఏఈ, పంచాయతీరాజ్ శాఖ, ఇచ్ఛాపురం

స్పందనకు వందనం – ఇనుపచట్రం అమర్చారు

రథంవీధి, గోర్లివీధి కూడలిలో ఉన్న మంచినీటి కుళాయి వాల్వు గుంత ప్రమాదకరంగా మారడంతో దానిపై ఇనుపచట్రం అమర్చారు. దీనిపై గతనెల 21న 'సూచిక.. ప్రమాదకరంగా' శీర్షికన 'ఈనాడు'లో ప్రచురితమైన చిత్ర కథనానికి పుర కమిషనర్ నల్లి రమేష్ స్పందించారు. పుర ఏఈ కిశోర్ ఆధ్వర్యంలో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కుళాయిల నిర్వహణకు వీలుగా ఉండటంతో నీటి సరఫరాకు ఉన్న ఇబ్బంది కూడా తొలగింది. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కాలువల్లేక.. మురుగు కదలక

ఇచ్ఛాపురం మూడో వార్డు త్రినాథమందిరం వద్ద యువత ఏర్పాటు చేసిన స్వాతంత్ర్య పోరాట యోధుడి విగ్రహ పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. పెద్దవీధిలో సరైన కాలువలు లేకపోవడంతో వాడుకనీరు అంతా ఇక్కడే తిష్ఠ వేస్తోంది. గతంలో ఉన్న కాలువను నామరూపాల్లేకుండా చేసి ఆక్రమించారు. దీంతో మురుగు వీధి ముఖద్వారంలో, పాత జాతీయరహదారిపైనా నిలిచిపోతోంది. పరిశీలించి చర్యలు తీసుకుంటామని పారిశుద్ధ్య అధికారి పి.ఉపేంద్రకుమార్ తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

చీరలే శ్రీరామ రక్ష

ఉద్దాన ప్రాంతంలో పంటల సాగుకు రైతులు భయపడుతున్నారు. ఒకప్పుడు సాగునీటికి ఆందోళన చెందగా.. ప్రస్తుతం అడవి పందులతో ఇబ్బందులు పడుతున్నారు. ఏ పంట వేసిన గుంపులుగా చొరబడి నాశనం చేస్తున్నాయి. వజ్రపుకొత్తూరు మండలం నగరంపల్లి, పెద్దబాడం, బెండి, పెద్దబొడ్డపాడు, సీతాపురం, కొండవూరు, తాడివాడ, గుల్లలపాడు, చినబొడ్కులపాడు, పల్లిసారథి తదితర గ్రామాల్లో ఈ పరిస్థితి కనిపిస్తోంది. దీంతో చీరలు, వివిధ రకాల శబ్దాలు వెలువడే పరికరాలను ఏర్పాటు చేస్తున్నారు. – న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

అరకొర పనులతో అవస్థలు

కేదారిపురంలో వైకాపా ప్రభుత్వం నిర్మించ తలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం పనులు బిల్లులు చెల్లింపులు, ఇతర సాంకేతిక కారణాలతో నిలిచిపోయాయి. స్థానికంగా ఆరోగ్య కేంద్రం లేకపోవడంతో రోగులు, గర్భిణులు, బాలింతలు అవస్థలు పడుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో కె.రామారావును వివరణ కోరగా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

అదుపు తప్పితే అంతే..

పెద్దబాడం దరి వరహాలగెడ్డ కాలువ కల్వర్టు ప్రమాదకరంగా మారింది. బిక్కుబిక్కుమంటూ రాకపోకలు సాగిస్తున్నామని, రాత్రి పూట వెళ్లాలంటే భయపడుతున్నామని వాహనదారులు ఆవేదన చెందుతున్నారు. గత వరదల సమయంలో ఇది కొట్టుకుపోవడంతో తాత్కాలిక కల్వర్టు ఏర్పాటు చేశారు. నెలలు కావస్తున్నా కొత్త దానికోసం పనులు చేపట్టడం లేదు. కల్వర్టు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని పంచాయతీరాజ్ శాఖ ఇంజినీర్ నాగభూషణం తెలిపారు.
– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

నడవలేకపోతున్నాం..

ఇచ్ఛాపురం దినవారీ బజారు రోడ్డులో చెత్త పేరుకుపోవడంతో దుర్వాసన వ్యాపిస్తోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఉన్న చెత్త డబ్బా నిండిపోవడంతో వ్యర్థాలు బయట చిందరవందరగా పడేస్తున్నారు. నడిచేందుకూ ఇబ్బందిగా ఉందని ప్రజలు వాపోతున్నారు. పుర పారిశుద్ధ్య అధికారి పి.ఉపేంద్రను వివరణ కోరగా ఇక్కడ చెత్తను పూర్తిగా తొలగించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కు ఉత్తర, దక్షిణ దశల్లో ఉన్న వరదనీటి తూము మార్గాలు వాహనాల రాకపోకలకు వీలుగా రోడ్ అండర్ రైలు బ్రిడ్జి(ఆర్‌యూబీ)లుగా రూపాంతరం చెందబోతున్నాయి. కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బెందాళం అశోక్ కృషి మేరకు వీటి నిర్మాణానికి మార్గం సుగమం అయ్యింది.

ఆర్‌యూబీల నిర్మాణానికి మార్గం సుగమం

❖ రైల్వే ఉత్తర క్యాబిన్ సమీపంలోని తూములో మురుగునీరు తిష్ఠ వేసి ఉండటంతో గ్రామీణ ప్రాంతాల వారు రైలు పట్టాలు దాటి రాకపోకలు సాగించేవారు. ఇది ప్రమాదకరమని అక్కడ రైల్వే బోర్డు ఉన్నా ఎవరూ దానిని పట్టించుకోవడం లేదు. దీనిపై ఈనెల 8న 'ప్రమాదమని చెప్పినా.. పట్టించుకోరే' శీర్షికన 'ఈనాడు'లో చిత్ర కథనం ప్రచురితమైంది. దీనిపై ప్రజాప్రతినిధులు, యువత స్పందించారు. మురుగు నీటిని మోటార్లతో తోడించారు. దీంతో వాహనాల రాకపోకలకు వీలుగా మారింది.

సంతపేట వద్ద ఆర్‌యూబీగా మారనున్న వరదనీటి తూము మార్గం

❖ ఇక్కడి పరిస్థితిని జెడ్‌ఆర్‌యూసీసీ సభ్యులు శ్రీనివాసరావ్, డీఆర్‌యూసీసీ సభ్యులు కృష్ణపట్నాయక్ కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడు, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అశోక్‌లతోపాటు రైల్వే జోనల్, డివిజన్ ఉన్నతాధికారులకు నివేదించారు. అందరి కృషి ఫలితంగా ఆర్‌యూబీల నిర్మాణానికి రైల్వే ఇంజినీరింగ్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.

❖ మరికొద్ది రోజుల్లో ఇరువైపులా ఆర్‌యూబీల నిర్మాణం జరుగుతుందని అధికారులు తెలిపారు. ఇవి పూర్తయితే సాధారణ వాహనాలన్నీ రాకపోకలు సాగించొచ్చు. పెద్ద వాహనాలు మాత్రం గేటు మీదుగానే వెళ్లాల్సి ఉంటుంది. సంతపేట వద్ద ఆర్‌యూబీ నిర్మాణంతో బాహుదానదికి, ఎన్టీఆర్ నగర్ కాలనీవాసులు, శివాలయం, పతంజలి యోగాశ్రమం, నైమిశారణ్య పీఠానికి రాకపోకలు సాగించేవారికి చక్కటి వెసులుబాటు కలిగినట్లేనని పలువురు పేర్కొంటున్నారు.

గ్రంథాలయాల సమస్యలపై వినతి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లా గ్రంథాలయాల సమస్యలను వివరిస్తూ రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ కోటేశ్వరరావుకు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పీరుకట్ల విఠల్‌రావు వినతిపత్రం సమర్పించారు. తాడేపల్లిలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు నూతన కార్యాలయ ప్రారంభోత్సవం, సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని పలు సమస్యలను వివరించారు.

శ్రీకాకుళంలో ఐటీడీఏ ఏర్పాటు చేయండి

శాసనసభలో గురువారం శూన్యగంటలో పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష మాట్లాడారు. 'గతంలో శ్రీకాకుళం ఐటీడీఏ పరిధిలో 11 మండలాలు ఉండేవి. గత ప్రభుత్వంలో మన్యం జిల్లాలో ఐటీడీఏ ఉన్నప్పటికీ, శ్రీకాకుళంను సీతంపేటలో పెట్టారు. దీని వల్ల శ్రీకాకుళం నుంచి గిరిజనులు 83 కి.మీ. దూరంలో ఉన్న సీతంపేట వెళ్లాల్సి వస్తోంది. సీతంపేట బాధ్యతలు మన్యం జిల్లా కలెక్టర్‌కు అప్పగించడం సరికాదు. సీతంపేట ఐటీడీఏను శ్రీకాకుళానికి మార్చాలి. కనీసం జిల్లా ఐటీడీఏ బాధ్యతను శ్రీకాకుళం కలెక్టర్‌కు అప్పగిస్తే, గిరిజనులకు న్యాయం జరుగుతుంది.' అని అన్నారు. – ఈనాడు, అమరావతి

కొనసాగుతున్న డోలోత్సవాలు

కవిటి మండలం బెజ్జిపుట్టుగలో చక్రధర పెరుమాళ్ స్వామి డోలోత్సవం సంబరంగా కొనసాగుతోంది. గురువారం ఆలయ ధర్మకర్త కృష్ణారావు ఆధ్వర్యంలో స్వామికి సుప్రభాత సేవ, పూజలు చేశారు. అనంతరం స్వామిని గరుడ వాహనంలో ఊరేగించారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

వైభవంగా ఠాకురాణి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ

వజ్రపుకొత్తూరు, న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం నువ్వలరేవు గ్రామంలో గ్రామస్థుల ఆధ్వర్యంలో గురువారం ఠాకురాణి అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠ వైభవంగా నిర్వహించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు, శాంతి హోమం చేశారు. తెదేపా పలాస నియోజకవర్గ సమన్వయకర్త వెంకన్న చౌదరి, మాజీ మంత్రి సీదిరి అప్పలరాజు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఘనంగా కాళీమాత వార్షిక పూజలు

ఇచ్ఛాపురం పట్టణం డబ్బూరివీధి, పాత బజారు వీధి కూడలిలో కొలువైన దక్షిణకాళీమాత మందిరం, హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ వార్షికోత్సవాలు గురువారం ఘనంగా నిర్వహించారు. పురోహితులు తెన్నేటి తేజేశ్వర శర్మ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన అర్చకులు ఈ పూజాది కార్యక్రమాలు జరిపించారు. ఉదయం అభిషేకాలు, అలంకరణ, హోమాలు, మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ, సాయంత్రం సామూహిక కుంకుమ పూజలు, పూర్ణాహుతి జరిగాయి. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

జనుము సాగు.. ఆదాయం బాగు!



రబీ సీజన్‌లో అన్నదాతలు తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందే పంటల వైపు ఆసక్తి చూపుతున్నారు. ముఖ్యంగా వర్షాధార భూములు కావడంతో నష్టాల బాట పట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఆదేశాలు, వ్యవసాయాధికారుల సూచనల మేరకు నేల స్వభావం అనుగుణంగా పంటలు పండిస్తున్నారు. ఈ నేపథ్యంలో పలాస నియోజకవర్గ పరిధిలో దాదాపు 300 ఎకరాల్లో జనుము సాగు చేస్తున్నారు. వజ్రపుకొత్తూరు మండలంలో నగరంపల్లి, బెండి, పెద్ద బొడ్డపాడు, రిట్టపాడు, పల్లిసారధి, గుల్లలపాడు తదితర ప్రాంతాల్లో ఈ పంట విస్తారంగా వేశారు. బహిరంగ మార్కెట్‌లో ఇవి మంచి ధర పలుకుతుండటంతో అధిక ఆదాయం పొందుతున్నారు. జనుము సాగుకు పూర్తిస్థాయి ప్రోత్సాహం అందిస్తున్నట్లు మండల వ్యవసాయాధికారి ధనంజయ్ తెలిపారు.
– న్యూస్‌టుడే, వజ్రపుకొత్తూరు

నేడు కార్యదర్శులకు శిక్షణ

కవిటి గ్రామీణం: కవిటి ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులకు ఒక్క రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో త్రినాథ్ తెలిపారు. 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గ్రామ పంచాయతీ ప్రణాళికలు, మండల పరిషత్తు ప్రణాళికలు (బీపీడీపీ)పై శిక్షణ ఉంటుందని పేర్కొన్నారు.

ప్రయాణికులు రోడ్డున పడ్డారు..

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

కనీస సౌకర్యాలు లేని ఆర్టీసీ కాంప్లెక్స్‌కే రావాలంటూ అధికారులు తీసుకున్న ఆకస్మిక నిర్ణయంతో ప్రయాణికులకు అవస్థలు తప్పడం లేదు. ఇచ్ఛాపురం పాత బస్టాండు వరకు రాకపోకలు సాగించే ఆర్టీసీలను, ఊరికి దూరంగా ఉన్న కాంప్లెక్స్‌కే పరిమితం చేశారు. దీంతో ప్రజలు ప్రైవేటు బస్సులను ఆశ్రయిస్తున్నారు.

ఇచ్ఛాపురం బస్టాండ్ వద్ద రోడ్డుపై వేచి ఉన్న విద్యార్థినులు, ప్రయాణికులు

❖ గతంలో ఆర్టీసీ, ప్రైవేటు బస్సులూ పాత బస్టాండ్‌కు వచ్చేవి. వృద్ధులు, రోగులు, మహిళలు ఎక్కువగా ఆర్టీసీ వైపే మొగ్గు చూపేవారు. గత ఐదు నెలలుగా ఆర్టీసీ బస్సులు బస్టాండ్‌కు రాకుండా నిలిపివేశారు. దీంతో కాంప్లెక్స్‌కు ప్రజల రాకపోకలు పెరిగి, ఆదాయం పెరుగుతుందని అధికారుల అంచనా. తాగేందుకు గుక్కెడు నీరు, తినేందుకు బిస్కెట్లు కూడా దొరకని కాంప్లెక్స్‌కు రావడానికి ప్రయాణికులు ఇష్టపడటం లేదు.

❖ పాత బస్టాండు నుంచి రాజమహేంద్రవరం, విశాఖ, రావులపాలెం, రామచంద్రాపురం, విజయవాడ, ఒడిశా, జిల్లాలోని తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగించేందుకు ప్రైవేటు బస్సులు అందుబాటులో ఉన్నాయి. స్టాండు కండక్టర్లుగా ఉన్నవారు ప్రయాణికులకు బస్సు రాకపోకలు, ప్రయాణ సలహాలు ఇస్తుంటారు. దీంతో అధికులు ఇక్కడే ఉండిపోతున్నారు. కొందరు మాత్రం ఆర్టీసీ ప్రయాణం కోసం కాంప్లెక్స్ వైపు అడుగులు వేస్తున్నారు.

❖ కాంప్లెక్సుకు, బస్టాండ్‌కు మధ్య దూరం ఎక్కువ కాకపోవడంతో కాంప్లెక్స్‌లో దిగిన వారికి ఆటోల సౌకర్యం ఉండటం లేదు. వారంతా సామగ్రితో బస్టాండు కూడలికి చేరుకుంటేనే ఆ సదుపాయం ఉంటుంది.

ప్రభుత్వ విప్ దృష్టికి తీసుకెళ్తా

సమస్యను ప్రభుత్వ విప్ బెందాళం అశోక్ దృష్టికి తీసుకెళ్తా. ఆర్టీసీ సేవలు మెరుగుపరిస్తే ప్రజలు కాంప్లెక్స్‌కు వస్తారు. ఆకస్మిక చర్యలు తీసుకోవడంతో అవస్థలు తప్పడం లేదు. కాంప్లెక్స్ పరిస్థితి చూస్తే ఆవేదన కలుగుతోంది. తాగునీరు, పంకాలు, విద్యుత్తు దీపాలు, అనుసంధాన రోడ్లు, ప్రయాణికులు రాకపోకల మార్గం, మరుగుదొడ్లను అభివృద్ధి చేయాలి. వీటి కోసం కృషి చేస్తాం. – **కొండ శంకరరెడ్డి, అధ్యక్షుడు, రాష్ట్ర రెడ్డిక కార్పొరేషన్**

ఈ కుండలే.. ఎల్లమాంబ ప్రసాదం

ఏటా ఫాల్గుణ మాసం అష్టమి, మృగశిర నక్షత్ర పర్వదినాన నిర్వహించే ఎల్లమాంబ జాతరలో మాత్రమే లభ్యమయ్యే నల్లమట్టి కుండలు కోసం ఈ ప్రాంత ప్రజలు ఎదురుచూస్తుంటారు. ఇచ్ఛాపురం పట్టణంతోపాటు అరకభద్ర, తులసిగాం, ఈదుపురం ప్రాంతాల్లోని కుమ్మర్లు వీటిని తయారు చేస్తుంటారు. మిగిలిన పర్వదినాల్లో ఎర్రమట్టివి వినియోగిస్తారు. జామి జాతరలో ఎల్లమాంబ ప్రసాదంగా భావించే కుండలు నల్లరంగులో ఉంటాయి. గురువారం జరిగిన ఈ జాతరలో ఎక్కువగా అమ్ముడుపోయే సామగ్రి ఇవే కావడం విశేషం. రెండు నెలల ముందు నుంచే వీటిని తయారు చేస్తారు. పెద్దలు ఇంట్లో వాడుకునే వాటితోపాటు చిన్నపిల్లలు ఆటల కోసం అని చిన్ని పొయ్యి, దాక, కుండ, మూకుళ్లు, మూతలను ఒక సెట్‌గా తయారు చేసి, దానిని రూ.300కు విక్రయిస్తారు. ఈ మట్టి కుండలు ఇంటికి తీసుకెళ్లడం శుభప్రదమని ప్రజలు భావిస్తుంటారు.

– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం, ఇచ్ఛాపురం గ్రామీణం

నవ సంకల్పంతో 'ఉద్యమి'ని ముందుకు నడపాలి

మాట్లాడుతున్న సుడా ఛైర్మన్ రవికుమార్

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: జనసేన రాష్ట్ర అధ్యక్షుడు పవన్ కల్యాణ్ ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఉద్యమి కార్యక్రమాన్ని నవసంకల్పంతో ముందుకు కొనసాగించాలని సుడా ఛైర్మన్ కొరికాన రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గురువారం జనసేన బాధ్యుడు దాసరి రాజు అధ్యక్షతన రోటరీ హాల్‌లో జనసైనికులు, వీరమహిళలతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. జనసేన బాధ్యుడు రాజు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు ప్రమాదంలో మృతి చెందిన జనసైనికులకు పార్టీ తరఫున రూ.5 లక్షలతోపాటు రూ.5 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు చంద్రమోహన్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్యోధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలు

క్రమశిక్షణతోనే ఉన్నత లక్ష్యాలు చేరుకోగలరని సహలాలపుట్టుగ జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వి.తారకేశ్వరి అన్నారు. గురువారం పాఠశాల వార్షికోత్సవాన్ని నిర్వహించగా.. ఆమె మాట్లాడారు. విద్యార్థుల ఎదుగుదలలో తల్లిదండ్రుల పాత్ర కీలకమని, పిల్లల ప్రవర్తనను నిత్యం గమనించి ప్రోత్సహించినప్పుడే వారు ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. అనంతరం పదో తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. గతేడాది ట్రిపుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సత్కరించారు. ఎస్ఎంసీ ఛైర్మన్ జానకి, సర్పంచి రవి, ఉపాధ్యాయులు గోపాల మహాపాత్ర్, శివరామ్ బెహరా, లక్ష్మీకాంత్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

ఆలయ సింహద్వారం ప్రారంభోత్సవం

మండపల్లిలో నూతనంగా నిర్మించిన చంద్రశేఖర స్వామి ఆలయానికి సంబంధించిన సింహద్వారాన్ని గురువారం ప్రారంభించారు. ఈ మేరకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీని నిర్మాణానికి తిప్పన కురయ్య డిల్లమ్మ దంపతులు రూ.10 లక్షలు అందజేసినట్లు కమిటీ ప్రతినిధులు తెలియజేశారు. దక్కత ఢిల్లీరావు, ఎల్.పద్మనాభం, డి.కామేశ్వరరావు, దుర్యోధన, రాజేంద్రప్రసాద్ పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

ఉచిత గ్యాస్ పంపిణీ

ఇచ్ఛాపురం మండలం కేశపురం గ్రామానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు కూటమి ప్రభుత్వం ఉజ్వల 3.0 పథకం ద్వారా అందజేస్తున్న ఉచిత గ్యాస్ పొయ్యిలు, సిలెండర్లు పంపిణీ చేశారు. కూటమి నాయకులు నరేంద్ర రెడ్డి, భీమారాజు తదితరుల ఆధ్వర్యంలో భారత్ గ్యాస్ ఏజెన్సీ వీటిని స్థానిక మహిళలకు అందజేసింది. ఈ కార్యక్రమంలో నాయకులు, మహిళలు, యువకులు, గ్రామపెద్దలు తదితరులు పాల్గొన్నారు.
– న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం గ్రామీణం

దీర్ఘకాల సమస్యకు మోక్షం

ఇచ్ఛాపురం పుర పరిధి మంగళవారంపేట రోడ్డుకు మోక్షం కలిగింది. ఇక్కడి సమస్యపై 'ఈనాడు'లో పలు చిత్ర కథనాలు ప్రచురించగా 8వ వార్డు కౌన్సిలర్ పల్లంటి మధుమూర్తి పుర సమావేశాల్లో సమస్యను వివరించారు. ఈ మేరకు రూ.5 లక్షల నిధులు మంజూరు కావడంతో పుర ఏఈ కిశోర్ పర్యవేక్షణలో రోడ్డు పనులు ప్రారంభమయ్యాయి. రోడ్డుతోపాటు కాలువలు నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు. – న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలి



విద్యార్థులు భయం వీడి ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాస్తే విజయం సాధిస్తారని ప్రొఫెసర్ డి.విష్ణుమూర్తి అన్నారు. ముత్యాలపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం పదో తరగతి విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. సీ, డీ గ్రేడ్లలో ఉన్న విద్యార్థులు ఇప్పటి వరకు చదివిన అంశాలనే మననం చేసుకోవాలని, కొత్త విషయాల జోలికి పోకూడదని సూచించారు. ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలన్నారు. ఉపాధ్యాయులు, కృష్ణ, సింహాచలం, అప్పలరాజు, నాగమణి, సంతోషి, కుమారి, ఎం.గోపి, ఎస్ఎంసీ సభ్యుడు పి.వెంకటరావు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, కవిటి గ్రామీణం

(c) eenadu

టెక్కలి
● టెక్కలి ● నరసన్నపేట ● పాతపట్నం

నాడు - నేడు అదే తీరు..

గత ప్రభుత్వ హయాంలో నాడు-నేడు పథకం కింద జలుమూరు మండలం తిమడాంలో పాఠశాల అదనపు భవనాల నిర్మాణాలను చేపట్టారు. గుత్తేదారుకు సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో పనులు సగంలోనే నిలిచిపోయాయి. ఈ బడిలో 70 మందికి పైగా విద్యార్థులు ఉన్నారు. గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని ఎంఈవో మాధవరావు వద్ద ప్రస్తావించగా ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే పనులు చేపడతామన్నారు. - న్యూస్‌టుడే, జలుమూరు

పాతపట్నంలో తాగునీటి పరీక్షలు

బావి దగ్గర నీటి పరీక్షలు చేస్తున్న సిబ్బంది

పాతపట్నం, న్యూస్‌టుడే: పాతపట్నం మేజరు పంచాయతీ పరిధిలో ఉన్న తాగునీటి ట్యాంకుల వద్ద నీటి పరీక్షలు నిర్వహించినట్లు కార్యదర్శి వి.రామచంద్ర రావు పేర్కొన్నారు. గురువారం మహేంద్రతనయ నది వద్ద ఉన్న సంప్‌వెల్ వద్ద ఈ పరీక్షలు చేశారు. జిల్లా కేంద్రంలో డయేరియా ప్రభావం ఉన్న నేపథ్యంలో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పాతపట్నంలో ఉన్న మూడు ట్యాంకులు, అంతరాబ, అమ్మవారి గుడి కాలనీలో ఉన్న ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసినట్లు పేర్కొన్నారు.

సీసీ కెమెరా ఏర్పాటు..

స్పందనకు వందనం

నరసన్నపేట మండలం కానుకుర్తివానిపేట రైల్వే అండర్ పాసేజ్‌లో మురుగు నిలవడంపై 'ఈనాడు'లో ఈ నెల 21న 'నిర్వహణకు నీళ్లొదిలేశారు' శీర్షికన వచ్చిన వార్తకు శ్రీకాకుళం రోడ్ ఏఈఎన్ బీటీస్ మూర్తి స్పందించారు. సిబ్బందితో మురుగు తొలగించి పర్యవేక్షణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. - న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

మొక్కల తొలగింపు..: హిరమండలం పరిధి పెద్దకోరాడ సమీపంలో ఏబీ రోడ్డు మలుపు వద్ద ప్రమాదకరంగా ఉన్న పనికిరాని మొక్కలను తొలగించారు. ఈ నెల 5న 'మలుపులో ముప్పు.. కలగని కనువిప్పు' శీర్షికన 'ఈనాడు' వచ్చిన వార్తకు డీఈఈ సాగర్, ఏఈఈ గోపాలరావు స్పందించి చర్యలు చేపట్టారు. - న్యూస్‌టుడే, హిరమండలం

రక్తదాన శిబిరానికి స్పందన

టెక్కలి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్ విభాగాల ఆధ్వర్యంలో గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఇందులో కళాశాల సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థులు 200 మంది రక్తదానం చేసినట్లు ఛైర్మన్ కె.సోమేశ్వరరావు తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ, జిల్లా సర్వజన ఆసుపత్రి సమన్వయంతో శిబిరం ఏర్పాటు చేసినట్లు డైరెక్టర్ వీవీ నాగేశ్వరరావు పేర్కొన్నారు. రెడ్‌క్రాస్ ప్రతినిధులు జగన్మోహనరావు, పెంకి చైతన్య, ప్రిన్సిపల్ ఏఎస్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.- న్యూస్‌టుడే, టెక్కలి

అక్షరంతోనే ఆమెకు వికాసం

– న్యూస్‌టుడే, హిరమండలం

వయోజనుల్లో వెలుగులు నింపేలా బోధన

గృహిణి అక్షరాస్యురాలైతే ఆ ఇంటికే వెలుగవుతుంది. కానీ ఇప్పటికీ చాలా గ్రామాల్లో మహిళలకు చదవడం, రాయడం రాక నిరక్షరాస్యులుగా మిగిలిపోయారు. స్వయం సహాయక సంఘాల్లో సభ్యులుగా కొనసాగుతున్నా కొందరు కనీసం సంతకం చేయలేని స్థితిలో ఉన్నారు. ఇలాంటి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్ది, నగదు చెల్లింపులు, డిజిటల్ లావాదేవీలు నిర్వహించేందుకు వీలుగా కూటమి ప్రభుత్వం గతేడాది నుంచి 'ఉల్లాస్- అక్షరాంధ్ర' పేరుతో ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది.

హిరమండలంలో మహిళలకు బోధిస్తున్న వాలంటీరు

● డీఆర్‌డీఏ, మెప్మా శాఖల ద్వారా పథకాలు పొందుతున్న మహిళల్లో నిరక్షరాస్యులను గుర్తించారు. వారికి రోజుకు గంట బోధించేందుకు మహిళా సంఘాల్లో కొంతమంది వాలంటీర్లను ఎంపికచేసి బోధనా విధానాలపై అవగాహన కల్పించారు. ఇప్పుడు వారి ఆధ్వర్యంలోనే నిరక్షరాస్యులకు శిక్షణ ఇస్తున్నారు. పది మంది మహిళలకు ఒక వాలంటీరు 100 గంటలు పాటు తరగతులు నిర్వహిస్తున్నారు. గతేడాది సెప్టెంబరులో తరగతులు ప్రారంభించారు.

● ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా చదువుకునే మహిళలకు ఎన్‌సీఈఆర్‌టీ ముద్రించిన పుస్తకాలు అందిస్తారు. కోర్సులు పూర్తి చేసిన వారికి పరీక్షలు నిర్వహించి ఉత్తీర్ణులైన వారికి ధ్రువీకరణ పత్రాలు అందజేస్తారు. ఈ నెల 28న ముందస్తు పరీక్షలు(ప్రీ ఫైనల్), మార్చి 29న తుది పరీక్షలు నిర్వహించనున్నారు.

పాతపట్నం నియోజకవర్గ వివరాలు		
మండలం	శిక్షణ పొందుతున్నవారు	వాలంటీర్లు
కొత్తూరు	2,966	297
మెళియాపుట్టి	3,200	320
పాతపట్నం	4,100	410
హిరమండలం	2,600	260
ఎల్ఎన్‌పేట	2,400	240

నమ్మకం పెరిగింది..

చింతల పోలమ్మ స్వయం శక్తి సంఘంలో సభ్యురాలుగా ఉన్న నాకు లావాదేవీల నిర్వహణ, చదవడం, లెక్కలు వేయడం రాదు. అక్షరాంధ్ర కార్యక్రమం ద్వారా చదువు నేర్చుకుంటున్నాను. ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలను భవిష్యత్తులో అధిగమించగలననే నమ్మకం నాలో పెరిగింది. – బొంతు ముత్యాలమ్మ, కన్నయ్య పేట, పాతపట్నం

వాలంటీర్లే కీలకం..

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాన్ని సాధించేందుకు కృషి చేస్తున్నాం. నిరక్షరాస్యులైన మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దడంలో వాలంటీర్లు కీలకంగా వ్యవహరిస్తున్నారు. - **ఎస్.రవిరాజ్, టి.త్రినాథమ్మ, వి.సాయిలక్ష్మి, డి.విజయకుమారి, వెలుగు ఏపీఎంలు**

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మెళియాపుట్టి విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శుక్రవారం మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఈఈ నర్సింహకుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాతపట్నం నుంచి మెళియాపుట్టి మధ్య నిర్వహణ పనుల నిమిత్తం తిడ్డిమి, గ్రామీణం, మెళియాపుట్టి, చాపర గ్రామీణం, పారిశ్రామిక ఫీడర్ల పరిధి గ్రామాల్లో విద్యుత్తు సరఫరా ఉండదన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM) 9441426248 8374620852

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

?: నందిగాం మండలం తురకల కోట జాతీయ రహదారి నుంచి బోరు భద్ర కూడలి మీదుగా మాదిగాపురం వరకు ఉన్న బీటీ రహదారి గుంతలమయంగా మారింది. **-రోణంకి బాబూరావు, మాదిగాపురం** ● ప్రతిపాదనలు పంపించాం. నిధులు మంజూరైన వెంటనే రహదారికి మరమ్మతులు చేయిస్తాం - **సౌజన్య, జేఈఈ, పీఐయూ శాఖ, నందిగాం** –న్యూస్‌టుడే, నందిగాం.

?: టెక్కలిలో ఎన్టీఆర్ కాలనీ మొదటి వీధిలో పెరటికాలువ పూర్తిగా చెత్త, వ్యర్థాలతో నిండిపోయింది. దుర్వాసనతో అతిసారం ప్రబలే అవకాశాలున్నాయి. తక్షణమే పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలి. - **స్థానికులు, ఎన్టీఆర్‌నగర్** ● తక్షణమే సిబ్బందిని పంపించి అక్కడ పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. - **ఎ.వెంకటశ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి, టెక్కలి** – న్యూస్‌టుడే, టెక్కలి పట్టణం

గురుకుల ప్రవేశ పరీక్ష వాయిదా

పాతపట్నం, న్యూస్‌టుడే: డా.బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీకి వచ్చే నెల 2వ తేదీన జరగాల్సిన ప్రవేశ పరీక్ష 8వ తేదీకి వాయిదా పడినట్లు ప్రిన్సిపల్ పి.పద్మావతి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. 5వ తరగతి, ఇంటర్ ప్రవేశ పరీక్షలు గతంలో ప్రకటించిన మేరకు 1వ తేదీన నిర్వహిస్తామన్నారు.

ఆదమరిస్తే ఆసుపత్రికే..

నరసన్నపేట మండలం మునిసిగొట్టు ప్రధాన రహదారిపై గుంత ప్రమాదకరంగా ఉంది. గత ప్రభుత్వ హయాంలో రక్షిత నీటి పథకం ట్యాంకు నిండిన తరువాత బయటకు వచ్చే అదనపు నీటిని చెరువులోకి మళ్లించేందుకు దాన్ని ఏర్పాటు చేశారు. రోడ్డు వేసిన తర్వాత గుంతను అలాగే వదిలేయడంతో వాహన చోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారని స్థానికులు వాపోతున్నారు. ఈ విషయాన్ని సర్పంచి నాగేన సూరన్నాయుడు వద్ద ప్రస్తావించగా పంచాయతీ నిధులతో దానిని మూసివేస్తామన్నారు. –న్యూస్‌టుడే, నరసన్నపేట గ్రామీణం

కాలే వరకు కాంతులే

పోలాకి మండలం గంగివలస గ్రామంలోని అన్ని వీధి దీపాలు నిత్యం వెలుగుతూనే ఉన్నాయి. దీంతో పంచాయతీపై విద్యుత్తు బిల్లుల భారం పడుతోందని స్థానికులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతున్నారు. దీనిపై పంచాయతీ కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ స్విచ్ బోర్డులు ఏర్పాటు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

బయటకొస్తే భయమే..

హిరమండలంలోని పిండ్రువాడ ప్రాథమిక పాఠశాల చుట్టూ రక్షణ గోడ లేకపోవడంతో గ్రామస్థులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ బడి పక్కనే నవతల-శ్రీముఖలింగం రహదారి ఉండటంతో నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. విరామ సమయంలో చిన్నారులు ఆడుకోవడానికి బయటకు వస్తుంటారని, ప్రభుత్వం స్పందించి తక్షణమే రక్షణ గోడ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని గ్రామానికి చెందిన యువకులు కోరుతున్నారు. ఈ సమస్యపై ఎమ్మెల్యే ఎం.గోవిందరావు మాట్లాడుతూ సంబంధిత అధికారులతో మాట్లాడి చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, హిరమండలం

ప్రమాదం జరగకముందే స్పందించండి..

పోలాకి మండలం చీడివలసలో రైతు సేవా కేంద్రానికి వెళ్లే మార్గంలో ఉన్న విద్యుత్తు స్తంభం వద్ద తీగలు వేలాడుతూ ప్రమాదకరంగా ఉన్నాయి. రైతులు, పశువుల కాపరులు ఆ దారిలోనే పొలాలకు వెళ్తుంటారు. పొరపాటున స్తంభానికి తాకితే ఎలాంటి ప్రమాదం జరగకముందే రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ శ్రీనివాసరావు వద్ద ప్రస్తావించగా పరిశీలించి వెంటనే అక్కడ ఫ్యూజ్ బాక్స్ ఏర్పాటు చేయిస్తామన్నారు. – న్యూస్‌టుడే, పోలాకి

కంకర తెచ్చారు.. బెర్ములు మరిచారు

సారవకోట మండలం గోవర్ధనపురం నుంచి పురుషోత్తపురం గ్రామం వరకు ఉన్న మార్గాన్ని బీటీ రోడ్డుగా అభివృద్ధి చేశారు. ఈ పనులు పూర్తయి సుమారు ఆరు నెలలు కావొస్తున్నా రోడ్డుకు ఇరువైపులా బెర్ములు నిర్మించలేదు. ఇందుకోసం తెచ్చిన కంకర కుప్పలుగా దర్శనమిస్తోంది. ఈ మార్గంలో రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడుతున్నారు. దీనిపై గుత్తేదారుతో మాట్లాడి సమస్యను పరిష్కరిస్తానని పీఆర్ ఏఈ జి.భార్గవి పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, సారవకోట

ఏపీఆర్‌సెట్‌లో సత్తా

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేటకు చెందిన **కరగాన గంగాధరరావు** ఏపీఆర్‌సెట్ 2024-25 ఫలితాల్లో పదో ర్యాంకు సాధించారు. గురువారం వెలువడిన ఫలితాల్లో సత్తాచాటి వాణిజ్యశాస్త్ర విభాగంలో పీహెచ్‌డీ చేయనున్నట్లు చెప్పారు. ఆర్థిక పారదర్శకత, సామర్థ్యం, జవాబు దారీతనంపై ప్రభుత్వ ఆర్థిక నిర్వహణ (ఎఫ్ఎంఎస్) వ్యవస్థ ప్రభావం ఏవిధంగా ఉంది అనే అంశంపై పరిశోధన చేయనున్నట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం నాగపూర్ ఐసీఏఆర్‌లో అసిస్టెంట్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ అధికారిగా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

శిక్షణకు హాజరుకండి

నందిగాం, న్యూస్‌టుడే: వార్షిక ప్రణాళికలపై స్థానిక మండల పరిషత్తు కార్యాలయంలో శుక్రవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో కుమార్‌పట్నాయక్ గురువారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ శిక్షణకు ప్రజాప్రతినిధులు, మండల స్థాయి అధికారులు హాజరు కావాలని సూచించారు.

అధికారుల నియామకాల్లో తప్పిదాలు సరిచేయాలి

టెక్కలి, న్యూస్‌టుడే: పదోతరగతి పరీక్షల నిర్వహణకు సంబంధించి చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్టుమెంటల్ అధికారుల నియామక ఉత్తర్వుల్లో తప్పిదాలను సరి చేయాలని డీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు పి.హరిప్రసన్న డిమాండు చేశారు. డివిజన్ పరిధి దాటి కొంతమంది ప్రధానోపాధ్యాయులను నియమించారని, సీనియర్లను విస్మరించారని ఆయన ఆరోపించారు.

1న సర్వసభ్య సమావేశం

జలుమూరు, న్యూస్‌టుడే: వచ్చే నెల 1న మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ వాన గోపి అధ్యక్షతన జరుగుతుందని ఎంపీడీవో బి.చిన్నమ్మడు ఓ ప్రకటనలో గురువారం తెలిపారు. మండల స్థాయి అధికారులంతా పూర్తి సమాచారంతో హాజరుకావాలని ఆదేశించారు.

అతిసారంతో మృతి దురదృష్టకరం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళంలో డయేరియా ప్రబలి ఓ వ్యక్తి మృతి చెందడం దురదృష్టకరమని అని ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ అన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమాల్లో ఓ వీడియోను విడుదల చేశారు. అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని, అందరి తప్పులను కప్పిపుచ్చడానికి మున్సిపల్ కమిషనర్‌ను సస్పెండ్ చేయడం దారుణమన్నారు.

నిధుల మంజూరుపై హర్షం

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: కోటబొమ్మాళిలోని మార్కెట్ యార్డు ఆధునికీకరణకు రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు రూ.3.20 కోట్లు నిధులు మంజూరుచేయడం హర్షణీయమని భాజపా మండలాధ్యక్షుడు, ఏఎంసీ డైరెక్టర్ జర్జాన రాంజీ ఓ ప్రకటనలో తెలిపారు. చీపుర్లపాడు వద్ద కూరగాయల మార్కెట్ అభివృద్ధికి నాడు ఎర్రన్నాయుడు ప్రయత్నించారని, నేడు అచ్చెన్న చొరవతో కల నెరవేరబోతోందన్నారు.

ఉత్తమ ఫలితాలకు కృషి చేద్దాం

నరసన్నపేట, న్యూస్‌టుడే: వచ్చేనెలలో జరిగే పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని సత్యవరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని వకుళా రత్నమాల అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో జరిగిన తల్లిదండ్రుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఉపాధ్యాయులు కేశవరావు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

టెక్కలిలో నిరసన చేస్తున్న ఏపీటీఎఫ్ నేతలు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని ఏపీటీఎఫ్ డిమాండు చేసింది. సంఘ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నాయకులు టెక్కలి తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ధర్నా నిర్వహించారు. సీపీఎస్ రద్దు చేయాలని, ఐఆర్ 30 శాతం, పెండింగ్‌లో ఉన్న నాలుగు విడతల డీఏ ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర కన్వీనర్ మీసాల శ్రీనివాసరావు, టెక్కలి, సంతబొమ్మాళి, నందిగాం మండలాల బాధ్యులు గంట శ్రీనివాసరావు, టి.బాబూరావు, హెచ్.శివప్రసాద్, ఆర్.చంద్రశేఖర్, బి.ఆదినారాయణ, బి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైభవంగా ముగిసిన ఉత్సవాలు

కోటబొమ్మాళి, న్యూస్‌టుడే: పట్టుపురం పంచాయతీ మణినాగేశ్వరపురం (కొండపేట)లో గత మూడురోజులుగా జరుగుతున్న అభయాంజనేయ స్వామి ఉత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ✦ కొత్తపేటలో నాగ సాయి ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు. సాయి సత్యవ్రతాలు, తిరువీధి కార్యక్రమాల్లో భక్తులు పాల్గొన్నారు.

సందడిగా విద్యార్థుల వీడ్కోలు సభ

విద్యార్థి దశ నుంచే క్రమశిక్షణతో లక్ష్యాలను చేరుకోవాలని ప్రధానోపాధ్యాయుడు నక్క కోటిబాబు అన్నారు. జలుమూరు మండలం పాగోడు ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ గురువారం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, జలుమూరు

ఒక్క రోజు ముందుగానే పింఛన్లు: కొత్తూరు, న్యూస్‌టుడే: మార్చి నెలకు సంబంధించిన సామాజిక భద్రత పింఛన్లను ఒక రోజు ముందుగానే శనివారం అందించనున్నట్లు ఎంపీడీవో బీవీఆర్ ప్రసాదరావు తెలిపారు. ఇందుకు రూ.4.55 కోట్లు నిధులు విడుదలయ్యాయన్నారు.

సరస్వతీదేవి ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

మెళియాపుట్టి, న్యూస్‌టుడే: మెళియాపుట్టిలోని శిర్డీసాయి బాబా మందిరం సమీపంలో సరస్వతీదేవి ఆలయ నిర్మాణానికి గురువారం శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. బాబా ట్రస్టు యాజమాన్య సభ్యుడు కళ్ల రామారావు, పార్వతీ దంపతులు ఆధ్వర్యంలో పూజలు చేశారు. గ్రామానికి చెందిన ఎన్.చిట్టిబాబు రూ.50 వేలు వితరణ చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రయోగాలతోనే అవగాహన

ఎత్తురాళ్లపాడు(కోటబొమ్మాళి), న్యూస్‌టుడే: ప్రపంచం సాంకేతికతతో పరుగులు పెడుతున్న నేపథ్యంలో వివిధ రకాల ప్రయోగాలతోనే విద్యార్థులు సైన్స్‌ను సులభంగా అవగాహన చేసుకోవచ్చని ఎంఈవో డబీరు గోవిందరావు అన్నారు. ఎత్తురాళ్లపాడు ఎస్వీఎన్ఎస్ ఉన్నతపాఠశాలలో గురువారం సైన్స్ ఎక్స్‌పోను ఆయన ప్రారంభించారు. కరస్పాండెంట్ భవానీ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దబమ్మిడి, నిమ్మాడ ప్రభుత్వ, పలు ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు ప్రాజెక్టులను ప్రదర్శించారు. విజేతలకు ఎంఈవో బహుమతులు అందించారు. సర్పంచి గణపతిరావు, వైద్యుడు సురేష్, ప్రతినిధులు అప్పన్న, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండండి

నరసన్నపేట: మాట్లాడుతున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ లత

నరసన్నపేట, కొత్తూరు, న్యూస్‌టుడే: సమాజ అభ్యున్నతి యువత చేతుల్లోనే ఉంటుందని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పి.లత అన్నారు. నరసన్నపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం సంకల్పం సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సామాజిక మాధ్యమాల మోసాలకు గురికావొద్దని దిశానిర్దేశం చేశారు. ఎస్సై బి.గణేష్, వైస్ ప్రిన్సిపల్ శాంతిహేమ్, అధ్యాపకులు రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ✦ అప్రమత్తంగా ఉంటేనే సైబర్ నేరాల కట్టడి సాధ్యమని కొత్తూరు ఎస్సై కె.వెంకటేశ్ అన్నారు. మండలంలోని పారాపురం గ్రామంలో సంకల్పం కార్యక్రమం నిర్వహించారు. సైబర్ నేరాలు, మహిళ రక్షణ చట్టాలు, మాదకద్రవ్యాల వల్ల వచ్చే అనర్థాలను వివరించారు.

తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు

కొత్తూరు: మెట్టూరులో తాగునీటి పథకాన్ని ప్రారంభిస్తున్న సర్పంచి రుక్మిణి, నాయకులు

కొత్తూరు, మెళియాపుట్టి, హిరమండలం, న్యూస్‌టుడే: కొత్తూరు మండలం మెట్టూరు పంచాయతీలో తాగునీటి ఎద్దడి లేకుండా తగు చర్యలు తీసుకుంటామని సర్పంచి మజ్జాడ రుక్మిణి అన్నారు. పంచాయతీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన తాగునీటి పథకాన్ని గురువారం సర్పంచి ప్రారంభించారు. ✦ మెళియాపుట్టి మండలం మర్రిపాడు పంచాయతీ జలకలింగుపురంలో తాగునీటి సమస్యపై జనసేన నాయకుడు దుక్క బాలరాజు స్పందించి ట్యాంకర్ ద్వారా వీధుల్లో నీటి సరఫరా చేపట్టారు. ✦ హిరమండలం పరిధి గులుమూరు గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు జడ్పీటీసీ సభ్యుడు పి.బుచ్చిబాబు తెలిపారు. గ్రామంలో గ్రామీణ నీటి సరఫరా డీఈఈ వెంకటప్పలనాయుడితో కలిసి పర్యటించారు. జడ్పీ సాధారణ నిధులు రూ.6.90 లక్షలు మంజూరయ్యాయన్నారు. త్వరలో పనులు ప్రారంభిస్తామని డీఈఈ తెలిపారు.

● టెక్కలి నియోజకవర్గంలో కోటబొమ్మాళి, టెక్కలి మేజర్‌తో పాటు 136 పంచాయతీలు ఉండగా కేవలం 13 చోట్ల మాత్రమే శతశాతం ఇంటి పన్నులు వసూళ్లకు నోచుకున్నాయి.

● కోటబొమ్మాళి మండలం నారాయణవలస, రేగులపాడు, సరియాబొడ్డపాడు పంచాయతీల్లో మాత్రమే శతశాతం ఇంటి పన్నులు వసూళ్లు జరిగాయి. టెక్కలి మండలంలో ముఖలింగాపురం, రాధావల్లభపురం, నందిగాం మండలంలో దిమ్మిడిజోల, శివరాంపురం పంచాయతీల్లో లక్ష్యం పూర్తయింది.

● సంతబొమ్మాళి మండలంలో హెచ్ఎన్‌పేట, ఇజ్జవరం, జగన్నాథపురం, కాకరాపల్లి, మూలపేట, తాళ్లవలస పంచాయతీల్లో శతశాతం వసూళ్లు పూర్తయ్యాయి.

శతశాతం... అంతంత మాత్రం

న్యూస్‌టుడే, కోటబొమ్మాళి

పంచాయతీల్లో వసూలు కాని పన్నులు

ఈ నెలాఖరుకు పూర్తి చేయాల్సి ఉన్నా నెరవేరని లక్ష్యం

గ్రామాల్లో తాగునీటి సౌకర్యాలు, వీధి దీపాల నిర్వహణ, రహదారుల్లో చిన్నపాటి మరమ్మతులు, పారిశుద్ధ్య కార్యక్రమాల్లో నెలకున్న సమస్యలు సకాలంలో పరిష్కారానికి పంచాయతీ ఆదాయంపైనే ఆధారపడాల్సి ఉంది. ఇంటి పన్నుతో పాటు ఇతర పన్నులు చెల్లింపులు చేయడం ద్వారా చట్టపరమైన రక్షణ, ఆస్తి వివాదాల పరిష్కారం, పౌర బాధ్యత నెరవేర్చడంతోపాటు ఆయా నివాస ప్రాంతాల్లో అభివృద్ధికి దోహదపడుతుంది. ఈ మేరకు అధికారులు అవగాహన కల్పిస్తున్నా పన్నులు వసూలు కావడం లేదు. ఈ నెలాఖరుకు లక్ష్యం శతశాతం పూర్తి చేయాలని ఉన్నతాధికారుల ఆదేశాలున్నా ఉద్యోగులు ఇతర బాధ్యతల్లో నిమగ్నం కావడంతో ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.



చీపుర్లపాడు పంచాయతీ ఊడికలపాడులో పన్నులు వసూలు చేస్తున్న కార్యదర్శి రమేష్

టెక్కలి నియోజకవర్గ వివరాలు			
మండలం	పంచాయతీలు	పూర్తయినవి	కానివి
కోటబొమ్మాళి	38	3	35
సంతబొమ్మాళి	34	6	28
టెక్కలి	27	2	25
నందిగాం	37	2	35

బాధ్యతగా ముందుకు రావాలి..

పన్నులు వసూలు చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నాం. ప్రజలు బాధ్యతగా ముందుకు రావాలి. విద్యుత్తు బిల్లు, ఫోన్ రీఛార్జి లాగానే ఇంటి, ఇతర పన్నులు సమయానికి చెల్లిస్తే ప్రయోజనం కలుగుతుంది. వీటిపై వీడియోలు, సందేశాలతో అవగాహన కల్పిస్తున్నాం. అన్ని పంచాయతీలు శతశాతం దిశగా పయనించేందుకు చర్యలు తీసుకుంటాం. - **కుప్పిలి ఫణీంద్ర కుమార్, జయంత్‌ప్రసాద్, కుమార్‌పట్నాయక్, రేణుక, నాలుగు మండలాల ఎంపీడీవోలు**

యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడి

మెళియాపుట్టి, కొత్తూరు, న్యూస్‌టుడే: ప్రకృతి వైపరీత్యాల నుంచి ఉద్యాన పంటలు తట్టుకొని అధిక దిగుబడి సాధించాలంటే యాజమాన్య పద్ధతులను పాటించాలని వెలుగు స్వచ్ఛంద సంస్థ రిసోర్స్‌పర్సన్ నాగేశ్వరరావు, ఏసీవో నాగరాజు అన్నారు. మెళియాపుట్టి మండలం గొట్టిపల్లి పంచాయతీ మూల నేలబొంతు గ్రామంలో గురువారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ✦ పసుపులో కొత్త వంగడాలతో రైతులకు అధిక లాభాలని ఐటీడీఏ ఉద్యానశాఖాధికారి గణేష్, వెలుగు సంస్థ కార్యదర్శి సంజీవరావు అన్నారు. కొత్తూరు మండలంలోని అడ్డంగి గ్రామంలో అవగాహన కల్పించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో 90 శాతం రాయితీపై గిరిజన రైతులకు విత్తనాలను అందించేందుకు వారి నుంచి వివరాలు నమోదు చేసుకున్నారు.

అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధం

ఎల్ఎన్‌పేట, న్యూస్‌టుడే: ఎల్ఎన్‌పేట గ్రామం ఇందిరానగర్ కాలనీలో గురువారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుని మండాది తవిటయ్యకు చెందిన ఇల్లు దగ్ధమైంది. విద్యుత్తు షార్టు సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయని బాధితుడు పేర్కొన్నారు. ఆ సమయంలో ఎవరూ లేకపోవడంతో నిత్యావసర సరకులు, దుస్తులు, రూ.30 వేలు కాలి బూడిదయ్యాయని వాపోయారు. ఘటనా స్థలాన్ని వీఆర్వో రమణమ్మ, సర్పంచి దివాకర్ పరిశీలించి ఉన్నతాధికారులకు నివేదిక ఇస్తామన్నారు.

జూదరుల అరెస్టు... కొత్తూరు, న్యూస్‌టుడే: మండలంలోని పొన్నుటూరు సమీపంలోని పొలాల్లో జూదమాడుతున్న ఐదుగురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు హెచ్‌సీ కోటేశ్వరరావు గురువారం తెలిపారు. వారి నుంచి రూ.9,900 స్వాధీనం చేసుకున్నామని పేర్కొన్నారు. పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

(c) eenadu

శ్రీకాకుళం

•శ్రీకాకుళం •ఆమదాలవలస •ఎచ్చెర్ల

బస్సు సౌకర్యం కల్పించండి

ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు

రణస్థలం, న్యూస్‌టుడే: గత ప్రభుత్వం కొత్త బస్సులు కొనుగోలు చేయకపోవడం వల్ల గ్రామీణ ప్రాంతాలకు బస్సుల కొరత ఏర్పడిందని శాసనసభలో ఎమ్మెల్యే ఎన్.ఈశ్వరరావు గురువారం ప్రస్తావించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శ్రీకాకుళం నుంచి వయా అదపాక, జి.సిగడాం మీదుగా రాజాం, చీపురుపల్లికి, పైడిభీమవరం నుంచి కమ్మసిగడాం మీదుగా చీపురుపల్లికి బస్సులు సౌకర్యం కల్పించాలని కోరారు. తమ నియోజకవర్గ విద్యార్థులు ఆర్టీసీ బస్సులపైనే ఆధారపడ్డారని ప్రస్తుతం వీటి కొరతతో ఆటోలను ఆశ్రయించాల్సి వస్తోందన్నారు.

తెరపై ఈనాడు

● సరస్వతి: రెబల్ ● ఎస్వీసీ (రామలక్ష్మణ): మన శంకరవరప్రసాద్ గారు ● సన్‌మ్యాక్స్: హే బల్వంత్ ● మారుతీ: విష్ణు విన్యాసం ● కిన్నెర: సన్నాఫ్ ● కీర్తన: ద రైజ్ ఆఫ్ అశోక ● కీర్తిక: ఉత్తుత్త హీరోలు ● సూర్య : కపుల్ ఫ్రెండ్లీ – న్యూస్‌టుడే, పాతబస్టాండ్

కూరగాయల ధరలు

శ్రీకాకుళం రైతుబజారులో కూరగాయల నిన్నటి ధరలు (కిలో రూపాయల్లో)

★ టమాటాలు 10 ★ వంకాయలు 24/30★ బెండ 38 ★ పచ్చిమిర్చి 60 ★ కాకర 40 ★ బీర 40 ★ క్యాలీఫ్లవర్ 15/20 ★ క్యాబేజీ బుట్ట 20 ★ క్యారెట్ 30 ★ దొండ 30 ★ బంగాళదుంపలు 16 ★ ఉల్లిపాయలు 20/24 ★ గోరుచిక్కుడు 36 ★ ఆనప 16 ★ అరటికాయ(జత) 16 ★ గోల్కొండ చిక్కుడు 24 ★ అల్లం 80 ★ వెల్లుల్లి 130 ★ బీట్‌రూట్ 26 ★ క్యాప్సికమ్ 66 ★ కీరదోస 40 – న్యూస్‌టుడే, కలెక్టరేట్(శ్రీకాకుళం)

ఘనంగా విగ్రహ ప్రతిష్ఠోత్సవం

పొందూరు మండలం వాలిపల్లిపేటలో కోదండరామస్వామి విగ్రహ ప్రతిష్ఠా మహోత్సవం గురువారం ఘనంగా జరిగింది. మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హోమాలు చేశారు. చివరి రోజు ఉత్సవమూర్తులతో తిరువీధి నిర్వహించారు. అన్నసమారాధన కార్యక్రమం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

వైభవంగా ఎల్లమ్మతల్లికి పూజలు

రెడ్డికవీధిలోని అలంకరణలో అమ్మవారు

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: నగరంలో రెడ్డిక వీధిలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఎల్లమ్మతల్లి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ధర్మపురి గౌరీ శంకరశాస్త్రి, బంకుపల్లి నరసింహమూర్తి ఆధ్వర్యంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ● విశాఖ 'ఏ' కాలనీలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న నీలమణి దుర్గ ఆలయ ప్రతిష్ఠ ఉత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈనెల 28వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ ప్రతినిధులు తెలిపారు.

వమరవల్లిలో అమ్మవారి జాతర

గార (వమరవల్లి), న్యూస్‌టుడే: గార మండలం వమరవల్లిలో గురువారం ఎల్లమ్మతల్లి జాతర మహోత్సవం జరిగింది. బుధవారం రాత్రి శోభాయాత్రతో ఆరంభమైన వేడుకల్లో గురువారం అమ్మవారిని పరిసర ప్రాంతాల భక్తులు దర్శించుకున్నారు. సమీపంలోని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు చేశారు. దుస్తులు, బియ్యం, పాలు, గుడ్లు నైవేద్యంగా సమర్పించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు లేకుండా గార ఎస్సై సీహెచ్. గంగరాజు చర్యలు తీసుకున్నారు.

అభివృద్ధిలో ఏదీ..?

పేరులోనే ప్రాధాన్యం..

– న్యూస్‌టుడే, గార

నిధులు విడుదల చేయకపోవడంతో సగంలో నిలిచిన నిర్మాణాలు

గత ప్రభుత్వంలో ఉపాధి నిధులతో చేపట్టిన ప్రాధాన్యత భవనాలు చాలా వరకు అసంపూర్తిగా ఉన్నాయి. ఉపాధిహామీ పథకం పేరు మార్పుతో ఈ భవనాల స్థితిగతులపై నీలినీడలు అలముకుంటున్నాయి. గ్రామ సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకువచ్చి కార్యకలాపాలు నిర్వహణకు పంచాయతీల పరిధిలో గ్రామ సచివాలయం, రైతుసేవా, ఆరోగ్య కేంద్ర భవనాల నిర్మాణాలకు చర్యలు చేపట్టిన వైకాపా ప్రభుత్వం బిల్లులు చెల్లించకుండా చేతులెత్తేసింది. కొన్ని భవనాలు నిర్మాణ దశలో నిలిచి పగుళ్లుబారి నాణ్యతను ప్రశ్నిస్తున్నాయి. పరిపాలనా కాలం ముగిసినప్పటికీ నిర్మాణాలు పూర్తి చేయలేదని పలువురు అసంతృప్తి వ్యక్తం చేశారు.

పేర్లవానిపేట వద్ద అసంపూర్తిగా భవన నిర్మాణం

ఇప్పటికీ పరిస్థితి మారలేదు..

కూటమి ప్రభుత్వం కూడా ఈ నిర్మాణాలు పూర్తికి సరైన మార్గదర్శకాలు జారీ చేయలేదు. స్పష్టత లేకపోవడంతో అధికారులు కూడా పట్టించుకోవడం లేదు. దీంతో ఆ భవనాలు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారాయి. నిధులు వృథాకాకుండా నిర్మాణాలు పూర్తి చేసి వినియోగంలోకి తీసుకురావాలని కూటమి ప్రభుత్వాన్ని పలువురు కోరుతున్నారు.

మండలంలోని భవనాల వివరాలు ఇలా..

భవనం	మొత్తం	పూర్తయినవి
గ్రామ సచివాలయాలు	26	20
రైతు సేవా కేంద్రాలు	26	10
ఆరోగ్యకేంద్రాలు	21	6

గార మండలంలో వత్సవలస, బందరువానిపేట, అంపోలు-1, శాలిహుండం, కె.సైరిగాం, తోణంగి గ్రామ సచివాలయ భవనాలు ఇప్పటికీ పూర్తి కాలేదు. పాల సేకరణ కేంద్రాలు 26, అందులో బల్క్ మిల్క్ కేంద్రాలు 8, అమూల్ మిల్క్ కేంద్రాలు 18 ఉన్నాయి. ఈ భవనాల నిర్మాణాలకు గత ప్రభుత్వంలో ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ఎక్కడా స్థలాలు గుర్తించలేదు. డిజిటల్ గ్రంథాలయాలు మంజూరైనవి 7 (గార, శ్రీకూర్మం, అంపోలు, వత్సవలస, కె.మత్స్యలేశం, రామచంద్రాపురం, వమరవల్లి, ఇందులో గార, శ్రీకూర్మంలో శాఖా గ్రంథాలయాలున్నాయి. అయినా డిజిటల్ గ్రంథాలయాలు మంజూరు చేశారు. వీటికి కూడా అప్పటి ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా నిధులు విడుదల చేయకపోవడంతో పనులు ప్రారంభం కాలేదు.

చర్యలు చేపడతాం.. ప్రస్తుతం ఆ భవనాలకు సంబంధించి ఎలాంటి ఆదేశాలు లేవు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం తదుపరి చర్యలు చేపడతాం. - పి.గోవిందరావు, మండల ఇంజినీరు, గార

మేమున్నాం.. మీకు తోడుగా

(10 AM TO 1 PM) 9502198883 8008552704

మీ ప్రాంతంలో ఏ ప్రజాసమస్యనైనా పరిష్కరించే క్రమంలో 'ఈనాడు' మీకు తోడుగా ఉంటుంది. వివరాలు, చిత్రాలను వాట్సప్ ద్వారా పంపొచ్చు. లేదా ఫోన్లో వివరించొచ్చు. వాటిని బాధ్యులదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తాం.

సమస్య: మెట్టక్కివలస అమ్మానగర్‌లో రెండు రోజులుగా వీధి దీపాలు వెలగడం లేదు. **-రాజు, స్థానికుడు**

సమాధానం: విద్యుద్దీపాలు వెలిగేలా చూస్తాం. **-టి.రవి, మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస**

సమస్య: పట్టణంలోని ప్రధాన రహదారి పక్కన ఉన్న ఫుట్‌పాత్‌లను కొందరు ఆక్రమించడంతో నడిచేందుకు ఇబ్బందులు పడుతున్నాం. **-మోహనరావు, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి, చర్యలు తీసుకుంటాం. **-జాన్సన్, ఏఈ మున్సిపల్ కమిషనర్, ఆమదాలవలస**

– న్యూస్‌టుడే, ఆమదాలవలస పట్టణం

చెత్త రిక్షాల పంపిణీ ఎప్పుడు..?

గ్రామాల్లో వ్యర్థాలు సేకరించేందుకు ప్రభుత్వం మంజూరు చేసిన చెత్త రిక్షాలు ఆమదాలవలస ఎంపీడీవో కార్యాలయంలోనే నిరుపయోగంగా ఉన్నాయి. దీంతో అవి మరమ్మతులకు గురయ్యాయని, అధికారులు తక్షణమే స్పందించి వాటిని పంపిణీ చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రామ్మోహన్ వద్ద ప్రస్తావించగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. – న్యూస్‌టుడే, ఆమదాలవలస గ్రామీణం

మురుగు కదలదు.. సమస్య తీరదు

జి.సిగడాం మండలం సంతవురిటి గ్రామంలో ప్రధాన వీధిలో మురుగు కాలువలు అపరిశుభ్రంగా ఉండటంతో ఇబ్బందులు పడుతున్నామని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. కాలువల్లో వ్యర్థాలు నెలల తరబడి తీయకపోవడంతో దుర్వాసన, దోమల బెడద తప్పడం లేదని అంటున్నారు. ఈ విషయమై ఎంపీడీవో రామకృష్ణను వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు. – న్యూస్‌టుడే, జి.సిగడాం

వణికిస్తున్న శునకాలు

పొందూరు మార్కెట్‌లో శునకాలు గుంపులుగా సంచరిస్తుండటంతో స్థానికులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చిన్నారులు, వృద్ధులు బయటకు రావడానికి బయపడుతున్నారని పలువురు ఆవేదన చెందుతున్నారు. దీనిపై అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా వాటి నియంత్రణకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

స్పందించండి.. తొలగించండి

ఆమదాలవలస మండలం గోపీనగరం తోటాడ, అక్కివరం ప్రాంతాల్లో నాగావళి నది వద్ద రోడ్డుపై చెత్త పోగులు తొలగించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. గ్రామాల్లో సేకరించిన చెత్తను రహదారిపైనే వేసేస్తున్నారని ఆవేదన చెందుతున్నారు. అధికారులు స్పందించి తొలగించాలని కోరుతున్నారు. క్షేత్ర స్థాయిలో పరిశీలించి, చర్యలు చేపడతామని ఈవోపీఆర్డీ గోపాలరావు పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, గోపీనగరం (ఆమదాలవలస గ్రామీణం)

అంతా కంపు.. కంపు

పొందూరు మండలం కేశవదాసుపురం గ్రామంలో ప్రధాన రహదారి పక్కనున్న కాలువలో పూడిక తీయకపోవడంతో నీరు కదలడం లేదు. దీంతో దుర్వాసన, దోమల బెడద ఎక్కువైందని ఆ వీధి ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సమస్యను పరిష్కరించాలని వారు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో వాసుదేవరావు వద్ద ప్రస్తావించగా సిబ్బందిని పంపించి, శుభ్రం చేయిస్తామని పేర్కొన్నారు. – న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

తెదేపా క్లస్టర్ ఇన్‌ఛార్జులకు శిక్షణ

ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఆమదాలవలస నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జులు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: మంగళగిరిలో తెదేపా రాష్ట్ర కేంద్ర కార్యాలయంలో ఆమదాలవలస నియోజకవర్గ క్లస్టర్ ఇన్‌ఛార్జులకు రెండు రోజుల శిక్షణ తరగతుల్లో గురువారం వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతం, ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని, స్థానిక వనరుల వినియోగం, పార్టీ సిద్ధాంతాలు, ప్రజలకు అందుబాటులో ఉంటూ స్థానిక సమస్యల పరిష్కారం, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, యువతకు ఉపాధి, స్త్రీ శక్తి తదితర అంశాలపై శిక్షణ జరిగింది. మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ ప్రతినిధి తమ్మినేని విద్యాసాగర్, రాష్ట్ర కళింగ కార్పొరేషన్ డైరెక్టర్ తమ్మినేని చంద్రశేఖర్, నారాయణపురం ప్రాజెక్టు ఛైర్మన్ సనపల డిల్లేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ఆలయాభివృద్ధికి రూ.లక్ష విరాళం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవస్థాన అభివృద్ధికి విశాఖకు చెందిన భక్తుడు వై.కిరణ్, కుటుంబీకులు రూ.లక్ష విరాళం అందజేశారు. ఆలయ జూనియర్ సహాయకుడు బాల భాస్కర్‌సాయికి గురువారం చెక్కును అందజేశారు. దాత కుటుంబీకులకు స్వామి దర్శనం కల్పించి, పండితులు ఆశీర్వదించినట్లు కేఎన్‌వీడీవీ ప్రసాద్ తెలిపారు.

పరుగులు తీస్తున్న ప్రగతి పనులు

పొందూరు పట్టణంలో జరుగుతున్న సీసీ రోడ్డు పనులు

– న్యూస్‌టుడే, పొందూరు గ్రామీణం

కూటమి ప్రభుత్వ హయాంలో రహదారులు, కాలువలకు మోక్షం

గత వైకాపా ప్రభుత్వ హయాంలో గ్రామీణ ప్రాంతాల్లో పలు ప్రధాన రహదారులకు కనీసం మరమ్మతు పనులు చేయకపోవడంతో రాకపోకలకు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. దీనిపై అప్పట్లో ప్రజాప్రతినిధులను కోరినా ఫలితం లేకుండా పోయింది. అనంతరం జరిగిన ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పల్లె రోడ్లపై ప్రత్యేక దృష్టి సారించింది. నాయకులు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నిలబెట్టుకున్నారు.

★ ఆమదాలవలస నియోజకవర్గంలో ఎమ్మెల్యే, పీయూసీ ఛైర్మన్ కూన రవికుమార్ చొరవతో నాలుగు మండలాల్లోని పలు గ్రామాల్లో రహదారులు కొత్త రూపు సంతరించుకున్నాయి. ప్రగతికి సూచికలైన రోడ్ల పునర్నిర్మాణానికి సీఎం చంద్రబాబు నాయుడు ప్రాధాన్యం ఇవ్వడంతో పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయి.

★ కృష్ణాపురం నుంచి పొందూరుకు 6 కి.మీ. ఉండేది. ఇప్పుడు అసిరితల్లి అమ్మవారి ఆలయం మీదుగా రోడ్డు పనులు చేపట్టడంతో సుమారు 3 కిలోమీటర్ల దూరం తగ్గింది. ఆమదాలవలస, సరుబుజ్జిలి, బూర్జ మండలాల్లో పలు గ్రామాల్లో గుంతలతో ఉన్న రోడ్లు ఇప్పుడు అద్దంలా మారాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు సీఎం చంద్రబాబు నాయుడికి, కూటమి ప్రభుత్వానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

రోడ్లు, కాలువల పనులకు విడుదలైన నిధులు పరిశీలిస్తే..

మండలం	రూ.కోట్లలో
ఆమదాలవలస	16.89
పొందూరు	23.63
సరుబుజ్జిలి	25.90
బూర్జ	46.78

విశ్రాంత డీటీ మృతికి సంతాపం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: కనుగులవలస గ్రామానికి చెందిన విశ్రాంత డిప్యూటీ తహసీల్దార్(డీటీ) **పొన్నాడ రామారావు** (72) గుండెపోటుతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈయనకు భార్య ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఎమ్మెల్యే కూన రవికుమార్, మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం, మాజీ ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, తెదేపా మండలాధ్యక్షుడు నూక రాజు తదితరులు సంతాపం తెలిపారు.

WANTED

శ్రీకాకుళంలో ప్రముఖ PIZZA రెస్టారెంట్‌లో పనిచేయుటకు అనుభవం ఉన్న స్త్రీ లేదా పురుష అభ్యర్థులు కావలెను. సంప్రదించండి:

SLS Food Court
Opp: KIMS Hospital
శ్రీకాకుళం
✆ 94401 96550

బాల్యానికి భరోసా..

– న్యూస్‌టుడే, సరుబుజ్జిలి, ఆమదాలవలస గ్రామీణం, పొందూరు

ఆరోగ్యకరమైన భావి భారతాన్ని నిర్మించాలనే లక్ష్యంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాయి. ఇందులో భాగంగానే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు పోషకాహారం అందిస్తున్నాయి. అయినప్పటికీ కొంతమంది చిన్నారుల్లో పోషకాహార లోపం వెంటాడుతోంది. దీనిని అధిగమించేందుకు ప్రత్యేక కార్యాచరణ అమలు చేస్తున్నాయి.

సమస్యలు గుర్తిస్తే...

అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లల బరువు, ఎత్తులను ప్రతి నెలా లెక్కించి ఆ వివరాలను యాప్‌లో నమోదు చేస్తున్నారు. వయసుకు తగ్గ ఎదుగుదల, ఎత్తుకు తగిన బరువు లేని వారిని గుర్తించి.. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు చికిత్స అందజేస్తున్నారు. అయినప్పటికీ పరిస్థితిలో మార్పు లేకుంటే శ్రీకాకుళం సర్వజనాసుపత్రికి పంపుతున్నారు. అక్కడ తగిన వైద్యంతో పాటు పౌష్టికాహారం అందిస్తున్నారు. చిన్నారికి తోడుగా ఉండే తల్లికి సైతం ఆహారం అందించి, రోజుకు రూ.200 చొప్పున చెల్లిస్తారు. పిల్లల ఆరోగ్యం పూర్తిగా మెరుగైతే ఇంటికి పంపుతారు.

పోషక లోపాలున్న చిన్నారులకు ప్రత్యేక చికిత్స

పెద్దవెంకటాపురం అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారి ఎత్తును పరిశీలిస్తున్న కార్యకర్త

నియోజకవర్గంలో...

అంగన్‌వాడీ కేంద్రాలు	: 351
అయిదేళ్లలోపు చిన్నారులు	: 7,712
వయసుకు తగ్గ ఎదుగుదల లేనివారు:	198
ఎత్తు, వయసుకు తగిన బరువు లేని వారు:	114

తల్లిదండ్రులకు అవగాహన..

రక్తహీనత, పోషకాహార లోపం ఉన్న చిన్నారులను సీడీపీవోలు, సూపర్‌వైజర్లు దత్తత తీసుకుని వారి పరిస్థితిలో మార్పు తీసుకురావాలని ఉన్నతాధికారులు సూచనలు చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఎత్తు, బరువు కొలిచే పరికరాలను అందజేశాం. ప్రతి నెలా మొదటి వారంలోనే చిన్నారులకు అన్ని రకాల పరీక్షలు నిర్వహిస్తున్నాం. లోపాలున్న పిల్లల ఇళ్లకు వెళ్లి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి, అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

– గీత, సత్యశ్రీ, ఆమదాలవలస, బూర్జ ఐసీడీఎస్ సెక్టార్ల పీవోలు

గ్రంథాలయాల సమస్యలపై వినతి

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: జిల్లాలో గ్రంథాలయాల సమస్యలను రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు ఛైర్మన్ కోటేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లినట్లు జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు పీరికట్ల విఠల్‌రావు తెలిపారు. తాడేపల్లిలో రాష్ట్ర గ్రంథాలయ పరిషత్తు నూతన కార్యాలయంలో గురువారం జరిగిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు వినతిపత్రం అందించినట్లు పేర్కొన్నారు.

క్లోరినేషన్ చేసిన నీటినే సరఫరా చేయండి

రణస్థలం, న్యూస్‌టుడే: క్లోరినేషన్ చేసిన తాగునీటినే ప్రజలకు సరఫరా చేసేలా జాగ్రత్తలు తీసుకోవాలని మండల పరిషత్తు, పంచాయతీ సిబ్బందిని జడ్పీ సీఈవో సత్యనారాయణ ఆదేశించారు. జేఆర్‌పురం, పైడిభీమవరం, కోష్ట పంచాయతీల్లో రక్షిత పథకాలను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మంచినీటి బోర్లు, రక్షిత పథకాలు వద్ద పరిశుభ్రత పాటించాలన్నారు. అలసత్వం వహిస్తే చర్యలు తప్పవన్నారు. ఎంపీడీవో ఈశ్వరరావు, డిప్యూటీ ఎంపీడీవో ప్రసాదరావు, కార్యదర్శులు పాల్గొన్నారు.

జేఆర్‌పురంలో పంచాయతీ అధికారులతో మాట్లాడుతున్న జడ్పీ సీఈవో సత్యనారాయణ

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

రఘునాథ్ కుటుంబానికి నగదు అందజేస్తున్న తహసీల్దారు శ్రీనివాసరావు, సర్వేయర్లు

లావేరు, న్యూస్‌టుడే: లావేరు మండలం బుడుతవలస సచివాలయ సర్వేయరుగా పని చేసిన పొట్నూరు రఘునాథ్ ఈనెల 14న గుండెపోటుతో మృతిచెందిన విషయం తెలిసిందే. రెవెన్యూ అధికారులు, సచివాలయ సిబ్బంది, తోటి సర్వేయర్లు కలిసి రూ.2.48 లక్షలు గురువారం లావేరు మండల కేంద్రంలో ఆయన భార్య వరలక్ష్మి, కుమార్తె కార్తీకకు అందజేశారు. తహసీల్దారు జి.ఎల్.ఈ. శ్రీనివాసరావు, మండల సర్వేయరు శ్రీధర్‌రెడ్డి, డిప్యూటీ ఎంపీడీవో పద్మజ, ఎస్సై కె.అప్పలసూరి పాల్గొన్నారు.

వైద్య శిబిరానికి స్పందన

పొందూరు గ్రామీణం, న్యూస్‌టుడే: పొందూరు పట్టణంలో ఆడపిల్ల సేవా సొసైటీ, జెమ్స్ ఆసుపత్రి ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. 230 మందికి వివిధ వైద్య పరీక్షలు చేయగా వారిలో 16 మందికి తీవ్ర సమస్యలు ఉన్నట్లు గుర్తించామని నిర్వాహకురాలు లావణ్య తెలిపారు. రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామన్నారు. ఉమెన్ సెల్ అధ్యక్షుడు మణిశర్మ, సర్పంచి రేగిడి లక్ష్మి, పట్టణ అధ్యక్షుడు అనకాపల్లి శ్రీరంగనాయకులు పాల్గొన్నారు.

మందులు పంపిణీ చేస్తున్న వైద్య సిబ్బంది

(c) eenadu

నేలరాలి చనిపోయిన కాకులు

కలవరపెడుతున్న కాకుల మరణాలు

కడలూర్‌లో నేలరాలి 50కిపైగా మృతి

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ సమీపం చిన్న కంగనాంగుప్పం ప్రాంతంలో గురువారం ఉదయం ఎగురుతున్న కాకులు ఒకదాని తర్వాత ఒకటి నేలరాలి చనిపోయాయి. గమనించిన ఆ ప్రాంత ప్రజలు భయాందోళన చెందారు. ఇటీవల కడలూర్ ఆసుపత్రి ప్రాంగణంలో అనేక కాకులు చనిపోవడం కలకలం సృష్టించింది. ఈ క్రమంలో కంగనాంగుప్పం ప్రాంతంలో ఉదయం నుంచి సుమారు 50 కాకులు చనిపోవడంతో బర్డ్ ఫ్లూ కారణంగా చనిపోతున్నాయా? లేదా మరేదైనా కారణం ఉందా? అని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు, స్థానికులు కోరుతున్నారు.

రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

నామినేషన్‌పత్రం సమర్పిస్తున్న పద్మరాజన్

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ఆరు రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు ప్రకటించిన నేపథ్యంలో గురువారం నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రారంభమైంది. సచివాలయంలో స్వతంత్ర అభ్యర్థి పద్మరాజన్ తన నామపత్రాన్ని సమర్పించారు. అన్ని ఎన్నికల్లోనూ పోటీ చేస్తున్న ఆయన 252వ సారిగా నామపత్రాన్ని దాఖలు చేయడం గమనార్హం. అన్నాడీఎంకే, డీఎంకే పార్టీలు ఇంకా తమ అభ్యర్థులను ప్రకటించకపోవడం గమనార్హం. తిరుచ్చి శివ, ఎన్.ఆర్.ఇళంగో, అందియూర్ సెల్వరాజ్, ఎన్.వి.ఎన్.కనిమొళి సోము, తంబిదురై, జీకే వాసన్‌ల రాజ్యసభ సభ్యత్వకాలం ఏప్రిల్ 2తో పూర్తికానుంది.

నల్లకన్నుకు ప్రభుత్వ లాంఛనాలతో వీడ్కోలు

☛ రాజకీయ ప్రముఖుల ఘన నివాళి ☛ ఆస్పత్రికి పార్థివదేహం అప్పగింత

పార్థివదేహానికి నివాళులర్పిస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్, నటుడు రజనీకాంత్

చెన్నై, న్యూస్‌టుడే: సీపీఐ సీనియర్ నేత, స్వాతంత్ర్య సమరయోధుడు నల్లకన్ను పార్థివదేహానికి పలువురు రాజకీయ ప్రముఖులు, ప్రజలు ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ లాంఛనాలతో ఆయన పార్థివదేహానికి వీడ్కోలు పలికారు. అంతిమయాత్రలో పెద్ద సంఖ్యలో కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. చెన్నైలోని రాజీవ్‌గాంధీ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం మరణించిన నల్లకన్ను పార్థివదేహాన్ని త్యాగరాయనగర్‌లోని సీపీఐ పార్టీ రాష్ట్ర కార్యాలయమైన బాలన్ హౌస్ వద్ద ప్రజల సందర్శనార్థం ఉంచిన విషయం తెలిసిందే. బుధవారం రాత్రికి ముఖ్యమంత్రి స్టాలిన్, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రులు పి.కె.శేఖర్‌బాబు, వేలు, ఎంపీ రాజా, టీవీకే అధ్యక్షుడు విజయ్, నటులు శివకార్తికేయన్, నాజర్ తదితరులు నివాళులర్పించారు. గురువారం మంత్రి అన్బిల్ మహేశ్ పొయ్యామొళి, నటులు రజనీకాంత్, సూర్య, కార్తి, పాండియరాజన్, మన్సూర్ అలీఖాన్, డీఎండీకే ప్రధానకార్యదర్శి ప్రేమలత, ఎండీఎంకే ప్రధానకార్యదర్శి వైగో, టీఎంసీ అధ్యక్షుడు జీకే వాసన్, సీపీఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి బాలకృష్ణన్, మద్రాసు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఆనంద్ వెంకటేశ్, సినీ దర్శకుడు వెట్రిమారన్, విశ్రాంత ఐఏఎస్ అధికారి బాలకృష్ణన్ తదితరులు నివాళులర్పించారు. పార్థివదేహాన్ని మద్రాసు మెడికల్ కాలేజ్‌కు అప్పగించేందుకు అంతిమయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నివాళులర్పిస్తూ... 'వీర వందనం.. వీర వందనం.. జీవితకాల పోరాటయోధుడికి వీర వందనం, లాల్ సలామ్.. లాల్ సలామ్.. జీవితకాల పోరాటయోధుడికి లాల్ సలామ్' అంటూ తమిళంలో ఉద్వేగభరితంగా నినదించారు. తర్వాత 72 తూటాలను పోలీసులు గాల్లోకి పేల్చి ప్రభుత్వ లాంఛనాలతో పార్థివదేహానికి వీడ్కోలు పలికారు. అనంతరం పార్థివదేహాన్ని మద్రాసు మెడికల్ కాలేజ్‌కు అప్పగించారు.

■ ప్రభుత్వ లాంఛనాలతో వీడ్కోలు పలుకుతున్న దృశ్యం ■ అంతిమయాత్ర

ఈసీఆర్‌లో అతి పొడవైన పైవంతెన

⏭ తిరువాన్మియూర్-ఉద్దండి నిర్మాణం
⏭ శంకుస్థాపన చేసిన ముఖ్యమంత్రి

శంకుస్థాపన చేస్తున్న స్టాలిన్

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై ఈస్ట్ కోస్ట్ రోడ్డులో తిరువాన్మియూర్ నుంచి ఉద్దండి వరకు 13.30 కి.మీ మేర రూ.2,100 కోట్ల వ్యయంతో నిర్మితం కానున్న రోడ్డు పైవంతెనకు ముఖ్యమంత్రి స్టాలిన్ శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో నాలుగు వరుసల రోడ్లు, ఎక్స్‌ప్రెస్ హైవేస్ తదితర ముఖ్యమైన రోడ్ల మౌలిక వసతుల ప్రాజెక్టులను పబ్లిక్-ప్రైవేటు భాగస్వామ్యం (పీపీపీ) ద్వారా అమలు చేసేందుకు తమిళనాడు స్టేట్ హైవేస్ అథారిటీ (టీఎన్ఎస్‌హెచ్ఏ)ను 2024లో స్టాలిన్ ఏర్పాటు చేశారు. చెన్నైలో పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ నివారణ చర్యల్లో భాగంగా ఈస్ట్ కోస్ట్ రోడ్డులో తిరువాన్మియూర్ నుంచి ఉద్దండి వరకు నాలుగు వరుసల రోడ్డు పైవంతెనను టీఎన్ఎస్‌హెచ్ఏ ద్వారా ఏర్పాటు చేయనున్నట్లు 2025-26 బడ్జెట్‌లో ప్రకటించారు. ఆ మేరకు 13.30 కి.మీ మేర రూ.2,100 కోట్ల వ్యయంతో పైవంతెన నిర్మాణానికి గురువారం ముఖ్యమంత్రి స్టాలిన్ శంకుస్థాపన చేశారు. హైబ్రిడ్ అన్యూటీ మోడల్ (హెచ్ఏఎం) ద్వారా అమలు చేయనున్న ఈ పైవంతెనను తిరువాన్మియూర్‌లోని ఈసీఆర్-లాటిస్ వంతెన రోడ్డు జంక్షన్‌కు ముందే ప్రారంభించి ఉద్దండిలో ముగిసేలా డిజైన్ చేశారు. దీనిని రెండువైపులా రాకపోకల కోసం 17.25 మీటర్ల వెడల్పు, 5.5 మీటర్ల ఎత్తులో నిర్మించనున్నారు. తిరువాన్మియూర్ ఆర్టీవో కార్యాలయం, నీలాంకరై, అక్కరై వంటి ప్రాంతాల్లో ర్యాంపులు ఏర్పాటు చేయనున్నారు.

గౌరవ ఆచార్యులకు వేతనాల పెంపు

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో పనిచేస్తున్న గౌరవ లెక్చరర్లకు రూ.5వేల చొప్పున వేతనాలు పెంచినట్లు ఉన్నత విద్యాశాఖ మంత్రి కోవి చెళియన్ తెలిపారు. తంజావూర్ జిల్లా తిరువిడైమరుదూర్‌లో కొత్తగా ప్రారంభించిన ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలను ముత్తమిళ్ అరిఞర్ డాక్టర్ కలైజ్ఞర్ కరుణానిధి ఆర్ట్స్, సైన్స్ కళాశాల అని పేరు మార్చారు. ఇందుకుగాను నామఫలకాన్ని గురువారం మంత్రి పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... గౌరవ లెక్చరర్లు 9,646 మందికి రూ.25వేలుగా ఉన్న జీతాన్ని రూ.30వేలకు పెంచినట్లు తెలిపారు. అదేవిధంగా పాలిటెక్నిక్ కళాశాలల్లో తాత్కాలిక ప్రాతిపదికన పనిచేస్తున్న లెక్చరర్లకు కూడా రూ.5వేలు పెంచామని పేర్కొన్నారు. టీచర్స్ సెలక్షన్ బోర్డు నిర్వహించిన పరీక్ష ఫలితాలు బుధవారం వెలువడ్డాయని తెలిపారు. ఇందులో 2700మంది అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఎంపిక చేయనున్నట్లు వెల్లడించారు.

విపత్తు సమయం.. అతివల సాయం!

⏮ అత్యవసర సేవలపై స్వయం సహాయక బృందాలకు శిక్షణ
⏮ స్థానికంగా ప్రజల్ని అవగాహనపరిచి, ఆదుకోవడం బాధ్యత
⏮ హిజ్రాలు సైతం రంగంలోకి

"చెన్నై మహానగరంలో భారీ వర్షాలు, వరదలు, తుపాన్లు, ఇతరత్రా విపత్తులు సంభవించినప్పుడు ఆయా ప్రాంతాలకు ప్రభుత్వ సహాయక సిబ్బంది చేరుకునేందుకు ఆలస్యం కావచ్చు. ఈలోపు అక్కడ ప్రజలకు అండగా నిలిచి వారిని రక్షించే బాధ్యతను, ముప్పు నుంచి తప్పించే బాధ్యతను మహిళలకు అప్పగిస్తున్నారు. స్వయం సహాయక బృందాల్లోని మహిళా సభ్యులకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల్ని నిర్వహిస్తున్నారు. చెన్నై నగరవ్యాప్తంగా విడతలవారీగా ఇవి జరుగుతున్నాయి.

- ఈనాడు-చెన్నై

శిక్షణ తరగతుల్లో మహిళలు

గ్రేటర్ చెన్నై కార్పొరేషన్, ఏషియన్ డెవలప్‌మెంట్ బ్యాంక్ (ఏడీబీ), సంస్థాగత బలోపేతం, సంస్కరణల సహకార సంస్థ (ఐఎస్ఆర్ఎస్), రాష్ట్ర విపత్తు నిర్వహణ ప్రాధికార సంస్థ(టీఎన్ఎస్‌డీఎంఏ) సంయుక్తంగా ఈ శిక్షణలు ఇస్తున్నాయి. విపత్తు తీవ్రతను తగ్గించేలా స్వయం సహాయక బృందాల మహిళలు స్పందించే ప్రధాన కర్తవ్యంతో వారిని నిష్ణాతుల్ని చేస్తున్నారు. అనారోగ్య సమస్యలు, గాయాలైనవారికి ప్రాథమికంగా ఏం చేయాలో నేర్పుతున్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఎలా వ్యవహరించాలి, సహాయం కోసం అత్యవసరంగా ఎవరిని సంప్రదించాలి, ఎప్పుడెప్పుడు ఏమేం చేయాలనేదానిపై అధికారులు రూపొందించిన బుక్‌లెట్‌ను వారికిస్తున్నారు. విపత్తుల తర్వాత చేయాల్సిన కార్యక్రమాలపైనా అవగాహన కల్పించారు. బాధిత కుటుంబాలకు అండగా నిలవడం, వారి బాధను దూరం చేయడం, ప్రభుత్వపరంగా సహాయం అందేలా చూడటంలాంటి బాధ్యతను వారికి అప్పగిస్తున్నారు.

సాంకేతికతపై పట్టు సాధించేలా...

■ వాతావరణ సూచనలు, విపత్తు హెచ్చరికలకు సంబంధించి ఎప్పటికప్పుడు సమాచారం అందుకునేలా ఈ మహిళలకు 'టీఎన్ అలర్ట్' యాప్‌ను వాడే విధానాన్ని వివరించారు. తద్వారా ప్రజల్ని అప్రమత్తం చేయడం, స్థానికంగా ఎలా వ్యవహరించాలో అక్కడున్నవారికి చెప్పేలా తీర్చిదిద్దారు. మరోవైపు విపత్తు సంబంధ అధికారుల సమావేశాల్లోనూ ఈ మహిళలు పాల్గొనేలా ప్రణాళికలు చేస్తున్నారు.

■ కుటుంబాలకు చెందిన ఆధార్, రేషన్‌కార్డులు, ఓటరు గుర్తింపుకార్డులు, విద్యార్హతలు, వ్యాపారాలకు సంబంధించిన విలువైన ధ్రువపత్రాల్ని సురక్షిత ప్రాంతంలో ఉంచుకునేలా స్థానికులకు అవగాహన కల్పిస్తున్నారు. ■ ఇదే తరహా తర్ఫీదును నగరంలో మరుగ్గా ఉండే హిజ్రాలకు సైతం విపత్తు నిర్వహణలపై శిక్షణలు ఇచ్చారు. ఇప్పటికే పలు బ్యాచ్‌లు పూర్తయ్యాయి.

అత్యవసర సేవల గురించి మ్యాప్ ద్వారా వివరిస్తున్న శిక్షకురాలు

గతంలోనూ సత్తా

విపత్తు శిక్షణల కోసం మహిళల్నే ఎందుకు ఎంచుకున్నారనే సందేహం రావొచ్చు. గతంలో చెన్నైలో చోటుచేసుకున్న విధ్వంసకర విపత్తుల సమయాల్లో వారు ప్రదర్శించిన చొరవే ఇందుకు కారణంగా ఉంది. 2015 వరదల తర్వాత చెన్నైలో సుమారు 45 మంది మహిళలకు ఈ తరహా శిక్షణలు ఇచ్చిచూశారు. ఆ తర్వాత వరదల్లో వీరు మంచి ఫలితాల్ని తెచ్చారు. కరోనా సమయంలోనూ పలువురు మహిళలు ముందుకొచ్చి మురికివాడల్లోని కుటుంబాలకు అండగా నిలిచారు. నగరానికి చెందిన నజరేత్ కాలేజ్ విద్యార్థినులు సైతం విపత్తు శిక్షణలు పొంది నగరంలోని వివిధ ప్రాంతాల్లో ప్రజలకు అండగా నిలిచారు.

ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించాలి

మాట్లాడుతున్న షణ్ముగం, జయకుమార్

చెన్నై, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఒకే విడతలో అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాలని కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌ను రాజకీయ పార్టీల ప్రతినిధులు డిమాండ్ చేశారు. శాసనసభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్ గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో చెన్నైలోని ఎం.ఆర్.సి నగర్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో గురువారం సమాలోచన నిర్వహించారు. ఈ సందర్భంగా తాము వెల్లడించిన అభిప్రాయాలను సమాలోచన తర్వాత రాజకీయ పార్టీల ప్రతినిధులు వెల్లడించారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వశీకరన్ మాట్లాడుతూ... సమస్యాత్మక పోలింగ్ బూత్‌లను పర్యవేక్షించాలని, 100శాతం పోలింగ్ నమోదయ్యేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని, నగదు పంపిణీని అడ్డుకునేలా చర్యలు చేపట్టాలని కోరినట్లు తెలిపారు. భాజపా రాష్ట్ర కార్యదర్శి కరాటే త్యాగరాజన్ మాట్లాడుతూ... ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రత్యక్ష పర్యవేక్షణలో కోట్లాది రూపాయలను పలు ప్రాంతాల్లో ఉంచారని, వాటిపై చర్యలు చేపట్టి నగదు పంపిణీని అడ్డుకోవాలని కోరినట్లు తెలిపారు. ప్రధాన పార్టీలు ఓటర్లకు నగదు పంపిణీ చేయడాన్ని అడ్డుకోవాలని, ఒకే విడతగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు చేపట్టాలని కోరినట్లు సీపీఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముగం, టీఎన్‌సీసీ మాజీ అధ్యక్షుడు కేవీ తంగబాలు తెలిపారు. రౌడీల ద్వారా దొంగ ఓట్లు వేసే అవకాశాలు ఉండటంతో పోలింగ్‌కు ముందే రౌడీలను అరెస్టు చేయాలని, ఒకే విడతగా ఎన్నికలు నిర్వహించాలని కోరినట్లు అన్నాడీఎంకే మాజీ మంత్రి జయకుమార్ పేర్కొన్నారు.

వారంలో పార్టీ పేరు ప్రకటన: శశికళ

సైదాపేట, న్యూస్‌టుడే: వారం రోజుల్లో పార్టీ పేరు ప్రకటిస్తానని జయలలిత నెచ్చెలి శశికళ తెలిపారు. ఆమె కొత్త పార్టీ ప్రకటన చేసి జెండా పరిచయం చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో చెన్నై విమానాశ్రయంలో గురువారం విలేకరులతో మాట్లాడుతూ... వారంలోగా పార్టీ పేరు ప్రకటిస్తానని అన్నారు. 2026 అసెంబ్లీ ఎన్నికల్లో పాల్గొంటామని పేర్కొన్నారు. కూటమి గురించి చర్చిస్తున్నామని, మంచి నిర్ణయం ప్రకటిస్తామని తెలిపారు. ఎన్నికలకు తక్కువ సమయమున్నా ఇబ్బంది లేదని, ప్రజలకు తాను బాగా తెలుసని, కావున ఎలాంటి సమస్య ఉండదని చెప్పారు.

జీరో పాయింట్‌కు కండలేరు జలాలు

జీరో పాయింట్‌కు చేరుకుంటున్న నీరు

రెడ్‌హిల్స్, న్యూస్‌టుడే: చెన్నై నగర తాగునీటి అవసరాలు తీర్చేందుకు తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలు 1983లో ఓ ఒప్పందం చేసుకున్నాయి. తెలుగుగంగ పథకం కింద ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఏటా జనవరి నుంచి ఏప్రిల్ వరకు 4 టీఎంసీలు, జులై నుంచి అక్టోబరు వరకు 8 టీఎంసీల నీటిని ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాలో ఉన్న కండలేరు జలాశయం నుంచి తిరువళ్లూర్ జిల్లా పూండి చెరువుకు వదులుతారు. ఇటీవల కురిసిన వర్షాలకు పూండి చెరువు పూర్తిగా నిండటంతో జనవరిలో కండలేరు జలాలు వదల్లేదు. ప్రస్తుతం పూండి చెరువు మినహా చెన్నైకి తాగునీరు అందించే పుళల్, చెంబరంబాక్కం, చోళవరం చెరువుల్లో నీటిమట్టం తగ్గుతోంది. దీన్ని దృష్టిలో ఉంచుకుని మంగళవారం కండలేరు నుంచి విడుదల చేసిన నీరు రాష్ట్ర సరిహద్దులోని ఊత్తుకోట సమీపం తామరైకుప్పం జీరో పాయింట్‌కు గురువారం ఉదయం చేరుకుంది. ప్రజాపనుల శాఖాధికారులు పూలు చల్లి నీటిని ఆహ్వానించారు.

మాంజోలై తేయాకు కార్మికుల ఓట్లు తొలగింపు

టీనగర్: తిరునెల్వేలి జిల్లా అంబసముద్రం నియోజకవర్గంలోని మాంజోలై తేయాకు తోటల్లో పనిచేసే సుమారు 722 మంది కార్మికుల ఓట్లు తొలగించారు. బీబీటీసీ తేయాకు ఎస్టేట్ లీజు ముగియనుండటంతో ఉత్పత్తి ఆగిపోయింది. సుమారు 500 మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఈ నేపథ్యంలో అక్కడి అధికారులు నిర్వహించిన సర్వేలో కేవలం 78 మంది మాత్రమే కొండపై శాశ్వతంగా నివసిస్తున్నారని తేలింది. మిగిలిన 722 మంది కిందకు వలస వెళ్లారని భావించి వారి పేర్లను తొలగించారు. కార్మికులు తమ పాత చిరునామాతోనే ఓటు కావాలని కోరుతుంటారు, అధికారులు మాత్రం వారు ప్రస్తుతం ఉంటున్న కింది ప్రాంతాల చిరునామాతో దరఖాస్తు చేసుకోవాలని సూచిస్తున్నారు. తరతరాలుగా ఇక్కడే ఉంటున్న తమకు ఓటు హక్కు తొలగించడంపై కార్మికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇంతకాలం మాంజోలై ఎస్టేట్ వద్ద ఐదు పోలింగ్ కేంద్రాలుండగా అందులో మూడు మూతపడ్డాయి.

అనుమతి లేకుండా చర్చా వేదికల్లో పాల్గొనరాదు

బుస్సి ఆనంద్

చెన్నై, న్యూస్‌టుడే: అధిష్ఠానం అనుమతి లేకుండా మీడియా చర్చా వేదికల్లో పాల్గొనరాదని నిర్వాహకులకు టీవీకే ప్రధానకార్యదర్శి బుస్సి ఆనంద్ ఆదేశించారు. ఆయన తన ప్రకటనలో... అధిష్ఠానం అనుమతి లేకుండా పార్టీ రాష్ట్ర, జిల్లా నిర్వాహకులు, కార్యకర్తలు ఎవరూ, ఎలాంటి మీడియా చర్చా వేదికల్లో పాల్గొనరాదని తెలిపారు. బహిరంగంగా నిర్వహించే టీవీ కార్యక్రమాలు, చర్చావేదికలు, రేడియో భేటీలు, యూట్యూబ్ తదితర సామాజిక మాధ్యమాలకు ఇంటర్వ్యూలు ఇవ్వడం వంటివాటి గురించి పార్టీ అధిష్ఠానం నుంచి ముందస్తు నిర్ణయాన్ని కచ్చితంగా తీసుకోవాలని పేర్కొన్నారు. ముందస్తు అనుమతి పొందకుండా ఎలాంటి రాష్ట్ర, జాతీయ మాధ్యమ వేదికల్లోను, చర్చా వేదికల్లోనూ పాల్గొనరాదని, ఇంటర్వ్యూలు ఇవ్వరాదని తెలిపారు.

ప్రయాణానికి అనుకూలం.. ప్రచారానికి సౌకర్యం

☛ ఎన్నికలకు సిద్ధమవుతున్న ప్రచార వాహనాలు
☛ కోవైలో తయారీ పనులు ముమ్మరం

ప్రచార వాహనాలను సిద్ధం చేస్తున్న దృశ్యం

– న్యూస్‌టుడే, ట్రిప్లికేన్

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో రాజకీయ పార్టీలన్నీ ఎన్నికల పనుల్లో నిమగ్నమయ్యాయి. ప్రచారానికి పెద్దఎత్తున ఏర్పాట్లు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో అత్యాధునిక సౌకర్యాలతో వాహనాలను సిద్ధం చేసుకుంటున్నాయి. కోయంబత్తూరులో వాహనాల తయారీ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. శివానంద కాలనీలోని 'కోయాస్' ప్రైవేటు సంస్థలో ప్రచార వాహనాలు మెరుగులు దిద్దుకుంటున్నాయి. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్, కేరళ, తమిళనాడు రాష్ట్రాలకు చెందిన అన్ని రాజకీయ పార్టీల నాయకులకు, జాతీయ నాయకులకు ప్రచార వాహనాలను సిద్ధం చేయడంలో పేరుగాంచింది.

వసతులివీ..

వాహనంలో నాయకుల సీట్లు 360 డిగ్రీలు తిరుగుతాయి. సీటుపై కూర్చుని ప్రచారం చేయడానికి, సీటుపై కూర్చుని వాహనంలోకి ప్రవేశించడానికి ఆధునిక హైడ్రాలిక్స్ ఉపయోగిస్తున్నారు. వాహనం మధ్యలో ఉన్న వేదికపై నిలబడి నాయకులు మాట్లాడటానికి వీలుగా రెండు రకాల ఆధునిక సాంకేతికతలను రూపొందిస్తున్నారు. లిఫ్టింగ్ లేకుంటే ఎస్కలేటర్లు అమరుస్తున్నారు.

అద్భుతమైన ధ్వని వ్యవస్థ

సుదూర ప్రయాణంలో విశ్రాంతి తీసుకోవడానికి పడకల వంటి సీటింగ్ రూపొందిస్తున్నారు. సీట్లలో కూర్చున్నప్పుడు కార్యకర్తలు వారిని చూడగలిగేలా ప్రత్యేక లైటింగ్ వ్యవస్థలను ఏర్పాటు చేస్తున్నారు. ప్రసంగం స్పష్టంగా వినిపించేలా అద్భుతమైన ధ్వని వ్యవస్థ(సౌండ్ సిస్టమ్) ఏర్పాటు చేశారు. అంగరక్షకులు, భద్రతా అధికారులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు వాహనం చుట్టూ హ్యాండ్ రెయిల్స్‌తో కూడిన మెట్లను ఏర్పాటు చేస్తున్నారు. వీటిపై 15 మంది సెక్యూరిటీ గార్డులు నిలబడవచ్చు.

ఎల్ఈడీ తెరలు ప్రత్యేకం

లోపల ఏర్పాటు చేసిన అత్యాధునిక సీట్లు

కోయాస్ సంస్థ యజమాని రియాజ్ మాట్లాడుతూ... రానున్న ఎన్నికల కోసం వాహనాల్లో అత్యాధునిక కంప్యూటర్లు, ప్రింటర్లు అమర్చాము. రెండు ఎల్ఈడీ తెరలపై బయట జన సమూహాన్ని చూడవచ్చు. వాహనం వెలుపల పెద్ద ప్రదర్శన తెర (డిస్‌ప్లే స్క్రీన్) కూడా ఏర్పాటుచేశాము. గతంలో టెంపో ట్రావెలర్స్‌ను ప్రచారానికి అనుగుణంగా మలచగా ప్రస్తుతం ఆధునిక సౌకర్యాలతో కూడిన అర్బేనియా వాహనాల్లో సౌకర్యాలు కల్పిస్తున్నాము. అనేక పార్టీల నుంచి ఆర్డర్లు వస్తున్నాయి. జనవరిలోనే ఏడు ప్రచార వాహనాలను తయారుచేసి సంబంధిత పార్టీలకు అప్పగించాం.

క్రీడాకారులకు ఆర్థిక సాయం

సాయం అందుకున్న క్రీడాకారులతో ఉదయనిధి స్టాలిన్, అధికారులు

సైదాపేట, న్యూస్‌టుడే: క్రీడాకారులకు ఆర్థిక సాయం, క్రీడా ఉపకరణాలను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ గురువారం అందజేశారు. స్టాలిన్ నేతృత్వంలోని డీఎంకే ప్రభుత్వం క్రీడలకు పెద్ద పీట వేస్తోంది. అధికారంలోకి వచ్చిన తర్వాత పలు అంతర్జాతీయ పోటీలు చెన్నైలో నిర్వహించింది. తమిళనాడు ఛాంపియన్ ట్రస్టు ఏర్పాటు చేసి క్రీడాకారులకు ఆర్థిక సాయం అందిస్తూ వారిని ప్రోత్సహిస్తోంది. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొనేందుకు క్రీడా ఉపకరణాలు కొనుగోలు చేసేందుకు 35మంది క్రీడాకారిణులు, క్రీడాకారులకు రూ.28.93 లక్షల చెక్కులు, ఉపకరణాలను ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్ గురువారం అందజేశారు.

అసెంబ్లీకి వెళ్లనున్న 30 మంది భాజపా ఎమ్మెల్యేలు

నయినార్

నిర్వాహకులతో చర్చిస్తున్న నయినార్ నాగేంద్రన్

సైదాపేట, న్యూస్‌టుడే: భాజపా నుంచి 30 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీలోకి వెళ్తారని భాజపా రాష్ట్ర అధ్యక్షుడు నయినార్ నాగేంద్రన్ తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో భాజపా ఎన్నికల కార్యకలాపాల కోసం చెన్నై అమైందకరైలోని అయ్యావు మహాల్‌లో రాష్ట్ర ఎన్నికల కార్యాలయం ఏర్పాటైంది. దీనిని గురువారం నయినార్ నాగేంద్రన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఎన్నికల్లో ఎన్డీయే తప్పకుండా విజయం సాధిస్తుందని, భాజపా నుంచి సుమారు 30 మంది ఎమ్మెల్యేలు అసెంబ్లీకి వెళ్తారని పేర్కొన్నారు. ప్రధాని మోదీ మార్చి 1న ఎన్నికల ప్రచారం కోసం రాష్ట్రానికి రానున్నారని, ఆ తర్వాతే అన్నాడీఎంకేతో నియోజకవర్గాల కేటాయింపు చర్చలు ప్రారంభమవుతాయని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికల పనుల గురించి నిర్వాహకులతో చర్చించారు. కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి ఎల్.మురుగన్, భాజపా తమిళనాడు విభాగ కో-ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్‌రెడ్డి, కేంద్ర మాజీ మంత్రి పొన్.రాధాకృష్ణన్, మేనిఫెస్టో కమిటీ అధ్యక్షురాలు తమిళిసై, భాజపా మహిళా మోర్చా అధ్యక్షురాలు వానతీ శీనివాసన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రశ్నపత్రాలపై అభిప్రాయాలు, ఫిర్యాదులు తెలపండి

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్ర పాఠ్యాంశంలో చదివి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ప్రశ్నపత్రాలకు సంబంధించి అభిప్రాయాలు, ఫిర్యాదులను ఇ-మెయిల్ ద్వారా పంపవచ్చని ప్రభుత్వ పరీక్షల విభాగం తెలిపింది. పది, ప్లస్‌టూ విద్యార్థులకు, ప్లస్‌వన్ ఉత్తీర్ణత సాధించని విద్యార్థులకు బోర్డు పరీక్షలు మార్చి 2 నుంచి ఏప్రిల్ 6వ వరకు జరగనున్నాయి. పబ్లిక్ పరీక్షలలో ప్రశ్నపత్రం తప్పుగా ఉన్నా లేదా ప్రశ్నలు తప్పుగా అడిగినా మార్కింగ్ కమిటీ నిర్ణయం ఆధారంగా మెర్సీ మార్క్ ఇస్తారు. విద్యార్థులు ఉపాధ్యాయుల ద్వారా ప్రశ్నపత్రంలోని తప్పులను లేవనెత్తిన తర్వాత పరీక్షల విభాగం పరిశీలించి అందుకుగాను మార్కులను ఇస్తుంది. ఈ నేపథ్యంలో పరీక్షల సమయంలో ప్రశ్నపత్రాల్లోని ప్రశ్నలకు సంబంధించి అభిప్రాయాలు లేదా ఫిర్యాదులు ఉంటే వాటిని dgequestion paperqueries @gmail.com అనే ఇ-మెయిల్‌కు పంపాలని ప్రభుత్వ పరీక్షల డైరెక్టరేట్ ప్రకటించింది. దీని గురించి ప్రభుత్వ పరీక్షల విభాగ డైరెక్టర్ శశికళ అన్ని జిల్లాల ప్రాథమిక విద్యాధికారులకు సర్క్యులర్ పంపారు.

వేదారణ్యంలో ఉప్పు ఉత్పత్తి ప్రారంభం

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉప్పు ఉత్పత్తిలో నాగపట్టినం జిల్లా వేదారణ్యం రెండో స్థానంలో ఉంది. వేదారణ్యం, అగస్తియపల్లి, కటినవయల్, కొడియక్కాడు ప్రాంతాల్లో ఏటా సుమారు 9వేల ఎకరాల్లో ఉత్పత్తి జరుగుతోంది. ఇక్కడ ఈ ఏడాది ఉత్పత్తికి సంబంధించిన పనులు రెండు వారాలుగా జరుగుతున్నాయి. వారం రోజులుగా ఎండలు మండిపోతున్నాయి. ఈ క్రమంలో గురువారం ఉత్పత్తి ప్రారంభమైంది.

ఉప్పు ఉత్పత్తిలో కార్మికులు

(c) eenadu

రంజాన్ వేళలు

ఇఫ్తార్: శుక్రవారం (సా) 6.21
సహర్: శనివారం (ఉ) 5.02

విద్యార్థులకు ల్యాప్‌టాప్‌ల అందజేత

ల్యాప్‌టాప్‌లు అందజేస్తున్న మంత్రి శేఖర్‌బాబు

చెన్నై, న్యూస్‌టుడే: చెన్నై బేసిన్ బ్రిడ్జిలోని డాన్‌బాస్కో పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతున్న 75 మంది విద్యార్థులకు 'ఉలగం ఉంగల్ కైయిల్' పథకం కింద ల్యాప్‌టాప్‌లు అందజేసే కార్యక్రమం గురువారం జరిగింది. ఇందులో మంత్రి పి.కె.శేఖర్‌బాబు పాల్గొని విద్యార్థులకు ల్యాప్‌టాప్‌లు అందజేశారు. కార్యక్రమంలో మేయర్ ప్రియ, కార్పొరేషన్ అధికారులు, డాన్‌బాస్కో పాలిటెక్నిక్ కళాశాల కార్యదర్శి సెబాస్టియన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనుల పరిశీలన

చెన్నై: చెన్నై పెరంబూర్‌లోని మురసొలి మారన్ పార్కులో సీఎండీఏ తరఫున, పెరంబూర్ స్టైమ్ పార్కులో చెన్నై మహానగర పాలకసంస్థ (జీసీసీ) తరఫున రూ.5.45 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను మంత్రి పి.కె.శేఖర్‌బాబు గురువారం పరిశీలించారు. పనులను సకాలంలో పూర్తి చేయాలంటూ అధికారులను ఆదేశించారు. 71వ డివిజన్‌లోని మెట్టుపాళయం, అరుంధతి నగర్ క్రీడా మైదానంలో జీసీసీ తరఫున రూ.1.65 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వెంట మేయర్ ప్రియ, తిరు.వి.క నగర్ ఎమ్మెల్యే తాయగం కవి, మధ్య ప్రాంతీయ డిప్యూటీ కమిషనరు కౌశిక్, కార్పొరేషన్ కౌన్సిలరు పునితవతి ఎత్తిరాజన్, పలువురు అధికారులు ఉన్నారు.

విద్యార్థులు తెలుగులో పరీక్ష రాసే పరిస్థితి రావాలి

ఏఐటీఎఫ్ అధ్యక్షులు సీఎంకే రెడ్డి

ప్రసంగిస్తున్న సీఎంకే రెడ్డి

విల్లివాక్కం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో ఉన్న తెలుగు విద్యార్థులు తెలుగులో పరీక్ష రాసే పరిస్థితి రావాలని, ఇందుకుగాను ఐక్యంగా కృషి చేద్దామని అఖిల భారత తెలుగు సమాఖ్య(ఏఐటీఎఫ్) అధ్యక్షుడు ఆచార్య సీఎంకే రెడ్డి పిలుపునిచ్చారు. ఏఐటీఎఫ్ తరఫున బుధవారం రాత్రి ఉగాది వేడుకలను చెన్నై కొరట్టూర్ అన్నై నగర్‌లోని మోహన్‌గార్డెన్ కల్యాణ మండపంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా సీఎంకే రెడ్డి పాల్గొని మాట్లాడుతూ... రానున్న ఎన్నికలలో ఎన్డీయేను గెలిపిస్తే తెలుగు వారి సమస్యలను పరిష్కరించుకోవచ్చని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో తెలుగువారు విచ్చేయగా పేదలకు సాయం అందజేశారు. ఏఐటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి కేవీ జనార్దనన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీజీ జయకుమార్, భాజపా రాష్ట్ర కో-ఇన్‌ఛార్జి పొంగులేటి సుధాకర్ రెడ్డి, ఉపాధ్యక్షులు చక్రవర్తి, ఆర్‌సీ పాల్ కనకరాజ్, అన్నాడీఎంకే మాజీ మంత్రి బీవీ రమణ, ఏఐటీఎఫ్ ప్రధానకార్యదర్శి నాయకర్ ఆర్ నందగోపాల్, ఉపాధ్యక్షులు డాక్టర్ సీఎంకే కిషోర్, గొల్లపల్లి ఇజ్రాయేల్, భాజపా రాష్ట్ర మీడియా సెల్ అధ్యక్షుడు రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

సబర్బన్ ప్రయాణికులకు స్వల్ప ఊరట

✤ రద్దీ వేళల్లో బస్సు సేవలు పెంపు ✤ అదనపు బోగీలతో నడవనున్న రైళ్లు

తాంబరం స్టేషన్‌లో ప్రయాణికుల రద్దీ

వడపళని, న్యూస్‌టుడే: చెన్నై ఎగ్మోర్ రైల్వే స్టేషనులో 10, 11 ప్లాట్‌ఫారాలు తాత్కాలికంగా మూసి వేసి 20వ తేదీ నుంచి పునరుద్ధరణ పనులు చేపట్టారు. దీంతో చాలా సబర్బన్ రైళ్ల సర్వీసులు రద్దవడం, ఆలస్యంగా నడుస్తుండటంతో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ క్రమంలో ప్రయాణికుల సౌకర్యార్థం సబర్బన్, బస్సు సర్వీసులను రద్దీ వేళల్లో మెరుగు పరిచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని, ఎంటీసీ బస్సుల సేవలు కూడా గురువారం నుంచి అమల్లోకి వస్తాయని దక్షిణ రైల్వే గురువారం ఓ ప్రకటన విడుదల చేసింది.

బస్సుల్లో వారికి ఉచితం

రైలు టికెట్టు, పాస్‌లున్నవారు తాంబరం, బీచ్ స్టేషన్ల మధ్య సెక్రటరియేట్ మీదుగా రద్దీ సమయంలో బస్సుల్లో ఉచితంగా వెళ్లే వీలుంటుంది. ఇందుకోసం అదనంగా 20 బస్సులు నడుస్తాయి. ● తాంబరం నుంచి చెన్నై బీచ్‌కు ఉదయం 06.30 నుంచి 08.43 వరకు ప్రతి ఏడు నిమిషాలకొక సర్వీసు ఉంటుంది. తాంబరం శానిటోరియం, క్రోంపేట, పల్లావరం, త్రిశూలం, గిండి, ఎళిలగం, సెక్రటేరియెట్ మీదుగా ప్యారిస్ కార్నర్ వెళ్తాయి. రైల్వే సీజన్ టికెట్టు, పాస్‌లున్న వారు ఉచితంగా ప్రయాణించొచ్చు. ● తాంబరం రైల్వే స్టేషను నుంచి గిండి, టీనగర్, ఎగ్మోర్, సెంట్రల్ స్టేషను, ప్యారిస్ కార్నర్‌కు ఉదయం పూట 06.51, 07.19, 07.47, 08.08, 08.36 గంటలకు బస్సులు నడుస్తాయి. ● బీచ్ స్టేషను నుంచి సాయంత్రం 5 నుంచి రాత్రి 7.13 గంటల వరకు ప్రతి ఏడు నిమిషాలకొకటి చొప్పున సెక్రటేరియెట్, చేపాక్, అన్నాసాలై, గిండి మీదుగా తాంబరం వెళ్తుంది. ● బీచ్ స్టేషను నుంచి 17.21 నుంచి 19.06 వరకు ప్యారిస్ కార్నర్, సెంట్రల్ స్టేషను, ఎగ్మోర్, టీనగర్, గిండి మీదుగా తాంబరం వెళ్తుంది.

15 బోగీలతో..

తాంబరం-బీచ్ మధ్య అదనంగా 5 బోగీలతో కూడిన 15 బోగీల రైలు ఉదయం, సాయంత్రం పూట నడుస్తుంది. ఈ రైలు తాంబరం, మాంబలం, గిండి, చెన్నై ఎగ్మోర్, బీచ్ స్టేషన్లలో మాత్రమే ఆగుతుంది. ఈ రైలు ఫాస్ట్ లైనులో నడుస్తుంది. ● చెన్నై బీచ్‌లో 17.15కు బయలుదేరి 18.15కు, 17.30 రైలు 18.30, 18.10 రైలు 19.10, 19.10 రైలు 20.10, 20.00 రైలు 21.00 గంటలకు తాంబరం చేరుకుంటుంది. ● తాంబరంలో 06.40కు బయలుదేరి 07.40కి, 07.10 రైలు 08.10, 08.10 రైలు 09.10, 08.55రైలు 09.55, 09.15 రైలు 10.50కి బీచ్ స్టేషనుకు చేరుకుంటుంది.

త్వరలో ప్రత్యామ్నాయ మార్గం

చెన్నై బీచ్, చెన్నై పార్క్ చేరుకోవడానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని అందించేందుకు ఎమ్మార్టీఎస్ రెండో దశ మార్గంలో కొత్తలైన్ సేవలు పూర్తయ్యాయి. మార్చి 10వ తేదీ నుంచి సేవలు ప్రారంభమవుతాయి. ఈ కొత్త లైన్ సెయింట్ థామస్ మౌంట్ మీదుగా తాంబరం, చెన్నై బీచ్ మధ్య రద్దీ సమయంలో బాగా ఉపయోగంగా ఉండనుంది.

చోళన్ ఎక్స్‌ప్రెస్ సమయంలో మార్పు

ఎగ్మోర్ స్టేషన్‌లో రద్దీ సమయంలో సబర్బన్ రైళ్లు ఫాస్ట్ లైన్‌లో నడుస్తాయి. కాబట్టి 22675 చోళన్ ఎక్స్‌ప్రెస్ ఎగ్మోర్‌లో 10.15కి బయలుదేరుతుంది. నెల్లై ఎక్స్‌ప్రెస్ (12632), పొదిగై (12661) రైళ్లు 28 నుంచి తాంబరం టెర్మినల్‌గా సేవలందిస్తాయి. ఎంటీసీ, సీఎంఆర్ఎల్ సంస్థలను రద్దీ సమయంలో అదనపు సర్వీసులు నడపాల్సిందిగా రైల్వే శాఖ విజ్ఞప్తి చేసింది.

'కేసీజీ'లో 'డ్రోన్ డెవలప్‌మెంట్ ఛాలెంజ్-2026'

విజేతలతో నిర్వాహకులు

వడపళని, న్యూస్‌టుడే: కేసీజీ కాలేజ్ ఆఫ్ టెక్నాలజీ నిర్వహించిన 'ఎస్ఏఈఐఎస్ఎస్' డ్రోన్ డెవలప్‌మెంట్ ఛాలెంజ్ (డీడీసీ)-2026లో దేశవ్యాప్తంగా 85 ఫైనలిస్టు జట్లు పాల్గొని అధునాతన మానవరహిత వైమానిక వ్యవస్థలను ప్రదర్శించాయి. ఏరోనాటికల్, ఏరోస్పేస్ ఇంజినీరింగ్ విభాగంతో కలిసి 'ఎస్ఏఈ ఇండియా' దక్షిణ ప్రాంతం ఈ జాతీయ స్థాయి పోటీలను నిర్వహించింది. డీజీసీఏ (చెన్నై) డిప్యూటీ డైరెక్టర్ జనరల్ ఆర్.రాజేంద్రన్, ఇస్రో మాజీ మిషన్ డైరెక్టర్ సుందరమూర్తి టీకే వంటి సీనియర్ అధికారులు కార్యక్రమానికి హాజరయ్యారు. మొదటి రోజున జ్యూరీ ప్యానెల్ ముందు ఎర్గోనామిక్ లెక్కలు, ప్రొపల్షన్ ఆప్టిమైజేషన్, స్ట్రక్చరల్ కాన్ఫిగరేషన్ వంటి వివరణాత్మక సాంకేతిక డిజైన్‌లతో కూడిన నివేదికలు సమర్పించారు. 2, 3 రోజుల్లో బృందాలు ప్రత్యక్ష విమాన ప్రదర్శనలను వెబ్ మిషన్ ప్లాన్ కచ్చితత్వం కోసం ఉన్న డ్రోన్లను పరీక్షించాయి. హిందుస్థాన్ గ్రూప్ సంస్థల ఛైర్మన్ డాక్టర్ ఆనంద్ జాకబ్ వర్గీస్ పాల్గొని ప్రసంగించారు. ముగింపు రోజున విజేతలను ప్రకటించారు.

ప్రభుత్వ ఆఫ్‌సెట్ ప్రింటింగ్ విభాగంలో పలు ఉద్యోగాలకు ఎంపికైన వారికి చెన్నై కలైవానర్ అరంగంలో గురువారం మంత్రి సామినాథన్ నియామకపత్రాలు అందజేశారు. - వేళచ్చేరి, న్యూస్‌టుడే

'వీఐటీ'లో రివేరా-2026 వేడుకలు ప్రారంభం

మారథాన్ ప్రారంభిస్తున్న శేఖర్ విశ్వనాథన్

వేలూర్, న్యూస్‌టుడే: వేలూర్ కాట్పాడి సమీపంలోని వీఐటీ విశ్వవిద్యాలయంలో గురువారం రివేరా-2026 ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా మారథాన్ పోటీలను ఉప కులపతి శేఖర్ విశ్వనాథన్ ప్రారంభించారు. విజేతలకు సాయంత్రం కులపతి జి.విశ్వనాథన్ బహుమతులు అందజేశారు. మారథాన్‌లో 4వేల మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. రివేరా ఉత్సవాలు మార్చి 1వ తేదీ వరకు జరుగనున్నాయి.

హోసూర్‌లో ఘనంగా ఫుడ్ ఫెస్టివల్

వంటకాలను రుచి చూస్తున్న విదేశీయులు

విల్లివాక్కం, న్యూస్‌టుడే: ఎర్రమట్టి, భారీ పరిశ్రమలకు నిలయమైన కృష్ణగిరి జిల్లాలోని హోసూర్‌లో ఆధునిక వ్యవసాయ పద్ధతులు, అంతర్జాతీయ సహకారం ద్వారా దేశ ఆహార భద్రత, రైతుల ఆదాయం మెరుగుపడే విధంగా 'ఇండియా- ఇస్రో రైతు సంగమం' పేరిట బుధవారం ఆహారోత్సవం నిర్వహించారు. మైక్రో ప్రాఫిట్ ఆగ్రో సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వ్యవసాయం, ప్రపంచ నాణ్యతతో కూడిన ఆహార రకాలు ఇలా రెండు ముఖ్యమైన అంశాలు చోటుచేసుకున్నాయి. ఇజ్రాయెల్‌లో ప్రసిద్ధి చెందిన పాకశాస్త్ర నిపుణురాలు రూత్ రుసో పాల్గొని తన వంటలను రుచి చూపించారు. ఫాం నుంచి నేరుగా కోసిన కూరగాయలతో రూత్ రుసో వంటలు సిద్ధం చేశారు.

ప్రజా జీవితంలోకి వస్తే విమర్శలు తప్పవు

మాట్లాడుతున్న అన్నామలై

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: ప్రజా జీవితంలోకి ఎవరొచ్చినా విమర్శలు తప్పవని భాజపా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు అన్నామలై విజయ్‌ను ఉద్దేశించి పేర్కొన్నారు. కోయంబత్తూరు జిల్లా కలపట్టిలో బుధవారం రాత్రి భాజపా తరఫున జరిగిన వీధి ప్రచార సభలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ.. తనను విమర్శించడం తమిళనాడు ప్రజలను విమర్శించడమేనని టీవీకే అధ్యక్షుడు విజయ్ అన్నారని, ప్రజా జీవితంలోకి వస్తే కచ్చితంగా విమర్శలు ఉంటాయని అన్నారు. ఎన్డీయేలో ఓపీఎస్ చేరుతారనే నమ్మకం తనకు ఉందన్నారు. శశికళ కొత్త పార్టీ ప్రారంభించారని, ఎన్నికలకు ఇంకా సమయం ఉందని, ఈలోగా ఏం జరుగుతుందో చూద్దామని చెప్పారు.

విజయ్ సహా అభ్యర్థులంతా డిపాజిట్లు కోల్పోతారు: అర్జున్ సంపత్

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో టీవీకే అధ్యక్షుడు విజయ్ సహా ఆ పార్టీ అభ్యర్థులందరూ డిపాజిట్లు కోల్పోతారని హిందూ మక్కల్ కట్చి అధ్యక్షుడు అర్జున్ సంపత్ విమర్శించారు. తంజావూర్‌లో హిందూ మక్కల్ కట్చి తరఫున శాసనసభ ఎన్నికల పనులపై సమీక్ష సమావేశం గురువారం జరిగింది. ఇందులో పాల్గొన్న అర్జున్‌సంపత్ విలేకరులతో మాట్లాడుతూ... డీఎంకే తనకు అనుకూలంగా ఉన్న అధికారులను ఎన్నికల పనుల్లో పూర్తిగా నిమగ్నం చేస్తోందన్నారు. కోర్టు ఆదేశించిన తర్వాత కూడా తిరుప్పరంకుండ్రం కొండపై దీపం వెలిగించలేకపోతున్నట్లు తెలిపారు. హిందువుల ఓటు బ్యాంకును సృష్టించడానికి మార్చి 15న చెన్నైలో భారీ సమావేశం నిర్వహించనున్నట్లు చెప్పారు. అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న మంత్రి కేఎన్ నెహ్రూ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

28న 'ఆర్‌సీసీ' మాక్ ఆపరేషన్

వడపళని, న్యూస్‌టుడే: భారత విమానాశ్రయాల ప్రాధికార సంస్థ (ఏఏఐ) అనుబంధ సంస్థ అయిన 'ఎయిర్ ట్రాఫిక్ సర్వీసెస్ విభాగం' ఆధ్వర్యంలో పనిచేస్తున్న 'రెస్క్యూ కోఆర్డినేటర్ సెంటర్(ఆర్‌సీసీ)' ఈనెల 28వ తేదీ చెన్నైలో పూర్తి స్థాయి శోధన, రెస్క్యూ-ఎస్ఏఆర్ఈఎక్స్-2026 నిర్వహిస్తోంది. ఈ కార్యక్రమానికి ముందుగా 'సెర్చ్ అండ్ రెస్క్యూ ఆపరేషన్ల'పై గురువారం మీనంబాక్కంలోని హోటల్ ట్రైడెంట్‌లో ప్రత్యేక సమావేశం జరిగింది. డీజీసీఏ, ఎయిర్‌లైన్ ఆపరేటర్లు, విమానాశ్రయ ఆపరేటర్లు, రక్షణ విభాగం, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, ఇస్రో, ఎన్డీఆర్ఎఫ్‌తో పాటు పలు సంస్థలకు చెందిన ప్రముఖులకు కార్యాచరణ సవాళ్లు, ఉత్తమ పద్ధతులపై చర్చించడానికి ఈ సమావేశం ఓ వేదికగా నిలిచింది. ఈ ఏడాది విమనాశ్రయం వెలుపల జరిగే విమాన ప్రమాదాన్ని అనుకరించే ఎస్ఏఆర్ఈఎక్స్-2026 నిర్వహణ బాధ్యతను చెన్నైలోని రెస్క్యూ కోఆర్డినేషన్ సెంటర్‌కు అప్పగించినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ మాక్ ఆపరేషన్ చెన్నై వండలూరులోని బీఎస్ అబ్దుల్ రెహమాన్ క్రెసెంట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ మైదానంలో జరుగనుంది.

135 మందికి కృత్రిమ పాదాల పంపిణీ

కృత్రిమ పాదాలు, దివ్యాంగులతో సంస్థల ప్రతినిధులు

అన్నానగర్, న్యూస్‌టుడే: దిండుగల్‌లో జరిగిన 'కెవిన్స్ వాక్ ఇండియా' కార్యక్రమంలో 135మందికి కృత్రిమ పాదాలు అందజేశారు. కెవిన్స్ కేర్, ఫ్రీడమ్ ట్రస్ట్ సంయుక్తంగా బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో సీఎస్ఆర్ నిధులతో వీటిని పంపిణీ చేసినట్లు ఆ సంస్థల ప్రతినిధులు ప్రకటనలో తెలిపారు. కెవిన్స్ కేర్ బిజినెస్ హెడ్ శ్రీవాత్సన్ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

మంత్రిపై కేసు నమోదు చేయాలని పిటిషన్

ప్యారిస్, న్యూస్‌టుడే: ప్రధాని గురించి సామాజిక మాధ్యమాల్లో అనుచిత పోస్టు చేసిన మంత్రి మనోతంగరాజ్‌పై కేసు నమోదుకు ఆదేశించాలని కోరుతూ మద్రాసు హైకోర్టు మదురై ధర్మాసనంలో భాజపా తూత్తుకుడి న్యాయవాద విభాగ అధ్యక్షుడు నీది పాండియన్ దాఖలు చేసిన పిటిషన్‌లో మంత్రి మనో తంగరాజ్ తన ఫేస్‌బుక్‌లో ఎప్‌స్టీన్ ఫైల్స్‌లో ప్రధాని మోదీ ఫొటో ఉన్నట్లు వీడియో పోస్టు చేశారని తెలిపారు. అది నకిలీదని పేర్కొన్నారు. ఇందుకు సంబంధించి మంత్రిపై చర్యలు చేపట్టాలని కోవిల్పట్టి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశానని, అయితే పోలీసులు కేసు నమోదు చేయలేదని తెలిపారు. తన ఫిర్యాదు మేరకు మంత్రిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేసేలా ఆదేశాలివ్వాలని కోరారు. ఈ పిటిషన్‌ను బుధవారం జస్టిస్ శ్రీమతి విచారించి.. కోవిల్పట్టి పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టరు జవాబివ్వాలని ఆదేశించి తదుపరి విచారణను మార్చి 12కి వాయిదా వేశారు.

21 లక్షల కొత్త రేషన్‌కార్డులు జారీ

ఆర్కేనగర్, న్యూస్‌టుడే: రాష్ట్రంలో 2021 నుంచి ఇప్పటివరకు 21 లక్షల కొత్త రేషన్‌కార్డులు మంజూరు చేసి అందజేశామని ఆహారశాఖ మంత్రి చక్రపాణి తెలిపారు. దిండుగల్ జిల్లా కళ్లిమందయంలో గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు సంక్షేమ సాయం అందజేసి పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ... కొత్త రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకునే అర్హులకు కార్డులు జారీ చేసే పనులు సజావుగా సాగుతున్నట్లు తెలిపారు. గత డిసెంబరులో దరఖాస్తు చేసుకున్న వారికి స్మార్ట్‌కార్డుల పంపిణీ పనులు యుద్ధప్రాతిపదికన జరుగుతున్నాయని చెప్పారు.

హిందూ కళాశాలలో ముగిసిన కార్యశాల

శిక్షకురాలు గజగౌరికి జ్ఞాపిక అందజేస్తున్న కళాశాల అధ్యాపకులు

గిండి, న్యూస్‌టుడే: చెన్నై పట్టాభిరాంలోని ధర్మమూర్తి రావుబహదూర్ కలవల కణ్ణన్ చెట్టి హిందూ కళాశాలలో తెలుగుశాఖ ఆధ్వర్యంలో 'రీడింగ్ వెల్, స్పీకింగ్ బెటర్' అంశంపై మూడు రోజులపాటు జరిగిన కార్యశాల గురువారం ముగిసింది. ఆకాశవాణి విశ్రాంత ఉద్యోగి బి.గజగౌరి పాల్గొని విద్యార్థులకు శిక్షణ ఇచ్చారు. కార్యశాల ముగింపు సందర్భంగా విద్యార్థులకు ధ్రువపత్రాలు అందజేశారు. అదేవిధంగా బుధవారం కళాశాలలో కామర్స్ ల్యాబ్ 11వ వార్షికోత్సవం నిర్వహించారు.

దావా సమన్లు

మహారాజశ్రీ గుంటూరు 4వ అదనపు సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఓ.యస్. నెం. 249/2022

బిట్వీన్ :
నాగసాయి లక్ష్మీ సాహితి అమర. ...వాది
మరియు
అమర వెంకట మాధవి వగైరాలు ...ప్రతివాదులు టు,
10వ ప్రతివాది:కొత్త రూపావతి,భర్త.రామనాథ్, నివాసం.నెం30, హంసచిత్ర, చిత్ర టౌన్ షిప్, దర్గా రోడ్డు,జమిన్ పాలవరం, చెన్నై-43
పై నెంబరు దావాలో 10వ ప్రతివాది అయిన మీకు సమన్లు నిమిత్తం ది.**05-03-2026**నకు వాయిదా వేసినారు.కావున వాయిదా రోజు ఉ.గం.**10-30**ని.లకు పై కోర్టు వారి యెదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమందు విచారించి తీర్మానించ బడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు ప్రకారం)
వాయిదా తేది:**05-03-2026**

చింతలపాటి వేంకట రామయ్య, వాది తరపు అడ్వకేట్,
2/10 బ్రాడీపేట, గుంటూరు, సెల్.97014 44860

కాలుష్య నియంత్రణకు ఐఐటీఎం పరిశోధనలు

వడపళని, న్యూస్‌టుడే: పునరుత్పాదక శక్తితో జీరో ఎమిషన్ ట్రక్ (జడ్‌ఈటీ) ఛార్జింగ్ మౌలిక సదుపాయాలను శక్తివంతం చేసేందుకు 'ఐఐటీ మద్రాస్' అధ్యయనం, ఆచరణాత్మకమైన, ఆర్థికంగా లాభదాయకమైన రోడ్ మ్యాపును విడుదల చేసింది. పరిశ్రమ వాటాదారులు, విధాన రూపకర్తల కోసం సమగ్ర హ్యాండ్ బుక్‌ను కూడా విడుదల చేసింది. అధ్యయనం, హ్యాండ్‌బుక్‌ను ఐఐటీ మద్రాస్‌లోని ఇంజినీరింగ్ డిజైన్ విభాగంలోని సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఇన్ ఎనర్జీ అండ్ టెలికమ్యూనికేషన్స్ (సీఈఈటీ), సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ జీరో ఎమిషన్ ట్రక్కింగ్ (సీఓఈజడ్ఈటీ) అభివృద్ధి చేశాయని ఐఐటీ గురువారం ఓ ప్రకటనలో పేర్కొంది. ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలు తెలిపే హ్యాండ్‌బుక్ వీడియోను కూడా విడుదల చేసింది. వీడియోను https://drive.google.com /file/d/1aVLJGDndSPu0-phlRy7wL7bAryjufkkH /view? usp=sharing లింకు ద్వారా డౌన్‌లోడు చేసుకోవచ్చు. హ్యాండ్ బుక్ గురించి ఐఐటీ ఆచార్యులు, డైరెక్టర్ వి.కామకోటి మాట్లాడుతూ.. మన దేశం జీరో ఎమిషన్ ట్రక్కింగ్‌కు మారుతున్నందున, స్థిరమైన డీకార్బనైజేషన్‌కు జడ్ఈటీ ఛార్జ్ పార్కులు అవసరం అని పేర్కొన్నారు. దేశంలో లాజిస్టిక్ రంగం ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని, రోడ్డు ద్వారా దాదాపు 65శాతం సరకు రవాణాను నిర్వహిస్తోందని, జీడీపీలో ఐదు శాతానికి దగ్గరగా ఉంటోందని ఐఐటీ మద్రాస్ సీఓఈజడ్ఈటీ ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్, ఆచార్యులు సీఎస్ శంకర్ రామ్ తెలిపారు.

మఠాల భూముల్లో ఆక్రమణలు తొలగించాలి

మద్రాసు హైకోర్టు

ప్యారిస్, న్యూస్‌టుడే: రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆధీన మఠాలకు చెందిన స్థలాల్లో ఆక్రమణలను మూడు నెలల్లోగా తొలగించాలని దేవాదాయశాఖకు మద్రాసు హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది. సేలంకి చెందిన తిరుత్తొండర్ ఫౌండేషన్ ట్రస్టీ రాధాకృష్ణన్ దాఖలు చేసిన పిటిషన్‌లో.. తూత్తుకుడి జిల్లా నెడుంకుళంలో ఉన్న సెంగోల్ ఆధీన మఠానికి చెందిన స్థలాలు తూత్తుకుడి, తిరునెల్వేలిలో ఉన్నాయని, అవి ఆక్రమణలకు గురయ్యాయని, వాటిని స్వాధీనం చేసుకోవాలని దేవాదాయశాఖను ఆదేశించాలని కోరారు. ఈ పిటిషన్‌ను ఇదివరకు విచారించిన మదురై ధర్మాసనం.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని ఆధీన మఠాలకు చెందిన ఆస్తుల ప్రస్తుత పరిస్థితి గురించి తెలుసుకునేందుకు అన్ని ఆధీన మఠాలను, మఠాధిపతులను కేసులో చేర్చుతూ ఉత్తర్వులు ఇచ్చింది. అదేవిధంగా ఈ కేసు మద్రాసు హైకోర్టుకి బదిలీ అయింది. ఈ నేపథ్యంలో ఈ కేసు బుధవారం విచారణ జరిపిన న్యాయమూర్తులు జస్టిస్ ఎస్ఎం సుబ్రమణియం, జస్టిస్ కుమరప్పన్ ధర్మాసనం.. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఆధీన మఠాలకు చెందిన స్థలాల్లో ఆక్రమణలను 12 వారాల్లోగా తొలగించాలని దేవాదాయశాఖను ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

తిరుప్పరంకుండ్రం ఆలయంలో భద్రతా ఏర్పాట్ల పరిశీలన

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పరంకుండ్రం ఆలయాన్ని ప్రధాని నరేంద్ర మోదీ దర్శించనున్న నేపథ్యంలో జాతీయ భద్రతా విభాగ అధికారులు భద్రతా ఏర్పాట్లను పరిశీలించారు. మదురైలో మార్చి 1వ తేదీ జరుగనున్న ఎన్డీయే ఎన్నికల ప్రచార సభలో ప్రధాని మోదీ పాల్గొననున్నారు. అనంతరం మదురై ఎయిమ్స్ నిర్మాణం, కొత్త రైల్వేస్టేషన్‌లు, రహదారుల ప్రారంభోత్సవంలో పాల్గొననున్నారు. ఇందుకుగాను మండోలా నగర్‌లో ప్రభుత్వ కార్యక్రమం, రాజకీయ కార్యక్రమానికి వేదికలు ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి. ఇందుకు సంబంధించి మదురై జిల్లా కలెక్టరు ప్రవీణ్‌కుమార్, పోలీసు కమిషనరు లోకనాథన్, ఎస్పీ అరవింద్ తదితరులతో కూడిన బృందం తనిఖీ చేసి నివేదిక దాఖలు చేసింది. ఇందుకు జాతీయ భద్రతా విభాగం ఆమోదం తెలపకపోవడంతో ప్రభుత్వ కార్యక్రమాన్ని విమానాశ్రయం వద్ద నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఇందుకు ప్రత్యేకంగా వేదిక ఏర్పాటు చేస్తున్నారు. అదేవిధంగా ప్రధాని మోదీ తిరుప్పరంకుండ్రం మురుగన్ ఆలయాన్ని దర్శించనున్నారు. ఈ క్రమంలో ఆలయంలో భద్రతా ఏర్పాట్లను బుధవారం జాతీయ భద్రతా విభాగానికి చెందిన 8 మందితో కూడిన అధికారుల బృందం పరిశీలించింది. అదేవిధంగా పోలీసు కమిషనరు లోకనాథన్, డిప్యూటీ కమిషనరు ఇనికో దివ్యన్‌తో చర్చించారు.

యథాతథంగా రైళ్ల సేవలు

వడపళని, న్యూస్‌టుడే: దిల్లీ కిషన్‌గంజ్ స్టేషను వద్ద ఇంటర్ లాకింగు పనులు రద్దయిన కారణంగా రైళ్ల దారి మళ్లింపు లేకుండా యథాతథంగానే నడుస్తాయని దక్షిణ రైల్వే ప్రకటనలో తెలిపింది. ● 16032 శ్రీ వైష్ణోదేవి కత్రా-డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్ అండమాన్ ఎక్స్‌ప్రెస్ 27న 22.30కు బయలుదేరే రైలు మామూలు మార్గంలోనే నడుస్తుంది. గతంలో పేర్కొన్నట్టుగా జింద్, గోహన, సోనిపట్, న్యూదిల్లీ మీదుగా వెళ్లదు. ● 16778 వైష్ణోదేవి కత్రా-తిరునెల్వేలి నవయుగ ఎక్స్‌ప్రెస్ 26న 22.30కి బయలుదేరే రైలు ఎప్పటిలాగా నడుస్తుంది. షాకుర్ బస్తి, దయాబస్తి, పటేల్ నగర్, దిల్లీ సఫ్దర్‌జంగ్, ఓక్లా స్టేషన్ల మీదుగా నడవదు.

వీక్లీ ప్రత్యేక సర్వీసులు పొడిగింపు..

● 02841 షాలిమార్‌లో మార్చి 2, 9, 16, 23, 30 తేదీలు (సోమ) 18.30కి బయలుదేరి మరుసటి రోజు 23.30కి డాక్టర్ ఎంజీఆర్ చెన్నై సెంట్రల్‌కు వస్తుంది. ● 02842 చెన్నై సెంట్రల్‌లో మార్చి 4, 11, 18, 25 ఏప్రిల్ 1 తేదీలు (బుధ) 04.30కి బయలుదేరి మరుసటి రోజు 11.20 గంటలకు షాలిమార్ చేరుకుంటుంది. రిజర్వేషన్లు కూడా అందుబాటులో ఉన్నాయి.

మెట్రో మార్గంలో రెండో విడత తనిఖీలు పూర్తి

వడపళని, న్యూస్‌టుడే: పూందమల్లి నుంచి వడపళని వరకు మెట్రో రైలు ప్రాజెక్టు రెండో దశ నాలుగో మార్గంలో బెంగళూరులోని సదరన్ సర్కిల్ రైల్వే సేఫ్టీ(సీఆర్ఎస్) కమిషనర్ ఏఎం చౌదరి ఆధ్వర్యంలోని బృందం మంగళ, బుధవారాలు రెండో విడత తనిఖీలు నిర్వ హించింది. ప్రయాణికుల కార్యకలాపాలకు సీఆర్ఎస్ నుంచి ఆమోదం తప్పనిసరి అని, ఒకట్రెండు రోజు ల్లో వారినుంచి ఆమోదం అందుతుందని సీఎంఆర్ఎల్ అధికారులు భావిస్తున్నారు. మంగళవారం జరిగిన స్పీడ్ ట్రయల్స్‌లో పూందమల్లి నుంచి పోరూర్ వరకు గంటకు 40 నుంచి 80 కిలోమీటర్లు, పోరూర్ నుంచి వడపళని వరకు 40 కి.మీ వేగంతో నడిచాయి. మార్గం లో సిగ్నలింగ్ వ్యవస్థ పనితీరు కూడా బృందం పరిశీలించింది.

డిమాండ్ల సాధనకు మంత్రిని కలిసిన ఆలయాల ఉద్యోగులు

వేళచ్చేరి, న్యూస్‌టుడే: తమిళనాడు ఆల య కార్మికులు, ఉద్యోగు ల ప్రత్యేక సమావేశం గతేడాది అక్టోబర్ 11న చెన్నైలో జరిగిం ది. ఆ సమావేశంలో ఆలయ సిబ్బంది, కార్మికుల డిమాండ్ల సాధనకు తీర్మానాలను ఆమోదించి రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శేఖర్‌బాబుకు అందజేశారు. అయితే ఇంతవరకు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. దీంతో గురువారం మంత్రి శేఖర్‌బాబును కలిశారు. ఆలయాల్లో పనిచేసి పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు కరవు భత్యం అందజేయాలని, నెలకు రూ.5వేల పింఛను ఇవ్వాలని, ఆల య ఆదాయంలో 40శాతం సాధారణ నిధిగా అందజేయాలని మొదలైన డిమాండ్లతో మంత్రికి వినతి పత్రం అందజేశారు. డిమాండ్లను సీఎం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

అంబేడ్కరియం పుస్తకాల విడుదల



విడుదల చేసిన పుస్తకాలతో స్టాలిన్, తిరుమావళవన్ తదితరులు

చెన్నై: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేడ్కర్ రచనలు, ప్రసంగాలు, డాక్యుమెంట్లతో కూడిన 50 భా గాలను 'అంబేడ్కరియం' పేరిట వీసీకే ఉప ప్రధానకార్యదర్శి గౌతమ సన్నా సంకలనం చేశారు. 23వేల పేజీలు కలిగిన ఈ పుస్తకాలను జనవరి 30న ఎగ్మోర్ మ్యూజియంలో వీసీకే అధ్యక్షుడు తిరుమావళవన్ ఆవిష్కరించా రు. ఈ నేపథ్యంలో ఆ పుస్తకాలను సచివాలయంలో గురువారం ముఖ్యమంత్రి స్టాలి న్ విడుదల చేశారు. కార్యక్రమంలో తిరుమావళవన్, ఎమ్మెల్యే బాలాజీ పాల్గొన్నారు.

ప్రజాపనులశాఖ భవనాలు ప్రారంభం

చెన్నై, న్యూస్‌టుడే: వేలూర్‌లోని క్రిస్టియన్ మెడికల్ కాలేజ్ (సీఎంసీ) ఆస్పత్రికి చికిత్సలు, విద్యా అడ్మిషన్ల కోసం, పని చేసేందుకు వచ్చేవారి బస సౌకర్యార్థం వేలూర్ జిల్లా పెరుముగై గ్రామంలో 250 పడకల వసతి కలిగిన కలైజ్ఞర్ సెంటినరీ వసతి గృహాన్ని నిర్మించారు. దానిని సచివాలయం నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి స్టాలిన్ ప్రారంభించా రు. అదేవిధంగా చెన్నై సైదాపేట్టైలోని తాండర్ నగర్‌లో ప్రభుత్వ ఉద్యోగుల కోసం 'సి' టైప్ నివాసాల బహుళంతస్తుల భవనాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు.

పాఠశాల విద్యాశాఖ భవనాలు...

చెన్నై: పాఠశాల విద్యాశాఖ తరఫున 35 జిల్లాల్లో 217 ప్రభుత్వ పాఠశాలల్లో 1,232 తరగతి గదులు, 9 ల్యాబ్‌లు, 24 తాగునీటి వసతులు, 60 మరుగుదొడ్లు, 500 మీటర్ల ప్రహరీ, పబ్లిక్ లైబ్రరీ తరఫున రాణిపేట్టై సెంట్రల్ లైబ్రరీ, కార్యాలయం భవనం వంటివాటిని నిర్మించారు. వాటిని సచివాలయం నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి ప్రారంభించారు. కడలూర్‌లో నిర్మించనున్న అంజలై అమ్మాళ్ స్మారక భవనానికి శంకుస్థాపన చేశారు.

జలవనరులశాఖ తరఫున...

చెన్నై: జలవనరులశాఖ తరఫున వేలూర్ జిల్లా కోయిల్‌మలైయారు నదిపై చిన్న ఆనకట్టను నిర్మించే పనులకు సచివాలయం నుంచి వర్చువల్‌గా ముఖ్యమంత్రి గురువారం శంకుస్థాపన చేశారు. రాణిపేట్టై జిల్లా తిరుమలైచేరి, పుదుపాడి గ్రామాల వద్ద పునరుద్ధరించిన పాలారు ఆనకట్టనూ అందుబాటులోకి తీసుకొచ్చారు. చెంగల్పట్టు జిల్లా మధురాంతకం చెరువు ఘనపరిమాణాన్ని పెంచేలా లోతు పెంచి, స్పిల్‌వేను ఏర్పాటు చేయగా వాటిని ప్రారంభించారు.

ప్రసంగాలతో మార్మోగిన సాహితీ సదస్సు

సదస్సులో పాల్గొన్న ఆచార్యులతో విస్తాలి శంకరరావు

టీనగర్, న్యూస్‌టుడే: మద్రాసు విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ఆధ్వర్యంలో 'మాస్టర్ శార్వరి సాహిత్యం - సమాలోచన' అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సాహితీ సదస్సు బుధవారం ప్రారంభమైన విషయం తెలిసిందే. రెండో రోజైన గురువారం పలువురి ప్రసంగాలు, పరిశోధక పత్రాల సమర్పణతో కార్యక్రమం సాగింది. సదస్సులో మొత్తం ఆరు సమావేశాలు జరగ్గా 36 మంది పరిశోధకులు తెలుగు, తమిళం, ఆంగ్ల భాషల్లో తమ పత్రాలను సమర్పించారు. డా.మాదా శంకరబాబు అధ్యక్షతన మొదటి సమావేశం, డా.చిందాడ చిన్నోడు అధ్యక్షతన రెండు, డా.జడా సుబ్బారావు అధ్యక్షతన మూడు, మధ్యాహ్నం తర్వాత డా.పాండురంగం కాళియప్ప అధ్యక్షతన నాలుగు, డా.కుమ్మెత లక్ష్మీనారాయణ రెడ్డి అధ్యక్షతన ఐదు, డా.మామిడి మురళి అధ్యక్షతన ఆరో సమావేశం జరిగింది. ఆచార్య విస్తాలి శంకరరావు అధ్యక్షతన సదస్సు రెండో రోజు ప్రారంభం, ముగింపు కార్యక్రమాలు జరిగాయి. డా.విశ్వర్షి వాసిలి వసంతకుమార్, డా.జొన్నలగడ్డ వెంకటరమణ, డా.జీవీజీకే మూర్తి తదితరులు పాల్గొన్నారు.

(c) eenadu

కాదల్ రీసెట్ రిపీట్ ట్రైలర్ విడుదల

చెన్నై, న్యూస్‌టుడే: విజయ్‌కుమార్ దర్శకత్వంలో మదుంకేశ్, జియా శంకర్ జంటగా నటించిన చిత్రం 'కాదల్ రీసెట్ రిపీట్'. ఇందులో మలయాళ అగ్రనటుడు అర్జున్ అశోకన్ ఓ ముఖ్యమైన పాత్రలో నటించారు. ఎం.ఎస్.భాస్కర్, జయప్రకాశ్, విజీ చంద్రశేఖర్ తదితరులు ఇతర నటీనటులు. మార్చి 6న చిత్రం విడుదల కానున్న నేపథ్యంలో ట్రైలర్‌ను చిత్రబృందం విడుదల చేసింది.

మెంటల్ మనదిల్ ఫస్ట్ సింగిల్ లిరికల్ వీడియో...

చెన్నై: సెల్వరాఘవన్ దర్శకత్వంలో జీవీ ప్రకాశ్‌కుమార్, మాధురి జైన్ జంటగా నటిస్తున్న చిత్రం 'మెంటల్ మనదిల్'. సీత ఓ ముఖ్యమైన పాత్రలో నటిస్తున్నారు. జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించి పేరలల్ యూనివర్స్ పిక్చర్స్ పతాకంపై చిత్రాన్ని నిర్మిస్తున్నారు. చిత్రం ఫస్ట్ సింగిల్ 'ఉయిరే ఉయిరే' లిరికల్ వీడియోని చిత్ర బృందం విడుదల చేసింది. ఈ పాటను దర్శకుడు సెల్వరాఘవన్ రాయగా జీవీ ప్రకాశ్‌కుమార్ సంగీతం అందించారు. నేపథ్య గాయకుడు కపిల్ కపిలన్ పాడారు.

ఓ సన్నివేశంలో జీవీ ప్రకాశ్‌కుమార్, మాధురి జైన్

సంబరాల్లో చిత్రబృందం

సెట్‌లో ఇవానా పుట్టినరోజు వేడుకలు

చెన్నై: రాజేశ్ దర్శకత్వంలో జీవా కథానాయకుడిగా నటించిన చిత్రం 'జాలియా ఇరుంద ఒరుత్తన్'. దీనిని వేసవి సెలవులకు విడుదల చేయనున్నట్లు ఇప్పటికే ప్రకటించారు. ఈ నేపథ్యంలో నాయిక ఇవానా పుట్టినరోజు వేడుకలను సెట్‌లో చిత్రబృందం నిర్వహించింది. ఇందుకు సంబంధించిన ఫొటోలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుంది.

దేవాదాయశాఖ ప్రాజెక్టులకు శంకుస్థాపన

చెన్నై, న్యూస్‌టుడే: దేవాదాయ, ధర్మాదాయశాఖ తరఫున దిండుగల్ జిల్లా పళనిలోని దండాయుధపాణి స్వామి ఆలయంలో భక్తుల సౌకర్యార్థం వసతి గృహాలు, తూత్తుకుడి జిల్లా తిరుచెందూర్‌లోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయానికి సముద్ర అలల తాకిడిని తట్టుకునేలా ప్రహరీ, తిరువళ్లూర్ జిల్లా తిరుత్తణిలోని సుబ్రహ్మణ్యస్వామి ఆలయంలో ప్రస్తుత ఘాట్ రోడ్డు వెంబడి కొత్త రోడ్డు నిర్మించనున్నారు. తిరుచ్చి జిల్లా సమయపురంలోని మారియమ్మన్ ఆలయంలో భక్తుల సౌకర్యార్థం కొల్లిడం నది నుంచి ప్రతిరోజు 10 లక్షల లీటర్ల నీటిని తరలించే పనులు చేపట్టనున్నారు. తెన్కాశి, ఈరోడ్, కోయంబత్తూర్, తంజావూర్, తిరువణ్ణామలై, తేని, మదురై, శివగంగై జిల్లాల్లోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రాల్లో పునరుద్ధరణ పనులు, వసతులను కల్పించనున్నారు. ఈ పనుల నిమిత్తం సచివాలయం నుంచి ముఖ్యమంత్రి గురువారం వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. పలు జిల్లాల్లో 21 ఆలయాల్లో పూర్తయిన 65 పనులను వినియోగంలోకి తీసుకొచ్చారు.



శంకుస్థాపన చేస్తున్న ముఖ్యమంత్రి స్టాలిన్

పరిశ్రమలశాఖ ప్రాజెక్టులకు...

చెన్నై: తిరునెల్వేలి జిల్లా రెడ్డియార్‌పట్టి, విరుదునగర్ జిల్లా కూరైగుండు, ఈరోడ్ జిల్లా గంగాపురంలోని సుమారు 1,800 మంది సమాచార సాంకేతిక నిపుణులకు ఉద్యోగావకాశాలు కల్పించేలా టైడల్ నియో పార్కులను ఏర్పాటు చేయనున్నారు. వాటికి సచివాలయం నుంచి గురువారం ముఖ్యమంత్రి వర్చువల్‌గా శంకుస్థాపన చేశారు. కాంచీపురం జిల్లా శ్రీపెరుంబుదూర్ సిప్కాట్ ఇండస్ట్రియల్ పార్కులోని ఉన్నత సాంకేతిక ప్రత్యేక ఆర్థిక మండలిలో 823 మందికి ఉద్యోగావకాశాలు కల్పించేలా తైవాన్ దేశానికి చెందిన ఏఐడాా సెమీ కండక్టర్ సంస్థ మెమొరీ చిప్‌ల తయారీ ప్లాంట్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఐటీఈఎం సహకారంతో ఏరోస్ జెన్ ఏఐ సంస్థ రాష్ట్రంలో రూపొందించిన లార్జ్ లాంగ్వేజ్ వాయిస్ మోడల్స్ ప్రాజెక్టును వర్చువల్‌గా ప్రారంభించారు.

అంటరానితనం నిర్మూలనకు పోరాడిన రెట్టైమలై శీనివాసన్ భౌతికకాయాన్ని ఖననం చేసిన ఓట్టేరి శ్మశానవాటిక ఉన్న బ్రిక్లిన్ రోడ్డుకు 'రెట్టైమలై శీనివాసన్ సాలై'గా చెన్నై మహానగర పాలకసంస్థ పేరు పెట్టింది. ఈ నామఫలకాన్ని సచివాలయం నుంచి ముఖ్యమంత్రి స్టాలిన్ గురువారం వర్చువల్‌గా ఆవిష్కరించారు.

- న్యూస్‌టుడే, చెన్నై

ప్రధానిపై చర్యలు తీసుకోగలరా?

ఈడీకి అప్పావు ప్రశ్న

టీనగర్, న్యూస్‌టుడే: సహారా డెయిరీ కేసులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై, విద్యుత్ శాఖకు బొగ్గు సరఫరా చేసిన వ్యవహారంలో అదానీపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ చర్యలు తీసుకోగలరా అని శాసనసభ స్పీకర్ అప్పావు ప్రశ్నించారు. గురువారం తిరునెల్వేలిలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వ హయాంలో తమిళనాడులో జరిగిన వివిధ అవినీతి అక్రమాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ అనేక ఫైళ్లను గవర్నర్‌కు పంపామని గుర్తు చేశారు. కానీ, ఆయన ఒక్క ఫైలుపై కూడా సంతకం చేయలేదని ఆరోపించారు. కనీసం ఒక్క కేసులో కూడా విచారణకు గవర్నర్ అనుమతి ఇవ్వలేదని ఆయన మండిపడ్డారు. అదేవిధంగా 2011-12 కాలంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో మోదీ సహారా సంస్థ నుంచి రూ.25 కోట్లు తీసుకున్నట్లు ఆరోపణలు ఉన్నాయని, మరి ఈడీ దీనిపై నోటీసులు ఇవ్వగలరా? అని ప్రశ్నించారు. అదేవిధంగా అన్నాడీఎంకే హయాంలో బొగ్గు సరఫరాలో జరిగిన అవినీతి వల్ల విద్యుత్ బోర్డుకు రూ.826 కోట్ల నష్టం వాటిల్లినట్లు సీఏజీ నివేదిక పేర్కొందని, దీనిపై ఆదానీపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

విమాన ఛార్జీల్లో ప్రత్యేక రాయితీలు

ప్రకటించిన ఎయిరిండియా సంస్థ

వడపళని, న్యూస్‌టుడే: ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమాన సంస్థ దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికులకు వేసవి ప్రత్యేక రాయితీతో కూడిన ఛార్జీలను ప్రవేశపెట్టింది. చెన్నైతో పాటు ఇతర నగరాల నుంచి దేశీయ విమానాలకు రూ.1,550 నుంచి టికెట్లను బుక్ చేసుకోవచ్చు. చెన్నై, ముంబయి, దిల్లీ, బెంగళూరు, హైదరాబాద్, కొచ్చి లాంటి ప్రధాన విమానాశ్రయాల నుంచి నడిచే అంతర్జాతీయ విమానాలకు ఛార్జీలు రూ.5,420 నుంచి ప్రారంభమవుతాయి. రాయితీతో కూడిన టికెట్లను ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ వెబ్‌సైట్‌లో గురువారం నుంచి మార్చి 1వ తేదీ వరకు బుక్ చేసుకోవచ్చు. ఈ వెసులుబాటు మార్చి 3 నుంచి అక్టోబరు 8వ తేదీ వరకు మాత్రమే అందుబాటులో ఉంటుంది. ప్రత్యేక ఛార్జీలతో ప్రయాణించే ప్రయాణికులు హ్యాండ్ లగేజీని మాత్రమే తీసుకెళ్లడానికి అనుమతిస్తారు. చెక్ ఇన్ బ్యాగేజీకి అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. రాయితీ ఎయిరిండియా ఎక్స్‌ప్రెస్ విమానాలకు మాత్రమే వర్తిస్తుందని, ఇతర ఎయిరిండియా సేవలకు వర్తించదని సంస్థ ప్రకటనలో స్పష్టం చేసింది.

మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖలో అవినీతి వ్యవహారం

సీబీఐ దర్యాప్తు కోరనున్న ఎంపీ ఇన్బదురై

ప్యారిస్, న్యూస్‌టుడే: తమిళనాడు మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్‌శాఖలో ఉద్యోగాల భర్తీకి సంబంధించి రూ.658 కోట్ల అవినీతి జరిగినట్లు ఆ శాఖ మంత్రి కేఎన్ నెహ్రూ మొదలైన వారిపై కేసు నమోదు చేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) పంపిన లేఖ ఆధారంగా కేసు నమోదు చేయాలని కోరుతూ అన్నాడీఎంకే ఎంపీ ఇన్బదురై మద్రాసు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. విచారణ జరిపిన హైకోర్టు.. సంబంధితులపై కేసు నమోదు చేయాలని అవినీతి నిరోధక శాఖకు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ నేపథ్యంలో ప్రధాన న్యాయమూర్తి ధర్మాసనంలో గురువారం పిటిషనరు ఇన్బదురై తరపున... ఇప్పటివరకు కేసు నమోదు చేయలేదని తెలిపారు. అది విన్న న్యాయమూర్తులు.. ఈ విషయమై ఏదైనా పిటిషన్ దాఖలు చేస్తే విచారిస్తామని పేర్కొన్నారు. అనంతరం ఈ విషయమై కోర్టు ధిక్కరణ కేసు, సీబీఐ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ అదనపు పిటిషన్ దాఖలు చేయనున్నట్లు పిటిషనరు తరపున తెలిపారు.

భారత ఆర్థిక వ్యవస్థలో 'ఎంఎస్ఎంఈ'లది కీలకపాత్ర

కేంద్ర మంత్రి జితన్ రామ్ మాంఝీ

కోయంబత్తూరు, న్యూస్‌టుడే: భారత ఆర్థిక వ్యవస్థలో సూక్ష్మ, లఘు, మధ్యతరహా పరిశ్రమ(ఎంఎస్ఎంఈ)లు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నాయని కేంద్ర సూక్ష్మ, లఘు, మధ్యతరహా పరిశ్రమలశాఖ మంత్రి జితన్ రామ్ మాంఝీ పేర్కొన్నారు. కోయంబత్తూరు విమానాశ్రయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. భారతదేశ స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ)కి ఎంఎస్ఎంఈ రంగం 33.31శాతం, దేశ తయారీ రంగానికి 36శాతం, మొత్తం ఎగుమతులకు 46శాతం వాటాను అందిస్తోందని తెలిపారు. ఒక దేశ బలాన్ని దాని ఎగుమతి పరిమాణం ద్వారా కొలుస్తారని, ఇక్కడ భారత ఆర్థిక వ్యవస్థకు ఎంఎస్ఎంఈ నిజమైన వెన్నెముక అని పేర్కొన్నారు. అధికారులతో సమీక్షించి రైతులకు అందించే విధంగానే కార్మికులకు కూడా 'ఎంఎస్ఎంఈ క్రెడిట్ కార్డులు' అందజేయడం గురించి ప్రకటన చేస్తామని తెలిపారు.

మాట్లాడుతున్న జితన్ రామ్ మాంఝీ

పాడైన బీఫ్ షవర్మా విక్రయించిన హోటల్‌కి రూ.35 వేల జరిమానా

ప్యారిస్, న్యూస్‌టుడే: చెన్నై మన్నడికి చెందిన అహ్మద్ ముస్తఫా 2025లో చెన్నై వినియోగదారుల వివాదాల పరిష్కార కమిషన్‌లో ఓ ఫిర్యాదు చేశారు. అందులో.. ట్రిప్లికేన్ బిలాల్ బిర్యానీ దుకాణంలో రూ.400కి బీఫ్ షవర్మా తదితర ఆహార పదార్థాలు తీసుకున్నట్లు తెలిపారు. ఆ ఆహారం తిన్న తర్వాత అస్వస్థతకు గురయ్యానని, ఆస్పత్రికి వెళ్లగా పాడైన ఆహారం తినడంతో అనారోగ్యం ఏర్పడినట్లు వైద్యులు చెప్పినట్లు తెలిపారు. అంతేకాకుండా అదే దుకాణంలో తిన్న మరి కొంతమంది అనారోగ్యానికి గురైనట్లు వార్తలు రావడంతో ఆహార భద్రతా అధికారులు హోటల్‌కి సీల్ వేశారన్నారు. కావున సదరు హోటల్ నుంచి తనకు రూ.2.22 లక్షల పరిహారం ఇప్పించాలని కోరారు. విచారణ జరిపిన కమిషన్.. పాడైన ఆహారం విక్రయించినట్లు నిర్ధారణైందని, కావున బాధితుడైన ముస్తఫాకి కేసు ఖర్చులకి రూ.5 వేలు, పరిహారంగా రూ.30 వేలు మొత్తం రూ.35 వేలు చెల్లించాలని గురువారం బిలాల్ బిర్యానీ దుకాణ నిర్వాహకులను ఆదేశించారు.

ఆలయ కాపలాదారుడి హత్య కేసు

మానామదురై డీఎస్పీకి అరెస్ట్ వారెంట్

ప్యారిస్, న్యూస్‌టుడే: తిరుప్పువనం ఆలయ కాపలాదారుడు అజిత్‌కుమార్ హత్య కేసులో మానామదురై డీఎస్పీ షణ్ముగసుందరంకి కోర్టు అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. శివగంగై జిల్లా తిరుప్పువనం ఆలయ కాపలాదారుడు అజిత్ కుమార్‌ని నగల చోరీ కేసులో పోలీసులు దర్యాప్తుకి తీసుకెళ్లారు. స్టేషన్‌లో పోలీసులు దాడి చేయడంతో అతను మృతిచెందాడు. ఈ కేసులో ప్రత్యేక దర్యాప్తు బృందం పోలీసులు ఐదుగురు అరెస్టయ్యారు. అదేవిధంగా కోర్టు ఉత్తర్వుల మేరకు సీబీఐ ఈ కేసుని దర్యాప్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఈ కేసు మదురై కోర్టులో బుధవారం విచారణకు రాగా అదనపు అభియోగపత్రంలో స్థానం పొందిన డీఎస్పీ షణ్ముగసుందరం మినహా తిరుప్పువనం పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టరు రమేష్‌కుమార్, సబ్ ఇన్‌స్పెక్టరు శివకుమార్, హెడ్ కానిస్టేబుల్ ఇళయరాజా కోర్టులో హాజరయ్యారు. అనంతరం డీఎస్పీ షణ్ముగసుందరంని గురువారం హాజరుపరచాలని అరెస్ట్ వారెంట్ జారీచేస్తూ న్యాయమూర్తి ఆదేశించారు. గురువారం మళ్లీ కేసు విచారణకు వచ్చింది. మళ్లీ డీఎస్పీ షణ్ముగసుందరం హాజరుకాకపోవడం గమనార్హం.

కోవైలో డీఎంకే సమావేశానికి భారీగా ఏర్పాట్లు

ట్రిప్లికేన్, న్యూస్‌టుడే: కోయంబత్తూరు జిల్లా నీలంపూర్‌లో 27వ తేదీ డీఎంకే పశ్చిమ జోన్ పోలింగ్ బూత్ ఏజెంట్ల సమావేశం జరుగనుంది. ఇందులో ముఖ్యమంత్రి స్టాలిన్ పాల్గొననున్నారు. ఇందుకోసం ఏర్పాట్లు భారీ ఎత్తున జరుగుతున్నాయి. పశ్చిమ ప్రాంతంలోని 39 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి 1.5 లక్షల మంది వరకు పాల్గొననున్నారు. శుక్రవారం ఉదయం 11 గంటలకు చెన్నై నుంచి విమానంలో కోయంబత్తూర్ చేరుకోనున్న స్టాలిన్ కోయంబత్తూరులోని గాంధీపురంలో రూ.300కోట్లతో నిర్మిస్తున్న పెరియార్ గ్రంథాలయ పనులను పరిశీలించనున్నారు. తర్వాత పోత్తనూరులోని గాంధీ మ్యూజియం సందర్శిస్తారు. అనంతరం ప్రైవేటు హోటల్‌లో బస చేసి సాయంత్రం సమావేశానికి హాజరవుతారు.

ఊటీలో పైన్ ఫారెస్ట్ మూసివేత

విల్లివాక్కం, న్యూస్‌టుడే: నీలగిరి జిల్లా ఊటీ చాండినల్లా సమీపంలోని చిన్నకాడిమందు ప్రాంతంలో రెండు రోజుల క్రితం పులి దాడిలో తొడరినత్తంకు చెందిన బూదాల్‌కుట్టన్(58) అనే వ్యక్తి మృతి చెందిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో రూ.50 వేల నగదు, రూ.9.50 లక్షల చెక్కును బుధవారం నీలగిరి అటవీ డివిజన్ సహాయ అధికారి మణిమారన్ మృతుడి కుటుంబానికి అందజేశారు. ముందస్తు జాగ్రత్తగా షూటింగ్‌మట్టం, పైన్ ఫారెస్ట్ పర్యాటక ప్రాంతాలను తాత్కాలికంగా మూసేశారు.

రోడ్డు ప్రమాదంలో కళాశాల విద్యార్థి దుర్మరణం

అరక్కోణం, న్యూస్‌టుడే: వేలూర్ జిల్లా సత్తువాచ్చారికి చెందిన వెట్రివేల్(20) రాణిపేట సమీపం మేల్‌విశారం వద్ద ఉన్న ఓ ప్రైవేటు కళాశాలలో డిగ్రీ మొదటి ఏడాది చదువుతున్నాడు. గురువారం ఉదయం వళ్లిమలై వద్ద ఉన్న బంధువుల ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళ్లాడు. అక్కడి నుంచి స్నేహితుడు సబీ అహ్మద్(19)తో కలిసి కళాశాలకు బయల్దేరాడు. వాహనాన్ని సబీ అహ్మద్ నడిపాడు. పూటుతాకు వద్ద వెళ్తుండగా ట్రక్ ఢీకొట్టడంతో ఇద్దరు యువకులు కిందపడ్డారు. అప్పుడు వెనుక నుంచి వేగంగా వచ్చిన కారు వెట్రివేల్ పైనుంచి వెళ్లింది. దీంతో అతను అక్కడికక్కడే మృతి చెందాడు. రత్నగిరి పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు చేపట్టారు.

వెట్రివేల్ (పాతచిత్రం)

విద్యుదాఘాతంతో ప్లస్‌టూ విద్యార్థి...

మామల్లపురం: చెంగల్పట్టు జిల్లా తిరుక్కళికుండ్రం సమీపం మలాలినత్తం ప్రాంతానికి చెందిన ప్రవీణ్(18) చెంగల్పట్టులోని రామకృష్ణ పాఠశాలలో ప్లస్‌టూ చదువుతున్నాడు. ప్రస్తుతం ఇంట్లోనే ఉంటున్నాడు. మామల్లపురం సమీపం ఇలంతోపు ప్రాంతంలోని ప్రైవేట్ రిసార్ట్ ప్రవేశద్వారంలో బోర్డు ఏర్పాటు చేయడానికి చెన్నైకు చెందిన అహమద్ అనే వ్యక్తి మలాలినత్తంకు చెందిన రాజేష్ ద్వారా ప్రవీణ్, అరసు అనే మరో యువకుడిని గురువారం పనికి తీసుకెళ్లాడు. ఇద్దరు యువకులు బోర్డు అమర్చడానికి అల్యూమినియం నిచ్చెన పైకి ఎత్తుతుండగా పైన వేలాడుతున్న విద్యుత్తు తీగ తగిలింది. దీంతో విద్యుదాఘాతానికి గురై ప్రవీణ్ అక్కడికక్కడే మృతి చెందగా అరసు తీవ్రంగా గాయపడ్డాడు. అతన్ని పూంజేరి ఆసుపత్రికి తరలించారు. మామల్లపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని ప్రవీణ్ మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి దర్యాప్తు జరుపుతున్నారు.



ప్రవీణ్ (పాతచిత్రం)

అనుమానాస్పదంగా తల్లి, బిడ్డ...

వేలూర్: వేలూర్ జిల్లా పేర్నాపట్టు సమీపం నలంగనల్లూరు ప్రాంతానికి చెందిన శరత్‌కుమార్ చెన్నైలో లారీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఇతనికి భార్య పవిత్ర(23), 5 నెలల శిశువు హరీష్ ఉన్నారు. గత నాలుగు నెలలుగా శరత్‌కుమార్ అనారోగ్యంతో పనికి వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నాడు. గురువారం ఉదయం పని నిమిత్తం చెన్నై వెళ్లినట్టు తెలుస్తోంది. అక్కడి నుంచి భార్య సెల్‌ఫోన్‌ను సంప్రదించగా లిఫ్ట్ చేయలేదు. ఆందోళనకు గురైన శరత్‌కుమార్ ఇంటికి సమీపంలో నివసిస్తున్న పవిత్ర అమ్మమ్మ అయిన వళ్లియమ్మకు ఫోన్ చేసి తన ఇంటికి వెళ్లి చూడమని చెప్పాడు. ఆమె వెంటనే ఇంటికి వెళ్లి చూడగా శిశువు చనిపోయి పడి ఉన్నాడు. పవిత్ర ఉరికి వేలాడుతూ కనిపించింది. సమాచారం మేరకు పేర్నాపట్టు పోలీసులు అక్కడకు చేరుకుని మృతదేహాలను స్వాధీనం చేసుకుని పోస్టుమార్టానికి తరలించారు. పోలీసులు అనుమానాస్పద మరణాలుగా కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ఆందోళనలో పాల్గొన్న వృద్ధుడు...

టీనగర్: తిరునెల్వేలి జిల్లా దిసయిన్‌విలై సమీపం మేలఏరానత్తయ్ గ్రామంలో హిందువులు అధికంగా నివసిస్తున్నారు. గ్రామానికి చెందిన ఓ వ్యక్తి చర్చి నిర్మాణం చేపట్టారు. పనులు జరుగుతుండగా గురువారం స్థానికులు కొందరు ఆందోళన చేశారు. అక్కడకు చేరుకున్న పోలీసులు, నిరసనకారులకు మధ్య తోపులాట జరిగింది. ఈ క్రమంలో ఎండ తీవ్రత, తోపులాట కారణంగా ముగ్గురు మహిళలు స్పృహకోల్పోయారు. చెల్లతంగం(65) అనే వృద్ధుడు ఒక్కసారిగా కుప్పకూలాడు. వెంటనే ఆయన్ను ఆస్పత్రికి తరలించగా అప్పటికే గుండెపోటుతో మరణించినట్లు వైద్యులు ధ్రువీకరించారు

తండ్రిని హత్య చేసిన కుమారుడి అరెస్టు

అరక్కోణం, న్యూస్‌టుడే: తిరుపత్తూరు జిల్లా వాణియంబాడి సమీపం పెరియపందై ప్రాంతానికి చెందిన ఉలగనాథన్(78) భార్య అనారోగ్యంతో కొన్నేళ్ల క్రితం చనిపోయింది. కుమార్తెకు వివాహమైంది. కుమారుడు హరీష్(27)కు పెళ్లి ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ కుదరట్లేదు. ఈ క్రమంలో తనకు త్వరగా పెళ్లి చేయాలని హరీష్ తండ్రితో గురువారం గొడవపడ్డాడు. ఆక్రోశంతో కత్తితో దాడి చేయడంతో ఉలగనాథన్ మృతిచెందాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టానికి తరలించి నిందితుడిని అరెస్టు చేశారు.

ఉలగనాథన్ (పాతచిత్రం), నిందితుడు హరీష్

భార్యను చంపిన భర్త...

వేలూర్: వేలూర్ జిల్లా పేర్నాంపట్టు సమీపం పక్కలపల్లి ప్రాంతానికి చెందిన కూలీ ప్రశాంత్(21), వినోది(20) దంపతులు. వీరు తిరుపత్తూరు జిల్లా ఆంబూరు సమీపం పూంచోలై గ్రామంలో అద్దె ఇంట్లో ఉంటున్నారు. వీరికి ఏడాది వయసున్న కుమార్తె ఉంది. వినోదిని స్థానికంగా ఉన్న బూట్ల తయారీ పరిశ్రమలో పనిచేస్తోంది. ఈ క్రమంలో అందులో పనిచేస్తున్న ఓ వ్యక్తితో ఆమెకు వివాహేతర సంబంధం ఏర్పడింది. ఈ క్రమంలో గత మంగళవారం ప్రశాంత్ తన భార్య సెల్‌ఫోన్ చూడగా అందులో ప్రియుడితో సన్నిహితంగా ఉన్న ఫొటోలు, వీడియోలు ఉన్నాయి. దీంతో భార్యను నిలదీశాడు. ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. ఆగ్రహించిన ప్రశాంత్ దుడ్డుకర్రతో భార్య తలపై దాడి చేయడంతో తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమెను వేలూర్ ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతి చెందింది. ఉమ్రాబాద్ పోలీసులు ప్రశాంత్‌ను గురువారం అరెస్టు చేశారు.

క్రైం కార్నర్

వృద్ధురాలిని హతమార్చిన యువకుడు...

విల్లివాక్కం: నామక్కల్ జిల్లా తిరుచెంగోడు సమీపం తోక్కవాడు కాళివేలాంబాలయానికి చెందిన రత్నాంబాల్(87) భర్త మృతి చెందడంతో ఒంటరిగా జీవిస్తున్నారు. ఇదిలా ఉండగా మంగళవారం ఉదయం రత్నాంబాల్ ఇంట్లో మృతిచెంది కనిపించింది. సమాచారం మేరకు పోలీసులు అక్కడకు చేరుకుని దర్యాప్తు చేపట్టారు. ఈ నేపథ్యంలో హత్యకు పాల్పడిన సేందమంగళానికి చెందిన రాజా అలియాస్ రామజయం అనే యువకుడిని బుధవారం అరెస్ట్ చేశారు.

మత్తుపదార్థాలు తరలిస్తున్న ఇద్దరు...

గిండి: చెన్నై తిరుమంగళం పోలీసులు గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. అప్పుడు ఓ ద్విచక్ర వాహనాన్ని ఆపి దానిపై ఉన్న ఇద్దరు వ్యక్తులను విచారించారు. వారు తిరుముల్లైవాయల్‌కు చెందిన సంజయ్‌కుమార్, పట్టాభిరాంకు చెందిన నందకుమార్‌గా తెలిసింది. వారి వద్ద తనిఖీ చేసి 4 గ్రాముల మత్తుపదార్థం, 14 గ్రాముల ఓజీ గంజాయి, 21 ఎల్ఎస్‌డీ స్టాంపులు, 2 సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్టు చేసి గురువారం కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు.

దాడి కేసులో నలుగురు...

గిండి: చెన్నై రాయపేటకు చెందిన బాలసుబ్రహ్మణ్యం భార్యతో విడాకులు తీసుకుని తమిళ్‌సెల్వి అలియాస్ మోనిక అనే మహిళతో సహజీవనం చేస్తున్నాడు. కొన్నిరోజులుగా మోనిక ప్రవర్తనలో మార్పు గమనించిన బాలసుబ్రహ్మణ్యం ఆమెతో విడిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలో ఆమెకు ఖర్చు చేసిన డబ్బులు తిరిగివ్వాలని అడిగాడు. దీంతో 23వ తేదీ మోనిక అతన్ని బాలాజీ నగర్‌కు రమ్మని పిలిచింది. అక్కడకు వెళ్లిన అతన్ని కొంతమందితో కలిసి కిడ్నాప్ చేసి బెదిరించారు. ఇనుప రాడ్డుతో దాడిచేశారు. అనంతరం బాధితుడు రాయపేట పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు దర్యాప్తు చేపట్టి మోనిక, రాయపేటకు చెందిన కుమార్, ఆరుముగం, నవీన్‌కుమార్‌లను అరెస్టు చేశారు. కోర్టులో హాజరుపరచి రిమాండుకు తరలించారు. ఇందుకు సంబంధించి మరో ఇద్దరి కోసం గాలిస్తున్నట్లు పోలీసులు గురువారం ఓ ప్రకటనలో చెప్పారు.

తమిళ్‌సెల్వి, కుమార్

ఆరుముగం, నవీన్‌కుమార్

పరారీ నిందితులు ఇద్దరు...

అన్నానగర్: చెన్నై రాజమంగళం ప్రాంతంలో 2019లో జరిగిన అన్సర్ బాషా హత్య కేసులో నిందితుడు శాంతకుమార్‌తో పాటు పలువురిని రాజమంగళం పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు పంపారు. అదేవిధంగా 2024లో వన్నార్‌పేట పోలీస్ స్టేషన్‌లో చోరీ కేసులో నాగరాజ్ అనే నిందితుడిని అరెస్టు చేశారు. ఇద్దరూ బెయిల్‌పై బయటకు వచ్చి కోర్టులో హాజరుకాకుండా తప్పించుకు తిరుగుతున్నారు. దీంతో న్యాయస్థానం వారికి అరెస్టు వారెంట్ జారీ చేసింది. ఆ మేరకు పోలీసులు గాలింపు చేపట్టి శాంతకుమార్, నాగరాజ్‌లను బుధవారం అరెస్టు చేశారు. అనంతరం కోర్టులో హాజరుపరిచి జైలుకు తరలించారు.

ముగ్గురి హత్య కేసులో 27 మందికి జీవిత ఖైదు

ప్యారిస్, న్యూస్‌టుడే: శివగంగై జిల్లా కచ్చనత్తం ఆలయ తిరునాలలో మొదటి తాంబూలం ఇచ్చే విషయంలో గ్రామంలోని రెండు వర్గాలు 2018లో ఘర్షణకు దిగాయి. పరస్పరం ఆయుధాలతో దాడి చేసుకోవడంతో షణ్ముగనాథన్, ఆరుముగం, చంద్రశేఖర్ అనే వ్యక్తులు మృతిచెందారు. ఈ కేసులో 33మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. అందులో ఇద్దరు విచారణ సమయంలో మృతి చెందారు. నలుగురు పరారీలో ఉన్నారు. ఈ క్రమంలో మిగిలిన 27 మందికి జీవితఖైదు శిక్ష విధిస్తూ శివగంగై కోర్టు ఇదివరకు ఉత్తర్వులు ఇచ్చింది. ఈ శిక్షను రద్దు చేయాలని కోరుతూ 27మంది మదురై ధర్మాసనంలో అప్పీల్ చేశారు. ఈ నేపథ్యంలో గురువారం విచారించిన ధర్మాసనం.. ట్రయల్ కోర్టు తీర్పుని సమర్థిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది.

మరో కేసులో డీఎంకే మాజీ ఎమ్మెల్యేకి...

ప్యారిస్: తిరువణ్ణామలై జిల్లా వందవాసిలో మునిసామి అనే వ్యక్తి 2014లో హత్యకు గురయ్యాడు. ఈ కేసులో డీఎంకే మాజీ ఎమ్మెల్యే కమలకణ్ణన్ సహా పలువురిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ నేపథ్యంలో కేసు విచారణ జిల్లా కోర్టులో గురువారం ముగిసింది. నేరం రుజువు కావడంతో మాజీ ఎమ్మెల్యే కమలకణ్ణన్, మదియళగన్, నందగోపాల్ మొదలైన ఏడుగురికి జీవితఖైదు శిక్ష విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు.

పోక్సో కేసులో దోషికి 20ఏళ్లు...

విల్లివాక్కం: ఈరోడ్ జిల్లా అరచ్చలూర్ ప్రాంతానికి చెందిన 14 ఏళ్ల బాలిక స్థానిక పాఠశాలలో 9వ తరగతి చదువుతోంది. 2021 జనవరిలో చెన్నిమలై ప్రాంతానికి చెందిన అంబురోస్ అనే వ్యక్తి ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలికను బెదిరించడంతో ఆమె విషయం ఎవరికీ చెప్పలేదు. మూడు నెలల తర్వాత బాలికకు కడుపునొప్పి రావడంతో తల్లిదండ్రులు ఆస్పత్రికి తీసుకెళ్లగా మూడు నెలల గర్భంతో ఉన్నట్లు తేలింది. వారి ఫిర్యాదు మేరకు అంబురోస్‌ని అరచ్చలూర్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ కేసు విచారణ బుధవారం ఈరోడ్ మహిళా కోర్టులో ముగిసింది. నేరం రుజువు కావడంతో అంబురోస్‌కి 20ఏళ్ల జైలు శిక్ష, రూ.లక్ష జరిమానా, బాధితురాలికి ప్రభుత్వం రూ.5 లక్షల పరిహారం అందజేయాలని న్యాయమూర్తి ఉత్తర్వులు జారీ చేశారు.

బాలికపై అత్యాచారానికి పాల్పడిన వృద్ధుడికి...

ఆర్కేనగర్: పుదుకోట జిల్లా ఎరిచ్చి ప్రాంతానికి చెందిన పన్నీర్‌సెల్వం (54) గత ఏడాది మారియప్పన్ కీరమంగళం ప్రాంతంలో ఇంట్లో ఒంటరిగా ఉన్న బాలికపై అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆలంగుడి పోలీసులు పోక్సో చట్టం కింద పన్నీర్‌సెల్వంను అరెస్ట్ చేశారు. ఈ కేసు విచారణ గురువారం పుదుకోట పోక్సో కోర్టులో ముగిసింది. నేరం రుజువు కావడంతో పన్నీర్‌సెల్వానికి 20ఏళ్ల జైలు శిక్ష, రూ.10వేల జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. బాధితురాలికి ప్రభుత్వం తరపున రూ.5లక్షల పరిహారం అందించాలని ఆదేశించారు. అనంతరం పోలీసులు దోషిని జైలుకు తరలిస్తుండగా తాను నేరం చేయలేదని కన్నీటి పర్యంతమయ్యాడు.

అగ్నిగుండంలో పడి ఐదుగురు మహిళలకు గాయాలు

తిరువన్నామలై, న్యూస్‌టుడే: తిరువణ్ణామలై జిల్లా చెయ్యారు మార్కెట్ వద్ద ఉన్న అంకాళమ్మ ఆలయంలో ఉత్సవాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో బుధవారం రాత్రి అగ్నిగుండ ప్రవేశ కార్యక్రమం జరిగింది. ఈ నేపథ్యంలో ఐదుగురు మహిళలు అదుపుతప్పి అగ్నిగుండంలో పడ్డారు. తీవ్రంగా గాయపడిన వారిని అగ్నిమాపక సిబ్బంది కాపాడి చెయ్యారు ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

జెయింట్ వీల్ పైనుంచి పడి యువతికి...

మామల్లపురం: చెన్నై నగర శివారు ప్రాంతమైన నీలాంగరై సమీపం ఈంజంబాక్కంలో వీజీపీ అమ్యూజ్‌మెంట్ పార్క్ ఉంది. ఇక్కడున్న రాక్ అండ్ రోల్ రాట్నంలో గురువారం రాత్రి ఓ యువతి సీట్ బెల్టు పెట్టుకోక ముందే రాట్నాన్ని తిప్పారు. దీంతో చెన్నై రాయపురానికి చెందిన కళాశాల విద్యార్థిని జఫ్రీన్ కిందపడి తీవ్రంగా గాయపడింది. వెంటనే అక్కడివారు ఆస్పత్రికి తరలించారు. ఘటనపై నీలాంగరై పోలీసులు కేసు నమోదు చేసి రాట్నం నిర్లక్ష్యంగా ఆపరేట్ చేసిన ఇద్దరిని అరెస్టు చేసి దర్యాప్తు జరుపుతున్నారు.

విమానాశ్రయంలో రూ.6 కోట్ల విలువైన గంజాయి స్వాధీనం

అన్నానగర్, న్యూస్‌టుడే: చెన్నై విమానాశ్రయానికి థాయ్‌లాండ్ నుంచి వచ్చిన విమాన ప్రయాణికుల వద్ద కస్టమ్స్ అధికారులు తనిఖీ చేపట్టారు. ఓ యువకుడిపై అనుమానంతో అతని లగేజీ క్షుణ్ణంగా పరిశీలించారు. ఓ బ్యాగులో 5.9 కిలోల 15 ప్యాకెట్లలో హైగ్రేడ్ గంజాయి గుర్తించారు. దాని విలువ రూ.6 కోట్లు ఉండొచ్చని అంచనా వేశారు. గంజాయి స్వాధీనం చేసుకుని నిందితుడిని విచారించారు. అతను కేరళకు చెందిన గ్రాడ్యుయేట్ అని, సరైన ఉపాధి దొరక్కపోవడంతో అక్రమ మార్గం ఎంచుకున్నట్లు తేలింది. పర్యాటక వీసాపై థాయ్‌లాండ్ వెళ్లి వస్తూ స్మగ్లింగ్ ముఠాకు పనిచేస్తున్నాడని తెలిసింది. యువకుడిని అరెస్టు చేసిన అధికారులు అతని నుంచి గంజాయి కొనడానికి వచ్చి పారిపోయిన వ్యక్తి కోసం గాలిస్తున్నారు.

స్వాధీనం చేసుకున్న గంజాయి

విదేశాల్లో ఉద్యోగాల పేరిట రూ.40 లక్షల మోసం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ సమీపం సంగొలికుప్పంకు చెందిన శశిధరన్ గురువారం ఎస్పీ కార్యాలయంలో ఇచ్చిన ఫిర్యాదులో.. 2024లో తాను ఈరోడ్ జిల్లా పెరుందురైలో పనిచేస్తున్న సమయంలో కళ్లకురిచ్చి జిల్లా తిరుక్కోవిలూర్‌కు చెందిన షేక్ అనే వ్యక్తి తనకు ఖతార్‌లో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి రూ.50వేలు తీసుకున్నాడని, తనతో పాటు 80మందిని నమ్మించి తలా రూ.50వేల చొప్పున రూ.40లక్షలు వసూలు చేసి మోసగించాడని తెలిపారు. అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

హోటల్‌లో అగ్నిప్రమాదం

వేళచ్చేరి, న్యూస్‌టుడే: కడలూర్ జిల్లా చిదంబరం పట్టణంలోని పడితురై ప్రాంతంలో బార్ వసతితో ఆర్‌కే రెసిడెన్స్ అనే హోటల్ నడుస్తోంది. హోటల్ పైఅంతస్తులో బుధవారం రాత్రి ఉన్నట్టుండి మంటలు చెలరేగాయి. వెంటనే బార్‌లో ఉన్నవారు కిందకు దిగి పరుగులు తీశారు. మంటలు హోటల్ అంతటా వ్యాపించాయి. సమాచారం మేరకు అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని చాలాసేపు శ్రమించి మంటలను అదుపు చేశారు. ప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు. ప్రమాద కారణాలపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Ph: 044-28232390
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 97910 83205, 97910 74993

(c) eenadu

ధర్మరథం.. భక్తుల పథం

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమలలో భక్తుల సౌకర్యార్థం తితిదే నిర్వహిస్తున్న శ్రీవారి ధర్మరథాలు ప్రజాదరణ పొందుతున్నాయి. బస్సులు వచ్చే సమయాన్ని తెలిపేలా డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయడంతో వేచిఉండే సమయం తగ్గి ఉచిత సేవలను విస్తృతంగా వినియోగిస్తున్నారు. ప్రస్తుతం తిరుమలలో 12 అత్యాధునిక ఎలక్ట్రిక్ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ఇవి రోజుకు సగటున 300 ట్రిప్పులు, ఒక్కో ట్రిప్పు సుమారు 6.5 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తున్నాయి. ఈ విధానం దేశంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రాల్లో భక్తుల కోసం ప్రత్యేక బస్సు సమాచారం అందించే తొలి సాంకేతిక ప్రయోగంగా నిలుస్తోంది.

* ధర్మరథం బస్సులు, ఎలక్ట్రిక్ బస్సుల సంఖ్య పెరగడంతో స్థానికంగా ప్రైవేటు బస్సులు, జీపుల వినియోగించేవారు తగ్గారు. తిరుమలలోని 20 బస్టాప్‌ల్లో డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయగా హైదరాబాద్‌కు చెందిన బి.ఎస్.టెక్నోట్రానిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ వాటిని విరాళంగా ఇచ్చింది. ఒలెక్ట్రా గ్రీన్‌టెక్ లిమిటెడ్ సంస్థ సాంకేతిక సహకారం అందిస్తోంది. ఈ విధానంలో పది నిమిషాల్లోనే బస్సులు వస్తున్నాయి. ఇంధన వినియోగం తగ్గించడంతోపాటు కాలుష్య నియంత్రణకు, తిరుమలలో ప్రజారవాణా వ్యవస్థను బలోపేతానికి తితిదే కృషిచేస్తోంది.

* భక్తుల కోసం ప్రస్తుతం రాత్రి 9 నుంచి ఉదయం 5 గంటల వరకు ఎలక్ట్రిక్ బస్సులు 60 ట్రిప్పుల వరకు తిప్పుతున్నారు. ధర్మరథం సేవల్లో ఆర్టీసీతో కలిపి అదనంగా ట్రిప్పులు పెంచుతున్నారు. ప్రతిరోజూ వేలమంది ఉచిత బస్సు సేవలను వినియోగించుకుంటున్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని బస్సులు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

చరవాణిలోనే ఆధార్ మార్పులు, చేర్పులు

చిత్తూరు(క్రీడలు), న్యూస్‌టుడే: సాంకేతికతపై పట్టు ఉంటే ఆధార్ కార్డు డౌన్‌లోడ్, వివరాల మార్పులు, చేర్పుల కోసం ఆధార్ కేంద్రాలు, నెట్ కేంద్రాల చుట్టూ తిరిగి వ్యయప్రయాసలకు గురికావాల్సిన అవసరం ఉండదు. ఇటీవల విడుదల చేసిన ఆధార్ యాప్.. మీ చరవాణిలో ఉంటే చాలు చిటికెలో పనులన్నీ జరిగిపోతాయి.

ఇలా చేయండి.. గూగుల్ ప్లేస్టోర్‌లోకి వెళ్లి ఆధార్ అని టైప్ చేయగానే యాప్ కనిపిస్తుంది. డౌన్‌లోడ్ పూర్తికాగానే ఆధార్ వివరాలు నమోదు చేసి, ఓటీపీ, ముఖ నిర్ధారణ ద్వారా రిజిస్ట్రేషన్ చేయాలి. అనంతరం ఆరు సంఖ్యలతో కూడిన పిన్ సెట్ చేసుకోవాలి. అనంతరం ఫొటోతో కూడిన ఆధార్‌కార్డు కనిపిస్తుంది. కింద డౌన్‌లోడ్, షేర్, బయోమెట్రిక్ లాక్ వంటి ఆప్షన్లు కనిపిస్తాయి. వీటి ద్వారా కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఇతరులకు పంపించొచ్చు.

సర్వీసులు: సర్వీస్ పేజీ తెరవగానే చరవాణి నంబరు అప్‌డేట్, అడ్రస్ అప్‌డేట్ ఆప్షన్లు కనిపిస్తాయి. వీటిని ఎంపిక చేసుకుని మార్పులు, చేర్పులను ముఖ ఆధారిత నిర్ధారణ ద్వారా క్షణాల్లో పూర్తిచేసుకోవచ్చు. కుటుంబ సభ్యుల ఆధార్ వివరాలు సైతం నవీకరించుకోవచ్చు.

స్థలాల్లేవ్.. శుద్ధి చేయలేం

❖ నిధులున్నా అడుగు ముందుకుపడని వైనం ❖ ఎస్టీపీలను వెంటాడుతోన్న సమస్యలు

ఈనాడు- చిత్తూరు, తిరుపతి: పట్టణ జనాభా రోజురోజుకూ పెరుగుతోంది. అదే సమయంలో నీటి వినియోగం అధికమై మురుగు ప్రవాహం అంతకంతకూ ఎక్కువవుతోంది. భవిష్యత్తులో పట్టణాలు జల కాలుష్యం బారినపడే అవకాశాలు ఉండటంతో జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్‌జీటీ).. మురుగు నీటి శుద్ధి ప్లాంట్లు (ఎస్‌టీపీ) నిర్మించాలని ప్రభుత్వాలను ఆదేశించింది. వీటిపై జగన్ ప్రభుత్వంలో ఒక్క అడుగు ముందుకు పడలేదు. కూటమి ప్రభుత్వంలో కొన్నిచోట్ల కదలిక వచ్చినా మరికొన్ని పురపాలికల్లో ఎలాంటి పురోగతి లేదు. స్వచ్ఛభారత్ మిషన్, అమృత్ పథకం కింద నిధులున్నా.. స్థలాలు లేకపోవడంతో ఎస్టీపీల నిర్మాణం ప్రతిపాదనలకే పరిమితమైంది. చివరకు ఉపసంహరించుకునే ఆలోచనలో యంత్రాంగం ఉన్నట్లు తెలుస్తోంది.

పుత్తూరులో ఎస్టీపీ ఏర్పాటుకు స్థల పరిశీలిస్తున్న అధికారులు

పుత్తూరు, పలమనేరులోనూ ఇదే పరిస్థితి

● పుత్తూరు పురపాలికలోని మురుగునీరు ప్రస్తుతం పుత్తూరు చెరువు, గోవిందమ్మగుంట, నేసనూరు చెరువులోకి చేరుతోంది. ఈ నేపథ్యంలోనే రూ.6 కోట్లతో మూడు ఎస్టీపీల నిర్మాణానికి అనుమతులు లభించాయి. భూసేకరణకు దాదాపు రూ.13 కోట్లు ఖర్చవుతుండటంతో ప్రభుత్వ భూమి కోసం అన్వేషిస్తున్నారు. ఈక్రమంలోనే ముందుకు తీసుకెళ్లాలా? లేదా? అనే ఆలోచనలో అధికారులు ఉన్నారు.

● పలమనేరు మున్సిపాలిటీలోనూ ఇదే పరిస్థితి. పట్టణ మురుగు పెద్ద చెరువులోకి వదిలేస్తున్నారు. ఇక్కడ అమృత్‌లో ఓ ఎస్టీపీని ప్రతిపాదించినా భూసేకరణే అడ్డంకిగా మారింది.

● సూళ్లూరుపేట పురపాలికలోనూ ఇదేవిధమైన ఇబ్బందులు నెలకొన్నాయి. దీంతో ప్రతిపాదనలు ఉపసంహరించుకుంటారా? అనే చర్చ జరుగుతోంది.

శ్రీకాళహస్తిలో నేటికీ..

ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 2015లో అమృత్ 1.0లో ఒక్క శ్రీకాళహస్తికి మాత్రమే ఎస్టీపీ మంజూరైంది. దాదాపు పదేళ్లవుతున్నా ఇది కొలిక్కి రాలేదు. ప్రస్తుతం చివరి దశలో పనులున్నాయి. స్వచ్ఛభారత్ మిషన్‌లో భాగంగా నాయుడుపేట, వెంకటగిరి పురపాలికల్లో ఈ ప్లాంట్ల ఏర్పాటుకు ఆమోదం లభించగా సుమారు 90 శాతం పనులు పూర్తయ్యాయి. పుంగనూరు పట్టణంలో ఒకటి పూర్తయింది. చిత్తూరు జిల్లా కేంద్రంలో అమృత్‌లో భాగంగా ఒకటి మంజూరు కాగా నాలుగేళ్ల అవుతున్నా స్థల సేకరణ కొలిక్కి రాలేదు. తొలుత కట్టమంచిలో భూమిని పరిశీలించి ఉపసంహరించుకున్నారు. అనంతరం దొడ్డిపల్లి, కైలాసపురంలో ప్రతిపాదించినా పట్టాలెక్కలేదు. ప్రస్తుతం మార్కెట్ యార్డు స్థలంలో ఏర్పాటు చేయాలని నిర్ణయించి ప్రభుత్వానికి లేఖ రాసినా అక్కడి నుంచి ఎలాంటి సమాధానం లేదు.

స్థలాలు కేటాయించాల్సి ఉంది

జిల్లాలో మంజూరైన ఎస్టీపీల నిర్మాణం వేగంగా జరుగుతోంది. నిర్ణీత సమయంలోపు పనులు పూర్తి చేస్తాం. స్థలాల ఇబ్బంది ఉన్న చోట త్వరగా కేటాయించాలని సంబంధిత అధికారులను అడుగుతున్నాం.

- మోహన్, ప్రజారోగ్యశాఖ ఎస్ఈ

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

అల్లూరుపాడు చెరువుకు ఎగువ భాగంలో పూర్తికాని సోమశిల-స్వర్ణముఖి లింకు కాల్వ

ఆశలన్నీ.. అల్లూరుపాడుపైనే

శ్రీకాళహస్తి, వెంకటగిరి, న్యూస్‌టుడే: సోమశిల-స్వర్ణముఖి లింకు కాల్వ పురోగతిలో కీలకమైన అల్లూరుపాడు జలాశయానిదే. అటవీ ప్రాంతంలో కాల్వ నిర్మాణాలకు తరచూ వస్తున్న అడ్డంకుల దృష్ట్యా జలవనరులశాఖ ఈ ప్రాజెక్టు నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. పనులు పూర్తయితే తప్ప సోమశిల-స్వర్ణముఖి లింకు కాల్వ ద్వారా నీటి ప్రవాహానికి వీలుండదు. పనుల పురోగతి అంతంతమాత్రంగా సాగుతుండటంతో ప్రయోజనం పొందడం అంతకంతకూ ఆలస్యమవుతోంది.

టీఎంసీ నిల్వ లక్ష్యం

శ్రీసత్యసాయి తెలుగుగంగ కాల్వ 34వ కిలోమీటరు వద్ద టీఎంసీ నిల్వ సామర్థ్యంతో అల్లూరుపాడు జలాశయం నిర్మిస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక జలాశయం, ఎత్తిపోతల పనుల నిర్వహణకు రూ.21 కోట్లు కేటాయించింది. ప్రస్తుతం భూసేకరణ పనులు చేస్తున్నారు.

ఎన్నో ప్రయోజనాలు

* కాల్వ పూర్తయితే తొండమనాడు చెరువుకు 600 ఎంసీఎఫ్‌టీలు, ఊరందూరు చెరువుకు 300 ఎంసీఎఫ్‌టీల మేర నీటి నిల్వలు పెరిగే అవకాశముంది.
* చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భజలాలు వృద్ధి చెందుతాయి.
* ఏర్పేడుకు సమీపంలోని మేర్లపాక చెరువు సామర్థ్యం పెంచి జలాశయంగా అభివృద్ధి పరుస్తున్నారు. ఇక్కడ నీరు నింపి పైప్‌లైన్ల ద్వారా రేణిగుంట సమీపంలోని మల్లెమడుగు, బాలాజీ రిజర్వాయర్లకు మళ్లించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.
* ఆధ్యాత్మిక నగరాలైన తిరుపతి, తిరుమలకు నీటి నిల్వలు సమృద్ధిగా ఉంటాయి.

ఆయకట్టు 1.10 లక్షల ఎకరాలు | ప్రయోజనం 316 చెరువులకు | తాగునీటి వసతి 2.50 లక్షల మందికి

ఫిబ్రవరిలోనే సుర్రుమంటోంది

వేసవికి ముందే ఎండతీవ్రత అధికమవుతోంది. ఈ ప్రభావం శ్రీవారి భక్తులపై చూపుతోంది. శ్రీపద్మావతి అమ్మవారి దర్శనం అనంతరం.. మాడవీధుల నుంచి అన్నప్రసాదానికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డుపై మధ్యాహ్నం భానుడి భగభగలకు కాళ్లు కాలుతుండటంతో భక్తులు పరుగులు తీయాల్సి వస్తోంది. చిన్నారులతో వచ్చిన తల్లిదండ్రులు మరిన్ని అవస్థలు పడుతున్నారు. తితిదే అధికారులు స్పందించి కూల్ పెయింట్, ప్రత్యేక క్యూలైన్ ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. - ఈనాడు, తిరుపతి

డా.సుభాషిణిని సత్కరిస్తున్న జేఈవో శరత్, బోర్డు సభ్యులు సదాశివరావు, భానుప్రకాష్‌రెడ్డి తదితరులు

స్విమ్స్‌లో అత్యున్నత వైద్యసేవలు

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: వైద్య విజ్ఞానానికి ఆధ్యాత్మికతను జోడిస్తే రోగులకు సంపూర్ణ వైద్యసేవలు అందుతాయని తితిదే జేఈవో డాక్టర్ శరత్ పేర్కొన్నారు. స్విమ్స్ 33వ వార్షికోత్సవం గురువారం మహతి ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. అమెరికాకు చెందిన మెడిసిన్ ప్రొఫెసర్ డా.సుభాషిణి యాటూరి స్విమ్స్ పాలియేటివ్ కేర్ అభివృద్ధికి రూ.2 కోట్ల విరాళం ప్రకటిస్తూ.. వెంటనే రూ.కోటి చెక్కు అందజేశారు. తితిదే పాలకమండలి సభ్యులు సదాశివరావు, దివాకర్‌రెడ్డి, భానుప్రకాష్‌రెడ్డి, స్విమ్స్ సంచాలకులు డా.ఆర్‌వీ కుమార్, రిజిస్ట్రార్ డా.అపర్ణ బిట్లా పాల్గొన్నారు.

అధికారుల అండుంటే.. అక్రమాలెంత

వైకాపాతో అంటకాగిన వారికే అందలం

కేవీబీపురం, న్యూస్‌టుడే: వైకాపా హయాంలో ఉపాధిహామీ పథకం అవినీతి కూపంలా మారింది. ఇష్టానుసారంగా పనులు చేపట్టి.. నిధులు మేసేశారు. దొంగ మస్టర్లు, పాత పనులకే.. మళ్లీ బిల్లులు పెట్టి నిధులు బొక్కేశారు. అక్రమాలపై 'ఈనాడు' ఎప్పటికప్పుడు కథనాలు ప్రచురించింది. ఎగువపూడి క్షేత్రసహాయకుడు మనోహర్ దొంగ మస్టర్లు వేసి రూ.లక్షల నిధులు దారి మళ్లించినా కొందరు అధికారులు అండగా నిలిచారు. కానీ గ్రామస్థులు అతని లీలలు బయటపెట్టడంతో తప్పనిసరి పరిస్థితుల్లో తాత్కాలిక చర్యలు తీసుకున్నారు.

నిబంధనలు అందరికీ సమానం కాదా..?

గతంలో వైకాపాతో అంటకాగిన అక్రమార్కుడు కూటమి అధికారంలోకి రాగానే ఇటువైపు నాయకుల పంచన చేశారు. వారి సహకారంతో మళ్లీ విధుల్లోకి వచ్చారు. పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాల్సిన అధికారులు.. పట్టనట్లు వ్యవహరించారు. ఆదరం క్షేత్రసహాయకుడుగా కొప్పల సుబ్రహ్మణ్యం.. రూ.4,500 పక్కదారి పట్టించాడని ఆరోపిస్తూ నేరుగా పీడీ విచారణ చేసి తొలగించారు. మొదటితప్పుగా భావించాలని కలెక్టర్ ఆదేశించినా పీడీ కరుణ చూపలేదు. సదాశివపురం, కోటమంగాపురం, దిగువపుత్తూరు, కేవీబీపురం, ఓళ్లూరు, రాయపేడు, కండ్లూరు, కళత్తూరు, కాట్రపల్లి, రంగయ్యగుంట, మఠం, తిమ్మసముద్రం, ఎంపేరాజులకండ్రిగ ఎఫ్ఏలు చిన్నచిన్న తప్పిదాలకే బలయ్యారు. రూ.లక్షలు దోచిన వ్యక్తిని మాత్రం రూ.10 వేల జరిమానాతో వెనుకేసుకురావడం వెనుక ఆంతర్యమేంటో ఆ 'శ్రీనివాసుడి'కే తెలియాలి. ఈ అంశంపై మాట్లాడేందుకు ఏపీడీ సరిత విముఖత వ్యక్తం చేయగా పీవో మాలతి స్పందిస్తూ తప్పిదాలు ఉన్నాయని.. పీడీకి నివేదిక ఇచ్చామన్నారు.

పాపాలపై తనిఖీలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పట్టణంలోని పాల సరఫరా కేంద్రాలను ఆహార భద్రతాధికారుల బృందం తనిఖీలు చేపట్టింది. కల్తీ పాలతో తలెత్తిన విషాదం దృష్ట్యా రాష్ట్ర వ్యాప్తంగా పాల సరఫరా కేంద్రాలను పెద్దఎత్తున తనిఖీ చేస్తున్నారు. గురువారం తిరుపతి ఆహార భద్రతాధికారి జగదీష్ నేతృత్వంలో పట్టణంలోని పాల సరఫరా కేంద్రాల్లో తనిఖీలు చేపట్టారు. ప్రాథమికంగా ఎలాంటి రసాయనాలు కలసినట్లు తమ దృష్టికి రాలేదని, మెరుగైన పరీక్షల నిమిత్తం ప్రయోగశాలలకు పంపినట్లు వివరించారు.

ఇంటర్ పరీక్షలకు 29,016 మంది హాజరు

తిరుపతి (విద్య), న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా 84 కేంద్రాల్లో గురువారం జరిగిన ఇంటర్ ద్వితీయ సంవత్సర పరీక్షకు 28,395 మందికి గాను 27,968 మంది హాజరయ్యారు. 14 కేంద్రాల్లో జరిగిన ఒకేషనల్ పరీక్షలకు 1,075 మందికిగాను 1,048 మంది హాజరయ్యారు.

జిల్లా కోర్టు కాంప్లెక్స్‌కు భూమిపూజ ఏర్పాట్లు పర్యవేక్షిస్తున్న కలెక్టర్ వెంకటేశ్వర్

సీజేఐ సూర్యకాంత్ పర్యటనకు విస్తృత ఏర్పాట్లు

జిల్లా కోర్టు భవనానికి భూమిపూజ

తిరుపతి (కలెక్టరేట్) న్యూస్‌టుడే: సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ తిరుపతి పర్యటనను విజయవంతం చేయాలని కలెక్టర్ వెంకటేశ్వర్ అధికారులకు ఆదేశించారు. సీజేఐ పర్యటన ఏర్పాట్లపై గురువారం కలెక్టరేట్ నుంచి అధికారులతో సమీక్షించారు. అనంతరం దామినేడు వద్ద ఏర్పాట్లు పరిశీలించి మాట్లాడారు. దామినేడు వద్ద నిర్మించనున్న జిల్లా కోర్టు భవన నిర్మాణానికి ఆయన భూమిపూజ చేస్తారని వివరించారు. ఫిబ్రవరి 28న తిరుపతి చేరుకుంటారని, తాజ్ హోటల్‌లో బసచేసి మార్చి 1వ తేదీన భూమిపూజలో ఇతర న్యాయమూర్తులతో కలిసి పాల్గొంటారన్నారు. అదనపు జిల్లా జడ్జి గురునాథం, ట్రైనీ కలెక్టర్ సందీప్ రఘువాన్షీ, విమానాశ్రయ డైరెక్టర్ భూమినాథన్, ఎస్పీ సుబ్బరాయుడు, జేసీ గోవిందరావు, డీఆర్వో నరసింహులు, తుడా కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా Union Bank of India
జోనల్ కార్యాలయం, తిరుపతి
2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

టెండరు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని
1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటి అస్సెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.
వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తుంది.
ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండర్‌కు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేది: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.
ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ సకు కలదు
సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505
సం/- జోనల్ హెడ్, తిరుపతి

విరామ గంట.. విధిలేని తంట

మరుగుదొడ్లు లేక విద్యార్థుల అవస్థలు

ఈనాడు డిజిటల్, తిరుపతి: అవి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు.. రంగురంగుల గోడలు, డిజిటల్ బోర్డులు, కార్పొరేట్ హంగులు! కానీ, విరామ సమయంలో గంట కొట్టగానే అక్కడి ఆడబిడ్డల ముఖాల్లో ఒకరకమైన ఆందోళన, హడావుడి కనిపిస్తుంది. కారణం.. ప్రకృతి పిలుపువస్తే వెళ్లడానికి అక్కడ మరుగుదొడ్లు లేవు! ఉన్నా అసంపూర్తిగా ఉండటమో, తలుపులు లేక వెక్కిరించడమో కనిపిస్తుంది. జిల్లాలోని వేలాదిమంది విద్యార్థినుల మౌనవేదన ఇది.

భయం భయంగా!

వరదయ్యపాలెం మండలం బత్తులవల్లం ఉన్నత పాఠశాల విద్యార్థినుల పరిస్థితి వర్ణనాతీతం. ఈ నియోజకవర్గంలో 16 పాఠశాలల్లో మరుగుదొడ్లు లేవు. మరో 18 చోట్ల పనులు సగంలోనే ఆగిపోయాయి. ఫలితంగా బాలికలు, ఉపాధ్యాయినులు గత్యంతరం లేక పాఠశాల పక్కనే ఉన్న అటవీ ప్రాంతానికి వెళ్లాల్సి వస్తోంది.

28 పాఠశాలల్లో అసల్లేవు

జిల్లాలో ఏకంగా 28 పాఠశాలల్లో మరుగుదొడ్లే లేవని అధికారులే నివేదికలు ఇవ్వడం గమనార్హం. 'నాడు-నేడు' కింద రంగులు పూసి చేతులు దులుపుకొన్నారే తప్పితే విద్యార్థినుల నరకయాతనను గుర్తించలేదు.

ఆకతాయిల అడ్డా

● వెంకటగిరి మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీ పాఠశాలలో వెయ్యిమందికి పైగా బాలికలు ఉన్నారు. ఇక్కడ ప్రహరీ లేకపోవడంతో రాత్రివేళలో ఆకతాయిలు దూరి మరుగుదొడ్ల తలుపులు, కమోడ్లను ధ్వంసం చేస్తున్నారు.

● సత్యవేడు, సూళ్లూరుపేట నియోజకవర్గాల్లోని 34 పాఠశాలల్లో నిర్మాణాలు సగంలోనే ఆగిపోయి విద్యార్థినులను వెక్కిరిస్తున్నాయి. చంద్రగిరిలోనూ కొంత మేర ఈ పరిస్థితి కనిపిస్తోంది. నారాయణవనం బాలుర పాఠశాలలో 400 మందికి ఒక్కటే ఉంది.

నారాయణవనంలో 400 మందికి ఇవే

రూ.2.20 కోట్లతో ప్రతిపాదనలు

జిల్లాలో 28 పాఠశాలల్లో 47 మరుగుదొడ్ల అవసరం ఉంది. వాటి నిర్మాణానికి రూ.2.20 కోట్లతో రాష్ట్ర కార్యాలయానికి ప్రతిపాదనలు పంపాం. ఇటీవల ప్రత్యేక సమావేశం కూడా దీనిపై నిర్వహించాం. త్వరలో నిధులు మంజూరవుతాయి. రాగానే పనులు ప్రారంభిస్తాం..

- గౌరీశంకర్, సమగ్రశిక్షా అధికారి

84 మందికి ఒక్కటేనా?

రైల్వేకోడూరులోని బాలికోన్నత పాఠశాల, జూనియర్ కళాశాలల్లో కలిపి 842 మంది విద్యార్థినులు ఉన్నారు. వీరికి అందుబాటులో ఉన్నవి పది మాత్రమే! అంటే సగటున 84 మందికి ఒకటే. విరామ సమయంలో వందలాది మంది వరుస కట్టాల్సి వస్తోంది. పరిస్థితి ఇబ్బందికరంగా ఉందని ఇక్కడ 50 మరుగుదొడ్లు అవసరమని ఉపాధ్యాయులే వేడుకోవడం తీవ్రతకు అద్దం పడుతోంది.



పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి వారి భావి జీవితం సుఖమయం ఆనందాలు తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ -శుభాకాంక్షలు...

పూర్తి వివరాలకు: 80085 13290

104FM Tirupati
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వానేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
8008555167, 9154991499

సర్వదర్శనానికి 10 గంటలు

తిరుమల, తిరుపతి (తితిదే) : శ్రీవారి సర్వదర్శనానికి 10 గంటలు, రూ.300 ఎస్ఈడీ టికెట్లు కలిగిన భక్తులకు మూడు గంటల్లో శ్రీవారి దర్శనం లభించనుంది. బుధవారం శ్రీవారిని 73,035 మంది భక్తులు దర్శించుకున్నారు. రూ.4.48 కోట్ల హుండీ కానుకలు లభించాయి. శ్రీనివాసం, విష్ణు నివాసం, భూదేవి కాంప్లెక్స్ వద్ద గురువారం 10 వేల టోకెన్లు, నడకదారి భక్తులకు మరో రెండువేల టోకెన్లు జారీ చేశారు.

స్వయం ఉపాధికి కొత్త ఆశలు

❖ బడ్జెట్ కేటాయింపులతో రుణ మంజూరుకు అవకాశం
❖ చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వేల మంది నిరీక్షణ

చిత్తూరు (జిల్లా పంచాయతీ), న్యూస్‌టుడే: వైకాపా పాలనలో ఉపాధి అవకాశాల్లేక అల్లాడిన నిరుద్యోగులు కూటమి ప్రభుత్వంపై ఆశలు పెట్టుకున్నారు. 50 శాతం రాయితీ రుణాల మంజూరు ప్రక్రియను గత ఏడాది ప్రారంభించడంతో పెద్దఎత్తున దరఖాస్తులు సమర్పించారు. కేటాయించిన యూనిట్లకు ఆరు రెట్లు అధికంగా స్పందన రావడంతో మండలాలు, మున్సిపాలిటీల వారీగా ఎంపీడీవోలు, కమిషనర్ల ఆధ్వర్యంలో ముఖాముఖి నిర్వహించారు. లబ్ధిదారుల జాబితాలు బ్యాంకులకు చేరగా అంతటితో రుణ ప్రక్రియ ఆగిపోయింది. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన బడ్జెట్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమానికి పెద్దమొత్తంలో నిధులు కేటాయించడంతో ఉమ్మడి జిల్లాకు రూ.170 కోట్ల వరకు వచ్చే అవకాశం ఉందని, త్వరలో రాయితీ రుణాల ప్రక్రియలో కదలిక వస్తుందని అధికారులు పేర్కొంటున్నారు.

తిరుపతి జిల్లా వివరాలు (రూ.కోట్లలో)

విభాగం	యూనిట్లు	మొత్తం	దరఖాస్తులు
ఎస్సీ	1267	52.89	6,284
బీసీ	2082	50.14	17487

ఇదీ పరిస్థితి

బీసీ కార్పొరేషన్ ద్వారా బీసీ, బ్రాహ్మణ, ఈబీసీ, కమ్మ, క్షత్రియ, రెడ్డి, వైశ్య, కాపులు కలిపి ఉమ్మడి జిల్లాలో 38,872 మంది దరఖాస్తు చేశారు. వారిలో 6,360 మందిని ఎంపిక చేసి బ్యాంకులకు జాబితాను పంపారు. ఎంపికైన వారిలో అనేకమంది బ్యాంకులకు గ్యారంటీలను సమర్పించారు. ఇక రుణం, రాయితీ విడుదలవుతుందన్న తరుణంలో ప్రక్రియకు బ్రేక్ పడింది. ఎస్సీ కార్పొరేషన్‌కు 11,660 మంది దరఖాస్తు చేసుకున్నారు.

(c) eenadu

यूनियन बैंक Union Bank of India

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

రీజనల్ కార్యాలయం, 2వ అంతస్తు, ఇంపీరియల్ టవర్స్, మాగుంట లే అవుట్, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు -524003

ఇ-వేలం అమ్మకం ప్రకటన (చర / స్థిరాస్తుల అమ్మకం కొరకు)

విషయం : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8 ప్రకారం స్థిరాస్తుల అమ్మకం కొరకు 30 రోజుల ప్రకటన
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లో రూల్ 8(6) ప్రొవిజన్‌తో చదివే సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం స్థిరాస్తుల ఇ-వేలం అమ్మకం ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దిగువ తెలిపిన బ్రాంచ్‌ల అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకోబడినదైన సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తాకట్టు పెట్టిన/ఛార్జ్ చేయబడిన ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తిని, సంబంధిత రుణగ్రహీతల నుంచి బ్యాంక్/సెక్యూర్డ్ క్రెడిటార్‌కు బకాయిపడిన మొత్తాన్ని ఈ దిగువ తెలిపిన విధంగా భవిష్యత్తు వడ్డీ మరియు లీగల్ ఇతర ఖర్చులతో కలిపి తిరిగి రాబట్టుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అలాగే", "అక్కడ ఏమి ఉన్నది అదే" మరియు "అక్కడ ఏది ఉన్నా" అను ప్రాతిపదికపై తేది.27-03-2026, మధ్యాహ్నం 12.00 గం.ల నుంచి సాయంత్రం 5:00 గం.ల వరకు బహిరంగ ఇ-వేలం ద్వారా సెక్యూరిటీ క్రెడిటార్ విక్రయించెదరని ప్రత్యేకించి ఈ కింద పేర్కొన్న రుణగ్రహీత(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది మరియు సమయం : 27-03-2026, మ॥ 12.00 గం॥ల నుండి సా॥ 05.00 గం॥ వరకు
(వేలము పూర్తి అగు వరకు 10 నిముషముల చొప్పున సమయం పొడిగించబడును)

నాయుడుపేట బ్రాంచ్ - 2, డి.నెం.3-2-45, దర్గా రోడ్, నాయుడుపేట, తిరుపతి-524126. ఫోన్ : 9942442422

1) ఋణగ్రహీత/ తనఖాదారు : శ్రీ గుండాల వెంకట రమణారెడ్డి, తండ్రి : సుబ్రమణ్యం రెడ్డి, శ్రీ రమా అపార్ట్‌మెంట్స్, 5వ అంతస్థు, 502, అమరా గార్డెన్ ఏరియా, ఎల్‌ఏ సాగరం రోడ్, నాయుడుపేట-524126
హామీదారు : శ్రీ చింతం రెడ్డి సతీష్ రెడ్డి, తండ్రి : బలరామిరెడ్డి, పిచ్చిరెడ్డి తోపు, ఎల్.ఎ.సాగరం, నాయుడుపేట-524126
బకాయి మొత్తం : తేది.31.01.2026 నాటికి రూ.17,10,502.56 పై. (అక్షరాల పదిహేడు లక్షల పది వేల ఐదు వందల రెండు రూపాయల యాభై ఆరు పైసలు మాత్రమే) + తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఇతర చార్జీలు.
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, నాయుడుపేట పంచాయితీ, ఎల్‌ఏ సాగరం (ఉరఫ్) అగ్రహారపేట, అమరా గార్డెన్ ఏరియా, సమీప డి.నెం. 6-9-40/4, యస్.నెం.45/2, 9వ బ్లాకు, 6వ వార్డు వద్ద 867.88 చ.గ.లు మొత్తం విస్తీర్ణంలో గల "శ్రీ రామా అపార్ట్‌మెంట్స్" నందు 40 చ.గ.లు అవిభాజ్యపు వాటాతో, 5వ అంతస్తు లోని 1100 చ.గ.లు (కామన్ ఏరియాతో సహా) కొలతలతో గల ఆర్‌సిసి రెసిడెన్షియల్ ఫ్లాటు నెం. 502 యావదాస్తి శ్రీ గుండాల వెంకటరమణారెడ్డి, తండ్రి : జి.సుబ్రమణ్యంరెడ్డి గారి పేరున కలదు. హద్దులు : తూర్పు : కాళహస్తి మహేశ్వరి గారికి చెందిన ఆస్థి, దక్షిణం : 20 అ.లు వెడల్పు రోడ్డు, పడమర : కంత్రాతి సుందరరావు గారికి చెందిన అస్థి, ఉత్తరం : 31 అ.లు వెడల్పు రోడ్డు. హద్దులు : తూర్పు : ఓపెన్ టు స్కై, దక్షిణం : ఓపెన్ టు స్కై, పడమర : ఓపెన్ టు స్కై మరియు లిఫ్టు, ఉత్తరం : కామన్ కారిడార్.
రిజర్వు ధర : రూ.21,50,000.00 ధరావతు : రూ.2,15,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.22,000.00

తడ బ్రాంచ్, శ్రీ చెంగాలమ్మ నగర్, పోలీస్ స్టేషన్ వెనుక, తడ, తిరుపతి-524121. ఫోన్ : 9704370680

2) ఋణగ్రహీత/తనఖాదారు : శ్రీ షేక్ హుస్సేన్ బాషా, తండ్రి : ఆదం సాహెబ్, సోమరాజుపల్లి గ్రామం, ఇందుకూరుపేట మండలం, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524313. సహ-ఋణగ్రహీత : శ్రీ షేక్ అజ్మతుల్లా, తండ్రి : షేక్ బాబు, మసీదు సెంటర్, కొరుటూరు గ్రామం, ఇందుకూరుపేట మండలం, యస్‌పియస్‌ఆర్ నెల్లూరు జిల్లా-524313.
బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.36,22,700.81 పై. (అక్షరాల ముప్పై ఆరు లక్షల ఇరవై రెండు వేల ఏడు వందల రూపాయల ఎనభై ఒక్క పైసలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, తడ (మండలం), కొండూరు (గ్రామం) మరియు పంచాయతీ, "శ్రీ సాయి స్టార్ సిటీ", యస్‌హెచ్-5 పడమర వైపు, సర్వే నెం.90-21, 90-22, 90-23, 90-26, 93-1 నుండి 23, 96-3 నుండి 96-37 లలోని ప్లాట్ నెం.123 గా గల సుమారు 1800 చదరపు అడుగులు లేదా 200 చదరపు గజాలు లేదా 167.2 చదరపు మీటర్లు లేదా 25 అంకణాల స్థలములో 1352 చదరపు అడుగుల గ్రౌండ్ ఫ్లోర్ & 1352 చదరపు అడుగుల మొదటి అంతస్తు విస్తీర్ణం గల రెండు అంతస్తుల రెసిడెన్షియల్ భవనంగా ఏర్పడిన యావదాస్తి శ్రీ షేక్ హుస్సేన్ బాషా, తండ్రి ఆదం సాహెబ్ గారికి చెందినది. హద్దులు: తూర్పు: 33 అడుగుల వెడల్పు గల లేఅవుట్ రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.124 యొక్క ఖాళీ స్థలం, పడమర : ప్లాట్ నెం.118 యొక్క ఖాళీ స్థలం, ఉత్తరం: ప్లాట్ నెం.122 యొక్క ఖాళీ స్థలం.
రిజర్వు ధర : రూ.74,00,000.00 ధరావతు : రూ.7,40,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.75,000.00

సూళ్ళూరుపేట బ్రాంచ్, పొట్టి శ్రీరాములు వీధి, సూళ్ళూరుపేట, తిరుపతి జిల్లా-524121, ఫోన్: 9654616838

3) ఋణగ్రహీత/తనఖాదారు: శ్రీ కిలారి లోకేష్ నాయుడు, తండ్రి: కిలారి మునిస్వామి, 6వ వార్డు, యర్రపాలెం, ఇసుకమిట్ట, నాగేశ్వరరావు నగర్, సూళ్ళూరుపేట-524121. సహ-దరఖాస్తుదారు : శ్రీమతి కిలారి మంజుల, భర్త: కిలారి లోకేష్, 6వ వార్డు, యర్రపాలెం, ఇసుకమిట్ట, నాగేశ్వరరావు నగర్, సూళ్ళూరుపేట-524121
బకాయి మొత్తం: తేది.31-01-2026 నాటికి రూ.47,37,609.00 పై. (అక్షరాలా నలభై ఏడు లక్షల ముప్పై ఏడు వేల ఆరు వందల తొమ్మిది రూపాయలు మాత్రమే) మరియు తదుపరి వడ్డీ, కాస్ట్స్ & ఖర్చులతో సహా కలిపి చెల్లించవలెను.
స్థిరాస్తి వివరములు : తిరుపతి జిల్లా, సూళ్ళూరుపేట మండలం, సూళ్ళూరుపేట మున్సిపాలిటీ, పడమర వైపు గల డి.నెం.4-20/56, పడమర వైపు గల నేషనల్ హైవే 5 రోడ్ (జిఎన్‌టి రోడ్), యర్రబాలెం అలియాస్ కొల్లమిట్ట గ్రామం, పట్టా నెం.152-డ్రై ల్యాండ్ సర్వే నెం.2లో అంతర్భాగంగా ఉన్న 80.70 చదరపు గజాలు లేదా 726.75 చదరపు అడుగుల స్థలంలో (జి+రెండు అంతస్తుల నిర్మాణం)తో కూడిన ఆర్‌సిసి నివాస స్థలం మరియు భవనం యావదాస్తి. హద్దులు: తూర్పు: నేషనల్ హైవే 5 రోడ్ (జిఎన్‌టి రోడ్), దక్షిణం: యర్రం రామచంద్రయ్య గారి ఖాళీ స్థలము, పడమర: కలంగి కాలువ గట్టు, ఉత్తరం: కాపిరెడ్డి రాజారెడ్డి గారి ఖాళీ స్థలము.
రిజర్వు ధర : రూ.50,00,000.00 ధరావతు : రూ.5,00,000.00 బిడ్ పెంపుదల మొత్తం : రూ.50,000.00

బ్యాంకు వారికి తెలిసిన తాకట్టు ఋణభారములు : లేవు

వేలం విక్రయం వివరణాత్మక నిబంధనలు మరియు షరతులు రిజిస్ట్రేషన్ & లాగిన్, బిడ్డింగ్ రూల్స్ కొరకు దయచేసి వెబ్‌సైట్: https://baanknet.com మరియు https://www.unionbankofindia.co.in/auction-property/view-auction-property.aspx ను సందర్శించగలరు.

తేది : 17.02.2026, ప్రదేశం : నెల్లూరు సం/- అధీకృత అధికారి, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

AMARA RAJA | ENERGY & MOBILITY

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్

(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)
CIN: L31402AP1985PLC005305
రిజిస్టర్డు ఆఫీసు: రేణిగుంట - కడప రోడ్, కరకంబాడి, తిరుపతి, ఆంధ్రప్రదేశ్, ఇండియా - 517520.
ఫోన్: 91 (877) 2265000, ఫ్యాక్స్: 91 (877) 2285600, CIN: L31402AP1985PLC005305
ఇ-మెయిల్ id: investorservices@amararaja.com / వెబ్‌సైట్: www.amararajaeandm.com

పోస్టల్ బ్యాలెట్, రిమోట్ ఇ-ఓటింగ్ గురించిన సమాచారం మరియు ఇతర సమాచారం గురించి నోటీసు

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రెటరీస్ ఆఫ్ ఇండియా మరియు ఇతర వర్తించే చట్టాలు, రూల్స్ మరియు రెగ్యులేషన్స్ (ఏవేని సవరణ మార్పులు లేదా అమలులో ఉన్న ఎప్పటివప్పుడు తిరిగి చేయబడిన చట్టాలు సహా)లో జారీచేయబడిన సెక్రెటేరియల్ స్టాండర్డ్ ఆన్ జనరల్ మీటింగ్స్ ("ఎస్ఎస్-2"), రెగ్యులేషన్ 44 ఆఫ్ సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 ("లిస్టింగ్ రెగ్యులేషన్స్"), ఈ విషయంలో కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు సెబీ సర్క్యులర్స్‌లో జారీ చేయబడిన సర్క్యులర్స్, అనగా (జనరల్ సర్క్యులర్ నెం.3/2025 తేది 22 సెప్టెంబరు 2025 మరియు జనరల్ సర్క్యులర్ నెం.17/2020 తేది 13 ఏప్రిల్ 2020, జనరల్ సర్క్యులర్ నెం.14/2020 తేది 8 ఏప్రిల్ 2020)తో చదువుకోవలె కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 ("రూల్స్") యొక్క రూల్ 20 మరియు రూల్ 22తో చదవబడుతున్న కంపెనీల చట్టం, 2013 ("చట్టం")లోని సెక్షన్ 108, 110 మరియు ఏవేని ఇతర వర్తించు నిబంధనల ననుసరించి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా 11 ఫిబ్రవరి, 2026 తేదీనాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసు ("నోటీసు")లో తెల్పిన రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా పోస్టల్ బ్యాలెట్ రూపేణా అమరరాజ ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ ("కంపెనీ") సభ్యుల ఆమోదం కొరకు 12 జూన్ 2026 నుండి 11 జూన్ 2031 వరకు వర్తింపుతో ఐదేళ్ళపాటు వరుసగా రెండవసారి కంపెనీ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ అన్నుష్ రామస్వామి (డిఐఎన్: 01810872) యొక్క పునర్నియామకం కొరకు ప్రత్యేక వ్యవహారం ప్రతిపాదించబడినది.

శుక్రవారం, 20 ఫిబ్రవరి 2026 అనగా కట్ ఆఫ్ తేదీనాటికి డిపాజిటరీలు అందుబాటులో ఉన్న లేదా ఆర్‌టిఏ లేదా కంపెనీతో రిజిస్టరైన ఇ-మెయిల్ చిరునామాలుగల వాటాదార్లకు ఎలక్ట్రానిక్ పద్ధతిలో గురువారం, 26 ఫిబ్రవరి 2026న సభ్యులకు ఇతర అంశాలతోపాటు రిమోట్ ఇ-ఓటింగ్ ప్రక్రియ మరియు విధానం తెల్పుచూ నోటీసు పంపబడినది. కట్ ఆఫ్ తేదీనాటికి వాటాదారు కాని వ్యక్తి సమాచారం కొరకు దీనిని ఈ నోటీసుగా భావించవలెను. అంతేగాక, కట్టుబడవలసిన మార్గదర్శక సూత్రాలను పొందుటకు వెబ్‌లింక్ మరియు క్యూఆర్ కోడ్‌తో ఫిజికల్ నోటీసు పంపబడింది.

వివరణాత్మక వివరణతోపాటు మీ నోటీసు వరుసగా కంపెనీ వెబ్‌సైట్ https://www.amararajaeandm.com/Investors/annual-general-meetings పై మరియు స్టాక్ ఎక్స్ఛేంజీలు అనగా బిఎస్ఇ లిమిటెడ్ మరియు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ www.bseindia.com మరియు www.nseindia.com పై కూడా లభిస్తాయి.

రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారానే సదరు నోటీసులో తెల్పిన విషయాలపై ప్రత్యేక తీర్మానం ద్వారా సభ్యుల సమ్మతిని కంపెనీ కోరుతుంది. కంపెనీ తన సభ్యులందరికీ రిమోట్ ఇ-ఓటింగ్ సౌకర్యం కల్పించుటకు నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("ఎన్ఎస్‌డిఎల్") సేవలను నియోగించింది. రిమోట్ ఇ-ఓటింగ్ గురించిన వివరమైన సూచనలు నోటీసులో భాగంగా అందిచబడినవి. పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసే ముందుగా శ్రద్ధగా చదువుకోవలసిందిగా సభ్యులకు విజ్ఞప్తి.

వివరాలు	ఈవెంట్ తేదీలు / వివరాలు
ఓటు అర్హతకు చివరి తేదీ	శుక్రవారం, ఫిబ్రవరి 20, 2026 కటాఫ్ తేదీ నాటికి భౌతిక రూపంలోగాని లేదా డీమెటీరియలైజ్డ్ రూపంలోగాని వాటాలు కలిగిన సభ్యులు రిమోట్ ఇ-ఓటింగ్ ద్వారా వారి ఓటును వేయవచ్చును. కటాఫ్ తేదీ నాటికి కంపెనీలో చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనంలో తగిన దామాషాలో సభ్యుల ఓటింగ్ హక్కులు లెక్కించి ఉంటాయి.
రిమోట్ ఇ-ఓటింగ్ ప్రారంభ తేది	శుక్రవారం, ఫిబ్రవరి 27, 2026 (ఉ.9.00 గం.లు IST)
రిమోట్ ఇ-ఓటింగ్ ముగింపు తేది	శనివారం, మార్చి 28, 2026 (సా.5.00 గం.ల IST) ఆ తర్వాత రిమోట్ ఇ-ఓటింగ్ NSDL నిర్వీర్యం చేయబడును. మెంబర్ ద్వారా తీర్మానం మీద ఒకసారి ఓటు వేయబడితే, అతను/ ఆమె/ వారు దానిని తదుపరి మార్పు చేసుకొనుటకు అనుమతించబడరు.

సభ్యులందరికి ఇంకనూ తెలియజేయునది ఏమనగా:

ఎ. నోటీసులో నోటీసులోని పేర్కొనబడిన విధానం, కంపెనీ/డిపాజిటరీతో ఇమెయిల్ అడ్రసులను నమోదు చేసుకొనని సభ్యులు తమ యూజర్ ఐడి మరియు పాస్‌వర్డ్‌లను పొందు విధానం మరియు తమ రిమోట్ ఇ-ఓటింగ్ చేయుటకు మరియు తమ ఇ-మెయిల్ అడ్రసు నమోదు చేసుకొనుటకు సూచనలు.

బి. కంపెనీ బోర్డ్ శ్రీ ఆర్.శ్రీధరన్ (మెంబర్‌షిప్ నం.ఎఫ్‌సిఎస్ 4775 మరియు సిపి నం.3239)ను మెసర్స్ ఆర్.శ్రీధరన్ అండ్ అసోసియేట్స్, కంపెనీ సెక్రెటరీస్‌ను స్క్రూటినైజర్‌గా నియమించింది, లేదా వారు కాకుంటే కుమారి శ్రీనిధి శ్రీధరన్ (మెంబర్ షిప్ నం.ఎ.సిఎస్ 12510 మరియు సిపి నం.17990) ను మెసర్స్ శ్రీనిధి శ్రీధరన్ అండ్ అసోసియేట్స్, కంపెనీ సెక్రెటరీస్ స్క్రూటినైజర్‌గా ఇ-ఓటింగ్ విధానాలకును, అది సమంజసంగా పారదర్శకంగా ఉండేలా నియమించింది మరియు వారి వారి సమ్మతిని పొంది ఆయన అదనపు సమాచారం కు వివరిక అప్లపూ.

సి. పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు బుధవారం, ఏప్రిల్ 1, 2026లోగా ప్రకటించబడును మరియు కంపెనీ దీనిని కంపెనీ షేర్లు లిస్టు అయిన స్టాక్ ఎక్స్ఛేంజీలకు తెలుపుతుంది. పై ఫలితం మరియు స్క్రూటినైజర్ నివేదిక కూడా కంపెనీ వెబ్‌సైట్ www.amararajaeandm.com మరియు NSDL website www.evoting.nsdl.com లలో ఫలితాలు ప్రకటించబడిన వెంటనే ప్రదర్శించబడును.

డి. తమ ఇమెయిల్ అడ్రసులను రిజిస్టర్ / అప్‌డేట్ చేసిన సభ్యులు మరియు పై నోటీసు అందుకొనని వారు, రిజిస్ట్రార్ ఒక విజ్ఞప్తిని పంపుట ద్వారా తమ ఇ-మెయిల్ అడ్రసు రిజిస్టర్/అప్‌డేట్ చేసుకోవచ్చును మరియు కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ అనగా కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ లింక్ https://wisdom.cameoindia.com/ investor@cameoindia.com లేదా investorservices@amararaja.com కి తమ వివరాలు పంపి యూజర్ ఐడి మరియు రిమోట్ ఇ-ఓటింగ్ కొరకు పొందవచ్చు.

హోల్డింగ్ రకం	ఇవ్వవలసిన వివరాలు.
ఫిజికల్	ఫోలియో నం. షేర్ హోల్డర్ పేరు, షేర్ సర్టిఫికెట్ స్కాన్ చేసిన కాపీ (ముందు మరియు వెనుక), పాన్ (స్వీయ సంతకం చేసిన పాన్‌కార్డ్ కాపీ), ఆధార్ (స్వీయ సంతకం చేసిన ఆధార్ కార్డ్ స్కాన్ కాపీ)
డిమాట్	డిపి ఐడి మరియు క్లయింట్ ఐడి (16 డిజిట్ డిపిఐడి - సిఐడిఐడి లేదా 16 డిజిట్ బెనిఫిషరీ ఐడి) షేర్ హోల్డర్ పేరు, క్లయింట్ యొక్క మాస్టర్ లేదా కాపీ కన్సాలిడేటెడ్ అకౌంట్ స్టేట్‌మెంట్, పాన్ (స్వీయ సంతకం చేసిన స్కాన్ పాన్‌కార్డ్ కాపీ), ఆధార్ (స్వీయ సంతకం చేసిన స్కాన్ చేసిన ఆధార్ కార్డ్ కాపీ)

ఇ-ఓటింగ్ కొరకు ఏవేని విచారణలు/అసౌకర్యాలకు అనుబంధంగా ఉన్నవి.

	ఎన్ఎస్‌డిఎల్	రిజిస్ట్రార్ మరియు షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంటు
investorservices@amararaja.com కు మెయిల్ రాయండి.	https://www.evoting.nsdl.com యొక్క డౌన్‌లోడ్ సెక్షన్ వద్ద లభించు షేర్ హోల్డర్లకు తరచు అడిగే ప్రశ్నలు FAQs మరియు ఇ-ఓటింగ్ యూజర్ మాన్యువల్ షేర్ షేర్ హోల్డర్స్‌ను చూడండి. సంప్రదించండి, ఎన్ఎస్‌డిఎల్, 4వ అంతస్తు, 'ఎ' వింగ్ ట్రేడ్ వరల్డ్, కమల మిల్స్ కాంపౌండ్, సేనాపతి బాపట్ మార్గ్, లోయర్ పరేల్, ముంబయి 400 013. ఇమెయిల్: evoting@nsdl.co.in లేదా టోల్ ఫ్రీ నం.1800 1020 990.	కామియో కార్పొరేట్ సర్వీసెస్ లిమిటెడ్ యూనిట్ : అమరరాజ ఎనర్జీ అండ్ మొబిలిటీ లిమిటెడ్ సుబ్రమణియన్ బిల్డింగ్, నం.1, క్లబ్ హౌస్ రోడ్, చెన్నై-600002, తమిళనాడు, ఇండియా. ఫోన్: 91 44 28460 390. పోర్టల్: wisdom.cameoindia.com, email Id: investor@cameoindia.com Website: www.cameoindia.com

అమరరాజ ఎనర్జీ & మొబిలిటీ లిమిటెడ్ కొరకు
(గతంలో అమరరాజ బ్యాటరీస్ లిమిటెడ్‌గా పిలువబడేది)
ప్రదేశం: హైదరాబాద్ సం/- వికాస్ సభర్వాల్
తేది: ఫిబ్రవరి 26, 2026 కంపెనీ సెక్రెటరీ & వైస్ ప్రెసిడెంట్ - లీగల్

జాతీయ రహదారులకు భూసేకరణ బ్రేక్‌లు

91.825 ఎకరాలపై కనిపించని పురోగతి

ఈనాడు- చిత్తూరు: జాతీయ రహదారుల నిర్మాణానికి భూసేకరణ అడ్డంకులు తొలగడం లేదు. తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల అనుసంధానం నేపథ్యంలో జాతీయ రహదారులు అధికంగా మంజూరవుతున్నాయి. అంతే వేగంతో టెండర్లు పిలుస్తున్నా భూమిని సంబంధిత గుత్తేదారులకు అప్పగించడంలో జాప్యం జరుగుతోంది. ఇప్పటికే చిత్తూరు- తచ్చూరు, బెంగళూరు- చెన్నై ఎక్స్‌ప్రెస్‌వే (ఎన్‌ఈ- 7) రహదారులు అందుబాటులోకి రావాల్సి ఉండగా ఇంకా కొంతమేర అసంపూర్తిగా ఉన్నాయి. అటవీశాఖ అనుమతులు లభించడం ఆలస్యం కావడంతో ఎన్‌ఈ- 7 నిర్మాణం కర్ణాటకతో పోలిస్తే జిల్లాలో ఎక్కువగా పెండింగ్‌లో ఉంది. ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్వహించిన సమీక్ష సమావేశంలోనూ ఈ అంశం చర్చకు వచ్చింది. జిల్లా వ్యాప్తంగా మూడు జాతీయ రహదారులు రూ.3,619 కోట్లతో నిర్మిస్తున్నారని, ఇందులో 66 కి.మీ. పనులు జిల్లాలోనే సాగుతున్నాయని అధికారులు వివరించారు. ప్రస్తుతం 9.15 కి.మీ. మేర పనులు అసంపూర్తిగా ఉన్నాయని, 91.825 ఎకరాల భూసేకరణ చేయాల్సి ఉందని తెలిపారు. ఇందులో చిత్తూరు- తిరుపతి మధ్య ఉన్న జాతీయ రహదారి ఉంది. పనపాకం సమీపంలో గృహాలు కోల్పోతున్న యజమానులకు పరిహారం చెల్లించే విషయంలో అభ్యంతరాలు ఉన్నాయి.

క్యాన్సర్ నిరోధానికి ఉచితంగా టీకా

సాగుతున్న సర్వే

పుత్తూరు, న్యూస్‌టుడే: క్యాన్సర్ బారిన పడుతున్న ప్రజల సంఖ్య రోజు రోజుకు పెరుగుతోంది. దీనికి ప్రధాన కారణం.. మారిన జీవనశైలికి తోడు ఆహారపు అలవాట్లు అని వైద్యరంగ నిపుణులు చెబుతున్నారు. నిత్యం ఉమ్మడి చిత్తూరు జిల్లాలో టాటా క్యాన్సర్ ఆసుపత్రి సౌజన్యంతో క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలు చేస్తున్నారు. మహిళల్లో గర్భాశయ, రొమ్ము, సర్వేకల్ క్యాన్సర్ అధికంగా ఉన్నాయి.

కొత్త కార్యక్రమానికి శ్రీకారం

దీన్ని అరికట్టడానికి కేంద్రం ప్రత్యేక టీకా కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. 14 ఏళ్ల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ వేసే కార్యక్రమాన్ని ఈ నెల 28న లాంఛనంగా ప్రారంభించేందుకు చర్యలు చేపడుతున్నారు. అయితే మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం ప్రారంభం గురించి తేదీ నిర్ధారణ కాలేదు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున రాష్ట్రంలో ఈ టీకా కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు వైద్య, ఆరోగ్యశాఖ అధికారులు చెబుతున్నారు. ఈ మేరకు ఉమ్మడి చిత్తూరు జిల్లాలో సర్వే జరుగుతోంది. తుది నివేదిక శుక్రవారం వస్తుందని అధికారులు పేర్కొన్నారు. గార్డాసిల్-4 టీకా ప్రైవేట్‌లో రూ.15వేల వరకు ఉంటుంది.

ఆచార్య నరసింహకు ఎన్‌ఈఎస్‌ఏ ఫెలోషిప్

తిరుపతి (ఎస్వీయూ), న్యూస్‌టుడే: ఎస్వీయూ వైరాలజీ విభాగ ఆచార్యులు ఆచార్య జి.నరసింహకు న్యూదిల్లీలోని నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమీ (ఎన్‌ఈఎస్‌ఏ) ఫెలోషిప్ అవార్డు- 2025ను ప్రదానం చేశారు. ఈ అవార్డు శాస్త్రవేత్తలు, విద్యావేత్తలు, పరిశోధకులు, విద్యారంగ శాస్త్రీయ విభాగాల్లో పురోగతికి అత్యుత్తమ కృషి చేసిన వారికి అందిస్తారు. బయోయాక్టివ్ సమ్మేళనాలపై పరిశోధన, యాంటీవైరల్, యాంటీమైక్రోబియల్ ఏజెంట్లు, ఆధునిక వైరాలజీ నానోటెక్నాలజీ అనువర్తనాలపై అంతర్జాతీయ జర్నల్స్‌లో వ్యాసాలు ప్రచురితమయ్యాయి. దీంతో సహా వైరాలజీ రంగంలో ఆచార్య జి. నరసింహ మననీయమైన కృషి చేశారు. ఆయన్ను ఎస్వీయూ వీసీ టాటా నరసింగరావు, రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు అభినందిచారు.

ఆచార్య నరసింహను అభినందిస్తున్న వీసీ, రెక్టార్, రిజిస్ట్రార్ నరసింగరావు, అప్పారావు, భూపతి నాయుడు

ప్రాచ్య పరిశోధన సంస్థ జర్నల్ ఆవిష్కరణ

తిరుపతి (ఎస్వీయూ): శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయ ప్రాచ్య పరిశోధన సంస్థ జర్నల్ 65 వాల్యూమ్‌ను ఎస్వీయూ రెక్టార్ ఆచార్య అప్పారావు గురువారం ఆవిష్కరించారు. సంపాదకులుగా ప్రాచ్య పరిశోధన సంస్థ డైరెక్టర్ ఆచార్య పీసీ వెంకటేశ్వర్లు, తెలుగు విభాగం అధ్యక్షులు ఆచార్య ఆర్. రాజేశ్వరమ్మ వ్యవహరించారు.

క్యూలైన్లు పరిశీలించిన తితిదే ఈవో

తిరుమల, న్యూస్‌టుడే: శ్రీవారి ఆలయంలో భక్తుల దర్శనానికి వెళ్లే క్యూలైన్లను తితిదే ఈవో ఎం.రవిచంద్ర గురువారం సాయంత్రం పరిశీలించారు. శ్రీవాణి భక్తుల దర్శన సమయంలో అక్కడికి వెళ్లి ఏర్పాట్లపై ఆరా తీశారు. సర్వదర్శనం భక్తులు, ఎస్‌ఈడీ భక్తులు క్యూలైన్‌లను పరిశీలించి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. అంతకు ముందు ఈవో రవిచంద్ర తితిదే చైర్మన్ క్యాంపు కార్యాలయంలో చైర్మన్ బీఆర్ నాయుడును కలిశారు. ఈవోను చైర్మన్ సత్కరించి అభినందనలు తెలిపారు.

క్రైమ్ అదనపు ఎస్పీగా శ్రీనివాస్

తిరుపతి(నేరవిభాగం): తిరుపతి జిల్లా క్రైమ్ అదనపు ఎస్పీగా ఇక్ష శ్రీనివాస్ నియమితులయ్యారు. ఆ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కుమార్ విశ్వజిత్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం క్రైమ్ అదనపు ఎస్పీగా ఉన్న నాగభూషణరావు ఈ నెల 28వ తేదీ పదవీ విరమణ చేయనున్నారు.

'నెల రోజులైనా న్యాయం చేయలేదు'

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: రైల్వేకోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌పై లైంగిక ఆరోపణలు చేసిన ఓ ఉద్యోగిని గురువారం మరో వీడియో విడుదల చేశారు. నెలరోజులుగా తనకు ఎలాంటి న్యాయం జరగలేదని వీడియోను సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. అన్యాయం చేసిన ఎమ్మెల్యే తన ఊళ్లో క్రికెట్ ఆడుతూ కాలక్షేపం చేస్తున్నారని, తాను మాత్రం ఎవరూ లేని అనాథగా మారానని ఆవేదన వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ కూడా తనకు న్యాయం చేయకపోవడం దురదృష్టకరమని ఆమె వీడియోలో అన్నారు.

పోటు సూపర్‌వైజర్ల భర్తీకి ఉత్తర్వు

తిరుమల, న్యూస్‌టుడే: తితిదేలో సీనియర్ పోటు కార్మికులకు సూపర్‌వైజర్లుగా పదోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఎక్స్ అఫిషియో కార్యదర్శి డాక్టర్ ఎం.హరిజవహర్‌లాల్ గురువారం ఉత్తర్వులు జారీచేశారు. శ్రీవారి లడ్డూ తయారీలో పోటు కార్మికులకు తగినంత లడ్డూలను అందించేందుకు పోటు సూపర్‌వైజర్ల సంఖ్య తగినంత ఉండాలి. తితిదేలో ప్రస్తుతం 857 మంది పోటు కార్మికులు ఉండగా 34 మంది సూపర్‌వైజర్ల అవసరం ఉంది. గతంలోనే 16 పోస్టులను ప్రభుత్వం జారీ చేయగా తితిదే ధర్మకర్తల మండలి ప్రతిపాదన మేరకు మిగిలిన 18 పోస్టుల భర్తీకి ప్రస్తుతం ఉత్తర్వులు జారీచేసింది. వీరికి రూ.40,970-1,24,980 జీతభత్యాలను సర్కారు ఆదారంగా చెల్లించనున్నారు.

గిరిజన పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

సన్నిపెంట సర్కిల్, న్యూస్‌టుడే: నంద్యాల జిల్లా సున్నిపెంటలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల ప్రతిభా పాఠశాల, కళాశాల (బాలుర)లో 2026-27 విద్యా సంవత్సరంలో 8వ తరగతి, ఇంటర్ మొదటి సంవత్సరంలో చేరేందుకు ఆన్‌లైన్ దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సురేష్‌కుమార్, ప్రిన్సిపల్ రవికుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.

అంతర్జాతీయ పరిశోధనల సహకారానికి ఒప్పందం

ఒప్పంద పత్రాలు చూపుతున్న ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, విశ్వవిద్యాలయ ప్రతినిధులు

ఏర్పేడు, న్యూస్‌టుడే: అంతర్జాతీయ పరిశోధనలు, విద్యామార్పిడి, నైపుణ్యాలను పెంపొందించుకునేందుకు తిరుపతి ఐఐటీతో యూఎస్‌ఏలోని క్లెమ్‌సన్ విశ్వవిద్యాలయం ఒప్పందం చేసుకుంది. గురువారం క్లెమ్‌సన్ విశ్వవిద్యాలయానికి చెందిన బ్రియాన్ వాట్కిన్స్, ఐఐటీ డైరెక్టర్ ప్రొఫెసర్ కె.ఎన్ సత్యనారాయణ ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. మూడునెలలపాటు చర్చలు జరిపి ఒప్పందం కుదుర్చుకోవడం ఆనందంగా ఉందని డైరెక్టర్ వివరించారు. కార్యక్రమంలో డా.మెలిస్సాక్రాలీ స్మిత్, కపిల్ చలిల్ మడతిల్, కల్యాణ్ రామ్, దివ్యశ్రీనివాసన్, శశిధర్‌గుమ్మా, వనిత్ కశ్యప్ పాల్గొన్నారు.

తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లు

తిరుపతి(రైల్వే), న్యూస్‌టుడే: భక్తుల కోసం తీర్థయాత్రలకు ప్రత్యేక రైళ్లను రైల్వే శాఖ అందుబాటులోకి తెచ్చిందని ఐఆర్‌సీటీసీ ఏరియా మేనేజర్ ఎన్.అశోక్ కుమార్ తెలిపారు. తిరుపతి రైల్వేస్టేషన్‌లోని కార్యాలయంలో గురువారం ఆయన కరపత్రాలు ఆవిష్కరించి మాట్లాడారు. దివ్య దక్షిణ యాత్ర (జ్యోతిర్లింగ దర్శనం) మార్చి, మే నెలల్లో, సప్త జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర ఏప్రిల్‌లో, అయోధ్య- కాశీ- వైద్యనాథ్ ధామ్ దర్శన్ యాత్ర ఏప్రిల్, జూన్ నెలల్లో, హరిద్వార్- మాత వైష్ణోదేవి- రిషికేష్ యాత్ర మేలో ఉంటుందని వివరించారు. యాత్రికులకు రైలు, బస్సు రవాణా, వసతి తదితర సౌకర్యాలు అందించనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 92814 95853, 82879 32313 లేదా www.irctctourism.com వెబ్‌సైట్‌ను సంప్రదించాలని కోరారు.

సభ్యత్వ నమోదులో అగ్రస్థానమే లక్ష్యం

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదులో తిరుపతిని రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిపేందుకు కృషిచేద్దామని జనసేన ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు పసుపులేటి హరిప్రసాద్ పిలుపునిచ్చారు. గురువారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కార్యాలయంలో ఆయన, ఎమ్మెల్యే తనయుడు ఆరణి మదన్‌తో కలిసి తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకుని కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. నాయకులు రాజారెడ్డి, ఆకేపాటి సుభాషిణి, ఆర్కాట్ కృష్ణ ప్రసాద్, ఆకుల వనజ పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో పసుపులేటి హరిప్రసాద్, ఆరణి మదన్, రాజారెడ్డి తదితరులు

పుష్కరిణి.. ఇదేం కిరికిరి

ఏదైనా పనిచేస్తే పదికాలాలపాటు ఉండాలి. శ్రీకాళహస్తీశ్వరాలయం విషయానికి వస్తే అలాంటి పరిస్థితి ఉండదు మరి. ఎందుకంటే పలు దఫాలుగా.. పలు విధాలుగా బిల్లులు పెట్టుకునే అవకాశం ఉండటంతోనే. తాజాగా దాదాపు రూ.40 లక్షలతో శ్రీశుకబ్రహ్మాశ్రమం సమీపంలోని జ్ఞానప్రకాశతీర్థం అభివృద్ధి పనులు జరుగుతున్నాయి. ప్రస్తుతం చుట్టూ రాళ్లతో మెట్లకు బదులుగా నాణ్యత లేని సిమెంటు రాళ్లతో నిర్మాణ పనులు పూర్తి చేశారు. కాంక్రీటు వేయకుండానే మళ్లీ రాళ్లు అమర్చే పనులు జరుగుతున్నాయి. సాధారణంగా సిమెంటు రాళ్లు తీసేసి వాటి స్థానంలో కాంక్రీటు వేసి రాళ్లు అమర్చాల్సి ఉంది. అయితే సిమెంటు రాళ్లు అలాగే ఉంచి మమ అనిపించే విధంగా పనులు చేపట్టడంపై స్థానికులు అసంతృప్తిని వ్యక్తం చేస్తున్నారు. పనులు నాణ్యంగా చేపట్టేలా ఆలయ ఉన్నతాధికారులు ఆదేశాలు ఇవ్వాల్సి ఉంది. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

శ్రీసిటీలో జాతీయభద్రతా వారోత్సవాలు ప్రారంభం

శ్రీసిటీ(వరదయ్యపాలెం), న్యూస్‌టుడే: శ్రీసిటీలో 55వ జాతీయ భద్రతా వారోత్సవాలను గురువారం ప్రెసిడెంట్(ఆపరేషన్స్) సతీష్‌కామత్ ప్రారంభించారు. శ్రీసిటీ ఎండీ డా.రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ ప్రమాదాలకు దూరంగా ఉండాలని చెప్పారు. అనంతరం భద్రతా ప్రమాణాలను, నిబంధనలను పాటిస్తామని సెక్యూరిటీ సిబ్బంది, సిబ్బందితో ప్రతిజ్ఞ చేయించారు. వారంరోజుల పాటు నిర్వహించనున్న ఈ ఉత్సవాల్లో విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, చిత్రలేఖన పోటీలు నిర్వహించనున్నట్లు శ్రీసిటీ మేనేజర్ నరేంద్రబాబు తెలిపారు.

ఘాట్ లోయలోకి దూసుకెళ్లిన ద్విచక్రవాహనం

ఒకరి మృతి.. మరొకరికి తీవ్రగాయాలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల మొదటిఘాట్ రోడ్డులో ఓ ద్విచక్ర వాహనం అతివేగంతో అదుపుతప్పి లోయలో పడింది. గురువారం జరిగిన ఈ ప్రమాదంలో ఒకరు మృతిచెందగా.. మరొకరు గాయపడ్డారు. తిరుమల ట్రాఫిక్ సీఐ హరిప్రసాద్ కథనం మేరకు.. తమిళనాడు రాష్ట్రం వేలూరు జిల్లా అరక్కోణం తాలుకా, మిట్టపేటై గ్రామానికి చెందిన నటరాజన్ (65), మురళి మునిరత్నం బుల్లెట్ వాహనంపై శ్రీవారి దర్శనార్థం తిరుమలకు చేరుకున్నారు. తిరుగు ప్రయాణంలో మొదటి ఘాట్‌రోడ్డులో వేగంగా దిగుతున్న క్రమంలో వాహనం అదుపుతప్పి 30వ మలుపు వద్ద గోడను ఢీకొని లోయలో పడిపోయారు. వాహనం నడుపుతున్న నటరాజన్ తలకు రాళ్లు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడు. మురళి మునిరత్నం తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రుడిని తోటి ప్రయాణికులు గుర్తించి తితిదే భద్రతా సిబ్బందికి సమాచారం అందించారు. దీంతో అంబులెన్స్‌లో మృతుడిని, గాయపడిన వ్యక్తిని తిరుపతిలోని తితిదే స్విమ్స్‌కి తరలించారు.

ప్రేయసికి పెళ్లి నిశ్చయం.. ప్రియుడి బలవన్మరణం

చంద్రగిరి, న్యూస్‌టుడే: ప్రేమించిన అమ్మాయికి మరొకరితో పెళ్లి నిశ్చయం కావడంతో ఓ యువకుడు ఉరేసుకుని బలవన్మరణానికి పాల్పడ్డారు. ఈ ఘటన మండలం కేంద్రంలోని కొత్తపేట ఆర్.ఎఫ్.రోడ్డులో గురువారం చోటుచేసుకుంది. వైఎస్‌ఆర్ కడప జిల్లాకు చెందిన షేక్ జాఫర్ సాధిక్ (22) పీఎస్ రోడ్డులోని ఏసీల మరమ్మతుల దుకాణంలో పనిచేస్తూ.. స్థానిక ఆర్‌ఎఫ్ రోడ్డులోని ఓ అద్దె గదిలో నివసిస్తున్నాడు. గురువారం ఉదయం పది గంటలు దాటినా.. దుకాణానికి రాకపోవడంతో యజమాని పలుమార్లు ఫోన్ చేశాడు. అయినా స్పందన లేకపోవడంతో గదికి వచ్చిచూడగా.. విషయం వెలుగులోకి వచ్చింది. పోలీసులకు సమాచారం అందించడంతో వారు అక్కడికి చేరుకుని విచారణ ప్రారంభించారు. ప్రేయసికి వేరే వ్యక్తితో పెళ్లి నిశ్చయం కావడంతో మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైంది. మృతదేహాన్ని ఎస్వీ వైద్యకళాశాలకు తరలించారు. ఎస్సై అరుణాచలం కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

యువకుడిని అపహరించిన హిజ్రాలు

అనంతరం రైల్వే పట్టాలపై శవమైన వైనం

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: తాకట్టు పెట్టుకున్న బంగారు నగలు తిరిగి ఇవ్వలేదని పట్టణంలోని ముస్లింవీధిలో నివాసముంటున్న హుస్సేన్(33)ను ముగ్గురు హిజ్రాలు ఆటోలో ఈనెల 24వ తేదీన అపహరించారు. ఆ వ్యక్తి గురువారం రైలు పట్టాలపై శవమై కనిపించాడు. పోలీసుల వివరాలిలా.. పట్టణానికి చెందిన హుస్సేన్ తమ్ముడు ఉస్మాన్ ఓ హిజ్రాతో కలిసి జీవనం సాగిస్తున్నాడు. ఈక్రమంలో హిజ్రాకు చెందిన ఐదు సవర్ల బంగారు నగదును హుస్సేన్ తాకట్టు పెట్టి నగదు వాడుకున్నాడు. బాలూనాయక్, సదా, భావన అనే ముగ్గురు హిజ్రాలు బంగారు విషయమై అతన్ని ప్రశ్నించారు. ఆటోలో నాయుడుపేటకు చేరుకుని హుస్సేన్‌ను బలవంతంగా తీసుకెళ్లారు. కుటుంబసభ్యులు బుధవారం ఫిర్యాదు చేయడంతో పోలీసులు గాలింపు చేపట్టారు. గురువారం మండలంలోని పండ్లూరు రైల్వే పట్టాలపై హుస్సేన్ మృతదేహం ప్రత్యక్షమైంది. హిజ్రాలు అతన్ని హత్యచేసి పడేశారా? లేక అతనే రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నాడా? అనే కోణంలో విచారణ చేపట్టారు. డీఎస్పీ చెంచుబాబు, సీఐ వెంకటేశ్వర్లు, ఓజిలి ఎస్సై శ్రీకాంత్‌లు దర్యాప్తు చేస్తున్నారు.

EENADU Classifieds

FINANCIAL SERVICES
WANTED
Need Finance/loan for apartment project in tirupati work in progress Rs. 20 to 50 Lakhs. ✆ 9963029295

JOBS
WANTED CHEMIST: (Male/Female) B.Sc., Chemistry/B.Pharmacy M/s Coastal Laboratories, Akkampeta Post, Tada M. Ph: 70133 32427 E Mail: info@coastal-labs.com
WANTED MARKETING Managers and PRO's. Samsidh Camford School, Attractive Salary+ Incentives, CTR. ✆ 90715 55186/ 9902365703.
Wanted Female Telecallers Q: Degree/ B.Tech/Any PG.Location Tirupati Salary 15000 to 20000. Exp/ Fresher. ✆ 99940 91579,99409 19959
MYPATTA COMPANY రేణిగుంటలోని పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను. అర్హత: MBA, శాలరీ + ఇన్సెంటివ్. Con: 90000 88636.
తిరుపతిలో సొసైటీ నందు పనిచేయుటకు రికవరి ఆఫీసర్స్ (M) కావలెను. జీతం 20K అయోధ్య సొసైటీ. Con: 78427 30185.
TEAM LEADERS చిత్తూరు, తిరుపతి ఏరియాలలో On Role/ Off Role లో M/F కావలెను. PF+జీతం. Q: డిగ్రీ/ MBA, MCA ✆ 9440351657.
విశ్వాస్ సర్వీసెస్ ఇండియా మెడికల్ షాపులకు ఫార్మసిస్టులు, డెలివరీ బాయ్స్ అవసరము వెంటనే సంప్రదించండి. ✆ 91004 16121, 76708 86602.

HEALTH & CARE
PAEDIATRIC
శ్రీపద్మ చిల్డ్రన్స్ హాస్పిటల్: డా॥ కె.కీర్తి (M.D., Pediatrics, SVMC & Ex. Senior Resident RUIA, Fellow in Neonatology) పిల్లల & నవజాత శిశువుల వైద్యనిపుణులు. 24X7 ఎమర్జెన్సీ సేవలు లభించును. మనోహర్ హాస్పిటల్ ప్రక్కన, పద్మ & డిగ్రీ కాలనీ, తిరుపతి ✆ 63035 53359.

REAL ESTATE
FLAT FOR SALE
GENERAL
తిరుపతి గెస్ట్‌లైన్ హోటల్ ఆపోజిట్ మాస్టర్ ప్లాన్ 80 feet రోడ్డు AB AAVAS Phoenix Tower Smart Homesలో 2 BHK, 3 BHK Flats సేల్ కు కలదు. RERA Project. 9505502346.
PLOT FOR SALE
GENERAL
నెల్లూరు సిటీలో ప్రకాష్‌ప్లాజాకు దగ్గరగా డెవలప్‌మెంట్ కు లేఅవుట్‌లో గల నూతన ప్లాట్ల్ ఖాళీలోన్ సదుపాయంతో అనువైన ధరలో అమ్మబడును. ✆ 90590 54095

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలను ప్రత్యేకంగా చూసుకుని ... వ్యవహారాలు ...

B/W 5 లైన్ల ప్రకటన రూ. 500/-
Colour 5 లైన్ల ప్రకటన రూ. 600/- మాత్రమే
తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య జిల్లాలో అన్ని రకాల బిజినెస్ వ్యవహారాలు
వివరాలకు...
80085 13290
మీ చిన్నారులకు పుట్టిన రోజు శుభాకాంక్షలు ఈనాడు ద్వారా తెలపండి
B/W: రూ. 600 Colour: రూ. 800
ప్రకటనలపై 5% GST వర్తింపును

తిరుపతి

•తిరుపతి •చంద్రగిరి

పాఠశాల వార్షికోత్సవాలు

పాకాల, న్యూస్‌టుడే: పాకాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని హెచ్ఎం మహమ్మద్‌రఫీ అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఎంఈవోలు బాబ్జీ, లింగయ్య, సర్పంచి కస్తూరి, పాఠశాల కమిటీ అధ్యక్షుడు మునిప్రభాకర్ పాల్గొన్నారు. గాదంకి పాఠశాలలో హెచ్ఎం రామకృష్ణ అధ్యక్షతన పదోతరగతి విద్యార్థులకు వీడ్కోలు పలికారు.

ప్రకృతి క్షేత్రాన్ని పరిశీలించిన సీమ రైతులు

తిరుచానూరు, న్యూస్‌టుడే: వేమూరులోని అయ్యప్ప నాయుడు ప్రకృతి వ్యవసాయ క్షేత్రాన్ని గురువారం రాయలసీమ రైతుల బృందం పరిశీలించింది. డీఆర్‌డీఏ కార్యాలయంలో ఐదురోజుల పాటు జరుగుతున్న శిక్షణలో పాల్గొనేందుకు వచ్చిన రైతులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించారు. ఏపీఎం నాగేశ్వరరావు, వైఈఎల్ నాగేంద్ర పాల్గొన్నారు.

సివిల్స్‌పై అవగాహన సదస్సు

తిరుపతి(పశువైద్య వర్సిటీ), న్యూస్‌టుడే: సరైన సన్నద్ధతతో సివిల్ సర్వీసులు సాధించవచ్చని సివిల్స్ కోచింగ్ కేంద్రం డా. పీవీ లక్ష్మయ్య ఐఏఎస్ స్టడీ సర్కిల్ అధినేత లక్ష్మయ్య స్పష్టం చేశారు. శ్రీవెంకటేశ్వర పశువైద్య కళాశాలలో గురువారం అసోసియేట్ డీన్ డా.జగదీశ రామయ్య అధ్యక్షతన సివిల్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు.

అవగాహన కరపత్రాలు ఆవిష్కరిస్తున్న అతిథులు

జల పరీక్షలు జరుగుతున్నాయా..?

❖ మూతపడిన ప్రయోగశాల ❖ నగరపాలిక నీటి సరఫరాపై ప్రశ్నలు

తిరుపతి(నగరపాలిక), న్యూస్‌టుడే: తిరుపతిలో తాగునీటి సరఫరా కోసం నగరపాలక సంస్థ నెలకు సుమారు రూ. కోటి వెచ్చిస్తోంది. తెలుగుగంగ, కళ్యాణిడ్యాంల నుంచి నిత్యం 60-65 ఎంఎల్‌డీల నీటిని సరఫరా చేస్తుంది. ఆ నీటిని అన్ని దశల్లోనూ శుద్ధి చేసి నాణ్యత పరీక్షలు నిర్వహించిన అనంతరమే నగరవాసులకు ఇవ్వాలి. ఇంత వెచ్చిస్తున్నా.. సరఫరా చేస్తున్న తాగునీటిని నగరవాసులు 90 శాతం మంది తాగడానికి వినియోగించడం లేదు. నగరపాలిక సరఫరా చేసే నీటిని ఇతర అవసరాలకు వినియోగించుకుని.. తాగునీరుగా శుద్ధజలాన్ని కొనుగోలు చేస్తున్నారు. ప్రతి ఇంట్లో, ప్రతి దుకాణంలోనూ నీటి క్యాన్లు తప్ప కుళాయి నీటిని వాడుతున్న దాఖలాలు కనిపించవు. మరి నగరపాలిక అధికారులు ఇన్ని నాణ్యత పరీక్షలు నిర్వహించినా ఉపయోగం లేకుండా పోవడం వెనుక ఉన్న కారణాలేంటో...?

శిథిలావస్థలో ప్రజారోగ్య ప్రయోగశాల

ఇలా జరగాలి.. తాగునీటి నాణ్యతను పరిశీలించిన తరువాతే సరఫరా జరగాలి. భౌతిక పరీక్షలు రంగు, రుచి, వాసన, స్పష్టత సూచించే టర్బిడిటీ పరీక్షలు నిత్యం జరగాలి. రసాయన పరీక్షలు పీహెచ్, టీడీఎస్, అల్కలినిటీ (ఆమ్ల, క్షార గుణ సాంద్రత, కాఠిన్యం, క్లోరిన్ అవశేషాలు, నైట్రేట్, ఫ్లోరైడ్, ఇనుము) బ్యాక్టీరియా పరీక్షలు జరపాలి. భౌతిక పరీక్షలు, క్లోరిన్ పరీక్షలు ప్రతి నిత్యం చేసి నాణ్యతకు సంబంధించి ఎటువంటి ఇబ్బందులు ఉన్నా నీటి సరఫరా ఆపాలి.

నామమాత్రంగానే సిబ్బంది విధులు

పరిధిలోని 102 సచివాలయాల పరిధిలోని వార్డు సదుపాయాల కార్యదర్శుల ఆధ్వర్యంలో రోజూ చేయాల్సిన పరీక్షలు జరుగుతున్నాయా.. అంటే సరైన సమాధానం లభించడం లేదు. కాగితాల్లో మాత్రం నిత్యం నీటి నాణ్యత పరీక్షలు చేస్తున్నట్లు నమోదు చేస్తున్నారనే ఆరోపణలున్నాయి. మరోవైపు నగరపాలిక నీటి పరీక్షల కోసం ఏటా రూ.కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెబుతున్నారు. ప్రజారోగ్య విభాగపు ప్రయోగశాల కూడా మూతబడడంతో పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు. నగరపాలక సంస్థ పరిధిలో కొన్ని పరీక్షలు నిర్వహించాల్సి ఉండగా.. రసాయన, ఇతర పరీక్షలు ప్రజారోగ్య విభాగం ప్రయోగశాలలో నిర్వహించాల్సి ఉంటుంది. తాజాగా ప్రజారోగ్య ప్రయోగశాల మూతబడటంతో పాటు కార్యదర్శులు నామమాత్రంగా పరీక్షలు నిర్వహిస్తుండటంతో ఆరోగ్య రక్షణలో సమస్యలు ఎదురవుతున్నాయి.

WALK IN INTERVIEWS

Positions	: IT Recruiters and HR
Locations	: USA, INDIA (Work from Offshore-Tirupati & Bangalore, India)
Work Timings	: 8:30 AM TO 5:30 PM IST (Day Shift) 7:00 PM TO 4:30 AM IST (Night Shift)
Qualifications	: Graduates (Bachelor's/ Master Degree). Prefer MBA
Experience	: Fresher's or 1-5 Years of experience in Marketing (IT HR/ Recruiter experience is a huge Plus) Looking for Excellent Communication both written/ Oral skills. Excellent knowledge on Internet especially on job portals like Naukri, Dice, Monster, and Career Builder.
Note	: Preferred experienced candidates
Date & Time	: Sunday 1st March-2026 - 9 AM TO 2 PM IST
Venue	: VMC SOFT TECHNOLOGIES, PVT LTD

VMC SOFT TECHNOLOGIES, PVT LTD
1-6/1, Srinivasapuram, TIRUPATI.
(Land Mark-Street Beside Nandini Bakery)
Email : Balaji@vmcsofttech.com, venkat1@vmcsofttech.com
Phone : 8897242633/7097736721.

దరఖాస్తుల ఆహ్వానం

తిరుపతి (మహిళా వర్సిటీ): తిరుచానూరు మార్గంలోని మహిళా ప్రాంగణంలో పిల్లల సంరక్షణ, అభివృద్ధి, భద్రత, ప్రథమ చికిత్సలో శిక్షణ తీసుకోవాలనుకునే మహిళల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. 25-50 సంవత్సరాల వయసు, పది ఉత్తీర్ణులైన వారు అర్హులని ప్రాంగణం మేనేజరు ఫర్జానా తెలిపారు. 6నెలల కోర్సుకు రూ.10 వేల ఫీజు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

ఆర్టీసీ పారిశుద్ధ్య సిబ్బందికి అభినందనలు

తిరుమల, న్యూస్‌టుడే: తిరుమల ఆర్టీసీ డిపోలో బస్సులు శుభ్రపరిచే పారిశుద్ధ్య సిబ్బంది ప్రత్యేక సేవలను గుర్తిస్తూ అభినందించారు. గురువారం జిల్లా ప్రజారవాణాధికారి జగదీశ్ ఆదేశాలతో డిప్యూటీ సీఎంఈ బాలాజీ సిబ్బందిని శాలువాతో సత్కరించారు. తిరుమల డిపో మేనేజర్ మునిచంద్ర, ఎంఎఫ్ చంద్రశేఖర్ పాల్గొన్నారు.

యాదవులకు తీరని అన్యాయం

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: యాదవులు అత్యధికంగా ఉన్నప్పటికీ, విద్య, ఉద్యోగ, వ్యాపార, రాజకీయ రంగాల్లో అణగదొక్కబడ్డారని రాష్ట్ర యాదవ సంఘం అధ్యక్షులు కుర్రా శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు. సుధాకర్ యాదవ్‌ను రాష్ట్ర కార్యదర్శిగా నియమించినట్లు ప్రకటించారు.

పీఆర్సీ ప్రకటించాలి

తిరుపతి(కలెక్టరేట్) న్యూస్‌టుడే: సమస్యలు పరిష్కరించాలని బహుజన టీచర్స్ అసోసియేషన్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతి పత్రాన్ని ఇచ్చారు. పీఆర్సీ కమిషన్ నియమించాలని, మధ్యంతర భృతి ప్రకటించాలని కోరారు.

శ్రీవారిని దర్శించుకున్న ప్రముఖులు

తిరుమల: శ్రీవారిని పలువురు ప్రముఖులు గురువారం దర్శించుకున్నారు. ఉదయం వీఐపీ బ్రేక్ దర్శన సమయంలో శ్రీవారి మూలమూర్తిని నేవీ చీఫ్ సంజయ్ భల్లా, సినీ నృత్య దర్శకుడు రాఘవ లారెన్స్, సినీనటి మనిషా ఖీ, తెలంగాణ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ దర్శించుకున్నారు.

విభిన్న ప్రతిభావంతులకు ముఖాముఖి

తిరుపతి(కలెక్టరేట్), న్యూస్‌టుడే: విభిన్న ప్రతిభావంతులకు ప్రభుత్వం అందించే మూడు చక్రాల వాహనాల లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ గురువారం జేసీ గోవిందరావు నిర్వహించారు. జిల్లా ఎంపిక బృందం ఆధ్వర్యంలో 104 మందికి ముఖాముఖి జరిగింది. డీఆర్డీఏ పీడీ శోభన్ బాబు, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ భరత్ కుమార్, డీటీవో మురళీమోహన్, మహిళా శిశు సంక్షేమ శాఖ డీడీ వసంత భాయి, సర్జన్ పవన్ కుమార్ పాల్గొన్నారు.

నగరపాలక సంస్థకు తితిదే బకాయిలు చెల్లించాలి: అరణి

తిరుపతి (బైరాగిపట్టెడ), న్యూస్‌టుడే: తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలో తితిదే భవనాలకు సంబంధించి రూ.132 కోట్ల మున్సిపల్ పన్ను బకాయిలు చెల్లించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. నగర అభివృద్ధికి ఈ నిధులు చాలా అవసరమని.. తితిదే పన్ను చెల్లించేలా సీఎం తితిదేకు తగిన సూచనలు చేయాలన్నారు.

బాల్య వివాహాలు సామాజిక అనర్థం: ఎంపీ

తిరుపతి(జీవకోన), న్యూస్‌టుడే: బాల్య వివాహాలు సామాజిక అనర్థమని, బాలల భవిష్యత్తును దెబ్బతీసే తీవ్రమైన సమస్య అని ఎంపీ మద్దిల గురుమూర్తి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలన నేపథ్యంలో ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 'బాల్ వివాహ్ ముక్త్ రథ్' గోడ పత్రికలు గురువారం ఆవిష్కరించారు.

పాఠశాల ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

యర్రావారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సరళ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఐదో తరగతి పూర్తయ్యే విద్యార్థులు మార్చి 31 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 12న అర్హత పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఓసీ, బీసీ, విద్యార్థులు రూ.200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ.125 ఫీజు చెల్లించాలన్నారు.

ఎస్వీఎంసీకి పురస్కారం

తిరుపతి(వైద్యవిభాగం), న్యూస్‌టుడే: ఎస్వీ వైద్య కళాశాల పలు పరిశోధనల్లో జాతీయస్థాయిలో ఉత్తమ పురస్కారం అందుకుంది. న్యూదిల్లీలోని సుష్మాస్వరాజ్ భవనంలో కేంద్ర ఆరోగ్య, కుటుంబ నియంత్రణ శాఖ 'వైద్య కళాశాల పరిశోధన కాన్‌క్లేవ్ -2026' నిర్వహించిన కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలు వైద్య కళాశాలలు అనుబంధ పరిశోధనా సంస్థలు పాల్గొని ప్రదర్శన ఇచ్చాయి. ఎస్వీఎంసీ బహుళ విభాగ పరిశోధనా సంస్థ (ఎంఆర్‌యూ) తరఫున నోడల్ ఆఫీసర్ డా.కిరీటి, సైంటిస్టు మధు. హాజరై ప్రదర్శన ఇచ్చారు. ప్రిన్సిపల్ డా.రవిప్రభు కేంద్ర మంత్రి అనుప్రియ పటేల్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు.

కేంద్రమంత్రి నుంచి పురస్కారం అందుకుంటున్న ప్రిన్సిపల్

వైకాపా హయాంలో వడ్డెరలకు అన్యాయం

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: గత వైకాపా ప్రభుత్వ హయాంలో వడ్డెర సామాజిక వర్గానికి తీవ్ర అన్యాయం జరిగిందని వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ల మురళి అన్నారు. గురువారం తిరుపతి ప్రెస్‌క్లబ్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. వడ్డెర కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులిచ్చి రాయితీ రుణాలు అందించింది కూటమి ప్రభుత్వమే అని పేర్కొన్నారు. గతంలో చంద్రబాబు ప్రభుత్వం జారీ చేసిన జీవోను వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందని గుర్తు చేశారు. త్వరలోనే తిరుపతిలో మంత్రి నారా లోకేశ్ వడ్డే ఓబన్న విగ్రహాన్ని ఆవిష్కరిస్తారని తెలిపారు. సంఘం జిల్లా అధ్యక్షులు గుంజి మదన్మోహన్, రమణ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వడ్డెర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దేవళ్ల మురళి

శ్రీ ప్రారంభోత్సవ శుభాకాంక్షలు

Apollo Dental

Garudadri Plaza, Beside Royaloak Furniture, Thimminaidupalem, Mangalam Road, TIRUPATI.

డా॥ ఆర్. గౌతమ్ కుమార్
డా॥ వై. ఉమాదేవి గార్లచే
నేడు అపోలో డెంటల్ ను
ప్రారంభిస్తున్న
శుభసందర్భంగా వారికివే
మా హృదయపూర్వక
శుభాకాంక్షలు.

R. Kishore Kumar, TTD
Ex. President, Employees Union Bank
T.K. Pavan Kumar, SV University, Tirupati
T.G. Lokesh Kumar,
Co-Operative Bank, Tirupati
Dr. T.G. Dinesh Krishna, MS, General Surgeon
Associate Prof. JRMC Hospital,
Dr. V. Lakshmi Sagar, MDS,
Sagar Dental Hospital, Reddy & Reddy Colony, Tirupati
Associate Prof. CKS Dental College,
Dr. T.G. Kiran Kumar, MPT
Kiran Physiotherapy , Annamaiah Circle, Tirupati
Dr. T.G. Poorna Ganesh, MD, Anaesthesia
SUN PRIME Hospital, Tirupati
T.G. Gokul Krishna, BA
T.G. Bhargav Krishna, B.Tech.,
IT Professional,
Dr. K.Phanindra Reddy,
M.Pharma, Integra Connect

Dr. T.G. Keerthna, BPT
T.G. Sravani
T.G. Jyotsna, Lecturer
Dr. R. Manasa, MD, (Pediat)
Asst. Prof. SVRR Hospital
Dr. T.G. Ramya Krishna, MS, Ophthal.
Retina Specialist, SV Aravind Eye Hospital
Dr. T. Brahmini, MPT
Asst. Prof. Dr. PIMS
Dr. G. Vaishnavi Deepthi, MD (Rad. Onco)
Asst. Prof. SVIMS, Tirupati
T.G. Harish Krishna, B.Tech., TTD
Dr. T. Ujwala Krishna, MS, ENT
T. Hemanth Krishna, B.Tech.,
Business Analyst
Dr. T. Lasya Priya, D.Pharma,

With the blessing of (Late) Dr. T.G. GOPALA KRISHNA, MBBS
Rtd. Medical Officer Municipal Corporation, Tirupati.
Dr. P. CHANDRALEKHA, MBBS, Director
ANURADHA NURSING HOME, 86-Nehru Street
T.G. DEVADAS, Retd, TTD
T.G. VENKATAKRISHNA, (Chinni)
Ex. Vice Chairman, T.C. Bank, Tirupati.
Convinor - Dhalitha Balaheenavargala Aikya Vedhika
V. DAYAKAR, Tirumala

IN THE COURT OF THE IST ADDITIONAL JUNIOR CIVIL JUDGE: TIRUPATI
O.S.No. 470 / 2023
Bank of Baroda, Medaramitta Branch, Tirumala, rep by its Senior Manager ...Plaintiff.
Vs
Smt B.N.Lakshmi ...Defendant
Suit Summons to Defendant
Smt B.N.Lakshmi W/o B.N.Muni Krishnama Naidu, residing at D.No.929, Balaji Nagar, Tirumala, And also resident of Flat No.302, Vinayaka Towers, Journalist Colony, Near Kendriya Vidyalaya, Tirupati, Tirupati District.
The Plaintiff filed the suit for recovery of amount Rs,3,84,802-00 against you (the defendant. The above case is posted to **18-03-2026** at 10-30 A.M. in the above court for your appearance and raise objections if any either in person or through your advocate otherwise the matter will be decided on the records available in the case.
Hearing Date: 18-03-2026
G. MADHUSUDHANA REDDY
Advocate for Plaintiff, Tirupati
Cell No 09440934263.

బాపట్ల ఎస్పీ కుటుంబ సభ్యుల భూఆక్రమణపై విచారణ జరిపించండి

హైకోర్టులో పిటిషన్ దాఖలు

ఈనాడు, అమరావతి: చిన్నగొట్టిగల్లు మండలం దేవరకొండ పరిధిలో ప్రభుత్వ భూమిని బాపట్ల ఎస్పీ బి. ఉమామహేశ్వర్ కుటుంబ సభ్యులు ఆక్రమించారంటూ దాఖలైన పిటిషన్‌పై హైకోర్టు విచారణ జరిపింది. రెవెన్యూశాఖ ముఖ్యకార్యదర్శి, తిరుపతి కలెక్టర్, ఆర్డీవో, చిన్నగొట్టిగల్లు తహసీల్దార్, ఎస్పీ తల్లి నాగమ్మలకు నోటీసులు జారీచేసింది. విచారణను మార్చి 30కి వాయిదా వేసింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ బి. కృష్ణమోహన్ ఈ మేరకు ఉత్తర్వులిచ్చారు. ఎస్పీ బి. ఉమామహేశ్వర్ అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని, ఆయన కుటుంబ సభ్యులు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, ఆయన తల్లి నాగమ్మ పేదరాలు కాకపోయినా సర్వేనంబరు 689-5, 689-8 పరిధిలో 1.60 ఎకరాల డీ-ఫారం పట్టా పొందారనే ఆరోపణలతో.. బాపట్ల జిల్లా చుండూరు గ్రామానికి చెందిన జి.బాలకోటిరెడ్డి పిటిషన్ వేశారు. డీఫారం పట్టా పొందిన సర్వే నంబరు సమీపంలోని 688-2, ఇతర సర్వే నంబర్లలోని మొత్తం 15.96 ఎకరాలు ప్రభుత్వ భూమిని ఆక్రమించారని, ఆక్రమణకు గురైన భూమి రోడ్డు, అటవీ బఫర్ ప్రాంతం, కుంటగా ఉందన్నారు. సర్వే నిర్వహించి ఆక్రమణలు తొలగించాలని కోరుతూ జనవరి 30న అధికారులకు వినతి ఇచ్చినా చర్యలు లేవని తెలిపారు.

రౌడీషీట్ తెరిచారని... బుధవారం జరిగిన విచారణలో నాగమ్మ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. పిటిషనర్‌పై పలు కేసులున్నాయని, ఎస్పీ ఆయనపై రౌడీషీట్ తెరిచారనే కారణంతో భూమి ఆక్రమణ ఆరోపణ చేస్తున్నారన్నారు. పూర్తి వివరాలతో కౌంటర్ వేసేందుకు సమయం ఇవ్వాలని కోరారు.

ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా గిడ్డయ్య

రామచంద్రాపురం, న్యూస్‌టుడే: చిన్నగొట్టిగల్లు మండల ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తున్న గిడ్డయ్య మండల ఇన్‌ఛార్జి ఎంపీడీవోగా గురువారం బాధ్యతలు తీసుకున్నారు. ఇక్కడ పనిచేస్తున్న పులిరాంసింగ్ సెలవుపై వెళ్లడంతో ఆయనకు అదనపు బాధ్యతలు అప్పగించారు.

ఒత్తిడికి సంగీతమే ఔషధం

తిరుపతి(మహిళా వర్సిటీ): ఒత్తిడిని అధిగమించేందుకు సంగీతం ఔషధంలా పని చేస్తుందని టిబెట్‌కు చెందిన సౌండ్ హీలింగ్ అధ్యాపకురాలు, థెరపిస్ట్ మంజులసింగ్ పేర్కొన్నారు. శ్రీ పద్మావతి మహిళా వర్సిటీ సంగీత విభాగంలో గురువారం మ్యూజిక్ థెరపీ కార్యశాలను నిర్వహించారు. రిజిస్ట్రార్ ఉష, ఇన్‌ఛార్జి డీన్ కిరణ్‌ప్రసాద్, సంగీత విభాగాధిపతి శైలేశ్వరి పాల్గొన్నారు.

నకిలీ పత్రాలతో నిందారోపణలు

తిరుపతి(భవానీనగర్) న్యూస్‌టుడే: వారసత్వంగా తిరుమలలో ఉన్న దుకాణానికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి కుట్రతో తన భార్యే నిందారోపణలు చేస్తోందని తితిదే ఉద్యోగి క్రాంతి కుమార్ స్పష్టం చేశారు. గురువారం తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మాట్లాడారు.

నిత్యాన్నదాన పథకానికి విరాళం

కాణిపాకం, న్యూస్‌టుడే: శ్రీవరసిద్ధి వినాయకస్వామి దర్శనార్థం వచ్చే భక్తుల సౌకర్యార్థం నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన కస్తూరమ్మ రూ. 1,00,216 మొత్తాన్ని ఆలయ సూపరింటెండెంట్ వాసుకు గురువారం అందజేశారు. దాత, కుటుంబ సభ్యులకు స్వామివారి దర్శనం కల్పించి, తీర్థ ప్రసాదాలను అందించారు.

విరాళం అందిస్తున్న దాత కస్తూరమ్మ కుటుంబ సభ్యులు

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం జీతాలివ్వాలి

తిరుపతి(కలెక్టరేట్): సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం అంగన్వాడీ వర్కర్లకు జీతాల చెల్లింపులు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం కలెక్టరేట్ వద్ద జరుగుతున్న రిలే నిరాహార దీక్షల్లో భాగంగా రెండో రోజు ఆయన మాట్లాడారు. బాల సుబ్రహ్మణ్యం, బుజ్జి పాల్గొన్నారు. ప్రభుత్వం హామీలు నెరవేర్చాలన్నారు.

గీజర్ పేలి తల్లీకుమారుడికి తీవ్ర గాయాలు

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: ఇంటి వాష్‌రూమ్‌లోని గీజర్ పేలిన ప్రమాదంలో తల్లీకుమారుడు తీవ్రంగా గాయపడ్డారు. 'లింగేశ్వర నగర్ పంచాయతీ ఎంకే నాయుడు కాలనీ శ్రీలక్ష్మీ నిలయం అపార్టమెంట్‌లో యూనియన్ బ్యాంకు ఉద్యోగి సాంబశివ నివాసిస్తున్నారు. భార్య ప్రసన్న, కుమారుడు దేవాన్ష్ ఉండగా సాయంత్రం ఇంటి నుంచి పెద్ద పేలుడు శబ్దం వచ్చింది. ఇంట్లో మంటలు, పొగ అలుముకోగా స్థానికులు తీవ్ర గాయాలకు గురైన వారిని బయటకు తీసుకొచ్చి రుయాకు తరలించారు.

బహిరంగ వేలం నిర్వహించాలి

తిరుపతి (భవానీనగర్): తిరుమలలో దేవదాయ శాఖ చట్టాన్ని మీరి వేలం నిర్వహించాల్సిన దుకాణాలను వారసత్వంగా నడుపుకోవడం మూలాన తితిదేకి ఆర్థిక నష్టం కలుగుతోందని, ఈనెల 28న జరగబోయే తితిదే బోర్డు సమావేశంలో అక్రమ పొడిగింపులు అడ్డుకొని దుకాణాలకు బహిరంగ వేలం నిర్వహించాలని శివ కామేశ్వరి పీఠం పీఠాధిపతి శివానంద స్వామి గురువారం డిమాండ్ చేశారు.

సీపీఐ నేత నల్లకన్నుకు నివాళి

తిరుపతి (నగరం), న్యూస్‌టుడే: తమిళనాడుకు చెందిన సీపీఐ సీనియర్ నేత ఆర్.నల్లకన్ను మృతి చెందడం బాధాకరమని ఆపార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు హరినాథరెడ్డి అన్నారు. గురువారం తిరుపతిలోని సీపీఐ కార్యాలయం ఆవరణలో ఆయన చిత్రపటానికి ఆపార్టీ నాయకులు నివాళులు అర్పించి మాట్లాడారు. జిల్లా కార్యదర్శి మురళి, పెంచలయ్య, రాధాకృష్ణ, విశ్వనాథ్ పాల్గొన్నారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

తిరుపతి(నేరవిభాగం), న్యూస్‌టుడే: తిరుపతి - చంద్రగిరి రైల్వేస్టేషన్ల మధ్య ఉన్న రైలు ఢీకొని వ్యక్తి మృతి చెందారు. స్థానిక అగ్రికల్చర్ యూనివర్సిటీ వద్ద ఘటన జరిగింది. మృతుడి వద్ద ఎలాంటి ఫొటో గుర్తింపు ఆధారాలు లేకపోవడంతో గుర్తు తెలియని మృతదేహంగా కేసు నమోదు చేశారు. పరీక్షల నిమిత్తం రుయాకు తరలించారు.

ఇటు ప్రమాదం.. అటు దుర్గంధం

వ్యర్థాలో నిండిన కాల్వ

పైకప్పులేని మురుగు కాలువ

స్థానిక హెడ్ పోస్టాఫీసు, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం ఎదురుగా మురుగు కాలువపై ఏర్పాటు చేసిన పైకప్పు పడిపోయి ప్రమాదకరంగా మారింది. నిత్యం ఈ మార్గంలో ఉద్యోగులు, పాదచారులు, విద్యార్థులు, వాహనదారులు రాకపోకలు సాగిస్తుంటారు. మూడు మాసాలుగా ఈ పరిస్థితి ఉందని స్థానికులు తెలిపారు. రాత్రి సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు. మరోవైపు స్థానిక బండ్లవీధిలోని పీర్లచావిడి వద్ద కాలువలో వ్యర్థాలు పడేస్తున్నారు. దీంతో దుర్వాసన వస్తుండటంతో స్థానికులు, ఇటుగా వెళ్లే పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. సమస్యలు పరిష్కరించాలని నగరవాసులు కోరుతున్నారు. **-ఈనాడు, తిరుపతి**

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయడం ఏమనగా! నా కక్షిదారుడు అయిన తిరుపతి, ఖాదీ కాలనీ,డోర్‌నెం. 18-3-58/13రులో కాపురముండు శ్రీ నాగవేటి శివరామఆచారి గారి కుమారుడు శ్రీ నాగవేటి సుబ్రమణ్యం ఆచారి గారి ద్వారా తెలియ జేయడం ఏమనగా! క్రింద కనబరచిన షెడ్యూలు దాఖలా ఆస్తి నా కక్షిదారుని స్వాధీనాను భవంలో వుంటున్నది. సదరు ఆస్తి నా కక్షిదారుని స్వయార్జితమైనది. కానీ హైదరాబాదుకు చెందిన గారపాటి లక్ష్మీ నరసింహ రావు గారి కుమారుడు గారపాటి వెంకటరామక్రిష్ణా రావు, A.వరదా రెడ్డి కుమారుడు A.V.శ్రీధర్ రెడ్డి మరియు సూరా రామచంద్రా రెడ్డి కుమారుడు సూరా సుధాకర్ రెడ్డి వగైరాలు దౌర్జన్యంగా ఆక్రమించాలని ప్రయత్నించి నందున వీర్లందరిపై నా క్లయింట్ తిరుపతి ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (సీనియర్ డివిజన్) కోర్టు నందు O.S.No.17/2026 గా దావా వేసివున్నారు. సదరు దావా ప్రస్తుతం పై తెలిపిన కోర్టు యందు విచారణ నిమిత్తం వుంటున్నది. కానీ గారపాటి వెంకటరామక్రిష్ణా రావు, ఎ.వి.శ్రీధర్ రెడ్డి మరియు సూరా సుధాకర్‌రెడ్డి వగైరాలు క్రింద తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై తప్పుడు పత్రాలు తయారు చేసి ఇతరులకు పరాధీనం చేయాలని ప్రయత్నించుచున్నారని తెలిసినది. కావున ప్రస్తుతం క్రింద తెలిపిన షెడ్యూలు దాఖలా ఆస్తిపై పై తెలిపిన వారి ద్వారా ఎలాంటి లావాదేవీలు జరిపిన అవి ఎంత మాత్రము చెల్లనేరవు. మరియు అలాంటి లావాదేవీలు జరిపిన వారిపై నా కక్షిదారుడు తీసుకొను సివిల్ క్రిమినల్ చర్యలకు బాధ్యులు కాగలరని తెలిజేయడమైనది.

షెడ్యూలు

తిరుపతి జిల్లా, తిరుపతి సబ్-డిస్ట్రిక్ట్ తిరుపతి అర్బన్ మండలం- తిరుపతి గ్రామ లెక్కదాఖలా నెం.29, పట్టా నెం.392- సర్వే నెం.496/5 యందు ఎ.4-25 సెంట్ల భూమికి హద్దులు: **తూర్పు:** శ్రీపురం నారాయణ స్వామి భూమి, **పడమర:** తి.తి.దే. కపిలతీర్థం బైపాస్, **ఉత్తరం:** బండి బాట (రోడ్డు), **దక్షిణం:** టి.ఆది శేషారెడ్డి మిగులు భూమి

జి.తిరుమల రెడ్డి, అడ్వకేట్, తిరుపతి,
సెల్: 99639 18447

కార్పొరేట్ వైద్య రంగంలో అగ్రగామి అయిన అపోలో హాస్పిటల్ వారు
అత్యాధునిక సౌకర్యాలతో తిరుపతి, చిత్తూరు, కడప జిల్లాల్లోనే మొట్టమొదటి
అపోలో డెంటల్ నేడు గొప్ప ప్రారంభం
You are Cordially invited to the
LAUNCH
of
Apollo Dental
Date: 27-02-2026 | Time: 08.30 AM onwards
Venue :
Garudadri Plaza, Beside Royaloak Furniture, Thimminaidupalem, Mangalam Road, Tirupati.
SCAN FOR LOCATION
Regards
Dr. R. Gowtham kumar
Dr. Y. Umadevi
RSVP: 799 7999 108
We look forward to seeing you there!
అందరూ ఆహ్వానితులే...

శ్రీకాళహస్తి

• శ్రీకాళహస్తి • సత్యవేడు • రైల్వేకోడూరు

మంత్రిని కలిసిన భాజపా నాయకులు

ఓబులవారిపల్లె, న్యూస్‌టుడే: విజయవాడలో గురువారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్‌ను భాజపా మండల నాయకులు కలిశారు. కార్యక్రమంలో భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు మండల అధ్యక్షుడు ముక్కు రూపేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కేశవరాజు, వెలుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

జనసేన సభ్యత్వాల నమోదు

ఓబులవారిపల్లె: స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన బలం పెంచేలా ఉద్యమ సభ్యత్వ నమోదు చేపట్టాలని రైల్వేకోడూరు జనసేన బాధ్యుడు తాతంశెట్టి నాగేంద్ర అన్నారు. గురువారం వైకోట గ్రామంలో జనసేన సభ్యత్వం చేయించారు. బీమా సదుపాయం కల్పిస్తున్నామని వివరించారు. రమేష్, శ్రీను, కిశోర్ పాల్గొన్నారు.

క్రీడోత్సవాల్లో ఎమ్మెల్యే

శ్రీకాళహస్తి: విజయవాడలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలో జరుగుతున్న ఏపీ అసెంబ్లీ క్రీడా మహోత్సవాలు ఉత్సాహంగా జరుగుతున్నాయని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి అన్నారు. గురువారం తోటి ఎమ్మెల్యేలు, మంత్రులతో కలిసి ఆయన పోటీల్లో పాల్గొన్నారు. శ్రీకాళహస్తి నుంచి పలువురు తెదేపా నాయకులు వెళ్లి స్టేడియంలో ఎమ్మెల్యేను కలిశారు.

ఎమ్మెల్యే సుధీర్ రెడ్డితో శ్రీకాళహస్తి నేతలు

దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధా దక్షిణామూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గురువారం దక్షిణామూర్తి సన్నిధి వద్ద సంకల్ప పూజలు జరిపారు. ధూప, దీప, నైవేద్యాలు పూర్తయ్యాక భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నిత్యాన్నదానానికి రూ.51 వేల విరాళం

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: శ్రీకాళహస్తీశ్వరాలయంలో భక్తుల సౌకర్యార్థం అమలు చేస్తున్న నిత్యాన్నదాన పథకానికి మహారాష్ట్రకు చెందిన భక్తులు రూ.51 వేలు విరాళంగా ఇచ్చారు. దర్శనార్థం వచ్చిన వీరు గురువారం చెక్కును ఆలయ ఏఈఓ రవికి అందజేశారు. వీరికి ఆలయం తరఫున దర్శనంతో పాటు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

రేణిగుంట, ఏర్పేడు, న్యూస్‌టుడే: మండలంలోని బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే బొజ్జల సుధీర్‌రెడ్డి సతీమణి రిషితారెడ్డి అందజేశారు. కరకంబాడి శ్మశానవాటికలో రూ.30 లక్షలతో అభివృద్ధి పనులు చేపట్టారు. నూతన బోరును గురువారం ఆమె ప్రారంభించారు. పార్టీ మండలాధ్యక్షుడు మునిరంగస్వామిరెడ్డి పాల్గొన్నారు. రైల్వేకోడూరు మండల పరిధిలోని పలు గ్రామాల్లో గురువారం కుడా చైర్మన్ ముక్కా రూపానందరెడ్డి సీఎం సహాయ నిధి చెక్కులు పంపిణీ చేశారు.

చెక్కులను పంపిణీ చేస్తున్న బొజ్జల రిషితారెడ్డి, తదితరులు

సాంకేతిక సంబరానికి వేళాయె

నేటి నుంచి తిరుపతి ఐఐటీలో తిరుఉత్సవ్

ఏర్పేడు, న్యూస్‌టుడే: నిత్యం పుస్తకాలతో కుస్తీపడుతూ తీరిక లేకుండా గడిపే ఐఐటీ విద్యార్థులు ఏడాదికోసారి ఉత్సాహంగా జరుపుకునే తిరుఉత్సవ్-2026 సంబరానికి సిద్ధమయ్యారు. సాంకేతిక కార్యక్రమాలతో పాటు జోష్ నింపే డీజేలు, హుషారైన డ్యాన్సులతో విద్యార్థులు అలరించనున్నారు. తిరుపతి- శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రాల మధ్య ఏర్పేడు సమీపంలోని సాంకేతిక పరిశోధన విద్యాలయంలో జరిగే ఈ పండగకు బయటి ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు హాజరు కానున్నారు.

తిరుపతి ఐఐటీ

పదివేల మంది విద్యార్థులతో

ఐఐటీ, ఐసర్‌తో పాటు వివిధ ప్రాంతాలకు చెందిన పదివేల మంది విద్యార్థులు తిరుఉత్సవ్‌లో పాల్గొంటారని అంచనా వేశాం. అందుకు తగ్గట్లు ఏర్పాట్లు చేశాం. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాం.

- ప్రణతి, సమన్వయకర్త

ప్రత్యేక స్టాళ్ల ఏర్పాటు

వివిధ రకాల ఫుడ్‌స్టాల్స్ ఏర్పాటు చేయడంతో పాటు బయట ప్రాంతాల నుంచి వచ్చే వారిని స్వాగతం పలికేలా ప్రత్యేక ఆర్చీలతో అలంకరించాం. విద్యార్థుల మధ్య స్నేహభావం పెరిగేలా వివిధ ఈవెంట్లను ఏర్పాటు చేశాం.

- వేదవ్యాస్‌రెడ్డి, కమిటీ సభ్యుడు

రోజుకో ప్రత్యేకత

మూడురోజుల పాటు జరిగే తిరుఉత్సవ కార్యక్రమంలో రోజుకో ప్రత్యేకత ఉండేలా ప్రణాళిక సిద్ధం చేశారు. 27న ప్రముఖ డకాయిట్ సినిమా హీరో, హీరోయిన్లు అడవి శేష్, మృణాల్ ఠాకూర్‌లు హాజరుకానున్నారు. ఆ సినిమా మొదటి పాట ఐఐటీ వేదికగా రిలీజ్ చేసేందుకు చర్యలు చేపట్టారు. 28న కృష్ణ రాహుల్ డీజే సాంగ్స్‌తో విద్యార్థులు సందడి చేయనున్నారు. మార్చి 1న ప్రముఖ సినీ గాయకుడు హేమచంద్ర, అనుజ్ రెహాన ఆధ్వర్యంలో గేయాలాపన ఏర్పాటు చేశారు.

పోటీలతో సందడి

తిరుఉత్సవ్‌లో విద్యార్థులు సాంకేతిక పోటీలతో సందడి చేయనున్నారు. మొదటి రోజున ప్రైడ్స్ ఆఫ్ ఐఐటీ - ఆకినేటర్, స్టాండప్(హిందీ), ఛాంబర్ ఆఫ్ సీక్రెట్, మెగా వేలం, స్టాండప్(తెలుగు) వంటివి జరగనున్నాయి. 28న రోల్ యాక్షన్ కెమెరా, ప్యాషన్‌షో నిర్వహించనున్నారు. మార్చి 1న మర్డర్ మిస్టరీ, స్క్విడ్ గేమ్స్, బ్లయిండ్ ఫోటోగ్రఫీ వంటి పోటీలు జరగనున్నాయి.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM TO 1 PM)
శ్రీకాళహస్తి: 80085 74555
నాగలాపురం: 98854 43308
ఓబులవారిపల్లి: 99664 67525
రైల్వేకోడూరు: 97035 72572

నాగలాపురం, న్యూస్‌టుడే: సమస్య: కృష్ణాపురంలో పారిశుద్ధ్యం అధ్వానంగా ఉంది. రహదారిపైనే వ్యర్థాలుండి దోమల బెడద ఎక్కువైంది. - సుబ్రహ్మణ్యం, స్థానికుడు

సమాధానం: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - మహేంద్రన్, సర్పంచ్

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: సమస్య: బీసీకాలనీలో మురుగుకాలువల్లో వ్యర్థాలు చేరాయి. మురుగు కదలడం లేదు. -సతీష్, స్థానికుడు

సమాధానం: పరిశీలించి పారిశుద్ధ్య చర్యలు చేపడతాం. -ఐసిరెడ్డి, ఇన్‌ఛార్జి పంచాయతీ కార్యదర్శి

రేణిగుంట, న్యూస్‌టుడే: సమస్య: పంచాయతీలోని జ్యోతినగర్ చివరి వీధిలో మురుగు దారుణంగా ఉంది. సిబ్బంది పట్టించుకోవడం లేదు. - సుబ్రహ్మణ్యం, స్థానికుడు

సమాధానం: పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. - రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: సమస్య: వినాయక నగర్, జగడంపల్లె ప్రాంతాల్లో అపరిశుభ్రత నెలకొంది. - ఎన్. వేణుగోపాల్, స్థానికుడు

సమాధానం: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. - బి. శివయ్య, సర్పంచి, రైల్వేకోడూరు

CHANGE OF NAME

I, GUNDLURU MASTHAN (OLD NAME), S/o GUNDLURU NAGAMUNI, R/o D.No:9/168-2-9-1, VONTELA NAGAR, VONTELA SIDDAIAH COMPLEX BACK SIDE, RAILWAY KODUR (Po & Ml), TIRUPATI DIST., A.P.-516101. I CHANGED MY NAME TO GUNDLURU NAGAMUNI. HENCEFORTH, I WILL BE KNOWN AS GUNDLURU NAGAMUNI (NEW NAME).

CHANGE OF NAME

I, GUNDLURU SHAKINA (OLD NAME), W/o GUNDLURU NAGAMUNI, R/o D.No:9/168-2-9-1, VONTELA NAGAR, VONTELA SIDDAIAH COMPLEX BACK SIDE, RAILWAY KODUR (Po & Ml), TIRUPATI DIST., A.P.-516101. I CHANGED MY NAME TO GUNDLURU SHAKEENA. HENCEFORTH, I WILL BE KNOWN AS GUNDLURU SHAKEENA (NEW NAME).

అభ్యంతరం ఉంటే తెలియజేయండి

అన్నమయ్య జిల్లా, ఓబులవారిపల్లి మండలం, గాదెల గ్రామంలో వెలసి వున్న శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయమును దేవాదాయ చట్టము 30/87 ప్రకారము రిజిస్ట్రేషన్ మరియు పబ్లికేషన్ చేయుచున్నాము. ఈ విషయంపై ఎవ్వరికైనా అభ్యంతరం ఉన్నట్లయితే ఏడు రోజుల లోపల రాయచోటి జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి గారికి లిఖితపూర్వకముగా తెలపగలరు.

ప్రభుత్వ లక్ష్యాలు పూర్తి చేయాలి

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయడానికి అధికారులు కృషి చేయాలని జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి నారాయణరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని కోడూరు-2 సచివాలయాన్ని గురువారం ఆయన పరిశీలించారు. యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే, ఆక్వారం, ఈకేవైసీ, ఆన్‌లైన్ ద్వారా ఇంటి పన్నుల వసూళ్లపై చర్చించారు. నెలాఖరులోగా లక్ష్యాలు చేరుకునేలా చర్యలు చేపట్టాలన్నారు. పెనగలూరు(పుల్లంపేట): ఇంటి పన్నులు ప్రజల నుంచి అంతర్జాలం ద్వారానే వసూలు చేయాలని తిరుపతి జిల్లా స్వర్ణగ్రామ, స్వర్ణవార్డు అధికారి నారాయణరెడ్డి అన్నారు. గురువారం పెనగలూరు మండలం వినాయక నగర్‌లో ఇంటి పన్నుల వసూళ్లపై తనిఖీలు చేపట్టారు.

అనుమానితులు కనిపిస్తే సమాచారం ఇవ్వండి

రేణిగుంట, న్యూస్‌టుడే: అనుమానితులు కనిపిస్తే వెంటనే 100కు డయల్ చేయాలని రేణిగుంట పట్టణ సీఐ జయచంద్ర తెలిపారు. గురువారం స్థానిక బస్టాండ్‌లో ప్రయాణికులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించారు. మాదకద్రవ్యాలు రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ప్రజలు ప్రయాణ సమయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పట్టణ ఎస్సై ధర్మారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పురాతనానికి మహర్దశ

శ్రీవాణి నిధులతో ఆలయ అభివృద్ధి

తాటాకుల నీడలో కొలువుదీరిన శివయ్య

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: పురాతన కాలం నాటి శైవాలయానికి మహర్దశ పట్టింది. శ్రీకాళహస్తి పట్టణానికి సమీపంలోని చుక్కలనిడిగల్లు గ్రామంలో దాదాపు 500 ఏళ్లుగా ఉంటున్న విశ్వేశ్వరస్వామి ఆలయం క్రమేణా శిథిలావస్థకు చేరుకుంది. ఆలయ నిర్మాణమంతా దెబ్బతినడంతో దాదాపు పాతికేళ్ల క్రితం గుర్తుతెలియని వ్యక్తులు గుప్త నిధుల కోసం ఇక్కడున్న శివలింగాన్ని పెకలించి తవ్వకాలు జరపడంతో ఆలయం పూర్తిగా శిథిలమైపోయింది. కేవలం తాటాకుల నీడన శివయ్యకు గ్రామస్థులు పూజలు నిర్వహిస్తూ వచ్చారు. అయితే ఇక్కడి ఆలయాన్ని అభివృద్ధి చేసేందుకు కూటమి ప్రభుత్వం సంకల్పించింది.

రూ.20 లక్షలతో పనులు..

ఇక్కడి ఆలయ అభివృద్ధిని తితిదే శ్రీవాణి నిధులతో అభివృద్ధి పరచాలని సంకల్పించారు. అందుకు వీలుగా తితిదే రూ.20 లక్షల నిధులు కేటాయించింది. గురువారం ఆలయ అభివృద్ధికి అధికారులు భూమిపూజ చేశారు. గ్రామస్థుల సమక్షంలో డీఎస్పీ నరసింహమూర్తి, ఎక్సైజ్‌శాఖ వలయాధికారిణి లావణ్య, ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారిణి శాంతిదుర్గ ఈ పూజలో పాల్గొన్నారు.

ప్రమాద మరణాలకు పరిహారం ఇవ్వాలి

శాసనసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆదిమూలం

నాగలాపురం, న్యూస్‌టుడే: పిడుగుపాటు, వడదెబ్బ, విద్యుదాఘాతాలు, గుంటల్లో పడి సంభవించే మరణాలకు ముఖ్యమంత్రి సహాయ నిధిలో ఆర్థిక సహాయం అందించలేకపోతున్నామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పేర్కొన్నారు. శాసనసభలో గురువారం ఎమ్మెల్యే మాట్లాడారు. బీఎన్‌కండ్రిగలోని మయూరా, నింద్రలోని నేటమ్స్ చక్కెర కర్మాగారాలు రైతులకు చెరకు బిల్లులు ఇవ్వకుండా రూ.60 కోట్ల బకాయిలున్నాయని అందించడానికి చర్యలు చేపట్టాలన్నారు.

బాధితులకు రూ.8 లక్షల పరిహారం

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: ఎమ్మెల్యే వినతి మేరకు హనుమంతాపురంలోని రెండు కుటుంబాలకు ప్రభుత్వం పరిహారాన్ని ప్రకటించింది. ఆదిఆంధ్రవాడకు చెందిన నందిపట్టు రామయ్య, మేకల సుబ్రహ్మణ్యంలు 2024 అక్టోబరు 18వ తేదీన సంభవించిన పిడుగుపాటుతో మరణించారు. వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.4 లక్షల పరిహారాన్ని ప్రటించారు.

పబ్లిక్ ప్రాసిక్యూటర్ల నియామకం

జయసారథి

కమలకుమార్

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా జయసారథి నియమితులయ్యారు. ఈ మేరకు స్థానిక జిల్లా న్యాయస్థానానికి గురువారం ఉత్తర్వులు అందాయి. సహాయ ప్రభుత్వ ప్లీడర్‌గా కమలకుమార్ నియమితులయ్యారు. పలువురు న్యాయవాదులు వీరిని అభినందించారు.

బాల్య వివాహాలు సామాజిక అనర్థం.. తిరుపతి(జీవకోన): బాల్య వివాహాలు సామాజిక అనర్థమని ఎంపీ మద్దిల గురుమూర్తి అన్నారు. బాల్య వివాహాల నిర్మూలనకు ప్రగతి సంస్థ ఆధ్వర్యంలో చేపట్టిన 'బాల్ వివాహ్ ముక్తి రథ్' గోడ పత్రికలు గురువారం ఆయన ఆవిష్కరించారు.

వేశారు.. తీయడం మరిచారు..

మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా తాత్కాలిక మరుగుదొడ్లకు అనుసంధానంగా సన్నిధివీధిలోని గొడ్డేరు వద్ద పైపులు అమర్చారు. బ్రహ్మోత్సవాలు అయ్యాక మరుగుదొడ్లను తొలగించినా పైపులను మాత్రం అలాగే వదిలిపెట్టేశారు. వీటిని కూడా తొలగించాలంటూ అక్కడి దుకాణదారులు, స్థానికులు అధికారులను అభ్యర్థించినా పట్టించుకోకపోవడంలేదని వాపోతున్నారు. - న్యూస్‌టుడే, శ్రీకాళహస్తి

నాలుగేళ్లుగా.. పునాదుల్లోనే!

తొట్టంబేడు మండలం వేడు గ్రామంలో సచివాలయ నిర్మాణం నాలుగేళ్లుగా పునాది దశలోనే ఉంది. పునాదుల చుట్టూ కంపచెట్లు పెరుగుతుండగా, ఇనుప పిల్లర్లు తుప్పుపడుతున్నాయి. అప్పటి నుంచి నేటి వరకు స్థానిక గ్రామ పంచాయతీ భవనంలోనే ఇరుకు గదుల్లో పాలన వ్యవహారాలు సాగుతున్నాయి. దీంతో ప్రజలకు, సిబ్బందికి ఇబ్బందులు తప్పడంలేదు. అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు. - న్యూస్‌టుడే, తొట్టంబేడు

ప్రమాదకరంగా విద్యుత్తు నియంత్రిక దిమ్మె

సత్యవేడు మండలంలోని జడేరి గ్రామ సమీపంలో వ్యవసాయ విద్యుత్ నియంత్రిక ప్రమాదకరంగా మారింది. నియంత్రిక దిమ్మె దెబ్బతనడంతో పక్కకు ఒరిగి కూలీపోయే స్థితిలో ఉంది. దీంతో అటు వైపు వెళ్లే ద్విచక్రవాహనదారులు, పాదచారులు భయాందోళనకు గురవుతున్నారు. అధికారులు స్పందించి నియంత్రిక దిమ్మెను సరిచేయాలని స్థానికులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, సత్యవేడు

రూ.లక్షలు వెచ్చించారు.. లక్షణంగా వదిలేశారు

పుల్లంపేటలో రైతు సేవా కేంద్రాన్ని లక్షలు వెచ్చించి నిర్మించారు. అయితే విద్యుత్తు సామగ్రి చోరీకి గురికావడంతో దీన్ని నిరుపయోగంగా వదిలేశారు. దారిలేని పాత రైతు కేంద్రం వద్దే కార్యకలాపాలు నిర్వర్తిస్తున్నారు. అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించి దాన్ని వినియోగంలోకి తీసుకురావాలని రైతులు కోరుతున్నారు.

- న్యూస్‌టుడే, పుల్లంపేట

ఆక్రమణపై నిరసన

బీఎన్‌కండ్రిగ: శ్మశాన స్థలం ఆక్రమణను అడ్డుకోవాలని బీఎన్‌కండ్రిగ పంచాయతీ లక్ష్మీపురం ఎస్టీ కాలనీవాసులు గురువారం నిరసన తెలిపారు. కనమనంబేడు రెవిన్యూలో సర్వే నెం. 177-14లో 21 సెంట్ల భూమిని 30 ఏళ్ల క్రితం శ్మశానానికి కేటాయించారన్నారు. కానీ గ్రామానికి చెందిన కొందరు స్థలాన్ని ఆక్రమించి హద్దురాళ్లు ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యార్థులకు వస్తువుల వితరణ

తొట్టంబేడు, న్యూస్‌టుడే: మండలంలోని మల్లిగుంట పాఠశాల విద్యార్థులకు స్థానిక వీక్యాప్ కంపెనీ ఆధ్వర్యంలో గురువారం ప్లేట్లు, గ్లాసులు వితరణగా అందజేశారు.

'వైకాపావి అసత్యప్రచారాలు'

వరదయ్యపాళెం, న్యూస్‌టుడే: శ్రీవారి ప్రసాదాన్ని కల్తీ చేసి, హెరిటేజ్‌పై వైకాపా అసత్య ప్రచారాలు చేస్తోందని రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ ఛైర్మన్ రుద్రకోటి సదాశివం అన్నారు. వరదయ్యపాళెంలో బుధవారం పర్యటించిన ఆయన క్షౌరశాలలకు కూటమి ప్రభుత్వం అందిస్తున్న 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అమలు తీరును పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు వీరరాఘవులు, కోట చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

యత్రావారిపాలెం, న్యూస్‌టుడే: మండలంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ సరళ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ ఏడాది ఐదో తరగతి పూర్తయ్యే విద్యార్థులు మార్చి 31 లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఏప్రిల్ 12న అర్హత పరీక్ష నిర్వహిస్తామని తెలిపారు. ఓసీ, బీసీ, విద్యార్థులు రూ. 200, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు రూ. 125 ఫీజు చెల్లించాలన్నారు.

నైపుణ్యాలపై అవగాహన అవసరం

శ్రీకాళహస్తి గ్రామీణం(ఏర్పేడు), న్యూస్‌టుడే: బాలికలకు జీవన నైపుణ్యాలపై అవగాహన అవసరమని ప్రగతి స్వచ్ఛంద సంస్థ సమన్వయకర్త నారాయణ తెలిపారు. పాపనపల్లిలో గురువారం నైపుణ్యాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, శిరీషా, జయలక్ష్మి, రామచంద్ర, మురగయ్య పాల్గొన్నారు.

యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

సత్యవేడు, న్యూస్‌టుడే: కొమటిగుంట కాలనీలో నడుస్తున్న సిమెంట్ ఇటుకల తయారీ పరిశ్రమ నుంచి వస్తున్న కాలుష్యంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని గురువారం సీపీఎం నాయకులు రమేష్, అరుణాచలం అన్నారు. వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.

రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి

పుల్లంపేట, న్యూస్‌టుడే: రైతులకు విశిష్ట గుర్తింపు సంఖ్య తప్పనిసరి అని మండల వ్యవసాయశాఖాధికారి ప్రవీణ్ అన్నారు. గురువారం పుల్లంపేట మండల పరిధిలోని ఉడుమువారిపల్లెలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు.

రేపు ఘంటసాల పాటల పోటీలు

రైల్వేకోడూరు, న్యూస్‌టుడే: ఘంటసాల వెంకటేశ్వరరావు 53వ వర్ధంతిని పురస్కరించుకుని ఈ నెల 28న పట్టణంలోని ఎస్ఏఎల్‌సీ పాఠశాలలో పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు రాగాలాపన సంగీత కళాసంస్థ అధ్యక్షుడు దాసరి చంద్రయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

గౌరీదేవికి మాంగల్య వితరణ

నాగలాపురం: సురుటుపల్లి పల్లికొండేశ్వరాలయంలో గౌరీదేవికి రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి భార్య హరిత స్వర్ణగౌరీ సభ్యులతో కలసి 11 గ్రాముల బంగారు మాంగల్యాన్ని వితరణగా అందజేశారు. ఆలయ ఛైర్మన్ పద్మనాభరాజుకు గురువారం అందించి, ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

ఇతిహాసాల గురించి తెలుసుకోవాలి

విజేతలకు బహుమతులు అందిస్తున్న విశ్వహిందూ పరిషత్ సభ్యులు

పుల్లంపేట, న్యూస్‌టుడే: పాఠశాల స్థాయి నుంచే ఇతిహాసాలపై అవగాహన అవసరమని విశ్వహిందూ పరిషత్ జిల్లా కార్యదర్శి జయసింహ అన్నారు. రామాయణంపై నిర్వహించిన పోటీల్లో ప్రతిభ కనబరిచిన ముగ్గురు విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో నరేంద్ర, భాజపా మండల అధ్యక్షుడు మనోహర్‌రెడ్డి, శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కంకర తొలగింపు

ఈనాడు కథనానికి స్పందన

రేణిగుంట, న్యూస్‌టుడే: రేణిగుంట-తిరుపతి రోడ్డులోని శెట్టిపల్లి ఎస్బీఐ ఎదుట ఉన్న కంకర రాళ్లను గురువారం సర్పంచి నాగేశం చొరవతో తొలగించారు. మూడు రోజులుగా ఇక్కడ కంకర కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయని ఈనాడులో కథనం ప్రచురితమైంది. స్పందించిన సర్పంచి పంచాయతీ సిబ్బందితో పనులు చేయించారు.

అధికారులకు సత్కారం

ఏర్పేడు: గుడిమల్లం పరశురామేశ్వర స్వామి ఆలయానికి సంబంధించిన ప్రచార బోర్డులు తిరుపతి నగరంలో ఏర్పాటు చేసేందుకు సహకరించినందుకు నగరపాలక కమిషనర్ మౌర్యకు ఆలయ అధికారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈవో రామచంద్రారెడ్డి, ప్రధాన అర్చకులు వంశీ శర్మ గురువారం కమిషనర్‌ను కలిసి ప్రసాదాలు అందజేశారు.

పోలీసుల తనిఖీ

పిచ్చాటూరు, న్యూస్‌టుడే: స్థానిక జాతీయ రహదారి వద్ద రెండు రోజుల పాటు ఎస్సై రాఘవేంద్ర తనిఖీ చేశారు. 14 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతున్నట్లు నిర్ధారించారు. వారిని సత్యవేడు మేజిస్ట్రేటు నాగరాజు ఎదుట గురువారం హాజరుపరిచారు. వారికి ఆయన జరిమానా విధించినట్లు ఎస్సై తెలిపారు.

నల్లకన్నుకు నివాళి

నాగలాపురం, న్యూస్‌టుడే: తమిళనాడు వామపక్ష నేత నల్లకన్నుకు నాగలాపురంలో సీపీఎం, బీఎస్పీ నేతలు నివాళులర్పించారు. స్థానిక బస్టాండు కూడలిలో ఆయన చిత్రపటానికి పూల మాలలు వేశారు.

దాహం తీరేనా.. పనులు పూర్తయ్యేనా!

● రాజీవ్‌నగర్‌లో తాగునీటి కొరత

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ప్రముఖ పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన శ్రీకాళహస్తిలో వేసవికి ముందుగానే అక్కడక్కడా దాహార్తి కేకలు వినిపిస్తున్నాయి. పట్టణానికి తాగునీటి సమస్యలు తలెత్తకుండా కాపాడుతున్న వేసవి జలాశయ సామర్థ్యం పెంపు కాగితాలకే పరిమితం అవుతోంది. వైకాపా పాలనలో ఇది హామీగానే మిగిలిపోయింది. ప్రస్తుతం ఉన్న వేసవి జలాశయ సామర్థ్యం 68 ఎంసీఎఫ్‌టీలు. ఒకసారి ఇది పూర్తిగా నిండితే నాలగైదు నెలలకు సరిపడా నీటి నిల్వలు అందుబాటులో ఉంటాయి. దీని సామర్థ్యం పెంచుకుంటే మరింత నీటిని నిల్వ ఉంచుకునేందుకు వీలుంటుంది. ఈ దిశగా సన్నాహాలు జరిగితే శాశ్వతంగా తాగునీటి సమస్యకు పరిష్కారం లభించే అవకాశముంది.

రాజీవ్‌నగర్‌లోని తాగునీటి ట్యాంకు

తీరని దాహార్తి!

శివారు ప్రాంతాల్లో తాగునీటి సమస్యలు ఎక్కువగా కన్పిస్తున్నాయి. రాజీవ్‌నగర్ వద్ద ఇటీవల ఇళ్ల నిర్మాణాలు జోరందుకున్నాయి. ఇప్పటికే దాదాపు 4 వేల కుటుంబాలకు పైగా అక్కడ నివాసముంటున్నారు. మరో నాలుగు వేల టిడ్కో ఇళ్లు సిద్ధం అవుతున్నాయి. వారికి తాగునీరు ఇక్కడున్న రక్షిత మంచినీటి పథకం ద్వారానే అందుతోంది. అవసరమైన మేరకు తాగునీటి వనరులు అందుబాటులో లేకపోవడం, ప్రత్యామ్నాయంగా చేతిబోర్లు, కుళాయిలు లేక అక్కడి ప్రజలు అవస్థలు పడాల్సి వస్తోంది.

విస్తరణ వేగవంతం

పురపాలక సంఘం తరపున ప్రస్తుతం రాజీవ్‌నగర్ నుంచి టిడ్కో గృహ సముదాయం వరకు పైప్‌లైన్ల విస్తరణ పనులు జోరందుకున్నాయి. రక్షిత మంచినీటి పథకాలు ఏర్పాటు చేసేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. ఈ పనులు పూర్తైతే ఇక్కడి ప్రజలందరికీ తాగునీటి ఇబ్బందులు తప్పే అవకాశముంది. ప్రస్తుతం తుడా ఇచ్చిన నిధులతో పాటు పురపాలక సంఘ నిధులతో పైప్‌లైన్ల ఏర్పాటు పనులు సాగుతున్నాయి.

IN THE COURT OF SENIOR CIVIL JUDGE SRIKALAHASTI

I.P.No.2/2025

Between: Vaddhi Raghuram ...Petitioner
And:1.C.Venkateswarulu & 43 others ...Respondents

To

(1) C.Venkateswarlu, S/o C.Gopal Naidu, Boda complex, Raja Veedhi, Venkatagiri town, Tirupathi District. (2) K.Muralidhar Reddy, S/o K.Gurava Reddy, residing at D.NO.16-655/4, Sriramnagar Colony, Srikalahasti town. (3) P.Venkatasubba Reddy, S/o P.Pedda Venkatareddy, residing at Eguva veedhi, Thondamanadu, Srikalahasti mandal. (4) C.Srinivasulu @ Chinabbaiah, S/o C.Gopal Naidu, residing at Chinnanapeta village, Chinnappa Reddy palli Post, venkatagiri mandal, Tirupathi District. (5) P.Sankar Reddy, S/o Not Known to petitioner, residing at Muchivolu village, Srikalahasti mandal, Tirupathi District. (6) Anil Babu, S/o Not known to petitioner, residing at Modugula Palem village, Yerpedu mandal, Tirupathi District. (7) Sathish, S/o Not known to petitioner, C/o Vasavi Medicals, Doddapuram street, Tirupathi town & District. (8) Distributor, C/o Thimmapuram Medicals, Situated at Chittoor town & District. (9) A.Sekhar, S/o Not Known to petitioner, C/o SSR Medicals, M.G.Street, Srikalahasti town, Tirupathi District. (10) Saran, S/o Not Known to petitioner, Pro.of Saran Medicals, M.G.Street, Srikalahasti town, Tirupathi District. (11) K.Vijaya Bhaskar Reddy, S/o K.Bhakthavachala Reddy, residing at Eguva veedhi village, H/o Thondamanadu, Srikalahasti mandal. (12) P.Sankar Reddy, S/o P.Bathi Reddy, residing at Subbanaidu Kandriga village, Srikalahasti Mandal, Tirupathi District. (13) P.Mohan Reddy, S/o P.Jayaram Reddy, residing at Subbanaidu Kandriga village, Srikalahasti mandal, Tirupathi District. (14) K.Srinivasulu Reddy, S/o Not Known to petitioner, residing at Narthaki Bar Sandhi Street, Panagal, Srikalahasti town. (15) K.Bhakthavachala Reddy, S/o Not known to petitioner, sugar factory employee, residing beside Hero Show Room, Panagal, Srikalahasti town. (16) Dhananjayulu, S/o Not Known to petitioner, residing at beside the Kalankari house, B.P.Agraharam turning, Srikalahasti town. (17) M.Bala, S/o late M.Venkatamuni Reddy, residing at back side of Navagrahala Temple, B.P.Agraharam, Srikalahasti town. (18) Kishore, S/o Not known to petitioner, Mutton Shop, B.P.Agraharam, Srikalahasti town, Tirupathi District. (19) N.Sai Baba Naidu, S/o Not Known to petitioner, Gandla Street, Kothapeta, Srikalahasti town, Tirupathi District. (20) Doctor Lakshminarayana, S/o Not known to petitioner, Dentist, Nehru street, Srikalahasti town, Tirupathi District. (21) V.Vijayalakhmi, W/o V.Munikrishnama Naidu, residing infront of The School, Chennai Road, Srikalahasti town. (22) Eswaraiah, S/o Not known to petitioner, residing near Fire Office, Kothapeta, Srikalahasti town, Tirupathi District. (23) P.Balarami Reddy, S/o Not known to petitioner, residing at Narthaki Bar Sandhu Street, Panagal, Srikalahasti town. (24) P.Jayanaidu, S/o P.Anjaneyulu Naidu, residing at D.NO.16-653, Sriram Nagar Colony, Srikalahasti town. (25) R.Bharathamma, W/o R.Ranga Rao, residing at Malavya Nagar, Guduru town, Tirupathi District. (26) Kondappa, S/o Not known to petitioner, Teacher, residing at Karri Mariyamma Temple street, B.P.Agraharam, Srikalahasti town, Tirupathi District. (27) Munisubba reddy, S/o Not known to petitioner, Teacher, residing at behind Syamala Medicals, Narthaki Bar Sandhu Street, Sriramnagar Colony, Srikalahasti town, Tirupathi District. (28) C.Penchala Reddy, S/o Not known to petitioner, Teacher, residing beside Hero Showroom, Srikalahasti town. (29) M.Masthan Rao, S/o Not known to petitioner, residing at Opposite to Housing Board, beside the petrol bunk, upstairs in Prakash apartments, Srikalahasti town, Tirupathi District. (30) Siva Bhadraiah, S/o Veerabhadraiah, C/o Mahesh Welding Works, Opp.to Corporation Bank, Panagal, Srikalahasti. (31) M.Mohan, S/o Not known to petitioner, C/o Thrinethra Super Market, Panagal, Srikalahasti town, Tirupathi District. (32) N.Venkatasubba Reddy, S/o Not known to petitioner, residing western side of YSR Party Office, Sriramnagar colony, Panagal, Srikalahasti town, Tirupathi District. (33) N.Jyothi, W/o N.Venkateswarulu Reddy, residing at western side of YSR Party Office, Sriramnagar colony, Srikalahasti town, Tirupathi District. (34) P.Hemalatha, W/o P.Mahesh Guptha, C/o Durga General Stores, Near Amara Jyothi Apartments, Panagal, Srikalahasti town, Tirupathi District. (35) Krishnaiah, S/o Not known to petitioner, Lecturer, residing at Pittala vari Street, Srikalahasti town, Tirupathi District. (36) Vishnu Vardhan Rao, S/o Not known to petitioner, residing at Sriramnagar colony main road, near Super Market, Srikalahasti town, Tirupathi District. (37) Dr.Bhanu prakash Reddy, S/o Not known to petitioner, residing at Nehru street, Srikalahasti town, Tirupathi District. (38) V.Ramana Reddy, S/o Not known to petitioner, Retired Teacher, residing at beside SKIT Bank, Panagal, Srikalahasti. (39) M.Prajapathi Naidu, S/o Not known to petitioner, Spare Parts Shop at Bypass, West side of Rotary Club, Sriramnagar Colony, Srikalahasti town, Tirupathi District. (40) Bhanu prakash, S/o Not known to petitioner, Teacher, residing at Ramachandra Mission, Near MGM Hospital, Srikalahasti town, Tirupathi District. (41) S.Venkatasubba Reddy, S/o Venkatareddy, Teacher, residing at Sriramnagar Colony, Srikalahasti town. (42) S.Bathi Reddy, S/o Not known to petitioner, residing at Guntakrindapalli village, Maddiledu Post, Srikalahasti mandal. (43) P.Muni Reddy, S/o Not known to petitioner, residing at Obulayapalli village, Srikalahasti mandal, Tirupathi District. (44) Munirathnam Naidu, S/o Not known to petitioner, Retired Head Master, residing at panagal, Srikalahasti town.

GENERAL NOTICE

In view of this general notice it is informed to all of the above addressed people that the above named petitioner by name Vaddi Raghuram indebted to all of you and thefore he filed an Insolvency petition vide in I.P.NO.2 /2025 on the file of Senior Civil Judge Court, Srikalahasti against all Nos. 1 to 44 mentioned above to adjudge himself as an Insolvent and that the above matter is posted on 03/03/2026 and that you should not have any right to make any harassments towards him either in physical or in mental and that all of you are informed through this notice that you may file your objections if any in the above case either in person or through an Advocate or otherwise the above matter will be decided against you in accordance with Law.

Kumar MADDU, BA.,LL.B.,
P.G. Sundara vadivelu, BA., LL.B.,
Advocates, 5/693, Upstairs, M.G.Street, Srikalahasti-517644, Chittoor Dist., A.P., Cell: 9948281157

సూళ్లూరుపేట

• సూళ్లూరుపేట • వెంకటగిరి

వేడుకగా పాఠశాల వార్షికోత్సవం

వెంకటగిరి, న్యూస్‌టుడే: పట్టణంలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో గురువారం వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. సరస్వతి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. అనంతరం విద్యార్థినులు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఉపాధ్యాయినులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నృత్య ప్రదర్శన చేస్తున్న విద్యార్థినులు

నీటి సరఫరా అడ్డుకుంటున్నారు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలో చిల్లకూరు చెరువు ఆయకట్టు పరిధిలోని పంట పొలాలకు సాగునీరు సరఫరా కాకుండా నాయకులు ఒత్తిళ్లతో జలవనరులశాఖ అధికారులు అడ్డుకుంటున్నారని గురువారం రాత్రి ఎన్‌డీసీసీబీ మాజీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, సర్పంచి హరిబాబురెడ్డిలు సీ.ఐ సంగమేశ్వరరావు, ఎంపీపీ శేఖర్‌రెడ్డిలకు ఫిర్యాదు చేశారు.

చౌక డిపోల తనిఖీ

దక్కిలి, న్యూస్‌టుడే: దక్కిలి, నాయుడుపాళెం గ్రామాల్లో గురువారం చౌక డిపోలను తహసీల్దారు శ్రీనివాసులు తనిఖీ చేశారు. సరకుల పంపిణీ దస్త్రాలు, నిల్వలు వంటి వాటిని ఆరా తీశారు. అవకతవకలకు చోటివ్వకుండా బాధ్యత వహించాలని డీలర్లకు సూచించారు.

వైభవంగా ఆంజనేయస్వామి కుంభాభిషేకం

నాయుడుపేట, న్యూస్‌టుడే: పట్టణంలోని తుమ్మూరు పాత చెక్ పోస్టు సమీపంలో నెలకొన్న శ్రీకోదండరామాంజనేయస్వామి దేవస్థానంలో శిఖర కోష్ఠ దేవతల ప్రతిష్ఠా కుంభాభిషేక మహోత్సవ వేడుకలు గురువారం వైభవంగా జరిగాయి. ఉదయం స్వామివారికి అభిషేకాలు మూలమంత్రహోమం, యత్రప్రతిష్ఠ పూజలు నిర్వహించారు.

బాధ్యతల స్వీకరణ

• దేవేందర్ రెడ్డి • రవికుమార్

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: సూళ్లూరుపేట ఇన్‌ఛార్జీ ఆర్డీవోగా వి.దేవేందర్ రెడ్డి గురువారం బాధ్యతలు చేపట్టారు. తిరుపతి కలెక్టరేట్‌లో ప్రత్యేక ఉప కలెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న ఆయనను పూర్తి అదనపు బాధ్యతలతో నియమిస్తూ ప్రభుత్వం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. డివిజన్ పరిధిలోని ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకొస్తే పరిష్కరిస్తామన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

తడ, న్యూస్‌టుడే: తడ తహసీల్దారుగా రవికుమార్ నియామకం అయ్యారు. సూళ్లూరుపేట ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా విధులు నిర్వహిస్తున్న ఆయన్ను తడకు బదిలీ చేశారు. ఈ మేరకు గురువారం బాధ్యతలు చేపట్టారు.

కౌన్సిల్ సమావేశం నిర్వహించాలి

పుర కమిషనర్ కిరణ్‌తో మాట్లాడుతున్న కౌన్సిలర్లు

వెంకటగిరి, న్యూస్‌టుడే: మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించాలని పుర కమిషనర్ కిరణ్‌ను కౌన్సిలర్ల బృందం కోరారు. గురువారం కమిషనర్ ఛాంబర్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ప్రతి నెలా కౌన్సిల్ సమావేశం నిర్వహించాలన్నారు. పాలకవర్గం పదవీ కాలం ముగుస్తుండటంతో వార్డుల్లో నెలకొన్న సమస్యలపై చర్చించాలన్నారు. అనంతరం నూతనంగా బాధ్యతలు చేపట్టిన కమిషనర్‌కు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పుర ఉపాధ్యక్షుడు శాతరాసి బాలయ్య, కౌన్సిలర్లు రాధమ్మ, సుకన్య, నారాయణ, కృష్ణమూర్తి, సుబ్బారావు, గోపాలకృష్ణ శ్రీనివాసులు పాల్గొన్నారు.

జగన్‌తో నేదురుమల్లి భేటీ

వెంకటగిరి, న్యూస్‌టుడే: మాజీ సీఎం జగన్ మోహన్‌రెడ్డిని నియోజకవర్గం సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. గురువారం నెల్లూరులో వివాహానికి హాజరు కావడంతో హెలిప్యాడ్ వద్ద కలిశారు. సంస్థాగత ఎన్నికలు, కమిటీల ఎంపిక తదితర అంశాలను వివరించారు. పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రాబడి తక్కువ.. అభివృద్ధి లేదిక్కడ!

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలో ప్రజలు చెల్లించే పన్నులకు తగ్గట్టుగా సేవలు అందడం లేదు. మౌలిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవడం లేదు. దీంతో దీర్ఘకాలిక సమస్యలతో ప్రజలు సతమతమవుతున్నారు. రూ. లక్షల్లో పన్నులు కట్టించుకుంటూ రోడ్లు, సైడు కాల్వలు, వీధి దీపాలు, తాగునీటి పైపులైన్ల మరమ్మతులు, పారిశుద్ధ్యం పనులు చేపట్టడం లేదు.

మరమ్మతులకు నోచుకోని వైనం

వైకాపా పాలకవర్గం పాలనా పగ్గాలు చేపట్టిన సమయం నుంచి రహదారులు, సైడు కాల్వలు, మరమ్మతులు చేయలేదు. ఒకటి రెండు సార్లు మాత్రం అప్పటి కౌన్సిలర్లు నామమాత్రంగా మరమ్మతులు చేసి బిల్లులు చేసుకున్నారు. బజారు వీధుల్లో గుంతలు పడినా, సైడుకాల్వ దెబ్బతిన్నా మరమ్మతులు చేపట్టడం లేదు.

జీతాల చెల్లింపు నెలకు రూ.50 లక్షలు

పురపాలికలో పని చేసే అధికారులు, కార్యాలయం సిబ్బంది, పారిశుద్ధ్య సిబ్బందికి నెలకు జీతాల రూపేణా రూ.50 లక్షలు ఖర్చు అవుతోంది. ఈ సొమ్ము పన్నులు, దుకాణాల అద్దెలు ద్వారా వసూలు కావడం లేదు. పారిశుద్ధ్య సిబ్బందికి నాలుగైదు నెలలుగా జీతాలు చెల్లించలేదు.

✦ వైకాపా హయాం నుంచి తిరోగమనం

రాఘవేంద్ర కాంప్లెక్సు వద్ద మురుగు కాల్వ దుస్థితి

సిబ్బంది ఎక్కువ

ఇక్కడ పని చేయాల్సిన సిబ్బంది కన్నా ఎక్కువ మంది విధులు నిర్వహిస్తున్నారు. వైకాపా హయాంలో రాజకీయ నాయకులు ఇష్టానుసారంగా సిబ్బందిని నియమించుకున్నారు. ఆబ్కాస్ జాబితాలోకి ఎక్కించేందుకు ఒక్కొక్కరి నుంచి రూ.50 వేలు వసూలు చేశారు.

పేరుకున్న విద్యుత్తు బకాయిలు

పురపాలక సంఘంలో విద్యుత్తు బకాయిలను వచ్చిన బిల్లుకు అదనంగా రూ.లక్ష చెల్లించి బకాయిల భారాన్ని తగ్గించే వారు. 2023 నుంచి విద్యుత్తు ఛార్జీలు చెల్లించడం లేదు.

* ఈ విషయమై కమిషనర్ ఫజులుల్లాను వివరణ కోరగా.. ఇటీవల కూటమి ప్రభుత్వం విడుదల చేసిన రూ.రెండు కోట్లతో కొన్ని పనులు చేపట్టాం. ఇంకా కొన్ని పనులకు ప్రతిపాదనలు పంపాం. నిధులు వచ్చిన వెంటనే చేస్తామన్నారు.

పురపాలక సంఘం: నాయుడుపేట, జనాభా: 65వేలు, వార్డులు: 25, అభివృద్ధి నిధులు: రూ.2 కోట్లు, ఏడాదికి రాబడి: రూ.12 కోట్లు, పారిశుద్ధ్య సిబ్బందికి జీతాలు: నాలుగు నెలలుగా చెల్లించాలి, విద్యుత్తు బకాయిలు: రూ.26 కోట్లు

మేమున్నాం.. మీకు తోడుగా.. నాయుడుపేట: 80085 73970, సూళ్లూరుపేట: 88979 08890, వెంకటగిరి: 80085 73966 — సమయం 10 AM TO 1 PM

తడ, న్యూస్‌టుడే: తడ - శ్రీకాళహస్తి రోడ్డులో విద్యుత్తు నియంత్రిక చేతికి తగిలే ఎత్తులో ఉంది. నిత్యం రద్దీగా ఉండే ప్రాంతం కావడంతో నియంత్రిక తీగలు తగిలి ప్రమాదం జరిగే అవకాశం **- మాబాషా, స్థానికుడు**

సమాధానం: ఎత్తు పెంచేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తాం. **- మురళి, డిస్కం ఏఈ**

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని వెంగలపన్నూరు గ్రామంలో రాత్రిపూట వెలగాల్సిన విద్యుత్ దీపాలు నిత్యం వెలుగుతున్నాయి. అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలి **- మదుసూదన్, స్థానికుడు**

సమాధానం: పరిశీలించి చర్యలు తీసుకొంటాం **- శేఖర్‌బాబు, విద్యుత్తుశాఖ ఏడీ**

కంటి అద్దాలు పంపిణీ

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని వెంకటరెడ్డిపాలెం ఎస్సీకాలనీలో చెందోడుకు చెందిన ఎంపీ రావు సంస్థ ఆధ్వర్యంలో గురువారం కంటి అద్దాలను పంపిణీ చేశారు. సంస్థ నిర్వాహకులు లీలామోహన్‌కృష్ణ, విజయలక్ష్మీ, ఉపాధ్యాయులు ప్రసూన, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాల విడుదల

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో గురువారం సంఘ నాయకులు, ఆశా సిబ్బంది కరపత్రాలు విడుదల చేశారు. ఆశా సిబ్బంది సమస్యల పరిష్కారానికై వచ్చే నెల 5న చేపట్టే ధర్నా విజయవంతం చేయాలని సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు లక్ష్మీ పేర్కొన్నారు. కనీస వేతనాలు ఇవ్వాలని డిమాండు చేశారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ముకుంద, సంఘం మహిళలు సుజాత, మునిరత్నమ్మ, కోటమ్మ, నిర్మల, మహిళలు పాల్గొన్నారు.

వర్గీకరణ ఫలాలు సద్వినియోగం చేసుకోవాలి

వెంకటగిరి, న్యూస్‌టుడే: ఎస్సీ వర్గీకరణ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మార్పీఎస్ తిరుపతి జిల్లా ఇన్‌ఛార్జీ దేవదాసు అన్నారు. గురువారం క్రాస్ రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పించారు. మందకృష్ణ మాదిగ భవిష్యత్తు కార్యాచరణపై ముందస్తుగా మండల కమిటీలను సిద్ధం చేయాలని సూచించారు. యువతను చైతన్యవంతులుగా చేసి ఉద్యమానికి సిద్ధపడేలా చూడాలన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నేతలు రవి, మణి, శ్రీను, వెంకీ, కల్యాణ్ పాల్గొన్నారు.

రూ.12 కోట్ల పనులు.. రూ.23 వేల జరిమానా

ప్రజావేదికలో వివరాలు వెల్లడిస్తున్న సిబ్బంది

చిట్టమూరు, న్యూస్‌టుడే: మండలంలోని 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ఉపాధి హామీ పథకం ద్వారా రూ.12 కోట్ల పనులు జరగగా సామాజిక తనిఖీల్లో సిబ్బంది చేసిన పలు తప్పులకు గాను రూ.23 వేలు జరిమానాలను డ్వామా పీడీ శ్రీనివాసప్రసాద్ విధించారు. ఏపీడీ వరప్రసాద్, ఎంపీడీవో ఉమామహేశ్వరరావు, ఎస్ఆర్పీ లోకేష్, డీఆర్పీలు నాగరాజు, అంకయ్య, కృష్ణయ్య, ఏపీవో షీలా, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థినికి కాంస్య పతకం

సూళ్లూరుపేట పట్టణం, న్యూస్‌టుడే: 'ఇండియా స్కిల్స్ సౌత్ రీజనల్స్' పోటీలో హనీ గ్రేస్ కాంస్య పతకం సాధించినట్లు ప్రిన్సిపల్ శంకర్ శర్మ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ నుంచి హాజరైన 62 మంది విద్యార్థులలో 23 మంది వివిధ పతకాలు సాధించారన్నారు. ప్రసంసా పత్రంతో పాటు రూ. 25 వేల నగదు బహుమతిగా అందుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలపై కలెక్టర్‌కు వినతి

కలెక్టర్ వెంకటేశ్వర్‌కు వినతిపత్రం అందిస్తున్న ఉపాధ్యాయ సంఘ ప్రతినిధులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని గురువారం జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్‌కు బహుజన ఉపాధ్యాయ సంఘం ప్రతినిధులు వినతిపత్రం అందించారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు సిద్దయ్య మాట్లాడుతూ. 12వ పీఆర్సీ కమిషన్ వెంటనే నియమించాలని, 30 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలన్నారు. పలు అంశాలను వివరించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆ సంఘం నేతలు నాగరాజు, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి అందజేత

తడ, న్యూస్‌టుడే: వాటంబేడు జడ్పీ ఉన్నత పాఠశాల పదో తరగతి విద్యార్థులకు సూళ్లూరుపేట రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో వితరణ కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. పరీక్షలకు అవసరమైన పరీక్ష అట్టలు, పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు, వాటర్ బాటిళ్లు, బిస్కెట్ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎంఈవో వేములు, ప్రధానోపాధ్యాయులు సునంద, రోటరీ క్లబ్ అధ్యక్షురాలు విజయలక్ష్మి, సభ్యులు దశరథరామిరెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

దక్షిణామూర్తికి విశేషాభిషేకాలు

శ్రీకాళహస్తి, న్యూస్‌టుడే: ముక్కంటి ఆలయంలో కొలువుదీరిన శ్రీమేధా దక్షిణామూర్తికి విశేష పూజలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. గురువారం దక్షిణామూర్తి సన్నిధి వద్ద సంకల్ప పూజలు జరిపారు. ధూప, దీప, నివేదనలు పూర్తయ్యాక భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

నడకదారిని కమ్మేసిన ముళ్లకంప

పట్టణంలోని పొలిశెట్టిగుంట పార్కు అధ్వానంగా మారింది. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్‌లో దీని అభివృద్ధి చేశారు. ఇందులో నడకదారిని కొంతమేర నిర్మించి వదిలేశారు. ప్రస్తుతం నడకదారిని ముళ్ల కంపలు కమ్మేశాయి. పార్కులో పెరిగిన ఈ కంపతో ఇబ్బందులు తప్పడంలేదు. మున్సిపల్ అధికారులు స్పందించి ముళ్లకంపలను తొలగించాలని స్థానికులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, వెంకటగిరి**

తారు పోయి.. మట్టి వచ్చే

అక్కంపేట నుంచి అండగుండాల రహదారి అధ్వానంగా మారింది. ఈ మార్గంలో ఏడు గ్రామాల ప్రజలు నిత్యం రాకపోకలు సాగిస్తుంటారు. గతంలో ఇది తారురోడ్డుగా అభివృద్ధి చేశారు. గత ప్రభుత్వం కనీస మరమ్మతులు చేపట్టక పోవడంతో రూపురేఖలు మారింది. గతంలో నిధులు మంజూరైనా బిల్లులు రావన్న భయంతో గుత్తేదారుడు పనులు చేపట్టలేదు. కూటమి ప్రభుత్వంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మరమ్మతులు చేయించారు. వరుస తుపాన్లతో పరిస్థితి మళ్లీ మొదటికొచ్చింది. **-న్యూస్‌టుడే, తడ,**

ఇది గోదాం కాదు.. బడినే..!

మండల కేంద్రమైన ఓజిలి ప్రాథమిక పాఠశాలలో గ్రామానికి చెందిన ఓ నాయకుడు గత కొంత కాలం నుంచి కొయ్యలు, సిమెంటు బస్తాలు వేయడంతో విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. మరో గదిలో విద్యార్థులు చదువుకుంటున్నారు. అందులో నుంచి పాములు వస్తున్నాయి అంటూ విద్యార్థులు బిక్కుబిక్కు మంటున్నారు. అధికారులకు పలు దఫాలుగా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. ఈ విషయమై ఎంఈవో శైలజను వివరణ కోరగా.. చర్యలు చేపడతాం అన్నారు. **-న్యూస్‌టుడే,ఓజిలి**

అడుగు తప్పితే గుంతల్లోకే

మండలంలోని గాంధీమందిరం సమీప వీధి మలుపులో గుంతలు గాడులు పడి ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. పిల్లలు ఆడుకుంటూ అందులో పడి ప్రమాదాలకు గురవుతున్నారు. వాహనాలు ఎదురెదురుగా వస్తే తిరిగి వెనక్కి వెళ్లాల్సిందే. నిత్యం అంతరాయం ఏర్పడుతుంది. చీకట్లో ఈ రోడ్లపై రాకపోకలు సాగించేందుకు స్థానికులు అవస్థలు పడుతున్నారు. **-న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

సిమెంటు రోడ్డు తవ్వకం

పట్టణంలోని ఎల్ ఏసాగరం వద్ద మలుపులో గురువారం గ్యాస్ పైపులైన్ల కోసం సిమెంటు రోడ్డును యంత్రాలతో తవ్వి గోతులు తీస్తున్నారు. రూ.5కోట్లతో ఏపీఐఐసీ అధికారులు నాలుగు లైన్ల సిమెంటు రోడ్డు వేశారు. భూగర్భ గ్యాస్ పైపులైన్ల గుత్తేదారు రోడ్డు పొడవునా పలుచోట్ల యంత్రాలతో ధ్వంసం చేస్తూ గోతులు తీస్తున్నారు. ఈ పనులు చేశాక సరిగా పూడ్చక వాహన చోదకులు, ప్రజలు అవస్థలు పడుతున్నారు. **-న్యూస్‌టుడే, నాయుడుపేట పట్టణం**

విద్యుత్తు అదాలత్‌లో సమస్యలకు పరిష్కారం

అర్జీలు ఇస్తున్న వినియోగదారులు

వాకాడు, న్యూస్‌టుడే: విద్యుత్తు అదాలత్‌లో సమస్యలకు పరిష్కారాలు చూపుతున్నట్లు అదాలత్ ఛైర్ పర్సన్ వి.శ్రీనివాస ఆంజనేయమూర్తి అన్నారు. బాలిరెడ్డిపాలెం, గద్దలమిట్ట కల్లూరుకొత్తపాలెం, రైతులు, వినియోగదారులు సమస్యలను అర్జీ రూపంలో అధికారులకు సమర్పించారు. ఆర్థిక సభ్యుడు మధుకుమార్, సాంకేతిక సభ్యుడు శ్రీనివాసబాబు, స్వతంత్ర సభ్యురాలు విజయలక్ష్మీ, జిల్లా సీనియర్ అకౌంటెంట్ అధికారి శ్రీనివాసులు, డిస్కం గూడూరు ఈఈ నరేంద్ర రెడ్డి, ఏఈలు శశికళ, విజయలక్ష్మీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

ప్లాస్టిక్ చూపుతున్న మున్సిపల్ అధికారులు

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పురపాలక సంఘం నందు మున్సిపల్ కమిషనర్ కె. చిన్నయ్య ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. గురువారం పలు దుకాణాల్లో 120 మైక్రాన్స్ లోపు ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు వాడకం పరిశీలించారు. దాదాపు 115 ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, ప్లాస్టిక్ డిస్పోజల్ గ్లాసులు స్వాధీనం చేసుకున్నారు. రూ.5100 జరిమానా విధించారు. సింగిల్ ప్లాస్టిక్ వాడకం తగ్గించాలని వాటి స్థానంలో జ్యూట్, క్లాత్ బ్యాగులు ఉపయోగించాలని సూచించారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన వారిపై నోటీసు జారీ చేసి లైసెన్స్, షాపు సీజ్ చేస్తామని హెచ్చరించారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్, కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

వ్యాపారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలి

వివరాలు తెలుసుకుంటున్న కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లా

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బజారు వీధుల్లోని దుకాణాల వ్యాపారులు ట్రేడ్ లైసెన్సులు తీసుకోవాలని కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లా సూచించారు. గురువారం దుకాణాల లైసెన్సులను పరిశీలించారు. కొందరు ట్రేడ్ లైసెన్సుల నగదు చెల్లించడం లేదు. బకాయిలు రూ.50లక్షల వరకూ పేరుకున్నాయి. ఈ నెలాఖరు లోపు ట్రేడ్ లైసెన్సులు కడితే వడ్డీ ఉండదన్నారు. ఎప్పటికప్పుడు చెల్లించాలన్నారు. మార్చిలో చెల్లిస్తే యాభై శాతం వడ్డీ పడుతుందన్నారు. పుర సిబ్బంది పాల్గొన్నారు.

చెరువు ఆక్రమణపై సర్వే

వాకాడు, న్యూస్‌టుడే: మండలంలోని జమీన్‌కొత్తపాలెం పంచాయతీ పరిధిలోని పాతేటివారిపాలెం చెరువు ఆక్రమణపై గురువారం మండల రెవెన్యూ అధికారులు సర్వే చేపట్టారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలెక్కడ?

వరిని కొంటున్న దళారులు

ఓజిలి, న్యూస్‌టుడే: రైతులు ఆరుగాలం కష్టపడి, అప్పులు చేసి సాగు చేపట్టి పండించిన వరి పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్న ఓజిలి మండలంలో వ్యవసాయశాఖ అధికారులు మాత్రం ఆ దిశగా చర్యలు చేపట్టడం లేదు. మండలంలోని 26 గ్రామ పంచాయతీల్లో సుమారు 9500ఎకరాల్లో వరి పైరును రైతులు సాగు చేపట్టారు. ఇప్పటికే గ్రద్దగుంట, అత్తివరం, కాకూరు, ఓజిలి, పున్నేపల్లి, కురుగొండ తదితర గ్రామాల్లో రైతులు వరి కోతలు కోయడం ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంతో దళారుల చేతుల్లో తక్కువ ధరలకు వరిని అమ్మి నష్టపోతున్నామన్నారు.

మద్దతు ధర కల్పించేనా?

రైతులు పండించిన వరి పంట ఏ-గ్రేడు రకానికి ప్రభుత్వం క్వింటాకు రూ. 2,389, సాధారణ రకాలకు రూ. 2,369 లెక్కన అందించాలన్నారు. రైతులకు మద్దతు ధర రావాలంటే వ్యవసాయ శాఖ అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలి. వరి కోతలు ప్రారంభమైనా ఇంత వరకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడంపై రైతన్నలు ఆవేదన చెందుతున్నారు. దీని వల్ల వ్యాపారస్థులు తక్కువ ధరలకు ధాన్యం కొనుగోలు చేస్తున్నారు. నెమ్ము పేరుతో అదనంగా బస్తాకు 3కిలోల ధాన్యం లాగేసుకుంటున్నారని వాపోతున్నారు. అధికారులు స్పందించి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రైతులు కోరుతున్నారు.

గుంతల దారి.. పడతారు జారి

నాయుడుపేట కెనరా బ్యాంకు వద్ద ప్రమాదకరంగా కాలువ

నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని బజారు వీధుల్లోని మలుపులు ప్రమాదకరంగా మారాయి. మలుపుకో గుంత చొప్పున ఏర్పడి ఉన్నాయి. పాలకులు, అధికారులు వీటి గురించి పట్టించుకోవడం లేదు. మలుపుల్లో రోడ్లు.. సైడు కాల్వలు గుంతలు పడి, కోతకు గురై, ఒరిగి, వాలిపోయి ఉన్నాయి. ఇవి ఎప్పటికి బాగు చేస్తారో అని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వివరాలు ఇలా.. పట్టణంలోని జడ్పీ బాలికల ఉన్నత పాఠశాలకు వెళ్లే రోడ్డు మలుపులో సైడు కాల్వ దెబ్బతిని గాడిగా మారింది. రాకపోకలకు సమస్యగా ఉంది. ● కెనరా బ్యాంకు మలుపులో రోడ్డు, సైడుకాల్వ బాగా దెబ్బతిని భారీ వాహనాలు తిరగలేకున్నాయి. ● పిల్లారగుడి మలుపులో వరుసగా గుంతలు ఉన్నాయి. ● ఎక్స్‌ప్రెస్ మార్టు వద్ద గాడులు పడి సైడుకాల్వల అంచులు ప్రమాదకరంగా ఉన్నాయి. ● పడమర వీధి గుంతల్లో నుంచి దుమ్ము విపరీతంగా లేస్తోంది. ● ఆర్టీసీ బస్టాండు నుంచి బజారులోకి వచ్చే మలుపుల్లో గాడులు, గుంతలు ప్రయాణికులకు స్వాగతం పలుకుతున్నాయి. బేరిపేట, రజకకాలనీ, ఆర్ముగంనగర్, పిచ్చిరెడ్డితోపు, అగ్రహారపేట, శ్రీరామ్ నగర్‌లలోని మలుపుల్లో ఇదే పరిస్థితి.

నిధులు స్వాహా.. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద ఏర్పడిన గాడికి పుర అధికారులు గ్రావెల్ వేసి చదును చేశారు. వారం పది రోజులకు మళ్లీ దెబ్బతింది. మరమ్మతుల పేరిట బిల్లులు చేసుకోవడం తప్పితే పూర్తి పనులు చేయలేదు. స్థానిక పాత ఉప ఖజానా కార్యాలయం ఎదుట ర.భ. రోడ్డుకు మరమ్మతుల పేరుతో రూ.20 లక్షలు ఖర్చు చేశారు. వృథా చేశారు.

స్థానికుల చొరవ

పిల్లారగుడి మలుపులో ఇనుప చువ్వలు బయట పడి ప్రమాదకరంగా ఉండటంతో స్థానికులు ముందుకొచ్చి గుంతల్ని ఇసుక, సిమెంటు, కంకర మిశ్రమం వేసి బాగు చేసుకున్నారు. గడియారం వీధిలోనూ మిల్లర్ల నిర్వాహకుడు గుంతల్ని పూడ్చాడు. కొందరు చొరవ తీసుకుని తమ ఇళ్ల వద్ద వీధులు, సైడుకాల్వలు కట్టి బాగు చేసుకుంటున్నారు. ఈ విషయమై కమిషనర్ ఎస్‌కే.ఫజులుల్లాను వివరణ కోరగా .. పురపాలక సంఘంలో రహదారులు, సైడుకాల్వలు బాగు చేసేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరు కాగానే ప్రారంభిస్తామన్నారు.

పురపాలక సంఘం నాయుడుపేట.. రోడ్లు పొడవు: 57.24 కిలోమీటర్లు, మురుగు కాలువలు పొడవు: 28.05 కిలోమీటర్లు

సైబర్ నేరాల నియంత్రణపై అవగాహన

సూళ్లూరుపేట గ్రామీణం, న్యూస్‌టుడే: పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు మృదులా, ఎస్ఐ అజయ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఇద్దరికి జైలు.. దక్కిలి, న్యూస్‌టుడే: మండలంలోని మోపూరు వెలంపల్లికి చెందిన పార్వతమ్మ, ఈశ్వరమ్మకు మూడు సంవత్సరాల జైలు శిక్ష, రూ.9వేలు చొప్పున జరిమాన విధిస్తూ వెంకటగిరి కోర్టు న్యాయమూర్తి విష్ణు వర్మ గురువారం తీర్పు ఇచ్చారని స్థానిక ఎస్సై శివశంకర్ రావు తెలిపారు. భూవివాదం విషయంలో మావిళ్లపల్లి చలపతి అనే వ్యక్తిపై దాడి చేసినందుకు వారిద్దరిపై 2019లో కేసు నమోదైంది.

నాయుడుపేటలో చోరీ.. నాయుడుపేట పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని రాజగోపాలపురం నాలుగో వీధిలో నివాసముంటున్న కృష్ణవేణమ్మ ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు పది సవర్ల బంగారు ఆభరణాలు, అరకేజీ వెండి, రూ.50వేలు నగదు చోరీ చేశారు. పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

చెరువు నీటి వృథాపై ఫిర్యాదు

పెళ్లకూరు, న్యూస్‌టుడే: మండలంలోని చిల్లకూరు చెరువులో బాతుల పెంపకం కోసం సాగునీరు వృథా చేస్తున్నారని తెదేపా గ్రామ కమిటీ అధ్యక్షుడు సన్నారెడ్డి వేణు రెడ్డి అధికారులకు ఫిర్యాదు చేశారు. వైకాపా నాయకుడు ఎన్‌డీసీసీబీ మాజీ ఛైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నిబంధనలకు విరుద్ధంగా సొంత నిర్ణయాలతో వేలం పాట ద్వారా మూడు లక్షలకు తీసుకుని బాతుల పెంపకందారులకు చెరువులో విడుదల చేశారని ఆరోపించారు. కాలువలు ద్వారా చెరువులో నీటిని పొలాల మీదకు విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. శాఖ ఏఈ శ్రీనివాసులుతో వివరణ కోరగా.. సాగునీటి వినియోగదారులు సంఘాలతో చర్చించి నీరు వృథా కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.

మొక్కల పెంపకంతో భూపరిరక్షణ

మొక్క నాటుతున్న అధికారులు

వెంకటగిరి, న్యూస్‌టుడే: మొక్కలు పెంపకం ద్వారా భూమిని పరి రక్షించుకోవచ్చని సబ్ డివిజనల్ అటవీ అధికారి వెంకట శ్రీకాంత్ అన్నారు. గురువారం మార్పు సంస్థ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ ఆధ్వర్యంలో గత 250 రోజులుగా మొక్కలు నాటడం అభినందనీయమన్నారు. భవిష్యత్తులో ఆక్సిజన్ సమస్య రాకుండా నివారించవచ్చన్నారు. అడవులను కాపాడుకోవాలంటే మొక్కలు నాటడం ఎంతో అవసరమన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలన్నారు. టిడ్కో గృహ సముదాయం వద్ద మొక్కలు నాటారు. కార్యక్రమంలో మార్పు సంస్థ వ్యవస్థాపకుడు పవన్, అటవీశాఖ అధికారులు, స్థానికులు పాల్గొన్నారు.

(c) eenadu

ఈనాడు విశాఖపట్నం

వీధుల్లో అపరిశుభ్రత ఉందా...?

మహా విశాఖ నగరంలోని ప్రధాన కూడళ్లు, రహదారుల్లో పేరుకుపోతున్న వ్యర్థాలను సకాలంలో తరలించకపోవడం, కాలువల్లో పూడిక తీయకపోవడం, ఇంటింటా చెత్త సేకరణ జరగకపోవడం, క్లాప్ వాహనాలు వీధుల్లోకి రాకపోవడం, దోమలు, వీధి కుక్కల బెడద, రోడ్లపై పశుసంచారం... తదితర సమస్యలతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆయా సమస్యల్ని జీవీఎంసీ ప్రధాన వైద్యాధికారి **డాక్టర్ ఈఎన్‌వీ.నరేష్‌కుమార్** దృష్టికి తీసుకెళ్లేందుకు 'ఈనాడు' అవకాశం కల్పిస్తుంది. అవసరమైన వారు ఇక్కడి నంబర్‌కు కాల్ చేసి ఫిర్యాదు చేయొచ్చు. -న్యూస్‌టుడే, కార్పొరేషన్

నేడు 'ఈనాడు-డయల్ యువర్ సీఎంహెచ్'

ఈనాడు మీతోడు

తేదీ: 27-02-2026, శుక్రవారం

సమయం: ఉదయం 10 నుంచి 11 గంటల వరకు

ఫోన్ నంబరు: 80085 66543

ఉత్సవానికి ముస్తాబు

వచ్చే నెల 9, 10 తేదీల్లో కంచరపాలెం రామ్మూర్తిపంతులు పేటలో శ్రీపైడిమాంబ అమ్మవారి ఉత్సవం జరగనుంది. ఆ రోజు నిర్వహించే ర్యాలీ కోసం దాదాపు 300 విగ్రహాలను సిద్ధం చేస్తున్నారు. అమ్మవారి ప్రతిమలకు రంగులు వేసి తుది మెరుగులు దిద్దుతున్నారు. వీటిని భక్తులు తలపై పెట్టుకొని పలు ప్రాంతాల్లో ఊరేగింపు నిర్వహిస్తారు. కొన్ని దశాబ్దాలుగా ఈ ఆనవాయితీ కొనసాగుతోంది. -ఈనాడు, విశాఖపట్నం

ఈ రోడ్డుమీద ఒట్టు.. ఆ నేత భూముల చుట్టూ!!

ఈనాడు, విశాఖపట్నం: గత వైకాపా ప్రభుత్వంలో రూపొందించిన విశాఖ మహాప్రాంత అభివృద్ధి సంస్థ (వీఎంఆర్‌డీఏ) మాస్టర్‌ప్లాన్-2041పై అనేక విమర్శలు వచ్చాయి. అప్పటి నేతలు ప్రజల అభ్యంతరాలను గాలికొదిలేసి వారికి అనుకూలంగా మార్చేశారు. కీలక నేతలు వారి ఆస్తులకు విలువ పెంచుకునేలా చేసుకున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మాస్టర్‌ప్లాన్ పునఃపరిశీలనకు అవకాశం కల్పించింది. అయినప్పటికీ చాలా అంశాలు పట్టించుకోలేదన్న విమర్శలు వస్తున్నాయి. నాడు కక్షపూరితంగా ప్రతిపాదించిన ఎన్నో విషయాలు నేడూ పరిగణనలోకి తీసుకోలేదంటున్నారు. వేల ప్లాట్లు, ఇళ్ల మీదుగా ప్రతిపాదించిన రోడ్లను అలానే వదిలేశారు. భీమిలి, భోగాపురం, మధురవాడ, విజయనగరం, అనకాపల్లి ప్రాంతాల్లో సవరించాల్సిన చోట కన్నెత్తియినా చూడలేదని బాధితులు గగ్గోలు పెడుతున్నారు. పునఃపరిశీలనలో 3,722 అభ్యంతరాలు రాగా 2,500 పరిగణనలోకి తీసుకున్నారు. మార్చి 10 వరకు వీటిపై మళ్లీ అభ్యంతరాల స్వీకరణకు అవకాశం కల్పించారు.

★ వీఎంఆర్‌డీఏ బృహత్తర ప్రణాళికపై అనుమానాలు
★ పునఃపరిశీలనలోనూ నాటి వైకాపా నేతకు అనుకూలమే!
★ తమ ప్లాట్ల మీదుగా ప్రతిపాదించడంపై జనం గగ్గోలు

★ గత ప్రభుత్వంలో వైకాపాలో కీలకంగా వ్యవహరించిన ఓ నేత... అతని కుటుంబ సభ్యుల పేరున భీమిలిలో భారీగా భూములు కొనుగోలు చేశారు. అయితే.. ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ రహదారి ఈ భూముల సమీపంగానే ఉంది. వీరి ఆస్తుల విలువ పెంచుకునేందుకే ఇటుగా ప్రతిపాదించారనే విమర్శలున్నాయి. 'కూటమి' హయాంలోనూ బృహత్తర ప్రణాళిక పునః పరిశీలనలో దీనిపై అభ్యంతరాలు ఎక్కువే వచ్చాయి. అయితే..ఏదో మార్పు చేశాం అన్నట్లు ఒక సర్వే నంబరు నుంచి మరో సర్వే నంబరుకు మార్చి సరిపెట్టేశారు. వారి ఆస్తులకు మరో రూపంలోనూ ప్రయోజనం చేకూర్చేందుకే అధికారులు ప్రయత్నించారనే విమర్శలొస్తున్నాయి.

★ గతంలో ప్రతిపాదించిన 70 మీటర్ల(వెడల్పు) రోడ్డుని భీమిలికి ముందు మలుపు తిప్పి ఎస్‌వోఎస్ స్వచ్ఛంద సంస్థ పక్క నుంచి కీలక నేత భూములకు సమీపంగా వెళ్లేలా ప్రతిపాదించారు. పునఃపరిశీలనలో గ్రీన్‌ఫీల్డ్ రోడ్డును 60 మీటర్లకు తగ్గించారు. దాన్ని భీమిలి వద్ద గతంలో మలుపు తిప్పిన చోటు నుంచి 400 మీటర్లు ముందుకు తెచ్చి భీమిలి కోఆపరేటివ్ సొసైటీ స్థలానికి సమీపంలో తిప్పారు. అప్పట్లో ఆ నేత భూములకు ఉత్తరం వైపుగా రోడ్డు ప్రతిపాదించారు. ఇప్పుడు దక్షిణం వైపునకు మార్చారంతే. అక్కడున్న డీపట్టాల మీదుగా ఆ రోడ్డును ప్రతిపాదించే అవకాశం ఉన్నా వైకాపా నేత ఒకరు కొనుగోలు చేసినవి కావడంతో అటు వైపే చూడలేదు.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీ చైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులు ఉంచే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:

Zoom - https://hov.to/b2c7ec22

Youtube Live - https://hov.to/d4ce0f1a

ఎటో ఆలోచన.. పట్టదా సూచన!!

ప్రయాణంలో ఉన్నప్పుడు ద్విచక్ర వాహన చోదకులు శిరస్త్రాణం ధరించాలని, సెల్ ఫోన్ చూస్తూ వాహనం నడపొద్దని పోలీసులు ఎన్నో చోట్ల సూచికలు ఏర్పాటు చేశారు. ప్రమాదాల కట్టడి చర్యల్లో భాగంగా, ప్రజలను చైతన్యం చేసేందుకు పలు కార్యక్రమాలు చేపట్టారు. అయినా... చాలా మంది వాటిని పట్టించుకోవడం లేదు. ఫలితంగా ప్రమాదాల బారిన పడుతున్నారు. గురువారం ఉక్కు కర్మాగారం సమీపంలో అంత పెద్ద అక్షరాలతో సూచిక ఉన్నా... ఓ వ్యక్తి సెల్‌ఫోన్ చూస్తూ, హెల్మెట్ కాళ్ల వద్ద పెట్టుకొని ప్రయాణిస్తున్న తీరిది. -ఈనాడు, విశాఖపట్నం

బాలికలకు రక్షణగా హెచ్‌పీవీ టీకా!

ఉచితంగా ఇచ్చేందుకు సన్నాహాలు

జిల్లాలో సర్వే ప్రారంభం

ఈనాడు, విశాఖపట్నం: దేశవ్యాప్తంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. రొమ్ము క్యాన్సర్ తర్వాత ఎక్కువగా ఇవి నమోదవుతున్నాయి. శరీరక పరిశుభ్రత లేకపోవడం, చిన్నవయసులోనే లైంగిక ప్రక్రియ ప్రారంభం, ఎక్కువ మందితో సురక్షితం కాని లైంగిక సంబంధాలు తదితర కారణాలతో పలువురు మహిళలు హ్యూమన్ ప్యాపులోమా వైరస్ (హెచ్‌పీవీ) ఇన్‌ఫెక్షన్ బారిన పడుతున్నారు. ఫలితంగా గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ వస్తుంది. ఈ నేపథ్యంలో బాలికలకు కేంద్ర ప్రభుత్వం ఉచితంగా హెచ్‌పీవీ టీకా ఇవ్వాలని నిర్ణయించింది. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో కొద్ది రోజుల్లో ఈ కార్యక్రమం ప్రారంభం కానుంది.

జిల్లాలో 25 వేల మంది..: ఏటా 14 ఏళ్ల బాలికలకు టీకా ఉచితంగా ఇవ్వనున్నారు. వీరు జిల్లా మొత్తం జనాభాలో దాదాపు 25 వేల మంది ఉంటారని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం జరుగుతున్న సర్వేలో ఇప్పటివరకు దాదాపు 10 వేల మందిని గుర్తించారు. టీకాలు వేసేందుకు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, యూపీహెచ్‌సీల్లోని వైద్యాధికారులు, నర్సులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలకు ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.

కొందరికే అవగాహన: 9 నుంచి 27 ఏళ్ల వయసులోపు హెచ్‌పీవీ టీకా తీసుకుంటే ప్రభావవంతంగా పనిచేస్తుందని వైద్యులు చెబుతున్నారు. 9 నుంచి 15 ఏళ్ల లోపు పిల్లలకు ఒక డోసు ఇస్తే చాలు. 15 ఏళ్లు దాటితే రెండు డోసులు అవసరం. ఒక్కో డోసు ధర రూ.3,500 నుంచి మొదలవుతుంది. ఈ వ్యాక్సిన్‌పై ఇప్పుడిప్పుడే అవగాహన పెరుగుతోంది. చాలా మంది ప్రైవేటు ఆసుపత్రుల్లో టీకాలు వేయిస్తున్నారు. అవగాహన, ఆర్థిక స్థోమత లేనివారు వీటికి దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో నేషనల్ ఇమ్యునైజేషన్ ప్రోగ్రాంలో భాగంగా బాలికలకు ఉచితంగా టీకా ఇస్తే ప్రయోజనకరంగా ఉంటుందని ఎప్పటి నుంచో నిపుణులు సూచిస్తున్నారు. బాలికలకు ఉచితంగా టీకా ఇస్తామని 2024లో బడ్జెట్ ప్రసంగంలో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. ఎట్టకేలకు అమలు చేస్తున్నారు.

గొంతులోకి జలమా.. గరళమా!!

డయేరియా బారిన పడితేగానీ చలించరా!?

మురుగు కాల్వల్లోనే తాగునీటి పైపులు

ఈనాడు-విశాఖపట్నం, కార్పొరేషన్, కొమ్మాది, న్యూస్‌టుడే

అధికారుల నిర్లక్ష్యం నగర ప్రజల ప్రాణాల మీదికి తెస్తోంది. గొంతు తడపాల్సిన నీరే మురుగు నీటితో కలిసి గరళంగా మారుతోంది. అతిసారం కేసులు ప్రబలితేనో.. కాలనీల ప్రజలు అస్వస్థతకు గురైతేనో.. తప్ప అధికారులు స్పందించడం లేదు. జీవీఎంసీ ప్రధాన పైపులైన్ల నుంచి, అనుసంధాన పైపుల వరకు 40శాతం మేర మురుగు కాల్వల్లోనే నేటికీ దర్శనమిస్తున్నాయి. కలుషిత నీటితో శ్రీకాకుళంలో ఎంతో మంది డయేరియా బారిన పడినా ఇక్కడ మాత్రం ఇంకా చలనం లేదనే విమర్శలొస్తున్నాయి.

మారికవలస వంతెన వద్ద మురుగు కాల్వలో ప్రధాన తాగునీటి పైపు లీకేజీ

నగరంలో ప్రతి రోజూ తాగునీటి సరఫరా:	400 ఎంఎల్‌డీ
ప్రధాన పైపులైన్లు:	2,500 కి.మీ. (సుమారు)
అనుసంధాన పైపులు:	1800 కి.మీ. (సుమారు)
నీటి శుద్ధి కేంద్రాలు:	పది

నోటీసులిస్తే సరిపోతుందా?

జీవీఎంసీ ప్రధాన పైపుల నుంచి అనుసంధానంగా 320 వీధుల్లో ఇళ్లకు సరఫరా చేసేందుకు వేసిన పైపులు సింహభాగం మురుగు కాల్వల్లోనే ఉన్నాయి. వర్షపు నీరు మురుగు కాల్వల్లో పోటెత్తినప్పుడైతే పూర్తిగా పైపులు మునిగిపోతాయి. కొబ్బరితోట, జ్ఞానాపురం, పూర్ణమార్కెట్, వెలంపేట, రంగిరీజు వీధి, కంచరపాలెం, వన్‌టౌన్, బుక్కా వీధి, ప్రకాశరావుపేట, రెల్లివీధి, గొల్లవీధి, పెయిందొరపేట, కోటవీధి, ఆరిలోవ, కొమ్మాది, భీమిలి, తగరపువలస, జాలరిపేట, పెదవాల్తేరు, కేఆర్‌ఎంకాలనీ, ఎంవీపీ కాలనీ, కల్లుపాకలు వంటి ప్రాంతాల్లో దారుణంగా పరిస్థితి కనిపిస్తోంది. ఇలా గృహాలకున్న అనుసంధాన పైపులను మురుగు కాల్వల్లో తొలగించాలంటూ జీవీఎంసీ నోటీసులిచ్చి చేతులు దులిపేసుకుంటుందిగానీ, చర్యలు తీసుకోవడం లేదు.

ఆ రోజే హడావుడి: కొన్ని నెలల క్రితం పీఎంపాలెంలో సంపు శుభ్రం చేయకపోవడంతో పదుల సంఖ్యలో జనం డయేరియా బారిన పడ్డారు. గతేడాది సాయినగర్‌లో కలుషిత నీటిని తాగడంతో ముగ్గురు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఇలా అతిసారం కేసులు వెలుగులోకి వచ్చినప్పుడు జీవీఎంసీ అధికారులు ఆ ఒక్క రోజు హడావుడి చేస్తున్నారు. తర్వాత డయేరియాకి కారణమైన సమస్య శాశ్వత పరిష్కారానికి మాత్రం అడుగులు వేయడం లేదు. కాలం చెల్లిన పైపులు లీకేజీలు ఏర్పడి కొన్ని చోట్ల మురుగు కాల్వల్లో నీటితో కలుషితం అవుతున్నాయి. తాగునీటి సరఫరా చేసే నగరంలో ప్రధాన పైపులైన్లు వందల సంఖ్యలో మురుగు కాల్వల్లో వెళుతున్నట్లు గతంలో గుర్తించారు.

నగరంలో గెడ్డలు, మురుగు కాల్వలపై గుర్తించినవి:	448 పైపులు
ఇప్పటి వరకు మార్చినవి:	128
మురుగు కాల్వల్లో చిన్న పైపులు:	670 ప్రాంతాల్లో గుర్తింపు
ఇప్పటి వరకు మార్చినవి:	240 ప్రాంతాల్లో

త్వరగా టెండర్లు పిలవండి: శ్రీకాకుళం ఘటన నేపథ్యంలో ప్రధాన పైపులైన్లు మార్చడంతోపాటు, కాలువల్లోని చిన్న పైపులు మార్చే పనులు చేపట్టాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. వీధుల్లో కుళాయి కనెక్షన్లు కలిగిన యజమానులు మెటీరియల్ (సామగ్రి) కొనుగోలు చేసుకోవాల్సి ఉంటుంది. ప్రస్తుతం అత్యవసరం కావడంతో టెండర్ల ద్వారా పైపులు కొనుగోలు చేసి మార్చాలని ఆదేశాలు జారీ చేశారు.

కాంతుల భవనం..

అత్యాధునికం!!

విద్యుత్తు కాంతులతో మెరిసిపోతున్న ఈ భవనం విశాఖపట్నం బీచ్ రోడ్డులో సాగర్‌నగర్ వద్ద ఉంది. అత్యాధునిక హంగులతో దాదాపు రూ. 15 కోట్లతో నిర్మించారు. ఈ భవనంలో ఎన్నో ప్రత్యేకతలున్నాయి. 'ఎనర్జీ కన్జర్వేషన్ బిల్డింగ్ కోడ్' ప్రమాణాల మేరకు నిర్మించారు. వేడి గాలులు లోపలికి రాకుండా, ధారాళంగా గాలి, వెలుతురు లోనికి వచ్చేలా, ఏసీల వినియోగం సాధారణంకంటే తక్కువ వినియోగించేలా ఈ భవనాన్ని అత్యాధునిక విధానాలతో కట్టారు. భవనానికి కావాల్సిన విద్యుత్తులో 50 శాతం 'సౌరశక్తి' ద్వారా అందేలా ఏర్పాట్లు చేశారు. ఏపీఈపీడీసీఎల్ శిక్షణ కార్యక్రమాలు మొదటి అంతస్తులో జరుగుతాయి. మొదటి, రెండో అంతస్తులో పలు వైజ్ఞానిక సెమినార్లు నిర్వహిస్తున్నారు. -ఈనాడు, విశాఖపట్నం

తక్కువ ఖర్చుతో క్యాన్సర్ నిర్ధారణ!

గీతం ప్రొఫెసర్ పరిశోధనకు గుర్తింపు

డా.శాంతి లత పాండ్రంగి

ఈనాడు, విశాఖపట్నం: క్యాన్సర్‌ను వీలైనంత త్వరగా గుర్తిస్తే చికిత్స చేసేందుకు వీలుంటుంది. ఆలస్యమైతే ప్రాణానికే ప్రమాదం. క్యాన్సర్ చికిత్సతోపాటు వ్యాధి నిర్ధారణ పరీక్షలకూ భారీగా ఖర్చవుతోంది. ఈ నేపథ్యంలో గీతం విశ్వవిద్యాలయానికి చెందిన అసోసియేట్ ప్రొఫెసర్ డా. శాంతి లత పాండ్రంగి పరిశోధన చేసి తక్కువ ఖర్చులో క్యాన్సర్ నిర్ధారణకు వీలుగా ఒక పరికరం రూపొందించారు. దీనికి 'కాన్‌డెక్ట్ డీఎక్స్'గా నామకరణం చేశారు. 2023లో పేటెంట్ వచ్చింది. ఇప్పటివరకు ఈ పరికరంతో 300 నమూనాలు విశ్లేషించారు. దీనిని మరింత అభివృద్ధి చేసి త్వరలో మార్కెట్లోకి తీసుకురానున్నారు. ఇందుకు గీతం యాజమాన్యం సహకారంతో గతేడాది జులైలో ఆమె 'ఇమ్యూసెల్ టెక్ ప్రైవేట్ లిమిటెడ్' పేరిట అంకుర సంస్థ ఏర్పాటు చేశారు. విద్యార్థుల సహకారంతో గీతం ప్రాంగణంలోనే దీన్ని నిర్వహిస్తున్నారు.

★ ప్రైవేటు కేంద్రాల్లో ప్రస్తుతం నిర్ధారణ పరీక్షలకే భారీగా ఖర్చవుతోంది. పేదలకు అందుబాటుగా వీలైనంత తక్కువ ధరలో మార్కెట్‌లోకి దీనికి తీసుకురావాలని భావిస్తున్నారు.

9 రకాల క్యాన్సర్లు తెలుస్తాయ్..

★ గ్లూకోమీటరు ద్వారా రక్తంలో షుగర్ స్థాయిలు పరీక్షించుకోవచ్చు. అదే మాదిరిగా క్యాన్సర్ నిర్ధారణకు అలా ఈ పరికరం అందుబాటులోకి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నారు. క్యాన్సర్ బాధితుల రక్తంలో 6 రకాల ప్రొటీన్ మార్కర్లు గుర్తించారు. వాటి ఆధారంగా ఏ క్యాన్సర్‌తో బాధపడుతున్నారో తెలుసుకోవచ్చు. ★ ముందుగా బాధితుల రక్తనమూనాలు సేకరిస్తారు. రక్తంలోని రక్తకణాలు వేరు చేసి, మిగిలిన 'సీరం'ను ఈ పరికరంలో పరీక్షిస్తారు. ఇది సమాజంలో అధికంగా ఉన్న 9 రకాల క్యాన్సర్ల గురించి సమాచారం ఇస్తుంది. రొమ్ము, గర్భాశయ ముఖద్వారం, అండాశయం, ప్రోస్టేట్, నోరు, క్లోమము, ఊపిరితిత్తులు, కాలేయం, మెదడు క్యాన్సర్ల గురించి తెలుసుకోవచ్చు.

★ ఈ పరీక్షలు ఆసుపత్రి లేదా ఆరోగ్య కేంద్రంలోనే చేయాలి. పరికరాన్ని పూర్తిగా అభివృద్ధి చేశాక ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డయాగ్నోస్టిక్ కేంద్రాల్లో ఏర్పాటు చేయాలనుకుంటున్నారు. ★ క్యాన్సర్ ఉందో లేదో పరీక్షించుకోవాలనుకునే ఎవరికైనా ఇది ఉపయోగపడుతుంది. అర చేతిలో పట్టే పరిమాణంలో ఉండటంతో దీన్ని ఏజెన్సీ, గ్రామీణ ప్రాంతాలకు తీసుకెళ్లి అక్కడ రోగ నిర్ధారణ పరీక్షలు చేయొచ్చు.

1న గురుకులాల ప్రవేశ పరీక్ష

కొమ్మాది, న్యూస్‌టుడే: కొమ్మాదిలోని డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో 2026-27 విద్యా సంవత్సరంలో 5వ తరగతి, ఇంటర్మీడియట్‌లో ప్రవేశాలకు సంబంధించి మార్చి 1న పరీక్ష నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఎస్.సత్యవతి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. హాల్‌టికెట్లను apbragcet.apcfss.in వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. పరీక్షకు హాజరయ్యే విద్యార్థులు హాల్ టికెట్‌తో పాటు ఆధార్, రెండు పాస్‌పోర్టు సైజు ఫొటోలు, నలుపు లేదా నీలం రంగు బాల్ పాయింట్ పెన్ తీసుకుని గంట ముందు కేంద్రంలో ఉండాలన్నారు.

JOB OPPORTUNITY
Our esteemed Organisation required the following posts to work forever upcoming New Branches at VSP.
❖CHIEF MANAGERS: (M/F)
Qlf: Retd., State & Central Manager and above cadre in any Dept. YEARLY PACKAGE: 17 Lakhs (Salary + Allowances)
❖DEPARTMENT HEADS: (M/F)
Qlf: 1 year experence in any sector. YEARLY PACKAGE: 10 Lakhs (Salary + Allowances)
Note: Attend with full Bio-Data our Corporate Office.
Interviews on 27th & 28th Feb. 2026
Con: N. SRINIVASA RAO
DOCTORS COLONY, VISAKHAPATNAM
✆9290441547, 9550824003

సీతారాముల దర్శనం.. ఆధ్యాత్మిక పరవశం

సింహగిరిపైనున్న శ్రీసీతారామ స్వామి దేవాలయం

సింహాచలం, న్యూస్‌టుడే: గంగధార గలగలలు, పచ్చని ప్రకృతి రమణీయత మధ్య సింహగిరిపై కొలువుదీరిన శ్రీసీతారామ స్వామి దేవాలయానికి ఎంతో ప్రత్యేకత ఉంది. 12వ శతాబ్దం నాటి ఈ ఆలయం ఉత్కళ నిర్మాణ శైలిలో ఆకర్షణీయంగా ఉంటుంది. ఒడిశా రాష్ట్రంలోని కోణార్క్ ఆలయాన్ని పోలినట్లుండే ఈ దేవాలయం సింహగిరిపై ఇతర ఆలయాలకు భిన్నంగా ఉంటుంది. అప్పన్న స్వామి ఆలయంతో పాటు క్షేత్రపాలకుడు త్రిపురాంతక స్వామి ఆలయాలు పశ్చిమాభిముఖంగా నిర్మితమయ్యాయి. సీతారామాలయం మాత్రం తూర్పు ముఖంగా ఉండడం విశేషం. లక్ష్మణుడు, ఆంజనేయ స్వామి లేకుండా సీతారాములు మాత్రమే కొలువయ్యారు. రామయ్య చేతిలో ధనుర్బాణాలు లేకుండా అభయ హస్తంతో భక్తులను అనుగ్రహిస్తుంటాడు.

★ ఆలయ ప్రాంగణంలో త్రిదండి శ్రీమన్నారాయణ పెదజీయర్ స్వామి నెలకొల్పిన 8వ శ్రీరామక్రతు స్తూపం ఆధ్యాత్మికతను రెట్టింపు చేస్తుంది.

నేడు కల్యాణోత్సవం: శ్రీసీతారామ స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని వార్షిక తిరు కల్యాణోత్సవం శుక్రవారం వైభవోపేతంగా జరగనుంది. సాయంత్రం 6.30 గంటలకు జానకి రాముల పరిణయ వేడుక అంగరంగ వైభవంగా జరగనుందని, భక్తులు హాజరుకావాలని ఈవో జె.వెంకటరావు సూచించారు.

భయపడేలా.. బలి కోరేలా!!

రద్దీ వేళల్లో నగరంలోకి దూసుకొస్తున్న భారీ వాహనాలు

ట్రాఫిక్‌తోపాటు ప్రమాదాలకు ఆస్కారం

ఈనాడు-విశాఖపట్నం: నగరంలోకి భారీ వాహనాలు ఇష్టారాజ్యంగా దూసుకొస్తున్నాయి. అనకాపల్లి-ఆనందపురం వరకు ఆరు వరుసల రహదారి విస్తరించి బైపాస్ ప్రారంభించినా భారీ వాహనాలు ఇటు వస్తూనే ఉన్నాయి. నిషేధించిన సమయాల్లో రావడంతో ఉదయం, సాయంత్రం రద్దీ వేళల్లో ట్రాఫిక్ సమస్య పెరుగుతోంది. మరో వైపు ప్రమాదాలకు ప్రధాన కారణమవుతున్నాయి. త్వరలో భోగాపురం విమానాశ్రయం ప్రారంభమైతే ట్రాఫిక్ కష్టాలు మరింత పెరిగే అవకాశం ఉందని నగరవాసులు ఆందోళన చెందుతున్నారు.

నగరంలో ఎన్‌హెచ్-16పై గత ఏడాది ఇలా...

ప్రమాదాలు:	420
మృతులు:	149
క్షతగాత్రులు:	388

వేగం తగ్గిపోతోంది: ఎన్‌ఏడీ కూడలి నుంచి మధురవాడ మీదుగా ఆనందపురం చేరుకోవడానికి సుమారు 22 ట్రాఫిక్ సిగ్నల్స్ దాటాలి. ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచయితే 13 ఉంటాయి. ట్రాఫిక్ రద్దీ పెరగడంతో ఒక్కో ట్రాఫిక్ సిగ్నల్ వద్ద సరాసరిన 2-3 నిమిషాలు పడుతోంది. ఉద్యోగులు, విద్యార్థులు ప్రయాణించే సమయాల్లో ఉదయం, సాయంత్రం మరింత రద్దీగా ఉంటుంది. సిగ్నల్స్‌ను దాటి వెళ్లాలంటే చోదకులకు చుక్కలు కనిపిస్తున్నాయి. ప్రత్యేక సమయాల్లో మాత్రమే నగరంలోకి రావాల్సిన భారీ వాహనాలు ఇలాంటి రద్దీ సమయాల్లో సిటీలోకి వస్తుండటంతో కొన్ని సిగ్నల్స్ వద్ద వాహనాల వేగం గంటకు 10-15కి.మీ. తగ్గిపోతున్నట్లు అధికారులు గుర్తించారు.

ఇసుకతోట కూడలి వద్ద రద్దీ సమయంలో భారీ వాహనాలు

అలా తప్పించుకునేందుకు వస్తూ..: అనకాపల్లి నుంచి శ్రీకాకుళం, కోల్‌కతా వెళ్లే వాహనాలు నగరంలోకి రాకుండా బైపాస్‌లో వెళ్లేలా 62 కి.మీ. ఆరువరుసల రహదారి నిర్మించారు. ఈ మధ్యలో ఆనందపురం(దుక్కవానిపాలెం), మద్రిపాలెం టోల్‌ప్లాజాలు తప్పించుకునేందుకు కొన్ని భారీ వాహనాలు నగరంలోంచి వెళుతున్నాయి. భవన నిర్మాణాల సామగ్రి, ఇతర హోల్‌సేల్ వ్యాపారులకు సంబంధించిన వాహనాలు సైతం నగరంలో ఇష్టారాజ్యంగా తిరుగుతున్నాయి. ఉదయం 8లోపు, రాత్రి పది గంటలు దాటిన తర్వాత మాత్రమే నగరంలోకి భారీ వాహనాలు అనుమతిస్తూ పోలీసుల ఆదేశాలున్నా పట్టించుకోవడం లేదు. కొన్ని భారీ వాహనాలు అతివేగంతో దూసుకెళ్తూ కూడళ్ల వద్ద ప్రమాదాలకు కారణమై ప్రాణాలు బలి తీసుకుంటున్నాయి. నగరంలోని ఎన్‌హెచ్-16లో జరిగే అత్యధిక ప్రమాదాలకు భారీ వాహనాలే కారణమవుతున్నాయి.

నగరంలోకి ఎలా వస్తున్నాయి?: విజయవాడ నుంచి వచ్చే భారీ వాహనాలు నగరంలోకి రాకుండా అనకాపల్లి పైవంతెనపై సూచికలు ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆనందపురం వద్ద ట్రాఫిక్ సిబ్బంది ఉండి శ్రీకాకుళం వైపు నుంచి వచ్చే భారీ వాహనాలు నగరంలోకి రాకుండా చూడాలి. కానీ ట్రాఫిక్ సిబ్బంది కొందరు డబ్బులు తీసుకుని వదిలేస్తున్నారన్న ఆరోపణలున్నాయి.

రంజాన్ వేళలు

ఇఫ్తార్: శుక్రవారం 6:06 గం॥లకు

సహరి: శనివారం 5:00 గం॥లకు

'సింహాద్రి'లో విద్యుదుత్పత్తి పునఃప్రారంభం

పరవాడ, న్యూస్‌టుడే: సింహాద్రి ఎన్టీపీసీ ఒకటి, రెండు యూనిట్లలో సంస్థ అధికారులు విద్యుదుత్పత్తిని పునఃప్రారంభించారు. 500 మెగావాట్ల సామర్థ్యం గల ఒకటవ యూనిట్‌లో మంగళవారం రాత్రి, మరో 500 మెగావాట్ల సామర్థ్యం గల రెండో యూనిట్‌లో బుధవారం సాంకేతికలోపం తలెత్తడంతో ఉత్పత్తిని నిలుపుదల చేశారు.

(c) eenadu

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయ శాఖ

శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం.

ఈ-ప్రొక్యూర్‌మెంటు/టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన

ఆర్.సి.నెం.ఎ2/3/2026 తే 26-02-2026 దీ.

2026-2027 సంవత్సరానికి శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరమునకు ది 1-4-2026 నుండి ది 31-03-2027 వరకు (1) రసవర్గముల సరఫరా కొరకు (2) చీరలు, జాకెట్టుముక్కలు (3) కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొనుట (4) కండువాలు, జాకెట్టుముక్కలు, పరివేష్టములు (5) కూరగాయలను సరఫరా (6) నిత్య అలంకరణకు గులాబీపూల మాలలు మరియు పర్వ దినములు, మంగళవారములలో విశేష అలంకరణ చేయుటకు (7) శ్రీ వేంకటేశ్వరస్వామి వారికి భక్తులచే సమర్పించి వదలివేయబడిన కొబ్బరిచెక్కలను ప్రోగుచేసుకొను లైసెన్సుహక్కునకు (8) ఇత్తడి సామగ్రి (9) శ్రీ అమ్మవారికి అలంకరించబడిన చీరలను మొత్తముగా తీసుకొనుటకు (10) ఖాళీ డబ్బాలు, గోనెసంచులు తీసుకొను హక్కునకు (11) నిత్య అన్నప్రసాదం వద్దనకు అవసరమగు పెరుగు మరియు శ్రీ అమ్మవారి తీర్థప్రసాదముల కొరకు పాలు సరఫరా చేయుటకు (12) తలనీలాలు (13) నిత్య అన్నప్రసాదం వద్దనకు అవసరమగు అరటి ఆకులను సరఫరా చేయుటకు (14) ఇనుము, ప్లాస్టిక్ వగైరా పాత సామగ్రి (స్క్రాపు) తీసుకొనుటకు (15) వనంగుడి వద్ద చెప్పుల స్టాండ్ లైసెన్సు హక్కునకు మరియు (16) శ్రీ ఉమారామలింగేశ్వర స్వామి వారికి భక్తులచే సమర్పించి వదలివేయబడిన కొబ్బరి చెక్కలను ప్రోగుచేసుకొను లైసెన్సుహక్కునకు గాను **తే 12-03-2026 దీన** ఉదయం గం॥ 11-00లకు 2, 3, 7, 8, 9, 10, 12, 14, 15, 16 అంశములకు సంబంధించి శ్రీ పైడితల్లి అమ్మవారి కార్యాలయము నందు టెండరు-కమ్-బహిరంగ వేలం పాటలు మరియు వ. నెం. 1, 4, 5, 6, 11, 13 అంశములకు సంబంధించి టెండర్లు నిర్వహించబడును. పైన తెలిపిన మొదటి మూడు అంశములకు సంబంధించి ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా ఈ-టెండరు దాఖలు చేయవచ్చును. ఈ-టెండరు ప్రకటన వివరముల కొరకు www.apeprocurement.gov.in నకు లాగ్‌ఆన్ చేయండి. పాట షరతులు మరియు ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు దినములలో సంప్రదించవలెను. సంప్రదించవలసిన ఫోను నెం. 08922-222789.

ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & ఛైర్మన్ & ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు

సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఏ.సి.).

ఏయూ ఒడిలో రాజకీయ ఓనమాలు

ఒడిశా గవర్నర్ హరిబాబు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే: ఏయూ ఒడిలో రాజకీయ ఓనమాలు నేర్చుకున్నానని ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు అన్నారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఎంవీపీకాలనీలోని ఐఏఎస్‌ఈ కళాశాల ఆడిటోరియంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయూ, ఇతర విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతులుగా పని చేసిన 50 మంది ఆచార్యుల సమగ్ర వివరాలతో తెలుగు, ఆంగ్ల మాధ్యమంలో ముద్రించిన పుస్తకాలను ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా హాజరైన గవర్నర్ హరిబాబు మాట్లాడుతూ... విశాఖతో పాటు, ఏయూతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఏయూ వీసీలుగా మెరుగైన సేవలు అందించిన వారిని ప్రశంసించారు. ఏయూలో చదువుకుని విదేశాల్లో ఉన్నతస్థాయిలో ఉన్న వారి వివరాలు, ఏయూలో చదువుకుని రాజకీయ, పారిశ్రామిక రంగాల్లో రాణిస్తున్న వారి వివరాలు సేకరించి పుస్తకం సిద్ధం చేయాలన్నారు. అనంతరం పూర్వ వీసీలను సన్మానించారు. కార్యక్రమంలో విశ్రాంత ఐఏఎస్ అధికారి ఈఏఎస్.శర్మ, విశ్రాంత వీసీలు బాలమోహన్‌దాస్, ఎస్.రామకృష్ణారావు, ఎస్.వి. సుధాకర్, బొబ్బిలి రాజా కళాశాల పూర్వ విద్యార్థి ఎస్.వినయకుమారరావు, ఎస్. సింహాద్రి, ఐఏఎస్‌ఈ విద్యాసంస్థల డైరెక్టర్ ఎస్. రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

పుస్తకాలను ప్రదర్శిస్తున్న ఒడిశా గవర్నర్ హరిబాబు, విశ్రాంత ఐఏఎస్ అధికారి ఈఏఎస్.శర్మ, పూర్వ వీసీలు బాలమోహన్‌దాస్, సుధాకర్, రామకృష్ణారావు తదితరులు

'ఏఐ సమిట్‌లో కాంగ్రెస్ నాయకుల చేష్టలు బాధ కలిగించాయి'

మధురవాడ, న్యూస్‌టుడే: ఇటీవల దిల్లీలో నిర్వహించిన ఏఐ ఇంపాక్ట్ సమిట్‌లో కాంగ్రెస్ నాయకులు చేసిన చేష్టలు బాధ కలిగించాయని కేంద్ర సహాయ మంత్రి ఎస్.పి. సింగ్ బఘేల్ అన్నారు. నోవాటెల్‌లో 'ఏపీ టుడే' ఆధ్వర్యంలో నిర్వహించిన 'ప్రైడ్ ఆఫ్ నేషన్ 2026' కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. దేశంలో నగరాలు, రాష్ట్రాలకు పురాతన సంప్రదాయ పేర్లను తిరిగి అందించడం ద్వారా వాటి ఔన్నత్యం పెరుగుతుందన్నారు. సమాజ ఉన్నతికి కృషి చేసిన వారిని సత్కరిస్తే సమాజాన్ని సత్కరించినట్లేనని, అనేక రంగాల్లో ఏళ్ల తరబడి సేవలందించిన వారికి అవార్డులు ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఒడిశా గవర్నర్ కంభంపాటి హరిబాబు మాట్లాడుతూ సమాజంలో సేవ చేసిన వారికి గుర్తింపు ఇవ్వడం అభినందనీయమన్నారు. అనంతరం విద్య, వైద్య, వ్యాపార, సేవ, పర్యావరణ పారిశ్రామిక ప్రముఖులను సత్కరించి అవార్డులు అందజేశారు.

జ్యోతి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న కేంద్ర సహాయ మంత్రి ఎస్.పి.సింగ్ బఘేల్, చిత్రంలో ఒడిశా గవర్నర్ హరిబాబు, ఇతరులు

హత్య కేసు నిందితుడికి జీవితఖైదు

విశాఖ లీగల్, న్యూస్‌టుడే: బాలికను హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదుతో పాటు రూ.50వేల జరిమానా విధిస్తూ పోక్సో న్యాయస్థానం ప్రత్యేక న్యాయమూర్తి గురువారం తీర్పు ఇచ్చారు. నిందితుడు చెల్లించే జరిమానాలో రూ.5వేలు ప్రభుత్వానికి, రూ.45వేలు బాధిత కుటుంబానికి పరిహారంగా అందించాలని ఆదేశించారు. పోక్సో న్యాయస్థానం ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ కేసు వివరాలను వెల్లడించారు. అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే.వీధి మండల పోలీసుస్టేషన్ పరిధిలో నివాసం ఉంటున్న పి.రమేష్ (మొదటి నిందితుడు), జి.సీతన్న (రెండో నిందితుడు) కలిసి 2024 జనవరిలో గ్రామానికి చెందిన బాలికపై అత్యాచారం చేసి, చంపేశారు. అనంతరం ఆత్మహత్యగా చిత్రీకరించారు. పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేశారు. అప్పట్లోనే రెండో నిందితుడు సీతన్నపై నేరం రుజువుకావడంతో జీవితఖైదుతో పాటు రూ.30 వేలు జరిమానా విధించారు. మరణ వరకు జైలు శిక్ష పడింది. తాజాగా మొదటి నిందితుడు రమేష్ ఇటీవలే పోలీసులకు చిక్కాడు. అతడిని కోర్టులో ప్రవేశపెట్టగా, సాక్ష్యాధారాలు పరిశీలించిన న్యాయమూర్తి తుదితీర్పు ఇచ్చారు.

నేడు శాప్ ఛైర్మన్ రాక

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర క్రీడాప్రాధికార సంస్థ (శాప్) ఛైర్మన్ రవినాయుడు శుక్రవారం రాత్రి విశాఖ చేరుకుని, ప్రైవేట్ హోటల్‌లో బస చేయనున్నారు. ఫిబ్రవరి 28, మార్చి 1న విశాఖలో జరిగే సెలబ్రిటీ క్రికెట్ లీగ్ సందర్భంగా అధికారులు ఏర్పాటు చేసే కార్యక్రమంలో పాల్గొంటారు.

'సెమీ కండక్టర్ ప్రాజెక్టుకు 22 ఎకరాలు'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: 'సెమీ కండక్టర్ తయారీ ప్రాజెక్టు కోసం ఆనందపురం వద్ద 22 ఎకరాలు కేటాయించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన కలెక్టరేట్‌లో మాట్లాడారు. గూగుల్ డేటా సెంటర్ సమీపంలోనే భూమిని ఇవ్వనున్నారు. మరో రెండు ప్రముఖ ఐటీ సంస్థలు విశాఖకు రావాలనుకుంటున్నాయి. ఆయా సంస్థల ప్రతినిధులు రాష్ట్ర ఐటీ మంత్రి లోకేశ్‌తో చర్చిస్తున్నారని చెప్పారు. ఆయా సంస్థలకు అవసరమైన భూములను గుర్తిస్తున్నామని, ఓ సంస్థకు ఎండాడ వద్ద 20 ఎకరాలు సిద్ధం చేశామన్నారు.

ఆరోపణలపై విచారణకు అధికారి నియామకం

మల్కాపురం, న్యూస్‌టుడే: విశాఖ గాంధీగ్రాం కార్మిక బీమా ప్రభుత్వ ఆసుపత్రి (ఈఎస్ఐ)లో సివిల్ సర్జన్ స్పెషలిస్ట్‌గా విధులు నిర్వర్తిస్తున్న డాక్టర్ వి.రవికుమార్‌పై గతంలో వచ్చిన ఆరోపణల నేపథ్యంలో శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని విచారణ అధికారిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. విచారణ అధికారిగా గంధం చంద్రుడు (ఐఏఎస్) నియమించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొంది. రెండు నెలల్లోపు విచారణ చేపట్టి నివేదికను ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించింది.

సమస్యల పరిష్కారానికి డిమాండ్

కార్పొరేషన్, న్యూస్‌టుడే: అంగన్‌వాడీలకు కనీస వేతనాలు అమలు చేయాలని, పెండింగ్‌లో ఉన్న ఇతర సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ నాయకుడు ఎం.జగ్గునాయుడు కోరారు. జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద కొనసాగుతున్న అంగన్‌వాడీల నిరసన దీక్ష శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆయన ఆరోపించారు. నిత్యావసర అన్ని ధరలు పెరిగిన నేపథ్యంలో దానికి అనుగుణంగా వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అంగన్‌వాడీలను ప్రభుత్వమే ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కార్యకర్తలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. సంఘం సభ్యులు పి.మణి తదితరులు పాల్గొన్నారు.

నిరసన శిబిరంలో అంగన్‌వాడీ కార్యకర్తలు

అప్పన్న సన్నిధిలో కేంద్ర సహాయ మంత్రి బఘేల్

సింహాచలం, న్యూస్‌టుడే: కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పంచాయతీ రాజ్ శాఖ సహాయ మంత్రి ఎస్.పి.సింగ్ బఘేల్ గురువారం సింహాద్రి అప్పన్న స్వామిని దర్శించుకున్నారు. ఆయనకు ఈవో జె.వెంకటరావు, అర్చకులు స్వాగతం పలికారు. కప్పస్తంభం ఆలింగనం చేసుకుని బేడా మండపం ప్రదక్షిణ చేశారు. అంతరాలయంలో స్వామిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. పండితులు వేదమంత్రాలతో ఆశీర్వదించారు. ఈవో వెంకటరావు స్వామివారి ప్రసాదం, చిత్రపటం అందించి శేషవస్త్రంతో సత్కరించారు.

కేంద్ర సహాయ మంత్రి బఘేల్‌కు స్వామివారి చిత్రపటాన్ని అందిస్తున్న ఈవో వెంకటరావు

స్వర్ణాంధ్ర లక్ష్యాలపై ప్రచారం

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన స్వర్ణాంధ్ర-2047 లక్ష్యాలపై క్షేత్రస్థాయిలో ప్రచారం చేసి, ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని కలెక్టర్ హరేంధిరప్రసాద్ ఆదేశించారు. స్వర్ణాంధ్ర లక్ష్యాలతో ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన క్యాలెండర్‌ను గురువారం కలెక్టర్ ఆవిష్కరించారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్లే కార్యాచరణలో భాగంగా అన్ని శాఖలు సమన్వయంతో పని చేయాలన్నారు. లక్ష్యాల సాధనలో పారదర్శకత, సాంకేతిక వినియోగం, ప్రజా భాగస్వామ్యం అత్యంత కీలకమన్నారు. క్యాలెండర్లను జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యా సంస్థలు, ప్రజా ప్రతినిధులకు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో సమాచార శాఖ డీడీ కె.సదారావు, సీపీఓ శ్రీనివాసరావు, ఎస్ సీనియర్ శాస్త్రవేత్త హమీద్ పాషా, డివిజనల్ పీఆర్వో నారాయణరావు పాల్గొన్నారు.

క్యాలెండర్‌ను విడుదల చేస్తున్న కలెక్టర్, ఇతర అధికారులు

ఫైనాన్స్ వాహనదారుల సమస్యలు పరిష్కరించేందుకు కృషి

మాధవధార, న్యూస్‌టుడే: ఫైనాన్స్ ద్వారా వాహనాలు కొనుగోలు చేసిన యజమానులు, ఫైనాన్స్ పూర్తయిన తర్వాత వాహనం రీ-రిజిస్ట్రేషన్, బదిలీ, చిరునామా మార్పు, ఇలా ఏ పని చేయాలన్నా ముందుగా ఫైనాన్షియర్ నుంచి ఆమోదం పొందిన తర్వాతనే రవాణా కార్యాలయాన్ని సంప్రదించాలని డీటీసీ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్ తెలియజేశారు. కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌కు వచ్చిన ఫిర్యాదులను పరిశీలించగా ఎక్కువగా ఫైనాన్స్ వాహనాలకు సంబంధించిన వాహనదారులవే ఉన్నట్లు గుర్తించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఫైనాన్స్ సంస్థలకు చెందిన సిబ్బంది, యజమానులకు తప్పుడు సమాచారం ఇచ్చి కార్యాలయానికి పంపిస్తున్నట్లు గమనించామన్నారు. ముందుగా ఫైనాన్షియర్ ఆమోదం పొందిన తర్వాత రవాణా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఒకవేళ దరఖాస్తు పెండింగ్‌లో ఉంటే (వాహన్.పరివాహన్.జీవోవీ.ఇన్) వెబ్‌సైట్‌లో దరఖాస్తు స్థితిని పరిశీలించుకోవాలన్నారు. దరఖాస్తు చేసిన తర్వాత ఏమైనా సమస్య ఉంటే నేరుగా కార్యాలయంలోని హెల్ప్‌డెస్క్‌ను లేదా 0891-2559777 నంబరుకు ఉదయం 11 నుంచి సాయంత్రం 5 గంటల్లోపు ఫోన్ చేసి సందేహాలను నివృత్తి చేసుకోవాలని సూచించారు.

హెల్ప్‌డెస్క్‌కు వచ్చిన ప్రజలతో మాట్లాడుతున్న డీటీసీ ఆర్.సి.హెచ్.శ్రీనివాస్

హత్యాయత్నం కేసులో హిజ్రాతో సహా మరొకరికి రిమాండ్

గురుద్వారా, న్యూస్‌టుడే: ఓ వ్యక్తిపై బీరు సీసాతో దాడిచేసి హత్యాయత్నానికి పాల్పడిన కేసులో హిజ్రాతో సహా మరొకరిని నాలుగో పట్టణ పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. అనంతపురం జిల్లాకు చెందిన భాస్కర్ అలియాస్ భవ్య(హిజ్రా) ఏడాది క్రితం విశాఖ వచ్చి దొండపర్తి వెంకటేశ్వరనగర్‌లో నివాసముంటోంది. ఆమెకు సతీశ్(22) అనే యువకుడితో పరిచయం ఏర్పడింది. దీంతో వారిద్దరూ తరచూ భవ్య ఇంట్లో కలిసేవారు. ఈనెల 22వ తేదీన రాత్రి సతీశ్ భవ్య ఇంటికి వెళ్లగా అక్కడ వెంకటరత్నం, వెంకటేశ్‌తో సహా మరో ఇద్దరు వ్యక్తులు ఉండటంతో వీరి మధ్య వాగ్వాదం జరిగింది. మద్యం మత్తులో ఉన్న భవ్య నలుగురు వ్యక్తులు కలిసి బీరుసీసా పగులగొట్టి సతీశ్ తల, పొట్ట భాగంలో పొడిచి దాడి చేశారు. బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేయగా అక్కడికి చేరుకుని హిజ్రా, ఆరిలోవ ప్రాంతానికి చెందిన వెంకటరత్నంను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పరారీలో ఉన్న మిగతా ముగ్గురి కోసం గాలింపు చేపడుతున్నారు.

ఇద్దరు గ్రూప్-1 అధికారుల సరెండర్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: రాష్ట్ర హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూపు-1కు చెందిన ఇద్దరు జిల్లా అధికారులను ప్రభుత్వానికి సరెండర్ చేశారు. 2018 బ్యాచ్‌కు చెందిన నితిన్‌జోషి జిల్లా ఖజానా శాఖలో ఏటీఓ (సహాయ ఖజానా అధికారి)గా, రూపేష్ పద్మనాభం మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీఓ)గా విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రాధాన్యం లేని పోస్టులకు బదిలీ చేయాలన్న హైకోర్టు ఆదేశాలతో వారిని మాతృశాఖలకు పంపారు.

ఫొటో సరదా ప్రాణం తీసింది

మధురవాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: అందాల తీరంలో కనువిందు చేసే అలల మధ్య రాళ్లపై ఫొటో దిగాలనే ఉత్సాహం ఓ నిండు ప్రాణాన్ని బలిగొంది. రుషికొండ బీచ్‌లో గురువారం సాయంత్రం చోటుచేసుకున్న ఈ ఘటనపై మెరైన్ సీఐ శ్రీనివాసరావు తెలిపిన వివరాలిలా.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం రాజ్‌నంద్‌గావ్ ప్రాంతానికి చెందిన స్వప్నిల్‌పాల్(26) మరో ముగ్గురు స్నేహితులతో కలిసి విహారయాత్ర కోసం నగరానికి వచ్చారు. ఆ క్రమంలో గురువారం సాయంత్రం రుషికొండ బీచ్ వద్ద తీరంలో నలుగురు స్నేహితులు స్నానాలు చేస్తూ సరదాగా గడిపారు. ఇదే సమయంలో దగ్గరలోని బీచ్ వద్ద సినిమా షూటింగ్ జరుగుతుండటం చూసి అక్కడికి దగ్గరలో ఉన్న రాళ్లపై నుంచి ఫొటోలు దిగేందుకు వెళ్లారు. రాళ్ల అంచుపై నిలబడి ఒక్కొక్కరు చిత్రాలు దిగుతున్నారు. ఈ సందర్భంలో పెద్ద కెరటం ఎగసి పడటంతో స్వప్నిల్‌పాల్ సముద్రంలో జారి నీటిలో పడిపోయారు. దీంతో స్నేహితులు కేకలు వేయడంతో దగ్గరలో ఉన్న మెరైన్ సీఐ, లైఫ్‌గార్డులు అక్కడికి చేరుకుని యువకుడిని బయటకు తీశారు. తీరానికి చేర్చే సమయానికి అతను అపస్మారక స్థితిలో ఉండటంతో 108కి ఫోన్ చేసి సమాచారం అందించారు. ఈలోగా అక్కడ పర్యటనకు వచ్చిన యువ మహిళా వైద్యురాలు, మెరైన్ సీఐ ఇద్దరు సీపీఆర్ చేసి కాపాడేందుకు ప్రయత్నించారు. కాసేపటికి 108 వైద్య సిబ్బంది అక్కడికి చేరుకుని యువకుడు మృతి చెందినట్లు ధ్రువీకరించారు. ఆరిలోవ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ముగిసిన స్మారక క్రికెట్ పోటీలు

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: జిల్లా క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న డాక్టర్ శేఖర్‌రావు స్మారక క్రికెట్ పోటీలు గురువారం ఏసీఏ-వీడీసీఏ బి-మైదానంలో ముగిశాయి. తుది పోరులో స్పోర్ట్స్ ఎలెవన్ జట్టు విజేతగా, ఎవెంజర్స్ సీసీ జట్టు రన్నర్స్‌గా నిలిచాయి. తొలుత ఎవెంజర్స్ సీసీ జట్టు 40 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 279 పరుగులు చేసింది. జట్టులో ఎన్.సతీష్ 121, జగదీష్ 57, వంశీరెడ్డి 34 పరుగులు చేశారు. అనంతరం స్పోర్ట్స్ ఎలెవన్ సీసీ జట్టు 38 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 283 పరుగులు చేసింది. జట్టులో కాశీ 124 పరుగులు, ఎన్.విజయ్‌కుమార్ 37 పరుగులు చేశారు.

విజేతగా నిలిచిన స్పోర్ట్స్ ఎలెవన్ జట్టు

డిజిటల్ అరెస్టు పేరుతో మోసం!

★ రూ.1.05 కోట్లు దోపిడీ ★ ముఠా సభ్యుల్లో తల్లీకొడుకు

ఎండాడ, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులే లక్ష్యంగా 'డిజిటల్ అరెస్టు' పేరుతో రూ.కోట్లు కొల్లగొడుతున్న ముఠా కార్యకలాపాలను సైబర్ క్రైం పోలీసులు ఛేదించారు. కంబోడియా, మయన్మార్ దేశాల కేంద్రంగా జరుగుతున్న మోసాలకు సహకరిస్తూ ముఠా సభ్యులకు బ్యాంకు ఖాతాలు అందిస్తున్న విశాఖకు చెందిన ఆరుగురిని అరెస్టు చేశారు. సీపీ శంఖబ్రత బాగ్చీ వెల్లడించిన వివరాలివి. నగరానికి చెందిన 67 ఏళ్ల విశ్రాంత ప్రొఫెసర్‌కు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేసి ప్రభుత్వ అధికారులమని నమ్మించారు. ఆధార్ వివరాలతో కెనరా బ్యాంకు నకిలీ ఏటీఎం కార్డు సృష్టించి విశ్రాంత ప్రొఫెసర్‌ను బెదిరించారు. ఆ కార్డుకు డ్రగ్స్ కేసుతో సంబంధం ఉందని డిజిటల్ అరెస్టు చేస్తున్నామని భయపెట్టారు. కేసు నుంచి బయట పడేందుకు రూ.80 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. భయాందోళనకు గురైన బాధితుడు విడతల వారీగా రూ.1.05 కోట్లు వారు సూచించిన ఖాతాలకు బదిలీ చేశారు. ఆపై మోసపోయినట్లు తెలుసుకుని సైబర్ క్రైం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు నగదు బదిలీ జరిగిన ఖాతాల ఆధారంగా నిందితులను గుర్తించారు. అల్లిపురం దరి బంగారమ్మమెట్ట ప్రాంతానికి చెందిన గువ్వల ధనుంజయరావు, అల్లి సోమసుందర్‌రెడ్డి, వేపగుంట దరి షిప్‌యార్డు లేఅవుట్(మైత్రీనగర్)కు చెందిన తల్లీకొడుకులు గండిబోయిన సూర్యకుమారి(43), గండిబోయిన దినేష్(23), అదే కాలనీకి చెందిన రెల్లి కృష్ణ(43), పాత పోస్టాఫీస్ సమీప థామ్సన్ వీధి నివాసితుడు ఇంటి కోటేశ్వరరావులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. వీరు అధిక కమీషన్లకు ఆశపడి అమాయకుల నుంచి బ్యాంకు ఖాతాలు సేకరించి వాటిని అంతర్జాతీయ సైబర్ ముఠా సభ్యులకు అందజేస్తున్నట్లు పోలీసులు పేర్కొన్నారు. నిందితుల్లో ధనుంజయరావు, దినేష్‌కు గతంలోనూ విదేశీ సైబర్ నేరాలతో సంబంధాలున్నాయి.

చికెన్ ధరలు

(కిలోకి - రూ.లలో)

	వెన్‌కాబ్	బ్యాగ్
ఫారం గేటు	135	125
లైవ్	162	145
డ్రెస్డ్	235	260
స్కిన్‌లెస్	267	270

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్పెషలైజ్డ్ SME బ్రాంచ్ (63646), 48-8-16, 1వ ఫ్లోర్, వి స్పేస్ బిల్డింగ్, వి- హోటల్ ప్రక్కన, శ్రీనగర్, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016.

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. కేశవ రావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.9000844749, ఆస్తి తనిఖీ కొరకు : 98496 36969

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6 (2) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1. మెస్సర్స్ ఆర్కా ఆగ్రో & ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, ఫ్లాట్ నెం.105, ఎస్ఎస్ ఎన్‌క్లేవ్, జీసీసి లే అవుట్, కొమ్మాది, విశాఖపట్నం - 530048. 2. మెస్సర్స్ ఆర్కా ఆగ్రో & ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, ఫ్లాట్ నెం.105, ఎస్ఎస్ ఎన్‌క్లేవ్, జీసీసి లే అవుట్, కొమ్మాది, విశాఖపట్నం - 530048. 3. మెస్సర్స్ ఆర్కా ఆగ్రో & ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, సర్వే నెం.15-10-బి1, నార్త్ బ్లాక్, యూనిట్ -2, సెక్షన్ 2, ఎన్‌హెచ్ 43 ప్రక్కన, బొద్దవలస గ్రామం, అయినాడ జంక్షన్, విజయనగరం. 4. మెస్సర్స్ ఆర్కా ఆగ్రో & ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, సర్వే నెం.15-10-బి1, నార్త్ బ్లాక్, యూనిట్ -2, సెక్షన్ 2, ఎన్‌హెచ్ 43 ప్రక్కన, బొద్దవలస గ్రామం, అయినాడ జంక్షన్, విజయనగరం. 5. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, డి.నెం.6-50, పడాల వీధి, కుమిలి, విజయనగరం. 6. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, డి.నెం.6-50, పడాల వీధి, కుమిలి, విజయనగరం. 7. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, డి.నెం.54-11-16, ఫ్లాట్ నెం.401, శారద రెసిడెన్సీ, గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, ఇసుకతోట, విశాఖపట్నం - 530022. 8. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, డి.నెం.54-11-16, ఫ్లాట్ నెం.401, శారద రెసిడెన్సీ, గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, ఇసుకతోట, విశాఖపట్నం - 530022. 9. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, డి.నెం.3-135/2, శ్రీ కృష్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.204, వెస్ట్ బ్లాక్, సిరుగుడినగర్, పోలమాంబ గుడి, ఎండాడ, విశాఖపట్నం - 530045. 10. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి: రమణ రెడ్డి, డి.నెం.3-135/2, శ్రీ కృష్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.204, వెస్ట్ బ్లాక్, సిరుగుడినగర్, పోలమాంబ గుడి, ఎండాడ, విశాఖపట్నం - 530045. 11. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, డి.నెం.46-13-9/1, దేవాంగుల వీధి, రామాలయం ఆర్చ్ వెనుక, దొండపర్తి, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016. 12. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, డి.నెం.46-13-9/1, దేవాంగుల వీధి, రామాలయం ఆర్చ్ వెనుక, దొండపర్తి, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016. 13. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, ఫ్లాట్ నెం.501, బ్లాక్-1, లగ్జరీ సిటీ పోలీస్, వుడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530048. 14. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, ఫ్లాట్ నెం.501, బ్లాక్-1, లగ్జరీ సిటీ పోలీస్, వుడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530048. డిమాండ్ నోటీసు తేది: 04-02-2025

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.30.01.2025 నాటికి రూ.59,10,504/- + తేది.31.01.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ఆస్తుల వివరములు:

వ.నెం.	ఐటమ్స్ వివరములు	రిజర్వు ధర	ధరావత్తు
1	20 KG Automatic Stone Chekku Machine - 6 Nos.	Rs.12,75,000/-	Rs.1,27,500/-
2	Coconut Cutter Machine, Compressor Machine, Smart Make 200 Kgs Weighing Scale	Rs.52,275/-	Rs.5,227.50/-
3	Quantitative/Liquid Filling Machine	Rs.1,23,250/-	Rs.12,325/-
4	Steel Drums	Rs.93,500/-	Rs.9,350/-
5	Desktop & Cameras	Rs.46,750/-	Rs.4,675/-
6	Air Suction bandsealer continuous Vaccum Pumping / Inflating Packing Machine	Rs.85,000/-	Rs.8,500/-
	మొత్తం	Rs.16,75,775/-	Rs.1,67,577.50/-

రిజర్వు ధర : రూ.16,75,775/- ధరావత్తు : రూ.1,67,577.50/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 30-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:27-02-2026 నుండి 29-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:21-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

EENADU eClassifieds

REAL ESTATE

PLOT FOR SALE

BHOGAPURAM

VMRDA Approved Plot for Sale Nr. Bhogapuram Airport. Prime Residential Plot. 167 Sqyds, East Facing. 30x40 ft Black Top Roads. Underground Drainage & Water Facility. Electricity Available. Bank Loan Facility Available. ✆ 7675964466.

KOTHAVALASA

కొత్తవలస-రాయపూర్ హైవేకి 1KMలో 516E పెందుర్తి-అరకు రానున్న హైవేకి 2KMలో VMRDA PLOTS గజం: 12వేలు. 7416862947, 9182857713

TO LET

WANTED

ANAKAPALLI

వృద్ధాశ్రమం (Old Age Home) ప్రారంభించుటకు G+2 లేదా G+3 భవనం అద్దెకు కావలెను. విస్తారమైన గదులు, మంచి గాలి & వెలుతురు, నీటి సౌకర్యం ఉండాలి. ఆసక్తి గల యజమానులు సంప్ర: 9908432317

GENERAL

RK బీచ్ రోడ్డుకు దగ్గరగా 2BHK (or) 3BHK Full Furnished House required 3Months ఇల్లు అద్దెకుకావలెను. ✆ 9848299619.

JOBS

Required a Female Tele caller and Office Boy in Vechile Finace Company 2-3Years Experience. Ph: 9182018251

Wanted Accounts Manager (Male) having knowledge in Tally to Work at Vizag. Email Resume to: info@premcoals.in

Job Req. A well Reputed Organisation is looking for Managers (M/F) Preferably Rtd./ VRS/ Working Employees, House Wives. Income 45K-90K. ✆ 8008922769.

A leading Real Estate Organisation invites applications for the following positions: ★ OFFICE ASSISTANT (F): Candidate must be a Graduate, Age above 30 Yrs, with strong Administrative Skills. ★ MARKETING MANAGERS (M/F): Degree, Age above 30 Yrs. We highly encourage VRS recipients, Retired professionals and Homemakers to apply. ✆ 9030030411.

JOB OPPORTUNITY
Our established ORG. No:1 in AP & Telangana. Urgently wanted the following candidates occasion of the financial year 4th quarter at Visakhapatnam branches.
❖ADMINISTRATION OFFICERS: M/F
☛Qlf: Retired gazetted officers State & Central.
☛Yearly Package: 10 to 15 Lakhs (Nego.)
❖DEVELOPMENT OFFICERS: M/F
☛Qlf: Any Degree Minimum 1 year experience in any sector.
☛Yearly Package: 7 to 10 Lakhs (Nego.)
Note: 1. Attend full bio-data 2. Interviews at Office Board Room. 3. Appointment Immediately.
Interviews On: 27th & 28th Feb.26
Con: P.N.V. SUBRAMANYAM B.S. Layout, Vizag
✆ 9948441497

ప్రీగా ల్యాబ్ టెక్నీషియన్ కోచింగ్‌తో జాబ్, ఏజ్ 18-35, ఇంటర్‌సైన్స్‌తో, 900 గం॥ మెడికల్ కోచింగ్ వైజాగ్‌లో స్టైపెండ్, Govt. ఫ్రీ సర్టిఫికెట్ 7036571263.

WANTED
మీరు ఉద్యోగులా! నిరుద్యోగులా!
ఏమైనప్పటికీ, మంచి వాక్చాతుర్యం, పరిచయాలు, కష్టపడి పనిచేసే స్వభావం, రియల్ ఎస్టేట్ రంగంలో పనిచేయాలని మరియు డబ్బు సంపాదించాలని ఆసక్తి కలిగిన యువతీ యువకులు, రిటైర్డ్ పర్సన్స్, ఎంప్లాయిస్, హౌస్‌వైఫ్స్, ఏదేని మార్కెటింగ్ రంగంలో అనుభవం కలిగినవారు ఇంటర్వ్యూకు హాజరుకాగలరు. ఆకర్షణీయమైన జీతము + కమీషన్ ఇవ్వబడును.
Walk in interview on today 10 AM to 5 PM
RAMANA MURTHY, B.S.LAYOUT, VIZAG. 9440584194

ఉద్యోగ అవకాశం. ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ యొక్క వైజాగ్ బ్రాంచ్ నందు మార్కెటింగ్ చేయుటకు అనుభవం కలిగినవారు & ఫ్రెషర్స్ కావలెను. స్త్రీలకు ప్రాధాన్యత. సంప్ర: 8883375999

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

ప్రముఖ కార్పొరేటు సంస్థలో పని చేయుటకు మార్కెటింగ్ సిబ్బంది తక్షణమే కావలెను. రిటైర్డ్/ VRS / ప్రైవేట్/ గృహిణులు /నిరుద్యోగులకు సదావకాశం. ✆ 9676595920.

అనుభవంగల వెయిటర్స్-M/F, క్యాషియర్స్-M, పార్సిల్‌బాయ్స్, హెల్పర్స్-M/F కావలెను. రియల్‌దీపక్ పంజాబీధాబా, Opp.NSTL, NAD కొత్తరోడ్‌జం॥, వైజాగ్. 8688215700.

ప్రముఖ కంపెనీ ETOR గ్రూప్‌లో పనిచేయటానికి సెక్యూరిటీ హౌస్‌కీపింగ్ Manpower Consaltancy కావలెను. భోజనం మరియు వసతి సౌకర్యం కలదు. జీతం: 15K to 18K సంప్ర: 9896939399.

కస్టమర్ కేర్ ఎగ్జిక్యూటివ్స్ (స్త్రీ) కావలెను. ఇంటర్‌నేషనల్ రిప్యూటెడ్ మేట్రిమోనియల్ కన్సల్టెన్సీ వైజాగ్ బ్రాంచి కొరకు. ఫోన్: 9989997766.

FACULTY/ TEACHERS

Tutors for Engineering Tuitions Electrical (EEE) Electronics (ECE) Civil Subjects & Office Boy(1) Receptionist(1) 9397955328.

SECURITY GUARDS

సెక్యూరిటీ గార్డులు కావలెను. మధురవాడ, కొమ్మాది, ఎండాడ, వైజాగ్ సిటీలలో పనిచేయుటకు. జీతం : 14,000 నుండి. ✆ 73967 46222, 78421 81184

తుని ప్రాంతంలో ప్రముఖ జ్యూవలరీ షాపులో పనిచేయుటకు గన్‌మెన్ కావలెను. (గన్ + గన్ లైసెన్స్ తప్పనిసరి) డ్యూ: 12 గం. 30/31 రో. జీతం: 40000+PF: 2000. రూమ్ ఫ్రీ. 9889617278, 7893197794.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అస్సెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయ ప్రాంగణం, బాలాజీ నగర్, సిరిపురం, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ వై. కిరణ్ చంద్ (చీఫ్ మేనేజర్) మొబైల్ నెం.91609 49910, ఇ-మెయిల్ ఐడి: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 98482 49289.

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : మెస్సర్స్ సుగుణ ఆగ్రో ఫుడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి నీలపు ఇందుమతి, భర్త : పాల మనోహర్, డోర్ నెం. 39-9-98, తెన్నేటి నగర్, మెయిన్ రోడ్డు, మాధవధార, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530007. వేరొక చిరునామా: మెస్సర్స్ సుగుణ ఆగ్రో ఫుడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీమతి నీలపు ఇందుమతి, సర్వే నెం.68, లక్ష్మీపురం గ్రామం, పెందుర్తి, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530027. శ్రీమతి నీలపు ఇందుమతి, భర్త: పాల మనోహర్, డోర్ నెం.1-84-24, సెక్టార్-4, గిరిజన్ భవన్, ఎమ్‌వీపి కాలనీ, విశాఖపట్నం - 530017.

డిమాండ్ నోటీసు తేది: 01-07-2025 డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.01-07-2025 నాటికి రూ.2,02,69,499/- + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.23-02-2026 నాటికి రూ.2,21,77,412/- + తేది.24.02.2026 నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తి వివరములు:

రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.597/2022, తేది.07.02.2022 ప్రకారం శ్రీమతి నీలపు ఇందుమతి, తండ్రి : నీలపు రామకృష్ణారెడ్డి (లేటు) గారిచే తనఖా పెట్టబడిన స్థిరాస్తి : విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం మున్సిపాలిటీ, సంగివలస గ్రామం, సమీప డి.నెం.9-41-125, బ్లాక్ నెం.41, వార్డు నెం.9, ఆనందవనం తూర్పు భాగం, ప్లాట్ నెం.88 వద్ద ఆర్.ఎస్.నెం.159/5 మరియు 159/6 లోని 733 చ॥గ॥లు లేదా 615.72 చ॥మీ॥ల విస్తీర్ణం గల ఖాళీ స్థలం యావత్తు ఆస్తి రిజిష్టర్డు సేల్ డీడ్ నెం.597/2022, తేది.07.02.2022 ప్రకారం శ్రీమతి నీలపు ఇందుమతి, తండ్రి : నీలపు రామకృష్ణారెడ్డి (లేటు) గారి పేరున కలదు. ఆస్తి హద్దులు మరియు కొలతలు : తూర్పు: 40 అ॥ల వెడల్పు రోడ్డు - 80 అ॥లు లేదా 24.40 మీ॥లు, పడమర : దేరెడ్డి సందీప్ కుమార్ రెడ్డి గారికి చెందిన స్థలం - 80 అ॥లు లేదా 24.40 మీ॥లు, దక్షిణం : పాకలపాటి రామచంద్ర రాజు గారికి చెందిన స్థలం - 85 అ॥లు లేదా 25.92 మీ॥లు, ఉత్తరం : 40 అ॥ల వెడల్పు రోడ్డు - 80 అ॥లు లేదా 24.40 మీ॥లు.,

రిజర్వు ధర : రూ.99,00,000/- ధరావత్తు : రూ.9,90,000/- బిడ్ పెంపుదల : రూ.20,000/-

ఇ-వేలం తేదీ : 30-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది: 27-02-2026 నుండి 29-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింకును రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.

2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక-1: ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం తేదీలోపు PSB Alliance యొక్క వెబ్‌సైట్ https://baanknet.com నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను.

గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDS ను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).

తేది:23-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

(c) eenadu

పెందుర్తి

తెరపై ఈనాడు

లక్ష్మీకాంత్ థ్రిస్-1 - కపుల్ ఫ్రెండ్లీ (మార్నింగ్, ఫస్ట్ షో), హే బలవాన్ (మ్యాట్నీ, సెకండ్ షో), థ్రిస్-2 - విష్ణు విన్యాసం

గోవిందుడికి గరుడ వాహన సేవ

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం క్షేత్రంలో ఆర్జిత సేవల్లో భాగంగా గురువారం గరుడ వాహన సేవ ప్రత్యేక పూజా కార్యక్రమం కనులపండువగా జరిగింది. అర్చకులు స్వామివారి ఉత్సవమూర్తి గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కళ్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులు చేశారు. తులసీదళాలతో అష్టోత్తర శతనామార్చన జరిపారు. భక్తులు పాల్గొని స్వామికి ప్రదక్షిణలు చేశారు. అర్చకులు వేదమంత్రాలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు వితరణ చేశారు.

కేంద్ర మత్స్య సంస్థల సందర్శన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర మత్స్య, పాడి, పశుసంవర్ధక శాఖల సహాయమంత్రి ఎస్.పి.సింగ్ బఘేల్ గురువారం విశాఖలోని సీఎంఎఫ్ఆర్ఐ, సీఐఎఫ్‌టీ మత్స్య సంస్థలను సందర్శించారు. అక్కడ అమలవుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్యశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు లక్ష్మణరావు, జోశికుడన్, మధుసూదనరావు, శ్రీధర్, మీనా, రుషికేష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రితో మత్స్యశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

మేమున్నాం.. మీకు తోడుగా

80085 74978 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

సబ్బవరం, న్యూస్‌టుడే: ?: మల్లునాయుడుపాలెం బీసీ హాస్టల్ సమీపంలో వ్యర్థాలు పేరుకుపోయాయి. -కె.అప్పలనాయుడు, స్థానికుడు ✓: వెంటనే పరిశీలించి చర్యలు తీసుకుంటాం. -భోని దేముడమ్మ, సర్పంచి, మల్లునాయుడుపాలెం

?: సబ్బవరం గణపతిపురంలో వ్యర్థాలు పేరుకుపోయి దుర్గంధం వెలువడుతోంది. -పి.దేముడుబాబు, పెదనాయుడుపాలెం ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే చర్యలు తీసుకుంటాం. -డి.ప్రసాదరావు, సర్పంచి, సబ్బవరం

వేపగుంట, న్యూస్‌టుడే: ?: వేపగుంట-పాతగోశాల మార్గంలో రహదారి పక్కన కోడి మాంసం వ్యర్థాలు పడేస్తుండడంతో దుర్గంధం వెలువడుతోంది. -నాగరాజు, వెంకటరావు, స్థానికులు ✓: వెంటనే క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన చర్యలు చేపడతాం. -ప్రసాదరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

పరవాడ, న్యూస్‌టుడే: ?: పరవాడ సబ్‌స్టేషన్ కూడలిలో బస్‌షెల్టర్ లేనందున తరచూ ఇబ్బందులు పడుతున్నాం. -నాగేశ్వరరావు ✓: ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి బస్ షెల్టర్ నిర్మాణానికి కృషి చేస్తాం. -రమేష్ నాయుడు, ఎంపీడీవో, పరవాడ

స్పందనకు వందనం

ఎట్టకేలకు ఆసుపత్రి రోడ్డుకు మోక్షం

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం ప్రభుత్వ ఆసుపత్రికి దక్షిణం వైపు వేసిన బీటీ రోడ్డు పూర్తిగా శిథిలమైంది. రోగులు, వారి సహాయకులు సంబంధిత రహదారిపై వెళ్లడానికి నిత్యం ఎంతో ఇబ్బంది పడేవారు. ఈ సమస్యపై 'ఈనాడు'లో వెలువడిన కథనానికి యంత్రాంగం స్పందించింది. ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్డు కోసం రూ.15లక్షలు మంజూరు చేయగా.. ఆ మేరకు పనులు జరుగుతున్నాయి. ఎట్టకేలకు 'మార్గం' సుగమం కావడంతో ఇకమీదట రోగుల కష్టాలు గట్టెక్కినట్లేనని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

సర్కారు బడులకు మార్గదర్శి 'విద్యాంజలి'

ప్రభుత్వ పాఠశాలల్లో వసతుల కల్పనకు మార్గం

పరవాడ, న్యూస్‌టుడే: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు భారత విద్యామంత్రిత్వశాఖ విద్యాంజలి 2.0 పేరిట వినూత్న కార్యక్రమం చేపట్టింది. ప్రజల భాగస్వామ్యాన్ని పెంచి సేవాభావంతో ముందుకు వచ్చే దాతల సహకారంతో పాఠశాలల్లో వసతులు కల్పించడం ఈ పథకం ఉద్దేశం. పాఠశాలల వారీగా ఆయా బడుల్లో ఏయే అవసరాలు ఉన్నాయో గుర్తించి వాటిని సంబంధిత పోర్టల్‌లో నమోదు చేస్తారు. వసతులు కల్పించడానికి వ్యక్తులు, పూర్వవిద్యార్థులు, ప్రవాసాంధ్రులు, విశ్రాంత ఉద్యోగులు, పలుసంస్థలకు చెందిన దాతల సహకారం తీసుకుంటారు. దీనివల్ల విద్యార్థులకు అవసరమైన సామగ్రి సమకూరి విద్యా వృద్ధికి దోహదపడుతుంది.

ఏం చేయాలంటే..: ఈ పథకం కింద నర్సరీ నుంచి పదోతరగతి వరకు బోధించడం, కథలు చెప్పడంతో పాటు పిల్లల్లో సృజనాత్మకత, చదవడం, రాయడంలో నైపుణ్యాలు రూపొందించడం ★ కళలు, యోగా, క్రాఫ్ట్, ఆత్మరక్షణ విద్య, వృత్తి నైపుణ్యాలు నేర్పడం ద్వారా విద్యార్థుల్లో సృజనాత్మకతను వెలికితీయడం, దివ్యాంగులకు సేవలు, వయోజన విద్య, పాఠశాలల్లో పరిశుభ్రతకు సహకారం, సాంకేతిక విద్యకు అవసరమైన స్మార్ట్‌టీవీలు, ల్యాప్‌ట్యాప్‌లు, కంప్యూటర్లు, డిజిటల్ పరికరాలతో పాటు క్రీడా సామగ్రి ఇవ్వవచ్చు.

లంకెలపాలెం హైస్కూల్లో దాతలు అందించిన ఆర్వోప్లాంటు

ఎవరైనా ముందుకు రావచ్చు: పిల్లలకు పుస్తకాల నుంచి వసతుల కల్పన వరకు ఎలాంటి సహకారాన్నైనా సేవలు, విరాళాలు, వస్తురూపంలో అందించవచ్చు. విశ్రాంత ఉపాధ్యాయులు, విద్యావంతులు విజ్ఞానాన్ని పంచుకోవచ్చు. వైద్య శిబిరాలు నిర్వహించవచ్చు. వస్తు రూపంలో తాగునీటి పరికరాలు, బల్లలు, కంప్యూటర్లు, టీవీలు, ప్రయోగ పరికరాలు, క్రీడా సామగ్రి, స్వయం ఉపాధికి ఉపయోగపడే పరికరాలు సమకూర్చవచ్చు. దీనిపై స్పందించే వారంతా 'విద్యాంజలి'లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

నియోజకవర్గంలో మండలాల వారీగా సర్కారు బడుల వివరాలు ఇలా

మండలం	పాఠశాలలు	విద్యార్థులు
పెందుర్తి	76	6827
పరవాడ	65	4579
సబ్బవరం	53	3758
పెదగంట్యాడ	13	850
మొత్తం	207	16,014

పోర్టల్‌లో నమోదు ఇలా: విద్యాంజలి 2.0 పోర్టల్‌లో యూడైస్ కోడ్, పాఠశాల పేరు, చిరునామా, ప్రధానోపాధ్యాయుడి పేరు, ఫోన్ నంబరు, ఈ-మెయిల్ ఐడీ తదితర వివరాలతో రిజిస్ట్రేషన్ చేయాలి. విద్యార్థులు, ఉపాధ్యాయుల సంఖ్య, పాఠశాలలో సదుపాయాలు, అదనంగా కావాల్సినవి, వాటికయ్యే వ్యయం తదితర వివరాలు పొందుపర్చాలి. ఆర్థిక సాయం చేసేందుకు ముందుకొచ్చే దాతలు, వెబ్‌సైట్‌లోని వాలంటీర్ రిజిస్ట్రేషన్ విభాగంలో నమోదు చేసుకోవాలి. ఏదైనా సబ్జెక్టుపై విద్యార్థులకు బోధించాలని ఆసక్తి ఉన్నవారు సైతం తమ వివరాలు నమోదు చేసుకోవచ్చు. దీనిపై స్కూల్ రిజిస్ట్రేషన్ ట్రైనింగ్ నోట్స్ పేరిట ఇటీవల పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ప్రస్తుతం ఆన్‌లైన్ విధానంలో చేయూత అందించడానికి ముందుకొచ్చిన వారితో పాటు పాఠశాలలకు అవసరమైన వివరాలన్నీ పక్కాగా నమోదు చేసేందుకు చర్యలు చేపట్టారు. https://vidyanjali.education.gov.in ద్వారా లేదా యాప్‌లో వివరాలు నమోదు చేసుకోవచ్చు.

డిగ్రీ కళాశాల కల సాకారమయ్యేనా..?

పెందుర్తిలో నెరవేరని విద్యార్థుల ఆకాంక్ష

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు కొన్నేళ్లుగా కలగానే మిగిలిపోయింది. వేలాది మంది విద్యార్థుల ఆశలు ఎదురుచూపులకే పరిమితం అవుతోంది. దశాబ్దాలుగా ఈ ప్రతిపాదన ఉన్నప్పటికీ నెరవేరకపోవడంతో బలహీనవర్గాలకు చెందిన విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోంది.

నానాటికీ పెరుగుతున్న జనాభా..: పెందుర్తి పరిసర ప్రాంతాలు నగరంలోనే అత్యంత నివాసయోగ్యంగా మారుతున్నాయి. మధురవాడ తర్వాత పెందుర్తి వైపే ప్రజలు ఆసక్తి చూపుతున్నారు. నానాటికీ ఈ ప్రాంతంలో జనాభా బాగా పెరుగుతోంది. భోగాపురం పట్టణ, గ్రామీణ ప్రాంతాలున్న పెందుర్తిలో దారిద్ర్య రేఖకు దిగువన ఉండే కుటుంబాల సంఖ్య కూడా అధికంగానే ఉంటున్నాయి. పెందుర్తిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సుమారు 800మంది విద్యార్థులుండగా, పీఎంశ్రీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1500 మంది వరకు విద్యాభ్యాసం చేస్తున్నారు.

★ స్థానికంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల లేకపోవడం, నగరంలో ఉన్న సర్కారు కళాశాలలు దూరంగా ఉండడంతో ప్రయివేటు కళాశాలలకు డిమాండ్ పెరుగుతోంది. సబ్బవరంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఉన్నప్పటికీ పెందుర్తి పరిసర ప్రాంతాల నుంచి వెళ్లేందుకు విద్యార్థులు ఆసక్తి చూపడం లేదు. పెందుర్తిలో సుమారు పది వరకు ప్రయివేటు జూనియర్ కళాశాలలు, మూడు ప్రయివేటు డిగ్రీ కళాశాలలున్నాయి. సంబంధిత కళాశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య ఏటా పెరుగుతోంది.

★ పెందుర్తిలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే పలు ప్రాంతాల విద్యార్థులకు ఎంతో సదుపాయంగా ఉంటుందని విద్యారంగ నిపుణులు పేర్కొంటున్నారు. పెందుర్తి జూనియర్ కళాశాలకు ప్రస్తుతం కంచరపాలెం, దేవరాపల్లి, కొత్తవలస, ఆడివరం, గోపాలపట్నం నుంచి కూడా విద్యార్థులు వస్తున్నారు. వీరంతా సర్కారు కళాశాలలో డిగ్రీ కోసం నగరానికి వెళ్లాల్సి వస్తోంది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రజా ప్రతినిధులు స్పందించి ఇక్కడ డిగ్రీ కళాశాల ఏర్పాటుకు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పారదర్శకంగా పోలీసు సేవలు అందించాలి

పెందుర్తి, న్యూస్‌టుడే: వేర్వేరు సమస్యలపై పోలీసుస్టేషన్‌కు వచ్చే వారికి పారదర్శకంగా సేవలు అందించాలని నగర సీపీ శంఖబ్రత బాగ్చీ ఆదేశించారు. పెందుర్తి పోలీస్‌స్టేషన్‌ను గురువారం సాయంత్రం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలువురు అర్జీదారులతో మాట్లాడి స్టేషన్‌లో అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఫిర్యాదులు ఇవ్వడానికి వచ్చే వారిని సాదరంగా కూర్చోబెట్టి సమస్యలు వినాలని సీఐ కె.వి.సతీశ్‌కుమార్, ఎస్ఐలకు సూచించారు. రౌడీషీటర్లు, సస్పెక్ట్ షీటర్ల కదలికలను ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆదేశించారు. గంజాయి రవాణా చేసే వారిని అరెస్టు చేయాలని, స్టేషన్ పరిధిలో ఒక్క గంజాయి రవాణాదారు కూడా ఉండకూడదని పేర్కొన్నారు. విధుల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం స్టేషన్ పరిసరాలను సీపీ పరిశీలించారు. స్టేషన్ ఆవరణలో పరిశుభ్రత పాటించాలని సూచించారు. స్టేషన్‌లో అన్నివేళలా సిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. పెండింగు కేసుల దర్యాప్తు వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు.

అర్జీదారుల సమస్యలపై స్టేషన్ అధికారితో మాట్లాడుతున్న సీపీ శంఖబ్రత బాగ్చీ

ప్రమాద బాధితులకు సత్వర సాంత్వన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కింద రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే చికిత్స, వివరాల ధ్రువీకరణ, ఇతర సహాయ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అందుబాటులోకి తీసుకొచ్చిన టీఎంఎస్(ట్రాన్‌జెక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టం), ఈడీఏఆర్ (ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్టు) వ్యవస్థలను గురువారం ఆయన ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేసి, రోడ్డు ప్రమాద బాధితులకు సత్వరమే సాంత్వన చేకూర్చాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు ఆన్‌లైన్‌లో పీఎంజేఏవై కింద నమోదైన ప్రమాద బాధితుల వివరాలు తరచూ పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్ఐసీ జిల్లా అధికారి హమీద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్ సేవలను ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో ఎన్ఐసీ జిల్లా అధికారి హమీద్ పాషా, తదితరులు

ఉత్సాహంగా వైజ్ఞానిక ప్రదర్శన

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జాతీయ సైన్సు దినోత్సవాన్ని పురస్కరించుకుని జీవీఎంసీ 97వ వార్డు పరిధి చినముషిడివాడలోని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్స్ పాఠశాలలో గురువారం వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. విద్యార్థులు వివిధ నమూనాలు ప్రదర్శించి ప్రతిభ చాటారు. ప్రధానోపాధ్యాయిని చైతన్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ ప్రదర్శన చూపరులను ఎంతో ఆకట్టుకుంది. విద్యార్థుల తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రదర్శన తిలకించారు.

రూపొందించిన నమూనాతో విద్యార్థినులు

భారీ వాహనాల రాకపోకలతో ఇక్కట్లు

సుజాతనగర్ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు సుజాతనగర్ కాలనీ ప్రధాన రహదారిలో నిషేధిత సమయంలో కూడా భారీ వాహనాలు రాకపోకలు సాగించడంపై కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సుజాతనగర్ కూడలి నుంచి కాలనీలోకి వెళ్లే ప్రధాన రహదారి ఇప్పటికే చిరు వ్యాపారుల కారణంగా ఆక్రమణకు గురైంది. దాంతో పాటు స్వాగత ద్వారం వద్ద రోడ్డు ఇరుకుగా ఉండడం, ఉదయం 10గంటల తర్వాత నిర్మాణ సామగ్రితో భారీ లారీలు రాకపోకలు సాగించడంతో నిత్యం ఇబ్బందులు పడుతున్నామని కాలనీవాసులు వాపోతున్నారు. అనుకోని ప్రమాదాలు జరిగితే భారీ మూల్యం తప్పదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి నిషేధిత సమయాల్లో భారీ వాహనాలు రాకుండా అడ్డుకట్ట వేయాలని పలువురు కోరుతున్నారు.

400 మందితో వైద్యసేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే: హౌస్‌సర్జన్లు అందుబాటులో లేని కారణంగా కేజీహెచ్‌లో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు. కేజీహెచ్ నర్సింగ్ స్కూల్, బీఎస్సీ నర్సింగ్ కళాశాల, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో చదువుతున్న మొత్తం 400 మంది విద్యార్థినులను తీసుకున్నామన్నారు. వారితో మూడు షిఫ్టుల ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులను అత్యవసర వైద్య విభాగాల్లో నియమించామన్నారు. ఎక్కడా వైద్య సేవల్లో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ★ రాజమహేంద్రవరం కల్తీపాలు ఘటనకు సంబంధించి కేజీహెచ్‌లో మృతి చెందిన మనోహర్(6)కు గురువారం శవపరీక్ష చేసి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని డాక్టర్ వాణి తెలిపారు.

అభయాంజనేయ పరస

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: జీవీఎంసీ 76వ వార్డు రిక్షా కాలనీలో అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని గురువారం సాయంత్రం పరస నిర్వహించారు. ఉదయం నుంచి భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. సాయంత్రం పలు సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అందజేశారు.

28న ఎఫ్ఎల్ఎన్ఏటీ ప్రీ ఫైనల్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్షరాంధ్ర పథకం కింద వయోజనులకు 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్(ఎఫ్ఎల్ఎన్ఏటీ)' ప్రీ ఫైనల్‌ను ఈనెల 28న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష రాసే వీలుంటుందన్నారు. అభ్యర్థులు వీలైనప్పుడు మూడు గంటల పాటు పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు అదే రోజు మూల్యాంకనం పూర్తి చేసి, ఫలితాలను అక్షరాంధ్ర యాప్‌లో నమోదు చేస్తారన్నారు. అర్హులైన ప్రతీ వయోజన విద్యార్థి పరీక్షకు హాజరుకావాలన్నారు. 15 ఏళ్లకు పైబడి, అధికారిక విద్యకు దూరమైన వయోజనులకు చదువు, లెక్కలు, జీవన నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2029 నాటికి జిల్లాలో సంపూర్ణ వయోజన అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

ఇక్కడ ఆదమరిస్తే అంతే..

గవరజగ్గయ్యపాలెం(వేపగుంట), న్యూస్‌టుడే: గవరజగ్గయ్యపాలెం-సత్తివానిపాలెం మార్గంలో రైల్వే అండర్‌పాత్‌వే వద్ద ఆదమరిచి ప్రయాణిస్తే ప్రమాదాలకు గురికాక తప్పదు. ఈ బ్రిడ్జి వద్ద రహదారి వెడల్పు తక్కువగా ఉండి, రాకపోకలకు ఒకటే మార్గం కావడంతో వాహనదారులు ఇక్కడ ఆగి ప్రయాణించాల్సిన పరిస్థితి. ఈ నేపథ్యంలో రెండు వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని పలుమార్లు కోరినా ఫలితం లేకపోయిందని స్థానికులు వాపోతున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో తరచూ ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, పాలకులు ఇక్కడి సమస్యను గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

ఘనంగా సేనాపతి పుట్టినరోజు వేడుకలు

సోమశేఖర్‌నాయుడుకు మిఠాయి తినిపిస్తున్న ఎమ్మెల్యే రమేశ్‌బాబు

చినముషిడివాడ (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 97వ వార్డు జనసేన అధ్యక్షుడు సేనాపతి సోమశేఖర్ నాయుడు పుట్టినరోజు వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. విశాఖ విమానాశ్రయంలో పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేశ్‌బాబు సోమశేఖర్ నాయుడుతో కేకు కోయించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన అభిమానులు స్థానిక అనాథాశ్రమంలో పలు సేవా కార్యక్రమాలు చేపట్టారు. పలువురు నాయకులు, కార్యకర్తలు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

పెందుర్తి ఎంపీపీగా దేముడు

పెందుర్తి, న్యూస్‌టుడే: పెందుర్తి మండల పరిషత్ అధ్యక్షుడుగా ఉప ఎంపీపీ-1 చిరికి దేముడును నియమిస్తూ జిల్లా పరిషత్ సీఈవో పి.నారాయణమూర్తి గురువారం ఉత్తర్వులు జారీ చేసినట్లు ఎంపీడీవో గుండు అప్పలరాజు తెలిపారు. పూర్వపు ఎంపీపీ మధుపాడ నాగమణిపై మెజారిటీ ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మానం పెట్టడం, ఆ మేరకు ఈనెల 9న జరిగిన బలపరీక్షలో ఆమె ఓడిపోవడంతో పదవి కోల్పోయారు. దాంతో ప్రభుత్వం ఆమెను ఎంపీపీగా తొలగిస్తూ ఈ నెల 18వ తేదీన ఉత్తర్వులు జారీ చేసింది. అనంతరం ఎంపీపీ పదవికి ఏర్పడిన ఖాళీని భర్తీ చేసే ప్రక్రియలో భాగంగా ఏపీ పంచాయతీరాజ్ చట్టాన్ని అనుసరించి ఉప ఎంపీపీ-1కి మండల పరిషత్ అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తూ జెడ్పీ సీఈవో ఉత్తర్వులు జారీ చేశారు. తక్షణమే ఆ ఉత్తర్వులు అమల్లోకి వస్తాయని ఎంపీడీవో పేర్కొన్నారు. అవిశ్వాస తీర్మానం నేపథ్యంలో కొత్త ఎంపీపీ ఎన్నిక జరగాల్సి ఉంది. ఈ అంశం ఎన్నికల సంఘం వద్ద పెండింగులో ఉన్నందున తాత్కాలికంగా ఆ బాధ్యతలను ఉప ఎంపీపీకి అప్పగించారు. కొత్త అధ్యక్షుడి ఎన్నిక జరిగే వరకు చిరికి దేముడు ఎంపీపీగా కొనసాగుతారని ఎంపీడీవో వెల్లడించారు.

ఉద్యోగుల సహకారంతో సంస్థ పురోగతి

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే: ఏదైనా సంస్థ పురోగతి సాధించాలంటే, ఉద్యోగుల సహకారం తప్పనిసరి అని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఆర్ఎం పాల్గొని, పదవీ విరమణ చేసిన రైల్వే ఉద్యోగుల్ని సత్కరించారు. అంకితభావంతో పని చేసిన ఉద్యోగుల కృషి మరువలేనిదన్నారు. ఈనెలలో 50 మంది రైల్వే ఉద్యోగులు పదవీ విరమణ చేశారని డివిజనల్ పర్సనల్ అధికారి యూసుఫ్ కబీర్ తెలిపారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎంలు శాంతారాం, రామారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఉద్యోగుల్ని సత్కరించిన డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

నేడు, రేపు ఏయూలో జాతీయ సదస్సు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో నేడు, రేపు శాస్త్రీయ పరిశోధనల పురోగతిపై జాతీయ సదస్సు నిర్వహిస్తామని వీసీ ఆచార్య రాజశేఖర్ తెలిపారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో సదస్సు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... '27వ తేదీ ఉదయం 10 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో సదస్సు ప్రారంభమవుతుంది. దేశంలోని వివిధ వర్సిటీల నుంచి నిపుణులు, విద్యార్థులు హాజరవుతారు. రెండో రోజు ఏయూ పరిపాలన భవనం నుంచి సుమారు 3 వేల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తాం. అలాగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టెస్ట్ ఫిజిక్ (మెన్) పోటీలు ఉంటాయి. వీటితో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం'' అని వీసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయమోహన్ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పాల్ డగ్లస్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్. రాజు, రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆచార్య సంధ్య, ఆచార్య శైలజ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ప్రదర్శిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్, తదితరులు

సిరులస్వామికి స్వర్ణ పుష్పార్చన

సింహాచలం, న్యూస్‌టుడే: భక్తుల కొంగు బంగారమై పూజలందుకుంటున్న సింహాద్రినాథుడికి గురువారం స్వర్ణ పుష్పార్చన ప్రత్యేక పూజా కార్యక్రమం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు శ్రీదేవి, భూదేవి సమేత గోవిందరాజ స్వామిని సర్వాంగ సుందరంగా అలంకరించి ఆలయ కల్యాణ మండపంలోని ఉత్సవ వేదికపై ఆసీనులు చేశారు. వేదమంత్రాలు, నాదస్వర మంగళవాయిద్యాల నడుమ దేవతామూర్తుల పరిణయ వేడుకను జరిపించారు. భక్తులు పాల్గొని స్వామిని సేవించారు.

కల్యాణ వేడుకలో పాల్గొన్న భక్తులు

యాగశాలలో పూజలు చేస్తున్న పండితులు

నేడు త్రిపురాంతక స్వామి ఆలయ ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

సింహాచలం, న్యూస్‌టుడే: సింహగిరి క్షేత్ర పాలకుడు బాలాత్రిపుర సుందరి సమేత త్రిపురాంతక స్వామివారి ఆలయ ధ్వజస్తంభం పునఃప్రతిష్ఠాపన కార్యక్రమం శుక్రవారం సంప్రదాయబద్ధంగా జరగనుంది. ఈనెల 23 నుంచి జరుగుతున్న వైదిక కార్యక్రమాల్లో భాగంగా గురువారం సోమకుంభాది ఆవాహన, బలిహరణలు, క్షీరాభిషేకం, హోమాలు, పంచగవ్యాధివాసం, సమస్త దేవతారాధనల పూజలు చేశారు. శుక్రవారం ఉదయం 11.25 గంటలకు యంత్రస్థాపన, ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన, మహా పూర్ణాహుతి కళాన్యాసం, శాంతి కల్యాణోత్సవంతో పునఃప్రతిష్ఠాపన ప్రక్రియ పరిసమాప్తమవుతుందని అర్చకులు తెలిపారు.

ఘనంగా ఆలయాల వార్షికోత్సవాలు

పెందుర్తి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 96వ వార్డు పరిధి పెందుర్తి సూర్యానగర్‌లో కొలువైన గౌరీ పశుపతినాథ ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అర్చకులు గౌరీపరమేశ్వరులకు విశేష పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం భక్తులకు అన్నసమారాధన చేపట్టారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో వేదపండితులు అయ్యగారి సోమయాజులుకు గురుపూజ నిర్వహించి ఘనంగా సత్కరించారు. వేంపరాల వెంకటేశ్వర్లు, ఎస్వీఆర్‌మూర్తి, నేమాని చంద్రశేఖర్, హెచ్ఎస్ రామకృష్ణ, సుబ్రహ్మణ్యం, హారిక, కామేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

పురుషోత్తపురం (పెందుర్తి), న్యూస్‌టుడే: జీవీఎంసీ 95వ వార్డు పరిధి పురుషోత్తపురంలోని కంఫర్ట్ హోమ్స్ బహుళ అంతస్తు భవన సముదాయంలోని శ్రీవిజయ గణపతి ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవోపేతంగా జరిగింది. అర్చకులు ఉదయం వినాయకుడికి పంచామృతాభిషేకం, అర్చనలు చేశారు. అనంతరం లక్ష్మీ గణపతి హోమం, పూర్ణాహుతి శాస్త్రోక్తంగా జరిపించారు. నివాసితులు పెద్ద సంఖ్యలో వైదిక కార్యక్రమాల్లో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు శ్రీనివాసరావు శర్మ, రమణమూర్తి, వెంకటరావు, నివాసిత సంఘం అధ్యక్ష, కార్యదర్శులు శేషకుమార్, కాళికేశ్వరరావు, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండల కేంద్రంలోని ఉమారామలింగేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేపట్టారు. అనంతరం శివపార్వతుల కల్యాణం వైభవంగా నిర్వహించారు. తర్వాత జరిగిన భారీ అన్న సమారాధనలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రకాష్, కృష్ణ, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సబ్బవరం, న్యూస్‌టుడే: సబ్బవరం మండలం పెదనాయుడుపాలెం శివారు గణపతిపురంలోని మల్లికార్జున స్వామి ఆలయ వార్షికోత్సవం ఈనెల 28వ తేదీన జరుగుతుందని కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉదయం నుంచి స్వామివారికి ప్రత్యేక పూజలు జరుగుతాయన్నారు. సాయంత్రం 6గంటల నుంచి కోలాటం పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సంబంధిత పోటీల్లో విజేత జట్లతో పాటు, హాజరైన జట్లకు నగదు బహుమతులు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

శ్రీమహాలక్ష్మికి శ్రీసూక్త పూజలు

పెందుర్తి, న్యూస్‌టుడే: వేంకటాద్రిపై జరుగుతున్న మహాలక్ష్మి అమ్మవారి తిరునక్షత్రం పూజల్లో భాగంగా ఫాల్గుణ పక్షోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రధానార్చకులు మహర్తి రామానుజాచార్యులు నేతృత్వంలో గురువారం సాగర తనయకు శ్రీసూక్త సహిత కుంకుమార్చన సంప్రదాయబద్ధంగా జరిగింది. జగన్మాతకు ధూపదీప సేవలు చేపట్టి విశేష నివేదనలు సమర్పించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని సామూహిక పారాయణం చేశారు.

వైభవంగా శ్రీదుర్గమాంబ పండగ

పరవాడ, న్యూస్‌టుడే: పరవాడ మండలం పి.భోనంగి గ్రామంలో గురువారం శ్రీదుర్గమాంబ అమ్మవారి పండగ ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. సర్పంచి బండారు కల్పన, మాజీ సర్పంచి రాయవరపు దేముడు, నాయకులు బండారు రాజశేఖర్, కె.ఆర్.కె.రాజు, గొంతిన రాము, డెక్కా శ్రీను తదితరులు అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయం వద్ద భక్తులకు ప్రసాదాల వితరణ, మజ్జిగ పంపిణీ చేశారు. సాయంత్రం ఘటాలను మేళతాళాలు, బాణసంచా కాల్పుల నడుమ పురవీధుల్లో ఊరేగించాక అనుపోత్సవం నిర్వహించారు. రాత్రి నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామపెద్దలు, ఉత్సవకమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనకు ఏర్పాట్లు

కృష్ణానగర్(వేపగుంట): కృష్ణానగర్‌లో నూతనంగా నిర్మించిన నూకాంబిక అమ్మవారి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవం శుక్రవారం జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం ప్రత్యేక హోమాలు, అర్చనలు జరుగుతాయని కమిటీ తెలిపింది. ఉదయం 10.30 గంటలకు విగ్రహ ప్రతిష్ఠాపన జరిగాక మధ్యాహ్నం అన్నసమారాధన ఉంటుందని, ఈ మేరకు ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

త్వరితగతిన 'ఐక్య కుటుంబ సర్వే'

వన్‌టౌన్, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న 'ఐక్య కుటుంబ సర్వే (యూఎఫ్ఎస్)'ను 28వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన తూర్పు జోన్‌లోని రామాలయం, గాంధీనగర్, సంజయ్‌గాంధీకాలనీ సచివాలయాల పరిధిలో జరిగిన సర్వే తీరును పరిశీలించారు. సర్వేకు పూర్తిస్థాయిలో సహకరించాలని, లేనిపక్షంలో సంక్షేమ పథకాల అమలుతో ఇబ్బందులు ఎదురవుతాయని నివాసితులకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు సర్వే ప్రారంభించని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 48వ వార్డులో ఓటరు జాబితాల మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట సచివాలయాల కో-ఆర్డినేటర్ ఉషారాణి, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

నివాసితులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

(c) eenadu

భీమిలి

28న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ

గ్రామీణభీమిలి, న్యూస్‌టుడే: రాష్ట్రప్రభుత్వం పేదలకు ప్రతినెలా అందిస్తున్న ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్లను శనివారం పంపిణీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు. వచ్చేనెల ఒకటో తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందుగా ఈనెల 28న పింఛన్ల పంపిణీ చేసేందుకు ఏర్పాట్లు చేశారు. సంబంధిత సచ్ఛ గ్రామ, వార్డుల్లోని సిబ్బంది శనివారం ఉదయం ఆరు గంటల నుంచే ఇంటింటికీ వెళ్లి పింఛన్లు అందించనున్నారు. ఎవరైనా ఆరోజు తీసుకోకుంటే మిగిలిన వారికి వచ్చేనెల రెండోతేదీన పింఛన్లు ఇవ్వనున్నారు. నియోజకవర్గంలోని పద్మనాభంలో 7629 మందికి, ఆనందపురంలో 8610, భీమునిపట్నంలో 5963, భీమునిపట్నం జోన్‌లో 8500, మధురవాడ జోన్ పరిధిలో 14,144 మందికి పింఛన్లు పంపిణీ చేయనున్నారు.

భీమిలి ఎన్జీఓ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, సంఘం నాయకులు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి తాలూకా ఏపీ ఎన్జీఓ సంఘం వార్షిక క్యాలెండర్‌ను ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ఆవిష్కరించారు. ఈమేరకు జిల్లా ఎన్జీఓ సంఘం అధ్యక్షుడు కె.ఈశ్వరరావు, భీమిలి తాలూకా సంఘం అధ్యక్షుడు కె.వి.ఎ.ఎస్.నారాయణరావు, ప్రధాన కార్యదర్శి కె.సాయిబాబా ఆధ్వర్యంలో సంఘ సభ్యులు బుధవారం రాత్రి విశాఖలో ఎమ్మెల్యేను కలుసుకున్నారు. భీమిలి ఎన్జీఓ సంఘ భవన మరమ్మతులకు నిధుల మంజూరు చేయాలని కోరుతూ వినతిపత్రం అందించారు. అనంతరం ఎమ్మెల్యే చేతులమీదుగా క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. సంఘ నాయకులు పి.అంజిరెడ్డి, కె.రమేష్‌నాయుడు, బి.జెస్సీసోఫియా, పి.సతీష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

99122 22247 సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య

న్యూస్‌టుడే, ఎండాడ: ?: మిథిలాపురి వుడా కాలనీ(మధురవాడ) శివాలయం దగ్గర రహదారిలో గుంతలు ఏర్పడటంతో ప్రమాదాలు జరుగుతున్నాయి. – జగన్నాథరావు ✓: పరిశీలించి తగు చర్యలు తీసుకుంటాం. – శ్రీనివాస్, ఏఈ

?: రుషికొండ తారకరామానగర్ పరిసరాల్లో వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రుళ్లు ఇబ్బందులు పడుతున్నాం. – స్థానికులు ✓: మరమ్మతులు చేసి దీపాలు వెలిగేలా చూస్తాం. – సాయిరామ్, విద్యుత్ ఏఈ

?: సాగర్‌నగర్ నుంచి బీచ్‌కు వెళ్లే దారిలో ఎక్కువగా వాహనాలను నిలిపివేయడంతో రాకపోకలకు నానా అవస్థలు పడుతున్నాం. – సాగర్‌నగర్ వాసులు ✓: రాకపోకలకు అంతరాయం లేకుండా చూస్తాం. – ఆరిలోవ ట్రాఫిక్ పోలీసులు

?: ఎండాడ-రుషికొండ మార్గంలో వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. పాదచారులు, ద్విచక్ర వాహన చోదకులపై దాడులు చేస్తున్నాయి. – మోహనరావు ✓: వీధి కుక్కల నియంత్రణకు చర్యలు తీసుకుంటాం. – రాజా రవికుమార్, ఆరోగ్య అధికారి

?: ఆనందపురం పూల మార్కెట్ రోడ్డంతా ఆక్రమించేయడంతో ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. – రమేష్ ✓: ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్‌ను నియంత్రిస్తాం. – ఆనందపురం ట్రాఫిక్ పోలీసులు

కళావిహీనం.. జల క్రీడల కేంద్రం..

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రుషికొండ బీచ్‌లోని జలక్రీడల నిర్వహణ, శిక్షణ కేంద్రం నామరూపాల్లేకుండా దర్శనమిస్తోంది. ఒకప్పుడు ఇక్కడ జల క్రీడల శిక్షణ సంబంధిత కార్యకలాపాలతో కళకళలాడే కేంద్రం నేడు వసతులు కరవై ఆదరణకు నోచుకోక పరిసరాలు కళావిహీనంగా మారాయి. స్థానికంగా బోటుషెడ్‌ను తొలగించడంతో పరిసర ప్రాంతాల ప్రజలు వాపోతున్నారు.

పర్యాటక ప్రాజెక్టు నెపంతో: విశాఖ వేదికగా జల క్రీడల అభివృద్ధి దిశగా ఇక్కడ సముద్రతీరానికి ఆనుకుని సుమారు రెండు ఎకరాల ప్రభుత్వ భూముల్లో 2002లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలో జిల్లా క్రీడాభివృద్ధి అధికారులు రూ.లక్షలు వెచ్చించి జల క్రీడల నిర్వహణకు అనువుగా పలు సదుపాయాలు కల్పించారు. 2019 వరకు ఇక్కడ అనేక మంది శిక్షణ తీసుకోవడంతో పాటు పర్యాటకులు వచ్చి జల క్రీడలు ఆడేవారు. అనంతరం వచ్చిన వైకాపా ప్రభుత్వం(2019-24) పర్యాటక ప్రాజెక్టు నెపంతో రుషికొండలో టూరిజం భవనాలు, కాటేజీలను తొలగించడంతో పాటు హెలిప్యాడ్ ఏర్పాటు కోసం ఇక్కడ క్రీడ వసతుల్ని ధ్వంసం చేయడంతో ఈ దుస్థితి తలెత్తిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. కూటమి ప్రభుత్వం పర్యాటకాభివృద్ధికి అధిక ప్రాధాన్యం ఇస్తున్న తరుణంలో రుషికొండ బీచ్ పరిసరాలను అంతర్జాతీయంగా గుర్తింపు సాధించేలా జల క్రీడల కేంద్రాన్ని పూర్వవైభవం తెచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

అధ్వానంగా దర్శనమిస్తున్న జల క్రీడల కేంద్రం

★ సుమారు రెండెకరాల భూముల్లో జల క్రీడల కేంద్ర నిర్మాణం, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని శాప్ ఛైర్మన్ ఎ.రవినాయుడు ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి ఇటీవల తీసుకెళ్లామని, సీఎం సానుకూలంగా స్పందించారని వాటర్ స్పోర్ట్స్ సీకేపీఏపీ అధ్యక్షుడు బి.బలరామ్‌నాయుడు 'న్యూస్‌టుడే'కు తెలిపారు. క్రీడాకారులు ఉండేందుకు బస, పరిపాలనా కార్యకలాపాలకు అనువుగా వసతి, సముద్ర ప్రమాదాల నివారణ దిశగా వైద్యులు, శిక్షణతో పాటు అన్ని విభాగాల జల క్రీడల నిర్వహణకు సౌకర్యాలు కల్పించి పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా పాఠశాల వార్షికోత్సవం

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలిలోని సెయింట్ ఆన్స్ ఇంగ్లిష్ మీడియం స్కూల్ వార్షికోత్సవం గురువారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి సెయింట్ ఆన్స్ ప్రొవిన్షియల్ సుపీరియర్ రెవరెండ్ సిస్టర్ సాండ్రిన ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ఆమె మాట్లాడుతూ పాఠశాలలో క్రమశిక్షణతో కూడిన విద్య అందిస్తున్నామన్నారు. విద్యార్థులు లక్ష్యాల సాధన కోసం కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. నిర్వహించిన క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో సిస్టర్ ప్రేమ, పాఠశాల కరస్పాండెంట్ సిస్టర్ ట్రిసామేరీ, ప్రధానోపాధ్యాయిని సిస్టర్ క్రిస్టిజెన్, ఫాదర్ ఆల్ఫోన్స్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శన

పబ్లిక్ నోటీస్/ ప్రజా ప్రకటన

[illegible]

పరిణామాలకు మా క్లయింట్లు బాధ్యులు కారు.

ఈ నోటీస్ ప్రజా ప్రయోజనార్థం జారీ చేయబడినది.

BANDREDDI VENKATA SAI GANESH, B.A., B.L.
BANDREDDI SUREKHA, B.A., B.L
Advocates
D.No. 5-156/12/7, GF - 101,
Arka Ganapathi Villa's, Teachers Lay Out,
Sujathanagar, Visakhapatnam
తేది: 26.02.26
స్థలం: విశాఖపట్నం Cell: 9948856464, 9666154547

గొలుసు దుకాణం నిర్వాహకురాలిపై కేసు

పద్మనాభం, న్యూస్‌టుడే: మద్యం గొలుసు దుకాణం నిర్వహిస్తున్న ఓ మహిళపై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ వివరాలిలా.. పాండ్రంగి పంచాయతీ కురపల్లి కాలనీకి చెందిన ఓ మహిళ అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు అందిన సమాచారం మేరకు ఎస్‌ఐ సూర్యనారాయణ సిబ్బందితో తనిఖీలు చేపట్టారు. మద్యం నిల్వలను స్వాధీనం చేసుకొని నిర్వాహకురాలిపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ పేర్కొన్నారు.

అంకితభావంతో సభ్యత్వ నమోదు చేపట్టాలి

ఎండాడ, న్యూస్‌టుడే: జనసేన పార్టీ సభ్యత్వ నమోదును అంకితభావంతో చేపట్టాలని భీమిలి జనసేన ఇన్‌ఛార్జి పంచకర్ల సందీప్ అన్నారు. ఎండాడలోని భీమిలి నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో 8వ వార్డు అధ్యక్షుడు శాఖరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదును గురువారం సందీప్ ప్రారంభించి మాట్లాడారు. జనసేనలో ఉంటూ పార్టీ కోసం కష్టపడే కార్యకర్త నుంచి నాయకుల వరకు సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నాయకులు కరిమిన రామస్వామి, బి.వి.కృష్ణయ్య, పలు వార్డుల, మండల అధ్యక్షులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పంచకర్ల సందీప్

శిథిల భవనం.. పొంచి ఉన్న ప్రమాదం

ఆనందపురం, న్యూస్‌టుడే: వేములవలస వ్యవసాయ సహకార పరపతి సంఘం (పీఏసీఎస్) పాత భవనానికి చెందిన గోడలు ఎప్పుడు కూలిపోతాయోనని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. నివాసాల మధ్య ఉన్న సంబంధిత భవనాన్ని 1981లో నిర్మించారు. ప్రస్తుతం అది శిథిలావస్థకు చేరడంతో పక్కనే ఓ గది నిర్మించి అందులో కార్యకలాపాలు చేపడుతున్నారు. ఆ తర్వాత నేటికీ కొత్తది నిర్మించలేదు. కాగా..పాత భవనానికి చెందిన గోడ కొంత కూలిపోవడంతో అటువైపు రాకపోకలు జరిపేవారు ఆందోళన చెందుతున్నారు. ఈ భవనం కారణంగా ఎలాంటి ప్రమాదం జరగకముందే సంబంధిత అధికారులు తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

పీఏసీఎస్ భవనం కిటికీల వద్ద గోడ కూలిన చోట ఇలా..

సేంద్రియ ఎరువు తయారీపై అవగాహన

కొమ్మాది, న్యూస్‌టుడే: పర్యావరణ పరిరక్షణ కోసం విద్యార్థులు 'గ్రీన్ సోల్జర్స్'గా మారి పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన తీసుకురావాలని గ్రీన్‌క్లైమేట్ సంస్థ వ్యవస్థాపకుడు జె.వి.రత్నం అన్నారు. మధురవాడ దరి అయోధ్యనగర్‌లోని గ్లోబల్ విద్యాలయంలో గురువారం 'స్వచ్ఛాంధ్ర-స్వర్ణాంధ్ర'లో భాగంగా 'చెత్త రహిత పాలన'పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వంటింటి వ్యర్థాలతో సేంద్రియ ఎరువును తయారు చేసి ఇళ్ల వద్ద మిద్దె తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. పాఠశాల ప్రిన్సిపల్ లలిత ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో గ్రీన్ వలంటీర్ కృష్ణకుమారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలకలు ఇలా.. నడిచేదెలా..

గోస్తనీ వంతెనపై కాలిబాట దుస్థితి

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: తగరపువలస నుంచి టి.నగరపాలేనికి వెళ్లే మార్గంలో గోస్తనీ నది వంతెనపై కాలిబాట పలకలు విరిగిపోయాయి. ఇక్కడి వెంకటేశ్వరమెట్ట నుంచి అటు టి.నగరపాలెం వరకూ ఇలాగే ఉండడంతో పాదచారులు ఇబ్బందులకు గురవుతున్నారు. నగరం నుంచి విజయనగరం వైపు వెళ్లే ఈ మార్గం నిత్యం రద్దీగా ఉంటుంది. టి.నగరపాలెం, తాటితూరు, పద్మనాభం, మజ్జివలస, లక్ష్మీపురం, సింగనబంద, దాకమర్రి, పరిసర ప్రాంతాల ప్రజలు ఈ రహదారిని ఎక్కువగా వినియోగిస్తుంటారు. విరిగిపోయి, ఇనుప చువ్వలతో ప్రమాదకరంగా ఉన్న ఈ కాలిబాటకు తక్షణమే మరమ్మతులు చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

డిగ్రీ కళాశాల వసతులపై ఆర్జేడీ ఆరా..

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఉన్నత విద్యాశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు(ఆర్జేడీ) పి.వి.కృష్ణాజీ గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా కళాశాలలోని తరగతి గదులను పరిశీలించి వసతులపై ఆరా తీశారు. అనంతరం అధ్యాపకులనుద్దేశించి మాట్లాడారు. కళాశాలలో దాదాపు అన్ని రకాల వసతులు సమకూరినందున రానున్న విద్యాసంవత్సరం నాటికి ప్రవేశాలు అధికంగా జరిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఇంటర్ పాసైన విద్యార్థులు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చేరేలా ప్రచారం చేయాలని సూచించారు. ఉన్నత విద్యలో సంస్కరణలు అందిపుచ్చుకొని ముందుకు సాగేందుకు అధ్యాపకులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ప్రధానాచార్యులు డా.పి.సురేఖ, ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

అధ్యాపకులతో సమావేశమైన ఆర్జేడీ కృష్ణాజీ

ఘనంగా ఐపీఎస్ వార్షిక సదస్సు

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: మధుమేహం, ఊబకాయం, క్యాన్సర్ తదితర వ్యాధుల నివారణలో పెప్టైడ్ ఆధారిత ఔషధాలకు ప్రాధాన్యత పెరుగుతోందని ఇండియన్ పెప్టైడ్ సొసైటీ(ఐపీఎస్) అధ్యక్షుడు ప్రొఫెసర్ కేవన్ గణేశ్ పేర్కొన్నారు. ఎక్కువ నాణ్యత, తక్కువ వ్యయం, కచ్చితమైన చికిత్సకు ఇవి ఉపయోగపడతాయని వివరించారు. గీతం డీమ్డ్ వర్సిటీ వేదికగా ఐపీఎస్ ఐదో విద్యార్థి వార్షిక సదస్సు గురువారం నిర్వహించారు. క్యాన్సర్ వంటి చికిత్సలకు సైతం పెప్టైడ్ ఔషధాల వినియోగం పెరుగుతోందన్నారు. అనంతరం సావనీర్ ఆవిష్కరించారు. జిమ్‌సర్ ప్రొ-వీసీ డాక్టర్ బి.గీతాంజలి, రిజిస్ట్రార్ డి.గుణశేఖరన్, ప్రొఫెసర్ ఎ.రామ్‌గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

కరాటే, తైక్వాండో పోటీలకు ఎంపిక

చిట్టివలస(తగరపువలస), న్యూస్‌టుడే: ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో వచ్చే నెలలో నిర్వహించనున్న జాతీయస్థాయి అంతర విశ్వవిద్యాలయాల కరాటే, తైక్వాండో పోటీలకు అవంతి కళాశాలలకు చెందిన పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా సంబంధిత విద్యార్థులను ఆ సంస్థల ఛైర్మన్, మాజీ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గురువారం అభినందించారు. కరాటేలో 60 కిలోల విభాగంలో ఎంపికైన ఫార్మా.డి విద్యార్థిని బి.కౌసల్య, తైక్వాండోలో 62 కిలోల విభాగంలో ఎంపికైన బీటెక్ విద్యార్థిని ఎల్.ఎన్.ఆశ్రితలకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. విజయంతో తిరిగి రావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రధానాచార్యులు, డైరెక్టర్లు, వ్యాయామ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకారం

సింహాచలం, న్యూస్‌టుడే: సింహాచలం దేవస్థానం ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సానుకూలంగా ఉంటానని ఈవో జె.వెంకటరావు పేర్కొన్నారు. దేవస్థానం పరిపాలన కార్యాలయంలో ఉద్యోగులతో గురువారం ఆయన సమావేశమయ్యారు. ఉద్యోగుల సర్వీసు, పదోన్నతుల అంశాలపై ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఉద్యోగులు అంకిత భావంతో పని చేయాలన్నారు. ఏ విభాగంలోనూ దస్త్రాలు పెండింగ్ లేకుండా చూడాలన్నారు. దర్శనాలు, ప్రసాదాల నాణ్యత, అన్నప్రసాదం, పారిశుద్ధ్యం వంటి అంశాల్లో అప్పన్న ఆలయం రాష్ట్రంలో మూడో స్థానంలో ఉన్న నేపథ్యంలో ప్రథమ స్థానానికి వెళ్లేలా ఉద్యోగులు శక్తివంచన లేకుండా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వివిధ విభాగాల అధిపతులు, సిబ్బంది పాల్గొన్నారు.

దేవస్థానం ఉద్యోగులతో సమావేశమైన ఈవో వెంకటరావు

మరిడిమాంబకు ప్రత్యేక పూజలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి మరిడిమాంబ ఆలయ వార్షికోత్సవాన్ని గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ వేడుకల్లో నాగవంశం సామాజికవర్గ సంఘం నాయకులు కంటుభుక్త ముత్యాలరావు, గాడు యశ్వంత్‌కుమార్, కనకల సన్నిబాబు తదితరులు పాల్గొన్నారు.

కల్యాణ వేంకటేశ్వరుడికి విశేష అర్చనలు

భీమునిపట్నం, న్యూస్‌టుడే: భీమిలి సాగర తిరుమల క్షేత్రంపై వేంచేసిన శ్రీకల్యాణ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శ్రీవారి వార్షిక బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. దాతలు సంకురుభక్త సూరిబాబు, కృష్ణవేణి దంపతుల ఆధ్వర్యంలో యాగశాల ప్రవేశం, అగ్ని ప్రతిష్ఠాపన కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు స్వామికి విశేష అర్చనలు చేపట్టారు. మార్చి 2వ తేదీ వరకు వివిధ కార్యక్రమాలు ఉంటాయని నిర్వాహకులు పేర్కొన్నారు. దేవాలయ సంక్షేమ సంఘం ప్రతినిధులు జి.సన్యాసిరావు, ఆర్.అప్పలనర్సయ్య, కె.ముత్యాలరావు, దేవాలయ ప్రధాన అర్చకులు జి.అప్పలాచార్యులు పాల్గొన్నారు.

పద్మనాభుడి కల్యాణోత్సవాలకు అంకురార్పణ

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామివారి వార్షిక తిరు కల్యాణోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ మేరకు గ్రామంలోని సామాజిక వేదిక వద్ద గురువారం రాత్రి వైదికులు విష్వక్సేన తదితర పూజలు చేపట్టారు. అనంతరం కల్యాణ వేదిక ఏర్పాటు కోసం పుట్ట బంగారం తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కె.నగేష్‌కుమార్, తాలాడ పద్దు, కంటుబోతు ఎర్నాయుడు, సన్నిబాబు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఈనెల 27న కల్యాణం, మార్చి 1న తెప్పోత్సవం, 2న రథోత్సవం జరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

1న మండల సర్వసభ్య సమావేశం

చిప్పాడ(గ్రామీణభీమిలి), న్యూస్‌టుడే: భీమిలి మండల ప్రజా పరిషత్తు సర్వసభ్య సమావేశం మార్చి ఒకటో తేదీన నిర్వహించనున్నట్లు ఎంపీడీవో నర్సింహారావు తెలిపారు. ఎంపీపీ డి.సూర్యనారాయణరాజు అధ్యక్షతన జరగనున్న ఈ సమావేశం ఆదివారం ఉదయం పదకొండు గంటలకు ప్రారంభం కానుందని, ఆయా శాఖల అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు హాజరు కావాలని కోరారు.

సామాజిక విలువల పరిరక్షణకు కృషి

సాగర్‌నగర్, న్యూస్‌టుడే: సాంకేతిక నైపుణ్యం, సామాజిక బాధ్యత వంటి లక్ష్యాలను యువత నిర్దేశించుకుని భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని దిల్లీలోని ఆర్మ్‌డ్ ఫోర్స్ హెడ్ క్వార్టర్స్(ఏఎఫ్‌హెచ్‌క్యూ) గ్రూప్ ఏ అధికారిణి డాక్టర్ ఆర్ఎస్ఎమ్ మానస సూచించారు. కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ మై భారత్ ఆధ్వర్యంలో గీతం డీమ్డ్ వర్సిటీలో గురువారం నిర్వహించిన 'యూత్ పార్లమెంట్-2026' సదస్సును ప్రారంభించిన ఆమె మాట్లాడారు. యువత సాంకేతికతను వినియోగిస్తూ సామాజిక విలువల పరిరక్షణకు ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు. మై భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరావు, నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్స్ స్కూల్ ఆఫ్ జర్నలిజం కమ్యూనికేషన్ ఛైర్మన్ ఎన్.నాగేశ్వరరావు, రాష్ట్ర విద్యుత్తు నియంత్రణ మండలి సలహా కమిటీ సభ్యుడు కాండ్రేగుల వెంకటరమణ, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్‌వీజీ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహారాజశ్రీ ఆరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విశాఖపట్నంలో
ఈ.పి.08/2023 ఇన్ ఓ.ఎస్.706/2013
బిట్వీన్:
శ్రీ కర్రి సుధీర్ రెడ్డి ...డీ.హెచ్.ఆర్
అండ్
పడాల సత్యనారాయణరెడ్డి ...జే.డీ.ఆర్

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై కేసు నంబరు డిక్రీ అమలులో బాకీ రాబట్టే నిమిత్తము పైన ఉదహరించిన న్యాయస్థానంలో తే.13-03-2026 దిన ఉదయం. గం. 10.30 ని.ల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యకాలంలో కోర్టువారు బహిరంగ వేలం వేయుదురు. కావున వేలంలో పాల్గొనదలచినవారు ఆ సమయంలో వేలంలో పాల్గొనవచ్చని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

వేలం ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురవాడ సబ్-రిజిస్ట్రార్, మధురవాడ సర్వే నంబరు. 353/5 పార్ట్, వుడా ఎల్ పీ లే అవుట్ నెం. 20/2008, ప్లాట్ నంబర్లు 53, 53ఏ లో 489 చ.గజములు గల స్థలానికి హద్దులు. **తూర్పు:** ప్లాట్ నంబరు. 54, **దక్షిణం:** ఖాళీ నివేసన స్థలం, **పడమర:** 40 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** 80 అడుగుల రోడ్డు
డీహెచ్ఆర్ విలువ: రూ.20,00,000/-(ఇరువది లక్షల రూపాయలు మాత్రమే) **అమీనా విలువ:** రూ.24,45,000/- (ఇరువది నాలుగు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే) హియరింగ్ డేటు: తే. 13-03-2026 ది.

ఎన్.ఎస్.వి.రెడ్డి అడ్వకేట్
వేణుమాధవి విల్లా, డోరు.నంబరు. 49-36-47, ఎన్.జి.జి.ఓస్ కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. ఫోన్. 9393102036

మహారాజశ్రీ ఆరవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, విశాఖపట్నంలో
ఈ.పి.05/2023 ఇన్ ఓ.ఎస్.705/2013
బిట్వీన్:
శ్రీ చిట్టిమోజు లోవకుమార్.. ...డీ.హెచ్.ఆర్
అండ్
పడాల సత్యనారాయణరెడ్డి ...జే.డీ.ఆర్

వేలం ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని పై కేసు నంబరు డిక్రీ అమలులో బాకీ రాబట్టే నిమిత్తము పైన ఉదహరించిన న్యాయస్థానంలో తే.13-03-2026 దిన ఉదయం. గం. 10.30 ని.ల నుంచి సాయంత్రం 5 గంటల మధ్యకాలంలో కోర్టువారు బహిరంగ వేలం వేయుదురు. కావున వేలంలో పాల్గొనదలచినవారు ఆ సమయంలో వేలంలో పాల్గొనవచ్చని ఇందుమూలంగా తెలియపరచడమైనది.

వేలం ఆస్తి వివరములు: విశాఖపట్నం జిల్లా మహా విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మధురవాడ సబ్-రిజిస్ట్రార్, మధురవాడ సర్వే నంబరు. 353/5 పార్ట్, వుడా ఎల్ పీ లే అవుట్ నెం. 20/2008, ప్లాట్ నంబర్లు 53, 53ఏ లో 489 చ. గజములు గల స్థలానికి హద్దులు. **తూర్పు:** ప్లాట్ నంబరు. 54, **దక్షిణం:** ఖాళీ నివేసన స్థలం, **పడమర:** 40 అడుగుల రోడ్డు, **ఉత్తరం:** 80 అడుగుల రోడ్డు.
డీహెచ్ఆర్ విలువ: రూ. 20,00,000/- (ఇరువది లక్షల రూపాయలు మాత్రమే) **అమీనా విలువ:** రూ.24,45,000/- (ఇరువది నాలుగు లక్షల నలభై ఐదు వేలు మాత్రమే), హియరింగ్ డేటు: తే. 13-03-2026 ది

ఎన్.ఎస్.వి.రెడ్డి అడ్వకేట్
వేణుమాధవి విల్లా, డోరు.నంబరు. 49-36-47, ఎన్.జి.జి.ఓస్ కాలనీ, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-530016. ఫోన్. 9393102036

పాఠశాలల ప్రతినిధులకు ఫుట్‌బాల్స్ పంపిణీ చేస్తున్న డీఈఓ ప్రేమకుమార్ తదితరులు

పాఠశాలలకు ఫుట్‌బాల్స్ పంపిణీ

కొమ్మాది, న్యూస్‌టుడే: విద్యార్థుల్లో క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు కేంద్ర ప్రభుత్వం 'ఫుట్‌బాల్ ఫర్ స్కూల్స్' పథకానికి శ్రీకారం చుట్టిందని డీఈఓ ఎన్.ప్రేమకుమార్ అన్నారు. అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య(ఎఫ్ఐఎఫ్ఏ) భాగస్వామ్యంతో చేపట్టిన ఈ పైలట్ ప్రాజెక్టును గురువారం కొమ్మాది జవహర్ నవోదయ విద్యాలయంలో ఆయన ప్రారంభించారు. నవోదయ నోడల్ కేంద్రంగా విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో ఫిఫా ఎంపిక చేసిన 146 ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు 1,600 ఫుట్‌బాల్స్ ఇక్కడి నుంచి పంపిణీ చేయనున్నారు. దీనిలో భాగంగా జిల్లాలోని 25 పాఠశాలల ప్రతినిధులకు వీటిని డీఈఓ చేతుల మీదుగా అందజేశారు. విశాఖ వ్యాలీ ప్రిన్సిపల్ ఈశ్వరిప్రభాకర్, వాల్తేరు కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ కుమార్‌జిత్, నవోదయ ప్రిన్సిపల్ వై.ఎస్.ఎస్.చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు సాగుకే పరిమితం కాకూడదు

మధురవాడ, సాగర్‌నగర్, న్యూస్‌టుడే: రైతులు కేవలం సాగుకే పరిమితం కాకుండా విలువ ఆధారిత సేవల ద్వారా పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని రైతు సాధికార సంస్థ(ఆర్‌వైఎస్ఎస్) కార్యనిర్వాహక ఉపాధ్యక్షుడు విజయకుమార్ అన్నారు. రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడంలో భాగంగా గురువారం గీతం డీమ్డ్ వర్సిటీలో నిర్వహించిన 'ప్రకృతి వ్యవసాయ కొనుగోలుదారులు, విక్రయదారుల నెట్‌వర్కింగ్' సదస్సులో ఆయన 'జూమ్'లో ప్రసంగించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్రంలో 13,300 గ్రామ పంచాయతీల్లో వచ్చే ఏడాది నుంచి ప్రకృతి వ్యవసాయాన్ని ముమ్మరంగా ప్రారంభించడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఆర్‌వైఎస్ఎస్ సీనియర్ అధికారులు ప్రణయ్‌భార్గవ్, బిజయ్‌నర్సింగ్ జి-టెక్ కో-ఆర్డినేటర్ డాక్టర్ ప్రసాదరావు ఉద్యానవన శాఖాధికారిణి శ్యామల, ఏపీఎం ఐసీ పీడీ మన్మథరావు తదితరులు పాల్గొన్నారు.

పండించిన ఆర్గానిక్ ఉత్పత్తులను ప్రదర్శిస్తున్న రైతులు

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్
(పూర్వపు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్)
రిజిస్టర్డు కార్యాలయం : శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032.
బ్రాంచ్ : డి.నెం.37-1-41, 1వ అంతస్తు, వరప్రసాద్ కాంప్లెక్స్, ట్రంక్ రోడ్, ఒంగోలు, ప్రకాశం జిల్లా -523001 (ఎ.పి). వెబ్‌సైట్: www.shriramfinance.in

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద డిమాండ్ ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో **'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్'** గా పిలువబడెడి. ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది. 09-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ) ద్వారా **శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా** తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డ్ కంపెనీ అయి ఉన్నాము మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై-600032 మరియు **ఒంగోలు-1** నందు **బ్రాంచి ఆఫీస్** కలిగి నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము. (ఇక నుండి మమ్మల్ని కంపెనీ/ఋణదాతగా సూచిస్తారు)

ఋణగ్రహీతలు/ సహ-ఋణగ్రహీత(లు) / హామీదార్లు /దిగువ తెలుపబడిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయాన్ని వినియోగించుకున్నారు. ఆర్థిక సహాయాన్ని వినియోగించుకొన్నప్పటికీ, గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించుటలో అనేక సార్లు ఋణగ్రహీతలు/ హామీదార్లు విఫలమైనారని మేము తెలియజేస్తున్నాము. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 క్రింద & సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూలు 3 తో చదువబడు సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ అధీకృత అధికారి సదరు ఖాతాను నిరర్థక ఆస్తిగా వర్గీకరించారు. నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా చెల్లింపు తేది వరకు నోటీసులలో తెలిపిన మొత్తంపై కాంట్రాక్టువల్ రేటున తదుపరి వడ్డీతోపాటు నోటీసులలో తెలిపిన మొత్తం మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు వగైరాలను చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన ఋణగ్రహీతలకు/ హామీదారులకు/ తనఖాదారులను కోరుతూ సర్ఫేసీ చట్టం 2002 లోని సెక్షన్ 13 (2) క్రింద ఇందులో తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసులు జారీచేశారు.

సదరు విషయం గురించి బహిరంగ ప్రకటన రూపంలో వారికి సమాచారం ఇవ్వడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు లభించు సమయానికి సంబంధిత చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను గమనించవల్సిందిగా ఋణగ్రహీతలకు విజ్ఞప్తి.

ఋణగ్రహీత(లు)/ సహ- ఋణగ్రహీత(లు)/ హామీదార్ల యొక్క పేర్లు :
1) షేక్ బాబు సాహెబ్, తండ్రి : మస్తాన్ షాహుల్, యమ్.ఐ.జి-సి-309, యస్.బి.హెచ్. బ్యాంక్ దగ్గర, సాగర్ నగర్, విశాఖపట్నం (రూరల్), గీతం ఇంజనీరింగ్ కాలేజి, విశాఖపట్నం, పిన్ : 530045.
2) షేక్ సైరా బాను, భర్త: బాబు సాహెబ్, యమ్.ఐ.జి-సి-309, యస్.బి.హెచ్. బ్యాంక్ దగ్గర, సాగర్ నగర్, విశాఖపట్నం (రూరల్), గీతం ఇంజనీరింగ్ కాలేజి, విశాఖపట్నం, పిన్ : 530045.
3) మెహమ్మద్ దిల్‌షాద్ బాషా, తండ్రి : ఉస్మాన్ బాషా, సిఐయస్‌యఫ్ న్యూ కాంప్లెక్స్, కృష్ణాపురం, విశాఖపట్నం, పిన్ : 530008.
లోను అగ్రిమెంట్ నెం. **ONGL2TF1803310011**

NPA తేది	30.06.2019
డిమాండ్ నోటీసు తేది	27.01.2026
బకాయి మొత్తం	రూ.21,68,792/- (అక్షరాల ఇరవై ఒక్క లక్షల అరవై ఎనిమిది వేల ఏడు వందల తొంభై రెండు రూపాయలు మాత్రమే) మరియు రావలసిన మొత్తం పూర్తిగా అందేవరకు దానిపై అయ్యే తదుపరి వడ్డీ, ఖర్చులు మరియు ఇతర వ్యయాలతో కలిపి.
లోను ఋణం మొత్తం	రూ. 5,00,000/-

స్థిరాస్తి వివరములు: **ONGL2TF1803310011** - షెడ్యూలు ఆస్తి సింగరాయకొండ జాయింట్ సబ్-రిజిస్ట్రార్‌లోని దస్తావేజు నెం. **1230/2018** ప్రకారం షేక్ బాబు సాహెబ్, తండ్రి : మస్తాన్ సాహుల్ పేరుతో కలదు.
ప్రకాశం జిల్లా, సింగరాయకొండ సబ్ జిల్లా, మూలగుంటపాడు పంచాయతీ మరియు గ్రామము, యస్.నెం.120/2 లో గల మొత్తము ఎకరాలు 0.03 సెంట్ల విస్తీర్ణములో సమీపంలో గల డోర్ నెం.3-077కు **హద్దులు : తూర్పు:** షేక్ బాబు సాహెబ్ యొక్క స్థలము మరియు ఇల్లు, **పడమర:** షేక్ బాబు సాహెబ్ గారికి కేటాయించిన స్థలము, **ఉత్తరం:** ఇ. సుబ్బయ్య యొక్క స్థలము, **దక్షిణం:** బజారు.
పై హద్దుల మధ్యగల ఎ.0.01½ సెంట్లు లేదా 72.6 చ॥గ॥ల విస్తీర్ణము గల స్థలము ఆస్తి.

పైన చెప్పబడిన పరిస్థితుల దృష్ట్యా, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులలోగా భవిష్యత్ వడ్డీ మరియు వర్తించు ఛార్జీలతోపాటు పైన తెలిపిన విధంగా బకాయి మొత్తాలను చెల్లించవల్సిందిగా పైన తెలిపిన ఋణగ్రహీతలు, సహ ఋణగ్రహీతలు మరియు / లేదా వారి హామీదారుల (వర్తించినచోట) కు ఇందుమూలముగా నోటీసు ఇవ్వడమైనది. లేనిచో, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం 2002 లోని సెక్షన్ 13 (4) క్రింద మరియు ఇందులో వర్తించు నిబంధనల క్రింద ఋణగ్రహీతలు మరియు తనఖా ఋణగ్రస్తుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులు స్వాధీనత చేపట్టడంతో కలుపుకొని సెక్యూర్డ్ అసెట్స్ మీద ఈ నోటీసు తేది నుండి 60 రోజుల అనంతరం తదుపరి చర్యలు చేపట్టబడును.
సదరు చట్టంలోని సెక్షన్ 13(13) క్రింద, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు, వ్రాత పూర్వక సమ్మతి లేకుండా నోటీసులో తెలిపిన అతని సెక్యూర్డ్ అస్సెట్స్‌ను అమ్మకం, లీజు లేదా మరేదేని రూపంలో ఏ ఋణగ్రహీత బదిలీ చేయరాదని గమనించగలరు.
ప్రదేశం: ఒంగోలు సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

విశాఖ తూర్పు

కళాభారతిలో అలరించిన కచేరీ

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : పిఠాపురంకాలనీ కళాభారతి ఆడిటోరియంలో గురువారం సాయంత్రం విశాఖ మ్యూజిక్ అకాడమీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కచేరీ ఆకట్టుకుంది. పద్మ జెమింది చెందిన డాక్టర్ బి.మన్మథరావు, కళాకారులు సత్యనారాయణ శర్మ, సూర్యప్రసాద్‌రావు, బి.దుర్గాశ్రీనివాస శర్మ త్యాగరాజ కీర్తనలను ఆలపించారు. నిర్వాహకులు వి.చంద్రశేఖర్, దుర్గాప్రసాద్, భుజంగరావు, రమేష్ పాల్గొన్నారు.

కచేరీలో పాల్గొన్న డాక్టర్ మన్మథరావు, తదితరులు

రోగులు ఎక్కువ... వైద్యులు తక్కువ

విమ్స్ ఆసుపత్రిలోని కార్డియాలజీ విభాగంలో పరిస్థితి ఇదీ?

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే

జీవన శైలిలో వస్తున్న మార్పుల వల్ల జీవిత కాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండె జబ్బుల బారిన పడుతున్నారు. స్టంట్లు పడటం, బైపాస్ సర్జరీలు సర్వ సాధారణం అయిపోయాయి. అయితే విమ్స్ ఆసుపత్రిలో రోగులు వస్తున్న స్థాయిలో వైద్య సేవలు సరిగా అందడం లేదు.

విమ్స్ గుండె వ్యాధుల విభాగంలో రద్దీ

పరిమిత ఓపీ..: విమ్స్ ఆసుపత్రిలో ఒక సీనియర్ కార్డియాలజిస్ట్ ఉండగా, ఇంకొకరు సహాయ వైద్య నిపుణులు ఉన్నారు. సీనియర్ కార్డియాలజిస్ట్ వైద్యుడే ఇన్‌పేషెంట్ విభాగంలో రౌండ్స్ వేయటం, శస్త్రచికిత్సలు చేయటం, ఓపీ చూడాల్సి రావడంతో రోగులు ఉదయం 9 గంటలకు వచ్చినప్పటికీ చాలా సమయం వేచి ఉండాల్సి వస్తోంది. కనీసం నలుగురు వైద్యులు ఉంటే ఈ పరిస్థితి నుంచి గట్టెక్కవచ్చు.

గంటల కొద్దీ పడిగాపులు..: నేను నగరంలోని ఓ ఆసుపత్రిలో యాంజియో స్టంట్ వేయించుకున్నాను. దీంతో విమ్స్‌లో చూపించుకుంటున్నాను. చికిత్స బాగానే అందిస్తున్నారు. వైద్యుల కొరత కారణంగా ఎక్కువ సమయం వేచి ఉండాల్సి వస్తోంది. బీపీ, షుగర్ కూడా ఉన్నందున ఎక్కువ సేపు ఉండలేకపోతున్నాను. నాలాగే చాలామంది బాధపడుతున్నారు. మందులు కూడా వైద్యులు సూచించిన వాటిలో కొన్ని ఉండటం లేదు. బయట కొనుక్కుంటున్నాం. – ప్రభావతి, ఆదర్శనగర్

వివరాలు ఇలా...
ఓపీ సమయం : ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు, పడకల సంఖ్య : 90, వైద్యుల సంఖ్య : 2, సహాయ సిబ్బంది : 10, 2025 జనవరి నుంచి 2026 జనవరి వరకు కార్డియాక్ విభాగానికి వచ్చిన రోగులు : 5184, 2డీఎకో వినియోగించుకున్న వారు - 450 మంది, టీఎంటీ - 90, ఈసీజీ - 2000

వైద్యుల కొరతపై..: విమ్స్‌లో కార్డియాలజీ విభాగంలో వైద్యుల కొరతపై ఉన్నతాధికారులకు విన్నవించాం. అనుమతులు రాగానే నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేస్తాం. రిజర్వేషన్ల వల్ల భర్తీలో సమస్య వస్తోంది. మందులు సరఫరా ఉన్నప్పటికీ కొన్ని రకాలు తక్కువగా వస్తుండడం వల్ల కొన్నిసార్లు అందించలేకపోతున్నాం. ఈ సమస్యలు అధిగమిస్తాం. – డాక్టర్ రాంబాబు, డైరెక్టర్ విమ్స్

నేడు, రేపు ఏయూలో జాతీయ సదస్సు

గోడపత్రిక ప్రదర్శిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్, తదితరులు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే : ఏయూలో నేడు, రేపు శాస్త్రీయ పరిశోధనల పురోగతిపై జాతీయ సదస్సు నిర్వహిస్తామని వీసీ ఆచార్య రాజశేఖర్ తెలిపారు. గురువారం ఏయూ అకడమిక్ సెనెట్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో సదస్సు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... '27వ తేదీ ఉదయం 10 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో సదస్సు ప్రారంభమవుతుంది. దేశంలోని వివిధ వర్సిటీల నుంచి నిపుణులు, విద్యార్థులు హాజరవుతారు. రెండో రోజు ఏయూ పరిపాలన భవనం నుంచి సుమారు 3 వేల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తాం. అలాగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టెస్ట్ ఫిజిక్ (మెన్) పోటీలు ఉంటాయి. వీటితో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం" అని వీసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయమోహన్ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పాల్ డగ్లస్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆచార్య సంధ్య, ఆచార్య శైలజ తదితరులు పాల్గొన్నారు.

చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

విజేతలతో ప్రిన్సిపల్ విజయబాబు, అధ్యాపకులు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని డాక్టర్ వీఎస్ కృష్ణా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఏ.విజయబాబు అన్నారు. 'మేరా యువ భారత్'లో భాగంగా గురువారం కళాశాల మైదానంలో జిల్లాస్థాయి క్రీడాపోటీలు నిర్వహించారు. జిల్లాలో ఆరు కళాశాలలకు చెందిన క్రీడాకారులు పాల్గొని, పలు క్రీడాంశాల్లో పోటీపడ్డారు. కబడ్డీలో కృష్ణాకళాశాల, వాలీబాల్, బ్యాడ్మింటన్‌లో ఏవీఎన్ కళాశాల జట్లు విజేతలుగా నిలిచాయి. ఆయా జట్ల క్రీడాకారులకు ప్రశంసాపత్రాలు, జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో మేరా యువ భారత్ డిప్యూటీ డైరెక్టర్ జి.మహేశ్వరరావు, కళాశాల వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ పి.అరుణ, అధ్యాపకులు డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, డాక్టర్ కె.రామారావు, డాక్టర్.జి.అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలి

నమూనాలు ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : విద్యార్థులు సైన్స్‌పై ఆసక్తి పెంచుకోవాలని ఎన్ఆర్ఐ ఇండియన్ స్ప్రింగ్ స్కూల్ సీఈఓ జ్యోతి అన్నారు. ఎంవీపీకాలనీ పాఠశాలలో గురువారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు సుమారు 50 నమూనాలు తయారు చేసి, ప్రదర్శనగా ఉంచారు. పర్యావరణ పరిరక్షణ, నీటి పొదుపు, కాలుష్య నివారణ అంశాలపై తయారు చేసిన నమూనాలు ఆకట్టుకున్నాయి. డీన్ రమాదేవి, ప్రిన్సిపల్ పద్మజ, విద్యార్థులు పాల్గొన్నారు.

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య
పెదవాల్తేరు, ఎంవీపీ కాలనీ: 8008574769
మద్దిలపాలెం: 9912120229

పెదవాల్తేరు, న్యూస్‌టుడే: ?: ఎంవీపీకాలనీ సెక్టార్-8లో గెడ్డలో పూడికలు పేరుకుపోయాయి. కొంతకాలంగా పారిశుద్ధ్య సిబ్బంది పూడికలు తొలగించడంలేదు. – జయకృష్ణ ✓: రెండు రోజుల్లో సంబంధిత సిబ్బందిని పంపించి పూడికలు తొలగిస్తాం. – కనకమహాలక్ష్మి, సచివాలయం సెక్రటరీ

ఆరిలోవ, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 11వ వార్డు పరిధి గాంధీనగర్, రాజీవ్‌నగర్‌లో వీధి కాలువలు వ్యర్థాలతో నిండిపోయి మురుగు నీరు నిలిచిపోతుంది. – వెంకట్, గాంధీనగర్ ✓: సంబంధిత సిబ్బందిని పంపి కాలువల్లో వ్యర్థాలు తొలగిస్తాం. మురుగు నీరు నిలిచిపోకుండా శుభ్రం చేయిస్తాం. – ఎన్.బంగార్రాజు, శానిటరీ ఇన్‌స్పెక్టర్.

ఎం.ఎం.టి.సి.కాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 15వ వార్డు ఎం.ఎం.టి.సి. కాలనీలోని మురుగు కాలువల్లో పూడికలు తొలగించడం లేదు. – రమేష్, ఎం.ఎం.టి.సి. కాలనీ. ✓: తక్షణమే సిబ్బందిని పంపి, పనులు చేయిస్తాం. – కిషోర్, వార్డు పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

ఆటోమోటివ్(మద్దిలపాలెం), న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 23వ వార్డు మద్దిలపాలెం ఆటోమోటివ్ కూడలి సమీప కనకదుర్గమ్మ ఆలయం వీధిలో దీపాలు వెలగడం లేదు. రాత్రి సమయంలో రాకపోకలు సాగించే వారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. – పి.భాస్కరరావు, ఆటోమోటివ్ కూడలి. ✓: క్షేత్రస్థాయిలో పరిశీలించి, మరమ్మతులు చేయిస్తాం. – ఆశ, వీధి దీపాల నిర్వహణ అధికారిణి.

ఇందిరానగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : ?: పాతమొరిపారం కాలనీలోని ఏసీబీ కార్యాలయం ఎదురుగా ఉన్న కల్లి ఆకార పార్కులో సాయంత్రం వేళ బహిరంగంగా మద్యం తాగుతున్నారు. – కల్పన, రాజీవ్‌నగర్ ✓: నిఘా పెట్టి, అలాంటి వారి పట్ల కఠినంగా వ్యవహరించి సమస్య లేకుండా చూస్తాం. – మల్లేశ్వరరావు, సీఐ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : ?: విశాలాక్షినగర్ కోఆపరేటివ్ లేఅవుట్, చలపతినగర్‌లలో వీధి కుక్కలు అధికంగా ఉన్నాయి. – కనకరాజు, చలపతినగర్ ✓: ఆ ప్రాంతాలకు వీధి కుక్కల నియంత్రణ వాహనాన్ని పంపించి సమస్య లేకుండా చూస్తాం. – డాక్టర్ రాజారవికుమార్, పశుసంవర్ధక అధికారి

స్పందనకు వందన

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 15వ వార్డు పాతవెంకోజీపాలెంలో భూగర్భ డ్రైనేజీ నుంచి మురుగు పొంగుతున్న సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు వార్డు ఏఈ రహీం స్పందించారు. తమ సిబ్బందితో శుభ్రత పనులు చేయించారు.

కేఆర్‌ఎంకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 16వ వార్డు కేఆర్‌ఎంకాలనీలో వీధి దీపాలు వెలగడం లేదన్న సమస్యపై 'ఈనాడు'లో ప్రచురితమైన వార్తకు సంబంధిత అధికారిణి ఆశ స్పందించారు. తమ సిబ్బందితో దీపాలను బాగు చేయించారు.

చినగదిలి(ఆరిలోవ), న్యూస్‌టుడే: జీవీఎంసీ 12వ వార్డు పరిధి ఆరిలోవ అంబేడ్కర్ కాలనీలో వీధి కాలువలు నిర్వహణ లేక వ్యర్థాలతో నిండిపోయి మురుగు నీరు నిలిచిపోతుందని గురువారం 'ఈనాడు' లో ప్రచురితమైన వార్తకు శానిటరీ ఇన్‌స్పెక్టర్ అబ్దుల్ మీరా స్పందించారు. సంబంధిత సిబ్బందిని పంపి కాలువల్లో మురుగు నీరు నిలువ లేకుండా శుభ్రం చేయించారు.

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే: వివేకానందనగర్ పార్కు గోడకు ఆనుకుని వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల అక్కడే మలుపు కావటంతో ఎదురెదురు వాహనాలు ఢీ కొని ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు 'ఈనాడు మేమున్నాం మీకుతోడుగా' దృష్టికి తీసుకునిరాగా గురువారం వార్త ప్రచురితమైంది. దీనికి స్పందించిన ట్రాఫిక్ ఎస్సై ధర్మేంద్ర సిబ్బందితో కలిసి వాహన యజమానులకు అవగాహన కల్పించి వాటిని తొలగించే విధంగా చర్యలు తీసుకున్నారు.

విచారణ అధికారి మార్పు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : జీవీఎంసీలో నగర ప్రణాళికాధికారిగా విధులు నిర్వహించి, ఇటీవల ప్రభుత్వానికి సరెండర్ అయిన మీనాకుమారిపై గతంలో అనిశా నమోదు చేసిన కేసులో విచారణ అధికారిని మారుస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వానికి తెలియజేయకుండా కొన్ని ఆస్తులు కొనుగోలు చేశారన్న అభియోగాలపై నమోదైన కేసు విచారణ అధికారిగా జీవీఎంసీ పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ఏ.ప్రభాకర్‌రావును గతంలో ప్రభుత్వం నియమించింది. ప్రభాకర్‌రావును మార్చాలని మీనాకుమారి రాసిన లేఖకు ప్రభుత్వం స్పందించింది . ఆయన స్థానంలో పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకులు శ్రీనివాసులును నియమించారు.

ఇంటర్ ద్వితీయ పరీక్షలకు 99.17 శాతం హాజరు

మద్దిలపాలెం, న్యూస్‌టుడే : ఇంటర్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు గురువారం ఆంగ్ల పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్ బోర్డు ఆర్.ఐ.ఒ. పి.మురళీధర్ తెలిపారు. జిల్లాలో 85 కేంద్రాల్లో నిర్వహించిన పరీక్షకు 39,426 మంది విద్యార్థులకు 39,099 మంది (99.17శాతం) హాజరయ్యారన్నారు.

పూడిక వ్యర్థాలు పేరుకుపోయే..!

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే

జీవీఎంసీ 16వ వార్డు ఇసుకతోట రజకవీధి, తదితర ప్రాంతాల్లో గెడ్డల ఆధునికీకరణ పనులు నత్తనడకగా సాగుతుండడంతో ఎక్కడికక్కడ పూడిక వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. దీంతో తీవ్ర దుర్వాసన, దోమల బెడద ఎక్కువై స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. గుత్తేదారుడు పనులు సకాలంలో చేపట్టకపోవడంతో సమస్య తీవ్రత పెరుగుతోందని నివాసితులు ఆందోళన చెందుతున్నారు. జీవీఎంసీ అధికారులు స్పందించి, త్వరితగతిన పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.

అసంపూర్తి పనులతో అవస్థలు

మద్దిలపాలెం(ఎంవీపీకాలనీ), న్యూస్‌టుడే

జీవీఎంసీ 17వ వార్డు లాసెన్స్‌బేకాలనీ తపాలా కార్యాలయం మార్గంలో ఇటీవల తాగునీటి పైపులైన్ల ఏర్పాటు కోసం ఎక్కడికక్కడ తవ్వకాలు చేపట్టారు. పనులు పూర్తి చేసిన తర్వాత, మట్టికుప్పల్ని రోడ్డుపక్కనే వదిలేయడంతో నిత్యం రాకపోకలు సాగించే కాలనీవాసులు, వాహనచోదకులు ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో పలువురు అదుపుతప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

రోడ్డు మధ్య గొయ్యి.. చూసి అడుగెయ్యి..

ధారపాలెం(ఆరిలోవ), న్యూస్‌టుడే

జీవీఎంసీ 12వ వార్డు పరిధి జ్యోతినగర్ నుంచి శ్రీకాంత్‌నగర్ వెళ్లే ప్రధాన రహదారి మధ్యలో గొయ్యి పడింది. మ్యాన్‌హోల్ మూత కుంగిపోవడంతో గొయ్యి ఏర్పడింది. వేగంగా వెళ్తున్న ద్విచక్రవాహనాలు గోతిలో పడినప్పుడు పడిపోతున్నామని ప్రయాణికులు వాపోతున్నారు. మ్యాన్‌హోల్ దగ్గర రోడ్డు బాగు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పైపులైన్‌కు లీకులు.. తాగునీరు వృథా..

టీఐసీ పాయింట్(ఆరిలోవ), న్యూస్‌టుడే

జీవీఎంసీ 11వ వార్డు పరిధి ఆరిలోవ అన్నానగర్ సాయిబాబా గుడి దగ్గర మంచి నీరు పైపులైను వాల్వు లీకులతో తాగునీరు వృథాగా పోతోంది. సమస్య గురించి నీటి సరఫరా విభాగం సూపర్‌వైజర్ చంద్రశేఖర్‌ను వివరణ కోరగా.. పైపులైను వాల్వుల దగ్గర లీకులు వెంటనే బాగు చేస్తామన్నారు.

400 మందితో వైద్యసేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : హౌస్‌సర్జన్లు అందుబాటులో లేని కారణంగా కేజీహెచ్‌లో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు. కేజీహెచ్ నర్సింగ్ స్కూల్, బీఎస్సీ నర్సింగ్ కళాశాల, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో చదువుతున్న మొత్తం 400 మంది విద్యార్థినులను తీసుకున్నామన్నారు. వారితో మూడు షిఫ్టుల ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులను అత్యవసర వైద్య విభాగాల్లో నియమించామన్నారు. ఎక్కడా వైద్య సేవల్లో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ★ రాజమహేంద్రవరం కల్తీపాలు ఘటనకు సంబంధించి కేజీహెచ్‌లో మృతి చెందిన మనోహర్(6)కు గురువారం శవపరీక్ష చేసి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని డాక్టర్ వాణి తెలిపారు.

నేత్రాల సంరక్షణకు ప్రాధాన్యం

హనుమంతువాక, (విశాలాక్షినగర్) న్యూస్‌టుడే : విద్యార్థులకు ఇది పరీక్షా కాలం. వారు నేత్ర సంరక్షణ తప్పని సరిగా పాటించాలని ఎల్వీప్రసాద్ కంటి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ అదితి పారిక్ అన్నారు. హనుమంతువాక ఎల్వీప్రసాద్ ఆసుపత్రిలో గురువారం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆమె పలు సూచనలు చేశారు. తరచూ కంటికి విరామం ఇస్తుండాలన్నారు. స్క్రీన్‌టైమ్ పెరగడం వల్ల వచ్చే సమస్యలను వివరించారు.

ఘనంగా యల్లమ్మతల్లి జాతర

యల్లమాంబనగర్‌లో పూజలు చేస్తున్న భక్తులు

హెచ్‌బీకాలనీ (మద్దిలపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 15వ వార్డు పాతవెంకోజీపాలెం యల్లమాంబనగర్‌లోని యల్లమ్మతల్లి జాతర గురువారం జరిగింది. భక్తులు హాజరై పూజలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. గ్రామ సేవా సంఘం సభ్యులు పర్యవేక్షించారు.

శివాజీపాలెంలో..: శివాజీపాలెం(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 22వ వార్డు శివాజీపాలెంలో వేపచెట్టు పైడితల్లి అమ్మవారి జాతరలో భాగంగా గురువారం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణబాబు తనయుడు ప్రతాప్‌రుద్ర అమ్మవారిని దర్శించుకున్నారు.

'జనసేన'.. సరిహద్దు వివాదం

హెచ్‌బీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : జీవీఎంసీ 15, 16వ వార్డులకు చెందిన జనసేన నాయకుల మధ్య గురువారం సరిహద్దు వివాదం చెలరేగింది. ఆ వివరాలు... హెచ్‌బీకాలనీ కూడలి వద్ద 15వ వార్డు నాయకులు సభ్యత్వ నమోదు నిర్వహిస్తుండగా, 16వ వార్డు నాయకులు అక్కడకు చేరుకున్నారు. హెచ్‌బీకాలనీ కూడలి 16వ వార్డు పరిధిలోకి వస్తుందని చెప్పడంతో వాగ్వాదం చెలరేగింది. దీంతో ఎంవీపీ పోలీసులు, నియోజకవర్గం నాయకుడు బి.శ్రీనివాస్ పట్నాయక్ రంగంలోకి దిగి, కార్యకర్తలకు నచ్చజెప్పి పంపించారు.

గంజాయి నియంత్రణకు ప్రభుత్వాలు కృషిచేయాలి

సుందర్‌నగర్(విశాలాక్షినగర్), న్యూస్‌టుడే : డ్రగ్స్, గంజాయి లాంటి మత్తు పదార్థాలకు బానిసలై చాలామంది యువత భవిష్యత్తు పాడు చేసుకుంటున్నారని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యూఎస్ఎన్ రాజు అన్నారు. బి.ఎస్.ఆర్.నగర్‌లో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జన చైతన్య ద్విచక్ర వాహన ర్యాలీను ద్దేశించి ఆయన మాట్లాడారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలతో కూడిన కరపత్రాలను పంపిణీ చేసి నినాదాలు చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు మహేష్, రాము, శ్రావణ్, వాసు, వై.వి.నాయుడు పాల్గొన్నారు.

యువతను ఉద్దేశించి మాట్లాడుతున్న డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు యూఎస్ఎన్ రాజు

ఉత్తమ సేవలకు గుర్తింపు

ఎంఈఓ రవీంద్రబాబును సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : చినగదిలి మండల విద్యాశాఖాధికారికి ఉత్తమ ఎంఈఓగా అవార్డు వచ్చినందుకు చినగదిలి మండల పరిధిలోని ఉపాధ్యాయులు ఆయనను ఘనంగా సన్మానించారు. తోటగరువు రాధాకృష్ణా కల్యాణ మండపంలో గురువారం సాయంత్రం అభినందన సభ ఏర్పాటుచేసి విద్యాభివృద్ధికి ఆయన చేస్తున్న కృషిని కొనియాడారు. శాలువ, జ్ఞాపికతో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భమిడిమర్రి రామకృష్ణ, ఆర్.గోవింద్, దయానిధి, సింహాచలం, రాజు, మాజీ కార్పొరేటర్ ఒమ్మి సన్యాసిరావు తదితరులు పాల్గొన్నారు.

పని విభజన.. బృంద స్ఫూర్తిపై శిక్షణ

విశాలాక్షినగర్, న్యూస్‌టుడే : విశాఖ కేంద్ర కారాగారంలో బ్యూరో ఆఫ్ పోలీస్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆధ్వర్యంలో కారాగార అధికారులకు జరుగుతున్న శిక్షణలో భాగంగా గురువారం 'బృంద అభివృద్ధి బాధ్యత కేటాయింపు'పై గురువారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. దామోదరం సంజీవయ్య న్యాయకళాశాల ఆచార్యులు డాక్టర్ దయానంద మూర్తి.. బృందాలుగా ఏర్పడి కార్యకలాపాలు నిర్వహించటం, పని విభజన చేసి ప్రగతి సాధించటం తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆచార్యులు డాక్టర్ బి.రవి బాబు, కేంద్ర కారాగార పర్యవేక్షణాధికారి ఎం.మహేష్‌బాబు, కారాగార అధికారులు పాల్గొన్నారు.

కారాగార అధికారులను ఉద్దేశించి మాట్లాడుతున్న డాక్టర్ దయానందమూర్తి

ఉద్యోగాల కల్పనకు మంత్రి లోకేశ్ కృషి

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : రాష్ట్రంలో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ చేస్తున్న కృషి అభినందనీయమని వీఎంఆర్‌డీఏ ఛైర్మన్ ఎం.వి.ప్రణవ్‌గోపాల్ అన్నారు. ఈ మేరకు ఆయన గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మెగా డీఎస్సీ నిర్వహణతో పాటు, ఇతర శాఖల్లో పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయన్నారు

కేంద్ర మత్స్య సంస్థల సందర్శన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేంద్ర మత్స్య, పాడి, పశుసంవర్ధక శాఖల సహాయమంత్రి ఎస్.పి. సింగ్ బఘేల్ గురువారం విశాఖలోని సీఎంఎఫ్ఆర్ఐ, సీఐఎఫ్‌టీ మత్స్య సంస్థలను సందర్శించారు. అక్కడ అమలవుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు లక్ష్మణరావు, జోకి జకుడన్, మధుసూదనరావు, శ్రీధర్, మీనా, రుషికేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

28న 'ఎఫ్ఎల్ఎన్ఏటీ' ప్రీ ఫైనల్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్షరాంధ్ర పథకం కింద వయోజనులకు నిర్వహించే ప్రీ ఫైనల్ 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్(ఎఫ్ఎల్ఎన్ఏటీ)'ను 28న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష రాసే వీలుంటుందన్నారు. అభ్యర్థులు వీలైనప్పుడు మూడు గంటల పాటు పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు అదే రోజు మూల్యాంకనం పూర్తి చేసి, ఫలితాలను అక్షరాంధ్ర యాప్‌లో నమోదు చేస్తారన్నారు. అర్హులైన ప్రతీ వయోజన విద్యార్థి పరీక్షకు హాజరుకావాలన్నారు. 15 ఏళ్లకు పైబడి, అధికారిక విద్యకు దూరమైన వయోజనులకు చదువు, లెక్కలు, జీవన నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

నేడు యూసీసీ క్రికెట్ ఫైనల్స్

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే : యూసీసీ క్రికెట్ పోటీల్లో భాగంగా శుక్రవారం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో గెలాక్సీ సీసీ జట్టు, వైజాగ్ కోల్ట్స్ జట్టు మధ్య ఫైనల్ పోరు జరుగుతుందని యూసీసీ అధ్యక్ష, కార్యదర్శులు మూర్తి, వెంకటేష్ తెలిపారు.

ఏయూలో పోలీసుల పహారా

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో విద్యార్థి సంఘాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో వర్సిటీలో పోలీసు పహారా కొనసాగుతోంది. ఏయూ మెయిన్ గేటు, పరిపాలన భవనం, బాస్కెట్ బాల్ మైదానం తదితర ప్రాంతాల్లో పోలీసులు పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. గురువారం ఏయూ మెయిన్ గేటు వద్ద సీఐటీయూ ఏర్పాటు చేసిన కార్యక్రమంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా గేట్లు మూసివేశారు. విద్యార్థులు, ఉద్యోగుల ఐడీ కార్డులను పరిశీలించి లోపలకు అనుమతించారు.

బందోబస్తు నిర్వహిస్తున్న పోలీసులు

'మత రాజకీయాలకు తావులేదు'

ఏయూ ప్రధాన గేటు వద్ద జెండా ఎగురవేస్తున్న అప్పారావు తదితరులు

ఏయూ ప్రాంగణం, న్యూస్‌టుడే : ఆంధ్ర విశ్వవిద్యాలయంలో మత రాజకీయాలకు చోటులేకుండా చర్యలు చేపట్టాలని సీఐటీయూ విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్కేఎస్‌వీ కుమార్ కోరారు. ఇటీవల ఏయూలో జరిగిన గొడవల నేపథ్యంలో సంస్థ ప్రధాన గేటు వద్ద ఉన్న సీఐటీయూ జెండాను తొలగించడం సరైంది కాదన్నారు. ఈ మేరకు గురువారం సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జెండాను ఏయూ ఎంప్లాయీస్ యూనియన్ మాజీ అధ్యక్షులు పీతల అప్పారావు ఎగురవేశారు. కార్యక్రమంలో సంఘం నాయకులు అనపర్తి అప్పారావు, బొట్టా రామారావు, వి.భూలోకరావు, మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

భగవంతుడే విశ్వరూపుడు

ఎంవీపీకాలనీ(మద్దిలపాలెం), న్యూస్‌టుడే : భగవంతుడే విశ్వరూపుడని ప్రవచన కర్త సామవేదం షణ్ముఖశర్మ అన్నారు. విశాఖ రుషిపీఠం, సత్సంగం ఆధ్వర్యంలో ఎంవీపీకాలనీ సెక్టార్-6లోని ఏబీసీ పార్కులో నిర్వహిస్తున్న శ్రీమద్భాగవతం ప్రవచన యజ్ఞం గురువారం కొనసాగింది. ఈ సందర్భంగా షణ్ముఖశర్మ పలు అంశాలపై మాట్లాడారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న సామవేదం షణ్ముఖశర్మ

కొనసాగుతున్న ఆక్రమణల తొలగింపు

కార్పొరేషన్, న్యూస్‌టుడే : నిబంధనలకు విరుద్ధంగా సెల్లార్లు ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్న వారు స్వచ్ఛందంగా ఖాళీ చేయాలని కమిషనర్ కేతన్‌గార్గ్ ఆదేశించారు. ఆయన ఆదేశాలతో నగరంలో చేపట్టిన ఆపరేషన్ లంగ్స్ 3.0లో భాగంగా గురువారం సెల్లార్ల ఆక్రమణలు తొలగించారు. మధురవాడ, తూర్పు, దక్షిణం, గాజువాక, అనకాపల్లి, పెందుర్తి జోన్ల పరిధిలో నిర్మాణాలు కూల్చివేసినట్లు అధికారులు తెలిపారు. నిర్మాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోకపోవడం ద్వారా తప్పక నష్టం జరుగుతుందని అధికారులు సూచించారు.

మధురవాడ జోన్‌లో ఆక్రమణలు తొలగిస్తున్న కార్మికులు

విశాఖ ఉత్తరం

•విశాఖ ఉత్తరం •విశాఖ దక్షిణం

ఈవీఎంలపై అనుమానాలు నివృత్తి చేయాలి

సీతంపేట, న్యూస్‌టుడే: ఈవీఎంలపై రాజకీయ పార్టీల నాయకులకు, ప్రజలకు ఉన్న అనుమానాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత ఎన్నికల కమిషన్ ఉందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు. పౌర గ్రంథాలయంలో 'ఈవీఎంలు - ఎన్నికల ఫలితాలు' అనే అంశంపై గురువారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వివిధ పార్టీల నాయకులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొని తమ అభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఏపీ ఎడిటర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు వి.వి.ఆర్.కృష్ణంరాజు మాట్లాడుతూ వాస్తవాలు అపోహలు అనే అంశాలను పరిగణలోకి తీసుకొని ఎన్నికల సంఘం వివరణ ఇవ్వాల్సి ఉందన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర మహిళా కన్వీనర్ డాక్టర్ శీతల మాట్లాడుతూ ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై గతం నుంచి తాము అనుమానాలు వ్యక్తం చేస్తూనే ఉన్నామన్నారు. కార్యక్రమానికి డా.జీ.త్యాగరాజన్, జేటీ రామారావు వ్యవహరించగా కాంగ్రెస్, వైకాపా, కమ్యూనిస్టు నేతలు సూర్యనారాయణ, పల్లె దుర్గారావు, కె.రామచంద్రమూర్తి, మూర్తుండేయులు, పట్నాయక్ తదితరులు పాల్గొని మాట్లాడారు.

సంఘీభావం తెలుపుతున్న వివిధ సంఘాలు, రాజకీయ పార్టీల నాయకులు

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ. 10 నుంచి మ. ఒంటి గంట మధ్య
విశాఖ ఉత్తరం: 8008574796
విశాఖ దక్షిణం: 8008574977

గురుద్వారా, న్యూస్‌టుడే: ?: బాలయ్యశాస్త్రి లేఅవుట్ అభయాంజనేయస్వామి ఆలయం సమీప మార్గంలో గుంతలు ఏర్పడ్డాయి. - వాసు ✓: మరమ్మతులు జరిపిస్తాం. - శ్రీనివాస్, జీవీఎంసీ ఈఈ

మాధవధార, న్యూస్‌టుడే: ?: మాధవధార ఆలయానికి వెళ్లే ప్రధాన రహదారిలో ఆకతాయిల బెడద ఎక్కువగా ఉంది. భక్తులు, వాకర్లు ఇబ్బందులు పడుతున్నారు. - ఎం.వీరు ✓: గస్తీ ఏర్పాటు చేసి ఆకతాయిల బెడదను కట్టడి చేస్తాం. - శంకర్‌నారాయణ, సీఐ ఎయిర్‌పోర్టు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 38వ వార్డు వైజంగ్ చేపలరేవు సమీప మద్యం దుకాణం వద్ద మందుబాబులు బహిరంగంగా మద్యం తాగుతూ, స్థానికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. దీంతో పలువురు భయాందోళన చెందుతున్నారు. -నవీన్, స్థానికుడు ✓: పరిశీలించి మందుబాబులపై చర్యలు తీసుకుంటాం. -వరప్రసాద్, ఒకటో పట్టణ సీఐ.

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే: ?: నగరంలోని రామకృష్ణ కూడలిలో కూరగాయల వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. వాటిని సకాలంలో తరలించకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. -నరేష్, కొబ్బరితోట ✓: రహదారిపై చెత్త వేసే వ్యాపారులపై చర్యలు తీసుకుంటాం. ఏ రోజు చెత్త ఆరోజే తరలించేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేస్తాం. -శివ, పారిశుద్ధ్య ఇన్‌స్పెక్టర్.

స్పందనకు వందనం

ఎట్టకేలకు రహదారి నిర్మాణం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: జీవీఎంసీ 38వ వార్డు చెంగల్‌రావుపేట రహదారి మొత్తం గోతులతో అధ్వానంగా మారింది, రాకపోకలు సాగించే వారు ఇబ్బందులు పడుతున్నారని... పలుమార్లు 'ఈనాడు'లో వార్తలు ప్రచురితమయ్యాయి. అధికారులు స్పందించి...నూతన రహదారిని నిర్మించారు. దీంతో స్థానికులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ప్రాంతం ఒక్కటే.. పోలీస్‌స్టేషన్లు రెండు..

న్యూస్‌టుడే, మాధవధార

● మాది మాధవధార. కొందరు ఆకతాయిలు గంజాయి, మద్యం తాగి రోడ్డుపై గొడవలు పడుతుంటారు. దీనిపై 100కు ఫోన్ చేయగా పోలీసులు వచ్చేలోపే అక్కడి నుంచి జారుకుంటున్నారు. కంచరపాలెం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సిబ్బంది చెప్పారు. - స్థానికులు

● మాధవస్వామి ఆలయం జలధార వద్ద బహిరంగంగా గంజాయి తాగుతూ భక్తులకు ఇబ్బందులు కలిగిస్తున్నారు. ఇదేమిటని అడిగితే మాపై తిరగబడి కొడుతున్నారని పోలీసులకు ఫిర్యాదు చేశారు. వారు వెంటనే స్పందించి అక్కడకు చేరుకున్నారు. ఇది ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధి కావడంతో అక్కడి స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. - మాధవధార ప్రాంత వాసులు

రెండు స్టేషన్ల పరిధిలో ఉన్న మాధవధార ప్రధాన రహదారి ప్రాంతం

★ జీవీఎంసీ 50వ వార్డు మాధవధార ప్రాంతం రెండు పోలీస్‌స్టేషన్ల పరిధిలో ఉండటంతో అత్యవసర సమయాల్లో ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలియక ప్రజలు తికమకపడుతున్నారు. సరిహద్దు సమస్య ప్రజల పాలిట శాపంగా మారుతోంది. మాధవధార ప్రధాన రహదారిలో కుడివైపు ఉన్న నివాసాలు కంచరపాలెం పోలీస్‌స్టేషన్ పరిధిలో, ఎడమవైపు ఉన్న ప్రాంతం ఎయిర్‌పోర్టు పోలీస్‌స్టేషన్ పరిధిగా విభజించారు. ఒకే ప్రాంతాన్ని రెండు స్టేషన్ల పరిధిలోకి ఉండేలా విభజించారు. ఈ ప్రాంతంలోని ఆలయాలను రెండు స్టేషన్లకు కేటాయించారు. ఇక్కడి మాధవస్వామి ఆలయాన్ని కంచరపాలెం, వేణుగోపాలస్వామి, శివాలయాలను ఎయిర్‌పోర్టు స్టేషన్‌కు అప్పగించారు.

★ ఈ ప్రాంతంలో కొండలు ఉండటంతో నిర్మానుష్య ప్రదేశాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో గంజాయి, బ్లేడ్ బ్యాచ్, మందుబాబులు ఇక్కడకు వచ్చి ఉదయం నుంచి రాత్రి వరకు గంజాయి, మద్యం తాగి గొడవలు పడుతుంటారు. ఘటన జరిగిన వెంటనే ప్రజలు ఎవరికి ఫిర్యాదు చేయాలో తెలియక అవస్థలు పడుతున్నారు. ఏదైనా ఘటన జరిగితే పోలీసులు వెంటనే వస్తున్నప్పటికీ, పరిధిలో సమస్యలు వస్తున్నాయి. ఇటీవల సీపీ శంఖబ్రత బాగ్చీ ఓ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమానికి వచ్చే స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు కలిసి గంజాయి బ్యాచ్ ఆగడాలను అరికట్టాలని విన్నవించారు. స్పందించిన సీపీ రెండు స్టేషన్ల అధికారులు నిరంతరం నిఘా పెట్టాలని ఆదేశించారు.

'దేశ రక్షణ విధుల్లో చేరండి'

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : నేటి విద్యార్థులు దేశ రక్షణ విధుల్లో చేరి, మాతృభూమికి సేవలు చేయాలని నౌకాదళ అధికారి హిమాన్షుబోహ్రా అన్నారు. గురువారం విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకు 'భారత నౌకాదళంలో ఉద్యోగ అవకాశాలు' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన హిమాన్షుబోహ్రా మాట్లాడుతూ... నౌకాదళంలో ఉద్యోగాలు సాధించడానికి అర్హత ప్రమాణాలు, ఎంపిక విధానం, శిక్షణ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. అనంతరం వారు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు ఇచ్చారు. కార్యక్రమంలో కమాండర్ రామచేంద్ర, కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజుల, టి.వరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు, అధ్యాపకులతో నేవీ అధికారి హిమాన్షు బోహ్రా

అడుగడుగునా కుప్పలు.. జనాలకు తిప్పలు..

బాలయ్యశాస్త్రి లేఅవుట్ నుంచి అక్కయ్యపాలెం పోర్టు స్టేడియం వెనుక వైపు వెళ్లే మార్గంలో అడుగడుగునా రాళ్ల కుప్పలతో ప్రయాణికులకు తిప్పలు తప్పడం లేదు. పైపులైన్ మరమ్మతుల నిమిత్తం ఆ ప్రాంతంలో ఇష్టానుసారంగా గోతులు తవ్వేసి మట్టి, రాళ్లను కుప్పలుగా వదిలేశారు. దీంతో రహదారి ఇరుకుగా మారడమే కాకుండా రాత్రి సమయాల్లో అటుగా రాకపోకలు సాగించడానికి వాహనచోదకులు అష్టకష్టాలు పడుతున్నారు. ఏ మాత్రం ఆదమరిచినా ప్రమాదాలు సంభవించే అవకాశం ఉందని కుప్పల్ని తొలగించి సమస్యను పరిష్కరించాలని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, గురుద్వారా

కాలువ పనులు నత్తనడక

జీవీఎంసీ 54వ వార్డు జ్యోతినగర్ నుంచి 104 ఏరియాకు వెళ్లే ప్రధాన రహదారి పక్కన కాలువ నిర్మాణ పనులు నత్తనడకన సాగుతున్నాయి. రహదారి పక్కన తవ్వేసి పనులు చేపట్టకుండా వదిలేశారు. జాతీయ, బీఆర్టీఎస్ రహదారితో పాటు పలు ప్రాంతాలకు అనుసంధానంగా ఉండే ప్రధాన రోడ్డును తవ్వి వదిలేయడంతో రాకపోకలు సాగించే చోదకులు, ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఎటువంటి హెచ్చరిక, సూచిక బోర్డులు పెట్టకపోవడంతో కొత్తవారు రాత్రి సమయాల్లో దీన్ని గమనించక ప్రమాదాల బారిన పడుతున్నారు. తక్షణమే గుత్తేదార్లు పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మాధవధార

రాళ్లు తేలి.. అధ్వానంగా మారే..!

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 31వ వార్డు డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞానకేంద్రం రహదారి అధ్వానంగా మారింది. అర కిలోమీటరు పొడవులో, 60 అడుగుల వెడల్పులో ఉన్న రహదారి ఎక్కడికక్కడే గోతులతో రాళ్లు తేలి ఉంది. నిత్యం అనేక మంది రాకపోకలు సాగిస్తూ, తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలువురు ద్విచక్ర వాహనచోదకులు జారి పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నూతన రహదారిని నిర్మించాలని పలువురు కోరుతున్నారు.

పోటీ పరీక్షలతో ఉద్యోగాలకు సన్నద్ధం

క్విజ్ నిర్వాహకుడు డాక్టర్ డి.వి.సూర్యారావుతో విజేతలు

సీతంపేట, న్యూస్‌టుడే: ఉద్యోగాల కోసం సన్నద్ధమవుతున్న యువతకు నగరంలోని పౌర గ్రంథాలయంలో గురువారం పోటీ పరీక్షల క్విజ్ నిర్వహించారు. 50 మంది 6 బృందాలుగా విడిపోయి క్విజ్ పోటీల్లో పాల్గొన్నారు. వర్తమాన అంశాలు, చరిత్ర, భారత ఆర్థిక వ్యవస్థ, రాజ్యాంగం, భూగోళ శాస్త్రం, పర్యావరణం, సాంకేతిక విజ్ఞానం మొదలైన విషయాలపై ప్రశ్నలు సంధించారు. విజేతలుగా నిలిచిన రెండు బృందాలకు బహుమతులు ఇచ్చారు. గ్రంథాలయ కమిటీ సహ కార్యదర్శి డాక్టర్ డి.వి.సూర్యారావు క్విజ్ మాస్టర్‌గా వ్యవహరించగా గ్రంథపాలకురాలు దుర్గారాణి, శ్యామల సహకరించారు.

పెండింగ్ సమస్యలపై దృష్టి

వన్‌టౌన్, న్యూస్‌టుడే : విశాఖ దక్షిణం పరిధిలో పెండింగ్ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కోరారు. ఈ మేరకు ఆయన గురువారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ప్రస్తుతం దక్షిణం పరిధిలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను సీఎంకు వివరించారు.

28న కనకదుర్గాదేవి పరస

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: కైలాసపురం కస్తూరినగర్‌లోని కనకదుర్గాదేవి అమ్మవారి పరస మహోత్సవాన్ని ఈనెల 28న ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ అధ్యక్షుడు ఆకుల కాశీరత్నం తెలిపారు. ఆ రోజు వేకువజాము నుంచి అమ్మవారికి వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, హోమాలు, కుంకుమ పూజలు నిర్వహిస్తామన్నారు. తొలేళ్ల ఉత్సవం శుక్రవారం జరుగుతుందన్నారు.

పశ్చిమ ఏసీపీ పృథ్వీతేజ బదిలీ

మాధవధార, న్యూస్‌టుడే: విశాఖ పశ్చిమ ఏసీపీ అనుసూరి బాలశుభ పృథ్వీతేజ రిలీవ్ అయ్యారు. 2018 గ్రూప్-1 బ్యాచ్‌కు చెందిన అధికారులందరినీ రిలీవ్ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేసిన నేపథ్యంలో ఆయన పోలీసు హెడ్ క్వార్టర్స్‌లో రిపోర్ట్ చేయనున్నారు. డీఎస్పీగా పృథ్వీతేజ గతేడాది జనవరి 20న బాధ్యతలు తీసుకున్నారు. 13 నెలలు విధులు నిర్వహించిన ఇతను శాంతి భద్రతలపై ప్రత్యేక దృష్టి సారించారు. అసాంఘిక శక్తుల కట్టడికి చర్యలు తీసుకున్నారు. ప్రస్తుతం పశ్చిమ ఏసీపీగా సౌత్ ఏసీపీ శ్రీనివాసరావుకు బాధ్యతలు అప్పగించారు.

తెదేపా యాప్‌పై శిక్షణ

గురుద్వారా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 24వ వార్డు తెదేపా అధ్యక్షురాలు బర్ల పద్మలత ఆధ్వర్యంలో నక్కవానిపాలెంలో గురువారం మై తెదేపా యాప్‌పై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వార్డు స్థాయి నాయకులు, కార్యకర్తలకు యాప్‌ను వినియోగించే విధానంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కణం నాయుడు, గంటా శ్రీను, వసంతరావు, బుగత శ్రీనివాసరావు, హేమ, కె.దేముడుబాబు, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

శిక్షణలో పాల్గొన్న వార్డు అధ్యక్షురాలు పద్మలత, నేతలు

5న విజయవాడలో మహాధర్నా

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : ఆశా కార్యకర్తల వేతనాలు పెంచాలని మార్చి 5న విజయవాడలో నిర్వహించే మహాధర్నాను విజయవంతం చేయాలని ఏపీ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఎస్.పద్మ కోరారు. గురువారం జగదాంబకూడలి సిటూ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వేతనాలు పెంచి, ఇతర సమస్యలు పరిష్కరించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరారు. సమావేశంలో యూనియన్ ప్రతినిధులు మేరీ, పైడమ్మ, శ్యామలా, సుజాత, రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షురాలు పద్మ

సేవలు మరువలేనివి

అల్లిపురం, న్యూస్‌టుడే : స్వాతంత్ర్య సమరయోధుడు, సీనియర్ కమ్యూనిస్టు నాయకుడు ఆర్.నల్లకన్ను సేవలు మరువలేనివని సీపీఐ కార్యదర్శి షేక్ రెహమాన్ అన్నారు. గురువారం అల్లిపురం సీపీఐ కార్యాలయంలో ఆర్.నల్లకన్ను చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. తమిళనాడుకు చెందిన నల్లకన్ను కేంద్రపార్టీ కార్యవర్గ సభ్యుడిగా పని చేశారని, పార్టీ తరఫున అనేక పోరాటాలు చేశారన్నారు. ఆయన మృతి సీపీఐకి తీరని లోటు అన్నారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పి.చంద్రశేఖర్, నాయకులు ఎం.మన్మథరావు, సీఎన్.క్షేత్రపాల్ రెడ్డి, ఎన్.నాగభూషణరావు తదితరులు పాల్గొన్నారు.

నివాళి అర్పిస్తున్న సీపీఐ నాయకులు, కార్యకర్తలు

గొయ్యి... పడితే ప్రమాదమే..!

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 31 వార్డు జగదాంబకూడలి వెనుక ప్రాంతంలో ప్రైవేటు పాఠశాల ఎదుట ఉన్న గొయ్యి ప్రమాదకరంగా మారింది. రెండు నెలల కిందట భూగర్భ విద్యుత్తు కేబుల్ ఏర్పాటు కోసం భారీ గొయ్యి తవ్వారు. ఆ తర్వాత పనులు పూర్తి చేసి, గొయ్యిని పూడ్చకుండా వదిలేశారు. దీంతో రాకపోకలు సాగించే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అలాగే రాత్రి సమయంలో పలువురు వాహనచోదకులు అదుపుతప్పి పడిపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి.. సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

గుర్తుతెలియని మృతదేహాలు లభ్యం

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : బీచ్‌రోడ్డులో గుర్తుతెలియని మృతదేహాన్ని స్వాధీనం చేసుకుని కేజీహెచ్ శవాగారంలో భద్రపరిచామని మహారాణిపేట పోలీసులు తెలిపారు. ఆ వివరాలు... గురువారం ఉదయం బీచ్‌రోడ్డులోని ప్రజా మరుగుదొడ్ల సమీపంలో 50 ఏళ్ల వయస్సు ఉన్న గుర్తుతెలియని వ్యక్తి మృతదేహాన్ని స్థానికులు చూసి, పోలీసులకు సమాచారం అందజేశారు. పోలీసులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎలాంటి ఆధారాలు దొరక్కపోవడంతో మృతదేహాన్ని కేజీహెచ్‌కు తరలించారు. వివరాలు తెలిసిన వారు స్టేషన్‌లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

విశాఖ రైల్వేస్టేషన్‌లో..

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : విశాఖ రైల్వేస్టేషన్‌లో గురువారం చెన్నై-హావ్‌డా (12840) మెయిల్ ఎక్స్‌ప్రెస్ నుంచి గుర్తుతెలియని మహిళ జారి పడి మృతి చెందినట్లు జీఆర్పీ పోలీసులు తెలిపారు. మృతురాలి వద్ద ఎలాంటి ఆధారాలు లభించకపోవడంతో గుర్తుతెలియని మహిళ మృతిగా కేసు నమోదు చేశామన్నారు. వివరాలు తెలిసిన వారు రైల్వేస్టేషన్‌లో జీఆర్పీ పోలీసులను గాని, 86398 65434 నంబరులో గాని సంప్రదించాలని సూచించారు.

ప్లాస్టిక్ నియంత్రణ చర్యలు షురూ..!

పూర్ణమార్కెట్(అల్లిపురం), న్యూస్‌టుడే : జీవీఎంసీ దక్షిణం జోన్‌లో ప్లాస్టిక్ సంచుల నియంత్రణపై దృష్టి సారించామని ఏఎంహెచ్‌వో డాక్టర్ జె.కృష్ణంరాజు పేర్కొన్నారు. గురువారం ఆయన 35వ వార్డు పూర్ణమార్కెట్ ప్రాంతంలో ప్లాస్టిక్ సంచుల విక్రయ దుకాణాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు ఉల్లంఘించి ప్లాస్టిక్ విక్రయిస్తున్న వ్యాపారులకు జరిమానాలు విధించారు. మొత్తం 350 కిలోల ప్లాస్టిక్ సంచులు స్వాధీనం చేసుకోవడంతో పాటు, రూ.40 వేలు జరిమానా వసూలు చేసినట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య అధికారులు కామేశ్వరరెడ్డి, శివ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

వ్యాపారులతో మాట్లాడుతున్న ఏఎంహెచ్‌వో కృష్ణంరాజు

ఘనంగా యల్లమ్మతల్లి జాతర

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జీవీఎంసీ 31వ వార్డు యల్లమ్మతోటలో కొలువైన శ్రీ యల్లమ్మతల్లి జాతర గురువారం ఘనంగా జరిగింది. పెద్దఎత్తున భక్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని, మొక్కులు తీర్చుకున్నారు. పసుపు, కుంకుమ జలాలతో అభిషేకాలు చేశారు. అమ్మవారి మాలధరించిన భక్తులు శరీరానికి శులాలు గుచ్చుకొని ప్రదర్శనలు ఇచ్చారు. సాయంత్రం ఆలయం ఆవరణ ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రదర్శనలో పాల్గొన్న మాలధారణ స్వాములు

పద్మనాభుడి కల్యాణోత్సవాలకు అంకురార్పణ

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామివారి వార్షిక తిరు కల్యాణోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ మేరకు గ్రామంలోని సామాజిక వేదిక వద్ద గురువారం రాత్రి వైదికులు విష్వక్సేన తదితర పూజలు చేపట్టారు. అనంతరం కల్యాణ వేదిక ఏర్పాటు కోసం పుట్ట బంగారం తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కె.రాంబాబు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కె.నగేష్‌కుమార్, తాలాడ పద్దు, కంటుబోతు ఎర్నాయుడు, సన్నిబాబు, పైడిరాజు తదితరులు పాల్గొన్నారు. ఈ వేడుకల్లో భాగంగా ఈనెల 27న కల్యాణం, మార్చి 1న తెప్పోత్సవం, 2న రథోత్సవం జరుగుతాయని నిర్వాహకులు పేర్కొన్నారు.

సాయిబాబాకు ప్రత్యేక పూజలు

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: రైల్వేన్యూకాలనీ ఎగ్జిబిషన్ మైదానం ఎదురుగా ఉన్న శిర్డీ సాయిబాబా ధ్యాన మందిరంలో బాబాకు గురువారం ప్రత్యేక పూజలు జరిపారు. ఉదయం కాకడ హారతి తరువాత భక్తులకు దర్శనం కల్పించారు. మధ్యాహ్నం భక్తులు, ప్రయాణికులకు అన్నదానం చేశారు. సాయంత్రం ఆలయం పరిసర పురవీధుల్లో స్వామివారికి పల్లకీ సేవ జరిపారు. అధికసంఖ్యలో భక్తులు పాల్గొని భజనలు చేశారు. మందిర వ్యవస్థాపక అధ్యక్షులు నూకల శేషగిరిరావు, టి.రాంబాబు, కమిటీ సభ్యులు దగ్గరుండి పర్యవేక్షించారు.

అలంకరణలో శిర్డీ సాయిబాబా

జనసేన సభ్యత్వంతో ప్రయోజనాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే : జనసేన సభ్యత్వంతో ఆర్థిక ప్రయోజనాలు దక్కుతాయని, ప్రతి ఒక్కరూ వివరాలు నమోదు చేసుకోవాలని ఆ పార్టీ నాయకుడు రాజు గౌడ్ అన్నారు. గురువారం జగదాంబకూడలి క్లాక్‌టవర్ వద్ద జనసేన సభ్యత్వ నమోదును ప్రారంభించారు. అనంతరం ప్రచారపత్రాలు విడుదల చేసి, ప్రచార ర్యాలీ నిర్వహించారు. పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

గోడపత్రిక ప్రదర్శిస్తున్న నాయకులు

సభ్యులకు రూ.5 లక్షలు బీమా

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: ఉత్తరం నియోజకవర్గంలో గురువారం నుంచి జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టినట్లు ఆ పార్టీ ఉత్తరం సమన్వయకర్త పసుపులేటి ఉషాకిరణ్ తెలిపారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెద్ద సంఖ్యలో పాల్గొని సభ్యత్వ నమోదును విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జనసేనలో సభ్యత్వం తీసుకోవడం అంటే మంచివైపు నిలబడటమేనని, వ్యవస్థలో మార్పు కోసం ఉద్యమించే వారు కావడమేనని తెలిపారు. సభ్యత్వంతో పాటు ప్రతి కార్యకర్తకు రూ.5 లక్షలు ప్రమాద బీమా ఉంటుందని ఉషాకిరణ్ తెలిపారు.

వైద్యుడిపై గృహహింస కేసు నమోదు

పి.గన్నవరం, న్యూస్‌టుడే: వైద్యుడితో సహా అతని తల్లిపై డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం పోలీసులు గురువారం గృహహింస కేసు నమోదు చేశారు. ఎస్సై బి.శివకృష్ణ తెలిపిన వివరాల ప్రకారం.. విశాఖపట్టణానికి చెందిన వైద్యుడు నందిగామ అవినాష్ రెడ్డికి పి.గన్నవరం మండలానికి చెందిన యువతితో 2024 అక్టోబరులో వివాహమైంది. అప్పట్లో కట్నకానుకల కింద రూ.25 లక్షల నగదు, 210 గ్రాముల బంగారు వస్తువులు ఇచ్చారు. అదనపు కట్నం రూ.కోటి తీసుకురావాలని అవినాష్‌రెడ్డి, అత్త శ్యామల ఆమెను నిత్యం మానసికంగా, శారీరకంగా వేధింపులకు గురిచేస్తున్నారు. దీనిపై భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇద్దరిపై గృహహింస కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

CHANGE OF NAME

I, **NARSIMHA MURTHY KODUKULA** (New Name), S/o Dakshina Murthy (Late), previously called **APPALA NARSIMHA MURTHY** (Old Name), Resident of 31-33-18/1, Dabagardens, Visakhapatnam-530020, AP. Now changed my name from **APPALA NARSIMHA MURTHY** (Old Name) to **NARSIMHA MURTHY KODUKULA** (New Name). Hence forth I will be called as **NARSIMHA MURTHY KODUKULA** (New Name) for all purpose.

రహదారి ఆక్రమించి.. వాహనాలు నిలిపి..

అక్కయ్యపాలెం, న్యూస్‌టుడే: కంచరపాలెం, ఎన్ఏడీ, పెందుర్తి, గాజువాక తదితర ప్రాంతాలకు చెందిన ప్రయాణికులు నగరంలోని ఏ కూడలికి వెళ్లాలన్నా అక్కయ్యపాలెం మహారాణిపార్లర్ కూడలి మీదుగా ఎక్కువగా రాకపోకలు సాగిస్తుంటారు. దగ్గర దారితో పాటు 80 అడుగుల వెడల్పు ఉండటమే ప్రధాన కారణం. ఇంత వెడల్పు ఉన్న రోడ్డు స్థానికుల ఆక్రమణలతో రోజురోజుకు కుదించుకుపోతోంది. అక్కయ్యపాలెం పరిసర ప్రాంతాలకు చెందిన వారంతా తమ కార్లు, వ్యాన్లు ఇతర వాహనాలను రోడ్డుకు ఇరువైపులా పార్కింగ్ చేసి రోజుల తరబడి వదిలేస్తున్నారు. ట్రాఫిక్ విభాగం, జీవీఎంసీ అధికారులు ఎన్నిసార్లు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించినప్పటికీ ప్రయోజనం లేకుండా పోతోంది. అధికారులు వచ్చి వెళ్లిన వెంటనే ఆ రోడ్డులో వాహనాలు మళ్లీ దర్శనమిస్తుంటాయి. అంతేకాకుండా ఆ రోడ్డులో కేంద్రీయ విద్యాలయం ఉండడంతో పాఠశాల తెరిచినప్పుడు, వదిలిపెట్టినప్పుడు విద్యార్థులు అధికసంఖ్యలో రోడ్డుపైకి వస్తుంటారు. వారంతా చాలా ఇబ్బందులకు గురవుతున్నారంటూ పాఠశాల యాజమాన్యం కూడా పలుమార్లు సంబంధిత శాఖల అధికారులకు ఫిర్యాదు చేశారు. అయినప్పటికీ ప్రయోజనం లేకుండా పోయిందంటూ వారంతా ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుపై వాహనాలు పార్కింగ్ చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

80 అడుగుల రోడ్డులో పార్కింగ్ చేసిన వాహనాలు

అక్కడ తరలిస్తే.. ఇక్కడకొచ్చి..

తాటిచెట్లపాలెం, న్యూస్‌టుడే: తాటిచెట్లపాలెం 80 అడుగుల రోడ్డును కొందరు వ్యక్తులు ఇష్టానుసారంగా ఆక్రమించి గ్యారేజ్‌లు, వెల్డింగ్, టింకరింగ్ షాపులు పెట్టి అక్కడే వాహనాలకు మరమ్మతులు చేస్తుండడంతో ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయి. ముఖ్యంగా ఈ రోడ్డును ఆనుకొని ఉన్న రైల్వే స్థలంలోని దుకాణాలను ఇటీవల రైల్వే అధికారులు ఖాళీ చేయించి ప్రహరీ నిర్మించారు. దీంతో వారంతా రోడ్డు పక్కన బడ్డీలు ఏర్పాటు చేసుకున్నారు. ఆటోలు మొదలుకొని వ్యాన్‌లు, లారీలు వంటి భారీ వాహనాలను ఇక్కడే పార్కింగ్ చేయడంతో పాటు మరమ్మతు నిర్వహిస్తుండటంతో తరచూ వాహనాలు నిలిచిపోతున్నాయి. కొన్నిసార్లు గ్యారేజ్‌ల వద్ద వాహనాలు అడ్డంగా ఉంచడంతో ముందుకు వెళ్లేందుకు మార్గం లేక వాహనదారులు నానా అవస్థలు పడుతున్నారు. స్థానికులు జోక్యం చేసుకొని వీటిని తీయిస్తే తప్ప ట్రాఫిక్ సమస్య పరిష్కారం కావడం లేదు. సమస్యను కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని కార్పొరేటర్ ఆళ్ల లీలావతి తెలిపారు.

రహదారిపైనే మరమ్మతులు చేస్తున్న దృశ్యం

(c) eenadu

పెట్టుబడుల్లో నిలకడ ఉండాలి

సిరి

siri@eenadu.net

'ఫండ్లలో పెట్టుబడులు పెట్టినప్పుడు గతంలో ఇచ్చిన రాబడులను చూస్తుంటాం. కానీ, కొన్నిసార్లు మన జీవితంలో చేసే అతి ఖరీదైన ఫండ్‌గా మిగిలిపోతుంది. రాబడి వెంట పరుగులు తీయడం బాగానే ఉన్నప్పటికీ, అప్పటికే జరగాల్సిన నష్టం జరిగిపోతుంది. నిలకడగా పెట్టుబడులు పెట్టడం విసుగు తెప్పించేలా ఉన్నా, అది ఎంతో ప్రభావవంతంగా పనిచేస్తుంది.' అని సూచిస్తున్నారు ఎడిల్‌వైజ్ మ్యూచువల్ ఫండ్ ఎండీ, సీఈఓ రాధికా గుప్తా. ఫండ్ల పెట్టుబడుల తీరుపై పలు సూచనలు చేశారు. అవేమిటంటే..

మార్కెట్లలో వచ్చే ఒడుదొడుకులు బోర్డు ఎగ్జామ్స్ లాంటివి. అవి కొంత కష్టంగానే అనిపిస్తాయి. కానీ, అద్భుతమైన గురువుల్లా పనిచేస్తాయి. మనకు పెట్టుబడుల విధానాన్ని నేర్పుతుంటాయి. రిటెయిల్ మదుపరులు ఈ విషయంలో పెద్దగా ఆందోళన చెందాల్సిన అవసరం ఉండదు.

వ్యక్తిగత పెట్టుబడి ప్రణాళిక: ముందుగా మీ ఆర్థిక పరిస్థితి అవసరాలను అంచనా వేసుకొని, ఒక ప్రణాళికను రాసుకోండి. ఇందులో ప్రధానంగా నాలుగు అంశాలు ఉండాలి. 1) ఆదాయం-ఖర్చులు
2) ప్రస్తుత పెట్టుబడులు-అప్పులు
3) భవిష్యత్తు లక్ష్యాలు, వాటికి పట్టే సమయం
4) నష్టభయం భరించే సామర్థ్యం.

తొందరపాటు తగదు: షేర్లలో నేరుగా పెట్టుబడి పెట్టేందుకు పోర్ట్‌ఫోలియోను నిర్మించాలా? వెండి కొనాలా? పోర్ట్‌ఫోలియో మేనేజ్‌మెంట్ సర్వీసెస్ (పీఎంఎస్) వైపు వెళ్లాలా? అని తొందరపడి ఆర్థిక నిర్ణయాలు తీసుకోవద్దు. మార్కెట్లలో మీరు పూర్తిగా నిలదొక్కుకునే వరకూ ఈ నిర్ణయాలన్నింటినీ వాయిదా వేసుకోండి.

అవగాహన పెంచుకోండి: చాలా మంది కనీస ఆర్థిక అవగాహన లేకుండా ఫండ్లు కొనుగోలు చేయాలనుకుంటారు. ఈత రాకుండా నీటిలో దూకడం ఎలాంటిదో ఇదీ అలాంటిదే. ముందుగా పెట్టుబడుల విషయంలో ప్రాథమిక విషయాలు నేర్చుకోండి.

నిపుణుల సలహాలు తీసుకోండి: మీ వ్యక్తిగత పెట్టుబడి ప్రణాళికతో మంచి వ్యక్తిగత ఆర్థిక నిపుణుడిని సంప్రదించండి. అవసరమైతే పలువురితో మాట్లాడి, మీకు తగిన, సౌకర్యంగా అనిపించే వ్యక్తిని ఎంచుకోండి.

ఇప్పుడే ప్రారంభించండి: ఇంకా పెట్టుబడులు ప్రారంభించని వారికి ఇదే సరైన సమయం. ఇప్పటికే మొదలుపెట్టి, తప్పులు చేసి ఉంటే, ఆందోళన చెందకండి. 2008 ఆర్థిక సంక్షోభం కూడా కొందరు మేధావులు చేసిన తప్పుల వల్లే వచ్చింది. మీరూ కొన్ని తప్పులు చేయొచ్చు. వాటి నుంచి పాఠాలు నేర్చుకొని, ముందుకు సాగండి.

భయాందోళనలు వద్దు: మార్కెట్లు అస్థిరంగా ఉన్నప్పుడు భయంతో నిర్ణయాలు తీసుకోవద్దు. గత నెలరోజులుగా ఈక్విటీలు, డెట్, కమొడిటీ మార్కెట్ల కదలికలు మదుపరుల సహనానికి పెద్ద పరీక్షగా నిలిచాయి. ఇలాంటి తుపాను సమయంలో అనవసర వార్తలకు దూరంగా ఉండండి. ముందుగా ఆస్తుల కేటాయింపు విషయాన్ని చూడండి. ఆందోళనతో తీసుకునే చర్యలు నష్టాన్ని మిగులుస్తాయి.

బ్యాంకు ఖాతా ఫ్రీజ్ అయ్యిందా?

రాత్రికి రాత్రే బ్యాంకు ఖాతా బ్లాక్ (ఫ్రీజ్) అయ్యిందనుకోండి. మీ ఆర్థిక లావాదేవీలు పూర్తిగా స్తంభించిపోతాయి. అప్పుడు ఆందోళన సహజం. అసలు ఖాతా ఎందుకు ఆగిపోయిందో తెలుసుకుంటే, దాన్ని మళ్లీ పునరుద్ధరించుకోవడం చాలా సులభం.

ప్రధానంగా మూడు కారణాల వల్ల ఖాతాలను బ్యాంకులు నిలిపివేస్తుంటాయి. మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి (కేవైసీ) పెండింగ్‌లో ఉండటం, అనుమానాస్పద లావాదేవీలు, చట్టపరమైన ఆదేశాలు. తదితరాలు ఇందుకు కారణం కావచ్చు. సమస్యను బట్టి, పరిష్కారం ఉంటుంది.

ముందుగా మీ బ్యాంకు మొబైల్ యాప్ లేదా నెట్ బ్యాంకింగ్ పోర్టల్‌ను పరిశీలించండి. అందులో మీ ఖాతాను నిలిపివేయడానికి కారణాలను పేర్కొంటుంది. ఒకవేళ విషయం స్పష్టంగా తెలియకపోతే, బ్యాంకు వినియోగదారుల సేవా కేంద్రానికి ఫోన్ చేయండి. దగ్గర్లో ఉన్న బ్యాంకు శాఖను సంప్రదించండి. ఖాతా ఎందుకు నిలిపివేయబడిందో విషయాన్ని బ్యాంకులు విభాగాల వారీగా నమోదు చేస్తాయి. కాబట్టి, కేవలం సాంకేతిక సమస్యలాంటి సాధారణ సమాధానాలతో సరిపెట్టుకోవద్దు. సరైన కారణం తెలుసుకుంటేనే అందుకు తగిన చర్యలు తీసుకునేందుకు వీలవుతుంది.

కేవైసీ సమస్య: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నిబంధనల ప్రకారం మీ ఖాతాదారు గురించి తెలుసుకోండి (కేవైసీ) పత్రాలు సరిగా లేకపోతే, ఖాతాలను బ్యాంకులు నిలిపివేస్తాయి. పాన్-ఆధార్ అనుసంధానం చేయకపోవడం, ఆధార్ వెరిఫికేషన్ పెండింగ్‌లో ఉండటం, మారిన చిరునామా, ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేయకపోవడం వీడియో లేదా సెల్ఫీ వెరిఫికేషన్ అసంపూర్తిగా ఉండటం దీనికి ప్రధాన కారణాలు. నిబంధనలు మారితే, ఎంత పాత ఖాతాలనైనా బ్యాంకులు నిలిపివేసే అవకాశం ఉంది.

పరిష్కారం: కేవైసీ సమస్య ఉంటే, ఏ పత్రాలు అవసరమో బ్యాంకును అడిగి తెలుసుకోండి. వారు అడిగిన పత్రాలను సమర్పించి, రసీదు తీసుకోండి. పత్రాలను ఆమోదించిన తర్వాత 2 నుంచి 5 పనిదినాల్లో ఖాతా పునరుద్ధరణ జరుగుతుంది.

లావాదేవీల్లో అనుమానం: గత లావాదేవీల సరళికి విరుద్ధంగా.. అకస్మాత్తుగా భారీ మొత్తంలో నగదు ఖాతాలో జమ కావడం, పదేపదే అధిక విలువగల బదిలీలు జరగడం వంటివి అనుమానాస్పద లావాదేవీలుగా పరిగణించి ఖాతాలను బ్లాక్ చేస్తారు. ఫ్రీలాన్సర్లు, ట్రేడర్లు, చిన్న వ్యాపార యజమానులు తరచూ ఈ సమస్యను ఎదుర్కొంటారు.

పరిష్కారం: ఇలాంటి సందర్భాల్లో వెంటనే స్పందించి, నిధుల మూలాన్ని, ఉద్దేశ్యాన్ని స్పష్టంగా బ్యాంకుకు తెలియజేయాలి. ఇన్వాయిస్‌లు, సేల్ డీడ్‌లు, శాలరీ స్లిప్పుల వంటి ఆధారాలను సమర్పించాలి. బ్యాంకులు మీ లావాదేవీల పట్ల స్పష్టతను కోరుకుంటాయి. కాబట్టి, అస్పష్టమైన సమాధానాలు ఇవ్వడం లేదా జాప్యం చేయడం వల్ల ఖాతా నిలిపివేత మరింత కాలం కొనసాగొచ్చు.

చట్టపరమైన ఆదేశాలు: ఆదాయపు పన్ను నోటీసు, కోర్టు ఆదేశాలు లేదా ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆర్డర్ కారణంగా ఖాతా బ్లాక్ అయితే, బ్యాంకు దానంతట అదే ఆంక్షలను తొలగించలేదు. ఖాతాలోని మొత్తం బ్యాలెన్స్‌ను లేదా కొంత మొత్తాన్ని మాత్రమే (ఉదాహరణకు, రికవరీ చేయాల్సిన మొత్తం) బ్లాక్ చేశారా అనేది చూసుకోండి. చాలాసార్లు వివాదాస్పద భాగాన్ని మాత్రమే ఫ్రీజ్ చేస్తారు. సంబంధిత అధికారుల నుంచి అనుమతి వచ్చాకే బ్యాంకు మీ ఖాతాను పునరుద్ధరిస్తుంది. ఇది కొంత సమయం తీసుకుంటుంది.

ఏం చేయాలి?

మీ ప్రాథమిక ఖాతా బ్లాక్ అయినప్పుడు, ప్రత్యామ్నాయంగా మీకున్న రెండో ఖాతాను ఉపయోగించండి.

✦ తాత్కాలికంగా మీ వేతనాన్ని వేరే ఖాతాకు బదిలీ చేయమని మీ సంస్థను కోరండి.

✦ మీరు మరో ఖాతాను తెరవడానికి లేదా నిర్వహించేందుకు అనుమతి ఉందో లేదో బ్యాంకును అడిగి తెలుసుకోండి.

✦ అన్ని నిబంధనలనూ పూర్తి చేసినప్పటికీ, బ్యాంకు ఖాతాను నిర్ణీత గడువు లోపు పునరుద్ధరించకపోతే, లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలి. అవసరాన్ని బట్టి, బ్యాంకింగ్ అంబుడ్స్‌మన్‌ను ఆశ్రయించాలి.

చాలా సందర్భాల్లో ఖాతా ఫ్రీజ్ కావడం అనేది నిబంధనలలో భాగమే కానీ, శిక్ష కాదు. సరైన కారణాన్ని గుర్తించి, కచ్చితమైన సమాచారాన్ని అందిస్తే.. ఖాతా వేగంగానే అందుబాటులోకి వస్తుంది.

కొత్త పథకం

చిన్న కంపెనీల్లో

దేశంలోని చిన్న కంపెనీలలో పెట్టుబడులు పెట్టడం ద్వారా, దీర్ఘకాలంలో సంపదను సృష్టించే లక్ష్యంతో అబాకస్ స్మాల్ క్యాప్ ఫండ్ అందుబాటులోకి వచ్చింది. బలమైన వ్యాపార నమూనా ఉండి, భవిష్యత్తులో మల్టీ-బ్యాగర్లుగా మారే సామర్థ్యం ఉన్నప్పటికీ మార్కెట్లో ఇంకా గుర్తింపు పొందని చిన్న కంపెనీలను ఎంచుకొని, ఇది మదుపు చేస్తుంది. సమర్థమైన యాజమాన్యం, లాభాలను ఆర్జించే సామర్థ్యం, మంచి ధరలలో లభించే షేర్లను మాత్రమే ఇది ఎంచుకుంటుంది. కేవలం వేగంగా పెరగడమే కాకుండా, మార్కెట్ హెచ్చుతగ్గులను తట్టుకోగల కంపెనీలపై దృష్టి పెడుతుంది. ప్రధానంగా ఎలక్ట్రానిక్స్ తయారీ, డిఫెన్స్, సెమీకండక్టర్, ట్రావెల్ వంటి రంగాలకు ప్రాధాన్యం ఇస్తుంది. మార్చి 12 వరకూ ఎన్ఎఫ్ఓ కొనసాగుతుంది. కనీస పెట్టుబడి రూ.500. స్మాల్ క్యాప్ షేర్లలో సహజంగానే నష్టభయం ఎక్కువగా ఉంటుంది. మార్కెట్ పెరిగేటప్పుడు ఎంత వేగంగా లాభాల్లోకి వస్తాయో.. పడిపోయేప్పుడు అంతే వేగంగా నష్టాల్లోకి వెళ్లిపోతాయి. కాబట్టి, దీన్ని తట్టుకునే వారికే ఇవి నప్పుతాయి. అదే సమయంలో అధిక రాబడికీ వీలుంటుంది. కనీసం 7 ఏళ్లకు మించి మదుపు చేయాలని అనుకున్నప్పుడే ఇలాంటి ఫండ్లను పరిశీలించాలి.

ప్రమాదంలో ఆర్థిక రక్ష

దేశంలో పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో పెట్టుకొని, టాటా ఏఐజీ జనరల్ ఇన్సూరెన్స్.. 'యాక్సిడెంట్ సూపర్ గార్డ్ ప్లస్' పేరుతో వ్యక్తిగత ప్రమాద బీమా పాలసీని తీసుకొచ్చింది. ఈ పాలసీని ప్రమాదవశాత్తూ మరణం, శాశ్వత పూర్తి వైకల్యం సంభవించినప్పుడు పాలసీదారులకు ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. ప్రమాదం వల్ల ఆసుపత్రిలో చేరినప్పుడు అయ్యే వైద్య ఖర్చులను చెల్లిస్తుంది. అనుకోని ప్రమాదాల సమయంలో వ్యక్తుల రుణ భారాన్ని తగ్గించేందుకు ఈఎంఐ ప్రొటెక్షన్, లోన్ షీల్డ్ వంటి ఆప్షనల్ కవర్‌లూ ఇందులో ఉన్నాయి. పిల్లల భవిష్యత్తు (చదువులు, పెళ్లి) ఖర్చులకూ ఇది ఆర్థిక రక్షణ కల్పిస్తుంది. ఈ పాలసీని వ్యక్తిగతంగానూ, జీవిత భాగస్వామి, పిల్లలతో కలిసి తీసుకోవచ్చు. 1-5 ఏళ్ల కాలపరిమితితో అందుబాటులో ఉంది. ఉద్యోగులకు ప్రీమియంలో ప్రత్యేక రాయితీ ఉంటుంది.

వైవిధ్యంగా ఉండేలా

ఈక్విటీలు, డెట్, బంగారం/వెండి, రీట్స్ ఇలా వివిధ తరహా పెట్టుబడుల్లో వైవిధ్యంగా మదుపు చేసే వినూత్నమైన పథకం.. క్యాపిటల్ మల్టీ అసెట్ అలకేషన్ ఫండ్ అందుబాటులోకి వచ్చింది. మార్కెట్ హెచ్చుతగ్గులు ఉన్నప్పుడు నష్టభయం తగ్గుతుంది. స్థిరమైన రాబడి వచ్చే అవకాశమూ ఉంటుంది. క్వాంటిటేటివ్ మోడల్స్‌పై ఆధారపడి ఈ ఫండ్ పెట్టుబడి వ్యూహం ఆధారపడి ఉంటుంది. మార్కెట్ పరిస్థితులను బట్టి, ఏ అసెట్ క్లాస్‌లలో ఎంత పెట్టుబడి పెట్టాలో నిర్ణయించుకుంటుంది. కనీసం రూ.5,000 (సిప్ రూ.1,000)తో మదుపు ప్రారంభించవచ్చు. ఎన్ఎఫ్ఓ మార్చి 9 వరకూ అందుబాటులో ఉంటుంది. కనీసం 3-5 ఏళ్లపాటు పెట్టుబడి కొనసాగించే వారికి ఇది అనుకూలం.

400 మందితో వైద్యసేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : హౌస్‌సర్జన్లు అందుబాటులో లేని కారణంగా కేజీహెచ్‌లో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు. కేజీహెచ్ నర్సింగ్ స్కూల్, బీఎస్సీ నర్సింగ్ కళాశాల, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో చదువుతున్న మొత్తం 400 మంది విద్యార్థినులను తీసుకున్నామన్నారు. వారితో మూడు షిఫ్టుల ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులను అత్యవసర వైద్య విభాగాల్లో నియమించామన్నారు. ఎక్కడా వైద్య సేవల్లో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ★ రాజమహేంద్రవరం కల్తీపాలు ఘటనకు సంబంధించి కేజీహెచ్‌లో మృతి చెందిన మనోహర్(6)కు గురువారం శవపరీక్ష చేసి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని డాక్టర్ వాణి తెలిపారు.

28న 'ఎఫ్ఎల్ఎన్ఏటీ' ప్రీ ఫైనల్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్షరాంధ్ర పథకం కింద వయోజనులకు నిర్వహించే ప్రీ ఫైనల్ 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్(ఎఫ్ఎల్ఎన్ఏటీ)'ను 28న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష రాసే వీలుంటుందన్నారు. అభ్యర్థులు వీలైనప్పుడు మూడు గంటల పాటు పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు అదే రోజు మూల్యాంకనం పూర్తి చేసి, ఫలితాలను అక్షరాంధ్ర యాప్‌లో నమోదు చేస్తారన్నారు. అర్హులైన ప్రతీ వయోజన విద్యార్థి పరీక్షకు హాజరుకావాలన్నారు. 15 ఏళ్లకు పైబడి, అధికారిక విద్యకు దూరమైన వయోజనులకు చదువు, లెక్కలు, జీవన నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2029 నాటికి జిల్లాలో సంపూర్ణ వయోజన అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

విచారణ అధికారి మార్పు

కార్పొరేషన్, న్యూస్‌టుడే: మహా విశాఖ నగర పాలక సంస్థలో నగర ప్రణాళికాధికారిగా విధులు నిర్వహించి, ఇటీవల ప్రభుత్వానికి సరెండర్ అయిన మీనాకుమారిపై గతంలో అనిశా నమోదు చేసిన కేసులో విచారణ అధికారిని మారుస్తూ మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి సురేష్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రభుత్వానికి తెలియజేయకుండా కొన్ని ఆస్తులు కొనుగోలు చేశారన్న అభియోగాలపై నమోదైన కేసు విచారణ అధికారిగా జీవీఎంసీ పట్టణ ప్రధాన ప్రణాళికాధికారి ఏ.ప్రభాకర్‌రావును గతంలో ప్రభుత్వం నియమించింది. ప్రభాకర్‌రావును మార్చాలని మీనాకుమారి రాసిన లేఖకు ప్రభుత్వం స్పందించింది . ఆయన స్థానంలో పట్టణ ప్రణాళిక విభాగం సంచాలకులు శ్రీనివాసులును నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి.

త్వరితగతిన 'ఐక్య కుటుంబ సర్వే'

నివాసితులతో మాట్లాడుతున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్

వన్‌టౌన్, న్యూస్‌టుడే : జిల్లా వ్యాప్తంగా జరుగుతున్న 'ఐక్య కుటుంబ సర్వే (యూఎఫ్ఎస్)'ను 28వ తేదీ నాటికి పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. గురువారం ఆయన తూర్పు జోన్‌లోని రామాలయం, గాంధీనగర్, సంజయ్‌గాంధీకాలనీ సచివాలయాల పరిధిలో జరిగిన సర్వే తీరును పరిశీలించారు. సర్వేకు పూర్తిస్థాయిలో సహకరించాలని, లేనిపక్షంలో సంక్షేమ పథకాల అమలుతో ఇబ్బందులు ఎదురవుతాయని నివాసితులకు అవగాహన కల్పించారు. ఇప్పటివరకు సర్వే ప్రారంభించని సచివాలయ ఉద్యోగులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 48వ వార్డులో ఓటరు జాబితాల మ్యాపింగ్ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. ఆయన వెంట సచివాలయాల కో-ఆర్డినేటర్ ఉషారాణి, ఎన్నికల విభాగం అధికారులు ఉన్నారు.

నేడు, రేపు ఏయూలో జాతీయ సదస్సు

గోడపత్రిక ప్రదర్శిస్తున్న వీసీ ఆచార్య రాజశేఖర్, తదితరులు

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో నేడు, రేపు శాస్త్రీయ పరిశోధనల పురోగతిపై జాతీయ సదస్సు నిర్వహిస్తామని వీసీ ఆచార్య రాజశేఖర్ తెలిపారు. గురువారం ఏయూ అకడమిక్ సెనేట్ మందిరంలో జరిగిన కార్యక్రమంలో సదస్సు గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... '27వ తేదీ ఉదయం 10 గంటలకు బీచ్ రోడ్డులోని ఏయూ కన్వెన్షన్ సెంటర్‌లో సదస్సు ప్రారంభమవుతుంది. దేశంలోని వివిధ వర్సిటీల నుంచి నిపుణులు, విద్యార్థులు హాజరవుతారు. రెండో రోజు ఏయూ పరిపాలన భవనం నుంచి సుమారు 3 వేల మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహిస్తాం. అలాగే ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టెస్ట్ ఫిజిక్ (మెన్) పోటీలు ఉంటాయి. వీటితో పాటు పలు కార్యక్రమాలు నిర్వహిస్తాం'' అని వీసీ పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏయూ క్రీడా విభాగం సంచాలకులు ఆచార్య విజయమోహన్ అంతర్జాతీయ విద్యార్థి వ్యవహారాల డీన్ ఆచార్య పాల్ డగ్లస్, సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య ఎం.వి.ఆర్.రాజు, రెక్టార్ ఆచార్య పి.కింగ్, ఆచార్య సంధ్య, ఆచార్య శైలజ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మత్స్య సంస్థల సందర్శన

వన్‌టౌన్, న్యూస్‌టుడే : కేంద్ర మత్స్య, పాడి, పశుసంవర్ధక శాఖల సహాయమంత్రి ఎస్.పి.సింగ్ బఘేల్ గురువారం విశాఖలోని సీఎంఎఫ్ఆర్ఐ, సీఐఎఫ్‌టీ మత్స్య సంస్థలను సందర్శించారు. అక్కడ అమలవుతున్న కార్యక్రమాలపై ఆరా తీశారు. కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ అధికారులు, శాస్త్రవేత్తలు లక్ష్మణరావు, జోకిజకుడన్, మధుసూదనరావు, శ్రీధర్, మీనా, రుషికేశ్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర మంత్రితో జిల్లా మత్స్యశాఖ అధికారులు, శాస్త్రవేత్తలు

నేడు యూసీసీ క్రికెట్ ఫైనల్స్

'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు అందుకుంటున్న అవినాష్

విశాఖక్రీడలు, న్యూస్‌టుడే: యూసీసీ క్రికెట్ పోటీల్లో భాగంగా శుక్రవారం ఏసీఏ-వీడీసీఏ అంతర్జాతీయ స్టేడియంలో గెలాక్సీ సీసీ జట్టు, వైజాగ్ కోల్ట్స్ జట్టు మధ్య ఫైనల్ పోరు జరుగుతుందని యూసీసీ అధ్యక్ష, కార్యదర్శులు మూర్తి, వెంకటేష్ తెలిపారు. గురువారం ఏసీఏ- వీడీసీఏ స్టేడియంలో జరిగిన తొలిమ్యాచ్‌లో గెలాక్సీ సీసీ జట్టు 6 వికెట్ల తేడాతో తూర్పుకోస్తా రైల్వే జట్టుపై గెలుపొందింది. తూర్పుకోస్తా రైల్వే జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 131 పరుగులు చేసింది. గెలాక్సీ సీసీ జట్టు 11.4 ఓవర్లలో 4 వికెట్లు కోల్పోయి 132 పరుగులు చేసింది. జట్టులో పి.అవినాష్ 63 పరుగులు చేసి 'మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్' అవార్డు సొంతం చేసుకున్నాడు. ★ రెండో మ్యాచ్‌లో వైజాగ్ కోల్ట్స్ జట్టు 7 పరుగుల తేడాతో కేవలైర్స్ సీసీ జట్టుపై విజయం సాధించింది. వైజాగ్ కోల్ట్స్ జట్టు 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 213 పరుగులు చేసింది. ఎస్.వి.రాహుల్ 74, అమోల్ 59 పరుగులు చేశారు. అనంతరం కేవలైర్స్ సీసీ జట్టు 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 205 పరుగులు చేసింది. జట్టులో కె.ఎస్.ఎస్.జయంత్ 82, కె.ఎస్.ఎన్.రాజు 64 పరుగులు చేశారు.

'ఆర్టీసీ ఆస్తుల ప్రైవేటీకరణ తగదు'

కార్పొరేషన్, న్యూస్‌టుడే : ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటు వ్యక్తులకు కట్టబెట్టడం సరికాదని ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ (ఈయూ) రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి పి.భానుమూర్తి అన్నారు. విద్యుత్తు బస్సుల పేరిట విలువైన ఆర్టీసీ ఆస్తులను ప్రైవేటీకరించడాన్ని నిరసిస్తూ గురువారం ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుణేకు చెందిన పినాకిల్ సంస్థకు 11 డిపోల పరిధిలోని 12 స్థలాలను కేటాయించాలన్న నిర్ణయం భవిష్యత్తులో ప్రమాదకరంగా మారుతుందన్నారు. విద్యుత్తు బస్సుల నిర్వహణ ఆర్టీసీయే కొనసాగించాలన్నారు. ఆందోళనలో సంఘం నాయకులు బి.కృష్ణమూర్తి, కె.శ్రీనివాసరావు, జి.తాతలు, కేఎస్ఎస్.మూర్తి, యూఎస్.నారాయణ, డీఎన్.మూర్తి, శుభాకర్, సీహెచ్.బాబు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎం కార్యాలయం వద్ద ఆందోళన చేస్తున్న ఈయూ నాయకులు

ప్రమాద బాధితులకు సత్వర సాంత్వన

ఆన్‌లైన్‌లో సేవల్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో హమీద్ పాషా

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కింద రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే చికిత్స, వివరాల ధ్రువీకరణ, ఇతర సహాయ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్టు కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అందుబాటులోకి తీసుకొచ్చిన టీఎంఎస్(ట్రాన్‌జెక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టం), ఈడీఏఆర్ (ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్టు) వ్యవస్థలను గురువారం ఆయన ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేసి, రోడ్డు ప్రమాద బాధితులకు సత్వరమే సాంత్వన చేకూర్చాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు ఆన్‌లైన్‌లో పీఎంజేఏవై కింద నమోదైన ప్రమాద బాధితుల వివరాలు తరచూ పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్ఐసీ జిల్లా ఇన్‌ఛార్జి హమీద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

మాదకద్రవ్యాల వినియోగంతో అనర్థాలు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: మాదకద్రవ్యాల వినియోగంతో అనేక అనర్థాలు ఎదురవుతాయని, ప్రతి ఒక్కరూ వాటికి దూరంగా ఉండాలని నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రతబాగ్చీ సూచించారు. గురువారం ఆర్టీసీ కాంప్లెక్స్ భవనంలోని సిటీ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో సీపీ పాల్గొన్నారు. మాదకద్రవ్యాల వినియోగంతో కలిగే నష్టాలపై అభ్యర్థులకు అవగాహన కల్పించారు. సమావేశంలో నిర్వాహక ప్రతినిధులు సీమా, విజయ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న సీపీ శంఖబ్రతబాగ్చీ, తదితరులు

ఉద్యోగుల సహకారంతో సంస్థ పురోగతి

ఉద్యోగుల్ని సత్కరించిన డీఆర్ఎం లలిత్‌బోహ్రా, తదితరులు

రైల్వేస్టేషన్, న్యూస్‌టుడే : ఏదైనా సంస్థ పురోగతి సాధించాలంటే, ఉద్యోగుల సహకారం తప్పనిసరి అని వాల్తేర్ డీఆర్ఎం లలిత్‌బోహ్రా అన్నారు. గురువారం స్థానిక శ్రీనివాస కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డీఆర్ఎం పాల్గొని, పదవీ విరమణ చేసిన రైల్వే ఉద్యోగుల్ని సత్కరించారు. అంకితభావంతో పని చేసిన ఉద్యోగుల కృషి మరువలేనిదన్నారు. ఈనెలలో 50 మంది రైల్వే ఉద్యోగులు పదవి విరమణ చేశారని డివిజనల్ పర్సనల్ అధికారి యూసుఫ్ కబీర్ తెలిపారు. కార్యక్రమంలో ఏడీఆర్ఎంలు శాంతారామ్, రామారావు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

పరిహారం అందజేత

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాద బాధితుల సహాయ కేంద్రం ద్వారా మంజూరైన పరిహారాన్ని గురువారం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ చేతుల మీదుగా పంపిణీ చేశారు. భీమిలి పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రాజేశ్వరి కుటుంబానికి రూ.2 లక్షలు, రోడ్డు ప్రమాదంలో గాయపడిన తరుణి, నారాయణ, సురేష్ కుటుంబాలకు రూ.50 వేలు చొప్పున పరిహారం అందించారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాల సందర్శన

కళాశాల అధ్యాపక బృందంతో గుజరాత్ ప్రతినిధులు

జగదాంబకూడలి, న్యూస్‌టుడే: గుజరాత్‌లోని అహ్మదాబాద్ నగరానికి చెందిన గుజరాత్ కామర్స్ కళాశాల అధ్యాపకులు గురువారం విశాఖ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సందర్శించారు. కళాశాల గదులు, ప్రయోగశాలలు, మౌలిక సదుపాయాలు పరిశీలించారు. విద్యార్థుల బోధన పద్ధతుల్ని ఆరా తీశారు. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ ఆర్.మంజులతో భేటీ అయి వివిధ అంశాలపై చర్చించారు. కళాశాల అభివృద్ధి చేపడుతున్న కార్యక్రమ వివరాలను ప్రిన్సిపల్ వివరించారు. గుజరాత్ కళాశాల ప్రిన్సిపల్ అరవింద్, అధ్యాపకులు హదీప్‌సింగ్, పటేల్ తదితరులు పాల్గొన్నారు.

ఏయూలో పోలీసుల పహారా

ఏయూప్రాంగణం, న్యూస్‌టుడే: ఏయూలో విద్యార్థి సంఘాల మధ్య నెలకొన్న వివాదాల నేపథ్యంలో వర్సిటీలో పోలీసు పహారా కొనసాగుతోంది. ఏయూ మెయిన్ గేటు, పరిపాలన భవనం, బాస్కెట్ బాల్ మైదానం తదితర ప్రాంతాల్లో పోలీసులు పర్యటిస్తూ క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. గురువారం ఏయూ మెయిన్ గేటు వద్ద సీఐటీయూ ఏర్పాటు చేసిన కార్యక్రమంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తుగా గేట్లు మూసివేశారు. విద్యార్థులు, ఉద్యోగుల ఐడీ కార్డులను పరిశీలించి లోపలకు అనుమతించారు.

(c) eenadu

గాజువాక

•గాజువాక •విశాఖ పశ్చిమం

వేదపండితులను సత్కరిస్తున్న ఉత్సవ కమిటీ ప్రతినిధులు

ఘనంగా వేద పండితుల సత్కార వేడుక

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : నెల్లిముక్కు గ్రామ దేవత పెంటమాంబ ఆలయ విగ్రహ, శిఖర ప్రతిష్ఠాపనోత్సవాలు గురువారంతో ముగిశాయి. ఈ సందర్భంగా వేద పండితులను ఉత్సవ కమిటీ ప్రతినిధులు, గ్రామ సంఘాల నాయకులు ఘనంగా సత్కరించారు. గొందేశి మహేశ్వరరెడ్డి, గొందేశి పెంటయ్య, పులి రమణారెడ్డి, యల్లేటి శ్రీను తెలిపారు.

'లక్ష్యానికి మించి జనసేన సభ్యత్వాలు'

గాజువాక, న్యూస్‌టుడే : జనసేన సభ్యత్వ నమోదును ఒక ఉద్యమంగా తీసుకెళ్తున్నట్లు ఆ పార్టీ పీఏసీ సభ్యుడు, గాజువాక ఇన్‌ఛార్జి కోన తాతారావు అన్నారు. గురువారం గాజువాకలో జనసేన ఆన్‌లైన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారంభించారు. గాజువాకలో ఇప్పటికే 16,500 క్రియాశీల సభ్యత్వాలు దాటాయని 25వేలు లక్ష్యంగా నిర్ణయించామన్నారు. నాయకులు గడసాల అప్పారావు, తిప్పల రమణారెడ్డి, గండం వెంకటరావు, గొలగాని గోపీచంద్, కరణం కనకారావు, రౌతు గోవింద్, వీరమహిళలు పాల్గొన్నారు.

సభ్యత్వ నమోదులో జనసేన నాయకులు

దువ్వాడ రెవెన్యూ గ్రామం

ఆమడ దూరంలో.. ఆస్తుల రిజిస్ట్రేషన్!

శివారు ప్రాంత ప్రజలకు ఇబ్బందులు

అగనంపూడి, న్యూస్‌టుడే: అధికారికంగా ఆస్తులను నమోదు (రిజిస్ట్రేషన్) చేసుకునేందుకు నగర శివారు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోంది. చెంతనే ఏర్పాటైన కార్యాలయంలో తమ గ్రామాల వివరాలను చేర్చక పోవడంతో దూరం వెళ్లక తప్పని పరిస్థితి. ఏళ్ల తరబడి ప్రభుత్వాలు మారుతున్నా ఈ సమస్యను పరిష్కారానికి ఎవరూ చొరవ తీసుకోకపోవడంతో ప్రజలు వ్యయప్రయాసలకు లోనవుతున్నారు.

★ గాజువాక రూరల్ మండల పరిధిలో అగనంపూడి, శనివాడలతో పాటు దువ్వాడ, తలారివానిపాలెం రెవెన్యూ గ్రామాలు ఉన్నాయి. ఇంతకుముందు ఈ నాలుగు గ్రామాలకు సంబంధించిన ఆస్తుల నమోదు సబ్బవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జరిగేది. 2007 అక్టోబరు 1న లంకెలపాలెంలో కొత్తగా మరో రిజిస్ట్రేషన్ కార్యాలయం ఏర్పాటయ్యాక మార్పులు చేశారు. అగనంపూడి, శనివాడలను లంకెలపాలెంలోకి చేర్చి దువ్వాడ, తలారివానిపాలెం రెవెన్యూ గ్రామాలను విస్మరించారు.

దీంతో ఆయా గ్రామాలతో పాటు రెవెన్యూ పరిధిలోకి వచ్చే మంగళపాలెం, అప్పికొండపాలెం, సెక్టార్ - 1 కాలనీల ప్రజలంతా ఆస్తుల నమోదుకు ఎప్పటిమాదిరిగా సబ్బవరం వెళ్లాల్సి వస్తోంది. దువ్వాడ రైల్వేస్టేషన్ అభివృద్ధి, వెడల్పరవ, నగరానికి పాడు గ్రామాలను కలుపుతూ విస్తరించిన రహదారుల కారణంగా ఇటీవల ఈ ప్రాంతంలో స్థిరాస్తి వ్యాపారం బాగా పుంజుకుంది.

ప్రతి నెలా సుమారుగా 50వరకు డాక్యుమెంట్లు నమోదవుతున్నాయి. వివాహాల నమోదు, ఈసీలు, ఆస్తుల విలువ ధ్రువపత్రాలు పొందే వారి సంఖ్య అధికంగానే ఉంటోంది.

అవస్థలు ఇవీ..

● దువ్వాడ, తలారివాని పాలెం శివారు గ్రామాలకు లంకెలపాలెం రిజిస్ట్రేషన్ కార్యాలయం ఆరు కిలోమీటర్ల దూరంలో ఉండగా సబ్బవరం చేరుకోవడానికి 20 కిలోమీటర్ల దూరం ప్రయాణించాల్సి వస్తోంది.

● ఈ ప్రాంతం నుంచి లంకెలపాలెం వెళ్లడానికి రవాణా సదుపాయాలు అందుబాటులో ఉండగా సబ్బవరానికి అలాంటి సౌకర్యాలు తక్కువగా ఉన్నాయి. ప్రైవేటు వాహనాలను ఆశ్రయించాల్సి రావడంతో తిప్పలు తప్పడం లేదు.

● సబ్బవరం కార్యాలయం విస్తీర్ణం పెద్దది కావడంతో రద్దీ ఎక్కువగా ఉంటోంది. దీంతో ఆస్తుల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో జాప్యం అనివార్యమవుతోంది.

ప్రభుత్వానికి ప్రతిపాదనలు..: దువ్వాడ పరిసర ప్రాంతాలను లంకెలపాలెంలోకి తీసుకొచ్చే అంశం పరిశీలనలో ఉంది. దీనిపై ఆ ప్రాంత ప్రజలు నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి. ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపుతాం. అనుమతి వస్తే స్థానికంగానే రిజిస్ట్రేషన్లు చేస్తాం. - ఎం.అప్పారావు, సబ్‌రిజిస్ట్రార్, లంకెలపాలెం

'పది'పై ప్రత్యేక గురి

అక్కిరెడ్డిపాలెం, న్యూస్‌టుడే: పదో తరగతిలో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలనే ఉద్దేశంతో మింది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి పెట్టారు. పాఠశాలలో ప్రస్తుతం 128 మంది పిల్లలు పదో తరగతి చదువుతున్నారు. ఇప్పటి వరకు జరిగిన పరీక్షల్లో సుమారు 30 మంది చదువులో వెనుకబడినట్లు గుర్తించారు. అందులో కొందరు కొన్ని సబ్జెక్టుల్లో మాత్రమే రాణించడం లేదు. సుమారు 16 రోజులు మాత్రమే పరీక్షలకు సమయం ఉండటంతో వెనుకబడిన వారికి ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. రాత్రి 7.30 వరకు పాఠశాలలోనే ఉంచుతున్నారు. నిత్యం ముగ్గురు ఉపాధ్యాయులు పిల్లలతో ఉంటారు. నిత్యం ఒక ఉపాధ్యాయులు తమ సొంత నిధులతో పిల్లలకు అల్పాహారం ఏర్పాటు చేస్తున్నారు. గురువారం ప్రత్యేక తరగతులను గాజువాక ఎంఈవో సునీత, హెచ్ఎం అంజనేయ ప్రారంభించి పిల్లలకు అల్పాహారం అందజేశారు. పాఠశాలకు మెరుగైన ఫలితాలు తెచ్చేందుకు హెచ్ఎం, ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఎంఈవో, పిల్లల తల్లిదండ్రులు అభినందించారు.

పిల్లలకు అల్పాహారం అందజేస్తున్న ఎంఈవో సునీత, హెచ్ఎం అంజనేయ, ఉపాధ్యాయులు

గోపాలపట్నంలో సినిమాలు: శ్రీనరసింహ: విష్ణువిన్యాసం ఎస్‌బీఐలో: స్క్రీన్-1: ఐ లవ్, స్క్రీన్-2: హే బల్వంత్, స్క్రీన్-3: నవాబ్ కేఫ్, స్క్రీన్-4: కపుల్ ఫ్రెండ్లీ

మేమున్నాం.. మీకు తోడుగా

సమయం: ఉ॥ 10 నుంచి మ॥ ఒంటి గంట మధ్య

గాజువాక: 98494 65088

పశ్చిమం (గోపాలపట్నం): 95428 96869

న్యూస్‌టుడే, గాజువాక, పెదగంట్యాడ

సమస్య: జగ్గు సెంటర్ నుంచి మాసగనర్ మీదుగా పెదగంట్యాడకు భారీ వాహనాలు విపరీతంగా తిరుగుతున్నాయి. దారిలో వెళ్లాలంటేనే భయమేస్తోంది. -అప్పాజీరావు, సీహెచ్ రాము, గాజువాక, **సమాధానం:** నిర్ణీత సమయాల్లో వాహనాలు తిరిగేలా చర్యలు చేపట్టాం. -హుస్సేన్, సీఐ

పెదగంట్యాడ, న్యూస్‌టుడే: ?: గాజువాక 66వ వార్డు సింహగిరికాలనీ, అంబేడ్కర్‌కాలనీ దారిలో చెత్తను ఏరేయకుకారోజు తరలించే ఏర్పాటు చేయాలి. -రామేశ్వరరావు, సింహగిరి కాలనీ, ✔: సిబ్బందికి తగిన ఆదేశాలిచ్చాం. -కిరణ్‌కుమార్, ఏఎంఓహెచ్

గోపాలపట్నం, న్యూస్‌టుడే: ?: జీవీఎంసీ 89వ వార్డు జనతాకాలనీలో పారిశుద్ధ్య పనులు సరిగా జరగడం లేదు. -మధు, జనతాకాలనీ ✔: ప్రత్యేక పారిశుద్ధ్య పనులు చేపడతాం. - గోపీ, శానిటరీ ఇన్‌స్పెక్టర్

?: జీవీఎంసీ 91వ వార్డు నాయుడుతోటలోని వైపులైను గోతులను పూడ్చలేదు. -రాజులక్ష్మి, గోపాలపట్నం ✔: రోడ్ల మరమ్మతులు చేపడతాం. - వెంకటలక్ష్మి, పనుల విభాగం డీఈ

డ్రైనేజీ పరిశీలన స్పందనకు సంస్థ

శ్రామికనగర్ (గాజువాక), న్యూస్‌టుడే : గాజువాక 70వ వార్డు ఎల్‌బీనగర్‌లో శిథిలావస్థకు చేరిన డ్రైనేజీ వ్యవస్థను జీవీఎంసీ పబ్లిక్ హెల్త్ విభాగం అధికారులు పరిశీలించారు. గురువారం 'ఈనాడు'లో 'మేమున్నాం మీకు తోడుగా'లో వచ్చిన వార్తకు ఏఎంఓహెచ్ డాక్టర్ కిరణ్‌కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అప్పారావు పరిశీలించి మురుగునీరు ముందుకు పారేలే చేశారు. ఇక్కడ సీసీడ్రైను నిర్మించనున్నట్లు తెలిపారు.

ప్రజాకోర్టులో గుణపాఠం తప్పదు : తెదేపా

గాజువాక, పెదగంట్యాడ, న్యూస్‌టుడే: హిందువుల మనోభావాలను దెబ్బతీస్తూ వైకాపా చేసిన పాపాలకు ప్రజలు తగిన బుద్ధి చెబుతారని తెదేపా విశాఖ పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు పులి రమణారెడ్డి అన్నారు. పెదగంట్యాడ తెదేపా కార్యాలయంలో గురువారం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కల్తీ నెయ్యితో తిరుమల శ్రీవారి ప్రసాదాన్ని అపవిత్రం చేశారని, ప్రజా కోర్టులో తగిన గుణపాఠం తప్పదని పేర్కొన్నారు. నాయకులు నమ్మి అప్పారావు, శ్రీమన్నారాయణ, పెద్దిరెడ్డి శ్రీను, పెద్దిరెడ్డి రమణ తదితరులు పాల్గొన్నారు.

గోడపత్రిక ఆవిష్కరిస్తున్న తెదేపా బీసీసెల్ ప్రతినిధులు

బీసీసెల్ ప్రతిఘటన..: కల్తీ నెయ్యి వ్యవహారంలో బీసీసెల్ ఆధ్వర్యంలో ప్రజలకు వాస్తవాలను తెలియజేస్తామని గాజువాక తెదేపా బీసీసెల్ అధ్యక్షుడు తమిరెడ్డి శివప్రసాద్ అన్నారు. గురువారం గాజువాక పార్టీ కార్యాలయంలో 'మహాపాపం' గోడపత్రికను ఆవిష్కరించారు. నాయకులు దొడ్డి సత్యారావు, పలువురు తెలుగు మహిళా సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు స్వయం సమృద్ధి సాధించాలి

కూర్మన్నపాలెం, న్యూస్‌టుడే: మహిళలు స్వయం సమృద్ధి సాధించేందుకు అవసరమైన మార్గదర్శకాలను అందిస్తామని జిల్లా మాజీ సైనికుల సంక్షేమ అధికారి వింగ్ కమాండర్ చంద్రశేఖర్ అన్నారు. గురువారం ఉక్కునగరంలో వైజాగ్ స్టీల్ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో 'జిల్లా సైనిక్ బోర్డు సేవలు ఇంటి వద్దకే' పేరుతో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ అధికారి ఉమామహేశ్వరరావు, వీఎస్ఈడబ్ల్యూఏ అధ్యక్షులు మోహన్‌రావు, కార్యదర్శి బి.మహేష్, వైజాగ్ ఫెడరేషన్ అధ్యక్షులు నరసింహరావు, జిల్లా సైనిక బోర్డు సిబ్బంది గౌరీ, శ్రావణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న వీరజవాన్ల సతీమణులు, మహిళలు

చదరంగ పోటీలకు కిరణ్‌గణేష్ ఎంపిక

కిరణ్‌గణేష్‌ను అభినందిస్తున్న విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్

కూర్మన్నపాలెం(దువ్వాడ), న్యూస్‌టుడే : జేఎన్‌టీయూ-జీవీ తరఫున దక్షిణ జోన్ అంతర్ విశ్వవిద్యాలయ చదరంగం ఛాంపియన్‌షిప్ పోటీలకు విజ్ఞాన్ ఇంజినీరింగ్ కళాశాలలో మూడో ఏడాది చదువుతున్న కిరణ్‌గణేష్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో క్రీడాకారుడిని కళాశాల ప్రిన్సిపల్ జె.సుధాకర్ అభినందించారు.

పేద కుటుంబాలకు సాయం

అగనంపూడి, న్యూస్‌టుడే : అగనంపూడి పరిధిలో వివిధ కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రెండు నిరుపేద కుటుంబాలకు పెదమడక చారిటబుల్ ట్రస్టు సాయం అందించింది. గురువారం ఆయా కుటుంబీకులకు ఇళ్లకు వెళ్లి నెలకు సరిపడా నిత్యావసర సరకులు అందించారు. ట్రస్టు వ్యవస్థాపకుడు గుడె సుశీలగజేంద్రరావు, అధ్యక్షుడు ఎం.మస్తానరెడ్డి, ప్రతినిధులు పట్ట రామఅప్పారావు, గండోళి నర్సింగరావు, శీరంశెట్టి గోవిందరావు తదితరులు పాల్గొన్నారు.

పద్మనాభుడి కల్యాణోత్సవాలకు అంకురార్పణ

పద్మనాభం, న్యూస్‌టుడే: పద్మనాభం క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ అనంత పద్మనాభ స్వామివారి వార్షిక తిరు కల్యాణోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఈ మేరకు గ్రామంలోని సామాజిక వేదిక వద్ద గురువారం రాత్రి వైదికులు విష్వక్సేన తదితర పూజలు చేపట్టారు. అనంతరం కల్యాణ వేదిక ఏర్పాటు కోసం పుట్ట బంగారం తీసుకొచ్చారు

చైతన్యనగర్‌లో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ

గాజువాక, న్యూస్‌టుడే: నిత్యం ట్రాఫిక్ రద్దీతో కిటకిటలాడే జాతీయ రహదారి చైతన్యనగర్ విద్యాసంస్థల కూడలిలో ఎట్టకేలకు ట్రాఫిక్ పోలీసులు క్రమబద్ధీకరణకు చర్యలు చేపట్టారు. అన్ని విద్యాసంస్థలు ఒకే చోట ఉండడం, ప్రస్తుతం ఇంటర్ పరీక్షలు జరుగుతున్న తరుణంలో రోజూ ఉదయం, మధ్యాహ్నం వాహనాల తాకిడితో కిక్కిరిసి ఉంటోంది. దీంతో ట్రాఫిక్ సీఐ హుస్సేన్, ఎస్ఐలు గురువారం రంగంలోకి దిగి పరిస్థితిని చక్కదిద్దారు. వాహనాల పార్కింగ్‌కు ప్రత్యామ్నాయ చోటు కల్పించడంతో రద్దీ తగ్గింది.

ఆసుపత్రి ప్రాంగణంలో శునకాల బెడద

సింధియా (నెహ్రూనగర్), న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతం 60వ వార్డు గుల్లలపాలెం ఎల్ఈఐదూ ఆవరణలో శునకాల బెడద ఎక్కువగా ఉంది. నిత్యం ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు రోగులు వస్తుంటారు. అలాగే ప్రతి బుధవారం, శనివారం రోజుల్లో చంటి పిల్లలు, గర్భిణులు ప్రత్యేక టీకాల కోసం వస్తుంటారు. శునకాలతో రోగులు బెంబేలెత్తుతున్నారు.

దర్పణం

చెట్టు చుట్టేస్తోంది..

ఫోకస్

కరస, న్యూస్‌టుడే : కంచరపాలెం మార్కెట్ ప్రాంతంలో ఓ ట్రాన్స్‌ఫార్మర్‌ను అల్లుకున్న ఓ చెట్టు ఆక్రమిస్తోంది. ఆ ప్రాంతంలో జనసంచారం కూడా ఎక్కువగానే ఉంటుంది. విద్యుత్తు తీగలకు అడ్డుగా ఉన్నాయని చెట్ల కొమ్మలు తొలగిస్తుంటారు. అలాగే ఈ చెట్టు కూడా తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

బస్సుల కోసం తప్పని నిరీక్షణ

సింధియా, న్యూస్‌టుడే: ఇంటర్ విద్యార్థులు ఉదయాన్నే ఇంటి నుంచి పరీక్ష కేంద్రాలకు వస్తున్నారు. మధ్యాహ్నం 12 గంటలకే పరీక్ష పూర్తయి బస్‌స్టాపులకు చేరుకుంటున్నారు. ఆ సమయాల్లో బస్సులు ఉండటం లేదు. సింధియా వైపు గాని, గాజువాక వైపుగాని వెళ్లడానికి సుదీర్ఘ నిరీక్షణ తప్పడం లేదు. పరీక్షల సమయంలో అయినా బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నారు.

క్లిక్ క్లిక్

కొండపై సీసీరోడ్డు నిర్మాణం

జీవీఎంసీ 62వ వార్డు ఎన్టీఆర్ కాలనీ కూడలి నుంచి కొండపై కనక దుర్గమ్మ అమ్మవారి ఆలయం వైపుగా కొత్త రోడ్డు నిర్మించారు. దీనిపై 'ఈనాడు'లో పలుమార్లు కథనాలు వచ్చాయి. ఎమ్మెల్యే గణబాబు చొరవతో కొండపైకి కొత్తగా సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టారు. రూ.13 లక్షలతో 150 మీటర్ల మేర సీసీ రోడ్డు వేశారు. ఆ పనులను తెదేపా వార్డు అధ్యక్షులు మాలినాయుడు పార్టీ శ్రేణులతో కలిసి గురువారం పరిశీలించారు. -న్యూస్‌టుడే, మల్కాపురం

ఈనాడు కథనానికి స్పందన

కనకరాజుని యువత ఆదర్శంగా తీసుకోవాలి

మల్కాపురం, న్యూస్‌టుడే : అథ్లెటిక్స్‌లో రాణిస్తూ 72 ఏళ్ల వయసులోనూ బంగారు పతకాలను సాధిస్తున్న ఆకుల కనకరాజుని యువత ఆదర్శంగా తీసుకోవాలని షిప్‌యార్డు డిగ్రీ ఎయిడెడ్ కళాశాల ప్రిన్సిపల్ బి.సర్వేశ్వరరావు అన్నారు. షిప్‌యార్డు డిగ్రీ కళాశాలలో గురువారం కనకరాజుని సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కనకరాజుని సత్కరిస్తున్న షిప్‌యార్డు డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ సర్వేశ్వరరావు

ఘనంగా అభయాంజనేయ పరస

పెదగంట్యాడ, న్యూస్‌టుడే : జీవీఎంసీ 76వ వార్డు రిక్షా కాలనీలో అభయాంజనేయ ఆలయ వార్షికోత్సవం పురస్కరించుకుని గురువారం సాయంత్రం పరస నిర్వహించారు. ఉదయం నుంచి భక్తుల తాకిడితో ఆలయం కిటకిటలాడింది. సాయంత్రం పలు సాంస్కృతిక, వినోదాత్మక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఉత్సవ కమిటీ సభ్యులు సహాయ సహకారాలు అందజేశారు.

కేంద్రమంత్రికి సత్కారం

పాతకర్నవానిపాలెం (గాజువాక), న్యూస్‌టుడే : విశాఖ నగరానికి వచ్చిన కేంద్రమంత్రి ఎస్‌పీ సింగ్ బఘేల్‌ను గురువారం రాత్రి జిల్లా భాజపా అధ్యక్షుడు పరశురామరాజు, గాజువాక కన్వీనర్ కరణంరెడ్డి నర్సింగరావులు ఘనంగా సత్కరించారు. విశాఖ విమానాశ్రయంలో ఆయనకు వీడ్కోలు పలికారు. విశాఖ జిల్లాలో మత్స్యకారుల పెండింగ్ సమస్యలు, జెట్టీ అంశాలపై చర్చించినట్లు వీరు తెలిపారు.

కార్యదర్శుల పదోన్నతులకు చర్యలు తీసుకోవాలి

సింధియా, న్యూస్‌టుడే : సచివాలయాల్లో కార్యదర్శుల విధులపై ఒత్తిడి తగ్గించేందుకు గవర్నింగ్ బాడీతో సమన్వయం చేయాల్సిన అవసరం ఉందని ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు అన్నారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీలో జరిగిన గ్రామ వార్డు సచివాలయాల పనితీరు మార్పుపై జరిగిన చర్చలో పాల్గొని ప్రసంగించారు. గ్రామం, కాలనీ పేరు ఒకచోట ఉంటే సచివాలయం మరో చోట ఉంటున్నాయని, ఈ గందరగోళానికి తెరతీయాలని సూచించారు. గ్రామ వార్డు కార్యదర్శులకు పదోన్నతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కోరారు.

అసెంబ్లీలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గణబాబు

క్రీడామైదానానికి వెలుగులు

ఎన్ఏడీకూడలి, న్యూస్‌టుడే : గోపాలపట్నంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడామైదానం అభివృద్ధి పనుల్లో భాగంగా విద్యుత్తు దీపాలను మైదానం చుట్టూ ఏర్పాటు చేశారు. అవి వెలుగుతుండటంతో ఆ ప్రాంగణం కొత్త వెలుగులతో కళకళలాడుతోంది.

గోపాలపట్నం క్రీడామైదానంలో వెలుగుతున్న దీపాలు

గోడ కూలుస్తున్న సిబ్బంది

ఆక్రమణల తొలగింపు

సింధియా, న్యూస్‌టుడే: జీవీఎంసీ 59వ వార్డు ములగాడ హౌసింగ్ కాలనీ ప్రవేశించే మార్గంలో ప్రధాన గెడ్డ ఆక్రమణకు గురవుతోందని పలు వర్గాలు ఫిర్యాదు చేయడంతో గురువారం ములగాడ తహసీల్దార్ కార్యాలయం సిబ్బంది వాటిని తొలగించారు. అయితే తొలగింపులు పూర్తిస్థాయిలో జరగలేదని.. నామమాత్రంగా చేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ములగాడ ఆర్ఐ దివ్య, సిబ్బంది పాల్గొన్నారు.

చురుగ్గా ఆర్వోబీ పనులు

పిల్లర్ల వద్ద జరుగుతున్న పనులు

అక్కిరెడ్డిపాలెం(ఆటోనగర్), న్యూస్‌టుడే : ఆటోనగర్ డీ బ్లాక్ వద్ద రైల్వే క్రాసింగ్ సమస్య తీరే రోజులు దగ్గర పడుతున్నాయి. ఆర్వోబీ పనులు చురుగ్గా జరుగుతుండడంతో జూన్‌లో అందుబాటులోకి వస్తుందని పారిశ్రామికవేత్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడ ఒకసారి గేటు పడితే సుమారు 20 నిమిషాల వరకు వందలాది వాహనాలు నిలిచిపోతాయి. రైల్వే వారు సుమారు 10 ఏళ్ల క్రితం ఆర్వోబీ నిర్మాణం పూర్తిచేశారు. క్రాసింగ్ నుంచి ఇరువైపులా రోడ్డుకి వంతెనను అనుసంధానం చేయకపోవడంతో సమస్య తీరలేదు. కేంద్ర ప్రభుత్వం సేతుబంధు పథకంలో ఆటోనగర్ వంతెన నిర్మాణానికి రూ.17.23 కోట్ల నిధులు కేటాయించింది. పనులు ప్రారంభమైనప్పటికీ పలు కారణాలతో ఆలస్యమవుతూ వచ్చాయి. ప్రస్తుతం పనులు చురుగ్గా జరుగుతున్నాయి.

ఓవైపు దాదాపు చివరి దశలో నిర్మాణం

నాలుగు నెలల్లో అందుబాటులోకి....: ఎటువంటి ఆటంకాలు లేకుండా పనులు జరిగితే నాలుగు నెలల్లో ఆర్వోబీ పనులు పూర్తిచేస్తామని గుత్తేదారు హామీ ఇచ్చారని ఇటీవల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఏపీ ఐఐసీ కమిషనర్ కిశోర్ ప్రకటించారు. దీంతో పారిశ్రామికవేత్తలు హర్షం వ్యక్తం చేశారు. అవకాశం ఉంటే మరింత ముందుగా అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నం చేస్తామని ఆ రోజు కిశోర్ పేర్కొన్నారు. పనులు త్వరితగతిన జరుగుతుండడంతో జూన్‌లో ఆర్వోబీ అందుబాటులోకి వచ్చే అవకాశం ఉంది.

ప్రకటన

ఇందుమూలంగా యావన్మంది ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా నా క్లయింటు V. LAKSHMI, W/o. V.S.S.S. Rama Chandra Murthy on 25-2-2026 సాయంకాలం సుమారు 6.30 గం.లకు కూర్మన్నపాలెం నుండి స్టీల్‌ప్లాంట్‌కు ఆటోలో ప్రయాణించుచుండగా తన దగ్గర ఉన్న సంచి Misplace అయినది. అందలి తమ భూమి తాలూకా ఒరిజినల్ DOCUMENT NO. 246/1985, Urban Development Authority, Visakhapatnam. కావున ఎవరికయినా దొరికినయెడల క్రింద ఉదహరించిన అడ్రస్‌కు తెలియజేయవలసినదిగా సవినయంగా విన్నవించుకుంటున్నాం.

T. KANTHA RAO M.B.A; LLM
Advocate
26-50-20, Opp. SFS School,
Chinagantyada, Kanithi Road, Gajuwaka,
Visakhapatnam-530026

ప్రజా పనుల నాణ్యతలో రాజీలేదు

సింధియా, న్యూస్‌టుడే: పారిశ్రామిక ప్రాంతంలో జరుగుతున్న ప్రజాపనుల్లో రాజీ పడేదిలేదని జీవీఎంసీ వర్క్స్ విభాగం ఈఈ ప్రసన్న తెలిపారు. ఇటీవల ఏడు వార్డుల్లో వర్క్ ఇన్‌స్పెక్టర్లు క్షేత్రస్థాయిలో సజావుగా విధులు నిర్వహించడం లేదని స్థానికులు అధికారుల దృష్టికి తెచ్చినా స్పందనలేకపోవడంతో ఈఈ ప్రసన్న గురువారం స్థానిక వర్క్ ఇన్‌స్పెక్టర్లను హెచ్చరించారు. నాణ్యతను స్థానికులు కూడా పర్యవేక్షించాలని పేర్కొన్నారు.

ధ్యానంతో మానసిక రుగ్మతలు దూరం

గోపాలపట్నం(ఆర్.ఆర్.వి.పురం), న్యూస్‌టుడే: జీవీఎంసీ 92వ వార్డు వెంకటాపురం గ్రామంలో ఓంశాంతి బ్రహ్మకుమారీస్ ఆధ్వర్యంలో రాజయోగ ధ్యానకేంద్రాన్ని పశ్చిమ జనసేన నాయకులు బెహరా భాస్కరరావు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ధ్యానం చేయడం ద్వారా మానసిక రుగ్మతలు దూరమవుతాయన్నారు. కార్యక్రమంలో సోమేశ్వరి, జ్యోతి, విశ్వనాథం, జనసేన నాయకులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న బెహరా భాస్కరరావు

28న 'ఎఫ్ఎల్ఎన్ఏటీ' ప్రీ ఫైనల్

వన్‌టౌన్, న్యూస్‌టుడే: కేంద్ర ప్రభుత్వం ప్రాయోజిత ఉల్లాస్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన అక్షరాంధ్ర పథకం కింద వయోజనులకు నిర్వహించే ప్రీ ఫైనల్ 'ఫౌండేషనల్ లిటరసీ అండ్ న్యూమరసీ అసెస్‌మెంట్ టెస్ట్(ఎఫ్ఎల్ఎన్ఏటీ)'ను 28న జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తామని కలెక్టర్ హరేంధిరప్రసాద్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఆన్‌లైన్‌లో పరీక్ష రాసే వీలుంటుందన్నారు. అభ్యర్థులు వీలైనప్పుడు మూడు గంటలపాటు పరీక్ష రాయాల్సి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు అదే రోజు మూల్యాంకనం పూర్తి చేసి, ఫలితాలను అక్షరాంధ్ర యాప్‌లో నమోదు చేస్తారన్నారు. అర్హులైన ప్రతీ వయోజన విద్యార్థి పరీక్షకు హాజరుకావాలన్నారు. 15 ఏళ్లకు పైబడి, అధికారిక విద్యకు దూరమైన వయోజనులకు చదువు, లెక్కలు, జీవన నైపుణ్యాలు అందించడమే లక్ష్యంగా కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. 2029 నాటికి జిల్లాలో సంపూర్ణ వయోజన అక్షరాస్యత సాధించడమే లక్ష్యమని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రమాద బాధితులకు సత్వర సాంత్వన

వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రధానమంత్రి జన ఆరోగ్య యోజన (పీఎంజేఏవై) కింద రోడ్డు ప్రమాద బాధితులకు తక్షణమే చికిత్స, వివరాల ధ్రువీకరణ, ఇతర సహాయ ప్రక్రియను వేగంగా పూర్తి చేయడమే లక్ష్యంగా చర్యలు చేపట్టినట్టు కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిరప్రసాద్ తెలిపారు. ఈ మేరకు అందుబాటులోకి తీసుకొచ్చిన టీఎంఎస్(ట్రాన్‌జెక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టం), ఈడీఏఆర్ (ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్టు) వ్యవస్థలను గురువారం ఆయన ఆన్‌లైన్‌లో ప్రారంభించారు. ఆసుపత్రి సిబ్బంది, పోలీసులు, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బంది సమన్వయంతో పని చేసి, రోడ్డు ప్రమాద బాధితులకు సత్వరమే సాంత్వన చేకూర్చాలని కలెక్టర్ సూచించారు. జిల్లా అధికారులు ఆన్‌లైన్‌లో పీఎంజేఏవై కింద నమోదైన ప్రమాద బాధితుల వివరాలు తరచూ పరిశీలించాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎన్ఐసీ జిల్లా ఇన్‌ఛార్జి హమీద్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లో సేవల్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ హరేంధిరప్రసాద్, చిత్రంలో ఎన్ఐసీ జిల్లా ఇన్‌ఛార్జి హమీద్ పాషా

400 మందితో వైద్యసేవలు

వన్‌టౌన్, న్యూస్‌టుడే : హౌస్‌సర్జన్లు అందుబాటులో లేని కారణంగా కేజీహెచ్‌లో వైద్య సేవలకు ఎలాంటి అంతరాయం లేకుండా తగిన చర్యలు తీసుకున్నామని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఐ.వాణి తెలిపారు. కేజీహెచ్ నర్సింగ్ స్కూల్, బీఎస్సీ నర్సింగ్ కళాశాల, ప్రైవేటు నర్సింగ్ కళాశాలల్లో చదువుతున్న మొత్తం 400 మంది విద్యార్థినులను తీసుకున్నామన్నారు. వారితో మూడు షిఫ్టుల ద్వారా రోగులకు వైద్య సేవలు అందిస్తామని చెప్పారు. బీఎస్సీ నర్సింగ్ విద్యార్థినులను అత్యవసర వైద్య విభాగాల్లో నియమించామన్నారు. ఎక్కడా వైద్య సేవల్లో ఇబ్బందులు తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు.

★ రాజమహేంద్రవరం కల్తీపాలు ఘటనకు సంబంధించి కేజీహెచ్‌లో మృతి చెందిన మనోహర్(6)కు గురువారం శవపరీక్ష చేసి, మృతదేహాన్ని బంధువులకు అప్పగించామని డాక్టర్ వాణి తెలిపారు.

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి., No. H. 948

ప్రధాన కార్యాలయం : మ్యూజియం రోడ్డు, గవర్నరుపేట, విజయవాడ-2.
ఫోన్స్ : 0866-2433379, 2436365

మహాజనసభ మీటింగు నోటీసు
('ఏ' తరగతి సభ్యులకు మాత్రమే)

ది గాంధి కో-ఆపరేటివ్ అర్బన్ బ్యాంకు లి. No. H. 948 మ్యూజియం రోడ్డు, గవర్నరు పేట, విజయవాడ వారి మహాజనసభ సమావేశము ది.**15-03-2026, ఆదివారము, ఉదయం గం॥ 10-30 ని॥లకు అమ్మ కళ్యాణమండపము, మొగల్‌రాజపురం, విజయవాడ-10** నందు ఈ దిగువ ఉదహరించిన అంశములను చర్చించుటకు ఏర్పాటు చేయడమైనది. కావున ఈ బ్యాంకు 'ఏ' తరగతి సభ్యత్వం గల సభ్యులందరు మహాజన సభలో పాల్గొని సభను జయప్రదం చేయవలసినదిగా కోరడమైనది.

చర్చనీయాంశములు :

1) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన సభ్యత్వములను, వాపసు చేయబడిన సభ్యత్వములను ఆమోదించుట.
2) పాలకవర్గము వారిచే మంజూరు చేయబడిన ఋణములను ఆమోదించుట.
3) వాయిదా మీరిన బకాయిదారుల జాబితాను సమీక్షించుట.
4) 2026-27 ఆర్థిక సం॥నకు బ్యాంకు ఆడిట్ చేయుటకు ఆడిటర్స్‌ను నియమించుట మరియు వారి ఫీజులను నిర్ణయించుట.
5) RBI నిబంధనల మేరకు డివిడెండ్ సమీకరణ నిధి (Dividend equalization Fund) నుండి రిజర్వు నిధి (Reserve Fund) కి బదిలీ చేసిన మొత్తాన్ని ఆమోదించుట.
6) ఖాతాదారుల నుండి వసూలు చేసే వార్షిక సేవా రుసుమును ఆమోదించుట.
7) ఛైర్మన్ గారి అనుమతితో ప్రవేశపెట్టబడు ఇతర విషయములు.

విజయవాడ, తేది:25-02-2026
ఎమ్.బి. పద్మిని, సి.ఇ.ఓ **వేమూరి వెంకట్రావు (చిన్ని)**, ఛైర్మన్

గమనిక : 1) ఎజెండాలోని అంశములపై వివరణ మెటీరియల్ ది.08-03-2026 నుండి బ్యాంకు బ్రాంచీల నందు అందుబాటులో ఉంచబడును.
2) సభ్యులు బ్యాంకు జారీచేసిన గుర్తింపు కార్డులతో హాజరు కావలసినదిగా కోరడమైనది.

(c) eenadu

పదో తరగతి విద్యార్థులారా
సందేహాలుంటే సంప్రదించండి

న్యూస్‌టుడే, విజయనగరం విద్యావిభాగం

పదో తరగతి పబ్లిక్ పరీక్షలు మార్చి 16 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది ప్రశ్నపత్రంలో కొన్ని మార్పులు చేశారు. హిందీ సిలబస్ కూడా మారింది. నమూనా ప్రశ్నపత్రాలు, మారిన సిలబస్ నేపథ్యంలో ఎలాంటి సందేహాలున్నా నేరుగా సబ్జెక్టు నిపుణులతో మాట్లాడే అవకాశాన్ని 'ఈనాడు' కల్పిస్తోంది. మీరు చేయాల్సిందల్లా ఒక్క ఫోన్ కాల్ మాత్రమే.

నేడు 'ఈనాడు-విద్యాశాఖ' ఆధ్వర్యంలో ఫోన్‌ఇన్

సంప్రదించాల్సిన నంబర్లు..

★ తెలుగు	ఎన్.శ్రీనివాసరాజు	94411 63113
★ హిందీ	కిరణ్‌కుమార్ మిశ్రా	94413 05260
★ ఆంగ్లం	ఎస్.నాగరాజు	94405 99788
★ గణితం	జీవీబీఎస్ఎన్ రాజు	94900 26834
★ భౌతికశాస్త్రం	బి.మధుకుమార్	79891 67689
★ జీవశాస్త్రం	జి.సన్యాసినాయుడు	94900 09294
★ సాంఘికశాస్త్రం	ఎం.హరికృష్ణ	95818 25986

తేదీ: 27.02.26 (శుక్రవారం)
సమయం: ఉదయం 10-12 గంటల వరకు

28న జడ్పీ స్థాయీ సంఘ సమావేశాలు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: జిల్లా పరిషత్తు స్థాయీ సంఘ సమావేశాలు ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు జడ్పీ సీఈవో బి.వి.సత్యనారాయణ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులు హాజరు కావాలని కోరారు.

మసీదులకు అంతరాయం లేకుండా విద్యుత్తు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: పవిత్ర రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లిం సోదరులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ ఎస్.రాంసుందర్‌రెడ్డి సూచించారు. ప్రార్థనలు చేసే ఉద్యోగులు, సిబ్బంది కార్యాలయాల నుంచి గంట ముందుగానే వెళ్లేందుకు అనుమతించాలని పేర్కొన్నారు. మసీదులు, ప్రార్థనా మందిరాలు, వారి నివాస ప్రాంతాలకు అంతరాయం లేకుండా విద్యుత్తు అందించాలని, ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని ఆదేశించారు.

విధులకు డుమ్మా కుదరదు

విజయనగరం విద్యావిభాగం: జిల్లాలో పదో తరగతి పరీక్షల నిర్వహణకు సీఎస్, డీవోలను నియమిస్తూ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈసారి అవసరమైన యంత్రాంగాన్ని కేంద్రీకృత విధానంలోనే నియమించారు. లీప్ యాప్ ద్వారా వీరికి ఉత్తర్వులు పంపనున్నారు. టీఐఎస్(టీచర్స్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్)లో పొందుపర్చిన సమాచారం ఆధారంగా ఉపాధ్యాయుల సర్వీసు, పాఠశాల నుంచి పరీక్ష కేంద్రాల మధ్య దూరాన్ని ప్రాతిపదికగా తీసుకుని ఎంపిక చేశారు.

సెలవులో ఉంటేనే..: ఈసారి 60 ఏళ్లు దాటినవారు, వైద్య, దీర్ఘకాలిక సెలవులో ఉన్నవారు, దివ్యాంగులకు మినహాయింపు ఇచ్చారు. ఇంకెవరైనా మిగిలిపోతే.. ఎంఈవో, డిప్యూటీ డీఈవో లాగిన్లలో ఆధారాలు సమర్పించిన మేరకు వెసులుబాటు కల్పించారు. ఈ మధ్యకాలంలో ఏవైనా ఇబ్బందులున్నా.. వివాహాలు జరిగినా.. వెంటనే తెలియజేయాలని డీఈవో మాణిక్యం నాయుడు తెలిపారు. సీఎస్, డీవోలకు శుక్రవారం శిక్షణ ఇవ్వనున్నామని, కలెక్టరేట్ సమావేశమందిరంలో ఏర్పాట్లు చేశామన్నారు. ప్రశ్నపత్రాలను పోలీసు స్టేషన్లలో అందించడం, ఏ రోజుకారోజు సమాధాన పత్రాలను తపాలా శాఖకు అందిస్తారన్నారు. వీరికి తోడుగా కస్టోడియన్లు కూడా ఉంటారన్నారు.

292 మంది నియామకం: జిల్లాలో 119 కేంద్రాల్లో పరీక్షలు జరగనున్నాయి. వీటికి ముఖ్య పర్యవేక్షకుడు(సీఎస్), డిపార్ట్‌మెంట్ అధికారి(డీవో) ఒక్కొక్కరు చొప్పున 238 మందిని నియమించారు. వీరు కాకుండా అదనంగా 54 మందిని కేటాయించారు. వారందరికీ శిక్షణ ఇచ్చేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధమవుతోంది.

మాకెందుకు ఈ నిబంధనాలు!

గిరి శిఖర రోడ్లకు అటవీ శాఖ మోకాలడ్డు

ఈనాడు, విజయనగరం

ఉమ్మడి జిల్లాలో సుమారు వంద గ్రామాలు గిరిశిఖరాలు, అడవుల మధ్య ఉన్నాయి. సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో ఏ చిన్న అవసరం వచ్చినా గిరిజనులు కిలో మీటర్ల మేర కొండలు, గుట్టలు దాటి కిందకు దిగుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో డోలీలే దిక్కవుతున్నాయి. నడకకు సైతం అనువుగా లేని దారుల్లో అష్టకష్టాలు పడుతున్నారు. సకాలంలో వైద్య సేవలందక పలువురు ఊపిరి వదిలేస్తున్నారు.

మన్యం జిల్లా పరిధిలో డోలీ మోతలతో 81 గిరిజన గ్రామాల ప్రజలు ఏడాది పొడవునా అవస్థలు పడుతున్నారు. మూడు నెలల క్రితం ఆయా ప్రాంతాలకు రోడ్లు వేసేందుకు రూ.109.40 కోట్లతో ప్రతిపాదనలు చేశారు. వీటన్నింటికీ అటవీ శాఖ అభ్యంతరాలు వ్యక్తం చేసింది. పంచాయతీరాజ్, ఐటీడీఏ ఇంజినీరింగ్ అధికారులు, డ్వామా పీడీ, జిల్లా అటవీ శాఖాధికారితో జిల్లా కలెక్టర్ చర్చించారు. దీంతో కొన్ని షరతులతో సమ్మతించారు. జనవరిలో కొన్నింటికి అనుమతులు వచ్చినా ఇప్పటికీ ప్రారంభించని పరిస్థితి.

- కొమరాడ మండలంలోని మూడు రోడ్లకు సంబంధించి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులకు లేఖ రాశారు. మసిమండ నుంచి తీగలపాడుకు 3.7 కి.మీ., లాంజ-వనబాడి 2.174 కి.మీ., చినశేఖ నుంచి పెదశేఖ వరకు 2.05 కి.మీ మేర రోడ్ల పనులు ప్రారంభం కావాలి.

అభివృద్ధికి నోచుకోని బొబ్బిలి మండలం కేశాయివలస గ్రామానికి వెళ్లే రోడ్డు

కదలని పనులు

- విజయనగరం జిల్లా ఎస్.కోట మండలంలోని పల్లపు దుంగాడ సహా పరిసర ప్రాంతాల కష్టాలు చూసి 2018లో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన కింద రూ.4.89 కోట్లతో దబ్బగుంట నుంచి 7.50 కి.మీ. మేర రోడ్డు మంజూరైంది. 4.81 హెక్టార్ల అటవీ భూములు అవసరం కాగా.. 2021 జూన్‌లో ఒప్పందం చేసుకుని ఫేజ్-1 కింద 22 కల్వర్టులతో రోడ్డు నిర్మాణానికి చదును చేశారు. సుమారు రూ.2.12 కోట్లు వెచ్చించారు. అటవీశాఖకు పెదఖండేపల్లి ప్రాంతంలో భూమి ఇచ్చేందుకు అంగీకరించారు. ఈ ప్రక్రియ పూర్తి కాలేదని సంబంధిత అధికారులు మోకాలడ్డారు. దీంతో రెండో దశ పనులు ముందుకు కదల్లేదు. ప్రస్తుతం అంచనా వ్యయం రూ.6.50 కోట్లకు పెరిగింది.
- బొబ్బిలి మండలం కేశాయివలసకు పీఎంజీఎస్‌వై కింద రూ.7.95 కోట్లు మంజూరయ్యాయి. అభ్యంతరాలతో పనులు మధ్యలోనే ఆగిపోయాయి. సుమారు తొమ్మిది కిలో మీటర్ల రహదారి అభివృద్ధికి నోచుకోక గిరిపుత్రులు అవస్థలు పడుతున్నారు.

డోలీ కష్టాలు ఇంకెన్నాళ్లు?

పాముకాటుకు గురైన ఓ మహిళను డోలీపై మోసుకుంటూ కాలినడకన ఆసుపత్రికి తరలించిన ఘటన శృంగవరపుకోట మండలంలో గురువారం చోటుచేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం.. ఎస్.కోట పట్టణ శివారు రేగ పుణ్యగిరి గిరిజన గ్రామానికి చెందిన గమ్మెల రేవతి ఉదయం జీడితోటలో తుప్పలు కొడుతుండగా పాము కాటు వేయడంతో అస్వస్థతకు గురయ్యారు. గ్రామానికి రోడ్డు లేకపోవడంతో వాహనాలు రాలేని పరిస్థితి. దీంతో వెంటనే కుటుంబ సభ్యులు గ్రామస్థుల సహకారంతో డోలీకట్టి ఆమెను మోసుకెళ్లారు. ఎస్.కోట ప్రాంతీయాసుపత్రిలో బాధితురాలికి చికిత్స చేయించి, తీసుకొచ్చారు. గ్రామానికి రహదారి నిర్మించేందుకు గతేడాది జనవరిలో అప్పటి కలెక్టర్ రూ.4 కోట్లు మంజూరు చేసినా నేటికీ పనులు పూర్తి కాలేదు. దీంతో డోలీ మోతలు తప్పడం లేదని గ్రామస్థులు వాపోతున్నారు. - న్యూస్‌టుడే, శృంగవరపుకోట

సీఎం పర్యటనకు ఏర్పాట్లు చకచకా..

చీపురుపల్లి గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పర్యటనను సమన్వయంతో విజయవంతం చేద్దామని తెదేపా పొలిట్ బ్యూరో సభ్యుడు, చీపురుపల్లి ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు అన్నారు. ముఖ్యమంత్రి కార్యాలయ సిబ్బంది ధనుష్, కార్యక్రమ సమన్వయకర్త పెందుర్తి వెంకటేష్, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి, జేసీ సేధుమాధవన్, ఇన్‌ఛార్జి ఎస్పీ మహేశ్వరరెడ్డి, ఏఎస్పీ సౌమ్యలత, డీఎస్పీ ఎస్.రాఘవులు గురువారం పైలపేట గ్రామాన్ని సందర్శించారు. ఏర్పాట్లపై చర్చించారు. ప్రజావేదిక వద్దకు స్థానికులను అనుమతించడంపై సూచనలు చేశారు. పైలపేట వద్ద హెలీప్యాడ్‌లో సీఎం దిగిన తర్వాత నేరుగా చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో జరిగే హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొంటారని, అంతా అప్రమత్తంగా ఉండాలని సీఎంవో అధికారులు సూచించారు. భోజన విరామం తర్వాత కార్యకర్తలతో సీఎం సమావేశం కానున్నారు. ఆ ప్రాంగణాన్ని అధికారులు పరిశీలించారు. సీఎం భద్రతా సిబ్బందితో కలెక్టరు, ఇన్‌ఛార్జి ఎస్పీ మహేశ్వరరెడ్డి చర్చించారు.

నిర్మిస్తున్న హెలీప్యాడ్

భద్రతా చర్యలపై కలెక్టర్‌తో చర్చిస్తున్న స్పెషల్ సెక్యూరిటీ గ్రూప్ సభ్యులు

సదుపాయాలకు రోగం!

మహారాజా ఆసుపత్రిలో ఇదీ దుస్థితి..

న్యూస్‌టుడే, విజయనగరం అయ్యన్నపేట

ఉమ్మడి జిల్లా ఆరోగ్య ప్రదాయిని విజయనగరంలోని మహారాజా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి. ఇక్కడ వేసవి ప్రారంభంలోనే దాహం కేకలు వినిపిస్తున్నాయి. తాగేందుకు మంచి నీరు లేక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కొందరు బయట కొనుగోలు చేసి తెచ్చుకుంటే.. మరికొందరు దగ్గరి బంధువులను ఆశ్రయిస్తున్నారు. వైద్యాలయం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంటు మరమ్మతులకు గురవడంతో సమస్య మరింత తీవ్రమవుతోంది. మరోవైపు వాడుక నీరు అందడం లేదు. చాలావరకు కుళాయిలు దెబ్బతిన్నాయి.

వార్డులో లేని పంకా, పక్కనే దెబ్బతిన్న సీలింగ్

భారీగా ఓపీ.. రోజూ 1,600 వరకు ఓపీ నమోదవుతోంది. కానీ ఆ స్థాయిలో వసతులు కానరావడం లేదు. వీల్‌ఛైర్‌లు కూడా పరిమితంగా ఉండటంతో రోగుల వెంట సహాయకులు రావాల్సిన పరిస్థితి. వీరంతా ఓపీ విభాగం, మందుల గది వద్ద గంటల తరబడి నిరీక్షిస్తున్నారు. ఈక్రమంలో తాగునీరు అవసరం. బయట ఓ బ్లడ్ బ్యాంకు వారు తాగునీటి సదుపాయం ఏర్పాటు చేసినా.. అక్కడ అపరిశుభ్రంగా ఉండటంతో దానివైపు ఎవరూ వెళ్లడం లేదు.

వాటిదీ అదే తీరు.. మరుగుదొడ్లతోపాటు కమోడ్‌లు, సింక్‌లు, వాష్‌బేసిన్‌లు అధ్వానంగా ఉన్నాయి. బయట వార్డుల్లో పంకాలు పని చేయడం లేదు. పలుచోట్ల సీలింగ్ దెబ్బతింది. సీసీ కెమెరాలు అక్కడక్కడా ఉండగా.. కొన్నింటికి తీగలు తెగిపోయాయి.

పనిచేయని ట్యాప్

కొన్ని నెలలుగా ఇంతే.. ఇన్ పేషెంట్లు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ 625 వరకు పడకలు ఉండగా.. 700 వరకు రోగులు నిత్యం కనిపిస్తున్నారు. వాడుక, తాగు నీరు విషయంలో ఇక్కట్లు తప్పడం లేదు. కొన్ని వార్డుల్లో మరుగుదొడ్లలోకి ముక్కు మూసుకుని వెళ్లాల్సిన దుస్థితి. సెక్యూరిటీకి చెబుతున్నా పట్టించుకోవడం లేదని విశాఖ జిల్లా పద్మనాభం మండల బొచ్చుపేట గ్రామానికి చెందిన ఓ రోగి బంధువు 'న్యూస్‌టుడే' ఎదుట వాపోయారు.

ఐసీడీఎస్ పీడీ బాధ్యతల స్వీకరణ

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: క్షేత్రస్థాయి సిబ్బంది, శాఖాధికారుల సమన్వయంతో పనిచేస్తూ, సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు చేరువ చేస్తామని ఐసీడీఎస్ పీడీ **కేవీ బాలామణి** చెప్పారు. విజయనగరంలోని కార్యాలయంలో గురువారం బాధ్యతలు స్వీకరించారు. కర్నూలులో ఏసీడీపీవోగా పనిచేసిన ఈమె పదోన్నతిపై ఇక్కడకు వచ్చారు.

ఆర్డీవోగా వెంకటేశ్వరరావు

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరం రెవెన్యూ డివిజినల్ అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ ఈడీ వెంకటేశ్వరరావుకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. గురువారం ఆయన బాధ్యతలు స్వీకరించారు.

ఆరు కేంద్రాల్లో నీట్

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: వైద్య విద్యలో ప్రవేశాలకు మే 3న నీట్ నిర్వహణకు జిల్లాలో ఆరు కేంద్రాలను గుర్తించినట్లు కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి తెలిపారు. కేంద్రీయ విద్యాలయం, ప్రభుత్వ పాలిటెక్నిక్, అయ్యప్పనగర్‌లోని ఆదర్శ పాఠశాల, జేఎన్‌టీయూ జీవీలోని బ్లాక్- 1, 2, బాబామెట్ట ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 1,800 మంది రాసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. గురువారం ఎన్‌టీఏ డైరెక్టర్ జనరల్‌తో జరిగిన వీసీలో మాట్లాడారు. నీట్ సిటీ కో-ఆర్డినేటర్ దిలీప్‌మోదీ, పరీక్షల విభాగం పర్యవేక్షకుడు ప్రసాద్ పాల్గొన్నారు.

గోషాడ భూములపై గద్దల కన్ను

అసైన్డ్‌దారుల నుంచి కొనుగోలు

టౌన్‌షిప్ ప్రతిపాదనే కారణమా?

న్యూస్‌టుడే, గరివిడి, గుర్ల

గుర్ల మండలం గోషాడలో అసైన్డ్ భూములపై వలస గెద్దల కన్ను పడింది. దగ్గరలోని కెల్ల గ్రామంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటుకు ప్రభుత్వం 1,085 ఎకరాలు కేటాయిస్తూ ఇటీవల జీవో జారీ చేసింది. ఈ పరిశ్రమకు సంబంధించి టౌన్‌షిప్ ఏర్పాటుకు గోషాడ వద్ద 97 ఎకరాలు కేటాయించాలనే ప్రతిపాదన ఉంది. ఇవన్నీ ప్రభుత్వం గతంలో నిరుపేదల జీవనాధారం కోసం ఇచ్చిన అసైన్డ్ భూములని లబ్ధిదారులు చెబుతున్నారు. వీటిపై ఇప్పుడు కొందరు పెద్దలు కన్నేశారు. దళారులను రంగంలోకి దించి కథ నడిపిస్తున్నారు.

గోషాడ పరిధిలోని వివిధ సర్వే నంబర్లలో సుమారుగా 99 ఎకరాల వరకు ప్రభుత్వ భూములున్నాయి. వీటికి ప్రభుత్వ పట్టాలతో పాటు పాసుపుస్తకాలు ఉన్నట్లు పలువురు చెబుతున్నారు. కొంతమంది వంశపారంపర్యంగా అనుభవిస్తుండగా.. మరికొన్ని అనధికార విక్రయాలతో ఇప్పటికే స్థలాలు చేతులు మారాయి.

గుర్ల మండలం గోషాడ పరిధిలోని అసైన్డ్ భూములు

రెవెన్యూ సిబ్బంది సహకారం: ఈ భూముల్లోనే ఉక్కు పరిశ్రమ టౌన్‌షిప్ వస్తుందన్న సమాచారం తెలుసుకుని విశాఖపట్నం జిల్లాకు చెందిన కొందరు రంగంలోకి దిగారు. తెరపై విశాఖ జిల్లాకు చెందిన కొందరు కథ నడిపిస్తున్నా.. తెరవెనుక అసలు పెద్దలెవరో ఉన్నారనే చర్చ జరుగుతోంది. అసలు పట్టాలు ఎవరి పేరిట ఇచ్చారు.. అవి ప్రస్తుతం ఎవరి అధీనంలో ఉన్నాయి.. అనే సమగ్ర సమాచారాన్ని సేకరించారు. ఇందుకు కొందరు కిందిస్థాయి రెవెన్యూ సిబ్బంది సహకరించినట్లు సమాచారం.

తెరవెనుక పెద్దలు

టౌన్‌షిప్ కోసం ఎకరా రూ.30 లక్షలు చెల్లించి కొనుగోలు చేసే అవకాశముందన్న సమాచారంతోనే ఈ కొనుగోళ్లు చేపడుతున్నారు. అసైన్డ్ యజమానులతో ఎకరా రూ.16 లక్షల చొప్పున ధర ఖరారు చేసుకున్నారు. అడ్వాన్స్‌గా ఎకరాకు రూ.1.50 లక్షలు ముట్టజెప్పి, ఒప్పంద పత్రాలు రాయించుకుంటున్నారు. వారి నుంచి ఒరిజినల్ అసైన్డ్ తీసుకుంటున్నారు. పాత తేదీలు వేసి 2024 డిసెంబరులో కొనుగోలు చేసినట్లు స్టాంపు పేపర్లు సృష్టించి, స్థిరాస్తి స్వాధీన ఒప్పంద పత్రాలు రాయించుకుంటున్నారు. ఇలా ఇప్పటికే 50 శాతం అనధికారికంగా విక్రయాలు జరిగినట్లు సమాచారం.

అవన్నీ ప్రభుత్వానివే...

రెవెన్యూ దస్త్రాల ప్రకారం గోషాడ పరిధిలో 99 ఎకరాలు ప్రభుత్వ భూములుగానే ఉన్నాయి. రీసర్వేలో కూడా ఇదే తేలింది. కొందరు పట్టాదారు పాసుపుస్తకాలు ఉన్నాయని చెబుతున్నా.. ఆ వివరాలేవీ రికార్డుల్లో లేవు. వాటిని ఎవరు స్వాధీనం చేసుకున్నా చర్యలు తీసుకుంటాం.

- పి.ఆదిలక్ష్మి, తహసీల్దారు, గుర్ల

పరుగువేగాన పారాది పనులు

న్యూస్‌టుడే- బొబ్బిలి

బొబ్బిలి మండలం పారాది వద్ద వంతెన పనులు శరవేగంగా జరుగుతున్నాయి. 8 స్లాబ్‌లకు నాలుగు పూర్తయ్యాయి. వంతెన మే నాటికి దాదాపుగా పూర్తిచేయడానికి అధికారులు, నాయకులు చర్యలు తీసుకుంటున్నారు. ఈ వంతెనకు రూ.13.40 కోట్లు మంజూరయ్యాయి. వైకాపా హయాంలో పనులు ప్రారంభించలేదు. కూటమి అధికారంలోకి వచ్చాక పది నెలల్లో 70 శాతం పూర్తి చేశారు. ఇరువైపులా అప్రోచ్ రహదారులు వేయాల్సి ఉంది. అవీ చేపడుతున్నారు. కొంత భూసేకరణ చేయాల్సి ఉండగా.. రైతులతో సంప్రదింపుల చేసి, ప్రక్రియ కొలిక్కి తీసుకొచ్చారు. ఇప్పటివరకు రూ.8 కోట్ల మేర పనులు జరిగినట్లు అధికారులు చెబుతున్నారు.

నిర్మాణంలో పారాది వంతెన

గడువులోగా పూర్తిచేస్తాం..

ఒడిశాకు వెళ్లే ప్రధాన మార్గం కావడంతో తరచూ వంతెన ప్రాంతంలో అంతరాయం కలుగుతోంది. ఆయా ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే బేబినాయన ఉన్నతాధికారులతో మాట్లాడి పనులను వేగవంతం చేశారు. గడువులోగా పూర్తిచేసేందుకు చర్యలు తీసుకుంటామని ఏఈ అప్పలరాజు తెలిపారు.

2,975 మందికి రెండు చోట్ల ఓటుహక్కు

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో 2,975 మంది రెండో చోట్ల ఓటుహక్కు కలిగి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. వీరికి ఇప్పటికే నోటీసులు జారీ చేశామని ఇన్‌ఛార్జి డీఆర్వో ఇ.మురళీ తెలిపారు. గురువారం తన ఛాంబర్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమయ్యారు. పార్టీల వారీగా బూత్ స్థాయిలో ఏజెంట్లను నియమించుకోవాలని, దీంతో జాబితాలో తప్పులు గుర్తించడానికి వీలుంటుందన్నారు. ఎన్నికల కమిషన్ వెబ్‌సైట్‌లో చేర్పులు, మార్పులు, తొలగింపులను తనిఖీ చేసుకునే అవకాశముందన్నారు.

665 ఎకరాల్లో మొక్కజొన్నకు నష్టం

విజయనగరం వ్యవసాయ విభాగం, న్యూస్‌టుడే: జిల్లాలో బుధవారం సాయంత్రం కురిసిన వర్షం, ఈదురు గాలులకు మొక్కజొన్న పంటకు తీవ్రనష్టం జరిగింది. చేతికందుతున్న సమయంలో నేలవాలడంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాథమిక అంచనాల ప్రకారం ఆరు మండలాల్లో 665 ఎకరాల్లో దెబ్బతిన్నట్లు తెలుస్తోంది. ఈమేరకు తమ సిబ్బంది క్షేత్రస్థాయిలో వివరాలు సేకరిస్తున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

రామభద్రపురంలో నేలవాలిన పంటను చూపుతున్న రైతు

మండలాల వారీగా..

మండలం	రైతులు	ఎకరాలు
గజపతినగరం	320	230
దత్తిరాజేరు	200	200
రామభద్రపురం	85	130
నెల్లిమర్ల	42	70
బొండపల్లి	38	25
బాడంగి	3	10

పారా బ్యాడ్మింటన్ పోటీల్లో సత్తా

విజయనగరం బాబామెట్ట, న్యూస్‌టుడే: విజయనగరంలోని రాజీవ్ ఇండోర్ స్టేడియంలో రెండు రోజులపాటు జరిగిన 7వ రాష్ట్ర పారా బ్యాడ్మింటన్ పోటీలు గురువారంతో ముగిశాయి. డబుల్స్ విభాగంలో విజయనగరం(ప్రథమ), నెల్లూరు(ద్వితీయ), వీల్‌ఛైర్(మహిళలు) విభాగంలో అనకాపల్లి(ప్రథమ), విజయనగరం(ద్వితీయ) విజేతలుగా నిలిచాయి. మరికొన్ని కేటగిరీల విజేతలను త్వరలో ప్రకటిస్తామని పారా బ్యాడ్మింటన్ సంఘం రాష్ట్ర కార్యదర్శి రామస్వామి తెలిపారు. హజరత్ ఖాదర్ వలీ బాబా దర్గా ధర్మకర్త ఖలీల్‌బాబు, సంఘం జిల్లా అధ్యక్షుడు దయానంద్‌తో కలిసి బహుమతులను అందజేశారు.

విజేతలైన క్రీడాకారులతో నిర్వాహకులు

(c) eenadu

వనరుల పరిరక్షణ అందరి బాధ్యత

మాట్లాడుతున్న మాజీ ఉపకులపతి రామకృష్ణారెడ్డి

విజయనగరం విద్యావిభాగం, న్యూస్‌టుడే: ప్రకృతి వనరుల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాల్సిన అవసరం ఉందని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం మాజీ ఉపకులపతి ఆచార్య రామకృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. విజయనగరంలోని కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ భూగర్భశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో గురువారం 'ప్రకృతి వనరుల నిర్వహణ, స్థిరమైన అభివృద్ధి' అంశంపై నిర్వహించిన జాతీయ సదస్సులో మాట్లాడారు. నీటి వనరులు, భూమి, ఖనిజ సంపద, అటవీ భూములు, ఉత్పత్తులు ఎంతో విలువైనవన్నారు. రాష్ట్ర అంతరిక్ష వినియోగ కేంద్రం పరిపాలన సంచాలకుడు సి.హెచ్.తాతబాబు మాట్లాడుతూ సమగ్ర పరిశోధనతో ప్రకృతి వనరులను సమర్థంగా నిర్వహించడం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. విద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి తంత్రవాహి శ్రీనివాసన్, రిజిస్ట్రార్ జితేంద్రమోహన్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకత, ఆలోచనలకు వేదిక

డెంకాడ, న్యూస్‌టుడే: సృజనాత్మకత, సాంకేతిక నైపుణ్యం, పారిశ్రామిక ఆలోచనలకు ఇన్నోవేషన్ సమ్మిట్ వేదికగా నిలుస్తోందని పలువురు వక్తలు పేర్కొన్నారు. డెంకాడ మండలం జొన్నాడ వద్దగల లెండి ఇంజినీరింగ్ కళాశాలలో జాతీయస్థాయి ఇన్నోవేషన్ సమ్మిట్(ఎల్ఎన్ఎస్-2026) గురువారం ప్రారంభమైంది. మూడు రోజులపాటు జరుగుతుంది. తొలిరోజు సైనాప్సిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సీనియర్ డైరెక్టర్ కె.నరేంద్ర ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఇంజినీర్లు తమ ప్రతిభను ప్రదర్శించేందుకు ఇది చక్కని వేదిక అన్నారు. సంస్థ సీఈవో వి.నాగవీర్ మాట్లాడుతూ యువత కోర్సులు పూర్తి చేశాక అవకాశాల కోసం చూడకుండా, స్టార్టప్‌లతో పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో సంస్థ ఛైర్మన్ పి.మధుసూదనరావు, వైస్ ఛైర్మన్ శ్రీనివాసరావు, కార్యదర్శి కె.శివరామకృష్ణ, ప్రిన్సిపల్ రామారెడ్డి, వైస్ ప్రిన్సిపల్ హరిబాబు, సమ్మిట్ కన్వీనర్ అంజిరెడ్డి, ప్లేస్‌మెంట్ డీన్ ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొన్న అతిథులు

విద్యార్థిని నృత్య ప్రదర్శన

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడంలో ఈ వెబినార్ మార్గదర్శకంగా ఉంటుంది. ప్రముఖ సబ్జెక్ట్ నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ: మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం: ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

గెడ్డలో పడి యువకుడి మృతి

కిశోర్(పాతచిత్రం)

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: గెడ్డలో పడి ఓ యువకుడు మృతిచెందిన ఘటన లక్కవరపుకోట మండలంలోని ఎల్.కోట- ఖాసాపేట మార్గంలో చోటుచేసుకుంది. దీనికి సంబంధించి పోలీసులు, కుటుంబ సభ్యుల వివరాల ప్రకారం.. వేపాడ మండలం గుడివాడకు చెందిన జి.కిశోర్(19) కొత్తవలస మండలంలోని ఓ ప్రైవేటు కర్మాగారంలో పనిచేస్తున్నాడు. బుధవారం విధులు ముగించుకుని తాతగారి ఊరు కొట్యాడ వెళ్లాడు. రాత్రి స్నేహితుడు మహేష్(18)తో కలిసి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లి తిరిగొస్తుండగా అర్ధరాత్రి సుమారు 12 గంటల సమయంలో గెడ్డ వైవంతెన వద్ద బైక్ అదుపుతప్పడంతో కిశోర్ అందులో పడిపోయాడు. మహేష్ కిందపడగా.. తలకు గాయం కావడంతో ఆసుపత్రికి వెళ్లిపోయాడు. వేకువజామున 4 గంటల సమయంలో మెలకువ రావడంతో చికిత్స కోసం సమీప ఆసుపత్రికి వెళ్లాడు. గురువారం సాయంత్రం విషయం చెప్పడంతో మృతుడి కుటుంబ సభ్యులు, ఎస్సై శ్రీనివాస్, హెచ్‌సీ పాపారావు సిబ్బంది ఘటనా స్థలానికి వెళ్లారు. అప్పటికే కిశోర్ చనిపోగా.. మృతదేహాన్ని ఎస్.కోట ఆసుపత్రికి తరలించారు. తల్లిదండ్రులు మంగ, వెంకటరావు వ్యవసాయ కూలీలు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

భార్య మందలించిందని ఆత్మహత్య

అయ్యన్నపేట, న్యూస్‌టుడే: భార్య మందలించిందన్న కోపంతో ఓ వ్యక్తి ప్రాణాలు తీసుకున్నాడు. గ్రామీణ స్టేషన్ ఎస్సై అశోక్‌కుమార్ వివరాల ప్రకారం.. విజయనగరం మండలం కోరుకొండపాలెంకు చెందిన ఎస్.వెంకటసత్యం(40) మద్యానికి బానిసయ్యాడు. భార్య లక్ష్మి నిత్యం వేధించేవాడు. ఈక్రమంలో ఆమె సర్దిచెప్పింది. రోజూ తాగితే పాప, తాను ఎలా బతకాలని నిలదీసింది. దీంతో మనస్తాపం చెందిన అతడు గడ్డి మందు తాగేశాడు. అపస్మారకస్థితికి చేరుకోవడంతో స్థానికులు నగరంలోని మహారాజా ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మరణించినట్లు వైద్యులు నిర్ధారించారు. కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పైడితల్లి జాతర ఆదాయం రూ.27 లక్షలు

రాజాం గ్రామీణం, న్యూస్‌టుడే: రాజాం పట్టణంలోని పోలిపల్లి పైడితల్లి అమ్మవారి జాతర సందర్భంగా వచ్చిన ఆదాయాన్ని గురువారం లెక్కించినట్లు ఈవో మాధవరావు తెలిపారు. దర్శనాలు, హుండీ తదితర రూపాల్లో రూ.27,15,381 సమకూరిందని, గతేడాది కంటే రూ.3,21,327 పెరిగిందన్నారు. ఆలయ ధర్మకర్త వాకచర్ల దుర్గాప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ — స్వాధీనత ప్రకటన

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి. బెంచ్-II, చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. [illegible] ... 21-02-2025 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం
R1. కసిరెడ్డి వరలక్ష్మి W/O కసిరెడ్డి వెంకటరావు (లేటు), R/O డో.నెం.11-36, మెయిన్ రోడ్ జంక్షన్, జామి, విజయనగరం జిల్లా. పిన్-535250. R2. కొట్టాలి వెంకట స్వామి నాయుడు S/O కొట్టాలి సత్యం, R/O డో.నెం.3-176, గేదెల వీధి, జామి, విజయనగరం జిల్లా. పిన్-535250. R3. కసిరెడ్డి కిరణ్ S/O కసిరెడ్డి వెంకట రావు (లేటు), R/O డో.నెం.11-36, ప్రధాన రహదారి జంక్షన్, జామి, విజయనగరం జిల్లా. పిన్.535250. R4. కసిరెడ్డి అనుష D/O కసిరెడ్డి వెంకటరావు(లేట్), R/O డో.నెం.11-36, మెయిన్ రోడ్ జంక్షన్, జామి, విజయనగరం జిల్లా, పిన్-535250. (3 & 4 మరణించిన కసిరెడ్డి వెంకటరావు యొక్క చట్టపరమైన వారసులు మరియు మీలో 1వ హామీదారుగా ఇప్పటికే నమోదులో ఉన్నారు)	రూ.27,52,715/- (రూపాయలు ఇరవై ఏడు లక్షల యాభై రెండు వేల ఏడు వందల పదిహేను మాత్రమే) ఋణ ఖాతా నెం. VZGRMTF1508250001. డిమాండ్ నోటీసు ప్రకారం తేదీ:- 15.12.2025

ఋణగ్రహీత తనఖా ఉంచిన స్థిరాస్థి వివరణ

డాక్యుమెంట్ నెం.3804/2007 ప్రకారం కసిరెడ్డి వెంకటరావు పేరు మీద ఉన్న తనఖా ఆస్తి వివరాలు
విజయనగరం జిల్లా, ఎస్.కోట ఉప జిల్లా, జామి గ్రామ పంచాయతీ మరియు గ్రామ లెక్క దాఖలాలోగల 3వ బ్లాక్, అల్లు వీధికి దక్షిణ శ్రేణి వైపు వున్న సర్వే నెం.484/4 లో గల స్థలమునకు కొలతలు తూర్పు నుండి పడమర వరకు 13 అడుగులు లేదా 3.96 మీటర్లు మరియు ఉత్తరం నుండి దక్షిణం వరకు 65 అడుగులు లేదా 19.81 మీటర్లు మొత్తం 94 చదరపు గజాలు లేదా 78.60 చదరపు మీటర్లు స్థలంలో గల RCC భవనం అసెస్‌మెంట్ నెం.2461 గల ఆస్థికి సరిహద్దులు: **తూర్పు:** అమ్మేవారికి చెందిన పెంకిటిల్లు, **దక్షిణం:** అమ్మేవారికి చెందిన ఖాళీ స్థలం, **పడమర:** సిహెచ్. తాతారావు గారికి చెందిన ఖాళీ స్థలం, **ఉత్తరం:** రోడ్డు

సాధారణ ప్రజానీకం అంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా, ఇందులో పైన తెలిపిన స్థిరాస్థిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు. మరియు ఈ నోటీసు అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదైనా సెక్యూర్డ్ ఆస్థిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవీలు జరుపరాదు / అన్యాక్రాంతములు చేయరాదు.
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

జేఎన్‌టీయూజీవీ ప్రధానాచార్యుడిగా చంద్రభూషణ్‌రావు

విద్యావిభాగం, న్యూస్‌టుడే: జేఎన్‌టీయూ గురజాడ విద్యాలయం పరిధిలోని ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడి(ఇన్‌ఛార్జి)గా కె.చంద్రభూషణ్‌రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈసీఈ విభాగం సీనియర్ ఆచార్యుడైన ఈయన అకడమిక్ ఆడిట్ అండ్ ప్లానింగ్ విభాగానికి డైరెక్టరుగా పని చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయ ప్రతినిధులు, అధ్యాపకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

ANDHRA PRADESH STATE WAREHOUSING CORPORATION
(A GOVT. OF A.P. UNDERTAKING)
REGIONAL OFFICE :: VIZIANAGARAM
D.No. 8-30-9A Plot No 24, Sai Nagar, Near Gayathri College, Thotapalem, Vizianagaram-535002
Email ID: 2010regionaloffice@gmail.com
Tender No. SWC/B4/H&T/Ad-hoc/2025-26 Dated: 24.02.2026

NOTICE INVITING TENDERS ON AD-HOC BASIS

Ad-hoc tenders are invited from the interested parties for appointment of Ad-hoc H & T Contractor at State Warehouse godown at Badangi(IG) (Till completion of regular contract)
SALE OF TENDERS: APSWC, Regional Office, Vizianagaram from 27.02.2026 to 02.03.2026 (3 Working Days). For further details contact at the above office or by over Phone Land No. 08922-221214 & Mobile No: 98490 59561.
REGIONAL MANAGER
APSWC, Vizianagaram

నిజరూపంలో వేంకటేశ్వరుడు

అలంకరణలో స్వామివారు

విజయనగరం కంటోన్మెంట్, న్యూస్‌టుడే: విజయనగరంలోని తితిదే కల్యాణ మండపంలో కొలువుదీరిన వేంకటేశ్వరస్వామికి శుక్రవారం ప్రత్యేక అభిషేకాలు జరగనున్నాయి. ఉదయం 7 గంటలకు విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం ఉంటాయని ప్రధాన అర్చకుడు పి.వి.నర్సింహాచార్యులు తెలిపారు. అష్టోత్తర శత కలశాభిషేకంలో భాగంగా నదీ జలాలు, పండ్ల రసాలు, అన్నమాచార్య సంకీర్తనలతో పూరాభిషేకం సాగుతుందన్నారు. దీనిని పురస్కరించుకుని గురువారం స్వామి వారు నిజరూపంలో భక్తులకు దర్శనమిచ్చారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము - దేవదాయ ధర్మదాయ శాఖ
శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరం.
ఈ-ప్రొక్యూర్‌మెంటు/టెండరు-కమ్-బహిరంగ వేలం ప్రకటన
ఆర్.సి.నెం.ఎ2/3/2026 తే 26-02-2026 దీ.
2026-2027 సంవత్సరానికి శ్రీ పైడితల్లి అమ్మవారి దేవస్థానం, విజయనగరమునకు ది 1-4-2026 నుండి ది 31-03-2027 వరకు (1) రసవర్గముల సరఫరా కొరకు (2) చీరలు, జాకెట్టుముక్కలు (3) కొబ్బరి చెక్కలు ప్రోగుచేసుకొనుట (4) కండువాలు, జాకెటుముక్కలు, పరివేషములు (5) [illegible] ... నందు టెండరు-కమ్-బహిరంగ వేలం పాటలు మరియు వ. నెం. 1, 4, 5, 6, 11, 13 అంశములకు సంబంధించి టెండర్లు నిర్వహించబడును. పైన తెలిపిన మొదటి మూడు అంశములకు సంబంధించి ఈ-ప్రొక్యూర్‌మెంటు ద్వారా ఈ-టెండరు దాఖలు చేయవచ్చును. ఈ-టెండరు ప్రకటన వివరముల కొరకు www.apeprocurement.gov.in నకు లాగ్ఆన్ చేయండి. పాట షరతులు మరియు ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు దినములలో సంప్రదించవలెను. సంప్రదించవలసిన ఫోను నెం. 08922-222789.
ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ & ఛైర్మన్ & ట్రస్ట్ బోర్డ్ మెంబర్లు
సహాయ కమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి (ఎఫ్.ఎ.సి.).

విద్యార్థుల్లో ఆంగ్ల నైపుణ్యాలు పెరగాలి

కిచెన్ గార్డెన్‌ను పరిశీలిస్తున్న నోడల్ అధికారి నీరజ్‌కుమార్, డీఈవో

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల మండలంలోని సతివాడలో పీఎంశ్రీకి ఎంపికైన ఆదర్శ పాఠశాలను గురువారం కేంద్ర నోడల్ అధికారి నీరజ్‌కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఏటీఎల్ ల్యాబ్, ఫిజిక్స్, కెమిస్ట్రీ, బయాలజీ ల్యాబ్‌లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి ప్రతిభను కొనియాడారు. వసతి గృహాన్ని చూసి.. సౌకర్యాలపై ప్రిన్సిపల్ జె.పద్మలతను ఆరా తీశారు. బాలలంతా ఆంగ్లంలో మాట్లాడే నైపుణ్యం సాధించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఆవరణలోని కిచెన్ గార్డెన్‌ను పరిశీలించారు. డీఈవో మాణిక్యంనాయుడు, సమగ్ర శిక్షా ఏపీసీ రామారావు, ఎంఈవో సూర్యనారాయణమూర్తి ఉన్నారు.

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
స్పెషలైజ్‌డ్ SME బ్రాంచ్ (63646), 48-8-16, 1వ ఫ్లోర్, వి స్పేస్ బిల్డింగ్, వి- హోటల్ ప్రక్కన, శ్రీనగర్, ద్వారకా నగర్, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్ - 530016.
అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ జి. కేశవ రావు (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.9000844749,
ఆస్తి తనిఖీ కొరకు : 98496 36969

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 6 (2) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన చరాస్తుల అమ్మకము)
SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తులు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు భౌతిక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీత(లు) : 1. మెస్సర్స్ ఆర్కా అగ్రో & ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, ఫ్లాట్ నెం.105, ఎస్ఎస్ ఎన్‌క్లేవ్, జీసిసి లే అవుట్, కొమ్మాది, విశాఖపట్నం - 530048. 2. మెస్సర్స్ ఆర్కా అగ్రో & ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, ఫ్లాట్ నెం.105, ఎస్ఎస్ ఎన్‌క్లేవ్, జీసిసి లే అవుట్, కొమ్మాది, విశాఖపట్నం - 530048. 3. మెస్సర్స్ ఆర్కా అగ్రో & ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న మేనేజింగ్ పార్ట్‌నర్ : శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, సర్వే నెం.15-10-బి1, నార్త్ బ్లాక్, యూనిట్ -2, సెక్షన్ 2, ఎన్‌హెచ్ 43 ప్రక్కన, బొడ్డవలస గ్రామం, అయినాడ జంక్షన్, విజయనగరం. 4. మెస్సర్స్ ఆర్కా అగ్రో & ఫుడ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్న పార్ట్‌నర్ : శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, సర్వే నెం.15-10-బి1, నార్త్ బ్లాక్, యూనిట్ -2, సెక్షన్ 2, ఎన్‌హెచ్ 43 ప్రక్కన, బొడ్డవలస గ్రామం, అయినాడ జంక్షన్, విజయనగరం. 5. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, డి.నెం.6-50, పడాల వీధి, కుమిలి, విజయనగరం. 6. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, డి.నెం.6-50, పడాల వీధి, కుమిలి, విజయనగరం. 7. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, డి.నెం.54-11-16, ఫ్లాట్ నెం.401, శారద రెసిడెన్సీ, గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, ఇసుకతోట, విశాఖపట్నం - 530022. 8. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, డి.నెం.54-11-16, ఫ్లాట్ నెం.401, శారద రెసిడెన్సీ, గెజిటెడ్ ఆఫీసర్స్ కాలనీ, ఇసుకతోట, విశాఖపట్నం - 530022. 9. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, డి.నెం.3-135/2, శ్రీ కృష్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.204, వెస్ట్ బ్లాక్, సిరుగుడినగర్, పోలమాంబ గుడి, ఎండాడ, విశాఖపట్నం - 530045. 10. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి: రమణ రెడ్డి, డి.నెం.3-135/2, శ్రీ కృష్ణ రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.204, వెస్ట్ బ్లాక్, సిరుగుడినగర్, పోలమాంబ గుడి, ఎండాడ, విశాఖపట్నం - 530045. 11. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, డి.నెం.46-13-9/1, దేవాంగుల వీధి, రామాలయం ఆర్చ్ వెనుక, దొండపర్తి, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016. 12. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, డి.నెం.46-13-9/1, దేవాంగుల వీధి, రామాలయం ఆర్చ్ వెనుక, దొండపర్తి, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 530016. 13. శ్రీమతి గాబు జగదాంబ, భర్త : రమణ రెడ్డి, ఫ్లాట్ నెం.501, బ్లాక్-1, లగ్జరీ సిటీ పోలీస్, వుడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530048. 14. శ్రీ గాబు ఇంద్రసేనా రెడ్డి, తండ్రి : రమణ రెడ్డి, ఫ్లాట్ నెం.501, బ్లాక్-1, లగ్జరీ సిటీ పోలీస్, వుడా కాలనీ, మధురవాడ, విశాఖపట్నం - 530048. డిమాండ్ నోటీసు తేదీ: 04-02-2025
డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం : తేది.30.01.2025 నాటికి రూ.59,10,504/- + తేది.31.01.2025 నుండి వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ఆస్తుల వివరములు:

వ.నెం.	ఐటమ్స్ వివరములు	రిజర్వు ధర	ధరావత్తు
1	20 KG Automatic Stone Chekku Machine - 6 Nos.	Rs.12,75,000/-	Rs.1,27,500/-
2	Coconut Cutter Machine, Compressor Machine, Smart Make 200 Kgs Weighing Scale	Rs.52,275/-	Rs.5,227.50/-
3	Quantitative/Liquid Filling Machine	Rs.1,23,250/-	Rs.12,325/-
4	Steel Drums	Rs.93,500/-	Rs.9,350/-
5	Desktop & Cameras	Rs.46,750/-	Rs.4,675/-
6	Air Suction bandsealer continuous Vaccum Pumping / Inflating Packing Machine	Rs.85,000/-	Rs.8,500/-
	మొత్తం	Rs.16,75,775/-	Rs.1,67,577.50/-

రిజర్వు ధర : రూ.16,75,775/- ధరావత్తు : రూ.1,67,577.50/- బిడ్ పెంపుదల : రూ.10,000/-
ఇ-వేలం తేదీ : 30-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు
ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:27-02-2026 నుండి 29-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు
1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఇయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.
గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరిచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిముషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.
గమనిక -2 : ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 194-1A ప్రకారం అమ్మకంలో భాగంగా అమ్మకం విలువ రూ.50,00,000/- (యాభై లక్షల రూపాయలు) మరియు అంతకంటే ఎక్కువ ఉన్నచో సదరు మొత్తముపై TDS @ 1% వర్తిస్తుంది. కావున సఫలీకృత బిడ్డరు/కొనుగోలుదారు గవర్నమెంట్ గైడ్‌లైన్స్ ధర లేదా అమ్మకం ధరలో ఏది ఎక్కువైతే దానిలో 1% TDSను తగ్గించుకొని సదరు మొత్తమును ఆదాయపు పన్ను డిపార్ట్‌మెంట్ యొక్క ఫారం నెం.16-బి నందు జమచేయవలెను మరియు సదరు ఒరిజినల్ TDS సర్టిఫికెట్‌ను బ్యాంకు వారికి సమర్పించవలెను.(వ్యవసాయ భూమి కాకుండా కేవలం స్థిరాస్తికి మాత్రమే వర్తించును).
తేది:21-02-2026, ప్రదేశం: విశాఖపట్నం సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

చికెన్ ధరలు

రకం (కిలో రూ.ల్లో..)	(బ్యాగ్)లైవ్	డ్రెస్‌డ్	స్కిన్‌లెస్
బ్రాయిలర్	147	264	274

SHRIRAM Finance

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ — స్వాధీనత ప్రకటన

రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
జోనల్ కార్యాలయం : సరస్వతీ కాంప్లెక్స్ 1వ అంతస్తు, ఎస్.వి.సి.థియేటర్ ప్రక్కన, రామలక్ష్మణ జంక్షన్, శ్రీకాకుళం.

మెసర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ గా పిలువబడేది, ఎన్.సి.ఎల్.టి. బెంచ్-II, చెన్నై, తేది 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది. మరియు శ్రీరామ్ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేదీ నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వ శాఖ లేఖ) ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొంది కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్డు కంపెనీ అయి ఉన్నది మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం.14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై- 600032 వద్ద దీని రిజిస్టర్డు ఆఫీసు కలిగి, నాన్-బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్ ను నడుపుటకు ఆర్.బి.ఐ.వద్ద కూడా రిజిస్టరై ఉన్నది, **ఇంటి నెం.27-14-1, లేన్, మొదటి అంతస్తు, స్నేహ ఆర్కేడ్, రైతు బజార్, రింగ్ రోడ్, దాసన్నపేట, విజయనగరం-535002 బ్రాంచ్** సెక్యూరిటైజేషన్ అండ్ రీ కనస్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 (సదరు చట్టం) లోని నిబంధనల క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3 లో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దీని అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ పట్టికలోని వివరాలుగల రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు.
రుణగ్రహీతలు సదరు (అద్దాల రామచంద్ర రాజు & అద్దాల వెంకట రమణ) మొత్తాన్ని తిరిగి చెల్లించనందున రుణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8 తో చదువు కోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ దిగువ సంతకందారు దిగువ తెలిపిన ఆస్తిని 21-02-2025 తేదీన స్వాధీన పర్చుకున్నారు.

ఋణగ్రస్తుని పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీస్ ప్రకారం బకాయిపడిన మొత్తం
R1. అద్దాల రామచంద్ర రాజు, S/O లేటు వెంకట రాజు, ఇంటి నెం.16-208, సీతానగర్, కొండపాలెం గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా. పిన్-535101. సెల్ : 9491868812. R2. అద్దాల పార్వతమ్మ, W/O అద్దాల రామచంద్ర రాజు, ఇంటి నెం.16-208, సీతానగర్, కొండపాలెం గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా. పిన్-535101. సెల్ : 9666651914. R3. అద్దాల వెంకట రమణ, S/Oఅద్దాల రామ చంద్ర రాజు, ఇంటి నెం.16-208-1, కొండపాలెం గ్రామం, గరివిడి మండలం, విజయనగరం జిల్లా. పిన్-535101. సెల్ : 9951643764.	రూ.86,42,189/- (రూపాయలు ఎనభై ఆరు లక్షలు నలభై రెండు వేల నూట ఎనభై తొమ్మిది మాత్రమే) ఋణ ఖాతా నెం. VZGRMTF1709150003 & VZGRMTF1903310001 డిమాండ్ నోటీసు ప్రకారం తేదీ:13.12.2025

ఋణగ్రహీత తనఖా ఉంచిన స్థిరాస్థి వివరణ

ఐటమ్ నెం.01: (శ్రీ అద్దాల రామచంద్రరాజు S/o లేటు వెంకట రాజు గారికి చెందిన డాక్యుమెంట్ నెం.1187/2017 ప్రకారం ఉన్న స్థిరాస్తి)
[illegible]

ఐటమ్ నెం.02: (శ్రీ అద్దాల వెంకట రమణ S/o రామచంద్రరాజుగారుకు చెందిన డాక్యుమెంట్ నెం.1195/2017 ప్రకారం ఉన్న ఆస్తి)
[illegible]

సాధారణ ప్రజానీకం అంతటికి ఈ నోటీసు ద్వారా కూడా హెచ్చరిక చేయునది ఏమనగా, ఇందులో పైన తెలిపిన స్థిరాస్థిపై శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి చట్టబద్ధమైన స్వాధీనతను కలిగియున్నారు. మరియు ఈ నోటీసు అందిన తరువాత ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ యొక్క ముందస్తు లిఖితపూర్వక సమ్మతి లేకుండా, ఈ నోటీసులో పైన తెలిపిన ఏదైనా సెక్యూర్డ్ ఆస్థిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగాను బదిలీ చేయరాదు, లావాదేవీలు జరుపరాదు / అన్యాక్రాంతములు చేయరాదు.
సం/- అధీకృత అధికారి, శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

వీఎంఆర్‌డీఏ నుంచి నగరపాలికకు రూ.10 కోట్లు...

విజయనగరం అర్బన్, న్యూస్‌టుడే: విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో మౌలిక సదుపాయాల కల్పనకు వీఎంఆర్‌డీఏ నుంచి రూ. 10 కోట్లు మంజూరు చేసేందుకు పురపాలక శాఖ మంత్రి నారాయణ చర్యలు తీసుకుంటున్నారని ఎమ్మెల్యే అదితి గజపతిరాజు తెలిపారు. గురువారం అమరావతిలో ఆయనను కలిసి సమస్యలను వివరించానన్నారు. వచ్చే సొమ్ముతో రోడ్లు, కాలువలు, వీధి దీపాల వ్యవస్థలను మెరుగుపరుస్తామని చెప్పారు.

EENADU Classifieds

REAL ESTATE

PLOT FOR SALE

PLOT FOR SALE
201 చ. గ. స్థలం విజయనగరం MVGR కాలేజ్ ఆనుకొని 5th Battalion (APSP) పక్కన VMRDA అప్రూవల్ ఈస్ట్ ఫేసింగ్ ప్లాట్ అమ్మకమునకు కలదు.
9908008388
8886723336

VZM ప్రముఖ Honest Reality Company నందు పనిచేయుటకు కస్టమర్ కేర్ Tele (5) F ప్రాజెక్టు ప్రమోటర్స్ (10) M/F కస్టమర్ రిలేషన్‌షిప్ మేనేజర్ (5) M/F ప్రాజెక్ట్ మేనేజర్ (3) వంట మనిషి హెల్పర్ అకౌంటెంట్ (M) డ్రైవర్ ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను. ట్రైనింగ్ & సపోర్ట్ ఇవ్వబడును. Contact : 8688796746.

వైజాగ్, అల్లిపురం లాడ్జిలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ బాయ్స్ కావలెను. జీతం (Rs. 12,000), భోజనము, రూమ్. 9441335999.

JOBS

Haier Exclusive Service Centerలో M.S.ఆఫీస్ సాఫ్ట్ స్కిల్స్ అనుభవజ్ఞులైన Female కావలెను. VZM 9381973800.

ప్రముఖ ఎడ్యుకేషన్ కన్సల్టెన్సీ నందు పనిచేయుటకు బిజినెస్ డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్స్ (BDE), టెలీకాలర్స్, కౌన్సిలర్స్ కావలెను. వయస్సు 18 సం॥ నుండి 30 సం॥లోపు అర్హులు. సంప్రదించవలసిన నంబర్స్: 89777 96918, 89777 96920

DRIVERS

Experienced car drivers age 20 to 50 years. Food and accommodation available. Cont: 8897663366

ప్రకటన చిన్నదైనా స్పందన అతివేగం
ఈనాడు క్లాసిఫైడ్స్
5 లైన్ల ప్రకటన కేవలం 315 /- (GST 5% అదనం) మాత్రమే
సంప్రదించండి: 8008597609

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

పాఠాలు వినేదెలా సారూ

రాజాం పట్టణం పరిధి మారుతీనగర్ అయిదో లైనులోని ప్రాథమిక పాఠశాల ఎదురుగా మురుగు పేరుకుపోయింది. విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆ మురుగు మధ్యలోంచి రాకపోకలు సాగిస్తుంటారు. తీవ్ర దుర్వాసనతో ఇబ్బంది పడుతున్నారని చిన్నారుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దోమల బెడద అధికంగా ఉంటోందని, చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. విషయం పురపాలిక కమిషనర్ రామచంద్రరావు వద్ద ప్రస్తావించగా.. వెంటనే మురుగు తొలగింపజేస్తామని, చిన్నారులు ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, రాజాం పట్టణం

బొబ్బిలి

• బొబ్బిలి • రాజాం • గజపతినగరం • చీపురుపల్లి

కూరగాయల ధరలు

రాజాం రైతుబజారులో గురువారం కూరగాయల ధరలు (కిలో రూ.లలో).. ● టమాటా: 10 ● వంకాయలు: 25 ● దొండ: 40 ● బీర: 40 ● బెండ: 40 ● కాకర: 50 ● చిక్కుడు: 30 ● ఆనపకాయ (ఒకటి): 26 ● అరటి (జత): 22 ● మునగ కాయలు: 80 ● ఉల్లి: 25 ● బంగాళదుంపలు: 20 ● అల్లం: 80 ● వెల్లుల్లి: 100 ● పచ్చిమిర్చి: 70 ● క్యాబేజీ: 20 ● క్యారెట్: 42 - న్యూస్‌టుడే, రాజాం

తెరపై ఈనాడు

✦ ఎస్వీసీ సీతారామా: విష్ణు విన్యాసం ✦ ఎస్వీసీ అప్సర: మన శంకరవరప్రసాద్ గారు - న్యూస్‌టుడే, రాజాం ✦ లక్ష్మీ థియేటర్: కపుల్ ఫ్రెండ్లీ ✦ వాసవి: హే బల్వంత్ ✦ టీబీఆర్ స్క్రీన్-1: మన శంకరవరప్రసాద్ గారు ✦ టీబీఆర్ స్క్రీన్-2: విష్ణు విన్యాసం - న్యూస్‌టుడే, బొబ్బిలి

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)
బొబ్బిలి - 80085 74367
గజపతినగరం - 80085 74332
రాజాం - 80085 74308
గరివిడి - 80085 74348

? సారధి ఇందిరమ్మకాలనీకి వెళ్లే రహదారి పక్కన చెత్త కుప్పలుగా పేరుకుపోయింది. - **స్థానికులు** ✦ తొలగింపజేస్తాం. - **ప్రసాద్, శానిటరీ ఇన్‌స్పెక్టర్** - రాజాం పట్టణం

? వసంత సచివాలయం వీధిలో కాలువలు పూడికతో నిండిపోయాయి. - **స్థానికులు** ✦ పారిశుద్ధ్య పనులు చేపడతాం. - **విజయ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో** - గంట్యాడ గ్రామీణం

? రామభద్రపురం ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు పాడైంది. - **స్థానికులు** ✦ రోడ్డు నిర్మిస్తాం. ఇబ్బంది లేకుండా చూస్తాం. - **సూరిబాబు, ఈవో** - న్యూస్‌టుడే, రామభద్రపురం

సమస్యలు తీరాయ్..

స్పందనకు వందనం

గంట్యాడ గ్రామీణం, బొండపల్లి న్యూస్‌టుడే: గంట్యాడ మండలం నీలావతి మీదుగా నరవ వెళ్లే రహదారిలో కల్వర్టు శిథిలమై రాకపోకలకు ఇబ్బంది ఏర్పడేది. దీనిపై పలుమార్లు వార్త ప్రచురితమవడంతో అధికారులు స్పందించి, కల్వర్టు నిర్మించారు. ✦ బొండపల్లి మండలం గొట్లాం నుంచి కొణిశ వెళ్లే రహదారిలో వంతెన శిథిలమైంది. దీనిపై పలుమార్లు వార్త ప్రచురితమవడంతో రూ.25 లక్షలు మంజూరు చేశారు. గురువారం పనులకు శంకుస్థాపన చేశారు.

శుద్ధజలం అంతా అబద్ధం

న్యూస్‌టుడే- సంతకవిటి, వంగర, రాజాం గ్రామీణం, పట్టణం, గుర్ల

వేసవి వచ్చేసింది. ఎండలు మండుతున్నాయి. తాగునీటి ఇబ్బందులు రాకూడదని, శుద్ధజలం అందించాలని ప్రభుత్వం సూచిస్తున్నా.. గ్రామీణ ప్రాంతాల్లో సిబ్బంది పెడచెవిన పెడుతున్నారు. ట్యాంకుల వద్ద ఎప్పటికప్పుడు శుభ్రం చేసి, క్లోరినేషన్ చేయాల్సి ఉన్నా.. ఎక్కడా నోచుకోవడంలేదు. క్లోరినేషన్ చేసినట్లు చూపించాల్సిన బోర్డులు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ఎప్పుడు చేశారో తెలియని పరిస్థితి.

గుర్ల: వాల్వ్‌లో పేరుకుపోయిన వ్యర్థాలు

రాజాం: దోలపేట మంచినీటి ట్యాంకు వద్ద అధ్వానంగా పరిసరాలు

క్లోరినేషన్ ఉత్తమాటే..

సంతకవిటి మండలం మండవకురిటి పంచాయతీలోని అన్నంరాజపురం, పోతురాజుపేట, యాలాచిపేట, మండవకురిటి గ్రామాల్లో రక్షిత తాగునీటి పథకాలు శుభ్రం చేసినట్లు, క్లోరినేషన్ చేసినట్లు ఎక్కడా నమోదు చేయలేదు. శుభ్రం చేసి చాలారోజులైందని స్థానికులు చెబుతున్నారు. ★ రాజాం మండలం కంచరాంలో చెట్టు కొమ్మలు పడి తాగునీటి పథకం మెట్లు పాడయ్యాయి. పైకి వెళ్లడానికి అవకాశం లేక శుభ్రం చేయడంలేదని చెబుతున్నారు. ★ వంగర మండలం కొప్పరవలస, ఎంఎస్ఆర్ పురం గ్రామాల్లో పథకాల వద్ద బోర్డులు మాత్రమే ఉన్నాయి. పరిశుభ్రత సమాచారం లేదు.

★ వంగర మండలం శివ్వాం, కొండశేఖరపల్లి గ్రామాల్లో గతేడాది తాగునీరు కలుషితమై పదుల సంఖ్యలో ప్రజలు వ్యాధుల బారినపడ్డారు. చేతులు కాలిన తర్వాత ఆకులు పట్టుకున్నట్టు గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం అధికారులు అప్పుడు క్లోరినేషన్, పారిశుద్ధ్య పనులు చేపట్టారు. పది రోజుల తర్వాత కేసులు తగ్గాయి.

వాల్వ్‌ల నిండా వ్యర్థాలు..

గరివిడి ప్రజల దాహార్తిని తీర్చేందుకు గుర్ల మీదుగా పైపులైన్లతో నీటి సరఫరా జరుగుతోంది. గుర్ల విద్యుత్తు ఉపకేంద్రం వద్ద వాల్వ్‌పై మూత లేదు. దీంతో వాల్‌లో వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఏ మాత్రం లీకు ఏర్పడినా.. కలుషితమయ్యే ప్రమాదముంది. గుర్లకి సరఫరా జరుగుతున్న వాల్వ్ వద్ద నీరు లీకవుతోంది. ★ రాజాం పట్టణంలోని డోలపేట, గోపాలపురం, శ్రీకాకుళం రోడ్డు, ఇందిరమ్మ కాలనీ, అమ్మవారి ఆలయం వద్దనున్న ట్యాంకుల్లో క్లోరినేషన్ చేసిన దాఖలాలు లేవు. డోలపేట వద్ద మురుగునీటితో అధ్వానంగా ఉంది. అమ్మవారి కాలనీ ట్యాంకు ఎయిర్ వాల్వ్ దగ్గర మురుగు పేరుకుపోయింది.

మండలం	పంచాయతీలు	తాగునీటి పథకాలు
సంతకవిటి	34	31
రాజాం	21	21
వంగర	29	15
రేగిడి	39	24

చర్యలు తీసుకుంటాం..: గ్రామాల్లోని వాటర్ ట్యాంకులు ప్రతి 15 రోజులకోసారి శుభ్రం చేయాలి. తాగునీటిని క్లోరినేషన్ చేయాలని పదే పదే కార్యదర్శులు, సిబ్బందికి చెబుతున్నాం. ప్రజలకు వేసవిలో ఇబ్బంది రానివ్వం.. శుద్ధజలం అందేలా చర్యలు తీసుకుంటాం. - కె.సంతోష్‌కుమార్, వి.జగన్‌మోహనరావు, చిన్నయ్య, శ్రీధర్, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగం ఏఈలు, సంతకవిటి, రాజాం, వంగర, రేగిడి

సీఎం పర్యటన : అంతా అప్రమత్తం

ప్రాంతీయాసుపత్రిలో ఏర్పాట్లపై చర్చిస్తున్న ఎమ్మెల్యే కళా వెంకటరావు, కలెక్టర్ రాంసుందర్‌రెడ్డి

చీపురుపల్లి గ్రామీణం, చీపురుపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 28న రావివలస పంచాయతీ పైలపేటకు రానున్న నేపథ్యంలో పనులు ముమ్మరమయ్యాయి. చీపురుపల్లి- లావేరు రహదారి నుంచి రావివలస, పైలపేట, ఆర్తివలస మీదుగా ఎలకలపేట రహదారికి రూ.2 కోట్లు మంజూరయ్యాయి. ఈ పనులకు కొద్ది రోజుల క్రితం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ముఖ్యమంత్రి వస్తుండడంతో శనివారంలోగా పూర్తిచేయడానికి కసరత్తు చేస్తున్నారు.

ప్రాంతీయాసుపత్రిలోనే వ్యాక్సినేషన్..: చీపురుపల్లి ప్రాంతీయాసుపత్రిలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ వేసే కార్యక్రమాన్ని ప్రారంభించేందుకు ముఖ్యమంత్రి ఆరోజు రానున్న నేపథ్యంలో ఏర్పాట్లను అధికారులు వేగవంతం చేశారు. ఎమ్మెల్యే కిమిడి కళావెంకటరావు, కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి, జేసీ సేదుమాధవన్, ముఖ్యమంత్రి కార్యక్రమ సమన్వయకర్త వెంకటేష్ ఏర్పాట్లు పరిశీలించారు. సీఎం పైలపేట నుంచి రహదారి మార్గంలో ఆసుపత్రికి చేరుకుంటారన్నారు. కాన్వాయ్ రాకపోకల సమయంలో అనవసరంగా ట్రాఫిక్ ఆపి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సీఎంకు నచ్చదని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలని పోలీసులకు సూచించారు. తెదేపా రాష్ట్ర కార్యదర్శి కిమిడి రామ్మల్లికనాయుడు, చీపురుపల్లి ఇన్‌ఛార్జి గాంధీ, మాజీ ఎమ్మెల్యే గద్దె బాబూరావు తదితరులు పైలపేటలో పనులు పరిశీలించారు.

పైలపేట వద్ద రహదారి పనులు

భవనం ఎప్పటికి పూర్తయ్యేనో?

బొబ్బిలి మండలం కారాడలో వైకాపా హయాంలో సచివాలయ భవనానికి రూ.40 లక్షలు మంజూరు చేశారు. ఉపాధి నిధులతో పనులు చేపట్టారు. సగంలో బిల్లులు చెల్లించకపోవడం, నిర్మాణ సామగ్రి ధరలు పెరిగిపోవడంతో గుత్తేదారుడు పూర్తిచేయకుండా వదిలేశారు. దీంతో సచివాలయ సిబ్బంది వేరేచోట విధులు నిర్వర్తిస్తున్నారు. బిల్లులు చెల్లించామని, సగంలో ఆగిపోయిన భవనాల గురించి ప్రభుత్వానికి తెలియజేశామని ఏఈ రాజశేఖర్ తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి గ్రామీణం

తాగునీటి బోరు.. ఏమిటీ తీరు

రామభద్రపురం మేజర్ పంచాయతీ పరిధి ఎస్సీ కాలనీలో తాగునీటి బోరు పరిసరాలు అధ్వానంగా ఉన్నాయి. చుట్టూ మట్టి పేరుకుపోయింది. రోడ్డుకు సమాంతరంగా మట్టి చేరడంతో నీరు పట్టుకోవడానికి ఇబ్బంది ఎదురవుతోంది. చుట్టూ ప్లాట్‌ఫారం నిర్మించి, ఎత్తు చేయాలని స్థానికులు కోరుతున్నారు. విషయం డిప్యూటీ ఎంపీడీవో వెంకటరమణ వద్ద ప్రస్తావించగా.. చర్యలు తీసుకుంటామని తెలిపారు. - న్యూస్‌టుడే, రామభద్రపురం

శిలాఫలకానికే పరిమితమా

గుర్ల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కళావేదిక నిర్మాణానికి ఎంపీ లాడ్స్ నుంచి రూ.4.95 లక్షలు కేటాయించారు. ఎమ్మెల్యే 8 నెలల క్రితం శంకుస్థాపన చేశారు. దానికి సంబంధించి శిలాఫలకం కూడా ఏర్పాటు చేశారు. కానీ పనులు ప్రారంభించలేదు. కళావేదిక లేకపోవడంతో పాఠశాలలో ఏ కార్యక్రమం నిర్వహించాలన్నా ఇబ్బందిగా ఉంటోందని ఉపాధ్యాయులు వాపోతున్నారు. సమస్యను జేఈ చంద్రశేఖర్ వద్ద ప్రస్తావించగా.. నిధులు మంజూరు కావాల్సి ఉందన్నారు. - న్యూస్‌టుడే, గుర్ల

భవనం.. కూలుతుందనే భయం

బొబ్బిలి వ్యవసాయశాఖ ఏడీ కార్యాలయం మార్కెట్ యార్డు ఆవరణలో నడుస్తోంది. ఎప్పుడో నిర్మించిన భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుంది. కూలుతుందేమోనని సిబ్బంది భయాందోళన చెందుతున్నారు. విత్తన, ఎరువుల నాణ్యత పరీక్షించే ప్రయోగశాలలోకి తాత్కాలికంగా కార్యాలయాన్ని తరలించారు. రైతులకు పూర్తిస్థాయిలో సేవలు అందించలేని పరిస్థితి. భవనం అవసరం. కొత్త భవనానికి రూ.50 లక్షలతో ప్రతిపాదనలు పంపామని మార్కెటింగ్ శాఖ కార్యదర్శి శశిభూషణరావు తెలిపారు. - న్యూస్‌టుడే, బొబ్బిలి

రహదారి ఎప్పుడు నిర్మిస్తారో?

దత్తిరాజేరు మండలం పెదమానాపురం రైలు గేటు వద్ద పైవంతెన నిర్మించారు. కానీ ఇరువైపులా సర్వీసు రోడ్ల నిర్మాణం విషయంలో నిర్లక్ష్యం చేస్తున్నారు. తారు వేయకుండా వదిలేయడంతో ప్రమాదాలకు గురవుతున్నామని వాహనదారులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్పందించి, రహదారి పనులు పూర్తిచేయాలని కోరుతున్నారు. విషయం జాతీయ రహదారి అథారిటీ ఏఈ విశాల్ గుప్తా వద్ద ప్రస్తావించగా.. త్వరలో పనులు పూర్తిచేస్తామన్నారు. - న్యూస్‌టుడే, దత్తిరాజేరు

అకాల వర్షం.. అన్నదాతకు నష్టం

కొట్టక్కి గ్రామంలో కూలిపోయిన అరటి చెట్లు

రామభద్రపురం, న్యూస్‌టుడే: రామభద్రపురం మండలంలో బుధవారం రాత్రి కురిసిన ఈదురుగాలుల వర్షానికి మొక్కజొన్న, అరటి రైతులు తీవ్రంగా నష్టపోయారు. తారాపురం, కొట్టక్కి, బూసాయవలస, ఆరికతోట, రామభద్రపురం, ఇట్లామామిడిపల్లి, సోంపురం, కొండకెంగువ, మామిడివలస, నాయుడువలస తదితర గ్రామాల్లో వందలాది ఎకరాల్లో పంట నేలమట్టమైంది. పెట్టుబడులు కూడా దక్కవని, అప్పులు తీర్చేదెలాగని రైతులు ఆందోళన చెందుతున్నారు. పంట నష్టాన్ని పరిశీలించి, ఉన్నతాధికారులకు నివేదిస్తామని ఉద్యాన శాఖ అధికారి మోహన్‌కృష్ణ తెలిపారు. మండలంలో 130 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు నష్టం జరిగిందని ఏవో అరమశివ చెప్పారు. ✦ **గజపతినగరం:** సీతారాంపురం, పిడిశీల, కాలంరాజుపేట, కెంగువ, ముచ్చర్ల, తుమ్మికాపల్లి, పురిటిపెంట గ్రామాల్లో 150 ఎకరాల్లో మొక్కజొన్న పంట నేలకొరిగింది. వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు జ్యోతి, వ్యవసాయాధికారి కిరణ్‌కుమార్ పరిశీలించి నష్టం అంచనా వేశారు. ✦ **దత్తిరాజేరు:** మండలంలో 70 ఎకరాల్లో మొక్కజొన్న పంటకు నష్టం వాటిల్లినట్లు ఏవో గోవిందమ్మ తెలిపారు. అంచనా వేసి నివేదికను జిల్లా అధికారులకు పంపుతామన్నారు.

'పేదల భూములు లాక్కోవడం అన్యాయం'

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పట్టణ పరిధిలోని మల్లంపేటకు చెందిన పేదలకు భూములు ఇచ్చారని, వాటిని ఇప్పుడు తిరిగి లాక్కోవడం అన్యాయమని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి మువ్వల శ్రీనివాసరావు అన్నారు. గురువారం బాధితులతో కలిసి పార్టీ కార్యాలయం వద్ద ప్లకార్డులు ప్రదర్శించారు. కొంతమంది పెద్దలు బలవంతంగా ఆక్రమించుకుని, తిరిగి పేదలపై అక్రమ కేసులు పెట్టడం అన్యాయమన్నారు. 35 ఏళ్లుగా సాగుచేస్తున్న భూములు ఇప్పుడు తిరిగి లాక్కోవడం సరికాదన్నారు. న్యాయం చేయాలని డిమాండు చేశారు.

స్థలాన్ని ఆక్రమించారని ఫిర్యాదు

బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి మండలం మెట్టవలస బీసీ కాలనీలో తమకు పట్టా ఇచ్చిన స్థలాన్ని వేరొకరు ఆక్రమించి ఇల్లు నిర్మిస్తున్నారని వాండ్రాసి లక్ష్మి తహసీల్దారు శ్రీను ఎదుట వాపోయారు. ఈ మేరకు గురువారం ఫిర్యాదు అందజేశారు. ప్రశ్నిస్తే గొడవకు దిగుతున్నారని, విచారణ చేపట్టి న్యాయం చేయాలని కోరారు. పరిశీలిస్తామని తహసీల్దారు తెలిపారు.

ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి

రామభద్రపురం: లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మండల ప్రత్యేకాధికారి ప్రశాంత్‌కుమార్ సూచించారు. గురువారం మామిడివలస, కోటశిర్లాం గ్రామాల్లో నిర్మాణాలను పరిశీలించారు. సచివాలయ సిబ్బంది బాధ్యతగా పనిచేయాలన్నారు. ఎంపీడీవో రత్నం, గృహనిర్మాణశాఖ ఏఈ మత్స వెంకటేష్ ఉన్నారు.

సిబ్బందికి సమయపాలన తప్పనిసరి

బొండపల్లి, న్యూస్‌టుడే: సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ బాధ్యతగా పనిచేయాలని తహసీల్దారు రాజేశ్వరరావు అన్నారు. గురువారం కొండకిండాం సచివాలయాన్ని సందర్శించి, దస్త్రాలు పరిశీలించారు. రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు అందించాలని వీఆర్వోకు సూచించారు.

విద్యార్థులకు అభినందన

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: విజయనగరం జిల్లా కేంద్రంలో ఇటీవల జరిగిన జిల్లాస్థాయి భాషోత్సవం పోటీల్లో బొబ్బిలి తారకరామకాలనీ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చారు. బహుమతులు సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఈవో రమేష్ గురువారం విద్యార్థులు, ఉపాధ్యాయిని ఉషారాణిని అభినందించారు. ✦ **చీపురుపల్లి:** జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో బుధవారం విజయనగరంలో జరిగిన వక్త-2026 జిల్లాస్థాయి వక్తృత్వ పోటీల్లో చీపురుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని బి.శర్వాణి ప్రతిభ చూపింది. తృతీయ స్థానంలో నిలిచింది. కళాశాల అధ్యాపకులు అభినందించారు.

కానిస్టేబుల్‌పై దాడి.. నిందితుడికి రిమాండు

అయ్యన్నపేట, గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: గంట్యాడలో ఇటీవల జరిగిన ఎల్లమ్మ తల్లి జాతరలో కానిస్టేబుల్ వెంకటరమణ విధులు నిర్వహిస్తుండగా.. దాడిచేసిన నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అదే గ్రామానికి చెందిన సోము తాగిన మైకంలో దాడి చేశాడని, అరెస్టు చేసి, న్యాయస్థానంలో హాజరుపరచగా 14 రోజుల రిమాండు విధించారని సీఐ బి.లక్ష్మణరావు గురువారం తెలిపారు.

పొల్లంకిలో అగ్నిప్రమాదం

గంట్యాడ గ్రామీణం, న్యూస్‌టుడే: మండలంలోని పొల్లంకి గ్రామంలో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. రెండు గడ్డివాములు దగ్ధమయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేశారు. ఘటనలో రూ.30 వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు రెడ్డి కృష్ణ వాపోయారు. ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉంది.

బొబ్బిలి ఇన్‌ఛార్జి డీఎస్పీగా రాఘవులు

చీపురుపల్లి, బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి బదిలీ అయ్యారు. చీపురుపల్లి డీఎస్పీ రాఘవులకు ఇన్‌ఛార్జిగా బాధ్యతలు అప్పగిస్తూ.. ఎస్పీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు అందాయని ఆయన గురువారం తెలిపారు.

డిప్యూటీ ఎంపీడీవోగా కృష్ణమ్మ

బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి మండలం రంగరాయపురం పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న బీఎస్ కృష్ణమ్మకు ఇన్‌ఛార్జి డిప్యూటీ ఎంపీడీవోగా బాధ్యతలు అప్పగించినట్లు ఎంపీడీవో రవికుమార్ గురువారం తెలిపారు. ఇక్కడ పనిచేసిన భాస్కరరావు ఉద్యోగోన్నతిపై ఎల్.కోట వెళ్లారు.

ఆర్టీసీ కాంప్లెక్స్‌లో తనిఖీలు

బొబ్బిలి గ్రామీణం: బొబ్బిలి ఆర్టీసీ కాంప్లెక్స్‌లో సీఐ నారాయణరావు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం తనిఖీలు నిర్వహించారు. ప్రయాణికుల సంచులు పరిశీలించారు. ఇటీవల జేబుదొంగలు పెరుగుతున్నారని, ఓ యువకుడు బస్సు ఎక్కుతుండగా జేబులో నుంచి రూ.46 వేలు దొంగిలించారని ఫిర్యాదు అందిందన్నారు.

హెచ్ఎం సొంత నిధులతో తుప్పల తొలగింపు

వంగర, న్యూస్‌టుడే: ఎం.సీతారాంపురం ఉన్నత పాఠశాల ఆవరణలో పనికిరాని మొక్కలు విపరీతంగా పెరిగాయి. విషసర్పాలు సంచరిస్తున్నా అధికారులు పట్టించుకోకపోవడంతో హెచ్ఎం కె.కోటేశ్వరరావు తన సొంత నిధులు రూ.10 వేలతో పొక్లెయిన్‌తో తొలగింపజేశారు.

నియోజకవర్గ సమస్యలు ప్రస్తావిస్తాం

చీపురుపల్లి, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఈనెల 28న నియోజకవర్గానికి రావడం సంతోషకరమని, ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకెళ్తామని ఎమ్మెల్యే కిమిడి కళా వెంకటరావు తెలిపారు. గురువారం పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. గరివిడి పశువైద్య కళాశాల, తోటపల్లి కాలువలో పూడికతీత తదితర సమస్యలను ప్రస్తావిస్తానన్నారు. ముందుగా ఆయన ప్రభుత్వాసుపత్రిలో టీకా కార్యక్రమంలో పాల్గొంటారని, తర్వాత రావివలస పంచాయతీలోని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేస్తారన్నారు. అనంతరం కల్లుగీత కార్మికులతో మాట్లాడుతారని, ప్రజావేదికలో పాల్గొంటారన్నారు. ప్రజలు, కార్యకర్తలు పర్యటనను విజయవంతం చేయాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే గద్దే బాబూరావు, కూటమి నాయకులు కె.త్రిమూర్తులరాజు, ఆర్.కామునాయుడు తదితరులు ఉన్నారు.

జనసేన బలోపేతానికి కృషి

సభ్యత్వాల నమోదులో నాయకులు అరుణ, సురేష్

బొబ్బిలి గ్రామీణం, న్యూస్‌టుడే: బొబ్బిలి నియోజకవర్గంలో జనసేన సభ్యత్వాలు 25 వేలు దాటాలని నియోజకవర్గ ఇన్‌ఛార్జి గిరడ అప్పలస్వామి పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. గురువారం బొబ్బిలి పట్టణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నాయకులు మనోజ్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు. ✦ **గజపతినగరం:** పీఏసీ సభ్యురాలు పడాల అరుణ గజపతినగరంలో సభ్యత్వ నమోదు ప్రారంభించారు. పార్టీకి రూ.2 లక్షల విరాళం ప్రకటించిన నియోజకవర్గ ఇన్‌ఛార్జి మర్రాపు సురేష్ పార్టీ ప్రధాని జాబితాలో చేరారు. నాయకులు జగన్నాథం, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య సేవలు అందించాలి

తెర్లాం, న్యూస్‌టుడే: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా ఆసుపత్రుల నాణ్యతా విభాగం కన్సల్టెంట్ కె.శ్రీనివాస్ సూచించారు. గురువారం వెలగవలస ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్‌ను తనిఖీ చేశారు. వివరాలను అంతర్జాలంలో కేంద్ర ఆరోగ్య శాఖాధికారులకు వివరించారు. అందుబాటులో ఉన్న మందులు, ప్రజలకు అందుతున్న సేవలు తదితర వివరాలు పరిశీలించారు. అనంతరం పెరుమాళి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మనోజ్ఞరమణి, ఎస్.వెంకటేష్‌తో సమావేశమయ్యారు. అంటువ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలి

రాజాం, న్యూస్‌టుడే: పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ కోరారు. ఈ మేరకు గురువారం అసెంబ్లీలో మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాలకు చెందిన ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ఇప్పుడిప్పుడే ముందుకొస్తున్నారని, వీరిని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. రవాణా రంగానికి సంబంధించి కొనుగోలు చేసిన బస్సులకు మూడేళ్లయినా రాయితీలు ఇవ్వలేదని తెలిపారు.

అభివృద్ధి చెందుతున్నా.. అవస్థలేనా?

▶ పురపాలక సంఘం: బొబ్బిలి
▶ వార్డు: 2
▶ ప్రాంతాలు: కూరాకుల, నాయుడు, పల్లె, గూల, ఆదిఆంధ్ర, కంచర, దిబ్బ వీధులు
▶ నివాస గృహాలు: 480
▶ జనాభా: 3,900 మంది

శిథిలావస్థకు చేరిన ప్రధాన రహదారి

న్యూస్‌టుడే- బొబ్బిలి

రోజు రోజుకూ బొబ్బిలి పట్టణం అభివృద్ధి చెందుతున్నా.. రెండో వార్డు ప్రజలు మాత్రం కనీస మౌలిక సౌకర్యాలకు నోచుకోవడంలేదు. రహదారులు, కాలువలు వంటి కనీస సదుపాయాలు లేవు. సమస్యలతో నిత్యం సతమతమవుతున్నారు. అయిదేళ్లుగా కీలక పనులు పడకేశాయి. ఎన్నికల సమయంలో వచ్చే నాయకులు.. తర్వాత తమ గోడు పట్టించుకోవడానికి కనిపించరని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చేయాల్సిన పనులు ఇవీ..

✦ కంచరవీధిలో పక్కా రహదారి, కాలువలు లేవు. ✦ ఆదిఆంధ్ర వీధి చివర ప్రధాన మురుగుకాలువ డెబ్రిస్‌తో నిండి ఉంది. ✦ నాయుడు వీధిలోని రెండు ప్రధాన మార్గాల పరిధిలో పక్కా రహదారులు లేవు. ఏళ్లుగా ప్రతిపాదనల్లోనే ఉన్నాయి. ✦ వేంకటేశ్వరస్వామి ఆలయం వీధిలో రహదారికి ఇరువైపులా, గూలవీధిలో డ్రైన్లు నిర్మించాలి. ✦ పలుచోట్ల పబ్లిక్ కుళాయిలు లేక ఇబ్బందులు పడుతున్నారు. ✦ కలవలపల్లి ప్రాంతంలో రూ.12 లక్షలు, దేవాంగుల వీధిలో రూ.5 లక్షలు డ్రైన్లకు కేటాయించారు. పనులు పూర్తి చేయాలి.

టెండర్లు పిలిచాం..: పట్టణంలోని రెండో వార్డులో కొన్ని పనులకు భూమి పూజ చేశాం. వాటిని త్వరితగతిన పూర్తిచేయాలని ఇంజినీర్లను ఆదేశించాం. మిగిలిన పనులకు అంచనాలు తయారు చేస్తాం. ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తాం. - ఎల్.రామలక్ష్మి, పుర కమిషనర్, బొబ్బిలి

క్విజ్ పోటీల్లో సత్తా

మెరకముడిదాం, న్యూస్‌టుడే: మెరకముడిదాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం మండల స్థాయి సైన్సు క్విజ్ పోటీలు నిర్వహించారు. గరుగుబిల్లి, భైరిపురం, మెరకముడిదాం ఉన్నత పాఠశాలల విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వీరికి ప్రధానోపాధ్యాయుడు తిరుపతిరావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

ఘనంగా ఎల్లమాంబ జాతర

మహిళల కోలాటం

మెంటాడ, న్యూస్‌టుడే: మండలంలోని జి.టి.పేట ఎల్లమాంబ జాతర గురువారం ఘనంగా జరిగింది. వేకువజాము నుంచే అమ్మవారి ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి మొక్కులు తీర్చుకున్నారు. కంటుభుక్తవలస మహిళల కోలాటం ఆకట్టుకుంది. రంగవల్లికల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ✦ జయతి గ్రామంలో అల్తిపేరంటాల యాత్ర నిర్వహించారు.

వచ్చింది ఏడుగురు.. హాజరు 16 మందికి

వసంత గ్రామంలోని కేంద్రంలో నిద్రిస్తున్న చిన్నారులు

న్యూస్‌టుడే, గంట్యాడ గ్రామీణం: అధికారుల పర్యవేక్షణ లోపంతో అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వాహకులు ఇష్టారీతిన వ్యవహరిస్తున్నారు. గంట్యాడ ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 166 అంగన్‌వాడీ కేంద్రాలుండగా.. 1,120 మంది ప్రీస్కూల్ చిన్నారులున్నారు. వసంత గ్రామంలోని అంగన్‌వాడీలో 16 మంది పిల్లలు ఉండాలి. 'న్యూస్‌టుడే' పరిశీలించగా.. ఏడుగురు మాత్రమే వచ్చారు. కానీ అందరికీ హాజరు వేశారు. పెదవేమలిలో కేవలం ఒక్క పిల్లాడే వచ్చాడు. ఎస్సీ కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో రుచిలేని భోజనాలు తినలేక పిల్లలు ఇంటికి వెళ్లిపోయారు. వసంత గ్రామంలో ముగ్గురు సిబ్బందికి ఇద్దరే విధుల్లో ఉన్నారు. రికార్డుల్లో సంతకాలు చేసి వెళ్లిపోతున్నారు. దీనిపై ఐసీడీఎస్ సీడీపీవో ఉమాభారతిని వివరణ కోరగా పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు.

ఆడదూడల పెంపకంతో మేలు

మాట్లాడుతున్న జిల్లా పశు గణాభివృద్ధి శాఖ వైద్యాధికారి జగదీష్ కుమార్

దత్తిరాజేరు, న్యూస్‌టుడే: ప్రభుత్వం ఆడ దూడలు పుట్టేందుకు రాయితీపై ఇంజెక్షన్లు అందిస్తోందని, పాడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా పశుగణాభివృద్ధి శాఖ అధికారి జగదీష్ కుమార్ అన్నారు. గురువారం ఎస్.చింతలవలసలో ఆడదూడల ప్రదర్శన కార్యక్రమంలో పాల్గొన్నారు. 52 ఆడ దూడలను ప్రదర్శించారు. రైతులు తిరుపతి, రమణ, పెంటంనాయుడుకు చెందిన దూడలు పుష్టిగా ఉండడంతో వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. మండల పశువైద్యాధికారి అవినాష్, మాజీ ఎంపీపీ తిరుపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

Be Holy Be Rajyogi
Brahmakumaris
Divine Invitation
We cordially Invite you with your family and friends to the auspicious occasion of our new building
PARAMATMA ANUBHUTI DHAM
Spiritual Auditorium & Rajyoga Meditation Centre
Opening Ceremony on 27th February 2026, Friday at 5 p.m.
Place: Teacher's Colony, New Jaganathpuram, Bobbili
On Godly Service
Brahmakumaris, Bobbili, HQ: Mount Abu, Rajastan
About Brahmakumaris: The Brahma Kumaris world wide spiritual movement focused on personal transformation and world renewal through Raja Yoga meditation, operating as a women-led organization with global outreach as a UN-affiliated NGO. They offer spiritual education to help people overcome negativity, and manage stress, promoting a deeper connection with the divine source.

(c) eenadu

విజయనగరం

• విజయనగరం • నెల్లిమర్ల • ఎస్.కోట

మేమున్నాం.. మీకు తోడుగా (10 AM TO 1 PM)

విజయనగరం పట్టణం	80089 02900
విజయనగరం గ్రామీణం	80085 74317
ఎస్.కోట	80085 74326
భోగాపురం	70959 54646

?: అంబటి సత్రం నుంచి రాజారావు మేడ దారిలో రోడ్ల విస్తరణ సమయంలో కుళాయిలు తొలగించారు. ఇంకా పునరుద్ధరించలేదు. **- జి.రామకృష్ణ, స్థానికుడు** ● సిబ్బందిని పంపించి చర్యలు తీసుకుంటాం. **- బి.నరసింహారెడ్డి, డీఈఈ** ?: లక్ష్మీగణపతి కాలనీ-3, గురజాడ రోడ్డు, ఫోర్ట్ సిటీ పాఠశాలలో వీధి దీపాలు వెలగడం లేదు. **- స్థానికులు** ● పరిశీలించి, బాగు చేయిస్తాం. **- రత్నాకర్, డీఈఈ** ?: దాసన్నపేట గొల్లవీధి దారిలో దోమలబెడద ఎక్కువగా ఉంది. **- స్థానికులు** ● నివారణపై దృష్టిసారిస్తాం.
- కె.సాంబమూర్తి, ప్రజారోగ్య అధికారి
- న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

?: జేఎన్‌టీయూ కూడలి నుంచి కొండకరకాం వెళ్లే మార్గంలో కొత్తగా వీధి దీపాలు వేయాలి. **- స్థానికులు** ● పరిశీలించి, దీపాలు బిగిస్తాం. **- శ్రీనివాసరావు, ఈవోపీఆర్డీ**
- న్యూస్‌టుడే, విజయనగరం గ్రామీణం

?: ఉపాధి కార్యాలయ భవనం నిర్వహణలో నిర్లక్ష్యం కారణంగా మొక్కలు మొలిచి బీటలు వారుతున్నాయి. ప్రమాదకరంగా ఉంది. **- స్థానికులు, ఎల్.కోట** ● కార్యాలయంపై మొక్కలు తొలగించడానికి చర్యలు చేపడతాం. **-ఏపీవో** – న్యూస్‌టుడే, ఎల్.కోట

విద్యుత్తు దీపాలు వెలిగాయి

స్పందనకు వందనం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: నెల్లిమర్ల, జరజాపుపేట ప్రాంతాల్లో ఎట్టకేలకు విద్యుత్తు దీపాలు వెలిగాయి. నగర పంచాయతీలో అంధకారం అనే శీర్షికతో 'ఈనాడు'లో గతంలో ఇచ్చిన కథనంపై ఆ శాఖ అధికారులు స్పందించారు. జరజాపుపేటలో ప్రధాన రహదారి, 19, 20 వార్డుల్లో మరమ్మతులకు గురైన విద్యుత్తు దీపాల స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారు.

కాలువలో పూడికల తొలగింపు

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: జరజాపుపేట ప్రాంతంలోని కాలువలు పూడిపోయి మురుగు ఎక్కడికక్కడ నిలిచిపోవడంతో స్థానికులు విషయాన్ని 'ఈనాడు' 'మేమున్నాం మీకుతోడుగా'కు చెప్పారు. నగర పంచాయతీ అధికారి దృష్టికి తీసుకెళ్లడంతో స్పందించి లక్ష్మీదేవిపేటలోని కాలువలో పూడికలను తీయించారు.

తెరపై ఈనాడు

✧ ఎన్సీఎస్: **అనగనగా ఒక రాజు** ✧ శ్రీకృష్ణ: **కపుల్ ఫ్రెండ్లీ** ✧ ఆదిత్య: **నిలవే** ✧ లీలామహల్: **విష్ణు విన్యాసం** ✧ రంజనీ స్క్రీన్-1: **విష్ణు విన్యాసం** ✧ శివరంజనీ స్క్రీన్-2: **ఉత్తుత్త హీరోలు, మన శంకరవరప్రసాద్‌గారు** ✧ హిమగిరి: **మన శంకరవరప్రసాద్‌గారు** ✧ సప్తగిరి: **హేయ్ బల్వంత్**
– న్యూస్‌టుడే, కంటోన్మెంట్

కాగితాల్లో కార్మికులు.. వీధుల్లో వ్యర్థాలు

నగరపాలికలో అధ్వానంగా పారిశుద్ధ్యం

న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

విజయనగరం నగరపాలక సంస్థ పరిధిలో పారిశుద్ధ్య పనుల్లో లోపాలు కనిపిస్తున్నాయి. దస్త్రాల్లో పెద్దఎత్తున కార్మికులు ఉన్నప్పటికీ క్షేత్రస్థాయిలో కానరావడం లేదు. దీంతో వ్యర్థాలు రోజుల తరబడి పేరుకుపోతున్నాయి. ఏటా చెత్త తరలింపు, అనుబంధ చర్యల కోసమే రూ.30 కోట్ల మేర వెచ్చిస్తున్నారు. కానీ ఆ స్థాయిలో పరిసరాలను శుభ్రం చేయడం లేదు. దీంతో పట్టణవాసులు గగ్గోలు పెడుతున్నారు.

నగరంలో పరిస్థితి ఇదీ..

విస్తీర్ణం	51.62 చ.కి.
ఇళ్ల సముదాయాలు	80,262
రెగ్యులర్ కార్మికులు	170
ఒప్పంద	435
గుత్తేదారు పరిధిలో	48

పైసలిస్తే సరి..

50 డివిజన్లు, 61 సచివాలయాలు విస్తరించి ఉండగా.. ఎనిమిది సర్కిళ్లుగా విభజించారు. ఈమేరకు కార్మికులను కేటాయించారు. తాజాగా అయిదు సర్కిళ్లకు కుదించినట్లు పేర్కొంటున్నారు. వాటి పరిధిలో ఎంత మంది ఉన్నారో తెలియడం లేదు. విధులకు హాజరు కాని వారి నుంచి రోజుకు రూ.200, నెల రోజులు రాకపోతే రూ.5 వేల నుంచి రూ.10 వేల వరకు వసూలు చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విధంగా చాలామంది వసూళ్లకు పాల్పడుతున్నారు. దీంతో చాలా మంది కార్మికులు డుమ్మా కొడుతున్నారు.

వారికి అదనంగా చెల్లింపులు..

కొన్నేళ్ల నుంచి రాత్రి వేళల్లోనూ పనులు జరిగేలా చూస్తున్నారు. ప్రస్తుతం 30 మంది కార్మికులు ఉన్నారు. వీరు తొమ్మిది దారుల్లో విధులు నిర్వహించాలి. ఇటీవల రూ.83.89 లక్షలు చెల్లించేందుకు స్టాండింగ్ కమిటీ ఆమోదం తెలిపింది. ఈ నిధులన్నీ ఏమవుతున్నాయో కూడా తెలియడం లేదు. ప్రస్తుతం నగరంలో 124 మెట్రిక్ టన్నుల చెత్త ఉత్పత్తి అవుతోంది. దీనిని తరలించడంతో పాటు 576 కిలోమీటర్ల పరిధిలో ఉన్న కాలువలను రోజుల వారీగా శుభ్రం చేయాలి.

పర్యవేక్షణేదీ?

కార్మికుల హాజరు, పారిశుద్ధ్యం మెరుగును పర్యవేక్షించేందుకు 12 మంది మేస్త్రీలు, 50 మంది సూపర్‌వైజర్లు, 48 మంది శానిటేషన్ కార్యదర్శులు, ఆరుగురు శానిటరీ ఇన్‌స్పెక్టర్లు ఉన్నారు. వీరు విధిగా తనిఖీ చేయాలి. కానీ చర్యల్లేవు. కొందరు రెగ్యులర్ కార్మికులు బదిలీ వర్కర్లను ఏర్పాటు చేసుకున్నారు. వారి బదులు వీరు పనిచేస్తున్నారు. ఈక్రమంలో సకాలంలో విధులకు రావడం లేదన్న ఆరోపణలున్నాయి. లోపాలను సరిచేస్తామని, పక్కాగా పనులు జరిగేలా చూస్తామని కమిషనరు కె.బాలస్వామి తెలిపారు.

సిరులతల్లి కల్పవల్లి

పూజలు చేస్తున్న ఎంపీ కలిశెట్టి, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ బంగారాజు తదితరులు

కంటోన్మెంట్, నెల్లిమర్ల: విజయనగరంలోని సంగీత కళాశాల సమీపంలో కొలువుదీరిన ఎల్లమ్మ జాతర గురువారంతో ముగిసింది. చివరి రోజు భక్తులు తరలి వచ్చారు. ● సతివాడలో ఎల్లమ్మ ఉత్సవాలు ఘనంగా జరిగాయి. గ్రామస్థులు, భక్తులు తల్లికి మొక్కులు చెల్లించారు. సాయంత్రం సిరిమాను ఊరేగింపు సందడిగా చేశారు.

ఘనంగా ఆలయ వార్షికోత్సవం

నెల్లిమర్ల: మండలంలోని డి.నెలివాడ గ్రామంలో రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం గ్రామస్థులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. తల్లిని పూలతో అలంకరించారు. పసుపు, కుంకుమ సమర్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక హోమాలు, పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు, మార్క్‌ఫెడ్ ఛైర్మన్ కర్రోతు బంగారాజు, డీసీసీబీ అధ్యక్షుడు, తెదేపా జిల్లా అధ్యక్షుడు కిమిడి నాగార్జున అమ్మవారిని దర్శించుకున్నారు.

అభయాంజనేయ తీర్థం

కొత్తవలస: పట్టణంలోని 202 కాలనీలో అభయాంజనేయ స్వామి తీర్థం నిర్వహించారు. భక్తులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

వేణుగోపాలుడికి వేవేల దండాలు

జామి: పుష్పగిరి వేణుగోపాల స్వామి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు రవిస్వామి ఆధ్వర్యంలో విశేష పూజలు చేశారు. అయిదు రోజుల పాటు జరిగే కార్యక్రమాల్లో భాగంగా 27న స్వామి కల్యాణం, 28న తులాభారం, మార్చి 1న దేవతాహోమం, సహస్ర దీపాలంకరణ సేవ, 2న చక్రస్నానం, ఊంజల్‌సేవ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.

బడికి పరదాలే ప్రహరీ

ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సదుపాయాల్లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. గత ప్రభుత్వంలో 'నాడు-నేడు' కింద ఎంపికచేసిన కొత్తవలస మండలం చింతలదిమ్మ డీఎన్‌బీ పాఠశాలకు ప్రహరీ కూడా నిర్మించలేదు. ఓ వైపు పెంకుతో తాత్కాలిక గోడ కట్టారు. ముందువైపు ప్రహరీ కోసం పిల్లర్లు వేసి వదిలేయడంతో పాఠశాల రక్షణ కొరవడింది. జంతువులు లోపలికి వస్తుండడంతో చేసేది లేక పరదాలు కట్టారు. ప్రతిపాదనలు పంపామని, నిధులు రాగానే పనులు ప్రారంభిస్తామని ఎంఈవో-2 బి. శ్రీనివాసరావు తెలిపారు. – న్యూస్‌టుడే, కొత్తవలస

నిర్మాణానికి మోక్షమెప్పుడో

ఎల్.కోట మండలంలోని రంగరాయపురంలో సచివాలయానికి సొంత భవనం లేక వివిధ పనులపై వచ్చే ప్రజలు, అధికారులు, సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం రూ.43.6 లక్షలు కేటాయించి భవన నిర్మాణం ప్రారంభించింది. నిధులివ్వక పనులు ఆగిపోయాయి. మరోచోట సామాజిక భవనంలో కార్యాలయాన్ని నిర్వహిస్తున్నారు. స్థానికులు కొందరు తమ సొంత అవసరాలకు వినియోగించుకుంటున్నారు. దీనిపై సహాయ ఇంజినీరింగ్ అధికారిణి వీరలక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు నిర్మాణం పూర్తిచేస్తామన్నారు. – న్యూస్‌టుడే, ఎల్.కోట

అల్లుకున్న నిర్లక్ష్యం!

వేసవి నేపథ్యంలో విద్యుత్తు సరఫరా వ్యవస్థను మెరుగు పరిచేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు సంబంధిత అధికారులు చెబుతున్నారు. క్షేత్రస్థాయిలో ఆ పరిస్థితి కానరావడం లేదు. నిర్వహణ పనుల పేరుతో ప్రతి శుక్రవారం లైన్లను తొలగిస్తున్నారు. అయినప్పటికీ ఇబ్బందులు వెంటాడుతున్నాయి. నగరపాలక సంస్థ పరిధిలోని వైఎస్ ఆర్ నగర్ నుంచి కొండకరకాం వెళ్లే మార్గంలో ఓ స్తంభాన్ని పొదలు అల్లేశాయి. తరచూ నిప్పులు రాలుతున్నాయని స్థానికులు చెబుతున్నారు. అధికారులు స్పందించాలని కోరుతున్నారు. – న్యూస్‌టుడే, విజయనగరం పట్టణం

ఈ దారిలో ప్రయాణించేదెలా

మండలంలోని మోపాడ నుంచి కొండరాజుపేట, బంగారాజుపేట వెళ్లే రహదారి రాళ్లు తేలి గుంతలతో అధ్వానంగా దర్శనమిస్తోంది. రాత్రి సమయంలో ఈ దారిలో ప్రయాణించాలంటే వాహన చోదకులు ఏం ప్రమాదం చోటు చేసుకుంటుందోనని ఆందోళన చెందుతున్నారు. రహదారి నిర్మించాలని స్థానికులు, చోదకులు కోరుతున్నారు. ఈ విషయమై ఎంపీడీవో భవానీ వద్ద ప్రస్తావించగా సంబంధిత అధికారులతో మాట్లాడి నిర్మించేలా చర్యలు తీసుకుంటామన్నారు. – న్యూస్‌టుడే, డెంకాడ

పౌష్టికాహారంతో ఆరోగ్యం

విద్యాభాగం: విద్యార్థులు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లను పెంపొందించుకోవాలని ప్రభుత్వ వైద్య కళాశాల సహాయ ఆచార్యుడు డా. జెన్.ఎన్.వి.శ్రీనివాస్, మహారాజా సర్వజన ఆసుపత్రి పోషకాహార నిపుణురాలు డా.స్వర్ణలత సూచించారు. జేఎన్‌టీయూ గురజాడ ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం 'సమతుల్య ఆహారం ప్రాముఖ్యత' అంశంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. జేఎన్‌టీయూజీవీ రిజిస్ట్రార్ జి.జయసుమ, ఇంజినీరింగ్ కళాశాల ప్రధానాచార్యుడు చంద్రభూషణ్‌రావు పాల్గొన్నారు.

సేవల్లో నిర్లక్ష్యం తగదు

విజయనగరం గ్రామీణం: ప్రతి కుటుంబానికీ సంక్షేమ పథకాలు అందేలా చూడాలని ప్రత్యేకాధికారిణి జ్యోతిశ్రీ సూచించారు. విజయనగరం మండలం బియ్యాలపేటలో పర్యటించారు. సేవల్లో నిర్లక్ష్యం తగదని పేర్కొన్నారు.

పాలల్లో కల్తీ జరిగితే కఠిన చర్యలు

భోగాపురంలోని కేంద్రంలో తనిఖీ చేస్తున్న ఆహార భద్రత అధికారులు

భోగాపురం, న్యూస్‌టుడే: మండల కేంద్రంలోని పాల ఉత్పత్తిదారుల సంఘానికి చెందిన పాల కేంద్రంలో జిల్లా ఆహార భద్రత అధికారి నాగుల్ మీరా అధికారులతో కలిసి గురువారం తనిఖీ చేశారు. కేంద్రంలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తున్నారా లేదా, నిల్వ విధానం, శుభ్రత, సేకరణ ప్రక్రియలను పరిశీలించారు. నిర్వాహకులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలోని అన్ని పాల ఉత్పత్తి కేంద్రాల్లో దశలవారీగా తనిఖీలు చేయనున్నట్లు తెలిపారు. ప్రతి కేంద్రం నుంచి పాల నమూనాలను సేకరించి పరీక్షల నిమిత్తం హైదరాబాద్‌లోని ప్రయోగశాలకు పంపిస్తున్నామన్నారు. ల్యాబ్ నివేదికల్లో పాలల్లో కల్తీ జరిగినట్లు తేలితే బాధ్యులపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పాలల్లో ఇతర ద్రవాలు, రసాయనాలు కలపడం తీవ్ర నేరమన్నారు.

అతివలు.. సాధికారతవైపు అడుగులు

న్యూస్‌టుడే, నెల్లిమర్ల, భోగాపురం

మహిళల జీవనోపాధి మెరుగుపరిచేందుకు వెలుగు ద్వారా స్వయం సహాయక సంఘాలకు రుణ సదుపాయం కల్పిస్తూ. . ఆర్థిక సాధికారత దిశగా అడుగులు వేసేలా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎంఈ, స్త్రీనిధి, ఉన్నతి, సీడ్ కేపిటల్ పథకాల ద్వారా రాయితీ రుణాలు అందుకుంటున్న నెల్లిమర్ల నియోజకవర్గంలోని పలువురు మహిళలు, చిన్నపాటి కుటీర పరిశ్రమలు ఏర్పాటు చేసుకుని స్వయం ఉపాధి పొందుతున్నారు. మరికొందరికి పని కల్పిస్తున్నారు.

కుటుంబ ఆదాయం పెరిగింది: కొండవెలగాడలో గతంలో గణేష్ స్వయం సహాయక సంఘంలో చేరాను. బ్యాంకులో లింకేజీ, ఉన్నతి, స్త్రీనిధి ద్వారా రూ.3,05000 రుణం తీసుకున్నాను. టైలరింగ్, వస్త్ర వ్యాపారం ప్రారంభించాను. నెలకు సుమారు రూ.15 వేలు లాభం వస్తుంది. దీని వల్ల పిల్లలను చదివిస్తూ.. కుటుంబ పోషణకు ఇబ్బంది లేకుండా ఉంది. – బి.నాగమణి, కొండవెలగాడ

నాడు కూలి.. నేడు వ్యాపారి...

మొదట్లో బూరడపేట గ్రామంలో కూలి పనులకు వెళ్లేదాన్ని. దేవయాని సంఘంలో సభ్యురాలుగా చేరాను. ప్రభుత్వం వ్యాపారవేత్తలుగా ఎదగాలన్న లక్ష్యంతో రుణ సదుపాయం కల్పించింది. దాన్ని అవకాశంగా మలచుకున్నాను. బ్యాంకు లింకేజీ, ఉన్నతి ద్వారా రూ.1,77,000 రుణం తీసుకున్నాను. గ్రామంలో పేపర్ ప్లేట్స్, పిండిమిల్లు ఏర్పాటు చేశాను. లాభాలు బాగున్నాయి. ఆర్థికంగా ఎదిగేందుకు కృషి చేస్తున్నాను. వ్యాపారాన్ని పెంచుకుంటున్నాను. మరికొందరికి ఉపాధి కల్పిస్తున్నాను.
- బూసరి రామయ్యమ్మ, బూరడపేట

స్వయం ఉపాధితో వృద్ధి

మాది సతివాడ గ్రామం. మా కుటుంబం గతంలో చాలా ఆర్థిక కష్టాల్లో ఉండేది. స్థానిక మహిళలతో కలిపి కొత్తమ్మతల్లి స్వయం సహాయక సంఘంగా ఏర్పడ్డాం. వ్యాపారం చేసి స్వయం ఉపాధితోపాటు ఆర్థిక వృద్ధి సాధించాలని భావించాను. కుటుంబ సభ్యుల సహకారంతో వెంటనే సీడ్ క్యాపిటల్ రుణంగా బ్యాంకు నుంచి రూ.లక్ష తీసుకున్నారు. ఇంటి వద్దనే చేగోడి తయారీ యూనిట్ ఏర్పాటు చేశాను. ప్రస్తుతం వార్షిక ఆదాయం రూ.1,10,000 పైగా వస్తోంది. దీంతో కటుంబ పోషణ, జీవనోపాధి మెరుగుపడింది.
- చందక లీలావతి, సతివాడ

సంక్షిప్త సమాచారం

విద్యార్థులకు పరీక్ష సామగ్రి వితరణ

కొత్తవలస: పదో తరగతి పరీక్షలకు హాజరు కానున్న అర్ధానపాలెం ఏపీ ఆదర్శ పాఠశాలకు చెందిన 95 మంది విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు ఉపయోగపడే అట్టలు, పెన్నులు, పెన్సిళ్లను మంగళపాలెం శ్రీగురుదేవ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ జగదీష్ కుమార్ అందజేసినట్లు ప్రిన్సిపల్ ప్రసన్న లక్ష్మి గురువారం తెలిపారు.

37 మందికి ఉద్యోగావకాశం

ఎస్.కోట: పట్టణంలో శ్రీవివేకానంద డిగ్రీ కళాశాలలో చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు గురువారం నిర్వహించిన ప్లేస్‌మెంటు డ్రైవ్‌లో 37మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. ఐబీఎం, సీఐఎస్‌సీవో, గూగుల్, హెచ్‌పీ, డెల్ కంపెనీలు పాల్గొన్న ఈ డ్రైవ్‌లో 90 మంది పాల్గొనగా అందులో 37 మందికి ఉద్యోగ లేఖలు అందజేశారు. కళాశాల కరస్పాండెంటు ప్రసాద్, ప్రిన్సిపల్ పాల్గొన్నారు.

నియామకం

విజయనగరం కంటోన్మెంట్: భాజపా విజయనగరం సౌత్ మండలాధ్యక్షుడిగా పి.హనుమంతరావు నియమితులయ్యారు. పార్టీ జిల్లా అధ్యక్షుడు ఉప్పలపాటి రాజేష్‌వర్మ, జిల్లా ప్రధాన కార్యదర్శి పతివాడ రాజేష్ నియామక పత్రాన్ని అందించారు.

చింతపల్లిలో ఫిషింగ్ జట్టీ నిర్మించాలి

భోగాపురం: నెల్లిమర్ల నియోజకవర్గం నుంచి మత్స్యకారుల వలసలు నియంత్రించాలంటే చింతపల్లి వద్ద ఫిషింగ్ జట్టీ నిర్మించాలని ఎమ్మెల్యే లోకం మాధవి శాసనసభలో గురువారం ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గంలో 25 కిలోమీటర్ల పరిధిలోని తీరప్రాంతంపై ఆధారపడి జీవిస్తున్న 25 వేల మంది మత్స్యకారులకు స్థానికంగా ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. పనిలేక ఇతర రాష్ట్రాలు, విదేశాలకు వలస వెళ్తున్నారన్నారు. దీనిపై మంత్రి బీసీ జనార్దన్ స్పందిస్తూ ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉందని, త్వరలో నిర్ణయం వెల్లడిస్తామని తెలిపారు.

నేడు సదస్సు

మయూరి కూడలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా పోరాటం సాగించేందుకు శుక్రవారం విజయనగరంలోని రాజమ్మ సామాజిక భవనంలో జిల్లా స్థాయి సదస్సు నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎంఎల్) కార్యదర్శి శంకరరావు తెలిపారు. పార్టీ పొలిట్ బ్యూరో సభ్యుడు వి.శంకర్, రాష్ట్ర కార్యదర్శి బుగత బంగారురావు తదితరులు హాజరవుతారన్నారు.

గ్రామస్థాయిలో బలోపేతమే లక్ష్యం

భోగాపురం: గ్రామ స్థాయిలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యమని ఆ పార్టీ నాయకుడు పడాల శ్రీనివాస్ అన్నారు. ఎమ్మెల్యే మాధవి ఆదేశాల మేరకు నియోజకవర్గంలో చేపట్టనున్న 'జనసేన ఉద్యమి' కార్యక్రమ కరపత్రాలను ఆవిష్కరించారు. నాయకులు జగదీష్, శంకర్, రఘు, జమ్మరాజు, నాని పాల్గొన్నారు.

ఐసీడీఎస్‌కు కేటాయింపులు పెంచాలి

కలెక్టరేట్ వద్ద నినాదాలు చేస్తున్న అంగన్‌వాడీ సిబ్బంది

విజయనగరం ఉడాకాలనీ, న్యూస్‌టుడే: అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.సురేష్, టీవీ.రమణ డిమాండు చేశారు. కలెక్టరేట్ వద్ద కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలో గురువారం మాట్లాడారు. బడ్జెట్‌లో ఐసీడీఎస్‌కు కేటాయింపులు పెంచాలన్నారు. నాయకులు రమణమ్మ, రూపవతి, కళావతి, శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరాలో అంతరాయం

నెల్లిమర్ల, న్యూస్‌టుడే: మండలంలో సతివాడ విద్యుత్తు ఉప కేంద్రం పరిధిలో శుక్రవారం విద్యుత్తు సరఫరా నిలిపివేయనున్నట్లు ఈఈ సి.త్రినాథరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఒమ్మి, మల్యాడ, వెంకన్నపాలెం, మధుపాడ, పినతరిమి, పెదతరిమి, బొడ్డపేట, బుచ్చన్నపేట వల్లూరు గ్రామాలకు విద్యుత్తు అంతరాయం ఉంటుందని ఆయన తెలిపారు.

మార్చి 1న అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో ప్రవేశ పరీక్షలు

నెల్లిమర్ల: అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో అయిదు, ఇంటర్మీడియట్ తరగతుల్లో చేరేందుకు మార్చి 1న ప్రవేశ పరీక్షలు నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ఉషారాణి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అయిదులో చేరే విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు, జూనియర్ ఇంటర్‌లో చేరే వారికి మధ్యాహ్నం 12 గంటల నుంచి 1.30 వరకు, ఐఐటీ, నీట్ కోర్సు కోసం ప్రవేశ పరీక్ష అదే రోజు మధ్యాహ్నం 3 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహిస్తామన్నారు. అభ్యర్థులు పరీక్ష హాల్ టికెట్ల కోసం apbragcet.gov.in వెబ్‌సైట్ సంప్రదించాలని కోరారు.

కోటి పసుపుకొమ్ముల నోముకు ఏర్పాట్లు

కొత్తవలస: మండలంలోని రామలింగపురం రెవెన్యూ దేవాడ-ముసిరాం గ్రామాల మధ్య తోటలో వెలసిన దుర్గమ్మ ఆలయంలో మార్చి 2న కోటి పసుపుకొమ్ముల నోము నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త, దుర్గాదేవి ఉపాసకులు వెంకటరమణ గురువారం తెలిపారు.

కొత్తవలస తహసీల్దారుగా రామలక్ష్మి బాధ్యతలు

కొత్తవలస, న్యూస్‌టుడే: మండల తహసీల్దారుగా ఎస్.రామలక్ష్మి గురువారం బాధ్యతలు చేపట్టారు. భూపరిపాలన ముఖ్య కమిషనర్ కార్యాలయం నుంచి జిల్లాకు బదిలీపై వచ్చిన ఆమెకు ఇన్‌ఛార్జి తహసీల్దారు(ఎఫ్ఏసీ) సునీత, సిబ్బంది, వీఆర్వోలు స్వాగతం పలికారు. గత తహసీల్దారును ఆరోపణల నేపథ్యంలో కలెక్టర్ సస్పెండు చేయగా, హెచ్‌డీటీ సునీతకు పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు.

పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

విజయనగరం అయ్యన్నపేట, న్యూస్‌టుడే: జనసేన బలోపేతానికి ప్రతిఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని, సమన్వయంతో ముందుకు వెళ్తే విజయాలు సాధించగలమని పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్‌పర్సన్ పాలవలస యశస్వి పేర్కొన్నారు. నగరంలోని తన కార్యాలయంలో సభ్యత్వ నమోదుకు సంబంధించిన గోడప్రతులను ఆవిష్కరించారు. నాయకులు గురాన అయ్యలు, జమ్ము శ్రీను తదితరులు పాల్గొన్నారు. ● పార్టీ సీనియర్ నాయకుడు అవనాపు విక్రమ్ నగరంలోని 50వ డివిజన్‌లో సభ్యత్వ కార్యక్రమాన్ని ప్రారంభించారు ఉమా మల్లికార్జునరావు, చౌదరి, వెంకటరమణ, భాస్కరరావు, అప్పన్న తదితరులు హాజరయ్యారు.

కార్యక్రమంలో యశస్వి తదితరులు

పరిశ్రమలను తెరిపించండి

గోడప్రతులు ఆవిష్కరిస్తున్న నాయకులు

విజయనగరం మయూరి కూడలి, న్యూస్‌టుడే: జిల్లాలో మూతపడిన పరిశ్రమలు తెరవాలని సీఐటీయూ నాయకులు కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఎన్‌పీఆర్ భవనంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి టీవీ.రమణ మాట్లాడారు. విజయనగరాన్ని వెనకబడిన ప్రాంతంగా గుర్తించాలన్నారు. జిల్లాలో 25 ప్రధాన పరిశ్రమల కార్యకలాపాలు నిలిచిపోయాయని, దీంతో వేలాది మంది కార్మికులు రోడ్డున పడ్డారన్నారు. అనంతరం సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు. నాయకులు సురేష్, జగన్‌మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమన్వయంతో ప్రగతి సాధన

లక్కవరపుకోట, న్యూస్‌టుడే: మండల అభివృద్ధికి అధికారులంతా సమన్వయంతో పనిచేయాలని ప్రత్యేకాధికారి గేదెల శ్రీరామమూర్తి తెలిపారు. గురువారం మండల పరిషత్తులో ఎంపీడీవో అల్లు భాస్కరరావు ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడారు. తాగునీటి పథకాలను ప్రణాళిక మేరకు క్లోరినేషన్ చేయించాలన్నారు. పారిశుద్ధ్య నిర్వహణ మెరుగుపడాలన్నారు. తహసీల్దారు టి.రమేష్, ఉపాధి ఏపీవో విజయలక్ష్మి, ఉద్యానాధికారి పద్మ పాల్గొని ప్రగతి వివరించారు.

సమావేశంలో మాట్లాడుతున్న ప్రత్యేకాధికారి శ్రీరామమూర్తి

దాతల సేవలు అభినందనీయం

పరికరాలు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లలితకుమారి, ఐడీబీఐ జీఎం దాస్

శృంగవరపుకోట, న్యూస్‌టుడే: పేద రోగులకు సేవలందించేందుకు దాతలు, బ్యాంకింగ్ సంస్థలు ముందుకు రావడం అభినందనీయమని ఎమ్మెల్యే కోళ్ల లలితకుమారి అన్నారు. గురువారం పట్టణంలోని ప్రాంతీయ ఆసుపత్రికి సీఎస్ఆర్ కింద ఐడీబీఐ బ్యాంకు పెందుర్తి శాఖ ఆధ్వర్యంలో రూ.10లక్షల విలువైన వైద్య పరికరాలను అందజేసింది. ఆసుపత్రిలో వీటిని ఆమె ప్రారంభించి మాట్లాడారు. జీఎం కె..దాస్ మాట్లాడుతూ విశాఖ రీజియన్ పరిధి 200 ప్రభుత్వ పాఠశాలలో ఫర్నిచర్, కంప్యూటర్లు అందజేస్తున్నామన్నారు. ఆసుపత్రి ఇన్‌ఛార్జి సూపరింటెండెంట్ శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఈ భవనం పూర్తయ్యేదెప్పుడో

డెంకాడ మండలంలోని రఘుమండ గ్రామంలో గత ప్రభుత్వ హయాంలో మంజూరు చేసిన ఆరోగ్య కేంద్రం (వెల్నెస్) భవన నిర్మాణం అసంపూర్తిగా ఉంది. నిధులు చాలకపోవడంతో గుత్తేదారుడు సగం వరకు నిర్మించి అక్కడితో వదిలేశారు. దీంతో తుప్పల మధ్య అధ్వానంగా దర్శనమిస్తోంది .ప్రస్తుతం వైద్య సేవలను గ్రామ సచివాలయంలోనే అందిస్తున్నారు. ఈ విషయమై ఎంపీడీవో భవానిను వివరణ కోరగా సంబంధిత అధికారులతో మాట్లాడి భవన నిర్మాణం పూర్తిచేసి అందుబాటులోకి తెచ్చేలా చర్యలు తీసుకుంటామన్నారు.
– న్యూస్‌టుడే, డెంకాడ

(c) eenadu

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య విద్యాసంస్థలు

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్షల భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టులు సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహారం విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

దండాలమ్మా.. దండు మారెమ్మ

గణపవరం గ్రామ దేవత దండు మారెమ్మ జాతర గురువారం నేత్రపర్వంగా ప్రారంభమైంది. ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణాన్ని చలువ పందిళ్లు, విద్యుద్దీపాలు, పూలమాలలతో శోభాయమానంగా ముస్తాబు చేశారు. అమ్మవారిని 120 కిలోల వెండితో సుందరంగా అలంకరించారు. పెద్ద సంఖ్యలో భక్తులు మారెమ్మను దర్శించుకొని మొక్కులు తీర్చుకున్నారు. **- న్యూస్‌టుడే, గణపవరం**

ఈ దారిలో ఎదురొచ్చే ప్రమాదం

ఈనాడు పరిశీలన

ఈనాడు డిజిటల్, భీమవరం, నరసాపురం, న్యూస్‌టుడే: చించినాడ నుంచి నరసాపురం మీదుగా వెళ్తున్న జాతీయ రహదారి 216 తరచూ ప్రమాదాలకు కేంద్రంగా మారుతోంది. మలుపులతో ఎదురెదురుగా వస్తున్న వాహనాలు కనిపించకపోవడం, అతివేగంగా నడపడం, రహదారి పక్కనే ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపడం, గ్రామాల వద్ద సూచిక బోర్డులు లేకపోవడం వంటివి ప్రమాదాలకు కారణాలుగా నిలుస్తున్నాయి. జిల్లాలో నాగిడిపాలెం నుంచి నరసాపురం పట్టణం ప్రధాన కూడలి వరకు 29 కి.మీ. 'ఈనాడు' పరిశీలించింది.

216 పొడవునా మలుపులు, మృత్యుకూడళ్లు

గ్రామాల కన్నా ఎత్తు.. హైవేకి అనుసంధానం చేసే గ్రామాల దారులన్నీ రెండు నుంచి అయిదు అడుగుల దిగువకు(పల్లంగా) ఉండటంతో వాహనాలు కనిపించడం లేదు. కింద నుంచి వచ్చే వాహనాలు పైకి ఎక్కేందుకు అత్యంత వేగంగా వస్తుండటంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. సర్వీసుదారుల వద్ద హెచ్చరిక బోర్డులు లేవు. కొత్తోట నాలుగు రోడ్ల కూడలిలోనూ ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇటీవల జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృతి చెందారు.

➤➤ దారితిప్ప-కాళీపట్నం-భీమవరం మూడు రోడ్ల కూడలిలో ఎదురెదురుగా వచ్చే వాహనాలు కనిపించక ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఒకపక్క 216 జాతీయ రహదారిపై, మరోవైపు గ్రామాల్లోకి రాకపోకలు సాగించే వాహనాలతో నిత్యం రద్దీగా ఉంటుంది. గతేడాది జరిగిన ప్రమాదాల్లో ముగ్గురు మృతి చెందగా 15 మందికి పైగా గాయాలపాలయ్యారు.

ఇదీ పరిస్థితి..

- ➤ వాహనం మరమ్మతులకు గురైనా, చోదకుడికి ఏదైన పని ఉన్నా రహదారి పక్కనే నిలిపేస్తున్నారు.
- ➤ హైవేపై 10 నుంచి 15 కిలోమీటర్ల లోపు పెట్రోలింగ్‌కు ఒక వాహనం ఉండాలి. కానీ కనిపించిన దాఖలాలు లేవు.

కిలోమీటరుకో మలుపు: నరసాపురం పట్టణం నుంచి లోసరి వైపు వెళ్లే జాతీయ రహదారి నిత్యం రద్దీగా ఉంటుంది. గంటకి 90 నుంచి 120 కి.మీ. వేగంతో వాహనాలు ప్రయాణిస్తున్న ఈ మార్గంలో 16 ప్రధాన మలుపులున్నాయి. రెండు వరుసల రోడ్డులో వెడల్పు తక్కువ ఉన్నా వేగం తగ్గడం లేదు. మితిమీరిన వేగంతో రెప్పపాటులో వాహనాలు పక్కనే ఉన్న పొలాల్లోకి దూసుకెళ్లడంతోపాటు ఆగి ఉన్న వాహనాలను ఢీకొంటున్నాయి. నల్లవారితోట వద్ద వాహనం అదుపు తప్పి పంటబోదెలోకి దూసుకెళ్లింది. అక్కడికక్కడే ముగ్గురు కూలీలు మృతి చెందగా, ఇద్దరు గాయపడ్డారు.

ప్రమాదకర కూడళ్లు రహదారి పొడవునా ఎక్కడపడితే అక్కడే వాహనాలను నిలుపుతున్నారు. మొగల్తూరు కుక్కలవారితోట, పాతకాలువ కూడలి, సీతారాంపురం, రుస్తుంబాద టాయ్‌సిటీ, బీఎస్ఎన్ఎల్ కార్యాలయం, అంబేద్కర్ కూడలి, ఇసుక రేవు వద్ద ప్రమాదాలు ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. టాయ్ సిటీ వద్ద ఇటీవల జరిగిన వేర్వేరు ప్రమాదాల్లో ఇద్దరు మృత్యువాత పడ్డారు.

మొగల్తూరులోని కోటరోడ్డు వద్ద ప్రమాదకర కూడలి

తప్పులుంటే సరిచేసుకోండి

పది విద్యార్థులకు అవకాశం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: పదో తరగతి పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థుల ఆధార్‌లో వివరాలు తప్పుగా ఉంటే సరిచేసుకునేందుకు అవకాశముందని డీఈవో ఇ.నారాయణ తెలిపారు. యూడైస్ పోర్టల్‌లోని విద్యార్థి ప్రొఫైల్‌లో మార్పుకునేందుకు ఈ నెల 28 వరకు ఉన్న అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మాట్లాడుతున్న పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి లక్ష్మీనారాయణ, పాల్గొన్న న్యాయమూర్తులు

14న జాతీయ లోక్ అదాలత్

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: మార్చి 14న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌పై పోలీసు అధికారులతో సమావేశాన్ని భీమవరం మండల న్యాయ సేవా సంస్థ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. సంస్థ ఛైర్మన్, పోక్సో కోర్టు ప్రత్యేక న్యాయమూర్తి బి.లక్ష్మీనారాయణ మాట్లాడారు. పోలీస్‌స్టేషన్ల వారీగా కోర్టుల్లో అపరిష్కృతంగా ఉన్న కేసులు, రాజీకి గుర్తించిన వాటి గురించి అడిగి తెలుసుకున్నారు. రాజీ సమయంలో ఏదైనా ఇబ్బందులు ఉంటే న్యాయస్థానం దృష్టికి తీసుకురావాలని సూచించారు. గత జాతీయ లోక్‌అదాలత్ కంటే ఈసారి ఎక్కువ కేసులు రాజీ అయ్యేలా ప్రయత్నించాలన్నారు. సివిల్ జడ్జి(సీనియర్ డివిజన్) ఎం.సుధారాణి, ఒకటో అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ పి.హనీష, రెండో అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మెజిస్ట్రేట్ ఎన్.జ్యోతి, బెంచ్ కోర్టు మెజిస్ట్రేట్ నాగరాజు, ఏపీపీ ఎం.శివ పాల్గొన్నారు.

దీపముంది.. వెలగనంది!

లబ్ధిదారులకు అందని రాయితీ సొమ్ము

- ఉంగుటూరు మండలం వెల్లమెల్లికి చెందిన ఎం.పాపారావుకు దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు వంట గ్యాస్ సిలిండర్లు ఉచితంగా పొందేందుకు అర్హుడు. కానీ, ఆయనకు రాయితీ సొమ్ము జమవడం లేదు. సమస్యను పౌరసరఫరాల అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. పాపారావు పేరిట స్థలం ఉండటంతో రాయితీ సొమ్ము జమవడం లేదని చెప్పారు. తన పేరునున్న స్థలాన్ని మరొకరి పేరిట రిజిస్ట్రేషన్ చేయించినా, సొమ్ము పడలేదని వాపోతున్నారు.
- తాడేపల్లిగూడేనికి చెందిన సత్యవతి దీపం-2 పథకం పొందడానికి అర్హురాలు. ఈమెకు ఒక్కసారి కూడా రాయితీ సొమ్ము జమ కాలేదు. విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా.. ఆమె పేరిట బ్యాంకు ఖాతాకు ఇప్పటికే మూడుసార్లు సొమ్ము పడిందని చెబుతున్నారు. తన ఖాతాలో రూపాయి కూడా జమ వలేదని సత్యవతి చెబుతున్నారు.

ఏలూరు అర్బన్, న్యూస్‌టుడే: ఉభయ జిల్లాల్లో పెద్దఎత్తున లబ్ధిదారులకు దీపం-2 పథకం ద్వారా రాయితీ సొమ్ము జమవడం లేదు. గ్యాస్ సిలిండరు నమోదు చేసుకున్న ప్రతిసారి.. నగదు జమైందో లేదోనని బ్యాంకుకెళ్లి పరిశీలించుకుంటున్నారు. సొమ్ము పడలేదన్న బ్యాంకు అధికారుల మాటలతో నిరాశగా వెనుతిరుగుతున్నారు. పథకం కింద లబ్ధి పొందాలంటే తొలుత లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాలను ఈ-కేవైసీ చేయించుకోవాలి. ఒకవేళ చేయించుకున్నా.. సాంకేతిక సమస్యలతో ప్రక్రియ అపరిష్కృతంగా ఉంటోంది.

ఆరంచెల విధానంతో.. దీపం-2 పథకం కింద రాయితీ సొమ్ము జమవ్వాలంటే ఆరంచెల విధానాన్ని అధిగమించాలి. 300 యూనిట్ల కంటే ఎక్కువ విద్యుత్తు వినియోగం, సొంత కారు, అనుమతించిన దానికంటే ఎక్కువ స్థలం, ఆదాయ పన్ను చెల్లింపు, కుటుంబ సభ్యుల్లో ఒకరు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండటం తదితరాలుంటే పథకానికి అనర్హులు. ఈ విధానంతో సంబంధం లేనివారికీ పథక లబ్ధి దక్కడం లేదు. 'లబ్ధిదారులకు ఒకటికంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలుంటే ఏదో ఒకదానిలో రాయితీ సొమ్ము జమవుతుంది. ఆరంచెల పరిశీలనలో అనర్హులని తేలిన వారు అర్హులై ఉంటే తగిన ఆధారాలతో నిరూపించుకోవాలి' అని ఏలూరు జిల్లా డీఎస్వో విలియమ్స్ తెలిపారు.

జిల్లాల్లో గ్యాస్ కనెక్షన్ల వివరాలిలా..

	ఏలూరు	పశ్చిమ
దీపం	1,77,002	1,55,024
మొత్తం	6,45,860	6,21,626
రాయితీ	4,41,625	4,39,549

పీఎంశ్రీ బడి.. నైపుణ్య ఒడి

విద్యార్థి దశ నుంచే శిక్షణ

కోర్సులు ఇవే.. ఆటోమోటివ్, బ్యూటీషియన్ అండ్ వెల్‌నెస్, ఎలక్ట్రానిక్స్, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, బ్యాంకింగ్, రిటైల్, అగ్రికల్చర్.

విస్సాకోడేరు, భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: చదువుకున్న ప్రతి విద్యార్థి ఏదో ఒక ఉద్యోగం సాధించాలని కలలు కంటాడు. కానీ నేటి రోజుల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోతున్నాయి. ఉన్నతంగా చదివినా స్వయం ఉపాధి పొందేందుకు ఎటువంటి నైపుణ్యం లేకపోవడంతో చాలా మంది కొలువుకు దూరమవుతున్నారు. దీనిని గుర్తించిన ప్రభుత్వం పాఠశాల స్థాయి నుంచి విద్యార్థులకు వృత్తి విద్యలో శిక్షణ ఇప్పిస్తోంది.

శిక్షణ పొందుతున్న విద్యార్థినులు

ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైజింగ్ ఇండియా (పీఎంశ్రీ) పేరుతో కేంద్ర ప్రభుత్వం 2023లో జిల్లాలోని 37 పాఠశాలల్లో వృతి విద్యా నైపుణ్యాభివృద్ధి కోర్సులు ప్రవేశపెట్టింది. 2023-24, 2024-25లో కోర్సులు ఉన్నా శిక్షణకు అవసరమైన సిబ్బంది, సామగ్రి సమకూర్చుకోవడం ఆలస్యం కావడంతో ఆ రెండేళ్లు తూతూమంత్రంగా సాగింది. ఈ ఏడాది ఎనిమిది రకాల కోర్సులకు సంబంధించి సమగ్ర శిక్షా అధికారుల ఆధ్వర్యంలో నైపుణ్యం కలిగిన శిక్షకులను నియమించడంతో పాటు సామగ్రిని అందుబాటులోకి తీసుకువచ్చారు. పదో తరగతి పూర్తయ్యేనాటికి 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు వృత్తి నైపుణ్యం సాధించేలా శిక్షణ ఇస్తారు. ఆసక్తి, సామర్థ్యాలకు అనుగుణంగా ట్రేడుల్లో తర్ఫీదు పొందవచ్చు.

క్షేత్రస్థాయి పరిశీలనకు నిధులు.. విద్యార్థులు క్షేత్రస్థాయి అనుభవం కోసం ఒకేషనల్ ఎక్స్‌పోజర్ విజిట్ పేరుతో దగ్గర్లోని ఆటోమోటివ్, ఎలక్ట్రానిక్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లకు వెళ్లేలా ప్రభుత్వం ఒక్కో పాఠశాలకు రూ. 15 వేల చొప్పున నిధులు మంజూరు చేసింది. దీనివల్ల వారు నేర్చుకున్న అంశాలకు సంబంధించి దగ్గర్లోని చిన్న చిన్న పరిశ్రమలు, సంస్థలను విద్యార్థులు సందర్శించి అక్కడ అవగాహన పొందుతారు.

ఉపాధి అవకాశాలు మెరుగు.. పాఠశాల స్థాయి నుంచే నైపుణ్య శిక్షణ పొందడం వల్ల విద్యార్థులు ఏ రంగంలో రాణించగలరో అవగాహన వస్తుంది. తద్వారా భవిష్యత్తులో ఉపాధి అవకాశాలు పొందవచ్చు. **- శ్యామ్‌సుందర్, ఏపీసీ, జెస్సీ దీవెనమ్మ, జీసీడీవో సమగ్ర శిక్షా**

ఏలూరు ఉప మేయర్‌గా కర్రి

ఏలూరు గ్రామీణ, న్యూస్‌టుడే: ఏలూరు నగర డిప్యూటీ మేయర్‌గా కర్రి శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం డిప్యూటీ మేయర్ ఎన్నిక నిర్వహించారు. కర్రి శ్రీనివాసరావు పేరును 30వ డివిజన్ కౌన్సెలర్ పప్పు ఉమామహేశ్వరరావు ప్రతిపాదించగా.. 28వ డివిజన్ కార్పొరేటర్ తంగిరాల అరుణ బలపరిచారు. మిగతా కార్పొరేటర్లు ఎవరూ నామినేషన్ వేయకపోవడంతో.. డిప్యూటీ మేయర్‌గా శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఆయనకు ఎన్నికల ప్రత్యేకాధికారి డీఆర్వో విశ్వేశ్వరరావు, ఎమ్మెల్యే బడేటి చంటి, మేయర్ నూర్జహాన్ నియామక పత్రం అందజేశారు.

ఇక.. అడ్డుఅదుపు లేనట్లే!

పాలకోడేరు, న్యూస్‌టుడే: భీమవరం-పిప్పర మార్గంలో గరగపర్రు వద్ద వంతెన కూలిపోయే స్థితికి చేరడంతో గత ఏడాది డిసెంబరులో భారీ వాహనాల రాకపోకలపై నిషేధం విధించారు. వంతెనకు ఇరువైపులా భారీ వాహనాలు రాకుండా ఇనుప గ్రిల్స్ ఏర్పాటు చేశారు. ఆర్టీసీ బస్సులు, కార్లు, ద్విచక్ర వాహనాలకు మాత్రమే అనుమతి ఇచ్చారు. గురువారం వేకువజామున గుర్తుతెలియని భారీ వాహనం గ్రిల్స్‌ను ఢీకొట్టడంతో ఒకటి పూర్తిగా ఊడిపోగా, మరొకటి కిందికి వంగిపోయింది. అది బస్సులు వెళ్లేందుకు అడ్డుగా ఉండటంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వంతెనకు ఇరువైపులా ఆపడంతో ఇటు నుంచి అటు ప్రయాణికులు నడిచి వెళ్లి ఎక్కాల్సిన పరిస్థితి. మధ్యాహ్నం వంగిపోయి అడ్డుగా ఉన్న గ్రిల్‌ను పూర్తిగా తొలగించడంతో బస్సుల రాకపోకలు యథావిధిగా సాగాయి. ప్రస్తుతం రెండు వైపులా గ్రిల్స్ లేకపోవడంతో మళ్లీ భారీ వాహనాలు రాకపోకలు సాగించే ప్రమాదం పొంచి ఉంది.

జవాన్ ఉపాధి శ్రామికుడా..

ఉపాధి హామీ సిబ్బంది అవినీతి ఏ స్థాయిలో ఉందనడానికి పోడూరు మండలంలో జరిగిన ఘటనే ఉదాహరణ. మట్టపర్రులో సీఆర్‌పీఎఫ్ జవాన్ పని చేసినట్లు చూపి వేతనం చెల్లించారు. పొరుగుదేశంలో ఉన్న వ్యక్తి పనికి హాజరై వేతనం పొందినట్లుగా చూపారు. ఇవన్నీ సామాజిక తనిఖీలో వెలుగులోకి వచ్చాయి. వీరవాసరం మండలంలో ఒక చోట చేయాల్సిన పనిని మరో చోట చేశారు. చనిపోయిన వ్యక్తుల పేరిట మస్తర్లు వేశారు. ఇలా ఈ ఒక్క మండలమే కాదు జిల్లాలో అన్ని చోట్లా ఇదే పరిస్థితి.

పనులు కాగితాల్లో.. నిధులు జేబుల్లో

ఉపాధి హామీలో అంతులేని అక్రమాలు

పెనుమంట్ర, న్యూస్‌టుడే: పేదలకు ఉపాధి కల్పించాలన్న లక్ష్యంతో నిర్వహిస్తున్న ఉపాధి హామీ పథకం అమలు క్షేత్రస్థాయిలో లోపభూయిష్ఠంగా మారింది. గ్రామాల్లో చేపడుతున్న పనులపై పర్యవేక్షణ కొరవడింది. మండల స్థాయిలో పర్యవేక్షించాల్సిన అధికారులు మామూళ్ల మత్తులో సిబ్బందికి వంత పాడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సామాజిక తనిఖీల్లో వెలుగుచూస్తున్న అక్రమాలు విస్తుపోయేలా చేస్తున్నాయి.

తనిఖీల ఊసే లేదు.. పని ప్రదేశాలను మండల అభివృద్ధి అధికారులు, ఏపీవోలు, సాంకేతిక సహాయకులు పర్యవేక్షించాలి. కాని ఎక్కడా తనిఖీలు చేస్తున్న దాఖలాల్లేవు. కార్యాలయానికే పరిమితమై సిబ్బంది దాఖలు చేసిన రికార్డుల ఆధారంగా ముందుకెళ్తున్నారు. ఫలితంగా నిధులు పక్కదారి పట్టడమే కాకుండా పనుల్లో నాణ్యతా లోపం కనిపిస్తోంది. మస్తర్లలో కొట్టివేతలు, సంతకాలు లేకుండా చెల్లింపులు, రికార్డులు సక్రమంగా నిర్వహించకపోవడం వంటి విషయాలు తనిఖీల్లో బయటపడుతున్నాయి. వీరవాసరం మండలంలో ఏకంగా రూ.9.06 లక్షలు దుర్వినియోగం జరిగినట్లు నిర్ధారించారు.

స్వాహాపర్వం.. క్షేత్ర సహాయకులు ఇతర ప్రాంతాల్లో నివాసముంటున్న వారి పేర్ల మీదు నకిలీ మస్తర్లు వేసి నిధులు స్వాహా చేస్తున్నారు. అమృత సరోవర్ పథకంలో చెరువులను అభివృద్ధి చేసే ప్రక్రియలో కూలీలతో చేయించిన పనుల్లో భారీ అవినీతి చోటు చేసుకుంది. పెనుమంట్ర మండలం బ్రాహ్మణ చెరువులో తవ్వకం చేసిన చెరువునే మళ్లీ తవ్వినట్లు చూపారు.

జలవనరుల శాఖ చేయాల్సి ఉన్నా.. కాల్వల నిర్వహణకు ప్రభుత్వం జలవనరుల శాఖకు నిధులు మంజూరు చేసి నీటి సంఘాల ద్వారా వెచ్చిస్తోంది. కాని పెనుమంట్ర మండలంలోని మేజర్ పంచాయతీ పరిధిలో ఉపాధి కూలీలతో కాలువలో గుర్రపు డెక్క, ఇతర వ్యర్థాలను తీయించారు. వాస్తవంగా ఈ పనంతా జలవనరుల శాఖ పరిధిలో చేయాల్సి ఉండగా ఉపాధి పథకంలో చేయడం వెనుక విమర్శలు వ్యక్తమవుతున్నాయి.

స్వాధీనం చేసుకున్న నిల్వల గురించి కలెక్టర్ నాగరాణికి చెబుతున్న కమిషనర్ రామచంద్రారెడ్డి

వెన్నా.. జంతువుల కొవ్వా?

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని పాలు, నెయ్యి విక్రయ దుకాణాల్లో ఆహార భద్రత, పురపాలక అధికారులు గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. అక్కడ నిల్వలు చూసి నిర్ఘాంతపోయారు. ఒకటో పట్టణంలోని ఓ దుకాణంలో ఉన్న వెన్నను చూసి ఇది వెన్నా.. లేకపోతే జంతువుల కొవ్వు నుంచి తీశారా అని అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. నల్లని రంగులో నెయ్యి ఉండగా, అపరిశుభ్ర వాతావరణంపై అసహనం వ్యక్తం చేశారు. ఇలాంటివి తినకూడదని ప్రజలకు అధికారులు సూచించారు. సరకుతో పాటు నమూనాలను సేకరించి ల్యాబ్‌లో పరీక్షలకు పంపిచామని జిల్లా ఆహార భద్రత అధికారి సుందరరామిరెడ్డి, భీమవరం కమిషనర్ కె.రామచంద్రారెడ్డి తెలిపారు. మొత్తం 12 దుకాణాల్లో తనిఖీలు చేసి 250 కిలోల సరకు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. దుకాణానికి లైసెన్సు కూడా లేదని పేర్కొన్నారు.

అరెస్టు చేయండి: కలెక్టర్.. కల్తీ ఆహార పదార్థాలు విక్రయించే దుకాణాలను సీజ్ చేసి, బాధ్యులను అరెస్టు చేయాలని కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు. ఒకటో పట్టణంలోని పోలీసుబొమ్మ కూడలి దగ్గరలోని సందులో ఉన్న నెయ్యి విక్రయ దుకాణంలో వివిధ రకాల క్రీములతో తయారు చేసిన నెయ్యిని పరిశీలించి కల్తీ జరిగినట్లు అనుమానించి నిల్వలను సీజ్ చేశారని చెప్పారు. సదరు వ్యాపారి ఎలాంటి అనుమతులు లేకుండానే విక్రయిస్తున్నట్లు గుర్తించామని, ప్రతి వ్యాపారి మున్సిపల్ ట్రేడ్ లైసెన్సు తీసుకోవాలన్నారు. కల్తీ పదార్థాలను తయారు చేసే వారికి కూడా కుటుంబాలు, పిల్లలు ఉంటారని, అది తెలుసుకోవాలన్నారు. పురపాలక ప్రత్యేక అధికారి, ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీస్‌లో సహోద్యోగులు ఎవరైనా రిటైర్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు. ఆకాంక్షించండి... వారి భావి జీవిత ఆనందాలు... తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు..

80080 12494

ఇదో మాయాబజార్

రూ.లక్షల్లో విడిభాగాల వ్యాపారం

6లో

మురిపిస్తున్న ముప్పై కౌంటు

కలిదిండి, మండవల్లి, న్యూస్‌టుడే : 'నాలుగు ఎకరాల్లో రొయ్యలు పండిస్తున్నా. ఆరు నెలల కిందట పట్టుబడి చేసినప్పుడు 100 కౌంటు కిలో రూ.235 ఉంది. అయినా రూ.220కే కొనుగోలు చేశారు. చాలా నష్టపోయా. ఇప్పుడు కిలో రూ. 270 ఉన్నప్పటికీ రూ.280కి అడిగి మరీ కొన్నారు' అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు మండవల్లికి చెందిన రొయ్యల రైతు.

రొయ్యల ధర అదరహో అంటోంది. ఐదేళ్లలో ఎప్పుడూ లేనంత గిరాకీతో మీసం మెలేస్తోంది. ఓ వైపు అమెరికా సుంకాలు.. ధరల పతనం ఇంకో వైపు వాతావరణంలో ఆకస్మిక మార్పులు.. వ్యాధులతో 10 నెలలుగా గడ్డు స్థితిని ఎదుర్కొన్న రొయ్య రైతులకు ఈ ధరలు సంభ్రమాశ్చర్యాలకు గురి చేస్తున్నాయి. ఏడాది కిందట అమెరికా సుంకాల పెంపునకు ముందు 100 కౌంటు కిలో రొయ్యల ధర గరిష్ఠంగా రూ.260కి చేరింది. సుంకాల ప్రకటన తరవాత రూ.200కి అమ్మినా కొనేవాళ్లు లేకుండాపోయారు. అప్పటి నుంచి ఆ ధర రూ.230-260 మధ్యలోనే తిరిగింది. సరకు అధికంగా ఉన్నప్పుడు ధర పతనం కావడం.. తక్కువగా ఉన్నప్పుడు ధరలకు రెక్కలు రావడం సహజ మార్కెట్ సూత్రమే. ఇటీవల సుంకాల బెడద తగ్గడంతో పాటు సరకు తక్కువగా ఉండటంతో ధరలు ఆకాశన్నంటుతున్నాయి. 100 కౌంటు కిలో రూ.270 ఉండగా, మరో రూ.10-20 హెచ్చు ధర ఇచ్చి కొనుగోలు చేస్తున్నారు. 30 కౌంటు మరీ మురిపిస్తోంది. కిలో రూ.510 పలుకుతుంటే.. దీని కంటే అదనంగా ఇస్తామంటూ వ్యాపారులు పోటీ పడుతుండటం విశేషం.

తూడును వదిలేసి.. ఉప్పుకోడును ముంచేసి..

ఇది భీమవరం మండలం దిర్సుమర్రు వద్ద ఉన్న ఉప్పుకోడు మైనర్ డ్రెయిన్. రెండు వేల ఎకరాల ఆయకట్టులో మురుగునీరు దీనిలోకి చేరుతుంది. అదంతా గునుపూడి డ్రెయిన్‌లో కలుస్తుంది. ప్రస్తుతం కాలువలో తూడు, కిక్కిస ఏపుగా పెరిగింది. వేర్లతో సహా యంత్రాల సాయంతో తొలగిస్తే తప్ప సమస్యకు మోక్షం కలగదు.
- న్యూస్‌టుడే, భీమవరం అర్బన్

MARIS STELLA COLLEGE (AUTONOMOUS) Vijayawada- 8.
Accredited by NAAC, A College with Potential for Excellence, ISO - 9001:2015

Applications are invited from eligible candidates with Ph.D., NET/APSET

Teaching Posts: Inter, UG & PG: English, Telugu, Hindi, Mathematics, Physics, Chemistry, Statistics, Computer Science, Artificial Intelligence, Data Science, Botany, Zoology, Micro-Biology, Biotechnology, Biochemistry, Food Science and Technology, Forensic Science, Cyber Forensic, Agriculture & Rural Development, Political Science, History, Tourism, Economics, Journalism, Commerce, Tax Procedures and Practice, BBA, M.B.A, Librarian and Physical Director.

Non-Teaching Posts: Computer Hardware Engineer, Software Engineer, Web Developer, Clerical Staff, Attender, Electrician, Gardener, Carpenter, Plumber, Driver, Watchman, Sweeper, Scavenger, Resident Nurse, Assistant Warden.

Filled in applications with full bio-data, passport size photograph and photocopies of certificates should reach the address given below **on or before 10.03.2026.**

Address: Principal, Maris Stella College, NH 16 Service Road, Beside LEPL, Near Benz Circle, VIJAYAWADA-520008. A.P. Phone No: 0866-2472332, mobile 9440578007. Email:mscresume@marisstella.ac.in.

(c) eenadu

ఆలోచన అద్భుతం

ఇరుకు డ్రెయిన్లలో మురుగు తొలగింపునకు మినీ పొక్లెయిన్

తను తయారుచేసిన యంత్రంతో గణేశ్

కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే: బీటెక్ చదివిన సాధారణ, మధ్య తరగతి కుటుంబానికి చెందిన ఐరవ య్యోక్స్ కుర్రోడు రిమోట్ సాయంతో పని చేసే మినీ పొక్లెయిన్ రూపొందించాడు. కొయ్యలగూడెం మండలం రాజవరం గ్రామానికి చెందిన శ్రీరామ గణేశ్ స్థానిక దుకాణాల నుంచి విడి భాగాలు తెచ్చుకుని, తండ్రి శ్రీరామ కృష్ణారావు నిర్వహిస్తున్న వెల్డింగ్ దుకాణంలో వాటిని సమన్వయం చేస్తూ రెండేళ్లు కష్టపడి తన కలల యంత్రాన్ని ఆవిష్కరించాడు. ఐదుకు సుమారు రూ.70 వేల వరకు వెచ్చించాడు. ఈ యంత్రంతో ఇరుకు డ్రెయిన్లలో మురుగును సులభంగా తొలగించడానికి వీలవుతుందని చెబుతున్నాడు.

ఉద్యోగం వదిలి.. గణేశ్ బీటెక్ అనంతరం చెన్నైలోని ఓ కంపెనీలో రోబో ఆపరేటరుగా పని చేసేవాడు. యంత్రం పనులు పూర్తి చేయడానికి సమయం చాలకపోవడం, తండ్రికి సాయంగా ఉండటం కోసం రెండేళ్ల తర్వాత ఉద్యోగం వదిలి స్వగ్రామానికి తిరిగొచ్చారు. తన మినీ పొక్లెయిన్ రూపకల్పనకు పూర్తి సమయం వెచ్చించి సఫలీకృతమయ్యాడు. పాఠశాల విద్యార్థిగా ఉన్నప్పుడు ఇసుక, రాళ్లను వేరు చేసే యంత్రం తయారు చేసి పలువురి ప్రశంసలు అందుకున్నాడు. గణేశ్ రూపొందించిన మినీ పొక్లెయిన్ గురించి అతడి మిత్రులు సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయడంతో ఇటీవల వైరల్‌గా మారింది.

ఇదో మాయాబజార్!

రూ. లక్షల్లో విడిభాగాల వ్యాపారం

ఈనాడు డిజిటల్, భీమవరం: వందల కొద్దీ మోటారు సైకిళ్లు.. గుట్టలుగా వాటి విడిభాగాలు.. నిత్యం రూ. లక్షల విలువైన లావాదేవీలు. వాసవీ పెనుగొండ మండల పరిధిలో పాత ఇనుము, తుక్కు వ్యాపారం తీరిది. నిత్యం ఇక్కడికి లారీల్లో తీసుకొచ్చే ద్విచక్ర వాహనాలను క్షణాల్లో విడిభాగాల రూపంలో మార్చి అవసరమైన వారికి అమ్మేస్తారు. కొన్నేళ్లుగా ఈ వ్యాపారం నిరాటంకంగా కొనసాగుతున్నా పోలీసు యంత్రాంగం ఈ కేంద్రాల్లో కార్యకలాపాలపై దృష్టి సారించకపోవడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

గుట్టలుగా పోసిన వాహన ఇంజిన్లు

మెకానిక్‌లు చెబితే.. ఈ వ్యాపారం చేసే భారీ ప్రాంగణాల్లోకి బయటి వారిని అనుమతించరు. ఏ విడి భాగం కావాలో ఇక్కడి సిబ్బందికి చెబితే చాలు.. వారే క్షణంలో తెచ్చి చేతిలో పెడతారు. ఇంజిన్ విడి భాగాలతో పాటు టైర్లు, రిమ్ములు, సైలెన్సర్లు, ఇతర సామగ్రి ఇక్కడ లభిస్తుంది. ఇక్కడి సిబ్బంది పైనే ఆధారపడుతున్నారు. సంబంధిత మెకానిక్ చెబితే గాని సిబ్బంది విడి భాగాలు ఇవ్వని పరిస్థితులు ఉంటాయి. విడి భాగానికి ఉన్న డిమాండ్ బట్టి ధర నిర్ణయిస్తారు.

గిడ్డంగిలో వందల సంఖ్యలో ద్విచక్ర వాహనాలు

అంతా క్షణాల్లోనే.. వివిధ ప్రాంతాల నుంచి వ్యాన్లు, లారీల్లో తీసుకొచ్చే ద్విచక్ర వాహనాలను క్షణాల్లో విడిభాగాలు మార్చేందుకు ఇక్కడ ఉండే మెకానిక్‌లు పని చేస్తుంటారు. ఉభయ గోదావరి జిల్లాల్లో మరెక్కడా లేని విధంగా వాసవీ పెనుగొండతో పాటు రామన్నపాలెం, వడలి గ్రామాల్లోని దాదాపు పది దుకాణాల్లో ఈ తరహా వ్యాపారం నడుస్తోంది. వినియోగించేందుకు అనువైన విడిభాగాలను వేరు చేశాక.. మిగిలిన తుక్కు, ఇనుమును రెండురోజులకోసారి లారీల్లో గుంటూరు, విజయవాడ, విశాఖపట్నం ప్రాంతాలకు ఎగుమతి చేస్తారు.

చిత్రీకరణలో పాల్గొన్న నటీనటులు

ఇలపర్రులో ఆత్రేయపురం బ్రదర్స్

వాసవీ పెనుగొండ (గ్రామీణ), న్యూస్‌టుడే: ఇలపర్రులోని మండువా లోగిలిలో 'ఆత్రేయపురం బ్రదర్స్' సినిమా షూటింగ్ గురువారం సందడిగా సాగింది. పచ్చని పల్లెటూరు వాతావరణంలో కుటుంబ కథా చిత్రంగా ఈ సినిమాను చిత్రీకరిస్తున్నట్లు దర్శకుడు రాజేశ్ జగన్నాధం తెలిపారు. ఐదు రోజుల పాటు పలు ప్రాంతాల్లో షూటింగ్ చేస్తామని చెప్పారు. చిత్రంలో రాజీవ్ కనకాల, రవిరెడ్డి, సన్నీ పాల్, నేహ పఠాన్, గీత్ సైని, సీనియర్ నటి అన్నపూర్ణ, హరితేజ, శివాజీరాజా ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారని తెలిపారు. గ్రామంలో సహజ సౌందర్యం, సంప్రదాయ మండువా లోగిలి వాతావరణం సినిమా కథకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని చిత్ర బృందం తెలిపింది. స్థానికులు నటీనటులను చూడటానికి ఆసక్తి చూపారు.

బ్రాయిలర్ ధరలు (కిలో)

వెంకోబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -135 రిటైల్ ధర 162 చికెన్ విత్ స్కిన్ - 235 చికెన్ స్కిన్‌లెస్ - 267. అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 154, 163, 174 చికెన్ విత్ స్కిన్ - 290 చికెన్ స్కిన్‌లెస్ - 300.

అభివృద్ధి నివేదికలు అందించాలి : జేసీ

నరసాపురం, న్యూస్‌టుడే: వచ్చే ఏడాది జరగనున్న పుష్కరాల సందర్భంగా పట్టణంలో చేపట్టాల్సిన అభివృద్ధి కార్యక్రమాలకు నివేదికలు అందించాలని సంయుక్త కలెక్టర్ రాహుల్‌కుమార్ రెడ్డి పురపాలక సంఘ అధికారులకు సూచించారు. ఆయన గురువారం పట్టణంలో పర్యటించారు. రైల్వేస్టేషన్, బస్టాండు ప్రాంతం నుంచి గోదావరి ఘాట్ వరకూ రహదారులు, రేవులను పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఆర్డీవో దాసి రాజు, పురపాలక కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, తహసీల్దారు ఐవీవీ సత్యనారాయణ, డీఈ ఆర్.గంగావరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ ఘాట్‌లో పనులను పరిశీలిస్తున్న జేసీ తదితరులు

ఉద్యోగం కాలక్షేపం కాదు

సర్వేల్లో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు : కలెక్టర్

పాలకోడేరు, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వే ఈనెలాఖరుకు పూర్తి చేయకపోతే అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని కలెక్టర్ సి.హెచ్.నాగరాణి హెచ్చరించారు. గురువారం ఆమె పాలకోడేరు మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించారు. యూఎల్‌పీఎస్ సర్వే, ఈకేవైసీ, ఉపాధి పనులు, అనధికార లేఅవుట్లలో జరుగుతున్న నిర్మాణాలపై అధికారులతో సమీక్షించారు. మండలంలో ఏకీకృత కుటుంబ సర్వే మందకొడిగా సాగడంపై సిబ్బందిపై తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉద్యోగం కాలక్షేపం కాదని, లక్ష్యాల మేరకు పని చేయాల్సిందేనని, సాకులు చెబితే ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. మధ్య, పేద తరగతి వర్గాల ప్రజలు నిత్యం పనులకు వెళ్తుంటారని, ఉదయం 7.30 గంటలకే క్షేత్రస్థాయిలోకి వెళ్లి సర్వే పూర్తి చేయాలన్నారు. లేదంటే సాయంత్రం వెళ్లాలని సూచించారు. ఈ నెలాఖరు నాటికి సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు. అనధికార లేఅవుట్లు వేసినా.. అందులో నిర్మాణాలు జరుగుతున్నా తక్షణమే చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు అధికారి వై.దోసిరెడ్డి, ఎంపీడీవో రెడ్డియ్య, తహసీల్దారు లక్ష్మి పాల్గొన్నారు.

అధికారులకు సూచనలు చేస్తున్న నాగరాణి

ఉద్యాన వర్సిటీలో విద్యా నిర్వహణ వ్యవస్థ

ఉద్యాన విశ్వవిద్యాలయం, న్యూస్‌టుడే: వెంకట్రామన్నగూడెం ఉద్యాన విశ్వవిద్యాలయంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సహకారంతో విద్యా నిర్వహణ వ్యవస్థ (అకడమిక్ మేనేజ్‌మెంట్ సిస్టమ్-ఏఎంఎస్) ప్రవేశ పెట్టడానికి నిర్ణయించామని ఇన్‌ఛార్జి వీసీ కె.ధనుంజయరావు తెలిపారు. ఈ మేరకు స్థానిక వర్సిటీ పరిపాలనా భవనంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ స్టాటిస్టికల్ రీసెర్చ్ (ఐఏఎస్ఆర్) విధులు నిర్వర్తిస్తున్న ఏఎంఎస్ నిపుణుడు మనీష్ చౌహాన్ బృందం, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఉన్నతాధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జి వీసీ మాట్లాడుతూ కళాశాల విద్యార్థుల ప్రణాళిక, గ్రేడింగులు, అధ్యాపక షెడ్యూలింగ్‌తోసహా విద్యా కార్యకలాపాలను క్రమబద్ధీకరించడానికి ఏఎంఎస్ రూపొందించిందని వివరించారు. రిజిస్ట్రార్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

5 నుంచి సర్వేయర్ల సహాయ నిరాకరణ

ఈనాడు డిజిటల్, భీమవరం: తమ డిమాండ్ల సాధనలో భాగంగా వచ్చే నెల 5 నుంచి సహాయ నిరాకరణ చేయనున్నట్లు విలేజ్ సర్వేయర్స్ అసోసియేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ జిల్లా కార్యవర్గం పేర్కొంది. గురువారం జేసీ రాహుల్‌కుమార్ రెడ్డి, సర్వే ఏడీ కె.జాషువా, డీపీవో రఘునాథ్‌రెడ్డిలను కలిసి తమ సమస్యలను విన్నవించి నోటీసును అందజేశారు. చర్చలు జరిగాయని, ఆశించిన ఫలితాలు రాకపోవడంతోనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రకటించారు.

కటకటాల్లోకి గజదొంగ

101.71 గ్రాముల బంగారు ఆభరణాల స్వాధీనం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: చిప్పాడ కేదారేశ్వరరావు... 40 చోరీ కేసుల్లో నిందితుడు. ఐదు నెలలుగా పోలీసులకు చిక్కకుండా ముప్పుతిప్పలు పెట్టాడు. ఎట్టకేలకు గుంటూరు జిల్లా పోలీసులకు చిక్కాడు. ఇతని నుంచి రూ.20.40 లక్షల విలువైన 101.71 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసు కార్యాలయంలో ఎస్పీ వకుల్‌జిందాల్ గురువారం వివరాలు వెల్లడించారు. దుగ్గిరాలలోని బ్రాహ్మణబజార్‌కు చెందిన ఓ కుటుంబం 2025, అక్టోబరులో తిరుపతి వెళ్లి తిరిగొచ్చేసరికి ఇంట్లో ఉన్న సొత్తు అపహరణకు గురైంది. ఘటనాస్థలంలో లభించిన సాంకేతిక ఆధారాలు, నిఘా నేత్రాల్లోని దృశ్యాల ఆధారంగా పశ్చిమ గోదావరి జిల్లా తణుకు పట్టణానికి చెందిన చిప్పాడ కేదారేశ్వరరావు నిందితుడిగా పోలీసులు గుర్తించారు. ఐదు నెలలుగా అతని కోసం గాలిస్తున్నారు. చివరకు గురువారం మంచికలపూడి అడ్డరోడ్డు వద్ద అరెస్టు చేశారు. మంగళగిరి రూరల్, అత్తిలి, హనుమాన్‌జంక్షన్, కైకలూరు పోలీస్‌స్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి అతని నుంచి బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు.

లారీని ఢీకొని పురోహితుడి మృతి

శ్రీనివాస్ (పాత చిత్రం)

కైకలూరు, ఆకివీడు, న్యూస్‌టుడే: రోడ్డుపై ఆగి ఉన్న లారీని ఢీకొని పురోహితుడు మృతి చెందిన సంఘటన ఆలపాడులో గురువారం చోటు చేసుకుందని కైకలూరు గ్రామీణ పోలీసులు తెలిపారు. పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడుకి చెందిన గొర్తి శ్రీనివాస్(55) పురోహితుడిగా పనిచేస్తూ కుటుంబంతో కలిసి జీవనం సాగిస్తున్నారు. కైకలూరు మండలం గోపవరంలో బుధవారం అర్ధరాత్రి ఓ గృహ ప్రవేశ వేడుకలో పూజా కార్యక్రమాలు పూర్తి చేసుకుని తిరిగి గురువారం తెల్లవారుజామున స్వగ్రామానికి పయనమయ్యాడు. ఈ క్రమంలో మండలంలోని ఆలపాడు పీఏసీఎస్ బ్యాంకు సమీపంలోకి వచ్చే సమయానికి సీజీ 07 బీఎస్ 9945 నంబరు లారీని చోదకుడు మార్జిన్ దింపకుండా రోడ్డుపై నిలిపాడు. లారీని గమనించని శ్రీనివాస్ వెనుక నుంచి ఢీ కొనడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు 108 సహకారంతో భీమవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు ఆడ పిల్లలున్నారు. శ్రీనివాస్ భార్య దుర్గా విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రాంబాబు తెలిపారు.

ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి...

ద్వారకాతిరుమల, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదానికి గురైన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గురువారం మృతి చెందాడు. పశ్చిమగోదావరి జిల్లా కాళ్ల మండలం వేంపాడుకు చెందిన అమీరపు సురేశ్(46).. కొంత మంది గ్రామస్థులతో కలిసి మినీ ట్రావెల్స్ బస్సులో ద్వారకాతిరుమల శ్రీవారి ఆలయంలో జరిగిన ఓ వివాహ కార్యక్రమానికి బుధవారం రాత్రి వచ్చారు. అనంతరం తిరిగి స్వగ్రామం వెళ్లడానికి శ్రీవారి జంట గోపురాల వద్ద ఉన్న బస్సు ఎక్కేందుకు వెళ్లారు. అయితే డ్రైవర్ గోడి ఏలియ బస్సును ఏటవాలు ప్రదేశంలో పెట్టి, ఇంజిన్ స్టార్ట్ చేసి, కిందకు దిగి వచ్చి బస్సు ముందు ఉన్న సురేశ్‌తో మాట్లాడుతున్నాడు. బస్సు ఒక్కసారిగా ముందుకు దూసుకొచ్చి సురేశ్‌ను ఢీకొట్టింది. అనంతరం ఐరన్ గ్రిల్స్‌ను ఢీకొని ఆగిపోయింది. ఈ ఘటనలో చక్రం కింద పడి తీవ్ర గాయాలైన సురేశ్‌ను ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందాడు.

కుక్క దాడిలో 20 మందికి గాయాలు

ఆచంట, న్యూస్‌టుడే: ఆచంటలో ఒక కుక్క గురువారం స్వైరవిహారం చేసి 20 మందిని కరిచింది. స్థానిక సీహెచ్‌సీలో 13 మంది చికిత్స పొందగా మరికొందరు ఇతర ఆసుపత్రులకు వెళ్లారు. మహిళలు, చిన్నారులు, వృద్ధులు సహా పలువురు కుక్కకాటుకు గురయ్యారు. కుక్క దాడిలో గాయపడిన వారికి చికిత్స అందించి, వ్యాక్సిన్ వేసినట్లు సీహెచ్‌సీ సూపరింటెండెంట్ లలితారాణి తెలిపారు. ఆరు నెలల క్రితం కూడా ఒకే కుక్క ఆచంటలో 18 మందిని గాయపరిచింది. ఆచంట మండలంలోని వివిధ గ్రామాల్లో ప్రతి నెలలో కుక్క కాటు బాధితులు నమోదవుతున్నా అధికారులు వాటిని నియంత్రించే చర్యలు తీసుకోవడం లేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

రౌడీషీటర్‌పై పీడీ చట్టం ప్రయోగం

తణుకు, న్యూస్‌టుడే: పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో 12 క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉంటూ చట్టాన్ని తరచూ ఉల్లంఘిస్తూ, ప్రజాశాంతికి విఘాతం కలిగిస్తున్న పట్టణంలోని ఇరగవరం కాలనీకి చెందిన రౌడీషీటర్ వల్లూరి పండుబాబు అలియాస్ పండుపై ఎస్పీ అద్నాన్ నయీం అస్మి పీడీ చట్టం ప్రయోగించినట్లు ఇన్‌ఛార్జి సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు ఎస్పీ కార్యాలయం నుంచి ఒక ప్రకటన విడుదల చేశారు. సత్ప్రవర్తనతో జీవించాలని గతంలో పోలీసులు, అధికారులు అనేక సార్లు హెచ్చరించినప్పటికీ తన నేర ప్రవృత్తిని మార్చుకోకుండా పోలీసు ఆదేశాలను ధిక్కరిస్తున్నారన్నారు. ఈ నేపథ్యంలో ముందస్తు నేర నియంత్రణ చర్యల్లో భాగంగా పండును రాజమహేంద్రవరం కేంద్ర కారాగారానికి తరలించినట్లు తెలిపారు.

మునిసిపల్ ఆఫీస్, పాలకొల్లు

ఆర్.ఓ.సి.నెం. 61/2026/ఇ1 ది.26-02-2026.

ఇ - ప్రొక్యూర్ మెంటు టెండరు నోటీసు

పాలకొల్లు పురపాలక సంఘము నందు వివిధ అభివృద్ధి పనులు చేపట్టుటకు పురపాలక సంఘ సాధారణ నిధులతో-2 పనులను మరియు APUFIDC Soft Loan Grant తో - 1 పనిని మరియు APG&BC వారు రిలీజ్ చేయు నిధులు నుండి పనికి మరియు BPS 2019 & LRS 2020" నిధులు నుండి - 3 పనులను చేపట్టుటకు గాను అంచనాలు మొత్తము విలువ సుమారు రూ.1,94,75,000/- లతో ఇ-ప్రొక్యూర్ మెంటు ద్వారా టెండర్లు కోరడమైనది. టెండరు షెడ్యూలు ఇ-ప్రొక్యూర్ మెంటు మార్కెట్ నందు ది.27-02-2026వ తేదీ సాయంత్రం గం.04.00 ని.ల నుండి లభించును.

ఇ-ప్రొక్యూర్‌మెంటు అర్జెంటు షార్టు టెండరు నోటీసు

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేదీ : 27-02-2026 సాయంత్రం గం. 04.00 ని.లకు
బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ ముగింపు తేదీ: 03-03-2026 సాయంత్రం గం. 03.00 ని.లకు
ప్రైస్ బిడ్ తెరుచు తేదీ : 03-03-2026 సాయంత్రం గం. 03.30 ని.లకు

ఇ - ప్రొక్యూర్ మెంటు టెండరు నోటీసు

బిడ్ డాక్యుమెంట్ ప్రారంభ తేదీ : 27-02-2026 సాయంత్రం గం. 04.00 ని.లకు
బిడ్ డాక్యుమెంట్ డౌన్లోడ్ ముగింపు తేదీ: 16-03-2026 సాయంత్రం గం. 03.00 ని.లకు
ప్రైస్ బిడ్ తెరుచు తేదీ : 16-03-2026 సాయంత్రం గం. 03.30 ని.లకు

మిగిలిన వివరములు ఇ-ప్రొక్యూర్ మెంటు మార్కెటు www.tender.apeprocurement.gov.in లేదా కమిషనరు, పాలకొల్లు పురపాలక సంఘము, పాలకొల్లు, పశ్చిమ గోదావరి జిల్లా వారిని సంప్రదించగలరు.

సం/- కమిషనర్, పాలకొల్లు పురపాలక సంఘం

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పొరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందిన మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032 (hereinafter referred as Company/ Lender) వద్ద తన రిజిస్టర్డు ఆఫీసు మరియు జోనల్ ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లి., డి.నెం. 22బి-13-8, 2వ అంతస్తు, సెంట్రల్ బ్యాంక్ ఎదురు, వెంకటరమణ పవర్ ప్రెస్ రోడ్డు, పవర్‌పేట, ఏలూరు, ఏలూరు జిల్లా - 534002 మరియు బ్రాంచి ఆఫీస్ పాలకొల్లు నందు బ్రాంచి ఆఫీస్‌ను కలిగి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 24 ఫిబ్రవరి 2026న లాంఛనాత్మక స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత / హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) యర్రంశెట్టి చందు, తండ్రి : సాయిబాబు, డి.నెం : 13-20-58/1, నల్లంవారితోట, గునిపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. 2) యర్రంశెట్టి భవానీ జ్యోతి, భర్త : చందు, డి.నెం. : 13-20-58/1, నల్లంవారితోట, గునిపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201. 3) చిటికెల ఉమామహేష్, తండ్రి: దుర్గాప్రసాద్, డి.నెం. : 15-22-13/2, పాలూరివారి వీధి, గునుపూడి, భీమవరం, పశ్చిమ గోదావరి జిల్లా-534201.	ఋణ ఖాతా నెం. PALKLTF2208300006 ద్వారా రూ. 21,55,449/- (అక్షరాలా ఇరవై ఒక్క లక్ష యాభై ఐదు వేల నాలుగు వందల నలభై తొమ్మిది రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : 23-01-2026

యారంశెట్టి భవానీ జ్యోతి గారికి చెందిన షెడ్యూల్ ఆస్తి వివరాలు : పశ్చిమ గోదావరి జిల్లా, వీరవాసరం సబ్ రిజిస్ట్రీ, పాలకోడేరు మండలం, శృంగవృక్షం గ్రామ పంచాయతీ, శృంగవృక్షం గ్రామం, ఆర్.ఎస్.నెం. 755/3 వద్ద మొత్తం ఎకరా 1.33 సెంట్లు దానికి ఉత్తరం వైపున గల ఎకరా 0.99 సెంట్లు, దానికి పడమర వైపున గల 0.33 సెంట్లు, దానికి మధ్యన ఎకరా 0.16 సెంట్లు దానికి తూర్పు వైపున గల ఎకరా 0.08 సెంట్లు లేదా 387.2 చ॥గ॥లు విస్తీర్ణంలోని ఖాళీ స్థలము దానికి చెందిన అన్ని ఈజ్‌మెంటరీ హక్కులతో సహా. డి.నెం. 1-136. **తూర్పు:** కార్యనిర్వాహకులు పోట్ల రాయన్న గారికి విక్రయించిన 115 అ॥ల స్థలం; **పడమర :** సూకబత్తుల గణేష్‌కు విక్రయించిన 115 అ॥ల స్థలం; **దక్షిణం:** 30.3 3/4 అ॥ల వెడల్పు ఆర్ & బి రోడ్డు, **ఉత్తరం :** సోడదాసు జక్కరయ్య గారికి చెందిన 30.3 3/4 అ॥ల భూమి.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్.) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగానైనా లావాదేవీ జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : ఏలూరు
తేది : 24-02-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

ఋణగ్రహీత / హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) కలిదిండి జగదీశ్ వర్మ, తండ్రి: రామచంద్రరాజు, డి.నెం. 1-51, భీమవరం, వెంప, పశ్చిమ గోదావరి జిల్లా-534207. 2) కలిదిండి సుకుమార్ వర్మ ...	ఋణ ఖాతా నెం. PALKLTF2308170002 ద్వారా రూ. 27,80,306/- ... చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది: 22-09-2025

ప్రదేశం : ఏలూరు
తేది : 23-02-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

పురపాలక సంఘ కార్యాలయము, నరసాపురం

ఆర్.ఓ.సి. నెం.54/2022/A1 తేది. 25.02.2026.

బహిరంగ వేలం నోటీసు

2026-27 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి నరసాపురం పురపాలక సంఘమునకు చెందిన రోజువారీ మార్కెట్టు ఆశీలు, జంతు వధశాలల యందు రుసుములు వసూలు చేసుకొను హక్కులకు మరియు కొబ్బరి చెట్ల ఫలసాయం తీసుకొను హక్కులకు సంబంధించి బహిరంగ వేలమును ది.06.03.2026 వ తేది శుక్రవారం ఉదయం గం.11.00 ల లగాయతు సదరు పాటలు పూర్తి అగు వరకూ పురపాలక సంఘ కార్యాలయము నందు శ్రీయుత కమిషనరు వారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము నిర్వహించబడును. వేలము నందు పాల్గొను వారు ముందుగా అందుకు సంబంధించి ధరావత్తు మరియు సాల్వెన్సీ సర్టిఫికెట్ దాఖలుపరచి పాటలందు పాల్గొనవచ్చును.

వ. నెం.	గుత్త వివరములు	వేలము సమయములో చెల్లించవలసిన ధరావత్తు	సాల్వెన్సీ విలువ
1.	నరసాపురం పురపాలక సంఘంనకు సంబంధించిన రోజు వారి మార్కెట్టు నందు మరియు రోడ్డు మార్జినులందు ఆశీలు వసూలు చేసుకొనే హక్కు చేపల మార్కెట్ తో సహా.	రూ.3,00,000/-	5,00,000/-
2.	గొడ్ల కబేళాల యందు ఆశీలు వసూలు చేసుకొనే హక్కు	రూ.2,000/-	20,000/-
3.	నరసాపురం పట్టణ పరిధి 28 వార్డు, క్రిష్టియన్ పేట నందలి గొట్టుముక్కల శ్రీహరిరాజు వారి లే-అవుట్ నందలి రిజర్వు స్థలం నందలి 16 కొబ్బరి చెట్లు, కుళాయి చెరువు గట్టు చుట్టూ, బేబి సెంటర్ మరియు మునిసిపల్ ఆఫీసు చుట్టూ ఉన్న కొబ్బరి చెట్లు 60, మొత్తం-76 చెట్లనుండి కొబ్బరి కాయలు తీసుకొను హక్కు నిమిత్తం.	రూ.10,000/-	30,000/-

షరతులు :- గెజిట్ నోటిఫికేషన్ నెం.09, తేది.07.02.2026 గల షరతులకు లోబడి సదరు వేలం పాట యందు పాల్గొనవలెను. ఇతర వివరములు ఆఫీసు పని చేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును.

గమనిక :- ప్రకటించిన గెజిట్ నందలి గల షరతుల ప్రకారము సాల్వెన్సీ మరియు సంబంధిత ఆస్తికి సంబంధించి సబ్-రిజిస్టరు వారు జారిచేసిన ఎన్కుంబరెన్స్ సర్టిఫికెట్ (EC) నకలు జతపర్చి దాఖలు పరిచిన వారు మాత్రమే పాటలో పాల్గొనుటకు అర్హులు, పాటలో పాల్గొనుటకు సాల్వెన్సీ విలువ నగదుగా స్వీకరించబడదు. మరియు సాల్వెన్సీ సర్టిఫికేట్స్ బహిరంగ వేలం ముందు రోజు వరకూ మాత్రమే జారీ చేయబడును. బహిరంగ వేలం జరుగు రోజున సాల్వెన్సీ దరఖాస్తు స్వీకరించబడదు.

సం/- ఆర్. వెంకట రామిరెడ్డి, కమిషనరు, నరసాపురం పురపాలక సంఘం

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
ఆఫీస్ చిరునామా : శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, 22బి-13-8, 2వ ఫ్లోర్, వెంకట రామా పవర్ ప్రెస్ రోడ్డు, సెంట్రల్ బ్యాంక్ ఎదురుగా, పవర్‌పేట, ఏలూరు - 534002

లాంఛనాత్మక స్వాధీనత ప్రకటన

ఋణగ్రహీత / హామీదారు యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
[illegible]	ఋణ ఖాతా నెం. PALKLTF1612080001 ద్వారా రూ. 39,22,172/- ... డిమాండ్ నోటీసు తేదీ : 20-11-2025

ప్రదేశం : ఏలూరు
తేది : 24-02-2026
అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

92.7 FM Rajamahendravaram Mee FM
ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు
సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ॥ 5 - ఉ॥ 7
ఈ-మార్నింగ్స్	ఉ॥ 7 - ఉ॥ 11
నువ్వా నేనా	ఉ॥ 11 - మ॥ 2
సత్యభామ	మ॥ 2 - సా॥ 5
లైట్ తీస్కో	సా॥ 5 - రా॥ 9
సరదాగా కాసేపు	రా॥ 9 - రా॥ 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా॥ 12 - తె॥ 5

/Eenadufm
For Advertising on Eenadu FM Contact
9000180626, 9989993175

EENADU Classifieds

BUSINESS SERVICES
బంగారం బ్యాంకులలో / ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph.81422 92071.

REAL ESTATE
LAND FOR SALE
ఏలూరు చాటపర్రు మెయిన్ రోడ్డుకు ఆనుకొని ఉన్న సుమారు 7 ఎకరముల పొలం అమ్మకమునకు కలదు. సంప్ర॥ శ్రీమతి ఆచంట రజని, ✆ +16303867373.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతి స్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తా పత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనలద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలు చేసే ప్రకటన కర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

నెక్ సూచించిన కోడిగ్రుడ్ల ధర
★ For the Information of Trade & Industry
★ గోదావరి జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గ్రుడ్డు ధర రూ. 4.80 పై॥
తణుకు ఆఫీసు: 08819-224254

SBI స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్ట్రెస్డ్ అసెట్స్ రికవరీ బ్రాంచి, పరిపాలన కార్యాలయం, బాలాజీ నగర్, సిరిపురం జంక్షన్, విశాఖపట్నం

అధీకృత అధికారి వివరములు : పేరు : శ్రీ బి. వరప్రసాద్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.77028 77188,
ఇ-మెయిల్ ఐడీ: sbi.10077@sbi.co.in, ఆస్తి తనిఖీ కొరకు : 8330952080

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 లోని రూల్ 8(6)కు 9(1) నిబంధనలతో చదువబడు (సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద బ్యాంకునకు తనఖా చేసిన స్థిరాస్తుల అమ్మకము)

SARFAESI చట్టం 2002 ప్రకారం సెక్షన్ 13(4) క్రింద దిగువ తెలిపిన ఆస్తి స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారిగా దిగువ సంతకందారు నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్నారు. బ్యాంకు బకాయిలు రాబట్టుకొనుటకు దిగువ తెలిపిన తనఖాపెట్టిన ఆస్తి/ఆస్తుల ఈ-వేలం (SARFAESI చట్టం 2002 క్రింద) "ఎక్కడ ఎలా వున్నది అక్కడ అలానే" మరియు "అక్కడ ఏమున్నదో అదే" పద్ధతి పై నిర్వహించబడుతుందని సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయడమైనది మరియు నియమ నిబంధనలు దిగువ తెలుపబడినవి.

ఋణగ్రహీతలు: మెస్సర్స్ పవన్ సాయి ఫిష్ ఫీడ్స్, ప్రొప్రయిటర్ : శ్రీ నాగ వెంకట సత్యనారాయణ గోపిశెట్టి, తండ్రి : గంగరాజు, డి.నెం.12-97, హరిజన పేట, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534235. శ్రీమతి సత్యవతి గోపిశెట్టి, భర్త : ఎస్ వి సత్యనారాయణ, డి.నెం.12-97, హరిజన పేట, ఆకివీడు గ్రామం & మండలం, పశ్చిమగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ - 534235. **డిమాండ్ నోటీసు తేది: 03-06-2022**

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: తేది.03-06-2022 నాటికి **రూ.41,76,496/- + తేది.04-06-2022** నుండి భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి.

ప్రస్తుత బకాయి మొత్తం: తేది.23-02-2026 నాటికి **రూ.45,08,261/-** + భవిష్య వడ్డీ మరియు ఇతర ఖర్చులు మొదలగునవి. (మునుపటి జమలు మినహాయించిన తరువాత).

షెడ్యూల్ ఆస్తుల వివరములు :

ఆస్తి నెం.1: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.2993/2017, తేది.07.10.2017, ఆకివీడు ఎస్ఆర్ఓ మరియు రెక్టిఫికేషన్ డాక్యుమెంట్ నెం.5751/2017, తేది.21.12.2017, ఆకివీడు ఎస్ఆర్ఓ ప్రకారం గల ఆస్తి : పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు ఎస్ఆర్ఓ పరిధిలో, ఆకివీడు మండలం, దుంపగడప గ్రామం మరియు పంచాయితీ, డి.నెం.1-9 దగ్గర, ఆర్.ఎస్.నెం.84/16 లోని ప్లాట్ నెం.ఎ3 మరియు ఎ2 యొక్క దక్షిణ భాగంలో ఎ.1.29 సెంట్లు మొత్తం విస్తీర్ణంలో 244.42 చ॥గ॥లు లేదా 204.35 చ॥మీ॥లు లేదా ఎ.0.05 సెంట్లు విస్తీర్ణం గల స్థలమునకు **హద్దులు: తూర్పు :** పిన్నమరాజు వెంకటరాజు మరియు ఇతరులకు చెందిన భూమి, **దక్షిణం:** ప్లాట్ నెం.ఎ4, **పడమర :** 18 అ॥ల వెడల్పు గల ఉమ్మడి దారి, **ఉత్తరం :** వేగి హరి రామకృష్ణ గారికి చెందిన భూమి.

రిజర్వు ధర : రూ.16,26,000/- ధరావత్తు : రూ.1,62,600/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం.2: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1317/1998, తేది.04.07.1998, ఆకివీడు ఎస్ఆర్ఓ ప్రకారం గల ఆస్తి : పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, అజ్జమూరు గ్రామం మరియు పంచాయితీ, పోసిన గోపాలరావు నగర్, ఎ బ్లాక్, నెం.2-5 దగ్గర, ఆర్.ఎస్.నెం.24/1 లోని ప్లాట్ నెం.1లోని 181.50 చ॥గ॥లు లేదా 152 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలమునకు **హద్దులు: తూర్పు :** 15 అ॥ల వెడల్పు గల ఉమ్మడి దారి, **దక్షిణం:** ప్లాట్ నెం.2, ఎ బ్లాక్, **పడమర :** పుంత, **ఉత్తరం :** పంచాయితీ రోడ్డు.

రిజర్వు ధర : రూ.8,55,000/- ధరావత్తు : రూ.85,500/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఆస్తి నెం.3: రిజిస్టర్డు సేల్ డీడ్ డాక్యుమెంట్ నెం.1646/2010, తేది.07.06.2010, ఆకివీడు ఎస్ఆర్ఓ ప్రకారం గల ఆస్తి : పశ్చిమగోదావరి జిల్లా, ఆకివీడు మండలం, మాదివాడ గ్రామం, హరిజనపేట, డి.నెం.12-97 వద్ద, ఆర్.ఎస్.నెం.248/1 లోని 120 చ॥గ॥లు లేదా 100 చ॥మీ॥ల విస్తీర్ణం గల స్థలమునకు **హద్దులు: తూర్పు :** శ్రీ నేతల అలెగ్జాండర్ మరియు ఇతరులకు చెందిన భవనం గోడ, **దక్షిణం:** మెయిన్ రోడ్డు, **పడమర:** శ్రీమతి అన్నమ్మ గారికి చెందిన ఆస్తి, **ఉత్తరం :** పుంత.

రిజర్వు ధర : రూ.9,80,000/- ధరావత్తు : రూ.98,000/- బిడ్ పెంపుదల : రూ.10,000/-

ఇ-వేలం తేదీ : 16-03-2026 సమయం : ఉ॥ 11.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఆస్తి తనిఖీ తేది మరియు సమయం: తేది:27-02-2026 నుండి 15-03-2026 వరకు ఉ॥10.00 గం॥ల నుండి సా॥ 04.00 గం॥ల వరకు

ఇ-వేలం యొక్క నియమ నిబంధనలు

1) అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు, సెక్యూర్డ్ క్రెడిటార్స్ అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క వెబ్ సైట్ : www.sbi.co.in/web/sbi-in-the-news/auction-noticesలో ఏర్పాటుచేసిన లింక్‌ను రిఫర్ చేయండి. రిజిస్ట్రేషన్, ఐయండి, వేలం యొక్క వివరములు మొదలగు వాటి గురించి సర్వీసు ప్రొవైడర్ M/s. PSB Alliance & M/s. Baanknet యొక్క ఇ-వేలం పోర్టల్ : https://baanknet.com/eauction-psb/x-login & https://baanknet.com & టోల్ ఫ్రీ ఫోన్ నెం.: 91 - 8291220220, Mail ID : support.baanknet@psballiance.comను సంప్రదించండి.
2) ఆస్తిని రిజిస్ట్రేషన్ చేసుకొనుటకు వర్తించే స్టాంపు డ్యూటీలు బదిలీ ఛార్జీలు, ఫీజు వగైరా మరియు చట్టపరమైన/నాన్ స్టేటటరీ బకాయిలు, పన్నులు, రేట్లు, ఎస్సెస్‌మెంట్ ఛార్జీలు, ఫీజులు వగైరా కొనుగోలు దారే భరించవలెను.

గమనిక : ఆసక్తి గల బిడ్డర్లు ఇ-వేలం ముగిసేలోపు PSB Alliance నందు ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి (Pre-Bid EMD) జమ చేయవలెను. ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డి మొత్తం PSB Alliance బ్యాంక్ అకౌంట్‌లో జమ అయిన సమాచారం వెబ్‌సైట్‌లో పొందుపరచిన తరువాత మాత్రమే బిడ్డరు యొక్క "వాలెట్"లో చూపించబడుతుంది. బ్యాంకింగ్ ప్రక్రియలో ఇది జరుగుటకు సమయం పట్టవచ్చు, కావున బిడ్డర్లు చివరి నిమిషంలో ఇబ్బందులు ఎదుర్కొనకుండా తమ ప్రీ-బిడ్ ఇ.ఎమ్.డిను సాధ్యమైనంత త్వరగా జమ చేసుకోవాలని సూచించటమైనది.

తేది: 23-02-2026, ప్రదేశం: విశాఖపట్నం
సం/- అధీకృత అధికారి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

భీమవరం

● భీమవరం ● ఉండి

సత్ప్రవర్తన, దైవ చింతనతో గడపాలి

ఆహార పదార్థాలను చూస్తున్న న్యాయమూర్తి జ్యోతి

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: నేరం రుజువు కానంత వరకూ ఖైదీలను అనుమానితులుగానే పరిగణిస్తామని, నేరం రుజువైనప్పుడు మాత్రమే దోషులుగా, శిక్షార్హులుగా భావిస్తామని భీమవరం రెండో అదనపు జ్యుడీషియల్ మొదటి తరగతి మేజిస్ట్రేట్ ఎన్.జ్యోతి అన్నారు. మండల న్యాయసేవా సంస్థ ఆధ్వర్యంలో భీమవరం ప్రత్యేక ఉప కారాగారాన్ని గురువారం సందర్శించారు. ముద్దాయిల కేసుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. కారాగారంలో సత్ప్రవర్తన కలిగి, దైవ చింతనతో గడపాలన్నారు. వక్ర ఆలోచనలకు దూరంగా ఉండాలని సూచించారు. కారాగార పర్యవేక్షకుడు డి.వెంకటగిరి, న్యాయవాదులు పాల్గొన్నారు.

వీబీ జీ రామ్ జీపై అవగాహన

భీమవరం కలెక్టరేట్, న్యూస్‌టుడే: వీబీజీ రామ్‌జీ పథకంపై జిల్లాలో ఆరు వారాలు అవగాహన కల్పించనున్నట్లు కలెక్టర్ నాగరాణి తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతిజ్ఞ, గ్రామసభలు, పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు పెద్దఎత్తున నిర్వహిస్తామన్నారు. వీటిని విజయవంతం చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ పథకం ద్వారా ఏడాదిలో 100 నుంచి 125 రోజులు ఉపాధి దొరుకుతుందని చెప్పారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

భీమవరం పట్టణం:	80085 74471	గునుపూడి:	80085 74474
భీమవరం మండలం:	80085 74533	వీరవాసరం:	80085 74475
పాలకోడేరు:	80085 74467	ఉండి:	80085 74526
ఆకివీడు:	80085 74525	కాళ్ల:	94401 04042

ఆకివీడు, న్యూస్‌టుడే: ? ఆకివీడులోని అమృతరావుకాలనీ పరిధిలో పలు డ్రెయినేజీల్లో చెత్త, వ్యర్థాలు ఉండటంతో ముురుగు సమస్య ఉత్పన్నమవుతోంది. - **సత్యనారాయణ, స్థానికుడు**

✔ పరిశీలించి డ్రెయినేజీల్లో అవరోధాలను తొలగించి మురుగు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. - **సాకేత్‌బాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, ఆకివీడు**

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ? లోసరి పంచాయతీ గరవళ్లదిబ్బలో చాలా చోట్ల వీధి దీపాలు వెలగడం లేదు. రాత్రయితే అంధకారంగా ఉంటుంది. - **నాగరాజు, స్థానికుడు**

✔ సమస్య పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటాం. - **పార్వతీ, పంచాయతీ కార్యదర్శి**

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: ? వీరమ్మ పార్కు నుంచి భీమేశ్వరస్వామి ఆలయం వైపు వెళ్లే ప్రధాన రహదారిలోని డ్రెయిన్లలో పూడిక తీయడం లేదు. - **ఆర్.రాంబాబు, స్థానికుడు**

✔ పరిశీలించి శుభ్రం చేయిస్తా. - **చంటి, పురపాలక పారిశుద్ధ్య అధికారి**

కల్యాణం.. కమనీయం

ఆకివీడు, న్యూస్‌టుడే: ఆకివీడులోని మాణిక్యాంబ సమేత భీమేశ్వరస్వామి వార్షిక కల్యాణ మహోత్సవం గురువారం రాత్రి వైభవంగా నిర్వహించారు. స్వామివారికి ఆకివీడు గ్రామ దేవత పెద్దింట్లమ్మ అమ్మవారి ఆలయం నుంచి పట్టువస్త్రాలు సమర్పించారు. ధర్మకర్తల మండలి ఛైర్మన్ వేమూరు వెంకటరామశాస్త్రి, ఈవో అల్లూరి సత్యనారాయణరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి కల్యాణాన్ని తిలకించారు.

తూడు వదలదు.. నీరు కదలదు

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: వ్యవసాయ-ఆక్వా సాగుకు నీటిని అందించే పంట కాలువలు ఎంత ముఖ్యమో పొలాల్లో వ్యర్థపు నీటిని దిగువకు తీసుకెళ్లే మురుగు కాలువలూ అంతే ప్రధానం. కీలకమైన వాటి నిర్వహణలో తీవ్ర నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. ఎక్కడ చూసినా కిక్కిస, గుర్రపుడెక్క, తూడుతో నిండి అధ్వానంగా తయ్యారయ్యాయి. ఫలితంగా అధిక వర్షాలు, వరదల సమయంలో పరిస్థితి మరింత దిగజారుతోంది. వందల ఎకరాల్లో పొలాలు నీట మునుగుతున్నాయి. ఆపరేషన్ అండ్ మెయింటెనెన్స్ పేరిట ఏటా రూ.లక్షలు ఖర్చు చేస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు. అధికారుల నిర్లక్ష్యమే దీనికి కారణమని రైతులు విమర్శిస్తున్నారు. 'ఆపరేషన్ మెయింటెనెన్స్‌లో భాగంగా పనులు జరుగుతున్నాయి. ఇవి పూర్తి చేసేందుకు నెల ఉంది. ఈ లోగా అన్ని కాలువలను ప్రక్షాళన చేయిస్తామని' డ్రెయినేజీ శాఖ డీఈ రుద్రనర్సింహఅప్పన్న తెలిపారు.

➡ ఆకివీడు సమీపంలోని పెదకాపవరం వద్ద బొండాడ డ్రెయిన్ మొదలై భీమవరం మండలం దొంగపిండి వద్ద ఉప్పుటేరులో కలుస్తుంది. 22.8 కి.మీ పొడవున ప్రవహించే ఈ డ్రెయిన్‌లో నాలుగు మండలాల్లోని వేల ఎకరాల మురుగునీరు చేరుతుంది. ఇది సక్రమంగా ఉంటేనే సకాలంలో నీరు దిగువకు వెళ్తుంది. కానీ కొన్నేళ్లుగా ఇది పూర్తిస్థాయి ప్రక్షాళనకు నోచుకోలేదు. ప్రస్తుతం పరిస్థితి దయనీయంగా ఉంది. ముఖ్యంగా భీమవరం పరిధిలో మరింత దారుణంగా తయారైంది. ఎక్కడ చూసినా తూడు, కిక్కిస, గుర్రపుడెక్క పేరుకుపోయింది.

భీమవరం నియోజకవర్గంలో ఇలా..

✪ వరి సాగు 26 వేల ఎకరాలు ✪ ఆక్వా సాగు 40 వేల ఎకరాలు ✪ మేజర్ డ్రెయిన్లు 4 ✪ మీడియం 9 ✪ మైనర్ 55

మూలేశ్వరస్వామికి లక్ష బిల్వార్చన

రాయకుదురు (వీరవాసరం), న్యూస్‌టుడే: రాయకుదురులో ఉమామూలేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామివార్లకు ప్రత్యేక పూజలు చేశారు. ఆరుద్ర నక్షత్రం సందర్భంగా స్వామికి లక్ష బిల్వార్చన, పార్వతి అమ్మవారికి కుంకుమార్చన చేశారు.

సోమేశ్వరుడికి దీపాలంకరణ

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: ఆరుద్ర నక్షత్రం సందర్భంగా కొత్త బస్టాండ్ సమీపాన ఉన్న పార్వతీ సమేత బ్రహ్మసూత్ర సోమేశ్వర స్వామి ఆలయంలో గురువారం స్వామికి విశేష పూజలు నిర్వహించారు. రాత్రి స్వామికి పుష్పాలు, చమురు దీపాలతో అలంకరణ, అమ్మవారిని వివిధ రకాల పుష్పాలతో అలంకరించి సహస్రనామ పూజలు చేసినట్లు ఆలయాభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు.

హుండీ ఆదాయం రూ.51 లక్షలు

కానుకలు లెక్కిస్తున్న ఉద్యోగులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయంలో హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 28 రోజులకు నగదు రూ.51,52,032, బంగారం 33 గ్రాములు, వెండి 189 గ్రాములు, విదేశీ నోట్లు వచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ తెలిపారు. సింగరాయపాలెం వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ సహాయ కమిషనర్ ఆర్.గంగాశ్రీదేవి పర్యవేక్షణలో వివిధ ఆలయాల ఈవోలు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

ఆరోగ్య పరీక్షల గురించి తెలుసుకుంటున్న జేసీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని వీఆర్వో, వీఆర్ఏల కోసం భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇలాంటి వైద్య శిబిరాల వల్ల వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చన్నారు. డీఆర్వో ఎం.శివన్నారాయణరెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్ రెడ్డి, తహసీల్దారు రావి రాంబాబు, డీసీహెచ్ఎస్ పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: వీఆర్వోలు ఎదుర్కొంటున్న ఒత్తిడిని గుర్తించిన కలెక్టర్ నాగరాణి వారికి జిల్లావ్యాప్తంగా ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించడం హర్షణీయమని వీఆర్వోల సంఘం రాష్ట్ర, జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్ర రాజు ఒక ప్రకటనలో తెలిపారు.

మీ పనెందుకు చేయరు

ఉండి ఎంపీడీవో శ్రీనివాస్‌ను ప్రశ్నిస్తున్న కలెక్టర్ నాగరాణి

ఉండి, న్యూస్‌టుడే: సర్వేలపై నిరంతరం సమీక్షించాలా? మీపని మీరెందుకు చేయరని కలెక్టర్ చదలవాడ నాగరాణి సిబ్బందిని ప్రశ్నించారు. ఉండి మండల పరిషత్తు కార్యాలయంలో ఏకీకృత కుటుంబ సర్వే, ఈకేవైసీ, అక్రమ లేఅవుట్లు, నీటి పన్ను వసూలు తదితర అంశాలపై గురువారం ఆమె సమీక్షించారు. పనిలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగుల క్షేమం కోసం కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. లక్ష్యాల సాధన మేరకు కచ్చితంగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. రోజూ ఉదయం 7.30 గంటలకే సిబ్బంది క్షేత్రస్థాయికెళ్లాలని, పేద, మధ్య తరగతి కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండే సమయంలో సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వేతో పాటు పన్ను వసూళ్లను విధిగా చేపట్టాలని సూచించారు. అక్రమ లేఅవుట్లు ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ నెల 28 నాటికి సర్వే నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు జిల్లా అధికారి దోసిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కె.నాగార్జున, డిప్యూటీ ఎంపీడీవో సీవీఎస్ రెడ్డి, కె.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

స్పందన

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: భీమవరం బ్యాంకు కాలనీలోని ప్రాథమిక పాఠశాలకు వెళ్లే మార్గంలో రెండు పరివర్తకాలు ప్రమాదకరంగా ఉన్నాయి. సరైన రక్షణ లేక, తీగజాతి మొక్కలు అల్లుకుపోయి విష పురుగులు, దోమలకు నిలయంగా మారాయి. దీనిపై 23న 'పొంచి ఉన్న ప్రమాదం' శీర్షికన ప్రచురితమైన కథనానికి విద్యుత్తు శాఖ ఏఈ కె.రవివర్మ స్పందించి గురువారం పరివర్తకాల చుట్టూ ఉన్న మొక్కలను తొలగించి ఆ ప్రాంతాన్ని శుభ్రం చేయించారు.

భీమవరం గునుపూడి, న్యూస్‌టుడే: 6వ వార్డు, పాలిక్లినిక్ దగ్గర ప్రధాన రహదారి నుంచి నర్సయ్య అగ్రహారం వెళ్లే మార్గంలోని డ్రెయిన్ పూడిక తీయడం లేదు. దీంతో దుర్వాసన వస్తుందని 25న వార్త ప్రచురితం కాగా పురపాలక శాఖ పారిశుద్ధ్య అధికారి కె.సూర్యనారాయణరాజు స్పందించి గురువారం డ్రెయిన్లను శుభ్రం చేయించి, దోమల నివారణ మందు పిచికారీ చేయించారు.

బాల.. నృత్యంలో భళా

సాధించిన అవార్డులు, బహుమతులతో నాగశ్రీశ్రావ్య

భీమవరం సాంస్కృతికం, న్యూస్‌టుడే: చిన్నతనంలోనే వారికి ఇష్టమైన రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్న చిన్నారులు ఎంతో మంది ఉన్నారు. వారిని ఆదర్శంగా తీసుకుని పట్టణానికి చెందిన గ్రంధి నాగశ్రీశ్రావ్య కూచిపూడి నృత్యం, కరాటే, సంగీతంలో సత్తా చాటుతూ రాష్ట్ర, జిల్లాస్థాయిలో ప్రదర్శనలిస్తూ అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకుంది.

● నాగశ్రీశ్రావ్య ఆరో తరగతి చదువుతోంది. నిత్యం గంట సేపు నృత్యం, కరాటేలో సాధన చేస్తూ మెలకువలు నేర్చుకుంటోంది. తల్లిదండ్రులు అప్పాజీ, ధనలక్ష్మి ప్రోత్సాహంతో నృత్య గురువు లక్ష్మీస్వరూప దగ్గర శిక్షణ పొందుతోంది. ఇప్పటి వరకు సుమారు 150 ప్రదర్శనలు ఇచ్చి రాష్ట్ర, జిల్లాస్థాయిలో అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకుంది. భవిష్యత్తులో ఉత్తమ కళాకారిణిగా గుర్తింపు తెచ్చుకోవడంతో పాటు పైలట్ అవ్వడమే తన లక్ష్యం అంటుంది శ్రీశ్రావ్య.

ఎలాంటి లోపాలున్నా సహించం

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: భీమవరంలోని అన్న క్యాంటీన్లను కలెక్టర్ చదలవాడ నాగరాణి గురువారం తనిఖీ చేశారు. పేద, మధ్యతరగతి వర్గాల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన క్యాంటీన్లలో నాణ్యత, పరిశుభ్రత, సేవల ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలన్నారు. కొత్త బస్టాండ్ ప్రాంతంలోని క్యాంటీన్‌లోని ఆహార పదార్థాలను లబ్ధిదారులతో కలిసి రుచి చూశారు. రోజువారీ మెనూ అమలులో ఎలాంటి లోపాలున్నా సహించబోమని హెచ్చరించారు. జిల్లా స్వర్ణ గ్రామ, వార్డు అధికారి వై.దోసిరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సర్వే ఎందుకు కావడం లేదు?

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఏకీకృత కుటుంబ సర్వే ఎందుకు పూర్తి కావడం లేదని సచివాలయ కార్యదర్శులను కలెక్టర్ చదలవాడ నాగరాణి ప్రశ్నించారు. భీమవరం పురపాలక సంఘ కార్యాలయాన్ని గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సర్వేపై వార్డుల వారీగా ఆరా తీశారు. ప్రజలకు సేవ చేసే స్థానంలో మనం ఉన్నామన్నారు. సమయంతో నిమిత్తం లేకుండా పనిచేస్తే వ్యక్తిగత గుర్తింపుతో పాటు సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. రానున్న రెండు రోజుల్లో నూరుశాతం సర్వే, ఈకేవైసీ పూర్తి చేయాలని ఆదేశించారు. పట్టణంలో తడి, పొడి చెత్త సేకరణ జరగడం లేదని, దాని వల్ల అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయన్నారు. ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, కమిషనర్ కె.రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: లోసరిలో కొత్తగా నిర్మిస్తున్న విద్యుత్తు ఉపకేంద్రానికి లైన్ ఏర్పాటు నిమిత్తం శుక్రవారం సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆ శాఖ ఈఈ వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు లోసరి పరిశ్రమల ఫీడర్‌తో పాటు లోసరి, దెయ్యాల తిప్ప, నాగేంద్రపురం, తోకతిప్ప, బర్రెవానిపేట, గరవల్లదిబ్బ గ్రామాలకు, ఆక్వా చెరువులకు సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పునాదుల్లోనే వదిలేశారు

పాములపర్రు (ఉండి), న్యూస్‌టుడే: పాములపర్రులో పునాదుల్లో నిలిచిన సచివాలయ భవనం పనులు అయిదేళ్ల నుంచి ముందుకు కదలడం లేదు. ఇక్కడి గ్రామ పంచాయతీ పాత భవనం శిథిలావస్థకు చేరింది. దీంతో అటు అధికారులు, ఇటు ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. పునాదుల్లోనే పనులు వదిలేయడంతో నిరుపయోగంగా మారింది. భవనం పూర్తికి ప్రత్యేక నిధులు మంజూరు కావాల్సి ఉందని పంచాయతీరాజ్ డీఈఈ శ్రీనివాసరావు తెలిపారు.

ఆ గ్రామానికి ఓ దారి చూపారు

ఉప్పుగుంట ఎస్సీ కాలనీలో నిర్మించిన సీసీ రోడ్డు

ఉండి, న్యూస్‌టుడే: ఉప్పుగుంటకు ఆరు దశాబ్దాల తర్వాత వెలుగొచ్చింది. నియోజకవర్గ ప్రధాన కేంద్రంలో పేరుకే ఓ గ్రామంగా ఉంది. సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఒక మూలకు విసిరేసినట్లు కనిపించే ఈ ప్రాంతంలో నిన్న, మొన్నటి వరకు మట్టి, కంకర రోడ్లు కనిపించేవి. దీంతో అక్కడి ప్రజలు రాకపోకలు సాగించేందుకు అనేక ఇబ్బందులు పడేవారు. వర్షాకాలంలో అడుగుతీసి అడుగెట్టాలంటే నరకం చూసేవారు. వీరి కష్టాలకు విముక్తి కల్పిస్తూ మండల పరిషత్తు, గ్రామ పంచాయతీల ఆధ్వర్యంలో రూ.9.75 లక్షల వ్యయంతో 140 మీటర్ల పరిధిలో ప్రధాన వీధిలో సీసీ రహదారిని నిర్మించడంతో స్థానికులు సంబరపడుతున్నారు.

వినే ఓపిక లేదు.. చర్చించే తీరిక లేదు

ఎంపీడీవో మాట్లాడుతుండగానే ఖాళీ అయిన అధికారుల కుర్చీలు

పాలకోడేరు, న్యూస్‌టుడే: పాలకోడేరు మండల పరిషత్ సమావేశ మందిరంలో గురువారం ఎంపీపీ భూపతిరాజు సత్యనారాయణరాజు అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూతూమంత్రంగా సాగింది. ఇటు ప్రజాప్రతినిధులు, అటు అధికారులకు ప్రజా సమస్యలపై చర్చించే ఓపిక లేదన్నట్లు కేవలం రెండు గంటల వ్యవధిలోనే సమావేశాన్ని ముగించేశారు. మెజార్టీ సర్పంచులు, పలువురు ఎంపీటీసీ సభ్యులతో పాటు మండల ముఖ్య అధికారులు హాజరు కాలేదు. ఎంపీడీవో వి.రెడ్డియ్య ప్రసంగిస్తుండగానే పలువురు అధికారులు బయటకు వెళ్లిపోవడం గమనార్హం. శృంగవృక్షం గ్రామంలో డ్వాక్రా రుణాల మంజూరులో తీవ్ర జాప్యం జరుగుతుందని, ఎన్నిసార్లు చెప్పినా ఇవ్వడం లేదని ఎంపీటీసీ సభ్యులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. పంట కాలువలు, డ్రెయినేజీల ప్రక్షాళనకు చర్యలు తీసుకోవాలని, రహదారుల సమస్యలను పరిష్కరించాలని పలువురు ఎంపీటీసీ సభ్యులు కోరారు. సమావేశంలో జడ్పీటీసీ సభ్యురాలు లక్ష్మీ తులసీ పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **KELLA PUSHPANJALI** W/o. Lalith Kumar Bhupathi , Resident of D.No. 9-86, Kondrotu Peta, Undi Village, Undi Mandal, West Godavari District. A.P. 534199. Have Changed My Name from **KELLA PUSPANJALI** (Old NAME) To **KELLA PUSHPANJALI** (NEW NAME) Hence forth I am being called as **KELLA PUSHPANJALI** (NEW NAME) for all purposes.

పాస్‌పోర్టు పోయినది

గాల్లిపోతుల రోస్‌మేరీ W/o. గాల్లిపోతుల ప్రసాద్, డోర్‌నెం.7-7-18/3, గాంధీనగర్, కృపాకాలనీ, గునుపూడి, భీమవరం, భీమవరం మండలం, ప॥గో॥జిల్లా, ఆంధ్రప్రదేశ్ నాయొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు **N9886771** ను ఒక బేగ్‌లో పెట్టుకుని **ది.16.02.2026** సం॥రం తేదిన మా ఇంటి వద్ద నుండి గునుపూడి వచ్చి వెళ్తుండగా మార్గమధ్యలో నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్ట్ గల బేగ్ జారిపడి పోయినది. ఎంత వెదికినను దొరకలేదు.

కావున ఎవరికైననూ దొరికిన ఎడల పైన తెలిపిన చిరునామాకు అందచేయుగలరు.

గాల్లిపోతుల రోస్‌మేరీ W/o. గాల్లిపోతుల ప్రసాద్,

ప్రజా సమస్యలు వెలికితీసేలా ఉద్యమం

పాదయాత్రలో నాయకులు, కార్యకర్తలు

ఆకివీడు, న్యూస్‌టుడే: పెద్దల అక్రమ నిర్మాణాలు వదిలేసి పేదల ఇళ్లు కూల్చడమే ప్రభుత్వ విధానమా? అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విమర్శించారు. గురువారం కుప్పనపూడిలో తాళ్లకోడు 74 ఎకరాలు లేఅవుట్‌లో ప్రారంభమైన సీపీఎం ప్రజా చైతన్య పాదయాత్రలో ఆయన పాల్గొని మాట్లాడారు. దళ నాయకుడిగా సీపీఎం జిల్లా కార్యదర్శి జేఎన్‌వీ గోపాలన్ వ్యవహరించారు. జిల్లాలో 26 రోజులు 650 కిలోమీటర్ల పొడవున 20 మండలాల్లో, 6 పట్టణాల పరిధిలో ప్రజా సమస్యలను వెలికితీసేలా ఈ యాత్ర కొనసాగుతుందని గోపాలన్ తెలిపారు. సీపీఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి.బలరాం, మంతెన సీతారాం, కె.రాజారామ్మోహన్‌రాయ్, పెంకి అప్పారావు, బీవీ వర్మ, డోకల లక్ష్మి, లావణ్య, ఉదయకుమారి పాల్గొన్నారు.

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ప్రజా సమస్యల పరిష్కారం కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన ప్రజా చైతన్య యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ భీమవరం పట్టణ కార్యదర్శి బి.వాసుదేవరావు గురువారం కోరారు. సీఐటీయూ కార్యాలయం నుంచి టిడ్కో గృహ సముదాయంలో మౌలిక వసతులు పూర్తి చేసి ఇళ్లు ఇవ్వాలని, సూపర్-6 పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని కోరుతూ ద్విచక్ర వాహన యాత్ర నిర్వహించారు. నాయకులు డి.నాగేశ్వరరావు, వెంకటేశ్వరరావు, త్రిమూర్తులు, శ్రీనివాస్, రమణ పాల్గొన్నారు.

పద్మవ్యూహంలో భీమవరం

పెరుగుతున్న ట్రాఫిక్‌తో అవస్థలు

పీపీ రోడ్డులో వాహన రద్దీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: జిల్లా కేంద్రమైన భీమవరం నిత్యం ట్రాఫిక్ కోరల్లోనే ఉంటోంది. అడ్డదిడ్డంగా వాహనాలు నిలపడం, సమయపాలన లేకుండా భారీ వాహనాలు, విద్యాసంస్థల బస్సులను ఒకేసారి పట్టణంలోకి రానీయడంతో పద్మవ్యూహంలా మారుతోంది. ఈ సమస్య కొన్నేళ్లుగా ఉన్నా శాశ్వత పరిష్కారం లేదు.

పట్టణంలో 28 వేల కుటుంబాలు, 2.10 లక్షల జనాభా ఉంది. పరిసర దాదాపు 150 గ్రామాల నుంచి నిత్యం 35 వేలు నుంచి 50 వేల మంది వివిధ పనుల నిమిత్తం వస్తారు. రహదారులు పూర్తిగా ఇరుకైపోయాయి. పట్టణంలో 40 విద్యా సంస్థలు ఉండగా 600 వాహనాల్లో విద్యార్థులను తీసుకెళ్తారు. 2000కు పైగా దుకాణాలు ఉన్నా 98 శాతం దుకాణాల దగ్గర వాహనాలు నిలిపే స్థలం లేదు.

పలు కూడళ్లలో రద్దీ

మొత్తం 16 ట్రాఫిక్ పాయింట్లు ఉన్నాయి. వీటిలో జువ్వలపాలెం రోడ్డు, ఉండి రోడ్డు కూడలి, ప్రకాశంచౌక్, అంబేడ్కర్ కూడలి, తాలూకాఫీసురోడ్డు, రెస్ట్‌హౌస్‌రోడ్డు కూడలి, గునుపూడి మీదుగా తాడేరు వెళ్లే రహదారి, బుధవారం మార్కెట్, పీపీ రోడ్డు, ఇండియన్ బ్యాంకు రోడ్డు తదితర ప్రధాన ప్రాంతాలు నిత్యం కిక్కిరిసిపోతున్నాయి. సీఐ స్థాయి హోదాతో ట్రాఫిక్ పోలీసుస్టేషన్ ఉన్నా సరిపడా ఉద్యోగులు, సిబ్బంది లేరు. 40 మందికి 25 మంది సిబ్బంది ఉన్నారు.

వీటిపై దృష్టి సారించాలి

✦ సీసీ కెమెరాలు, సిగ్నల్ వ్యవస్థ ఏర్పాటు చేయాలి. ✦ పశువులను రహదారులపైకి రాకుండా చూడాలి. ✦ రహదారుల అంచుల్లో వాహనాలు నిలుపరాదు. ✦ వాహనాలు నిలిపేందుకు పెయిడ్ పార్కింగ్ వినియోగంలోకి తీసుకురావాలి. ✦ విద్యాసంస్థల బస్సులు ఒకేసారి రాకుండా చూడాలి. వాహనాలు పట్టణం దాటించే వరకు వాటి యాజమాన్యాలకు బాధ్యత అప్పగించాలి.

✦ ట్రాఫిక్ ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటున్నామని ట్రాఫిక్ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. ఉదయం, సాయంత్రం వేళల్లో సిబ్బందితో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తామని చెప్పారు.

వేతనాలు పెంచాలని డిమాండు

దీక్షలో అంగన్‌వాడీ సిబ్బంది

భీమవరం వన్‌టౌన్, న్యూస్‌టుడే: పెరిగిన ధరలకు అనుగుణంగా అంగన్‌వాడీ సిబ్బందికి వేతనాలు పెంచాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వాసుదేవరావు, అంగన్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి.కల్యాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రకాశం చౌక్ కూడలి వద్ద అంగన్‌వాడీ సిబ్బంది చేపట్టిన రిలే దీక్ష గురువారం రెండో రోజు కొనసాగింది. తమ డిమాండ్లపై ప్రభుత్వం స్పందించకపోతే రాబోయే రోజుల్లో ఉద్యమం ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు. నాయకులు ఉషారాణి, తులసి, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మానసిక ఒత్తిళ్లకు దూరంగా ఉండండి

ఉండి, న్యూస్‌టుడే: మానసిక ఒత్తిళ్ల నుంచి దూరంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ ప్రయత్నించాలని సైకాలజిస్టు శ్రీనివాసరావు సూచించారు. ఉండి ఉన్నత పాఠశాలలో పీహెచ్‌సీ ఆధ్వర్యంలో మానసిక ఆరోగ్యంపై అవగాహన కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ తనలో తాను నవ్వుకోవడం, లేనిపోని అనుమానాలు, విపరీతమైన ప్రవర్తన, నిద్రలేమి, మతిమరుపు, తలనొప్పి, ఆత్మహత్యాయత్నానికి పాల్పడటం తదితర అంశాలు మానసిక సమస్యల్లోకి వస్తాయన్నారు. దీనిపై అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన వైద్య సేవలందించాలని వైద్యులకు సూచించారు. సీహెచ్‌వో కృష్ణకుమార్, ప్రధానోపాధ్యాయురాలు రామలక్ష్మి పాల్గొన్నారు.

తాగునీటి సమస్యకు పరిష్కారం

సర్పంచి జాన్‌తో మాట్లాడుతున్న డీఈ శ్రీనివాసరావు

కలవపూడి (కాళ్ల), న్యూస్‌టుడే: గ్రామంలో మైక్రో వాటర్ ఫిల్టర్ ఏర్పాటు చేస్తే తాగునీటి సమస్యకు పరిష్కారం దొరుకుతుందని సర్పంచి గేదెల జాన్ అన్నారు. గురువారం మంచినీటి చెరువు వద్ద ఉన్న ఖాళీ స్థలాన్ని ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసరావుతో కలిసి పరిశీలించారు. ప్లాంటు ఏర్పాటుకు దేవి సీఫుడ్స్ కంపెనీ నుంచి రూ.15 లక్షలు సేకరించేందుకు సహకరిస్తానని మంతెన శ్రీవెంకట్రాజు చెప్పారు. గ్రామంలో దాతల సహకారంతో సంపు, ఓవర్‌హెడ్ ట్యాంకుకు మరమ్మతులు చేయిస్తామని సర్పంచి తెలిపారు. కార్యక్రమంలో కార్యదర్శి ఎం.సాత్వికం, మంతెన శివాజీరాజు ఉన్నారు.

గౌరవ భృతి విడుదలకు వినతి

పాలకోడేరు, న్యూస్‌టుడే: గతేడాదిగా నిలిచిపోయిన గౌరవ భృతి ఇప్పించాలని మండలంలోని ఎంపీటీసీ సభ్యులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆ మేరకు గురువారం ఎంపీడీవో వి.రెడ్డియ్యను కలిసి వినతిపత్రం అందజేశారు.

నడక ఆరోగ్యానికి మేలు

శృంగవృక్షం (పాలకోడేరు), న్యూస్‌టుడే: నడక వల్ల ఆరోగ్యానికి మేలు జరుగుతుందని, దీని ఆవశ్యకతను ప్రతి ఒక్కరికీ తెలియజేయాల్సిన బాధ్యత విద్యావంతులపై ఉందని జిల్లా వాకర్స్ క్లబ్ అధ్యక్షుడు వి.గోపి తెలిపారు. గురువారం శృంగవృక్షం ఆర్యవైశ్య కల్యాణ మండపంలో భీమవరం వాకర్స్ క్లబ్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నడక వల్ల కలిగే ప్రయోజనాలను సీనియర్ వాకర్స్ వివరించారు. సమావేశంలో బి.శ్రీరామ్, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి

భీమవరం గ్రామీణ, న్యూస్‌టుడే: ఉపాధ్యాయుల సమస్యలను తక్షణం పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఏపీటీఎఫ్) జిల్లా అధ్యక్షుడు జి.ప్రకాశం డిమాండ్ చేశారు. ఆ సంఘం ప్రతినిధులు గురువారం భీమవరం తహసీల్దార్ కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రాంబాబుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో శ్రీనివాస్, పేతురు, ఏసేబు పాల్గొన్నారు.

వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హౌసింగ్ బోర్డు కాలనీ శాఖ, భీమవరం
17 Years
ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు విశిష్ట సేవలందిస్తున్న SBI హౌసింగ్ బోర్డు కాలనీ శాఖ 17వ వార్షికోత్సవం సందర్భంగా బ్రాంచి మేనేజర్ శ్రీ Ch. వివేకానంద వర్మ గార్కి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
మన్నె సతీష్
కాంట్రాక్టర్, భీమవరం

వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హౌసింగ్ బోర్డు కాలనీ శాఖ, భీమవరం
17 Years
ఖాతాదారులకు, రైతులకు, డిపాజిటర్లకు విశిష్ట సేవలందిస్తున్న SBI హౌసింగ్ బోర్డు కాలనీ శాఖ 17వ వార్షికోత్సవం సందర్భంగా బ్రాంచి మేనేజర్ శ్రీ Ch.వివేకానంద వర్మ గార్కి మరియు సిబ్బందికి వార్షికోత్సవ శుభాకాంక్షలు.
బొమ్మదేవర త్రిమూర్తులు - అడ్వకేట్ & బ్యాంక్ లీగల్ అడ్వయిజర్, భీమవరం
అనిల్ ఉద్దరాజు - బ్యాంక్ ప్యానెల్ వాల్యుయర్, భీమవరం
చాగంటి శంకరశాస్త్రి - అడ్వకేట్ & బ్యాంక్ లీగల్ అడ్వయిజర్, భీమవరం
పాలా లక్ష్మి - అడ్వకేట్ & బ్యాంక్ లీగల్ అడ్వయిజర్, భీమవరం
శ్రీ మహేష్ సోలార్ డీలర్స్ / శ్రీ వారాహి ఏజెన్సీస్ - తోట వెంకట భాస్కరరావు, భీమవరం
వేణు ఎంటర్‌ప్రైజెస్ - (బెస్ట్ టైల్స్), Y.వేణుగోపాల్, భీమవరం
కాండ్రేగుల శ్రీధర్ - భీమవరం

నరసాపురం

• నరసాపురం • పాలకొల్లు • ఆచంట

నేత్రపర్వంగా మూలస్థానేశ్వరి జాతర

యలమంచిలి, న్యూస్‌టుడే: యలమంచిలి గ్రామదేవత మూలస్థానేశ్వరి జాతర ఉత్సవాలు గురువారం రాత్రి కోలాహలంగా ప్రారంభమయ్యాయి. గరగల నృత్యాలు వివిధ వేషధారణల మధ్య ప్రారంభమైన జాతర వేడుకకు అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. దేవతకు సంబంధించిన ఉత్సవ గరగలను సన్నాయి మేళంతో ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఐదురోజుల పాటు జరిగే ఉత్సవాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసింది.

సాయిబాబాకు హారతులు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలోని పార్కు రోడ్డు సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి పంచ హారతులు ఇచ్చారు. స్వరాజ్య రామం వీధి, వలవల వారి వీధిలోని శిర్డీసాయి ఆలయాల్లో విభూది అభిషేకాలు, సహస్ర నామార్చనలు, ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నరసాపురం మాజీ ఎమ్మెల్యే బండారు మాధవ నాయుడు బాబాని దర్శించుకున్నారు.

ఇన్‌ఛార్జి డీఎస్పీగా రఘువీర్‌విష్ణు

నరసాపురం, న్యూస్‌టుడే: నరసాపురం ఇన్‌ఛార్జి డీఎస్పీగా భీమవరం డీఎస్పీ రఘువీర్‌విష్ణుకు బాధ్యతలు అప్పగించారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న జి.వేద అరవిందను ప్రభుత్వం బదిలీ చేసింది.

కనుల పండువగా గోపాలుడి గ్రామోత్సవం

కోలాటం ఆడుతున్న యువతులు

వాసవీ పెనుగొండ గ్రామీణ, న్యూస్‌టుడే: సిద్ధాంతం గ్రామంలోని విజయగోపాలస్వామి, మాధవ స్వామి ఆలయంలో కల్యాణ మహోత్సవం సందర్భంగా శుక్రవారం కనుల పండువగా గ్రామోత్సవం నిర్వహించారు. ఉత్సవ మూర్తులను గరుడ వాహనం, పల్లకి వాహనాలపై గ్రామ వీధుల్లో ప్రదక్షిణగా తీసుకువెళ్లారు. సంప్రదాయ వాద్యాల నాదస్వర ధ్వనులతో పాటు బుట్ట బొమ్మల ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకొంది. గురువారం రాత్రి నిర్వహించిన కోలాట భజన కార్యక్రమం భక్తులను ఆకట్టుకొంది.

సాగునీటి సమస్యల పరిష్కారానికి చర్యలు

నరసాపురం, గ్రామీణ, న్యూస్‌టుడే: రబీలో అన్నదాతలకు సాగునీటి ఇబ్బందులు లేకుండా చూస్తానని, ప్రస్తుతం ఎదురైన సమస్యలు వెంటనే పరిష్కరిస్తానని జలవనరుల శాఖ డీఈ సీహెచ్ వెంకటనారాయణ అన్నారు. దాళ్వాలో ఏర్పడిన సాగునీటి ఇబ్బందులను ఆ శాఖ డీఈ దృష్టికి తీసుకువెళ్లేందుకు 'ఈనాడు' ఆధ్వర్యంలో నిర్వహించిన ఫోన్ ఇన్‌కు విశేష స్పందన వచ్చింది. రైతులు వెల్లడించిన సమస్యలను సావధానంగా విని సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతానన్నారు.

? రామన్నపాలెం ఛానల్ ఆయకట్టులోని ఏడో నంబరు డీపీ పరిధిలో శివారున నేను వరిసాగు చేస్తున్నా. గత రెండు వంతుల్లో సాగునీరు అందలేదు.
కె. మాణిక్యాలరావు, ఎల్‌బీచర్ల

✔ చేలన్నీ తడిచే వరకూ సాగునీరు సరఫరా చేస్తాం.

? మొగల్తూరు మండలంలోని దర్భరేవు, ఇతర డ్రెయిన్లు గుర్రపుడెక్క మేటవేసింది. నరసాపురం కాలువకు మొగల్తూరు నుంచి మొళ్లపర్రు వరకూ చేపట్టిన వియర్ ఛానల్ నిర్మాణ పనులు నిలిచిపోయాయి.
బి. సత్యనారాయణ, మోడి.

✔ వియర్ ఛానల్ పునర్నిర్మాణానికి నిధుల మంజూరుకు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తాను. దర్భరేవు డ్రెయిను ప్రక్షాళన పనులు ప్రారంభమయ్యాయి. తొందరలోనే పూర్తిచేసి ఇబ్బందులు తొలగేలా చూస్తాను.

వివరాలు నమోదు చేస్తున్న డీఈ వెంకటనారాయణ

? జంగిల్‌ఛానల్ బ్రాంచి కాలువల్లో గుర్రపుడెక్క మేటవేసింది. వాటి ప్రక్షాళనకు చర్యలు చేపట్టాలి.
-బాలాజీ, కేపీపాలెం

? నరసాపురం కాలువలో మొగల్తూరు వద్ద గుర్రపు డెక్క చేరింది.
-సత్యనారాయణ, మొగల్తూరు

✔ గుర్రపుడెక్క తొలగించేందుకు చర్యలు చేపడతాను.

? లక్ష్మణేశ్వరం బ్రాంచి కాలువ శివారు భూములకు సాగునీరు సక్రమంగా అందడం లేదు.
-బాలం నాగేశ్వరరావు, లక్ష్మణేశ్వరం.

✔ పరిశీలించి సాగునీటి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాను.

? మొగల్తూరులో ప్రధాన పంటకాలువ గట్టు ఆక్రమించి నిర్మాణాలు చేశారు.
-భాస్కరరావు, మొగల్తూరు

✔ ఆక్రమణ దారులకు నోటీసులు జారీ చేశాం. కొంతమంది హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం నుంచి ఆదేశాలు వెలువడిన అనంతరం చర్యలు తీసుకుంటాం.

● రామన్నపాలెం తదితర గ్రామాల్లో డీఈ పర్యటించి వరిచేలు సందర్శించారు. ఆయన స్వీయ పర్యవేక్షణలో శివారు ప్రాంత చేలకు నీటిని సరఫరా ప్రారంభించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

నరసాపురం	: 80085 74504	ఆచంట:	90631 44737
పాలకొల్లు	: 80085 74510	వాసవీ పెనుగొండ:	80085 74469
పోడూరు	: 90631 44741	పెనుమంట్ర:	91212 29087

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: ? పట్టణంలోని రాయజీ వారి వీధిలో డ్రెయిన్లు పూడిక సక్రమంగా తీయటం లేదు.
- సత్యనారాయణ, నరసాపురం.
✔ పూడిక తొలగించేందుకు చర్యలు తీసుకుంటాం.
-పాత్రుడు, శానిటరీ ఇన్‌స్పెక్టర్, పురపాలక సంఘం.

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: ? పాలకొల్లు మండలం లంకలకోడేరు పెద్దపేటలో డ్రెయినేజీలో పూడిక తీయడం లేదు. **-అఖిల్, స్థానికుడు.**
✔పరిశీలించి పూడిక తీయిస్తాం. **-కె.రాజేశ్, పంచాయతీ కార్యదర్శి**

మొగల్తూరు, న్యూస్‌టుడే: ?గ్రామంలోని వంతెన సమీపంలో కోళ్ల వ్యర్థాలు వేయడంతో ఆ ప్రాంతంలో పారిశుద్ధ్యం క్షీణించి ఇబ్బంది పడుతున్నాం. **-శ్రీనుబాబు, ముత్యాలపల్లి**
✔పరిశీలించి పంచాయతీ సిబ్బందికి తగు ఆదేశాలు జారీ చేస్తాం. **యం.నవీన్ కిరణ్, డిప్యూటీ ఎంపీడీవో, మొగల్తూరు.**

నరసాపురం, న్యూస్‌టుడే: ? ఏరియా ఆసుపత్రి సమీపంలో చెత్త పెరిగిపోయి ఇబ్బంది పడుతున్నాం.
-కుమార్, రుస్తుంబాద.
✔ చర్యలు చేపడతాం. **-కృష్ణబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

కల్యాణ మహోత్సవాలకు అంకురార్పణ

పాలకొల్లు ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: పాలకొల్లు యడ్లబజారులోని కనకదుర్గమ్మ దేవస్థానంలో కనకదుర్గా మల్లేశ్వరస్వామి కల్యాణ మహోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఉత్సవాలకు అమ్మవారి వెండి ఆభరణాలు, పూలతో ప్రత్యేక అలంకరణ చేశారు. విశేష కుంకుమ పూజలు నిర్వహించి నైవేద్యాలు సమర్పించారు

రాజగోపాలస్వామికి..నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: నరసాపురం పట్టణంలోని రుక్మిణీ సత్యభామా సమేత రాజగోపాలస్వామి ఆలయంలో గురువారం స్వామి వారికి కల్యాణం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం ప్రత్యేక పూజలు జరిపి పంచ హారతులిచ్చారు. అనంతరం స్వామిని గరుడ వాహనంపై పుర వీధుల్లో ఊరేగించారు.

జనార్దనస్వామికి.. వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వాసవీ పెనుగొండ క్షేత్ర పాలకుడు శ్రీదేవి, భూదేవి సమేత జనార్దనస్వామి కల్యాణం గురువారం రాత్రి మనోజ్ఞంగా నిర్వహించారు. వైఖానస ఆగమ మహాదాచార్య ఖండవల్లి రమణ బాబు ఆధ్వర్యంలో అర్చకులు హోమాలు, బలిహరణలు, అమ్మవారికి కుంకుమ పూజలు, మేళతాళాలు వేదమంత్రాల నడుమ కల్యాణ క్రతువు నిర్వహించారు.

గ్రామ దేవతల ఊరేగింపు

పోడూరు, న్యూస్‌టుడే: పెనుమదంలో కొలువైన చల్లాలమ్మ, మహాలక్ష్మమ్మ, గంట్లమ్మ, ధనకొండాలమ్మ, పోలేరమ్మ, గోగులమ్మ అమ్మవార్ల జాతరలో భాగంగా గురువారం ప్రత్యేక పూజలు చేసి నడివీధిలో ఊరేగించారు. సంబరం నిర్వహించారు.

ఉమారామలింగేశ్వర స్వామి హుండీ ఆదాయం లెక్కింపు

ఆచంట, న్యూస్‌టుడే: శివరాత్రి మహోత్సవాల సందర్భంగా ఆచంట ఉమా రామలింగేశ్వర ఆలయానికి ఆదాయం రూ.20 లక్షలు దాటింది. గురువారం ఆలయం హుండీ లెక్కించారు. హుండీ ద్వారా రూ.5,15,643 లభించింది. అభిషేకాలు, ప్రత్యేక దర్శనం టికెట్లు విక్రయం ద్వారా రూ.3,03,000 ఆదాయం వచ్చింది. గత మూడేళ్లగా సత్రం వెనుక ఉన్న 1.40 ఎకరాల స్థలంలో ఎగ్జిబిషన్ నిర్వహించడానికి వేలం నిర్వహిస్తున్నారు. జెయింట్ వీల్, రంగులరాట్నం వంటి ఏర్పాట్లుకు రూ.12.60 లక్షల ఆదాయం లభించింది.

కలుషిత నీటిపై కలెక్టర్‌కు ఫిర్యాదు
స్పందించిన నాగరాణి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు గ్రామీణ పంచాయతీ చిత్రాయిచెరువు గట్టున రెండు నెలలుగా కలుషితమైన మంచినీరు సరఫరా అవుతుందని స్థానికులు అధికారులు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. ఈ నీరు వాడటం వల్ల చర్మవ్యాధులు వస్తున్నాయని కలెక్టర్ చదలవాడ నాగరాణికి చరవాణి ద్వారా ఫిర్యాదు చేశారు. ఆమె ఆదేశాల మేరకు అధికారులు వెంటనే వచ్చి సమస్య తెలుసుకుని నీటిని పరీక్ష నిమిత్తం ప్రయోగశాలకు పంపిస్తామని ఎంపీడీవో ఎన్.ఉమామహేశ్వరరావు తెలిపారు. వైద్యుడు నరేశ్ చర్మవ్యాధులు ఉన్నవారిని పరీక్షించి అవసరమైన వారికి మందులను అందించారు.

28న మత్స్యకారులకు పడవల పంపిణీ: జేసీ

అధికారులకు సూచనలిస్తున్న రాహుల్ కుమార్ రెడ్డి

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: మండలంలోని పెదమైనవానిలంకలో శనివారం రామకృష్ణ మిషన్ ద్వారా మత్స్యకారులకు పడవలు పంపిణీ చేస్తామని సంయుక్త కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి తెలిపారు. దానికి సంబంధించిన ఏర్పాట్లను ఆయన గురువారం పరిశీలించారు. బోట్లు పంపిణీ చేసే వేదిక, తాగునీటి వసతి, విద్యుత్తు సరఫరా, భోజనం, భద్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లను సమీక్షించారు.

సరిపల్లి గ్రామ సచివాలయ సందర్శన

సరిపల్లి గ్రామ సచివాలయాన్ని జాయింట్ కలెక్టర్ రాహుల్‌కుమార్‌రెడ్డి గురువారం సందర్శించి పట్టాదారు పాసు పుస్తకాల పంపిణీపై రికార్డులను పరిశీలించారు. గ్రామంలో 948 ఖాతాలున్నాయని, 408 ఈకేవైసీ పూర్తి చేశామని సచివాలయ సిబ్బంది జేసీకి వివరించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు పరిష్కరించాలని ఆదేశించారు. ఆయన వెంట ఆర్డీవో దాసి రాజు, తహసీల్దార్ అయితం సత్యనారాయణ, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎన్ఎల్ఎన్ రాజు, గ్రామీణ సీఐ దుర్గా ప్రసాద్ పలు శాఖల అధికారులు ఉన్నారు.

జనసేన పార్టీ సభ్యత్వ నమోదు

పాల్గొన్న మాజీ మంత్రి కొత్తపల్లి శ్రీనివాస్ తదితరులు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: జనసేన పార్టీని మరింత బలోపేతం చేసేందుకు చేపట్టిన పార్టీ సభ్యత్వ నమోదు ప్రక్రియలో కార్యకర్తలు భాగస్వాములు కావాలని కాపు కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తపల్లి సుబ్బారాయుడు, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాస్ అన్నారు. గొందిలో గురువారం ప్రారంభించిన జనసేన క్రియాశీల సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.

మార్టేరు, న్యూస్‌టుడే: ఆచంట నియోజకవర్గ స్థాయిలో జనసేన పార్టీ ఉద్యమ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం మార్టేరులో ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కోయ వెంకట కార్తీక్ అధ్యక్షతన పార్టీ శ్రేణులకు అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ నమోదు ప్రక్రియ వారం రోజుల పాటు కొనసాగుతుందని కార్తీక్ తెలిపారు. గతంలో తీసుకున్న వారితో పాటు కొత్తగా సభ్యత్వం తీసుకునేందుకు అవకాశం ఉందని చెప్పారు.

ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

నరసాపురం పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగాయి. రెండో రోజు ఆంగ్లం పేపర్ 2 పరీక్షలు నిర్వహించారు. నరసాపురం పరిధిలోని ఐదు కేంద్రాలలో జనరల్, వొకేషనల్ విద్యార్థులు 1905 మంది హాజరు కావాల్సి ఉండగా 88 మంది గైర్హాజరైనట్లు అధికారులు తెలిపారు.

రుద్రభూమిలో బీడు పొయ్యిల ఏర్పాటు

పోడూరు, న్యూస్‌టుడే: మండలంలో 15వేల జనాభా ఉన్న సరైన రుద్రభూమి లేక ప్రజలు కొంతకాలంగా అవస్థలు పడుతున్నారు. సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పంచాయతీ నిధులు సుమారు రూ.7లక్షలు వ్యయం చేసి అభివృద్ధి చేశారు. దహన సంస్కారాలు నిర్వహించుకోవడానికి రెండు బీడు పొయ్యిలు నిర్మించారు. అక్కడ భద్రపరుచుకోవడానికి ప్రత్యేక గది నిర్మించారు. శ్మశానంలో షెడ్డు నిర్మించారు. జడ్పీటీసీ సభ్యుడు పితాని సత్యనారాయణ ఈ అభివృద్ధి పనులను పరిశీలించి సర్పంచి చెల్లింతల సురాజు, ఉపసర్పంచి జయరామకృష్ణ, పాలకవర్గ సభ్యులను అభినందించారు.

విద్యార్థి చికిత్సకు ఆర్థికసాయం

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: అనారోగ్యానికి గురైన మూడో తరగతి విద్యార్థి అడపా అభిషిక్త్ చికిత్స నిమిత్తం గురువారం వాసవీ పెనుగొండకు చెందిన విశ్రాంత ఉపాధ్యాయురాలు కుసుమ భూదేవి రూ.51 వేలు నగదును బాష్యం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్‌వీ అప్పారావుకు అందించారు. పలువురు భూదేవి, కుటుంబ సభ్యులను అభినందించారు.

మమ్మల్నీ రోడ్డులో కలిపేశారు

సత్యవరం కమ్మర పుంతకు వెళ్లే దారిలో విద్యుత్తు స్తంభాల పరిస్థితి ఇదీ. ఇటీవల స్థానికంగా సీసీ రహదారి నిర్మాణం సందర్భంలో వీటిని పక్కకు మార్చకుండానే రోడ్డు వేశారు. దీంతో స్థానికులు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. తగిన ప్రణాళిక లేకుండా పనులు చేపట్టడంతో నిర్మాణం పూర్తికాకపోగా ఈ స్తంభాల సమస్య ఉత్పన్నమైంది. రహదారి నిర్మాణం చేశారన్న ఆనందం కన్నా ఈ స్తంభాల సమస్య ఎప్పటికీ తీరుతుందోనని నివాసితులు వాపోతున్నారు. **-న్యూస్‌టుడే, మార్టేరు**

నాణ్యత లేకుంటే బీటలు వారనా

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం పూలపల్లిలో గ్రామంలో నుంచి ప్రధాన మార్గానికి వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. కొన్నేళ్ల క్రితం నిర్మించిన రహదారికి బీటలు తీయడంతో గుంతలు ఏర్పడుతున్నాయి. వాహనచోదకులు రాత్రి సమయంలో ప్రమాదాలు గురవుతున్నామని స్థానికులు చెబుతున్నారు. పంచాయతీ కార్యదర్శి పాలా శ్రీనివాస్ మాట్లాడుతూ రహదారి నిర్మాణానికి ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకువెళ్తామని చెప్పారు.

నేనుంది వ్యర్థాల కోసమేనా?

పాలకొల్లు, న్యూస్‌టుడే: పాలకొల్లు నియోజకవర్గంలో ప్రధాన తాగునీటి కాలువల్లో ఒకటైన బ్యాంకు కెనాల్ దుస్థితి ఇది. ఇంట్లో పనికిరానిది ఉంటే తీసుకొచ్చి కాలువలోకి విసిరేసే విష సంస్కృతితో జలవనరులు ఇలా కలుషితమవుతున్నాయి. కొందరు రైతులు సైతం ఏ చిన్న వ్యర్థమున్నా దానిని నేరుగా కాలువలోకి వదిలేస్తున్నారు. ఈ కారణంగా మంచినీరు ప్రవహించాల్సిన కాలువలో నిండా వ్యర్థాలు పేరుకుపోతున్నాయి. ఇది వందలాది గ్రామాలపై ప్రభావం చూపుతోంది.

వేరే దారి లేదు నాకు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: మురుగు రహదారిపైకి పారి అధ్వానంగా మారుతున్నా ఎవరు పట్టించుకోవడం లేదని పాలకొల్లు 15వ వార్డు దేవుని తోటలోని స్థానికులు వాపోతున్నారు. నీరు, మురుగు ముందుకు వెళ్లక నిత్యం రహదారిపైకి చేరుకుంటోందని చెబుతున్నారు. దీని కారణంగా దోమల బెడద, దుర్వాసన అధికంగా ఉంటోందన్నారు. దీనిపై పురపాలక పారిశుద్ధ్య అధికారి మహంకాళీబాబును సంప్రదించగా పరిశీలించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.

అంచులను ఎప్పుడు పూడుస్తారు

నరసాపురం గ్రామీణ, న్యూస్‌టుడే: వేములదీవి పడమరలోని సర్దుకొడపలో సీసీ రహదారి నిర్మించి అంచులు పూడ్చడం మరిచారు. దీంతో తాము నిత్యం ఇబ్బందులు పడుతున్నామని, రహదారితో సమానంగా అంచులు పూడ్చేందుకు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

మార్చి 1న సైన్స్ ఉత్సవాలు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా పాలకొల్లు హౌసింగ్ బోర్డు కాలనీ ఏసీటీ సెంటర్‌లో మార్చి1న సైన్స్ ఉత్సవాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు సైన్స్‌పై ప్రతిభ పరీక్షలు, క్విజ్, ప్రయోగాలపై పోటీలు నిర్వహించనున్నట్లు చెప్పారు. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా సభ్యులు చినిమిల్లి వెంకట్రావు, యర్రా అజయ్‌కుమార్, పోలిశెట్టి శ్రీశ్రీ కోరారు.

'ఉద్యమ్' ఆధార్ కలిగి ఉండాలి

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: వ్యాపారం నిర్వహించే ప్రతి ఒక్కరూ ఉద్యమ్ ఆధార్ కలిగి ఉండాలని జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ మంగపతి అన్నారు. పాలకొల్లు పురపాలక సంఘ మెప్మా ఆధ్వర్యంలో స్థానిక కార్యాలయంలో మహిళా వ్యాపారులకు అవగాహన కార్యక్రమం గురువారం నిర్వహించి మాట్లాడారు. ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్, పీఎంఈజీపీ, పీఎంఎఫ్ఎం వంటి పథకాలపై అవగాహన కల్పించారు. బ్యాంకుల నుండి ఏ విధమైన రుణాలు పొందాలన్నా ఉద్యమ్ ఆధార్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్పెషలిస్ట్ సీహెచ్.నానిబాబు, సీఎంఎం రత్నాకర్, సీవోలు సునేత్ర, రాధాదేవి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విధుల్లో కుప్పకూలి ఉద్యోగి మృతి

నరసాపురం, న్యూస్‌టుడే: పురపాలక సంఘంలోని జనన, మరణ నమోదు విభాగం పొరుగు సేవల ఉద్యోగి కోటిపల్లి కాశీబాబు(45) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన విధుల్లో ఉండగా కుప్పకూలారు. పురపాలక కమిషనర్ ఆర్.వెంకటరామిరెడ్డి తన కారులో ఆయనను ఆసుపత్రికి తీసుకువెళ్లారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు.

పోలీసుల అదుపులో పోక్సో నిందితుడు

మొగల్తూరు, న్యూస్‌టుడే: పోక్సో కేసులో నిందితుడిని గురువారం అదుపులోకి తీసుకున్నామని ఎస్సై జి.వాసు తెలిపారు. ఆయన వివరాల మేరకు.. నియోజకవర్గంలోని ఒక కళాశాలలో ఇంజినీరింగ్ చదువుతున్న బాలికను కృష్ణాజిల్లా బంటుమిల్లికి చెందిన నెచ్చెల్లి సురేష్ ప్రేమ పేరుతో మాయమాటలు చెప్పి కిడ్నాప్ చేశాడు. దీనిపై బాలిక కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. బాలికను కుటుంబ సభ్యులకు అప్పగించారు.

శిక్షణ ఇచ్చి.. కేంద్రాలు మరచి
డిజీ లక్ష్మల ఎదురుచూపులు

పాలకొల్లు మార్కెట్, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం పట్టణ, నగర పంచాయతీల్లో పౌరసేవలను ప్రజలకు చేరువ చేయడానికి డిజీ లక్ష్మి పేరిట ప్రత్యేక కేంద్రాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టింది. పాలకొల్లు నుంచి 35, నరసాపురం నుంచి 18మందికి శిక్షణ ఇచ్చి కేంద్రాల ఏర్పాటుకు సిద్ధం చేశారు. ఇదంతా జరిగి చాలా కాలం గడుస్తున్నా నేటికీ ఒక్క కేంద్రం అందుబాటులోకి రాలేదు.

ఆదాయం వస్తుందని: ఆన్‌లైన్‌లో శిక్షణ పూర్తి చేసి లాగిన్‌లు అందుకున్న డిజీ లక్ష్మలు పౌర సేవలు ప్రారంభమైతే ఆదాయం వస్తుందని భావించారు. ప్రతి పౌరసేవకు కొంత కమిషన్‌తో పాటు బీమా ప్రీమియంలు, ఈ-శ్రమ్‌లు చెల్లించడం కూడా చేసే అవకాశం ఉండటం మేలు చేస్తుందని చూస్తున్నామని మెప్మా మహిళ జి.ప్రశాంతి వాపోతున్నారు.

పోటీ పెరిగిపోయి: డిజీ లక్ష్మికి మొదట్లో డిగ్రీ విద్యార్హతగా పెట్టగా తర్వాత దానికి పదో తరగతికి కుదించారు. ప్రతి సమాఖ్య పరిధిలో ఒకటి చొప్పున నిర్ణయించడం ఒక్కో పట్టణానికి పదుల సంఖ్యలో కేంద్రాలు వెలుస్తాయని కొందరు వెనక్కు తగ్గారు. ఆయా కారణాల వల్ల ముందుకు వచ్చినవారికి నేటికీ లబ్ధి చేకూరకపోగా ఏర్పాటులో జాప్యం నెలకొంది. బ్యాంకర్లు ఇచ్చే రుణాలకు సైతం రాయితీ లేకపోవడంతో మెప్మా మహిళలకు నిరాశ ఎదురవుతోందని పాలకొల్లుకు చెందిన కె.సుధారాణి వాపోతున్నారు. దీనిపై పట్టణ మెప్మా అధికారి రత్నాకర్ స్పందిస్తూ ప్రస్తుతం జిల్లాలో తణుకులో పైలట్‌గా డిజీ లక్ష్మి కేంద్రాలు ప్రారంభించారని త్వరలో పాలకొల్లు, నరసాపురం పట్టణాల్లోనూ సేవలు మొదలవుతాయన్నారు.

ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఆర్డీవో రాజు తదితరులు

నరసాపురం, న్యూస్‌టుడే: ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆర్డీవో దాసి రాజు సిబ్బందికి సూచించారు. పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో గురువారం గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ రెవెన్యూ అసిస్టెంట్లకు వైద్యపరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు ఐవీవీ సత్యనారాయణ, ఆర్ఐ బి.సురేఖ తదితరులు పాల్గొన్నారు.

గాయపడిన వ్యక్తికి వితరణ

వాసవీ పెనుగొండ, న్యూస్‌టుడే: వడలి రైసు మిల్లులో వాచ్‌మెన్‌గా పని చేస్తున్న సంకురాత్రి సత్యనారాయణ ఇటీవల జరిగిన రహదారి ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నాడు. వడలి కమ్మ సంఘం సభ్యులు రూ.87,701 నగదును వసూలు చేసి సత్యనారాయణ కుటుంబసభ్యులకు గురువారం అందించారు.

సంచార చికిత్స క్యాంపును వినియోగించుకోవాలి

పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: పాలకొల్లు మండలం వాలమర్రు గ్రామంలో సంచార చికిత్స క్యాంపును వైద్యురాలు ఎం.నవ్యజీవన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ క్యాంపులో రక్తహీనత, మధుమేహం అనారోగ్య సమస్యలు ఉన్నవారికి పరీక్షలు చేసి మందులు అందిస్తామన్నారు. మూడు వారాలకు మించి దగ్గు, సాయంత్రం సమయంలో జ్వరం, ఆకలి లేకపోవడం వంటి లక్షణాలు ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలి

మార్టేరు, న్యూస్‌టుడే: టెట్ నుంచి ఉపాధ్యాయులను మినహాయించాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షుడు పి.ప్రసాదరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఆయన మార్టేరులో స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఏపీటీఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శుక్రవారం తణుకులో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పీఆర్‌సీని నియమించాలని, పెండింగ్ డీఏలు చెల్లించాలని, సీపీఎస్‌ను రద్దు చేయాలన్నారు.

సత్తువ పెంచేలా.. ఆరోగ్యం పెరిగేలా

వాసవీ పెనుగొండ, పాలకొల్లు గ్రామీణ, న్యూస్‌టుడే: గర్భం దాల్చినప్పటి నుంచి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవటం, అనేక జాగ్రత్తలు పాటించాలి. గర్భిణిగా, బాలింతగా అమ్మ ఎంత పదిలంగా ఉంటే బిడ్డ ఆరోగ్యం అంత భద్రంగా ఉంటుంది. అజాగ్రత్త, అవగాహన లేకపోవటంతో పలువురు గర్భిణులు, బాలింతలు రక్తహీనతతో బాధపడుతున్నారు. పెనుమంట్ర పాలకొల్లు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో 1736 మంది గర్భిణులు, 1293 మంది బాలింతలు ఉన్నారు. కొంత మంది స్త్రీలకు కాన్పు సమయంలో అత్యవసరంగా రక్తం ఎక్కించాల్సిన పరిస్థితులు వస్తుంటాయి. అటువంటి పరిస్థితుల నుంచి తప్పించుకునేందుకు బాల సంజీవని కిట్లు లబ్ధిదారులకు పంపిణీ చేస్తోంది.

బాల సంజీవని.. బలప్రదాయిని.

అంగన్‌వాడీ కేంద్రాల్లో నమోదైన లబ్ధిదారులకు బాల సంజీవని కిట్లు అందిస్తున్నారు. వీటిలో బెల్లం, ఎండు ఖర్జూరం, నెలకు 25 కోడిగుడ్లు, 5 లీటర్ల పాలు విటమిన్లతో కూడిన బియ్యం అందిస్తున్నారు. వాటిని ఆహారంలో భాగం చేసుకుంటే రక్తహీనత బారిన పడకుండా ఉండొచ్చని వైద్యులు సూచిస్తున్నారు.

బాల సంజీవని కిట్లు పంపిణీ చేస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

ఐసీడీఎస్ ప్రాజెక్టు	అంగన్‌వాడీ కేంద్రాలు	గర్భిణులు	బాలింతలు
పెనుమంట్ర	211	726	680
పాలకొల్లు	258	1010	613

పిల్లలపై ప్రభావం. గర్భిణులకు రక్తహీనత అధికంగా ఉంటే ప్రసవ సమయంలో రక్తం ఎక్కించాల్సి వస్తుంది. పిల్లల్లో చురుకుదనం తగ్గడం, మెదడు, వెన్నెముక సమస్యలు ఏర్పడతాయి. ఎదుగుదల లోపం, అనేక రుగ్మతలు తలెత్తే ఆస్కారం ఉంది.

అవగాహన కల్పిస్తున్నాం. మహిళల్లో హిమోగ్లోబిన్ 12 శాతం ఉండాలి. బాల సంజీవని, ఆహారంలో ఆకుకూరలు, పప్పు దినుసులు ఉండే విధంగా చూసుకోవాలి. రాగిజావలో బెల్లం కలుపుకుని తాగడం మంచిది. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం పరిధిలో రక్తహీనతపై నిరంతరం అవగాహన కల్పిస్తున్నాం.
- కృష్ణకుమారి, పెనుమంట్ర ఐసీడీఎస్ సీడీపీవో

8వ వర్ధంతి

కీ॥శే॥ ముప్పర్తి వీరవెంకటలక్ష్మీ గారు
జననం: 16-7-1968 మరణం: 27-2-2018
లక్ష్మీ నిలయం, శాంతినగర్, పాలకొల్లు
నీవు లేని లోటు తీరనిది... నీవు భౌతికంగా 8 సం॥రాలుగా మా మధ్య లేకపోయినా మా అందరి హృదయాలలో ఎల్లప్పుడూ మాతోనే ఉంటావు.
నీ పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని భగవంతుని ప్రార్థిస్తూ...
కుటుంబసభ్యులు

(c) eenadu

తాడేపల్లిగూడెం

• తాడేపల్లిగూడెం • తణుకు

కేసులు రాజీ చేసుకోండి

మాట్లాడుతున్న న్యాయమూర్తి సికిందర్ బాషా

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: మార్చి 14న తాడేపల్లిగూడెం కోర్టుల సముదాయంలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మండల న్యాయ సేవల కమిటీ ఛైర్మన్, 11వ అదనపు జిల్లా న్యాయమూర్తి షేక్ సికిందర్ బాషా తెలిపారు. బార్ అసోసియేషన్ హాల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్ అదాలత్‌లో అన్ని కోర్టుల్లో పెండింగులో ఉన్న రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్, మనోవర్తి, గృహహింస, మోటరువాహన ప్రమాద బీమా, బ్యాంకు, టెలిఫోన్ లిటిగేషన్ కేసులు రాజీ చేసుకోవచ్చని తెలియజేశారు. ఇలా చేసుకోవడం ద్వారా కక్షిదారులకు సమయం, డబ్బు ఆదా అవుతాయన్నారు. సమావేశంలో సీనియర్ సివిల్ న్యాయమూర్తి సూర్యకిరణ్‌శ్రీ, మొదటి అదనపు న్యాయమూర్తి లలితాదేవి, రెండో అదనపు న్యాయమూర్తి అన్నామణి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్.విజయకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మదనగోపాలుడికి ప్రత్యేక పూజలు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : బల్లిపాడులోని రుక్మిణి సమేత మదన గోపాలస్వామి వారి కల్యాణోత్సవాల్లో భాగంగా గురువారం స్వామికి విశేష అలంకరణ చేసి ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి ప్రత్యేక పూజలు, నిత్యాభిషేకాలు ఆలయ అర్చకులు నిర్వహించారు. ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ దంపతుల ఆధ్వర్యంలో శుక్రవారం తెల్లవారుజాము 3.30 గంటలకు స్వామివారి కల్యాణం వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు.

చక్రాల ఆట.. పతకాల వేట

అంతర్జాతీయస్థాయి స్కేటింగ్‌లో రాణిస్తున్న యువకుడు

తణుకు, న్యూస్‌టుడే

ఓ వైపు స్కేటింగ్, మరో పక్క రోల్‌బాల్ స్కేటింగ్ క్రీడల్లో రాణిస్తున్నాడు తణుకు పట్టణానికి చెందిన రెడ్డి పవన్ హర్షవర్ధన్. స్కేటింగ్‌లో కోచ్ లావణ్య ఇస్తున్న శిక్షణను సద్వినియోగం చేసుకుంటూ నిత్య సాధనతో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చాటుతూ పతకాలు సాధిస్తున్నాడు. ఇటీవల మహారాష్ట్రలోని పుణెలో జరిగిన జాతీయ స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరచి మాల్దీవ్స్‌లో నిర్వహించే అంతర్జాతీయ పోటీలకు ఎంపికయ్యాడు.

11 పతకాలు.. అయిదేళ్లు స్కేటింగ్‌లో శిక్షణ పొందుతూ విశాఖపట్నం, కర్నూల్, బెల్గాం, తిరుపతి, గుంటూరు, శ్రీలంక తదితర ప్రాంతాల్లో ఇప్పటి వరకు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో 11 పతకాలు సాధించాడు. ఇందులో 5 స్వర్ణం, 4 రజతం, 2 కాంస్యం పతకాలు సొంతం చేసుకున్నాడు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో రెండేసి, అంతర్జాతీయ స్థాయిలో ఒకటి బంగారు పతకాలు సాధించాడు. రాష్ట్రస్థాయిలో మూడు, జాతీయ స్థాయిలో ఒకటి వంతున రజత పతకాలు, రాష్ట్ర, సౌత్‌జోన్ స్థాయిల్లో ఒకటి చొప్పున పతకాలు గెలిచాడు.

రెడ్డి పవన్ హర్షవర్ధన్

ఛాంపియన్‌గా నిలవాలని.. హర్షవర్ధన్ ప్రస్తుతం 12వ తరగతి చదువుతున్నాడు. తండ్రి రెడ్డి వెంకన్న తాతయ్య ఎలక్ట్రికల్ సూపర్‌వైజర్‌గా పనిచేస్తున్నారు. తల్లి రేఖ గృహిణి. అంతర్జాతీయ స్థాయిలో మరింత మెరుగైన ప్రతిభ కనబర్చాలంటే కఠోర సాధన అవసరం. అందుకు తగ్గట్టుగానే రోజూ ఉదయం, సాయంత్రం రెండు గంటలు చొప్పున సాధన చేస్తున్నాడు. తండ్రి ప్రోత్సాహంతో స్కేటింగ్‌లో రాణిస్తున్నానని.. అంతర్జాతీయ స్థాయిలో సత్తా చాటి మరిన్ని పతకాలు సొంతం చేసుకోవడమే తన లక్ష్యమని పవన్ తెలిపారు. ఆయన లక్ష్యం నెరవేరాలని ఆశిద్దామా మరి.

మేమున్నాం.. మీకు తోడుగా..
10 AM to 1 PM
తాడేపల్లిగూడెం : 99488 53114
తణుకు : 85558 50851
తణుకు గ్రామీణం : 63005 79402
అత్తిలి : 91548 46774

తాడేపల్లిగూడెం వన్‌టౌన్, న్యూస్‌టుడే: ? తాడేపల్లిగూడెం మహాలక్ష్మీనగర్ నుంచి పశువుల ఆసుపత్రికి వెళ్లే మార్గంలోని డ్రైనేజ్‌లో పూడిక తీయకపోవడంతో భరించలేని దుర్వాసన వస్తోంది. - అజయ్

✔ వ్యర్థాలను వెంటనే తొలగించి సమస్య పరిష్కరిస్తాం. - సోమేశ్వరరావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్

? తాడేపల్లిగూడెం శేషమహల్ రోడ్డులోని హనుమద్ నుంచి ముత్యాలమ్మ వారి రోడ్డు మలుపులో కల్వర్టు పగిలి ప్రమాదకరంగా మారింది. - శ్రీకర్, స్థానికుడు

✔ కల్వర్టుకు మరమ్మతులు చేయించి ప్రమాదాలు నివారిస్తాం. - ఎం.ఏసుబాబు, పురపాలక కమిషనర్

ఒకటిలోగా జీవన ప్రమాణ పత్రం సమర్పించండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: విశ్రాంత ఉద్యోగులు వారి జీవన ప్రమాణ పత్రాన్ని ఆన్‌లైన్ ద్వారా ఫిబ్రవరి 28 వరకు పంపించుకోవచ్చని విశ్రాంత ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు బి.హరికుమార్ గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. మార్చి ఒకటి నుంచి ఎవరికివారు స్వయంగా సబ్ ట్రెజరీ కార్యాలయానికి వెళ్లి ఇవ్వాల్సి ఉంటుందని చెప్పారు.

మెప్మాలోనూ ఏఐ టెక్నాలజీ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: ప్రతీ స్వయం సహాయక సంఘ సభ్యురాలు వారు పొదుపు చేస్తున్న సొమ్ము గురించి తెలుసుకోవడానికి రాష్ట్ర ప్రభుత్వం ఏఐ టెక్నాలజీ సహాయంతో పనిచేసే మొబైల్ బుక్ కీపింగ్ (ఎం.బి.కె.-2.0) అనే యాప్ అందుబాటులోకి తీసుకొచ్చిందని తాడేపల్లిగూడెం సీఎంఎం కె.సుధాకరరావు తెలిపారు. గురువారం మున్సిపల్ కార్యాలయ సముదాయంలోని మెప్మా భవనంలో నిర్వహించిన సమావేశంలో స్వయం సహాయక సంఘాల రిసోర్స్ పర్సన్లకు పట్టణ మహిళా సమాఖ్య రిసోర్స్ పర్సన్ రూప ఈ సాంకేతికతపై శిక్షణ ఇచ్చారు. కమ్యూనిటీ ఆర్గనైజర్లు జి.శ్రావణి, సీహెచ్.శ్యామ్ ప్రసాద్, జి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రహరీ నిర్మించక.. భద్రత కల్పించక!

నిడమర్రు మండలం దిననింద్ర కొలను ఆరోగ్య కేంద్రం చుట్టూ ప్రహరీ నిర్మించలేదు. పశువులు లోపలికి వచ్చి.. మొక్కలు తొక్కేస్తున్నాయి. కుక్కలు సైతం వస్తుండటంతో.. రోగులు, వారి సహాయకులు ఇబ్బంది పడుతున్నారు. రాత్రివేళ మందుబాబులు అడ్డాగా చేసుకొని మద్యం తాగుతున్నారు.

- న్యూస్‌టుడే, నిడమర్రు గ్రామీణం

నేడు విద్యార్థులకు కంటివైద్య పరీక్షలు

ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో ఈ నెల 27న స్థానిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఉదయం 10.30 గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని చెప్పారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సాయిబాబా ఆలయ వార్షికోత్సవం

రాచర్ల(పెంటపాడు), న్యూస్‌టుడే : రాచర్లలోని సాయిబాబా గుడి వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయాన్ని ప్రత్యేకంగా పూల దండలతో అలంకరించి ఉదయం నుంచి సాయంత్రం వరకూ ప్రత్యేక పూజలు చేసి స్వామికి హారతులిచ్చారు. ఈ సందర్భంగా భారీ అన్నదానం చేశారు. వల్లూరిపల్లి, అలంపురం గ్రామస్థులు పాల్గొని స్వామి వారి అన్నప్రసాదం స్వీకరించారు.

అన్నసమారాధన.. ఇరగవరం, న్యూస్‌టుడే: రేలంగి శిర్డీసాయిబాబా ఆలయం 30వ వార్షికోత్సవం పురస్కరించుకొని గురువారం ఆలయం వద్ద అన్నసమారాధన చేశారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై బాబాను దర్శించుకొని అన్న ప్రసాదం స్వీకరించారు. సత్యసాయి సేవా సమితి, అయ్యగారి భక్త సమాజం, హరేశ్రీనివాస భక్త బృందం సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొని సేవలందించారు.

తణుకులో ముమ్మరంగా అభివృద్ధి పనులు: ఆరిమిల్లి

తణుకు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తణుకు నియోజకవర్గంలో అభివృద్ధి పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఓ ప్రకటన విడుదల చేశారు. గత వైకాపా ప్రభుత్వ హయాంలో అభివృద్ధిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తణుకు మున్సిపల్ పరిధితోపాటు తణుకు, ఇరగవరం, అత్తిలి మండలాల్లో రూ.1547 కోట్లతో రోడ్లు, డ్రైనేజీలు, ఉద్యానవనాలు, పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం తదితర అభివృద్ధి పనులతో పాటు సంక్షేమ పథకాలు అమలు చేస్తోందన్నారు. నియోజకవర్గంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పేరుతో రూ.262 కోట్లు, మూడు మండలాలకు గోదావరి జలాలు అందించేందుకు రూ.250 కోట్లు, పట్టణంలో వాటర్ గ్రిడ్ పథకానికి రూ.118 కోట్లు, ర.భ.శాఖ దారుల నిర్మాణానికి రూ.75.45 కోట్లు, పీఎంయా రోడ్లు రూ.3.50 కోట్లు, పట్టణానికి ముఖ్యమంత్రి హామీ నిధులు రూ.50కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఖరీఫ్, రబీలో రూ.572 కోట్లు రైతుల ఖాతాల్లో జమ చేశామన్నారు.

నీటి సమస్య పరిష్కరించండి

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: భాగ్యలక్ష్మీపేట, 19వ వార్డు, బోదిగట్టు ఏరియాలో కొన్ని రోజులుగా మంచినీరు చాలా తక్కువ సమయం వస్తోందని, వచ్చిన నీరు కూడా దుర్వాసన వస్తోందని ప్రజలు వాపోతున్నారు. మున్సిపాలిటీ అధికారులు వెంటనే స్పందించి సురక్షితమైన మంచినీరు సరఫరా చేయాలని కోరుతున్నారు.

మండల పరిషత్తు ఉపాధ్యక్షుడిగా మంగెన ఎన్నిక

రామానాయుడుకు ధ్రువీకరణ పత్రం అందిస్తున్న ఎన్నికల అధికారి

ఇరగవరం, న్యూస్‌టుడే: ఇరగవరం మండల పరిషత్తు ఉపాధ్యక్షుని ఎన్నిక గురువారం ఏకగ్రీవమైంది. ఇరగవరం గ్రామ ఎంపీటీసీ-2 సభ్యుడు మంగెన వెంకట రామానాయుడును సభ్యులంతా కలిసి ఉపాధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో ఎన్నికల అధికారి, తాడేపల్లిగూడెం డీఎల్‌డీవో ఎం.ప్రభాకరరావు రామానాయుడుకు ధ్రువీకరణ పత్రం అందించి, ప్రమాణ స్వీకారం చేయించారు. 19 మంది ఎంపీటీసీ సభ్యులుండగా 15 మంది హాజరయ్యారని ఎంపీడీవో శ్రీనివాసు తెలిపారు. ఎంపీపీ కొప్పిశెట్టి అలివేలు మంగతాయారు, జడ్పీటీసీ సభ్యుడు పంపన అంజిబాబు, ఇతర ఎంపీటీసీ సభ్యులు, అధికారులు హాజరయ్యారు.

పదిలో మంచి మార్కులు సాధించాలి

పెంటపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడులోని పోస్ట్‌బేసిక్ ఉన్నత పాఠశాలను ఎంపీపీ కట్టుబోయిన వెంకటలక్ష్మి గురువారం ఆకస్మికంగా పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులతో మాట్లాడి వారి అభ్యసనపై ఆరా తీశారు. మంచి మార్కులు సాధించి పాఠశాలకు పేరు తీసుకురావాలని సూచించారు. సర్పంచి తాడేపల్లి సూర్యకాంతం, ఎంపీటీసీ సభ్యురాలు దేవులపల్లి నాగమణి, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ కొవ్వూరి లక్ష్మారెడ్డి, ఎంఈవో టీవీ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పాల కేంద్రాల్లో విస్తృత తనిఖీలు

పాలకేంద్రంలో వివరాలు సేకరిస్తున్న అధికారులు

తణుకు, న్యూస్‌టుడే: కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశాల మేరకు తణుకు పట్టణ పరిధిలోని పాల కేంద్రాలు, డెయిరీ ఫారాల్లో గురువారం జిల్లా ఆహార భద్రత అధికారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ టి.రామ్ కుమార్ విస్తృత తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాల నాణ్యతను పరిశీలించి నమూనాలు సేకరించారు. వాటిని ల్యాబ్‌కు పంపించి వచ్చిన ఫలితాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటామని అధికారులు వెల్లడించారు. ఈ తనిఖీల్లో పశువైద్యాధికారి కరణం శంకర్ భావనారాయణ తదితరులు పాల్గొన్నారు.

మీ పనెందుకు చేయరు

ఉండి ఎంపీడీవో శ్రీనివాస్‌ను ప్రశ్నిస్తున్న కలెక్టర్ నాగరాణి

ఉండి, న్యూస్‌టుడే: సర్వేలపై నిరంతరం సమీక్షించాలా? మీపని మీరెందుకు చేయరని కలెక్టర్ చదలవాడ నాగరాణి సిబ్బందిని ప్రశ్నించారు. ఉండి మండల పరిషత్తు కార్యాలయంలో ఏకీకృత కుటుంబ సర్వే, ఈకేవైసీ, అక్రమ లేవుట్లు, నీటి పన్ను వసూలు తదితర అంశాలపై గురువారం ఆమె సమీక్షించారు. పనిలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగం కాలక్షేపం కోసం కాదనే విషయాన్ని గుర్తించాలన్నారు. లక్ష్యాల సాధన మేరకు కచ్చితంగా పనిచేయాల్సిందేనని స్పష్టం చేశారు. రోజూ ఉదయం 7.30 గంటలకే సిబ్బంది క్షేత్రస్థాయికెళ్లాలని, పేద, మధ్య తరగతి కుటుంబ సభ్యులు అందుబాటులో ఉండే సమయాల్లో సర్వే పూర్తి చేయాలని సూచించారు. సర్వేతో పాటు పన్ను వసూళ్లను విధిగా చేపట్టాలని సూచించారు. అక్రమ లేఅవుట్లు ఉంటే తక్షణమే చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పొడి.. తడి చెత్తలు వేరు చేయడంతో పాటు కుటుంబ సభ్యులందరికీ అవగాహన కల్పించాలని కోరారు. ఈ నెల 28 నాటికి సర్వే నూరుశాతం పూర్తి చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు జిల్లా అధికారి దోసిరెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్, తహసీల్దార్ కె.నాగార్జున, డిప్యూటీ ఎంపీడీవోలు సీఎస్వీ రెడ్డి, కె.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పరీక్ష సామగ్రి అందజేత

తణుకు, న్యూస్‌టుడే: మానవత సంస్థ ఆధ్వర్యంలో దాత హైదరాబాదుకు చెందిన పి.సూర్యకుమారి ఆర్థిక సహాయంతో స్థానిక ఏకేటీపీ ఉన్నత పాఠశాలలో పది తరగతి విద్యార్థులకు పరీక్ష సామగ్రి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా మానవత కెరీర్ గైడెన్స్ సెల్ ఛైర్‌పర్సన్ కోడూరి రాధాపుష్పావతి మాట్లాడుతూ విద్యార్థులు ఒత్తిడికి లోనవకుండా పరీక్షలు రాసి అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని కోరారు. ప్రధానోపాధ్యాయుడు టి.రామకృష్ణ అధ్యక్షత వహించారు.

ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయం

ఆరోగ్య పరీక్షల గురించి తెలుసుకుంటున్న జేసీ

భీమవరం పట్టణం, న్యూస్‌టుడే: ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటే ప్రజలకు మెరుగైన సేవలు అందించగలుగుతారని జేసీ టి.రాహుల్‌కుమార్‌రెడ్డి అన్నారు. జిల్లాలోని వీఆర్వో, వీఆర్‌ఏల కోసం భీమవరం ప్రాంతీయ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని గురువారం ఆయన ప్రారంభించారు. ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఆలాగే వైద్య శిబిరం వల్ల వ్యాధులను ముందుగానే గుర్తించి నివారించవచ్చన్నారు. డీఆర్వో బి.శివనారాయణరెడ్డి, ఆర్డీవో కె.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, తహసీల్దార్ రావి రాంబాబు, డీసీహెచ్‌ఎస్ పి.సూర్యనారాయణ పాల్గొన్నారు.

భీమవరం అర్బన్, న్యూస్‌టుడే: వీఆర్వోలు, వీఆర్‌ఏలు ఎదుర్కొంటున్న ఒత్తిడిని గుర్తించి కలెక్టర్ నాగరాణి వారికి జిల్లావ్యాప్తంగా ఉచితంగా ఆరోగ్య పరీక్షలు చేయించడం హర్షణీయమని వీఆర్వోల సంఘం జిల్లా అధ్యక్షుడు భూపతిరాజు రవీంద్రరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యదర్శుల పాత్ర కీలకం

ఉంగుటూరు, భీమడోలు- న్యూస్‌టుడే: మండలం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం గ్రామ పంచాయతీల అభివృద్ధిలో కార్యదర్శుల పాత్ర కీలకమని జిల్లా పంచాయతీ అధికారి [illegible] శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. [illegible] ఉంగుటూరు, భీమడోలు కార్యదర్శులకు [illegible] సూచనలిచ్చారు.

ప్రతిభకు జాతీయ హ్యాకథాన్ పోటీలు దోహదం

నరేంద్రకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న విద్యార్థిని

కడకట్ల(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: జాతీయ హ్యాకథాన్ పోటీలు విద్యార్థుల్లోని సాంకేతిక ప్రతిభను వెలికితీస్తాయని శశి ఇంజినీరింగ్ కళాశాల వైస్ ఛైర్మన్ మేకా నరేంద్ర తెలిపారు. [illegible] ల్యరల్ ఫెస్ట్-2026లో భాగంగా కళాశాలలో నిర్వహించిన 24 గంటల జాతీయస్థాయి హ్యాకథాన్ పోటీల్లో ఆయన మాట్లాడారు. పి.శివకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించారు. దేశ నలుమూలల నుంచి సుమారు 650 మంది విద్యార్థులు నమోదు చేసుకోగా 100 జట్లు పాల్గొని సాంకేతిక ప్రతిభ ప్రదర్శించాయి. అనంతరం కళాశాల ప్రిన్సిపల్ మహ్మద్ ఇస్మాయిల్ మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రతిభ ప్రదర్శనకు చక్కటి వేదిక ఈ సాంకేతిక పోటీలు అని అన్నారు. వివిధ శాఖల విభాగాధిపతులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రమాదాల లోగిలి.. జాతీయ రహదారి కూడలి

ప్రత్తిపాడు నుంచి అలంపురం వెళ్లే రోడ్డు

ప్రత్తిపాడు(తాడేపల్లిగూడెం వన్‌టౌన్), న్యూస్‌టుడే: పెంటపాడు మండలం ప్రత్తిపాడు జాతీయ రహదారి కూడలి ప్రమాదకరంగా మారింది. ఈ కూడలి నుంచి తాడేపల్లిగూడెం, ఏలూరు, తణుకు, నిడదవోలు ప్రాంతాలకు వాహనాలు నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు సాగిస్తుంటాయి. మండల శివారు ప్రాంతం కావడంతో పోలీసు నిఘా కొరవడి ఆయా మార్గాల్లో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మలుపు తిరిగే క్రమంలో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాల బారిన పడుతున్నారు. మరోవైపు భారీ లోడుతో వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో ద్విచక్ర వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇక్కడ సిగ్నల్ వ్యవస్థ అవసరమని పలువురు కోరుతున్నారు.

ఈ మార్గాల్లో పారాహుషార్.. ప్రత్తిపాడు కూడలి నుంచి అలంపురం, తాడేపల్లిగూడెం ఆటోనగర్ వైపు, ప్రత్తిపాడు దుర్గమ్మ ఆలయం కూడలి మధ్య ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఆయా మార్గాల్లో జాగ్రత్తగా వాహనాలు నడపాలని పోలీసులు సూచిస్తున్నారు. దీనిపై పెంటపాడు ఎస్సై స్వామి వద్ద 'న్యూస్‌టుడే' ప్రస్తావించగా ప్రత్తిపాడు కూడలిలో ప్రమాదాల నివారణకు చర్యలు చేపడతామన్నారు.

విద్యార్థులకు కంచాలు వితరణ

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: మానవత స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు గురువారం ఉదయం రెండో వార్డు వీకర్స్ కాలనీలోని యర్రా నారాయణస్వామి మున్సిపల్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అవసరమైన కంచాలు, నీళ్ల డ్రమ్ములను సంస్థ అధ్యక్షుడు జినపనేని రాజేంద్రకుమార్ ఆధ్వర్యంలో అందచేశారు. కార్యదర్శి మిరియాల కిశోర్ కుమార్, కోశాధికారి ఎర్ర ఆంజనేయస్వామి, సభ్యులు ఎగ్గిన శరత్ బాబు, చేకూరి బంగార్రాజు, బురిడి సతీష్, ప్రధానోపాధ్యాయుడు పాల్గొన్నారు.

యోగాతో ఆరోగ్యం

తాడేపల్లిగూడెం అర్బన్, న్యూస్‌టుడే: సుబ్బారావుపేటలోని గుణ్ణం ఫంక్షన్ హాల్‌లో లయన్స్ కోశాధికారి బడుగు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఉచిత యోగా శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నామని లయన్స్ జిల్లా ఛైర్‌పర్సన్ లయన్ పేరిచర్ల మురళీకృష్ణంరాజు తెలిపారు. ఈ అవకాశాన్ని అందరూ వినియోగించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ యోగా, నడక, ధ్యానం అలవర్చుకొని, పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

IN THE COURT OF THE II ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), TADEPALLIGUDEM
E.P.No.37/2024 In O.S.No.289/2019

Between:
Guttula Srinivasa Rao .... DHR
And
1. Gorrela Papa Rao (died)
2. Gorrela Rambabu and others ... JDRs

Please take notice that in the above matter for recovery of the Decree amount the Honourable Court ordered for sale of E.P schedule Property in the open auction in the premises of the 2ND ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), Tadepalligudem and fixed the date for auction of the E.P schedule property on 17-03-2026. If, any one willing to participate in the open auction to be held on 17-03-2026 is to be attend before the 2ND ADDITIONAL CIVIL JUDGE (JUNIOR DIVISION), Tadepalligudem at 10.30 A.M on 17-03-2026 and participate in the auction after knowing the terms and conditions of the auction.

E.P SCHEDULE

West Godavari District, Nidamarru Mandal, Ganapavaram SRO, Bavayipalem village, property situated in near D.No.3-98 of an extant of Ac.0-03 cents or 145 sq. yards in Western side of Ac.0-07 cents in total Ac.0-44 cents in R.S.No.375/16 is bounded by **East :** Site of Gorela Sitayya, **South :** Raja Veedhi, **West :** Site of Puppala Satyanarayana, **North :** Site of Bobbili Bhadra Rao and Surya Rao.

With in the above boundaries an extent of Ac.0-03 cents in western side of Ac.0-07 cents in total Ac.0-44 cents in R.S.No.375/16 along with fruit bearing trees and easement rights etc.,.
D.H.R Value : Rs. 15,00,000/- Amin Value : Rs. 8,00,000/-
Market Value : Rs. 15,00,000/-

Sd/- **V.V.SATYANARAYANA**
T. MURALI KRISHNA.
Advocate for D.H.R
Tadepalligudem Ph. No. 79891 46859.
Date: 25-02-2026. 92900 73222, 70137 81466.

ఉద్యోగాలకు 21 మంది ఎంపిక

గణపవరం, న్యూస్‌టుడే: స్థానిక శ్రీచింతలపాటి వరప్రసాద మూర్తిరాజు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం ఉద్యోగ మేళా నిర్వహించారు. జీల్, డెక్కన్ కెమికల్స్, హెల్త్ కేర్, పేటీఎం తదితర కంపెనీల ప్రతినిధులు హాజరయ్యారు. పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొనగా.. వివిధ పరీక్షల అనంతరం 21 మంది కొలువులు సాధించారు. వారికి ఆయా ప్రధానాచార్యురాలు పి.నిర్మలాకుమారి, ఆయా సంస్థల ప్రతినిధులు నియామక పత్రాలు అందజేశారు.

హుండీ ఆదాయం రూ.51 లక్షలు

కానుకలు లెక్కిస్తున్న ఉద్యోగులు

భీమవరం ఆధ్యాత్మికం, న్యూస్‌టుడే: భీమవరం ఇలవేల్పు మావుళ్లమ్మ ఆలయంలో హుండీల ఆదాయాన్ని గురువారం లెక్కించారు. 28 రోజులకు నగదు రూ.51,52,032, బంగారం 33 గ్రాములు, వెండి 189 గ్రాములు, విదేశీ నోట్లు వచ్చినట్లు దేవస్థానం సహాయ కమిషనర్ బి.ఎం.నగేష్ తెలిపారు. సింగరాయపాలెం వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయ సహాయ కమిషనర్ ఆర్.గంగాశ్రీదేవి పర్యవేక్షణలో వివిధ ఆలయాల ఈవోలు, ధర్మకర్తల మండలి ప్రతినిధులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

ధర్నా విజయవంతానికి పిలుపు

తణుకు, న్యూస్‌టుడే: విద్య, ఉపాధ్యాయ రంగ సమస్యల పరిష్కారం కోరుతూ శుక్రవారం తణుకు తహసీల్దార్ కార్యాలయం వద్ద తలపెట్టిన ధర్నాకు ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఏపీటీఎఫ్ జిల్లా గౌరవాధ్యక్షుడు పీఎస్‌వీ.ప్రసాదరావు, కన్వీనర్లు వి.రామమోహన్, కె.రాంబాబు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఐఆర్ ప్రకటించాలని, పీఆర్‌సీ అమలు చేయాలని కోరారు.

బహిరంగ ప్రకటన

నా క్లయింటు తాడేపల్లిగూడెం మున్సిపాలిటి, 7వ వార్డు, సుబ్బారావు పేట, సత్యసాయి వీధి, డోరు.నెం. 4-22-23 కాపురస్తులు కోడూరి (లేటు) బుల్లి వెంకట్రావు గారి భార్య సుబ్బాయమ్మ అనే సుబ్బలక్ష్మి గారి సంజాయిషీపై యావన్మందికి తెలియజేయు బహిరంగ ప్రకటన ఏమనగా:

నా క్లయింటు తనకు సంపూర్ణ హక్కు భుక్తాలు కలిగిన దిగువ షెడ్యూల్ దాఖలా ఆస్తి విషయమై ఇదివరలో తన కుమారుడు కోడూరి వెంకట చలపతి పేరున వ్రాయించిన మూడు సెటిల్మెంట్ దస్తావేజులు రద్దు చేయించి సదరు భూములను తనకు స్వాధీనం చేయించవలసినదిగా Sec.23 of The Maintenance and Welfare of Parents and Senior Citizen's Act, 2007 ప్రకారం ఉత్తర్వులు జారీచేయించగలందులకు గాను Tribunal under The Maintenance and Welfare of Parents and Senior Citizen's Act, 2007 cum Sub-Collector, Tadepalligudem నందు పిటీషన్ D.R.No. 684/2024/DT దాఖలు చేయగా దీనిపై సదరు ట్రిబ్యునల్ సవివరమైన ఉత్తర్వులు జారీ చేయనందున, నా క్లయింట్ పశ్చిమగోదావరి జిల్లా కలెక్టర్, భీమవరం ఆఫీసునందు Appeal case No. 02/WG/2026 దాఖలు చేయగా విచారణకై వాయిదా వేసి ఉన్నారు.

ఇట్లుండగా శ్రీ కోడూరి వెంకట చలపతి నా క్లయింటుకు నష్టం కలిగించాలన్న దురుద్దేశ్యంతో షెడ్యూల్ ఆస్తులను విక్రయించడానికి బేరం పెట్టినట్లుగా నా క్లయింటుకు తెలియవచ్చినది. ఇట్లు చేయుటకు శ్రీ కోడూరి వెంకట చలపతికి ఏవిధమైన హక్కులు లేవు. పై తెలిపిన Appellate Tribunal నందు నా క్లయింటు అప్పీలు పెండింగులో ఉన్నందున శ్రీ కోడూరి వెంకట చలపతికి షెడ్యూల్ తాలూకా ఆస్తులను అన్యాక్రాంతం చేసే హక్కులేదు. ఎవరైనా షెడ్యూల్ తాలూకా భూములను అతడి నుండి అన్యాక్రాంతం పొందిన యెడల అవి చట్టరీత్యా చెల్లనేరవని నా క్లయింటు తీసుకునే చట్టపరమైన చర్యలకు బాధ్యులగుదురని యావన్మందికి తెలియ పరచడమైనది.

షెడ్యూల్ ఆస్తి వివరం

1) ప.గో.జిల్లా, భీమవరం సబ్-రిజిస్ట్రారు వారి పరిధిలోని పెంటపాడు (మం) సబ్-డీలో చేరిన జట్లపాలెం గ్రామం, జిరాయితీ పల్లం రి.స.నెం. 325రు పూరాలో య. 0.33 సెంట్లు సబ్-డివిజన్ కాబడిన రి.స.నెం. 325/2బి రు య. 0.33ట్లున్నూ (L.P.No.1446) రి.స.నెం. 325/3 రులో య. 2.29 ట్లున్నూ (L.P.No.1444) వెరశి ఏకప్రతిగా గల య.2.63 ట్లు భూమి.
2) ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం (మం) సబ్-డిలో చేరిన పడాల గ్రామం, జిరాయితీ పల్లం రి.స.నెం. 64/1 రు పూరా య. 0.76ట్లున్నూ, రి.స.నెం. 64/2 రు య. 0.61 ట్లున్నూ, రి.స.నెం. 66/1 రులో య. 1.61 ట్లులో పడమరవైపు య. 1.00 ట్లున్నూ వెరశి ఏకప్రతిగా గల య. 2.37ట్లు భూమిలో అనిర్దిష్టపు జాయింటు హక్కు య. 1.17ట్లు భూమి.
3) ప.గో.జిల్లా, తాడేపల్లిగూడెం (మం) సబ్-డిలోని, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ, 27వ వార్డు, 14వ బ్లాకులోని కడకట్ల గ్రామం, జిరాయితీ మెర్క రివిజన్ సర్వే నెం. 147లో తూర్పు వైపు చ.గ. 1090లు లోని ఉత్తరం వైపు దఖలు పరచిన చ.గ. 548లు స్థలముకు డోర్.నెం. 14-34-1/4, Asst. No. 1080010855.

రద్దుకోరిన సెటిల్మెంట్ దస్తావేజుల వివరం:

i) Regd. Settlement Deed No. 488/2018, dt. 20-01-2018 of Tadepalligudem Sub-Registrar Office.
ii) Regd. Settlement Deed No. 489/2018, dt. 20-01-2018 of Tadepalligudem Sub-Registrar Office.
iii) Regd. Settlement Deed No. 555/2018, dt.20-01-2018 of Tadepalligudem Sub-Registrar Office.

పాలకొల్లు, సం/- **చెరుకూరి మురళీధరరావు**
26-02-2026 న్యాయవాది, సెల్: 99482 22515.

ఆధునిక సాగు...ఆదాయం బాగు

రసాయనాల పిచికారీ కోసం డ్రోన్‌ను సిద్ధం చేసుకుంటున్న రైతులు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : సాగులో సాంకేతికత అన్నదాతకు ఇప్పుడు చేదోడుగా నిలుస్తోంది. వ్యవసాయాభివృద్ధిలో ఇది కీలక పాత్ర పోషిస్తోంది. పొలాల్లో డ్రోన్ల ద్వారా నానో యూరియా పిచికారీపై మండలవ్యాప్తంగా కొనసాగుతున్న అవగాహన కార్యక్రమాలు రైతులకు ఆసక్తి రేకెత్తిస్తున్నాయి. తక్కువ ఖర్చుతో అధిక దిగుబడికి దోహదపడే ప్రక్రియపై తణుకు నియోజకవర్గంలోని అత్తిలి, తణుకు, ఇరగవరం మండలాల్లో రైతులందర్నీ చైతన్యవంతం చేస్తున్నారు.

పూర్తిస్థాయిలో ప్రయోజనం.. ఒక్కో మండలంలో అయిదుగురు చొప్పున రైతులు బృందాలుగా ఏర్పడి 80 శాతం రాయితీతో ఒక్కో డ్రోన్‌ను రూ.2 లక్షల బ్యాంకు రుణంతో కొనుగోలు చేస్తున్నారు. ప్రస్తుతం వాటిని ఉపయోగించడానికి శిక్షణ పొందిన వారికి రైతులే వేతనాలు చెల్లిస్తున్నారు. డ్రోన్ల ద్వారా స్వదేశంలో తయారయ్యే నానో యూరియాతో విదేశాల నుంచి దిగుమతి చేసుకునే అవసరం తగ్గుతుంది. కర్షకులకు యూరియా బస్తాల మోత బరువు నుంచి విముక్తి కలుగుతోంది.

సాధారణ యూరియాతో అధిక నష్టం.. సాధారణ యూరియా వినియోగంతో నష్టం అధికంగా ఉంటోంది. వంద కిలోల యూరియా వినియోగిస్తే అరవై కిలోల వరకు నీటిలో కరిగి మిగితాది ఆవిరై పోతుంది. ద్రవరూపంలోని అతి సూక్ష్మ కణాలైన నానో యూరియాతో ఎన్నో ప్రయోజనాలు చేకూరుతాయని అధికారులు చెబుతున్నారు. నానోతో ఎటువంటి సమస్యలు ఉండవు. పైరుకు నేరుగా పోషకాలు అంది దిగుబడి పెరగడానికి ఉపకరిస్తుంది.

డ్రోన్ల కోసం సంప్రదించవచ్చు

నానో యూరియా వాడకం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇది ఏమాత్రం వృథా కాకుండా పూర్తి స్థాయిలో మొక్కలకు ఉపయోగపడుతోంది. ఎకరానికి 500 మి.లీ. చొప్పున పిచికారీ చేసుకోవచ్చు. ఇంకా డ్రోన్లు కావాల్సిన రైతులు బృందాలుగా ఏర్పడి సంబంధిత వ్యవసాయాధికారిని సంప్రదించవచ్చు.

- రాజేష్, అత్తిలి వ్యవసాయాధికారి

ఇద్దరు ఏఎస్సైలు బదిలీ

తణుకు, న్యూస్‌టుడే: పట్టణ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న ఇద్దరు ఏఎస్సైలను బదిలీ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఏఎస్సై ఎం.రాజ్యలక్ష్మిని భీమవరం వన్‌టౌన్‌కు, ఏఎస్సై పి.సత్యనారాయణను మొగల్తూరు పోలీస్‌స్టేషన్‌కు బదిలీ చేశారు. పరిపాలనా సౌలభ్యంలో భాగంగా చాలా కాలంగా ఒకే స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న వారిపై ఉన్నతాధికారులు దృష్టిసారించి బదిలీ చేసినట్లు సమాచారం.

నలుగురిపై అట్రాసిటీ కేసు

పెంటపాడు, న్యూస్‌టుడే: అలంపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తిని నలుగురు దూషించారనే ఆరోపణపై అట్రాసిటీ కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ. చినసామి తెలిపారు. వివరాల్లోకి వెళ్తే గ్రామానికి చెందిన అనిల్‌కుమార్‌ను గున్నం సుందరి, నూనె సుగుణ, పుట్టా వరలక్ష్మి, భర్త పుట్టా హరిచంద్రరావు దూషించారని వచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని ఎస్.ఐ. తెలిపారు.

ఆరుగురు జూదరుల అరెస్టు

అత్తిలి గ్రామీణం, న్యూస్‌టుడే : జూద శిబిరంపై పోలీసులు దాడి చేసి ఆరుగుర్ని గురువారం అరెస్టు చేశామని పోలీసులు తెలిపారు. అత్తిలి మండలం కంచుమర్రు గ్రామ శివార్లో జూదం ఆడుతున్నారనే సమాచారంతో దాడి చేసి ఆరుగుర్ని అదుపులోకి తీసుకొని వారి నుంచి రూ.15,730 నగదు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్సై ప్రేమరాజు తెలిపారు.

ముగ్గురి.. పెంటపాడు, న్యూస్‌టుడే : బి.కొండేపాడు గ్రామంలో ఇటీవల ఓ మహిళ ఆత్మహత్యకు పాల్పడిన కేసుకు సంబంధించి ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్.ఐ. స్వామి తెలిపారు. అదే గ్రామానికి చెందిన మహిళ భర్త బిట్రా వినేష్‌తోపాటు అత్తమామలైన బిట్రా శ్రీను, లక్ష్మిని డీఎస్పీ విశ్వనాథ్ సమక్షంలో అరెస్ట్ చేసినట్లు ఎస్.ఐ. తెలిపారు. అనంతరం వారిని తాడేపల్లిగూడెం కోర్టుకు తరలించగా రిమాండ్ విధించారు. దీంతో ముగ్గుర్నీ తణుకు సబ్ జైలుకు పంపించామని ఎస్.ఐ. తెలిపారు.

(c) eenadu

ఈనాడు
వైఎస్సార్ కడప
శుక్రవారం ఫిబ్రవరి 27, 2026

నీతి ఆయోగ్ కార్యశాలకు కలెక్టర్

ఈనాడు, కడప: దిల్లీలో శుక్రవారం నిర్వహిస్తున్న జాతీయ స్థాయి నీతి ఆయోగ్ 'ఫ్రంటియర్-50' తొలి కార్యశాలలో పాల్గొనే అవకాశం కలెక్టర్ **చెరుకూరి శ్రీధర్**కు లభించింది. ఈ మేరకు నీతి ఆయోగ్ అదనపు కార్యదర్శి రోహిత్ కుమార్ నుంచి ఆహ్వానం అందడంతో ఆయన గురువారం కడప నుంచి బయలుదేరి వెళ్లారు. ● 'ఫ్రంటియర్-50' కార్యక్రమం కింద ఎంపిక చేసిన 50 ఆకాంక్షిత జిల్లాల్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అమలుకు కార్యాచరణ ప్రణాళిక తయారు చేయనున్నారు. ● కీలక మంత్రిత్వ శాఖల అధికారులు, నిపుణులు చర్చించి అమలు విధానాలు రూపొందిస్తారు. ● వ్యవసాయ రంగంలో కృత్రిమ మేధస్సు(ఏఐ) వినియోగంపై కలెక్టర్ ప్రెజెంటేషన్ ఇవ్వనున్నారు. ● వ్యవసాయ రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం ద్వారా రైతుల అభివృద్ధికి కృషిచేయాలనే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ 'ఈనాడు'కు తెలిపారు.

వినుడు వినుడు రామాలయ కథ

రామయ్య క్షేత్రాన్ని సందర్శించిన చైనా ఏఐఐబీ బృంద సభ్యులు

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయాన్ని చైనా దేశం బీజింగ్‌లోని ఆసియా మౌలిక సదుపాయాల పెట్టుబడి బ్యాంకు(ఏఐఐబీ) బృంద సభ్యులు గురువారం సందర్శించారు. కొండాపురం మండలం సంకేపల్లిలో పెన్నానదిపై ఏఐఐబీ రుణ సాయంతో వంతెన నిర్మిస్తున్నారు. ఈ పనులతో పాటు జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో చేపడుతున్న నిర్మాణాల పరిశీలనకు వచ్చారు. ఈ క్రమంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణ రహదారుల ప్రాజెక్టు మేనేజర్ పి.వి.రమణమూర్తి ఆధ్వర్యంలో రాములోరిని దర్శించుకున్నారు. అర్చకులు స్వాగతం పలికి ఆలయ చారిత్రక వైభవాన్ని తెలుసుకున్నారు. శిల్పసంపదను అబ్బురంగా తిలకించారు. బృందంలో పవన్ కర్కి(నాయకుడు), జె.శివరామకృష్ణశాస్త్రి(సమన్వయ కర్త), డాక్టర్ అశోక్‌కుమార్(ఏఐఐబీ ప్రతినిధి), యోగేష్(ఆర్థికం), ఎన్.మాయ(పర్యావరణం), ఆర్క ముఖర్జీ(రవాణా నిపుణులు), లీనాతో పాటు జిల్లాకు చెందిన పీఆర్‌డీఈ ఎస్.రాజశేఖర్‌రెడ్డి ఉన్నారు.

గమ్యానికి దారిచ్చిన గంగమ్మ

సోమశిల జలాశయంలో నీటి మట్టం పెరిగి ఆరు నెలలుగా రాకపోకలు నిలిచిపోయాయి. గతేడాది ఆగస్టులో ఎగువన కర్నూలు, నంద్యాలతో పాటు జిల్లాలో భారీ వర్షాలు కురిశాయి. పెన్నానది, కుందూ, చెయ్యేరు, సగిలేరు, చిత్రావతి, పాపఘ్ని నదులు ఉప్పొంగి ప్రవహించాయి. ఆ నీరంతా దిగువన సోమశిలలోకి చేరింది. వెనుక జలాలు పెరగడంతో గతేడాది సెప్టెంబరు 2న మండలంలోని పెన్నపేరూరు నుంచి ఇబ్రహీంపేట వరకు ఉన్న రహదారి పైకి నీరు చేరి రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. పొలాల్లోనూ నీరు నిలవడంతో పశువులు, జీవాలకూ మేత కష్టమైంది. ప్రస్తుతం నీటి మట్టాలు క్రమేపీ తగ్గుముఖం పడుతుండటంతో రాకపోకలు మళ్లీ పునఃప్రారంభమయ్యాయి. **- న్యూస్‌టుడే, ఒంటిమిట్ట**

కొలువుదీరిన నందీశ్వరుడు

వేంపల్లె మండలం నందిపల్లె నందీశ్వరాలయంలో గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, కాలభైరవ, పార్వతీదేవి సమేత నందీశ్వర స్వామి విగ్రహాలను గురువారం శాస్త్రోక్తంగా ప్రతిష్ఠించారు. కంచి కామకోటి పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి శంకరాచార్య స్వామిగల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. **- న్యూస్‌టుడే, వేంపల్లె(చక్రాయపేట)**

ఫోర్జరీతో బొక్కుడు.. నిజం నిగ్గు తేల్చేదెన్నడు!

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: ధ్రువీకరణకు ఓ ఇంజినీరింగ్ అధికారి సంతకాన్ని ఫోర్జరీ చేశారు. ఆపై బిల్లుల రూపంలో ప్రజాధనాన్ని డ్రా చేసి బొక్కేశారు. విషయం ఆలస్యంగా తెలుసుకున్న సదరు అధికారి అదేమని అడిగితే సమాధానం చెప్పేవారే లేకపోయారు. సంతకాన్ని ఫోర్జరీ చేసిందెవరో ఏడాదిగా నిగ్గు తేల్చకున్నారు.

● **ఇదీ విషయం:** మైలవరం మండలం డి.నంద్యాల వర్క్‌షెడ్‌లో నాటి ప్రభుత్వం చేనేత సహకార సంఘ భవన నిర్మాణానికి 2017లో అనుమతిచ్చింది. ఇందుకు రూ. 20 లక్షల నిధులు మంజూరు చేసింది. నిర్మాణ పనులు దక్కించుకున్న వ్యక్తులు పూర్తయ్యాక బిల్లులు డ్రా చేసుకునేందుకు ఒక ఇంజినీర్ ధ్రువీకరించాల్సి రావడంతో వక్రబుద్ధి ప్రదర్శించారు. నాడు మైలవరం జలాశయం బాధ్యతలు చూసే ఏఈ గౌతంరెడ్డి పేరుతో దొంగ సంతకం చేసి ఎంబుక్ చేసుకుని బిల్లులు పొందారు.

● **తప్పించుకునే యత్నం:** తన సంతకాన్ని ఫోర్జరీ చేసి నిధులు పొందినట్లు ఆలస్యంగా తెలుసుకున్న సదరు ఇంజినీర్ చేనేత, జౌళి శాఖకు ఫిర్యాదు చేశారు. ఏడాది పాటు స్పందన లేదు. పైగా ఆ తర్వాత కొందరు సమాచార హక్కు చట్టం కింద వివరాలు కోరితే గౌతంరెడ్డి ఏఈగా ధ్రువీకరించారని చేనేత, జౌళిశాఖ అధికారులు బదులిచ్చారు. దీంతో తనకు సంబంధం లేదని. తనకు బాధ్యతలే అప్పగించనప్పుడు తానెలా ధ్రువీకరిస్తానంటూ సదరు ఏఈ సమాధానమివ్వాల్సి వచ్చింది. ఇదే విషయాన్ని తెలుపుతూ గత ఏడాది డిసెంబరులో పీజీఆర్ఎస్‌లోనూ ఫిర్యాదు చేశారు.

● **తప్పు దొర్లిందంటూ సమాధానం:** ఫిర్యాదు అందుకున్న కలెక్టర్ స్పందించారు. సదరు ఫిర్యాదును చేనేత, జౌళిశాఖకు పంపారు. పరిశీలించిన ఆ శాఖ ఏడీ.. గౌతంరెడ్డికి సంబంధం లేదని, ఆయనకు బాధ్యతలు ఇవ్వలేదని, ఆయన పేరును ఆర్టీఐ కింద ఇచ్చిన సమాచారంలో పొరపాటుగా దొర్లిందంటూ తాపీగా బదులిచ్చారు. ఈ మొత్తం వ్యవహారంపై విచారణ చేపట్టాలని జిల్లా సహకార శాఖను కలెక్టర్ ఆదేశించారు. అయినా ఇంతవరకు ప్రభుత్వ ఉద్యోగి సంతకాన్ని ఫోర్జరీ చేసిందెవరు అనే విషయాన్ని ఇంతవరకు తేల్చకున్నారు.

ఆ రాళ్లు.. అయ్యేదెన్నడు జవరాళ్లు!

కాశినాయన మండలంలోని కాశిరెడ్డి నాయన జ్యోతి క్షేత్రం ప్రసిద్ధి. ఐదు జిల్లాల్లో లక్షల మంది ఆయన్ను పూజిస్తుంటారు. కాశినాయన పేరుతో అన్నదాన సత్రాలూ వెలిశాయి. మండల కేంద్రానికీ ఆయన పేరే పెట్టారు. ఇంతటి ఘనత వహించిన క్షేత్రంలో రాతి కట్టడంతో ఆలయం నిర్మించాలని ఏళ్ల క్రితం భక్తులు సంకల్పించారు. అందుకు అవసరమైన సామగ్రిని సమకూర్చారు. ఇంతలో అటవీ శాఖ అధికారులు అనుమతులు లేవనే ఉద్దేశంతో అడ్డు చెప్పారు. దీంతో ఆలయ నిర్మాణం ఆగిపోయింది. తెచ్చిన రాళ్లు, శిల్పులు చెక్కిన శిలలు ఎక్కడివక్కడే ఉండిపోయాయి. ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు స్పందించి అనుమతులు మంజూరు చేస్తే ఈ రాళ్లే ఆలయ నిర్మాణంలో జవరాళ్లవుతాయి. **- న్యూస్‌టుడే, కాశినాయన**

కాలువల్లోనే కాల నాగులు

మనిషి బతకాలంటే నీళ్లు కావాలి. అవి తాగేందుకు పనికొచ్చేవై ఉండాలి. అలాంటి మంచినీళ్లను అందించడంలోనూ నిర్లక్ష్యం కనిపిస్తోంది. శ్రీకాకుళంలో తాగునీరు కలుషితమై పలువురు అతిసారం బారిన పడ్డారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో నెలకొన్న పరిస్థితులను 'న్యూస్‌టుడే' బృందం పరిశీలించింది. కాలువల్లో తేలియాడుతున్న పైపులైన్లు. మురుగు కాలువల మధ్యలోంచి, పక్కనుంచి వెళ్తూ కనిపించాయి. చాలాచోట్ల పాతబడి పగిలిపోతున్నాయి. వీటిని మార్చే దిశగా పాలకులు, అధికారులు చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అపరిశుభ్ర పరిసరాల్లో పైపులైన్లు

తరచూ కలుషితమవుతున్న తాగు నీరు

కడప నగరం నాగరాజుపేటలో మురుగు కాలువలో మంచినీటి పైపులైన్ ఇలా...

కడపలో చూస్తే కంపరమే..

కడప నగరపాలక, న్యూస్‌టుడే: కడప నగరంలో ఇటు కాలువలు, అటు పైపులైన్లు మురుగు నీటిలోనే మునిగి తేలుతున్నాయి. నగరంలోని మురుగును నేరుగా బుగ్గవంక, ఇతర ప్రధాన కాలువల ద్వారా పెన్నాలోకి పంపుతున్నారు. ఆ అది నీటినే గండి వాటర్ వర్క్స్, లింగంపల్లి వాటర్ వర్క్స్ ద్వారా తిరిగి ఓవర్ హెడ్ ట్యాంకులకు నింపి సరఫరా చేస్తున్నారు. పలు ప్రాంతాల్లో పంపిణీ లైన్లు అధ్వానంగా ఉన్నాయి.

ప్రొద్దుటూరు.. నీరు తాగలేరు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలకంలో తాగునీటి గొట్టాలు మురుగు కాలువల్లోనే ఉన్నాయి. ఐదు దశాబ్దాల క్రితం ఏర్పాటు చేసినవి కావడంతో పలుచోట్ల లీకవుతున్నాయి. కొద్ది మాసాల కిందట కొనేటి కాల్వ వీధి, ఇస్లాంపురం వీధుల్లో 35 రోజుల పాటు కలుషిత నీరు సరఫరా అయింది. గోకుల్‌నగర్‌లో రెండు మాసాల పాటు ఆ ప్రాంత వాసులు దుర్గంధమైన నీటిని తాగలేక ఇబ్బందులు పడ్డారు. ● శాంతకు మారి వీధిలోని మసీదు ముందు ఉన్న కొత్తపల్లెలో, స్వయంసేవక్ రోడ్డులో తాగునీటి పైపులైన్లు కాలువల్లోనే ఉన్నాయి.

జమ్మలమడుగులో బెంబేలు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత పాత ఇనుప పైపులైన్లను మార్చేసినప్పటికీ.. జమ్మలమడుగు మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల వంటి ప్రాంతాల్లో కాలువల్లోనే ఇంకా తాగునీటి పైపులైన్లు ఉన్నాయి. రెండేళ్ల క్రితం మున్సిపాలిటీ పరిధిలోని కన్యాలూరులో నీటి సరఫరా చేసే పైపులైన్ లీకేజీతో పలువురు అస్వస్థతకు గురయ్యారు.

కమలాపురం.. గొంతులకు గరళం

కమలాపురం, న్యూస్‌టుడే: కమలాపురం పట్టణంలోని పాత స్టేట్‌బ్యాంకు వద్ద, తూర్పు వీధి, గిడ్డంగివీధి, రాంనగర్, కృష్ణానగర్ తదితర చోట్ల మురుగు కాలువల్లో నుంచి తాగునీటి పైపులైన్లు దర్శనమిస్తున్నాయి. కొన్ని చోట్ల లీకులు ఏర్పడి తాగు నీరు కలుషితమై ప్రజలు అనారోగ్యం పాలవుతున్నారు. దశాబ్దాల నాటి పైపులైన్లు కావడంతో తరచూ లీకవుతున్నాయి. దీంతో కుళాయి నీళ్లంటేనే బెంబేలెత్తే పరిస్థితి.

మైదుకూరు.. ఇదేం తీరు

మైదుకూరు, న్యూస్‌టుడే: మైదుకూరు పట్టణం కడప రోడ్డులోని వ్యవసాయ కార్యాలయం ఎదురువీధి ప్రవేశం వద్ద, మసీదు ఎదురు వీధి, గాంధీ నగర్‌లో మురుగు కాలువలోనే తాగునీటి పైపులు ఉన్నాయి. లీకేజీ అయితే తాగునీరు కలుషితమయ్యే అవకాశాలు ఉన్నాయి.

విద్యార్థీ.. ఇస్రో పిలుస్తోంది

కొండాపురం, న్యూస్‌టుడే: విద్యార్థుల్లోని సృజనాత్మకత, మేధస్సును వెలికితీసి ప్రత్యేక శిక్షణ ఇచ్చి యువ శాస్త్రవేత్తలుగా ఎదిగేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) అవకాశం కల్పిస్తోంది. 'యువ విజ్ఞాని కార్యక్రమ్'(యువిక-2026) పేరుతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనుంది. ఇందుకుగాను దరఖాస్తులు ఆహ్వానిస్తోంది. 2026 జనవరి 1 నాటికి తొమ్మిదో తరగతి చదువుతున్న భారతీయ విద్యార్థులు మాత్రమే అర్హులు.

నేటి నుంచి మార్చి 31 వరకు రిజిస్ట్రేషన్‌లు

ఇలా దరఖాస్తు చేసుకోవచ్చు

jigyasa.iirs.gov.in/yuvika పోర్టల్., www.isro.gov.in నుంచి దరఖాస్తు చేసుకోవచ్చు. ఫిబ్రవరి 27 నుంచి మార్చి 31 వరకు రిజిస్ట్రేషన్‌కు అవకాశం కల్పించింది. ● ముందుగా జిగ్యాస వెబ్‌సైట్‌లోకి వెళ్లి విద్యార్థి పేరు, ఈ-మెయిల్ ఐడీతో రిజిస్టర్ చేసుకోవాలి. ● ఈ-మెయిల్‌కు వచ్చే లింక్‌పై క్లిక్ చేసి పరిశీలించుకోవాలి. ● లాగిన్ అయిన తర్వాత, విద్యార్థులు ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాల్సి ఉంటుంది. ● ఇది ఒక్కసారి మాత్రమే రాసే అవకాశం ఉంటుంది. అందులో వచ్చిన మార్కులకు ఎంపికలో 10 శాతం వెయిటేజీ ఇస్తారు. ● క్విజ్ పూర్తయ్యాక, వ్యక్తిగత వివరాలు, చదువుకు సంబంధించిన వివరాలను దరఖాస్తులో నింపాలి. ● అర్హతను నిర్ధారించే పత్రాలను స్కాన్ చేసి అప్‌లోడ్ చేయాలి.

రిజిస్ట్రేషన్లు ప్రారంభం	ఫిబ్రవరి 27
నమోదుకు చివరి తేదీ: మార్చి 31	రెండో జాబితా (ఖాళీల ఆధారంగా): ఏప్రిల్ 20
మొదటి ఎంపిక జాబితా విడుదల: ఏప్రిల్ 13	శిక్షణ (యువిక): మే 11 నుంచి 22 వరకు

వెయిటేజీ కల్పిస్తారు

● గ్రామీణ ప్రాంతంలో చదువుతున్నట్లయితే 15 శాతం అదనపు వెయిటేజీ లభిస్తుంది. ● ఎనిమిదో తరగతిలో పొందిన మార్కులకు 50 శాతం వెయిటేజీ ఉంటుంది. ● గత మూడేళ్లలో పాఠశాల, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో నిర్వహించిన ఏదైనా వైజ్ఞానిక ప్రదర్శన, సైన్స్ ప్రతిభ పరీక్షలు, ఒలింపియాడ్‌లో పాల్గొని మొదటి, రెండు, మూడు స్థానాల్లో నిలిచిన వారికి 10 శాతం వరకు వెయిటేజీ ఇస్తారు. ● రిజిస్టర్డ్ క్రీడా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన క్రీడలు, అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొని ప్రతిభ చాటినవారు, స్కౌట్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లలో సభ్యులుగా ఉన్న వారికి 5 శాతం వరకు వెయిటేజీ ఇస్తారు. ● ఎంపికైన విద్యార్థులకు అయ్యే ఖర్చు మొత్తం ఇస్రోనే భరిస్తుంది.

పరీక్షా కాలం

ఇంటర్ పరీక్షకు **16,395** మంది హాజరు

- **రోజు:** గురువారం
- **పరీక్ష:** ఇంటర్ ద్వితీయ
- **సబ్జెక్ట్:** ఆంగ్లం-2
- **పరీక్షా కేంద్రాలు:** 62
- **హాజరైన జనరల్ విభాగం విద్యార్థులు:** 15,300 మంది
- **పరీక్ష రాసిన ఒకేషనల్ విభాగం విద్యార్థులు:** 1,095 మంది
- **మొత్తంగా హాజరు:** 16,395 మంది
- **గైర్హాజరు:** 466 మంది

- న్యూస్‌టుడే, కడప విద్య

రంజాన్ వేళలు	ఇఫ్తార్ శుక్రవారం (సా)	సహర్ శనివారం (ఉ)
కడప	6.28	5.17
ప్రొద్దుటూరు	6.29	5.21

కొండ కరుగుతున్నా.. కళ్లప్పగించి చూస్తారేం!

ఇష్టారీతిన మట్టి తవ్వకాలు, అమ్మకాలు

సిద్దవటం, న్యూస్‌టుడే: అక్రమార్కులు బరితెగిస్తున్నారు. సహజ సంపదను దోచేస్తున్నారు. అక్రమ తవ్వకాలు సాగిస్తూ కొండలను కొల్లగొడుతున్నారు. ఇతర ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకుంటున్నారు. ఈ వ్యవహారం కొన్ని రోజులుగా సాగుతున్నా యంత్రాంగం కిమ్మనడం లేదు. యంత్రాలతో తవ్వకాలు చేపడుతున్నా కన్నెత్తి చూడటం లేదు.

ఒక్కో ట్రాక్టర్ రూ. వేలు : సిద్దవటం మండలం శేఖరాజుపల్లె రెవెన్యూ గ్రామంలోని ఉప్పరపల్లెలో సర్వే సంఖ్య 132లో కొండ ప్రాంతం ఉంది. బొగ్గిడివారిపల్లె పరిధిలోని పాలకొండ్రాయునిపల్లెకు చెందిన ఒకరు జేసీబీ యంత్రంతో ఇక్కడ రాత్రివేళ మట్టి తవ్వకాలు కొనసాగిస్తున్నారు. అక్కడి నుంచి బొగ్గిడివారిపల్లె, మాధవరం-1, పాలకొండ్రాయునిపల్లె, కడప, ఒంటిమిట్ట, మాధవరం-1, మరికొన్ని గ్రామాలకు ట్రాక్టర్లలో తరలిస్తున్నారు. ఒక్కొక్క ట్రాక్టర్ రూ. 3 వేల నుంచి రూ. 4 వేల వరకు విక్రయించుకుంటూ జేబులు నింపుకొంటున్నారు.

ఉప్పరపల్లె కొండపై యంత్రంతో చేపట్టిన తవ్వకాలు

కొన్ని నెలలుగా ఆగడాలు

కొండ ప్రాంతంలో కొన్ని నెలలుగా యంత్రంతో తవ్వకాలు సాగించడంతో చాలా వరకు తరిగిపోయింది. ఇటీవల ఉప్పరపల్లెకు చెందిన ఓ ప్రజాప్రతినిధి మట్టిలోడుతో వెళుతున్న ట్రాక్టర్లను అడ్డుకునే ప్రయత్నం చేసినా.. అడ్డుకట్ట పడలేదు. పెద్దపల్లె రెవెన్యూ గ్రామం మిట్టపల్లె పరిధిలోని చాకలకుంట అటవీ ప్రాంతం సమీపంలో కూడా మట్టి తవ్వకాలు, అక్రమ రవాణా సాగుతోంది. ఈ విషయమై ఉప్పరపల్లె వీఆర్వో హరికృష్ణ మాట్లాడుతూ.. అక్రమంగా సాగిస్తున్న మట్టి తవ్వకాల విషయాన్ని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. కొండ ప్రాంతాలను పరిశీలించి అడ్డుకునే దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

అప్పనపల్లి పంచాయతీలో రూ. 30 లక్షలు స్వాహా

ఈనాడు, కడప, న్యూస్‌టుడే, కడప ఏడురోడ్లు: ఖాజీపేట మండలం అప్పనపల్లి పంచాయతీలో రూ.30,38,971 నిధులు దుర్వినియోగమైనట్లు తేలడంతో సర్పంచి పట్టుపోగుల లక్ష్మయ్య చెక్‌పవర్‌ను నిలిపివేస్తూ జిల్లా ఇన్‌ఛార్జి పంచాయతీ అధికారిణి ఓబులమ్మ గురువారం ఉత్తర్వులు జారీ చేశారు. సాధారణ, 14వ, 15వ ఆర్థిక సంఘం నిధులను బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు, విద్యుత్తు స్తంభాలు, తాగునీటి మోటార్లు, ఇతర పనుల పేరుతో, ఓ వార్డు సభ్యురాలి ఖాతాకు మళ్లించినట్లు గుర్తించారు. నోటీసు జారీ చేసినప్పటికీ గడువులోపు సర్పంచి వివరణ ఇవ్వనందున చెక్ పవర్ రద్దు చేస్తూ.. సదరు అధికారాన్ని పంచాయతీ కార్యదర్శి, డిప్యూటీ ఎంపీడీవోకు సంయుక్తంగా బదలాయించినట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

బుడుగులం.. సరిగమపదనిస డుం డుం డుం

కమలాపురం మండలం పెద్దచెప్పలి రోడ్డులోని ఓ ప్రైవేట్ పాఠశాల వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని చిన్నారులు సందడి చేశారు. గురువారం రాత్రి నిర్వహించిన ఈ వేడుకల్లో విద్యార్థులు ఆటలాడారు. పాటలు పాడారు. శాస్త్రీయ నృత్యంతో పాటు సినీ గీతాలకు కాళ్లు కదిపి సందడి చేశారు. **- న్యూస్‌టుడే, కమలాపురం**

లోపాలు గుర్తిస్తే కఠిన చర్యలు

చెన్నూరు, న్యూస్‌టుడే: పాల సేకరణ, కొనుగోలు, అమ్మకాల్లో ఇష్టానుసారం వ్యవహరించి ప్రజారోగ్యానికి చేటు చేస్తే కఠిన చర్యలు తప్పవని పశు సంవర్ధక శాఖ సంయుక్త సంచాలకుడు శ్రీనివాసులు హెచ్చరించారు. జిల్లావ్యాప్తంగా తనిఖీల్లో భాగంగా చెన్నూరు, రామనపల్లె, కొండపేట గ్రామాల్లోని పాల సేకరణ కేంద్రాలను ఆయన గురువారం ఆకస్మికంగా సందర్శించారు. కేంద్రాల్లో వినియోగిస్తున్న పరికరాలు, పరిసరాల పరిశుభ్రత, పాత్రలు, యంత్రాల శుద్ధిని పరిశీలించి నిర్వాహకులకు సూచనలు చేశారు. ఆయన వెంట వైద్యుడు ప్రవీణ్ కుమార్ తదితరులున్నారు.

పాల సేకరణ కేంద్రంలో పరిశీలిస్తున్న జిల్లా అధికారులు

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
జోనల్ కార్యాలయం, తిరుపతి
2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505

టెండరు ప్రకటన

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, తిరుపతి వారు (అనంతపురం, శ్రీసత్యసాయి, కర్నూలు, నంద్యాల, వైఎస్ఆర్ కడప, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి మరియు నెల్లూరు జిల్లాలు)లోని
1) వివిధ శాఖలు/కార్యాలయాలలో ATM లలో నిరంతర విద్యుత్ సరఫరా (UPS)వ్యవస్థ కొరకు
2) ఐటి అస్సెట్స్ (Personal computers, Printers & Scanners) వ్యవస్థ కొరకు
3) వివిధ శాఖలు/కార్యాలయాలలో CTS Scanners వ్యవస్థ కొరకు.
వార్షిక నిర్వహణ ఒప్పందం కోసం 01-04-2026 నుండి 31-03-2027 వరకు సీల్డ్ కొటేషన్లు ఆహ్వానిస్తుంది.
ఆసక్తి గల బిడ్డర్లు వెబ్‌సైట్ నుండి ప్రతి టెండర్‌కు విడివిడిగా టెండరు ఫారం మరియు RFP పత్రాన్ని unionbankofindia.bank.in (లేదా) eprocure.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
క్రింది పేర్కొన్న చిరునామాలో తిరుపతి లోని మా జోనల్ ఆఫీసులో టెండరు సమర్పించడానికి చివరి తేదీ: 21-03-2026 మధ్యాహ్నం 2.00 గంటల వరకు.
ఎటువంటి కారణాలు తెలుపకనే ఏ టెండరునైనా అంగీకరించు లేదా తిరస్కరించు లేదా రద్దు చేయు పూర్తి హక్కు బ్యాంక్ నకు కలదు
సీల్డ్ కొటేషన్లు సమర్పించు చిరునామా : యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా జోనల్ ఆఫీసు, జోనల్ కంప్యూటర్ సెంటర్ (ZCC), 2వ అంతస్తు, భాస్కర్ రిత్యా హైట్స్, చెర్లోపల్లి సర్కిల్ దగ్గర, తిరుపతి-517505
సం/- జోనల్ హెడ్, తిరుపతి

తెల్లనివన్నీ కాదు పాలు

రాజంపేట, న్యూస్‌టుడే: దైనందిన జీవితంలో నిత్యం ఉపయోగించే పాలు ఏమైనా కల్తీ అయ్యాయా? లేదా అనే విషయాన్ని కొన్ని పరీక్షలతో తెలుసుకోవచ్చని రాజంపేట పశు సంవర్ధక శాఖ వైద్యాధికారిణి భాగ్యవతి తెలిపారు. ఇందుకు సంబంధించిన చిట్కాలను ఇలా వెల్లడించారు.

కల్తీ ఇలా కనిపెట్టొచ్చు



నీరు: పాల చుక్కను కొంచెం వంచినట్లు ఉన్న భోజన పళ్లెం లేదా పలకపై వేయాలి. మంచివైతే పాల చుక్క నెమ్మదిగా కారుతూ తెల్ల గీతలా ఏర్పడుతుంది. ఎక్కువ నీళ్లతో కల్తీ చేస్తే పాల చుక్క వేగంగా కదులుతుంది.. తెల్లటి గీత ఏర్పడదు.

పిండి: పాలను మరిగించి చల్లార్చాలి. అందులో రెండు లేదా మూడు చుక్కలు అయోడిన్ ద్రావణం వేయాలి. నీలం రంగు వస్తే పిండి కల్తీ అయినట్లు.. మార్పులేకపోతే సురక్షితం.

డిటర్జెంట్: పాలను సీసా, గ్లాసులో పోసి బాగా కలపాలి. నురుగు ఏర్పడితే డిటర్జెంట్ కల్తీ అయినట్లు. నురుగు తక్కువగా ఉన్నా, రాకపోయినా మంచివని అర్థం.

యూరియా: పాలలో సోయాబీన్ పొడి లేదా కంది పప్పు పొడి వేసి బాగా కలపాలి. పాలు పసుపు రంగు వస్తే యూరియా కలిపినట్లు. మార్పు లేకపోతే సురక్షితం.

సింథటిక్: పాల చుక్కను వేళ్ల మధ్య రుద్దాలి. సబ్బులాంటి లేదా జారే భావం ఉంటే సింథటిక్‌వి. సాధారణ మృదుత్వం ఉంటే సహజమైనవి.

ఆ ఇద్దరు.. సేవల్లో మాస్టార్లు

పులివెందుల గ్రామీణ, పులివెందుల, న్యూస్‌టుడే

విద్యార్థులకు చదువు చెబుతూ భవితకు బాటలు వేయడంతో పాటు.. సాయం అందించడంలోనూ ఆ ఇద్దరు ఉపాధ్యాయులు ముందు వరుసలో నిలుస్తున్నారు. జీతంలో కొంత మొత్తంతో సేవా కార్యక్రమాలు చేపడుతూ శభాష్ అనిపించుకుంటున్నారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పిస్తూ ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తున్నారు.

గీజర్ రసీదును వార్డెన్‌కు అందిస్తున్న ఉపాధ్యాయుడు రామాంజనేయులు, కుటుంబ సభ్యులు

● రామాంజనేయులు నల్లపురెడ్డిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆంగ్ల ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ● చదువుకునే రోజుల్లో ఎన్నో ఒడిదొడుకులు ఎదుర్కొన్నారు. 1991లో ప్రభుత్వ ఉపాధ్యాయుడిగా కొలువుదీరారు. ● పేద పిల్లలు చదువుకునేందుకు ఇబ్బందులు పడకూడదని తనవంతు సాయం అందిస్తున్నారు. ● బాలికల వసతి గృహాలకు రూ. 50 వేలతో గీజర్ సమకూర్చారు. ● బంధువులు, తోటి ఉపాధ్యాయులు, దాతల సహకారంతో రూ. 75 వేల విలువైన శుద్ధి జల యంత్రం, ఇన్వర్టర్, హీటర్ అందించారు. బాలుర వసతి గృహంలో రూ. 60 వేలతో గీజర్, వాటర్ డిస్పెన్సర్ సమకూర్చారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల అభివృద్ధికి రూ. 2.65 లక్షల విలువైన కుర్చీలు, విద్యా ఉపకరణాలు, ప్రయోగశాల గదుల్లో వసతులు, ఉపాధ్యాయుల విశ్రాంత గదుల్లో బల్లలు ఏర్పాటుచేయించారు. ● ప్రతిభ చూపే విద్యార్థులకు అందించేలా రూ. 1.33 లక్షలు పాఠశాల పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయించారు. ● రూ. 30 వేలతో పాఠశాలలో ఉద్యాన వనాన్ని అభివృద్ధి చేయించారు.

ఉపాధ్యాయుడు శ్రీనివాస జయకృష్ణమోహన్.. కుర్చీల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు

● శ్రీనివాస జయకృష్ణమోహన్ నల్లపురెడ్డిపల్లెలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తున్నారు. ● ఆర్థిక స్థోమత లేక చాలామంది విద్యార్థులు బడి మానేస్తుండటం. ఉన్నత చదువులు అభ్యసించడాన్ని గమనించారు. అటువంటి వారికి తనవంతు సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నారు. ● ఒక్కొక్కరికి రూ. 25 వేలు చొప్పున పలువురికి సాయం చేశారు. ● 136 మందికి రూ. 13 వేలు వ్యయం చేసి పరీక్ష ప్యాడ్‌లు అందించారు. ● రూ. 10 వేలతో క్రీడా పరికరాలు కొనుగోలు చేశారు. దాతల నుంచి రూ.లక్ష సేకరించి మరిన్ని క్రీడా పరికరాలు సమకూర్చారు. ● బాలికల వసతిగృహానికి రూ. 27 వేలు ఖర్చు చేసి టీవీ, విద్యుత్తు దీపాలు అమరేలా చేశారు. ● లింగాలలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. 30 వేలు వ్యయం చేసి కంప్యూటర్ తదితర సౌకర్యాలు సమకూర్చారు.

పదవీ విరమణ వేళ మీ ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలపండి

మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో సహోద్యోగులు ఎవరైనా రిటైర్డ్ అవుతున్నారా! అయితే వారికి అందించండి అభినందన చందనాలు.
ఆకాంక్షించండి వారి భావి జీవిత, సుఖమయ ఆనందాలు
తెలియజేయండి ఈనాడు ద్వారా పదవీ విరమణ శుభాకాంక్షలు...
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం
ప్రకటనల కొరకు సంప్రదించండి : 99899 97626

(c) eenadu

పదో తరగతి విద్యార్థులు... సందేహాలున్నాయా సంప్రదించండి

న్యూస్‌టుడే, కడప విద్య

నేడు 'ఈనాడు-జిల్లా విద్యాశాఖ' ఆధ్వర్యంలో కార్యక్రమం

విద్యార్థి జీవితంలో పదో తరగతి అత్యంత కీలకం. మార్చి 16 నుంచి పబ్లిక్ పరీక్షలు జరగనున్నాయి. ప్రశ్నపత్రం ఎలా ఉంటుంది? ఏ ప్రశ్నలు వస్తాయి? ఏ పాఠ్యాంశాలపై పట్టు సాధించాలి? ఉత్తీర్ణత సాధించేందుకు ఏ అంశాలపై దృష్టి సారించాలి? మంచి మార్కులు తెచ్చుకోవడమెలా లేదో అని విద్యార్థుల్లో కొంచెం ఆందోళన ఉంటుంది. ఉత్తమ మార్కులు తెచ్చుకోవాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి? అనే సందేహాలను నివృత్తి చేసేందుకు 'ఈనాడు' సబ్జెక్టు నిపుణులను ఒకే వేదికపై తెస్తోంది. సందేహాలున్న వారు నిపుణుల ఫోన్ నంబర్లకు కాల్ చేసి వాటిని నివృత్తి చేసుకోవచ్చు.

సబ్జెక్టు	ఉపాధ్యాయుడు	ఫోన్ నంబరు
తెలుగు	గంగపల్లి వెంకటరమణ	9492562744
హిందీ	భీమనాథ రమేష్	8978765574
ఇంగ్లిష్	అవ్వారు శ్రీలక్ష్మి	7842095309
గణితం	రమేష్	9490134084
భౌతికశాస్త్రం	పిట్టు.వరప్రసాద్	9505314827
జీవశాస్త్రం	ఆర్.శ్రీనివాసులురెడ్డి	9492378327
సాంఘికశాస్త్రం	సయ్యద్ షామీర్‌బాషా	6305676448

దోస.. తెచ్చింది సాగుపై ఆశ

■ అధిక దిగుబడులు, మంచి ధరలతో హర్షం

చక్రాయపేట, (వేంపల్లె), న్యూస్‌టుడే: దోసపంట రైతు ఇంట సిరుల వర్షం కురుస్తోంది. రెండు నెలల కాలవ్యవధిలో చేతికి అందే దోసపంట సాగు చేసిన రైతులకు లాభాల పంట పండుతోంది. ఈ ఏడాది మంచి దిగుబడులు రావడంతో పాటు మార్కెట్లో వేసవికాలం కావడంతో దోసకాయ లకు మంచి ధర లభిస్తోంది.

● జిల్లా వ్యాప్తంగా వ్యవసాయ బోర్ల కింద దోసపంట సుమారు రెండు వేల ఎకరాల్లో సాగులో ఉంది. ఎకరాకు లక్ష రూపాయల పెట్టుబడి అవుతుంది. సేంద్రియ ఎరువులు, సస్యరక్షణ పద్ధతులు పాటించడంతో ఎకరాకు 10 టన్నులు దిగుబడి వస్తోంది. బహిరంగ విపణిలో టన్నుకు రూ.20 వేల ధర పలుకుతోంది. గతేడాది ఇదే నెలలో టన్ను రూ.5 వేల ధర పలకడంతో అప్పట్లో రైతులు దిగుబడిని పశువులకు వదిలేశారు.

వేంపల్లెలో సాగులో ఉన్న పంట

దోసలో మూడు రకాలు..

ప్రముఖంగా జిల్లాలో మూడు రకాల దోసకాయలు సాగు చేస్తున్నారు. శీతలపానీయంగా ఉపయోగించే జ్యూస్, తినే రకం దోసకాయలు కర్ణాటక, తమిళనాడు, దిల్లీ తదితర సుదూర రాష్ట్రాలకు ఎగుమతి చేస్తున్నారు. మిగతా వాటితో పోలిస్తే వీటి ధర కాస్త ఎక్కువగా ఉంది. రెండో రకం కుండపప్పు దోసకాయలు తియ్యగా ఉంటాయి. మూడో రకం నిర్జల, పప్పులో దోసకాయలు వివి శరీర ఉష్ణోగ్రతను తగ్గిస్తాయి. ఈ మూడు రకాల పంట ద్వారా మార్కెట్లో రైతులకు అధిక ఆదాయం సమకూరుతోంది.

ఎకరాకు రూ.లక్ష ఆదాయం

దోస పంట సాగులో పెట్టుబడులు పోనూ ఎకరాకు సుమారు రూ.80 వేల నుంచి రూ.లక్ష వరకు ఆదాయం సమకూరుతోంది. సాధారణ దోసకాయల ధర ప్రస్తుతం మార్కెట్లో టన్ను రూ.20 వేలు పలుకుతుంది. ఎకరాకు కనిష్ఠంగా పది టన్నుల దిగుబడి వస్తోంది.

● జిల్లాలోని కడప మండలంలో 282, వేంపల్లె 189, సిద్దవటం 178 ఎకరాల్లో సాగులో దోస పంట ఉంది.. ఉద్యాన శాఖ అధికారి జి.సతీష్ తెలిపారు. ఈ ఏడాది దోసపంట లాభదాయకంగా మారడంతో వచ్చే ఏడాది మరింత ఎక్కువ విస్తీర్ణంలో పంటను సాగు చేసేందుకు అవకాశాలున్నాయి.

పరీక్షల భయాన్ని తరిమికొట్టేయండి..!

పదో తరగతి విద్యార్థుల కోసం ఉచిత వెబినార్ 1న

ఈనాడు ప్రతిభ | శ్రీచైతన్య

ప్రతి విద్యార్థి జీవితంలో పదో తరగతి ఎంతో కీలకం. చదువుల్లో విద్యార్థి సామర్థ్యానికి టెన్త్ క్లాస్ ఒక ప్రమాణాన్ని నిర్దేశిస్తుంది. అందుకే పదో తరగతి వార్షిక పరీక్షలనగానే విద్యార్థుల్లో ఒత్తిడి మొదలవుతుంది. అధిక మార్కులు సాధించాలనే లక్ష్యంతోపాటు తమపై తల్లిదండ్రులకు ఉండే అంచనాలను అందుకోవాలనే తపన ఆందోళనను పెంచేస్తుంది. పరీక్ష తేదీలు దగ్గర పడుతున్న కొద్దీ కొందరిలో భయం పెరిగి జ్ఞాపకశక్తి కూడా తగ్గిపోతుంటుంది. ఇలాంటి అనవసర భయాలను, ఆందోళనలను పోగొట్టి విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు శ్రీ చైతన్య విద్యాసంస్థలు, 'ఈనాడు-ప్రతిభ' సంయుక్తంగా ఉచిత వెబినార్ నిర్వహిస్తున్నాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా జయించాలో వివరిస్తూ, అత్యుత్తమ మార్కులు సాధించడానికి ఈ వెబినార్ మార్గదర్శనం చేస్తుంది. ప్రముఖ సబ్జెక్టు నిపుణులు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు తక్కువ సమయంలో సిలబస్‌ను ఏ విధంగా రివిజన్ చేయాలో తెలియజేస్తారు. పరీక్ష భయాన్ని పోగొట్టి, మానసిక స్థితిని స్థిరపరిచేందుకు సైకాలజిస్టుల సూచనలు చేస్తారు. గత ఏడాది టాపర్లుగా నిలిచిన విద్యార్థులు తమ అనుభవాలను వివరించి స్ఫూర్తిని నింపుతారు. టెన్త్ విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులకూ ఈ వెబినార్ ఉపయోగకరంగా ఉంటుంది.

ఇదిగో ఈ అంశాలపైనే సూచనలు

- యాక్టివ్ రీకాల్, మైండ్ మ్యాపింగ్ ద్వారా క్లిష్టమైన అంశాలను ఎలా గుర్తుంచుకోవాలి?
- గణితం, సైన్స్‌లో స్కోరింగ్ పాయింట్లు, ప్రజెంటేషన్ టిప్స్.
- ఏకాగ్రతను పెంచే చిన్న చిన్న వ్యాయామాలు.
- పరీక్ష గదిలో టైం మేనేజ్‌మెంట్.
- ఆరోగ్యం, ఆహార విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు.
- విద్యార్థులు అడిగే సందేహాలకు నిపుణుల సమాధానాలు.

జూమ్ మీటింగ్, యూట్యూబ్ లైవ్, ఈనాడు.నెట్ ద్వారా వెబినార్‌లో జాయిన్ కావచ్చు

వెబినార్ తేదీ:	మార్చి 1, 2026 (ఆదివారం)
సమయం:	ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు

జూమ్ మీటింగ్ కోసం... | యూట్యూబ్ లైవ్ కోసం...

Join from PC, Mac, iPad, or Android:
Zoom - https://hov.to/b2c7ec22
Youtube Live - https://hov.to/d4ce0f1a

అగ్నివీర్ వాయు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: ఇండియన్ ఎయిర్‌ఫోర్స్‌లో అగ్నివీర్ వాయు నియామకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్టెప్ సీఈవో విజయ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. మార్చి 8 నుంచి 18వ తేదీ వరకు గుంటూరు లోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ ర్యాలీని సికింద్రాబాద్ రిక్రూటింగ్ అధికారులు నిర్వహిస్తున్నారన్నారు. అర్హత కలిగిన అభ్యర్థులు అగ్నివీర్ వాయు నియామక ర్యాలీ కోసం ఆన్‌లైన్ www.agnipathvayu.cdac.in ద్వారా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. యువతీ, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

మహారాష్ట్రి 6వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో - కడప
ఐ.ఏ.నెం.408/2020
అప్పీల్ సూట్ నెం.1507/2014
[illegible]
2వ రెస్పాండెంట్‌కు
U/O 21, R54 (1)(a) నోటీసు
[illegible]
మీరు హాజరు కాని యెడల మీ పరోక్షమున తీర్మానం చేయుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)
ఎం.సుధాకర్ బాబ్జీ,
అడ్వకేట్, కడప

కుటుంబసభ్యులకు ఆర్థిక సాయం అందిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్‌యాదవ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి

బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: ఇటీవల బ్రహ్మంసాగర్ కాలువలో పడి మృతి చెందిన బ్రహ్మంగారిమఠం మండలం గుండాపురం, ముడుమాల గ్రామాలకు చెందిన ఓబులేశ్, సతీశ్ కుటుంబాలను గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి వారి గ్రామాలకు వెళ్లి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వారి కుటుంబాలను అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. యువకుల మృతిపై కుటుంబ సభ్యులు ఆనమానం వ్యక్తం చేయగా ఎస్పీతో చరవాణిలో మాట్లాడి దర్యాప్తు వేగంగా చేయాలని కోరారు. ఇరు కుటుంబాలకు రూ.50 వేల చొప్పున నగదు అందించారు. వీరివెంట తెదేపా మండల అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, కాశాల మల్లికార్జునరెడ్డి, సాంబశివారెడ్డి పాల్గొన్నారు.

పాలకేంద్రాల్లో తనిఖీలు

పాలను పరిశీలిస్తున్న జిల్లా తనిఖీ అధికారులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: పట్టణంలో గురువారం సాయంత్రం వివిధ ప్రాంతాల్లో శీతల పాల విక్రయ కేంద్రాలపై ఆహార పదార్థాల తనిఖీ అధికారులు దాడులు నిర్వహించారు. పాలకేంద్రాల్లోని శాంపిల్స్‌ను కడప, అన్నమయ్య జిల్లాల సహాయ ఆహార భద్రతా తనిఖీ అధికారి రామచందర్, జిల్లా తనిఖీ అధికారి హరితలు సేకరించారు. కార్యక్రమంలో పారిశుద్ధ్య విభాగ సూపర్‌వైజర్ నూర్‌బాషా, అధికారులు పాల్గొన్నారు.

జిల్లా ఉద్యోగ ఐకాస ఏర్పాటు

కడప (గ్రామీణ), న్యూస్‌టుడే: జిల్లా నూతన ఉద్యోగ జేఏసీ ఏర్పాటయింది. ఏపీ ఎన్జీవో హోంలో గురువారం పలు ఉద్యోగ సంఘాల ప్రతినిధులు సమావేశమయ్యారు. ఏపీ ఎన్జీవో సంఘ జిల్లా అధ్యక్షుడిగా బి.శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శిగా మహేష్‌బాబు, కోశాధికారిగా టి.శ్రీనివాసులు, సహ ఛైర్మన్లుగా సుధాకర్, నిత్యపూజయ్య, కార్యనిర్వాహక కార్యదర్శి శైలేశ్వరరెడ్డి, సహాధ్యక్షులుగా సుధాకర్, రాజు, పాలకొండయ్య, రవి, ప్రవీణ్, గోవిందప్రసాద్, శ్రీనివాసరావు, సంయుక్త కార్యదర్శులుగా హరీంద్ర, వెంకటసుబ్బయ్య, తాహెర్, కొండయ్య, కాళయ్య, బి.శ్రీనివాసులు, సభ్యులుగా నరసింహులు, జలీల్‌ఖాన్, హీరామియా, హరిప్రసాద్, సుబ్బరాయుడు, మైనుద్దీన్, సునీల్, రామ్మోహనరాయుడు, రాజశేఖర్, నారపురెడ్డిలను ఎన్నుకున్నారు.

ఎన్జీవో హోం ఎదుట నూతన జేఏసీ సంఘం ప్రతినిధులు

బ్రహ్మోత్సవాల ఏర్పాట్ల పరిశీలన

ఒంటిమిట్ట, న్యూస్‌టుడే: ఒంటిమిట్ట కోదండ రామాలయంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల నిర్వహణకు చేస్తున్న ఏర్పాట్లలో రాజంపేట డివిజన్ సివిల్ విభాగం కార్యనిర్వాహక సాంకేతిక నిపుణులు సుమతి అధికారులను ఆదేశించారు. ఆలయ కల్యాణ వేదిక ప్రాంగణంలో జరుగుతున్న పనులను గురువారం ఆమె పరిశీలించారు. అనంతరం ఈశాన్య మాట్లాడుతూ ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఇబ్బందులు కల్గకుండా పనులు కల్పించాలన్నారు. క్యూలైన్లు, బారికేడ్లు, గ్యాలరీలను పటిష్ఠంగా ఏర్పాటు చేయాలని తెలిపారు. టెండర్లు దక్కించుకున్న గుత్తేదారులు నాణ్యతా ప్రమాణాలతో సకాలంలో పనులు పూర్తి చేయాలని సూచించారు. డీఈ నాగరాజు, ఏఈ అమరనాథ్ రెడ్డి పాల్గొన్నారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా ట్రాఫిక్ నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించినట్లు సి.ఐ. నరసింహరాజు, ఎస్సైలు శ్రీనివాసు, హారిక తెలిపారు.

బి.మఠంలో ప్రత్యేక పూజలు

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: వీరబ్రహ్మేంద్రస్వామి మఠాధిపతిగా గురువారం వెంకటాద్రిస్వామి పట్టాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. వీరబ్రహ్మేంద్రస్వామి సజీవ సమాధికి ప్రత్యేక పూజలు చేసిన అనంతరం సింహాసనంపై కూర్చొని మఠాధిపతిగా బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమంలో పీఠాధిపతులు శివస్వామి, శివకుమారస్వామి, కృష్ణమాచార్య, ఎమ్మెల్యే సుధాకర్ యాదవ్, తెదేపా జిల్లా అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, తెలంగాణ అసెంబ్లీ మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రి రవీంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, మాజీ ఎంపీ తులసిరెడ్డి, భాజపా జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్బరాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక హోమాలు చేస్తున్న నూతన మఠాధిపతి దంపతులు

ముగిసిన మాజీ సీఎం జగన్ పర్యటన

పులివెందుల, న్యూస్‌టుడే: జిల్లాలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి మూడురోజుల పర్యటన ముగిసింది. ఈ నెల 24న పులివెందులకు చేరుకున్న ఆయన పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం గురువారం ఉదయం 9.20 గంటలకు పులివెందులలోని తన నివాసం నుంచి నెల్లూరు జిల్లాకు రోడ్డు మార్గంలో బయలుదేరి వెళ్లారు. ఆయనకు కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి, పులివెందుల పురపాలక ఛైర్మన్ వరప్రసాద్, వైస్ ఛైర్మన్ మనోహర్‌రెడ్డి వీడ్కోలు పలికారు.

ఎన్‌వోసీ లేకుంటే కేసులు నమోదు చేస్తాం

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా ఉన్న లాడ్జిలు, హోటళ్లు, షాపింగ్‌మాల్స్, సూపర్‌మార్కెట్ల నిర్వాహకులు నిబంధనలు పాటించాలని జిల్లా అగ్నిమాపక అధికారి శరత్‌బాబు సూచించారు. రాజంపేట రైల్వేస్టేషన్ సమీపంలోని ఓ లాడ్జిలో జరిగిన అగ్నిప్రమాద ప్రాంతాన్ని పరిశీలించామన్నారు. లాడ్జి నిర్వాహకులకు ఎన్‌వోసీ లేకపోవడం, నిబంధనలు పాటించకపోవడం వల్ల ప్రమాదం జరిగిందన్నారు. ఎన్‌వోసీ లేకుంటే కేసులు నమోదు చేస్తామని.. లేని వారు వెంటనే అగ్నిమాపక కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

గ్రామాభివృద్ధే సంపూర్ణత 2.0 లక్ష్యం

జమ్మలమడుగు గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, వైద్యం, ఆరోగ్యం, విద్య, వ్యవసాయ రంగాలపై ప్రత్యేక దృష్టి సారించి అభివృద్ధి లక్ష్యంగా సంపూర్ణత అభియాన్ 2.0 కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందని దిల్లీ నుంచి వచ్చిన నీతి ఆయోగ్ అధికారిణి త్రనుమ్ ప్రీత్ కౌర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అధికారులతో ఆమె సమావేశమై అభివృద్ధి పనులు, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు అధికారులు కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో డీఈవో షంషుద్దీన్, డీడీ ఎంహెచ్‌వో గీత, ఎంపీడీవో సయ్యద్ ఉన్నిసా, ఐసీడీఎస్ సీడీపీవో జయమ్మ, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నీతి ఆయోగ్ అధికారిణి త్రనుమ్ ప్రీత్‌కౌర్

భాజపా జిల్లా ఉపాధ్యక్షుడిగా బత్తల

కడప చిన్నచౌకు, న్యూస్‌టుడే: కడపకు చెందిన బత్తల పవన్‌కుమార్ భాజపా జిల్లా ఉపాధ్యక్షుడిగా ఎంపికయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ నియమించినట్లు ఆయన కడపలోని పార్టీ కార్యాలయంలో గురువారం చెప్పారు. జిల్లాలో భాజపా బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకటసుబ్బారెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు.

పవన్‌కుమార్

హత్యకు దారితీసిన భూ తగాదా

రాయచోటి, గాలివీడు, న్యూస్‌టుడే: అన్నమయ్య జిల్లా గాలివీడు మండలం వడిశలవంకపల్లిలో ఈ నెల 17న జరిగిన హత్య కేసును పోలీసులు ఛేదించారు. కేసు వివరాలను రాయచోటి డీఎస్పీ ఎం.ఆర్.కృష్ణమోహన్ వెల్లడించారు. వడిశలవంకపల్లికు చెందిన రామకృష్ణారెడ్డి (62)కి అదే గ్రామంలోని దాయాది అయిన మహేశ్వర్‌రెడ్డికి మధ్య భూ వివాదాలు ఉండేవి. ఈ నేపథ్యంలో రామకృష్ణారెడ్డిని హతమార్చాలని మహేశ్వర్‌రెడ్డి ప్రణాళిక రూపొందించారు. అతనికి వరుసకు బావమరిదైన లోకనాథ్‌రెడ్డి ఇంటికి లింగాల మండలం కర్ణపాపయ్యపల్లెకు చెందిన పెద్దారెడ్డి వచ్చారు. రామకృష్ణారెడ్డి హత్యకు వ్యూహం రచించారు. పెద్దారెడ్డి తన స్నేహితులు ప్రొద్దుటూరు మండలానికి చెందిన కుళాయప్ప, మార్కాపురం జిల్లా కనిగిరి మండలం చాకిరాళ్లకు చెందిన తిరుపతిరెడ్డిలతో మాట్లాడారు. హత్య చేసేందుకు రూ.10 లక్షలకు సుపారీ కుదుర్చుకున్నారు. ఈ నేపథ్యంలో ఈ నెల 16న ఈ ముగ్గురు వడిశలవంకపల్లె లోని మామిడి తోటలో రామకృష్ణారెడ్డిని హత్య చేశారు. మృతుడి భార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు విచారించారు. నిందితులు, హత్యకు సంబంధం ఉన్న పెద్దారెడ్డి, కుళాయప్ప, తిరుపతిరెడ్డి పాటు మహేశ్వర్‌రెడ్డి, విశ్వనాథరెడ్డిలను గురువారం గండిమడుగు వద్ద అరెస్టు చేశారు. రూ.4.50 లక్షల నగదు, హత్యకు ఉపయోగించిన కత్తులు, కారు, ద్విచక్ర వాహనం, అయిదు చరవాణులను స్వాధీనం చేసుకున్నారు. ఈ హత్య కేసులో ఇద్దరు ఇంజినీరింగ్ విద్యార్థులున్నారు.

తిరుమల తిరుపతి దేవస్థానములు : తిరుపతి
డిప్యూటీ కార్యనిర్వహణాధికారి (SKRST) కార్యాలయం, ఒంటిమిట్ట
"టెండరు ప్రకటన"
ROC.No. 93021(31)/13/2026-KRTV SEC-TTD, తేది: 25.02.2026
ఒక (01) సంవత్సర వ్యవధికి అన్నప్రసాదం సెంటర్, ఒంటిమిట్టకు తాజా కూరగాయలు సరఫరా నిమిత్తం వైఎస్ఆర్ కడప జిల్లాలో రిజిస్టర్ అయిన రైతు సంఘాల నుండి సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండరు డాక్యుమెంట్‌ను వెబ్‌సైట్ www.tirumala.orgకి లాగిన్ అయి 28.02.2026 నుండి 10.03.2026 మ. 12.00 గం.వరకు డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును. టెండరు దాఖలుకు చివరి తేది: 10.03.2026 మ.3.00 గం.వరకు. తదుపరి వివరాలకు సంప్రదించండి: ఫోన్ నెం. 9100026277 / 9705710008.
TTD-40021/10/2025-PRO SEC (Adv.No:415), Dt: 26-02-2026 కార్యనిర్వహణాధికారి

గుర్తు తెలియని వాహనం ఢీకొని దుర్మరణం

ఎర్రగుంట్ల: చిలమకూరు ఐసీఎల్ పరిశ్రమ సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొని మాయకుంట్ల నాగరాజు(53) మృతి చెందినట్లు గురువారం ఎర్రగుంట్ల పోలీసులు తెలిపారు. చిలమకూరు జడ్పీ హైస్కూల్ వీధిలో నివాసం ఉండే నాగరాజు కూరగాయల వ్యాపారం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. ఐసీఎల్ పరిశ్రమ సమీపంలో నుంచి కాలినడకన నడుచుకుంటూ వస్తుండగా వాహనం ఢీకొంది. ప్రమాదంలో అతడు మృతిచెందారు.

కొండాపురంలో ఉరేసుకుని బలవన్మరణం

కొండాపురం, న్యూస్‌టుడే: కొండాపురంలోని శాంతినగర్ కాలనీకి చెందిన తిప్పరిపాటి రాజేష్ (41) అలియాస్ లాజర్ ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఎస్సై జయరాములు కథనం మేరకు రాజేష్ 104 అంబులెన్స్ డ్రైవర్‌గా పనిచేసేవారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో మానసిక వేదనతో ఇంట్లో ఉరివేసుకున్నారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్సై తెలిపారు.

ప్రొద్దుటూరులో మహిళ..

ప్రొద్దుటూరు నేరవార్తలు: ప్రొద్దుటూరు పట్టణం హనుమాన్‌నగర్‌కు చెందిన సుబ్బులక్ష్మమ్మ (48) విషద్రావణం తాగి ఆత్మహత్య చేసుకున్నారు. పోలీసుల కథనం మేరకు సుబ్బరాయుడు, సుబ్బులక్ష్మమ్మ దంపతులు బేల్దారి పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ క్రమంలో ఇద్దరూ అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం అర్ధరాత్రి విషద్రావణం తాగారు. కుటుంబ సభ్యులు గమనించి ఆమెను ఆసుపత్రికి తీసుకెళ్లగా చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు.

రిమ్స్ కార్డియాలజిస్ట్‌పై పోలీసులకు ఫిర్యాదు

● ఆయన చేసిన ఎన్టీఆర్ వైద్య సేవ కేసులన్నింటిపై విచారణకు కమిటీ

డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి

ఈనాడు, కడప: కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి కార్డియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్.రాజశేఖర్‌రెడ్డిపై వేటుకు రంగం సిద్ధమైంది. ఎన్టీఆర్ వైద్య సేవ పథకంలో అక్రమాలకు పాల్పడ్డారనే అభియోగాలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కడప రిమ్స్ పోలీసులకు ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు తాజాగా ఫిర్యాదు చేశారు. ఈ మేరకు షేక్ మహమ్మద్ ఆరీఫుల్లా అనే రోగి ద్వారా బండారం బయటపడిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై నలుగురు వైద్యులతో ఏర్పాటు చేసిన కమిటీ బుధవారం విచారణ చేపట్టగా దీనిపై విచారణ నివేదిక ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు గురువారం సమర్పించారు. దీన్ని డీఎంఈతో పాటు కలెక్టర్ శ్రీధర్, ఆరోగ్యశ్రీ ట్రస్టు ఉన్నతాధికారులకు సమర్పించారు. అక్రమం జరిగింది వాస్తవంగా తేల్చుతూ విచారణ కమిటీ నివేదిక ఇచ్చినట్లు తెలిసింది. ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా సమన్వయకర్త బాలాంజనేయులు ఇచ్చిన నోటీసు ఆధారంగా మరో కమిటీని నియమిస్తూ ఆసుపత్రి పర్యవేక్షకులు గురువారం ఉత్తర్వులు జారీ చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank
భారత ప్రభుత్వ రంగ సంస్థ | A Government of India Undertaking
కడప 7 రోడ్స్ బ్రాంచ్ (13190)
సిండికేట్ బ్యాంక్ బిల్డింగ్, 7 రోడ్స్, కడప, వైఎస్ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-516001.

స్థిరాస్తులు అమ్మకానికి వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు, 2002 లోని 8(6) & 9 నిబంధనలతో చదవబడు సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్టు, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకానికి ఇ-వేలం ప్రకటన.

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన కెనరా బ్యాంక్, కడప 7 రోడ్స్ బ్రాంచ్, వారికి ఋణగ్రహీత: M/s జి రఘునాథ రెడ్డి, ప్రాతినిధ్యం వహిస్తున్న: శ్రీ గౌంగల్ రెడ్డి రఘునాథ రెడ్డి (మేనేజింగ్ పార్టనర్), తండ్రి: జి లక్ష్మి రెడ్డి, శ్రీ గంగులయ్య కోవూరు (పార్టనర్), తండ్రి: కె బాలయ్య, హామీదారులు: 1. శ్రీ గౌంగల్ రెడ్డి రఘునాథ రెడ్డి, 2. శ్రీ గౌంగల్ లక్ష్మి రెడ్డి, 3. శ్రీ గంగులయ్య కొవ్వూరు వారు చెల్లించవలసిన బకాయి తేది 31.01.2026 నాటికి రూ. 4,05,79,605.72 (అక్షరాల నాలుగు కోట్ల ఐదు లక్షల డెబ్బై తొమ్మిది వేల ఆరు వందల ఐదు రూపాయలు మరియు డెబ్బై రెండు పైసలు మాత్రమే) + తేది 01.02.2026 నుండి తదుపరి వడ్డీ మరియు ఛార్జీలు మొత్తమును రాబట్టుకొనుటకు కెనరా బ్యాంక్, కడప 7 రోడ్స్ బ్రాంచ్ అధీకృత అధికారిచే నిర్మాణాత్మక స్వాధీనం చేసుకున్న, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఛార్జ్/తనఖాపెట్టిన దిగువ వివరించిన స్థిరాస్తిని తేది 31.03.2026 న "ఎక్కడ ఎలా ఉన్నది" "అక్కడ అలా" మరియు "అక్కడ ఏమున్నదో అది" అనే ప్రాతిపదికన విక్రయించబడునని ప్రజానీకానికి మరియు ముఖ్యంగా పైన తెలిపిన ఋణగ్రహీతలు & హామీదారులకు తెలియజేయడమైనది.

ఇ-వేలం తేది & సమయం: 31.03.2026, ఉ॥ 10.30 గం. నుండి మ॥ 01.30 గం.ల వరకు
(అమ్మకం ముగిసేవరకు ప్రతి 5 నిమిషముల వ్యవధిలో అపరిమిత పొడిగింపుతో)
రిజర్వు ధరలో 10% ధరావత్తు సొమ్మును M/s. పిఎస్‌బి అలియన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (baanknet) పోర్టల్ యొక్క ఇ-వ్యాలెట్‌లో నేరుగా గాని లేదా ధరావత్తును RTGS/NEFT ద్వారా చలాన్‌లోని ఖాతా వివరములకు తేది: 30.03.2026, సా॥ 4.00 గం.ల లోపుగా పొందుపరిచి జమచేయాలి.

ఒకవేళ ఎన్‌కంబ్రెన్స్‌లు ఏమైనా ఉన్నచో వాటితో కలిపి స్థిరాస్తి వివరములు:

ఆస్తి-1 : కడప జిల్లా, కడప రూరల్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్ ఏరియా (ఇంతకుముందు) టి. రామచంద్రపురం గ్రామం వద్ద 1) సర్వే నెం.9/3B నందు విస్తీర్ణం ఎ. 0.72 సెంట్లు, 2) సర్వే నెం.9/4 నందు విస్తీర్ణం ఎ. 1.30 సెంట్లు. తనఖా పెట్టిన ఆస్తి మొత్తం విస్తీర్ణం: ఎ. 2.02 సెంట్లు లేదా 9776.80 చ॥గ॥లు. అమ్మకానికి పెట్టిన విస్తీర్ణం: పైన తెలిపిన మొత్తం విస్తీర్ణంలో ఎ. 1.52 సెంట్లు మాత్రమే ఈ నోటీసు కింద అమ్మకానికి తీసుకురాబడుతున్నాయి, మినహాయించబడిన భాగం: తనఖా పెట్టిన ఆస్తిలో భాగంగా ఎ. 0.50 సెంట్ల విస్తీర్ణం ముందుగా నమోదు చేయబడిన లీజులో ఉంది మరియు ప్రస్తుత అమ్మకంలో చేర్చబడలేదు.
మొత్తం విస్తీర్ణం (ఎ. 2.02 సెంట్లు) హద్దులు : తూర్పు : చెన్నా రెడ్డి గారి భూమి, పడమర : రింగ్ రోడ్డు, ఉత్తరం: జి. రామచందర్ రెడ్డి గారి భూమి, దక్షిణం : జి. ప్రతాప్ రెడ్డి గారి భూమి.
అమ్మకానికి ఉన్న ఆస్తి హద్దులు (ఎ. 1.52 సెంట్లు): తూర్పు: చెన్నారెడ్డి యొక్క భూమి, పడమర: రింగ్ రోడ్ & IOC పెట్రోల్ బంక్, ఉత్తరం: జి. రామ చందర్ రెడ్డి యొక్క భూమి, దక్షిణం: జి. ప్రతాప్ రెడ్డి యొక్క భూమి.
గమనిక: మొత్తం ఎ. 2.02 సెంట్లలో అమ్మకం ఎ. 1.52 సెంట్లకు మాత్రమే పరిమితం చేయబడింది మరియు కొనుగోలుదారుకు ఆ మేరకు మాత్రమే హక్కులు ఉంటాయి. టైటిల్ హోల్డర్: శ్రీ జి రఘునాథ రెడ్డి
రిజర్వు ధర: రూ. 4,41,41,000/- ధరావత్తు సొమ్ము: రూ. 44,14,100/-

ఆస్తి-2 : i: కడప జిల్లా, కడప సబ్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్, గూడూరు గ్రామ పొలం వద్ద భూములు, సర్కార్ పుంజి డి నెం.484 నందు విస్తీర్ణం ఎ. 3.15 సెంటులోని ఎ. 0.06 సెంట్లు ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : గౌంగ్రెడ్డి రామసుబ్బారెడ్డి గారి భూమి 'ఎ' షెడ్యూల్ ఆస్తి, పడమర : రోడ్డు, ఉత్తరం : గౌంగ్రెడ్డి రామచంద్రరెడ్డి గారి భూమి 'డి' షెడ్యూల్ ఆస్తి, దక్షిణం : గౌంగ్రెడ్డి ప్రతాప్‌రెడ్డి గారి భూమి 'బి' షెడ్యూల్ ఆస్తి.
ii: కడప జిల్లా, కడప సబ్ జిల్లా, కడప మున్సిపల్ కార్పొరేషన్, గూడూరు గ్రామ పొలం వద్ద భూములు, హద్దులు:
ఐటమ్ నెం.1 : సర్కార్ పుంజి డి నెం.483 నందు విస్తీర్ణం ఎ. 2.50 సెంటులోని ఎ. 0.27 సెంట్లు ఖాళీ స్థలం. హద్దులు: తూర్పు : గౌంగ్రెడ్డి రామచంద్రరెడ్డి గారి భూమి 'డి' షెడ్యూల్ ఆస్తి, పడమర : రాస్తా, ఉత్తరం : రాస్తా, దక్షిణం : రోడ్డు.
ఐటమ్ నెం.2 : సర్కార్ పుంజి డి నెం.483 నందు విస్తీర్ణం ఎ. 2.50 సెంటులోని ఎ. 0.12 సెంట్లు ఖాళీ స్థలం. హద్దులు : తూర్పు : ఉమ్మడి బావి మరియు భూమి, పడమర : రాస్తా, ఉత్తరం : పాలెంపల్లి గ్రామ పొలంలోని సర్వే నెం.747 నందు భూమి, దక్షిణం : "ఎఫ్" షెడ్యూల్ ఉమ్మడి ఆస్తి. టైటిల్ హోల్డర్: శ్రీ గౌంగల్‌రెడ్డి లక్ష్మి రెడ్డి.
రిజర్వు ధర: రూ. 3,80,00,000/- ధరావత్తు సొమ్ము: రూ. 38,00,000/-

అమ్మకానికి సంబంధించిన సవివరమైన నియమ నిబంధనల కొరకు కెనరా బ్యాంక్ వెబ్‌సైట్ www.canarabank.bank.in లో ఏర్పాటు చేసిన "ఇ-వేలం" లింక్‌ను రిఫర్ చేయండి లేదా కెనరా బ్యాంక్, కడప ప్రాంతీయ కార్యాలయం, అధీకృత అధికారిని ఆఫీసు పనివేళలలో సంప్రదించగలరు. ఫోన్: 79016 26769.
ఇ-వేలం విధానం కొరకు సర్వీసు ప్రొవైడర్‌ను సంప్రదించండి: మెస్సర్స్ పిఎస్‌బి అలయన్స్ (baanknet), వెబ్‌పోర్టల్ https://baanknet.com/ హెల్ప్‌డెస్క్: 8291220220, ఇ-మెయిల్: support.baanknet@psballiance.com.
తేది: 26.02.2026, ప్రదేశం: కడప సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

డబ్బుల విషయమై స్నేహితుల మధ్య ఘర్షణ

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: డబ్బుల విషయమై స్నేహితుల మధ్య గొడవ జరిగిన ఘటన మండల పరిధిలోని గోపవరంలో గురువారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన చిన్నకంబయ్య కూల్‌డ్రింక్ దుకాణాన్ని ప్రారంభించారు. దీంతో పార్టీ ఇస్తానని పిలవడంతో ప్రొద్దుటూరు గోకుల్‌నగర్‌కు చెందిన మహబూబ్ బాషాతో పాటు మరికొందరు స్నేహితులు వెళ్లారు. గతంలో మహబూబ్‌బాషా ఈశ్వర్‌రెడ్డినగర్‌కు చెందిన మహ్మద్‌కు కొంత డబ్బు అప్పుగా.. ఈ విషయం ప్రస్తావనకు వచ్చింది. దీంతో అక్కడున్న స్నేహితులు మహ్మద్‌కు ఫోన్ చేసి అక్కడికి పిలిపించారు. ఈ క్రమంలో డబ్బులు విషయమై మాటామాటా పెరిగి ఐదుగురు స్నేహితులు దాడి చేయడంతో మహబూబ్ బాషా, సుదర్శన్‌లు గాయపడ్డారు. తీవ్రగాయాలైన మహబూబ్‌బాషాను కడప ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లాడ్జిలో అగ్నిప్రమాదం.. ఒకరు మృతి

● అయిదుగురికి గాయాలు

శ్రీనివాసులు (పాతచిత్రం)

రాజంపేట, రాజుపాళెం, న్యూస్‌టుడే: రాజంపేట రైల్వేస్టేషన్ రోడ్డులోని దీప్ లాడ్జిలో బుధవారం అర్ధరాత్రి దాటాక షార్ట్‌సర్క్యూట్‌తో ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. ఈ సమయంలో లాడ్జిలో 39 మంది ఉన్నారు. విద్యుత్తు శాఖ అధికారులు అప్రమత్తమై సరఫరాను పూర్తిగా నిలిపేశారు. ఏఎస్పీ ఆధ్వర్యంలో పోలీసులు అక్కడికి చేరుకున్నారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చేందుకు యత్నించారు. ఈ క్రమంలో పైభాగం గదిలో ఉన్న శ్రీనివాసులు భయపడి బయటకు రావడంతో మంటల నుంచి తప్పించుకోలేక దహనమయ్యారు. లాడ్జిలో మిగిలినవారిని కాపాడేందుకు అగ్నిమాపక, పోలీస్ సిబ్బంది చర్యలు తీసుకున్నారు. గదుల్లో ఉన్నవారు లాడ్జికి ఉన్న మరో మార్గం ద్వారా బయటకు వచ్చారు. అగ్నిప్రమాదం జరిగిన లాడ్జిని గురువారం సబ్‌కలెక్టర్ హెచ్.ఎస్.భావన పరిశీలించారు. ప్రమాదానికి గల కారణాలపై ఆరా తీశారు. ● ప్రమాదంలో మృతి చెందిన ముత్యాలపాటి శ్రీనివాసులు (32) రాజుపాళెం మండలం కొర్రపాడు వాసిగా గుర్తించారు. శ్రీనివాసులు సూపర్ కే ఉద్యోగిగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ క్రమంలో బుధవారం రాత్రి లాడ్జిలో బస చేశారు. అగ్నిప్రమాదం జరగడంతో శ్రీనివాసులు మెట్ల మార్గం ద్వారా వచ్చే ప్రయత్నంలో దహనమయ్యారు.

అగ్నిప్రమాదం జరిగిన ప్రాంతాన్ని పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ భావన

EENADU e Classifieds

BUSINESS SERVICES

పల్లా హాస్పిటల్ 7 రోడ్స్ సర్కిల్, కడప నందు పనిచేయుటకు డ్యూటీ డాక్టర్ (MBBS), స్టాఫ్ నర్స్, OT స్టాఫ్, వార్డ్ బాయిస్, ఆయమ్మలు కావలెను. Contact : 98490 40153.

BUSINESS OFFER

బంగారం,వెండి, డైమండ్స్ బ్యాంక్, ఫైనాన్స్‌లో తాకట్టులో ఉన్నవి మా డబ్బుతో విడిపించికొనబడును. (రిటైర్డ్ పోలీస్ డిపార్ట్మెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెని © 73821 14647

JOBS

Sukun ఫర్నీచర్ నందు పని చేయుటకు లేడీ సూపర్ వైజర్స్ మరియు ఆటో డ్రైవర్ కావలెను. ఆలాంఖాన్ పల్లె, కడప. Cont: 99492 37857.

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్-లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

ఈనాడు క్లాసిఫైడ్స్ 5 లైన్ల ప్రకటన రూ॥ 330/- మాత్రమే
Contact: KDP: 9989997626, 8008514248 PDTR: 8008597620
ప్రకటనలపై జి.ఎస్.టి. 5% అదనం

(c) eenadu

రాజంపేట

•రాజంపేట • బద్వేలు

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

మినీ గోకులం షెడ్డును ప్రారంభిస్తున్న చమర్తి జగన్‌మోహన్‌రాజు

సిద్దవటం: రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని తెదేపా రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి చమర్తి జగన్‌మోహన్‌రాజు అన్నారు. మండలంలోని మూలపల్లె గ్రామంలో రూ.8 లక్షల నిధులతో నిర్మించిన నాలుగు మినీ గోకులం షెడ్లను గురువారం ఆయన ప్రారంభించారు. అర్హులైన రైతులు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో దూదేకుల వెల్ఫేర్, ఫైనాన్స్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టరు వీరభద్రుడు, ఏపీవో నరసింహులు, తెదేపా నాయకులు పాల్గొన్నారు.

ఆన్‌లైన్‌లోనే పన్నుల చెల్లింపు

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: ఇంటి పన్నులు ఆన్‌లైన్‌లో చెల్లించాలని బద్వేలు డివిజనల్ డెవలప్‌మెంట్ అధికారి వెంకటశేషయ్య పట్టణ ప్రజలకు సూచించారు. రంగసముద్రంలో జరుగుతున్న పన్ను వసూలును ఆయన గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. చెల్లింపుదారులు ఇబ్బందులు లేకుండా ఇంటి వద్దనే చరవాణిలో పన్ను చెల్లించవచ్చని తెలిపారు. అనంతరం నూతన విధానంపై వారికి అవగాహన కల్పించారు. మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

అవగాహన కల్పిస్తున్న డీడీవో వెంకటశేషయ్య

మేమున్నాం.. మీకు తోడుగా.. (10 AM to 1 PM)
రాజంపేట : 9441872651
బద్వేలు గ్రామీణ : 8008573493, 8374076144

– న్యూస్‌టుడే, గోపవరం

?: సంగసముద్రంలో మురికి కాలువలు శుభ్రం చేయక చాలా రోజులైంది. దీంతో దుర్వాసన వస్తోంది. - **నరసింహులు, స్థానికుడు**

✓: పారిశుద్ధ్య కార్మికులను పంపి శుభ్రం చేయిస్తాం. - **విజయకుమార్, పంచాయతీ కార్యదర్శి**

?: లక్కవారిపల్లెలో కోతుల బెడద ఎక్కువగా ఉంది. చిన్న పిల్లలు వీధుల్లోకి రావాలంటే భయపడుతున్నారు. - **స్థానికులు, లక్కవారిపల్లె**

✓: కోతులను పట్టించి, వాటిని అడవిలో వదిలిపెట్టడానికి చర్యలు తీసుకుంటాం. - **హసీనా, డిప్యూటీ ఎంపీడీవో, గోపవరం**

సాంకేతిక సమస్యలతో ఆగిన నిత్యావసరాల పంపిణీ

సుండుపల్లి: ప్రభుత్వ చౌకధర దుకాణాల ద్వారా వృద్ధులకు, దివ్యాంగులకు ఇంటి వద్దకే సరకుల పంపిణీ గురువారం ప్రారంభం కావాల్సి ఉండగా.. సుండుపల్లి, వీరబల్లి మండలాల లోని చౌకదుకాణాల్లో సాయంత్రం వరకు కాలేదు. దాంతో పలువురు ఇబ్బందులు పడ్డారు. ఈ విషయమై డీటీ హరిప్రసాద్ దృష్టికి తీసుకెళ్లగా జిల్లాల పునర్విభజన అనంతరం రాయచోటి స్థానంలో సుండుపల్లి, వీరబల్లి మండలాలకు సుండుపల్లిలో గోదాము ఏర్పాటు చేశారని అయితే మిషన్లలో సాంకేతిక సమస్యలు రావడంతో సరఫరా ఆలస్యమైందని తెలిపారు.

రహదారిపై ఇసుక నిల్వలు.. అధికారుల్లో ఏవీ కదలికలు!

ప్రమాదకరంగా ప్రయాణాలు

సిద్దవటం, న్యూస్‌టుడే: సిద్దవటం పరిధిలోని ప్రధాన రహదారులు ప్రమాదకరంగా ఉన్నాయి. నాడు జిల్లా కేంద్రంగా మెలిగిన రోజుల నుంచి ప్రధాన రహదారి విస్తరణకు నోచుకోకపోవడం, పలు చోట్ల మలుపులు ఇరుకుగా మారడంతోపాటు రహదారిపై పేరుకుపోయిన ఇసుక నిల్వలతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి.

ప్రధాన రహదారి పక్కన ఇసుక నిల్వలు

చర్యలు తీసుకుంటాం

ప్రధాన రహదారిని పరిశీలించాం. రహదారికి ఇరువైపుల ఉండే మట్టి, ఇసుక తొలగింపునకు చర్యలు తీసుకుంటాం. పెన్నా వంతెనపై ఉన్న ఇసుకను వంతెన నిర్వహణ కింద సంబంధిత గుత్తేదారుతో తొలగించేందుకు కృషి చేస్తాం. - **రామాంజనేయులు, ఏఈఈ, ఆర్‌అండ్‌బీ, సిద్దవటం**

తరచూ ప్రమాదాలు

● సిద్దవటంలోని గాండ్లపాలెం పరిధిలో కొన్ని నెలలుగా పెన్నానది నుంచి ఇసుక అక్రమ రవాణా సాగుతోంది. దాంతో పలు గ్రామాల నుంచి వచ్చే ట్రాక్టర్ల చోదకులు సిద్దవటం మీదుగా కడప, మాధవరం-1, మరికొన్ని గ్రామాలకు రాకపోకలు సాగిస్తున్నారు. ట్రాక్టర్లు వేగంగా వెళ్లే క్రమంలో వాటి నుంచి ఇసుక జారి రహదారిపై పడుతోంది. ఎగువపేట నుంచి దిగువపేట వరకు పలు చోట్ల మేటలుగా నిల్వ ఉంది. ఎదురుగా భారీ వాహనాలు వచ్చే క్రమంలో ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. గాండ్లపాలెం రహదారిపై పరిస్థితి తీవ్రంగా ఉంది. నడిచి వెళ్లాలన్నా ఇబ్బందికరంగా ఉందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

● సిద్దవటంలోని వంతెనపై ఇసుక పడి అప్రోచ్ వద్దకు చేరింది. వర్షపు నీరు వెళ్లేందుకు వంతెనపై ఏర్పాటు చేసిన రంధ్రాలు పూడిపోయాయి. వంతెన దెబ్బతినే ప్రమాదం ఉందని ప్రజలు పెదవి విరుస్తున్నారు. వంతెనపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

సైబర్ నేరాలపై అవగాహన కల్పిద్దాం

సైబర్ సెక్యూరిటీ పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వీసీ సాయిబాబారెడ్డి తదితరులు

రాజంపేట గ్రామీణ, న్యూస్‌టుడే: గ్రామీణ ప్రజలకు సైబర్ నేరాలు, భద్రతపై అవగాహన కల్పిస్తే ఎంతో మేలు జరుగుతుందని అన్నమాచార్య విశ్వవిద్యాలయ వీసీ సాయిబాబారెడ్డి అన్నారు. కళాశాలలో గురువారం అధ్యాపకులతో కలిసి ప్రిన్సిపుల్స్ ఆఫ్ సైబర్ సెక్యూరిటీ, క్రిప్టోగ్రాఫిక్ టెక్నిక్స్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ ఆధునిక సైబర్ దాడులు- వాటి నివారణ పద్ధతులు వంటి అంశాలను ఈ పుస్తకంలో నమోదు చేశారన్నారు. వీటిని గ్రామీణ ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. రచయిత హరికల, ఫయాజ్ బేగం, భాను, మాధవి ప్రిన్సిపల్ నారాయణ, డీన్ సుబ్బారావు, నాగరాజు పాల్గొన్నారు.

శిథిలావస్థకు చేరినా.. ఉలకరు పలకరు

గోపవరం, న్యూస్‌టుడే: బద్వేలు మార్కెట్ యార్డులో చాలా ఏళ్ల నుంచి రూ.లక్షలు పెట్టి నిర్మించిన గదులు నిరుపయోగంగా మారాయి. వీటిని ఎవరికీ కేటాయించక శిథిలావస్థకు చేరాయి. కనీసం వ్యాపారస్థులకైనా కేటాయిస్తే సరకులు నిల్వ చేసుకోవడానికైనా ఉపయోగపడుతుంది. తద్వారా యార్డుకు కొంతైనా ఆదాయం చేకూరుతుంది. ఇలానే వదిలేస్తే ఇవి కూలిపోతాయని స్థానిక వ్యాపారస్థులు చెబుతున్నారు. ఈ విషయమై మార్కెట్ యార్డ్ సీఈవో మురళీని 'న్యూస్‌టుడే' వివరణ కోరగా ఇటీవలే రెండు గదులు వ్యాపారస్థులకు కేటాయించమని, మిగిలిన వాటిని కూడా అద్దెకు ఇస్తామని తెలిపారు.

బద్వేలు మార్కెట్ యార్డులో నిరుపయోగంగా ఉన్న గదులు

ఉత్సవాలకు సహకారంపై సన్మానం

స్వామి చిత్రపటాన్ని సీఐకి అందజేస్తున్న ఛైర్మన్, ఈవో

సిద్దవటం: జిల్లాలో ప్రముఖ శైవ క్షేత్రమైన నిత్యపూజాస్వామి కోనలో శివరాత్రి ఉత్సవాలకు సహకరించిన అధికారులకు గురువారం ఆలయ నిర్వాహకులు ప్రసాదాలు అందజేశారు. ఒంటిమిట్ట సీఐ నరసింహారాజు, సిద్దవటం తహసీల్దార్ తిరుమలబాబు, ఎస్సై హారిక, అటవీ అధికారిణి కళావతి ఆలయ సహాయ కమిషనర్ రాజేంద్రప్రసాద్, ఛార్జ్ ఈవో శ్రీధర్ జ్ఞాపికలు ఇచ్చి సన్మానించారు.

ఫార్మర్ రిజిస్ట్రీతో ప్రభుత్వ పథకాలు

వీరబల్లి: రైతులకు ఫార్మర్స్ రిజిస్ట్రేషన్‌తో ప్రభుత్వ పథకాలు అందుతాయని ఏవో స్వాతి గురువారం తెలిపారు. రైతులు స్థానిక ఆర్ఎస్కేలను సంప్రదించాలని కోరారు. మండలంలో 2,355 మంది మాత్రమే చేసుకున్నారన్నారు.

వైభవం.. వేంకటేశుని బ్రహ్మోత్సవం

లక్ష్మీపాళెం: అలంకరణలో స్వామివారు

బద్వేలు, న్యూస్‌టుడే: లక్ష్మీపాళెంలో శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. వాసుదేవ పుణ్యాహవాచనం, అంకురార్పణ, వాస్తు, సుదర్శన హోమం తదితర పూజలు వేదమంత్రాల ఆధ్వర్యంలో కనుల పండువగా జరిగాయి. నూతన రథ మహా సంప్రోక్షణ, యంత్ర స్థాపన నిర్వహించారు. దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జరిగే ఉత్సవాల్లో భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేశారు.

ప్రారంభమైన ప్రతిష్ఠా మహోత్సవం

కాశినాయన: ప్రసిద్ధ జ్యోతి క్షేత్రంలో జ్యోతి నరసింహస్వామి పునః ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు గోపూజ, గణపతి పూజ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మూడు రోజుల పాటు జరిగే కార్యక్రమాలకు ఉప్పలూరు గ్రామానికి చెందిన రజనీకాంత్‌రెడ్డి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు

ఒంటిమిట్ట: మండలంలోని రాచగుడిపల్లెలో అనంతపురం గంగమ్మతల్లికి గ్రామస్థులు బోనాలు సమర్పణ నిర్వహించారు. ఆలయ సన్నిధిలో మహిళలు పొంగళ్లు వండి అమ్మకు సమర్పించారు. అనంతరం దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

ఆలయ ఆవరణలో పొంగళ్లు చేస్తున్న భక్తులు

వేడుకగా యల్లమ్మ తిరునాల

సుండుపల్లి: కోలాటం చేస్తున్న చిన్నారులు

సుండుపల్లి: చెన్నంశెట్టిపల్లిలో యల్లమ్మ తిరునాల వేడుకగా ముగిసింది. బుధవారం రాత్రి అమ్మవారి గ్రామోత్సవం, చాందినీబండ్ల ఉత్సవం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. గురువారం ఉదయం అమ్మవారికి బోనాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతే ముఖ్యం

సుండుపల్లి, న్యూస్‌టుడే: పరిసరాల పరిశుభ్రతే ముఖ్యమని రాయవరం వైద్యాధికారి శేఖర్‌రెడ్డి అన్నారు. మండలంలోని దిన్నెలలో గురువారం ఆయన వైద్యశిబిరం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం, ఆకలి మందగించడం వంటి లక్షణాలు ఉంటే ప్రభుత్వ ఆసుపత్రిని సంప్రదించాలని సూచించారు. అనంతరం మందులు అందజేశారు. ఎంఎల్‌హెచ్‌పీ వీరనారాయణ, హెల్త్‌సూపర్‌వైజర్ సుగుణ, సీహెచ్‌వో ప్రమీలత, సాల్మోహన్, ఏఎన్ఎం సౌజన్య, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

మరుగుదొడ్ల ఏర్పాటుకు వినతి

పోరుమామిళ్ల: పోరుమామిళ్ల పంచాయతీలో సులభ్‌కాంప్లెక్స్ ఏర్పాటు చేయాలని సీపీఎం మండల కార్యదర్శి భైరవప్రసాదు కోరారు. ఈ మేరకు ఆ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గురువారం ఎంపీడీవో ఉపేంద్రరెడ్డికి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వ కార్యాలయాలు అన్నీ ఒకే చోట ఉండటంతో వివిధ ప్రాంతాల నుంచి నిత్యం ప్రజలు వస్తుంటారన్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో వారు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. నాయకులు సోమయ్య, పకాష్, రవి, అలీ తదితరులు పాల్గొన్నారు.

పాల సేకరణ కేంద్రాల తనిఖీ

రాజంపేట: పట్టణంలోని పాలసేకరణ కేంద్రంతో పాటు వాహనాల్లో తీసుకెళ్లే పాలను గురువారం పశుసంవర్ధకశాఖ వైద్యాధికారిణి భాగ్యవతి పరిశీలించారు. శాంపిల్స్‌ని సేకరించారు. పాలసేకరణ కేంద్రాల్లో శుభ్రత పాటించాలని, కల్తీకి అవకాశం లేకుండా పాలసేకరణ, విక్రయం జరగాలని నిర్వాహకులకు సూచించారు. నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వరదయ్య, ల్యాబ్ టెక్నీషియన్ అహ్మద్, లైవ్‌స్టాక్ అసిస్టెంట్ మణి పాల్గొన్నారు.

నేటి నుంచి ఆలయ వార్షికోత్సవం

ముదుంపాడు(సుండుపల్లి): ఆరోగ్యపురం ఎస్టేట్ కాలనీ, పరికిబండ బీటీకే కాడలో ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయ వార్షికోత్సవం శుక్ర, శనివారాల్లో నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు తెలిపారు. శుక్రవారం ఉదయం గణపతి, ఆలయ శుద్ధి, హోమం, స్వామివారి అర్చన కార్యక్రమాలు.. శనివారం అభిషేకం, కల్యాణం జరుగుతాయన్నారు.

అనంతపురం ఐసీడీఎస్ పీడీగా బద్వేలు సీడీపీవో

జిల్లా సచివాలయం: అనంతపురం ఐసీడీఎస్ సంచాలకులుగా శ్రీదేవి నియమితులయ్యారు. బద్వేలు ఐసీడీఎస్ సీడీపీవోగా ఉన్న శ్రీదేవికి అదనపు బాధ్యతలు అప్పగించారు. ఆమె గురువారం అనంతపురం పీడీగా బాధ్యతలు చేపట్టారు.

అపరిశుభ్రం..వ్యాధుల భయం

మండల కేంద్రంలోని కృష్ణానగర్, ఆనందనగర్, సాయన్నగారిపల్లి మధ్యలో వెళ్తున్న చాకిరేవువంక ప్లాస్టిక్ వ్యర్థాలు, కంపచెట్లతో నిండి అపరిశుభ్రంగా మారింది. ఆ ప్రాంతమంతా దోమలకు నిలయంగా మారుతోంది. దీంతో స్థానికులు జ్వరాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై సుండుపల్లి పంచాయతీ ప్రత్యేక అధికారి సురేష్‌బాబును 'న్యూస్‌టుడే' వివరణ కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. - **న్యూస్‌టుడే, సుండుపల్లి**

పెచ్చులూడుతున్నా.. పట్టించుకోరేం?

మండలంలోని పెన్నవారిపల్లి ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారింది. ఈ భవనం నిర్మించి ఏళ్లు గడవడంతో.. లోపలి భాగం పెచ్చులూడిపోతోంది. వర్షాకాలంలో లోపలి భాగం లీకేజీ అవుతోంది. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇబ్బందులు పడుతున్నారు. నూతనంగా పాఠశాల భవనం మంజూరు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పోరుమామిళ్ల**

చోదకా జరభద్రం

మండలంలోని కమ్మపాలెం-జంగాలపల్లె మార్గంలో కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. మూడేళ్ల కిందట భారీ వాహనాల రాకపోకలతో కుంగిపోయింది. అధికారులు తాత్కాలిక మరమ్మతులతో సరిపెట్టారు. పూర్తి స్థాయి నిర్మాణం చేపట్టక పోవడంతో రాకపోకలకు స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. రక్షణ గోడలు లేకపోవడంతో ఎవరైనా అదుపుతప్పి కిందపడే ప్రమాదం ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, సిద్దవటం**

వంతెనపై ఏదీ పచ్చదనం

రాజంపేటలోని రైల్వే వంతెనపై పచ్చదనం కనుమరుగైంది. గతంలో కుండీల్లో ఆహ్లాదం కోసం ఏర్పాటు చేసిన మొక్కలు పట్టించుకోకపోవడంతో ఎండిపోయాయి. దాంతో ఈ పరిస్థితి నెలకొంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి మొక్కలు ఏర్పాటు చేయాలని ప్రయాణికులు కోరుతున్నారు. - **ఈనాడు, కడప**

పాఠశాలకు విరాళం

పొలిమేరపల్లి(సుండుపల్లి): స్థానిక బి.జి.రాచపల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో వాటర్‌ప్లాంట్ ఏర్పాటు కోసం రాయవరం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు ఎన్.వెంకటసిద్దయ్య, నాగేశ్వరమ్మ దంపతులు గురువారం రూ.10వేలు విరాళంగా అందజేశారు. అనంతరం పది విద్యార్థులకు పరీక్షా సామగ్రిని పంపిణీ చేశారు. హెచ్ఎం జయచంద్ర, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మత్తు పదార్థాల జోలికి వెళ్లొద్దు

కళాశాలలో మాట్లాడుతున్న పట్టణ సీఐ రామకృష్ణ

బద్వేలు, న్యూస్‌టుడే: యువత మత్తు పదార్థాల జోలికెళ్లి, భవిష్యత్తును కోల్పోవద్దని పట్టణ సీఐ రామకృష్ణ కోరారు. స్థానిక రాచపూడి నాగభూషణం డిగ్రీ పీజీ కళాశాలలో గురువారం డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ సీతారామిరెడ్డి, ఎస్సై సతీష్, డాక్టర్ సుమన్, కళాశాల ప్రిన్సిపల్ వినోద్, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

సిద్దవటం: కడప-చెన్నై జాతీయ రహదారిపై గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బాబు అనే వ్యక్తి తీవ్రంగా గాయపడ్డారు. పెనగలూరు మండలం ఎన్ఆర్ పురం ప్రాంతానికి చెందిన బాబు తన స్వగ్రామం నుంచి కడపకు ద్విచక్రవాహనంపై బయలు దేరారు. ఆయన భాకరాపేట వద్దకు రాగానే ఎదురుగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొంది. తీవ్రంగా గాయపడిన అతన్ని స్థానికులు 108లో కడప రిమ్స్‌కు తరలించారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై హారిక తెలిపారు.

దుప్పి మాంసం విక్రేతల అరెస్ట్

గోపవరం, బద్వేలు: దుప్పి మాంసం విక్రయిస్తున్న ఇద్దరిని బద్వేలు అటవీ శాఖ అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి ఒకటిన్నర కేజీ మాంసం స్వాధీనం చేసుకున్నారు. ఎఫ్ఆర్వో నయీం అల్లీ వివరాల మేరకు గోపవరం మండలం అడుసువారిపల్లెలో వన్య ప్రాణుల మాంసం విక్రయాలు జరుపుతున్నట్లు సమాచారం మేరకు ఆయన సిబ్బందితో పలు ఇళ్లల్లో సోదాలు చేపట్టారు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన సుబ్బారెడ్డి, చిన్నయ్య వద్ద మాంసం పట్టుపడినట్లు తెలిపారు. వారిద్దరిపై వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి బద్వేలు న్యాయస్థానంలో హాజరు పరిచినట్లు వివరించారు.

ఇనుప గొట్టాల చోరీ

అట్లూరు: అట్లూరు రెవెన్యూ పరిధిలోని గాజులోళ్ల బావి సమీపంలో గుర్తుతెలియని వ్యక్తులు బుధవారం రాత్రి వ్యవసాయ మోటరు వద్ద ఉన్న ఇనుప గొట్టాల చోరీకి పాల్పడ్డారు. రైతు పుల్లారెడ్డి పొలంలో వ్యవసాయ మోటారుకు మరమ్మతులు చేయించేందుకు పైపులు బయటికి తీశారు. చీకటి కావడంతో పైపులు అక్కడే వదిలి వెళ్లారు. గుర్తించిన దుండగులు రాత్రికి రాత్రే చోరీ చేశారు. దీంతో రైతు గురువారం పోలీసులను ఆశ్రయించారు.

చలో విజయవాడ జయప్రదానికి వినతి

సిద్దవటం, న్యూస్‌టుడే : సమగ్ర శిక్షాలో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్స్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి మార్చి 6న చేపట్టనున్న చలో విజయవాడ కార్యక్రమానికి ఉద్యోగులు తరలిరావాలని ఆ సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ ఓ ప్రకటనలో కోరారు. ఈ మేరకు స్థానిక ఎమ్మార్సీలో ఎంఈవోలు నాగరత్నమ్మ, అరుణలకు గురువారం వినతి పత్రం అందజేశారు. ఉద్యోగులకు ఎంటీఎస్, ఉద్యోగ విరమణ వయసు 62 సంవత్సరాలు, పీఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, క్రమబద్ధీకరణ సమస్యలు పరిష్కరించడానికి కార్యక్రమం చేపడుతున్నామన్నారు.

పోషణ్ వాటిక.. పోషకాల బాట

విస్తరిస్తే మరింత ప్రయోజనం

పోరుమామిళ్ల, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల ద్వారా గర్భిణులు, బాలింతలు, చిన్నారులకు పోషకాహారం అందించేందుకు కూటమి ప్రభుత్వం పోషణ్ వాటిక పథకాన్ని ప్రారంభించింది. అంగన్‌వాడీ కేంద్రాల దగ్గరే సేంద్రియ ఎరువులతో ఆకుకూరలు, కూరగాయలు పండించి.. అందజేస్తోంది. దాంతో ఎంతో ఉపయోగకరంగా మారడంతో మరిన్ని కేంద్రాలకు విస్తరించాలని పలువురు బాలింతలు, గర్భిణులు కోరుతున్నారు.

● పోరుమామిళ్ల ప్రాజెక్టు పరిధిలో కాశినాయన, కలసపాడు, పోరుమామిళ్ల మండలాలు ఉన్నాయి. వీటి కింద 168 అంగన్‌వాడీ కేంద్రాలు ఉండగా.. 0-3 లోపు పిల్లలు 2,800, 3-6 వయస్సులోపు 2,303 చిన్నారులు, 600 మంది గర్భిణులు, బాలింతలు 559 మంది ఉన్నారు. ప్రస్తుతం 84 కేంద్రాలలో పరిధిలో అమలవుతోంది. ఈ ఆహారంతో రక్తహీనతలు అధిగమించేందుకు ఉపయోగకరంగా ఉంటుంది.

పోరుమామిళ్లలో పోషణ వాటికను పరిశీలిస్తున్న సీడీపీవో జమీలాబీ

సేంద్రియ ఎరువులు వినియోగిస్తాం

అంగన్‌వాడీ పరిధిలో విశాలమైన స్థలంలో అన్ని రకాల ఆకుకూరలు, కూరగాయలను సాగు చేస్తున్నాం. గ్రామం పరిధిలో దొరికే సేంద్రియ ఎరువులను మాత్రమే వినియోగిస్తాం. ఐసీడీఎస్ సీడీపీవో విత్తనాలు సరఫరా చేశారు. క్రిమిసంహారక మందులు ఉపయోగించం. వీటిని తినడంతో ఆరోగ్యంగా ఉంటారు. - **శ్రీదేవి, అంగన్‌వాడీ కార్యకర్త**

పోషకాహారం అందిస్తున్నాం

పోరుమామిళ్ల ప్రాజెక్టు పరిధిలో 84 కేంద్రాల్లో సాగు చేస్తున్నారు. ఈ విధానంతో ఆరోగ్యకరమైన ఆహారం అందించడానికి వీలుంటుంది. వీటితో రక్తహీనత అధిగమించవచ్చు. - **జమీలాబీ, సీడీపీవో, పోరుమామిళ్ల**

సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

రాజంపేట, న్యూస్‌టుడే: రాష్ట్ర సచివాలయంలో గురువారం రైల్వేకోడూరు, రాజంపేట ప్రాంతాలకు చెందిన 14 మంది బాధిత లబ్ధిదారులకు రూ.6,49,171 విలువ చేసే చెక్కులను రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ అందజేశారు. తమ ప్రాంత బాధిత ప్రజలకు సీఎం సహాయ నిధి నుంచి సాయం అందించడం సంతోషంగా ఉందని భాజపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగోతు రమేష్‌నాయుడు తెలిపారు.

ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత ప్రవేశాలకు ఆహ్వానం

వీరబల్లి, న్యూస్‌టుడే: విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రైవేట్ పాఠశాలల్లో కల్పించే 25 శాతం సీట్లకు ఉచిత ప్రవేశాల ప్రక్రియ ప్రారంభమైనట్లు ఎంఈవోలు వీరనాగయ్య, కృష్ణయ్యలు తెలిపారు. మండలంలో గురువారం నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. మండల పరిధిలోని ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతికి అర్హులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మార్చి 10వ తేదీ వరకు గడవు ఉందని తెలిపారు. గ్రామ వార్డు సచివాలయాలు లేదా ఆన్‌లైన్‌లో చేసుకోవచ్చని వివరించారు.

సుండుపల్లి: ప్రైవేటు పాఠశాలల్లో ఒకటో తరగతి ప్రవేశానికి అర్హత ఉన్నవారు దరఖాస్తులు చేసుకోవాలని ఎంఈవోలు వెంకటేశునాయక్, రవీంద్రనాయక్‌లు కోరారు. ఈ సందర్భంగా వాటికి సంబంధించిన పోస్టర్లను వారు ఆవిష్కరించారు. మార్చి పదో తేదీలోగా అర్హులు సచివాలయాలను సంప్రదించాలని సూచించారు. పేద విద్యార్థులు ఉచిత విద్య అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

ఆయుష్ పోస్తున్నారు!

సిద్దవటం, న్యూస్‌టుడే : స్థానిక ప్రభుత్వ ముప్పై పడకల ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న ప్రభుత్వ ఆయుర్వేద (ఆయుష్) ఆసుపత్రి భవనాలకు రూ.30 లక్షలతో మరమ్మతు పనులను నిర్వహిస్తున్నారు. ఆసుపత్రి ఆవరణంలో రూ.6 కోట్లతో నిర్మించిన నూతన భవనాల్లోకి ముప్పై పడకల ప్రభుత్వ ఆసుపత్రిని మూడేళ్ల కిందట మార్చారు. పాత భవనాలు ఖాళీగా ఉండడంతో వాటిని ప్రభుత్వ ఆయుర్వేద (ఆయుష్) ఆసుపత్రిగా మార్చారు. కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.30 లక్షల నిధులు మంజూరు కావడంతో మరమ్మతు పనులు చేపడుతున్నారు. ఈ సందర్భంగా వైద్య, ఆరోగ్యశాఖ ఇంజినీరింగ్ విభాగం ఏఈ సునీల్ మాట్లాడుతూ నిధులతో కిటికీలు, బాత్‌రూమ్‌లు, శ్లాబ్‌పైన కాంక్రీట్, ఎలక్ట్రికల్, రంగులు, మరికొన్ని రకాల పనులు చేయిస్తున్నామన్నారు. పనులు గడువు లోగా పూర్తి చేయిస్తామని ఆయన తెలిపారు.

మరమ్మతులు చేస్తున్న ఆసుపత్రి భవనం

రాయితీపై ఫ్రూట్ కవర్లు

సుండుపల్లి, న్యూస్‌టుడే: మామిడి కాయలను కీటకాల నుంచి రక్షించుకునేందుకు ఉద్యానశాఖ తరపున 50శాతం రాయితీపై ఫ్రూట్ కవర్లు పంపిణీ చేయనున్నట్లు ఉద్యానాధికారి వనిత గురువారం తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుండుపల్లి పరిధి ఈడిగపల్లి రైతు సేవాకేంద్రంలో ఫ్రూట్‌కవర్లు అందుబాటులో ఉన్నాయని, వీటితో నాణ్యమైన ఉత్పత్తులు పొందాలని సూచించారు.

(c) eenadu

ప్రొద్దుటూరు

● ప్రొద్దుటూరు ● జమ్మలమడుగు ● మైదుకూరు

అభివృద్ధి పనుల పరిశీలన

రోడ్డు నిర్మాణ పనులు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే వరదరాజులురెడ్డి, నాయకులు

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: పట్టణంలో జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులను గురువారం ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి పరిశీలించారు. రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద రోడ్డు నిర్మాణ పనుల్లో తగిన సూచనలు చేశారు. రోడ్లు విస్తారంగా ఉన్నప్పుడే సౌకర్యవంతమైన, ప్రమాదరహిత ప్రయాణానికి అవకాశం ఉంటుందన్నారు. కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి జరుగుతూనే ఉంటుందని ప్రజలు అండగా ఉండాలన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ మాజీ సభ్యుడు తోట మహేశ్వరరెడ్డి, నాయకులు నంద్యాల ఆనంద్ భార్గవ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గురుకుల ప్రవేశాలకు పరీక్ష 1న

రాజుపాళెం: వెల్లాల బీఆర్ అంబేడ్కర్ గురుకుల పాఠశాలలో మార్చి 1న 5వ తరగతి, ఇంటర్‌లో చేరేందుకు ప్రవేశ పరీక్ష నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ తులశమ్మ తెలిపారు. 6వ తరగతి నుంచి 10వ తరగతి వరకు మిగులు సీట్ల భర్తీకి ప్రవేశ పరీక్ష ఉంటుందని వివరించారు.

మేమున్నాం.. మీకు తోడుగా..

(10 AM to 1 PM)
ప్రొద్దుటూరు : 9966349431
జమ్మలమడుగు : 9494294241
మైదుకూరు : 8008573447

స్పందించారు.. పరిష్కరించారు

- మైదుకూరు మండలం నొస్సుమోరిపల్లెలో మురుగు రోడ్డుపై పారుతోందని ఈ నెల 23న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన పంచాయతీ కార్యదర్శి మస్తాన్ చర్యలు తీసుకున్నారు.
- నొస్సుమోరిపల్లెలో పలుచోట్ల వీధి దీపాలు లేకపోవడంపై ఈ నెల 25న సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు చర్యలు తీసుకున్నారు. - న్యూస్‌టుడే, మైదుకూరు
- ప్రొద్దుటూరు పట్టణం రంగయ్యగారిపల్లెవీధిలో తాగునీటి కుళాయి వాల్వ్ లీకవుతోందని మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా సమస్య ఈ నెల 26న సమస్య ప్రచురితమైంది. పురపాలక ఏఈ సురేంద్రనాథరెడ్డి చర్యలు తీసుకుని సీల్ వేయించారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు పట్టణం
- తిమ్మాపురంలో కొన్ని విద్యుత్తు వీధి దీపాలు వెలగడం లేదని ఈ నెల 24న మేమున్నాం మీకుతోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన అధికారులు దీపాలు వెలిగేలా చర్యలు తీసుకున్నారు.
- చక్రాయపేటపల్లెలోని కొన్ని ప్రాంతాల్లో చెత్త పేరుకుపోయిందని ఈ నెల 24న మేమున్నాం..మీకుతోడుగాలో భాగంగా సమస్య ప్రచురితమైంది. స్పందించిన సచివాలయ సిబ్బంది పారిశుద్ధ్య పనులు చేయించారు. - న్యూస్‌టుడే, కొండాపురం

స్వచ్ఛ రథాల ప్రారంభం

జెండా ఊపి వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు, ఖాజీపేట, న్యూస్‌టుడే : స్వచ్ఛరథాలను గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రారంభించారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో మైదుకూరు, ఖాజీపేట మండలాల స్వచ్ఛ రథాలకు పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఇంటిలోని వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ పడేయకుండా వాటిని స్వచ్ఛరథాల నిర్వాహకులకు అందించడం ద్వారా ఇంటికి అవసరమైన కొన్ని రకాల వస్తువులను పొందవచ్చని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజనల్ అధికారి మైథిలి, కమిషనర్ వై.రంగస్వామి, మైదుకూరు ఇన్‌ఛార్జి ఎంపీడీవో నాగేంద్రబాబు, ఖాజీపేట ఎంపీడీవో దివిజా సంపతి, ఏవో వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో శివపార్వతుల కల్యాణం

చాపాడు, న్యూస్‌టుడే: చాపాడు మండలం నక్కలదిన్నెలో నూతనంగా నిర్మించిన గణపతి, సుబ్రహ్మణ్యస్వామి, శివపార్వతుల శిఖర ధ్వజ సహిత నవగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఘనంగా జరిగాయి. గురువారం శివపార్వతుల కల్యాణంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. చెక్క భజనలు, కోలాట నృత్యాలు ఆకట్టుకున్నాయి. అన్నదానం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే రఘురామిరెడ్డి, వైకాపా రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి స్థానిక నేతలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

● **ఆకట్టుకున్న ఎడ్ల బండలాగుడు ప్రదర్శన:** వేడుకల్లో భాగంగా ఎండ్లతో బండలాగుడు ప్రదర్శన నిర్వహించారు. ఇందులో నంద్యాల జిల్లాకు చెందిన మహిమున్నా, చెన్నూరు మండలం ఓబులంపల్లికి చెందిన సతీష్‌కుమార్‌రెడ్డి, అనంతపురం జిల్లా అక్కంపల్లికి చెందిన ఇంద్రారెడ్డి, వేముల మండలం గంగోరిపల్లె అశ్విత్‌రెడ్డి, అట్లూరు మండలం కొనరాజుపల్లికి చెందిన ఎడ్లు వరుస స్థానాల్లో నిలవగా నిర్వాహకులు వారికి బహుమతులు అందజేశారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

పూజలకు హాజరైన భక్తులు

మైనరూ.. బండి యమ డేంజరు

ప్రొద్దుటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పట్టుమని పదేళ్లు కూడా నిండని బాలలు ద్విచక్రవాహనాలు నడుపుతున్నారు. ప్రధాన రహదారులపై రయ్ మంటూ దూసుకెళ్తున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించలేక అదుపు తప్పి పడిపోతున్నారు. ఈ తరహా ప్రమాదాలతో ప్రాణాలు కోల్పోతున్నారు. మరి కొందరు తీవ్రగాయాలతో ఆసుపత్రులపాలవుతున్నారు. మైనర్లు తమ డ్రైవింగ్‌తో ఇతరులకూ నష్టం చేకూరుస్తున్నారు. ఎలాంటి అవగాహన లేకపోయినా సరదా కోసం బైకులు నడుపుతూ ప్రమాదాల బారిన పడుతున్న ఘటనలు ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, మైదుకూరు నియోజకవర్గాల వ్యాప్తంగా జరుగుతున్నాయి.

● చాలా మంది మైనర్లు పాఠశాలలకు బైక్‌లపై రాకపోకలు సాగిస్తున్నారు. పలు సందర్భాల్లో ప్రమాదాలకు గురవుతున్నారు. కొంతమంది ర్యాష్ డ్రైవింగ్ చేస్తున్నారు. ఒకే వాహనంపై ముగ్గురు చొప్పున వేగంగా ప్రయాణిస్తూ, సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నారు. అర్ధరాత్రి సమయాల్లో కేకలు వేస్తూ ప్రమాదకర విన్యాసాలు చేస్తున్నారు. మందలించాల్సిన తల్లిదండ్రులు సైతం వారిని వెనుకేసుకొస్తున్నారు.

వాహనం ఇచ్చిన వారిపై కేసులు

● మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని ఇప్పటికే పోలీసులు పలు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. తల్లిదండ్రులను సైతం పిలిపించి కౌన్సెలింగ్‌తో పాటు జరిమానా విధించినా ఫలితం లేదు. 18 ఏళ్లు నిండిన వారు లైసెన్స్ తీసుకుని వాహనాలు నడపాల్సి ఉంటుంది. మైనర్లు నడిపే సమయంలో ఏదైనా ప్రమాదాలు జరిగితే వాహన యజమానిపై కేసులు నమోదు చేసే అవకాశం ఉంది. వారి లైసెన్సు సైతం రద్దు అవుతుందని పోలీసులు చెబుతున్నారు.

మైనర్లకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

● ద్విచక్ర వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు గురవుతున్న మైనర్లు

● ప్రొద్దుటూరు పట్టణం కొర్రపాడు రోడ్డులో గతేడాది బాలుడు (15) బైక్‌లో వెళ్తుండగా ఎదురుగా సైకిల్ రావడంతో తప్పించే క్రమంలో అదుపుతప్పి కిందపడ్డాడు. తీవ్ర గాయాలతో మృత్యువాతపడ్డాడు.

● వారం రోజుల కిందట ఖాజీపేట మండలానికి చెందిన పదోతరగతి బాలుడు ప్రొద్దుటూరులో బైక్‌లో వెళ్తుండగా లారీ చక్రాల కింద పడి ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోయాడు.

● మూడు రోజుల క్రితం జమ్మలమడుగు రోడ్డులో ముగ్గురు మైనర్లు బైక్‌లో వెళ్తుండగా ఎదురుగా బస్సు రావడంతో అదుపు చేయలేక రోడ్డు పక్కకు పడిపోయారు. చిన్నపాటి గాయాలతో బయటపడ్డారు.

● ప్రొద్దుటూరులోని మోడంపల్లి బైపాస్ రోడ్డులో ఓ బాలుడు సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వేగంగా నడుపుతూ అదుపు చేయలేక కిందపడడంతో గాయాలయ్యాయి.

ఇటీవల లారీ చక్రాల కింద పడి మృతి చెందిన బాలుడు

అందుబాటులో మందుల పంపిణీ కేంద్రం

ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలో వైద్యం తర్వాత మందులు తీసుకునేందుకు ఏర్పాటు చేసిన మూడు కౌంటర్లలో ఓ దానిని మూసి వేయడంపై ఈ నెల 20న 'వైద్యమందినా మందులకు తిప్పలే' అనే శీర్షిక చిత్ర కథనం ప్రచురితమైంది. స్పందించిన ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆనంద్‌బాబు మూసివేసిన మందుల కౌంటర్ తెరిపించారు. - న్యూస్‌టుడే, ప్రొద్దుటూరు వైద్యం

సీఎంఆర్ఎఫ్ చెక్కుల అందజేత

మైదుకూరు, న్యూస్‌టుడే : ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మైదుకూరు నియోజకవర్గంలోని 39 మందికి రూ.29,35,108 మంజూరైంది. గురువారం రాత్రి బాధిత కుటుంబ సభ్యులకు చెక్కులతోపాటు పత్రాలను ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ప్రొద్దుటూరులోని క్యాంపు కార్యాలయంలో అందజేశారు.

పగలే వెలుగుతున్న ఎల్ఈడీ దీపాలు

విద్యుత్తు దీపాలు పగలు, రాత్రి అనే తేడా లేకుండా నిరంతరం వెలుగుతూనే ఉన్నాయి. ఈ పరిస్థితి మైదుకూరులో నెలకొంది. పట్టణ పరిధిలోని సాయినాథ్ పురం, వాసవీనగర్ ప్రాంతాల్లోని వీధుల్లో ఎల్ఈడీ దీపాలు పగలే వెలుగుతున్నాయి. ఉదయం 11 గంటల సమయంలోనూ వెలుగులు విరజిమ్ముతున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి విద్యుత్ వృథాను అరికట్టాలని మైదుకూరు పట్టణ ప్రజలు కోరుతున్నారు. - న్యూస్‌టుడే, మైదుకూరు గ్రామీణ

స్వచ్ఛ సంకల్పానికి తూట్లు

ప్రభుత్వం రూ. లక్షలు వెచ్చించి చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్మాణం చేపట్టారు. అయితే గ్రామాల్లో వీటిని వినియోగించడం లేదు. మండలంలోని 15 గ్రామాల్లో నిర్మించిన కేంద్రాలు వినియోగంలో లేవు. దీంతో పాతకట్టడం అధ్వానంగా మారి చెత్తా చెదారం, వ్యర్థాలు ఎక్కువడంతో అక్కడ దర్శనమిస్తున్నాయి. - న్యూస్‌టుడే, రాజుపాళెం

రోడ్డెక్కాలన్నా.. దిగాలన్నా పాట్లు

చాపాడు మండలం రాజుకొట్టాలకు వెళ్లే దారి ప్రవేశం వద్ద అప్రమత్తంగా లేకపోతే వంక, కేసీ కాలువలోకి పడిపోయే ప్రమాదం ఉంది. హుబ్లీ-కృష్ణపట్నం జాతీయ రహదారి సర్వీసు రోడ్డు నుంచి రాజకోటకు వెళ్లే దారి కొంత భాగం అభివృద్ధికి నోచుకోలేదు. ప్రయాణికులు కిందకు దిగి ఆటోను తోసే పరిస్థితి కనిపిస్తోంది. - న్యూస్‌టుడే, మైదుకూరు

నిరుపయోగంతో ఇక్కట్లు

జమ్మలమడుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో రైతుల కోసం నిర్మించిన విశ్రాంతి భవనం నిరుపయోగంగా మారింది. ఏళ్లుగా వినియోగించక పోవడంతో శిథిలావస్థకు చేరింది. మార్కెట్‌కు వచ్చే రైతులు కొద్దిసేపు సేద తీరేవారు. ఇక్కడ ఇటీవల శనగలు, కందుల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాల నుంచి రైతులు వస్తున్నారు. భవనాన్ని మరమ్మతులు చేస్తే ఉపయోగంగా ఉంటుంది. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు

భావితరం.. భద్రత శూన్యం

ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు రాకపోకల సమయంలో భద్రత కొరవడింది. ఆటోల్లో పరిమితికి మించి పిల్లలను తీసుకెళ్తున్నారు. డ్రైవర్ పక్కన, వెనుక ఇలా సుమారు 20 మందికిపైగా ప్రమాదకరంగా ప్రయాణిస్తున్నారు. అయినా పోలీస్, ఆర్టీఏ అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శలున్నాయి. విద్యార్థుల భద్రతకు చర్యలు తీసుకోవాల్సి ఉంది. - న్యూస్‌టుడే, జమ్మలమడుగు గ్రామీణ

పెద్దమ్మ దేవర ఏర్పాట్ల పరిశీలన

కమిటీ అధ్యక్షుడు తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డితో చర్చిస్తున్న డీఎస్పీ వెంకటేశ్వరరావు

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: సుమారు 17 ఏళ్ల తర్వాత జమ్మలమడుగు పెద్దమ్మ దేవర నిర్వహిస్తుండడంతో కార్యక్రమాలు వైభవంగా సాగుతున్నాయి. 28వ తేదీ నుంచి మార్చి ఒకటో తేదీ వరకు కార్యక్రమాలు జరగనున్నాయి. పెద్దఎత్తున భక్తులు హాజరుకానున్నారు. ఈ మేరకు గురువారం దేవర కమిటీ అధ్యక్షుడు తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డితో కలిసి డీఎస్పీ వెంకటేశ్వరరావు ఏర్పాట్ల గురించి చర్చించారు.

● పెద్దమ్మ దేవరతో పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది. ఈ నెల 22న మైలవరం మండలం ఎం. కంబాలదిన్నె మారెమ్మ ఆలయం నుంచి బండారును ఊరేగింపుగా తీసుకొచ్చి స్థానిక మెయిన్ బజారులోని మారెమ్మ చెట్టుకు కట్టడంతో దేవర ప్రారంభమైంది. మూడు రోజుల పాటు పెద్దమ్మ, గంగమ్మ, పోలేరమ్మ ఆలయాల్లో ఉంచిన బానలలో చల్లపోసి కన్నెలూరు మోటు వద్ద పొలిమేర పెద్దమ్మకు పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. చల్ల పోసే కార్యక్రమం ముగియడంతో దేవర కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 25వ తేదీ అర్ధరాత్రి మారెమ్మ చెట్టుకు కట్టిన బండారును తిరిగి తీసుకుని ఎం.కంబాలదిన్నె మారెమ్మ వద్దకు చేర్చారు.

విజయవాడ-బెంగళూరు రైలు నడపాలని వినతి


సీఎం చంద్రబాబునాయుడితో మాట్లాడుతున్న లింగారెడ్డి

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: విజయవాడ-బెంగళూరు రైలు ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబునాయుడిని మాజీ ఎమ్మెల్యే, తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెల లింగారెడ్డి కోరారు. ఈ మేరకు అసెంబ్లీలోని సీఎం కార్యాలయంలో గురువారం కలిసి మాట్లాడారు. కొత్త ట్రాక్ నిర్మించకుండా నంద్యాల, ప్రొద్దుటూరు, గుత్తి, అనంతపురం మీదుగా రైలు మాత్రమే ఏర్పాటు చేస్తే సరిపోతుందన్నారు. దీంతో కడప, నంద్యాల, కర్నూలు, సత్యసాయి, అనంతపురం జిల్లాల ప్రజలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు.

పేదలకు డీకేటీ భూములు పంపిణీ చేస్తాం

బ్రహ్మంగారిమఠం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతుల మీదుగా బ్రహ్మంగారిమఠం మండలంలోని పేదలకు డీకేటీ భూములను పంపిణీ చేస్తామని గురువారం ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్ పేర్కొన్నారు. స్థానిక తెదేపా పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన మాట్లాడారు. మండలంలో సుమారు 7,980 ఎకరాల ప్రభుత్వ భూమి ఉందన్నారు. రూ.వంద కోట్లతో మైదుకూరుకు తాగునీటి సౌకర్యం కల్పించేందుకు కృషిచేస్తానన్నారు. రూ.110 కోట్లతో మైదుకూరులో మురుగు కాలువలు, అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామని వివరించారు. ముద్దిరెడ్డిపల్లెకు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా సాగునీరు అందించాలని, అలుగునూరు ప్రాజెక్టు పనుల పూర్తికి చర్యలు తీసుకోవాలని సీఎంను కోరినట్లు చెప్పారు. రేకలకుంట పంచాయతీలోని గ్రామాలకు బ్రహ్మంసాగర్ సమీపంలోని కొండల మీదుగా రహదారి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లానని వివరించారు.

యునాని.. ప్రజలకు సంజీవని

● ప్రొద్దుటూరులో వైద్య కళాశాల ఏర్పాటుకు శ్రీకారం

ప్రొద్దుటూరు వైద్యం, న్యూస్‌టుడే: సంప్రదాయ వైద్య, విద్యకు ప్రొద్దుటూరు కేంద్రం కానుంది. ఇక్కడ ఆయుష్ విభాగంలోని యునాని వైద్య కళాశాల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. రూ.70 కోట్లతో నిర్మించేందుకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. నేషనల్ ఆయుష్ మిషన్ మార్గదర్శకాల ప్రకారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో నిధులు వినియోగించనున్నారు. ఇప్పటికే ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులురెడ్డి సంబంధిత అధికారులతో కలిసి స్థలం ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నారు. ఇది వరకు రాష్ట్రంలో కర్నూలులో మాత్రమే యునాని కళాశాల ఉంది. ప్రొద్దుటూరులో ఏర్పాటు చేస్తే యునాని వైద్యంలో పట్టణానికి రాష్ట్ర స్థాయిలో గుర్తింపు వచ్చే అవకాశం ఉంది. స్థానిక యువతతో పాటు రాయలసీమ వాసులకు కొత్త విద్యా, ఉపాధి అవకాశాలు సమకూరుతాయి.

● ప్రొద్దుటూరు జిల్లా ఆసుపత్రిలోని ఆయుష్ విభాగంలో ఆయుర్వేదం, హోమియోపతి, యునాని వైద్యం అందుబాటులో ఉంది. ఇక్కడ యునానికి 50 వరకు ఓపీ నమోదవుతోంది. ఈ విషయమై ఆయుష్ రాయలసీమ డిప్యూటీ డైరెక్టర్ కుమార్‌బాబు మాట్లాడుతూ ఆయుష్ సేవలు విస్తరించడంలో భాగంగా ప్రభుత్వం కళాశాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంది. దీంతో ప్రజలకు మెరుగైన యునాని వైద్య సేవలందుతాయని స్పష్టం చేశారు.

పారిశుద్ధ్య పరికరాల కొరతపై కార్మికుల నిరసన

నిరసన తెలుపుతున్న సీఐటీయూ పట్టణ కార్యదర్శి సత్యం, పారిశుద్ధ్య కార్మికులు

ప్రొద్దుటూరు పట్టణం, న్యూస్‌టుడే: ప్రొద్దుటూరు పురపాలక పరిధిలో పారిశుద్ధ్య పరికరాలు లేకుంటే కార్మికులు ఎలా పని చేస్తారని కార్మికసంఘం ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఈ మేరకు పారిశుద్ధ్య కార్మిక సంఘం నాయకులు ఆందోళన చేశారు. విషయం తెలుసుకున్న సహాయ కమిషనర్ మంజునాథగౌడ్ అక్కడికి చేరుకుని కమిషనర్ సెలవులో ఉన్నారని వచ్చిన అనంతరం సమావేశాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు నాయకులు తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యం, కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

పేదలకు భూ పంపిణీ చేయాలని ఆందోళన: మైదుకూరు, న్యూస్‌టుడే : ఆక్రమణదారుల చేతుల్లోని ప్రభుత్వ భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జి.శివకుమార్ డిమాండ్ చేశారు. గురువారం తహసీల్దారు కార్యాలయం వద్ద సంఘ ప్రతినిధి గురవయ్య అధ్యక్షతన భూ సదస్సు నిర్వహించారు. పెద్దశెట్టిపల్లె, నంద్యాలంపేట, జీవీసత్రం ప్రాంతంలో ఆర్థిక, రాజకీయ బలం కలిగిన వారు వందలాది ఎకరాలు ఆక్రమించి దర్జాగా అనుభవిస్తున్నారని పేర్కొన్నారు. ఆక్రమణదారుల నుంచి భూములను స్వాధీనం చేసుకుని పేదలకు పంపిణీ చేయాలని డిమాండు చేశారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి.అన్వేష్, సంఘ ప్రతినిధులు రాజశేఖర్‌రెడ్డి, రవి, భీముడు, థామస్, సుధాకర్, షరీఫ్, రవికుమార్ పాల్గొన్నారు.

పూర్తిస్థాయిలో నిధులు కేటాయించాలి: ప్రొద్దుటూరు గ్రామీణ: ప్రొద్దుటూరు నియోజవర్గ అభివృద్ధి పనులకు సముచితమైన నిధులు కేటాయించాలని కాంగ్రెస్ నియోజకవర్గ సమన్వయ కర్త ఇర్ఫాన్‌బాషా డిమాండు చేశారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో వార్షిక బడ్జెట్‌లో నిధులు మంజూరుకాకపోవడంతో అన్యాయం జరిగిందన్నారు. గత వైకాపా పాలనలో ప్రొద్దుటూరుకు ఆమోదం తెలిపిన ప్రభుత్వ వైద్య కళాశాల అప్పటి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదురెడ్డి నిర్లక్ష్యంతో పులివెందులకు మార్పు చేసినట్లు గుర్తు చేశారు. పురపాలక ప్రజల అభివృద్ధికి ఆగిపోయిన ప్రాజెక్టులను పునరుద్ధరించి నిధులను పూర్తి స్థాయిలో కేటాయించాలన్నారు.

కొండచిలువ హతం: మైదుకూరు: మైదుకూరు సమీపంలోని కేసీకాలువ వద్ద పొలంలో గురువారం రాత్రి కనిపించిన కొండచిలువను రైతులు హతమార్చారు. పంటకు నీరందిస్తుండగా కొండచిలువ రైతు కంట పడింది. ప్రాణభయంతో కేకలు వేయడంతో సమీప రైతులు చేరుకుని హతమార్చారు.

యూనివర్సిటీ గుర్తింపు రద్దు చేయాలి : జమ్మలమడుగు, న్యూస్‌టుడే: తిరుపతిలో మోహన్‌బాబు యూనివర్సిటీ గుర్తింపును రద్దు చేయాలని ఆర్ఎస్‌యూ రాష్ట్ర కమిటీ సభ్యుడు పాములేటి డిమాండ్ చేశారు. గురువారం స్థానిక ప్రభుత్వ ఐటీఐ విద్యార్థులతో కలిసి నిరసన తెలియజేశారు. విశ్వవిద్యాలయంపై అనేక ఆరోపణలున్నా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించక పోవడం దారుణమన్నారు. విద్యాశాఖ ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులపై జరుగుతున్న వేధింపులు, మరణాలు, అధిక ఫీజులపై ఆరా తీయాలన్నారు. ఆర్ఎస్‌యూ నాయకులు రాజు, సల్మాన్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

బస్సు ఇంజిన్ నుంచి వస్తున్న పొగలు

ఆర్టీసీ అద్దె బస్సులో మంటలు: జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జమ్మలమడుగు డిపోనకు చెందిన ఆర్టీసీ అద్దె బస్సు ఇంజిన్‌లో పొగలు దట్టంగా అలుముకోవడంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. గురువారం సాయంత్రం ప్రొద్దుటూరు నుంచి జమ్మలమడుగుకు బస్సు బయలుదేరింది. జమ్మలమడుగు కన్నెలూరు సమీపంలోకి రాగానే ఇంజిన్ నుంచి పొగలు రావడంతో బస్సును నిలిపేయడంతో ప్రయాణికులు దిగిపోయారు. స్థానికులు మంటలను ఆర్పడంతో ప్రమాదం తప్పింది.

వసతులు సమకూరేనా.. సమస్యలు పరిష్కారమయ్యేనా?

● జమ్మలమడుగు మార్కెట్ యార్డులో దుస్థితి

జమ్మలమడుగు, న్యూస్‌టుడే: జిల్లాలోనే జమ్మలమడుగు నియోజకవర్గానికి పంటలసాగులో ఓ ప్రత్యేకత ఉంది. పెద్దముడియం మండలం శనగ సాగుకు ప్రసిద్ధి. పెన్నానది, మైలవరం జలాశయం ఉండడంతో మైలవరం, జమ్మలమడుగు మండలాల్లో వరి సాగుతోపాటు శనగ పండిస్తారు. ఈ మండలాల కోసం కోవెలకుంట్ల బైపాస్‌లో వ్యవసాయ మార్కెట్‌యార్డు ఏర్పాటు చేశారు. ఎప్పుడో 30 ఏళ్ల కిందట నిర్మించిన గోదాములే ఇంకా ఉన్నాయి. రైతులు విశ్రాంతి తీసుకునేందుకు గదులు, మరుగుదొడ్లు ఇలా కనీస మౌలిక సదుపాయాలు లేకపోవడంపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఏటా ఆదాయంలో నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకుంటున్నా వసతులు సమకూరడం లేదు. రూ.1.20 కోట్ల లక్ష్యం ఉంటే రూ.85 లక్షలు వసూలైందని అధికారులు చెబుతున్నారు. ఈ నెల 23 నుంచి మార్కెట్‌యార్డులో శనగ, కందుల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, తెదేపా కడప పార్లమెంట్ అధ్యక్షుడు భూపేష్‌రెడ్డి, వ్యవసాయశాఖ అధికారులు హాజరై ప్రారంభించారు. మూడు నెలలపాటు కొనసాగే ఈ కార్యక్రమానికి మూడు మండలాల నుంచి రైతులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉంది. వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలక వర్గం సమస్యలపై దృష్టిసారించాల్సి ఉంది.

● జమ్మలమడుగు నుంచి కోవెలకుంట్ల వెళ్లే దారిలో జమ్మలమడుగు, మైలవరం, పెద్దముడియం మండలాల రైతుల కోసం వ్యవసాయ మార్కెట్‌యార్డు నిర్మించారు. ఈ మూడు మండలాల్లో శనగ సాగు ఎక్కువ. 1996లో వ్యవసాయ మార్కెట్‌యార్డులో 600 మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాము నిర్మించారు. ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో వినియోగంలోలేదు. యార్డు చివర ఉన్న మరుగుదొడ్లు నిరుపయోగంగా మారాయి. వీటితోపాటు మరికొన్ని గోదాములు, తాగునీటి వసతి, ఓపెన్ ప్లాట్‌ఫాంలు అవసరమని రైతులు కోరుతున్నారు.

● ఈ విషయమై జమ్మలమడుగు వ్యవసాయ కమిటీ కార్యదర్శి నాగిరెడ్డి మాట్లాడుతూ మార్కెట్‌యార్డు ఆధునికీకరణకు రూ.3.64 కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి గుంటూరు మార్కెటింగ్ శాఖ కమిషనరుకు పంపించామన్నారు. రెండు గోదాములు, రెండు ఓపెన్ ప్లాట్‌ఫాంలు, కార్యాలయంలో మరమ్మతులు, బోరు, పైపులైను అవసరమైనట్లు గుర్తించామని స్పష్టం చేశారు.

మార్కెట్ యార్డులో శిథిలావస్థకు చేరిన గోదాం

దళితుల సంక్షేమానికి కృషి

కొండాపురం, న్యూస్‌టుడే: దళితుల అభివృద్ధికి కృషి చేస్తానని మాదిగ దళ పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు వీరాపు శేఖర్ అన్నారు. కొండాపురంలో కమిటీ సభ్యులతో గురువారం సమావేశం నిర్వహించారు. జమ్మలమడుగు నియోజకవర్గ యూత్ అధ్యక్షుడు గొంగడి రఘు ఆధ్వర్యంలో దళితుల సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు, నిరుద్యోగ సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. జయరాముడు, రామాంజి, రాజు, దినకర్, మల్లి, వంశీ, నరేష్, విశ్వనాథ్, శ్రీను, నాని పాల్గొన్నారు.

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

[illegible]
E.P. No.93/2023
O.S. No. 436/2021
[illegible]
Vs
[illegible]
12.03.2026
[illegible]

Schedule
The open site is situated in YSR Kadapa District, Proddatur Registration District and Sub District, Proddatur Mandal, Kothapalli Panchayath, Ward No.3, ACM Quarters, area, Kothapalli Village fields, bearing Sy.No.252/3 and 252/4 pyki an extent of Ac.0-03 cents or 0-012 hectors open site, bounded as follows
East : 12 feet width rastha, West : Site of Kypa Srinivasulu, North : S.T Colony, South : Site of P.Chandrayudu.
D.Hr. Value: Rs. 2,50,000-00
Ameena Value : Rs.3,00,000-00
Market Value : Rs.17,00,000-00
[illegible]
వి.చంద్రశేఖర్, ఎం.శ్వేత
అడ్వకేట్స్, ప్రొద్దుటూరు, కడప జిల్లా.

బహిరంగ ప్రకటన

[illegible]

Ac. 0.09 [illegible]

[illegible]

ఆర్.వి.భాస్కర్‌రావు, అడ్వకేట్,
ప్రొద్దుటూరు. 9440725885.

(c) eenadu

కడప

• కడప • పులివెందుల • కమలాపురం

అధికారులతో సమావేశమైన న్యాయమూర్తులు దీనబాబు, బాబా ఫక్రుద్దీన్

రాజీ పద్ధతిలో ఎక్కువ కేసుల పరిష్కారమే లక్ష్యం

కడప న్యాయవిభాగం, న్యూస్‌టుడే: జిల్లా వ్యాప్తంగా మార్చి 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌లో భాగంగా నాలుగో అదనపు జిల్లా జడ్జి దీనబాబు, సీనియర్ న్యాయమూర్తి బాబా ఫక్రుద్దీన్‌లతో కడప ఆర్టీసీ, బీమా కంపెని అధికారులతో పాటు న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు రాఘవ రెడ్డితో గురువారం సమావేశమయ్యారు. రాజీ పద్ధతిలో ఎక్కువ కేసులు పరిష్కారయ్యేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో కడప, అన్నమయ్యజిల్లాలోని ఆర్టీసీ, బీమా కంపెనీల అధికారులతో పాటు పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన కేఎంసీ కమిషనర్

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: కడప నగరపాలక సంస్థ కమిషనర్‌గా రాకేష్‌చంద్ర కార్పొరేషన్ కార్యాలయంలో గురువారం బాధ్యతలు చేపట్టారు. కలెక్టరేట్‌లో కలెక్టర్ శ్రీధర్‌ను గురువారం మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నగర అభివృద్ధికి ఉన్నతాధికారుల సూచనలతో తన వంతు కృషి చేస్తానన్నారు.

కలెక్టర్ శ్రీధర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న కమిషనర్ రాకేష్‌చంద్ర

మేమున్నాం.. మీకు తోడుగా..

కడప: 8008573428, 8074174832
పులివెందుల: 8008573466
కమలాపురం: 8008573475

?: కడప చెన్నూరు బస్టాండ్ ఎదుట కొత్తగా టీ దుకాణం ఏర్పాటు చేశారు. దుకాణం ఎదుట ఉన్న మురుగు కాలువ పూర్తిగా చెత్తాచెదారం, వ్యర్థాలతో నిండిపోయి భరించరాని దుర్వాసన వస్తోంది. - శివ, కడప.

✓: ఆ ప్రాంతాన్ని వెంటనే పరిశీలించి మురుగు కాలువలోని వ్యర్థాలు, చెత్తా చెదారం తొలగిస్తాం.
- రమేష్, వైద్యాధికారి, నగరపాలక, కడప

?: కడప రవీంద్రనగర్‌లో మక్కా మసీదు సమీపంలో మురుగు కాలువ పక్కనున్న రోడ్డు దెబ్బతింది. దీంతో మురుగు ముందుకు సాగడం లేదు. - కిశోర్, రవీంద్రనగర్, కడప

✓: దెబ్బతిన్న రోడ్డు మరమ్మతులు చేయించి మురుగునీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకుంటాం.
- రమేష్, వైద్యాధికారి, నగరపాలక, కడప

స్పందించారు.. పరిష్కరించారు

☛ వల్లూరు గాంధీ కూడలిలో పెద్దగుంత ఏర్పడి వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. వల్లూరు ఎస్సీకాలనీలో చర్చికి వెళ్లే వీధిలో రెండు అడుగుల లోతుతో పది అడుగుల మేర గుంత ఏర్పడి నిత్యం మురుగు నిల్వ ఉంటోంది. దీంతో స్థానికులు రాకపోకలు సాగించాలంటే ఇబ్బందులు పడేవారు. ఈ రెండు సమస్యలపై మేమున్నాం మీకు తోడుగాలో ఈ నెల 20న వార్తలు ప్రచురితం కావడంతో సంబంధిత అధికారులు స్పందించారు. గుంతలను పూడ్చి రాకపోకలకు వీలు కల్పించారు. - న్యూస్‌టుడే, వల్లూరు

☛ పులివెందులలోని పలు వీధుల్లో వీధి దీపాలు వెలగక అంధకారం నెలకొంది. ఈ సమస్యపై మేమున్నాం మీకు తోడుగాలో వార్త ప్రచురితం కావడంతో స్పందించిన పులివెందుల పురపాలక అధికారులు వెంటనే మరమ్మతులు చేయించారు. దీంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. - న్యూస్‌టుడే, పులివెందుల

ఇలా ఉంటే నిరుపయోగం.. శ్రద్ధ పెడితే సద్వినియోగం

అలంకారప్రాయంగా అంబేడ్కర్ స్టడీ సర్కిల్

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: దళిత యువత అభ్యున్నతికి ఏర్పాటు చేసిన అంబేడ్కర్ స్టడీ సర్కిల్ పిచ్చి మొక్కల మధ్య నిరుపయోగంగా మారింది. కోట్లాది రూపాయల వ్యయంతో నిర్మించిన భవనం అలంకార ప్రాయంగా దర్శనమిస్తోంది. ఉమ్మడి ఏపీ విడిపోక ముందు మొదలైన భవనం ఇంత వరకు వినియోగానికి నోచుకోలేదు. కరోనా ప్రబలుతున్న సమయంలో ప్రత్యేక కొవిడ్ కేంద్రంగా ఉపయోగించుకున్నప్పటికీ తర్వాత దాన్ని అమల్లోకి తీసుకురావడంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తోందని నగర వాసులు వాపోతున్నారు.

● కడప నగర శివారు వైఎస్సార్ క్రికెట్ స్టేడియం పక్కనే సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ భవనం, స్టడీసర్కిల్‌ను 2013లో రూ.30 కోట్లతో నిర్మించారు. అప్పటి నుంచి అంబేడ్కర్ భవనం నిర్లక్ష్యానికి గురై అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయింది. భవనం నిర్మించి పోటీ పరీక్షలకు శిక్షణ, పుస్తకాల గ్రంథాలయం, అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలనే లక్ష్యంతో నిర్మించినా ప్రస్తుతం భవనం చుట్టూ పిచ్చిమొక్కలే దర్శనమిస్తున్నాయి. ప్రజాహిత భవనాలు నిర్లక్ష్యానికి గురికావడంతో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి భవనాన్ని పునరుద్ధరించి అందుబాటులోకి తీసుకురావాలని దళిత విద్యార్థి, యువజన సంఘాల నేతలు కోరుతున్నారు.

పిచ్చిమొక్కల మధ్య దర్శనమిసున్న భవనం

అంగన్‌వాడీల సమస్యలపై రాజీలేని పోరాటం

దీక్షలో కూర్చున్న వామపక్ష నేతలు, అంగన్‌వాడీ కార్యకర్తలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటం చేస్తామని వామపక్ష నేతలు హెచ్చరించారు. వారి సమస్యలు పరిష్కరించాలని కోరుతూ కడప కలెక్టరేట్ ఎదుట వామపక్ష అంగన్‌వాడీ కార్యకర్తలు చేస్తున్న దీక్షలు రెండో రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాస రెడ్డి, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వేణుగోపాల్, కేసీ బాదుల్లా, అంగన్‌వాడీల సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీదేవిలు మాట్లాడుతూ అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించడంలో పాలకులు విఫలమైన నేపథ్యంలో మార్చి రెండో తేదీన విజయవాడలో మహాధర్నా చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ మేరకు కార్యకర్తలంతా విధిగా హాజరుకావాలని వారు పిలుపునిచ్చారు.

మధ్యంతర భృతి ప్రకటించాలని నిరసన

కడప తహసీల్దారు కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమంలో ఏపీటీఎఫ్ నాయకులు

కడప విద్య, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పింఛనర్లకి 12వ పీఆర్సీ, కరవు భత్యం, మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆదిరెడ్డి శ్యాంసుందర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఏపీ టీఎఫ్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా సమస్యల పరిష్కారానికి కృషిచేయలేదన్నారు. అనంతరం డిప్యూటీ తహశీల్దార్ శివారెడ్డికి వినతిపత్రం సమర్పించారు.

నల్లకన్ను మృతి తీరని లోటు

మారుతీనగర్, న్యూస్‌టుడే: సీపీఐ తమిళనాడు రాష్ట్ర మాజీ కార్యదర్శి కామ్రేడ్ నల్లకన్ను మృతి ప్రజా ఉద్యమానికి తీరని లోటని సీపీఐ జిల్లా కార్యదర్శి గాలిచంద్ర పేర్కొన్నారు. స్థానిక జిల్లా కార్యాలయంలో నల్లకన్ను మృతికి సంతాపం తెలిపారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు విసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. 2018 గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలకు పాల్పడి అక్రమ మార్గంలో వచ్చిన నగరపాలక కమిషనర్ మనోజ్‌కుమార్‌రెడ్డిని తొలగించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సీపీఐ నాయకులు వేణుగోపాల్, బాదుల్లా, గంగాసురేష్, నాగేశ్వరరావు, నాగరాజు పాల్గొన్నారు.

శనగల కొనుగోలు కేంద్రాల పరిశీలన

వేముల : కొనుగోలు కేంద్రాన్ని పరిశీలిస్తున్న మండల ప్రత్యేకాధికారి రామశివదీక్షిత్

వేముల, తొండూరు, పులివెందుల, న్యూస్‌టుడే: రబీలో రైతులు పండించిన శనగలకు గిట్టుబాటు ధర కల్పించి జిల్లాలో 21 కేంద్రాల్లో ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని జిల్లా వ్యవసాయాధికారి చంద్రనాయక్ అన్నారు. తొండూరు మండలం మల్లేలలో శనిగల కొనుగోలు కేంద్రాన్ని అయన గురువారం తనిఖీ చేశారు. వేముల మండలం పెర్నపాడులోని కేంద్రాన్ని మండల ప్రత్యేకాధికారి రామశివదీక్షిత్ పరిశీలించారు. పంటను విక్రయించిన రైతులకు 15 రోజుల్లో వారి బ్యాంకు ఖాతాల్లో నగదు జమ అవుతుందని తెలిపారు. పులివెందులలో శనగల కొనుగోలు కేంద్రాన్ని ఏపీ మార్క్‌ఫెడ్ రాష్ట్ర డైరెక్టర్ వంగల శశిభూషణ్‌రెడ్డి, పులివెందుల వ్యవసాయ కమిటీ ఛైర్మన్ అమర్నాథ్‌యాదవ్‌లు ప్రారంభించారు.

నేటి నుంచి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు

వల్లూరు, న్యూస్‌టుడే: మాచిరెడ్డిపల్లెలో నరసింహస్వామి వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 27వ తేదీ శుక్రవారం నుంచి మార్చి నెల 2 వరకు నిర్వహించే వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షుడు పుత్తా నరసింహారెడ్డి తెలిపారు. వల్లూరులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఆఖరి రోజైన సోమవారం ఉభయ దేవేరులతో కల్యాణోత్సవం, ఎడ్ల బండలాగుడు పోటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

ఘనంగా బాద్షా సాహెబ్ గంధోత్సవం

దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న దర్గా పీఠాధిపతి, ముస్లిం సోదరులు

కడప ఏడురోడ్లు, న్యూస్‌టుడే: కడప నగరంలోని చారిత్రాత్మక ఆస్థాన-ఏ-మురాదియా దర్గాలో నూరుల్లా బాద్షాసాహెబ్ గంధోత్సవాలు ఆ దర్గా పీఠాధిపతి మొహమ్మద్ జమాలుల్లా బాషాసాహెబ్ ఆధ్వర్యంలో జరిగాయి. పీఠాధిపతి ఫాతేహా చేసి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

నెల రోజులైనా దక్కని న్యాయం

మారుతీనగర్, న్యూస్‌టుడే: ఎర్రముక్కపల్లెలో ఓ ఇంటిని జేసీబీ యంత్రాలతో కూల్చివేసి నెల రోజులు కావొస్తున్నా బాధితులకు ఇప్పటి వరకు న్యాయం దక్కలేదని అఖిలపక్ష నేతలు ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చిన ఇంటి వద్ద గురువారం రాజ్యాంగ ప్రతులతో వారు నిరసన చేపట్టారు. ఇప్పటికైనా అధికారులు దర్యాప్తు పారదర్శకంగా చేసి దళిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండు చేశారు.

1న గంగమ్మ తిరునాల

లింగాల: పెద్దకుడాల గంగమ్మ తిరునాల ఆదివారం నిర్వహించడానికి ఆలయ కమిటీ ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు గురువారం తెలిపారు.

సేల్స్‌మెన్లు కావలెను

మా నూతన షోరూం నందు పని చేయుటకు కనీసం 4 సం॥ల అనుభవం గల క్రిందివారు కావలెను.
1. జెంట్స్ క్లాతింగ్ సేల్స్‌మెన్లు
2. రెడీమేడ్ డ్రెస్సింగ్ సేల్స్‌మెన్లు
3. బిల్లింగ్ ఆపరేటర్
ఆసక్తిగలవారు వెంటనే క్రింది వారిని సంప్రదించగలరు.
పోర్‌వాల్ టెక్స్‌టైల్స్, వై.వీ.స్ట్రీట్, కడప, సెల్: 9440922151
VASAVEE ADS, KDP

విద్యార్థుల శ్రమదానం

పరిసరాలను శుభ్రం చేస్తున్న వాలంటీర్లు

కడప విద్య, న్యూస్‌టుడే: నగరంలోని ప్రకాష్‌నగర్‌లో గురువారం ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ఎన్ఎస్ఎస్ మొదటి యూనిట్ ప్రత్యేక శిబిరంలో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరేశ్వరస్వామి ఆలయం, పరిసరాలు, ఎయిడెడ్ పాఠశాల, రామాలయం చుట్టుపక్కల ప్రాంతాలలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు కలుపుమొక్కల నివారణ, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన వంటి కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి [illegible], వాలంటీర్లు పాల్గొన్నారు.

పెద్ద దర్గాలో నటుల సందడి

బిల్టప్, కడప న్యూస్‌టుడే: ప్రసిద్ధి గాంచిన కడప పెద్ద దర్గాను ఉత్తుత్తి హీరోలు చిత్ర బృందం సందర్శించింది. ఈ సందర్భంగా చిత్ర నటులు మహేశ్ విట్టా, నటి తనుకొనిడాలతో దర్గా ముజావర్లు ప్రత్యేక ప్రార్థనలు చేయించారు. వారు మాట్లాడుతూ.. త్వరలో తమ చిత్రం విడుదలవుతోందని.. ప్రజలు ఆదరించాలని వారు కోరారు. పెద్ద దర్గాను దర్శించుకోవడం సంతోషంగా ఉందన్నారు.

అపరిచితులతో అప్రమత్తత అవసరం

కడప విద్య, చిన్నచౌక్, న్యూస్‌టుడే: సమాజంలో అపరిచిత వ్యక్తుల పట్ల విద్యార్థినులు జాగ్రత్తగా వ్యవహరించాలని వన్‌టౌన్ ఎస్ఐ ప్రదీప్‌కుమార్ సూచించారు. స్థానిక కోటిరెడ్డి (ఎస్‌కేఆర్ అండ్ ఎస్‌కేఆర్) ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ఉమెన్ ఎంపవర్‌మెంట్, వృక్షశాస్త్ర విభాగం సంయుక్త ఆధ్వర్యంలో 'మహిళా రక్షణ-సైబర్ సెక్యూరిటీ'పై ప్రిన్సిపల్ డాక్టర్ సలీంబాషా అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. అపాయాలు ఏరూపంలోనైనా పొంచి ఉండవచ్చని హెచ్చరించారు. సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో చాటింగ్ చేయవద్దన్నారు. వ్యక్తిగత సమాచారాన్ని పంచుకోవద్దని కోరారు. కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్‌మెంట్ సెల్ కోఆర్డినేటర్ నాగరత్నమ్మ, బాటనీ హెడ్ సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వన్‌టౌన్ ఎస్ఐ ప్రదీప్‌కుమార్

ప్రకటన

నా క్లయింట్ అయిన శ్రీ కలమల్ల ఓబుల్‌రెడ్డి, తండ్రి కె.సి.ఓబుల్ రెడ్డి, డోర్ నెం. 36/256-51-2, బైపాస్ రోడ్డు, సుబ్బిరెడ్డి కాలేజి దగ్గర, చిన్నచౌకు, కడప సిటీ వారి సూచనల మేరకు అందరికీ తెలియచేయడం ఏమనగా, నా క్లయింట్ చిన్నచౌకు గ్రామ పొలంలో సందీప్ స్కూల్ దగ్గర సర్వే నెం. 700/6, 700/5, 700/7లో య.0.10 సెంట్లు దీనికి దక్షిణ దిశన య. 0.05 సెంట్లు ఇంటి స్థలమును విక్రయ దస్తావేజు నెం : 1656/2010, తేదీ : 26.03.2010 ద్వారా శ్రీ అనుగోటి నారాయణ గారి నుండి విక్రయించుకొని అతని అధీనములో వున్నది. ఈ డాక్యుమెంటుకు లింకు డాక్యుమెంటు అయిన విక్రయ దస్తావేజు తేదీ : 16.06.2005. నెం. 6865/2005 గల దస్తావేజు అతను ఇల్లు మారుచున్నప్పుడు పోయినది. ఎవరికైనా దొరికిన యెడల నాకు గాని, నా క్లయింట్‌కి గాని అందజేయవలెను. సదరు డాక్యుమెంట్లపైన ఎవరైనా ఎటువంటి తప్పుడు లావాదేవీలు జరిపినా నా క్లయింట్ చట్టరీత్యా తీసుకొను చర్యలకు బాధ్యులగుదురు.

యం.సాయినిరంజన్‌బాబు, B.A., B.L., న్యాయవాది, కడప, సెల్ : 9440353962

నిధుల కేటాయింపునకు డిమాండ్

నిరసన వ్యక్తం చేస్తున్న చేనేత కార్మికులు, ప్రజాసంఘాల నేతలు

జిల్లా సచివాలయం, న్యూస్‌టుడే: జిల్లాలోని చేనేత సహకార శిల్ప, కాటన్ సంఘాలకు నిధులు కేటాయించాలని [illegible] చేనేత ఐక్యవేదిక జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున స్పష్టం చేశారు. కడప కలెక్టరేట్ ఎదుట గురువారం చేనేత సహకార సంఘాలు, ప్రజా సంఘాల నేతలతో కలిసి నిరసన తెలిపారు. సంఘాలను తిరిగి పునరుద్ధరించి [illegible] నిధులను విడుదల చేసేలా చూడాలన్నారు. కార్యక్రమంలో నాయకులు లక్ష్మీనరసయ్య, లక్ష్మీనారాయణ, శివ, ధర్మేంద్ర పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ



వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ బీటెక్ రవి

చక్రాయపేట,(వేంపల్లె), న్యూస్‌టుడే: వేంపల్లె మండలంలోని నాగూరు గ్రామంలో గురువారం ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు వైభవంగా జరిగాయి. అర్చకులు విఘ్నేశ్వరపూజ, అభిషేక హోమం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ ఎమ్మెల్సీ తెదేపా పులివెందుల నియోజకవర్గ బాధ్యుడు బీటెక్ రవి, పులివెందుల జడ్పీటీసీ సభ్యురాలు లతారెడ్డిలు పాల్గొన్నారు. తెదేపా మండల కన్వీనర్ మునిరెడ్డి, నాయకులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయ క్షేత్రంలో విద్యార్థుల సందడి

ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలిస్తున్న విద్యార్థులు

పెండ్లిమర్రి, న్యూస్‌టుడే: ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తులు వినియోగానికి ఆరోగ్యకరమని ప్రకృతి వ్యవసాయ విభాగం డీపీఎం ప్రవీణ్‌కుమార్ అన్నారు. చిన్నదాసరిపల్లె పొలాల్లో గురువారం ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను కేంద్రీయ విద్యాలయం పాఠశాలకు చెందిన విద్యార్థులు సందర్శించారు. ప్రకృతి వ్యవసాయ పద్ధతుల్లో సాగైన పంటలు, అంతర పంటలు, పూలతోటలను పరిశీలించారు. పర్యావరణ హిత పద్ధతులను భవిష్యత్తు తరాలకు పరిచయం చేయడంలో ఇటువంటి క్షేత్రసందర్శనలు ఉపయోగకరమని నిర్వాహకులు అన్నారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: BADVEL
I.P.No. 01/2026

B.Venkata Subba Reedy, S/o B.Venkata Subba Reddy, aged about 40 years, Residing at D.No. 10-3-376, Surendra Nagar, Badvel, Cell: 8904359959. - **Petitioner/Creditor**

Versus

1. Budigi Reddy Venkata Subba Reddy, S/o Bala Subba Reddy, aged about 44 years, Residing at 8/68, Chinthapathaya palle, Tiruvengalapuram Post, Badvel Municipality, Badvel Mandal. Cell: 9550244799.
2. D.Rama Chandra Reddy, S/o Siva Narayana Reddy, aged about years, Residing at D.No. 3/302, Surendra Nagar, Badvel Mandal, Kadapa District.

- Respondents

GENERAL NOTICE

Where of the petitioner filed the above creditor insolvency petition against the Respondents and the said I.P is posted to 06/03/2026 at 10:30 AM before the above Hon'ble court. If the Respondents or any one got objections they have to appear before the Hon'ble court on **06/03/2026** at 10:30 AM. Failing which matter will be decided ex-parte.

Advocate for Petitioner
Sd/- K.KRISHNA MURTHY, B.A., B.L.,
ADVOCATE, KADAPA. Cell: 8008229351

భక్తిశ్రద్ధలతో ఆలయ వార్షికోత్సవం

ప్రత్యేక అలంకరణలో శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరిదేవి, పూజల్లో పాల్గొన్న భక్తులు

మారుతీనగర్, న్యూస్‌టుడే: స్థానిక అమ్మవాశాలలో వెలసిన శ్రీవాసవీ కన్యకా పరమేశ్వరిదేవి అమ్మవారి ఆలయ వార్షికోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఉదయం అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా శ్రీచక్రార్చన పూజలు చేశారు. కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

గంగమ్మకు ప్రత్యేక పూజలు: వీరపునాయునిపల్లె: మండలంలోని తలపనూరు గంగమ్మతల్లి ఆలయ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఎడ్ల బండలాగుడు పోటీలు నిర్వహించారు. నిర్వాహకులు విజేతలకు నగదు బహుమతులు అందజేశారు.

ప్రధానోపాధ్యాయుల నియామకానికి వినతి

కడప విద్య: కడప నగరపాలక ప్రధాన ఉన్నత పాఠశాలకి ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయులను నియమించి ఫిబ్రవరి నెలకు జీతాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని ఎస్‌టీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రామాంజనేయులు కోరారు. ఆ మేరకు గురువారం డీఈవో షంషుద్దీన్‌ను స్థానిక డీఈవో కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. డీఈవోను కలిసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మురళి, జిల్లా అధ్యక్షుడు ఆవుల శ్రీనివాసులు, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి శ్రీరాములు ఉన్నారు.

పేదలకు నిత్యావసరాల అందజేత

కడప ఏడురోడ్లు: రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని తెదేపా నేత షేక్ అమానుల్లా, జనం కోసం క్రీడావిద్య సాంస్కృతిక అభివృద్ధి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పఠాన్ ఖాదర్‌బాషాలు స్థానిక గౌస్‌నగర్‌లో నిరుపేదలకు నిత్యావసర సరకులు గురువారం పంపిణీ చేశారు. వారు మాట్లాడుతూ... నిరుపేదలకు ఉన్నతస్థాయికి చెందిన ప్రతిఒక్కరూ నిరుపేదలను గుర్తించి వారికి సహాయసహకారాలను అందించాలన్నారు. కార్యక్రమంలో నగర ప్రముఖులు షారుక్, కరీముల్లా, షఫీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

మదనపల్లెలో పని చేయాలనే ఆదేశాలపై అసహనం

కడప గ్రామీణ, న్యూస్‌టుడే: విద్యుత్తు భవన్‌లో పనిచేసే యంత్రాంగాన్ని మదనపల్లెలో పని చేయాలని ఆదేశాలు ఇవ్వడం సరికాదని ఉద్యోగ సంఘాలు అసహనం వ్యక్తం చేశాయి. విద్యుత్తు భవన్‌లో పలువురు సిబ్బంది ఎస్ఈ రమణను కలిసి గురువారం విన్నవించారు. ఉత్తర్వులను వెనక్కి తీసుకోకపోతే మార్చి 4 నుంచి నిరాహార దీక్షలు చేపడతామన్నారు. సంఘ నాయకులు బర్నబాస్, కృష్ణయ్య, సత్యానారాయణశర్మ, శివశంకర్, నరసింహులున్నారు.

అగ్ని ప్రమాదాలపై మాక్‌డ్రిల్

అగ్నిప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్న అగ్నిమాపక అధికారులు

కడప నేరవార్తలు, న్యూస్‌టుడే: రానున్న వేసవి దృష్ట్యా అగ్నిప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా అగ్నిమాపక అధికారి శరత్‌బాబు అన్నారు. కడప శివారులోని కొప్పర్తి పారిశ్రామికవాడలో గురువారం అగ్నిప్రమాదాలపై అక్కడ పని చేస్తున్న సిబ్బంది మాక్‌డ్రిల్ నిర్వహించారు. ప్రమాదాలు జరిగితే మంటలను ఎలా ఆర్పాలి, ప్రమాదంలో గాయపడిన వ్యక్తిని ఎలా బయటికి తీసుకుని రావాలనే అంశాలపై మాక్‌డ్రిల్ చేయించారు. కార్యక్రమంలో జిల్లా సహాయ అగ్నిమాపక అధికారి యోగేశ్వరరెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

పూర్వ కమిషనర్‌పై విచారణకు వినతి

జిల్లా సచివాలయం : కడప కార్పొరేషన్ కమిషనర్‌గా పని చేసిన మనోజ్‌రెడ్డిపై విచారణ జరిపించాలని ఆర్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు డీఎం ఓబులేసు డిమాండ్ చేశారు. కడప కలెక్టరేట్ ఎదుట ప్రజా సంఘాల నేతలు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ఆయన మాట్లాడుతూ.. 2018 గ్రూప్-1 నియామకాల్లో అక్రమాలు జరిగాయని ప్రచారం జరుగున్న నేపథ్యంలో తక్షణమే ప్రభుత్వం ఆయన ఆస్తులపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వివిధ సంఘాల నేతలు పాల్గొన్నారు.

నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజా సంఘాల నేతలు

నగర కార్పొరేషన్‌కు ఐఏఎస్ అధికారే కావాలి

అరవిందనగర్ (కడప), న్యూస్‌టుడే: కడప నగరపాలక సంస్థ అభివృద్ధికి కమిషనర్‌గా ఐఏఎస్ అధికారినే నియమించాలని తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి హరిప్రసాద్ కోరారు. కడపలోని హరిటవర్స్‌లో గురువారం ఆయన మాట్లాడుతూ.. కడప కార్పొరేషన్‌గా మారినప్పటి నుంచి కాంగ్రెస్, వైకాపాలు పాలన సాగించాయని దీంతో అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ప్రభుత్వం తక్షణమే స్పందించి కార్పొరేషన్ కమిషనర్‌గా ఐఏఎస్ అధికారిని నియమించాలన్నారు. బలిజ సంఘం జిల్లా అధ్యక్షుడు నాగరాజు, ప్రసాద్, సన్నిధానం, సాయి, శేఖర్ పాల్గొన్నారు.

శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలి

కడప విద్య, న్యూస్‌టుడే: విద్యార్థులు శాస్త్రీయ ఆలోచనలు పెంపొందించుకోవాలని కడప ప్రభుత్వ పురుషుల కళాశాల (ఆర్ట్స్) ప్రిన్సిపల్ డాక్టర్ రవికుమార్ అన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో గురువారం సైన్స్ విభాగాలు సంయుక్తంగా డీబీటీ స్టార్ స్కీంలో భాగంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని సృజనాత్మక పోటీలు నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి పోటీలు ఏర్పాటు చేశామన్నారు. జంతుశాస్త్ర విభాగం పోస్టర్ పెయింటింగ్, వృక్షశాస్త్ర విభాగం వ్యాసరచన, కంప్యూటర్ సైన్స్ విభాగం వక్తృత్వ, రసాయన శాస్త్ర విభాగం మోడల్ ప్రదర్శన పోటీలను నిర్వహించామన్నారు. వైస్‌ప్రిన్సిపల్ డాక్టర్ రమేష్, డీబీటీ స్టార్ స్కీం కోఆర్డినేటర్ సావిత్రి, అధ్యాపకులు పాల్గొన్నారు.



ప్రభుత్వ పురుషుల కళాశాల(ఆర్ట్స్)లో పరీక్ష రాస్తున్న విద్యార్థులు

రాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి లక్కిరెడ్డిపల్లె వారి కోర్టు నందు

ఇ.పి.నెం.3/2023
ఓ.ఎస్.నెం.67/2021

పి. బాస్కర్‌రెడ్డి ..పిటీషనరు/ డి.హెచ్.ఆర్.

వర్సెస్

ఎల్.విజయభాస్కర్‌రెడ్డి ..రెస్పాండెంటు/జె.డి.ఆర్.

వేలము ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయడమేమనగా పై తెలిపిన పిటీషనర్ డిక్రీ హోల్డర్‌గా ఉండి దావా మొత్తం బాకీని రాబట్టుకొనుటకు పై ఇ.పి.లోని రెస్పాండెంట్/జె.డి.ఆర్. మీద పై ఇ.పి.లోని డిక్రీ అమలుకు గాను దాఖలు చేయడం జరిగినది. పై కోర్టు వారు రెస్పాండెంట్/జె.డి.ఆర్.కు చెందిన క్రింది కనిన షెడ్యూలు ఆస్తిని బహిరంగ వేలం జరిపి విక్రయం జరుపుటకు 19-03-2026 తేది ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల లోగా నిర్ణయించినారు. కావున సదరు వేలం నందు ఎవరైనను పాల్గొనవచ్చును. సదరు వేలం నందు పాల్గొనువారికి వేలం షరతులు వేలం ప్రారంభమునకు మునుపు కోర్టు వారు తెలుపుదురు. తదుపరి విచారణ కొరకు 27-03-2026వ తేదీ నిర్ణయించడమైనది.

షెడ్యూలు: వై.ఎస్.ఆర్. కడపజిల్లా, చక్రాయపేట మండలం, యర్రబొమ్మనపల్లి గ్రామం సర్వే నెం. 589/1 విస్తీర్ణం య.4-37పూరా. **తూర్పు:** ఎల్.గంగిరెడ్డి భూమి, **పడమర-ఉత్తరం:** ఎల్.రఘునాదరెడ్డి భూమి, **దక్షిణం:** ఎల్.పీరశేఖర్‌రెడ్డి భూమి.

శెట్టిపల్లి ప్రభాకర్‌రెడ్డి,
పిటీషనర్/డి.హెచ్.ఆర్. తరపు న్యాయవాది

ఈనాడు
దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు
Cell: 99899 97626
ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి
Cell: 91771 11468

(c) eenadu